ఈనాడు
అల్లూరి సీతారామరాజు
మంగళవారం 16 డిసెంబరు 2025

జనవరి 31 నుంచి అరకు చలి ఉత్సవం

పాడేరు, న్యూస్‌టుడే: అరకు చలి ఉత్సవాన్ని వచ్చే ఏడాది జనవరి 31 నుంచి ఫిబ్రవరి 2 వరకు నిర్వహించనున్నట్లు కలెక్టర్ దినేష్‌కుమార్ తెలిపారు. గతేడాది జరిగిన చలి ఉత్సవంలో బొర్రాగుహల నుంచి అరకులోయ వరకు నిర్వహించిన సైక్లింగ్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచిన అరకులోయ మండలం దొండపాడుకు చెందిన గిరిజన యువకుడు పిట్టలి అజయ్.. తండ్రితో కలిసి సోమవారం కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. మరింత మెరుగ్గా రాణించాలని ఆకాంక్షిస్తూ ఆర్థిక సాయం అందించారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్న అజయ్‌ను జిల్లా సైక్లింగ్ బ్రాండ్ అంబాసిడర్‌గా నియమిస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అజయ్ తండ్రికి ఆర్థిక సాయం అందజేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్

విశాఖ నగరానికి సోమవారం వచ్చిన సినీ నటి కీర్తిసురేశ్ సందడి చేశారు. 'హాయ్' అంటూ అభిమానులను ఉత్సాహపరిచారు.
–న్యూస్‌టుడే, విశాఖపట్నం

కాలమేదైనా కష్టం కామన్

ముంచంగిపుట్టు మండలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా చలి తీవ్రత పెరిగింది. వణికించే చలిలోనూ తాగునీటికి ప్రజలు అవస్థలు పడుతున్నారు. నందిమెట్ట, సరియాపల్లి, సంతవీధి, కొత్తులబయలు గ్రామాల్లో మహిళలు మైళ్ల దూరం వెళ్లి బిందెల్లో ఊట నీటిని సేకరించి దట్టంగా కురుస్తున్న పొగమంచులో మోసుకొస్తున్నారు. కాలమేదైనా నీటి కష్టాలు తప్పవని వాపోతున్నారు. జల్‌జీవన్ మిషన్ పనులు పూర్తి చేసి.. తాగునీటి ఇక్కట్లు తొలగించాలని కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, ముంచంగిపుట్టు

మంచులో నెత్తిన నీటి పాత్రలతో వస్తున్న మహిళలు

ఇసుక దందా.. ఆగేదుందా!

గోస్తనీలో రాత్రింబవళ్లు తవ్వకాలు

ఈనాడు డిజిటల్, పాడేరు

జిల్లాలో గోస్తనీ నదిని ఆనుకుని ఉన్న పలు ప్రాంతాల్లో ఇసుక దందా యథేచ్ఛగా సాగుతోంది. మొంథా తుపాన్ ప్రభావంతో అనంతగిరి మండలంలోని పలు గ్రామాల పరిధిలోకి ఇసుక భారీగా కొట్టుకొచ్చింది. అక్రమార్కుల కళ్లు ఇసుక మేటలపై పడ్డాయి. రూ. లక్షల విలువ చేసే ఇసుకను తవ్వేందుకు పొక్లెయిన్లను తీసుకొచ్చారు. పగలు, రాత్రి తేడాలేకుండా యంత్రాలతో తవ్వేస్తూ.. ట్రాక్టర్లు, లారీల్లో తరలిస్తున్నారు. పగలు సమీపంలోని తోటల్లో నిల్వ చేస్తూ.. రాత్రి వేళల్లో మైదాన ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమార్కులు బరితెగిస్తున్నా.. మైనింగ్, రెవెన్యూ అధికారులు ఇటుగా కన్నెత్తి చూడటం లేదు.

■ అనంతగిరి మండలంలోని సీతంపేట, కాశీపట్నం, సారావాణిపాలెం, మంగారమ్మ పేట సమీపంలోని గోస్తనీ నదిలో ఇసుక మేటలున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు యంత్రాలతో తవ్వకాలు చేస్తున్నారు. ఎన్.ఆర్‌పురం నుంచి సారవాణిపాలెం వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఇసుక నిల్వలు పెడుతున్నారు. ఈ మార్గంలో రాకపోకలు సాగించేందుకు ఇక్కట్లు తప్పడం లేదు. ఈ విషయమై గిరిజన నాయకులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా ఒక్కరూ స్పందించకపోవడం గమనార్హం.

రోడ్డుకు అడ్డంగా వేసిన ఇసుక నిల్వలు

■ గోస్తనీ నదిలో ప్రస్తుతం వరద ప్రవాహం అంతంత మాత్రంగానే ఉంది. దీంతో ఇసుక తవ్వకాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. ఇక్కడి నుంచి ట్రాక్టర్లపై ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఎస్.కోటకు ట్రాక్టర్ ఇసుక రవాణాకు రూ.3 నుంచి రూ.4 వేలు వసూలు చేస్తున్నారు. దూరాన్ని బట్టి ధర పెంచుతున్నారు. ఎక్కువ ట్రిప్పులు వేయాలన్న ఆశతో.. డ్రైవర్లు వేగంగా వాహనాలను నడుపుతుండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. అనంతగిరి మండల కేంద్రానికి కూతవేటు దూరంలోనే ఇసుక దందా సాగుతున్నా అడ్డుకునేందుకు అధికారులు చర్యలు చేపట్టకపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

వీఆర్వోలకు ఆదేశాలిచ్చాం: అనుమతులు లేకుండా నదీ గర్భంలో తవ్వకాలు చేయడం నేరం. గోస్తనీ నది పరివాహక గ్రామాల వీఆర్వోలకు ఇసుక తవ్వకాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సూచించాం. తవ్వకాలు చేసినా, నిల్వ చేసినా, రవాణా చేసినా బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు వాహనాలను సీజ్ చేస్తాం.
– వీరభద్రాచారి, తహసీల్దారు

మందుబిళ్ల.. మంచిదా.. కాదా! క్యూఆర్ కోడ్‌తో తనిఖీ

పాడేరు, న్యూస్‌టుడే

ఔషధ దుకాణాలకు వెళ్లి పారాసిటమాల్ మాత్రలు ఇవ్వమని అడిగితే నచ్చినవి చేతిలో పెట్టి పంపుతారు కొందరు దుకాణదారులు. అవి నకిలీనా.. కాదా.. అన్నది క్యూఆర్ కోడ్‌తో సులువుగా తెలుసుకోవచ్చు. అల్లూరి జిల్లాలో 200 వరకు మందుల దుకాణాలున్నాయి. ఏటా నకిలీ, కాలం చెల్లిన మందులను ఔషధ నియంత్రణ అధికారులు తనిఖీల్లో గుర్తిస్తున్నారు. ఇలాంటి వాటికి చెక్ పెట్టేందుకు కొత్త విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. మందుల అట్టలపై వివరాలతోపాటు క్యూఆర్ కోడ్‌ను ముద్రించేలా ఆదేశాలు ఇవ్వడంతో ఫార్మా కంపెనీలన్నీ ఈ విధానాన్ని అనుసరిస్తున్నాయి. మందుల స్ట్రిప్‌లపై క్యూఆర్ కోడ్‌లు ముద్రిస్తున్నాయి.

★ ఔషధాలు ప్యాక్ చేసే సీసాలు, ట్యూబ్‌లపైనా కోడ్ ముద్రించేలా చర్యలు తీసుకున్నారు. రూ.100 కంటే ఎక్కువ విలువైన వాటిపై క్యూఆర్ కోడ్ ఉంటుందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం ప్రముఖ కంపెనీలే ఈ వివరాలు ముద్రిస్తున్నాయి. విడతల వారీగా మిగిలిన కంపెనీలు అమల్లోకి తీసుకురానున్నాయి.

★ ప్రజలు విరివిగా వినియోగించే మందులపైనే క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తున్నారు. బీపీ, యాంటీబయాటిక్స్, పెయిన్‌కిల్లర్స్, విటమిన్ ఔషధాలను తయారుచేసే కంపెనీలు క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తుండంతో ప్రజలకు మేలు జరుగుతుందని ఔషధ నియంత్రణ ఇన్‌స్పెక్టర్ కళ్యాణి తెలిపారు. జ్వరం, అల్సర్లు, చక్కెర, బీపీ.. ఇలా అన్ని మందులపైనా కోడ్ ఉంటుందన్నారు.

స్కాన్ చేస్తే..

సంబంధిత మందు దేనికి పనిచేస్తుందో తెలుస్తుంది. ఏ మోతాదులో ఏఏ పదార్థాలు వినియోగించారో ఉంటుంది. ఎక్కడ తయారు చేశారో ప్రాంతం పేరు ఉంటుంది. ఏ ఉపశమనం కోసం వినియోగిస్తారో వివరాలు తెలుస్తాయి. ఎలా.. ఎంత మోతాదులో వినియోగించాలన్న సమాచారం ఉంటుంది. ఎటువంటి రుగ్మతలు ఉన్నవారు వాటిని వినియోగించకూడదనే జాగ్రత్తలు పొందుపరుస్తున్నారు.

అయిదు కి.మీ.లు.. అవస్థల ప్రయాణం

పెదబయలు, ముంచంగిపుట్టు మండలాల్లోని పర్యాటక ప్రాంతాల సందర్శనకు వచ్చే వారికి ఆ ఐదు కిలోమీటర్ల దూరం చుక్కలు చూపుతోంది. ఆ ఐదు కిలోమీటర్ల ప్రయాణం ఇబ్బందులు పడ్డ వస్తే.. ఈ రహదారి పరీక్ష పెడుతోంది. పాడేరు నుంచి పెదబయలు, ముంచంగిపుట్టు మండలాలకు వెళ్లే మార్గంలో బంగారుమెట్ట, పనెడ, ముసిరిపుట్టు, రోగులపేట, చిట్రాయిపుట్టు, సంపంగిపుట్టు గ్రామాల కలుపుతూ ఐదు కిలోమీటర్ల దూరం సింగిల్ రోడ్డు ఉంది. అంచులు రెండు అడుగుల వరకు దెబ్బతిన్నాయి. ఎదురెదురుగా వాహనాలు వస్తే తప్పుకోవడం కష్టమవుతోంది. స్థానికులతోపాటు తూర్పు, దుమురు జలపాతాల సందర్శనకు వచ్చే ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. గతంలో ఆర్‌అండ్‌బీ అధికారులు ముంచంగిపుట్టు నుంచి సంపంగిపుట్టు వరకు, పాడేరు నుంచి బంగారుమెట్ట వరకు రహదారిని విస్తరించారు. ఈ ఐదు కిలోమీటర్ల దూరాన్ని అభివృద్ధి చేయకుండా వదిలేశారు. ఈ రహదారిని విస్తరిస్తే రాకపోకలు సాగించేదుకు ఇబ్బందులు తొలగుతాయని స్థానికులు చెబుతున్నారు.
– న్యూస్‌టుడే, ముంచంగిపుట్టు గ్రామీణం

అంచులు కోతకు గురై అధ్వానంగా రోడ్డు

అందం.. ఆరోగ్యం.. ఆహ్లాదం

దూరప్రాంతాల నుంచి మన్యం సందర్శనకు వచ్చే పర్యాటకులకు పచ్చని గిరులు ఆహ్లాదం పంచుతున్నాయి. ఏటా సీజన్‌లో లంబసింగి, తాజంగి, చెరువులవేనం తదితర ప్రాంతాలకు పర్యాటకులు అధికంగా వస్తున్నారు. వీరిని ఆకట్టుకునేందుకు స్థానికంగా స్ట్రాబెరీ, డ్రాగన్ ఫ్రూట్, అవకాడో వంటి ఆరోగ్యాన్నిచ్చే పండ్ల తోటలతోపాటు ఆహ్లాదాన్ని పంచే బంతి, చామంతి, చైనాఆస్టర్ వంటి పూలతోటలు స్వాగతం పలుకుతున్నాయి. పర్యాటకులు ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ ఆరోగ్యాన్నిచ్చే ఫలాలను కొనుగోలు చేస్తున్నారు. వివిధ రంగుల్లో ఆకట్టుకునే పూలతోటల్లో ఫొటోలు దిగుతూ జ్ఞాపకాలను పదిలం చేసుకుంటున్నారు. – న్యూస్‌టుడే, చింతపల్లి

అడవి బిడ్డలకు అండగా..

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: మారుమూల ప్రాంతాల్లో దశాబ్దాలుగా కొండపోడు వ్యవసాయం చేసుకుంటూ.. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న పీవీటీజీ గ్రామాల బాగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రీకారం చుట్టాయి. విజన్-2030 పేరిట ప్రత్యేక ప్రణాళిక రూపొందించి ముందుకు సాగుతున్నాయి. ఆదివాసీ గిరిజనుల సొంతింటి కల సాకారం చేసుకునేలా కేంద్రం పీఎం జన్ మన్ పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రస్తుతం పీవీటీజీ గ్రామాల్లో గృహ నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం.. ఆదివాసీ లబ్ధిదారులకు అదనంగా రూ.1 లక్ష చెల్లిస్తామని హామీ ఇచ్చింది. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన, అడవితల్లి బాటతో శాశ్వత రహదారుల నిర్మాణాలు జరుగుతున్నాయి. గ్రామాల్లో అభివృద్ధి పనులు ఊపందుకోవడంతో ఆదివాసీ గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శులతోపాటు మండల అధికారులు సమన్వయంతో ఆదివాసీ సేవా కేంద్రాల పేరిట కమిటీలు ఏర్పాటు చేసినట్లు సాగరివలస వార్డు సభ్యురాలు కొర్రా దొన్ను తెలిపారు.

సాగరివలసలో సేవా కేంద్రం

ముంపులో కర్షకుల కష్టం

బ్యాక్ వాటర్‌తో మునిగిన పంటలు

కూనవరం, న్యూస్‌టుడే

ఏటా ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోతున్న రైతన్నలకు కన్నీరే మిగులుతోంది. ఆరుగాలం చెమటోడ్చి పంటలు పండిస్తే.. గిట్టుబాటు ధరలు లేక ఒకసారి, దిగుబడులు ఆశాజనకంగా లేక మరోసారి, తెగుళ్లు ఆశించి ఇంకోసారి నష్టాలనే మూటగట్టుకోవాల్సి వస్తోంది. ఈ ఏడాదైనా కలిసి వస్తుందేమో అన్న ఆశతో సాగు చేసిన పోలవరం ముంపు మండలాల రైతులకు కొత్త కష్టం ఎదురైంది. పోలవరం ఆనకట్ట నిర్మాణంతో బ్యాక్ వాటర్ ప్రభావం రైతులపై తీవ్రంగా పడుతోంది. ఐదు రోజులుగా గోదావరి, శబరి నదుల్లో నీటి మటం పెరుగుతుండటంతో పంట పొలాలన్నీ ముంపునకు గురయ్యాయి.

■ ఈ ఏడాది తుపాన్లు, వరదల కారణంగా పంటల సాగు రెండు నెలల ఆలస్యంగా మొదలైంది. అదును దాటుతోందని తెలిసినా ధైర్యం చేసి విత్తనం వేసిన రైతులకు పోలవరం బ్యాక్ వాటర్ రూపంలో చేదు అనుభవం ఎదురైంది. ముంపు మండలాలైన కూనవరం, వరరామచంద్రాపురం, చింతూరు, ఎటపాక మండలాల్లో రబీలో వాణిజ్య పంటల సాగు ఎక్కువగా జరుగుతుంది. మిర్చి, లంక పొగాకు, మొక్కజొన్న పంటలను ఎక్కువగా సాగు చేస్తుంటారు. సెప్టెంబర్ నెలాఖరు నుంచి పంటల సాగు మొదలవుతుంది.

కొండ్రాజుపేట వద్ద నీట మునిగిన మిరప తోట

■ శబరి నదిలోకి వెళ్లే కాలువ నుంచి పెరిగిన వరద పొలాల్లోకి చేరింది. ఇక్కడ రైతు పోలిన రామారావుకు చెందిన మూడు ఎకరాల మిరప తోట ముంపులో చిక్కుకుంది. మరో రైతు పెంట రాముడుకు చెందిన ఎకరం మిరప, పుట్టి వెంకట్రావుకు చెందిన రెండు ఎకరాల లంకపొగాకు తోటలు నీట మునిగాయి. సుమారు 15 మంది రైతులకు చెందిన 50 ఎకరాల్లో పంటలు వరదల్లో చిక్కుకున్నాయి. వరద తగ్గినా మరోసారి విత్తం వేసేందుకు కాలం సరిపోదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

■ పోలవరం ఆనకట్ట బ్యాక్ వాటర్ ప్రభావంతో గోదావరి, శబరి పంట పొలాలను ముంపునకు గురిచేస్తున్నాయి. ఫలితంగా అక్టోబర్ నెలాఖరు వరకు సాగుదారులు ఎదురు చూడాల్సి వస్తోంది. ఈ ఏడాది తుపాన్ల కారణంగా నవంబరు నెలాఖరు వరకు వరదలు పంట పొలాలను వీడలేదు. దీంతో సాగు ఆలస్యంగా మొదలైంది. పెట్టుబడులు వస్తాయా?, రావా? అన్న సందేహంలో సాగు చేసిన రైతులకు పోలవరం బ్యాక్ వాటర్ శాపంగా మారింది. రెండు నదుల్లో నీటి మట్టాలు క్రమంగా పెరగడంతో కొండ్రాజు పేట వద్ద శబరి నదికి సమీపంలోని పొలాలన్నీ నీట మునిగాయి.

పల్లె రహదారులకు కొత్తరూపు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో అత్యంత దారుణంగా ఉన్న రహదారుల రూపురేఖలను మార్చేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. మొదటి ప్రాధాన్యంగా జిల్లాకు ఎనిమిది రహదారులను గుర్తించి రూ. 35.52 కోట్ల నిధులను సాస్కీ (స్పెషల్ క్యాపిటల్ అసిస్టెన్స్ ఫర్ స్టేట్స్) పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో నిర్మాణం మధ్యలో ఆగిపోయిన, దుర్భరంగా ఉన్న రహదారులకు మంచి రోజులు రానున్నాయి. జిల్లావ్యాప్తంగా ఈ పథకం ద్వారా 66.53 కిలోమీటర్ల మేర రోడ్లు అభివృద్ధి చేయనున్నారు.

● అరకులోయ మండలం దోడిపుట్టు నుంచి పనస వరకూ సుమారుగా 6.06 కి.మీ. మేర శిథిలమైన మార్గాన్ని బాగుచేస్తారు. ● హుకుంపేట మండలం పీఏఆర్‌బీ రోడ్డు నుంచి పాము రాయి వరకూ 17.19 కిలోమీటర్లు, పాడేరు మండలం పి.కోడాపల్లి నుంచి దుమ్మాపుట్టు వరకూ 4.40 కి.మీ. మేర రహదారులు నిర్మిస్తారు. ● గూడెం కొత్తవీధి మండలం అసరాడ నుంచి దేవరాపల్లి వరకు 4.39 కి.మీ., చింతపల్లి మండలం లోతుగెడ్డ నుంచి కోరుకొండ వరకు 17.25 కి.మీ. రోడ్ల నిర్మాణానికి మోక్షం కలగనుంది.

● ఎటపాక మండలం మాధవరావుపేట నుంచి జి.దేవరాపల్లి వరకూ 10.32 కి.మీ., దేవీపట్నం మండలం పరిధిలో ఇందుకూరు నుంచి కొత్తవీధి వరకూ 4 కి.మీ., అడ్డతీగల మండలం దన్యంపాలెం నుంచి మెట్లపాలెం వరకూ 2.88 కి.మీ. రహదారులు నిర్మించేలా ప్రతిపాదించారు.

దుమ్మాపుట్టు - పి.కోడాపల్లి రహదారి

వంద గ్రామాల కల...: పాడేరు మండలం దుమ్మాపుట్టు నుంచి పెదబయలు మండల సరిహద్దు గ్రామమైన పి.కోడాపల్లి వరకూ ఉన్న సుమారు 4.40 కి.మీ. రహదారి దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోలేదు. పాడేరు, పెదబయలు, ముంచంగిపుట్టు సరిహద్దు మండలాలను కలుపుతూ ఈ మార్గం విస్తరించి ఉంది. ఈ మార్గంమీదుగా గుత్తులపుట్టు పంచాయతీ నుంచి కోడాపల్లి-కిముడుపల్లి-గోమంగి నుంచి ముంచంగిపుట్టు మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే అవకాశముంది. దశాబ్దం కిందట పంచాయతీరాజ్ నిధులతో తారురోడ్డు నిర్మించారు. కాలక్రమంలో అదికాస్తా శిథిలం కావడంతో ఆయా ప్రాంతాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించిన ఉన్నతాధికారులు అక్కడక్కడ మరమ్మతులు చేపట్టినా ఇబ్బందులు తప్పలేదు. సుమారు 15 పంచాయతీల పరిధిలో వందకు పైగా గ్రామాల ప్రజలు వారపు సంతలకు, మండల కేంద్రాలకు వివిధ కార్యాలయ పనులకు రావాలన్నా ప్రైవేటు వాహనాలపై పడుతూ, లేస్తూ రావాల్సి వస్తోంది.

మీ పల్లె ప్రగతి.. మీకు తెలుసా?

గ్రామ స్వరాజ్ యాప్‌లో అన్ని వివరాలు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: పల్లె సీమలు ప్రగతి పట్టుగొమ్మలు. గ్రామాలు బాగుంటేనే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుంది. మీ ఊరికి ప్రభుత్వం ఎన్ని నిధులిచ్చింది. ఆ నిధులతో ఏ పనులు చేశారు. దేనికి ఎంత ఖర్చు చేశారో మీకు తెలుసా? నిజానికి ఈ వివరాలు తెలుసుకోవాలనే ప్రయత్నం చేసినా.. ఎవరూ చెప్పరు. అలాగని నిరాశ చెందాల్సిన పని లేదు. చరవాణి ద్వారా మీ గ్రామ ఆర్థిక పరిస్థితి.. ప్రగతి వివరాలు తెలుసుకోవచ్చు. అదేలాగో ఓ లుక్కేయండి.

జిల్లాలో ఇలా..

మండలాలు	: 22
పంచాయతీలు	: 430
నివాసాలు	: 3,18,356
జనాభా	: 6,04,047

జనాభా ప్రాతిపదికన..: ★ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాల్లో అభివృద్ధి, ప్రగతి కార్యక్రమాలను నిర్వహించడానికి ఏటా నిధులు కేటాయిస్తాయి. పంచాయతీలో జనాభా ప్రాతిపదికన తలసరి లెక్కించి విడుదల చేస్తారు. ఈ మొత్తంతో ప్రజల అవసరాలు తీర్చేలా పనులు చేపట్టడం పంచాయతీ పాలకుల బాధ్యత. తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుద్దీపాలకు ఖర్చు చేస్తుంటారు.

వివరాలన్నీ ఒకే యాప్‌లో

★ ఊరి సమాచారం ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు 2020లో కేంద్ర ప్రభుత్వం 'గ్రామ స్వరాజ్య' యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్లే స్టోర్ నుంచి ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. రాష్ట్రం, జిల్లా, మండలం, పంచాయతీలను వరుసగా ఎంచుకోవాలి. అనంతరం 'అప్రూవ్డ్ యాక్టివిటీస్'పై క్లిక్ చేస్తే పంచాయతీల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, ఇతర పనులకు ఎంతెంత వెచ్చించారో తెలుసుకోవచ్చు.

★ కొన్ని సందర్భాల్లో యాప్‌లోనూ సమాచారం ఉండకపోవచ్చు. అప్పుడు వెనక్కివచ్చి, ఫైనాన్షియల్ ప్రోగ్రెస్‌ను తెరవాలి. ఇందులో ఆర్థిక సంవత్సరాన్ని ఎంపిక చేసుకుంటే పంచాయతీకి ఎన్ని నిధులు వచ్చాయి? ఎంత ఖర్చు అయింది. ఏ పనులకు ఎంతెంత ఖర్చు చేశారనే సమాచారం తెలుస్తుంది.

సీఎం దృష్టికి అంగన్‌వాడీల సమస్యలు తీసుకెళ్తా

రంపచోడవరం, న్యూస్‌టుడే: మన్యంలో పనిచేస్తున్న అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి పేర్కొన్నారు. రంపచోడవరం డివిజన్‌లో 91 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన కేంద్రాలుగా మార్పు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయా కేంద్రాల్లో పనిచేస్తున్నవారందరికీ పదోన్నతి కల్పించారు. స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో సోమవారం వీరందరికీ ఎమ్మెల్యేతోపాటు ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్ చేతులమీదుగా పదోన్నతి పత్రాలు అందజేశారు. రంపచోడవరం డివిజన్‌లో 582 మంది, చింతూరు డివిజన్‌లో 432 మంది అంగన్‌వాడీలకు 5జీ చరవాణులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సిబ్బంది వేతనాల పెంపుతోపాటు కొత్తగా భవనాలను మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి విన్నవిస్తామని పేర్కొన్నారు. సీడీపీవోలు ఉమ, క్రాంతికుమారి, సుజాత, సుచరిత, ఆదిలక్ష్మి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి నియామక పత్రాలు అందుకున్న వారితో ఎమ్మెల్యే శిరీషాదేవి, ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్

స్వల్పంగా పెరిగిన ఉష్ణోగ్రతలు

చింతపల్లి, న్యూస్‌టుడే: మన్యం వ్యాప్తంగా కొద్ది రోజులుగా అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా.. సోమవారం స్వల్పమార్పులు చోటుచేసుకున్నాయి. ముంచంగిపుట్టులో సోమవారం 7.3 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ అప్పలస్వామి తెలిపారు. అరకులోయలో 8.9, జి.మాడుగులలో 9.2, పెదబయలులో 9.6, హుకుంపేటలో 9.9, చింతపల్లిలో 10, డుంబ్రిగుడలో 10.3, పాడేరులో 10.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని చెప్పారు.

రంగురాళ్ల తవ్వకాల అడ్డగింత

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: సిగినాపల్లి కొండపై రంగురాళ్ల తవ్వకాలను గిరిజనులు అడ్డుకున్నారు. నాలుగు నెలల కిందట చింతపల్లి, నర్సీపట్నం, తుని ప్రాంతాలకు చెందిన వ్యాపారులు తవ్వకాలకు యత్నించారు. ఈ విషయం తెలుసుకున్న అటవీ శాఖ, పోలీసు అధికారులు ఈ క్వారీని సిమెంట్ కాంక్రీట్‌తో మూసివేయించి బేస్ క్యాంప్ ఏర్పాటు చేశారు. సిబ్బందిని కాపలా ఉంచారు. అయినా కొందరు వ్యాపారులు తవ్వకాలు చేపట్టారు. రెండు రోజులుగా తవ్వకాలు జరుగుతున్నట్లు తెలుసుకున్న తొమ్మిది గ్రామాలకు చెందిన గిరిజనులు ఆదివారం అర్ధరాత్రి కొండపైకి చేరుకుని అడ్డుకున్నారు. బేస్ క్యాంపు ఉన్నా.. సిబ్బంది గస్తీ కాస్తున్నా తవ్వకాలు జరుగుతున్నాయంటే అటవీ అధికారుల ప్రమేయం ఉందని గిరిజనులు ఆరోపిస్తున్నారు. అధికారులు, వ్యాపారులు కుమ్మక్కై తవ్వకాలు చేపడుతూ, గిరిజనులపై కేసులు నమోదు చేస్తున్నారన్నారు.

మరిచిపోతే అదనపు వాతే!

చింతపల్లి గ్రామీణం, పెదబయలు, న్యూస్‌టుడే: నెలవారీ బిల్లులో భాగంగా నిర్ణీత తేదీన విద్యుత్తు మీటరు నుంచి రీడింగ్ తీసి బిల్లు ఇస్తుంటారు. వినియోగానికి సంబంధించిన యూనిట్లు, అందుకయ్యే బిల్లు, రకరకాల ఛార్జీలు కలిపి బిల్లు మొత్తం ఉంటుంది. చెల్లింపు గడువూ ఉంటుంది. ఆలస్యం చేస్తే తెలియకుండానే జేబుకు చిల్లు పడుతుంది మరి. ● బిల్లుపై ఉన్న తేదీలోపు అంటే చేతికందిన నాటి నుంచి 15 రోజుల్లోపు చెల్లించాల్సి ఉంటుంది. ఆలస్యం చేస్తే మరో 15 రోజుల వరకు అవకాశం ఉంటుంది. అయితే ఈ 15 రోజులకు సర్ ఛార్జ్ వేస్తారు. దీంతో బిల్లు ఇచ్చిన రోజు నుంచి ఒక 15 రోజులు, ఆ తర్వాత మరో 15 రోజులు కలిపి 30 రోజులవుతుంది. ఈ గడువు మించగానే సర్వీసు కట్ చేస్తారు. బిల్లు చెల్లించగానే తిరిగి (రీ కనెక్షన్) సర్వీసు ఇచ్చేందుకు రూ.100 బిల్లులోనే కలిపి వేస్తారు. వాస్తవానికి సర్వీసు కట్ చేసినా.. చేయకపోయినా రూ.100 అదనంగా చెల్లించాలి. ఇది గృహ సర్వీసుకు వర్తిస్తుంది. వాణిజ్య, పరిశ్రమలకు మరింత పెరుగుతాయి.

కలిసి కదిలి.. సమస్యకు పరిష్కారం

బూదరాళ్ల పంచాయతీ బి.సింగవరం గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోవడంతో అక్కడి గిరిజనులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఉన్న దారంతా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కోతకు గురవడంతో బైక్‌లు సైతం వెళ్లలేని పరిస్థితి నెలకొంది. దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధులకు తెలిపినా ఫలితం లేకపోయింది. ఈ నేపథ్యంలో వారంతా చేయి చేయి కలిపి సోమవారం సుమారు రెండున్నర కిలోమీటర్ల మేర మట్టి రోడ్డు వేసుకున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు దృష్టిసారించి తమ గ్రామం నుంచి పంచాయతీ కేంద్రానికి శాశ్వత రహదారి నిర్మించాలని వారంతా కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, కొయ్యూరు

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

(c) eenadu

బ్యాటు.. బంతి.. బైక్‌లు

- ఈ నెల 20న టోర్నీ ప్రారంభం
- ఈఎస్ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

ఈనాడు క్రికెట్‌కు రంగం సిద్ధం

ఈనాడు – హైదరాబాద్

కళాశాలల ఆటగాళ్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ టోర్నీ రానే వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కళాశాలల జట్లు బరిలో దిగే ఈఎస్ఎల్ క్రికెట్ కప్ 15వ సీజన్‌కు ఈ నెల 20న తెరలేవనుంది. బీసీసీఐ సీనియర్ సెలెక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో ఈఎస్ఎల్ కప్‌ను ఆవిష్కరించనున్నారు. టోర్నీలో బ్యాటు, బంతితో అసాధారణ ప్రతిభ కనబరిచే క్రికెటర్లకు బైకులు బహుమతులుగా దక్కనున్నాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'లుగా నిలిచే ఆటగాళ్లకు చెరో బైక్ లభించనుంది. ఈఎస్ఎల్ సీజన్-15ను ప్రకటించగానే అద్భుత స్పందన లభించింది. తెలుగు రాష్ట్రాల కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఈనాడు క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాయి. గత నెల 14న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచాయి. సోమవారం దరఖాస్తులకు తుది గడువు కాగా.. సుమారు 1000 జట్లు ఎంట్రీలు నమోదు చేసుకున్నాయి. మొదట తెలుగు రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం ప్రాంతీయ స్థాయి టోర్నీ జరుగుతుంది. ప్రాంతీయ విజేతలు అంతర్ రాష్ట్ర స్థాయి లీగ్‌లో తలపడతాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు గ్రాండ్ ఫైనల్లో పోటీపడతాయి. విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు, ప్రతిభావంతులకు బైకులతో పాటు ఆకర్షణీయమైన బహుమతులు లభించనున్నాయి.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL UNIVERSITY (Deemed to be University)
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
District Sponsor: తిరుమల విద్యాసంస్థలు
Digital Partner: ఈనాడు.net
TV Partner: ETV Bharat, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

జాతీయస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: జాతీయస్థాయి కరాటే పోటీల్లో గిరిపుత్రులు సత్తాచాటారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో జరిగిన అంబేడ్కర్ మెమోరియల్ జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ముంచంగిపుట్టు మండలం ఏనుగురాయి పంచాయతీ బొండాపుట్టు గ్రామానికి చెందిన ఆర్ సూర్యప్రకాష్ 55 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించాడని కరాటే మాస్టర్ సురేష్ తెలిపారు. పెదబయలు మండలం జామిగుడ గ్రామానికి చెందిన సతీష్‌కుమార్ 35 కిలోల విభాగంలో వెండి, బంగారు పతకాలు సాధించాడు. ముంచంగిపుట్టులోని గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న సతీష్‌కుమార్‌ను ఉపాధ్యాయులు, గ్రామస్థులు అభినందించారు. పాడేరుకు చెందిన బాలుడు సల్లంగి వెంకటప్రసాద్ 55 కిలోల బ్రౌన్‌బెల్ట్ విభాగంలో బంగారుపతకాలు సాధించాడని సురేష్ పేర్కొన్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పెద్దబొడ్డేపల్లి సెయింట్ థెరిస్సా ఆర్‌సీఎం హైస్కూల్ 1980-80 బ్యాచ్, నర్సీపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల 1981- 83 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఈ నెల 14, 15 తేదీల్లో లంబసింగి హ్యాపీ వ్యాలీ రిసార్ట్‌లో 'ఫ్రెండ్స్ ఫరెవర్' పేరిట ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుమారు 70 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. బుల్లి శంకర్రావు, గోపీనాథ్, నాగేశ్వరరావు, సత్యనారాయణ, క్రిస్టఫర్, సంజీవ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లంబసింగిలో కలిసిన పూర్వ విద్యార్థులు

పంట మార్పిడికి ప్రోత్సాహం

చింతపల్లి, న్యూస్‌టుడే: గిరిజన రైతులు ఏడాది పొడవునా లాభదాయక పంటలు పండించడం ద్వారా వృద్ధిరేటు సాధించేలా ప్రణాళికలు అమలు చేయాలని చింతపల్లి వ్యవసాయ శాఖ ఏడీ తిరుమలరావు అన్నారు. చింతపల్లి అగ్రిల్యాబ్‌లో సోమవారం చింతపల్లి, గూడెంకొత్తవీధి మండలాల వ్యవసాయాధికారులు, రైతు సేవా కేంద్రాల సిబ్బందితో సమావేశమయ్యారు. ఏడాదిలోని మూడు సీజన్లు కలిపి రైతులు 17.5 శాతం వృద్ధి రేటు సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. పంట మార్పిడి విధానాలను రైతులు ఆచరించేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. చింతపల్లి సబ్ డివిజన్ పరిధిలో రబీలో వేరుసెనగ, అపరాల పంటలు వెయ్యి ఎకరాల్లో అదనంగా సాగులోకి తీసుకొచ్చినట్లు ఏడీ తెలిపారు. ఏవోలు మధుసూదనరావు, గిరిబాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏడీ తిరుమలరావు, ఏవోలు మధుసూదనరావు, గిరిబాబు

విధుల్లో నిర్లక్ష్యం తగదు

పెదబయలు, న్యూస్‌టుడే: రోగులపట్ల వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఎంపీడీవో శ్యాంసుందర్‌రావు అన్నారు. సోమవారం పెదబయలు పీహెచ్‌సీలో ఓ రోగికి సేవలందించడంలో నిర్లక్ష్యం కనబరచడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సీతగుంటకు చెందిన గూబరి లింగమ్మ సోమవారం మధ్యాహ్నం సంతకు వెళ్తుండగా.. పశువుల గుంపు తోయడంతో ఆమె కింద పడి గాయాలపాలైంది. ఆమెని స్థానిక పీహెచ్‌సీకి తరలించగా.. ఇది భోజన సమయమని, కాసేపు ఆగితే వైద్యం చేస్తామని వైద్యురాలు సత్యశ్రీ చెప్పడంతో బాధితులు స్థానిక సర్పంచి, ఎంపీటీసీ సభ్యుని దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే వారు ఎంపీడీవోకు సమాచారం అందించగా.. ఆయన అక్కడకు వచ్చి పరిశీలించారు. ఇటువంటివి పునరావృతం కాకూడదని హెచ్చరించారు. ఎంపీటీసీ సభ్యుడు బొంజుబాబు తదితరులు పాల్గొన్నారు.

వైద్యాధికారిణితో మాట్లాడుతున్న ఎంపీడీవో

అనంతగిరి ఎంపీపీ తొలగింపు

అనంతగిరి, న్యూస్‌టుడే: అనంతగిరి ఎంపీపీ శెట్టి నీలవేణిని పదవి నుంచి తొలగిస్తూ పంచాయతీరాజ్‌శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎంపీపీపై అవిశ్వాసాన్ని కోరుతూ 11 మంది ఎంపీటీసీ సభ్యులు గతంలో కలెక్టర్‌ను కలిశారు. ఈ క్రమంలో అక్టోబర్ 30వ తేదీన ఆర్డీఓ లోకేశ్వరరావు అనంతగిరిలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 11 మంది ఎంపీటీసీ సభ్యులు ఆమెకు వ్యతిరేకంగా ఓటు వేయడంతో అవిశ్వాసం నెగ్గింది. సోమవారం ఆమెను పదవి నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. తొలగింపు తక్షణమే అమల్లోకి వస్తుందని అందులో పేర్కొన్నారు.

ఆధార్ నవీకరణ తప్పనిసరి

ఎటపాక, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల లబ్ధిదారులందరికీ ఆధార్ నవీకరణ తప్పనిసరని ఎటపాక ఐసీడీఎస్ సీడీపీఓ అరుణ అన్నారు. విస్సాపురం, లక్ష్మీపురం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం ఆధార్ శిబిరాలు ఏర్పాటు చేశారు. వీటిని సీడీపీఓ పరిశీలించారు. ఆధార్ ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్త రాణి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

విస్సాపురంలో ఆధార్ శిబిరాన్ని పరిశీలిస్తున్న సీడీపీఓ అరుణ, సిబ్బంది

గంజాయి నివారణకు మండలస్థాయి కమిటీలు

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లాలో గంజాయి నిర్మూలనకు మండలస్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో గంజాయి నిర్మూలనపై వివిధ శాఖల అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయి రవాణా చేయడం చాలా కష్టం అనే పరిస్థితిని తీసుకురావాలని పేర్కొన్నారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ.. గంజాయి సాగు, రవాణా చేసిన వారితోపాటు బంధువులపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. ఇతర రాష్ట్రం నుంచి వచ్చిన స్మగ్లర్లకు ఆశ్రయం కల్పించడం నేరమన్నారు. ఈగల్ క్లబ్ గోడపత్రాలు ఆవిష్కరించారు. జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.నంద్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ మాతునాయుడు, డీఎఓ బీమారావు, డీఈఓ రామకృష్ణారావు, డీడీ పరిమళ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కర్ణ పాల్గొన్నారు.

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ, అధికారులు

మహనీయుడు పొట్టి శ్రీరాములు

పాడేరు, న్యూస్‌టుడే: ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు మహనీయుడని కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ అమిత్ బర్దార్ పేర్కొన్నారు. కలెక్టరేట్ వద్ద సోమవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. డీఆర్ఓ అంబేడ్కర్, ఇన్‌ఛార్జి ఆర్డీఓ లోకేశ్వరరావు, కలెక్టరేట్ ఏఓ ప్రసాద్‌రావు పాల్గొన్నారు.

రైతేరాజు

అందుబాటులో.. ఆధునిక యంత్రాలు

పెరిగిన రంగు, మధ్య రకం ధరలు

రకం	గత వారం	ఈ వారం
రంగులు	3,765	3,845
మధ్య	3,355	3,610
నాసి	3,290	3,215

అనకాపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి మార్కెట్‌లో వారం రోజులుగా రంగు, మధ్య రకం బెల్లం ధరలు పెరిగాయి. రంగులు వంద కేజీలకు రూ. 80, మధ్య రకాలు రూ. 255 పెరిగాయి. నాసి రకాలు రూ. 75 ధరలు తగ్గాయి.

మునగపాకలో యంత్రంతో గాదిపోత

అనకాపల్లి, న్యూస్‌టుడే: జిల్లాలో గ్రామీణ యాంత్రీకరణ బ్యాంకులు ఏర్పాటుకానున్నాయి. సచివాలయంలో వాణిజ్య పంటల కొనుగోళ్లపై సీఎం చంద్రబాబునాయుడు ఇటీవల సమీక్ష నిర్వహించారు. వ్యవసాయానికి అవసరమయ్యే ఆధునిక యంత్ర పరికరాల కోసం అగ్రికల్చర్ ఎక్విప్‌మెంట్ బ్యాంకు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందుకనుగుణంగా జిల్లాలో ప్రాథమికంగా ఎక్కడ ఏర్పాటు చేయాలి, ఎన్ని అవసరం తదితర వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలోనే వీటికి శ్రీకారం చుట్టారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో పది బ్యాంకులను ఏర్పాటు చేశారు. వైకాపా ప్రభుత్వం వీటిని పట్టించుకోలేదు. రైతులకు కేవలం ట్రాక్టర్లను అందజేసింది. వీటిని వైకాపా నాయకులే ఎక్కువగా సొంతం చేసుకున్నారు. వ్యవసాయ అవసరాలకు కాకుండా క్వారీ రాళ్లు, మట్టి, ఇసుక రవాణాకు వినియోగించారు.

★ రైతులు బృందాలుగా ఏర్పడితే రాయితీపై పరికరాలను అందజేస్తారు. వారు ఇతర రైతులకు అద్దెకు ఇస్తారు. నిర్వహణ బాధ్యత అంతా బృందాలదే. ఒక్కో డివిజన్‌లో ఒక బ్యాంకు ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నారు. వ్యవసాయ యంత్ర పరికరాల ధర ఎక్కువగా ఉంటుంది, జిల్లాలో సన్న, చిన్నకారు రైతులు అధికంగా ఉండటంతో వీటి కొనుగోలు చేయాలంటే ఎవరూ ముందుకు రావడం లేదు. ఈ నేపథ్యంలో దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ బ్యాంకుల ఏర్పాటు నిర్ణయం తీసుకుంది.

★ వరి నూర్పులు ఎక్కువగా పశువులు, ట్రాక్టర్ల ద్వారా చేస్తున్నారు. తద్వారా గింజలు ఎక్కువగా నష్టపోతారు. నూర్పిడి యంత్రాలు వరి పంటను నూర్చడమే కాకుండా ధాన్యాన్ని శుభ్రం చేస్తాయి. ఏకకాలంలో నూర్పు, గాలిపోత, బస్తాల్లో ధాన్యం నింపడం పనులు పూర్తవుతాయి. గింజలు 3 నుంచి 5 శాతం వరకు ఆదా అవుతాయి. నూర్పిడి యంత్రం పనిచేసేందుకు ఏదురుగు అవసరం. రోజుకు 2.5 నుంచి 3 ఎకరాల్లో పంటను నూర్చవచ్చు. వరికోత యంత్రంతో రోజుకు 3.5 నుంచి 4 ఎకరాల్లో కోతలు కోయవచ్చు. వరి నాట్లు వేసేందుకూ యంత్రాలున్నాయి.

ముమ్మరంగా మార్చేందుకు.. యంత్రంతో చెరకు చెత్తను ముక్కలు చేస్తున్న ట్రాక్టర్

★ చెరకు గెడలను ముక్కలుగా నరికే నూతన యంత్రమొచ్చింది. నేలను లోతుగా దుక్కి చేయడానికి, దున్నిన తర్వాత ఎత్తు పల్లాలు లేకుండా చదును చేసేందుకు అవసరమైన యంత్రాలున్నాయి. కోతల అనంతరం భూమిలో మిగిలిపోయే చెత్తను ముక్కలుగా చేసి సేంద్రియ ఎరువుగా మార్చే యంత్రాలూ అందుబాటులోకి వచ్చాయని అనకాపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పీవీకే జగన్నాథరావు చెప్పారు.

సహ్యాద్రి సిందూర.. దిగుబడి భళిరా!

శివమొగ్గ, న్యూస్‌టుడే: రైతన్నలకు కొత్త వరి వంగడం లాభాల రుచిచూపించబోతోంది. కర్ణాటకలోని శివమొగ్గలో విస్తరించిన శివప్ప నాయక వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'సహ్యాద్రి సిందూర' రకం వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఈ బియ్యంతో వండే అన్నం మధుమేహులకు ప్రయోజనకారి. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. సహ్యాద్రి సిందూర ఎర్రగా ఉన్నప్పటికీ సోనా మసూరి తరహాలో సన్నగా ఉంటుంది. జ్యోతి, బిళియ రకం వంగడాల జన్యువుల ఉపయోగించి, పలు ప్రయోగాల అనంతరం దీన్ని రూపొందించామని విశ్వవిద్యాలయంలో వరి పరిశోధన విభాగం డైరెక్టర్ డాక్టర్ దుష్యంత్ కుమార్ తెలిపారు. ప్రతికూల పరిస్థితులు లేకపోతే 120 రోజుల్లోనే 55 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని వివరించారు. ప్రొటీన్, ఐరన్, జింక్, విటమిన్లు, యాంటీ ఆక్సైడ్లు ఎక్కువగా ఉంటాయి.

సహ్యాద్రి సిందూర బియ్యం

■ అన్ని నేలల్లోనూ సహ్యాద్రి రకం వరి పండించవచ్చని నిపుణులు చెబుతున్నారు. శివమొగ్గలోని వ్యవసాయ వర్సిటీలో ప్రస్తుతానికి విత్తన వరి అందుబాటులో ఉందని.. భవిష్యత్తులో వాణిజ్య అవసరాలకూ సాగును ప్రోత్సహించనున్నారు.

విత్తనోత్పత్తికి రబీలో సాగు

రైతు ప్రశ్న – నిపుణుల సలహా

? రబీలో సుగంధ సాంబ రకం వరి సాగు చేయవచ్చా?
–దాడి అరుణకుమార్, మునగపాక

✔: ఈ రకం ఖరీఫ్, రబీకి అనుకూలమే. 138 రోజుల్లో కోతకు వస్తుంది. గింజలు మధ్యస్థంగా ఉంటాయి. ఎకరాకు 25 కేజీలు విత్తనం అవసరం. విత్తనోత్పత్తి కోసం రబీలో ఎక్కువగా సాగు చేస్తుంటారు.

? మొక్కజొన్నలో అంతర పంటగా కంది వేశాం. కలుపు నివారణకు ఏ మందులు వాడాలి.
–దాడి శివ, సీతానగరం

✔: మొక్కజొన్నలో సజ్జ, జొన్న, కంది, పెసర, మినుము సాగు చేయవచ్చు. అపరాలు సాగు చేసే సమయంలో కలుపు నివారణకు అట్రాజిన్ వాడకూడదు. పెండిమిథాలిన్ మంచిది. ఎకరాకు లీటరు మందు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

రైతుల ప్రశ్నలు, సందేహాలకు అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త శ్రీదేవి సమాధానాలు ఇచ్చారు.
– న్యూస్‌టుడే, అనకాపల్లి

సాగులో సందేహాలా.. ఫోన్ చేయండి

రైతుల ప్రశ్నలు, సందేహాలకు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ బాల హుస్సేన్‌రెడ్డి సమాధానాలిస్తారు. మంగళవారం ఉ. 10- సా.4 గంటల వరకు **93905 80342** నంబరుకు ఫోన్‌చేయవచ్చు.

పవర్‌కెనాల్ నిర్వహణ పనులు ప్రారంభం

మోతుగూడెం, న్యూస్‌టుడే: పొల్లూరు జలవిద్యుత్కేంద్రంలో 5, 6 యూనిట్ల నిర్మాణ పనుల్లో భాగంగా ఈనెల 3 నుంచి విద్యుదుత్పత్తిని నిలిపివేశారు. ఈ క్రమంలో పవర్ కెనాల్ నిర్వహణ పనులకు జెన్‌కో యాజమాన్యం అనుమతులు ఇవ్వడంతో సోమవారం క్లీనింగ్ పనులు చేపట్టారు. అనంతరం కాంక్రీటు గోడలు, అడుగు భాగాన గ్రౌండింగ్, కాంక్రీటు, ప్లాస్టరింగ్ తదితర పనులను చేయిస్తారు. ఈ పనుల నిమిత్తం సుమారు రూ. రెండు కోట్లు సంస్థ వెచ్చిస్తుంది. ▮పొల్లూరు జలవిద్యుత్కేంద్రంలో 5, 6 యూనిట్ల గేట్ల నిర్మాణం కోసం టెయిల్ రేస్ ఛానల్ నుంచి మోటార్ల ద్వారా నాలుగు రోజులుగా నీటిని జెన్‌కో అధికారులు తోడిస్తున్నారు. పూర్తిస్థాయిలో నీటిని బయటకు పంపటానికి మరో మూడు రోజుల సమయం పడుతుందని ఉన్నతాధికారులు తెలిపారు.

కాంక్రీటు గోడలను శుభ్రపరుస్తున్న కూలీలు

అర్జీలు పునరావృతం కానీయొద్దు

రంపచోడవరం, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలపై అర్జీలు పునరావృతం కానీయొద్దని ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్ సూచించారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో సబ్ కలెక్టర్ శుభం నొఖ్వాల్, అసిస్టెంటు కలెక్టర్ సాహిత్, గిరిజన సంక్షేమశాఖ డీడీ రుక్మాంగదయ్యతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. వివిధ సమస్యలపై 86 వినతులు వచ్చాయి. రంపచోడవరం మండలం కాకవాడ నుంచి ఆకూరు వరకు 13 కిలోమీటర్ల రహదారి పనులు పూర్తి చేయాలని గిరిజనులు రామకృష్ణారెడ్డి, అబ్బాయిరెడ్డి, చిన్నారావు వినతిపత్రం అందజేశారు. వేములకొండ పంచాయతీలో ఏళ్ల తరబడిగా సాగు చేసుకొంటున్న భూములకు సంబంధించి 112 మంది గిరిజన రైతులకు పట్టాలు మంజూరు చేయాలని గిరిజనులు విన్నవించారు. రాజవొమ్మంగి మండలం కొత్తపాలెంలో తాగునీరు, విద్యుత్తు, పాఠశాల సదుపాయాలు కల్పించాలని గ్రామస్థులు రామారావు, శివ, సాయి తదితరులు కోరారు. వెటర్నరీ డీడీ షరీఫ్, ఏడీఎంహెచ్‌వో సరిత, పీఆర్ డీఈలు వెంకటరమణ, రమేష్, జీసీసీ డీఎం జయశ్రీ, ఎంపీడీవో ప్రసాద్, తహసీల్దారు బాలాజీ, సీడీపీవోలు ఉమ, క్రాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్, సబ్ కలెక్టర్ శుభం నొఖ్వాల్, శిక్షణ కలెక్టర్ సాహిత్, డీడీ రుక్మాంగదయ్య

వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ

కొయ్యూరు, న్యూస్‌టుడే: డౌనూరు గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను ఏటీడబ్ల్యూవో క్రాంతికుమార్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదోతరగతి విద్యార్థులకు జరుగుతున్న మిడ్‌లైన్ పరీక్షను పరిశీలించారు. వందరోజుల ప్రణాళిక అమలుపై ఆరా తీశారు. వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. హెచ్ఎం రవికుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఏటీడబ్ల్యూవో క్రాంతికుమార్

జీసీసీకి చెడ్డపేరు తీసుకొస్తే చర్యలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: గిరిజన సహకార సంస్థ(జీసీసీ)కి చెడ్డపేరు తెచ్చేలా ఎవరైనా వ్యవహరిస్తే ఉపేక్షించేదిలేదని ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరితో కలిసి సోమవారం స్థానిక డివిజనల్ మేనేజర్ కార్యాలయంలో చింతపల్లి, గూడెంకొత్తవీధి, కొయ్యూరు మండలాలకు చెందిన జీసీసీ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. కాఫీ కొనుగోలును పారదర్శకంగా నిర్వహించాలన్నారు. ఈ ఏడాది 1175 మెట్రిక్ టన్నుల కొనుగోలు లక్ష్యంగా నిర్దేశించామని పేర్కొన్నారు. ముందుగా బురడవీధిలో కాఫీ తోటలు పరిశీలించారు. రైతులు ఆర్థికంగా బలపడేందుకు ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. పెట్రోల్‌బంకును పరిశీలించారు. గత ఏడాది చింతపల్లి డివిజన్ పరిధిలో రూ.16 కోట్లతో కొనుగోలు చేసిన 480 మెట్రిక్ టన్నుల కాఫీగింజల అమ్మకాలు జరగలేదని, ఈ ఏడాది విక్రయిస్తామని పేర్కొన్నారు. డీఎం సింహాచలం, జీసీసీ హెడ్ ఆఫీస్ అధికారి శ్రీనివాస్, మేనేజర్ సుగుణాధం, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగులతో మాట్లాడుతున్న జీసీసీ ఛైర్మన్ శ్రావణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి

వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు యత్నం

పాడేరు, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తూ పాడేరులో వైకాపా ఆధ్వర్యంలో కోటి సంతకాల పత్రాలతో సోమవారం ర్యాలీ చేపట్టారు. పాడేరు, అరకులోయ ఎమ్మెల్యేలు మత్స్యరాస విశ్వేశ్వరరాజు, మత్స్యలింగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 18వ తేదీన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు వైకాపా అధినేత జగన్ వీటిని అందజేయనున్నట్లు తెలిపారు. వైద్య కళాశాలలను ప్రైవేటీకరించేందుకు కూటమి ప్రభుత్వం యత్నిస్తోందని, పీపీపీ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రెండు నియోజకవర్గాల నుంచి 1.3 లక్షల సంతకాలు సేకరించినట్లు పేర్కొన్నారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, మాజీ ఎమ్మెల్యేలు ఫాల్గుణ, భాగ్యలక్ష్మి, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ర్యాలీలో ఎమ్మెల్యేలు, వైకాపా నేతలు

ఇంటర్ విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు

పెదబయలు, న్యూస్‌టుడే: ఇంటర్ బోర్డు ఆదేశాల మేరకు ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు సోమవారం నుంచి ప్రీ ఫైనల్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈనెల 20 వరకు ఇవి జరగనున్నాయి. ప్రథమ సంవత్సరం విద్యార్థులకు బోర్డు పంపిన, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు గతేడాది పరీక్షల్లో మిగిలిన సెట్ ప్రశ్నాపత్రాలు ఇస్తున్నామని పెదబయలు, ముంచంగిపుట్టు కళాశాలల ప్రిన్సిపల్స్ కేశవరావు, కె.కె.దొర తెలిపారు. పబ్లిక్ పరీక్షల మాదిరిగా పకడ్బందీగా వీటిని నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

ముంచంగిపుట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నామని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ సుభద్ర అన్నారు. ముంచంగిపుట్టులో రూ.10 లక్షలతో అభివృద్ధి పనులకు సోమవారం ఆమె భూమిపూజ చేశారు. గిరిజన భవన్ వద్ద రూ.5 లక్షలతో, అంబేడ్కర్ పార్కు వద్ద రూ.5 లక్షలతో సామూహిక మరుగుదొడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న సుభద్ర తదితరులు

సీతమ్మ సేవలు మరువలేనివి

కూనవరం, న్యూస్‌టుడే: సీపీఎంలో క్రియాశీలక నాయకురాలిగా ఉంటూ పేదలకు పాయం సీతమ్మ అందించిన సేవలు మరువలేనివని ఆ పార్టీ జిల్లా నాయకుడు మేకల నాగేశ్వరరావు అన్నారు. పెదార్కూరులో సీతమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఆమె స్తూపం వద్ద నివాళులు అర్పించారు. పార్టీ మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, నాగమణి, సత్యనారాయణ, కన్నయ్య, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

సీతమ్మ స్తూపం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

చింతూరు, న్యూస్‌టుడే: చింతూరులో సీతమ్మ చిత్రపటానికి నేతలు నివాళి అర్పించారు. మండల కమిటీ సభ్యులు రాములమ్మ, శారద, శాంతమ్మ, జయలక్ష్మి పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు క్రీడల్లోనూ రాణించాలి

పాడేరు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు క్రీడల్లోనూ రాణించాలని పాడేరు విద్యాశాఖాధికారి మోరి జాన్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం పాడేరు డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ పోటీలు ఉత్సాహంగా కొనసాగాయి. క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలన్నారు. ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి సూరిబాబు, పీడీ భూపతి రాజు, పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఎటపాక, న్యూస్‌టుడే: ఎటపాక మండలం బుట్టాయిగూడెం సబ్‌స్టేషన్‌లోని ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు నిమిత్తం తోటపల్లి 11కేవీ ఫీడర్ పరిధిలో వ్యవసాయ రైతులకు ఈనెల 16, 17 తేదీల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని ఈఈ వెంకటరమణ తెలిపారు. రైతులు సహకరించాలని కోరారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	111	106
లైవ్	138	126
డ్రెస్డ్	200	222
స్కిన్‌లెస్	228	232

శ్రమదానంతో రహదారి బాగు

శ్రమదానంలో గిరిజనులు

చింతపల్లి, న్యూస్‌టుడే: తాజంగి పంచాయతీలోని రేగుబయలు గ్రామానికి చెందిన గిరిజనులు శ్రమదానంతో తమ ఊరి రహదారిని బాగు చేసుకున్నారు. ఉమ్మరాసగొంది నుంచి రేగుబయలు గ్రామానికి సరైన రహదారి లేదు. గతంలో నిర్మించిన మట్టిరోడ్డు వర్షాలకు పూర్తిగా దెబ్బతింది. మన్యసీమ స్వచ్ఛంద సంస్థ, హైదరాబాద్‌లోని గూంజ్ సంస్థల ప్రోత్సాహంతో రేగుబయలు గ్రామస్థులు మూడురోజులపాటు శ్రమదానం చేసి రహదారిని బాగు చేసుకున్నారు. సంస్థ ప్రతినిధులు శ్రీనివాసరావు గిరిజనులకు ప్రోత్సాహకాలు పంపిణీ చేశారు.

బస్సుల కుదింపు.. ప్రయాణికుల పాట్లు

అరకులోయ, న్యూస్‌టుడే: అరకులోయ-విశాఖపట్నం బస్సు సర్వీసులను సోమవారం కుదించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ప్రతి రోజూ ఈ మార్గంలో 12 ఆర్టీసీ డీలక్స్ బస్సు సర్వీసులు నడుస్తున్నాయి. వీటిలో 9 బస్సులను సోమవారం అధికారులు నడపలేదు. దీంతో ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కున్నారు. ఈ బస్సులను ఇతర ప్రాంతాలకు మళ్లించినట్లు స్థానిక ఆర్టీసీ సిబ్బంది తెలిపారు. విశాఖపట్నం- కిరండూల్ పాసింజర్‌ని సైతం సాంకేతిక కారణాలతో సోమవారం రైల్వే అధికారులు నడపలేదు. ప్రయాణికుల కష్టాలు రెట్టింపయ్యాయి.

అరకులోయ ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ప్రయాణికుల ఎదురుచూపులు

ప్రయాణం భయంభయం

జి.మాడుగుల, న్యూస్‌టుడే: మన్యంలోని పలు గ్రామాలకు అనుసంధానమైన పురాతన కల్వర్టులు పూర్తిగా శిథిలావస్థకు చేరుకుని ప్రమాదాలను ఆహ్వానిస్తున్నాయి. కాలక్రమేనా బలహీనపడిన ఈ కల్వర్టులు కిందకు పెద్ద పెద్ద రంధ్రాలు ఏర్పడడంతో ప్రయాణం నరకప్రాయంగా మారింది. వర్షం పడినప్పుడల్లా నీటి ప్రవాహం పెరిగి.. ఎప్పుడు కూలిపోతుందోనని భయంభయంతో ప్రయాణాలు సాగించాల్సి వస్తోంది.

జోగులపుట్టు వద్ద ప్రమాదకరంగా ఇలా..

★ గత ప్రభుత్వంలో ఈ కల్వర్టుల పరిస్థితిని పట్టించుకోలేదు. పునర్నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడంతో మరింత ప్రమాదకరంగా మారాయి. ఎన్నిమార్లు విన్నపించినా సంబంధిత శాఖాధికారులు స్పందించకపోవడంతో విద్యార్థులు, రోగులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర వాహనాలు, నిత్యావసరాలు సైతం ఈ మార్గాల్లో తీసుకువెళ్లడానికి నానా కష్టాలు ఎదుర్కొంటున్నారు. రాత్రి సమయాల్లో ఈ కల్వర్టుల వద్ద అనేక ప్రమాదాలు జరిగాయి. పెద్ద ప్రమాదం జరగకముందే మరమ్మతులు చేయించాలని గిరిజనులు కోరుతున్నారు.

శిథిలావస్థకు చేరిన కంఠవరం కల్వర్టు

ఇదీ పరిస్థితి.. జి.మాడుగుల మండలంలోని కంఠవరం కల్వర్టు పూర్తిగా ధ్వంసమైంది. బీ సూరిమెట్ట వద్ద కల్వర్టు అప్రోచ్ రోడ్డు వర్షాలకు కొట్టుకుపోయి గోతులు ఏర్పడ్డాయి. జోగులపుట్టు, వనెల్బ, కిముడుపల్లి కల్వర్టులు రంధ్రాలు పడి శిథిలావస్థకు చేరాయి.

చర్యలు తీసుకుంటాం

కల్వర్టుల మరమ్మతులకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైతే వెంటనే పనులు ప్రారంభిస్తాం. – సంతోష్, జేఈ, పీఐయూ, జి.మాడుగుల

దుమ్ము రేగుతోంది!

చింతపల్లి మండలం లంబసింగి నుంచి తాజంగి మీదుగా జి.మాడుగుల వరకు 516-ఈ జాతీయ రహదారి విస్తరణ, తారు రోడ్డు నిర్మాణం జరుగుతోంది. నిర్మాణ పనుల్లో భాగంగా మట్టి వేసి చదును చేస్తున్నారు. ఈ మార్గంలో నిత్యం వాహనాలు రాకపోకలు సాగిస్తుండటంతో పెద్ద ఎత్తున దుమ్ము రేగుతోంది. ద్విచక్ర వాహనచోదకులు, ప్రయాణికులు కళ్లలో దుమ్ము పడి ఇబ్బంది పడుతున్నారు. దుమ్ము రేగకుండా అధికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరముంది. – న్యూస్‌టుడే, చింతపల్లి

ఆయుష్మాన్ కేంద్రం.. అందనంత దూరం!

గ్రామాల్లో ప్రజలకు చేరువలో వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలకు గ్రహణం పట్టుకుంది. ఏళ్లు గడుస్తున్నా పనులు పూర్తి చేయక ప్రజలకు వైద్య సేవలు దూరమవుతున్నాయి. ముంచంగిపుట్టు మండలంలోని 18 గ్రామాల్లో వీటిని ఏర్పాటు చేశారు. కించాయిపుట్టు, బూసీపుట్టు, ఏనుగురాయి, జోలాపుట్టు పంచాయతీలోని బొంద్రుగుడ గ్రామాల్లో ఈ నిర్మాణాలు ప్రారంభించారు. ఒక్కో భవన నిర్మాణానికి రూ.22 లక్షలు చొప్పున వెచ్చించారు. మూడేళ్లు గడుస్తున్నా పూర్తిచేయక ప్రజలకు ఉపయోగపడటం లేదు. బొంద్రుగుడ గ్రామంలో పొలాల చెంతన నిర్మాణం ప్రారంభించి అసంపూర్తిగా వదిలేశారు. ఏనుగురాయిలో, బూసీపుట్టులోనూ ఇదే పరిస్థితి.

పొలాల మధ్య అసంపూర్తిగా ఆరోగ్యకేంద్రం

కుమడలో నిర్మాణం పూర్తి చేసిన అధికారులు వినియోగంలోకి తీసుకురాలేదు. గిరిజనులు లబ్బూరు, కిలగాడ, రూఢకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి వైద్యసేవలు పొందాల్సి వస్తోంది. ఈ కేంద్రాలను వినియోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు. – ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

అందేంత ఎత్తులో ప్రమాదం



డుంబ్రిగుడ మండలంలోని సొవ్వా పంచాయతీ మారుమూల సాగరివలసలో చేతి కందే ఎత్తులో ఉన్న విద్యుత్తు తీగలతో ప్రమాదం పొంచి ఉంది. పీఎం జన్‌మన్ గృహ నిర్మాణాలు ఈ గ్రామంలో జరుగుతున్నాయి. విద్యుత్తు తీగలు తక్కువ ఎత్తులో ఉండడంతో ఇబ్బందులు పడుతున్నామని గిరిజనులు చెబుతున్నారు. వీటిని సరిచేయాలని కోరుతున్నారు. – డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

అసంపూర్తిగా అదనపు భవనం

అరకులోయలోని గిరిజన సంక్షేమ గురుకుల క్రీడా పాఠశాల ఆవరణలో రెండేళ్ల క్రితం ప్రారంభించిన అదనపు తరగతి గదుల నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. రూ. 80 లక్షల వ్యయంతో ఈ పనులు ప్రారంభించారు. పిల్లర్ల దశకు వచ్చిన తర్వాత పనులు నిలిపేశారు. ఫలితంగా విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. రూ.లక్షలాది ప్రజాధనాన్ని ఖర్చు చేసిన అధికారులు.. పనులు నిలిపేసినా పట్టించుకోకపోవడమేంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. – అరకులోయ, న్యూస్‌టుడే

అరకులోయలోని క్రీడా పాఠశాల ఆవరణలో అసంపూర్తిగా నిర్మాణం

కాఫీ దిగుబడులు ఆశాజనకం

డుంబ్రిగుడ మండలంలో ఈ ఏడాది కాఫీ సాగు ఆశాజనకంగా ఉండడంతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బెర్రీ బోరర్ నేపథ్యంలో కొంత ఆందోళన చెందినప్పటికీ.. ప్రస్తుతం పండ్ల సేకరణలో నిమగ్నమయ్యారు. వరి పంట కోతలు, నూర్పుళ్లు, కాఫీ పండ్ల సేకరణతో బిజీబిజీగా గడుపుతున్నారు. సేకరించిన పండ్లను పల్పింగ్ చేసి, ఎండలో ఆరబెట్టి విక్రయిస్తున్నారు. – డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

కాఫీ పండ్లను ఆరబెడుతున్న గిరి మహిళ

అ వీ ఇ వీ

బోధనోపకరణాల వితరణ

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: మాకవరం పంచాయతీలోని మేభలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఆ గ్రామ పెసా కమిటీ ఉపాధ్యక్షులు గణపతి బోధనోపకరణాలు అందించారు. హెచ్ఎం మౌనిక, పాఠశాల కమిటీ ఛైర్మన్ సీతారామ్, చలం, దశరథ్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

రగ్గులు, పుస్తకాల అందజేత

అనంతగిరి, న్యూస్‌టుడే: మాలింగవలస, పాతకోట గ్రామస్థులు, చిన్నారులకు అమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు రగ్గులు, దుప్పట్లు, పెన్నులు, పుస్తకాలు వితరణ చేశారు. బాల్యవివాహాలతో అనర్థాలు వివరించారు. బాబూరావు, నారాయణరావు, వెంకటరావు, సత్యనారాయణ, కిషన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ క్వారీలతో తీవ్ర నష్టం

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఏజెన్సీలో అక్రమ క్వారీల నిర్వహణతో ఆదివాసీ ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను అన్నారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన చేశారు. ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్, సబ్‌కలెక్టర్ శుభం నొఖ్వాల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. సంఘ నాయకులు ప్రదీప్‌కుమార్‌దొర, ప్రసాద్, అబ్బాయిదొర, గంగాభవాని, లక్ష్మణరావు, బాపనమ్మ, లోవకుమారి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీ గడువు పెంపునకు వినతి

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: రేషన్ సరకుల పంపిణీ గడువు పెంచాలని డీలర్లు కోరారు. స్థానిక తహసీల్దార్ అన్నాజీరావును సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ప్రతి నెలా 15వ తేదీ వరకు మాత్రమే గడువు ఉందన్నారు. సాంకేతిక సమస్యలతో ఎంఎల్ఎస్ పాయింట్‌కి బియ్యం సమయానికి చేరకపోవడం, అధికశాతం మంది రైతులు వ్యవసాయ పనుల్లో ఉండటం వల్ల పంపిణీకి ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఖగపతి, ప్రసాద్, విజయ్, మహేశ్వరి, రాజేష్, నూకరత్నం, చందూర్ తదితరులు పాల్గొన్నారు.

సోకులగూడెం పంచాయతీ ఏర్పాటుచేయాలి

రంపచోడవరం, న్యూస్‌టుడే: వేములకొండ పంచాయతీ పరిధిలోని సోకులగూడెంతోపాటు నాలుగు గ్రామాలతో కొత్త పంచాయతీని ఏర్పాటు చేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు పల్లాల లచ్చిరెడ్డి, మడకం జోగమ్మ, పల్లాల అనసూయ తదితరులు డిమాండ్ చేశారు. ఈమేరకు ఐటీడీఏ పీవోను కలిసి వినతిపత్రం అందించారు.

ఘనంగా క్రిస్మస్ ముందస్తు వేడుకలు

హుకుంపేట, న్యూస్‌టుడే: స్థానిక క్రీస్తు ప్రేమ సువార్తక సహవాస మందిరం పాస్టర్ నెహెమ్యా ఆధ్వర్యంలో సోమవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. రెవరెండ్ వై. ఎలీషారాజు(విశాఖపట్నం) పాల్గొని మాట్లాడారు. వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు.

ఎంపీడీవోకు జాయినింగ్ రిపోర్టు అందిస్తున్న ప్రసాదు

జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారిగా ప్రసాదు

కూనవరం: కూనవరం మండల జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారిగా ప్రసాదు విధుల్లో చేరారు. రంగంపేట మండలం ఒడిసిలేరు పంచాయతీ కార్యదర్శిగా చేస్తున్న ఈయన ఉద్యోగోన్నతిపై ఇక్కడ వచ్చారు. ఎంపీడీవో జగన్నాథరావుకు జాయినింగ్ రిపోర్టు ఇచ్చి సిబ్బంది సమక్షంలో విధుల్లో చేరారు. సచివాలయాల పర్యవేక్షణ విధులు నిర్వహించనున్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

చింతపల్లిలో నివాళి అర్పిస్తున్న ఏడీఆర్ అప్పలస్వామి, శాస్త్రవేత్తలు, పాలిటెక్నిక్ విద్యార్థులు

చింతపల్లి, న్యూస్‌టుడే: ఆంధ్ర రాష్ట్ర సాధనకు అమరజీవి పొట్టిశ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయని చింతపల్లి వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడీఆర్ డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి అన్నారు. పొట్టిశ్రీరాములు వర్ధంతిని సోమవారం వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ బయ్యపురెడ్డి, సందీప్ నాయక్ పాల్గొన్నారు.

రంపచోడవరం, చింతూరు, న్యూస్‌టుడే: రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో శ్రీరాములు చిత్రపటానికి ఐటీడీఏ పీవో స్మరణ్ రాజ్, సబ్‌కలెక్టర్ శుభం నొఖ్వాల్ పూలమాల వేసి నివాళులర్పించారు. అధికారులు పాల్గొన్నారు. చింతూరు డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ రత్నమాణిక్యం మాట్లాడుతూ.. మద్రాసు రాష్ట్రంలో తెలుగు వారికి జరుగుతున్న అన్యాయాన్ని సహించలేక పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి అమరుడయ్యాడని వివరించారు. అధ్యాపకులు శేఖర్, శకుంతల, సాయికుమార్, మౌనిక, పద్మ, కీర్తి, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతిని నిర్వహించారు. వైస్ ప్రిన్సిపల్ కొండబాబు, అధ్యాపకులు మాట్లాడుతూ.. శ్రీరాములు ప్రాణత్యాగం ఫలితంగా తొలి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. ఎన్ఎస్ఎస్ పీఓలు నాగబాబు, విజయలక్ష్మి, అనితకుమారి తదితరులు పాల్గొన్నారు.

చింతూరులో..

అరకులోయ డిగ్రీ కళాశాలలో..

కొయ్యూరు, పాడేరు, న్యూస్‌టుడే: మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో చరిత్ర అధ్యాపకురాలు భువనేశ్వరిదేవి మాట్లాడుతూ.. విద్యార్థినులంతా మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుధ, అధ్యాపకులు వెంకటరమణ పాల్గొన్నారు. పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైస్ ప్రిన్సిపల్ రసూల్, ఐక్యూ ఏసీ సమన్వయకర్త కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అధ్యాపకులు గౌరీ శంకరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధితో భరోసా

హుకుంపేట, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధితో బాధిత కుటుంబాల్లో భరోసా కలుగుతుందని ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ దొన్నుదొర పేర్కొన్నారు. గూడ పంచాయతీ మర్రిపుట్టు గ్రామంలో తుడుం చిన్నబాబుకు ప్రమాదంలో కాలు విరిగింది. ఈయనకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.3 లక్షలు మంజూరైంది. ఈ చెక్కును సోమవారం ఆయనకు అందించారు. సర్పంచి జ్ఞాన ప్రకాష్, తెదేపా నాయకులు శంకర్, సూర్యకాంతం తదితరులు పాల్గొన్నారు.

చిన్నబాబుకు చెక్కు అందిస్తున్న దొన్నుదొర, నాయకులు

ప్రాణాలు నిలిపేది రక్తదానం

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: రక్తదానంతో ప్రాణాలు నిలపొచ్చని తహసీల్దార్ త్రివేణి అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో రక్తదాన శిబిరం జరిగింది. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఛైర్మన్ గంగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగరాజు మాట్లాడుతూ.. రక్తదానానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలన్నారు. ఈ శిబిరంలో పది యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు పేర్కొన్నారు. రెడ్‌క్రాస్ సొసైటీ కోశాధికారి సూర్యారావు, ఎంపీడీవో ప్రేమ్‌సాగర్, డాక్టర్ నాగవేంద్ర, కార్యవర్గ సభ్యుడు ప్రసాద్ నాయుడు, రాష్ట్ర కనీస సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు, టీఎన్‌యూసీ ప్రధాన కార్యదర్శి స్వామి తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలతో అధికారులు, నేతలు

విద్యుత్తును పొదుపుగా వాడదాం

పాడేరు ర్యాలీలో విద్యుత్తు సంస్థ అధికారులు, సిబ్బంది

పాడేరు, న్యూస్‌టుడే: విద్యుత్తు పొదుపుతో ఇంధనం ఆదా చేయాలని కలెక్టర్ దినేష్‌కుమార్ కోరారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా సోమవారం పాడేరులో విద్యుత్తు సంస్థ ఎస్ఈ జి.ఎన్. ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీని కలెక్టర్, ఎస్పీ అమిత్ బర్దార్ జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టరేట్ నుంచి పాతబస్టాండు కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. వినియోగదారులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఎల్ఈడీ బల్బులను వినియోగించాలన్నారు. ఉద్యోగులు పాల్గొన్నారు.

రంపచోడవరం, న్యూస్‌టుడే: ఇంధన పొదుపు వారోత్సవాలను విజయవంతం చేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు బి.వి రమణ పిలుపునిచ్చారు. రంపచోడవరంలో విద్యుత్తు డివిజన్ కార్యాలయం నుంచి అంబేడ్కర్ కూడలి వరకు ర్యాలీ చేశారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు, మహిళలకు ముగ్గులను పోటీలు నిర్వహించారు. డీఈలు మల్లికార్జునరావు, గోపాలకృష్ణ, ఏఈలు సాలోమురాజు, శ్రీనివాస్, దొరబాబు పాల్గొన్నారు.

రంపచోడవరంలో..

'స్థానిక' ఎన్నికలకు సిద్ధమవ్వండి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు తెదేపా నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షుడు, జీసీసీ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ అన్నారు. స్థానిక కాఫీ అతిథిగృహం వద్ద సోమవారం తెదేపా నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్. అరకులోయ, పాడేరు నియోజవర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టారని పేర్కొన్నారు. చల్లంగి లక్ష్మణరావు, పూర్ణచంద్రరావు, జ్ఞానేశ్వరి, బేతాళుడు, బేరా సత్యనారాయణ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

సీలేరులో సమావేశమైన తెదేపా నేతలు, కార్యకర్తలు

సీలేరు, న్యూస్‌టుడే: స్థానిక సంస్థల ఎన్నికల్లో తెదేపా విజయానికి కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని తెదేపా పట్టణ అధ్యక్షుడు నాగూర్ మీరా సూచించారు. సీలేరులో పార్టీ కార్యకర్తల సమావేశాన్ని సీనియర్ నాయకుడు బొర్రా కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. కార్యకర్తలందరూ ప్రజల్లోకి వెళ్లి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలన్నారు. నేతలు కె.సన్యాసిరావు, కొప్పోజు కాశీ, విష్ణు, యాసీన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు

బోధనేతర పనులతో ఒత్తిడి

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలపై డీడీ, ఏటీడబ్ల్యూవోల పెత్తనం తగ్గించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రతినిధులు భావరాజు, ప్రసాదరావు, నాగేశ్వరరావు, పూర్ణచందరరావు, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సత్యనారాయణల బృందం ఎమ్మెల్సీ చిరంజీవిరావును కలిసి వినతిపత్రం అందించారు. బోధనేతర పనులతో ఒత్తిడికి గురవుతున్నామని పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి లోకేశ్‌తో సమావేశమయ్యేందుకు అవకాశం కల్పించాలని విన్నవించారు.

ఎమ్మెల్సీ చిరంజీవిరావుకు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

పొగమంచుతో రాకపోకలకు ఆటంకం

ఎటపాక, గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: మన్యంలో చలి తీవ్రత పెరిగింది. ఎటపాక మండల పరిధిలో సోమవారం ఉదయం 9.30 గంటల వరకు రహదారులపై పొగమంచు కమ్ముకోవడంతో వాహన రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. పాపికొండల పర్యాటకానికి వచ్చిన సందర్శకులు ఇబ్బందులు పడ్డారు. గూడెంకొత్తవీధిలో ఉదయం పదిగంటలైనా మంచు వీడక స్థానికులు చలిమంటలతో ఉపశమనం పొందారు.

గౌరిదేవిపేట ప్రధాన రహదారిపై మంచు

వన్‌ధన్ వికాస్ కేంద్రాలతో ఉపాధి

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: మహిళలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో వన్‌ధన్ వికాస్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెలుగు ఏపీఎం కళావతి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయం ఆవరణలోని హాట్‌బజార్ భవనంలో ఏర్పాటు చేసిన వన్‌ధన్ వికాస్ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఇక్కడ అడ్డాకులు కొనుగోలు చేసి.. ప్లేట్లు తయారుచేస్తారని పేర్కొన్నారు. ముంచంగిపుట్టు, బరడ, లక్ష్మీపురం గ్రామాల్లోని హాట్‌బజార్ భవనాల్లో ఈ కేంద్రాలు ప్రారంభించామని పేర్కొన్నారు. ప్రతి కేంద్రంలో 10 కుట్టు మిషన్లు ఏర్పాటు చేశామన్నారు. మండల నాయకులు సన్యాసమ్మ, వీఓఏ చంద్రమ్మ పాల్గొన్నారు.

ముంచంగిపుట్టులో వన్‌ధన్‌వికాస్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం, మహిళలు

ఉపాధ్యాయుడికి మంత్రి లోకేశ్ అభినందన

పెదబయలు, న్యూస్‌టుడే: గోమంగి పంచాయతీ వన్నాడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నవీన్‌కుమార్‌ను విద్యాశాఖ మంత్రి లోకేశ్ ట్విటర్‌లో అభినందించారు. ఈ పాఠశాలపై ఇటీవల ఈనాడు, ఈటీవీలో 'రిసార్టు కాదు.. ప్రభుత్వ బడి' శీర్షికన కథనాలు ప్రచురితమయ్యాయి. నవీన్‌కుమార్ బోధనా తీరును మంత్రి మెచ్చుకున్నారు.

ఇన్‌ఛార్జి ఎంపీడీవోల నియామకం

అరకులోయ పట్టణం: ఈనెల 23, 24 తేదీల్లో పెసా మహోత్సవ కార్యక్రమ నిర్వహణ విధులకు అరకులోయ, పాడేరు ఎంపీడీవోలు లవరాజు, తేజరాతన్ వెళ్లారు. అరకులోయకు సత్యనారాయణ, పాడేరుకు ఆర్వీఎస్ రమేష్‌లకు ఇన్‌ఛార్జి ఎంపీడీవోలుగా నియమించారు.

90 మందికి వైద్యసేవలు

పాడేరు, న్యూస్‌టుడే: ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం డోకులూరు పంచాయతీ దేగలవీధి గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. విశాఖపట్నం మెడికవర్, వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొని 90 మందికి వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. సంఘ నాయకులు చిట్టిబాబు, ధర్మన్నపడాల్, చిట్టిబాబు, సర్పంచి సన్నిబాబు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలు 21 నుంచి

కూనవరం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి చెకుముకి సైన్సు సంబరాలకు సంబంధించిన గోడపత్రికలను యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కన్నారావు కూనవరం ఎంఈవో కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. ఈనెల 21 నుంచి 23 వరకు కాకినాడ జేఎన్‌టీయూలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శాంతి, రాధకుమార్, యామిని, మహతి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు 89853 66570	అరకులోయ: 63034 86346
	రంపచోడవరం: 94908 77172

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి నుంచి గుర్తేడు వెళ్లే ప్రధాన రహదారిలో బోదులూరు సమీపంలో వంతెన శిథిలస్థితికి చేరింది. రెయిలింగులు ధ్వంసం అవడంతో వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది. – ఆకీమురాజు, బోదులూరు,
✓: వంతెనకు మరమ్మతులు చేపడతాం.
– ప్రదీప్, ఏఈ, ర.భ.శాఖ, మారేడుమిల్లి

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ముంచంగిపుట్టు నుంచి రూడకోట వెళ్లే మార్గంలో నందిమెట్ట సమీపంలో గుంత ప్రమాదకరంగా ఉంది. పొలాల నుంచి బురదనీరు చేరి చెరువును తలపిస్తోంది. – నారాయణరావు, స్థానికుడు, ✓: మరమ్మతులు చేయిస్తాం. – రాముడు, ఏఈ, గి.సం.శాఖ, ముంచంగిపుట్టు

పారదర్శకంగా సర్వే

కొయ్యూరు, న్యూస్‌టుడే: కుటుంబ సర్వేను పారదర్శకంగా చేపట్టాలని ఇన్‌ఛార్జి ఎంపీడీవో బాలమురళీ కృష్ణ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఈనెల 16న సర్వే ప్రారంభమై జనవరి 12తో ముగుస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేసేవరకూ పోరాటం

అనంతగిరి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన లేబర్ కోడ్‌లు రద్దు అయ్యే వరకు తమ పోరాటం ఆగదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి మొస్య అన్నారు. 18వ అఖిల భారత సీఐటీయూ మహాసభల సందర్భంగా అనంతగిరిలో సమావేశం ఏర్పాటు చేశారు. జడ్పీటీసీ సభ్యుడు గంగరాజు, కళావతి తదితరులు సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. గంగరాజు మాట్లాడుతూ.. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాగులు, కాసులమ్మ, దేముడమ్మ పాల్గొన్నారు.

అనంతగిరిలో మాట్లాడుతున్న గంగరాజు తదితరులు

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: కార్మిక హక్కులు, చట్టాల రక్షణకు ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు అన్నారు. అరకులోయ మ్యూజియం, గార్డెన్, సబ్బుల యూనిట్ తదితర చోట్ల జెండా ఆవిష్కరించారు.

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: దేశంలో కార్మిక రాజ్య స్థాపనే లక్ష్యంగా సీఐటీయూ పనిచేస్తోందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్యపడాల్ అన్నారు. స్థానిక వ్యవసాయ పరిశోధనస్థానం కార్మికులతో కలిసి సీఐటీయూ జెండా ఎగరవేశారు. డిసెంబరు 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో నిర్వహిస్తున్న సీఐటీయూ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. రాజులమ్మ, రహిమాన్, అర్జున్, నర్సింగరావు, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

పింఛన్లు ఇప్పించి.. న్యాయం చేయండి

సీఆర్డీఏ గ్రామ సభల్లో వ్యవసాయ కూలీల విజ్ఞప్తి ● 3298 దరఖాస్తుల స్వీకరణ

నీరుకొండలో గ్రామ సభకు హాజరైన గ్రామస్థులు

తాడేపల్లి, న్యూస్‌టుడే: రాజధాని గ్రామాలైన కృష్ణాయపాలెం, యర్రబాలెం, నవులూరు, నిడమర్రు, బేతపూడి, నీరుకొండల్లో సోమవారం సీఆర్డీఏ అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన సభల్లో సీఆర్డీఏ పింఛన్లకు సంబంధించి సమస్యలను పరిష్కరించాలని రైతులు, రైతుకూలీలు వినతులు అందజేశారు. భూమి లేని వ్యవసాయ కూలీలకు పింఛన్ల మంజూరుకు దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. ఇందుకు సంబంధించి దరఖాస్తుదారుల నుంచి ఆధార్, రేషన్‌కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, బ్యాంక్ ఖాతా పుస్తకం జిరాక్స్ నకళ్లను తీసుకున్నారు. ఆయా గ్రామాల పరిధిలో మొత్తం 3298 మంది పింఛన్ల కోసం అర్జీలు అందజేశారు. అత్యధికంగా నవులూరులో 1150, యర్రబాలెంలో 1100, కురగల్లులో 223, నిడమర్రులో 340, బేతపూడిలో 260, నీరుకొండలో 134, కృష్ణాయపాలెంలో 91 దరఖాస్తులు అందినట్లు సీఆర్డీఏ ఎస్‌డీసీ భీమారావు తెలిపారు. తహసీల్దార్ సురేష్, ఉప తహసీల్దార్ రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

కొల్లిపరలో స్క్రబ్ టైఫస్ కేసు నమోదు

కొల్లిపర, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కొల్లిపర గ్రామంలో స్క్రబ్ టైఫస్ కేసు నమోదు కావడం కలకలం రేపింది. కొల్లిపర శివారు వీరభద్రకాలనీకి చెందిన ఓ మహిళ జ్వర లక్షణాలతో బాధపడుతూ తెనాలి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. అక్కడ నిర్వహించిన వైద్యపరీక్షల్లో ఆమెకు స్క్రబ్ టైఫస్‌గా నిర్ధారించారు. సంబంధిత సమాచారాన్ని మండలస్థాయి అధికారులకు చేరవేశారు.

అష్ట సంకల్పం

ఎనిమిది అంశాల అభివృద్ధిపై జీఎంసీ దృష్టి
డీపీఆర్‌ల తయారీకి కసరత్తు

ఈనాడు – అమరావతి

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లోగానే అభివృద్ధి పనులను పట్టాలెక్కించాలని జీఎంసీ పాలకులు భావిస్తున్నారు. గుంటూరు నగరంలో రూ.600 కోట్ల పనులు జరుగుతున్నాయి. వానాకాలంలో ముంపు ముప్పుతో అల్లాడిపోతున్నందున మురుగు కాలువల నిర్మాణంపై దృష్టి పెట్టారు. రహదారుల నిర్మాణానికి కూడా ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రస్తుతం 8 అంశాలపై సవివర పథక నివేదిక (డీపీఆర్) తయారు చేయడంపై దృష్టి పెట్టారు. ఇందుకోసం అపిడ్కోను కన్సల్టెన్సీగా నియమించడానికి అనుమతి కోరుతూ ప్రభుత్వాన్ని అభ్యర్థించగా. అదనపు సమాచారం కావాలనడంతో అదీ పంపించారు. ఆమోదం లభించగానే డీపీఆర్‌లు సిద్ధం చేస్తారు.

తొలి ప్రాధాన్యంగా మానస సరోవరం

నగర శివారులో 53 ఎకరాల్లో ఉన్న మానస సరోవరం పార్కు డీపీఆర్ తయారీకి ప్రథమ ప్రాధాన్యం ఇచ్చారు. దీన్ని కొవిడ్ కాలంలో మూసేశారు. అప్పట్నుంచి పట్టించుకోకపోవడంతో విలువైన పరికరాలు పాడైపోయాయి. రూ.కోట్ల ఖరీదైన స్థలం పిచ్చిమొక్కలతో దర్శనమిస్తోంది. అప్పట్లో జీఎంసీకి రూ.5 లక్షల నుంచి రూ.8 లక్షల వరకు ఆదాయం వచ్చేది. గతంలో ఇద్దరు కమిషనర్లు నాటి ప్రభుత్వానికి నివేదించినా స్పందన రాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. పీపీపీ విధానంలో హైదరాబాద్‌లోని వండర్‌లా తరహాలో అభివృద్ధి చేస్తామని మేయర్ ప్రకటించారు.

4 వాణిజ్య సముదాయాలు.. 3 నీటి ట్యాంకులు

✱ అరండల్‌పేట (1), బృందావన్‌గార్డెన్స్ (2), ట్రావెలర్స్ బంగ్లా (1)లోని నాలుగు ప్రభుత్వ వాణిజ్య సముదాయాలను అభివృద్ధి చేయనున్నారు. ✱పలకలూరు, నల్లపాడు, బుడంపాడు వద్ద మూడు తాగు నీటి ట్యాంకులను అభివృద్ధి చేయనున్నారు. నగరంలోని 40 తాగు నీటి రిజర్వాయర్లలో పదికిపైగా పైకప్పులు పగిలిపోయి అధ్వానంగా ఉన్న సంగతి తెలిసిందే. వీటిని దశలవారీగా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఇందులో మూడింటిని బాగు చేయించనున్నారు.

ప్రభుత్వ అనుమతి రాగానే అపిడ్కో ద్వారా డీపీఆర్‌లు సిద్ధం చేయిస్తాం. పీపీపీ విధానంలో పెట్టుబడిదారులను గుర్తిస్తాం.
- జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు

ఆయన రాలేరు.. ఈయన రాయలేరు!

రెండు నెలలుగా రాని కొత్త వీసీ

పాత వీసీకే పరిమిత బాధ్యతల అప్పగింత

ఈనాడు – అమరావతి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ కొత్త ఉపకులపతి ఇంతవరకు రాలేదు. ఇన్‌ఛార్జి హోదాలో ఉన్న వీసీకి చెల్లింపుల అధికారం లేదు. ఫలితంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా క్లిష్ట పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు బోగస్ బిల్లులకు ఆమోద ముద్ర వేయించుకునేందుకు కొంతమంది కాచుక్కూర్చున్నారు.

ఏయూ ఉపకులపతి నియామకంపరంగా ఏడాదిన్నరగా ఇబ్బందులు కొనసాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం కొలువుదీరాక.. అప్పటివరకు ఉన్న వీసీపై ఆందోళనలు తలెత్తడం, ఆయన రాజీనామా అనంతరం ఇన్‌ఛార్జి వీసీగా గంగాధర్‌ను నియమించిన సంగతి తెలిసిందే. ఈయన గత అక్టోబరు మొదటి వారం వరకు ఆ బాధ్యతల్లో కొనసాగారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఉన్న బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ఎంటమాలజీ ప్రొఫెసర్ సామంతపూడి వెంకట సత్యనారాయణరాజును రెగ్యులర్ వీసీగా నియమిస్తూ గత అక్టోబరు 8న గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉత్తర్వులు జారీ చేశారు. అప్పటివరకున్న ఇన్‌ఛార్జి వీసీ గంగాధర్‌ను బాధ్యతల నుంచి రిలీవ్ కావాలని అందులో పేర్కొన్నారు. ఉత్తర్వులొచ్చి రెండు నెలలు దాటినా.. కొత్త వీసీగా సత్యనారాయణరాజు బాధ్యతలు స్వీకరించలేదు. పాలనాపరమైన ఇబ్బందుల దృష్ట్యా ఆయన వచ్చే వరకు ఇన్‌ఛార్జి బాధ్యతలు చూడాలని తిరిగి గంగాధర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఈయనకు పరిమిత అధికారాలివ్వడం, కొత్త వీసీ రాకపోవడం సమస్యగా మారింది. ఓ దశలో సత్యనారాయణరాజు రాకపోవచ్చంటూ ప్రచారం జరిగింది. ఎఫ్ఏసీ ఇస్తారంటూ ఇద్దరి పేర్లు క్యాంపస్‌లో బలంగా వినిపిస్తున్నాయి.

ఇదీ పరిస్థితి.. సత్యనారాయణరాజు వారణాసిలో ఓ వర్సిటీకి వీసీ స్థాయి బాధ్యతలు చూస్తున్నారు. ఏఎన్‌యూకు వీసీగా నియమితులైన సమయంలో.. ఆయనకు అక్కడ ముఖ్యమైన కార్యక్రమాలు ఉండడంతో బాధ్యతల నుంచి రిలీవ్ కాలేదు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక కాన్పూర్‌లో మరో వర్సిటీ వీసీ రాజీనామా చేయడంతో దాని ఇన్‌ఛార్జి బాధ్యతలను సత్యనారాయణరాజుకే అప్పగించారు. దీంతో ఆయన రిలీవ్ కాలేని పరిస్థితి ఏర్పడింది. ఆయన్ను పంపాలని అక్కడి ఉన్నతాధికారులను పలుమార్లు అభ్యర్థించినా ఫలితం ఉండడం లేదని తెలుస్తోంది.

మేనల్లుడి జ్ఞాపకం.. సేకరణే వ్యాపకం..

కరెన్సీ నోట్లు, స్టాంపులతో సీతారామాంజనేయ వరప్రసాద్

బ్రిటీష్ కాలం నాటి నాణేలు.. వివిధ దేశాల కరెన్సీ నోట్లు.. రకరకాల స్టాంపులు.. ఇలా వరి ప్రతి కళకు కట్టే స్కాట్లు ఎన్నో సేకరించారాయన. వాటన్నింటినీ ప్రత్యేకంగా కవర్లలో పెట్టి.. భద్రపరిచారు గుంటూరు కృష్ణనగర్‌కు చెందిన మద్దినేని సీతారామాంజనేయ వరప్రసాద్.

ఎనిమిది పదుల వయసులోనూ.. వరప్రసాద్ గార్డెన్స్ దేవాలయంలో సేవా కార్యక్రమాలు చేస్తుంటారు. నాణేలు సేకరించే మేనల్లుడు శ్రీకాంత్ కావాల్సిన కొత్త నోట్లు, పురాతన నాణేలు తెచ్చి ఇచ్చేవారు. శ్రీకాంత్ దూరమవడంతో అతడి జ్ఞాపకంగా ఆ బాధ్యత స్వీకరించారు. బ్రిటీష్ హయాంలో చలామణిలో ఉన్న నాణేలు, నోట్లు, అణా, బేడ, దమ్మిడి.. ఇలా ఎన్నింటినో సేకరించారు. భారత్‌తో పాటు అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా, శ్రీలంక, న్యూజిలాండ్, హాంకాంగ్, నెదర్లాండ్ తదితర దేశాల పురాతన నాణేలు, నోట్లు, డాలర్లు సేకరిస్తున్నారు. 80 ఏళ్ల వయసులోనూ దేశంలో ఎక్కడ నాణేల ప్రదర్శన పెట్టినా వెళ్తున్నారు. రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్ విడుదల చేసిన నోటును చెన్నై వెళ్లి కొనుగోలు చేశారు. రూ.100, రూ.150 నాణేలతో పాటు చలామణిలో లేని స్టాంపుల్ని జాగ్రత్త చేశారు. రాజకీయ తరాలకు తెలియజేయాలని ఈ పని చేస్తున్నానని, సేకరణే కాదు.. భద్రపరచడమూ కీలకమన్నారు. గార్డెన్స్ శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలోని బాలాజీ కల్యాణ మండపంలో భారత్ పోస్టల్ స్టాంపుల ప్రదర్శన నిర్వహిస్తున్నానని చెప్పారు. **- న్యూస్‌టుడే, పట్టాభిపురం**

రైతులకు ధ్రువపత్రాలు అందిస్తున్న సీఆర్డీఏ ఏసీ భార్గవతేజ

ఈ-లాటరీలో రైతులకు 282 ప్లాట్ల కేటాయింపు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు సోమవారం రాయపూడి సమీపంలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో ఈ-లాటరీ విధానంలో 282 రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించారు. కృష్ణాయపాలెం, నవులూరు, కురగల్లు, వెలగపూడి, మందడం, నిడమర్రు, పెనుమాక, తుళ్లూరు, నెక్కల్లు, అనంతవరం, రాయపూడి, వెంకటపాలెం, దొండపాడు, ఐనవోలు, లింగాయపాలెం, ఉద్దండరాయునిపాలెం, మల్కాపురం గ్రామాల రైతులు ఇందులో ఉన్నారు. మొత్తం 177 మంది రైతులకు 167 నివాసం, 115 వాణిజ్య ప్లాట్లు కేటాయించి.. సీఆర్డీఏ అదనపు కమిషనర్ ఏ.భార్గవతేజ ప్రొవిజినల్ సర్టిఫికెట్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

దండెత్తే మూషికాలు.. పట్టేందుకు ఎరలు

గుంటూరు జీజీహెచ్‌లో మూడు ఆహార కేంద్రాలు, చుట్టూ పదుల సంఖ్యలో హోటళ్లు ఉండడంతో ఎలుకల సంచారం విపరీతంగా పెరిగిపోయింది. ఫైల్స్ ధ్వంసం చేస్తున్నాయి. ఎక్స్‌రే, కంప్యూటర్, ల్యాబ్‌లలో తీగలు కొరికేస్తున్నాయి. పడకల కిందకు చిన్నపిల్లల వార్డులో ఓ చిన్నారిపై దాడి చేసిన ఘటన కూడా ఉంది. వాటిని పట్టే బాధ్యతను అధికారులు.. ప్రసాద్, పోలమ్మ దంపతులకు అప్పగించారు. అప్పటి నుంచి అవి అధికంగా సంచరించే ప్రాంతాల్లో వంద ఎలుక బుట్టల్లో ఎర పెట్టి పట్టుకుంటున్నారు. ఇలా రోజూ 10 నుంచి 20 ఎలుకలు బుట్టల్లో పడుతున్నాయని ప్రసాద్ తెలిపారు. వాటిని పట్టుకుని పొలాల్లో వదిలేస్తున్నారు. **-ఈనాడు, అమరావతి**

హరిత ఇల్లు.. ఆహ్లాద జల్లు

పచ్చని మొక్కలతో గృహిణి విజయలక్ష్మి ఇల్లు

ఒకప్పుడు పల్లె లోగిళ్లు రకరకాల మొక్కలతో పచ్చదనంతో తొణికిసలాడేవి. ప్రస్తుతం కాంక్రీట్ జంగిల్‌గా మారిపోతున్నాయి. మనసు పెడితే ఆహ్లాదకర రూపం తీర్చిదిద్దవచ్చని నిరూపిస్తున్నారు అనంతవరానికి చెందిన పోలా విజయలక్ష్మి. ఇంటి ఆవరణలో 100 రకాలకు పైగా మొక్కలు పెంచుతూ ఉద్యానవనంలా మార్చేశారు. ఇందులో ఔషధ, ఫల, పుష్ప, అలంకరణ మొక్కలున్నాయి. డాబాపైనా కూరగాయలను పండిస్తూ ఔరా అనిపిస్తున్నారు. 1990 నుంచి గార్డెనింగ్‌పై మక్కువతో పెంచుతున్నానని, దీనివల్ల ఆహ్లాదకర వాతావరణం ఏర్పడిందన్నారు. **-న్యూస్‌టుడే, తుళ్లూరు**

హవ్వ.. కమీషన్ల కోసమా?

❝ బాగున్న రోడ్డుపై రహదారి నిర్మాణానికి టెండర్

❝ జీఎంసీ అధికారుల తీరిది



సీతయ్యడొంక ప్రాంతంలో ఒక్క గుంత కూడా లేని సిమెంట్ రోడ్డు

విషయం అక్కడ సిమెంట్ రోడ్డుపై ఒక్క గుంత కూడా లేదు. అలాంటి రహదారిపై మళ్లీ కొత్తది వేసేందుకు రంగం సిద్ధం చేయడం.

ఎక్కడంటే గుంటూరు విద్యానగర్ ఒకటో లైను ఎక్స్‌టెన్షన్ ఆంజనేయస్వామి దేవాలయం నుంచి సీతయ్య డొంకవైపు

దూరం: 280 మీటర్లు
నిధులు: రూ.36 లక్షలు

న్యూస్‌టుడే – నగరపాలక సంస్థ (గుంటూరు), పట్టాభిపురం

ప్రజల సొమ్మేగా ఏమైపోతేనేం? అన్నట్టుగా ఉంది జీఎంసీ తీరు. గత ప్రభుత్వంలో ఇష్టానుసారం పనులు చేపట్టి నిధులు దుర్వినియోగం చేసినట్టుగానే... ఇప్పుడూ అదేవిధంగా ముందుకెళ్లేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. నాడు పక్కాగా ఉన్న సీసీ రోడ్లపై కొత్తగా వేసి కమీషన్లు దండుకున్నారు. అప్పట్లో ఇలాంటి అక్రమాలకు పాల్పడినవారే నేటికీ కీలక స్థానాల్లో ఉంటూ చక్రం తిప్పుతున్నారు.

విద్యానగర్ మొదటి లైన్ ఎక్స్‌టెన్షన్ ఆంజనేయస్వామి ఆలయం నుంచి సీతయ్యడొంక వైపు రూ.36 లక్షలతో సీసీ రోడ్డు నిర్మించేందుకు టెండర్లు పిలిచారు. ఇప్పటికే అక్కడ సీసీ రోడ్డు ఉంది. ఎక్కడా గుంతల్లేవు. పైగా ఈ టెండర్ విషయమై స్థానిక అధికారులకే అవగాహన లేకపోవడం గమనార్హం.

సీతయ్యడొంక ప్రాంతం నుంచి చైతన్యపురికాలనీ, హనుమయ్యనగర్ మీదుగా చెరువువైపు ప్రధాన డ్రెయిన్ ఉంది. తాజాగా సీతయ్యడొంకలో ఇళ్ల ఎదుట మరో డ్రెయిన్ నిర్మించాలని అధికారులు ప్రతిపాదించారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో డ్రెయిన్లు, రహదారులు బాగానే ఉన్నా.. అధికారులు అత్యుత్సాహం చూపుతున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజావసరాలు గుర్తించి.. నిధులను వెచ్చించాల్సిన అధికారులు.. కేవలం కమీషన్ల కోసం ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారనడానికి ఈ పనులే నిదర్శనం. నగరంలో రహదారులు, డ్రెయిన్లు లేని ప్రాంతాలు చాలానే ఉన్నా.. వాటిపై దృష్టి పెట్టకపోవడంపై విమర్శలొస్తున్నాయి.

పుస్తక పండగొచ్చేస్తోంది..!

ఈనాడు – అమరావతి

'విజయవాడలో ఏటా సంక్రాంతికి ముందే.. పుస్తకాల పండగొచ్చేస్తుంది. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు జిల్లాల నుంచి భారీగా పుస్తక ప్రియులు తరలివచ్చి.. రూ.లక్షల విలువైన పుస్తకాలను కొంటారు. పుస్తక మహోత్సవం కోసమే ప్రత్యేకంగా విద్యాసంస్థలు, గ్రంథాలయాలు నిధులు సిద్ధం చేసుకుంటాయి. దేశంలో ప్రముఖ ప్రచురణ సంస్థలన్నీ తరలివచ్చి స్టాళ్లను పెట్టడంతో.. అతి చిన్న పుస్తకం నుంచి.. భారీ గ్రంథాల వరకు దొరుకుతాయి. ప్రతి స్టాల్‌లోనూ.. అన్ని పుస్తకాలపై 10 శాతం రాయితీ ఇస్తారు. 35 ఏళ్లుగా విజయవాడ పుస్తక మహోత్సవ సంఘం (వీబీఎఫ్) ఆధ్వర్యంలో దిగ్విజయంగా ప్రదర్శన జరుగుతోంది.'

ప్రముఖులను గుర్తుచేసుకునేలా..: పుస్తక మహోత్సవ ప్రాంగణం, వేదికలకు సాహితీ ప్రముఖులు, రచయితలు, ప్రచురణకర్తల పేర్లను పెడుతుంటారు. ● ఈసారి ప్రాంగణానికి.. వడ్లమూడి విమలాదేవి, ప్రధాన సాహిత్య వేదికకు ప్రముఖ రచయిత డాక్టర్ బి.వి.పట్టాభిరామ్, ప్రతిభా వేదికకు ప్రముఖ ఖగోళ భౌతిక శాస్త్రవేత్త జయంత్ నార్లీకర్ పేర్లు పెట్టారు. ● జనవరి 02న సాయంత్రం 06 గంటలకు పుస్తక ప్రదర్శన ప్రారంభిస్తారు. తొలిరోజు వడ్లమూడి విమలాదేవి, పట్టాభిరామ్, జయంత్ నార్లీకర్ సంస్మరణ సభలు నిర్వహిస్తారు.
● ఈ ఏడాది ప్రధాన వేదికపై మండలి వెంకట కృష్ణారావు శతజయంతి సభలు నిర్వహించనున్నారు.

300 స్టాళ్లు.. జనవరి 02 నుంచి 11 వరకు ఇందిరాగాంధీ స్టేడియంలో జరగనుంది. నిత్యం మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 వరకు స్టాళ్లు తెరిచి ఉంటాయి. నిరుడు 200 స్టాళ్లు పెట్టగా.. ఈసారి 300 స్టాళ్లు ఏర్పాటవనున్నాయి.

వైవిధ్య నెలవు దేశంలో పాత పుస్తకాలు కన్పించని ఏకైక పుస్తక ప్రదర్శన.. ఇదే. ప్రముఖ ప్రచురణ సంస్థలు వచ్చి స్టాళ్లు ఏర్పాటు చేస్తాయి. ఏ స్టాల్‌లోనూ ఒకే రకమైన పుస్తకాలు లేకుండా నిర్వాహకులు శ్రద్ధ చూపుతారు.

మరింత ఘనంగా 36వ ప్రదర్శన

ఈసారి మరింత ఘనంగా పుస్తక మహోత్సవం నిర్వహిస్తాం. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రారంభోత్సవానికి రానున్నారు. జనవరి 5న పుస్తక ప్రియుల పాదయాత్రకు మంత్రి లోకేశ్ హాజరవుతారు. ప్రధాన వేదికపై.. రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర, తెలంగాణ సాహిత్యాలపై సదస్సులు నిర్వహిస్తాం. అనువాద, దృశ్య మాలిక, బాల సాహిత్యం.. అంశాలపై సదస్సులుంటాయి. **- టి.మనోహర్ నాయుడు, వీబీఎఫ్ అధ్యక్షులు**

ఇదీ దోమతెర కథ!

గుంటూరు ఆర్టీసీ బస్టాండులో బస్సులు ప్రవేశించే వైపు ఉన్న ప్లాట్‌ఫాం పైన ఇలా వరుసగా తాళాలు వేసిన దోమతెరలు కనిపిస్తాయి. బస్సులో నైట్ డ్యూటీలకు వెళ్లే కండక్టర్లు, డ్రైవర్లు రాత్రి బస చేసే ప్రాంతాల్లో దోమల బెడద తట్టుకునేందుకు దోమతెరలను తీసుకెళ్తారు. వాటిని ఎవరూ తస్కరించుకుండా ఇలా తాళాలు వేస్తామని ఉద్యోగులు తెలిపారు. **-ఈనాడు, అమరావతి**

అసలే నీరసం.. ఫలితాలకు ఎడతెగని జాప్యం

గుంటూరు జీజీహెచ్‌లో రక్త పరీక్షలు, స్కానింగ్ రిపోర్టు కౌంటర్లను పెంచకపోవడంతో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఫలితాలు సకాలంలో అందక నీరసించిపోతున్నారు. రక్తపరీక్షల కేంద్రంలో ఒకే కౌంటర్ ఉంది. ఇక్కడి నుంచి ఓపీ చికిత్స కేంద్రం వరకు వందలాదిమంది రోగులు గంటల తరబడి నిలబడాల్సి వస్తోంది. కనీసం వారు కూర్చోడానికి ఏర్పాట్లు చేసినా బాగుండేది. రక్తపరీక్షల రిపోర్టుల కోసమే రోజుల తరబడి తిరగాల్సి వస్తోందని బాధితులు వాపోతున్నారు. **- ఈనాడు అమరావతి.**

తెనాలిలో తహసీల్దార్ కార్యాలయం ప్రారంభం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: బ్రిటిష్‌కాలం నాటి కార్యాలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారని తహసీల్దార్ గోపాలకృష్ణను మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రశంసించారు. ఆధునికీకరించిన తహసీల్దార్ కార్యాలయాన్ని సోమవారం ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో ఐఎస్‌వో గుర్తింపు పొందిన తొలి కార్యాలయంగా ఘనతను సొంతం చేసుకోగలిగామని తహసీల్దార్ వివరించారు. అనంతరం దాతలను సన్మానించారు. మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, సబ్ కలెక్టర్ సంజనా సింహ, రెవెన్యూ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు, కమిషనర్ రామఅప్పలనాయుడు, విశ్రాంత ఆర్డీవో షేక్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

ప్రారంభోత్సవంలో మంత్రి మనోహర్, ప్రజాప్రతినిధులు, అధికారులు

సీసీఐ డీజీఎంగా నీరజ్‌కుమార్

నేడో, రేపో బాధ్యతల స్వీకరణ

పట్టాభిపురం, న్యూస్‌టుడే: కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా నీరజ్‌కుమార్ రానున్నారు. ఆయన ప్రస్తుతం ముంబైలోని సీసీఐ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తి కొనుగోళ్లు ఊపందుకుంటున్నాయి. ఈ తరుణంలో కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సి ఉంటుంది. ప్రస్తుతం సీసీఐ జనరల్ మేనేజర్‌గా రాజేంద్రషా విధులు నిర్వర్తిస్తున్నారు. సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలు జరగకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాల్సిన అవసరముంది. ఈ నేపథ్యంలో భారత పత్తి సంస్థ సీఎండీ గుంటూరు సీసీఐ బ్రాంచికి ముంబైలోని ప్రధాన కార్యాలయంలో విత్తన విభాగంలో ఉన్న నీరజ్‌కుమార్‌ను పంపుతున్నారు. ఆయన మంగళ, బుధవారాల్లో బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది. జనరల్ మేనేజర్ రాజేంద్రషా ఏయే విభాగాలు పర్యవేక్షించాలి, డీజీఎం నీరజ్‌కుమార్ బాధ్యతలు ఏమిటో రెండు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉందని సీసీఐ వర్గాలు చెబుతున్నాయి. ప్రొక్యూర్‌మెంట్ పర్యవేక్షణ కార్యకలాపాలను జనరల్ మేనేజర్ రాజేంద్రషా పర్యవేక్షిస్తారని వారు పేర్కొంటున్నారు.

18 నుంచి రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలు, ఆంధ్ర యువ సంకల్ప్-2కే25 కార్యక్రమాన్ని ఈనెల 18, 19, 20 తేదీల్లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో తాడేపల్లి సమీపంలోని వడ్డేశ్వరం కేఎల్ విశ్వవిద్యాలయంలో యువజనోత్సవాలు జరుగుతాయన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని, రవాణా, యువజన సేవలు, క్రీడల శాఖ మంత్రి ఎం.రాంప్రసాద్‌రెడ్డి ప్రారంభిస్తారని వివరించారు.

మందుల్లేవ్..

ఏడాదిగా పశువుల ఆసుపత్రులకు సరఫరా నిల్

ఆరు గేదెలను మేపుతున్నా. గడ్డి తినకుండా నలతగా ఉండడం, పారడం, పొదుగు వాపు వంటి రుగ్మతలు వచ్చినప్పుడల్లా పశువుల ఆసుపత్రికెళ్లి డాక్టర్‌కు చెబుతున్నా. మందులు బయట నుంచి తెచ్చుకోవాలని చీటీ రాసిస్తున్నారు. కనీసం వాతపు మందు ఇవ్వాలని అడుగుతున్నా లేదంటున్నారు. దాదాపుగా ఏడాది నుంచి ఇదే పరిస్థితి. బయట కొనుగోలు చేయాలంటే ఎక్కువ మొత్తం వెచ్చించాల్సి వస్తోంది. **– చందు వీరాంజనేయులు, కొల్లిపర మండలం**

న్యూస్‌టుడే – తెనాలి (కొత్తపేట)

మూడు నెలలకోసారి ఇచ్చే మందుల సరఫరాను పశుసంవర్ధకశాఖ నిలిపేసింది. ఇండెంట్ మేర గతేడాదిగా ఔషధాల సరఫరా ఊసే లేదు. ప్రస్తుతం ఆసుపత్రుల్లో ఒక్కోటి నిండుకుంటున్నాయి. చుట్టుపక్కల పశువుల ఆసుపత్రుల్లో మందులేమైనా ఉన్నాయా అని వైద్యులు ఆరా తీయాల్సిన పరిస్థితి. సంచార పశు ఆరోగ్య కేంద్రాల వాహనాల్లోనూ మందులు నిండుకున్నాయి. ఇందులోని వైద్యులు... రైతులకు ఏదో ఒకటి ఇచ్చేసి పంపేస్తున్నారు. మందులేమీ లేకుండా వాటిని నడపడం వల్ల ఉపయోగం లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. బహిరంగమార్కెట్లో మందులు కొనలేక పశుపోషకులు అల్లాడిపోతున్నారు.

ఇండెంట్ ప్రకారం 3 లేదా ఆరు నెలలకు సరిపడా యాంటీ బయాటిక్స్, సెలైన్లు, పాల దిగుబడిని పెంచే వివిధ రకాల మందులను పశువుల ఆసుపత్రులకు అందిస్తుంటారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు ఆలస్యంగా ఇచ్చారు. అక్టోబరు నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబరు వరకు ఇవ్వలేదు. రాష్ట్రమంతటా ఇదే పరిస్థితి. దీనిపై పశుసంవర్ధకశాఖ జిల్లా సంయుక్త సంచాలకుడు కేవీవీ సత్యనారాయణను వివరణ కోరగా.. మందులు లేవన్నది అవాస్తవమన్నారు. తొమ్మిది ఏవీహెచ్‌లు, ఒక వీపీసీ, 45 వెటర్నరీ డిస్పెన్సరీలు ఆర్ఎస్‌కేలు, ఆర్ఎల్‌యూలకు మందులు పంపిస్తున్నట్టు చెప్పారు. వీటిని ఎప్పుడు కొనుగోలు చేయాలో ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకుంటారని చెప్పారు.

జిల్లాలోని పశు సంపద	
ఆవులు	16,171
గేదెలు	1,61,551
గొర్రెలు	1,34,398
మేకలు	24,922
పందులు	1,688
పౌల్ట్రీ కోళ్లు	32.97లక్షలు

అందుబాటులో లేని మందులు

టెర్రా మైసిన్, మోనోమైసిన్, డైక్రిషన్, పెన్సిలిన్ 48 లాక్స్ వంటి యాంటీ బయాటిక్స్. దగ్గు, శ్వాసకోశ వ్యాధులకు వాడే కార్టిజోన్స్‌కు చెందిన ప్రెగ్నిసోలోన్, బలానికి వినియోగించే బి కాంప్లెక్స్, నొప్పులకు వాడే డైక్లోఫినాక్, లివర్ ఎక్స్‌ట్రాక్ట్, పాములు, పురుగులు కరిచినప్పుడు ఇచ్చే యాంటీ వీనమ్

IN MEMORIUM

1942 2002
Late Mr. J.R. MOHAN RAO
Founder & Principal
St. JOHN'S ENGLISH MEDIUM SCHOOL
MISSION COMPOUND, TENALI.
MANAGEMENT, STAFF & STUDENTS
PRINCIPAL : J. SURAJ MOHAN

(c) eenadu

విచారణ పేరుతో ఇబ్బందులు పెట్టడం సరికాదు

డీసీసీబీ కార్యాలయం ఎదుట ఉద్యోగుల ఆందోళన

ప్లకార్డులు ప్రదర్శిస్తూ.. బ్యాంకు ఉద్యోగులు, సీపీఐ నాయకుల నిరసన

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ప్రభుత్వాలు మారిన ప్రతీసారి విచారణ పేరుతో ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం సరికాదని, మోసం చేసిన వారిని అరెస్టు చేయకుండా అధికారులపై ఇష్టమొచ్చిన సెక్షన్లతో కేసులు నమోదు చేయడం హేయమని ఆలిండియా సహకార బ్యాంకు ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.ఎస్.రవికుమార్ అన్నారు. గుంటూరు జిల్లా సహకార బ్యాంకు మాజీ సీఈవో కృష్ణవేణి భర్తను పోలీసులు తీసుకెళ్లడం, ఆయనపై భౌతిక దాడులకు పాల్పడడంపై బ్రాడీపేటలోని సహకార బ్యాంకు కార్యాలయం ఎదుట బ్యాంకు ఉద్యోగ సంఘాలు, సీపీఐ నాయకులు కలిసి సోమవారం నిరసన చేపట్టారు. రవికుమార్ మాట్లాడుతూ సీఈవోగా పనిచేసిన కృష్ణవేణిపై 420 కేసు పెట్టారని, ఆమె ఎవరిని మోసం చేశారని కేసు నమోదు చేశారన్నారు. విచారణలో సస్పెండ్‌కు గురైన మాజీ సీఈవో ఇంటికి వెళ్లి.. వారి కుటుంబ సభ్యులను తీసుకెళ్లి ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. వారు కూడా ఉద్యోగులేనన్న విషయాన్ని పోలీసులు గుర్తుంచుకోవాలన్నారు. ఉద్యోగులపై క్రిమినల్, సివిల్ కేసులు పెట్టడం సరైన విధానం కాదన్నారు. సహకార శాఖలో కొందరు అధికారుల అవగాహన రాహిత్యంతో తప్పు చేసిన వారిని కాకుండా.. రాజకీయంగా ప్రేరేపించిన వారి పేర్లతో విచారణ నివేదిక తయారుచేసి ఉద్యోగులను ఇబ్బందులు పెట్టే చర్యలు చేపడుతున్నారన్నారు. ఇప్పటికైనా ఇటువంటి చర్యలను ఆపకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుడతామన్నారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందించారు.

నిబంధనల ప్రకారమే విచారణ చేపట్టాలి

పోలీసులు నిబంధనల ప్రకారమే విచారణ చేయాలని డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు అన్నారు. మహిళా అధికారుల ఇళ్లకు వెళ్లి.. వారి కుటుంబ సభ్యులతో వ్యవహరించిన తీరును ఖండిస్తున్నామన్నారు. దీనిపై ఎస్పీ, డీఎస్పీని కలిసి విషయం వివరించామని తెలిపారు. విచారణ విషయంలో రాజకీయానికి తావులేదని, బ్యాంకు పరంగా చర్యలు తీసుకున్నామన్నారు. దోషులపై చర్యలు తీసుకోవాలని, సంబంధం లేని ఉద్యోగులపై చర్యలు తీసుకుంటే మాత్రం ఒప్పుకోమన్నారు.

డీసీసీబీ మాజీ సీఈవో ఇంటికి పోలీసులు

కుటుంబ సభ్యులపై చేయి చేసుకున్నారని ఉద్యోగుల ఆందోళన

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ సీఈఓ కృష్ణవేణి ఇంటికి ఆదివారం రాత్రి డీఎస్పీ కార్యాలయం పోలీసులు వెళ్లారు. ఇటీవల ఆమెపై నల్లపాడు స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో సమాచారం సేకరణకు ఆదివారం రాత్రి పోలీసులు ఆమె నివాసానికి వెళ్లారు. ఆ సమయంలో ఆమె లేకపోవడంతో కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరించేందుకు పోలీసులు ప్రయత్నించారు. దీనిపై పోలీసులకు, కుటుంబ సభ్యులకు వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో సమాచార సేకరణకు వెళ్లిన పోలీసుల్లో ఒకరు కృష్ణవేణి కుటుంబ సభ్యులపై చేయి చేసుకున్నట్లు తెలిసింది. విషయం ఉద్యోగులకు తెలియడంతో సోమవారం బ్యాంకు కార్యాలయం ఎదుట ఉద్యోగ సంఘాలు, సీపీఐ నాయకులు ఆందోళనకు దిగారు. నల్లపాడు బ్రాంచిలో జరిగిన అక్రమాల నేపథ్యంలో ఇటీవల ఆమెను బ్యాంకు పాలకవర్గం సస్పెండ్ చేసింది. సహకార శాఖ అధికారులు నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో మొత్తం 11 మందిపై కేసు నమోదు చేశారు. అందులో బ్యాంకు మాజీ సీఈఓ కృష్ణవేణి కూడా ఉన్నారు.

బ్యాటు.. బంతి.. బైకులు

- ఈ నెల 20న టోర్నీ ప్రారంభం
- ఈఎస్ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

ఈనాడు క్రికెట్‌కు రంగం సిద్ధం

EENADU SPORTS LEAGUE 2025

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల ఆటగాళ్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ టోర్నీ రానే వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కళాశాలల జట్లు బరిలో దిగే ఈఎస్ఎల్ క్రికెట్ కప్ 15వ సీజన్‌కు ఈ నెల 20న తెరలేవనుంది. బీసీసీఐ సీనియర్ సెలెక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో ఈఎస్ఎల్ కప్‌ను ఆవిష్కరించనున్నారు. టోర్నీలో బ్యాటు, బంతితో అసాధారణ ప్రతిభ కనబరిచే క్రికెటర్లకు బైక్‌లు బహుమతులుగా దక్కనున్నాయి. సీనియర్, జూనియర్ విభాగాల్లో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'లుగా నిలిచే ఆటగాళ్లకు చెరో బైక్ లభించనుంది. ఈఎస్ఎల్ సీజన్-15కు ప్రకటించగానే అద్భుత స్పందన లభించింది. తెలుగు రాష్ట్రాల కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఈనాడు క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాయి. గత నెల 14న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచాయి. సోమవారం దరఖాస్తులకు తుది గడువు కాగా.. సుమారు 1000 జట్లు ఎంట్రీలు నమోదు చేసుకున్నాయి. మొదట తెలుగు రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం ప్రాంతీయ స్థాయి టోర్నీ జరుగుతుంది. ప్రాంతీయ విజేతలు అంతర్ రాష్ట్ర స్థాయి లీగ్‌లో తలపడతాయి. సీనియర్, జూనియర్ విభాగాల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు గ్రాండ్ ఫైనల్లో పోటీపడతాయి. విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు.. ప్రతిభావంతులకు బైక్‌లతో పాటు ఆకర్షణీయమైన బహుమతులు లభించనున్నాయి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Regional Sponsor: City Chalapathi Institute of Technology, Autonomous, Mothadaka Campus
District Sponsor: City Chalapathi Institute of Technology, Autonomous, Mothadaka Campus
Beverage Partner: CMR Shopping Mall
Gift Partner: KL University (Deemed to be University)
Digital Partner: ఈనాడు.net, ETV Bharat
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by: ఈనాడు

'ఎస్ఆర్ఎం'ను సందర్శించిన యూఎస్ కాన్సుల్ బృందం

యూనివర్సిటీ ప్రతినిధులతో చర్చిస్తున్న యూఎస్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ తదితరులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: యూఎస్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ బృందం సోమవారం ఏపీ-ఎస్ఆర్ఎం యూనివర్సిటీని సందర్శించింది. ఈ సందర్భంగా వర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ సతీష్ కుమార్, రిజిస్ట్రార్ డా. వినాయక్‌లతో పాటు అధ్యాపక బృందం వారికి స్వాగతం పలికారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వర్సిటీ ప్రగతిని వివరించారు. విద్యా బోధన, పరిశోధనలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందుతున్న సహకారం తదితర అంశాలను తెలియజేశారు. వర్సిటీ ఐఆర్‌హెచ్ఎస్ డైరెక్టర్ లక్ష్మీ నరసింహన్ మాట్లాడుతూ.. పలు అమెరికా వర్సిటీలతో ఉన్న భాగస్వామ్య ఒప్పందాలను వివరించారు. అనంతరం కాన్సుల్ బృందం లేబొరేటరీలు, తరగతి గదులను సందర్శించారు. వర్సిటీలోని ప్రతిష్ఠాత్మక అమర్ రాజా, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ టెక్ సెంటర్లను సందర్శించి పరిశోధనలను ప్రశంసించారు.

చర్మకారులకు 'సీబీఎన్ రక్ష ఫుట్‌వేర్' దుకాణాలు

లబ్ధిదారులతో పిల్లి మాణిక్యరావు, నాయకులు

తాడేపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో రహదారి వెంబడి చెప్పులు కుడుతూ జీవనం సాగించే చర్మకారులకు దశల వారీగా సొంతంగా 'సీబీఎన్ రక్ష ఫుట్‌వేర్' ప్రొపైటర్ దుకాణాలను అందజేసి వారి ఆత్మగౌరవాన్ని కాపాడతామని లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు అన్నారు. తాడేపల్లిలోని కార్యాలయం వద్ద సోమవారం 14 మంది లబ్ధిదారులకు ఓ దాత సమకూర్చిన దుకాణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్కో దుకాణం విలువ రూ.80 వేలు ఇందులో భాగంగా మంగళగిరి, గుంటూరు, తెనాలి, చీరాల ప్రాంతాలకు చెందిన చెప్పులు కుట్టే చర్మకారులకు వీటిని అందజేసినట్లు చెప్పారు. జీవో నంబర్ 70 ప్రకారం పోలీస్, అటవీశాఖ, పాఠశాలలు, ఇతర రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలు వినియోగించే చర్మ సంబంధిత వస్తువులు, సామగ్రి లిడ్ క్యాప్ నుంచి కొనుగోలు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని తెలిపారు. విజయవాడ నడిబొడ్డున రూ.100 కోట్లు విలువైన ఎకరం లిడ్‌క్యాప్ భూమిని, గతంలో వైకాపాకు సంబంధించిన వారు ఆక్రమించాలని చూస్తే న్యాయపోరాటం చేసి రక్షించుకున్నామన్నారు. ఇదే తరహాలో రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో లిడ్ క్యాప్ భూములు అన్యాక్రాంతమయ్యాయి, వాటిని కూడా వెనక్కి తీసుకుంటామన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఓ అధికారిని నియమించినట్లు చెప్పారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టీపీఎస్ ప్రసాదరావు, అసిస్టెంట్ మేనేజర్ క్లారెన్స్‌రాజు, చర్మకారుల కోఆపరేటివ్ సొసైటీ ప్రతినిధి జయేంద్ర, బోయాజు, వసంతరావు తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE II ADDL JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT KUKATPALLY
OS.NO: 726/2025
BETWEEN:
Bhaskar Agrochemicals Limited ....Plaintiff
AND:
M/s. Agro Rythu Seva Kandram and another ....Defendants
To
Def No.2. Mr. Subbarao Mundru, S/o. Venkatarayudu Mundru, Partner of M/s. Agro Rythu Seva Kandram, #2-55, Savalyapuram Village, Kanumarlapudi Mandal, Guntur District, Andhra Pradesh - 522646. Cell: 9441753359.
Please take notice that the plaintiff has instituted a suit against you for recovery of amount. You are hereby summoned to appear in the court in person or by a pleader duly instructed on the 6th day of January, 2026 at 10-30 o'clock in the forenoon and answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defence. Otherwise the suit will heard and determined in your absence.
Adjournment date: 06-01-2026.
(By order of the Court)
Place: Kukatpally
Date: 15-12-2025
M/s. SVS Chowdary (TS/639-A/1989), Advocates,
having Chambers at #501, Bhavani Shakti Homes, Plot No.116A-118, Avenue-2, Rajiv Nagar, Hyderabad-500 045.
Email: svs@svscy.net: Cell: 98 660 10103

16 నుంచి విజయకీలాద్రిపై ధనుర్మాస ఉత్సవాలు


ఆహ్వాన ప్రతులు ఆవిష్కరిస్తున్న చినజీయర్‌స్వామి

తాడేపల్లి, న్యూస్‌టుడే: సీతానగరం కొండపై విజయకీలాద్రి దివ్యక్షేత్రంలో ఈ నెల 16 నుంచి వచ్చే నెల 14వ తేదీ వరకు ధనుర్మాస ఉత్సవాలు నిర్వహించనున్నట్లు చినజీయర్‌స్వామి సోమవారం తెలిపారు. అదే విధంగా వచ్చే నెలలో జరిగే క్షేత్రం తొమ్మిదో వార్షికోత్సవ ఆహ్వాన ప్రతులను స్వామీజీ ఆవిష్కరించారు. నిత్యం గోదా అష్టోత్తర శతనామార్చన, పాశురాల పఠనం, తీర్థ ప్రసాద గోష్ఠి, సారె సమర్పణ తదితర కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. వచ్చే నెల 14వ తేదీ గోదారంగనాథుల కళ్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. వచ్చే ఏడాది మార్చి 6 నుంచి 8 వరకు క్షేత్రంలో 27 అడుగుల హనుమాన్ ఏకశిలా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠామహోత్సవాలు ఉంటాయన్నారు.

జాతీయస్థాయి అంధ క్రికెట్ పోటీలు ప్రారంభం

టాస్ వేస్తున్న శాప్ ఛైర్మన్ రవినాయుడు

పెదకాకాని: దివ్యాంగ ప్రతిభావంతుల క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని శాప్ ఛైర్మన్ రవినాయుడు అన్నారు. మండలంలోని నంబూరులోని ఉన్న ఎంఎస్‌కే ప్రసాద్ స్టేడియంలో నగేష్ ట్రోఫీ పురుషుల విభాగం టీ20 జాతీయస్థాయి అంధ క్రికెట్ పోటీలను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జాతీయస్థాయి అంధుల క్రికెట్ పోటీలను ఏపీలో నిర్వహించడం గర్వకారణమన్నారు. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, తమిళనాడు, ఉత్తరాఖండ్ రాష్ట్రాల జట్లు పోటీల్లో తలపడతాయని తెలిపారు.

'అంబటివి అర్థం లేని వ్యాఖ్యలు'

ఈనాడు, అమరావతి: గుంటూరు ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు కూటమి ప్రభుత్వం శంకర్ విలాస్ ఆర్‌ఓబీ నిర్మాణానికి శ్రీకారం చుడితే వైకాపా నేత అంబటి రాంబాబు తదితర నేతలు అనవసర విమర్శలు చేస్తున్నారని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మండిపడ్డారు. శంకర్ విలాస్ బ్రిడ్జ్ మీద పడిన గుంతల్ని కూడా వైకాపా ప్రభుత్వ హయాంలో పూడ్చలేదన్నారు. గుంటూరులో చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి వైకాపా నేతలు అసూయతో రగిలిపోతున్నారన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. 'గతంలో 430 మీటర్ల పొడవున్న వంతెనను.. నేడు 930 మీటర్లకు పెంచాం. 11.5 మీటర్ల వెడల్పు ఉంటే దాన్ని...25 మీటర్లు చేశాం. భవిష్యత్తు అవసరాల్ని దృష్టిలో పెట్టుకొని ఈ మార్పులు చేశాం' అని నసీర్ అహ్మద్ వివరించారు.

వారు డ్రగ్స్ తీసుకున్నారా? లేదా?

పట్నంబజారు, న్యూస్‌టుడే: బాలికకు డ్రగ్స్ అలవాటు చేసిన కేసులో ఏడుగురి అనుమానితులను లాలాపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరంతా డ్రగ్స్‌ను వాడారా? లేదా? అన్నదానిపై సోమవారం పరీక్షలు చేయించారు. ఫోరెన్సిక్ ల్యాబ్ నుంచి వచ్చిన రిపోర్టుల ఆధారంగా వారిపై చర్యలు తీసుకుంటామని డీఎస్పీ అబ్దుల్ అజీజ్ తెలిపారు. బాలికతో పరిచయం ఉన్న యువకుడి ఫోన్‌ను స్వాధీనం చేసుకుని, అందులో ఉన్న సమాచారంతోపాటు ఫొటోలు, వీడియోలు పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ చెప్పారు.

కవిత్వానికి మరణం లేదు

కొసరాజు రచనల సంకలనాన్ని ఆవిష్కరిస్తున్న గరికిపాటి నరసింహారావు, రామజోగయ్యశాస్త్రి, తోటకూర ప్రసాద్, రాయుడు, సుమన్ తదితరులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: కవిత్వానికి మరణం లేదని, దానికి ఉదాహరణే కొసరాజు సాహిత్యమని సుప్రసిద్ధ అవధాని డాక్టర్ గరికిపాటి నరసింహారావు అన్నారు. గుంటూరు జేకేసీ కళాశాల ప్రాంగణంలో తానా, మనసు ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కొసరాజు సర్వలభ్య రచనల సంకలన గ్రంథాన్ని సోమవారం రాత్రి ఆవిష్కరించారు. సభలో గరికిపాటి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భగవంతుని లీలలు వర్ణించలేనట్లే.. కవిత్వపరంగా చూపే లీలలు కూడా వర్ణించడం సాధ్యం కాదన్నారు. కవులకు అంతటి గొప్ప స్థానం సమాజంలో ఉందని, అందుకే కొసరాజు లాంటి మహాకవులు రచించిన కావ్యాలను తప్పనిసరిగా చదవాలన్నారు. కొసరాజు రచనలన్నిటినీ నిస్వార్థంగా సేకరించి ముద్రించిన పారా అశోక్‌కుమార్ కృషి ప్రశంసనీయమన్నారు. చలనచిత్ర గేయ రచయిత రామజోగయ్య శాస్త్రి మాట్లాడుతూ కొసరాజు రాసిన ఏరువాకా సాగారో.. పాట ఈనాటికీ అందరూ పాడుతున్నారంటే.. ఆ కవిత్వంలో ఎంత సహజత్వం, జీవం ఉన్నాయో తెలుసుకోవచ్చన్నారు. గ్రంథ సంకలనకర్త పారా అశోక్‌కుమార్ మాట్లాడుతూ సినీ గేయ రచయిత భువనచంద్ర లాంటి వారు నిరంతరం ఇచ్చిన ప్రేరణతోనే తాను గ్రంథాన్ని రూపొందించగలిగానన్నారు. నటుడు సుమన్ మాట్లాడుతూ తన భార్య కొసరాజు బంధువు కావడం తన అదృష్టమన్నారు. ఈసందర్భంగా కొసరాజు జీవిత విశేషాలపై ఛాయాచిత్ర ప్రదర్శన జరిగింది. తొలుత డాక్టర్ కొసరాజు విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. సభకు తానా పూర్వ అధ్యక్షుడు తోటకూర ప్రసాద్ అధ్యక్షత వహించారు. మనసు ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ మన్నం వెంకటరాయుడు మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా మూడు కోట్ల పేజీల సాహిత్యాన్ని, రచనలను డిజిటలైజ్ చేశామన్నారు. ముందు తెనాలి సైదా ఆర్కెస్ట్రా కొసరాజు పాటల సంగీత విభావరి నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ జాగర్లమూడి మురళీమోహన్, పత్తిపాటి దేవాక్షమ్మ, చలసాని అనురాధ, కస్తల పద్మ, కొసరాజు కుటుంబ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు. ఆవిష్కరణకు ముందు గ్రంథప్రతులను ప్రాంగణంలో పల్లకిలో ఊరేగింపుగా వేదిక వద్దకు తెచ్చారు. ఈసందర్భంగా రామజోగయ్యశాస్త్రిని, గరికిపాటి నరసింహారావులను నిర్వాహకులు సత్కరించారు.

విజ్ఞాన్ యూనివర్సిటీకి పరిశోధన ప్రాజెక్టు మంజూరు

ప్రొఫెసర్లు అశోక్‌కుమార్, సుబ్బయ్యకు ప్రాజెక్టు పత్రాలను అందజేస్తున్న లావు రత్తయ్య

పొన్నూరు, న్యూస్‌టుడే: దిల్లీలోని నావల్ రీసెర్చ్ బోర్డు-డీఆర్‌డీవో నుంచి చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీకి పరిశోధన ప్రాజెక్టు మంజూరైనట్లు ఉపకులపతి పి.నాగభూషణ్ సోమవారం తెలిపారు. విజ్ఞాన్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ కన్వెన్షనల్ ఇంజినీరింగ్ పరిధిలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ పి.అశోక్‌కుమార్, వర్సిటీ రీసెర్చ్ అడ్వైజర్ డాక్టర్ తొండుపు సుబ్బయ్య, భువనేశ్వర్‌లోని సీఎస్ఐఆర్-ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీకి చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ హైడ్రో అండ్ ఎలక్ట్రోమెటలర్జీ విభాగాధిపతి చీఫ్ డాక్టర్ సంజయ్ సంయుక్తంగా ప్రాజెక్టు రూపకల్పనలో భాగస్వాములవుతారని పేర్కొన్నారు. ఈ ముగ్గురు కలిసి పైలెట్ స్కేల్ టెస్టింగ్ ఆఫ్ ప్రాసెస్ ఫ్లో షీట్ ఫర్ ప్రిపరేషన్ ఆఫ్ ఎన్‌హైడ్రస్ మెగ్నీషియం క్లోరైడ్ ఫ్రమ్ సీ వాటర్ బిట్టర్న్స్ అనే అంశంపై పరిశోధన చేస్తారని ప్రకటించారు. ఇందుకోసం రూ.74.35 లక్షలు మంజూరైనట్లు చెప్పారు. ఈ మేరకు ప్రొఫెసర్లను విజ్ఞాన్ విద్యాసంస్థల అధ్యక్షుడు డాక్టర్ లావు రత్తయ్య, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి ప్రత్యేకంగా అభినందించారు.

మంత్రి సత్యకుమార్‌పై దాడి కేసులో మరో ఇద్దరి అరెస్ట్

తుళ్లూరు, న్యూస్‌టుడే: ప్రస్తుత వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌పై 2023 మార్చి 31న రాజధాని గ్రామం మందడం సమీపంలోని మూడు రాజధానుల శిబిరం వద్ద వైకాపా నాయకులు దాడి చేశారు. మందడంలో అమరావతి ఉద్యమం చేస్తున్న రాజధాని రైతులకు సంఘీభావం తెలిపి తిరిగి వస్తుండగా సత్యకుమార్‌తో పాటు పలువురు భాజపా నాయకులపై 3 రాజధానుల శిబిరం వద్ద మాజీ ఎంపీ నందిగం సురేష్, బోరుగడ్డ అనిల్‌తో పాటు మరికొందరు వైకాపా నాయకులు దాడి చేశారు. మా ప్రాంతానికి ఎలా వస్తారంటూ కారు అద్దాలు పగులగొట్టారు. ఈ ఘటనపై భాజపా నాయకుడు పి.సురేష్ ఫిర్యాదు మేరకు మొత్తం 17 మందిపై తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. వారిలో ఏ1గా మాజీ ఎంపీ నందిగం సురేష్ ఉన్నారు. నిందితులుగా ఉన్న చినకాకానికి చెందిన కొలకలూరి లోకేష్, ఉద్దండరాయునిపాలెం లంక గ్రామానికి చెందిన వేమూరి రాజలను ఆదివారం రాత్రి తుళ్లూరు ఎస్‌హెచ్‌వో కొంకా శ్రీనివాసరావు అరెస్టు చేశారు. సోమవారం ఉదయం వారిని మంగళగిరి కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారు. ఇప్పటి వరకు తప్పించుకు తిరుగుతున్న వారిని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. దీంతో ఈ కేసులో ఇప్పటి వరకు మొత్తం 16 మందిని పోలీసులు అరెస్టు చేయగా మరొక వ్యక్తి పరారీలో ఉన్నాడు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

JOBS

Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, T/Callers: 12K- 18K. Vijayawada. ✆ 8121618919, 8978043042.

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్‌ఎస్టేట్ సర్వీసెస్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50) టెలీకాలర్స్ (10) DDOలు (10) కావలెను. 99920 82456.

చుట్టుగుంట నుండి యడ్లపాడు హైవే వరకు గల పరిసర ప్రాంతాల్లో పనిచేయుటకు సెక్యూరిటీగార్డులు మరియు సూపర్వైజర్ కావలెను. 9149986335, 9652689259.

కేర్‌టేకర్ కావలెను. గుంటూరులో ఇంట్లోనే ఉండి పెద్ద వయస్సు గల మగవారిని చూసుకోవలెను. ఏబాదరబందీ లేకుండా ఉన్న మగవారు మాత్రమే కావలెను. 10వ తరగతి చదివి ఉండవలెను. జీతము: నెలకు 12000/- రూ||లు, సంవత్సరమునకు బోనస్: 40000/- రూ||లు, మరియు భోజనం వసతి కల్పించబడును. సంప్ర: 9010299252.

సివిల్‌లో 2 to 5 yrs. అనుభవం గల B.Tech చదివిన సివిల్ ఇంజనీర్లుకావలెను. గుంటూరులో కంపెనీలో పనిచేయుటకు. ✆ 94901 57852.

వంట మనిషి కావలెను: గుంటూరు పట్టణంలో ఏ.టి.అగ్రహారం నందు గృహములో వెజ్ మరియు నాన్‌వెజ్‌లో అన్నిరకముల వంటలు చేయుటకు అనుభవము కలిగిన (ఆడ) వంట మనిషి కావలెను. ✆ 9398991579.

ఫోర్స్ మోటార్స్ LCV వెహికల్స్ రిపేరు చేయుటకు అనుభవమున్న మెకానిక్స్ కావలెను. ఆటోనగర్, గుంటూరు. 9493240543.

అజయ్ టెక్స్‌టైల్స్. కొత్తపేట గుంటూరు. పనిచేయుటకు హెల్పర్స్ (యువకులు) కావలెను. అ: 10th/ ఇంటర్ పా/ ఫె. జీతం: 10K 8555893938.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు SENIOR CONSTRUCTION SITE IN-CHARGES గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము 50000/- నుండి 60000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: CIVIL Diploma మరియు CIVIL Engineering. వయస్సు: 30 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 8978480429.

గుంటూరులో మా ఇంటి నుండి Online Job చేయుటకు ఒక మహిళా ఉద్యోగి కావలెను. శాలరీ: 10K. 6309317089.

MARKETING/ SALES

Wanted Marketing Managers. Simple & Smart Work using Mobile, Work from any where, Best salary & incentives, Special offer for Marketing Experience & Retired people. ✆ 91823 48839.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	44,546
అమ్మకాలు:	42,214
నిల్వలు:	8,595

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ..ల్లో)

334	10,000-17,000
నంబర్ 5	11,500-15,400
273	10,500-14,000
341	10,500-16,500
సూపర్ 10	12,000-16,500

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-15,600
బాడిగ	10,500-16,500
దేవనూరు డీలక్స్	11,000-16,600
ఆర్మూర్	10,000-12,600

ఏసీ కామన్ వెరైటీ

334	10,500-16,700
నంబర్ 5	11,000-15,300
341	11,000-16,400
4884	11,500-14,300
సూపర్ 10	12,000-16,500

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	11,000-14,800
బాడిగ	10,000-16,400
దేవనూరు డీలక్స్	10,500-15,800
తాలు	5,200-7,600

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

సొంత గ్రామాల్లోనే ప్లాట్లు కేటాయించండి

అడిగితే అవమానిస్తున్నారని రాజధాని రైతుల ఆవేదన

సీఆర్డీఏ అదనపు కమిషనర్ భార్గవ తేజను ప్రశ్నిస్తున్న రైతులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాయపూడి సమీపంలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో సోమవారం రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ఈ-లాటరీ విధానంలో ప్లాట్ల కేటాయింపులు జరిగాయి. ఆ సమయంలో అక్కడికి వచ్చిన కొందరు రైతులు తమకు న్యాయం జరగటం లేదంటూ ఆందోళన వ్యక్తం చేశారు. తమ గ్రామాల్లో ఉండవల్లి, పెనుమాక గ్రామస్థులకు ప్లాట్లు కేటాయిస్తూ..తమకు మాత్రం ఐనవోలు, శాఖమూరు ప్రాంతాల్లో ఎందుకు కేటాయిస్తున్నారంటూ మందడం, వెలగపూడి గ్రామాలకు చెందిన రైతులు సీఆర్డీఏ అదనపు కమిషనర్ ఏ.భార్గవతేజను నిలదీశారు. 'గతంలో వివాదాల్లో ఉన్న భూముల్లో సీఆర్డీఏ మాకు ప్లాట్లు కేటాయించింది. రిజిస్ట్రేషన్‌కు సమస్యలు రావటంతో ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయించాలని కోరాం. ఈ-లాటరీలో వాటిని కేటాయిస్తామన్నారు. తీరా ఇక్కడికి వస్తే మాకు వేరే చోట.. బయటి వ్యక్తులకు మా గ్రామంలో ప్లాట్లు ఇస్తున్నారు. అడుగుతుంటే ప్లాట్లు తీసుకొనే వారు ఉండి..మిగిలిన వారు వెళ్లిపోవచ్చంటూ అధికారులు అవమానపరిచారు' అని వెలగపూడి గ్రామానికి చెందిన ఇడుపులపాటి సీతారామయ్య, పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఉన్నతాధికారులతో చర్చించి సంక్రాంతి లోపు ఈ-లాటరీలో కోరినచోట ప్లాట్లు కేటాయించేందుకు కృషి చేస్తామని భార్గవతేజ రైతులకు సర్దిచెప్పారు. సమస్యను పరిష్కరించకపోతే ఈ విషయాన్ని త్రిసభ్య కమిటీ దృష్టికి తీసుకు వెళతామని అసహనం వ్యక్తం చేస్తూ కొంత మంది రైతులు ఈ లాటరీలో పాల్గొనకుండా అక్కడి నుంచి వెళ్లిపోయారు. వెలగపూడికి చెందిన తోకల శ్రీధర్, మాదల శేషగిరి, మందడం గ్రామానికి చెందిన ముప్పవరపు వెంకట రత్తయ్య, సురేష్ బాబు తదితర రైతులు ప్లాట్ల కేటాయింపులో తమకు న్యాయం జరగలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, రిటైల్ ధర - 152, చికెన్ విత్‌స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 252 చికెన్ స్కిన్‌లెస్ - 262.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

సీఎం సభకు కట్టుదిట్టమైన భద్రత

ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

తాడేపల్లి, న్యూస్‌టుడే: పోలీసు కానిస్టేబుళ్లుగా నూతనంగా ఎంపికైన వారికి మంగళగిరి ఏపీఎస్పీ ఆరో బెటాలియన్ ప్రాంగణంలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నియామక పత్రాలను అందజేయనున్న నేపథ్యంలో సభా ప్రాంగణం వద్ద బందోబస్తు ఏర్పాట్లను సోమవారం ఎస్పీ వకుల్‌జిందాల్ పరిశీలించారు. ఎవరెవరు ఎక్కడ విధులు నిర్వహించాలో స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అతిథులు వచ్చేవెళ్లే మార్గాల్లో ఎలాంటి అవాంతరాలు లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఇక్కడి పోలీసు కంట్రోల్‌రూమ్, ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. అదనపు ఎస్పీ రమణమూర్తి, రవికుమార్, హనుమంతరావు, డీఎస్పీలు మురళీకృష్ణ, తదితరులు ఎస్పీ వెంట ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందన వందనం

తాడికొండ, న్యూస్‌టుడే: తాడికొండ తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ప్రధాన రహదారిపై భారీ గుంత పడింది. ఈ సమస్యను స్థానికులు తాడికొండ రోడ్లు భవనాల శాఖ అధికారుల దృష్టికి 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా తీసుకెళ్లారు. స్పందించిన వారు మరమ్మతులు చేయించారు.

తాడికొండ, న్యూస్‌టుడే: రావెల గ్రామ శివారు ప్రధాన రహదారికి ఇరుపక్కలా పంట కాలువల్లో వ్యర్థాలు చేరాయి. పంట పొలాలకు నష్టమంగా నీరు అందడం లేదు. ఈ సమస్యను రావెల ఐన్‌లోనే పంచాయతీ కార్యదర్శి అనిల్ దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. స్పందించిన ఆయన జేసీబీ సహాయంతో పంట కాలువలో పూడిక తీయించారు.

తుళ్లూరు, న్యూస్‌టుడే: హరిశ్చంద్రపురం, అబ్బరాజుపాలెం గ్రామాల్లో రాత్రి వేళ దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కార్యదర్శి శివ సత్యనారాయణ పారిశుద్ధ్య కార్మికులతో ఫాగింగ్ చేయించారు.

తుళ్లూరు, న్యూస్‌టుడే: పెదపరిమి గ్రామంలో సైడు కాలువల్లో చెత్త పేరుకుని మురుగు నీరు నిలిచిపోయింది 'మేమున్నాం మీకు తోడుగా' కార్యక్రమం ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు పారిశుద్ధ్య కార్మికులతో మురుగు కాలువలను శుభ్రం చేయించారు.

వృద్ధులు తొలగించారు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి నుంచి నిడమర్రు ప్రధాన రహదారిలోని ఆరవింద స్కూల్ సమీపంలో డ్రైనేజీలో వ్యర్థాలు పేరుకుపోయి దోమలు వ్యాపిస్తున్నాయి. ఈ సమస్య ఈ నెల 15వ తేదీన 'దుర్వాసన..దోమలు' శీర్షికన ప్రచురితమైంది. కమీషనర్ అలీమ్ బాషా ఆదేశాలతో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇందు స్పందించారు. పారిశుద్ధ్య కార్మికులతో మురుగు కాలువలో పూడిక తీయించారు.

ఎన్నాళ్లీ తాగునీటి కష్టాలు..?

ముందుకు సాగని 'జల్‌జీవన్ మిషన్' పనులు

దుగ్గిరాల, న్యూస్‌టుడే

బాలుర హైస్కూలులో తుప్పల మధ్య నిరుపయోగంగా పైపులు

తాగునీటి ట్యాంకుకు శంకుస్థాపన చేశారు సరే.. ప్రారంభించేది ఎప్పుడు అనేది ఇప్పుడు దుగ్గిరాల ప్రజల ప్రశ్న. జలజీవన్ మిషన్ కింద రూ.4.04 కోట్లతో స్వచ్ఛమైన నీరు అందించే ప్రక్రియకు మూడు నెలల క్రితం భూమి పూజ చేశారు. కానీ నేటికీ పని మొదలు కాలేదు. వర్షాల కారణంగా నిర్మాణ ప్రదేశంలో కొంత నీరు చేరింది. ఇప్పుడు ఆ నీరంతా పోయింది. ఇక పనులు ప్రారంభించడమే తరువాయి. స్థానిక పంచాయతీ కార్యాలయానికి సమీపంలో ఉన్న 25 సెంట్ల స్థలంలో 2 లక్షల లీటర్ల సామర్థ్యం ఉన్న ట్యాంక్, కొమ్మమూరు కాల్వ వద్ద నీరు సేకరించే కేంద్రం, అక్కడి నుంచి ట్యాంక్ వరకూ పైపుల నిర్మాణం, ట్యాంక్ వద్ద సంపు, గ్రామంలో 8 కి.మీ నుంచి 10 కి.మీ వరకూ పైప్‌లైన్ ఏర్పాటు చేయనున్నట్లు శంకుస్థాపన రోజున అధికారులు, గుత్తేదారు ప్రకటించారు. కానీ అంగుళం పని జరగలేదు. 15 వేలు జనాభా ఉన్న దుగ్గిరాలలో ఇళ్లలో వాటర్‌ఫిల్టర్‌లు పెట్టుకున్నా నెలరోజులకే అవి నల్లగా, గోధుమరంగులో మారిపోయి అల్లాడుతున్నారు. జలజీవన్ మిషన్ అమలైతే అవస్థలన్నీ పోతాయని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. నిర్మాణం గురించి అధికారుల్ని ఎప్పుడు అడిగినా అదిగో..ఇదిగో అనడమే సరిపోతోంది. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేణుగోపాలస్వామిని ప్రశ్నిస్తే గుత్తేదారుతో మాట్లాడామని వారం రోజుల్లో పనులు జరిగే అవకాశం ఉందని చెప్పారు.

విష సర్పాలు చేరుతున్నాయి..

జల్‌జీవన్ మిషన్ కింద తెచ్చిన పైపులు స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో గుట్టలుగా ఏనాడో వేశారు. వాటిల్లో నుంచి మొక్కలు పెరిగి చెట్లవుతున్నాయి. వాటిలో విష సర్పాలు చేరుతున్నాయి. ఇటీవల ఒక పాము బుసలు కొడుతూ బయటకు వచ్చిందని స్కూలులో వాలీబాల్ ఆడుతున్న వారు ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలు ఉన్న సందర్భంలో ఇలా సర్పాలు బయటకు వచ్చి ఏదైనా జరిగితే బాధ్యత ఎవరిదని వారు ప్రశ్నిస్తున్నారు. కనీసం స్కూలులో పైపులు వేసిన చోట శుభ్రమైనా చేయించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

21న 'పల్స్ పోలియో' కార్యక్రమం

పెదనందిపాడు, న్యూస్‌టుడే: 'పల్స్ పోలియో' కార్యక్రమం ఈ నెల 21న నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇక్కడి తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి టాస్క్‌ఫోర్సు సమావేశంలో తహసీల్దార్ హేనాప్రియ, ఎంపీడీవో లక్ష్మీదేవి, మండల వైద్యఆరోగ్యాధికారి ప్రియంవద, ఎంఈవో జాకబ్, సీహెచ్‌వో ప్రసాదస్వామి, ఏవో సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. మండలంలో 19 బూత్‌లతో పాటు ఒక మొబైల్ టీంను కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు.

దుగ్గిరాల, న్యూస్‌టుడే: దుగ్గిరాల, ఈమని పీహెచ్‌సీల పరిధిలోని 18 గ్రామాల్లో 25 పోలియో చుక్కల కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వైద్యులు డాక్టర్ అబ్దుల్‌రహమాన్, డాక్టర్ రహమాన్‌సుల్తానా అధికారులు చెప్పారు. పోలియో కార్యక్రమానికి సంబంధించి పెద్దూలుపై సోమవారం తహసీల్దార్ సునీత, ఎంపీడీవో శ్రీనివాసరావుల అధ్యక్షతన మండల స్థాయి టాస్క్‌ఫోర్స్ సమావేశంలో వర్చించారు.

ఆధార్ క్యాంపుల వివరాలివే..

ప్రత్తిపాడు(కాకుమాను), న్యూస్‌టుడే: మండలంలోని పాఠశాలల్లో విద్యార్థులకు ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీఈవో శివపార్వతి తెలిపారు. ప్రత్తిపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో 16,17 తేదీలలో నిర్వహించనున్నట్లు చెప్పారు. 18న రాంపాటివారిపాలెం ఎంపీపీ పాఠశాల, 19న తూర్పుపాలెం ఎంపీపీ పాఠశాల, చినకొండ్రుపాడు 20, 22, 23, 24తేదీలలో క్యాంపులు జరుపుతున్నట్లు చెప్పారు. విద్యార్థుల బయోమెట్రిక్ అప్‌డేట్ చేయించాలని సూచించారు.

సిరిపురంలో డెంగీ కేసు

మేడికొండూరు, న్యూస్‌టుడే: మండలంలో డెంగీ కేసు వెలుగులోకి వచ్చింది. సిరిపురానికి చెందిన 66 ఏళ్ల వృద్ధురాలికి కొద్ది రోజుల కిందట జ్వరం వచ్చింది. వైద్యం కోసం గుంటూరు వెళ్లగా పరీక్షించిన వైద్యులు డెంగీ లక్షణాలు ఉన్నట్లు నిర్ధారించారు. ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతుందని వైద్య సిబ్బంది తెలిపారు.

ఇంటికి చేరే దారి.. ఇబ్బందిగా మారి..

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: కాజ గ్రామం నుంచి నంబూరు వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. టోల్ ఫీజు చెల్లించకుండా తప్పించుకునేందుకు భారీ వాహనాలు ఇటుగా వెళ్తున్నాయని, వాటి దాటికి రోడ్డు ఛిద్రమైందని గ్రామస్థులు చెబుతున్నారు. మరోవైపు ట్రాఫిక్ సమస్యలతో నిత్యం జనం అల్లాడుతున్నారు. రహదారి పొడవునా గుంతలు పడి ద్విచక్రవాహనదారులు అదుపుతప్పి కింద పడిన సందర్భాలు ఉన్నాయి. చిన్న పిల్లలను బయటకు పంపాలంటేనే భయాందోళనకు గురవుతున్నామని స్థానికులు చెబుతున్నారు. మరోవైపు గుంటూరు ఛానల్ కాలువపై ఉన్న శిథిలావస్థకు చేరిందని, సంబంధిత అధికారులు దృష్టిసారించి మరమ్మతులు చేయించాలని వారు కోరుతున్నారు. ☆ చినకాకాని నుంచి వెంకటరెడ్డి పాలెం, కాజ వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. హైవే రోడ్డు పనులు జరుగుతుండగా వెంకటరెడ్డిపాలెం వెళ్లాలంటే కాజ గ్రామం చుట్టూ తిరిగి రావాల్సి పరిస్థితి నెలకొంది. ఈ రోడ్డు వెంబడి దట్టమైన చెట్లు పెరిగాయి. వీటి కొమ్మలు రోడ్డుపైకి విస్తరించాయి. దీనికి తోడు వీధి దీపాలు లేవు. రాత్రి వేళల్లో ఇటుగా రావాలంటేనే ప్రజలు వణికిపోతున్నారు.

కాజ-నంబూరు రోడ్డు..

చినకాకాని వెళ్లే దారి ఇలా..

అమరజీవి త్యాగం ఎనలేనిది

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం సోమవారం నిర్వహించారు. మంగళగిరి ఏపీఎస్పీ ఆరో బెటాలియన్‌లో కమాండెంట్ నగేష్‌బాబు శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంగళగిరి మెయిన్ బజారులోని విగ్రహానికి ప్రపంచ ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు దేవతి భగవన్నారాయణ, ప్రతినిధులు మాజేటి సూర్యదేవ(గోపాల్) ప్రభృతి, గాదంశెట్టి సుజాత, వనమా కిరణ్‌కుమార్, పసుమర్తి మురళీకృష్ణ తదితరులు నివాళులు అర్పించారు.

మంగళగిరి మెయిన్ బజారులో ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు

పెదనందిపాడులో..

ఏటుకూరు గ్రంథాలయంలో..

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: ఏటుకూరు గ్రంథాలయంలో పొట్టి శ్రీరాములు, మాజీ ఉపప్రధాని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌ల చిత్రపటాల వద్ద గ్రామస్థులు, సిబ్బంది నివాళులర్పించారు.

పెదనందిపాడు: పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం సందర్భంగా సోమవారం స్థానిక ఆర్య వైశ్య కల్యాణ మండపం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు కృష్ణ, అశోక పాఠశాల డైరెక్టర్ లక్ష్మీనారాయణ, సభ్యులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణతో మెరుగైన జీవనం

ప్రదర్శనను ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ శ్రీనివాస్, అధ్యాపకులు

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: మొక్కలు నాటి వాటిని సంరక్షించుకున్నప్పుడే మానవాళి మనుగడ సాధ్యమవుతుందని, 'హరితాంధ్ర' నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఆర్వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. ఆ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా సోమవారం చౌడవరం, ఓబునాయుడుపాలెం, పొత్తూరు, యనమదల, తిక్కిరెడ్డిపాలెం, కోయవారిపాలెం, కొండెపాడు, బోర్రావారిపాలెం గ్రామాల్లోని రహదారులకు ఇరువైపులా, పాఠశాల ప్రాంగణాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, పార్కులు, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటారు. మొక్కల సంరక్షణపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చేపట్టిన ర్యాలీని ప్రిన్సిపల్ కొల్లా శ్రీనివాసరావు ప్రారంభించారు. కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ, కోశాధికారి డాక్టర్ కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయండి

దుగ్గిరాల, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో డిసెంబర్ 31వ తేదీ నుంచి జనవరి 4వ తేదీ వరకు జరుగుతున్న సీఐటీయూ అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని ఆ సంఘం దుగ్గిరాల సమన్వయ కమిటీ కన్వీనర్ జె.శ్రీనివాసరావు కోరారు. ఈ సందర్భంగా సోమవారం భవన నిర్మాణ కార్మికుల సంఘం, సెంట్రల్ వేర్ హౌసింగ్ మూటా కార్మికుల సంఘం ఆధ్వర్యంలో రెండు చోట్ల ప్రచార కార్యక్రమాలు జరిగాయి. కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని, కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జెట్టి బాలరాజు, ఏసోబు, శివయ్య, వీరయ్య, మాణిక్యరావు తదితరులున్నారు.

ప్రత్తిపాడు(కాకుమాను), న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ఈ నెల 26వ తేదీ నుంచి జనవరి 4 వరకు జరిగే సీఐటీయు అఖిల భారత మహాసభలు జరగనున్నట్లు జిల్లా అధ్యక్షుడు లక్ష్మణరావు తెలిపారు. ప్రత్తిపాడులో ఆటో స్టాండ్ యూనియన్ వద్ద సీఐటీయు జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.

ఎండైనా.. వానైనా ఇంతే..!

ఫిరంగిపురం మండల కేంద్రంలోని విజ్ఞానపురం, ఆరోగ్యనగర్ రైల్వే అండర్‌పాస్‌లోకి నీరు చేరి రోజుల తరబడి నిల్వ ఉండి దుర్వాసన వస్తోంది, దోమల వ్యాప్తి చెందుతున్నాయి. వాన కురిస్తే నీరు చేరి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. నిత్యం ఇటుగా విద్యార్థులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో ప్రయాణిస్తుంటారు. రాత్రి వేళ లైట్లు వెలగకపోవడంతో అవస్థలు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. **- ఫిరంగిపురం న్యూస్‌టుడే**

క్రీడల్లో మెరిసి.. పతకాలతో మురిసి

గోవర్ధన్

తాడేపల్లి, న్యూస్‌టుడే: జాతీయస్థాయి రగ్బీ పోటీలకు తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు మెగావత్ భువనేశ్వరిబాయి, రావిపాటి దివ్య ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కాకుమాను జోజప్ప సోమవారం తెలిపారు. రగ్బీ సౌత్‌జోన్ ఖేల్ ఇండియాలో భాగంగా ఏపీ రాష్ట్ర సబ్‌జూనియర్ బాలికల అండర్-15 విభాగంలో జరిగిన రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీల్లో జాతీయస్థాయికి మెగావత్ భువనేశ్వరిబాయి ఎంపికైంది. ఈనెల 27, 28 తేదీల్లో చెన్నైలోని జేఎన్ స్టేడియంలో జరిగే ఖేల్ ఇండియా సౌత్‌జోన్ అస్మిత్‌లీగ్ పోటీల్లో ఏపీ జట్టు తరపున విద్యార్థిని పాల్గొంటుందని తెలిపారు. ఎనిమిదో తరగతి చదువుతున్న రావిపాటి దివ్య అండర్-14 విభాగంలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన కృష్ణాజిల్లా గన్నవరంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచి జాతీయ జట్టుకు ఎంపికైంది. ఒడిశాలో జరిగే జాతీయ స్థాయి రగ్బీ పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. దాత, మాజీ సర్పంచి చిన్నరంగా షరీఫ్, ఈపూరి కోటయ్య, ఎస్ఎంసీ ఛైర్మన్ బషీరున్నీసా, కాట్రగడ్డ మధుసూదనరావు, నూతక్కి రవి తదితరులు విద్యార్థునులను అభినందించారు.

విద్యార్థినులతో హెచ్ఎం, ఉపాధ్యాయులు

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న అండర్-14 విభాగంలో కె. గోవర్ధన్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు రజనీనాయక్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో ఈ నెల 16వ తేదీ నుంచి 18 వరకు జరిగే పోటీల్లో అతడు జిల్లా జట్టు తరపున పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థిని ప్రధానోపాధ్యాయుడు తాతిరెడ్డి, ఉపాధ్యాయులు మంజులవాణి, సుజాత, శ్రీదేవి, అన్వర్ తదితరులు అభినందించారు.

జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపిక

ప్రత్తిపాడు (కాకుమాను), న్యూస్‌టుడే: యనమదల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కొమ్మిశెట్టి అంబికాలక్ష్మి జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఈ నెల 11 నుంచి 13వరకు నెల్లూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ చూపించినట్లు చెప్పారు. జనవరి 27న రాంచీలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు హాజరుకానున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు అభినందనలు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పాలపర్రు శ్రీ నారసింహా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఏపీ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల నిర్వహణలో తమ వంతు సేవలందించిన ఎల్ఎం పాఠశాల, పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులకు వేర్వేరుగా సోమవారం జరిగిన కార్యక్రమాలలో ఏపీఎంఏ జనరల్ సెక్రటరీ వరప్రసాద్, కార్యదర్శి జి. రాంబాబు ప్రశంసాపత్రాలు ఇచ్చి అభినందించారు. పోటీలో ప్రతిభ చూపి పతకాలు సాధించిన శేషగిరిరావు, రమణేశ్వరి, సునిత, రంగారావులను సత్కరించారు. కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు బి. రాంబాబు, రామారావు, పూర్ణచంద్రరావు, దాత ముద్దన రాఘవయ్య, ప్రిన్సిపల్స్ కిరణ్‌జోష్, శాంతకుమారి, వీరరాఘవయ్య, పీడీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ కంఠాలు కేటాయించాలని వినతి

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని గ్రామం అనంతవరంకు చెందిన రైతు గోరిజాల శ్రీహరితో పాటు మరికొందరు రైతులు సోమవారం రాయపూడి సమీపంలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో అదనపు కమిషనర్ ఏ.భార్గవ తేజను కలిసి గ్రామకంఠాలు కేటాయించాలని కోరారు. తనకు గ్రామంలో ఆర్ 1 జోన్‌లో సర్వే నెం.52సి1లో 78 సెంట్లు భూమి ఉందని.. దానిలో తనకు 10 సెంట్లు గ్రామకంఠంగా కేటాయించేలా చూడాలని శ్రీహరి కోరారు. తాను 2.25 ఎకరాలను భూ సమీకరణలో రాజధానికి ఇచ్చినట్టు తెలిపారు. తనతో పాటు అర్జీలు అందించిన వారికి ప్రత్యేకంగా ఈ లాటరీ నిర్వహించి సీఆర్డీఏ భూముల్లో ప్లాట్లు కేటాయించి గ్రామ కంఠాలు ఇస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామాభివృద్ధికి రాఘవయ్య కృషి

నివాళులర్పిస్తున్న ప్రిన్సిపల్ వీరరాఘవయ్య, లక్ష్మీనారాయణ

నాగులపాడు(పెదనందిపాడు) న్యూస్‌టుడే: నాగులపాడు సర్పంచిగా పనిచేసిన ఆళ్ల రాఘవయ్య గ్రామాభివృద్ధికి విశేష కృషి చేశారని పెదనందిపాడు కళాశాల ప్రిన్సిపల్ వీరరాఘవయ్య అన్నారు. రాఘవయ్య వర్ధంతి సందర్భంగా సోమవారం గ్రామప్రధాన కూడలిలోని ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలో పలు అభివృద్ధి పనులు నిర్వహించారన్నారు. నల్లమడ రైతుల సమస్యల పరిష్కారానికి కూడా తన వంతు కృషి చేశారని పేర్కొన్నారు. అశోక పాఠశాల డైరెక్టర్ లక్ష్మీనారాయణ, పీడీ శ్రీనివాస్, సుబ్బారావు, శ్రీనివాసరావు, నలజాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన కాలమానిని ఆవిష్కరణ

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా రెంటచింతల మండలంలోని సత్రశాల శ్రీభక్తమార్కండేయ పద్మశాలి అన్నదాన సేవా సంఘం ముద్రించిన 2026 నూతన సంవత్సర కాలమానిని (క్యాలెండర్)ని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు సోమవారం ఆవిష్కరించారు. మంగళగిరిలోని భావనారుషి స్వామి దేవస్థానంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అన్నదాన సేవాసంఘం గౌరవాధ్యక్షుడు గుర్రం చిన్న వీరయ్య, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బట్టు సదానందశాస్త్రి, సత్రం అధ్యక్షుడు ఏలే వెంకట కోటయ్య, ప్రధాన కార్యదర్శి సూరెపల్లి పాపారావు తదితరులు పాల్గొన్నారు.

'వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు'

మంగళగిరి, న్యూస్‌టుడే: మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైకాపా చేపట్టిన కోటి సంతకాల సేకరణ ముగింపు కార్యక్రమంలో భాగంగా మంగళగిరిలో సోమవారం సాయంత్రం ఆ పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. బస్‌స్టాండ్ కూడలిలో అంబేడ్కర్ విగ్రహానికి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి సంయుక్తంగా ర్యాలీని ప్రారంభించారు. తాడేపల్లిలోని వైకాపా కేంద్ర కార్యాలయం వరకు ప్రదర్శన సాగింది. నాయకులు ఆకురాతి రాజేష్, నాలి వెంకటకృష్ణ, వేణుగోపాలసోమిరెడ్డి, అమరా నాగయ్య, శివగోపయ్య తదితరులు పాల్గొన్నారు.

కొలువుదీరిన కార్యవర్గం

బాధ్యతలు స్వీకరిస్తున్న తడవర్తి కేశవరావు

ఫిరంగిపురం న్యూస్‌టుడే: ఫిరంగిపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్‌గా యర్రగుంట్లపాడు గ్రామానికి చెందిన తడవర్తి కేశవరావు, మేడికొండూరు మండలం వెలవర్తిపాడు గ్రామానికి చెందిన షేక్ జానీబేగం వైస్ ఛైర్మన్‌గా సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నూతన పాలకవర్గ సభ్యులందరూ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఛైర్మన్ డేగల ప్రభాకర్, కొత్తపల్లి కోటేశ్వరరావు, మండవ నరసింహారావు, ఏపూరి పూర్ణచంద్రరావు, బంధనాథం జ్యోతి, తెదేపా, జనసేన నాయకులు పాల్గొన్నారు.

సేవలు అభినందనీయం

మంగళగిరి గ్రామీణం: చినకాకానిలోని షైన్ ఆనంద శరణాలయం వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఆ ఫౌండేషన్ ఛైర్మన్ డీజీ నాయక్, శరణాలయం నిర్వాహకురాలు మాట్లాడుతూ గత 19 ఏళ్లుగా తల్లిదండ్రులు కోల్పోయిన బాలబాలికలను చేరదీస్తున్నట్లు చెప్పారు. సృజనాత్మకతను బయటకు తీసే విధంగా బాల బాలికలకు శిక్షణ అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు ఫౌండేషన్ సేవలను కొనియాడారు. బాలబాలికల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్థానిక ప్రముఖులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కాకుమాను ఎంపీడీఓ ఉషారాణి

కాకుమాను, న్యూస్‌టుడే: కాకుమాను ఎంపీడీఓగా తమలపాకుల ఉషారాణి సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆమె తాడేపల్లి నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు కాకుమాను ఎంపీడీఓగా విధులు నిర్వహించిన యుగకీర్తి.. పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉషారాణి మాట్లాడుతూ మండల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. సచివాలయ ఉద్యోగుల కూడా సమయపాలన పాటిస్తూ ప్రజలకు సేవ చేయాలన్నారు.

మనవడిని చూసేందుకు వెళ్తూ నానమ్మ దుర్మరణం

మేడికొండూరు, న్యూస్‌టుడే: మనవడిని చూసేందుకు వెళ్తూ నాన్నమ్మ మృతి చెందిన సంఘటన ఇది. మేడికొండూరు పోలీసులు తెలిపిన వివరాల మేరకు పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం కొమెరపూడికి చెందిన యర్రా హైమావతి(65) కొన్నాళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. మనవడ్ని చూసేందుకు కుమారుడు లక్ష్మయ్యతో కలిసి ద్విచక్ర వాహనంపై గుంటూరు బయలుదేరారు. ఈ క్రమంలో కొర్రపాడు పెట్రోల్ బంకు సమీపంలో వంతెన వద్దకు రాగానే ఆమె కళ్లు తిరుగుతున్నాయని కూమారుడితో చెప్పారు. ఆయన బైక్‌ను పక్కకు ఆపేలోగా వాహనంపై నుంచి ఆమె కింద పడిపోయారు. తలకు తీవ్ర గాయం కావడంతో ఆమెను గుంటూరు సర్వజనాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే హైమావతి మృతి చెందినట్లు నిర్ధారించారు. ఆమె బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రీసర్వే సమస్యలు పరిష్కరించాలి

పెదనందిపాడు, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన భూ రీసర్వేలో సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏపీ రైతు సంఘ జిల్లా సహాయ కార్యదర్శి కె. వెంకటశివరావు డిమాండ్ చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. భూ కొలతల తేడా సమస్యలను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జరిగిన రీ సర్వేలో భూ కొలతల విషయంలో అనేక తప్పులు ఉన్నాయని చెప్పారు. అప్పట్లో రైతులకు సమాచారం ఇవ్వకుండా సర్వే నిర్వహించారన్నారు. ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. తహసీల్దార్ హేనాప్రియ మాట్లాడుతూ భూ సమస్యలున్న రైతులు అర్జీలను ఇస్తే పరిశీలించి పరిష్కరిస్తామని చెప్పారు. రైతు సంఘ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు బి. శంకరయ్య, నాయకులు రమేష్‌బాబు, రామారావు, రాజేంద్ర, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘ నాయకులు, రైతుల నినాదాలు

వేలం ప్రకటన

IN THE COURT OF THE II ADDL.CIVIL JUDGE (JUNIOR DIVISION):: GUNTUR
E.P. No. 37/2025 in O.S. No. 497/2022
Between:
Veluvolu Siva Rama Krishna. ...D.Hr.
And
Muppalla Sridhar. ...J.Dr.

పై నెంబరు ఇ.పి.లో యిస్తీహారు జారీ కాబడి జప్తు ఖాయమైన జె.డి.ఆర్.తాలుకు షెడ్యూలు ఆస్తులు వేలం వేయుటకు శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేస్తూ ది.30-12-2025కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట జరగు వేలంలో పాల్గొని పాట పాడుకొనవచ్చును. ఇతర వివరాలకు డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్ గారిని గాని, శ్రీ కోర్టు వారి నాజరు గారిని గాని సంప్రదించగలరు.

Schedule:Item No.1: Guntur Dt., Prathipadu Sub.Dt, H/o.Yanamadala, Koyavaripalem Gram Panchayat Area, Yanamadala Grama D.No.1066-2, an extent of Ac.7-44 cents, out of which an extent of Ac.0-32 cents of land is being bounded by on the **East :** Property belongs to Muppalla Lakshmi Chakravarthy, **South:**Property belongs to Chimata Suryanarayana, **West:** Sarkar Donka, **North:** Property belongs to Doradla Radha Krishna Murthy,Within the above said boundaries an extent of Ac.0-32 cents or Hc.0-13 of land along with all easement rights.
డి.హెచ్.ఆర్. విలువ: 7,00,000/-
అమీనా విలువ : 7,00,000/-

Item No.2: Guntur Dt, Prathipadu Sub Dt, H/o.Yanamadala, Koyavaripalem Gram Panchayat Area, Yanamadala Grama D.No. 1046-H, an extent of Ac. 1-24 cents, out of which an extent of 266 ½ Sq yards of site along with thatched house is being bounded by on the,East:9ft.width road,34-00 feet,South:Property belongs to Gorantla Koteswara Rao,80-00 feet, West: Bazaar, 25-3ft.,North: Property belongs to Muppalla Vanajakshi,82-00ft.,Within the above said boundaries an extent of 266 ½ Sq yards or 222-84 Sq meters of site including thatched house along with all amenities. **Valuation of properties about Rs. 12,00,000/-**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
డి.హెచ్.ఆర్. విలువ: 5,00,000/-
అమీనా విలువ : 5,50,000/-
వేలం తేది:30-12-2025
ఫరదర్ హియరింగ్ : 07-01-2026

గుంటుపల్లి సాయి వర ప్రసాద్,
డి.హెచ్.ఆర్. తరపు అడ్వకేట్, జె.కె.సి.కాలేజీ రోడ్డు,
గుంటూరు. సెల్: 94416 57532

బహిరంగ హెచ్చరిక ప్రకటన

మా క్లయింట్లు అయిన హైదరాబాద్ కాపురస్తులు 01. లేటు జంపాల రామకృష్ణయ్య గారికుమారుడు పిచ్చయ్య చౌదరి, 02. దొడ్డపనేని రాజా రత్నం W/o.D.V.C. చౌదరి, 03. తాతినేని ఉదయ భాస్కర్ గారి భార్య విష్ణుప్రియ మరియు మంగళగిరి కాపురస్తురాలు ముసునూరి శివరామకృష్ణ గారి భార్య ఝాన్సీరాణి గార్ల నుండి ఇన్‌స్ట్రక్షన్స్ పొంది యావన్మందికి తెలియజేయునది.

మా క్లయింట్ల తండ్రి గారైన జంపాల రామకృష్ణయ్య గారు ది.07.10.1970 తేదీన తమ కుమారులైన పిచ్చయ్య చౌదరి మరియు కోటేశ్వరరావు గార్లతో కలసి వ్రాసుకున్న జాయింట్ కుటుంబ ఆస్తుల పారీకత్తు రీత్యా A షెడ్యూలు ఆస్తులు మా క్లయింట్లు తండ్రి గారి వాటాకు సంక్రమించి యుండి వారి జీవిత కాలమందు పూర్తి హక్కులతో అనుభవించియున్నారు. దరిమిలా మా క్లయింట్ల తండ్రిగారైన జంపాల రామకృష్ణయ్య గారు ది.08.10.1992 తేదీన ఇన్‌టేస్టేట్‌గా మరణించి నందున మా క్లయింట్ల తండ్రి గారి వాటా ఆస్తులలో యున్న దుగ్గిరాల మండలం, దుగ్గిరాల గ్రామం తాలుకా డి.నెం.125/2 బాపతు య 0.33 సెంట్లు, డి.నెం.126/1రు బాపతు య.0.39 సెంట్లు మరియు డి.నెం.128/2రు బాపతు య.2.24 సెంట్లు వెరశి య.2.96 సెంట్లు వ్యవసాయ భూములు మా క్లయింట్లుకున్నూ మరియు మాక్లయింట్ల తోబుట్టువులైన కొత్తపల్లి పిచ్చమ్మ, జంపాల కేసవరావు, క్రొత్త పద్మజారాణి, కొత్త విజయలక్ష్మి మరియు జంపాల కోటేశ్వరరావులకు జాయింటుగా హిందూ వారసత్వ చట్టరీత్యా సంక్రమించియున్నది. వారసుల తరపున మాక్లయింట్ల సోదరుడైన జంపాల కోటేశ్వరరావుగారు పై ఉదాహరించిన భూములను మేనేజ్‌మెంటు చేయుచున్నారు.

ఇట్టి పరిస్థితులలో భూముల మేనేజ్‌మెంటును అవకాశముగా చేసుకొని మాక్లయింట్ల సోదరుడైన జంపాల కోటేశ్వరరావుగారు సదరు ఆస్తుల విషయమై మాక్లయింట్లకున్నూ మరియు ఇతర తోబుట్టువుల కున్నూ కలిగియున్న జాయింటు హక్కుభుక్తములను విస్మరించి ఇతరులతో లాలుచీగా విక్రయం వగైరా పరాధీన చర్యలు జరుపుటకు ప్రయత్నములు చేయుచున్నట్లుగా మా క్లయింట్లకు తెలియవచ్చినది.

కావున పై ఉదహరించిన దుగ్గిరాల గ్రామం తాలూకు జంపాల రామకృష్ణయ్య గారికి చెందియున్న డి.నెం.125/2 బాపతు య 0.33 సెంట్లు, డి.నెం.126/1రు బాపతు య.0.39 సెంట్లు మరియు డి.నెం.128/2రు బాపతు య.2.24 సెంట్లు వెరశి య. 2.96 సెంట్లు వ్యవసాయ భూముల విషయమై ఎవరైనను మా మాక్లయింట్ల సోదరుడైన జంపాల కోటేశ్వరరావు గారితో ఏ విధమైన రిజిష్టరు వగైరా వ్యవహారములు జరిపిననూ అవి చట్టరీత్యా చెల్లనేరవనియు, మా క్లయింట్లకు వారి ఇతర తోబుట్టువులకు గల జాయింట్ హక్కులను బద్ధపరచజాలవని, అట్టి చర్యలకు, వ్యవహారములకు పాల్పడు వ్యక్తులపై మాక్లయింటు సివిల్, చర్యలు తీసుకొనెదరని యావన్మందికి తెలియజేయడమైనది.

మంగళగిరి. Dt.13.12.2025. లంకా శివరామ్ ప్రసాద్, లంకా వంశీ కృష్ణ, గద్దె రవికిరణ్ అడ్వకేట్స్, మంగళగిరి.

(c) eenadu

తెనాలి
•తెనాలి •పొన్నూరు

ఎల్ఎల్బీ పరీక్ష ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలోని న్యాయ కళాశాలలో ఈ ఏడాది సెప్టెంబరులో నిర్వహించిన పరీక్ష ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాద్ సోమవారం విడుదల చేశారు. మూడేళ్ల ఎల్ఎల్బీ మొదటి ఏడాది రెండో సెమిస్టర్, ఐదేళ్ల ఎల్ఎల్బీ మూడో ఏడాది ఆరో సెమిస్టర్‌లో మొత్తం 1,044 మంది పరీక్ష రాయగా 755 మంది, ఐదేళ్ల ఎల్ఎల్బీ మొదటి ఏడాది రెండో సెమిస్టర్‌లో 550 మంది పరీక్ష రాయగా 479 మంది ఉత్తీర్ణత సాధించారు. జవాబుపత్రాల పునఃమూల్యాంకన కోసం ఈ నెల 26 లోగా ఒక్కో పేపర్‌కు రూ.2,070 చెల్లించాలని సీఈ తెలిపారు. మరిన్ని వివరాలను విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు.

ఉత్తరాలపై వ్యాసరచన పోటీలు

తెనాలి(కొత్తపేట): ఉత్తరం కనుమరుగవుతున్న తరుణంలో ఆ జ్ఞాపకాలను ఈ తరానికి తెలియజేసేందుకు 'ఢాయి ఆఖర్' పేరుతో తపాలాశాఖ వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు తెనాలి డివిజన్ తపాలా కార్యాలయాల సూపరింటెండెంట్ శ్రీకర్‌బాబు తెలిపారు. నా ఆదర్శవంతుడికి లేఖ అనే అంశంపై ఈ పోటీలు ఉంటాయన్నారు. నెలాఖరులోగా చేతిరాతతో లేఖలు రాసి పంపించాలని సూచించారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం: 1800
అత్యల్పం: 1200
సగటు: 1500

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? పొన్నూరు పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో సిమెంటు రహదారి నిర్మించలేదు. ఆ మార్గంలో రాకపోకలు నిర్వహించడం ఇబ్బందికరంగా ఉంది. **- ఎస్.రాఘవయ్య, బాలాజీనగర్**

✔ నిధులు రాగానే సిమెంటు రహదారి నిర్మించేందుకు చర్యలు తీసుకుంటా. **- షేక్ హసీనా, పురపాలక సంఘం సహాయ ఇంజినీరు.**

? పొన్నూరు పట్టణ పరిధిలోని 22వ వార్డులో చెత్త పేరుకుపోయింది. **- పి.డేవిడ్, 22వవార్డు**

✔ చెత్తను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటా. **- పోతురాజు, ప్రజారోగ్యశాఖాధికారి**

స్పందనకు వందనం

'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన ఇటీవల ఈనాడులో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పట్టణ పరిధిలోని జీబీసీ రహదారిలోని మురుగు కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను కార్మికులు తొలగించారు.

✦ 19వ వార్డులో పాడైపోయిన వీధి దీపాన్ని బాగు చేశారు.

పొన్నూరు, న్యూస్‌టుడే

స్వచ్ఛ గ్రామం.. నందివెలుగు ఆదర్శం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

పరిశుభ్రత, పచ్చదనం, స్వచ్ఛత అంశాల్లో పక్కా ప్రణాళికతో సాగుతూ తెనాలి మండలం నందివెలుగు గ్రామం పురస్కారాలు అందుకుంటుంది. సుమారు 10 వేల జనాభా, 2,500 నివాస గృహాలతో ఉన్న గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణ, తడి పొడి చెత్త వర్గీకరణ, తడి చెత్తతో వానపాముల ఎరువు తయారీ, పొడి చెత్తను విక్రయించడం తదితర కార్యక్రమాలు ప్రమాణాల మేరకు జరుగుతున్నట్లు జిల్లా అధికారులు నిర్ధారించారు. రాష్ట్ర పంచాయతీ విభాగం ఐవీఆర్ఎస్ విధానంలో ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు సేకరించిన క్రమంలో ఈ గ్రామం 90 శాతానికి పైగా సానుకూల స్పందనలు అందుకుంది. దీంతో ఈ ఏడాది ఆగస్టు 15న గ్రామ పంచాయతీ కార్యదర్శి హేమకుమారి ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా, అక్టోబరు 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రకటించిన పురస్కారాల్లో స్వచ్ఛ గ్రామంగా జిల్లాస్థాయి పురస్కారాలు పొందింది. ప్రజాప్రతినిధులు, ప్రజల సహకారంతో ఇదంతా సాధ్యమైందని, ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలన్న ప్రణాళికతో సాగుతున్నామని కార్యదర్శి హేమకుమారి వివరించారు.

చెత్తసేకరణ, తడి పొడి చెత్త నిర్వహణపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మొక్కలను సంరక్షిస్తున్న విద్యార్థినులు

హరిత బడి..

నందివెలుగు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు 160 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రతి శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను చక్కగా నిర్వహించడం, పాఠశాలను పచ్చదనంతో తీర్చిదిద్దుకోవడం, ఆవరణ, తరగతి గదులను పరిశుభ్రంగా నిర్వహిస్తున్న క్రమంలో అక్టోబరు 2న గాంధీ జయంతి సందర్భంగా ప్రకటించిన జిల్లాస్థాయి పురస్కారాల్లో 'స్వచ్ఛ పాఠశాల'గా అవార్డు అందుకుంది. బడిని మరింత సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు పదోతరగతిలో మంచి ఫలితాలు సాధించడం లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయిని శివపార్వతి వివరించారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు

కేకు కోస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి పట్టణ ఉడా కాలనీ, మండలంలోని కొలకలూరు గ్రామాల్లో సోమవారం జరిగిన సెమీక్రిస్మస్ వేడుకల్లో మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. సంఘ పెద్దలు, నాయకులు, విశ్వాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అంతకుముందు తెనాలిలోని తన కార్యాలయం వద్ద మంత్రి అర్జీలు స్వీకరించారు. బాధితుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పరిష్కారాలకు హామీ ఇచ్చారు.

1,600 మందికి దుస్తుల అందజేత

నూతన వస్త్రాలు పంపిణీ చేస్తున్న గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ క్రిస్టినా దంపతులు

చేబ్రోలు, న్యూస్‌టుడే: ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, కరుణ, శాంతి మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని గుంటూరు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ కత్తెర హెన్రీ క్రిస్టినా అన్నారు. వడ్లమూడిలోని గరువుపాలెంలో ఉన్న హార్వెస్ట్ ఇండియాలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేకు కోసి పంపిణీ చేశారు. అనంతరం 1,600 మందికి దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కత్తెర సురేష్ కుమార్, హార్వెస్ట్ ఇండియా అధ్యక్షుడు డేవిడ్ యశ్వంత్, పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

పోలియో చుక్కలు వేయించాలి

మాట్లాడుతున్న డీఐఓ శ్రావణ్‌బాబు. చిత్రంలో అన్నపూర్ణ, ఏసుబాబు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: అర్హులైన చిన్నారులందరికీ ఈ నెల 21న పోలియో చుక్కలు వేయించాలని డీఐవో డాక్టర్ శ్రావణ్‌బాబు తెలిపారు. మున్సిపల్ కౌన్సిల్ హాలులో సోమవారం నిర్వహించిన పోలియో శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైద్యులు, ఏఎన్ఎంలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో అన్నపూర్ణ, ఎంహెచ్‌వో ఏసుబాబు, ఆరు యూపీహెచ్‌సీల మెడికల్ ఆఫీసర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఏకీకృత సర్వేకు సమాయత్తం

కొల్లిపర, న్యూస్‌టుడే: ఏకీకృత కుటుంబ సర్వే (యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే) అంశాలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని గ్రామ సచివాలయం అధికారి (డిప్యూటీ ఎంపీడీవో) పి.దానయ్య అన్నారు. కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. సర్వేలో వ్యక్తిగత, కుటుంబ వివరాలు, సామాజిక స్థితిగతులు ప్రధాన అంశాలుగా ఉంటాయని పేర్కొన్నారు. కుటుంబ యజమాని, ఉద్యోగం, అందుకుంటున్న సంక్షేమ పథకాలు తదితర వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ సర్వే బాధ్యతలను గ్రామ సచివాలయం సంక్షేమ సహాయకులకు ప్రభుత్వం అప్పగించిందని వెల్లడించారు. విజయేంద్రబాబు, మర్రి శ్రీకాంత్, సులోచన తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు దగ్గరి దారి..

తెనాలి పాత బస్టాండ్ ప్రాంతం మీదుగా చెంచుపేట వంతెనకు వెళ్లే మార్గంలో వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా పోలీసులు గడ్డర్లు ఏర్పాటు చేశారు. అయితే పై నుంచి వస్తున్న వాహనాలు చుట్టూ తిరిగి రావాల్సిన క్రమంలో మార్కెట్ వైపుదారి తీసే ప్రాంతంలో కొందరు గడ్డర్‌ను పక్కకు జరిపారు. అక్కడి నుంచి వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ క్రమంలో వాహనదారులు ఒక్కసారిగా పక్కకు వచ్చేయడంతో ప్రమాదాలు జరగడం, ఎదురెదురుగా వచ్చిన సందర్భాల్లో వాగ్వాదాలు చోటు చేసుకుంటున్నాయి. క్షేత్రస్థాయి పరిస్థితులను పోలీసులు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

రాజకీయ లబ్ధి కోసమే వైకాపా హడావుడి

సమావేశంలో మాట్లాడుతున్న ఖుద్దూస్. చిత్రంలో ఇతర నాయకులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల పీపీపీ విధానంపై సంతకాల సేకరణ పేరుతో వైకాపా చేస్తున్న హడావుడి అంతా రాజకీయ లబ్ధి కోసమేనని తెదేపా పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ ఖుద్దూస్ విమర్శించారు. తెనాలి పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుంటూరులోని శంకర్ విలాస్ బ్రిడ్జి విషయంలోనూ లేనిపోని అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని అడ్డుకోలేరని పేర్కొన్నారు. నాయకులు మహేష్, అశోక్‌వర్ధన్, వెంకటేశ్వరరావు, పిన్నారావు, ప్రసాద్, విజయ్ పాల్గొన్నారు.

ఎలక్ట్రికల్ మెషీన్స్ ల్యాబ్ ప్రారంభం

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక ఎలక్ట్రికల్ మెషీన్స్ ల్యాబ్‌ను ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంజినీరింగ్ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవడంపై దృష్టి పెట్టాలన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా పనిచేసేందుకు ఇలాంటి ల్యాబ్‌లు అవసరమని చెప్పారు. త్వరలోనే సోలార్ టెస్టింగ్ ల్యాబ్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం వెల్లడించారు. ప్రిన్సిపల్ ఆచార్య లింగరాజు, సహాయ ప్రిన్సిపాళ్లు గోపికృష్ణ, చంద్రమౌళి, అధ్యాపకులు ఉమామహేశ్వరి, శ్రీనివాస్, పృథ్వీరాజ్, రవికుమార్, పుణ్యశేఖర్, డీఈఈ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కల్వర్టు బాగు చేసేదెన్నడు?

నిత్యం రద్దీగా ఉండే తెనాలి బస్టాండ్ సమీపంలోని కల్వర్టు ఎంత ప్రమాదకరంగా ఉందో చిత్రంలో చూడవచ్చు. బండరాళ్ల నడుమ ఉన్న ఖాళీల వల్ల వాహనాలు అదుపుతప్పి ప్రయాణికులు గాయపడుతున్న ఘటనలు ఇక్కడ రోజూ జరుగుతున్నాయి. అధికారులు రోడ్డు ప్రాధాన్యతను, సమస్య తీవ్రతను గుర్తించి ఇప్పటికైనా బాగు చేయించాలని వారు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

గ్రామ కంఠాలు కేటాయించాలని వినతి

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని గ్రామం అనంతవరంకు చెందిన రైతు గౌరిజాల శ్రీహరితో పాటు మరికొందరు రైతులు సోమవారం రాయపూడి సమీపంలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో అదనపు కమిషనర్ ఏ.భార్గవ తేజను కలిసి గ్రామకంఠాలు కేటాయించాలని కోరారు. తనకు గ్రామంలో ఆర్ 1 జోన్‌లో సర్వే నెం.52సి1లో 78 సెంట్లు భూమి ఉందని.. దానిలో తనకు 10 సెంట్లు గ్రామకంఠంగా కేటాయించేలా చూడాలని శ్రీహరి కోరారు.

సకాలంలో సమస్యలు పరిష్కరించాలి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: తాగునీటి పన్ను, కుళాయి తొలగింపు సమస్యలను సకాలంలో పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ రామఅప్పలనాయుడు అధికారులను ఆదేశించారు. ఆయన సోమవారం పురపాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 23, 38 వార్డుల అర్జీదారులు సమర్పించిన వినతులు స్వీకరించారు.

ప్రజా ఫిర్యాదులు, పరిష్కారాలకు 17 అర్జీలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదులు, పరిష్కారాల వేదిక కార్యక్రమానికి మొత్తం 17 అర్జీలు వచ్చాయి. ఏవో శ్రీధర్ బాబు అర్జీదారులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. తమ స్థలంలో ఇల్లు నిర్మించుకోవడానికి బంధువు అడ్డుపడుతున్నాడని, తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని ఓ దివ్యాంగురాలు విన్నవించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: అనుమతి పత్రాలు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను కొలకలూరు వద్ద తెనాలి గ్రామీణ పోలీసులు సోమవారం పట్టుకొని కేసు నమోదు చేశారు. ట్రాక్టర్‌ను సీజ్ చేశారు.

మూడో అంతస్తు కూల్చివేత

గోడలను కూల్చేస్తున్న సిబ్బంది

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణంలోని నందులపేట వినాయకుడి గుడి వీధిలో అనుమతి లేకుండా నిర్మించిన మూడో అంతస్తును మున్సిపల్ కమిషనర్ రామఅప్పలనాయుడు ఆదేశాల మేరకు సిబ్బంది కూల్చివేసినట్లు పట్టణ ప్రణాళిక విభాగం ఏసీపీ ఎ.వాణి తెలిపారు. అనుమతులు తీసుకుని అదనపు అంతస్తులు నిర్మించుకోవాలని ఆమె చెప్పారు. అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

60 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

పొన్నూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మామిళ్లపల్లి గ్రామ శివారులో సోమవారం అక్రమంగా తరలిస్తున్న 60 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు గ్రామీణ సీఐ కృష్ణయ్య, ఎస్సై శ్రీహరి తెలిపారు. రేషన్ బియ్యం తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

అమరజీవి ఆశయాల సాధనకు కృషి

ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని నాయకులు, వక్తలు పిలుపునిచ్చారు. సోమవారం పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం సందర్భంగా వివిధ పార్టీలు, సంఘాల నేతృత్వంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. **- న్యూస్‌టుడే, బృందం**

తెనాలి మారీసుపేటలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు వెంకట్రావు, సుబ్బారావు

పొన్నూరు జీబీసీ రహదారిలో.. ఆర్యవైశ్య సంఘం నాయకులు

తెనాలిలోని ఎన్ఆర్‌కె, కెఎస్ఆర్ గుప్తా డిగ్రీ కళాశాలలో..

బోసురోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద.. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ సాంబశివుడు, నాయకులు

విద్యుత్తు నియంత్రికతో ముప్పు

తెనాలి మండలం నందివెలుగు గ్రామ కూడలిలో ఉన్న విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా ఉంది. గ్రామస్థులు మొక్కులు తీర్చుకునే మహాలక్ష్మి చెట్టుకు చెంతనే ఈ నియంత్రిక ఉండడంతో చిన్నారులు పొరపాటున అటువైపు వెళ్తే విద్యుదాఘాతానికి గురయ్యే అవకాశం ఉందని వారు ఆందోళన చెందుతున్నారు. వెంటనే ఈ నియంత్రికను ఇక్కడి నుంచి మార్చాలని కోరుతున్నారు. **– న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

గుండెపోటుతో అయ్యప్ప భక్తుడి మృతి

చైతన్య

కొల్లిపర, న్యూస్‌టుడే: కుచ్చెళ్లపాడుకు చెందిన గాజుల చైతన్య(22) కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధిలో మృతి చెందారు. ఈ నెల 12న స్వామివారిని దర్శించుకునేందుకు ఆయన అక్కడికి చేరుకున్నారు. ఆలయంలోనే గుండెపోటు రావడంతో మరణించారు. మృతదేహాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక వాహనంలో చైతన్య అమ్మమ్మ స్వస్థలమైన కొల్లిపర మండల పరిధిలోని చెముడుబాడు పాలెం గ్రామానికి తరలించారు. కన్నెస్వామిగా తొలిసారి అయ్యప్పను దర్శించుకునేందుకు వెళ్లారని బంధువులు తెలిపారు. చిన్న వయసులోనే మృతిచెందడంతో కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు.

బాల్య వివాహాలు చేయడం నేరం

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఇన్‌ఛార్జి హెచ్ఎం కిషోర్‌బాబు

పొన్నూరు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చేయడం నేరమని వెల్లలూరు ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ఎం కిషోర్‌బాబు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సోమవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బాల్య వివాహాలు చేయడం వల్ల అనేక ఇబ్బందులు వస్తాయనే విషయాన్ని తల్లిదండ్రులు గమనించాలని సూచించారు.

అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలి

సీఐటీయూ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ

పెదకాకాని, న్యూస్‌టుడే: సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన పెదకాకాని సెంటర్, క్యాన్సర్ వైద్యశాల, ఆటో స్టాండ్ వద్ద సీఐటీయూ జెండాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్మిక సంఘం ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే అఖిలభారత సమావేశాల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారని వెల్లడించారు. సీఐటీయూ మండల అధ్యక్షుడు ఏడుకొండలు, నాయకులు వేణుబాబు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

కొల్లిపర, న్యూస్‌టుడే: సీఐటీయూ అఖిల భారత 18వ మహాసభలను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం కొల్లిపర మండల పరిధిలోని పలు గ్రామాల్లో పర్యటించి పోస్టర్లు ఆవిష్కరించారు. సభను జయప్రదం చేసేందుకు విరాళాలు సేకరించారు. కన్వీనర్ జయప్రద పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జుల పాలనతో ఇక్కట్లు

కొల్లిపర బీసీ కాలనీలో నిలిచిన మురుగు

కొల్లిపర, న్యూస్‌టుడే: కొల్లిపర మండలంతో పాటు వివిధ పంచాయతీల్లో అధికారుల కొరతతో ఇన్‌ఛార్జుల పాలన కొనసాగుతోంది. ఫలితంగా చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారి వ్యాధుల వ్యాప్తికి కారణమవుతోంది. తాజాగా మండల కేంద్రంలోని కొల్లిపరలో స్క్రబ్ టైఫస్ బాధితురాలిని గుర్తించడం ఇందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. కొల్లిపర మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుదీర్ఘ సెలవులో వెళ్లడంతో ఇన్‌ఛార్జి బాధ్యతలను డిప్యూటీ ఎంపీడీవోకు అప్పగించారు. మండల పరిధిలోని నాలుగు ప్రధాన పంచాయతీల్లో మూడు ఇన్‌ఛార్జుల పాలనలోనే ఉన్నాయి. మున్నంగి, అత్తోట, కొల్లిపర పంచాయతీ కార్యదర్శులు పదోన్నతులపై వెళ్లడంతో జూనియర్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న వారికి బాధ్యతలు అప్పగించారు.

కొరవడిన పర్యవేక్షణ: గ్రామాల్లో పర్యవేక్షణ కొరవడటంతో పారిశుద్ధ్యం ప్రశ్నార్థకంగా మారింది. కాల్వల్లో మురుగు కదలక, గ్రామ కూడళ్లలో పోగుపడిన చెత్తకుప్పలతో, కుక్కల బెడదతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పారిశుద్ధ్యలోపం ఉన్న ప్రాంతాల్లోనే వ్యాధులు సంక్రమిస్తున్నాయని తేలడంతో మరింతగా ఆందోళన చెందుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పరిసరాల శుభ్రతపై దృష్టి సారించాలని వారు కోరుతున్నారు.

క్రీడల్లో మెరిసి.. పతకాలతో మురిసి

విద్యార్థినులతో హెచ్ఎం, ఉపాధ్యాయులు

తాడేపల్లి, న్యూస్‌టుడే: జాతీయస్థాయి రగ్బీ పోటీలకు తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు మెగావత్ భువనేశ్వరిబాయి, రావిపాటి దివ్య ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కాకుమాను జోజప్ప సోమవారం తెలిపారు. రగ్బీ సౌత్ జోన్ ఖేల్ ఇండియాలో భాగంగా ఏపీ రాష్ట్ర సబ్‌జూనియర్ బాలికల అండర్-15 విభాగంలో జరిగిన రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీల్లో జాతీయస్థాయికి మెగావత్ భువనేశ్వరిబాయి ఎంపికైంది. ఈనెల 27, 28 తేదీల్లో చెన్నైలోని జేఎన్ స్టేడియంలో జరిగే ఖేల్ ఇండియా సౌత్‌జోన్ అస్మిత్‌లీగ్ పోటీల్లో ఏపీ జట్టు తరఫున విద్యార్థిని పాల్గొంటుందని తెలిపారు. ఎనిమిదో తరగతి చదువుతున్న రావిపాటి దివ్య అండర్-14 విభాగంలో స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన కృష్ణా జిల్లా గన్నవరంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచి జాతీయ జట్టుకు ఎంపికైంది. ఒడిశాలో జరిగే జాతీయ స్థాయి రగ్బీ పోటీల్లో పాల్గొంటుందని తెలిపారు. దాత, మాజీ సర్పంచి చిన్నరంగా షరీఫ్, ఈపూరి కోటయ్య, ఎస్ఎంసీ ఛైర్మన్ బషీరున్నీసా, కాట్రగడ్డ మధుసూదనరావు, నూతక్కి రవి తదితరులు విద్యార్థినులను అభినందించారు.

గోవర్ధన్

తాడేపల్లి, న్యూస్‌టుడే: తాడేపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న అండర్-14 విభాగంలో కె.గోవర్ధన్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు రజనీ నాయక్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో ఈ నెల 16వ తేదీ నుంచి 18 వరకు జరిగే పోటీల్లో అతడు జిల్లా జట్టు తరఫున పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థిని ప్రధానోపాధ్యాయుడు తాతిరెడ్డి, ఉపాధ్యాయులు మంజులవాణి, సుజాత, శ్రీదేవి, అన్వర్ తదితరులు అభినందించారు.

జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపిక

ప్రత్తిపాడు (కాకుమాను), న్యూస్‌టుడే: యనమదల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కొమ్మిశెట్టి అంబికాలక్ష్మి జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఈ నెల 11 నుంచి 13 వరకు నెల్లూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ చూపించినట్లు చెప్పారు. జనవరి 27న రాంచీలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు హాజరుకానున్నట్లు తెలిపారు.

సీఎం సభకు పటిష్ఠ భద్రత

తాడేపల్లి, న్యూస్‌టుడే: పోలీసు కానిస్టేబుళ్లుగా నూతనంగా ఎంపికైన వారికి మంగళగిరి ఏపీఎస్పీ ఆరోబెటాలియన్ ప్రాంగణంలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నియామక పత్రాలను అందజేయనున్న నేపథ్యంలో సభా ప్రాంగణం వద్ద బందోబస్తు ఏర్పాట్లను సోమవారం ఎస్పీ వకుల్‌జిందాల్ పరిశీలించారు. ఎవరెవరు ఎక్కడ విధులు నిర్వహించాలో స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అతిథులు వచ్చేవెళ్లే మార్గాల్లో ఎలాంటి అవాంతరాలు లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఇక్కడి పోలీసు కంట్రోల్‌రూమ్, ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. అదనపు ఎస్పీ రమణమూర్తి, రవికుమార్, హనుమంతరావు, డీఎస్పీలు మురళీకృష్ణ, తదితరులు ఎస్పీ వెంట ఉన్నారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

(c) eenadu

గుంటూరు తూర్పు

ఇంధన వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ఈనెల 20వ తేదీ వరకు జరగనున్న జాతీయ ఇంధన వనరుల పొదుపు వారోత్సవాల పోస్టర్లను కలెక్టర్ తమీమ్ అన్సారియా సోమవారం ఆవిష్కరించారు. విద్యుత్తును పొదుపుగా వినియోగించుకోవడంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, సీపీడీసీఎల్ ఎస్ఈ చల్లా రమేష్, అధికారులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, గోరంట్ల



ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 38, వంగ 22, బెండ 44, పచ్చిమిర్చి 40, కాకర 39, క్యారెట్ 50, క్యాబేజీ 23, బీర 28, దొండ 44, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 25, గోరుచిక్కుళ్లు 49, దోస 28, పొట్ల 39, చామదుంప 22, గోంగూర 10, తోటకూర 10, చుక్కకూర 10, మెంతికూర రూ.15, కొత్తిమీర 20, బీట్‌రూట్ 30, కీర 39, క్యాప్సికం 69, అల్లం 80, ఫ్రెంచి బీన్స్ 94, సొర 12, అరటి 8. - న్యూస్‌టుడే, పట్నంబజారు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

స్పందనకు వందనం

☛ వెంకట్రావుపేట ప్రధానరోడ్డులో చెత్తకుప్పలు రెండ్రోజులుగా అలాగే ఉండటంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని స్థానికుడు కోటేశ్వరరావు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో చెత్తకుప్పలు తీయించి తరలించారు.
☛ ఆనందపేట 9వ లైన్‌లో సైడు కాలువల్లో పూడికలు చేరి మురుగునీరు కదలడం లేదని స్థానికుడు కార్తీక్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో కాలువల్లో పూడికలు తీయించారు. - న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ

లక్షన్నర జనాభాకు ఒకటే రైతుబజారు

న్యూస్‌టుడే - పట్నంబజారు

పెరుగుతున్న జనాభా అవసరాలకు తగ్గట్టుగా తగినన్ని రైతుబజార్లు ఏర్పాటు చేయటంలో అధికారులు మెతకవైఖరి ప్రదర్శిస్తున్నారు. దాదాపు లక్షన్నరకు పైగా జనాభా నివసిస్తున్న పాతగుంటూరు ప్రాంతంలో బస్టాండు సమీపంలోని ఎన్టీఆర్ రైతుబజారు ఒక్కటే ఆధారం. గతేడాది నుంచి నగర శివారు కాలనీలు బాగా విస్తరించాయి. జనసంఖ్య గణనీయంగా పెరిగింది. ఇక్కడి వారికి ఎన్టీఆర్ రైతుబజారు దూరంగా ఉంది. దీంతో ఆయా కాలనీల్లోనివారు బయట మార్కెట్లో అధిక ధరలకు కూరగాయలు కొనుగోలు చేయాల్సి వస్తోంది. మంగళ్‌దాస్‌నగర్, జియావుద్దీన్‌నగర్, గాంధీనగర్, కొబ్బరికాయలసాంబయ్యకాలనీ, ప్రగతినగర్, పొన్నూరు రోడ్డు, సాయిబాబాకాలనీ ప్రాంతాల నుంచి బస్టాండు సెంటర్లోని రైతుబజారుకు దాదాపు ఐదు కిలో మీటర్ల దూరం ఉంటుంది. అంత దూరం వచ్చేందుకు రెండు ఆటోలు మారి రావాలి. ఆటో ఛార్జీలకు అధిక మొత్తాల్లో వెచ్చించాల్సి వస్తోందని కొందరు వినియోగదారులు వాపోయారు. గతంలో సంగడిగుంటలోని పాలసుపత్రి సెంటర్లో రైతుబజారు ఉండేది. వైకాపా పాలనలో అధికారులు అక్కడి నుంచి తొలగించారు. గతంలో శివారు ప్రాంతాలకు మొబైల్ రైతుబజార్లు నడిపారు. నిర్వహణ భారంతో అధికారులు వాటిని నిలిపేశారు.

కొత్త కల్వర్టు నిర్మాణం ఎప్పుడు?

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

నందివెలుగురోడ్డులో ప్రమాదకరంగా కల్వర్టు

పాతగుంటూరు నందివెలుగు ప్రధాన రహదారిలో నిత్యం వందలాది వాహనాలు నగరంలోకి వచ్చిపోతుంటాయి. ఈ రహదారిలో కల్వర్టు ధ్వంసమై ఏళ్లు గడుస్తున్నా అధికారులకు పట్టడం లేదు. వర్షాకాలంలో భారీగా వరద నీరు పొంగి ఈ కల్వర్టుపై నుంచి ప్రవహిస్తుంటుంది. వరదనీటిలో పలుమార్లు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. డ్రెయినేజీ సమస్యలతో ఇబ్బందులొస్తున్నాయి. వర్షాకాలంలో ఇక్కడివారు రోగాల బారిన పడుతున్నారు. కల్వర్టును ఎప్పుడో మూడు దశాబ్దాల క్రితం నిర్మించారు. ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. పక్కనున్న రక్షణ పిల్లర్లు కూడా పాడై పడిపోయాయి. ఇక్కడ ప్రధాన డ్రెయిన్‌లో పూడికలు పెద్దఎత్తున చేరి మురుగునీరు రోజులపాటు నిలిచిపోతోంది. ఇక్కడి నుంచి వచ్చే దుర్వాసనకు చుట్టుపక్కల ప్రాంతాలవారు ఇబ్బందులు పడుతున్నారు. కొత్త నిర్మాణానికి సంబంధించి ఎప్పటి నుంచో ప్రతిపాదన ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ రహదారిలో నందివెలుగురోడ్డు బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయ్యాక పెద్ద ఎత్తున రద్దీ పెరిగే అవకాశం ఉంది. ఆలోపుగానే కల్వర్టును విస్తరించి అభివృద్ధికి చర్యలు తీసుకోవాల్సి ఉంది.
☛ కల్వర్టు నిర్మాణం పూర్తయితే స్థానికంగా వినోబానగర్, జాకీర్‌హుస్సేన్‌నగర్, ఎల్‌బీనగర్, మారుతీనగర్ తదితర ప్రాంతాలవారికి ఉపయోగకరంగా ఉంటుంది. రహదారి విస్తరణతో రాకపోకలు సాఫీగా సాగే అవకాశం ఉంటుంది. ప్రధాన డ్రెయిన్‌లో మురుగు, వరదనీటి ప్రవాహానికి అడ్డంకులు తొలగి సమస్యలు తీరతాయి.

ఫిర్యాదుల పరిష్కార బాధ్యత విభాగాధిపతులదే

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జీఎంసీకి వివిధ మార్గాల్లో వచ్చే ప్రజా ఫిర్యాదుల పరిష్కార బాధ్యత విభాగాధిపతులదేనని కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. సోమవారం జీఎంసీ కౌన్సిల్ హాలులో మేయర్ కోవెలమూడి రవీంద్రతో కలిసి ప్రజాఫిర్యాదులు, అర్జీలు స్వీకరించారు. ప్రజల నుంచి 31 అర్జీలందాయి. అంతకు ముందు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో 20 ఫిర్యాదులు వచ్చాయి. వీటిని ఆయా విభాగాల అధికారులకు పంపి నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అధికారులు చొరవ తీసుకుని ప్రతి సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కమిషనర్ మాట్లాడుతూ సమస్య పరిష్కారం అనంతరం ఫిర్యాదుదారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఓబులేసు, డీసీ బి.శ్రీనివాసరావు, సీపీ రాంబాబు, సీఎంవోహెచ్ డాక్టర్ శాంతికళ, బాలాజీబాషా తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ శ్రీనివాసులు

అహంకారంతో కాదు.. ఒదిగి పనిచేస్తున్నాం..
మేయర్ కోవెలమూడి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం వచ్చాక గుంటూరు నగరాభివృద్ధికి సేవాభావంతో పని చేస్తున్నామని, అహంకారంతో కాదని.. ఒదిగి అభివృద్ధి పనులు చేపడుతున్నామని మేయర్ కోవెలమూడి రవీంద్ర చెప్పారు. సోమవారం కొత్తపేటలోని కూడలి వద్ద మాజీ ప్రధాని వాజ్‌పేయీ విగ్రహ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇటీవల అంబటి రాంబాబు శంకర్ విలాస్ వంతెన నిర్మాణాన్ని పరిశీలించి కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. అహంకారంతోనే అలా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. వారికి వివాదాలే కావాలన్నారు. శంకర్‌విలాస్ ఆర్వోబీ పనులు నిర్దేశిత సమయం కంటే ముందే పూర్తి చేసి ప్రారంభోత్సవం చేస్తామన్నారు.

అర్జీదారులకు సంతృప్తికర పరిష్కారం చూపాలి

కలెక్టరేట్(గుంటూరు): అర్జీదారుల సమస్యలకు సంతృప్తికర పరిష్కారం చూపాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అధికారులను సూచించారు. కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో సోమవారం ప్రజల నుంచి 260 అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ అర్జీల పరిష్కారానికి నిర్దేశించిన అధికారి కచ్చితంగా ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడాలని, క్షేత్రస్థాయిలో పరిస్థితులను విచారించి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, గుంటూరు ఆర్డీవో కె.శ్రీనివాసరావు, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రీహోల్డ్ నుంచి తొలగించండి..: పూర్వీకుల నుంచి సంక్రమించిన లచ్చన్నగుడిపూడిలోని ఆస్తిని ఇనామ్ ప్రీహోల్డ్ కింద ఎలా నమోదు చేశారో అర్థం కావడం లేదని తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన దాదావలీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రీహోల్డ్ నుంచి తన భూమిని తొలగించాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు.

ఆరోగ్యశ్రీలో వేలిముద్రకు లంచాలు డిమాండ్..: ప్రభుత్వాసుపత్రిలో వైద్యం చేయించుకుంటే.. ఆరోగ్యశ్రీలో వేలిముద్ర నమోదుకు లంచాలు డిమాండ్ చేస్తున్నారని నగరానికి చెందిన బీఎస్పీ నాయకుడు సీహెచ్.వాసు పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. జీజీహెచ్‌లో చికిత్స అనంతరం తన వేలిముద్ర నమోదు చేయాల్సి ఉండగా.. అందుకు సిబ్బంది లంచం డిమాండ్ చేశారని, విచారించి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆ మార్కెట్‌ను తొలగించండి..: బుడంపాడు వద్ద అక్రమంగా నిర్మిస్తున్న హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ తొలగించాలని కొల్లి శారద హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ నూతన కమిటీ సంఘం నాయకులు రాజేంద్రప్రసాద్, దుర్గాప్రసాద్ తదితరులు పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. మార్కెట్ అక్రమంగా నిర్మించడంతో నగరపాలక సంస్థకు వచ్చే ఆదాయం కోల్పోతుందన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన రోస్టర్ విధానంలో ఎన్నో ఏళ్లుగా మార్కెట్‌లో దుకాణాలు కేటాయించారని, దళారుల వద్ద కూరగాయలు కొనుగోలు చేస్తున్నారని, అక్కడి వ్యాపారులు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. అధికారులు స్పందించి అక్రమంగా నిర్మిస్తున్న మార్కెట్‌ను తొలగించాలని కోరారు.

శ్రావ్యంగా సంకీర్తనల గానం

గుంటూరు సాంస్కృతికం: లక్ష్మీపురం శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం రాత్రి జరిగిన శాస్త్రీయ గాత్ర సంగీత కచేరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. డాక్టర్ వీవీఎస్ భార్గవ (హైదరాబాద్) ఈ కచేరీ చేశారు. పి.నందకుమార్, కె.అరవింద్, కె.రామకృష్ణ వాద్య సహకారాన్ని అందించారు. కచేరీలో త్యాగరాజ తదితర వాగ్గేయకారుల కృతులు, కీర్తనలను శ్రావ్యంగా గానం చేశారు. సంస్థ కార్యదర్శి వల్లూరి కృష్ణకిశోర్, ఉపాధ్యక్షుడు ఎస్.గిరిజాశంకర్ కళాకారులను సత్కరించారు.

కచేరీ చేస్తున్న వీవీఎస్ భార్గవ

పిరదౌసి కావ్యం అజరామరం

గుంటూరు సాంస్కృతికం: సాధారణంగా కావ్య పరిచయం మాటల రూపంలో ఉంటుంది. అయితే జాషువా రచించిన పిరదౌసి కావ్యంలోని పద్యాలను పలువురు మధుర కంఠస్వరంతో పద్యగానం చేశారు. బృందావన్ గార్డెన్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై నిర్వహించిన ఈ వినూత్న కార్యక్రమం సోమవారం సాహితీప్రియులను పరవశులను చేసింది. మెట్టు

సన్మానం అందుకున్న పద్య గాయకులతో అతిథులు, నిర్వాహకులు

శేషయ్య, మెట్టు చిన్న మల్లారెడ్డి బీఈడీ కళాశాల, విశ్వనాథ సాహిత్య అకాడమీ, ఈశ్వర వరప్రసాద పరిషత్తు సంయుక్త ఆధ్వర్యంలో పిరదౌసి కావ్య గానం జరిగింది. తొలుత కార్యక్రమాన్ని జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు మల్లారెడ్డి లక్ష్మణరెడ్డి, ప్రముఖ రంగస్థల రచయిత, దర్శకుడు పాటిబండ్ల ఆనందరావు, ఆలయ కమిటీ అధ్యక్షుడు సీహెచ్.మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు తదితరులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వి.లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ఆధునిక మహాకావ్యాల్లో మహాకవి జాషువా రచించిన పిరదౌసి కావ్యం అజరామరమైందన్నారు. సాహితీవేత్త మోదుగుల రవికృష్ణ పిరదౌసి కావ్య నేపథ్యాన్ని, జాషువా జీవిత విశేషాలు, ఆయన సాహిత్య రంగానికి చేసిన కృషిని వివరించారు. వి.ప్రేమ్‌కుమార్, ఎం.బ్రహ్మయ్య, పీవీ రమణ, జె.బాబూరావు, లెనీనా, కిన్నెర్.. పిరదౌసి కావ్యంలోని పద్యాలను ఆలపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అనంతరం కళాకారులను నిర్వాహకులు సత్కరించారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరిస్తాం

పట్నంబజారు, న్యూస్‌టుడే: రైల్వే పెన్షనర్ల సంక్షేమానికి సహకారం అందిస్తామని డీఆర్ఎం సుధేష్ణ సేన్ చెప్పారు. సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలోని గుంటూరు డివిజన్‌లో ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల ఫిర్యాదుల పరిష్కారానికి సోమవారం పట్టాభిపురంలోని డీఆర్ఎం సమావేశ మందిరంలో జాతీయస్థాయి పెన్షన్ అదాలత్ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. పింఛనుదారుల సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.

రైల్వే పెన్షనర్ల సమస్యలు తెలుసుకుంటున్న డీఆర్ఎం సుధేష్ణసేన్

31 నుంచి సీఐటీయూ జాతీయ సమావేశాలు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఐదు దశాబ్దాలుగా కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ నిరంతరం పోరాడుతోందని జిల్లా నాయకుడు వై.నేతాజీ తెలిపారు. సోమవారం పుచ్చలపల్లి సుందరయ్యనగర్‌లో సీఐటీయూ జెండా ఆవిష్కరించి నాయకులతో సమావేశమయ్యారు. ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకు విశాఖలో జరగనున్న జాతీయ సమావేశాలకు కార్మికులు పెద్దసంఖ్యలో హాజరుకావాలని కోరారు. లూథర్‌పాల్, నిర్మల్, వలి, జానీబాషా, పద్మావతి పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరించి మాట్లాడుతున్న నేతాజీ, లూథర్‌పాల్, నిర్మల్, వలి

మద్యం మత్తులో అసభ్యకర ప్రవర్తన

పట్నంబజారు, న్యూస్‌టుడే: జియావుద్దీన్‌నగర్ శివాలయంలో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అసభ్యకరంగా ప్రవర్తించారని దుర్గారావు అనే వ్యక్తి పాతగుంటూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అందులో ఇద్దరిని స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించారు. పరారీలో ఉన్న యువకుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. మద్యం మత్తులో అలా ప్రవర్తించామని నిందితులు చెప్పినట్టు పోలీసులు వెల్లడించారు.

రైల్వేస్టేషన్ ఎదుట తప్పని ట్రాఫిక్ కష్టాలు



రైల్వేస్టేషన్ ఎదుట ట్రాఫిక్ ఇబ్బందులు పరిష్కారం కావడం లేదు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి, రైల్వేస్టేషన్‌కు వచ్చే వారితో నిత్యం ఈ ప్రాంతమంతా రద్దీగా ఉంటోంది. కొందరు ఆటో డ్రైవర్లు ఆటోలను రహదారిపైనే నిలిపేస్తున్నారు. దీనివల్ల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉంటోందని పలువురు వాపోతున్నారు. శంకర్‌విలాస్ బ్రిడ్జి నిర్మాణ పనుల కారణంగా కలెక్టరేట్‌కు వెళ్లే వారంతా ఈ మార్గాన్నే వినియోగిస్తున్నారు. రహదారిపై వాహనాలు పార్కింగ్ చేయకుండా ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. - న్యూస్‌టుడే, పట్నంబజారు

ఆకతాయిలకు అడ్డాగా మున్సిపల్ పాఠశాల

పాతగుంటూరులోని సుద్దపల్లిడొంకలో ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాల రాత్రి సమయాల్లో ఆకతాయిలకు అడ్డాగా మారింది. మందుబాబులు చేరి మద్యం తాగుతున్నారు. మద్యం సీసాలు, వ్యర్థాలను అక్కడే పడేస్తున్నారు. ఈ విషయాన్ని ఉపాధ్యాయులు... అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎవరూ స్పందించలేదు. పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడం సమస్యగా మారింది. మందుబాబులను ఎవరైనా ప్రశ్నిస్తే దాడులకు దిగుతున్నారు. పాఠశాలకు రెండువైపులా ఉన్న కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. దీనివల్ల మురుగు ముందుకు కదలడం లేదు. ఫలితంగా దుర్వాసన వస్తోంది. ఒక్కోసారి భరించలేనంతగా వస్తుండడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు నరకం అనుభవిస్తున్నారు. - గుంటూరు నగరం, న్యూస్‌టుడే

కాలువ పక్కన మద్యం సీసాలు

ప్రమాదకరంగా విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్

పాతగుంటూరు కొండయ్యకాలనీ సమీపంలో ఇళ్ల మధ్యన విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా మారింది. దానిచుట్టూ ఫినిషింగ్ లేకపోవటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో నిత్యం చిన్నారులు ఆడుకొంటుంటారు. - న్యూస్‌టుడే, పట్నంబజారు

వ్యర్థాల విభజన కీలకం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో వార్డు సచివాలయాలవారీగా నూరు శాతం చెత్త సేకరణ జరగాలని, తడి, పొడిగా వేరు చేసి ఇచ్చేలా ప్రజలకు కార్యదర్శులు, కార్మికులు అవగాహన కల్పించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు సూచించారు. సోమవారం సంగడిగుంట, ఆర్టీసీ కాలనీ, పాతబస్టాండ్, చాకలిగుంట ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులను పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ గుంటూరును పర్యావరణ హితంగా మార్చాలంటే ప్రతి ఇంటి నుంచి చెత్తను తడి, పొడిగా వేరు చేసి ఇవ్వాలన్నారు. ఎన్జీటీ మార్గదర్శకాల ప్రకారం వ్యర్థాల విభజన కీలకమన్నారు. చాకలికుంట ప్రాంతంలో పరిశీలించి మొక్కనాటి ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అభివృద్ధి పనులు జరిగేచోట మౌలిక సదుపాయాల కార్యదర్శులు తప్పనిసరిగా అక్కడే ఉండాలని స్పష్టంచేశారు. పర్యటనలో డీఈఈ హనీఫ్, వెంకటరమణ, ఎస్ఎస్ అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.
☛ కమిషనర్ శ్రీనివాసులు బస్టాండ్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు.

అందుబాటులో కిల్కారి సేవలు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉండటానికి కిల్కారి సహాయ కేంద్రం సేవలు వినియోగించుకోవాలని పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రావణి సూచించారు. సోమవారం బొంగరాలబీడులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ, ఏఎన్ఎంలకు కిల్కారి సేవలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. వైద్యాధికారి శ్రావణి మాట్లాడుతూ మాతాశిశు మరణాలు తగ్గించటానికి కేంద్రం కిల్కారి సేవలు ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ రాజు మాట్లాడుతూ గర్భం దాల్చిన నాలుగో నెల నుంచి బిడ్డ పుట్టిన తర్వాత ఏడాది వరకు నెలకోసారి వాయిస్‌కాల్స్ ద్వారా ఆరోగ్య సలహాల సమాచారం వస్తుందన్నారు. అవి మళ్లీ వినాలంటే 14423, 18005321255 టోల్ ఫ్రీ నంబర్లకు కాల్ చేయవచ్చని తెలిపారు.

హోంగార్డుపై దాడి.. యువకుడిపై కేసు

పట్నంబజారు: మణిపురం బ్రిడ్జి వద్ద ఆదివారం రాత్రి విధుల్లో ఉన్న హోంగార్డు శ్యామ్‌పై మద్యం మత్తులో దాడి చేసిన రవికుమార్ అనే యువకుడిపై సోమవారం పాతగుంటూరు పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది.

పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

కొత్తపేటలోని వస్త్ర దుకాణాల సెంటర్‌లో కార్పొరేటర్ పోతురాజు సమత, చంద్రశేఖర్, సుబ్రహ్మణ్యం.

మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ శ్రీనివాసులు.

చిరస్మరణీయుడు పొట్టి శ్రీరాములు

ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని పలువురు ప్రస్తుతించారు. ఆయన ఆత్మార్పణదినం సందర్భంగా నగరంలో పలుచోట్ల ఘన నివాళులర్పించారు. తెలుగువారి గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచారని ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అన్నారు. డిప్యూటీ మేయర్ షేక్ సజీల, కార్పొరేటర్లు సమత, చిష్టి, మీరావలి, వరప్రసాద్ తదితరులతో కలిసి నివాళులర్పించారు. మున్సిపల్ కౌన్సిల్ హాలులో, హిందూ కళాశాల కూడలి వద్ద మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు, ఏపీ హజ్ కమిటీ ఛైర్మన్ షేక్ హసన్‌బాషా, జీఎంసీ అధికారులు ఘన నివాళులర్పించారు. అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డీసీ శ్రీనివాసరావు, సీపీ రాంబాబు, సీఎంవోహెచ్ డాక్టర్ శాంతికళ, కార్పొరేటర్లు, మేనేజరు బాలాజీ బాషా పాల్గొన్నారు. కొత్తపేటలోని జలగం రామారావు మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్‌లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎస్పీ వకుల్‌జిందాల్, ఏఎస్పీ రమణమూర్తి, ఏవో వెంకటేశ్వరరావు, డీఎస్పీ శ్రీనివాసులు, సీఐలు అళహరి శ్రీనివాస్, అల్తాఫ్‌హుస్సేన్ పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, పట్నంబజారు, నగరపాలక సంస్థ, ఎన్టీఆర్ సర్కిల్, నెహ్రూనగర్

పోలీసు కార్యాలయంలో ఎస్పీ వకుల్ జిందాల్

ఏటుకూరురోడ్డులో అవోపా అధ్యక్షుడు కేవీ బ్రహ్మం, కోశాధికారి శ్రీనివాసరావు, మద్దిసాయి రమేష్, రవికుమార్, నారాయణ, రామకృష్ణ, కె.సుధాకర్, కోటిరత్నం

కొత్తపేటలోని జలగం రామారావు మెమోరియల్ మున్సిపల్ హైస్కూల్‌లో పొట్టి శ్రీరాములుపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఫ్యాన్సీ, స్టేషనరీ అండ్ జనరల్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జుజ్జూరు శేష ప్రభాకరరావు, బచ్చు వెంకటకామేశ్వరరావు, గల్లా రమేష్, రంగా రామకృష్ణ, వేమూరి వెంకట కామేశ్వరరావు, చుండూరు దామోదరరావు.

వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో రైల్వే ఉద్యోగికి వెండి పతకం

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఉద్యోగులు క్రీడల్లో రాణించటం అభినందనీయమని రైల్వే డీఆర్ఎం సుధేష్ణ సేన్ అన్నారు. దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్‌కు చెందిన ఎ.శివరామకృష్ణయాదవ్ 72వ పురుషుల ఆల్ ఇండియా రైల్వే వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ పోటీల్లో 88 కిలోల విభాగంలో వెండి పతకం సాధించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన్ను డీఆర్ఎం అభినందించారు. కృషి, పట్టుదలతో క్రీడల్లో రాణిస్తున్న శివరామకృష్ణ భవిష్యత్తులో జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకురావాలన్నారు.

శివరామకృష్ణను అభినందిస్తున్న రైల్వే డీఆర్ఎం సుధేష్ణసేన్

బిల్లుల చెల్లింపులో జాప్యంపై విచారణ

జిల్లాపరిషత్తు(గుంటూరు): గుంటూరులోని రెండు సాంఘిక సంక్షేమ కళాశాల వసతి గృహాలకు చెందిన హెచ్‌డబ్ల్యూవోలకు డైట్ ఛార్జీలు చెల్లింపులో జాప్యంపై వచ్చిన ఫిర్యాదులపై విచారణ ప్రారంభించారు. తాడేపల్లిలోని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకుల కార్యాలయం ఉప సంచాలకులు శిరోమణిని విచారణ అధికారిగా నియమించడంతో సోమవారం విచారణ నిర్వహించారు. గుంటూరు నగర పూర్వ ఏఎస్‌డబ్ల్యూవో చెంచులక్ష్మిని పిలిచి బిల్లులను ట్రెజరీకి పంపడంలో జాప్యంతో పాటు ఇతర అంశాలపై ప్రశ్నించినట్లు సమాచారం. దీనికి సంబంధించి ఆమె వివరణ ఇవ్వడంతో పాటు కొన్ని ధ్రువపత్రాలు అందజేసినట్లు తెలిసింది. జీఎస్టీ ఓచర్ల స్థానంలో పరం పేరుతో, వ్యక్తుల పేరుతో ఉన్న బిల్లులను పెట్టగా.. వాటిని మార్పించి కొత్త ఓచర్లను చేర్చి బిల్లులు చేసినట్లు ఆరోపణలున్నాయి. దీనిపై ఓ వ్యక్తి ఆ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో విచారణకు ఆదేశించారు. ఓ హెచ్‌డబ్ల్యూవోపై విజిలెన్స్ శాఖలో పెండింగ్‌లో ఉన్న కేసుపై కూడా ఫిర్యాదు చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న హెచ్‌డబ్ల్యూవోలకు సాంఘిక సంక్షేమ శాఖ నుంచి ఎలాంటి నోటీసులు జారీ చేయకపోవడంతో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి. తనపై విచారణ చేసేటపుడు నోటీసులు ఎందుకు ఇవ్వలేదని ఓ హెచ్‌డబ్ల్యూవో జిల్లా కార్యాలయ సిబ్బందిని ప్రశ్నించడంతో.. ఆ విషయం తమకు తెలియదని చెప్పినట్లు సమాచారం. దాంతో ఉన్నతాధికారులను కలిసి తన వివరణ తెలియజేసే ఆలోచనలో హెచ్‌డబ్ల్యూవో ఉన్నారు.

అసంపూర్తి పనులతో జనానికి ఇబ్బందులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో అభివృద్ధి పనులను మధ్యలో నిలిపేయడం వల్ల ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మేయర్ కోవెలమూడి రవీంద్ర చెప్పారు. సోమవారం కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి పట్టాభిపురం ప్రధాన రోడ్డు, డీఆర్ఎం కార్యాలయం రోడ్లను పరిశీలించి పనులు వేగవంతంగా చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ కోవెలమూడి మాట్లాడుతూ పనులు పూర్తి చేసిన గుత్తేదారులకు నిధి పోర్టల్ ద్వారా బిల్లులు చెల్లిస్తామన్నారు. పనుల్లో జాప్యం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. కమిషనర్ మాట్లాడుతూ గుత్తేదారులు నిర్దేశిత టెండర్ నిబంధనల ప్రకారం గడువులోగా పనులు పూర్తి చేయాలన్నారు. డీఆర్ఎం ఆఫీసు రోడ్డులో సెంట్రల్ డివైడర్‌తోపాటు డ్రెయిన్ నిర్మాణం, రోడ్డు పెండింగ్ పనులు మంగళవారం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పర్యటనలో ఈఈ కోటేశ్వరరావు, డీఈఈ వెంకటరమణ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఎల్వీఆర్ సన్స్ క్లబ్ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ఎల్వీఆర్ సన్స్ క్లబ్ నూతన పాలకవర్గ సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడిగా నూకవరపు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా పతంగి జనార్దనరావు, కార్యదర్శిగా యర్రమనేని రామకృష్ణ, కోశాధికారిగా వక్కలగడ్డ రామకృష్ణ, సంయుక్త కార్యదర్శిగా కొండ్రగుంట బుచ్చిబాబుతో పాటు 13 మంది కార్యవర్గ సభ్యులతో ఎన్నికల అధికారి నార్నె బాబూజీరావు ప్రమాణ స్వీకారం చేయించారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన పాలకవర్గ సభ్యులు

పేదలకు ఇళ్ల పట్టాలివ్వండి

మాట్లాడుతున్న ఈశ్వరరావు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రభుత్వ స్థలాల్లో దశాబ్దాలుగా నివసిస్తున్న పేదలందరికీ వెంటనే పట్టాలు మంజూరు చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం కొత్తపేటలోని కార్యాలయంలో జిల్లా నాయకుల సమావేశంలో మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కార్మికులకు బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు మాల్యాద్రి, గౌస్, రెంటాల కుమారి, యాకోబు పాల్గొన్నారు.

WALK-IN INTERVIEW
A purely foundation School requires Teachers for Class IV to VII
SUBJECTS : Maths, Physics, Chemistry, Biology, Social Science, English, Telugu, Hindi, Arithmetic and Reasoning
Qualification : M.Sc,BEd., B.Sc,BEd., MA,BEd., BA,BEd.
SRI SPL VIDYA NIKETHAN
Chandramouli Nagar, Guntur-522007. Ph: 944 067 6336, 790 124 1729
KALYAN ADS

(c) eenadu

గుంటూరు పశ్చిమ

ఎల్వీఆర్ సన్స్ క్లబ్ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన పాలకవర్గ సభ్యులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ఎల్వీఆర్ సన్స్ క్లబ్ నూతన పాలకవర్గ సభ్యులు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడిగా నూతన రవు వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా పతంగి జనార్దనరావు, కార్యదర్శిగా యర్రమనేని రామకృష్ణ, కోశాధికారిగా వల్లూరి పుల్లారావు, సంయుక్త కార్యదర్శిగా కొండ్రగుంట బుచ్చిబాబుతో పాటు 13 మంది కార్యవర్గ సభ్యులతో ఎన్నికల అధికారి నార్ని బాబూరావు ప్రమాణ స్వీకారం చేయించారు.

ధర వరలు

కృష్ణనగర్ రైతుబజారులో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 38, వంగ 22, బెండ 44, పచ్చిమిర్చి 40, కాకర 49, బీర 49, క్యాలీఫ్లవర్ 28, క్యాబేజి 23, క్యారెట్ 50, దొండ 44, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 25, గోరుచిక్కుడు 49, దోస 28, సొర 24, పొట్ల 39, అరటికాయ 8, పెద్ద చిక్కుడు 55, చామదుంప 22, బీట్‌రూట్ 30, కీరదోస 39, బీన్స్ 94, క్యాప్సికమ్ 69, కొత్తిమీర 80, ఆకుకూరలు 10, నిమ్మకాయలు 25, అల్లం 80, వెల్లుల్లి 110. - న్యూస్‌టుడే, పట్టాభిపురం

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

80086 22566, 97042 53525, 80085 74897

? ఎస్సీ బంగ్లా రోడ్డులోని ఆటోనగర్‌తోట మలుపు వద్ద రహదారి వెంబడి చెత్త పేరుకుపోవడంతో దుర్గంధం వెదజల్లుతోంది. - స్థానికులు ✔ సిబ్బందిని పంపి చెత్త తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - అంగడి వెంకటేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

? ఆదర్శనగర్ మెయిన్‌రోడ్డులోని కాలువలో వ్యర్థాలతో మురుగు ముందుకు కదలకపోవడంతో దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. దోమల బెడద ఎక్కువైంది. - స్థానికులు ✔ పరిశుభ్ర సిబ్బందిని పంపి కాలువలో పూడిక తీసేలా చర్యలు తీసుకుంటాం. - నాగేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, జీఎంసీ - న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం

వాజ్‌పేయీ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ

బ్రాడీపేట: లక్ష్మీపురం సమీపంలోని మదర్ థెరిసా విగ్రహం వద్ద మాజీ ప్రధాని వాజ్‌పేయీ విగ్రహ నిర్మాణానికి సోమవారం భూమి పూజ కార్యక్రమం చేశారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్ర, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, భాజపా జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు జూపూడి రంగరాజు, పొగాకు బోర్డు ఛైర్మన్ యశ్వంత్ పాల్గొన్నారు.

విచారణ సమయం పొడిగింపు

కలెక్టరేట్(గుంటూరు): జిల్లా కేంద్ర సహకార బ్యాంకుపై విధించిన సెక్షన్ 51 విచారణ సమయాన్ని మరో రెండు నెలల పాటు పొడిగిస్తూ సహకార శాఖ కమిషనర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. రెండు నెల్లల్లో విచారణను పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఉత్తర్వుల్లో సూచించారు.

శ్రావ్యంగా సంకీర్తనల గానం

కచేరీ చేస్తున్న వీవీఎస్ భార్గవ

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: లక్ష్మీపురం శ్రీత్యాగరాజ సాంస్కృతిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం రాత్రి జరిగిన శాస్త్రీయ గాత్ర సంగీత కచేరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. డాక్టర్ వీవీఎస్ భార్గవ (హైదరాబాద్) ఈ కచేరీ చేశారు. పి.సంద కుమార్, కె.అరవింద్, కె.రామకృష్ణ వాద్య సహకారాన్ని అందించారు. కచేరీలో త్యాగరాజ తదితర వాగ్గేయకారుల కృతులు, కీర్తనలను శ్రావ్యంగా గానం చేశారు. సంస్థ కార్యదర్శి వల్లూరి కృష్ణకిశోర్, ఉపాధ్యక్షుడు ఎస్.గిరిజాశంకర్ కళాకారులను సత్కరించారు.

వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో రైల్వే ఉద్యోగికి వెండి పతకం

శివరామకృష్ణను అభినందిస్తున్న రైల్వే డీఆర్‌ఎం సుదేష్ఠసేన్

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఉద్యోగులు క్రీడల్లో రాణించటం అభినందనీయమని రైల్వే డీఆర్‌ఎం సుదేష్ఠ సేన్ అన్నారు. దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్‌కు చెందిన ఎ.శివరామకృష్ణయాదవ్ 72వ పురుషుల ఆల్ ఇండియా రైల్వే వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో 88 కిలోల విభాగంలో వెండి పతకం సాధించారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన్ను డీఆర్‌ఎం అభినందించారు. కృషి, పట్టుదలతో క్రీడల్లో రాణిస్తున్న శివరామకృష్ణ భవిష్యత్తులో జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకురావాలన్నారు.

రోడ్డు నిర్మాణం ఎప్పటికి పూర్తయ్యేనో?

గోరంట్ల ఇన్నర్‌రింగ్ రోడ్డులోని టీచర్స్ కాలనీ నుంచి మల్లికార్జునపురం వెళ్లే రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. నగరపాలక సంస్థ నిధులు విడుదల చేయడంతో గుత్తేదారు డ్రెయిన్ నిర్మించారు. మధ్యలో రోడ్డును మాత్రం అధికారులు నిర్మించకుండా వదిలేశారు. రోడ్డుపై చిప్స్ వేయడంతో వాహనాలు వెళ్లినపుడు దుమ్ము లేచి వెనుక వెళ్తున్న వారిపై పడుతుండడంతో ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, జిల్లాపరిషత్తు(గుంటూరు)

పనులు సగమే.. అవస్థలు నిత్యమే..

పట్టాభిపురం, న్యూస్‌టుడే

సమస్య: అసంపూర్తి అభివృద్ధి పనులతో ప్రజల అవస్థలు

ఎక్కడ: బ్రాడీపేట రెండో లైనులో...

ఎక్కడి నుంచి ఎక్కడి వరకు: బ్రాడీపేట 14వ అడ్డరోడ్డు నుంచి 16వ అడ్డరోడ్డులో సర్కారు బంగ్లామిడి హనుమాయమ్మ పాఠశాల వరకు సిమెంట్ రోడ్డు నిర్మించి వదిలేశారు. మరోవైపు 18వ అడ్డరోడ్డు నుంచి కూడా 10 మీటర్ల వరకు అభివృద్ధి చేసి మమ అనిపించారు. ఈ రెండింటి మధ్యలో గుంతలమయమై అధ్వానంగా ఉన్న రహదారిని పట్టించుకోలేదు.

ఎందుకిలా: రోడ్డు అభివృద్ధి చేసే నిమిత్తం ఒకేసారి అంచనాలు రూపొందించకుండా నిధులు మంజూరు చేయడమే ప్రధాన కారణం.

గుంతలమయమైన రహదారి

బ్రాడీపేట రెండో లైనులో కొంత వరకే సిమెంట్ రోడ్డు నిర్మించి వదిలేశారిలా..

అధ్వానపు రోడ్డు.. అస్తవ్యస్త డ్రెయినేజీతో అవస్థలు: బ్రాడీపేట రెండో లైనులో అడ్డరోడ్డు 16 నుంచి 18 వరకు డ్రెయిన్లు నిర్మించలేదు. పైగా రోడ్డు అధ్వానంగా ఉన్నాయి. ఇక రహదారి సంగతి చెప్పనక్కర్లేదు. గుంతలమయమైంది. సరిగ్గా మధ్యలోనే బండ్లమూడి హనుమాయమ్మ పాఠశాల, కార్యాలయాలు, దుకాణాలు ఉన్నాయి. పక్క లైనులోనే శ్రీవెంకటేశ్వర బాలకుటీర్ కూడా ఉంది. ఎంతో మంది విద్యార్థులు, తల్లిదండ్రులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో హనుమాయమ్మ పాఠశాల పక్కనే మురుగు నిల్వ ఉంటుంది. శీతాకాలం కావడంతో దోమలు విపరీతంగా ప్రబలి ఇబ్బందులు పడుతున్నామని ఉపాధ్యాయులు, విద్యార్థులు వాపోతున్నారు. కొంత మంది రోగాల బారిన పడుతున్నారని స్థానికులు వారి గోడు వెళ్లబోసుకున్నారు. 18వ అడ్డరోడ్డు వైపు సిమెంటు రోడ్డు కొంత వరకే అభివృద్ధి చేసి వదిలేయడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుంది. వాహనాలు పాడైపోతున్నాయని వాహనచోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ☛ బ్రాడీపేటలో పనులపై డీఈ సతీష్‌ని వివరణ కోరగా.. డ్రెయిన్లు, రోడ్డు అభివృద్ధి నిమిత్తం అంచనాలు రూపొందించి టెండర్లు ఖరారు చేస్తామని తెలిపారు.

అసంపూర్తి పనులతో జనానికి ఇబ్బందులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో అభివృద్ధి పనులను మధ్యలో నిలిపివేయడం వల్ల ఆయా ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మేయర్ కోవెలమూడి రవీంద్ర చెప్పారు. సోమవారం కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి పట్టాభిపురం ప్రధాన రోడ్డు, డీఆర్‌ఎం కార్యాలయం రోడ్డును పరిశీలించి పనుల వేగవంతంగా చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ కోవెలమూడి మాట్లాడుతూ పనులు పూర్తి చేసిన గుత్తేదారులకు నిధి పోర్టల్ ద్వారా బిల్లులు చెల్లిస్తున్నామన్నారు. పనుల్లో జాప్యం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. కమిషనర్ మాట్లాడుతూ గుత్తేదారులు నిర్దేశిత టెండర్ నిబంధనల ప్రకారం గడువులోగా పనులు పూర్తి చేయాలన్నారు. డీఆర్‌ఎం ఆఫీసు రోడ్డులో సెంట్రల్ డివైడర్‌తో పాటు డ్రెయిన్ నిర్మాణం, రోడ్డు పెండింగ్ పనులు మంగళవారం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పర్యటనలో ఈఈ కోటేశ్వరరావు, డీఈఈ వెంకటరమణ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణతో మెరుగైన జీవనం

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: మొక్కలు నాటి వాటిని సంరక్షించుకున్నప్పుడే మానవాళి మనుగడ సాధ్యమవుతుందని, 'హరితాంధ్ర' నిర్మాణంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఆర్వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అన్నారు. ఆ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా సోమవారం చౌడవరం, ఓబులునాయుడుపాలెం, పొత్తూరు, యనమదల, తిక్కిరెడ్డిపాలెం, కోయవారిపాలెం, కొండెపాడు, బొర్రవారిపాలెం గ్రామాల్లోని రహదారులకు ఇరువైపులా, పాఠశాలల ప్రాంగణాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, పార్కులు, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటారు. మొక్కల సంరక్షణపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చేపట్టిన ర్యాలీని ప్రిన్సిపల్ కొల్లా శ్రీనివాసరావు ప్రారంభించారు. కార్యదర్శి రాయపాటి గోపాలకృష్ణ, కోశాధికారి డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించండి

గోరంట్ల, న్యూస్‌టుడే: సీఎం ఆదర్శ గ్రామ యోజనలో గుర్తించిన గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా అధికారులను సూచించారు. కలెక్టరేట్‌లోని మినీ శంకరన్ హాలులో సోమవారం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఎంపిక చేసిన వాటిలో ముందుగా కనీసం ఐదు గ్రామాల్లో నూరు శాతం మౌలిక వసతులు కల్పించాలన్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి యు. చెన్నయ్య, జడ్పీ సీఈవో వి.జ్యోతిబసు, అధికారులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల వృత్తినైపుణ్యం ప్రశంసనీయం

గుంటూరు సాంస్కృతికం: విశ్వబ్రాహ్మణుల వృత్తి నైపుణ్యం ఎంతో ప్రశంసనీయమని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. ప్రజా ఆలోచన వేదిక ఆధ్వర్యంలో బ్రాడీపేట సీపీఎం కార్యాలయం కొరటాల సమావేశ మందిరంలో కొత్తపల్లి సీతారామాచార్యులు, నక్క సుధాకర్‌రావుల సారథ్యంలో వెలువడిన సృజనకార్ పత్రిక సంపాదకీయాల పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ సృజనకార్‌లో విశ్వబ్రాహ్మణుల విశేషాలు, వారు నిర్వహించే వృత్తుల వివరాలు ఎంతో విపులంగా వివరించారని కొనియాడారు. ఈసందర్భంగా వివిధ రంగాల్లో సేవలందించిన 28 మందికి విరాట్ విశ్వకర్మ జీవిత సాఫల్య పురస్కారాలు అందజేశారు. విస్సో ట్రస్ట్ వ్యవస్థాపకుడు బంగారు తాతారావు, అమర్తలూరి వీరబ్రహ్మేంద్రరావు, డాక్టర్ సుమన శ్రీనివాసన్, గోనుగుంట, అడవికొలను వేణుగోపాలకృష్ణ, గన్నే వాసుదేవరావు, తుర్లపాటి శంబయాచారి, పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కడియాల సుబ్బారావు, తిరువళ్లూరి పద్మావతి, డాక్టర్ ఉమా సరస్వతి పాల్గొన్నారు.

పిరదౌసి కావ్యం అజరామరం


సన్మానం అందుకున్న పద్య గాయకులతో అతిథులు, నిర్వాహకులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: సాధారణంగా కావ్య పఠనం మాటల రూపంలో ఉంటుంది. అయితే జాషువా రచించిన పిరదౌసి కావ్యంలోని పద్యాలను పలువురు మధుర కంఠస్వరంతో పద్యగానం చేశారు. బృందావన్ గార్డెన్స్ శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై నిర్వహించిన ఈ వినూత్న కార్యక్రమం సోమవారం సాహితీప్రియులను పరవశులను చేసింది. మెట్టు శేషమ్మ, మెట్టు చిన్న మల్లారెడ్డి బీఈడీ కళాశాల, విశ్వనాథ సాహిత్య అకాడమీ, ఈశ్వర పరమేశ్వర పరిషత్తు సంయుక్త ఆధ్వర్యంలో పిరదౌసి కావ్యగానం జరిగింది. తొలుత కార్యక్రమాన్ని జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు వల్లూరి లక్ష్మణరెడ్డి, ప్రముఖ రంగస్థల రచయిత, దర్శకుడు పాటిబండ్ల ఆనందరావు, ఆలయ కమిటీ అధ్యక్షుడు సీహెచ్.మస్తానయ్య, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు తదితరులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా వి.లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ఆధునిక మహాకావ్యాల్లో మహాకవి జాషువా రచించిన పిరదౌసి కావ్యం అజరామరమైందన్నారు. సాహితీవేత్త మొదలుగు రవిశ్రీష్ట పిరదౌసి కావ్య నేపథ్యాన్ని, జాషువా జీవిత విశేషాలు, ఆయన సాహిత్య రంగానికి చేసిన కృషిని వివరించారు. వి.ప్రేమ్‌కుమార్, ఎం.బ్రహ్మయ్య, వీవీ రమణ, జె.బాబూరావు, లెనిన్, కన్నెద్ది.. పిరదౌసి కావ్యంలోని పద్యాలను ఆలపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అనంతరం కళాకారులను నిర్వాహకులు సత్కరించారు.

'బాత్రూం తలుపు తట్టిందని మోకాళ్లపై కూర్చోబెట్టారు'

గోరంట్ల(గుంటూరు), న్యూస్‌టుడే: పట్టాభిపురంలోని ఓ పాఠశాలలో చదువుతున్న తమ పాపను పాఠశాల యాజమాన్యం కొట్టి, మోకాళ్లపై కూర్చోబెట్టిందని తల్లిదండ్రులు నరసింహారావు, త్రిలోచన కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. ఇదే విషయమై ఈనెల మొదటి వారంలో ఫిర్యాదు చేయగా.. అధికారులు విచారించకుండానే పరిష్కరించినట్లు చూపుతున్నారని తెలిపారు. పాఠశాలలో బాత్రూంకు వెళ్లే సమయంలో... అప్పటికే ఒకరు లోపల ఉండడంతో తలుపు తట్టగా.. పాఠశాల ప్రతినిధులు పాపను కొట్టడమే కాకుండా మోకాళ్లపై కూర్చోబెట్టి శిక్షించారని తెలిపారు. ఇదే విషయమై ఫిర్యాదు చేస్తే పట్టించుకోకపోగా పరిష్కరించినట్లు చూపుతున్నారన్నారు. కొద్ది రోజులుగా తమ పిల్లలను పాఠశాలకు కూడా రానివ్వడం లేదని వాపోయారు.

అర్జీదారులకు సంతృప్తికర పరిష్కారం చూపాలి

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: అర్జీదారుల సమస్యలకు సంతృప్తికర పరిష్కారం చూపాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో సోమవారం ప్రజల నుంచి 260 అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ అర్జీల పరిష్కారానికి నిర్దేశించిన అధికారి కచ్చితంగా ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడాలని, క్షేత్ర స్థాయిలో పరిస్థితులను విచారించి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్ గంగరాజు, గుంటూరు ఆర్డీవో కె.శ్రీనివాసరావు, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీలో వేలిముద్రకు లంచాలు డిమాండ్

ప్రభుత్వాసుపత్రిలో వైద్యం చేయించుకుంటే. . ఆరోగ్యశ్రీలో వేలిముద్ర నమోదుకు లంచాలు డిమాండ్ చేస్తున్నారని నగరానికి చెందిన బీఎస్పీ నాయకుడు సీహెచ్ వాసు పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. జీజీహెచ్‌లో చికిత్స అనంతరం తన వేలిముద్ర నమోదు చేయాల్సి ఉండగా.. అందుకు సిబ్బంది లంచం డిమాండ్ చేశారని, విచారించి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆ మార్కెట్‌ను తొలగించాలి

బుడంపాడు వద్ద అక్రమంగా నిర్వహిస్తున్న హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ తొలగించాలని కొల్లి శారదా హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ నూతన లీజుదారుల సంఘం నాయకులు రాజేంద్రప్రసాద్, దుర్గాప్రసాద్ తదితరులు పీజీఆర్ఎస్‌లో వినతి పత్రం అందించారు. మార్కెట్ అక్రమంగా నిర్వహించడంతో నగరపాలక సంస్థకు వచ్చే ఆదాయం కోల్పోతుందన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన రోస్టర్ విధానంలో ఎస్సీ, ఎస్టీలకు మార్కెట్‌లో దుకాణాలు కేటాయించారని, దళితుల వద్ద కూరగాయలు కొనుగోలు చేయవద్దని అక్కడి వ్యాపారులు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. అధికారులు స్పందించి అక్రమంగా నిర్వహిస్తున్న మార్కెట్‌ను తొలగించాలని కోరుతున్నారు.

ఫ్రీహోల్డ్ నుంచి తొలగించండి

ఫ్లెక్సీతో పీజీఆర్ఎస్‌కు వచ్చిన అర్జీదారు దాదావలి

పూర్వీకుల నుంచి సంక్రమించిన లచ్చన్నగుడిపూడిలోని ఆస్తిని ఇనామ్ ఫ్రీ హోల్డ్ కింద ఎలా నమోదు చేశారో అర్థం కావడం లేదని తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామానికి చెందిన దాదావలీ ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్రీ హోల్డ్ నుంచి తన ఆస్తిని తొలగించాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు.

ఒరిగిన స్తంభాలు.. అరచేతిలో ప్రాణాలు

మిర్చి యార్డు సమీపంలోని సుభాని హోటల్ ఎదురు

ఆదర్శనగర్ జీరో లైన్‌లో ఒరిగిన స్తంభాలు

గుంటూరు నగరం, ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: నగరంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాలు, తీగలు యమపాశాలుగా మారాయి. విద్యుత్తు శాఖ అధికారులు నిర్వహణ లోపంతో పలు ప్రాంతాల్లో స్తంభాలు పక్కకు ఒరిగి ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో తీగలు కిందకు వేలాడుతున్నాయి. మిర్చియార్డు సమీపంలోని ఆదర్శనగర్, లక్ష్మీనగర్, సాయినగర్, కొత్తకాలనీ, యేసుభక్తనగర్, నేతాజినగర్, కావేరినగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాలు పక్కకు వాలిపోయాయి. ఆదర్శనగర్‌లో ఎక్కువగా స్తంభాలు ఒరిగి ఉన్నప్పటికీ విద్యుత్తు శాఖ సిబ్బంది పట్టించుకోవడంలేదు. బిల్లులు ఒక నెల కట్టకుంటే సరఫరా నిలిపివేసే అధికారులు స్తంభాలు వాలిపోయి నెలలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని అటుగా వెళ్లే వాహనదారులు, పాదచారులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రక్షణ చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

'ఒక్క వైద్య కళాశాలైనా పూర్తి చేశారా?'

పట్టాభిపురం: వైకాపా హయాంలో ఒక్క వైద్య కళాశాలైనా పూర్తి చేయకుండా కోటి సంతకాలంటూ ఇప్పుడు నాటకాలాడుతున్నారని ఎమ్మెల్యే గళ్లా మాధవి విమర్శించారు. క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. వైద్య కళాశాలల నిర్మాణంపై పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తూ వైకాపా చేపడుతున్న కోటి సంతకాల కార్యక్రమం కేవలం రాజకీయ కుట్రలో భాగమేనన్నారు. ప్రభుత్వాన్ని విమర్శించేందుకు ఏమీ దొరక్కపోవడంతో ఉనికి కోసం జగన్ కోటి సంతకాలంటూ బూటకపు కార్యక్రమాలకు తెర తీశారన్నారు. పీపీపీ విధానంతో వైద్య సేవలు మెరుగవుతాయన్నారు.

ఇంధన వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

గోరంట్ల: ఈనెల 20వ తేదీ వరకు జరగనున్న జాతీయ ఇంధన వనరుల పొదుపు వారోత్సవాల పోస్టర్లను కలెక్టర్ తమీమ్ అన్సారియా సోమవారం ఆవిష్కరించారు. విద్యుత్తును పొదుపుగా వినియోగించుకోవడంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, సీపీడీసీఎల్ ఎస్ఈ చల్లా రమేష్, అధికారులు పాల్గొన్నారు.

నాయకుల్ని తయారుచేసే కర్మాగారం తెదేపా

పట్టాభిపురం: తెలుగుదేశం పార్టీ నాయకుల్ని తయారు చేసే కర్మాగారమని ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. క్యాంప్ కార్యాలయంలో 23, 28 డివిజన్ల తెదేపా నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ అంకితభావంతో పని చేయాలన్నారు. వైకాపా నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టి ప్రభుత్వం చేసే మంచి పనుల్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని సూచించారు.

జేకేసీలో ఉచిత ఆరోగ్య శిబిరం

ఎస్వీఎన్‌కాలనీ: జేకేసీ కళాశాల యూత్ రెడ్‌క్రాస్, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో మెడెక్స్ సంస్థ సహకారంతో విద్యార్థులకు సోమవారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 300 మందికి మధుమేహం, రక్తపోటు, ఈసీజీ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు.

వైకాపా నాయకుల ప్రవర్తన ఆక్షేపణీయం

నగరంపాలెం: రాష్ట్రంలో వైకాపా నాయకులు ప్రవర్తన ఆక్షేపణీయంగా ఉందని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. లాడ్జికూడలిలోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ విజయం సాధించిన తొలిరోజు నుంచి జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. నగరంలో పెరిగిన ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు శంకర్‌విలాస్ పైవంతెన నిర్మాణానికి చిత్తశుద్ధితో పని చేస్తున్న పెమ్మసానిపై వైకాపా నాయకుడు అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు ఆక్షేపనీయమన్నారు.

పట్టాభిపురం: కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వైకాపా నేతలు ఓర్వలేకపోతున్నారని ఏపీఐడీసీ ఛైర్మన్ డేగల ప్రభాకర్ విమర్శించారు. గుంటూరులోని క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌పై అంబటి రాంబాబు వ్యాఖ్యలు దారుణమన్నారు. అయిదు ఆర్వోబీల నిర్మాణానికి కేంద్రం నుంచి అనుమతులు తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు తెచ్చుకోవాలని వైకాపా నేతలకు హితవు పలికారు.

బిల్లుల చెల్లింపులో జాప్యంపై విచారణ

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరులోని రెండు సాంఘిక సంక్షేమ కళాశాల వసతి గృహాలకు చెందిన హెచ్‌డబ్ల్యూవోలకు డైట్ ఛార్జీలు చెల్లింపులో జాప్యంపై వచ్చిన ఫిర్యాదులపై విచారణ ప్రారంభించారు. తాడేపల్లిలోని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకుల కార్యాలయం ఉప సంచాలకులు శిరోమణిని విచారణ అధికారిగా నియమించడంతో సోమవారం విచారణ నిర్వహించారు. గుంటూరు నగర పూర్వ ఏఎస్‌డబ్ల్యూవో చెంచులక్ష్మిని పిలిచి బిల్లులను ట్రెజరీకి పంపడంలో జాప్యంతో పాటు ఇతర అంశాలపై ప్రశ్నించినట్లు సమాచారం. దీనికి సంబంధించి ఆమె వివరణ ఇవ్వడంతో పాటు కొన్ని ధ్రువ పత్రాలు అందజేసినట్లు తెలిసింది. జీఎస్టీ ఓచర్ల స్థానంలో ఫరం పేరుతో, వ్యక్తుల పేరుతో ఉన్న బిల్లులను పెట్టగా.. వాటిని మార్పించి కొత్త ఓచర్లను చేర్చి బిల్లులు చేసినట్లు ఆరోపణలున్నాయి. దీనిపై ఓ వ్యక్తి ఆ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో విచారణకు ఆదేశించారు. ఓ హెచ్‌డబ్ల్యూవోపై విజిలెన్స్ శాఖలో పెండింగ్‌లో ఉన్న కేసుపై కూడా ఫిర్యాదు చేశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న హెచ్‌డబ్ల్యూవోలకు సాంఘిక సంక్షేమ శాఖ నుంచి ఎలాంటి నోటీసులు జారీ చేయకపోవడంతో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి. తనపై విచారణ చేసేటపుడు నోటీసులు ఎందుకు ఇవ్వలేదని ఓ హెచ్‌డబ్ల్యూవో జిల్లా కార్యాలయ సిబ్బందిని ప్రశ్నించడంతో.. ఆ విషయం తమకు తెలియదని చెప్పినట్లు సమాచారం. దాంతో ఉన్నతాధికారులను కలిసి తన వివరణ తెలియజేసే ఆలోచనలో హెచ్‌డబ్ల్యూవో ఉన్నారు.

చిన్న సినిమాలన్నీ విడుదలయ్యేలా చూడాలి

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: చిన్న సినిమాల సమస్యలను రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు త్వరగా పరిష్కరించాలని మా-ఏపీ వ్యవస్థాపకుడు, సినీదర్శకుడు దిలీప్ రాజా అన్నారు. గుంటూరులోని ఒక హోటల్లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సెన్సార్ పూర్తిచేసుకున్న తెలుగు సినిమాలు పలు కారణాల వల్ల విడుదలకు నోచుకోకపోవడం దురదృష్టకరమన్నారు. పెద్ద హీరోల సినిమాలకు రిలీజ్ సమస్య లేనప్పటికీ.. చిన్న సినిమాల ప్రదర్శనకు థియేటర్లు దొరక్కపోవడం వెనుక కొందరు బడాబాబుల ప్రమేయమున్న వాస్తవం తెలిసిందేనన్నారు. చిన్న సినిమాలను బతికించడానికి సినీ పెద్దలతో కలిసి ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. సినిమా నిర్మాణాలకు రూ.కోట్లు ఖర్చు పెట్టిన నిర్మాతలు థియేటర్లకు అద్దెలు చెల్లించలేక, ఫైనాన్సర్లకు వడ్డీలు కట్టలేక ఆర్థిక బాధల్లో ఉండడం శోచనీయమన్నారు. సెన్సారైన ప్రతి సినిమా విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సహాయ దర్శకులు గాజులపల్లి రాముడు, నరేష్ దోనే తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లి కార్యాలయానికి సంతకాల పత్రాలు

సంతకాల పత్రాల వాహనాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న పోతిన మహేష్, జిల్లా నేతలు

గోరంట్ల, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైకాపా సంతకాల సేకరణ చేపట్టింది. నియోజకవర్గాల వారీగా సేకరించిన సంతకాల పత్రాలను ఈ నెల 10న గుంటూరు బృందావన్ గార్డెన్స్‌లోని వైకాపా జిల్లా కార్యాలయానికి తీసుకొచ్చారు. సోమవారం ఆ పత్రాలను ప్రదర్శనగా తాడేపల్లిలోని వైకాపా కేంద్ర కార్యాలయంలో సమర్పించేందుకు వెళ్లారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పిలుపుతో జిల్లాలో ప్రజల నుంచి సంతకాల సేకరణ చేపట్టామన్నారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో 4.78 లక్షల సంతకాలు సేకరించినట్లు తెలిపారు. ఈనెల 18న పార్టీ అధినేత జగన్.. గవర్నర్‌కు సమర్పిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, చంద్రగిరి ఏసురత్నం, పార్లమెంట్ పరిశీలకులు పోతిన మహేష్, నగర అధ్యక్షురాలు నూరిఫాతిమా, మాజీ ఎమ్మెల్యే శివకుమార్, సమన్వయకర్తలు కిరణ్‌కుమార్, బాలవజ్రబాబు, మురళీకృష్ణ, రాష్ట్ర నాయకులు గులాం రసూల్ పాల్గొన్నారు.

అమరజీవి త్యాగం ఎప్పటికీ మర్చిపోలేనిది

పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గళ్లా మాధవి

నివాళులర్పించిన జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, సీఈవో, సిబ్బంది

పట్టాభిపురం: అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం ఎప్పటికీ మర్చిపోలేనిదని ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా క్యాంప్ కార్యాలయంలో చిత్రపటానికి నివాళులర్పించారు.

జిల్లాపరిషత్తు(గుంటూరు): భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సోమవారం జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నివాళులర్పించారు. జిల్లాపరిషత్తు కార్యాలయంలో జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, సీఈవో జ్యోతిబసు, గణాంక అధికారి శామ్యూల్‌పాల్ శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేశారు.

★ ఎన్.జి.రంగా వ్యవసాయ వర్సిటీ పరిపాలన భవన్ లాంలో పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి వర్సిటీ వీసీ ఆర్.శారద జయలక్ష్మీదేవి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీన్లు పి.వి.సత్యనారాయణ, ఎ.వి.రమణ, ఎ.మణి, సీహెచ్.శ్రీనివాసరావు, కంట్రోలర్ బి.వి.ఎస్.ప్రసాద్ పాల్గొన్నారు.

★ టీజేపీఎస్ కళాశాలలో అమరజీవి చిత్రపటానికి కార్యదర్శి కేవీ బ్రహ్మం, ప్రిన్సిపల్ కామేశ్వరశాస్త్రి తదితరులు నివాళులర్పించారు.

గోరంట్ల, న్యూస్‌టుడే: పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయమని కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అమరజీవి త్యాగాలను కొనియాడారు. జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఖాజావలి, సీపీవో శేషశ్రీ, డీఎస్‌వో పి.కోమలి పద్మ, ఉద్యాన శాఖ డీడీ రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

WALK-IN INTERVIEW

A purely foundation School requires Teachers for Class IV to VII

SUBJECTS : Maths, Physics, Chemistry, Biology, Social Science, English, Telugu, Hindi, Arithmetic and Reasoning

Qualification : M.Sc,BEd., B.Sc,BEd., MA,BEd., BA,BEd.

SRI SPL VIDYA NIKETHAN

Chandramouli Nagar, Guntur-522007. Ph: 944 067 6336, 790 124 1729

(c) eenadu

సోగ్గాడు @50
కేరాఫ్ కొలవెన్ను

కొలవెన్ను మండపాల కూడలిలో 'సోగ్గాడే.. లేచాడే' పాట చిత్రీకరణ

విజయం సాధించిన సోగ్గాడు చిత్రం పేరు చెప్పగానే కృష్ణా జిల్లా కంకిపాడు మండలం కొలవెన్ను గుర్తుకొస్తుంది. ఈ చిత్రంలోని కీలకమైన సన్నివేశాలతో పాటు విజయవంతమైన రెండు పాటలను ఇక్కడే నెల రోజుల పాటు చిత్రీకరించారు. దర్శకుడు కె. బాపయ్య స్వస్థలం కావడంతో గ్రామస్థుల సహకారం లభించింది. 'సోగ్గాడే..లేచాడే..లేచిలేచి నీ దుమ్ము దులుపుతాడే' పాటలో కథానాయకుడు శోభన్‌బాబు, కథనాయికలు జయచిత్ర, జయసుధతో పాటు మంజుభార్గవి, రాజబాబు, నగేష్(నాగేష్) నటించారు. అల్లు రామలింగయ్య, కైకాల సత్యనారాయణ, గిరిబాబు, అంజలి, శాంతకుమారి, రమాప్రభ తదితర తారాగణంతో సినీ పండగ సందడి చూడటానికి అప్పట్లో జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది తరలిరావడాన్ని గ్రామస్థులు మననం చేసుకుంటున్నారు. గ్రామ నడిబొడ్డున ఉన్న మండపాల కూడలిలోనే చిత్రీకరణ అధికంగా జరిగింది. స్థానికుల సహకారంతో ఇక్కడే వరసిద్ధి వినాయకుడి విగ్రహాన్ని నిర్మాత డి.రామానాయుడు ప్రతిష్ఠించారు. ఇప్పటికీ సురేష్ ప్రొడక్షన్ ద్వారా విడుదలయ్యే ప్రతి సినిమాలో బ్యానర్ పాటలో ఈ విగ్రహమే కనిపిస్తుంది. 1975లో విడుదలైన సోగ్గాడు చిత్రంతో శోభన్‌బాబు హీరోగా తన స్థానాన్ని మరింత పదిలపరుచుకున్నారని చెబుతుంటారు. ఈ నెల 19న 'అఖిల భారత శోభన్‌బాబు సేవా సమితి' ఆధ్వర్యంలో స్వర్ణోత్సవం నిర్వహించనున్నట్లు కమిటీ ప్రతినిధులు ప్రకటించిన విషయం విదితమే. ఆ రోజు మరోసారి సోగ్గాడు చిత్రం విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.

- న్యూస్‌టుడే, కంకిపాడు

రైతుకు సేవ.. సాగుకు తోవ

ఫార్మర్ చాట్ యాప్ ఉంటే చాలు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే

డిజిటల్ ఇండియాలో భాగంగా ఆధునిక జీవనంలో ఎలాంటి సమాచారం కావాలన్నా అరచేతిలో ఉన్న చరవాణి ద్వారా ఇట్టే లభ్యమైపోతుంది. చదువుతో సంబంధం లేకుండా ఇప్పుడు ప్రతి ఒక్కరూ స్మార్ట్ ఫోన్‌ను వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రైతులకు డిజిటల్ సేవలందించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. 'చాట్ ఫార్మర్' పేరుతో డిజిటల్ గ్రీన్ ట్రస్ట్ సహకారంతో రూపొందించిన ఈ యాప్ ద్వారా వ్యవసాయం, అనుబంధ రంగాలైన పాడి, కోళ్ల, మేకల పెంపకం, మత్స్య సాగుకు సంబంధించిన మెలకువలు, తెగుళ్ల నివారణ తదితర అంశాలకు సంబంధించిన వివరాలు తెలుసుకునే సదుపాయం కల్పించారు.

మీ చెంతకే సమగ్ర సమాచారం

● మన మొబైల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా ఈ రోజు వాతావరణ పరిస్థితితో పాటు, రానున్న నాలుగైదు రోజుల్లో ఎలా ఉండబోతుందో తెలియజేస్తుంది. ● మనం సాగు చేస్తున్న పంటకు సంబంధించి ఎలాంటి సలహా కావాలన్నా 'నన్ను ఏమైనా అడగండి' అన్నచోట వాయిస్ రికార్డ్ ద్వారా, సంక్షిప్త సందేశం టైపు చేయడం ద్వారా, లేకపోతే పంట ఫొటోలు పంపి సందేహాన్ని తెలియజేయొచ్చు. కాసేపటికే మన ప్రశ్నకు సమాధానం వస్తుంది. ● ఏయే పంటలకు ఎలాంటి ఎరువులు వాడాలి, నీరు ఎప్పుడు పెట్టాలి, కీటకాల నివారణ తదితర అంశాల గురించి కూడా సమగ్ర సలహాలు అందిస్తుంది.

చేయండి ఇలా..:

- గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి ఫార్మర్ చాట్ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోవాలి
- భారతదేశం కోడ్‌ను ఎంచుకుని, ఫోన్ నంబరు నమోదు చేయాలి
- పేరు, వివరాలు నమోదు చేసి, ఓటీపీ ద్వారా నిర్ధారణ అయిన తర్వాత భాషను ఎంచుకోవాలి

సేవలు 24/7

ఈ యాప్ ద్వారా ఎప్పుడైనా మన సందేహాలు నివృత్తి చేసుకోవచ్చు. డిజిటల్ సహాయకులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అవసరమైన సలహాలు అందిస్తుంటారు. మనకు కావాల్సిన భాషలో, పంట సాగవుతున్న ప్రాంతానికి అనుగుణంగా సూచనలు పొందొచ్చు. వివిధ పంటలకు సంబంధించిన తెగుళ్ల నివారణ వీడియోలు చూడొచ్చు. ఇన్‌పుట్ కొనుగోళ్లు, మార్కెట్ సమాచారం తెలుసుకోవచ్చు.

పుస్తక పండగొచ్చేస్తోంది..!



ఈనాడు, అమరావతి: 'విజయవాడలో ఏటా సంక్రాంతికి ముందే.. పుస్తకాల పండగొచ్చేస్తుంది. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు జిల్లాల నుంచి భారీగా పుస్తక ప్రియులు తరలివచ్చి.. రూ.లక్షల విలువైన పుస్తకాలను కొంటారు. పుస్తక మహోత్సవం కోసమే ప్రత్యేకంగా విద్యాసంస్థలు, గ్రంథాలయాలు నిధులు సిద్ధం చేసుకుంటాయి. దేశంలో ప్రముఖ ప్రచురణ సంస్థలన్నీ తరలివచ్చి స్టాళ్లను పెట్టడంతో.. అతి చిన్న పుస్తకం నుంచి.. భారీ గ్రంథాల వరకు దొరుకుతాయి. ప్రతి స్టాల్‌లోనూ.. అన్ని పుస్తకాలపై 10 శాతం రాయితీ ఇస్తారు. 35 ఏళ్లుగా విజయవాడ పుస్తక మహోత్సవ సంఘం (వీబీఎఫ్) ఆధ్వర్యంలో దిగ్విజయంగా ప్రదర్శన జరుగుతోంది.'

ప్రముఖులను గుర్తుచేసుకునేలా..: పుస్తక మహోత్సవ ప్రాంగణం, వేదికలకు సాహితీ ప్రముఖులు, రచయితలు, ప్రచురణకర్తల పేర్లను పెడుతుంటారు. ★ ఈసారి ప్రాంగణానికి.. వడ్లమూడి విమలాదేవి, ప్రధాన సాహిత్య వేదికకు ప్రముఖ రచయిత డాక్టర్ బి.వి.పట్టాభిరామ్, ప్రతిభా వేదికకు ఖగోళ భౌతిక శాస్త్రవేత్త జయంత్ నార్లీకర్ పేర్లు పెట్టారు. ★ జనవరి 02న సాయంత్రం ప్రదర్శన ప్రారంభిస్తారు. ★ ఈ ఏడాది ప్రధాన వేదికపై మండలి వెంకట కృష్ణారావు శత జయంతి సభ నిర్వహించనున్నారు.

300 స్టాళ్లు..: జనవరి 02 నుంచి 11 వరకు ఇందిరాగాంధీ స్టేడియంలో జరగనుంది. నిత్యం మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 వరకు స్టాళ్లు తెరిచి ఉంటాయి. నిరుడు 200 స్టాళ్లు పెట్టగా.. ఈసారి 300 స్టాళ్లు ఏర్పాటవనున్నాయి.

వైవిధ్య నెలవు: దేశంలో పాత పుస్తకాలు కన్పించని ఏకైక పుస్తక ప్రదర్శన.. ఇదే. ప్రముఖ ప్రచురణ సంస్థలు వచ్చి స్టాళ్లు ఏర్పాటు చేస్తాయి. ఏ స్టాల్‌లోనూ ఒకే రకమైన పుస్తకాలు లేకుండా నిర్వాహకులు శ్రద్ధ చూపుతారు.

ఘనంగా 36వ ప్రదర్శన

ఈసారి మరింత ఘనంగా పుస్తక మహోత్సవం నిర్వహిస్తాం. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రారంభోత్సవానికి రానున్నారు. ప్రధాన వేదికపై.. అన్ని ప్రాంతాల సాహిత్యాలపై సదస్సులు నిర్వహిస్తాం. అనువాద, దృశ్య మాలిక, బాల సాహిత్యం.. అంశాలపై సదస్సులుంటాయి.

- టి.మనోహర్‌నాయుడు, అధ్యక్షుడు

వేడుక ముగిసే.. భక్తులు మురిసే!

ఈనాడు - అమరావతి

పూర్ణాహుతితో దీక్షల విరమణ

ఇంద్రకీలాద్రిపై భవానీదీక్ష విరమణ వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈనెల 11 నుంచి ఆరంభమై.. సోమవారం పూర్ణాహుతితో ముగిశాయి. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు చేయడంతో సత్ఫలితాలు ఇచ్చాయని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. భవిష్యత్తులో మెరుగైన సేవలు అందించేలా.. భక్తుల సూచనలు, సలహాలు స్వీకరిస్తామన్నారు. ప్రత్యేక ఏర్పాట్లు మంగళవారమూ కొనసాగుతాయని ఈవో శీనానాయక్ తెలిపారు.

● **5.27 లక్షల మంది భక్తులు..:** ఐదు రోజుల్లో 5,27,568 మంది భక్తులు తరలివచ్చి దుర్గమ్మను దర్శించుకున్నారు. చివరి రోజు భారీగా భవానీ భక్తులు పోటెత్తారు. ఆదివారం అర్ధరాత్రి నుంచే ఆలయ పరిసరాలు కిక్కిరిశాయి. భక్తులను కంపార్ట్‌మెంట్లలో ఉంచి క్యూలైన్లలోకి వదిలారు.

● **21.25 లక్షల లడ్డూల విక్రయం..:** వేడుకల్లో 21.25 లక్షల లడ్డూలు విక్రయించారు. ముందస్తుగానే మూడు కేంద్రాల్లో తయారుచేస్తూ.. భక్తులు అడిగినన్ని అందించారు.

● **2.13 లక్షల మందికి అన్నదానం:** రికార్డుస్థాయిలో అన్నప్రసాదాన్ని భక్తులకు పెట్టారు. ఐదు రోజుల్లో 2,13,645 మంది భవానీ భక్తులు, వారి కుటుంబీకులు అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు.

● **తలనీలాల సమర్పణ:** 59,435 మంది భక్తులు తలనీలాలు సమర్పించగా.. వెయ్యి మంది క్షురకులు విధుల్లో పాల్గొన్నారు.

● **4 వేల మంది పోలీసులు:** రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి నాలుగు వేల మంది సిబ్బందిని విధులకు తీసుకొచ్చారు. 1000 మంది దేవాదాయ, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బంది హాజరయ్యారు.

● **2,500 మంది స్వచ్ఛసైనికులు:** దుర్గగుడి పరిసరాలు, ఘాట్లు సహా అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు 2,500 మంది కార్మికులను వినియోగించారు. ఎప్పటికప్పుడు తాత్కాలిక మరుగుదొడ్లు, ఘాట్లను శుభ్రం చేసేందుకు శ్రమించారు.

● **15 లక్షల వాటర్ బాటిళ్లు..:** భక్తులకు 15 లక్షల వాటర్ బాటిళ్లను, ఎనిమిది లక్షల నీటి ప్యాకెట్లను అందించారు. 25 వేల మజ్జిగ, 25 వేల బిస్కెట్ ప్యాకెట్లను పంచారు.

● **80 మెట్రిక్ టన్నుల భవానీ దుస్తులు..:** ఘాట్లలో భవానీ భక్తులు విడిచిపెట్టిన దుస్తులను ఎప్పటికప్పుడు కన్వేయర్ బెల్ట్ ద్వారా నేరుగా వాహనాల్లోకి ఎక్కిస్తూ.. తరలించారు. ఇలా 380 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు, 80 మెట్రిక్ టన్నుల దుస్తులు తొలగించామని కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు.

చల్లని అనుభూతి.. రామలక్ష్మణ ఖ్యాతి!

ఈడుపుగల్లు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మర్రి వృక్షాలు

కంకిపాడు మండలం ఈడుపుగల్లు జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించే కొత్త వారి దృష్టి ఆ ప్రాంగణంలోని రెండు భారీ మర్రి వృక్షాలపై తప్పక పడుతుంది. వీటి చుట్టూ నిర్మించిన అరుగుపై కూర్చొని సేదదీరిన వారిలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర స్థాయి అధికారులు అనేక మంది ఉన్నారు. దాదాపు అర ఎకరం స్థలంలో విస్తరించిన వీటిని కవలలుగా భావించి రామలక్షణులు అని పిలుస్తుంటారు. 1932లో హైస్కూల్‌కు జిల్లా బోర్డు అనుమతి ఇవ్వడంతో జాతీయ రహదారి పక్కన విశాలమైన భూమిని దాతలు విరాళంగా ఇచ్చారు. చదును చేసేటపుడు అప్పటికే ఐదారేళ్ల వయసున్న మర్రి చెట్లను కూలీలు తొలగించలేకపోయారు. పాఠశాల అభివృద్ధి కమిటీ ప్రతినిధుల సూచనలతో వాటిని అలాగే ఉంచారు. 1936లో తరగతి గదులు ప్రారంభించారు. ఆ తర్వాత వృక్షాల చుట్టూ రాతి అరుగులు నిర్మించారు. వాటి కింద కూర్చొంటే సహజ ఏసీలో ఉన్నట్టుంది అంటూ.. పాఠశాల పరిశీలనకు ఎండలో వచ్చిన విద్యాశాఖ కమిషనర్ స్థాయి అధికారులు అన్న మాటలను ఉపాధ్యాయులు గుర్తుకు తెస్తుంటారు. వేసవిలో ఈ వృక్షాల నీడనే తరగతులు నిర్వహించాలని విద్యార్థులు కోరుతుంటారు. ఉపాధ్యాయ సంఘాల సమావేశాల ఏర్పాటుకూ ప్రాధాన్యం ఇస్తుంటారు.

- న్యూస్‌టుడే, ఈడుపుగల్లు (కంకిపాడు)

నేడు బందరుకు మంత్రి లోకేశ్

మచిలీపట్నం : మంత్రి నారా లోకేశ్ మంగళవారం మచిలీపట్నం రానున్నారు. నగరంలోని మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన, మంత్రి కొల్లు రవీంద్ర, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, కూటమి నాయకులు పాల్గొంటారని తెదేపా కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. మధ్యాహ్నం 3 గంటలకు మూడు స్తంభాల సెంటర్‌కు మంత్రి లోకేశ్ చేరుకుంటారని, అక్కడి నుంచి ప్రదర్శనగా వెళ్లి.. బైపాస్ రోడ్ హౌసింగ్ బోర్డు సర్కిల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారు.

నింగీ.. నేలా.. మురిసాయి



ఎన్టీఆర్ జిల్లా మైలవరం గుర్రాజుపాలెం అడ్డరోడ్డు వద్ద ఏర్పాటు చేసిన 120 అడుగుల సాయిబాబా విగ్రహం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. బాబా జీవిత చరిత్ర పుస్తకంలోని 3, 8, 13, 18 అధ్యాయాలను పారాయణం చేసి, సాయి నామాలు కార్డుపై రాసి భవనం లోపల ఉండే పెద్ద హుండీలో వేస్తారు. ఏడాదికి ఒక రోజు ఏప్రిల్‌లో ఆ హుండీ తెరుస్తారు. ఇప్పటి వరకు 90 కోట్ల నామాలున్నాయని, శిర్డీ సాయిబాబా సేవాశ్రమం వ్యవస్థాపకుడు అమ్ముల సాంబశివరావు దీన్ని నిర్మించారని ఇక్కడి సిబ్బంది తెలిపారు. 2012లో నిర్మాణం ప్రారంభించి 2024 జనవరిలో పూర్తిచేశారు. ఎటువంటి విపత్తులనైనా తట్టుకునేలా ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఆలయంలోకి భక్తులు ఉచితంగా వెళ్లొచ్చు. అన్నప్రసాదాలు అందజేస్తున్నారు.

- ఈనాడు, అమరావతి

గుడివాడకు మరిన్ని కొత్త రైళ్లు వచ్చేలా కృషి

గుడివాడ చేరిన వందేభారత్ రైలు

స్టేషన్‌లో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, పక్కన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడకు పలు నూతన రైళ్లు వచ్చేలా ప్రయత్నిస్తానని కేంద్ర ఉక్కు గనులు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ పేర్కొన్నారు. నరసాపురం నుంచి చెన్నై సెంట్రల్‌కు వెళ్లే వందేభారత్ రైలులో ఎమ్మెల్యేలు బొమ్మిడి నాయకర్, వెనిగండ్ల రాము, పలువురు నేతలతో కలిసి గుడివాడ వచ్చిన ఆయన రైల్వే స్టేషన్‌లో భారీగా చేరిన ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. త్వరలో మచిలీపట్నం - నరసాపురం రైల్వే లైను పనులు జరుగుతాయని, దీనికి డీపీఆర్ పూర్తయిందన్నారు. మచిలీపట్నం నుంచి నాగపట్నం వరకూ రైలు కూడా ప్రజల అవసరార్థం ఏర్పాటు చేయడానికి శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తామన్నారు. త్వరలో నరసాపురం నుంచి గుడివాడ మీదుగా వారణాసికి నూతన రైలు వేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ కూటమి నేతల సమష్టి కృషి వలనే వందేభారత్ సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ పీతల సుజాత, ఏపీఐఐసీ ఛైర్మన్ ఎం.రామరాజు, భాజపా రాష్ట్ర కార్యదర్శి మట్టా ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్, నేతలు గుత్తికొండ శ్రీరాజబాబు, పిన్నమనేని బాబ్జీ, జగన్‌మోహన్ రావు, నిమ్మగడ్డ సత్యసాయి, పంద్రాజు సాంబయ్య, లింగం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతమ్మ అమ్మవారి మండల దీక్షలు ప్రారంభం

దేవాలయంలో పూజలు చేస్తున్న పూజారులు, పక్కన ఛైర్మన్ శ్రీనివాసరావు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే : పెనుగంచిప్రోలులోని శ్రీతిరుపతమ్మ అమ్మవారి దీక్షా మాలధారణలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పూజారులు, అర్చకులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలిరోజు 800 మంది భక్తులు దీక్షలు తీసుకున్నారు. ఈ నెల 21 వరకు మండల దీక్షలు జరుగుతాయి. అర్ధమండల దీక్షలు జనవరి 5 నుంచి 10వ తేదీ వరకు జరుగనున్నాయి. అదే విధంగా 11 రోజుల దీక్షలు జనవరి 16 నుంచి 20వ తేదీ వరకు స్వీకరించవచ్చని ఆలయ పూజారులు తెలిపారు. తొలిరోజు దీక్షాపరులకు ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం పాకాల గ్రామానికి చెందిన కొత్తకోట వెంకట్రావు వితరణతో ప్రసాదాలు వితరణ చేశారు. ఆలయ ఛైర్మన్ జంగాల శ్రీనివాసరావు, ప్రధాన అర్చకుడు మర్రిబోయిన గోపీ, ఆలయ ధర్మకర్తలు, ఆలయ ఏఈవో జంగం శ్రీనివాసరావు, సూపరింటెండెంట్‌లు డి.వి.ఎన్.రాజు, లక్ష్మణ్, నాగేశ్వరరావు, ఆలయ ఇన్‌స్పెక్టర్లు శశికపూర్, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

బ్రేక్ వేయబోయి.. యాక్సిలరేటర్ నొక్కాడు

- చల్లపల్లిలో బీభత్సం సృష్టించిన కారు
- ఒకరు మృతి, ఇద్దరికి తీవ్ర గాయాలు

కారు బానెట్‌పై మృతి చెందిన కమలాకరరావు

గాయపడిన జలీనియా

చల్లపల్లి, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్‌స్టేషన్ బజారులో ఓ కారు బీభత్సం సృష్టించింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందగా, మరో ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికుల వివరాల మేరకు.. స్థానికంగా వాటర్‌ప్లాంట్ నిర్వహిస్తున్న కూరెళ్ల శ్రీనివాసరావుకు పూర్తిస్థాయిలో కారు డ్రైవింగ్ రాదు. అయినప్పటికీ సోమవారం సాయంత్రం ఆయన కారుతో రోడ్డుపైకి వచ్చాడు. ఈ క్రమంలో పోలీస్‌స్టేషన్ రహదారిలో ఒక స్కూటీని ఢీకొట్టాడు. ఆపై మరో ముగ్గురు వ్యక్తులను ఢీకొట్టి ముందుకు దూసుకెళ్లాడు. ఈ క్రమంలో కంగారుతో బ్రేక్ వేసేందుకు ప్రయత్నించి యాక్సిలరేటర్ నొక్కడంతో వాహనం పూర్తిగా అదుపు తప్పింది. అనంతరం పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఫోన్లో మాట్లాడుకుంటూ వెళుతున్న పురిటిగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ నందిగామ కమలాకరరావు(60)ను ఢీకొంది. తర్వాత అక్కడి మండపాన్ని ఢీకొట్టి కారు ఆగింది. ఈ ప్రమాదంలో కమలాకరరావు కారు బానెట్‌పై ఎగిరిపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈయనది నాగాయలంక స్వగ్రామం. ఈయనకు భార్య, కుమార్తె ఉన్నారు. ఈ ఘటనలో గాయపడిన చల్లపల్లికి చెందిన నాన్నమ్మ, మనుమరాలైన కూతాడి నాగమల్లేశ్వరి, జలీనియా, ద్విచక్ర వాహనంపై వెళుతున్న మరో వ్యక్తి గెల్లి రాధాకృష్ణలను చల్లపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇందులో నాగమల్లేశ్వరి, జలీనియాలకు తీవ్ర గాయాలవ్వడంతో మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం. కారు నడిపిన శ్రీనివాసరావును పోలీసులు అదుపులోకి తీసుకుని, కేసు నమోదు చేశారు.

స్వచ్ఛతకు సాంకేతిక తోడు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా జిల్లాకు ఏడు చెత్త సేకరణ బ్యాటరీ ఆటోలు సమకూరాయి. వాటిల్లో ప్లాస్టిక్ డబ్బాలను ఉంచి, పొడి, తడి చెత్తను సేకరిస్తారు. సదరు ఆటోలను నగరంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ జి.లక్ష్మీశ సోమవారం ప్రారంభించారు. డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, డీపీవో పి.లావణ్య కుమారి, డీఎల్పీవో జి.ఎల్.ఎన్.వి. రాఘవన్ తదితరులు పాల్గొన్నారు.

అయినోళ్లతో కమ్మేసి.. అయినకాడికి కాజేసి!

"ఎల్‌బీఎఫ్" సంస్థ లోగుట్టు ఇదేనండి..

ఈనాడు - అమరావతి

ఎల్‌బీఎఫ్ కార్యాలయం

లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ (ఎల్‌బీఎఫ్) కుంభకోణంలో నిర్వాహకులు దుర్గాప్రసాద్, శివాని దంపతులు సొంత మనుషులతోనే సంస్థను పెట్టేసి వ్యవహారం నడిపించారు. కీలక బాధ్యతలను వీరే నిర్వహించారు. శివాని తండ్రి గోవిందరావు, దుర్గాప్రసాద్ సోదరుడు సీతారామాంజనేయులు కీలక పాత్ర పోషించారు. డిపాజిట్ల సేకరణ నుంచి ముఖ్యాంశాల వరకు వీరే దగ్గరుండి చూశారు. ప్రాంతీయ హెడ్లు, జిల్లా బ్రాంచి మేనేజర్లుగా సొంత వారినే నియమించినట్లు తెలిసింది. ప్రధాన నిందితురాలు శివాని కోసం పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. విస్సన్నపేట ఠాణాలో నమోదైన కేసులో ఏ1గా శివానీని, మరికొందరి పేర్లు చేర్చారు. ఆమె దొరికితే.. దర్యాప్తులో మిగిలిన వారి పాత్ర ఆధారంగా పేర్లను చేర్చనున్నారు.

అనుమానాస్పద రిజిస్ట్రేషన్లపై దృష్టి... ఈ ఏడాది మార్చిలో నిర్వాహకులు ఎల్‌బీఎఫ్ పేరుతో ట్రస్టు పెట్టి.. రిజిస్ట్రేషన్ చేయించారు. ఇందులో దుర్గాప్రసాద్, శివాని, సభ్యులుగా నగేష్, వీరాస్వామి, సీతారామాంజనేయులును చేర్చారు. ఈ ట్రస్టు వ్యవహారంపై కూపీ లాగుతున్నారు. శివాని తన పేరిట ఆస్తులను ఎవరికి రిజిస్టర్ చేయించిందీ తేలాల్సి ఉంది. ఓ స్థలాన్ని తన అక్క కుమారుడు వంగల శివకిషోర్‌కు విక్రయించినట్లు వెలుగు చూసింది. ఇలా ఇంకెన్ని ఆస్తులను కుటుంబ సభ్యులు, బంధువుల పేరిట బదలాయించారో తేలాలి. కుటుంబీకుల పేరిట భారీగా బ్యాంకు ఖాతాలు ఉన్నాయి. ఇన్ని ఖాతాలు ఎందుకు తెరిచారనే అనుమానాలు వస్తున్నాయి.

మోహన్‌రెడ్డి ఎవరు?... ఐదు నెలల కిందట సొమ్ము చెల్లించమని డిపాజిటర్లు నిర్వాహకుల వద్దకు వెళ్తే.. కంపెనీ నష్టాల్లో ఉందని, చాలా ఆస్తులు తనఖాలో ఉన్నాయన్నారు. మోహన్‌రెడ్డి వద్ద తనఖా పెట్టామని దుర్గాప్రసాద్, శివాని వెల్లడించారు. దస్తావేజులనూ చూపించినట్లు తెలిసింది. కానీ బాధితులు ఆ ఆస్తుల ఈసీ కాపీలు తీయగా.. నిర్వాహకుల పేరునే ఉన్నట్లు తేలిందని సమాచారం. మోహన్‌రెడ్డి ఎవరు? అతని పేరున తనఖా ఎందుకు పెట్టారో తేలాలి.

నలుగురు కానిస్టేబుళ్ల పేర్లు... శివాని డైరీలో నలుగురు కానిస్టేబుళ్ల పేర్లు ఉన్నట్లు సమాచారం. వీరు రెడ్డిగూడెం లేదా విస్సన్నపేట స్టేషన్‌లో పనిచేసే వారా అనేది తేలలేదు. నిందితురాలు అజ్ఞాతంలోకి వెళ్లక ముందు కానిస్టేబుళ్లు ఆమెను కలిశారు. తన భర్త.. టర్మ్ పాలసీ డబ్బులు రావాలనీ.. అవి వస్తే.. సెటిల్ చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిసింది. మచిలీపట్నం నుంచి దుర్గాప్రసాద్ బంధువులు రెడ్డిగూడెం స్టేషన్‌కు వచ్చి శివాని కనిపించడం లేదని కేసు నమోదు చేయమని కోరారు. దీనిపై పోలీసులు శివానీ తండ్రి గోవిందరావును పిలిచి మాట్లాడారు. తన కుమార్తెను, పిల్లలను విస్సన్నపేట బస్సు ఎక్కించాననీ, అంతకు మించి తనకు తెలీదని బుకాయించాడు. మిస్సింగ్ కేసు కోసం ఫిర్యాదు ఇవ్వకుండా వెళ్లినట్లు తెలిసింది.

స్మృత్యంజలి



కీ॥శే॥ చక్కా ధనకోటి సూర్య ప్రకాశరావు గారు
(1932 - 2008)
ప్రకాష్ ఆర్ట్స్ వ్యవస్థాపకులు

మీ జ్ఞాపకాల వెలుగుల ఆసరాతో
అనుక్షణం మీ ఆదర్శాలను అనుసరిస్తూ,
పదేపదే స్మరించుకుంటూ
మీరు చూపిన బాటలో పయనిస్తున్నాం.

60 YEARS Prakash Arts PRIVATE LIMITED
LEADING OUTDOORS IN SOUTH INDIA

Vaanikrishna

(c) eenadu

బ్యాటు.. బంతి.. బైకులు

- ఈ నెల 20న టోర్నీ ప్రారంభం
- ఈఎస్ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

ఈనాడు క్రికెట్‌కు రంగం సిద్ధం

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల ఆటగాళ్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ టోర్నీ రానే వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కళాశాలల జట్లు బరిలో దిగే ఈఎస్ఎల్ క్రికెట్ కప్ 15వ సీజన్‌కు ఈ నెల 20న తెరలేవనుంది. బీసీసీఐ సీనియర్ సెలెక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో ఈఎస్ఎల్ కప్‌ను ఆవిష్కరించనున్నారు. దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచాయి. సోమవారం దరఖాస్తులకు తుది గడువు కాగా.. సుమారు 1000 జట్లు ఎంట్రీలు నమోదు చేసుకున్నాయి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) NECC "Sunday ho yah Monday roz khao ande"
Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P.
Beverage Partner: CMR SHOPPING MALL
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.net · FM Partner: Mee FM · TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by: ఈనాడు

టోర్నీలో బ్యాటు, బంతితో అసాధారణ ప్రతిభ కనబరిచే క్రికెటర్లకు బైక్‌లు బహుమతులుగా దక్కనున్నాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'లుగా నిలిచే ఆటగాళ్లకు చెరో బైక్ లభించనుంది. ఈఎస్ఎల్ సీజన్-15ను ప్రకటించగానే అద్భుత స్పందన లభించింది. తెలుగు రాష్ట్రాల కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఈనాడు క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాయి. గత నెల 14న ... కున్నాయి. మొదట తెలుగు రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం ప్రాంతీయ స్థాయి టోర్నీ జరుగుతుంది. ప్రాంతీయ విజేతలు అంతర్ రాష్ట్ర స్థాయి లీగ్‌లో తలపడతాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు గ్రాండ్ ఫైనల్స్‌లో పోటీపడతాయి. విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు.. ప్రతిభావంతులకు బైక్‌లతో పాటు ఆకర్షణీయమైన బహుమతులు లభించనున్నాయి.

నాడు

నేడు

నేటి నుంచి అక్కినేని కళాశాల వజ్రోత్సవం

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ అక్కినేని నాగేశ్వరరావు కళాశాల 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 16, 17, 18 తేదీలలో నిర్వహించే వజ్రోత్సవ వేడకల్లో పూర్వ విద్యార్థులు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని కళాశాల పాలకవర్గ అధ్యక్ష, కోశాధికారులు ఎల్.ఆర్.కె.ప్రసాద్, పర్వతనేని కృష్ణప్రసాద్ తెలిపారు. ఈ కళాశాలను వ్యవస్థాపకులు పర్వతనేని వెంకటరత్నం, కాజ వెంకట్రామయ్య, వేములపల్లి రామబ్రహ్మం, ఉప్పలపాటి వీరభద్రరావు, వడ్డే శోభనాద్రి, లింగం వెంకటకృష్ణయ్య, ఉపద్రష్ట పాపన్నశాస్త్రిలు రైతు బిడ్డల కోసం గుడివాడ కళాశాల పేరుతో 6 జులై 1950న ప్రారంభించారన్నారు. ఆ తర్వాత అది అక్కినేని నాగేశ్వరరావు కళాశాలగా విజయవంతంగా పలు కోర్సులను నిర్వహిస్తోందన్నారు. దేశవిదేశాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఈ వేడుకలకు హాజరవుతున్నారన్నారు. 16న రైతు సదస్సు, 17న రీయూనియన్, రూసా భవనం ప్రారంభోత్సవం, 18వ తేదీన వజ్రోత్సవ పైలాన్ ప్రారంభోత్సవం ఉంటుందన్నారు.

మాట్లాడుతున్న కళాశాల పాలకవర్గ అధ్యక్ష, కోశాధికారి

కోస్టల్ బ్యాంకు ఖాతాదారులకు విస్తృత సేవలు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: కోస్టల్ బ్యాంకు ఖాతాదారులకు విస్తృత సేవలు అందిస్తున్నట్లు ఆ బ్యాంకు ఛైర్మన్ వెంకటరామన్ కృష్ణమూర్తి తెలిపారు. మచిలీపట్నంలో కొత్తగా ఏర్పాటు చేసిన కోస్టల్ బ్యాంకు శాఖను పలువురు ఉన్నతాధికారులతో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ బ్యాంకు 25 ఏళ్లుగా వివిధ ప్రాంతాల్లో సేవలు అందిస్తోందన్నారు. రాష్ట్రంలోని 12 జిల్లాల్లో 50 శాఖలు ఉండగా 51వ బ్రాంచి మచిలీపట్నంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రూ.25 లక్షలకు పైబడిన పొదుపు ఖాతాల నిల్వలపై 7శాతం వరకు వడ్డీ ఇస్తున్నామని చెప్పారు. వ్యవసాయ భూమి అభివృద్ధికి ఎకరాకు రూ.5లక్షల వరకు రుణసదుపాయం కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా ఔట్రిచ్ ఫౌండేషన్ సంస్థకు వాటర్ ప్యూరిఫయర్, 20 ఫ్యాన్లు సాయంగా అందించారు. బ్యాంకు ఎండీ, సీఈవో బి.వేణుగోపాలరెడ్డి, డైరెక్టర్ ఎన్.అయ్యప్ప, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నం బ్రాంచి ప్రారంభోత్సవ ఫలకాన్ని ఆవిష్కరిస్తున్న వెంకటరామన్‌కృష్ణమూర్తి తదితరులు

గన్నవరం కోర్టుకు తేలప్రోలు రాము

గన్నవరం గ్రామీణం: గన్నవరం తెదేపా కార్యాలయంపై దాడి కేసులో ఫిర్యాదుదారుడు సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ముద్దాయిగా ఉన్న భీమవరపు యతేంద్ర రామకృష్ణ అలియాస్ తేలప్రోలు రామును పీటీ వారెంట్‌పై గన్నవరం కోర్టుకు సోమవారం తరలించారు. స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో పెండింగ్‌లో ఉన్న భార్యపై వేధింపులకు పాల్పడిన కేసులో నాన్ బెయిలబుల్ వారెంట్‌పై అతడ్ని పోలీసులు కోర్టుకు తీసుకొచ్చారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధిస్తూ తీర్పు ఇచ్చారు. దీంతో తేలప్రోలు రామును గన్నవరం సబ్ జైలుకు పోలీసులు తరలించారు.

యూఎస్ కాన్సులేట్ జనరల్‌తో భేటీ

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా యూఎస్ కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్ సోమవారం విజయవాడకు విచ్చేశారు. ఈ క్రమంలో రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ రెహనా బేగం మర్యాదపూర్వకంగా లారాను కలిశారు. పలు అంశాలపై ఇద్దరూ చర్చించారు. ప్రముఖులను కలిసిన అనంతరం లారా. . విశాఖ వెళ్లనున్నారు.

లారా విలియమ్స్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న రెహనా బేగం

ఒప్పంద స్టాఫ్‌నర్స్‌లకు వారాంతపు సెలవు ఇవ్వాలి

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఒప్పంద స్టాఫ్ నర్సులకు వారాంతపు సెలవులు ఇవ్వాలని ఏపీ కాంట్రాక్ట్ స్టాఫ్‌నర్స్ జిల్లా స్ట్రగుల్ కమిటీ డిమాండ్ చేసింది. స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సౌమ్యరేఖ.. స్టాఫ్‌నర్సులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మూడు షిఫ్ట్‌ల్లో ముగ్గురు స్టాఫ్‌నర్సులు మాత్రమే పనిచేస్తున్నారన్నారు. వారాంతపు సెలవుతో పాటు అత్యవసర సమయాల్లో సాధారణ సెలవు ఇచ్చేందుకు జిల్లా వైద్యాధికారి నిరాకరించడం బాధాకరమన్నారు. అన్ని ఆరోగ్య కేంద్రాల్లో నాలుగో స్టాఫ్‌నర్స్‌తో పాటు సపోర్టింగ్ స్టాఫ్‌ను నియమించాలని కోరారు. అనంతరం తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సంఘ నాయకులు సీహెచ్ రాణి, సునీత, ఆదిలక్ష్మి, వాసంతి, తదితరులు కలెక్టర్ బాలాజీకి వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం సంఘీభావం తెలిపారు.

కలెక్టరేట్ వద్ద మాట్లాడుతున్న ఒప్పంద స్టాఫ్ నర్సులు

అభివృద్ధి అంటే బూతులు తిట్టడం కాదు

కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ

గుడివాడ, న్యూస్‌టుడే: అభివృద్ధి అంటే అమ్మలను, అక్కలను అవమానించేలా బూతులు తిట్టడం కాదని, సమష్టిగా పనిచేసి సాధ్యం కాని పనులు చేసి చూపడమేనని కేంద్ర ఉక్కు గనులు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ పేర్కొన్నారు. సోమవారం ఆయన నరసాపురం నుంచి చెన్నై సెంట్రల్‌కు వెళ్లే వందేభారత్ రైలులో ఎమ్మెల్యేలు బొమ్మిడి నాయకర్, వెనిగండ్ల రాము, పలువురు నేతలతో కలిసి కృష్ణా జిల్లా గుడివాడ వచ్చారు. స్థానిక రైల్వే స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గడ్డాలు, మీసాలు పెంచి జనాలను భయపెట్టడం, మైకుల ముందు ఛాలెంజ్‌లు విసరడం చేతగాని వాళ్ల పని అన్నారు. ప్రజలకు అవసరమైన పనుల్ని గుర్తించి, అభివృద్ధి చేసి చూపడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం అన్నారు. దుర్మార్గులను చట్టసభలకు పంపితే ఎలాంటి నీచరాజకీయాలు చేస్తారో గత పాలనలో కనులారా చూశామన్నారు. రాము లాంటి వ్యక్తి చట్ట సభకు వెళ్లడంతో గుడివాడలో జరుగుతున్న అభివృద్ధిని గుర్తించాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల ఆశయాలకు, ఆలోచనలకు అనుగుణంగా పాలన చేయడమే ఎజెండాగా ముందుకు సాతున్నారన్నారు. ఈ డబుల్ ఇంజిన్ సర్కార్‌కు అభివృద్ధి తప్ప వేరే ఆలోచన లేదన్నారు. ఈక్రమంలోనే దేశంలోనే అత్యంత వేగవంతమైన రైలు వందేభారత్ 100 కిలోమీటర్లకు ఒక చోట మాత్రమే ఆగుతుందని.. దానిని నరసాపురం, భీమవరం, గుడివాడ లాంటి ప్రాంతాలలో కూడా ఆగేలా ఏర్పాటు చేసుకున్నామన్నారు. వందేభారత్ వలన గుడివాడ, భీమవరం, నరసాపురం ప్రాంతీయులకు చెన్నై, హైదరాబాద్, తిరుపతి ప్రాంతాలతో అనుసంధానం పెరుగుతుందన్నారు. వందేభారత్ రైలు నరసాపురం, గుడివాడలో ఆగడానికి మచిలీపట్నం పార్లమెంటు సభ్యుడు వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యేల కృషి మరువలేనన్నారు. కార్యక్రమంలో ఏపీఐఐసీ ఛైర్మన్ ఎం.రామరాజు, రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ పీతల సుజాత, రాజోలు తెదేపా ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య తదితరులు పాల్గొన్నారు.

పొగమంచుతో జాగ్రత్త సుమా!

మోపిదేవి, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై 50 మీటర్ల వరకు ఎదురెదురుగా వచ్చే వాహనాల గుర్తుపట్టలేని విధంగా మంచు కమ్మేసింది. వాహనదారులు నిదానంగా ప్రయాణం చేయాలని పోలీసులు, జాతీయ రహదారి పెట్రోలింగ్ అధికారులు ముందస్తు సూచనలు చేశారు.

ఆలకించి.. పరిష్కారానికి ఆదేశించి..

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే: ప్రజల సమస్యల పరిష్కారంలో నిబద్ధతతో పని చేయాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జేసీ నవీన్, అదనపు ఎస్పీ సత్యనారాయణ, కేఆర్ఆర్‌సీ ఎస్డీసీ శ్రీదేవి, ఆర్డీవో స్వాతితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మొత్తం 151 అర్జీలు వచ్చాయి. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్‌కుమార్, డ్వామా పీడీ శివప్రసాద్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, డీఎస్‌వో మోహన్‌బాబు, డీఎంహెచ్‌వో యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుడి సమస్యను ఆలకిస్తున్న కలెక్టర్ బాలాజీ

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 139, 148, 159 చికెన్ విత్ స్కిన్ - 264 చికెన్ స్కిన్‌లెస్ - 274.

సమస్యల పరిష్కారం కోరుతూ ధర్నా

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న క్లస్టర్ రీసోర్స్ మొబైల్ టీచర్స్(సీఆర్ఎంటీ) సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీఆర్పీల సంఘ నాయకులు డిమాండ్ చేశారు. ఏపీ సీఆర్ఎంటీ యునైటెడ్ ఫోరం పిలుపు మేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం తమ సమస్యల పరిష్కారం కోరుతూ ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు వెంకటనాంచారయ్య తదితరులు మాట్లాడుతూ 2011లో సీఆర్పీలుగా ఎంపికైన తాము జీవో నం.65 ప్రకారం క్లస్టర్ రీసోర్స్ మొబైల్ టీచర్స్ (సీఆర్ఎంటీలు)గా దాదాపు 14 ఏళ్లుగా సమగ్రశిక్షా ద్వారా సేవలు అందిస్తున్నామన్నారు. 2016లో ఆమోదించిన రూ.23,500 వేతనంతో రోజుకోరకంగా పెరిగిపోతున్న నిత్యావసర ధరలో జీవనం సాగించడం దుర్భరంగా మారిందన్నారు. వేతన సవరణ చేయడంతో పాటు స్కూల్ కాంప్లెక్స్‌లను ఎ, బి క్లస్టర్లుగా ప్రతిపాదిత విధానాన్ని రద్దు చేయాలని కోరారు. సీఆర్ఎంటీలను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలన్నారు. సంఘ నాయకులు ప్రసాద్, సురేష్‌బాబు, సత్యవతి, సీత, ప్రశాంతి పాల్గొన్నారు. ఫ్యాప్టో రాష్ట్ర ఛైర్మన్ సాయిశ్రీనివాస్, ఎస్టీయూ కార్యదర్శి కృష్ణమూర్తి సంఘీభావం తెలిపారు.

ధర్నా చౌక్‌లో నిరసన తెలుపుతున్న సీఆర్పీలు, సంఘ నాయకులు

ప్రకటన

మా క్లయింట్లు, విజయవాడ కాపురస్తులు, ముసునూరు ఆనందకిషోర్, వజ్జా రామకృష్ణ, ముసునూరు రమాదేవి మరియు నిమ్మగడ్డ ఫణిబాబు గారలు యీ దిగువ షెడ్యూలు ఆస్తిని క్రయం పొందుటకు విజయవాడ రూరల్ మండలం, రాయనపాడు, రైల్వేగేటు ఎదురుగా, డోరు నెం: 4-34 కాపురస్తురాలు, పొట్లూరి శివరామకృష్ణ గారి భార్య పొట్లూరి సత్యవతి గారితో ఒప్పందము చేసుకొనియున్నారు.
యీ దిగువ షెడ్యూలు ఆస్తి మేడసాని కుటుంబయ్య గారి కుమారుడు పూర్ణచంద్రరావు గారికి పూర్వార్జితంగా సంక్రమించబడి వారి పేరు రెవెన్యూ రికార్డులలో నమోదు కాబడి, సదరు పూర్ణచంద్రరావు గారు, వారి కుమారుడు వెంకట నారాయణ గారి కుమార్తెయున్నూ పొట్లూరి శివరామకృష్ణ గారి భార్యయున్నూ అయిన పొట్లూరి సత్యవతి గారికి 10-07-1980న విజయవాడ రిజిస్ట్రార్ ఆఫీసు దస్తావేజు నెం.5871/1980 రీత్యా దఖలుపర్చియున్నారు. అప్పటినుండి షెడ్యూలు ఆస్తి సదరు పొట్లూరి సత్యవతి గారి పేరున రెవెన్యూ రికార్డులలో నమోదు కాబడి, వారి సర్వసంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో వుండియున్నది. సదరు దఖలు దస్తావేజు నెం.5871/1980 తాలూకు ఒరిజినల్ గైర్‌వీలు (Misplace) అయినట్లున్నూ, ఆ నిమిత్తము మాచవరం పోలీసు వారికి Complaint చేయగా, సదరు పోలీసు వారు ఎంత వెదికిననూ దొరకనందున, ది: 10-11-2025న పోలీసు వారు నాన్ ట్రేస్ సర్టిఫికెట్ యిచ్చినట్లున్నూ చెప్పియున్నారు. కావున షెడ్యూలు ఆస్తిని మా క్లయింట్లు క్రయం పొంది, రిజిష్టరు విక్రయ దస్తావేజును పొంది, రిజిష్టరు విక్రయ దస్తావేజును పొందుటలో ఎవర్కైననూ ఏ విధమైన అభ్యంతరములు కాని, హక్కులు కాని, క్లయిములు కాని, ఇతరత్రా ఆక్షేపణలు కాని యున్నయెడల పది రోజులలో లిఖితపూర్వకముగా తెలియపర్చవలసిందిగా కోరడమైనది. తదుపరి వచ్చు క్లయిములు మా క్లయింట్లని బైండ్ చేయజాలవు.
షెడ్యూలు: కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, తాడిగడప మున్సిపల్ ఏరియా, తాడిగడప గ్రామ R.S నెంబరు:83/1B దాఖలాయ. 1-35 సెంట్ల భూమికి హద్దులు: **తూర్పు:** డొంక, **దక్షిణం:** పరిమి కృష్ణారావు వగైరాల భూమి, **పడమర:** చదలవాడ రామారావు వగైరాల భూమి, **ఉత్తరం:** మేడసాని లోకపాణి గారి భూమి.
తుర్లపాటి భైర్రాజు, పి.వి.వి. హరినాథ్ బాబు
అడ్వకేట్స్, సత్యనారాయణపురం, విజయవాడ-520 011
ఫోన్: 97053 53284

సైబర్ మోసాలపై అప్రమత్తం చేయండి

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరికీ సమాజం పట్ల నిత్య అప్రమత్తత అవసరమని డీఎస్పీ ధీరజ్‌వినీల్ పేర్కొన్నారు. వీవీ ఫార్మసీ కళాశాలలో సోమవారం విద్యార్థులకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సైబర్ మోసాలపై అవగాహన పెంచుకుని, ఇంట్లో, తోటివారిని అప్రమత్తం చేయాలని సూచించారు. సీఐ ఎస్ఎల్ఆర్.సోమేశ్వరరావు, ఎస్.ఐ సత్యనారాయణ, ప్రిన్సిపల్ ఎ.లక్ష్మణరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎస్పీ ధీరజ్‌వినీల్

కారు డ్రైవింగ్ నేర్పేందుకు వెళ్లి వ్యక్తి మృతి

పెనమలూరు, న్యూస్‌టుడే: మహిళకు కారు డ్రైవింగ్ నేర్పేందుకు వెళ్లిన ఓ వ్యక్తి.. అదే కారు ఢీకొని మృతిచెందిన సంఘటన నిడమానూరులో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. నిడమానూరుకు చెందిన పాతూరి సుబ్బారావు(62) అనే వ్యక్తి.. తన ఇంటికి సమీపంలో నివసించే ఓ మహిళకు కారు నేర్పించేందుకు ఈ నెల 14న నారాయణపురం కాలనీ రహదారిపైకి తీసుకెళ్లాడు. అతడు కారు దిగి డ్రైవింగ్ గురించి సూచనలు చేస్తుండగా.. మహిళ నడుపుతున్న కారు ఒక్క ఉదుటున దూసుకొచ్చి అతడిని ఢీకొట్టింది. ఈ సంఘటనలో సుబ్బారావుకు తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. ఈ ఘటనపై మృతుడి కుమారుడు సుదర్శనరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యవసాయ అనుబంధ కర్మాగారాలకు సహకారం

నాగాయలంక, న్యూస్‌టుడే: పట్టభద్రులైన రైతు కుటుంబీకులు వ్యవసాయ సంబంధిత కర్మాగారాలను ఏర్పాటు చేస్తే వారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ జి.కృష్ణన్ తెలిపారు. నాగాయలంక దివి మార్కెటింగ్ కమిటీ ఆధ్వర్యంలో రైతులు, స్వయం సహాయక బృందాల మహిళలతో సోమవారం ఆయన ముఖాముఖీ నిర్వహించారు. వ్యవసాయం, మార్కెటింగ్, జీవనోపాధిపై అనుభవాలు, సవాళ్లను వ్యక్త పరిచారు. ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, దివిసీమ ఎఫ్ఈడీ, ఎఫ్‌పీసీ లిమిటెడ్ సీఈఓ భరద్వాజ్, ఏఓ సంజీవ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గ్రూపు సభ్యులతో సీఈఓ జి.కృష్ణన్ తదితరులు

అర్జీలు స్వీకరించిన ఎస్పీ

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే: బాధితుల సమస్యలపై చట్ట పరిధిలో విచారణ చేసి న్యాయం చేస్తామని ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు హామీ ఇచ్చారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుంచి ఎస్పీ అర్జీలు సేకరించారు.
- గన్నవరానికి చెందిన ఓ వృద్ధుడు, ఆస్తి తన పేర రాయాలని పెద్ద కుమారుడు భౌతిక దాడికి పాల్పడుతున్నాడని వాపోయాడు.
- పోరంకికి చెందిన ఓ వివాహిత తాను రెండో వివాహం చేసుకున్న వ్యక్తి కట్నం తీసుకురావాలని వేధిస్తున్నట్లు ఫిర్యాదు చేశారు.

ప్రజల సమస్యలు వింటున్న ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు

రోజుకు 20వేల టన్నుల ధాన్యం సేకరణకు ఏర్పాట్లు

భాస్కరపురం(మచిలీపట్నం), న్యూస్‌టుడే: జిల్లాలో నాలుగు లక్షల టన్నుల ధాన్యం సేకరణకు సిద్ధంగా ఉందని కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. సోమవారం రాత్రి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జేసీ నవీన్‌తో కలిసి రైస్ మిల్లుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజుకు 20 వేల టన్నుల ధాన్యం సేకరించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో అత్యధికంగా 149 యంత్రాలతో వరి కోతలు కోయడంతో ఒక్కసారిగా ధాన్యం సేకరణ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులు ధాన్యం ఆరబెట్టుకునేందుకు డ్రయర్లు వినియోగించుకునేలా చూడాలన్నారు. 1318 రకం ధాన్యాన్ని తప్పకుండా కొనుగోలు చేయాలని సూచించారు. జేసీ నవీన్ మాట్లాడుతూ జిల్లాకు మరో 10 లక్షల గోనె సంచులు త్వరలో రానున్నట్లు చెప్పారు. సమావేశంలో పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు శివరాంప్రసాద్, మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు వీరయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

91.9FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.
బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్‌సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆81422 92071

HEALTH & CARE
YOGA & MEDITATION
THE ART OF LIVING — DEEP SLEEP & Anxiety Relief Program with Senior Teacher Rajeswari Ji 19 to 21 Dec 2025. Morning Batch: 6.30 am - 9 am. Evening Batch: 6.30 pm - 9 pm. Morning Link: http://aolt.in/918742 Evening Link: http://aolt.in/918743 ✆ 98490 15616, 78291 31311

JOBS
Wanted Real Estate Agents for Venture Plots Sales Good Commission Contact : 97364 54545, 94324 54545.

Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, T/Callers: 12K- 18K. Vijayawada. ✆ 81216 18919, 89780 43042.

Wanted Lady Telecallers 6. Age 20 to 35 Salary 15K RAM'S Career Guidance Labbipet Vijayawada. ✆ 62813 70293.

Wanted Supervisors & Room Service Boys for Hotel Rooms. Akshaya Beemas, Vijayawada. ✆ 74169 36080.

KFC Restaurant Hiring Part-Time/ Full Time. Jobs in Enkepadu SSC Pass. Age: 18-30 yrs. Male/ Female, Salary CTC 15,740/-. ✆ 7382422874, 93902 05886.

దివ్య ఇమేజింగ్ సెంటర్ పటమట నందు పనిచేయుటకు రిసెప్షనిస్టులు మేనేజర్, టైపిస్ట్ (మెడికల్ ట్రాన్స్‌ప్ట్) X-RAY, CTMRI టెక్నీషియన్స్ కావలెను. ✆ 9849150699, 6309102019

గుడివాడలో ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ టీం లీడర్స్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్, రిసెప్షనిస్ట్స్ కావలెను. సం॥సెల్: 63057 89434.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు పనిచేయుటకు ఫీల్డ్ ఆఫీసర్, సెక్యూరిటీ ఆఫీసర్, సెక్యూరిటీ సూపర్‌వైజర్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ✆ 95023 56655.

SWEET MANTRA — Telugu House — కానూరు, M.G రోడ్, విజయవాడ. WANTED సూపర్‌వైజర్స్, క్యాషియర్స్ పూర్తి బయోడేటాతో 11A.M to 3 P.M పై అడ్రస్సునందు సంప్రదించండి.

KOTAK నూతన బ్యాంక్ నందు పనిచేయుటకు Rtd,VRS టీచర్స్ మరియు గృహిణులు కావలెను. Q: SSC to P.G. Age: 35 & Above. ✆ 94935 75370

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

వైష్ణవ క్షేత్రాలకు ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే: ధనుర్మాసంలో ప్రముఖ వైష్ణవ క్షేత్రాలకు మచిలీ పట్నం ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక సర్వీసులు నడ పనున్నట్లు డిపో మేనేజరు పెద్దిరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అప్పనపల్లి, అంతర్వేది, జి.మామిడాడ, అన్నవరం, ద్వారకాతిరుమల ఆల యాలకు పెడన, బంటుమిల్లి, నరసాపురం, అమలా పురం మీదుగా సూపర్‌లగ్జరీ సర్వీసు నడుపుతామ న్నారు. డిసెంబరు 19, 20, 26, 27, జనవరి 2, 3, 9,10 తేదీల్లో ప్రత్యేక సర్వీసులు నడుస్తాయని వివ రించారు. టికెట్ ధర రూ.1300గా నిర్ణయించామ న్నారు. ఇతర వివరాలకు 9963284363, 7382800995 నంబర్లలో సంప్రదించాలని సూచిం చారు. అడ్వాన్స్ రిజర్వేషన్ సౌకర్యం ఉందన్నారు.

రైతు బజారు కూరగాయల ధరలు

టమాట 41, వంగ 20, బెండ 45, పచ్చి మిర్చి 42, కాకర 46, క్యాబేజీ 24, క్యారెట్ 50, దొండ 42, బంగాళదుంప 29, ఉల్లిపాయలు 26, గోరుచిక్కుడు 48, దోస 34, సొర 25.20, అరటికాయ 7.8, చిక్కుడు 55,బీర 42, చామదుంప 28,ము నగ 20/18, కంద 40, బీట్‌రూట్ 38, కీరదోస 40, బీన్స్ 90, క్యాప్సికం 66, అల్లం 50, చిలకడదుంప 40, కొత్తిమీర 17/08, పుదీనా 15/05 మంగ ళవారం ఉదయం 7 గంటలవరకు ఈ ధరలు వర్తిస్తాయి. ఫిర్యాదులుంటే ఎస్టేట్ అధికారి బలిచక్రవర్తి, ఫోన్ 9182361295లో సంప్రదించవచ్చు.

సినిమాలు

రేవతి: అఖండ-2
మినీరేవతి: వృషభ
సిరికృష్ణ: అఖండ-2
సిరివెంకట్: అఖండ-2
మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే:

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందనకు వందనం

★ నగరంలోని బస్టాండ్ కూడలి సమీ పంలో ప్రధాన రహదారి పక్కన వేసిన చెత్త తొలగించడం లేదని ఆ ప్రాంత వాసులు 'మేమున్నాం.. మీకుతోడుగా' దృష్టికి తేగా. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించారు.

★ నగరంలోని ఇంగ్లీషుపాలెంలో అంతర్గత డ్రెయి న్లలో పూడిక తొలగించకపోవడంతో మురుగుపారుదలకు ఆటంకంగా మారిదని ఆ ప్రాంతవాసులు 'మేమున్నాం.. మీకుతోడుగా' దృష్టికి తేగా.. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించారు.

– మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

నాణ్యమైన భోజనం.. పది విద్యార్థులకు ప్రోత్సాహం!

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే

కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన ఆహారం అందిస్తున్నారు. తాజాగా ప్రత్యేక తరగతులకు హాజరవు తున్న పది విద్యార్థులకు సెలవు రోజుల్లో కూడా భోజనం అందించేలా చర్యలు తీసుకో వడంతో వారంతా సక్రమంగా చదువుకోవడా నికి దోహదపడుతోంది.

మధ్యాహ్న భోజనం కోసం క్యూలో నిల్చున్న విద్యార్థులు

100 రోజుల ప్రణాళిక అమలు

పదిలో ఉత్తమ ఫలితాల సాధనకు అధి కారులు ప్రత్యేక తరగతుల నిర్వహణతో పాటు 100 రోజుల ప్రణాళిక అమలు చేస్తు న్నారు. ఈ క్రమంలో ప్రత్యేక తరగతు లతో పాటు సబ్జెక్టుల వారీగా వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులకు దత్తత ఇచ్చి బోధించేలా చర్యలు తీసుకున్నారు. అయితే ప్రత్యేక తరగతులకు హాజరయ్యే వారు గతంలో భోజనానికి ఇబ్బందులు పడాల్సి వచ్చేది. ఉపాధ్యాయులే తలా కొంత వేసుకుని భోజనాలు, అల్పాహారం అందించేవారు. లేదా దాతల సాయం కోరే వారు. ఈ సమస్యను గుర్తించిన ప్రభుత్వం పది విద్యార్థులకు సెలవు రోజుల్లో కూడా భోజనం అందించాలని ఆదేశించింది.

ఈ నెల 7 నుంచి..

ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ నెల 7 నుంచి బందరు, పెడన నియోజ కవర్గాల్లోని అన్ని ఉన్నత పాఠశాలల్లో సెలవు రోజుల్లో కూడా పది విద్యార్థులకు భోజనం అందిస్తున్నారు. మార్చి 18 నుంచి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్న నేప థ్యంలో పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. పాఠ్యాంశాల పునశ్చరణ, మాదిరి ప్రశ్నపత్రాలతో నమూనా పరీక్షలు ఇలా వివిధ రకాలుగా విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్నారు. గతంలో పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అంటేనే చాలాంది విముఖత చూపించేవారు. కానీ ప్రస్తుతం బడిలోనే తినేందుకు ఆసక్తి చూపుతున్నారు. వివిధ పోషకాలతో కూడిన పదార్థాలు అందించ డంపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు..

మండలం	ఉన్నత పాఠశాలలు	పది విద్యార్థులు
బందరు	27	1185
గూడూరు	07	338
పెడన	07	328
బంటుమిల్లి	10	399
కృత్తివెన్ను	11	425

ఉపాధ్యాయులకు పర్యవేక్షణ బాధ్యతలు

పదిలో నూరుశాతం ఫలితాల సాధనే లక్ష్యంగా కృషి చేస్తున్నాం. దీనిలో భాగంగా నిర్దేశించిన కార్యక్రమాల అమలుపై ఎంఈవోలు, హెచ్‌ఎంలతో సమావేశాలు నిర్వహించి సమీక్షిస్తున్నాం. సెలవు రోజుల్లో అందించే మధ్యాహ్న భోజనంపై ఉపాధ్యాయులకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాం. – యూవీ సుబ్బారావు, డీఈవో

తపాలా శాఖ పథకాలను సద్వినియోగం చేసుకోండి

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: తపాలా శాఖ ఆధ్వర్యంలో తక్కువ ప్రీమి యంతో ఎక్కువ బోనస్ వచ్చే అనేక బీమా పథకాలు అందుబాటులో ఉన్నాయని, వీటితో పాటు డిపాజిట్లపై అధిక వడ్డీ ఇస్తున్నట్లు మచి లీపట్నం పోస్టల్ సూపరింటెండెంట్ బి.శ్రీనివా సరావు తెలిపారు. సోమవారం మచిలీపట్నం లోని తపాలా శాఖ ప్రధాన కార్యాలయంలో వివిధ పథకాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ శాఖ ఆధ్వర్యంలో అన్ని ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తూ.. ప్రజలను చైతన్యం చేస్తు న్నట్లు చెప్పారు. ప్రజలంతా తపాలా శాఖ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఉద్యోగులు

మాస్టర్ అథ్లెట్లకు కలెక్టర్ అభినందన

మచిలీపట్నం(గొడుగుపేట),న్యూస్‌టుడే: గుం టూరు జిల్లా పెదనందిపాడు మండలం పాలప ర్రులో నిర్వహించిన ఏపీ 45వ మాస్టర్ అథ్లెటిక్ పోటీల్లో మచిలీపట్నంకు చెందిన పలువురు క్రీడా కారులు ప్రతిభ చాటారు. వివిధ విభాగాల్లో బహుమతులు సాధించిన బీకే మల్లికార్జునుడు, వై.సాంబశివరావు, టి.విజయకుమారి, టి.శ్రీని వాస్, ఏడీ ఫరూక్, సునంద, వి.సుదీప్తిలను కలె క్టర్ డీకే బాలాజీ ప్రత్యేకంగా అభినందించారు. ఇదే స్ఫూర్తి కొనసాగించాలని సూచించారు.

తాగునీటి పథకం విస్తరణకు రూ.102.80 కోట్లు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్, పక్కన వేణుగోపాల్ తదితరులు

పెడన, న్యూస్‌టుడే: పెడన మున్సిపల్ పరిధిలో దీర్ఘకా లంగా నెలకొన్న తాగునీటి కష్టాలు త్వరలో తీరనున్నాయని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తెలిపారు. నీటి పథకం విస్తర ణకు ఏఐఐబీ నుంచి రూ.102.80 కోట్లు విడుదలైనట్లు చెప్పారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు, కూటమి నేతలతో కలిసి స్థానిక పార్టీ కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన విలేకర్లు సమావేశంలో వివరాలు వెల్ల డించారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో పూర్తిగా పడ కేసిన నీటి పథకాన్ని తిరిగి పునరుద్ధరించేందుకు నిధులు విడుదల చేయించినట్లు చెప్పారు. ప్రస్తుతం టెండర్ దశలో ఉన్నాయని. 2060 నాటికి పెరిగే జనాభాను దృష్టిలో ఉంచు కుని అప్పటి అవసరాలను అనుగుణంగా విస్తరిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 1998లో రక్షిత నీటి పథకం అందు బాటులోకి వచ్చాక ఇప్పటి వరకు విస్తరణ జరగలేదని మాజీ ఛైర్మన్ వేణుగోపాలరావు చెప్పారు. ప్రస్తుతం చేపట్టబోయే పనుల ద్వారా పట్టణంలో ఇంటింటికీ తాగునీటి సరఫరా సాధ్యపడుతుందన్నారు. సమావేశంలో కౌన్సిలర్ మట్టా శివ పార్వతి, నాయకులు యక్కల శ్యామలయ్య, వాహబ్‌ఖాన్, కమ్మగంటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రూ.4కోట్ల అమృత్ నిధులు

పెడన, న్యూస్‌టుడే: పెడనకు అమృత్ 2.0 కింద రూ. 4కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ తెలిపారు. వీటితో పల్లోటి 1, 2, పైడమ్మ లేఔట్లలో తాగునీటి సరఫరా పైపులైన్లు 13కిమీల పొడవున నిర్మిస్తామని చెప్పారు.

పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గుర్తుచేసుకోవాలి

నివాళులర్పిస్తున్న కలెక్టర్ బాలాజీ

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే: తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేశారని కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం సందర్భంగా ఆయన చిత్ర పటానికి సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మంది రంలో కలెక్టర్ బాలాజీ, జేసీ నవీన్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ శ్రీరాములు త్యాగాన్ని ప్రతిఒక్కరూ గుర్తు చేసు కోవాలన్నారు. కార్యక్రమంలో కేఆర్‌ఆర్‌సీ ఎస్డీసీ శ్రీదేవి, ఆర్డీవో స్వాతి, జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్‌కుమార్, డ్వామా పీడీ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ★ ఈ నెల 21న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్ర మంపై రూపొందించిన గోడప్రతులను కలెక్టర్ బాలాజీ ఆవిష్కరించారు. చిన్నారుల బంగారు భవిష్యత్తు కోసం పోలియో చుక్కలు తప్పక వేయించాలని కోరారు. డీఎంహెచ్‌వో యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నం (గొడుగుపేట), పెడన, బంటుమిల్లి: అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు అజరామరమని పలువురు వక్తలు పేర్కొన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో సోమవారం పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమాలు నిర్వహించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజు, ఉద్యోగులతో కలిసి శ్రీరాములు చిత్రపటానికి నివాళుల ర్పించి, ఆయన సేవలను కొనియాడారు. ఆవోపా ఆధ్వ ర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు వెంకటరమణమూర్తి, కార్యదర్శి ప్రసాదు, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వైజ్‌మెన్ క్లబ్ ఆధ్వ ర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ☆ పెడన మండల పరిషత్తు కార్యాలయంలో పొట్టి శ్రీరా ములు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిం చారు. ఎంపీడీవో అరుణకు మారి తదితరులు పాల్గొ న్నారు. ☆ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బంటుమిల్లిలో పొట్టి శ్రీరాములు విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రంగ నాయకులు గుప్త, గాంధీ, బాబు, కొల్లా గుప్త, కొప్పర్తి సుబ్బారావు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో ఆవోపా ప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు

పెడనలో..

విద్యుత్తు పొదుపుపై అవగాహన అవసరం

ప్రదర్శనను ప్రారంభిస్తున్న జేసీ నవీన్

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: విద్యుత్తు పొదుపుపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని జేసీ నవీన్ అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యుత్తు శాఖ ఆధ్వర్యంలో నగరంలో నిర్వహిం చిన అవగాహన ప్రదర్శనను సోమవారం ఆయన కలెక్ట రేట్ వద్ద జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంధన పొదుపు ద్వారా పర్యావరణానికి మేలు చేకూరుతుందన్నారు. గృహోపకరణాల విషయంలో మూడు లేదా అంతకంటే ఎక్కువ స్టార్స్ ఉన్న వాటిని విని యోగించడం ద్వారా దాదాపు 30 శాతం మేర విద్యుత్తును ఆదా చేయవచ్చన్నారు. విద్యుత్తు శాఖ ఎస్ఈ చిరంజీ వులు, ఈఈ గోవిందరావు, డీఈఈలు శ్రీనివాసరావు, రామకృష్ణ, పలువురు ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

21న యూటీఎఫ్ నూతన కౌన్సిల్ సమావేశం

బంటుమిల్లి, న్యూస్‌టుడే: ఈ నెల 21న స్థానిక సీ కన్వె న్షన్‌లో యూటీఎఫ్ 51వ జిల్లా నూతన జనరల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఎండీ షౌకత్ హుస్సేన్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌ను ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. నాయకులు బి.వీరస్వామి, శ్రీనివాసరావు, జె.ప్రసాదరావు, రామకృష్ణ, ఉండి పురు షోత్తం తదితరులు పాల్గొన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P.No. 42/2017 in O.S.No. 267/2013
Between:
యడమ బ్రహ్మానందరావు ... D.Hr.
మరియు
1) కనపర్తి నాగ శ్రీనివాసరావు
2) కనపర్తి చాముండేశ్వరి ... J.Drs.

యీ దిగువ షెడ్యూలు దాఖలా తాటి ఆకుల పాక మరియు సిమెంటు రేకుల కప్పు గల ఇల్లు మరియు స్థలం ది. 02-01-2026న ఉదయం గం. 10.30ని.ల లగాయతు పై కోర్టు వారి యెదుట వేలం జరుపబడును. కనుక పాటదారులు సదరు వేలం తేదీన ఉదయం గం. 10.30 ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై సదరు ఆస్తిని పాడుకొనవచ్చును.
ఆస్తి షెడ్యూలు: కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా గూడూరు గ్రామ పరిధిలోని R.S. నెం. 393/1రులో చ.గ. 241.87ల స్థలం అందులో నిర్మించబడియున్న డోర్ నెం. 2/214 తాటి ఆకుల పాక మరియు సిమెంటు రేకుల కప్పు గల ఇల్లు పై నెంబరు E.P.లో 2వ J.Drకు చెంది ఆమె సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో ఉండి జడ్జి మెంటుకి పూర్వమే మహారాజశ్రీ మచిలీపట్నం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో I.A.No. 1199/2013 in O.S.No. 267/2013లో జప్తు కాబడి వేలం కావలసిన ఆస్తికి **హద్దులు: తూర్పు:** గనిపిశెట్టి వెంకాయమ్మ గారి స్థలం, **దక్షిణం:** కనపర్తి శశిరేఖమ్మ గారి స్థలం, **పడమర:** కొట్టు ప్రసాద్ గారి స్థలం, **ఉత్తరం:** రోడ్డు.
D.Hr. విలువ: Rs. 5,00,000/-
ఫీల్డు అసిస్టెంటు విలువ: Rs. 7,00,000/-
ప్రస్తుత మార్కెట్ విలువ సర్టిఫికెట్ ప్రకారం: Rs. 11,25,950/-
వేలం తేదీ: 02-01-2026
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వడ్డి జితేంద్ర, M. సురేష్‌బాబు
D.Hr. తరపున న్యాయవాదులు, మచిలీపట్నం.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు మచిలీపట్నం టౌన్, ఇనగుదురుపేట కాపురస్తురాలు జవ్వార్ హుస్సేన్ గారి భార్య సయ్యెదా తెహ్సీన్ ఫాతిమా గారి సంజాయిషీ మేర ఇచ్చు ప్రకటన ఏమనగా...
నా క్లయింటు ది. 24-10-2025న క్రయ ద.నెం. 8481/2025రుగా మీర్‌గులాం హైదర్ S/o(లేటు) సయ్యద్ అబుల్‌హుస్సేన్ గారి ద్వారా చ॥గ॥ 60లు, ది. 15-6-2023న క్రయ ద.నెం. 5997/2023రుగా మీర్ మహబూబ్ అలీఖాన్‌గారి భార్య షహర్‌బాను, వీరి ముగ్గురు కుమారుల ద్వారా చ॥గ॥ 56.1/2లు, ది. 18-8-2018న క్రయ ద.నెం. 6317/2018రుగా మీర్ మహబూబ్ అలీఖాన్ S/o(లేటు) సయ్యద్ అబుల్ హుస్సేన్ గారి ద్వారా చ॥గ॥ 52లు మరియు ది. 18-8-2018న క్రయ ద.నెం. 6316/2018రుగా సయ్యద్ గులాం అస్గర్ S/o (లేటు) సయ్యద్ అబుల్ హుస్సేన్ గారి ద్వారా చ॥గ॥ 56లు వెరశి మచిలీపట్నం ఇనగుదురుపేట, డోర్ నెం. 29/7నందు గల చ॥గ॥ 224.1/2ల స్థలమును ది. 18-8-2018న సయ్యద్ అబుల్ హుస్సేన్ గారి కుమారులు (1) సయ్యద్ గులాం అస్గర్ (2) మీర్ మహబూబ్ అలీఖాన్ (3) మీర్ గులామ్ అబ్బాస్ (4) మీర్ గులాం హైదర్‌వారలు వ్రాసుకున్న రిజిస్టర్డ్ పారీఖత్తు ద.నెం. 6311/2018రుగా పంపిణీ చేసుకున్న ఆస్తి అయివున్నది. సదరు పారీఖత్తు ద.నెం. 6311/2018రులో వ్రాసిన సయ్యద్ అబుల్ హుస్సేన్ గారి తండ్రిగారైన మీర్ లుత్ఫేఅలీఖాన్ గారు ది. 1-1-1942న వీరి జాయింటు హక్కుదారులు వ్రాసుకున్న రిజిస్టర్డ్ పార్టీషన్ ద.నెం. 1278/1942రుగా సంక్రమించిన [illegible]
పసుమర్తి సూర్యప్రకాశ్, న్యాయవాది
గొడుగుపేట, మచిలీపట్నం. సెల్: 98661 27503
మచిలీపట్నం, ది. 15-12-2025

పైడమ్మ ఉత్సవాలు పరిసమాప్తం

అమ్మవారిని ఆలయ ప్రవేశం చేయిస్తున్న ధర్మకర్తలు

పెడన, న్యూస్‌టుడే: పెడన గ్రామ దేవత పైడమ్మ ఉత్సవ క్రతువు సోమవారంతో ముగిసింది. 11 రోజుల ఉత్సవాలు పూర్తయిన సంద ర్భంగా ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు అమ్మ వారి గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు పసుపు, కుంకుమలతో సాదర స్వాగతం పలికారు. పుట్టింటి తోట వంశీయులు, మెట్టినింటి దాసు వంశీయుల ఇంటికి వెళ్లిన పైడమ్మ.. అక్కడ సంప్రదాయ రీతిలో పూజల అనంతరం బంటుమిల్లి రోడ్డులోని కిష్టమ్మ బావి వద్దకు చేరుకున్నారు. అక్కడ పూజల అనంతరం అమ్మవారిని పాత పేటలోని ఘరం గుడి వద్దకు తీసుకెళ్లారు. ఇలా క్రతువులు పూర్త య్యాక ఉదయం 10.30గంటల ప్రాంతంలో కొత్తపేటలోని ఆలయా నికి తీసుకెళ్లి.. అక్కడ ఊయల సేవ అనంతరం యథాస్థానంలో ఉంచడం ద్వారా ఉత్సవ క్రతువు పూర్తయింది. ఆలయ ఈవో గోవాడ వెంకట కృష్ణారావు, ధర్మకర్త దాసు వాయునందనరావు, ఆసాది దాసు శ్యాం, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వాజ్‌పేయీ విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి

సమావేశంలో మాట్లాడుతున్న భాజపా నాయకులు పంతం గజేంద్ర తదితరులు

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయీ విగ్రహావిష్కరణ కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని భాజపా నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక భాజపా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు పంతం గజేంద్ర, కూనపురెడ్డి శ్రీనివాస్, పుప్పాల రాము తదితరులు మాట్లాడారు. వాజ్‌పేయీ శత జయంతిని పుర స్కరించుకుని స్థానిక హౌసింగ్‌బోర్డు సర్కిల్‌లో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహావిష్కరణ కార్యక్రమం మంగళవారం సాయంత్రం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, సత్య కుమార్‌యాదవ్‌లు హాజరవుతారన్నారు. అనంతరం బహిరంగ సభ ఉంటుందన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో నాయకులు ధూళిపాళ్ల శ్రీరామచంద్రమూర్తి, గంటా సతీష్, కేవీ రామారావు తదితరులు పాల్గొన్నారు.

పరిశోధకులుగా ఎదగాలి

నమూనాలు తిలకించి విద్యార్థులతో మాట్లాడుతున్న వీఆర్కే ప్రసాదు

మచిలీపట్నం (గొడుగుపేట): విద్యార్థులు నూతన ఆవిష్కరణలతో పరిశోధకులుగా ఎదగాలని స్థానిక కేంద్రీయ విద్యా లయ యాజమాన్య కమిటీ సభ్యుడు వీఆర్కే ప్రసాదు అన్నారు. విద్యా లయంలోని ఓకేషనల్ ల్యాబ్‌లో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు నమూ నాలను తిలకించి అభినందించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జాలాది సత్య నారాయణ, ఉపాధ్యాయులు బి.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రచయిత్రి వాసిరెడ్డి సీతాదేవికి నివాళి

నివాళులు అర్పిస్తున్న వెంకటరమణ, ఉద్యోగులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: ప్రముఖ నవలా రచయిత్రి వాసిరెడ్డి సీతాదేవి జయంతి కార్యక్రమం నగరంలోని జిల్లా గ్రంథాలయంలో సోమవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి బీరం వెంకటరమణ మాట్లాడుతూ. . సీతాదేవి రచించిన నవలల్లో కొన్ని తెలుగు సినిమాలుగా, దూరదర్శన్ సీరియల్స్‌గా వచ్చాయన్నారు. ఆమె అనేక సాహిత్య పురస్కారాలు అందుకున్నారన్నారు. ఆయనతో పాటు గ్రంథాలయ ఉద్యోగులు సీతాదేవి చిత్రపటానికి నివాళులర్పించారు.

వేళలు పాటించరు..శ్రద్ధ చూపరు!

పెడన, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో నిర్వ హించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు అధికారులు సమయపాలన పాటిం చడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తహసీల్దార్ సకాలంలో వచ్చి ప్రజ లకు అందుబాటులో ఉంటున్నా.. ఇతర శాఖల అధికారులు 11.30గంటల తర్వాత హాజరవుతున్నారు. సోమవారం ఉదయం 11గంటలకు వెలుగు ఏపీఎం శ్రీదేవి తప్ప మిగిలిన ఏ ఒక్క అధికారి హాజరుకాలేదు. ఫలితంగా అర్జీదారులు నిరీక్షించాల్సి వచ్చింది. ★ పంట పొలాలల్లోకి మూగజీవాలు ప్రవేశించి పంట లను ధ్వంసం చేస్తున్నాయని స్థానిక కాపులవీధి ప్రాంత రైతులు తహసీల్దార్ అనిల్‌కుమార్‌కు ఫిర్యాదుచేశారు. పలు సమస్యలపై అర్జీలు అందాయి.

ఉరేసుకుని వృద్ధుడి బలవన్మరణం

శంషాబాద్, న్యూస్‌టుడే: ఉరేసుకుని ఓ వృద్ధుడు బలవన్మరణానికి పాల్పడిన సంఘటన శంషాబాద్ మండల పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. శంషాబాద్ పోలీసుల కథనం ప్రకారం.. కృష్ణా జిల్లా మచిలీపట్నం చింతకుంటపాలెంకు చెందిన వై.వెంకటేశ్వరరావు(69), రాజమ్మ దంపతులు. వీరికి ఒక కుమార్తె. ఆమెకు వివాహం చేయడంతో కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌లో నివాసం ఉంటోంది. నాలుగేళ్ల క్రితం అనారోగ్యంతో రాజమ్మ మృత్యువాతపడడంతో వెంకటే శ్వరరావు ఒంటరిగా నివాసం ఉంటున్నారు. స్వగ్రామంలో ఒంటరిగా ఉండలేక పోతున్నాను అని కుమార్తెకు చరవాణిలో సమాచారం అందించారు. హైదరాబాద్‌కు రావాలని సూచించడంతో ఇటీవల కుమార్తె ఇంటికి వచ్చారు. ఇక్కడే ఏదైనా వృద్ధా శ్రమంలో ఉంటాననడంతో గత నెల 20న చిన్నగోల్కొండ సమీపంలోని ఓ ఆశ్ర మంలో చేర్పించారు. అప్పటి నుంచి ముభావంగా ఉంటున్న ఆయన.. తెల్లవారుజా మున తన గదిలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. అల్పాహారం చేయడానికి ఆయన రాకపోవడంతో ఆశ్రమ నిర్వాహకులు గదిలో పరిశీలించగా విగతజీవిగా ఉన్నారు. ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నిద్రిస్తున్న మహిళపై హత్యాయత్నం!

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: కుమారుడు, కోడలితో కలిసి ఉంటున్న ఓ మహిళపై హత్యాయత్నం జరిగిన సంఘటన స్థానిక ఈడేపల్లిలో చోటుచేసుకుంది. సేకరించిన వివరాలు, బాధితురాలి కథనం మేరకు.. పార్వతి అనే మహిళ తన కుమారుడి కుటుంబంతో కలిసి ఈడేపల్లిలో ఉంటోంది. పెట్రోల్ బంకులో పనిచేసే ఆమె కుమారుడు ఆదివారం రాత్రి విధులకు వెళ్లాడు. అర్ధరాత్రి సమయంలో నిద్రిస్తున్న పార్వతిపై గుర్తుతెలియని వ్యక్తి ఒకరు ఇష్టానుసారం దాడి చేయడంతో పాటు దిండుతో మొహంపై అదిమిపెట్టి హత్యాయత్నం చేశాడు. చలనం లేకుండా పడిపోవడంతో మృతిచెందిందని భావించి వెళ్లిపోయాడు. అనం తరం తేరుకున్న బాధితురాలు.. తనపై హత్యాయత్నం చేసిన వ్యక్తికి కోడలు కారం పొడి అందించి సహకరించిందని, అనంతరం అతడితో పాటు మనవడిని తీసుకుని వెళ్లిపోయిందని గుర్తించింది. సమీపంలో ఉండే బంధువులకు సమాచారం ఇచ్చి, జరిగిన సంఘటనపై చిలకలపూడి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నారు.

కోర్టు కానిస్టేబుళ్లకు సన్మానం

కానిస్టేబుల్‌ను సత్కరిస్తున్న జిల్లా జడ్జి గోపీ

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే: జాతీయ లోక్‌అదాలత్‌లో అత్యధిక కేసులు పరిష్కరించి.. జిల్లా కోర్టు రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించింది. కేసుల పరిష్కారానికి కృషిచేసిన కోర్టు కానిస్టే బుల్స్‌ను జిల్లా న్యాయ మూర్తి జి.గోపీ సోమవారం సత్కరించారు. వారితో పాటు న్యాయశాఖ సిబ్బందిని కూడా అభి నందించి ఇదే స్ఫూర్తి కొనసాగించాలని సూచిం చారు. జ్యుడిషియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.వేణుగోపాల్, కార్యదర్శి గోపీనాథ్, కార్యనిర్వాహక కార్యదర్శి సీహెచ్ నరసింహారావు, ఏవో పి.శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

కోటి సంతకాల పెట్టెల తరలింపు

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే: మూడేళ్లలో రాష్ట్రంలో ఏడు మెడికల్ కళాశాలల నిర్మాణాలను జగన్‌మోహన్‌రెడ్డి పూర్తి చేయించారని వైకాపా జిల్లా అధ్యక్షుడు పేర్ని వెంకట్రామయ్య(నాని) అన్నారు. మెడి కల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తున్నారంటూ వైకాపా చేపట్టిన కోటి సంతకాల సేకరణ పత్రాలతో కూడిన పెట్టెలను సోమవారం తాడే పల్లికి తరలించారు. ఈ సందర్భంగా మచిలీప ట్నంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సంద ర్భంగా నాని మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారిక, వైకాపా మచిలీ పట్నం, అవనిగడ్డ, పెడన, పామర్రు నియోజక వర్గ ఇన్‌ఛార్జిలు పేర్ని కిట్టు, సింహాద్రి రమేష్, ఉప్పాల రాము, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లల వివరాల సేకరణ

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రత్యేక అవసరాల పిల్లల సృజనాత్మక అంశాలు, నమూనాల తయారీలో ప్రావీణ్యం ఉన్న వారి వివరాలు పంపాలని జిల్లా సహిత విద్య సమన్వయకర్త కె.ఏడుకొం డలు.. ఐఈఆర్పీలను ఆదేశించారు. ఆయా వస్తువుల పోటీలు త్వరలో నిర్వహిస్తామని పేర్కొన్నారు.

పదోన్నతిపై కార్యదర్శుల బదిలీ

పెడన, గ్రామీణ, న్యూస్‌టుడే: కమలాపురం పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరి గ్రేడ్-1 కార్యదర్శిగా పదోన్నతిపై కృత్తివెన్ను బదిలీ అయ్యారు. మడక కార్యదర్శి అనూరాధ గ్రేడ్-2 కార్యదర్శిగా పదోన్నతిపై బంటుమిల్లి మండలం చోరంపూడి వెళ్లారు. ఈ ఇద్దరు సోమవారం తమ బాధ్య తల నుంచి రిలీవ్ కాగా కమలాపురానికి రాజేశ్, మడకకు జె.యుగంధర్‌లను ఇన్‌ఛార్జిలుగా నియమించారు. వీరు ప్రస్తుతం గురివిందగుంట, చోడవరంలో పనిచేస్తున్నారు.

క్రికెట్ పోటీల విజేత కృత్తివెన్ను జట్టు

మచిలీపట్నం(గొడుగుపేట), కృత్తివెన్ను, న్యూస్‌టుడే: నగరంలోని ఆంధ్ర జాతీయ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన డివిజన్ స్థాయి పోటీల్లో పురుషులకు నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు సోమవారంతో ముగిసినట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి మత్తి అరుణ తెలి పారు. 11 మండలాలకు చెందిన ఉపాధ్యాయులు బృందా లుగా పోటీల్లో పాల్గొనగా.. కృత్తివెన్ను జట్టు ప్రథమ, మోపిదేవి జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయన్నారు. కృత్తి వెన్ను జట్టు కెప్టెన్ జీఎం జాన్, మోపిదేవి జట్టు కెప్టెన్ సురేష్, టోర్నమెంట్ ఉత్తమ క్రీడాకారుడిగా నిలిచిన ఎల్. జోజిబాబులను డీవైఈవో శేఖర్‌సింగ్ అభినందించారు.

అక్కినేని నాగేశ్వరరావు కళాశాల
గుడివాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్
వజ్రోత్సవ వేడుకలు - 16, 17 &18 డిసెంబర్ 2025
రైతు సదస్సు - మంగళవారం 16 డిసెంబర్ 2025
9.30 am - 5.00 pm
కళాశాల 75 సంవత్సరాలు పూర్తిచేసుకుని వజ్రోత్సవ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా 16 డిసెంబర్ 2025 న ఏర్పాటు చేసిన రైతు సదస్సుకు విచ్చేయుచున్న
ఆచార్య ఎన్.జి.రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ
IFFCO ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కో-ఆపరేటివ్ లిమిటెడ్
KRIBHCO క్రిషక్ భారతి కో-ఆపరేటివ్ లిమిటెడ్
అగ్రికల్చర్, ఆక్వా, హార్టికల్చర్ ఉత్పత్తుల ఎగ్జిబిషన్ కలదు
సంస్థల ప్రతినిధులకు మరియు రైతులకు హృదయపూర్వక ఆహ్వానం
కళాశాల పాలకవర్గం మరియు వజ్రోత్సవ కమిటీ

పెనమలూరు
• పెనమలూరు • గన్నవరం

పీఏసీఎస్ అధ్యక్షుడిగా సత్యనారాయణ

ముదునూరు(ఉయ్యూరు గ్రామీణం), న్యూస్‌టుడే: ముదునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా పాలడుగు సత్యనారాయణను నియమిస్తూ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి బి.రాజశేఖర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. డైరెక్టర్లుగా చావలి పేరయ్య, చిమటా సాంబశివరావును నియమించినట్లు పేర్కొన్నారు. గతంలో కూడా సత్యనారాయణ పీఏసీఎస్ అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. వీరికి గ్రామసర్పంచి మొవ్వా వెంకట నాగలక్ష్మి, మాజీ సర్పంచి జ్ఞాన శేఖర్, కూటమి నాయకులు అభినందనలు తెలియజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందనకు వందనం

★ యనమలకుదురు డొంక రోడ్డులో మురుగు కాలువల్లో కొన్ని రోజులుగా పూడికతీత పనులు జరగక ఇబ్బంది పడుతున్నామని స్థానికురాలు హేమ 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. కమిషనర్ షేక్ నజీర్ సిబ్బంది సమస్య పరిష్కరించారు.
★ కానూరు తులసీనగర్‌లో మురుగు కాలువల్లో పూడికతీత పనులు జరగక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. కమిషనర్ షేక్ నజీర్ సిబ్బంది.. సమస్య పరిష్కరించారు.
★ పోరంకిలో బందరు రోడ్డుపై కొన్ని రోజులుగా చెత్త తీయడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తేగా.. శానిటరీ అధికారి సుధాకర్ స్పందించి.. సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు. **-కానూరు, పోరంకి, యనమలకుదురు, న్యూస్‌టుడే**

ఇళ్ల స్థలాలకు దరఖాస్తుల వెల్లువ

కానూరు, పెనమలూరు, తాడిగడప, న్యూస్‌టుడే:

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని ప్రకటించడంతో పెనమలూరు మండలం, తాడిగడప పురపాలిక పరిధిలోని నాలుగు సర్కిల్స్ నుంచి పెద్దఎత్తున దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇప్పటి వరకు అధికారులకు 5770 అందాయి. కృష్ణా జిల్లాలోనే అత్యధికంగా పెనమలూరు మండలం నుంచే వచ్చాయి. ప్రస్తుతం అర్హుల గుర్తింపు ప్రక్రియ జరుగుతోంది. ఇంకా ఎవరైనా ఉంటే సంబంధిత సచివాలయాల్లో దరఖాస్తులు అందించవచ్చని రెవెన్యూ అధికారులు సూచిస్తున్నారు.

వణుకూరు కాలనీ

వివరాలు ఇలా..

పెనమలూరు మండలం నుంచి వచ్చిన దరఖాస్తులు	:2700
తాడిగడప పురపాలిక పరిధిలో	:3000

గతంలో ఇస్తామని చెప్పి ఇవ్వకుండా..

గత వైకాపా ప్రభుత్వ హయాంలో 2021లో పెనమలూరు మండలం, తాడిగడప పురపాలికలోని నాలుగు సర్కిల్స్‌లో 11000 మందికి 60 గజాల చొప్పున స్థలాలను వణుకూరు, పెనమలూరు లేఔట్లలో కేటాయించారు. ఆ సమయంలో మిగిలిన అర్హులకు కూడా ఇస్తామని ప్రకటించారు గానీ ఇవ్వలేదు. అప్పటి నుంచి వారంతా తమకు స్థలాలు ఎప్పుడు వస్తాయా అని ఆశగా ఎదురు చూస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, ఇళ్ల స్థలాలు ఇస్తుండటంతో అర్హులైన వారు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకుంటున్నారు.

అర్హులకు న్యాయం చేస్తాం

ఇళ్ల స్థలాల కోసం వచ్చిన దరఖాస్తులను ఆన్‌లైన్ చేస్తున్నాం. అనంతరం అర్హులను గుర్తిస్తాం. వారందరికీ స్థలాలు కేటాయిస్తాం. అర్హత ఉన్న వారుంటే వెంటనే దరఖాస్తు చేసుకోవచ్చు.
-కె.గోపాలకృష్ణ, తహసీల్దారు, పెనమలూరు మండలం

దేవతా విగ్రహాలకు పూర్ణకవచాలు

దాసాంజనేయస్వామికి పూర్ణకవచం అలంకరిస్తున్న కమిటీ సభ్యులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడులోని శ్రీభ్రమరాంబ సమేత శ్రీశైల మల్లికార్జునస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న పలు దేవతా విగ్రహాలకు అలంకరించేందుకు వీలుగా దాతలు పూర్ణ కవచాలు సమర్పించారు. వినాయకస్వామి, దాసాంజనేయ స్వామి, శ్రీభ్రమరాంబ అమ్మవారు, వీరభద్రస్వామికి పూర్తి స్థాయిలో అలంకరించేందుకు ఇత్తడితో వీటిని రూపొందించారు. బాపులపాడుకు చెందిన యలమంచిలి నాగమణి.. తన కుమారులు, మనవరాలు అద్విత పేరిట రూ.1.5 లక్షల వ్యయంతో వీటిని తయారుచేయించి, సోమవారం ఆలయ కమిటీ నిర్వాహకులు గూడవల్లి చిన్నా, కొల్లి వెంకట్రావు, తమిరి రమేష్, గొట్టిపాటి రాంబాబులకు అందజేశారు.

డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలు ప్రారంభం

త్రోబాల్ విజేత ఉయ్యూరు మహిళా జట్టు

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలను సోమవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు టీవీ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ పోటీల్లో డివిజన్‌లోని ఏడు మండలాల నుంచి 150 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మహిళలకు జరిగిన త్రోబాల్ పోటీల్లో ఉయ్యూరు మండల జట్టు విజయం సాధించింది. వీరు జిల్లా పోటీలకు ఎంపికయ్యారు. ముదునూరు పాఠశాలకు చెందిన ఉపాధ్యాయురాలు శకుంతల కెప్టెన్‌గా వ్యవహరించారు. అలాగే పురుషులకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. మంగళవారం కూడా క్రికెట్ పోటీలు జరుగుతాయని నాగేశ్వరరావు తెలిపారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

విరాళం అందిస్తున్న అప్పారావు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడు ధర్మకోనేరు చెరువు వద్ద నిర్మిస్తున్న శ్రీహరిహరసుత అయ్యప్పస్వామి దేవాలయానికి బాపులపాడుకు చెందిన ప్రముఖ కిరాణా వ్యాపారి ఆరేపల్లి అప్పారావు రూ.54 వేలు విరాళంగా అందజేశారు. సోమవారం ఆలయ నిర్మాణకర్తలు గూడపాటి రత్నశేఖర్, తమిరి రమేష్, కొల్లి వెంకట్రావు, తుమ్మల నారాయణరావు తదితరులకు ఈ మొత్తాన్ని అందించారు.

శ్రీలక్ష్మీతిరుపతమ్మ మండలి దీక్షలు..

ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును సత్కరిస్తున్న కమిటీ అధ్యక్షుడు జిక్కి శ్రీధర్ తదితరులు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: పాతగన్నవరంలో కొలువైన శ్రీలక్ష్మీతిరుపతమ్మ అమ్మవారి శ్రీలలిత సహస్రనామ పారాయణం మండలి దీక్షలు సోమవారం కనకన్ని బాబూరావు, బేబీ రోజీ దంపతులతో కలశస్థాపన చేశారు. వేకువ జాము నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. మను పూజ, మాతృమండలి ప్రతినిధులతో వివిధ పూజలు చేశారు. పిబ్రవరి ఒకటో తేదీ అమ్మవారి శాంతి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా నిత్యం పూజలు కొనసాగుతాయని కమిటీ అధ్యక్షుడు జిక్కి శ్రీధర్‌రావు తెలిపారు. కాశ్మీరీ దీపంతో దీక్షను ప్రారంభించిన ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరిస్తుంది

ఎన్జీవో సంఘ నేతలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

పెనమలూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తప్పక పరిష్కరిస్తుందని పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు. ఏపీ ఎన్జీవో సంఘం తరఫున ఏకగ్రీవంగా ఎన్నికైన ఉయ్యూరు, కంకిపాడు సంఘ ప్రతినిధులను ఆయన సోమవారం తన కార్యాలయంలో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇప్పుడిప్పుడే మెరుగవుతోందన్నారు. కార్యక్రమంలో నాయకులు అనుమోలు ప్రభాకరరావు, ఆయా సంఘాల అధ్యక్షులు యుపీ పురుషోత్తంరాజు, బి.వెంకటేశ్వరరావు, ప్రతినిధులు ప్రత్తిపాటి కృష్ణారావు, నీలాపు మురళీకృష్ణ, శ్యాంప్రసాద్, కృష్ణచైతన్య, రంజిత్, కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో ప్రతిభ

కంకిపాడు, గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో అంబేడ్కర్ స్మారక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కరాటే పోటీల్లో కంకిపాడు సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించారని ఆ పాఠశాల కరస్పాండెంట్ సాల్మన్‌రాజు, ప్రిన్సిపల్ చిత్ర సోమవారం ఒక ప్రకటలో తెలిపారు. ప్రతిభ చూపిన వారిలో యు.జశ్వంత్, వి.నెహన్యక, వి.రూపికాప్రజ్వల, ఎ.వరకుమార్ ఉన్నారని పేర్కొన్నారు. ❖ గన్నవరం పట్టణంలోని శ్రీమల్లికార్జున హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు కరాటే పోటీల్లో ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపల్ మాధవీలత తెలిపారు. చిలకలూరిపేట సింగమహల్ ఆడిటోరియంలో జరిగిన జాతీయ ఓపెన్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో అండర్-14 విభాగంలో పాఠశాలకు చెందిన విద్యార్థులు జె.రాహిత్య, జి.సైలెన్, టి.తేజస్వి, వి.పార్థు, సీహెచ్.అనిషిత్, టి.విశ్వలు ప్రథమస్థానంలో నిలిచారు. ఆయా పోటీల్లో విజేతలను ఆమె సోమవారం ప్రత్యేకంగా అభినందించారు.

బాస్కెట్‌బాల్ మహిళా జట్టు ఎంపిక

గన్నవరం మండలం చిన్నఅవుటపల్లిలోని పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాల ఆవరణలో ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం క్రీడా పోటీల్లో భాగంగా బాస్కెట్‌బాల్ మహిళా జట్టును సోమవారం ఎంపిక చేశారు. వివిధ కళాశాలలు, నర్సింగ్ కళాశాలల నుంచి విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. పిన్నమనేని వైద్య కళాశాల నుంచి నలుగురు, నర్సింగ్ కళాశాల నుంచి ఒకరు ఎంపికవ్వగా.. వారిని ప్రిన్సిపల్ మేజర్ ఎంవీ భీమేశ్వర్, త్రిమూర్తులు, డీపీ దేవినేని రవి తదితరులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, గన్నవరం గ్రామీణం**

తక్కువ వ్యయం.. అధిక ప్రయోజనం

కంకిపాడు-గోసాల సరిహద్దున హరిత వల మధ్యలో మొక్కలు

కంకిపాడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ స్థలాల్లో వ్యర్థాల కుమ్మరింపు, ఆక్రమణల నివారణకు ఆయా గ్రామ పంచాయతీలు తక్కువ వ్యయంతో చేపట్టిన హరితవల బహుళ ప్రయోజనాలనిస్తోంది. రహదారి అంచులు, ఖాళీ స్థలాలు గత కొనేళ్లుగా చెత్త కుండీలుగా మారాయి. కొన్నిచోట్ల జీవనోపాధి పేరుతో బడ్డీకొట్లు, పాకలు, గుడారాలు ఏర్పాటు చేసుకుని ఆ తర్వాత శాశ్వత కట్టడాలతో అక్రమించుకోవడం పరిపాటైంది. వీటి నియంత్రణలో భాగంగా ఆయా స్థలాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి చదును చేస్తున్నారు. చుట్టూ రక్షణ కవచంగా 'వల' అమర్చి మొక్కలు నాటుతున్నారు. స్థల రక్షణకు చట్టపరంగా చర్యలు తీసుకుంటామనే హెచ్చరిక బోర్డు, 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' ఫ్లెక్సీలను పెడుతున్నారు. అప్పటి వరకు దుర్వాసన వ్యాపించిన ప్రదేశం పచ్చదనంతో చూడచక్కగా కళకళలాడుతోంది. పునాదిపాడు, గోసాల, ఈడుపుగల్లు, కోలవెన్ను తదితర గ్రామాల్లో అమలు చేస్తున్న ఈ ప్రక్రియ ఆదర్శనీయం.

శునకం.. భయానకం

వెంకట్రావు వీధిలో రహదారిపై కుక్కలు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడులో వీధి కుక్కల బెడద తీవ్రమైంది. ఎక్కడ చూసినా ప్రధాన, అంతర్గత రహదార్లపై ఇవి తిరుగుతుండడంతో స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. ఒకేసారి ఇవి గుంపులుగా రావడంతో పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, స్థానికంగా ఉండే మహిళలు బెంబేలెత్తిపోతున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయం రహదారితో పాటు, హనుమాన్‌నగర్, ఇందిరానగర్, తారకరామానగర్, ఎంజీ నగర్ ప్రాంతాల్లో ఇటీవల కాలంలో కుక్కల సమస్య ఎక్కువైందంటున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

అంబేడ్కర్ సేవారత్న పురస్కారం ప్రదానం

కంకిపాడు, న్యూస్‌టుడే: కంకిపాడు మండలం కుందేరుకు చెందిన మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజు అంబేడ్కర్ సేవారత్న పురస్కారం అందుకున్నారు. ఈ మేరకు ఆదివారం గుంటూరులో నిర్వహించిన మాలల ఆత్మీయ సమ్మేళనంలో సంఘ జాతీయ అధ్యక్షుడు గోళ్ల అరుణ్‌కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు గోదా జాన్‌పాల్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నట్లు రాజు కంకిపాడులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చెప్పారు. గత కొన్నేళ్లుగా దళితుల సమస్యలపై చేస్తున్న పోరాటాన్ని సంఘం గుర్తించిందన్నారు

అమరజీవికి ఘన నివాళి

కంకిపాడు: పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సంఘ ప్రతినిధులు, ఉయ్యూరులో..

కంకిపాడు, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం పురస్కరించుకుని కంకిపాడు కన్యకాపరమేశ్వరి మందిర అవరణలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు మద్దుల పోతురాజు, కొల్లిపర సీతారాంబాబు, చవట శంకరరావు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. ❖ స్థానిక శాఖా గ్రంథాలయంలో సర్దార్ వల్లభ్ బాయిపటేల్, పొట్టి శ్రీరాములు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఉయ్యూరు గ్రామీణం: తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని ఉయ్యూరు ఎంపీడీవో జీవీస్వీ శేషగిరిరావు అన్నారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం సోమవారం ఉయ్యూరు మండల పరిషత్తు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

హనుమాన్‌జంక్షన్‌లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం సోమవారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జంక్షన్‌లో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన త్యాగనిరతిని కొనియాడారు. కొనకళ్ల రాజశేఖర్, కాళీ వరప్రసాద్, బొమ్మిశెట్టి రామారావు, లోక్‌నాథ్, కంభంపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు. కానుమోలు గ్రంథాలయంలో రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్తు కార్యాలయంలోనూ ఆత్మార్పణ దినం జరిపారు.

'రాష్ట్ర ప్రజలకు చేసిందేమీ లేదు'

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే లక్ష్యమంటూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదని వైకాపా నేత, ఎంపీపీ అనగాని రవి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. మర్లపాలెంలో తమ పార్టీ నేతను పలకరించినందుకు సొంత పార్టీ నాయకులపైనే దాడి చేయడం విచిత్రంగా ఉందన్నారు. నియోజకవర్గంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వేల మంది సంతకాలు పెట్టినట్లు గుర్తు చేశారు. వాటిని జిల్లా పార్టీ, అనంతరం రాష్ట్ర పార్టీ కార్యాలయాలకు పంపినట్లు చెప్పారు.

పాస్‌పోర్ట్ పోయినది

వల్లభనేని జగదీష్, వీరవల్లి, బాపులపాడు మండలం, కృష్ణా జిల్లా. పాస్‌పోర్ట్ నెం. K3282351 వీరవల్లిలో జిరాక్స్ నిమిత్తం వెళుతుండగా మార్గ మధ్యంలో పోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు తెలియజేయగలరు.

✆ 90032 41437

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

యనమలకుదురు, న్యూస్‌టుడే: యనమలకుదురు పరిధిలోని రత్తయ్య రైస్ మిల్లు, గ్రీన్‌సిటీ, బృందావనం కాలనీ, వెలగపూడి రామకోటయ్యవీధి, పద్మజానగర్‌కాలనీ, తాడిగడప టేకు చెట్టు ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

నేటి నుంచి ధనుర్మాస ఉత్సవాలు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: హనుమాన్‌జంక్షన్ శ్రీలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 16వ తేదీ నుంచి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభిస్తున్నట్లు ఆలయ ధర్మకర్తలు కాకాని బాబు, అరుణ దంపతులు తెలిపారు. వచ్చే నెల 14 వరకు ఈ ఉత్సవాలు కొనసాగుతాయని, తొలిరోజైన మంగళవారం గోదా, రంగనాథులకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించనున్నట్లు చెప్పారు.

గన్నవరం గ్రామీణం: గన్నవరం పట్టణ శివారు దావాజీగూడెంలో కొలువైన శ్రీసీతారామచంద్రస్వామి ఉపాలయంలో కొలువైన శ్రీగోదాదేవి సమేత శ్రీకృష్ణస్వామికి ఈనెల 16వ తేదీ నుంచి ధనుర్మాస పూజలు నిర్వహించనున్నారు. ఉదయం నుంచే విశేష అర్చన, నగర సంకీర్తన, విష్వక్సేన పూజ, అఖండ దీపారాధన, ఇతర కార్యక్రమాలు జరుగుతాయని ప్రధానార్చకులు రామాచార్యులు సోమవారం వెల్లడించారు. కార్యక్రమాల్లో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొనాలని కోరారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

జెండా ఆవిష్కరణలో సీఐటీయూ నాయకులు, కార్యకర్తలు

యనమలకుదురు, న్యూస్‌టుడే: కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్కే ఖాశిం అన్నారు. సోమవారం యనమలకుదురు, పోరంకిలలో జెండా ఆవిష్కరణలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు పోరాడి తెచ్చుకున్న 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచడం దారుణమన్నారు. కనీస వేతనం రూ.25వేలు అందించాలన్నారు. బిల్డింగ్ వర్కర్ల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలన్నారు. కాంట్రాక్టు వర్కర్లను రెగ్యులర్ చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రసన్న, సరళ, మేరీకుమారి, సత్యనారాయణ, భిక్షాలు, రోజా, రజని తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతికతతో కూడిన బోధన అవసరం

క్యూఎన్ఎక్స్ ప్రోగ్రామింగ్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న గౌతమ్

పెనమలూరు, న్యూస్‌టుడే: మారుతున్న కాలానికి అనుగుణంగా ఇంజినీరింగ్ విద్యార్థులకు ఆధునిక సాంకేతికతో కూడిన బోధన చేయాల్సిన అవసరం ఉందని క్రిస్టల్ మ్యాట్రిక్స్ లిమిటెడ్ సంస్థ ఛైర్మన్ ఎంవీ గౌతమ్ పేర్కొన్నారు. గంగూరు ధనేకుల ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన క్యూఎన్ఎక్స్ ప్రోగ్రామింగ్ ల్యాబ్‌ను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా చోటుచేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా బోధన ఉంటే పోటీ ప్రపంచంలో విద్యార్థులు నిలబడగలుగుతారన్నారు. ఈ ప్రోగ్రామింగ్ ల్యాబ్ ద్వారా ఆటోమోటివ్, ఎంబెడెడ్ సిస్టమ్స్ వంటి రియల్‌టైమ్ టెక్నాలజీలపై విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో క్యూఎన్ఎక్స్ సంస్థ ఉన్నతాధికారులు దశరథ్, వీర్‌కుమార్ బీడే, కళాశాల ప్రిన్సిపల్ కడియాల రవి, ఛైర్మన్ ధనేకుల రవీంద్రనాథ్ ఠాగూర్, కరస్పాండెంట్ డీకేఆర్కే రవిప్రసాద్, డీన్లు వంశీకృష్ణ, సత్యప్రసాద్, గోగినేని రాజేష్, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

క్రీస్తు మార్గం అనుసరణీయం



సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ప్రభాకరరావు, పాస్టర్ ఇమ్మానియేలు

పోరంకి, న్యూస్‌టుడే: క్రీస్తు మార్గం అనుసరణీయమని తాడిగడప పురపాలిక తెదేపా అధ్యక్షుడు అనుమోలు ప్రభాకరరావు అన్నారు. సోమవారం పోరంకిలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు చూపిన కరుణ, ప్రేమ మార్గాల్లో అందరూ పయనించాలన్నారు. అనంతరం పాస్టర్ ఇమ్మానియేలు నేతృత్వంలో క్రైస్తవ గీతాలు ఆలపించారు. దివ్యాంగులకు అనుమోలు ప్రభాకరరావు నూతన వస్త్రాలను బహూకరించారు.

బ్లేడ్లతో దాడులు.. ఇరువర్గాలపై కేసులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : గాంధీనగర్ అలంకార్ కూడలిలో.. గొడవపడి ఒకరిపై ఒకరు బ్లేడ్లతో దాడి చేసుకున్న ఇరువర్గాలపై గవర్నర్ పేట పోలీసులు కేసులు నమోదు చేశారు. వాంబేకాలనీకి చెందిన డొక్కు శివనాగరాజు (29) ఆదివారం మధ్యాహ్నం మద్యం మత్తులో అలంకార్ సెంటరులో నడిచి వెళుతూ ముందు వెళుతున్న ఒక వ్యక్తిని ఢీకొన్నారు. ఇద్దరూ ఒకరితో ఒకరు గొడవ పడుతుండగా.. అటుగా వెళుతున్న ముగ్గురు యువకులు వారిని విడతీసి సర్దిచెప్పారు. ఈ క్రమంలో గొడవ జరిగి.. ఆ ముగ్గురు శివనాగరాజును కొట్టారు. బ్లేడ్‌తో దాడి చేయగా. గాయాలయ్యాయి. మస్తాన్‌వలీ, హరి, వరుణ్ తనపై దాడి చేశారంటూ.. శివనాగరాజు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

మరో కేసులో...

ఎనికేపాడు కార్మికనగర్‌కు చెందిన షేక్ మస్తాన్‌వలీ (25) ఆదివారం మధ్యాహ్నం తన స్నేహితులతో కలిసి గాంధీనగర్‌లో వెళుతున్నారు. వారికి తెలిసిన శివనాగరాజు.. వేరే వ్యక్తితో గొడవ పడుతుండగా చూసి ఆగారు. వారిని విడతీశారు. ఈ క్రమంలో శివనాగరాజు వీరితో ఘర్షణ పడి చేతులు, కాళ్లతో తన్నారు. బ్లేడ్‌తో దాడి చేశారు. దీంతో మస్తాన్‌వలీకి గాయమైంది. క్షతగాత్రుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శివనాగరాజుపై గవర్నర్ పేట పోలీసులు కేసు నమోదు చేశారు.

పరస్పర దాడులు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకున్న ఘటన గన్నవరం పట్టణం శివారు మర్లపాలెంలో ఆదివారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం మేరకు.. స్థానికంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఓ వ్యక్తిని పరామర్శించేందుకు వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ వెళ్లారు. ఈక్రమంలో తెదేపా నాయకుడు కంభంపాటి శ్రీధర్‌ను గతంలో ఉన్న పరిచయంతో వంశీమోహన్ పలకరించారు. దీంతో శ్రీధర్ తన గురించి వంశీమోహన్‌కు అసత్యాలు చెప్పాడంటూ కంభంపాటి సాయి వాగ్వాదానికి దిగారు. మాటామాటా పెరిగి తోపులాటకు దారి తీసింది. అనంతరం వరుసకు బంధువైన కంభంపాటి రామ్మోహన్‌రావుతో కలిసి సాయి ఇంటికి వెళ్లిన శ్రీధర్ పరస్పరం పిడిగుద్దులు గుద్దుకున్నారు. ఈ దాడిలో శ్రీధర్ తలకు, రామ్మోహన్‌రావు చేతికి గాయాలయ్యాయి. పిన్నమనేని ఆసుపత్రిలో క్షతగాత్రులను చేర్పించగా సమాచారం అందుకున్న పోలీసులు పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.

ద్విచక్ర వాహనం ఢీ.. మహిళకు గాయాలు

పెనమలూరు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం ఢీకొట్టిన సంఘటనలో ఓ మహిళకు గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. . యనమలకుదురుకు చెందిన బేతపూడి జ్యోతి.. ఈ నెల 11న నడకకు వెళ్లింది. తిరిగి ఇంటికి వస్తుండగా. వేగంగా వచ్చిన ఓ ద్విచక్ర వాహనం ఆమెను ఢీ కొట్టింది. ఈ సంఘటనలో బలమైన గాయాలయ్యాయి. చికిత్స పొందుతూ సోమవారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని ఉద్యోగి మృతి

పటమట, న్యూస్‌టుడే: లారీ ఢీకొనడంతో ఓ ప్రైవేటు ఉద్యోగి మృతి చెందిన ఘటన పటమట పోలీస్ స్టేషన్ పరిధిలోని మహానాడు జంక్షన్ సమీపంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు కథనం ప్రకారం.. కానూరుకు చెందిన పరిటాల కృష్ణారావు(55).. వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలల్లో అసిస్టెంట్ లైబ్రేరియన్‌గా విధులు నిర్వహిస్తుంటారు. ఆదివారం ఉదయం పనులు నిమిత్తం బయటకు వెళ్లిన కృష్ణారావు.. పనులు ముగించుకుని ఇంటికి వెళ్లే క్రమంలో లారీ ఢీకొట్టడంతో తలకు పెద్ద గాయమైంది. స్థానికులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. కృష్ణారావుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అమలాపురం బ్రాంచ్, అమలాపురం, తూర్పు గోదావరి జిల్లా

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

[illegible]

తేది: 12-11-2025
ప్రదేశం: అమలాపురం
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

'పాత సమస్యలే చెప్పుకోవాల్సి వస్తోంది'

మాట్లాడుతున్న ఎంపీపీ సురేష్

పెదపారుపూడి, న్యూస్‌టుడే: అధికారులు పూర్తిస్థాయి సమాచారంతో రాకపోవడంతో మండల సర్వసభ్య సమావేశం సాదాసీదాగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ గోగం సురేష్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. గత సమావేశంలో లేవనెత్తిన సమస్యలు ఇప్పటికి పూర్తికాలేదని ఆ సమస్యలే చెప్పుకోవలసి వచ్చిందని ఎంపీటీసీ సభ్యులు అధికారులను ప్రశ్నించారు. గుడివాడ-కంకిపాడు రోడ్డు 4 కి.మీ అధ్వానంగా ఉందని కనీసం మరమ్మతులైనా చేయాలని జమీదింటకుర్రు సర్పంచ్ శివరాం ఆర్అండ్‌బీ అధికారులను కోరారు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం అందించే గిట్టుబాటు ధర ఒక్క రైతున్నకు కూడా అందలేదని సురేష్ మండల వ్యవసాయాధికారి ఆంజనేయరావును నిలదీశారు. ఎంపీడీవో విమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు వినియోగదారుల ఫోరం సదస్సు

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ డివిజన్‌లోని విద్యుత్ వినియోగదారుల కోసం ప్రజా సమస్యల పరిష్కార ఫోరం (సీజీఆర్ఎఫ్) సదస్సును ఈనెల 16న నిర్వహిస్తున్నట్లు గుడివాడ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు జి.బి.శ్రీనివాసరావు తెలిపారు. గుడివాడ బంటుమిల్లి రోడ్డులోని జైన్ భవన్‌లో ఉదయం 10:30 గంటల నుంచి 1 గంట వరకూ జరుగుతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు తమ ఫిర్యాదులను రాతపూర్వకంగా తీసుకుని రావాలన్నారు.

'అభ్యంతరాలు వ్యక్తం కాలేదు'

కోడూరు (అవనిగడ్డ), న్యూస్‌టుడే: మాచవరం గ్రామంలో ఇటీవల నిర్వహించిన భూముల రీ సర్వేపై సోమవారం నిర్వహించిన గ్రామసభలో డ్రాఫ్ ల్యాండ్ రిజిష్టర్‌ను ప్రచురించారు. రిజిష్టర్‌ను తనిఖీ చేసిన గ్రామ రైతుల నుంచి ఎటువంటి అభ్యంతరాలు రాలేదని తహసీల్దార్ జలగం సౌజన్య కిరణ్మయి తెలిపారు. గ్రామ సర్పంచ్ అప్పికట్ల లక్ష్మి అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో ఉప తహసీల్దార్ పద్మప్రియ, వీఆర్వో మణిబాబు పాల్గొన్నారు.

విద్యార్థి దశలోనే లక్ష్యం కీలకం

ఫైర్ సర్కిల్‌లో సాహసకృత్యం

పామర్రుగ్రామీణం, న్యూస్‌టుడే: మంచి అలవాట్లే ఉన్నత భవిష్యత్తుకు నాంది అని గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాల విశ్రాంత ప్రొఫెసర్ డి.సురేంద్రబాబు అన్నారు. సోమవారం మండలంలోని అడ్డాడ శ్రీ అరవింద విజ్ఞాన విహార ఆంగ్లమాధ్యమ పాఠశాలలో 33వ వార్షికోత్సవాలు నిర్వహించారు. అనంతరం విద్యలో, క్రీడల్లో ప్రతిభ చాటిన వారికి బహుమతులను అందించారు. ఆటపాటలతో పిల్లలు అలరించారు. ప్రిన్సిపల్ రమణమూర్తి డాక్టర్ కె. వెంకట ఆనందమ్, ఎ.నాగార్జునరాజు పాల్గొన్నారు.

సీఐటీయూ జెండా ఆవిష్కరణ

మొవ్వ(కూచిపూడి) : సీఐటీయూ అఖిలభారత మహాసభలు డిసెంబర్ 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరగనున్నాయని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు పేర్కొన్నారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మొవ్వ మండలంలో సోమవారం సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. నాయకులు శ్రీనివాసరావు, ఎలియాస్ కొండ, నాగరాజు, కాటయ్య, రమేష్ ప్రసాద్ పాల్గొన్నారు.

పామర్రు, న్యూస్‌టుడే: ఛలో విశాఖ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఒడుగు గంగాధర ప్రసాద్ అన్నారు. సోమవారం పామర్రులోని నాయకులతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. పెదబాబు, రాజు, శ్రీనివాసరావు, బాబూరావు, సత్యనారాయణ, జ్యోతిబసు పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

నా పేరు **రేపల్లె జీవన్,** S/o లక్ష్మణ స్వామి, అవనిగడ్డ గ్రామం నివాసం, ది. 01-12-2025న మా ఇంటి వద్ద నుండి బండి మీద నాకు మా ముత్తాత గారు వ్రాసి ఇచ్చిన ఒరిజినల్ వీలునామా పత్రాన్ని బ్యాగ్‌లో పెట్టుకొని అవనిగడ్డ నుండి కోడూరులోని కృష్ణా కో-ఆపరేటివ్ బ్యాంక్‌కి లోన్ నిమిత్తం వెళ్తుండగా మార్గ మధ్యములో పడిపోయినది. కావున దొరికినవారు దయచేసి ఈ నెంబరుకు తెలియచేయగలరు.

✆ 96406 48033

In the Court of the Hon'ble VI Additional District Judge, Krishna at Avanigadda
G.W.O.P. No. 92/2025
Between:
Pasam Ramu ... Petitioner
And
Nil ... Respondent

పై నెంబరు పిటీషన్‌ను పాశం రాము గారు వారి మైనర్ కుమారుడు అయిన పాశం కాళీచరణ్‌కు తండ్రి/ గార్డియన్‌గా వారి కుమారుడి దిగువ ఉదహరించిన ఆస్తిని అమ్ముటకు దాఖలు పరచియున్నారు. అట్టి అమ్మకమునకు ఎవరికైనా అభ్యంతరములు ఉన్నచో ది. 21-01-2026న ఉ. 10.30 A.Mకు పై ఉదహరించిన గౌరవనీయ కోర్టు వారి ముందు స్వయముగా లేదా వారి వకీలు ద్వారా గాని హాజరై వారి అభ్యంతరములు తెలుపవచ్చు. లేనిచో కోర్టు వారు కేసును ఎక్స్‌పార్టీగా ముందుకు తీసుకెళ్లెదరు.

శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం
వాయిదా తేది: 21-01-2026

షెడ్యూలు: కృష్ణా జిల్లా, కోడూరు మండలం, అవనిగడ్డ సబ్ రిజిస్ట్రారు వారి ఇలాకా సాలెంపాలెం గ్రామము క్రింద చేరిన R.S.No. 59-2Aలో య. 3-63 సెంట్లలో అవిభక్తమైన య. 0-75 సెంట్లలో 1/3వ వంతు వాటా య. 0-25 సెంట్లు. మొత్తం అవిభక్తమైన య. 0-75 సెంట్లకు హద్దులు: **తూర్పు:** 6A నెంబరు పంటకాలువ, **దక్షిణం:** పాశం వెంకటేశ్వరరావు గారి భూమి, **పడమర:** మర్రె గణపతిరావు వగైరాల భూమి, **ఉత్తరం:** పాశం వంశీకృష్ణ గారి భూమి.

తుంగల తాండవకృష్ణ
పిటీషనర్ తరపు న్యాయవాది, Cell: 98488 75646
అవనిగడ్డ, ది. 15-12-2025

పాస్‌పోర్టు పోయినది

KOKKILIGADDA JAYABABU,
S/o. BABURAO, 27 Y., Dr.No.: 2-166/B,
SANGAMESWARAM, KAMMANAMOLU VILLAGE,
NAGAYALANKA MANDAL అను పేరు,
అడ్రస్సు మీద గల **పాస్‌పోర్టు నెం.: V3154907**
సంగమేశ్వరం నుండి నాగాయలంక వెళ్తుండగా మార్గ మధ్యములో పడిపోయినది.
దయచేసి దొరికినవారు ఈ క్రింది నెంబరుకు తెలుపగలరు.
Cell: 70137 38776

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

21న పల్స్ పోలియో కార్యక్రమం

పెదపారుపూడి: ఈనెల 21వ తేదీన పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో జె.విమాదేవి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వైద్య సిబ్బంది, ఐసీడీఎస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. వైద్యులు అనురాధ, బీవీఆర్ సందీప్, శ్రావిక, పాల్గొన్నారు.

నూతన చెక్‌పోస్టు ప్రారంభం

కాసానగర్ (మోపిదేవి): దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధి 216 జాతీయ రహదారి కూడలిలో కొత్తగా ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. కూటమి నేతలు జనార్ధనరావు, నాగేశ్వరరావు, రాంబాబు, వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

కార్యదర్శుల నియామకం

అంగలూరు (గుడ్లవల్లేరు) : మండలంలోని అంగలూరు కార్యదర్శిగా ముదినేపల్లి మండలం వడాలి కార్యదర్శి శ్యాంసుందర్, పెంజెంద్ర కార్యదర్శిగా పామర్తి శివనాగమల్లేశ్వరరావు పదోన్నతులపై బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఎంపీడీవో ఇమ్రాన్‌ను కలిసి విధుల్లో చేరారు.

గీతామందిరంలో భగవద్గీత పారాయణం

ఘంటసాల, న్యూస్‌టుడే: ప్రముఖ సంఘ సేవకురాలు దివంగత డాక్టర్ గుత్తికొండ గోపాలరావు సతీమణి కోకిలాంబ ఆధ్యాత్మిక, సామాజిక సేవలు ఆదర్శనీయమని మాజీ ఎంపీపీ గొర్రెపాటి మధుర మీనాక్షి అన్నారు. సోమవారం ఘంటసాల గీతామందిరంలో భగవద్గీత పారాయణం చేశారు. బండి ధనలక్ష్మి, వేమూరి సత్యవతి, మూల్పూరి నవరత్నం, భారతి, వనిత, గౌరీ, లక్ష్మీ, కుమారి, పద్మ, పాల్గొన్నారు.

గుండె లోతుల్లో గజ్జెల సవ్వడి

మరింత మెరుగ్గా రాణించడానికి ఉపయుక్తం

కూచిపూడిలోని మెలకువల్ని ఇక్కడి కళాకారులే చెప్పగలరు. ఇప్పటి యువ గురువులు దీనిపై చాలా విషయాలు తెలుసుకోవాల్సి ఉంది. పుస్తకాల్లో కూడా లేని వాటిని మూలాల్లో మార్పు లేకుండా కూచిపూడిలోని రామలింగశాస్త్రి, రాధేశ్యామ్ వంటి ఉద్ధండ కళాకారులు మాత్రమే చెప్పగలరు. ఇక్కడి శిక్షణలో శాస్త్ర పరంగా, నాట్య, సంగీత పరంగా మరింత మెరుగ్గా రాణించడానికి పలు విషయాల్ని తెలుసుకున్నా. **- వసంతకిరణ్(బెంగళూరు)**

అద్భుతంగా భావిస్తున్నా..

కూచిపూడి పుట్టిన గ్రామంలో నాట్య శిక్షణ పొందాలని వచ్చా. కూచిపూడిలో ఉన్న సంస్కృతీ సంప్రదాయాలను తెలుసుకున్నా. నాకు తెలియని నాట్య విషయాలు తెలుసుకునేలా శిక్షణ అందించారు. కూచిపూడి ప్రాంతాన్ని తొలిసారిగా చూడటమే కాకుండా ఎన్నో నాట్య విషయాలు అవగతమయ్యాయి. **- ఎన్.అభినయ (సామర్లకోట)**

నాట్య శిక్షణలో గురువులు, విద్యార్థులు

శతాబ్దాలు గడిచినా, తరాలు మారినా.. చెక్కు చెదరని ప్రపంచ స్థాయి నాట్య సంప్రదాయం కూచిపూడి. ఆ నృత్యంలో జీవిత మూడు రోజులపాటు శిక్షణ తరగతులను కూచిపూడిలో నిర్వహించారు. కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ వేదాంతం రామలింగశాస్త్రి ఆధ్వర్యంలో ప్రముఖ యువ నాట్యాచార్యులు చక్రవర్తుల పవన్‌కుమార్(సామర్లకోట), నిహారిక చౌదరి(హైదరాబాద్), దేవీ భవానీల సహకారంతో పలు అంశాల్ని విద్యార్థులకు బోధించారు. ఈనేపథ్యంలో శిక్షణ పొందిన పలువురు నాట్యాచార్యుల అభిప్రాయాలు వారి మాటల్లోనే.. **- కూచిపూడి, న్యూస్‌టుడే**

కొత్త విషయాలు తెలుసుకున్నాం

కూచిపూడిలో తొలిగా 1982లో డాక్టర్ వెంపటి చినసత్యం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులలో పాల్గొన్నా. మద్రాసులో నాట్యం నేర్చుకుంటున్న సమయంలో ఇక్కడకు వచ్చి నెల రోజులపాటు శిక్షణ పొందా. కూచిపూడిలో ఎప్పుడు ఇలాంటి శిక్షణ శిబిరాలు నిర్వహించినా వస్తుంటాను. ఈ ఏడాది డాక్టర్ రామలింగశాస్త్రి ఆధ్వర్యంలో ఇచ్చిన శిక్షణ నూతన ఉత్తేజాన్ని అందించింది. నా దగ్గర ఉన్న విద్యార్థులను కూడా ఈ శిక్షణకు తీసుకువచ్చా. వారు కూచిపూడిలో మరిన్ని మెలకువలు నేర్చుకున్నారు. మూలాలను తెలుసుకున్నారు. **- వి.వి.ఎస్.జగన్నాథరావు(విశాఖపట్నం)**

నాట్యం పుట్టిన ఊరికి రావడం మధురానుభూతి

నేను కూచిపూడి ప్రాంతానికి తొలిసారిగా వచ్చా. గత 15 సంవత్సరాలుగా నాట్య పాఠశాల ఏర్పాటు చేసుకుని విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నా. సంప్రదాయమైన దుస్తులు, ఆహార్యం అంటే మక్కువతో కూచిపూడి నేర్చుకున్నా. నాట్యం పుట్టిన కూచిపూడిలో శిక్షణ పొందుతుంటే ఇంకా తెలుసుకోవాల్సింది చాలా ఉందని అనిపించింది. **- షహెన్‌షా(మహే, పుదుచ్చేరి)**

ఆలయంలో ప్రత్యేక పూజలు

అవనిగడ్డ (గ్రామీణం), న్యూస్‌టుడే: పులిగడ్డలోని అలివేలు మంగా రాజ్యలక్ష్మి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం విశేష పూజలు చేశారు. కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం నుంచి ధనుర్మాస ఉత్సవాలు జరుగుతాయని ఈవో యార్లగడ్డ శ్రీనివాసరావు తెలిపారు.

అధికారుల గైర్హాజరుపై ఆరా

ధాన్యం కొనుగోలు గురించి మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ, ఎంపీటీసీ, సర్పంచ్

చల్లపల్లి, న్యూస్‌టుడే: ఆరుగాలం పండించిన ధాన్యాన్ని రైతులు తక్కువ ధరకు విక్రయించుకోవాల్సి వస్తుందని చల్లపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశం ఎంపీపీ కోట విజయరాధిక అధ్యక్షతన సోమవారం జరిగింది. వ్యవసాయ శాఖ అధికారుల సమీక్ష సందర్భంగా వైస్ ఎంపీపీ పిట్టి వెంకటేశ్వరమ్మ, ఎంపీటీసీ మాలెంపాటి శ్రీనివాసరావు, మంగళాపురం సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు ధాన్యం విక్రయించుకోవడంలో పడుతున్న ఇబ్బందులను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు మాట్లాడుతూ రైతుల వద్దకు వెళ్లి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశానికి పలు శాఖల అధికారులు రాకపోవడంపై ఆయన ఆరా తీశారు. వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ, ఎంపీడీవో ఆనందకుమారి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ బోలెం నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

ఘంటసాలలో సెమీక్రిస్మస్ వేడుకలలో సందేశాన్ని అందజేస్తున్న ఏలూరు బిషప్ శాంతి స్వరూప్

ఘంటసాల: ఘంటసాలలో వీరపనేని సరోజినీ పార్కులో సెమీ క్రిస్మస్ వేడుకలను మండల పాస్టర్ల అసోషియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బిషప్ కారుపాటి శాంతిసాగర్ క్రీస్తు శాంతి సందేశాలను అందజేశారు. నేతలు మండలి రాజా, తుమ్మల చౌదరిబాబు, గొర్రెపాటి వెంకటరామకృష్ణ, భానుప్రకాష్, సర్పంచి బి.వెంకటేశ్వరమ్మ, పాల్గొన్నారు.

శాస్త్రవేత్తల క్షేత్ర దినోత్సవం

రైతులకు సూచనలు చేస్తున్న శాస్త్రవేత్తలు డాక్టర్ సుధారాణి, డాక్టర్ వెంకటలక్ష్మి

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి మండలం మాజేరులో పరిశోధనలు క్షేత్రస్థాయిలో రైతులకు అందించాలనే ఉద్దేశంతో ఘంటసాల కేవీకే శాస్త్రవేత్తలు క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ముంపును తట్టుకునే వరిరకం ఎంటీయూ-1232 రకంపై క్షేత్ర సందర్శన చేశారు. రైతులతో మాట్లాడి వారికి పలు సూచనలు, సలహాలు అందించారు. సమన్వయకర్త డాక్టర్ డి.సుధారాణి, సస్యపోషణ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.వెంకటలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

భావితరాల భవితకు ఇంధన పొదుపు

ఇంధన పొదుపు ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాము

గుడివాడ: భావితరాల భవితకు ఇంధన పొదుపు ఎంతగానో అవసరమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఇంధన పొదుపు వారోత్సవాల పోస్టర్‌ను సోమవారం ఆయన ఆవిష్కరించారు. ప్రతీ ఇక్కరూ ఇంధన పొదుపును అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఈఈ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

నేత్ర దానంతో మరో ఇద్దరికి చూపు

సత్యనారాయణ (పాత చిత్రం)

నాగాయలంక, న్యూస్‌టుడే: స్థానిక 8వ వార్డుకు చెందిన దేసు సత్యనారాయణ(73) సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కళ్లు మరో ఇద్దరికి చూపునిస్తాయని భావించి నేత్రదానానికి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు. సుదర్శి మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో విజయవాడ ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి నేత్రాలను దానం చేశారు.

ఆంధ్రుల కల ఆయన వల్లే సాకారం

పామర్రు, న్యూస్‌టుడే: ఆంధ్రరాష్ట్ర అవతరణకు ఆత్మార్పణ చేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని మండల ఆర్యవైశ్య ప్రధాన కార్యదర్శి వి.ప్రసాద్ అన్నారు. సోమవారం పామర్రు మండలం ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవంలో మాట్లాడారు. స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద ఉన్న విగ్రహానికి సంఘ అధ్యక్షుడు కమలాకరనాథ్, తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు. మురళీ సుధాకర్, నాగవెంకటహనుమ పిచ్చేశ్వరరావు, సాయిబాబు, వీరజనార్ధనరావు, ప్రణీత్, భరతుడు, సత్యసాయి, తదితరులు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి

స్నేహానికి మారు పేరుగా, మంచితనం మూర్తీభవించిన మంచి మనిషి కీ॥శే॥ తుంగల శశాంక బాబు గారి అకాల మరణం మాకు తీరని లోటు.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్ధిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం..

కీ॥శే॥ తుంగల శశాంక బాబు గారు
Former Special Judicial Magistrate of II Class (Excise), Machilipatnam
మరణం: 02-12-2025

అవనిగడ్డ బార్ అసోసియేషన్ న్యాయవాదులు

సనకా రఘురామ్ ప్రసాద్	అందే శ్రీరామ కృష్ణమూర్తి
కొండవీటి ఈశ్వరరావు	మాదివాడ వెంకట కృష్ణారావు
యార్లగడ్డ పూర్ణమల్లిఖార్జునప్రసాద్	ఇమ్మడిశెట్టి లక్ష్మీనారాయణ
బొప్పన సుబ్రహ్మణ్యేశ్వరరావు	బడే వెంకట శేషగిరిరావు
నరహరిశెట్టి ఈశ్వరరావు	పర్చూరి రాఘవేంద్రరావు
పర్చూరి హనుమాన్ రామకృష్ణ	వడ్డి రవీంద్ర
తుటారం ప్రసాద్	ఇమ్మడిశెట్టి సుబ్బారావు
వికృర్తి రామకృష్ణ	తోట వీరబాబు
నాళం కేశవ్ కుమార్	తాడేపల్లి రంగనాథ్

సంక్రాంతి కానుకగా రహదారి అభివృద్ధి

రహదారి అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా

కూచిపూడి, న్యూస్‌టుడే: ప్రజల చిరకాల వాంఛ అయిన అయ్యంకి నుంచి మొవ్వ వరకు ఆర్అండ్‌బీ రహదారిని సంక్రాంతి కల్లా అభివృద్ధి చేస్తామని పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్‌రాజా అన్నారు. దీనికి 2.6కి.మీలకు రూ.3.40 కోట్లు మంజూరయ్యాయన్నారు. జరుగుతున్న పనులను సోమవారం ఎమ్మెల్యే పరిశీలించారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ లింగమనేని రామలింగేశ్వరరావు, నాయకులు రాజు, బాబూరావు, బసవయ్య, ప్రభాకరరావు, కృష్ణ పాల్గొన్నారు.

☛ మొవ్వ మండలం పెదపూడిలో లబ్ధిదారుల ఇంటికే వెళ్లి ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా, కూటమి నాయకులు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సోమవారం అందించారు.

మేడూరు(పమిడిముక్కల), న్యూస్‌టుడే: ఎమ్మెల్యే వర్ల కుమారరాజా సోమవారం రూ.2,24,752ల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మేడూరు, హనుమంతపురం, కపిలేశ్వరపురంలలో ఆరుగురు లబ్ధిదారులకు అందచేశారు.

పోటీల్లో విశ్రాంత వ్యాయామోపాధ్యాయుడి ప్రతిభ

ఆనంద్‌రెడ్డి

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కనుమూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విశ్రాంత వ్యాయామోపాధ్యాయుడు దేవిరెడ్డి ఆనందరెడ్డి రాష్ట్రస్థాయి క్రీడల్లో ప్రతిభ చాటారు. పాలపర్రు జడ్పీ పాఠశాలలో 45వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాస్టర్స్ ఛాంపియన్‌షిప్-2025 రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని జావెలిన్ త్రో, షాట్‌పుట్, ట్రిబుల్ జంప్‌లో పతకాలు సాధించారు. ఆయన్ను పలువురు అభినందించారు.

ప్రతిభ చాటిన పామర్రు హైస్కూలు పీడీ మురళి

పామర్రు: పామర్రు జడ్పీ పాఠశాలలో పీడీగా పనిచేస్తున్న జి.మురళీ మూడు విభాగాల్లో నాలుగు బంగారు పతకాలను సాధించారు. ఆయన్ను పలువురు అభినందించారు.

వాహనం ఢీకొని ఇద్దరు యువకులకు గాయాలు

ఘంటసాల, న్యూస్‌టుడే: ఘంటసాల మండలం పాపవినాశనం వద్ద సోమవారం రాత్రి భారీ వాహనం ఢీకొనడంతో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలైనట్లు ఘంటసాల ఎస్సై కె.ప్రతాపరెడ్డి చెప్పారు. మోపిదేవి మండలం కె.కొత్తపాలేనికి చెందిన బుర్రె రూబేను, కొక్కిలిగడ్డ అశోక్‌బాబు పనుల నిమిత్తం టీవీఎస్ మోపెడ్‌పై వెళ్తున్నారు. పాపవినాశనం వద్ద హార్వెస్టర్‌ను తరలిస్తున్న వాహనం వీరి వాహనాన్ని ఢీకొనడంతో ఇరువురికీ తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పశువుల ఆస్పత్రి మరమ్మతులకు విన్నవిస్తాం

స్పందనకు వందనం

కృష్ణాపురం(పమిడిముక్కల): ఇటీవల ఈనాడులో ప్రచురితమైన 'మహాప్రభో ఈ పశువైద్యశాలను మార్చండి' కథనానికి జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి స్పందించారు. కొత్త హాస్పిటల్ నిర్మాణం నిమిత్తం పై అధికారులకు తెలిపామన్నారు. కొత్త హాస్పిటల్ నిర్మాణానికి కేటాయించిన స్థలం వివాదంలో ఉంది. ఈలోగా స్థానిక రైతులు, ప్రజాప్రతినిధులతో చర్చించి స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి తగిన మరమ్మతులు చేయించవలసిందిగా కోరనున్నట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయిలో విద్యార్థుల సత్తా

కాజ(కూచిపూడి), న్యూస్‌టుడే: విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి గణిత ప్రదర్శన పోటీలలో కాజ పేకేటి నరసారెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు మూడవ స్థానం సాధించారు. వీరికి జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందించారు.

క్రీడల్లో రాణించాలి

కూచిపూడి: మొవ్వ మండలం కూచిపూడిలో రోటరీక్లబ్ యువజన మాసోత్సవంలో భాగంగా సోమవారం పామర్రు, అవనిగడ్డ నియోజకవర్గాల పరిధిలోని 8 నుంచి 10వ తరగతి వరకు చదివే బాలబాలికలకు కబడ్డీ, టగ్‌ఆఫ్‌వార్ పోటీలను నిర్వహించారు. శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా, రామలింగేశ్వరరావు, శివరామయ్య, వీరంకి తులసిదాసు, ప్రభాకరరావు, అమరబాలేశ్వరరావు, రత్నగిరిరావు, తహసీల్దార్ మస్తాన్, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

వానపాముల జడ్పీ హైస్కూల్

100వ వసంతంలోకి అడుగు

పెదపారుపూడి: వానపాముల జడ్పీ హైస్కూల్‌లో మంగళవారం జరిగే 100 వసంతాల పండుగను విజయవంతం చేయాలని పూర్వ విద్యార్థి గుడివాడ త్రివేణి పబ్లిక్ స్కూల్ ఎం.డి నిమ్మగడ్డ శంకర్ అన్నారు. 1925లో వానపాముల జడ్పీ హైస్కూల్ ప్రారంభమయిందన్నారు. ఎంతోమంది విద్యార్థులు చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించారని తెలిపారు.

పాటకు రూ.30లక్షల ఆదాయం

పెదపారుపూడి : మండల కేంద్రమైన పెదపారుపూడి పంచాయితీ కార్యాలయంలో సోమవారం గ్రామంలో ఉన్న 3 చేపల చెరువులకు వేలంపాట నిర్వహించినట్లు డిప్యూటీ ఎంపీడీవో వంగా శ్రీనివాసరావు తెలిపారు. ఊరిచెరువుకి రూ.22,20,000, అక్కుల చెరువుకు రూ.3,15,000, అనంత చెరువుకు రూ.4,76,000లు చొప్పున మొత్తం రూ.30,11,000ల ఆదాయం పంచాయతీకి వచ్చిందన్నారు. సర్పంచ్ చప్పిడి సమీర, సెక్రటరీ ఈశ్వరి పాల్గొన్నారు.

ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలి

రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ ధీరజ్‌వినీల్

కూచిపూడి: పోలీసులు ఎల్లప్పుడు మర్యాదగా, నిష్పాక్షికంగా వ్యవహరిస్తూ ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని గుడివాడ డీఎస్పీ వి.ధీరజ్‌వినీల్ అన్నారు. కూచిపూడి పోలీస్ స్టేషన్‌ను సోమవారం రాత్రి సందర్శించిన ఆయన మాట్లాడుతూ గంజాయి విషయమై గుడివాడ డివిజన్‌లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఇప్పటికే 54మందిని అరెస్టు చేసినట్టు చెప్పారు. ప్రజలు కూడా సహకరించాలని కోరారు. సీఐ వి.సుభాకర్, ఎస్ఐ పి.శిరీష, పాల్గొన్నారు.

ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ ఏజీకే ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు డి.చంద్రశేఖర్‌ను ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా సోమవారం నియమించారు. కడపలో జరిగిన 79వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలలో చంద్రశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గుడివాడ, జిల్లా ఎస్టీయూ నేతలు ఆయనను అభినందించారు.

శతవసంతాల ఆహ్వానం

జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వానపాముల
పెదపారుపూడి మండలం, కృష్ణా జిల్లా
ది. 16-12-2025 మంగళవారం సాయంత్రం 4 గంటలకు
ZPHSలో (వానపాముల) గ్రామంలో అత్యంత వైభవంగా జరుగును.
విద్యా దీపం వెలిగిన చోటే భవిష్యత్ పల్లవిస్తుంది.
శత వసంతాల పుటలపై మా బడి ఎన్నో గర్వకారణమైన కథలను రాస్తోంది.
ఈ అమూల్యమైన కార్యక్రమానికి విచ్చేయుచున్న
ముఖ్య అతిథి, విశిష్ట అతిథులకు, గౌరవ అతిథులకు, అతిరథులకు,
పూర్వ విద్యార్థులకు ఇదే మా స్వాగత సుస్వాగతం.
పూర్వ విద్యార్థులు
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వానపాముల

అక్కినేని నాగేశ్వరరావు కళాశాల

గుడివాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్
వజ్రోత్సవ వేడుకలు - 16, 17 &18 డిసెంబర్ 2025
రైతు సదస్సు - మంగళవారం 16 డిసెంబర్ 2025
9.30 am - 5.00 pm
కళాశాల 75 సంవత్సరాలు పూర్తిచేసుకుని వజ్రోత్సవ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా 16 డిసెంబర్ 2025 న ఏర్పాటు చేసిన రైతు సదస్సుకు విచ్చేయుచున్న
ఆచార్య ఎన్.జి.రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ
IFFCO ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్ కో-ఆపరేటివ్ లిమిటెడ్
KRIBHCO క్రిషక్ భారతి కో-ఆపరేటివ్ లిమిటెడ్
అగ్రికల్చర్, ఆక్వా, హార్టికల్చర్ ఉత్పత్తుల ఎగ్జిబిషన్ కలదు
సంస్థల ప్రతినిధులకు మరియు రైతులకు హృదయపూర్వక ఆహ్వానం
కళాశాల పాలకవర్గం మరియు వజ్రోత్సవ కమిటీ

వ్యాయామానికి తోడు... ఇలా తిని చూడు!

బాగా వర్కవుట్ చేస్తున్నారా..? మరి దానికి ముందు తీసుకొనే ఆహారం (ప్రీ వర్కవుట్ మీల్), తర్వాత తీసుకొనే ఆహారం (పోస్ట్ వర్కవుట్ మీల్)పై శ్రద్ధ పెడుతున్నారా? అలా చేయకుంటే సానుకూల ఫలితాలు ఆలస్యమవుతాయని చెబుతున్నారు ఫిట్‌నెస్ నిపుణులు. మీ లక్ష్యం కండలు పెంచడమైనా, కొవ్వులు కరిగించడమైనా, బరువు పెరగడమైనా, తగ్గడమైనా.. ప్రీ, పోస్ట్ వర్కవుట్ మీల్స్ చాలా కీలకమని చెబుతున్నారు. ఈ ఆహారాన్ని 'ఎండో అఫ్ గ్రోత్'గా పేర్కొంటున్నారు.



● కొందరు తొందరగా బరువు తగ్గాలని అసలు తినకుండా వ్యాయామం చేస్తారు. మరికొందరు అతిగా తింటారు. ఈ రెండూ ప్రమాదమే.

● కసరత్తులు చేయడానికి శక్తినివ్వడమే కాదు.. మీ కండర కణజాలం దెబ్బతినకుండా ముందు తీసుకునే ఆహారం కాపాడుతుంది.

● అది ఎక్కువ కార్బోహైడ్రేట్లు, మధ్యస్థాయిలో ప్రొటీన్లు, తక్కువ కొవ్వు పదార్థాల సమాహారంగా ఉండాలి.

● కార్బోహైడ్రేట్లు కసరత్తులు చేస్తున్నంత సేపూ శక్తినిస్తాయి. ప్రొటీన్‌లోని అమైనో ఆమ్లాలు కండరాలు దెబ్బతినకుండా కాపాడతాయి. శరీరం ప్రొటీన్ తీసుకోవడాన్ని నిదానంగా జరిగేలా కొవ్వులు చేస్తాయి.

- ఈనాడు, అమరావతి

ప్రీ వర్కవుట్ మీల్‌గా ఇవి మేలు...

● **శనగల చాట్:** నల్ల, తెల్ల శనగల్లో పిండిపదార్థాలు ఎక్కువగా, ప్రొటీన్ మీడియంగా, కొవ్వులు స్వల్పంగా ఉంటాయి.

● **ఓట్స్, నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లు:** ఓట్స్ కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్. ఇందులో ఫైబర్, విటమిన్-బి ఎక్కువగా ఉంటుంది. నీటిశాతం ఎక్కువగా ఉండే పళ్లు శరీరాన్ని డీ హైడ్రేట్ కాకుండా ఉంచుతాయి.

● **షేక్‌లు, స్మూతీలు:** కఠిన వ్యాయామాలు చేసేవారు..పాలు, అరటిపండు, ఓట్స్, పీనట్ బటర్, బాదం, జీడిపప్పు ఇలా మనకు అందుబాటులో ఉన్న వాటితో షేక్‌లు, స్మూతీలు చేసుకుని తాగొచ్చు.

● **ఆలూ చాట్:** బంగాళదుంపను ఉడకపెట్టి..అందులో కొంచెం పెరుగు, మిరియాల పొడి కలుపుకొని తినొచ్చు. బంగాళదుంప బదులు చిలగడదుంప తీసుకోవచ్చు.

● **అరటిపండు, పీనట్ బటర్ రోటీ:** అరటిపండులో పొటాషియం ఉంటుంది. రోటీ కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్. పీనట్ బటర్‌లో ప్రొటీన్ ఉంటుంది. పీనట్ బటర్ అంటే అలర్జీ ఉన్నవారు ఆల్మండ్ బటర్‌ను తీసుకోవచ్చు.

కసరత్తులు ప్రారంభించే 15 నిమిషాల ముందు కావాలనుకుంటే గ్రీన్ టీ, బ్లాక్ కాఫీ తాగొచ్చు. సాయంత్రం కసరత్తులు చేస్తే బ్లాక్ కాఫీ వద్దు.

వర్క్ అవుట్ తర్వాత?

● వ్యాయామం చేశాక మీ కండరాల కణజాలం దెబ్బతింటాయి. దాన్ని కాపాడటానికి, సాధారణ స్థితికి తీసుకురావడానికి ప్రొటీన్ చాలా అవసరం.

● దీంతోపాటు శక్తి కోసం కొద్ది మొత్తంలో కార్బోహైడ్రేట్లు, అలాగే చాలా తక్కువ మొత్తంలో కొవ్వులు తీసుకోవాలి. మీరు తీసుకునే పోస్ట్ వర్కవుట్ మీల్ పోస్ట్ రికవరీకి పనికొస్తాయి.

● చాలామంది వే ప్రొటీన్ తీసుకుంటారు. దాన్ని నీళ్లలో కలిపి తాగాలి. పాలతో తీసుకుంటే జీర్ణ ప్రక్రియ నిదానంగా సాగుతుంది.

● వే ప్రొటీన్ బదులు పాలు, అరటిపండు, గ్రిల్డ్ చికెన్, బంగాళదుంప, మసాలా పన్నీర్ చన్నా, ఎగ్ వైట్స్, పళ్లు, ఖర్జూరాలు, పెసరట్టు, పన్నీర్, మిల్క్ దలియా, ఓట్స్ తీసుకోవచ్చు.

● ఉదయం వ్యాయామం చేసేవాళ్లు ప్రీ వర్క్ అవుట్ మీల్‌గా అల్పాహారం తీసుకోవచ్చు.

ఎంత సమయం ముందు?

● ఇది మెటబాలిజంపై ఆధారపడి ఉంటుంది. కసరత్తులు చేసే గంట, రెండు గంటల ముందు ప్రీ వర్కవుట్ మీల్ తీసుకోవాలి.

● తీసుకున్న ఆహారం వ్యాయామం చేసేటప్పుడు అసౌకర్యంగా అనిపించకూడదు.

● పోస్ట్ వర్కవుట్ మీల్ వ్యాయామానికి గంట తర్వాత తీసుకోవాలి.

● కఠినమైన వ్యాయామాలు చేసే వారు కండరాల పునరుద్ధరణకు గంట లోపు తీసుకుంటే మంచిది.

ఖాళీ కడుపుతో వ్యాయామం వద్దు...

చాలా మంది ఏమీ తినకుండా వ్యాయామం చేస్తారు. వ్యాయామం తర్వాత ఏమీ తినకుండా బ్లాక్ కాఫీ, గ్రీన్ టీతో సరిపెడతారు. ఇవి రెండూ మంచిది కాదు. దీని వల్ల ఆశించిన ఫలితాలు రావు. మనం ఏ చిన్న వ్యాయామం చేసినా శరీరం కార్టిసోల్ అనే హార్మోన్‌ను విడుదల చేస్తుంది. కార్టిసోల్‌ను నియంత్రించాలంటే పోస్టు వర్క్‌అవుట్ మీల్ చాలా అవసరం. ఇన్సులిన్ బ్యాలెన్స్ అవ్వాలన్నా... గ్లైకోజెన్ స్టోరేజ్ ఫుల్‌ఫిల్ కావాలన్నా పోస్టు వర్క్‌అవుట్ మీల్ కీలకం

– గోకుల్ యలగందుల, ఫిట్‌నెస్ కోచ్

ఎవరో వదిలేసిన ఈ శునకం.. నేడు రక్తదాత

ఒకసారి కాదు రెండుసార్లు కాదు పదులసార్లు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలుస్తున్న వారెందరో ఉన్నారు. ఈ శునకం కూడా అనేకసార్లు రక్తదానం చేసి తోటి కుక్కల ప్రాణాలు కాపాడింది. ఏడాది క్రితం అనారోగ్యంతో ఉన్న ఈ శునకాన్ని ఎవరో ఖమ్మం నగరంలోని జిల్లా పశువైద్యశాల పరిసరాల్లో వదిలేసి వెళ్లారు. గమనించిన సిబ్బంది దానికి వైద్య సేవలు అందించడంతో పూర్తిగా కోలుకుంది. తర్వాత అక్కడే ఉండిపోవడంతో ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బందికి మచ్చికైంది. దీన్ని వారు ముద్దుగా 'పులి' అని పిలుస్తున్నారు. వారు పెట్టింది తింటూ అక్కడే ఉండే ఈ శునకం ఇప్పటివరకు ఏడుసార్లు రక్తదానం చేసినట్లు పశువైద్య సంచాలకులు డా.శ్రీనివాసరావు, డా.కిశోర్ తెలిపారు. గాయపడిన, అనారోగ్యానికి గురైన కుక్కలకు రక్తం ఎక్కించాల్సిన అత్యవసర పరిస్థితుల్లో దీని నుంచి రక్తం సేకరించినట్లు వెల్లడించారు.

–న్యూస్‌టుడే, ఖమ్మం అర్బన్

వీర్యమా.. విషమా!

అనగనగా ఓ వ్యక్తి... తన వీర్యాన్ని ఇతోధికంగా దానమిచ్చేశాడు... ఆ దానం 200 కుటుంబాల్లో కల్లోలం రేపింది. ప్రపంచవ్యాప్తంగా స్పెర్మ్ బ్యాంకుల స్థితిగతులను ప్రశ్నార్థకం చేసింది. అసలేం జరిగిందంటే...

సహజసిద్ధంగా భర్త ద్వారా గర్భందాల్చలేనివారు, ఒంటరి మహిళలు దాతల వీర్యం ద్వారా మాతృత్వాన్ని పొందుతుంటారు. ఈ అవసరాన్ని తీర్చేందుకు స్పెర్మ్ బ్యాంకులు పుట్టుకొచ్చాయి. డెన్మార్క్‌లోని యూరోపియన్ స్పెర్మ్ బ్యాంక్‌కు ఓ వ్యక్తి తన వీర్యాన్ని దానమిచ్చారు. దీంతో 14 దేశాల్లో దాదాపు 200 మంది చిన్నారులు జన్మించారు. విషాదమేంటంటే ఆ దాతలోని జన్యు ఉత్పరివర్తనం వల్ల.. పుట్టిన చిన్నారులు క్యాన్సర్ బారినపడే ముప్పు ఉందని నిపుణులు తేల్చారు. ఇప్పటికే వారిలో కొందరు మృత్యువాతపడ్డారు. మిగతావారి మెడపై క్యాన్సర్ కత్తి వేలాడుతోంది. ఈ నేపథ్యంలో ఒక దాత వీర్యాన్ని అంత విరివిగా ఎందుకు ఉపయోగించారు? ప్రామాణిక పరీక్షల్లో ఆ ఉత్పరివర్తన ఎందుకు బయటపడలేదు.. అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

స్క్రీనింగ్ కీలకం...కానీ!

● ఇటీవల అనేక క్లినిక్‌లు తమ జన్యు స్క్రీనింగ్‌ను విస్తృతం చేశాయి. ఈ పరీక్షల్లో చిన్నతనం లేదా పెద్దయ్యాక ఉత్పన్నమయ్యే రుగ్మతలతో ముడిపడ్డ వందల జన్యువులనూ పరిశీలిస్తున్నారు.

● అయితే ఈ పరిజ్ఞానంతో వ్యాధికారక వేరియంట్లన్నింటినీ గుర్తించలేరు. అనేక జన్యు ఉత్పరివర్తనలను ఇటీవలే గుర్తించి ఉండటం లేదా దానితో వచ్చే సమస్యలపై ఆధారాలు చాలా స్వల్పంగానే ఉండడం వంటి కారణాల వల్ల కొన్ని అరుదైన ఉత్పరివర్తనాలను సాధారణ స్క్రీనింగ్‌లలో చేర్చడంలేదు. ● 200 మంది శిశువుల జననానికి కారణమైన డెన్మార్క్ దాత విషయంలోనూ అదే జరిగింది. పరీక్షల్లో ఎలాంటి అనుమానిత లక్షణాలూ వెలుగుచూడలేదు. అది చాలా అరుదైన ఉత్పరివర్తన కావడమే దీనికి కారణం. ● అందువల్ల విస్తృత స్క్రీనింగ్ కన్నా.. ఒక దాత వీర్యాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎంతమంది చిన్నారుల జననానికి వాడాలన్నదానిపై పరిమితి ఉండాలని నిపుణులు చెబుతున్నారు. ● బ్రిటన్‌లో పది మంది మహిళలకు మించి ఒక దాత వీర్యాన్ని వాడకూడదు. అయితే ఈ పరిమితి ఆ దేశ పరిధిలోనే వర్తిస్తాయి. దాత వీర్యం సరిహద్దులు దాటిన సందర్భంలో ఇవి వర్తించబోవు. ● దీన్ని కట్టడి చేసేందుకు సమగ్రమైన అంతర్జాతీయ చట్టాలు కూడా లేవు. బెల్జియంలో ఒక దాత వీర్యాన్ని ఆరుగురు మహిళలకే ఉపయోగించాలి. కానీ తాజా కేసులో 38 మంది చిన్నారుల జననానికి దీన్ని వాడినట్లు స్పష్టమవుతోంది. ● మరో ఉదంతంలో ఒక దాత వీర్యంతో పలు దేశాల్లో వెయ్యి మంది చిన్నారులు పుట్టినట్లు ఇటీవల వెల్లడైంది. ఆ దాతకు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవు.

ఎంపిక ఇలా...

● ఐరోపాలో దాతల వీర్యానికి కొరత వల్ల స్పెర్మ్ బ్యాంకులు డిమాండ్‌ను అందుకోవడానికి... తమ వద్ద అందుబాటులో ఉన్న దాతల నుంచే ఎక్కువగా సేకరిస్తున్నట్లు పరిశీలకులు చెబుతున్నారు.

● దాతల పొడవు, జుట్టు రంగు, క్రీడాకారుడా, బహుభాషలను మాట్లాడగలడా అన్నదాని ఆధారంగా స్పెర్మ్ బ్యాంకులు దాతలను ఎంచుకుంటున్నాయి.

పనికొచ్చేది కొందరిదే..

● వీర్యదానానికి ముందుకొచ్చే ప్రతి 100 మందిలో ఐదుగురి కన్నా తక్కువ మందే అర్హులవుతారు.

● ఒక నమూనాలో నిర్దేశిత సంఖ్యలో వీర్యకణాలు ఉండి... వాటి సామర్థ్యం, కదలికలు, ఆకృతి బాగుండాలి. ఘనీభవన ప్రక్రియను తట్టుకునే సామర్థ్యమూ కీలకం.

● వీర్యదాతల్లో హెచ్‌ఐవీ, గనేరియా వంటి వ్యాధులు ఉండకూడదు. సిస్టిక్ ఫైబ్రోసిస్, స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ, సికిల్‌సెల్ ఎనీమియా వంటి జన్యు రుగ్మతలు కలిగించే ఉత్పరివర్తనాలుంటే అనర్హులవుతారు.

● ఇలా వివిధ కారణాలతో వీర్య దానానికి అర్హులైనవారు కొద్దిమందే ఉంటారు. బ్రిటన్‌లో ఉపయోగిస్తున్న వీర్యంలో సగం విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నదే కావడం గమనార్హం.

కచ్చితత్వం కోసం...

● వీర్యదానానికి ముందుకొచ్చిన వారిని క్షుణ్ణంగా పరిశీలిస్తారు. దాతల నుంచి సవివర ప్రశ్నావళిని సేకరిస్తారు. అందులో వారి ఆరోగ్య నేపథ్యం, కుటుంబ ఆరోగ్య చరిత్ర వంటివి ఉంటాయి.

● ఒకవేళ ఏదైనా అనువంశిక రుగ్మతల ముప్పు పొంచి ఉందనుకుంటే దాతలను మరిన్ని పరీక్షలకు పంపడం లేదా వీర్యదానాన్ని తిరస్కరించడం చేస్తారు.

- ఈనాడు ప్రత్యేక విభాగం

మిత్రమా.. మాట్లాడవూ..!

కాడి లాగుతూ రోజంతా శ్రమించే ఓ ఎద్దు.. పూజలందుకొనే నంది ప్రతిరూపాన్ని చూసి స్నేహితుడేమో అని భ్రమపడింది. పలకరించడానికి ప్రయత్నిస్తూ ప్రతిమ తలపై పదేపదే ముద్దాడింది. అయినా బదులు రాకపోవడంతో నిరాశగా అలానే చూస్తూ ఉండిపోయింది. ఇంతలో యజమాని వచ్చి తీసుకెళ్లిపోవడంతో బాధగా వెనుదిరిగింది. ఈ చిత్రం కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం కట్టమూరులో కనిపించగా 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించింది.

– న్యూస్‌టుడే, పెద్దాపురం

బిగ్గరగా మాట్లాడటం సరికాదు

మీ మాటను అందరూ వినాలనే ఉద్దేశంతో బిగ్గరగా మాట్లాడటం సరికాదు. మీ మాటలు విలువైన సందేశం ఇస్తున్నట్లు ఉంటే మీరు చెప్పే విషయాన్ని అందరూ శ్రద్ధగా ఆలకిస్తారు. గట్టిగా మాట్లాడటం వల్ల కొద్ది సమయమే ఇతరుల దృష్టిని ఆకర్షించగలరు.

– ఆడం గ్రాంట్, సైకాలజిస్టు

జలవనరులశాఖలో వసూళ్ల దందా!

అనిశా వలలో ఇరిగేషన్ ప్రింటింగ్ టెక్నీషియన్

ఈనాడు - అమరావతి: పోలవరం కుడికాలువ డివిజన్-5 ఈఈ కార్యాలయ ప్రింటింగ్ టెక్నీషియన్ నగేశ్‌బాబు లంచం తీసుకుంటూ సోమవారం అనిశాకు చిక్కాడు. అనకారి నాగార్జున అనే క్లాస్-5 గుత్తేదారుడు గుర్తింపు ధ్రువపత్రం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆ దస్త్రం కదలడానికి నగేశ్ రూ.15 వేలు డిమాండ్ చేశాడు. నగదు ఇవ్వడం ఇష్టంలేని నాగార్జున నగేశ్‌పై విజయవాడ అనిశాకు ఫిర్యాదు చేశారు. కార్యాలయంలో ఫిర్యాదుదారు నుంచి లంచం తీసుకుంటుండగా అనిశా అధికారులు పట్టుకున్నారు. ముద్దాయి నివాసం, కార్యాలయంలో సోదాలు చేసినా ఏమీ దొరకలేదు. ఈఈ చెబితేనే తాను గుత్తేదారుల నుంచి లంచాలు వసూలు చేశానని విచారణలో చెప్పినట్లు తేలడంతో.. దీనిపైనా లోతైన విచారణ చేపట్టనున్నారు.



నగదుతో పట్టుబడిన నగేశ్

తొలి నుంచీ ఆరోపణలే...

నగేశ్ తండ్రి ఉద్యోగంలో ఉండగా మరణించడంతో కారుణ్య నియామకంలో 1991లో సాగునీటి శాఖలో బ్లూప్రింట్ ఆపరేటర్‌గా విధులు మొదలుపెట్టాడు. ఇన్నేళ్లుగా విజయవాడ, నూజివీడుల్లో బాధ్యతలు నిర్వహించాడు. విజయవాడలో పని చేసినప్పటి నుంచి అతనిపై అవినీతి ఆరోపణలున్నాయి. గుత్తేదారులు.. దస్త్రాలు ముందుకు వెళ్లాలంటే నగేశ్‌ను ప్రసన్నం చేసుకోవాల్సిందే.

అంతా ఇష్టారాజ్యం....

● జల వనరుల శాఖలో అడుగడుగునా అక్రమాలే. ● బుడమేరు గండ్లు పూడ్చే పనుల్లో టెండర్లు పిలవకుండానే ఇష్టమొచ్చిన వారితో పనులు చేయించారు. రూ.43 కోట్ల పనుల్లో కడప గుత్తేదారు, స్థానికంగా మరో ఇద్దరికి దాదాపు 80 శాతం పనులు అప్పగించారు. అక్రమం బయటకు పొక్కకుండా పనులు చేశాక వారికే టెండర్లు వచ్చేలా కథ నడిపారు. ● ఐదేళ్లు సర్వీస్ పూర్తయిన సిబ్బందిని బదిలీ చేయకుండా భారీ మొత్తం వసూలు చేశారు. ● గుత్తేదారులకు బిల్లులు మంజూరు కాకుండా కొందరు అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. చిన్నచిన్న లోపాలను బూచిగా చూపి 2-5 శాతం కమీషన్ లాగేస్తున్నారు. ● గుడివాడ సబ్ డివిజన్‌లో ఓ అధికారి కూటమి సర్కారు వచ్చాక చేపట్టిన హై ప్రయారిటీ పనులకు బినామీ టెండర్లు వేయించి పనులు నామమాత్రంగా చేసి రూ.20 లక్షలు దండుకున్నారు. కొందరు అధికారులు ఇదే మార్గంలో సొమ్ము చేసుకుంటున్నారు. ● గుడివాడ సబ్‌డివిజన్‌లో కాలువ గట్లపై చెట్లను అడ్డగోలుగా కొట్టించి అమ్ముతున్నారు. అంతేనా.. కాలువ గట్ల ఆక్రమణదారులను భయపెట్టి నెలవారీ కమీషన్లు దండుకుంటున్నారు. ● కూటమి సర్కారు కొలువుదీరాక. . చేపట్టిన ఓఅండ్ఎం పనుల్లోనే కమీషన్ తీసుకున్నారు. కొన్ని పనులు చేయకున్నా బిల్లులు మంజూరు చేశారు.

8 గంటలు... 3 మరణాలు

బెంబేలెత్తిస్తున్న ఇన్నర్‌రింగ్‌రోడ్డు

మధురానగర్: రామవరప్పాడు రింగ్ నుంచి పాయకాపురం వైపు వెళ్లే ఇన్నర్‌రింగ్‌రోడ్డు వాహనచోదకులను వణికిస్తోంది. ఈ నెల 12న జరిగిన మూడు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురికి తీవ్రగాయాలై ఆసుపత్రికి తీసుకువెళుతుండగా చనిపోయారు. గుణదల పోలీస్‌స్టేషన్ పరిధిలో.. 8 గంటల వ్యవధిలోనే ఈ ఘటనలు చోటుచేసుకోవడం గమనార్హం.

లారీ ఢీ కొని పాదచారి..

డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా నరసాపురం గ్రామానికి చెందిన రెడ్డి వెంకటరమణ (59) రామచంద్రాపురం ఆర్టీసీ డిపోలో పని చేస్తున్నారు. ఈ నెల 12న వ్యక్తిగత పనుల నిమిత్తం విజయవాడకు వచ్చారు. తిరిగి మధ్యాహ్నం 2.45 గంటల సమయంలో రామవరప్పాడు రింగ్ యూ టర్న్ వద్ద రోడ్డు దాటుతుండగా.. వేగంగా వచ్చిన లారీ ఢీ కొంది. ఈ ఘటనలో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు.

విద్యుత్తు స్తంభాన్ని ఢీ కొని...

యలమంచిలి పంచదార్ల గ్రామానికి చెందిన తేరపల్లి రాజు (36) విజయవాడ ఫ్లిప్‌కార్ట్‌లో ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నారు. ఈ నెల 12వ తేదీ సాయంత్రం రామవరప్పాడు రింగ్ వైపు నుంచి పాయకాపురం వైపు తన ద్విచక్రవాహనంపై వెళుతున్నారు. ఈ క్రమంలో అదుపు తప్పి.. రోడ్డుకు ఎడమవైపు ఉన్న విద్యుత్తు స్తంభాన్ని ఢీ కొట్టి కింద పడిపోయారు. అటుగా వెళుతున్న వారు ఆగి.. 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. ఆ వాహనంలో ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లగా.. అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

ద్విచక్రవాహనంపై నుంచి పడిపోయి..

నున్న 13వ వార్డుకు చెందిన సగ్గుర్తి శివసాయి చరణ్ (23) ఫ్లిప్‌కార్ట్‌లో పని చేస్తుంటారు. ఈ నెల 12న ఉదయం విధులకు వెళ్లారు. రాత్రి 11.30 గంటల సమయంలో తిరిగి ఇంటికి వెళుతూ.. ఇన్నర్‌రింగ్‌రోడ్డు మొదటి పై వంతెన వద్ద ద్విచక్రవాహనంపై నుంచి కింద పడిపోయాడు. వెంటనే ఇతనిని 108 వాహనంలో ఆసుపత్రికి తరలించగా.. మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

నిత్యం ప్రాణ సంకటమే

రామవరప్పాడు రింగ్ నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డులోకి వెళ్లే మలుపు అత్యంత ప్రమాదకరంగా మారింది. ఇక్కడి నుంచి పాయకాపురం వైపు వెళ్లే మార్గంలో రాకపోకలు సాగించాలంటే అందరికీ గుండెలు అదిరిపోతున్నాయి. ఇసుక రవాణా చేసే లారీలు మితిమీరిన వేగంతో వెళుతూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. నిత్యం వేలాది వాహనాలు ఇటుగా వెళుతుంటాయి. ఫలితంగా ఈ మార్గం ప్రమాదాలకు కేంద్రంగా మారింది. వేగాన్ని నియంత్రించేలా బారికేడ్లు పెడితే కొంత కట్టడి చేయవచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మాతృభాషలో పట్టు సాధిస్తే ఆంగ్లం సులభం

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: మాతృభాషలో పట్టు సాధిస్తేనే ఆంగ్లం లాంటి ఇతర భాషలపై కూడా పట్టు సాధించవచ్చని కృష్ణా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.ఉష అన్నారు. పీబీ సిద్ధార్థ కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో సమకాలీన ఆంగ్ల సాహిత్యం, భాషా సంస్కృతులపై రెండు రోజులు నిర్వహించే జాతీయ సదస్సు సోమవారం ప్రారంభమైంది. ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల కన్వీనర్, సిద్ధార్థ అకాడమీ సంయుక్త కార్యదర్శి నిమ్మగడ్డ లలిత ప్రసాద్ మాట్లాడుతూ యువత సాహిత్య అధ్యయనం చేస్తేనే జీవిత పరిశీలన మెరుగుపడుతుందని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ మేకా రమేశ్, డీన్ ఆచార్య రాజేశ్ సి. జంపాల, ఆంగ్ల విభాగాధిపతి శ్రీలత తదితరులు పాల్గొన్నారు. పరిశోధన పత్రాలతో కూడిన ప్రత్యేక సంచికను అతిథులు ఆవిష్కరించారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న రిజిస్ట్రార్ ఉష, లలిత ప్రసాద్ తదితరులు

17న కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల క్రాస్ కంట్రీ పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా అథ్లెటిక్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల క్రాస్ కంట్రీ పోటీలు నిర్వహిస్తామని కృష్ణా జిల్లా అథ్లెటిక్ సంఘం కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మి తెలిపారు. రామవరప్పాడు రింగ్‌లోని ఇన్నోటెల్ హోటల్ వెనుక ముస్తాబాద్ రోడ్డులో అండర్-16, 18, 20, సీనియర్ స్త్రీ, పురుషుల కేటగిరీల్లో పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. పోటీలో ప్రతిభ కనబరచిన అథ్లెట్లను ఆయా జిల్లా జట్లకు ఎంపిక చేస్తామని వివరించారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 24వ తేదీన కాకినాడ జిల్లా పెద్దాపురంలోని ఎంఆర్ కళాశాలలో జరిగే రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల క్రాస్ కంట్రీ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో ఆయా జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఆసక్తిగల అథ్లెట్లు వయసు ధ్రువీకరణ పత్రం, రెండు పాస్‌పోర్టుసైజు ఫొటోలు, ఒరిజినల్ ఆధార్‌కార్డుతో 17వ తేదీ ఉదయం 6.30 గంటలకు హాజరవ్వాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ 63028 22291, 86391 66424 నంబర్లపై సంప్రదించాలన్నారు.

సెమీస్‌లో నలంద, ఎస్వీడీ సిద్ధార్థ

కృష్ణా వర్సిటీ క్రికెట్ టోర్నీ

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక ఆంధ్రా లయోలా కళాశాల మైదానంలో జరుగుతున్న కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల క్రికెట్ టోర్నీలో భాగంగా సోమవారం జరిగిన మ్యాచ్‌ల్లో నలంద డిగ్రీ, ఎస్వీడీ సిద్ధార్థ న్యాయ కళాశాలల జట్లు సెమీ ఫైనల్స్‌లో ప్రవేశించాయి. ఉదయం జరిగిన మ్యాచ్‌లో నలంద డిగ్రీ కళాశాల జట్టు 251 పరుగుల ఆధిక్యంలో వీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(మొవ్వ) జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచిన వీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(మొవ్వ) జట్టు ఫీల్డింగ్‌ను ఎంచుకోగా. . బ్యాటింగ్‌కు దిగిన నలంద డిగ్రీ కళాశాల జట్టు నిర్ణీత 18 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 308 పరుగులు చేసింది. జట్టులో నిమ్మల భానువరప్రసాద్(48 బంతులు, 101 పరుగులు), దాచేపల్లి అఖిల్(36 బంతులు, 100 పరుగులు)తో రాణించారు. బదులుగా 309 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన వీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు 10 ఓవర్లలో 57 పరుగులకే కుప్పకూలింది. ప్రత్యర్థి బౌలర్లు గోకుల్ శ్రీమణి వర్మ 11 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు కూల్చాడు. మధ్యాహ్నం జరిగిన మరో మ్యాచ్‌లో ఎస్వీడీ సిద్ధార్థ న్యాయ కళాశాల జట్టు నాలుగు వికెట్ల తేడాతో డాక్టర్ ఎల్‌హెచ్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(మైలవరం) జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన డాక్టర్ ఎల్‌హెచ్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు నిర్ణీత 18 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 102 పరుగులు చేసింది. ప్రత్యర్థి బౌలర్ హరికృష్ణ 28 పరుగులు ఇచ్చి అయిదు వికెట్లు కూల్చాడు. బదులుగా 103 లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఎస్వీడీ సిద్ధార్థ న్యాయ కళాశాల జట్టు 17.4 ఓవర్లలో ఆరు వికెట్లను కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. నలంద డిగ్రీ కళాశాల, ఎస్వీడీ సిద్ధార్థ న్యాయ కళాశాల జట్ల మధ్య మంగళవారం మధ్యాహ్నం సెమీ ఫైనల్ మ్యాచ్ జరుగుతుందని పోటీల కార్యనిర్వాహక కార్యదర్శి ఎన్. వెంకటేశ్వరరావు తెలిపారు.

నిమ్మల భాను వరప్రసాద్(101) హరికృష్ణ (28/5)

సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం తగదు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : సామాజిక మాధ్యమాల్లో దుర్గగుడిపై దుష్ప్రచారం చేస్తే చర్యలు తీసుకుంటామని పాలక మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ హెచ్చరించారు. భవానీ దీక్షల విరమణ తొలి రోజున ఆలయ ఈవో, ఛైర్మన్ ఇరుముడి విప్పి అపవిత్రం చేశారని సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడాన్ని గురుభవానీల సంఘం నాయకులతో కలిసి ఆయన సోమవారం ఖండించారు. కూటమి ప్రభుత్వ ప్రతిష్ఠ, భవానీల మనోభావాలను దెబ్బతీసేందుకు కొన్ని శక్తులు ఉద్దేశ పూర్వకంగా సోషల్ మీడియా వేదికగా పని చేస్తున్నాయని మండిపడ్డారు. దేవస్థానంలో దీక్షాధారులకు అడిగినంత లడ్డూ ప్రసాదాన్ని గతంలో ఎన్నడు పంపిణీ చేయని విధంగా అందించామన్నారు. దీన్ని కూడా 5 లక్షల లడ్డూ ప్రసాదం మిగిలిందని ప్రచారం చేయడం విచారకరమన్నారు. సంఘం అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ ఇరుముడిని గురుభవానీలు తీసిన తర్వాత లోపల ఏమి ఉన్నాయో వివరించేందుకు తాము ఈవో, ఛైర్మన్‌ను పిలిచామన్నారు. ఇరుముడి తీసిన తర్వాత ఎవరైన దాన్ని తాక వచ్చన్నారు.

మాట్లాడుతున్న ఛైర్మన్ రాధాకృష్ణ, పక్కన సంఘం అధ్యక్షుడు గణేష్

రాజీవ్‌కు జీవన సాఫల్య పురస్కారం



నిర్వాహకులు, అతిథుల నుంచి పురస్కారం అందుకుంటున్న రాజీవ్

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: ముర్రా జాతి పశువుల అభివృద్ధి, అధిక పాల దిగుబడినిచ్చే గేదెల ఉత్పత్తికి వీలుగా కృష్ణా జిల్లా బాపులపాడు మండలం వీరవల్లిలో ఏబీసీ సెమన్ బ్యాంకు నిర్వహిస్తున్న చిలకపాటి రాజీవ్‌కు జీవన సాఫల్య పురస్కారం లభించింది. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఇండియన్ సొసైటీ ఫర్ బఫెలో డెవలప్‌మెంట్ (ఐఎస్‌బీడీ) దీనిని ప్రదానం చేసింది. ప్రవాస భారతీయుడైన రాజీవ్ పదేళ్ల కిందట స్వదేశానికి తిరిగివచ్చి ముర్రా జాతి పశు సంపదను పరిరక్షించాలనే తలంపుతో ఏటా 10 లక్షల డోసుల వీర్యం ఉత్పత్తి చేసేలా దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద సెమన్ బ్యాంకు నెలకొల్పారు. ప్రస్తుతం ఇక్కడ ఐవీఎఫ్ (కృత్రిమ గర్భధారణ) విధానాన్ని అమలు చేసేందుకు వీలుగా ఇటీవలే కార్యాచరణ చేపట్టారు. మరోపక్క పూర్తిగా ముర్రాజాతి గేదెలతో అధునాతన డెయిరీ ఫాం నిర్వహిస్తున్నారు. వీటిని స్వయంగా పరిశీలించిన ఐఎస్‌బీడీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ రాజీవ్‌ను జీవన సాఫల్య పురస్కారానికి ఎంపిక చేసింది. ఉత్తరప్రదేశ్‌లోని ఇజ్జత్‌నగర్‌లో ఇండియన్ వెటర్నరీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో 'మారుతున్న వాతావరణం పశువుల ఉత్పత్తి-ఆరోగ్యం' అనే అంశంపై సోమవారం ప్రారంభమైన జాతీయ సదస్సులో ఐఎస్‌బీడీ అధ్యక్ష, కార్యదర్శులు ఇంద్రజీత్‌సింగ్, సరితాయాదవ్ ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు.

బావ నచ్చాడు..!

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : వరుసకు బావ అయ్యే వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. ఆమెను వన్‌స్టాప్ సెంటర్‌లో పెట్టారు. అయినాసరే.. బావతోనే వెళ్లిపోయింది. వివరాల్లోకి వెళితే.. అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉండే ఒక యువతి (19) బీటెక్ రెండో సంవత్సరం చదువుతోంది. మేనమామ కొడుకును ఏడాది నుంచి ప్రేమిస్తోంది. ఈ నెల 10న వీరిద్దరూ వివాహం చేసుకున్నారు. యువతి తల్లిదండ్రులు దీనికి అంగీకరించలేదు. దీంతో అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు యువతీ యువకులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. యువతి.. తన తల్లిదండ్రుల వద్దకు వెళ్లేందుకు అంగీకరించకపోవడంతో.. తాత్కాలిక వసతి నిమిత్తం హనుమాన్‌పేటలోని వన్‌స్టాప్ సెంటరుకు తరలించారు. 13వ తేదీ రాత్రి 8.40 గంటల సమయంలో ఆమెను పెళ్లి చేసుకున్న యువకుడు అక్కడికి వచ్చాడు. దీంతో ఆమె.. విధుల్లో ఉన్న సిబ్బంది వై.వి.ఎన్.లక్ష్మి, పి.జ్యోతిలను తోసివేసి బయటకు పరుగెత్తింది. ద్విచక్రవాహనంతో సిద్ధంగా ఉన్న భర్తతో కలిసి పరారైంది. వారిని అడ్డుకునేందుకు సిబ్బంది చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. రైల్వేస్టేషన్, బస్టేషన్ చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఎక్కడా కనిపించలేదు. వన్‌స్టాప్ సెంటర్ ఇన్‌ఛార్జి దేవనబోయిన సౌజన్య ఆదివారం రాత్రి గవర్నర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేశారు.

(c) eenadu

ఈనాడు
అమరావతి
ఎన్టీఆర్
మంగళవారం డిసెంబరు 16, 2025 5

సోగ్గాడు @ 50

కేరాఫ్ కోలవెన్ను

కోలవెన్ను మండపాల కూడలిలో 'సోగ్గాడే.. లేచాడే' పాట చిత్రీకరణ

విజయం సాధించిన సోగ్గాడు చిత్రం పేరు చెప్పగానే కృష్ణా జిల్లా కంకిపాడు మండలం కోలవెన్ను గుర్తుకొస్తుంది. ఈ చిత్రంలోని కీలకమైన సన్నివేశాలతో పాటు విజయవంతమైన రెండు పాటలను ఇక్కడే నెల రోజుల పాటు చిత్రీకరించారు. దర్శకుడు కె. బాపయ్య స్వస్థలం కావడంతో గ్రామస్థుల సహకారం లభించింది. 'సోగ్గాడే..లేచాడే..లేచిలేచి నీ దుమ్ము దులుపుతాడే' పాటలో కథానాయకుడు శోభన్‌బాబు, కథనాయికలు జయచిత్ర, జయసుధతో పాటు మంజుభార్గవి, రాజబాబు, నగేష్(నాగేష్) నటించారు. అల్లు రామలింగయ్య, కైకాల సత్యనారాయణ, గిరిబాబు, అంజలి, శాంతకుమారి, రమాప్రభ తదితర తారాగణంతో సినీ పండగ సందడి చూడటానికి అప్పట్లో జిల్లా నలుమూలల నుంచి వేలాది మంది తరలిరావడాన్ని గ్రామస్థులు మననం చేసుకుంటున్నారు.

గ్రామ నడిబొడ్డున ఉన్న మండపాల కూడలిలోనే చిత్రీకరణ అధికంగా జరిగింది. స్థానికుల సహకారంతో ఇక్కడే వరసిద్ధి వినాయకుడి విగ్రహాన్ని నిర్మాత డి.రామానాయుడు ప్రతిష్ఠించారు. ఇప్పటికీ సురేష్ ప్రొడక్షన్ ద్వారా విడుదలయ్యే ప్రతి సినిమాలో బ్యానర్ పాటలో ఈ విగ్రహమే కనిపిస్తుంది. 1975లో విడుదలైన సోగ్గాడు చిత్రంతో శోభన్‌బాబు హీరోగా తన స్థానాన్ని మరింత పదిలపరచుకున్నారని చెబుతుంటారు. ఈ నెల 19న 'అఖిల భారత శోభన్‌బాబు సేవా సమితి' ఆధ్వర్యంలో స్వర్ణోత్సవం నిర్వహించనున్నట్లు కమిటీ ప్రతినిధులు ప్రకటించిన విషయం విదితమే. ఆ రోజు మరోసారి సోగ్గాడు చిత్రం విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.

- న్యూస్‌టుడే, కంకిపాడు

అడిగినంత ఇచ్చుకో.. నచ్చినట్లు తోలుకో...

లైసెన్స్‌కు రూ.5 వేల వరకు వసూలు

ఈనాడు - అమరావతి

మీకు వాహనం నడపడం వచ్చా.. రాదా అనేది అనవసరం. రవాణా నిబంధనలపై ప్రాథమిక అవగాహన ఉన్నా లేకున్నా పట్టింపేలేదు. అడిగినంత కమీషన్ ఇస్తే చాలు.. అడ్డగోలుగా లైసెన్స్‌లు ఇప్పించేస్తారు. ఇదీ ఆర్టీవో కార్యాలయాలపై ఏజెంట్ల గుత్తాధిపత్యం.. వారు ఇంత చేస్తున్నా అధికారులు, సిబ్బంది పట్టించుకోరా అంటే.. వారికీ ఇందులో వాటాలుంటాయి కదండీ అని దరఖాస్తుదారులు చెబుతున్నారు.

కమీషన్ల కక్కుర్తి...

● విజయవాడ, నందిగామ, జగ్గయ్యపేటలో ఆర్టీవో కార్యాలయాలు ఉన్నాయి. నున్నలో ఏటీఎస్ కేంద్రం ఉంది. వీటిల్లో కమీషన్ల గుట్టు ఎందెందు వెతికినా అన్నట్లు ఉంది. ప్రతి కార్యాలయానికి కూతవేటు దూరంలోనే కమీషన్ల కోసం స్థావరాలు పెట్టి మరీ దళారులు కాసుకూర్చున్నారు. ● ప్రభుత్వానికి చలానా రూపంలో చెల్లించేది గోరంత.. దళారులు దోచేది కొండంత. ● బండి లైసెన్స్‌కు రూ.5 వేలు, బండి, కారు కలిపితే రూ.8 వేలుగా నిర్ధారించారు. ● కార్యాలయాల్లో రాత పరీక్షను సిబ్బందే రాసేస్తున్నారు. ● డ్రైవింగ్ టెస్ట్‌కొస్తే చాలు.. బండి నడపడం వచ్చినా రాకున్నా పట్టించుకోరు. ● దళారులు వసూలు చేసిన సొమ్మును కార్యాలయ సిబ్బందితో కలిసి వాటాలు వేసుకుంటున్నారు. ● ఒక్క రోజులో మూడు ఆర్టీవో కార్యాలయాల్లో దాదాపు 200 ఎల్.ఎల్.ఆర్.లను మంజూరు చేస్తారు. ఈమేరకు ఒకరోజుకు.. రూ.10 లక్షల చొప్పున నెలకు రూ.3 కోట్లు చేతులు మారుతున్నాయి. డీటీసీ మోహన్ వివరణ కోరగా.. అడ్డగోలు వసూళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

నిలువు దోపిడీ చేస్తున్నారు...

సింగ్‌నగర్‌వాసి రాఘవ సోమవారం డ్రైవింగ్ లైసెన్స్ కోసం విజయవాడ ఆర్టీవో కార్యాలయానికి వెళ్లారు. సిబ్బందిని దరఖాస్తు అడిగితే.. ఈట్‌స్ట్రీట్‌లోని ఓ ఏజెంట్‌తో ఫోన్‌లో మాట్లాడి అక్కడికి వెళ్లమన్నారు. అక్కడికెళ్లాక... 'లైసెన్స్‌కు రూ.8,500 ఇవ్వండి.. మీరేం చేయక్కర్లేదు.. అన్నీ మేమే చూసుకుంటాం.. రాత, డ్రైవింగ్ పరీక్షలకు హాజరైతే చాలన్నారు.' చివరకు రూ.8 వేలకు బేరం తెగ్గొట్టారు.

నందిగామ ఆర్టీవో కార్యాలయం సమీపంలో పాతబస్టాండ్, రైతుపేటలో మధ్యవర్తులు స్థావరాలు పెట్టారు. వీరి ద్వారా వెళితేనే లైసెన్స్ వస్తుంది. నేరుగా దరఖాస్తు చేస్తే కాళ్లరిగేలా తిప్పిస్తారు. లైసెన్స్ దరఖాస్తుకు రూ.500-750 లోపే ఖర్చవుతుంటే.. వీరు మాత్రం రూ.7 వేలుపైగా బాదేస్తున్నారు. జగ్గయ్యపేటలోనూ ఇంతే.

పుస్తక పండగొచ్చేస్తోంది..!

ఈనాడు, అమరావతి: 'విజయవాడలో ఏటా సంక్రాంతికి ముందే.. పుస్తకాల పండగొచ్చేస్తుంది. ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, ఏలూరు జిల్లాల నుంచి భారీగా పుస్తక ప్రియులు తరలివచ్చి.. రూ.లక్షల విలువైన పుస్తకాలను కొంటారు. పుస్తక మహోత్సవం కోసమే ప్రత్యేకంగా విద్యాసంస్థలు, గ్రంథాలయాలు నిధులు సిద్ధం చేసుకుంటాయి. దేశంలో ప్రముఖ ప్రచురణ సంస్థలన్నీ తరలివచ్చి స్టాళ్లను పెట్టడంతో.. అతి చిన్న పుస్తకం నుంచి.. భారీ గ్రంథాల వరకు దొరుకుతాయి. ప్రతి స్టాల్‌లోనూ.. అన్ని పుస్తకాలపై 10 శాతం రాయితీ ఇస్తారు. 35 ఏళ్లుగా విజయవాడ పుస్తక మహోత్సవ సంఘం (వీబీఎఫ్) ఆధ్వర్యంలో దిగ్విజయంగా ప్రదర్శన జరుగుతోంది.'

ప్రముఖులను గుర్తుచేసుకునేలా..: పుస్తక మహోత్సవ ప్రాంగణం, వేదికలకు సాహితీ ప్రముఖులు, రచయితలు, ప్రచురణకర్తల పేర్లను పెడుతుంటారు. ★ ఈసారి ప్రాంగణానికి.. వడ్లమూడి విమలాదేవి, ప్రధాన సాహిత్య వేదికకు ప్రముఖ రచయిత డాక్టర్ బి.వి.పట్టాభిరామ్, ప్రతిభా వేదికకు ఖగోళ భౌతిక శాస్త్రవేత్త జయంత్ నార్లీకర్ పేర్లు పెట్టారు. ★ జనవరి 02న సాయంత్రం ప్రదర్శన ప్రారంభిస్తారు. ★ ఈ ఏడాది ప్రధాన వేదికపై మండలి వెంకట కృష్ణారావు శత జయంతి సభ నిర్వహించనున్నారు.

300 స్టాళ్లు..: జనవరి 02 నుంచి 11 వరకు ఇందిరాగాంధీ స్టేడియంలో జరగనుంది. నిత్యం మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 వరకు స్టాళ్లు తెరిచి ఉంటాయి. నిరుడు 200 స్టాళ్లు పెట్టగా.. ఈసారి 300 స్టాళ్లు ఏర్పాటవనున్నాయి.

వైవిధ్య నెలవు: దేశంలో పాత పుస్తకాలు కన్పించని ఏకైక పుస్తక ప్రదర్శన.. ఇదే. ప్రముఖ ప్రచురణ సంస్థలు వచ్చి స్టాళ్లు ఏర్పాటు చేస్తాయి. ఏ స్టాల్‌లోనూ ఒకే రకమైన పుస్తకాలు లేకుండా నిర్వాహకులు శ్రద్ధ చూపుతారు.

ఘనంగా 36వ ప్రదర్శన

- టి.మనోహర్‌నాయుడు, అధ్యక్షుడు

ఈసారి మరింత ఘనంగా పుస్తక మహోత్సవం నిర్వహిస్తాం. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రారంభోత్సవానికి రానున్నారు. ప్రధాన వేదికపై.. అన్ని ప్రాంతాల సాహిత్యాలపై సదస్సులు నిర్వహిస్తాం. అనువాద, దృశ్య మాలిక, బాల సాహిత్యం.. అంశాలపై సదస్సులుంటాయి.

వేడుక ముగిసే.. భక్తులు మురిసే!

ఈనాడు - అమరావతి

పూర్ణాహుతితో దీక్షల విరమణ

ఇంద్రకీలాద్రిపై భవానీదీక్ష విరమణ వేడుకలు ఘనంగా ముగిశాయి. ఈనెల 11 నుంచి ఆరంభమై.. సోమవారం పూర్ణాహుతితో ముగిశాయి. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా పక్కా ప్రణాళికతో ఏర్పాట్లు చేయడంతో సత్ఫలితాలు ఇచ్చాయని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు. భవిష్యత్తులో మెరుగైన సేవలు అందించేలా.. భక్తుల సూచనలు, సలహాలు స్వీకరిస్తామన్నారు. ప్రత్యేక ఏర్పాట్లు మంగళవారమూ కొనసాగుతాయని ఈవో శీనానాయక్ తెలిపారు.

● **5.27 లక్షల మంది భక్తులు..:** ఐదు రోజుల్లో 5,27,568 మంది భక్తులు తరలివచ్చి దుర్గమ్మను దర్శించుకున్నారు. చివరి రోజు భారీగా భవానీ భక్తులు పోటెత్తారు. ఆదివారం అర్ధరాత్రి నుంచే ఆలయ పరిసరాలు కిక్కిరిశాయి. భక్తులను కంపార్ట్‌మెంట్లలో ఉంచి క్యూలైన్లలోకి వదిలారు.

● **21.25 లక్షల లడ్డూల విక్రయం..:** వేడుకల్లో 21.25 లక్షల లడ్డూలు విక్రయించారు. ముందస్తుగానే మూడు కేంద్రాల్లో తయారుచేస్తూ.. భక్తులు అడిగినన్ని అందించారు.

● **2.13 లక్షల మందికి అన్నదానం:** రికార్డుస్థాయిలో అన్నప్రసాదాన్ని భక్తులకు పెట్టారు. ఐదు రోజుల్లో 2,13,645 మంది భవానీ భక్తులు, వారి కుటుంబీకులు అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారు.

● **తలనీలాల సమర్పణ:** 59,435 మంది భక్తులు తలనీలాలు సమర్పించగా.. వెయ్యి మంది క్షురకులు విధుల్లో పాల్గొన్నారు.

● **4 వేల మంది పోలీసులు:** రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి నాలుగు వేల మంది సిబ్బందిని విధులకు తీసుకొచ్చారు. 1000 మంది దేవాదాయ, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బంది హాజరయ్యారు.

● **2,500 మంది స్వచ్ఛసైనికులు:** దుర్గగుడి పరిసరాలు, ఘాట్లు సహా అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు 2,500 మంది కార్మికులను వినియోగించారు. ఎప్పటికప్పుడు తాత్కాలిక మరుగుదొడ్లు, ఘాట్లను శుభ్రం చేసేందుకు శ్రమించారు.

● **15 లక్షల వాటర్ బాటిళ్లు..:** భక్తులకు 15 లక్షల వాటర్ బాటిళ్లను, ఎనిమిది లక్షల నీటి ప్యాకెట్లను అందించారు. 25 వేల మజ్జిగ, 25 వేల బిస్కెట్ ప్యాకెట్లను పంచారు.

● **80 మెట్రిక్ టన్నుల భవానీ దుస్తులు..:** ఘాట్లలో భవానీ భక్తులు విడిచిపెట్టిన దుస్తులను ఎప్పటికప్పుడు కన్వేయర్ బెల్ట్ ద్వారా నేరుగా వాహనాల్లోకి ఎక్కిస్తూ.. తరలించారు. ఇలా 380 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు, 80 మెట్రిక్ టన్నుల దుస్తులు తొలగించామని కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు.

చల్లని అనుభూతి.. రామలక్ష్మణ ఖ్యాతి!

ఈడుపుగల్లు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మర్రి వృక్షాలు

కంకిపాడు మండలం ఈడుపుగల్లు జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించే కొత్త వారి దృష్టి ఆ ప్రాంగణంలోని రెండు భారీ మర్రి వృక్షాలపై తప్పక పడుతుంది. వీటి చుట్టూ నిర్మించిన అరుగుపై కూర్చొని సేదదీరిన వారిలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్రస్థాయి అధికారులు అనేక మంది ఉన్నారు. దాదాపు అర ఎకరం స్థలంలో విస్తరించిన వీటిని కవలలుగా భావించి రామలక్ష్మణులు అని పిలుస్తుంటారు. 1932లో హైస్కూల్‌కు జిల్లా బోర్డు అనుమతి ఇవ్వడంతో జాతీయ రహదారి పక్కన విశాలమైన భూమిని దాతలు విరాళంగా ఇచ్చారు. చదువు చేసేటపుడు అప్పటికే ఐదారేళ్ల వయసున్న మర్రి చెట్లను కూలీలు తొలగించలేకపోయారు. పాఠశాల అభివృద్ధి కమిటీ ప్రతినిధుల సూచనలతో వాటిని అలాగే ఉంచారు. 1936లో తరగతి గదులు ప్రారంభించారు. ఆ తర్వాత వృక్షాల చుట్టూ రాతి అరుగులు నిర్మించారు. వాటి కింద కూర్చొంటే సహజ ఏసీలో ఉన్నట్టుంది అంటూ.. పాఠశాల పరిశీలనకు ఎండలో వచ్చిన విద్యాశాఖ కమిషనర్ స్థాయి అధికారులు అన్న మాటలను ఉపాధ్యాయులు గుర్తుకు తెస్తుంటారు. వేసవిలో ఈ వృక్షాల నీడనే తరగతులు నిర్వహించాలని విద్యార్థులు కోరుతుంటారు. ఉపాధ్యాయ సంఘాల సమావేశాల ఏర్పాటుకూ ప్రాధాన్యం ఇస్తుంటారు.

- న్యూస్‌టుడే, ఈడుపుగల్లు (కంకిపాడు)

ఆటోలు ప్రారంభించిన కలెక్టర్ లక్ష్మీశ. పక్కన డీపీవో లావణ్య, డీఆర్వో లక్ష్మీనరసింహం

స్వచ్ఛతకు సాంకేతిక తోడు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా జిల్లాకు ఏడు చెత్త సేకరణ బ్యాటరీ ఆటోలు సమకూరాయి. వాటిల్లో ప్లాస్టిక్ డబ్బాలను ఉంచి, పొడి, తడి చెత్తను సేకరిస్తారు. సదరు ఆటోలను నగరంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ జి.లక్ష్మీశ సోమవారం ప్రారంభించారు. డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, డీపీవో పి.లావణ్య కుమారి, డీఎల్పీవో జి.ఎల్.ఎన్.వి. రాఘవన్ తదితరులు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం తుమ్మలపాలెం, మైలవరం మండలం కీర్తిరాయునిగూడెం, ఎ.కొండూరు మండలం మాధవరం, రెడ్డిగూడెం మండలం మద్దులపర్వ, రెడ్డిగూడెం పంచాయతీలకు వీటిని కేటాయించారు.

నింగీ.. నేలా.. మురిసాయి

ఎన్టీఆర్ జిల్లా మైలవరం గుర్రాజుపాలెం అడ్డరోడ్డు వద్ద ఏర్పాటు చేసిన 120 అడుగులు సాయిబాబా విగ్రహం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. బాబా జీవిత చరిత్ర పుస్తకంలోని 3, 8, 13, 18 అధ్యాయాలను పారాయణం చేసి, సాయి నామాలు కార్డుపై రాసి భవనం లోపల ఉండే పెద్ద హుండీలో వేస్తారు. ఏడాదికి ఒక రోజు ఏప్రిల్‌లో ఆ హుండీ తెరుస్తారు. ఇప్పటి వరకు 90 కోట్ల నామాలున్నాయని, శిర్డీ సాయిబాబా సేవాశ్రమం వ్యవస్థాపకుడు అమ్ముల సాంబశివరావు దీన్ని నిర్మించారని ఇక్కడి సిబ్బంది తెలిపారు. 2012లో నిర్మాణం ప్రారంభించి 2024 జనవరిలో పూర్తిచేశారు. ఎటువంటి విపత్తులనైనా తట్టుకునేలా ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఆలయంలోకి భక్తులు ఉచితంగా వెళ్లొచ్చు. అన్నప్రసాదాలు అందజేస్తున్నారు. **- ఈనాడు, అమరావతి**

మేం ఆడితే.. విజయమే మురవదా!

క్రీడాంశాల్లో యువతుల రాణింపు

ప్రపంచ మహిళా వరల్డ్ కప్‌లో భారత్ క్రికెట్ జట్టు విజయకేతనం ఎగురవేయడంతో దేశం యావత్తు యువత క్రీడలపై మరింత ఆసక్తి చూపుతోంది. పలువురు క్రీడాకారిణులు తాము ఎంచుకున్న విభాగాల్లో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ వేదికల్లో మెరవాలనే లక్ష్యంతో శ్రమిస్తున్నారు.

ఒలింపిక్స్‌లో ఆడతా..

ప్రియ వైష్ణవి

కానూరుకు చెందిన బానావత్ సాయి శ్రీనివాస నాయక్, వరలక్ష్మి దంపతులు ప్రభుత్వ ఉద్యోగులు. వీరి కుమార్తె ప్రియ వైష్ణవి బీఏ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఒలింపిక్స్‌లో ప్రాతినిధ్యం వహించే దిశగా సాధన చేస్తోంది. చిన్నతనం నుంచే క్రీడలంటే ఆసక్తి. ఇంటర్‌లో ఓల్గా ఆర్చరీ అకాడమీలో చీఫ్ కోచ్ చెరుకూరి సత్యనారాయణ పర్యవేక్షణలో ఆర్చరీలో మెలకువలు నేర్చుకుంది. 2023లో కడపలో రాష్ట్ర స్థాయి ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో కాంపౌండ్ ఈవెంట్‌లో కాంస్య పతకం సాధించింది. అయోధ్యలో జాతీయ సీనియర్ ఆర్చరీ పోటీల్లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. 2024లో యూఎస్ లాస్ వెగాస్‌లో వెగా షూట్ ఓపెన్ ఆర్చరీ టోర్నీలో తలపడింది. పశ్చిమ బెంగాల్‌లో జాతీయ ఆర్చరీ జూనియర్ ర్యాంకింగ్ టోర్నీలో తలపడి నాలుగో స్థానంలో నిలిచింది. రాయపూర్‌లో జాతీయ సబ్ జూనియర్ విభాగంలో ఆడి.. జట్టు కాంస్య పతకం సొంతం చేసుకోవడంలో తనవంతు పాత్ర పోషించింది. అక్టోబరులో పంజాబ్‌లో ఆలిండియా అంతర్ వర్సిటీ ఆర్చరీ పోటీల్లో మిక్స్‌డ్ ఈవెంట్‌లో తలపడి 22వ ర్యాంకులో నిలిచింది. ఒలింపిక్స్ లక్ష్యంగా రోజూ ఆరు గంటల పాటు సాధన చేస్తోంది.

భారత జట్టులో స్థానమే లక్ష్యం

ఎస్తేర్‌రాణి

పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం చిన్న అగ్రహారం గ్రామస్థులు అల్లి పెద్దిరాజు, లక్ష్మి దంపతుల కుమార్తె ఎస్తేర్‌రాణి విజయవాడలో బీఏ మొదటి సంవత్సరం చదువుతోంది. చిన్నతనం నుంచి క్రికెట్ ఆడేది. స్కూల్ పీఈటీ కొండలరావు సూచనలతో పదో తరగతి పూర్తయిన తర్వాత శిక్షణ కోసం విజయవాడకు వచ్చింది. 2022లో ఐజీఎంసీ స్టేడియంలో సాధన ప్రారంభించింది. ఏడాది తర్వాత తాడేపల్లిలోని స్టార్స్ క్రికెట్ అకాడమీలో కోచ్ ప్రదీప్ వద్ద ఉచిత శిక్షణకు ప్రవేశం లభించింది. పశ్చిమ గోదావరి జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్-17 క్రికెట్ టోర్నీలో జట్టు విన్నర్ ట్రోఫీ కైవసం చేసుకోవడానికి కృషి చేసింది. 2023లో కేడీసీఏ అండర్-19 జట్టులో స్థానం సాధించింది. ఏసీఏ సెంట్రల్ జోన్ అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీలో విన్నర్ ట్రోఫీ కైవసం చేసుకోవడంతో పాటు సెంట్రల్ జోన్ జట్టులో స్థానం సాధించింది. ఇంటర్ జోనల్ పోటీల్లోనూ తలపడింది. అండర్-19, 23 జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించింది. సెంట్రల్ జోన్, ఏసీఏ జట్లలో స్థానం కోసం కృషి చేస్తోంది. భవిష్యత్తులో భారత జట్టులో చోటు దక్కించుకుంటానని ఆమె చెబుతోంది. ఆఫ్ స్పిన్ బౌలింగ్‌తో పాటు ఆల్ రౌండర్‌గా రాణిస్తోంది.

– న్యూస్‌టుడే, విజయవాడ క్రీడలు

వేదాద్రి-కంచల ఎత్తిపోతలకు ఊపిరి

రూ.15 కోట్లు మంజూరు చేసిన కూటమి ప్రభుత్వం

కృష్ణా నదిపై ఎత్తిపోతల పథకం

నందిగామ, పెనుగంచిప్రోలు (న్యూస్‌టుడే)

నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో 17 వేల ఎకరాలకు సాగునీరందించే వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకానికి కూటమి ప్రభుత్వంలో మోక్షం లభించింది. గత వైకాపా సర్కార్ ఐదేళ్ల పాలనలో మోటార్ల మరమ్మతులు, నిర్వహణకు ఒక్క పైసా కూడా కేటాయించకపోవడం వల్ల పథకం మూతపడింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత సీఎం చంద్రబాబు.. దీని మరమ్మతులు, పునరుద్ధరణకు రూ.15 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసి హామీ నెరవేర్చారు.

కృష్ణా నదిపై వేదాద్రి వద్ద కంచల ఎత్తిపోతల పథకాన్ని ఉమ్మడి రాష్ట్రంలో తెదేపా ప్రభుత్వంలో ఏర్పాటు చేశారు. అనంతరం ఫేస్-2 పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఏర్పాటు చేశారు. ఎన్ఎస్పీ జోన్-2 చివరి ఆయకట్టులో ఉన్న నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో సాగునీరందక రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ పరిస్థితుల్లో వేదాద్రి ఎత్తిపోతల అందుబాటులోకి రావడంతో 36 గ్రామాల పరిధిలోని భూములకు సాగునీరందింది. అనంతరం మోటార్లు మరమ్మతులకు గురికావడం వల్ల సాగునీరందక కర్షకులు ఇబ్బందిపడ్డారు. గత తెదేపా ప్రభుత్వంలో జలవనరుల శాఖా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు రూ.ఐదు కోట్లు మంజూరు చేయడంతో నాడు మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకొచ్చారు.

వైకాపా ప్రభుత్వంలో నిర్లక్ష్యం

గత వైకాపా ప్రభుత్వంలో మోటార్ల మరమ్మతులకు నిధులివ్వలేదు. షట్టర్లకు తాళాలు వేశారు. బకాయిలు వల్ల విద్యుత్తు సరఫరా నిలిపివేశారు. కూటమి ప్రభుత్వం రాగానే ఎలాగైనా సాగునీరందించాలనే లక్ష్యంతో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు శ్రీరాం తాతయ్య, తంగిరాల సౌమ్య, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రయత్నాలు చేశారు. దీనిలో భాగంగా ఒక మోటారుకు మరమ్మతులు చేసి సాగునీరందించేందుకు డిస్ట్రిబ్యూటర్ కమిటీ ఛైర్మన్ రాటకొండ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మరమ్మతుల చేశారు. దీనికి ఎంపీ తన నిధుల నుంచి రూ.ఐదు లక్షలు కేటాయించారు.

అయినోళ్లతో కమ్మేసి.. అయినకాడికి కాజేసి!

"ఎల్‌బీఎఫ్" సంస్థ లోగుట్టు ఇదేనండి..

ఈనాడు - అమరావతి

ఎల్‌బీఎఫ్ కార్యాలయం

లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ (ఎల్‌బీఎఫ్) కుంభకోణంలో నిర్వాహకులు దుర్గాప్రసాద్, శివాని దంపతులు సొంత మనుషులతోనే సంస్థను పెట్టేసి వ్యవహారం నడిపించారు. కీలక బాధ్యతలను వీరే నిర్వహించారు. శివాని తండ్రి గోవిందరావు, దుర్గాప్రసాద్ సోదరుడు సీతారామాంజనేయులు కీలక పాత్ర పోషించారు. డిపాజిట్ల సేకరణ నుంచి ముఖ్యాంశాల వరకు వీరే దగ్గరుండి చూశారు. ప్రాంతీయ హెడ్లు, జిల్లా బ్రాంచి మేనేజర్లుగా సొంత వారినే నియమించినట్లు తెలిసింది. ప్రధాన నిందితురాలు శివాని కోసం పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. విస్సన్నపేట ఠాణాలో నమోదైన కేసులో ఏ1గా శివానీని, మరికొందరి పేర్లు చేర్చారు. ఆమె దొరికితే.. దర్యాప్తులో మిగిలిన వారి పాత్ర ఆధారంగా పేర్లను చేర్చనున్నారు.

అనుమానాస్పద రిజిస్ట్రేషన్లపై దృష్టి... ఈ ఏడాది మార్చిలో నిర్వాహకులు ఎల్‌బీఎఫ్ పేరుతో ట్రస్టు పెట్టి.. రిజిస్ట్రేషన్ చేయించారు. ఇందులో దుర్గాప్రసాద్, శివాని, సభ్యులుగా నగేష్, వీరాస్వామి, సీతారామాంజనేయులును చేర్చారు. ఈ ట్రస్టు వ్యవహారంపై కూపీ లాగుతున్నారు. శివాని తన పేరిట ఆస్తులను ఎవరికి రిజిస్టర్ చేయించిందీ తేలాల్సి ఉంది. ఓ స్థలాన్ని తన అక్క కుమారుడు వంగల శివకిషోర్‌కు విక్రయించినట్లు వెలుగు చూసింది. ఇలా ఇంకెన్ని ఆస్తులను కుటుంబ సభ్యులు, బంధువుల పేరిట బదలాయించారో తేలాలి. కుటుంబీకుల పేరిట భారీగా బ్యాంకు ఖాతాలు ఉన్నాయి. ఇన్ని ఖాతాలు ఎందుకు తెరిచారనే అనుమానాలు వస్తున్నాయి.

మోహన్‌రెడ్డి ఎవరు?... ఐదు నెలల కిందట సొమ్ము చెల్లించమని డిపాజిటర్లు నిర్వాహకుల వద్దకు వెళ్తే.. కంపెనీ నష్టాల్లో ఉందని, చాలా ఆస్తులు తనఖాలో ఉన్నాయన్నారు. మోహన్‌రెడ్డి వద్ద తనఖా పెట్టామని దుర్గాప్రసాద్, శివాని వెల్లడించారు. దస్తావేజులనూ చూపించినట్లు తెలిసింది. కానీ బాధితులు ఆ ఆస్తుల ఈసీ కాపీలు తీయగా.. నిర్వాహకుల పేరునే ఉన్నట్లు తేలిందని సమాచారం. మోహన్‌రెడ్డి ఎవరు? అతని పేరున తనఖా ఎందుకు పెట్టారో తేలాలి.

నలుగురు కానిస్టేబుళ్ల పేర్లు... శివాని డైరీలో నలుగురు కానిస్టేబుళ్ల పేర్లు ఉన్నట్లు సమాచారం. వీరు రెడ్డిగూడెం లేదా విస్సన్నపేట స్టేషన్‌లో పనిచేసే వారా అనేది తేలలేదు. నిందితురాలు అజ్ఞాతంలోకి వెళ్లక ముందు కానిస్టేబుళ్లు ఆమెను కలిశారు. తన భర్త.. టర్మ్ పాలసీ డబ్బులు రావాలనీ.. అవి వస్తే.. సెటిల్ చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిసింది. మచిలీపట్నం నుంచి దుర్గాప్రసాద్ బంధువులు రెడ్డిగూడెం స్టేషన్‌కు వచ్చి శివాని కనిపించడం లేదని కేసు నమోదు చేయమని కోరారు. దీనిపై పోలీసులు శివానీ తండ్రి గోవిందరావును పిలిచి మాట్లాడారు. తన కుమార్తెను, పిల్లలను విస్సన్నపేట బస్సు ఎక్కించాననీ, అంతకు మించి తనకు తెలీదని బుకాయించాడు. మిస్సింగ్ కేసు కోసం ఫిర్యాదు ఇవ్వకుండా వెళ్లినట్లు తెలిసింది.

స్మృత్యంజలి



కీ॥శే॥ చక్కా ధనకోటి సూర్య ప్రకాశరావు గారు
(1932 -2008)
ప్రకాష్ ఆర్ట్స్ వ్యవస్థాపకులు

మీ జ్ఞాపకాల వెలుగుల ఆసరాతో
అనుక్షణం మీ ఆదర్శాలను అనుసరిస్తూ,
పదేపదే స్మరించుకుంటూ
మీరు చూపిన బాటలో పయనిస్తున్నాం.

60 YEARS Prakash Arts PRIVATE LIMITED
LEADING OUTDOORS IN SOUTH INDIA

Vaanikrishna

(c) eenadu

ఇంధన పొదుపుతో స్వర్ణాంధ్ర దిశగా అడుగులు

గిరిపురం (సీతారాంపురం), న్యూస్‌టుడే : సమిష్టి భాగస్వామ్యంతో స్వర్ణాంధ్ర 2047 దిశగా అడుగులు వేద్దామని ఏపీ జెన్‌కో ఎండీ ఎస్. నాగలక్ష్మి, కలెక్టర్ జి.లక్ష్మీశ సూచించారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా సోమవారం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఐజీఎంసీ స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించారు. స్టేడియంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నాగలక్ష్మి మాట్లాడారు. వ్యక్తులు, పారిశ్రామిక సంస్థలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు.. తదితరులు ఇంధన పొదుపు దిశగా పయనించాలని కోరారు. భవన నిర్మాణాల్లో హరిత ప్రమాణాలను పాటించాలని కోరారు. సీఎం దార్శనికతకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ప్రొయాక్టివ్‌గా ఎదగాలన్నారు. నికర శూన్య ఉద్గారాల (నెట్ జీరో ఎమిషన్స్)తోనే స్వర్ణాంధ్ర విజన్‌లో ఒక లక్ష్యమని, దీని సాధనకు కృషి చేయాల్సిన అవసరముందన్నారు. కలెక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ.. ఇంధనాన్ని వృథా చేస్తే డబ్బును వృథా చేసినట్లేనని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తెరిగి.. పొదుపు పాటించాలని కోరారు. విద్యుత్తును ఆదా చేస్తే ఉత్పత్తి చేసినట్టే అని, వీటి ద్వారా 20-30 శాతం ఆదా చేయవచ్చన్నారు. ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ జి.సూర్యసాయి ప్రవీణ్‌చంద్ మాట్లాడుతూ.. ఇంధన పొదుపు ప్రతి ఒక్కరూ తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలని చెప్పారు. సౌర, పవన, తదితర పునరుత్పాదక ఇంధన వనరులను సద్వినియోగం చేసుకుంటూ.. ఆరోగ్యకర పర్యావరణాన్ని భావితరాలకు బహుమతిగా అందిద్దామన్నారు. ఎంత అవసరమో అంతే విద్యుత్తును ఉపయోగించుకోవాలని సూచించారు. ఏపీ సీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి మాట్లాడుతూ.. విద్యుత్తు లేనిదే అడుగు కూడా ముందుకు వేయలేని పరిస్థితి అని చెప్పారు. నాణ్యమైన విద్యుత్తును సరసమైన ధరలకు అందించినప్పుడే అభివృద్ధి సాధ్యమన్నారు. నెడ్‌క్యాప్ వీసీ, ఎండీ కమలాకర్‌బాబు మాట్లాడుతూ.. విద్యుత్తు పరిరక్షణలో ఏపీ నెం.1గా ఉంటోందని, మిషన్ మోడ్‌లో విద్యుత్తు పొదుపు కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. కళాజాత ప్రదర్శనతో అవగాహన కల్పించారు. విద్యార్థులు, పలు శాఖల అధికారులు, పవర్ యుటిలిటీ ప్రైవేట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. అసోసియేషన్ ప్రతినిధులు తదితరులతో కలిసి జిల్లా ఇంధన పొదుపు పోస్టర్లను ఆవిష్కరించారు. 'అత్యంత విలువైన విద్యుత్తు ఏ రూపంలోనూ వృథా కాకుండా ఎల్లప్పుడూ జాగ్రత్తగా వ్యవహరిస్తాను. పొదుపు సందేశం అందరికీ చేరేలా పాటుపడతాను' అంటూ అందరితో ప్రతిజ్ఞ చేయించారు.

అవగాహన ప్రదర్శనలో నాగలక్ష్మి, లక్ష్మీశ, సూర్యసాయి ప్రవీణ్‌చంద్, పుల్లారెడ్డి, కమలాకర్‌బాబు, ప్లకార్డులతో యువతులు

బ్రాయిలర్ ధరలు
(కేజీ రూ.ల్లో)

ఏలూరు: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 బ్రాయిలర్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.
అమరావతి ఫ్రెష్ పౌల్ట్రీ & బ్రీడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 139, 148, 159 చికెన్ విత్ స్కిన్ - 264 చికెన్ స్కిన్‌లెస్ - 274.

పబ్లిక్ నోటీసు

[illegible]

తూర్పు: మందపాటి వారి ఆస్తి అ. 38-0, **పడమర:** కంచి వెంకమ్మ గారి ఆస్తి అ. 38-0, **ఉత్తరం:** సన్నబోయిన రత్నం గారి ఆస్తి అ. 70.0లు, **దక్షిణం:** కంచర్ల కోటేశ్వరరావు గారి ఆస్తి అ. 70.5లు దానిపై ఉన్న యావత్తు ఈజ్‌మెంటు హక్కులును.

Dr. NAGA LAKSHMI SUNKARA,
ADVOCATE, D.No.50-3-4/2, Sri Bhavan,
Ramalayam Street, Gunadala,
Vijayawada-520 004, Ph: 98855 85999
Date:**16-12-2025**

ప్రణాళికతో భవానీ దీక్షలు విజయవంతం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : పక్కా ప్రణాళికతో భవానీ దీక్షల విరమణ వంతం అయ్యాయని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. ఇంద్రకీలాద్రిపై భవానీ దీక్షల విరమణను పురస్కరించుకొని క్షేత్ర స్థాయి పరిస్థితులను ఆయన సోమవారం పరిశీలించి మాట్లాడారు. ఐదు రోజుల పాటు లక్షలాది భవానీ దీక్షాధారులు గిరిప్రదక్షిణ చేసి అమ్మవారికి ఇరుముడి సమర్పించి దీక్షా విరమణ చేశారన్నారు. రెవెన్యూ, పోలీసు, మున్సిపల్, దేవస్థానం, వైద్యారోగ్య శాఖలు సమన్వయంతో భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు పోటీ పడ్డాయన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భక్తులకు అపరిమితంగా లడ్డూ ప్రసాదం పంపిణీ చేశారని తెలిపారు. నాణ్యమైన తాగునీరు బాటిళ్ల రూపంలో అందించారన్నారు. పాలక మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ మాట్లాడుతూ భవానీ దీక్షాధారుల కోసం ఆహార్నిశలు కృషి చేసిన దేవస్థానం సిబ్బందితో పాటు వివిధ ప్రభుత్వ శాఖలు అందించిన సహకారాన్ని ప్రశంసించారు. ఈవో శీనానాయక్ మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది మొదలు ఉన్నతాధికారి వరకు ప్రతి ఒక్కరూ ఇందులో భాగస్వాములు కావడంతోనే విజయవంతం అయ్యిందన్నారు. ఆర్జీవో కాపురి చైతన్య, ఏసీపీ దుర్గారావు, ఈఈలు కోటేశ్వరావు, రమారావు, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

భక్తులతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ, పక్కన ఈవో శీనానాయక్, పాలక మండలి ఛైర్మన్ రాధాకృష్ణ, తరలి వస్తున్న భవానీలు

తిరుపతమ్మ అమ్మవారి మండల దీక్షలు ప్రారంభం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే : పెనుగంచిప్రోలులోని శ్రీతిరుపతమ్మ అమ్మవారి దీక్షా మాలధారణలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పూజారులు, అర్చకులు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలిరోజు 800 మంది భక్తులు దీక్షలు తీసుకున్నారు. ఈ నెల 21 వరకు మండల దీక్షలు జరుగుతాయి. అర్ధమండల దీక్షలు జనవరి 5 నుంచి 10వ తేదీ వరకు జరుగనున్నాయి. అదే విధంగా 11 రోజుల దీక్షలు జనవరి 16 నుంచి 20వ తేదీ వరకు స్వీకరించవచ్చని ఆలయ పూజారులు తెలిపారు. తొలిరోజు దీక్షాపరులకు ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం పాకల గ్రామానికి చెందిన కొత్తకోట వెంకట్రావు వితరణతో ప్రసాదాలు వితరణ చేశారు. ఆలయ ఛైర్మన్ జంగాల శ్రీనివాసరావు, ప్రధాన అర్చకుడు మర్రెబోయిన గోపీ, ఆలయ ధర్మకర్తలు, ఆలయ ఏఈవో జంగం శ్రీనివాసరావు, సూపరింటెండెంట్‌లు డి.వి.ఎస్.రాజు, లక్ష్మణ్, నాగేశ్వరరావు, ఆలయ ఇన్‌స్పెక్టర్లు శశికపూర్, కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయంలో పూజలు చేస్తున్న పూజారులు, పక్కన ఛైర్మన్ శ్రీనివాసరావు

వేలం ప్రకటన

IN THE COURT OF THE HON'BLE VII Addl. Civil Judge (Senior Division) at Vijayawada
E.P.No: 103/ 2024
O.S.No: 893/ 2017

Between
Alamanda Yella Rao .. Decree Holder
Vs
Chittibomma Lakshmi Deepak .. JDR

పై నంబరు దావాలో DHR కు JDR నుండి రావలసిన డిక్రీ బాకీ క్రింద JDR తాలూకు యిస్థిహరు దాఖలా దిగువ షెడ్యూలు స్థిరాస్తిని పై కోర్టు వారి ఎదుట ది. 30-12-2025 ఉదయం 10.30 గం॥ లగాయతు సాయంత్రం 5.00 గం॥ మధ్య వేలం జరుపబడునని ఇందుమూలముగా యావన్మందికీ తెలియచేయడమైనది.

షెడ్యూలు: Immovable Property RCC Building Consisting of Ground, First and Second Floors-Constructed in an Extent of 58 Sq. Yards Bearing Door No: 58-5-4/5, Patamata, Vijayawada Bearing Assessment No: 274272. With in the Limits of Patamata Sub- Registrar being **Bounded by:- East:** Municipal Road, **South:** Property of Ramayanapadu Rambabu, **West:** Compound wall Belonging to Thota Subba Rao, **North:** Property of Thota Ramesh.

(By Oder Of The Court)

DHR విలువ:- 4,00,000/-; అమీనా విలువ:- 50,00,000/-
వేలం వాయిదా:- 30-12-2025; **Further Hearing:- 06-01-2026**

U.R.P. SRINIVAS, Advocate
F-1, Ankur Complex, Beside: C.V.R. High School, Governorpet, Vijayawada-2. Contact No: 99480 84906

APSRTC
టెండరు ప్రకటన

ఎన్‌టిఆర్ జిల్లా పరిధిలోని వివిధ డిపోల పరిధిలో గల బస్‌స్టేషన్‌లలో స్టాల్స్/ షాపులు/క్యాంటీన్/ ఫాస్ట్‌ఫుడ్స్ మొ॥ వ్యాపారములు నిర్వహించుటకు ఆసక్తి కలిగిన వ్యాపారస్తుల నుండి సీల్డు టెండర్లు ఆహ్వానించడమైనది. (1) టెండరు ఫారములు ATM/PNBS మరియు సంబంధిత డిపో మేనేజర్ల వారి కార్యాలయంలలో **తేది.16-12-2025 నుండి 29-12-2025 వరకు** ఉ॥గం॥10.30 ని॥ల నుండి సా॥05.00 గం॥ల వరకు అన్నీ ఆఫీస్ పనిదినములలో అమ్మబడును. 2) పూర్తిచేసిన టెండరు ఫారములు **తేది.30-12-2025న** ఉ॥గం॥ 10.30 ని॥ల నుండి మ॥ 2.00 గంటలలోగా జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయం, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా నందు ఏర్పాటుచేసిన టెండరు బాక్సులో వేయవలెను. అదేరోజు **మ.3.00** గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరవబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ :**http://www.apsrtc.ap.gov.in(tenders)** ను చూడగలరు. (4) ఎట్టి కారణము చూపకుండానే టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు **APSRTC** కి పూర్తి అధికారము కలదు.

నెం.P7/797(04)/2025-DPTO(NTR/VJA), తేది:15.12.2025 సం/- జిల్లా ప్రజా రవాణా అధికారి, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. ముక్తేశ్వరరావు (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 88866 40777
ఆస్తి తనిఖీ కొరకు : 98856 03986

Appendix – II – A
[See Proviso to Rule 6(2)]

చరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద చరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీత: మెస్సర్స్ న్యూ స్నేప్ జిమ్ 24/7, ప్రొప్రయిటరిక్స్: **శ్రీమతి.అభిలాషిత పట్నాయక్,** భర్త: పల్లిశెట్టి ప్రదీప్ కుమార్, డి.నెం.40-3-10, వార్డు నెం.13, రెవెన్యూ కాలనీ, డివి మనోర్ రోడ్డు ప్రక్కన, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010. **శ్రీమతి.అభిలాషిత పట్నాయక్,** (ప్రొప్రయిటరిక్స్ కమ్ హామీదారు), భర్త: పల్లిశెట్టి ప్రదీప్ కుమార్, డి.నెం.19, ఫ్లాట్ నెం.20, సెక్టార్-1, రోడ్డు నెం.8, ల్యాండ్ మార్క్ అయోధ్య నగర్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520003, **శ్రీ పల్లిశెట్టి ప్రదీప్ కుమార్ (హామీదారు), తండ్రి: నారాయణరావు,** డి.నెం.19, ఫ్లాట్ నెం.20, సెక్టార్-1, రోడ్డు నెం.8, ల్యాండ్ మార్క్ అయోధ్య నగర్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520003, **శ్రీ పల్లిశెట్టి నారాయణరావు (హామీదారు),** తండ్రి: చంద్రరావు, డి.నెం.19, ఫ్లాట్ నెం.20, సెక్టార్-1, రోడ్డు నెం.8, ల్యాండ్ మార్క్ అయోధ్య నగర్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520003 వారు **డిమాండ్ నోటీసు తేది.02-07-2024** ప్రకారం **తేది.01-07-2024** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.6,35,54,286/-** (అక్షరాల ఆరు కోట్ల ముప్పై అయిదు లక్షల యాభై నాలుగు వేల రెండు వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే) + **తేది.02.07.2024** నుండి తదుపరి వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి వారిచే **భౌతిక స్వాధీనత** పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన చరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రీకోర్స్ లేకుండా" పద్ధతిపై" తేది.28-01-2026న** విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

షెడ్యూలు చరాస్తి వివరములు

ఎన్‌టిఆర్ జిల్లా-520010, డివి మనోర్ రోడ్డు ప్రక్కన, రెవెన్యూ కాలనీ, వార్డు నెం.13, డి.నెం.40-3-10తో గల మెస్సర్స్ న్యూ స్నాప్ జిమ్ యొక్క జిమ్ ఎక్విప్‌మెంట్ మరియు ఇంటీరియర్స్.

రిజర్వు ధర : రూ.1,12,00,000/- ధరావత్తు : రూ.11,20,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-

ఇ-వేలం తేదీ : 28-01-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

పై ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది:16-12-2025 నుండి 27-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : **www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices**లో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : **https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com** & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: **91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com**ను సంప్రదించండి.
2) **ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే GST, స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.**

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1ఎ యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

తేది: 15-12-2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బ్యాటు.. బంతి.. బైక్‌లు

- ఈ నెల 20న టోర్నీ ప్రారంభం
- ఈఎస్ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

ఈనాడు క్రికెట్‌కు రంగం సిద్ధం

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల ఆటగాళ్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ టోర్నీ రానే వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కళాశాలల జట్లు బరిలో దిగే ఈఎస్ఎల్ క్రికెట్ కప్ 15వ సీజన్‌కు ఈ నెల 20న తెరలేవనుంది. బీసీసీఐ సీనియర్ సెలక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో ఈఎస్ఎల్ కప్‌ను ఆవిష్కరించనున్నారు. టోర్నీలో దరఖాస్తుల ప్రక్రియ పూర్తయింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచాయి. సోమవారం దరఖాస్తులకు తుది గడువు కాగా.. సుమారు 1000 జట్లు ఎంట్రీలు నమోదు చేసుకున్నాయి. మొదట తెలుగు రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం ప్రాంతీయ స్థాయి టోర్నీ జరుగుతుంది. ప్రాంతీయ విజేతలు అంతర్ రాష్ట్ర స్థాయి టోర్నీలో తలపడతాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు గ్రాండ్ ఫైనల్లో పోటీపడతాయి. విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు.. ప్రతిభావంతులకు బైక్‌లతో పాటు ఆకర్షణీయమైన బహుమతులు లభించనున్నాయి.

బ్యాటు, బంతితో అసాధారణ ప్రతిభ కనబరిచే క్రికెటర్లకు బైక్‌లు బహుమతులుగా దక్కనున్నాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'లుగా నిలిచే ఆటగాళ్లకు చెరో బైక్ లభించనుంది. ఈఎస్ఎల్ సీజన్-15ను ప్రకటించగానే అద్భుత స్పందన లభించింది. తెలుగు రాష్ట్రాల కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఈనాడు క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాయి. గత సీజన్‌లో 14వ...

వినియోగదారులకు అందుబాటులో సేవలు

గొల్లపూడి, న్యూస్‌టుడే : టాటా మోటార్స్ ఆథరైజ్డ్ డీలర్ జాస్పర్ ఇండస్ట్రీస్ నూతన కార్ల షోరూం, సర్వీస్ సెంటర్ గొల్లపూడిలో సోమవారం ప్రారంభమైంది. రవాణా శాఖ జాయింట్ కమిషనర్ ఏ.మోహన్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా టాటా మోటార్స్ సేల్స్ రీజనల్ మేనేజర్ జి.గోపీకృష్ణ మాట్లాడుతూ గొల్లపూడి పరిసర ప్రాంతాల్లోని వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా నూతన టాటా కార్ షోరూంను జాస్పర్ ఇండస్ట్రీస్ ప్రారంభించినట్లు తెలిపారు. జాస్పర్ ఎండీ బాడిగ సుమంత్ మాట్లాడుతూ ప్రారంభోత్సవం సందర్భంగా కార్లపై ఆకర్షణీయమైన ఆఫర్లు అందిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ పీవీ.సత్యనారాయణ, టాటా మోటార్స్ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, వినియోగదారులు, ఫైనాన్షియర్లు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న రవాణా శాఖ జాయింట్ కమిషనర్ మోహన్

నూతన కానిస్టేబుళ్లకు దిశానిర్దేశం

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : రాష్ట్రంలో కొత్తగా ఎంపికైన కానిస్టేబుళ్లలో ఎన్టీఆర్ జిల్లాకు కేటాయించిన వారికి పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు దిశానిర్దేశం చేశారు. వీరికి ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం నియామక పత్రాలు ఇస్తారు. ఈ నెల 22 నుంచి శిక్షణ మొదలు పెడతారు. ఈ సందర్భంగా జిల్లాకు కేటాయించిన 172 మంది పురుష కానిస్టేబుళ్లు, 70 మంది మహిళా కానిస్టేబుళ్లతో సీపీ సమావేశమయ్యారు. శిక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయాల్సిన పనులపై సూచనలు చేశారు. పోలీస్ ఉద్యోగం బాధ్యతతో కూడుకున్నదని.. ఇక నుంచి ఎక్కడకు వెళ్లినా చాలా హుందాగా వ్యవహరించాలని సూచించారు. నేడు అన్ని రంగాల్లో ప్రధానంగా పోలీస్‌శాఖలో సాంకేతిక వినియోగం పెరుగుతోందని.. శారీరక దృఢత్వంలో పాటు సాంకేతికతపై పట్టు సాధించాలని కోరారు. సైబర్ నేరాలపై పట్టు సాధించాలని సూచించారు. శిక్షణలో సాధించిన మార్కుల ఆధారంగానే పదోన్నతులు ఉంటాయని చెప్పారు. మీ వ్యవహారశైలి ఆధారంగా పోలీస్‌శాఖకు మంచి పేరు వస్తుందన్నారు. అన్నింటిలోనూ ముందుండి ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం అభ్యర్థులకు టీ షర్ట్, లోయర్ కిట్ అందించారు.

జాగ్రత్తలు వివరిస్తున్న పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు

యూఎస్ కాన్సులేట్ జనరల్‌తో భేటీ

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా యూఎస్ కాన్సులేట్ జనరల్ లారా విలియమ్స్ సోమవారం విజయవాడకు విచ్చేశారు. ఈ క్రమంలో రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ రెహానా బేగం మర్యాదపూర్వకంగా లారాను కలిశారు. పలు అంశాలపై ఇద్దరూ చర్చించారు. ప్రముఖులను కలిసిన అనంతరం లారా.. విశాఖ వెళ్లనున్నారు.

లారా విలియమ్స్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న రెహానా బేగం

నేటి నుంచి విజయకీలాద్రిపై ధనుర్మాస ఉత్సవాలు

తాడేపల్లి: సీతానగరం కొండపై విజయకీలాద్రి దివ్యక్షేత్రంలో ఈ నెల 16 నుంచి వచ్చే నెల 14వ తేదీ వరకు ధనుర్మాస ఉత్సవాలు నిర్వహించనున్నట్లు చిన జీయర్‌స్వామి సోమవారం తెలిపారు. అదే విధంగా వచ్చే నెలలో జరిగే క్షేత్రం తొమ్మిదో వార్షికోత్సవ ఆహ్వాన ప్రతులను స్వామీజీ ఆవిష్కరించారు. నిత్యం గోదా అష్టోత్తర శతనామార్చన, పాశురాల పఠనం, తీర్థ ప్రసాద గోష్ఠి, సారె సమర్పణ తదితర కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. వచ్చే నెల 14వ తేదీ గోదారంగనాథుల కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. వచ్చే ఏడాది మార్చి 6 నుంచి 8 వరకు క్షేత్రంలో 27 అడుగుల హనుమాన్ ఏకశిలా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠామహోత్సవాలు ఉంటాయన్నారు.


ఆహ్వాన ప్రతులు ఆవిష్కరిస్తున్న చిన జీయర్‌స్వామి

దళితుల సమస్యలపై బలమైన పోరాటాలు

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే : సామాజికంగా, ఆర్థికంగా దళిత వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై బలమైన పోరాటాలు అవసరం అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య అన్నారు. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సబ్ కమిటీ సమావేశాన్ని సోమవారం విజయవాడలో నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వందలాది సంవత్సరాలుగా సామాజిక అణచివేతకు, వివక్షతకు గురవుతున్న దళితవర్గాల ప్రజలు స్వాతంత్ర్యం అనంతరం తమ జీవితాలు మారతాయని ఎదురు చూశారని.. కానీ వారి ఆశ నిరాశే అయిందన్నారు. ఎన్నో పథకాలు రూపకల్పన చేశామని, సబ్ ప్లాన్ అమలు చేయడం ద్వారా వారి నివాసిత ప్రాంతాల రూపురేఖలు మారుస్తామన్న పాలకుల వాగ్దానాలు శూన్యం అని రుజువయ్యిందన్నారు. పెద్ద ఎత్తున పరిశ్రమలను ప్రైవేటీకరించడం ద్వారా రిజర్వేషన్లు దెబ్బతింటున్నాయని.. ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి చదువుకున్న యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు లేక నిరాశకు గురవుతున్నారని పేర్కొన్నారు. దళిత హక్కుల పోరాట సమితిని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని సూచించారు. స్వాతంత్ర్య ఫలాలను సమాజంలో అందరికీ సమానంగా అందేలా.. చైతన్యవంతమైన ఉద్యమాన్ని నిర్మించాలని ఉద్బోధించారు. సమితి రాష్ట్ర ఇన్‌ఛార్జి సి.హెచ్.కోటేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షుడు జె.వి.ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి బుట్టి రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఈశ్వరయ్య. వేదికపై కోటేశ్వరరావు, ప్రభాకర్ తదితరులు

తల్లీ పిల్లలను రక్షించిన ట్రాఫిక్ పోలీసులు

కృష్ణలంక, భవానీపురం, న్యూస్‌టుడే: కనకదుర్గమ్మవారధి నుంచి పిల్లలతో కృష్ణా నదిలోకి దూకి ఆత్మహత్యకు యత్నించిన తల్లి, ఇద్దరు పిల్లలను ట్రాఫిక్ పోలీసులు రక్షించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భవానీపురానికి చెందిన ప్రమీల ఆర్థిక ఇబ్బందులు కారణంగా పిల్లలతో కలిసి బలవన్మరణానికి పాల్పడదామన్న నిర్ణయానికి వచ్చింది. సోమవారం మధ్యాహ్నం సుమారు ఒంటి గంట సమయంలో పిల్లలిద్దరితో గుంటూరు నుంచి విజయవాడ వైపునకు వచ్చే వారధి 32వ పిల్లర్ వద్దకు చేరుకుంది. అదే సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ రమేష్‌కు అనుమానం వచ్చి ఆమె వద్దకు వెళ్లి విషయాన్ని తెలుసుకుని వారించాడు. వారి చిరునామా తదితర వివరాలు తెలుసుకుని 5వ ట్రాఫిక్ సీఐ బాలమురళీకృష్ణ వద్దకు వారిని తీసుకెళ్లాడు. విషయాన్ని తెలుసుకున్న సీఐ ఆమెకు కౌన్సెలింగ్ నిర్వహించి భవానీపురం పోలీసులకు అప్పగించారు.

91.9FM Vijayawada
ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008003297

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్‌సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆81422 92071

HEALTH & CARE

YOGA & MEDITATION

THE ART OF LIVING
DEEP SLEEP & Anxiety Relief Program with Senior Teacher Rajeswari Ji
19 to 21 Dec 2025
Morning Batch: 6.30 am - 9 am
Evening Batch: 6.30 pm - 9 pm
Morning Link: http://aolt.in/918742
Evening Link: http://aolt.in/918743
✆ 98490 15616 78291 31311

JOBS

Wanted Real Estate Agents for Venture Plots Sales Good Commission Contact : 97364 54545, 94324 54545.

Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, T/Callers: 12K- 18K. Vijayawada. ✆ 81216 18919, 89780 43042.

Wanted Lady Telecallers 6. Age 20 to 35 Salary 15K RAM'S Career Guidance Labbipet Vijayawada. ✆ 62813 70293.

Wanted Supervisors & Room Service Boys for Hotel Rooms. Akshaya Beemas, Vijayawada. ✆ 74169 36080.

KFC Restaurant Hiring Part-Time/ Full Time. Jobs in Enkepadu SSC Pass. Age: 18-30 yrs. Male/ Female, Salary CTC 15,740/-. ✆ 7382422874, 93902 05886.

దివ్య ఇమేజింగ్ సెంటర్ పటమట నందు పనిచేయుటకు రిసెప్షనిస్టులు మేనేజర్, టైపిస్ట్ (మెడికల్ ట్రాన్స్క్రిప్ట్) X-RAY, CTMRI టెక్నీషియన్స్ కావలెను. ✆ 9849150699, 6309102019

గుడివాడలో ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ టీం లీడర్స్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్, రిసెప్షనిస్ట్ కావలెను. సెల్: 63057 89434.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు పనిచేయుటకు ఫీల్డ్ ఆఫీసర్, సెక్యూరిటీ ఆఫీసర్, సెక్యూరిటీ సూపర్‌వైజర్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ✆ 95023 56655.

SWEET MANTRA
The Telugu House
కానూరు, M.G రోడ్, విజయవాడ.
WANTED
సూపర్‌వైజర్స్, క్యాషియర్స్
పూర్తి బయోడేటాతో 11A.M to 3 P.M పై అడ్రస్సునందు సంప్రదించండి.

KOTAK నూతన బ్యాంక్ నందు పనిచేయుటకు Rtd, VRS టీచర్స్ మరియు గృహిణులు కావలెను. Q: SSC to P.G. Age: 35 & Above. ✆ 94935 75370

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

తిరువూరు

• తిరువూరు • మైలవరం

ప్రత్యేక అలంకరణలో శివలింగం

శివాలయాల్లో విశేష పూజలు

గంపలగూడెం, తిరువూరు, ఎ.కొండూరు: తిరువూరు, గంపలగూడెం, ఎ.కొండూరు మండలాల్లోని శివాలయాల్లో సోమవారం విశేష పూజలు నిర్వహించారు. అర్చకులు శివలింగాలకు పంచామృతాభిషేకాలు, అర్చనలు, పుష్పాలతో అలంకరణ చేయగా భక్తులు దర్శించుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

21న హిందూ సమ్మేళనం

గంపలగూడెం: మండల కేంద్రం లోని సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో ఈ నెల 21న హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు సోమవారం తెలిపారు. సమ్మేళనంలో పలువురు పీఠాధిపతులు, హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు.

న్యాయవ్యవస్థ గౌరవాన్ని నిలబెట్టాలి

డైరీ, క్యాలెండర్లను న్యాయవాదులకు అందజేస్తున్న న్యాయమూర్తి శైలజ

మైలవరం, న్యూస్‌టుడే: న్యాయవ్యవస్థకు ఉన్నతమైన గౌరవం ఉందని, దానిని నిలబెట్టాల్సిన బాధ్యత న్యాయవాదులపై ఉందని స్థానిక కోర్టు న్యాయమూర్తి ఎం.శైలజ సూచించారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఏఎల్) జాతీయ కార్యదర్శి చలసాని అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీలు, క్యాలెండర్లను న్యాయస్థానంలో సోమవారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయస్థానాల గొప్పతనం, బాధ్యతల గురించి వివరించారు. కార్యక్రమంలో ఐఏఎల్ రాష్ట్ర కార్యదర్శి బుద్ధారపు వెంకట్రావు, సభ్యులు వీటీ కిశోర్, ఓర్సు శ్రీనివాసరావు, ప్రభుత్వ న్యాయవాది ఏడీ ప్రసాద్, మాజీ ఏజీపీ ఎం.ఆంజనేయులు, బార్ నాయకులు ఆర్.రమేష్, రవికుమార్, శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

కాలువలపై మూతల ఏర్పాటు

పినపాకలో కాలువలపై మూతలు ఏర్పాటు చేయకపోవడంతో వృద్ధులు అవస్థలు పడుతున్నారని 'సమస్య తీవ్రం.. స్పందించని వైనం' శీర్షికన 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన తెదేపా మండల అధ్యక్షుడు వేములకొండ వెంకటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గాలి శ్రీనివాసరావు, కార్యదర్శి నారాయణరావు, ఆర్‌డబ్ల్యూఎస్ సహాయక ఇంజినీర్ నవీన్‌కుమార్‌లు యుద్ధ ప్రతిపాదికన కాలువలపై మూతల ఏర్పాటు చేయించారు. - న్యూస్‌టుడే, జి కొండూరు

స్పందనకు వందనం

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ

జి.కొండూరు: జి.కొండూరులోని పంచాయతీ కార్మికులకు మాజీ ఏఎంసీ ఛైర్మన్ పులిపాక థామస్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో థామస్ కుమారుడు ప్రకాష్ పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు సోమవారం పంపిణీ చేశారు. ప్రకాష్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికుల కష్టాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని. . పర్యావరణాన్ని కాపాడటంలో వారు అందించే సేవలు మరువలేనివన్నారు. సర్పంచి మండల అరుణ, గ్రామానికి చెందిన తెలుగు పండితుడు డాక్టర్ పెదగమళ్ల నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ అధ్యయనం.. బహుళ ప్రయోజనం

27 రోజులపాటు మరోసారి హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ ప్రక్రియ

గంపలగూడెం, తిరువూరు, న్యూస్‌టుడే

సంక్షేమ పథకాలు అర్హులకు చేరేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి ఇంటింటి సర్వే ప్రారంభించింది. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే-2025(యూఎఫ్ఎస్) పేరుతో సోమవారం ప్రారంభించిన సర్వే వచ్చే ఏడాది జనవరి 12 వరకు కొనసాగనుంది. తిరువూరు రెవెన్యూ డివిజన్‌లో గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు గ్రామ, పట్టణాల్లో 27 రోజుల పాటు హౌసింగ్ మ్యాపింగ్ చేస్తూ ఏకీకృత కుటుంబ సర్వే చేస్తారు. కుటుంబాల సమగ్ర అధ్యయనాల సమాచారం మేరకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన కుటుంబాలకు బహుళ ప్రయోజనం చేకూరుతుంది. ఏకీకృత కుటుంబ అధ్యయనంలో సేకరించాల్సిన సమాచారానికి సంబంధించిన ప్రశ్నల జాబితాలను సచివాలయాల ఉద్యోగులకు అందించారు.

పథకాల వర్తింపునకు ఉపయుక్తంగా..

డివిజన్‌లోని గంపలగూడెం, తిరువూరు, ఎ.కొండూరు, విస్సన్నపేట, రెడ్డిగూడెం మండలాల్లో వార్డు, గ్రామ సచివాలయాల ఉద్యోగులకు ఎంపీడీవోలు సర్వేపై సోమవారం అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. మొత్తం 89 గ్రామ సచివాలయాల పరిధిలో 1,03,445 కుటుంబాల పూర్తి వివరాలు సేకరించనున్నారు. సదరు సిబ్బంది ప్రతి ఇంటికెళ్లి కుటుంబ సమాచారం ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. సర్వే ద్వారా హౌస్‌హోల్డ్ మ్యాపింగ్ సరికొత్తగా నమోదు చేస్తూ ఆ కుటుంబాల్లో చనిపోయిన, శాశ్వత మైగ్రేషన్ వ్యక్తులు పేర్లు తొలగిస్తారు. ఇది ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఆటో డ్రైవర్ సేవలో.. తదితర పథకాలు వర్తింపునకు ఉపయుక్తంగా ఉంటుంది. ప్రత్యేక యాప్ ద్వారా చరవాణిలో ఈకేవైసీ ఆధారంగా వ్యక్తిగత, కుటుంబ సమాచారం సేకరిస్తారు. ఆధార్, చరవాణి నంబరు, విద్య, ఉపాధి, ఆదాయం, ఆస్తులు, గృహ వివరాలు, సామాజిక తదితర కుటుంబ సభ్యులు వివరాలు తీసుకుంటారు. తదుపరి ప్రభుత్వం కుటుంబ ప్రయోజన పత్రాలు అందజేస్తుంది. భవిష్యత్తు సంక్షేమ సేవలు కార్డుల ఆధారంగా అమలు చేస్తారు.

గంపలగూడెంలో యూఎఫ్ఎస్‌పై సిబ్బందికి సూచనలిస్తున్న ఎంపీడీవో సరస్వతి

★ తిరువూరు రెవెన్యూ డివిజన్‌లో సమగ్ర కుటుంబ సర్వేపై మండలాల వారీగా గ్రామ, వార్డు సచివాలయాలు, సర్వే చేయాల్సిన కుటుంబాల వివరాలు ఇలా..

మండలం	సచివాలయాలు	కుటుంబాలు
ఎ.కొండూరు	14	16,678
గంపలగూడెం	21	24,726
రెడ్డిగూడెం	12	16,114
విస్సన్నపేట	15	19,697
తిరువూరు పట్టణం	10	11,353
తిరువూరు గ్రామీణం	17	14,877

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని వినతి

ఆర్డీవో మాధురికి వినతిపత్రం అందజేస్తున్న సీఆర్ఎంటీలు

గంపలగూడెం, తిరువూరు, న్యూస్‌టుడే: తిరువూరు రెవెన్యూ డివిజన్‌లో పనిచేస్తున్న సీఆర్ఎంటీలు (సీఆర్పీలు) తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్డీవో మాధురికి సోమవారం వినతిపత్రం అందజేశారు. విద్యాశాఖలో ఏళ్ల తరబడి తామంతా విధులు నిర్వహిస్తున్నామని.. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. సీఆర్పీలను విద్యాశాఖ ఉద్యోగులుగా పరిగణించి క్రమబద్ధీకరించాలని పేర్కొన్నారు. నెలకు రూ.44,570 వేతనం ఇవ్వాలని, పీఆర్సీ కూడా వర్తింపజేయాలని, టీఏ డీఏ సదుపాయం కల్పించాలని కోరారు. సీఆర్ఎంటీల సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు బీవీ రత్నం, నాయకులు అచ్చారావు, గోపాలకృష్ణ, వెంకటేశ్వరరావు, సుమన్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సందడిగా ఉపాధ్యాయుల ఆటల పోటీలు

పోటీలను ప్రారంభిస్తున్న లకిరెడ్డి హనిమిరెడ్డి

మైలవరం, న్యూస్‌టుడే: చేత బ్యాటు పట్టి ఫోర్లు కొట్టారు. బంతిని ఆపేందుకు పరిగెత్తి బొక్క బోర్లా పడ్డారు. చాలా కాలం తర్వాత ఆడుతూ నవ్వులు పూయించారు. మొత్తంగా.. నిత్యం చేత పుస్తకం, గడమయింటే స్వరంతో గంభీరంగా కనిపించే ఉపాధ్యాయులు ఆటల్లో మునిగి.. వారు చదువుకున్న రోజుల్లోకి వెళ్లిపోయారు. అలాంటి విభిన్న దృశ్యాలకు స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి క్రీడా ప్రాంగణం వేదికగా.. వాటిని పంచించిన వారు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు. లీప్ టోర్నమెంట్‌లో భాగంగా విజయవాడ డివిజన్ ఆటల పోటీలను సోమవారం స్టేడియం నిర్మాణ దాత హనిమిరెడ్డి, సర్పంచి మంజులభార్గవి తదితరులు ప్రారంభించారు. తొలి రోజు పురుషుల విభాగంలో క్రికెట్, మహిళల విభాగంలో త్రో బాల్ పోటీల్లో మూడు మ్యాచులను పూర్తి చేశారు. మంగళవారం లీగ్‌లతో పాటు, తుది పోటీలను నిర్వహించనున్నట్లు ఎంఈవోలు ఎల్.బాలు, రాజు తెలిపారు. టోర్నమెంట్‌లో డివిజన్ పరిధిలోని 8 మండలాల నుంచి ఒక్కో టీం చొప్పున పాల్గొంటున్నట్లు పీడీ రవికుమార్ తెలిపారు. దాత హనిమిరెడ్డి విరాళంతో ఆటల్లో పాల్గొన్న వారికి భోజన ఏర్పాట్లు చేశారు.

నేటి నుంచి ధనుర్మాసోత్సవాలు

ఇబ్రహీంపట్నం గ్రామీణం: వైష్ణవ ఆలయాల్లో మంగళవారం నుంచి ధనుర్మాసోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా ఆలయాల్లో తిరుప్పావై ప్రవచనాల పారాయణంతో పాటు వివిధ స్తోత్ర పారాయణాలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. వివిధ భక్త సమాజాలు ఆయా గ్రామాల్లో నగర సంకీర్తనలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకున్నాయి. 16న ప్రారంభ పూజలు, 30న స్వామివారి ఉత్తర ద్వార దర్శనం, జనవరి 11న కూడారై ఉత్సవం, 14న బోగి పండగ సందర్భంగా శ్రీరంగనాయక స్వామి సమేత గోదా అమ్మవారి కల్యాణోత్సవం.. అదే రోజున గ్రామ పుర వీధుల్లో ఉత్సవమూర్తుల ఊరేగింపు సేవ నిర్వహించనున్నట్లు ఎన్టీటీపీఎస్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ అర్చకులు సాయి స్వామి తెలిపారు.

ఉత్సాహంగా క్రీడలు

విస్సన్నపేట: రెండు రోజుల పాటు జరుగనున్న ప్రభుత్వ ఉపాధ్యాయుల డివిజన్ స్థాయి ఆటల పోటీలు నరసాపురం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సోమవారం సందడిగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా ఎంపీడీవో చేకు చిన్న రాట్నాలు హాజరై పోటీలను ప్రారంభించారు. దాత గొట్టేటి సుబ్రహ్మణ్యం (బుడ్డయ్య), నియోజకవర్గ స్పోర్ట్స్ ఇంఛార్జి రమేష్, హెచ్ఎం శోభలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంధన పరిరక్షణ అందరి బాధ్యత

అవగాహన ప్రదర్శనలో ఎన్టీటీపీఎస్ ఇంజినీర్లు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: ఇంధన పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎన్టీటీపీఎస్ ముఖ్య ఇంజినీర్ శివరామాంజనేయులు పేర్కొన్నారు. జాతీయ ఇంధన వారోత్సవాలను సోమవారం ఎన్టీటీపీఎస్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శక్తి వినియోగం తగ్గించడంతో వనరులను కాపాడుకున్న వారమవుతామని చెప్పారు. ఇంధన డిమాండ్, సరఫరాల మధ్య తీవ్ర అంతరం ఉన్న నేపథ్యంలో ఇంధన వినియోగం పొదుపుగా ఉండాలని పేర్కొన్నారు. డిసెంబరు 14 నుంచి 20 వరకు వారోత్సవాలు నిర్వహించనున్నామని తెలిపారు. అందులో భాగంగానే సంస్థ పరిసరాల్లో అవగాహన కొరకు 30 ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కేవీ నాగేశ్వరరావు, సురేష్‌బాబు ఎగ్జిక్యూటివ్ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

శిరస్త్రాణం ప్రాధాన్యంపై అవగాహన

గంపలగూడెం, తిరువూరు, న్యూస్‌టుడే: తిరువూరు పట్టణం బైపాస్ రోడ్డులో ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణం ధరించడంపై పోలీసులు అవగాహన కల్పించారు. సీఐ గిరిబాబు ఆధ్వర్యంలో 'నో హెల్మెట్ నో ఎంట్రీ' కార్యక్రమంలో భాగంగా శిరస్త్రాణం లేకుండా వాహనాలు నడుపుతున్న వారికి ప్రత్యేక కౌన్సెలింగ్ ఇచ్చారు. హెల్మెట్ ధరిస్తే కలిగే ప్రయోజనాలు, లేకుంటే ఎదురయ్యే నష్టాల గురించి వివరించారు. సరైన పత్రాలు లేని వారికి జరిమానా విధించారు.

కార్మికులను కట్టు బానిసలుగా చేసేందుకే పనిగంటల పెంపు

కొండపల్లిలో జెండా ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

మైలవరంలో..

కొండపల్లి, న్యూస్‌టుడే: పనిగంటల పెంపు కార్మికులను కట్టు బానిసలుగా చేయడమేనని సీఐటీయూ మండల కార్యదర్శి మహేష్ అన్నారు. సీఐటీయూ అఖిల భారత 18వ మహాసభల సందర్భంగా యూనియన్ దిమ్మెల వద్ద జెండా ఆవిష్కరణ కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కార్మికుల పక్షాన సీఐటీయూ ఏళ్ల తరబడి కార్మికులను నిర్వహిస్తోందన్నారు. లేబర్ కోడ్స్ రద్దుకు యూనియన్ పెద్ద ఎత్తున పోరాటాలు సాగిస్తుందని చెప్పారు. వివిధ కార్మిక యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

మైలవరం, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో నిర్వహించనున్న సీఐటీయూ అఖిలభారత మహాసభల నిర్వహణ సందర్భంగా సోమవారం మైలవరంలోని పలు ప్రాంతాల్లో ఆ సంఘం జెండాలను కార్మికులతో కలిసి జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ సుధాకర్ ఆవిష్కరించారు. మహాసభల్లో ఆయా అంశాలపై చర్చలు ఉంటాయని. విజయవంతం చేయాలని కోరారు. పలు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కుంగుతున్న రోడ్డు.. ఎన్నాళ్లీ పాట్లు

మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న నరసాపురం- చాట్రాయి ఆర్ అండ్‌బీ రహదారిపై గుంతలు పడి అధ్వానంగా మారింది. గత కొన్నాళ్లుగా మరమ్మతులకు నోచుకోక మోకాల్లోతు గోతులు పడి రోడ్డు అంచులు సైతం కుంగిపోయాయి. ఈ నేపథ్యంలో రాకపోకలకు అవస్థలు పడుతున్నామని వాహనదారులు, ప్రయాణికులు, అన్నదాతలు, పలు గ్రామాల ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, విస్సన్నపేట

నాణ్యత లోపం.. పనులు అస్తవ్యస్తం

కాచవరం పరిధిలోని జాతీయ రహదారి ఇరుపక్కల ఉన్న డ్రెయిన్లపై ఏర్పాటు చేసిన పలకలు విరిగిపోయాయి. వర్షాకాలం జాతీయ రహదారిపై కురిసిన వాన నీరుతో పాటు పరిసర గృహాల నుంచి వచ్చే మురుగు పారుదల కోసం ఎన్‌హెచ్ సంస్థ వీటిని నిర్మించింది. గ్రామస్థుల నడకకు అనువుగా వాటిపై పలకలు ఏర్పాటు చేసింది. అయితే వీటిలో నాణ్యత లోపించడంతో డ్రెయిన్లు శుభ్రం చేసి తిరిగి వేసేటప్పుడు విరిగిపోయినట్లు పారిశుద్ధ్య సిబ్బంది చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కొత్తవి ఏర్పాటు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నం గ్రామీణం

నివాళులు అర్పిస్తున్న దేవినేని ఉమా

తిరువూరు ఆర్డీవో కార్యాలయంలో..

కొండపల్లి మార్కెట్ సెంటర్‌లో..

తిరువూరు.. ఎమ్మెల్యే ఆఫీసులో..

అమరజీవికి ఘన నివాళి

న్యూస్‌టుడే బృందం: ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం అమరుడైన పొట్టిశ్రీరాములు వర్ధంతిని తిరువూరు, మైలవరం నియోజకవర్గాల్లో రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు సోమవారం నిర్వహించాయి. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహాలకు, చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

మైలవరంలో....

విస్సన్నపేట తెదేపా మండల కార్యాలయంలో..

గంపలగూడెంలో..

శిక్షణతో మెరుగైన బోధన

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ అప్పారావు

మైలవరం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు ఆధునిక విధానాలపై శిక్షణ ఇవ్వడం ద్వారా మెరుగైన బోధనకు అవకాశం ఉంటుందని లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కె.అప్పారావు పేర్కొన్నారు. కళాశాలలో ఏఐసీటీఈ సహకారంతో అటల్ స్కీం కింద ఏరోస్పేస్ విభాగ అధ్యాపకులకు వారం రోజుల శిక్షణ తరగతులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ నిట్ మెకానికల్ విభాగాధిపతి ప్రొఫెసర్ వై.రవికుమార్ పలు అంశాలను వివరించారు. విభాగాధిపతి లోవరాజు, డీన్ పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పీపీవోను కుటుంబ సభ్యుల పేరుపై జారీచేయాలి

మాట్లాడుతున్న చాంద్‌బాషా

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: గుంటుపల్లి వ్యాగన్ వర్క్‌షాపునకు చెందిన విశ్రాంత ఉద్యోగుల మరణాంతరం వారి కుటుంబ సభ్యుల పేరుపై పీపీవోను జారీచేయాలని పెన్షనర్స్ వర్క్‌షాపు డివిజన్ శాఖ అధ్యక్షులు షేక్ చాంద్ బాషా కోరారు. పెన్షన్ అదాలత్ సందర్భంగా సోమవారం గుంటుపల్లి వ్యాగన్ వర్క్‌షాపు వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో చిన్న చిన్న పొరపాట్లకు కూడా పెన్షనర్లకు పలు సమస్యలు వస్తాయన్నారు. 70 సంవత్సరాల వయస్సు పైబడిన వారు ఎప్పుడైనా రిఫరల్ ఆసుపత్రుల్లో నేరుగా అవుట్ పేషెంట్ వైద్యం చేయించుకోవడానికి రైల్వే బోర్డు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంజినీరు శ్రీనివాస్ మాట్లాడుతూ.. విశ్రాంత ఉద్యోగుల సమస్యలకు ప్రాధాన్యం ఇచ్చి వాటిని తక్షణమే పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు వివరించారు. విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షులు వీరస్వామి, కోశాధికారి శ్యాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ విభజన కోరుతూ నిరసన దీక్ష

పాతరేపూడిలో నిరసన దీక్షలో గ్రామస్థులు

ఎ.కొండూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే: ఎ.కొండూరు మండలం రేపూడి గ్రామ పంచాయతీ విభజన కోరుతూ పాతరేపూడి గ్రామస్థులు సోమవారం నిరసన దీక్ష నిర్వహించారు. ఇప్పటి వరకు రేపూడి, పాత రేపూడి ఒకే గ్రామ పంచాయతీలో ఉన్నాయి. జీవో నంబరు 97 మేరకు పాత రేపూడిలో జనాభా 2500, ఓటర్లు 1700 మంది ఉన్నారు. ఈ నేపథ్యంలో రేపూడి నుంచి పాతరేపూడిని విడగొట్టి ప్రత్యేక గ్రామ పంచాయతీగా ప్రకటించాలని నినాదాలు చేశారు. గ్రామ పంచాయతీ విభజన జరగకుండా అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు అడ్డుకుంటున్నారని నిరసన దీక్షలో పాల్గొన్న గ్రామస్థులు ఆగ్రహించారు. పాత రేపూడిలోని అన్ని సామాజిక వర్గీయులు ప్రత్యేక గ్రామ పంచాయతీని కోరుకుంటున్నట్లు తెలిపారు. పాత రేపూడిలోని పాఠశాల సమీపంలో ఎన్నెస్పీ డీసీ ఛైర్మన్ కఠారి కోటేశ్వరరావు, వార్డు సభ్యులు బి.కృష్ణకుమారి, ఎం.ప్రకాశం, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు ఎం.ఏలియాబాబు, ఊర చెరువు ఉపాధ్యక్షుడు సీహెచ్.స్వామి తదితరుల ఆధ్వర్యంలో ఆందోళన చేశారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కనుమూరు, అనుముల్లంక(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని కనుమూరు, అనుముల్లంక గ్రామాల్లో విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా మంగళవారం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు సరఫరా నిలిపేస్తామని డిస్కం ఏఈ సీహెచ్.శ్రీనివాసరావు తెలిపారు.

ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శిగా బసవయ్య

మైలవరం: ప్రముఖ ఉపాధ్యాయ సంఘం ఎస్టీయూ ఏపీ రాష్ట్ర కార్యదర్శిగా మైలవరానికి చెందిన మోదుగు బసవయ్య నియమితులయ్యారు. సోమవారం కడపలో నిర్వహించిన 79వ వార్షిక కౌన్సిల్ సమావేశంలో ఈ మేరకు ఆయన్ను నియమించారు.

పోటీ పరీక్షలపై అవగాహన

తిరువూరు, గంపలగూడెం: తిరువూరు ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో మంగళవారం ఉదయం 11 గంటలకు ఎ.కొండూరు ఎంఈవో కేశవరావు ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు అధికారిణి పద్మావతి తెలిపారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న జనార్దన్

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: మానసిక స్పష్టత, భావోద్వేగ ప్రశాంతత, శారీరక విశ్రాంతి పొందేందుకు ధ్యానం ఉపకరిస్తుందని శాంతివన్ యోగ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లంకె జనార్దన్ వివరించారు. ద్వితీయ ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా మూలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బుద్ధి కుశలత, కేంద్రీకృత శ్రద్ధ, ఏకాగ్రతతో కూడిన ఆలోచన వంటి పద్ధతులను మెరుగు పరచుకునేందుకు, ఒత్తిడిని తగ్గించడం, భావోద్వేగ సమతుల్యతను మెరుగుపరచడం, నిద్ర నాణ్యతను పెంచడంలో ధ్యానం సామర్థ్యాన్ని పరిశోధనలు నిరూపిస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమానికి వ్యాయమ ఉపాధ్యాయులు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయులు డేవిడ్ రాక్ ఫెల్లర్, పీడీ రషీద్, ఉపాధ్యాయులు ఉమాదేవి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

క్వారీ లీజుల్లో వడ్డెర్లకు భాగస్వామ్యం కల్పించాలి

తీర్మానాలను ఎండీకి అందిస్తున్న ఏపీ వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ ఈశ్వరరావు

గొల్లపూడి, న్యూస్‌టుడే: క్వారీ లీజుల్లో 15 శాతం వడ్డెర్లకు కేటాయించాలని ఏపీ వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ మల్లె ఈశ్వరరావు అన్నారు. వడ్డెర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ల సమావేశం గొల్లపూడిలోని బీసీ భవన్‌లో సోమవారం నిర్వహించారు. మల్లె ఈశ్వరరావు మాట్లాడుతూ.. వడ్డెర కాలనీల్లో నివాసం ఉండే వారికి ఇళ్ల పట్టాలు లేక ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు. వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరారు. 50 సంవత్సరాలు పైబడిన కార్మికులకు పింఛన్లు ఇవ్వాలన్నారు. నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని కోరారు. సమావేశంలో పలు అంశాలను తీర్మానించారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్, స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న చిత్రపటాల వద్ద నివాళులు అర్పించారు. బీసీ కార్పొరేషన్ ఎండీ జి.ఉమాదేవి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఈ నెల చివరి వరకు గడువు

కొండపల్లి: అదనపు విద్యుత్తు లోడు క్రమబద్ధీకరణ రాయితీకి ఈ నెల చివరి వరకూ డిస్కం సమయం ఇచ్చిందని డీఈ గురుకిశోర్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ అవకాశాన్ని ప్రతి వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మట్టి తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత

మైలవరం: మండలంలోని వెల్వడం మీదుగా అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న నాలుగు టిప్పర్లను ఆదివారం అర్ధరాత్రి స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సుధాకర్ తెలిపారు. అక్రమంగా మట్టి తరలిస్తున్నారంటూ వెల్వడానికి చెందిన స్థానికులు రాత్రి సమయంలో మట్టి టిప్పర్లను ఆపి.. తమకు సమాచారం అందించినట్లు చెప్పారు. నాలుగు టిప్పర్లను స్వాధీనం చేసుకుని విచారిస్తున్నామని.. తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మద్దులపర్వలోనూ లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ బాధితులు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: విస్సన్నపేట కేంద్రంగా లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్ సంస్థ చేసిన మోసం ఇటీవల సంచలనం రేపింది. రెడ్డిగూడెం మండలం మద్దులపర్వలోనూ కొందరు బాధితులు రూ.కోటి వరకు పెట్టుబడి పెట్టి మోసపోయినట్లు తెలుస్తోంది. వీరంతా త్వరలోనే పోలీసులను ఆశ్రయించనున్నట్లు సమాచారం. ఈ దిశగా పోలీసులు కేసు దర్యాప్తు చేసే అవకాశం ఉంది. సంస్థ సీఈవో శివాని తల్లిదండ్రుల ఊరు (పుట్టిల్లు) మద్దులపర్వ. ఆమె తండ్రితో పాటు, వారి దగ్గరి బంధువు మరోకరు ఏజెంట్లుగా రూ.కోటి వరకు డిపాజిట్లు సేకరించినట్లు సమాచారం.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఆకట్టుకున్న వేషధారణలు

వివిధ వేషధారణల్లో విద్యార్థులు, ప్రధానోపాధ్యాయుడు

మైలవరం, న్యూస్‌టుడే: సామాజిక సేవా దృక్పథంపై విద్యార్థుల్లో అవగాహన నిమిత్తం సోమవారం స్థానిక లీలావతి పాఠశాలలో నిర్వహించిన వేషధారణలు ఆకట్టుకున్నాయి. అందులో భాగంగా విద్యార్థులతో వైద్యులు, పోలీసులు, లాయర్లు, నర్సులు, రైతుల వేషధారణలు వేయించారు. వారితో పాటు ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ రైతు వేషం వేశారు. వివిధ వృత్తుల పట్ల విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకే కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు.

తప్పిన ప్రమాదం

విస్సన్నపేట: నూజివీడు నుంచి చింతలపూడికి వస్తున్న నూజివీడు డిపోకు చెందిన పల్లెవెలుగు బస్సు వెంకటాద్రిపురం వద్ద కమాన్ కట్టలు తెగి పక్కకు ఒరిగింది. దీంతో బస్సులోని ప్రయాణికులు భయంతో కేకలు పెట్టారు. డ్రైవర్ సమయ స్ఫూర్తితో చాకచక్యంగా రోడ్డు పక్కన నిలపడంతో ప్రమాదం తప్పింది.

(c) eenadu

విజయవాడ తూర్పు

లబ్ధిదారులతో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

పీపీపీ విధానంతో నష్టం జరగదు

పటమట, న్యూస్‌టుడే: పీపీపీ విధానంలో వైద్య కళాశాలలు నిర్వహించినప్పటికీ పేదలకు అందించే వైద్య సేవలు, విద్యార్థుల సీట్ల కేటాయింపు విషయంలో లోటు జరగదని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసమే వైకాపా నాయకులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ విధానాన్ని కేంద్ర ప్రభుత్వ కమిటీ కూడా సమర్థించిందని గుర్తుచేశారు. పటమట అశోక్ నగర్‌లోని నియోజకవర్గ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.11లక్షల చెక్కులను ఎమ్మెల్యే సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. నాయకులు మేదరమెట్ల నారాయణ, యలమంచిలి రవీంద్ర, గద్దె రమేశ్, గల్లా రవి, సింగంశెట్టి రమేశ్, గోగుల ఏసు, గోపి, కట్టెంపూడి శేషుబాబు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80085 74652

స్పందనకు వందనం

★ 3వ డివిజన్ కరెన్సీనగర్ గుత్తికొండ ధనుంజయ వీధిలో దోమలు ఎక్కువగా ఉన్నాయని స్థానిక నివాసి బాలాజీ 'మేమున్నాం... మీకు తోడు'గా ద్వారా మలేరియా అధికారి హెచ్.శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందిని పంపించి ఫాగింగ్ చేయించారు.
★ నాలుగో డివిజన్ వెటర్నరీ కాలనీ ప్రధాన రోడ్డులో భూగర్భ డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ పొంగుతున్నాయని స్థానిక నివాసి అజయ్ కుమార్ ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందిని పంపించి యంత్ర సాయంతో పూడిక తీయించారు. ★ 10వ డివిజన్ పటమట పంట కాలువ రోడ్డులో 10-43/124 విద్యుత్తు స్తంభానికున్న దీపం వెలగట్లేదని స్థానిక నివాసి ఆనంద్ మోహన్ ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందిని పంపించి కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. **- న్యూస్‌టుడే, కరెన్సీనగర్**

అమరజీవి త్యాగం అజరామరం

పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అదనపు కమిషనర్, ఉద్యోగులు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణత్యాగం అజరామరమని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, అకౌంట్స్ అధికారి బి.సత్యనారాయణమూర్తిలు అన్నారు. సోమవారం కమిషనర్ ప్రధాన కార్యాలయంలో ఆయన వర్ధంతి నిర్వహించారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ పొట్టి శ్రీరాముల త్యాగాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. చీఫ్ ఇంజినీర్ ఇన్‌ఛార్జి పి.సత్యకుమారి, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

భూగర్భ జలాల పెంపునకు యత్నం

ఇంకుడుగుంతల నిర్మాణానికి రూ.1.47 కోట్లు ● 54 ప్రాంతాల్లో ఏర్పాటుకు సన్నాహాలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

మూడు నియోజకవర్గాల్లో సాంకేతిక పద్ధతిలో ఇంకుడుగుంతలు(రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్) నిర్మించేందుకు నగరపాలక సంస్థ సిద్ధమయింది. ఇందుకు రూ.1.47 కోట్లు వ్యయం అవుతుందని అంచనా వేశారు. అన్ని డివిజన్లకు ఉపయుక్తమయ్యేలా వాటిని అనుసంధానిస్తూ ప్రాథమికంగా 54 ప్రాంతాల్లో నిర్మించనున్నారు. ఇందుకు సంబంధించిన అంచనా వ్యయానికి ఇప్పటికే ఆమోదం తెలిపారు.

గడచిన కొంతకాలంగా నగరంలో భూగర్భ జలాలు క్రమంగా తగ్గిపోతున్నాయి. వేసవిలో చాలా ప్రాంతాల్లో తాగునీటి కొరత ఏర్పడుతోంది. అత్యధికులు కేవలం మోటార్ల సాయంతో ట్యాంకర్లను నింపుకోవాల్సి వస్తోంది. కృష్ణా నది వెంట స్వల్ప ప్రాంతాలు మినహా, అత్యధిక ప్రాంతాల్లో చేతి బోర్లు, బోరుబావులు వేసినా నీరు సక్రమంగా రావడం లేదు. పలుచోట్ల 80-150 అడుగుల లోతున బోర్లు వేసినా సరిగా నీరు పడడంలేదు. వేసవిలో బోర్లు డీఫంక్ అవుతున్నాయి. నీరు ఇంకిపోతోంది. ఈ స్థితిలో చాలాచోట్ల 280 అడుగుల లోతున బోర్లు వేయందే నీరు పడడంలేదు.

కార్పొరేషన్ ప్రాంగణంలో ఇలా..

మూడు నియోజకవర్గాల్లో ఇలా..

● తూర్పులో 18 ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు నిర్మించేందుకు ఈ ఏడాది అక్టోబరులో నిర్ణయం చారు. అందుకు రూ.49.50 లక్షలు వ్యయం అవుతుందని అంచనా వేసి నిధులు కేటాయించారు.
● ప్రస్తుతం పశ్చిమ, మధ్యలో పలు డివిజన్లలో 36 ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ● పశ్చిమంలో 18 ఇంకుడు గుంతలు నిర్మించేందుకు రూ.49.50 లక్షలు, మధ్యలోని 18 ప్రాంతాల్లో వీటి నిర్మాణానికి రూ.48.70 లక్షల వ్యయం అవుతుందని అంచనా వేశారు. వీటన్నింటినీ నూతన సాంకేతిక విధానంలో నిర్మించి వర్షపు నీటిని ఎక్కువగా భూమిలోకి ఇంకించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

అడుగంటిపోకుండా ప్రత్యేక దృష్టి

నగరంలో బహుళ అంతస్తుల సంస్కృతి పెరిగింది. ఒక్కో బహుళ అంతస్తు భవనంలో 10-100 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. గేటెడ్ కమ్యూనిటీల్లో వందల సంఖ్యలో కుటుంబాలు ఉంటున్నాయి. నగరంలో సుమారు 10 గేటెడ్ కమ్యూనిటీలు, 3,600 బహుళ అంతస్తులు, 5వేల గ్రూప్‌హౌస్‌లు ఉన్నాయి. అలాగే నగరంలో 100 ప్రైవేటు వాటర్ ప్లాంట్లు ఉండగా.. వీటిల్లో అనుమతిలేని ప్లాంట్లే ఎక్కువ ఉన్నాయి. వీటి ద్వారా నిత్యం దాదాపుగా 5-7 మిలియన్ గ్యాలన్ల(ఎంజీడీ) భూగర్భ నీటిని తోడేస్తున్నారు. ఫలితంగా అత్యధిక ప్రాంతాల్లో భూగర్భ జలాలు చాలావరకు అడుగంటిపోతున్నాయి. ఈ స్థితిలోనే కనీసంగా వర్షాకాలంలో నీరు వృథా కాకుండా ఒడిసిపట్టి భూగర్భ జలాలను కొంత పెంచి నీటి సమస్యను నిలువరించాలని కార్పొరేషన్ భావిస్తోంది.

కార్యకర్తలకు అండగా తెదేపా ప్రభుత్వం

కృష్ణలంక, న్యూస్‌టుడే: తెదేపా అభివృద్ధికి, పటిష్ఠతకు కృషి చేసిన ప్రతి కార్యకర్తకు, వారి కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. 18వ డివిజన్‌కు చెందిన పార్టీ కార్యకర్తలు గురుమూర్తి సోమవారం, గట్ల సుబ్బారెడ్డి ఇటీవల మృతిచెందారు. ఎమ్మెల్యే వారి నివాసాలకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఒక్కో కుటుంబానికి రూ.10 వేలు చొప్పున ఆర్థిక సాయం చేశారు. మైలమూరి పీరుబాబు, రాయి రంగయ్య, వేముల దుర్గారావు, దేవళ్ల శ్రీను, గోగుల ఏసు, అమీనా తదితరులు పాల్గొన్నారు.

పింఛను అదాలత్‌తో సత్వర పరిష్కారం

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: పింఛను అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం లభిస్తుందని సీనియర్ డీఎఫ్ ప్రేమ్‌కుమార్ లకావత్ అన్నారు. రైల్వే ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన అదాలత్‌లో ఆయన మాట్లాడారు. పింఛనర్లు, ఫ్యామిలీ పింఛనర్లకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. పింఛనర్లు డిజిటల్ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఇందులో మొత్తం 59 కేసులను పరిశీలించి అక్కడికక్కడే పరిష్కరించారు. సీనియర్ డీఎఫ్ఎం పి.వి.రామిరెడ్డి, డీపీవో జి.కల్పన, ఏసీఎంఎస్ డి.సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.

పీబీ సిద్ధార్థలో సాంకేతిక, సాంస్కృతిక పోటీలు

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న రాజేశ్, రమేశ్, బాబూరావు, రవికిరణ్, విద్యార్థులు

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: పీబీ సిద్ధార్థ కళాశాల స్టూడెంట్స్ అసోసియేషన్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన బ్లిట్జ్ క్రీగ్-2026 పేరుతో ఒక రోజు రాష్ట్ర స్థాయి అంతర్ కళాశాలల సాంకేతిక, సాంస్కృతిక పోటీలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ మేకా రమేశ్, డైరెక్టర్ వేమూరి బాబూరావు, డీన్ ఆచార్య రాజేశ్ సి. జంపాల తెలిపారు. ఈ మేరకు కార్యక్రమ గోడ ప్రతులను కళాశాల సెమినార్ హాలులో సోమవారం ఆవిష్కరించారు. సమన్వయకర్త, కంప్యూటర్ సైన్స్ ఉప విభాగాధిపతి కోనేరు సుధీర్ మాట్లాడుతూ సాంకేతిక పత్ర సమర్పణ, పోస్టర్ ప్రజెంటేషన్, కంప్యూటర్ క్విజ్, కోడింగ్ అండ్ డీకోడింగ్, టెక్నికల్ రిడిల్స్, ట్రెజర్‌హంట్, స్పాట్ ఫొటోగ్రఫీ, మిస్టర్ అండ్ మిస్ బ్లిట్జ్ క్రీగ్ వంటి తొమ్మిది అంశాల్లో పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి టీఎస్ రవికిరణ్, ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ అధికారి కాపూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

యోగా క్రీడాకారుడికి అవార్డు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(ఎఫ్‌టీపీసీ) ఆధ్వర్యంలో తాడేపల్లిలోని విజయవాడ క్లబ్‌లో ఆదివారం జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో అంతర్జాతీయ యోగా క్రీడాకారుడు దేవరాజుగట్టు ధీరజ్ శ్రీకృష్ణకు 'స్టేట్ ఎక్స్‌లెన్సీ అవార్డు' బహూకరించారు. పలు రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారిని ఎఫ్‌టీపీసీ ఇండియా-2025 అవార్డులకు ఎంపిక చేసింది. ముఖ్య అతిథులుగా ఈగల్ ఐజీ ఆకే రవికృష్ణ, ఎస్పీ కూచిపూడి నగేష్‌బాబు, భాజపా రాష్ట్ర మీడియా ఇన్‌ఛార్జి పాతూరి నాగభూషణం, తెదేపా నాయకుడు గొట్టిపాటి రామకృష్ణ ప్రసాద్, ఎఫ్‌టీపీసీ ఇండియా అధ్యక్షుడు చైతన్య జంగా, కార్యదర్శి పీవీఎస్ వర్మ తదితరులు పాల్గొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో యోగాలో రాణించిన అతడికి ఈ గౌరవం దక్కిందని తండ్రి నాగరాజు తెలిపారు.



ధీరజ్‌తో నాగభూషణం, తండ్రి నాగరాజు

21న విశిష్ట సేవా మహోత్సవం

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: ఎంపీ కేశినేని శివనాథ్ నేతృత్వంలో ఈ నెల 21న విశిష్ట సేవా మహోత్సవాన్ని నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్లు ఛాంబర్ ఆఫ్ రియల్టర్స్ అండ్ బిల్డర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు అత్తలూరి నాగమల్లేశ్వరరావు, అధ్యక్షుడు సారేపల్లి శరత్‌లు తెలిపారు. గురునానక్ కాలనీలోని ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు గతేడాది ఉగాది రోజున ప్రారంభించిన పీ-4లో భాగంగా పదమంది మార్గదర్శకుల ద్వారా వెయ్యి మంది బంగారు కుటుంబాలకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ మార్గదర్శకులను విశిష్ట అవార్డులతో సత్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు రాష్ట్ర మంత్రులతో పాటు సినీనటుడు సుమన్, యాంకర్ సుమ హాజరవుతారని తెలిపారు. అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ విశ్వనాథ్, త్రిశూల్ బసవేశ్వరరావు, రేఖారాణి, కుమారి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శరత్, పక్కన నాగమల్లేశ్వరరావు

మురుగు పారదు.. సమస్య తీరదు

రెండో డివిజన్ మాచవరం కార్మికనగర్ క్వారీలో నిలిచిన మురుగునీరు రంగుమారి నిలయంగా మారింది. రాత్రి సమయంలో దోమలు విజృంభిస్తూ కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. మలేరియా, పారిశుద్ధ్య అధికారులు దృష్టి పెట్టి ఈ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కరెన్సీనగర్

అక్రమ నిర్మాణాలపై కొరడా

ఎలాంటి అనుమతుల్లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న ఓ భవనాన్ని పట్టణ ప్రణాళికాధికారుల ఆదేశాల మేరకు సిబ్బంది సోమవారం కూల్చేశారు. బందరు రోడ్డులోని నేతాజీ వంతెన సమీపంలో భవన యజమాని ఒకరు అక్రమంగా నిర్మాణాన్ని చేపట్టారు. గుర్తించిన అధికారులు సిబ్బందిని పంపి పిల్లర్లను తొలగించారు. నగర ప్రణాళిక ప్రధానాధికారి సంజయ్ రత్నకుమార్ మాట్లాడుతూ నగరంలో ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే గుర్తించి తొలగిస్తామని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇప్పటికే నిర్మించిన అక్రమ కట్టడాలను సంబంధిత యజమానులు బీపీఎస్ ద్వారా క్రమబద్ధీకరించుకోవాలని సూచించారు. **- న్యూస్‌టుడే, విజయవాడ నగరపాలక సంస్థ**

పొంచి ఉన్న ప్రమాదం

మూడో డివిజన్ గుణదలలోని మైత్రేయినగర్ కొండ ప్రాంతంలో విద్యుత్ తీగలకు పచ్చని పొదలు అల్లుకొని ప్రమాదకరంగా మారింది. గాలులకు తీగలు ఊగుతూ నేలపై పడటంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. సంబంధిత విద్యుత్ శాఖాధికారులు స్పందించి తీగలకు తగులుతున్న కొమ్మలను తొలగించాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కరెన్సీనగర్**

'విజయంత'లో క్యాడెట్ల ప్రతిభ

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: పీబీ సిద్ధార్థ కళాశాల ఎన్‌సీసీ విభాగం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన విజయంత-4 ఆంధ్రా ఫెస్ట్‌లో నలంద డిగ్రీ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారని ప్రిన్సిపల్ ఎం.అనూరాధ తెలిపారు. త్రో బాల్, పాటలు, చర్చా, పోస్టర్ ప్రజెంటేషన్, క్విజ్ విభాగాల్లో ప్రథమ, ఫ్లాగ్ ఏరియా, డ్రిల్, నృత్యం, టగ్ ఆఫ్ వార్‌లో ద్వితీయ, పరుగు పందెం పోటీల్లో తృతీయ బహుమతులు సాధించారని అన్నారు. క్యాడెట్లను సోమవారం నలంద విద్యాసంస్థల ఛైర్మన్ ఎ.విజయబాబు, ప్రిన్సిపల్ అభినందించారు.

'వైద్య కళాశాలల ప్రైవేటీకరణ వద్దు'

ప్రదర్శనలో అవినాష్, వైకాపా నాయకులు

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైకాపా నాయకులు సోమవారం నగరంలో చుట్టుగుంట సెంటర్ నుంచి శిఖామణి కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. కోటి సంతకాల సేకరణలో భాగంగా ప్రజల నుంచి సేకరించిన పత్రాలనునాయకులు పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాశ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజల నుంచి 4 లక్షలకు పైగా సంతకాలను సేకరించామని తెలిపారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారని, ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనివాస్, నల్లగట్ల స్వామిదాస్, మొండితోక జగన్‌మోహన్‌రావు, నాయకులు తన్నీరు నాగేశ్వరరావు, కడియాల బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని ఉద్యోగి దుర్మరణం

పటమట, న్యూస్‌టుడే: లారీ ఢీకొనడంతో ఓ ప్రైవేటు ఉద్యోగి మృతి చెందిన ఘటన పటమట పోలీస్ స్టేషన్ పరిధిలోని మహానాడు జంక్షన్ సమీపంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కానూరుకు చెందిన పరిటాల కృష్ణారావు(55).. వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలల్లో అసిస్టెంట్ లైబ్రేరియన్‌గా విధులు నిర్వహిస్తుంటారు. ఆదివారం ఉదయం పనులు నిమిత్తం బయటకు వెళ్లిన కృష్ణారావు.. పనులు ముగించుకుని ఇంటికి వెళ్లే క్రమంలో లారీ ఢీకొట్టడంతో తలకు పెద్ద గాయమైంది. స్థానికులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు. కృష్ణారావుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

కాలువలో పడి కూలీ మృతి

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: అదుపుతప్పి కాలువలో పడిపోయి కూలీ మృతి చెందాడు. బాలభాస్కర్ నగర్‌కు చెందిన తుమ్మలకృష్ణ(50) వివిధ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. ఆదివారం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. సోమవారం ఉదయం బోయపాటి మాధవరావు వీధిలోని డ్రెయిన్‌లో పడి మృతి చెంది ఉన్నాడు. అదుపుతప్పి ఆదివారం రాత్రి సమయంలో డ్రెయిన్‌లో పడిపోయి ఉంటాడని, ఆ సమయంలో ఎవ్వరూ లేకపోవడంవల్ల ఈ ఘటన జరిగిందని స్థానికులు భావిస్తున్నారు.

350 మెట్రిక్ టన్నుల వ్యర్థాల తరలింపు

ఘాట్ శుభ్రత పనులు పరిశీలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

కృష్ణవేణి ఘాట్ వద్ద భవానీల రద్దీ

కేశఖండనశాలలో నాయీ బ్రాహ్మణులకు లడ్డూ ప్రసాదం పంపిణీ

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: భవానీ భక్తులు వదిలిన 80 మెట్రిక్ టన్నుల వస్త్రాలను సేకరించి తరలించినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. దీక్షల విరమణ చివరి రోజు సోమవారం నగరంలోని వినాయక గుడి, కెనాల్ రోడ్డు, మోడల్ గెస్ట్‌హౌస్, రథం సెంటర్ ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఆయన మాట్లాడుతూ స్నానఘాట్లలో భక్తులు వదిలిన 350 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు సేకరించి తరలించామని అన్నారు. 68 పాయింట్ల ద్వారా క్యూలైన్లలో వెళ్లే భక్తులకు 22 లక్షల తాగునీటి బాటిళ్లు, 8 లక్షల వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. 28 ప్రాంతాల్లో తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేశామన్నారు. 8 ప్రాంతాల్లో పాదరక్షల స్టాండ్లు ఏర్పాటు చేశారు. 1690 మంది పారిశుద్ధ్య కార్మికులు మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహించారని తెలిపారు. 250 మెట్రిక్ టన్నుల బ్లీచింగ్ ఉపయోగించామన్నారు. కమాండ్ కంట్రోల్‌రూం ద్వారా ఏర్పాట్లు పూర్తి స్థాయిలో తమ అధికారులు పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించారు.

కృష్ణలంక, న్యూస్‌టుడే: భవానీ దీక్షల విరమణోత్సవ చివరి రోజైన సోమవారం భక్తుల రద్దీ కొనసాగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భవానీలు రాజీవ్‌గాంధీపార్క్ మీదుగా నడుచుకుంటూ వచ్చి గిరిప్రదక్షిణానికి వెళ్లారు. అమ్మవారికి ఇరుముడులు సమర్పించి కేశఖండనశాలలో మొక్కులు చెల్లించుకున్నారు. కేశఖండనశాలలో విధులు నిర్వహించడానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 500 మంది నాయీ బ్రాహ్మణులకు అధికారులు ఉచితంగా లడ్డూ ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

వీఎంసీ సిబ్బంది సేవలు భేష్

కృష్ణలంక, న్యూస్‌టుడే: భవానీ దీక్షల విరమణ ఏర్పాట్లు చివరి రోజైన సోమవారం భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వినాయకుడి గుడి, కెనాల్ రోడ్, మోడల్ గెస్ట్‌హౌస్, వాటర్ పాయింట్లు, మరుగుదొడ్లు, కేశఖండనశాల, హోల్డింగ్ ఏరియా ప్రాంతాల్లో వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ జి.లక్ష్మీశ ఆదేశాల మేరకు నిర్వహించిన దీక్షా విరమణ ఏర్పాట్లు విజయవంతం చేసినందుకు వీఎంసీ సిబ్బందిని కమిషనర్ అభినందించారు. గిరిప్రదక్షిణ మార్గంలో 200మంది సిబ్బందికి విధులు కేటాయించామని తెలిపారు. ★ వాహన డిపో సిబ్బంది, 300 మంది ఇంజినీరింగ్ అధికారుల సమన్వయంతో లక్షల సంఖ్యలో మంచినీటి బాటిళ్లు, 8లక్షల వాటర్ ప్యాకెట్లు అంతరాయం లేకుండా భక్తులకు పంపిణీ చేశారు. 350 మంది ఎస్టేట్ విభాగ సిబ్బంది విధుల్లో పాల్గొన్నారు.

సీఐటీయూ మహాసభల విజయవంతానికి పిలుపు

నినాదాలు చేస్తున్న నాయకులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: రెడ్ ఫ్లాగ్‌డే సందర్భంగా సీఐటీయూ పతాకాన్ని గుణదలలో తూర్పు నగర కమిటీ ఉపాధ్యక్షుడు కె.రాజేశ్ ఆవిష్కరించారు. ప్రధాన కార్యదర్శి వీబీ రాజు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పట్టణ, మండల కేంద్రాల్లో కార్మిక ప్రదేశాల వద్ద యూనియన్ జెండాలను ఆవిష్కరించాలని కోరారు. ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకు నిర్వహించే సీఐటీయూ ఆల్ ఇండియా 18వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

జాతీయ తైక్వాండోలో జిల్లా క్రీడాకారుల సత్తా

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు జరిగిన 14వ జాతీయ సీనియర్ పూంసే ఛాంపియన్‌షిప్‌లో ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన క్రీడాకారులు సత్తాచాటి కాంస్య పతకం కైవసం చేసుకున్నారని జిల్లా తైక్వాండో సంఘం అధ్యక్షుడు తారక్ దుర్గాశంకర్ తెలిపారు. రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించిన బీఎస్ఎన్ మూర్తి, ఎస్పీ మహబూబ్ బాషా, ఎల్.శివభాస్కర్‌లు గ్రూపు పూంసేలో తృతీయ స్థానం సాధించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన క్రీడాకారులను రాష్ట్ర తైక్వాండో సంఘం కోశాధికారి కె.సతీష్, కార్యవర్గ సభ్యులు భగత్, పోతురాజు అభినందించారు.

విజేతలను అభినందిస్తున్న సంఘ ప్రతినిధులు

మాస్టర్ అథ్లెట్‌కు అభినందన

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ అథ్లెటిక్స్ కోచ్ పి.నాగేశ్వరరావు రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో తలపడి పలు పతకాలు సాధించాడని స్కూల్ ప్రిన్సిపల్ మేడా సీతారామయ్య తెలిపారు. బాపట్లలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఈ నెల 13, 14వ తేదీల్లో జరిగిన 7వ రాష్ట్ర స్థాయి పోటీల్లో పి.నాగేశ్వరరావు 70+ కేటగిరీలో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి పోల్‌వాల్ట్, హ్యామర్ త్రో, ట్రిపుల్ జంప్, 4×100మీ.ల రిలేలో పసిడి పతకాలు కైవసం చేసుకున్నాడని పేర్కొన్నారు. సోమవారం స్కూల్‌లో పతకాలు సాధించిన మాస్టర్ అథ్లెట్ నాగేశ్వరరావును స్కూల్ వైస్ ప్రిన్సిపల్ రోజ్ మేరీ, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

ఏషియన్ పతక విజేతలకు అభినందన

పవర్ లిఫ్టర్ చంద్రికతో శాప్ ఎండీ భరణి

పారా స్విమ్మర్ భవానీ కార్తీక్‌ను సత్కరిస్తున్న రవినాయుడు, కోటేశ్వరరావు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: తుర్కియేలోని ఇస్తాంబుల్‌లో ఈ నెల ఒకటి నుంచి 10వ తేదీ వరకు నిర్వహించిన ఏషియన్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో బొల్లినేని చంద్రిక ఓవరాల్ కాంస్య పతకం సాధించగా.. దుబాయ్‌లో ఈ నెల 7 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించిన ఏషియన్ యూత్ పారా స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్‌లో బీఆర్‌వీవీ భవానీ కార్తీక్ మూడు పసిడి, మూడు రజత పతకాలు కైవసం చేసుకున్నారు. వీరు సోమవారం స్థానిక ఐజీఎంసీ స్టేడియంలోని శాప్ కార్యాలయంలో ఛైర్మన్ రవినాయుడు, ఎండీ భరణిలను మర్యాదపూర్వకంగా కలిశారు. వీరిని సత్కరించి భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. గ్రంథాలయ కార్పొరేషన్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, పారా అసోసియేషన్ సభ్యులు, పవర్ లిఫ్టింగ్ కోచ్ నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో విజయం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక శ్రీదుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న అబ్దుల్ ఆమిన సుహాన.. జాతీయ స్థాయి కుంగ్-ఫూ పోటీల్లో ప్రతిభ చూపి పసిడి పతకం కైవసం చేసుకుందని కళాశాల ప్రిన్సిపల్ ఎస్.పద్మజ తెలిపారు. ఈ నెల 13వ తేదీన చిలకలూరిపేటలో నిర్వహించిన పోటీల్లో ఆమె ప్రథమ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. సోమవారం కళాశాలలో విజేతను అధ్యాపకులు, విద్యార్థినులు అభినందించారు.

పట్టు స్పర్శ
చేనేత వస్త్రాల గొప్పతనం!
100% చేనేత ఉత్పత్తులతో
ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో వారి
వెడ్డింగ్, క్రిస్మస్ & సంక్రాంతి పండుగల సందర్భంగా
అతిపెద్ద & అత్యంత విశ్వసనీయ ప్రదర్శన అమ్మకం
LAST 2 DAYS ONLY!
తేది: 12 నుంచి 17 డిసెంబర్ 2025 (6 రోజులు మాత్రమే) ఉ. 10.30 నుంచి రా. 8.00 వరకు

వేదిక: ఎ కన్వెన్షన్ సెంటర్ బెంజ్ సర్కిల్ విజయవాడ
బనారసి ప్రత్యేక సేకరణ | పశ్చిమ బెంగాల్ బోటిక్ వస్త్రాలు | టస్సార్ కాంత & ప్రింటెడ్ | చందేరి | మహేశ్వర్ | కోటా రాజకోట్ పటోలా | పోచంపల్లి ఇక్కత్ | బెంగళూరు ప్యూర్ క్రేప్ సిల్క్స్ | బీహార్ & జార్ఖండ్ టస్సార్ వస్త్రాల మెటీరియల్స్ | గద్వాల్ | కలంకారి | కాంచీపురం | పైఠాని చీరలు | వెంకటగిరి | ఉప్పాడ | జమ్దాని చేనేత కాటన్ చీరలు మెటీరియల్స్ | బెడ్ షీట్స్ | ఆభరణాలు
సంప్రదించండి: 95735 53337 లేదా 9000346337 Info@indiansilkgallery.com

అశ్రుతాంజలి

మరణం: 15-12-2025
శ్రీమతి సంబంగి రంగమ్మ గారు
ది: 15-12-2025 సోమవారం నాడు స్వర్గస్తులైనారని తెలియచేయుటకు చింతిస్తున్నాము. శోకతప్త హృదయాలతో..
భర్త: సంబంగి లక్ష్మణరావు మరియు కుటుంబ సభ్యులు
శ్రీనివాస్ శ్రీ కాళేశ్వరి లైట్ సర్వీస్, విజయవాడ
అంతిమయాత్ర: ది: 17-12-2025 బుధవారం ఉ. 8 గంటలకు విజయవాడ పటమటలంక మసీదు వీధిలోని మా స్వగృహము నుండి బయలుదేరును.
సెల్: 98668 89533, 99666 77599

(c) eenadu

నందిగామ
• నందిగామ • జగ్గయ్యపేట

వైద్యుల పోస్టుల భర్తీకి చర్యలు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే : పట్టణంలోని సీహెచ్‌సీలో స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఇందులో పలు అభివృద్ధి పనుల గురించి చర్చించారు. ఆసుపత్రికి కావాల్సిన వైద్య పరికరాలు సమకూర్చే అంశంపై కమిటీ సభ్యులతో చర్చించి, అవసరమైతే సీఎస్ఆర్ నిధుల కింద డొనేషన్లు సమీకరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులు భర్తీ అయ్యే విధంగా చూస్తామన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఎలమంచిలి వెంకటలక్ష్మి, పద్మనాభుని కుటుంబరావు, గుడిసె నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయడమే లక్ష్యం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతుల నుంచి ధాన్యం సేకరణ ప్రక్రియను స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య సోమవారం పరిశీలించారు. ఏఎంసీ ఛైర్మన్ మల్లెల సీతమ్మ, వైస్ ఛైర్మన్ అడుసుమల్లి ప్రభాకర్, రైతులతో కలిసి మార్కెట్ యార్డులోని ఏర్పాట్లను సమీక్షించారు. ఛైర్మన్‌గా సీతమ్మ, వైస్ ఛైర్మన్‌గా ప్రభాకర్ పదవి బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో వారికి శుభాకాంక్షలు తెలిపారు. తాతయ్య మాట్లాడుతూ రైతుల కష్టాన్ని ప్రభుత్వం ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుందని చెప్పారు. అన్నదాతలు పండించిన పంటను మద్దతు ధరతో కొనుగోలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

★ జుజ్జూరు గాంధీబొమ్మ సెంటర్ సమీపంలోని డ్రెయిన్‌లో మురుగు పేరుకోవడంతో దుర్గంధం వస్తోందని స్థానికుడు నాగరాజు 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా కార్యదర్శి షేక్ మీర్జా వలికి ఫిర్యాదు చేయగా.. ఆయన స్పందించి పారిశుద్ధ్య కార్మికులను పంపి వ్యర్థాలను తొలగించి మురుగు పారేలా చేశారు. స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, వీరులపాడు**

ఇంటర్ విద్యార్థులకు ప్రీపబ్లిక్ పరీక్షలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో(హైస్కూల్ ప్లస్) సోమవారం ఇంటర్ విద్యార్థులకు ప్రీ పబ్లిక్-1 పరీక్షలు ప్రారంభించారు. తొలి రోజు 100 మార్కులకు తెలుగు సబ్జెక్టు పరీక్షలు రాశారు.

రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

రుణ మంజూరు పత్రం అందజేస్తున్న రఘురాం, తాతయ్య, సాంబశివరావు తదితరులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాం అన్నారు. సోమవారం మండలంలోని కొణతమాత్మకూరు సొసైటీలో రైతులకు రూ.1.40 కోట్ల రైతునేస్తం, ఎల్‌టీ రుణాల మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ సొసైటీల ద్వారా తీసుకున్న రుణాలు వ్యవసాయాభివృద్ధికి దోహదపడతాయని అన్నారు. తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించి సహకార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని కోరారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ రైతులకు తక్కువ వడ్డీతో రుణాలు మంజూరుకు ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకువచ్చిందని చెప్పారు. విజయవాడ దుర్గ మల్లేశ్వరస్వామి దేవాలయ కమిటీ సభ్యురాలు మన్నె కళావతి, సొసైటీ అధ్యక్షుడు చెరుకూరు సాంబశివరావు, తెదేపా నాయకులు జవ్వాజి భాస్కరరావు, మేడా రాధాకృష్ణ, కేశగాని వెంకన్న, తోట నాగమల్లేశ్వరరావు, హైమారావు, గింజుపల్లి శ్రీనివాసరావు, వేజెండ్ల రవీంద్రబాబు, కోవెలమూడి వెంకటేశ్వరరావు, మాళేశ్వరరావు, అబ్బూరి వెంకటేశ్వరరావు, ప్రసాద్, జంగాల శ్రీను, వినయ్, సొసైటీ సభ్యులు దగ్గుపాటి నిర్మల, కాంబోజి కొండ, కార్యదర్శి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అమ్మిన వెంటనే పైకం.. అన్నదాతల హర్షం

కంచికచర్ల, న్యూస్‌టుడే

తేమ శాతం పరీక్షిస్తున్న టెక్నికల్ అసిస్టెంట్

గత వైకాపా ప్రభుత్వంలో అమ్మిన ధాన్యానికి డబ్బులు ఎప్పుడొస్తాయో తెలియక పరిస్థితి ఉండేది. కూటమి ప్రభుత్వ వచ్చిన తరువాత ఆ సమస్యలు తొలగాయి.

నాటి బకాయిలను కూటమి ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సి వచ్చింది. తాజాగా ధాన్యం అమ్మిన రైతులకు 24 గంటల్లోపు డబ్బులు వారి ఖాతాలకు జమ అవుతుండడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అధిక వర్షాల కారణంగా ధాన్యంలో తేమ శాతం ఎక్కువ ఉండడంతో కొన్నిచోట్ల ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ అన్నదాతలు తమ ధాన్యాన్ని నిబంధనలకు అనుగుణంగా ఆరబెట్టి తీసుకొస్తే ఎలాంటి సమస్య ఉండదని అధికారులు తెలిపారు.

ఊరిలోనే విక్రయించడం ఆనందంగా ఉంది



ధాన్యం సన్నరకం 5 ఎకరాలు సాగు చేశా. ఎకరానికి 30 బస్తాల దిగుబడి వచ్చింది. మా గ్రామంలో రైతు సేవా కేంద్రంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం ద్వారా ధాన్యం విక్రయించా. అమ్మిన మరునాడే డబ్బులు ఖాతాలో జమ అయ్యాయి. క్వింటాకు రూ.2389 ధర ఇచ్చారు. ఇంత సులువుగా సొంత ఊరిలోనే ధాన్యం అమ్మడం, సొమ్ములు కళ్లచూడడం ఆనందంగా ఉంది. **- గోగినేని మార్కండేశ్వరరావు, గొట్టుముక్కల**

ప్రభుత్వాన్ని ఎన్నటికీ మరచిపోలేం

మూడు ఎకరాల్లో ధాన్యం సాగు చేశా. స్థానిక రైతు సేవా కేంద్రం ద్వారా అమ్మిన ధాన్యానికి ఖాతాలో డబ్బులు పడ్డాయి. ఇబ్బంది లేకుండా కొనుగోలు ప్రక్రియకు ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి ధన్యవాదాలు. ఈ ప్రభుత్వాన్ని మరచిపోలేం. **- రైతు చంద్రాల నాగమల్లేశ్వరరావు**

రైతులకు మెరుగైన సేవలు అందించండి

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే : జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా పట్టణానికి చెందిన మల్లెల సీతమ్మ, వైస్ ఛైర్మన్‌గా బండిపాలెం గ్రామానికి చెందిన అడుసుమల్లి ప్రభాకర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో సోమవారం వారు ఇరువురు కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాంను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి మొక్క అందించారు.

కోగంటికి సన్మానం

కంచికచర్ల, న్యూస్‌టుడే: ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం మెరుగైన సేవలు అందించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోగంటి బాబు అధికారులకు సూచించారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన కోగంటిని మండల పరిషత్, ఎన్ఆర్‌జీఎస్ అధికారులు సోమవారం సత్కరించారు. ఎంపీడీవో డి.వెంకటేశ్వరరావు తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీకృష్ణుడి విగ్రహం పరిశీలన

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కొణతమాత్మకూరు గ్రామంలో విశ్రాంత ఆర్డీవో వేజెండ్ల రవీంద్రబాబు కుటుంబ సభ్యులు నిర్మించిన ధ్యానముద్రలో ఉన్న శ్రీకృష్ణుడి విగ్రహ మండపాన్ని సోమవారం కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాం, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య సందర్శించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన ఆవుదూడ విగ్రహాలను పరిశీలించారు.

నేడు స.హ చట్టంపై అవగాహన

నందిగామ, న్యూస్‌టుడే: స.హ చట్టం-2005పై నందిగామలో ఉద్యోగులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సామాజిక కార్యకర్త కురగంటి హనుమంతరావు తెలిపారు. స్థానిక బాబూజగ్జీవన్‌రాం ఫంక్షన్ హాలులో మధ్యాహ్నం రెండు నుంచి ఐదు గంటలకు మున్సిపాలిటీ, సచివాలయాల ఉద్యోగులకు అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. ఉద్యోగులంతా హాజరుకావాలని కోరారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామలోని సబ్‌స్టేషన్, లైన్ల మరమ్మతులు చేసేందుకు మంగళవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు స్థానిక ఏడీఈ స్టాలిన్‌కుమార్ తెలిపారు. దీనివల్ల నందిగామ, చందర్లపాడు, వీరులపాడు, కంచికచర్ల మండలాల్లోని గ్రామాలకు ఉదయం 8 నుంచి 11 గంటల వరకు సరఫరా ఉండదని చెప్పారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కంచాల వితరణ

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కొణతమాత్మకూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ వేజెండ్ల రవీంద్రబాబు సోమవారం 100 భోజన కంచాలను వితరణ చేశారు. వీటిని మాజీ సర్పంచి మేడా రాధాకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు వంకాయలపాటి ప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. దాతకు ఉపాధ్యాయులు కృతజ్ఞత తెలిపారు.

వృద్ధులకు దంత పరీక్షలు

నందిగామ గ్రామీణం: లచ్చపాలెం వృద్ధాశ్రమంలో సోమవారం వృద్ధులకు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో అంజని డెంటల్ కేర్ ఆసుపత్రి వైద్యురాలు అంజని.. పలువురు వృద్ధులకు దంత పరీక్షలు చేశారు. వీరికి టూత్ బ్రష్‌లు, పేస్టులు, బిస్కెట్లు పంపిణీ చేశారు. వాసవీక్లబ్ అధ్యక్షుడు పులిపాటి వెంకటేశ్వరరావు, కార్యదర్శి మారం వెంకటేశ్వరరావు, కోశాధికారి వాసు పాల్గొన్నారు.

రహదారిపై మురుగు తిష్ఠ

రామాపురం ఎస్సీ కాలనీలో మురుగునీరు సిమెంటు రహదారిపై తిష్ఠ వేసింది. కాలువల్లో పూడిక తీయించకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడింది. దీంతో బాటసారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ఎంపీపీ పాఠశాల విద్యార్థులు, అంగన్‌వాడీ చిన్నారులు ఈ రోడ్డు పైనుంచి రాకపోకలు సాగిస్తున్నారు. ఇక్కడ ఎప్పుడూ ఇదే పరిస్థితి ఉన్నా పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. మురుగునీరు సక్రమంగా ప్రవహించేలా పూడిక తీయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం**

అధ్వాన రోడ్డుతో అవస్థలు

గొట్టుముక్కల నుంచి వీరులపాడు మండలం నరసింహారావు పాలెం వెళ్లే రహదారి భారీ గుంతలతో అధ్వానంగా మారింది. సుమారు మూడు కిలోమీటర్లు ఉన్న ఈ రహదారి నిర్మించి 15 ఏళ్లు దాటింది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో కనీస మరమ్మతులు సైతం నిర్వహించకపోవడంతో దారి మొత్తం కంకర తేలి వాహనదారులకు శాపంగా మారింది. ఈ రహదారి ప్రయాణానికి అనువుగా లేకపోవడంతో తాము కంచికచర్లకు చేరుకోవడానికి అదనంగా నాలుగు కిలోమీటర్లు పైగా ప్రయాణించాల్సి వస్తోందని నరసింహారావుపాలెం గ్రామస్థులు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వమైనా ఈ రోడ్డును అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గొట్టుముక్కల(కంచికచర్ల)**

చిన్నా.. ప్రమాదం సుమా..

ఆటో వెనుక కూర్చున్న పాఠశాల విద్యార్థులు

మండలంలోని మాగల్లు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు బడి నుంచి ఇళ్లకు చేరుకోడానికి అవస్థలు పడుతున్నారు. ఈ పాఠశాలలో చుట్టుపక్కల గ్రామాలైన కొండూరు, సోమవారం, పల్లగిరి, రామిరెడ్డిపల్లి గ్రామాల విద్యార్థులు చదువుతున్నారు. సాయంత్రం 4 గంటల సమయంలో ఇళ్లకు ఆటోల్లో వెళుతున్నారు. ఆర్టీసీ బడి బస్సు సాయంత్రం 5.30 గంటలకు వస్తోంది. విద్యార్థులు బస్సు కోసం నిరీక్షించలేక ఆటోల్లో వెళుతున్నారు. కొందరు విద్యార్థులు ఆటో వెనుక కూర్చుని ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. **- న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం**

ఎత్తిపోతలకు నిధుల మంజూరుపై హర్షం

నందిగామ, న్యూస్‌టుడే: వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం రూ.15 కోట్లు మంజూరు చేసిందని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య వెల్లడించారు. స్థానిక కాకానినగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ జీవో నంబరు 671 ప్రకారం పరిపాలన ఆమోద ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన పథకానికి కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు మోక్షం కలిగించారని చెప్పారు. చందర్లపాడు మండలం ముప్పాళ్ల పర్యటనకు సీఎం వచ్చినప్పుడు నిధులు మంజూరుకు ఇచ్చిన హామీ అమలు చేశారన్నారు. ఈ పథకం ద్వారా 17 వేల ఎకరాలకు సాగునీరందుతుందన్నారు. నిధులు మంజూరు చేసిన సీఎం, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ కేశినేని శివనాథ్‌లకు సౌమ్య, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగానికి యువకుడి ఎంపిక

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామకు చెందిన అయిత బోయిన ఆకాంక్ష్ ఎయిర్‌ఫోర్స్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఈ ఏడాది ఫిబ్రవరిలో పరీక్ష రాయగా ఆలిండియా స్థాయిలో 108వ ర్యాంక్ సాధించాడు. ఈ నెల 27న ఉద్యోగంలో చేరనున్నాడు. తనకు ఎయిర్‌ఫోర్స్‌లో ఫ్లయింగ్ ఆఫీసర్ ఉద్యోగం వచ్చిందని, దుండిగల్‌లో ఏడాదిన్నర పాటు శిక్షణ ఇస్తారని చెప్పారు. గతంలో నాలుగుసార్లు పరీక్ష రాసినా ఇంటర్వ్యూ వరకు వెళ్లలేకపోయానని, ఈసారి నెగ్గి ఉద్యోగం సాధించానని ఆనందం వ్యక్తం చేశారు. తండ్రి దినసరి కూలీగా పనిచేస్తున్నారు. ఆకాంక్ష్‌నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివాడు. సోమవారం ఆ పాఠశాలలో యువకుడిని ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు జక్కనాచార్యులు, అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్ పి.దుర్గారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎన్‌సీసీ లెఫ్టినెంట్ అధికారికి అభినందన

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ కేవీఆర్ కళాశాల ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ పులి రజనీకాంత్ డ్రోన్ శిక్షణ పూర్తి చేసుకోవడంతో సోమవారం ఆయనను అభినందించారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి 12 వరకు నెల్లూరు నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో సెంట్రల్ ఆర్గనైజ్డ్ డ్రోన్ ట్రైనింగ్ శిబిరం నిర్వహించారు. ఇందులో విజయవాడ 17 ఆంధ్రా బెటాలియన్ నుంచి కాకినాడ గ్రూపు ప్రతినిధిగా డ్రోన్ అసెంబ్లింగ్, డ్రోన్ క్యాలిబరేషన్, డ్రోన్ ఫ్లయింగ్ వంటి అంశాల్లో శిక్షణ విజయవంతంగా పూర్తి చేశారు. అతడిని కళాశాల ప్రిన్సిపల్ పి.రాయప్ప, యాజమాన్యం, అధ్యాపకులు అభినందించారు.

శివారు గ్రామాలను విభజించాలని వినతి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దవరం పంచాయతీ నుంచి శివారు గ్రామాలను విభజన చేయాలని సోమవారం పంచాయతీ కార్యదర్శి జనార్దనకుమార్‌కు గ్రామస్థులు వినపతిపత్రం అందజేశారు. పెద్దవరం పంచాయతీలో చెర్వుకొమ్ముపాలెం, కొత్తబెల్లంకొండవారిపాలెం శివారు గ్రామాలుగా ఉన్నాయని తెలిపారు. 5 వేల మంది జనాభా ఉన్న పంచాయతీలో అభివృద్ధి నిధులు శివారు గ్రామాలకు వెళుతున్నాయని, ఎస్సీ, ఎస్టీలు ఎక్కువగా ఉన్న పెద్దవరంలో మౌలిక సౌకర్యాలు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. శివారు గ్రామాలను ఈ పంచాయతీ నుంచి విభజన చేయాలని అన్నారు. పెద్దవరంను మాత్రమే పంచాయతీగా కొనసాగిస్తే అభివృద్ధి చెందుతుందని స్థానికులు తోట నాగేశ్వరరావు, సింగంశెట్టి సత్యనారాయణ, గుంటుపల్లి కోటేశ్వరరావు, ఎస్. శ్రీనివాసరావు, మార్కపూడి పిచ్చయ్య, ఉలవలపూడి నరేంద్ర తదితరులు కోరారు.

టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలి

సభ్యత్వ నమోదులో సంఘ సభ్యులు

వీరులపాడు, న్యూస్‌టుడే: ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వం ఆ దిశగా కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావాలని పీఆర్‌టీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గడ్డం నారాయణరావు అన్నారు. పీఆర్‌టీయూ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు షేక్ నవాబ్ జానీ ఆధ్వర్యంలో ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్(పీఆర్‌టీయూ) మండల సభ్యత్వ కార్యక్రమాన్ని వీరులపాడు మండల పరిధి జుజ్జూరు, అల్లూరు, పెద్దాపురం, జయంతి, వీరులపాడు పాఠశాలల్లో సోమవారం నిర్వహించారు. జడ్పీ, మున్సిపల్ పాఠశాలలను గవర్నమెంట్ పాఠశాలలుగా మార్చాలని, ఉపాధ్యాయులను ఏకీకృతం చేసి సర్వీసు నిబంధనలతో సంబంధం లేకుండా సీనియర్ ఉపాధ్యాయులకు డైట్, మండల విద్యాశాఖ అధికారులుగా పదోన్నతి కల్పించాలని వారు కోరారు. మండల అధ్యక్షుడు దొడ్డా నారాయణరావు, కార్యదర్శి జంగా రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి త్యాగం అజరామరం

నందిగామ: పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘ నాయకులు

నందిగామ: పటేల్, పొట్టి శ్రీరాములు చిత్రపటాల వద్ద ఎంపీడీవో ప్రసాదరావు, తెదేపా నాయకులు, ఉద్యోగులు

జగ్గయ్యపేటలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

జుజ్జూరులో ఆర్యవైశ్య సంఘ సభ్యుల ఆధ్వర్యంలో..

నందిగామలో ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్ తదితరులు

అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం సందర్భంగా సోమవారం నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పలుచోట్ల ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన ఆ మహనీయుని సేవలు అజరామమని వక్తలు పేర్కొన్నారు. నందిగామ గాంధీ సెంటర్‌లో అన్నదానం చేశారు. అమరావతి రాజధానిలో 58 అడుగుల విగ్రహంతో పాటు స్మృతి వనం ఏర్పాటు చేసేందుకు 6.8 ఎకరాలు కేటాయించాలని ఆర్యవైశ్య సంఘం నాయకులు కోరారు. అలాగే ఈ రెండు నియోజకవర్గాల్లో పలు చోట్ల సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై ఉద్యమం

వాహనానికి జెండా ఊపుతున్న జగన్మోహనరావు, అరుణ్‌కుమార్ తదితరులు

నందిగామ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ తెలిపారు. ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నందిగామలో వైకాపా ఆధ్వర్యంలో నాయకులు ప్రజల నుంచి సేకరించిన సంతకాల ప్రతులను సోమవారం విజయవాడకు తరలించారు. వాహనాల ర్యాలీని మొండితోక జగన్మోహనరావు, అరుణ్‌కుమార్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రభుత్వం ఏకపక్షంగా ప్రైవేటీకరణ నిర్ణయం తీసుకుందని విమర్శించారు.

వైకాపా ప్రదర్శనతో ట్రాఫిక్ ఇక్కట్లు

కంచికచర్ల, న్యూస్‌టుడే: వైకాపా నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి సేకరించిన సంతకాల పత్రాలను ఆ పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలిస్తూ వైకాపా సోమవారం చేపట్టిన ర్యాలీ వాహనదారులకు తీవ్ర ఇబ్బందులను కలుగజేసింది. నందిగామ నుంచి మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు ప్రదర్శనగా వస్తున్నారంటూ కంచికచర్ల నెహ్రూ సెంటరులో కంచికచర్ల, వీరులపాడు మండలాల వైకాపా నాయకులు, కార్యకర్తలు భారీగా గుమిగూడారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే బస్సులు, వాహనాలతో అసలే రద్దీగా ఉండే ఈ సెంటరులో వైకాపా శ్రేణులు భారీ సంఖ్యలో వాహనాలతో గంటన్నరకు పైగా వేచి ఉండడంతో విద్యార్థులు, ఉద్యోగస్థులు ట్రాఫిక్‌లో చిక్కుకుని అవస్థల పాలయ్యారు. నిబంధనలకు విరుద్ధంగా వైకాపా శ్రేణులు భారీ సంఖ్యలో రద్దీ సమయంలో ప్రధాన సెంటరులో ఉన్నప్పటికీ పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకుండా ప్రేక్షకపాత్ర వహించడంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. సుమారు గంటన్నర తరువాత మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు నందిగామ నుంచి కంచికచర్లకు చేరుకున్న అనంతరం వైకాపా శ్రేణులు ర్యాలీగా విజయవాడ తరలివెళ్లారు.

వైద్యశాలలో నిత్యాన్నదానం ప్రారంభం

వడ్డిస్తున్న ఛైర్మన్ నాగేశ్వరరావు, ట్రస్ట్ నిర్వాహకులు

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో అంబారుపేటకు చెందిన శ్రీసద్గురు బోధానంద స్వామి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నిత్యాన్నదానాన్ని ప్రారంభించారు. ఆసుపత్రిలో రోజూ 250 మంది రోగులకు అన్నదానం చేసేందుకు ట్రస్ట్ నిర్వాహకులు ముందుకొచ్చారు. సోమవారం ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో వైద్యశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, సూపరింటెండెంట్ సత్యనారాయణ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ రోగులకు ఉచితంగా రుచికరమైన భోజనాన్ని అందించేందుకు ముందుకొచ్చిన ట్రస్ట్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ

విద్యార్థులతో మిక్ కళాశాల అధ్యాపక బృందం

కంచికచర్ల, న్యూస్‌టుడే: కళాశాలలో సోమవారం నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో తమ కళాశాలకు చెందిన 346 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని మిక్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.టి.వంశీకిరణ్ తెలిపారు. కళాశాలకు చెందిన సీఎస్ఈ, ఈసీఈ, ఈఈఈ, ఐటీ, మెకానికల్, సివిల్, మెషిన్ లెర్నింగ్, డేటాసైన్స్, ఎంసీఏ విభాగాలకు చెందిన విద్యార్థులు పలు ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించారని అన్నారు. కొలువులకు ఎంపికైన వారిని కళాశాల యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు అభినందించారు.

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సత్తా

బహుమతులు అందుకున్న విద్యార్థులతో డాన్‌బోస్కో పాఠశాల కరస్పాండెంట్ మేరి విజయలక్ష్మి, కవిత

విద్యార్థులతో ఉపాధ్యాయులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో ఈ నెల 14న నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే, కుంగ్‌ఫూ పోటీల్లో నందిగామ విద్యార్థులు సత్తా చాటారు. స్థానిక పల్లోటి గ్లోబల్ స్కూల్ విద్యార్థులు కుంగ్‌ఫూ జూనియర్ కటాస్ బాలుర విభాగంలో వల్లెపు రుత్విక్‌నందా జట్టు 18 బంగారు పతకాలు, సీనియర్స్ కటాస్‌లో గోనెల జశ్వంత్ జట్టు 18 బంగారు పతకాలు, బాలికల విభాగం జూనియర్ కటాస్‌లో సిక్కా సమీరా జట్టు 18 బంగారు పతకాలు, కంఠంనేని నిక్షిత జట్టు పది వెండి పతకాలు సాధించారు. జె.దేవాన్స్ చౌదరి ప్రతిభ చాటి ఏపీ పరిధిలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించారు. వీరిని సోమవారం పాఠశాల ప్రిన్సిపల్ జోసఫ్‌కిరణ్, అకడమిక్ హెడ్ ఫాదర్ ఆరోగ్యదాస్, కోచ్ దండి నరసింహారావు అభినందించారు. స్థానిక డాన్‌బోస్కో ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జూనియర్ కటాస్ బాలికల విభాగంలో డి.మౌనిక, బి.హెలెన్‌రోస్ పి.నిత్యప్రియ బంగారు పతకాలు సాధించారు. బాలుర విభాగంలో వి.నందు, జి.శ్రీరామ్, జి.అశ్విన్, టి.చైతన్య బంగారు పతకాలు సాధించారు. వీరిని ప్రిన్సిపల్ కవిత, కరస్పాండెంట్ మేరి విజయలక్ష్మి, కోచ్ తదితరులు అభినందించారు.

కీసర(కంచికచర్ల): ఈ నెల 14న చిలకలూరిపేటలో నిర్వహించిన కరాటే - కుంగ్‌ఫూ ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లో తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించినట్లు సిస్టర్ ఫాతిమారాణి తెలిపారు. బాలుర జూనియర్ కటాస్ విభాగంలో టి.అవినాష్, కె.ఆనంద్, ఆర్.అఖిల్, ఆర్.నిఖిల్, బి.అక్షయ్, కె.శ్రీనివాస్, కె.శ్రీనివాస్, కె.కృష్ణవంశీ, పి.హరీష్, జి.ధనుష్, బి.ప్రతాప్ బంగారు పతకాలు సాధించారు. బాలికల జూనియర్ కటాస్ విభాగంలో బి.సుష్మ, జె.రేణుక, టి.ఆరాధ్య, బి.శ్రీలత, సీహెచ్ లావణ్య, కె.సాత్విక, బి.మానస పసిడి పతకాలు సాధించినట్లు తెలిపారు. విజేతలను పాఠశాలలో ఎస్సై విశ్వనాథ్, కోచ్ నరసింహారావు, ఉపాధ్యాయులు అభినందించారు.

లీడ్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ

కంచికచర్ల, న్యూస్‌టుడే : ఈ నెల 12న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రాంతీయ లీడ్ ఛాంపియన్‌షిప్(11 కేటగిరీలు)లో తమ పాఠశాలకు చెందిన 4వ తరగతి చదువుతున్న కె.బాన్విజ జాతీయ స్థాయి క్విజ్ పోటీలకు ఎంపికైందని పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ తెలిపారు. మరో ఐదుగురు విద్యార్థులు వివిధ కేటగిరిల్లో టాప్ 5 స్థానాలు సాధించారని తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను పాఠశాలలో సోమవారం అభినందించారు.

సీఐటీయూ మహాసభల విజయవంతానికి పిలుపు

జెండా ఆవిష్కరణలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్, కల్యాణ్, నాయకులు

నందిగామ, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ఈ నెల 31 నుంచి జనవరి నాలుగో తేదీ వరకు వరకు జరగనున్న 18వ అఖిల భారత సీఐటీయూ మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కటారపు గోపాల్ కోరారు. స్థానిక పాత బైపాస్ రోడ్డులో సోమవారం తిరుమలగిరి గ్యాస్ ఏజెన్సీ వద్ద సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కార్మికులంతా మహా సభలకు రావాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె.కల్యాణ్, నాయకులు సయ్యద్ ఖాసీం, దసవరపు సైదా, సలికేటి నరేష్, మాణిక్యం, గోపీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

కంచికచర్ల, న్యూస్‌టుడే: సీఐటీయూ మహా సభలను పురస్కరించుకుని ఎల్‌పీజీ గ్యాస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కంచికచర్లలో సోమవారం జెండా ఆవిష్కరించారు. మండల కన్వీనర్ బెజ్జం భూషణం, యూనియన్ అధ్యక్షుడు జాన్ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

మైలవరం: మైలవరంలోని పలు ప్రాంతాల్లో ఆ సంఘం జెండాలను కార్మికులతో కలిసి జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ సుధాకర్ ఆవిష్కరించారు. మహాసభల్లో ఆయా అంశాలపై చర్చలు ఉంటాయని. విజయవంతం చేయాలని కోరారు. పలు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

(c) eenadu

విజయవాడ పశ్చిమ

ప్రధాన ద్వారానికి పుష్పాలంకరణ

అంతరాలయంలో భక్తుల రద్దీ

అరుణవర్ణం.. భక్తిపరవశం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : ఇంద్రకీలాద్రిపై గత ఐదు రోజులుగా నిర్వహించిన భవానీ దీక్షల విరమణ కార్యక్రమం సోమవారం ముగిసింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వేలాది మంది భవానీ దీక్షాధారులు జగన్మాత సన్నిధికి తరలివచ్చారు. కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఇరుముడి సమర్పిస్తున్న భవానీలు

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

జగన్మాత సన్నిధి.. సంతోషాల నిధి..!

భవానీ దీక్షల విరమణకు ఇంద్రకీలాద్రికి భారీ సంఖ్యలో భవానీలు తరలి వచ్చారు. అందులో చిన్నారుల సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. అతి చిన్న వయస్సులోనే మాల ధరించి గిరి ప్రదక్షిణకు వెళ్లారు. పెద్ద వారితో సమానంగా దీక్ష నియమాలు పాటించి ఇక్కడకు చేరుకున్నారు. చిన్న వయస్సులో దీక్ష చేసిన బాల భవానీలతో 'న్యూస్‌టుడే' మాట్లాడగా వారి అనుభవాలను ఇలా పంచుకున్నారు.

సంతోషంగా ఉంది

గతంలో ఒకసారి కనక దుర్గమ్మ మాల ధరించాను. తిరిగి ఇప్పుడు కూడా వేసుకున్నాను. మా అమ్మతో కలిసి కొన్ని రోజులుగా దీక్షకు సంబంధించిన నియమాలు పాటించాను. మాల ధరించడం చాలా సంతోషంగా ఉంది. **- హైందవీ, 5వ తరగతి, గుంటూరు**

కొత్త విషయాలు నేర్చుకున్నాం

భవానీ మాల ధరించడం వల్ల కొత్త విషయాలు నేర్చుకున్నాం. ప్రతిరోజు తెల్లవారుజామునే లేచేవాళ్లం. చెప్పులు లేకుండా పాఠశాలకు వెళ్లాం. ఆలయాల్లో భజనలకు వెళ్లి మేము కూడా చేశాం. ప్రస్తుతం ఇంద్రకీలాద్రి చుట్టూ గిరి ప్రదక్షిణ చేశాం. ఎక్కడా కష్టం అనిపించలేదు. **- వైష్ణవీ (6వ తరగతి), సత్యప్రభు (9వ తరగతి), వెంకట దుర్గాప్రసాద్ (6వ తరగతి), రాజోలు, కోనసీమ జిల్లా** - భవానీపురం, న్యూస్‌టుడే

నిప్పుల మీద నడిచాం

భవానీ మాలను మొదటిసారి ధరించాం. 41 రోజులుగా దీక్షలో ఉన్నాం. మా తల్లిదండ్రులు చెప్పినట్లుగా అన్నీ నియమాలు పాటించాం. కొన్ని రోజుల కిందట ఒక గుడిలో నిప్పుల మీద కూడా నడిచాం. ఏ విధమైన భయం వెయ్యలేదు. **- పవన్(7వ తరగతి), హర్ష(8వ తరగతి), మచిలీపట్నం**

క్రమశిక్షణ అలవాటు

మామూలు రోజుల్లో ఉదయం వేళ ఆలస్యంగా లేచే దాన్ని. దీక్ష సమయంలో తెల్లవారుజామున లేచి చన్నీటి స్నానం చేసి మా నాన్నతో కలిసి పూజ చేశాను. దీక్ష తీసుకోవడం వల్ల క్రమశిక్షణ అలవాటు అయింది. ఉదయం, సాయంత్రం పూజ చేయడం నేర్చుకున్నాను. **- లావణ్య(8వ తరగతి), గూడూరు**

350 మెట్రిక్ టన్నుల వ్యర్థాల తరలింపు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: భవానీ భక్తులు వదిలిన 80 మెట్రిక్ టన్నుల వస్త్రాలను సేకరించి తరలించినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. దీక్షల విరమణ చివరి రోజు సోమవారం నగరంలోని వినాయక గుడి, కెనాల్ రోడ్డు, మోడల్ గెస్ట్‌హౌస్, రథం సెంటర్ ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ఆయన మాట్లాడుతూ స్నానఘట్టాల్లో భక్తులు వదిలిన 350 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు సేకరించి తరలించామని అన్నారు. 10 పాయింట్ల ద్వారా క్యూలైన్లలో భక్తులకు 22 లక్షల తాగునీటి బాటిళ్లు, 8 లక్షల వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు.

శుభ్రత పనులు పరిశీలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

పింఛనర్ల దినోత్సవం రేపు

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న పింఛనర్ల సంఘ సభ్యులు

భవానీపురం: ఆల్ ఎంప్లాయీస్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 17న జాతీయ పింఛనర్ల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షుడు సూరిశెట్టి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం భవానీపురంలోని సంఘ కార్యాలయంలో కరపత్రాలు ఆవిష్కరించారు. సంఘం కార్యదర్శి కృష్ణ, గౌరవ అధ్యక్షుడు శేషగిరిరావు, సభ్యులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వెస్టాన్ : 90320 99986

స్పందనకు వందనం

★ చేపల మార్కెట్ వద్ద రోడ్డుపై కోళ్ల వ్యర్థాలు పారబోస్తున్నారు. దీంతో తీవ్ర దుర్వాసన వస్తోందని స్థానికులు 'ఈనాడు మేమున్నాం... మీకు తోడుగా' ద్వారా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన పారిశుద్ధ్య అధికారులు పారిశుద్ధ్య కార్మికులతో వ్యర్థాలను తరలించారు.

? పాతబస్తీ కేదార్ మార్కెట్ తపాలా కార్యాలయం వద్ద చెత్త పేరుకుపోయింది. **- రాజేష్, స్థానికుడు** ✔ పారిశుద్ధ్య కార్మికులతో చెత్తను తరలిస్తాం. **- యోగేంద్ర, స్థానిక శానిటరీ అధికారి**

? కబేళా నుంచి సీవీఆర్ ఫ్లైఓవర్ మార్గంలో రోడ్డుపై గుంతలు పడ్డాయి. **- దిలీప్, స్థానికుడు** ✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి గుంతలు పూడ్చేస్తాం. **- శ్రీనివాస్, ఈఈ, సర్కిల్-1**

- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

అక్రమ నిర్మాణాలపై కొరడా

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఎలాంటి అనుమతుల్లేకుండా అక్రమంగా నిర్మిస్తున్న ఓ భవనాన్ని పట్టణ ప్రణాళికాధికారుల ఆదేశాల మేరకు సిబ్బంది సోమవారం కూల్చేశారు. బందరు రోడ్డులోని నేతాజీ వంతెన సమీపంలో భవన యజమాని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాన్ని చేపట్టారు. గుర్తించిన అధికారులు సిబ్బందిని పంపి పిల్లర్లను తొలగించారు. నగర ప్రణాళిక ప్రధానాధికారి సంజయ్ రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ట్రస్టు సేవలు ప్రశంసనీయం

విద్యాధరపురం, న్యూస్‌టుడే : పేదల స్వయం ఉపాధి కోసం గుండ సోమయ్య ఛారిటబుల్ ట్రస్టు అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న అన్నారు. తెదేపా మాజీ ఫ్లోర్‌లీడర్ గుండారపు హరిబాబు జన్మదినం సందర్భంగా ఛారిటబుల్ ట్రస్టు తరఫున ఒక అల్పాహార బండి, రెండు తోపుడు బండ్లు, మూడు ఇస్త్రీ పెట్టెలను లబ్ధిదారులకు సోమవారం అందించారు. రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ ఛైర్మన్ నాగుల్ మీరా, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, స్థానిక నాయకులు కె.శివశర్మ, ఆర్.లక్ష్మణరావు, చిన్నబ్బాయ్, పద్మ పాల్గొన్నారు.

లబ్ధిదారుకు తోపుడు బండి అందిస్తున్న బుద్దా వెంకన్న, నాగుల్‌మీరా తదితరులు

అమరజీవి ఆత్మత్యాగం అజరామరం

ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ద్వారకా తిరుమలరావు

సామారంగం చౌక్‌లో ఆర్యవైశ్య ప్రముఖుల ఆధ్వర్యంలో..

విజయవాడ బస్‌స్టేషన్, న్యూస్‌టుడే : పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లోని ఆర్టీసీ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవంలో సంస్థ ఎండీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు పాల్గొన్నారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు కేఎస్ బ్రహ్మానందరెడ్డి, అప్పలరాజు, జి.వి.రవివర్మ, ఎఫ్ఏ అండ్ సీఏఓ ఎన్.సుధాకర్, చీఫ్ పర్సనల్ మేనేజర్ ఎ.శ్రీధర్, విజిలెన్స్ ఏడీ మధుసూదనరావు పాల్గొన్నారు.

విద్యాధరపురం: అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మత్యాగం అజరామరం అని వాసవీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వీవీకే.నరసింహారావు అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పాతబస్తీ సామారంగం చౌక్‌లోని అమరజీవి విగ్రహానికి పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

భవానీపురం, న్యూస్‌టుడే : స్థానిక జనసేన జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పొట్టిశ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్పొరేటర్లు అప్పాజీ, రాజేష్, రంజిత్, అనిత పాల్గొన్నారు.

విద్యాధరపురం: జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో ఉద్యోగులు అమరజీవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ సుహాసిని, వైద్యులు పాల్గొన్నారు.

భవానీపురం : జనసేన జిల్లా కార్యాలయంలో..

జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో..

సందడిగా సెమీ క్రిస్మస్ వేడుక

చిట్టినగర్, న్యూస్‌టుడే : విజయ డెయిరీలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుక నిర్వహించారు. కృష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు చిన్నారులతో కలిసి కేక్ కోసి వారికి తినిపించారు. పాస్టర్ సీహెచ్. బాబూరావు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ పాడి రైతులు, వినియోగదారులకు, సిబ్బందికి, అధికారులకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరబాబు తదితరులు పాల్గొన్నారు.

చిట్టినగర్, న్యూస్‌టుడే : క్రైస్తవులు అత్యధికంగా ఉన్న ప్రైజర్‌పేటలో క్రిస్మస్ సందడి మొదలైంది. యువకులు వివిధ రకాల స్వయంగా తయారు చేసిన స్టార్స్‌ను ప్రతి వీధిలో ఏర్పాటు చేశారు. పశువుల పాకలు సిద్ధం చేస్తున్నారు. ప్రైజర్‌పేటతో పాటు బ్రిటిష్‌పేట, బీసెంట్‌పేటలో కూడా క్రిస్మస్ వాతావరణం కనిపిస్తోంది.

చిట్టినగర్ : చిన్నారులతో కేకు కోయిస్తున్న విజయ డెయిరీ ఛైర్మన్ ఆంజనేయులు

ప్రైజర్‌పేటలో కొబ్బరి తాడుతో తయారు ఏర్పాటు చేసిన స్టార్

పింఛను అదాలత్‌తో సత్వర పరిష్కారం

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : పింఛను అదాలత్ ద్వారా సత్వర పరిష్కారం లభిస్తుందని సీనియర్ డీఎఫ్‌ఎం ప్రేమ్ కుమార్ లకావత్ అన్నారు. రైల్వే ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన అదాలత్‌లో ఆయన మాట్లాడారు. పింఛనర్లు, ఫ్యామిలీ పింఛనర్లకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. పింఛనర్లు డిజిటల్ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. ఇందులో మొత్తం 59 కేసులను పరిశీలించి అక్కడికక్కడే పరిష్కరించారు. సీనియర్ డీపీఓ పి.వి.రామిరెడ్డి, డీపీఓ జి.కల్యాణ, ఏపీఎం ఎ.డి. సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.

పింఛనర్ల సమస్యలు వింటున్న ప్రేమ్‌కుమార్ లకావత్

ఎల్‌వోసీ పత్రం అందజేత

భవానీపురం, న్యూస్‌టుడే : అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు విజయవాడ పశ్చిమ శాసనసభ్యుడు సుజనా చౌదరి సహకారంతో ఎల్‌వోసీ మంజూరైంది. చిట్టినగర్ 46వ డివిజన్‌కు చెందిన డి.గణపతి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఆమెకు చికిత్స నిమిత్తం రూ. 3.9 లక్షల ఎల్‌వోసీ పత్రాన్ని ప్రభుత్వం మంజూరు చేసింది. ఆ పత్రాన్ని ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, నాయకులు భవానీపురంలోని కార్యాలయంలో సోమవారం అందించారు.

ప్రకటన

ఆంధ్రప్రదేశ్, ఉమ్మడి కృష్ణాజిల్లా, ప్రస్తుత యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, కొత్తపేట, బంకా కామరాజు వీధి, డోర్ నెం.6-18-9రు వాస్తవ్యులున్నూ, బొమ్మిశెట్టి శ్రీకాంత్ గారి భార్యయున్నూ, నా క్లయింటున్నూ అయిన బొమ్మిశెట్టి చంద్ర దీపిక గారి సంజాయిషీ పొంది... డిటో టౌన్ వాస్తవ్యులున్నూ, మేడిశెట్టి చిన కుటుంబరావు గారి భార్య వెంకట సుబ్బమ్మ గారు తన స్వంత ద్రవ్యముతో చింతా చంద్రమ్మ గారి వలన దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని విక్రయం పొంది బెజవాడ సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో 625/1945 నెంబరుగా రిజిస్టరు కాబడిన క్రయ దస్తావేజు పొందినారు. తదాది దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని సమస్త హక్కు భుక్తములతో అనుభవిస్తూ ఉన్నారు. యిట్టి స్థితిలో 12-03-1999వ తేదీన మంచి వ్యక్తతలో ఒక వీలునామా వ్రాయించి దానిని విజయవాడ రిజిస్ట్రారు వారి ఆఫీసులో బుక్ నెం.3, నెం.97/99 రుగా రిజిస్టరు చేయించి, దానిని ఏ విధంగా మార్చకుండా దానిని ఆఖరి వీలునామాగా వ్యవహరించి 26-10-2018వ తేదీన మరణించినారు. దర్మిలా వెంకట సుబ్బమ్మ గారి కుమార్లు అయిన 1) మేడిశెట్టి శేషగిరి రావు, 2) ర నాగబాబు మరియు 3) ర వెంకటేశ్వరరావులు సదరు వీలునామా ప్రకారం తమతమ భాగములు పూర్తి హక్కుభుక్తములతో అనుభవించుచున్నారు. యిట్టి స్థితిలో వారు విక్రయ ప్రయత్నం చేయగా నా క్లయింటు దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని విక్రయ ఖరారు పడినారు. కావున ఈ ప్రకటన తేదీ లగాయితు ఒక వారం రోజుల లోగా ఎవరికైననూ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిపై జప్తులు, యింజక్షన్లు, భాగలబ్ధి తగాయిదాలు, మనోవర్తి హామీలు, చార్జీలు, తనఖాలు, బ్యాంకు లోన్లు, యిఙ్గ్లీషు మార్టిగేజులు, దీర్ఘ కాలిక లీజులు, బాకీలు వగైరా ఏవైనా చెల్లదగిన క్లయిములు ఉన్నయెడల దిగువ తెలిపిన నా క్లయింటు చిరునామాకు తమ అక్షేపణలను లిఖిత పూర్వకముగా రిజిష్టరు పోస్టులో తిరుగు రశీదు సహా తెలపవలెను. లేనియెడల దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని నిష్పేచీ ఆస్తిగా ఎంచి నా క్లయింటు క్రమమైన దస్తావేజు పొందగలరు. దర్మిలా వచ్చే అక్షేపణలు నా క్లయింటును కానీ ఆమె క్రయం పొందబోయే షెడ్యూలు ఆస్తిని కానీ బైండు చేయవని అందరికీ యిందుమూలముగా తెలియచేయడమైనది.

షెడ్యూలు: లోగడ కృష్ణాజిల్లా, ప్రస్తుతం యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషను జిల్లా, విజయవాడ కార్పొరేషన్ ఏరియాలో చేరియున్న కొత్తపేట, బంకా కామరాజు వీధి, మునిసిపల్ వార్డు నెం.6, రెవెన్యూ వార్డు-4, బ్లాకు-1, ఎన్.టి.ఎస్.నెం.8సిరు, అసెస్ మెంట్ నెం.4134రు, న్యూ అసెస్‌మెంట్ నెం. 10730 18028, 1073261938, 1073261939ల్లు, డోర్ నెం.6-18-10, 6-18-10ఎ మరియు 6-18-10 బిల్లు దాఖలా ఆస్తికి **హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.86రు దాఖలా సాముల కనకయ్య గారి ఆస్తి, **దక్షిణం:** ప్లాటు నెం.79రు దాఖలా పోతిన రాములు గారి ఆస్తి. **పడమర:** ప్లాటు నెం.83రు దాఖలా పిల్లా పైడయ్య గారి ఆస్తి, **ఉత్తరం:** మునిసిపల్ రోడ్డు. ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ.240-0లు స్థిరాస్తి నివేశన స్థలము అందలి గ్రౌండు, ఫస్ట్, సెకండ్ ఫ్లోర్లుగా గల ఆర్.సి.సి. డాబా యిల్లు. యావత్తు రూడ్‌మెంట్ హక్కులతో సహా.

నా క్లయింటు చిరునామా: బొమ్మిశెట్టి చంద్ర దీపిక, డోర్ నెం.6-18-9, బంకా కామరాజు వీధి, కొత్తపేట, విజయవాడ, యన్.టి.ఆర్. జిల్లా.

పి. శేషుమోహన్, అడ్వకేట్
విజయవాడ-1

విజయవాడ ది.15-12-2025

ఒడిసిపట్టు.. భూగర్భ జలాలు పెంచు

ఇంకుడుగుంతల నిర్మాణానికి రూ.1.47 కోట్లు ● 54 ప్రాంతాల్లో ఏర్పాటుకు సన్నాహాలు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే

మూడు నియోజకవర్గాల్లో సాంకేతిక పద్ధతిలో ఇంకుడుగుంతలు(రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్) నిర్మించేందుకు నగరపాలక సంస్థ నిర్ణయించింది. అందుకు రూ. 1.47 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. అన్ని డివిజన్లకు ఉపయుక్తమయ్యేలా వాటిని అనుసంధానిస్తూ ప్రాథమికంగా 54 ప్రాంతాల్లో నిర్మించనున్నారు. ఇందుకు సంబంధించిన అంచనా వ్యయానికి ఇప్పటికే ఆమోదం తెలిపారు.

గత కొంతకాలంగా నగరంలో భూగర్భ జలాలు క్రమంగా తగ్గిపోతున్నాయి. వేసవిలో చాలా ప్రాంతాల్లో తాగునీటి కొరత ఏర్పడుతోంది. అత్యధికులు కేవలం మోటార్ల సాయంతో ట్యాంకర్లను నింపుకోవాల్సి వస్తోంది. కృష్ణా నది వెంట స్వల్ప ప్రాంతాలు మినహా, అత్యధిక ప్రాంతాల్లో చేతి బోర్లు, బోరుబావులు వేసినా నీరు సక్రమంగా రావడం లేదు. పలుచోట్ల 80-150 అడుగుల లోతున బోర్లు వేసినా సరిగా నీరు పడడం లేదు. వేసవిలో బోర్లు డీఫంక్ అవుతున్నాయి. నీరు ఇంకిపోతోంది. ఈ స్థితిలో చాలాచోట్ల 280 అడుగుల లోతున బోర్లు వేయందే నీరు పడడం లేదు.

కార్పొరేషన్ ప్రాంగణంలో ఇంకుడుగుంత

ప్రత్యేక కార్యాచరణ ఇలా..

● తూర్పులో 18 ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు నిర్మించేందుకు ఈ ఏడాది అక్టోబరులో నిర్ణయించారు. అందుకు రూ. 49.50 లక్షలు వ్యయం అవుతుందని అంచనా వేసి నిధులు కేటాయించారు.
● ప్రస్తుతం పశ్చిమ, మధ్యలో పలు డివిజన్లలో 36 ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ● పశ్చిమంలో 18 ఇంకుడు గుంతలు నిర్మించేందుకు రూ. 49.50 లక్షలు, మధ్యలోని 18 ప్రాంతాల్లో వీటి నిర్మాణానికి రూ. 48.70 లక్షల వ్యయం అవుతుందని అంచనా వేశారు. వీటన్నింటినీ నూతన సాంకేతిక విధానంలో నిర్మించి వర్షపు నీటిని ఎక్కువగా భూమిలోకి ఇంకించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

అడుగంటిన జలాలు

నగరంలో బహుళ అంతస్తుల సంస్కృతి పెరిగింది. ఒక్కో బహుళ అంతస్తు భవనంలో 10-100 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. గేటెడ్ కమ్యూనిటీల్లో వందల సంఖ్యలో కుటుంబాలు ఉంటున్నాయి. నగరంలో సుమారు 10 గేటెడ్ కమ్యూనిటీలు, 3,600 బహుళ అంతస్తులు, 5వేల గ్రూప్‌హౌస్‌లు ఉన్నాయి. అలాగే నగరంలో 100 ప్రైవేటు తాగునీటి శుద్ధి కేంద్రాలు ఉండగా.. వీటిల్లో అనుమతి లేని ప్లాంట్లే ఎక్కువ ఉన్నాయి. వీటి ద్వారా నిత్యం దాదాపుగా 5-7 మిలియన్ గ్యాలన్ల(ఎంజీడీ) భూగర్భ నీటిని తెలిగ్గా తోడేస్తున్నారు. ఫలితంగా అత్యధిక ప్రాంతాల్లో భూగర్భ జలాలు చాలా వరకు అడుగంటిపోతున్నాయి. ఈ స్థితిలోనే కనీసంగా వర్షాకాలంలో నీరు వృథా కాకుండా ఒడిసిపట్టి భూగర్భ జలాలను కొంత పెంచి నీటి ఈ సమస్యను నిలువరించాలని కార్పొరేషన్ భావిస్తోంది.

విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు కరాటే దోహదం

విద్యాధరపురం, న్యూస్‌టుడే : విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు కరాటే దోహదపడుతుందని ఎస్ఎంఎస్ పాఠశాల ప్రిన్సిపల్ ఎస్‌కే. జిలాని అన్నారు. కుమ్మరిపాలెం సెంటర్ సమీపంలోని స్కూల్లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 14న హైదరాబాద్‌లో నిర్వహించిన కరాటే పోటీల్లో బాలుర విభాగంలో ప్రథమ స్థానం సాధించిన కుమార్, హర్షవర్ధన్, బాలికల విభాగంలో ఎస్‌కే. రిహాన్, ప్రజ్వల, ద్వితీయ స్థానం సాధించిన ఇమామ్ హుస్సేన్, పవన్‌లను ఆయన అభినందించారు. వీరికి శిక్షణ ఇచ్చిన డి.శ్రీనివాస్‌ను సత్కరించారు. స్థానిక పెద్దలు మౌలాలి, బషీర్, బ్రహ్మారెడ్డి, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

పతకాలు సాధించిన వారిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ జిలాని, ఉపాధ్యాయులు

ధర వరలు

వంకాయలు-20/28, టమాటా-40, బెండ-45, పచ్చిమిర్చి-42, కాకర-46, బీర-42/48, క్యాలీ ఫ్లవర్-22/25, క్యాబేజి-24, క్యారెట్-50, దొండ-40, బంగాళదుంప-28, ఉల్లిపాయలు-26, గోరుచిక్కుళ్లు-48, దోస-34, సొర-25/20, పొట్ల-35, అరటికాయ-7/8, చామదుంప-26, అల్లం-80, మునగ-20/18, కీరదోస-40, బీన్స్-82/90, పుదీనా-5/15, ముల్లంగి-8, పచ్చిమామిడి-20/22 (నిన్నటివి). నగరంలోని రైతు బజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి. **- ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ**

పట్టు స్పర్శ | చేనేత వస్త్రాల గొప్పతనం!

100% చేనేత ఉత్పత్తులతో

ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో వారి

వెడ్డింగ్, క్రిస్మస్ & సంక్రాంతి పండుగల సందర్భంగా
అతిపెద్ద & అత్యంత విశ్వసనీయ ప్రదర్శన అమ్మకం

LAST 2 DAYS ONLY!

తేది: 12 నుంచి 17 డిసెంబర్ 2025 (6 రోజులు మాత్రమే) ఉ. 10.30 నుంచి రా. 8.00 వరకు

వేదిక: ఎ కన్వెన్షన్ సెంటర్ బెంజ్ సర్కిల్ విజయవాడ

బనారసి ప్రత్యేక సేకరణ | పశ్చిమ బెంగాల్ బోటిక్ వస్తువులు | టస్సార్ కాంత & ప్రింటెడ్ | చందేరి / మహేశ్వరి / కోటా రాజ్‌కోట్ పటోలా | పోచంపల్లి ఇక్కత్ | బెంగళూరు ప్యూర్ క్రేప్ సిల్క్స్ | బీహార్ & జార్ఖండ్ టస్సార్ వస్త్రాల మెటీరియల్స్ | గద్వాల్ | కలంకారి | కాంచీపురం | పైతాని చీరలు | వెంకటగిరి / ఉప్పాడ జమ్దాని చీరలు మరియు కాటన్ దుస్తులు మెటీరియల్స్ | బెడ్ లినెన్లు | ఆభరణాలు

సంప్రదించండి: 95735 53337 లేదా 9000346337 Info@indiansilkgallery.com

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

పంపిణీ కార్యక్రమంలో నిర్వాహకులు

పెజ్జోనిపేట, న్యూస్‌టుడే : పిల్లలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని నవజీవన్ బాలభవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ తంబి జోసెఫ్ అన్నారు. స్థానిక నీతోటు మానసిక వికాస కేంద్రంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ప్రోగ్రాం మేనేజరు ఎండీ. వసంత, సునీత, శ్రావణ్ కుమార్, పావని, రమ్య, తిరుపతమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

గుంత.. రాకపోకలకు అవస్థ

తమ్మిన కృష్ణవీధిలో రోడ్డు మధ్యలో తవ్వి పూడ్చిన గుంత ప్రమాదకరంగా మారింది. దీంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించే ద్విచక్ర వాహన చోదకులు, స్థానికులు కిందపడి గాయాలు పాలవుతున్న సందర్భాలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దానికి మరమ్మతులు చేయించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, చిట్టినగర్**

ఇంట్లో దొంగతనంపై ఫిర్యాదు

భవానీపురం, న్యూస్‌టుడే : గొల్లపూడిలోని ఒక నివాసంలో దొంగతనానికి ప్రయత్నించిన సంఘటన ఇది. గొల్లపూడి వెంకటేశ్వర నగర్‌లో నూతలపాటి సీతామహాలక్ష్మి నివాసం ఉంటున్నారు. ఆమె భర్త ప్రసాద్ కొన్నాళ్ల కిందట మృతి చెందారు. ఈ నేపథ్యంలో రెండు నెలల కిందట హైదరాబాద్‌లో ఉంటున్న కుమార్తె ఇంటికి సీతామహాలక్ష్మి వెళ్లి ఉంటున్నారు. ఈ నెల 15న ఇంటి తలుపు తీసి ఉండటాన్ని ఆ పక్కనే అద్దెకు ఉంటున్న శంకరరావు గుర్తించి సీతామహాలక్ష్మికి సమాచారం ఇచ్చారు. ఆమె పోలీసులకు సమాచారం ఇవ్వగా వారొచ్చి పరిశీలించగా ఇంట్లో సామాన్లు చిందరవందరగా పడి ఉన్నాయి. ఇంట్లో ఏ విధమైన విలువైన వస్తువులు లేవని ఆమె పోలీసులకు తెలిపారు. ఈ మేరకు భవానీపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విషసర్పాల సంచారం.. భయంతో జనం

విజయవాడ రైల్వేస్టేషన్ సమీపంలోని రైల్వే బొగ్గులైను కాలనీలో విషసర్పాల సంచారం అధికంగా ఉంది. ఎక్కడ పడితే అక్కడ చెట్లు, ముళ్ల పొదలు పెరగడంతో విషసర్పాలకు ఆవాసంగా మారింది. నివాసాల్లోకి సైతం ఇవి వస్తుండటంతో ఉద్యోగులు, కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. నెల రోజుల వ్యవధిలో పది వరకు సర్పాలు ఇళ్లల్లోకి వచ్చినట్లు ఉద్యోగులు చెబుతున్నారు. వీటి సంచారంతో చాలా మంది క్వార్టర్లు ఖాళీ చేసి వెళ్తున్నారు. చిన్న పిల్లలు బయట ఆడుకునేందుకు భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలనీ చుట్టూ ఉన్న ముళ్లపొదలు వెంటనే తొలగించాలని ఉద్యోగులు విజ్ఞప్తి చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, పెజ్జోనిపేట

బాలురు ఆచూకీ లభ్యం

భవానీపురం, న్యూస్‌టుడే : ఇంటి నుంచి వెళ్లిన ఇద్దరు బాలుర ఆచూకీని భవానీపురం పోలీసులు కనుగొన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి...భవానీపురం ఊర్మిళా నగర్‌లో నివాసం ఉంటున్న భాస్కర్ మణికంఠ(14), ఎన్.హర్షవర్ధన్(12) ఈ నెల 12న ఇంటి నుంచి వెళ్లిపోయారు. వీరి ఆచూకీ కోసం భవానీపురం పోలీసులు మూడు బృందాలను ఏర్పాటు చేశారు. ఇబ్రహీంపట్నం మండలం మూలపాడులో వీరిద్దరూ ఉన్నట్లు సమాచారం రావడంతో సోమవారం తీసుకువచ్చారు. ఇంటి నుంచి ఎందుకు వెళ్లారంటూ పోలీసులు వారిని ప్రశ్నించగా పాఠశాలకు వెళ్లడం ఇష్టం లేక వెళ్లినట్లు తెలిపారు. ఆటోల్లో పడుకున్నట్లు వెల్లడించారు. భవానీపురం స్టేషన్ సీఐ విద్యార్థుల కుటుంబ సభ్యులను పిలిపించి వారిని అప్పగించారు.

29వ వర్ధంతి


మరణం : 16-12-1996

మా మాతృమూర్తి కీ॥శే॥ కానూర్ల నాగేంద్రమ్మ (చిట్టెమ్మ) గారు
దివికేగి నేటికి 29 వసంతాలు గడిచినా
మీ జ్ఞాపకాలను, దివ్య స్మృతులను మరువలేకున్నాము.
మీ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కానూర్ల వెంకట శ్రీనివాసరావు, Star Master Channel, VJA-1
కుటుంబ సభ్యులు
కానూర్ల జానకీరామయ్య, నాగేంద్రమ్మ, (చిట్టెమ్మ)
మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఉచిత హోమియో వైద్యశాల
విజయవాడ-1, ఫోన్ : 9866077755

అశ్రుతాంజలి

మరణం: 15-12-2025

శ్రీమతి సంబంగి రంగమ్మ గారు

ది: 15-12-2025 సోమవారం నాడు స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము. శోకతప్త హృదయాలతో..

భర్త: సంబంగి లక్ష్మణరావు మరియు కుటుంబ సభ్యులు
శ్రీనివాస్ శ్రీ కాళేశ్వరి లారీ సర్వీస్, విజయవాడ

అంతిమయాత్ర : ది: 17-12-2025 బుధవారం ఉ॥ 8 గంటలకు విజయవాడ పటమటలంక మసీదు వీధిలోని మా స్వగృహము నుండి బయలుదేరును.
సెల్ : 98668 89533, 99666 77599

(c) eenadu

విజయవాడ మధ్య

సిమెంటు రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

విద్యాధరపురం, న్యూస్‌టుడే : రాజీవ్ నగర్ ఉడాకాలనీలో రూ.2.34 కోట్ల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటరు తిరుపతమ్మతో కలిసి సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో 18 నెలల్లో రూ.300 కోట్ల అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. తెదేపా నాయకులు వైకుంఠం, శ్రీనివాసరావు, జయపాల్, మాజీ కార్పొరేటరు తులసి పాల్గొన్నారు.

17 నుంచి ధనుర్మాస ఉత్సవాలు

మధురానగర్, న్యూస్‌టుడే : దేవీనగర్‌లోని కోదండ రామ మందిరంలో తితిదే ఆల్వార్ ప్రబంధ ప్రాజెక్ట్ వారి సౌజన్యంతో ధనుర్మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షుడు కాటూరి వీర్రాజు తెలిపారు. ప్రతి రోజు ఉదయం నిత్య పూజలు, సాయంత్రం విష్ణు సహస్రనామ పారాయణం జరుగుతుందన్నారు. 30న మూల విరాట్టులకు పంచామృత స్వప్న సహస్ర ధారాభిషేకం, జనవరి 3న గుత్తుల దీపారాధన, 8న ముత్యాల హారతులు, 11న 108 గిన్నెల కుడారే పాయసం సమర్పణ, 14న గోదాదేవి కల్యాణం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
సీతారాంపురం–63036 11232, పాయకాపురం– 90631 44761

స్పందించారు.. సిమెంటు వేశారు

సత్యనారాయణపురం(గాంధీనగర్), న్యూస్‌టుడే : సత్యనారాయణపురంలోని పలు వీధుల్లో వర్షపు నీరు నిల్వలేకుండా ఉండడం కోసం కొత్తగా నిర్మించిన అస్తవ్యస్త కట్టడాలపై ‘ఈనాడు’లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. డ్రైనేజీకి ఇచ్చిన కనెక్షన్‌కు ఇరువైపులా మట్టిన సరిచేసి, సిమెంట్ వేశారు.

భూగర్భ జలాల పెంపుపై ప్రత్యేక దృష్టి

ఇంకుడుగుంతల నిర్మాణానికి రూ.1.47 కోట్లు ● 54 ప్రాంతాల్లో ఏర్పాటుకు సన్నాహాలు

విజయవాడ నగరపాలక సంస్థ, మధురానగర్

నగరంలోని మూడు నియోజకవర్గాల్లో సాంకేతిక పద్ధతిలో ఇంకుడుగుంతలు(రైన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్) నిర్మించేందుకు నగరపాలక సంస్థ నిర్ణయించింది. అందుకు రూ.1.47 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు. అన్ని డివిజన్లకు ఉపయుక్తమయ్యేలా వాటిని అనుసంధానిస్తూ ప్రాథమికంగా 54 ప్రాంతాల్లో నిర్మించనున్నారు. ఇందుకు సంబంధించిన అంచనా వ్యయానికి ఇప్పటికే ఆమోదం తెలిపారు.

గడచిన కొంతకాలంగా నగరంలో భూగర్భ జలాలు క్రమంగా తగ్గిపోతున్నాయి. వేసవిలో చాలా ప్రాంతాల్లో తాగునీటి కొరత ఏర్పడుతోంది. అత్యధికులు కేవలం మోటార్ల సాయంతో ట్యాంకర్లను నింపుకోవాల్సి వస్తోంది. కృష్ణా నది వెంట స్వల్ప ప్రాంతాలు మినహా, అత్యధిక ప్రాంతాల్లో చేతి బోర్లు, బోరుబావులు వేసినా నీరు సక్రమంగా రావడం లేదు. పలుచోట్ల 80-150 అడుగుల లోతున బోర్లు వేసినా సరిగా నీరు పడడంలేదు. వేసవిలో బోర్లు డీఫంక్ అవుతున్నాయి. నీరు ఇంకిపోతోంది. ఈ స్థితిలో చాలాచోట్ల 280 అడుగుల లోతున బోర్లు వేయందే నీరు పడడంలేదు.

కార్పొరేషన్ ప్రాంగణంలో ఇంకుడుగుంత

మూడు నియోజకవర్గాల్లో ఇలా..

- తూర్పులో 18 ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు నిర్మించేందుకు ఈ ఏడాది అక్టోబరులో నిర్ణయించారు. అందుకు రూ.49.50 లక్షలు వ్యయం అవుతుందని అంచనా వేసి నిధులు కేటాయించారు.
- ప్రస్తుతం పశ్చిమ, మధ్యలో పలు డివిజన్లలో 36 ఇంకుడుగుంతలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ● పశ్చిమంలో 18 ఇంకుడుగుంతలు నిర్మించేందుకు రూ.49.50 లక్షలు, మధ్యలోని 18 ప్రాంతాల్లో వీటి నిర్మాణానికి రూ.48.70 లక్షల వ్యయం అవుతుందని అంచనా వేశారు. వీటన్నింటినీ నూతన సాంకేతిక విధానంలో నిర్మించి వర్షపు నీటిని ఎక్కువగా భూమిలోకి ఇంకించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

అడుగంటిన జలాలు

నగరంలో బహుళ అంతస్తుల సంస్కృతి పెరిగింది. ఒక్కో బహుళ అంతస్తు భవనంలో 10-100 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. గేటెడ్ కమ్యూనిటీల్లో వందల సంఖ్యలో కుటుంబాలు ఉంటున్నాయి. నగరంలో సుమారు 10 గేటెడ్ కమ్యూనిటీలు, 3,600 బహుళ అంతస్తులు, 5వేల గ్రూప్‌హౌస్‌లు ఉన్నాయి. అలాగే నగరంలో 100 ప్రైవేటు వాటర్ ప్లాంట్లు ఉండగా.. వీటిల్లో అనుమతిలేని ప్లాంట్లే ఎక్కువ ఉన్నాయి. వీటి ద్వారా నిత్యం దాదాపుగా 5-7 మిలియన్ గ్యాలన్ల(ఎంజీడీ) భూగర్భ నీటిని తెల్గిగా తోడేస్తున్నారు. ఫలితంగా అత్యధిక ప్రాంతాల్లో భూగర్భ జలాలు చాలావరకు అడుగంటిపోతున్నాయి. ఈ స్థితిలోనే కనీసంగా వర్షాకాలంలో నీరు వృథా కాకుండా ఒడిసిపట్టి భూగర్భ జలాలను కొంత పెంచి నీటి సమస్యను నిలువరించాలని కార్పొరేషన్ భావిస్తోంది.

భక్తులకు పండ్ల పంపిణీ

చుట్టుగుంటలో భవానీలకు పండ్లు అందజేస్తున్న ట్రస్టు సభ్యుడు

చుట్టుగుంట, న్యూస్‌టుడే : చుట్టుగుంట విశాలాంధ్ర రోడ్డులోని బొబ్బిలి తాండ్రపాపారాయుడు రేచర్ల బ్రహ్మనాయుడు ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం భవానీ దీక్షాధారులకు పండ్లు, మంచినీటి సీసాలు అందజేశారు. ట్రస్టు వ్యవస్థాపక ఛైర్మన్ మడిచర్ల వెంకటేశ్వరరావు, బొంకూరు వెంకటేశ్వరరావు, నూకవరపు మాధవరావు, కె.అప్పారావు, అమరాపు చంటి, మరడాని కరుణాకర్ పాల్గొన్నారు.

ఆత్మీయ సత్కారం

ఆదిత్య, గోకరాజు గంగరాజులను సన్మానిస్తున్న విప్ ఉమామహేశ్వరరావు

మధురానగర్, న్యూస్‌టుడే : అజిత్‌సింగ్‌నగర్‌లోని సెంట్రల్ నియోజకవర్గ కార్యాలయాన్ని అఖిల భారత విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు, ఆర్ఎస్ఎస్ ప్రాంత ప్రచారక్ ఆదిత్య సోమవారం సందర్శించారు. వారికి ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సాదరంగా స్వాగతం పలికారు. శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 10 సంవత్సరాల్లో చేపట్టే కార్యక్రమాల గురించి విస్తృత ప్రచారం చేస్తున్నామని వారు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిపై చర్చించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను బొండా ఉమా వారికి వివరించారు. గంగరాజు తన సేవా కార్యక్రమాల ద్వారా లక్షలాది మందికి సేవలు అందిస్తున్నారని, రాజకీయాల్లో విలువలు కలిగిన నాయకుడంటూ ఎమ్మెల్యే ప్రశంసించారు.

జాతీయ రోలర్ హాకీలో పతకాలు

స్కేటర్లతో మురళీకృష్ణ, కబీర్

విజయవాడ క్రీడలు, : విశాఖలో నిర్వహించిన జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాయల్ రోలర్ స్కేటింగ్ క్లబ్‌కు చెందిన పలువురు స్కేటర్లు ప్రతిభచాటారు. ఇన్‌లైన్ హాకీలో పతకాలు గెలుపొందారని క్లబ్ చీఫ్ కోచ్ ఎం.డి.హుమయున్ కబీర్ తెలిపారు. కేడెట్ (అండర్-12)బాలికల ఇన్‌లైన్‌లో ఎన్.లేఖన పసిడి, టైనీ టాట్స్ (అండర్-8)బాలికల విభాగంలో కె.జ్ఞాపిక, ఎం.మోక్షజ్ఞ రజత పతకాలు కైవసం చేసుకున్నారు. అండర్-15 బాలుర ఇన్‌లైన్‌లో ఆర్.హస్వంత్ దీపక్, ఎన్.రిషిక్, ఆర్.దేవీశ్వర్ రజత పతకాలు సొంతం చేసుకున్నారని వివరించారు. సోమవారం సత్యనారాయణపురం జీబీఎస్ శాస్త్రి పార్కులో వారిని అభినందించారు. కృష్ణా జిల్లా రోలర్ స్కేటింగ్ సంఘం కార్యదర్శి బి.మురళీకృష్ణ పాల్గొన్నారు.

మహాసభల విజయవంతానికి పిలుపు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : విశాఖపట్నంలో ఈ నెల 31 నుంచి నిర్వహించే సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు దోనేపూడి కాశీనాథ్, నగర ప్రధాన కార్యదర్శి కె.దుర్గారావు పిలుపునిచ్చారు. గవర్నర్‌పేటలో ముఠా, హాకర్స్, షాప్, ఆశా, అంగన్‌వాడీ, బిల్డింగ్, ఆటో తదితర యూనియన్ల ఆధ్వర్యంలో సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. కార్మికుల హక్కులను కాలరాస్తూ లేబర్ కోడ్లను కార్పొరేట్ కంపెనీల కోసం తెచ్చారని విమర్శించారు. రోజుకు 8 గంటల పని విధానాన్ని మార్చి 10 గంటలు తెచ్చిందని దుయ్యబట్టారు. కార్మికులకు భద్రత కల్పించకుండా కార్పొరేట్ సేవలో మునిగి తేలుతున్నారని ఆరోపించారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, 4 లేబర్‌కోడ్లను రద్దు చేయాలని కోరుతూ నిర్వహించే మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎ.వెంకటేశ్వరరావు, వివిధ యూనియన్ల నాయకులు ఎ.కమల, సుధాకర్, వై.సుబ్బారావు, ఎం.సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శనలో సీఐటీయూ నాయకులు

సంగీత పోటీల్లో సత్తా

విద్యార్థులతో పాఠశాల సిబ్బంది

గాంధీనగర్, న్యూస్‌టుడే : గరికె ప్రభావతి స్మారక రాష్ట్ర స్థాయి సంగీత పోటీల్లో సత్యనారాయణపురంలోని కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు ప్రతిభచూపారు. ఈ నెల 10వ తేదీన గుంటూరులో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు అమృతవల్లి, పి.హెచ్.చక్రిక, జి.వి.జోవిత, ఎ.లీలాకౌశిక్, విశిష్ట, వి.అనుపమ, వైష్ణవి, పి.సాహిత్య తదితరులు బహుమతులు సాధించారు. వీరికి నగదు, ప్రశంసా పత్రాలు అందజేశారు. శిక్షణ ఇచ్చిన ఇంద్రకీలాద్రిశర్మను ప్రిన్సిపల్ ఆదిశేషశర్మ అభినందించారు.

కేకు కోసి బొండా ఉమాకు తినిపిస్తున్న దయానందం

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

మధురానగర్, న్యూస్‌టుడే : మధురానగర్ మెయిన్‌రోడ్డులో సోమవారం రాత్రి మధురానగర్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కేకు కోశారు. ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం క్రైస్తవులకు అండగా ఉంటుందని తెలిపారు. నియోజకవర్గంలో పాస్టర్లకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. సంఘ సేవకులకు, పాస్టర్లకు.. రోడ్డు ప్రమాద బీమా బాండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో దయానందం, పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు చేయూత

సూర్యారావుపేట, న్యూస్‌టుడే : తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు నెల్లిబండ్ల బాలస్వామి పుట్టిన రోజు వేడుకలు సోమవారం సూర్యారావుపేటలోని తెదేపా కార్యాలయం వద్ద నిర్వహించారు. తెలుగు యువత, ఆటో వర్కర్స్ యూనియన్, లెనిన్‌సెంటర్, బీసెంట్‌రోడ్డు హాకర్లు, తెదేపా నాయకుల సమక్షంలో కేకు కోశారు. 23వ డివిజన్ పరిధిలో పనిచేసే 52 మంది పారిశుద్ధ్య కార్మికులకు చీరలు, పురుషులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. కోటి, చింతా దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

చీరలు పంపిణీ చేస్తున్న బాలస్వామి, కోటి

పట్టు స్పర్శ — చేనేత వస్త్రాల గొప్పతనం!
100% చేనేత ఉత్పత్తులతో
ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో వారి
వెడ్డింగ్, క్రిస్మస్ & సంక్రాంతి పండుగల సందర్భంగా
అతిపెద్ద & అత్యంత విశ్వసనీయ ప్రదర్శన అమ్మకం
LAST 2 DAYS ONLY!
తేది: 12 నుంచి 17 డిసెంబర్ 2025 (6 రోజులు మాత్రమే) ఉ. 10.30 నుంచి రా. 8.00 వరకు
వేదిక: ఎ కన్వెన్షన్ సెంటర్ బెంజ్ సర్కిల్ విజయవాడ
బనారస్ ప్రత్యేక సేకరణ | పశ్చిమ బెంగాల్ బాటిక్ వస్తువులు | టస్సార్ కాంత & ప్రింటెడ్ | చందేరి / మహేశ్వరి / కోటా రాజ్‌కోట్ పటోలా | పోచంపల్లి ఇక్కత్ | బెంగళూరు ప్యూర్ క్రేప్ సిల్క్స్ | బీహార్ & జార్ఖండ్ టస్సార్ వస్త్రాల మెటీరియల్స్ | గద్వాల్ | కలంకారి | కాంచీపురం | పైతాని చీరలు | వెంకటగిరి / ఉప్పాడ జమ్దాని చీరలు మరియు కాటన్ దుస్తులు మెటీరియల్స్ | బెడ్ లినెన్లు | ఆభరణాలు
సంప్రదించండి: 95735 53337 లేదా 9000346337 Info@indiansilkgallery.com

అలరించిన సంగీత విభావరి

సత్కార కార్యక్రమంలో నిర్వాహకులు

గాంధీనగర్: రమణ కోకిల ఆర్కెస్ట్రా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఆశిష్ స్టూడియోలో నిర్వహించిన సినీ సంగీత విభావరి అలరించింది. గాయకులు పలు చిత్రాల్లోని పాటలను శ్రావ్యంగా ఆలపించారు. కళాకారులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సింగంపల్లి రమణ, పరుచూరి విజయలక్ష్మి, చింతకాయల చిట్టిబాబు, డేవిడ్‌రాజు, అశోక్‌ఆనంద్ పాల్గొన్నారు.

మందులపై జీఎస్టీ తొలగించాలి

గాంధీనగర్ : కేంద్ర ప్రభుత్వం మందులపై జీఎస్టీ తొలగించాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ సేల్స్ రిప్రజంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి.కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ధర్నా చౌక్‌లో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్మిక చట్టాలను యథావిధిగా అమలు చేయాలని, లేబర్‌కోడ్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు స్పందించని పక్షంలో ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. నాయకులు కృష్ణయ్య, కోటేశ్వరరావు, రవికుమార్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

కలెక్టరేట్‌లో శ్రీరాములు చిత్ర పటానికి నమస్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ,

పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీ రాజశేఖరబాబు

ఆంధ్రరత్న భవన్‌లో గురునాథం, నరసింహారావు తదితరులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కోరుతూ.. అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయం, ఆయన చేసిన పోరాటం చాలా గొప్పదని కలెక్టర్ జి.లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన ఆయన త్యాగనిరతిని స్మరించుకున్నారు. సోమవారం కలెక్టరేట్, సీపీ కార్యాలయాల్లో అమరజీవి చిత్రపటాలకు వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : పొట్టి శ్రీరాములు ఆమరణ నిరాహారదీక్ష వల్లే ఆంధ్రరాష్ట్రం ఏర్పడటమే కాకుండా భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు నాంది పలికిందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఆంధ్రరత్నభవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వి.గురునాథం, నరహరిశెట్టి నరసింహారావు, అన్సారీ, వేముల శ్రీనివాస్, కుసుమంచి గణేష్ పాల్గొన్నారు.

సత్యనారాయణపురం(గాంధీనగర్) : సత్యనారాయణపురంలోని శివాజీ కేఫ్ సెంటర్‌లో అమరజీవి పొట్టిశ్రీరాములు ఆత్మార్పణదినోత్సవం నిర్వహించారు. తెదేపా డివిజన్ ఇన్‌ఛార్జి గార్లపాటి విజయ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కోసం ఆమరణ నిరాహార దీక్ష చేశారని కొనియాడారు. డివిజన్ అధ్యక్షుడు నాళం కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పొట్లూరి కృష్ణ ప్రసాద్, తుమ్మలపెంట శ్రీనివాస్, సాంబశివరావు పాల్గొన్నారు.

‘బీమా రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐలు సరికాదు’

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : కేంద్ర మంత్రివర్గం బీమా రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐ) పరిమితిని 100 శాతానికి పెంచిందని ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ యూనియన్ మచిలీపట్నం డివిజన్ సంయుక్త కార్యదర్శి చిలకలపూడి కళాధర్ పేర్కొన్నారు. ప్రస్తుతం బీమా రంగంలో విదేశీ పెట్టుబడులు కేవలం 32 శాతమేనని, ఇలాంటి పరిస్థితుల్లో పరిమితిని 100 శాతానికి పెంచడం అవివేకమైన చర్య అని అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థకు, దేశీయ బీమా సంస్థలకు నష్టం వస్తుందన్నారు. ఇప్పటికే ఉన్న బీమా కంపెనీలను విదేశీ సంస్థలు కుట్రపూరితంగా స్వాధీనం చేసుకునే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ.. దీనిపై ప్రజాభిప్రాయాన్ని సమీకరించేందుకు పోరాటం చేస్తామని కళాధర్ పేర్కొన్నారు.

బ్లేడ్లతో దాడులు.. ఇరు వర్గాలపై కేసులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : గాంధీనగర్ అలంకార్ కూడలిలో.. గొడవపడి ఒకరిపై ఒకరు బ్లేడ్లతో దాడి చేసుకున్న ఇరువర్గాలపై గవర్నర్‌పేట పోలీసులు కేసులు నమోదు చేశారు. వాంబేకాలనీకి చెందిన డొక్కు శివనాగరాజు (29) ఆదివారం మధ్యాహ్నం మద్యం మత్తులో అలంకార్ సెంటరులో నడిచి వెళుతూ ముందు వెళుతున్న ఒక వ్యక్తిని ఢీకొన్నారు. ఇద్దరూ ఒకరితో ఒకరు గొడవ పడుతుండగా.. అటుగా వెళుతున్న ముగ్గురు యువకులు వారిని విడతీసి సర్దిచెప్పారు. ఈ క్రమంలో గొడవ జరిగి.. ఆ ముగ్గురు శివనాగరాజును కొట్టారు. బ్లేడ్‌తో దాడి చేయగా.. గాయాలయ్యాయి. మస్తాన్‌వలీ, హరి, వరుణ్ తనపై దాడి చేశారంటూ.. శివనాగరాజు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

మరో కేసులో... ఎనికేపాడు కార్మికనగర్‌కు చెందిన షేక్ మస్తాన్‌వలీ (25) ఆదివారం మధ్యాహ్నం తన స్నేహితులతో కలిసి గాంధీనగర్‌లో వెళుతున్నారు. వారికి తెలిసిన శివనాగరాజు.. వేరే వ్యక్తితో గొడవ పడుతుండగా చూసి ఆగారు. వారిని విడతీశారు. ఈ క్రమంలో శివనాగరాజు వీరితో ఘర్షణ పడి చేతులు, కాళ్లతో తన్నారు. బ్లేడ్‌తో దాడి చేశారు. దీంతో మస్తాన్‌వలీకి గాయమైంది. క్షతగాత్రుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శివనాగరాజుపై గవర్నర్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు.

అశ్రుతాంజలి
మరణం: 15–12–2025
శ్రీమతి సంబంగి రంగమ్మ గారు
ది: 15-12-2025 సోమవారం నాడు స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము. శోకతప్త హృదయాలతో..
భర్త: సంబంగి లక్ష్మణరావు మరియు కుటుంబ సభ్యులు
శ్రీనివాస్ శ్రీ కాళేశ్వరి లారీ సర్వీస్, విజయవాడ
అంతిమయాత్ర : ది: 17–12–2025 బుధవారం ఉ॥ 8 గంటలకు విజయవాడ పటమటలంక మసీదు వీధిలోని మా స్వగృహము నుండి బయలుదేరును.
సెల్ : 98668 89533, 99666 77599

PUBLIC NOTICE
To whomsoever it may concern
My client Axis Bank Retail Assets center, Vijayawada, states that 1.Sri Kanchibhotla Pavan Kumar & 2. Sri Kanchibhotla Venkata Krishna Sons of Gopala Krishna Murthy are the absolute owners of the property bearing D.No. 74-32-18, Flat No. E-3, Fourth Floor, Sri Sai Residency, Pandari Puram, in R.S.No.229/3, of Vijayawada Municipal Corporation, NTR District, an Extent of 629.2 Sq.yds init 1/15th undivided Share of 41.94 Sq.yds, with a plinth area of 782 Sq.ft, of Flat No.E-3, Fourth floor of Sri Sai Residency bearing Old Assessment no.31508, New Assessment No.245407, along with Car parking, Lift, Stair case, Common area and with Common facilities etc., having purchased the same from 1. Sri.Yelamanchili Subbarao S/o Venkata Ramayya & 2. M/s Sri Vani Constructions Represented by its Proprietor Mulpuri Upendra S/o Radhakirshna Murthy (Sellers), by a sale Deed dated 29-11-2006 registered as document No. 5778/2006 at the office of Patamata Sub Registrar office, Vijayawada.The original of the said document bearing Registration No. 5778/2006 registered at Patamata Sub Registrar, Vijayawada, were lost by my client, while in their custody. The said property is in possession of 1. Sri Kanchibhotla Pavan Kumar & 2. Sri Kanchibhotla Venkata Krishna Sons of Gopala Krishna Murthy and are absolutely free from any encumbrance whatsoever. If any person has any claim or interest over the said property, he/she is requested to forward their claims along with the relevant documents to me within 15 days of this public notice. If I do not receive any claim from any person with in 15 days, it will be strictly presumed that this property is absolutely free from any claim or encumbrance and no one has any claim over this property.
Date: 15.12.2025
S.V.V.S.S.GANESH KUMAR, Advocate, D.No.17-23-15, Seethampeta, RAJAHMUNDRY-533104. Ph: 98854 34455.

సత్యవర్ధన్ కేసులో నిందితులకు రిమాండ్ పొడిగింపు

ఈనాడు - అమరావతి : సత్యవర్ధన్‌పై దాడి, అపహరణ కేసులో నలుగురు నిందితులకు విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టు రిమాండ్ పొడిగించింది. రిమాండ్‌లో ఉన్న కొమ్మా కోట్లు, తేలప్రోలు రాము, వజ్రకుమార్, యర్రంశెట్టి రామాంజనేయులును కారాగారం నుంచే వీసీ ద్వారా న్యాయాధికారి భాస్కరరావు ఎదుట వర్చువల్‌గా హాజరుపర్చారు. వీరికి ఈనెల 29వ తేదీ వరకు రిమాండ్ పొడిగించారు. నిందితుల కస్టడీపై ఇరుపక్షాల వాదనలు సోమవారం పూర్తి అయ్యాయి. తీర్పు బుధవారం వెలువడనుంది.

❖ **మద్యం కేసులో నిందితుల పిటిషన్లపై విచారణ వాయిదా..** మద్యం కేసులో నిందితుడు చాణక్య బెయిల్ పిటిషన్‌పై విచారణ సోమవారం ఏసీబీ కోర్టులో వచ్చింది. దీనిపై వాదనలు 17వ తేదీకి వాయిదా పడ్డాయి. అనిల్ చోఖ్రా వేసిన బెయిల్ పిటిషన్‌పై సిట్ కౌంటర్ దాఖలు చేసేందుకు వీలుగా బుధవారానికి కోర్టు వాయిదా వేసింది. జైలులో వసతులు కావాలని కోరుతూ అనిల్ చోఖ్రా, వెంకటేష్ నాయుడు వేసిన పిటిషన్లపై వాదనల నిమిత్తం ఈనెల 17వ తేదీకి న్యాయాధికారి వాయిదా వేశారు. ఇంటి నుంచి భోజనం అనుమతించాలని నిందితుడు రోనక్ వేసిన పిటిషన్‌పై విచారణను మంగళవారానికి వాయిదా పడింది.

❖ **మావోయిస్టులకు రిమాండ్ పొడిగింపు..** కానూరులోని కొత్త ఆటోనగర్‌లో అరెస్టు అయిన మావోయిస్టులకు కోర్టు రిమాండ్ పొడిగించింది. రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న 26 మందిని వర్చువల్ విధానంలో జైలు అధికారులు విజయవాడలోని తాలూకా కోర్టులో న్యాయాధికారి ఎదుట ప్రవేశపెట్టారు. వీరికి ఈనెల 29వ తేదీ వరకు రిమాండ్ పొడిగిస్తూ న్యాయాధికారి లెనిన్ బాబు ఆదేశాలు ఇచ్చారు.

❖ **నిందితులకు ముగిసిన కస్టడీ..** నకిలీ మద్యం కేసులో నలుగురు నిందితులకు ఐదు రోజుల కస్టడీ ముగిసింది. కట్టా రాజు, సయ్యద్ హాజీ, అంతదాస్, మిథున్ దాస్‌లను ఎక్సైజ్ పోలీసులు సోమవారం వైద్య పరీక్షల చేయించిన తర్వాత విజయవాడలోని ఎక్సైజ్ కోర్టులో హాజరుపర్చారు. అనంతరం వీరిని న్యాయాధికారి రిమాండ్ నిమిత్తం కారాగారానికి తరలించమని ఆదేశాలిచ్చారు. ములకలచెరువు కేసులో నిందితులుగా ఉండి.. మదనపల్లె కారాగారంలో రిమాండ్‌లో ఉన్న బాలాజీ, సుదర్శన్‌లను ఎక్సైజ్ అధికారులు పీటీ వారెంట్‌పై సోమవారం ఎక్సైజ్ కోర్టులో హాజరుపర్చారు. వీరికి ఈనెల 18వ తేదీ వరకు న్యాయాధికారి రిమాండ్ విధించారు. అనంతరం వీరిని మదనపల్లె కారాగారానికి తరలించారు. ఈ కేసులో నిందితుడైన ధారబోయిన ప్రసాద్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ కోసం 18వ తేదీకి న్యాయాధికారి లెనిన్ బాబు వాయిదా వేశారు.

టీడీఆర్ బాండ్లు కొనిపెడతానని మోసం

మధురానగర్, న్యూస్‌టుడే : ఒక అపార్ట్‌మెంట్ 5వ అంతస్థు నిర్మాణానికి టీడీఆర్ బాండ్లు కొనిపెడతానంటూ గుత్తేదారుడిని మోసం చేసిన సివిల్ ఇంజినీర్‌పై అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. న్యూఆర్ఆర్‌పేట సుబ్బరాజునగర్‌కు చెందిన పొట్నూరు సురేష్ గుత్తేదారుగా పనిచేస్తున్నారు. న్యూఆర్ఆర్‌పేట రోడ్డులో ఒక అపార్ట్‌మెంట్ నిర్మిస్తున్నారు. దీనికి పెద్దిరెడ్ల సురేష్‌బాబు అనే సివిల్ ఇంజినీర్‌కు నిర్మాణ బాధ్యతలు అప్పగించారు. 5వ అంతస్థు నిర్మాణానికి టీడీఆర్ బాండ్లు కావాలని సురేష్ కోరారు. తనకు తెలిసిన వారు విక్రయిస్తున్నారని చెప్పడంతో. . 2024, డిసెంబరు 26న రూ.25లక్షలు సురేష్‌బాబుకు ఇచ్చారు. 2024, డిసెంబరు 27న ప్రభుత్వం పొట్నూరు సురేష్ పేరు మీద టీడీఆర్ బాండ్లు బదిలీ చేసింది. సదరు టీడీఆర్ బాండ్లను నగరపాలకసంస్థకు ఇచ్చి అపార్ట్‌మెంట్ 5వ అంతస్థు నిర్మాణానికి అనుమతులు తీసుకురావాలని.. వాటిని సివిల్ ఇంజినీర్ సురేష్‌బాబుకు ఇచ్చారు. 2025, జనవరి 5న సురేష్‌బాబు గుత్తేదారు సురేష్‌కు ఫోన్ చేసి, తాను 5వ అంతస్థు నిర్మాణానికి అనుమతుల కోసం దరఖాస్తు చేశానని దీనికి సంబంధించి ఓటీపీ వస్తుందని చెప్పమన్నారు. సురేష్ తనకు వచ్చిన ఓటీపీ చెప్పారు. తర్వాత రూ.25 లక్షల విలువైన టీడీఆర్ బాండ్లు సివిల్ ఇంజినీర్ సురేష్‌బాబుకు బదిలీ అయిపోయానని తెలుసుకున్నారు. దీనిపై అతడిని ప్రశ్నించారు. ఒకటి రెండు రోజుల్లో రూ.25లక్షలు తిరిగి చెల్లిస్తానని చెప్పి.. ఇప్పటికీ చెల్లించలేదు. మోసపోయినట్లు గ్రహించి అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు పెద్దిరెడ్ల సురేష్‌బాబుపై ఫిర్యాదు చేయగా.. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటిపై దాడి.. ఆపై దుర్భాషలు

మధురానగర్, న్యూస్‌టుడే : పాత గొడవల నేపథ్యంలో ఇంటిపై దాడి చేయడమే కాకుండా భార్యాభర్తలను చంపుతానని బెదిరించిన వ్యక్తిపై అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు ఆదివారం రాత్రి కేసు నమోదు చేశారు. అజిత్‌సింగ్‌నగర్ ఫైపులరోడ్డుకు చెందిన బొగిరి ప్రవీణ్‌కుమార్ రైల్వేలో పనిచేస్తుంటారు. ఇతనికి బిట్రగుంటలో ఉండే బంధువు బొగిరి ప్రభాకర్‌కు మధ్య గొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 11వ తేదీ సాయంత్రం బిట్రగుంట నుంచి ప్రభాకర్ విజయవాడలోని ప్రవీణ్‌కుమార్ ఇంటికి వచ్చి గొడవ చేశారు. గేటును కాలితో తన్ని ప్రవీణ్ కుమార్‌ను, అతని భార్య నిర్మలను దుర్భాషలాడారు. చంపుతానని బెదిరించారు. ఈ ఘటనపై నిర్మల అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రథమ వర్ధంతి



జననం 01-07-1947
మరణం 28-12-2024
కీ॥శే॥ ఉల్చి వెంకటరావు గారు
(Retd. Mail Guard)
నువ్వు నా చేయి పట్టుకొని నడిపిస్తున్నప్పుడు తెలియలేదు, ఒక మహానుభావుడి అడుగుజాడల్లో నడుస్తున్నానని..
నువ్వు భుజాల మీద కూర్చోబెట్టుకొని లోకం చూపిస్తున్నప్పుడు తెలియలేదు, దేవుడి మీద కూర్చుని లోకం చూస్తున్నానని..
నువ్వు సలహాలు ఇస్తున్నప్పుడు తెలియలేదు, ఒక యోధుడి జీవిత అనుభవాలను తెలుసుకొంటున్నానని.. నువ్వు నా గెలుపు కోసం పడే తపనను చూసినప్పుడు తెలియలేదు నువ్వు లేకపోతే నాకు జీవితం లేదని.. నీ ఋణం ఎన్ని జన్మలు ఎత్తినా తీర్చుకోలేనిది, నీ జ్ఞాపకాలు కట్టె కాలే వరకు చెరిగిపోనివి!
భార్య: ఉల్చి విజయలక్ష్మి
కుమార్తెలు: మల్లెల సునీత, కందిపాటి నీలిమ, సోమిశెట్టి అంజనీదేవి
కుమారుడు: ఉల్చి అంజినాయుడు
అల్లుళ్ళు, కోడలు, మనుమలు మరియు మనుమరాళ్ళు
సంవత్సరీకం: ది. 17-12-2025 బుధవారం సోపిరాల, చినగంజాం నందు జరుగును. ✆ 98494 35184

వ్యాయామానికి తోడు... ఇలా తిని చూడు!

బాగా వర్కవుట్స్ చేస్తున్నారా..?
మరి దానికి ముందు తీసుకొనే ఆహారం (ప్రీ వర్కవుట్ మీల్),
తర్వాత తీసుకొనే ఆహారం (పోస్టు వర్కవుట్ మీల్)పై శ్రద్ధ పెడుతున్నారా?
అలా చేయకుంటే సానుకూల ఫలితాలు ఆలస్యమవుతాయని చెబుతున్నారు ఫిట్‌నెస్ నిపుణులు.
మీ లక్ష్యం కండలు పెంచడమైనా, కొవ్వులు కరిగించడమైనా, బరువు పెరగడమైనా, తగ్గడమైనా..
ప్రీ, పోస్టు వర్కవుట్ మీల్స్ చాలా కీలకమని చెబుతున్నారు.
ఈ ఆహారాన్ని 'విండో ఆఫ్ గ్రోత్'గా పేర్కొంటున్నారు.



- ఈనాడు, అమరావతి

● కొందరు తొందరగా బరువు తగ్గాలని అసలు తినకుండా వ్యాయామం చేస్తారు. మరికొందరు అతిగా తినేస్తారు. ఈ రెండూ ప్రమాదమే.

● కసరత్తులు చేయడానికి శక్తినివ్వడమే కాదు. మీ కండర కణజాలం దెబ్బతినకుండా ముందు తీసుకునే ఆహారం కాపాడుతుంది.

● అది ఎక్కువ కార్బోహైడ్రేట్లు, మధ్యస్థాయిలో ప్రొటీన్లు, తక్కువ కొవ్వు పదార్థాల సమాహారంగా ఉండాలి.

● కార్బోహైడ్రేట్లు కసరత్తులు చేస్తున్నంత సేపూ శక్తినిస్తాయి. ప్రొటీన్లలోని అమైనో ఆమ్లాలు కండరాలు దెబ్బతినకుండా కాపాడతాయి. శరీరం ప్రొటీన్ తీసుకోవడాన్ని నిదానంగా జరిగేలా కొవ్వులు చేస్తాయి.

ప్రీ వర్కవుట్ మీల్‌గా ఇవి మేలు...

● **శనగల చాట్:** నల్ల, తెల్ల శనగల్లో పిండిపదార్థాలు ఎక్కువగా, ప్రొటీన్ మీడియంగా, కొవ్వులు స్వల్పంగా ఉంటాయి.

● **ఓట్స్, నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లు:** ఓట్స్ కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్. ఇందులో ఫైబర్, విటమిన్-బి ఎక్కువగా ఉంటుంది. నీటిశాతం ఎక్కువగా ఉండే పళ్లు శరీరాన్ని డీ హైడ్రేట్ కాకుండా ఉంచుతాయి.

● **షేక్‌లు, స్మూతీలు:** కఠిన వ్యాయామాలు చేసేవారు..పాలు, అరటిపండ్లు, ఓట్స్, పీనట్ బటర్, బాదం, జీడిపప్పు ఇలా మనకు అందుబాటులో ఉన్న వాటితో షేక్‌లు, స్మూతీలు చేసుకొని తాగొచ్చు.

● **ఆలూ చాట్:** బంగాళదుంపను ఉడకపెట్టి..అందులో కొంచెం పెరుగు, మిరియాల పొడి కలుపుకొని తినొచ్చు. బంగాళదుంపకు బదులు చిలగడదుంప తీసుకోవచ్చు.

● **అరటిపండు, పీనట్ బటర్ రోటీ :** అరటిపండులో పొటాషియం ఉంటుంది. రోటీ కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్. పీనట్ బటర్‌లో ప్రొటీన్ ఉంటుంది. పీనట్ బటర్ అంటే అలర్జీ ఉన్నవారు ఆల్మండ్ బటర్‌ను తీసుకోవచ్చు.

కసరత్తులు ప్రారంభించే 15 నిమిషాల ముందు కావాలనుకుంటే గ్రీన్ టీ, బ్లాక్ కాఫీ తాగొచ్చు. సాయంత్రం కసరత్తులు చేస్తే బ్లాక్ కాఫీ వద్దు.

వర్క్ అవుట్ తర్వాత?

● వ్యాయామం చేశాక మీ కండరాల కణజాలం దెబ్బతినొచ్చు. దాన్ని కాపాడటానికి, సాధారణ స్థితికి తీసుకురావడానికి ప్రొటీన్ చాలా అవసరం.

● దీంతోపాటు శక్తి కోసం కొద్ది మొత్తంలో కార్బోహైడ్రేట్లు, అలాగే చాలా తక్కువ మొత్తంలో కొవ్వులు తీసుకోవాలి. మీరు తీసుకునే పోస్ట్ వర్కవుట్ మీల్ ఫాస్ట్ రికవరీగా పనిచేయాలి.

● చాలామంది వే ప్రొటీన్ తీసుకుంటారు. దాన్ని నీళ్లలోనే తాగాలి. పాలతో తీసుకుంటే జీర్ణ ప్రక్రియ నిదానంగా సాగుతుంది.

● వే ప్రొటీన్‌కు బదులు పాలు, అరటి పండు, గ్రిల్డ్ చికెన్, బంగాళదుంప, మసాలా పన్నీర్ చన్నా, ఎగ్ వైట్స్, పళ్లు, ఖర్జూరాలు, పెసరట్టు, పన్నీర్, మిల్క్ దలియా, ఓట్స్ తీసుకోవచ్చు.

● ఉదయం వ్యాయామం చేసేవాళ్లు ప్రీ వర్క్ అవుట్ మీల్‌గా అల్పాహారం తీసుకోవచ్చు.

ఎంత సమయం ముందు?

● ఇది మెటబాలిజంపై ఆధారపడి ఉంటుంది. కసరత్తులు చేసే గంట, రెండు గంటల ముందు ప్రీ వర్కవుట్ మీల్ తీసుకోవాలి.

● తీసుకున్న ఆహారం వ్యాయామం చేసేటప్పుడు అసౌకర్యంగా అనిపించకూడదు.

● పోస్ట్ వర్కవుట్ మీల్ వ్యాయామానికి గంట తర్వాత తీసుకోవాలి

● కఠినమైన వ్యాయామాలు చేసే వారు కండరాల పునరుద్ధరణకు గంట లోపు తీసుకుంటే మంచిది.

ఖాళీ కడుపుతో వ్యాయామం వద్దు...

చాలా మంది ఏమీ తినకుండా వ్యాయామం చేస్తారు. వ్యాయామం తర్వాత ఏమీ తినకుండా బ్లాక్ కాఫీ, గ్రీన్ టీతో సరిపెడతారు. ఇవి రెండూ మంచివి కాదు. దీని వల్ల ఆశించిన ఫలితాలు రావు. మనం ఏ చిన్న వ్యాయామం చేసినా శరీరం కార్టిసోల్ అనే హార్మన్‌ను విడుదల చేస్తుంది. కార్టిసోల్‌ను నియంత్రించాలంటే పోస్టు వర్కవుట్ మీల్ చాలా అవసరం. ఇన్సులిన్ బ్యాలెన్స్ అవ్వాలన్నా... గ్లైకోజెన్ స్టోరేజ్ ఫుల్‌ఫిల్ కావాలన్నా పోస్టు వర్కవుట్ మీల్ కీలకం

– గోకుల్ యలగందుల, ఫిట్‌నెస్ కోచ్

ఎవరో వదిలేసిన ఈ శునకం.. నేడు రక్తదాత

ఒకసారి కాదు రెండుసార్లు కాదు పదులసార్లు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలుస్తున్న వారెందరో ఉన్నారు. ఈ శునకం కూడా అనేకసార్లు రక్తదానం చేసి తోటి కుక్కల ప్రాణాలు కాపాడింది. ఏడాది క్రితం అనారోగ్యంతో ఉన్న ఈ శునకాన్ని ఎవరో ఖమ్మం నగరంలోని జిల్లా పశువైద్యశాల పరిసరాల్లో వదిలేసి వెళ్లారు. గమనించిన సిబ్బంది దానికి వైద్య సేవలు అందించడంతో పూర్తిగా కోలుకుంది. తర్వాత అక్కడే ఉండిపోవడంతో ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బందికి మచ్చికైంది. దీన్ని వారు ముద్దుగా 'పులి' అని పిలుస్తున్నారు. వారు పెట్టింది తింటూ అక్కడే ఉండే ఈ శునకం ఇప్పటివరకు ఏడుసార్లు రక్తదానం చేసినట్లు పశువైద్య సంచాలకులు డా.శ్రీనివాసరావు, డా.కిశోర్ తెలిపారు. గాయపడిన, అనారోగ్యానికి గురైన కుక్కలకు రక్తం ఎక్కించాల్సిన అత్యవసర పరిస్థితుల్లో దీని నుంచి రక్తం సేకరించినట్లు వెల్లడించారు.

–న్యూస్‌టుడే, ఖమ్మం అర్బన్

వీర్యమా.. విషమా!

అనగనగా ఓ వ్యక్తి... తన వీర్యాన్ని ఇతోధికంగా దానమిచ్చేశాడు... ఆ దానం 200 కుటుంబాల్లో కల్లోలం రేపింది. ప్రపంచవ్యాప్తంగా స్పెర్మ్ బ్యాంకుల స్థితిగతులను ప్రశ్నార్థకం చేసింది. అసలేం జరిగిందంటే...



సహజసిద్ధంగా భర్త ద్వారా గర్భందాల్చలేనివారు, ఒంటరి మహిళలు దాతల వీర్యం ద్వారా మాతృత్వాన్ని పొందుతుంటారు. ఈ అవసరాన్ని తీర్చేందుకు స్పెర్మ్ బ్యాంకులు పుట్టుకొచ్చాయి. డెన్మార్క్‌లోని యూరోపియన్ స్పెర్మ్ బ్యాంక్‌కు ఓ వ్యక్తి తన వీర్యాన్ని దానమిచ్చారు. దీంతో 14 దేశాల్లో దాదాపు 200 మంది చిన్నారులు జన్మించారు. విషాదమేంటంటే ఆ దాతలోని జన్యు ఉత్పరివర్తనం వల్ల.. పుట్టిన చిన్నారులు క్యాన్సర్ బారినపడే ముప్పు ఉందని నిపుణులు తేల్చారు. ఇప్పటికే వారిలో కొందరు మృత్యువాతపడ్డారు. మిగతావారి మెడపై క్యాన్సర్ కత్తి వేలాడుతోంది. ఈ నేపథ్యంలో ఒక దాత వీర్యాన్ని అంత విరివిగా ఎందుకు ఉపయోగించారు? ప్రామాణిక పరీక్షల్లో ఆ ఉత్పరివర్తన ఎందుకు బయటపడలేదు.. అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

స్క్రీనింగ్ కీలకం...కానీ!

● ఇటీవల అనేక క్లినిక్‌లు తమ జన్యు స్క్రీనింగ్‌ను విస్తృతం చేశాయి. ఈ పరీక్షల్లో చిన్నతనం లేదా పెద్దయ్యాక ఉత్పన్నమయ్యే రుగ్మతలతో ముడిపడ్డ వందల జన్యువులనూ పరిశీలిస్తున్నారు. ● అయితే ఈ పరిజ్ఞానంతో వ్యాధికారక వేరియంట్లన్నింటినీ గుర్తించలేరు. అనేక జన్యు ఉత్పరివర్తనలను ఇటీవలే గుర్తించి ఉండటం లేదా దానితో వచ్చే సమస్యలపై ఆధారాలు చాలా స్వల్పంగానే ఉండడం వంటి కారణాల వల్ల కొన్ని అరుదైన ఉత్పరివర్తనాలను సాధారణ స్క్రీనింగ్‌లలో చేర్చడంలేదు. ● 200 మంది శిశువుల జననానికి కారణమైన డెన్మార్క్ దాత విషయంలోనూ అదే జరిగింది. పరీక్షల్లో ఎలాంటి అనుమానిత లక్షణాలూ వెలుగుచూడలేదు. అది చాలా అరుదైన ఉత్పరివర్తన కావడమే దీనికి కారణం. ● అందువల్ల విస్తృత స్క్రీనింగ్ కన్నా.. ఒక దాత వీర్యాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎంతమంది చిన్నారుల జననానికి వాడాలన్నదానిపై పరిమితి ఉండాలని నిపుణులు చెబుతున్నారు. ● బ్రిటన్‌లో పది మంది మహిళలకు మించి ఒక దాత వీర్యాన్ని వాడకూడదు. అయితే ఈ పరిమితి ఆ దేశ పరిధిలోనే వర్తిస్తాయి. దాత వీర్యం సరిహద్దులు దాటిన సందర్భంలో ఇవి వర్తించబోవు. ● దీన్ని కట్టడి చేసేందుకు సమగ్రమైన అంతర్జాతీయ చట్టాలు కూడా లేవు. బెల్జియంలో ఒక దాత వీర్యాన్ని ఆరుగురు మహిళలకే ఉపయోగించాలి. కానీ తాజా కేసులో 38 మంది చిన్నారుల జననానికి దీన్ని వాడినట్లు స్పష్టమవుతోంది. ● మరో ఉదంతంలో ఒక దాత వీర్యంతో పలు దేశాల్లో వెయ్యి మంది చిన్నారులు పుట్టినట్లు ఇటీవల వెల్లడైంది. ఆ దాతకు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవు.

ఎంపిక ఇలా...

☛ ఐరోపాలో దాతల వీర్యానికి కొరత వల్ల స్పెర్మ్ బ్యాంకులు డిమాండ్‌ను అందుకోవడానికి... తమ వద్ద అందుబాటులో ఉన్న దాతల నుంచే ఎక్కువగా సేకరిస్తున్నట్లు పరిశీలకులు చెబుతున్నారు.

☛ దాతల పొడవు, జుట్టు రంగు, క్రీడాకారుడా, బహు భాషలను మాట్లాడగలడా అన్నదాని ఆధారంగా స్పెర్మ్ బ్యాంకులు దాతలను ఎంచుకుంటున్నాయి.

పనికొచ్చేది కొందరిదే..

☛ వీర్యదానానికి ముందుకొచ్చే ప్రతి 100 మందిలో ఐదుగురి కన్నా తక్కువ మందే అర్హులవుతారు.

☛ ఒక నమూనాలో నిర్దేశిత సంఖ్యలో వీర్యకణాలు ఉండి... వాటి సామర్థ్యం, కదలికలు, ఆకృతి బాగుండాలి. ఘనీభవన ప్రక్రియను తట్టుకునే సామర్థ్యమూ కీలకం.

☛ వీర్యదాతల్లో హెచ్‌ఐవీ, గనేరియా వంటి వ్యాధులు ఉండకూడదు. సిస్టిక్ ఫైబ్రోసిస్, స్పైనల్ మస్క్యులర్ అట్రోఫీ, సికిల్‌సెల్ ఎనీమియా వంటి జన్యు రుగ్మతలు కలిగించే ఉత్పరివర్తనాలుంటే అనర్హులవుతారు.

☛ ఇలా వివిధ కారణాలతో వీర్య దానానికి అర్హులైనవారు కొద్దిమందే ఉంటారు. బ్రిటన్‌లో ఉపయోగిస్తున్న వీర్యంలో సగం విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నదే కావడం గమనార్హం.

కచ్చితత్వం కోసం...

☛ వీర్యదానానికి ముందుకొచ్చిన వారిని క్షుణ్ణంగా పరిశీలిస్తారు. దాతల నుంచి సవివర ప్రశ్నావళిని సేకరిస్తారు. అందులో వారి ఆరోగ్య నేపథ్యం, కుటుంబ ఆరోగ్య చరిత్ర వంటివి ఉంటాయి.

☛ ఒకవేళ ఏదైనా అనువంశిక రుగ్మతల ముప్పు పొంచి ఉందనుకుంటే దాతలను మరిన్ని పరీక్షలకు పంపడం లేదా వీర్యదానాన్ని తిరస్కరించడం చేస్తారు.

- ఈనాడు ప్రత్యేక విభాగం

మిత్రమా.. మాట్లాడవూ..!

కొడి లాగుతూ రోజంతా శ్రమించే ఓ ఎద్దు.. పూజలందుకొనే నంది ప్రతిరూపాన్ని చూసి స్నేహితుడేమో అని భ్రమపడింది. పలకరించడానికి ప్రయత్నిస్తూ ప్రతిమ తలపై పదేపదే ముద్దాడింది. అయినా బదులు రాకపోవడంతో నిరాశగా అలానే చూస్తూ ఉండిపోయింది. ఇంతలో యజమాని వచ్చి తీసుకెళ్లిపోవడంతో బాధగా వెనుదిరిగింది. ఈ చిత్రం కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం కట్టమూరులో కనిపించగా 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించింది.

– న్యూస్‌టుడే, పెద్దాపురం

బిగ్గరగా మాట్లాడటం సరికాదు

మీ మాటను అందరూ వినాలనే ఉద్దేశంతో బిగ్గరగా మాట్లాడటం సరికాదు. మీ మాటలు విలువైన సందేశం ఇస్తున్నట్లు ఉంటే మీరు చెప్పే విషయాన్ని అందరూ శ్రద్ధగా ఆలకిస్తారు. గట్టిగా మాట్లాడటం వల్ల కొద్ది సమయమే ఇతరుల దృష్టిని ఆకర్షించగలరు.

– ఆడం గ్రాంట్, సైకాలజిస్టు

జలవనరులశాఖలో వసూళ్ల దందా!

అనిశా వలలో ఇరిగేషన్ ప్రింటింగ్ టెక్నీషియన్

నగదుతో పట్టుబడిన నగేశ్

ఈనాడు - అమరావతి: పోలవరం కుడికాలువ డివిజన్-5 ఈఈ కార్యాలయ ప్రింటింగ్ టెక్నీషియన్ నగేశ్‌బాబు లంచం తీసుకుంటూ సోమవారం అనిశాకు చిక్కాడు. అనకారి నాగార్జున అనే క్లాస్-5 గుత్తేదారుడు గుర్తింపు ధ్రువపత్రం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆ దస్త్రం కదలడానికి నగేశ్ రూ.15 వేలు డిమాండ్ చేశాడు. నగదు ఇవ్వడం ఇష్టంలేని నాగార్జున నగేశ్‌పై విజయవాడ అనిశాకు ఫిర్యాదు చేశారు. కార్యాలయంలో ఫిర్యాదుదారు నుంచి లంచం తీసుకుంటుండగా అనిశా అధికారులు పట్టుకున్నారు. ముద్దాయి నివాసం, కార్యాలయంలో సోదాలు చేసినా ఏమీ దొరకలేదు. ఈఈ చెబితేనే తాను గుత్తేదారుల నుంచి లంచాలు వసూలు చేశానని విచారణలో చెప్పినట్లు తేలడంతో.. దీనిపైనా లోతైన విచారణ చేపట్టనున్నారు.

తొలి నుంచీ ఆరోపణలే...

నగేశ్ తండ్రి ఉద్యోగంలో ఉండగా మరణించడంతో కారుణ్య నియామకంలో 1991లో సాగునీటి శాఖలో బ్లూప్రింట్ ఆపరేటర్‌గా విధులు మొదలుపెట్టాడు. ఇన్నేళ్లుగా విజయవాడ, నూజివీడుల్లో బాధ్యతలు నిర్వహించాడు. విజయవాడలో పని చేసినప్పటి నుంచి అతనిపై అవినీతి ఆరోపణలున్నాయి. గుత్తేదారులు.. దస్త్రాలు ముందుకు వెళ్లాలంటే నగేశ్‌ను ప్రసన్నం చేసుకోవాల్సిందే.

అంతా ఇష్టారాజ్యం....

● జల వనరుల శాఖలో అడుగడుగునా అక్రమాలే. ● బుడమేరు గండ్లు పూడ్చే పనుల్లో టెండర్లు పిలవకుండానే ఇష్టమొచ్చిన వారితో పనులు చేయించారు. రూ.43 కోట్ల పనుల్లో కడప గుత్తేదారు, స్థానికంగా మరో ఇద్దరికి దాదాపు 80 శాతం పనులు అప్పగించారు. అక్రమం బయటకు పొక్కకుండా పనులు చేశాక వారికే టెండర్లు వచ్చేలా కథ నడిపారు. ● ఐదేళ్లు సర్వీస్ పూర్తయిన సిబ్బందిని బదిలీ చేయకుండా భారీ మొత్తం వసూలు చేశారు. ● గుత్తేదారులకు బిల్లులు మంజూరు కాకుండా కొందరు అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. చిన్నచిన్న లోపాలను బూచిగా చూపి 2-5 శాతం కమీషన్ లాగేస్తున్నారు. ● గుడివాడ సబ్ డివిజన్‌లో ఓ అధికారి కూటమి సర్కారు వచ్చాక చేపట్టిన హై ప్రయారిటీ పనులకు బినామీ టెండర్లు వేయించి పనులు నామమాత్రంగా చేసి రూ.20 లక్షలు దండుకున్నారు. కొందరు అధికారులు ఇదే మార్గంలో సొమ్ము చేసుకుంటున్నారు. ● గుడివాడ సబ్‌డివిజన్‌లో కాలువ గట్లపై చెట్లను అడ్డగోలుగా కొట్టించి అమ్ముతున్నారు. అంతేనా.. కాలువ గట్ల ఆక్రమణదారులను భయపెట్టి నెలవారీ కమీషన్లు దండుకుంటున్నారు. ● కూటమి సర్కారు కొలువుదీరాక. . చేపట్టిన ఓఅండ్ఎం పనుల్లోనే కమీషన్ తీసుకున్నారు. కొన్ని పనులు చేయకున్నా బిల్లులు మంజూరు చేశారు.

8 గంటలు... 3 మరణాలు

బెంబేలెత్తిస్తున్న ఇన్నర్‌రింగ్‌రోడ్డు

మధురానగర్: రామవరప్పాడు రింగ్ నుంచి పాయకాపురం వైపు వెళ్లే ఇన్నర్‌రింగ్‌రోడ్డు వాహనచోదకులను వణికిస్తోంది. ఈ నెల 12న జరిగిన మూడు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురికి తీవ్రగాయాలై ఆసుపత్రికి తీసుకువెళుతుండగా చనిపోయారు. గుణదల పోలీస్‌స్టేషన్ పరిధిలో.. 8 గంటల వ్యవధిలోనే ఈ ఘటనలు చోటుచేసుకోవడం గమనార్హం.

లారీ ఢీ కొని పాదచారి..

డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా నరసాపురం గ్రామానికి చెందిన రెడ్డి వెంకటరమణ (59) రామచంద్రాపురం ఆర్టీసీ డిపోలో పని చేస్తున్నారు. ఈ నెల 12న వ్యక్తిగత పనుల నిమిత్తం విజయవాడకు వచ్చారు. తిరిగి మధ్యాహ్నం 2.45 గంటల సమయంలో రామవరప్పాడు రింగ్ యూ టర్న్ వద్ద రోడ్డు దాటుతుండగా.. వేగంగా వచ్చిన లారీ ఢీ కొంది. ఈ ఘటనలో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు.

విద్యుత్తు స్తంభాన్ని ఢీ కొని...

యలమంచిలి పంచదార్ల గ్రామానికి చెందిన తేరపల్లి రాజు (36) విజయవాడ ఫ్లిప్‌కార్ట్‌లో ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తున్నారు. ఈ నెల 12వ తేదీ సాయంత్రం రామవరప్పాడు రింగ్ వైపు నుంచి పాయకాపురం వైపు తన ద్విచక్రవాహనంపై వెళుతున్నారు. ఈ క్రమంలో అదుపు తప్పి.. రోడ్డుకు ఎడమవైపు ఉన్న విద్యుత్తు స్తంభాన్ని ఢీ కొట్టి కింద పడిపోయారు. అటుగా వెళుతున్న వారు ఆగి.. 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. ఆ వాహనంలో ప్రభుత్వాసుపత్రికి తీసుకు వెళ్లగా.. అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

ద్విచక్రవాహనంపై నుంచి పడిపోయి..

నున్న 13వ వార్డుకు చెందిన సగ్గుర్తి శివసాయి చరణ్ (23) ఫ్లిప్‌కార్ట్‌లో పని చేస్తుంటారు. ఈ నెల 12న ఉదయం విధులకు వెళ్లారు. రాత్రి 11.30 గంటల సమయంలో తిరిగి ఇంటికి వెళుతూ.. ఇన్నర్‌రింగ్‌రోడ్డు మొదటి పై వంతెన వద్ద ద్విచక్రవాహనంపై నుంచి కింద పడిపోయాడు. వెంటనే ఇతనిని 108 వాహనంలో ఆసుపత్రికి తరలించగా.. మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

నిత్యం ప్రాణ సంకటమే

రామవరప్పాడు రింగ్ నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డులోకి వెళ్లే మలుపు అత్యంత ప్రమాదకరంగా మారింది. ఇక్కడి నుంచి పాయకాపురం వైపు వెళ్లే మార్గంలో రాకపోకలు సాగించాలంటే అందరికీ గుండెలు అదిరిపోతున్నాయి. ఇసుక రవాణా చేసే లారీలు మితిమీరిన వేగంతో వెళుతూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి. నిత్యం వేలాది వాహనాలు ఇటుగా వెళుతుంటాయి. ఫలితంగా ఈ మార్గం ప్రమాదాలకు కేంద్రంగా మారింది. వేగాన్ని నియంత్రించేలా బారికేడ్లు పెడితే కొంత కట్టడి చేయవచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మాతృభాషలో పట్టు సాధిస్తే ఆంగ్లం సులభం

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: మాతృభాషలో పట్టు సాధిస్తేనే ఆంగ్లం లాంటి ఇతర భాషలపై కూడా పట్టు సాధించవచ్చని కృష్ణా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.ఉష అన్నారు. పీబీ సిద్ధార్థ కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో సమకాలీన ఆంగ్ల సాహిత్యం, భాషా సంస్కృతులపై రెండు రోజులు నిర్వహించే జాతీయ సదస్సు సోమవారం ప్రారంభమైంది. ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల కన్వీనర్, సిద్ధార్థ అకాడమీ సంయుక్త కార్యదర్శి నిమ్మగడ్డ లలిత ప్రసాద్ మాట్లాడుతూ యువత సాహిత్య అధ్యయనం చేస్తేనే జీవిత పరిశీలన మెరుగుపడుతుందని సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ మేకా రమేశ్, డీన్ ఆచార్య రాజేశ్ సి. జంపాల, ఆంగ్ల విభాగాధిపతి శ్రీలత తదితరులు పాల్గొన్నారు. పరిశోధన పత్రాలతో కూడిన ప్రత్యేక సంచికను అతిథులు ఆవిష్కరించారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న రిజిస్ట్రార్ ఉష, లలిత ప్రసాద్ తదితరులు

17న కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల క్రాస్ కంట్రీ పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా అథ్లెటిక్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల క్రాస్ కంట్రీ పోటీలు నిర్వహిస్తామని కృష్ణా జిల్లా అథ్లెటిక్ సంఘం కార్యదర్శి బొడ్డు నాగలక్ష్మి తెలిపారు. రామవరప్పాడు రింగ్‌లోని ఇన్నోటెల్ హోటల్ వెనుక ముస్తాబాద్ రోడ్డులో అండర్-16, 18, 20, సీనియర్ స్త్రీ, పురుషుల కేటగిరీల్లో పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. పోటీలో ప్రతిభ కనబరచిన అథ్లెట్లను ఆయా జిల్లా జట్లకు ఎంపిక చేస్తామని వివరించారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 24వ తేదీన కాకినాడ జిల్లా పెద్దాపురం లోని ఎంఆర్ కళాశాలలో జరిగే రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల క్రాస్ కంట్రీ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో ఆయా జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఆసక్తిగల అథ్లెట్లు వయసు ధ్రువీకరణ పత్రం, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, ఒరిజినల్ ఆధార్‌కార్డుతో 17వ తేదీ ఉదయం 6.30 గంటలకు హాజరవ్వాలన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ 63028 22291, 86391 66424 నంబర్లపై సంప్రదించాలన్నారు.

సెమీస్‌లో నలంద, ఎస్వీడీ సిద్ధార్థ

కృష్ణా వర్సిటీ క్రికెట్ టోర్నీ

నిమ్మల భాను వరప్రసాద్(101)

హరికృష్ణ (28/5)

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక ఆంధ్రా లయోలా కళాశాల మైదానంలో జరుగుతున్న కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల క్రికెట్ టోర్నీలో భాగంగా సోమవారం జరిగిన మ్యాచ్‌ల్లో నలంద డిగ్రీ, ఎస్వీడీ సిద్ధార్థ న్యాయ కళాశాలల జట్లు సెమీ ఫైనల్స్‌లో ప్రవేశించాయి. ఉదయం జరిగిన మ్యాచ్‌లో నలంద డిగ్రీ కళాశాల జట్టు 251 పరుగుల ఆధిక్యంలో వీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(మొవ్వ) జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచిన వీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(మొవ్వ) జట్టు ఫీల్డింగ్‌ను ఎంచుకోగా. . బ్యాటింగ్‌కు దిగిన నలంద డిగ్రీ కళాశాల జట్టు నిర్ణీత 18 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 308 పరుగులు చేసింది. జట్టులో నిమ్మల భానువరప్రసాద్(48 బంతులు, 101 పరుగులు), దాచేపల్లి అఖిల్(36 బంతులు, 100 పరుగులు)తో రాణించారు. బదులుగా 309 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన వీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు 10 ఓవర్లలో 57 పరుగులకే కుప్పకూలింది. ప్రత్యర్థి బౌలర్లు గోకుల్ శ్రీమణి వర్మ 11 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు కూల్చాడు. మధ్యాహ్నం జరిగిన మరో మ్యాచ్‌లో ఎస్వీడీ సిద్ధార్థ న్యాయ కళాశాల జట్టు నాలుగు వికెట్ల తేడాతో డాక్టర్ ఎల్‌హెచ్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల(మైలవరం) జట్టుపై విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన డాక్టర్ ఎల్‌హెచ్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు నిర్ణీత 18 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 102 పరుగులు చేసింది. ప్రత్యర్థి బౌలర్ హరికృష్ణ 28 పరుగులు ఇచ్చి అయిదు వికెట్లు కూల్చాడు. బదులుగా 103 లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఎస్వీడీ సిద్ధార్థ న్యాయ కళాశాల జట్టు 17.4 ఓవర్లలో ఆరు వికెట్లను కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. నలంద డిగ్రీ కళాశాల, ఎస్వీడీ సిద్ధార్థ న్యాయ కళాశాల జట్ల మధ్య మంగళవారం మధ్యాహ్నం సెమీ ఫైనల్ మ్యాచ్ జరుగుతుందని పోటీల కార్యనిర్వాహక కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు తెలిపారు.

సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం తగదు

మాట్లాడుతున్న ఛైర్మన్ రాధాకృష్ణ, పక్కన సంఘం అధ్యక్షుడు గణేష్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : సామాజిక మాధ్యమాల్లో దుర్గగుడిపై దుష్ప్రచారం చేస్తే చర్యలు తీసుకుంటామని పాలక మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ హెచ్చరించారు. భవానీ దీక్షల విరమణ తొలి రోజున ఆలయ ఈవో, ఛైర్మన్ ఇరుముడి విప్పి అపవిత్రం చేశారని సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడాన్ని గురుభవానీల సంఘం నాయకులతో కలిసి ఆయన సోమవారం ఖండించారు. కూటమి ప్రభుత్వ ప్రతిష్ఠ, భవానీల మనోభావాలను దెబ్బతీసేందుకు కొన్ని శక్తులు ఉద్దేశ పూర్వకంగా సోషల్ మీడియా వేదికగా పని చేస్తున్నాయని మండిపడ్డారు. దేవస్థానంలో దీక్షాధారులకు అడిగినంత లడ్డూ ప్రసాదాన్ని గతంలో ఎన్నడు పంపిణీ చేయని విధంగా అందించామన్నారు. దీన్ని కూడా 5 లక్షల లడ్డూ ప్రసాదం మిగిలిందని ప్రచారం చేయడం విచారకరమన్నారు. సంఘం అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ ఇరుముడిని గురుభవానీలు తీసిన తర్వాత లోపల ఏమి ఉన్నాయో వివరించేందుకు తాము ఈవో, ఛైర్మన్‌ను పిలిచామన్నారు. ఇరుముడి తీసిన తర్వాత ఎవరైన దాన్ని తాక వచ్చన్నారు.



నిర్వాహకులు, అతిథుల నుంచి పురస్కారం అందుకుంటున్న రాజీవ్

రాజీవ్‌కు జీవన సాఫల్య పురస్కారం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: ముర్రా జాతి పశువుల అభివృద్ధి, అధిక పాల దిగుబడినిచ్చే గేదెల ఉత్పత్తికి వీలుగా కృష్ణా జిల్లా బాపులపాడు మండలం వీరవల్లిలో ఏబీసీ సెమన్ బ్యాంకు నిర్వహిస్తున్న చిలకపాటి రాజీవ్‌కు జీవన సాఫల్య పురస్కారం లభించింది. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఇండియన్ సొసైటీ ఫర్ బఫెలో డెవలప్‌మెంట్ (ఐఎస్‌బీడీ) దీనిని ప్రదానం చేసింది. ప్రవాస భారతీయుడైన రాజీవ్ పదేళ్ల కిందట స్వదేశానికి తిరిగివచ్చి ముర్రా జాతి పశు సంపదను పరిరక్షించాలనే తలంపుతో ఏటా 10 లక్షల డోసుల వీర్యం ఉత్పత్తి చేసేలా దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద సెమన్ బ్యాంకు నెలకొల్పారు. ప్రస్తుతం ఇక్కడ ఐవీఎఫ్ (కృత్రిమ గర్భధారణ) విధానాన్ని అమలు చేసేందుకు వీలుగా ఇటీవలే కార్యాచరణ చేపట్టారు. మరోపక్క పూర్తిగా ముర్రాజాతి గేదెలతో అధునాతన డెయిరీ ఫాం నిర్వహిస్తున్నారు. వీటిని స్వయంగా పరిశీలించిన ఐఎస్‌బీడీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ రాజీవ్‌ను జీవన సాఫల్య పురస్కారానికి ఎంపిక చేసింది. ఉత్తరప్రదేశ్‌లోని ఇజ్జత్‌నగర్‌లో ఇండియన్ వెటర్నరీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో 'మారుతున్న వాతావరణం పశువుల ఉత్పత్తి-ఆరోగ్యం' అనే అంశంపై సోమవారం ప్రారంభమైన జాతీయ సదస్సులో ఐఎస్‌బీడీ అధ్యక్ష, కార్యదర్శులు ఇంద్రజీత్‌సింగ్, సరితాయాదవ్ ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు.

బావ నచ్చాడు..!

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : వరుసకు బావ అయ్యే వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. తల్లిదండ్రులు ఒప్పుకోలేదు. ఆమెను వన్‌స్టాప్ సెంటర్‌లో పెట్టారు. అయినాసరే.. బావతోనే వెళ్లిపోయింది. వివరాల్లోకి వెళితే.. అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉండే ఒక యువతి (19) బీటెక్ రెండో సంవత్సరం చదువుతోంది. మేనమామ కొడుకును ఏడాది నుంచి ప్రేమిస్తోంది. ఈ నెల 10న వీరిద్దరూ వివాహం చేసుకున్నారు. యువతి తల్లిదండ్రులు దీనికి అంగీకరించలేదు. దీంతో అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు యువతీ యువకులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. యువతి.. తన తల్లిదండ్రుల వద్దకు వెళ్లేందుకు అంగీకరించకపోవడంతో.. తాత్కాలిక వసతి నిమిత్తం హనుమాన్‌పేటలోని వన్‌స్టాప్ సెంటరుకు తరలించారు. 13వ తేదీ రాత్రి 8.40 గంటల సమయంలో ఆమెను పెళ్లి చేసుకున్న యువకుడు అక్కడికి వచ్చాడు. దీంతో ఆమె.. విధుల్లో ఉన్న సిబ్బంది వై.వి.ఎన్.లక్ష్మి, పి.జ్యోతిలను తోసివేసి బయటకు పరుగెత్తింది. ద్విచక్రవాహనంతో సిద్ధంగా ఉన్న భర్తతో కలిసి పరారైంది. వారిని అడ్డుకునేందుకు సిబ్బంది చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. రైల్వేస్టేషన్, బస్టేషన్ చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికినా ఎక్కడా కనిపించలేదు. వన్‌స్టాప్ సెంటర్ ఇన్‌ఛార్జి దేవనబోయిన సౌజన్య ఆదివారం రాత్రి గవర్నర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేశారు.

(c) eenadu

మహానటి... అందంలో మేటి!

విశాఖ నగరానికి సోమవారం వచ్చిన సినీ నటి కీర్తిసురేశ్ సందడి చేశారు. 'హాయ్' అంటూ అభిమానులను ఉత్సాహ పరిచారు.
–న్యూస్‌టుడే, విశాఖపట్నం

ఇలా శిక్షణ.. అలా కొలువు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: సేఫ్టీ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు తర్ఫీదు పూర్తికాగానే ఉద్యోగాలు సాధిస్తున్నారు. రాష్ట్ర టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో కంచరపాలెంలోని ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ కళాశాలలో ఏడాది పాటు ఇండస్ట్రియల్, ఆరు నెలల పాటు ఫైర్, మూడు నెలలు కెమికల్ సేఫ్టీ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. 2025-26 ఏడాదికి ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేయగా ప్రస్తుతం ప్రవేశాలు కల్పిస్తున్నారు. శిక్షణ పూర్తి చేసిన వెంటనే రాష్ట్ర టెక్నికల్ ఎడ్యుకేషన్ ధ్రువపత్రాలు అందించడంతో పాటు వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు.

ఆఫీసర్లుగా ఉద్యోగం: ఇక్కడ శిక్షణ తీసుకున్న యువకులు వివిధ పరిశ్రమల్లో ఉద్యోగాలు సాధించారు. చిన్న వయసులోనే కొలువు వరిస్తుండటంతో ఈ కోర్సుల్లో ప్రవేశాలకు యువత ముందుకొస్తున్నారు. ఏటా నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుందా అంటూ ఎదురు చూస్తుంటారు. బీటెక్, డిప్లమో, బీఎస్సీ కెమిస్ట్రీ, తాజాగా ఇంజినీరింగ్ పూర్తయిన గ్రాడ్యుయేట్లు సేఫ్టీ కోర్సులకు అర్హులు. ప్రమాదకర పరిస్థితులను గుర్తించడం, వాటిపై విశ్లేషణ, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటివాటిపై శిక్షణ ఇస్తున్నారు. రసాయన, వస్తు తయారీ పరిశ్రమల్లో సేఫ్టీ, ఫైర్, పర్యావరణ ఆఫీసర్లుగా ఉద్యోగాలు సాధిస్తున్నారు. సేఫ్టీ కోర్సుల్లో శిక్షణ పూర్తయిన అభ్యర్థులు పరిశ్రమలు, సంస్థల్లో వంద శాతం ఉద్యోగాలు సాధిస్తున్నారు. భవిష్యత్‌లో మరిన్ని కోర్సులు తీసుకువస్తామని ప్రిన్సిపల్ డాక్టర్ కేవీ రమణ చెప్పారు.

పౌర సరఫరాల్లో స్మార్ట్ సేవలు

జనవరి నుంచి మరింత చేరువ

నర్సీపట్నం, న్యూస్‌టుడే

పౌర సరఫరాల శాఖ సాంకేతికతను అందిపుచ్చుకుంటూ సేవలను విస్తృతం చేస్తోంది. కూటమి ప్రభుత్వ చొరవతో 'స్మార్ట్' పేరిట సేవలన్నీ ఆన్‌లైన్‌లో అందుబాటులోకి రానున్నాయి. కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా ఇంట్లో కూర్చునే సేవలు పొందవచ్చు. ప్రజా పంపిణీ వ్యవస్థలో స్మార్ట్ రేషన్ కార్డులు, ఈ-పోస్‌తో ఇప్పటికే సేవలు అందిస్తున్నారు. మనమిత్ర యాప్‌తో వాట్సాప్ గవర్నెన్స్ సేవల్లో భాగంగా ఇప్పుడు పౌరసరఫరాలోని పనులను స్మార్ట్‌గా చక్కబెట్టవచ్చు. ఇప్పటికే వినియోగంలో ఉన్న దీనిని నూతన సంవత్సరం నుంచి ప్రజలకు మరింత చేరువ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

★ ఫోన్లో 95523 00009 నంబరు సేవ్ చేసుకుని 'హాయ్' అని మెసేజ్ చేస్తే వెంటనే వివిధ శాఖలు కనిపిస్తాయి. పౌర సరఫరాలపై క్లిక్ చేస్తే ఆ శాఖ సేవలు వరసగా వస్తాయి. వీటిల్లో కావాల్సిన సేవను ఎంచుకుని దరఖాస్తు చేయవచ్చు.

ఫిర్యాదుదారుకు ఫోను చేసి మాట్లాడుతున్న పౌర సరఫరాల డీటీ చందనరేఖ

★ రేషను సరకుల పంపిణీలో అక్రమాలు, అవకతవకలపై ఫిర్యాదు చేసేందుకు ప్రతి చౌక దుకాణంలో క్యూఆర్ కోడ్ అందుబాటులో ఉంటుంది.

★ ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి షెడ్యూల్ తదితర వివరాలు తెలుసుకునేందుకు 73373 59375 నంబరుకు వాట్సప్‌లో 'హాయ్' అని మెసేజ్ చేస్తే సరి. ఆ వివరాలన్నీ ఫోన్ తెరపై చూడొచ్చు.

★ ఈ సేవలను జనవరి నుంచి వినియోగించుకోవచ్చని పౌర సరఫరాల శాఖ నర్సీపట్నం డీటీ చందనరేఖ చెప్పారు. 'ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల మంజూరు కోరుతూ రెండు దరఖాస్తులు వచ్చాయి. స్మార్ట్ ఫోన్లు లేని వారి వద్దకు వీఆర్వోలు వెళ్లి సేవలు అందిస్తా'రన్నారు.

కొత్త రేషన్ కార్డు, కార్డుల్లో కొత్త సభ్యులను చేర్చడం, మృతుల పేర్ల తొలగింపు, చిరునామా మార్పు తదితర వాటికి సంబంధించి ఫోన్‌లో దరఖాస్తు చేయవచ్చు. సంబంధిత పత్రాలు అప్‌లోడ్ చేస్తే సచివాలయానికి దరఖాస్తు చేరుతుంది. అక్కడి నుంచి తహసీల్దారు, వీఆర్వోల లాగిన్లకు వెళ్తాయి.

రొయ్య 'ధర' హాసం

పాయకరావుపేట, న్యూస్‌టుడే

రొయ్య మీసం మెలేస్తోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధానాలతో దెబ్బతిన్న ఆక్వా రైతులకు ధరల పెరుగుదలతో ఊరట లభిస్తోంది. అక్టోబరు వరకు ఒడుదొడుకులతో ఇబ్బంది పడగా.. ప్రస్తుతం ఎగుమతులు ఆశాజనకంగానే ఉండటంతో పరిస్థితులు కుదురుకుంటున్నాయి. రొయ్యల కౌంట్ ధరల్లో రూ.20 నుంచి 40 వరకు వ్యత్యాసం ఉండటం, క్రిస్మస్ నేపథ్యంలో ఎగుమతులకు డిమాండ్ నెలకొనడంతో సాగుదారుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.

★ జిల్లాలో పాయకరావుపేట, నక్కపల్లి, అచ్యుతాపురం, ఎస్.రాయవరం, ఎలమంచిలి మండలాల పరిధిలో రెండు వేల ఎకరాలకుపైగా రొయ్యల చెరువులున్నాయి. ఇక్కడి నుంచి వియత్నాం, చైనా, జపాన్, అమెరికా దేశాలకు రొయ్యలు ఎగుమతి అవుతున్నాయి. అమెరికా ఆంక్షల నేపథ్యంలో 20 శాతం వరకు ఆక్వా రైతులు పంట వేయలేదు. వేసవిలో వైట్ గట్, విబ్రియో, ఈహెచ్‌పీ వ్యాధుల ప్రభావంతో రొయ్యల దిగుబడి తగ్గింది. ప్రస్తుతం చలిగాలులు వీస్తుండటంతో వైట్‌స్పాట్ వ్యాప్తి చెందుతోంది. దీంతో రొయ్యలకు డిమాండుతో పాటు ధర పెరుగుతూ వస్తోంది.

★ సీడ్‌లో నాణ్యత లేకపోవడంతో రొయ్యలు వ్యాధుల బారిన పడుతున్నాయని, పెట్టుబడి వ్యయం తగ్గించుకునేందుకు తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ సీడ్ వేస్తున్నారని పాయకరావుపేటకు చెందిన ఆక్వా రైతు యజ్జల చంద్రశేఖర్ చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల సాగుదారులు నష్టపోతున్నారన్నారు. తాజాగా ఊహించిన దాని కన్నా ధర పెరగడంతో కష్టాల నుంచి ఒడ్డున పడతామని ఆశాభావం వ్యక్తం చేశారు.



'స్త్రీతు' ఉండగా.. బిడియమేలా?

ఏఐ ఆధారిత యాప్ రూపకల్పన

అచ్యుతాపురం, న్యూస్‌టుడే

పల్లెలు, గిరిజన ప్రాంతాల్లో బాలికలు, యువతులు, మహిళలు నేటికీ రుతుక్రమ సమస్యలతో ఇబ్బందిపడుతూనే ఉన్నారు. వైద్య నిపుణులు అందుబాటులో లేక, ఉన్నా.. వారిని సంప్రదించేందుకు బిడియం, అవగాహన లేమితో బాధను భరిస్తూ మిన్నకుండిపోతున్నారు. కిశోర బాలికలు, యువతుల కోసం అచ్యుతాపురంలోని ప్రశాంతి పాలిటెక్నిక్ కళాశాల డిప్లమో కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన విద్యార్థులు ఏఐ ఆధారిత యాప్‌ను రూపొందించారు. దీనికి 'స్త్రీతు'గా పేరు పెట్టారు. వసతి గృహాల్లో ఉండే కిశోర బాలికలు, గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో నివాసం ఉండే వారిని దృష్టిలో ఉంచుకుని అధ్యాపకులతో కలిసి యాప్‌ను ఆవిష్కరించారు.

★ ఈ యాప్ ద్వారా బాలికలు, యువతులు ఇంటి వద్దే ఉంటూ వైద్య సేవలు పొందవచ్చు. ప్లేస్టోర్ నుంచి యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నాక పేరు, సెల్ నంబరుతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అండర్-18/ ఆపై వయసు వారా అన్న వివరాలు నమోదు చేస్తే రెండు కేటగిరిలకు వేర్వేరుగా వైద్యులు, మానసిక నిపుణులు ఏఐ సాంకేతికత ద్వారా సలహాలు, సేవలు అందిస్తారు. సిగ్గు, బిడియం లేకుండా గ్రామీణ, గిరిజన బాలికలు వైద్యసేవలు పొందేందుకు ఈ యాప్ దోహదపడుతుంది. తమ సమస్య పక్కనున్న వారికి తెలుస్తుందన్న భయం ఉండదు.

★ పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన ఓ విద్యార్థి రుతుక్రమ సమస్యలతో ఏడాదిగా ఇబ్బందిపడుతోంది. వైద్యులను సంప్రదించలేక, స్నేహితులకు చెప్పుకోలేక తనలో తాను కుమిలిపోతోంది. ఈ విషయం తెలిసి సాంకేతిక అంశాలపై పట్టున్న కళాశాల ఛైర్మన్ ధర్మిరెడ్డి ప్రసాద్, అధ్యాపకులను సంప్రదించి యాప్ రూపకల్పన చేసినట్లు అధ్యాపకుడు పవన్ కుమార్, విద్యార్థులు శంకర్, కోటి చెప్పారు. ఈ యాప్‌ను గత నెల 15న ఐఐటీ భువనేశ్వర్‌లో ఆవిష్కరించాం. ప్రస్తుతానికి తెలుగు, తమిళం, హిందీ, ఇంగ్లిష్, ఒరియా భాషల్లో అందుబాటులో ఉంది. భవిష్యత్తులో అన్ని భాషల్లో తీసుకొస్తాం. పేటెంట్ హక్కు కోసం దరఖాస్తు చేసినట్లు కళాశాల ఛైర్మన్ ప్రసాద్ పేర్కొన్నారు.

యాప్ ఆవిష్కరణలో కళాశాల ఛైర్మన్ ధర్మిరెడ్డి తదితరులు

ఈ-శ్రమ్‌తో భరోసా

❖ అసంఘటిత కార్మికులకు ప్రమాద బీమా
❖ ఎటువంటి రుసుం లేకుండా రిజిస్ట్రేషన్

చీడికాడ, న్యూస్‌టుడే

భవన నిర్మాణ కార్మికులా.. ఉపాధి శ్రామికులా.. ఏదైనా గార్మెంట్స్ దుకాణాలు, సంస్థల్లో పని చేస్తున్నారా..? అయితే 'ఈ-శ్రమ్'లో పేర్లు నమోదు చేసుకోండి. ఇప్పటికే నమోదైతే సర్వే.. లేదంటే త్వరపడండి. దీంతో ఎన్నో ప్రయోజనాలున్నాయి. జిల్లాలో నమోదు ప్రక్రియ జరుగుతోందని కార్మిక శాఖ చోడవరం సహాయ అధికారి సూర్యనారాయణ తెలిపారు.

దుకాణంలో పనిచేస్తున్న వారికి కార్డులు అందజేస్తున్న సూర్యనారాయణ

ముక్కోసం

ఉపయోగాలివీ..: సభ్యత్వం పొందిన ప్రతి సభ్యుడికి రూ. రెండు లక్షల ఉచిత ప్రమాద బీమా వర్తిస్తుంది. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోతే రూ. రెండు లక్షలు, అంగవైకల్యం బారిన పడితే ఆర్థికసాయం అందుతుంది. ఈ కార్డుతో దేశంలో ఎక్కడైనా రేషన్ సరకులు తీసుకోవచ్చు.

ఎలా చేయాలంటే.. : 18 నుంచి 59 ఏళ్ల మధ్య వయసున్న వారు ఈ-శ్రమ్ పోర్టల్‌లో ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. కార్మిక శాఖ కార్యాలయం, మీసేవా కేంద్రాలు, ఆధార్ లింక్ కలిగిన చరవాణి ద్వారా నమోదు చేసుకోవచ్చు. గ్రామ, వార్డు సచివాలయాల్లోనూ ఈ సేవలు పొందవచ్చు. ★ **అవసరమైన పత్రాలు :** ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా నంబరు, ఐఎఫ్ఎస్‌సీ కోడ్, చరవాణి నంబరు.

వీరంతా అర్హులే.. వ్యవసాయం, ఉపాధి హామీ పథకం శ్రామికులు, ఆశా కార్యకర్తలు, ఇళ్లు, దుకాణాల్లో పని చేసేవారు, తోపుడు బండ్లు, చిరు వ్యాపారులు, అన్నిరకాల చేతి వృత్తుల వారు, భవన నిర్మాణ కార్మికులు, మత్స్యకారులతోపాటు ఈఎస్ఐ, ఈపీఎఫ్‌లో సభ్యత్వం లేనివారు అర్హులు. వివరాలకు సమీపంలోని కార్మిక శాఖ కార్యాలయంలో సంప్రదించవచ్చు.

పోరాడి నిలుద్దాం.. జీవితంలో గెలుద్దాం

పెరుగుతున్న పురుషుల ఆత్మహత్యలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే

★ అనకాపల్లికి చెందిన ఓ వ్యక్తి ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. క్రికెట్ బెట్టింగ్‌లో రూ.25 లక్షల వరకు పోగొట్టుకున్నాడు. మరో దారి లేదని ఆత్మహత్యకు యత్నించగా గమనించిన ఆయన భార్య ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రికి కౌన్సెలింగ్‌కు తీసుకొచ్చింది.

★ రాంబిల్లికి చెందిన ఒకరు మద్యానికి బానిసయ్యాడు. కుటుంబ సభ్యుల నుంచి ఆదరణ కొరవడటంతో జీవితంపై విరక్తి చెంది తనువు చాలించాలనుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న అతడ్ని స్నేహితులు కౌన్సెలింగ్‌కు తీసుకొచ్చారు.

★ చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్యలు చేసుకుంటున్న ఘటనలు ఎక్కువగా ఉంటున్నాయి. జిల్లాలో ఆత్మహత్యలు చేసుకున్న వారిలో పురుషులే అధికం కావడం గమనార్హం. వీరిలోనూ మధ్య వయస్కులే ఎక్కువగా ఉంటున్నారు. వ్యసనాలకు అలవాటు పడటం, బెట్టింగ్‌లకు పాల్పడి రూ.లక్షల్లో పోగొట్టుకోవడం, భార్యాభర్తల గొడవలు, ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం ఆత్మహత్యలకు కారణంగా నిలుస్తున్నాయి. సమస్య చిన్నదే అయినా భూతద్దంలో చూస్తే పెద్దగా కనిపిస్తుంది. తమ కష్టాన్ని, బాధతను ఎవరితోనూ పంచుకోకుండా మరణమే శరణ్యమని చాలామంది భావిస్తున్నారు. ఫలితంగా బలవన్మరణాలు పెరుగుతున్నాయి. క్షణికావేశంలో తీసుకుంటున్న నిర్ణయాలతో కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయి. గతంలో రోడ్డు ప్రమాదాల్లో మృతుల సంఖ్య ఎక్కువగా ఉండేది. ఇప్పుడు ఆత్మహత్యలతో చనిపోతున్న వారి సంఖ్య పెరుగుతోందని పోలీసులు చెబుతున్నారు. జీవితంపై విరక్తి చెంది చనిపోవాలని అనుకుంటున్న వారు అనకాపల్లి జిల్లా ఆసుపత్రిలోని మానసిక వైద్య విభాగానికి రోజూ నాలుగు నుంచి ఆరుగురు వస్తున్నారు.



ఏడాది	ఆత్మహత్యలు	పురుషులు	మహిళలు	బాలురు	బాలికలు
2023	189	149	29	5	6
2024	174	137	32	1	5
2025 (నవంబరు)	161	111	41	4	5

ఒక్క నిమిషం ఆలోచించండి

ఆత్మహత్య చేసుకోవాలనుకునే వారు కుటుంబం గురించి ఒక్క నిమిషం ఆలోచించాలి. ఏ సమస్యా శాశ్వతం కాదు. తాత్కాలికమేనని గుర్తిస్తే చాలా వరకు బలవన్మరణాలు తగ్గుతాయి. క్షణికావేశంలో నిర్ణయం తీసుకోవద్దు. వ్యసనాలు, ఆర్థిక ఇబ్బందులు, ఆన్‌లైన్ బెట్టింగ్, కుటుంబ కలహాలతో పురుషుల ఎక్కువగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. జీవితం విలువేంటో తెలుసుకుని జీవిత భాగస్వామి, పిల్లలతో సంతోషంగా గడపాలి.
– డాక్టర్ ఖాజామొహిద్దీన్, మానసిక వైద్య నిపుణులు, జిల్లా ఆసుపత్రి

సమన్వయంతో ఉత్తరాంధ్ర అభివృద్ధి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర రీజియన్‌ను అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. కలెక్టరేట్‌లో సభాపతి అయ్యన్నపాత్రుడు, కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులతో సోమవారం జిల్లా సమీక్షా సమావేశం నిర్వహించారు. కొత్తగా ఏర్పాటైన నక్కపల్లి రెవెన్యూ డివిజన్ నుంచి మునగపాక, రాంబిల్లి, అచ్యుతాపురం మండలాలను మినహాయిస్తున్నట్లు ప్రకటించారు. అనకాపల్లి డివిజన్‌లో కొనసాగించాలని తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపుతామన్నారు. పంచదార్ల పుణ్యక్షేత్రాలకు సమీపంలో మైనింగ్ జరగకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుకు చోడవరం, మాడుగుల మండలాల నియోజకవర్గాల్లో భూములను సేకరించి ల్యాండు బ్యాంకు ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్టీఆర్ ఆసుపత్రి విస్తరణకు అందుబాటులో ఉన్న దేవాదాయ శాఖకు చెందిన భూములను సేకరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. సభాపతి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా సీనరేజి వసూలు చేస్తున్న ఏఎంఆర్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రహదారుల నిర్మాణానికి అవసరమైన గ్రావెల్‌ను సమీపంలోనే తవ్వుకునేలా అనుమతులు ఇవ్వాలన్నారు. అనకాపల్లి పట్టణంలోకి క్వారీ లారీలు ప్రవేశించకుండా నిషేధం విధించాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కోరారు. నర్సీపట్నం, భీమిలి, వడ్డాది, తాటిపర్తి రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జేసీ జాహ్నవి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, డీఆర్వో సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర, సభాపతి అయ్యన్నపాత్రుడు, కలెక్టర్ విజయకృష్ణన్

సీఎంతో మత్స్యకారుల సమావేశం వాయిదా

నక్కపల్లి, న్యూస్‌టుడే: బల్క్‌డ్రగ్ పార్కు సమస్యపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో మంగళవారం జరగాల్సిన రాజయ్యపేట మత్స్యకారుల సమావేశం వాయిదా పడిందని నర్సీపట్నం ఆర్డీఓ వీవీ రమణ చెప్పారు. కమిటీగా ఏర్పడిన వారందరినీ ఇక్కడి నుంచి అమరావతి పంపేందుకు మంత్రి అనిత ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాట్లు చేశామన్నారు. సీఎంకు వేర్వేరు కార్యక్రమాలుండటంతో మంగళవారం నాటి సమావేశం వాయిదా పడిందన్నారు. త్వరలోనే మరో తేదీ ప్రకటించే అవకాశముందని పేర్కొన్నారు.

భారత్ - శ్రీలంక మహిళల మ్యాచ్‌కు టికెట్ల విక్రయాలు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: నగరంలోని ఏసీఏ వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈనెల 21, 23 తేదీల్లో భారత్ - శ్రీలంక మహిళల టీ20 మ్యాచ్‌లకు సంబంధించిన టికెట్ల విక్రయాలు సోమవారం రాత్రి ప్రారంభమయ్యాయి. అభిమానులు టికెట్లను డిస్ట్రిక్ట్ జొమాటో యాప్ ద్వారా కొనుగోలు చేసుకోవచ్చు. టికెట్ ధరలు రూ.200, 300, 350, 400లుగా నిర్ణయించారు.

మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో పతకాల పంట

డిస్క్ విసురుతున్న ముత్యం లక్ష్మి

చోడవరం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో ముత్యం లక్ష్మి (80) మరో సారి మెరిశారు. మూడు పసిడి పతకాలను తన ఖాతాలో వేసుకున్నారు. 80 ఏళ్ల విభాగంలో డిస్కస్‌త్రో, షాట్‌పుట్, జావెలిన్ త్రోలలో ప్రథమ స్థానంలో నిలిచి స్వర్ణ పతకాలు సాధించారు. గుంటూరు జిల్లాలో బాపట్లలో ఈ నెల 13, 14 తేదీల్లో 7వ ఏపీ స్టేట్ మాస్టర్స్ ఛాంపియన్ షిప్-2025 పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో పాల్గొనేందుకు 80 ఏళ్లు పైబడిన ముత్యం లక్ష్మి అనకాపల్లి జిల్లా తరఫున వెళ్లారు. ప్రస్తుతం ఆమె చోడవరం మండలం అంకుపాలెం పంచాయతీ గోవిందమ్మ కాలనీలో నివాసం ఉంటున్నారు.

బంగారు పతకాలతో ప్రతాప్: బాపట్లలో జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో ఉపాధ్యాయుడు ఎ.రవి ప్రతాప్ రెండు బంగారు పతకాలను సాధించారు. 50 ఏళ్ల వయసు విభాగంలో ప్రతాప్ లాంగ్‌జంప్, హర్డిల్స్‌లో ఈ ఘనతను సొంతం చేసుకున్నారు. ప్రతాప్ మాస్టర్స్ పోటీల్లో పాల్గొంటూ పతకాలు సాధిస్తుంటారు. ప్రతాప్ రెండు బంగారు పతకాలు సాధించడంపై ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

సన్మార్గం దిశగా..

మానసిక నిపుణులతో శిక్షణ

నక్కపల్లి, న్యూస్‌టుడే

★ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి ప్రేమ, పెళ్లికి ఆకర్షితుడయ్యాడు. అతడితో మాట్లాడిన మానసిక ఆరోగ్య సలహా నిపుణుడు, తెలియని వయసులో ఇలాంటి వాటికి ఆకర్షితమైతే జరిగే నష్టం వివరించి దారి మళ్లించారు. మరో పాఠశాలలో తల్లిదండ్రులు లేని విద్యార్థిని పెద్దమ్మ వద్ద ఉంటోంది. తరచూ తిడుతూ, చిరాకుపడుతోందని, ఇంట్లోంచి వెళ్లిపోదామని ఉందంటూ ఆ విద్యార్థిని వాపోయింది. వాస్తవ పరిస్థితి తెలిసేలా చేయడంతో తనలోనూ తప్పు ఉందని ఆమె గుర్తించింది.

★ వివిధ రకాల ఒత్తిళ్లకు లోనవుతున్న విద్యార్థులను వాటి నుంచి బయటపడేసేలా సమగ్ర శిక్షా 'కెరీర్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సెలింగ్'కు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ సూచనలతో రెండేళ్లుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, కేజీబీవీలు, గురుకులాల్లోని ఆరు నుంచి ఇంటర్ విద్యార్థులందరికీ ఈ కార్యక్రమం అమలు చేయిస్తున్నారు.



పాఠశాలలో విద్యార్థులతో కౌన్సెలర్

★ జిల్లాలో సుమారు 300 విద్యా సంస్థల్లో వేలాది మంది విద్యార్థులతో మాట్లాడేలా ప్రణాళిక రూపొందించారు. నిపుణులు కెరీర్ కోసం చెప్పడమే కాదు.. ఒత్తిడి, సమస్యలను ఎదుర్కోవడం నేర్పుతున్నారు. పరీక్షలంటే భయపడి ఆత్మహత్యలకు మొగ్గు చూపే వారితో మాట్లాడి పరిష్కార మార్గాలను చూపుతున్నారు. సందేహాలను నివృత్తి చేసి ఒత్తిడిని తగ్గించుకునేందుకు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. నడవడికలో తేడా, చదువులో వెనుకబాటు ఉన్న విద్యార్థులతో మాట్లాడి అవసరమైన కౌన్సెలింగ్ ఇస్తున్నారు.

మంచీ చెడూ విశ్లేషణ

నగర ప్రాంతాల్లోని కొన్ని చోట్ల మత్తుకు అలవాటు పడిన కొందరు విద్యార్థులను గుర్తించాం. ఇలాంటి వారిని సంబంధిత వైద్యుల వద్దకు తీసుకెళ్లి సక్రమమైన మార్గంలోకి వచ్చేలా చేస్తున్నాం. ఒత్తిడి తగ్గించడం, ఆత్మహత్యల నివారణకు కౌన్సెలింగ్ ఇస్తున్నాం. మంచి, చెడు తేడాలను విద్యార్థులు గుర్తించేలా ప్రయోగాత్మకంగా విశ్లేషణ సత్ఫలితాలిస్తోంది.
– నవీన్‌కుమార్, కౌన్సెలర్

ఇసుక దందా.. ఆగేదుందా!

గోస్తనీలో రాత్రింబవళ్లు తవ్వకాలు

ఈనాడు డిజిటల్, పాడేరు

జిల్లాలో గోస్తనీ నదిని ఆనుకుని ఉన్న పలు ప్రాంతాల్లో ఇసుక దందా యథేచ్ఛగా సాగుతోంది. మొంథా తుపాన్ ప్రభావంతో అనంతగిరి మండలంలోని పలు గ్రామాల పరిధిలోకి ఇసుక భారీగా కొట్టుకొచ్చింది. అక్రమార్కుల కళ్లు ఇసుక మేటలపై పడ్డాయి. రూ. లక్షల విలువ చేసే ఇసుకను తవ్వేందుకు పొక్లెయిన్లను తీసుకొచ్చారు. పగలు, రాత్రి తేడాలేకుండా యంత్రాలతో తవ్వేస్తూ.. ట్రాక్టర్లు, లారీల్లో తరలిస్తున్నారు. పగలు సమీపంలోని తోటల్లో నిల్వ చేస్తూ.. రాత్రి వేళల్లో మైదాన ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అక్రమార్కులు బరితెగిస్తున్నా.. మైనింగ్, రెవెన్యూ అధికారులు ఇటుగా కన్నెత్తి చూడటం లేదు.

■ అనంతగిరి మండలంలోని సీతంపేట, కాశీపట్నం, సారావాణిపాలెం, మంగారమ్మపేట గ్రామాలకు సమీపంలోని గోస్తనీ నదిలో ఇసుక మేటలు అధికంగా ఉన్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు యంత్రాలతో తవ్వకాలు చేస్తున్నారు. ఎన్.ఆర్‌పురం నుంచి సారవాణిపాలెం వెళ్లే రోడ్డుకు ఇరువైపులా ఇసుక నిల్వలు పెడుతున్నారు. ఈ మార్గంలో రాకపోకలు సాగించేందుకు వాహన చోదకులకు ఇక్కట్లు తప్పడం లేదు.

రోడ్డుకు అడ్డంగా ఇసుక నిల్వలు

■ గోస్తనీ నదిలో ప్రస్తుతం వరద ప్రవాహం అంతంత మాత్రంగానే ఉంది. ఇక్కడి నుంచి ట్రాక్టర్లపై ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి ప్రాంతాలకు ఇసుక తరలిస్తున్నారు. ఎస్.కోటకు రూ.3 నుంచి రూ.4 వేలు వసూలు చేస్తున్నారు. దూరాన్ని బట్టి ధర పెంచుతున్నారు. ఎక్కువ ట్రిప్పులు వేయాలన్న ఆశతో.. డ్రైవర్లు వేగంగా వాహనాలను నడుపుతుండటంతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. అనంతగిరి మండల కేంద్రానికి కూతవేటు దూరంలోనే ఇసుక దందా సాగుతున్నా అడ్డుకునేందుకు అధికారులు చర్యలు చేపట్టకపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

వీఆర్వోలకు ఆదేశాలిచ్చాం: అనుమతులు లేకుండా తవ్వకాలు చేయడం నేరం. గోస్తనీ నది పరివాహక గ్రామాల వీఆర్వోలకు ఆదేశాలిచ్చాం. తవ్వకాలు చేసినా, నిల్వ చేసినా, రవాణా చేసినా బాధ్యులపై చర్యలు తీసుకోవడంతోపాటు వాహనాలను సీజ్ చేస్తాం.
– వీరభద్రాచారి, అనంతగిరి తహసీల్దారు

అన్నప్రసాద విరాళం.. అప్పన్న అనుగ్రహం

సింహాచలం, న్యూస్‌టుడే

నాలుగు రకాల దాతలు
- మహారాజ పోషకులు: రూ.లక్ష పైన
- రాజ పోషకులు: రూ.50వేలు-రూ.లక్షలోపు
- పోషకులు: రూ.10వేలు-రూ.50వేలలోపు..
- దాతలు: రూ.1,116 నుంచి రూ.10 వేలలోపు

అప్పన్న స్వామి భక్తులకు అన్నదానం చేయడమంటే స్వయంగా స్వామి అనుగ్రహాన్ని పొందినట్లుగా భావిస్తుంటారు దాతలు. పూర్వం సింహగిరిని 'అన్నగిరి' అని సంబోధించేవారు. సింహాద్రినాథుడికి స్వయంగా కొర్రలు నివేదించిన ఘటన దుగ్గన బోయడి చరిత్ర చెబుతోంది. ఇంతటి మహిమాన్వితమైన క్షేత్రాన్ని సందర్శించే భక్తులకు అన్నప్రసాదం కల్పించే భాగ్యాన్ని దేవస్థానం కల్పిస్తోంది. విరాళాల రూపంలో ఈ మహాయజ్ఞంలో ఎవరైనా భాగస్వాములు కావచ్చు.

✦ రూ.లక్ష పైబడి విరాళం అందించిన దాతలకు దేవస్థానం తరఫున ధ్రువపత్రం, ఫొటో గుర్తింపు కార్డు అందిస్తారు. అదే రోజు కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకోవచ్చు. స్వామివారి శేషమాలతో సత్కరిస్తారు. పండితులు వేదాశీర్వచనం ఇస్తారు. అధికారులు 400 గ్రాముల కల్యాణం లడ్డూ ఒకటి, నాలుగు 80 గ్రాముల లడ్డూలు, ఆరు పులిహోర పొట్లాలు ప్రసాదంగా అందిస్తారు. అలాగే ఏడాదికోసారి కుటుంబసమేతంగా స్వామివారిని దర్శించుకోవచ్చు. దాత కోరిన తేదీన ఏడాదిలో ఒకరోజు వారి గోత్రనామాలతో అన్నదానం చేసి దాత వివరాలను ప్రదర్శిస్తారు.

✦ రూ.5 లక్షల పైబడి విరాళమిచ్చిన దాతలకు పైసదుపాయాలతో పాటు చందనోత్సవం రోజున రూ.వెయ్యి విలువైన రెండు దర్శనం టికెట్లు అందిస్తారు.

✦ రూ.10వేల నుంచి రూ.లక్షలోపు విరాళాలిచ్చిన దాతలకు ఏడాదిలో ఒకరోజు.. వారు కోరిన తేదీన దాతల పేరిట అన్నప్రసాదం వితరణ చేశారు. విరాళం సమర్పించిన రోజున స్వామివారి దర్శనం కల్పిస్తారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
EENADU THE WAY CLASSIFIEDS
ఈనాడు క్లాసిఫైడ్స్
పదవీ విరమణ శుభాకాంక్షలు
జన్మదిన శుభాకాంక్షలు
లీగల్ ప్రకటనలు
జయంతి, వర్ధంతి
అంత్యక్రియలు,
వేడుక ఏదైనా..
ఈనాడు ను
చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

(c) eenadu

బ్యాటు.. బంతి.. బైక్‌లు

- ఈ నెల 20న టోర్నీ ప్రారంభం
- ఈఎస్ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

ఈనాడు క్రికెట్‌కు రంగం సిద్ధం

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల ఆటగాళ్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ టోర్నీ రానే వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కళాశాలల జట్లు బరిలో దిగే ఈఎస్ఎల్ క్రికెట్ కప్ 15వ సీజన్‌కు ఈ నెల 20న తెరలేవనుంది. బీసీసీఐ సీనియర్ సెలెక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో ఈఎస్ఎల్ కప్‌ను ఆవిష్కరించనున్నారు. టోర్నీలో బ్యాటు, బంతితో అసాధారణ ప్రతిభ కనబరిచే క్రికెటర్లకు బైక్‌లు బహుమతులుగా దక్కనున్నాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'లుగా నిలిచే ఆటగాళ్లకు చెరో బైక్ లభించనుంది. ఈఎస్ఎల్ సీజన్-15ను ప్రకటించగానే అద్భుత స్పందన లభించింది. తెలుగు రాష్ట్రాల కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఈనాడు క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాయి. గత నెల 14న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచాయి. సోమవారం దరఖాస్తులకు తుది గడువు కాగా.. సుమారు 1000 జట్లు ఎంట్రీలు నమోదు చేసుకున్నాయి. మొదట తెలుగు రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం ప్రాంతీయ స్థాయి టోర్నీ జరుగుతుంది. ప్రాంతీయ విజేతలు అంతర్ రాష్ట్ర స్థాయి లీగ్‌లో తలపడతాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు గ్రాండ్ ఫైనల్స్‌లో పోటీపడతాయి. విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు.. ప్రతిభావంతులకు బైక్‌లతో పాటు ఆకర్షణీయమైన బహుమతులు లభించనున్నాయి.

Title Sponsor
Dhanik Bharat Educational Institutions
— The Lloyd Group Initiative —
Protein Partner
NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner
CMR SHOPPING MALL The joy of life
Gift Partner
KL UNIVERSITY (DEEMED TO BE)
Regional Sponsor
GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
District Sponsor
TIRUMALA విద్యాసంస్థలు
Digital Partner ఈనాడు.net ETV BHARAT
TV Partner ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

జాబ్ మేళా సద్వినియోగం చేసుకోండి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 17న అనకాపల్లిలో జరగనున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజయకృష్ణన్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం ఈ శాఖ అధికారులతో కలిసి ఆమె గోడప్రతులు ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ 50కి పైగా ప్రముఖ కంపెనీలు ఈజాబ్ మేళాలో పాల్గొంటాయన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు అనకాపల్లి గవరపాలెం ఆదినారాయణ మహిళా కళాశాలకు హాజరు కావాలన్నారు.

ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక పొట్టి శ్రీరాములు

ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీకగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్థాయిగా నిలిచి ఉంటారని కలెక్టర్ విజయకృష్ణన్ పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలుగు ప్రజల కోసం ప్రాణత్యాగం చేశారని కొనియాడారు. భావితరాలను ఆయన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలన్నారు. దేశ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం అవ్వాలన్నారు. డీఆర్వో సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

★ కలెక్టరేట్‌లో అంగన్‌వాడీలకు ప్రభుత్వం కొత్తగా సమకూర్చిన మొబైల్ ఫోన్లను అందజేశారు.

పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కలెక్టర్

పోలియో చుక్కల కార్యక్రమంపై..

ఈనెల 21న నిర్వహించే జాతీయ పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. అధికారులతో కలిసి పోలియో చుక్కల ఫ్లెక్సీ ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ 22, 23 తేదీల్లో ఇంటింటా కార్యక్రమం చేపట్టాలని అధికారులకు సూచించారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: అర్జీలు పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)కు వివిధ సమస్యలపై 325 అర్జీలు వచ్చాయి. వీటిలో రెవెన్యూ 189, పంచాయతీరాజ్ 42, పోలీసు 16, సర్వే 14 అర్జీలు ఉన్నాయి. కలెక్టర్, డీఆర్వో సత్యనారాయణ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డివిజన్, మండల స్థాయిల్లో నిర్వహించే కార్యక్రమంలో ప్రతి అర్జీని ఆన్‌లైన్ చేసి, రసీదు అందించాలన్నారు.

విద్యుత్తు పొదుపు అందరి బాధ్యత

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు పొదుపు అందరి బాధ్యతని కలెక్టర్ అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా అనకాపల్లిలో అవగాహన ర్యాలీని ఆమె ప్రారంభించారు. సుంకరమెట్ట నుంచి ఎన్టీఆర్ క్రీడా మైదానం వరకు సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్, ఎస్ఈ ప్రసాద్ మాట్లాడుతూ అవసరమైన మేరకే విద్యుత్తును వినియోగించాలన్నారు. ఎల్ఈడీ లైట్లు, స్టార్ రేటింగ్ ఉన్న పరికరాలను వినియోగించాలన్నారు. ఈఈ రాజశేఖర్, రామకృష్ణ, గౌరీప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల్లో విజేత బుచ్చెయ్యపేట

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి రాజీవ్ క్రీడామైదానంలో సోమవారం నిర్వహించిన ఉపాధ్యాయుల డివిజన్ స్థాయి క్రికెట్ పోటీల్లో పురుషుల విభాగంలో బుచ్చెయ్యపేట జట్టుకు ప్రథమ స్థానం లభించింది. అనకాపల్లి జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. విజేతలకు జిల్లా ఉపవిద్యాశాఖ అధికారి అప్పారావు బహుమతులు అందించారు. ఎంఈవోలు అరుణ్‌కుమార్, హెచ్ఎం బోడెపు సాయిబాబా, శ్రీనివాసరావు, పీఈటీలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజేతలతో ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు

ఉపాధ్యాయుడితో తేజారామ్

జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

మాకవరపాలెం, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా వీరవాసరంలో ఆదివారం జరిగిన అండర్ 17 రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి తేజారామ్ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికయ్యాడు. ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి తేజారామ్ ఎంపిక కావడంతో ప్రధానోపాధ్యాయుడు నారాయణరావు, స్కూల్ కమిటీ ఛైర్మన్ మాధవి, వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.

'సౌత్ ఇండియా షాపింగ్‌మాల్' ప్రారంభం

షోరూంను ప్రారంభిస్తున్న కథానాయిక కీర్తి సురేష్

విశాఖపట్నం, న్యూస్‌టుడే: విశాఖ వీఐపీరోడ్డు-రామాటాకీస్ మార్గంలో పాత సెన్సార్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సౌత్ ఇండియా షాపింగ్ మాల్ 38వ షోరూంను సోమవారం ప్రముఖ కథానాయిక కీర్తి సురేష్ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ వైవిధ్యభరితమైన దుస్తులతో పండగ వాతావరణాన్ని ముందుగానే తీసుకొచ్చారన్నారు. సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ డైరెక్టర్లు పొట్టి వెంకటేశ్వర్లు, సీర్ల రాజమౌళి, తిరువీధుల ప్రసాదరావు మాట్లాడుతూ క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి పర్వదినాల సందర్భంగా వినూత్న ఫ్యాషన్ ప్రపంచాన్ని ఆవిష్కరిస్తూ, సరికొత్త షాపింగ్ అనుభూతి కలిగించేలా ఈ షోరూం ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా కీర్తిసురేష్‌ను చూడటానికి అభిమానులు తరలివచ్చారు. విశాఖ పశ్చిమం, దక్షిణం ఎమ్మెల్యేలు గణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, మేయర్ పీలా శ్రీనివాసరావు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లిలోని ప్రదర్శనలో నాయకులు

పీపీపీ విధానాన్ని వెనక్కి తీసుకోవాలి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల పీపీపీ విధానాన్ని కూటమి ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని వైకాపా జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ అనకాపల్లిలో పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీ చేపట్టి వాహనంలో సేకరించిన సంతకాలను తాడేపల్లికి పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటీకరణ విధానాన్ని విడనాడి పేదలకు మెరుగైన వైద్యం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. మాజీ ఎమ్మెల్యేలు బూడి ముత్యాలనాయుడు, కరణం ధర్మశ్రీ, పెట్ల ఉమాశంకర్, అదీప్‌రాజ్, నాయకులు పాల్గొన్నారు.

కోటి సంతకాలు పెద్ద డ్రామా: మంత్రి

అనకాపల్లి, న్యూస్‌టుడే: వైకాపా నాయకులు వీధి నాటకాలు ఆడుతున్నారని, కోటి సంతకాలు పెద్ద డ్రామా అని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. అనకాపల్లి తెదేపా కార్యాలయంలో సోమవారం ఆయన కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేశారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైద్య కళాశాలలపై వైకాపా కార్యకర్తలే వందల సంతకాలు చేస్తున్నారని ఆరోపించారు. నిజంగా ప్రజలపై ప్రేమ ఉంటే వైద్య కళాశాలలపై అసెంబ్లీలో నిర్వహించిన చర్చలో వైకాపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎందుకు పాల్గొలేదని నిలదీశారు. ఇంజినీరింగ్, వైద్య కళాశాలలకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చిన నేత నారా చంద్రబాబునాయుడని గుర్తుచేశారు. తెదేపా హయాంలోనే ప్రతి జిల్లాకు ఒక వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని భావించారన్నారు. ఇంజినీరింగ్ కళాశాలలు 40 ఉంటే వాటిని 400కి చేర్చారన్నారు. దీనివల్ల రాష్ట్రంలోని యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలు ఏర్పాటు చేసినా చాలా చోట్ల భూసేకరణ పూర్తి కాలేదన్నారు. వీటిని పూర్తి చేయాలంటే రూ. 7 వేల కోట్లు అవసరమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అధ్యయన సంస్థ పీపీపీ విధానం మేలని సూచించిందని చెప్పారు.

వినతులు స్వీకరిస్తున్న మంత్రి

100 శాతం స్థానాల్లో గెలవాలి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వంద శాతం సీట్లు కూటమి అభ్యర్థులు గెలుచుకోవాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం జిల్లాలోని తెదేపా నాయకులతో ఆయన మాట్లాడారు. ఒక్కొక్కరి నుంచి అభిప్రాయాలు సేకరించారు. పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ఎప్పుడూ గుర్తింపు ఉంటుందన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం పనిచేసే పార్టీ తెదేపా అని తెలిపారు. పార్టీని ప్రభుత్వాన్ని అనుసంధానం చేస్తామన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలలో పార్టీ కార్యకర్తలు చురుగ్గా పాల్గోవాలన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు, కార్పొరేషన్ల ఛైర్మన్లు పీలా గోవింద సత్యనారాయణ, మళ్ల సురేంద్ర, డీసీఎంఎస్ ఛైర్మన్ కోట్ని బాలాజీ, నాయకులు బుద్ధ నాగజగదీశ్వరరావు, దాడి రత్నాకర్, మాదంశెట్టి నీలిబాబు పాల్గొన్నారు.

రైతేరాజు

అందుబాటులో.. ఆధునిక యంత్రాలు

పెరిగిన రంగు, మధ్య రకం ధరలు

రకం	గత వారం	ఈ వారం
రంగులు	3,765	3,845
మధ్య	3,355	3,610
నాసి	3,290	3,215

అనకాపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి మార్కెట్‌లో వారం రోజులుగా రంగు, మధ్య రకం బెల్లం ధరలు పెరిగాయి. రంగులు వంద కేజీలకు రూ. 80, మధ్య రకాలు రూ. 255 పెరిగాయి. నాసి రకాలు రూ. 75 ధరలు తగ్గాయి.

మునగపాకలో యంత్రంతో గాలిపోత

అనకాపల్లి, న్యూస్‌టుడే: జిల్లాలో గ్రామీణ యాంత్రీకరణ బ్యాంకులు ఏర్పాటుకానున్నాయి. సచివాలయంలో వాణిజ్య పంటల కొనుగోళ్లపై సీఎం చంద్రబాబునాయుడు ఇటీవల సమీక్ష నిర్వహించారు. వ్యవసాయానికి అవసరమైన ఆధునిక యంత్ర పరికరాల కోసం అగ్రికల్చర్ ఎక్విప్‌మెంట్ బ్యాంకు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందుకనుగుణంగా జిల్లాలో ప్రాథమికంగా ఎక్కడ ఏర్పాటు చేయాలి, ఎన్ని అవసరం తదితర వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలోనే వీటికి శ్రీకారం చుట్టారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో పది బ్యాంకులను ఏర్పాటు చేశారు. వైకాపా ప్రభుత్వం వీటిని పక్కన పెట్టింది. రైతులకు కేవలం ట్రాక్టర్లను అందజేసింది. వీటిని వైకాపా నాయకులే ఎక్కువగా సొంతం చేసుకున్నారు. వ్యవసాయ అవసరాలకు కాకుండా క్వారీ రాళ్లు, మట్టి, ఇసుక రవాణాకు వినియోగించారు.

★ రైతులు బృందాలుగా ఏర్పడితే రాయితీపై పరికరాలను అందజేస్తారు. వారు ఇతర రైతులకు అద్దెకు ఇస్తారు. నిర్వహణ బాధ్యత అంతా బృందాలదే. ఒక్కో డివిజన్‌లో ఒక బ్యాంకు ఏర్పాటు చేసే ఆలోచన చేస్తున్నారు. వ్యవసాయ యంత్ర పరికరాల ధర ఎక్కువగా ఉండటం, జిల్లాలో సన్న, చిన్నకారు రైతులు అధికంగా ఉండటంతో వీటి కొనుగోలు పెద్దగా ఎవరూ ముందుకు రావడం లేదు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ బ్యాంకుల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది.

★ వరి నూర్పులు ఎక్కువగా పశువులు, ట్రాక్టర్ల ద్వారా చేస్తున్నారు. తద్వారా గింజలు ఎక్కువగా నష్టపోతున్నారు. నూర్పిడి యంత్రాలు వరి పంటను నూర్చడమే కాకుండా ధాన్యాన్ని శుభ్రం చేస్తాయి. ఏకకాలంలో నూర్పు, గాలిపోత, బస్తాల్లో ధాన్యం నింపడం పనులు పూర్తవుతాయి. గింజలు 3 నుంచి 5 శాతం వరకు ఆదా అవుతాయి. నూర్పిడి యంత్రం పనిచేసేందుకు ఏడుగురు అవసరం. రోజుకు 2.5 నుంచి 3 ఎకరాల్లో పంటను నూర్చవచ్చు. వరికోత యంత్రంతో రోజుకు 3.5 నుంచి 4 ఎకరాల్లో కోతలు కోయవచ్చు. వరి నాట్లు వేసేందుకూ యంత్రాలున్నాయి.

ముచ్చులుగా మార్చేందుకు.. యంత్రంతో చెరకు చెత్తను ముక్కలు చేస్తున్న ట్రాక్టర్

★ చెరకు గెడలను ముచ్చులుగా నరికి నాటేందుకు యంత్రముంది. నేలను లోతుగా దుక్కి చేయడానికి, దున్నిన తర్వాత ఎత్తు పల్లాలు లేకుండా చదును చేసేందుకు అవసరమైన యంత్రాలున్నాయి. కోతల అనంతరం భూమిలో మిగిలిపోయే చెత్తను ముక్కలుగా చేసి సేంద్రియ ఎరువుగా మార్చే యంత్రాలూ అందుబాటులోకి ఉన్నాయని అనకాపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త **డాక్టర్ పీవీకే జగన్నాథరావు** చెప్పారు.

సహ్యాద్రి సిందూర.. దిగుబడి భళిరా!

శివమొగ్గ, న్యూస్‌టుడే: రైతన్నలకు కొత్త వరి వంగడం లాభాల రుచిచూపించబోతోంది. కర్ణాటకలోని శివమొగ్గలో విస్తరించిన శివప్ప నాయక వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'సహ్యాద్రి సిందూర' రకం వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఈ బియ్యంతో వండే అన్నం మధుమేహులకు ప్రయోజనకారి. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. సహ్యాద్రి సిందూర ఎర్రగా ఉన్నప్పటికీ సోనా మసూరి తరహాలో సన్నగా ఉంటుంది. ఐదేళ్లలో విడుదల చేసిన జ్యోతి, బిళియ రకం వంగడాల జన్యువులు ఉపయోగించి, పలు ప్రయోగాల అనంతరం దీన్ని రూపొందించామని విశ్వవిద్యాలయంలో వరి పరిశోధన విభాగం డైరెక్టర్ డాక్టర్ దుశ్యంత్ కుమార్ తెలిపారు. ప్రతికూల పరిస్థితులు లేకపోతే 120 రోజుల్లోనే 55 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని వివరించారు. ప్రొటీన్, ఐరన్, జింక్, విటమిన్లు, యాంటీ ఆక్సైడ్లు ఎక్కువగా ఉంటాయి.

సహ్యాద్రి సిందూర బియ్యం

▮ అన్ని నేలల్లోనూ సహ్యాద్రి రకం వరి పండించవచ్చని నిపుణులు చెబుతున్నారు. శివమొగ్గలోని వ్యవసాయ వర్సిటీలో ప్రస్తుతానికి విత్తన వరి అందుబాటులో ఉండగా.. భవిష్యత్తులో వాణిజ్య అవసరాలకూ సాగును ప్రోత్సహించనున్నారు.

విత్తనోత్పత్తికి రబీలో సాగు

రైతు ప్రశ్న? శాస్త్రవేత్త సలహా

? రబీలో సుగంధ సాంబ రకం వరి సాగు చేయవచ్చా.
–దాడి అరుణకుమార్, మునగపాక

✔: ఈ రకం ఖరీఫ్, రబీకి అనుకూలమే. 138 రోజుల్లో కోతకు వస్తుంది. గింజలు మధ్యస్థంగా ఉంటాయి. ఎకరాకు 25 కేజీలు విత్తనం అవసరం. విత్తనోత్పత్తి కోసం రబీలో ఎక్కువగా సాగు చేస్తుంటారు.

? మొక్కజొన్నలో అంతర పంటగా కంది వేశాం. కలుపు నివారణకు ఏ మందులు వాడాలి.
–దాడి శివ, సీతానగరం

✔: మొక్కజొన్నలో సజ్జ, జొన్న, కంది, పెసర, మినుము సాగు చేయవచ్చు. అపరాలు సాగు చేసే సమయంలో కలుపు నివారణకు అట్రాజిన్ వాడకూడదు. పెండిమిథాలిన్ మంచిది. ఎకరాకు లీటరు మందు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

రైతుల ప్రశ్నలు, సందేహాలకు అనకాపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త **శ్రీదేవి** సమాధానాలు ఇచ్చారు.
– న్యూస్‌టుడే, అనకాపల్లి

సాగులో సందేహాలా.. ఫోన్ చేయండి

రైతుల ప్రశ్నలు, సందేహాలకు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ బాల హుస్సేన్‌రెడ్డి సమాధానాలిస్తారు. మంగళవారం ఉ. 10- సా.4 గంటల వరకు **93905 80342** నంబరుకు ఫోన్‌చేయవచ్చు.

BUSINESS SERVICES
లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.
శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.
FINANCIAL SERVICES
ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటీ ✆ 73862 01191.
PEOPLE CARE
OLD AGE HOME
హైవే ప్రక్కనే ఓల్డ్‌ఏజ్ హోంలో వృద్ధులకు, తిరిగే వారికి డార్మిటరీ 8,000/- షేరింగ్ 24 గం॥ డాక్టర్, నర్స్ మీ ఇంటి వద్దకే సేవలు. ✆ 8500519737.
REAL ESTATE
FLAT FOR SALE
MADHURAWADA
2BHK, 1090 sq.ft, West facing New Flat for Sale, Ready to Occupy @ Bakkannapalem, Madhurawada. Cont: 90106 57204.
HOUSE FOR SALE
ATCHYUTAPURAM
121 Sqyds North East Corner (Cellar+ G-1) House for Sale 2700 Sqft at Just 3300 Per Sft Brand New ✆ 9885824528.
EENADU e Classifieds
LAND FOR SALE
GENERAL
పూసపాటిరేగ మం. గోవిందపురంరోడ్డు, హైవేకి 1/2km తా.రోడ్డు ఫెన్సింగ్, 9ఎకరాలు కొబ్బరితోట &13ఎకరాలు 100' రోడ్డు ఉన్న స్థలం సేల్. ✆ 9440255187
TO LET
COMMERCIAL
SIRIPURAM
Commrl 2 flrs 1550 sft each 3BHK lift car AC Furnishd kitchn cellar VIP Rd CBM Compound. ✆ 9848194142, 9290876448.
JOBS
Marketing Executives 10K to 30K, Telecallers (F) 10K to 15K, DTP & Digital (F&M) 15 to 25K. Ph: 0891-2563215, 9381756318.
Wanted Computer Operator (F) with Tally & MS Office, Salary 18K - 25K, Job @ Dabagardens, Vizag. Walk-in 17-12-25 (Wednesday) ✆ 9848222131, 8125222131.
Wanted Multitasking Female Executive with Hindi and English Speaking Skills, Salary : 12+ Bonus Cont : 8498008989.
Wanted Waiters, Room Service Boys (Male), Maid (Women) for Hotel Inudstry, Vizag. Contact : 9110753936.
Technicians & Helpers Req in VSP for DTR, LT-CT, 3 Phase & Single Phase meter works. Sal:Tech 15,000/- Helper:13,000 C:8328235510.
Wanted Kotak Advisors we are Looking for Housewives and Retired Employees for VIP Role. Ph: 9959377366.
వైజాగ్‌లోని తొట్లకొండ, రామాద్రిలో త్వరలో ప్రారంభం కానున్నహోటల్ కొరకు సూపర్‌వైజర్స్ కంప్యూటర్ నాలెడ్జ్ & సర్వీస్ బాయ్స్ (రూమ్స్ ఓన్లీ) కావలెను. మంచి జీతం. ✆ 7670827134, 7989089557.
వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయసు. యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.
ప్రతిభావంతులకు ప్రముఖ సంస్థ వైజాగ్‌లో గల మా నూతన బ్రాంచ్ నందు పదవీ విరమణ చేయువారు, ప్రభుత్వ సంస్థలో ఉన్నవారు (స్త్రీ/పు)లకు కేటాయించబడినది. మీ స్థాయి మరియు ఆదాయం ఇంటర్వ్యూ సమయంలో నిర్ణయించబడును. ఆఫీసు వర్క్ మాత్రమే. సంప్ర: 8247343864.
చెఫ్ కావలెను: అన్నిరకముల వెజిటేరియన్ టిఫిన్స్ తయారు చేయుటకు అనుభవంగల చెఫ్ కావలెను. మంచిజీతం ఇవ్వబడును. 9000323878, 9963532805.
FACULTY/ TEACHERS
Required Retire Teachers/ Engineers / Volunatry Employees for Teaching Maths Chemistry, Physics ✆ 9397955328.
SECRETARIAT- OFFICE STAFF
Wanted: female receptionist, typist & feild staff in reputed valuer office dwarakanagar. Phone No: 9666004733
SECURITY GUARDS
జైగణేష్ సెక్యూరిటీ సంస్థలో విశాఖ స్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్ 150 మంది 8 గం॥ డ్యూటీ. జీతం: 18815/- PF, ESI. సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11 మంది (Ex-Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం: 30000/- యూనిఫామ్-ఫ్రీ. ✆ 63091 17776.
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పీఆర్ ఉద్యోగుల సంఘం ఎన్నిక ఏకగ్రీవం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జెడ్పీ యూనిట్ ఎన్నిక ఏకగ్రీవమైందని ఎన్నికల అధికారిగా వ్యవహరించిన డి.సీతారామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. జెడ్పీ ఆవరణలోని సంఘం భవనంలో సోమవారం ఎన్నిక నిర్వహించగా ఒక్కో పదవికి ఒక్కొక్కరు మాత్రమే నామపత్రాలు దాఖలు చేయడంతో ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఆయన ప్రకటించారు. అధ్యక్షుడిగా పి.పి.వి.వి.ఎన్.మూర్తి, సహ అధ్యక్షులుగా ఎన్.రాజేశ్వరి, కార్యదర్శిగా ఆర్.వి.నాగరాజు, కోశాధికారిగా లోవతల్లి, ఉపాధ్యక్షుడిగా వై.పరదేశినాయుడు, నిర్వాహక కార్యదర్శిగా బొడ్డు అర్చన ఎన్నికయ్యారు.

సమస్యల పరిష్కారం కోరుతూ దీక్ష

కలెక్టరేట్, న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించాలని సమగ్రశిక్షా క్లస్టర్ రిజర్వ్‌డ్ మొబైల్ టీచర్స్ (సీఆర్ఎంటీ) కలెక్టరేట్ ఎదుట సోమవారం దీక్షలు చేపట్టారు. సీఆర్పీ హక్కుల సాధన సమితి అధ్యక్షుడు వెంకటరావు మాట్లాడుతూ.. ఏబీ క్లస్టర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా కేటగిరీల పునర్విభజన చేపట్టాలన్నారు. సీఆర్ఎంటీలను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని డిమాండు చేశారు. కార్యదర్శి అచ్యుతకృష్ణ మాట్లాడుతూ.. అనారోగ్యం, ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియాతోపాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఖాళీ పోస్టులను స్థానికంగా ఉన్న వారితో భర్తీ చేయాలన్నారు. సమితి ప్రతినిధులు, సీఆర్ఎంటీలు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ప్లకార్డులతో ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

సాధించిన పతకాలతో విద్యార్థులు

మునగపాక, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ఇటీవల అండర్-11 విభిన్న విభాగాల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో తిమ్మరాజుపేట డావిన్సీ పాఠశాల విద్యార్థులు పలు పతకాలు సాధించారు. అండర్-8 విభాగంలో సాత్విక్, ఆరిష్, ఆరుష్ ఏడు పతకాలు పొందారని పాఠశాల ఎండీ సుందరయ్య తెలిపారు. అండర్ -11విభాగంలో అన్విజ, తన్విత, మనస్వి, మహతి, భవాని, సాయి వివాన్, దీక్షిత రెండు బంగారు, అయిదు వెండి, ఏడు రజత పతకాలు సాధించారన్నారు.

జిల్లా స్థాయి స్పెల్ బీకి అయిదుగురు..

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి బాలికోన్నత పాఠశాలలో స్పెల్ బీ పోటీల్లో అయిదుగురు జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ఎంఈఓలు కె.నరేశ్, ఆర్.నాగన్నదొర తెలిపారు. వేంపాడుకు చెందిన ఆరిపాక కార్తికేయ, ఎం.యామినిదేవి, రమణయ్యపేట- కె.మోక్షిత్, గొడిచెర్ల- ఆర్.అపరంజిని, చినదొడ్డిగల్లు- కె.నందినీలక్ష్మి ఎంపికయ్యారు.

కలెక్టర్ వాహనానికి ప్రమాదం

అనకాపల్లి పట్టణం: శంకరం వద్ద కలెక్టర్ వాహనం ప్రమాదానికి గురైంది. సోమవారం వాహనంలో ఆయిల్ నింపడానికి వెళ్తుండగా ఒడిశాకు చెందిన కారు వెనక నుంచి ఢీకొట్టింది. ఈ సమయంలో విజయకృష్ణన్ వాహనంలో లేరు. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	111	106
లైవ్	138	126
డ్రెస్డ్	200	222
స్కిన్‌లెస్	228	232

(c) eenadu

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా, రామచంద్ర, వెంకటేశ్వర, పరిసాయి: అఖండ-2, సత్యనారాయణ ప్రీమియర్, మ్యాగ్నీ, ప్రీమియర్-52: ఆంధ్ర కింగ్ తాలూకా, షిర్డీసాయి: డ్రైవ్. అచ్యుతాపురం: శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1: ఉదయం, మొదటి ఆట అఖండ-2, మ్యాటినీ, రెండో ఆట ఆంధ్ర కింగ్ తాలూకా, బాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-2: నాలుగు ఆటలు అఖండ-2.

50 ఫిర్యాదుల స్వీకరణ

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చొరవ చూపుతున్నట్లు సీపీ లక్ష్మణమూర్తి, రమేశ్‌లు తెలిపారు. ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్‌ఎస్‌లో ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా 50 ఫిర్యాదులను అందాయి. ప్రతి ఫిర్యాదును నిశితంగా పరిశీలించి చట్ట పరిధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి

అనకాపల్లి, న్యూస్‌టుడే: ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని జీవీఎంసీ జోనల్ కార్యాలయం ముందు సోమవారం పారిశుద్ధ్య కార్మికులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్. శంకరరావు, కార్మిక సంఘ గౌరవ అధ్యక్షులు గంటా శ్రీరామ్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన 250 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటిని వెంటనే భర్తీ చేయాలని తెలిపారు. పదవీ విరమణ, మృతి చెందిన కార్మికుల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని తెలిపారు. నాయకులు ఎర్రిశెట్టి ఏసు, కళ్ల బాబు, గోవిందరావు, అజయ్, సంతోష్ పాల్గొన్నారు.

జోనల్ కార్యాలయం ముందు కార్మికుల ఆందోళన

స్కేటింగ్‌లో రాణించి.. పతకాలు సాధించి

స్కేటింగ్‌లో సాధన చేస్తున్న విద్యార్థులు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: స్కేటింగ్ పోటీల్లో అనకాపల్లి విద్యార్థులు సత్తాచాటారు. జాతీయస్థాయిలో ప్రతిభ చూపి పతకాలు సాధించారు. అనకాపల్లి నగరంలో జీవీఎంసీ పార్కులోని స్కేటింగ్ మైదానంలో విద్యార్థులు సాధన చేస్తున్నారు. చదువుతోపాటు తమకు నచ్చిన రంగంలో రాణించేలా విద్యార్థులు పొందుతున్న శిక్షణ పతకాల సాధనకు దోహదపడుతోంది.

జాతీయస్థాయిలో కాంస్య పతకం..: స్కేటింగ్ నేర్చుకోవాలని ఎంతో ఆసక్తిగా ఉండేది. మైదానంలో ఒకటే తరగతి నుంచి సాధన చేస్తున్నాను. విశాఖపట్నంలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో మూడోస్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించాను. మొదటి స్థానం రాలేదని నిరాశ ఉన్నా రాబోయే పోటీల్లో దీని అందుకునేలా సాధన చేస్తాను. - వి.సూర్య లాస్యంత్

స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ స్కేటింగ్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపి మధ్యప్రదేశ్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యాను. అనకాపల్లిలో చాలా మంది పోటీల్లో సత్తా చాటుతున్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని బంగారు పతకం సాధించాలని లక్ష్యం. - సీహెచ్ శ్రీష్మంత్

శిక్షణ సరే.. కుట్టుమిషన్లు ఏవీ?

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన కుట్టు శిక్షణ మొదటి దశతోనే ముగిసింది. నిరుద్యోగ యువతులు, గృహిణులకు ఆర్థిక భరోసా కల్పించాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం ఆదిలోనే నిలిచిపోయింది.

జిల్లాలో బీసీ కార్పొరేషన్ ద్వారా కుట్టు శిక్షణ మూడు నెలలక్రితం ప్రారంభించారు. ఎంపిక చేసిన కేంద్రాల్లో వీటిని ప్రారంభించారు. మొదటి దశలో జిల్లా నుంచి 2668 మందికి శిక్షణ అందివ్వగా విశాఖలో 1750మందికి శిక్షణ అందించారు. రోజుకు రెండు బ్యాచ్‌ల చొప్పున శిక్షణ ఇచ్చారు. మూడు నెలల శిక్షణలో 75 శాతం హాజరు ఉండి, నైపుణ్య పొందిన వారికి ఉచితంగా కుట్టు మిషన్లు ఇవ్వడంతో పాటు స్వయం ఉపాధికి 50 శాతం రాయితీతో రూ. 2లక్షల వరకు పెట్టుబడి రుణం అందిస్తామని పేర్కొన్నారు. కుట్టు శిక్షణతో పాటు అల్లికల పైనా అవగాహన కల్పించారు. శిక్షణ ముగించిన మహిళలకు ధ్రువపత్రాలను అందించారు. శిక్షణ పూర్తిచేసిన మహిళలకు కుట్టు మిషన్లు ఇవ్వకపోవడంతో వీరు ఆశగా ఎదురుచూస్తున్నారు.

అచ్యుతాపురంలో శిక్షణ పొందిన మహిళలు

ఎదురుచూపులు..: మొదటి దశలో శిక్షణ పొందడానికి చాలామంది మహిళలు, యువతులు ముందుకొచ్చినా సమయం, స్థలం, శిక్షకుల కొరత కారణంగా మిగిలిన వారికి రెండో దశలో శిక్షణ ఇస్తామని అధికారులు తెలిపారు. శిక్షణ కొనసాగింపుకు పోగా కుట్టుమిషన్ల జాడలేదు. ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని చెప్పడం తప్ప మహిళల ఆదుగుతున్న అంశాలపై స్పష్టత నివ్వడంలేదు.

త్వరలో పంపిణీ..: శిక్షణ పూర్తిచేసిన మహిళలందరికీ కుట్టుమిషన్లు పంపిణీ చేస్తాం. రెండో దశ శిక్షణకు చాలామంది మహిళలు ముందుకొస్తున్నారు. దీనిపై ప్రభుత్వానికి నివేదిక పంపించాం. మహిళకు ఆర్థిక భరోసా కల్పించడానికి ప్రభుత్వం ఈ శిక్షణను నిర్వహించింది. మహిళలు ఆందోళన చెందాల్సిన పనిలేదు. - జ్యోతిశ్రీ, బీసీ కార్పొరేషన్ కార్య నిర్వహణ అధికారిణి

జలవనరుల సమస్యలు పరిష్కరిస్తాం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఎలమంచిలి, అనకాపల్లి నియోజకవర్గాల్లో జలవనరుల సమస్యలు పరిష్కరిస్తామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం వివిధ శాఖల సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో భూదోపిడీకి పాల్పడింది, ఈ కాలనీల్లో నిరుపయోగంగా ఉన్న స్థలాలపై దృష్టి సారిస్తున్నారు. ఇళ్ల నిర్మాణం పూర్తి చేయనివారి గుర్తించి ఇళ్లు నిర్మించుకునేలా రీ అలాట్‌మెంట్ చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం కేంద్రాన్ని ఒప్పించి విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.11వేల కోట్లు తీసుకువచ్చిందని గుర్తు చేశారు. నాడు, నేడు స్టీల్‌ప్లాంట్‌ను చంద్రబాబునాయుడు ప్రభుత్వం నిలబెట్టిందన్నారు. విశాఖకు గూగుల్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థ వస్తోందని, మిస్సన్ క్యాపిటల్ సంస్థ కార్యకలాపాలకు నాంది పలికారన్నారు. నాటి కొడిగుడ్డు మంత్రి కూడా విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యేలు బండారు సత్యనారాయణ మూర్తి, కార్పొరేషన్ ఛైర్మన్లు బత్తుల తాతయ్యబాబు, మళ్ల సురేంద్ర పాల్గొన్నారు.

మునగపాక: మునగపాక మండలాన్ని అనకాపల్లి డివిజన్‌లోనే కొనసాగించాలని తెదేపా నేతలు భీమరశెట్టి శ్రీనివాసరావు, పెంటకోట విజయ్ మంత్రి రవీంద్రకు వినతిపత్రం అందజేశారు.

ఏటి పాలవుతున్న భూములు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: తాండవలో నీటి ఉద్ధృతి కి ఏటి ఒడ్డు భూములు కోతకు గురవుతున్నాయి. పాయకరావుపేట పరిధిలో నది 17 కి.మీ. ప్రవహించి పెంటకోట వద్ద సముద్రంలో కలుస్తోంది. ప్రధానంగా రాజవరం, గజపతినగరం, పెంటకోట, మాసాహెబ్‌పేట, సత్యవరం, శ్రీరాంపురం, కేశవరం, కొత్తూరు, పెదరామభద్రపురం గ్రామాల పరిధిలో కోత ఎక్కువగా ఉంది. దీనివల్ల ఆరుగాలం తమకు సాగు చేస్తే భూములు నష్టపోతున్నారు. అధికారులు స్పందించి కోత ఎక్కువగా ఉన్న ప్రాంతాల గట్లు వద్ద రాతికట్టు నిర్మించాలని కోరుతున్నారు.

ప్రమాదకరంగా కల్వర్టు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: మండలంలోని శ్రీరాంపురంలో తాండవ నదికి సమీపంలోని కల్వర్టు ప్రమాదకరంగా మారింది. పంట కాలువపై ఉన్న కల్వర్టు కోతకు గురి కావడంతో ఇబ్బందులు వస్తున్నాయి. పక్కనే కాలువ ఉండటంతో నీటి ఉద్ధృతికి రోడ్డు కోతకు గురి అవుతోంది. దీనివల్ల కల్వర్టు కూలే ప్రమాదముందని ప్రజలు వాపోతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పెచ్చులూడుతున్న పాఠశాల భవనం

కశింకోట, న్యూస్‌టుడే: తీడ శివారు కచ్చర్లపాలెం ప్రాథమిక పాఠశాల భవనం ప్రమాదకరంగా మారింది. భవనం శిథిలావస్థకు చేరడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఈ భవనంలోనే చదువులు సాగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. పాఠశాలకు సరైన భవనం లేకపోవడంతో గ్రామం నుంచి మూడు బస్సుల్లో విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు తరలిపోతున్నారు. 1 నుంచి 3 తరగతుల వరకు కేవలం ఏడుగురు విద్యార్థులే ఉన్నారు. వీరిని సమీప పాఠశాలకు తరలించడానికి గ్రామం నుంచి 4కి.మీ దూరంలో ఉండటంతో తల్లిదండ్రుల నుంచి నిరసన వ్యక్తమైంది. దీంతో అధికారులు వెనుకడుగు వేశారు. ఈ పాఠశాలకు పూర్వ వైభవం తీసుకురావాలని జనవిజ్ఞానవేదిక జిల్లా అధ్యక్షులు ఎం.ఎస్.వి.ఎస్.వర్మ కోరారు.

వినియోగం ఎప్పుడు?

అనకాపల్లి, న్యూస్‌టుడే: పట్టణ ప్రజలకు ఉపయోగపడే విధంగా జాతీయ రహదారి నూకాలమ్మ ఆర్చిని ఆనుకుని బస్ షెల్టర్ నిర్మించారు. తెదేపా హయాంలో పీలా గోవిందసత్యనారాయణ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో దీనిని నిర్మించారు. ఇంతలో ఎన్నికలు రావడం ప్రభుత్వం మారిపోయింది. వైకాపా ప్రభుత్వం కనీసం దీనిని పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం స్పందించి వినియోగంలోకి తీసుకురావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

దినదిన గండం

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి మండల పరిషత్ కార్యాలయం సమీపంలో ఉన్న పశువుల కేంద్రం మరమ్మతులకు గురైంది. ఈ భవనం వెనుకభాగంలో మొక్కలు, చెట్లు మొలిచాయి. లోపలంతా బీటలు వారడం, పెచ్చులూడి పడటంతో భవనాన్ని వినియోగించడం మానేశారు. పక్కనే ఉన్న భవిత కేంద్రంలోకి కార్యకలాపాలను మార్చేశారు. ఈ భవనం ఎప్పుడైనా కూలుతుందని తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో సిబ్బంది భయంతో విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుత భవనాన్ని తొలగించి, శాశ్వత ప్రాతిపదికన సముదాయం నిర్మించాలని ఉద్యోగులు కోరుతున్నారు.

మోదకొండమ్మ ఆలయ నిర్మాణానికి విరాళం

మునగపాక, న్యూస్‌టుడే: మునగపాకలో మోదకొండమ్మ ఆలయ నిర్మాణానికి ఈ గ్రామానికి చెందిన కుదిరెల్ల ప్రసాదు, ఉమాభారతి దంపతులు సోమవారం రూ.10 వేల విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు.

రేపు విద్యుత్తు సరఫరా నిలిపివేత

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: దిబ్బపాలెం సెజ్ కాలనీ, జంగులూరు, ఎం.జగన్నాథపురం, యర్రవరం, ఉప్పవరం, మల్లవరం గ్రామాలకు ఈనెల 17న విద్యుత్తు సరఫరా ఉండదని ఈఈ రాజశేఖర్, ఏఈలు శ్రీనివాసరావు, భానుప్రకాశ్ తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిలిపివేస్తామన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాలు ప్రారంభం

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: భట్లపూడి, గొలగాం గ్రామాల్లో సోమవారం హిమశేఖర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాలను సర్పంచులు గొంతిన సజావతి, నాగ నరసింహారావు ప్రారంభించారు. ఏడు రోజులు పాటు గ్రామాల్లో వివిధ రకాల సేవా కార్యక్రమాలు ఈ శిబిరాల్లో విద్యార్థులు చేపట్టనున్నారు. ప్రోగ్రాం అధికారి మల్లికార్జునరావు మాట్లాడుతూ, కళాశాల డైరెక్టర్ కె.హిమశేఖర్, ప్రిన్సిపల్స్ కె.శ్రీధర్, సురేష్, ఉపాధ్యాయులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

పాడి రైతులకు అండగా ప్రభుత్వం

ఎలమంచిలి గ్రామీణం: పాడి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎంపీపీ రాజాన శేషు పేర్కొన్నారు. సోమవారం షేకిళ్ల పాలెం సచివాలయ పరిధిలో పాడి రైతులకు ప్రభుత్వం రాయితీపై అందించిన దాణాను అందచేశారు. మండల తెదేపా, జనసేన పార్టీ అధ్యక్షులు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, బాబ్జీ, నాయకులు లోకేష్, వరహాలరావు పాల్గొన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ విరమించుకోవాలి

పాయకరావుపేట, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణను విరమించుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావు జగ్గారావు డిమాండ్ చేశారు. పేటలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దీనికి సంబంధించి జీవోలు 107, 108, 590 రద్దు చేయాలని పేర్కొన్నారు. పీపీపీ విధానంతో అందరికీ నష్టమేనన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకంగా ఈనెల 18న వైద్యకళాశాలల వద్ద ఆందోళనలు చేపడుతున్నామని వివరించారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వెలుగుల అర్జునరావు, బందుల సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

చిరు వ్యాపారులపై దౌర్జన్యం తగదు

వినతిపత్రం అందజేస్తున్న దొరబాబు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: వీధి విక్రయదారులు, తోపుడు బళ్లు, చిరు బడ్డీల వ్యాపారులపై దౌర్జన్యం సరికాదని సీపీఐ జిల్లా కార్యదర్శి రాజాన దొరబాబు అన్నారు. సోమవారం వీధి విక్రయదారులతో కలిసి ధర్నా నిర్వహించి జోనల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవనోపాధికి ఇబ్బంది పెట్టవద్దన్నారు. ప్రత్యామ్నాయాలను చూపించకుండా వారిపై దౌర్జన్యాలు చేయవద్దన్నారు. సంఘం అధ్యక్షుడు వియ్యపు రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నాయకులు వైఎన్ భద్రం, తాకాశి వెంకటేశ్వరరావు, కనిశెట్టి సురేష్‌బాబు, గైపూరి రాజు, మల్లేశ్వరరావు, జగదీష్, సంతోషి తదితరులు పాల్గొన్నారు.

మునగపాక, న్యూస్‌టుడే: పాటిపల్లి ఆర్ అండ్ బీ రహదారి అధ్వానంగా మారిందని, మధ్యభాగంలో కొంత రహదారిని విడిచిపెట్టారని పాటిపల్లి సర్పంచి ఆడారి కృష్ణవేణి కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. పలు మార్లు ఆర్అండ్‌బీ అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదన్నారు.

దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో మెలగాలి

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో అనుకున్న లక్ష్యాలను సాధించాలని వైద్యుడు గండి వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ క్రీడా మైదానంలో విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఆటల పోటీలను ప్రారంభించారు. ట్రైసైకిల్, రన్నింగ్, డిస్క్‌త్రో, షాట్‌పుట్, క్యారమ్స్, మ్యూజికల్ ఛైర్ వంటి పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వీరుయాదవ్, దివ్యాంగులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు బహుమతులు అందిస్తున్న సత్యనారాయణ

'జగన్‌ను జనాలు నమ్మే పరిస్థితి లేదు'

జనసేనలో చేరిన వైకాపా నాయకులతో ఎమ్మెల్యే విజయకుమార్

అచ్యుతాపురం: మాజీ సీఎం జగన్‌ను జనాలు మరోసారి నమ్మే పరిస్థితి లేదని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ తెలిపారు. రాంబిల్లి మండలంలో కొత్తపట్నానికి చెందిన వైకాపా నాయకులు కోదండరావు, నూకరాజు, తాతారావు, అంజి, పైడిశెట్టి, గణేష్ జగన్నాథం తదితరులు సోమవారం జనసేన తీర్థం పుచ్చుకున్నారు. అచ్యుతాపురంలోని ఎమ్మెల్యే నివాసానికి వచ్చిన ఈ నాయకులకు ఆయన కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. వైకాపాను నమ్మేవారు మునిగిపోతారన్నారు. వచ్చే 15 ఏళ్లు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుందన్నారు. నాయకులు నూకన్న దొర, రాందాసు, జనపరెడ్డి శ్రీనివాసరావు, మోటూరు శ్రీవేణి, కరెడ్ల ప్రకాశ్, చిన్నారావు, డ్రీమ్స్ నాయుడు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌కు పోటెత్తిన జనం

వినతిపత్రాలు పరిశీలిస్తున్న కొణతాల

అనకాపల్లి/ గ్రామీణం, న్యూస్‌టుడే: గుండాల కూడలిలోని జీవీఎంసీ భవనంలో ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు జనం పోటెత్తారు. అనకాపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుంచి దాదాపు 300 మంది హాజరయ్యారు. మంజూరైన టిడ్కో ఇళ్లను వైకాపా ప్రభుత్వం రద్దు చేసి వేరే వారికి కేటాయించారని పలువురు ఫిర్యాదు చేశారు. ఇంటి స్థలాలు, పక్కా ఇళ్లు, పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. కొత్తూరు, పిసినికాడ, సత్యనారాయణపురం, శారదానగర్, బీఆర్‌టీ కాలనీ, విద్యుత్తు నగర్‌లో రహదారులు, కాలువలు నిర్మించాలని వినతులు అందించారు. నాయకులు చదరం నాగేశ్వరరావు, భరత్, పీలా నాగశ్రీను, ఆళ్ల రామచంద్రరావు, డాక్టర్ డీడీ నాయుడు, అధికారులు పాల్గొన్నారు. పట్టణంలో కాకతాంబ నగర్‌లో స్పోర్ట్స్ అకాడమీని ప్రారంభించారు. అనంతరం క్రికెట్, వాలీబాల్ ఆటలు ఆడి పిల్లల్లో ఉత్సాహాన్ని నింపారు.

నేటి నుంచి ధనుర్మాస పూజలు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: తెల్లతెల్లవారెరా.. నల్లనయ్యా లేవరా.. అంటూ ధనుర్మాస పూజలకు భక్త జనం సిద్ధమవుతోంది. తెల్లవారుజాము నుంచి మేలుకొల్పు కార్యక్రమం నిర్వహించనున్నారు. వీధుల్లో నగర సంకీర్తనలు చేస్తూ ఆలయాల్లో భక్తిగీతాలను ఆలపిస్తారు.

అచ్యుతాపురం, ఎం.జగన్నాథపురం, యర్రవరం, హరిపాలెం, కొండకర్ల తదితర గ్రామాల్లో మేలుకొల్పు కార్యక్రమాలు నెలరోజుల పాటు జరగనున్నాయి. తిమ్మరాజుపేటలో బాలవినాయక సంఘం ప్రతినిధులు సమరసతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాలుగు దశాబ్దాలుగా ధనుర్మాస పూజలను నిర్వహిస్తున్నట్లు ఫౌండేషన్ సబ్ డివిజనల్ కన్వీనర్ బీవీ రమణ తెలిపారు. సంక్రాంతి శోభను నెలరోజుల ముందు నుంచి పల్లె జనాలకు పరిచయం చేస్తారన్నారు.

అమ్మవారి సారె ఊరేగింపు

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: పట్టణంలో కుంచావారి గౌరీపరమేశ్వరుల ఉత్సవం సందర్భంగా సోమవారం అమ్మవారికి సారెను సమర్పించారు. పిండివంటలు, పండ్లు, పుసుపు, కుంకుమను మహిళలు ఊరేగింపుగా తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ ఎం.వీరభద్రరావు, సభ్యులు పాల్గొన్నారు.

సారె ఊరేగింపులో మహిళలు

అన్నసమారాధన

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి గాంధీచౌక్ కూడలిలో మోదకొండమ్మ అమ్మవారి వేడుకల్లో భాగంగా సోమవారం పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా మూడువేల మందికి ఏర్పాటు చేసిన అన్నసమారాధనను వార్డు అధ్యక్షుడు కోరుకొండ రాఘవ ప్రారంభించారు. ప్రతినిధులు మొగ్గ శ్రీను, కోరుకొండ రమేష్, కోట్ని రాంబాబు, కరణం శ్రీనివాసరావు, గేదెల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

సంపద తయారీ కేంద్రాల తనిఖీ

ఎస్.రాయవరం: సంపద తయారీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని డిప్యూటీ ఎంపీడీఓ సత్యనారాయణ ఆదేశించారు. సోమవారం పెట్టుగోళ్లపల్లి, రామయ్యపట్నం, ధర్మవరం-అగ్రహారం, ఎస్.రాయవరంలో పర్యటించారు. పారిశుద్ధ్య పనులను పరిశీలించి, సంపద కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ కేంద్రాల పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు ఈ నెలాఖరున వస్తున్నట్లు తెలిపారు.

మహాసభలు విజయవంతం చేయండి

సెజ్‌లో పాల్గొన్న నాయకులు

కొత్తూరు (అనకాపల్లి), కశింకోట, అచ్యుతాపురం, మునగపాక, నక్కపల్లి, న్యూస్‌టుడే: డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకూ సీఐటీయూ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శంకరరావు కోరారు. అనకాపల్లి జిల్లా కార్యాలయం వద్ద పతాకాన్ని ఆవిష్కరించారు. కశింకోట, తాళ్లపాలెం, కొత్తపల్లి గ్రామాల్లో సీఐటీయూ నాయకులు దాకారపు శ్రీనివాసరావు పతాకావిష్కరణ చేశారు. తిమ్మరాజుపేటలో కర్రి అప్పారావు, సెజ్‌లో రొంగిలి రాము, అచ్యుతాపురంలో సోమునాయుడు ఆధ్వర్యంలో కార్మికులు, నాయకులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తోటాడ కూడలిలో సీఐటీయూ పతాకాన్ని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వీవీ శ్రీనివాసరావు, నక్కపల్లిలో జిల్లా కార్యదర్శి మనబాల రాజేశ్ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఇసరపు నాగేశ్వరరావు, పలివెల అప్పారావు, గిరి, నాగు, ప్రసాద్, అప్పారావు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

చెరువు ఆక్రమణపై ఫిర్యాదు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: గోపాలపట్నంలో ఎర్రచెరువు ఆక్రమణపై రైతులు రెవెన్యూ, జలవనరుల శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇద్దరు వ్యక్తులు చెరువును పొక్లెయిన్‌తో చదును చేస్తున్నారని పేర్కొన్నారు. సుమారు ఎకరం పైగా చెరువులో పాగా వేసేందుకు చదును చేపట్టారని వివరించారు. సర్వే నంబరు 42లో 5.82 ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఉందన్నారు. అధికారులు స్పందించి చెరువులోని ఆక్రమణలు తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి.సూర్యారావు, జి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

బాధితుడికి చెక్కు అందజేస్తున్న కూటమి నాయకులు

నక్కపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని అమలాపురానికి చెందిన గరికిన తాతారావుకు తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త కొప్పిశెట్టి వెంకటేష్, మండల శాఖ అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు ఆధ్వర్యంలో కూటమి నాయకులు సోమవారం సీఎం సహాయనిధి రూ. 1.07లక్షల చెక్కును పంపిణీ చేశారు. ఎరిపల్లి అప్పలరాజు, ఎరిపల్లి సత్తిబాబు, గంటా నర్సింగరావు, ఎస్.గోవిందరావు, రాకాతి రాజు, సూరకాసుల బాబ్జి, ఎరిపల్లి శివాజీ, గరికిన రమణ, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722	పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726	

అనకాపల్లి, న్యూస్‌టుడే అనకాపల్లి గాంధీనగరం ఉద్యానంలో కనీస సదుపాయాలు లేవు. - **బొడ్డు లక్ష్మి, అనకాపల్లి**, ✓: ఉద్యానాన్ని అభివృద్ధి చేస్తాం. - **కె. చక్రవర్తి, జోనల్ కమిషనర్**

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే గాంధీనగరంలో కాలువలను శుభ్రం చేయడం లేదు. దోమలు పెరిగిపోతున్నాయి. - **సాంబశివరావు, అనకాపల్లి**, ✓: కాలువను శుభ్రం చేయిస్తున్నాం. దోమలను నియంత్రించేలా చర్యలు తీసుకుంటాం. - **రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్**

అచ్యుతాపురం, న్యూస్‌టుడే కొండకర్ల వద్ద వేగ నిరోధకాలను రోడ్డు విస్తరణ పనులతో తొలగించారు. కూడలి దాటడానికి భయంగా ఉంటోంది. - **సతీష్, కొండకర్ల**, ✓: త్వరలో నిర్మించి ఇబ్బంది లేకుండా చేస్తాం. - **పద్మిని, ఏఈ**

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పాయకరావుపేటలోని న్యూకాలనీలో డ్రైనేజీ సౌకర్యం లేదు. దీంతో మురుగుపోయేందుకు వీలుండం లేదు. ఖాళీస్థలాల్లోకి ఇళ్లలో వాడిన నీరు చేరుతోంది. ఇబ్బందులు వస్తున్నాయి. - **పి.శ్రీను, స్థానికుడు**, ✓: శివారు ప్రాంతాల్లో డ్రైనేజీల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశాం. సమస్య పరిష్కరిస్తాం. - **కె.డేవిడ్, ఈవో**

పాయకరావుపేట పాయకరావుపేట నుంచి ఎలమంచిలి వరకు అదనంగా బస్సు నడపాలి. పాఠశాలల నుంచి ఇళ్లకు వెళ్లే దూర ప్రాంత విద్యార్థులు సాయంత్రం పూట బస్సుల్లో రద్దీ ఎక్కువగా ఉంటోంది. వేలాడుతూ వెళుతున్నారు. - **ఎన్.శివ, స్థానికుడు**, ✓: బస్సు నడిపే విషయమై అనకాపల్లి ఆర్టీసీ మేనేజర్ దృష్టికి తీసుకువెళతాం. - **కె.డేవిడ్, డిప్యూటీ ఎంపీడీఓ**

మురుగు సమస్యకు పరిష్కారం

ఈనాడు కథనానికి స్పందన

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి ఎస్సీ/బీసీ బాలుర వసతిగృహంలో మురుగు సమస్యకు అధికారులు శాశ్వత పరిష్కారం చూపించారు. 'ఈనాడు' కథనంతో కదిలిన యంత్రాంగం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న ఈ హాస్టల్ నుంచి వాడుక నీరు మురుగులా పేరుకుపోయి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులపై 'ఈనాడు'లో ఈనెల 14న 'మురుగుతోనే సహవాసం' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై కలెక్టర్ స్పందించి తక్షణం చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మురుగు పోయేందుకు వీలుగా పైపులైను నిర్మాణం చేయించారు.

అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఘన నివాళి

మామిడిపాలెంలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఎస్.రాయవరం మండలం పెదగుమ్ములూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి నిర్వహించారు. ప్రధానోపాధ్యాయిని సుధామాధురి, ఉపాధ్యాయులతో కలిసి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు చేయాలని కోరుతూ 58 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి, ప్రాణాలు విడిచారని ఆమె తెలిపారు.

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సోమవారం మామిడిపాలెం జడ్పీ పాఠశాలలో ఆయన విగ్రహానికి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నేతలు నివాళులర్పించారు. ఆయన జాతి కోసం చేసిన త్యాగాన్ని వివరించారు.

విద్యార్థుల ఇళ్లకు ఉపాధ్యాయులు

నక్కపల్లి, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో శతశాత ఉత్తీర్ణతలో భాగంగా చినదొడ్డిగల్లు హెచ్.ఎం. వి.బాలాజీ, ఉపాధ్యాయుడు వై.వి.రమణ సోమవారం సాయంత్రం పలువురు విద్యార్థుల ఇళ్లకు వెళ్లారు. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులతో మాట్లాడి ఇంటి వద్ద పిల్లలకు టీవీ, సెల్‌ఫోన్ అందుబాటులో ఉంచొద్దని, వారు చదువుకోవడానికి అనుకూల వాతావరణం కల్పించాలని సూచించారు.

విద్యార్థులపై తల్లిదండ్రుల బాధ్యత అవసరం

కోటవురట్ల, న్యూస్‌టుడే: విద్యార్థులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసమూర్తి అన్నారు. సోమవారం జల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమయ్యారు. పరీక్షలు బాగా రాయాలంటే పాఠశాలలోనే కాకుండా, ఇంటి దగ్గర కూడా విద్యార్థులు చదివేలా చర్యలు తీసుకోవాలన్నారు. టీవీకి, సెల్ ఫోనుకు దూరంగా ఉంచాలన్నారు. పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ రమణబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ. కోటితో రైల్వే స్టేషన్‌లో రోడ్ల నిర్మాణం

రైల్వే స్టేషన్‌లో రోడ్డు పనులు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి రైల్వే స్టేషన్ వద్ద రూ. కోటితో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ప్రస్తుతం ఉన్న చిన్న రోడ్డును తొలగించి కొత్తగా రోడ్డు నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న రోడ్డు స్టేషన్ టికెట్ బుకింగ్ కౌంటర్ వరకే ఉంది. విశ్రాంతి భవనం వరకూ సర్కిల్‌లా కొత్తగా నిర్మిస్తున్నారు. వాహనాల పార్కింగ్‌కు స్థలం కేటాయించి అక్కడ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. నెల రోజుల్లో పనులు పూర్తి చేయాలనేది లక్ష్యంగా పెట్టుకున్నారు.

(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

వడ్డాది పీఏసీఎస్ ఛైర్‌పర్సన్ నియామకం

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది పీఏసీఎస్ ఛైర్‌పర్సన్‌గా **దొండా నరేష్** నియమితులయ్యారు. ఈమేరకు ప్రభుత్వం ఉత్తర్వులు సోమవారం జారీ చేసింది. ఆయనతో డైరెక్టర్లుగా దొండా సాయి, చల్లా లోవరాజు నియమితులయ్యారు. బుచ్చెయ్యపేట మండలంలో ఆరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి. ఇందులో అయిదు సంఘాలకు ఇది వరకే త్రిసభ్య కమిటీలను నియమించారు. ఈ అయిదు సొసైటీ ఛైర్‌పర్సన్ పదవులను తెదేపా నేతలకే ఇచ్చారు. వడ్డాది సొసైటీ పదవిని జనసేన పార్టీకి ఇవ్వాలని ముందు ఎమ్మెల్యే రాజు ప్రతిపాదించారు. ఆ పార్టీ నుంచి అభ్యర్థుల ఎంపిక వ్యవహారం కొలిక్కి రావడంతో అప్పట్లో కమిటీ నియామకం వాయిదా పడింది. తాతయ్యబాబు సిఫారసు చేసిన నరేష్ పేరును అధిష్ఠానం ఖరారు చేసి ఆయన్ను ఛైర్‌పర్సన్‌గా నియమించింది.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వడ్డాది సబ్‌స్టేషన్ పరిధి బంగారుమెట్ట ఫీడర్‌లో ఈనెల 16 నుంచి 20 వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ వెంకటరమణ తెలిపారు. రాజాం సబ్‌స్టేషన్ పరిధి సీతయ్యపేట ఫీడర్‌లో ఈనెల 19 నుంచి 21 వరకు సరఫరా ఉండదని చెప్పారు. 24 గంటల సరఫరా కోసం ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక విద్యుత్తు లైన్ల నిమిత్తం సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య **ఆడి1:** అన్నగారు వస్తున్నారు, అమర కావ్యం, పైసావాలా, డ్రైవ్, **ఆడి 2: ఆడి 3:** అఖండ-2, **ఆడి 4:** అఖండ-2, మిస్టీరియస్, **రాజు:** అఖండ-2, బంగార్రాజు: మొగిలి, **చోడవరం:** శ్రీసాయిలక్ష్మి: ఆంధ్రా కింగ్ తాలూకా, **సాయిలక్ష్మి:** పాంచ్ మినార్, **పూర్ణా:** అఖండ2

ఎట్టకేలకు కొత్త ప్రతిపాదన

కీలక రహదారికి త్వరలో మోక్షం

యర్రవరం సమీపంలో మదుం నిర్మించి రోడ్డు విస్తరించాల్సిన ప్రదేశం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: కీలకమైన నర్సీపట్నం-కృష్ణదేవిపేట మార్గంలో యర్రవరం-పప్పుశెట్టిపాలెం గ్రామాల మధ్య మూడు చోట్ల కొత్తమదుములు నిర్మించి యాభై మీటర్ల పొడవునా రోడ్డును విస్తరించేందుకు రోడ్లు భవనాలశాఖ అధికారులు రూ.1.50 కోట్లు ఖర్చు అంచనాతో ఎట్టకేలకు కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వ ఆమోదానికి పంపారు. సంక్రాంతి నాటికి నిధులు మంజూరయ్యే అవకాశం ఉందని అధికారులు ఆశిస్తున్నారు.

ఈ రోడ్డు పనులకు గతంలో తెదేపా అధికారంలో ఉన్నప్పుడే 9.6 కిలోమీటర్ల మేర విస్తరణ పనులకు రూ.12 కోట్లు మంజూరు చేసింది. అటవీ ప్రాంతం కాకుండా మిగతా చోట్ల నిర్మాణ పనులు జరిగాయి. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అటవీప్రాంతంలో నిర్మాణాలకు అనుమతులు రప్పించి రోడ్డు పనులు చేపట్టినప్పటికీ మదుంలు నిర్మించలేకపోయారు. కూటమి ప్రభుత్వం అధికారానికి వచ్చిన తరువాత అంచనాలను సవరించి తాజాగా ఇప్పుడు ప్రతిపాదనలు పంపారు. మూడు చోట్ల మదుంలు నిర్మిస్తారు. మదుంకు అటు-ఇటు యాభై మీటర్ల చొప్పున రోడ్డు విస్తరిస్తారు. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో మదుంలు నిర్మించాల్సిన చోటుకు వచ్చేసరికి రోడ్డు సన్నగా ఉంది. దీంతో ఎదురెదురుగా వచ్చే భారీ వాహనాలు తప్పుకోవడానికి ఇబ్బంది పడాల్సివస్తోంది. ఈ మార్గంలోనే ఇప్పుడు నగరవనం అభివృద్ధి చేస్తున్నారు. ఈ వనం అందుబాటులోకి వస్తే సందర్శకుల రాకపోకలు పెరుగుతాయి. ధారమఠం జలపాతానికి, అల్లూరి సీతారామరాజు స్మృతివనానికి వెళ్లేందుకు ఈ మార్గమే ప్రధాన ఆధారం.

అధ్వానంగా పారిశుద్ధ్యం.. నిర్లక్ష్యానికి నిదర్శనం

తురువోలు ముఖద్వారం వద్ద చెత్తకుప్పలు

చీడికాడ, న్యూస్‌టుడే:

చీడికాడ మండలంలోని పలు గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా ఉంది. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని, దీనిపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శులకు ఉన్నతాధికారులు ఇచ్చిన ఆదేశాలు ఎవరూ లక్ష్యపెట్టడం లేదు. ఫలితంగా జనం పారిశుద్ధ్య సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దుర్వాసన వ్యాప్తి చెందుతూ, దోమలు ప్రబలడంతో రోగాల పాలవుతున్నారు.

▼ ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్న ప్రయాణికులు, ఇక్కడ అంగన్‌వాడీ, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, పాల కేంద్రానికి వస్తున్న రైతులు వ్యర్థాల నుంచి వస్తున్న చెత్త కుళ్లిపోయి వస్తున్న దుర్గంధంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నా.. కనీసం పట్టించుకోకపోవడం శోచనీయం. నెలలు తరబడి ఇక్కడ వ్యర్థాలు కుప్పలుగా ఉన్నాయి. ముఖ ద్వారాలు చూస్తే చెత్త కుప్పలే దర్శనం ఇస్తున్నాయి. చాలా గ్రామాల్లోని సంపద కేంద్రాలు ఎరువుల తయారీకి మాత్రమే ఉపయోగిస్తున్నారు. చెత్తను సంపద కేంద్రాలకు తరలించకుండా.. ఊరి ముఖద్వారం వద్ద పారబోస్తున్నారు. దీనిపై డిప్యూటీ ఎంపీడీఓ కోటేశ్వరరావును సంప్రదించగా గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్య లేకుండా చేస్తామన్నారు.

▼ చీకటి పడితే దోమలు తీవ్రంగా ఉంటున్నాయి. మరోవైపు స్క్రబ్ టైఫస్ వ్యాధి ఆందోళన కలిగిస్తున్న క్రమంలో తురువోలులో సేకరించిన వ్యర్థాలను పాలకేంద్రం, అంగన్‌వాడీ, పాఠశాల సమీపంలోని చీడికాడ రోడ్డులో కుప్పలుగా పోస్తున్నారు. దీంతో ఆయా చోట్ల వ్యర్థాలు పేరుకుపోయి చిన్నపాటి డంపింగ్ యార్డులను తలపిస్తోంది.

బడుగు జీవుల.. బతుకు కష్టాలు

దేవరాపల్లి, న్యూస్‌టుడే

బడుగు జీవుల.. దీనగాథకు నిలువెత్తు సాక్ష్యాలు.. ఈ సజీవ చిత్రాలు ఇవి. ఇతర జిల్లా నుంచి దేవరాపల్లికి వలస వచ్చిన రెండు కుటుంబాలను పలకరిస్తే..ఎలాంటి వారి కళ్లు అయినా చెమర్చకతప్పదు. నిత్యం దుర్గంధం వచ్చే చెత్త కుప్పల మధ్యే నివాసం ఏర్పాటు చేసుకొని ఎముకలు కొరికే చలి, కుండపోత వర్షం, మండు టెండలతో గత పదేళ్లుగా జీవనం సాగిస్తున్నారు. మచిలీపట్నం నుంచి ఇక్కడకు వలస వచ్చిన ఈ రెండు కుటుంబాలు ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించి, వాటిని విక్రయించగా వచ్చిన సొమ్ముతో పొట్ట నింపుకొంటున్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరిస్తూ..

ఆపన్నహస్తం కోసం ఎదురుచూపు..: ఏ ఆధారంలేని ఈ రెండు కుటుంబాలు తాము బతకడానికి అవసరమైన జీవనోపాధి కోసం ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాయి. కుటుంబ సభ్యులందరికీ ఆధార్, రేషన్‌కార్డులు, కాలనీ ఇళ్లు మంజూరు చేస్తే వారందరికీ రక్షణగా ఉంటుందని కోరుతున్నారు. దీంతోపాటు ఆడపిల్లల్ని పెంచి పోషించి అవసరమైన ఉపాధి మార్గాన్ని చూపించడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని స్థానికంగా ఉంటున్న పలువురు కోరుతున్నారు.

▼ **అమ్మా, నాన్న, ముగ్గురు ఆడపిల్లలు :** చెడమల చెంచయ్య భార్య రఖీలతో పాటు అన్నమ్మ, అంకమ్మ, మేరీ అనే ముగ్గురు కుమార్తెలతో శారదానది ఒడ్డున నివాసముంటున్నారు. దాదాపు పదేళ్ల కిందట దేవరాపల్లికి వలస వచ్చారు. వారి కంటే ముందు రఖీల తల్లిదండ్రులు వట్రి సుబ్బారావు, దుర్గమ్మ దంపతులు దాదాపు 30ఏళ్ల కిందట తమ స్వగ్రామంలో పలు ఆచారాలు నచ్చక ఇక్కడికి వచ్చేశారు. చెంచయ్య ముగ్గురు ఆడపిల్లలు బడి ఈడు కలిగిన వారే. వారు ఎక్కడా చదవడం లేదనే విషయాన్ని తెలుసుకున్న డీఈఓ అప్పారావునాయుడు ఇటీవల ఇక్కడకు వచ్చారు. ముగ్గురు ఆడపిల్లల్ని బడిలో చేర్పించడంతో పాటు వారికి అవసరమయ్యే దుస్తులు తదితరాలు తన సొంత డబ్బులతో డబ్బుతో సమకూర్చారు. ఈ రెండు కుటుంబాలకు రేషన్‌కార్డులు లేవు. ఇద్దరికి మాత్రమే ఆధార్‌కార్డులున్నాయి.

16 నుంచి ప్రత్యేక ఆధార్ కేంద్రాలు

కృష్ణదేవిపేట, మాకవరపాలెం : గొలుగొండ మండలంలోని పలు గ్రామ పంచాయతీల్లో ఆధార్‌కార్డులు మార్పులు చేసుకునేందుకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఎంపీడీఓ శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు ఆయా కేంద్రాలు నిర్వహణకు సంబంధించి వివరాలు తెలిపారు. ఈనెల 16, 17న ఏఎల్‌పురం, 18 తేదీన చోద్యం, 19న కొత్తమల్లంపేట, 20న గొలుగొండ, 22న జోగుంపేట, 23 పాకలపాడు, 24 చీడిగుమ్మల గ్రామాల్లో క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ★ 16, 17 తేదీల్లో వజ్రగడ, 18, 19 బూరుగుపాలెం, 20న మాకవరపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కేంద్రాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

కంటిశస్త్ర చికిత్సకు 25 మంది తరలింపు

దేవరాపల్లి, న్యూస్‌టుడే : దృష్టిలోపం ఉన్న 25 మందిని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి ప్రత్యేక వాహనంలో దేవరాపల్లి నుంచి తరలించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం జరిగింది. ఈ శిబిరంలో 55 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారిణి పూజ్య మేఘన, శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రితో పాటు దేవరాపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి చెందిన ఆప్తాలమిస్టులు రత్నంరాజు భవాని క్యాంపు కోఆర్డినేటరు అశ్విన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శస్త్రచికిత్సకు బయల్దేరుతున్నవారితో వైద్యులు

నిర్వాసితుల ప్యాకేజీకి ఆందోళన

నర్సీపట్నం, న్యూస్‌టుడే: నక్కపల్లి మండలంలోని చెట్టి ఇండస్ట్రియల్ కారిడార్‌కు భూములు అందజేసిన నిర్వాసితుల కుటుంబాల్లోని వివాహితులైన మహిళలు ప్యాకేజీ కోసం సోమవారం ఆందోళన చేపట్టారు. భూసేకరణ సమయంలో ఇళ్లు కోల్పోయిన మూలపర్ర, పాటిమీద, చందనాడ తదితర గ్రామాలకు చెందిన వారి కుటుంబాల్లో వివాహితులకు 5సెంట్లు చొప్పున స్థలాలు కేటాయిస్తామని ఏపీఐఐసీ అధికారులు ప్రకటించినట్లు వీరు తెలిపారు. వెంటనే తమ పేర్లను ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ జాబితాలో చేర్చి న్యాయం చేయాలని కోరుతూ స్థానిక సబ్‌కలెక్టరేట్ డీటీ అశోక్‌కు వినతిపత్రం అందజేశారు

ప్రకృతి వ్యవసాయమే శ్రేయస్కరం

రోలుగుంట, న్యూస్‌టుడే: అధిక దిగుబడుల పేరుతో సారవంతమైన భూములపై ఇష్టానుసారం రసాయన ఎరువులను వినియోగంతో అనేక అనర్థాలు ఉన్నట్లు ప్రకృతి వ్యవసాయం ప్రతినిధులు నాగేశ్వరరావు, సాయి లక్ష్మి పేర్కొన్నారు. కొంతలంలో భూమిలో వివిధ పంటలపై ప్రయోగాలను రైతులకు వివరించారు. ఇందులోభాగంగా ఆముదం, కంది, సజ్జలు, అలసంద, గోరుచిక్కుడు తదితర విత్తనాలను ప్రదర్శించి తద్వారా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. ఇతర సిబ్బంది నిర్మల, బొబ్బిలి సాంబమూర్తి, కేశరపూడి శివ తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

వేపాడ, న్యూస్‌టుడే: వేపాడ మండలం రామస్వామిపేటలో ఈ నెల 11న చోరీకి పాల్పడిన నిందితుడిని వల్లంపూడి పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి ఏడు తులాల బంగారు ఆభరణాలు రికవరీ చేశారు. ఎస్.కోట రూరల్ సీఐ అప్పలనాయుడు సోమవారం వల్లంపూడి స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలానికి చెందిన పి.నూకరాజు వేపాడ మండలంలోని కుంపల్లి కూడలిలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా అదుపులోకి తీసుకున్నారు. రెండు చోరీ కేసుల్లో నిందితుడిగా గుర్తించి, ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. రామస్వామి పేటలో చోరీకి గురైన అయిదున్నర తులాలతో పాటు వావిలపాడులో చోరీకి గురైన ఒకటిన్నర తులాల బంగారం ఉంది. నిందితుడిని కొత్తవలస కోర్టుకు తరలించినట్లు చెప్పారు.

కో-ఆపరేటివ్ బ్యాంకుపై ప్రజల్లో నమ్మకం

నర్సీపట్నంలో మహారాజ బ్యాంకు శాఖను ప్రారంభిస్తున్న సభాపతి అయ్యన్న

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: పాతికేళ్ల క్రితం అశోక్‌గజపతిరాజు ప్రోత్సాహంతో ఏర్పాటైన మహారాజ కో-ఆపరేటివ్ బ్యాంకు ఖాతాదారుల్లో నమ్మకం పెంచుకుని రూ.500 కోట్లు లావాదేవీలకు ఎదిగి నేడు పదకొండో బ్రాంచిని నర్సీపట్నంలో ఏర్పాటు చేయడం హర్షణీయమని శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. మహారాజ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్‌ను సోమవారం ప్రారంభించి మాట్లాడుతూ ఈ నియోజకవర్గం విద్యలకు నిలయంగా విరాజిల్లుతోంది. త్వరలో పారిశ్రామిక అభివృద్ధి దిశగానూ పయనించనుంది. ఈ పురోగతి నేపథ్యంలో నర్సీపట్నంలో బ్యాంకుల ఏర్పాటు అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. సామాన్యులు, డ్వాక్రా మహిళలకు రుణాలిచ్చి ప్రోత్సహించాలని బ్యాంకు ఛైర్మన్ ఎం.రామకృష్ణరాజును కోరారు. డీసీసీబీ ఛైర్మన్ కోన తాతారావు, సీఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు, డీసీసీబీ మాజీ ఛైర్మన్ రాజాసాగి రామచంద్రరాజు, జడ్పీటీసీ సభ్యురాలు సుకల రమణమ్మ, వ్యాపారవేత్త వెలగా నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

రోలుగుంటలో బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్‌ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజు

రోలుగుంట, న్యూస్‌టుడే: అన్నదాతలను ఆదుకునేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే కెఎస్ ఎన్ఎస్.రాజు పేర్కొన్నారు. స్థానిక పీఏసీఎస్ వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులకు కాకుండా 48గంటల మొదలుకుని వారం రోజుల్లోగా ఎప్పుడైనా ధాన్యాన్ని తీసుకురావచ్చునన్నారు. ఆ తరవాత స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నూతనంగా నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ భవనాన్ని ఏపీ ఎమ్ఎస్ఐడీసీ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్మించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారిణి ప్రావణి, తహసీల్దారు నాగమ్మ, సర్పంచి వరలక్ష్మి, నాయకులు చంద్రమౌళి, చంద్రరావు, రామకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షుడు బాబులునాయుడు, కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు.

రావికమతం: గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణాలను మార్చి నాటికి పూర్తి చేయించాలని ఎంపీడీవో, ఇంజినీరింగ్ అధికారులు, గుత్తేదారులకు ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు సూచించారు. కేబీపీ అగ్రహారం, వమ్మవరంలో చెరో రూ.32 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనాలకు సోమవారం ఎమ్మెల్యే రాజు భూమిపూజ చేశారు. మండల తెదేపా అధ్యక్షుడు కోమటి శంకరరావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన కొండనాయుడు, రౌతు సత్యారావు, కరెడ్ల రాజునాయుడు, ఆదాడ రాజారావు, రాజు, పరదేశినాయుడు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు చీడికాడ విద్యార్థులు

చీడికాడ, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు మండల కేంద్రం చీడికాడ అక్షర శ్రీవిద్యానికేతన్ విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లాస్థాయిలో ఆదివారం అనకాపల్లిలో జరిగిన పోటీలకు పాఠశాల నుంచి 40 మంది పాల్గొన్నారు. వారిలో రెండు, నాలుగో తరగతులకు చెందిన యర్రా హనీస్, గంజి భరత్, యర్రా గ్రీష్మ జూనియర్ 1, 3 విభాగాల్లో విజయం సాధించారు. నిర్వాహకులు ముగ్గురు విజేతలకు ధ్రువపత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. జిల్లాస్థాయిలో సత్తాచాటిన ముగ్గురూ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని, ఫిబ్రవరి ఒకటిన విజయవాడలో జరగనున్న పోటీలో పాల్గొంటారని కరస్పాండెంట్ మధు చెప్పారు.

జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం

రావికమతం, న్యూస్‌టుడే: రావికమతం మండలం కొత్తకోటలోని విద్యాంజలి పాఠశాల విద్యార్థి గట్టా తనుష్ జిల్లాస్థాయి అబాకస్ పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచాడు. విద్యాంజలి పాఠశాలలో ఐదోతరగతి చదువుతున్న తనూష్ అనకాపల్లిలో ఆదివారం జరిగిన పోటీల్లో పాల్గొన్నాడు. నిర్వాహకులు జ్ఞాపిక అందజేశారు. పాఠశాల ప్రిన్సిపల్ వరప్రసాద్, ఉపాధ్యాయులు, సిబ్బంది సోమవారం అభినందించారు.

ధ్రువపత్రాలు, చూపిస్తున్న ఎంపికైన విద్యార్థులు, ఉపాధ్యాయులు

సమస్యల పరిష్కారానికి కార్మికుల ధర్నా

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ఇక్కడి మున్సిపల్ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో తమ సమస్యల పరిష్కారానికి సోమవారం సబ్‌కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. 12వ, పీఆర్‌సీ కమిటీ ద్వారా తమకు వేతనాలు పెంచాలని, పదవీ విరమణ వయస్సు 62 ఏళ్లకు పొడిగించాలని తదితర డిమాండ్లు చేశారు. ఇందులో సీఐటీయూ జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు, ఈరెల్లి చిరంజీవి, కార్మిక నేతలు శివ, బాబూరావు, సంపత్ తదితరులు పాల్గొన్నారు. ★ నర్సీపట్నం ప్రాంతంలోని విద్యుత్ మీటర్ రీడర్స్ డిమాండ్లను నెరవేర్చాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ రీడర్స్ సంఘం సర్వసభ్య సమావేశం సోమవారం ఇక్కడ నిర్వహించారు. సీఐటీయూ నాయకుడు అడిగర్ల రాజు, రీడర్స్ సంఘం నాయకులు అప్పలనాయుడు, సంతోష్, వెంకటరమణ పాల్గొన్నారు.

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: చోడవరంలో సోమవారం జెండా ఆవిష్కరణ జరిగింది. జిల్లా కార్యదర్శి గూనూరు వరలక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ్‌చంద్ జెండాను ఆవిష్కరించారు. కార్మికులు ఈశ్వరమ్మ, సత్యవతి, దేవి, చిరంజీవి, రమణ, ఈశ్వరరావు, శ్రీను పాల్గొన్నారు.

చీడికాడలో..

చోడవరంలో జెండా ఆవిష్కరణ

రావికమతం, న్యూస్‌టుడే: కార్మికులకు నష్టం కలిగించే లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు సోమవారం రావికమతంలో ర్యాలీ చేపట్టారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు వజ్రపు సత్యవతి మాట్లాడుతూ కేంద్రంలోని భాజపా ఆధ్వర్యంలోని ఎన్డీఏ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీస్తుందని చెప్పారు.

మాడుగుల గ్రామీణం: మాడుగుల బస్టాండ్ ఆవరణంలో సీఐటీయూ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. నరసింహమూర్తి, కె.భవాని పాల్గొన్నారు.

చీడికాడ: విశాఖపట్నంలో జరగనున్న సీఐటీయూ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల కార్యదర్శి దేముడునాయుడు కోరారు. మండల కేంద్రం చీడికాడ కూడలిలో జెండాను ఆవిష్కరించారు.

ఘనంగా ముందస్తు క్రిస్మస్

దేవరాపల్లి: దేవరాపల్లిలోని కల్వర్ రాక్ చర్చిలో దీవెన క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. బిషప్ కె.జీవన్‌రాయ్ సువార్త అందించారు. మాజీ ఎంపీపీ కిలపర్తి బాప్జీరావు, సువార్త రాజు, జాషువా, తెదేపా ఎస్సీసెల్ మహిళా అధ్యక్షురాలు జ్యోతి పాల్గొన్నారు.

ఎల్ఐసీ ఉద్యోగుల నిరసన

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఎల్ఐసీ పాలసీదారులకు బోనస్ పెంచాలని, విదేశీ మూలధనానికి పూర్తి స్వేచ్ఛనివ్వడాన్ని నిరసిస్తూ నర్సీపట్నంలోని ఎల్ఐసీ ఉద్యోగులు స్థానిక బ్రాంచి కార్యాలయం వద్ద సోమవారం నిరసన చేపట్టారు. ఈ నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకుడు కె. సాయిరామ్ మాట్లాడుతూ కేంద్ర నిర్ణయంతో బలహీనవర్గాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని పేర్కొన్నారు.

కూటమి పాలనలో ప్రజలే నాయకులు

కె.కోటపాడు, న్యూస్‌టుడే : కూటమి పాలనలో ప్రజలే నాయకులని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. మండలంలోని చంద్రయ్యపేటలో రూ. 32 లక్షల వ్యయంతో నూతన పంచాయతీ భవన నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం మండల కేంద్రం కె.కోటపాడులో సోమవారం ప్రజాదర్బారు నిర్వహించి వినతులు స్వీకరించారు. ఈ రెండు కార్యక్రమాల్లో ఆయన వెంట రాష్ట్ర వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పీవీజీ కుమార్, మండల తెదేపా అధ్యక్షుడు రొంగలి మహేష్, తెదేపా నాయకులు సబ్బవరపు రామునాయుడు, వాసుదేవన్, సూర్యనారాయణ, రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ

మత్తుకు దూరంగా ఉండండి

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై జోగారావు తెలిపారు. సోమవారం స్థానిక 4ఎస్ డిగ్రీ, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న నేరాలు, మత్తుపదార్థాలు, పోక్సో చట్టం, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పెద్దబొడ్డేపల్లి సెయింట్ థెరిస్సా ఆర్‌సీఎం హైస్కూల్ 1980-80 బ్యాచ్, నర్సీపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాల 1981- 83 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఈ నెల 14, 15 తేదీల్లో లంబసింగి హ్యాపీ వ్యాలీ రిసార్ట్‌లో 'ఫ్రెండ్స్ పరివార్' పేరిట ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. సుమారు 70 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. బుల్లి శంకర్రావు, గోపీనాథ్, నాగేశ్వరరావు, సత్యనారాయణ, క్రిస్టఫర్, సంజీవ్, రామకృష్ణ పాల్గొన్నారు.



లంబసింగిలో కలిసిన పూర్వ విద్యార్థులు

సాహితీకి ప్రభుత్వ విప్ ప్రశంస

అభినందిస్తున్న చిరంజీవిరావు తదితరులు

రోలుగుంట, న్యూస్‌టుడే: ఈత కొలనులో నిర్విరామంగా యోగాసనాలు వేసి పలు రికార్డులను కైవసం చేసుకున్న కలగర్ల సాహితీకి ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, ప్రభుత్వవిప్ వేపాడ చిరంజీవిరావును ఘనంగా సత్కరించారు. నగరంలోని ఓ ప్రైవేటు హోటల్లో ఏర్పాటైన కార్యక్రమంలో సాహితీకి దుసాలువా కప్పి సత్కరించారు. రావికమతం మండలం కొత్తకోటకు చెందిన కలగర్ల సాహితీ తన ఆరో ఏట నుంచి నీటిలో ఆసనాలు వేయడంలో అసాధారణమైన ప్రతిభ కనబరుస్తూ అనేక రికార్డులను దక్కించుకున్న విషయం తెలిసిందే. సాహితీ తన ప్రత్యేకతతో 9వ తరగతిలోనే నాసాను సందర్శించి అక్కడ నిర్వహించిన అంతర్జాతీయ పోటీల్లో విజేతగా నిలవడంపై ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సాహితీ తల్లిదండ్రులు కలగర్ల సర్వేశ్వర్రావు, నాగజ్యోతిపాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు సేవలు ఎనలేనివి

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొట్టి శ్రీరాముల వర్ధంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావం కోసం పొట్టి శ్రీరాములు ఎంతో శ్రమించారని ప్రిన్సిపల్ అన్నారు. వైస్ ప్రిన్సిపల్ సత్యవతి, ఎన్ఎస్ఎస్ పోగ్రాం ఆఫీసర్ పిచ్చమ్మ, సమన్వయకర్త నారాయణమూర్తి, మాల్యాద్రి, రాధాకృష్ణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్‌పై అవగాహన సదస్సు

రావికమతం, న్యూస్‌టుడే: మండలంలోని జెడ్.కొత్తపట్నం జడ్పీ హైస్కూల్లో సోమవారం స్క్రబ్ టైఫస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కొత్తకోట పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ సురేఖ ఆధ్వర్యంలో హైస్కూలు విద్యార్థులకు స్క్రబ్ టైఫస్ వ్యాధి, న్యుమోనియా, డెంగీ, మలేరియా వ్యాధులపై అవగాహన కల్పించారు. ఆరోగ్య విస్తరణాధికారి పాతాళ రామారావు స్క్రబ్ టైఫస్ రికెట్సియా బ్యాక్టీరియా కలిగివున్న లార్వా కుట్టిన పది రోజులకు ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తాయన్నారు. తీవ్రమైన జ్వరం, ఒంటి నొప్పులు, శరీరం మీద దద్దుర్లు తదితర లక్షణాలు కనిపిస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి రక్తపరీక్షలు చేయించుకొని మందులు వాడాలని సూచించారు. హెచ్.ఎం క్రిష్ణకుమారి, అనూరాధ, రత్నబాబు, శ్రీనివాసరావు, జ్యోతి, వెంకటలక్ష్మి, పద్మ, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపట్నం హైస్కూలు విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

రోలుగుంట, న్యూస్‌టుడే: రోలుగుంట, కొండపాలెం, కొమరవోలు తదితరచోట్ల గతపాలనలో మంజూరుచేసిన కాలనీలకు సంబంధించి రోడ్లు నిర్మించలేదు. ఈ కారణంగా అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం. - **సత్యనారాయణ, కొండపాలెం**

✓: ఈ తరహా కాలనీల్లో ఎదురవుతున్న ఇబ్బందులను గమనించి రహదారులు, తాగునీరు, విద్యుత్తు తదితర సమస్యలపై ప్రతిపాదనలు పంపించాం. త్వరలోనే వీటికి శ్రీకారం చుడతాం.- **యర్రంశెట్టి శ్రీనివాసరావు, ఎంపీపీ, రోలుగుంట**

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని గొట్టివాడ అగ్రహారం డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా మట్టితో పూడికపోవడంతో ఇంట్లో వాడుకనీరు రోడ్డుమీదకు వస్తోంది. దీంతో మరుగు కూపాలుగా మారి, దోమ వృద్ధి చెందుతున్నాయి. - **అప్పారావు, గ్రామస్థుడు**

✓: పూడిక తీయించి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతాం. - **పానాపతి, సర్పంచి**

గోవాడ బీసీ బాలుర సంక్షేమ వసతిగృహం మార్పు

స్పందనకు వందనం

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గోవాడలో బీసీ బాలుర సంక్షేమ వసతి గృహం భవనాన్ని అధికారులు ఎట్టకేలకు మార్పు చేశారు. ఇక్కడ బీఎన్‌రోడ్డుకు ఆనుకొని స్టేట్ బ్యాంక్ పక్కన శిథిలావస్థలో ఉన్న పురాతన అద్దె భవనంలో దూలాలు పగుళ్లిచ్చి విరిగిపోయేలా ఉందని విద్యార్థులు పడుతున్న ఇబ్బందులపై ఈనెల 13తేదీన పైకి చూడండి.. ముక్కు మూసుకోండి! అంటూ శీర్షికతో ఈనాడులో వార్తను ప్రచురితమైంది. దీంతో స్పందించిన సంబంధిత జిల్లా అధికారులు ఇన్‌ఛార్జి వార్డెన్ నారాయణరావుకు సమాచారం అందించి వెంటనే భవనం మార్చాలని ఆదేశించారు. దీంతో హుటాహుటిన భోగాపురం రోడ్డులో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవనంలోకి మార్చివేశారు.

నేటి నుంచి ధనుర్మాసోత్సవాలు

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండలం అర్జునగిరిలోని స్వయంభూ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానంలో మంగళవారం నుంచి ధనుర్మాసోత్సవాలు ప్రారంభంకానున్నాయి. నెలగంట మోగినప్పటి నుంచి ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. భోగి పండగ వరకు నిర్వహిస్తారు. ఈనెల 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా భక్తులకు ఆలయ ఉత్తరద్వార దర్శనం కల్పిస్తున్నట్లు ఆలయ ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు తెలిపారు.

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నం వెంకటేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం నుంచి జరగనున్న మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈనెల 16న మధ్యాహ్నం ధనుర్మాసం ప్రవేశం నుంచి ఉత్సవాలు మొదలవుతాయి. తొలిరోజు విశ్వక్సేనపూజ, పుణ్యావాహన, అర్చన, 17 నుంచి నిత్యం ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవ, తిరుపళ్లియెచ్చి, తిరుప్పావై, మంగళశాసనాలు ఉంటాయి. ఈనెల 30న ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని తెల్లవారుజాము రెండుగంటలకు అర్చన, ఉత్తర ద్వార దర్శనం ఉంటుంది.

స్వయంభూ వరాహ లక్ష్మీనృసింహస్వామి

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్
స్క్రీన్-1:
అఖండ-2
స్క్రీన్-2:**మోగ్లీ**

17న అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి మౌఖిక పరీక్షలు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని పెందుర్తి మండలంలో ఎనిమిది అంగన్‌వాడీ కేంద్రాల్లో సహాయకుల పోస్టుల భర్తీకి ఇరవై మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు సీడీపీవో నీలవేణి తెలిపారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం అర్హులైన దరఖాస్తుదారులకు సోమవారం కాల్‌లెటర్‌లు అందజేశారు. సంబంధిత అభ్యర్థులు ఈనెల 17వ తేదీన నగరంలోని ఆర్డీవో కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు గీత, మానస తదితరులు పాల్గొన్నారు.

స్టార్టప్‌లకు ప్రభుత్వ ప్రోత్సాహం

పెందుర్తి, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువు పూర్తయిన తర్వాత స్టార్టప్‌లు నెలకొల్పాలని భావిస్తే కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని హైదరాబాద్‌కు చెందిన సీఐటీడీ శిక్షకుడు ఎస్.వంశీకృష్ణ తెలిపారు. స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో నెల రోజుల పాటు జరిగిన స్టార్టప్‌ల ఏర్పాటు, ఏఐ ఇన్నోవేషన్, డీప్ లెర్నింగ్ శిక్షణ శిబిరం ముగింపు నేపథ్యంలో సోమవారం ప్రత్యేక శిబిరం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రోత్సాహకాలు, సంస్థల ఏర్పాటుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి థియోఫిలస్, ఉప ప్రిన్సిపల్ రాజ్‌కుమార్, పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం కోమటి వీధిలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. –డి.ఎస్. నర్సింగరావు, సబ్బవరం. ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి సిబ్బందితో వ్యర్థాలు తొలగిస్తాం. –పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

?: దేవీపురం వెళ్లే రహదారి పూర్తిగా శిథిలమై రాకపోకలకు నిత్యం అవస్థలకు గురవుతున్నాం. –వి.గణేశ్, సబ్బవరం. ✓: ఈ విషయాన్ని మండల సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. –ఎంపీపీ బోకం సూర్యకుమారి

వేపగుంట, న్యూస్‌టుడే : ?: ప్రహ్లాదపురం ప్రధాన మార్గంలోని వీధి దీపాల్లో కొన్ని వెలగడం లేదు. –రాజేశ్వరరావు, ప్రహ్లాదపురం ✓: ప్రతీ వీధిదీపాన్ని పరిశీలించి వెలిగించేలా చర్యలు తీసుకుంటాం. –హరిబహదూర్, ఏఈ, జోన్–8

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ ప్రాంతంలో వీధికుక్కల బెడద ఎక్కువగా ఉంది. –నాగేశ్వరరావు, పరవాడ. ✓: శునకాల నియంత్రణకు త్వరలో చర్యలు తీసుకుంటాం. –మల్లికార్జునరావు, డిప్యూటీ ఎంపీడీవో, పరవాడ.

పతకాలపై 'గురి'పెట్టారు

రైఫిల్ షూటింగ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

సాధన చేస్తున్న విద్యార్థులు

దేశపాత్రునిపాలెం(పరవాడ), న్యూస్‌టుడే:

పరవాడ మండలం పి.భోనంగి సంస్కృతి గ్లోబల్‌స్కూల్ విద్యార్థులు రైఫిల్ షూటింగ్ క్రీడ పట్ల ఆసక్తి పెంచుకుని సత్తా చాటుతున్నారు. ఈ క్రీడలో రాణించాలంటే ఏకాగ్రత, పట్టుదల, ఓర్పు, సహనం, పోటీతత్వం ఎంతో ముఖ్యం. అయితేనేం బోధన సిబ్బంది, కోచ్‌లు అందిస్తున్న ప్రోత్సాహంతో చదువులో రాణిస్తూనే రైఫిల్ షూటింగ్ పోటీల్లో సత్తా చాటి పతకాలు కైవశం చేసుకుంటున్నారు. గత నెలలో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి, కేరళలో జరిగిన సౌత్‌జోన్ పోటీల్లో పతకాలు కైవశం చేసుకుని ఈనెల 18 నుంచి దిల్లీలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విజేతల మనోగతం వారి మాటల్లోనే..

■ రైఫిల్ షూటింగ్ అంటే ఇష్టం. నా ఆసక్తిని అమ్మానాన్నలు గుర్తించి ప్రోత్సహిస్తున్నారు. నాలుగేళ్లుగా ప్రతిరోజు గంట సాధన చేసి పట్టు సాధించా. ఈ క్రీడ వల్ల ఏకాగ్రత పెరిగింది. గత నెలలో జరిగిన రాష్ట్ర, సౌత్‌జోన్ పోటీల్లో కాంస్య పతకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యా. గతంలో జిల్లాస్థాయిలో 2 కాంస్య, 2 రజత పతకాలు కైవసం చేసుకున్నా. –అల్లు తుశాంత్, పదో తరగతి

■ సోదరి చేస్తున్న రైఫిల్ షూటింగ్ చూసి ఆసక్తి కలిగింది. కోచ్ పర్యవేక్షణలో రెండేళ్లుగా క్రమం తప్పకుండా తర్ఫీదు పొందుతున్నా. గత నెలలో జరిగిన రాష్ట్రస్థాయి 10 మీటర్ల పిస్టల్ విభాగంలో, సౌత్‌జోన్ పోటీలోనూ కాంస్య పతకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యా. గతంలో విశాఖలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో రజత పతకం సాధించా. ఈ క్రీడ వల్ల పోటీతత్వం అలవడి చదువుపై మరింత ఆసక్తి పెరిగింది. –నిత్యశ్రీ నాయకర్, పదో తరగతి

■ తల్లిదండ్రులు, స్నేహితుల ప్రోత్సాహంతో మూడేళ్లుగా సాధన చేస్తున్నా. స్వగ్రామం పరవాడ. గత నెలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో రజత పతకం, సౌత్‌జోన్ పోటీలో కాంస్య పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించా. గతంలో రెండేళ్ల పాటు వరుసగా జరిగిన ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో రజత, కాంస్య పతకాలు, జిల్లా స్థాయిలో రెండు రజత పతకాలు సాధించా. –పి.అక్షయవర్మ, 11వ తరగతి

■ చదువుతో పాటు రైఫిల్ షూటింగ్ క్రీడను ప్రాధాన్యమిస్తున్నా. అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనే లక్ష్యంతో మూడేళ్లుగా సాధన చేస్తున్నా. గత నెలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో రజత, సౌత్‌జోన్ పోటీల్లో కాంస్య పతకాలు సాధించి దిల్లీలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యా. మూడేళ్లుగా ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లో 2 కాంస్య, ఒక రజత పతకాలు సాధించి మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నా. –ఎస్.కె.జహీర్‌అలీ, 11వ తరగతి.

లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి అందజేత

లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందిస్తున్న గండి బాబ్జీ, నాయకులు

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి నియోజకవర్గంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రయివేటు ఆసుపత్రుల్లో వైద్యం పొందిన బాధితులకు సోమవారం సీఎం సహాయ నిధి మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. రాంపురంలోని తెదేపా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ చేతుల మీదుగా 11మంది బాధితులకు రూ.6,62,908 విలువైన మంజూరు పత్రాలు, చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు కునిగంటి కనకరాజు, నాయకులు అవగడ్డ అప్పలనాయుడు, ముదునూరు కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్‌టీయూ ప్రతినిధుల ధర్నా

చినముషిడివాడ కూడలిలో నిరసన తెలుపుతున్న నాయకులు

పెందుర్తి, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ అనుబంధ సంస్థ ఏపీ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం చినముషిడివాడ కూడలిలో ధర్నా కార్యక్రమం జరిగింది. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు బి.గీత, ఏపీ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి బి.గోవిందరావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు సీహెచ్.వెంకటరావు, పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు వెంకటలక్ష్మీ, కార్యదర్శి ఇందిర, అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రామకృష్ణ, సభ్యులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

అనాథలకు దుప్పట్ల వితరణ

కృష్ణానగర్(వేపగుంట), న్యూస్‌టుడే : కృష్ణానగర్‌లో గల ఇండో హ్యూమన్ రైట్స్ కేర్ సంస్థ ఆధ్వర్యంలో రహదారి పక్కన ఫుట్‌పాత్‌లపై చలిలో బాధపడుతున్న అనాథలకు, బిచ్చగాళ్లకు దుప్పట్లు పంపిణీ చేశారు. వేపగుంట నుంచి నగరంలోని గోపాలపట్నం, ఎన్ఏడీ, మద్దిలపాలెం, దొండపర్తి పరిసర ప్రాంతాల వరకు సిబ్బంది వెళ్లి రాత్రి వేళ బస్‌స్టాపుల్లో నిద్రిస్తున్న వారికి 300 దుప్పట్లు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్ రాజాన ప్రసాదరావు, సభ్యులు పీఐఎస్ రాజు, ఆర్.ఇషిత తదితరులు పాల్గొన్నారు.

వినతుల స్వీకరణ

వేపగుంట, న్యూస్‌టుడే : వేపగుంట జోనల్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం సోమవారం జరిగింది. ఇన్‌ఛార్జి జెడ్సీ శంకర్రావు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తగుచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పెందుర్తి సింహగిరినగర్‌లో కాలువలు నిర్మించాలని, ఎంవీపీ కార్యాలయం వద్ద వీధిదీపాలు వెలగడంలేదని, లక్ష్మీనగర్‌లో ఆక్రమ నిర్మాణాన్ని తొలగించాలని, కృష్ణరాయపురంలో పార్కు అభివృద్ధి చేయాలని, గంగిరెడ్డికాలనీలో నీటిసరఫరా సమస్య పరిష్కరించాలని తదితర వినతులు వచ్చాయి. కార్యక్రమంలో పలువిభాగాల అధికారులు పాల్గొన్నారు.

అర్జీదారు సమస్య తెలుసుకుంటున్న ఇన్‌ఛార్జి జెడ్సీ శంకర్రావు

పెందుర్తి కూడలిలో దుర్గంధం బెడద

దర్పణం

మురుగు మధ్యలో నుంచి వెళ్తున్న పాదచారులు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి కూడలిలో దుర్వాసనతో పాదచారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కొన్ని రోజులుగా బీఆర్టీఎస్ డక్టుల నుంచి మురుగు నీరు రోడ్డుపైకి ప్రవహిస్తోంది. మురుగంతా రోడ్డు పక్కన నడకమార్గం వద్ద నిలిచిపోయింది. దీంతో దుకాణాలకు వెళ్లే వారు, పాదచారులు మురుగు మధ్య నుంచి రాకపోకలు సాగించాల్సి వస్తోంది. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి మురుగు సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

పరవస్తు చిన్నయ సూరి జయంతి

పరవస్తు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

పురుషోత్తపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: ప్రముఖ తెలుగు భాషా పండితుడు పరవస్తు చిన్నయ సూరి జయంతి పురుషోత్తపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తెలుగు వీర సంస్థానం ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పద్య పఠన పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ప్రధానోపాధ్యాయుడు చిరికి శ్రీనివాసరావు, ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆధార్‌లో మార్పులు, చేర్పులకు అవకాశం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలో ఈనెల 16 నుంచి 25వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి.పద్మజ తెలిపారు. ఆధార్‌లో చేర్పులు, మార్పులు చిరునామాలో మార్పులు తదితర వాటిని ఈ శిబిరాల్లో సరి చేయించుకోవచ్చునని ఆమె సూచించారు. ఈనెల 16 నుంచి 20 వరకు ఆరిపాక, సబ్బవరం ప్రతిభా విద్యాలయం, గుల్లేపల్లి అక్షర పబ్లిక్ స్కూల్, సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ క్యాంపులు జరుగుతాయన్నారు. ఈనెల 22 నుంచి 24వ తేదీ వరకు సబ్బవరం, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మల్లునాయుడుపాలెం జెడ్పీ హైస్కూల్, సబ్బవరం గురుకులంలో ఈ శిబిరాలు జరుగుతాయని ఆమె వివరించారు.

వెంటాడుతున్న కాలుష్యం

ఫోకస్

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ ప్రాంత ప్రజలు, వాహనదారులను దుమ్మధూళితో కూడిన కాలుష్యం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. పరవాడ పరిసర రహదారుల వెంబడి వందలాది బొగ్గు, బూడిద లారీలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నాయి. వీటి నుంచి బూడిద, బొగ్గు రాలి కింద పడుతుండటంతో పాటు రహదారుల వెంబడి మేటలు వేస్తోంది. దీంతో వాహనాల రాకపోకలు సాగించే సమయంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా పరవాడ మండల పరిశ్రమకూడలి, కళాశాల కూడలి, ఈటీగెడ్డకూడలి, ఈ.బోనంగి తిరుపతి ఫ్యూయల్స్ కంపెనీ సమీపంలో ఈ పరిస్థితి మరింత ఎక్కువగా ఉందని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రహదారిపై వాహనాలు వెళ్లినపుడు ఇలా..

యోగా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

పతకాలు సాధించిన బాలికలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం తానాం బీసీ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన 7గురు విద్యార్థినులు ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు అనంతపురంలో యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో సత్తా చాటి నాలుగు పసిడి, మూడు రజత, ఒక కాంస్య పతకం కైవశం చేసుకున్నారు. వీరిలో బంగారు పతకాలు సాధించిన బి.వైష్ణవి, ఎస్.ఝాన్సీలక్ష్మి, జె.శరణ్య, టి.కుసుమ ఈనెల 29వ తేదీ నుంచి జనవరి 2వ తేదీ వరకు మహారాష్ట్రలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు పాఠశాల యోగా కోచ్ ఆంజనేయులు తెలిపారు. ఈ మేరకు సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో బాలికలు, కోచ్‌ను ప్రిన్సిపల్ రమామోహిని అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు. అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఫిన్ స్విమ్మింగ్ పోటీల్లో...

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం పి.భోనంగి సంస్కృతి గ్లోబల్‌స్కూల్‌కు చెందిన విద్యార్థులు జయదీప్, నిఖిల్, హిమప్రభాస్, యువరాజ్, శరత్, తేజస్వరూప్, కార్తికేయ యశ్వంత్, విక్రమ్, సాహిల్ గోవింద్ ఇటీవల విశాఖ ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ఫిన్ స్విమ్మింగ్ పోటీల్లో పతకాలు సాధించి ఈనెల 19 నుంచి 22వ తేదీ వరకు మంగుళూరులో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల స్పోర్ట్స్ డైరెక్టర్ మధుబాబు తెలిపారు. ఈ మేరకు సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులతో పాటు కోచ్ హరినాథరెడ్డిని ప్రిన్సిపల్ సీతాలక్ష్మి, సీఈవో నిశాంత్ అభినందించారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ సీతాలక్ష్మి, సీఈవో నిశాంత్

రేపు పింఛనుదారుల దినోత్సవం

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి ప్రభుత్వ పింఛనుదారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం అఖిల భారత పింఛనుదారుల దినోత్సవం నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్ష కార్యదర్శులు అల్లం కృష్ణారావు, వై.కామరాజు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి శారదాపీఠం రోడ్డులోని సత్యసాయి మందిరం ఎదురుగా ఉన్న ప్రాంతంలో ఈ వేడుకలు జరగనున్నాయన్నారు. ఇందులో భాగంగా ఏడుగురు సీనియర్ పింఛనర్లను సత్కరించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆరోజు మధ్యాహ్నం విందు కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. సంఘం సభ్యులంతా పాల్గొనాలని కోరారు.

వేపగుంట, న్యూస్‌టుడే: విశ్రాంత రైల్వే ఉద్యోగుల ఎంప్లాయిస్ యూనియన్ సర్వ సభ్య సమావేశం, పింఛనుదారుల దినోత్సవం ఈనెల 17న బుధవారం పాతగోశాల సమీప వాసుదేవ ఫంక్షన్ హాలులో జరుగుతాయని యూనియన్ అధ్యక్షుడు ఎస్.వి.శేషాద్రి సంఘం సభ్యులు పేర్కొన్నారు.

వైభోగం.. నరహరి నిత్య కల్యాణం

స్వామి, అమ్మవార్లు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహ లక్ష్మీ నృసింహ స్వామి నిత్య కల్యాణోత్సవం సోమవారం సింహగిరిపై వైభవోపేతంగా జరిగింది. అర్చకులు దేవేరుల సమేతుడైన గోవిందరాజ స్వామిని చూడముచ్చటగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ పరిణయ వేడుకను జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని సేవించారు.

సింహగిరిపై నేడు నెలగంట

ధనుర్మాస ఉత్సవాలకు శ్రీకారం

సింహాచలం, న్యూస్‌టుడే: ధనుస్సు రాశిలో సూర్యుడు ప్రవేశాన్ని పురస్కరించుకుని సింహగిరి శ్రీవరాహ లక్ష్మీ నృసింహస్వామి దేవాలయంలో మంగళవారం నుంచి ధనుర్మాసోత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. ధనుర్మాస ప్రారంభాన్ని నెలగంట పెట్టడంగా గ్రామీణ భక్తులు పిలుస్తారు. దీనికి సూచికగా అప్పన్న ఆలయ రాజగోపురంపై గంటానాథం చేస్తామని ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ తెలిపారు.

★ **తొలిపాశుర విన్నపం:** ధనుర్మాస ఉత్సవాల ప్రారంభాన్ని పురస్కరించుకుని ఆలయ శుద్ధి నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం సమయంలో శ్రీదేవి, భూదేవి, ఆళ్వారాచార్యుల సమేతుడైన గోవిందరాజ స్వామిని ఆస్థాన మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేస్తారు. తిరుప్పావై సేవాకాలంలో భాగంగా తొలి పాశురం విన్నపం చేస్తారు. అనంతరం మధ్యాహ్నం 1.01 గంటలకు సూర్యుడు ధనుస్సు రాశిలో ప్రవేశాన్ని పురస్కరించుకుని ఆలయ రాజగోపురంపై గంటానాథం చేసి నెలగంట మోగిస్తారు.

★ **దర్శన వేళల్లో మార్పు:** ధనుర్మాస ప్రారంభాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం 11.30గంటల నుంచి మధ్యాహ్నం 2.30గంటల వరకు భక్తులకు స్వామివారి దర్శనాలు లభించవని ఈవో ఎన్.సుజాత తెలిపారు. వైదిక కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం 2.30గంటల నుంచి దర్శనాలు లభిస్తాయన్నారు. జనవరి 20వ తేదీ వరకు సుప్రభాత సేవ, ఉదయం ఆరాధన టికెట్లు రద్దు చేసినట్లు పేర్కొన్నారు.

★ **నేడు శ్రీనృసింహ హోమం:** స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం 7గంటల నుంచి శ్రీనృసింహ హోమం సంప్రదాయబద్ధంగా జరుగుతుందని ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా సహస్రనామార్చన, గరుడ సేవ రద్దు చేసినట్లు వివరించారు.

గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు

పెందుర్తి, న్యూస్‌టుడే: గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని సోమవారం అరెస్టు చేసినట్లు సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపారు. ఆ వివరాలిలా.. గంజాయి రవాణాపై విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ దేముడు నాయుడు, సిబ్బంది పెందుర్తి రైల్వే స్టేషన్ సమీపంలో తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో పాఠశాల బ్యాగుతో స్టేషన్ నుంచి అనుమానాస్పదంగా వెళ్తున్న ఒక వ్యక్తి సంచిని తనిఖీ చేయగా గంజాయి ఉన్నట్లు గుర్తించారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన సంబంధిత నిందితుడు సురేశ్ హరిజన్ (32)ను అరెస్టు చేశారు. అతడి నుంచి 5కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు.

ఆటో బ్యాటరీల చోరీ

గాజువాక, న్యూస్‌టుడే: ఆటోల బ్యాటరీలు, స్కూటీలను తస్కరిస్తూ తప్పించుకు తిరుగుతున్న ప్రధాన నిందితుడు, రౌడీషీటర్ కె.సతీశ్(25)ను గాజువాక క్రైం పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. సీఐ కె.శ్రీనివాసరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఈనెల 11న గాజువాకలో ఒక ఆటోరిక్షా నుంచి బ్యాటరీ చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. విచారణ జరిపిన క్రైం సిబ్బంది పెదగంట్యాడ దయాల్‌నగర్‌కు చెందిన రౌడీషీటర్ కె.సతీశ్ ఈ చోరీకి పాల్పడ్డట్లు గుర్తించారు. నిందితుడు కొత్తగాజువాక, మంత్రిపాలెంలో ఆటోల బ్యాటరీలు, గోపాలపట్నంలో ఒక స్కూటీని కూడా దొంగతనం చేసినట్లు తేల్చారు. అతని నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. క్రైం సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్ఐ మన్మథరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కారు దొంగిలించిన నిందితుల గుట్టురట్టు

పరవాడ, న్యూస్‌టుడే: ఓ కారు దొంగిలించిన ఇద్దరిని సోమవారం అరెస్టు చేసినట్లు పరవాడ సీఐ మల్లికార్జునరావు తెలిపారు. ఆ వివరాలిలా.. అనకాపల్లి మండలం కొండకొప్పాకకు చెందిన నందీశ్వరరావుకు సొంత కారు ఉంది. ఈయన కొత్తూరులో కారు మెకానిక్ దుకాణం నిర్వహిస్తున్నాడు. ఇతడి కారును దొంగిలించాలని రోలుగుంట మండలం రత్నంపేట గ్రామానికి చెందిన ఊడి జనార్దన్(21), అనకాపల్లి మండలం కొత్తూరుకు చెందిన ఊడి యశ్వంత్(23) ప్రణాళిక వేశారు. లంకెలపాలెంలో ఉన్న తన కారుకు మరమ్మతులు చేయాలని ఊడి జనార్దన్ ఈనెల 12వ తేదీన నందీశ్వరరావును కోరగా. . ఆయన తన కారులో జనార్దన్‌ను తీసుకొని లంకెలపాలెం వచ్చాడు. ఈ క్రమంలో జనార్దన్.. తనది లంకెలపాలెం అని, ఆధార్ కార్డు తెచ్చుకోవడానికి ఇంటికెళ్లి వస్తానంటూ నందీశ్వరరావుకు చెందిన కారు తీసుకెళ్లి తిరిగి రాలేదు. తాను మోసపోయినట్లు మెకానిక్ గుర్తించి పోలీసులను ఆశ్రయించగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో సోమవారం దేశపాత్రునిపాలెం వద్ద తనిఖీలు చేస్తుండగా దొంగిలించిన కారులోనే జనార్దన్, యశ్వంత్ పోలీసులకు చిక్కారు. వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించినట్లు సీఐ పేర్కొన్నారు. నిందితుల నుంచి కారు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కాగా జనార్దన్‌పై గతంలో రెండు గంజాయి కేసులు, యశ్వంత్‌పై హత్య కేసు, దొంగతనం కేసు నమోదై ఉన్నట్లు సీఐ వెల్లడించారు.

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

దాతలకు విరాళం ధ్రువపత్రం అందిస్తున్న పర్యవేక్షకుడు నరసింగరావు

సింహాచలం, న్యూస్‌టుడే: అప్పన్నస్వామి నిత్య అన్నప్రసాద పథకానికి ఎన్ఏడీ కూడలి దరి బుచ్చిరాజుపాలెం ప్రాంతానికి చెందిన సూరెడ్డి గోపాలకృష్ణమూర్తి రూ.లక్ష విరాళంగా సమర్పించారు. విరాళాన్ని నగదు రూపంలో సోమవారం అన్నప్రసాద విభాగ పర్యవేక్షకుడు పాలూరి నరసింగరావుకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

ఐఐఎంవీకి పీఆర్ఎస్ఐ పురస్కారాలు

ఆనందపురం, న్యూస్‌టుడే: పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఆర్ఎస్ఐ) 2025 ఏడాదికి గాను ప్రకటించిన అవార్డుల్లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం(ఐఐఎంవీ) మూడు జాతీయ పురస్కారాలు సాధించినట్లు ఐఐఎంవీ డైరెక్టర్ డా.చంద్రశేఖర్ వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం డెహ్రాడూన్‌లో సంబంధిత సంస్థ నిర్వహించిన జాతీయ అవార్డుల ప్రదానోత్సవంలో ఉత్తరాఖండ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ రీతు ఖండూరి భూషణ్, రాజ్యసభ సభ్యుడు రమేష్ పోఖ్రియాల్ చేతుల మీదుగా సంబంధిత పురస్కారాలు అందుకున్నట్లు పేర్కొన్నారు. ఐఐఎంవీ తరపున ఎం.ఎస్.సుబ్రహ్మణ్యంకు ఉత్తమ నైపుణ్యాభివృద్ధి విభాగంలో మొదటి బహుమతి, ఈ-న్యూస్ లెటర్ విభాగంలో రెండో బహుమతి, డిజిటల్ కమ్యూనికేషన్, సోషల్ మీడియా వినియోగంలో మూడో బహుమతి సాధించి సంబంధిత పురస్కారాలు అందుకున్నట్లు డా.చంద్రశేఖర్ పేర్కొన్నారు.

ఓవరాల్ ఛాంపియన్‌గా విశాఖ

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3)న్యూస్‌టుడే: విజయవాడలో ఈనెల 12 నుంచి 14 వరకూ జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 9వ ఎలైట్ ఛాంపియన్ షిప్ పోటీల్లో విశాఖపట్నం ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్నట్టు రాష్ట్ర సంఘ కోశాధికారి, విశాఖ ఉక్కు క్రీడా విభాగం బాక్సింగ్ కోచ్ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాసరావును విజయవాడ సిటీ డీసీపీ దామోదర్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్ర జయప్రదం చేయాలి

సబ్బవరం, న్యూస్‌టుడే: ఈ నెల 11వ తేదీన ప్రారంభమైన మోదీ సుపరిపాలన బస్సు యాత్ర ఈనెల 25వ తేదీన అమరావతిలో ముగుస్తుందని భాజపా నేత చొక్కాకుల వెంకట్రావు అన్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లాలో చేపట్టనున్న యాత్రను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం సబ్బవరం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పెందుర్తి నియోజకవర్గ భాజపా ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు పట్టాభి ప్రసాద్, గొర్లె రామునాయుడు, శరగడం శంకరరావు, గొట్టివాడ సామ్రాట్ కుమార్, రెడ్డి రామునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న భాజపా నేత చొక్కాకుల వెంకట్రావు

ఘనంగా జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవం

ఇంధన సంరక్షణ విభాగ ప్రతినిధులకు బహుమతి అందజేస్తున్న అధికారులు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారంలో జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవాన్ని ఉక్కు లెర్నింగ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆడిటోరియంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉక్కు ఇన్‌ఛార్జి సీఎండీ ఎ.కె.సక్సేనా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అన్ని విభాగాల్లో ఇంధన వినియోగాన్ని తగ్గించడం ద్వారా ఖర్చులు నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఏడాదికి సీఐఐ ఎనర్జీ ఎఫిషియెంట్ యూనిట్ పురస్కారం గెలుచుకున్నందుకు విశాఖ ఉక్కు కుటుంబాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఇంధన సంరక్షణలో ఉత్తమ ప్రతిభకనబరిచిన విభాగాలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ఇంధన పొదుపుపై ప్రదర్శించిన నాటకం ఆహూతులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో డైరెక్టర్లు జి.వి.ఎన్.ప్రసాద్, డాక్టర్ సలీం జి.పురుషోత్తమన్, వినయ్ కుమార్, సీజీఎం(వర్క్స్)ఇన్‌ఛార్జి ఆర్.మొహంతి, తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు ఉద్యోగుల వేతనాలు తక్షణం చెల్లించాలి

ధర్నాలో పాల్గొన్న కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న జె.అయోధ్యరామ్

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు–3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు ఉద్యోగుల వేతనాలు తక్షణమే చెల్లించాలని సిటూ గౌరవ అధ్యక్షులు ఎం.జగ్గునాయుడు ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సిటూ ఆధ్వర్యంలో సోమవారం ఉక్కు ప్రధాన పరిపాలన భవనం కూడలిలో జరిగిన ధర్నా కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. ఉత్పత్తి ఆధారంగా జీతాలు చెల్లించాలన్న ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలన్నారు. ఉక్కు ఇన్‌ఛార్జి సీఎండీపై సీబీఐ విచారణ చేయాలని, ఉత్పత్తికి అవసరమైన ముడిసరకును సక్రమంగా అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు జె.అయోధ్యరామ్, యు.రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME
I, GORUPUTI CHANDRASEKHARA RAO S/o Goruputi Demudu, D.No. 4-44 Thanam (Village), Parawada (Mandal), Anakapalli District, 531021. Now Changing my name GORUPOOTI CHANDRASEKHA RAO (Old name) to GORUPUTI CHANDRASEKHARA RAO (New name) shall hence forth be known as GORUPUTI CHANDRASEKHARA RAO for all purposes.

ఈనాడు అనంతపురం

పలు రైళ్ల వేళల్లో మార్పులు

అనంతపురం (రైల్వే), న్యూస్‌టుడే: కలబురిగి వెళ్లే వందేభారత్ రైలుతోపాటు కొండవీడు ఎక్స్‌ప్రెస్, ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైలు వేళల్లో మార్పులు చేస్తూ రైల్వేశాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు స్టేషన్ మేనేజర్ మాసినేని అశోక్‌కుమార్ ప్రకటనలో తెలిపారు. నూతన వేళలు జనవరి 1 నుంచి అమలులోకి వస్తాయని, మార్పును ప్రయాణికులు గమనించాలన్నారు. కలబురిగికి నుంచి బెంగళూరు వెళ్లే వందేభారత్ (22231) రైలు గతంలో అనంతపురానికి 9.28 గంటలకు చేరుకొని 9.30 గంటలకు బయలుదేరేది. ప్రస్తుతం ఈ రైలు వేళలను మార్పు చేశారు. అనంతపురానికి 10.04 గంటలకు చేరుకొని 10.05 గంటలకు బెంగళూరు వెళుతుంది. ఈ రైలు (22232) తిరుగు ప్రయాణంలో 5.58 గంటలకు అనంతపురానికి వచ్చి 6 గంటలకు బయలుదేరుతుంది. కానీ మారిన వేళల ప్రకారం 5.33 గంటలకు అనంతపురానికి చేరుకొని 5.35 గంటలకు బయలు దేరుతుంది. అదే విధంగా కొండవీడు ఎక్స్‌ప్రెస్ (17212) రైలు గతంలో 6.38 గంటలకు అనంతపురానికి చేరుకొని 6.40 గంటలకు బయలుదేరేది. ఇకపై ఈ రైలు 4.33 గంటలకు అనంతపురానికి వచ్చి 4.35 గంటలకు బయలు దేరుతుంది. గతంలో ఈ రైలు పుట్టపర్తిలో ఎక్కువ సేపు అనగా 2 గంటలు ఆగేది. ప్రస్తుతం ఆగకుండా పరుగులు తీస్తుంది. బెంగళూరు సిటీ నుంచి భువనేశ్వర్ వెళ్లే ప్రశాంతి ఎక్స్‌ప్రెస్(18464) గతంలో అనంతపురానికి సాయంత్రం 6.13 గంటలకు చేరుకొని 6.15 గంటలకు వెళ్లేది. ఈ రైలు ఇకపై 6.28 గంటలకు అనంతపురానికి వచ్చి 6.30 గంటలకు బయలుదేరుతుంది.

చెస్ పోటీల్లో భరత్‌భూషణ్ ప్రతిభ

అనంతపురం క్రీడలు : నెల్లూరులో జరిగిన అఖిల భారత స్థాయి చదరంగం పోటీల్లో జిల్లాకు చెందిన కె.భరత్‌భూషణ్ ఛాంపియన్‌షిప్ టైటిల్ కైవసం చేసుకున్నాడు. ఫిడే రేటింగ్ 1699 లోపు ఉన్న క్రీడాకారులకు ఈ పోటీలు నిర్వహించారు. దేశవ్యాప్తంగా 240 మంది క్రీడాకారులు ఈ విభాగంలో పాల్గొన్నారు. జిల్లాకు చెందిన ఈ క్రీడాకారుడు పదునైన ఎత్తులతో ప్రత్యర్థులను చిత్తుచేశాడు. అత్యధిక పాయింట్లు సాధించి ట్రోఫీని అందుకున్నాడు.

నెట్టికంటి దేవస్థానానికి ప్రగతి కళ

గుంతకల్లు పట్టణం: రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతుండడంతో భక్తుల సందడి పెరిగింది. ఆలయం వద్ద ఆక్రమణలను తొలగించడంతో ప్రాంగణం విశాలంగా కనిపిస్తూ నూతన కళను సంతరించుకుంది. ఇప్పటికే ప్రహరీని నిర్మించారు. ప్రాంగణంలో భక్తులు కూర్చోడానికి సీసీ పేవర్స్ పరిచారు. ఆలయానికి ఇరువైపులా, దక్షిణ దిక్కు ఎదురుగా సెంట్రల్ లైటింగ్‌కు సీసీ కెమెరాలు బిగించారు. లడ్డూ తయారీ కేంద్రం, కౌంటర్ల నిర్మాణాలు పునాది స్థాయిలో ఉన్నాయి. వాహనాలు లోపలికి రాకుండా గేట్లనూ ఏర్పాటు చేశారు.

మునగ.. తినాలి బాగా!

రాయదుర్గం, రాప్తాడులో ప్రయోగాత్మకంగా సాగుకు శ్రీకారం

రాయదుర్గం మండలం చదం గొల్లలదొడ్డిలో మునగ విత్తనాలు నాటుతూ..

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే:

ప్రణాళిక : స్వయం సహాయక, రైతు సంఘాల సభ్యులను గుర్తించి మునగ సాగు చేయడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇందులో భాగంగానే అనంత జిల్లాలో రాయదుర్గం, రాప్తాడు మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు.

ఏం చేస్తారు : సాగు విస్తీర్ణం పెంచడం, రైతులకు ఆదాయ వనరుగా మారుస్తారు. సెర్ప్ అధికారులు క్షేత్ర స్థాయిలో అవగాహన పెంచుతున్నారు. రైతుల ఎంపిక, మొక్కలు నాటే బాధ్యతను డీఆర్‌డీఏ అధికారులు పర్యవేక్షించనున్నారు. విత్తడం, నీరు పెట్టడం, ఎరువులు, పర్యవేక్షణకుగాను ఉపాధి హామీ పథకం కింద (పనికి తగిన వేతనం) రెండేళ్ల వ్యవధిలో ఎకరాకు రూ.1.32 లక్షలు మంజూరు చేస్తారు. రైతులే విత్తనాలు కొనుగోలు చేసి ఎకరా విస్తీర్ణంలో 4 వేల విత్తనాలు నాటితే మూడు నెలలకే పంట చేతికి వస్తుంది.

లాభాలు ఎన్నో..

- పలు వ్యాధులకు చికిత్సల్లో మునగ పొడి వాడుతున్నారు.
- రోగ నిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది.
- ఆకులు వినియోగంతో కీళ్లనొప్పులు తగ్గిపోతాయి.
- ఐరన్ విరివిగా లభించడంతో రక్తహీనత దరిచేరదు.
- కొలెస్ట్రాల్, రక్తపోటును నియంత్రణలో ఉంచుతుంది.

\- రామ్మోహన్, ఆయుర్వేద వైద్యులు, రాయదుర్గం

ఏర్పాట్లు ఎలా?

డ్వాక్రా సంఘాల్లోని సభ్యుల కుటుంబాలను యూనిట్‌గా తీసుకుని ఆకును పొడిగా మార్చేందుకు అవసరమైన యంత్రాలు, ఆయా ప్రాంతాల్లో శుద్ధి ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు.

- దిగుబడి ఒకేసారి వస్తే అందుకు అవసరమైన ఏర్పాట్లు అధికారులు చేపడతారు. ఇప్పటికే తమిళనాడులో పంట సాగుపై పరిశీలించి, ఇక్కడ అమలు చేస్తున్నారు.

కార్యాచరణ ఇలా: పంట సంరక్షణ, ఆకు శుద్ధి చేయడం, మార్కెట్ సదుపాయం కల్పించడం వంటి బాధ్యతలు నిర్వహిస్తూనే.. రైతులకు అండగా నిలిచేందుకు క్షేత్ర స్థాయిలో కార్యాచరణ చేపట్టారు. ఏడాదికి 4 పంటల ద్వారా వచ్చే దిగుబడిని పొడిగా మార్చేందుకు కావాల్సిన యంత్రాలు, సామగ్రిని సైతం ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

జిల్లాలో 200 ఎకరాల్లో సాగు

\-సలీమ్‌బాషా, డ్వామా పీడీ

జిల్లాలో రెండు మండలాలకు కలిపి మొదటి విడతలో 200 ఎకరాల్లో మునగ సాగు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. డీఆర్‌డీఏ అధికారులు రైతులను ఎంపిక చేస్తున్నారు.

మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్నాం

\-గంగాధర, డీపీఎం, జీవనోపాధుల కల్పన విభాగం, సెర్ప్

క్షేత్ర స్థాయిలో మహిళలు, రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఇప్పటికే 40 మంది రైతులను ఎంపిక చేయగా.. ఒక్కొక్కరు ఒక ఎకరా సాగు చేసేందుకు ముందుకు వచ్చారు. రాయదుర్గం మండలం చదం గొల్లలదొడ్డిలో నలుగురు రైతులతో విత్తనాలు నాటించాం. మూడు నెలల్లో పంట చేతికి వస్తుంది. మార్కెటింగ్ సదుపాయానికి చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే పలు సంస్థలతో చర్చలు జరిపాం.

ఆగిపోయిన వంతెన నిర్మాణం

ఏడేళ్లుగా ఎగుడుదిగుడే..

ఉరవకొండ, విడపనకల్లు, న్యూస్‌టుడే: గుత్తి నుంచి బళ్లారి వెళ్లే 67వ జాతీయ రహదారిలో విడపనకల్లు మండలం పెంచలపాడు వద్ద వంతెన నిర్మాణం ఏడేళ్లుగా ఆగిపోయింది. దీంతో ఆ ప్రాంతం ప్రమాదకరంగా మారింది. ఒకవైపు పూర్తి కాగా, రెండోవైపు శ్లాబ్ స్థాయికి పరిమితమైంది. దీంతో వాహనదారులు నిత్యం పడరాని పాట్లు పడుతున్నారు. ఆదమరిస్తే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే పలు దుర్ఘటనలు చోటుచేసుకున్నాయి. పెంచలపాడు వైపు రహదారి అసంపూర్తిగా ఉండడంతో ఎగుడుదిగుడుగా మారింది. అక్కడ వాహనాలు ఎక్కి దిగాలన్నా కష్టంగా ఉంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఇబ్బందికరంగా మారింది. ఈ సమస్యపై ఏఈఈ కోటేశ్వరరెడ్డిని వివరణ కోరగా.. వంతెన నిర్మాణానికి సంబంధించి టెండర్లు పిలిచామని, త్వరలోనే పనులు చేపట్టి నిర్మాణం పూర్తి చేయిస్తామన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు ముమ్మరం

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే : జిల్లా అంతటా వ్యవసాయాధికారులు రసాయన ఎరువులు, పురుగు మందులు, విత్తన దుకాణాల్లో తనిఖీలు ముమ్మరం చేశారు. ప్రధానంగా ఏ కంపెనీ నుంచి ఏఏ ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు వచ్చాయన్న కంపెనీ ధ్రువీకరణ పత్రం ('0' ఫారం) లేకపోవడం దుకాణాల్లో అధికారులు గుర్తించారు. పరిస్థితులను బట్టి అమ్మకాలు నిలుపుదల, సీజ్ చేయడం చేయడంతో పాటు 6ఏ కేసు నమోదు చేశారు. గత నవంబరు మూడో వారం నుంచి జిల్లాఅంతటా చేపట్టిన తనిఖీల్లో ఇప్పటి వరకు 200 దుకాణాలను తనిఖీ చేశారు.

198 మెట్రిక్ టన్నుల అమ్మకాలు నిలుపుదల

జిల్లాలోని దుకాణాలను తనిఖీ చేయగా రికార్డులు సరిగా లేకపోవడం, స్టాక్ బోర్డులు రాయకపోవడం, అధిక ధరలకు అమ్మడం వంటివి గుర్తించారు. రూ.1.31 కోట్ల విలువైన 198 మెట్రిక్ టన్నుల ఎరువులను అమ్మకాలు నిలుపుదల చేశారు. * గోదాముల్లో అనుమతి లేకుండా ఎరువులు నిల్వ చేయడం, అనుమతిలేని ఎరువులు అమ్మడం, లైసెన్సులు రెన్యూవల్ చేసుకోకపోవడంతో రూ.37.4 లక్షల విలువైన 74.4 మెట్రిక్ టన్నుల ఎరువులను సీజ్ చేశారు.

- సీజ్ చేసిన తర్వాత చట్టం ప్రకారం రసాయన ఎరువులు, విత్తనాలకు సంబంధించి రెండు 6ఏ కేసు నమోదు చేశారు. పామిడి మండలం ఎద్దులపల్లిలో జువారీ ఫాంహౌజ్, గుంతకల్లులో అన్నదాత ఆగ్రోస్ ఏజెన్సీపై 6ఏ కేసులు నమోదు చేశారు.

వైభవోపేతం.. పడి పూజోత్సవం

అనంత నగరంలోని మొదటి రోడ్డు శివాలయంలో అయ్యప్పస్వామి పడి పూజ సోమవారం రాత్రి వైభవోపేతంగా జరిగింది. ఆలయ ఆవరణలో 18 మెట్లు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందలాది భక్తులు, మాలధారులు అయ్యప్ప నామస్మరణతో హోరెత్తించారు.

\-న్యూస్‌టుడే, అనంత సాంస్కృతికం

వేలల్లో ప్రయాణికులు.. అరకొర సౌకర్యాలు

తాడిపత్రి ఆర్టీసీ బస్టాండు దుస్థితి

ప్రయాణ ప్రాంగణంలో మట్టి రోడ్డు దుస్థితి

తాడిపత్రి, న్యూస్‌టుడే

అనంతపురం జిల్లాలోనే తాడిపత్రి ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణానికి ప్రత్యేకత ఉంది. అత్యధికంగా బస్సులు, ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. మరోవైపు ఉమ్మడి కడప, కర్నూలు జిల్లాలు సరిహద్దున ఉండటంతో ఎంతో కీలకమైంది. అంతటి ప్రాధాన్యం ఉన్న తాడిపత్రి బస్టాండు కనీస సౌకర్యాలు కరవయ్యాయి. సమస్యలు ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోకపోవడంతో ప్రయాణికులు, స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటు మురుగు ఇటు అపరిశుభ్రతతో ముక్కు మూసుకొని బస్సుల కోసం వేచి ఉండాల్సి వస్తోందని వాపోతున్నారు. ప్రాంగణంలో సీసీ రోడ్డు, మరుగుదొడ్లు లేవు.

- ఈ ప్రయాణ ప్రాంగణం ద్వారా రోజూ 140 బస్సుల్లో దాదాపు 30వేల మంది రాకపోకలు సాగిస్తున్నారు. రోజుకు సుమారు రూ.20 లక్షల ఆదాయం వస్తోంది. ఆర్టీసీ సెస్ రూపంలో ప్రయాణికుల నుంచి నెలకు దాదాపు రూ.10లక్షలకు పైగానే వసూలు చేస్తున్నా అధికారులు సమస్యలను పరిష్కరించడం లేదు.

ఎక్కడ.. ఎలాగంటే!

- ఆవరణలో సీసీ రోడ్డు వేయలేదు. బస్సుల రాకపోకలతో పెద్ద పెద్ద గుంతలు పడ్డాయి. వర్షం వస్తే గుంతల్లో నీరు నిల్వ ఉండి దోమలు విజృంభిస్తున్నాయి. సాధారణ రోజుల్లో దుమ్ముధూళితో శ్వాసకోశ ఇబ్బందులు తప్పడం లేదు.
- బస్సులు లోపలికి వచ్చే ముఖద్వారం వద్ద మురుగుకాలువ అస్తవ్యస్తంగా ఉండటం, ఆటోలు, ద్విచక్రవాహనాలు ఎక్కడపడితే అక్కడ నిలపడం, స్థానిక దుకాణాదారులు లోపల చెత్త పడేయడం తదితర సమస్యలతో తిప్పలు తప్పడం లేదు.
- మొదటి, మూడవ ముఖద్వారం వద్ద ప్రయాణికులు, స్థానికులు బహిరంగ మూత్ర విసర్జన చేస్తున్నారు. దీని వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారడమే కాకుండా భరించలేని దుర్వాసన వస్తోంది. మహిళా ప్రయాణికులు లోపలికి రావడానికి అసౌకర్యం ఎదుర్కొంటున్నారు.

పరిష్కారానికి చర్యలు

\-మురళీధర్, ఆర్టీసీ డిపో మేనేజర్, తాడిపత్రి

బస్టాండుకు సీసీ రోడ్డు మంజూరైంది. గుత్తేదారులతో ఒప్పందం చేసుకొని వెంటనే పనులు ప్రారంభిస్తాం. బహిరంగ మూత్రవిసర్జన చేయకుండా గట్టి చర్యలు తీసుకుంటాం. ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలుపుతున్న వారితో అపరాధ రుసుం వసూలు చేస్తున్నాం. పరిశుభ్రతకు పెద్దపీట వేస్తాం. ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం.

హమ్మయ్య.. అరటి రైతుకు ఊరట

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: ఈ ఏడాది మహారాష్ట్రలో అరటి దిగుబడులు భారీగా పెరిగి తక్కువ ధరలకు దొరకడంతో వ్యాపారులు పంటను అక్కడే కొనేందుకు మొగ్గు చూపారు. మన రాష్ట్రంలో అరటి ఎక్కువగా పండే అనంతపురం జిల్లాకు వ్యాపారులు రాకపోవడంతో కొనుగోలు చేసే నాథుడే కరవయ్యారు. తాజాగా చలి తీవ్రత పెరుగుతోంది. మహారాష్ట్రలోని అరటి గెలలు చలికి దెబ్బతినడంతో వ్యాపారులు మళ్లీ జిల్లా వైపు చూస్తున్నారు. అక్కడి వ్యాపారులు, వివిధ కంపెనీల ప్రతినిధులు జిల్లాకు వస్తున్నారు. గత వారం రోజులుగా జిల్లాలోని అరటికి డిమాండు పెరుగుతోంది. ఇక్కడి రైతుకు ఇది ఎంతో ఊరటనిస్తోంది. ఐఎన్ఐ, నోవా, ఎస్‌కే, పందన్, సింగ్రియా వంటి కంపెనీల ప్రతినిధులు జిల్లాకు వచ్చారు. కాయలు నాణ్యంగా ఉంటే వివిధ కంపెనీ ప్రతినిధులు టన్ను రూ.12-14 వేలు మధ్య కొనుగోలు చేస్తున్నారు. అదే ఇతర రాష్ట్రాల వ్యాపారులైతే టన్ను రూ.7-10 వేలకు కొంటున్నారు. స్థానిక వ్యాపారులైతే టన్ను రూ.3, 4, 5 వేలు చొప్పున అరటి కొనుగోలు చేస్తున్నారు. జిల్లాలో జనవరి, ఫిబ్రవరి, మార్చి నెల వరకు రూ.17-18 వేల వరకు అరటి ధరలు పెరిగే అవకాశం ఉందని ఉద్యానశాఖ అధికారులు చెబుతున్నారు.

చదువుతోపాటు ధైర్యసాహసాలు ముఖ్యం

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ విద్యార్థులు చదువులకే పరిమితం కాకుండా ధైర్యసాహసాల ప్రదర్శన శిబిరంలో పాల్గొనడం అభినందనీయమని జేఎన్‌టీయూ వీసీ ఆచార్య సుదర్శనరావు పేర్కొన్నారు. జేఎన్‌టీయూ, ఎస్కేయూ కళాశాలల నుంచి 10 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు హిమాచల్‌ప్రదేశ్‌లో జరిగిన అడ్వంచర్ శిబిరంలో పాల్గొన్నారు. ఈ శిబిరంలో ధైర్యసాహసాలు, నైపుణ్యాలు ప్రదర్శించారు. శిబిరం ముగించుకొని జేఎన్‌టీయూకి తిరిగి వచ్చారు. వీసీ ఆ విద్యార్థులను సోమవారం అభినందించారు. కాంటిజెంట్ అధికారి డాక్టర్. జి. మమత పర్యవేక్షణలో ఈ శిబిరంలో పాల్గొన్నారు. వీసీ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, శారీరక దారుఢ్యం కలుగుతాయన్నారు.

బ్యాటు.. బంతి.. బైక్‌లు

- ఈ నెల 20న టోర్నీ ప్రారంభం
- ఈఎస్ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

ఈనాడు క్రికెట్‌కు రంగం సిద్ధం

EENADU SPORTS LEAGUE 2025

ఈనాడు – హైదరాబాద్

కళాశాలల ఆటగాళ్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ టోర్నీ రానే వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కళాశాలల జట్లు బరిలో దిగే ఈఎస్ఎల్ క్రికెట్ కప్ 15వ సీజన్‌కు ఈ నెల 20న తెరలేవనుంది. బీసీసీఐ సీనియర్ సెలెక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో ఈఎస్ఎల్ కప్‌ను ఆవిష్కరించనున్నారు. టోర్నీలో బ్యాటు, బంతితో అసాధారణ ప్రతిభ కనబరిచే క్రికెటర్లకు బైక్‌లు బహుమతులుగా దక్కనున్నాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'లుగా నిలిచే ఆటగాళ్లకు చెరో బైక్ లభించనుంది. ఈఎస్ఎల్ సీజన్-15ను ప్రకటించగానే అద్భుత స్పందన లభించింది. తెలుగు రాష్ట్రాల కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఈనాడు క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాయి. గత నెల 14న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచాయి. సోమవారం దరఖాస్తులకు తుది గడువు కాగా.. సుమారు 1000 జట్లు ఎంట్రీలు నమోదు చేసుకున్నాయి. మొదట తెలుగు రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం ప్రాంతీయ స్థాయి టోర్నీ జరుగుతుంది. ప్రాంతీయ విజేతలు అంతర్ రాష్ట్ర స్థాయి లీగ్‌లో తలపడతాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు గ్రాండ్ ఫైనల్స్‌లో పోటీపడతాయి. విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు.. ప్రతిభావంతులకు బైక్‌లతో పాటు ఆకర్షణీయమైన బహుమతులు లభించనున్నాయి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) NECC

Beverage Partner: CMR SHOPPING MALL The joy of life — ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక

Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY — MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE — www.mits.ac.in

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Digital Partner: ఈనాడు.నెట్

TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్

Organised by ఈనాడు

అర్జీలను ఆడిట్ చేయకపోతే చర్యలు

అధికారులతో కలెక్టర్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: అర్జీల పరిష్కారం, ఇతరాత్ర అంశాలపై ఆడిట్ చేయని వారిపై కఠిన చర్యలకు ఉపక్రమించాలని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. సోమవారం రెవెన్యూ భవన్‌లో పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా బాధితుల నుంచి అర్జీలను తీసుకున్నారు. కలెక్టర్‌తోపాటు.. జేసీ శివనారాయణ శర్మ, డీఆర్‌ఓ మాలోల, ప్రత్యేక ఉప కలెక్టర్లు రామకృష్ణారెడ్డి, ఆనంద్, రామ్మోహన్, జేడీఏ ఉమామహేశ్వరమ్మ, తదితరులు కలిసి వినతులు స్వీకరించారు. మొత్తంగా 462 అర్జీలు బాధితులు అందజేశారు. ఆ తర్వాత జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. ప్రజలు ఇచ్చిన వినతులపై ఏ మాత్రం అశ్రద్ధ చూపొద్దన్నారు. ప్రతి అర్జీని నాణ్యతగా పరిష్కరించాలని సూచించారు. స్వర్ణాంధ్ర ప్రగతి నమోదులో తప్పుడు గణంకాలను నమోదు చేయకూడదని, ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు.

ప్రత్యేక పంచాయతీ కావాలి

ఉరవకొండ నియోజకవర్గం విడపనకల్లు మండలం రాజుల మల్లాపురం గ్రామాన్ని పంచాయతీగా గుర్తించాలని ఆ గ్రామస్థులు కోరారు. ప్రస్తుతం పాల్తూరు పంచాయతీలో తమ గ్రామం ఉంది. ఏవైనా పనులు నిమిత్తం రాకపోకలకు 4 కి.మీ. దూరం ఉంది. వంకలు, వాగులు దాటుకుని వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంది. ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు.

అర్జీలను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆనంద్, జేసీ శివనారాయణ శర్మ

మా పొట్ట కొట్టొద్దు...

ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో రెండు దశాబ్దాలకు పైగా పారిశుద్ధ్య కార్మికులు, పర్యవేక్షకులుగా పని చేస్తున్నాం. 50 ఏళ్ల వయసుపైన, డిగ్రీ లేదంటూ తొలగించారు. ఈ ఉపాధినే మా కుటుంబాలకు ఆధారం. మా పొట్టకొట్టొద్దు.. అని బాధిత కార్మికులు వాపోయారు. ఏపీ ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు సాకే హరి సారథ్యంలో కలెక్టర్‌కు మొరపెట్టుకున్నారు. దీనిపై ఆర్డీఓతో కమిటీ వేశాం. తప్పక న్యాయం చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

నమోదు ఎంచక్కా.. లెక్క పక్కా!

కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదికకు ఫిర్యాదుదారులు వస్తుంటారు. గతంలో అర్జీని అధికారులు పరిశీలించిన తరువాత ఆన్‌లైన్ నమోదు చేసేవారు. ప్రస్తుతం ఆ విధానానికి స్వస్తి చెప్పారు. కార్యక్రమం ప్రారంభంలోనే అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి టోకన్లు ఇస్తున్నారు. టోకన్లవారీగా అధికారుల వద్దకు వెళ్లి సమస్యను చెప్పాల్సి ఉంటుంది. ఈ విధానం తో అర్జీలు, ఫిర్యాదుదారుల లెక్క పక్కాగా తెలుస్తుంది. పైగా అర్జీలు అన్నీ ముందుగానే ఆన్‌లైన్‌లోకి వచ్చేస్తాయి. ఈమేరకు సోమవారం ప్రత్యేకంగా పది కౌంటర్లు ఏర్పాటు చేశారు.

\- ఈనాడు అనంతపురం, న్యూస్‌టుడే, జిల్లా సచివాలయం

జిల్లా పోలీసు కార్యాలయంలో ఫిర్యాదుల స్వీకరణ

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలోకి వచ్చే ప్రతి పిటీషన్‌ను విచారించి తక్షణమే పరిష్కారం చూపాలని అధికారులను ఎస్పీ పి.జగదీశ్ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి 96 ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం పోలీసు అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ.. సమన్వయంతో చట్టపరంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మహిళా డీఎస్పీ మహబూబ్‌బాషా, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

విదేశీయాన స్వదేశాగమన శుభాకాంక్షలు

వివాహ శుభాకాంక్షలు

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక

జన్మదిన శుభాకాంక్షలు

పదవీ విరమణ శుభాకాంక్షలు

అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

పూర్తి వివరములకు: 8008709784

(c) eenadu

ఖాద్రీశుడిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి

ఆలయంలో కుటుంబసభ్యులతో న్యాయమూర్తి జస్టిస్ మహేశ్వరరావు

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామిని సోమవారం హైకోర్టు జడ్జి జస్టిస్ మహేశ్వరరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అంతకుముందు జడ్జికి అర్చకులు, అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ ప్రదక్షిణలు చేసి గర్భాలయంలో నృసింహునికి చేసిన పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అమృతవల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జడ్జికి అర్చకులు స్వామివారి చిత్రపటం, శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట కదిరి కోర్టు జడ్జి, ఆలయ అధికారులు ఉన్నారు.

పుట్టపర్తి: ప్రశాంతి నిలయంలో సత్యసాయి మహాసమాధిని సోమవారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మహేశ్వరరావు దర్శించుకున్నారు. శాంతిభవన్ అతిథి గృహం వద్ద ట్రస్టు వర్గాలు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రమైన స్వాతినక్షత్రం సందర్భంగా మంగళవారం మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు ఉంటాయి. భక్తులు కదిరి సమీపంలో స్తోత్రాద్రి ప్రదక్షిణ (గిరిప్రదక్షిణ) చేస్తారు. ఉదయం 7 నుంచి 9 గంటల మధ్య అభిషేక, స్వర్ణకవచ సేవలు ఉంటాయి. ఉదయం 6నుంచి 6.45గంటల వరకు, తర్వాత తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 1.30వరకు తిరిగి సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు స్వామివారి సర్వదర్శనం ఉంటుంది.

కొమ్మ కొమ్మనా దానిమ్మ సిరులు

■ తెగుళ్లు నివారిస్తే.. ఏటా దిగుబడి

విరగ్గాసిన దానిమ్మ

ముదిగుబ్బ, న్యూస్‌టుడే : పంటలో సస్యరక్షణా చర్యలు, జాగ్రత్తలు పాటిస్తూ తెగుళ్లను నివారించి ఏటా లాభాలు ఆర్జిస్తున్నారు ముదిగుబ్బ మండలంలోని ఎస్.బ్రాహ్మణపల్లికి చెందిన నారాయణప్ప. తన కున్న రెండు ఎకరాల్లో నాలుగేళ్ల కిందట దానిమ్మ సాగు చేశారు.

పశువుల పేడతో సేద్యం

ఎనిమిది ట్రాక్టర్ల పశువుల పేడ ఎరువు చల్లించి భూమిని బాగా దుక్కి చేశారు. 20 రోజులపాటు ముగ్గిన తర్వాత బెడ్లు ఏర్పాటు చేశారు. అనంతపురం నుంచి భగవాన్ రకానికి చెందిన మొక్కను రూ.30తో 800 మొక్కలు కొనుగోలు చేశారు. ఎకరానికి 400 మొక్కల చొప్పున 12x8 దూరంతో నాటించి డ్రిప్పు పద్ధతిలో సాగు చేశారు. మొక్కల ఎదుగుదలకు మందులను డ్రిప్పు ద్వారా వదిలారు.

ఏడాదికే దిగుబడి..

ఎరువులు, మందులు బాగా వినియోగించడంతో కాయల పరిమాణం బాగా పెరిగాయి. ఏడాదికే పంట కోతకురాగా అందులోనే పెట్టుబడి వచ్చింది. మొదటి కోతలో 1.25 టన్నుల దిగుబడిరాగా టన్ను రూ.95 వేలతో విక్రయించారు. రెండో కోతలో 8 టన్నుల దిగుబడి వచ్చింది. టన్ను రూ.80 వేలతో విక్రయించగా రూ.6 లక్షలు వచ్చింది. పెట్టుబడి రూ.2 లక్షలు పోయి రూ.4 లక్షలు లాభం మిగిలింది. మూడో కోతలో 4 టన్నులు రాగా టన్ను రూ.1.30 లక్షలతో విక్రయించగా రూ.5.20 లక్షలు వచ్చింది. పెట్టుబడి రూ.2 లక్షలు పోయి రూ.3 లక్షలు లాభం మిగిలింది. పదిహేను రోజుల కిందట నాలుగో కోతలో కాయ నాణ్యత, పరిమాణం బాగా పెరగడంతో 11.50 టన్నుల దిగుబడి వచ్చింది. టన్ను రూ.1.20 లక్షలతో విక్రయించగా రూ.13.50లక్షలు వచ్చింది. అందులో పెట్టుబడి రూ.3.50 లక్షలు పోయి రూ.10 లక్షలు లాభం మిగిలింది. మూడేళ్లలో మొత్తం రూ.17 లక్షలు లాభం మిగిలిందని, అన్ని దిగుబడులు తోటలోనే వ్యాపారులకు విక్రయించినట్లు రైతు చెబుతున్నారు.

తెగుళ్ల భరతం పట్టారిలా!


నారాయణప్ప

మొక్క, పూత, పిందె దశలో తెగుళ్లు వ్యాపించడంతో అనంతపురం నుంచి మందులు కొనుగోలుచేసి పిచికారీ చేశారు. దశలవారీగా మందులు వేయడం వల్ల నల్లమచ్చ, బ్లైట్ తెగుళ్లను నివారించారు. దీనికితోడు తెగుళ్లు వ్యాపించిన కాయలను పిందె దశలోనే తొలగించడంతో మిగిలిన కాయలకు తెగుళ్లు సోకలేదు.

రైతేరాజు

పత్తికాయలను ఆశించిన గులాబీ పురుగు

ఇలా చేస్తే.. పత్తిలో అధిక దిగుబడులు సాధ్యం

నార్పల, న్యూస్‌టుడే : పత్తి పంటలో గులాబీ పురుగులను నివారిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని రెడ్డిపల్లి కేవీకే ప్రధాన శాస్త్రవేత్త మల్లీశ్వరి తెలిపారు. జిల్లాలో తక్కువ ఉష్ణోగ్రతలు ఉండటంతో ఈ పురుగులు పత్తిపంటపై విజృంబించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ పురుగులు పత్తి కాయల్లో చేరి గుజ్జు తినేసి తీవ్ర నష్టం కలిగిస్తాయన్నారు. వీటి నివారణకు రైతులు సైపర్ మెత్రిన్ ఒక మి.లీ, లామ్డాసహాలోత్రిన్ ఒక మి.లీ చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకుంటే పురుగులు నశిస్తాయని శాస్త్రవేత్త తెలిపారు.

శబరిమలకు ప్రత్యేక రైళ్లు

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే: అనంతపురం మీదుగా శబరిమలకు ప్రత్యేక రైలు నడుస్తుంది. జనవరిలో అయ్యప్ప భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అనంతపురం మీదుగా ఓ రైలును రైల్వే శాఖ శబరిమలకు నడుపుతోంది. ఈ ప్రత్యేక రైలు (07127) చర్లపల్లి నుంచి కొల్లామ్‌కు జనవరి 10, 17 తేదీల్లో వెళుతుంది. చర్లపల్లిలో ఉదయం 10.30 గంటలకు బయలు దేరుతుంది. అనంతపురానికి రాత్రి 7.53 గంటలకు చేరుకొని, మరుసటి రోజు సాయంత్రం 7.20 గంటలకు చెంగనూరుకు వెళుతుంది. కొల్లామ్‌కు రాత్రి 10 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో (07128) రైలు కొల్లామ్‌లో జనవరి 12, 19 తేదీల్లో బయలుదేరి చర్లపల్లి (సికింద్రాబాద్)కు వెళుతుంది. ఈ రైలు శబరిమల సమీప రైల్వే స్టేషన్ చెంగనూరులో తెల్లవారుజామున 3.35కు బయలు దేరుతుంది. కొట్టాయమ్, ఈరోడ్, పాకాల మీదుగా అనంతపురానికి మరుసటి రోజు తెల్లవారుజామున 2.33 గంటలకు చేరుకొని సికింద్రాబాద్‌కు 11 గంటలకు వెళుతుంది.

ఎస్టీయూ రాష్ట్ర కార్యవర్గంలో నలుగురికి చోటు

సూర్యుడు

కృష్ణమూర్తి


ప్రసాద్

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) రాష్ట్ర కార్యవర్గంలో జిల్లా నుంచి నలుగురికి చోటు దక్కింది. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా సూర్యుడు, ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, కార్యదర్శి ప్రసాద్, ఆడిట్ సభ్యుడిగా రాజశేఖర్ నియమితులయ్యారు. కడపలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆ నలుగురిని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, రామాంజనేయులు తెలిపారు.

తెగుళ్లు సోకి పంటలు నష్టపోతున్నారా?

◆ శాస్త్రవేత్తలతో మాట్లాడి నివారణోపాయం పొందండి

ఈనాడు మీ తోడు

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లాలో చలి తీవ్రత పెరిగింది. పంటలకు తెగుళ్ల తీవ్రత అధికమైంది. ప్రధానంగా చీనీ, దానిమ్మ, అరటి, మామిడి, టమాటా వంటి పంటలతో పాటు పప్పుసెనగ, వేరుసెనగ, వరి పంటలకు తెగుళ్లు ఆశించాయి. పూత, కాయ ఆలస్యంగా కావడంతోపాటు పురుగులు, తెగుళ్లు ఆశించి తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. మందులు పిచికారీ చేసినా తెగుళ్లు అదుపులోకి రాకపోవడంతో అన్నదాతల్లో ఆందోళన నెలకుంది. ఈ నేపథ్యంలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహించనున్నారు. రేకులకుంట ఉద్యాన పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ రమణ, డాక్టర్ శారద, కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ త్రికళ మాధవి, ఇతర అధికారులతో నేరుగా మాట్లాడే అవకాశం కల్పించనున్నారు. ఇంకెందుకు ఆలస్యం ఒక్క ఫోన్ చేయండి. అమూల్యమైన సలహాలు, సూచనలు పొందండి.

ఫోన్ చేయాల్సిన తేదీ	: 16-12-2025 (నేడే)
సమయం	: ఉదయం 9 నుంచి 10.30 గంటల మధ్య
ఫోన్ చేయాల్సిన నంబర్లు	: 94906 95704, 94413 23352, 98487 11064

జనవరి 8, 9, 10న మిల్లెట్ మేళా

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఎన్జీఓల ఫోరం అనంత సుస్థిర వ్యవసాయ వేదిక ఆధ్వర్యంలో జనవరి 8, 9, 10వ తేదీల్లో అనంతపురంలో మిల్లెట్ మేళా నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ప్రచార కరపత్రాలను సోమవారం తన కార్యాలయంలో కలెక్టర్ ఆనంద్ ఆవిష్కరించారు. మిల్లెట్లు, తృణధాన్యాలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడానికి ఈ ప్రయత్నం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. దీనికి తమ శాఖలు కూడా తగిన తోడ్పాటు అందిస్తాయని చెప్పారు. ఏఎఫ్ కేంద్రం డైరెక్టర్ మల్లారెడ్డి, టింబక్టు ప్రతినిధి శ్రీకాంత్, రెడ్స్ భానుజా, జేడీఏ ఉమామహేశ్వరమ్మ పాల్గొన్నారు.

సమస్య -సమాధానం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : జిల్లాలో వివిధ రకాల పంటలు సాగు చేసిన రైతులు పంటల సాగులో ఎలాంటి సందేహాలున్నా రేకుల కుంట వ్యవసాయ శాస్త్రవేత్త **నారాయణస్వామి** చరవాణి నంబరు: 62812 84235 కు ఫోన్‌చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.

సమస్య : మామిడి తోటల్లో పూత సక్రమంగా రావడం లేదు. చెట్లకు పూత బాగా రావాలంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలి.

- రాము, నార్పల

సమాధానం: మామిడి తోటల్లో పూత బాగా రావాలంటే రైతులు డిసెంబరులో నీటి తడులు ఇవ్వాలి. లీటరు నీటికి పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు, యూరియా 6 గ్రాముల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకుంటే పూత బాగా వచ్చే అవకాశం ఉంటుంది.

సమస్య : జామ తోటకు తెల్లసుడిదోమలు ఆశించాయి. దీంతో ఆకులు ముడుచుకుని పోవడంతో పాటు, కాయల నాణ్యత దెబ్బతింటోంది. ఈ తెగులు ఎలా నివారించాలి.

- లక్ష్మీదేవి, జంతులూరు

సమాధానం: జామ తోటల్లో తెల్లసుడి దోమలు కనిపించిన వెంటనే రైతులు తెగులు సోకిన కొమ్మలను కత్తిరించి దూరంగా పడేయాలి. వేపనూనె 5 మి.లీ, లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. ఎకరాకు జిగురు రాసిన పసుపు రంగు అట్టలను పొలంలో ఏర్పాటు చేసుకుంటే దోమలు నశిస్తాయి.

గొర్రెలకు నీలి నాలుక వ్యాధి వస్తే?

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా గొర్రెల్లో ఎక్కువగా నీలినాలుక వ్యాధి సోకే ప్రభావం ఉంటుంది. నీరు, తడి ప్రాంతాల్లో జీవాలు ఉంటే జబ్బు సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పశువైద్యశాఖ సహాయ సంచాలకులు నాగలింగేశ్వరరెడ్డి అన్నారు.

వ్యాధి లక్షణాలు : నీలినాలుక వ్యాధి కులికాయిడ్స్ అనే చిన్న రక్తం పీలిక ఈగ, వైరస్ కీటకాల ద్వారా సోకుతుంది. ఈ వ్యాధి గొర్రెల్లో ఎక్కువగాను, మేకలు, గేదెల్లో తక్కువగా ఉంటుంది. వర్షాకాలం, తడి వాతావరణ ప్రాంతంలో ఉన్న జీవాలకు ఎక్కువగా వ్యాపిస్తాయి. వ్యాధి బారిన పడిన జీవాలు అధిక జ్వరం, నోటిలో పుండ్లు, నోటి లోపలి పొరలు ఎర్రగా కనిపిస్తాయి. నాలుక నీలి రంగులో మారి వాపు వస్తుంది. ముక్కు నుంచి నీరు, లాలాజం ఎక్కువగా కారుతుంది. ముఖం, పెదవులు, కాళ్లగిట్టలపై వాపు రావడం, ఊపిరితిత్తుల సమస్యలు, గర్భస్రావం, వంధ్యత్వం ఎక్కువగా కనిపిస్తాయి. ఈ వ్యాధి బారిన పడిన గొర్రెలు 5-30 శాతం వరకు మరణించే అవకాశాలు ఉంటాయి.

నియంత్రణ - చికిత్స : జీవాలు ఉన్న చోట్ల నీరు నిల్వాలు, తడి ఉండకుండా చూడాలి. సాయంత్రం, రాత్రివేళల్లో ఈగలు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

జీవాలకు వాపులు తగ్గాలంటే యాంటీహిస్టమిస్టు, యాంటీ బయోటిక్స్, ద్రవాలు, ఎలక్ట్రోలైట్ వేయిస్తే సరిపోతుంది. వ్యాధి తీరును బట్టి ఇనాక్టివేటెడ్, మల్లివాలెంట, అటెన్యువేటెడ్, సిరోటైప్ టీకాలు వేయించాలి. ప్రధానంగా నీలినాలుక సోకకుండా ముందుగానే ఆగస్టు, సెప్టెంబరు మాసాల్లో నివారణ టీకాలు వేయించాల్సి ఉంటుంది.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

REAL ESTATE

WANTED

హిందూపురంలో లేఔట్‌కు అనువైన 10 -15 ఎకరాలు కావలెను. ✆ 9663614614

JOBS

Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, T/Callers: 12K- 18K. Vijayawada. ✆ 8121618919, 8978043042.

స్కూల్ నందు అనుభవం గల Vice Principal మరియు A.O కావలెను. Cell: 9440045441.

FACULTY/ TEACHERS

URGENTLY WANTED TEACHER For ENGLISH in 6th to 9th EM Classes. Trained (or) Un-Trained (Graduate / Post Graduate) Also Preferable. But 2 years Teaching Experience Must. For Staying Gent Teachers Providing Free Food & Accommodation. Daily Travelling 30 KM (TA) Extra Paying. Contact: VIGNAN EM HIGH SCHOOL, SOMANDEPALLI, NEAR PENUKONDA, SRI SATHYA SAI (Dist), A.P. ✆ : 8309913221, 9347986668.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU CLASSIFIEDS 5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

అనంత మెడికోలకు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: అనంతపురం వైద్య కళాశాలకు చెందిన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో బహుమతి లభించింది. ఈనెల 9 నుంచి 11 వరకు రాజమండ్రిలోని జీఎస్ఎల్ మెడికల్ కళాశాల క్రీడా మైదానంలో డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం 27వ అంతర కళాశాలల రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులు టేబుల్ టెన్నిస్‌లో ప్రథమ బహుమతి సాధించడంపై ప్రధానాచార్యులు విజయశ్రీ, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ మల్లేశ్వరి విద్యార్థులు ఆగ్నేయ, ఆరుషే, సుమిత్,దీపక్, తేజలను అభినందించారు.

ట్రోఫీ అందజేస్తున్న ప్రధానాచార్యులు విజయశ్రీ, సూపరింటెండెంట్ మల్లేశ్వరి

అంతర్ విశ్వవిద్యాలయాల ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్య ప్రతినిధులు

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిలోని గేట్స్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు అఖిలభారత అంతర్ విశ్వవిద్యాలయాల ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈసీఈ మొదటి ఏడాది విద్యార్థులు ఫయాజ్, సాయిశ్రీనివాస్ ఇటీవల కుప్పంలోని ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి ఎంపిక పోటీల్లో సత్తాచాటారు. అనంతపురం జేఎన్‌టీయూ జట్టు తరఫున వచ్చే నెలలో జరిగే పోటీల్లో తలపడతారని పీడీ జోయల్ విజయానంద్ తెలిపారు. సోమవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఇద్దరు విద్యార్థులను కాలేజీ ఎండీ రఘునాథరెడ్డి, డైరెక్టర్ శ్రీవాణి, కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, ప్రిన్సిపల్ సుధాకర్ తదితరులు అభినందించారు.

జాతీయ అథ్లెటిక్ ఛాంపియన్ పోటీలకు అర్హత

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలకు హిందూపురం వాసులు ఇద్దరు అర్హత సాధించారు. జాతీయ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ బాపట్ల ఆర్ట్స్ కళాశాల క్రీడామైదానంలో ఈనెల 13, 14న నిర్వహించిన 7వ ఏపీ మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్ పోటీలో విశ్రాంత డీఎస్పీ వి.వి.గిరధర్ అండర్ -60 విభాగంలో షాట్‌పుట్, డిస్కస్‌త్రో పోటీల్లో ప్రతిభ చూపి రెండు బంగారు పతకాలను, హ్యామర్ త్రో పోటీల్లో వెండి పతకం సాధించారు. అలాగే అండర్-55 విభాగంలో డిస్కస్‌త్రో, షార్ట్‌పుట్, జావిలిన్ త్రో పోటీల్లో మలుగూరు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎన్.రమేశ్ రాణించి రజత పతకాలు అందుకున్నారు. వీరిద్దరు 2026 జనవరి 30 నుంచి ఫిబ్రవరి 1 వరకు రాజస్థాన్ రాష్ట్రంలోని అజ్మీర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు.



ఎంపికైన విశ్రాంత డీఎస్పీ గిరిధర్, ఫిజికల్ డైరెక్టర్ రమేశ్

తెదేపా, వైకాపా నాయకుల మధ్య ఘర్షణ

కనగానపల్లి, న్యూస్‌టుడే: పొలంలోని హద్దుల విషయంలో తెదేపా, వైకాపా నాయకుల మధ్య మాటామాటా పెరిగి అది కాస్త ఘర్షణకు దారి తీసింది. ఘర్షణ చోటుచేసుకున్న ఘటన కనగానపల్లి మండలంలోని వేపకుంటలో సోమవారం చోటు చేసుకున్నట్లు ఏఎస్సై నూర్ మహమ్మద్ తెలిపారు. వేపకుంటకు చెందిన తెదేపా మాజీ సర్పంచి చెంద్రాయుడి పొలంలో గాలిమరలను ఏర్పాటు చేయడానికి సుజలాన్ సంస్థ అంగీకారం చేసుకొని పనులు మొదలు పెట్టారు. చెంద్రాయుడు పొలానికి ఆనుకొని వైకాపా నాయకుడు రమణ పొలం ఉంది. గాలిమర్లు ఏర్పాటు చేస్తున్న ప్రాంతం వరకు తనకు వస్తుందని రమణ, చెంద్రాయుడితో వాగ్వాదానికి దిగాడు. సర్వేయర్‌తో కొలతలు చేపట్టిన తర్వాతనే పనులు చేపట్టామని ఇప్పుడు ఉద్దేశంగా గొడవపెట్టుకోవడానికి ఎందుకు వస్తున్నావని చెంద్రాయుడు అనడంతో ఇద్దరి మధ్య మాట మాట పెరిగి ఒకరినొకరు కొట్టుకున్నట్లు తెలిపారు. ఇరువర్గాలు పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఏఎస్సై తెలిపారు.

జేఎన్‌టీయూ ఆచార్యులకు పదోన్నతులు

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూలో పలువురు ఆచార్యులకు పదోన్నతులు కల్పించారు. 28 ఆచార్యులకు సీనియర్ ఆచార్యులుగా, ఆరుగురు సహ ఆచార్యులకు ఆచార్యులుగా, 11 సహాయాచార్యులకు సహ ఆచార్యులుగా పదోన్నతులు పొందారు. ఇటీవల సీఏఎస్ ఇంటర్వ్యూలు జరిగాయి. సీనియర్ ఆచార్యులుగా పదోన్నతి పొందిన వారిలో సుదర్శనరావు, భానుమూర్తి, కృష్ణయ్య, శశిధర్, వైశాలి ఘోర్పడే, విజయ్‌కుమార్, సుజాత, విశాలి, కిరణ్మయి, హేమచంద్రారెడ్డి, రంగజనార్దన్, వేణుగోపాల్ రెడ్డి, ప్రశాంతి, దేవకుమార్, దుర్గాప్రసాద్, రమణారెడ్డి, సుమలత, ఆనందరావు, ఈశ్వరరెడ్డి, చెన్నారెడ్డి, వసుంధర, సత్యనారాయణ, కేశవరెడ్డి, శంకర్‌శేఖర్‌రాజు, చంద్రశేఖర్, దేవన్న, సుబ్బారెడ్డి, పద్మసువర్ణ ఉన్నారు. అజిత, దామోదర్‌రెడ్డి, తాజ్‌మహబూబ్, అరుణమస్తాని, భారతి, శారద అసోసియేట్ ప్రొఫసర్ల నుంచి ప్రొఫసర్లుగా పదోన్నతి పొందారు. శ్రీధర్, రామశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులు, అంకారావు, ఓంప్రకాష్, శ్రీనివాసన్, రామేశ్వర్‌రెడ్డి, లలితకుమారి, మురళి, జసిక సరిత, జరీన అసిస్టెంట్ ప్రొఫసర్ల నుంచి అసోసియేట్ ప్రొఫసర్లుగా పదోన్నతి పొందారు.

అన్యోన్య దాంపత్యం.. ఒకే రోజు ముగిసిన జీవితం


తిప్పన్న

తిప్పమ్మ

వారు ఒక్కటయ్యారు.. 70ఏళ్లకు పైగా కష్టసుఖాలు పంచుకున్నారు.. అన్యోన్యంగా కలిసిమెలిసి ముందుకు సాగారు. ఈక్రమంలో గంటల వ్యవధిలోనే ఇద్దరి ఊపిరి ఆగింది. దంపతుల జీవితం ముగిసింది. రాయదుర్గం మండలం పల్లేపల్లి గ్రామానికి చెందిన తిప్పన్న (75), తిప్పమ్మ (70) భార్యాభర్తలు. వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవారు. కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. సోమవారం ఉదయం 8 గంటలకు భర్త తిప్పన్న మృతి చెందగా.. భార్య శోకసంద్రంలో మునిగిపోయి మధ్యాహ్నం 2 గంటలకు కన్నుమూశారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. దంపతులు ఒకే రోజు మృతిచెందటంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. **-న్యూస్‌టుడే, రాయదుర్గం గ్రామీణం**

పంటలకు గిట్టుబాటు ధర కల్పనలో వైఫల్యం

సీపీఐ, రైతు సంఘం నాయకుల ధ్వజం

ధర్నాలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, సహాయ కార్యదర్శి మల్లికార్జున, తదితరులు

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: అరటి, పత్తి, మొక్కజొన్న, దానిమ్మ, మామిడి.. ఇలా ఏ పంటకు కనీస గిట్టుబాటు ధర కల్పించలేదు. కూటమి ప్రభుత్వం మాటలకే పరిమితం అవుతోంది. రైతులను ఆదుకోవడంలో ఘోరంగా వైఫల్యం చెందారని సీపీఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సీపీఐ, ఏపీ రైతు సంఘం సంయుక్త సారథ్యంలో కలెక్టర్ కార్యాలయం ప్రధాన గేటు ముందు ధర్నా చేపట్టారు. అంతకుముందు అనంత నగరంలో ర్యాలీ చేపట్టారు. ఈ ధర్నాను ఉద్దేశించి నారాయణస్వామి, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ.. అన్నదాతలు అన్ని విధాల నష్టపోతున్నా ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం చొరవ చూపలేదని ఆరోపించారు. ఉద్యాన హబ్‌గా మారుస్తామంటూ ఉత్తుత్తి మాటలకే పరిమితం అయ్యారని విమర్శించారు. ఏ పంటకు మార్కెట్ సౌకర్యం లేదు.. కనీస మద్దతు ధర లేదని వాపోయారు. కొందరు వ్యాపారులు సిండికేట్‌గా మారి రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నా ప్రభుత్వం చోద్యం చూస్తోందన్నారు. ఈ నిరసనలో రైతు సంఘం నాయకులు రామకృష్ణ, టి.నారాయణస్వామి, ఉపాధ్యక్షుడు బండి రామకృష్ణ, దుర్గాప్రసాద్, రాము, ఆనందరాజు, రెడ్డప్ప, సూర్యనారాయణ, అక్కులప్ప, కుళ్లాయప్ప, వెంకట్రాముడు, నరసింహారెడ్డి, సుంకన్న పాల్గొన్నారు. ఆ తర్వాత డిమాండ్లతో కూడిన వినతి కలెక్టర్‌కు అందించారు.

వైకాపా ర్యాలీలో భగ్గుమన్న వర్గపోరు

కొట్టుకున్న అనుచరులు.., కాసేపు ఉద్రిక్తత

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: అనంత వైకాపాలో వర్గపోరు రచ్చకెక్కింది. కోటి సంతకాల పేరుతో వైకాపా ఆధ్వర్యంలో చేపట్టిన జిల్లా స్థాయి కార్యక్రమంలో ఆ పార్టీ నేతల్లో విబేధాలు బహిర్గతం అయ్యాయి. సోమవారం ఆ పార్టీ జిల్లా కార్యాలయం నుంచి ప్రారంభమైన ద్విచక్ర వాహన ర్యాలీ గడియారస్తంభం ఉపరితల వంతెన మీదుగా సాగింది. ఉపరితల వంతెన మీద ద్విచక్ర వాహనాల్లో ముందు మేమే వెళ్లాలి అంటూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి సోదరుడు అనంత చంద్రారెడ్డి, ఉపమేయరు కొగటం విజయభాస్కర్‌రెడ్డి మధ్య వివాదం రేగింది. ముందు నుంచి ఇరువురి మధ్య వర్గపోరు నడుస్తోంది. సోమవారం ర్యాలీ మరింత ఆజ్యం పోసినట్లు అయ్యింది. ఇరువురు నువ్వెంత? అంటే నువ్వెంత? అంటూ ఒకరినొకరు వాహనం దిగకుండానే తిట్టుకున్నారు. ఇరువురు అనుచరుల మధ్య తోపులాట, వాగ్వాదం జరిగింది. ఈ ఘర్షణలో యువకుడు ఆనంద్ తలకు దెబ్బ తగలడంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. ర్యాలీ కారణంగా ఇరుకు రోడ్లపై వాహనదారులు కదలలేని పరిస్థితి ఏర్పడింది. ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు తొలగించి పెద్దపెద్ద శబ్దాలతో హంగామా చేశారు. నడిమివంక నుంచి ఉపరితల వంతెన, గడియార స్తంభం, సప్తగిరి కూడలి, పాతూరు మార్కెట్ ఈ ప్రాంతాలన్నీ రద్దీ ప్రదేశాలు కావడంతో వాహనదారులు గంటసేపు ఇబ్బంది పడ్డారు. ర్యాలీలో వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, మంగమ్మ, జడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ, మేయర్ వసీం, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ పాల్గొన్నారు.

గాయపడిన వైకాపా కార్యకర్త ఆనంద్

ఒకరినొకరు తోసుకుంటున్న వైకాపా శ్రేణులు

యువ రైతు విషాదాంతం

దేవేంద్ర

గార్లదిన్నె, న్యూస్‌టుడే: మండలంలోని మర్తాడుకు చెందిన యువ రైతు దేవేంద్ర(24) సోమవారం విద్యుదాఘాతంతో మృతి చెందారు. ఎస్సై గౌస్‌బాషా, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. తెల్లవారుజామున 6 గంటలకు రైతు తన వ్యవసాయ తోటలో మోటారు ఆడించడానికి వెళ్లారు. దానికి విద్యుత్తు సరఫరా కాకపోవడంతో సమీపంలోని విద్యుత్తు లైన్ కట్‌పాయింట్ వద్దకు వెళ్లి పరిశీలిస్తుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మరణించారు. స్థానికులు ఈ విషయాన్ని మృతుడి తల్లిదండ్రులకు తెలిపారు. వారు పరుగున ఘటనా స్థలికి చేరుకొని విగతజీవిగా మారిన కొడుకును చూసి గుండెలు బాదుకుంటూ రోదించారు. ఎస్సై, పోలీసు సిబ్బంది మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. లైన్‌మెన్ల కొరతతో ఏవైనా మరమ్మతులు అవసరమైతే తామే చేసుకోవాల్సి వస్తోందని గ్రామ రైతులు వాపోతున్నారు. మర్తాడు పెద్ద ఫీడర్ కావడంతో ఇద్దరు లైన్‌మెన్లు కావాలని కోరుతున్నారు. దీనిపై విద్యుత్తు ఏఈ విజయ్‌కుమార్‌ను ప్రశ్నించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని చెప్పారు.

అసభ్యకర పోస్టులు పెట్టిన వ్యక్తిపై కేసు

గాండ్లపెంట, న్యూస్‌టుడే: జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై సామాజిక మాధ్యమంలో అసభ్యకర పోస్టులు పెట్టిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ గంగాధర్ తెలిపారు. మండలంలోని చామలగొందికి చెందిన హరినాయుడు పవన్‌కల్యాణ్‌ను అగౌరవ పరుస్తూ సామాజిక మాధ్యమంలో పోస్టు చేసినట్లు తెలిపారు. జనసేన కదిరి ప్రధాన కార్యదర్శి మహేష్, మండల ఉపాధ్యక్షుడు గోవింద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. కదిరి గ్రామీణ సీఐ నాగేంద్ర కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

మొండిబకాయిల వసూలుకు చర్యలు

వైకాపా నాయకులకు తాఖీదులు

ఉరవకొండ: ఉరవకొండలోని గవిమఠం స్థలంలో దుకాణాలను ఏర్పాటు చేసుకుని.. అద్దె చెల్లించని వారిపై దేవదాయశాఖ అధికారులు కఠిన చర్యలు చేపడుతున్నారు. మఠం ప్రహరీ నుంచి ప్రధాన రహదారి వైపు 30 దుకాణాలు ఉన్నాయి. వాటికి సంబంధించి రూ.15 లక్షల వరకు అద్దె బకాయిలు ఉన్నాయి. సోమవారం అధికారులు పోలీసులను వెంట పెట్టుకుని వెళ్లి వైకాపా నాయకుడు ఓబన్నకు నోటీసులు అందించారు. బకాయిదారుల్లో పలువురు వైకాపా నాయకులు ఉన్నారు. ఇన్నాళ్లూ వారు అద్దె చెల్లించకుండానే మఠం స్థలాన్ని అనుభవిస్తున్నారా? అన్న చర్చ స్థానికంగా నడుస్తోంది.

పెళ్లికి నిరాకరించారని యువకుడి ఆత్మహత్య

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం గ్రామీణం పరిధిలోని పురుషోత్తం కాలనీలో ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. పిల్లిగుండ్ల కాలనీకి చెందిన మంజునాథ్ (18) నగరానికి చెందిన అమ్మాయిని ప్రేమించాడు. పెళ్లి చేసుకోవాలనుకున్నాడు. ఈ విషయం పెద్దలకు చెప్పడంతో.. పెళ్లి వయసు రాలేదని, మూడేళ్లు ఆగితే పెళ్లి చేస్తామని చెప్పారు. యువకుడు తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో ఆదివారం నగర శివారులోని బీజేపీ కాలనీకి సమీపంలోని పురుషోత్తం కాలనీలో నివాసముంటున్న పెద్దమ్మ ఇంటికి వెళ్లాడు. రాత్రి ఇంట్లో వాళ్లు నిద్రించిన తర్వాత ఉరి బిగించుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన బంధువులు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుని తల్లి పెద్దక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

ప్రజాదర్బారులో ఫిర్యాదుల స్వీకరణ

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు పరిష్కరించుకోవడానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాదర్బారును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం అధికారులతో కలిసి ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఇప్పటి వరకు 332 అర్జీలను స్వీకరించినట్లు వెల్లడించారు. అందులో 141 ఫిర్యాదులను పరిష్కరించారని, మిగిలిన వివిధ స్థాయిల్లో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం డీఎల్‌డీవో, రాయదుర్గం నియోజకవర్గ ప్రత్యేకాధికారి నాగేశ్వరరావు, రాయదుర్గం తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో కొండన్న, సీఐ జయనాయక్, తెదేపా మండల కన్వీనర్ హనుమంతు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

పీఏబీఆర్ కాలువ మరమ్మతుల పరిశీలన

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: కూడేరు మండలం జల్లిపల్లి వద్ద పీఏబీఆర్ కుడి కాలువ మరమ్మతు పనులు వేగం పుంజుకున్నాయి. సోమవారం జిల్లా జలవనరుల ఎస్‌ఈ సుధాకర్‌రావు పరిశీలించారు. వాటి నిర్మాణాలకు సంబంధించి గుత్తేదారును, పనులను పర్యవేక్షిస్తున్న అధికార యంత్రాంగానికి తగిన సూచనలిచ్చారు. శాశ్వత మరమ్మతు పనులు నాణ్యంగా, వేగంగా పూర్తయ్యేలా ప్రత్యేక కసరత్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఈఈ శ్రీధర్, డీఈఈ విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరమ్మతు పనులను పరిశీలిస్తున్న ఎస్‌ఈ సుధాకర్‌రావు తదితరులు

కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

కళ్యాణదుర్గం: కార్మికుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని మున్సిపల్ ఛైర్‌పర్సన్ గౌతమి తెలిపారు. సోమవారం మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణభార్గవతో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏటీఎం నాగరాజు కార్మికులతో కలిసి మున్సిపల్ ఛైర్‌పర్సన్‌ను కలిశారు. సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని, తాము మెరుపు సమ్మెకు వెళ్తామని తెలిపారు. ఛైర్‌పర్సన్ స్పందిస్తూ 20రోజుల్లో కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని, రెండు నెలల్లో మున్సిపాలిటీలో కార్మికుల సంఖ్యను పెంచే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

అధికారులు, కార్మికులతో మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ గౌతమి, పక్కన కమిషనర్ వంశీకృష్ణభార్గవ

డంపింగ్‌యార్డు.. ఇకపై ఉద్యానంగా

డంపింగ్ యార్డులో చెత్తశుద్ధి చేసే యంత్రం

రాయదుర్గం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలోని డంపింగ్ యార్డుల్లో టన్నుల కొద్దీ చెత్త పేరుకుపోయింది. వచ్చే ఏడాదిలో ఖాళీ చేసి ఉద్యానవనాలుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిన నేపథ్యంలో రాయదుర్గం డంపింగ్‌యార్డులో వ్యర్థాలను వేరు చేసే ప్రక్రియ మొదలుకానుంది. యార్డులో కొన్ని దశాబ్దాలుగా చెత్త నిల్వ ఉండటంతో సమీప ప్రాంతాల ప్రజలు దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారు. వ్యర్థాలకు నిప్పు పెట్టినప్పుడు వస్తున్న పొగతో అనారోగ్యానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో చెత్త నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు వేరుచేసి తరలిస్తున్నారు. పేరుకుపోయిన చెత్తపై వర్షం కురిసినప్పుడు లెచెట్ అనే ద్రవం లాంటి పదార్థం తయారవుతుంది. ఇది రసాయనాలు, బ్యాక్టీరియాల విషపూరిత మిశ్రమం. ఈ ద్రవం నేలలో కలిసి ఉండటం వల్ల చెత్త తరలింపు పూర్తయినా భూమి పూర్వస్థితికి రావడానికి పదేళ్లు మొక్కలు పెంచాల్సి ఉంటుంది. డంపింగ్ యార్డుల్లో వాణిజ్య దుకాణాలు ఏర్పాటు చేయడం ద్వారా పురపాలిక ఆదాయం పెంచుకోవచ్చు.

పేరుకుపోయిన 60 మిలియన్ టన్నుల చెత్త

రాయదుర్గం డంపింగ్ యార్డులో మొత్తం 67039మిలియన్ టన్నుల చెత్త పేరుకుపోయింది. రూ.4కోట్ల వ్యయంతో జగ్గా ఎన్విరాన్‌మెంట్ సొల్యూషన్స్ 6919మిలియన్ టన్నుల చెత్తను శుద్ధిచేసింది. మిగిలిన దాన్ని ఇంకా శుద్ధి చేయాల్సి ఉంది. ప్రస్తుతం స్వచ్ఛాంధ్రప్రదేశ్ టెండర్లు పిలిచింది. టెండరు ఆమోదంతో త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి.

వేరు చేసిన వ్యర్థాలు ఇలా..

యార్డుల వద్ద వేర్వేరుగా ఏర్పాటు చేసే వ్యర్థాలను తరలించే టిప్పర్ బరువును లెక్కిస్తారు. యూనిట్‌కి తీసుకెళ్లిన తర్వాత వివరాలు నమోదు చేస్తారు. రాళ్లు, మట్టి, ప్లాస్టిక్ సీసాలు, బండ రాళ్లు వేరు చేస్తారు. మట్టిని పూల మొక్కలకు ఎరువుగా వినియోగించే చర్యలు తీసుకుంటారు. చెత్తశుద్ధిలో వచ్చిన రాళ్లను పట్టణంలోని గుంతల రోడ్లకు వినియోగిస్తారు. ఇనుప ముక్కలు, ప్లాస్టిక్ ఇతర పరిశ్రమలకు తరలిస్తారు.

మరో చోట ఏర్పాటు

త్వరలో ఆగిన చెత్తశుద్ధి పనులు ప్రారంభించి పనులు పూర్తి చేస్తాం. ఆ తర్వాత డంపింగ్ యార్డులో ఉద్యానవనం పెంచుతాం. మున్సిపాలిటీ ఆదాయం పెంపునకు వాణిజ్య దుకాణాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. త్వరలో 75 వీరాపురం సమీపంలో పదెకరాల స్థలంలో కొత్త డంపింగ్ యార్డును ఏర్పాటు చేస్తాం. - వి.దివాకర్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్, రాయదుర్గం.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: మండలంలోని ఉంతకల్లు గ్రామంలో పాలవెల్లువ కేంద్రం నిరుపయోగంగా ఉంది. ప్రారంభించి పాడి పశువుల పెంపకానికి ప్రోత్సాహం ఇవ్వాలి
- వన్నూరుస్వామి, ఉంతకల్లు

సమాధానం: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్తాం -వెంకటరెడ్డి, పశువైద్యాధికారి

సమస్య: మైలాపురం నుంచి ఏళంజి గ్రామానికి పీఎంజీఎస్‌వై కింద వేసిన తారు రోడ్డు ధ్వంసమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
- రాజన్న, ఏళంజి

సమాధానం: పరిశీలించి మరమ్మతులకు ప్రతిపాదనలు పంపుతాం
- సుధాకర్ నాయక్ , పీఆర్ డీఈఈ
- న్యూస్‌టుడే, బొమ్మనహాళ్

పట్టణ సమగ్రాభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాయదుర్గం మున్సిపల్ కార్యాలయం వద్ద రూ.25లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో కొనుగోలు చేసిన రెండు ట్రాక్టర్లు, ట్యాంకులను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సోమవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో మౌలిక వసతుల సదుపాయాల కల్పనకు రూ.50కోట్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కోరగా సానుకూలంగా స్పందించారన్నారు. మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణను కలిసి రూ.23కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేయగా అంగీకరించారన్నారు. అమృత్ -2 పథకం కింద రూ.78కోట్లతో పట్టణంలోని అన్ని ప్రాంతాలకీ తాగునీటిని అందిస్తామన్నారు. త్వరలో 6వేల కొత్త కుళాయి కనెక్షన్‌లు కూడా మంజూరవుతాయన్నారు. మున్సిపాల్టీని గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1గా ఇటీవల ఉన్నతీకరించామన్నారు. ఫలితంగా అదనపు నిధులు మంజూరవుతాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ శిల్ప, కమిషనర్ వి.దివాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు పద్మజ, ప్రశాంతి, శారదమ్మ, శ్రీలక్ష్మి, బండి అజయ్‌కుమార్, పట్టణ తెదేపా అధ్యక్షుడు బండి కృష్ణమూర్తి, నాయకులు పసుపులేటి నాగరాజు, బండి భారతి, సంపత్‌కుమారి, ఇనాయత్, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ట్రాక్టర్లు, ట్యాంకర్లు, ట్రాలీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

ముదిమి వయసులోనూ.. కన్నీటి సుడులు..

ఈ వృద్ధుడి పేరు బి.వంద్రప్ప (75) ఉద్దేహాల్ గ్రామం, బొమ్మనహాళ్ మండలం నుంచి కలెక్టరేట్‌లో అర్జీ ఇవ్వడానికి వచ్చాడు. ఈయనకు ఇద్దరు కుమారులు.. ఇద్దరూ తొమ్మిది సంవత్సరాల క్రితం చనిపోయారు. భార్య కూడా చనిపోయింది. ఇతని పేరున ఊరిలో ఐదెకరాల పదకొండు సెంట్లు భూమి ఉంది. అప్పట్లో కౌలుకు ఇచ్చాడు. కౌలుకు తీసుకున్న వ్యక్తి సమీప బంధువే.. ఆయన పేరు కూడా వంద్రప్ప. రెవెన్యూ అధికారులకు డబ్బులిచ్చి తన పేరిట ఆ భూమిని అక్రమంగా రాయించుకున్నాడని పెద్దాయన వేదన. తనకు ఒక మనవడు, మనవరాలు ఊర్లోనే ఉన్నారనీ ఆలనాపాలనా పట్టించుకోరని వాపోతున్నారు. ఇప్పటి వరకు తాను పొలం పనులు, కూలి పనులు చేసుకుంటూ బతుకును వెల్లదీసానని, వృద్ధాప్యం మీద పడేటప్పటికి ఏమీ చేతకావడం లేదని, సొంత ఇళ్లు లేదని, ఊర్లో ఎవరైనా దయతలచి అన్నం పెడితే తిని పడుకుంటున్నానని తెలిపారు. తన భూమిని తనకు ఇప్పించవలసిందిగా కలెక్టరుకు అర్జీ ఇచ్చారు. కలెక్టరుకు అర్జీ ఇచ్చే ముందు ఆ భూమి తనదే అని తెలిపే కాగితాలను చూపిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. - ఈనాడు అనంతపురం

అమరజీవి పొట్టిశ్రీరాములుకు ఘన నివాళి

ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కోసం ఆత్మార్పణ చేసుకున్న అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా పలువురు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. సోమవారం ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం, రాయదుర్గం, ఉరవకొండ నియోజకవర్గాలలోని పలు ప్రాంతాల్లో రాజకీయ నాయకులు, అధికారులు, ఆర్యవైశ్య సంఘాలు, ప్రజా సంఘాలు, ఉపాధ్యాయులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

-న్యూస్‌టుడే బృందం

ఉరవకొండ: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నివాళులు అర్పిస్తున్న ప్రిన్సిపల్ ఆదినారాయణ తదితరులు

కళ్యాణదుర్గం: అన్నదానం చేపట్టిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు

భక్తిశ్రద్ధలతో కనకదాస జయంతి

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: భక్త కనకదాస జయంతి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. సోమవారం గరుడాపురం గ్రామంలో కురుబ సోదర, సోదరీమణులు ఇళ్లల్లో పూజలు చేసుకుని, మహిళలు కలశాలను నెత్తిన పెట్టుకుని కనకదాస విగ్రహం వరకు ఊరేగింపుగా వచ్చి, అన్నదానం కార్యక్రమం చేపట్టారు. అనంతరం గ్రామంలో కనకదాస చిత్రపటాన్ని ఊరేగించారు. కార్యక్రమంలో గ్రామ కురుబ కులస్తులు పాల్గొన్నారు.

అభ్యర్థులతో మాట్లాడుతున్న డీఎస్పీ రవిబాబు

ప్రజా రక్షణ కోసం పని చేయాలి

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: కష్టపడి పోలీసు ఉద్యోగం సాధించారని, శిక్షణ అనంతరం ఆయా ప్రాంతాల్లో విధులు సక్రమంగా నిర్వహించాలని, ప్రజలకు రక్షణ ఉండాలని డీఎస్పీ రవిబాబు అన్నారు. సోమవారం కళ్యాణదుర్గం పట్టణ పోలీసు స్టేషన్ వద్ద సీఐలు హరినాథ్, నీలకంఠేశ్వరతో కలిసి ఉద్యోగాలు పొందిన వారికి డీఎస్పీ సలహాలు, సూచనలు ఇచ్చారు.

కంపచెట్లు, పూడిక తొలగింపు

రాయదుర్గం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల వసతి గృహం వద్ద మురుగు నీటి కాలవ అధ్వాన పరిస్థితిపై ఈనాడులో 15వ తేదీ 'కాలవ ఇలా ఉంటే ..మురుగు పారేదెలా ?' అనే వార్త ప్రచురితం మయ్యింది. ఈవార్తకు స్పందించిన మున్సిపల్ కమిషనర్ వి.దివాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఉదయం పారిశుద్ధ్య సిబ్బంది కాలవలో ముళ్ళ కంపలు, పిచ్చి మొక్కలు, పూడిక తొలగించారు. మురుగు కాలవను శుభ్రం చేయించటంపై విద్యార్థులు ఈనాడుకు కృతజ్ఞతలు తెలిపారు.

స్వచ్ఛత కల్పనకు ప్రభుత్వం కృషి

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛత కల్పన దిశగా చెత్తసేకరణ బండ్లు, చెత్తబుట్టలు ఆయా పంచాయతీలకు చేర్చింది. స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్రలో భాగంగా వీటిని ఆయా గ్రామాల్లో చేర్చి తడిపొడి చెత్తను సేకరించి చెత్తసేకరణ కేంద్రానికి తరలిస్తున్నారు. సోమవారం జిల్లా వ్యాప్తంగా చెత్త సేకరణ బండ్లు 254, చెత్తబుట్టలు 1,016 వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ విషయమై డివిజన్ అభివృద్ధి అధికారి నాగేశ్వరరావును వివరణ కోరగా త్వరలోనే ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేస్తామని తెలిపారు.

ఆర్టీసీ యూనియన్ నూతన కమిటీ ఏర్పాటు

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాయదుర్గం ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డిపో ఛైర్మన్‌గా బి.బాషా, అడ్వైజర్‌గా వై.శ్రీరాములు, వర్కింగ్ ప్రసిడెంట్‌గా ఎస్.ఎస్.వలి, ప్రెసిడెంట్‌గా టిఎస్‌కె.జిలానీ, కార్యదర్శిగా సి.రామలింగ, కోశాధికారిగా కె.టి.రెడ్డి ఎన్నికయ్యారు.

చెక్‌పోస్టుల ఆకస్మిక తనిఖీ

ఉరవకొండ, విడపనకల్లు: ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్‌ను ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీరామ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎక్సైజ్ నేరాలపై సమీక్ష నిర్వహించి మద్యం బాటిళ్ల విక్రయాలు పూర్తిగా ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విడపనకల్లు, డోనేకల్లు ఎక్సైజ్ చెక్‌పోస్టులను తనిఖీ చేసి రాష్ట్రంలోకి వచ్చే వాహనాలను జాగ్రత్తగా తనిఖీ చేయాలని సూచించారు. అక్రమంగా వచ్చే మద్యం రవాణాను అరికట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రవిచంద్ర, ఎస్ఐ పోతులయ్య, చెక్‌పోస్ట్ అధికారులు శ్రీరాములు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై బొగ్గు లారీ బోల్తా

విడపనకల్లు, న్యూస్‌టుడే: పెంచులపాడు వద్ద జాతీయ రహదారిపై బొగ్గు లారీ మట్టి దిమ్మెను ఢీకొని బోల్తా పడింది. ఈ ఘటన సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. నెల్లూరు పోర్టు నుంచి కర్ణాటక రాష్ట్రం హాసపేటకు బొగ్గు పౌడర్ లోడ్‌తో వెళ్తూ ఎదురుగా ఉన్న మట్టి దిమ్మెను ఢీకొని పొలాల్లో బోల్తా పడింది. దీంతో డ్రైవర్ మహబూబ్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఘటన స్థలాన్ని విడపనకల్లు పోలీసులు పరిశీలించారు.

విజిలెన్స్ అధికారుల దాడులు

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని డి.కొండాపురం గ్రామంలో సోమవారం ఏపీటీఎస్ అండ్ విజిలెన్స్ సీఐ విశ్వనాథ్ చౌదరి ఆధ్వర్యంలో విస్తృతంగా దాడులు నిర్వహించారు. గృహాలకు మీటర్లు ఉండి విద్యుత్తు చౌర్యానికి పాల్పడిన 55 మంది, ఎలాంటి సర్వీసులు లేకుండా నేరుగా విద్యుత్తును వినియోగిస్తున్న 60 మందిపై కేసులు నమోదు చేశారు. విజిలెన్సు ఈఈ రాజేష్, డిఈఈ రాధిక, ఏఈలు పీరాసాబ్, అశోక్, సిబ్బంది జయకృష్ణ పాల్గొన్నారు.

'ఉపాధి హామీ పథకంపై కేంద్ర ప్రభుత్వం కుట్ర'

రాయదుర్గం : కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే కుట్రలను వ్యవసాయ కూలీలు, రైతులు, శ్రామికులు కలిసి వ్యతిరేకించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బి.మల్లికార్జున పిలుపు నిచ్చారు. స్థానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో సోమవారం మధ్యాహ్నం ఆయన విలేకరులతో మాట్లాడారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని ఒక సాధారణ సంక్షేమ పథకంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను గ్రామీణ ప్రాంత ప్రజలు వ్యతిరేకించాలన్నారు. ఈసమావేశంలో సీపీఎం సీనియర్ నాయకులు నాగరాజు, పట్టణ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ విభజన వద్దు

శెట్టూరు : ములకలేడు గ్రామపంచాయతీని విడదీయొద్దని ఎంపీటీసీ సభ్యుడు లింగప్ప, గ్రామస్థులు సోమవారం ఎంపీడీవో, తహసీల్దారుకు వినతి పత్రాలు అందజేశారు. తహసీల్దారు ఈశ్వరమ్మ, ఎంపీడీవో జిలాన్‌బాషా మాట్లాడుతూ విషయాన్ని పై అధికారులకు పంపుతామని, వారి ఆదేశాల మేరకు నిర్ణయాలు ఉంటాయని తెలిపారు.

ప్రైవేట్ వ్యక్తులతో పనులు చేయిస్తే చర్యలు

శెట్టూరు : విద్యుత్ లైన్‌మెన్లు ప్రైవేట్ వ్యక్తులతో పనులు చేయించినా, వారికి ఏదైనా ప్రమాదాలు జరిగినా లైన్‌మెన్లదే బాధ్యతని శెట్టూరు మండల విద్యుత్తు ఏఈ బాలచంద్ర హెచ్చరించారు. సోమవారం శెట్టూరు విద్యుత్ కార్యాలయంలో సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఏఈ మాట్లాడుతూ వినియోగదారులు విద్యుత్ సమస్యలపై ఫిర్యాదు చేసిన వెంటనే లైన్‌మెన్లు స్పందించి పనులు చేయాలని, ప్రైవేట్ వ్యక్తులతో చేయించవద్దని సూచించారు.

'కౌన్సిలర్లపై అనర్హత వేటు వేయండి'

కళ్యాణదుర్గం : మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక నేపథ్యంలో వైకాపా జారీ చేసిన విప్‌ను ధిక్కరించిన పలువురు కౌన్సిలర్లపై అనర్హత వేటు వేయండని మున్సిపల్ ఎన్నికల పార్టీ విప్ నరేంద్రరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో పలువురు కౌన్సిలర్లు, వైకాపా నాయకులు కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

భూసమస్యలు పరిష్కరించాలి

కణేకల్లు, న్యూస్‌టుడే: భూసమస్యలు పరిష్కరించాలని మండలంలోని వివిధ గ్రామాల రైతులు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తహసీల్దారు బ్రహ్మయ్యకు వినతి పత్రం అందించారు. భూసర్వే, దారి, ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

మలుపుల వద్దే ముళ్లపొదలు

కళ్యాణదుర్గం పట్టణ సమీపంలోని బ్రహ్మసముద్రం వెళ్లే మార్గంలో ఇరుకైన రోడ్డు, ఆ పై ముళ్లచెట్లు కప్పేస్తున్నాయి. అక్కడే మలుపు ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రయాణికులు భయాందోళనలకు గురవుతున్నారు. ఈ విషయమై ఆయా శాఖ అధికారులను వివరణ కోరగా ఒకరి పై ఒకరు చెప్పుకుంటున్నారే తప్పా సమస్యను పరిష్కరించాలనే ఆలోచన ఏ ఒక్కరికి రాకపోవడం గమనార్హం.

-న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం

వసతిగృహానికి మహర్దశ

కణేకల్లు, న్యూస్‌టుడే: పీఎం ఏజెఏవై(అజయ్) కింద కణేకల్లు మండల కేంద్రంలో బాలికల కోసం రూ.3కోట్లతో 120 మంది బాలికలకు వసతి గృహాన్ని నిర్మించనున్నారని సాంఘిక సంక్షేమ డైరెక్టరు లక్ష్మీసుధ పేర్కొన్నారు. ఇటీవలే గుత్తేదారులు పనులు ప్రారంభించారు. శిథిలావస్థ భవనాలను కూల్చేసి నిర్మాణ పనులను కొనసాగిస్తున్నారు.

బాలికలు ప్రాధేయపడుతున్నా.. పట్టించుకోరేం!

ఉరవకొండ, న్యూస్‌టుడే: తాము బాలికలమని, ఇళ్లకు చేరుకునేలోపు రోజూ రాత్రి అవుతోందని, బస్సు నడపాలని ఆర్టీసీ అధికారుల వద్ద ప్రాధేయపడుతున్నా పట్టించుకోవడం లేదని కూడేరు మండలం జల్లిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థినులు సీఐ మహానంది వద్ద వాపోయారు. సోమవారం తమ తల్లిదండ్రులతో కలిసి ఉరవకొండ ఆర్టీసీ డిపో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఉరవకొండ మండలం చిన్న ముష్టూరు వద్ద ఉన్న ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు కూడేరు, ఉరవకొండ మండలాల నుంచి ఆయా గ్రామాల బాలికలు అక్కడికి వస్తున్నారు. ఆ గ్రామాల మీదుగా ప్రత్యేకంగా బడి బస్సు లేక పోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. అనంతపురం బస్సులు నిండటంతో వారు ఆపకుండా పోతున్నారన్నారు. బస్సులో ఎక్కువ మంది కళాశాలలకు చెందిన బాలురు ద్వారంలోనే అడ్డుగా నిల్చుని, తాము ఎక్కడానికి అవకాశం ఇవ్వక పోగా, బలవంతంగా ఎక్కిన తమను వెకిలి చేష్టలతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తమకు బస్‌పాస్‌లు ఉన్నా అంతరాష్ట్ర ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో ఛార్జీలను చెల్లించి ప్రయాణిస్తూ, రోజూ రాత్రి 7:30కి తమ ఊరికి చేరుకుంటున్నామన్నారు. సాయంత్రం బడి బస్సును నడపాలని డీఎం దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వాపోయారు. చిన్న ముష్టూరులో బస్సులు ఆపేలా చూస్తామని సీఐ సర్ది చెప్పడంతో వారు వెళ్లిపోయారు.

సీఐ మహానందికి సమస్యను తెలుపుతున్న బాలికలు

తెదేపా లీగల్ సెల్ న్యాయవాది మృతి

లోకానంద

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: తెదేపా లీగల్ సెల్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు న్యాయవాది లోకానంద ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. పలువురు నివాళి అర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన కుటుంబానికి తెదేపా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తెలిపారు. భౌతిక కాయానికి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పూర్తికాని నిర్మాణాలు... రైతు సేవలకు ఆటంకాలు

ఉరవకొండ, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు సేవలు అందించడానికి ఏర్పాటైన రైతు సేవ కేంద్రం (ఆర్ఎస్కే)లకు సొంత భవనాలు లేక పోవడంతో వాటికి ఆటంకాలు ఏర్పడుతున్నాయి. సిబ్బంది ఉన్నా సదుపాయాలు లేవు. ఉరవకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో గ్రామ సచివాలయాలకు అనుబంధంగా 72 ఆర్ఎస్కేలు ఉండగా 65 నిర్మాణాలను ఐదేళ్ల కిందటే ప్రారంభించారు. ఇప్పటికీ పది కూడా పూర్తి చేయలేదు. దీంతో సచివాలయాల్లోనూ, శిథిల భవనాల్లో నిర్వహిస్తున్నారు. రైతులకు సంబంధించిన అన్ని కార్యక్రమాలను ఆ కేంద్రాల వేదికగానే జరుగుతాయి. ఎరువులు, విత్తనాలు, మందులు లాంటివి వీటి ద్వారానే పంపిణీ జరుగుతుంది. సొంత భవనాలు లేని కారణంగా సామగ్రి నిల్వ చేసుకోవడానికి, రైతులతో సమావేశాలు నిర్వహించడానికి ఇబ్బందులు కలుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం దీనిని గుర్తించి ఆర్ఎస్కేల భవన నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలని రైతులు కోరుతున్నారు. దీనిపై పంచాయతీరాజ్ డీఈఈ రసూల్ అహమ్మద్‌ను వివరణ కోరగా.. వాటి నిర్మాణాల కొనసాగింపు అంశంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సిఉందన్నారు.

గ్రామ సచివాలయంలో కియోస్కో యంత్రం

పట్టాలు రద్దు చేయాలని డిమాండ్

కుందుర్పి, న్యూస్‌టుడే; కుందుర్పి శివారులోని కల్లం బండ స్థలంలో అక్రమంగా పొందిన పట్టాలను రద్దు చేయాలని కోరుతూ కుందుర్పి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రంగనాథ ఆధ్వర్యంలో నాయకులు, రైతులు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రం శివారులో రైతుల పంట ఉత్పత్తుల నిల్వలు, శుభ్రం చేసుకునేందుకు వీలుగా, దశాబ్దాల కిందట గ్రామ సర్వేనంబరు 257/1జే లో 50 సెంట్ల కల్లం బండ స్థలాన్ని రైతులకు కేటాయించినట్లు తెలిపారు. గత వైకాపా పాలనలో గోశప్ప అనే వైకాపా కార్యకర్తకు అప్పటి అధికారులు ఆ స్థలంలోనే ఓటీఎస్ పథకం కింద రెండు ఇంటి స్థలాలకు పట్టాలు జారీ చేశారని స్పష్టం చేశారు. వెంటనే కల్లం బండ స్థలంలో జారీ చేసిన అక్రమ పట్టాలు రద్దుచేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండ్లి చెరువు సాగు నీటి సంఘం అధ్యక్షుడు రామమూర్తి నాయుడు, నాయకులు నారాయణప్ప మల్లికార్జున, బసప్ప, మర్రిస్వామి, విజయకుమార్ రైతులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న తెదేపా నాయకుడు, తదితరులు

(c) eenadu

చట్టాలపై అతివలకు అవగాహన తప్పనిసరి

గుత్తి, న్యూస్‌టుడే: మహిళలు తమ సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని ఎస్సై సురేష్‌బాబు తెలిపారు. ఆయన సోమవారం గుత్తిలోని దళితవాడలో పాటు కేజీబీవీలో సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, యువతులపై ఎవరైనా వేధింపులకు పాల్పడితే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈవ్‌టీజింగ్ ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. అతివల రక్షణకు పకడ్బందీ చట్టాలు ఉన్నాయన్నారు. వాటి గురించి ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. వేధింపులను భరించకుండా తమకు ధైర్యంగా ఫిర్యాదు చేయాలన్నారు. గృహహింస, బాల్య వివాహాలు చేసినా, వేధింపులకు పాల్పడినా కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, పోక్సో చట్టాలపై వారికి అవగాహన కల్పించారు.

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

రైల్లో పారిశుద్ధ్య కార్మికుల నిరసన

గుంతకల్లు: గుత్తేదారు మూడు నెలలుగా జీతాలు చెల్లించడం లేదంటూ గుంతకల్లు జంక్షన్ నుంచి వెళ్లే రైళ్లను శుభ్రంచేసే కార్మికులు సోమవారం విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. దాదాపు 80మంది కార్మికులు అధికారులకు ఫిర్యాదు చేసేందుకు డీఆర్ఎం కార్యాలయానికి వెళ్లారు. అక్కడ ఏడీఆర్ఎం సుధాకర్‌ను కలిసి సమస్యలు వివరించారు. తమకు వచ్చే జీతం రూ.12,391 నుంచి కింది స్థాయి అధికారి రూ.2,500 కమీషన్ చెల్లించాల్సి వస్తోందని ఫిర్యాదు చేశారు. దిల్లీకి చెందిన గుత్తేదారు తమ జీతం నుంచి ఈఎస్ఐ, పీఎఫ్ కోసం మినహాయిస్తున్న మొత్తాన్ని ఆయా ఖాతాల్లో జమ చేయడం లేదని వాపోయారు. తమ కుటుంబాలు పస్తులుంటున్నా రైళ్లను శుభ్రం చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఏడీఆర్ఎం వెంటనే విచారణ చేయించి న్యాయం చేస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు.

పింఛను డబ్బులన్నీ తిరిగేకే సరిపోతున్నాయి!

వృద్ధుడు వెంకటన్న తీవ్ర ఆవేదన

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: 'ఏమి చేస్తే మయ్యా.. 4 నెలలుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా. 37 సెంట్ల మిగులు భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కోరాను. కొన్నేళ్లుగా మేమే సాగులో ఉన్నాం. అర్జీ తీసుకుంటారు.. ఎవరూ పట్టించుకోలేదు. ప్రతి నెలా ప్రభుత్వం ఇచ్చే పింఛన్ డబ్బులన్నీ తిరగడానికే సరిపోతున్నాయి. ఇలా.. ఎన్నాళ్లు తిరగాలో'.. అని వయోవృద్ధుడు దాసరి వెంకటన్న తీవ్ర ఆవేదనతో చెప్పారు. అధికారుల చుట్టూ తిరగలేక అప్పులు చేస్తూ పింఛన్ రాగానే వాటికి కడుతున్నా.. అంటూ తన వ్యథను వివరించారు. గుత్తి మండలం పెద్దొడ్డి గ్రామ సర్వే నంబరు 61లో 37 సెంట్లు మిగులు భూమి ఉంది. దీన్ని ఆన్‌లైన్ చేయాలని ఆ వృద్ధుడు పీజీఆర్‌ఎస్‌లో అర్జీ ఇచ్చారు. ఒకసారి ఊరికి వచ్చి సర్వేయర్, వీఆర్‌ఓ, బలంకం సంతకం చేయించారని, ఆ తర్వాత తమ సమస్య ఏమైంది చెప్పలేదని అందుకే మళ్లీ అర్జీ ఇవ్వడానికి వచ్చానంటూ ఆవేదన చెందారు. ఈ వయసులో తిరగాలంటే కష్టంగా ఉంటుందని చెప్పారు.

ఆ రెండు కాలనీలంటే చులకనా!

కనీస మౌలిక వసతులకు నోచని వైనం

ఏకలవ్యనగర్‌లో అధ్వానంగా ఉన్న మట్టిరోడ్డు

గుంతకల్లు, న్యూస్‌టుడే: పట్టణ పురపాలిక పరిధి కసాపురం రోడ్డు పక్కనే ఉన్న అంజలినగర్, ఏకలవ్య నగర్ కాలనీ వాసులు కనీస మౌలికవసతులకు నోచుకోక నానా అవస్థలు పడుతున్నారు. ఈ రెండు కాలనీల్లో రెండువేల ఇళ్లు ఉండగా, 8 వేలకుపైగా జనాభా నివసిస్తున్నారు. సీసీ రోడ్లు, మురుగు కాలువలు లేవు. మురుగు నీరు ఇళ్ల ముందు, వీధుల్లో పారుతూ భరించలేని దుర్వాసనతో పాటు దోమలకు నిలయంగా మారడంతో విషజ్వరాల బారిన పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు.

నెలకొన్న సమస్యలు ఇవే..

✦ పట్టణంలో విస్తరిస్తున్న ఈ రెండు కాలనీల్లో మట్టి రోడ్లు ఉండడంతో చిన్నపాటి వానకే బురదమయంగా మారి రాకపోకలకు ఇక్కట్లు కనిపిస్తున్నాయి. కల్వర్టులు లేకపోవడంతో వాహనచోదకులు అవస్థలు పడుతున్నారు. మట్టి రోడ్లకిరువైపులా ముళ్లపొదలు పెరిగిపోవడంతో విషపురుగులు సంచరిస్తున్నాయి. లేస్తున్న దుమ్ముతో శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారు.

✦ డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఇళ్ల లోగిళ్లు మురుగు గుంతలుగా మారుతున్నాయి. దీనివల్ల పందుల సంచారం ఎక్కువైంది. మౌలిక వసతులు లేకపోవడంతో చాలామంది సొంత స్థలాలున్నా ఇళ్లను నిర్మించుకోవడం లేదు.

✦ రెండు కాలనీల్లో ఒక్క ప్రాథమిక పాఠశాల లేదు. పిల్లలు చదువుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు.

✦ పురపాలిక అధికారులు కనీసం చిన్న నీటి పథకాలు ఏర్పాటు చేయలేదు. తాగునీటి కోసం ప్రైవేటు శుద్ధి జల కేంద్రాలను ఆశ్రయించాల్సి వస్తోంది.

అన్ని సమస్యలు పరిష్కరిస్తాం

ఆ రెండు కాలనీల్లో మౌలికవసతుల కల్పనకు అవసరమైన ప్రణాళిక రూపొందించి నిధుల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు. పట్టణంలోని అన్ని కాలనీల్లో సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మించడానికి రూ.60 కోట్ల అంచనా వ్యయంతో ప్రణాళిక రూపొందించాం. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపట్టి ప్రజలు ఇబ్బందులు తీరుస్తాం.

- హరికృష్ణ, మున్సిపల్ ఏఈ, గుంతకల్లు

అమరావతికి తరలిన సంతకాల ప్రతులు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ చేపట్టిన కోటి సంతకాల సేకరణతో కూటమి ప్రభుత్వం కళ్లు తెరవాలని వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త శైలజానాథ్ అన్నారు. వారి ఆధ్వర్యంలో జిల్లాలో సేకరించిన కోటి సంతకాల ప్రతులను అనంతపురం నుంచి బుక్కరాయసముద్రం మీదుగా అమరావతికి ప్రత్యేక వాహనాల్లో తరలించారు. ఈ సందర్భంగా వైకాపా శ్రేణులు భారీ ద్విచక్రవాహనాల ర్యాలీ నిర్వహించారు. తొలుత బుక్కరాయసముద్రంలో అంబేడ్కర్, జ్యోతిబా పులే, వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తారురోడ్డు నిర్మాణానికి డిమాండ్

తహసీల్దారు కార్యాలయం ఎదుట బైఠాయించిన ఆందోళనకారులు

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: గార్లదిన్నె నుంచి కోటంక సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం వరకు తారురోడ్డు నిర్మించాలంటూ రాయలసీమ రైతు, వ్యవసాయ, కార్మికుల సంఘం నాయకులు సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆందోళనకారులు మాట్లాడుతూ ఎన్నిసార్లు వినతిపత్రం ఇచ్చినా ఫలితం లేదని, అధికారులు స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ధర్నా విరమించమని భీష్మించుకున్నారు. స్పందించిన తహసీల్దారు ఈరమ్మ, పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసులు వారిని సముదాయించడానికి యత్నించారు. గార్లదిన్నె నుంచి కోటంక వరకు సుమారు 8.5 కిలోమీటర్ల మేర రోడ్డు వేసేందుకు ప్రభుత్వం రూ.3.86 కోట్లు నిధులు మంజూరు చేసిందన్నారు. త్వరలోనే టెండర్లు పిలిచి రోడ్డు నిర్మిస్తామని చెప్పడంతో ఆందోళనకారులు నిరసన విరమించారు. ధర్నాలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అక్బర్, మండల కార్యదర్శి రమణారెడ్డి, నాయకులు సాయిరాం, జయరామిరెడ్డి, నాగన్న, తాతయ్య, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సంక్షేమానికి ప్రాధాన్యం

గుంతకల్లు, న్యూస్‌టుడే: రైల్వే పెన్షనర్ల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని డీఆర్ఎం చంద్రశేఖర్‌గుప్త, ఏడీఆర్ఎం సుధాకర్ అన్నారు. రైల్వే ఇనిస్టిట్యూట్‌లో సోమవారం జరిగిన గుంతకల్లు డివిజన్ పెన్షన్ అదాలత్‌లో వారు పాల్గొని మాట్లాడారు. రైల్వే సంస్థ, ప్రయాణికులకు కొన్నేళ్ల పాటు పింఛనుదారులు అందించిన సేవలను మర్చిపోమని అన్నారు. ఇప్పటికే 200పైన సమస్యలు పరిష్కరించామన్నారు. అదాలత్‌లో తెలియజేస్తే వాటినీ వెంటనే తీర్చడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. పింఛనుదారులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని, ఎలాంటి ఇబ్బందులున్నా తమ దృష్టికి తేవాలన్నారు. డివిజన్ నుంచి పెద్ద సంఖ్యలో పెన్షనర్లు తరలివచ్చారు. కార్యక్రమంలో సీఎంఎస్ వేణుగోపాల్‌రెడ్డి, డీపీఓ ప్రసాద్, రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి విజయకుమార్, పెన్షనర్ల విభాగం కార్యదర్శి మస్తాన్‌వలి, రైల్వే పెన్షనర్ల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు సుంకప్ప తదితరులు పాల్గొన్నారు.

వేదికపై మాట్లాడుతున్న చంద్రశేఖర్ గుప్త

సామాజిక నీటిశుద్ధి కేంద్రం ప్రారంభం

పామిడి, న్యూస్‌టుడే: మండలంలోని రామగిరి దిగువతండా గ్రామంలో సోమవారం సామాజిక నీటిశుద్ధి కేంద్రాన్ని సర్పంచి పార్వతి ప్రారంభించారు. కమ్యూనిటీ ప్యూరిఫైడ్ హైదరాబాద్‌కు చెందిన సంస్థ సహకారంతో పాటు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో స్థలం, విద్యుత్తు, నీటి సరఫరా తదితర పనులను సకాలంలో పూర్తిచేశారు. తొలిరోజు గ్రామస్థులకు నీటి క్యాన్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. 20లీటర్ల శుద్ధి జలం క్యాన్‌ను రూ.5లతో గ్రామస్థులకు అందిస్తున్నట్లు సర్పంచి తెలిపారు. దీనిపై గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: చిన్నారుల నిండు జీవితానికి తల్లిదండ్రులు తప్పనిసరిగా రెండు పోలియో చుక్కలు వేయించాలని స్థానిక ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ తెహరున్నీసా కోరారు. ఆమె సోమవారం వైద్యశాలలో పల్స్‌పోలియోపై అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 21 ఆరోగ్య కేంద్రం పరిధిలో ఏర్పాటు చేయనున్న 38 పోలియో బూత్‌లలో 4,773 మంది చిన్నారులకు చుక్కల మందు వేస్తామన్నారు. వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. సదస్సులో వైద్య సిబ్బంది మోహన్‌రావు, సుజాత, పాతిమా, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ తెహరున్నీసా

కాలువ కబ్జాదారులు పెద్దారెడ్డి అనుచరులే

పురపాలిక ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రి, న్యూస్‌టుడే: పట్టణ పరిసరాల్లోని యల్లనూరు రోడ్డు మీదుగా వెళ్లే ఎర్రవంక కాలువను పెద్దారెడ్డి అనుచరులే కబ్జా చేశారని పురపాలిక ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి ఆరోపించారు. ఆయన సోమవారం ఎర్రవంక కాలువను పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. పెద్దారెడ్డి కొన్ని రోజుల క్రితం కాలువను తెదేపా శ్రేణులు కబ్జా చేశారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారన్నారు. దాన్ని వైకాపా అధికారంలో ఉన్నప్పుడు పెద్దారెడ్డి అనుచరులే ఆక్రమించి భవనాలు నిర్మించారని గుర్తుచేశారు. తితిదే కల్యాణ మండపం నుంచి ఐశ్వర్య విల్లాస్ వరకు ఎలాంటి రోడ్డు లేదని, పదేళ్ల క్రితం రైతులతో తానే మాట్లాడి భూమిని సేకరించి పంచాయతీరాజ్ అధికారులకు అప్పగించినట్లు చెప్పారు. అప్పట్లో ఏడు మీటర్లున్న దారిని పెద్దారెడ్డి బిల్లు చేసుకోవడానికి 15 మీటర్లకు పైగానే రోడ్డు వేశారన్నారు. కాలువ సమీప స్థలాలు ప్రైవేటు వారివేనని, తెదేపా నాయకులు ఆక్రమించారని పెద్దారెడ్డి అంటున్నారని, నిరూపిస్తే అక్కడి కట్టడాలు తొలగించేందుకు తాము సిద్ధమన్నారు. ఇందుకోసం జేసీబీ, ఇటాచీలనూ తామే ఏర్పాటు చేస్తామన్నారు. నిరూపించలేకపోతే ఎర్రవంక కాలువ కబ్జాలపై స్థానిక తహసీల్దారుకు వినతిపత్రం అందజేసి, పెద్దారెడ్డి తండ్రి కేతిరెడ్డి రామిరెడ్డి విగ్రహం వద్ద నిరసన చేపడతామని జేసీ హెచ్చరించారు. కబ్జాదారుల పేర్లు చెప్పేవరకు కౌన్సిలర్లు ప్రజలతో అక్కడే కూర్చొని ధర్నా చేస్తారన్నారు. ఆయన వెంట తెదేపా నాయకులు రవీంద్రారెడ్డి తదితరులున్నారు.

ఎర్రవంక కాలువ వద్ద పరిశీలిస్తున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి తదితరులు

యాదవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడి ఎంపిక

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: మండలంలోని మల్లేనిపల్లికి చెందిన **పాశం నాగరంగస్వామి యాదవ్** రాష్ట్ర యాదవ సంఘం ఉపాధ్యక్షుడిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను యాదవ సంఘం నాయకులు నారాయణస్వామి, పవన్, రాజా, రామకృష్ణ అభినందించారు. ఏపీ యాదవ సంఘం అధ్యక్షుడు కుర్రా శ్రీనివాస్‌యాదవ్ సమక్షంలో ఉపాధ్యక్షుడి ఎంపిక జరిగినట్లు వారు తెలిపారు.

వ్యాయామంతో ఆరోగ్యం పదిలం

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే: రోజూ వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటారని తహసీల్దారు బాలాజీరాజు అన్నారు. స్థానిక మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బందికి సోమవారం వ్యాయామంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. వైద్యం జోలికి వెళ్లకూడదంటే వ్యాయామం చేయాలన్నారు. దీనివల్ల అనేక రోగాలు దూరంగా ఉంటాయన్నారు. అనంతరం హైదరాబాదు నుంచి వచ్చిన ప్రత్యేక నిపుణులు సిబ్బంది పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఉప తహసీల్దారు శ్వేత పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

బుక్కరాయసముద్రం: అమరజీవి, సర్దార్ పటేల్ చిత్రాలకు నివాళులర్పిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులో సోమవారం అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతిని నిర్వహించారు. ఆయన విగ్రహానికి ఆవోపా అధ్యక్షుడు దారా రాము, సభ్యులు నివాళులర్పించి మాట్లాడారు. ఆంధ్రరాష్ట్రం ఏర్పాటుకు తన ప్రాణాలు త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములును ఎన్నటికీ మరువలేమన్నారు. శంకరానందగిరిస్వామి డిగ్రీ కళాశాలలో పొట్టిశ్రీరాములు, సర్దార్ పటేల్ చిత్రపటాలకు కరస్పాండెంట్ కేసీ హరికుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బుక్కరాయసముద్రం: ఉక్కుమనిషి సర్దార్, అమరజీవి పొట్టిశ్రీరాములు ఆదర్శనీయులని ఎంపీడీఓ సాల్మన్‌రాజు అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, అధికారులు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశాన్ని ఐక్యంగా ఉంచడంలో సర్దార్ చేసిన కృషి అమోఘమని కొనియాడారు. తెలుగు ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలంటూ పొట్టి శ్రీరాములు 58 రోజులు నిరాహారదీక్ష చేసి తన ప్రాణాలు అర్పించారని గుర్తుచేశారు.

గుత్తి: గుత్తిలోని పింఛనుదారులు సర్దార్ పటేల్, పొట్టిశ్రీరాములు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తాలూకా యూనిట్ కార్యాలయంలో వారిద్దరి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పింఛనుదారుల సంఘం నాయకులు కుళ్లాయిబాబు, రామమోహన్, నారాయణరెడ్డి, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుత్తిలో పెన్షనర్లు..

అక్క మహాదేవతలకు పూజలు

తాడిపత్రి పట్టణంలోని పుట్లూరు రోడ్డులో వెలసిన అక్క మహాదేవతల ఆలయ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఉదయం అమ్మవార్లకు అర్చనలు, వివిధరకాల అభిషేకాలు చేసి సుందరంగా అలంకరించారు. అనంతరం అమ్మవార్లను రథంలో ఉంచి పురవీధుల్లో నృత్యాలు, మంగళవాయిద్యాల నడుమ ఘనంగా ఊరేగించారు. 108 కళశాలతో మహిళలు రథం వెంట నడిచారు.

-న్యూస్‌టుడే, తాడిపత్రి

తప్పుడు ప్రచారంపై ఆర్ఎంపీల ఆవేదన

గుంతకల్లు, న్యూస్‌టుడే: పట్టణంలో పనిచేస్తున్న ఆర్ఎంపీ వైద్యులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని ఎమ్మెల్యే జయరామ్‌కు విజ్ఞప్తి చేశారు. వారు సోమవారం ఎమ్మెల్యేను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. తమకు గుర్తింపు సర్టిఫికెట్లు అందజేయాలని కోరారు. కొందరు వ్యక్తులు తమపై అనవసర ఆరోపణలు చేస్తూ తప్పుడు ప్రచారాలు చేయిస్తున్నారని వాపోయారు. ఫోన్లలో బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన చెందారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఆర్ఎంపీల సంఘం గౌరవాధ్యక్షుడు ప్రభాకర్, అధ్యక్షుడు ఖాదర్‌వలి ఖాన్, కార్యదర్శి హరి, కోశాధికారి నూర్ తదితరులున్నారు.

వీఆర్వో నియామకానికి వినతి

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి మండలంలోని బసినేపల్లికి వీఆర్వోను నియమించాలని తెదేపా నాయకుడు మహ్మద్‌అలీ రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. తమ గ్రామానికి ఏడాది నుంచి శాశ్వత వీఆర్వో లేకపోవడంతో గ్రామస్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన సోమవారం ఈమేరకు తహసీల్దారు పుణ్యవతికి విన్నవించారు. ఇన్‌ఛార్జి వీఆర్వో కూడా గ్రామానికి రావడం లేదన్నారు.

గుత్తేదారు బిల్లుల చెల్లింపునకు నిధులు

బుక్కరాయసముద్రం: మండల పరిధిలో ఏర్పాటైన కేంద్రీయ విశ్వవిద్యాలయానికి కొత్త రెండు వరుసల రహదారి నిర్మించిన గుత్తేదారుకు బిల్లుల చెల్లింపునకు నిధులు విడుదల చేయాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఏడాది ప్రారంభంలో తాడిపత్రి ప్రధాన రహదారి నుంచి జంతులూరు సెంట్రల్ యూనివర్సిటీ వరకు నాలుగు కిలోమీటర్ల రోడ్డును రూ.4.4 కోట్ల వ్యయంతో గుత్తేదారు పూర్తిచేశారు. బిల్లుల చెల్లింపులో జాప్యంపై ఆయన హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు డబ్బులు చెల్లించాలని ఆదేశించడంతో, పాఠశాల విద్యాశాఖ అందుబాటులో ఉన్న మొత్తాన్ని గుత్తేదారుకు చెల్లించాలని జిల్లా యంత్రాంగానికి స్పష్టం చేసింది.

విద్యా సామగ్రి అందజేత

యాడికి, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు నమూనా ప్రశ్నపత్రాల పుస్తకాలను సోమవారం ప్రధానోపాధ్యాయుడు సీతారామంజనేయులు పంపిణీ చేసి మాట్లాడారు. పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలన్న సంకల్పంతో దాత టంగుటూరి కృష్ణమోహన్ రూ.40వేలు విలువచేసే ఐకాన్ సంస్థకు చెందిన పుస్తకాలను అందజేశారని చెప్పారు. బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకొని పాఠశాల, తల్లిదండ్రులకు గొప్ప పేరు తేవాలని ఆకాంక్షించారు.

రహదారి స్థలం ఆక్రమణపై ఫిర్యాదు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని కేకే అగ్రహారం గ్రామానికి చెందిన రహదారి స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించి కంచె వేశారని, వారిపై చర్యలు తీసుకోవాలంటూ గ్రామస్థులు సోమవారం కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. చెన్నంపల్లి క్రాస్ నుంచి అగ్రహారం వెళ్లే మలుపు దగ్గర సర్వే నంబరు56లో ప్లాన్ ప్రకారం ఉన్న రోడ్డును ఆక్రమించారన్నారు. ఫలితంగా హెచ్చెల్సీ ఆయకట్టు కాలువ వద్ద మలుపు తీసుకుని గట్టుపై వెళుతుండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్థులు వాపోయారు. స్పందించిన కలెక్టర్ దీనిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

మద్దతు ధరతో రైతులను ఆదుకోండి

గుంతకల్లు పట్టణం: తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన

గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లో సోమవారం సీపీఐ, రైతు సంఘాల నాయకులు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలంటూ మండల రెవెన్యూ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలతో పత్తి, మొక్కజొన్న, అరటి తదితర పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. ప్రభుత్వాలు స్పందించి ఉత్పత్తులకు మద్దతు ధర ప్రకటించి, కొనుగోలు చేసి అన్నదాతలను ఆదుకోవాలని డిమాండు చేశారు. ఈమేరకు వినతిపత్రాలను తహసీల్దారులకు అందజేశారు. **-న్యూస్‌టుడే బృందం**

యాడికి: వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

జూద శిబిరంపై దాడి

నార్పల, న్యూస్‌టుడే: మండలంలోని బొందలవాడ సమీపంలో నిర్వహిస్తున్న జూద శిబిరంపై ఎస్సై సాగర్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. ముగ్గురు జూదరులను అదుపులోకి తీసుకొని రూ.1.31లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. మరికొందరు జూదరులు పారిపోయారని, వారిని త్వరలో పట్టుకుంటామని ఆయన వెల్లడించారు.

యువకుడి వీరంగంపై కేసు నమోదు

రిమాండుకు తరలింపు

పామిడి, న్యూస్‌టుడే: పామిడి పట్టణంలోని మెయిన్ బజార్‌లో మతిస్థిమితం సరిగా లేదనే నెపంతో వీరంగం చేసిన రవి అనే యువకుడిపై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు పోలీసులు సోమవారం తెలిపారు. రవి ఆదివారం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ పోలీసుల వాహనం అద్దాలు ధ్వంసం చేయడమే కాకుండా హెడ్ కానిస్టేబుల్‌పై కత్తితో దాడికి యత్నించిన సంగతి తెలిసిందే. 2018లో అతడికి మతిస్థిమితం సరిగ్గా లేదని వైజాగ్ మానసిక ఆసుపత్రిలో రెండు నెలలు చేరాడని, పరీక్షించిన వైద్యులు ఆరోగ్యంగా ఉన్నట్లు నిర్ధారించారని పోలీసులు వెల్లడించారు. రవి మతిస్థిమితం లేదంటూ పలుచోట్ల దాడులకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పోలీసులు వివరించారు.

చదరంగంలో బాలబాలికల ప్రతిభ

గుంతకల్లు పట్టణం: బళ్లారిలో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి చదరంగం పోటీల్లో గుంతకల్లుకు చెందిన బాలబాలికలు ప్రతిభచూపి విజేతలుగా నిలిచారు. ఈ నేపథ్యంలో సోమవారం ఇక్కడి చెస్ అకాడమీలో జరిగిన కార్యక్రమంలో చిన్నారులకు ట్రోఫీలు అందజేసి అభినందనలు తెలిపారు. అండర్-9 విభాగంలో సాధ్వకరెడ్డి మూడు రౌండ్లు గెలిచి నాలుగో స్థానంలో నిలిచింది. అండర్-11 విభాగంలో పునీత్‌రెడ్డి 5.5 పాయింట్లతో విజేతగా నిలవగా, కార్తికేయన్ రెండో స్థానంతో తృప్తి చెందాడు. అండర్-13 విభాగంలో బాలాజీ 5.5 పాయింట్లతో మొదటి, నరసింహ రెండో స్థానాలు సాధించారు. అండర్-13 బాలికల విభాగంలో జ్యోత్స్నప్రియ తృతీయ స్థానంలో నిలిచింది. అండర్-15 విభాగంలో సాయిప్రణీశ్ మొదటి, సాయిసొరిశ్ మూడో స్థానం సాధించారు.

ట్రోఫీలు, ప్రశంసాపత్రాలతో చిన్నారులు

అలరించిన ఉపాధ్యాయినుల త్రోబాల్ పోటీలు

పామిడి, న్యూస్‌టుడే: క్రీడలతో శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటామని ఎంఈఓ-2 సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని టీసీ ప్రభుత్వోన్నత పాఠశాలలో సోమవారం గుంతకల్ డివిజన్ స్థాయి మహిళా ఉపాధ్యాయినుల త్రోబాల్ పోటీలు జరిగాయి. పామిడి, గుత్తి, పెద్దవడుగూరు, గుంతకల్, విడపనకల్లు, యాడికి, వజ్రకరూరు మండలాల నుంచి ఎనిమిది జట్లు పోటీపడ్డాయి. విడపనకల్లు జట్టు ప్రథమ స్థానం సాధించగా, వజ్రకరూరు జట్టు రన్నర్‌గా నిలిచింది. స్థానిక చైతన్య, కృష్ణవేణి పాఠశాలల యాజమాన్యం క్రీడాకారులకు భోజన వసతి కల్పించడంతో పాటు విజేతలకు కప్‌లు, పతకాలు అందజేసింది. పోటీలను పీడీలు నాగరాజు, రామకృష్ణ, నవీన్ తదితరులు పర్యవేక్షించారు.

కప్ అందుకుంటున్న విజేతలు

రైలుకింద పడి యువకుడి ఆత్మహత్య

అనంతపురం(రైల్వే), గార్లదిన్నె: గార్లదిన్నె సమీపంలో మర్తాడుకు చెందిన యువకుడు ప్రతాప్ (25) రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మర్తాడుకు చెందిన లక్ష్మీదేవికి ముగ్గురు కుమారులు. రెండో కుమారుడైన ప్రతాప్ కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. కొంత భూమిని కౌలుకు తీసుకొని జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో అప్పులు చేసుకున్నాడు. అప్పుల భారంతో జీవనం సాగించడం కష్టంగా మారింది. అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పిల్లలులేని అంగన్‌వాడీ బడి

మార్చాలంటూ గ్రామస్థుల వినతి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని గోవిందపల్లి గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ పాఠశాలలో పిల్లలు, గర్భిణులు లేకున్నా కొనసాగిస్తుండడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామంలో వంద కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. అంగన్‌వాడీ పాఠశాలలో ఒక టీచర్, ఆయా విధులు నిర్వహిస్తున్నారు. రిజిష్టర్‌లో ఇద్దరు పిల్లలు ఉన్నట్లు నమోదైనా ఒక్కరూ రావడం లేదు. మరోవైపు గ్రామంలో ప్రస్తుతం ఒక్క గర్భిణీ నమోదైనట్లు దాఖలాలు లేవు. ఇదే పంచాయతీలోని భాజపా కాలనీలో 30మంది చిన్నారులు, 20 మంది గర్భిణులున్నా అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయలేదు. ఐసీడీఎస్ అధికారులు స్పందించి గోవిందపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని భాజపా కాలనీకి తరలించాలని గ్రామస్థులు కోరుతున్నారు. దీనిపై న్యూస్‌టుడే ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ధనలక్ష్మిని వివరణ కోరగా స్పందించారు. ఈ విషయాన్ని తమ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి భాజపా కాలనీలో పాఠశాల ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఘనంగా ఇంధన పొదుపు వారోత్సవం

గుత్తిలో సోమవారం విద్యుత్తు ఉద్యోగులు, అధికారులు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాన్ని పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ కూడలి నుంచి గాంధీ చౌక్ వరకు ర్యాలీ సాగింది. డీఈఈ సాయిశంకర్‌తో పాటు 1104 యూనియన్ నాయకుడు ప్రసాద్, కార్మికులు, ఉద్యోగులు ప్లకార్డులు చేతబట్టుకొని ఇంధనం పొదుపు అవసరమంటూ నినాదాలు చేశారు. **-న్యూస్‌టుడే, గుత్తి**

కలెక్టరేట్ ముందు అర్చకుడి దీక్ష

బుక్కరాయసముద్రం: శింగనమల మండల కేంద్రంలోని దుర్గాంజనేయ స్వామి ఆలయ అర్చకుడు రమణ సోమవారం అనంతపురంలోని కలెక్టరేట్ ముందు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను కొంతమంది వేధిస్తున్నారని, ఆలయ అర్చక విధుల నుంచి తప్పుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని వాపోయారు. తనకు న్యాయం జరిగే వరకు దీక్ష విరమించనన్నారు. కాగా అర్చకుడు తీరు సక్రమంగా లేదంటూ కొందరు భక్తులు డిమాండు చేస్తుండడంతో కొన్ని రోజులుగా దుర్గాంజనేయ స్వామి ఆలయానికి తాళాలు వేసిన విషయం తెలిసిందే.

CHANGE OF NAME

I, **Poralla Katyayani** (Old Name) D/o **Poralla Mangala Kasi Viswanath** D/No: 1-196, Garladinne, Anantapur Changing my Name from **Poralla Katyayani** (Old Name) to **Poralla Katya** (New Name) hence forth I am being called as Poralla Katya D/o **Poralla Mangala Kasi Viswanath** for all Purposes.

(c) eenadu

అనంతపురం
● అనంతపురం ● రాప్తాడు

మరిచిపోయిన నగల బ్యాగు అందజేత

డోన్: ఆర్టీసీ బస్సులో మరిచిపోయిన నగల బ్యాగును సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించిన డోన్ డీఎస్పీ శ్రీనివాసులు సోమవారం బాధితులకు అందజేశారు. అనంతపురం జిల్లా ఆత్మకూరు గ్రామానికి చెందిన నేసే అరుణకుమారి తన తండ్రి శ్రీరాములును చూసేందుకు కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం పుల్లగుమ్మి గ్రామానికి వచ్చేందుకు ఈనెల 14న అనంతపురం నుంచి బస్సులో బయలుదేరి సాయంత్రం డోన్ కొత్త బస్టాండ్‌లో దిగారు. ఆమెతోపాటు వచ్చిన తన తాతయ్య డోన్ కొత్తబస్టాండ్‌లో పల్లెవెలుగు బస్సు ఎక్కారు. వెల్దుర్తిలో బస్సు దిగి ఓ బ్యాగు మాత్రమే తీసుకెళ్లారు. మరో బ్యాగును బస్‌లోనే మరిచిపోయారు. పుల్లగుమ్మికి వెళ్లి తన తండ్రికి విషయం చెప్పడంతో వారు సోమవారం ఉదయం డోన్ డీఎస్పీకి ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరాలతో బ్యాగ్‌ను గుర్తించి అప్పగించారు.

పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్

రాప్తాడు, న్యూస్‌టుడే: రైతులు పండించిన వరి, మొక్కజొన్న, పత్తి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, తుపాను వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ, రైతుసంఘం నాయకులు సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. మండల కార్యదర్శి రవీంద్ర, భాష, ప్రసాద్, అబ్దుల్ పాల్గొన్నారు.

ఆత్మకూరు: రైతులు పండించిన పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఐ రాప్తాడు నియోజకవర్గం సహాయక కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం సీపీఐ నాయకులు ధర్నా నిర్వహించారు. పంట సాగుకు పెట్టుబడి అయినా అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని వివరించారు. మండల కార్యదర్శి శివ, ఓబుళేసు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

అశోక్‌నగర్ : 8008573011
రాంనగర్: 8008573001
కమలానగర్: 7032975446

సమస్య: అశోక్‌నగర్ ప్రధాన రోడ్డులో చెత్త కుప్పలు తొలగించడం లేదు. - **అనిల్‌కుమార్**
సమాధానం: వెంటనే చెత్తను తొలగిస్తాం.
సమస్య: అరవింద్‌నగర్ చర్చి వద్ద కుక్కలు ఎక్కువగా ఉండటంతో ప్రార్థనలు చేసుకోవడానికి ఇబ్బందిగా ఉంది. -**స్వామిదాసు**
సమాధానం: కుక్కల తరలింపు ప్రారంభించాం.
(పై ప్రశ్నలకు నగరపాలక ఇన్‌ఛార్జి ప్రజారోగ్య అధికారి పావని సమాధానాలు ఇచ్చారు.) – న్యూస్‌టుడే, అశోక్‌నగర్

అత్యవసర కష్టాలు తీరేదెన్నడు?

అశోక్‌నగర్, న్యూస్‌టుడే: నగరంలో అత్యవసర కష్టాలు తీర్చడానికి ప్రక్రియ ముందుకు సాగడం లేదు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, నగరపాలక భాగస్వామ్యంతో నిర్మాణాలు చేపట్టాలి. ఏడునెలలు దాటుతున్నా నిర్మాణాలకు ఆపసోపాలు ఎదురవుతున్నాయి. నగర జనాభాతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు అనుగుణంగా నగరంలో అవసరం అయినన్ని మూత్రశాలలు, మరుగుదొడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారు రోడ్ల మీద, ప్రభుత్వ కార్యాలయాల గోడల వద్ద కాలకృత్యాలు తీర్చుకొనే దయనీయ పరిస్థితి ఉండేది. ఇక మహిళలు అత్యవసరం అయితే ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితి ఉంది.

● నగరంలోని పలు ప్రాంతాల్లో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టాలని టెండర్లు పిలిచారు. ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో చేపట్టాలని నిర్ణయించినా స్థలాల ఎంపిక ఇతరత్రా సాంకేతిక కారణాల వల్ల నగరపాలక ఆధ్వర్యంలో చేపట్టాలని నిర్ణయించినా పనులు ప్రారంభంలో జాప్యం అవుతుండటంతో ఇక్కట్లు తీరడం లేదు.

స్థలాలు గుర్తించినా చొరవ శూన్యం

ప్రధానంగా ప్రజలు, మహిళలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. ఇందుకు సంబంధించి నగరపాలక ఆధ్వర్యంలో ఖాళీ స్థలాలను గుర్తించారు. ఏర్పాటుకు అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయని నిర్మాణాలు చేయకుండా జాప్యం చేస్తే స్వచ్ఛ నగరంగా ఎలా మారుతుంది అన్నది అధికార యంత్రాంగం ఆలోచించడం లేదు. ప్రైవేటు స్థలంలో నిర్మాణాలు చేస్తుంటే అభ్యంతరాలు ఉండొచ్చు. నగరపాలకకు సంబంధించిన ఖాళీ స్థలాల్లో నిర్మించడానికి అధికారులు చొరవ చూపితేనే సాకారం అవుతుంది.

నిర్మించాల్సిన మరుగుదొడ్లు:	9
ప్రాంతాలు:	తొమ్మిది ప్రాంతాల్లో
మొత్తం బేసిన్లు:	56
(పురుషులు 28, మహిళలు 28)	
మూత్రశాలలు:	29
కేటాయించిన నిధులు:	రూ.93.28 లక్షలు
నగర జనాభా:	రూ. 3.46 లక్షలు
రాకపోకలు సాగించే వారు:	రూ.1.50 లక్షలు

తొమ్మిదికి ఒక్కటీ నిర్మించలే..

అనంతపురం నగరంలోని తొమ్మిది ప్రధాన ప్రాంతాల్లో నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించారు. నిధులు మంజూరు అయి ఏడునెలలు అవుతున్నా ఇప్పటి దాకా ఒక్కటీ నిర్మాణం చేపట్టలేదు. గడియార స్తంభం దాటిన అనంతరం ఉపరితల వంతెన కింద ఖాళీ ప్రదేశం ఉండటంతో మూడు రోజుల క్రితం పునాది తవ్వారు. మిగిలిన 8ప్రాంతాల్లో పనులు ప్రారంభించిన దాఖలాలు లేవు.

కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న మరూరు గ్రామస్థులు

అంగన్‌వాడీ కార్యకర్తపై ఫిర్యాదు

రాప్తాడు, న్యూస్‌టుడే: మండలంలోని మరూరు వైకాపాకు చెందిన మరూరు చెన్నరెడ్డి తల్లి ఎంపీటీసీ వెంకటలక్ష్మి, భార్య అంగన్‌వాడీ కార్యకర్త మమతపై చర్యలు తీసుకోవాలని తెదేపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరేష్ సోమవారం జిల్లా ప్రజా పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. మమత అంగన్‌వాడీ ఉద్యోగిగా పనిచేస్తూ ఉపాధి పనికి వెళ్లినట్లు బిల్లులు చేసుకున్నారని, ప్రభుత్వం నుంచి ఇల్లు మంజూరైందని, ఎంపీటీసీ, అంగన్‌వాడీ కార్యకర్త ఎన్ఆర్‌జీఎస్ నిధులు దుర్వినియోగం చేశారని, రాప్తాడు సీడీపీఓ, మరూరు సూపర్‌వైజర్‌కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని, ఎంపీటీసీ, అంగన్‌వాడీ కార్యకర్త ఇద్దరిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆనంద్‌కు వినతిపత్రం అందించారు.

పెళ్లలు తీసి ఇక్కట్లు తీర్చారు

స్పందనకు వందనం

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: నగరంలోని తిలక్‌రోడ్డులో స్తంభానికి చుట్టూ రోడ్డుకు అడ్డంగా ఉంచిన పెళ్లలు తీసి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ఇక్కట్లు తీర్చారు. సోమవారం 'స్తంభం చుట్టూ పెళ్లలు' శీర్షికన ఈనాడులో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించి సోమవారం ఉదయాన్నే పెళ్లలు తొలగించారు.

అంగన్‌వాడీ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్తా

రాప్తాడు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖవారి ఆధ్వర్యంలో రాప్తాడు ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీలు, తెదేపా నాయకులు పాల్గొన్నారు. రాప్తాడు, ఆత్మకూరు, అనంతపురం గ్రామీణ పరిధిలోని 179 మంది అంగన్‌వాడీలు, 8 మంది సూపర్‌వైజర్లకు సెల్‌ఫోన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో 15 మంది గర్భిణులకు శ్రీమంతాలు నిర్వహించారు. బాల్యవివాహాల నిర్మూలన వంటి అంశాలపై జాతీయ ప్రచార కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించారు. 16 మంది మినీ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్‌వాడీ కార్యకర్తలుగా ఉన్నతీకరిస్తూ ప్రొవిజనల్ పత్రాలు అందించారు. గత వైకాపా ప్రభుత్వంలో న్యాయమైన డిమాండ్లకోసం అంగన్‌వాడీలు ధర్నా చేస్తే వారిపై ఉక్కుపాదం మోపారని పేర్కొన్నారు. కనీసం వారు టెంట్లు వేసుకునేందుకు అవకాశం లేకుండా తాగునీరు లేకుండా చేశారన్నారు. ఆ సమయంలో అంగన్‌వాడీలు భిక్షాటన చేసిన విషయాన్ని కూడా మర్చిపోలేదన్నారు.

అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లకు సెల్‌ఫోన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

పాతూరు ఆలయానికి వెండి రథం వితరణ

అనంత సాంస్కృతికం: నగరంలోని పాతూరు శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయానికి వెండిరథం సమకూర్చేందుకు సహకరించిన దాతలను ప్రధాన సంఘం ఘనంగా సన్మానించింది. సోమవారం ఆలయంలో జరిగిన సమావేశానికి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు చల్లా కృష్ణరంగయ్య, ఏపీ రత్నం అధ్యక్షత వహించారు. గౌరవాధ్యక్షుడు పెన్నా నాగరత్నం, ధర్మకర్త గడ్డల నాగరాజు, మహిళామండలి అధ్యక్షురాలు చల్లా స్వర్ణలత మాట్లాడుతూ.. ఆలయానికి వెండిరథం అవసరముందని ప్రకటించిన వెంటనే స్పందించిన దాతలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. 86 కేజీల వెండి రథం ఆలయానికి సమకూర్చిన దాతలను సన్మానించడం తమ బాధ్యతగా భావించామన్నారు. ఆ మేరకు 230 మంది దాతలను ఘనంగా సత్కరించి జ్ఞాపికలు బహూకరించారు.

పింఛను డబ్బులన్నీ తిరగడానికే సరిపోయె!

వృద్ధుడు వెంకటన్న తీవ్ర ఆవేదన

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: 'ఏమి చేస్తామయ్యా.. 4 నెలలుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా. 37 సెంట్ల మిగులు భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కోరుతూ. కొన్నేళ్లుగా మేమే సాగులో ఉన్నాం. అర్జీ తీసుకుంటారు. ఎవరూ పట్టించుకోలేదు. ప్రతి నెలా ప్రభుత్వం ఇచ్చే పింఛన్ డబ్బులన్నీ తిరగడానికే సరిపోతున్నాయి. ఇలా.. ఎన్నాళ్లు తిరగాలో..' అని వయోవృద్ధుడు దాసరి వెంకన్న తీవ్ర ఆవేదనతో చెప్పారు. అధికారుల చుట్టూ తిరగలేక అప్పులు చేస్తూ, పింఛన్ రాగానే వారికి కడుతున్నా.. అంటూ తన వ్యధను వివరించారు. గుత్తి మండలం పెద్దొడ్డి గ్రామ సర్వే నంబరు 61లో 37 సెంట్లు మిగులు భూమి ఉంది. దీన్ని ఆన్‌లైన్ చేయాలని ఆ వృద్ధుడు ఐదోసారి పీజీఆర్ఎస్‌లో అర్జీ ఇచ్చారు. ఒకసారి ఊరికి వచ్చి సర్వేయర్, వీఆర్ఓ బలవంతంగా సంతకం చేయించారని, ఆ తర్వాత తమ సమస్య ఏమైందో చెప్పలేదని అందుకే మళ్లీ అర్జీ ఇవ్వడానికి వచ్చానంటూ ఆవేదన చెందారు. ఈ వయసులో తిరగాలంటే కష్టంగా ఉందంటూ చెప్పారు.

నేటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు

అనంత సాంస్కృతికం: నగరంలోని విష్ణు ఆలయాల్లో ధనుర్మాస పూజలు మంగళవారం నుంచి నిత్యం ఉదయం గోదాదేవి పూజలు జరుగుతాయి. ● అశోక్‌నగర్ సత్యనారాయణ స్వామి దేవాలయంలో ధనుర్మాస ప్రారంభం నేపథ్యంలో మంగళవారం ఉదయం 6 గంటలకు ప్రముఖ శాస్త్రీయ నృత్య గురువు సంధ్యామూర్తి, నాగమ్మల ఆధ్వర్యంలో తిరుప్పావై పారాయణం జరుగుతుంది. గోదాదేవి (ఆండాల్) శ్రీరంగనాథ స్వామివారి పాశురాలు పఠనం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షుడు అంజలి పణిరాజ్ తెలిపారు.

సీఆర్ఎం టీచర్ల సమస్యలు పరిష్కరించండి

ధర్నాశిబిరంలో సీఆర్ఎం టీచర్ల నిరసన

అనంతపురం(శ్రీనివాస నగర్): ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న సీఆర్ఎం టీచర్ల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఏపీ సీఆర్ఎం ఉపాధ్యాయుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆ సంఘం నాయకులు శంకరనారాయణ, సంధ్య, రామాంజిరెడ్డి, రవీంద్ర, బ్రహ్మ, వెంకటరాముడు మాట్లాడుతూ.. ఏళ్లుగా పని చేస్తున్నా వేతనాలు ఏమాత్రం పెంచలేదన్నారు. గత 9 ఏళ్లుగా పైసా కూడా పెంపు లేదని వాపోయారు. ఎంటీఎస్ హోదాలో వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి: కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లను సత్వరమే రద్దు చేయాలని ఏపీ ప్రగతిశీల, ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతలో ర్యాలీ నిర్వహించిన తర్వాత కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. నాయకులు ఏసురత్నం, ఎర్రిస్వామి, నాగముని, శ్రీనివాసులు మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమ బోర్డును బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.

అమరజీవి త్యాగం చిరస్మరణీయం

అమరజీవికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్ ఆనంద్, జేసీ శివనారాయణ శర్మ

జిల్లా సచివాలయం, తపోవనం, ఆత్మకూరు, రాంనగర్, అర్బన్, న్యూస్‌టుడే: అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు భాషా ప్రయుక్త రాష్ట్రాల సాధనకు తన ప్రాణాన్నేత్యాగం చేసిన గొప్పవ్యక్తి అని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. ఆయన జీవితం చిరస్మరణీయమన్నారు. అమరజీవి వర్ధంతిని పురస్కరించుకుని రెవెన్యూ భవన్‌లో శ్రీపొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళి అర్పించారు. జేసీ శివనారాయణ శర్మ, ప్రత్యేక ఉప కలెక్టర్లు రామకృష్ణారెడ్డి, తిప్పేనాయక్, మల్లికార్జునుడు, ఆనంద్, రామ్మోహన్ పాల్గొన్నారు.

● జడ్పీ కార్యాలయంలో చైర్ పర్సన్ బి.గిరిజమ్మ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీఈఓ జి.శివశంకర్, ఏఓ విజయభాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు. ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ జి.కేశవనాయుడు నివాళులు అర్పించారు.

● అనంతపురం అర్బన్ తెదేపా కార్యాలయంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారాం, ఇతర నాయకులు.., గడియార స్తంభం వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి మాజీ కార్పొరేటర్ బల్లాపల్లవి, ఇతర నాయకులు కలిసి పూలదండలు వేసి నివాళులర్పించారు.

● జిల్లా పోలీసు కార్యాలయంలో ఆర్ఐ పవన్‌కుమార్, ఏవో రవి రాంనాయక్, సూపరింటెండెంట్ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యుడు సాకే త్రిలోక్‌నాథ్ నివాళి అర్పించారు.

● **ఆత్మకూరు:** ఎంపీడీవో లక్ష్మీనరసింహ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శివ కుమార్, ఏవో కిష్టయ్య, ఏపీవో వెంకట నారాయణ, శ్రీనివాసులు, ప్రభాకర్, రంగనాథ్ నివాళి అర్పించారు.

పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలదండ వేస్తున్న బల్లా పల్లవి, నాయకులు

జేఎన్‌టీయూ: పరిపాలన భవనంలో వీసీ సుదర్శన రావు, ఆచార్యుల నివాళి

ముదిమి వయసులోనూ.. కన్నీటి సుడులు

ఈ వృద్ధుడి పేరు బి.చంద్రప్ప (75) ఉద్దేహాల్ గ్రామం, బొమ్మనహాళ్ మండలం నుంచి కలెక్టరేట్‌లో అర్జీ ఇవ్వడానికి వచ్చాడు. ఈయనకు ఇద్దరు కుమారులు.. ఇద్దరూ తొమ్మిది సంవత్సరాల క్రితం చనిపోయారు. భార్య కూడా చనిపోయింది. ఇతని పేరున ఊరిలో ఐదెకరాల పదకొండు సెంట్లు భూమి ఉంది. అప్పట్లో కౌలుకు ఇచ్చాడు. కౌలుకు తీసుకున్న వ్యక్తి సమీప బంధువే.. ఆయన పేరు కూడా చంద్రప్ప. రెవెన్యూ అధికారులకు డబ్బులిచ్చి తన పేరిట ఆ భూమిని అక్రమంగా రాయించుకున్నాడని పెద్దాయన వేదన. తనకు ఒక మనవడు, మనవరాలు ఊర్లోనే ఉన్నారనీ ఆలనా పాలనా పట్టించుకోరని వాపోతున్నారు. ఇప్పటివరకు తాను పొలం పనులు, కూలి పనులు చేసుకుంటూ బతుకును వెల్లదీసానని, వృద్ధాప్యం మీద పడేటప్పటికి ఏమీ చేతకావడం లేదని, సొంత ఇళ్లు లేదని, ఊర్లో ఎవరైనా దయతలచి అన్నం పెడితే తిని పడుకుంటున్నానని తెలిపారు. తన భూమిని తనకు ఇప్పించవలసిందిగా కలెక్టరుకు అర్జీ ఇచ్చారు. కలెక్టరుకు అర్జీ ఇచ్చే ముందు ఆ భూమి తనదే అని తెలిపే కాగితాలను చూపిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. **- ఈనాడు అనంతపురం**

సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలి

అనంత నగరపాలక: నగరంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని కమిషనరు బాలస్వామి అధికారులకు సూచించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను వినతులు రూపంలో ఆయన స్వీకరించారు. నగరంలోని రాంనగర్‌లోని బహుళ అంతస్తు గదుల విషయాన్ని బాధితులు కమిషనరు దృష్టికి తీసుకొచ్చారు. గడియార స్తంభం ఉపరితల వంతెన కింద ఉన్న ఖాళీ ప్రదేశంలో తోపుడు బండ్ల వ్యాపారం చేసుకొనే వారికి కేటాయించాలని కోరారు.

రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

అనంతపురం(రైల్వే), గార్లదిన్నె, న్యూస్‌టుడే: గార్లదిన్నె సమీపంలో మర్తాడుకు చెందిన యువకుడు ప్రతాప్ (25) రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మర్తాడుకు చెందిన లక్ష్మీదేవికి ముగ్గురు కుమారులు. రెండో కుమారుడైన ప్రతాప్ కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. కొంత భూమిని కౌలుకు తీసుకొని జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో అప్పులు చేసుకున్నాడు. అప్పుల భారంతో జీవనం సాగించడం కష్టంగా మారింది. అప్పులు తీర్చలేక ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రోడ్డు ప్రమాదంలో పోలీసులకు గాయాలు

అనంత నేరవార్తలు: అనంతపురం గ్రామీణం పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్, కానిస్టేబుల్ శేఖర్ యాదవ్‌లు సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఇరువురూ ద్విచక్ర వాహనంపై కాట్నేకాలువ గ్రామానికి వెళ్తుండగా, కక్కలపల్లి సమీపంలో రోడ్డుకు అడ్డంగా పంది వచ్చింది. బ్రేక్ వేయడంతో ద్విచక్ర వాహనం జారి పడింది. వెంకటేశ్‌కు కాళ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

దుమ్ము పోగేసి.. కుప్పలు వదిలేసి..

రోడ్డు మీద దుమ్ముతో వాహనదారులు పడే ఇబ్బంది అంతా ఇంతా కాదు. ఆ దుమ్మును ఓ చోటకు ఊడ్చి కుప్పగా పోయాలంటే ఎక్కువ సమయం తీసుకుంటుంది. ఎన్టీఆర్ మార్గ్‌లో రోడ్డు మీద, విభాగినుల వద్దకు చేరుకున్న దుమ్మును పారిశుద్ధ్య కార్మికులతో కుప్పలుగా ఊడ్పించారు. నాలుగు రోజులుగా కుప్పలు ఎత్తకుండా అలాగే వదిలేశారు. వాహనాలు వెళుతుంటే మళ్లీ రోడ్డు మీదకు వస్తోంది. ఇంత పని చేసి మళ్లీ రోడ్డు, విభాగినుల వద్ద చెల్లా చెదురు అయితే ఏ ప్రయోజనం అని స్థానికులు పేర్కొంటున్నారు. **- న్యూస్‌టుడే, అశోక్‌నగర్**

రహదారి స్థలం ఆక్రమణపై ఫిర్యాదు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని కేకే అగ్రహారం గ్రామానికి చెందిన రహదారి స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించి కంచె వేశారని, వారిపై చర్యలు తీసుకోవాలంటూ గ్రామస్థులు సోమవారం కలెక్టర్ గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. చెన్నంపల్లి క్రాస్ నుంచి అగ్రహారం వెళ్లే మలుపు దగ్గర సర్వే నంబరు56లో ప్లాన్ ప్రకారం ఉన్న రోడ్డును ఆక్రమించారన్నారు. ఫలితంగా హెచ్చెల్సీ ఆయకట్టు కాలువ వద్ద మలుపు తీసుకుని గట్టుపై వెళుతుండడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్థులు వాపోయారు. స్పందించిన కలెక్టర్ దీనిపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

అవీ.. ఇవీ..

ఉద్యోగుల సంఘం ఎంపిక

అనంత నగరపాలక: ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ పొరుగు సేవలు ఉద్యోగుల సంఘం పొరుగు సేవల ఉద్యోగుల సంఘం కమిటీ ఎంపిక ఏకగ్రీవం అయింది. అధ్యక్షులుగా కేశవనాయుడు, ప్రధాన కార్యదర్శిగా రామకిషోర్, కోశాధికారిగా రాజేష్ కుమార్, ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, సహాయ కార్యదర్శిగా సిద్దయ్య ఎంపిక అయ్యారు.

కత్తిసాములో బంగారు పతకాలు

అనంతపురం విద్య: రాష్ట్రస్థాయి కత్తిసాము పోటీల్లో విద్యార్థి నవనీత్ 2 బంగారు పతకాలు సాధించినట్లు తేజ జూనియర్ కళాశాల డైరెక్టర్ తేజేశ్వరరెడ్డి తెలిపారు. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గుంటూరులో పోటీలు జరిగాయి. అండర్-19 వ్యక్తిగత విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరచినందుకు పతకాలు దక్కాయన్నారు.

వాహనాల వేలం

అనంత నేరవార్తలు: అనంతపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌లో వివిధ ఎక్సైజ్ నేరాల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలను ఈ నెల 18న వేలం వేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ సోమవారం తెలిపారు. ఓ ప్రకటన విడుదల చేశారు. ఆసక్తి గల్గిన వారు వేలంలో పాల్గొనాలని కోరారు. మిగతా వివరాల కోసం ఎక్సైజ్ స్టేషన్‌లో అధికారులను సంప్రదించాలని తెలిపారు.

అఖండ-2 అద్భుతం: సునీత

రాంనగర్: అఖండ-2 చలన చిత్రంలో నందమూరి బాలకృష్ణ నటన అద్భుతంగా ఉందని చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, తెదేపా ధర్మవరం ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. సోమవారం సాయంత్రం నగరంలోని శాంతి థియేటర్‌లో కుటుంబ సభ్యులతో కలిసి అఖండ-2 సినిమాను తిలకించారు. అంతకుముందు థియేటర్ యజమానులు వారికి శాలువా కప్పి పుష్పగుచ్ఛాలు అందించి సన్మానించారు.

20న హాస్యపోటీలు

అనంత సాంస్కృతికం: నగరంలోని కృష్ణ కళామందిరంలో ఈ నెల 20న 'ఆకాశంలో ఒక తార' సంస్థ ఆధ్వర్యంలో 'స్టాండప్ కామెడీ పోటీలు' నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షురాలు హైమావతి తెలిపారు. హాస్యనటులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. డీఆర్వో మాలోల, అబ్బా టీవీ డా.హరిప్రసాద్, తహసీల్దార్ హరికుమార్, మైదుకూరు మున్సిపల్ కమిషనర్ రంగస్వామి ముఖ్య అతిథులుగా హాజరవుతారు. శనివారం సాయంత్రం 6 గంటలకు జరిగే ఈ కార్యక్రమ వివరాలకు 80965 55990 చరవాణిలో సంప్రదించాలని సూచించారు.

కూచిపూడి నృత్యపోటీల్లో ప్రతిభ

అనంతపురం విద్య: రాష్ట్రస్థాయి కూచిపూడి నృత్యపోటీలో మినర్వా పాఠశాలకు చెందిన షణ్ముఖనందన్ ప్రతిభ కనబరచి ద్వితీయ బహుమతి సాధించాడు. ఆర్డీటీ ఇండోర్ స్టేడియంలో ఈ పోటీలు ఆదివారం జరిగాయి. సోమవారం ఆ పాఠశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. కరస్పాండెంట్ భాస్కర రెడ్డి ఆ విద్యార్థిని అభినందించారు. ఆంధ్ర డ్యాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు.

డివిజన్ స్థాయి క్రికెట్.. అనంత జట్టుదే విజయం

అనంతపురం విద్య: డివిజన్ స్థాయి ఉపాధ్యాయ క్రికెట్ పోటీల్లో అనంతపురం మండలం ఉపాధ్యాయ జట్టు విజేతగా నిలిచింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో డివిజన్ స్థాయి తుది పోటీలు యల్లనూరు, అనంతపురం మండల జట్ల మధ్య జరిగాయి. యల్లనూరు జట్టు మొదట బ్యాటింగ్‌చేసి 109 పరుగులు చేసింది. అనంత మండల జట్టు 14 ఓవర్లలో లక్ష్యం ఛేదించింది. విజేతలకు ఎంఈవో వెంకటస్వామి పతకాలు అందజేశారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

రాప్తాడు: పరిటాల రవీంద్ర ట్రస్ట్ ద్వారా మండలంలోని తొమ్మిది ప్రభుత్వ పాఠశాలల 377 మంది పదోతరగతి విద్యార్థులకు సోమవారం రాప్తాడులో ఎమ్మెల్యే పరిటాల సునీత మోడల్ పరీక్షా పేపర్లను పంపిణీ చేశారు. విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు, గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని సూచించారు. మండల తెదేపా ఇన్‌ఛార్జి ధర్మవరపు మురళి, ఎంఈవో మల్లికార్జున, ఉపాధ్యాయులు, నాయకులు పాల్గొన్నారు.

కమనీయం.. స్పర్శదర్శనం

అనంత సాంస్కృతికం: నగరంలోని రాంనగర్ రుక్మిణి సమేత పాండురంగ స్వామి ఆలయంలో సోమవారం భక్తులు మూలమూర్తుల పాద స్పర్శ చేసుకుని తన్మయం చెందారు. ఏటా మార్గశిర మాసం సఫల ఏకాదశి రోజున భక్తులను గర్భగుడిలోకి అనుమతించి పాద స్పర్శ దర్శనం చేయించడం ఆనవాయితీ.

హరిహర పుత్రుడికి పుష్పాభిషేకం

అనంత సాంస్కృతికం: నగరంలోని హెచ్ఎల్సీ కాలనీ శ్రీధర్మశాస్త్రా అయ్యప్పస్వామి ఆలయంలో జరుగుతున్న మండల పూజా మహోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారికి సామూహిక పుష్పాభిషేకం శోభాయమానంగా జరిగింది.

మౌలిక సదుపాయాల కల్పనకు డిమాండ్

ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: అనంతపురం గ్రామీణ మండలం సోములదొడ్డి పంచాయతీ పరిధి నవయుగకాలనీలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో సచివాలయం ముందు ధర్నా జరిగింది. సోమవారం జరిగిన జరిగిన ఈ ధర్నాలో సీపీఐ నగర కార్యదర్శి ఎన్.శ్రీరాములు, సహాయ కార్యదర్శి బి.రమణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి.సంతోష్, ఇతర సభ్యులు వి.కృష్ణుడు, అల్లీపీరా, నారాయణస్వామి, జయలక్ష్మి, ప్రసాద్, ఖాజా, జానకి పాల్గొన్నారు. నవయుగ కాలనీలో నివాసం ఉంటున్న ప్రజలు పదేళ్ల నుంచి అక్కడ నివసిస్తున్నా కనీస సౌకర్యాలు కల్పించడంలో పంచాయతీ అధికారులు విఫలమయ్యారని ఆందోళన వ్యక్తం చేశారు.

పోలియో నిర్మూలనకు విరాళాలు సేకరించాలి

తపోవనం (అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: పోలియో నిర్మూలనకు రోటరీ క్లబ్‌లు విరివిగా విరాళాలు సేకరించాలని రోటరీ గవర్నర్ ఎంకే రవీంద్ర పిలుపునిచ్చారు. ప్రతి క్లబ్ నుంచి రూ. లక్ష చొప్పున విరాళం అందిస్తే బిల్‌గేట్స్ ఫౌండేషన్ ద్వారా రూ.2 లక్షలు మంజూరు చేస్తారని ఆయన వివరించారు. జిల్లాలోని రోటరీ క్లబ్‌ల పనితీరును సమీక్షించడానికి అనంతపురం వచ్చారు. అనంతపురం, హిందూపురం రోటరీక్లబ్‌ల సభ్యులతో సమావేశం నిర్వహించారు. పోలియో నిర్మూలను రోటరీక్లబ్ చేసిన కృషి అనన్య సామాన్యమని తెలిపారు. క్లబ్ ద్వారా ప్రకటించిన విరాళాలతో పోలియో చుక్కల మందు కొనుగోలు చేసి దేశంలో వందశాతం నిర్మూలన జరిగిందని గుర్తుచేశారు. పాకిస్థాన్, అఫ్గనిస్థాన్ దేశాల్లో మళ్లీ పోలియో కేసులు నమోదు కావడం ఆందోళన రేకెత్తిస్తోందన్నారు. పోలియో నిర్మూలను క్లబ్ విరాళాలు అందించినట్లు తెలిపారు. పేద ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పులు తేవడానికి ప్రతి సభ్యుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. రోటరాక్ట్ క్లబ్‌లు ఏర్పాటు చేసి సేవ కార్యక్రమాలు మరింత చేరువ చేయాలన్నారు. సభ్యులు విరాళాలు ఎక్కువ మొత్తంలో అందిస్తే గ్లోబల్ ప్రాజెక్టులు రూపొందించి అనేక పథకాలు అమలు చేస్తామన్నారు. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రంలో రోటరీ క్లబ్-3160 పనిచేస్తోందని, అన్ని క్లబ్‌లు పర్యటించి సలహాలు అందించామన్నారు. రోటరీ క్లబ్ ఎన్నికైన గవర్నర్ పి.కేశవరెడ్డి, అధ్యక్షులు గల్లా హర్ష, శ్రీధర్, సీనియర్ సభ్యులు పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు
అన్నమయ్య
మంగళవారం డిసెంబరు 16, 2025

ఆత్మార్పణం.. భాషా ప్రయుక్త రాష్ట్రాలకు బీజం

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగంతో దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆవిర్భావానికి పునాదులు పడ్డాయని కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. ఆత్మార్పణ దినోత్సవాన్ని రాయచోటిలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించారు. తొలుత కలెక్టర్ నిశాంత్ కుమార్, జేసీ ఆదర్శ్ రాజేంద్రన్, జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్‌రావు తదితరులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం అమర జీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగం చేసిన రోజైన డిసెంబరు 15ను ఆత్మార్పణ దినంగా నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. అమరజీవి త్యాగాన్ని కొనియాడారు.

పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ నిశాంత్ కుమార్, జేసీ ఆదర్శ రాజేంద్రన్

చెల్లింపుల్లో పొరపాటా.. ఫిర్యాదిలా!

ముకోసం

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ప్రస్తుతం ప్రతి ఒక్కరూ యూపీఐ చెల్లింపుల పైనే ఎక్కువగా ఆధార పడుతున్నారు. కిరాణా సరకులు మొదలు ప్రతి కొనుగోలుకూ చాలా వరకు డిజిటల్ చెల్లింపులే చేస్తున్నారు. ఈ క్రమంలో ఒక్కోసారి పొరపాటున వేరొకరి ఖాతాకు నగదు బదిలీ అవుతుంటుంది. మరికొన్నిసార్లు పెండింగ్ పడి పోతుంటుంది. అలాంటి సమయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. తిరిగి రాబట్టుకునే అవకాశం ఉంది. అందుకుగాను లావాదేవీకి సంబంధించిన స్క్రీన్‌షాట్ తీసుకుని ఈ నంబర్లకు సంప్రదిస్తే సరిపోతుంది. ఎన్‌పీసీఐ వెబ్‌సైట్‌లోనూ ఫిర్యాదు చేసేందుకూ అవకాశం ఉంది.

- గూగల్‌పే: 18004190157
- ఫోన్‌పే: 080 68727374
- పేటీఎం: 01204456456
- బీహెచ్ఐఎం: 18001201740

తలరాత మార్చుకో విద్యార్థీ

చేతి రాత సాధన చేయిస్తున్న ఎంఈవో చక్రే నాయక్

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: 'మావాడు బాగా చదువుతాడు. మార్కులే రావడం లేదు. ఎందుకో తెలియడం లేదు' ఇవీ చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లల గురించి తరచూ చెప్పే మాటలు. ఇందుకు చేతిరాత కూడా ఒక కారణం అనే విషయాన్ని పలువురు గుర్తించడం లేదు. మంచి మార్కులకు అక్షరాలూ ఆయుధాలుగా పనిచేస్తాయి మరి. ● పదో తరగతిలో శత శాతం ఉత్తీర్ణత సాధనలో భాగంగా ఇప్పుడు అందరి దృష్టి విద్యార్థుల దస్తూరిపై పడింది. జిల్లా వ్యాప్తంగా 549 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి 22,506 మంది విద్యార్థులు పరీక్షలకు ఈ ఏడాది సన్నద్ధమవుతున్నారు. దిద్దుళ్లు, కొట్టివేతలు లేకుండా చక్కని దస్తూరితో సమాధానాలు రాయడంపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించడంతో పాటూ సాధన చేయిస్తున్నారు.

● ఇలా చేస్తే మేలు: ● రెండు పదాల మధ్య ఒక అక్షరం లేదా '0' పట్టేంత ఖాళీ స్థలంతో రాయాలి. రెండు వరుసల మధ్య అర అంగుళం దూరం వదలాలి. ● అంటుకున్నట్లు కాకుండా ప్రతి అక్షరం ఒకే పరిమాణంలో రాయాలి. ● పెన్నును బిగుసు కున్నట్లు కాకుండా మామూలుగా పట్టుకోవాలి. ● అక్షరాల స్పష్టతకు ప్రాముఖ్యమివ్వాలి.

ముందు చూపు లేకుండా.. మమ అనిపిస్తున్నారు

ఎస్పీడీసీఎల్ ఆర్డీఎస్ఎస్ పనుల్లో ఇష్టారాజ్యం

కడప- పీలేరు మార్గంలో కలకడ వద్ద ఆర్డీఎస్ఎస్ కింద స్తంభాల ఏర్పాటు

ఈనాడు, కడప: పునర్ వ్యవస్థీకరణ పథకం(ఆర్‌డీఎస్ఎస్) కింద విద్యుత్తు పంపిణీ సంస్థ ఎస్పీడీసీఎల్ చేపట్టిన పనులు ముందు చూపు లేకుండా ఇష్టారాజ్యంగా సాగుతున్నాయి. తద్వారా భవిష్యత్తులో ప్రజా ధనం వెచ్చించాల్సిన పరిస్థితి తలెత్తనుంది. అధికారులు పట్టించుకోకపోవడం, గుత్తేదారు మమ అనిపించాలనే ప్రయత్నం ఇందుకు కారణమనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఇప్పటికీ యాభై శాతమే పూర్తి

ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లాలో రూ. 858.68 కోట్లు, వైఎస్సార్ కడపలో 912.89 కోట్లతో ఆర్‌డీఎస్ఎస్ పనులను 2023లో చేపట్టారు. అన్నమయ్యలో 50 శాతం లోపు, కడపలో 55 శాతం పనులు పూర్తిచేశారు. వ్యవసాయ సర్వీసుల నుంచి ఫీడర్లు వేరు చేసి గ్రామాలకు 24 గంటల విద్యుత్తు సరఫరా చేపట్టాలనేది ఈ పనుల ఉద్దేశం. వాస్తవానికి ఈ ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాల్సి ఉంది. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే మరో రెండేళ్లకుగాని పూర్తయ్యేలా లేవు.

వైఎస్సార్ కడప జిల్లా ఖాజీపేట నుంచి జీవీ సత్రం మార్గంలో రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసిన విద్యుత్తు స్తంభాలు

మళ్లీ తప్పదా మార్పిడి

వైకాపా హయాంలో పనులు దక్కించుకున్న గుత్తేదారులు నాణ్యత, నిబంధనల మేరకు పనులు చేయడం లేదు. కడప- పీలేరు, రాయచోటి- మదనపల్లె, ఖాజీపేట- జీవీసత్రం తదితర కీలక ప్రాంతాలతో పాటు దాదాపు అన్ని చోట్ల తారు రోడ్డు అంచునే స్తంభాలు ఏర్పాటు చేస్తున్నారు. రహదారికి భూసేకరణ చేపట్టిన స్థలం చివరన ఏర్పాటు చేస్తే విస్తరణ సమయంలో ఆర్థిక భారం లేకుండా ఉంటుంది. కడప- రాణిపేట(తమిళనాడు) వరకు ఇప్పుడున్న రెండు వరుసల రహదారిని నాలుగు వరుసలకు విస్తరణకు అంచనాలు తయారు చేసి ప్రతిపాదించారు. త్వరలోనే ఆ పనులు చేపట్టనుండటంతో లైన్లు మార్చాల్సి ఉంటుంది. ముందు చూపులేకుండా గుత్తేదారులు ఇప్పుడు చేపడుతున్న పనులతో భవిష్యత్తులో లైన్లను మళ్లీ మార్చాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. అందుకు లైన్ల మార్పిడి కింద ఇప్పుడు వెచ్చిస్తున్న మొత్తంలో దాదాపు 50 శాతం నిధులు వ్యయం చేయాల్సి ఉంటుంది.

గాలిలో తేలినట్టుందే! రాయిని చీల్చినట్టుందే!!



బండ రాయిని చీల్చుకుని పగుళ్ల మధ్య పెరుగుతున్న ఈ చెట్టు రాయచోటి మండలం యండపల్లె - గొర్లముదివీడు దారిలో ఓ గుట్ట వద్ద కనిపిస్తుంది. చుట్టూ బండరాయే ఉన్నప్పటికీ.. ఈ చెట్టు పెరిగిన వైనం చూపరులను ఆకట్టుకుంటోంది. కింద నుంచి చూస్తే గాలిలో వేలాడుతున్నట్లు కనిపించి ఆశ్చర్యానికీ గురిచేస్తోంది. పట్టుదల ఉంటే ఎలాంటి కఠినమైన పరిస్థితుల్లోనైనా ఎదగవచ్చునేందుకు ఇదో నిదర్శనంగానూ నిలుస్తోందని చెట్టును చూసిన పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. - న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ

తొలి గడపలో దేవదేవుని కల్యాణం

ప్రత్యేక అలంకరణలో శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణం కడప మున్సిపల్ మైదానంలో సోమవారం కనులపండువగా సాగింది. ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవతో క్రతువు మొదలైంది. 9 గంటలకు వేద పండితుల మంత్రోచ్ఛరణతో కల్యాణ ఘట్టాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తిలకించారు. మైదానం మొత్తం గోవింద నామ స్మరణతో మార్మోగింది. అనంతరం గోవింద మాల భక్త బృంద సేవా సమితి ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలను అందించారు. సాయంత్రం 5 గంటలకు నగరంలో స్వామి వారి గ్రామోత్సవం(గరుడ సేవ) నిర్వహించారు. మున్సిపల్ మైదానం నుంచి ప్రారంభమై శంకరాపురం, చిన్నచౌకు, అప్సర కూడలి, ఎన్జీవో కాలనీ, వై.కూడలి, ఆర్టీసీ బస్టాండ్, కో-ఆపరేటివ్ కాలనీ, అన్నమయ్య కూడలి మీదుగా అత్యంత వైభవంగా సాగింది. వీధుల్లో స్వామి వారికి మహిళా భక్తులు హారతులు పట్టారు.

దేవేరులకు చేతులెత్తి నమస్కరిస్తున్న భక్తులు

చుక్కల మందుకు చక్కని ఏర్పాట్లు

పోలియో చుక్కలు వేస్తున్న వైద్య సిబ్బంది

కంభంవారిపల్లి, న్యూస్‌టుడే: పోలియోను పూర్తిస్థాయిలో నిర్మూలించాలనే లక్ష్యంతో ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకుంటున్నాయి. అందులో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది. పక్కాగా అమలు చేయడానికి జిల్లా స్థాయి అధికారులు సిద్ధమయ్యారు. క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది తల్లిదండ్రులకు పోలియోపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రతి చిన్నారికి చుక్కల మందు వేయాలనే లక్ష్యంతో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కూడలి ప్రాంతాల్లో ఏర్పాట్లు చేస్తున్నారు.

● లక్ష్యం 1,78,150 మంది చిన్నారులు: ● 0- 5 సంవత్సరాల్లోపు 1,78,150 మంది చిన్నారులకు చుక్కల మందు వేయాలనే లక్ష్యంతో అధికారులు ఉన్నారు. ఇందుకుగాను 1,615 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ● కార్యక్రమంలో 6,658 మంది వైద్య ఆరోగ్య సిబ్బంది విధులు నిర్వహించనున్నారు. ● ఈ నెల 21న కార్యక్రమం నిర్వహణకు సిద్ధమయ్యారు. ● ఆ రోజు శిబిరాలు ఏర్పాటు చేసి చుక్కల మందు వేస్తారు. మిగిలిన వారికి 22, 23 తేదీల్లో వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి అందిస్తారు. ఈ విషయమై డీఎంహెచ్‌వో లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ మందు చిన్నారుల్లో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తుందని, వైరస్ విస్తరించకుండా దోహదపడుతుందని తెలిపారు.

అరటి ధరహాసం

మార్కెట్‌కు తరలుతున్న అరటి

పొలాల వద్దకే వస్తున్న వ్యాపారులు

లింగాల, న్యూస్‌టుడే: అరటికి గిట్టుబాటు ధరలు లభిస్తుండడంతో పుడమి పుత్రుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. వారం రోజుల క్రితం వరకు మొదటి, రెండో గెల దిగుబడులను కొనుగోలు చేయడానికి వ్యాపారులు వెనుకంజవేశారు. ప్రస్తుతం వారే పొలాల వద్దకే వస్తున్నారు. నిన్నటి వరకు టన్ను రూ. 5 వేలతో కొనుగోలు చేయడానికి వెనుకంజ వేసిన వారు.. నేడు రూ. 16 వేలతో కొనుగోలు చేస్తున్నారు. రెండో కోత దిగుబడులను రూ. 9-10 వేలు, మూడో కోతవి రూ. 5-8 వేలతో కొంటున్నారు. త్వరలో క్రిస్మస్, వైకుంఠ ఏకాదశి, నూతన సంవత్సరం, సంక్రాంతి పండగలుండటంతో ధరలు నిలకడగా ఉంటాయని ఉద్యాన అధికారులు, వ్యాపారులు చెబుతున్నారు.

● గల్ఫ్ దేశాలకు ఎగుమతులు: జిల్లాలో గ్రాండ్‌నైన్-9 అరటి 45 వేల హెక్టార్లలో సాగులో ఉంది. పులివెందుల, సింహాద్రిపురం, వేముల, వేంపల్లెలోని అరటిని దిల్లీ వ్యాపారులు కొనుగోలు చేసి కంటెయినర్ల ద్వారా ముంబయి ఓడరేవుకు తీసుకెళ్తున్నారు. అక్కడి నుంచి ఇరాన్, ఇరాక్, దుబాయ్‌కు ఎగుమతి చేస్తున్నారు. సుదూర మార్కెట్లకు రవాణా చేసినా దెబ్బతినకపోవడం ఇక్కడి అరటి ప్రత్యేకత. గల్ఫ్ దేశాలతో పాటు దిల్లీ, శ్రీనగర్, పంజాబ్, ఖాట్మాండు, ఒడిశా, హరియాణా, చెన్నై మార్కెట్లకూ తరలిస్తున్నారు.

● విచారించి విక్రయించాలి: ఇతర రాష్ట్రాలతో పోలిస్తే నాణ్యత, రంగులో మన అరటి మెండు. అందుకే కాస్త ఆలస్యమైనా వ్యాపారులు ఇక్కడి అరటి కొనుగోలుకు ముందుకొస్తారు. ప్రస్తుతం ధరలు పెరుగుతున్నాయి. రైతులు రోజువారీ విచారించి విక్రయించుకుంటే మంచిది.
- గువ్వా రాఘవేంద్రారెడ్డి, ఉద్యాన అధికారి, పులివెందుల

మంచి రహదారులతోనే పారిశ్రామిక అభివృద్ధి

మంత్రి జనార్దన్ రెడ్డి

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రం పారిశ్రామికంగా, పర్యాటకంగా అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా రహదారులు బాగుండాలని.. ఆ దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బీసీ.జనార్దన్‌రెడ్డి అన్నారు. మదనపల్లె ర.భ. శాఖ అతిథి గృహంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2026 జనవరి నెలాఖరులోగా గుంతలు లేని రోడ్ల ఏర్పాటును లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు తెలిపారు. మూడు నెలల కిందట చేపట్టిన పనులు కొన్నిచోట్ల వర్షాలకు దెబ్బతిన్నాయని.. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు వాటికి మరమ్మతులు చేస్తున్నట్లు చెప్పారు. వైకాపా ప్రభుత్వంలో సాధారణంగా చేపట్టే రహదారుల పనులూ చేయలేదని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన పాపాలు నేటికీ కూటమి ప్రభుత్వాన్ని వెంటాడుతున్నాయన్నారు. ఆ ప్రభుత్వం చెల్లించని పెండింగ్ బిల్లులను కూటమి ప్రభుత్వం చెల్లించిందన్నారు. అన్నమయ్య జిల్లాలో రహదారులకు రూ.123 కోట్ల నిధులు కేటాయించామని, తద్వారా 2,148 కి.మీ మేర అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అభ్యర్థన మేరకు పట్టణంలోని సీటీఎం రోడ్డు నిర్మాణానికి రూ.3 కోట్లు మంజూరు డబుల్ రోడ్డుగా మార్పు చేస్తామన్నారు. మదనపల్లె నియోజకవర్గానికి సంబంధించి ఇప్పటికే రూ. 18 కోట్ల నిధులు విడుదల చేశామని చెప్పారు. మదనపల్లె నుంచి రామసముద్రానికి, నిమ్మనపల్లె, బెంగళూరు రోడ్డు పునరుద్ధరణకు రూ. 5 కోట్లు చొప్పున కేటాయించినట్లు వివరించారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా, ర.భ.శాఖ ఈఈ అరవిందాదేవి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి.. పక్కన ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

గ్రామాల్లో ప్రగతి సాధనే ప్రభుత్వాల లక్ష్యం

ములకలచెరువు, మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రగతిని సాధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో సాగుతున్నాయని కేంద్ర జల్‌శక్తి డైరెక్టర్ హరినారాయణ అన్నారు. కురబలకోట మండలంలోని తెట్టు అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం, ముదివేడు సమీపంలోని ఉపాధి హామీ పనులను ఆయన సోమవారం తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రామ్ కింద కురబలకోట, లక్కిరెడ్డిపల్లి, రైల్వేకోడూరు మండలాలను ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. గ్రామీణుల అభివృద్ధికి తీసుకోవాల్సిన సలహాలు, సూచనలు తెలిపారు. ఆయా మండలాల పరిధిలో కార్యక్రమాలను పటిష్ఠంగా అమలు చేయడంతో అవార్డు దక్కినట్లు తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీలో సౌకర్యాలను పరిశీలించారు. కార్యక్రమంలో సబ్‌కలెక్టర్ చల్లా కల్యాణి, డీఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మీనరసయ్య, డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేష్, 104 నోడల్ అధికారి డాక్టర్ శ్రీధర్, ఎంపీడీవో గంగయ్య, తహసీల్దార్ ధనంజయ, ఎంఈవో ద్వారకనాథ్ తదితరులు ఉన్నారు.

కురబలకోట పీహెచ్‌సీ వద్ద కేంద్ర జల్‌శక్తి డైరెక్టర్ హరినారాయణ, సబ్‌కలెక్టర్ కల్యాణి, వైద్యాధికారులు, సిబ్బంది

సౌర ఉషస్సు.. పవన తేజస్సు

కొండాపురం, న్యూస్‌టుడే: జిల్లా సరిహద్దు ప్రాంతమైన కొండాపురం మండలం విద్యుత్తు ఉత్పత్తికి నిలయంగా మారనుంది. ఇక్కడి నేలలు ఎండకు మండి నెర్రెలిచ్చాయి. అవే ఎండలు ఇప్పుడు ఇక్కడి నేలల్లో విద్యుత్తును ఉత్పత్తి చేయనున్నాయి. గండికోట వెనుక జలాలపై పడి మెరిసే సూర్య కిరణాలు.. రాత్రిళ్లు వెలుగులు పంచే కాంతి కిరణాలుగా మారనున్నాయి.

● కొండాపురం మండలం టి.కోడూరు రెవెన్యూ పొలాల్లో సుమారు 1,600 ఎకరాల్లో సౌర పార్కు ఏర్పాటు పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇక్కడ 300 మెగావాట్ల ఉత్పత్తి దిశగా అడుగులు పడనున్నాయి.

● గండికోట వెనుక జలాలతో మండల పరిధిలోని కె.బొమ్మేపల్లె రెవెన్యూ పొలాల్లో సుమారు 470 ఎకరాల్లో 1,800 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ప్లాంట్ పనులను అదానీ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ చేపట్టింది.

● రాగికుంట, దొబ్బుడుపల్లెలో సుమారు 250 ఎకరాల్లో 63 పవన విద్యుత్తు పాంట్లు ఇప్పటికే ఉన్నాయి. ఇవి 94.5 మెగావాట్లు ఉత్పత్తి చేస్తున్నాయి.

● ఇటీవల సాగిన క్యాబినెట్ సమావేశంలో కొండాపురం మండలం కొప్పోలు, చామలూరు, టి.కోడూరులోని 45 ఎకరాల్లో 27 మెగావాట్ల పవన విద్యుత్తు ఏర్పాటుకు ఆమోద ముద్ర పడింది.

● సౌర, పవన విద్యుత్తు ఉత్పత్తితో రానున్న రోజుల్లో కొండాపురం మండలం ఎందరో నిరుద్యోగులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించనుంది.

చౌక బియ్యం.. అక్రమార్కుల భోజ్యం

రైల్వేకోడూరు, ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలను గుర్తించి ప్రతి నెలా వారికి చౌక దుకాణాల ద్వారా బియ్యం, కందిపప్పు, చక్కెర వంటి వస్తువులను నామమాత్రపు ధరలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్నాయి. పోషకాహార లోపంతో ఎవరూ బాధపడకూడదని ఫోర్టిఫైడ్ బియ్యాన్ని ఉచితంగా సరఫరా చేస్తున్నాయి. ఈ బియ్యం ఎంతో ఆరోగ్యకరమని చెబుతున్నా.. చాలామందికి అవగాహన లేక చౌకగా అమ్మేసుకుంటున్నారు. ఇదే అదనుగా కొందరు రేషన్ డీలర్లు, కిరాణా వ్యాపారులు, అధికారులు కుమ్మక్కై లాభాలు దండుకుంటున్నారు.

తిరుపతి రోడ్డులోని ఓ కిరాణా దుకాణం ఎదుట ఇద్దరు మహిళలను కూలికి ఏర్పాటు చేసి రేషన్ బియ్యాన్ని శుభ్రం చేయిస్తున్నారు..

తక్కువకు కొని.. ఎక్కువకు అమ్మి

బియ్యం వ్యాపారం జోరుగా సాగుతోంది. ఒక చౌక దుకాణం పరిధిలో వంద మంది లబ్ధిదారులుంటే.. అందులో కేవలం 60 నుంచి 70 శాతం మంది మాత్రమే బియ్యాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. మిగతా వారు వాటిని విక్రయించి డబ్బు తీసుకుంటున్నారు. ఇలాంటి వారే అక్రమ వ్యాపారులకు ఆలవాలంగా మారుతున్నారు. మరికొందరు లబ్ధిదారుల వద్ద డీలర్లే వేలిముద్రలు తీసుకుని వారికి ఇవ్వాల్సిన బియ్యం బదులుగా నగదు ఇస్తున్నారు. ఆ తర్వాత బియ్యాన్ని ఎక్కువ ధరకు నల్లబజారులో విక్రయిస్తున్నారు.

కేసులు నమోదు చేస్తాం

రేషన్ బియ్యం అక్రమ రవాణాపై దాడులు నిర్వహిస్తున్నాం. కేసులు నమోదు చేస్తున్నాం. కానీ ఎక్కడో ఒక చోట ఈ వ్యవహారాలు సాగుతున్నాయి. మరోసారి పక్కాగా దాడులు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అక్రమాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేస్తాం.
- శ్రీనివాసులు, పౌరసరఫరాల శాఖ డీటీ, రైల్వేకోడూరు

నెలకు 384 టన్నులు పక్కదారి!

రైల్వేకోడూరు నియోజకవర్గ పరిధిలోని కోడూరు, ఓబులవారిపల్లె, చిట్వేలి, పుల్లంపేట, పెనగలూరు మండలా పరిధిలో మొత్తం 149 రేషన్ దుకాణాలున్నాయి. వాటి పరిధిలో 76,794 రేషన్ కార్డులున్నాయి. అన్ని కుటుంబాలకు కలిపి ప్రభుత్వం ప్రతి నెలా 384 టన్నుల బియ్యాన్ని మంజూరు చేస్తోంది. ఇందులో 30 నుంచి 40 శాతం పక్కదారి పడుతున్నాయి. ప్రభుత్వం పేదలకు ఉచితంగా ఇచ్చే బియ్యాన్ని వ్యాపారులు కిలో రూ. 10, 12 చొప్పున కొని ఇతర ప్రాంతాలకు రూ. 18, 20 చొప్పున విక్రయిస్తున్నారు. ఇదంతా తెలిసినా అధికారులు తెలియనట్లే వ్యవహరిస్తుండడం విమర్శలకు తావిస్తోంది.

అడవిలో ముగిసిన గణన

సిద్దవటం, న్యూస్‌టుడే: నాలుగేళ్లకోసారి చేపట్టే జంతు గణన ప్రక్రియ జిల్లాలో పూర్తయింది. లంకమల, పాలకొండలు, పెనుశిల, నలమల్ల ప్రాంతాల్లో విస్తరించి ఉన్న మొత్తం 2,98,065 హెక్టార్లల్లో అడవుల్లో ఈ ప్రక్రియ చేపట్టారు. మొదటగా మాంసాహార, తర్వాత శాకాహార జంతువులు, చివరిగా వృక్ష జాతులకు సంబంధించిన లెక్కింపు చేపట్టారు.

● అడవిలో రోజుకు 5 కి.మీ: ఫేజ్-1 కింద డిసెంబరు మూడో తేదీ నుంచి మాంసాహార జంతువుల లెక్కింపు చేపట్టారు. మూడు రోజుల పాటు ఆయా బీటుల్లోని అటవీ ప్రాంతాల్లో సంబంధిత సిబ్బంది రోజుకు అయిదు కి.మీ చొప్పున మొత్తం పదిహేను కి.మీ దూరం గాలించారు. ఆ ప్రాంతంలోని బండి జాడ, కాలిబాటల్లో వెళ్తూ ప్రత్యక్షంగా కనిపించిన చిరుతలు, ఎలుగుబంట్లు, రేసుకుక్కలు, హైనాలు, నక్కలు, మరికొన్నింటిని నమోదు చేశారు. పరోక్షంగా జంతువుల పెంట, పాదముద్రలు, చెట్లపై గాట్లు, బురదలో దొర్లిన ముద్రలు, మరికొన్ని ఆనవాళ్లు సేకరించారు. వీటిని మొబైల్‌లోని ప్రత్యేక యాప్‌లో పొందుపరిచారు. ఫేజ్-2 కింద ఈ నెల 8, 9, 10 తేదీల్లో శాకాహార జంతువులను లెక్కించారు. రోజుకు రెండు కి.మీ చొప్పున నడిచి ప్రత్యక్షంగా కనిపించిన వాటి వివరాలు నమోదు చేశారు. వీటిలో కణుజులు, పొడదుప్పి, కొండగొర్రెలు, గడ్డి జింకలు, మరికొన్ని వన్యప్రాణులున్నాయి. చివరి రోజున చెట్లు, గడ్డిజాతులు, పొదలు, ఔషధ మొక్కలు, పునరుత్పత్తి ఆవాసాలు, పాడైన వృక్ష సంపద, మరికొన్ని రకాల వృక్ష జాతులకు చెందిన వివరాలు, వాటి సాంద్రతను నమోదు చేశారు.

లంకమలలో గణన ప్రక్రియను పరిశీలిస్తున్న డీఎఫ్‌వో వినీత్ కుమార్

● శ్రీశైలం బయోల్యాబ్‌కు డేటా: ఎనిమిది రోజుల పాటు సాగిన మాంసాహార, శాఖాహార జంతువుల గణన వివరాలు, డేటాలో నిక్షిప్తమైన చిత్రాలను విశ్లేషించడానికి త్వరలోనే శ్రీశైలం బయోల్యాబ్‌కు పంపుతాం. వారు పరిశీలించిన తర్వాత కేంద్ర బృందం విశ్లేషించడానికి ఉత్తరాఖండ్‌లోని వైల్డ్‌లైఫ్ ఇనిస్టిట్యూట్‌కు పంపుతారు. అనంతరం వారు సూచించిన లోకేషన్ల ఆధారంగా ఆ ప్రాంతాల్లో పులుల గణన చేపడుతాం.
- వినీత్ కుమార్, డీఎఫ్‌వో, వైఎస్సార్ కడప

రైతేరాజు 6లో



(c) eenadu

బ్యాటు.. బంతి.. బైక్‌లు

● ఈ నెల 20న టోర్నీ ప్రారంభం

● ఈఎస్ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

ఈనాడు క్రికెట్‌కు రంగం సిద్ధం

EENADU SPORTS LEAGUE 2025

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల ఆటగాళ్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ టోర్నీ రానే వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కళాశాలల జట్లు బరిలో దిగే ఈఎస్ఎల్ క్రికెట్ కప్ 15వ సీజన్‌కు ఈ నెల 20న తెరలేవనుంది. బీసీసీఐ సీనియర్ సెలక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో ఈఎస్ఎల్ కప్‌ను ఆవిష్కరించనున్నారు. టోర్నీలో బ్యాటు, బంతితో అసాధారణ ప్రతిభ కనబరిచే క్రికెటర్లకు బైక్‌లు బహుమతులుగా దక్కనున్నాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'లుగా నిలిచే ఆటగాళ్లకు చెరో బైక్ లభించనుంది. ఈఎస్ఎల్ సీజన్-15కు ప్రకటించగానే అద్భుత స్పందన లభించింది. తెలుగు రాష్ట్రాల కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఈనాడు క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాయి. గత నెల 14న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచాయి. సోమవారం దరఖాస్తులకు తుది గడువు కాగా.. సుమారు 1000 జట్లు ఎంట్రీలు నమోదు చేసుకున్నాయి. మొదట తెలుగు రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం ప్రాంతీయ స్థాయి టోర్నీ జరుగుతుంది. ప్రాంతీయ విజేతలు అంతర్ రాష్ట్ర స్థాయి లీగ్‌లో తలపడతాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు గ్రాండ్ ఫైనల్లో పోటీపడతాయి. విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు.. ప్రతిభావంతులకు బైక్‌తో పాటు ఆకర్షణీయమైన బహుమతులు లభించనున్నాయి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY — MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.net
TV Partner: ETV Bharat, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

సమస్యలివీ.. పరిష్కారం చూపండి

కలెక్టరేట్‌కు పోటెత్తిన అర్జీదారులు

సమస్య వింటున్న కలెక్టర్ నిశాంత్ కుమార్

రాయచోటి గ్రామీణ,న్యూస్‌టుడే: పీజీఆర్ఎస్ అర్జీలను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటిలోని స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించి ఆయా శాఖల పరిధిలో పీజీఆర్ఎస్ గ్రీవెన్స్‌పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడి పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు.

ప్రజల నుంచి అందిన కొన్ని విజ్ఞప్తులు

★ తంబళ్లపల్లి మండలం కోసువారిపల్లెకు చెందిన బోడప్పగారి శాంతమ్మ కోసువారి పల్లెలో 2020వ సంవత్సరంలో రూరల్ హౌసింగ్ పథకం కింద ఇంటి నిర్మాణం చేపట్టారు. అయితే అప్పటి నుంచి ప్రభుత్వం నుంచి బిల్లులు జమకాలేదని, పరిశీలించి బిల్లులు ఇప్పించాలని కలెక్టర్‌కు విన్నవించుకున్నారు.

★ రాయచోటి పట్టణానికి చెందిన భరద్వాజ్ చిన్నప్పటి నుంచి పోలియో ప్రభావంతో సదరంలో 65 శాతం వికలాంగత్వం ఇచ్చారన్నారు. అయినప్పటికీ గత ఆరేళ్లుగా ఫించను రావడం లేదని, పరిశీలించి ఫించన్ ఇప్పించాలని కలెక్టర్‌కు విన్నవించుకున్నారు.

★ సుండుపల్లె మండలం జి. రెడ్డివారిపల్లె ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తూ.. 2024 జూన్‌లో పదవీ విరమణ పొందానన్నారు. అయితే ఇంత వరకు పదవీ విరమణ అనంతరం రావాల్సిన ఆర్థిక ఫలాలు అందలేదని, స్పందించి తనకు న్యాయం చేయాలంటూ విశ్రాంత ఉపాధ్యాయులు నారాయణరెడ్డి అర్జీ సమర్పించారు.

★ సంబేపల్లె మండలం కోట్రాళ్లకు చెందిన స్వాతి పదో తరగతి చదువుతోంది. 2025- 26 సంవత్సరానికి గాను తల్లికి వందనం డబ్బులు ఇంత వరకు జమకాలేదని, పరిశీలించి నగదు జమ అయ్యేటట్లు చూడాలని కలెక్టర్‌కు విన్నవించుకున్నారు.

ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం తగదు

రాయచోటి గ్రామీణ,న్యూస్‌టుడే: పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం చేయకుండా సత్వరం చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ధీరజ్ అన్నారు. సోమవారం రాయచోటిలోని స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. ప్రజల సమస్యలను నేరుగా విని, అర్జీలను స్వీకరించారు. సైబర్ మోసాలు, నకిలీ పత్రాలు తదితర సమస్యలపై ఎస్పీ స్వయంగా విచారణ జరిపారు. ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు తీసుకుని వెంటనే నివేదికను జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న ఎస్పీ ధీరజ్

మాట్లాడుతున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

సంతకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న వైకాపా

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో వైకాపా ఓటమి తప్పదని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం రాయచోటిలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కోటి సంతకాల పేరుతో వైకాపా ప్రజలను మోసం చేస్తోందన్నారు. బిర్యానీ పొట్లాలు, మద్యం ఇచ్చి కలెక్టరేట్లను ముట్టడించడం సరికాదన్నారు. వైకాపా తన ఉనికిని కాపాడుకునేందుకే ఇలాంటి కార్యక్రమాలు చేస్తోందని విమర్శించారు. దమ్ముంటే... అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలని సూచించారు. ప్రజలంతా గమనిస్తున్నారు.. వైకాపా పతనం ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు న్యాయం చేయండి

● ఇన్‌ఛార్జి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి తెదేపా శ్రేణుల వినతి

ఈనాడు, కడప: తెదేపా కార్యకర్తల అసంతృప్తి జ్వాలలను జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి చల్లబరిచే ప్రయత్నం చేశారు. త్వరలో పార్టీ స్థితిగతులపై సమీక్ష చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రితో పాటు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దీపక్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, నేతలు సోమవారం సమావేశమయ్యారు. పార్టీలో తమకు తగిన గుర్తింపు లేదని, కొత్తగా వైకాపా నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యం ఇస్తున్నారని, అక్రమ కేసుల నుంచి విముక్తి కల్పించడంలేదని, పార్టీ, అధికార పదవుల్లో అన్యాయం జరుగుతోందని ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ సమయంలో మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషాతో పాటు మరికొందరు అధికారులు కల్పించుకొని కొందరు కోరారు. ఈ సమయంలో దీపక్‌రెడ్డి జోక్యం చేసుకుని పొలిటికల్ గవర్నెన్స్ దిశగా పాలన సాగుతుందని, కార్యకర్తల అభీష్టం మేరకు పని చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వపరమైన సమస్యలపై ఇన్‌ఛార్జి మంత్రి, పార్టీపరమైన వాటిని దీపక్‌రెడ్డి వినతులు స్వీకరించారు. తంబళ్లపల్లె నియోజకవర్గంపై పార్టీ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం అధికారులు వైకాపాకు అనుకూలంగా పని చేస్తున్నారని వివరించారు. ఈ విషయమై పార్టీ అధిష్ఠానం త్వరలో నిర్ణయం తీసుకుంటుందని ఇన్‌ఛార్జి మంత్రి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషా, నేతలు ముస్తాక్ హుస్సేన్, శ్రీరామ్ చినబాబు, శ్రీనివాసరాజు, దొరస్వామినాయుడు పాల్గొన్నారు.

ఏఆర్టీ సేవల మెరుగునకు ప్రత్యేక చర్యలు

మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే: మదనపల్లె ప్రభుత్వాసుపత్రిలో ఏఆర్టీ సేవల మెరుగునకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఢిల్లీ నుంచి వచ్చిన నాకో సాంకేతిక నిపుణుడు శేఖర్‌రెడ్డి, కడప, అన్నమయ్య జిల్లాల ఎయిడ్స్ నివారణ క్లస్టర్ కార్యక్రమ అధికారి భాస్కర్ అన్నారు. ఈ మేరకు సోమవారం మదనపల్లె ప్రభుత్వాసుపత్రిలోని ఏఆర్టీ, టీబీ, ఎస్‌టీఐ, సుఖవ్యాధుల విభాగం, రక్తనిధి కేంద్రాలను పరిశీలించారు. ఈ విభాగాల్లో రికార్డులు, మార్గదర్శకాలు సక్రమంగా పాటిస్తున్నారా లేదా అని తనిఖీ చేశారు. అలాగే రక్తనిధి కేంద్రానికి నూతనంగా వచ్చిన పరికరాలు పరిశీలించారు. కార్యక్రమంలో ఆసుపత్రి జిల్లా సమన్వయకర్త సిబ్బంది పుట్టయ్యస్వామి, జయకుమార్, డీపీ, రంజిత, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ఇంధన పొదుపు వారోత్సవాలు

రాయచోటి గ్రామీణ,న్యూస్‌టుడే: ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంధన పొదుపు వారోత్సవాలు-2025 పోస్టర్‌ను స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 20 వరకు ఇంధన పొదుపుపై జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. విద్యుత్తు ఆదా చేయడంతో బిల్లులు తగ్గడమే గాక, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడిన వారవుతారన్నారు. కార్యక్రమంలో జేసీ ఆదర్శ్ రాజేంద్రన్, జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్‌రావు, సర్వే ఏడీ భరత్ కుమార్, ఏపీ ఎస్పీడీసీఎల్ అధికారులు పాల్గొన్నారు.

చెరువులో దూకి చిరు వ్యాపారి ఆత్మహత్య

చంద్రశేఖర్‌రెడ్డి (పాత చిత్రం)

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మదనపల్లె మండలంలో సోమవారం వెలుగు చూసింది. మండలంలోని బసినికొండకు చెందిన చంద్రశేఖర్‌రెడ్డి (45) చిరుతిళ్ల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఇతనికి భార్య రేణుక, ముగ్గురు పిల్లలున్నారు. వ్యాపారం నిమిత్తం కొంత అప్పులు చేయడంతో పాటు మద్యానికి బానిస కావడంతో కుటుంబ సభ్యులు మందలించారు. ఈ క్రమంలో రెండు రోజుల క్రితం ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు ఆయన కోసం గాలించినా ఆచూకీ లభించకపోవడంతో ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం ఉదయం నక్కలకుంట చెరువులో మృతదేహం ఉన్నట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. రూరల్ సీఐ కళా వెంకటరమణ సంఘటనా స్థలానికి చేరుకుని మృతుడు చంద్రశేఖర్‌రెడ్డిగా గుర్తించి కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

కుటుంబ సమస్యలతో వివాహిత బలవన్మరణం

పెద్దమండ్యం: కుటుంబ కలహాలతో వివాహిత మృతి చెందిన ఘటన పెద్దమండ్యం పరిధిలో చోటుచేసుకుంది. సి.గొల్లపల్లె పంచాయతీ బుసిరెడ్డిగారిపల్లెకు చెందిన సుజాత (36) ఆదివారం విషద్రావణం తాగడంతో తిరుపతికి తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందినట్లు కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేశారు.

అందుబాటులో యూరియా

రాయచోటి గ్రామీణ: రబీ 2025- 26 సీజనకు గాను అన్ని పంటలకు అవసరమైన 18,071 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి శివ నారాయణ సోమవారం తెలిపారు. అక్టోబరు 1 నుంచి డిసెంబరు 31 నాటికి జిల్లాకు 6,124 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా 6,250 మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులో ఉంచామన్నారు.

అయ్యప్పస్వామి దర్శనానికి ప్రత్యేక బస్సులు

రాజంపేట, న్యూస్‌టుడే: అయ్యప్ప భక్తుల కోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు రాజంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. సూపర్ లగ్జరీ బస్సు, అల్ట్రా డీలక్స్, ఎక్స్‌ప్రెస్, పల్లె వెలుగు బస్సులు అందుబాటులో ఉన్నాయని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ నెల 20 నుంచి వచ్చే నెల 19 వరకు ఆర్టీసీ పార్శిల్ డోర్ డెలివరీ మాసోత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు..

ఆటోను ఢీకొట్టిన లారీ.. కూలీ దుర్మరణం

గాలివీడు, న్యూస్‌టుడే: రెక్కాడితే డొక్కాడని వ్యవసాయ కూలీలు వెళ్తున్న ఆటోను లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో ఆవుల శారదమ్మ(45)అనే మహిళా కూలీ మృతి చెందగా మరో ఏడు మంది గాయపడ్డారు. ఈ విషాద ఘటన మండలం పరిధిలోని గాలివీడు- లక్కిరెడ్డిపల్లె రోడ్డులో ప్యారంపల్లె గుట్ట మలుపు వద్ద సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. గొర్లపల్లెకు చెందిన వీరు పెద్దమద్యెం మండలం కొట్టాలు గ్రామానికి వ్యవసాయ కూలీలకు ఆటోలో వెళ్లేవారు. ఈ క్రమంలో మృతిరాలితోపాటు గాలివీటి భాగ్యమ్మ, జి.మల్లేశ్వరి, జి.రాజేశ్వరి, జి.ఎర్రమ్మ, జి.నరసమ్మ, వండాడి నాగేశ్వరమ్మ మరి కొందరు ఆటోలో బయలుదేరారు. స్వగ్రామం నుంచి రెండు కి.మీ దూరంలోని ప్యారంపల్లె గుట్ట మలుపు వద్దకు రాగానే గాలివీడు నుంచి సిమెంటు ఇటుక లోడుతో వచ్చిన పది చక్రాల లారీ ఆటోను ఢీకొంది. ఈ ప్రమాదంలో శారదమ్మ అక్కడికక్కడే మృతిచెందగా మిగిలిన వారు గాయపడ్డారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నామని ఎస్సై రామకృష్ణ తెలిపారు.

ములకలచెరువులో శ్రీసత్యసాయి జిల్లా వాసి మృతి

ములకలచెరువు: అతిగా మద్యం తాగిన శ్రీసత్యసాయి జిల్లా వాసి ములకలచెరువులో మృతిచెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. అమడగూరు మండలం గుండువారిపల్లికి చెందిన నరసింహులు(40) కూలీపనులు చేసుకుంటూ జీవనం సాగించేవాడు. ఇతని ఇద్దరు కుమారులు తిరుపతిలో చదువుతుండడంతో వారిని చూసేందుకు వెళ్తున్నానని చెప్పి రెండు రోజుల కిందట ఇంటి నుంచి వచ్చాడు. ఈ నేపథ్యంలో ములకలచెరువులో పనులు చేసుకుంటూ ఉండేవాడు. మద్యం తాగి ములకలచెరువులోని కదిరి రోడ్డులో కింద పడిపోయి ఉండడాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి వివరాలపై పోలీసులు ఆరా తీయగా అమడగూరు మండలానికి చెందిన నరసింహులుగా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు. మృతుడికి అనారోగ్య సమస్యలు కూడా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

ఆదివారం కూడా వైద్యసేవలందిస్తాం

స్పందనకు వందనం

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: ఆకేపాడు, సుండుపల్లె, ఓబులవారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 24×7 వైద్య సేవలు అందించాల్సిందేనని డిప్యూటీ డీఎంహెచ్‌వో శేఖర్ ఆదేశించారు. ఆదివారాల్లో వైద్యాధికారి అత్యవసర పరిస్థితుల్లో హాజరవుతారని, మిగిలిన సిబ్బంది మాత్రం తప్పనిసరిగా విధుల్లో ఉండాలన్నారు. కొన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఆదివారం వైద్య సిబ్బంది లేకపోవడంతో సోమవారం 'ఈనాడు'లో 'ఆదివారం ఆసుపత్రికి సుస్తూ!' అనే శీర్షికతో కథనం ప్రచురితమయింది. దీనిపై స్పందించిన ఆయన ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు.

ఈఎన్‌టీ వైద్యుడిపై చర్యలకు ఆదేశం

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలో ఈఎన్‌టీ వైద్యుడిగా పనిచేస్తున్న బి.ఈశ్వర్‌సురేంద్రపై రాష్ట్ర ప్రభుత్వం శాఖా పరమైన చర్యలకు ఆదేశించింది. 2019 ఫిబ్రవరి 7 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు మదనపల్లె ఆసుపత్రిలో ఆరు నెలలపాటు విధులకు హాజరుకాకపోవడంతో విచారణ చేపట్టి ఆయనపై 'సెన్సర్' అనే జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

నూతన కార్యవర్గం ఎన్నిక

రాయచోటి గ్రామీణ,న్యూస్‌టుడే: ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం ఎన్నికల పరిశీలకులు రెడ్డెన్న తెలిపారు. సోమవారం రాయచోటిలో సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులుగా మునిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా షేక్ జక్రియా భాష, ఆర్థిక కార్యదర్శిగా రెహమాన్, గౌరవ అధ్యక్షులుగా నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులుగా షబ్బీర్, కార్యదర్శులుగా సిబక్‌తుల్లా, సయ్యద్ బాషాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గ్రామీణ మహిళలకు ఉచిత శిక్షణ

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: కడప నగర శివారులోని కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఈ నెల 26 నుంచి జ్యూట్‌బ్యాగుల (13 రోజులు) తయారీలో... జనవరి 2వ తేదీ నుంచి టైలరింగ్ (31 రోజులు), బ్యూటీపార్లర్ (35 రోజులు)లలో గ్రామీణ ప్రాంత నిరుద్యోగ మహిళలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ ఆరిఫ్ తెలిపారు. 18 నుంచి 50 ఏళ్ల లోపు వయసు గల వారు శిక్షణకు అర్హులన్నారు. వివరాలకు 94409 05478, 99856 06866 మొబైల్ నంబర్లను సంప్రదించాలన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తామన్నారు. ఈ అవకాశాన్ని కడప, అన్నమయ్య జిల్లాలకు చెందిన అర్హులైన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జాతీయ స్థాయి కర్రసాము పోటీలకు ఎంపిక

కడప క్రీడలు, న్యూస్‌టుడే : స్కూల్ గేమ్స్‌లో భాగంగా గుంటూరులోని వెనిగండ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 13, 14 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి కర్రసాము పోటీల్లో జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులు సత్తా చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఎస్‌జీఎఫ్‌ఐ సెక్రటరీలు చంద్రావతి, శ్రీకాంత్‌రెడ్డి, చంద్రమోహన్‌రాజులు తెలిపారు. మొత్తం జిల్లా నుంచి 28 మంది స్టేట్‌మీట్‌కు జిల్లా నుంచి వెళ్లారని.. అందులో పది మంది పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని చెప్పారు. ఈ క్రీడాంశంలోని పలు విభాగాల్లో అండర్-17 బాలబాలికల విభాగానికి సంబంధించి రోహిత, వెంకటదివ్య, హేమవర్షిణి, సుజన్‌కుమార్, లతీష్, అండర్-19 విభాగంలో సుమలత, రూపశ్రీ, గంగిరెడ్డి, శివశంకర్, దీపక్‌లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వారు తెలిపారు. వారి కోచ్ జయచంద్ర, మేనేజరు దీక్షితలను వారు అభినందించారు. ఎంపికైన వారు దిల్లీలో జనవరి 21 నుంచి 24 వరకు జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు.

జాతీయస్థాయి కర్రసాము పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆7382114647.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

వేరుసెనగలో చీడలు నివారిద్దామిలా..!

చిట్కా

కడప, న్యూస్‌టుడే: ఈ రబీలో సాగు చేసిన వేరుసెనగ పంట పూత దశ నుంచి ఊడలు దిగే దశలో ఉంది. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టాయి. ఆకుమచ్చ, తుప్పు తెగుళ్లు ఆశించి పంట ఎగుడుదల, దిగుబడిపై ప్రభావం చూపుతున్నాయి. సకాలంలో సస్య రక్షణ చర్యలు చేపడితే నాణ్యమైన మంచి ఉత్పత్తి పొందవచ్చునని ఊటుకూరు వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ వి.మాధురి, డాక్టర్ జి.ప్రభాకర్‌రెడ్డిలు సూచించారు. ఈ పైరులో రెండు రకాల ఆకుమచ్చ తెగుళ్లు ఆశిస్తాయి. పైరు 30-40 రోజుల సమయంలో ముందుగా సోకే చీడ గోధుమ రంగు మచ్చలు గుండ్రని ఆకారంలో పసుపు వలయాలను కలిగి ఆకు పైభాగంలో కనిపిస్తాయి. వాతావరణ పరిస్థితులు అనుకూలించినప్పుడు మచ్చలు పెద్దవై ఒకదానితో మరొకటి కలుసుకుని ఆకంతా వ్యాప్తి చెంది ఎండిపోయి రాలిపోతాయి. మచ్చలు గమనించిన వెంటనే నివారణకు కార్బండిజ్+ మాంకోజెబ్ 2 గ్రాములు లేదా టెబ్యుకొనజోల్ (ఫాలిక్యూర్) 1.5 మి.లీ లేదా హెక్సాకొనజోల్ 2 మి.లీ లీటర్ నీటిలో కలిపి 10-15 రోజుల వ్యవధిలో మందులు మార్పు చేసి పిచికారీ చేయాలి. తుప్పు/ఎర్ర తెగులు లక్షణాలు ఉంటే ఒక మొక్క నుంచి మరొక మొక్కకు విస్తరిస్తుంది. నివారణకు క్లోరోథలోనిల్ 1.5 గ్రాములు లేదా మాంకోజెబ్ 2.5 గ్రాములు లీటరు నీటిని కలిపి పిచికారీ చేసుకోవాలి.


వేరుసెనగ పంటను ఆశించిన ఆకుమచ్చ తెగులు

రైతేరాజు

రైతు ప్రశ్న - శాస్త్రవేత్త సమాధానం

ప్రశ్న: ఈ సీజన్‌లో సాగు చేసిన శనగ పంటను మొదలు, వేరుకుళ్లు తెగుళ్లు ఆశించాయి. పొలంలో మొక్కల సాంద్రత తగ్గిపోతోంది. నివారణకు ఏరకం మందులు పిచికారీ చేయాలో తెలియజేయండి?

- కె.వెంకట్రామిరెడ్డి, రైతు, జమ్మలమడుగు

సమాధానం: పంటలో ఉన్న మొక్కలు చీడల బారిన పడకుండా రైతులు దృష్టి సారించాలి. తెగుళ్లు సోకిన మొక్కల వేరు భాగం బాగా తడిచేలా కార్బండిజమ్ 2 గ్రాములు+మాంకోజెబ్ (సాఫ్) లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లేదా హెక్సాకొనజోల్ 2 మి.లీ మందు ద్రావణాన్ని లీటరు నీటికి కలిపి 7-10 రోజుల వ్యవధిలో మందులు మార్పు చేసి పిచికారీ చేసుకోవాలి. - డాక్టర్ వి.మాధురి, డాక్టర్ జి.ప్రభాకర్‌రెడ్డి, శాస్త్రవేత్తలు, వ్యవసాయ పరిశోధనా స్థానం, ఊటుకూరు - న్యూస్‌టుడే, రాజంపేట గ్రామీణ

మామిడి పూత.. దిగుబడిపై ఆశ!

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: వాతావరణంలో అనూహ్య మార్పులొచ్చిన నేపథ్యంలో పగటి, రాత్రి ఉష్ణోగ్రతల్లో అధిక వ్యత్యాసం ఉంటోంది. ఈ నేపథ్యంలో మామిడిలో సరైన యాజమాన్య పద్ధతులు పాటించి, సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపడితే అధిక దిగుబడులు పొందొచ్చునని ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త మానస తెలిపారు.

తెగుళ్లపై అప్రమత్తత : చెట్లలో పూమొగ్గలు వచ్చే ముందు వేప నూనె 1,500 పీపీఎం 3 మి.లీ లేదా క్లోరిఫైరిపాస్ 1 మి.లీ.ను లీటరు నీటిలో కాండం బాగా తడిచేలా పిచికారీ చేయాలి. మొగ్గలు బాగా రావడానికి 13:0:45 పోషకం 10 గ్రాములు, జింక్ 1.5 గ్రాములు, బోరాన్ 1 గ్రాము లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

పూత మొగ్గ దశలో: పూత మొగ్గ దశలో మొగ్గలు తిని కిందికి వేలాడే పురుగులు ఆశిస్తే గంధకంతో పాటు (ఎసిఫేట్+ఇమిడాక్లోప్రిడ్) 2 గ్రాముల లీటరు నీటికి కలిపి స్ప్రే చేస్తే మంచి ఫలితం వస్తుంది. పూత పూర్తిగా విచ్చుకున్న దశలో ఎలాంటి మందులు చెట్లపై పిచికారీ చేయకూడదు.

సమృద్ధిగా నీరందించాలి : మామిడి తోటల్లో ముందస్తుగా ఎక్కడైనా పిందెలు వస్తుంటే రైతులు గమనించాలి. చెట్లకు నీటి తడులు ఇవ్వాలి. ఇలా చేస్తే పూత, పిందె రాలకం తగ్గుతుంది. పిందెలు మంచి పరిమాణం పెరిగి అధిక దిగుబడి వస్తుంది. పిందెలు ఏర్పడే దశ నుంచి 15 రోజుల వ్యవధిలో 3-4 సార్లు చెట్లకు నీరందించాలి. మామిడిలో ఒక పుష్పగుచ్ఛంలో కనీసం నాలుగు లేదా అయిదు కాయలు కూడా లేకుండా రాలిపోతుంటే అప్పుడే సమస్యగా గుర్తించి దానికి అనుగుణంగా నివారణ చర్యలు చేపట్టాలి.

పూత నిలవాలంటే: పూత నిలవాలంటే మ్యాంగో స్పెషల్ 5 గ్రాములు లీటర్ నీటికి డిసెంబరు, జనవరి నెలల్లో పిచికారీ చేసుకుంటే పూత బాగా వస్తుంది. తెల్ల పూత దశలో పురుగు మందులను పిచికారీ చేయరాదు. తోటల్లో పూత సమయంలో హెక్టారుకు 6-8 చొప్పున తేనెటీగల పెట్టెలు ఏర్పాటు చేసుకుంటే పరపరాగ సంపర్కాన్ని ప్రోత్సహించి పూత, పిందెల రాలకం తగ్గుతుంది.

విక్రయానికి సిద్ధం చేసిన కీరకాయలు

కీర దోస సాగు.. లాభాలు బాగు

స్ఫూర్తి

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: పీటీఎం మండలం కందుకూరుకు చెందిన వెంకటేష్ తనకున్న 2 ఎకరాల పొలంలో అయిదు నెలల కిందట టమాట సాగు చేశారు. దిగుబడులు వచ్చాక ధరలు పడిపోవడంతో నష్టాలు చవి చూశారు. టమాటలోనే అంతర పంటగా కీర సాగు చేసి లాభాలు గడిస్తున్నారు. టమాట సాగు చేసిన పొలంలో పరిచిన మల్చింగ్ అలాగే ఉంచి కీర విత్తనాలు విత్తారు. యాభై రోజులకు దిగుబడులు ప్రారంభమయ్యాయి. ఒక్కో కోతకు 50 నుంచి 60 బస్తాల దిగుబడులు రాగా బెంగళూరులోని మార్కెట్‌కు తరలించి ఒక్కో బస్తా రూ.600 చొప్పున విక్రయించారు. మూడు విడతలుగా దిగుబడులు విక్రయించగా రూ.లక్షకు పైగా ఆర్జించారు. సాగు ఖర్చులన్నీ పోను రూ.60 వేల ఆదాయం సమకూరిందని రైతు తెలిపారు. టమాటతో నష్టాలొచ్చినా కీర సాగుతో ఇబ్బందులు తప్పాయని వెంకటేష్ ఆనందం వ్యక్తం చేశారు.

(c) eenadu

మదనపల్లె

•మదనపల్లె •పీలేరు •తంబళ్లపల్లె

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు

జేసీబీతో ఆక్రమణల తొలగింపు పనులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకున్నారు. పొన్నూటిపాళ్యం పంచాయతీ పరిధిలోని భువనేశ్వరిగుడి వంక పోరంబోకు స్థలం, చిప్పిలి బంగారుకొత్తపేట కాలనీలో రెండు సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి రేకులషెడ్డు నిర్మాణం చేపట్టారని తహసీల్దారు కిశోర్‌కుమార్‌రెడ్డికి ఫిర్యాదులందాయి. దీంతో తహసీల్దారు ఆదేశాల మేరకు ఆర్ఐ బాలసుబ్రహ్మణ్యం, మండల సర్వేయర్ సుబ్రహ్మణ్యం, వీఆర్వోలు క్షేత్రస్థాయిలో రెవెన్యూ దస్త్రాలను పరిశీలించి ఆక్రమణలను జేసీబీ సాయంతో తొలగించారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం

జెండా ఆవిష్కరించి నినాదాలు చేస్తున్న సీఐటీయూ నాయకులు

మదనపల్లె పట్టణం, గ్రామీణ, న్యూస్‌టుడే: కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేస్తామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం పురపాలక సంఘం కార్యాలయం ఎదుట సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. లేబర్ కోడ్‌లు, కార్మిక వ్యతిరేక విధానాలను అడ్డుకునేందుకు పోరాటాలు చేస్తున్నామని స్పష్టం చేశారు. విశాఖపట్నంలో ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకు జరిగే సీఐటీయూ అఖిలభారత మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కోశాధికారి హరిశర్మ, నాయకులు రామకృష్ణ పాల్గొన్నారు.

బురకాయలకోటను మండల కేంద్రంగా ప్రకటించాలి

మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డితో బురకాయలకోట వాసులు

ములకలచెరువు, న్యూస్‌టుడే: ములకలచెరువు మండలంలోని బురకాయలకోటను మండల కేంద్రంగా ప్రకటించాలని కూటమి నాయకులు సోమవారం కలికిరిలో మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డిని కోరారు. ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. అనంతరం కలెక్టర్‌కు విన్నవించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు గోపాల్‌రెడ్డి, విజయ్‌కుమార్, రామకృష్ణమరాజు, స్వామి, ఫరీద్‌బాబు, ద్వారకనాథ్, ఎన్.బాబు, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

కలికిరి : ఎరువుల దుకాణాల యజమానుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిని ఎరువుల దుకాణాల జిల్లా యూనియన్ అధ్యక్షుడు బాబునాయుడు, కార్యదర్శి మహ్మదాలీ కోరారు. ఈ మేరకు సోమవారం నగిరిపల్లెలో ఎమ్మెల్యేను వారు మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. యూనియన్ ఉపాధ్యక్షులు సత్యారెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు విని పరిష్కారానికి ఆదేశించి

పీజీఆర్ఎస్‌కు వినతుల వెల్లువ



అర్జీదారులను విచారిస్తున్న సబ్‌కలెక్టర్ చల్లా కల్యాణి

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే : సమస్యలను పరిష్కరించి నివేదిక ఇవ్వాలని మండలాల అధికారులను సబ్‌కలెక్టర్ చల్లాకల్యాణి ఆదేశించారు. సోమవారం మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. డివిజన్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన 126 మంది అర్జీదారులు తమ సమస్యలను విన్నవించారు.

● అంకిశెట్టిపల్లె పంచాయతీ పరిధిలోని చిప్పిలి గుట్టలోని ప్రభుత్వ స్థలాన్ని అనర్హులకు పట్టా ఇస్తున్నారని గ్రామస్థులు జేవీ రమణ, కృష్ణమూర్తి, వెంకటరెడ్డిలు ఆరోపించారు. డిప్యుటేషన్‌పై పనిచేస్తున్న అధికారుల ప్రమేయంతో ప్రభుత్వ స్థలాన్ని అన్యాక్రాంతం చేస్తున్నారని, దీనిపై పూర్తిస్థాయిలో విచారించి చర్యలు తీసుకోవాలని వారు సబ్‌కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

● అంకిశెట్టిపల్లె పంచాయతీలో గ్రామ సర్వేయరు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు విన్నవించారు.

● కురబలకోట మండలం అంగళ్లు రెవెన్యూ గ్రామంలో తమకు సంబంధించిన స్థలం కొంతమంది ఆక్రమించుకుని దౌర్జన్యం చేస్తున్నారని బాధితుడు బాలాజీ ఫిర్యాదు చేశారు.

● విద్యుత్తు నియంత్రికను తమ ప్రమేయం లేకుండా తమ సొంత స్థలాల్లో ఏర్పాటు చేశారని మదనపల్లె మండలం బసినికొండలోని శ్రీరామగోపాల్‌నాయుడు వీధికి చెందిన హరినాథ్‌బాబు కోరారు. దీన్ని తొలగించాలని విద్యుత్తుశాఖ అధికారులను కోరితే వీటిని మార్చేందుకు రుసుము అడుగుతున్నారని, పేదలైన తాము నగదు చెల్లించలేమన్నారు. విచారించి న్యాయం చేయాలని బాధితుడు వాపోయారు. వీటితోపాటు భూ సర్వే, వన్‌బీ, వెబ్‌ల్యాండ్ వివిధ సమస్యలపై బాధితులు అర్జీలు సమర్పించారు. సబ్‌కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. ఫిర్యాదులపై నివేదిక సబ్‌కలెక్టర్ కార్యాలయానికి పంపించాలని సూచించారు.

● మండల స్థాయిలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అఖిలభారత రైతు సంఘం జిల్లా నాయకులు చిన్నవెంకటరమణ ఆరోపించారు. సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గంలో రైతుల భూములు సర్వే చేయడంలో, భూములకు సంబంధించి ఆన్‌లైన్, వెబ్‌ల్యాండ్ పాసుపుస్తకాల సమస్యలు ఎక్కువగా ఉన్నాయన్నారు.

● ఇళ్ల స్థలాలు, పక్కాగృహాలు మంజూరు చేయాలని ప్రత్యేక ప్రతిభావంతుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడు శివ డిమాండ్ చేశారు. ఈ మేరకు సబ్‌కలెక్టరేట్ ఎదుట సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతిభావంతులు నిరసన తెలిపారు. అర్హులైన వారికి ప్రభుత్వం తరుపున ఇంటి పట్టాలతోపాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలయ్యేలా చూడాలని కోరారు. ఈ మేరకు సబ్‌కలెక్టర్ చల్లాకల్యాణికి అర్జీ సమర్పించారు.

ఉపాధ్యాయుల క్రికెట్ పోటీల విజేత పెద్దమండ్యం

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : గత మూడు రోజులుగా మదనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల డివిజన్ స్థాయి క్రికెట్ పోటీల్లో పెద్దమండ్యం జట్టు విజయం సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు డీవైఈవో లోకేశ్వర్‌రెడ్డి, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి నాగరాజు, డివిజన్ సమన్వయకర్త భద్రయ్య తెలిపారు. ఫైనల్స్‌లో పోటీ పడిన పెద్దమండ్యం జట్టు మొదట బ్యాటింగ్ చేపట్టి 12 ఓవర్లలో 120 పరుగులు చేసింది. తర్వాత పోటీలో దిగిన పెద్దతిప్ప సముద్రం జట్టు నిర్ణీత ఓవర్లలో 110 పరుగులు మాత్రమే చేసింది. దీంతో పెద్దమండ్యం జట్టు విజేతగా నిలవగా, రన్నర్స్‌గా పెద్దతిప్పసముద్రం నిలిచింది. వీరికి విద్యాశాఖ అధికారులు పురస్కారం అందజేశారు. త్వరలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు మదనపల్లె డివిజన్ నుంచి పెద్దమండ్యం జట్టు పాల్గొంటుందన్నారు. కార్యక్రమంలో ఎంఈవోలు ప్రభాకర్‌రెడ్డి, రాజగోపాల్, నారాయణ, రామకృష్ణ, ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి, రమా, నందకుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజేత జట్టు సభ్యులకు పురస్కారం అందజేస్తున్న అధికారులు

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం



లబ్ధిదారుకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం సీఎంఆర్ఎఫ్ పత్రాలను ఎమ్మెల్యే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. మదనపల్లె పట్టణం, గ్రామీణ పంచాయతీల్లో రూ.1.80 కోట్ల విలువైన 132 చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు నవీన్‌చౌదరి, ఎస్.ఎ.మస్తాన్, నస్రీన్‌తాజ్, రామకృష్ణాచారి, కత్తి లక్ష్మన్న, షంషీర్, గిరీష్, చంద్ర, సయ్యద్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

● ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్డింగ్ పీనలైజేషన్, ఎల్ఆర్ఎస్ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ప్రజలకు తెలియజేయాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచించారు. సోమవారం పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో జరుగుతున్న నిర్మాణాల్లో నిబంధనలు పాటించాల్సి ఉందని, దీన్ని అమలు చేయాల్సిన బాధ్యత పట్టణ ప్రణాళికా విభాగం అధికారులదేనన్నారు. నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో కమిషనర్ ప్రమీల, టౌన్‌ప్లానింగ్ పర్యవేక్షకురాలు రెడ్డెమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి మంత్రి జనార్దన్‌రెడ్డి విస్తృత పర్యటన

మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డితో జనసేన పార్టీ నాయకులు

మదనపల్లె పట్టణం, రామసముద్రం, న్యూస్‌టుడే : కార్యకర్తలతో సమావేశం నిర్వహించేందుకు మదనపల్లెకు వచ్చిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు, రాజంపేట ఇన్‌ఛార్జి జగన్‌మోహన్‌రాజు, కార్పొరేషన్ డైరెక్టర్లు రామకృష్ణాచారి, పఠాన్‌ఖాదర్‌ఖాన్ తదితరులు స్వాగతం పలికారు. మంత్రి జనార్దన్‌రెడ్డి, తెదేపా జోన్-4 ఇన్‌ఛార్జి దీపక్‌రెడ్డిని జనసేనపార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి, మార్కెట్ యార్డు ఛైర్మన్ జంగాల శివరామ్, నాయకులు కలిశారు. ● వెంకటరమణ-మదనపల్లె రహదారిని రెండువరుసల రోడ్డుగా విస్తరించాలని రామసముద్రం మండల తెదేపా నాయకులు మంత్రిని కలిశారు. వివిధ సమస్యలపై వినతులు అందజేశారు. ● తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్‌చినబాబుపై తెదేపా జోన్-4 ఇన్‌ఛార్జి దీపక్‌రెడ్డికి తెలుగుయువత ఉపాధ్యక్షుడు మహబూబ్ ఖాన్ భార్య జోయాఖానమ్ ఫిర్యాదు చేశారు. తన భర్త తనను వేధింపులకు గురి చేస్తున్నాడని అతనికి శ్రీరామ్‌చినబాబు మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. దీనిపై విచారణ చేసి న్యాయం చేస్తామని జోయా ఖానమ్‌కు దీపక్‌రెడ్డి హామీ ఇచ్చారు.

ప్రతిభావంతులకు ప్రోత్సాహం

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న జ్ఞానజ్యోతి పాఠశాల ప్రిన్సిపల్ శ్రీరాములు, ఉపాధ్యాయులు



ప్రశంసాపత్రాలు అందుకున్న వారితో గౌతమ్ హైస్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : మదనపల్లెలోని జ్ఞానజ్యోతి ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో సోమవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా నిర్వహించిన క్విజ్ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఎం.దేవదాత్రి (9వతరగతి), పి.భాను ప్రకాష్‌రెడ్డి (9వ తరగతి), ఎస్.హేమావతి (8వ తరగతి)లు విజేతలుగా నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ శ్రీరాములు, ఉపాధ్యాయులు రాజేశ్వరి, మాధవి, నజురుల్లా ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు.

● మదనపల్లె పట్టణంలోని గౌతమ్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో సోమవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. ఇందులో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో జి.ఓంకార్‌యాదవ్ (9వ తరగతి), ఎ.ప్రియవర్ధన్ (9వ తరగతి), ఎం.సుధీర్ (9వ తరగతి)లు విజేతలుగా నిలిచారు. వీరికి ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, మెహతాజ్, ఉష, నాగలక్ష్మి, శ్యామల, భావన బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : అయిదేళ్ల వయసులోపు చిన్నారులకు న్యుమోనియా వ్యాధి రావడంతో ఎక్కువ మంది చనిపోతున్నారని ఆరోగ్య అధికారి మహమ్మద్‌రఫి అన్నారు. సోమవారం మండలంలోని చింతపర్తిలో న్యుమోనియాపై తల్లులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సకాలంలో వైద్యపరీక్షలు నిర్వహించి, పిల్లలకు వైద్యసేవలందిస్తే వ్యాధి నుంచి బయటపడవచ్చని సూచించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది అరుణ, బహుద్దీన్, భానుబీ, హృదీఈశ్వరి, ఆశాకార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : విద్యార్థులు కొత్తగా వస్తున్న సాంకేతిక పరిజ్ఞానం అంశాలపై అవగాహన పెంచుకోవాలని దిల్లీకి చెందిన ట్రైనీ ఇంజినీరు షరీఫ్ షేక్ అన్నారు. సోమవారం మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయంలో 'ఎంబెడెడ్ సిస్టమ్స్' అనే అంశంపై ఆరు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఏవీ పవన్‌కుమార్, సమన్వయకర్త వి.బి.తురైరాజ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువకుల రక్తదానం



రక్తదానం చేస్తున్న వివేకానంద ఆశయం ఫౌండేషన్ సభ్యులు

మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే : ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గర్భిణి, రోడ్డు ప్రమాద బాధితుడికి రక్తం అవసరం కావడంతో మదనపల్లెకు చెందిన వివేకానంద ఆశయం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు భానుప్రకాష్ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వాసుపత్రి రక్తనిధి కేంద్రంలో రక్తదానం చేశారు. కార్యక్రమంలో సభ్యులు కమలేష్, ప్రశాంత్, సాయిప్రకాష్, వెంకటేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం

అన్నదానంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఓఎస్డీ మధుసూదన్

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే : అయ్యప్ప స్వామి ఆలయంలో మాలధారులకు అన్నదానం చేయడం పవిత్రమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఓఎస్డీ మధుసూదన్ సూచించారు. స్థానిక అయ్యప్ప ఆలయానికి సోమవారం ఆయన వచ్చారు. స్వామి వారిని దర్శించుకుని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భక్తులు రాజ్‌భవన్ రాజా, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు నివాళి

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : అమరజీవి పొట్టి శ్రీరాములును ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలకృష్ణమూర్తి అన్నారు. కళాశాలలో సోమవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

పీలేరు, న్యూస్‌టుడే: పొట్టి శ్రీరాములు ఆదర్శప్రాయులని పీలేరు ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు వేణుగోపాల్ అన్నారు. శ్రీరాములు వర్ధంతి సందర్భంగా పీలేరులో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వేణుగోపాల్, మహేష్, కృష్ణమూర్తి, బాలసుబ్రహ్మణ్యం, సురేష్, వెంకటేష్, పాల్గొన్నారు.

బి.కొత్తకోట : అమరజీవి పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభ్‌భాయ్ వర్ధంతి కార్యక్రమాలను బి.కొత్తకోట ఎమ్మార్సీ కార్యాలయం, భవిత పాఠశాల, సుంకు ఉషా జూనియర్ కళాశాలల్లో సోమవారం నిర్వహించారు. మహనీయుల చిత్రపటాలకు ఎంఈవో-1 ఆర్.రెడ్డిశేఖర్ నివాళులర్పించారు.

పీలేరు: పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్యులు

బి.కొత్తకోట భవిత కేంద్రంలో..

సర్వే పక్కాగా చేపట్టాలి

నిమ్మనపల్లె: సమగ్ర కుటుంబ సర్వే పక్కాగా చేపట్టాలని డిప్యూటీ ఎంపీడీవో లక్ష్మీపతి, ఏవో రమేశ్‌బాబు సిబ్బందికి సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం వెల్ఫేర్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు.

ఉపకరణాల పంపిణీ నేడు

పీలేరు, న్యూస్‌టుడే: పీలేరు వ్యవసాయ మార్కెట్ యార్డులో 300 మంది విభిన్న ప్రతిభావంతులకు రూ.39 లక్షల విలువైన ఉపకరణాలు మంగళవారం పంపిణీ చేయనున్నట్లు ఏఎంసీ ఛైర్మన్ పురం రామ్మూర్తి, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ సూపరింటెండెంట్ శ్రీకాంత్ తెలిపారు. ఉపకరణాలు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేయనున్నట్లు వివరించారు.

నగర పంచాయతీలో ॥ పనులకు రెండే టెండర్లు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: బి.కొత్తకోట నగర పంచాయతీలో రూ.80 లక్షల వ్యయంతో 11 మురుగునీటి కాలువల నిర్మాణ పనులను చేసేందుకు టెండర్ల ప్రక్రియను ఇటీవల నిర్వహించారు. ఈ పనులను చేసేందుకు కేవలం రెండు టెండర్లు మాత్రమే దాఖలయ్యాయి. స్థానిక నగర పంచాయతీలో అభివృద్ధి పనుల కోసం పీకేఎం-ఉడా సంస్థ ద్వారా రూ.80 లక్షల నిధులు మంజూరయ్యాయి. జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ ఆధ్వర్యంలో టెండర్లను ఇటీవల ఆహ్వానించగా కేవలం రెండు పనులు చేసేందుకు ఇద్దరు గుత్తేదారులు ముందుకు రాగా మిగిలిన తొమ్మిది పనులు చేసేందుకు ఎవరూ ఆసక్తి చూపలేదు. వాస్తవానికి మురుగునీటి కాలువల పనులను చేసేందుకు గుత్తేదారులు భారీ సంఖ్యలో వస్తారని అధికారులు అంచనా వేశారు. అయితే దీనికి విరుద్ధంగా గుత్తేదారులు పనులు చేసేందుకు ముందుకు రాకపోవడంపై అధికారులు విస్తుపోతున్నారు. గత వైకాపా పాలనలో పట్టణంలో గుత్తేదారులు చేసిన పనులకు బిల్లుల చెల్లింపులో జాప్యం జరిగింది. ఇప్పటికీ కొందరికి పూర్తిగా బిల్లులు అందలేదంటే పరిస్థితి ఎలా ఉందో స్పష్టమవుతోంది. ఈ పరిస్థితుల్లో మళ్లీ పనులు చేస్తే బిల్లులు రావనే భయంతోనే టెండర్లను దాఖలు చేయడానికి గుత్తేదారులు ముందుకు రాలేదు. ఈ విషయమై నగర పంచాయతీ కమిషనరు జీవీ పల్లవి మాట్లాడుతూ. కాలువల నిర్మాణ పనులకు బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం జరగదని, నిధులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పీకేఎం-ఉడా కేటాయించిన నిధులతో చేపట్టిన పనులను చేసేందుకు గుత్తేదారులు ముందుకు రావాలని సూచించారు.

బాలిక అదృశ్యంపై ఫిర్యాదు

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: తన కుమార్తె కనిపించడం లేదని ఓ తల్లి నిమ్మనపల్లె పోలీసులకు ఫిర్యాదు చేసింది. మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన బాలిక (16) ఈ నెల 13న సాయంత్రం అదృశ్యమైంది. కుటుంబ సభ్యులు గాలించినా ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు.

రైతులను మోసం చేస్తున్నారని..

గుర్రంకొండ, న్యూస్‌టుడే: స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో టమాటా విక్రయాల్లో జాక్‌పాట్ ముసుగులో మండీ యజమానులు తమను నిలువు దోపిడీ చేస్తున్నారని రైతులు వాపోయారు. ఈ మేరకు రాయచోటిలో సోమవారం కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. ఇప్పటి వరకు పలుసార్లు ఫిర్యాదు చేశామని చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పెద్దమండ్యం మండలానికి చెందిన రైతులు తదితరులున్నారు.

అంత్యక్రియలు

మంచికి మారుపేరుగా, మా అందరికీ ప్రేమానురాగాలు పంచిన మా అమ్మ గారు శ్రీమతి కుంచ యల్లమ్మ గారు 15.12.2025 సోమవారం ఉదయం స్వర్గస్తులైనారు.

తదుపరి 16.12.2025 మంగళవారం ఉ॥ 9 గం॥లకు మా స్వగృహం రవి జనరల్ స్టోర్, L.B.S. రోడ్, పీలేరు నందు అంత్యక్రియలు జరుగునని తెలియజేయడమైనది.

కీ॥శే॥ కుంచ యల్లమ్మ గారు
W/o Late కుంచ చిన్నవెంకటస్వామి గారు
రవి జనరల్ స్టోర్, LBS రోడ్, పీలేరు.
జననం : 1942 మరణం : 15.12.2025

వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ...
శోకతప్త హృదయాలతో... ఇట్లు :

కుమార్తెలు: ఆర్.రెడ్డెమ్మ, ఎస్.రెడ్డి రాణి, పి.వరలక్ష్మీ
అల్లుళ్లు: ఆర్.జయరాములు, ఎస్.బి.శ్రీహరి, పి.రామమోహన్
కుమారుడు : కుంచ రెడ్డి రవి
కోడలు : కె.ఉమా మహేశ్వరి
మరియు కుటుంబ సభ్యులు

గ్రామీణ దారులు.. అధ్వానంతో అవస్థలు



ముదుపులవేములపల్లి వద్ద తారురోడ్డు దుస్థితి

పీలేరు, న్యూస్‌టుడే: జాతీయ రహదారులుగా ఉన్న చిత్తూరు-తిరుపతి తారుదారికి అనుసంధానంగా ఉన్న గ్రామీణ రహదారులు అధ్వానంగా మారాయి. దీన్ని బాగు చేయిస్తే వాహనాల రాకపోకలకు దగ్గరి దారి కావడంతో పాటు పీలేరు పట్టణంతో సంబంధం లేకుండా వాహనాలు తిరుపతి, చిత్తూరు మార్గాల్లోకి వెళ్లేందుకు సౌకర్యంగా ఉంటుంది. పీలేరు తిరుపతి మార్గంలో ఉన్న మలుపు నుంచి ఎర్రగుంటపల్లె, ముదుపులవేముల మారంరెడ్డిగారిపల్లె, దేవాండ్లపల్లి మీదుగా ప్రస్తుతం ఉన్న ఎనిమిది అడుగుల తారు రోడ్డులో మూడు కిలోమీటర్లు వెళ్తే చిత్తూరు మార్గంలో ఎంజేఆర్ ఇంజినీరింగ్ కళాశాల వరకు వెళ్తోంది. ఈ దారి ప్రస్తుతం పంచాయతీరాజ్‌శాఖ పరిధిలో ఉన్నందున పదేళ్ల కిందట వేసిన తారురోడ్డు దెబ్బతిని వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఈ రోడ్డును వెడల్పు చేసి అభివృద్ధి చేస్తే తిరుపతి రహదారి నుంచి చిత్తూరు రోడ్డుకు కేవలం అయిదు నిమిషాల్లో వెళ్లవచ్చు.

● అలాగే కడప నుంచి చిత్తూరుకు రాకపోకలు సాగించే వాహనాదారులు పీలేరు పట్టణంలోకి వెళ్లి ట్రాఫిక్‌తో ఇబ్బందులు లేకుండా తక్కువ సమయంలో వెళ్లవచ్చు. ఈ విషయమై పీలేరు పంచాయతీరాజ్ ఏఈ రామకృష్ణనాయక్‌ను న్యూస్‌టుడే వివరణ కోరగా గ్రామీణ తారు రహదారుల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపామని నిధులు మంజూరైన వెంటనే అనుసంధానం రోడ్డును అభివృద్ధి చేస్తామన్నారు.

వీఆర్వోల సంఘం ఎన్నిక

హేమంత్‌నాయక్‌ను సత్కరిస్తున్న వీఆర్వోలు

పీలేరు, న్యూస్‌టుడే: పీలేరు రెవెన్యూ కార్యాలయంలో సోమవారం మండల వీఆర్వోల సంఘం ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా బుక్కే హేమంత్ నాయక్, ఉపాధ్యక్షులుగా బత్తల ఎల్లప్ప, కార్యదర్శిగా సిద్ధయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం సభ్యులు తహసీల్దారు శివకుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

కష్టపడే వారికి జనసేనలో గుర్తింపు



సమావేశమైన జనసేనపార్టీ నాయకులు

రామసముద్రం: జనసేనపార్టీలో కష్టపడే వారికే సముచిత స్థానం ఉంటుందని పార్టీ జిల్లా అదనపు కార్యదర్శి సనావుల్లా అన్నారు. చెంబకూరులో సోమవారం జనసేనపార్టీ మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పార్టీ అభివృద్ధికి జనసైనికులు కష్టపడాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్, విశ్వనాథ్, రూనూర్‌బాబు, లక్ష్మీపతి, బాబు, గౌతమ్, రాము, మంజునాథ్, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80080 01768
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

ఆలయ అభివృద్ధికి కృషి

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే : ప్రసన్న వేంకటరమణ స్వామి ఆలయ అభివృద్ధికి కొత్త కమిటీ కృషి చేస్తుందని ఆలయ కమిటీ ఛైర్మన్ గంగారపు నవీన్ చౌదరి అన్నారు. ఈ మేరకు ఆలయ ఆవరణలో కమిటీ సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. కొత్త కమిటీ ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని ఘనంగా నిర్వహిస్తామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రమణ, ప్రధాన అర్చకులు గోవర్ధన్, సిబ్బంది అంకన్న, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శుభస్వీకరణ

ప్రేమ, ఆప్యాయతానురాగాలను మా అందరికీ పంచి మా అందరి హృదయాలలో చెరగని ముద్రవేసి, మంచితనానికి మారుపేరుగా నిలిచిన మహోన్నత వ్యక్తి కీ॥శే॥ అత్తులూరి శ్రీనివాసులు నాయుడు గారు 03-12-2025 బుధవారం స్వర్గస్తులైనారు. తదుపరి వీరి కర్మక్రియలు 17-12-2025 బుధవారం ఉదయం 10.00 గంటలకు మదనపల్లి టౌన్, సుభాష్ రోడ్డు, పాత అభ్యుదయ స్కూల్ వెనుక మా స్వగృహం నందు జరుగునని తెలియజేయడమైనది...
శోకతప్త హృదయాలతో...

కీ॥ శే॥ అత్తులూరి శ్రీనివాసులు నాయుడు గారు
Retd. Dy. Executive Engineer, P.R.Dept.,
Consulting Engineer, MITS College, Madanapalli
జననం : 15-10-1939 మరణం : 03-12-2025

ఇట్లు : కుటుంబ సభ్యులు - బంధుమిత్రులు

(c) eenadu

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

సమస్యలు వింటున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి గ్రామీణ: ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం రాయచోటిలోని స్థానిక క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. పలు సమస్యలను అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

రాయచోటి

• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

అమరజీవికి నివాళి

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సోమవారం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పెంచల విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో సభ్యులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఉండాలన్న లక్ష్యంతో ఆయన చేసిన బలిదానం గొప్పదని కొనియాడారు. ఆయన త్యాగఫలంతోనే ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలు మనుగడ సాగిస్తున్నాయన్నారు.

పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని ర్యాలీ

రైల్వేకోడూరులో వినూత్న వేషధారణలో నిరసన తెలుపుతున్న విద్యార్థులు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలంటూ సోమవారం రైల్వేకోడూరులో పలు పాఠశాలల విద్యార్థులు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని జేఏసీ అధ్యక్షుడు ముత్యాల పెంచలయ్య, ఐకాస నాయకులు డాక్టర్ సయ్యద్ అహ్మద్, హేమరాజ్ తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించారు. రిలే నిరాహార దీక్షలు 6వ రోజుకు చేరాయి. ఎమ్మెల్యే అరవ శ్రీధర్, తెదేపా నాయకులు ముక్కా వరలక్ష్మి ఈ ర్యాలీలో పాల్గొని పొట్టి శ్రీరాములు, మహాత్మా గాంధీ విగ్రహం వద్ద వారు మోకాళ్లపై నిలబడి నినాదాలు చేశారు. రాయచోటి జిల్లా కేంద్రంగా ఉండడంవల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, కూటమి ప్రభుత్వం అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాజంపేటను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.

రాజంపేట: జిల్లా కేంద్రం సాధనకు ప్రజా ఉద్యమాన్ని చేస్తున్నట్లు జిల్లా సాధన సమితి నాయకులు తెలిపారు. రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేస్తూ ఐకాస చేపట్టిన రిలే దీక్షలు 6వ రోజుకి చేరుకోగా పట్టణంలోని సాయినగర్‌కు చెందిన ప్రజలు దీక్షలో కూర్చున్నారు. స్థానిక ర.భ.శాఖ అతిథి గృహంలో సోమవారం ఐకాస నాయకులు మాట్లాడుతూ రాజంపేటను జిల్లా కేంద్రం చేసేవరకు [illegible] ఈ నెల 19న రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల ప్రజలు, పార్టీల నాయకులు, జిల్లా కోసం ఆకాంక్షించే అన్ని పార్టీల నాయకులతో పెద్ద ఎత్తున ప్రజా గర్జన నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఐకాస నాయకులు పూల భాస్కర్, ఎ.ప్రభాకర్‌నాయుడు, టి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రిలే దీక్షలు చేస్తున్న రాజంపేట పట్టణం సాయినగర్ ప్రజలు

సౌమ్యనాథా నీకే రక్షణ కరవా!

❖ ఆలయాల్లో ప్రహరీ కూలినా పట్టించుకోని తితిదే అధికారులు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: తాళ్లపాక గ్రామాన్ని, ప్రముఖ పురాతన సౌమ్యనాథ స్వామి ఆలయాలను తితిదేలో విలీనం చేశారు. తితిదేలో ఆలయాలను అభివృద్ధి చెందుతాయని సౌమ్యనాథ ప్రజలు ఆశ పెట్టుకున్నారు. తితిదే మాత్రం ఈ రెండు ఆలయాలను గాలికి వదిలేసింది. ఇక్కడ పని చేస్తున్న సిబ్బంది కూడా ఒంటిమిట్ట పరిపాలన కోసం తీసుకెళ్లడంతో ఇక్కడ జరుగుతున్న కార్యక్రమాలు నిలిచిపోయాయి.

సౌమ్యనాథస్వామి ఆలయంలో ఇలా..

● జిల్లాలో ఎక్కడా లేని విధంగా జాతీయ రహదారికి సమీపంలో ఏడు ఎకరాల విలువైన భూమి అన్నమయ్య థీమ్ పార్కుకు కేటాయించారు. గతంలో కొంత మంది రైతులు ఈ పార్కుకు స్థలం ఇవ్వకుండా అడ్డుపడే ప్రయత్నం చేశారు. దీంతో ఉన్న భూమిలో ప్రహరీ నిర్మించారు. ఆర్టీఐ క్రితం ప్రహరీ గోడ కూలిపోయింది. దీంతో అన్నమయ్య పార్కుకు చెందిన విలువైన భూమికి రక్షణ లేకుండా పోయింది. ఇక్కడ ఒక సెంటు ధర రూ.10 లక్షల వరకు ఉంది. ఇంత విలువైన భూమిని కాపాడుకోవాల్సిన బాధ్యత తితిదేపై ఉంది.

బోయనపల్లి అన్నమయ్య థీమ్ పార్కు వద్ద కూలిపోయిన రక్షణ గోడ

● నందలూరు పట్టణంలోని ప్రముఖ దేవాలయం సౌమ్యనాథస్వామి ఆలయం చుట్టూ ఏర్పాటు చేసిన ప్రహరీ కూలి దాదాపు నాలుగేళ్లవుతుంది. ప్రమాదకరంగా మారిన ఈ ప్రాంతంలో ఒక రాయి కూడా తొలగించలేదు. సౌమ్యనాథ స్వామి దర్శనం కోసం వేలాది మంది భక్తులు ఇక్కడికి వస్తూ ఉంటారు. ఇంతటి పేరు పొందిన దేవాలయాన్ని తితిదే అధికారులు గాలికి వదిలేయడం పట్ల స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేవలం తితిదే అధికారులు రావడం వెళ్లడం తప్ప ఇక్కడ ఎలాంటి అభివృద్ధి పనులు చేయడం లేదు.

తపాలా బీమా పథకాలపై ప్రదర్శన

ర్యాలీ చేస్తున్న అధికారులు

సుండుపల్లి: తపాలా బీమా సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తపాలా శాఖ ఏఎస్పీ విజయభాస్కర్ కోరారు. సుండుపల్లెలో సోమవారం ఆయన తపాలా ఉద్యోగులతో కలిసి ప్రచార ర్యాలీలో పాల్గొన్నారు. తపాలా బీమా పథకంలో ఉన్న పలు పథకాలను వివరిస్తూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పీఎల్ఐ అధ్యక్షుడు చంద్రమౌళి, సుండుపల్లి ఎస్పీఎం సురేష్, బీపీఎం కార్యదర్శి కె.వి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, GONTU RAMAIAH (OLD NAME), S/o GONTU VENKATAIAH, R/o D.No:24, AYYAVARIPALLI - ARUNDHATIWADA VILLAGE, K.BUDUGUNTAPALLI POST, RLY. KODUR MANDAL, ANNAMAYYA DIST., A.P. - 516101, INDIA. I CHANGED MY NAME TO GONTU RAMANA. HENCEFORTH, I WILL BE KNOWN AS GONTU RAMANA (NEW NAME).

In the Court of the Civil Judge (Junior Division) :: Rly. Kodur

EP No.10/2023 in OS No.62/2020

Shaik Chand Bee, W/o Kadhar Basha, D.No.11/179-A, Gandhi Nagar, Rly. Kodur Town & Mandal, Annamayya Dist. - D.Hr.

Vs

Govindu Lakshmi Devi, W/o Ramesh Babu, D.No.1/78-A, Gandhi Nagar, Rly. Kodur Town & Mandal, Annamayya Dist. - J.Dr.

[illegible] తేది: 26.12.2025 [illegible] 10.30 గంటలకు [illegible] తేది: 26.12.2025 న ఉదయం 10.30 గంటలకు [illegible]

SCHEDULE

RCC building No.1/117, situated at Annamayya (Dt), Pullampet Sub-District, Kodur Mandal, Kodur Gramapanchayath, Gandhi Nagar Area, S.No.188/A1 of Kodur Village lands.

Measurements : East - West : 30 feet (9.14 Meters), North - South : 11 feet (3.35 Meters), RCC building constructed with the same measurements.

Boundaries : East : Road, West : House of others, North : Sheeted house of Govindu Chandra, South : House of Tirupathi Subramanyam.

// BY ORDER OF THE COURT //

R.C.SURESH BABU, ADVOCATE, RLY. KODUR.

సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

రాజంపేట, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని సబ్‌కలెక్టర్ హెచ్.ఎస్.భావన తెలిపారు. స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజంపేట డివిజన్‌లోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో అందజేసి పరిష్కరించాలని మొరపెట్టుకున్నారు. మండలంలోని అప్పారాజుపేటకు చెందిన వైకాపా నాయకులు కొందరు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారని, రెవెన్యూశాఖలో పనిచేస్తున్న వ్యక్తి తమ కుటుంబ సభ్యుల పేర్లతో ఆన్‌లైన్ చేయించుకున్నట్లు సబ్‌కలెక్టర్ హెచ్.ఎస్.భావనకు విన్నవించినట్లు టీఎన్ఎస్ఎఫ్ పార్లమెంటు అధ్యక్షుడు పోలి శివకుమార్ తెలిపారు.

సమస్యలు వింటున్న సబ్‌కలెక్టర్ భావన

పుల్లంపేట: రెవెన్యూ పరమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డీటీ లక్ష్మీప్రసన్న అన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు ఆమె స్వీకరించారు.

రైతులకు టార్పాలిన్ పట్టల అందజేత

లక్కిరెడ్డిపల్లె: ప్రభుత్వం రైతులకు తక్కువ ధరలో టార్పాలిన్ పట్టలు అందజేస్తోందని ఏఎంసీ ఛైర్మన్ షఫీనాయక్, ఏపీఎం నిరంజన్ తెలిపారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన పట్టలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో సుమారు 200 పట్టలు కొనుగోలు చేశామని అందులో 150 మంది రైతులకు అందజేస్తున్నామన్నారు.

పట్టను రైతుకు అందజేస్తున్న షఫీనాయక్ తదితరులు

వైకాపా నుంచి జనసేనలో చేరిక

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని అయ్యావారి పల్లెకు చెందిన సుమారు 200 కుటుంబాలవారు సోమవారం జనసేన పార్టీలో చేరారు. బీసీ నాయకుడు బత్తిన గంగయ్య యాదవ్ ఆధ్వర్యంలో వారు ఈ నిర్ణయం తీసుకున్నారు. జనసేన పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజల సమస్యలపై ఆయన స్పందిస్తున్న విధానం నచ్చి జనసేనలో చేరుతున్నట్లు గ్రామస్థులు వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు పగడాల వరలక్ష్మి, నాయకులు పాల్గొన్నారు.

కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్

● 19న ఉద్యోగ మేళా

పత్రాలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ నిశాంత్ కుమార్

రాయచోటి గ్రామీణ,న్యూస్‌టుడే: ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని గోల్డెన్ వ్యాలి ఇంటిగ్రేటెడ్ క్యాంపస్ అంగళ్లలో ఈ నెల 19న మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆయన సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. జిల్లా నైపుణ్యాధికారి దాసరి నాగార్జున మాట్లాడుతూ.. జాబ్‌మేళాకు సంబంధించిన మరిన్ని వివరాలకు 9618655759, 9553202509, 8897776368 నెంబర్లుకు సంప్రదించాలని సూచించారు. ఉద్యోగ మేళాకు ప్రముఖ కంపెనీలు, బ్యాంకుల ప్రతినిధులు హాజరవుతారాన్నరు. కార్యక్రమంలో జేసీ ఆదర్శ్ రాజేంద్రన్, డీఆర్‌వో మధుసూదన్ రావు తదితరులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉంటేనే భవిత

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: సమాజానికి యువతరం ఎంతో అవసరమని, అలాంటి వారు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సీఐ చంద్రశేఖర్, ఎస్సై లక్ష్మీప్రసాద్‌రెడ్డి అన్నారు. హలో యువత మేలుకో- చెడు వ్యసనాల నుంచి నిన్ను నువ్వు కాపాడుకో అనే నినాదంతో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ముద్రించిన ప్రచార గోడ పత్రాలను సోమవారం వారు విడుదల చేశారు. మత్తు పదార్థాలు, ఇతర వ్యవసనాల నుంచి యువతరాన్ని దూరం చేసే దిశగా ఈ ప్రయత్నం చేస్తున్నట్లు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు దార్ల రాజశేఖర్ చెప్పారు. పెంచలయ్య, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రాలను విడుదల చేస్తున్న పోలీస్ అధికారులు, నాయకులు

యూటీఎఫ్ నూతన కార్యవర్గం ఎంపిక

మస్తాన్

కిఫాయతుల్లా

చిన్నమండెం, న్యూస్‌టుడే: చిన్నమండెం మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.హరిప్రసాద్, ఎస్.జాబీర్, సీనియర్ నాయకులు చంద్రశేఖరరెడ్డి తెలిపారు. రాయచోటిలో ఎన్నికల పరిశీలకుడు శివారెడ్డి పర్యవేక్షణలో సోమవారం కార్యవర్గాన్ని ఎన్నుకున్నారన్నారు. మండల అధ్యక్ష, కార్యదర్శులుగా ఏ.మస్తాన్, ఎస్.కిఫాయతుల్లా, గౌరవాధ్యక్షుడుగా రెడ్డిమునిసుధాకర్, సహాధ్యక్షులుగా ఇస్మాయిల్, కోశాధికారిగా ఆదిల్ అహ్మద్‌లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పనిచేస్తామన్నారు.

అన్నమయ్య జిల్లా, సంబేపల్లి మండలం, మోటకట్ల గ్రామ పొలము, సర్వే నెంబర్ 465/1బి లో విస్తీర్ణం ఎ. 1.38 సెంట్ల భూమి విషయమై యావన్మంది ప్రజలందరికీ తెలియజేయు

బహిరంగ ప్రకటన

రాయచోటి గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి సమక్షంలో

O.S. No. 353/2025

వాది : పెద్దినేనికాల్వ హిమబిందు

మరియు

ప్రతివాదులు : పలవల అమర్నాథ్ రెడ్డి, తండ్రి: పి.సుబ్బారెడ్డి, **1.** పెద్దినేనికాల్వ ప్రకాశం, తండ్రి: పి.ఫకీరప్ప, **2.** పెద్దినేనికాల్వ వెంకటరమణ, తండ్రి: పి.పెద్ద వీర నాగులు, **3.** సిబ్యాల శకుంతల, భర్త: చెన్నప్ప, **4.** మస్తాన్ రెడ్డి, తండ్రి: (తెలియదు), **5.** హరి ప్రియ, భర్త: హరి, **6.** రామాంజుల నాయుడు, తండ్రి: (తెలియదు), **7.** గంగులమ్మ, భర్త: (తెలియదు), **8.** నాగేశ్వర @ హోటల్ నాగేషు, తండ్రి: (తెలియదు). (పై 1 నుండి 8 వరకు అందరూ రోడ్డువారి పల్లె, మోటకట్ల రెవెన్యూ గ్రామం, సంబేపల్లి మండలం, అన్నమయ్య జిల్లా వాస్తవ్యులు). **9.** జిల్లా కలెక్టర్, అన్నమయ్య జిల్లా, రాయచోటి, **10.** రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ (RDO), రాయచోటి డివిజన్, **11.** మండల రెవిన్యూ ఆఫీసర్ (తహసీల్దార్), సంబేపల్లి మండలం, **12.** సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (SP), అన్నమయ్య జిల్లా, **13.** స్టేషన్ హౌస్ ఆఫీసర్ (SHO), సంబేపల్లి పోలీస్ స్టేషన్, **14.** పంచాయతీ కార్యదర్శి, మోటకట్ల గ్రామ పంచాయతీ.

విషయం: యావత్ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, అన్నమయ్య జిల్లా, సంబేపల్లి మండలం, మోటకట్ల గ్రామం, పొలము సర్వే నెంబర్ 465/1బి లో విస్తీర్ణం ఎ.1.38 సెంట్ల భూమికి మా క్లయింట్ అయిన వాది (పెద్దినేనికాల్వ హిమబిందు) సంపూర్ణ హక్కుదారు మరియు అనుభవదారు. ఈ ఆస్తికి సంబంధించి మా క్లయింట్ పైన పేర్కొన్న ప్రతివాదులపై రాయచోటి గౌరవ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు DECLARATION OF TITLE, RECOVERY OF POSSESSION AND PERMANENT INJUNCTION నిమిత్తం O.S. దావా దాఖలు చేసియున్నారు. సదరు దావా గౌరవ న్యాయస్థానం విచారణలో ఉంది. Temporary Injunction Petition I.A. No. 1028/2025 (Not to change physical features), Temporary Injunction Petition I.A. No. 1027/2025 (Not to disturb the peaceful possession and enjoyment) పిటిషన్‌లు పెండింగ్‌లో ఉన్నాయి కావున, పైన తెలిపిన షెడ్యూల్ ఆస్తి విషయంలో ప్రతివాదులతో గాని, ఇతరులతో గాని ఎవరైనా కొనుగోలు ఒప్పందాలు చేసుకోవడం, అడ్వాన్సులు ఇవ్వడం, రిజిస్ట్రేషన్లు చేయించుకోవడం లేదా ఎలాంటి లావాదేవీలు జరిపినా అవి చెల్లవు మరియు చట్ట రీత్యా నేరం అని, అట్టి లావాదేవీలు గౌరవ కోర్టు తీర్పుకు లోబడి ఉంటాయని దీని ద్వారా హెచ్చరించడమైనది. అయినప్పటికీ, కొంతమంది అసాంఘిక శక్తులు ఈ ఆస్తిపై కన్నేసి అక్రమాలకు పాల్పడుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. కావున ఈ నోటీసు ద్వారా కోర్టు విచారణలో ఉన్న ఈ షెడ్యూల్ ఆస్తిలోకి ప్రతివాదులు గానీ, వారి ఏజెంట్లు గానీ లేదా మరెవరైనా అక్రమంగా ప్రవేశించరాదు. ఈ స్థలంలో ఎటువంటి శాశ్వత లేదా తాత్కాలిక నిర్మాణాలు చేపట్టరాదు. ఒకవేళ ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లయితే, వాటిని చట్టపరంగా తొలగించడమే కాకుండా, నిర్మాణదారులపై సివిల్ మరియు క్రిమినల్ చర్యలు (Civil and Criminal Action) తీసుకోబడును. ఆక్రమించుకోవడానికి లేదా కబ్జా చేయడానికి ప్రయత్నించడం తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుంది. కావున, యావన్మంది ప్రజలకు ఈ పత్రిక ప్రకటన మూలంగా పై విషయాలను [illegible] & Criminal [illegible] తెలియజేయడమైనది.

షెడ్యూల్ ఆస్తి వివరాలు :

అన్నమయ్య జిల్లా, రాయచోటి రెవెన్యూ డివిజన్, సంబేపల్లి మండలం, టి. సుండుపల్లి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, మోటకట్ల గ్రామం, రోడ్డువారి పల్లె సర్వే నం. 465/1బి లో విస్తీర్ణం ఎ.1.38 సెంట్లు **సరిహద్దులు: తూర్పు:** పి.రవీంద్ర భూమి, **పడమర:** రాయచోటి నుండి చిత్తూరు వెళ్ళు నేషనల్ హైవే 40 రహదారి, **ఉత్తరం:** పి.రవీంద్ర భూమి, **దక్షిణం:** దేవాలయం (గుడి).

ఇట్లు, వాది తరపు న్యాయవాదులు :

శ్రీమతి Y.R.ఉదయ శ్రీ, M.A., LL.B.,

శ్రీ K.హేమ చంద్ర రెడ్డి, M.A., LL.B., శ్రీ P.శ్రీకాంత్ మధూర్, B.Tech., LL.B.,

న్యాయవాదులు, కడప సిటీ, సెల్: 94417 38083.

తండాల అభివృద్ధికి కృషి

గాలివీడు, న్యూస్‌టుడే: ఏపీ బంజారా సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షుడుగా గాలివీడు మండలం తూముకుంట పంచాయతీ ప్రకాశ్‌నగర్ కాలనీకి చెందిన **మూడే సోనీకుమార్ నాయక్**ను ఎన్నుకున్నారు. ఈ మేరకు ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు ఎం.నాగేంద్రనాయక్ చౌహాన్ ఆదేశాలమేరకు సోమవారం నియామక పత్రాన్ని అందించినట్లు సోనీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తండాల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు.

ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

పుల్లంపేట, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన పుల్లంపేట పర్వతవర్ధినీదేవి సమేత శాంతిలింగేశ్వరాలయంలో దేవాదాయశాఖ అధికారులు ఆధ్వర్యంలో హుండీని లెక్కించారు. సోమవారం హుండీ లెక్కింపులో రూ.78,485లు ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా ఈవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ సొమ్మును స్వామి వారి ఖాతాలో జమ చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు


ర్యాలీగా వెళ్తున్న వైకాపా నాయకులు

రాయచోటి గ్రామీణ,న్యూస్‌టుడే: వైకాపా హయాంలో ఏర్పాటు చేసిన వైద్య కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తోందంటూ రాయచోటిలో వైసీపీ నాయకులు సోమవారం నిరసన తెలిపారు. స్థానిక శివాలయం నుంచి నేతాజి సర్కిల్ వరకు ర్యాలిగా వెళ్లారు. వైకాపా ముఖ్య నేతలు శ్రీకాంత్‌రెడ్డి, అమరనాథ్‌రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, ద్వారకనాథరెడ్డి, రామచంద్రారెడ్డి, సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతమైందన్నారు. ఈ నెల 18న కోటి సంతకాల ప్రతులను మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డికి అందజేయనున్నట్లు తెలిపారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 99899 97626

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 91771 11468

కార్మిక చట్టాలు రద్దు చేయాలని నిరంతర పోరాటం

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: కార్మిక ఉద్యోగులకు నష్టం చేసే చట్టాలను వెంటనే రద్దు చేయాలని యూఈఈడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజులు కోరారు. సోమవారం స్థానిక పురపాలక కార్యాలయం ఆవరణలో సీఐటీయూ జెండాను కార్మిక సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... లేబర్ కోడ్ల రద్దుకు నిరంతర పోరాటాలే మార్గమన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సుధీర్, రమణ, భాగ్యలక్ష్మి, రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరిస్తున్న కార్మిక సంఘాల నాయకులు

రాజంపేట, న్యూస్‌టుడే: స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో కార్మిక సమస్యలపై పోరాటం సాగిస్తామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సి.రవికుమార్ తెలిపారు. ఈ నెల 31 నుంచి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో నిర్వహిస్తున్న సీఐటీయూ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరతూ సోమవారం స్థానిక పురపాలక కార్యాలయం వద్ద సీఐటీయూ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్రంలోని భాజపా ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా మరో పోరాటం చేయాల్సి వస్తోందన్నారు. ఈ సభలకు అన్ని వర్గాల కార్మికులు తరలిరావాలన్నారు. కార్యక్రమంలో పురపాలక కార్మిక సంఘ నాయకులు పి.వి.రమణ, ప్రసాద్, ఓబయ్య, సుబ్బమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

వీరబల్లిలో వైద్య శిబిరం

వీరబల్లి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన వీరబల్లిలోని జడ్పీ పాఠశాల ఆవరణంలో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా తిరుపతి రమాదేవి సూపర్ స్పెషాలటీ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన రోగులకు పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రమాదేవీ సూప్ స్పెషాల్టీ వైద్యులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పించండి సారూ!


పునాదుల దశలోనే నిలిచి పోయిన ఇళ్ల నిర్మాణాలు

నందలూరు, న్యూస్‌టుడే: రాజంపేట, నందలూరు ప్రజలను గత వైకాపా చేసిన పాపం ఇంకా వెంటాడుతునే ఉంది. 2021వ సంవత్సరంలో వచ్చిన వరదలకు అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోవడమే గాక పరివాహక ప్రాంతాల్లో ఉన్న వారు ఇళ్లను కూడా కోల్పోయారు. గత వైకాపా ప్రభుత్వం వరద బాధితులైన తొగురుపేట గ్రామానికి చెందిన 50 కుటుంబాలకు నందలూరు మండలం పాటూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఐదు సెంట్ల ఇంటి స్థలం కేటాయించి ఇళ్లను మంజూరు చేసింది. అయితే ఆ ఇళ్లను కొండ ప్రాంతంలో ఇవ్వడంతో వారికి ఎలాంటి సదుపాయాలు కల్పించ లేదు. దీంతో అక్కడ ఇళ్లు నిర్మించుకోలేమని బాధితులు వాపోతున్నారు. ఇళ్లు నిర్మించుకోకుంటే ప్రభుత్వం నుంచి ఎలాంటి పథకాలు రావని, ఇళ్లు కూడా రద్దు చేస్తామని అధికారులు బెదిరిస్తున్నారని వరద బాధితులు చెబుతున్నారు. ఆ ప్రాంతంలో రోడ్డు, నీటి వసతి కల్పించలేదు. అయినా అక్కడ ఇళ్లు ఎలా నిర్మించుకొనేది అంటూ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మమ్మల్ని పట్టించుకొనే అధికారులు, ప్రజాప్రతినిధులు కరవయ్యారని వరద బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు బాధితులు మంజూరైన ఇళ్లు రద్దవుతాయని నీటి ట్యాంకులకు అద్దె చెల్లించి పునాదుల వరకు నిర్మించుకున్నారు. కొండ ప్రాంతం కావడంతో రహదారులు వేయక పోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఉండటం, రోజూ నీటి ట్యాంకర్లకు అద్దెలు చెల్లించ లేక ఇళ్ల నిర్మాణాలను పునాది దశలోనే ఆపేశారు. వరదలు వచ్చి నాలుగేళ్లవుతున్నా పట్టించుకొనే అధికారులు, ప్రజాప్రతినిధులు కరువయ్యారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ఆ ఇళ్ల స్థలాలకు కూత వేటు దూరంలోనే చెయ్యేరు, బోరు వేయడానికి నిధులున్నా కనీసం నీటి వసతి కూడా కల్పించకపోవడంతో సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి వసతులు కల్పించాలని బాధితులు కోరుతున్నారు.

హరిత ట్రైబ్యునల్ దృష్టికి చెరువు ఆక్రమణ

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట మండలం తాళ్లపాక చెరువు సర్వే నంబర్లు 1062, 1079, 1108, 1085, 1082, 1080లలో మొత్తం 170 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఈ చెరువును కొందరు ఆక్రమించినట్లు తాళ్లపాక గ్రామానికి చెందిన ఆకేపాటి శివశంకర్‌రెడ్డి జాతీయ హరిత ట్రైబ్యునల్‌ను ఆశ్రయించారు. ఆక్రమణకు సంబంధించిన అంశాలను ఆయన ట్రైబ్యునల్ అధికారులకు అందజేశారు. స్పందించిన ట్రైబ్యునల్ అధికారులు ఆక్రమితదారులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.

మండలాభివృద్ధికి కృషి చేయాలని వినతి

వీరబల్లి, న్యూస్‌టుడే: వీరబల్లి మండలాభివృద్ధికి కృషి చేయాలని తెదేపా మండల అధ్యక్షులు ఎం.భానుగోపాల్‌రాజు, తెదేపా మండల నాయకులు వై.రెడ్డెప్పరెడ్డి, వై.సురేంద్రారెడ్డిలు కోరారు. ఈ మేరకు మదనపల్లికి విచ్చేసిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. మండలంలో చాలా ప్రాంతాల్లో రోడ్లతో పాటు, సాగు, తాగునీటికి జనాలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తగు నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరించాలన్నారు. దీనిపై స్పందించిన మంత్రి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో భాజాపా జిల్లా నాయకులు నరేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే బాలల వికాసం

సుండుపల్లి, న్యూస్‌టుడే: బాల్య వివాహాల ముక్త్ భారత్ సాధనకు సమాజం చైతన్యంతో పాటు పడాలని జిల్లా బాల పరిరక్షణాధికారి పి.రామలక్ష్మి పిలుపిచ్చారు. సుండుపల్లి ప్రాథమిక పాఠశాల, వశిష్ఠ పాఠశాలల్లో సోమవారం అవగాహనా సమావేశాలు నిర్వహించారు. బాలల వికాసం అభివృద్ధి చదువుతోనే ముడిపడి ఉందని పిల్లలు బాగా చదువుకోవాలని, తల్లిదండ్రులు చదివించాలన్నారు. బాల్యవివాహాల ముక్త్ భారత్ సాధనకు కేంద్రం వంద రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యకక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎస్టీయూ రాష్ట్ర కార్యవర్గంలో జిల్లా వాసులకు చోటు

కడప విద్య, సుండుపల్లి, ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే : రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నికైంది. కడప నగరంలోని జిల్లాపరిషత్ కార్యాలయ ఆవరణలోని సమావేశహాలులో ఎన్నిక చేశారు. సంయుక్త అధ్యక్షులుగా ఎస్ఎండీ ఇలియాస్‌బాషా (కడప), జి.ఆదినారాయణరెడ్డి (అన్నమయ్య), కడియాల మురళి (అన్నమయ్య), డి.వేణుగోపాల్‌రెడ్డి (కడప), జి.జగన్‌మోహన్‌రెడ్డి (అన్నమయ్య), పి.వి.కృష్ణారెడ్డి (కడప)లను ఎన్నుకున్నారు. కార్యదర్శులుగా ఎస్.దాదాపీర్ (కడప), అశోక్‌కుమార్ (అన్నమయ్య)లున్నారు. ఆర్థిక కమిటీ సభ్యులుగా కె.బాస్కర్ (కడప), బి.మహదేవప్ప (కర్నూలు), ఏ.వేణుగోపాల్‌రెడ్డి (అన్నమయ్య)లు ఎన్నికయ్యారు.



పంటలు ఎండుముఖం.. వరుణుడిపైనే భారం

చీరాల అర్బన్, వేటపాలెం, న్యూస్‌టుడే

వర్షం పడితేనే అక్కడ పంటలు పండేది.. అయినా ఆశ చావక అన్నదాతలు ఏటా పంటలు సాగుచేసి నష్టపోతున్నారు. చీరాల నియోజకవర్గంలోని వేటపాలెం మండలం పాపాయిపాలెం, చీరాల మండలం కీర్తివారిపాలెం ప్రాంతంలో దాదాపు రెండు వేల ఎకరాల భూములున్నాయి. రైతులు వరి,

ఎండిపోతున్న వరి పంట

మినుము, వేరుసెనగ, మొక్కజొన్న పంటలు సాగు చేస్తారు. ఏటా వరుణదేవుడి కరుణ కటాక్షాలపైనే ఆధారపడతారు. వాతావరణం అనుకూలిస్తే పంట ఇంటికి.. లేదంటే పశువుల మేతకు వినియోగిస్తుంటారు. ఈ ఏడాది మొంథా తుపాను తరువాత వరుణుడు ముఖం చాటేశాడు.. ఫలితంగా ఈ ప్రాంతాల్లో సాగుచేసిన పంటలు ఎండిపోయే దశకు చేరడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఎగువ ప్రాంతంలోని పొలాలకు అక్కాయిపాలెం ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీరు అందుతోంది. ప్రజాప్రతినిధులు స్పందించి ఆ కాలువ నుంచి తమ భూములకు కూడా సాగునీరు మళ్లిస్తే పంటలకు ఇబ్బంది ఉండదని రైతులు పేర్కొంటున్నారు. సమస్య పరిష్కారానికి ఎత్తిపోతల పథకం ఒక్కటే శరణ్యమని ఆ ప్రాంత రైతులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు, నాయకులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పట్టించుకోవడం లేదు.. 'ఎంతోమంది ప్రజాప్రతినిధులు వస్తున్నారు. అయినా సమస్యపై స్పందించడం లేదు. ఏటా నష్టాలు తప్పడం లేదు. ఇక్కడ ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేస్తే దాదాపు రెండు వేల ఎకరాలకు చెందిన రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. అక్కాయిపాలెం ఎత్తిపోతల పథకం నుంచి నీళ్లు మళ్లించి(నా) ఇబ్బంది ఉండదు' అని పాపాయిపాలెం రైతు **కట్టెబోయిన శివరామయ్య** అన్నారు.

వర్షం పడితేనే పంట.. 'వర్షం పడితేనే పంట చేతికి వస్తుంది. లేకపోతే పెట్టిన పెట్టుబడి మొత్తం వదులుకోవాలి. ఇప్పటికే ఎకరానికి రూ.40 వేలకుపైగా వ్యయం చేశాం. నెలన్నరగా చినుకు లేకపోవడంతో పంటలు ఎండుముఖం పడుతున్నాయి. ఏం చేయాలో దిక్కుతోచడం లేదు' అని రైతు **బొమ్మిడి నాగరాజు** వివరించారు.

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: కొన్ని వారాలుగా గుడ్ల ధరలు పైపైకి ఎగబాకుతున్నాయి. మార్కెట్లో గత నెలలో రూ.6.70 ఉండగా ఒక్కసారిగా రూ.8కు చేరింది. ఇప్పుడు డజను రూ.95కు విక్రయిస్తున్నారు. వీటి ధరలు పెరగడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. నెక్ (నేషనల్

నిఘా కళ్లు గప్పి.. గంజాయి గుప్పు

- చాక్లెట్ల రూపంలో రవాణా
- ఒడిశా నుంచి రైళ్లలో సరఫరా

న్యూస్‌టుడే, బాపట్ల

అక్రమార్కులు కొత్త మార్గాల్లో గంజాయి అక్రమ రవాణా చేస్తున్నారు. ఒడిశా నుంచి చాక్లెట్ల రూపంలో ఏపీ, తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నారు. ఈగల్, ఎస్‌బీ, ఆర్పీఎఫ్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన దాడుల్లో ఈ విషయం బహిర్గతమైంది. విస్తృత తనిఖీలు చేపట్టి ఆ ముఠాల ఆట కట్టించాల్సిన అవసరం ఉంది.

గంజాయి ముఠాలు గతంలో కంటైనర్లలో వందల కిలోల సరకును 216ఏ, ఎన్‌హెచ్ 16 మీదుగా దక్షిణాది రాష్ట్రాలకు రవాణాచేసేవి. మార్టూరు సమీపంలోని బొల్లాపల్లి టోల్‌ప్లాజా, బాపట్ల పట్టణ శివారు సూర్యలంక బైపాస్ వంతెన వద్ద పోలీసులు, ఎక్సైజ్ అధికారుల తనిఖీల్లో భారీగా సరకు పట్టుబడింది. పోలీసుల ప్రత్యేక నిఘా నేపథ్యంలో అక్రమార్కులు ప్రయాణికుల్లా ఒడిశా నుంచి చెన్నై, తిరుపతి, బెంగళూరు, తిరువనంతపురం వెళ్లే రైళ్లలోని జనరల్ బోగీల్లో సంచులు, సూట్ కేసుల్లో గంజాయి రవాణా చేస్తున్నారు. గత మూడు నెలల్లో ఈగల్, ఎస్‌బీ, ఆర్పీఎఫ్, సివిల్ పోలీసులు రైళ్లలో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. వంద కిలోలకు పైగా గంజాయిని పట్టుకుని నిందితులపై కేసులు నమోదు చేశారు. దాడులతో కొంత అడ్డుకట్ట పడినా అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు.

రైలులో పట్టుబడిన గంజాయి చాక్లెట్లు

ఏమార్చడానికి కొత్త ఎత్తులు

❖ ఒడిశా నుంచి వస్తున్న రైళ్లలో బాపట్ల నుంచి చీరాల రైల్వే స్టేషన్ల మధ్య పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. వారిని ఏమార్చడానికి ముఠాలు కొత్త పన్నాగం పన్నాయి. గంజాయిని చాక్లెట్ల రూపంలోకి మార్చి రద్దీగా ఉండే జనరల్ బోగీల్లో ఉంచి తరలిస్తున్నారు. వీటిని విద్యా సంస్థల వద్ద విద్యార్థులకు సరఫరా చేసి మత్తుకు బానిసలుగా చేస్తున్నారు. మూడ్రోజుల కిందట పూరి - తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లో తనిఖీలు చేయగా 71 గంజాయి చాక్లెట్లు పట్టుబడ్డాయి.

❖ ఎస్‌బీ-2 ఇన్‌స్పెక్టర్ రాంబాబు మాట్లాడుతూ గంజాయి విక్రయించడం, రవాణా, కొనుగోలు చేయడం నేరమన్నారు. వీరిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ రవాణా, విక్రయాలపై 100, 112, 1972 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

బహిరంగ సభకు ఏర్పాట్లు

అటల్ - మోదీ సుపరిపాలన యాత్ర నేడు

బాపట్ల, న్యూస్‌టుడే: మాజీ ప్రధాని వాజ్‌పేయీ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా భాజపా చేపట్టిన అటల్ - మోదీ సుపరిపాలన యాత్ర మంగళవారం బాపట్ల చేరుకోనుంది. యాత్రలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కొలుసు పార్థసారథి, మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, జిల్లా ఎమ్మెల్యేలు, భాజపా జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు, జనసేన నేతలు పాల్గొననున్నారు. బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల సమీపంలోని మహాత్మాజీపురం 216ఏ ఎన్‌హెచ్ బైపాస్ కూడలిలో వాజ్‌పేయీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. విగ్రహావిష్కరణ, బహిరంగ సభ ఏర్పాట్లను భాజపా జాతీయ కౌన్సిల్ సభ్యుడు అన్నం సతీష్ ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు బంగారుబాబు సోమవారం పర్యవేక్షించారు.

పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడు

బాపట్ల, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడు, ఆయన త్యాగం వెలకట్టలేనిదని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ రోజును ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. డీఆర్వో గంగాధర్, ఆర్డీవో గ్లోరియా, డీఎంహెచ్‌వో విజయమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్ తదితరులు

మత్తు జోలికి వెళ్లకు... జీవితాన్ని చీకట్లోకి నెట్టకు!

కారంచేడు గేట్, రామకృష్ణాపురం (చీరాల అర్బన్), న్యూస్‌టుడే: ❖ మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇటువంటి వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. రోజుకు 30 వరకు ఈ తరహా కేసులు వెలుగులోకి వస్తున్నాయి.

పెరుగుతున్న డ్రంకెన్ డ్రైవ్ కేసులు

ఈ ఏడాదిలో నమోదైన మొత్తం కేసులు: **1379**

సెప్టెంబరు నుంచి ఇప్పటి వరకు: **972**

❖ ఇటీవల చీరాల పట్టణంలో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 15 మందిపై పోలీసులు కేసులు నమోదు చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఒక్కొక్కరికీ రూ.10 వేలు చొప్పున రూ.1.50 లక్షలు జరిమానా విధించారు.

తాగి వాహనాల నడపడం చాలా మందికి ఫ్యాషన్‌గా మారింది. ఇందులో యువత ఎక్కువగా కనిపిస్తోంది. మద్యం తాగడంతో మనిషి నిగ్రహశక్తిని కోల్పోతారని ఓవైపు నిపుణులు పేర్కొంటున్నారు. ఈ సమయంలో అనుకోకుండా ప్రమాదం జరిగితే ఇంట్లో వారికి తీరని దుఃఖాన్ని మిగుల్చుతున్నారు. కొన్నిసార్లు ఎదుట ప్రయాణించే వాహన చోదకులకు తీవ్ర గాయాలవుతున్నాయి. ఫలితంగా వారి జీవితాల్లో చీకట్లు నెలకొంటున్నాయి. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు అధిక శాతం మద్యం తాగినవే కావడం గమనార్హం. వీటిపై పోలీసులు అనేక హెచ్చరికలు చేస్తున్నారు. అవగాహన కార్యక్రమాలూ నిర్వహిస్తున్నారు. అయినా చాలా మందిలో కనువిప్పు కలగడంలేదు.

ఈనాడు - అమరావతి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ కొత్త ఉపకులపతి ఇంత వరకు రాలేదు. ఇన్‌ఛార్జి హోదాలో ఉన్న వీసీకి చెల్లింపుల అధికారం లేదు. ఫలితంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా క్లిష్ట పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు బోగస్ బిల్లులకు ఆమోద ముద్ర వేయించుకునేందుకు కొంతమంది కాచుక్కూర్చున్నారు.

ఏయూ ఉపకులపతి నియామకంపరంగా ఏడాదిన్నరగా ఇబ్బందులు కొనసాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం కొలువుదీరాక.. అప్పటివరకు ఉన్న వీసీపై ఆందోళనలు తలెత్తడం, ఆయన రాజీనామా అనంతరం ఇన్‌ఛార్జి వీసీగా గంగాధర్‌ను నియమించిన సంగతి తెలిసిందే. ఈయన గత అక్టోబరు మొదటి వారం వరకు ఆ బాధ్యతల్లో కొనసాగారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఉన్న బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ఎంటమాలజీ ప్రొఫెసర్ సామంతపూడి వెంకట సత్యనారాయణరాజును రెగ్యులర్ వీసీగా నియమిస్తూ గత అక్టోబరు 8న గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉత్తర్వులు జారీ చేశారు. అప్పటివరకున్న ఇన్‌ఛార్జి వీసీ గంగాధర్‌ను బాధ్యతల నుంచి రిలీవ్ కావాలని అందులో పేర్కొన్నారు. అనూహ్యంగా ఉత్తర్వులొచ్చి రెండు నెలలు దాటినా.. కొత్త వీసీగా సత్యనారాయణరాజు బాధ్యతలు స్వీకరించలేదు. పాలనాపరమైన ఇబ్బందుల దృష్ట్యా ఆయన వచ్చే వరకు ఇన్‌ఛార్జి బాధ్యతలు చూడాలని తిరిగి గంగాధర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఈయనకు పరిమిత అధికారాలివ్వడం, కొత్త వీసీ రాకపోవడం సమస్యగా మారింది. ఓ దశలో సత్యనారాయణరాజు రాకపోవచ్చంటూ ప్రచారం జరిగింది. ఎఫ్ఏసీ ఇస్తారంటూ ఇద్దరి పేర్లు క్యాంపస్‌లో బలంగా వినిపిస్తున్నాయి.

అసలే నీరసం.. ఫలితాలకు ఎడతెగని జాప్యం

గుంటూరు జీజీహెచ్‌లో రక్త పరీక్షలు, స్కానింగ్ రిపోర్టు కౌంటర్లను పెంచకపోవడంతో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఫలితాలు సకాలంలో అందక నీరసించిపోతున్నారు. రక్తపరీక్షల కేంద్రంలో ఒకే కౌంటర్ ఉంది. ఇక్కడి నుంచి ఓపీ చికిత్స కేంద్రం వరకు వందలాది మంది రోగులు గంటల తరబడి నిలబడాల్సి వస్తోంది. కనీసం వారు కూర్చోడానికి ఏర్పాట్లు చేసినా బాగుండేది. రక్తపరీక్షల రిపోర్టుల కోసమే రోజుల తరబడి తిరగాల్సి వస్తోందని బాధితులు వాపోతున్నారు.

– ఈనాడు అమరావతి

రక్త పరీక్షల పత్రాల కేంద్రం వద్ద క్యూలైన్లో రోగులు

(c) eenadu

స్వచ్ఛ గ్రామమే అభివృద్ధికి సూచిక

మంత్రి గొట్టిపాటి

అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి రవికుమార్

రావినూతల (మేదరమెట్ల), న్యూస్‌టుడే: స్వచ్ఛ గ్రామమే అభివృద్ధికి సూచికగా కనిపిస్తుందని రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కొరిశపాడు మండలం రావినూతలలో సోమవారం పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. రూ.1.30 కోట్లతో నిర్మించిన మురుగు కాలువలు, సీసీ రోడ్లు, రూ.20 లక్షలతో నిర్మించిన సామాజిక భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి మాట్లాడుతూ.. గ్రామంలోని కాలువల్లో పూడిక ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. ప్రతి వీధికి చెత్తకుండీ ఏర్పాటు చేయించాలన్నారు. సౌర ఇంధనాన్ని సద్వినియోగం చేసుకునే భాగంలో ఏర్పాటు చేసిన సూర్యఘర్ పథకాన్ని అందరికీ చేరువ చేసేలా చూడాలని సిబ్బందికి తెలిపారు. నియోజకవర్గానికి 10 వేల సోలార్ యూనిట్లు ఏర్పాటు చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో విద్యుదీకరణలో భాగంగా 1.75 కోట్లతో నూతన స్తంభాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో కొత్తగా 30 ఆరోగ్య ఉపకేంద్రాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. వీటి నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ వేగంగా పూర్తి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. అనంతరం గ్రామంలో సమస్యలకు సంబంధించి అర్జీలు స్వీకరించారు. ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి, సర్పంచి విజయవీణ, విద్యుత్తు శాఖ ఈఈ నల్లూరి మస్తాన్‌రావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసరావు, ఏఎంసీ ఛైర్మన్ వరగాని పద్మావతి, తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు సింబోతు సత్యనారాయణ, నాయకులు కారుసాల నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, రమణ పాల్గొన్నారు.

బ్యాటు.. బంతి.. బైక్‌లు

- ఈ నెల 20న టోర్నీ ప్రారంభం
- ఈఎస్ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

ఈనాడు క్రికెట్‌కు రంగం సిద్ధం

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల ఆటగాళ్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ టోర్నీ రానే వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కళాశాలల జట్లు బరిలో దిగే ఈఎస్ఎల్ క్రికెట్ కప్ 15వ సీజన్‌కు ఈ నెల 20న తెరలేవనుంది. బీసీసీఐ సీనియర్ సెలెక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో ఈఎస్ఎల్ కప్‌ను ఆవిష్కరించనున్నారు. టోర్నీలో బ్యాటు, బంతితో అసాధారణ ప్రతిభ కనబరిచే క్రికెటర్లకు బైక్‌లు బహుమతులుగా దక్కనున్నాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'లుగా నిలిచే ఆటగాళ్లకు చెరో బైక్ లభించనుంది. ఈఎస్ఎల్ సీజన్-15ను ప్రకటించగానే అద్భుత స్పందన లభించింది. తెలుగు రాష్ట్రాల కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఈనాడు క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాయి. గత నెల 14న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచాయి. సోమవారం దరఖాస్తులకు తుది గడువు కాగా.. సుమారు 1000 జట్లు ఎంట్రీలు నమోదు చేసుకున్నాయి. మొదట తెలుగు రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం ప్రాంతీయ స్థాయి టోర్నీ జరుగుతుంది. ప్రాంతీయ విజేతలు అంతర్ రాష్ట్ర స్థాయి లీగ్‌లో తలపడతాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు గ్రాండ్ ఫైనల్స్‌లో పోటీపడతాయి. విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు.. ప్రతిభావంతులకు బైక్‌లతో పాటు ఆకర్షణీయమైన బహుమతులు లభించనున్నాయి.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative

Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)

Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

District Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT

TV Partner: ETV ఆంధ్రప్రదేశ్

Organised by ఈనాడు

పీజీఆర్ఎస్‌కు 75 అర్జీలు

చట్టపరిధిలో సమస్యలు పరిష్కారం

బాపట్ల, న్యూస్‌టుడే: పీజీఆర్ఎస్‌లో సమస్యలపై ప్రజలు ఇచ్చిన అర్జీలను చట్ట పరిధిలో విచారించి సత్వర న్యాయం చేస్తామని ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో 75 అర్జీలు వచ్చాయి. అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా తెలుసుకుని అర్జీలు స్వీకరించారు. సంబంధిత పోలీస్‌స్టేషన్ల సీఐలు, ఎస్సైలకు ఫోన్ చేసి అర్జీలను వేగంగా విచారించాలని ఆదేశించారు. నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని చెప్పారు. వృద్ధులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సహృదయ భావన చూపాలన్నారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రుల బాగోగులు చూడాల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు. అమ్మానాన్నలను సరిగా చూడకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని హితవు పలికారు. కుటుంబ కలహాలు, స్థల వివాదాలు, నగదు లావాదేవీలకు సంబంధించి సమస్యలపై ఎక్కువ అర్జీలు వచ్చాయి. డీఎస్పీలు రామాంజనేయులు, బాలమురళీకృష్ణ, ఇన్‌స్పెక్టర్ భుజంగరావు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

బాపట్ల, న్యూస్‌టుడే: పీజీఆర్ఎస్‌లో ప్రజల నుంచి అందే ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో పీజీఆర్ఎస్ నిర్వహించారు. జిల్లాలోని నలుమూలల నుంచి అధికారులకు 173 అర్జీలు అందాయి. రెవెన్యూ, డివిజన్, మండలస్థాయిలో పీజీఆర్ఎస్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ-ఆఫీస్ విధానాన్ని అధికారులు అలవరుచుకోవాలన్నారు. ఈ విధానంలో 9గంటల్లో బాపట్ల జిల్లా నుంచి 1363 ఫైల్స్ చూడటం, పరిష్కరించటంతో రాష్ట్రంలోనే బాపట్ల ఏడో స్థానంలో నిలిచిందన్నారు. ఖజానా శాఖలో ఈ-ఫైల్స్ ఒక్కటి కూడా నమోదు కాకపోవడంపై ఆరా తీశారు. కచ్చితంగా ఈఫైలింగ్ జరగాలని సూచించారు. పంచాయతీ, డీఆర్‌డీఏ, చీరాల మున్సిపాల్టీ, వేటపాలెం తహసీల్దార్ల పరిధిలో అర్జీలు పెండింగ్ ఉండటంపై ఆరా తీశారు. డీఆర్వో గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా, డీఎంఅండ్‌హెచ్‌వో ఎస్.విజయమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు తదితరులు పాల్గొన్నారు.

బహుళ ప్రయోజన మొక్కలు రూపొందించాలి

మార్టూరు: అటవీశాఖ బహుళ ప్రయోజనాలు కలిగిన మొక్కలు రూపొందించి పర్యావరణానికి నష్టం కలిగించకుండా చూడాలని ఆంధ్ర నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దండా వీరాంజనేయులు కోరారు. సోమవారం స్థానికంగా జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత ప్రభుత్వ విత్తన చట్టం ముసాయిదాలో చిన్నరైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మినహాయింపులు ఇవ్వాలన్నారు.

విధులకు వెళ్లినా సీఎల్ మార్క్!

ఒకేసారి అందరి ఉపాధ్యాయులకు హెచ్ఎం షాక్

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: ఆ ఉపాధ్యాయులు రోజులాగే పాఠశాలకు హాజరయ్యారు. కానీ ఊహించని విధంగా ప్రధానోపాధ్యాయుడు ఒకేసారి అందరికీ సీఎల్ మార్క్ వేయడంతో అంతా తెల్లబోయారు. ఈ సంఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని ఒక గ్రామ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొన్ని రోజులుగా అనారోగ్యంపై సెలవు పెట్టి సోమవారం విధులకు హాజరయ్యారు. రిజిస్టర్‌లో తనకు సీఎల్ మార్కు వేసి ఉండటాన్ని గుర్తించి ఆగ్రహానికి లోనయ్యారు. ఈక్రమంలో బడికి హాజరైన వారందరికీ సీఎల్ మార్కు పెట్టారు. దీంతో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులంతా అవాక్కయ్యారు. ఇదేమిటని కొందరు గట్టిగా ప్రశ్నించారు. మరికొందరు ఇది సరికాదని హితవు పలికారు. కానీ వీరి వేదన అరణ్యరోదనే అయింది. కొద్దిసేపటి తర్వాత హెచ్ఎం అందర్నీ పిలిచి హాజరుపట్టీలో సంతకాలు పెట్టుకునే అవకాశం ఇవ్వడంతో సమస్య తాత్కాలికంగా సద్దుమణిగింది. కానీ ఈ చర్య మండల వ్యాప్తంగా చర్చకు దారితీసింది. ఇదే హెచ్ఎం. తాను గతంలో పనిచేసిన మరో ఉన్నత పాఠశాలలో కూడా అందరికి సీఎల్ వేశారని చెబుతున్నారు. ఈ అంశంపై ఉపాధ్యాయులు కొందరు ఫోన్‌లో ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

త్యాగధనుడు పొట్టి శ్రీరాములు

పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్పీ ఉమామహేశ్వర్

బాపట్ల, న్యూస్‌టుడే: పొట్టి శ్రీరాములు త్యాగధనుడని ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవే సంకల్పంగా పోలీసు సిబ్బంది విధులు నిర్వహించాలన్నారు. తెలుగు ప్రజల హక్కుల సాధనలో ఆయన చూపిన మార్గం నేటితరానికి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. డీసీఆర్బీ డీఎస్పీ పి.బాలమురళీకృష్ణ, ఏఆర్ డీఎస్పీ పి.విజయసారథి, ఏవో బి.శ్రీనివాసరావు, ఆర్ఐ షేక్ మౌలుద్దీన్, డీపీవో, సిబ్బంది పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE II ADDL JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT KUKATPALLY
OS.NO: 726/2025
BETWEEN:
Bhaskar Agrochemicals Limited ....Plaintiff
AND:
M/s. Agro Rythu Seva Kandram and another ....Defendants
To
Def No.2. Mr. Subbarao Mundru, S/o. Venkatarayudu Mundru, Partner of M/s. Agro Rythu Seva Kandram, #2-55, Savalyapuram Village, Kanumarlapudi Mandal, Guntur District, Andhra Pradesh - 522646. Cell: 9441753359.
Please take notice that the plaintiff has instituted a suit against you for recovery of amount. You are hereby summoned to appear in the court in person or by a pleader duly instructed on the 6th day of January, 2026 at 10-30 o'clock in the forenoon and answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defence. Otherwise the suit will heard and determined in your absence.
Adjournment date: 06-01-2026.
(By order of the Court)
Place: Kukatpally
Date: 15-12-2025
M/s. SVS Chowdary (TS/639-A/1989), Advocates, having Chambers at #501, Bhavani Shakti Homes, Plot No.116A-118, Avenue-2, Rajiv Nagar, Hyderabad-500 045: Email: svs@svscy.net: Cell: 98 660 10103

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎం కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

పల్స్ పోలియోను విజయవంతం చేయాలి

బాపట్ల, న్యూస్‌టుడే: ఈనెల 21న జరిగే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ సూచించారు. పల్స్‌పోలియో కార్యక్రమంపై జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ రూపొందించిన గోడప్రతులను సోమవారం రాత్రి కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. 21న జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో 22, 23వ తేదీల్లో ఇంటింటికి వెళ్లి చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలన్నారు. ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పక పోలియో చుక్కలు వేయించాలన్నారు. రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించిన జిల్లాలోని 17 వైద్యశాలలకు అవార్డులు ప్రదానం చేశారు. డీఆర్వో గంగాధర్‌గౌడ్, డీఎంహెచ్‌వో విజయమ్మ, ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, ఏవో మల్లికార్జునరావు, పలువురు వైద్యులు పాల్గొన్నారు.

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్, డీఆర్వో గంగాధర్‌గౌడ్, డీఎంహెచ్‌వో విజయమ్మ

రాష్ట్రస్థాయి పోటీలకు చెరుకుపల్లి విద్యార్థుల ఎంపిక

విద్యార్థులతో హెచ్ఎం లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు

చెరుకుపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: మండల కేంద్రం చెరుకుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పలు పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 14న కర్లపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాక్స్ లంగడి పోటీలు అండర్-17 విభాగంలో పి.లీలా మోహన్‌కృష్ణ, ఎం.తపస్విని, అండర్-12 విభాగంలో టి.రాహుల్, ఎం.యోగవర్షిణి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. వీరు ఈనెల 21న నెల్లూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారు. ఈనెల 14న నకిరేకల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఖోఖో ఎంపికల్లో అండర్-17 బాలిక జిల్లా జట్టుకు టి.ఉమా హర్షిత, కె.వాసంతి ఎంపికయ్యారు. వీరు ఈనెల 19న జె.పంగులూరులో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని హెచ్ఎం కె.లక్ష్మీనారాయణ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఆయన సోమవారం పాఠశాలలో అభినందించారు.

వేమూరు వైకాపా బాధ్యుడు అశోక్‌బాబుపై కేసు

సీఐపై దౌర్జన్యం చేస్తున్న అశోక్‌బాబు

బాపట్ల: పోలీసు విధులను అడ్డుకుని బెదిరించారని బాపట్ల జిల్లా వేమూరు అసెంబ్లీ నియోజకవర్గ వైకాపా బాధ్యుడు వరికూటి అశోక్‌బాబుపై బాపట్ల పట్టణ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. పీపీపీ విధానంలో వైద్య కళాశాలల నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ సేకరించిన సంతకాల పత్రాలతో వైకాపా నేతలు జిల్లా కేంద్రం బాపట్లలో సోమవారం ప్రదర్శన నిర్వహించారు. పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో వైఎస్సార్ విగ్రహం వద్ద 216ఏ జాతీయ రహదారిలో ట్రాఫిక్‌కు అవరోధం కలిగిస్తూ అశోక్‌బాబు కారును డ్రైవర్ నడుపుతున్నారని, ముందుకు వెళ్లరాదని పట్టణ సీఐ రాంబాబు అభ్యంతరం చెప్పారు. సీఐ వద్దకు అశోక్‌బాబు వచ్చి వాదనకు దిగారు. ఎవరి కోసం ఇక్కడ ఉన్నావంటూ సీఐపై దురుసుగా వ్యవహరించారు. ప్రజలు ఇబ్బంది పడరాదని, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడటానికే తాను వచ్చినట్లు సీఐ అన్నారు. ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. సీఐ గట్టిగా జవాబు ఇచ్చారు. మా ప్రభుత్వమే మళ్లీ వచ్చేది నువ్వు జాగ్రత్తా అంటూ అశోక్‌బాబు హెచ్చరించారు. వైకాపా ఇన్‌ఛార్జి దౌర్జన్య వ్యవహారం పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. సీఐపై దురుసుగా ప్రవర్తించారని అశోక్‌బాబుపై పోలీసులు కేసు నమోదు చేశారు.

ఎండు మిరపకాయల చోరీ.. ఆరు నెలల జైలు

అద్దంకి, న్యూస్‌టుడే: ఎండు మిరపకాయలు అపహరించిన కేసులో నిందితుడికి అద్దంకి అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి.అఖిల ఆరునెలల శిక్ష విధిస్తూ సోమవారం తీర్పు చెప్పారు. పోలీసులు అందించిన సమాచారం మేరకు.. అద్దంకి మండలం రాళ్లపల్లి గ్రామానికి చెందిన డి.శ్రీనివాసరావు పది క్వింటాళ్ల ఎండు మిరపకాయలను పొలంలోని కల్లంలో ఆరబోసుకున్నారు. వీటి విలువ రూ.1.50 లక్షలు ఉంటుంది. వీటిని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లు ఈ ఏడాది ఫిబ్రవరి 7న అద్దంకి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు విచారణ జరిపి ఒంగోలుకు చెందిన సీహెచ్.మధు నిందితుడిగా గుర్తించి, అరెస్టు చేశారు. అతని నుంచి పది క్వింటాళ్ల ఎండుమిర్చి, టాటా ఏస్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. విచారణ అనంతరం మధుకు న్యాయమూర్తి శిక్ష విధించినట్లు సీఐ సుబ్బరాజు తెలిపారు.

ఓవరాల్ ఛాంపియన్ విశాఖపట్నం

విశాఖపట్నం జట్టుతో నిర్వాహకులు

బాపట్ల: బాపట్ల ఆర్ట్స్‌అండ్ సైన్స్ కళాశాల మైదానం వేదికగా ఈనెల 13 నుంచి 14 వరకు జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో ఓవరాల్ ఛాంపియన్‌గా విశాఖపట్నం జిల్లా నిలిచినట్లు ఏపీ మాస్టర్స్ అథ్లెటిక్స్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ లాల్‌వజీర్ సోమవారం తెలిపారు. పురుషుల విభాగంలో బాపట్ల జిల్లా, మహిళల విభాగంలో కర్నూలు జిల్లాలు విజేతలుగా నిలిచాయన్నారు. పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 450 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు చెప్పారు. విజేతలకు బాపట్ల ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు ముప్పలనేని శేషగిరిరావు, మానం నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్‌లు బహుమతులు అందజేశారన్నారు. ఏపీ మాస్టర్స్ అథ్లెటిక్స్ సెక్రటరీ ఎం.రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట్రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ నజీర్ తదితరులున్నారు.

ముగ్గురు విద్యార్థులకు అస్వస్థత

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని ఏవీవీ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు సోమవారం అస్వస్థతకు గురయ్యారు. పాఠశాలకు చెందిన పి.పుష్పరాజు 10వ తరగతి చదువుతున్నాడు. ప్రార్థన సమయంలో కళ్లు తిరిగి పడిపోవడంతో వెంటనే పాఠశాల సిబ్బంది ఏరియా వైద్యశాలకు తరలించారు. వైద్యులు పరీక్షలు నిర్వహించి లవణాల హెచ్చుతగ్గులతో హార్ట్‌లో సమస్య వస్తుందని గుర్తించారు. మెరుగైన చికిత్స కోసం పుష్పరాజును గుంటూరు తరలించారు. అనంతరం పదో తరగతి చదివే పావని, సుభాష్ అస్వస్థతకు గురయ్యారు. వీరు నీరసంతో పడిపోయారని వైద్యులు తెలిపారు. మండల విద్యాశాఖాధికారి నిరంజన్ విద్యార్థుల వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు సమస్య ఎదురైతే వెంటనే స్పందించాలని చెప్పారు. అలాగే ఉన్నతాధికారులకు తెలియజేశామన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

JOBS

Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, T/Callers: 12K- 18K. Vijayawada. ✆ 8121618919, 8978043042.

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్‌ఎస్టేట్ సర్వీసెస్ నందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50) టెలీకాలర్స్ (10) DDOలు (10) కావలెను. 99920 82456.

చుట్టుగుంట నుండి యడ్లపాడు ఫ్లైవే వరకు గల పరిసర ప్రాంతాల్లో పనిచేయుటకు సెక్యూరిటీగార్డులు మరియు సూపర్వైజర్ కావలెను. 9149986335, 9652689259.

కేర్‌టేకర్ కావలెను. గుంటూరులో ఇంట్లోనే ఉండి పెద్ద వయస్సు గల మగవారిని చూసుకోవలెను. ఏబాదరబందీ లేకుండా ఉన్న మగవారు మాత్రమే కావలెను. 10వ తరగతి చదివి ఉండవలెను. జీతము: నెలకు 12000/- రూ||లు, సంవత్సరమునకు బోనస్: 40000/- రూ||లు, మరియు భోజనం వసతి కల్పించబడును. సంప్ర: 9010299252.

సివిల్‌లో 2 to 5 yrs. అనుభవం గల B.Tech చదివిన సివిల్ ఇంజనీర్లుకావలెను. గుంటూరులో కంపెనీలో పనిచేయుటకు. ✆ 94901 57852.

వంట మనిషి కావలెను: గుంటూరు పట్టణంలో ఏ.టి.అగ్రహారం నందు గృహములో వెజ్ మరియు నాన్‌వెజ్‌లో అన్నిరకముల వంటలు చేయుటకు అనుభవము కలిగిన (ఆడ) వంట మనిషి కావలెను. ✆ 9398991579.

ఫోర్స్ మోటార్స్ LCV వెహికల్స్ రిపేరు చేయుటకు అనుభవమున్న మెకానిక్స్ కావలెను. ఆటోనగర్, గుంటూరు. 9493240543.

అజయ్ టెక్స్‌టైల్స్, కొత్తపేట గుంటూరు. పనిచేయుటకు హెల్పర్స్ (యువకులు) కావలెను. అ: 10th/ ఇంటర్ పా/ ఫె. జీతం: 10K 8555893938.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు SENIOR CONSTRUCTION SITE IN-CHARGES గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము 50000/- నుండి 60000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: CIVIL Diploma మరియు CIVIL Engineering. వయస్సు: 30 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 8978480429.

గుంటూరులో మా ఇంటి నుండి Online Job చేయుటకు ఒక మహిళా ఉద్యోగి కావలెను. శాలరీ: 10K. 6309317089.

MARKETING/ SALES

Wanted Marketing Managers. Simple & Smart Work using Mobile, Work from any where, Best salary & incentives, Special offer for Marketing Experience & Retired people. ✆ 91823 48839.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

ఎస్కేపు కాలువలోకి ఎరువుల ట్రాక్టర్ బోల్తా

గోవాడ(అద్దంకి), న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తూ సాగర్ ఎస్కేపు కాలువలోకి ఎరువుల ట్రాక్టర్ బోల్తా కొట్టిన సంఘటన సోమవారం సాయంత్రం మండలంలోని గోవాడ సమీపంలో చోటుచేసుకుంది. గ్రామస్థులు అందించిన వివరాల మేరకు.. గోవాడకు చెందిన రైతులు ఎరువుల బస్తాలు కొనుగోలు చేసి ట్రాక్టర్‌లో వాటిని ఇంటికి తరలిస్తున్నారు. గ్రామ సమీపంలోని సాగర్ ఎస్కేపు కాలువ వద్దకు రాగానే ట్రాక్టర్ ప్రమాదానికి గురైంది. ఇంజిన్ కాలువలోకి దూసుకెళ్లగా, ట్రాలీ బోల్తా పడింది. ట్రాలీలోని 70 బస్తాల్లో 40 నీళ్లపాలయ్యాయి. కాలువలో నీరు లోతుగా లేకపోవడంతో చోదకుడు సురక్షితంగా బయటపడ్డాడు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు భారీగా తరలివచ్చారు.

వైద్య కళాశాలల నిర్వహణ తీరుపై నిరసన

బాపట్ల, న్యూస్‌టుడే : బాపట్ల జిల్లా వైకాపా ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ఆ పార్టీ నాయకులు సోమవారం పట్టణంలోని డీఎంపల్లి నుంచి చీలురోడ్డు వరకు ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొని పీపీపీ విధానాన్ని రద్దు చేయాలని తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మేరుగ నాగార్జున, ఆయా నియోజకవర్గాల సమన్వయకర్తలు కోన రఘుపతి, ఇ.గణేష్, వి.అశోక్‌బాబు, అశోక్, జి. మధుసూదన్‌రెడ్డి, కె.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన ప్రదర్శనలో వైకాపా నాయకులు

19 నుంచి రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలు

జె.పంగులూరు, న్యూస్‌టుడే: పంగులూరులోని మాగుంట సుబ్బరామిరెడ్డి బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాలలో 44వ రాష్ట్ర స్థాయి అండర్ 18 బాల బాలికల ఖోఖో పోటీలు నెల 19,20,21 తేదీల్లో జరుగుతాయని రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ ఛైర్మన్ బాచిన చెంచు గరటయ్య, రాష్ట్ర కార్యదర్శి కరిచేటి హనుమంతరావు తెలిపారు. స్థానిక కళాశాలలో ఖోఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు మేకల సీతారామిరెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీల్లో 195 మంది బాలురు, 195 మంది బాలికలు పాల్గొంటారని చెప్పారు. మూడు రోజుల పాటు పగలు రాత్రి మ్యాచ్‌లు జరుగుతాయని వివరించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా ఖోఖో సంఘం అధ్యక్షుడు వసంత రఘుబాబు, రావూరి రమేష్, రాయిని వెంకటసుబ్బారావు, బాచిన చౌదరిబాబు, రంగారావు, నాగార్జున పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, రిటైల్ ధర - 152, చికెన్ విత్‌స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 252 చికెన్ స్కిన్‌లెస్ - 262.

హేతువాద ప్రముఖుడు హరిబాబు మృతికి నివాళి


కరి హరిబాబు (పాత చిత్రం)

ఇంకొల్లు, న్యూస్‌టుడే: భారత హేతువాద సంఘ ప్రతినిధి, రాడికల్ హ్యూమనిస్టు సెంటర్ ప్రధాన కార్యదర్శి కరి హరిబాబు(69) మృతిచెందారు. కొద్దికాలంగా అనారోగ్యంతో ఉన్న ఆయన సోమవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. 1975 నుంచి హేతువాద ఉద్యమంలో చురుకుగా పనిచేశారు. హేతువాది పత్రిక పంపిణీదారుగా, హేతువాద, మానవవాద అధ్యయన తరగతుల్లో ఉపన్యాసకునిగా, రచయితగా ఉద్యమానికి సేవలు అందజేశారు. హరిబాబు మృతికి భారత హేతువాద సంఘం ప్రతినిధులు సత్యనారాయణ, హనుమంతరావు, ఏపీ హేతువాద సంఘం ప్రతినిధులు సంతాపం తెలిపారు.

జాతీయస్థాయి యోగాసన పోటీలకు ఎంపిక

చందలూరు (జె.పంగులూరు), న్యూస్‌టుడే: అనంతపురంలో జరిగిన యోగాసన భారత్ స్టేట్ మీట్ పోటీల్లో చందలూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎన్.శ్రుతి లెగ్గుబ్యాలెన్స్‌లో ప్రథమం, హ్యాండ్ బ్యాలెన్స్‌లో ద్వితీయ స్థానం సాధించగా.. ట్రెడిషన్ విభాగంలో ఎం.వెంకటేష్ ద్వితీయ స్థానం సాధించినట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి కొండా ప్రతిమ తెలిపారు. వీరు మహారాష్ట్రలో ఈ నెల 29, 30, 31 తేదీల్లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. వీరిని ప్రధానోపాధ్యాయిని గిరిజ, పీడీ మధుమూర్తి అభినందించారు.

శ్రుతి, వెంకటేష్‌ను అభినందిస్తున్న ప్రతిమ, మధుమూర్తి

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

ఆలయ అభివృద్ధికి కృషి



ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు

చుండూరు, న్యూస్‌టుడే: ట్రస్టు బోర్డు సభ్యులు ఆలయాల అభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే ఆనందబాబు చెప్పారు. మండలం యడ్లపల్లిలోని శ్రీయోగానంద లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు, ఛైర్ పర్సన్ ప్రమాణ స్వీకారం జరిగింది. దీనికి ఆయన హాజరయ్యారు. అనంతరం యడ్లపల్లి సొసైటీ పరిధిలోని పలువురు రైతులకు రూ.17.67 లక్షల చెక్కులు అందజేశారు.

అక్రమ కట్టడాలు, లేఔట్‌ల క్రమబద్ధీకరణ

మాట్లాడుతున్న టౌన్‌ప్లానింగ్ అధికారి సుబ్బారావు

అమృతలూరు, న్యూస్‌టుడే: అక్రమ కట్టడాలు, లేఔట్‌లు క్రమబద్ధీకరించుకోవాలని సీఆర్‌డీఏ టౌన్‌ప్లానింగ్ అధికారి సుబ్బారావు అన్నారు. గోవాడ గ్రామ సచివాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 60 చదరపు గజాలు పైబడిన నిర్మాణాలు, అనుమతులు లేని లేఔట్లలో స్థలాలు క్రమబద్ధీకరణకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సర్పంచి మండవ విజయలక్ష్మి, కార్యదర్శి కోమల, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సజ్జావారిపాలెంలో హిందూ మహా సమ్మేళనం

మాట్లాడుతున్న అయోధ్య చిదంబర శాస్త్రి

ఉల్లిపాలెం(నగరం), న్యూస్‌టుడే: హైందవ ధర్మరక్షణతో పాటు కులభేదాలు లేని హిందూ సమాజ నిర్మాణం కోసం మనందరం పని చేయాల్సిన ఆవశ్యకత ఉందని అయోధ్య రామాలయ యంత్ర సమర్పకులు అన్నదానం చిదంబర శాస్త్రి అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం ఆధ్వర్యంలో సజ్జావారిపాలెంలో నిర్వహించిన హిందూ మహా సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. హిందూ ధర్మ ప్రచారం నిరంతరం కొనసాగాలన్నారు. సనాతన ధర్మం విశిష్టతను ప్రతిఒక్కరికీ వివరించాలన్నారు. సనాతన ధర్మ ప్రచారంతో దేశం సుసంపన్నమవుతుందని చెప్పారు. కార్యక్రమంలో అద్దేపల్లి రాఘవులు, జిల్లా ప్రచారక్‌లు గౌతమ్, వరికూటి శివగోపి, జంజనం హేమశంకరరావు, ఉల్లంగుంట గోపీ కృష్ణ, చింతల మరళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కదల్లేని దుస్థితి... దయనీయ పరిస్థితి

పింఛనుకు నోచుకోలేని పేదలు

న్యూస్‌టుడే, బాపట్లటౌన్, బాపట్ల

కర్లపాలెం, నగరం మండలంలో కొందరు కదల్లేని స్థితిలో మంచానికే పరిమితమైనా పింఛను రావడం లేదు. దయనీయ పరిస్థితిలో కాలం వెళ్లదీస్తున్నారు. ఎవరు వచ్చి సాయం చేస్తారా అని ఎదురుచూస్తున్నారు. ఇరుగు పొరుగు కూడా ఏమీ చేయలేని నిస్సహాయ పరిస్థితి నెలకొంది. పింఛను అందించి భరోసా ఇవ్వాలని బాధితులు కోరుతున్నారు.

మూడేళ్ల నుంచి అవస్థలు..

★ కర్లపాలెం మండలం పాతపాలెనికి చెందిన దేవరంపాటి బోడెమ్మ మూడేళ్ల నుంచి పక్షవాతంతో మంచంలోనే ఉంటోంది. ఆమెకు ఒకరూ లేరు. చేయి పనిచేయవు. మందులు వాడినా వయసు రీత్యా కోలుకోలేని పరిస్థితి. ఆమెకు అందాల్సిన పింఛను కోసం బంధువులు మూడేళ్ల నుంచి గ్రామ, మండల, జిల్లాస్థాయి అధికారుల చుట్టూ తిరిగి వేసారిపోయారు. కలెక్టర్ కార్యాలయంలో రెండుసార్లు అర్జీలు పెట్టుకున్నా ఆమెకు పింఛను మంజూరు కాలేదు. భర్త మరణించిన కొద్దిరోజులకే ఆమెకు పక్షవాతం వచ్చింది. భర్తకు వృద్ధాప్య పింఛను అందేది. ప్రస్తుతం ఆమె దయనీయ పరిస్థితిలో కొట్టుమిట్టాడుతోంది.

ఆదరించే వారు లేక..

పేరలి పంచాయతీ బుల్లావారిపాలెనికి చెందిన జోగి రత్నకుమారి రెండేళ్ల క్రితం పక్షవాతానికి గురైంది. అనంతరం మంచానికే పరిమితమైంది. ఆమెను చూడటానికి నా అనేవారు లేక ఇబ్బందులు పడుతోంది. పింఛను అయినా అందితే భరోసా ఉంటుంది. ఆమెకు ఆధార్, రేషన్‌కార్డు కూడా లేకపోవడంతో సతమతమవుతోంది. పింఛను వచ్చేలా చేయమని అధికారులను వేడుకుంటోంది.

చలనం లేకుండా మంచంలోనే..

కర్లపాలెం మండలం మేకలవారిపాలెనికి చెందిన జోగి రాజారత్నం ఏడాది క్రితం పక్షవాతం వచ్చి చలనం లేకుండా మంచంలోనే ఉంటున్నాడు. తనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. రాజారత్నం ప్రతిరోజూ పని చేసుకుని పొట్టపోసుకునే పరిస్థితి. పక్షవాతం రావటంతో కుటుంబ పరిస్థితి తారుమారైంది. అధికారులు స్పందించి పింఛను ఇప్పించాలని వేడుకుంటున్నాడు.

ఈ విషయమై కర్లపాలెం ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ అర్హులకు ప్రభుత్వం పింఛను అందజేస్తోంది. సదరన్ స్లాట్ ఓపెన్ అయినప్పుడు వారికి తెలియజేస్తామని, దరఖాస్తు చేయిస్తే పింఛను అందేలా చూస్తామన్నారు.

నిందితులను అరెస్టు చేయాలంటూ ఆందోళన

చుండూరు, న్యూస్‌టుడే: మండలంలోని వలివేరుకు చెందిన దళిత యువకుడు రెడ్డియ్యపై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలని ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం చుండూరు పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన చేశారు. పోలీసులు పక్షపాత వైఖరి లేకుండా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. ఉన్నం ధర్మారావు మాదిగ, మోహన్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

చేతి కళకు ప్రశంసలు

నగరం, న్యూస్‌టుడే: విజయవాడలో ఇటీవల నిర్వహించిన చేతి కళాకృతుల ప్రదర్శనలో సజ్జావారిపాలెం గ్రామానికి చెందిన వల్లభనేని సత్యసాయిబాబు ప్రశంస పత్రంతో పాటు ప్రత్యేక బహుమతి అందుకున్నారు. తాను తయారు చేసిన కొబ్బరి చిప్పల కళాకృతులు పలువురి మన్ననలు పొందాయన్నారు.

ఉచిత భోజనం సద్వినియోగం చేసుకోండి

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో జరిగే పీజీఆర్ఎస్‌కు వచ్చే ఫిర్యాదుదారులు రెడ్‌క్రాస్ ఆర్థిక సహకారంతో అందించే ఉచిత భోజనాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో గ్లోరియా అన్నారు. సోమవారం ఆమె అన్నదాన శిబిరానికి వచ్చి ఆహార నాణ్యతను రెడ్‌క్రాస్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కొందరికి ఆమె స్వయంగా వడ్డించారు.

బాపట్ల వాసికి గుమ్మడి జైరాజ్ కళాపీఠం అవార్డు

అవార్డు చూపుతున్న ఏడుకొండలు

బాపట్ల, న్యూస్‌టుడే: ప్రముఖ పౌరాణిక రంగస్థల కళాకారుడు గుమ్మడి జయరాజు వర్ధంతి పురస్కరించుకుని విజయవాడ గుమ్మడి కళాపీఠం ఆధ్వర్యంలో ఈనెల 12 నుంచి 14 వరకు జరిగిన జాతీయస్థాయి ఏకపాత్ర పోటీల్లో బాపట్ల మండలం ఆదర్శనగర్‌కు చెందిన రంగస్థల కళాకారుడు సంగాని ఏడుకొండలకు జ్యూరీ అవార్డు దక్కింది. పల్నాటి యుద్ధంలో బాలచంద్రుడు పాత్రకు ఈ అవార్డు దక్కిందని తెలిపారు. ఏపీ నాటక అకాడమీ అధ్యక్షులు గుమ్మడి గోపాలకృష్ణ, గుమ్మడి జయరాజ్ కళాపీఠం అధ్యక్షులు గుమ్మడి జీవన కుమార్ అవార్డు అందజేసినట్లు చెప్పారు. ఏడుకొండలను రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ మందపాటి ఆంద్రేయ, భావపురి కళావేదిక అధ్యక్షులు మురళీకృష్ణ, తదితరులు అభినందించారు.

రేపల్లెలో రెండు అర్జీలు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రెండు అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో రామలక్ష్మి తెలిపారు. భట్టిప్రోలు మండలం ఓలేరులో తమ భూమికి సర్వే చేసి హద్దులు చూపాలని, రేపల్లె ఎనిమిదో వార్డులో మురుగుకాలువకు మరమ్మతులు చేయించాలని అర్జీ అందజేశారు.

సీఆర్పీలను క్రమబద్ధీకరించాలని ధర్నా

నిరసన ప్రదర్శనలో సీఆర్పీలు

బాపట్ల, బాపట్ల వెస్ట్ న్యూస్‌టుడే: సీఆర్పీలను క్రమబద్ధీకరించాలని సీఆర్పీ ఏపీ టీచర్స్ యూనిట్ ఫోరం ప్రతినిధి నారాయణమూర్తి అన్నారు. పట్టణంలోని క్రీడా ఆడిటోరియం వద్ద సోమవారం పలు డిమాండ్లపై వారు ధర్నా చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వారికి ట్రావెలింగ్ అలవెన్సులు వర్తింపజేయాలన్నారు. సీఆర్ఎంటీలకు డీఎస్సీలో వెయిటేజ్ ఇవ్వాలని తెలిపారు. సీఆర్ఎంటీల రిటైర్మెంట్ వయసును 62 ఏళ్లకు పెంచాలన్నారు. ఉద్యోగ బాధ్యత నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మరణిస్తే ఎక్స్‌గ్రేషియా రూ.10లక్షలు ఇచ్చి కుటుంబానికి కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగ అవకాశాన్ని కల్పించాలన్నారు. కార్యక్రమంలో సాయికుమార్, రాజారావు, మోహన్, శ్రీనివాస్‌రావు, తదితరులున్నారు.

వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ

ధ్రువీకరణ పత్రాలతో శిక్షణ పొందిన వారు

బాపట్ల, బాపట్ల వెస్ట్ న్యూస్‌టుడే: మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలని గుంటూరు ఇంటెలిజెన్స్ డీఎస్పీ జి. లక్ష్మయ్య అన్నారు. ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో 262 బ్యాచ్ వారికి వక్తిత్వ వికాసంపై పట్టణంలో ఇచ్చిన శిక్షణ సోమవారంతో ముగిసింది. లక్ష్మయ్య మాట్లాడుతూ ముందు మీరు ఎదగాలి తర్వాత పక్క వారికి చేయూత ఇవ్వాలన్నారు. ప్రతిఒక్కరూ సంతోషంగా జీవించాలన్నారు. అనంతరం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో శిక్షణ తీసుకున్న వారికి ధ్రువపత్రాలు అందజేశారు. బ్యాచ్ ఇన్‌ఛార్జ్ బి.సాంబయ్య, పీసీ సాయిబాబు, శిక్షణ మెంటార్లు బాలకృష్ణ, వరబాబు, కొల్లా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దేశ ఏకీకరణలో పటేల్ పాత్ర కీలకం

పటేల్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

బాపట్లటౌన్: భారతదేశ ఏకీకరణలో సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ నిర్వహించిన పాత్ర ఎనలేనిదని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పీసీ సాయిబాబు అన్నారు. సోమవారం పటేల్ వర్ధంతి సందర్భంగా పటేల్‌నగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలోని అన్ని ఘట్టాల్లో ఆయన చురుగ్గా పాల్గొన్నారు. పటేల్ ఉక్కుమనిషిగా పేరుపొంది దేశ అభివృద్ధికి పాటుపడ్డారన్నారు. సివిల్ సర్వీస్ పితామహుడిగా ఖ్యాతి గడించినట్లు చెప్పారు. సమీపంలోని పటేల్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయులు మెర్సీ జాకబ్, పద్మ, సుశీల, నాగవేణి పాల్గొన్నారు.

భూమి ఆక్రమించారని ఫిర్యాదు

కలెక్టరేట్‌కు వచ్చిన బాధితులు

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: కౌలుకిచ్చిన భూమిని ఆక్రమించారంటూ కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్‌లో సోమవారం బాధితులు ఫిర్యాదు చేశారు. కర్లపాలెం పంచాయతీ మార్పుచెన్నయ్ వారిపాలేనికి చెందిన పి.లీలమ్మ, ఆమె కుమార్తె కె.మహాలక్ష్మిలకు చెందిన భూమిని పేరలి గ్రామానికి చెందిన వారు ఆక్రమించుకున్నారు. కొన్నేళ్ల క్రితం డీకే పట్టా ల్యాండ్ కింద 2.92 ఎకరాల భూమిని వారి కుటుంబీకులకు ప్రభుత్వం ఇచ్చింది. 1.90 ఎకరాలు పేరలికి చెందిన వారికి కౌలుకు ఇవ్వగా మిగిలిన పొలం లీలమ్మ సాగు చేసుకుంటున్నారు. కౌలుకిచ్చిన పొలాన్ని సాగుదారులు పక్కపొలాల వారికి అమ్మినట్లు తెలిపారు. లీలమ్మ నాటుకున్న పొలంలో పంటను నాలుగురోజుల క్రితం రాత్రికి రాత్రే వారే యంత్రం ద్వారా పంట కోసి ధాన్యాన్ని తరలించినట్లు బాధితులు తెలిపారు. పొలానికి సంబంధించిన కాగితాలు తమవద్ద ఉన్నాయని తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా వారు కూడా ఆక్రమణదారుల వైపే ఉంటున్నట్లు బాధితులు కలెక్టర్ వినోద్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు.

మాస్టర్ అథ్లెటిక్స్‌లో ప్రతిభ

బంగారు పతకాలు సాధించిన శ్రీనివాసరెడ్డి

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: ఐలవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వ్యాయామోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాసరెడ్డి ఈ నెల 13, 14 తేదీల్లో బాపట్లలో జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో 60+ విభాగంలో రెండు బంగారు పతకాలు, ఓ వెండి పతకం సాధించారు. 2026 సంవత్సరం జనవరి 29 నుంచి ఫిబ్రవరి 1 వరకు రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారు. పోల్ వాల్ట్, లాంగ్ జంప్‌లో బంగారు, ట్రిపుల్ జంప్‌లో వెండి పతకాన్ని సాధించిన ఆయనను పాఠశాలలో సోమవారం అభినందించారు.

సీఐటీయూ జాతీయ మహాసభలు విజయవంతం చేయండి

జెండా ఆవిష్కరణలో వైద్య సిబ్బంది, ప్రజాసంఘాల నేతలు

భట్టిప్రోలు: లేబర్ కోడ్‌ల రద్దు, కార్మికులందరికీ ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా, కనీస వేతనం అందేలా పటిష్ఠమైన చట్టాలు తేవాలని విశాఖపట్నంలో జరగనున్న (సెంటర్ ఫర్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్) సీఐటీయూ జాతీయ మహాసభల్లో తీర్మానం చేయనున్నట్లు ఆ సంఘ జిల్లా కార్యదర్శి మనోజ్ తెలిపారు. సీఐటీయూ జాతీయ మహాసభలను జయప్రదం చేయాల్సిందిగా కోరుతూ మండలంలో సోమవారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 2025 డిసెంబరు 31 నుంచి 2026 జనవరి 4 వరకు జరగనున్న ఈ సభలకు 5 వేల మంది ప్రతినిధులతో పాటు 25 దేశాల నుంచి కార్మిక సంఘాల నాయకులు పాల్గొంటారని తెలిపారు. 5వ తేదీన విశాఖపట్నం ఆర్కె బీచ్‌లో జరగనున్న బహిరంగ సభలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక చట్టాల రద్దుతోపాటు తమ కోర్కెల సాధన కోసం నిర్వహించనున్న పోరాటాలను ప్రకటించనున్నట్లు మనోజ్ తెలిపారు. సీఐటీయూ నేతలుఉ గృహలక్ష్మి, రమణ, నిర్మల, రమాదేవి, సుజాత, సత్యనారాయణ, నాగరాజు పాల్గొన్నారు.

శిథిలావస్థలో వసతి గృహాలు

శిథిలావస్థకు చేరిన వసతి గృహాలు

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే: పిట్టలవానిపాలెం లాకుల వద్ద జలవనరుల శాఖ సిబ్బంది వసతి గృహాలు పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. గతంలో వీరికి లాకుల వద్దనే పక్కా భవనాలు ఉండేవి. అవి శిథిలం కావటంతో నివాసయోగ్యం లేక దూరంగా అద్దె ఇళ్లల్లో ఉంటున్నామని సిబ్బంది వాపోతున్నారు. శిథిల భవనాలు పడగొట్టి కొత్తవి నిర్మించాలని కోరుతున్నారు. ప్రధాన రహదారి పక్కన ఉండటంతో విషసర్పాలకు నిలయంగా మారిందని, రాత్రి వేళ ప్రజల భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ధాన్యం విక్రయానికి తిప్పలు

బాపట్ల తరలించడానికి సిద్ధం చేసిన ధాన్యం లోడు ట్రాక్టర్లు

వేమూరు, న్యూస్‌టుడే: వరి రైతులు ధాన్యం అమ్ముకోవడానికి దూరాభారం వెళ్లాల్సి వస్తోంది. నియోజకవర్గంలోని వేమూరు, కొల్లూరు, రేపల్లె నియోజకవర్గంలోని రేపల్లె ప్రాంతాల్లో రైస్ మిల్లులున్నా.. మిల్లర్లు సకాలంలో వాటికి బ్యాంకు గ్యారెంటీలు తీసుకుని పౌరసరఫరాల శాఖకు అందించకపోవడంతో ఈ ప్రాంత రైతులు 40 నుంచి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న బాపట్ల వెళ్లాల్సి వస్తోంది. వాస్తవానికి అంతదూరం ధాన్యం తరలించడానికి ట్రాక్టర్ల యజమానులు రావడం లేదని అన్నదాతలు చెబుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు దగ్గరలో ఉన్న మిల్లులకు బ్యాంకు గ్యారెంటీ సిద్ధం చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు రైతుల సమస్యను అర్థం చేసుకుని పరిష్కరించాలని కోరుతున్నారు.

అంగన్‌వాడీలకు 5జీ ఫోన్ల అందజేత

చరవాణి అందజేస్తున్న మంత్రి అనగాని

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: మహిళా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రులు కొలుసు పార్థసారథి, అనగాని సత్యప్రసాద్ అన్నారు. రేపల్లె మండలం లంకెవానిదిబ్బలో సోమవారం అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రభుత్వం సరఫరా చేసిన 5జీ చరవాణులు అందజేశారు. బాల్యవివాహ రహిత ఆంధ్రప్రదేశ్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా పోస్టర్ ఆవిష్కరించి అంగన్‌వాడీలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఆర్డీవో రామలక్ష్మి, రేపల్లె, పల్లపట్ల సీడీపీవోలు సుచిత్ర, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

నృత్యంలో ప్రతిభావంతులు

న్యూస్‌టుడే, కనగాల, గుళ్లపల్లి (చెరుకుపల్లి గ్రామీణ), అమర్తలూరు :

నృత్యం నేర్చుకోవడంలో తల్లిదండ్రులు ప్రోత్సహించడంతో పిల్లలు రాణిస్తున్నారు. కూచిపూడి, భరతనాట్యం, క్లాసిక్ నృత్యరీతుల్లో తర్ఫీదు పొంది పలు వేదికలపై సత్తాచాటుతున్నారు. ఈ క్రమంలోనే పలు అవార్డులు, ప్రశంసలు అందుకుంటున్నారు.

కి.మీ. దూరం ప్రయాణించి..

నృత్యభంగిమలో నిఖిత సాయిలీల

అమర్తలూరుకు చెందిన స్వర్ణ నిఖితసాయిలీల బీటెక్ చదువుతోంది. తల్లిదండ్రులు చిరుద్యోగులు. తాము సాధించలేనిది తమ కుమార్తె సాధించాలని వారు భావించారు. ఏడేళ్ల క్రితం వారు తమ కుమార్తెను నృత్య అకాడమీలో చేర్పించారు. వారానికి మూడు రోజుల పాటు రోజూ 25 కి.మీల దూరం ప్రయాణించి ఆమె తరగతులకు హాజరయ్యేది. గత మూడేళ్లుగా ఆమె పలు పోటీల్లో పాల్గొంటుంది. ఇటీవల గుంటూరు శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించిన రాధామాధవ రసరంజని నృత్య పోటీల్లో పాల్గొని మన్ననలు అందుకుంది. సీనియర్స్ విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచింది. ప్రముఖ నృత్య గురువు బాలక్క చేతుల మీదుగా ఆమె జ్ఞాపిక, ప్రశంసపత్రం అందుకుంది. జాతీయ యువజనోత్సవాల్లో విజేతగా నిలవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు చెబుతోంది.

మూడేళ్లుగా శిక్షణ

చెరుకుపల్లి మండలం, కామినేనివారిపాలేనికి చెందిన పి.హంస నందిని చదివేది ఐదో తరగతే. కానీ నృత్యం అంటే ఇష్టం. గత మూడేళ్లుగా నృత్యంలో శిక్షణ తీసుకుంటోంది. ఈ ఏడాది తాను పాల్గొన్న ఐదు పోటీల్లో జూనియర్స్ విభాగంలో మూడింట్లో ప్రథమ, రెండింట్లో ద్వితీయ స్థానంలో నిలిచింది. ఇటీవల తెనాలిలో స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో ఆమె జూనియర్స్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచింది. పెద్ద నృత్యకారిణి కావడమే లక్ష్యమని చెబుతోంది.

సీఐటీయూ జెండా ఆవిష్కరణ

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ఈనెల 31 నుంచి 2026 జనవరి 4 వరకు జరిగే సీఐటీయూ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని బాపట్ల జిల్లా కోశాధికారి సీహెచ్ మణిలాల్ పేర్కొన్నారు. మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం రేపల్లె ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ తదితర చోట్ల సీఐటీయూ జెండా ఆవిష్కరణ చేశారు. చినబాబు, రామకృష్ణప్రసాద్, సుబ్బారావు, మాణిక్యారావు, ధర్మరాజు, రమేష్, వాసు తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం అనుకుంటే పొరపాటే

కరకట్టపై పెరిగిన ముళ్లచెట్లు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె మండలం లక్ష్మీపురం నుంచి లంకెవానిదిబ్బ వెళ్లే కరకట్టపై కొంత దూరం పిచ్చిమొక్కలు, ముళ్లచెట్లు దట్టంగా పెరిగాయి. తుపాను వేళ కరకట్ట ఎక్కడైనా బలహీనపడిందా అని పరిశీలించే అవకాశం లేదు. దిగువ కృష్ణానదికి వరద నీరు విడుదల చేస్తేనే కరకట్ట పర్యవేక్షణ అధికారులు ఆ మార్గంలో సక్రమంగా తిరిగే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా స్పందించి కరకట్టపై పెరిగిన ముళ్ల చెట్లు తొలగించేలా దృష్టి సారించాలని కోరుతున్నారు.

రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలి

తోటవారిపాలెం(చీరాల గ్రామీణం): ఉపాధ్యాయులు పాఠశాలల్లో పక్కాగా రికార్డులు నిర్వహించాలని ఎంఈవో 1 టి.రమాదేవి సూచించారు. మండలంలోని తోటవారిపాలెం పంచాయతీ రంగారావుపేట ఎంపీపీఎస్‌ను సోమవారం వార్షిక తనిఖీ చేశారు. రికార్డులు సక్రమంగా లేనట్లు గుర్తించి సూచనలు అందించారు. ప్రధానోపాధ్యాయుడు కృష్ణమోహన్ పాల్గొన్నారు.

యువజన వారోత్సవాలు

చీరాల: రోటరీ, ఇన్నర్‌వీల్ క్లబ్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువజన వారోత్సవాలు సోమవారం ముగిశాయి. రోటరీ ప్రతినిధులు శివన్నారాయణ, ఎన్. శ్రీనివాసరావు విజేతలకు బహుమతులు అందజేశారు.

గోదావరి ఆంధ్ర కో-ఆపరేటివ్ సొసైటీ శాఖ ప్రారంభం

బాపట్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని అగ్రహారంలో గోదావరి ఆంధ్ర కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ శాఖను సోమవారం ఆ శాఖ ఛైర్మన్ టి.శ్రీనివాస్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వడ్డీలకు తీసుకుని ఇబ్బంది పడేవారికి తక్కువ వడ్డీరేటుకే లోన్లు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. 10 మంది సభ్యులుగా ఏర్పడి బృంద లోన్లు పొందొచ్చని తెలిపారు. సీనియర్ సిటిజన్స్ డిపాజిట్‌పై ప్రతి మూడు నెలలకు ఒకసారి వడ్డీని పొందే అవకాశం ఉందన్నారు. చిన్నారులకు 144 నెలలకే రూ.లక్ష డిపాజిట్‌పై రూ.4 లక్షలు పొందుతారన్నారు. ఈఅవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

అమరజీవి ఆదర్శప్రాయుడు

వేమూరు: నివాళులర్పిస్తున్న ఎంపీడీవో రవికుమార్, సిబ్బంది

చెరుకుపల్లి మండలం రాజోలులో..

నివాళులర్పిస్తున్న వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ ప్రసూన రాణి

న్యూస్‌టుడే, బృందం: త్యాగధనుడు పొట్టి శ్రీరాములు జీవితం ఆదర్శప్రాయమని వక్తలు పేర్కొన్నారు. ఆయన వర్ధంతి పురస్కరించుకుని చిత్రపటాలకు నివాళి అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు.

అమృతలూరులో నివాళి అర్పిస్తున్న ఉపాధ్యాయులు

◄రేపల్లెలో..



↑ పిట్టలవానిపాలెం మండలంలో..

నేటినుంచి ధనుర్మాస ఉత్సవాలు

అల్లూరు(పిట్టలవానిపాలెం): అల్లూరు శ్రీలక్ష్మీనరసింహస్వామి, చందోలు చెన్నకేశవస్వామి దేవస్థానాల్లో ధనుర్మాస ఉత్సవాలు ఈ నెల 16 నుంచి జనవరి 15వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారులు మంతెన శ్రీనివాసవర్మ, ఘంటసాల నరసింహమూర్తి తెలిపారు. మంగళవారం వేకువనే సుప్రభాతం, తిరుప్పావై ప్రవచనాలు, మంగళ శాసనాలు జరుపుతారని, అనంతరం గోదాదేవి గ్రామోత్సవం నిర్వహిస్తారని చెప్పారు.

ఎన్‌జీవో నూతన కార్యవర్గం ఎన్నిక

చీరాల గ్రామీణం: చీరాల తాలూకా ఎన్‌జీవో సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక సోమవారం ఎన్జీవో హోంలో నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా కొండవీటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా కేపీ దాస్, కోశాధికారిగా బి.అనిల్‌కుమార్, అసోసియేటెడ్ అధ్యక్షుడిగా డి.రమణారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎన్‌కేవీ ప్రసాదరావు, సుబ్బారావు, పి.సురేష్, మహిళా అధ్యక్షురాలిగా వీరకుమారి, ఆర్గనైజింగ్, జాయింట్ కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులుగా మరి కొందరిని ఎన్నుకున్నారు. బాపట్ల, ప్రకాశం జిల్లాల అధ్యక్షులు నాగేశ్వరరావు, శరత్, కార్యదర్శులు ప్రసాదరావు, కృష్ణారెడ్డి ఎన్నికలను పర్యవేక్షించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మారీసుపేట బ్రాంచ్ (03581),
తెనాలి - 522202. Email : ubin0803588@unionbankofindia.bank

సవరణ

తేది.14.12.2025న ఈ దినపత్రిక యందు ప్రచురించబడిన ఇ-వేలం అమ్మకం ప్రకటన (ఋణగ్రహీతల పేరు: 1. మెస్సర్స్ బాలాజీ కోల్ & బ్రిక్ వర్క్స్, 2. మెస్సర్స్ శ్రీ సాయి శివాని ఏజెన్సీస్, 3. మెస్సర్స్ శ్రీ శివ శివాని బ్రిక్ వర్క్స్) నోటీసులో వేలం సమయం మ॥ 03.00 గం.ల నుండి సా॥ 05.00 గం.ల వరకు అని తప్పుగా ప్రచురించబడినది. దానిని మ॥ 12.00 గం.ల నుండి సా॥ 05.00 గం.ల వరకు అని మార్చి చదువుకోగలరు. ఇతర వివరములలో ఏ మార్పులేదు. సం/- అధీకృత అధికారి

వేలము ప్రకటన

మహారాజశ్రీ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) రేపల్లె వారి కోర్టులో
ఇ.పి. 25/2013 ఇన్ ఒ.యస్. 141/2011
బిట్వీన్:
జొన్నలగడ్డ శ్రీరామమూర్తి ...డిహెచ్ఆర్
ఎదిరి
అద్దంకి రాంబాబు ...జె.డి.ఆర్.
పై నెంబరు అమలులో డి.హెచ్.ఆర్. జె.డి.ఆర్. పై పొందిన డిక్రీని బట్టి డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్. తాలూకు యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారు ది. 02-01-2026 తేదీన ఉదయం గం. 10.30 ని॥లకు బహిరంగ వేలం జరుపబడును. కావున కావలసినవారు వేలం పాటలో పాల్గొని పై తెల్పిన తేదీన పాడుకొనవచ్చును.

షెడ్యూలు

Bapatla District (Previous Guntur District), Bapatla Registration District, Cherukupalli Sub District, Tummalapalem Gram Panchayat, Jonnalagaddavaripalem Village, H/o. Kavuru, Cherukupalli Mandal. Ac. 0-63 Cents of Wet Land in Survey No. 270/9
Bounded by on: East: Land of Jonnalagadda Srirama Murthy (D.Hr.), **South:** Land of Family members of Addanki Subbarao, **West:** Land of Nakkala Krishna Murthy, **North:** Pantakalva.
D.H.R. Value Rs. 1,20,000-00
Ameena Value Rs. 25,00,000-00
ఇ.సి. దాఖలా అన్యాక్రాంతములు ఏమీయు లేవు.
శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం
వేలం తేదీ: 02-01-2026
ఫర్దర్ హియరింగ్: 08-01-2026
రేపల్లె
తేది: 15-12-2025
P.N.B. Sarma
డిహెచ్ఆర్ తరఫు న్యాయవాది, రేపల్లె
Cell : 98494 33803

(c) eenadu

చీరాల

• చీరాల • అద్దంకి • పర్చూరు

నాణ్యమైన విద్య విలువైన జీవితానికి పునాది

ధర్మవరం(అద్దంకి), మేదరమెట్ల, న్యూస్‌టుడే: నాణ్యమైన విద్య విలువైన జీవితానికి పునాది అని హైదరాబాద్‌కు చెందిన గోస్పెల్ సభ్యుడు శివకుమార్ అన్నారు. ధర్మవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం కెరీర్ గైడెన్స్ సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. నరిశెట్టి రమేష్‌బాబు, చందలూరి నాగేశ్వరరావు, బండి నాగేశ్వరరావు, సందిరెడ్డి శ్యామల, కృష్ణారావు పాల్గొన్నారు. కొరిశపాడు మండలం మేదరమెట్ల, తిమ్మనపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలల్లో కెరీర్ ఫెస్ట్‌ను ప్రారంభించినట్లు జిల్లా కెరీర్ గైడెన్స్, మెంటల్ హెల్త్ కౌన్సిలర్ బి.వేణుగోపాలరావు తెలిపారు. అయిదు రోజుల పాటు ఇది జరుగుతుందని చెప్పారు. హెచ్ఎంలు అంజనీదేవి, వరలక్ష్మమ్మ పాల్గొన్నారు.

ముగిసిన వారోత్సవాలు

చీరాల: రోటరీ, ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువజన వారోత్సవాలు సోమవారం ముగిశాయి. రోటరీ ప్రతినిధులు శివనారాయణ, ఎస్. శ్రీనివాసరావు, విజేతలకు బహుమతులు అందజేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

రామకూరు (జె.పంగులూరు),బల్లికురవ, న్యూస్‌టుడే: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పోపూరి సింగారావు సూచించారు. మండలంలోని రామకూరులో సోమవారం కేంద్రాన్ని తహసీల్దార్‌తో పాటు మండల వ్యవసాయాధికారి డి.సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రూ. 2389 మద్దతు ధర ప్రకటించిందన్నారు. పీఏసీఎస్ అధ్యక్షుడు బత్తుల వెంకట్రావు, సీఈవో శ్రీనివాసరావు, వ్యవసాయ సహాయకులు హరిబాబు, రైతులు తదితరులు పాల్గొన్నారు. ★ బల్లికురవ మండలం ముక్తేశ్వరం, అంబడిపూడి గ్రామాల్లో రైతు సేవా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఏఈవో మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలు పొలాలకు వెళ్లేదెలా?

రాజుపాలెం, దేగరమూడి(మార్టూరు), న్యూస్‌టుడే

చెన్నై- కోల్‌కతా జాతీయ రహదారి విస్తరణ పనుల కారణంగా కొంతమంది అన్నదాతలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఏదైనా తమ సొంత భూముల్లో పంటలు పండించుకోలేని దుస్థితి నెలకొంది. మెరుగైన రవాణా కోసం భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులు తమ రాకపోకలకు అడ్డంకిగా నిలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్టూరు మండలం రాజుపాలెం, దేగరమూడి రెవెన్యూ పరిధిలో హైవే వెంట ఉన్న పొలాల రైతుల పరిస్థితి ఇది.

కొన్ని నెలలుగా రాజుపాలెం, దేగరమూడి కూడళ్ల వద్ద ప్రమాదాల నివారణకు అండర్‌పాస్ నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం పనులు ఊపందుకోగా హైవేకి ఇరువైపులా తూర్పు, పడమర భూముల్లోకి సర్వీసు రోడ్ల నిర్మాణం జరుగుతోంది. ఇక్కడే అసలు సమస్య కొందరు రైతులను వెంటాడుతోంది. బీటీ నిర్మాణంలో భాగంగా మెటల్ వేసి, పనులు చేస్తున్నారు. ఇప్పటికే రోడ్డుకు పడమర భాగాన కాలువ నిర్మాణం పూర్తయింది. కానీ అదే హైవేకి సమాంతరంగా లేకపోవడంతో పొలాల్లోకి వెళ్లే పరిస్థితి కనిపించడం లేదని ఆగ్రహంతో భూములున్న రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము పొలాల్లోకి వెళ్లి పంటలు పండించుకునేలా పనులు చేపట్టాలని హైవే అధికారులను విన్నవిస్తున్నా తమగోడు పట్టించుకోవడంలేదని ఆరోపిస్తున్నారు. ఇక్కడ నిర్మిస్తున్న కాలువ వంతెనల కోసం మట్టి తవ్వకాలు చేపట్టడంతో గతేడాది పొలం బీడు పెట్టుకున్నామని, ప్రస్తుతం వాన నీరంతా చేలల్లోకి చేరి బీడు భూములను తలపిస్తున్నాయని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తమ పొలాల్లోకి వెళ్లేలా నిర్మాణ పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కాలువ ఎత్తు తగ్గిస్తే రాకపోకలు సాగించేందుకు వీలుంటుందని అంటున్నారు. ఆదివారం కొందరు రైతులు పనుల వద్దకు చేరుకుని అధికారుల తీరుకు నిరసన వ్యక్తం చేశారు.

రోడ్డుకంటే ఎత్తుగా ఉన్న కాలువ

వచ్చే ఏడాదికి జూనియర్ కళాశాల ఏర్పాటు

రావినూతల (మేదరమెట్ల), న్యూస్‌టుడే: వచ్చే ఏడాదికి రావినూతల, వందలూరు గ్రామాల్లో జూనియర్ కళాశాలలు ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కొరిశపాడు మండలం రావినూతల జడ్పీ ఉన్నత పాఠశాలలో సైకిల్ పంపిణీలో సోమవారం పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ... జిల్లాలోని మొత్తం 150 మంది విద్యార్థులకు సైకిళ్లు అందించామని తెలిపారు. విద్యార్థుల రాకపోకల సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సైకిళ్లు అందించిన ఎస్ఆర్ఎఫ్ ప్రాజెక్ట్, అసిస్ట్ సంస్థలను అభినందించారు. ఎంఈవోలు లాలం వస్సయ్య, వీరాస్వామయ్య, హెచ్ఎం రామచంద్ర, ఎస్.శ్రీనివాసరావు, అసిస్ట్, ఎస్ఆర్ఎఫ్ ప్రాజెక్ట్ పాల్గొన్నారు.

సైకిళ్ల పంపిణీలో మంత్రి గొట్టిపాటి

అత్యవసర వైద్యానికి ఎల్ఓసీ అందజేత

అద్దంకి: అనారోగ్యంతో 12వ వార్డుకు చెందిన వెంకటేశ్వర్లు ఒంగోలులో చికిత్స పొందుతున్నారు. విషయాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి స్వగ్రామ మిషన్ సంచాలకుడు చిన్ని శ్రీనివాసరావు తీసుకెళ్లారు. ఆ మేరకు వైద్యానికి అవసరమైన రూ.2.50 లక్షల సాయం అందించేందుకు సీఎం సహాయ నిధి నుంచి ఎల్ఓసీ పత్రాన్ని బాధితుడి భార్యకు సోమవారం అందించారు.

భవిష్యత్తు దృష్ట్యా 'మాస్టర్ ప్లాన్' ముసాయిదా

అద్దంకి, న్యూస్‌టుడే: పురపాలక సంఘం పరిధిలో రాబోయే రెండు దశాబ్దాలు దృష్టిలో ఉంచుకొని పట్టణ 'మాస్టర్ ప్లాన్' ముసాయిదా రూపొందించారు. దీన్ని సోమవారం పురపాలక కార్యాలయం వద్ద ప్రదర్శించారు. పట్టణంలోని ప్రధాన వీధుల వెంబడి 120 అడుగుల వెడల్పు వరకు వాణిజ్య జోన్‌గా, కలవకూరు రోడ్డును వాణిజ్య జోన్‌గా ఉంచారు. దీంతోపాటు గృహాల జోన్, రహదారులు, డ్రైనేజీ, వ్యవసాయ, పబ్లిక్, సెమీ పబ్లిక్, మిశ్రమ జోన్‌లు, నీటి సంపులు, రవాణా జోన్‌లుగా విభజించి, సరిహద్దులు నిర్ణయించారు. వాటిలో నిర్దేశించిన విభాగాలు మాత్రమే ఉండేలా ప్లాన్ తయారు చేశారు. గతంలో మదురాగార్ సమీపంలో ఇళ్లు ఉండగా పురపాలక లెక్కల్లో 'పారిశ్రామికవాడ'గా నమోదైంది. ఈసారి ప్లాన్‌లో దాన్ని నివాస గృహాల జోన్ కింద నమోదు చేశారు. ఇలాంటి మార్పులు, చేర్పుల కారణంగా ప్రజలకు ఏమైనా అభ్యంతరాలు, ఇబ్బందులు ఉంటే జనవరి 13లోపు పురపాలక కార్యాలయం పనిచేసే సమయంలో లిఖిత పూర్వక ఫిర్యాదు చేయవచ్చని కమిషనర్ డి.రవీంద్ర తెలిపారు. అభ్యంతరాలు పరిగణనలోకి తీసుకున్న అనంతరం పరిశీలిస్తారు. అనంతరం తుది మాస్టర్‌ప్లాన్ ఆమోదిస్తామని టీపీవో లక్ష్మి తెలిపారు. అనంతరం పురపాలక పరిధిలో ప్రజలు తిలకించేలా ప్రదర్శించారు.

ప్రదర్శిస్తున్న మాస్టర్ ప్లాన్

పది నెలలుగా వేతనాల్లేవ్

అద్దంకి: పది నెలలుగా ఎన్నెస్పీ కాలువపై తాత్కాలిక ప్రాతిపదికన పనిచేస్తున్న తమకు గౌరవ వేతనం అందలేదని సోమవారం అద్దంకి ఈఈకి వినతిపత్రం అందించారు. అద్దంకి ఎన్నెస్పీ డివిజన్ పరిధిలోని అద్దంకి, కొనంకి, సంతమాగులూరు డివిజన్ పరిధిలో తాత్కాలిక లస్కర్లుగా పనిచేస్తున్న సుమారు 90 మందికి పది నెలలుగా గౌరవ వేతనం అందలేదు. వారంతా కలిసి అద్దంకి ఎన్నెస్పీ కార్యాలయంలో ఈఈని కలిసి వినతిపత్రం అందించారు. దీనికి ఈఈ స్పందిస్తూ తాత్కాలిక సిబ్బంది గౌరవ వేతనం, చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు ఉన్నతాధికారులకు అందించామని, ఒకటి రెండు రోజుల్లో మంజూరయ్యే అవకాశం ఉందన్నారు. పని చేసిన రోజు రూ.350 గౌరవ వేతనంగా అందిస్తామన్నారు. అద్దంకి డివిజన్‌లో మొత్తం 121 మంది లస్కర్లకు ప్రస్తుతం 8 మంది మాత్రమే పని చేస్తున్నారని చెప్పారు.

చిరస్మరణీయుడు అమరజీవి

న్యూస్‌టుడే బృందం: తెలుగు ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు తన ప్రాణాలు పణంగా పెట్టిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి పురస్కరించుకొని సోమవారం ఎమ్మెల్యే వేటపాలెంలో శ్రీరాములు విగ్రహాన్ని ఆవిష్కరించారు. చీరాలలోని విగ్రహానికి ఆర్యవైశ్య నేతలతో కలిసి నివాళులు అర్పించారు.

అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు విద్యాసంస్థల్లో పొట్టి శ్రీరాముల చిత్రపటానికి, గ్రామాల్లో నెలకొల్పిన అమరజీవి విగ్రహాలకు ఉద్యోగులు, ఆర్యవైశ్య సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పూలదండలు వేసి నివాళులర్పించారు.

పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య, నాయకులు

చీరాలలో ఐక్య క్రిస్మస్ ర్యాలీ

చీరాల అర్బన్: పట్టణంలో సోమవారం రాత్రి ఐక్య క్రిస్మస్ ర్యాలీ భారీగా నిర్వహించారు. ఐపీఈడీ కంపెనీ వద్ద నుంచి క్రైస్తవ ఆధ్వర్యంలో ప్రారంభమైన ర్యాలీ పేరాల కూడలి, మసీదు సెంటర్, గడియార స్తంభం, ముంతావారి కూడలి మీదుగా గడియారస్తంభం వద్దకు చేరుకుంది. అనంతరం క్యాండిల్ సర్వీస్ చేసి, కేకును కోశారు.

పట్టణ పురవీధుల్లో సాగుతున్న ర్యాలీ

నిర్ణీత గడువులోగా ఖాళీ చేయాలి

అద్దంకి, న్యూస్‌టుడే: మినీ బైపాస్ నిర్మాణంలో భాగంగా కాలువ కట్టపై తాత్కాలిక నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారంతా ఈనెల 25వ తేదీ లోపు ఖాళీ చేయాలని పురపాలక కమిషనర్ డి.రవీంద్ర అన్నారు. సోమవారం ఆయా ప్రదేశాలను ఆయన పరిశీలించారు. కాకానిపాలెం, రామ్‌నగర్ వైపుల నుంచి కాలువకట్ట విస్తరణ పనులు ప్రారంభమయ్యాయని, మాట ఇచ్చిన విధంగా అన్నిరకాల సదుపాయాలతో శింగరకొండ వద్ద లేఔట్‌లు వేసి, అందులో మౌలిక సదుపాయాలు కల్పించినట్లు వివరించారు.

బొప్పాయికి ఆర్థిక సాయం

బల్లికురవ: బొప్పాయి సాగు చేసే వారికి ఎంఐడీహెచ్ పథకం కింద హెక్టారుకు రూ.18 వేలు ఆర్థిక సాయం అందుతుందని, మల్చింగ్ వేసి సాగు చేస్తే హెక్టారుకు రూ.20 వేలు రాయితీ కింద రైతులకు జమ చేయనున్నట్లు జిల్లా ఉద్యాన అధికారి ఖలీమ్ అన్నారు. ఉప్పమాగులూరులో సోమవారం శాస్త్రవేత్త డాక్టర్ కె.ఉమామహేశ్వరరావు, మండల ఉద్యాన అధికారితో కలిసి రైతులకు ఉద్యాన పంటల శిక్షణ నిర్వహించారు. దీనిలో భాగంగా మిరప, బొప్పాయి పంటలను పరిశీలించారు. హనుమంత్‌నాయక్, సుబ్బారావు, అమర్నేని వినోద్‌కుమార్, పాల్గొన్నారు.

అధిక రసాయన ఎరువులు అనర్థం

రామ్‌నగర్(అద్దంకి): అవసరానికి మించి అధిక రసాయన ఎరువుల వాడకం అనర్థం అని సహాయ వ్యవసాయ సంచాలకుడు బి.ఎఫ్రాయిం అన్నారు. రామ్‌నగర్ కార్యాలయం వద్ద భూ ఆరోగ్యం, భూసారంపై శిక్షణ నిర్వహించారు. అనంతరం 30 మంది రైతులకు 50 కిలోల చొప్పున జింక్ సల్ఫేట్, పాస్ఫోసాల్యూబుల్ బ్యాక్టీరియా ఒకలీటరు, పొటాష్ సాల్యూబుల్ బ్యాక్టీరియా ఒక లీటరు ఉచితంగా అందించారు. ఏవోలు వెంకటకృష్ణ, రామ్మోహనరెడ్డి, సాంకేతిక ఏవో రాధారాణి, ఏఎంసీ సంచాలకులు వెంకటేశ్వరరెడ్డి, శేషారావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

స్వనిధి రుణాలు అర్హులందరికీ అందించాలి

అద్దంకి, న్యూస్‌టుడే : పీఎం స్వనిధి రుణాలను అర్హులైన పొదుపు మహిళలకు క్రమం తప్పకుండా అందించాలని మెప్మా సీ.ఎం.ఎం. సత్యవతి అన్నారు. కార్యాలయం వద్ద ఎంపిక చేసిన ఆర్పీలతో సమీక్షా సమావేశం సోమవారం నిర్వహించారు.

స్ఫూర్తినింపిన పల్లె పల్లెకు తెలుగుదేశం

పర్చూరు, న్యూస్‌టుడే: నినియోజకవర్గంలో పల్లె పల్లెకు తెలుగుదేశం చేపట్టి సోమవారంతో 13 ఏళ్లు పూర్తైన సందర్భంగా సోమవారం పార్టీ శ్రేణులు బొమ్మలకూడలిలో కేక్ కోసి, నాయకులు, కార్యకర్తలకు, ప్రజలకు పంచారు.

అభ్యంతరాల స్వీకరణ

జె.పంగులూరు, న్యూస్‌టుడే: స్వామిత్వ సర్వే పూర్తయిన తరువాత గ్రామంలో ఆస్తుల లెక్క పక్కాగా ఉంటుందని డిప్యూటీ ఎంపీడీవో కె.సుమంత్ అన్నారు. భైటమంజులూరులో సర్పంచి చక్రవరం రుక్మిణమ్మ అధ్యక్షతన స్వామిత్వ గ్రామ సభ సోమవారం నిర్వహించారు. ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించారు.

నేడు విద్య వైజ్ఞానిక ప్రదర్శన

జె.పంగులూరు: మండల స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శన బూదవాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరుగుతుందని ప్రధానోపాధ్యాయుడు పూసల రఘురామయ్య తెలిపారు.

యువత క్రీడల్లోనూ రాణించాలి

అనంతవరం(యద్దనపూడి), న్యూస్‌టుడే: యువత క్రీడల్లోనూ రాణించి అభివృద్ధి చెందాలని రాష్ట్ర రైతు సంఘం నాయకుడు నాగబోయిన రంగారావు అన్నారు. మండలంలోని అనంతవరంలో జరిగిన వాలీబాల్ ప్రీమియర్ లీగ్ పోటీల్లో విజేతలకు సోమవారం బహుమతులు ప్రదానం చేశారు. రాము, చిన నాగేశ్వరరావు, మహ్మద్‌బాషా పాల్గొన్నారు.

ఇంధన పొదుపు వారోత్సవాలు

అద్దంకి, న్యూస్‌టుడే : ఇంధనం పొదుపు చేద్దాం.. భావితరాలకు వెలుగునిద్దాం అని విద్యుత్తు డీఈఈ దామోదరం అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలు పట్టణంలో సోమవారం జరిగాయి. శింగరకొండ రోడ్డులోని కార్యాలయం నుంచి భవానీకూడలి వరకు ఆ శాఖ సిబ్బంది ప్రదర్శన నిర్వహించారు.

సేంద్రియ పంటలతో ఆరోగ్యం

చినగంజాం: వెలుగు డీఆర్‌డీఏ, జడ్‌బీఎంఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం మండల రెవెన్యూ కార్యాలయం దగ్గర సేంద్రియ పద్ధతిలో పండించిన ఆకుకూరలు, కూరగాయలు అమ్మకాలు జరిగాయి. తెదేపా మండలం అధ్యక్షుడు పొద వీరయ్య, ఏపీఎం జి.పెదసుబ్బారావు పాల్గొన్నారు.

దాడిపై కేసు నమోదు

అద్దంకి: పొలం గట్టు వివాదం నేపథ్యంలో జరిగిన దాడిపై కౌంటర్ కేసు నమోదైంది. ఏఎస్సై జేవీవీ నాగేశ్వరరావు అందించిన సమాచారం మేరకు.. మోదేపల్లి గ్రామానికి చెందిన ఎన్.వెంకటేష్ కుటుంబ సభ్యులు పొలం వద్ద పని చేసుకుంటుండగా అదే గ్రామానికి చెందిన ఎం.అంజయ్య, భార్య గోవిందమ్మలు కత్తితో తమపై దాడి చేశారని ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై చెప్పారు.

ఎన్జీవో నూతన కమిటీ ఎన్నిక

చీరాల గ్రామీణం: చీరాల తాలూకా ఎన్జీవో సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక సోమవారం స్థానిక ఎన్జీవో హోంలో నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా కొండవీటి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా కేపీ దాస్, కోశాధికారిగా బి.అనిల్‌కుమార్, అసోసియేటెడ్ అధ్యక్షుడిగా డి.రమణారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎన్‌కేవీ ప్రసాదరావు, సుబ్బారావు, పి.సురేష్, మహిళా అధ్యక్షురాలిగా వీరకుమారి, ఆర్గనైజింగ్, జాయింట్ కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులుగా మరి కొందరిని ఎన్నుకున్నారు. బాపట్ల, ప్రకాశం జిల్లాల అధ్యక్షులు నాగేశ్వరరావు, శరత్, కార్యదర్శులు ప్రసాదరావు, కృష్ణారెడ్డి, అడహక్ కమిటీ సభ్యులు శేషుబాబు ఎన్నికలను పర్యవేక్షించారు.

కార్యవర్గంతో రెండు జిల్లాల నేతలు

యూటీఎఫ్ కొత్త కార్యవర్గం

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ఇంకొల్లు మండల యూటీఎఫ్ శాఖ నూతన కార్యవర్గం ఏర్పాటైంది. అధ్యక్ష కార్యదర్శులుగా వలేటి విజయలక్ష్మి, షేక్ మస్తాన్‌వలి ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షుడిగా ఎ.శ్రీమన్నారాయణ, ఉపాధ్యక్షులుగా టి.శ్రీనివాసరావు, ఎం.మాధవ, జిల్లా కార్యదర్శిగా పేర్ని సత్యనారాయణ, సభ్యునిగా పి.చంద్రారెడ్డి నియమితులయ్యారు.

విజయలక్ష్మి

మస్తాన్‌వలి

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కారంచేడు, న్యూస్‌టుడే: మండలంలోని స్వర్ణ గ్రామానికి చెందిన కట్టా లూకయ్య(54) మనస్తాపంతో ఎలుకల మందు తిని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై ఖాదర్‌బాషా సోమవారం తెలిపారు. ఈనెల 11న ఇంట్లోని బంగారు చైను తనఖా పెట్టి నగదు ఇవ్వాలని తన కుమారుడిని కోరగా ఇవ్వకుండా సొంత ఖర్చులకు వాడుకోవడంతో మనస్తాపానికి గురై లూకయ్య ఎలుకల మందు తిన్నాడన్నారు. గుంటూరు జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతిచెందినట్లు వైద్యులు ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసినట్లు వివరించారు.

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. బ్రాంచ్ ఆఫీస్: డి.నెం: 37-1-41, మొదటి అంతస్తు, వరప్రసాద్ కాంప్లెక్స్, ట్రంక్ రోడ్డు, ఒంగోలు, ప్రకాశం (జిల్లా), పిన్ కోడ్: 523001.

లాంఛనాత్మక స్వాధీనత ప్రకటన

మేము, మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడినది, ఇది శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనం చేయబడి, ఎన్.సి.ఎల్.టి బెంచ్-II, చెన్నై వారి 09.11.2022 నాటి ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది. ఆ తర్వాత 30.11.2022 నాటి కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ లేఖ ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేరు మార్చుకోవడానికి ఆమోదం పొందినది), కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ చేయబడిన సంస్థ. అంతేకాకుండా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపారం చేయడానికి రిజిస్టర్ చేయబడింది. రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032 నందు కలదు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **12 డిసెంబర్ 2025**న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారుల యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం:
1. పోద శ్రీనివాస రావు, తండ్రి: నాగేశ్వర రావు, R/o శ్రీ హనుమ సాయి లేడీస్ హాస్టల్, డి.నెం. 8-448, నిర్మల్ నగర్ 2వ లైను, ఒంగోలు, ప్రకాశం జిల్లా, పిన్-523001. **2. పోద కృష్ణ వేణి,** భర్త: శ్రీనివాస రావు, R/o శ్రీ హనుమ సాయి లేడీస్ హాస్టల్, డి.నెం. 8-448, నిర్మల్ నగర్ 2వ లైను, ఒంగోలు, ప్రకాశం జిల్లా, పిన్-523001. **3. గుంటూరి మేరీ బాబు,** తండ్రి: చిన్నయ్య, R/o డి.నెం. 5-95, రాములు వీదు, పోదిలి (గ్రామం & మండలం), ప్రకాశం జిల్లా, పిన్-523240.	ఋణ ఖాతా నెం. **ONGL2TF2304090004** ద్వారా రూ. **36,02,670/-** (అక్షరాలా ముప్పై ఆరు లక్షల రెండు వేల ఆరు వందల డెబ్భై రూపాయలు మాత్రమే) చెల్లించాలి. డిమాండ్ నోటీసు తేదీ: **27-06-2025**

ఆస్తి వివరములు

బాపట్ల జిల్లా రిజిస్ట్రేషన్, పాత ప్రకాశం జిల్లా, ఇంకొల్లు సబ్ రిజిస్ట్రేషన్, చినగంజాం మండలం, గోనసపూడి పంచాయతీ మరియు గ్రామం, సర్వే నెం. 163, దీనిని సర్వే నెం. 163/1 గా ఉప విభజన చేశారు, వార్డు నెం. 10, డోర్ నెం. 4-27-5, అసెస్మెంట్ నెం. 566 లో ఉన్న 235 చదరపు గజాలు లేదా 197.4 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 1112 చదరపు అడుగులలో నిర్మించిన ఆర్‌సిసి భవనం, దానిలోని అన్ని ఫిక్చర్లు మరియు దానిపై ఉన్న అన్ని సులభ హక్కులతో సహా. **హద్దులు: తూర్పు:** కందిమళ్ల సుబ్బాయమ్మ మరియు పోద సుబ్బారావు మధ్య ఉన్న ఉమ్మడి గల్లీ - 35.3 అడుగులు, **దక్షిణం:** పోద సుబ్బారావు గారి ఇల్లు - 60 అడుగులు, **పడమర:** రాకపోకల కోసం ఉన్న బజారు - 35.3 అడుగులు, **దక్షిణం:** శేషగిరిరావు గారికి సెటిల్ చేయబడిన ఆస్తి - 60 అడుగులు. ఈ ఆస్తి డాక్యుమెంట్ నెం. 702/2023 క్రింద పోద శ్రీనివాస రావు, తండ్రి: నాగేశ్వర రావు గారి పేరున కలదు.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ లాంఛనాత్మకంగా స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే విధంగానైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

తేదీ: 12-12-2025 అధీకృత అధికారి
ప్రదేశం: ఒంగోలు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
బ్రాంచ్ : ఒంగోలు: డి.నెం.37-1-41, 1వ అంతస్తు, వరప్రసాద్ కాంప్లెక్స్, ట్రంక్ రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్-523001, వెబ్‌సైట్ : www.shriramfinance.in

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది. ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది.09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా** తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు **ఒంగోలు-1 నందు బ్రాంచి ఆఫీస్** కలిగి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ/ఋణదాతగా సూచిస్తారు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌యల్)** యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీతలు ఈ క్రింద తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించబడిన తేదీన డిమాండు నోటీసు జారీ చేయడమైనది.**

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.12-12-2025 న లాంఛనముగా స్వాధీనం చేసుకోవడమైనదని** ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా :

1) కాకుల శ్రీధర్ రావు, తండ్రి: వీరాంజనేయులు, నివాసము: డి.నెం. 2-218, బోదవాడ, మందగుంట విలేజ్, పర్చూరు (మం), బాపట్ల జిల్లా, పిన్‌కోడ్: 523169.

2) కాకుల అరుణ జ్యోతి, భర్త : శ్రీధర్ రావు, నివాసము: డి.నెం.2-218, బోదవాడ, మందగుంట విలేజ్, పర్చూరు (మం), బాపట్ల జిల్లా, పిన్‌కోడ్: 523169.

3) మెసర్స్ శ్రీ రామ కాటన్ జిన్నింగ్ మిల్, దీనికి అందరి పార్టనర్స్: కాకుల శ్రీధర్ రావు, తండ్రి : వీరాంజనేయులు, కాకుల అరుణ జ్యోతి, భర్త: శ్రీధర్ రావు, నివాసము: డి.నెం. 2-218, బోదవాడ, మందగుంట విలేజ్, పర్చూరు (మం), బాపట్ల జిల్లా, పిన్‌కోడ్: 523169.

4) కొల్లా హరిబాబు, తండ్రి : వెంకయ్య, నివాసము: డి.నెం.1-165, వీరన్నపాలెం (వి), మార్టూరు మండలం, బాపట్ల జిల్లా, పిన్‌కోడ్: 523169.

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము : **రూ. 53,23,789/-**(అక్షరాల యాభై మూడు లక్షల ఇరవై మూడు వేల ఏడు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే)

లోన్ అకౌంట్ నెంబరు : ONGL2TF2303180001

డిమాండ్ నోటీసు తేది : 29-09-2025

స్థిరాస్తుల వివరములు

షెడ్యూలు-ఎ (దస్తావేజు నెం. **558/2009** ప్రకారం): బాపట్ల జిల్లా రిజిస్ట్రేషన్, పాత ప్రకాశం జిల్లా, పర్చూరు సబ్ రిజిస్ట్రేషన్, పర్చూరు మండలం, అడుసుమల్లి పంచాయితీ మరియు గ్రామ సర్వే నెం.57/7 లోని షెడ్యూలు ఆస్తికి **హద్దులు : తూర్పు** : నాయుడు వెంకటేశ్వర్లు గారి భూమి, **దక్షిణం:** యమ్. చంద్రవతి మరియు ఇతరుల యొక్క భూమి, **పడమర** : ఆర్ & బి రోడ్, **ఉత్తరం** : కాకుల అరుణ జ్యోతికి అమ్మిన స్థలము.
ఈ హద్దుల మధ్యగల ఎకరం 0-30 సెంట్లు లేదా 1452 చ॥గ॥లు లేదా 1219.68 చ॥మీ॥ల విస్తీర్ణము గల స్థలము.

షెడ్యూలు-బి (దస్తావేజు నెం. **797/2010** ప్రకారం) : బాపట్ల జిల్లా రిజిస్ట్రేషన్, పాత ప్రకాశం జిల్లా, పర్చూరు సబ్ రిజిస్ట్రేషన్, పర్చూరు మండలం, అడుసుమల్లి పంచాయితీ మరియు గ్రామ సర్వే నెం.57/7 లోని షెడ్యూలు ఆస్తికి **హద్దులు : తూర్పు** : పుట్లా శివ నాగేశ్వరరావు గారి భూమి, **దక్షిణం:** ఇనగంటి సకీనాబీ గారి భూమి, **పడమర** : కాకుల అరుణ జ్యోతి గారి భూమి, **ఉత్తరం** : కాకుల అరుణ జ్యోతి మరియు ఇతరుల యొక్క భూమి.
ఈ హద్దుల మధ్యగల ఎకరం 0-60 సెంట్లు లేదా 2904 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలము.

షెడ్యూలు-సి (దస్తావేజు నెం. **559/2009** ప్రకారం) : బాపట్ల జిల్లా రిజిస్ట్రేషన్, పాత ప్రకాశం జిల్లా, పర్చూరు సబ్ రిజిస్ట్రేషన్, పర్చూరు మండలం, అడుసుమల్లి పంచాయితీ మరియు గ్రామ సర్వే నెం.57/7 లోని షెడ్యూలు ఆస్తికి **హద్దులు: తూర్పు** : నాయుడు వెంకటేశ్వర్లు గారి భూమి, **దక్షిణం** : శ్రీ రామ కాటన్ జిన్నింగ్ మిల్‌కు అమ్మిన భూమి, **పడమర** : ఆర్ & బి రోడ్, **ఉత్తరం** : ఉమ్మడి నడకమార్గం మరియు రోడ్డు. **ఈ హద్దుల మధ్య గల ఎకరం 0-50 సెంట్లు లేదా 2420 చ॥గ॥లు లేదా 2032.8 చ॥మీ॥ల విస్తీర్ణము గల స్థలము.**

షెడ్యూలు-డి (దస్తావేజు నెం. **796/2010** ప్రకారం) : బాపట్ల జిల్లా రిజిస్ట్రేషన్, పాత ప్రకాశం జిల్లా, పర్చూరు సబ్ రిజిస్ట్రేషన్, పర్చూరు మండలం, అడుసుమల్లి పంచాయితీ మరియు గ్రామ సర్వే నెం.57/7 లోని షెడ్యూలు ఆస్తికి **హద్దులు: తూర్పు:** పుట్లా శివనాగేశ్వరరావు గారి భూమి, **దక్షిణం:** కాకుల అరుణజ్యోతికి అమ్మిన భూమి, **పడమర** : దావాదారుని యొక్క భూమి, **ఉత్తరం:** బాపనపల్లి ఆది శేషారావు గారి భూమి.
ఈ హద్దుల మధ్యగల ఎ.0-40 సెంట్లు లేదా 1936 చ॥గ॥ల విస్తీర్ణము ఆస్తి.
పైన తెలిపిన నాలుగు విస్తీర్ణములు ఒకే ఐటమ్‌గా కలిగి మొత్తం విస్తీర్ణము ఎ.1.80 సెంట్ల విస్తీర్ణము అసెస్మెంట్ నెం. 488 లోని నిర్మించిన ఎసిసి రూఫ్ షెడ్స్.

ONGL2TF2303180001 - పర్చూరు సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ లోని దస్తావేజు నెం.450/2023 ప్రకారం మెసర్స్ శ్రీ రామ కాటన్ జిన్నింగ్ మిల్ తరపున అందరు పార్టనర్స్ కాకుల శ్రీధర్ రావు, కాకుల అరుణ జ్యోతి మరియు కాకుల అరుణ జ్యోతిల పేరున గల షెడ్యూలు ఆస్తి.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా **(యస్‌యఫ్‌యల్) అధీకృత అధికారి పైన పేర్కొనబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తరువాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖాఆస్తులను దారి మళ్ళించుట గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.**

తేది : 12-12-2025, ప్రదేశం: ఒంగోలు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance — శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
బ్రాంచి : అద్దంకి, డి.నెం.9-333, 1వ అంతస్తు, పెంట్యాల ప్లాజా, గీతామందిర్ ఎదురు, గోపాలరావు వీధి, అద్దంకి-523201. వెబ్‌సైట్ : www.shriramfinance.in

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో **'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్'** గా పిలువబడేది. ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది.09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా** తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు **అద్దంకి నందు బ్రాంచి ఆఫీస్** కలిగి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ/ఋణదాతగా సూచిస్తారు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌యల్)** యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీతలు ఈ క్రింద తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించబడిన తేదీన డిమాండు నోటీసు జారీ చేయడమైనది.**

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.12-12-2025 న లాంఛనముగా స్వాధీనం చేసుకోవడమైనదని** ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా :

1) శ్రద్ధా గ్రానైట్స్, దీనికి ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ : **వేముల సాయి సుమాంజలి, తండ్రి: వేముల శ్రీనివాసరావు** మరియు పార్టనర్: **వేముల పద్మావతి, భర్త: శ్రీనివాసరావు,** నివాసము: 9-126బి, పాండురంగ గుడి దగ్గర, మార్టూరు, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్: 523301.

2) వేముల శ్రీనివాసరావు, తండ్రి: వీరాంజనేయులు, నివాసము: 9-126బి, పాండురంగ గుడి దగ్గర, మార్టూరు, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్: 523301.

3) తిరుమలశెట్టి శ్రీనివాసరావు, తండ్రి: నరశింహారావు, నివాసము: 3-62, వార్డు నెం.3, పెనుమర్తి, తమ్మవరం, తూర్పు గోదావరి, పిన్‌కోడ్: 533005.

4) వేముల పద్మావతి, భర్త: వేముల శ్రీనివాసరావు, నివాసము: 9-126బి, పాండురంగ గుడి దగ్గర, మార్టూరు, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్: 523301.

5) వేముల సాయి సుమాంజలి, తండ్రి: వేముల శ్రీనివాసరావు, నివాసము: 9-126బి, పాండురంగ గుడి దగ్గర, మార్టూరు, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్: 523301.

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము : **రూ.77,38,187/-**(అక్షరాల డెబ్భై ఏడు లక్షల ముప్పై ఎనిమిది వేల నూట ఎనభై ఏడు రూపాయలు మాత్రమే)

లోన్ అకౌంట్ నెంబరు : ADDAKTF2310250008

డిమాండ్ నోటీసు తేది : 08-08-2025

స్థిరాస్తుల వివరములు

బాపట్ల జిల్లా, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, మార్టూరు సబ్ రిజిస్ట్రేషన్, మార్టూరు మండలం, నాగరాజుపల్లి గ్రామ పంచాయతీ, నాగరాజుపల్లి గ్రామము సర్వే నెం. 84/ఎ1ఎ నందు ఎకరం 0.46 సెంట్లు, సర్వే నెం. 84ఎ1ఇ నందు ఎకరం1.10 సెంట్లు, మొత్తం కలుపుకొని ఎకరం1.56 సెంట్ల విస్తీర్ణములో ఎకరం 0-60 సెంట్ల విస్తీర్ణములో **ది.08-06-2023**న మార్టూరు యమ్.ఆర్.ఒ తెలిపిన ఎండార్స్‌మెంట్ ప్రకారం సర్వే నెం.84/ఎ1ఎ లోని ఎకరం 0-53 సెంట్ల విస్తీర్ణము అందులో నిర్మించిన ఎసిసి షీట్ రూఫ్ షెడ్‌కు సంబంధించిన ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు** : కుందేటి వీరాంజనేయులు గారి భూమి, **దక్షిణం** : జడా కొండయ్య గారి భూమి, **పడమర:** సాయి భాస్కర ఐరన్ ఫ్యాక్టరీ క్వార్టర్స్‌కు వెళ్ళు రోడ్, **ఉత్తరం** : నాగరాజుపల్లి నుండి మార్టూరుకు వెళ్ళు ఆర్ & బి రోడ్.

ఈ హద్దుల మధ్యగల ఎకరం 0-53 సెంట్లు లేదా 2565 చ॥గ॥లు లేదా 2144.507 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలము అందులోని 7080 చ॥అ॥లు విస్తీర్ణములోని ఎసిసి సీట్ షెడ్ అందులోని అన్ని ఉపకరణములు మరియు సకల సౌకర్యాలు మరియు సదుపాయాలతో సహా.
పై షెడ్యూల్ ఆస్థి దస్తావేజు నెం.5299/2023 ప్రకారం శ్రద్ధా గ్రానైట్స్ తరపున మేనేజింగ్ పార్టనర్ వేముల సాయి సుమాంజలి, తండ్రి: శ్రీనివాసరావు మరియు పార్టనర్ వేముల పద్మావతి, భర్త: వేముల శ్రీనివాసరావు పేరున కలదు.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా **(యస్‌యఫ్‌యల్) అధీకృత అధికారి పైన పేర్కొనబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తరువాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖాఆస్తులను దారి మళ్ళించుట గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.**

తేది : 12-12-2025, ప్రదేశం: అద్దంకి సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

అమ్మ అనురాగ స్మృతులతో

11వ జ్ఞాపకార్థ కూడిక

"క్రీస్తు నందు మృతులైన వారు మొదట లేతురు" I థెస్సా 4:16

కీ॥శే॥ శ్రీమతి రావూరి అన్నపూర్ణమ్మ గారు, Teacher (Rtd.)
W/o. Late రావూరి జాన్ రాఘవయ్య గారు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్
పిచ్చికల గుడిపాడు, కొరిశపాడు మండలం బాపట్ల జిల్లా
జననం: 1-7-1938, ప్రభువు నందు నిద్రించినది: 16-12-2014

అమ్మా! చెరగని చిరునవ్వుతో, మంచితనం, ప్రేమాప్యాయతలతో మమ్మల్లను పెంచి, విద్య, విలువలు విజ్ఞానాన్ని నేర్పించి, మా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసి, ఉన్నతులుగా తీర్చిదిద్దిన, మిమ్మలను మీ మధురస్మృతులను తలంచుకొంటూ, దేవుని సన్నిధిలో ఉన్న మీ దివ్యాశిస్సులను ఎల్లవేళల కోరుకుంటూ... మీ రాక కొరకు ఎదురుచూస్తూ... బాధతప్తహృదయాలతో నమస్సుమాంజలి ఘటించుచున్న

మీ కుటుంబ సభ్యులు...

కుమారులు - కోడళ్లు:
R. సదానందరావు - R.ఎలిజబెత్ రాజకుమారి
డిప్యూటీ కమిషనర్ ఆఫ్ స్టేట్ ట్యాక్స్ (Rtd.)
R. ప్రసన్నకుమార్ - R. సువర్ణకుమారి
R. చార్లెస్‌బాబు (Late)
R. డేవిడ్‌సన్, Ex. సర్పంచ్, పిచ్చికలగుడిపాడు

భర్త: శ్రీ రావూరి జాన్‌రాఘవయ్య గారు B.A., B.Ed., (Late)
కుమార్తెలు - అల్లుళ్లు
M. అరుణకుమారి, B.A. - M. ఆంజనేయులు, B.Com
S. రోజ్‌మేరి, B.A. - S. వెంకట్రావు, B.Tech. A.P.M. వెలుగు
మనుమలు మనుమరాండ్రు మరియు కుటుంబ సభ్యులు

11వ జ్ఞాపకార్థ కూడిక: తేది. 16-12-2025 మంగళవారం సాయంత్రం 6 గం॥లకు పిచ్చికల గుడిపాడులోని మా స్వగృహము నందు జరుగును. అందరూ ఆహ్వానితులే...

తాటిచెట్లే.. ప్రహరీలుగా

నగరి నుంచి ఎస్‌ఆర్‌పురం వెళ్లే మార్గంలో నగరి శివారులోని తమిళనాడు సరిహద్దులో రోడ్డుకు ఇరువైపులా పొడవాటి తాటిచెట్లు వరుసగా ఉండి కను విందు చేస్తున్నాయి. ఎప్పుడో నాటిన చెట్లు నేటికీ ఇలా ఈ మార్గంలో వచ్చి వెళ్లే వాహన చోదకులకు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. రోడ్డుకు ప్రహరీలా ఉన్న వీటి మధ్య ప్రయాణం ఉత్సాహాన్ని నింపుతోంది. దీనితోటు ఆ పక్కనే నీటి కాలువతో పాటు కొబ్బరి పొలాలు కన్నా అందాలను మరిపింపజేస్తున్నాయి. - ఈనాడు, చిత్తూరు, న్యూస్‌టుడే, నగరి

అధిక పింఛనుకు అవస్థలు పడుతూ..

పలమనేరు మండలం కూర్మాయి గ్రామానికి చెందిన 35 ఏళ్ల రోషన్‌కు తల్లిదండ్రులు సుల్తాన్‌, ఆర్మ.. సోమవారం పీజీఆర్‌ఎస్‌కు తీసుకొచ్చారు. రోషన్‌ పుట్టిన నుంచి కాళ్లు చేతులు ఆడకపోవడంతో పలు ఆసుపత్రుల్లో చూపించారు. అప్పట్లో దాక్టర్లు వయసు పెరిగే కొద్దీ అవయవాలు కుదురుకుంటాయని చెప్పినా ఏ మాత్రం మార్పు రాక ఇలా దివ్యాంగుడిగా మారిపోయాడని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడు మాట్లాడలేడని, చేతులు పని చేయవని ఒక్క పని చేసుకోలేని పరిస్థితి ఉందన్నారు. ప్రస్తుతం రూ.6 వేలు పింఛను వస్తోందని, రూ.15 వేలు ఇప్పించాలని కలెక్టర్‌కు విన్నవించేందుకు వచ్చామని వారు పేర్కొన్నారు. -ఈనాడు, చిత్తూరు

- పాత పట్టాలతో కొందరి దూకుడు
- రూ.10 కోట్ల భూములపై కన్ను

అగడ్త ఆక్రమణకు అడుగులు

ఖాళీగా ఉన్న భూమి

నాగలాపురం, న్యూస్‌టుడే: ‘అగడ్త’ భూముల చుట్టూ నెలకొన్న వివాదాలు వీడటం లేదు. నాగలాపురంలోని రూ.10 కోట్ల విలువైన ఈ భూముల్లో గతంలో కొంత వరకు విక్రయాలు జరగ్గా.. ప్రస్తుతం మిగిలిన వాటికోసం పావులు కదుపుతున్నారు. గ్రామ పంచాయతీ, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో ఆలయాభివృద్ధికి ఉపయోగపడాల్సిన భూములు కాస్తా అన్యాక్రాంతమవుతున్నాయి.

● గ్రామంలోని సుప్రసిద్ధ వేదనారాయణస్వామి ఆలయం 1967లో తితిదేలో విలీనమైంది. ఆలయం విస్తరించిన 4.17 ఎకరాలతో పాటు 3.09 ఎకరాల్లోని సన్నిధివీధి, పుష్కరిణి దస్త్రాలను రెవెన్యూ అధికారులు తితిదేకు అప్పగించారు. ఆలయ చరిత్రతో ముడిపడిన మొసళ్లకుంటను పిలిచే అగడ్తకు సంబంధించిన రెండెకరాలకు పైగా భూములను నాడు అధికారులు విస్మరించారు.

● ఆలయం చుట్టూ నివాసాలున్న 23 కుటుంబాలు ఖాళీ చేయించాలన్న ఉద్దేశంతో అప్పటి ఈవో పీవీఆర్‌కే ప్రసాద్‌ చొరవతో రెవెన్యూ అధికారులు అగడ్త భూముల్లో పట్టాలు ఇచ్చారు. సదరు భూమి ముదురుగుంటలో ఉండటంతో నిర్వాసితులు నగదు పరిహారం సైతం కోరారు. 1982లో ఈవో బదిలీ కావటంతో కథ కంచికి చేరింది.

● ఇటీవల భూముల ధరలు విపరీతంగా పెరగటంతో ప్లాట్లు వేయడానికి ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. కొందరు తరతరాలుగా వస్తోందని విన్నవిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ, తితిదే అధికారులు స్పందించాల్సి ఉంది.

హక్కులు పంచాయతీవే.. అవి పూర్తిగా గ్రామకంఠం భూములే. గతంలో కొందరు రిజిస్ట్రేషన్‌ చేసుకున్నారు. ఖాళీగా ఉన్న భూములపై పంచాయతీకి తప్ప మరెవరికీ హక్కులు లేవు. వాటికి అనుభవ పట్టాలు ఇవ్వలేం. **- హనుమాన్‌నాయక్‌, తహసీల్దారు**

బాలంపండోకరా బుజ్జి..
వాడి వీపు పగల గొడదాం..
చిన్నారి గిల్లి ముక్కు నొప్పెట్టేస్తోంది..
ఈ దెబ్బతో నువ్వేక బెదే..
వీరివీరి గుమ్మడిపండు వీరిపేరేంటి..

పల్లె క్రీడలపై ఆసక్తి.. ఆరోగ్యం జాస్తి

ఏంటి వీటిని ఎక్కడో విన్నట్టుంది కదూ.. చిన్నప్పుడు ఆడుకున్న వామన గుంటలు, అష్టాచమ్మా, గిల్లీదండ, గోలీలాట, బొంగరాలాట, ఉయ్యాలజంపాల, తొక్కుడుబిళ్ల, లగోరీ, ఉప్పాట.. వంటివి నేటి పిల్లలకు పరిచయం తక్కువే. **- న్యూస్‌టుడే, తిరుపతి (మహిళా వర్సిటీ)**

అందుకే ఈ నిర్ణయం

మాది ప్రకాశం జిల్లా ఒంగోలు దగ్గర ఉప్పలపాడు. తరగతులు అయ్యాక అందరూ సెల్‌ఫోన్‌లో మునిగిపోతున్నారు. దీంతో చిన్నప్పుడు ఆడుకున్న ఆటలు ఆడుకుందామని నిర్ణయించుకున్నాం. మమ్మల్ని చూసి మరికొందరు మాతో చేరుతున్నారు. **- ప్రియదర్శిని, సీఎస్‌ఈ**

కోకో ఆడుతున్న విద్యార్థినులు

వీరలాకాడు.. బీటెక్‌ విద్యనభ్యసిస్తున్నవే బాల్యంలో ఆడుకున్న ఆటలు మళ్లీ గుర్తుకు తెచ్చుకుంటున్నారు వీరు. తరగతులు పూర్తికాగానే వర్సిటీ ప్రాంగణంలోకి వచ్చి.. ప్రకృతిని ఆస్వాదిస్తూ రోజుకో గ్రామీణ క్రీడను ఆడుకుంటున్నారు.. శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ బీటెక్‌ విద్యార్థినులు. ఈ దిశగా మరింత మందిని ప్రోత్సహిస్తున్నారు.

బంధం బలపడుతుంది

చిన్నప్పుడు ఆడుకున్న ఆటలతో ఆరోగ్యంతో పాటు ఆనందంగా ఉందొచ్చు. ఆ ఆటలు ఆడటంతో మనకు తెలియకుండానే ఎంతో వ్యాయామం చేసినట్లు అవుతుంది. ప్రతిరోజూ ఆడుకోవడంతో స్నేహితులతో బంధం బలపడుతుంది. **- జ్ఞానసువర్ణ, బీటెక్‌ ఈఈఈ**

శిరస్త్రాణం ఉంటేనే ఇంధనం

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: శిరస్త్రాణ ధారణ ద్విచక్ర వాహనదారుల బాధ్యతని కలెక్టర్‌ వెంకటేశ్వర్‌, ఎస్పీ సుబ్బారాయుడు పేర్కొన్నారు. నో హెల్మెట్‌.. నో పెట్రోల్‌ అములులో భాగంగా సోమవారం 700 ద్విచక్ర వాహనాలతో ర్యాలీ చేపట్టారు. 18- 35 ఏళ్ల మధ్య వయసున్న వారు హెల్మెట్‌ ధరించకుండా రోడ్డు ప్రమాదాల్లో అధికంగా మృతి చెందుతున్నారని గుర్తుచేశారు.



సీఎం అభినందనలు: పోలీసుశాఖ చేపట్టిన చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేసినట్లు సీఎంఓ కార్యాలయం ఎక్స్‌ వేదికగా ప్రకటించింది. నో హెల్మెట్‌.. నోపెట్రోల్‌ నిబంధనను మంచి ఆలోచనగా అభివర్ణించారు. సూచనలు పాటించాలని ప్రజలను కోరారు.

ఎరువులున్నా ఎదురీత

- మితిమీరిన రాజకీయ జోక్యంతో కొందరి వద్దే నిల్వలు

ఈనాడు- చిత్తూరు; న్యూస్‌టుడే, చిత్తూరు మిట్టూరు : యూరియా పంపిణీపై ఖరీఫ్‌లో ఎదురైన ఉదంతాలతోనూ అధికారులు కళ్లు తెరవలేదు. ఫలితంగానే ఇప్పుడు పొలాల చుట్టూ తిరగాల్సిన కర్షకులు దుకాణాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా రైతులకు ఫోన్లు చేసి వారి అభిప్రాయాలు తెలుసుకోగా ఎరువుల లభ్యతలో తిరుపతి 18వ, చిత్తూరు 26వ స్థానంలో నిలిచింది.

చిత్తూరు జిల్లాలో అక్టోబరు- డిసెంబరు వరకు అవసరం (టన్నుల్లో) : 5,747

అందుబాటులో ఉన్నది : 6,617

అక్టోబరు నుంచి డిసెంబరు 15 వరకు విక్రయించింది 4,217

కృత్రిమ కొరత సృష్టిస్తూ

● జిల్లాలోని హోల్‌సేల్‌ ఎరువుల వ్యాపారుల వద్ద సరిపడా నిల్వలున్నా వారు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. మరోసారి వస్తుందో రాదో అని చెబుతూ రిటైల్‌గా కొద్ది మొత్తంలోనే అమ్ముతున్నారు. దాంతో వారు రైతులకు ఇదే విషయం చెబుతున్నారు.

సర్వే మీ అవసరాలకు తగిన ఎరువులు ఉన్నాయా?

జిలా	ఉన్నాయి	లేదు
తిరుపతి	46.4	53.6
చిత్తూరు	30.6	69.4

నాణ్యంగా ఉన్నాయా?

జిల్లా	నాణ్యమే	లేదు
తిరుపతి	68.1	31.9
చిత్తూరు	49.4	50.6

● ఈ నేపథ్యంలోనే అన్నదాతలు ఆలస్యం చేస్తే మళ్లీ దొరుకుతుందో లేదోనని భావించి మూడు-నాలుగు బస్తాలు ఇంట్లో ఉంచుకుంటున్నారు.

● చిత్తూరు జిల్లాలో జనవరి నుంచి రబీ ఊపందుకుంటుంది. ఇప్పుడు పెద్దగా డిమాండ్‌ లేకపోయినా ముందు జాగ్రత్తగా కొందరు నిల్వ చేసుకుంటున్నారు. అదేబాటలో మిగతా రైతులూ వెళ్తున్నారు. ఫలితంగా ఎరువుల లభ్యతలో చిత్తూరు చిట్టచివరి స్థానంలో ఉంది. తిరుపతిలోనూ ఇదే పరిస్థితి.

ఆర్‌ఎస్‌కేలలో ఇవ్వకుండా

☛ ఏ మండలానికి ఎంత యూరియా అవసరమో ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చి ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలనే విషయాన్ని అధికారులు పట్టించుకోవడం లేదు. ☛ క్షేత్రస్థాయిలోని ఆర్‌ఎస్‌కేల్లో పంపిణీ సక్రమంగా లేదు. కొందరు సిబ్బంది నిల్వలున్నా లేవని తిప్పిస్తున్నారు. జిల్లా, నియోజకవర్గ కేంద్రాలకు సమీపంలో ఇలాంటి దుస్థితి నెలకొంది. ☛ ఉదాహరణకు యాదమరి మండలంలోని అన్నదాతలను ఆర్‌ఎస్‌కేల సిబ్బంది చిత్తూరుకు పంపిస్తున్నారు.

అధిక ధరకు విక్రయిస్తే చర్యలు

చిత్తూరు జిల్లాలో యూరియా కొరత లేదని, రబీ సీజన్‌కు అన్ని పంటలకు 20,183 టన్నుల యూరియా అవసరమని ప్రణాళిక సిద్ధం చేశామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో తగినంత యూరియా అందుబాటులో ఉందని, ఈ నెలాఖరుకు 600 టన్నులు జిల్లాకు రానున్నదని చెప్పారు. డీలర్లు నిబంధనలు ఉల్లంఘించి కృత్రిమ కొరత సృష్టించినా.. అధిక ధరకు విక్రయించినా లైసెన్సు రద్దు చేసి, చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

లోవోల్టేజీ సమస్యా.. ఉండదిక



చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు, లోవోల్టేజీ సమస్యలకు చెక్‌ పడనుంది.. అర్బన్‌ డివిజన్‌ పరిధిలో అధిక లోడున్న ఫీడర్ల భారాన్ని తగ్గించే నిమిత్తం కొత్తగా విద్యుత్తు లైన్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టారు.. తద్వారా అన్ని ఫీడర్లలో లోడు సమతౌల్యం, సరఫరాలో అంతరాయాలు, లోవోల్టేజీ సమస్యలకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడనుంది. చిత్తూరు అర్బన్‌ డివిజన్‌ పరిధిలో దొడ్డిపల్లె నుంచి కట్టమంచి వరకు, ఎంఎస్‌ఆర్‌ కూడలిలోని ఇండోర్‌ ఉప కేంద్రం నుంచి గాంధీరోడ్డు ఉప కేంద్రానికి, యాదమరి మండలం బుడితిరెడ్డిపల్లె టోల్‌గేట్‌ నుంచి బుడితిరెడ్డిపల్లె ఉప కేంద్రానికి 33 కేవీ విద్యుత్తు లైన్లు 43 కిలోమీటర్ల దూరం ఏర్పాటు చేయనున్నారు. వీటి ఏర్పాటుకు రూ.5.5 కోట్లు వెచ్చించనున్నారు. రహదారులు, జాతీయ రహదారులు, చెరువుల వద్ద ఎలాంటి అంతరాయాలు లేకుండా టవర్లు సైతం ఏర్పాటు కానున్నాయి.

త్వరలో పనుల ప్రారంభం

కొత్త లైన్ల పనులు త్వరలో ప్రారంభించి పూర్తిచేస్తాం. అధిక లోడు కారణంగా సరఫరాలో అంతరాయాలు, లోవోల్టేజీ సమస్యలు ఉన్నాయి. పనులు పూర్తయితే ఈ సమస్యలు ఉండవు. **-ఇస్మాయిల్‌ అహ్మద్‌, ఎస్‌ఈ**

నిండేరు లెక్క తెలుసా?

సన్నిధివీధిలోని జలవినాయక స్వామిని చేరిన నదీ జలాలు

సువర్ణముఖి నదిలో ప్రమాద స్థాయికి చేరిన నీటి నిల్వలు

సువర్ణముఖి నదిలో నిండుగా నీటినిల్వలు వచ్చాయంటే నదీ జలాలు సన్నిధివీధిలోని జలవినాయకుని పాదాలను స్పృశిస్తాయి. అలా తాకినప్పుడు నదికి నిండేరు వచ్చిందని లెక్క. పురాతనకాలం నుంచి ఈ సంప్రదాయం కొలమానంగా వస్తుండటం విశేషం. నది ప్రమాదభరిత స్థాయికి తగ్గట్టుగా ఆలయం కొలువై ఉంది. జలాలు ఇక్కడున్న వినాయక పాదాలను తాకిన సమయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ముక్కంటి ఆలయం నుంచి మేళతాళాలతో సారెను తీసుకువచ్చి గంగమ్మకు సమర్పించడం ఆనవాయితీ. ఆలయాన్ని శ్రీకృష్ణదేవరాయలు హయాంలో అభివృద్ధి చేసినట్లు ఆధారాల ద్వారా విశదమవుతోంది. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

రండి.. సంక్రాంతి కానుక అందుకోండి

☛ కార్డుదారులకు మరిన్ని సరకులు

చిత్తూరు (మిట్టూరు), న్యూస్‌టుడే: బియ్యం కార్డుదారులకు రానున్న నూతన సంవత్సరం, సంక్రాంతి కానుకగా మరిన్ని నిత్యావసరాలు అందజేయాలని కూటమి ప్రభుత్వం సంకల్పించింది.. తాజాగా గోధుమపిండి, జొన్నలు, రాగులు అందజేయనుంది.. నూతన సంవత్సరం తొలిరోజుల్లోనే వీటి పంపిణీ పూర్తిచేసి కార్డుదారుల్లో ఆనందాన్ని నింపేందుకు పౌరసరఫరాలశాఖ శరవేగంగా ఏర్పాట్లు చేస్తోంది.. జనవరిలో బియ్యం, చక్కెరతో పాటు గోధుమపిండి, జొన్నలు, రాగులు ఇవ్వనున్నారు. ఈ మేరకు తాజాగా జిల్లాకు జొన్నలు 250 టన్నులు, రాగులు 350 టన్నులు కేటాయించారు. గోధుమపిండి తొలుత చిత్తూరు నగరంలో పంపిణీ చేయాలని తలచారు. 37 టన్నుల పిండి కేటాయించారు. మార్కెట్‌లో గోధుమ పిండి కిలో రూ.60 నుంచి రూ.65 వరకు ఉంది. దీన్ని కార్డుదారులకు కిలో రూ.16కే అందించనుంది. నగరంలో ఒక్కో కార్డుదారుకు కిలో ప్యాకెట్ల రూపంలో అందజేయనుంది. ఫలితంగా ప్రభుత్వం అందజేయనున్న రాయితీ సరకులతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం మరింత తగ్గనుంది.

విజ్ఞాన.. వెలుగులు

ఇంటర్‌ ఐఐటీ 58వ స్పోర్ట్స్‌ మీట్‌ పురస్కరించుకుని ఏర్పేడు సమీపంలోని తిరుపతి ఐఐటీ విద్యుదీపకాంతులతో ఆహ్లాదకరంగా దర్శనమిస్తోంది. ఏర్పేడు-వెంకటగిరి రహదారిలోని ఐఐటీ ప్రధాన ద్వారం నుంచి ప్రాంగణంలోని అంతర్గత రోడ్లు, భవన సముదాయాలు, క్రీడా మైదానాలను అందంగా తీర్చిదిద్దారు. బయట నుంచి వచ్చిన విద్యార్థులు, అతిథులకు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ఆకట్టుకుంటున్నాయి. **- న్యూస్‌టుడే, ఏర్పేడు**

శస్త్రచికిత్సలకు 1,748 మంది ఎంపిక

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: స్విమ్స్‌-తితిదే ప్రాణదాన పథకం కింద 1,748 మంది పేద రోగులను ఉచిత శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. సోమవారం స్విమ్స్‌ హాల్‌లో సంచాలకుడు డాక్టర్‌ ఆర్వీ కుమార్‌ అధ్యక్షతన ప్రాణదానం కమిటీ సమావేశం జరిగింది. కార్డియాలజీ - 45, కార్డియోథొరాసిక్‌- 142, ఈఎన్‌టీ- 09, ఎండోక్రైనాలజీ- 1, జనరల్‌ సర్జరీ- 180, మెడికల్‌ అంకాలజీ- 13, న్యూక్లియర్‌ మెడిసిన్‌- 6, నెఫ్రాలజీ- 516, న్యూరాలజీ- 165, న్యూరో సర్జరీ- 240, గైనకాలజీ- 40, ఆప్తల్మాలజీ- 1, సైకియాట్రీ- 2, రేడియేషన్‌ అంకాలజీ- 22, సర్జికల్‌ గ్యాస్ట్రో ఎంట్రాలజీ- 245, సర్జికల్‌ అంకాలజీ- 26, యూరాలజీకి నలుగురిని ఎంపిక చేశారు. కమిటీ సభ్యులు రవి ప్రసాద్‌, డాక్టర్‌ శ్రీనాథ్‌రెడ్డి, డాక్టర్‌ రామ్‌ తదితరులు పాల్గొన్నారు.

కంగుంది.. చకచకా ఎక్కేస్తూ..!

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: వారంతా పల్లెటూరి యువకులు. కొండలు.. గుట్టలు ఎక్కడమంటే మరీ భయం... ఈ పరిస్థితుల్లో వారికి తర్ఫీదు ఇచ్చేందుకు తదేకం ఫౌండేషన్‌ ముందుకొచ్చింది. 20 మందికిపైగా హాజరైనా ప్రతిభ కనబరిచిన కంగుందికి చెందిన నలుగురికి పూర్తి శిక్షణ ఇచ్చేందుకు నెలరోజుల పాటు పుణెకు పంపారు. తిరిగొచ్చినవారు కొండలు.. గుట్టలను ఎక్కేస్తూ శెభాష్‌ అనిపించుకుంటున్నారు..

కుప్పం మండలం కంగుంది యువకులు

ఇలా మొదలు..

కంగుంది యువకులు వాలీబాల్‌ క్రీడాకారులు. తదేకం ఫౌండేషన్‌లో సభ్యులుగా కొనసాగుతున్న ఆర్మీ మేజర్‌ జనరల్‌ సంజయ్‌ వాలీబాల్‌ ఆడుతున్న యువతతో ముచ్చటిస్తూ.. వారిలోని ఉత్సాహాన్ని గుర్తించారు. పుణెలో శిక్షణ ఇచ్చి జాతీయ.. అంతర్జాతీయ స్థాయిలో బోల్డరింగ్‌, రాక్‌ క్లైంబింగ్‌లో రాణించేలా శిక్షణ ఇచ్చారు.



అన్న సంరక్షణలో ఉంటూ : తల్లిదండ్రులు చిన్నతనంలోనే చనిపోయారు. అన్న సంరక్షణలో డిగ్రీ వరకు చదువుకున్నా.. కొత్తగా అనిపించి శిక్షణ తీసుకున్నా. పిల్లలు ఆసియా గేమ్‌లో పాల్గొనేలా చేయడమే లక్ష్యం. **- గోపినాథ్‌**

శిక్షకుడు కావాలని : ఇంటర్‌ వరకు చదువుకున్నా. అనంతరం కూలి పనులకు వెళ్లేవాణ్ని. మంచి కోచ్‌గా తయారు కావడమే నా ముందున్న లక్ష్యం. **- రంజిత్‌**

శిక్షణతో సులువుగా : కంగుంది కోటపై నుంచి కిందకు చూస్తే భయపడేవాణ్ని. పుణెలో శిక్షణ తర్వాత సులభంగా ఎక్కేస్తున్నా. **- శేషాద్రి**

నేడు తితిదే ధర్మకర్తల మండలి సమావేశం

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే ధర్మకర్తల మండలి సమావేశం మంగళవారం జరగనుంది. స్థానిక అన్నమయ్య భవనంలో ఉదయం ఛైర్మన్‌ బీఆర్‌ నాయుడు అధ్యక్షతన బోర్డు సభ్యులు హాజరై దాదాపు 60 అజెండా అంశాలపై చర్చించి తీర్మానాలు చేయనున్నారు. ప్రధానంగా ఈనెల 30 నుంచి జనవరి 8వ తేదీ వరకు జరగనున్న వైకుంఠ ద్వార దర్శనాలను ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో కల్పించేందుకు చేపట్టిన ఏర్పాట్లపై చర్చించనున్నారు. అదేవిధంగా 100 ఎకరాల్లో దివ్యవృక్షాల ప్రాజెక్టుకు బోర్డు ఆమోదం తెలుపనుంది. వసతిగృహాల నిర్మాణ పథకంలో దాతలకు అందిస్తున్న ప్రివిలేజెస్‌పై నూతన పాలసీని తీసుకురానున్నారు. రాష్ట్రంలో ఐదువేల ఆలయాలను శ్రీవాణి ట్రస్టుద్వారా నిర్మించడానికి సంబంధించి సమగ్రమైన విధివిధానాలు రూపొందించడంతోపాటు నిధులు మంజూరు చేసే అవకాశం ఉంది.

టెట్‌కు 152 మంది హాజరు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: టెట్‌ సోమవారం మధ్యాహ్నం పలమనేరు మదర్‌ థెరిసా ఇంజినీరింగ్‌ కళాశాలలో నిర్వహించారు. 158 మంది పరీక్ష రాయాల్సి ఉండగా 152మంది హాజరయ్యారని డీఈవో రాజేంద్రప్రసాద్‌ తెలిపారు.

104FM Tirupati

ఈఎఫ్‌ఎమ్‌ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్‌	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్‌ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్‌ టు బ్యాక్‌ సాంగ్స్‌	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact

8008555167, 9154991499

తోడేళ్లు.. తెగబడుతున్నాయి

☛ వడమాలపేటలో భూమి చదును పేరుతో తరలింపు

పుత్తూరు, వడమాలపేట, న్యూస్‌టుడే: మట్టి దందా ఎంతకూ ఆగడంలేదు. రాత్రికిరాత్రి కొండలు, గుట్టలు తవ్వి అమ్మేస్తున్నారు. నిన్న పుత్తూరు మండలంలో దందా సాగగా.. నేడు ఈ అక్రమాలకు తిరుపతి-చెన్నై హైవేలోని వడమాలపేట మండలం అంజేరమ్మ కనుమ తూర్పు ప్రాంతం వేదికైంది.

ఎస్వీపురం రెవెన్యూ పరిధిలో తిరుపతికి చెందిన ఓ రియల్టర్‌ (వైకాపా నేత) కొంత భూమి కొనుగోలు చేశాడు. అందులో ప్లాట్లు వేసేందుకు సమీప కొండను దర్జాగా తవ్వేసి మట్టి తరలిస్తున్నాడు. గత ప్రభుత్వ హయాంలో రూ.లక్షలు ఆర్జించిన వైకాపా నేత.. ఇప్పటికీ అక్రమాలు సాగిస్తున్నా అధికారులు ‘మౌనం’ దాల్చడం గమనార్హం. మరో కూటమి నేత రాత్రికిరాత్రి టిప్పర్లలో తరలిస్తున్నారు.

నిద్రపోతున్న అటవీశాఖ..

వాస్తవానికి ఇక్కడ అటవీశాఖ సరిహద్దు ఉంది. రెవెన్యూ, అటవీశాఖ అధికారులు సంయుక్త సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించాలి. అయితే రెవెన్యూ అధికారులు మాత్రం.. అవన్నీ అటవీ అధికారులు చూసుకోవాలని, తమకేమీ సంబంధం లేదని బుకాయిస్తున్నారు.

సర్వే చేయించాం..

ఎస్వీపురం రెవెన్యూ లెక్క దాఖలాలోని భూమిని సర్వే చేయించాం. పట్టా ఉంది. రాత్రివేళ గ్రావెల్‌ తరలిపోతున్న విషయం తెలియదు. అటవీ అధికారులు హద్దులు నిర్ణయించుకోవాలి. **- జరీనా, తహసీల్దార్‌**

రైతుకు నిమ్మళం కరవు

వెంకటగిరి గ్రామీణం, బాలాయపల్లి, న్యూస్‌టుడే: కనీస గిట్టుబాటు లేకపోవడంతో నిమ్మ రైతులు విలపిస్తున్నారు. కోత, మార్కెట్‌ రవాణా ఖర్చులు సైతం దక్కకపోవడంతో లబోదిబోమంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో గూడూరు నిమ్మ మార్కెట్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇక్కడ నుంచి వ్యాపారులు ఇతర రాష్ట్రాలకూ ఎగుమతి చేస్తుంటారు.

దిగజారిన ధరలు..

గూడూరు మార్కెట్‌లో కిలో నిమ్మ రూ.7 నుంచి 12 మధ్య ఉంది. మూడు వారాలుగా ఇవే ధరలు. కోత, రవాణా ఖర్చులు కలిపి 50కిలోల కాయలను మార్కెట్‌కు చేర్చాలంటే రూ.320 నుంచి 400 వరకు అవుతోంది. కిలో రూ.10 చొప్పున అమ్మినా 500 వస్తోంది. దానిలో 10శాతం కమీషన్‌ ఇవ్వాలి. చివరకు రైతుకు ఏమీ మిగలడం లేదు. కాయలు తెంచకుంటే తోటలు దెబ్బతినే అవకాశాలు ఉన్నాయి. ఇలా చేస్తే తిరిగి పూత రావడానికి ఎక్కువ కాలం పడుతుంది. నవంబరు, డిసెంబరులో పూతవస్తే మార్చి, ఏప్రిల్‌లో కోతకు వస్తాయి. అప్పుడు మంచి ధర ఉంటుంది. ఆ కారణంగా ఇప్పుడు ధర లేకున్నా కాయలు తెంచుతున్నామంటున్నారు రైతన్నలు.

గల్లీ నుంచి.. దిల్లీ దాకా..

ఇక్కడ నుంచి.. పొరుగు రాష్ట్రాలతో పాటు దిల్లీ, జైపుర్‌, ఆగ్రా, గ్వాలియర్‌, పట్నా, కోల్‌కతా వంటి నగరాలకూ పంపిస్తుంటారు. రోజూ 600 నుంచి 700 టన్నుల సరకు రవాణా చేస్తారు. అక్కడా ధర లేకపోవడంతో పరిస్థితి దారుణంగా ఉంది. ప్రభుత్వం స్పందించి గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతున్నారు.

(c) eenadu

బ్యాటు.. బంతి.. బైక్‌లు

- ఈ నెల 20న టోర్నీ ప్రారంభం
- ఈఎస్ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

ఈనాడు క్రికెట్‌కు రంగం సిద్ధం

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల ఆటగాళ్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ టోర్నీ రానే వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కళాశాలల జట్లు బరిలో దిగే ఈఎస్ఎల్ క్రికెట్ కప్ 15వ సీజన్‌కు ఈ నెల 20న తెరలేవనుంది. బీసీసీఐ సీనియర్ సెలెక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో ఈఎస్ఎల్ కప్‌ను ఆవిష్కరించనున్నారు. టోర్నీలో బ్యాటు, బంతితో అసాధారణ ప్రతిభ కనబరిచే క్రికెటర్లకు బైక్‌లు బహుమతులుగా దక్కనున్నాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'లుగా నిలిచే ఆటగాళ్లకు చెరో బైక్ లభించనుంది. ఈఎస్ఎల్ సీజన్-15ను ప్రకటించగానే అద్భుత స్పందన లభించింది. తెలుగు రాష్ట్రాల కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఈనాడు క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాయి. గత నెల 14న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచాయి. సోమవారం దరఖాస్తులకు తుది గడువు కాగా.. సుమారు 1000 జట్లు ఎంట్రీలు నమోదు చేసుకున్నాయి. మొదట తెలుగు రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం ప్రాంతీయ స్థాయి టోర్నీ జరుగుతుంది. ప్రాంతీయ విజేతలు అంతర్ రాష్ట్ర స్థాయి లీగ్‌లో తలపడతాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు గ్రాండ్ ఫైనల్స్‌లో పోటీపడతాయి. విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు.. ప్రతిభావంతులకు బైక్‌లతో పాటు ఆకర్షణీయమైన బహుమతులు లభించనున్నాయి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (NECC) (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY www.mits.ac.in MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
FM Partner: ఈ FM Mee FM
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

అమ్మో.. చిరుత

- భయంతో హడలిపోతున్న గ్రామీణులు
- వరుసగా పశువులను చంపేస్తున్న వైనం
- నేటికీ నిర్ధారించని అటవీశాఖ అధికారులు

తవణంపల్లె, ఐరాల, న్యూస్‌టుడే: తవణంపల్లె, ఐరాల మండలాల్లో అటవీప్రాంత సరిహద్దు ప్రజలు చిరుత భయంతో హడలెత్తిపోతున్నారు.. చీకటి పడితే బిక్కుబిక్కుమని గడుపుతున్నారు.. తవణంపల్లె బీసీకాలనీ, అరగొండ, గురుకువారిపల్లె, సరకల్లు, ఈచనేరి, చెర్లోపల్లి, బోయపల్లి, వెంగంపల్లె, ఐరాల మండలం పుత్రమద్ది, కుల్లంపల్లె, మిట్టూరు, గురవణంపల్లె, తొట్లోపల్లి, కామినాయనపల్లి, చెంగనపల్లె తదితర గ్రామాల ప్రజలు చిరుత భయంతో పొలాల దగ్గరకు వెళ్లాలంటే భయపడే పరిస్థితి.

వరుస దాడులు.. చెర్లోపల్లి, వెంగంపల్లె, అబ్బగుండ, పుత్రమద్ది, చెంగనపల్లె గ్రామాల్లో వరుసగా ఆవులపై దాడి చేసి చంపేసింది చిరుతే అని గ్రామీణులు చెబుతున్నా నేటికీ అటవీ అధికారులు నిర్ధారించక పోవడం గమనార్హం.

ఫలితం లేదు.. దాడి చేస్తున్న జంతువు ఏదో తెలుసుకోవడానికి పలు ప్రాంతాల్లో స్పాట్ కెమెరాలు ఏర్పాటు చేసినా ఫలితం లేదు. అటవీ జంతువు మనుషులపై దాడి చేస్తే పరిస్థితి ఏంటని గ్రామీణులు భయపడుతున్నారు.

త్వరగా పట్టుకోవాలి: లోకనాథం, వెంగంపల్లె

నేను 5 ఆవులు, 4 దూడలు మేపుతున్నా. గ్రామ సమీప కసలకొండ దగ్గర మా పొలం ఉంది. అక్కడే ఆవులకు షెడ్డు వేసి మేపుతున్నా. ఓ రోజు చిరుత వచ్చి బయట ఉన్న కుక్కను చంపేసింది. అప్పటి నుంచి పశువులను రాత్రి వేళ ఇంటి దగ్గరే కట్టేసి మేపుకొంటున్నా. పొలానికి వెళ్లాలంటే భయమేస్తోంది. చిరుతను త్వరగా పట్టుకోవాలి.

అవగాహన కల్పిస్తున్నాం..

అటవీ సరిహద్దు గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. పాడి ఆవులు కోల్పోయిన వారికి పరిహారం అందజేస్తున్నాం. అటవీ జంతువు ఏదో తెలుసుకోవడానికి రాత్రివేళ స్పాట్ కెమెరాలు ఏర్పాటు చేశాం. త్వరగా ఆ జంతువును పట్టుకుంటాం. **- జబ్బి, ఎఫ్‌బీవో**

మనవడి కోసం వినూత్న ఆలోచన

చిత్తూరుకు చెందిన విద్యాసాగర్ తన మనవడు ఆదిత్యను ద్విచక్ర వాహనంలో సురక్షితంగా తీసుకెళ్లేందుకు కొత్తగా ఆలోచించారు. స్కూటీలో మనవడు కూర్చునేందుకు ప్రత్యేకంగా కుర్చీ వేయించారు. కింద పడకుండా బాలుడికి అమర్చేందుకు బెల్టు సైతం ఏర్పాటు చేయించారు.

- ఈనాడు, చిత్తూరు

కానిస్టేబుళ్లే వెన్నెముక: ఎస్పీ

బస్సును జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎస్పీ తుషార్‌డూడి

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: పోలీసుశాఖకు కానిస్టేబుళ్లే వెన్నెముకని, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజాసేవలో వారి పాత్ర కీలకమని ఎస్పీ తుషార్‌డూడి తెలిపారు. చిత్తూరులోని పోలీసు శిక్షణ కేంద్రంలో సోమవారం కొత్తగా ఎంపికైన కానిస్టేబుళ్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసు ఉద్యోగాల కోసం ఎంతో కష్టపడి చదివి, శారీరక, రాత పరీక్షల్లో ప్రతిభ చూపి ఉద్యోగంలో చేరడం అభినందనీయమన్నారు. విజయవాడలో మంగళవారం 6వ బెటాలియన్‌లో సీఎం చంద్రబాబు, హోం మంత్రి అనిత నుంచి నియామక పత్రాలు అందుకోనున్నారని, ఇందుకు జిల్లా నుంచి ఓ అధికార బృందం ఆధ్వర్యంలో విజయవాడ వెళ్లే బస్సులో సౌకర్యాలు కల్పించామన్నారు. డీఎస్పీలు రాంబాబు, సాయినాథ్, చిన్నికృష్ణ, మహబూబ్‌బాషా, సీఐలు మహేశ్వర, నెట్టికంఠయ్య, డీటీసీ ఇన్‌స్పెక్టర్ అమర్‌నాథరెడ్డి పాల్గొన్నారు.

'ఎల్ఐసీ ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి'

చిత్తూరు గ్రామీణ: ప్రభుత్వ సౌజన్యంతో నడుస్తున్న ఎల్ఐసీని కేంద్రం ప్రైవేటీకరణ చేయడానికి చర్యలు చేపట్టడం దారుణమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు హరినాథరెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో సీపీఐ సైద్ధాంతిక రాజకీయ శిక్షణా తరగతులకు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఎల్ఐసీ ప్రారంభంలో మూల పెట్టుబడి రూ.5 వేల కోట్లు కాగా 2024-25లో రూ.4.88 లక్షల కోట్ల ఆదాయం సాధించిందన్నారు. సీపీఐ ఆవిర్భవించి వందేళ్ల పూర్తికావడంతో తెలంగాణ రాష్ట్రం ఖమ్మంలో జనవరి 26న పెద్దఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నామని, దీనిలో భాగంగా ఈ నెల 20 నుంచి 26 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో కార్యక్రమాలు ఉంటాయన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామానాయుడు మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో జరుగుతున్న ఇసుక, గ్రావెల్ అక్రమ రవాణా ప్రభుత్వానికి ఎందుకు కనిపించడం లేదన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజన్, నాయకులు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాలారు చెక్‌డ్యాం పునర్నిర్మాణానికి రూ.10.17 కోట్లు

కుప్పం, న్యూస్‌టుడే: కుప్పం మండలం కుంగుంది వద్ద పాలారు చెక్‌డ్యాం పునర్నిర్మాణానికి రూ.10.17 కోట్ల అంచనాలతో నిధులను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శాంతిపురం మండలంలో గిరివాసయ్య ఒడ్డు, బోయనపల్లె, శాంతిపురం చెక్‌డ్యాంల మరమ్మతులకు రూ.5.79 కోట్లను మంజూరు చేసింది.

ప్రశ్న జవాబు

ప్రశ్న: ఈ మధ్య వరి నారులో ఎక్కువగా కలుపు రావడానికి కారణాలు ఏమిటి?

- రమణయ్య, రైతు, గాజులమండ్యం

జవాబు: రెండు, మూడేళ్ల నుంచి కొంత మంది రైతులు వరి బస్తాను తీసుకుని నేరుగా నారు మడిలో చల్లేస్తున్నారు. దీంతో కలుపు ఎక్కువగా వస్తోంది. వడ్లు నారు మడిలో చల్లే 48 గంటల ముందు బస్తాలోని వడ్లను ఒక డ్రమ్ములో పోసి కర్రతో తిప్పడంతో తాలు, గడ్డి గింజలు నీటిపై తేలుతాయి. వాటిని వేరు చేసి మంచి నాణ్యమైన వడ్ల గింజలను మాత్రమే నారు మడిలో విత్తుకోవడంతో కలుపు చాలా వరకు తగ్గుతుంది.

- సునీల్‌కుమార్, మండల వ్యవసాయాధికారి, రేణిగుంట

ఆరోగ్యకర నారు పెంచడానికి సూచనలు



నారాయణవనం, న్యూస్‌టుడే: ఆరోగ్యవంతమైన నారు మడులతోనే అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయాధికారి శోభారాణి తెలిపారు. ఇందుకు రైతులు కనీస జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

- నారుమడిని 10-12 రోజుల వ్యవధిలో మూడుసార్లు దమ్ముచేసి చదును చేయాలి. నీరు పెట్టడానికి, తీయడానికి వీలుగా కాలువలు ఏర్పాటు చేయాలి.
- ఐదు సెంట్ల నారుమడికి రెండు కిలోల యూరియా(కిలో విత్తనం చల్లే ముందు మరో కిలో 12-14రోజులకు), మూడు కిలోల ఎస్ఎస్‌పీ(సింగిల్ సూపర్ పాస్ఫేట్), ఒక కిలో పొటాష్ ఎరువులను దుక్కిలో వేసుకోవాలి.
- చలి ఎక్కువగా ఉంటే జింక్ లోపం లక్షణాలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. జింకు లోపాన్ని గమనిస్తే లీటరు నీటికి రెండు గ్రాముల జింక్ సల్ఫేట్ ద్రావణాన్ని పిచికారీ చేయాలి.
- నారు తీయడానికి ఏడు రోజుల ముందు ఐదు సెంట్ల నారు మడికి కిలో కార్బో ఫ్యూరాన్ గుళికలు వేసుకోవాలి. దీనివల్ల వరి నాటిన 40 రోజుల వరకు ఆకు ముడత, కాండం తొలుచు పురుగు, ఉల్లికోడు రాకుండా నివారించవచ్చు. నారు మడిలోనే యాజమాన్య పద్ధతులు అవలంబించడం వల్ల ఖర్చు తగ్గుతుంది.

గమనిక: కార్బో, ఫ్యూరాన్ గుళికలు వేసేటప్పుడు నారుమడి బురద పదును మీద ఉండేటట్లు చూసుకోవాలి. అలాగే గుళికలు వేసిన 48 గంటలు నీరు పెట్టకూడదు.

సహ్యాద్రి సిందూర.. దిగుబడి భళిరా!

- హెక్టారుకు 55 క్వింటాళ్ల ఉత్పత్తి
- మధుమేహులకు ఎక్కువ ప్రయోజనం

పాలు పోసుకున్న వడ్ల గింజలు

రైతేరాజు

శివమొగ్గ, న్యూస్‌టుడే: రైతన్నలకు ఓ కొత్త వరివంగడం లాభాల రుచిచూపించబోతోంది. కర్ణాటకలోని శివమొగ్గలో విస్తరించిన శివప్ప నాయక వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'సహ్యాద్రి సిందూర' రకం వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. సన్నగా, తేలిక పాటి ఎరుపు వర్ణంలో ఉండే ఈ బియ్యంతో వండే అన్నం మధుమేహ సమస్యలు ఎదుర్కొనే వారికి ప్రయోజనకారి. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. ప్రయోగాత్మకంగా సహ్యాద్రి సిందూరను ఎక్కువ మంది రైతులకు చేర్చే లక్ష్యంతో ఎక్కువ వంగడాలను సిద్ధం చేస్తున్నామని కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి తెలిపారు. సహ్యాద్రి సిందూర ఎర్రగా ఉన్నప్పటికీ సోనా మసూరి తరహాలో సన్నగా ఉంటుంది. ఐదేళ్లలో విడుదల చేసిన జ్యోతి, బిళియ రకం వంగడాల జన్యువులు ఉపయోగించి, పలు ప్రయోగాల అనంతరం దీన్ని రూపొందించామని విశ్వవిద్యాలయంలో వరి పరిశోధన విభాగం డైరెక్టర్ డాక్టర్ దుశ్యంత్ కుమార్ తెలిపారు. ప్రతికూల పరిస్థితులు లేకపోతే 120 రోజుల్లోనే 55 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని వివరించారు. ప్రొటీన్, ఐరన్, జింక్, విటమిన్లు, యాంటీ ఆక్సైడ్లు ఎక్కువగా ఉంటాయి.

- సాధారణ వరి సాగుకు అనువైన అన్ని నేలల్లోనూ సహ్యాద్రి రకం వరి పండించవచ్చని నిపుణులు చెబుతున్నారు. నాలుగు నెలల్లోనే కోతకు వచ్చే ఈ పంట.. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చు. శివమొగ్గలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతానికి విత్తన వరి అందుబాటులో ఉండగా.. భవిష్యత్తులో వాణిజ్య అవసరాలకూ సాగును ప్రోత్సహించనున్నారు.

సహ్యాద్రి సిందూర బియ్యం

శీతాకాలంలో పశుసంరక్షణ చర్యలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: రానున్న మూడు నెలలూ మంచు, చలిగాలులు ఎక్కువగా ఉండే అవకాశముంది. వర్షాలు పడటం, పచ్చగడ్డి పుష్కలంగా లభించడంతో పాటు పొదుగుబడి పెరిగి సకాలంలో ఎదకు వచ్చి పునరుత్పత్తి సామర్థ్యం పెరగడంవల్ల పాడి పశువులకు మంచి కాలమని పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు భాస్కర్ తెలిపారు. ఈ సీజన్‌లో ఈ కింది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

- పశువుల కొట్టం చుట్టూ తెరలు, గోనె సంచులు, దుప్పట్లు కప్పి ఉంచాలి. అలాగని పూర్తిగా మూతవేయడంవల్ల అమ్మోనియా గాఢత పెరిగి శ్వాసకోశ సమస్యలు తలెత్తే అవకాశముంది.
- కొట్టంలో వరిగడ్డిని నేలపై పరుపులా వేయాలి. తడి లేకుండా జాగ్రత్తలు వహించాలి.
- ఆరుబయట చెట్ల కింద పశువులను కట్టే పశుపోషకులు ఎండ తగిలేటట్లు కొమ్మలు కత్తిరించుకోవాలి.
- ఉదయం మంచు తగ్గిన తరవాత మేతకు వదలాలి.
- రోజువారీ ఇచ్చే దాణాకంటే 20 శాతం ఎక్కువగా పెట్టాలి. దాణాని రాత్రి వేళ పెట్టకూడదు.
- పచ్చిగడ్డి మాత్రమే కాకుండా ఎండుగడ్డిని అందుబాటులో ఉంచడంవల్ల పశువులకు అవసరమైన పీచు పదార్థం అందుబాటులో ఉంటుంది. తద్వారా పశువులు వాటి శరీర ఉష్ణోగ్రతలు కాపాడుకుంటుంది.
- పాలల్లో వెన్నశాతం పెరుగుతుంది. ఖనిజ లవణ మిశ్రమం ఇవ్వాలి.
- గోరువెచ్చని నీరు తాగడానికి అందుబాటులో ఉంచాలి.
- పేడ పరీక్షలు చేయించడం, నట్టల నివారణ మందులు వేయించాలి.

సాంకేతికత ఉట్టిపడేలా.. విజ్ఞాన సమ్మేళనం

వేడుకలకు రానున్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఆర్ఎస్ఎస్ అధినేత

సభ నిర్వహణకు ఏర్పాట్లు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక క్షేత్రం తిరుపతిలో ఈనెల 26 నుంచి 29 వరకు జరగనున్న ఏడో భారతీయ విజ్ఞాన సమ్మేళనానికి సంబంధించి సంస్కృత వర్సిటీలో ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నారు. ■ 26న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమం ప్రారంభిస్తారు. విశిష్ట అతిథిగా ఆర్ఎస్ఎస్ సంఘ్‌చాలక్ మోహన్ భగవత్ పాల్గొంటారు. కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్రసింగ్, సీఎస్ఐఆర్ పూర్వ డైరెక్టర్ జనరల్ డాక్టర్ శేఖర్‌మండే, ప్రస్తుత కేంద్ర సాంకేతిక సలహా మండలి ఛైర్మన్ డాక్టర్ సతీష్‌రెడ్డి, ఎన్ఐఎఫ్ డైరెక్టర్ అరవింద్ రణడే, అమెరికాలోని పర్డ్యూ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ అలోక్ చతుర్వేది, దేశంలోని పలు ఐఐటీలు, కేంద్ర పరిశోధన, సాంకేతిక సంస్థల డైరెక్టర్లు, విశ్వవిద్యాలయాల ఉపకులపతులు పాల్గొని అనేక అంశాలపై ప్రసంగించనున్నారు. ■ 29న ముగింపు కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యురాలు డాక్టర్ శ్రామిక రవి, కేంద్ర శాస్త్ర సాంకేతిక మండలి కార్యదర్శి అభయ్ కరండికర్ పాల్గొంటారు.

జిల్లాలో 2,21,502 మందికి పోలియో చుక్కలు

చిత్తూరు(వైద్యవిభాగం): జిల్లాలో ఈ నెల 21న జరగనున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసి పోలియో రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలని జిల్లా టీకాల అధికారి హనుమంతరావు తెలిపారు. జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో సోమవారం పల్స్‌పోలియో రూట్ అధికారులతో సమావేశం జరిగింది. జిల్లాలో ఐదేళ్ల లోపు వయసున్న పిల్లలు 2,21,502 మంది ఉన్నారని, వీరికి 14,730 పోలియో వైల్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. 142 రూట్లలో 5,794 కేంద్రాల ద్వారా పోలియో చుక్కలు పిల్లలకు అందజేస్తామని చెప్పారు. జిల్లా గణాంకాల అధికారి జార్జి, వైద్యులు అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

మహనీయుడు పొట్టి శ్రీరాములు

పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్ తదితరులు

చిత్తూరు కలెక్టరేట్: మొదటి భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పాటు అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగ ఫలితమేనని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. పొట్టిశ్రీరాములు వర్ధంతిని సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అవతరణ కోసం మహనీయుడైన పొట్టి శ్రీరాములు అందించిన సేవలు స్మరించుకున్నారు. ● కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 293 వినతులు అందాయి. శిక్షణ కలెక్టర్ నరేంద్ర పడాల్, డీఆర్వో మోహన్‌కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు ఇతర అధికారులు ఉన్నారు. ● చిత్తూరు ఇరువారంలోని కాళికాదేవి ఆలయ భూముల్ని పరిరక్షించాలని ఆ ప్రాంత ప్రజలు విన్నవించారు. శ్రీరామ ఆలయ నిర్మాణం కోసం గుర్తించిన స్థలాన్ని ఆక్రమించేందుకు కుట్ర చేస్తున్నారని గంగవరం మండలం శ్రీలంక కాలనీ వాసులు ఆరోపించారు. ● ఇంధన పొదుపు వారోత్సవాల పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు.

బాధితులకు న్యాయం చేయండి: ఎస్పీ

చిత్తూరు(నేరవార్తలు): జిల్లా ఏఆర్ కార్యాలయంలో సోమవారం జరిగిన పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్‌కు 43 ఫిర్యాదులు అందాయి. ఎస్పీ తుషార్‌డూడి ఫిర్యాదులు స్వీకరించి బాధితులతో మాట్లాడారు. ఆపై సబ్-డివిజనల్ అధికారులతో జూమ్ సమావేశం ద్వారా మాట్లాడారు. బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. అర్జీలను పరిశీలించి వారంలోగా పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

కుప్పంలో బయోగ్యాస్ ఉత్పత్తి

కుప్పం గ్రామీణ: కృష్ణదాసనపల్లి వద్ద చెత్త నుంచి బయోగ్యాస్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ఈ గ్రామం వద్ద పది ఎకరాల ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు గుర్తించారు.

పలమనేరులో దివ్య వృక్షాల పెంపునకు అవకాశం

తిరుమల, న్యూస్‌టుడే: పలమనేరులోని తితిదే గోశాల ప్రాంతంలో 100 ఎకరాల్లో దివ్య వృక్షాలను పెంచాలని భావిస్తున్నట్లు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు. ఆలయ ధ్వజ స్తంభాల కోసం చెట్లు పెంచేలా మంగళవారం జరగనున్న పాలకమండలి సమావేశంలో చర్చించి నిర్ణయం ప్రకటిస్తామన్నారు. సోమవారం స్థానిక యాత్రికుల వసతి సముదాయం (పీఏసీ-2)లో తనిఖీలు నిర్వహించారు. కేంద్రంలోని లాకర్లు, కల్యాణకట్ట, భోజనశాలను పరిశీలించి భక్తుల అభిప్రాయాలు తెలుసుకున్నారు.

లడ్డూ పోటులో పరిశీలిస్తున్న ఛైర్మన్ మణినాయుడు, ఈవో కిశోర్

ప్రతి భక్తుడిలో భగవంతుడిని చూడండి

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడిలో భగవంతుడిని చూసి వారికి మర్యాదపూర్వక సేవలు అందించాలని ఆలయ ఛైర్మన్ వి.మణినాయుడు, ఈవో పెంచల కిశోర్ తెలిపారు. ఆలయ ఆస్థాన మండపంలో అధికారులు, హోంగార్డులు, సెక్యూరిటీ సిబ్బంది, అర్చకులు, వేదపండితులతో సోమవారం నిర్వహించిన వేర్వేరు సమావేశాల్లో వారు మాట్లాడారు. ఆలయ లడ్డూ పోటు పరిశీలించి భక్తులకు నాణ్యమైన, రుచికరమైన ప్రసాదాన్ని అందించేలా సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు. భక్తులకు నిత్యం అందుబాటులో ఉండేలా చిత్తూరుకు చెందిన విన్ ఆసుపత్రి సౌజన్యంతో వైద్యుడిని నియమించామని చెప్పారు.

EENADU Classifieds

EDUCATION
LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/ Lateral Entry. ✆ 9381287629.

HEALTH & CARE
PAEDIATRIC
శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పుట్టిన బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

PERSONAL CLASSIFIEDS
CHANGE OF NAME
I G. RUTHU W/o G Rathnaiah Residing at D.No.23-9-12/1, Amaravathi Nagar, M.R. Palli, Tirupati Urban Tirupati Dist. A.P. Hence here by my name Changed as D. RENUKA (New Name).

REAL ESTATE
PLOT FOR SALE
GENERAL
కోట క్రాస్‌రోడ్డు దుగరాజపట్నం NHకు ఆనుకొని ఉన్న కమర్షియల్ & రెసిడెన్షియల్‌కు అనువైన 25 or 50 అం॥ ప్లాట్స్ అమ్మబడును. ✆ 7893888794

TO LET
COMMERCIAL
9 single bedroom flats for Rent / Lease for PG hostel or Stay home in Gali street Tirupati. Contact: 9677254950, 9790197201.

JOBS
రాధాకృష్ణ స్టీల్స్, తిరుపతి అనుభవము కలిగిన లైసెన్సు గల డ్రైవర్లు కావలెను. ✆ 98663 01764.
Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, T/Callers: 12K- 18K. Vijayawada. ✆ 8121618919, 8978043042.
WANTED Primary & Pre Primary Teachers all subjects & ఆయాలు వెంటనే కావలెను శ్రీమాతృశ్రీ హైస్కూల్ రైల్వేకాలనీ తిరుపతి. 9440729853.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

THE EENADU CLASSIFIEDS WAY
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

నాటుబాంబులు తయారు చేస్తుండగా ప్రమాదం

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: కుప్పం మండలం ఎర్రమన్ను గుంతలకు గ్రామానికి చెందిన చిన్నతంబి అనే వ్యక్తి ఆదివారం సాయంత్రం నాటు బాంబు పేలడంతో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై కుప్పం డీఎస్పీ పార్థసారథి సోమవారం ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ.. అడవి పందులను వేటాడేందుకు తన పొలం వద్ద నాటు బాంబులు తయారు చేస్తూ ప్రమాదవశాత్తు అవి పేలడంతో చిన్నతంబి గాయపడినట్లు వివరించారు.

CHITTOOR MUNICIPAL CORPORATION

Roc.No:1099/2024/TO Dated : 15-12-2025

E-PROCUREMENT TENDER NOTICE

Tenders are invited from eligibile contractors for 8 works under General Funds from Rs 2.40 Lakhs to 35.40 Lakhs through e-procurement by under signed.

Sl.No	Bid down loading starting date and time	Last date & time for receipt of Bids
1 to 6	16-12-2025@ 4.00 PM	02-01-2026@ 4.00 PM
7 to 8	16-12-2025@ 4.00 PM	23-12-2025@ 4.00 PM

Further details contact at 9849907886 during the office hours on all working days.

Sd/- P.Narasimha Prasad,Commissioner, Chittoor Municipal Corporation

అరుణశివప్రసాద్ ▸ చంద్రమనాయుడు ▸ స్వప్న

ఏపీఎంఎఫ్ కమిటీలో స్థానం

చిత్తూరు గ్రామీణ: ఆంధ్రప్రదేశ్ గణిత ఫోరం (ఏపీఎంఎఫ్) రాష్ట్ర కమిటీలో జిల్లాకు చెందిన అరుణ శివప్రసాద్‌ను రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులుగా, చంద్రమ నాయుడిని రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యుడిగా, స్వప్నను రాష్ట్ర సాంకేతిక కమిటీ సభ్యురాలిగా ఎన్నుకున్నారు. ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్ర మహాసభలో వీరు ఎన్నికయ్యారు. గణితావధానం, గణిత సేవలకుగాను అవధాని, గణిత ఉపాధ్యాయులు అరుణశివప్రసాద్‌ను ఏపీఎంఎఫ్ ఘనంగా సత్కరించింది.

క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

ఈనాడు కథనాలకు స్పందన

పుత్తూరు, న్యూస్‌టుడే: చెర్లోపల్లి రెవెన్యూ పరిధిలో 'గుట్టలనూ వదల్లేదు', 'బరితెగించారు.. చిన్నా' శీర్షికలతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనాలకు తహసీల్దార్ వెంకటేశ్వర్లు స్పందించారు. సిబ్బందితో ఆయా ప్రాంతాలను పరిశీలించారు. చదును చేసిన భూమిలోకి ఎవరు ప్రవేశించినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ● సీసీరోడ్డు నిర్మాణానికి మున్సిపల్ కమిషనర్ ద్వారా అనుమతి కోరి కుంట పోరంబోకులో నిర్మించిన గ్రావెల్ రోడ్డు తొలగించాలని ఆదేశించామన్నారు.

చిత్తూరు గ్రామీణ: దిగువమాసాపల్లె పంచాయతీ కొత్తూరులో 'స్థలం ఒకరిది.. రిజిస్ట్రేషన్ మరొకరిది' శీర్షికన ప్రచురితమైన కథనంపై కలెక్టరు సుమిత్‌కుమార్ స్పందించారు. సమగ్ర విచారణ చేపట్టి నివేదించాలని తహసీల్దారు కల్యాణిని ఆదేశించారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

బాలరాజు (పాతచిత్రం)

గుడుపల్లె: విద్యుదాఘాతంతో రైతు మృతి చెందిన ఘటన సోమవారం చీకటిపల్లెలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన బాలరాజు(50) బంధువుల పశువుల షెడ్ పైకప్పు పనులు చేసే క్రమంలో ఇనుప పైపు తీగలకు తగలడంతో ప్రమాదానికి గురయ్యారు. స్థానికులు బాలరాజును కుప్పంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

చిత్తూరు

• చిత్తూరు • పూతలపట్టు • గంగాధరనెల్లూరు • నగరి

విరాళం అందజేస్తున్న రాజేష్ కుటుంబ సభ్యులు

నిత్యాన్నదాన పథకానికి విరాళం

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి నిత్యాన్నదాన పథకానికి చెన్నైకు చెందిన ఎస్‌ఆర్‌కే ఇన్‌ఫ్రా అధినేత వి.రాజేష్ రూ.లక్ష, విజయవాడకు చెందిన నాగభూషణ రూ.లక్ష మొత్తాన్ని ఆలయ సూపరింటెండెంట్ వాసు, ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబుకు సోమవారం అందజేశారు. దాతలు, కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందించారు. పండితులు వేదాశీర్వచనం చేశారు.

చెత్తకుప్పల తొలగింపు

స్పందనకు వందనం

ఆముదాల పంచాయతీ రంగాపురంలో అధ్వానంగా ఉన్న చెత్తకుప్పల సమస్యపై స్పందించిన ఎంపీడీవో సతీష్‌రాజు సిబ్బంది సహాయంతో తొలగింపజేశారు. గ్రామంలో చెత్తకుండీలు ఏర్పాటు చేయించారు. **- న్యూస్‌టుడే, పాలసముద్రం**

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

సమస్య: కార్వేటినగరం పెద్దహరిజనవాడలో చెత్తకుప్పలు పేరుకుపోయి పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. **-రమేష్, కార్వేటినగరం పెద్దహరిజనవాడ**

సమాధానం: చెత్తకుప్పలు తొలగించి పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. **-నిర్మల, కార్యదర్శి, కార్వేటినగరం**

న్యూస్‌టుడే, పాలసముద్రం: సమస్య: శ్రీకావేరిరాజుపురం పంచాయతీ సీఎంకండ్రిగ ప్రధాన వీధుల్లో కాలువలో పేరుకుపోయిన మురుగును తొలగించాలి. **-గ్రామస్థుడు**

సమాధానం: కాలువలో పేరుకున్న మురుగు తొలగించి దుర్వాసన లేకుండా చేయిస్తాం. **-సతీష్, ఎంపీడీవో**

విద్యార్థులకు ల్యాప్‌టాప్ అందజేస్తున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

చక్కగా చదివి మంచిపేరు తీసుకురావాలి

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్) స్కీం ద్వారా కలెక్టర్ సుమిత్‌కుమార్.. పరిశ్రమల యాజమాన్యాల సౌజన్యంతో బీటెక్ విద్యార్థినులు ఇద్దరికి ల్యాప్‌టాప్‌లు సోమవారం పంపిణీ చేశారు. గుడిపాల మండలానికి చెందిన నాగజ్యోతికి గుడిపాలలోని శ్రీ వెంకటేశ్వర గ్రానైట్ సౌజన్యంతో, యాదమరి మండలం నరవరం అరుంధతి వాడకు చెందిన తేజశ్రీకి కుప్పంలోని రత్నం గ్రానైట్ ఆధ్వర్యంలో ల్యాప్‌టాప్‌లు అందజేశారు. చక్కగా చదివి మంచిపేరు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

అఖిల భారత మహాసభలు విజయవంతం చేయాలి

పుత్తూరు, న్యూస్‌టుడే: విశాఖపట్టణంలో ఈ నెల 30, జనవరి 1, 2, 3, 4 తేదీల్లో నిర్వహించే సీఐటీయూ అఖిల భారత మహాసభలు విజయవంతం చేయాలని పార్టీ కార్యదర్శి వెంకటేష్ పిలుపునిచ్చారు. పుత్తూరులో సోమవారం ఆయన జెండా ఆవిష్కరించారు. సీఐటీయూ ప్రతినిధులు మునికుమారి, యూటీఎఫ్ నాయకులు రాబర్ట్ పాల్గొన్నారు.

ఈ బాధలు ఇంకెన్నాళ్లు స్వామీ..!

● నెలల తరబడి తిరుగుతున్నాం
● బాధితుల కన్నీటి వేదన

న్యూస్‌టుడే, చిత్తూరు(మిట్టూరు), కలెక్టరేట్

తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి నెలల తరబడి కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నాం.. పట్టించుకునే వారే లేరు.. మండలాల్లో తమ గోడు ఆలకించే వారే కరవయ్యారని **అర్జీదారులు కన్నీటిపర్యంతమయ్యారు..** క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది చొరవ కరుణించడం లేదని, చేసేదేమీలేక విసిగి వేసారి ఎంతో శ్రమకోర్చి కలెక్టరేట్‌కు వచ్చామని వాపోయారు.. కనీసం ఉన్నతాధికారులైనా కరుణించి సమస్యలు పరిష్కరించాలని వేడుకున్నారు.

కంచె వేసి మూసేశారు..

పొలాలకు వెళుతున్న దారికి కంచె వేసి మూసేయడంతో రాకపోకలు నిలిచాయని, కంచె తీసివేసి రాకపోకలకు వీలు కల్పించాలని ఎస్ఆర్‌పురం మండలం క్షీరసముద్రం వాసి సుగుణమ్మ వేడుకున్నారు. తమకు రెండెకరాల పొలం ఉందని, గ్రామానికి చెందిన ఓ వ్యక్తి చెరువు గట్టు, చెరువు కాలువను సైతం ఆక్రమించి కంచె వేయడంతో పొలాలకు వెళ్ల లేక అవస్థలు పడుతున్నామన్నారు. చెరువు ఆక్రమణలు తొలగించి దారి సమస్య పరిష్కరించాలని కొద్ది నెలలుగా రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ ఫలితం లేదని వాపోయారు. కంచె తొలగించి దారి సమస్య పరిష్కరించాలని కోరారు.

అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని వినతి..

తమ ఇంటి స్థలాన్ని గ్రామ కంఠంగా చూపి అక్రమ రిజిస్ట్రేషన్ చేశారని, దీన్ని రద్దు చేయాలని చిత్తూరు గ్రామీణ మండలం దిగువమాసాపల్లె పంచాయతీ కొత్తూరుకు చెందిన తులసి అధికారులకు వినతిపత్రం అందజేశారు. తమ అనుభవంలో ఉన్న ఇంటి స్థలానికి గ్రామానికి చెందిన కొందరు రెవెన్యూ అధికారుల సహకారంతో పొజిషన్ సర్టిఫికెట్ పొంది అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వాపోయారు. అక్రమ రిజిస్ట్రేషన్ రద్దు చేసి అక్రమాలకు పాల్పడిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

పింఛను ఇప్పించండయ్యా..

వృద్ధాప్యంలో ఉన్నామని, కుటుంబ పోషణ కష్టతరంగా ఉందని, పింఛను మంజూరు చేయాలని చిత్తూరు నగరం దుర్గానగర్ కాలనీకి చెందిన లలిత వేడుకున్నారు. తనకు బియ్యం కార్డు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ● గంగాధరనెల్లూరు మండలం పాత వెంకటాపురానికి చెందిన సుబ్రహ్మణ్యం, లోకనాథం వృద్ధాప్య పింఛను అందజేయాలని అధికారులకు విన్నవించారు.

ఇంటి స్థలం ఆక్రమించారు..

ప్రభుత్వం అందజేసిన నివాస స్థలాన్ని తమ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆక్రమించారని వెదురుకుప్పం మండలం జక్కదొన వాసి నిర్మల వాపోయారు. అధికారులు పరిశీలించి న్యాయం చేయాలని వేడుకున్నారు.

పురస్కారం ప్రదానం

పురస్కారం అందుకుంటున్న మునస్వామి

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మునస్వామికి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశిష్ట సేవా రత్న పురస్కారం లభించింది. గుంటూరులో ఈ నెల 14న రాష్ట్ర మాల మహానాడు ఆత్మీయ సమావేశంలో మహానాడు జాతీయ అధ్యక్షుడు అరుణ్‌కుమార్, మాలమహాసభ అధ్యక్షుడు మల్లెల వెంకట్రావు నుంచి ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

నిర్వాసితులకు దుప్పట్ల వితరణ

చిత్తూరు(క్రీడలు): తపోవనం రాధా ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న నిర్వాసితులకు మాజీ కౌన్సిలర్ పార్థసారథి నాయుడు సోమవారం దుప్పట్లు వితరణ చేశారు. ఆశ్రమ ఇన్‌ఛార్జి ముత్యాలుశెట్టి తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో శ్రీచైతన్య పాఠశాల హెచ్‌ఎం సాగరిక, డీన్ ఇక్బాల్, ఉపాధ్యాయులు

ఆర్‌కే విద్యాలయం హెచ్‌ఎం హేమలత, ఉపాధ్యాయులతో విజేతలు

సృజనాత్మకతతో మేధస్సుకు పదును

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు సృజనాత్మకతకు పదును పెట్టి బహుమతులు సాధించాలని శ్రీచైతన్య పాఠశాల హెచ్‌ఎం సాగరిక తెలిపారు. 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా నగరంలోని శ్రీచైతన్య పాఠశాలలో సోమవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఎస్.మోక్షిత్ సాయి, బి.అమృతవల్లి, ఎస్.లిఖితశ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించారు. విజేతలకు పాఠశాల హెచ్‌ఎం సాగరిక, డీన్ ఇక్బాల్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ● ఆర్‌కే విద్యాలయంలో నిర్వహించిన క్విజ్ పోటీలో వీఎస్‌మైత్రి, టి.మోనిష్, వి.పృధ్వీ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు కైవసం చేసుకున్నారు. వీరికి పాఠశాల హెచ్‌ఎం హేమలత బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

పుత్తూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామీణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య పేర్కొన్నారు. రామకృష్ణాపురం పంచాయతీలో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ చొరవతో మంజూరైన జడ్పీ నిధులు రూ.7.5 లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డుకు సోమవారం భూమిపూజ చేశారు. తడుకు రైతు సేవా కేంద్రంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. పంచాయతీలో పారిశుద్ధ్య నిర్వహణకు అందజేసిన ట్రాక్టర్ టాలీని ఆయన ప్రారంభించారు. తడుకు సర్పంచి వెంకటేష్, తెదేపా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బాలాజీ, హేమంత్‌కుమార్, కూటమి నాయకులు అమర్నాథ్, హరిప్రసాద్, చిన్నబ్బ, గజపతి, ఆదిమండడి, వరప్రసాద్, సుబ్బయ్య పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యమే ధ్యేయం

చిత్తూరు(వైద్యం): ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జగన్మోహన్

చిత్తూరు (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ తెలిపారు. చిత్తూరు నగరం మాపాక్షిలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. త్వరలో మరో రెండు పట్టణ ఆరోగ్య కేంద్రం భవనాలు ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గ పరిధిలో 14 విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, మూడు పీహెచ్‌సీ భవనాల ఆధునికీకరణ, నిర్మాణాలకు రూ.3.84 కోట్లు మంజూరయ్యాయన్నారు. అనంతరం జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో ముచ్చటించడమే కాక మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి సూచనలు చేశారు. మేయర్ అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్, కమిషనర్ నరసింహప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, డీఎంహెచ్‌వో సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు(మిట్టూరు): విద్యుత్తు పొదుపు ప్రతిఒక్క వినియోగదారుడి బాధ్యతని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పేర్కొన్నారు. నగర పరిధి దొడ్డిపల్లె ఉప-కేంద్రం వద్ద ఇంధన పొదుపు వారోత్సవాల పోస్టరును ఆవిష్కరించి మాట్లాడారు. డిప్యూటీ మేయరు రాజేష్‌కుమార్‌రెడ్డి, విద్యుత్తు శాఖ అర్బన్ ఈఈ మునిచంద్ర, డీఈఈ ప్రసాద్, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులతో హెచ్‌ఎం కరుణా నవనీతం

జాతీయ స్థాయి పోటీలకు వడమాలపేట విద్యార్థులు

వడమాలపేట, న్యూస్‌టుడే: ప్రకాశం జిల్లా ఒంగోలు కొత్తపట్నం బీచ్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి గ్రాప్లింగ్, రెజ్లింగ్ పోటీల్లో వడమాలపేట పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు బంగారం, వెండి, కాంస్య పతకాలు సాధించారు. తొమ్మిదో తరగతి విద్యార్థి చేతన్ సాయి, ఏడో తరగతి విద్యార్థి కృష్ణతేజ, బంగారు పతకాలు కైవసం చేసుకున్నారు. ధనుష్(తొమ్మిదో తరగతి), సంతోష్(ఎనిమిదో తరగతి), కార్తీక్(ఏడో తరగతి), శ్రీజ(ఆరో తరగతి) వెండి పతకాలు సాధించారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు తేజ, చరణ్‌సాయి, లోకేష్, పార్థుకు కాంస్య పతకాలు లభించాయి. వీరిలో బంగారం, వెండి పతకాలు సాధించిన విద్యార్థులు జనవరి మూడో తేదీ నుంచి ఆరో తేదీ వరకు విశాఖపట్టణం రామకృష్ణ బీచ్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్‌ఎం కరుణా నవనీతం, పీడీ చంద్రశేఖర్‌రాజు సోమవారం తెలిపారు. వారిని పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

కలెక్టరేట్: పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

పుత్తూరు: మాట్లాడుతున్న ప్రిన్సిపల్ చంద్రమౌళి

నగరి.. పీసీఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

చిత్తూరు క్రైమ్: పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్పీ తుషార్‌డూడి

పొట్టిశ్రీరాములు త్యాగం ఎనలేనిది: ఎస్పీ

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం శ్రీపొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా పోలీసు అధికారులు ఘనంగా నివాళులు అర్పించారు. ఎస్పీ తుషార్‌డూడి పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ప్రత్యేక రాష్ట్రం సాధించాలనే లక్ష్యంతో 56 రోజుల పాటు నిరాహార దీక్ష చేసిన మహనీయుడని తెలిపారు. తన తుది శ్వాస విడిచి ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించుకున్నారని కొనియాడారు. ఆయన త్యాగాలు మరువకూడదని, ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు. ఏఆర్ డీఎస్పీలు చిన్నికృష్ణ, మహబూబ్‌బాషా, ఆర్ఐ చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు. **చిత్తూరు(సంతపేట):** తన ఊపిరి కోల్పోయి.. తెలుగు జాతికి ఊపిరినిచ్చిన మహనీయుడు అమరజీవి పొట్టిశ్రీరాములు అని వక్తలు పేర్కొన్నారు. గంగినేని చెరువు వద్దనున్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు విగ్రహ స్థాపన కమిటీ నాయకులు కట్టమంచి బాలకృష్ణారెడ్డి, సహదేవనాయుడు, అరుణకుమారి, ఆర్య వైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు. **పుత్తూరు:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ చంద్రమౌళి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులు అర్పించారు. వ్యాసరచన, ఉపన్యాసం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. వైస్ ప్రిన్సిపల్ నరసింహులు, అధ్యాపకులు నాగేశ్వరరావు, సుజన, పద్మావతి పాల్గొన్నారు. **నగరి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భాస్కర్‌రాజు ఆధ్వర్యంలో కళాశాలలో ఘనంగా నివాళులర్పించి ఆయన్ను స్మరించుకున్నారు. నగరి పీసీఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ప్రిన్సిపల్ వెంకటాచలపతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

నగరి, న్యూస్‌టుడే: నగరి వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎంపిక చేశామని సంఘ గౌరవాధ్యక్షుడు డాక్టర్ రామచంద్రన్ తెలిపారు. విశ్రాంత ఉద్యోగుల భవనంలో జరిగిన ఎంపికలో అధ్యక్షుడిగా టి.లక్ష్మీపతి, ఉపాధ్యక్షుడిగా ఎన్.సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శిగా ఎ.మనోహర్‌నాయుడు ఎంపికయ్యారు. కార్యదర్శిగా జి.రాజశేఖర్, కోశాధికారిగా కె.వి.కుప్పయ్య, సలహాదారుగా డాక్టర్ భక్తవత్సలం, కార్యవర్గ సభ్యులుగా రమేష్, రవి, సోమసుందరం, పాండు, ఉమాపతి, సతీష్, గోపి, మణి, మురగన్, వేలును ఎంపిక చేశామని ఆయన పేర్కొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించండి

కార్వేటినగరం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలు పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని ఎంపీపీ లత కోరారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో సర్వసభ్య సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అధికారులు మండల సమావేశాలకు హాజరుకాకుంటే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సింగిల్ విండో అధ్యక్షుడు జనార్దన్‌రాజు మాట్లాడుతూ పీఏసీఎస్‌లో తక్కువ వడ్డీకి అందజేస్తున్న రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైస్ ఎంపీపీ మణెమ్మ, ఎంఈవోలు విజయ్‌కుమార్, వినోద్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో మధు, ఏవో హేమలత, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

అరటి పంటపై ఏనుగుల దాడి

బంగారుపాళ్యం: బోడబండ్లకు చెందిన రైతు మురళికి చెందిన అరటి పంటపై ఏనుగుల దాడి చేసి నాశనం చేశాయని ఎఫ్‌బీవో మురళి తెలిపారు. ఏనుగుల దాడి కట్టడి చేసేందుకు రైతులు, ట్రాకర్స్ ఎద్దులవారిపల్లె అటవీ ప్రాంత సరిహద్దులో నిఘా ఉంచామన్నారు. ఈ గుంపు బోడబండ్ల అటవీ ప్రాంత సరిహద్దులోని అరటి పంట తినడమే కాక తొక్కి నాశనం చేశాయన్నారు. అటవీ సిబ్బంది బాణసంచా కాల్చి కేకలు వేయడంతో అడవిలోకి వెళ్లాయని చెప్పారు.

మూడోళ్ల చెరువుకు గండి ప్రమాదం

బంగారుపాళ్యం: మడుపోలూరులోని మూడోళ్ల చెరువు కట్ట మట్టి జారి గండి పడే స్థితిలో ఉందని ఆయకట్టు రైతులు సోమవారం సర్పంచి షిబా, తెదేపా ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు స్వామిదాసుకు విన్నవించారు. వారు స్పందించి జలవనరుల శాఖ ఏఈ విజయకుమార్‌తో కలిసి పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మహిళలు క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలి

గుడిపాల: మహిళలు గర్భాశయ క్యాన్సర్‌కు సంబంధించి ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని వైద్యాధికారి రష్మిత కోరారు. సోమవారం బొమ్మసముద్రం పీహెచ్‌సీలో వేలూరు సీఎంసీ ఆస్పత్రి వైద్యులచే మహిళలకు క్యాన్సర్ పూర్వమార్పులు గుర్తించే పరీక్షలు నిర్వహించారు. సీఎంసీ వైద్యాధికారి అనన్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సేవలకు రెండు గంటల అంతరాయం

సంతపేట: చిత్తూరు అర్బన్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో చెట్టు తీగలపై పడి సోమవారం మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా లేకపోవడంతో సేవలకు అంతరాయం ఏర్పడింది. ఆపై సిబ్బంది పునరుద్ధరించారు.

ఈ-సైకిల్ ప్రదర్శన

నింద్ర: ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి మండలానికి ఒకటి చొప్పున ఈ-సైకిల్‌ను ప్రజలు తిలకించేందుకు తయారీ కంపెనీ నుంచి పంపారు. ఎంపీడీవో కార్యాలయానికి ఒకటి, విజయపురం మండలానికి ఒకటి అందజేయనున్నామని ఎంపీడీవో శివప్రసాద్‌వర్మ తెలిపారు. జిల్లాకు 5వేల సైకిళ్లు కేటాయించారని పేర్కొన్నారు.

కొండచుట్టు మండపం ఇప్పుడే తొలగించొద్దు

నగరి, న్యూస్‌టుడే: తిరుపతి-చెన్నై హైవే విస్తరణ పనుల్లో భాగంగా చారిత్రక కొండచుట్టు మండపం తొలగించొద్దని కోరుతూ ఉత్సవ నిర్వాహకులు పి.ఎన్.మణిగండన్ ఆధ్వర్యంలో ప్రముఖులు, నాయకులు సోమవారం ఆర్డీవో అనుపమను కలిసి విన్నవించారు. వచ్చే నెలలో సంక్రాంతి పండగ సమయాన కొండ చుట్టు ఉత్సవం నిర్వహిస్తామని, ఇందుకు మండపం అవసరమన్నారు. స్పందించిన ఆర్డీవో.. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తనవంతు సహకరిస్తానని పేర్కొన్నారు.

ఎంపీపీకి సత్కారం

నింద్ర: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ భాస్కర్‌రెడ్డిని మండల అధికారులు, ప్రజాప్రతినిధులు సత్కరించారు. ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ విదేశాల నుంచి రాగానే ప్రమాణ స్వీకారం నిర్వహిస్తామని ఎంపీపీ తెలిపారు. సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, మండల తెదేపా కార్యదర్శి విజయ్‌కుమార్, నాయకులు మురళినాయుడు, శివయ్య, ఎంపీడీవో శివప్రసాద్‌వర్మ, ఉపాధి ఏపీవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం చేయూత

పుత్తూరు: డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం చేయూత అందించి వారు ఆర్థికంగా పురోగతి సాధించడానికి సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముగరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఒకటో వార్డు పాత పల్లూరులో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. కమిషనర్ నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్‌రెడ్డి, సీవో లావణ్య, నాయకులు లక్ష్మీపతి, మురుగేష్ రెడ్డి, మహేష్, గణేష్, మణి, కుప్పారెడ్డి పాల్గొన్నారు.

IN THE COURT OF
THE ADDITIONAL CIVIL JUDGE
(SENIOR DIVISION) OF CHITTOOR
I.A.No: 9/2025
O.S.No: 4/2025
Between
1.S.Manjunath
2.K.M.Manjula..Petitioners/Plaintiffs
And
1.S.Doraswamy Naidu
2.S.Renuka . ..Respondents/Defendants
SUMMONS TO THE RESPONDENTS/ DEFENDANTS
To
1. S.Doraswamy Naidu S/o S.Rangaiah Naidu, Proprietor of M/s Creative Designs,
2. S.Renuka W/o S.Doraswamy Naidu, Proprietrix of M/s Keerthana Creations, Both have done their business in D.No: 37/12, 2nd main, Nagara bhavi road, Govindaraja Nagar, Vijayanagar, Bengaluru city, Karnataka state-560040
And at present both are residents of D.No: 1-274,Ramapuram road, Puthalapattu town, post & mandal, Chittoor district.
Sir ,Please take notice that the above petition is filed against both of you for attachment of properties before judgement in the above suit for recovery of the suit amount and the said matter is posted to 22-12-2025 for your appearance in the above said court. Please be present on 22-12-2025 at 10.30 A.M before the said court either in person or through your advocate. Otherwise, the matter will be decided exparte.
Sd/- V.LOKANADHA NAIDU
Advocate for Petitioners/Plaintiffs
Chittoor, Date:14-12-2025

IN THE COURT OF
THE ADDITIONAL CIVIL JUDGE
(SENIOR DIVISION) OF CHITTOOR
O.S.No: 4/2025
Between
1.S.Manjunath
2.K.M.Manjula ...Plaintiffs.
And
1.S.Doraswamy Naidu
2.S.Renuka ...Defendants.
SUIT SUMMONS TO THE DEFENDANTS.
To
1. S.Doraswamy Naidu S/o S.Rangaiah Naidu, Proprietor of M/s Creative Designs,
2. S.Renuka W/o S.Doraswamy Naidu, Proprietrix of M/s Keerthana Creations, Both have done their business in D.No: 37/12, 2nd main, Nagara bhavi road, Govindaraja Nagar, Vijayanagar, Bengaluru city, Karnataka state-560040
And at present both are residents of D.No: 1-274,Ramapuram road, Puthalapattu town, post & mandal, Chittoor district.
Sir , Please take notice that the above suit is filed against both of you for recovery of the suit amount and the said matter is posted to 22-12-2025 for your appearance in the above said court. Please be present on 22-12-2025 at 10.30 A.M, before the said court either in person or through your advocate. Otherwise, the matter will be decided exparte.
Sd/- V.LOKANADHA NAIDU
Advocate for Plaintiffs
Chittoor, Date:14-12-2025

కూలితేనే సరిచేస్తారా..

మటంపల్లె నుంచి గొడుగుచింత రోడ్డుకు వెళ్లే మార్గంలో గ్రామ చివరన విద్యుత్తు స్తంభానికి ఎక్కువగా తీగలు అమర్చారు. స్తంభం పైభాగంలో అదనంగా ఇనుప క్లాంప్ అమర్చి దానికి సైతం తీగలు ఏర్పాటు చేశారు. దీంతో స్తంభం వాలిపోయింది. పైన అదనంగా ఏర్పాటు చేసిన ఇనుప పరికరం విరిగిపోయేలా ఉంది. ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి స్తంభాన్ని బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, పెనుమూరు

త్రోబాల్ పోటీల్లో విజేతలుగా నిలిచిన ఉపాధ్యాయినులు

క్రీడా పోటీల్లో ఉపాధ్యాయుల ప్రతిభ

వెదురుకుప్పం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల మధ్య జరిగిన క్రీడా పోటీల్లో వెదురుకుప్పం మండల ఉపాధ్యాయుల జట్టు విజయం సాధించింది. సోమవారం నగరిలో జరిగిన డివిజన్ స్థాయి క్రీడా పోటీల్లో క్రికెట్‌లో వెదురుకుప్పం ఉపాధ్యాయుల జట్టు విజేతగా నిలిచింది. త్రోబాల్ పోటీల్లో వెదురుకుప్పం మండల ఉపాధ్యాయినుల జట్టు విజయ కేతనం ఎగురవేసింది. డివిజన్ స్థాయిలో విజేతలుగా నిలిచిన జట్లను పుత్తూరు డీవైఈవో మహేశ్వరరావు, ఎంఈవో దామోదరం, ఉపాధ్యాయులు అభినందించారు.

వేడుకగా కార్తిక వనభోజనం

పెనుమూరు: గాగమ్మగారిపల్లె ప్రజలు కార్తిక వనభోజనం ఉత్సవాన్ని సోమవారం నిర్వహించారు. గ్రామం సమీప అటవీ ప్రాంతంలో ఉసిరి చెట్టు వద్ద శివపార్వతుల చిత్రపటం, శివలింగాన్ని ఏర్పాటు చేసి అర్చకులు సురేంద్రనాథ శర్మ పూజలు నిర్వహించారు. మహిళలు నేతి దీపాలు వెలిగించారు. మాజీ ఎంపీపీ హరిబాబునాయుడు, సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాసులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించి అన్నదానం చేశారు. కలవకుంట ముక్కంటీశ్వరాలయంలో అర్చకులు నీలకంఠ గురుకుల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి.

మాట్లాడుతున్న డీఎస్పీ రవికుమార్

శిరస్త్రాణం ధరించి ప్రాణం కాపాడుకోండి

పుత్తూరు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహన చోదకులు శిరస్త్రాణం ధరించి జీవితాన్ని కాపాడుకోవాలని డీఎస్పీ రవికుమార్ పేర్కొన్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడి ఆదేశాల మేరకు సోమవారం శిరస్త్రాణాలు ధరించి ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి ఆయన మాట్లాడారు. శిరస్త్రాణం ధరించకుంటే ఇకపై ద్విచక్ర వాహనాలకు పెట్రోల్ సైతం పట్టరన్నారు. జిల్లా వ్యాప్తంగా నో హెల్మెట్-నో పెట్రోల్ నిబంధన కఠినంగా అమలు చేస్తామని చెప్పారు. ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

(c) eenadu

శబరిమలకు అయ్యప్ప భక్తుల పాదయాత్ర

శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప భక్తులు

పుంగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయం నుంచి సోమవారం ఉదయం అయ్యప్ప భక్తులు శబరిమలకు పాదయాత్ర ప్రారంభించారు. గురుస్వామి రాము ఆధ్వర్యంలో పట్టణ, గ్రామీణ మండలానికి చెందిన 20 మంది భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి బయలుదేరారు. ఈ నెల 31నాటికి శబరిమల చేరుకోనున్నట్లు వారు తెలిపారు.

పలమనేరు

•పలమనేరు • కుప్పం •పుంగనూరు

క్రిస్మస్ ముందస్తు వేడుకలు

కల్లూరు, న్యూస్‌టుడే: కల్లూరు బీసీ కాలనీలోని క్రైస్తవ చర్చిలో సోమవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు జరిగాయి. చర్చి పాస్టర్ ధనరాజ్ ఆధ్వర్యంలో ప్రార్థనలు చేశారు. పలు ప్రాంతాల నుంచి 150 మంది చర్చి పాస్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పేదలకు ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, దుస్తులు పంపిణీ చేశారు.

ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శిగా మోహన్

మోహన్

కడియాల మురళి

పుంగనూరు గ్రామీణ: కడపలో జరిగిన ఎస్టీయూ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికల్లో పుంగనూరుకు చెందిన ఉపాధ్యాయుడు మోహన్ రాష్ట్ర కార్యదర్శిగా, కడియాల మురళి రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైనట్లు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు, న్యాయమైన కోర్కెల సాధనకు కృషి చేస్తామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

కుప్పం పట్టణం: సమస్య: గుడుపల్లె రోడ్డు పక్కన కాలువలు లేక రోడ్డుపై మురుగు ప్రవహిస్తోంది. **– రాజేంద్ర**

సమస్య: పట్టణంలోని ప్రకాశం రోడ్డులో తాగునీటి పైపు పగిలి, నీరు వృథాగా పోతోంది.**– రాజు, కుప్పం**

సమాధానం: కాలువలు నిర్మిస్తాం. తాగునీటి పైపునకు మరమ్మతులు చేయిస్తాం. **– శ్రీనివాసరావు, కమిషనర్**

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: బోయ వీధిలో కాలువలు మురుగుతో నిండిపోయాయి. **– సందీశ్వర్**

సమాధానం: సిబ్బందిని పంపి కాలువలు శుభ్రం చేయిస్తాం. **– ఎస్వీ రమణారెడ్డి, కమిషనర్**

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సమస్య: ఉలవలదిన్నె ప్రాథమిక పాఠశాల ఎదుట మురుగు కాలువల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయాయి. **– శ్రీను, ఉలవలదిన్నె**

సమాధానం: కాలువలు శుభ్రం చేయిస్తాం.**– కార్యదర్శి**

పుంగనూరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని బ్రాహ్మణవీధిలో వీధిదీపాలు వెలగడం లేదు. **– నరేష్**

సమాధానం: సమస్యను పరిశీలించి పరిష్కరిస్తాం. **– మహేష్, డీఈఈ**

లోపిస్తున్న పారిశుద్ధ్యం.. విజృంభిస్తున్న వ్యాధులు

ఫాగింగ్ మరచిన అధికారులు

పుంగనూరు గ్రామీణ, చౌడేపల్లె, న్యూస్‌టుడే: అసలే వ్యాధుల కాలం. దీనికి తోడు గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించడంతో ప్రజలు రోగాలతో సతమతమవుతున్నారు. మురుగు నిల్వలు పేరుకుపోవడంతో దోమలు, దుర్వాసనతో పరిస్థితి మరీ అధ్వానంగా మారింది. పుంగనూరు నియోజకవర్గంలోని మండలాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. అమ్మిగానిపల్లెలో అపరిశుభ్ర పరిసరాల కారణంగా జ్వరాలు వ్యాపిస్తున్నాయని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అమ్మిగానిపల్లె వీధిలో

దారుల్లోనే అపరిశుభ్రత..

పుంగనూరు మండలం అమ్మిగానిపల్లెలో ప్రతి వీధిలోనూ మురుగు ఏరులై పారుతోంది. మద్దనపల్లె, ఏడూరు, కీలకిరి, ఉలవలదిన్నె, గూడూరుపల్లె తదితర గ్రామాల్లో ఇదే పరిస్థితి. ● చౌడేపల్లె మండలంలోని కాగితి, అన్నెపల్లె, పలగార్లపల్లె, పందిళ్లపల్లె పంచాయతీ బాలసముద్రం గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. ● రొంపిచెర్ల మండలం చిన్నమసీదు వీధి, పులిచెర్ల మండలం కొత్తకాలనీ, సోమల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో కాలువల్లో చెత్తాచెదారాలు పేరుకుపోవడంతో మురుగు సాఫీగా వెళ్లని పరిస్థితి. పెద్దఉప్పరపల్లెలో వీధులు చెత్త కుప్పలతో దర్శనమిస్తున్నాయి.

అటకెక్కిన యంత్రాలు..

దోమలు, క్రిములతో గ్రామీణ ప్రాంత ప్రజలు రాత్రి వేళల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఫాగింగ్ చేయించాల్సిన అధికారులు ఊసే మరిచారు. యంత్రాలు ఉన్నా అవి మూలన పడిపోయాయి. వాటి వినియోగానికి అయ్యే వ్యయం సరిపడా నిధులు లేవని అధికారులు పేర్కొంటున్నారు.

ప్రత్యేక చర్యలు తీసుకుంటాం

గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు ప్రత్యేక దృష్టి సారిస్తాం. గ్రామాల్లో ఫాగింగ్ చేసేందుకు అవసరమైన చర్యలు చేపడతాం. దోమలు, క్రిములు ప్రబలకుండా చర్యలు చేపడతాం. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం.
- సుధాకర్‌రావు, డిప్యూటీ ఎంపీడీవో, పుంగనూరు

మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

రామకుప్పం: మహిళలు ఆర్థికంగా ఎదగడానికి సీఎం చంద్రబాబు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్నారని గ్రంథాలయ శాఖ రాష్ట్ర డైరెక్టర్ మునస్వామి తెలిపారు. సోమవారం స్థానిక మండల సచివాలయంలో 'షీ లీడ్స్ భారత్' కార్యక్రమంలో భాగంగా మహిళల కోసం రుణమేళా నిర్వహించారు.

ప్రజాదరణ కార్యక్రమం

పుంగనూరు, న్యూస్‌టుడే: జనసేన ఆధ్వర్యంలో ప్రతి సోమవారం నిర్వహించే జనవాణి కార్యక్రమం ప్రజాదరణ పొందిన కార్యక్రమమని సింగిల్ విండో ఛైర్మన్ పగడాల రమణ అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు సీవీ శ్రీనివాసులు, మణి తదితరులు పాల్గొన్నారు.

అవార్డు ప్రదానం

సెహ్వాగ్ నుంచి అవార్డు అందుకుంటున్న కేఈసీ వైస్ ఛైర్మన్ డా.సునీల్ రాజ్

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: న్యూఢిల్లీలో ఆదివారం నిర్వహించిన గ్లోబల్ లీడర్ షిప్ సమ్మిట్-2025లో మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ నుంచి కుప్పం ఇంజినీరింగ్ కళాశాల వైస్ ఛైర్మన్ సునీల్‌రాజ్ అవార్డును అందుకున్నారు. సాంకేతిక విద్యలో విశిష్ట సేవలందించినందుకు గుర్తుగా ఈ అవార్డు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సునీల్‌రాజ్‌ను బీసీఎన్ విద్యా సంస్థల అధినేత బీసీ నాగరాజ్, కేఈసీ సీఈవో సాగర్ రాజ్, అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

పోటీ పడ్డారు.. విజేతలుగా నిలిచారు..!

ఆదర్శ పాఠశాల విద్యార్థులు

విజేతలతో కల్లుపల్లె పాఠశాల అధ్యాపకులు

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆదర్శ ఇంగ్లిషు మీడియం పాఠశాల, గంగవరం మండలం కల్లుపల్లె ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. విద్యార్థుల మీద సాంకేతికత పరికరాల ప్రభావం అంశంపై నిర్వహించిన పోటీలో ఆదర్శ పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థులు అనాస్, మోహన కృష్ణ ప్రథమ, తృతీయ, 9వ తరగతి చదువుతున్న రుమైసాఫాతిమ ద్వితీయ బహుమతులు అందుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు బహుమతులు పంపిణీ చేశారు. ● కల్లుపల్లె పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఉషా, జోష్న ప్రథమ, ద్వితీయ, 8వ తరగతి విద్యార్థిని ఆఫియా అంజుమ్ తృతీయ బహుమతులు పొందారు. హెచ్ఎం బాలచైతన్య విజేతలకు బహుమతులు అందించారు.

ఉద్యాన రైతుల సమస్యలు పరిష్కరించాలి

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: ఉద్యాన రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కుప్పంలోని సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీలో సోమవారం ఉద్యానశాఖ అధికారులు, రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉద్యాన రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం, పీకేఎం ఉడా ఛైర్మన్ సురేష్ బాబు, ఉద్యానశాఖ ఏడీఏ కోటీశ్వరరావు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ జి.ఎం.రాజు, వైస్ ఛైర్మన్ శరవణ పాల్గొన్నారు.

పలమనేరు అర్బన్ సీఐగా మోహన్‌రెడ్డి

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని అర్బన్ పోలీసు స్టేషన్ సీఐగా మోహన్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సీఐగా ఉన్న మురళీ మోహన్ చిత్తూరు ఎస్పీకి బదిలీ అయ్యారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందిస్తున్న ఎంఈవోలు రెడ్డెన్నశెట్టి, నటరాజరెడ్డి

పుంగనూరు: స్థానిక భవిత పాఠశాలకు చెందిన ప్రత్యేక ప్రతిభావంతులైన విద్యార్థులు నందకిషోర్, గౌతమ్, స్నేహ రాష్ట్రస్థాయి పారా ఒలింపిక్ పోటీలకు ఎంపికయ్యారని ఎంఈవోలు నటరాజరెడ్డి, రెడ్డెన్నశెట్టి అన్నారు. సోమవారం భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన అభినందన సభలో వారు మాట్లాడారు. మండల, జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కూడా గెలుపొందాలని కోరారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందించి అభినందించారు. ప్రధానోపాధ్యాయులు రెడ్డెమ్మ, మహేష్ నారాయణ పాల్గొన్నారు.

పల్స్‌పోలియో విజయవంతం చేద్దాం

పుంగనూరు: పల్స్‌పోలియోను విజయవంతం చేద్దామని కమిషనరు మధుసూదనరెడ్డి కోరారు. సోమవారం ఆయన ఛాంబర్‌లో పురపాలక, వైద్య, విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. వైద్యులు రంజిత, కిరణ్మయి, ఎంఈవో నటరాజరెడ్డి, ఏఈ రూపేష్, శానిటరీ ఇన్‌స్పెక్టరు మునివెంకటప్ప పాల్గొన్నారు. **సోమల:** సమష్టిగా పల్స్ పోలియోను విజయవంతం చేద్దామని తహసీల్దార్ మధుసూదన్, ఎంపీడీవో ప్రసాద్, వైద్యాధికారులు జయసింహ, విజయలక్ష్మి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పల్స్ పోలియోపై కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి సూచనలు చేశారు.

ప్రకటన

నా కక్షిదారులైన బెంగుళూరు సిటీ, సుంకైన హళ్ళి, కబీర్ మఠ్, రోడ్ నెం: 39, నెంబరు 59 లో కాపురము వుండు శ్రీ ఎ.యం. శివకుమార్ భార్య శ్రీమతి వి. లత మరియు శ్రీమతి వి.బిందు ల తరపున 04-12-2025వ తేదీన అన్నమయ్య జిల్లా, మదనపల్లె మండలం, మదనపల్లె టౌన్, శివాజీనగర్‌లో కాపురము వుండు శ్రీ కొమ్మేపల్లి లక్ష్మీరెడ్డి గారి కుమారుడు శ్రీ కొమ్మేపల్లి భరత్ కుమార్ మరియు ఇంకొకరి తరపున శ్రీ యం. చైతన్య కుమార్, శ్రీ పి.వి. ప్రసాద్ వకీలు వారు ఇచ్చిన ప్రకటనకు బదులు ప్రకటన.

నా కక్షిదారులైన శ్రీమతి వి.లత, శ్రీమతి వి.బిందు, శ్రీమతి వి.గీత గార్ల తండ్రి అయిన శ్రీ వి. మల్లికార్జునప్ప ఎటువంటి విక్రయ అగ్రిమెంటు 11-03-2024వ తేదీన వ్రాసి ఇవ్వలేదని, సదరు విక్రయ అగ్రిమెంటుకున్ను నా కక్షిదారులకు ఎటువంటి సంబంధము లేదనియు, నా కక్షిదారులు వారి తండ్రి మరణానంతరము పూర్తి హక్కులతో వారి తండ్రి భాగమున్ను అనుభవించుచున్నారు. నా కక్షిదారుల హక్కులను ఎవ్వరున్ను ఆటంకపరచరాదనియు, వారి హక్కులను ఎటువంటి భంగము కలిగించరాదని అట్లు కలిగించిన యెడల చట్టరీత్యా తగు చర్యలు తీసుకోగలరని తెలియచేయడమైనది.

SCHEDULE

Chittoor District, Palamaner Sub District, Palamaner Mandal, Kurmai Panchayath - Kurmai Village landed properties situated in
1. Sircar - Dry - Sy No: 383/2
   Ext Ac: 0-73 cents or 0.296 Hcts full
2. Sircar - Dry - Sy No: 384
   Ext Ac: 0-99 cents or 0.401 Hcts full
3. Sircar - Dry - Sy No: 385
   Ext Ac: 0-20 cents or 0.081 Hcts full
4. Sircar - Dry - Sy No: 389
   Ext Ac: 3-01 cents or 0.121 Hcts full
5. Sircar - Dry - Sy No: 404/1
   Ext Ac: 6-60 cents or 2.670 Hcts full
6. Sircar - Wet - Sy No: 383/1A
   Ext Ac: 2-22 cents or 0.898 Hcts full
7. Sircar - Wet - Sy No: 386
   Ext Ac: 2-92 cents or 1.181 Hcts full
8. Sircar - Wet - Sy No: 387
   Ext Ac: 0-99 cents or 0.401 Hcts full
9. Sircar - Wet - Sy No: 388
   Ext Ac: 0-99 cents or 0.401 Hcts full
10. Sircar - Wet - Sy No: 405
   Ext Ac: 0-63 cents or 0.255 Hcts full

The total extent of the above 10 Sy No's are Ac:19-25 cents or 7.796 Hects full.

Sd/- **P. Irshadali Khan,**
B.Com., B.L., Advocate, Palamaner.

మురుగు పరుగు

పుంగనూరు మండలం మంగళం పంచాయతీ కంగానెల్లూరులో మురుగు కాలువల్లో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో మురుగు సాఫీగా వెళ్లక రోడ్లపై ప్రవహిస్తోంది. మురుగు నిల్వతో దోమలు, దుర్వాసన వస్తోందని గ్రామస్థులు వాపోతున్నారు. ఈ విషయమై కార్యదర్శి మహేష్‌కుమార్ మాట్లాడుతూ.. పరిశీలించి గ్రామంలో పారిశుద్ధ్య చర్యలు చేపడుతామని పేర్కొన్నారు.- **న్యూస్‌టుడే, పుంగనూరు గ్రామీణ**

పట్టుతప్పితే.. ప్రమాదం

పలమనేరు-కృష్ణగిరి ప్రధాన రహదారిలోని పైవంతెనపై సోమవారం ద్విచక్ర వాహనం మరమ్మతుకు గురైంది. మరో వాహనాన్ని నడుపుతున్న వ్యక్తి కాలితో మరమ్మతుకు గురైన వాహనాన్ని నెట్టుకుంటూ వెళ్లారు. ఎదురుగా భారీ వాహనాలు వస్తున్నా.. ప్రమాదాలకు కేంద్రమైన కూడలిలో ప్రమాదమని తెలిసినా వెళ్లారు. **- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం**

శిథిలావస్థలో వంతెన

పట్టణంలోని రామసముద్రం మార్గంలో పుంగమ్మ చెరువు కట్టపై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. నిత్యం వందలాది వాహనాల రాకపోకలు సాగించడమే కాదు, భారీ వాహనాలు సైతం వెళ్తుంటాయి. ఈ వంతెన కూలితే ఎన్ఎస్‌పేట, బీడీ కాలనీ, ప్రకాశం కాలనీవాసులు పట్టణంలోకి వచ్చే మార్గం లేదు. ఉన్నతాధికారులు స్పందించి వంతెనకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.- **న్యూస్‌టుడే, పుంగనూరు**



రన్నర్‌గా పులిచెర్ల జట్టు

రన్నర్ ట్రోఫీతో పులిచెర్ల జట్టు

కల్లూరు, న్యూస్‌టుడే: చిత్తూరులో డివిజన్ స్థాయిలో నిర్వహించిన ఉపాధ్యాయుల క్రికెట్ పోటీల్లో పులిచెర్ల మండల జట్టు రన్నర్‌గా నిలిచింది. సోమవారం జరిగిన పోటీల్లో చిత్తూరు ఉపాధ్యాయుల జట్టు పులిచెర్ల జట్టుపై విజయం సాధించింది. **చౌడేపల్లె:** కేపీఎల్ మైదానంలో రెండు రోజులుగా జరుగుతున్న పలమనేరు డివిజన్ స్థాయి ఉపాధ్యాయ క్రికెట్ పోటీల్లో సోమవారం కూడా జరిగాయి. ఆయా మండలాల ఎంఈవోలు క్రీడాకారులను పరిచయం చేసుకుని పోటీలు ప్రారంభించారు. వి.కోట మండల జట్టుపై పెద్దపంజాణి మండల జట్టు, బంగారుపాళ్యం జట్టుపై పలమనేరు జట్టు విజయం సాధించినట్లు కన్వీనరు వెంకటేశు తెలిపారు.

బదులు ప్రకటన

04-12-2025వ తేదీన అన్నమయ్య జిల్లా, మదనపల్లె మండలం, మదనపల్లె టౌన్, శివాజీనగర్‌లో కాపురము వుండు శ్రీ కొమ్మేపల్లి లక్ష్మీరెడ్డి గారి కుమారుడు శ్రీ కొమ్మేపల్లి భరత్ కుమార్ మరియు చిత్తూరు జిల్లా, గంగవరం మండలం, గంగవరం గ్రామములో కాపురము వుండు శ్రీ కసిరెడ్డి సిద్దారెడ్డి గారి కుమారుడు శ్రీ కసిరెడ్డి గౌరీశంకర్ రెడ్డి తరపున శ్రీ యమ్. చైతన్య కుమార్, శ్రీ పి.వి. ప్రసాద్ వకీలు వారు ఇచ్చిన ప్రకటనకు బదులు ప్రకటన.

పై ప్రకటనలో ఆస్తి హక్కుదారులైన 1) శ్రీ వి. మల్లికార్జునప్ప, 2) శ్రీ వి. శివరుద్రప్ప, 3) శ్రీ వి. సతీష్ బాబు, 4) శ్రీ వి. వీరభద్రప్ప, 5)శ్రీ కుమారరాజా నా కక్షిదారుల తరపున బదులు ప్రకటన.

పై కక్షిదారులు తెలిపిన విధంగా 11-03-2024వ తేదీన విక్రయ అగ్రిమెంటు పొందినన్ను సదరు విక్రయ అగ్రిమెంటు షరతుల ప్రకారము పై కక్షిదారులు నడుచుకొననందున మరియు సదరు విక్రయ అగ్రిమెంటు ప్రకారము మిగిలిన పైకము చెల్లించనందున సదరు విక్రయ అగ్రిమెంటు షరతుల ప్రకారము 10-12-2024వ తేదీ వరకు మీ కక్షిదారులు మిగిలిన పైకము కట్టనందున సదరు విక్రయ అగ్రిమెంటు రద్దు అయినది. సదరు షెడ్యూలు దాఖలా భూములకు నా కక్షిదారులు యజమానులై హక్కు భుక్తములతో అనుభవించుచున్నారు. సదరు నా కక్షిదారుల హక్కుభుక్తములను ప్రశ్నించు అధికారము యెవ్వరికిన్నీ లేదనియు, షెడ్యూలు దాఖలా భూములకు నా కక్షిదారులే హక్కుదారులని వారి హక్కులను యెవ్వరును భంగపరచకూడదని నా కక్షిదారులు సదరు భూములను సమస్త హక్కులతో అనుభవించుకొనుచున్నారని తెలియపరచడమైనది. సదరు విక్రయ అగ్రిమెంటు 10-12-2024వ తేదీనే రద్దు అయినదని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

SCHEDULE

Chittoor District, Palamaner Sub District, Palamaner Mandal, Kurmai Panchayath – Kurmai Village landed properties situated in
1. Sircar - Dry - Sy No: 383/2,
   Ext Ac: 0-73 cents or 0.296 Hcts full
2. Sircar - Dry - Sy No: 384
   Ext Ac: 0-99 cents or 0.401 Hcts full
3. Sircar - Dry - Sy No: 385
   Ext Ac: 0-20 cents or 0.081 Hcts full
4. Sircar - Dry - Sy No: 389
   Ext Ac: 3-01 cents or 0.121 Hcts full
5. Sircar - Dry - Sy No: 404/1
   Ext Ac: 6-60 cents or 2.670 Hcts full
6. Sircar - Wet - Sy No: 383/1A
   Ext Ac: 2-22 cents or 0.898 Hcts full
7. Sircar - Wet - Sy No: 386
   Ext Ac: 2-92 cents or 1.181 Hcts full
8. Sircar - Wet - Sy No: 387
   Ext Ac: 0-99 cents or 0.401 Hcts full
9. Sircar - Wet - Sy No: 388
   Ext Ac: 0-99 cents or 0.401 Hcts full
10. Sircar - Wet - Sy No: 405
   Ext Ac: 0-63 cents or 0.255 Hcts full

The total extent of the above 10 Sy No's are Ac:19-25 cents or 7.796 Hects full.

Sd/- **P.R. Lokesh,** B.Com.,L.L.B., Advocate, Palamaner.

విద్యుదాఘాతంతో ఒప్పంద ఉద్యోగికి తీవ్రగాయాలు

శాంతిపురం, న్యూస్‌టుడే: మండలంలోని చౌడంపల్లెకు చెందిన పురుషోత్తం అనే విద్యుత్తు శాఖ ఒప్పంద ఉద్యోగి విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. దండికుప్పం విద్యుత్తు ఉప కేంద్రంలో షిఫ్టు ఆపరేటర్‌గా విధులు నిర్వర్తిస్తున్న పురుషోత్తం గుండిశెట్టిపల్లె ఉపకేంద్రం పరిధి ఎం.శాంతంపల్లె ఫీడర్ పరిధిలోని సంతూరు వద్ద ఓ రైతుకు సంబంధించి వ్యవసాయ నియంత్రికను ఏర్పాటు చేస్తుండగా ప్రమాదానికి గురయ్యారు. గుర్తించిన స్థానికులు ఆస్పత్రికి తరలించారు.

ఆగి ఉన్న లారీని ఢీకొన్న మినీ లారీ

పుంగనూరు గ్రామీణ: పుంగనూరు-మదనపల్లె మార్గంలోని సుగాలిమిట్ట సమీపంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మదనపల్లె నుంచి రామసముద్రం వెళ్తున్న మినీ లారీ సుగాలిమిట్ట సబ్‌స్టేషన్ వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొంది. ప్రమాదంలో అస్సాంకు చెందిన ప్రదీప్, గుడియాత్తంకు చెందిన శివశంకర్‌కు తీవ్ర గాయాలయ్యాయి.

ద్విచక్ర వాహనాలు ఢీ.. ఇద్దరికి గాయాలు

చౌడేపల్లె, న్యూస్‌టుడే: స్థానిక తిరుపతి-చౌడేపల్లె ప్రధాన రహదారిలోని ఆమినిగుంట సమీపంలోని పెట్రోలు బంకు వద్ద సోమవారం ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ప్రమాదంలో చౌడేపల్లెకు చెందిన మోహిత్, పుంగనూరు మండలం బండ్లపల్లెకు చెందిన గిరి తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం మదనపల్లె ఆసుపత్రికి తరలించారు.

హడలుతున్న రైతులు

సోమల: ఎప్పుడు ఏ ప్రాంతంలో ఏనుగులు దాడి చేస్తాయోనని అటవీ ప్రాంత గ్రామాల ప్రజలు, రైతులు హడలుతున్నారు. ఆదివారం రాత్రి మూడు ఏనుగులు ఇరికిపెంటకు చెందిన చంద్రయ్య, కృష్ణయ్య, రమణలకు చెందిన వరి ధాన్యాల బస్తాలు, ఆవులపల్లె పంచాయతీకి చెందిన పలువురి రైతులకు చెందిన కొబ్బరి, మామిడి చెట్లను ధ్వంసం చేశాయి. ఏఎంసీ ఛైర్మన్ శ్రీనివాసులునాయుడు సోమవారం బాధిత రైతులను కలిసి సమస్య తెలుసుకున్నారు.

విజయవంతం చేద్దాం

పుంగనూరు: స్థానిక ఉర్దూ గ్రంథాలయంలో ఈ నెల 16 నుంచి 20వరకు నిర్వహించే ఉర్దూ గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేద్దామని ఉర్దూ గ్రంథాలయాధికారిణి నసీబ్‌జాన్ అన్నారు. సోమవారం స్థానిక గ్రంథాలయంలో కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ పగడాల రమణ, సాహితీ ప్రియులు అయూబ్‌ఖాన్, గిరిధర్, ఇంతియాజ్, ఖదీరుల్లాఖాన్ పాల్గొన్నారు.

తెదేపాతోనే అభివృద్ధి

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

రామకుప్పం, న్యూస్‌టుడే: తెదేపాతోనే రాష్ట్ర ప్రజల అభివృద్ధి సాధ్యమని గ్రంథాలయ శాఖ రాష్ట్ర సభ్యుడు మునస్వామి, తెదేపా మండల అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ అధ్యక్షుడు ఆనందరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల తెదేపా కార్యాలయంలో తెదేపా వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. దివ్యాంగులకు సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయడంపై ఆ సంఘం నాయకులు చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నాయకులు సీతాపతి, కామరాజనాయక్, నరసింహులు, మనోహర్ పాల్గొన్నారు.

విద్యుత్తు పొదుపు అందరి బాధ్యత

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యుత్తుశాఖ అధికారులు, సిబ్బంది

పుంగనూరు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ విద్యుత్తును పొదుపు చేయాలని ఆ శాఖ ఏడీఈ శ్రీనివాసులు కోరారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. విద్యుత్తు ఆదాతో కలిగే ప్రయోజనాలను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ర్యాలీలో ఏఈలు ఉమామహేశ్వరరావు, వెంకట్రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

నీరొస్తే.. ఈ దారి ఉండదు..!

- రోడ్డు వసతి కల్పించాలని వేడుకోలు
- అధికారులకు పట్టని ఏటిగడ్డిండ్లు గ్రామస్థుల వేదన

నీరు లేని సమయంలో నదిలో దారి

గ్రామం: ఏటిగడ్డిండ్లు
ఎన్ని కుటుంబాలు: 200
పట్టణానికి ఎంత దూరం: 15 కి.మీ.

పలమనేరు, న్యూస్‌టుడే: వర్షాకాలంలో నీరొస్తే ఆ దారి మాయమవుతుంది. మూడు నెలలపాటు ఆ గ్రామస్థులు వ్యయప్రయాసలకోర్చి మరో మార్గంలో పట్టణానికి చేరుకోవాలి. ఇదీ మండలంలోని ఏటిగడ్డిండ్లు గ్రామస్థుల పరిస్థితి. తమకు కౌండిన్య నది మీద వంతెన నిర్మిస్తే సులభంగా పట్టణానికి చేరుకోగలమని ఏళ్లుగా అధికారులను వేడుకుంటున్నా ఫలితం ఉండటం లేదని వాపోతున్నారు.

అదనంగా 10 కి.మీ ప్రయాణించాలి..

ఏటిగడ్డిండ్లు గ్రామస్థులు పట్టణానికి రావాలంటే సమీపంలోని కౌండిన్య నది మీద ముసలిమడుగు వరకు 3 కి.మీ నడిస్తే.. పలమనేరు-గుడియాత్తం ప్రధాన రహదారికి చేరుకుంటారు. అక్కడి నుంచి ఆటో, బస్సుల్లో పట్టణానికి సులభంగా చేరుకుంటారు. అయితే వర్షాకాలంలో మాత్రం ఈ పరిస్థితి భిన్నంగా ఉంటుంది. నదిలో నీరు ప్రవహించడంతో మరో మార్గంలో కృష్ణాపురం మీదుగా 10 కి.మీ దూరం అదనంగా ప్రయాణం చేయాల్సి ఉంటుంది. అధికారులు స్పందించి నదిపై వంతెన నిర్మిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని గ్రామస్థులు తెలుపుతున్నారు. వంతెన నిర్మాణానికి సాధ్యాసాధ్యాలు పరిశీలించి నివేదిక తయారు చేస్తున్నట్లు ఇరిగేషన్ ఏఈ లక్ష్మీనారాయణ తెలిపారు.

ముగిసిన వాలీబాల్ టోర్నమెంట్

ట్రోఫీ అందుకుంటున్న గడ్డంవారిపల్లె రాజు(చెన్నై) జట్టు

కల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని మంగళంపేటలో అల్తాఫ్, బావాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ సోమవారం ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో చెన్నై, కన్యకుమారి, బెంగళూరు, తుంబుకూరు, నెల్లూరు, పీలేరు, రొంపిచెర్ల, భాకరాపేట తదితర ప్రాంతాల నుంచి 32 జట్లు పోటీపడ్డాయి. గడ్డంవారిపల్లె రాజు(చెన్నై) జట్టు విజేతగా నిలిచి రూ.50,116 నగదు, ట్రోఫీ సాధించింది. రెండో విజేతగా పాపిరెడ్డిగారిపల్లె వినీత్(చెన్నై)జట్టు రన్నర్‌గా నిలిచి రూ.30,116, ట్రోఫీ, మూడో విజేతగా ముజ్జు ఫ్రెండ్స్(పీలేరు) జట్టు నిలిచి రూ.20,116 ట్రోఫీ అందుకుంది. నాలుగో స్థానంలో నిజాం బ్రదర్స్(చెన్నై) జట్టు నిలిచింది.

హుండీ ఆదాయం రూ.3 లక్షలు

పలమనేరు: పట్టణంలోని శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయానికి హుండీ ద్వారా రూ.3 లక్షల ఆదాయం వచ్చిందని ఎండోమెంట్ అధికారి కమలాకర్ తెలిపారు. ఆలయంలో సోమవారం హుండీ లెక్కింపు చేపట్టారు.

ఈ-సైకిళ్లతో ప్రయోజనాలు అధికం

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: ఈ-సైకిళ్లతో ప్రజలకు అధిక ప్రయోజనాలున్నాయని ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఈ-సైకిళ్ల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. సైకిళ్లు కావాల్సిన వారు కార్యాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వాయిదా చెల్లింపుల పద్ధతిలో కూడా పొందవచ్చన్నారు.

తెదేపాలో చేరికలు

రామకుప్పం, న్యూస్‌టుడే: మండలంలోని రామాపురం తండాకు చెందిన 25 కుటుంబాలు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్ మునిరత్నం ఆధ్వర్యంలో తెదేపాలో చేరాయి.

అంకితభావంతో పనిచేయాలి.. బైరెడ్డిపల్లె: కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేయాలని ఎంఈవో జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక పాఠశాలలో సోమవారం డీఎస్సీలో ఎంపికైన 54 మంది ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

ఎంఈవోకు సత్కారం.. బైరెడ్డిపల్లె: ఎమ్మార్సీ కార్యాలయంలో నూతన ఎంఈవో-1 మహబూబ్‌బాషాను ఉపాధ్యాయ సంఘం నాయకులు సత్కరించారు.

'పల్నాడును వల్లకాడు చేశారు'.. రామకుప్పం: వైకాపా పాలనలో పిన్నెల్లి సోదరులు అరాచకాలతో పల్నాడును వల్లకాడు చేశారని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. మండల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

సత్కారం.. సదుం: నడిగడ్డ, గొంగివారిపల్లె బ్రాంచ్ పోస్టుమాస్టర్లుగా పని చేస్తున్న మోనాలిసా, రియాజ్‌బాషాలను సోమవారం సత్కరించారు. నడిగడ్డలో పని చేస్తున్న మోనాలిసా నారాయణవనం మండలం అరణ్యకండ్రిగకు... గొంగివారిపల్లె బ్రాంచ్ పోస్టుమాస్టర్ రియాజ్‌బాషా పదోన్నతిపై దిల్లీకి బదిలీ అయ్యారు. ఉద్యోగులు వీరిని సోమవారం సత్కరించారు.

(c) eenadu

ఈనాడు
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ
మంగళవారం డిసెంబరు 16, 2025


వంతెన పునాదులపై ఏర్పాటు చేసిన పీఎస్సీ గడ్డర్

కీలక దశకు ఆశల వారధి

ఈనాడు మీ తోడు

న్యూస్‌టుడే, పి.గన్నవరం

వశిష్ఠ గోదావరి నదీపాయ మధ్యలో ఉన్న ఊడు మూడిలంక, బూరుగు లంక, అరిగెలవారి పేట, జి. పెదపూడి లంక గ్రామాల ప్రజల కోసం జి. పెదపూడిలంక సమీపంలో రూ.71.43 కోట్లతో నిర్మాణంలో ఉన్న వంతెన పనులకు సంబంధించి అత్యంత కీలకమైన పీఎస్సీ గడ్డర్ లాంచింగ్ పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. 160 టన్నుల బరువు గల ఒక్కో పీఎస్సీ గడ్డర్‌ను పునాదులపై ఉంచేందుకు గత నెల 21న లాంచింగ్ గడ్డర్‌ను అమర్చిన సంగతి తెలిసిందే. మొత్తం వంతెన రెండు అబెట్‌మెంట్లు, 9 పియర్లు వెరసి 11 పునాదులపై రూపుదిద్దుకుంటుంది. మొత్తం పది ఖానాలు (వెంట్స్) వస్తాయి. పది ఖానాలపై 30 పీఎస్సీ గడ్డర్లను అమర్చుతారు. వీటికి సంబంధించి రెండు ఇప్పటికే పూర్తయ్యాయి. మరో దాని పనులు ప్రస్తుతం కొనసాగుతున్నాయి. గుత్తేదారు సంస్థ ఏఈఈ వీటిని చేపడుతోంది. పంచాయతీరాజ్ శాఖ(ప్రాజెక్ట్) ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

వచ్చే ఏడాదికి..

వంతెన నిర్మాణంలో ఇంతవరకు ఒకటో నంబరు అబెట్‌మెంట్, ఒకటి నుంచి ఆరు పునాదులు పెడస్టల్ స్థాయి వరకు పూర్తి చేశారు. ప్రస్తుతం ఏడో నంబరు పునాది పనులు కొనసాగుతున్నాయి. వచ్చే ఏడాది గోదావరి వరదల సీజన్ నాటికి 90 శాతం వంతెన పూర్తి చేసేలా పనులు శరవేగంగా చేస్తున్నారు. నాలుగు లంక గ్రామాల ప్రజల కోసం నిర్మిస్తున్న ఈ వంతెనకు సంబంధించి 'ఈనాడు' పలు కథనాలు ప్రచురించింది. ఎప్పటికప్పుడు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళుతున్న సంగతి తెలిసిందే. దీంతో ప్రస్తుతం పనులు శరవేగంగా సాగుతుండటంపై ఆయా గ్రామాల వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అరచేతిలో.. అనంత సమాచారం

న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులతోపాటు వివిధ రంగాల్లో నైపుణ్యాలను పెంచుకునే విద్యార్థుల కోసం భారత ప్రభుత్వం డిజిటల్ లైబ్రరీని అందుబాటులోకి తెచ్చింది. పాఠశాల విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకునేలా 4 కోట్లకు పైగానే పోటీ పరీక్షల పుస్తకాలను డిజిటలైజేషన్ చేసి ఉంచారు. పుస్తకాలే కాకుండా దిన, వార, పక్ష పత్రికలను నిక్షిప్తం చేశారు. ఖరగ్‌పూర్ ఐఐటీ ఆధ్వర్యంలో దీనిని రూపొందించారు. ఇందులో విషయ నిపుణుల వీడియోలను పొందుపరిచారు. పాఠశాల నుంచి కళాశాల వరకు ఇంజినీరింగ్, వైద్యం, న్యాయ విద్య, సంస్కృతం, సాహిత్యం.. ఇలా అన్ని విభాగాలకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను అన్ని భాషల్లో ఉంచారు.

ఇలా తెరవాలిలా..

స్మార్ట్‌ఫోన్, డెస్క్‌టాప్, ల్యాప్‌టాప్‌లలో ఈ డిజిటల్ లైబ్రరీని సులువుగా తెరవవచ్చు. తొలుత గూగుల్‌లోకి వెళ్లి ndl.iitkgp.ac.in లింక్‌పై క్లిక్ చేస్తే డిజిటల్ లైబ్రరీ తెరుచుకుంటుంది. మనకు ఏ అంశం కావాలో ఎంచుకుంటే దానిని చదువుకోవచ్చు. దీనికి సంబంధించిన వీడియోలను తిలకించొచ్చు. అవసరం అనుకుంటే డౌన్‌లోడ్ చేసుకునే వెసులుబాటు ఉంది. నేషనల్ డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా (ఎన్‌డీఎల్ఐ) అని టైపు చేస్తే ప్లేస్టోరు నుంచి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

ఇంకా ఎన్నాళ్లీ నాన్చుడు..!

ఫ్రీహోల్డ్ భూముల వ్యవహారంపై ఎటూ తేల్చని వైనం

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

అసైన్డ్ భూముల ఫ్రీహోల్డ్ వ్యవహారం ఎటూతేలడం లేదు. దీనిపై నిషేధిత జాబితాలో చేర్చిన భూముల క్రయవిక్రయాలకు అర్హులు సైతం ఇబ్బంది పడుతున్నారు. 2003కు ముందు అసైన్డ్ పట్టాలు పొందిన సాగులో ఉన్న భూములను ఫ్రీహోల్డ్ చేసే సంబంధిత వ్యక్తులకు పూర్తి హక్కులు కల్పించాలని వైకాపా ప్రభుత్వం 2023లో ఆదేశించింది. దీని ఆధారంగా కొందరు అసైన్డ్ భూములను సొంతం చేసుకున్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక వీటిపై విచారణకు ఆదేశించింది. అక్రమాలపై 2024 సెప్టెంబరులో అధికారులు ప్రభుత్వానికి నివేదిక అందించారు. ఇప్పటి వరకు పరిష్కారం లేదు.

జిల్లాలో ఇలా..

జిల్లాలో 22 మండలాల పరిధిలో 17వేల ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయి. వీటిలో 232 ఎకరాలను నిషేధిత జాబితా నుంచి తొలగించినట్లు వైకాపా ప్రభుత్వంలో అప్పటి కలెక్టర్ ఫ్రీ హోల్డ్ చేశారు. ఇది జరిగిన వెంటనే వాటిలో 30 ఎకరాలను ఇతరుల పేరిట రిజిస్ట్రేషన్ చేశారు. ఈ వ్యవహారంపై క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. విచారణ పూర్తయి ఏడాది కావొస్తున్నా ఇప్పటి వరకు చర్యలు లేవు.

మండపేటలోనే ఎక్కువ..

జిల్లాలో ఫ్రీహోల్డ్ చేసిన భూముల్లో 29.13 ఎకరాలు ఇతరుల పేరిట రిజిస్ట్రేషన్ అయ్యాయి. వీటిలో మండపేట నియోజకవర్గం పరిధిలోనే సుమారు 28.27 ఎకరాలు ఉన్నాయి. ఇవి అక్రమ మార్గంలో రిజిస్ట్రేషన్ చేసినట్లు విచారణలో తేలింది. ఇందులో అప్పటి వైకాపా నాయకుల పాత్ర ఎంత మేర ఉందనే విషయాన్ని అధికారులు గుట్టుగా ఉంచారు.

జిల్లాలో వివరాలు..

నిషేధిత జాబితాలో భూములు	17వేల ఎకరాలు
ఫ్రీ హోల్డ్ చేసిన విస్తీర్ణం	276.65 ఎకరాలు
రిజిస్ట్రేషన్ అయినవి	29.13 ఎకరాలు

నిషేధిత జాబితాలో చేర్చడంతో..

✦ రెండో ప్రపంచ యుద్ధంలో భారత్ తరఫున సేవలు అందించిన సైనికులకు అల్లవరం మండలం కొమరగిరిపట్నం పరిధిలో సుమారు 400 ఎకరాల్లో పట్టాలు ఇచ్చారు. వాటిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని పట్టాలు పొందిన వారి వారసులు ఏళ్లుగా పోరాటం చేస్తున్నారు. తాహశీల్దార్లు క్షేత్ర స్థాయిలో పరిశీలించి నివేదికల ప్రకారం వాటిని తొలగించాల్సి ఉంటుంది.
✦ జిల్లాలో అనేక మండలాలకు చెందిన భూములు 22(ఎ)లో చేర్చారు. దీంతో వాటి యజమానులు వాటిని క్రయ, విక్రయాలు చేయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇలా జిల్లాలో సుమారు 500 నుంచి 600 ఎకరాలు వరకు ఉండవచ్చని అంచనా. వీటిని గ్రామ స్థాయిలో అధికారులు పరిశీలించి వాస్తవంగా సమస్య ఉంటే వివరాలను కలెక్టర్‌కు నివేదించి పరిష్కరించాల్సి ఉంటుంది.

ఉత్సవాలకు ముస్తాబైన గోదాదేవి

నెలంతా సుప్రభాతసేవ రద్దు

నేటి నుంచి వాడపల్లిలో ధనుర్మాసోత్సవాలు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం నుంచి ధనుర్మాసోత్సవాలు ప్రారంభం సందర్భంగా నెలరోజుల పాటు సుప్రభాత సేవ బదులు తిరుప్పావై సేవాకాలం నిర్వహించనున్నారు. ఈ మేరకు దేవస్థానం తగు ఏర్పాట్లు చేసింది. ఉత్సవం రోజుల్లో ప్రతి శుక్రవారం గోదాదేవి అమ్మవారి గ్రామోత్సవం ఉంటుంది. అనంతరం జనవరి 14న (భోగిరోజు) గోదా రంగనాథుల దివ్య కల్యాణోత్సవం శ్రీనివాస ప్రాంగణంలో వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కల్యాణోత్సవానికి ఉభయ తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, ఒడిశా, తమిళనాడు తదితర ప్రాంతాలకు చెందిన వేలాది మంది భక్తులు హాజరవుతారు.

చెట్టు మెలికలు.. తీగ అల్లికలు

ముంగండ ప్రధాన రహదారిపై పచ్చని ఆర్చ్

పి.గన్నవరం మండలం ముంగండ శివారులో అంబాజీపేట-పి.గన్నవరం ప్రధాన రహదారిలో ఓ చింత చెట్టు ఒంపులు తిరిగి రోడ్డువైపు వాలింది. దానిపై తీగజాతి మొక్కలు అల్లుకుని పచ్చని ఆర్చ్‌లా, జంతువు ఆకారంలా కనిపిస్తోంది. చెట్టుకు ఒక వైపు విద్యుత్తు లైన్ ఉండటంతో ఆ ప్రాంతంలో కొమ్మలు ఎదగకుండా నరకడంతో మరో వైపు ఇలా పెరిగింది. తుపాన్లు వంటి సమయాల్లో ప్రమాదం జరగకుండా చూడాలని పలువురు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, కోనసీమ

ఆదాతోనే భావితరాలకు ఇంధనం

న్యూస్‌టుడే, అల్లవరం

ఇంధనం.. రోజువారీ జీవితంలో ఎంతో ముఖ్యమైపోయింది. ఇందులో విద్యుత్తు వినియోగమే ఎక్కువ. కొంతమంది అవసరం లేకున్నా వాడేస్తున్నారు. దీనివల్ల ఇంధన వనరులు వృథా అవుతున్నాయి. ఇంధన వనరుల పొదుపుపై అవగాహనకు ఈ నెల 20 వరకు ప్రభుత్వం వారోత్సవాలను నిర్వహిస్తోంది.

కలెక్టరేట్‌లో విద్యుత్తు పొదుపు వారోత్సవాలను జెండా ఊపి ప్రారంభిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్, జేసీ నిశాంతి

ఆదా ఇలా..: ❖ అవసరం లేని సమయాల్లో లైట్లు, ఫ్యాన్లు ఆఫ్ చేయడం. ❖ పగటి పూట సూర్యకాంతి లోపలికి వచ్చేలా ఏర్పాటు చేసుకోవడం. ❖ ఎల్ఈడీ, సీఎఫ్ఎల్ బల్బుల వినియోగం. ❖ సౌర విద్యుత్తు వాడటం.
❖ 5 స్టార్ రేటింగ్ విద్యుత్తు పరికరాలను కొనుగోలు.
❖ ఏసీల వినియోగంలో శాస్త్రీయ విధానాలు పాటించడం

అందరూ పాటించాలి

సామాజిక బాధ్యతగా విద్యుత్తు వృథాను అరికట్టేందుకు నడుం బిగించాలి. వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహిస్తున్నాం. గ్రామాల్లో బుర్రకథల ద్వారా ప్రజలు అవగాహన కల్పిస్తాం. -రాజేశ్వరి, ఎస్ఈ, ఈపీడీసీఎల్

● జిల్లాలో విద్యుత్తు కనెక్షన్లు: 6,32,925 ● రోజువారీ వినియోగం: 4.5 - 5 మి.యూ.

సంప్రదాయాలకు పెద్దపీట

అమలాపురం కలెక్టరేట్: జిల్లాలో సంక్రాంతి పండగను ఘనంగా నిర్వహించి, పర్యాటకంగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో అధికారులతో పలు అంశాలపై సమీక్ష చేశారు. సంక్రాంతి నేపథ్యంలో సంప్రదాయ, సాంస్కృతిక అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.
◗ పురపాలికల పరిధిలో సోలార్ విద్యుత్తు యూనిట్లు నెలకొల్పడం ద్వారా ఆదాయం సమకూర్చుకోవచ్చని సూచించారు. అమలాపురం పురపాలిక పరిధిలో రూ.7 కోట్లతో మెగా వాట్ సోలార్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.
◗ తమిళనాడు, కేరళ తరహాలో క్వాయర్ పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.

1.41 లక్షల మందికి పోలియో చుక్కల మందు

ముమ్మిడివరం: జిల్లాలో ఈ నెల 21న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి ఎం.దుర్గారావు దొర కోరారు. 1.41 లక్షల మంది ఐదేళ్ల లోపు చిన్నారులకు చుక్కల మందు వేయనున్నట్లు చెప్పారు. ఆ రోజు అందుబాటులో లేని వారికి 22, 23వ తేదీల్లో సిబ్బంది ఇంటింటికీ వెళ్లి చుక్కల మందు వేస్తారని డీఎంహెచ్ఓ తెలిపారు.

పరికరాలు.. పరీక్షలు లేవు

ఉమ్మడి జిల్లాలో భారీగా ఆక్వా చెరువులు ఉన్నాయి. రొయ్యలు, చేపలకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసేందుకు ఏర్పాటు చేసిన ఆక్వా ల్యాబ్‌లో సేవలు అందక రైతులు ఇబ్బంది పడుతున్నారు. తాళ్లరేవు మండల పరిషత్తు ఆవరణలో ఆక్వా రైతుల శిక్షణ కేంద్రం, ఆక్వా ల్యాబ్‌లను రూ.30 లక్షలతో 2022లో ఏర్పాటు చేశారు. మండలంలో 7,500 ఎకరాల్లో ఆక్వా సాగు జరుగుతోంది. సుమారుగా 3వేల మంది రైతులున్నారు. ఈ ల్యాబ్‌లో పరికరాలే లేక వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం లేదు. దీంతో రైతులు ప్రైవేట్ ఆక్వా ల్యాబ్‌లను, సిబ్బందిని ఆశ్రయిస్తున్నారు. ఈ సమస్యను ఎఫ్‌డీవో అనురాధ వద్ద ప్రస్తావించగా పరికరాల కొనుగోలుకు రూ.15 లక్షలతో ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు.
-న్యూస్‌టుడే, తాళ్లరేవు

అన్నదాతకు అండగా నిలిచేందుకు విభిన్న కథనాల సమాహారం -6లో

కె.గంగవరంలో విజ్ఞానశాస్త్ర ప్రయోగాల ప్రదర్శన

పరిశోధనల పండగ వచ్చేసింది..

ఈనెల 18లోగా మండల, 21న జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు

న్యూస్‌టుడే, పామర్రు

విద్యార్థులూ.. ప్రయోగాలపై మీకు ఆసక్తి ఉందా? అయితే మీకోసం పరిశోధనల పండగ వచ్చేసింది. ఈనెల 18వ తేదీలోగా మండల స్థాయిలో, 21లోగా జిల్లాస్థాయిలో ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల యాజమాన్యాల పరిధిలోని 261 ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చు.

ఇవీ మార్గదర్శకాలు..

ఈనెల 18లోగా మండలస్థాయి ప్రదర్శనలు నిర్వహించాలి. విజేతలు అమలాపురంలో జిల్లాస్థాయిలో ఏర్పాటుచేసే ప్రదర్శనలో పాల్గొంటారు. 6 నుంచి 9 వరకు చదువుతున్నవారే పాల్గొనాలి. ఒక్కో పాఠశాల నుంచి ఏడు బృందాలు పాల్గొనవచ్చు. ఒక్కో బృందం నుంచి ఒక ప్రదర్శనాంశాన్ని అనుమతిస్తారు. వీటిలో ఉత్తమమైనవాటిని ఒక్కొక్కటి చొప్పున జిల్లాస్థాయికి ఎంపికచేస్తారు.

ఈ అంశాల్లోనే ఏర్పాటు..

1. సుస్థిర వ్యవసాయం 2. వ్యర్థాల నిర్వహణ 3. ప్రత్యామ్నాయ ప్లాస్టిక్ 4. పునరుత్పాదక శక్తి 5. అభివృద్ధి చెందుతున్న సాంకేతికత 6. వినోద గణిత భావనలు 7. ఆరోగ్యం పరిశుభ్రత, నీటి నిల్వలు, పొదుపు నిర్వహణ అంశాల్లో ప్రదర్శనలుండాలి. విద్యార్థుల వ్యక్తిగత, ఉపాధ్యాయుల వ్యక్తిగత విభాగాల్లోనూ వేర్వేరుగా ఇవే అంశాల్లో ఉంటాయి.

విద్యార్థులకు సైన్స్ క్విజ్..

ప్రస్తుత పోటీల్లో మరింత నేర్పు, నైపుణ్యంతో ప్రదర్శనాంశాలు పెట్టాలి. జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థులకు సైన్స్ క్విజ్ ఉంటుంది. విజేతలను జాతీయ స్థాయిలో జరిగే సైన్స్ ఎక్స్‌పోజర్ యాత్రకు ఎంపిక చేస్తాం. ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రయివేటు విద్యా సంస్థల విద్యార్థులు కూడా పాల్గొనవచ్చని జిల్లా సైన్సు అధికారి జీవీఎస్ సుబ్రహ్మణ్యం చెప్పారు.

నిధులు విదిల్చితేనే ముంపు వీడేది!

ఈనాడు, అమలాపురం: సాగు,తాగునీటి అవసరాలకు వనరులున్నా దశాబ్దాలుగా నిర్వహణ లేక.. ఆక్రమణలు తొలగించకపోవడంతో ఏటా రెండు పంట కాలాల్లోనూ రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. ముంపులో ఒకసారి.. నీరందక మరో దఫా శివారు ఆయకట్టుకు ఆగచాట్లు తప్పడం లేదు. ప్రధానంగా అవుట్‌ఫాల్ స్లూయిస్‌ల నిర్వహణ లేపోవడం వల్ల మొరాయిస్తున్నాయి.

తేరుకోలేని నష్టం..

మలికిపురం మండల పరిధిలోని శంకరగుప్తం డ్రెయిన్‌లో పూడిక తీయకపోవడం వల్ల ఇటీవల సముద్ర జలాలు కొబ్బరి తోటల్లోకి మళ్లి, సుమారు 2వేల ఎకరాల్లో 2 లక్షల చెట్లు ధ్వంసమయ్యాయి. ఇప్పుడు రూ.22 కోట్లతో పనులు చేసేందుకు ప్రభుత్వం ముందుకొచ్చినా మరో రెండేళ్ల వరకు రైతులకు నష్టాలు తప్పవు.

సమస్యకు కారణమైన శంకరగుప్తం డ్రెయిన్

రూ.315.82 కోట్లతో ప్రతిపాదనలు..

ఉమ్మడి జిల్లాలో గోదావరి డెల్టా, ఏలేరు పరిధిలో డ్రెయిన్ల ఆధునికీకరణ, సిల్ట్ తొలగింపు, అత్యవసర నిర్మాణాలకు రూ.315.82 కోట్లతో ప్రతిపాదనలు పంపించారు. ఆక్రమణలు, సమస్యలు గుర్తించేందుకు డ్రోన్ సర్వే చేస్తున్నారు.

☛ కూనవరం మేజర్ డ్రెయిన్‌లో 3.5 కిమీ మేర డ్రెడ్జింగ్‌కు రూ.5.50 కోట్లు, వాసాలతిప్ప, పంచనది, కుమ్మరికాలువ, అప్పర్ కౌశిక, అమలాపురం డ్రెయిన్ల అభివృద్ధికి రూ.17 కోట్లు, వాసాలతిప్ప మేజర్ డ్రెయిన్ -రాచకోడు మైనర్ డ్రెయిన్ వరకు టైడల్ బండ్ ఎత్తు పెంచి బలోపేతానికి రూ.19 కోట్లు అవసరమని ప్రతిపాదించారు. ☛ రామచంద్రపురం నియోజకవర్గం పరిధిలో టేకి మేజర్ డ్రెయిన్‌పై వంతెనకు రూ.4.80 కోట్లు, ఉర్లమిల్లి మైనర్ డ్రెయిన్ రక్షణ గోడలకు రూ.4.95 కోట్లు, టేకి, ఆంద్రంగి మేజర్ డ్రెయిన్ల ఆధునికీకరణకు రూ.6.5 కోట్లు అవసరమని తేల్చారు. ☛ ఇంజరం, పెదగుండం, పోలేకుర్రు పుంత డ్రెయిన్ల ఆధునికీకరణ, పలుచోట్ల కల్వర్టు నిర్మాణానికి సుమారు రూ.3.7 కోట్లతో ప్రతిపాదించారు.

కాకినాడ పరిధిలో ఏలేరు మీడియం డ్రెయిన్ ఆధునికీకరణ పనులకు రూ.6.5 కోట్లు, పేట కాలువకు రూ.6.8 కోట్లు, తుల్యభాగ డ్రెయిన్‌పై డీఎల్‌బీ నిర్మాణానికి రూ.6 కోట్లు అవసరం.

చిత్రపటం వద్ద కలెక్టర్, జేసీ, డీఆర్వో తదితరులు

మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు

వర్ధంతి కార్యక్రమంలో కలెక్టర్

అమలాపురం కలెక్టరేట్: తెలుగు ప్రజల హక్కుల కోసం తన ప్రాణాలు త్యాగం చేసిన మహోన్నత వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని కలెక్టర్ మహేష్‌కుమార్ అన్నారు. సోమవారం ఆయన వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్‌లో చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. భాషాభిమానం, త్యాగం, సంకల్ప బలం ఆయన జీవనానికి ప్రతీకలుగా నిలిచాయన్నారు. ఆయన త్యాగ ఫలితమే ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు అన్నారు. జేసీ నిశాంతి, డీఆర్వో కె.మాధవి పాల్గొన్నారు.

అందుబాటులో ఎరువులు

జిల్లాలో రబీ సీజన్‌కు పూర్తిస్థాయిలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. 4,145 మెట్రిక్ టన్నుల యూరియా ఉండగా, ఇందులో 1,209 టన్నులు మార్క్‌ఫెడ్ వద్ద నిల్వ చేసినట్లు చెబుతున్నారు. మిగిలిన 3 వేల టన్నులు ప్రైవేటు డీలర్లు, పీఏసీఎస్‌లు, ఆర్ఎస్‌కేల్లో అందుబాటులో ఉంచామన్నారు. ఆధార్‌కార్డు ఆధారంగా యూరియా పంపిణీ చేయనున్నారు. ఎవరైనా కృత్రిమ కొరత సృష్టించి ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు.

అందుబాటులో ఉన్న ఎరువులు (టన్నుల్లో)

ఎరువు	టన్నులు
యూరియా	4145
డీఏపీ	2586
ఎంఓపీ	1259
కాంప్లెక్స్	6410
ఎస్ఎస్‌పీ	834

వచ్చే నెలలో మరింతగా..

జనవరిలో 8 వేల మెట్రిక్ టన్నుల యూరియా రానుంది. సంక్రాంతి సందర్భంగా ఎగుమతులకు ఇబ్బందులు ఏర్పడే క్రమంలో ముందుగానే 3 వేల టన్నులు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. కాంప్లెక్స్ ఎరువులు, ఎంఓపీ సైతం అందుబాటులో ఉంచినట్లు జిల్లా వ్యవసాయాధికారి వి.బోసుబాబు తెలిపారు. -న్యూస్‌టుడే, ముమ్మిడివరం

అక్రమార్కులపై కొరడా

ఇసుకాసురుల నుంచి రూ.1.53 కోట్ల రికవరీ

న్యూస్‌టుడే, పి.గన్నవరం

గోదావరి వరదలకు ముందు నదీపాయలు, లంక భూముల్లోంచి అక్రమార్కులు ఇష్టానుసారంగా వనరులు తరలించేశారు. వారి నుంచి గనులశాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా రూ.1.53 కోట్లు రికవరీ చేశారు. దీంట్లో ప్రత్యేకించి 67 వాహనాలు సీజ్ చేయడం ద్వారా విధించిన అపరాధ రుసుము రూ.10,99,246 ఉంది. మొత్తం ప్రభుత్వ ఖజానాకు జమ చేసినట్లు ఆ శాఖ ఎ.డి. ఎల్.వంశీధరరెడ్డి వెల్లడించారు. కపిలేశ్వరపురంలో రెండు కేసులకు సంబంధించి రూ.1.53 కోట్లు చెల్లించాలని నోటీసులు ఇవ్వగా వారి నుంచి రూ.1,42,72,760 వసూలైంది. ఇంకా రూ.10,27,240 రావాల్సి ఉంది. వరదలకు ముందు అక్రమంగా సాగిన తవ్వకాలపై 'ఈనాడు-ఈటీవీ' పలు కథనాలు వెలువరించడంతో అధికారులు స్పందించి చర్యలు చేపట్టారు.

లంక మట్టికి సంబంధించి..

పి.గన్నవరం, అల్లవరం, మలికిపురం, ఆలమూరు, కేదార్లంక, కె.గంగవరం, కోటిపల్లి ప్రాంతాల్లో గోదావరి వరదలకు ముందు 25,822 క్యూబిక్ మీటర్ల బొండు ఇసుక(లంకమట్టి)ను అక్రమంగా తరలించినట్టు తేల్చారు. ఇలా తరలించిన 16 కేసులకు సంబంధించి రూ.1.15 కోట్లు చెల్లించాలని నోటీసులు జారీచేశారు. ఈ మొత్తాన్ని కూడా వసూలు చేయనున్నట్లు ఎ.డి. స్పష్టం చేశారు.

ఉచిత బండ.. మహిళలకు అండ

ఉజ్వల యోజన పథకంలో గ్యాస్ కనెక్షన్లు

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

కట్టెల పొయ్యిల నుంచి మహిళలకు విముక్తి కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై) పథకాన్ని తీసుకువచ్చింది. 2016 మే నెలలో ఈ పథకాన్ని ప్రారంభించి మధ్యలో నాలుగేళ్ల పాటు నిలిపివేశారు. ఇటీవల ఉజ్వల యోజన 3.0 పేరిట పునః ప్రారంభించారు. దారిద్ర్య రేఖకు దిగువనున్న మహిళలకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఉచిత గ్యాస్ కనెక్షన్లు మంజూరయ్యాయి.

ముమ్మిడివరంలో ఉచిత గ్యాస్ కనెక్షన్ అందజేత

ఈ ధ్రువపత్రాలు ఉంటే చాలు..

◆ రేషన్ కార్డు ఉండి గతంలో గ్యాస్ కనెక్షన్ పొందనివారు అర్హులు. ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్ పత్రాలు సమర్పించాలి. నెలకు రూ.10 వేల కంటే ఎక్కువ ఆదాయం ఉన్నవారు అనర్హులు. రెవెన్యూ అధికారులు మంజూరు చేసిన ఆదాయ ధ్రువీకరణ పత్రం జత చేయాలి. ◆ రేషన్ కార్డు ఉన్న వలస కార్మికులూ సంబంధిత పత్రాలను సమర్పించి గ్యాస్ కనెక్షన్ పొందవచ్చు. ◆ 14.2 కేజీల సింగిల్ సిలిండర్ గాని, 5 కేజీలవి రెండు సిలెండర్లు గాని పొందవచ్చు.

పూర్తిగా ఉచితం..

ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంలో గ్యాస్ కనెక్షన్ ఉచితం. సిలెండర్‌కు రూ.1700, రెగ్యులేటర్ రూ.150, మీటరు గ్యాస్ పైపు రూ.100, గ్యాస్ పుస్తకం రూ.25, ఇంట్లో బిగించేందుకు రూ.75 కలిపి రూ.2,050 ఆయిల్ కంపెనీలే భరిస్తాయి. మొదటి సిలెండర్ ఉచితం.. తర్వాత తీసుకునేదానిపై కేంద్రం రూ.300 రాయితీ ఇస్తుంది. జిల్లా ఉజ్వల కమిటీలో కలెక్టర్ ఛైర్మన్ కాగా, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ ప్రతినిధి కోఆర్డినేటర్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి సభ్యుడు. అర్హులైన మహిళలు వినియోగించుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి ఉదయ భాస్కర్ కోరారు.

◆ జిల్లాలో గ్యాస్ ఏజెన్సీలు: 32 ◆ పీఎంయూవైలో కనెక్షన్లు: 12,000

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

డెల్టా క్యాన్సర్ సెంటర్
A Unit of Rajamahendri Healthcare Private Limited
క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించండి. సురక్షితంగా జీవించండి.
నిష్ణాతులైన వైద్య నిపుణులు అత్యాధునికమైన సాంకేతికతతో

సర్జికల్ ఆంకాలజీ | మెడికల్ ఆంకాలజీ | రేడియేషన్ ఆంకాలజీ
వెంకటేశ్వర నగర్, రాజమండ్రి. ✆ 9 613 613 613

(c) eenadu

అయినవిల్లి సిద్ధివినాయకుడి సేవల్లో ఇబ్బందులా..

ఈవోతో 'ఫోన్ ఇన్' కార్యక్రమం

సమయం ఉదయం 10.00 నుంచి 11.00 గంటల వరకు **ఈ నెల 17 (బుధవారం)**

అయినవిల్లి సిద్ధివినాయకస్వామి ఆలయంలో రోజువారీ పూజా కార్యక్రమాలు, వసతులు, ఆన్‌లైన్ సేవలు, భక్తుల ఇక్కట్లు, ఆవరణలో ట్రాఫిక్ రద్దీ.. తదితర సమస్యలపై ఆలయ సహాయ కమిషనర్ ముదునూరి సత్యనారాయణరాజు దృష్టికి నేరుగా తీసుకెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' కల్పిస్తోంది. పండగలు, ఉత్సవాలు, ఇతర సందర్భాల్లో ఎదురవుతున్న ఇబ్బందులు తెలియజేసి పరిష్కారం పొందొచ్చు. తగిన సూచనలు, సలహాలు ఇవ్వొచ్చు.

- న్యూస్‌టుడే, అయినవిల్లి

రేవు వద్దకెళ్లే దారేది?

అమలాపురం, అయినవిల్లి మండలాల నుంచి కోటిపల్లి రేవు మీదుగా ద్రాక్షారామ, రామచంద్రపురం, కాకినాడ రాకపోకలకు ఎంతో అనువుగా ఉంటుంది. ఇటీవల సంభవించిన గోదావరి వరదలకు పంటు వద్దకు వెళ్లేందుకు రేవులో నిర్మించిన తాత్కాలిక రహదారి కొట్టుకుపోయింది. ఏటా నవంబరులో దీన్ని పునరుద్ధరించేవారు. కార్తిక మాసం, సంక్రాంతి సమయాల్లో అయినవిల్లి సిద్ధివినాయకస్వామిని దర్శించుకున్న భక్తులు ముక్తేశ్వరం రేవు దాటి ద్రాక్షారామ వెళ్లేవారు. సంబంధిత అధికారులు తాత్కాలిక రహదారి నిర్మాణానికి ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఈ ప్రాంత రైతులు, భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

- న్యూస్‌టుడే, అయినవిల్లి

ఆగలేదు.. సాగిపోతున్నారు

న్యూస్‌టుడే, మామిడికుదురు

అనివార్య కారణాలతో చదువు మధ్యలో ఆగిపోయిన వారికి విద్యాభ్యాసం పూర్తిచేసి భావి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకునేలా రాష్ట్ర సార్వత్రిక విద్యాపీఠం కల్పిస్తున్న అవకాశాలను ఎంతోమంది సద్వినియోగం చేసుకుంటున్నారు. అధ్యయన కేంద్రాల్లో పది, ఇంటర్ తరగతులను పూర్తిచేసి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను అందుకుంటున్నారు. 15 ఏళ్లు నిండి గరిష్ఠ వయోపరిమితితో సంబంధం లేకుండా విద్యాభ్యాసాన్ని పూర్తి చేసేందుకు ప్రతి విద్యాసంవత్సరం ముందుకొస్తూ ఉత్తీర్ణత సాధిస్తున్నారు. ఈ ఏడాది ఉమ్మడి జిల్లాలో పదిలో 5,226, ఇంటర్‌లో 13,773 వెరసి 18,999 మంది వచ్చే మార్చిలో జరగనున్న పరీక్షలకు సిద్ధమవుతున్నారు.

మామిడికుదురు జడ్పీ ఉన్నత పాఠశాలలోని ప్రత్యేక తరగతుల్లో నిమగ్నమైన అభ్యాసకులు

2026 మార్చిలో జరిగే పరీక్షలకు సిద్ధమవుతున్న వారు

జిల్లా	పది	ఇంటర్
కోనసీమ	1,145	3,944
కాకినాడ	1,982	5,862
తూర్పుగోదావరి	2,099	3,967

● ఉమ్మడి జిల్లాలో పది, ఇంటర్‌లో నమోదైన విద్యార్థులు ఈ ఏడాది పబ్లిక్ పరీక్షలు రాసేందుకు ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న తరగతులకు హాజరవుతున్నారు. తమకు నచ్చిన విధంగా తెలుగు, ఆంగ్లం, ఉర్దూ మాధ్యమాలను ఎంపిక చేసుకుని చదువును కొనసాగిస్తున్నారు. అధ్యయన ప్రణాళికలో సూచించినట్లుగా గ్రూపు జాబితా నుంచి అయిదు సబ్జెక్టులను ఎంపిక చేసుకున్నారు. ఆసక్తికి అనుగుణంగా అదనంగా ఆరో సబ్జెక్టును ప్రవేశ సమయంలోనే ఎంపిక చేసుకుని పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి ప్రణాళికాయుతంగా చదువుతున్నారు.

ఎంతో ఉపయుక్తం

● సార్వత్రిక విద్యాపీఠం ద్వారా జారీ చేసిన ధ్రువీకరణ పత్రాలు ఉన్నత విద్య, ఉద్యోగావకాశాల పరంగా రాష్ట్ర ఇంటర్ బోర్డు, ఎస్ఎస్‌సీ ఇచ్చే పత్రాలతో సమానం.

● విద్యాపీఠం వెబ్‌సైట్, జ్ఞానధార యూట్యూబ్ ఛానల్ ద్వారా ఆడియో, వీడియో పాఠాలను వీక్షించి సామర్థ్యాలను మెరుగుపరచుకునే అవకాశం ఉంది.

ప్రత్యేక తరగతులు

నిర్దేశించిన అధ్యయన కేంద్రాల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాం. వీటిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వారంతా ఉత్తీర్ణత సాధించేలా తీర్చిదిద్దుతున్నాం. దీనికి సంబంధించి పుస్తకాలతో పాటు ఆడియో, వీడియో పాఠాల ద్వారా వారిలో విజ్ఞానాన్ని పెంచుతున్నాం. వచ్చే మార్చిలో జరగనున్న పరీక్షల్లో ఉత్తీర్ణతా శాతాన్ని మరింత పెంచేందుకు ప్రత్యేకంగా దృష్టి పెట్టాం.

- సాయివెంకటరమణ, సార్వత్రిక విద్యాపీఠం, జిల్లా సమన్వయ అధికారి

శిశుగృహకు పసికందు అప్పగింత

మండపేట: వణికించే చలిలో చెత్తకుప్పలో ఏడుస్తున్న స్థితిలో లభించిన నవజాత శిశువు పూర్తి ఆరోగ్యంతో ఉన్న కారణంగా అమలాపురం శిశుగృహకు సోమవారం అప్పగించారు. ఆదివారం వేకువజామున మండపేట పట్టణ పాత సమీపంలోని చెత్త కుప్పలో ఉన్న పసికందును సపర్యలు చేసి సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందించారు. పిల్లల వైద్య నిపుణులు పరిశీలించి 2.5 కిలోల బరువుతో ఉన్నట్లు గుర్తించారు. వ్యాక్సిన్, పోషణ చుక్కలు వేసిన అనంతరం అమలాపురంలోని శిశుగృహ నుంచి వచ్చిన కార్యకర్త డి. అనూషకు అందించారు. ఆమెతో పాటు ఐసీడీఎస్ సూపర్‌వైజరు శ్రీదేవి, అంగన్‌వాడీ టీచర్ పోలిశెట్టి రాణి శిశుగృహకు వెళ్లి సురక్షితంగా అప్పగించారు.

పసికందును అప్పగిస్తున్న సూపర్‌వైజర్ శ్రీదేవి

పెంచుకుంటామని క్యూ కట్టిన జనం..

నవజాత శిశువును పెంచుకుంటామని వివిధ ప్రాంతాల నుంచి ఫోన్లుచేసి కోరడమే కాకుండా ఆసుపత్రికి వచ్చి పలువురు అధికారులను ప్రాధేయపడ్డారు. మరికొంతమంది తమకు తెలిసిన ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులతో ఫోన్లు చేయించారు. పెళ్లయి పదేళ్లయినా పిల్లలు లేని దంపతులు శిశువును కావాలని అభ్యర్థించారు. శిశువును దత్తత తీసుకునేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపడం చర్చనీయాంశంగా మారింది.

IN THE HONOURABLE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT KUKATPALLY
O.S.NO: 208/2024
BETWEEN:
Bhaskar Agrochemicals Limited ....Plaintiff
AND:
M/s. Sri Venkata Lakshmi Durga Agencies and another ....Defendants
To
Def No:1: M/s. Sri Venkata Lakshmi Durga Agencies, Rep by its' Proprietor Pullarao Kaki, #2-150, Near Ramalayam, K. Gangavaram Mandal, Dangeru, East Godavari, Andhra Pradesh – 533263.
Def No:2: Mr. Pullarao Kaki, S/o. Veerraju, Proprietor of M/s. Sri Venkata Lakshmi Durga Agencies, #5-76, Dangeru, Sivaru Vaasala Revu, Pamarru, Andhra Pradesh 533263. Cell: 9154463999.
Please take notice that the plaintiff has instituted a suit against you for recovery of amount. You are hereby summoned to appear in the court in person or by a pleader duly instructed on the 30th day of December, 2025 at 10-30 o'clock in the forenoon and answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defence. Otherwise the suit will heard and determined in your absence.
Adjournment date: 30-12-2025.
(By order of the Court)
Place: Kukatpally
Date: 15-12-2025
M/s. SVS Chowdary (TS/639-A/1989), Advocates, having Chambers at #501, Bhavani Shakti Homes, Plot No.116A-118, Avenue-2, Rajiv Nagar, Hyderabad-500 045. Email: svs@svscy.net Cell: 98 660 10103

ప్రజాదర్బార్‌లో ప్రతి అర్జీకి పరిష్కారం

రామచంద్రపురం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చెప్పారు. రత్నంపేటలోని క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో కలిసి సోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన 800 వరకు అర్జీలు స్వీకరించారు. కొత్త రేషన్‌కార్డులు, పింఛన్లు కావాలని, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, ఉద్యోగావకాశాలు కల్పించాలని, భూతగాదాలకు, డంపింగ్‌యార్డులు ఏర్పాటుచేయాలని పలు ప్రాంతాల నుంచి విచ్చేసినవారు వినతులు అందించారు. జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. ముమ్మిడివరం వైద్య సిబ్బంది వైద్య శిబిరం ఏర్పాటుచేసి ఔషధాలు అందించారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ అక్కల రిష్వంత్ రాయ్, మున్సిపల్ కమిషనర్ రాజు, గృహ నిర్మాణ శాఖ డీఈ రాంబాబు, విద్యుత్ శాఖ ఈఈ రత్నాలరావు, తహసీల్దార్ మృత్యుంజయరావు, తెదేపా పట్టణ, మండల అధ్యక్షులు ఉండవిల్లి శివ, కొత్తపల్లి శ్రీనుబాబు, భాజపా నాయకులు దూడల శంకరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరించిన మంత్రి సుభాష్

వినతులు స్వీకరిస్తున్న మంత్రి సుభాష్

రెవెన్యూ డివిజన్ ఇక్కడే ఉంటుంది..

మంత్రి మాట్లాడుతూ రామచంద్రపురంలో రెవెన్యూ డివిజన్ కొనసాగుతుందని, మండపేటను డివిజన్‌లో చేర్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. పీపీపీ విధానాన్ని తప్పుబడుతూ కోటి సంతకాల పేరుతో వైకాపా నేతలు రాద్ధాంతం సృష్టిస్తున్నారని, కార్యకర్తలు రెండు, మూడు సంతకాలు పెట్టలేక ఇబ్బంది పడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆ పార్టీ ఎమ్మెల్యేలు శాసనసభకు హాజరై గళాన్ని వినిపిస్తే రాష్ట్రంలోని అయిదు కోట్ల మందికి వినిపిస్తుందన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నది విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి, ✆ 73862 01191.

REAL ESTATE

LAND FOR SALE

JAGGAMPETA

రాజమండ్రికి 30-కి.మీ. దూరంలో మురారి-గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100 అ॥ రోడ్ ఫేసింగ్‌తో 60 సెంట్లు భూమి అమ్మకం. (నోబ్రోకర్స్), ✆ 9032988265.

JOBS

Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, T/Callers: 12K- 18K. Vijayawada. ✆ 8121618919, 8978043042.

రాజమండ్రి దేవిచౌక్‌లో గల శ్రీవేంకటేశ్వర ఫైనాన్స్ నందు పనిచేయుటకు ★ డేటాఎంట్రీ ఆపరేటర్స్ M/F కావలెను. Q: డిగ్రీ ఆపైన. Cont.: 99898 76799.

రాజమండ్రి ఆఫీస్‌లో చేయుటకు Excelలో అనుభవం, కంప్యూటర్ ఆపరేటర్స్, ఎకౌంటెంట్స్, ఫీల్డ్ సూపర్‌వైజర్స్ కావలెను. జీతం అనుభవాన్నిబట్టి. ✆ 9014366484

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పని చేయుటకు 18-35 వయసు. యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 97046 37370, 99499 04532.

కాకినాడ, ఎలక్ట్రిక్ టూవీలర్ (Ather) షోరూమ్‌కు Sales Manager, Sales Executives, Technicians, Water Wash Boys కావలెను. ✆ 8008884256.

RJY, A.V.A.Roadలో బెంగళూరు బేకరీనందు అనుభవం గల బేకరీ మాస్టర్, సేల్స్‌మెన్స్, మేనేజర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 98498 30000

SECURITY GUARDS

Required urgently Security Guard, Age: 30-50 Yrs, Good Salary with Weekly Off. Rajahmundry/ Kakinada, ✆ 91000 58959, 96185 08494.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-75 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మెట్టు మెట్టుకు పూజ..

అన్నవరం సత్యదేవుని చెంత సందడి

అన్నవరం: అన్నవరం సత్యనారాయణ స్వామి మెట్లోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ధనుర్మాసం ప్రారంభం సందర్భంగా స్వామి, అమ్మవార్ల పల్లకీ వెంట భక్తులు మెట్టు మెట్టుకు పూజ చేస్తూ కొండపైకి చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. ఉదయం 8 గంటలకు ఉత్సవమూర్తులను పల్లకీలో కొండపై నుంచి దిగువకు తెచ్చారు. గ్రామోత్సవం అనంతరం ఉదయం 9 గంటలకు తొలిపావంచాల వద్ద వైదిక బృందం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. 9.30 గంటలకు ఛైర్మన్ ఐ.వి.రోహిత్, ఈవో వి.త్రినాధరావులు తొలిమెట్టు వద్ద హారతి వెలిగించి ఉత్సవాన్ని ప్రారంభించారు. భక్తులు మెట్టుమెట్టుకు పసుపు, కుంకుమ, పుష్పాలతో అలంకరించి, నైవేద్యం సమర్పించి కర్పూర హారతి వెలిగిస్తూ పూజలు చేశారు. మహిళలు స్వామి నామస్మరణతో.. వేదమంత్రోచ్చరణ, మంగళవాయిద్యాల నడుమ కొండపైకి చేరుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఉత్సవాన్ని ప్రారంభిస్తున్న ఛైర్మన్ రోహిత్, ఈవో త్రినాథరావు (అంతర చిత్రంలో శ్రీవారి పాదాలు)

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	17,500
పాతకాయ: గండేరా	28,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	27,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

సమస్య వింటున్న కలెక్టర్ మహేష్‌కుమార్

గడువులోగా పరిష్కారం చూపాలి

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలకు నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని కలెక్టర్ మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన జేసీ నిశాంతి, ఇతర అధికారులతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కార్యక్రమంలో 255 మంది తమ సమస్యలపై ఫిర్యాదులు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు.

బ్యాటు.. బంతి.. బైక్‌లు

● ఈ నెల 20న టోర్నీ ప్రారంభం

● ఈఎస్ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

ఈనాడు క్రికెట్‌కు రంగం సిద్ధం

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల ఆటగాళ్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ టోర్నీ రానే వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కళాశాలల జట్లు బరిలో దిగే ఈఎస్ఎల్ క్రికెట్ కప్ 15వ సీజన్‌కు ఈ నెల 20న తెరలేవనుంది. బీసీసీఐ సీనియర్ సెలెక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో ఈఎస్ఎల్ కప్‌ను ఆవిష్కరించనున్నారు. టోర్నీలో బ్యాటు, బంతితో అసాధారణ ప్రతిభ కనబరిచే క్రికెటర్లకు బైక్‌లు బహుమతులుగా దక్కనున్నాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'లుగా నిలిచే ఆటగాళ్లకు చెరో బైక్ లభించనుంది. ఈఎస్ఎల్ సీజన్-15ను ప్రకటించగానే అద్భుత స్పందన లభించింది. తెలుగు రాష్ట్రాల కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఈనాడు క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాయి. గత నెల 14న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచాయి. సోమవారం దరఖాస్తులకు తుది గడువు కాగా.. సుమారు 1000 జట్లు ఎంట్రీలు నమోదు చేసుకున్నాయి. మొదట తెలుగు రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం ప్రాంతీయ స్థాయి టోర్నీ జరుగుతుంది. ప్రాంతీయ విజేతలు అంతర్ రాష్ట్ర స్థాయి లీగ్‌లో తలపడతాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు గ్రాండ్ ఫైనల్స్‌లో పోటీపడతాయి. విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు.. ప్రతిభావంతులకు బైక్‌లతో పాటు ఆకర్షణీయమైన బహుమతులు లభించనున్నాయి.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: Dhanik Bharat Educational Institutions – The Lloyd Group Initiative
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL UNIVERSITY (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు
Digital Partner: ETV BHARAT, ఈనాడు.నెట్
FM Partner: ఈ FM Mee FM
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

ఎర తినవు.. బోనుకు చిక్కవు

అయినవిల్లి, న్యూస్‌టుడే: ముక్తేశ్వరం రేవు పరిసరాల్లో సంచరిస్తున్న రెండు మొసళ్లను బంధించేందుకు డీఎఫ్‌వో ఎంవీవీ ప్రసాద్ ఆధ్వర్యంలో సిబ్బంది శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఇనుప బోను తయారు చేయించి అమర్చారు. ఎరను తినేందుకు వచ్చి బోనులో చిక్కుకుంటాయని భావించారు. మొసళ్లు ఎరను తినేందుకు రాలేదని అటవీశాఖ సెక్షన్ అధికారి రాంబాబు సోమవారం తెలిపారు. వాటిని పట్టుకునేందుకు ఇతర మార్గాలు అన్వేషిస్తున్నట్లు పేర్కొన్నారు.

రామచంద్రపురంలో ఎంఆర్ఎఫ్ షోరూం ప్రారంభం

రామచంద్రపురం: రామచంద్రపురం పట్టణంలోని వీఎస్ఎం కళాశాల రోడ్డులో శ్రీసాయిరామ్ టైర్స్ పేరిట ఏర్పాటుచేసిన ఎంఆర్ఎఫ్ టైర్లు, సర్వీసు షోరూంను సోమవారం ఆ సంస్థ రీజనల్ సేల్స్ మేనేజర్ రేను వర్గీస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని చిన్న ద్విచక్ర వాహనం నుంచి అతి పెద్ద పొక్లెయిన్ వరకు అవసరమైన టైర్లను నాణ్యతతో అందిస్తున్నామని పేర్కొన్నారు. అధునాతన యంత్రాల సాయంతో వీల్ ఎలైన్‌మెంట్, బ్యాలెన్సింగ్, ఆటోమేటిక్ టైర్ ఫిట్‌మెంట్ తదితర సేవలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. షోరూం అధినేత టి.ఆదినారాయణ మాట్లాడుతూ చెన్నైలోని ఎంఆర్ఎఫ్ కంపెనీలో అత్యాధునిక శిక్షణ కేంద్రంలో మెలకువలు నేర్చుకున్న టెక్నీషియన్లు ఉన్నారని వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా మేనేజర్ సానా విష్ణుసాయి, పట్టణ ప్రముఖులు, సిబ్బంది పాల్గొన్నారు.

షోరూంను ప్రారంభిస్తున్న రీజనల్ సేల్స్ మేనేజర్ రేను వర్గీస్

రైతేరాజు

సహ్యాద్రి సింధూర.. దిగుబడి భళిరా!

● హెక్టారుకు 55 క్వింటాళ్ల ఉత్పత్తి ● మధుమేహులకు ఎక్కువ ప్రయోజనం

శివమొగ్గ, న్యూస్‌టుడే: రైతన్నలకు ఓ కొత్త వరివంగడం లాభాల రుచిచూపించబోతోంది.

పాలు పోసుకున్న వడ్ల గింజలు

కర్ణాటకలోని శివమొగ్గలో విస్తరించిన శివప్ప నాయక వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'సహ్యాద్రి సిందూర' రకం వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. సన్నగా, తేలికపాటి ఎరుపు వర్ణంలో ఉండే ఈ బియ్యంతో వండే అన్నం మధుమేహ సమస్యలు ఎదుర్కొనే వారికి ప్రయోజనకారి. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. ప్రయోగాత్మకంగా సహ్యాద్రి సిందూరను ఎక్కువ మంది రైతులకు చేర్చే లక్ష్యంతో ఎక్కువ వంగడాలను సిద్ధం చేస్తున్నామని కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి తెలిపారు. సహ్యాద్రి సిందూర ఎర్రగా ఉన్నప్పటికీ సోనా మసూరి తరహాలో సన్నగా ఉంటుంది. ఐదేళ్లలో విడుదల చేసిన జ్యోతి, బిళియ రకం వంగడాల జన్యువులు ఉపయోగించి, పలు ప్రయోగాల అనంతరం దీన్ని రూపొందించామని విశ్వవిద్యాలయంలో వరి పరిశోధన విభాగం డైరెక్టర్ డాక్టర్ దుశ్యంత్ కుమార్ తెలిపారు. ప్రతికూల పరిస్థితులు లేకపోతే 120 రోజుల్లోనే 55 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని వివరించారు. ప్రొటీన్, ఐరన్, జింక్, విటమిన్లు, యాంటీ ఆక్సైడ్లు ఎక్కువగా ఉంటాయి.

సహ్యాద్రి సిందూర బియ్యం

✦ సాధారణ వరి సాగుకు అనువైన అన్ని నేలల్లోనూ సహ్యాద్రి రకం వరి పండించవచ్చని నిపుణులు చెబుతున్నారు. నాలుగు నెలల్లోనే కోతకు వచ్చే ఈ పంట.. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చు. శివమొగ్గలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతానికి విత్తన వరి అందుబాటులో ఉండగా.. భవిష్యత్తులో వాణిజ్య అవసరాలకూ సాగును ప్రోత్సహించనున్నారు.

పశు పోషణలో లాభాల బాట

న్యూస్‌టుడే, మలికిపురం

పశుపోషణలో తగిన మెలకువలతో ముందుకు సాగుతున్నారు మలికిపురం మండలం గుడిమెళ్లంక టి.సావరం గ్రామానికి చెందిన కడలి బాలాజీ. మొదట్లో ఒక గేదెను కొని ప్రారంభించిన పశుపోషణ 8 పశువుల వరకు పెరిగింది. ఇంటి పక్కనే షెడ్ నిర్మించి అందులోనే డెయిరీ నిర్వహిస్తున్నారు. మలికిపురం మండల పశువైద్యాధికారి డి.శివకుమార్ సూచనలు, సలహాలతో విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

డెయిరీలో రైతు బాలాజీ

స్ఫూర్తి

గ్రాసం కోసం రెండెకరాలు..

పశుగ్రాసం కోసం చింతలపల్లిలో సంవత్సరానికి రూ.1.20 లక్షల లీజుకు రెండెకరాల పొలం తీసుకున్నారు. ప్రస్తుతం నాణ్యమైన సూపర్ నేపియర్ రకం పెంచుతున్నారు. దీంతోపాటు గంట్లు, జొన్నలు, గోధుమ పొట్టు, కనికలు వంటి సమీకృత దాణా అందిస్తూ మంచి పాల దిగుబడులు సాధిస్తున్నారు. ప్రస్తుతం డెయిరీలో ఐదు గేదెలుండగా వాటి నుంచి రోజూ 60-70 లీటర్ల పాల ఉత్పత్తి లభిస్తోంది. పాల కేంద్రంలో లీటరుకు రూ.60 మాత్రమే వస్తుంది. సొంతంగా ఖాతాదారులకు ఇవ్వడంతో రూ.80 పైబడి ధర వస్తోంది. పశువులకు గడ్డి, దాణా, లీజు, ఇతర నిర్వహణ ఖర్చులు పోను నెలకు రూ.40-45 వేల వరకు ఆదాయం లభిస్తున్నట్లు రైతు బాలాజీ వివరించారు.

సహజ ఎరువుతో భూసారం పెంచుదాం

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: గోదావరి నది పరీవాహక ప్రాంతంలో ఉద్యాన సాగుతో పాటు వరి ఎక్కువగా ఉంది. ఈ రెండు రకాలకు పచ్చిరొట్ట ఎరువు ఎంతగానో ఉపకరిస్తుందని కొవ్వూరు ఉద్యానాధికారి డి.సుధీర్ సూచించారు. ముఖ్యంగా జనుము, జీలుగు, పిల్లిపెసర తదితర రకాలను వాడుతున్నారు. ఎకరాకు 4 కిలోల విత్తనాలను వెదజల్లితే పైరు ఏపుగా పెరుగుతుంది. పూత దశకు వచ్చాక నేలలో కలియదున్నాలి. తద్వారా భూసారం వృద్ధి చెందుతుంది. ఎరువుల వినియోగం తగ్గుతుంది. ఆరోగ్యకర ఆహార ఉత్పత్తులు పొందడానికి అవకాశం ఏర్పడుతుంది. పచ్చిరొట్టతో పంటల వేళ్లు నీటిని నిల్వ ఉంచుకునే శక్తిని పొందుతాయి. పైరు దృఢంగా పెరుగుతుంది. వరిలో మూడో పంటగా సాగు చేయడానికి అవకాశం ఉంటుంది. కొబ్బరి, కోకో, కంద, అరటి తదితరాల్లో ఏ కాలంలో అయినా వేసుకోవచ్చు. ఈ రొట్ట భూమిలో కలిపి దున్నడం వల్ల ఎకరాకు 5 బస్తాల రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుంది.

మోర్తలో పచ్చిరొట్ట సాగు

కోకోలో తెగుళ్లు నివారిద్దాం

న్యూస్‌టుడే, అంబాజీపేట

కోకో చెట్లకు వ్యాపించే తెగుళ్లతో రైతులు అప్రమత్తంగా ఉండాలని అంబాజీపేట ఉద్యాన పరిశోధన కేంద్రం తెగుళ్ల విభాగం శాస్త్రవేత్త బి.నీరజ సూచించారు. కర్షకులు అడిగిన పలు ప్రశ్నలకు ఆమె ఇలా సమాధానాలు ఇచ్చారు.

గజ్జితెగులు సోకిన చెట్టు

ప్రశ్న సమాధానం

? కోకోను గజ్జి తెగులు ఆశించి నష్టం చేకూరుస్తోంది. ఏమి చేయాలి.

- కె.వెంకటసత్యనారాయణ, వాడపాలెం గ్రామం

✔ ఈ తెగులు ప్రధానంగా కాండం, కొమ్మలపై కనిపిస్తుంది. తక్షణ నివారణ చర్యలు చేపట్టకపోతే చివరకు చెట్టు ఎండిపోతుంది. ముందుగా తోటలో మురుగునీరు పోయే సౌకర్యం కల్పించాలి. తెగులు సోకిన కాయలను కాల్చివేయాలి. తెగులు వ్యాపించిన కణజాలం, బెరడు తీసేసి ఒక శాతం బోర్డో పేస్టు పూయాలి. లేకుంటే మిత్ర శిలీంధ్రమైన ట్రైకోడెర్మా విరిడే పొడిని పేస్టులా పూయాలి. తెగులు ఉద్ధృతి అధికంగా ఉంటే కాపర్‌ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి ప్రతి చెట్టుకు వేసుకోవాలి.

? కొమ్మ కత్తిరింపు విధానం తెలపండి.

- ఎ.శ్రీనివాసరావు, కె.పెదపూడి

✔ శాస్త్రవేత్తలు, అధికారుల సూచన మేరకు కొమ్మ కత్తిరింపులు చేయాలి. కత్తిరింపులు చేసిన తోటల్లో రైతులు కాపర్‌ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి కొమ్మలు పూర్తిగా తడిచేలా పిచికారీ చేయాలి.

(c) eenadu

రాజోలు
• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

ఏఐసీసీ అధ్యక్షుడిని కలిసిన గౌతమ్

మల్లికార్జున ఖర్గేతో జంగా గౌతమ్

అంబాజీపేట, న్యూస్‌టుడే: అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను ఏఐసీసీ ఎస్సీ విభాగం జాతీయ సమన్వయకర్తగా ఇటీవల నియమితులైన పుల్లేటికుర్రుకు చెందిన జంగా గౌతమ్ కలిశారు. దిల్లీలో జరిగిన 'ఓట్ చోరీ గద్దీ చోడ్' బహిరంగ సభ అనంతరం ఖర్గేను కలుసుకున్నట్లు సోమవారం ఆయన స్థానిక విలేకరులకు తెలిపారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని, రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమంలో దళితులను భాగస్వామ్యం చేసేందుకు కృషి చేయాలని ఖర్గే ఆదేశించారన్నారు.

యూటీఎఫ్ జిల్లా కోశాధికారిగా కేశవరావు

మామిడికుదురు: యూటీఎఫ్ జిల్లా కోశాధికారిగా మామిడికుదురు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెల్లుబోయిన కేశవరావు నియమితులయ్యారు. రాష్ట్ర కౌన్సిలర్‌గా కె.అరుణజ్యోతి, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్‌గా బి.పెద్దిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యురాలిగా వి.మహాలక్ష్మి ఎంపికయ్యారు. సోమవారం మండల శాఖ నాయకులు వీరికి అభినందనలు తెలిపారు.

శిరస్త్రాణం తప్పనిసరి: సీఐ

అయినవిల్లి, న్యూస్‌టుడే: వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని, మైనర్లు వాహనాలు నడపొద్దని పి.గన్నవరం సీఐ భీమరాజు సూచించారు. సోమవారం ముక్తేశ్వరం కూడలి, తొత్తరమూడి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హరికోటి శాస్త్రి, సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174
ఉ॥ 10 - మ॥ 1 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884

వీధి దీపాలకు మరమ్మతులు

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: రావులపాలెం మండలం ఈతకోటలో వీధి దీపాలు సక్రమంగా వెలగకపోవడంతో రాత్రి సమయంలో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి శర్మ దృష్టికి తీసుకువెళ్లగా సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయించారు.

స్పందనకు వందనం

నిత్యాన్నదాన పథకానికి విరాళం

వాడపల్లి(ఆత్రేయపురం): వాడపల్లి వేంకటేశ్వరస్వామి నిత్యాన్నదాన పథకానికి కాకినాడ జిల్లా కరప మండలం పెనుగుదురు గ్రామానికి చెందిన అనిశెట్టి భరతబాబు, నాగదుర్గ దంపతులు రూ.53,902 విరాళాన్ని అందజేశారు. వీరికి స్వామివారి చిత్రపటం అందజేసి దేవస్థానం పర్యవేక్షకుడు కె.రాంబాబు అభినందించారు.

దాతకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న దేవస్థానం పర్యవేక్షకుడు రాంబాబు

సౌకర్యాలు శూన్యం.. లేఅవుట్లు దయనీయం

రాజోలు, అంబాజీపేట, న్యూస్‌టుడే: రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాల్లో జగనన్న కాలనీల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. గత వైకాపా ప్రభుత్వం ప్రచార ఆర్భాటంగా ప్రారంభించిన ఈ లేఅవుట్ల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉన్నాయి. కొన్ని లేఅవుట్లలో లబ్ధిదారులకు తమ స్థలాలు ఎక్కడున్నాయో కూడా తెలియని పరిస్థితి నెలకొంది.

మండలం	లేఅవుట్లు	మంజూరైనవి	చేపట్టినవి
రాజోలు	33	2173	14
మలికిపురం	28	1630	0
సఖినేటిపల్లి	18	1665	0
మామిడికుదురు	25	2265	3
అంబాజీపేట	29	1922	0
అయినవిల్లి	22	2116	0
పి.గన్నవరం	36	2625	0

అన్నీ సమస్యలే..

గ్రామాల్లో లబ్ధిదారుల కోసం ఏర్పాటు చేసిన లేఅవుట్లను పలు సమస్యలు వెంటాడుతున్నాయి. కొన్ని మెరకచేయకపోవడంతో వర్షాలకు నీటమునిగి చెరువులను తలపిస్తున్నాయి. సరైన రహదారి సదుపాయాలు కూడా లేవు. కొన్నింటికి విద్యుత్తు సరఫరా కూడా ఏర్పాటు చేయలేదు. కొందరికి ఇతర గ్రామాల్లో స్థలాలు ఇవ్వడంతో అక్కడికి వెళ్లడానికి వారు ఆసక్తి చూపడంలేదు.

రాజోలు మండలం చింతలపల్లిలోని లేఅవుట్ పరిస్థితి

● రాజోలు మండలంలోని కడలిలో అప్పట్లో 24 మంది లబ్ధిదారులకు 60 సెంట్ల నివేశన స్థలాన్ని జగనన్న లేఅవుట్‌గా కేటాయించారు. దీనికి ఆనుకుని ప్రభుత్వ స్థలం ఉన్నా వైకాపాకు చెందిన నాయకుల స్థలాన్ని రూ.50 లక్షల చొప్పున కొనుగోలు చేయడం గమనార్హం. ఇదే లేఅవుట్‌లోని మట్టిని కొందరు తరలించుకుపోయారని ఫిర్యాదులు చేసినా వారిపై అప్పటి అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకోలేదు.

వసతులు లేక..

రాజోలు మేకలపాలెం, నున్నవారి బాడవలోని వశిష్ట ఏటిగట్టును ఆనుకుని పూరిళ్లలో కుటుంబాలకు కేటాయించిన స్థలాల్లో ఏ విధమైన వసతులు లేకపోవడంతో అక్కడికెళ్లడానికి వారు నిరాకరిస్తున్నారు. ఆ లేఅవుట్ ప్రస్తుతం పశువులకు ఆవాసంగా మారింది. దీనికి కనీసం రోడ్డు కూడా లేదు.

ప్రభుత్వ నిర్ణయం ప్రకారం..

లేఅవుట్లపై ప్రభుత్వం తీసుకునే నిర్ణయం ప్రకారం నడుచుకుంటాం. ఇప్పటికే వీటికి సంబంధించిన వివరాలను ప్రభుత్వానికి నివేదించాం. లేఅవుట్లను మట్టితో కప్పేందుకు ఎన్ఆర్ఈజీఎస్ లేదా గృహనిర్మాణ శాఖకు అప్పచెప్పుతారా అనేది తెలియాల్సి ఉంది. త్వరలో దీనికి సంబంధించిన నిర్ణయం రానుంది. **- జె.సత్యనారాయణ, డీఈఈ, గృహనిర్మాణశాఖ, సీహెచ్. భాస్కర్, తహసీల్దార్, రాజోలు**

రాష్ట్రస్థాయి పోటీలకు పుల్లేటికుర్రు విద్యార్థులు

హర్షవర్ధిని, తేజస్వ

అంబాజీపేట, న్యూస్‌టుడే: పుల్లేటికుర్రు జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం బీర ధర్మరాజు సోమవారం తెలిపారు. ఈ నెల 14న కాకినాడ డీఎస్ఏ స్టేడియంలో జరిగిన అండర్-18 జూనియర్స్ విభాగంలో మర్రి తేజస్వ, చీకిరిమిల్లి హర్షవర్ధిని ప్రతిభ చూపారు. ఈ నెల 19 నుంచి ప్రకాశం జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో వీరు పాల్గొంటారు. వర్షవర్ధిని ఈ నెల 14న రావులపాలెంలో జరిగిన జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ అండర్-16 విభాగంలో రెండు కిలోమీటర్ల పరుగు పందెంలో తొలిస్థానం సాధించి రాష్ట్రస్థాయికి అర్హత సాధించింది. వీరిని పీడీలు అందె సూర్యనారాయణ, దొమ్మేటి ఉదయభాస్కర్, సర్పంచి జల్లి బాలరాజు అభినందించారు.

భాజపా జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా పసుపులేటి

మామిడికుదురు, న్యూస్‌టుడే: భాజపా జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా మండలంలోని బి.దొడ్డవరానికి చెందిన పసుపులేటి మహాలక్ష్మీరావు నియమితులయ్యారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ నుంచి సోమవారం సమాచారం వచ్చింది. పార్టీ పురోభివృద్ధికి గాను తన వంతుగా మరింత కృషి చేస్తానన్నారు.

దాతలకు ప్రత్యేక గుర్తింపు

అంతర్వేది, న్యూస్‌టుడే: అంతర్వేది లక్ష్మీనరసింహస్వామివారి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన, ఇతర ఆర్జిత సేవలకు వివిధ రూపాల్లో విరాళాలు ఇచ్చే దాతలకు ప్రత్యేక గుర్తింపు ఇస్తామని ఆలయ ఏసీ సత్యనారాయణ ప్రసాద్ అన్నారు. నిత్యాన్నదానానికి విశాఖపట్నానికి చెందిన తమ్మా కామేశ్వరరావు, జ్యోతి దంపతులు రూ.1,00,000 విరాళాన్ని ఇచ్చారు. వీరికి ఏసీ స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందించారు. రూ.లక్ష దాటి విరాళం ఇచ్చేవారిని ఆలయ పోషకులుగా గుర్తిస్తామన్నారు. వారికి గుర్తింపు కార్డు ఇచ్చే ఆలోచనలో ఉన్నామని వెల్లడించారు.

దాతలకు స్వామివారి చిత్రపటాన్ని అందిస్తున్న ఆలయ ఏసీ

ఆత్రేయపురం మహిళ ఉత్పత్తులకు పురస్కారం

ఆత్రేయపురం: సంప్రదాయ పద్ధతిలో స్వచ్ఛత, నాణ్యత పాటిస్తూ ఎటువంటి కృత్రిమ రంగులు, రసాయనాలు ఉపయోగించకుండా పూతరేకులు, ఇతర మిఠాయి ఉత్పత్తులు తయారు చేస్తున్నందుకుగాను ఆత్రేయపురంలోని చాదస్తం ఫుడ్ వ్యవస్థాపకురాలు చవ్వాకుల ప్రసన్న ఎక్సలెన్స్ ఇన్ ట్రెడిషనల్ ఫుడ్ ప్రొడక్ట్స్ అవార్డు సొంతం చేసుకున్నారు. ఈనెల 14న విజయవాడలో జరిగిన ఏపీ ఛాంబర్స్ ఆఫ్ బిజినెస్ ఎక్స్‌పోలో నిర్వాహకుల చేతులమీదుగా ఈ అవార్డు అందుకున్నారు.

శైవాగమ పండితులు కాళ్లకూరికి సత్కారం

ఆలమూరు: ఊబలంక భగవాన్ శ్రీసత్యసాయిబాబా సేవా సమితి వారి ఆధ్వర్యంలో జరిగిన సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాల్లో ఆలమూరుకు చెందిన ప్రముఖ శైవాగమ పండితులు, తితిదే వార్షిక సత్కార పండితులు బ్రహ్మశ్రీ కాళ్లకూరి సూరిపండును నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

మత్స్యశాఖ ఉత్తర్వులు వెంటనే రద్దు చేయాలి

ఆత్రేయపురం: గోదావరి బ్యారేజ్‌ను నష్టపరుస్తున్న మత్స్యశాఖ ఉత్తర్వులు వెంటనే రద్దు చేయాలని ఏపీ రైతు కూలీ సంఘం డిమాండ్ చేసింది. సోమవారం ఆత్రేయపురం తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కొండా దుర్గారావు మాట్లాడుతూ గోదావరి బ్యారేజీ దిగువ ప్రవాహపు నీటికి నష్టం చేసే విధంగా మత్స్యశాఖ జిల్లా అధికారి ఇచ్చిన సీడ్ సేకరణ ఉత్తర్వులు తక్షణం రద్దు చేయాలని, లీజ్ కొనసాగించడానికి మత్స్యశాఖ అధికారి డేవిడ్ రాజు ఇచ్చిన నోటీస్ కూడా ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. స్థానిక జల్లి వారి పేట ఎస్సీ మత్స్యకారులకు ఫిషర్మెన్ సొసైటీ రిజిస్టర్ చేసి, సంక్షేమ పథకాలు అమలు చేయాలని వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ ఆర్. రామచంద్రమూర్తికి అందించారు.

పంట కాలువలను బాగు చేసి రైతులను ఆదుకోండి

మలికిపురం, న్యూస్‌టుడే: శంకరగుప్తం గ్రామంలోని పంట కాలువలను బాగు చేసి రైతులను ఆదుకోవాలని గ్రామ సర్పంచి రాపాక ఆనందకుమార్, అభ్యుదయ రైతులు సాగునీటి సంఘం అధ్యక్షుడు రాపాక మల్లికార్జునరావు, పలువురు రైతులు గోదావరి సెంట్రల్ డెల్టా నీటి ప్రాజెక్టు ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్‌ని కోరారు. శంకరగుప్తంలోని పంట కాలువలను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శంకరగుప్తం సైఫన్‌కు ఇరువైపులా కాలువలకు గోడలు నిర్మించాలని, సైఫను నుంచి దక్షిణం వైపు వెళ్లే కాలువ, దిబ్బుంది తూర్పు, పడమర వైపు విస్తరించిన పంట కాలువలకు గోడలు నిర్మించడం, కాలువ గట్లకు ఏర్పడిన గండ్లను పూడ్చి రక్షణ గోడలు నిర్మించడం వంటి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సర్పంచి, నీటి సంఘం అధ్యక్షుడు, రైతులు ఛైర్మన్ శ్రీనివాస్‌ను కోరారు. కాలువలను పరిశీలించిన ఆయన రెండు మూడ్రోజుల్లో కాలువల్లో తూడు తొలగించే పనులు చేపట్టి మిగతా పనులు కూడా త్వరలో నిర్వహించడానికి హామీ ఇచ్చారు.

శంకరగుప్తంలో పంట కాలువ దుస్థితిని ప్రాజెక్టు ఛైర్మన్‌కి చూపిస్తున్న సర్పంచి, రైతులు

సోలార్‌తో ఎన్నో ప్రయోజనాలు

రావులపాలెం పట్టణం: సోలార్ ఉపయోగంతో విద్యుత్తును ఆదా చేయడంతో పాటు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ప్రిన్సిపల్ వి.శ్రీనివాసరావు అన్నారు. రావులపాలెంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ ఎనర్జీ కన్జర్వేషన్ దినోత్సవాన్ని నిర్వహించారు. శక్తిని ఏవిధంగా పొదుపుగా వినియోగించుకోవాలి అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రమేష్‌బాబు, సుభాషిని, బిపిఎన్‌రెడ్డి, వరప్రసాద్, వెంకటలక్ష్మి, యువరాజ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ డిపాజిట్ పథకాలతో ప్రయోజనం

మామిడికుదురు: ప్రభుత్వ రంగ డిపాజిట్ పథకాలను ఉపయోగించుకుని మహిళలు ప్రయోజనం పొందాలని, ప్రధానమంత్రి ముద్ర యోజన వంటి పథకాలతో రుణ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని బ్యాంక్ ఆఫ్ బరోడా హైదరాబాద్ జోన్ జనరల్ మేనేజర్ రితేష్‌కుమార్ అన్నారు. అప్పనపల్లి శాఖను పాశర్లపూడిలోని నూతన ప్రాంగణంలోకి సోమవారం ఆయన చేతుల మీదుగా ప్రారంభించిన సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఇక్కడి శాఖ సుమారు 40 ఏళ్లుగా సేవలందిస్తోందన్నారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలకు రుణాలను అందజేశారు. రీజినల్ మేనేజర్ సీహెచ్ శ్రీనివాసులు, అప్పనపల్లి బాలబాలాజీస్వామి దేవస్థానం ఏసీ ఎం.సత్యనారాయణరాజు, బ్యాంకు మేనేజర్ జక్కుల రాజా పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళకు రుణాలను అందజేస్తున్న జీఎం రితేష్‌కుమార్

మలికిపురంలో బంద్

మలికిపురం: మలికిపురం మాజీ సర్పంచి రుద్రరాజు సత్యనారాయణరాజు మృతికి సంతాప సూచకంగా స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో సోమవారం సంతాప బంద్ పాటించారు. వాణిజ్య కూడలిలోని దుకాణాలు మూసివేసి సంతాపం వ్యక్తం చేశారు. అధ్యక్షుడు మిరియాల హనుమంతరావు, గౌరవాధ్యక్షుడు పల్లపోతు బంగారం, వ్యాపారులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ అభ్యున్నతికి రాజా కృషి మరువలేం

ఆలమూరు: పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి హెచ్ఈవో రాజా అక్కుల అందించిన సేవలు మరువలేనివని వైద్యాధికారులు డి సాయికిశోర్, కె భాగ్యశ్రీ అన్నారు. పదోన్నతిపై రాజా అక్కుల భీమవరం డీఎంహెచ్‌వో కార్యాలయానికి డిప్యూటీ డెమోగా వెళ్లిన ఆయనకు సోమవారం పీహెచ్‌సీలో సత్కారం నిర్వహించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నతపదవులు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సిహెచ్‌వో ఎంఎస్ఎన్ రెడ్డి సూపర్‌వైజర్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

అడ్డంకులు తొలగించాలి

పేరవరం ఎత్తిపోతల పథకం కాలువకు సంబంధించి కూలిపోయిన రక్షణ గోడ వ్యర్థాలు అలాగే ఉంచేశారు. దీనికి తోడు ఆ ప్రదేశంలో పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. దీంతో సాగునీరు పారుదలకు విఘాతం కల్గుతోంది. అధికారులు కాలువలో ఉన్న అడ్డంకులు తొలగించాలని రైతులు కోరుతున్నారు. జలవనరుల శాఖ ఏఈఈ వెన్నా సాయిమాధవ ప్రసన్న వద్ద ప్రస్తావించగా పరిశీలించి సాగునీటి పారుదలకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

ట్యాంకు శిథిలం

మామిడికుదురు మండలం పెదపట్నం పంచాయతీ కార్యాలయం ఆవరణలో 90 వేల లీటర్ల సామర్థ్యమున్న మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంకు శిథిలస్థితికి చేరడంతో ఇబ్బందికరంగా మారింది. దీని స్తంభాల నుంచి ఇనుప ఊచలు బయటకు తేలి, ట్యాంకు నుంచి పెచ్చులు రాలిపడుతుండడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం ఏఈఈ జయశ్రీని వివరణ కోరగా పాత ట్యాంకుకు మరమ్మతులు చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

పునాది దాటని గ్రంథాలయ భవనం

అంతర్వేది గ్రామంలో నిర్మించిన డిజిటల్ గ్రంథాలయం పునాది దశ దాటలేదు. దీనిని గత వైకాపా ప్రభుత్వం ఎన్ఆర్ఈజీఎస్, ఓఎన్జీసీ రూ.21లక్షల నిధులతో నిర్మాణం చేపట్టింది. పునాది వరకు వచ్చాక గుత్తేదారునికి నిధులు అందకపోవడంతో మధ్యలోనే నిలిపేశారు. దీనిపై కార్యదర్శి వెంకటేశ్వరరావును వివరణ కోరగా గ్రంథాలయం నిర్మాణంపై ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ దృష్టిలో పెట్టాం. నిధులు మంజూరు చేస్తామన్నారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. – న్యూస్‌టుడే, సఖినేటిపల్లి

తాగునీటి చెరువు.. తుప్పలతో నిండి

అంబాజీపేట వాసులకు తాగునీరు అందించేందుకు కామయ్యకోడులో రూ.10 కోట్లతో నిర్మించిన మంచినీటి చెరువు వద్ద అపరిశుభ్రత తాండవిస్తోంది. చుట్టూ తుప్పలు, డొంకలతో నిండిపోయింది. రక్షణ తీగలు ఏర్పాటు చేయడంతో పాటు గట్టుపై పిచ్చిమొక్కలు, తుప్పలు తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణను వివరణ కోరగా చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, అంబాజీపేట

గడ్డి లోడు ట్రాక్టర్ దగ్ధం

మామిడికుదురు: లూటుకుర్రు రామాలయానికి సమీపంలో ఆదివారం రాత్రి గడ్డి ట్రాక్టర్ దగ్ధమైంది. స్థానిక ధనమ్మపేట మీదుగా వస్తున్న సమయంలో హెచ్.టి. విద్యుత్తు తీగలు గడ్డిని తాకడంతో మంటలు వ్యాపించినట్లు స్థానికులు తెలిపారు. రాజోలు అగ్నిమాపక దళం సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. గడ్డి దాదాపు కాలిపోగా ట్రాక్టర్‌కు ముప్పు లేకుండా రక్షించారు.

పాఠశాలకు పరికరం వితరణ

మలికిపురం: గుడిమెళ్లంక జడ్పీ ఉన్నత పాఠశాలకు అదే పాఠశాలలో ఉపాధ్యాయినిగా పని చేస్తున్న నల్లి రాజ్యలక్ష్మి రూ.17,500ల విలువ చేసే సౌండ్ సిస్టంను సమకూర్చారు.

రాజోలు డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం

రాజోలు, న్యూస్‌టుడే: రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్థానిక రోటరీక్లబ్ ఆధ్వర్యంలో కాకినాడ రోటరీక్లబ్ బ్లడ్ బ్యాంక్ వారిచే సోమవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ పి.సాయిబాబు, రాజోలు రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సోమిశెట్టి ఆంజనేయులు, నామణ షణ్ముఖ్ పర్యవేక్షించారు. 50 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. డా.కామరాజు, ఉపప్రిన్సిపల్ కృష్ణమూర్తి, పీఆర్వో నల్లి రాజు, రోటరీక్లబ్ సభ్యులు చిట్నీడి లక్ష్మణరావు, యేడిద కవీంద్ర, కసుకుర్తి రామకృష్ణ పాల్గొన్నారు.

శిబిరంలో పాల్గొన్నవారు

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

మామిడికుదురు: పశ్చిమగోదావరి జిల్లా తణుకులో జరిగిన ఉమ్మడి తెలుగు రాష్ట్రాల స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో మామిడికుదురు మండలం మొగలికుదురు శ్రీచైతన్య పాఠశాలలో అయిదో తరగతి చదువుతున్న ఏడుగురు విద్యార్థులు పతకాలు సాధించారు. భవ్యసంకీర్తన, కృతి, మహాలక్ష్మి, హర్ష, హర్షిత్ బంగారు, రుత్విక్, రాజేశ్ రజత పతకాలు కైవసం చేసుకున్నారు. ప్రిన్సిపల్ బి.బాలాజీ, డీన్ రమేష్, ఉపాధ్యాయులు ఆయా విద్యార్థులను సోమవారం అభినందించారు.

పతకాలు సాధించిన విద్యార్థులు

కోటి సంతకాల పత్రాలతో ప్రజాప్రతినిధుల ర్యాలీ

రావులపాలెం పట్టణం: మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణపై వైకాపా చేపట్టిన కోటి సంతకాల పత్రాలను ర్యాలీగా తాడేపల్లి తరలించారు. వైకాపా జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, మాజీ మంత్రులు పినిపే విశ్వరూప్, గొల్లపల్లి సూర్యారావు, మాజీ ఎంపీ అనురాధ, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు పినిపే శ్రీకాంత్, పిల్లి సూర్యప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రి నాగిరెడ్డి ప్రజాప్రతినిధులు రావులపాలెంలోని కోనసీమ ముఖద్వారం వద్దకు చేరుకుని అక్కడ నుంచి ర్యాలీగా తాడేపల్లి వెళ్లారు.

108లో ప్రసవం

ఆత్రేయపురం: పురిటినొప్పులతో బాధపడుతున్న మహిళను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో శిశువుకు జన్మనిచ్చిన ఘటన బొబ్బర్లంక శివారులో చోటుచేసుకుంది. బొబ్బర్లంక గ్రామానికి చెందిన బి.విజయదుర్గకి సోమవారం తెల్లవారుజామున ప్రసవ నొప్పులు మొదలయ్యాయి. కుటుంబ సభ్యులు 108కు సమాచారం ఇవ్వడంతో వైద్య సిబ్బంది చేరుకున్నారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో ఆడ శిశువుకు జన్మనిచ్చింది. సిబ్బంది ఈఎంటీ బత్తుల రవిశేఖర్ చాకచక్యంగా వ్యవహరించి ప్రసవం చేశారు. తల్లీ, బిడ్డ క్షేమంగా ఉన్నారు.

బిడ్డను బంధువుకు అప్పగిస్తున్న అంబులెన్స్ సిబ్బంది

కొత్తపేటలో ఉపాధ్యాయుల క్రీడలు ప్రారంభం

కొత్తపేట, న్యూస్‌టుడే: క్రీడలు అందరి జీవితంలో భాగం కావాలని, ఉపాధ్యాయులకు ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు ఈ క్రీడలు దోహదపడతాయని కొత్తపేట సర్పంచి బూసి జయలక్ష్మి అన్నారు. సోమవారం కొత్తపేటలోని ఉపవిద్యాశాఖాధికారి పి.రామలక్ష్మణమూర్తి ఆధర్వంలో డివిజన్ స్థాయి టీచర్స్ క్రీడల పోటీలు ప్రారంభించారు. పురుషులకు క్రికెట్టు, మహిళలకు త్రో బాల్ పోటీలు నిర్వహించారు. త్రో బాల్‌లో అంబాజీపేట, పి.గన్నవరం జట్లు ఫైనల్స్‌కు చేరుకోగా, క్రికెట్‌లో కొత్తపేట, పి.గన్నవరం, ఆత్రేయపురం, అంబాజీపేట జట్లు సెమీఫైనల్స్‌కు అర్హత సాధించినట్లు తెలిపారు. రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మిద్దె ఆదినారాయణ, కంఠంశెట్టి శ్రీనివాసరావు, ఎస్ఎంసీ ఛైర్మన్ కుడిపూడి శ్రీనివాసరావు, ఏడు మండలాల విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు ఆదర్శనీయులు

అంబాజీపేట, ఆత్రేయపురం, కొత్తపేట, ఆలమూరు, రావులపాలెం పట్టణం, మలికిపురం: అమరజీవి పొట్టి శ్రీరాములు ఆదర్శనీయుడని పలువురు వక్తలు పేర్కొన్నారు. రాజోలు, కొత్తపేట, పి.గన్నవరం నియోజకవర్గాల్లోని పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో సోమవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటాలకు విద్యార్థులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ● ఆత్రేయపురంలో ఎంపీడీవో బికెఎస్ఎస్ వెంకటరామన్, ఎంఈవో పివి ప్రసాదరావు నివాళి అర్పించారు. ● కొత్తపేటలో తెదేపా జిల్లా అధికార ప్రతినిధి ముత్యాలబాబ్జి పాల్గొన్నారు. ● ఆలమూరులో తహసీల్దార్ కె.జె ప్రకాష్‌బాబు, డిప్యూటీ ఎంపీడీవో ఎస్ వీర్రాజు పాల్గొన్నారు. ● మామిడికుదురులో తహసీల్దారు పి.సునీల్‌కుమార్ అంజలి ఘటించారు.


గంగలకుర్రుఅగ్రహారం పాఠశాలలో నివాళులర్పిస్తున్న విద్యార్థులు

మంత్రి సుభాష్‌ను కలిసిన గ్రంథాలయ సంస్థ ఛైర్మన్

మామిడికుదురు, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా నియమితులైన మామిడికుదురు మండలం గోగన్నమఠానికి చెందిన భూపతిరాజు ఈశ్వర రాజువర్మ కాకినాడలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండపేట, కాకినాడ ఎమ్మెల్యేలు వేగుళ్ల జోగేశ్వరరావు, వనమాడి కొండబాబును కూడా కలిశారు. తెదేపా రాజోలు నియోజకవర్గం ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య, నగరం వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం ఛైర్మన్ ఈలి శ్రీనివాసరావు, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముదునూరి చినబాబు ఆయన వెంట ఉన్నారు.

మలికిపురం మాజీ సర్పంచి మృతి

మలికిపురం: మలికిపురం మాజీ సర్పంచి రుద్రరాజు సత్యనారాయణరాజు(83) మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో ఉన్న ఆయన ఆదివారం రాత్రి మృతి చెందారు. 1981 నుంచి 2001 వరకు వరుసగా నాలుగు పర్యాయాలు మలికిపురం గ్రామ పంచాయతీ సర్పంచిగా బాధ్యతలు నిర్వహించి గ్రామాభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. మండల పరిషత్తు ఉపాధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. తెదేపా మండల శాఖ అధ్యక్షుడిగా, జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడిగా పార్టీకి సేవలందించారు. ఆయన మృతికి మాజీ ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెద్దకాపు, గోదావరి సెంట్రల్ డెల్టా నీటి ప్రాజెక్టు ఛైర్మన్ గుబ్బల శ్రీనివాస్, ఎంపీపీ మేడిచర్ల సత్యవాణి, స్థానిక సర్పంచి గెడ్డం రాజ్యలక్ష్మి, చంటిరాజు సంతాపం తెలిపారు.

కూటమి ప్రభుత్వం రాకతో గుంతల రోడ్లు మాయం

రూ.14.93 కోట్లతో బాగుపడనున్న కొత్తపేటలో గ్రామాల రోడ్లు

కొత్తపేట, న్యూస్‌టుడే: కొత్తపేట నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించింది. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో నియోజకవర్గంలోని పలు గ్రామాలను అనుసంధానించే 9 ముఖ్యమైన రహదారుల నిర్మాణానికి రూ.14.93 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు మరింత బలోపేతం కానున్నాయి.

గ్రామీణ రవాణాకు ఊతం

ఎన్నాళ్లగానో ప్రజలు ఈ రహదారులపై రాకపోకలకు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు ఇక స్వస్తి పలకవచ్చు. ముఖ్యంగా పల్లెలను మండల కేంద్రాలు, జాతీయ రహదారులతో అనుసంధానించే మార్గాలు మెరుగుపడటంతో రవాణా సౌకర్యాలు విస్తృతమవుతాయని ప్రజలు భావిస్తున్నారు. వ్యవసాయ ఉత్పత్తుల తరలింపు సులభమవడంతో రైతులకు కూడా లాభం చేకూరనుంది.

నిధులు విడుదలైన మార్గాలు..

● పొడగట్లపల్లి నుంచి జానిరెడ్డివారిపాలెం వరకు రూ.60 లక్షలతో అభివృద్ధి చేస్తారు. ● జాతీయ రహదారి-216 గౌతమి గోదావరి నుంచి వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు ఏటిగట్టు రహదారికి రూ.6 కోట్లు, ● పలివెల నుంచి పూజారిపాలెం వరకు రూ.1.64 కోట్లు, ● నక్కావారిపేట నుంచి మసాయిపేట గ్రామానికి - యెలిశెట్టివారిపాలెం - బిళ్లకుర్రు మార్గాలకు రూ.1.40 కోట్లు కేటాయించారు. ● పలివెల నుంచి పెదపేట వరకు రూ.1.16 కోట్లు, ● అమలాపురం కెనాల్ దేగలవారిపాలెం వంతెన నుంచి శ్రీరామ్ నగర్ వరకు రూ.76 లక్షలు, ● ఆత్రేయపురం ఎస్సీపేట నుంచి ర్యాలి పుంత మెర్లపాలెం వరకు రూ.1.64 కోట్లు విడుదల చేశారు. ● ఆత్రేయపురం నుంచి యూజీపాలెం వరకు రూ.52 లక్షలు,ఆలమూరు మండలం పినపళ్ల నుంచి వరహాల కాలువ రహదారికి రూ.1.21 కోట్లు కేటాయించారు.

అభివృద్ధి చేయనున్న దేగలవారిపాలెం బిళ్లకుర్రు రహదారి

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
రాజోలు బ్రాంచ్ (00910), రాజోలు, డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

సంక్షిప్త డిమాండ్ నోటీసు
(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు 2002.)

I) ఋణ గ్రహీత పేరు : (లేటు) శ్రీ బొడ్డపల్లి నాగేశ్వరరావు
చట్టపరమైన ఋణగ్రహీత వారసుల పేర్లు మరియు చిరునామా: (1) శ్రీ బొడ్డపల్లి వంశీకృష్ణ, తండ్రి : (లేటు) శ్రీ బొడ్డపల్లి నాగేశ్వరరావు, డోర్‌నెం. 3-23/3, పంచాయతీ వెనుక, రాజోలు, రాజోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా. (2) శ్రీమతి కలిగిటి తేజ శ్రీ, తండ్రి : (లేటు బొడ్డపల్లి నాగేశ్వరావు, భర్త : శ్రీనివాసరావు, డోర్‌నెం. 5-176, వేగివారిపాలెం, కడలి, రాజోలు మండలం, తూర్పుగోదావరి జిల్లా.
II) లోన్ ఖాతా మరియు అకౌంట్ నెం: H.T.L. 38629865937
III) చెల్లించవలసిన బాకీ మొత్తము : తేది.05-11-2025 తేది నాటికి మొత్తం రూ.4,13,500/- (అక్షరాల నాలుగు లక్షల పదమూడు వేల ఐదు వందల రూపాయలు) + కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, వ్యయాలు, కాస్ట్ ఛార్జీలు, ఇతర ఖర్చులు మొదలైనవి.
IV) డిమాండ్ నోటీసు తేది : 06-11-2025 NPA Date : 25-09-2025.
V) ఆస్తి వివరములు : శ్రీ బొడ్డపల్లి నాగేశ్వరరావు, తండ్రి కృష్ణమూర్తి, రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 2888/1997
తూర్పు గోదావరి జిల్లా, రాజోలు మండలం, రాజోలు గ్రామంలోని రాజోలు ఎస్.ఆర్.వో వద్ద ఉన్న ఆర్.ఎస్. నెం150/1లోని జిరాయితీ డ్రైలో ఎ.0.05సెంట్లు (242 చదరపు గజాలు) విస్తీర్ణంలో డోర్ నెం.3-32తో ఆర్.సి.సి. బిల్డింగునకు సరిహద్దులు : తూర్పు దేవిశెట్టి వెంకట సుబ్రహ్మణ్యం మరియు ఇతరుల భూమి, దక్షిణం : చర్చి, పడమర : కొత్తపల్లి పార్వతీ గారి బిల్డింగ్, ఉత్తరం : రొక్కా నిర్మల్ కుమార్ గారి భూమి
పైన చెప్పబడిన ఋణ గ్రహీత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రాజోలు బ్రాంచ్ (00910), రాజోలు, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వారి నుండి ఋణం పొంది ఉన్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమనిబంధనలననుసరించి సకాలంలో చెల్లించకపోవుటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమనిబంధనల ప్రకారము నిరర్థక ఖాతాగా పరిగణింపబడినది. బ్యాంకు వారు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించిన డిమాండు నోటీసుకు సంబంధించిన తిరుగు రశీదులు/ ఋణగ్రహీత సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీ చేయడముగుచున్నది. కావున సదరు ఋణగ్రహీత పైన పేర్కొన్న మొత్తములను ఈ ప్రకరణ తేది నుండి 60 రోజులలోగా, వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంకు బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.
తేది : 15-12-2025 అధీకృత అధికారి
ప్రదేశం : రాజోలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

జాతీయ ఈత పోటీలకు పయనం

పోటీలకు పుదుచ్చేరి తరఫున హాజరైన విద్యార్థినులు

యానాం, న్యూస్‌టుడే: దిల్లీలో జరుగుతున్న 69వ జాతీయ ఈత పోటీలలో యానాం క్రీడాకారిణిలు ఇద్దరు పాల్గొంటున్నట్లు ఎస్జీఎఫ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ జి.రత్నప్రభ, ఫిజికల్ డైరెక్టర్ పాలికి ప్రకాష్(స్వామి) తెలిపారు. యానాం నుంచి ఎం.ప్రవల్లిక క్రాంతి, పుదుచ్చేరి నుంచి మరో ఐదుగురు పాల్గొంటున్నారు, బుధవారం వరకు పోటీలు జరుగుతాయన్నారు.

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: **రైతుబజార్‌లో నిన్నటి ధరలు (కిలోకు)** 43, కంద - 45, బీరకాయ - 48, టమాట - 35, వంకాయలు నలుపు - 36, వంకాయలు తెలుపు - 30, బెండకాయలు - 55, పచ్చిమిర్చి - 48, కాకరకాయ - 40, బీరకాయలు - 58, కాలీఫ్లవర్ -26, క్యాబేజీ - 32, క్యారెట్ - 58, దొండకాయలు - 42, బంగాళదుంపలు - 24, ఉల్లిపాయలు - 18, 29, గోరుచిక్కుడు - 45, బీన్సుకాయలు - 26, చిక్కుడుకాయలు - 53, చేమ దుంపలు - 43, కీరదోసకాయలు -35, అల్లం - 75, క్యాప్సికం - 80, చిలకడదుంపలు - 45, గుమ్మడి -30, ఊరి - 80, ముల్లంగి - 45, కరివేపాకు -75, నిమ్మకాయలు - 80, మామిడికాయ - 70. **ఒక్కొక్కటి ధర:** ఆనపకాయ - 28, పొట్లకాయ -25, అరటికాయ - 6, మునగకాయ - 15, ఆకుకూరలు కట్ట - 10, 15, కొత్తిమీర కట్ట - 15, కొబ్బరికాయ - 20.

21న పల్స్ పోలియో

ర్యాలీ నిర్వహిస్తున్న యూపీహెచ్‌సీ సిబ్బంది

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కోరుతూ ముమ్మిడివరం యూపీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ నెల 21న ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సహకరించాలని వైద్యాధికారి ప్రశాంత్ కోరారు. సూపర్‌వైజర్ బి. సంపత్, సత్యనారాయణ, మీరాసాహెబ్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

యానాం: ఐదేళ్ల లోపు బాల, బాలికలకు పోలియో చుక్కలు వేసే ప్రత్యేక కార్యక్రమం ఆదివారం నిర్వహించనున్నట్లు ఆరోగ్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ డా.టి.దేవీకుమార్ తెలిపారు. పోలియో ఆదివారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నిబంధనలు పాటించాలి

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో బాణసంచా తయారీదారులు ప్రభుత్వం చూపిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని జేసీ నిశాంతి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లో బాణసంచా తయారీ దారులతో సమావేశం నిర్వహించారు. మందుగుండుకు అవసరమైన ముడి సరుకు 50 కేజీలకు మించి నిల్వ చేయకూడదన్నారు. నివాసాలకు దూరంగా, అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

విద్యాసామగ్రి అందజేత

అల్లవరం, న్యూస్‌టుడే: కొమరగిరిపట్నం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మోసు గంటి గంగయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా రూ. 35వేలు విలువ చేసే విద్యాసామగ్రిని నిర్వాహకులు వెంకటేశ్వరరావు సోమవారం అందించారు. వీటిలో కుర్చీలు, అట్టలు ఉన్నాయి. ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, వాసు, విజయకుమారి, రుద్రరాజు రామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

సమస్య వినాలి.. పరిష్కరించాలి

అధికారులకు వినతుల వెల్లువ

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతులు వెల్లువెత్తాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చినవారు 255 అర్జీలు అందజేశారు. వివిధ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ మహేష్‌కుమార్ ప్రజల నుంచి వాటిని స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు తమ సమస్యలను వివరించారు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఇందులో వ్యక్తిగత, సామాజిక, ఉద్యోగ సంఘాలకు సంబంధించిన సమస్యలు ఉన్నాయి.

భూములు ఆక్రమించారు..

అల్లవరం మండలం తుమ్మలపల్లి నుంచి వచ్చాం. కొమరగిరిపట్నం రెవెన్యూ పరిధిలోని 1025/1 సర్వే నంబరులో మా పూర్వీకుల ఆధీనంలో ఉన్న ఒక్కొక్కరికి 94 సెంట్లు చొప్పున డి.పట్టాలు ఇచ్చారు. 1982 వరకు వాటికి మా పూర్వీకులు పన్నులు చెల్లించారు. అవి మా గ్రామానికి దూరంగా ఉండటంతో నిత్యం వెళ్లేందుకు వీలుపడక స్థానికులు కొంత మంది ఆక్రమించుకుని తప్పుడు పత్రాలు సృష్టించారు. అధికారులు న్యాయం చేయాలి. - తుమ్మలపల్లి వాసులు

బదిలీలు నిలిపివేయాలి..

మేమంతా సమగ్రశిక్షా ఆధ్వర్యంలో సీఆర్‌ఎంటీలుగా విధులు నిర్వహిస్తున్నాం. స్థానికంగానే విధులు నిర్వహించే నిబంధనతో విధుల్లోకి తీసుకున్నారు. ఇటీవల క్లస్టర్ పరిధి పలు భాగాలు మిగులు ఉన్న ఉద్యోగులను ఇతర జిల్లాలకు అన్యాయంగా బదిలీ చేస్తున్నామంటున్నారు. అనధికార బదిలీలు నిలుపుదల చేయాలి. - సీఆర్‌ఎంటీలు

వసతి గృహం తరలించవద్దు

మేమంతా అమలాపురం గడియార స్తంభం వద్ద ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో ఉంటూ ఐటీఐ, ఇతర వృత్తి విద్య కోర్సులు చదువుతున్నాం. ఈ వసతి గృహాన్ని ఇక్కడి నుంచి బండారులంక పంచాయతీ సమీపంలోని మరో ప్రైవేటు భవనంలోకి మారుస్తామని చెబుతున్నారు. అక్కడి నుంచి కళాశాలలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు తప్పవు. - విద్యార్థులు

గొలుసు దుకాణాలు తొలగించాలి

మేం అమలాపురం మండలం వాకలగరువు గ్రామస్థులం. మా గ్రామానికి సమీపంలో బోడసకుర్రు, తొండవరంలో మద్యం దుకాణాలు ఉన్నాయి. వాటి నుంచి మద్యం తీసుకువచ్చి మా గ్రామం పరిధిలో సుమారు 10 నుంచి 15 వరకు మద్యం గొలుసు దుకాణాలు నిర్వహిస్తున్నారు. దీంతో గ్రామంలో రహదారులపై మందుబాబుల ఆగడాలు పెచ్చుమీరుతున్నాయి. - వాకలగరువు గ్రామస్థులు

మేమున్నాం.. మీకు తోడుగా

సమస్య: అశోక్‌నగర్‌లో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేదు. దోమలు పెరిగిపోయి పడుతున్నాం. - సెబాస్టియన్

సమస్య: కె.అగ్రహారం రోడ్లపై చెత్తను పడేస్తున్నారు. అటుగా వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. - అలీ

సమస్య: ముమ్మిడివరంగేట్ మురుగుకాలువపై బల్ల విరిగిపోవడంతో అక్కడ మురుగు తొలగించడం లేదు. - సంతోష్, వ్యాపారి

సమస్య: గొల్లగూడెం బైపాస్‌రోడ్డులో మురుగుకాలువలో వ్యర్థాలను తీసి అలాగే వదిలివేశారు. దుర్వాసన భరించలేకపోతున్నాం. - సత్యనారాయణ, వ్యాపారి

పరిష్కారం: అశోక్‌నగర్, కె.అగ్రహారం, ముమ్మిడివరంగేట్, గొల్లగూడెం బైపాస్‌రోడ్డులో సమస్యలను 'న్యూస్‌టుడే' సచివాలయ కార్యదర్శుల దృష్టికి తీసుకు వెళ్లగా స్పందించారు. మున్సిపల్ సిబ్బందితో వాటిని తొలగింపజేశారు. పలుచోట్ల బ్లీచింగ్ చల్లించారు.

- న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

ఉ॥ 10 నుంచి మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

అమలాపురం పట్టణం : 79939 35935
గ్రామీణం : 91000 20948
అల్లవరం : 91548 46718
ముమ్మిడివరం : 80085 74166
కాట్రేనికోన : 79950 67044
ఉప్పలగుప్తం : 91548 46716

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

అమలాపురం గ్రామీణం: అమలాపురంలోని వడ్డిగూడెంలో విద్యుత్తు ఉపకేంద్రం నిర్మాణ పనులు నిమిత్తం మంగళవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ కె. రాంబాబు తెలిపారు. గడియారస్తంభం కూడలి, ముస్లింవీధి, గొల్లగూడెం, బైపాస్‌రోడ్డు, సూర్యానగర్, కొల్లూరు గార్డెన్స్, హైస్కూల్‌రోడ్డు, దొమ్మేటివారివీధి, గోకులే కూడలి ప్రాంతాల్లో మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు ఉండదని పేర్కొన్నారు.

ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధానకార్యదర్శిగా శివప్రసాద్

అమలాపురం గ్రామీణం: ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా నాగిరెడ్డి శివప్రసాద్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నెల 13, 14 తేదీల్లో కడపలో జరిగిన సమావేశాల్లో ఎంపిక చేసినట్లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఆయన పేరూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడిగా, ప్రధానకార్యదర్శిగా, అభయ్ జిల్లా కన్వీనర్‌గా పనిచేశారు.

ఆరోగ్య కేంద్రానికి స్థలం కేటాయించాలి

అమలాపురం గ్రామీణం: కొంకాపల్లిలో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కేంద్రానికి స్థలం కేటాయించాలని పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు రమ్యశైలజ ఆధ్వర్యంలో తహసీల్దార్ వి.ఎస్.దివాకర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. గతంలో మంజూరైన అన్నింటికీ స్థలాలున్నాయని ఈ భవనానికి స్థలం కేటాయించాలని విన్నవించారు.

తొలగించకుంటే ప్రమాదమే!

ఇటీవల తుపాను ప్రభావంతో వీచిన గాలులకు చల్లపల్లి-3 పరిధిలోని చింతలచెరువు ప్రాథమిక పాఠశాల భవనంపై జామ్ ఆయిల్ చెట్టు కూలిపోయింది. వాలిన చెట్టును అలాగే వదిలేస్తే భవనం దెబ్బతినే అవకాశం ఉంది. నిత్యం చిన్నారులు సంచరించే ప్రాంగణంలో ప్రమాదకరంగా ఉన్న ఆ చెట్టును తొలగించాలని పలువురు కోరుతున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి రాంబాబు దృష్టికి తీసుకు వెళ్లగా చెట్టును తొలగిస్తామన్నారు. - న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

తప్పిన పెను ప్రమాదం

కాట్రేనికోన నుంచి కుండలేశ్వరం వెళ్లే రోడ్డులో సోమవారం ఉదయం 11 కేవీ విద్యుత్తుతీగ తెగిపడింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. తీగ వేలాడటం గమనించిన స్థానికులు ఆ ప్రాంతంలో రోడ్డుపై తాత్కాలికంగా రక్షణ చర్యలు చేపట్టారు. అనంతరం విద్యుత్తు శాఖ అధికారులు తీగలకు మరమ్మతులు చేశారు.

- న్యూస్‌టుడే, కాట్రేనికోన

ఒరిగినా.. వదిలేశారు!

అమలాపురం మండలం సమనసలోని మద్యం దుకాణం సమీపంలోని విద్యుత్తు స్తంభం ఒరిగిపోయి ప్రమాదకరంగా మారింది. అమలాపురం-చల్లపల్లి ప్రధాన పంటకాలువ వైపు ఒరిగిపోవడంతో ఎప్పుడే ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులతోపాటు స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని విద్యుత్తు స్తంభాన్ని సరి చేయాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

మహాసభల విజయవంతానికి పిలుపు

నినాదాలు చేస్తున్న నాయకులు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ఈ నెల 31 నుంచి జనవరి ఆరో తేదీ వరకు విశాఖపట్నంలో నిర్వహించే సీఐటీయూ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని ముమ్మిడివరం నగర పంచాయతీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పెట్టా శివప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయం వద్ద సీఐటీయూ పతాకాన్ని సోమవారం ఆవిష్కరించారు. మున్సిపల్ కార్మికులకు పీఆర్సీ ప్రకారం జీతాలు చెల్లించాలని, ఉద్యోగ విరమణ వయసు 60 ఏళ్ల నుంచి 61 ఏళ్లకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎం.శ్రీనివాసరావు, ఎన్.అరుణ్‌కుమార్, వి.వెంకటేశ్వర్లు, ఎ.సత్తిబాబు, జి.రమేష్, వైవీ రమణ, కె.గోవిందరాజు, వి.ప్రసాద్, ఎన్.వెంకటేష్, కె.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి అవధానికి సత్కారం

జయలక్ష్మిని సత్కరిస్తున్న రీజెన్సీ ఉపాధ్యాయులు, సాహితీ ప్రముఖులు

యానాం, న్యూస్‌టుడే: చిరుప్రాయంలోనే పాండిత్య ప్రతిభ కనబరుస్తూ, 700 పద్యాలు రాసిన బెంగళూరు బాలిక 13 ఏళ్ల నరసింహదేవర జయలక్ష్మిని మెట్టకూరులోని రీజెన్సీ పబ్లిక్‌స్కూల్లో సోమవారం సత్కరించారు. యానాం గురుదత్త బ్రాహ్మణ సేవాసమితి ప్రతినిధి నాగాభట్ల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ప్రముఖకవి మధునాపంతుల సత్యనారాయణమూర్తి అధ్యక్షతన సమావేశం జరిగింది. పాఠశాల విద్యార్థినులకు 'సంస్కృతం - సంప్రదాయం' అంశంపై జయలక్ష్మి ఇచ్చిన ఉపన్యాసం ఆకట్టుకుంది. ప్రధానోపాధ్యాయుడు టీవీఎస్ఎస్‌వీ ప్రసాదరావు, రీజెన్సీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మార్తాండ ప్రసాద్ ఈ కర్యక్రమాన్ని నిర్వహించారు. దాట్ల దేవదానంరాజు, మధునాపంతుల బుచ్చిరామశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

భాజపా ఎన్నికల కమిటీ ఏర్పాటు

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు కొద్ది నెలల్లో జరుగనున్న నేపథ్యంలో నలుగురు సభ్యులతో భారతీయ జనతా పార్టీ ఎన్నికల నిర్వహణ కమిటీని నియమిస్తూ పార్టీ అధ్యక్షుడు వీపీ రామలింగం ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్ర కార్యనిర్వాహకుడిగా అరుల్‌మురుగన్, సహాయ నిర్వాహకులుగా రవిచంద్రన్, వెట్రిసెల్వమ్, కోకిల నియమితులయ్యారు.

స్వదేశానికి గల్ఫ్ బాధితురాలు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: గల్ఫ్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళను కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్(కేసీఎం) కార్యాలయం ద్వారా సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చినట్లు డీఆర్వో కె.మాధవి తెలిపారు. పిఠాపురం మండలం ధర్మవరానికి చెందిన పళ్ల సోమలమ్మ ఈ ఏడాది ఫిబ్రవరిలో ఉపాధి నిమిత్తం మస్కట్ వెళ్లారు. అక్కడ సరైన ఉపాధి కల్పించక పోవడం, పనిచేసే చోట యజమానులు తీవ్ర ఇబ్బందులకు గురి చేయడంతో తన బాధలను కుటుంబ సభ్యులకు తెలిపారు. వారు కేసీఎం సెంటర్‌ను ఆశ్రయించారు. దీనిపై స్పందించిన అధికారులు ఆమెను సోమవారం సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చినట్లు డీఆర్వో తెలిపారు.

గ్రాండ్ క్రిస్మస్ వేడుకలు

యానాం, న్యూస్‌టుడే: యానాం, తాళ్లరేవు పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో స్థానిక యర్రాగార్డెన్లో సోమవారం రాత్రి ఐక్య గ్రాండ్ క్రిస్మస్ వేడుక ఘనంగా నిర్వహించారు. పాస్టర్ జి.జెర్మియా, పుదుచ్చేరి ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఏసుక్రీస్తు జనన ఘట్టాన్ని విజయవాడకు చెందిన 70 మంది కళాకారులు ప్రదర్శించారు. దొమ్మేటి శామ్యూల్‌సాగర్ బృందం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.

బూలవారిపేటలో.. కాట్రేనికోన: పెంతుకొస్తు వర్షిప్ సెంటర్ చర్చి ఆధ్వర్యంలో కాట్రేనికోనలోని బూలవారిపేటలో సోమవారం రాత్రి క్రిస్మస్ వేడుకను ఘనంగా నిర్వహించారు. విజయవాడ నుంచి వచ్చిన చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇతరుల పట్ల మానవత్వం, దయా గుణం కలిగి ఉండాలన్నారు. యవతీయువకులు క్రీస్తు గీతాలను ఆలపించారు. పాస్టర్ మాకే దానియేలురాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మల్లాడి కృష్ణారావు

పొట్టిశ్రీరాములు సేవలు మరువలేనివి

విగ్రహం వద్ద అముడా ఛైర్మన్ స్వామినాయుడు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ రామం తదితరులు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేసి ఆంధ్ర రాష్ట్ర అవతరణకు మూలపురుషుడయ్యారని అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు పేర్కొన్నారు. అమలాపురం శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి కల్యాణ మండపంలో వైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం పొట్టిశ్రీరాములు వర్ధంతి నిర్వహించారు. ఆర్యవైశ్య సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ కంకటాల రామం, తెలుగు మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్‌కుమార్ పాల్గొన్నారు.

● మున్సిపల్ సర్క్యులర్ బజార్ ఆవరణలో భాజపా, తెదేపా, జనసేన నాయకులు పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

నివాళి అర్పిస్తున్న పరిపాలనాధికారి అంకిత్‌కుమార్

యానాం: ఫెర్రీరోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పరిపాలనాధికారి అంకిత్‌కుమార్, ఎస్పీ వరదరాజన్, సీఐ షణ్ముగసుందరం, ఎస్సై పునీత్ రాజ్, నివాళి అర్పించారు. కాట్రేనికోన: కాట్రేనికోనలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, నడవపల్లి పంచాయతీ కార్యాలయంలో నివాళి అర్పించారు.

అమలాపురం పట్టణం: పొట్టిశ్రీరాములు త్యాగం మరువలేనిదని సమగ్రశిక్షా అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త జి.మమ్మి సూచించారు. అమలాపురం వెత్సావారి అగ్రహారం మహాత్మా గాంధీ మున్సిపల్ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు ఘన సత్యనారాయణ ఆధ్వర్యంలో పొట్టిశ్రీరాములు వర్ధంతి నిర్వహించారు.

కృష్ణమూర్తికి నివాళి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ఇటీవల మృతిచెందిన అమలాపురం మాజీ ఎంపీ కుసుమ కృష్ణమూర్తి మృతికి ముమ్మిడివరంలో ఆ పార్టీ నాయకులు సోమవారం నివాళి అర్పించారు. స్థానిక పోలమ్మచెరువు గట్టు వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. పి.జగ్గప్పరాజు, పి.ఉదయభాస్కరవర్మ, వడ్డి నాగేశ్వరరావు, డి.వెంకన్నబాబు, గోడి భాస్కరరావు, కె.అచ్యుతరామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయానికి 33 అర్జీలు

అర్జీదారుల సమస్యను వింటున్న డీఎస్పీ ప్రసాద్

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఎస్పీ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఎస్పీ కార్యాలయం ఛాంబర్‌లో అమలాపురం డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 33 మంది అర్జీదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. అంబాజీపేట మండలం వాకలగరువులో ఆరు మద్యం బెల్టుదుకాణాలు నిర్వహిస్తున్నారని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు.

గ్యాస్ లీకేజీ ఘటనలో పరిహారం ఇవ్వాలి

యానాం, న్యూస్‌టుడే: యానాం పరిధిలోని దరియాలతిప్ప గ్రామ పరిసర ప్రాంతాల్లో ఇటీవల జరిగిన గ్యాస్ లీకేజీ ఘటనలో ప్రభావిత ప్రాంతాల ప్రజలకు నష్టపరిహారం అందించాలని దిల్లీలోని పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రంగసామి ఆధ్వర్యంలో కంపెనీ ప్రతినిధుల ముందు 8 డిమాండ్లను ప్రతిపాదించినట్లు ఆయన తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో నదిలో ఇసుక మేటలను చమురు సంస్థలు డ్రెడ్జింగ్ చేయాలన్నారు.

చెస్ పోటీల్లో ప్రతిభ

అల్లవరం, న్యూస్‌టుడే: ఎలువుల్లంకకు చెందిన గంటా రాజ్ తరుణ్ చెస్ పోటీల్లో అండర్-9 కేటగిరీల్లో రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించినట్లు జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి తాడివెంకట సురేష్ తెలిపారు. ఇటీవల భీమవరంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి చెస్ పోటీల్లో తరుణ్ ఈ ప్రతిభ కనబరిచినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థిని పలువురు అభినందించారు.

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు

జెండా ఊపి వాహనాన్ని ప్రారంభిస్తున్న జగ్గిరెడ్డి, మాజీ మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్సీలు త్రిమూర్తులు ఇజ్రాయిల్, తదితరులు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ జిల్లాలో సంతకాల సేకరణ కార్యక్రమం విజయవంతం చేశామని వైకాపా జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి తెలిపారు. అమలాపురం హైస్కూల్ సెంటర్‌లో జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు నివాళి అర్పించారు. అనంతరం సంతకాల ప్రతులు ఉన్న వాహనంతో ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గిరెడ్డి, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్, ఎమ్మెల్సీలు తోట త్రిమూర్తులు, కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్, మాజీ ఎంపీ చింతా అనురాధ, మాజీ ఎమ్మెల్యేలు పొన్నాడ సతీష్‌కుమార్, గొల్లపల్లి సూర్యారావు, పాముల రాజేశ్వరీదేవి, నియోజకవర్గ సమన్వయకర్త పినిపే శ్రీకాంత్ , చెల్లబోయిన శ్రీనివాసరావు, మున్సిపల్ ఛైర్మన్ రెడ్డి నాగేంద్రమణి, వైకాపా కౌన్సిలర్లు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాలువలో గుర్రపుడెక్క తొలగింపు

కాట్రేనికోన: బొబ్బర్లంక- పల్లంకుర్రు ప్రధాన పంటకాలువలో సాగునీటి ప్రవాహానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని నీటిసంఘం డీసీ ఆకాశం శ్రీనివాస్ తెలిపారు. పల్లంకుర్రు ప్రధానకాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్క, చెత్త తొలగింపు పనులు చేపట్టారు.

వ్యర్థాలు తొలగిస్తున్న సిబ్బంది

ఆరు ట్రాక్టర్లకు అపరాధ రుసుము

తనిఖీలు చేస్తున్న అధికారులు

కాట్రేనికోన, న్యూస్‌టుడే: సరైన దస్త్రాలు లేకుండా రహదారి భద్రతా నియమాలు ఉల్లంఘించి తిరుగుతున్న ఆరు ట్రాక్టర్లపై కేసులు నమోదు చేసి రూ. లక్ష అపరాధ రుసుం విధించినట్లు జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు తెలిపారు. ఉప్పూడి పరిసరాలలో ఆదివారం ట్రాక్టర్లతో యథేచ్ఛగా మట్టి తరలించారు. దీనిపై సోమవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి స్పందించిన సంబంధిత అధికారులు వాహనాలను తనిఖీ చేశారు. మితిమీరిన వేగంతో వాహనాలు నడిపితే డ్రైవింగ్ లైసెన్సులు సస్పెండ్ చేయడంతో పాటు వాహనాలను సీజ్ చేస్తామని డీటీవో హెచ్చరించారు. ఎంవీఐ సురేష్‌కుమార్, కౌశిక్ పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అమలాపురం బ్రాంచ్, అమలాపురం, తూర్పు గోదావరి జిల్లా

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు, ఋణగ్రహీత'ల చిరునామా: మెస్సర్స్ ఇఆర్ఆర్ కన్‌స్ట్రక్షన్స్, డి.నెం. 3-1-57/1, మెట్ల రామ్‌జీ కాంప్లెక్స్, సినిమా రోడ్డు, అమలాపురం, తూర్పుగోదావరి జిల్లా. మేనేజింగ్ పార్ట్‌నర్స్: 1. శ్రీ గణేశుల రాజారావు, తండ్రి : సత్యం, డి.నెం. 1-23/2, నడిపూడి, అమలాపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా. 2. శ్రీమతి చేపూరి రాగ సుధ, భర్త: శ్రీనివాసరావు, డి.నెం. 1-232, ఫ్లాట్ నెం.302, ఆర్ఆర్ రెసిడెన్సీ, శ్రీనగర్ కాలనీ, జ్యోతి ఫ్లోర్ మిల్ ఎదురుగా, గన్నవరం, కృష్ణాజిల్లా. పార్ట్‌నర్స్ : 3. శ్రీ తిరుమనాథం వీరాస్వామి, తండ్రి : సత్యనారాయణ, డి.నెం.1-53/1, నడిపూడి, అమలాపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా. 4. శ్రీ నల్లా వెంకటేశ్వరరావు, తండ్రి : శ్రీనివాసరావు, డి.నెం.1-75, నడిపూడి, అమలాపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా. 5. శ్రీమతి కటుమల ఝాన్సీ రాణి, భర్త : బర్రె మోహనరావు, డి.నెం.2-58, పాత ఎస్‌బిఐ రోడ్డు, శ్రీనగర్ కాలనీ, గన్నవరం, కృష్ణాజిల్లా. 6. శ్రీ నక్కా ప్రదీప్, తండ్రి : దైవ ప్రసాద్, డి.నెం.49-37-14/5, రామలక్ష్మీ ఎన్‌క్లేవ్, మున్సిపల్ హైస్కూల్ దగ్గర, అక్కయపాలెం, విశాఖపట్నం. హామీదారులు: 1. శ్రీ గణేశుల రాజారావు, తండ్రి : సత్యం, 2. శ్రీ నల్లా వెంకటేశ్వరరావు, తండ్రి : శ్రీనివాసరావు, 3. తిరుమనాథం వీరాస్వామి, తండ్రి : సత్యనారాయణ, 4. శ్రీ నక్కా ప్రదీప్, తండ్రి : దైవ ప్రసాద్, 5. శ్రీమతి చేపూరి రాగ సుధ, భర్త : శ్రీనివాసరావు, 6. కటుమల ఝాన్సీ రాణి, భర్త: బర్రె మోహనరావు

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.30-06-2025న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.29-06-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.2,97,86,932/- (అక్షరాల రెండు కోట్ల తొంభై ఏడు లక్షల ఎనభై ఆరు వేల తొమ్మిది వందల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) + తేది.30.06.2025 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.01.09.2025న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.07-09-2025న (ఈనాడు : పెనమలూరు + అమలాపురం + విశాఖపట్నం ఉత్తరం క్లస్టర్ ఎడిషన్స్ (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్: విశాఖపట్నం + తాడేపల్లిగూడెం + విజయవాడ ఎడిషన్స్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తేది.30-06-2025 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

1. శ్రీ అల్లవరపు సుబ్బారావు, తండ్రి : ఆంజనేయులు (లేటు), 2. శ్రీ అల్లవరపు సుబ్రహ్మణ్యం, తండ్రి: ఆంజనేయులు (లేటు) గార్లకు చెందిన ఆస్తి : ప్రాతినిధ్యం వహిస్తున్న వారి జిపిఏ హోల్డర్స్ : 1. శ్రీ గణేశుల రాజారావు, తండ్రి : సత్యం, 2. శ్రీమతి చేపూరి రాగ సుధ, భర్త : శ్రీనివాసరావు, 3. శ్రీ నల్లా వెంకటేశ్వరరావు, తండ్రి : శ్రీనివాసరావు, 4. తిరుమనాథం వీరాస్వామి, తండ్రి : సత్యనారాయణ, 5. కటుమల ఝాన్సీ రాణి, భర్త: బర్రె మోహనరావు 6. శ్రీ నక్కా ప్రదీప్, తండ్రి : దైవ ప్రసాద్ :

ఐటమ్ నెం.1 : జిరాయితీ డ్రై ఆర్.ఎస్.నెం.528/3 లోని ఎ.0.56 సెంట్లు (2710.4 చ॥గ॥లు) విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి.

ఐటమ్ నెం.2 : జిరాయితీ డ్రై ఆర్.ఎస్.నెం.528/4 లోని ఎ.0.20 సెంట్లు (968 చ॥గ॥లు) విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి.

తూర్పుగోదావరి జిల్లా, అమలాపురం మండలం, పేరమ్మ అగ్రహారం, అమలాపురం మున్సిపాలిటీ ఏరియా, అమలాపురం ఎస్ఆర్‌ఓ పరిధిలో గల ఐటమ్ నెం.1 & 2ల మొత్తం విస్తీర్ణం ఎ.0.76 సెంట్లు (3678.4 చ॥గ॥లు) అందు ఆర్‌సిసి స్లాబ్ రూఫ్ (స్టిల్ట్ + జి + 4) అంతస్తులతో కూడిన "శ్రీ ఆంజనేయం టవర్స్" అను పేరు గల నివాస అపార్ట్‌మెంట్ భవనం.

(గమనిక : మొత్తం 60 ఫ్లాట్స్ లోని 70 శాతం అనగా 42 ఫ్లాట్లు బిల్డర్స్‌కు చెందినవి మరియు 30 శాతం అనగా 18 ఫ్లాట్లు స్థల యజమానులకు చెందినవి).

హద్దులు: తూర్పు: కాలువ గట్టు, దక్షిణం : పప్పు వెంకటరావు గారి భూమి, పడమర : రోడ్డు, ఆర్.ఎస్.నెం.528/4 లోని 1వ పార్టీ అల్లవరపు సుబ్బారావు మరియు వేరొకరు నిలుపుకున్న స్థలం మరియు డి.నెం.4-5-23తో గల భవనం, ఉత్తరం : వెంకట కృష్ణాపురం కాలనీలోని ఇళ్ళు.

తేది: 12-11-2025
ప్రదేశం: అమలాపురం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

మండపేట

• మండపేట • రామచంద్రపురం

గ్రంథాలయాలకు గుర్తింపు తేవాలి

మండపేట, న్యూస్‌టుడే: గ్రంథాలయాలకు గుర్తింపు తీసుకురావాలని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు సూచించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్‌గా ఎంపికైన భూపతిరాజు ఈశ్వరరాజు వర్మ, రాజోలు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య సోమవారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని గ్రంథాలయాల అభివృద్ధికి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని సూచించారు. డిజిటల్ పరికరాలు ఏర్పాటుకు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి, నియోజకవర్గ తెదేపా నాయకులు పాల్గొన్నారు.

నేటి నుంచి ధనుర్మాస పూజలు

రాయవరం, న్యూస్‌టుడే: వైష్ణవ ఆలయాల్లో ధనుర్మాస పూజలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. నదురుబాద, వెదురుపాక, వి.సావరం, రాయవరం, లొల్ల, సోమేశ్వరం, మాచవరం, పసలపూడి, చెల్లూరు, వెంటూరు, కూర్మాపురంలోని రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి, వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో సంక్రాంతి పర్వదినం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈనెల 30న ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని విజయదుర్గా పీఠం, రాయవరంలోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనాలు కల్పిస్తున్నట్లు అర్చకులు వివరించారు. ధనుర్మాసం నెల రోజులూ స్వామివారి ఉత్సవమూర్తులతో గ్రామోత్సవం నిర్వహిస్తామని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

మండపేట: 80085 74183 రామచంద్రపురం: 80085 74191
కపిలేశ్వరపురం: 97044 16418 పామర్రు: 80085 74228
ద్రాక్షారామ: 80085 74192 ద్వారపూడి: 91543 96553

మురుగు పారుదలకు చర్యలు

సమస్య: మండపేట మండలం తాపేశ్వరం శివాలయంవీధి డ్రైనేజీలో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు పారుదల లేదు. దుర్వాసనతో పాటు దోమల బెడద తీవ్రంగా ఉంది.
- పి.సూర్యనారాయణ, తాపేశ్వరం

పరిష్కారం: సమస్యను పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి పి.రమేష్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించారు. సిబ్బందిని పంపించి మురుగు పారుదలకు చర్యలు చేపట్టారు.
- న్యూస్‌టుడే, ద్వారపూడి

డ్రైనేజీని శుభ్రం చేశారు..

స్పందనకు వందనం

రాయవరం, న్యూస్‌టుడే: పసలపూడి బండిరేవు గట్టు వద్ద డ్రైనేజీ ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయి మురుగునీరు ముందుకు కదలడం లేదని, దుర్వాసన వ్యాపిస్తోందని 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ కార్యదర్శి ఎ.గోవిందరాజు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే కార్యదర్శి స్పందించి పారిశుద్ధ్య కార్మికులతో డ్రైనేజీని శుభ్రం చేయించారు.

చకచకా మౌలిక వసతులు

• రూ.3.66 కోట్లతో అభివృద్ధి పనులు

మండపేట, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన అభివృద్ధి పనులతో కదలిక వచ్చింది. బీపీఎస్, ఎల్ఆర్ఎస్ నిధులు రూ.3.66 కోట్లతో పట్టణంతో పాటు విలీన పంచాయతీల్లోని పలు ప్రాంతాల్లో చేపట్టిన 42 పనులు చకచకా సాగుతున్నాయి. వీటిలో 20 సిమెంటు రహదారులు, 19 డ్రైన్లు ఉన్నాయి. రెండు ఉద్యానవనాలు, హైమాస్ట్ దీపాల ఏర్పాటు తదితర పనులు ప్రారంభించగా పనులు వేగంగా జరుగుతున్నాయి.

సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న డీఈ శ్రీనివాస్

రహదారుల అభివృద్ధి..

పట్టణంలో ముఖ్యమైనవిగా 19వ వార్డు పరిధిలోని రామచంద్రుడు పంటకాలువ సమీపంలో రూ.18 లక్షలతో సీసీరోడ్డుతో పాటు రిటైనింగ్ వాల్ నిర్మాణం, మారేడుబాక రోడ్డులో రూ.28.90 లక్షలతో, పార్థసారధినగర్‌లో రూ.34 లక్షలతో సీసీ రోడ్లతో పాటు విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేయనున్నారు. 24వ వార్డులో రోడ్డుతో పాటు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేయనున్నారు. 2వ వార్డు పరిధిలో రూ.17 లక్షలతో, రాజీవ్ గృహకల్ప కాలనీలో రూ.14.85 లక్షలతో, 22వ వార్డులో గొల్లపుంత రోడ్డు వరకు రూ.25.75 లక్షలతో, 19వ వార్డులో రావులచెరువు వద్ద రూ.5.61 లక్షలతో రోడ్ల నిర్మాణ పనులు ప్రస్తుతం చురుగ్గా సాగుతున్నాయి.

కాలువల నిర్మాణం..

మండపేట 16వ వార్డు కృష్ణ కల్యాణినగర్‌లో రూ.8.50 లక్షలతో సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణం చేయనున్నారు. 19వ వార్డు దొక్కా సీతమ్మ మహిళా స్వశక్తి భవనం వద్ద రూ.9.40 లక్షలతో, 17వ వార్డు అగ్రహారం వీధిలో రూ.5.75 లక్షలతో, 15వ వార్డులో రూ.4.95 సీసీ కాలువ పనులు చేయనున్నారు. ● గ్రావెల్ రోడ్డు.. 3వ వార్డు పరిధిలోని వాసవీనగర్ మెయిన్‌రోడ్డు వరకు రూ.4.10 లక్షలతో, అదే వార్డు డోర్ నంబర్ 4-19-76 వరకు రూ.2.40 లక్షలతో గ్రావెల్‌రోడ్డు నిర్మించనున్నారు.

ఉద్యానవనాల అభివృద్ధి..

ఇంతకాలం అభివృద్ధికి నోచుకోని ఉద్యానవనాల ఎట్టకేలకు మోక్షం కలిగింది. స్థానిక 10వ వార్డు పరిధిలోని శ్రీనందమూరి తారక రామారావు ఉద్యానవనంలో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టేందుకు రూ.15 లక్షలు కేటాయించగా 15వ వార్డు పరిధిలో ధర్మగుండం చెరువు వద్ద చంద్రబాబు ఉద్యానవనంలో రూ.20 లక్షలు పనులకు కేటాయించారు.

హైమాస్ట్ దీపాలు..

రాత్రి సమయాల్లో ప్రమాదాల నివారణ, చోరీల అరికట్టేందుకు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఇప్పటికే 5 హైమాస్ట్ దీపాలు ఏర్పాటుచేశారు. మరో 5 ప్రధాన కూడళ్లలో వీటిని ఏర్పాటుచేసేందుకు రూ.12.50 లక్షలు కేటాయించారు.

త్వరితగతిన చేపట్టారు..

ప్రస్తుతం బీపీఎస్, ఎల్ఆర్ఎస్ నిధులతో చేపట్టిన పనులు వేగంగా జరుగుతున్నాయి. గుత్తేదారులకు ఇచ్చిన గడువులోగా వాటిని పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టారు.
- టి.వి.రంగారావు, మున్సిపల్ కమిషనర్

17న పింఛనుదారుల దినోత్సవం

మండపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని చౌడేశ్వరి రామలింగేశ్వర కల్యాణ మండపంలో ఈనెల 17వ తేదీన మధ్యాహ్నం 3 గంటల నుంచి పింఛనుదారుల దినోత్సవాన్ని నిర్వహిస్తామని విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దేవళ్ల సత్యనారాయణ, కార్యదర్శి పెంకే గోవిందరావు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రజాప్రతినిధులు విచ్చేస్తారని తెలిపారు.

దుకాణాలకు తాళం

మండపేట, న్యూస్‌టుడే: పన్ను బకాయిలు చెల్లించని దుకాణాలకు మున్సిపల్ అధికారులు సోమవారం తాళాలు వేశారు. మొండి బకాయి పన్నులపై దృష్టిసారించిన అధికారులు ఇంటింటికి వెళ్లి డిమాండ్ నోటీసులు అందించారు. ఈ క్రమంలో అద్దె బకాయిలు పేరుకుపోయిన దుకాణాలపై ముందుగా చర్యలు చేపట్టారు. బకాయిలు త్వరగా చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పాటునందించాలని మున్సిపల్ కమిషనర్ టి.వి. రంగారావు కోరారు. మండపేట మున్సిపాలిటీ స్పెషల్ గ్రేడ్‌గా స్థాయి పెరిగినా ఆస్తి పన్ను పెంపుచేసే అవకాశం లేదని తెలిపారు.

21న మండపేటలో సంగీత, నాదధ్యానం

మండపేట, న్యూస్‌టుడే: ప్రపంచ ధ్యాన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 21న బురుగుంట చెరువు వైఎస్సార్ ఉద్యానవనంలో సంగీత, నాద ధ్యానం పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. దీనికి ముందు పిరమిడ్ కేంద్రం నుంచి ర్యాలీగా వేదిక వరకు చేరుకుంటామని పేర్కొన్నారు. పిరమిడ్ స్పిరిట్యువల్ సొసైటీస్ మూమెంట్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన ధ్యాన సాధకులు పాల్గొంటారని వివరించారు.

వైకాపాకు ఎమ్మెల్యే సవాల్..

మండపేట, న్యూస్‌టుడే: ఎవరెంత అభివృద్ధి చేశారో ఎవరికి వారుగా మీడియా ముందు వివరిద్దామని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు వైకాపా నాయకులకు సవాల్ విసిరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గతంలో నియోజకవర్గంలో వైకాపా పాలనలో చేసిన అభివృద్ధి పనులు, కూటమి ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి పనులపై బహిరంగ చర్చకు పిలిస్తే ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు వెనకడుగు వేశారని పేర్కొన్నారు.

తెదేపా గూటికి వైకాపా నాయకులు

కండువాలు వేసి ఆహ్వానించిన మంత్రి సుభాష్

రామచంద్రపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని 18, 19 వార్డులకు చెందిన పలువురు వైకాపా నాయకులు సోమవారం మంత్రి సుభాష్ సమక్షంలో తెదేపాలో చేరారు. ఈ రెండు వార్డులకు చెందిన రెడ్డి సురేష్, రెడ్డి సత్యనారాయణ, తిరుకోటి నాగబాబు, పోతవర్తుల శ్రీను, యనమదల లోకేష్, గుత్తుల గణేష్, కుడుపూడి కొండబాబు, యనమదల దుర్గాప్రసాద్, తోట కృష్ణ, వాసంశెట్టి కృష్ణమోహన్, షేక్ లాల్లా, అంబేడ్కర్, అశోక్ రమేష్ తదితరులు, కె.గంగవరం మండలంలోని కూళ్ల గ్రామానికి చెందిన పల్లి వీరేంద్ర, పలివెల శ్రీనివాసరావు, మిల్లిడి ప్రేమ్‌కుమార్, ఈతల వెంకన్న, పల్లి చిన్న, పల్లి మహేష్ తదితరులు భారీ సంఖ్యలో పసుపు కండువాలు వేసుకున్నారు. వీరిని మంత్రి సుభాష్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు ఉండవల్లి శివ, ఉపాధ్యక్షులు చందమామ వాసు, దంగేటి గౌరీశంకర్, వాసంశెట్టి బాల, లక్ష్మణరావు (బాబు) తదితరులు పాల్గొన్నారు.

తెదేపాలో చేరిన వారితో మంత్రి సుభాష్

అగస్త్యేశ్వరస్వామికి మంత్రి పూజలు

రాయవరం, న్యూస్‌టుడే: చెల్లూరు అగస్త్యేశ్వరాలయంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అగస్త్యేశ్వరస్వామి జన్మ నక్షత్రమైన చిత్త సందర్భాన్ని పురస్కరించుకుని అర్చకులు యలమంచిలి సాయిప్రసాద్ ఆధ్వర్యంలో మూలవిరాట్‌కు పదకొండు ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకాలు, బిల్వార్చనలు, అమ్మవారికి కుంకుమార్చనలు జరిపించారు. 108 నక్షత్ర శైవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించే క్రమంలో చెల్లూరు ఆలయానికి వచ్చినట్లు మంత్రి సుభాష్ వివరించారు. మాజీ సర్పంచి మోరంపూడి రాజేష్ కుమార్, మాజీ వైస్ ఎంపీపీ దేవు శ్రీను, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఇంధన పొదుపు వారోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ..

రామచంద్రపురం: ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఈనెల 20 వరకు జరిగే కార్యక్రమాల వివరాలతో రూపొందించిన కరపత్రాలను మంత్రి వాసంశెట్టి సుభాష్ సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో డివిజన్ ఈఈ కె.రత్నాలరావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.శ్రీనివాసరావు, సహాయ ఇంజినీర్ ఎం.వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే వేగుళ్ల

ద్వారపూడి, న్యూస్‌టుడే. గత వైకాపా ప్రభుత్వ హయాంలో రహదారులను నిర్లక్ష్యం చేసి అధ్వానంగా వదిలేస్తే కూటమి ప్రభుత్వం రహదారులను అద్దంలా అభివృద్ధి చేస్తోందని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. మండలంలోని తాపేశ్వరం దేవుడు కాలనీలో రహదారుల నిర్మాణానికి రూ.60 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరుకాగా చేపట్టిన పనులను సోమవారం అధికారులతో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను మహిళలు ఎమ్మెల్యేకు వివరించారు. మళ్లీ సమస్యలు తలెత్తకుండా పనులు పూర్తిచేయాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సమస్యలు వివరిస్తున్న మహిళలు

కాలభైరవస్వామి కాలాష్టమి ఉత్సవాలు

మండపేట: పట్టణంలోని సంకావారివీధి శ్రీకాలభైరవస్వామి కాలాష్టమి ఉత్సవాల సందర్భంగా సోమవారం ఏకాదశి రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, సూర్య నమస్కారాలు, సహస్ర లింగార్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు సామూహిక పూజల్లో పాల్గొన్నారు. ఆలయం ముందు బూడిద గుమ్మడికాయలతో కూష్మాండ దీపాలు వెలిగించి పూజలు చేశారు.

ద్రాక్షారామ: ద్రాక్షారామ ఒకటో వార్డు శుక్రవారపుపేట రామాలయం వద్ద నెలకొల్పిన ఆంజనేయస్వామి భారీ విగ్రహ ప్రథమ వార్షికోత్సవాన్ని సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకాలు, అనంతరం తమలపాకులతో అష్టోత్తర శతనామ పూజ నిర్వహించారు. పెద్దసంఖ్యలో విచ్చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

కాలభైరవస్వామికి అభిషేకం చేస్తున్న అర్చకుడు

అల్లుకున్న తీగబంధం

మండపేట మండలం ఇప్పనపాడు నుంచి ద్వారపూడి వెళ్లే రహదారిలోని ఓ విద్యుత్తు స్తంభానికి పచ్చని పాదులు అల్లుకుని ప్రమాదకరంగా మారాయి. ఈ మార్గంలో ఎక్కువగా రాకపోకలు సాగించే వాహనదారులు ఎప్పుడే ప్రమాదం ముంచుకొస్తుందోనని భయాందోళన చెందుతున్నారు. దీనిపై విద్యుత్తు శాఖ ఏఈ రవికుమార్‌ను వివరణ కోరగా వెంటనే పరిశీలించి అల్లుకున్న పాదులు, పిచ్చిమొక్కలను తొలగిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, ద్వారపూడి

పొట్టి శ్రీరాములు ధన్యజీవి

మండపేట, రామచంద్రపురం బృందం: తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలని దీక్షచేపట్టి ఆత్మార్పణం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని సోమవారం మండపేట, రామచంద్రపురం పట్టణాలతో పాటు నియోజకవర్గంలో నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, తహసీల్దారు కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు.

✦ సర్దార్ వల్లభ్‌భాయి పటేల్, పొట్టి శ్రీరాములు వర్ధంతిని ద్వారపూడి జడ్పీ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ✦ భాషాప్రయుక్త రాష్ట్రాన్ని సాధించడానికి కఠిన నిరాహార దీక్షతో ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు ధన్యజీవి అని సమగ్ర శిక్షా జిల్లా సహిత విద్య కన్వీనర్ ఎం.వి.వి.సత్యనారాయణ పేర్కొన్నారు. కె.గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.వి.ఎస్.సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి సభలో అమరజీవికి నివాళులు అర్పించారు. ✦ కపిలేశ్వరపురం మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ వెంకటలక్ష్మి, ఎంపీడీవో వెంకటలక్ష్మి తదితరులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి రాజేంద్రప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. వల్లూరులోని మండల పరిషత్తు ఆదర్శ పాఠశాలలో హెచ్‌ఎం చిట్టూరి వెంకటశ్రీధర్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. ✦ రామచంద్రపరంలోని గండేటి పైడారావు వీధి వాసవి కల్యాణ మండపం వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి వాసంశెట్టి సత్యం పూలమాలలు నివాళులర్పించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కంచుమర్తి బాబూరావు, ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు.

ద్వారపూడిలో నివాళి అర్పిస్తున్న విద్యార్థులు

ఓపీ చిటీ కావాలా.. నిరీక్షించాల్సిందే

మండపేట, న్యూస్‌టుడే: మండపేట ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులు ఓపీ చీటీ రాయించుకోడానికి గంటల సమయం వేచి చూడాల్సి వస్తోంది. నీరసం.. నిస్సత్తువతో వచ్చినవారు కౌంటర్ ముందు క్యూలో నిరీక్షిస్తేనే చీటీ అందుతోంది. ఆ తర్వాత వైద్యం కోసం సంబంధిత విభాగానికి వెళ్లి అక్కడా వేచి చూడాల్సిందే. ఇలా రోజూ 200 నుంచి 250 మందికి పైగా వస్తున్నారు. ఓపీ కౌంటర్ సమీపంలో బెంచీలు ఉన్నా అవి సరిపోవడం లేదు. దీంతో క్యూలో నిల్చోవాల్సి వస్తోందని రోగులు విచారం వ్యక్తం చేస్తున్నారు. అక్కడి నుంచి లోనికి వెళ్లాలంటే అడ్డుగా పూలకుండీలు ఉన్నాయి. వాటిని తప్పించుకుని వెళ్లడం కూడా కష్టతరమని చెబుతున్నారు. ఈ విషయమై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటరామయ్యను వివరణ కోరగా ఓపీ లోపల స్థలం కొరతతో బయట షెడ్డు ఏర్పాటు చేశామని, బల్లలు కూడా ఉన్నాయని చెప్పారు. కొత్త భవనం నిర్మాణంలో ఉందని, పనులు పూర్తయితే ఓపీని అందులోకి తరలిస్తామని వివరించారు.

ధ్యానంతో జ్ఞాపకశక్తి మెరుగు

మండపేట, న్యూస్‌టుడే: ధ్యానంతో ఆలోచన, జ్ఞాపకశక్తి మెరుగవుతాయని యోగా నిపుణుడు ఖమ్మంకు చెందిన బోడేపూడి భాస్కరరావు అన్నారు. సోమవారం పాలడుగు సత్యవతి, చంద్రమౌళి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఒక రోజు యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగాతో కలిగే ఉపయోగాలను ఆయన విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ముంగర వెంకటరాజు, ఉపాధ్యాయులు భాస్కరరావును సత్కరించారు.

యోగా శిక్షకుడిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

అమలాపురానికి తరలిన వైకాపా కార్యకర్తలు

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైకాపా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా సోమవారం ద్రాక్షారామ నుంచి అమలాపురానికి ఆ పార్టీ వైకాపా కార్యకర్తలు, నాయకులు వాహనాలపై ర్యాలీగా తరలివెళ్లారు. సేకరించిన సంతకాల ప్రతులను జిల్లా కేంద్రం అమలాపురం నుంచి అమరావతికి తరలించే కార్యక్రమంలో పాల్గొన్నామని నియోజకవర్గం కన్వీనరు పిల్లి సూర్యప్రకాష్ ద్రాక్షారామలో జరిగిన కార్యక్రమంలో చెప్పారు. ఎంపీపీలు అంబటి భవాని, పంపన నాగమణి, కార్యకర్తలు పాల్గొన్నారు.

అదనపు కట్నం కోసం వేధిస్తున్న వారిపై కేసు

మండపేట గ్రామీణం: పెళ్లి సమయంలో కట్నకానుకలు అందించినా అదనపు కట్నం కోరుతూ వేధిస్తున్న భర్త, అతని కుటుంబ సభ్యులపై బాధితురాలి ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై వి.కిషోర్ తెలిపారు. ద్వారపూడి గ్రామంలో పోకల పూర్ణిమ వీరవెంకట సత్యదుర్గకు పోకల శ్రీనివాస్ మణికంఠతో 2024 ఫిబ్రవరి 28న వివాహమైంది. వీరికి అదే ఏడాది డిసెంబర్ 21న పాప జన్మించింది. పెళ్లి సమయంలో కట్నంగా 50 సెంట్ల భూమి, రూ.3 లక్షల నగదు, బంగారం, పెళ్లి ఖర్చుల నిమిత్తం రూ.2 లక్షలు కట్నంగా ఇచ్చినా మరో రూ.5 లక్షలు అదనపు కట్నంగా తీసుకురావాలని శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారని బాధితురాలు ఫిర్యాదుచేసింది. ఈ మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

ఇళ్ల స్థలాలు కోరుతూ వినతులు

అంగర: కపిలేశ్వరపురం మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు దరఖాస్తుదారులు పోటెత్తారు. ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణాలకు రుణాలు మంజూరు చేయడానికి సోమవారంతో గడువు ముగుస్తుందనే సమాచారంతో పెద్దఎత్తున దరఖాస్తుదారులు ఎంపీడీవో భానోజీరావుకు అర్జీలు అందించారు. ఇళ్ల స్థలాలు కేటాయించాలని 135, భూమి, సర్వే సమస్యలపై 3, గృహ నిర్మాణం, మైనార్టీ సమస్యలు, స్థల వివాదం, రేషన్‌కార్డుల కోసం, ఒకొక్కటి చొప్పున 142 అర్జీలు అందినట్లు ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జానకిరామయ్య, గృహ నిర్మాణ సంస్థ ఏఈ శ్రీనివాసరెడ్డి, మండల వ్యవసాయాధికారి బలుసు రవి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయంలో 8 అర్జీలు..

రామచంద్రపురం: రామచంద్రపురం రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 8 అర్జీలు వచ్చాయని ఆర్డీవో డి.అఖిల చెప్పారు. రామచంద్రపురం పట్టణంలోని ఓ పొలాన్ని విభజించాలని, నరసాపురపుపేటలో రొయ్యల చెరువుల భూములను పంట పొలాలుగా మార్చాలని, పసలపూడి నుంచి రేషన్ షాపు కోరుతూ అర్జీలు వచ్చాయని ఆర్డీవో పేర్కొన్నారు. వాటిని పరిశీలించి పరిష్కార మార్గాలు చూపిస్తామని చెప్పారు.

కపిలేశ్వరపురంలో అర్జీలు స్వీకరిస్తున్న ఎంపీడీవో భానోజీరావు

కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల ప్రగతి

కాజులూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని కాజులూరు మండల నాయకులు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాయకులు అన్యం శ్రీరామచంద్రమూర్తి, సలాది వీరబాబు, వనుం వీరబ్రహ్మం, బొండా వెంకన్న, లకాని కృష్ణచైతన్య తదితరులు మాట్లాడారు. నియోజకవర్గంలో రూ.22 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారని, మండల ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టకుని రూ.16 కోట్లతో పనులు చేయిస్తున్న మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు ధన్యవాదాలు తెలిపారు.

యూటీఎఫ్ జిల్లా కోశాధికారిగా కేశవరావు

మామిడికుదురు: యూటీఎఫ్ జిల్లా కోశాధికారిగా మామిడికుదురు ఎంపీపీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెల్లుబోయిన కేశవరావు నియమితులయ్యారు. రాష్ట్ర కౌన్సిలర్‌గా కె.అరుణజ్యోతి, కుటుంబ సంక్షేమ పథకం డైరెక్టర్‌గా బాలం పెద్దిరాజు, జిల్లా కార్యవర్గ సభ్యురాలిగా వి.మహాలక్ష్మి ఎంపికయ్యారు. స్థానికంగా సోమవారం జరిగిన కార్యక్రమంలో మండల శాఖ నాయకులు వీరికి అభినందనలు తెలిపారు.

సర్వేపై సచివాలయ సిబ్బందికి శిక్షణ

రాయవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో నివాసిత కుటుంబ, వ్యక్తిగత స్థాయి డేటా సేకరణకు ఇంటింటా సర్వే సమగ్రంగా నిర్వహించాలని రాయవరం ఎంజీ ఎస్‌డబ్ల్యూఎస్ అధికారి వీవీఆర్ కృష్ణంరాజు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. సోమవారం మండల పరిషత్తు కార్యాలయంలో సచివాలయ సంక్షేమ సహాయకులకు 'ఇంటింటా ఫ్యామిలీ బెనిఫిట్ కార్డ్ సర్వే' చేసే తీరుపై ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్తి వివరాల సేకరణ ద్వారా మెరుగైన పౌరసేవలు, సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (యూఎఫ్ఎస్-2025) ప్రారంభించిందన్నారు. ఉపాధి. జీవనోపాధి తదితర 48 అంశాలపై సర్వేలో సమగ్ర సమాచారాన్ని పొందుపర్చాల్సి ఉందన్నారు. ఆయా అంశాలు, ఉప అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సచివాలయ సంక్షేమ సహాయకులకు మాస్టర్ ట్రైనర్లు అవగాహన కల్పించారు. సమావేశంలో గ్రామ సచివాలయ సిబ్బంది, సర్వేయర్లు పాల్గొన్నారు.

పీహెచ్‌సీకి డీప్ ఫ్రీజర్ బహూకరణ

మండపేట గ్రామీణం: ద్వారపూడి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రానికి దాత సహకారంతో డీప్ ఫ్రీజర్ సోమవారం సమకూరింది. గ్రామానికి చెందిన తులా కృష్ణ రోగులకు మెరుగైన సేవలు అందించడానికి రూ.25 వేల విలువైన ఫ్రీజర్‌ను వైద్యుడు జగదీష్‌కు అందించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు చేకూరి రమేష్ రాజు, అడబాల బుల్లబ్బు, చింతా దొరబాబు, పల్లా బాబు, కంకటాల మురళీ, వైద్యురాలు షీరా జాన్‌వెస్లీ, సిబ్బంది డేవిడ్, టి. మోహన్‌రావు, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

డీప్ ఫ్రీజర్‌ను వైద్యులకు అందిస్తున్న కూటమి నాయకులు

నేడు, రేపు ఉపాధ్యాయుల ఆటల పోటీలు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం డివిజన్‌లో ఉపాధ్యాయుల ఆటల పోటీలు ఈనెల 16, 17 తేదీల్లో నిర్వహించడానికి కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాట్లు చేసినట్లు ఎంఈవో టి.వీరరాఘవరెడ్డి, డివిజన్ పీఈటీల సంఘం అధ్యక్షుడు ఆని శ్రీనివాస్ తెలిపారు. పురుషులకు క్రికెట్, మహిళలకు త్రోబాల్, రామచంద్రపురం కె.గంగవరం, రాయవరం, మండపేట, కపిలేశ్వరపురం, మండలాల నుంచి ఎంపికైన ఉపాధ్యాయులు పోటీల్లో పాల్గొంటారన్నారు.

పీహెచ్‌సీ అభ్యున్నతికి రాజా కృషి మరువలేం

ఆలమూరు: పెదపళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి హెచ్‌ఈవో రాజా అక్కుల అందించిన సేవలు మరువలేనివని వైద్యాధికారులు డి సాయికిశోర్, కె భాగ్యశ్రీ అన్నారు. పదోన్నతిపై రాజా అక్కుల భీమవరం డీఎంహెచ్‌వో కార్యాలయానికి డిప్యూటీ డెమోగా వెళ్లిన ఆయనకు సోమవారం పీహెచ్‌సీలో సత్కారం నిర్వహించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్న తపదవులు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సిహెచ్‌వో ఎంఎస్ఎన్ రెడ్డి సూపర్‌వైజర్ ముద్రగడ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానం, ద్రాక్షారామ. రామచంద్రపురం మండలం, డా॥ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,

సీల్డ్ టెండర్ మరియు కొటేషన్ దాఖలు చేయుటకు

శ్రీ భీమేశ్వరస్వామి వారి దేవస్థానం నందు దిః 28.01.2026 నుండి 03.02.2026 వరకు జరుగు కళ్యాణ మహోత్సవములు మరియు దిః15.02.2026 మహాశివరాత్రి సందర్భముగా ఈ క్రింది తెలియపర్చిన విధముగా సీల్డ్ టెండరు మరియు కొటేషన్లు కోరడమైనది.

1. 4 గోపురములు, 4 ప్రహరి గోడలు, మెయిన్ టెంపుల్‌నకు, తెప్పోత్సవమునకు, వేగాయమ్మపేట ఆస్థాన మండపం నకు డెకరేషన్ తో విద్యుత్ అలంకరణ చేయుటకు.
2. దిః 28.01.2026 నుండి 03.02.2026 వరకు దక్షిణ గోపురం మధ్య ఖాళీ స్థలంలో శ్రీస్వామి వారి కళ్యాణ వేదిక ఏర్పాటు క్లాత్ డెకరేషన్, కళ్యాణ మండపము ప్రక్కల ముందు బాగంలో 500 కుర్చీలు, సోఫాలు 100, స్టాండ్ ఫ్యాన్స్ 50, వేదిక వద్ద లైటింగు, సౌండ్ సిస్టమ్, కార్పెట్లు ఏర్పాట్లు చేయుటకు
3. దిః 28.01.2026 నుండి 03.02.2026 వరకు కళ్యాణం వేదికకు ప్రత్యేక పచ్చి పువ్వులతో డెకరేషన్, దక్షిణ గోపురం ఎంటరన్స్ నుండి దేవాలయం అంతము, ముఖ ద్వారములకు, కళ్యాణ వేదిక వద్ద, తెప్పోత్సవం హంస వాహనం, రధోత్సవం (రధమునకు) శ్రీ పుష్పోత్సవం జరుగు మండపమునకు ప్రత్యేక పచ్చి పూలతో, కొబ్బరి చిలుకలు తో అలంకరణ చేయుటకు.
4. 35x350. సుమారు 150 సర్వే బాదులతో, 1000 తాటాకు లతో పందిరి ఏర్పాటు చేసి అప్పగించుట.
5. రథం నకు రిపేర్లు, టెండరు దాఖలు చేయుటకు
6. శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవములు, రథం రోజున, తెప్పోత్సవం రోజున కేరళ డ్రమ్స్, సన్నాయి వాయిద్యం, రామడోలు మేళం ఏర్పాటు చేయుటకు
7. కళ్యాణమునకు ఆహ్వాన పత్రికలు గోడ పత్రికలు ముద్రించుటకు
8. కళ్యాణమునకు ఫోటోలు, వీడియోలు, లైవ్ ఏర్పాటు చేయుట,

షరతులు

దిః30.12.2025 ఉదయం 10 గంటల వరకు సీల్డ్ టెండర్లు లేదా కొటేషన్లు వేసుకొనవలెను. అదే రోజు మధ్యాహ్నం 12 గంటలకు టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరవబడి తక్కువ టెండరు లేదా కొటేషను అధికారులకు సమర్పించి ఆమోదించబడును. టెండరు షెడ్యూల్ దిః20.12.25 ఉదయం 10 గం నుండి దిః29.12.2025 సాయంత్రం 5 గంటల వరకు దేవస్థానం కార్యాలయం నందు ఇవ్వబడును.

కార్యనిర్వహణాధికారి

(c) eenadu

మెట్టుమెట్టుకు పూజ..
అన్నవరం సత్యదేవుని చెంత సందడి

పూజలు చేసి ఉత్సవాన్ని ప్రారంభిస్తున్న ఛైర్మన్ రోహిత్, ఈవో త్రినాథరావు (అంతర చిత్రం) శ్రీవారి పాదాలు

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం సత్యనారాయణ స్వామి మెట్లోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ధనుర్మాసం ప్రారంభం సందర్భంగా స్వామి, అమ్మవార్ల పల్లకి వెంట భక్తులు మెట్టు మెట్టుకు పూజ చేస్తూ కొండపై చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. ఉదయం 8 గంటలకు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొండపై నుంచి దిగువకు తెచ్చారు. గ్రామోత్సవం అనంతరం ఉదయం 9 గంటలకు తొలి పావంచాల వద్ద వైదిక బృందం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. 9.30 గంటలకు ఛైర్మన్ ఐ.వి.రోహిత్, ఈవో వి.త్రినాథరావులు తొలిమెట్టు వద్ద హారతి వెలిగించి ఉత్సవాన్ని ప్రారంభించారు. భక్తులు మెట్టు మెట్టుకు పసుపు, కుంకుమ, పుష్పాలతో అలంకరించి, నైవేద్యం సమర్పించి కర్పూర హారతి వెలిగిస్తూ పూజలు చేశారు. మహిళలు స్వామి నామస్మరణతో.. వేదమంత్రోచ్ఛరణ, మంగళవాయిద్యాల నడుమ కొండపైకి చేరుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ప్రజా ఫిర్యాదులు.. బుట్టదాఖలు
10 మంది అధికారులకు తాఖీదులు

ఈనాడు, రాజమహేంద్రవరం: ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)ను నిర్వహిస్తోంది. వివిధ సమస్యల విషయంలో కొంతమంది అధికారుల నుంచి తగిన స్పందన లేక అర్జీదారులు అవే వినతులతో మళ్లీ వస్తున్నారు. దీంతో ప్రభుత్వం క్షేత్రస్థాయిలో ఆడిట్ చేసింది. పరిష్కారం విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన జిల్లాలో పదిమంది అధికారులను గుర్తించి తాఖీదులు జారీచేస్తున్నట్లు డీఆర్వో సీతారామమూర్తి వెల్లడించారు.

ఎవరెవరంటే..

తాఖీదులు అందుకునేవారిలో రాజానగరం తహసీల్దార్, ఎంపీడీవో, స్టేషన్ హౌస్ అధికారి ఉన్నారు. సర్వే డిప్యూటీ ఇన్‌స్పెక్టర్, గనుల శాఖ ఏడీ, ఈస్ట్ జోన్ అధికారి (పోలీస్), నల్లజర్ల ఎస్‌హెచ్‌వో, దివాన్ చెరువు-1 పంచాయతీ కార్యదర్శి, అనపర్తి మండల సర్వేయర్, సర్వే విభాగపు అసిస్టెంట్ డైరెక్టర్ సైతం ఆ జాబితాలో ఉన్నారు.

వివిధ మార్గాల్లో వివరాల సేకరణ..

లక్ష్యాల అమలు తీరుపై రాష్ట్ర, జిల్లా స్థాయిలో పలు విభాగాలు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాయి. ప్రజలకు ఫోన్ చేసి అభిప్రాయ సేకరణ చేస్తున్నారు. కొందరు సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించకుండా, అర్జీదారుతో మాట్లాడకుండా పరిష్కరించినట్లు ఆ దరఖాస్తుకు ముగింపు పలుకుతున్నారని తేలింది.

- రాజానగరం తహసీల్దార్‌కు నవంబరులో 28 ఫిర్యాదులు వెళ్తే 8 అర్జీలకు సరిగా స్పందించలేదని గుర్తించారు.
- ఏప్రిల్ నుంచి అక్టోబరు వరకు పరిశీలించగా రాజానగరం తహసీల్దార్‌కు 276 అర్జీలు వచ్చాయి. వాటిలో 65 దరఖాస్తుల విషయంలో సరిగా స్పందించలేదు.
- రాజానగరం ఎస్‌హెచ్‌వోకు 146 అర్జీలు వెళ్తే 54, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేకు 98 దరఖాస్తులు అందగా 27, నల్లజర్ల ఎస్‌హెచ్‌వోకు వచ్చిన 75 అర్జీలకు 23, అనపర్తి మండల సర్వేయర్‌కు 12 వెళ్తే మూడు దరఖాస్తుల విషయంలో తగిన స్పందన కొరవడినట్లు గుర్తించారు.

అర్జీదారుతో మాట్లాడాల్సిందే

ప్రతి అర్జీని పైనుంచి కింది స్థాయి సిబ్బంది వరకు పంపించడమే కాకుండా జిల్లా స్థాయి అధికారులు సమగ్ర పర్యవేక్షణ చేయాలని డీఆర్వో ఆదేశించారు. దరఖాస్తుదారుతో మాట్లాడి సమస్య తెలుసుకోవాలని, పరిష్కారానికి వీలు లేకపోతే స్పష్టంగా చెప్పాలని సూచించారు. సంతృప్తి చెందకపోతే ఉన్నతాధికారుల దృష్టికి ఏ విధంగా తీసుకెళ్లాలో వివరించాలన్నారు. ఈ ప్రక్రియ సక్రమంగా జరగలేదని ప్రభుత్వ ఆడిట్‌లో స్పష్టమైంది.

అనుమతులతో పనిలేదు.. పేల్చేయడమే
గ్రావెల్ తవ్వకాల్లో నిబంధనలు పక్కదారి

ఈనాడు, రాజమహేంద్రవరం; న్యూస్‌టుడే, గోకవరం: అక్రమ వ్యక్తి సంపదను నాశనం చేస్తున్నా పట్టదు. క్వారీల్లో గ్రావెల్ తవ్వకాల పేరిట యథేచ్ఛగా బ్లాస్టింగ్ చేస్తున్నా పట్టదు. గోకవరం మండలంలో పలు ప్రాంతాల్లో పరిస్థితి ఇది. వీరలంకపల్లి సమీపంలో అష్టలక్ష్మి ఆలయం ఎదురుగా ఉన్న కొండపై, అచ్యుతాపురం లోని దనంపేటలో గత ప్రభుత్వ హయాంలో గ్రావెల్ క్వారీల నిర్వహణకు అనుమతులిచ్చారు. కొండపై చెట్లను నరికి తవ్వకాలు సాగిస్తున్నారు. అనుమతులను సాకుగా చూపించి పరిధి దాటినా ఎవరికీ పట్టడం లేదన్న విమర్శలున్నాయి. ఒకే బిల్లుతో అధిక సంఖ్యలో లోడు వాహనాలు తరలిస్తున్నారని.. దీంతో అనుమతులు తీసుకున్న క్యూబిక్ మీటర్లకు మించి ఎంత గ్రావెల్ తరలించినా దస్త్రాల్లో నమోదవడంలేదన్న ఆరోపణలున్నాయి.

అష్టలక్ష్మి గుడి ఎదుట కొండపై తవ్వకాలు

స్థానికులు అడ్డుకుంటున్నా..

అచ్యుతాపురం సర్వే నంబర్ 36/2బిలో ఉన్న దనంపేటలో 3.257 హెక్టార్లలో తవ్వకాలకు అనుమతులు పొందారు. ఇక్కడ సాగుతున్న తవ్వకాలతో కొండ మొత్తం ధ్వంసమవుతుందని పలుమార్లు ఆందోళనకు దిగారు. ఆ సమయంలో కొద్ది రోజులు నిలిపి ఆ తరువాత మళ్లీ కొనసాగించడం సాధారణమైపోయింది. భారీ వాహనాల రాకపోకల కారణంగా రోడ్లు, వంతెనలు దెబ్బతింటున్నాయని వాపోయారు.

ప్రమాదకరంగా పేలుళ్లు..

కొండపై నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్ చేసి గ్రావెల్ తరలిస్తున్నారు. పేలుళ్ల కారణంగా వ్యవసాయ మోటార్లు, పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

పరిశీలించి చర్యలు చేపడతాం..

గోకవరం మండల పరిధిలోని నాలుగు ప్రాంతాల్లో గ్రావెల్ తవ్వకాలకు లీజులున్నాయి. అనుమతులిచ్చిన ప్రాంతానికి మించి తవ్వితే చర్యలు తప్పవు. బ్లాస్టింగ్‌కు ఎటువంటి అనుమతులు లేవు. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -ఫణిభూషణ్‌రెడ్డి, జిల్లా గనుల శాఖ అధికారి

ఎరువులపై ఆందోళన వద్దు..!
ముఖాముఖి

అనపర్తి (బిక్కవోలు), న్యూస్‌టుడే: రబీకి యూరియా, ఎరువుల కొరత ఎక్కడ వస్తుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యపై ‘న్యూస్‌టుడే’ జిల్లా వ్యవసాయ అధికారి మాధవరావును సంప్రదించింది. ఆయన పలు విషయాలు వెల్లడించారు.

సరిపడా నిల్వలు..

దేశంలోని అన్ని ఎరువుల కర్మాగారాలు ఉత్పత్తి చేస్తున్నాయి. విదేశాల నుంచి దిగుబడి సంతృప్తికరంగా ఉంది. జిల్లాలో రబీకి అన్ని పంటలకు 58.95 వేల టన్నుల యూరియా పంపిణీకి ప్రణాళిక సిద్ధం చేశాం. ఇందులో 3.4 వేల టన్నులు ప్రారంభ నిల్వగా ఉన్నాయి. అక్టోబరు నుంచి డిసెంబరు వరకు జిల్లాకు కావాల్సిన యూరియా 26.91 వేల టన్నులు. ఇందులో 18.62 వేల టన్నులు రైతులకు అందుబాటులో ఉంచాం. నెలాఖరుకు 8.29 వేల టన్నులు అందుబాటులోకి వస్తాయి. అక్టోబరు నుంచి డిసెంబరు 15 వరకు జిల్లాలో 13.99 వేల టన్నుల యూరియా విక్రయాలు జరిగాయి.

సంప్రదాయ ఎరువులు వాడొచ్చు..

సాంకేతికంగా అభివృద్ధి చేసిన నానో యూరియా, డీఏపీ ఎరువులను అందుబాటులోకి తీసుకొచ్చాం. ఇవి సంప్రదాయ ఎరువులకు 100శాతం ప్రత్యామ్నాయం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీటిని ప్రోత్సహిస్తున్నాయి. ఎమ్మార్పీ ధరలకు అనుగుణంగానే కొనుగోలు చేసి, బిల్లు తీసుకోవాలి.

రబీకి ఎరువుల పంపిణీ..

రకం	అవసరం	నిల్వ	పంపిణీ
యూరియా	58,950	18,616	13,990
డీఏపీ	8,564	5,538	3,217
ఎంవోపీ	5,814	2,961	962
ఎన్‌పీకే	34,306	11,195	3,059
ఎస్ఎస్‌పీ	8,146	5,374	3,247

రండి.. క్రికెట్ ప్రపంచంలోకి..

మసీదు సెంటర్(కాకినాడ): అండర్-12, 14, 16, 19 విభాగాల్లో క్రికెట్ క్రీడాకారులకోసం ‘టాలెంట్ హంట్’ జరుగుతుందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి వెంకటేష్ సోమవారం తెలిపారు. ఈ నెల 19 నుంచి 24 వరకు ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ప్రావీణ్యం కలిగిన క్రీడాకారులను ఎంపిక చేసి వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్నవారు ఆయా తేదీల్లో కాకినాడలోని రంగరాయ వైద్యకళాశాల మైదానానికి ఉదయం 8 గంటలకు హాజరుకావాలన్నారు.

పీజీఆర్ఎస్‌కు 180 వినతులు

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సోమవారం జరిగిన జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)కు 180 అర్జీలు వచ్చాయి. అత్యధికంగా రెవెన్యూ శాఖకు చెందినవే 86 వరకు ఉన్నాయి. డీఆర్వో సీతారామమూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భాస్కర్‌రెడ్డి, భాగ్యవతి, ఇన్‌ఛార్జి డీడీవో వీణాదేవి, ఇతర అధికారులు అర్జీలు స్వీకరించారు.

నేటి నుంచి ఉర్దూ అకాడమీ వారోత్సవాలు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఏర్పాటు చేసి 50 ఏళ్ల పూర్తయిన సందర్భంగా జిల్లా మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో ఈ నెల 16 నుంచి ఉర్దూ అకాడమీ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు డీఆర్వో సీతారామమూర్తి తెలిపారు. దీనికి సంబంధించిన గోడపత్రికలను సోమవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ ఫ్యాకల్టీ నస్రీన్ ఫాతిమా, కార్యాలయ సిబ్బంది జైనులాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ‘అమృత్’
పుష్కరాలనాటికి పూర్తిచేసేలా కార్యాచరణ

ఈనాడు, రాజమహేంద్రవరం: గత అయిదేళ్లలో వైకాపా ప్రభుత్వం అనేక కీలక పథకాలను నిర్లక్ష్యం చేసింది. ప్రజలకు స్వచ్ఛ జలాలు అందించేందుకు అమృత 1.0 కింద కేంద్రం నిధులు కేటాయించగా తన వాటా సక్రమంగా చెల్లించలేదు. నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు చెల్లించిన గ్రాంట్లను సైతం పక్కదారి పట్టించింది. దీంతో ఉమ్మడి జిల్లాలో అనేక పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. ప్రస్తుతం అమృత్ 2.0లో నగరాలు, పట్టణాలు, నగర పంచాయతీల్లో దెబ్బతిన్న పైపులైన్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు, ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా నీరందించడం, ప్రధాన ఉద్యానాల సుందరీకరణకు అడుగులు పడుతున్నాయి. ఇందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

టెండర్లు పిలిచి..

ఉమ్మడి జిల్లాలో రాజమహేంద్రవరం, కాకినాడ నగరాలతోపాటు, 11 పురపాలక సంఘాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.778.28 కోట్లు మంజూరు చేశాయి. గోదావరి పుష్కరాలనాటికి ఈ పనులన్నింటినీ పూర్తి చేయాలన్న లక్ష్యంతో అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే ప్రజారోగ్యశాఖ విభాగం టెండర్లు పిలవగా, ఈ నెల 23తో గడువు ముగుస్తుంది.

నిధుల కేటాయింపు ఇలా..

- రాజమహేంద్రరంలో 24 గంటల నీటి సరఫరాను ప్రయోగాత్మకంగా కొన్ని ప్రాంతాల్లో చేపట్టేందుకు రూ.84.23 కోట్లు, మురుగునీటి శుద్ధికి రూ.85 కోట్లు, కంబాలచెరువు సుందరీకరణ, గోదావరి ప్రక్షాళన, ఏబీ నాగేశ్వరరావు పార్కు ఆధునికీకరణకు సుమారు రూ.100 కోట్లు కేటాయించారు.
- నిడదవోలులో తాగునీటి సరఫరా మెరుగు, వెనుకబడిన వర్గాల కాలనీలకు జలాలు, మాలకోడు చెరువు అభివృద్ధి, సుందరీకరణకు రూ.85.88 కోట్లు వెచ్చిస్తారు.

వయస్సు 66 అథ్లెటిక్స్‌లో మెరిశారు

రాజమహేంద్రవరానికి చెందిన రేవు రత్నాకర్ సింగ్ వయస్సు 66. రోజూ మైదానానికెళ్లి వ్యాయామాలు చేస్తారు. గోదావరి ఇసుకదిబ్బలపై నడుస్తుంటారు. ఇప్పటికీ కుర్రాడిలా అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని పతకాల పంట పండిస్తున్నారు. ఈ నెల 13, 14 తేదీల్లో గుంటూరులో జరిగిన 45వ రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని షాట్‌పుట్, డిస్కస్‌త్రోలో రజతం, హ్యామర్‌త్రోలో కాంస్య పతకాలు సాధించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఇప్పటివరకు సుమారు 40 రాష్ట్రస్థాయి 30 కుపైగా జాతీయ స్థాయి పోటీల్లోనూ పాల్గొని పతకాలు పొందారు.

హ్యామర్‌త్రో విసురుతున్న రేవు రత్నాకర్

ఆరోగ్య రహస్యం ఇదే..

‘మాంసం ముట్టను.. ఆరోగ్యంగా ఉండటానికే ఆటలు ఆడుతున్నాను. పోటీల్లో పతకాలు సాధించిన ప్రతిసారి కొత్త ఉత్సాహం వస్తుంది. దీంతో మరింత సాధన చేస్తా’ అని తన ఆరోగ్య రహస్యాన్ని వివరించారు రత్నాకర్ సింగ్. -న్యూస్‌టుడే, శ్యామలాసెంటర్

మహనీయులు.. స్ఫూర్తిప్రదాతలు

తిరుపతి జంట కవులుగా ప్రసిద్ధి చెందిన చెళ్లపిళ్ల వెంకటశాస్త్రి, దివాకర్ల తిరుపతి శాస్త్రి తెలుగు భాషకు కొత్త అందాలను తీసుకొచ్చారు. తమ రచనలతో తరతరాలకు తరగని సంపదనిచ్చారు. కడియం ప్రాంతానికి చెందిన దువ్వూరి సుబ్బమ్మ స్వాతంత్ర్య పోరాటంలో కదం తొక్కారు. అంతేనా జైలుకు సైతం వెళ్లి ఎంతోమందిలో దేశభక్తి రగిలించారు. ఆ మహనీయుల విగ్రహాలను ‘స్ఫూర్తిప్రదాతలు’ పేరుతో కడియం జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆవిష్కరించారు. - న్యూస్‌టుడే, కడియం

తిరుపతి కవులు, దువ్వూరు సుబ్బమ్మ విగ్రహాలు

మత్స్య కారులకు మంచిరోజులు..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సముద్రపు నాచు సాగుకు మత్స్యశాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే యు.కొత్తపల్లి, తొండంగి మండలాల్లో సాగుకు అనుకూలంగా రెండు ప్రాంతాలను ఎంపిక చేసి 50 మంది మత్స్యకార మహిళలకు శిక్షణ ఇచ్చారు. తాజాగా తమిళనాడులో మన మత్స్యకారులకు క్షేత్రస్థాయి అవగాహన కల్పించారు. అక్కడి నుంచి సముద్రపు నాచు వేర్లను తీసుకొచ్చి స్థానిక హేచరీలో భద్రపరిచారు. సాగుకు కావాల్సిన రాఫ్ట్‌ల తయారీకి కావాల్సిన ముడి సరకు కూడా వచ్చింది. త్వరలోనే సాగు ప్రారంభిస్తామని జిల్లా మత్స్యశాఖ అధికారి కృష్ణారావు తెలిపారు. - న్యూస్‌టుడే, కొత్తపల్లి

ఈ పందెం కోళ్లు ఎగరవంతే..!

ఈ పందెం కోళ్లు ఎగరవు.. ఇవి సిమెంట్‌తో చేయించిన బొమ్మలు మాత్రమే. తుని మండలం తేటగుంట గ్రామంలోని ఓ వ్యక్తి అభిమానాన్ని చాటుకుంటూ ఇంటి బాల్కనీలో ఇలా రెండు బొమ్మలు ఏర్పాటు చేసుకున్నారు. ఆ దారిన వెళ్లేవారంతా వీటిని ఆసక్తిగా తిలకిస్తున్నారు. - న్యూస్‌టుడే, తుని గ్రామీణం

అమరజీవి పొట్టి శ్రీరాములు

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: తెలుగుజాతికి ప్రత్యేక గుర్తింపునిచ్చిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఎస్పీ డి.నరసింహకిషోర్ అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని సోమవారం రాజమహేంద్రవరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అమరజీవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఎస్బీ డీఎస్పీ బి.రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

రైతేరాజు అన్నదాతకు అండగా నిలిచేందుకు విభిన్న కథనాల సమాహారం -6లో

కుర్‌కురే లేదు.. ఉడికించిన శనగలూ లేవు!
ఆకలితో చిన్నారులు

న్యూస్‌టుడే, నిడదవోలు, చాగల్లు

గత తెదేపా ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు మధ్యాహ్నం కుర్‌కురే లేదా ఉడికించిన శనగలు అల్పాహారంగా అందించేవారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం కొన్ని రోజుల తర్వాత వీటి సరఫరా నిలిపేసింది. దీంతో చిన్నారులు ఆకలితో అవస్థలు పడుతున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను ఉదయం 9 గంటలకు తెరిచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగిస్తారు. 3 నుంచి 6 ఏళ్లలోపు పిల్లలు ఈ కేంద్రాలకు వస్తుంటారు. ఉదయం కోడిగుడ్డు, 100 మిల్లీ లీటర్ల పాలు అందిస్తారు. మధ్యాహ్నం 11.30 గంటల నుంచి 12 గంటల లోపు భోజనం పెట్టి వారిని నిద్రపుచ్చుతారు. నిద్రలేచిన తర్వాత వారికి కుర్‌కురే లేదా ఉడికించిన శనగలు అల్పాహారంగా గతంలో అందించే వారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడంతో ఆకలితో అవస్థలుపడుతున్నారు. ఉడికించిన శనగల్లో ప్రోటీన్, ఫైబర్, ఐరన్, ఫోలేట్ పుష్కలంగా ఉంటాయి. వీటిని తినడం వల్ల చిన్నారులకు కడుపు నిండిన అనుభూతితోపాటు ఆకలిని అదుపు చేసి ఆరోగ్యంగా బరువు తగ్గడంలో సహాయ పడతాయి. ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడటంతోపాటు రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని సాయంత్ర సమయంలో చిన్నారులకు అల్పాహారం అందించే ఏర్పాటు చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

జిల్లాలో ఇలా

- ఐసీడీఎస్ ప్రాజెక్టులు 7
- సెక్టార్లు 59
- అంగన్‌వాడీ కేంద్రాలు 1556
- చిన్నారులు 68,734

మనవరాలి మురిపెం చూడకుండానే.. అనంతలోకాలకు..!
ద్విచక్ర వాహనాన్ని ఆటో ఢీకొన్న ప్రమాదంలో దంపతుల దుర్మరణం

కొయ్యలగూడెం, కోరుకొండ, న్యూస్‌టుడే: ఈ దుస్తుల్లో మన బంగారం మెరిసిపోతుంది కదా.. ఇలాంటి బొమ్మలంటే దానికి భలే ఇష్టం.. అదిగదిగో ఆ రంగు గాజులు దానికి ఎంత బాగుంటాయో.. మనుమరాలి అన్నప్రాశన కోసం ఆ అమ్మమ్మ, తాతయ్యల హడావుడి అంతాఇంతా కాదు.. ఉదయాన్నే లేచి రాజమహేంద్రవరానికి వచ్చి తమ ముద్దుల మనవరాలి కోసం రకరకాల వస్తువులు కొన్నారు. ఎప్పుడెప్పుడు వెళ్తామా.. తమ మనవరాలితో కబుర్లు చెబుతామా.. అని పరితపించిపోయారు. అన్నీ సర్దుకుని ఎంతో ఆనందంగా కుమార్తె ఇంటికి బయలుదేరారు. ఇంకో 15 నిమిషాల్లో గమ్యం చేరతారనగా జరిగిన ప్రమాదంలో వారిద్దరూ మృతిచెందారు. ఈ విషాద ఘటన ఏలూరు జిల్లా కొయ్యలగూడెం శివారు పులివాగు శివాలయం వద్ద సోమవారం చోటుచేసుకుంది.

కొన్న వస్తువులు ఇవ్వకుండానే..

ఎస్సై వి.చంద్రశేఖర్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కోరుకొండ మండలం గాడాలకు చెందిన ప్రత్తి జయరాజు(50), సత్య(42) దంపతులకు ఇద్దరు కుమార్తెలు. జయరాజు స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నారు. పెద్ద కుమార్తె బ్యూలాను జంగారెడ్డిగూడెంలో ఉంటున్న మేనల్లుడికి ఇచ్చి వివాహం చేశారు. సోమవారం సాయంత్రం వీరి కుమార్తె అన్నప్రాసన. ఈ కార్యక్రమం కోసమే జయరాజు దంపతులు మధ్యాహ్నం 2 గంటలకు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. సాయంత్రం కొయ్యలగూడెం దాటిన తర్వాత శివాలయం సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రక్కు ఆటో అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. భార్యాభర్తలిద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. తల్లిదండ్రుల మృతదేహాల వద్ద కుమార్తె బ్యూలా విలపించిన తీరు చూపరులకు కంటతడి పెట్టించింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. మనవరాలి కోసం దుస్తులు, అలంకరణ సామగ్రి లాంటివి చాలా కొన్నారు. అవన్నీ ఇవ్వకుండానే దూరమయ్యారు. ఈ ఘటనతో గాడాలలో విషాదఛాయలు అలముకున్నాయి.

నిధులు రావాలి..ముంపు వీడాలి..

ఈనాడు, రాజమహేంద్రవరం, అనపర్తి న్యూస్‌టుడే : సాగు,తాగునీటి అవసరాలకు వనరులున్నా దశాబ్దాలుగా నిర్వహణ లేక.. ఆక్రమణలు తొలగించకపోవడంతో ఏటా రెండు పంట కాలాల్లోనూ రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. ముంపులో ఒకసారి. . నీరందక మరో దఫా శివారు ఆయకట్టుకు ఆగచాట్లు తప్పడం లేదు. ప్రధానంగా అవుట్‌ఫాల్ స్లూయిస్‌ల నిర్వహణ లేపోవడం వల్ల మొరాయిస్తున్నాయి.

బిక్కవోలు డ్రెయిన్

రూ.315.82 కోట్లతో ప్రతిపాదనలు..

- ఉమ్మడి జిల్లాలో గోదావరి డెల్టా, ఏలేరు పరిధిలో డ్రెయన్ల ఆధునికీకరణ, సిల్ట్ తొలగింపు, అత్యవసర నిర్మాణాలకు రూ.315.82 కోట్లతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించారు. ఆక్రమణలు, ఇతర సమస్యలు గుర్తించేందుకు డ్రోన్ సర్వే చేస్తున్నారు.
- రామచంద్రపురం నియోజకవర్గం పరిధిలో టేకి మేజర్ డ్రెయిన్‌పై వంతెనకు రూ.4.80 కోట్లు, కోతకు గురైన ఉర్దుమిల్లి మైనర్ డ్రెయిన్‌కు రక్షణ గోడల నిర్మాణానికి రూ.4.95 కోట్లు, టేకి, ఆండ్రంగి మేజర్ డ్రెయిన్ల ఆధునికీకరణకు రూ.6.5 కోట్లు అవసరమని తేల్చారు.
- అనపర్తిలో తుల్యబాగ మేజర్ డ్రెయిన్‌లో పూడిక తీతకు రూ.11 కోట్లు, బిక్కవోలు మేజర్ డ్రెయిన్‌పై పెద్దాపురం పరిధిలో డీఎల్‌బీ నిర్మాణానికి రూ.6.10 కోట్లు, ఆధునికీకరణకు రూ.20 కోట్లు ప్రతిపాదించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669



(c) eenadu

అయినవిల్లి సిద్ధివినాయకుడి సేవల్లో ఇబ్బందులా..

ఈనాడుతో 'ఫోన్ ఇన్' కార్యక్రమం

సమయం ఉదయం 10.00 నుంచి 11.00 గంటల వరకు | ఈ నెల 17 (బుధవారం)

అయినవిల్లి సిద్ధివినాయకస్వామి ఆలయంలో రోజువారీ పూజా కార్యక్రమాలు, వసతులు, ఆన్‌లైన్ సేవలు, భక్తుల ఇక్కట్లు, ఆవరణలో ట్రాఫిక్ రద్దీ.. తదితర సమస్యలపై ఆలయ సహాయ కమిషనర్ ముదునూరి సత్యనారాయణరాజు దృష్టికి నేరుగా తీసుకెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' కల్పిస్తోంది. పండగలు, ఉత్సవాలు, ఇతర సందర్భాల్లో ఎదురవుతున్న ఇబ్బందులను తెలియజేసి పరిష్కారం పొందొచ్చు. తగిన సూచనలు, సలహాలు ఇవ్వొచ్చు. **- న్యూస్‌టుడే, అయినవిల్లి**

అమరజీవి కీర్తి అజరామరం

బొమ్మూరు: తెలుగు జాతికి పొట్టి శ్రీరాములు చేసిన కృషి ఎనలేనిదని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వీసీ డి.మునిరత్నం నాయుడు పేర్కొన్నారు. బొమ్మూరులోని తెలుగు విశ్వవిద్యాలయంలో సోమవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి వీసీ, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, పీఠం పూర్వ అధ్యక్షుడు మేడిశెట్టి తిరుమల కుమార్ నివాళి అర్పించారు. వారు మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడేందుకు శ్రీరాములు కారకులయ్యారని పేర్కొన్నారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. డా.చిలుకోట కూర్మయ్య, ప్రొఫెసర్ డా.కె.వి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న వీసీ మునిరత్నం, తదితరులు

బ్యాటు.. బంతి.. బైక్‌లు

- ఈ నెల 20న టోర్నీ ప్రారంభం
- ఈఎస్‌ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

ఈనాడు క్రికెట్‌కు రంగం సిద్ధం

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల ఆటగాళ్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్) క్రికెట్ టోర్నీ రానే వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కళాశాలల జట్లు బరిలో దిగే ఈఎస్‌ఎల్ క్రికెట్ కప్ 15వ సీజన్‌కు ఈ నెల 20న తెరలేవనుంది. బీసీసీఐ సీనియర్ సెలెక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో ఈఎస్‌ఎల్ కప్‌ను ఆవిష్కరించనున్నారు. టోర్నీలో బ్యాటు, బంతితో అసాధారణ ప్రతిభ కనబరిచే క్రికెటర్లకు బైక్‌లు బహుమతులుగా దక్కనున్నాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'లుగా నిలిచే ఆటగాళ్లకు చెరో బైక్ లభించనుంది. ఈఎస్‌ఎల్ సీజన్-15ను ప్రకటించగానే అద్భుత స్పందన లభించింది. తెలుగు రాష్ట్రాల కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఈనాడు క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాయి. గత నెల 14న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచాయి. సోమవారం దరఖాస్తులకు తుది గడువు కాగా.. సుమారు 1000 జట్లు ఎంట్రీలు నమోదు చేసుకున్నాయి. మొదట తెలుగు రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం ప్రాంతీయ స్థాయి టోర్నీ జరుగుతుంది. ప్రాంతీయ విజేతలు అంతర్ రాష్ట్ర స్థాయి లీగ్‌లో తలపడతాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు గ్రాండ్ ఫైనల్స్‌లో పోటీపడతాయి. విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు.. ప్రతిభావంతులకు బైక్‌లతో పాటు ఆకర్షణీయమైన బహుమతులు లభించనున్నాయి.

EENADU SPORTS LEAGUE 2025
Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
Digital Partner: ETV BHARAT, ఈనాడు.నెట్
FM Partner: ఈ FM Mee FM
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు
Organised by ఈనాడు ఈతరం క్లబ్

తెలుగు భాషకు పద్యమే ప్రాణం

- రాజమహేంద్రవరంలో త్వరలో నేషనల్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్
- మంత్రి కందుల దుర్గేశ్

సదస్సులో మాట్లాడుతున్న మంత్రి దుర్గేశ్, వేదికపై ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, మండలి బుద్ధప్రసాద్

కడియం, న్యూస్‌టుడే: తెలుగు భాషకు ప్రాణం పోసింది పద్యమే అని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేశ్ కొనియాడారు. కడియం జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం తిరుపతి జంట కవులు చెళ్ల పిళ్ల వేంకటశాస్త్రి, దివాకర్ల తిరుపతి శాస్త్రి, స్వాతంత్ర్య సమరయోధురాలు దువ్వూరి సుబ్బమ్మల విగ్రహాలను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథులుగా మంత్రి దుర్గేశ్, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, మండలి బుద్ధప్రసాద్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు పాల్గొన్నారు. వెలుగుబంటి రామచంద్రరరావు ఛారిటబుల్ ట్రస్ట్, శ్రీషిర్డీ సాయి విద్యాసంస్థల ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. మంత్రి దుర్గేశ్ మాట్లాడుతూ మాతృభాషలో ప్రాథమిక విద్యాబోధనపై ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. కేంద్రప్రభుత్వం కృషితో త్వరలో కళల రాజధాని రాజమహేంద్రవరంలో నేషనల్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్‌ను నెలకొల్పనున్నట్లు చెప్పారు. గోదావరి గట్టుపై ఈ మహనీయుల విగ్రహాల స్థాపనకు కృషి చేస్తామన్నారు. తెలుగుభాష ఔన్నత్యాన్ని భావితరాలకు అందించాలని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు సూచించారు. ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగు వైభవాన్ని నలుదిశలా చాటారన్నారు. కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర్య సమరయోధురాలు దువ్వూరి సుబ్బమ్మ మనుమరాలు దువ్వూరి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ తెలుగుజాతి పరిరక్షణకు కృషి చేయాలని, ఆ దిశగా చిన్నారుల్లో నాటకస్ఫూర్తిని రగిలించాలన్నారు. పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయం ఉపకులపతి మునిరత్నం నాయుడు, ఛారిటీ ఛైర్మన్ వెలుగుబంటి సత్యప్రసాద్, చిలుకూరి శ్రీనివాసరావు, తోరాటి వసంతరావు, చిలుకూరి ప్రభాకర్, వెలుగుబంటి నాని తదితరులు పాల్గొన్నారు.

గాంధీ శిల్ప్ బజార్ ప్రారంభం

శిల్ప్ బజార్ ప్రారంభిస్తున్న హరిప్రసాద్

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ హ్యాండీ క్రాఫ్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గాంధీ శిల్ప్ బజార్ ప్రదర్శన, అమ్మకాలు కార్యక్రమాన్ని రాజమహేంద్రవరం జాంపేట ఉమా రామలింగేశ్వర స్వామి కల్యాణ మండపంలో డిసెంబరు 15 నుంచి 21 వరకు నిర్వహిస్తున్నామని సంస్థ గౌరవ ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. సోమవారం సాయంత్రం బజార్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం నలుమూలల నుంచి 40మంది హస్తకళాకారులు గాంధీ శిల్ప్ బజార్‌లో తాము తయారు చేసిన సంప్రదాయ హస్తకళా వస్తువులను విక్రయించేందుకు అవకాశం కల్పించామన్నారు. రోజూ ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 9గంటల వరకు ఈ బజార్ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

నూతన మెట్ల మార్గంలో రూ.40 లక్షలతో పనులు

చైర్మన్, ఈవోల సమావేశంలో పలు నిర్ణయాలు

అన్నవరంలో నిర్మిస్తున్న మెట్ల మార్గం

అన్నవరం: అన్నవరం సత్యదేవుని దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళిక చేశారు. ఆలయ ఛైర్మన్ ఐ.వి.రోహిత్, ఈవో వి.త్రినాథరావులు వివిధ విభాగాల అధికారులతో సోమవారం సమావేశమై పలు నిర్ణయాలు తీసుకున్నారు. కొండ దిగువన టోల్‌గేటు వద్ద ఘాట్‌రోడ్డు నుంచి కొండపైకి నూతనంగా నిర్మిస్తున్న మెట్లమార్గంలో రూ.40 లక్షల అంచనాలతో పనులు చేపట్టనున్నారు. ఈ మార్గంలో వెళ్లే భక్తులు కూర్చునే విధంగా ప్లాట్‌ఫాం, రక్షణగోడ, మార్గం ప్రారంభంలో ఆర్చిని నిర్మిస్తారు. రైల్వే స్టేషన్ నుంచి కొండపైకి భక్తులను తెచ్చేందుకు అదనంగా 41 సీట్ల సామర్థ్యం ఉన్న రెండు బస్సులు కొనుగోలు చేయనున్నారు. జనవరి 14న బోగి ఉత్సవాలు, 16న ప్రభోత్సవం ఘనంగా నిర్వహించేందుకు, జనవరి 29న భీష్మఏకాదశి సందర్భంగా స్వామి దర్శనానికి వచ్చే భక్తుల ఏర్పాట్లపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. 20 తాత్కాలిక మరుగుదొడ్లు, వేసవిలో భక్తులకు ఇబ్బందులు లేకుండా పలు ప్రదేశాల్లో చలువ పందిళ్లు ఏర్పాటు చేయనున్నారు.

IN THE HONOURABLE COURT OF THE II ADDL JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT KUKATPALLY
OS.NO: 208/2024

BETWEEN:
Bhaskar Agrochemicals Limited ....Plaintiff
AND:
M/s. Sri Venkata Lakshmi Durga Agencies and another ....Defendants
To
Def No:1: M/s. Sri Venkata Lakshmi Durga Agencies, Rep by its' Proprietor Pullarao Kaki, #2-150, Near Ramalayam, K. Gangavaram Mandal, Dangeru, East Godavari, Andhra Pradesh – 533263.
Def No:2: Mr. Pullarao Kaki, S/o. Veerraju, Proprietor of M/s. Sri Venkata Lakshmi Durga Agencies, #5-76, Dangeru, Sivaru Vaasala Revu, Pamarru, Andhra Pradesh 533263. Cell: 9154463999.
Please take notice that the plaintiff has instituted a suit against you for recovery of amount. You are hereby summoned to appear in the court in person or by a pleader duly instructed on the 30th day of December, 2025 at 10-30 o'clock in the forenoon and answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defence. Otherwise the suit will heard and determined in your absence.
Adjournment date: 30-12-2025.
(By order of the Court)
Place : Kukatpally
Date: 15-12-2025
M/s. SVS Chowdary (TS/639-A/1989), Advocates, having Chambers at #501, Bhavani Shakti Homes, Plot No.116A-118, Avenue-2, Rajiv Nagar, Hyderabad-500 045: Email: svs@svscy.net: Cell: 98 660 10103

డిమాండ్ల సాధనకు ఐక్య పోరాటం

కలెక్టరేట్ వద్ద ఆత్మగౌరవ దీక్ష చేస్తున్న సీఆర్ఎంటీలు

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): జిల్లా సమగ్ర శిక్షలో క్లస్టర్ రిజర్వు మొబైల్ టీచర్స్ (సీఆర్ఎంటీ)లుగా పని చేస్తున్న ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఏపీ సీఆర్ఎం టీచర్స్ యునైటెడ్ ఫోరం జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం కలెక్టరేట్ వద్ద ఆత్మగౌరవ దీక్ష చేపట్టారు. సమగ్ర శిక్షలో పని చేస్తున్న ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని కోరారు. సీఆర్ఎంటీ యునైటెడ్ ఫోరం జిల్లా అధ్యక్షుడు రఘునాథ్, కార్యదర్శి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగుల డిమాండ్ల సాధనకు ఐక్యంగా పోరాడుతున్నామన్నారు. అనంతరం డీఆర్వో సీతారామమూర్తికి వినతి పత్రం అందజేశారు. సహాయ కార్యదర్శి పూసలరావు, ఉపాధ్యక్షుడు ప్రసాద్, గౌరవ అధ్యక్షులు జయంతిశాస్త్రి, వెంకటరత్నం, కోశాధికారి ఇందిర, సహాయ కోశాధికారి ప్రియదర్శిని, మహిళా అధ్యక్షురాలు సురేంద్రకుమారి, సభ్యులు వెంకట్, చినబాబు, శ్రీనివాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	17,500
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	28,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	27,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలో రూ.ల్లో

ఫారంగేట్	120.00
రిటైల్ లైవ్	147.00
డ్రెస్డ్	213.00
స్కిన్‌లెస్	243.00

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

నాగేశ్వరరావు (పాత చిత్రం)

రాజానగరం: పామాయిల్ గెలలు కోస్తున్న సమయంలో కర్రకు ఉన్న ఇనుప పరికరానికి విద్యుత్తు తీగ తగలడంతో ఒకరు మృతిచెందిన ఘటన సోమవారం సాయంత్రం జరిగింది. స్థానికుల వివరాల మేరకు కానవరానికి చెందిన బొర్రా నాగేశ్వరరావు(49) గ్రామంలో గెలలు కోస్తున్నారు. ఆ సమయంలో చెట్లపై నుంచి వెళ్తున్న విద్యుత్తు తీగలు తగిలి అక్కడికక్కడే మృతిచెందారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రాజానగరం పోలీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FINANCIAL SERVICES
ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి, ✆ 73862 01191.

REAL ESTATE
LAND FOR SALE
JAGGAMPETA
రాజమండ్రికి 30-కి.మీ. దూరంలో మురారి-గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100 అ॥ రోడ్ ఫేసింగ్‌తో 60 సెంట్లు భూమి అమ్మకం. (నోబ్రోకర్స్). ✆ 9032988265.

JOBS
Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, T/Callers: 12K- 18K. Vijayawada. ✆ 8121618919, 8978043042.

రాజమండ్రి దేవిచౌక్‌లో గల శ్రీవేంకటేశ్వర ఫైనాన్స్ నందు పనిచేయుటకు ★ డేటాఎంట్రీ ఆపరేటర్స్ M/F కావలెను. Q: డిగ్రీ ఆపైన. Cont.: 99898 76799.

రాజమండ్రి ఆఫీస్‌లో చేయుటకు Excelలో అనుభవం, కంప్యూటర్ ఆపరేటర్స్, ఎకౌంటెంట్స్, ఫీల్డ్ సూపర్‌వైజర్స్ కావలెను. జీతం అనుభవాన్నిబట్టి. ✆ 9014366484

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పని చేయుటకు 18-35 వయసు. యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 97046 37370, 99499 04532.

కాకినాడ, ఎలక్ట్రిక్ టూవీలర్ (Ather) షోరూమ్‌కు Sales Manager, Sales Executives, Technicians, Water Wash Boys కావలెను. ✆ 8008884256.

RJY, A.V.A.Roadలో బెంగళూరు బేకరీనందు అనుభవం గల బేకరీ మాస్టర్, సేల్స్‌మెన్స్, మేనేజర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 98498 30000

SECURITY GUARDS
Required urgently Security Guard, Age: 30-50 Yrs, Good Salary with Weekly Off. Rajahmundry/ Kakinada, ✆ 91000 58959, 96185 08494.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-75 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్: జోవల్ ఆఫీస్, డి.నెం. 6-12-5/1, 2వ ఫ్లోర్, ఓరుగంటివారి వీధి, ఇన్నీస్‌పేట, కోటిపల్లి [illegible]

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం నోటీసు.

[illegible]

RAJA2TF2109300005 [illegible]

తేది: 12.12.2025
ప్రదేశం: రాజమండ్రి
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రైతేరాజు

సహ్యాద్రి సిందూర.. దిగుబడి భళిరా!

- హెక్టారుకు 55 క్వింటాళ్ల ఉత్పత్తి
- మధుమేహులకు ఎక్కువ ప్రయోజనం

శివమొగ్గ, న్యూస్‌టుడే: రైతన్నలకు ఓ కొత్త వరివంగడం లాభాల రుచిచూపించబోతోంది.

పాలు పోసుకున్న వడ్ల గింజలు

సహ్యాద్రి సిందూర బియ్యం

కర్ణాటకలోని శివమొగ్గలో విస్తరించిన శివప్ప నాయక వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'సహ్యాద్రి సిందూర' రకం వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. సన్నగా, తేలికపాటి ఎరుపు వర్ణంలో ఉండే ఈ బియ్యంతో వండే అన్నం మధుమేహ సమస్యలు ఎదుర్కొనే వారికి ప్రయోజనకారి. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. ప్రయోగాత్మకంగా సహ్యాద్రి సిందూరను ఎక్కువ మంది రైతులకు చేర్చే లక్ష్యంతో ఎక్కువ వంగడాలను సిద్ధం చేస్తున్నామని కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి తెలిపారు. సహ్యాద్రి సిందూర ఎర్రగా ఉన్నప్పటికీ సోనా మసూరి తరహాలో సన్నగా ఉంటుంది. ఐదేళ్లలో విడుదల చేసిన జ్యోతి, బిళియ రకం వంగడాల జన్యువులు ఉపయోగించి, పలు ప్రయోగాల అనంతరం దీన్ని రూపొందించామని విశ్వవిద్యాలయంలో వరి పరిశోధన విభాగం డైరెక్టర్ డాక్టర్ దుశ్యంత్ కుమార్ తెలిపారు. ప్రతికూల పరిస్థితులు లేకపోతే 120 రోజుల్లోనే 55 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని వివరించారు. ప్రొటీన్, ఐరన్, జింక్, విటమిన్లు, యాంటీ ఆక్సైడ్లు ఎక్కువగా ఉంటాయి.

✦ సాధారణ వరి సాగుకు అనువైన అన్ని నేలల్లోనూ సహ్యాద్రి రకం వరి పండించవచ్చని నిపుణులు చెబుతున్నారు. నాలుగు నెలల్లోనే కోతకు వచ్చే ఈ పంట.. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చు. శివమొగ్గలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతానికి విత్తన వరి అందుబాటులో ఉండగా.. భవిష్యత్తులో వాణిజ్య అవసరాలకూ సాగును ప్రోత్సహించనున్నారు.

పశు పోషణలో లాభాల బాట

న్యూస్‌టుడే, మలికిపురం

డెయిరీలో రైతు బాలాజీ

స్ఫూర్తి

పశుపోషణలో తగిన మెలకువలతో ముందుకు సాగుతున్నారు మలికిపురం మండలం గుడిమెళ్లంక టి.సావరం గ్రామానికి చెందిన కడలి బాలాజీ. మొదట్లో ఒక గేదెను కొని ప్రారంభించిన పశుపోషణ 8 పశువుల వరకు పెరిగింది. ఇంటి పక్కనే షెడ్ నిర్మించి అందులోనే డెయిరీ నిర్వహిస్తున్నారు. మలికిపురం మండల పశువైద్యాధికారి డి.శివకుమార్ సూచనలు, సలహాలతో విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

గ్రాసం కోసం రెండెకరాలు..

పశుగ్రాసం కోసం చింతలపల్లిలో సంవత్సరానికి రూ.1.20 లక్షల లీజుకు రెండెకరాల పొలం తీసుకున్నారు. ప్రస్తుతం నాణ్యమైన సూపర్ నేపియర్ రకం పెంచుతున్నారు. దీంతోపాటు గంట్లు, జొన్నలు, గోధుమ పొట్టు, కనికలు వంటి సమీకృత దాణా అందిస్తూ మంచి పాల దిగుబడులు సాధిస్తున్నారు. ప్రస్తుతం డెయిరీలో ఐదు గేదెలుండగా వాటి నుంచి రోజూ 60-70 లీటర్ల పాల ఉత్పత్తి లభిస్తోంది. పాల కేంద్రంలో లీటరుకు రూ.60 మాత్రమే వస్తుంది. సొంతంగా ఖాతాదారులకు ఇవ్వడంతో రూ.80 పైబడి ధర వస్తోంది. పశువులకు గడ్డి, దాణా, లీజు, ఇతర నిర్వహణ ఖర్చులు పోను నెలకు రూ.40-45 వేల వరకు ఆదాయం లభిస్తున్నట్లు రైతు బాలాజీ వివరించారు.

సహజ ఎరువుతో భూసారం పెంచుదాం

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: గోదావరి నది పరీవాహక ప్రాంతంలో ఉద్యాన సాగుతో పాటు వరి ఎక్కువగా ఉంది. ఈ రెండు రకాలకు పచ్చిరొట్ట ఎరువు ఎంతగానో ఉపకరిస్తుందని కొవ్వూరు ఉద్యానాధికారి డి.సుధీర్ సూచించారు. ముఖ్యంగా జనుము, జీలుగు, పిల్లిపెసర తదితర రకాలను వాడుతున్నారు. ఎకరాకు 4 కిలోల విత్తనాలను వెదజల్లితే పైరు ఏపుగా పెరుగుతుంది. పూత దశకు వచ్చాక నేలలో కలియదున్నాలి. తద్వారా భూసారం వృద్ధి చెందుతుంది. ఎరువుల వినియోగం తగ్గుతుంది. ఆరోగ్యకర ఆహార ఉత్పత్తులు పొందడానికి అవకాశం ఏర్పడుతుంది. పచ్చిరొట్టతో పంటల వేళ్లు నీటిని నిల్వ ఉంచుకునే శక్తిని పొందుతాయి. పైరు దృఢంగా పెరుగుతుంది. వరిలో మూడో పంటగా సాగు చేయడానికి అవకాశం ఉంటుంది. కొబ్బరి, కోకో, కంద, అరటి తదితరాల్లో ఏ కాలంలో అయినా వేసుకోవచ్చు. ఈ రొట్ట భూమిలో కలిపి దున్నడం వల్ల ఎకరాకు 5 బస్తాల రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుంది.

మోర్తలో పచ్చిరొట్ట సాగు

కోకోలో తెగుళ్లు నివారిద్దాం

న్యూస్‌టుడే, అంబాజీపేట

కోకో చెట్లకు వ్యాపించే తెగుళ్లతో రైతులు అప్రమత్తంగా ఉండాలని అంబాజీపేట ఉద్యాన పరిశోధన కేంద్రం తెగుళ్ల విభాగం శాస్త్రవేత్త బి.నీరజ సూచించారు. కర్షకులు అడిగిన పలు ప్రశ్నలకు ఆమె ఇలా సమాధానాలు ఇచ్చారు.

గజ్జితెగులు సోకిన చెట్టు

ప్రశ్న సమాధానం

? కోకోను గజ్జి తెగులు ఆశించి నష్టం చేకూరుస్తోంది. ఏమి చేయాలి.
- కె.వెంకటసత్యనారాయణ, వాడపాలెం గ్రామం

✔ ఈ తెగులు ప్రధానంగా కాండం, కొమ్మలపై కనిపిస్తుంది. తక్షణ నివారణ చర్యలు చేపట్టకపోతే చివరకు చెట్టు ఎండిపోతుంది. ముందుగా తోటలో మురుగునీరు పోయే సౌకర్యం కల్పించాలి. తెగులు సోకిన కాయలను కాల్చివేయాలి. తెగులు వ్యాపించిన కణజాలం, బెరడు తీసేసి ఒక శాతం బోర్డో పేస్టు పూయాలి. లేకుంటే మిత్ర శిలీంద్రమైన ట్రైకోడెర్మా విరిడే పొడిని పేస్టులా పూయాలి. తెగులు ఉద్ధృతి అధికంగా ఉంటే కాపర్‌ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి ప్రతి చెట్టుకు వేసుకోవాలి.

? కొమ్మ కత్తిరింపు విధానం తెలపండి.
- ఎ.శ్రీనివాసరావు, కె.పెదపూడి

✔ శాస్త్రవేత్తలు, అధికారుల సూచన మేరకు కొమ్మ కత్తిరింపులు చేయాలి. కత్తిరింపులు చేసిన తోటల్లో రైతులు కాపర్‌ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి కొమ్మలు పూర్తిగా తడిచేలా పిచికారీ చేయాలి.

(c) eenadu

రాజమహేంద్రవరం

21న పల్స్ పోలియో

కలెక్టరేట్: జిల్లాలో ఈ నెల 21న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు రెవెన్యూ అధికారి సీతారామమూర్తి, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. దీనికి సంబంధించిన ప్రచార గోడ పత్రాలను సోమవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 0-5 ఏళ్లలోపు చిన్నారులు 1,89,550 మందికి పోలియో చుక్కలు వేయాలనేది లక్ష్యంగా నిర్దేశించామన్నారు. దీని కోసం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 1,084 పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నరసన్న ఆలయంలో ధనుర్మాసోత్సవాలు

కోరుకొండ,న్యూస్‌టుడే: ప్రసిద్ధి గాంచిన కోరుకొండ లక్ష్మీనరసింహ స్వామివారి దివ్యక్షేత్రంలో మంగళవారం నుంచి ధనుర్మాసోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. వచ్చే ఏడాది 14వ తేదీ వరకు 30 రోజుల పాటు ఉదయం స్వామివారి సన్నిధిలో పాశురాలు, తిరుప్పావై ప్రవచనాలతో వైష్ణవ స్వాములు ఆధ్యాత్మికతను పంచనున్నారు. ఈ నెల రోజులూ స్వామివారికి విశేష పూజలు నిర్వహించనున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ఉ. 10 - మ. 1 83282 39927, 80089 02897

స్పందనకు వందనం

స్థానిక స్టేడియం రోడ్డులో సూర్యరథ్ పార్కు వద్ద నడక మార్గంపై శ్లాబు కుంగి ప్రమాదకరంగా మారింది. ఈ నెల 1న 'ఈనాడు'లో 'ప్రమాదకరం' శీర్షికన ప్రచురించిన చిత్ర కథనానికి సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయించారు. -న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించండి..బహుమతి అందుకోండి

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ వ్యర్థ కాలుష్యాన్ని నియంత్రించి, నగర సుందరీకరణకు సహకరించాలని నగరపాలక సంస్థ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సయ్యద్ బాను కోరారు. స్థానిక జాంపేట ఎస్‌కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ఈ నెల 19 వరకు తమకు అందుబాటులో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించి తమకు అందజేయాలన్నారు. దీనికి గాను ప్రోత్సాహకాలను మున్సిపల్ కార్పొరేషన్ అందజేయనుందన్నారు. 34వ వార్డు సెక్రటరీ గంగాధర్, ఉపాధ్యాయులు కేవీ రమణారెడ్డి, రాధామణి, కృష్ణమోహన్, రాజా, మాధవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న సయ్యద్ బాను

రూపు మార్చి.. కష్టాలు తెచ్చి..!

గత వైకాపా నిర్వాకంతో తప్పని వెతలు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో సామాజిక భవనాలను గత ప్రభుత్వం సచివాలయాలుగా మార్చేసింది. నగర ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆయా డివిజన్‌లలో తెదేపా హయాంలో నగరపాలక సంస్థ సామాజిక భవనాలు నిర్మించింది. పేద బడుగు బలహీన వర్గాలు ఎక్కువగా ఉన్న చోట వీటిని ఏర్పాటు చేసింది. పేద, మధ్య తరగతి ప్రజల ఇళ్లల్లో జరిగే శుభకార్యాలు, ఇతర అవసరాలకు ఎక్కువగా నామమాత్రపు ధరకే అద్దెకు ఇచ్చేవారు. ఈ విధానం వల్ల వారికి తక్కువ బడ్జెట్‌లో ఇవి అందుబాటులో ఉండేవి. గత వైకాపా ప్రభుత్వం వాటిని సచివాలయాలుగా మార్చేడంతో ఆయా వర్గాలకు ఇబ్బంది ఏర్పడింది.

సచివాలయంగా మారిన జాంపేటలో దేవాంగుల సామాజిక భవనం

నిర్మాణ భారం మోయలేక

సచివాలయం నిర్మాణాలకు అయ్యే ఖర్చు నగరపాలక సంస్థ భరించాల్సి రావడంతో యంత్రాంగం చేసేదేమీ లేక సామాజిక భవనాలపై దృష్టి పెట్టారు. ప్రస్తుతం నగరపాలక సంస్థ పరిధిలో 96 సచివాలయాలు ఉన్నాయి. వీటిలో 56 సచివాలయాలు ఆయా డివిజన్‌లలో వివిధ వర్గాలకు చెందిన కమ్యూనిటీ హాళ్లలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఎనిమిది సచివాలయాలు ప్రైవేటు భవనాల్లో ఉన్నాయి. నారాయణపురంలో స్త్రీ శక్తి భవనంలో మరో రెండు సచివాలయాలు, పేపరుమిల్లు ఎదురుగా ఆర్‌అండ్‌బీకి చెందిన భవనంలో నాలుగు సచివాయాలు నిర్వహిస్తున్నారు. కాగా సచివాలయాల్లో ఫర్నీచర్‌కు మాత్రం ప్రభుత్వం రూ.లక్ష చొప్పున కేటాయించింది. అయితే ఇవన్నీ కేవలం తాత్కాలికంగా ఏర్పాటు చేసినట్లు అధికారులు చెబుతున్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పేదలను దృష్టిలో పెట్టుకొని నిర్మించిన నిర్మాణాలు ఇప్పుడు సచివాలయాలుగా మారడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

ప్రత్యామ్నాయంపై దృష్టి సారిస్తాం

గత ప్రభుత్వం సామాజిక భవనాలను సచివాలయాలుగా మార్చడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఆయా డివిజన్లలో పేదలు వారి గృహాల్లో శుభకార్యాలకు వాటిని వినియోగించుకునేవారు. ప్రసుత్తం అవకాశం లేకపోవడంతో బయట కల్యాణ మండపాలకు రూ.లక్షలు వెచ్చించలేని పరిస్థితి. దీనికి ప్రత్యామ్నాయంపై దృష్టి సారిస్తున్నాం. త్వరలో సమస్యకు పరిష్కారం చూపే విధంగా చర్యలు చేపడతాం. - ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్యే

టెట్‌కు 332 మంది హాజరు

శ్యామలాసెంటర్: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) సోమవారం ప్రశాంతంగా జరిగింది. ఉదయం జరిగిన పరీక్షకు 349కి గాను 332 మంది హాజరయ్యారని డీఈవో కె.వాసుదేవరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తెలుగు వైభవం.. పలకరిస్తే పద్యం

కడియం: కడియంలో తెలుగు స్వాభిమాన విగ్రహావిష్కరణలో తెలుగు వైభవం పేరిట జరిగిన 'పలకరిస్తే పద్యం' అవధాన కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. ముఖ్యఅతిథులుగా హాజరైన మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, గోరంట్ల బుచ్చయ్యచౌదరి అవధానులకు పలు ప్రశ్నలను సంధించారు. తెలుగు భాషలో ప్రముఖ శతావధానిగా పేరొందిన ధూళిపాళ్ల మహాదేవ మణి కొన్ని పదాలను లేఖలో అందించారు. ఆయన క్షణాల్లో ఉన్న అవధాని తాతా సందీప్ శర్మ గురువు చేసిన కట్టలను బట్టి ఆ పదాలేంటో చూడకుండా చెప్పారు.

పొట్టి శ్రీరాములు త్యాగం అజరామరం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, టి.నగర్ న్యూస్‌టుడే: ఎస్‌కేవీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ, ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖాధిపతి వి.వి.బి.సంజీవరావు మాట్లాడారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ప్రిన్సిపల్ వి.తిరుపతిరావు మాట్లాడుతూ స్వార్థ రాజకీయాలకు సమాధి కట్టిన త్యాగమూర్తి పొట్టి శ్రీరాములు అన్నారు. ● మున్సిపల్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి కమిషనర్ రాహుల్ మీనా పూలమాల వేసి, నివాళులర్పించారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు స్మార్ట్‌ఫోన్లు

టి.నగర్, న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన పాలన అందించే క్రమంలో ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తలకు స్మార్ట్‌ఫోన్లు అందిస్తోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. సోమవారం రుడా కార్యాలయంలో ఆయన వీటిని పంపిణీ చేశారు. చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేస్తున్నామన్నారు.

చరవాణులు అందిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

ఇంటర్ పరీక్షల్లో మార్పులను సజావుగా అమలు చేయాలి

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై రాజమహేంద్రవరంలోని ఎస్‌కేఆర్ మహిళా కళాశాలలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ రాఘవకుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆర్‌జేడీ టి.శేఖర్‌బాబు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షల్లో వచ్చిన నూతన మార్పులను సజావుగా అమలు చేయాలన్నారు. డీవీఈవో విజయశ్రీ మాట్లాడుతూ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వరుసగా 24, 32 పేజీల బుక్‌లెట్లు ఇస్తున్నారన్నారు. పరీక్షలు జరిగే 23 రోజులూ సరిపడా బుక్‌లెట్లు ఉండేలా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. ఆర్ఐవో ఎన్‌ఎస్‌వీఎల్ నరసింహం మాట్లాడుతూ ఇంటర్మీడియట్‌లో కొత్తగా మారిన ఎలెక్టివ్, అడిషనల్ సబ్జెక్టులు, ఎన్‌సీఈఆర్‌టీ పరీక్షల నిర్వహణ, ప్రశ్నాపత్రాలు, మార్కులు వివరించారు.

మాట్లాడుతున్న ఆర్‌జేడీ శేఖర్‌బాబు

ప్రభుత్వ భూమిని పేదలకు పంచండి

రాజానగరం: కొత్తతుంగపాడులోని ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలని ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో రాజానగరంలో ప్రదర్శన నిర్వహించారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో సీలింగ్ భూములపై సమగ్ర విచారణ జరిపి సదరు భూములను పేదలకు పంచాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు వి.భీమశంకరం మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు వేలాది ఎకరాలు ప్రభుత్వం ఇస్తోందని ఆరోపించారు. ప్రదర్శన అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో డీటీ డి.రాజుకు వినతిపత్రం అందజేశారు. నాయకులు రాజారెడ్డి, కె.రమణ, పి.సత్యనారాయణ, కె.గోవింద, ఎస్.అనసూయ, ఎ.రాజేశ్వరి, కె.దుర్గారావణ్య పాల్గొన్నారు.

అంకితభావంతో పని చేయండి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: పోలీసుశాఖలో ఉద్యోగం రావడం అదృష్టమని.. ఎంపికైన కానిస్టేబుళ్లు అంకితభావంతో పనిచేసి పోలీసుశాఖ గౌరవాన్ని మరింత పెంచాలని ఎస్పీ డి.నరసింహకిశోర్ కోరారు. జిల్లా నుంచి ఎంపికైన 83 మంది శిక్షణ కానిస్టేబుళ్లకు రాజమహేంద్రవరంలోని జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో ఉన్న శిక్షణ కేంద్రంలో పలు అంశాలపై సోమవారం దిశానిర్దేశం చేశారు.

చేనేత సంఘాల సమస్యలు పరిష్కరించండి

టి.నగర్, న్యూస్‌టుడే: చేనేత సహకార సంఘాల సమస్యలు పరిష్కరించాలని సంఘాల ప్రతినిధులు కోరారు. సోమవారం జాంపేట ఉమారామలింగేశ్వర కల్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యులు దుర్గ రమేష్, మాజీ ఆప్కో డైరెక్టర్ మువ్వన వీర్రాజు, కార్మిక సంఘం నాయకులు నల్లా రామారావు, అల్లక రాజు, దొంతంశెట్టి సత్యప్రకాష్ తదితరులు మాట్లాడారు. సంక్రాంతి లోపు ఆప్కో బకాయిలు విడుదల చేయాల్సి ఉందన్నారు. లేదంటే చేనేత ఉద్యమ సంఘాలతో రిలే నిరాహార దీక్షలు చేపడతామన్నారు.

అభివాదం చేస్తున్న చేనేత సంఘం ప్రతినిధులు

సమస్యలపై సత్వర స్పందన: ఎస్పీ

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ప్రజా సమస్యలపై సత్వర న్యాయం చేసేలా పోలీసు అధికారులు పనిచేయాలని జిల్లా ఎస్పీ డి.నరసింహకిశోర్ ఆదేశించారు. రాజమహేంద్రవరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం పీజీఆర్‌ఎస్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులతో మాట్లాడి 23 ఫిర్యాదులు స్వీకరించారు.

ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ నరసింహకిశోర్

పీజీఆర్‌ఎస్‌కు 22 అర్జీలు

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. కమిషనర్ రాహుల్ మీనా పాల్గొని బాధితుల నుంచి వినతులు స్వీకరించారు అర్జీదారులు తమ ఆర్జీ స్థితిని 1100 నంబరుకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్ రాహుల్ మీనా

గుంతలు పూడ్చేందుకు టెండర్లు ఖరారు

టి.నగర్, న్యూస్‌టుడే: నగరంలో ప్రధాన రహదారుల్లో గుంతలు పూడ్చేందుకు టెండర్లు ఖరారైనట్లు అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే నివాసంలో ఇంజినీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ✦ దేవాదాయ ధర్మాదాయ శాఖ స్థలాలు, ఆధ్యాత్మిక స్థలాల ఆక్రమణలపై చర్యలు తప్పవని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. స్థానిక ఏవీ అప్పారావు రోడ్డులో గౌతమి జీవ కారుణ్య సంఘానికి చెందిన స్థలాలను పరిశీలించారు. ప్రైవేటు వ్యక్తులు వాటిని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. వాటికి తక్షణం కంచె వేయాలని ఆదేశించారు.

బ్రహ్మోత్సవాలు

బిక్కవోలు: బలభద్రపురం శ్రీదేవి, భూదేవి సహిత ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శేషవాహనంపై మూర్తులను ఊరేగించారు. ఉదయం మంగళధ్వని, సుప్రభాత సేవ, లఘు అర్చన, తోమాల సేవ, విష్వక్సేన ఆరాధన, గ్రంధపారాయణం, నవ కుంభారాధన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయం భక్తులతో కళకళలాడింది.

ఆదమరిస్తే అంతే

రాజమహేంద్రవరం నగరంలోని కంబాల చెరువు జంక్షన్ నుంచి క్వారీ మార్కెట్‌కు వెళ్లే దారిలో నడకమార్గంపై బల్ల తొలగి ప్రమాదకరంగా ఉంది. నిత్యం వేలాది మంది రాకపోకలు సాగించే ఈ దారి అధ్వానంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు రాత్రి వేళల్లో ఇక్కడ చీకటిగా ఉండటంతో ఈ ప్రాంతం మరింత ప్రమాదకరంగా మారింది. –న్యూస్‌టుడే, కోటగుమ్మం

భద్రత లేని ఫ్యూజ్ పెట్టెలు

కోటిలింగాల ఘాట్ వద్ద ప్రమాదకరంగా ఉన్న ఫ్యూజ్ బాక్స్ ఇది. నగరంలో అనేక ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాలకు అమర్చి ఉన్న బాక్సులు రక్షణ చర్యలు లేకుండా తెరిచి దర్శనమిస్తున్నాయి. చిన్నారులకు చేతికందేంత ఎత్తులో ఉన్నాయి. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పరిస్థితిని చక్కదిద్దాలని నగర ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

మార్గం..అధ్వానం..!

రాజమహేంద్రవరంలోని పేపర్‌మిల్లు నుంచి మల్లయ్యపేట వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా మారింది. దుమ్ము,ధూళితో చోదకులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇసుక కళ్లల్లో పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అ ధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, కోటగుమ్మం

మురుగు రహదారిపై పరుగు

సమస్య: కొంతమూరు పంచాయతీ పరిధిలోని అఫీషియల్ కాలనీలో మురుగు కాలువలు లేక ఇళ్లలో వాడకం నీరు రహదారిపై వచ్చి చేరుతుంది. స్థానికులు రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు. దీనిపై కార్యదర్శి శ్రీనివాసరావును సంప్రదించగా కాలువ నిర్మాణానికి రూ.30 లక్షలతో అంచనాలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపామన్నారు. 15 రోజుల్లో పనులు ప్రారంభిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ధవళేశ్వరం

మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనం

రాజానగరం: మాదకద్రవ్యాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దని ఈగల్ టీమ్ సీఐ పి.వి.సూర్యమోహన్, ఎస్సై బి.నరేష్ అన్నారు. మండలంలోని పాలచర్లలో బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం ఈగల్ టీమ్ వారు మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాటితో కలిగే అనర్థాలను, అనారోగ్య సమస్యలను వివరించారు. ఎన్ఎస్ఎస్ పీవో వి.అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతుబజారులో నిన్నటి ధరలు(రూ.లో)

దేవీచౌక్: టమాట-32, వంకాయలు నలుపు-22/గులాబీ-32/తెలుపు-24/ దొమ్మేరు-38, బెండ-52, కాకర-38, బీర పందిరి-58, దొండ-38, క్యారెట్-52, బీట్‌రూట్-40, గోరు చిక్కుళ్లు-52, దోస-28, ఆనబ28/30, చిక్కుళ్లు-42, పచ్చిమిర్చి-44/లావులు-42, బంగాళదుంపలు-20, ఉల్లిపాయలు-20

'హద్దే లేకుండా పోతున్న వైకాపా ఆగడాలు'

దేవీచౌక్: రాజమహేంద్రవరంలో వైకాపా ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయని ఛాంబర్ మాజీ అధ్యక్షుడు, తెదేపా నాయకుడు దొండపాటి సత్యంబాబు విమర్శించారు. మహిళలపై కూడా దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంత జరుగుతున్నా మార్గాని భరత్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. గతంలో కోటిపల్లి బస్టాండ్‌లో నలుగురు యువకులు పోలీసుల మీద తిరగబడితే దానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేసిన విషయాన్ని మరిచిపోయారా అని ప్రశ్నించారు. తెదేపా నాయకులు కడలి రామకృష్ణ, ఉప్పులూరి జానకిరామయ్య, బేసరి చిన్ని, అనసూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇంధన పొదుపుపై అవగాహన

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : ఇంధనం పొదుపు అలవాటు చేసుకుని భావి తరాలకు అందించాలని కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ రాఘవ కుమారి సూచించారు. సోమవారం కళాశాల ఫిజిక్స్ విభాగం, ఏపీ ఈపీడీసీఎల్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినులకు ఇంధన పొదుపు అవసరం, విద్యుత్తు వినియోగంలో జాగ్రత్తలు, శక్తివనరుల పరిరక్షణ అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన బీఈఈ పి.వి.రామ్‌ప్రసాద్ మాట్లాడుతూ ఇంధన పొదుపు ఆవశ్యకత, విద్యుత్తు ఆదా చేయడం ద్వారా వ్యక్తిగతంగా, జాతీయ స్థాయిలో కలిగే లాభాలు వివరించారు. కార్యక్రమంలో డీఈఈ డి.శ్రీనివాస్, పలువురు ఏఈలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ రాఘవ కుమారి తదితరులు

జాడలేని సైబర్ కవచం..!

మనకు తెలియకుండానే మన ఫోన్లో యాప్‌లు చేరడం.. సాఫ్ట్‌వేర్‌లు ఇన్‌స్టాల్ అయిపోవడం.. కనిపించకుండా(హైడ్) ఉండడం వల్ల ఆర్థికంగా.. సమాచారంపరంగా చాలా నష్టపోతుంటారు. చరవాణుల్లో ప్రమాదకర వైరస్, ఏపీకే ఫైల్స్ చేరడం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి. ఇటీవల కాలంలో తమకు తెలియకుండా ఏవో యాప్‌ల నుంచి ఖాతాలో డబ్బులు పడటం మళ్లీ ఎవరెవరో ఫోన్లు చేసి ఆ నగదుకు వడ్డీలు కట్టమనడం.. స్పందించకపోతే వేధించడం వంటి జరుగుతున్నాయి. వీటి నుంచి రక్షణగా ఫోన్లలో తెలియని యాప్‌లు, వైరస్, మాల్‌వేర్ గుర్తించి వాటిని తొలగించేందుకు సైబర్ కవచ్ పేరిట ఈ యంత్రాన్ని గతంలో అందుబాటులోకి తెచ్చారు. ఫోన్‌లో వైరస్‌ను తొలగించేందుకు సిబ్బందికి శిక్షణ సైతం ఇచ్చారు. ప్రస్తుతం ఆ ప్రత్యేక యంత్రాలు ప్రస్తుతం మూలకు చేరాయి. గతంలో వీటిని జిల్లా పోలీసు కార్యాలయం, రాజమహేంద్రవరం మహిళా పోలీస్‌స్టేషన్, డీఎస్పీ కార్యాలయాల్లో అందుబాటులో ఉంచారు. ఇప్పుడు వాటి సేవలు కానరావడం లేదు. –న్యూస్‌టుడే, కంబాలచెరువు (రాజమహేంద్రవరం)

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

దేవీచౌక్, న్యూస్‌టుడే: అత్యవసర మరమ్మతులకు మంగళవారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మంతెన గార్డెన్స్, సంగీతం వెంకటరెడ్డి వీధులు-1, 2, భాను టెక్స్‌టైల్స్ వీధి, ప్రగతిమార్గ్, ఆదిరెడ్డి అప్పారావుగారి వీధి, షిర్డీ సాయి మార్గ్, జేఎన్ రోడ్డు, శ్రీనివాసనగర్, వికాస్‌నగర్, సాయినగర్, కోకా భాస్కరమ్మనగర్, బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రాంతం, ఏవీ అప్పారావురోడ్డు, తిలక్‌రోడ్డు, వీఎల్ పురం ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

వైకాపా ర్యాలీతో తప్పని అవస్థలు

ఏవీఏ రోడ్డు: వైకాపా చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమ ర్యాలీ నగరవాసులకు కష్టాలు తెచ్చిపెట్టింది. బొమ్మూరు నుంచి బయలుదేరిన ర్యాలీ కోటిపల్లిబస్టాండ్ మీదుగా సాగింది. కోటిపల్లి బస్టాండ్ వద్ద ట్రాఫిక్ నిలిచి ప్రజలకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

కోటిపల్లి బస్టాండు వద్ద నిలిచిన బస్సులు

దుస్తుల పంపిణీ

వస్త్రాలు పంపిణీ చేస్తున్న గుబ్బల రాంబాబు తదితరులు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్రా సేవాసంస్థ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రి, పుష్కర ఘాట్ వద్ద దుస్తులు పంపిణీ చేశామని సంస్థ నిర్వాహకుడు గుబ్బల రాంబాబు తెలిపారు. సోమవారం ఉదయం ప్రభుత్వాసుపత్రి వద్ద జరిగిన కార్యక్రమంలో అవసరమైన వారికి దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ పలు కారణాలతో రోడ్లపై నివసిస్తున్న వారికి సరైన ఉపాధి లేక నిరాశ్రయులుగా మారుతున్నారని, వారికి దుస్తులు, దుప్పట్లు, భోజనం అందిస్తున్నామన్నారు. దాతల నుంచి సేకరించిన వీటిని శుభ్రం చేసి ఇంత వరకు ఐదు లక్షల వరకు దుస్తులు అందించామన్నారు. స్వర్ణాంధ్రా సిబ్బంది హరికృష్ణ, సత్యనారాయణ, సూర్యదివ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా ఉండాలి

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: కార్మికులకు అండగా ఉండాలని రాజమహేంద్రవరం మాజీ ఎంపీ భరత్ రామ్ వైకాపా ట్రేడ్ యూనియన్ నాయకులకు సూచించారు. వైకాపా ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన సప్పా ఆదినారాయణను సోమవారం స్థానిక వి.ఎల్‌పురంలోని పార్టీ కార్యాలయంలో శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి సత్కారించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ ట్రేడ్ యూనియన్‌ను మరింత బలోపేతం చేయడంతోపాటు ఆయా వర్గాల కార్మికులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు.

ఓటరు జాబితా ప్రక్షాళన.. ఉత్తిదేనా..?

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: ఓటరు జాబితా ప్రక్షాళనకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. ఒక వ్యక్తికి ఒకచోటే ఓటు ఉండేలా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్)ను చేపట్టింది. 2026 జనవరి నాటికి 90 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలనేది కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశం. కానీ గడువు సమీపిస్తున్నా కొన్ని నియోజకవర్గాల్లో 35 శాతం మించి మ్యాపింగ్ పూర్తవ్వకపోవడం గమనార్హం.

బీఎల్వోలతో సమావేశమైన అధికారులు

ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ ఇలా..

నియోజకవర్గం	మొత్తం ఓటర్లు	మ్యాపింగ్ పూర్తయినవి
రాజమహేంద్రవరం అర్బన్	2,66,240	93,714
రాజమహేంద్రవరం గ్రామీణం	2,73,642	90,108
రాజానగరం	2,16,666	1,07,940
అనపర్తి	2,26,604	1,18,822

పరిశీలించాల్సిన అంశాలు..

● బీఎల్వోలు క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాల వారీగా ఇంటింటికీ వెళ్లాలి. ● జాబితాలోని ఓటరు వివరాలు మ్యాపింగ్ చేయాలి. ● ఒకరికి ఒకచోటే ఓటు ఉండేలా పర్యవేక్షించాలి. ● వలసలు వెళ్లిన వారు, పెళ్లయిన యువతులు, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వచ్చిన వారిని గుర్తించాలి. ● రెండు లేదా అంతకంటే ఎక్కువ నియోజకవర్గాల్లో ఓటుహక్కు ఉంటే తొలగించి, ఒకచోట మాత్రమే ఉండేలా చూడాలి. ● మృతుల పేర్లను జాబితా నుంచి తొలగించాలి.

క్షేత్రస్థాయికి వెళ్లకుండానే..

బోగస్ ఓట్లు, మృతుల పేర్లను తొలగించేందుకు బీఎల్వోలు క్షేత్రస్థాయికి వెళ్తేనే వాస్తవాలు తెలుస్తాయి. కానీ చాలామంది 2002, 2025కు సంబంధించి ఓటరు జాబితాలను ముందేసుకుని వాటిలో పేర్లు సరిగా ఉంటే మ్యాపింగ్ చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. సచివాలయల్లో కూర్చొని ఈ పని చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. దీనివల్ల జాబితాలో కొత్త తప్పులు చోటుచేసుకొనే ఆస్కారముంది. గతంలో ఓ ప్రాంతంలో ఓటర్లుగా నమోదైనవారు ప్రస్తుతం ఆ చిరునామాలో ఉన్నారో లేదో క్షేత్రస్థాయికి వెళ్లట్లేదు.

ఏదీ పర్యవేక్షణ..

రాజమహేంద్రవరం గ్రామీణం, నగర నియోజకవర్గాలలో 500 మందికి పైగా రాజానగరం నియోజకవర్గంలో 250 మందికి పైగా బీఎల్వోలు ఉన్నారు. వీరంతా ఇంటింటికీ తిరుగుతున్నారా లేదా అని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించట్లేదు. వారంతా సచివాలయాల గడపదాటడం లేదన్న ఆరోపణలున్నాయి. దీంతో గ్రామాలు, పట్టణాల్లో ఓటర్ల జాబితాల ప్రక్షాళన ముందుకు సాగట్లేదు. నియోజకవర్గ ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బీఎల్వోలకు ఆదేశాలు జారీ చేస్తున్నా మ్యాపింగ్ ప్రక్రియ నత్తనడకన సాగుతోంది.

ఒరిజినల్ వీలునామా పోయినది

నా క్లయింట్ అయిన గోరు విశ్వేశ్వరరావు, S/o (లేటు) వీరాస్వామి, డో.నెం.46-4-15/1, గొల్ల వీధి, జాంపేట, రాజమండ్రి. నా క్లయింట్ తల్లిగారైన (లేటు) గోరు కాంతం గారు వారి జీవిత కాలంలో వ్రాసిన ఒరిజినల్ రిజిష్టర్డ్ వీలునామా నెం.203/2012 తేది.15-6-2012 గల ఎస్ఆర్‌ఓ, రాజమండ్రి ది.5-12-2025న నా యింటి నుండి సౌత్ ఇండియా షాపింగ్ మాల్ దగ్గర ఉన్న జిరాక్స్ సెంటర్ వద్దకు వచ్చి జిరాక్స్ తీసుకుందామని ఒరిజినల్ వీలునామా వెతకగా నాకు కనబడలేదు. నేను సదరు వీలునామా దారి మధ్యలో పడిపోయినట్లుగా గుర్తించినాను. ఎవరికైనా దొరికినయెడల ఈ క్రింది నెంబరుకు ఫోన్ చేయవలసినదిగా కోరుచున్నాను. తెలియపరిచిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

డి.వి.కె.ఎస్.ఎం.ప్రసాద్
అడ్వకేట్, రాజమహేంద్రవరం, సెల్: 94408 90912

(c) eenadu

పుష్కరాలకు పైవంతెన పూర్తి చేయడమే లక్ష్యం

రాజానగరం: దివాన్‌చెరువు వద్ద జాతీయ రహదారిపై నిర్మించనున్న పైవంతెన పనులు గోదావరి పుష్కరాల నాటికి పూర్తిచేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎన్‌హెచ్‌ఏఐ పీడీ కృష్ణమూర్తి అన్నారు. దీనికి సంబంధించి భూసేకరణ నిమిత్తం గతంలో ఇచ్చిన మార్కింగ్‌ల విషయమై భూములు కోల్పోతున్న యజమానులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్‌హెచ్‌ఏఐ, రెవెన్యూ శాఖల సర్వేయర్లతో సోమవారం దివాన్‌చెరువులో మరోసారి సర్వే చేయించారు. స్వాధీనం చేసుకున్న భూమికి అనుగుణంగా పరిహారం ఇవ్వాలని స్థల యజమానులు కోరారు. భూ యజమానులకు న్యాయం జరిగేలా తాము కృషి చేస్తున్నామని, ఎవరూ ఆందోళన చెందవద్దని పీడీ వారికి హామీ ఇచ్చారు. సీనియర్ సర్వేయర్ శ్రీనివాస్ రెడ్డి, మండల సర్వేయర్ అనిత, సర్వేయర్లు పాల్గొన్నారు.

చేనేత సహకార సంఘాల సమస్యలు పరిష్కరించాలి

టి.నగర్, న్యూస్‌టుడే: చేనేత సహకార సంఘాల సమస్యలు పరిష్కరించాలని సంఘాల ప్రతినిధులు కోరారు. సోమవారం జాంపేట ఉమారామలింగేశ్వర కల్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఫెడరేషన్ జాతీయ కార్యవర్గ సభ్యులు దుర్గా రమేష్, మాజీ ఆప్కో డైరెక్టర్ ముప్పన వీర్రాజు, కార్మిక సంఘం నాయకులు నల్లా రామారావు, అల్లక రాజు, దొంతంశెట్టి సత్యప్రకాష్ తదితరులు మాట్లాడారు. సంక్రాంతి లోపు ఆప్కో బకాయిలు విడుదల చేయాల్సి ఉందన్నారు. లేదంటే చేనేత ఉద్యమ సంఘాలతో రిలే నిరాహార దీక్షలు చేపడతామన్నారు.

ఇంధన పొదుపుపై అవగాహన

రాజమహేంద్రవరం సాంస్కృతికం: ఇంధనం పొదుపు అలవాటు చేసుకుని భావితరాలకు అందించాలని కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ రాఘవ కుమారి సూచించారు. సోమవారం కళాశాల ఫిజిక్స్ విభాగం, ఏపీ ఈపీడీసీఎల్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్తు వినియోగంలో జాగ్రత్తలు, శక్తివనరుల పరిరక్షణ అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్య అతిథిగా హాజరైన బీఈఈ పి.వి. రామ్‌ప్రసాద్ మాట్లాడుతూ ఇంధన పొదుపు ఆవశ్యకత, విద్యుత్తు ఆదా చేయడం ద్వారా వ్యక్తిగతంగా, జాతీయ స్థాయిలో కలిగే లాభాలు వివరించారు.

ఓటరు జాబితా ప్రక్షాళన.. ఉత్తిదేనా..?

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: ఓటరు జాబితా ప్రక్షాళనకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. ఒక వ్యక్తికి ఒకచోటే ఓటు ఉండేలా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(ఎస్ఐఆర్)ను చేపట్టింది. 2026 జనవరి నాటికి 90 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలనేది కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశం. కానీ గడువు సమీపిస్తున్నా కొన్ని నియోజకవర్గాల్లో 35 శాతం మించి మ్యాపింగ్ పూర్తవ్వకపోవడం గమనార్హం.

బీఎల్వోలకు సూచనలు చేస్తున్న అధికారులు

ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ ఇలా..

నియోజకవర్గం	మొత్తం ఓటర్లు	మ్యాపింగ్ పూర్తయినవి
రాజమహేంద్రవరం అర్బన్	2,66,240	93,714
రాజమహేంద్రవరం గ్రామీణం	2,73,642	90,108
రాజానగరం	2,16,666	1,07,940
అనపర్తి	2,26,604	1,18,822

పరిశీలించాల్సిన అంశాలు..

● బీఎల్వోలు క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాల వారీగా ఇంటింటికీ వెళ్లాలి. ● జాబితాలోని ఓటరు వివరాలు మ్యాపింగ్ చేయాలి. ● ఒకరికి ఒకచోటే ఓటు ఉండేలా పర్యవేక్షించాలి. ● వలసలు వెళ్లిన వారు, పెళ్లయిన యువతులు, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాలకు వచ్చిన వారిని గుర్తించాలి. ● రెండు లేదా అంతకంటే ఎక్కువ నియోజకవర్గాల్లో ఓటుహక్కు ఉంటే తొలగించి, ఒకచోట మాత్రమే ఉండేలా చూడాలి. ● మృతుల పేర్లను జాబితా నుంచి తొలగించాలి.

క్షేత్రస్థాయికి వెళ్లకుండానే..

బోగస్ ఓట్లు, మృతుల పేర్లను తొలగించేందుకు బీఎల్వోలు క్షేత్రస్థాయికి వెళ్తేనే వాస్తవాలు తెలుస్తాయి. కానీ చాలామంది 2002, 2025కు సంబంధించి ఓటరు జాబితాలను ముందేసుకుని వాటిలో పేర్లు సరిగా ఉంటే మ్యాపింగ్ చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. సచివాలయల్లో కూర్చొని ఈ పని చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. దీనివల్ల జాబితాలో కొత్త తప్పులు చోటుచేసుకొనే ఆస్కారముంది. గతంలో ఓ ప్రాంతంలో ఓటర్లుగా నమోదైనవారు ప్రస్తుతం ఆ చిరునామాలో ఉన్నారో లేదో క్షేత్రస్థాయికి వెళ్లట్లేదు.

ఏదీ పర్యవేక్షణ..

రాజమహేంద్రవరం గ్రామీణం, నగర నియోజకవర్గాలలో 500 మందికి పైగా రాజానగరం నియోజకవర్గంలో 250 మందికి పైగా బీఎల్వోలు ఉన్నారు. వీరంతా ఇంటింటికీ తిరుగుతున్నారా లేదా అని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించట్లేదు. వారంతా సచివాలయాల గడపదాటడం లేదన్న ఆరోపణలున్నాయి. దీంతో గ్రామాలు, పట్టణాల్లో ఓటర్ల జాబితాల ప్రక్షాళన ముందుకు సాగట్లేదు. నియోజకవర్గ ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బీఎల్వోలకు ఆదేశాలు జారీ చేస్తున్నా మ్యాపింగ్ ప్రక్రియ నత్తనడకన సాగుతోంది.

విద్యార్థులకు సామగ్రి వితరణ

కడియం: కడియం బాలికల వసతి గృహంలోని విద్యార్థినులకు అవసరమైన మేట్స్‌తో పాటు విద్యాసామగ్రిని గిరజాల బాబు మిత్రమండలి సోమవారం వితరణ చేశారు. వైకాపా రాష్ట్ర కార్యదర్శి గిరజాల వీర్రాజు మాట్లాడారు. దాసరి నాగేంద్ర, మహిచర్ల శ్రీనివాస్, దొడ్డా బుజ్జి, సర్కార్ బాష, బత్తిన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

రాజానగరం: మండలంలోని 11 కేవీ కొండగుంటూరు లోకల్ ఫీడర్‌పై మరమ్మతుల నిమిత్తం కొండగుంటూరు సబ్‌స్టేషన్ పరిధిలో ఈనెల 16న విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని రాజమహేంద్రవరం గ్రామీణం ఈఈ జె.పి.బి.నటరాజన్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొండగుంటూరు ఇండస్ట్రియల్ సర్వీస్, గృహావసర సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.

మాదకద్రవ్యాలతో జీవితాలు నాశనం

రాజానగరం, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దని ఈగల్ టీమ్ సీఐ పి.వి.సూర్యమోహన్, ఎస్సై బి.నరేష్ అన్నారు. మండలంలోని పాలచర్లలో బీవీసీ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం ఈగల్‌టీమ్ వారు మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వాటితో కలిగే అనర్థాలను, అనారోగ్య సమస్యలను వివరించారు. ఎస్ఎస్ఎస్ పీవో వి.అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు వైభవం.. పలకరిస్తే పద్యం..

కడియం, న్యూస్‌టుడే: కడియంలో తెలుగు స్ఫూర్తిదాతల విగ్రహావిష్కరణలో తెలుగు వైభవం పేరిట జరిగిన 'పలకరిస్తే పద్యం' అవధాన కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. ముఖ్యఅతిథులుగా హాజరైన మంత్రి కందుల దుర్గేశ్, ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, గోరంట్ల బుచ్చయ్యచౌదరి అవధానులకు పలు ప్రశ్నలను సంధించారు. తెలుగు భాషలో ప్రముఖ ఘంటావధానిగా పేరొందిన ధూళిపాళ్ల మహాదేవ మణికి కొన్ని పదాలను లేఖలో అందించారు. ఆయన శిష్యుడిగా ఉన్న అవధాని తాతా సందీప్ శర్మ గురువు చేసిన శబ్దాలను బట్టి ఆ పదాలేంటో చూడకుండా చెప్పారు. వీటిలో కళాగౌతమి పదాన్ని మంత్రి కందుల దుర్గేశ్, కడియం మండల ప్రాశస్త్యం అన్న పదాన్ని ఎమ్మెల్యే గోరంట్ల ఇచ్చారు. అనంతరం అవధానం కార్యక్రమం జరిగింది. వెడ్డింగ్‌కు వెల్డింగ్‌కు తేడా ఏమిటి, నేటి యువతకు గెడ్డాలు వైరాగ్యమా, వైవిధ్యమా?, అమృతం తాగిన వాడు దేవుడు, విషం తాగిన వాడు మహాదేవుడు, మద్యం తాగిన వాడెవడంటూ చిన్నారులు సంధించిన ప్రశ్నలకు అవధానులు ఎంతో చక్కగా బదులిచ్చారు. విగ్రహదాతలు పల్లా వెంకన్న సోదరులను, శ్రీషిర్డీసాయి విద్యాసంస్థల అధినేత టి.శ్రీధర్‌ను, రాందాసు పేపరుబోర్డు యాజమాన్య సిబ్బందిని కార్యక్రమ నిర్వాహక కమిటీ ఛైర్మన్ వెలుగుబంటి వెంకటసత్యప్రసాద్‌తో కలిసి ముఖ్యఅతిథులు సత్కరించారు. తెలుగు వైభవం నృత్యరూపకం విశేషంగా ఆకట్టుకుంది.

వైకాపా ప్రచారాలను నమ్మొద్దు: నల్లమిల్లి

అనపర్తి గ్రామీణం: యూరియ కొరతపై వైకాపా నేతల ప్రచారాలను నమ్మొద్దని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడా యురియా కొరత లేదన్నారు. అనపర్తి కూటమి కార్యాలయంలో సోమవారం నాలుగు మండలాల వ్యవసాయశాఖ అధికారులు, సొసైటీ అధ్యక్షులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నాలుగు మండలాలకు మొదటి విడత 2,918 మెట్రిక్ టన్నుల యూరియా అవసరమని, ఇప్పటివరకు 2,173 మెట్రిక్ టన్నులు అందించామన్నారు. వైకాపా అసత్య ప్రచారాలతో యూరియా దొరకదని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. సక్రమంగా పంపిణీ చేసేందుకు ఓ కార్డు తయారుచేసి రైతులకు అందిస్తున్నామన్నారు. ధాన్యం కొనుగోలు సక్రమంగా సాగుతోందన్నారు. సొసైటీ ఛైర్మన్ కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, గోదావరి తూర్పుడెల్టా కమిటీ వైస్ ఛైర్మన్ తమలంపూడి సుధాకర్‌రెడ్డి, ఎన్ఆర్‌కే ప్రసాద్‌రెడ్డి, కర్రి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఇస్తున్న కార్డులను చూపిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

త్వరలో ఆయన దుర్మార్గాలు బయటపెడతా

అనపర్తి గ్రామీణం: తనకు ఎవరూ రాజకీయ భిక్ష పెట్టలేదని, చంద్రబాబు ఆదేశాలతో తన తండ్రి మూలారెడ్డి కోరికపై ప్రజలు, కార్యకర్తల ఆశీస్సులతోనే 2014లో ఎమ్మెల్యేగా గెలిచానని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. కూటమి కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి వక్రీకరించి మాట్లాడుతున్నారని ఆరోపించారు. 2014 ఎన్నికల సందర్భంగా తాను జడ్పీటీసీ అభ్యర్థిత్వం ఇచ్చిన వ్యక్తి.. జడ్పీటీసీ అయిన తర్వాత తనకు వెన్నుపోటు పొడిచేందుకు ప్రయత్నించారన్నారు. ఆయనకు పెద్దపీట వేసినా పలు అక్రమాలకు పాల్పడ్డారని, త్వరలోనే వాటిని బహిర్గతం చేస్తానన్నారు. పంచాయతీ స్థలాన్ని కబ్జా చేసి అమ్మవారి ఆలయాన్ని పెట్టారన్నారు. వారికి ఇబ్బందులు ఉంటే పంచాయతీ అధికారులతో మాట్లాడుకోవాలని హితవు పలికారు.

నూతన పాలకవర్గ సభ్యులు

ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

కడియం, న్యూస్‌టుడే: సనాతన హిందూధర్మ పరిరక్షణే ధ్యేయంగా ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందని మంత్రి కందుల దుర్గేశ్, గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. కడియంలోని శ్రీభ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి, శ్రీజనార్దన స్వామి ఆలయాలకు ఎన్నికైన నూతన పాలకమండలి సభ్యులతో మంత్రి ప్రమాణం చేయించారు. మల్లేశ్వరస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్‌గా తోరాటి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా కవికొండల శ్రీనివాస్, గారపాటి తాతబ్బాయి, వెన్నపు నారాయణరావు, నీలగిరి సత్యనారాయణ, గుత్తుల పద్మదుర్గ, నందం భవాని, నరమామిడి పుష్పావతి, గొర్రెల వెంకటరామలక్ష్మి, కంపసత్తి సత్యవేణి, మద్దూరి నాగలక్ష్మి ఎన్నికయ్యారు. ● జనార్దన స్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ కేతా వరలక్ష్మి, కార్యవర్గ సభ్యులుగా చల్లా మురళీకృష్ణ, డాక్టర్ దేవవరపు నీలకంఠం, దోనేపూడి బ్రహ్మాజీ, ఉప్పులూరి వీరవేణి, గెద్దాడ లక్ష్మి, సింగసపూడి కామాక్షి, కవిటపు దుర్గాప్రసాద్, నంబూరి వీరవెంకట సత్యనారాయణ ఎన్నికయ్యారు. ఆలయ ఈవో వి.వి.రమణ, డాక్టర్ గోరంట్ల రవిరామ్‌కిరణ్, సొసైటీ ఛైర్మన్ వెలుగుబంటి నాని తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు కొత్త చరవాణులు

బొమ్మూరు, అనపర్తి గ్రామీణం: అంగన్‌వాడీ కేంద్రాల్లో కొత్తగా ఇస్తున్న చరవాణులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యే నివాసంలో కొత్త చరవాణులను కార్యకర్తలకు అందజేశారు. రాజమహేంద్రవరం గ్రామీణ మండలానికి 129, కడియం మండలానికి 82 చరవాణులు మంజూరయ్యాయని ఎన్‌డీఏ కనకపల్లి తెలిపారు. ● అనపర్తి కూటమి కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అందజేశారు. రంగంపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలి

రాజానగరం: శ్రీకృష్ణపట్నంలోని ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలని ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో రాజానగరంలో ప్రదర్శన నిర్వహించారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి బీక్కల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామంలో సర్వేనంబర్ భూముల్లో సదరు భూములను పేదలకు పంచాలన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయట్లేదని ఆరోపించారు. ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు వి.భీమశంకరం మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలకు వేలాది ఎకరాలు ప్రభుత్వం ఇస్తోందని ఆరోపించారు. ప్రదర్శన అనంతరం తహసీల్దారు కార్యాలయంలో డీటీ డి.రాజుకు వినతిపత్రం అందజేశారు. నాయకులు రాజారెడ్డి, కె.రమణ, పి.సత్యనారాయణ, కె.గోవిందు, ఎస్.అనసూయ, ఎ.రాజేశ్వరి, కె.దుర్గాలావణ్య పాల్గొన్నారు.

దంత సంరక్షణపై శ్రద్ధ అవసరం

రాజానగరం: దంత సంరక్షణపై విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వెలుగుబంద జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.అగస్త్యేశ్వరరావు, సహోపాధ్యాయుడు బి.పవన్‌కుమార్ సూచించారు. విద్యార్థులకు సోమవారం దంత సంరక్షణపై పీహెచ్‌సీ సిబ్బందితో అవగాహన కల్పించారు. ఉపాధ్యాయుడు పవన్‌కుమార్ ఉచితంగా పేస్టు, బ్రష్, తదితరాలు అందజేశారు. రమణమూర్తి, రాజేశ్వరి, శ్రీలక్ష్మి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

టెట్‌కు 332 మంది హాజరు

శ్యామలాసెంటర్: ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) సోమవారం ప్రశాంతంగా జరిగింది. ఉదయం జరిగిన పరీక్షకు 343కు గాను 332 మంది హాజరయ్యారని డీఈవో కె.వాసుదేవరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఒరిగిన విద్యుత్తు స్తంభం..

రాజమహేంద్రవరం గ్రామీణం పరిధిలోని కొంతమూరు భవానీనగర్‌లో విద్యుత్తు స్తంభం స్వల్పంగా ఒరిగింది. దీనికి తోడు తీగలు, తుప్పలు అల్లుకుని ప్రమాదకరంగా మారింది. పక్కనే గృహావసరాల్లోని వాడుక నీరు నిలిచిపోతోంది. ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. స్తంభాన్ని సరి చేసి, తుప్పలు తొలగించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కొంతమూరు

కంకర తేలిన క్రీడాప్రాంగణం

బొమ్మూరులోని జీపీఆర్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఆడుకునేందుకు స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఆవరణ ఎత్తు, పల్లాలుగా ఉండటంతో పాటు కంకరరాళ్లు ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. 6 నుంచి 10వ తరగతి వరకూ సుమారు 385 మంది చదువుతున్నారు. ఆడకునేందుకు వస్తువులు ఉన్నా స్థలం లేదని వాపోతున్నారు. సమస్యపై ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి మాట్లాడుతూ కొండ ప్రాంతం కావడంతో ఎత్తు, పల్లంగా ఉందన్నారు. దాతలు సహకరిస్తే మట్టి వేసి చదును చేయించి ఆటస్థలంగా మారుస్తామన్నారు. - న్యూస్‌టుడే, బొమ్మూరు

మురుగు మార్గంలో రాకపోకలు ఎలా..?

కొంతమూరు పంచాయతీ పరిధిలోని అఫీషియల్ కాలనీలో మురుగు కాలువలు లేక ఇళ్లలో వాడకం నీరు రహదారిపై వచ్చి చేరుతుంది. స్థానికులు రాకపోకలు సాగించేందుకు అవస్థలు పడుతున్నారు. దీనిపై కార్యదర్శి శ్రీనివాసరావును సంప్రదించగా కాలువ నిర్మాణానికి రూ.30 లక్షలతో అంచనాలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపామన్నారు. 15 రోజుల్లో పనులు ప్రారంభిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ధవళేశ్వరం

రహదారిపై కాలంచెల్లిన మందులు

బొమ్మూరు జాతీయ నుంచి కలెక్టరేట్‌కు వెళ్లే మార్గంలో కాలం చెల్లిపోయిన మందులు బహిరంగంగా పడేశారు. బీపీ, షుగరుకు చెందిన ఈ మందులను ప్రైవేటు మందుల దుకాణదారులు లేదా డిస్ట్రిబ్యూటర్లు పడేసి ఉండొచ్చని భావిస్తున్నారు. బయో వ్యర్థాలను బహిరంగంగా పడేసినా, కాల్చినా ప్రమాదమని స్థానికులు ఆందోళనకు గురయ్యారు. దీనిపై ఔషధ నియంత్రణ శాఖ సహాయ సంచాలకురాలు నాగమణిని సంప్రదించగా బయో వ్యర్థాలను బహిరంగంగా పడేయకూడదన్నారు. దీనిపై అవగాహన కల్పించామన్నారు. కాగా రాత్రి 9.30 గంటలకు ఆ ఔషధాలను పూర్తిగా తొలగించడం గమనార్హం. – న్యూస్‌టుడే, బొమ్మూరు

17, 18 తేదీల్లో ఖేల్ మహోత్సవ్

బిక్కవోలు, న్యూస్‌టుడే: బిక్కవోలు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈనెల 17, 18 తేదీల్లో మండలస్థాయిలో సన్సద్ ఖేల్ మహోత్సవ్ నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. అండర్-15, 21 విభాగాల్లో జరుగుతుందన్నారు. గెలిచిన వారిని జిల్లాకు వెళ్తారన్నారు. 17న బాలుర, 18న బాలికల ఎంపికల పోటీలు జరుగుతాయన్నారు. ఏ విభాగంలో అయినా బాడ్మింటన్ (సింగిల్స్), వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, యోగా, అథ్లెటిక్స్ విభాగాల్లో క్రీడలు నిర్వహిస్తారన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనపర్తి రైల్వేస్టేషన్ సమీపంలోని వజ్రా కాంప్లెక్స్ బయట ఓ గుర్తుతెలియని పురుషుడి మృతదేహన్ని గుర్తించినట్లు ఎస్సై శ్రీనునాయక్ సోమవారం తెలిపారు. మృతుడి వివరాలు తెలియలేదని మూడు రోజులుగా రైల్వేస్టేషన్ సమీపంలో తిరుగుతూ భిక్షాటన చేసుకొని తింటూ రాత్రి అక్కడే పడుకునేవాడని స్థానికులు తెలిపారన్నారు. మృతుడి వయసు 50-55ఏళ్లు ఉంటుందని, చామనఛాయలో ఉన్నాడన్నారు. లేత పసుపురంగుపై నిలువు చారలు కలిగిన పొడవుచేతుల చొక్కా ధరించాడన్నారు. తెలుపు, నలుపు రంగు కలిగిన కోటు, బూడిద రంగు ప్యాంటు వేసుకున్నాడన్నారు.

మహిళపై దాడి.. కేసు నమోదు

బిక్కవోలు, న్యూస్‌టుడే: బిక్కవోలుకు చెందిన ఓ మహిళను సమీప బంధువులు కొట్టడంతో అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ వివరాల మేరకు.. వరలక్ష్మి బిక్కవోలు వంతెన వద్ద హోటల్ నిర్వహిస్తున్నారు. వరలక్ష్మికి, ఆమె మరదలికి వివాదాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మరదలి సోదరులు నాగేశ్వరరావు, రాంబాబులు హోటలు వద్ద ఆమెను కర్రలతో కొట్టారు. ఆమె అనపర్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు చేసినట్లు ఎస్సై రవిచంద్రకుమార్ తెలిపారు.

నరసన్న ఆలయంలో ధనుర్మాసోత్సవాలు

● నేటి నుంచి 30 రోజులు తిరుప్పావై

ప్రసిద్ధి గాంచిన కోరుకొండ లక్ష్మీనరసింహ స్వామివారి దివ్యక్షేత్రంలో మంగళవారం నుంచి విశేషంగా చెప్పుకొనే ధనుర్మాసోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. వచ్చే ఏడాది 14వ తేదీ వరకు 30 రోజుల పాటు ఉదయం స్వామివారి సన్నిధిలో పాశురాలు, తిరుప్పావై ప్రవచనాలతో వైష్ణవ స్వాములు ఆధ్యాత్మికతను పంచనున్నారు. ఈ నెల రోజులూ స్వామివారికి విశేష పూజలు నిర్వహించనున్నారు. భక్తులు ఉదయం జరిగే తిరుప్పావైలో మహిళలు పెద్దఎత్తున పాల్గొని స్వామివారిని సేవించుకుంటారు. ప్రత్యేక దినాల్లో విశేష కార్యక్రమాలు, నైవేద్యాలు సమర్పించనున్నారు. 29న పంచామృతాభిషేకాలు, 30న ముక్కోటి ఏకాదశి, ఉత్తర ద్వార దర్శనం, పల్లకీపై గ్రామోత్సవం, 7న సింహాసన పాశురం, 8న మంగళాశాసన పాశురం, దీపోత్సవం, 11న కూడారై ఉత్సవం, 13న రంగనాథస్వామివారికి పంచామృతాభిషేకాలు, 14న గోదా రంగనాథ స్వామివారి కల్యాణం జరుగుతాయని తెలిపారు.

– న్యూస్‌టుడే, కోరుకొండ, బిక్కవోలు

కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి

బ్రహ్మోత్సవాలు

బిక్కవోలు, న్యూస్‌టుడే: బలభద్రపురంలోని శ్రీదేవి, భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శేషవాహనంపై మూర్తులను ఊరేగించారు. ఉదయం మంగళధ్వని, సుప్రభాత సేవ, లఘు అర్చన, తోమాల సేవ, విష్వక్సేన ఆరాధన, గ్రంథపారాయణం, నవ కుంభారాధన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయం భక్తులతో కళకళలాడింది. సాయంత్రం 6.30 గంటలకు శేషవాహనంపై శ్రీపరావాసుదేవ స్వామి అవతారంలో మాడ వీధుల్లో స్వామివారిని ఊరేగించారు. ▲ పందలపాకలో వేంకటేశ్వరస్వామి కల్యాణం సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. మార్గశిర ఏకాదశిని పురస్కరించుకుని చేపట్టారు.

శేషవాహనంపై మాడవీధుల్లో ఊరేగింపు

అభివృద్ధికి వినతి

శ్రీనివాసరావుతో ఎమ్మెల్యే బత్తుల, జనసేన నాయకులు

రాజానగరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా కల్యాణం శివ శ్రీనివాసరావును సోమవారం మంగళగిరిలో ప్రమాణస్వీకారం చేశారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, జనసేనపార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ సమన్వయకర్త బత్తుల వెంకటలక్ష్మి, నాయకులు అడపా శ్రీనివాస్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ● శ్రీనివాసరావును జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కడియపులంక సర్ ఆర్థర్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రత్నం అయ్యప్ప, రాష్ట్ర పచ్చదనం సుందరీకరణ కార్పొరేషన్ డైరెక్టర్ వడగల బుచ్చిరాజు కలిశారు. గ్రామీణ నియోజవర్గంలోని పలు అంశాలపై చర్చించినట్లు అయ్యప్ప వివరించారు.

CHANGE OF NAME

I, **GIRAJALA BHAGYA LAKSHMI GANSWARAMMA,** W/o Veerraju D.No: 3-18, Girajala vari Veedhi, Kadiyam (M), E.G.Dt, A.P.-533126. I have changed my Name from **GIRAJALA BHAGYA LAKSHMI** (Old Name) to **GIRAJALA BHAGYA LAKSHMI GANSWARAMMA** (New Name). Henceforth I am being called **GIRAJALA BHAGYA LAKSHMI GANSWARAMMA,** W/o Veerraju for all purposes.

హుకుంపేట: వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమంలో భాగంగా వైకాపా నాయకులు సోమవారం ర్యాలీ చేశారు. నాయకులు, కార్యకర్తలతో బొమ్మూరులోని రోడ్లు కిక్కిరిశాయి. హారన్లమోతతో దద్దరిల్లాయి.

వైకాపా ర్యాలీ.. ట్రాఫిక్ అవస్థలు

నేతాజీనగర్, బాలాజీపేట, బొమ్మూరు వైపు వెళ్లే రోడ్డులో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. బాలాజీపేట పైవంతెన వద్ద యువకులు రోడ్డుపై ద్విచక్రవాహనాలు నిలపడంతో వాహనదారులు నిరీక్షించాల్సి వచ్చింది. పలుచోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

విజేతగా గోకవరం జట్టు

అనపర్తి గ్రామీణం: అనపర్తి శ్రీరామారెడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలలో మూడు రోజులుగా జరుగుతున్న రాజమహేంద్రవరం డివిజన్ ఉపాధ్యాయుల క్రీడా పోటీలలో గోకవరం మండలం ఉపాధ్యాయుల జట్టు విజేతగా నిలిచింది. డివిజన్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ పడాల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో హోరాహోరీగా క్రికెట్ మ్యాచ్‌లు జరిగాయి. రాజానగరం మండలంపై రాజమహేంద్రవరం అర్బన్ జట్టు విజయం సాధించి ఫైనల్‌కు చేరుకోగా, రంగంపేట మండలం జట్టుపై గోకవరం మండలం జట్టు విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది. ఫైనల్ మ్యాచ్‌లో రాజమహేంద్రవరం అర్బన్ జట్టుపై గోకవరం మండలం జట్టు విజయం సాధించింది. అనపర్తి తహసీల్దారు అనీల్‌కుమార్, ఎంఈవో సత్తిరెడ్డి, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు కేవీ రమణారావు, హెచ్ఎమ్ పులగంవెంకటరెడ్డి విజేతలకు మెడల్స్, ట్రోఫీ అందజేశారు. గొలుగూరి రామభాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమరజీవికి నివాళి

రంగంపేట, రాజానగరం, కడియం: అన్ని మండలాల్లో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని నివాళి అర్పించారు. కడియంలో మండల ఆర్యవైశ్యుల సంఘ అధ్యక్షుడు గ్రంధి నాగబాబు ఆధ్వర్యంలో స్థానిక బ్రాహ్మణరేవు సమీపంలోని విగ్రహానికి నివాళి అర్పించారు. ● రంగంపేట మండలంలోని సింగంపల్లి, దొడ్డిగుంటలో జరిగిన కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘం గ్రామ అధ్యక్షుడు మండవిల్లి సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షుడు మండ శ్రీరామకృష్ణ, అడబాల మరిడయ్య తదితరులు పాల్గొన్నారు. ● రాజానగరంలో మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు టి.వి.వి.సత్యనారాయణ, కార్యదర్శి చవ్వా చరణ్‌గుప్త, గ్రామ ఆర్యవైశ్య సంఘ సభ్యులు దవ్వులూరి గిరిబాబు, ఎం.గిరిబాబు, మండ రాంబాబు, గ్రంధి రాజా, సి.హెచ్.సత్తిబాబు, కె.బాపిరాజు, ఎం.గోపి తదితరులు పాల్గొన్నారు.

కడియంలో నివాళి అర్పిస్తున్న ఆర్యవైశ్య సభ్యులు

(c) eenadu

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

17, 18 తేదీల్లో ఆటల పోటీలు

గోపాలపురం: సంసద్ ఖేల్ మహోత్సవ్‌లో భాగంగా గోపాలపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 17,18 తేదీల్లో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రామ్మోహనరావు తెలిపారు. మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు, గ్రామాల్లో 15 నుంచి 21 సంవత్సరాల వయస్సు ఉన్న బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, ఫుట్‌బాల్, యోగా, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ బాలురకు 800 మీటర్లు, బాలికలకు 400 మీటర్ల పరుగు పందెలు, ఇతర క్రీడలు నిర్వహిస్తామన్నారు. ఎటువంటి సందేహాలున్నా పాఠశాల వ్యాయామోపాధ్యాయుడిని సంప్రదించవచ్చన్నారు.

పులి సంచారంపై కొనసాగుతున్న పరిశీలన

గోపాలపురం, న్యూస్‌టుడే: భీమోలు అటవీ ప్రాంతంలో పులి తిరుగుతున్నట్లు ప్రచారం సాగుతున్న నేపథ్యంలో మూడు రోజులుగా ఆ శాఖాధికారులు, సిబ్బంది ఎక్కడికక్కడ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. సోమవారం దావీదురాజు, వేణుగోపాల్ తదితర అధికారులు పలు చోట్ల పాద ముద్రలు పరిశీలించారు. కొన్నిచోట్ల ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేశారు.

అటవీ ప్రాంతంలో పాద ముద్రలు పరిశీలిస్తున్న అధికారులు

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబరు: తాళ్లపూడి: 80085 74498
ఉ. 10 - మ. 1 ఉండ్రాజవరం: 80085 74503, నల్లజర్ల: 97011 37112

రాకపోకలకు అవస్థలు..

సమస్య: ప్రక్కిలంకలో ఏటిగట్టు నుంచి గ్రామంలోకి వచ్చే రహదారిలో వ్యర్థాలు పేరుకుపోయాయి. కొంత దూరంలో భక్తాంజనేయస్వామి ఆలయం ఉంది. గోదావరి నది నుంచి రాకపోకలు సాగించేవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. - స్థానికుడు

సమాధానం: ఏటిగట్టు రహదారిలో వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం.

-నందిరాజు, కార్యదర్శి

- న్యూస్‌టుడే, తాళ్లపూడి

వ్యర్థాలు తొలగింపు..

తాళ్లపూడి మండలంలోని ప్రక్కిలంకలో కాళింగుల కాలనీ రహదారిపై వ్యర్థాలు పేరుకుపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు అటుగా రాకపోకలు సాగించేవారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి నందిరాజు దృష్టికి తీసుకెళ్లగా స్పందించి సిబ్బందితో వ్యర్థాల తొలగింపునకు అవసరమైన చర్యలు తీసుకున్నారు.

యథేచ్ఛగా తాగునీటి చౌర్యం

● కొళాయిలకు విద్యుత్తు మోటార్ల ఏర్పాటు

న్యూస్‌టుడే, నిడదవోలు

నిడదవోలు పురపాలక సంఘం పరిధిలో ప్రజల అవసరాల మేరకు తాగునీరు అందించలేకపోతున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే రానున్న వేసవి కాలంలో పరిస్థితి ఏమిటనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మున్సిపల్ కొళాయిల ద్వారా మంచినీరు అందించే సమయంలో కొంతమంది విద్యుత్తు మోటార్లను వినియోగించి చౌర్యానికి పాల్పడుతుండడమే ఈ దుస్థితికి కారణం. దీంతో పరిసరాల్లోని నివాసితులకు పూర్తిస్థాయిలో తాగునీరు అందక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలిసి కూడా మున్సిపల్ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తుండడం విమర్శలకు తావిస్తోంది.

ప్రధానంగా ఎక్కడెక్కడంటే..

పరిశీలన

సుమారు 43,805 మంది జనాభా.. 10530 నివాస గృహాలు.. 28 వార్డులున్న నిడదవోలులో వైఎస్ఆర్‌నగర్, రాయిపేట, ఇందిరానగర్, రామ్‌నగర్, విద్యానగర్, చింతచెట్టు ఏరియా, గాంధీనగర్, ఉన కిలివారి వీధిలోపాటు మరికొన్ని ప్రాంతాల్లోనూ పలువురు విద్యుత్తు మోటార్లను వినియోగించి కొళాయి నుంచి నీరు లాగేస్తున్నారు. మదనగోపాలస్వామి ఆలయం, సంజీవయ్యనగర్, బాలాజీనగర్, విద్యానగర్, మూరుదబాల వీధి, నెహ్రూనగర్ ప్రాంతాల్లో నిత్యం ఇదే తంతు. కొన్ని ప్రాంతాల్లో గంట సమయంలో పది లీటర్ల నీరు కూడా రాని పరిస్థితి. అంటే అక్కడ మోటార్ల ద్వారా మంచినీటి చౌర్యం ఏ స్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు.

అందుతున్నది 102 లీటర్లే..

నిడదవోలు పట్టణ ప్రజలకు రోజుకు 5.63 ఎంఎల్‌డీల మంచినీరు అందిస్తున్నారు.

ఒక ఇంట్లో కొళాయికి ఏర్పాటు చేసిన విద్యుత్తు మోటారు

ప్రతి ఒక్కరికి రోజుకు 135 లీటర్లు అందించాల్సి ఉండగా ప్రస్తుతం 102 లీటర్ల వరకు అందుతున్నట్లు అంచనా. నీటిచౌర్యం జరుగుతున్న కొన్ని ప్రాంతాల్లో అంతకంటే తక్కువగా అందుతున్నట్లు తెలుస్తోంది.

అక్రమంగా విద్యుత్తు మోటార్లు అమర్చి నీటి చౌర్యానికి పాల్పడుతున్న వారిని నిలువరించాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉన్నప్పటికీ వారు మమేకమవుతున్నట్లుగా వ్యవహరిస్తున్నారు.

ప్రజాప్రతినిధుల వత్తాసు..

ప్రతీ వార్డులోను 60 నుంచి 80 వరకు విద్యుత్తు మోటార్లు అక్రమంగా అమర్చి నీటి చౌర్యానికి పాల్పడుతున్నట్లు అనధికారిక అంచనా. దీంతో కొళాయిల ద్వారా రావాల్సిన నీటి ధార బాగా తగ్గి కొన్ని ప్రాంతాల్లో గంట వ్యవధిలో రెండు నుంచి మూడు బిందెలు కూడా నిండని పరిస్థితి ఎదురవుతోంది. ఎప్పుడైనా అధికారులు దాడులు చేసి మోటార్లను తొలగించినా ఆయా వార్డుల ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నాయకులు వత్తాసు పలుకుతున్నారు.

చర్యలు తీసుకుంటాం..

పట్టణంలో మున్సిపల్ కొళాయిల ద్వారా అందించే మంచినీటి చౌర్యానికి పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవు. కొళాయిలకు అక్రమంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు మోటార్లు తొలగించేందుకు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకుంటాం.

- తోట కృష్ణవేణి, కమిషనర్, నిడదవోలు మున్సిపాలిటీ

విజయకేతనం పుస్తకాల పంపిణీ

నిడదవోలు: స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు సోమవారం విజయకేతనం పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, జడ్పీటీసీ సభ్యుడు కె.సూరిబాబు పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

నిడదవోలు: సీఐటీయూ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర నాయకుడు జువ్వల రాంబాబు కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం నిడదవోలులోని పలు ప్రాంతాల్లో సీఐటీయూ జెండాలు ఆవిష్కరించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో గంటి కృష్ణ, డి.దయామణి పాల్గొన్నారు.

ఉచిత వైద్య పరీక్షలు

ఉండ్రాజవరం : తణుకుకు చెందిన శాంతిశ్రీ ఆసుపత్రి సౌజన్యంతో వెలగదుర్రులో గ్రామ తెదేపా అధ్యక్షుడు ముదునూరి రవీంద్రరాజు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 160 మందికి పరీక్షలు చేశారు. ఉండ్రాజవరంలో బౌద్ధపీఠాధిపతి అనాలయో ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత దంత, కంటి వైద్య శిబిరాల్లో 180 మందికి పరీక్షలు చేశారు.

ప్రణాళికాబద్ధంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి

విజన్ కార్యాచరణ ప్రణాళిక యూనిట్‌ను ప్రారంభిస్తున్న మంత్రి దుర్గేష్

నిడదవోలు, న్యూస్‌టుడే: ప్రణాళికాబద్ధంగా నిడదవోలు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేద్దామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. సమిశ్రగూడెంలోని మండల పరిషత్తు కార్యాలయంలో స్వర్ణాంధ్ర విజన్-2047లో భాగంగా ఏర్పాటు చేసిన నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళిక యూనిట్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధిపై అధ్యయనం చేసి అమలు చేసేందుకు ఇదొక చక్కని వేదికగా ఉపకరిస్తుందన్నారు. రాష్ట్రంలోని నియోజకవర్గాలకు ఇదొక నమూనాగా మారాలని సూచించారు. కార్యక్రమంలో పురపాలక సంఘ ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, జడ్పీటీసీ సభ్యుడు కె.సూరిబాబు, మూడు మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు

ఉండ్రాజవరం, నల్లజర్ల: అయిదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయటానికి సన్నద్ధం చేసినట్లు మండల వైద్యాధికారి బి.దుర్గా మహేశ్వరరావు తెలిపారు. ఈ నెల 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. కరపత్రాలను ఆవిష్కరించి, ప్రదర్శించారు. మండలంలో 6,105 మంది చిన్నారులను గుర్తించినట్లు తెలిపారు. ● పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నల్లజర్ల, పోతవరం ప్రభుత్వాసుపత్రుల వైద్యాధికారులు తెల్లం గంగాధరరావు, సీహెచ్.శైలజ కోరారు. సోమవారం మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీడీవో సత్యనారాయణ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణపై వివరించారు.

ఈ నెలలోనే అన్న క్యాంటీన్ ప్రారంభం

గోపాలపురం: పేదల ఆకలి తీర్చడానికి గోపాలపురంలో అన్న క్యాంటీన్‌ను ఈ నెలలో ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట రాజు తెలిపారు. రూ. 50 లక్షలతో చేపడుతున్న క్యాంటీన్ భవన నిర్మాణ పనులు, గౌడ వీధిలో రూ. 8 లక్షలతో జరుగుతున్న డ్రెయినేజీ నిర్మాణాన్ని స్థానిక నాయకులు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ పార్వతితో కలిసి సోమవారం పరిశీలించారు. తెదేపా నేత ఈలి శరత్ బాబు ఆర్థిక సాయంతో ప్రభుత్వం జూనియర్ కళాశాలకు కంప్యూటర్ అందించారు. ఆయా కార్యక్రమాల్లో ఏఎంసీ ఛైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు బూరెడ్డి వాసు, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు రొంగల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి, నాయకులు

ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ నరసింహకిషోర్

సమస్యలకు సత్వర న్యాయం: ఎస్పీ

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ప్రజా సమస్యలకు సత్వర న్యాయం చేసేలా పోలీసు అధికారులు పనిచేయాలని జిల్లా ఎస్పీ డి.నరసింహకిషోర్ ఆదేశించారు. రాజమహేంద్రవరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం పీజీఆర్ఎస్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులతో మాట్లాడి 23 ఫిర్యాదులు స్వీకరించారు.

ఏటిగట్టుకు నష్టం కలిగిస్తే చర్యలు

ఈనాడు కథనాలకు స్పందన

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు మండలం జీడిగుంట-పెండ్యాల గ్రామాల మధ్య 7.200 కిమీల వద్ద ఏటిగట్టును చేర్చి ఏర్పాటు చేస్తున్న ర్యాంపు పనులను గోదావరి హెడ్‌వర్క్స్ సిద్ధాంతం ఏఈ సీహెచ్ సుధాకర్ సోమవారం పరిశీలించారు. ఈనెల 15న 'ఈనాడు'లో 'ఏటిగట్టు తవ్వేస్తే ఎలా?' శీర్షికన ప్రచురితమైన కథనంపై స్పందించి ఈ పరిశీలన చేశారు. వాహనాలు వెళ్లేందుకు ఉన్నతాధికారుల నుంచి అనుమతులు తీసుకోవాలని ర్యాంపు నిర్వాహకులకు సూచించారు. ఏటిగట్టుకు ఏ విధమైన నష్టం లేకుండా ర్యాంపు నిర్వహిస్తామని వారి నుంచి లేఖ తీసుకున్నారు.

● **చెత్తాచెదారం, పూడిక తొలగింపు.. :** నిడదవోలు మండలం రావిమెట్ల వడ్డీలపేటలో మురుగు కాలువల్లో పిచ్చిమొక్కలు, చెత్తాచెదారం, పూడిక సోమవారం తొలగించారు. ఈనెల 14న 'ఈనాడు'లో 'దుర్వాసన.. ఆపై దోమల బెడద' శీర్షికన ప్రచురితమైన కథనానికి పంచాయతీ పాలకులు స్పందించిన ఈ పనులు చేపట్టారు.

● **కాలువ శుభ్రం.. :** నిడదవోలు ఉజ్జినవారివీధిలోని మురుగు కాలువలో వ్యర్థాలను పురపాలక అధికారులు తొలగించారు. ఈనెల 12న 'ఈనాడు'లో 'వ్యర్థాలు తొలగక.. దుర్వాసన వీడక' శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించి ఈ పనులు చేపట్టారు.

● **పలకల ఏర్పాటు.. :** పట్టణంలోని నెహ్రూనగర్ తూరల పరిశ్రమకు వెళ్లే దారిలోని మూడో వీధిలో భూగర్భ డ్రెయినేజీ మ్యాన్‌హోల్స్‌పై సిమెంట్ పలకలు ఏర్పాటు చేశారు. గత నెల 29న 'ఈనాడు'లో 'సిమెంట్ పలకలకు నిర్వహణ కరవు' శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించిన వీటిని ఏర్పాటు చేశారు.

క్యాన్సర్ బాధితుల సేవకు ఆర్థిక చేయూత

కొవ్వూరు పట్టణం: ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్న వారికి జీవిత చరమాంకంలో ప్రేమ, ఆనందాన్ని పంచాలన్న సంకల్పానికి చేయూతనివ్వడం అభినందనీయమని ఆశ్రయ ఫౌండేషన్ (క్యాన్సర్ బాధితుల సంరక్షణ కేంద్రం) నిర్వాహకులు మధిర విజయకుమార్, పల్లవి అన్నారు. కొవ్వూరులోని శ్రీసద్గురు ఉన్నత పాఠశాల తరపున రూ.2 లక్షల చెక్కు సోమవారం అందజేశారు. ఫౌండేషన్ నిర్వాహకులను సన్మానించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ పాలెంపాటి వెంకటరత్నం, ప్రిన్సిపల్ కంతమణి కీర్తిశ్రీ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు, సిబ్బంది, యాజమాన్యం కలసి ఈ మొత్తం అందించినట్లు తెలిపారు. లయన్స్‌క్లబ్ ప్రతినిధి పాలెంపాటి చినబాబుచౌదరి, కంతమణి సత్యనారాయణ, శాంతినికేతన్ పాఠశాల కరస్పాండెంట్ మల్లిన ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

నమూనా చెక్కు అందిస్తున్న సద్గురు పాఠశాల యాజమాన్యం

ప్రధాన మార్గం.. వేగానికేదీ కళ్లెం

దేవరపల్లి నుంచి గౌరీపట్నం, రాజమహేంద్రవరానికి దిదుక్కూరు మీదుగా రోజు వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. సమీపంలో క్వారీలు అధికంగా ఉండడంతో లోడు లారీలు అతివేగంగా దూసుకుపోతుంటాయి. ఇక్కడ వేగనిరోధకం సరిగా లేకపోవడంతో వాహనాల వేగానికి అదుపులేకుండా పోతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ర.భ.శాఖ ఏఈ శ్రీనివాస్ విజయ్‌ని సంప్రదించగా పరిశీలించి వేగనిరోధకం ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. **- న్యూస్‌టుడే, దేవరపల్లి**

మేటలు వేసి.. తుప్పలు పెరిగి..

మండలంలోని చివటం, కె.సావరం, పాలంగి, దమ్మెన్ను, ఉండ్రాజవరం పరిధిలో విస్తరించిన ప్రధాన మురుగు కాలువలో మేటలు వేసి, ఏపుగా తుప్పలు పెరిగాయి. మురుగు పారుదలకు ఆటంకాలు ఎదురవుతున్నాయి. దీనివల్ల భారీ వర్షాలు కురిసినప్పుడు పంట పొలాల్లో చేరిన నీరు కిందికి దిగే అవకాశం లేక ముంపునకు గురవుతున్నాయి. ఈ విషయం డ్రెయిన్స్ శాఖ ఏఈ వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా కాలువను పరిశీలించి అభివృద్ధికి చర్యలు చేపడతామన్నారు.

- న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

దుమ్ము, ధూళితో ఇక్కట్లు

ఒక వైపు రాజమహేంద్రవరం.. మరోవైపు ఏలూరు.. వీటి మధ్య నుంచి పోలవరం వెళ్లే ఏటిగట్టు మార్గం.. ఈ మూడింటిని విభజించే కూడలి దాటడం అంటే చోదకులు హడలిపోతున్నారు. కొవ్వూరు పట్టణ పరిధిలోని ఈ కూడలి గుంతలు పడటంతోపాటు చిన్న వాహనం వెళ్లినా పెద్ద ఎత్తున దుమ్ము లేస్తోంది. వర్షం వస్తే చెరువులా మారుతోంది. ఎండ కాస్తే దుమ్ము, ధూళితో నిండిపోతోంది. ఈ అంశాన్ని పురపాలక కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. **- న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం**

పొంచి ఉన్న ప్రమాదం

నిడదవోలు నుంచి యర్నగూడెం వెళ్లే ర.భ.శాఖ ప్రధాన రహదారిలో తిమ్మరాజుపాలెం కోటసత్తెమ్మ ఆలయం ఎదురుగా విద్యుత్తు స్తంభం ఒకటి సగం మేర విరిగి రహదారి పక్కకు ఒరిగి ప్రమాదకరంగా ఉంది. ఏ సమయంలోనైనా పడిపోయే ప్రమాదం పొంచి ఉంది. ఈ రహదారి ఎంతో ప్రధానమైంది కావడంతో నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఒరిగిన స్తంభాన్ని తొలగించాలని పలువురు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, నిడదవోలు

మొక్కలు పెరిగి.. కాలువ కనుమరుగు

తాళ్లపూడిలోని కుకునూరు శివాలయం నుంచి జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లే దారిలో మురుగు కాలువ దుస్థితి ఇది. వ్యర్థాలతో కాలువ నిండిపోయింది. ఆపై పిచ్చిమొక్కలు పెరిగి రూపురేఖలు కోల్పోయింది. మురుగు నిలిచిపోయి దుర్వాసన వెల్లువెత్తుతోంది. ఆలయానికి వచ్చే భక్తులు, పాఠశాలకు వెళ్లే విద్యార్థులతో పరిసరాల్లోని నివాసితులకు అవస్థలు తప్పడం లేదు. ఈ సమస్యను కార్యదర్శి సుబ్రద దృష్టికి తీసుకెళ్లగా కాలువను పరిశీలించి శుభ్రం చేయించేందుకు చర్యలు చేపడతామన్నారు. **- న్యూస్‌టుడే, తాళ్లపూడి**

వాలీబాల్ జట్లకు శిక్షణ పూర్తి

కొవ్వూరు పట్టణం: రాష్ట్రస్థాయి వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు వెళ్లే బాలుర, బాలికల జట్లకు శిక్షణ శిబిరం సోమవారం ముగిసింది. ఎస్‌జీఎఫ్ అండర్-14 విభాగంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా బాలుర, బాలికల జట్లకు కొవ్వూరు ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణంలోని అల్లూరి వెంకటేశ్వరరావు వాలీబాల్ మైదానంలో మూడ్రోజులపాటు శిక్షణ ఇచ్చారు. క్రీడాకారులకు దుస్తులు అందించారు. శిబిర నిర్వాహకుడు కొయ్యల ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 16 నుంచి 18వ తేదీ వరకు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో జరిగే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు జిల్లా తరపున ఈ జట్లు వెళ్లనున్నాయన్నారు. శిబిరానికి హాజరైన క్రీడాకారులకు అవంతి ఫౌండేషన్ తరపున భోజనం, లిటరరీ క్లబ్ వసతి సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లనున్న క్రీడాకారులు

వైకాపా శ్రేణుల ప్రదర్శన

రోడ్‌కం రైలు వంతెన టోల్‌గేటు సమీపంలో..

కొవ్వూరు పట్టణ, నిడదవోలు : రాష్ట్రంలో కొత్తగా నిర్మించే వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేయడాన్ని నిరసిస్తూ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జిల్లాలో విజయవంతమైందని వైకాపా జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. రాజమహేంద్రవరం పరిధి బొమ్మూరు నుంచి బయలుదేరిన ద్విచక్ర వాహన ప్రదర్శనలో నిడదవోలు, కొవ్వూరు నియోజకవర్గాల పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రోడ్‌కం రైలు వంతెన మీదుగా దొమ్మేరు వరకు ప్రదర్శన కొనసాగింది. నిడదవోలు మాజీ ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు, కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి తలారి వెంకట్రావు, మాజీ మంత్రి తానేటి వనిత, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం మహోన్నతం

న్యూస్‌టుడే బృందం : ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన శ్రీరాములు జీవిత చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు నాళం శ్రీనివాసరావు అన్నారు. శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కొవ్వూరు పట్టణంలోని ప్రధాన రహదారి, ఆర్యవైశ్య కల్యాణ మండపంలోని శ్రీరాములు, గాంధీజీ విగ్రహాలకు నాయకులు సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మద్దుల సత్యనారాయణ, ఎంబీఎస్ దత్తుడు, కాకి అనిల్, వంకాయల శివరామకృష్ణ, కొల్లేపర శ్రీను, కళాంజలి బుజ్జి తదితరులు పాల్గొన్నారు. ● తాళ్లపూడి మండలం పైడిమెట్టలో ప్రాథమిక పాఠశాలలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ● ఉండ్రాజవరం, వేలివెన్ను, తాడిపర్రు, పాలంగి తదితర గ్రామాల్లో శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ● దేవరపల్లి మండలం గొల్లగూడెంలోని లగడపాటి రామలక్ష్మమ్మ-రామానాయుడు దివ్యాంగుల, వృద్ధుల ఆశ్రమంలో వాసవి జాగృతి అంతర్జాతీయ క్లబ్ జిల్లా గవర్నర్ శ్రీకాకొళపు కాళీకృష్ణ రగ్గులు పంపిణీ చేశారు. మండల పరిషత్తు కార్యాలయం వద్ద ఎంపీడీవో సీహెచ్.నాగార్జునరావు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ● అనంతపల్లి ఆర్యవైశ్య సంఘ కల్యాణ మండపం వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కాజు భద్రయ్య, అనంతపల్లి సంఘ అధ్యక్షుడు చిక్కాల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరులో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘ నాయకులు

గొల్లగూడెంలోని దివ్యాంగుల ఆశ్రమంలో రగ్గులు పంపిణీ చేస్తున్న వాసవి జాగృతి అంతర్జాతీయ క్లబ్ సభ్యులు

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

హఫీజ్ బాషా (పాత చిత్రం)

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలుకు చెందిన వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం.. స్థానిక పుల్లల దుకాణం వీధి వెనుక ప్రాంతంలో నివసిస్తున్న మహమ్మద్ హఫీజ్ బాషా(39) చరవాణులు మరమ్మతులు చేసే దుకాణం నిర్వహిస్తున్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు ఇంటి నుంచి బయటకు వచ్చిన ఆయన రాత్రయినా తిరిగి చేరుకోలేదు. సోమవారం ఉదయం బాషా మృతదేహం, ద్విచక్ర వాహనాన్ని పట్టణంలోని నంబరు -3 పురపాలక ఉన్నత పాఠశాల వద్ద గుర్తించిన స్థానికులు బంధువులకు సమాచారం అందించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులున్నారు. భార్య షమీమా ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ వివాహిత...

చాగల్లు: గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వివాహిత చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై కె.శ్రీహరి తెలిపారు. వివరాల ప్రకారం కొవ్వూరు మండలం పెనకెనమెట్టకు చెందిన పి.లలితాభవాని(23)కి 2021లో అదే గ్రామానికి చెందిన వెంకటశేషుతో వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. అత్త వేధింపులతో మనస్తాపానికి గురైన లలితాభవాని ఈనెల 11న గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు గమనించి రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. చనిపోయే ముందు ఆమె ఇచ్చిన వాంగ్మూలం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాధలు వినండి.. భరోసా ఇవ్వండి..!

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: మండల స్థాయిల్లో ఎన్ని వినతులిచ్చానా.. అధికారులను కలసి విన్నవించినా సమస్యలు పరిష్కారం కావడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణంగానే దూరాభారమైనా ఆర్డీవో, కలెక్టరేట్ కార్యాలయాలకు వెళ్లాల్సి వస్తోందని అంటున్నారు. కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో డివిజన్ పరిధిలో 17 మంది నుంచి ఆర్డీవో రాణి సుస్మిత అర్జీలు స్వీకరించారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన భూసర్వే, కొలతల్లో వ్యత్యాసం, భూమికి పరిహారం, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలకు అర్హత, పాసు పుస్తకాలు, పౌర సేవలకు సంబంధించి అర్జీలు, ఫిర్యాదులు అందాయి. వీటి పరిష్కారానికి శ్రద్ధ చూపాలని ఆయా శాఖల అధికారులకు సూచనలిచ్చారు.

వృద్ధుడి నుంచి అర్జీ తీసుకుని పరిశీలిస్తున్న ఆర్డీవో రాణి సుస్మిత

పింఛను మంజూరు చేసి ఆదుకోండి..

పోలియో కారణంగా కాళ్లు, చేతులు పనిచేయవు. నా వయస్సు 40 సంవత్సరాలు. పలు రుగ్మతలతో బాధ పడుతూ కదలలేని స్థితిలో ఉన్నాను. ఇప్పుడు రూ.6 వేలు ఇస్తున్న పింఛను రూ.15 వేలకు పెంచాలి. 90 శాతం వైకల్యం ఉన్న నన్ను వృద్ధులైన తల్లిదండ్రులు కూలి పనులు చేసి పోషిస్తున్నారు. వారికీ ఆరోగ్యం బాగోలేదు. సదరం ధ్రువపత్రం తీసుకుని సచివాలయం, మండల, కలెక్టరు కార్యాలయాలకు వెళ్లాను. లాగిన్ ప్రారంభం కాలేదని చెబుతున్నారు. **- మీసాల రామలక్ష్మి, పశివేదల**

భూమి కోల్పోయాను..

దేవరపల్లి మండలం లక్ష్మీపురంలో నాకు రెండెకరాల జీడిమామిడి తోట ఉంది. గతంలో చేసిన రీసర్వేలో 18 సెంట్లు వ్యత్యాసం వచ్చింది. కనీసం సమాచారం ఇవ్వకుండా సర్వే చేశారు. ఆ తర్వాత సర్వేయరు, రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేదు. నా భూమిని తిరిగి సర్వే చేసి నాకు న్యాయం చేయాలి. అర్జీ ఇస్తే సరి చేయిస్తామని చెబుతున్నారు. **- కామన వెంకటలక్ష్మి, నల్లజర్ల**

(c) eenadu

షేర్.. మోసాల బురిడీ

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : సైబర్ మాయగాళ్లు షేర్‌మార్కెట్ పేరుతో పారిశ్రామికవేత్తను నమ్మించి రూ.8.03 కోట్లు మోసగించిన సంఘటన బెంగళూరు నగరంలో వెలుగులోకి వచ్చింది. మోసానికి గురైన పారిశ్రామిక వేత్త రాజేంద్రనాయుడు బెంగళూరు దక్షిణ విభాగం సైబర్ క్రైమ్ పోలీసు ఠాణాలో ఈ అంశంపై ఫిర్యాదు చేశారు. నిందితులు ఆయనకు ఫోన్ చేసి గతంలో తీసుకున్న అప్పుల వివరాలు తెలుసుకున్నారు. 'మీ సిబిల్ స్కోర్ ఉత్తమంగా ఉంది. షేర్ మార్కెట్లో పెట్టుబడులు పెడితే ఎక్కువ లాభాలు గడించవచ్చు'నని నమ్మబలికారు. ఆ క్రమంలోనే ఆయన సెల్‌ఫోన్లో ఓ యాప్‌ను సిద్ధం చేశారు. మొదట రూ.25 లక్షలు పెట్టుబడులు పెట్టారు. ఆశలు పెంచి.. దశలవారీగా రూ.8.03 కోట్లు పెట్టుబడులు పెట్టించారు. దానికి ప్రతిగా రూ.59.4 కోట్లు లాభాలు వచ్చినట్లు యాప్ ఆధారంగా చూపించారని రాజేంద్రనాయుడు పోలీసులకు వివరించారు. ఆ మొత్తంలో కొంత డ్రా చేయాలనుకుంటే.. అది ఒట్టిపోయిన ఖాతాగా తేలిందంటూ సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు రంగంలోకి దిగారు.

సీఎం పీఠం నాదే: యత్నాళ్

బెళగావి: ఈసారి ఎన్నికల్లో తాను జేసీబీ పార్టీ నుంచి 143 సీట్లు దక్కించుకుని ముఖ్యమంత్రిని అవుతానని ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ యత్నాళ్ ప్రకటించారు. అథణిలోని భోజరాజ క్రీడా మైదానంలో శివాజీ మహారాజు విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం తనను కలుసుకున్న విలేకరులతో మాట్లాడుతూ, భారతదేశం హిందూ దేశంగా మారాలంటే శివాజీ, రాణా ప్రతాప్ తరహా పాలన అత్యవసరమన్నారు. భాజపా నుంచి తనను సస్పెండ్ చేసినా, నిర్మాణాత్మక ప్రతిపక్ష సభ్యునిగా పోరాటం చేస్తున్నానని తెలిపారు.

ఆమె పిలుపు.. వంచనల వలపు

మండ్య, న్యూస్‌టుడే : మద్దూరు తాలూకాకు చెందిన మహేశ్ అనే యువకునికి మడికేరికి చెందిన రచన అనే యువతి సామాజిక మాధ్యమాల ద్వారా పరిచయమైంది. కొద్ది రోజులుగా వారిద్దరూ ఫోన్‌లో మాట్లాడుతూ.. చాటింగ్ చేసుకుంటూ వచ్చారు. తనకు అత్యసరంగా రూ.5 వేలు కావాలని కోరడంతో నవంబరు 28న ఆ మొత్తాన్ని ఆమెకు పంపించాడు. తన నగదు వెనక్కు ఇవ్వాలని కోరగా.. మైసూరు లేదా కుశాల నగర, మడికేరికి వస్తే ఇస్తానని, అలానే మనం కలిసి మాట్లాడుకోవచ్చని ఆమె చెప్పింది. ఆమెను చూడొచ్చన్న సంతోషంలో శుక్రవారం మడికేరికి వెళ్లాడు. అక్కడి మార్కెట్ ప్రాంతంలో రచన కలిసింది. అక్కడికి సమీపంలోని ఓ ఇంట్లోకి వెళ్లి కాసేపు మాట్లాడుకున్నారు. ఇప్పుడే వస్తానని ఆమె బయటకు రాగానే, ముగ్గురు యువకులు లోపలకు వచ్చి అతనిపై కట్టెలు, కత్తితో దాడి చేసి గాయపరిచారు. అతన్ని నగ్నంగా మారాలంటూ చెప్పి వీడియో తీసుకున్నారు. నకిలీ తుపాకీతో బెదిరించి రూ.50 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ ఇంటి నుంచి శనివారం ఉదయం తప్పించుకుని బయటపడిన మహేశ్.. ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మడికేరి ఠాణా పోలీసులు కార్యాచరణ పూర్తి చేసి రచన, మాలతి, దర్శన్, రవి అనే వ్యక్తులను అరెస్టు చేసి విచారణ చేపట్టారు.

కన్నడనాడుపై.. చలి పంజా

- రికార్డులు సృష్టిస్తున్న అత్యల్ప ఉష్ణోగ్రతలు

బీదర్ : చలిమంట ముంగిట ఊపిరి పీల్చుకుంటున్న బాలలు

ఈనాడు, బెళగావి : కన్నడనాట చలి తీవ్రత పెరుగుతోంది. పసిఫిక్ మహా సముద్రంలో నీటి ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో తగ్గటంతో ఆ ప్రభావం భారత ఉపఖండంపై కూడా పడుతోంది. లానినాగా పిలిచే ఈ చలి గాలులు రాష్ట్రాన్ని కూడా వణికిస్తోంది. గత నాలుగు రోజుల్లో దాదాపు 20 జిల్లాల్లో డిసెంబరులో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు కాగా ఈ మార్ రెండు రోజులు ఈ ప్రభావం ఉంటుందని భారతీయ వాతావరణ శాఖ ప్రాంతీయ కార్యాలయం ప్రకటించింది. ఈనెల 8నుంచి 15వరకు జిల్లాల్లో మంచు దుప్పటి కప్పిన కారణంగా ఉదయం వేళల్లో తీవ్ర చలి, మధ్యాహ్నం కేవలం రెండు గంటలు మాత్రమే వేడి, ఆపై క్రమంగా ఉష్ణోగ్రతలు తగ్గుతూ రాత్రి వేళల్లో ఈ ప్రభావం మరింత తీవ్రంగా మారుతోంది.

సభకూ తగిలిన ప్రభావం

సోమవారం విధానసభ వ్యవహారాలపైనా ఈ చలి ప్రభావం కనిపించింది. ఆదివారం దిల్లీలో నిర్వహించిన ఓట్ చోరీ జాతా కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఎమ్మెల్యేలు సకాలంలో సువర్ణసౌధకు చేరుకోలేక పోయారు. వీరంతా సోమవారం ఉదయం 8.15 గంటలకే బెళగావి విమానాశ్రయానికి చేరుకోవాల్సి ఉన్నా పొగమంచు కారణంగా వీరు బయలుదేరాల్సిన ఇండిగో విమానం నాలుగు గంటలు ఆలస్యంగా ప్రారంభమైంది. శాసనసభ వ్యవహారాల మంత్రి హెచ్.కె.పాటిల్ నేతృత్వంలో లక్ష్మీ హెబ్బాళ్కర్, కేపీసీసీ కార్యాధ్యక్షులు సలీమ్ అహ్మద్, ఎమ్మెల్యే కోనరెడ్డి, రంగనాథ్, జేఎస్ పాటిల్ తదితరులు సభకు ఆలస్యంగా చేరుకున్నారు.

చిక్క 'సూరీడు': చిక్కమగళూరు నగర వాకిట ఉదయం ఎనిమిది గంటలైనా మంచుతెర తొలగని వేళ..

'ఉత్తరం'లో అత్యల్పం

జిల్లాల వారీగా ఉత్తర కర్ణాటకలోని జిల్లాలు అత్యల్ప ఉష్ణోగ్రతలతో తల్లడిల్లుతున్నాయి. బెంగళూరులోనూ రికార్డు స్థాయిలో చలిగాలులు వీస్తున్నాయి. ఆదివారం, సోమవారాల్లో నమోదైన ఉష్ణోగ్రతల్లో తొలి పది జిల్లాల్లో ఐదు ఉత్తర కర్ణాటకవే కాగా మిగిలిన జిల్లాల్లోనూ డిసెంబరు 14-15 తేదీల్లో గతంలో నమోదు కాని అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారతీయ వాతావరణ శాఖ ప్రాంతీయ కార్యాలయం వెల్లడించింది. ఉత్తర కర్ణాటకలో బీదర్ గత 15 ఏళ్లలో అత్యల్ప ఉష్ణోగ్రత (7.0) డిగ్రీలు నమోదు కాగా బెళగావి, హావేరి, బాగల్కోటెల్లోనూ 10 కంటే తక్కువ డిగ్రీల ఉష్ణోగ్రత గుర్తించారు. ఈ ఐదు జిల్లాల్లో డిసెంబరు 14, 15 తేదీల్లో సగటు 10 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు కాగా ఈ ఐదింటి రోజుల్లో ఒక అంకె డిగ్రీలు నమోదయ్యాయి. గత రెండు రోజుల్లో దక్షిణ కన్నడలో నమోదైన 15.5 డిగ్రీల ఉష్ణోగ్రతే రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రత. ఉడుపిలో 14.4, యాదగిరిలో 11.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడం గమనార్హం.

బీదర్ నుంచి.. బెంగళూరు దాకా..

జిల్లా	సోమవారం	రెండురోజుల సగటు
బీదర్	7.0	8.5
చిక్కబళ్లాపుర	7.2	8.3
ధార్వాడ	7.4	9.1
తుమకూరు	7.5	8.4
బెళగావి	7.8	8.4
చిక్కమగళూరు	7.8	8.6
బాగల్కోటె	8.5	8.9
హావేరి	8.7	9.0
కొడగు	8.7	9.1
మైసూరు	8.8	9.1
బెంగళూరు దక్షిణ	10.1	10.12
బెంగళూరు గ్రామీణ	10.4	11.0
బెంగళూరు నగరం	10.8	11.1

(భారతీయ వాతావరణశాఖ ప్రాంతీయ కార్యాలయం గణాంకాల ఆధారం)

ఏప్రిల్‌లో 'స్థానిక' పోరు

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : నాలుగేళ్లుగా వాయిదా పడుతూ వస్తున్న తాలూకా, జిల్లా పంచాయతీ, వివిధ పురసభ, నగర సభలకు వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం తీర్మానించింది. మొత్తం 6500 స్థానిక సంస్థలకు ఎన్నికలను నిర్వహించాల్సి ఉంది. మేవి సెలవుల్లో ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకుంటే, తాము సహకారాన్ని అందిస్తామని ఎన్నికల కమిషన్‌కు ప్రభుత్వం ఇప్పటికే సూచనలు చేసింది.

వీరశైవ అధ్యక్షుడిగా ఖండ్రే

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : వీరశైవ మహాసభ అధ్యక్షుడు శామనూరు శివశంకరప్ప మరణంతో ఖాళీ అయిన స్థానాన్ని మంత్రి ఈశ్వర ఖండ్రే భర్తీ చేశారు. నూతన అధ్యక్షుని ఎన్నిక పూర్తయ్యే వరకు ఖండ్రే అధ్యక్షునిగా కొనసాగుతారని మహాసభ నిర్వాహకులు ప్రకటించారు. తనకు అధ్యక్షునిగా సేవలు చేసే అవకాశం దక్కడం సంతోషాన్ని కలిగిస్తోందని ఆయన పేర్కొన్నారు.

పబ్‌లో సిబ్బందిపై దాడి

శివాజీనగర, న్యూస్‌టుడే : బాలీవుడ్ నటి శిల్పా శెట్టి నేతృత్వంలోని ఒక పబ్‌లోని సిబ్బందిపై పారిశ్రామికవేత్త సత్యనాయుడు దాడికి దిగాడు. గొడవకు సంబంధించిన వీడియో వైరల్ కావడంతో బెంగళూరు పోలీసులు తాజాగా రంగంలోకి దిగారని సమాచారం.

ఇళయరాజా సంగీతం.. అక్షయపాత్ర!

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : బెంగళూరు ఇస్కాన్ ఆలయం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రతిష్ఠిత 'అక్షయ పాత్ర' పాతికేళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది. సంగీత దర్శక దిగ్గజం ఇళయరాజా 50 ఏళ్ల స్వరార్చన సాధించారు. ఈ నేపథ్యంలో అక్షయ పాత్ర, ఇళయరాజాను 'మెర్క్యూరీ ప్రొడక్షన్స్' సంస్థ ఒక్క తాటిపైకి తీసుకువచ్చింది. సోమవారం ఇక్కడ నిర్వహించిన సమావేశంలో ఇళయరాజా, ఇతర ప్రతినిధులతో కలిసి అక్షయ పాత్ర ఫౌండేషన్ ప్రతినిధి చంచలపతి దాస్ విలేకరులతో మాట్లాడారు. మాదావర సమీపంలోని నైస్ మైదానంలో 'ఇళయరాజా 50: లెజెండరీ సంగీత ప్రయాణం' పేరిట 2026 జనవరి 10న సంగీత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రకటించారు. ఇళయరాజాతో కలిసి మెర్క్యూరీ ప్రొడక్షన్ నిర్వహిస్తున్న 100వ ప్రదర్శన ఇది. 'మ్యూజిక్ ఫర్ మీల్' పేరిట ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రస్తుతం తాము 23,978 ప్రభుత్వ, ప్రభుత్వం నుంచి నిధులు పొందుతున్న విద్యాసంస్థలకు చెందిన 23.30 లక్షల మంది విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ 50 ఏళ్లలో సంగీతం తనకు అన్ని అవకాశాలనూ కల్పించిందని సంగీత దర్శకుడు, రాజ్యసభ సభ్యుడు ఇళయరాజా గుర్తు చేసుకున్నారు. మ్యూజిక్ ఫర్ మీల్స్ కార్యక్రమానికి తాను మద్దతు ఇస్తున్నానని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవ చేసే అవకాశం తనకు దక్కిందని పేర్కొన్నారు.

ఇస్కాన్ ప్రముఖుడు చంచలపతిదాస్ తదితరులతో ఇళయరాజా

విజయేంద్రనే కొనసాగిస్తారా?

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : భాజపా రాష్ట్రాధ్యక్షుడి స్థానానికి కర్ణాటకలో పోటీ పెరిగిపోతోంది. జాతీయ కార్యాధ్యక్షునిగా నితిన్ నబిన్‌ను అధిష్ఠానం ప్రకటించింది. ఈ నెలాఖరు నాటికి మిగిలి ఉన్న రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించేందుకు చర్యలు చేపట్టింది. కేంద్ర మంత్రి వి.సోమణ్ణ, మాజీ మంత్రులు మురుగేశ్ నిరాణి, ఎమ్మెల్యేలు సునీల్ కుమార్, డాక్టర్ అశ్వత్థ నారాయణ అధ్యక్ష స్థానాన్ని దక్కించుకునేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. గతంలో కేంద్ర మంత్రి శోభా కరంద్లాజె అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టాలని కోరుకుని, కొన్ని రోజులు రాష్ట్ర రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. విజయేంద్రనే కొనసాగించాలని మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప దిల్లీకి వెళ్లి పార్టీ పెద్దలను ఒప్పించినట్లు సమాచారం.

అధిష్ఠానం.. అంటీ ముట్టనట్లే!

- కుర్చీలాటపై 'హస్తిన' మౌనముద్ర

ఈనాడు, బెళగావి : ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ నేతృత్వంలో రాష్ట్ర మంత్రివర్గం, ఎమ్మెల్యేల బృందమంతా దిల్లీకి తరలి వెళ్లింది. అక్కడ 'ఓట్ చోరీ'పై ఆదివారం భారీ ర్యాలీ, ఆ తర్వాత ఏఐసీసీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన విందులో కర్ణాటక బృందమంతా పాల్గొంది. ఆ సమయంలో రాష్ట్ర రాజకీయాలపై అధిష్ఠానం కనీస చర్చ చేయలేదని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులతోనూ ఎక్కువ సమయం కేటాయించని అగ్రనేతలు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. అవసరమైన సమయంలో తగిన రీతిలో స్పందించాలనేది హస్తిన నేతల ఆలోచనగా రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు.

✦ అసెంబ్లీ సమావేశాలతో పాటు పార్టీ సీనియర్ నేత- ఎమ్మెల్యే శామనూరు శివశంకరప్ప మృతి కారణంగా ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులు దిల్లీ నేతలతో అంతగా సమయం కేటాయించలేకపోయారు. వీటికి తోడు అగ్రనేతలు సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ కూడా ఆ ఇద్దరితో రెండు నిమిషాల పాటే మాట్లాడినట్లు కర్ణాటక భవన్ అధికార యంత్రాంగం తెలిపింది. ముఖ్యమంత్రి ఆదివారం సాయంత్రమే బెంగళూరుకు తిరిగి రాగా, డీకే శివకుమార్ సోమవారం ఉదయం 11 గంటలకు దిల్లీ నుంచి బయలుదేరారు. ఈ సమయంలో సోనియా గాంధీ, రాహుల్‌గాంధీలతో మాట్లాడేందుకు ప్రయత్నించినా వారు సమయం కేటాయించలేదు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో కలిసి నేరుగా దావణగెరెకు ప్రత్యేక విమానంలో వచ్చారు.

దిల్లీలో ఆదివారం విందు సందర్భంగా డీకే శివకుమార్‌తో జాతీయ నేతలు

కారణాలివే..: పార్లమెంట్, అసెంబ్లీ సమావేశాల కారణంగా నాయకత్వ మార్పుపై ఏ నిర్ణయం తీసుకున్నా, కనీస చర్చలు జరిగినట్లు తెలిసినా జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రత్యర్థుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతాయి. వీటికి తోడు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీతో పాటు డీకే శివకుమార్‌కు 'నేషనల్ హెరాల్డ్' అక్రమాలపై కేసులు నమోదు కావటం, ఆ కేసులో విచారణకు సహకరించడానికి అధికారుల ఎదుట సోమవారమే డీకే శివకుమార్ విచారణకు హాజరు కావాల్సి ఉంది. ఈ హడావుడిలో రాష్ట్ర వ్యవహారాలపై చర్చలకు అవకాశం దక్కలేదు. అసెంబ్లీ సమావేశాలతో పాటు శివశంకరప్ప అంత్యక్రియలకు హాజరవ్వాల్సిన కారణంగా తాను దిల్లీ పోలీసుల విచారణకు సమయం కోరినట్లు డీకే శివకుమార్ వెల్లడించారు. పైగా ఈ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం జారీ చేసిన తాఖీదులో ఎఫ్ఐఆర్ కాపీని జతచేయక పోవటంతో తాను వివరణ ఇవ్వలేకపోతున్నానన్నారు. గతంలోనే ఈడీకి ఈ కేసుపై పలు దాఖలాలు సమర్పించానన్నారు. ఎఫ్ఐఆర్‌లో ప్రస్తావించిన విషయాల ఆధారంగా వివరణ ఇవ్వగలనని దిల్లీ పోలీసులకు డీకే శివకుమార్ మనవి చేసుకున్నారు. అసెంబ్లీ సమావేశాల తర్వాత ఈనెల 22న విచారణకు హాజరవుతానని మనవి చేసినట్లు డీకే శివకుమార్ తెలిపారు.

అజాతశత్రువు.. శివశంకరప్ప

ఈనాడు, బెళగావి : పట్టుమని పది కూడా పాసవని వ్యక్తి లక్షలాది మంది విద్యార్థులకు చదువందించారు. కాషాయ వస్త్రాలు ధరించకున్నా దశాబ్దాలుగా ఆధ్యాత్మిక విలువలకు పట్టం కట్టారు. విశ్రాంతి తీసుకోవాల్సిన వయసులో రాజకీయాల్లో ఓటమెరుగని విజయాలు సొంతం చేసుకున్నారు. సాయం కోరి తన ఇంటికి వచ్చిన వారికి లెక్కకు మిక్కిలి గుప్తదానాలు చేసి ఎందరో జీవితాలకు వెలుగందించారు. ఇవీ.. దావణగెరె దక్షిణ ఎమ్మెల్యే శామనూరు శివశంకరప్ప సంతాప తీర్మానంలో సోమవారం విధానసభ్యులు చేసిన ప్రసంగాల్లోని మెచ్చు తునకలు. సెంచరీకి ఐదేళ్ల ముందు అస్తమించిన శివశంకరప్ప పార్టీలకు అతీతంగా మైత్రిని కొనసాగించి శత్రుత్వాన్ని తన ఇంటి గడప ఎక్కనివ్వలేదని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కొనియాడారు. ఆయన మరణంతో సభ సోమవారం సంతాప తీర్మానం తర్వాత వాయిదా పడింది. స్పీకర్ యు.టి.ఖాదర్ ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆమోదం తెలుపుతూ ప్రసంగించగా విపక్ష నేతతో పాటు పలువురు మాట్లాడారు.

దావణగెరెకు.. విద్యా గంధం

మధ్య కర్ణాటక కేంద్ర స్థానమైన దావణగెరె వెనుకబడిన జిల్లాల్లో ఒకటి. ఇది 1994కు ముందు మాట. విద్య, వ్యాపార, రాజకీయ రంగాల్లో రాణించిన శివశంకరప్ప తన వ్యక్తిగత ప్రస్థానంతో పాటు జిల్లా ప్రగతిని పరుగులెట్టించారని ముఖ్యమంత్రి వివరించారు. దావణగెరెను విద్యాకాశిగా మార్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. బాపూజీ విద్యా సంస్థ స్థాపనతో పదుల సంఖ్యలో వైద్య, దంత వైద్య, ఇంజినీరింగ్ సంస్థలతో లక్షలాది మందికి విద్యను అందించారు. జౌళి రంగం కుదేలైన దావణగెరెలో తానే స్వయంగా ఆ పరిశ్రమను ఏర్పాటు చేసి ఆదుకున్నారన్నారు.

ముక్కుసూటి తనం..

తన అభిప్రాయాన్ని నేరుగా చెప్పగలిగిన నేతల్లో శివశంకరప్ప ఒకరని విపక్ష నేత ఆర్.అశోక్ సంతాప తీర్మానంపై మాట్లాడుతూ అన్నారు. అఖిలభారత వీరశైవ లింగాయత మహాసభకు సుదీర్ఘకాలంగా అధ్యక్ష సేవలు అందించిన ఆయన తన భావజాలంతో సొంత పార్టీనే ప్రశ్నించగలరన్నారు. లింగాయత్‌లను ప్రత్యేక మతంగా గుర్తించే ప్రయత్నం చేసిన కాంగ్రెస్‌పై తనదైన శైలిలో అభిప్రాయాలు వెల్లడించారని గుర్తుచేశారు. మంత్రి కేహెచ్.మునియప్ప, సభ్యులు అరగజ్ఞానేంద్ర, సి.సి.పాటిల్, రంగనాథ్, శివలింగేగౌడ తదితరులు ఈ సంతాప తీర్మానంపై శివశంకరప్ప జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు.

శామనూరు శివశంకరప్పకు నివాళిగా లేచి నిలబడిన అధికారులు, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, మంత్రి మహదేవప్ప, స్పీకర్ యుటీ ఖాదర్

విద్యాకాశిలో కన్నీటి వీడ్కోలు

శివశంకరప్ప భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచుతున్న సిద్ధరామయ్య, మల్లికార్జున

దావణగెరె, న్యూస్‌టుడే : ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటూ చికిత్స పొందుతూ కన్నుమూసిన సీనియరు ఎమ్మెల్యే శామనూరు శివశంకరప్ప (94) అంత్యక్రియలు సోమవారం సాయంత్రం ప్రభుత్వ లాంఛనాలు, గౌరవ మర్యాదలతో దావణగెరెలో పూర్తయ్యాయి. బెంగళూరు నుంచి ఆదివారం అర్ధరాత్రే భౌతికకాయాన్ని దావణగెరెకు తీసుకువచ్చారు. ఉదయం 10 గంటల వరకు 'శివ పార్వతి' నివాసంలో భౌతికకాయాన్ని ఉంచారు. అనంతరం హైస్కూలు మైదానంలో అభిమానులు, కార్యకర్తలు, విద్యార్థులు, స్థానికులు తుది నివాళి అర్పించేందుకు అవకాశం కల్పించారు. కల్లేశ్వర మిల్లు ఆవరణలో వీరశైవ లింగాయత సముదాయం పద్ధతికి అనుగుణంగా అంత్యక్రియలు నిర్వహించారు. వీరశైవ మహాసభ ప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, చట్టసభ ప్రతినిధులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంతకు మునుపు శివశంకరప్ప భౌతికకాయానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య నివాళి అర్పించారు.

ప్రముఖుల నివాళి

మాజీ ముఖ్యమంత్రి యడియూరప్ప, భాజపా రాష్ట్రాధ్యక్షుడు బీవై విజయేంద్ర, మైసూరు రాజమాత ప్రమోదాదేవి ఒడెయరు, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్, పంచమఠాలు, విరక్త మఠాలకు చెందిన 100 మందికి పైగా మఠాధిపతులు నివాళి అర్పించారు. ఆయన మృతికి సంతాప సూచకంగా దావణగెరె, చిత్రదుర్గ జిల్లాల్లోని విద్యాసంస్థలకు సోమవారం సెలవు ప్రకటించారు. అంత్యక్రియల వేళ.. సిద్ధగంగ మఠం నుంచి ప్రత్యేకంగా 100 విభూతి ఉండలను పంపించారు. బాపూజీ విద్యా సంస్థలు, పరిశ్రమలను ఏర్పాటు చేసి, వేలాది మందికి ఉపాధి కల్పించిన శివశంకరప్ప అజాతశత్రువని ప్రముఖులంతా కొనియాడారు.

మరో వారం పొడిగించండి..

మాట్లాడుతున్న అశోక్

ఈనాడు, బెళగావి : అనివార్యంగా రెండు రోజులు సంతాప తీర్మానం కారణంగా సభను వాయిదా వేయటంతో చర్చలకు అంతగా సమయం దొరకలేదు. చర్చించాల్సిన అంశాలు ఎక్కువగా ఉండటంతో సభను మరోవారం విస్తరించాలని విపక్ష నేత ఆర్.అశోక్ స్పీకర్‌కు లేఖ ద్వారా మనవి చేశారు. శాంతిభద్రతలు, నిధుల దుర్వినియోగం, బీపీఎల్ కార్డుల అవైజ్ఞానిక రద్దు వంటి అంశాలపై ఇంకా చర్చించలేదన్నారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులింకా బదులివ్వలేదని, ఈ ఏడాది ఫిబ్రవరి, మార్చి నెలల గృహలక్ష్మి సాయం లబ్ధిదారులకు అందలేదని, వీటి విలువ రూ.5వేల కోట్లకు పైగా ఉందని చెప్పారు. ఈ సొమ్ము చెల్లించినట్లు మంత్రి లక్ష్మి హెబ్బాళ్కర్ సభకు తప్పుడు సమాచారం ఇచ్చారని ఆర్.అశోక్ ఆరోపించారు. ఈ విషయంపై సర్కారు బదులివ్వాలన్నారు.

✦ సభకు టీషర్ట్‌తో వచ్చిన కుణిగల్ ఎమ్మెల్యే రంగనాథ్‌కు స్పీకర్ యు.టి.ఖాదర్ సున్నితంగా చురకలంటించారు. 'టీషర్ట్‌లో బాగా కనిపిస్తున్నావ్. ఫార్మల్ దుస్తుల్లో ఇంకా అందంగా ఉంటావు' అని పరోక్షంగా విమర్శించారు. దిల్లీ నుంచి విమానం ఆలస్యంగా రావటంతో నేరుగా సభకు వచ్చినట్లు రంగనాథ్ స్పీకర్‌కు బదులిచ్చారు. సభా నియమాల ప్రకారం జీన్స్, టీషర్టు వంటి ఆధునిక వస్త్రధారణ నిషేధం.

లోహ విహంగాలకు కొత్త గూడు!

- ✦ రెండో విమానాశ్రయానికి ముందడుగు
- ✦ నివేదిక రూపకల్పనకు సర్కారు టెండర్లు

బెంగళూరు (రామమూర్తినగర), న్యూస్‌టుడే : బెంగళూరులో రెండో అంతర్జాతీయ నిర్మాణానికి సర్కారు శరవేగంగా కదులుతోంది. స్థలం ఎంపిక, ఆర్థిక, సాంకేతిక అవసరాలు, ఇతర సాధ్యాసాధ్యతల నివేదికను సిద్ధం చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేపట్టింది. నివేదికను సిద్ధం చేసేందుకు రాష్ట్ర పరిశ్రమలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి మండలి ఔత్సాహికుల నుంచి టెండర్లు ఆహ్వానించింది. దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే ఏడాది జనవరి 12 చివరి రోజని భారీ పరిశ్రమల శాఖ మంత్రి ఎంబీ పాటిల్ తెలిపారు. కనకపుర రోడ్డులోని చూడహళ్లి, సోమనహళ్లి, నెలమంగల సమీపంలోని కొన్ని స్థలాలను ప్రభుత్వం ఇప్పటికే పరిశీలించింది. టెండరులో ఎంపికయ్యే సంస్థ వచ్చే ఐదు నెలల్లో ప్రభుత్వానికి సమగ్ర నివేదికను ఇవ్వవలసి ఉంటుంది. కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో రద్దీ తీవ్రత, ఈ రద్దీ విషయంలో దేశంలోనే రెండో స్థానంలో ఉండడంతో రెండో విమానాశ్రయం అవసరం అవుతోంది. దిల్లీ, ముంబయిలలో ఇప్పటికే రెండు (జాతీయ, అంతర్జాతీయ) విమానాశ్రయాలు ఉన్నాయి. ఇదే తరహాలో బెంగళూరుకు మరో విమానాశ్రయం అవసరమని నిపుణులు గుర్తించారు. అన్ని అనుమతులూ లభిస్తే 2033 నాటికి విమానాశ్రయాన్ని పూర్తి చేయాలనేది సర్కారు లక్ష్యం!

తమిళనాడు పోటీ..

బెంగళూరులో రెండో అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణానికి ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్న సమయంలోనే తమిళనాడు ప్రభుత్వం కూడా పోటీలో నిలిచింది. కృష్ణగిరి జిల్లాలో 12 గ్రామాల పరిధిలో 800 ఎకరాలతో కలిపి మూడు వేల ఎకరాల భూమిని స్వాధీనపరుచుకునే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది.

విమానంలో అగచాట్లు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : దిల్లీలో ఆదివారం నిర్వహించిన ఓట్ చోరీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిన వారిలో 21 మంది మంత్రులు, ఎమ్మెల్యేలు బెళగావికి వచ్చేందుకు సోమవారం ఉదయం 5.30కి విమానం ఎక్కారు. సమయం పది గంటలైనా విమానం గాల్లోకి ఎగరలేదు. దట్టమైన పొగమంచు, ప్రతికూల వాతావరణ పరిస్థితులతో 11 గంటల అనంతరం ఇండిగో విమానం టేకాఫ్ అయ్యింది. మంత్రులు లక్ష్మి హెబ్బాళ్కర్, కేజే జార్జ్, హెచ్‌కే పాటిల్, శరణు ప్రకాశ పాటిల్, సతీశ్ జార్కిహొళి, ఈశ్వర ఖండ్రే, ఎంబీ పాటిల్, రెహమాన్ ఖాన్ ఎమ్మెల్యేలు కోనరెడ్డి, బసవనగౌడ బాదర్లి, ఆనంద గడదేవరమఠ, సలీం అహ్మద్, తన్వీర్ సేఠ్, జేటీ పాటిల్, తిప్పణ్ణ కామకనూరు, నాగేంద్ర, అల్లమ ప్రభు విమానంలోనే వేచి ఉండవలసి వచ్చింది. బెళగావి శాసనసభ సమావేశాలకు చేరుకుని, అక్కడ సంతాపాన్ని సూచించి, దావణగెరెకు చేరుకుని, శామనూరు భౌతికకాయానికి నివాళి అర్పించారు.

దర్శన్‌ను పలకరించిన అలోక్

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : హత్య కేసు ఆరోపణలతో బెయిలు రద్దు కావడంతో పరప్పన అగ్రహార కారాగారంలో ఉన్న నటుడు దర్శన్‌ను కారాగార శాఖ ఉన్నతాధికారి అలోక్ కుమార్ కలిశారు. కారాగారంలో వరుసగా చరవాణులు, మాదక ద్రవ్యాలు దొరుకుతున్న నేపథ్యంలో పరిశీలనకు వెళ్లిన సమయంలో దర్శన్‌ను మాట్లాడించారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారులకు సూచించాలని దర్శన్‌కు చెప్పగా.. ఏమీ లేవని ఆయన బదులిచ్చారని సమాచారం.

కాలిపోతున్న బస్సు

మంటల్లో పర్యాటక వాహనం

మడికేరి, న్యూస్‌టుడే : పర్యాటకులతో వెళుతున్న ఒక బస్సులో మంటలు చెలరేగాయి. విరాజపేట తాలూకా మాకుట్ట వద్ద మగడిహార ఆంజనేయ స్వామి ఆలయం వద్ద సోమవారం వెళుతున్న బస్సును డ్రైవరు నిలిపి, పర్యాటకులను కిందకు దించి మంటలు ఆర్పేందుకు విఫయత్నం చేశారు. సమాచారం అందుకుని అగ్నిమాపకదళ వాహనం అక్కడకు వచ్చేలోగా బస్సు పూర్తిగా కాలిపోయింది. విరాజపేట గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

పొట్టేళ్లకూ సిపాయి ర్యాంకు

పొట్టేళ్లతో సిపాయి



సిపాయిలతో వరుసలో నిలబడిన పొట్టేలు

బెళగావి, న్యూస్‌టుడే: కుందానగరిలోని మరాఠా లైట్ రెజిమెంటల్ ఇన్‌ఫ్యాంట్రీలో మూడు పొట్టేళ్లు సైతం సిపాయి ర్యాంకును పొందాయి. సిపాయిలకు మాంసాహార వంటకాల తయారీకి గొర్రెలు, మేకల్లో మూడు పొట్టేళ్లకు వేర్వేరు సమయాల్లో సిపాయి ర్యాంకులు ఇచ్చారు. మీట్ ఆన్ హూఫ్‌గా ఈ మూడు పొట్టేళ్లు దళంలో సిపాయిలుగా కొనసాగాయి. తుకేరామ్ కదమ్-1 (1918-1923), తుకేరామ్ కదమ్-2 (1929-1930), తుకేరామ్ కదమ్ -3 (1935-39)లు ఈ గౌరవాన్ని దక్కించుకున్నాయి. దళంలో మస్తుకన్నా ఎక్కువ ప్రేమను దక్కించుకున్నాయి. కదమ్-1, 3 పొట్టేళ్లు మరణానంతరం సైనిక గౌరవాలతో అంత్యక్రియలు నిర్వహించారు. తుకేరామ్ కదమ్-2 ఎస్కార్ట్ బగల్ తాళ్లను నమిలి మందలింపులను పొందింది. చివరకు సైన్యం నుంచి సంతృప్తికరమైన పాత్రతో విడుదలైంది. మరాఠా లైట్ రెజిమెంట్‌లో వీటి చిత్రాలను గ్యాలరీల్లో పొందుపరిచారు. ఆ మూడింటి అనంతరం కొత్తగా ఎలాంటి గొర్రెలు, పొట్టేళ్లకు ఈ గౌరవం దక్కలేదు.

డాక్టర్ కాళేగౌడ బసప్పను అభినందిస్తున్న సిబ్బంది

ఎస్‌జేఎం వర్సిటీ నూతన వీసీగా కాళేగౌడ బసప్ప

చెళ్లకెర(చిత్రదుర్గం): శ్రీ జగద్గురు మురుఘరాజేంద్ర విశ్వవిద్యాలయం నూతన వైస్ ఛాన్సలర్‌గా ధార్వాడకు చెందిన డాక్టర్ కాళేగౌడ బసప్ప పదవీ బాధ్యతలను స్వీకరించారు. సోమవారం ఆయన కార్యాలయానికి రాగానే జేఎంఐటీ ఇంజినీరింగ్ కళాశాల ప్రధానాచార్యులు భరత్ స్వాగతం పలికారు. ఆయన గతంలో ధార్వాడ కర్ణాటక విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా విధులను నిర్వర్తించారు. విద్యాసంస్థల అధ్యక్షుడు, విశ్రాంత ఐఏఎస్ అధికారి శివయోగి కళసద, సభ్యులు బసవకుమారస్వామి, శంకర్, చంద్రశేఖర్ నూతన ఉపకులపతిని అభినందించారు.

పంచాయతీ సామగ్రి స్వాధీనం

మాన్వి, న్యూస్‌టుడే: తాలూకాలోని ఉటకనూరు గ్రామ పంచాయతీ ఖరీదు చేసిన వివిధ పరికరాల్ని న్యాయస్థానం ఆదేశాలతో సోమవారం స్వాధీనం చేసుకున్నారు. మొత్తం రూ. 6 లక్షల సరకును బాలాజీ హార్డ్‌వేర్ అంగడిలో కొనుగోలు చేశారు. బకాయిల్ని సరఫరాదారుడు రామకృష్ణకు చెల్లించకపోవడంతో ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తక్షణం నిధులు ఇవ్వాలని ఆదేశించినప్పటికీ పంచాయతీ నుంచి చర్యలు లేకపోవటంతో కార్యాలయం నుంచి కంప్యూటర్లు, కుర్చీలు, టేబుళ్లు తదితర సామగ్రిని కోర్టు స్వాధీనం చేసుకుంది. స్వాధీన ప్రక్రియలో న్యాయవాది వీరనగౌడ, దుకాణ యజమాని రామకృష్ణ, న్యాయాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అపురూప పుస్తకం విడుదల

50 ఏళ్ల క్రితం రాసిన శ్రీకృష్ణలీలామృత పుస్తకాన్ని ప్రదర్శిస్తున్న రచయిత రంగోపంత్ నాగరాజరావు

హొసపేటె, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన ప్రముఖ రచయిత రంగోపంత్ నాగరాజరావు 50 ఏళ్ల క్రితం భామిని షట్పది (ఆరుసాళ్ల పద్యం)లో రాసిన శ్రీకృష్ణ లీలామృత పుస్తకానికి ఈ నెల 28న విడుదల భాగ్యం కలిగించి విశ్రాంత ప్రధానాచార్య యు.రాఘవేంద్రరావు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం రచయిత సహా పలువురు ప్రముఖులు పుస్తక విడుదల కార్యక్రమంపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాఘవేంద్రరావు మాట్లాడుతూ.. కేవలం పదో తరగతి వరకు చదివిన రంగోపంత్‌నాగరాజరావు, హిందీ ఉపాధ్యాయుడిగా సేవలందించారు. తన 33వ ఏట భామిని షట్పదిలో శ్రీకృష్ణలీలామృత పుస్తకాన్ని రాయడం ప్రారంభించి, ఐదేళ్లకు పూర్తిచేశారు. సుమారు 1,700 పేజీలు కలిగిన ఈ పుస్తకం ఓ మహాకావ్యమని అభివర్ణించారు. ఇందులో సుమారు 16,000 షట్పదులు ఉన్నాయన్నారు. ఆ పుస్తకం ప్రచురించే ఆర్థిక స్తోమత లేకపోవడంతో అలాగే మిగిలిపోయింది. హంపీ కన్నడ వర్సిటీ, తిరుమల తిరుపతి దేవస్థానంవారు కూడా పుస్తక ప్రచురణ ఖర్చులను భరించలేమని తిరిగి పంపించారు. ప్రస్తుతం 88 ఏళ్ల వయస్సున్న రచయిత రంగోపంత్ నాగరాజరావు పుస్తక విడుదల బాధ్యతను ఆయన శిష్యుడు, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయ యత్నళ్లి మల్లయ్య భుజాన వేసుకున్నారని ప్రశంసించారు. రచయిత రంగోపంత్ నాగరాజరావు మాట్లాడుతూ తాను కళ్లు మూసేలోగా ఈ పుస్తక ప్రచురణ చూడాలన్న తన కలను శిష్యుడు పూర్తి చేస్తున్నాడని అన్నారు. భాగవతమంటే తనకెంతో ఇష్టం, ఈ నేపథ్యంలో శ్రీకృష్ణుడి లీలామృత పుస్తకాన్ని భామిని షట్పది (మధ్యకన్నడ)లో రాశానని తెలిపారు. సమావేశంలో ప్రముఖులు హనుమేశ్ పాటిల్, మధురచెన్నశాస్త్రీ, తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నియంత్రణపై జాగృతి

కారటగి, న్యూస్‌టుడే: కారటగి తాలూకా బసవణ్ణ క్యాంపు ఉణ్ణి బసవేశ్వర ప్రాథమిక పాఠశాల ఆవరణలో అగ్నిమాపక సిబ్బంది అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రత్యక్షంగా వివరించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు భయపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పెద్ద ఎత్తున ప్రమాదం జరిగితే 112 నంబరుకు ఫోన్ చేసి ప్రమాదం జరిగిన స్థలాన్ని స్పష్టంగా తెలియజేయాలని విద్యార్థులకు, గ్రామస్థులకు తెలిపారు. వంట గదిలో గ్యాస్ పొయ్యికి సిలిండర్‌కు మధ్య అయిదు అడుగుల దూరం ఉండాలంటూ గ్యాస్ లీకయినప్పుడు, విద్యాలయాలు, వసతి నిలయాలు తదితర చోట్ల ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అగ్నిమాపక దళ అధికారి మంజునాథ, సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నియంత్రణ గురించి ప్రత్యక్షంగా చూపిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

శామనూరు శివశంకరప్ప మృతికి నివాళి అర్పిస్తున్న వీరశైవ లింగాయిత మహాసభ కార్యకర్తలు

శామనూరు శివశంకరప్పకు నివాళి

చెళ్లకెర(చిత్రదుర్గం), న్యూస్‌టుడే: అఖిల భారత వీరశైవ లింగాయత మహాసభ అధ్యక్షుడు, దావణగెరె దక్షిణ ఎమ్మెల్యే శామనూరు శివశంకరప్ప మృతికి మహాసభ కార్యకర్తలు నివాళులు సమర్పించారు. సోమవారం ఇక్కడ మహాసభ కార్యాలయంలో సమావేశమైన కార్యకర్తలను ఉద్దేశించి తిప్పేస్వామి మాట్లాడుతూ 5 దశాబ్దాలకు పైగా సమాజ అభివృద్ధికి శంకరప్ప చేసిన కృషిని మరువలేమన్నారు.

పరప్పన కారాగారంలో డీజీపీ తనిఖీ

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కారాగార విభాగం డీజీపీ అలోక్‌కుమార్ సోమవారం పరప్పన అగ్రహార కేంద్ర కారాగారాన్ని సోమవారం తనిఖీ చేశారు. వివిధ బ్యారక్‌లు, ఆసుపత్రి, పరిశీలన స్తంభాలు (వాచ్‌టవర్లు) పరిశీలించారు. అక్కడి అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై సమస్యలపై చర్చించారు. మాదక ద్రవ్యాల సరఫరా, చరవాణి వినియోగం తదితరాలను కట్టడి చేయాలని ఆదేశించారు. వాటిని ఎవరివద్దనైనా గుర్తిస్తే తక్షణం కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బంది మాదక ద్రవ్యాలను ఖైదీలకు సరఫరా చేసేందుకు సహకరిస్తే పరిస్థితులు వేరుగా ఉంటాయని హెచ్చరించారు.

వీధికుక్కల పోషణకు దరఖాస్తుల ఆహ్వానం

హొసపేటె, న్యూస్‌టుడే: అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు వీధికుక్కల నియంత్రణ చర్యల్లో భాగంగా వాటి పోషణకు స్వచ్ఛంద సంస్థల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు హొసపేటె నగరసభ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. వాటిని దత్తత తీసుకుని పోషించే ఆసక్తిగలవారు వారంలోపు దరఖాస్తులను సమర్పించాలన్నారు. అదనపు సమాచారం కోసం నగరసభ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

హక్కు పత్రాలివ్వండి..లేకపోతే దిగిపోండి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న స్లం సంఘం ముఖ్యుడు వెంకటేశ్

హొసపేటె, న్యూస్‌టుడే: హొసపేటె మురికివాడల నివాసులకు వెంటనే హక్కుపత్రాలు ఇవ్వాలి, లేకపోతే జిల్లా బాధ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే వెంటనే దిగిపోవాలని స్లం సంఘం ముఖ్యుడు వెంకటేశ్ డిమాండ్ చేశారు. సోమవారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర గృహ నిర్మాణశాఖ, జిల్లా బాధ్యమంత్రి జమీర్ అహ్మద్‌ఖాన్ మురికివాడల అభివృద్ధిపై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. పట్టణంలో 60 మురికివాడ ప్రాంతాలుండగా, 35 ప్రాంతాలు మాత్రమే మురికివాడల అభివృద్ధి మండలిలో నమోదయ్యాయి. మిగిలినవాటిని పట్టించుకునే నాథుడే కరవయ్యారు. అటు మండలి, ఇటు నగరసభ కూడా పట్టించుకోకపోవడంతో స్లం ప్రజల పరిస్థితి దారుణంగా మారిందని విచారం వ్యక్తం చేశారు. మురికివాడలను అభివృద్ధి చేయాలని బెంగళూరు వరకూ వెళ్లొచ్చినా ప్రయోజనంలేదు. ఈ నేపథ్యంలో మరో వారంలోగా తమ హక్కుల కోసం పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ప్రముఖులు శేషు, నూర్జహాన్, జగన్నాథ, రామచంద్రబాబు, తన్వీర్, బాషాసాబ్ పాల్గొన్నారు.

కంటెయినర్‌లో మంటలు

కాలిపోయిన 40 ద్విచక్రవాహనాలు

బళ్లారి, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనాలను తీసుకుని వెళ్తున్న కంటెయినర్‌లో మంటలు వ్యాపించి 40 వాహనాలు కాలిపోయిన ఘటన సోమవారం ఉదయం బళ్లారి శివార్లలో చోటుచేసుకుంది. చెన్నై షోరూం నుంచి యమహా కంపెనీకి చెందిన ఎఫ్.జడ్. ద్విచక్రవాహనాలను బళ్లారి నగరంలోని షోరూంకు తరలిస్తుండగా ఈ ఘటన సంభవించింది. పోలీసుల వివరాల మేరకు.. మరో 15 నిమిషాల్లో షోరూంకు చేరుకోవాల్సి ఉండగా, బళ్లారి నగర శివార్లలోని బెంగళూరు రహదారిలో వెళ్తున్న వాహనంలో ఉన్న పళంగా మంటలు చెలరేగాయి. వెంటనే చోదకుడు గుర్తించి రహదారి పక్కన ఆపాడు. అప్పటికే లోపలున్న వాహనాలు పూర్తిగా తగలబడిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న బళ్లారి అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలు చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించకుండా అదుపు చేశారు. ద్విచక్రవాహనాల్లోని బ్యాటరీల్లో తలెత్తిన సాంకేతిక లోపాల కారణంగా మంటలు చెలరేగి ఉండవచ్చని అగ్నిమాపక అధికారులు, పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. వాహనంలో మంటలు కంటెయినర్‌కు వ్యాపించే ప్రమాదం ఉండటంతో గుర్తించిన అగ్నిమాపక సిబ్బంది ట్యాంకులోని డీజిల్‌ను బయటికి తోడి వేయించారు. ఈ విషయం తెలుసుకున్న నగర డీఎస్పీ చంద్రకాంత్ నందారెడ్డి, సీఐ, ఎస్ఐ తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు.

మంటల్లో కాలిపోయిన ద్విచక్రవాహనాలు

లారీలో వ్యాపించిన మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

ఉక్కు నగరిలో వరుస చోరీలు

బళ్లారి, న్యూస్‌టుడే: ఉక్కు నగరంగా పేరు పొందిన బళ్లారిలో వరుసగా వాణిజ్య దుకాణాలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు జరుగుతున్నాయి. దీంతో వ్యాపారులు భయపడే పరిస్థితి నెలకొంది. 24 గంటలపాటు వాహనాలు రద్దీ, జనం సంచారం ఉండే వాణిజ్య కేంద్రంగా పేరుపొందిన కూడలిలో.. డీఎస్పీ కార్యాలయానికి కూతవేటు దూరంలో ఉన్న వాణిజ్య దుకాణాల్లో దొంగతనాలు జరుగుతున్నాయి. బెంగళూరు రహదారిలోని ఓ ప్రముఖ హార్డ్‌వేర్ దుకాణంలో వారం రోజుల ముందు తాళాలు పగులగొట్టి చోరీకి పాల్పడ్డారు. ఉదయం పోలీసులు గుర్తించి వేలుముద్రలు సేకరించి, జాగిలంతో పరిశీలించారు. ఈ ఘటన మరవక ముందే తేరువీధిలో శనివారం రాత్రి మూడు వాణిజ్య దుకాణాల్లో దుండగులు చోరీకి పాల్పడ్డారు. ఓ దుకాణంలో రూ.3.25 లక్షల నగదు ఎత్తుకెళ్లగా మిగిలిన రెండింటిలో ఎంత మొత్తం చోరీ చేశారో తెలియలేదు. ఒక దుకాణం యజమాని మాత్రమే దొంగతనం జరిగినట్లు ఫిర్యాదు చేశారు. ఈ మూడు దొంగతనాలకు పాల్పడిన దొంగలు చోరీకి ముందు చుట్టుపక్కల, దుకాణంలో ఉన్న సీసీ కెమెరాలను ధ్వంసం చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు.

తేరువీధిలోని దుకాణంలో జాగిలంతో పరిశీలించి బయటకు వస్తున్న పోలీసులు

సంగీత శిక్షకురాలు విజయ కిశోర్‌కు ఘననివాళి

బళ్లారి, న్యూస్‌టుడే: ప్రముఖ సంగీత శిక్షకరాలు.. చిన్నారులకు సంగీత శిక్షణతో అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెట్టిన విజయ కిశోర్ ఘన నివాళి అర్పించారు. ఆమె మృతి చెంది నాలుగేళ్లు గడిచినా సంగీత క్షేత్రానికి చేసిన సేవలు మరవలేమని పలువురు కొనియాడారు. సంగీత శిక్షకురాలు విజయ కిశోర్ నాలుగో వర్ధంతిని ఆదివారం రాత్రి బళ్లారి రాఘవ కళా మందిరంలో నిర్వహించారు. డా.వీరేంద్రకుమార్, అనిత వీరేంద్రకుమార్, భీమనేని ప్రసాద్, భీమనేని భాస్కర్, సుధాకర్ అహిరాజ్, హనుమంతప్ప, దొడ్డ బసవ గావాయి, అరుణా సంతోష్, సుభద్ర, తదితరులు విజయ కిశోర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళర్పించారు. అనంతరం రాయచూరుకు చెందిన ప్రముఖ కళాకారుడు వరదేంద్ర గంగాఖేడ్ నేతృత్వంలో శాస్త్రీయ సంగీతం, విజయ కిశోర్ శిష్యులు సంధ్య కోలాచలం, అనుక్రూపా, పురోహిత, అలక దేశ్‌పాండే, శశాంక్, అభయ్, జయలక్ష్మి, రోహిణి, శశికళ, అభిజ్ఞా, శమంత్, ఆయుష్ ఇందూశ్రీ సంగీత కార్యక్రమం నిర్వహించారు.

సంగీత కార్యక్రమంలో ఆహిరాజ్, హనుమంతప్ప బృందం

ఎట్టకేలకు స్లీపర్ కోచ్ బస్సు ప్రారంభం

సిరివార,(మాన్వి): మాన్వి నుంచి బెంగళూరుకు ఆర్టీసీ స్లీపర్ కోచ్ బస్సు ప్రారంభించాలని అనేక సంవత్సరాలుగా ప్రయాణికులు విన్నవిస్తున్నారు. ఆ కోరిక ఎట్టకేలకు నెరవేరింది. ఎమ్మెల్యే హంపయ్యనాయక్ సిరివార-బెంగళూరు స్లీపర్ బస్సు సర్వీసుకు ఆదివారం రాత్రి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సదుపాయాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. త్వరలో రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి చేతుల మీదుగా సిరివారలో బస్సు డిపోకు శంకుస్థాపన చేయించనున్నట్లు వెల్లడించారు. బస్సు సిరివారలో రాత్రి 7.30గంటలకు బయల్దేరి మాన్వి, సింధనూరు, సిరుగుప్ప, బళ్లారి, హిరియూరు, తుమకూరు మీదుగా బెంగళూరుకు తెల్లవారుజామున 4.15గంటలకు చేరుకుంటుందని ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యే హంపయ్యనాయక్, అధికారులు

లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

కురుగోడు(బళ్లారి), న్యూస్‌టుడే: 18 ఏళ్లలోపు బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడితే పోక్సో చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ. కరియమ్మ గట్టిగా హెచ్చరించారు. తాలూకా కోళూరు గాంధీతత్వ ఆధారిత బాలికల వసతి శాలలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్.ఐ. మాట్లాడుతూ ఇటీవల బాలికల ప్రేమ, పెళ్లిళ్లు పెరిగాయి. బాలికల జీవితాలను పాడు చేస్తున్నారు. వారికి ఉన్నత విద్యాభ్యాస అవకాశం కల్పించాలన్నారు. 18 ఏళ్ల పైబడిన వారికి పెళ్లి చేయాలని వివరించారు. ఉప ఆచార్యులు మాలతి మాట్లాడుతూ క్రమశిక్షణతో పాటు దౌహిక, మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులు విశాలాక్షి, మల్లికార్జున, వీరేశ్, ఉమేశ్, పునీత్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎస్.ఐ. కరియమ్మ

రక్తదానంపై అపోహలు వద్దు

బళ్లారి, న్యూస్‌టుడే: వీరశైవ విద్యావర్ధక సంఘం, తొగరి వీరమల్లప్ప స్మారక ఫార్మసీ కళాశాల , హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సంయుక్తంగా సోమవారం కళాశాల ఆవరణలో స్వయం ప్రేరిత రక్తదాన శిబిరం నిర్వహించాయి. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షుడు ఎల్.టి.శేఖర్, బళ్లారి వైద్య కళాశాల, పరిశోధన కేంద్రం ముఖ్య పర్యవేక్షకురాలు డా.ఇందుమతి, డా.సోమనాథ్ మాట్లాడారు. నేడు రక్తదానం చాలా ముఖ్యమైనది. సరైన సమయంలో రక్తం లభించక పలువురు మృత్యువాత పడుతున్నారు. రక్తం కృత్రిమంగా తయారీ చేయలేం. మనిషి శరీరంలో ఉత్పత్తి అవుతుంది. ఆరోగ్యవంతులు మూడు, నాలుగు నెలలకు ఓసారి రక్తం చేయవచ్చని వివరించారు. అనంతరం 100 మందికిపైగా విద్యార్థులు రక్తదానం చేశారు. డా.ఆర్.ఎల్.ఎన్. మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న విద్యార్థులు.చిత్రంలో కళాశాల అధ్యక్షుడు ఎల్.టి.శేఖర్, బీఎంసీఆర్‌సీ ముఖ్య పర్యవేక్షకురాలు డా.ఇందుమతి, తదితరులు

సంచార వర్గాలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి

బళ్లారి, న్యూస్‌టుడే: సంచార వర్గాలకు అంతర్గత రిజర్వేషన్లలో ప్రత్యేక 'ఎ గ్రూపు' గుర్తించి 1 శాతం రిజర్వేషన్ కల్పించడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరుతూ ఈ నెల 19న బెళగావి సువర్ణ విధానసభను ముట్టడిస్తున్నట్లు అలెమారి సముదాయం సంఘం జిల్లా అధ్యక్షుడు శివకుమార్ పేర్కొన్నారు. సోమవారం పత్రికాభవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ఈ నెల 19న బెళగావి సువర్ణసభను ముట్టడిస్తున్నాం. మంత్రి మండలిలో తమ సముదాయం వచ్చిన హామీని అమలు చేయకపోవడంతో సంచార వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. తమకు రిజర్వేషన్ కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నాగమోహన్ దాస్ నేతృత్వంలో కమిషన్ ఒక సర్వే నిర్వహించి 49 సంచార వర్గాలను గుర్తించారు. సంచార వర్గాలను 'ఎ గ్రూపు'గా గుర్తించాలని నివేదికలో పొందుపరిచినా.. ప్రభుత్వంపై నేతల ఒత్తిడితో సంచార వర్గాలకు తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. సభ్యులు సుబ్బణ్ణ, శంకర్, మహేష్, గుండప్ప పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అలెమారి సముదాయం జిల్లా అధ్యక్షుడు శివకుమార్, తదితరులు

ఉత్తర కర్ణాటక సమస్యలపై చర్చకు ప్రాధాన్యం

కంప్లి, న్యూస్‌టుడే: విధాన సభ సమావేశాల్లో ఉత్తర కర్ణాటక సమస్యలపై చర్చించేందుకు తగినంత సమయం కేటాయిస్తున్నాం. అధికార, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు సమస్యలను వివరిస్తున్నారు. చివరగా ముఖ్యమంత్రి ఆ సమస్యలపై స్పందిస్తారని విధానసభ స్పీకర్ యు.టి.ఖాదర్ స్పష్టం చేశారు. కంప్లి హజ్రత్ సయ్యద్‌షా బడేసాబ్ ఖాద్రి దర్గాను ఆదివారం రాత్రి ఆయన సందర్శించి మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే గణేశ్ ఆసక్తి, చొరవతో విధాన సభ క్షేత్రంలోని కంప్లి, కురుగోడు తాలూకాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. భవిష్యత్తులో ఈ రెండు తాలూకాలు ఆదర్శ తాలూకాలు అవుతాయి. ఇందుకు ప్రజల సహకారం సైతం అవసరమన్నారు. హిమాలయ పర్వతం లాంటి శామనూరు శివశంకరప్పను కోల్పోవడం విచారకరమన్నారు. ధర్మ గురువులు సయ్యద్‌షా అబుల్ హసన్ ఖాద్రి, సయ్యద్‌షా మహబూబ్ ఖాద్రి, నాయకులు అక్కి జిలాన్, సయ్యద్ శుక్రు, కడప మస్తాన్ వలీ, జాఫర్ సాధిక్, మునాఫ్, కె.మహబూబ్ పాల్గొన్నారు.

కంప్లి దర్గాలో ప్రార్థనలు చేస్తున్న స్పీకర్ యు.టి.ఖాదర్

మౌలిక సౌకర్యాలు కల్పించాలని వినతి

అధికారికి వినతిపత్రం సమర్పిస్తున్న సంఘం సంచాలకుడు సోమశేఖర్‌గౌడ, తదితర సభ్యులు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర వాసులకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని బళ్లారి నాగరిక పోరాట సమితి నేతృత్వంలో సోమవారం నగర పాలికె కమిషనర్ పి.మంజునాథకు వినతిపత్రం అందజేశారు. నగర పాలికె నాలుగు దశాబ్దాలుగా విస్తరిస్తోంది. నగరం చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ముడి ఇనుప ఖనిజం, స్టీల్, ఇతర లోహాలను 50 నుంచి 60 టన్నుల వరకు లారీల్లో తీసుకుని రావడంతో రహదారులు దుస్థితికి చేరుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి లారీలు నగరంలోకి అనుమతించకూడదని కమిషనర్‌ను కోరారు. ఇందిరా కూడలి నుంచి పాత కె.ఇ.బి. కార్యాలయం వరకు ఉన్న రహదారి దుస్థితికి చేరుకుంది. వడ్డెర బండలో పూర్తి స్థాయిలో వంతెన నిర్మించాలన్నారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆయనకు అందించారు. సంఘటన సంచాలకుడు సోమశేఖర్‌గౌడ, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరనగర్ రహదారులు బాగుచేయరూ

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: 18వ వార్డు పరిధిలోని 3వ ముఖ్య రహదారితోపాటు వెంకటేశ్వరనగర్‌లోని రహదారులకు మరమ్మతులు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ మంజునాథ్‌కు సోమవారం కాలనీ సేవాసంఘం అధ్యక్షుడు ధనంజయ నేతృత్వంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 ఏళ్ల క్రితం వేసిన రహదారులు గుంతలమయమయ్యాయి. రోజు సంచరించేందుకు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు ఈ రహదారి మీదనుంచే వెళ్లాలి. నిత్యం వాహనాల సంచారంతో రద్దీగా ఉంటుందన్నారు. ఈ సమస్యపై అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రహదారి సమస్యను పరిశీలించి వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకుడు హొన్నప్ప, సభ్యులు ప్రేమనాథ్, రాజశేఖర్ రెడ్డి, లోకరాజు, శ్రీనివాస్, రఘు, నటరాజు, సుబోధ్‌చిరానియా, గిరి, శ్రీరాములు పాల్గొన్నారు.

కమిషనర్ మంజునాథ్‌కు వినతిపత్రం అందజేస్తున్న అధ్యక్షుడు ధనంజయ తదితరులు

ఇంజినీరు సమయస్ఫూర్తితో యువకుడికి ప్రాణరక్ష

శివమొగ్గ, న్యూస్‌టుడే : సిగందూరులో కొత్తగా నిర్మించిన వంతెన పైనుంచి కిందకు దూకి ఆత్మహత్యకు ప్రయత్నించిన ఆంజనేయ అనే వ్యక్తిని అక్కడి ఇంజినీరు రంజేశ్ కుమార్ అడ్డుకున్నారు. అతన్ని పట్టుకుని పోలీసులకు ఫోన్ చేసి సమాచారం అందించారు. మైసూరుకు చెందిన ఆంజనేయ, నిద్ర మాత్రలను ఎక్కువ మోతాదులో తీసుకుని, శరావతి బ్యాక్ వాటర్‌లోకి దూకేందుకు సోమవారమే వచ్చాడని తెలుసుకున్నారు. అతన్ని ఓదార్చిన పోలీసులు చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స అనంతరం అతనికి ప్రాణాపాయం తప్పిందని వైద్యులు తెలిపారు.

(c) eenadu

కారటగిలో స్వామీజీల ఊరేగింపు

ఊరేగింపులో పాల్గొన్న దైవజ్ఞ బ్రాహ్మణ సముదాయ ప్రజలు

కారటగి, న్యూస్‌టుడే: కారటగి పట్టణానికి వచ్చిన హొన్నావర తాలూకా కర్కి దైవజ్ఞ సముదాయ పీఠాధిపతి సచ్చిదానంద జ్ఞానేశ్వర భారతి స్వామీజీ, సుజ్ఞానేశ్వర భారతి స్వామీజీలను సోమవారం జ్ఞానేశ్వరి దేవి రథంలో వైభవంగా ఊరేగించారు. నవలి మార్గంలోని కరియప్ప తాత ఆలయం నుంచి ఊరేగింపు జేపీ నగర్ శ్రీదేవి ఆలయం వరకు సాగింది. అక్కడ వివిధ పూజా కార్యక్రమాలు, స్వామీజీల ధర్మోపన్యాసం జరిగింది. దైవజ్ఞ బ్రాహ్మణ సముదాయ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

కోర్టులో రాజీ అయిన 9 జంటలు

న్యాయమూర్తుల సమక్షంలో పూలహారాలు మార్చుకుంటున్న జంట

చెళ్లకెర(చిత్రదుర్గం), న్యూస్‌టుడే: చిత్రదుర్గం జిల్లాలో నిర్వహించిన లోక్ అదాలత్‌లో విడాకుల దరఖాస్తు చేసుకున్న 9 జంటలను కౌన్సెలింగ్ నిర్వహించి పరస్పర అమోదంతో రాజీ ద్వారా ఒక్కటి చేసినట్లు జిల్లా ఉచిత న్యాయసేవల ప్రాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఎం.విజయ్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో కోర్టుల్లో విచారణలో ఉన్న మొత్తం 3,840 కేసులను రాజీ ద్వారా పరిష్కరించినట్లు చెప్పారు. వ్యాజ్య పూర్వ 75,637 కేసులను కూడా రాజీ ద్వారా లోక్ అదాలత్‌లో పరిష్కరించామన్నారు. ఇందుకు సహకరించిన పార్టీలు, న్యాయవాదులకు ఆయన అభినందనలు తెలిపారు.

అధునాతన యంత్రం .. రోగులకు వరం

☛ అందుబాటులోకి ఎమ్మారై, సీటీస్కాన్ యంత్రాలు ☛ తక్కువ రుసుముతోనే ఖరీదైన పరీక్షలు

సమకూరిన ఎమ్మారై స్కానింగ్ యంత్రం

బళ్లారి, న్యూస్‌టుడే: కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు పేద, మధ్యతరగతి రోగులకు అందని ద్రాక్షగా మారాయి. వైద్యం కోసం అప్పులు చేసి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. కార్పొరేట్ ఆసుపత్రులు, రోగ నిర్ధారణ కేంద్రాలు వ్యాపార సంస్థలుగా మారిపోయాయి. ఈ నేపథ్యంలో జిల్లా ఆసుపత్రిలో ఎమ్మారై, సీటీ స్కానింగ్ యంత్రాలు వినియోగంలోకి రావడంతో పేదలు, మధ్యతరగతి రోగులకు ఎంతో సాంత్వన కలుగుతోంది.

రూ.12.14 కోట్లతో కొత్తవి ఏర్పాటు

నగర నడిబొడ్డున ఉన్న జిల్లా ఆసుపత్రిలోని ఎమ్మారై, సీటీ స్కాన్ యంత్రాలు రోగులకు సంజీవనిలా మారాయి. ఎన్ఎండీసీ కంపెనీ సీఎస్ఆర్ నిధులతో స్విట్జర్లాండ్ నుంచి రూ.12.14 కోట్లతో ఫిలిప్స్ కంపెనీకి చెందిన ఎమ్మారై యంత్రాన్ని కొనుగోలు చేశారు. జిల్లా ఆసుపత్రికి తలకు గాయాలు, వెన్నెముక సమస్యలు, మోకాలి నొప్పులతో బాధపడుతూ వచ్చే రోగులకు మొదట న్యూరో విభాగం వైద్యులు ఎమ్మారై స్కానింగ్ చేసిన తర్వాత చికిత్సలు చేస్తున్నారు. రెండు నెలల ముందు వరకు జిల్లా ఆసుపత్రికి వచ్చే నరాల సంబంధిత రోగులను బళ్లారి వైద్య కళాశాల, పరిశోధన కేంద్రం (బీఎంసీఆర్సీ) లేకుంటే బెంగళూరుకు పంపేవారు. నేడు జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగులతో పాటు బీఎంసీఆర్సీ పరిధిలోకి వచ్చే ట్రామా కేర్ ఆసుపత్రి రోగులను జిల్లా ఆసుపత్రికి పంపుతున్నారు. స్కానింగ్ చేసిన తర్వాత వైద్యులు మూడు గంటల్లో రిపోర్ట్ ఇస్తుండటంతో చికిత్సలు వేగంగా అందుతున్నాయి. కల్యాణ కర్ణాటక అభివృద్ధి మండలి నుంచి రూ.1.8 కోట్లతో సీటీ స్కానింగ్‌ను కొనుగోలు చేయడం విశేషం.

కార్పొరేట్ స్థాయి సేవలు

కార్పొరేట్ ఆసుపత్రిలో స్కానింగ్ చేయించుకోవడానికి రూ.5వేల నుంచి రూ.10వేల వరకు ఖర్చు అవుతుంది. జిల్లా ఆసుపత్రిలోని ఎమ్మారై స్కానింగ్ యంత్రంలో చేయడానికి బీపీఎల్ రేషన్ కార్డు ఉన్న రోగులకు రూ.1,200 నుంచి రూ.2వేలలోపు ఖర్చు అవుతుంది. ఏపీఎల్ రేషన్ కార్డుల దారులకు రూ.2 వేల నుంచి రూ.3 వేల ఖర్చు అవుతుంది. నిత్యం 5 నుంచి 8 మంది వరకు స్కానింగ్ చేస్తున్నారు.

కంప్యూటర్‌లో స్కానింగ్ వివరాల పరిశీలన

బెంగళూరు, మంగళూరు తర్వాత బళ్లారిలోనే..

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎమ్మారై యంత్రం అధునాతన శ్రేణికి చెందింది. ప్రస్తుతం బెంగళూరులో ఓ కార్పొరేట్ ఆసుపత్రి, మంగళూరులో ఓ ఆసుపత్రిలో ఈ యంత్రం ఉంది. ఉంది. అనంతరం బళ్లారి జిల్లా ఆసుపత్రిలో ఉండటం విశేషం. అధిక బరువు, లావు ఉన్న రోగులకు ఎమ్మారై స్కానింగ్ చేయడం గతంలో బెంగళూరు పంపేవారు. నేడు అలాంటి సమస్యలు లేకుండా జిల్లా ఆసుపత్రికి వచ్చినా స్కానింగ్ చేయవచ్చు. 45 నిమిషాలపాటు స్కానింగ్ చేస్తుంది. 3 గంటలలోపు రోగులకు నివేదిక అందజేస్తున్నారు.

అధునాతన సీటీ స్కానింగ్ యంత్రం

రోగులకు ఎంతో ప్రయోజనకరం



జిల్లా ఆసుపత్రికి ఎమ్మారై, సీటీ స్కానింగ్ యంత్రాలు రావడం రోగులకు ఉపయోగకరంగా మారింది. బీపీఎల్ రోగులకు 75 శాతం, ఏపీఎల్ రేషన్‌కార్డుదారులకు 50 శాతం వరకు ఖర్చు ఆదా అవుతుంది. తలకు బలమైన గాయాలు, స్పైనల్‌కార్డ్ రోగులకు తక్షణమే స్కానింగ్ చేసి, చికిత్స అందజేయకపోతే ప్రాణాలకు ప్రమాదం ఉంటుంది. ఇప్పుడు యంత్రాలు అందుబాటులోకి రావడంతో వేగవంతమైన ఫలితాలు వస్తాయి. చికిత్స అందించడానికి ఉపయోగపడుతుంది.

-డా.బసరెడ్డి, జిల్లా ఆసుపత్రి బాధ్యుడు, బళ్లారి

భక్తిశ్రద్ధలతో పడిపూజ

ప్రత్యేక అలంకరణలో అయ్యప్ప స్వామి

సాలుంచిమర క్యాంపు (కారటగి), న్యూస్‌టుడే: తాలూకాలోని సాలుంచిమర క్యాంపు శిర్డీ సాయిబాబా ఆలయ ప్రాంగణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం పడి పూజ భక్తిశ్రద్ధలతో జరిగింది. ఉదయం అభిషేకం అనంతరం స్వామి వారిని అలంకరించి పూజలు చేశారు. నవగ్రహ పూజ, సర్వదేవత మండపారాధన, సూర్య నమస్కారాలు, హోమం జరిగాయి. క్యాంపు వీధుల్లో స్వామి విగ్రహాన్ని ఊరేగించారు. మధ్యాహ్నం అన్న సంతర్పణ ఏర్పాటుచేశారు. గురుస్వాములు నేతృత్వంలో పడి పూజ జరిగింది. శిర్డీ సాయిబాబా ఆలయ సమితి, ధర్మశాస్త్ర అయ్యప్ప సేవా సమితి సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు, ప్రజలు పాల్గొన్నారు.

పరిశ్రమలు ఎక్కువ సంఖ్యలో రావాలి


మాట్లాడుతున్న నూతన అధ్యక్షుడు మధుసూదన్

హొసపేటె, న్యూస్‌టుడే: కల్యాణ కర్ణాటక ప్రాంతంలో ఎక్కువ సంఖ్యలో పరిశ్రమలు రావాలి, నిరుద్యోగులకు ఉపాధి అవకాశం కల్పించాలని భారతీయ ఇంజినీర్ల సంఘం మునిరాబాద్ విభాగం నూతన అధ్యక్షుడు కె.మధుసూదన్ పేర్కొన్నారు. మునిరాబాద్‌లో ఏర్పాటు చేసిన సంఘం నూతన అధ్యక్ష, కార్యదర్శి, సభ్యుల పదవి స్వీకార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కల్యాణ కర్ణాటకలో ఇంజినీరింగ్ విద్యనభ్యసించేవారి సంఖ్య ఎక్కువగా ఉంది, ఉద్యోగావకాశాలు లభించడంలేదని విచారం వ్యక్తంచేశారు. వారు స్వయం ఉపాధి కల్పించుకోవటానికి సంఘం నుంచి శిక్షణ ఇచ్చే ఉద్దేశం ఉందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి సయ్యద్ నదీముల్లాఖాద్రీ, మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎం.శశిధర, డాక్టర్ శరత్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులు కళామతల్లి ముద్దుబిడ్డలు

హొసపేటె, న్యూస్‌టుడే: విద్యార్థులందరిలో అద్భుతమైన కళ దాగుంటుంది, దాన్ని వెలికి తీసి ప్రోత్సహించాల్సిన బాధ్యత అందరిపైన ఉందని విజయనగర జిల్లా అదనపు ఎస్పీ మంజునాథ్ పిలుపునిచ్చారు. జిల్లా విద్యాశాఖ, ఉపాధ్యాయుల సంఘాలు సంయుక్తంగా సోమవారం ఇక్కడ ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి ప్రతిభా కారంజీ, కళోత్సవ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు మెరుగైన విద్యనందిస్తే చాలదు, పాఠ్యేతర కార్యక్రమాల్లో వారిని ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థుల యక్షగాన, జానపద, భరతనాట్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. హుడా అధ్యక్షుడు మహ్మద్ ఇమామ్ నియాజి, తాలూకా విద్యాశాఖ అధికారి శేఖరప్ప హొరపేటె, ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు బి.బి.శివానంద్, మార్కండేశ్వర పాఠశాల అధ్యక్షుడు బి.జయరామ్ పాల్గొన్నారు.

ప్రతిభా కారంజీ, కళోత్సవాన్ని ప్రారంభిస్తున్న అదనపు ఎస్పీ మంజునాథ్

ఘనంగా ముగిసిన గీతోత్సవం

సిరుగుప్పలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణ గీతా సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో మార్కండేయస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న గీతా సాంస్కృతిక ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. సంప్రదాయ కళలు నేటి తరానికి అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ట్రస్ట్ అధ్యక్షుడు జానకీరామ్ పిలుపునిచ్చారు. భరతనాట్యం, జానపద, భక్తి గీత నృత్యప్రదర్శన, సంగీతాలాపన, గీతాలాపన తదితర కార్యక్రమాలు భక్తులను తన్మయపరిచాయి. కళాకారులకు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రముఖులు వెంకటరమణ, చంద్రశేఖర్, రాజు, విజయభాస్కర్, కళాకారులు, భక్తులు పాల్గొన్నారు.

కళాకారులు, సాధకులను సత్కరిస్తున్న గీతామందిరం ప్రతినిధులు జానకీరామ్, చంద్రశేఖర్ తదితరులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: అయ్యప్పస్వామి నామస్మరణతో తాలూకా క్రీడా మైదానం మార్మోగింది. కొత్త అయ్యప్ప స్వామి దేవస్థాన సమితి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి తాలూకా క్రీడా మైదానంలో 12వ వార్షికోత్సవం, లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దీపోత్సవంలో శ్రీరామ, అయ్యప్ప స్వామి, మణికంఠ, త్రిశూలం, దండ, డమరుకం, స్వస్తిక్, ఓం తదితర ఆకారాలతో జ్యోతులను పెట్టి మాలధారులు దీపాలను వెలిగించారు. అయ్యప్ప స్వామికి ప్రత్యేక వేదిక సిద్ధం చేసి విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు, అభిషేకాలు చేశారు.

నేత్రపర్వంగా..అయ్యప్పకు పూజలు

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: కళాంజలి నాట్యాలయంలో శబరి అయ్యప్ప స్వామికి నేత్రపర్వంగా పూజలు నిర్వహించారు. గణపతి, అయ్యప్పస్వామి, కార్తికేయ స్వాములకు అభిషేకాలు చేశారు. పుష్పాలతో అలంకరించారు. అయ్యప్ప మాలధారులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి కీర్తనలు ఆలపించారు. నాట్యాలయంలో ఏటా మార్గశిరమాసంలో అయ్యప్ప పూజలు నిర్వహిస్తామని నాట్యాచార్యిణి శ్రీజారెడ్డి తెలిపారు. మాలధారులకు, భక్తులకు, నృత్య కళాకారులకు అన్నసంతర్పణ చేశారు. గురుస్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కళాంజలి నాట్యాలయంలో అయ్యప్ప పూజలో పాల్గొన్న నృత్య కళాకారులు

కూచిపూడి నృత్యం చేస్తున్న చిన్నారి

సిరుగుప్ప: అలంకరణలో అయ్యప్పస్వామి

అన్న దాసోహానికి రొట్టెల సేకరణ

రొట్టెల సేకరణ కోసం కట్టిన జోళె... చెన్న బసవతాత చిత్రపటం వద్ద ట్రస్టు ప్రతినిధులు

కారటగి, న్యూస్‌టుడే: గంగావతి చెన్న బసవతాత జాతర సందర్భంగా నిర్వహించే అన్న దాసోహానికి కారటగి శరణ బసవేశ్వర ఆలయ కల్యాణ మంటపంలో రొట్టెల సేకరణ కోసం జోళె కట్టారు. ఆలయ అర్చకులు ముత్తయ్య స్వామి హిరేమఠ పూజ నిర్వహించి జోళెలో రొట్టెలు వేయడం ద్వారా సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శివయోగి చెన్న బసవ సేవా ట్రస్టు ప్రతినిధులు మాట్లాడుతూ తాత జాతర అన్న దాసోహానికి ఏటా అందరి సహకారంతో ఇక్కడి నుంచి రొట్టెలు, బూంది (మిఠాయి) పంపిస్తున్నాం. కొందరు దాతలు రొట్టెలు, మరి కొందరు డబ్బు ఇస్తున్నారు. డబ్బుతో బూందీ సిద్ధం చేసి పంపిస్తామన్నారు.

జంప్ రోప్ పోటీలో మెరిసిన ఐశ్వర్య

విద్యార్థిని ఐశ్వర్యను అభినందిస్తున్న పాటిల్ కళాశాల అధ్యాపకులు

సింధనూరు, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి జంప్‌రోప్ పోటీలో సింధనూరులోని పాటిల్ కళాశాల పీయూసీ ద్వితీయ సంవత్సరం సైన్స్ విద్యార్థిని ఐశ్వర్య ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. కొప్పళ జిల్లా హనుమసాగర్‌లో ఈ నెల 13, 14 తేదీల్లో ఈ పోటీలు జరిగాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ (ప్రీ-యూనివర్సిటీ) ఈ రాష్ట్రస్థాయి పీయూసీ విద్యార్థుల కోసం 2025-26 ఏడాదికి ఈ క్రీడా పోటీలను నిర్వహించింది. 30 సెకెన్ల జంప్‌రోప్ రాష్ట్రస్థాయి పోటీలో సింధనూరు విద్యార్థిని ఐశ్వర్య సత్తాచాటి ద్వితీయ స్థానంలో నిలిచింది. సోమవారం పాటిల్ కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పాటిల్ మాట్లాడుతూ..ఓ వైపు చక్కగా చదువుతూ మరోవైపు క్రీడలపై దృష్టి సారించి సాధన చేయడం మామూలు విషయం కాదు. ఈ విషయంలో ఐశ్వర్య చక్కని ప్రతిభ చాటిందని అభినందించారు. సంస్థ అధ్యక్షుడు పంపాపతి, అభివృద్ధి సమితి అధ్యక్షుడు న్యాయవాది శరణబసవ, పాలనాధికారి నెక్కంటి భారతీకృష్ణ, ప్రాచార్యులు మారుతీ భండార్కర్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నాటకాల ప్రదర్శన

సిరుగుప్ప, న్యూస్‌టుడే: మనిషి మనస్సును గెలిచే శక్తి నాటక ప్రదర్శనలతో సాధ్యపడుతుందని హాళెకోట మఠాధిపతి సిద్ధబసవ మహాస్వామి పేర్కొన్నారు. అమృతేశ్వర ఆలయ ప్రాంగణంలో ఆదివారం రాత్రి అమృతేశ్వర దేవాలయ ట్రస్ట్, నేహరంగ నాటకోత్సవ సమితి సంయుక్తాధ్వర్యంలో కత్తెల దారి దూర (చీకటి దారి దూరం) నాటక ప్రదర్శన చేశారు. కార్యక్రమాన్ని ఇతర స్వామీజీలు, అతిథులతో కలిసి ప్రారంభించి ఆయన మాట్లాడుతూ మనిషి మానవీయ విలువలతో కూడిన జీవనం సాగించినప్పుడే ఉత్తమ సమాజ నిర్మాణం సాధ్యపడుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు నాటక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. బళగనూరు చిక్కవకొప్ప స్వామీజీ, బసవమఠం బసవభూషణ స్వామీజీ, నేహరంగ అధ్యక్షుడు ఆర్.సదాశివ, వైద్యులు మధుసూదన కారిగనూరు, అచ్చుత్‌కుమార్, విశ్రాంత ప్రధాన ఆచార్యులు శివకుమార్ బళిగార్, బసవరాజ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆర్.బసవలింగప్ప పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న స్వామీజీలు, అతిథులు

చీకటి దారి దూరం నాటకంలో విద్యార్థుల ప్రదర్శన

అవినీతిరహిత పాలనకు కేఆర్ఎస్ కృషి

కంప్లి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో అవినీతిరహిత పాలనకు కర్ణాటక రాష్ట్ర సమితి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు యుగంధర నాయుడు తెలిపారు. కంప్లి అంబేడ్కర్ కూడలిలో సోమవారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నో సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ కార్యాలయాల్లో సక్రమంగా పనులు జరగడం లేదు. అక్రమ మద్యం విక్రయాల నియంత్రణ, అవినీతిరహిత పాలన కోసం కేఆర్ఎస్‌కు యువత మద్దతు తెలపాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. నాయకులు ప్రకాశ్ రెడ్డి, ఎం.రవి గోనాళ, నాయకర దుర్గప్ప, రియాజ్ అహ్మద్, ఎం.మహంతేశ్, నారాయణ స్వామి పాల్గొన్నారు.

కంప్లిలో పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియలో పాల్గొన్న కేఆర్ఎస్ నాయకులు

సత్తా చాటిన బెస్ట్ విద్యార్థులు

బళ్లారి, న్యూస్‌టుడే: పదవీ పూర్వ శిక్షణశాఖ ఆధ్వర్యంలో తమకూరులో జరిగిన రాష్ట్ర స్థాయి సాంస్కృతిక కార్యక్రమల్లో బళ్లారి బెస్ట్ పదవీ పూర్వ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ద్వితీయ పీయూసీ విద్యార్థిని కుసుమా జానపద నృత్యంలో ద్వితీయ స్థానం, మహాలక్ష్మి ఆంగ్లం క్విజ్‌లో ప్రథమ స్థానంలో నిలిచారు. కళాశాల ఛైర్మన్ కోనంకి రామప్ప, ఉపాధ్యక్షుడు తిలక్‌కుమార్, కార్యదర్శి మన్నెం శ్రీనివాసులు, ప్రధాన ఆచార్యులు వెంకటేశ్వరరావ్, ఉప ఆచార్యులు శ్రీనివాసరెడ్డి అభినందించారు.

రాష్ట్ర స్థాయి సాంస్కృతిక పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులతో ప్రధాన ఆచార్యులు, ఉప ఆచార్యులు

నేటి నుంచి దావణగెరలో ధనుర్మాస వ్రత మహోత్సవం

దావణగెర (కంప్లి), న్యూస్‌టుడే: దావణగెరలోని విద్యానగర్ షామియానా ప్రాంతంలో మంగళవారం నుంచి జనవరి 15 వరకు ధనుర్మాస వ్రత మహోత్సవాలు జరగనున్నాయని వికాస తరంగిణి, అండాళ్ గోష్ఠి ప్రతినిధులు భావ నారాయణ, బిక్కిన సత్యనారాయణ మూర్తి తెలిపారు. రోజూ ఉదయం 6 గంటల నుంచి 7.30 వరకు సేవా కాల, తీర్థ ప్రసాద వితరణ ఉంటాయి. 16న అవతారిక, 21న పిల్లల విద్యాభ్యాసం కోసం లక్ష్మీ హయగ్రీవ పూజ, 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనం, 1న తులసి అర్చన, 2న లక్ష్మీ పూజ, 8న దీపోత్సవం, 11న నీరాట ఉత్సవం, 12న ప్రసాద సమర్పణ ఉంటాయి. 15న సాయంత్రం తొగటవీర కల్యాణ మంటపంలో గోదా రంగనాథ స్వామి కల్యాణం, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు ఉంటాయని వివరించారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

బళ్లారి, న్యూస్‌టుడే: తాలూకా మోకా గ్రామం ఈశ్వర దేవస్థానం సమీపంలో గుర్తుతెలియని వృద్ధుడి(70) మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని బళ్లారి వైద్య కళాశాల, పరిశోధన కేంద్రానికి తరలించారు. వృద్ధుడు అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందినట్లు ప్రాథమికంగా గుర్తించారు. 4.5 అడుగుల ఎత్తు, సాధారణ శరీరాకృతి, గోధుమ రంగు వంటి గుర్తులు ఉన్నాయి. మృతుడి సంబంధికులు ఉంటే మోకా పోలీసులను సంప్రదించాలన్నారు.

17న బళ్లారి వీఎస్కేయూలో శిబిరం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి విజయనగర శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం రాష్ట్రీయ సేవా యోజన సంఘం సంయుక్తంగా ఈ నెల 17న ఉదయం 10.30 గంటలకు ఎన్.ఎస్.ఎస్. విభాగం అధ్యాపకులకు శిక్షణా శిబిరం, స్వయం సేవకులకు పురస్కారాలు అందజేస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో వీఎస్కేయూ ఉపకులపతి ఎం.మునిరాజు, రిజిస్ట్రార్ ఎన్.ఎం.సాలి, అధికారి నాగరాజు తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

15-12-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1617.88	1629.18
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	431	3,122
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	16,777	5,961
నీటి నిల్వ (టి.ఎం.సి)	55.583	91.014

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

శామనూరు మృతి తీరని లోటు

బళ్లారి: శివశంకరప్పకు నివాళులర్పిస్తున్న సంఘం సభ్యులు

బళ్లారి, న్యూస్‌టుడే: అఖిల భారత వీరశైవ లింగాయత మహాసభ అధ్యక్షుడు, ఎమ్మెల్యే, మాజీ మంత్రి, దావణగెర బాపూజీ విద్యా సంస్థల వ్యవస్థాపకుడు శామనూరు శివశంకరప్ప మృతికి పలువురు నివాళులర్పించారు. బళ్లారి జిల్లా అఖిల భారత వీరశైవ లింగాయత మహాసభ జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన శ్రద్ధాంజలి సభలో శామనూరు శివశంకరప్ప చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వీరశైవ సమాజ అభివృద్ధికి శ్రమించారు. రాజకీయంలో క్రమశిక్షణ గల నేతగా కాంగ్రెస్‌లో గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. శామనూరు శివశంకరప్పకు ధార్మిక భావనలతో పలు మఠాధీశులు ఆశీర్వాదంతో శిక్షణ ప్రేమికుడిగా మారారు. దేశంలో సీనియర్ రాజకీయ నేతగా ప్రత్యేక గుర్తింపు పొందారన్నారు. నేటి యువతీ, యువకులు శామనూరు శివశంకరప్ప మార్గదర్శనంతో ముందుకు వెళ్లాలన్నారు. కన్నడ సాహిత్య పరిషత్ జిల్లా అధ్యక్షుడు డా.నిష్ఠిరుద్రప్ప, దరూరు శాంతినగౌడ, చెన్నబసవ స్వామి, సుమారెడ్డి, నాగరాజస్వామి, అరుణ్‌కుమార్, చంద్రమోహన్, మల్లికార్జున, వీరేశ్ ఆదోని, చంద్రమౌళిస్వామి, వీరభద్రగౌడ, శ్రీనివాసరెడ్డి, శంకరగౌడ, మంజునాథ, విరుపాక్షి గౌడ, శ్రీధరగడ్డ కట్టి చెన్నబసవ స్వామి పాల్గొన్నారు.

మాన్వి: మాజీ మంత్రి, అఖిల భారత వీరశైవలింగాయత మహాసభ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ శామనూరు శివశంకరప్ప మృతికి స్థానిక వీరశైవ లింగాయత సముదాయం ప్రముఖులు నివాళులర్పించారు. బసవకూడలి వద్ద శామనూరు చిత్రపటానికి నివాళులర్పించి పలువురు మాట్లాడారు. వీరశైవ సంఘం అధ్యక్షుడు హరిహరపాటిల్, కార్యాధ్యక్షుడు శ్రీధర్‌స్వామి, జగదీశ్, వీరనగౌడ, రామనగౌడ, శ్రీశైలగౌడ, గురుసిద్ధప్పగౌడ, లోక్‌నాథ్, సుధాకర్, విరూపాక్షిగౌడ, చంద్రప్పగౌడ, విరుపణ్ణ, శశిధర్‌గౌడ, సురేష్‌నాడగౌడ, రుద్రమునిస్వామి, వీరభద్రప్ప, రాజుస్వామి, వి.టి.శరణ, సి.రాజు తదితరులు పాల్గొన్నారు.

సిరుగుప్ప: దావణగెర శాసనసభ్యుడు దివంగత శామనూరు శివశంకరప్ప సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని మాజీ శాసనసభ్యుడు టి.ఎం.చంద్రశేఖరయ్యస్వామి పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీశైల సాంస్కృతిక భవనంలో వీరశైవ లింగాయత మహాసభ ఆధ్వర్యంలో సోమవారం ఆయన సంతాపసభ నిర్వహించారు. ఇతర ప్రతినిధులతో కలిసి శామనూరు చిత్రపటానికి పూలు జల్లి నివాళుర్పించారు. ప్రముఖుడు బసవభూషణ స్వామి, పికార్డ్ బ్యాంకు అధ్యక్షుడు చొక్కా బసవనగౌడ, సీనియర్ న్యాయవాది హెచ్‌కె.మల్లికార్జున స్వామి, వీరశైవ లింగాయత మహాసభ అధ్యక్షుడు చన్నబసవన గౌడ పాల్గొన్నారు.

కంప్లి: అఖిల భారత వీరశైవ మహాసభ జాతీయ అధ్యక్షుడు, ఎమ్మెల్యే శామనూరు శివ శంకరప్ప మృతికి కంప్లిలో వీరశైవ సంఘం సంతాప సభ నిర్వహించింది. ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. పలువురు ఆయన సేవలను కొనియాడారు. వీర శైవ సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు. తాలూకాలోని ఎమ్మిగనూరు హంపీ సావిర దేవర మఠంలోనూ సంతాప సభ జరిగింది. వామదేవ శివాచార్య స్వామీజీ, తదితరులు పాల్గొన్నారు.

మాన్విలో నివాళులర్పిస్తున్న వీరశైవలింగాయత సముదాయం ప్రముఖులు

సింధనూరు: శామనూరు శివశంకరప్ప రూపంలో పార్టీ ఓ పెద్దదిక్కును కోల్పోయినట్లయిందని ఆర్‌డీసీసీ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు పంపనగౌడ బాదర్లి ఆవేదన వ్యక్తం చేశారు. సింధనూరు కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం కర్ణాటక విధానసభ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి శామనూరు శివశంకరప్ప మృతితో ఏర్పాటు చేసిన శ్రద్ధాంజలి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శామనూరు అంతటి మహావ్యక్తి మరొకరు లభించరని పంపనగౌడ అన్నారు. తాలూకా కాంగ్రెస్ నాయకులు ఖాజీ మాలిక్, అనిల్‌కుమార్, లింగప్ప దడేసుగూరు, ఎన్.అమ్రేశ్ పాల్గొన్నారు.

సిరుగుప్ప: శామనూరు శివశంకరప్ప చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ప్రతినిధులు, సభ్యులు

కంప్లి: సంతాపసభలో పాల్గొన్న వీరశైవ సముదాయ నాయకులు, మహిళలు

(c) eenadu

ఉపనగరాలకు మహా రహదారులు!

రాజధాని బెంగళూరు విస్తరణ దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. ప్రతిపాదిత ఉపనగరాల నిర్మాణాల నేపథ్యంలో మహా రహదారులతో వాటిని అనుసంధానం చేసే పనుల వేగం పెరిగింది. ట్రాఫిక్ ఇక్కట్లు లేకుండా ఈ జనావాసాలు ఒదిగిపోనున్నాయి.

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : నగర శివార్లలో తలెత్తనున్న ఐదు ఉపనగరాలను అనుసంధానం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పలు మార్గాల (రింగ్‌రోడ్డు) నిర్మాణం చేపట్టింది. ప్రస్తుతం బిడది, మాలూరు, మైసూరు రోడ్డును కలుపుతూ పనులు వేగంగా సాగిస్తున్నారు. ఐదు ప్రాంతాలనూ అనుసంధానం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 112 కిలోమీటర్ల పొడవునా పనులు చేపట్టాలని నిర్ణయించింది. హొసకోట-నందగుడి, కాడుగోడి-చంద్రపుర, బిడది, హోసకెరెహళ్లి- కనకపుర, మాగడి- నెలమంగల మధ్య ప్రాంతాల్లో ఉపనగరాలు రూపుదాల్చుతాయి. ఆ పనుల బాధ్యతలను గృహ నిర్మాణ శాఖకు అప్పగించారు. నందగుడి, కాడుగోడి, నెలమంగల, బిడది ప్రాంతాల్లో భూస్వాధీన ప్రక్రియ మొదలైంది. మాలూరు-కాడుగోడి మధ్య రెండు వేల ఎకరాలు, నందగుడి మధ్య ఐదువేల ఎకరాలు, బిడది, నెలమంగల చుట్టుపక్కల రెండు వేల ఎకరాల చొప్పున సమకూర్చుతున్నారు. నగరానికి వస్తున్న వలసలు, ఒత్తిళ్లను నియంత్రించేందుకు ఐదు ఉపనగరాలను అభివృద్ధి చేయాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం తీర్మానించిన విషయం తెలిసిందే. ఆ పనుల ప్రారంభానికి ముందుగా రింగ్‌రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఉపనగరాలకు కావేరి నీటితో పాటు చుట్టుపక్కల ఉన్న చెరువుల నుంచి జలవసతి కల్పిస్తారు. పర్యావరణ హిత ప్రాంతాలకు కొత్త ఆవాసాలను తీర్చిదిద్దనున్నారు.

ఉప నగరాల కోసం అభివృద్ధి చేస్తున్న రింగ్‌రోడ్డు | బిడది దిశగా సాగే రహదారి నిర్మాణం సొబగులు | మాలూరు సమీపాన కూడలిలో వంతెనల నిర్మాణం

ఆలయం ప్రధాన వీధిలో వేదవర్ధన తీర్థ, ఇతర భక్తులు

పల్లకీలో ఆభరణాలు తీసుకువస్తున్న మఠం ప్రతినిధులు, భక్తులు

పర్యాయ ఉత్సవ పతాక రెపరెపలు

ఉడుపి, న్యూస్‌టుడే : ఉడుపి అష్ట మఠాల మఠాధిపతులు కృష్ణుని ఆలయంలో పూజలు చేసేందుకు.. ఒక్కొరు రెండేళ్ల పాటు అధికారాన్ని సొంతం చేసుకోవడం ఆనవాయితీ. ప్రస్తుతం పుత్తిగె మఠాధిపతి నేతృత్వంలో కృష్ణుడు పూజలు అందుకుంటున్నారు. వచ్చే ఏడాది జనవరి 18న ఆ వంతు శిరూరు మఠానికి దక్కనుంది. మఠాధిపతి వేదవర్ధన తీర్థ రానున్న రెండేళ్ల పాటు ఆలయ నిర్వహణలో కీలక పాత్రను పోషించనున్నారు. వేదవర్ధన చిన్న వయసులోనే సర్వజ్ఞ పీఠాన్ని అధిరోహించనున్నారని శిరూరు మఠం ప్రతినిధులు తెలిపారు. అధికార మార్పిడిని పర్యాయ ఉత్సవాలుగా నిర్వహిస్తారు. ఉత్సవాలకు ముందస్తుగా సంప్రదాయంగా నిర్వహించే ధాన్య ముహూర్తాన్ని ఉడుపి ఆలయంలో ఆదివారం రాత్రి ప్రారంభించారు. ఉడుపిలో కృష్ణ దేవుడిని 'అన్న బ్రహ్మ' అని పిలుస్తారు. అందుకే కృష్ణునికి నిత్యం అనేక పూజలతో పాటు రకరకాల భక్ష్యాలను నైవేద్యంగా పెడతారు. మరో వైపు భక్తులకు అన్న ప్రసాదాన్ని వితరణ చేస్తారు. ఉత్సవాల సమయంలో భక్తులకు అన్నప్రసాదం కోసం ధాన్యాన్ని సేకరించే ప్రక్రియను శిరూరు మఠం ప్రారంభించింది. మఠంలో వివిధ ధార్మిక కార్యక్రమాలను నిర్వహించింది. కృష్ణదేవుడు, అనంతేశ్వరుడు, చంద్రమౌళీశ్వర దర్శనం అనంతరం వందలాది మంది భక్తులు బియ్యం మూటలను పెట్టుకొని పల్లకీతో పాటు రథం వీధిలో నడిచారు. కృష్ణుని ఆలయం పరిధిలోని పాకశాల మండలి కార్యాలయం వద్ద నేల మాళిగలో బియ్యం మూటల్ని ఉంచి పూజలు చేశారు. శిరూరు మఠానికి శ్రీలక్ష్మీవర తీర్థ ఉన్నప్పుడు పలు కార్యక్రమాలను చురుకుగా నిర్వహించేవారు. ఆయన హఠాన్మరణంతో వేదవర్ధన తీర్థ బాధ్యతలు చేపట్టడం తెలిసిందే.

పూజల్లో భక్తులు, మఠం ప్రతినిధులు

గ్రేటర్ బెంగళూరు ఎన్నికలకు కాంగ్రెస్ దరఖాస్తుల ఆహ్వానం

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) పరిధిలోని ఐదు నగర పాలికెల పరిధిలో విస్తరించిన 369 వార్డుల్లో పోటీ చేయాలనే ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి కాంగ్రెస్ పార్టీ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. సామాన్య వర్గాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తుతో పాటు రూ.50 వేలు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన అభ్యర్థులు రూ.25 వేలు డిపాజిట్ చేయాలని పీసీసీ అధ్యక్షుడు- ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ సూచించారు. అలా సమకూరే మొత్తాన్ని నగర కాంగ్రెస్ భవన్ నిర్మాణం కోసం వెచ్చిస్తామని వివరించారు. ఆయా వార్డుల రిజర్వేషన్ జాబితా ఇంకా సిద్ధం కాలేదు. ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో తెలియకున్నా.. కాంగ్రెస్ ఇలా ముందడుగు వేయడం రాజకీయవర్గాల్లో చర్చకు కారణమైంది. నగర వ్యాప్తంగా పార్టీ శ్రేణుల నుంచి కనీసం వెయ్యి దరఖాస్తులు వస్తాయని అంచనా వేస్తుండగా.. పోటీ ఈసారి తీవ్రంగా ఉంటుందని, డబ్బు ఉన్న వారే దూకుడు ప్రదర్శిస్తారనే సమాచారం లేకపోలేదు.

సువర్ణ సౌధ ఆవరణలో వృక్ష మాత సాలుమరద తిమ్మక్క విగ్రహానికి నమస్కరిస్తున్న సిద్ధరామయ్య

ఎగువ సభలో జార్జ్‌తో మాట్లాడుతున్న సభ్యుడు గోవిందరాజు..

శామనూరు శివశంకరప్పకు నివాళి అర్పిస్తున్న ఎగువసభ సభ్యులు

సభా పర్వంలో విషాద వదనాలు

శివశంకరప్పకు నివాళిగా విషాద సంగీతాన్ని వినిపిస్తున్న కళాకారులు

ప్రసంగిస్తున్న విపక్ష నేత చలువాది నారాయణ స్వామి

బెళగావి, యశంతపుర, న్యూస్‌టుడే : కీలక చర్చలకు వేదికగా మారాల్సిన ఉభయసభలూ సోమవారం నిశ్శబ్ద వాతావరణాన్ని తలపించాయి. సీనియరు సభ్యుడు, మాజీ మంత్రి శామనూరు శివశంకరప్ప మృతికి నివాళిగా విధాన పరిషత్, విధానసభ మంగళవారానికి వాయిదా పడ్డాయి. సోమవారం ఉదయం దిగువ సభ ప్రారంభమైన వెంటనే స్పీకర్ యూటీ ఖాదర్ సంతాప సూచనా నిర్ణయాన్ని ప్రకటించగా.. ఎగువ సభాధ్యక్షుడూ ఇదే తరహా నిర్ణయాన్ని వెల్లడించారు. విధానసభలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, మంత్రులు మునియప్ప, మహదేవప్ప, జమీర్ అహ్మద్ ఖాన్, సభ్యులు సురేశ్ కుమార్, హెచ్‌సీ బాలకృష్ణ, యూబీ బణకార్, సీసీ పాటిల్, శివలింగేగౌడ, అప్పాజి నాడగౌడ, హెచ్‌డీ రంగనాథ్, సిద్ధు సవది, డాక్టర్ శ్రీనివాస్, జీటీ పాటిల్, సిమెంట్ మంజు, అరగ జ్ఞానేంద్ర తదితరులు శివశంకరప్ప సుదీర్ఘ రాజకీయ జీవితాన్ని గుర్తు చేసుకున్నారు. ఎగువ సభలోనూ సభ్యులు, మంత్రులు శివశంకరప్పకు నివాళి ప్రకటించారు. 'దావణగెర ధనిగా పేరున్నా. . పేదల సంక్షేమానికి ఆయన ఎంతో శ్రమించారు. విద్యారంగ ప్రగతికి శామనూరు చేసిన కృషి మరచిపోలేనిది. మాంచెస్టర్ ఆఫ్ కర్ణాటకగా పేరొందిన ఆ పారిశ్రామిక నగరిలో ఇంజినీరింగ్, వైద్య, వృత్తివిద్య కళాశాలల ప్రారంభానికి ఆయన ఎంతో చెమటోడ్చారు. వీరశైవ లింగాయత సమాజ ఉన్నతికి కంకణం కట్టుకున్నారు..' అని సభ్యులు మననం చేసుకున్నారు. ఉభయ సభల కలాపాలను స్థానికులు, విద్యార్థులు వీక్షించారు. కొంత సమయం అనంతరం ఎగువ సభ కూడా వాయిదా పడింది. సువర్ణ సౌధ ఆవరణలో శామనూరుకు నివాళి సూచనగా కళాకారులు విషాద సంగీతాన్ని వినిపించారు.

ఎగువ సభ కలాపాలను వీక్షిస్తున్న విద్యార్థులు, స్థానికులు

పరిషత్‌లో భాజపా సీనియర్ సభ్యుడు రవికుమార్

గదగ డీసీ కార్యాలయానికి బాంబు బెదిరింపు

గదగ, న్యూస్‌టుడే : జిల్లాధికారి కార్యాలయంలో బాంబు పెట్టామని వచ్చిన ఈ-మెయిల్ గదగలో కొంత సమయం కలకలానికి కారణమైంది. సోమవారం ఉదయం 10 గంటలకు డీసీ కార్యాలయానికి వచ్చిన సిబ్బంది 'అర్జా అశ్విన్ శేఖర్' అనే వ్యక్తి పేరిట వచ్చిన ఈ-మెయిల్‌లో పాలన భవనంలోని ఐదు చోట్ల బాంబులు పెట్టామని ఉంది. తక్షణమే కార్యాలయం సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. బాంబు నిష్క్రియదళాలు, శ్వాన దళాలతో వచ్చిన పోలీసులు అన్ని చోట్లా సోదాలు నిర్వహించి, అది ఉత్తుత్తి బెదిరింపుగా తేల్చారు. మధ్యాహ్నం వరకు జిల్లాధికారి కార్యాలయం సిబ్బంది, ఇతర శాఖ సిబ్బంది అందరూ బయటకు వచ్చి ఆతృతగా వేచి చూశారు. సైబర్ పోలీసులు ఈ-మెయిల్ ఆధారంగా దర్యాప్తు చేపట్టారని డీఎస్పీ ముర్తుజా ఖాజి తెలిపారు.

★ ఇదే తరహా బాంబు బెదిరింపు దక్షిణ కన్నడ జిల్లాధికారి కార్యాలయానికి కూడా వచ్చింది. అక్కడ సోదాల అనంతరం అది ఉత్తుతి బాంబు బెదిరింపుగా గుర్తించారు. కార్యాలయం అధికారుల ఫిర్యాదుతో సైబర్ క్రైమ్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

శెట్టిహళ్లిలో పోలీస్ భద్రత

మండ్య, న్యూస్‌టుడే : మద్దూరు తాలూకా కేఎం దొడ్డి పరిధి కె.శెట్టిహళ్లి గ్రామంలో అంబేడ్కర్ పేరిట ఏర్పాటు చేసిన నామ ఫలకాన్ని కొందరు దుండగులు సోమవారం ఉదయం ధ్వంసం చేశారు. దాన్ని తొలగించిన చోటే కొత్తగా మరో ఫలకాన్ని ఏర్పాటు చేయాలని స్థానిక దళిత సంఘాల నేతలు, కార్యకర్తలు డిమాండ్ చేశారు. గ్రామంలో 30 గుంటల భూమి పంచాయతీ పరిధిలోనే ఉంది. అక్కడ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవన పేరిట నిర్మాణాన్ని చేపట్టాలని గ్రామపంచాయతీ, తాలూకా, జిల్లా పాలన అధికారులు, సంక్షేమ శాఖ అధికారులకు దళిత నేతలు విన్నపాలను చేసుకున్నారు. అందులో భాగంగా ఒక శిలాఫలకాన్ని, నామఫలకాన్ని స్థానికులు ఏర్పాటు చేసుకున్నారు. అగ్రవర్ణాలకు చెందిన యువకులు దానికి అభ్యంతరం చెబుతూ, దాన్ని పగలగొట్టారనే ఆరోపణలు వచ్చాయి. ఘర్షణలకు అవకాశం ఇవ్వకుండా గ్రామంలో పోలీసులతో బందోబస్తు కల్పించారు.

విమానాశ్రయంలో అపూర్వ ఉద్యానవనం

రెండో టెర్మినల్ నుంచి ఉద్యానవనానికి నూతన మార్గం

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : బెంగళూరు కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం రెండో టెర్మినల్ వద్ద కొత్తగా ఉద్యానవనాన్ని అభివృద్ధి చేశారు. అందులో ప్రయాణికులు విహరించేందుకు సోమవారం నుంచి అవకాశం కల్పించారు. ఆ ఉద్యానవనాన్ని పూర్తిగా వెదురుతో నిర్మించారు. అందులోనికి ప్రవేశ రహదారి, లోపల నడక దారులు, విశ్రాంతి ఆసనాలన్నీ వెదురుతో చేసినవే! వాటి మధ్య పచ్చందం వెల్లివిరుస్తోంది. ఈ ప్రాంగణ రక్షణ గోడలూ కలపతో చేసినవే. అదులోని మధ్య భాగంలో కాఫీ కేంద్రం ప్రత్యేకం. ఉద్యానవనంలోకి ప్రవేశించే ముందే విశ్రాంతి తీసుకునే లాంజ్ ఏర్పాటు చేశారు. ఈ టెర్మినల్ నుంచి విదేశీ విమానాలే అధికకంగా సంచరిస్తాయి. విదేశీ పర్యాటకులను దృష్టిలో ఉంచుకుని విస్తరించిన వనంలో ఆయుర్వేద మొక్కలు గుబాళిస్తున్నాయి!

ఉద్యానవనంలోకి వెళ్లే దారిలో ప్రయాణికుల లాంజ్ ఇదీ

మంగళూరు.. రేసర్ల దూకుడు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : సాహసానికి ప్రతీకగా సాగే మోటారు ర్యాలీ పోటీలు యువతను ఉర్రూతలూగించాయి. జాతీయ కే-1000 మోటారు ర్యాలీ పోటీల్లో మంగళూరుకు చెందిన మస్క రెన్వాస్- కొడుగు టీఎస్‌ఐ రేసింగ్ సహ డ్రైవర్ గగన్ కరుంబయ్య హ్యాట్రిక్ విజేతలుగా నిలిచారు. తుమకూరు సమీప గుబ్బిలో బ్లూబ్యాండ్ స్పోర్ట్స్ ఎఫ్‌ఎంఎస్‌సీఐ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన జాతీయ ర్యాలీలో మస్క రైన్వాస్ తన మిత్రుడు గగన్ కరుంబయ్య తోడుగా దూసుకెళ్లారు. హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన ఆదిత్య ఠాకూర్- వీరేంద్ర కశ్యప్ జంట రెండో స్థానాన్ని దక్కించుకుంది. శశాంక్ జమ్వాల్- రఘురామ్ అనే రేసర్లు మూడో స్థానాన్ని పొందారు. ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగిన సాహస పోటీ మహిళల విభాగంలో బెంగళూరుకు చెందిన ప్రగతిగౌడ విజేతగా నిల్చి తొలి మహిళా డ్రైవర్‌గా చరిత్ర సృష్టించింది. 2022 ఎఫ్‌ఐఏ ఆసియా పసిఫిక్ కప్ ట్యాలెంట్ హంట్ పోటీలో గెలిచిన ప్రగతిగౌడ- సహ డ్రైవర్ చంద్రమౌళితో కలిసి ఈ పోటీల్లో పాల్గొన్నారు.

హ్యాట్రిక్ విజేతలు.. గగన్‌కరుంబయ్య- మస్క రెన్వాస్

మరో విభాగంలో గెలుపొందిన ప్రగతిగౌడ- సహాయకులు చంద్రమౌళి

ఇంజినీరు సమయస్ఫూర్తితో యువకుడికి ప్రాణరక్ష

శివమొగ్గ, న్యూస్‌టుడే : సిగందూరులో కొత్తగా నిర్మించిన వంతెన పైనుంచి కిందకు దూకి ఆత్మహత్యకు ప్రయత్నించిన ఆంజనేయ అనే వ్యక్తిని అక్కడి ఇంజినీరు రంజేశ్ కుమార్ అడ్డుకున్నారు. అతన్ని పట్టుకుని పోలీసులకు ఫోన్ చేసి సమాచారం అందించారు. మైసూరుకు చెందిన ఆంజనేయ, నిద్ర మాత్రలను ఎక్కువ మోతాదులో తీసుకుని, శరావతి బ్యాక్ వాటర్‌లోకి దూకేందుకు సోమవారమే వచ్చాడని తెలుసుకున్నారు. అతన్ని ఓదార్చిన పోలీసులు చికిత్స కోసం బాధితుడ్ని ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స అనంతరం అతనికి ప్రాణాపాయం తప్పిందని వైద్యులు తెలిపారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	75
క్యారెట్-	60
బీరకాయలు-	55
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	55
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	70
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	55
టమాటా(సాధారణ)-	35
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	45
ఉల్లి(మేలురకం)-	25
ఉల్లి(మామూలు)-	20
వెల్లుల్లి-	140
సాంబారు ఉల్లి-	155
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	120

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	385
సిమ్లా ఆపిల్-	265
గ్రీన్ ఆపిల్-	325
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	95
బత్తాయి-	65

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

కంటెయినర్‌లో మంటలు

■ కాలిపోయిన 40 ద్విచక్రవాహనాలు

లారీలో వ్యాపించి మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

కాలిపోయిన ద్విచక్రవాహనాలు

బళ్లారి, న్యూస్‌టుడే: ద్విచక్రవాహనాలను తీసుకుని వెళ్తున్న కంటెయినర్‌లో మంటలు వ్యాపించి 40 వాహనాలు కాలిపోయిన ఘటన సోమవారం ఉదయం బళ్లారి నివారి ప్రాంతంలో చోటుచేసుకుంది. చెన్నై షోరూం నుంచి యమహా కంపెనీకి చెందిన ఎఫ్.జడ్ ద్విచక్రవాహనాలను బళ్లారి నగరంలోని షోరూంకు తరలిస్తుండగా ఈ ఘటన సంభవించింది. పోలీసుల వివరాల మేరకు.. మరో 15 నిమిషాల్లో షోరూంకు చేరుకోవాల్సి ఉండగా, బళ్లారి నగర శివారులోని బెంగళూరు రహదారిలో ముందుకు వెళ్తున్న లారీలో ఉన్న పళంగా లారీలో మంటలు వ్యాపించాయి. చోదకుడు గుర్తించి రహదారి పక్కన పార్కింగ్ చేశాడు. మంటలకు లారీలో ఉన్న 40 ద్విచక్రవాహనాలు కాలిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న బళ్లారి అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలు చుట్టుపక్కల ప్రాంతాలకు వ్యాపించకుండా అదుపు చేశారు. ద్విచక్రవాహనాల్లోని బ్యాటరీల్లో సాంకేతిక లోపాల కారణంగా మంటలు వ్యాపించి ఉండవచ్చని అగ్నిమాపక అధికారులు, పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. లారీలో మంటలు వ్యాపించి వేడిగా ఉండటంతో లారీకి ప్రమాదం ఉంటుందని గుర్తించిన అగ్నిమాపక సిబ్బంది సూచనలతో లారీలో ఉన్న డీజిల్‌ను మొత్తం తీసి వేశారు. ఈ విషయం తెలుసుకున్న నగర డీఎస్పీ చంద్రకాంత్ నందారెడ్డి, సీఐ, ఎస్ఐ తమ సిబ్బందితో ఘటనా స్థలానికి పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు.

'పరప్పన' కారాగారంలో డీజీపీ తనిఖీ

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : కారాగార విభాగం డీజీపీ అలోక్‌కుమార్ సోమవారం పరప్పన అగ్రహార కేంద్ర కారాగారాన్ని సోమవారం తనిఖీ చేశారు. వివిధ బ్యారక్‌లు, ఆసుపత్రి, పరిశీలన స్తంభాలు (వాచ్‌టవర్లు) పరిశీలించారు. అక్కడి అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై సమస్యలపై చర్చించారు. మాదక ద్రవ్యాల సరఫరా, చరవాణి వినియోగం తదితరాలను కట్టడి చేయాలని ఆదేశించారు. వాటిని ఎవరివద్దనైనా గుర్తిస్తే తక్షణం కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బంది మాదక ద్రవ్యాలను ఖైదీలకు సరఫరా చేసేందుకు సహకరిస్తే పరిస్థితులు వేరుగా ఉంటాయని హెచ్చరించారు.

పోలీసుల తీరుపై ఆరోపణ

ధార్వాడ, న్యూస్‌టుడే : కుందగోళ తాలూకా ముళ్లలి గ్రామంలో దేవరాజ్ అనే యువకుడు, ఎదురింట్లో ఉన్న ఓ యువతిని లేవదీసుకువెళ్లి వివాహం చేసుకున్నాడు. వారిద్దరూ కొన్నేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. యువకుడు తక్కువ కులానికి చెందిన వాడని యువతి కుటుంబ సభ్యులు వివాహానికి అంగీకరించలేదు. యువతి తల్లిదండ్రులు కుందగోళ ఠాణాలో దేవరాజ్‌పై ఫిర్యాదు చేశారు. అతని తల్లి లక్ష్మవ్వను పోలీసులు ఠాణాలకు పిలిపించుకుని వివరణ అడిగారు. తన కుమారుడు నెల కిందటే ఇల్లు వదలి వెళ్లాడని ఆమె బదులివ్వగా, పోలీసులు తనను బెల్టుతో ఇష్టం వచ్చినట్లు కొట్టారని ఆమె ఆక్రోశించింది. మహిళా సిబ్బందితో పాటు పురుషులు కొట్టారని, తన వద్ద ఉన్న 27 గ్రాముల ఆభరణాలు, రూ.20 వేల నగదు లాక్కొని పంపించారని ఆమె ఆరోపించింది.

సిమెంట్ కర్మాగారాలకు ప్లాస్టిక్ వ్యర్థాల సరఫరా

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : బెంగళూరు నగరంలో పోగవుతున్న చెత్తను విభజించి అందులోని లో వ్యాల్యూ ప్లాస్టిక్- ఎల్‌వీపీని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లాలోని దాల్మియా సిమెంట్ కర్మాగారానికి తరలింపు ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. తొలిరోజు 150 మెట్రిక్ టన్నుల సరకు తరలిస్తున్నట్లు నగర చెత్త నిర్మూలన, నిర్వహణ మండలి (బీఎస్‌డబ్ల్యూఎంఎల్) ముఖ్య కార్యనిర్వహణాధికారి కరీగౌడ తెలిపారు. నిత్యం ఆ సంస్థకు 250 మెట్రిక్ టన్నుల సరకు తరలిస్తామన్నారు. ఒక్కో టన్నుకు రూ.1000 ఆ సంస్థ చెల్లిస్తుందన్నారు. సిమెంట్ కర్మాగారాల్లో ఈ వ్యర్థాల సాయంతో ఇంధనం ఉత్పత్తి చేస్తారని వెల్లడించారు. బిడది సమీపంలోని పొడి చెత్త సాయంతో నడిచే విద్యుదుత్పాదన కేంద్రానికి ఇలాంటి వ్యర్థాన్నే నిత్యం 150 మెట్రిక్ టన్నులు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. మరోవైపు బీదర్ జిల్లాలోని సిమెంట్ కర్మాగారాల నుంచీనూ శుద్ధీకరించిన ఈ వ్యర్థాలకు గిరాకీ ఏర్పడిందన్నారు.

దాల్మియా సిమెంట్ కర్మాగారానికి ప్లాస్టిక్ తరలింపు

పొట్టేళ్లకూ సిపాయి ర్యాంకు

బెళగావి, న్యూస్‌టుడే: కుందానగరిలోని మరాఠా లైట్ రెజిమెంటల్ ఇన్‌ఫ్యాంట్రీలో మూడు పొట్టేళ్లు సైతం సిపాయి ర్యాంకును పొందాయి. సిపాయిలకు మాంసాహార వంటకాల తయారీకి గొర్రెలు, మేకల్లో మూడు పొట్టేళ్లకు వేర్వేరు సమయాల్లో సిపాయి ర్యాంకులు ఇచ్చారు. మీట్ ఆన్ హూఫ్‌గా ఈ మూడు పొట్టేళ్లు దళంలో సిపాయిలుగా కొనసాగాయి. తుకేరామ్ కదమ్-1 (1918-1923), తుకేరామ్ కదమ్-2 (1929-1930), తుకేరామ్ కదమ్ -3 (1935-39)లు ఈ గౌరవాన్ని దక్కించుకున్నాయి. దళంలో మస్కట్ల కన్నా ఎక్కువ ప్రేమను దక్కించుకున్నాయి. కదమ్-1, 3 పొట్టేళ్లు మరణానంతరం సైనిక గౌరవాలతో అంత్యక్రియలు నిర్వహించారు. తుకేరామ్ కదమ్-2 ఎస్కార్ట్ బగల్ తాళ్లను నమిలి మందలింపులను పొందింది. చివరకు సైన్యం నుంచి సంతృప్తికరమైన పాత్రతో విడుదలైంది. మరాఠా లైట్ రెజిమెంట్‌లో వీటి చిత్రాలను గ్యాలరీల్లో చూడవచ్చు. ఆ మూడింటి అనంతరం కొత్తగా ఎలాంటి గొర్రెలు, పొట్టేళ్లకు ఈ గౌరవం దక్కలేదు.

పొట్టేలుతో సిపాయి



సిపాయిలతో వరుసలో నిలబడిన పొట్టేలు

ఆలయంలో దొంగలుపడ్డారు..

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : దొడ్డబళ్లాపుర సమీపంలోని హాడోనహళ్లి చౌడేశ్వరి దేవాలయంలో ఆదివారం రాత్రి దొంగతనమైంది. ఆలయంలోకి వచ్చిన నిందితులు హుండీని తెరచి, అందులోని నగదు, కానుకలతో పరారయ్యారు. ఇటీవలి కాలంలో ఈ ఆలయంలో దొంగతనం కావడం ఇది రెండో సారి. సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా పరారీలో ఉన్న నిందితుల కోసం దొడ్డబళ్లాపుర గ్రామీణ ఠాణా పోలీసులు గాలింపు చేపట్టారు.

(c) eenadu

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

మానవతా విలువలను నేర్పే స్కౌట్స్, గైడ్స్

రాయచూరు, న్యూస్‌టుడే: దేశభక్తి, మానవతా విలువలు, సేవా భావం పెంపొందించే, క్రమశిక్షణ కల్పన స్కౌట్స్, గైడ్స్‌లో చేరాలని రాయచూరు తహ సీల్దార్ సురేష్ వర్మ విద్యార్థులను కోరారు. భారత్ స్కౌట్స్ భవన్‌లో కల్యాణ కర్ణాటక విభాగ స్థాయి గీతాగాయన పోటీలు జరిగాయి. ఏడు జిల్లాల నుంచి వచ్చిన కబ్, బుల్-బుల్స్, రోవర్స్, రేంజర్స్, స్కౌట్, గైడ్స్ విద్యార్థులు ఆలపించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన వర్మ మాట్లాడుతూ బాలల భవిష్యత్తు కోసం ఇందులో చేరేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. వారిలో దాగిన ప్రతిభను గుర్తించేందుకు పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారని తెలిపారు. ప్ర భుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ యంకణ్ణ, రాయచూరు ఏపీఎంసీ ఉపాధ్యక్షుడు బషీర్ అహ్మద్, రోటరీ కమిష నర్ ప్రాణేశ్ కులకర్ణి, గైడ్స్ కమిషనర్ అలియా ఖానం, బసవరాజ గడిగ, రామచంద్రప్ప పాల్గొన్నారు.

అక్కడి అబ్బాయి, ఇక్కడి అమ్మాయి

హాసన, న్యూస్‌టుడే: బేలూరు తాలూకా ఐజ్జిగు గ్రామానికి చెందిన హేమశ్రీ, లండన్‌కు చెందిన జాయ్‌తో వివాహమైంది. ఏడాదిన్నర పాటు తనతో కలిసి కంపెనీలో పని చేసిన జాయ్ హిందూ సంప్రదాయాలకు అనుగుణంగా వివాహం చేసుకునేందుకు సమ్మతించారు. హేమశ్రీ కుటుంబ సభ్యులు కూడా ఈ సంబంధాన్ని ఆమోదించారు. వీరిద్దరి వివాహం బేలూరులో జరిగింది. వివాహానికి సంబంధించిన వీడియోలు ఇప్పుడు స్థానికంగా వైరల్‌గా మారాయి.

వధూవరులు

హోసూరు కబుర్లు

ఏఐఏడీఎంకేలో డీఎంకే నాయకుల చేరిక

హోసూరు, న్యూస్‌టుడే: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రధాన రాజకీయ పార్టీలకు చెందిన కార్యకర్తలు, ప్రము ఖులు పార్టీలు మారడం వేగం పుంజుకుంటోంది. గత నెల రోజులుగా ఏ.ఐ.ఏ.డి.ఎం.కె. నుంచి డి.ఎం.కె.లోకి, డి.ఎం.కె. నుంచి కార్యకర్తలు ఏ.ఐ.ఏ.డి.ఎం.కె.లో ప్రవేశం చేయడం జరుగుతోంది. ఈ రెండు పార్టీలకు చెందిన కార్యకర్తలు బి.జె.పి, నటుడు విజయ్ ప్రారంభించిన టి.వి.కె.(తమిళగ వెట్రి కళగం) పార్టీల్లో సభ్యత్వం పొందుతున్నారు. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలో డి.ఎం.కె.కు చెందిన కృష్ణగిరి మున్సిపల్ వైస్‌చైర్మన్ షరీఫ్ నవాబ్, ఆమె భర్త డి.ఎం.కె. పట్టణ మాజీ కార్యదర్శి నవాబ్ ఏ.ఐ.ఏ.డి.ఎం.కె. రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు కె.పి.మునిస్వామి ప్రోద్బలంతో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ కార్యదర్శి పళని స్వామి సమక్షంలో చెన్నైలోని పార్టీ కార్యాలయంలో సభ్యత్వం పొందారు. వీరి సహచరులు, అనుచరులు పలువురు వీరితో పాటు ఏ.ఐ.ఏ.డి.ఎం.కె. సభ్యత్వం తీసుకోవడం సంచలనం కల్గించింది.

పళనిస్వామి సమక్షంలో పార్టీలో చేరుతున్న నాయకులు

విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకోవాలి

హోసూరు, న్యూస్‌టుడే: రింగ్ రోడ్డు సమీపంలోని కొత్తూరులో నిర్వహి స్తున్న అగస్త్య విద్యామందిరం 5వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హోసూరు సబ్‌కలెక్టరు అక్రితి సేఠి, చంద్రశేఖర ఆసుపత్రి ఎం.డి. డాక్టర్ బి.సి.చంద్రయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముఖ్య అతిథులను పాఠశాల ఛైర్మన్ నటరాజన్, శివానందం స్వాగతించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ విద్యార్థులు మంచి మార్గంలో వెళ్లడానికి పోషకులు ముఖ్య పాత్ర వహించాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణ, నాణ్యమైన విద్య బోధించడానికి ఆసక్తి వహించాలని కోరారు. కార్యక్రమంలో ప్రతిభ చూపిన విద్యార్థులకు, క్రీడల్లో విజేతలకు బహుమతులు వితరణ చేశారు.

విద్యుత్తు వాడకంపై ర్యాలీ

డెంకణీకోట న్యూస్ టుడే: పట్టణంలో సోమ వారం విద్యుత్తు వాడ కంపై ఊరేగింపు నిర్వ హించారు. డీఎస్పీ ఆనం దరాజ్ జండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యుత్తును పొదుపు చేయాలి, అవసరమైన మేరకే వాడాలి, పర్యావరణాన్ని రక్షించాలి, భద్రతా విద్యుత్తుతో వెలిగే ఎల్ ఈడీ బల్బులనే ఉపయోగించాలి, సౌరశక్తిని వినియోగించాలి తదితర నినా దాలిచ్చారు. ఊరేగింపులో మండల ఇంజినీర్ పళని, ఇంజినీర్లు మాణిక్యం, బాలసుబ్రహ్మణ్యం, మణివణ్ణన్, మహేంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించిన డీఎస్పీ

అటవీ సిబ్బంది ప్రవర్తనపై నిరసన

డెంకణీకోట న్యూస్‌టుడే: అటవీ శాఖ అధికారుల మితిమీరిన వైఖరిని నిరసిస్తూ సి.పి.ఎం రైతు సంఘం నేతృ త్వంలో రైతులు సోమవారం అంచె ట్టిలో ఆందోళన చేపట్టారు. అటవీ సిబ్బంది హద్దులు మీరి వ్యవసాయ భూముల్లో చొరబడరాదన్నారు. ఏనుగుల కోసం గుంతల్లో వ్యవసాయ భూముల్లో తవ్వడం మానాలని డిమాండ్ చేశారు. వేరే ప్రత్యామ్నాయ మార్గంలో కంచెలు నిర్మించాలని, పశువులను మేపడానికి తగిన భూములు కేట యించాలని కోరారు. సాగు భూములకు రైతుల పేరిట ప్రభుత్వ పత్రం ఇవ్వా లని పార్టీ జిల్లా కార్యదర్శి ప్రకాశ్ అధ్యక్షతన ఆందోళనకారులు డిమాండ్ చేశారు. తాలూకా కమిటీ సభ్యులు కుమరన్, కృష్ణన్, అనుమప్ప, శంతలింగం, రవీంద్రన్, పెరుమాళ్, ఇదయరాజ్ తదితరులు ధర్నాలో పాల్గొన్నారు. అంచెట్టి తహసీల్దారు సెంథిల్‌కుమార్, రేంజర్ గోవిందన్, డీఎస్పీ ఆనందరాజ్ తదిత రులు నిరసన ప్రాంతానికి వచ్చి హామీ ఇవ్వడంతో విరమించుకున్నారు.

ఆందోళన చేస్తున్న రైతులు

సంబరంగా బామ్మ పుట్టినరోజు

మదగొండపల్లి (డెంకణీకోట) న్యూస్‌టుడే: తళి సమీపం మద గొండపల్లి గ్రామానికి చెందిన గురుబసవమ్మ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహిం చారు. ఈమె లింగాయత్ సమా జానికి చెందిన నాలుగు తరాల చూసినట్లు వారి బంధువులు తెలి పారు. ఆమె 105 వ జన్మదిన వేడుకల్ని కుమారులు, కూతుర్లు, కోడళ్లు, అల్లుళ్లు, మనవలు, మనవరాళ్లు అందరూ హాజరై సందడిగా నిర్వ హించారు. ఈ వయస్సులో కూడ ఈమె తన పనులను తానే చేసుకొంటుం దని, ఎవరి సహాయం లేకుండా వంట పని, ఇంటి, తోట పనులు చేస్తుం టుందని బంధువులు గర్వంగా తెలిపారు. ఈవేడుకల్లో తమిళనాడు, కర్ణా టకల్లోని 10 మఠాలకు చెందిన మఠాధిపతులు పాల్గొనడం విశేషం. అలాగే డెంకణీకోట మాజీ ఎంఎల్ఏ మాజీ బాలకృష్ణారెడ్డి, బీజాపీ మాజీ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, మాజీ పంచాయతీ అధ్యక్షుడు మహేశ్, తదితరులు సుమారు 1000 మంది పాల్గొన్నారు. అందరికీ విందు భోజనం ఏర్పాటు చేశారు.

వృద్ధురాలికి 105వ జన్మదినం చేస్తున్న బంధువులు

రూ.25 లక్షలతో ఆధునిక అంగన్‌వాడీ కేంద్రం

ముళబాగిలు, న్యూస్‌టుడే: తాలూకాలోని ఐదు హోబ్లీల్లో ఒక టెయిన అంగనవాడీ కేంద్రాన్ని నిర్మిస్తామని ఎమ్మెల్యే సమృద్ధి మంజునాథ్ తెలిపారు. పట్ట ణంలో సోమవారం ఆయన రూ.25 లక్షల ఖర్చుతో నిర్మిస్తున్న కేంద్రా నికి భూమి పూజ చేశారు. రూ.23 లక్షల ఖర్చుతో బస్‌స్టేషన్, ఎమ్మె నత్త-మెలాగాణి వరకూ రోడ్డు నిర్మాణం, రూ.40 లక్షల ఖర్చుతో గొట్టుకుంట నుంచి రామాయనకోట వరకూ రోడ్డు నిర్మాణం, కరడగూరులో హైమాస్ట్ లాంప్ నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు ఆయన భూమిపూజ నిర్వహించి మాట్లాడారు. గ్రామ పంచాయతీ ఉపాధ్యక్షులు కస్తూరి, రామలింగారెడ్డి, రఘుపతిరెడ్డి, రాజేంద్ర గౌడ, బూత్‌బ్యాంక్ అధ్యక్షుడు గంగిరెడ్డి, మునేశ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మంజునాథ్

కొత్త ఏడాదిలో ఎంవీకే పాల కేంద్రం సిద్ధం

ముళబాగిలు, న్యూస్‌టుడే: ఎంవీ కృష్ణప్ప(ఎంవీకే) డెయిరీ నిర్మాణం చివరి దశకు చేరుకుందని ఎమ్మెల్యే కొమల్ అధ్యక్షుడు కేవై నంజేగౌడ తెలి పారు. సోమవారం కొమల్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రూ.250 కోట్లతో నిర్మిస్తున్న ఈ డెయిరీని వచ్చే జనవరిలో 15 లేదా 19న సీఎం దీనిని ప్రారంభిస్తారన్నారు. యూనియన్‌లో ఏర్పాటు చేయనున్న తొలి సౌర విద్యుత్ ప్లాంట్ ప్రతి నెలా 4 లక్షల యూనిట్లు ఉత్పత్తి చేస్తుందని దీని వల్ల రూ.80 లక్షలు నేరుగా ఆదా అవుతాయన్నారు. తాను కేఎంఎఫ్ అధ్యక్ష పదవి ఆశిస్తున్నట్లు తెలిపారు. కోమల్‌కు ఏటా ఎటువంటి అప్పులేదని, కోలార్‌లో ఉండే విద్యుత్తు యూనిట్‌ను కూడా ప్రారంభిస్తున్నామన్నారు.

అధికారుల సుడిగాలి పర్యటన

బెంగళూరు(ఆడుగోడి), న్యూస్‌టుడే: శాంతిన గర విధానసభ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో సోమవారం ఉదయం గ్రేటర్ బెంగ ళూరు ప్రాధికార చీఫ్ కమిషనర్ మహేశ్వర రావు, బీడీఏ అధ్యక్షుడు ఎన్.ఎ.హ్యారిస్ పర్యటిం చారు. మహాత్మాగాంధీ ఉద్యానవనంలో జరుగు తున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఎంజీ రోడ్డులో కొనసాగుతున్న పనులు, చెత్త విభజన, వైట్‌టాపింగ్ పనులను తిలకించిన వారు పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఆస్టిన్ టౌన్ ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులు, ప్రభుత్వ పాఠశాల నిర్మాణం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వసతి గృహాలు, నిర్మాణ పనులను తనిఖీ చేశారు. నిర్ణీత సమయానికి చేపట్టిన పనులు పూర్తి చేయాలని సూచించారు. మౌలిక సౌకర్యాలకు ప్రాధాన్యం ఇస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న బీడీఏ అధ్యక్షుడు హ్యారిస్, చీఫ్‌కమిషనర్ మహేశ్వరరావు తదితరులు

రాయచూరు కేంద్రం

తగ్గేదే లేదు

అంచనాతోనే శాతొత్తున్న కేంద్రాల్లో ఉత్పాదన పెంచుతున్నారు.

ఐదు థర్మల్ కేంద్రాల్లో...

రాయచూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రత్యామ్నాయ విద్యుత్తు ఉత్పాదన క్షీణిస్తున్న క్రమంలో కర్ణాటక విద్యుత్తు నిగమ(కేపీసీ) తాప (థర్మల్) కేంద్రాల్లో ఉత్పత్తి పెంపుపై దృష్టి సారించింది. జలాశయాల్లో నీటి నిల్వ తగ్గడం, గాలులు లేకపోవడంతో జల, పవన విద్యుత్తు ఉత్పాదన మేరకు తయారు కావడం లేదు. పగటి ఉష్ణోగ్రతలు పడి పోవడంతో సోలారు ఉత్పాదనకూ అంతరాయం ఏర్ప డింది. చలి తీవ్రత వల్ల గృహ వినియోగం సగానికి పైగా తగ్గింది. ఖరీఫ్‌తో పోలిస్తే రబీలో విద్యుత్తు వాడకం తక్కువే. జనవరి నుంచి వినియోగం అధికమవుతుందన్న సోమవారం రాత్రి 7.05 గంటలకు నమోదైన ఉత్పా దన గణాంకాలు. రాయచూరు థర్మల్ కేంద్రంలో 964 మెగావాట్లు (మొత్తం 1720), బళ్లారిలో 1426 (1700 మెగావాట్లు), యరమరస్‌లో 555 (1600 సామర్థ్యం), ఉడుపిలో 476 (సామర్థ్యం 1200), జిందాల్‌లో కేవలం 44 మెగావాట్లు(మొత్తం 1460) మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేస్తున్నారు. రాయచూరులోని ఎనిమిది యూని ట్లలో ఒకటి, మూడు, ఐదు పడకేశాయి. బళ్లారిలో మూడు నడుస్తున్నాయి.

తొలి వీల్‌చైర్ టీ-20 విజేత బెంగళూరు ఈగల్స్

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: దక్షిణభారత తొలి వీల్‌చైర్ క్రికెట్ టెక్ స్పోర్ట్స్ ఎబిలిటీ టీ-20 క్రికెట్ పోటీల్లో బెంగళూరు ఈగల్స్ జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. నగరం లోని దాసనపుర సమీప ఆలూరు మైదానంలో జరిగిన ఫైన ల్స్‌లో బెంగళూరు ఈగల్స్ జట్టు 58 పరుగుల తేడాతో లక్నో స్టాలియన్స్‌పై విజయం సాధించి కప్ అందుకొంది. గత ఏడాది రన్నరప్‌గా నిలిచిన బెంగళూరు ఈగల్స్ జట్టు ఈసారి టైటిల్ విజేతగా ఆవిర్భవించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఈగల్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్లకు 217 పరుగులు సాధించింది. ఇందుకు బదులుగా లక్నో జట్టు 20 ఓవర్లలో కేవలం 159 పరుగులను మాత్రం సాధించి ఓటమి చవిచూ సింది. ఈ పోటీలో వీల్‌చైర్ క్రీడాకారుల కౌశల్యత, ప్రతిభ, క్రీడా మనోభావం స్ఫూర్తి నింపింది. ఈ పోటీల ముగింపు కార్యక్రమంలో క్రీడాసంపాదకుడు గిరీశ్‌దొడ్డమని ముఖ్య అతి థిగా పాల్గొని ఛాంపియన్ జట్టుకు ట్రోఫీని అందించారు. ఈ పోటీలకు మద్దతు నిచ్చిన సైకిల్‌ప్యూర్ అగర్‌బత్తి సీఈఓ ఎన్.ఆర్.సురేశ్, మార్కెటింగ్ విభాగం అధికారి అమరనాథ ఈ సందర్భంగా విజేతలను అభినందించారు.

ఛాంపియన్స్ గౌరవాన్ని సాధించిన ఆనందంలో బెంగళూరు ఈగల్స్ జట్టు

కళలు శక్తిమంతమైన సాధనాలు

బెంగళూరు (కెంగేరి), న్యూస్ టుడే: సంగీతసాహిత్యాలు, నృత్యం యావత్తు జాతిని ఏకతా టిపై నిలిపే శక్తిమంతమైన సాధ నాలని తెలుగు విజ్ఞాన సమితి అధ్యక్షుడు డాక్టర్ ఎ.రాధాకృష్ణ రాజు పేర్కొన్నారు. ఆలంబి పవిత్రమైన కళల్లో 45 ఏళ్లుగా ముందుకు తీసుకువెళ్తున్న పద్మావతి కళానికేతన్ సంస్థాపక కార్య దర్శి వేణుగోపాల్, విజయ వేణుగోపాల్ కృషి, వారి సేవలు ప్రశంసనీయమన్నారు. ఆదివారం సాయంత్రం నిర్వహించిన సంస్థ 45వ వార్షికోత్సవ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని రాధాకృష్ణ రాజు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో లండన్‌కు చెందిన సుప్రసిద్ధ కళాకారులు గురు ప్రియా సుందర్, గురు ఇష్యోత్సవ్, శాలినీ శ్రీకాంతలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో 60 మంది నృత్య విద్యార్థులు ప్రదర్శించిన నృత్య కార్యక్రమం ప్రేక్షకులను ఆకట్టుకుంది.

రాధాకృష్ణరాజు తదితర నృత్య కళాకారులతో వేణుగోపాల్, విజయవేణుగోపాల్

యువ సంగీత కళాకారుల శిక్షణకు ఆహ్వానం

బెంగళూరు(యశ్వంతపుర), న్యూస్‌టుడే: నేషనల్ సెంటర్ ఫర్ ది పెర్ఫార్మింగ్ ఆర్ట్స్(ఎన్‌సీపీఏ) హిందుస్థానీ సంగీత కోర్సుల్లో ప్రత్యేక శిక్షణ కోసం యువత నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఎంపికైన అభ్యర్థులకు ఎన్‌సీపీఏ సిటీ స్కాలర్‌షిప్ ఫర్ యంగ్ మ్యూజిషియన్స్ అందజేస్తారు. ఖయాల్, ధ్రుపద్ గాయన సంప్రదా యంలో హార్మోనియం, వయోలిన్, వీణ, సరోద్ తదితరాల్లో అభ్యర్థు లకు రెండేళ్ల పాటు శిక్షణ ఇస్తామని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల20లోగా దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు ఫోన్‌నం:9082620065లో సంప్రదించాలని కోరారు.

పేరు మార్పు వెనుక దురుద్దేశం

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉద్యోగ హామీ పథకం పేరును మార్చడం వెనుక దురుద్దేశం ఉందన్నారు. మహాత్ముని పేరు బదులుగా పూజ్య బాపూజీ అనే పేరు ఎవరిని ఉద్దేశించి పెట్టారో అందరికీ తెలుసని కాంగ్రెస్ నేతలు ఎద్దేవా చేశారు. నరేగా పథకానికి పేరు మార్చుతో పాటు, పథకాలను తగ్గించడం ద్వారా కర్ణాటకకు అన్యాయం జరుగుతోందని దుయ్యబట్టారు. పేరు మార్పును ప్రశ్నిస్తూ జాతీయ కాంగ్రెస్ పార్టీకు అతీతంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ట్వీట్ చేశారు.

వారు దేవుళ్లతో సమానం

బెంగళూరు (కెంగేరి), న్యూస్ టుడే: యోధులు, రైతులు, కార్మికుల రుణాన్ని తీర్చుకోవడం సాధ్యం కాదని వారు దేవుళ్లతో సమానమని విజయ్ గురూజీ పేర్కొన్నారు. దక్షిణ జిల్లా భాజపా జిల్లాధ్యక్షుడు, ఎమ్మెల్యే సి.కె. రామమూర్తి పుట్టినరోజు వేడుకల సందర్భంగా సోమవారం వివిధ సహా జసేవల కార్యక్రమాలను నిర్వహిం చారు. జయనగరలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లా డారు. పాలికె సభ్యుడిగా, ఎమ్మెల్యేగా రామ మూర్తి ప్రజల అభిమానాన్ని పొందారన్నారు. ఎమ్మెల్యే రామమూర్తి మాట్లాడుతూ మాజీ కేంద్ర మంత్రి అనంతకుమార్, మాజీ ఎమ్మెల్యే విజయ్‌కుమార్ తనకు రాజకీయ రంగంలో సేవలు చేసేందుకు మార్గదర్శకం ఇచ్చి ప్రోత్స హించారని తెలిపారు. రక్తదాన, ఉచిత ఆరోగ్య వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి ప్రశంసాప త్రాలు, ఆహ్వానకులకు హక్కుపత్రాలు అందజేశారు. రామనమూర్తి ఆశ్రమానికి దుప్పట్లు, మహిళ లకు కుట్టుయంత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉదయ్ గరుడాచార్, జిల్లాధ్యక్షుడు ఎస్.హరీశ్, సప్తగిరిగౌడ, మాజీ మేయర్ ఎస్.కె.నటరాజ్, మాజీ పాలికె సభ్యుడు కె.ఉమేశ్‌శెట్టి, రవీంద్ర, డా.ఎస్.రాజు, ఆనంద్‌హొసూర్ తదితరులు పాల్గొన్నారు.

హక్కుపత్రాలు అందజేస్తున్న రామమూర్తి, హరీశ్, ఉమేశ్‌శెట్టి తదితరులు

ఔషధ కేంద్రం.. నిర్వహణ ఘనం

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే: పేదలకు తక్కువ ధరలో జనరిక్ ఔషధాలను అందించే జనౌషధ కేంద్రాల నిర్వ హణ, లావాదేవీల్లో కర్ణాటక మూడో స్థానంలో నిలిచింది. రూ. 100 పలికే ఔషధాలు ఈ దుకా ణాల్లో రూ.20కే లభిస్తాయి. కేంద్రం 2008లో జనౌషధి కేంద్రా లను ప్రారంభించగా, ప్రధాని మోదీ 2016లో వాటికి భారతీయ జనౌ షధ కేంద్రం అని పేరు మార్చారు. ప్రస్తుతం ఈ మందుల దుకాణాల్లో 1800 మందులు లభిస్తాయి. కర్ణాటకలో 1417 కేంద్రాలు ఉండగా, వాటిలో 184 ప్రభుత్వ ఆసుపత్రుల ఆవరణలో ఉన్నాయి.

శామనూరు శంకరప్పకు ఘన నివాళులు

చిత్రదుర్గంలో చిత్రపటానికి నివాళులు సమర్పించిన కాంగ్రెస్ శ్రేణులు

బెంగళూరు(యశ్వంతపుర), న్యూస్‌టుడే: మాజీ మంత్రి శామనూరు శివశంకరప్ప మృతికి సోమవారం బెళగావిలో జరుగుతున్న విధానసభ రిశత్తు తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. సంతాప తీర్మానాన్ని అధ్యక్షుడు బసవరాజ హొరట్టి ప్రవేశపెట్టారు. పార్టీలకు అతీతంగా శామనూరు శివశంకరప్ప చేసిన సేవలను గురించి కొనియాడారు. విద్య రంగానికి ఎన లేని సేవలు చేశారని, వేల విద్యార్థులకు ఉచి తంగా చదువు చెప్పిం చారని గుర్తు చేశారు. దావణగెరె జిల్లాను పారిశ్రామికంగా బాగా అభివృద్ధి చేసినట్లు తెలి పారు. సభా నాయ కుడు బోసురాజు, ప్రతి పక్ష నేత చలవాది నారా యణస్వామి, మంత్రులు కేజేజార్జి, దినేశ్‌గుం డూరావు, డాక్టర్ ఎంసీ సుధాకర్, కె.హెచ్. మునియప్ప తదితరులు మాట్లాడారు. సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు.దీంతో సభ మంగళవారానికి వాయిదా పడింది.

తుమకూరు, న్యూస్‌టుడే: సీనియర్ రాజ కీయ నాయకుడు కోల్పోవడం రాష్ట్రానికి అపా రమైన నష్టమని ఎమ్మెల్యే జ్యోతిగణేష్ తన సంతాపం సందేశంలో పేర్కొన్నారు. శామ నూరు శివశంకరప్ప ఆనారోగ్యంతో మృతి చెందడం పట్ల వారి కుటుంబ సభ్యులకు సాను భూతిని తెలిపి సంతాపాన్ని వెలిబుచ్చారు. రాజకీయం, విద్యారంగంలోను అపారమైన సేవ లతో కీర్తిగడించిన శామనూరు లేకపోవడాన్ని జీర్ణించుకోలేక పోతున్నామన్నారు.

జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో..

చిత్రదుర్గం,న్యూస్‌టుడే: జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను నాయకులు కొనియాడారు. ఒకప్పుడు చిత్ర దుర్గం జిల్లా కాంగ్రెస్ పార్టీకి పెట్టని కోటగా ఉండేదన్నారు. దీనికి ప్రధాన కారణం శామ నూరు శివశంకరప్ప అని జిల్లా కార్యదర్శి సంపత్‌కుమార్, నేతలు ఎన్‌డీకుమార్, శివయా దవ్ తదితరులు పేర్కొన్నారు.

ఘనంగా హనుమ జయంత్యుత్సవం

పావగడ,న్యూస్‌టుడే: నిడిగల్లు హోబళి హొట్టె బొమ్మనహ ళ్లిలో ప్రజలు సోమవారం ఘనంగా హనుమ జయంతిని ఆచ రించారు. ఆంజనేయ స్వామి ఆలయ శిఖర నిర్మాణం, కలశా రోహణ, స్వామి విగ్రహ ఊరేగింపు, మహిళల జోతులను మోసే కార్యక్రమాల్ని ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప, తాలూకా అధ్యక్షుడు ఎన్.ఎ. ఈరణ్ణ, సొగడు వెంకటేశ్, శంకరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉడుపి ప్రజలకు క్షమాపణ చెప్పాలి

ఉడుపి, న్యూస్‌టుడే: పర్యాయ మహోత్సవాన్ని స్పీకర్ యూటీ ఖాదర్ అవమానించారని ఎమ్మెల్యే యశ్‌పాల్ సువర్ణ ఆరోపించారు. ఉడుపి ప్రజలకు ఆయన బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తన నియోజకవర్గంలో సమస్య లకు నిధులు కేటాయించాలని, పర్యాయ ఉత్సవాలకు నిధులు విడుదల చేయాలని కోరుతూ, సభా సమావేశాలు ప్రారంభం కాకమునుపే తాను స్పీకర్‌కు అనుమతి కోరానని తెలిపారు. ఆ అంశాన్ని మాట్లాడుతున్న సమయంలో ఆయన తన ప్రసంగాన్ని అడ్డు కుని ఉడుపి ప్రజలను అవమానించారని ఆక్రోశించారు.

ఫుట్‌బాల్ పాఠశాల ప్రారంభ సన్నాహాలు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: భారత్‌లోని ప్రముఖ విద్యా సంస్థల్లో ఒకటైన జైన్ గ్రూపు జైన ఎన్-జైన్ గ్లోబల్ క్యాంప స్‌కు చెందిన జీఐఎన్ స్పోర్ట్స్‌లో మాంచెస్టర్ సిటీ ఫుట్‌బాల్ స్కూల్‌ను ప్రారంభిస్తున్నట్లు ఆ సంస్థ సోమవారం ప్రకటించింది. సోమవారం జేడబ్ల్యూ మ్యారియట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో జీజీఐ గ్రూపు అధ్యక్షుడు డా.చెన్రా జ్‌రైచంద్ మాట్లాడుతూ మాంచెస్టర్ సిటీతో భాగస్వామ్యం పొందడంతో భార త్‌లోని యువ ఫుట్‌బాల్ క్రీడాకారులకు అభివృద్ధి చేసేందుకు ఎంతో దోహదం కానుందని తెలిపారు. అత్యాధునిక కోచింగ్ పద్ధతులతో ప్రపంచస్థాయి నైపుణ్యం, శిక్షణను తమ యువ అథ్లెట్లకు నేరుగా అందించేందుకు వీలైందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫుట్‌బాల్ ఎడ్యుకేషన్ రిక్రియేషన్-పార్టనర్ క్లబ్ మేనేజింగ్ డైరెక్టర్ జోర్డినాబస్ కెన్నెట్ మాట్లాడుతూ భారతలోని యువ ఆటగా ళ్లకు మాంచెస్టర్ సిటీ ఫుట్‌బాల్ ఎడ్యుకే షన్ విధానాన్ని తెలిపేందుకు జైన్‌స్పోర్ట్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకో వడం తమకు ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా క్రీడా విభాగం డైరెక్టర్ డా. శంకర్, జైన్ గ్రూపు ప్రముఖులు డా. అనంత్, టెరిఫెలన్, శరత్‌కమల్ తదిత రులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న అనంత్, చెన్రాజ్‌రైచంద్ తదితరులు

కామాంధుడికి కటకటాలు

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: ఒంటరిగా సంచరి స్తున్న మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న కామాం ధుడు మహేశ్(బాబు) విరాన్ వినోద్(27)ను కామాక్షిపాళ్య పోలీసులు అరెస్టు చేశారు. సుమ్మనహళ్లి, శ్రీనివాసనగర తదితర ప్రాంతాల్లో ఒంటరిగా సంచరిస్తున్న మహిళలను అడ్డగించి లైంగిక వేధింపులకు పాల్ప డుతున్నట్లు ఫిర్యాదులు రావడంతో పోలీసులు నిఘా వేసి నిందితుణ్ని పట్టుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బాల్కనీ నుంచి పడి యువతికి గాయాలు

బెంగళూరు(యలహంక),న్యూస్‌టుడే: స్నేహితులతో కలిసి హోటల్‌లో పార్టీ చేసుకునే సమయంలో పోలీసులు వస్తున్నారని భయంతో ఓ యువతి తప్పించుకునే క్రమంలో కిందపడి గాయా పడింది. వైష్ణవి(21)అనే యువతి హోటల్ బాల్కనీ నుంచి కింద పడిన ఘటన హెచ్.ఎ.ఎల్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది. గాయపడిన యువతి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. శనివారం రాత్రి యువతి సహా ఎనిమిది మంది స్నేహితులు కలిసి ఏఈసీఎస్ లేఅవుట్‌లోని హోటల్‌లో పార్టీ చేసుకున్నారు. బిగ్గరగా సంగీతం పెట్టుకొని అర్ధరాత్రి వరకు కేకలు పెడుతూ నృత్యం చేశారు. చుట్టు పక్కల నివాసితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు అక్కడికి రావడాన్ని గమ నించిన యువతి తప్పించుకోవాలని బాల్కనీలోకి వెళ్లి పైపులు సహాయంతో కిందకు దిగేందుకు యత్నించి పట్టుతప్పి కిందపడి ఉంది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి దుర్మరణం

బెంగళూరు(యలహంక),న్యూస్‌టుడే: నగరంలోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. చిక్కజాల సంచార పోలీసు ఠాణా పరిధిలో బళ్లారి రహదారి ఎయిర్‌పోర్ట్ టోల్ వద్ద ఆదివారం రాత్రి జరిగిన ఈ ప్రమాదంలో కోలారు జిల్లా బంగారుపేట నివాసి విద్యార్థి ధనుష్(17) మృతి చెందారు. ద్విచక్ర వాహనంలో సంచరిస్తుండగా రహదారి దాటుతున్న ముగ్గురు పాదచారులను ఢీకొని కిందపడి తీవ్రంగా గాయ పడ్డారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆ ఘటనలో గాయపడిన ముగ్గురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

● ఆరకెరెనగర పరిధిలో ఆదివారం రాత్రి సంచ రిస్తున్న ద్విచక్రవాహనం అదుపు తప్పి కిందపడి బాబాసాబ్ పాళ్య నివాసి సాగర్(23) మృతి చెందారు. మృతుడు ప్రైవేట్ కళాశాలలో బీసీఏ చదువుతున్నారు. అర్ధరాత్రి జయమహల్ ప్రధాన రహదారి టీవీటవర్ వద్ద ఆ ఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. కేసులు దర్యాప్తులో ఉన్నాయి.

జాగృతి కోసం జనధ్వని ర్యాలీ

తుమకూరు-న్యూస్‌టుడే: రైతు, కార్మిక, జనవ్యతిరేక ధోరణులు కలిగిన భాజపా,కాంగ్రెస్,జేడీఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా జనపరమైన అంశా లతో కూడిన రాజకీయ ఆందోళనను రూపొందించనున్నామని సీపీఎ(ఎం) నేతలు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాజాగృతి కోసం జన ధ్వని కోసం 'జనధ్వని' అనే బృహత్ ఆందోళన ర్యాలీని ఈనెల 21న బెంగళూరులోని ప్రీడం పార్కులో నిర్వహించనున్నట్లు సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి డా. కె. ప్రకాశ్ తెలిపారు. గాంధీనగర్‌లోని జనసకుల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో సయ్యద్ ముజీబ్, సుబ్రహ్మణ్య, ఉమేష్, కమలమ్మ తదితరులతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రకాశ్ 2025 నవంబర్ 1నుంచి డిసెంబర్ 20 వరకు జరిగే కార్యక్రమాల్లో కార్య కర్తలు ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంచిపెట్టడంతో జనాల్లో చైతన్యం తెస్తామన్నారు. జనాల్లో పోలిచేసే రాజకీయపార్టీల చెడు పాలన జనాల్లో జాగృతిని పెంపొందించడంతో పాటు కార్మి రాజకీయ పార్టీకి శక్తిని నింపడానికి పునాది పడుతుందన్నారు. భూసంరక్షణ చట్టం కింద దిద్దుబాట్లు తెచ్చి కొనుగోళ్ల పరిమితిని 108 ఎకరాలకు పెంచడాన్ని ప్రకాశ్ తీవ్రంగా ఖండించారు. దీని వల్ల దేశానికి సుమారు 30 వేల మందికిపైగా రైతులు, కార్మికులు, యువజనులు, పాల్గొంటారని తెలిపారు.

విలేకరులతో మాట్లాడుతున్న సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి ప్రకాశ్, సయ్యద్ ముజీబ్, సుబ్రహ్మణ్య, ఉమేష్, కమలమ్మ తదితరులు

మానవీయ విలువలను పాటించాలి

తుమకూరు, న్యూస్‌టుడే: గెలుపోటములు సాధారణమని ఆటల్లో వారు చూపడమే ముఖ్య మని సాహితీవేత్త ఎస్.జి.సిద్దరామయ్య అభిప్రా యపడ్డారు. నగరంలోని ఎంప్రెస్ బాలికల జూని యర్ కళాశాల విద్యార్థులకు 2025-26 పదవి పూర్వ శిక్షణ శాఖ విభాగంలోని రాష్ట్ర స్థాయి సాంస్కృతిక పోటీల కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించిన ఆయన మాట్లాడారు. సంగీతం, నాటకాలు, తదితర లలితకళలతో పాటు క్రీడలు సైతం విద్యార్థుల్లో ప్రతిభకు మెరు గులు దిద్దుతాయని చెప్పారు. సాంస్కృతిక పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఈ కార్యక్ర మంలో వైద్యశిల్ప వైద్యకీయ కళాశాల డైరెక్టర్ డాక్టర్ సంజీవ్‌కుమార్, కేంద్ర సాహిత్య అకాడమీ ప్రశస్తి అందుకొన్న లక్ష్మణ్‌దాస్, జిల్లా కన్నడ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు కె.ఎస్. సిద్ధలింగప్ప, జిల్లా పదవీపూర్వ విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బాలగురుమూర్తితో పాటు జిల్లా స్థాయి అధికారులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకొన్న బాలికల నృత్య ప్రదర్శన

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

అధికారుల సమక్షంలో వస్తువుల జప్తు

పంచాయతీ సామగ్రి స్వాధీనం

మాన్వి: తాలూకాలోని ఉటకనూరు గ్రామ పంచాయతీ ఖరీదు చేసిన వివిధ పరికరాల్ని న్యాయస్థానం ఆదేశాలతో సోమవారం స్వాధీనం చేసుకున్నారు. మొత్తం రూ.6 లక్షల సరకును బాలాజీ హార్డ్‌వేర్ అంగ డిలో కొనుగోలు చేశారు. బకాయిల్ని సరఫరాదారుడు రామకృష్ణకు చెల్లించకపోవడంతో ఆయన న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. తక్షణం నిధులు ఇవ్వాలని ఆదేశించినప్పటికీ పంచాయతీ నుంచి చర్యలు లేక పోవటంతో కార్యాలయం నుంచి కంప్యూటర్లు, కుర్చీలు, టేబుళ్ల తదితర సామగ్రిని కోర్టు స్వాధీనం చేసుకుంది. స్వాధీన ప్రక్రియలో న్యాయవాది వీరనగౌడ, దుకాణ యజమాని రామకృష్ణ, న్యాయాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పర్యాయ ఉత్సవ పతాక రెపరెపలు

ఆలయం ప్రధాన వీధిలో వేదవర్ధన తీర్థ, ఇతర భక్తులు

ఉడుపి, న్యూస్‌టుడే: ఉడుపి అష్ట మఠాల మఠాధిపతులు కృష్ణుని ఆలయంలో పూజలు చేసేందుకు.. ఒక్కోరు రెండేళ్ల పాటు అధికారాన్ని సొంతం చేసుకోవడం ఆనవాయితీ. ప్రస్తుతం పుత్తిగె మఠాధిపతి నేతృత్వంలో కృష్ణుడు పూజలు అందుకుంటుండగా.. వచ్చే ఏడాది జనవరి 18న ఆ వంతు శిరూరు మఠానికి దక్కనుంది. మఠాధిపతి వేదవర్ధన తీర్థ రానున్న రెండేళ్ల పాటు ఆలయ నిర్వహ ణలో కీలక పాత్రను పోషించనున్నారు. వేదవర్ధన చిన్న వయసులోనే సర్వజ్ఞ పీఠాన్ని అధిరోహించను న్నారని శిరూరు మఠం ప్రతినిధులు తెలిపారు. అధికార మార్పిడిని పర్యాయ ఉత్సవాలుగా నిర్వహిస్తారు.

బడి వద్ద ఏఐడీఎస్ఓ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన

బడులను విలీనం చేస్తే సహించం

రాయచూరు, న్యూస్‌టుడే: కర్ణాటక ప్రభుత్వ పాఠశాలల సాకును అడ్డం పెట్టుకుని ప్రభుత్వ బడులను మూసి వేయొద్దని ఏఐడీఎస్ఓ ఒత్తిడి తెచ్చింది. ఈ మేరకు సోమవారం అరకేరా తాలూకాలోని అడకలగుడ్డ, సింగేరి దొడ్డి, శావంతగల్ గ్రామాల విద్యార్థులు, తల్లిదండ్రులతో కలసి విద్యా లయాల వద్ద ప్రదర్శన చేపట్టింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బసవ రాజ్ మాట్లాడుతూ సంబంధిత మంత్రి మధు బంగారప్ప ఒక విద్యార్థి చదివే పాఠశాలను కొనసాగిస్తామని చెబుతూ..మరో వైపు అవకాశం ఉన్న బడు లను పబ్లిక్ పాఠశాలల్లో విలీనం చేయాలని విద్యాశాఖతో ఆదేశాలు ఇప్పిస్తూ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో 40 వేలకు పైగా సరస్వతీ నిలయాలను మూసివేసే యత్నాలను అడ్డుకుంటామని స్పష్టం చేశారు. వ్యవసాయ కూలీ కార్మికుల సంఘటన జిల్లా కార్యదర్శి మల్ల నగౌడ మాట్లాడుతూ మూడు నుంచి నాలుగు కిలోమీటర్ల దూరంలోని బడు లను రద్దు చేస్తే పేద రైతులు, కూలీలు, కార్మికుల పిల్లలు చదువుకు దూర మయ్యే ప్రమాదముందని హెచ్చరించారు. గ్రామాల పెద్దలు శరణప్ప, రాఘ వేంద్ర, హాలిగెప్ప, శివరాజ్, అంబరీష్, ముత్యప్ప, అయ్యప్ప పాల్గొన్నారు.

రాయచూరు కేంద్రం

తగ్గేదే లేదు

థర్మల్ కేంద్రాల్లో విద్యుదుత్పాదన జోరు

రాయచూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రత్యా మ్నాయ విద్యుత్తు ఉత్పాదన క్షీణిస్తున్న క్రమంలో కర్ణాటక విద్యుత్తు నిగమ(కేపీసీ) తాప (థర్మల్) కేంద్రాల్లో పెంపుపై దృష్టి సారించింది. జలాశ యాల్లో నీటి నిల్వ తగ్గడం, గాలులు లేకపోవడంతో జల, పవన విద్యుత్తు లక్ష్యం మేరకు తయారు కావడం లేదు. పగటి ఉష్ణోగ్రతలు పడిపోవడంతో సోలార్ ఉత్పాదనకూ అంత రాయం ఏర్పడింది. చలి తీవ్రత వల్ల గృహ విని యోగం సగానికి పైగా తగ్గింది. ఖరీఫ్‌తో పోలిస్తే రబీలో విద్యుత్తు వాడకం తక్కువే. జనవరి నుంచి వినియోగం అధికమవుతుందన్న అంచనాతోనే శాఖోత్పన్న కేంద్రాల్లో ఉత్పాదన పెంచుతోంది.

ఐదు థర్మల్ కేంద్రాల్లో...

సోమవారం రాత్రి 7.05 గంటలకు నమోదైన ఉత్పాదన గణంకాలు. రాయచూరు థర్మల్ కేంద్రంలో 964 మెగావాట్లు (మొత్తం 1720), బళ్లా రిలో 1426 (1700 మెగావాట్లు), యరమరాస్‌లో 555 (1600 సామర్థ్యం), ఉడుపిలో 476 (సామ ర్థ్యం 1200), జిందాల్‌లో కేవలం 44 మెగా వాట్లు(మొత్తం 1460) మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేస్తున్నారు. రాయచూరులోని ఎనిమిది యూనిట్లలో ఒకటి, మూడు, ఐదు పడకేశాయి. బళ్లారిలో మూడు నడుస్తున్నాయి. యరమరాస్, ఉడుపి రెండింటిలో రెండో యూనిట్లు స్తంభించాయి. జిందాల్‌లో చాలా కాలంగా సగం తయారీ కూడా జరగడం లేదు. ఐదు కేంద్రాల నుంచి ప్రతి రోజూ 7680 మెగావా ట్లను తయారు చేయాలి. అయితే మొత్తం 3465 మెగావాట్లను ఉత్పత్తి చేశారు. గత నెలతో పోలిస్తే ఉత్పాదన మెరుగుపడింది.

జల విద్యుత్తు ప్రాజెక్టుల్లో..

ప్రతి రోజూ 3666.6 మెగావాట్ల తయారీ లక్ష్యం. కానీ 1903 మెగావాట్లను ఉత్పాదన జరుగుతోంది. నాగజహరి 552 మెగావాట్లు (పూర్తి సామర్థ్యం 900), శరావతి 500(1035 మెగావాట్లు), గేరుసొప్పా 200 (240 సామర్థ్యం), వారాహి 155 (460 మెగా వాట్లు), సూపా 103(100 సామర్థ్యం), కాద్రా 97 (150 మె.వా), కొడసల్లి 79(120 సామర్థ్యం), జోగ్ 68(139.2), ఆలమట్టి 58(290మె.వా), ఎల్‌పీహెచ్ 27(55 సామర్థ్యం), శివసముద్రం 26(42 మె.వా), మునిరాబాద్ 24(38 మెగావాట్లు), షింషా 10 (17.2 సామర్థ్యం), మణిడ్యామ్ 4 (తొమ్మిది యూనిట్ల నుంచి) మెగావాట్లను ఉత్పత్తి చేస్తున్నారు. బాద్రా, ఘటక ప్రభలో ఉత్పాదన నిలిపివేశారు.

శిష్యరికంతోనే కళాకారుల రాణింపు

తబలా వాయిస్తున్న స్వామి

రాయచూరు, న్యూస్‌టుడే: గురువు వద్ద శిష్యరికం చేస్తేనే ఉత్తమ కళాకారులుగా పేరు సంపాదించుకోవడం సాధ్యమవుతుందని దివంగత పండిత పుట్ట రాజ గవాయి ట్రస్ట్ ముఖ్యుడు సుగురేశ్ అస్కిహాళ్ అన్నారు. నగరం లోని సోమవారపేట హిరేమఠంలో ఆదివారం సాయంత్రం రెండో రోజు సంగీత సమ్మేళనం నిర్వహించారు. మఠం స్వామి రాయపోటి వీరభద్రాచార్య తబలా వాయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుగురేశ్ ప్రసంగిస్తూ సామాజిక మాధ్యమాల్లో చిన్నా రుల అద్భుత రాగాలను ఆలకిస్తే ఆశ్చర్యమేస్తోందన్నారు. ప్రముఖుడు అనంత గోపాలయ్య ఉపన్యసిస్తూ గవాయి ట్రస్ట్ గత 15 ఏళ్లుగా సమ్మే ళనం నిర్వహించడం ప్రశంసార్హమన్నారు. పుట్టరాజ సాంస్కృతిక ట్రస్ట్ అధ్యక్షుడు ఈరణ్ణ జాలిహాళ, ప్రతినిధులు చిన్నయ్య స్వామి, రమేశ కుమార్, చేతనకుమార్ వేదిక మీద ఆసీనులయ్యారు.

మానవతా విలువలను నేర్పే స్కౌట్స్, గైడ్స్

సభలో ప్రసంగిస్తున్న తహసీల్దార్ వర్మ

రాయచూరు, న్యూస్‌టుడే: దేశభక్తి, మానవతా విలువలు, సేవా భావం పెంపొందించే, క్రమశిక్షణ కల్పిస్తున్న స్కౌట్స్, గైడ్స్‌లో చేరాలని రాయచూరు తహసీల్దార్ సురేష్ వర్మ విద్యార్థులను కోరారు. జిల్లా స్కౌట్స్ భవన్‌లో కళ్యాణ కర్ణాటక విభాగ స్థాయి గీతా లాపన పోటీలు జరిగాయి. ఏడు జిల్లాలకు చెందిన కబ్, బుల్-బుల్స్, రోవర్స్, రేంజర్స్, స్కౌట్స్, గైడ్స్ విద్యార్థులు ఆలపించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన వర్మ మాట్లాడుతూ బాలల భవిష్యత్తు కోసం ఇందులో చేరేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. వారిలో దాగిన ప్రతిభను గుర్తించేందుకు పోటీలు నిర్వహించటాన్ని అభినందిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ యంకణ్ణ, రాయచూరు ఏపీఎంసీ ఉపా ధ్యక్షుడు బషీర్ అహ్మద్, రోటరీ కమిషనర్ ప్రాణేశ్ కులకర్ణి, గైడ్స్ కమి షనర్ ఆలియా బాను, బసవరాజ గదగి, రామచంద్రప్ప పాల్గొన్నారు.

ఓటు ప్రాధాన్యంపై చైతన్యం అవసరం

ప్రతిజ్ఞలో ఈరణ్ణ తదితరులు

రాయచూరు, న్యూస్‌టుడే: ఓటు హక్కు ప్రాధాన్యంపై పిల్లలకు తరచూ అవగా హన కల్పించాలని రాయచూరు తాలూకా బీఈవో ఈరణ్ణ కోస్గి పేర్కొ న్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని హోస్పేట ప్రభుత్వ పాఠశాలలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రారం భించిన ఈరణ్ణ మాట్లాడుతూ విద్యార్థుల్లో చైతన్యం తీసుకొస్తే నిరక్షరాస్యు లైన తల్లిదండ్రులను, చుట్టుపక్కల వారు ఓటు వేసేలా ప్రేరేపిస్తారని తెలి పారు. విజేతలు రాష్ట్ర స్థాయి పోటీలో రాణించి జిల్లాకు పేరు తేవాలని ఆకాంక్షించారు. జిల్లా సాక్షరస్థ క్లబ్ నోడల్ అధికారి దండప్ప బిరాదార్ మాట్లాడుతూ ప్రతి ఓటు ఎంత ముఖ్యమైందో వివరించాలన్నారు. ఈ సందర్భంగా ఓటు వేసేలా ప్రోత్సహిస్తామని బాలలతో ప్రతిజ్ఞ చేయిం చారు. ముఖ్య గురువు మహదేవప్ప, ఉపాధ్యాయులు సోమమ్మ, వెంకటేష్ నవలి, విద్యా సంయోజకుడు రామచంద్ర హాజరయ్యారు.

20న బన్నెంజ నమన

సమావేశంలో మాట్లాడుతున్న జోషి

రాయచూరు, న్యూస్‌టుడే: నగరం లోని జోడు వీరాంజనేయ దేవస్థానం ఆవర ణలో ఈ నెల 20న విశ్వ బన్నెంజ 90వ నమన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని జన సేవా ప్రతిష్ఠాన్ అధ్యక్షుడు త్రివిక్రమజోషి వెల్లడించారు. బన్నెంజ గోవిందాచార్య ప్రతిష్ఠాన్, శృతి సాహిత్య మేళ సహకారంతో నిర్వహిస్తున్న నమనను చిన్న నీటిపారు దల శాఖ మంత్రి బోసురాజు ప్రారంభిస్తారని, ఎమ్మెల్యే శివరాజ పాటిల్, ఎమ్మెల్సీ వసంతకుమార్, సంస్కృత విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రిన్సిపల్ మల్లేపురం వెంకటేష్ హాజరవుతారని వివరించారు. ఆయన సోమవారం పత్రికా భవన్‌లో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ప్రముఖ వక్త రోహిత్ చక్రతీర్థ 'నేను చూసిన బన్నెంజ' అనే అంశంపై ఉపన్యసిస్తారని, భారతీయ సంస్కృతికి బన్నెంజ అందించిన సేవలపై చర్చ జరుగుతుం దని వివరించారు. బన్నెంజ గోవిందాచార్యకు రాయచూరుతో అవినాభావ సంబంధమున్నందున, రాయచూరులో అనేక ఉపన్యాసాలు చేసినందున ఆయన జ్ఞాపకార్థం కార్యక్రమాన్ని జరుపుతున్నామన్నారు. సమావేశంలో మురళీధర కులకర్ణి, రమేశ్ కులకర్ణి ఉన్నారు.

జంప్ రోప్ పోటీలో మెరిసిన ఐశ్వర్య

విద్యార్థిని ఐశ్వర్యను అభినందిస్తున్న పాటిల్ కళాశాల అధ్యాపకులు

సింధనూరు, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి జంప్‌రోప్ పోటీలో సింధనూరు లోని పాటిల్ కళాశాల పీయూసీ ద్వితీయ సంవత్సరం సైన్స్ విద్యార్థిని ఐశ్వర్య ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. కొప్పళ జిల్లా హనుమసా గర్‌లో ఈ నెల 13, 14 తేదీల్లో ఈ పోటీలు జరిగాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ (ప్రీ-యూనివర్సిటీ) ఈ రాష్ట్రస్థాయి పీయూసీ విద్యార్థుల కోసం 2025-26 ఏడాదికి ఈ క్రీడా పోటీలను నిర్వహించింది. 30 సెకన్ల జంప్‌రోప్ రాష్ట్రస్థాయి పోటీలో సింధనూరు విద్యార్థిని ఐశ్వర్య సత్తాచాటి ద్వితీయ స్థానంలో నిలిచింది. సోమవారం పాటిల్ కళాశాలలో జరిగిన అభి నందన కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి పాటిల్ మాట్లాడుతూ..ఓ వైపు చక్కగా చదువుతూ మరోవైపు క్రీడలపై దృష్టి సారించి సాధన చేయడం మామూలు విషయం కాదు. ఈ విషయంలో ఐశ్వర్య చక్కని ప్రతిభ చాటిందని అభినందించారు. సంస్థ అధ్యక్షుడు పంపాపతి, అభివృద్ధి సమితి అధ్యక్షుడు న్యాయవాది శరణబసవ, పాలనాధికారి నెక్కంటి భారతీకృష్ణ, ప్రాచార్యులు మారుతీ భండార్కర్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎట్టకేలకు స్లీపర్ కోచ్ బస్సు ప్రారంభం

కార్యక్రమంలో ఎమ్మెల్యే హంపయ్యనాయక్, అధికారులు

సిరివార,(మాన్వి): మాన్వి నుంచి బెంగళూ రుకు ఆర్టీసీ స్లీపర్ కోచ్ బస్సు ప్రారంభించాలని అనేక సంవత్సరాలుగా ప్రయాణికులు విన్నవిస్తు న్నారు. ఆ కోరిక ఎట్టకే లకు నెరవేరింది. ఎమ్మెల్యే హంపయ్యనాయక్ సిరివార-బెంగళూరు స్లీపర్ బస్సు సర్వీసుకు ఆదివారం రాత్రి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సదుపాయాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. త్వరలో రవాణా శాఖ మంత్రి రామలింగారెడ్డి చేతుల మీదుగా సిరివారలో బస్సు డిపోకు శంకుస్థాపన చేయించనున్నట్లు వెల్లడించారు. బస్సు సిరివారలో రాత్రి 7.30గంటలకు బయల్దేరి మాన్వి, సింధనూరు, సిరుగుప్ప, బళ్లారి, హిరియూరు, తుమకూరు మీదుగా బెంగళూరుకు తెల్లవారు జామున 4.15గంటలకి చేరుకుంటుందని ఆర్టీసీ అధికారులు వెల్లడించారు.

బీదర్: చలిమంట ముంగిట ఊపిరి పీల్చుకుంటున్న బాలలు

కన్నడనాడుపై.. రికార్డులు సృష్టిస్తున్న అత్యల్ప ఉష్ణోగ్రతలు

చలి పంజా

ఈనాడు, బెళగావి : కన్నడనాట చలి తీవ్రత పెరుగుతోంది. పసిఫిక్ మహా సముద్రంలో నీటి ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో తగ్గటంతో ఈ ప్రభావం భారత ఉపఖండంపై కూడా పడుతోంది. లానినా గా పిలిచే ఈ చలిగాలులు రాష్ట్రాన్ని కూడా వణికిస్తోంది. గత నాలుగు రోజుల్లో దాదాపు 20జిల్లాల్లో డిసెంబరులో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు కాగా ఈ మరో రెండు రోజులు ఈ ప్రభావం ఉంటుందని భారతీయ వాతావరణ శాఖ ప్రాంతీయ కార్యాలయం ప్రకటించింది. ఈనెల 8నుంచి 15వరకు జిల్లాలపై మంచు దుప్పటి కప్పిన కారణంగా ఉదయం వేళల్లో తీవ్ర చలి, మధ్యాహ్నం కేవలం రెండు గంటలు మాత్రమే వేడి, ఆపై క్రమంగా ఉష్ణోగ్రతలు తగ్గుతూ రాత్రి వేళల్లో ఈ ప్రభావం మరింత తీవ్రంగా మారుతోంది.

'ఉత్తర'లో అత్యల్పం

జిల్లాల వారీగా ఉత్తర కర్ణాటకలోని జిల్లాలు అత్యల్ప ఉష్ణోగ్రతలతో తల్లడిల్లుతున్నాయి. బెంగళూరులోనూ రికార్డు స్థాయిలో చలిగాలులు వీస్తున్నాయి. ఆది, సోమవారాల్లో నమోదైన ఉష్ణోగ్రతల్లో తొలి పది జిల్లాల్లో ఐదు ఉత్తర కర్ణాటకవే కాగా మిగిలిన జిల్లాల్లోనూ డిసెంబరు 14-15వ తేదీల్లో గతంలో నమోదు కాని అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారతీయ వాతావరణ శాఖ ప్రాంతీయ కార్యాయం వెల్లడించింది. ఉత్తర కర్ణాటకలో బీదర్ గత 15 ఏళ్లలో అత్యల్ప ఉష్ణోగ్రత (7.0) డిగ్రీలు నమోదు కాగా బెళగావి, హావేరి, బాగల్‌కోటెల్లోనూ 10 కంటే తక్కువ డిగ్రీల ఉష్ణోగ్రత గుర్తించారు. ఈ ఐదు జిల్లాల్లో డిసెంబరు 14, 15 తేదీల్లో సగటు 10 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు కాగా ఈ ఏడాది ఇదే రోజుల్లో ఒక అంకె డిగ్రీలు నమోదయ్యాయి. గత రెండు రోజుల్లో దక్షిణ కన్నడలో నమోదైన 15.5 డిగ్రీల ఉష్ణోగ్రతే రాష్ట్రంలో నమోదైన అత్యధిక ఉష్ణోగ్రత. ఉడుపిలో 14.4, యాదగిరిలో 11.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కావడం గమనార్హం.

చిక్కమగళూరులో ఉదయం ఎనిమిది గంటలైనా తొలగని మంచుతెర

సభకూ తగిలిన ప్రభావం

సోమవారం విధానసభ వ్యవహారాలపైనా ఈ చలి ప్రభావం కనిపించింది. ఆదివారం దిల్లీలో నిర్వహించిన ఓట్ చోరీ జాతా కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఎమ్మెల్యేలు సకాలంలో సువర్ణసౌధకు చేరుకోలేకపోయారు. వీరంతా సోమవారం ఉదయం 8.15 గంటలకే బెళగావి విమానాశ్రయానికి చేరుకోవాల్సి ఉన్నా పొగమంచు కారణంగా వీరు బయలు దేరాల్సిన ఇండిగో విమానం నాలుగు గంటలు ఆలస్యంగా ప్రారంభమైంది. శాసనసభ వ్యవహారాల మంత్రి హెచ్.కె.పాటిల్ నేతృత్వంలో లక్ష్మీ హెబ్బాళ్కర్, కేపీసీసీ కార్యాధ్యక్షులు సలీమ్ అహ్మద్, ఎమ్మెల్యే కోనరెడ్డి, రంగనాథ్, జేఎస్ పాటిల్ తదితరులు సభకు ఆలస్యంగా చేరుకున్నారు.

బీదర్ నుంచి.. బెంగళూరు దాకా..

జిల్లా	సోమవారం	రెండ్రోజుల సగటు
బీదర్	7.0	8.5
చిక్కబళ్లాపుర	7.2	8.3
ధార్వాడ	7.4	9.1
తుమకూరు	7.5	8.4
బెళగావి	7.8	8.4
చిక్కమగళూరు	7.8	8.6
బాగల్‌కోటె	8.5	8.9
హావేరి	8.7	9.0
కొడగు	8.7	9.1
మైసూరు	8.8	9.1
బెంగళూరు దక్షిణ	10.1	10.12
బెంగళూరు గ్రామీణ	10.4	11.0
బెంగళూరు నగరం	10.8	11.1

(భారతీయ వాతావరణశాఖ ప్రాంతీయ కార్యాలయం గణాంకాల ఆధారం)

తాలూకా విలేకర్ల సంఘానికి ఏకగ్రీవ ఎన్నిక

సిరివార, (మాన్వి): సిరివార తాలూకా పాత్రికేయుల సంఘం నూతన అధ్యక్షుడిగా హనుమేష్ ప్రధాన కార్యదర్శిగా నాగరాజ్ కరిబిల్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం స్థానిక ఐబీలో ఎన్నిక నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా మహ్మద్ సాబ్, గంగప్ప, కార్యదర్శులుగా హుసేన్‌బాషా, మహేశ్ పాటిల్, కోశాధికారిగా మౌనేశ్ పాటిల్ ఎన్నికయ్యారు.

పురపాలక సంఘం మాజీ సభ్యుడి మృతి

షకీల్ భేగ్

మాన్వి, న్యూస్‌టుడే: పురపాలక సంఘం మాజీ సభ్యుడు మిర్జా షకీల్ భేగ్ (55) గుండెపోటుతో మృతి చెందారు. సోమవారం మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించారు. వేసవిలో తన ట్యాంకర్ల ద్వారా పట్టణ ప్రజలకు తాగు నీటిని సరఫరా చేసి పట్టణ వాసుల్లో గుర్తింపు పొందారు. ఆయన మృతికి పలువురు రాజకీయనాయకులు, సంఘ సంస్థల నిర్వాహకులు సంతాపం తెలిపారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

సైబర్ నేరస్తుడి పట్టివేత

నిందితుడు మోహిత్

రాయచూరు, న్యూస్‌టుడే: కంపెనీల్లో పెట్టుబడి పెడితే రెట్టింపు లాభాన్ని ఆర్జించవచ్చని నమ్మించి డబ్బులు కాజేసిన సైబర్ నిందితుణ్ని పోలీసులు బంధించారు. ఎస్పీ పుట్టమాదయ్య వెల్లడించిన వివరాలు. సింధనూరు తాలూకా పంచాయతీ ఇంజినీర్ మహబూబ్, ఇతడి స్నేహితుడు రాజశేఖర్‌ను వాట్సప్‌లో సంప్రదించి ఆశ చూపారు. వీరు గతేడాది డిసెంబరు నుంచి ఈ ఏడాది జనవరి మధ్య తమ బ్యాంకుల ఖాతాల నుంచి రూ.28,06,182 మొత్తాన్ని గుర్తు తెలియని వ్యక్తి చెప్పిన బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు. ఆ తర్వాత అతనికి ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ వచ్చేది. మోసపోయామని గ్రహించిన బాధితులు రాయచూరు సైబర్ ఠాణాలో ఫిబ్రవరి 7న ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన డీఎస్పీ వెంకటేష్ హోగి బండి జమ అయిన ఖాతాల ఆధారంగా నిందితుడు మోహిత్ ఎమ్ రాజ్వాని అని, గుజరాత్‌లోని సూరత్‌లో ఉన్నట్లు గుర్తించారు. కానిస్టేబుళ్లు ప్రాణేశ్, ప్రవీణకుమార్ ఇద్దరూ అక్టోబరులో సూరత్‌కు వెళ్లి ఠాణకు హాజరు కావాలన్న నోటీసును నిందితుడి ఇంటికి అంటించారు. రాకపోవడంతో సూరత్ పోలీసుల సాయంతో రాయచూరుకు పట్టుకొచ్చారు. నిందితుడు వద్ద ఉన్న మూడున్నర లక్షలను స్వాధీనం చేసుకుని, బాధితుడు ఖాతాలో జమ చేశారు. మోహిత్‌పై వేరు వేరు ప్రాంతాల్లో 13 సైబర్ కేసులు నమోదయ్యాయని ఎస్పీ వివరించారు.

ఇళయరాజా సంగీతం.. అక్షయపాత్ర!

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే: బెంగళూరు ఇస్కాన్ ఆలయం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రతిష్ఠిత 'అక్షయ పాత్ర' పాతికేళ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది. సంగీత దర్శక దిగ్గజం ఇళయరాజా 50 ఏళ్ల స్వరార్చన సాధించారు. ఈ నేపథ్యంలో అక్షయ పాత్ర, ఇళయరాజాను 'మెర్క్యూరీ ప్రొడక్షన్స్' సంస్థ ఒక్క తాటిపైకి తీసుకువచ్చింది. సోమవారం ఇక్కడ నిర్వహించిన సమావేశంలో ఇళయరాజా, ఇతర ప్రతినిధులతో కలిసి అక్షయ పాత్ర ఫౌండేషన్ ప్రతినిధి చంచలపతి దాస్ విలేకరులతో మాట్లాడారు. మాదావర సమీపంలోని నైస్ మైదానంలో 'ఇళయరాజ 50: లెజండరీ సంగీత ప్రయాణం' పేరిట 2026 జనవరి 10న సంగీత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రకటించారు. ఇళయరాజాతో కలిసి మెర్క్యూరీ ప్రొడక్షన్ నిర్వహిస్తున్న 100వ ప్రదర్శన ఇది. 'మ్యూజిక్ ఫర్ మీల్' పేరిట ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వివరించారు. ప్రస్తుతం తాము 23,978 ప్రభుత్వ, ప్రభుత్వం నుంచి నిధులు పొందుతున్న విద్యాసంస్థలకు చెందిన 23.30 లక్షల మంది విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ 50 ఏళ్లలో సంగీతం తనకు అన్ని అవకాశాలనూ కల్పించిందని సంగీత దర్శకుడు, రాజ్యసభ సభ్యుడు ఇళయరాజా గుర్తు చేసుకున్నారు. మ్యూజిక్ ఫర్ మీల్స్ కార్యక్రమానికి తాను మద్దతు ఇస్తున్నానని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవ చేసే అవకాశం తనకు దక్కిందని పేర్కొన్నారు.



ఇస్కాన్ ప్రముఖుడు చంచలపతిదాస్ తదితరులతో ఇళయరాజా

పెద్ద దిక్కును కోల్పోయాం

చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న సింధనూరు కాంగ్రెస్ నాయకులు

సింధనూరు, న్యూస్‌టుడే: శామనూరు శివశంకరప్ప రూపంలో పార్టీ ఓ పెద్దదిక్కును కోల్పోయినట్లయిందని ఆర్‌డీసీసీ మాజీ అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకుడు పంపనగౌడ బాదర్లి ఆవేదన వ్యక్తం చేశారు. సింధనూరు కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం కర్ణాటక విధానసభ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి శ్యామనూరు శివశంకరప్ప మృతితో ఏర్పాటు చేసిన శ్రద్ధాంజలి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. శామనూరు అంతటి మహాన్ వ్యక్తి మరొకరు లభించరని పంపనగౌడ అన్నారు. తాలూకా కాంగ్రెస్ నాయకులు ఖాజీ మాలిక్, అనిల్‌కుమార్, లింగప్ప దడేసుగూరు, ఎన్.అమరేశ్ పాల్గొన్నారు.

శామనూరు మృతికి పలువురి సంతాపం

శివశంకరప్ప చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వీరశైవలింగాయత సముదాయం ప్రముఖులు

మాన్వి, న్యూస్‌టుడే: మాజీ మంత్రి, అఖిల భారత వీరశైవలింగాయత మహాసభ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ శామనూరు శివశంకరప్ప మృతికి స్థానిక వీరశైవ లింగాయత సముదాయం ప్రముఖులు నివాళులర్పించారు. బసవకూడలి వద్ద శామనూరు చిత్రపటానికి నివాళులర్పించి పలువురు మాట్లాడారు. వీరశైవ సంఘం అధ్యక్షుడు హరిహరపాటిల్, కార్యాధ్యక్షుడు శ్రీధర్‌స్వామి, జగదీశ్, వీరనగౌడ, రామనగౌడ, శ్రీశైలగౌడ, గురుసిద్ధప్పగౌడ, లోక్‌నాథ్, సుధాకర్, విరూపాక్షిగౌడ, చంద్రప్పగౌడ, విరుపణ్ణ, శశిధర్‌గౌడ, సురేష్‌నాడగౌడ, రుద్రమునిస్వామి, వీరభద్రప్ప, రాజుస్వామి, వి.టి.శరణ, సి.రాజు తదితరులు పాల్గొన్నారు.

సువర్ణ సౌధ ఆవరణలో వృక్ష మాత సాలుమరద తిమ్మక్క విగ్రహానికి నమస్కరిస్తున్న సిద్ధరామయ్య

శామనూరు శివశంకరప్పకు నివాళి అర్పిస్తున్న ఎగువసభ సభ్యులు

సభాపర్వంలో విషాద వదనాలు

విధాన పరిషత్తులో జార్జ్‌తో మాట్లాడుతున్న సభ్యుడు గోవిందరాజు

ఎగువ సభ కలాపాలను వీక్షిస్తున్న విద్యార్థులు, స్థానికులు

బెళగావి, న్యూస్‌టుడే : కీలక చర్చలకు వేదికగా మారాల్సిన ఉభయసభలూ సోమవారం నిశ్శబ్ద వాతావరణాన్ని తలపించాయి. సీనియరు సభ్యుడు, మాజీ మంత్రి శామనూరు శివశంకరప్ప మృతికి నివాళిగా విధాన పరిషత్, విధానసభ మంగళవారానికి వాయిదా పడ్డాయి. సోమవారం ఉదయం దిగువ సభ ప్రారంభమైన వెంటనే స్పీకర్ యూటీ ఖాదర్ సంతాప సూచనా నిర్ణయాన్ని ప్రకటించగా.. ఎగువ సభాధ్యక్షుడూ ఇదే తరహా నిర్ణయాన్ని వెల్లడించారు. విధానసభలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, మంత్రులు మునియప్ప, మహదేవప్ప, జమీర్ అహ్మద్ ఖాన్, సభ్యులు సురేశ్ కుమార్, హెచ్‌సీ బాలకృష్ణ, యూబీ బణకార్, సీసీ పాటిల్, శివలింగేగౌడ, అప్పాజి నాడగౌడ, హెచ్‌డీ రంగనాథ్, సిద్ధు సవది, డాక్టర్ శ్రీనివాస్, జీటీ పాటిల్, సిమెంట్ మంజు, అరగ జ్ఞానేంద్ర తదితరులు శివశంకరప్ప సుదీర్ఘ రాజకీయ జీవితాన్ని గుర్తు చేసుకున్నారు. ఎగువ సభలోనూ సభ్యులు, మంత్రులు శివశంకరప్పకు నివాళి ప్రకటించారు. 'దావణగెరె ధనిగా పేరున్నా.. పేదల సంక్షేమానికి ఆయన ఎంతో శ్రమించారు. విద్యారంగ ప్రగతికి శామనూరు చేసిన కృషి మరచిపోలేనిది. మాంచెస్టర్ ఆఫ్ కర్ణాటకగా పేరొందిన ఆ పారిశ్రామిక నగరిలో ఇంజినీరింగ్, వైద్య, వృత్తివిద్య కళాశాలల ప్రారంభానికి ఆయన ఎంతో చెమటోడ్చారు. వీరశైవ లింగాయత సమాజ ఉన్నతికి కంకణం కట్టుకున్నారు..' అని సభ్యులు మననం చేసుకున్నారు. ఉభయ సభల కలాపాలను స్థానికులు, విద్యార్థులు వీక్షించారు. కొంత సమయం అనంతరం ఎగువ సభ కూడా వాయిదా పడింది. సువర్ణ సౌధ ఆవరణలో శామనూరుకు నివాళి సూచనగా కళాకారులు విషాద సంగీతాన్ని వినిపించారు.

కారాగారంలో డీజీపీ తనిఖీ

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: కారాగార విభాగం డీజీపీ అలోక్‌కుమార్ సోమవారం పరప్పన అగ్రహార కేంద్ర కారాగారాన్ని సోమవారం తనిఖీ చేశారు. వివిధ బ్యారక్‌లు, ఆసుపత్రి, పరిశీలన స్తంభాలు (వాచ్‌టవర్లు) పరిశీలించారు. అక్కడి అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై సమస్యలపై చర్చించారు. మాదక ద్రవ్యాల సరఫరా, చరవాణి వినియోగం తదితరాలను కట్టడి చేయాలని ఆదేశించారు. వాటిని ఎవరివద్దనైనా గుర్తిస్తే తక్షణం కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అధికారులు, సిబ్బంది మాదక ద్రవ్యాలను ఖైదీలకు సరఫరా చేసేందుకు సహకరిస్తే పరిస్థితులు వేరుగా ఉంటాయని హెచ్చరించారు.

దర్శన్‌ను పలకరించిన అలోక్

బెంగళూరు (కృష్ణరాజపురం): హత్య కేసు ఆరోపణలతో బెయిలు రద్దు కావడంతో పరప్పన అగ్రహార కారాగారంలో ఉన్న నటుడు దర్శన్‌ను కారాగార శాఖ ఉన్నతాధికారి అలోక్ కుమార్ కలిశారు. కారాగారంలో వరుసగా చరవాణులు, మాదక ద్రవ్యాలు దొరుకుతున్న నేపథ్యంలో పరిశీలనకు వెళ్లిన సమయంలో దర్శన్‌ను మాట్లాడించారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

15-12-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1617.88	1629.18
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	431	3,122
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	16,777	5,961
నీటి నిల్వ (టి.ఎం.సి)	55.583	91.014

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

(c) eenadu

భువనేశ్వర్‌లో వీసా కేంద్రం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని బర్మండ బస్టాండులో గ్లోబల్ వీసా అప్లికేషన్ సెంటర్ ఏర్పాటు కానుంది. ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి సోమవారం స్వయంగా విలేకర్లకు ఈ విషయం చెప్పారు. వీసా కేంద్రం కోసం 3 వేల చదరపు అడుగుల స్థలం కేటాయిస్తున్నట్లు తెలిపారు. వీసా కోసం రాష్ట్ర ప్రజలు హైదరాబాద్, కోల్‌కతా, దిల్లీ నగరాలపై ఆధారపడుతున్నారు. ఇప్పుడు భువనేశ్వర్‌లోనే ఈ సౌకర్యం అందుబాటులో ఉంటుందన్నారు.

ఆయుష్ వైద్యులకు స్టైఫండ్ పెంపు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఆయుష్ వైద్యులకు శుభవార్త. ఆయుర్వేదం, హోమియో పీజీ విద్యార్థుల స్టైఫండ్ పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మొత్తం రూ.31 వేల నుంచి రూ.45 వేలకు పెంచినట్లు వివరించారు. 2026 జనవరి నుంచి ఇది అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు.

గవర్నర్‌ను కలిసిన సురేష్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రెవెన్యూ, విపత్తు నివారణల శాఖ మంత్రి సురేష్‌పూజారి ఆదివారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌భవన్‌లో గవర్నరు కంభంపాటి హరిబాబును మర్యాదపూర్వకంగా కలుసుకుని కొద్ది సేపు ఆయనతో ముచ్చటించారు. గవర్నర్‌కు మంత్రి పుష్పగుచ్ఛం అందించారు.

పింఛను కోసం పడిగాపులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పింఛను కోసం మహిళలు, వృద్ధులు సుమారు రెండు గంటలపాటు పడిగాపులు కాశారు. సోమవారం పర్లాఖెముండి పట్టణంలోని టౌన్‌హాల్ సమీప భవనం వద్ద పింఛను కోసం లబ్ధిదారులు ఉదయం 10 గంటలకు వచ్చారు. 12 గంటల వరకు అధికారులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనంతరం ఎవరో సమాచారం అందజేయడంతో హుటాహుటిన అధికారులు చేరుకొని పింఛను అందజేశారు. ఈ విషయమై పురపాలక అధ్యక్షురాలు నిర్మల శెఠి వద్ద ప్రస్తావించగా ఘటనపై దర్యాప్తు చేస్తామన్నారు.

తాళం వేసిన గది వద్ద వేచి ఉన్న వృద్ధులు, మహిళలు

కుమార్తెపై చేతబడికి యత్నం?

జయపురం, న్యూస్‌టుడే: ఓ తల్లి కన్న కూతురిపై చేతబడి చేసేందుకు యత్నించిన ఘటన జయపురం పట్టణం ఇరిగేషన్ కాలనీలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పట్టణానికి చెందిన ఓ మహిళ చేతబడి నేర్చుకుని తన కూతురిని బలిచ్చేందుకు సిద్ధమైందన్న ఆరోపణలు వచ్చాయి. తన ఇద్దరు కుమారులను తన తల్లి ఇంటికి పంపి కూతురిపై చేతబడి చేసేందుకు అన్ని సిద్ధం చేసిందని, చిన్నారి సహకరించకపోవడంతో చితకబాదిందని స్థానికులు చెబుతున్నారు. బాలిక కేకలు విని స్థానికుల అక్కడికి చేరుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

పట్టుదలతో సాధించలేనిది ఏదీ ఉండదని మారుమూల గ్రామానికి చెందిన హీరా సిసా నిరూపించింది. సంకల్పంతో ఒక్కో అడుగూ ముందుకు వేస్తూ హిమాలయ పర్వతాల్లోని గోరిచెన్ పర్వతాన్ని అధిరోహించి రాష్ట్రానికి కీర్తి ప్రతిష్ఠలు పెంపొందించడంతోపాటు అందరికీ ఆదర్శంగా నిలిచింది.

సంకల్పం విజయానికి మూలం

శిక్షణ సమయంలో హీరాసిసా

మహాభండ్, న్యూస్‌టుడే: అత్యంత మారుమూల ప్రాంతమైన అమతంపుట్ సమితి గున్నుపుడుకు చెందిన హీరా సిసా హిమాలయ పర్వతశ్రేణిలోని గోరిచెన్ పర్వతాన్ని అధిరోహించి దానిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి జిల్లా గర్వపడేలా చేసింది. ఈ విజయంపై ఆమె తల్లిదండ్రులతోపాటు గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గున్నుపుడు గ్రామానికి చెందిన సోమరిసా, ఉల్లాస్‌సిసా దంపతులకు జన్మించిన హీరా సిసా విక్రమదేవ్ కళాశాలలో బీఏ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఎన్‌సీసీ క్యాడెట్ అయిన ఆమె అన్ని పోటీల్లో చురుగ్గా పాల్గొనడంతో ఉపాధ్యాయులు పర్వతారోహణ కోసం ఎంపిక చేశారు. అనంతరం అరుణాచల్ ప్రదేశ్‌లోని జాతీయ పర్వతారోహణ శిక్షణ కేంద్రం (నిమాస్‌లో) 28 రోజుల శిక్షణ పూర్తిచేసింది. తవాంగ్ జిల్లాలో 16 వేల అడుగుల గోరిచెన్ పర్వతాన్ని అధిరోహించి మొత్తం 72 మందిలో ద్వితీయ స్థానం సాధించింది. భవిష్యత్తులో ఇంకా మంచి విజయాలు సాధించడానికి సన్నద్ధమౌతున్నానని తెలిపింది.

ఇస్రో సందర్శనకు ఎంపిక

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లో శనివారం 18వ యంగ్ ఆస్ట్రోనమర్ టాలెంట్ సెర్చ్‌లో పర్లాఖెముండిలోని సెంచూరియన్ పబ్లిక్ స్కూల్ 9వ తరగతి విద్యార్థి ఎన్.కుమార్ భరద్వాజ్ ఇస్రో సందర్శనకు ఎంపికయ్యారు. విద్యార్థి చేసిన ప్రాజెక్టు ఆకట్టుకోవడంతో రాష్ట్ర మంత్రి కృష్ణచంద్ర పాత్ర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రంతోపాటు బహుమతి అందుకున్నారు. 30 మందిలో సెంచూరియన్ విద్యార్థి ఉండటం పాఠశాలకు ఎంతో గర్వకారణమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత పాణిగ్రహి కొనియాడారు.

మంత్రి కృష్ణచంద్ర పాత్ర్ చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న విద్యార్థి భరద్వాజ్

ఆరుగాలం కష్టం బూడిద పాలు

బొలంగీర్‌లో అగ్నిప్రమాదం: 600 బస్తాల ధాన్యం దగ్ధం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఆరుగాలం శ్రమించి అన్నదాత కష్టం బూడిద పాలవుతోంది. ప్రకృతి విపత్తులకు ఎదురొడ్డి మరీ సాగు చేసిన వరి పంట అగ్ని ప్రమాదాలకు ఆహుతవుతోంది. దీంతో ఎన్నో ఆశలతో ఎదురు చూసే కర్షకుడికి కన్నీరే మిగులుతోంది. రాష్ట్రంలో జీవనం చేసుకుంటున్న అగ్ని ప్రమాదాలు రైతులను తీవ్ర కలవరపెడుతున్నాయి. బొలంగీర్ జిల్లాలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఓ అన్నదాతకు చెందిన 600 బస్తాల దగ్ధమయ్యాయి. వివరాల్లోకి వెళితే... దేవ్‌గావ్ సమితి ఉదార పంచాయతీ జూలియా గ్రామానికి చెందిన సూర్యనారాయణ నాయక్ 15 ఎకరాల్లో వరి సాగు చేశారు. నూర్పులు పూర్తయ్యాక వచ్చిన సుమారు 600 బస్తాల ధాన్యాన్ని కళ్లంలో ఉంచారు. సోమవారం వీటిని తరలించాల్సి ఉండగా, ముందు రోజు ఇలా అగ్నికి ఆహుతి కావడంతో నాయక్ లబోదిబోమంటున్నారు. చేతికి అందొచ్చిన పంట బుగ్గిపాలు కావడాన్ని ఆయన జీర్ణించుకోలేకపోతున్నారు. అగ్నిమాపక అధికారి లాలా ముండా మాట్లాడుతూ సమాచారం అందిన వెంటనే సిబ్బంది రెండు వాహనాలతో ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారన్నారు. అప్పటికే ధాన్యం బస్తాలు దగ్ధమైనట్లు ఆయన పేర్కొన్నారు. స్థానిక ఆమ్ ఆద్మీ పార్టీ నేత ఆశిష్‌కుమార్ పాండే, వాలంటీర్లు బాధితుడికి అగ్నిప్రమాద నియంత్రణకు సహకారం అందించారు. బాధిత రైతుకు సర్కారు వెంటనే పరిహారం చెల్లించాలని, దీనిపై దర్యాప్తు చేపట్టి ప్రమాదానికి కారణమైన నిందితులను అదుపులోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జిల్లాలో మొకుందపూర్ పంచాయతీ బీమ్‌దుంగిరి గ్రామంలో నవంబరు 28న చోటు చేసుకున్న అగ్నిప్రమాదంలో పద్మనాబ్ భోయి అనే రైతు నష్టపోయారు. ఈ నెల 7న ఉదార్ గ్రామంలో గోబింద్ ప్రధాన్‌కు చెందిన వరి కుప్పలు దగ్ధమయ్యాయి. తరచూ చోటు చేసుకుంటున్న ప్రమాదాలు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

మంటలార్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

కాంగ్రెస్ నుంచి ముఖిం తొలగింపు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మహమ్మద్ ముఖింను కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగిస్తూ ఆ పార్టీ నాయకత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్‌గాంధీ, పీసీసీ అధ్యక్షుడు భక్తచరణ్ దాస్ పనితీరు బాగోలేదని వ్యాఖ్యలు చేస్తూ ముఖిం పార్టీ నేత సోనియాగాంధీకి ఈ నెల 10న లేఖ రాసిన సంగతి తెలిసిందే. దీంతో ఏఐసీసీ ఆయనపై చర్యలు తీసుకుంది.

మహమ్మద్ ముఖిం

పొరపాటు చేయలేదు

సోమవారం కటక్‌లో ముఖిం విలేకర్లతో మాట్లాడుతూ తాను ఎలాంటి పొరపాటు చేయలేదన్నారు. కాంగ్రెస్ నాయకులు నిర్భయంగా మాట్లాడాలని, ధైర్యంగా ముందుకు సాగాలని రాహుల్‌గాంధీ పదేపదే చెబుతున్న నేపథ్యంలో వాస్తవాలు అధిష్ఠానానికి తెలిపానన్నారు. దీన్ని జీర్ణించుకోలేకపోవడం దురదృష్టకరమని, తాను క్రియాశీల రాజకీయాల్లో ఉన్నానని, ఉంటానని చెప్పారు. భవిష్యత్తులో ఏం చేయాలన్న దానిపై సహచరులు, కార్యకర్తలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటానని, ప్రజలతో కలిసి కార్యక్రమాలు చేపడతానని తెలిపారు.

తొందరపాటు చర్య

కటక్‌లో ముఖింకు గట్టి పట్టు, ప్రజాదరణ ఉన్నాయి. ఇదివరకు కటక్-బారాబటి ఎమ్మెల్యేగా విధులు నిర్వహించిన ఆయన గతసారి (2024) ఎన్నికల్లో తన కుమార్తె సోఫియా ఫిర్దౌస్‌ను కాంగ్రెస్ అభ్యర్థినిగా నిలిపి గెలిపించారు. ఈ నేపథ్యంలో ఆమెపై తన బహిష్కరణ ప్రభావం ఉండదని, ఆమె తన భవిష్యత్తుపై స్వీయ నిర్ణయాలు తీసుకుంటుందని ముఖిం చెప్పారు. మరోవైపు ఆయనను పార్టీ నుంచి తొలగించడం తొందరపాటు చర్యగా కొందరు సీనియర్ నేతలు వ్యాఖ్యానించారు. పీసీసీ మాజీ అధ్యక్షుడు నిరంజన్ పట్నాయక్ భువనేశ్వర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ ప్రజాదరణ గల మఖింను ఏకంగా పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగించడం సరికాదన్నారు. మరో అగ్రనేత నర్సింగమిశ్ర బొలంగీర్‌లో మాట్లాడుతూ షోకాజ్ నోటీసు ఇవ్వకుండా, ఆయన వివరణ తీసుకోకుండా చర్యలు తీసుకోవడం తగదని, దీని ప్రభావం పార్టీపై పడుతుందని పేర్కొన్నారు.

కొత్త సీఎస్ ఎవరు?

రేసులో అనూగార్గ్, సత్యబ్రతసహా ఇతర ఐఏఎస్‌లు

న్యూస్‌టుడే, భువనేశ్వర్

మనోజ్ అహుజా

అనూగార్గ్

సత్యబ్రత సాహు

సంజీవ్‌చోప్రా

జి.శ్రీనివాస్

సంజయ్ రస్తోగి

ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) మనోజ్ అహుజా ఉద్యోగ కాలం ఈ నెలాఖరుతో ముగియనుంది. జనవరి 1న మరో ఐఏఎస్ సీనియర్ అధికారి కొత్త సీఎస్‌గా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి మోహన్ చరణ్‌మాఝి దృష్టిలో ఎవరున్నారన్నదిప్పుడు చర్చనీయాంశమైంది.

పొడిగించిన సర్వీసు కాలం

గతేడాది జూన్ 12న భాజపా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్రం డిప్యుటేషన్‌లో ఉన్న మనోజ్‌ను రాష్ట్రానికి తెచ్చి సీఎస్‌గా బాధ్యతలు అప్పగించారు. జులైలో విధులు ప్రారంభించిన ఆయన 2024 డిసెంబరు 31న రిటైర్ కావాల్సి ఉండగా, ఏడాది కాలం సర్వీసు పొడిగించారు. ఇదివరకు నవీన్ ప్రభుత్వం సురేష్ మహాపాత్ర్, ప్రదీప్‌జెనాల సర్వీసు కాలం పొడిగించి వారి సేవలు వినియోగించుకున్న సంగతి తెలిసిందే. అప్పట్లో దీనిపై విమర్శలు చేసిన భాజపా పెద్దలు తమ హయాంలో మనోజ్ సర్వీసు కాలాన్ని ఏకంగా ఏడాది పెంచారు. ఈ నెలాఖరులో వ్యవధి పూర్తి కానుండగా, సీఎస్‌గా ఎవరికి అవకాశమిస్తారన్నదిప్పుడు వేచి చూడాలి.

సీనియారిటీ ప్రకారం చూస్తే...

సీనియారిటీ ప్రకారం... 1990 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన రాష్ట్ర కేడర్ అధికారులు సంజీవ్‌చోప్రా, జి.శ్రీనివాస్ ఉన్నారు. ప్రస్తుతం వీరిద్దరూ కేంద్రంలో డిప్యుటేషన్‌పై హస్తినలో ఉన్నారు. భాజపా పాలకులు వీరిద్దరిలో ఎవర్నీ రాష్ట్రానికి తెచ్చి సీఎస్‌గా బాధ్యతలు కేటాయించే సూచనలు లేవు. 1991 బ్యాచ్‌కు చెందిన సంజయ్‌రస్తోగి, అనూగార్గ్, సత్యబ్రత సాహు ఉన్నారు. సంజయ్ కూడా కేంద్రంలో డిప్యుటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు. అనూగార్గ్ విషయానికొస్తే ఆమె అభివృద్ధి కమిషనర్‌గా, జల వనరుల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిగా రెండు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సహాయ సీఎస్ (ఏసీఎస్) హోదాలో కొనసాగుతున్నారు. హోంశాఖ, అటవీ, పర్యావరణ శాఖల ప్రిన్సిపల్ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న సత్యబ్రత సాహు కూడా ఏసీఎస్ హోదాలో ఉన్నారు. సీఎం మోహన్‌కు సన్నిహితులుగా ముద్రపడ్డారు. వీరిద్దరిలో ఒకరికి సీఎస్ పోస్టు వరించే అవకాశం ఉందన్న అంచనాలున్నాయి.

నిర్ణయం హస్తినలో

సీఎస్‌గా ఎవరు నియమితులవుతారన్నది భువనేశ్వర్‌లో తేలదు. హస్తినలో నిర్ణయమవుతుంది. కేంద్ర నాయకుల ప్రమేయం లేకుండా రాష్ట్ర పాలకులు ఏకపక్షంగా ఏమీ చేయలేక పోవచ్చు. దీనిపై సీఎం దిల్లీ నాయకత్వం సూచనలను పరిగణనలోకి తీసుకుని సీఎస్ పోస్టు భర్తీ చేసే అవకాశం ఉంది.

ఒడిశా మాస్టర్స్ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ విజేతలు వీరే

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: కటక్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో వారం రోజులు జరిగిన ఒడిశా మాస్టర్స్ బీడబ్ల్యూఎఫ్ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. ఇందులో పురుషుల సింగిల్స్ తుదిపోరులో విజేతగా భారత్‌కు చెందిన కిరణ్ జార్జి, ద్వితీయ స్థానంలో ఇండోనేషియా క్రీడాకారుడు ముహమ్మద్ యూసఫ్ నిలిచారు. మహిళల సింగిల్స్‌లో భారత్‌కు చెందిన ఉన్నతి హూడ, ఇషారాణి బరుహ మొదటి రెండు స్థానాల్లో నిలిచారు. పురుషుల డబుల్స్ విభాగంలో అల్‌ఫాతిర్ రేహన్, డెవిన్ అర్థ వాయుహుడి (ఇండోనేషియా)ల జోడీ కంగ్ కాయ్ క్సింగ్, అరోన్ తాయి (మలేషియా) జోడీపై గెలుపొందగా, మహిళల్లో గబ్రీలా స్టొవా, స్టెఫానీ స్టొవా (బల్గేరియా)ల జోడీ ఓంగ్ క్సిన్ ఈ, కార్మెన్ టింగ్ (మలేషియా)ల జోడీపై గెలుపొందింది. మిక్స్‌డ్ డబుల్స్ తుదిపోరులో మర్వన్ ఫజా, ఐసియా సల్సబిల పుత్రిప్రణత (ఇండోనేషియా) జోడీ డెజన్ పార్డినన్‌షియా, బెర్నాండినె అన్నియా వర్దన (ఇండోనేషియా) జోడీపై గెలుపొందింది. పోటీల అనంతరం ముగింపు కార్యక్రమంలో అతిథులుగా హాజరైన రాష్ట్ర క్రీడాశాఖ కార్యదర్శి సచిన్ యాదవ్, సంచాలకుడు విజయ్ ఎద్దుల, ఒడిశా బ్యాడ్మింటన్ సంఘం అధ్యక్షుడు రాజేష్ ప్రభాకర్ పాటిల్, భారత బ్యాడ్మింటన్ సంఘం కార్యదర్శి సంజయ్ మిశ్ర తదితరులు విన్నర్, రన్నర్ క్రీడాకారులకు పతకాలు, బహుమతులు, నగదు పురస్కారాలు అందజేశారు.

పురుషుల విభాగంలో విన్నర్ బహుమతితో కిరణ్ జార్జ్ (భారత్), ద్వితీయ స్థానంలో నిలిచిన ముహమ్మద్ యూసఫ్

మిక్స్‌డ్ డబుల్స్‌లో విన్నర్, రన్నర్ పతకాలతో ఇండోనేషియా క్రీడాకారులు

సమస్యలతో పోరు... అదే కుటునిగండ ఊరు

కుటునిగండ గ్రామం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా ధారాకోట సమితిలోని సాబ పంచాయతీలో మారుమూల కొండ ప్రాంతంలోని కుటునిగండ గ్రామం సమస్యల నిలయంగా మారింది. గ్రామంలో సుమారు ముప్పై కుటుంబాలున్నాయి. 150 మంది జనాభా ఉన్నారు. విద్య, రహదారి వంటి మౌలిక సౌకర్యాలకు ఈ గ్రామస్థులు నోచుకోవడం లేదు. చోళ్లు, మొక్కజొన్న తదితర పంటలతో జీవనోపాధి పొందుతున్న గ్రామస్థులు ఆరోగ్య సేవలకు సుదూరంలో ఉన్న శెరగడ ఆరోగ్య కేంద్రంపై ఆధారపడుతున్నారు. పాఠశాల లేకపోవడంతో పిల్లల్ని సాబలోని సేవాశ్రమంలో ఉంచి చదివిస్తున్నారు. గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం లేకపోవడంలో సమీపంలోని పటాశాల కేంద్రానికి పిల్లల్ని పంపిస్తున్నారు. సౌరశక్తితో పని చేసే మోటారు సాయంతో తాగునీరు సరఫరా జరుగుతుండగా, స్నానాలు, ఇతర అవసరాలకు సమీపంలోని కాలువలపై ఆధారపడుతున్నారు. దీంతో పలు సందర్భాల్లో గ్రామస్థులు మలేరియా తదితర వ్యాధుల బారిన పడుతున్నారు.

కొండ ప్రాంతంలో నాలుగు కి.మీ. నడక మార్గం

ధారాకోట సమితిలోని ఢవుపడ నుంచి నకతిరి గ్రామీణాభివృద్ధి రహదారిలో కుసుమబసా నుంచి కొండ ప్రాంతం మీదుగా నాలుగు కి.మీ. దూరంలో కుటునిగండ గ్రామముంది. కుసుమబసా నుంచి కుటునిగండకు వెళ్లాలంటే నడకే ఆధారం. దీంతో రాకపోకల సౌకర్యం కల్పించాలంటూ గ్రామస్థులు కోరుతున్నారు. సమితి అభివృద్ధి అధికారి (బీడీవో) సంగ్రాం కేశరి జెనా, ఇతర అధికారులు ఇటీవల కుటునిగండ గ్రామాన్ని సందర్శించి, అక్కడి సమస్యలు పరిశీలించారు.

గ్రామానికి ఇదే రాచ మార్గం

రూ.6.80 కోట్లతో రహదారి పనులు

గ్రామానికి గతంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద రహదారి నిర్మాణం జరిగిందని, కొండ ప్రాంతం కావడంతో వర్షాలకు అది కొట్టుకుపోయిందని బీడీవో సంగ్రాం కేశరి జెనా విలేకరులకు చెప్పారు. తాజాగా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రూ.6.80 కోట్ల వ్యయంతో కుసుమబసా నుంచి జాముజొళి వయా అశోక్‌పల్లి, కుటునిగండల మీదుగా రహదారి నిర్మాణానికి గుత్త ప్రక్రియ పూర్తయిందని బీడీవో జెనా పేర్కొన్నారు. త్వరలో రహదారి నిర్మాణం పనులు మొదలవుతాయని, కుటునిగండ గ్రామస్థుల కష్టాలు తీరుతాయని ఆయన తెలిపారు.

ప్లాస్టిక్ విముక్త పీఠంగా మా రామచండీ

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా కేంద్రం ఛత్రపురం సమీపాన నీలాద్రిపూర్‌లో కొలువైన సుప్రసిద్ధ మా రామచండీ మందిరం, పరిసరాలు పాలిథిన్, ప్లాస్టిక్ రహిత పీఠం అందరి లక్ష్యం కావాలని అతిథులన్నారు. మా రామ చండీ మందిరం ట్రస్ట్, నిర్వహణ కమిటీ, పూజా కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం పీఠంలో ఓ సమావేశం జరిగింది. ఛత్రపురం ఎమ్మెల్యే కృష్ణచంద్ర నాయక్, ఛత్రపురం ఎన్‌ఏసీ అధ్యక్షురాలు శర్మిష్ఠా ప్రధాన్, కరపడ పంచాయతీ సర్పంచి అజయ నాయక్, ప్రశాంతకుమార్ నాయక్, సీహెచ్. దయానంద రెడ్డి, ప్రసన్నకుమార్ దాస్ తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పలువుర్ని సత్కరించారు.

శపథం చేస్తున్న ఛత్రపురం ఎమ్మెల్యే కృష్ణచంద్ర నాయక్. చిత్రంలో అతిథులు, నిర్వాహకులు

బౌద్ధ మందిరంలో మంత్రి బిభూతితో ఎమ్మెల్యేలు

సాంస్కృతిక వైభవానికి నిలయం ‘గజపతి’

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లాలో ప్రసిద్ధిగాంచిన మహేంద్రగిరి పర్వత శ్రేణుల్లో మంత్రులతోపాటు ఎమ్మెల్యేలు పర్యటించారు. ఆదివారం రాత్రి వీరంతా పర్వతంపైకి చేరుకుని బస చేశారు. సోమవారం ఉదయం సూర్యుని దర్శనం, అనంతరం కుంతీ మందిరం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి బిభూతి భూషణ్ జెనా, రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి గోకుల నందన మాలిక్, పర్లాఖెముండి ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రహితోపాటు మరో 14 మంది ఎమ్మెల్యేలు మహేంద్రగిరితోపాటు జీరంగో ప్రాంతంలోని బౌద్ధ మందిరాన్ని సందర్శించి మాట్లాడారు. గజపతి జిల్లా పర్యాటక రంగంతో పాటు సాంస్కృతిక వైభవానికి నిలయమని కొనియాడారు. వీరి వెంట ఎస్పీ జేకే పండా, సబ్ కలెక్టర్ అనూప్ పండా తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నాటికోత్సవాలు

‘ధ్రువతార’ నాటికలో ఓ సన్నివేశం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక ‘అన్యోదృష్టి’ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ‘15వ శిశు-కౌమార నాటికోత్సవాలు-2025’ ప్రేక్షకుల్ని అలరించాయి. గుసానినువాగాంలోని శ్రీ కాళువా నాట్య కళా పరిషత్ (గోపాలకృష్ణ రంగమంచ్)లో సాయంత్రం నుంచి రాత్రి వరకూ జరిగిన నాటికోత్సవాల్లో గంజాం జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన పాఠశాలలు, ఇతర సంస్థల బాలలు, కౌమార వయస్కులు అయిదు నాటికలు ప్రదర్శించారు. రంగస్థల ప్రముఖుడు డాక్టర్ తిరుపతి సాహు ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహక సంస్థ అధ్యక్షురాలు బిధుప్రభా రథ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రంగస్థల, ఇతర ప్రముఖులు భవానీశంకర్ మిశ్ర, అనిల్‌కుమార్ పాత్ర్, నారాయణ మహంకుడొ, సలహాదారు ప్రకాష్‌చంద్ర శత్పథి, కార్యదర్శి సోమనాథ బెహర తదితరులు అతిథులుగా పాల్గొని మాట్లాడారు. నాటిక మాధ్యమంలో సామాజిక సమస్యలు, నీతి, ఆదర్శాలు, సంస్కృతి తదితరాలపై బాలల్లో చైతన్యం పెంచడం ‘అన్యోదృష్టి’ లక్ష్యమని, ఈ దిశగా శిశు-కౌమార నాటికోత్సవాలు నిర్వహించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలు లఘు చిత్రాల్లో నటించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రేక్షకుల ప్రశంసలందుకున్న బాల నటి స్వీటీ స్వయిన్‌ను అతిథులు, నిర్వాహకులు సత్కరించారు.

బాల నటి స్వీటీ స్వయిన్‌ను సత్కరిస్తున్న అతిథులు, నిర్వాహకులు

శాంతాలి లిపికి జీవం.. ఆదర్శంగా నిలుస్తున్న గ్రామం

గ్రామంలో ఇంటి గోడలపై దర్శనమిస్తున్న లిపి

రుతుఘుతులో ఇంటి గోడలపై సందేశాలు

–న్యూస్‌టుడే, రాయగడ పట్టణం

ఎవరైనా ఇంటి గోడలకు రంగురంగుల పెయింటింగ్స్ వేసి ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలనుకుంటారు. ఆ గ్రామంలో మాత్రం వారి భాష లిపికి ప్రాధాన్యమిస్తూ, వాటికి సంబంధించిన సందేశాలను గోడలు, స్తంభాలపై పెయింటింగ్స్ వేస్తున్నారు. వివరాల్లోకి వెళితే... మయూర్‌భంజ్ జిల్లాలోని మారుమూల గ్రామమైన రుతుఘుతులో ఏ ఇంటి గోడను చూసినా శాంతాలి లిపి దర్శనమిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా శాంతాలి తెగ ప్రజలు చికి లిపి వందేళ్ల ఉత్సవాలను వారి అభిరుచులకు తగ్గట్టు జరుపుకొంటున్నారు. రుతుఘుతులో మాత్రం తమ లిపికి మరింత ప్రచారం, ప్రాచుర్యం కలగాలనే ఉద్దేశంతో ఇందుకు తెరలేపడం గమనార్హం.

◆ ఈ విషయమై గ్రామానికి చెందిన సోల్హామ్ హేంబ్రం మాట్లాడుతూ ఇంతకు ముందు తమ ఇంటి గోడలపై ప్రకృతి, జంతువులు, పక్షులు, పండగలు తదితర అంశాలకు సంబంధించి చిత్రాలు దర్శనమిచ్చేవని చెప్పారు. ఇప్పుడు గ్రామంలో దాదాపు ప్రతి ఇంటి గోడపైనా శాంతాలి లిపితో కూడిన సందేశాలు కనిపిస్తాయన్నారు. రానున్న తరానికి భాష, లిపిపై పట్టు ఉండాలన్న ఉద్దేశంతో దీనికి శ్రీకారం చుట్టామన్నారు.

◆ రంజిత్ టుడు అనే శాంతాలి సామాజిక కార్యకర్త మాట్లాడుతూ హేంబ్రం ఆలోచనకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. తమ మాతృభాష ప్రచారానికి ఇది ఎంతగానో దోహదపడనుందన్నారు. ‘మాఘా మొనో దోసన్’ అనే పండగ నేపథ్యంలో గ్రామానికి వివిధ ఊళ్ల నుంచి బంధువులు వస్తారని, గోడలపై లిపి సందేశాలు భాష ప్రాముఖ్యతను వారికి తెలియజేస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఓ ఇంటి గోడ, స్తంభాలపై శాంతాలి లిపిలో రాసిన సందేశాలు

రాష్ట్రంలో 8.6 లక్షల మంది

రాష్ట్రంలో 8.6 లక్షల మంది శాంతాలి తెగ ప్రజలు నివసిస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. 1925లో రఘునాథ్ ముర్మ శాంతాలి భాషకు సంబంధించి చికి లిపిని రూపొందించినట్లు చరిత్ర పేర్కొంటోంది. 30 అక్షరాలతో కూడిన ఈ లిపికి సంబంధించి శాంతాలి భాషను 2003లో అధికారికంగా గుర్తించారు. శాంతాలి మాట్లాడే ప్రాంతాల్లో తక్కువ అక్షరాస్యత కారణంగా పరిమితంగా ఉపాధ్యాయులు, బోధన మెటీరియల్స్ అందుబాటులో ఉన్నాయి. దీనివల్ల భాషకు మరింత ప్రచారం కల్పించడానికి అనుకూల వాతావరణం నెలకొనలేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

(c) eenadu

పొట్టి శ్రీరాములుకు నివాళి

ఖరగ్‌పూర్‌లోని కొత్త కోర్ట్ ఆంధ్రా భవన్‌లో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం ఆంధ్రా యువజన సంఘం నేతృత్వంలో జరిగింది. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్రా ఉన్నత మాధ్యమిక, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, మేనేజింగ్ కమిటీ, విద్యార్థులు పాల్గొన్నారు. యువజన సంఘం ప్రధాన కార్యదర్శి వి.శేషగిరిరావు, ఆంధ్రా ఉన్నత మాధ్యమిక పాఠశాల ఇన్‌ఛార్జ్ కర్రి తారకేశ్వరరావు, ఎం.రామకృష్ణ, ఎం.కాళిదాస్, వై.శంకర్‌రావు, వై.చంద్రమౌళి, కె.ప్రవీణ్‌కుమార్ తదితరులు హాజరయ్యారు. - న్యూస్‌టుడే, ఖరగ్‌పూర్

దివ్యాంగులకు ట్రైసైకిళ్ల పోటీలు

చౌయిలి క్రీడోత్సవంలో భాగంగా దివ్యాంగులకు సోమవారం ట్రైసైకిళ్ల పోటీలు నిర్వహించారు. రాయగడలోని కొత్త బస్టాండ్ కూడలి నుంచి ప్రారంభమైన ఈ పోటీలను జిల్లా సామాజిక సురక్ష అధికారి శ్రీకాంత్ పాణిగ్రాహి జెండా ఊపి ప్రారంభించారు. నీలకంఠం, అలీమ్ కొరియా, సంజయ్ సేనాపతి తొలి మూడు స్థానాల్లో విజేతలుగా నిలిచారని జిల్లా క్రీడాధికారి షేక్ అలీనూర్ తెలిపారు. విజేతలకు చౌయిలి ఉత్సవ వేదికపై బహుమతులు అందజేయనున్నట్లు వెల్లడించారు. - న్యూస్‌టుడే, రాయగడ పట్టణం

మజ్జిగౌరమ్మ సేవలో ఉప ముఖ్యమంత్రి

రాయగడలో సోమవారం పర్యటించిన ఉప ముఖ్యమంత్రి ప్రభాతి పరిడా మజ్జిగౌరి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మందిర ట్రస్టు సభ్యులు ఆమెకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. భాజపా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బి.లక్ష్మి, కోరాడ రజిత, కౌన్సిలర్ మంజుల మినియక, నాయకులు తదితరులు ప్రభాతి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. - న్యూస్‌టుడే, రాయగడ పట్టణం

ఉక్కు మనిషికి శ్రద్ధాంజలి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక కోర్టుపేట కూడలిలోని పార్కులో ఓ కార్యక్రమం జరిగింది. స్థానిక సర్దార్ వల్లభాయ్ పటేల్ బహుముఖి సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు రామ్‌కుమార్ పాత్రో నాయకత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. వారంతా పటేల్ చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించారు. దేశానికి ఆయన అందించిన సేవల్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ప్రశాంత్ కిరణ్ షడంగి, హిమాంచల పండా, డి.దంబురు, బిష్ణు పండా, ఉమాకాంత పాణిగ్రాహి తదితరులు పాల్గొన్నారు.

కోర్టుపేట కూడలిలోని పార్కులో పటేల్ చిత్రపటం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న సంఘం ప్రతినిధులు

పరిశోధనలపై దృష్టి పెట్టాలి

రాయగడ-గుణుపురం, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్, మాస్టర్ డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు నిరంతర పరిశోధనలపై దృష్టి పెట్టి దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని అతిథులు అన్నారు. గుణుపురం జీఐఈటీ వర్సిటీలో ఆదివారం స్నాతకోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా భారత వాతావరణ విభాగం డైరెక్టర్ జనరల్ డాక్టర్ మృత్యుంజయ మహాపాత్ర, ఎన్‌ఐటీ రాయపూర్ డైరెక్టర్ ఎన్.వి.రమణారావు పాల్గొని ప్రసంగించారు. అనంతరం విద్యార్థులకు పట్టాలు అందజేశారు. వర్సిటీ అధ్యక్షుడు సత్యప్రకాష్ పండా, ఉపాధ్యక్షుడు చంద్రధ్వజ పండా, ఉప కులపతి ఏవీఎన్ఎల్ శర్మ, రిజిస్ట్రార్ ఎన్వీ జగన్నాధ రావు, లలిత్ మోహన్ పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఇంజినీరింగ్ డిగ్రీ పట్టా అందిస్తున్న అతిథులు

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

రాయగడ పట్టణం, నవరంగపూర్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ అవకాశాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడా అన్నారు. రాయగడ రైల్వేస్టేషన్‌లో సోమవారం జరిగిన వయోవృద్ధుల తీర్థయాత్ర కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అనంతరం వారు ప్రయాణించే రైలును జెండా ఊపి ప్రారంభించారు. ఆరు జిల్లాల నుంచి మొత్తం 775 మంది వయోవృద్ధులు రాయగడ నుంచి రామేశ్వరం, మధురై బయలుదేరినట్లు జిల్లా యంత్రాంగం వెల్లడించింది. కార్యక్రమంలో పర్యాటక శాఖ కమిషనర్, కార్యదర్శి జల్వంత్‌సింగ్, కలెక్టర్ అశుతోష్ కులకర్ణి, ఎస్పీ స్వాతి, ఎస్.కుమార్, డీఆర్ఎం అమితాబ్ సింఘాల్ పాల్గొన్నారు. ★ రాష్ట్ర ప్రభుత్వం పర్యటన విభాగం ఆదేశాల మేరకు నవరంగపూర్ జిల్లా యంత్రాంగం తరపున మిషన్‌శక్తి భవనం వద్ద వయోవృద్ధుల తీర్థయాత్ర బస్సు ప్రారంభించారు. విద్యాశాఖ మంత్రి నిత్యానంద్ గండ్, ఎమ్మెల్యే గౌరీశంకర్ మాఝి కొబ్బరికాయలు కొట్టి యాత్రను ప్రారంభించారు.

జెండా ఊపి రైలు ప్రారంభిస్తున్న ప్రభాతి తదితరులు

లోక్‌భవన్ విధుల్లో చేరిన లెఫ్టినెంట్ హర్షిత్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: నావికాదళ అధికారి లెఫ్టినెంట్ హర్షిత్ దేవ్ భువనేశ్వర్‌లోని లోక్‌సేవ భవన్‌లో ఏడీసీ (ఎయిడ్ డీ కేంప్)గా సోమవారం నియమితులయ్యారు. గవర్నరు కంభంపాటి హరిబాబు హర్షిత్‌కు బాధ్యతలు అప్పగించారు. ఉత్తరాఖండ్ రాష్ట్రం చంపావత్ జిల్లాకు చెందిన హర్షిత్ బీటెక్ డిగ్రీ పొందిన తర్వాత నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఎన్‌డీఏ)లో శిక్షణ పొందారు. 2022 మేలో ఐఎన్‌ఎస్ ఢిల్లీలో నియమితులైన ఆయన 2023లో ఐఎన్‌ఎస్ ఆదిత్యలో విధులు నిర్వహించారు. విధి నిర్వహణలో సమర్థత నిరూపించుకున్న హర్షిత్ గవర్నర్ ఏడీసీగా కొత్తగా బాధ్యతలు చేపట్టారు. ఐపీఎస్ కులదీప్ మీనా ప్రస్తుతం గవర్నరు ఏడీసీగా విధులు నిర్వహిస్తున్నారు. రెండో అధికారిగా నావికా దళానికి చెందిన హర్షిత్ నియమితులయ్యారు.

లెఫ్టినెంట్ హర్షిత్‌కు బ్యాడ్జి ధరింపజేస్తున్న గవర్నరు

గిరిజన సంస్కృతికి నవరంగపూర్ పుట్టినిల్లు

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా గిరిజన సంస్కృతికి పుట్టినిల్లని పంచాయతీరాజ్ మంత్రి రబినాయక్ అన్నారు. ఆదివారం సాయంత్రం నవరంగపూర్‌లో జరిగిన మండేయి ఉత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో జిల్లాకు చెందిన సమరయోధులను కీలకపాత్ర పోషించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో జిల్లాలో రెండు మెగా తాగునీటి ప్రాజెక్టుల ప్రారంభం కానున్నాయని, జల్‌జీవన్ ప్రతి ఇంటికి నీరు, రోడ్లు, కాలువలు అందించి మారుమూల గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పల్లెశ్రీ మేళాలో దాదాపు 270 స్టాళ్లు ఏర్పాటు చేయగా, రెండు రోజులకు రూ.4 కోట్ల 84 లక్షల వ్యాపారం జరిగిందని, అధికశాతంలో గిరిజనులు తయారీ చేసిన అలంకరణ సామగ్రి వినియోగదారులు కొనుగోలు చేసినట్లు ఉత్సవ కమిటీ తెలిపింది.

అబ్బురపర్చిన నృత్య బృంద ప్రదర్శన

దిఘాలో పర్యాటకుల సందడి

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పర్యాటక ప్రాంతం దిఘా ఆదివారం యాత్రికులతో కిటకిటలాడింది. సూర్యోదయం, సూర్యాస్తమయం రెండు చూడగలిగిన అరుదైన పర్యాటక ప్రాంతం కావడంతో డిసెంబరు, జనవరి నెలల్లో పర్యాటకుల రద్దీ అధికంగా ఉంటుంది. లాడ్జీలు, హోటళ్లు, రెస్టారెంట్లలో వ్యాపారాలు బాగా సాగుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

ఏనుగుల బీభత్సం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమ మిద్నాపూర్ జిల్లా పరిధిలో గల గడబెత్తాలో శనివారం రాత్రి 26 ఏనుగులు బీభత్సం సృష్టించాయి. హిమమడ ఆటవీ ప్రాంతం నుంచి వచ్చిన ఈ గుంపు గడ బెత్తా, ఇతర గ్రామాల్లో రెండు రోజులు సంచరి స్తుండటంతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. పోలీసులు, అటవీశాఖ సిబ్బంది ఎంతో శ్రమించి వాటిని హిమమడ అడవి వైపునకు తరలించడంతో ఊపిరి పీల్చుకున్నారు.

22న అమరవీరుడు ఈశ్వర్ విగ్రహావిష్కరణ

జయపురం, న్యూస్‌టుడే: ఈశ్వర్ తాలియా మొదట వర్ధంతి సందర్భంగా ఆయన జన్మస్థలమైన కొరాపుట్ జిల్లా బొయిపరిగుడ సమితి బడగాద గ్రామంలో ఆయన విగ్రహం తయారు చేశారు. ఈ నెల 22న జరగనున్న విగ్రహావిష్కరణకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, యంత్రాంగ అధికారులు పాల్గొంటారని జిల్లా కౌన్సిల్ అధ్యక్షురాలు సస్మితా మెలక తెలిపారు.

బంగ్లా బచావో యాత్ర

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణ సీపీఐఎం ఆధ్వర్యంలో బంగ్లా బచావో యాత్ర విజయవంతంగా సాగింది. ఖరీదా, మలంచా, నింపురా, డీవీసీ, తాల్‌బగీచా తదితర ప్రాంతాలలో నాయకులు పాదయాత్ర నిర్వహించారు.

146 వినతుల స్వీకరణ..

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: మోహన సమితి గుమా పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఇన్‌ఛార్జి కలెక్టర్, రెవెన్యూ ఏడీఎం ముగిసింద్ర అధ్యక్షతన వినతుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదనపు జడ్పీ కార్య నిర్వాహక అధికారి పుష్పిరాజ్ మండల్, మిషన్‌శక్తి జిల్లా అనుసంధానకర్త శిమన్ బోర పాల్గొన్నారు. పంచాయతీలోని చుట్టుపక్కల గ్రామాల నుంచి 146 ఫిర్యాదులను స్వీకరించారు. సమితి అభివృద్ధి అధికారి రాజిడేవిడ్, సమితి స్థాయి అధికారులు హాజరయ్యారు.

ఫిర్యాదును పరిశీలిస్తున్న ముగిసింద్ర, పక్కన అదనపు జడ్పీ కార్యనిర్వాహక అధికారి పుష్పిరాజ్ మండల్

బాధితులకు నష్టపరిహారం అందజేత

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పర్లాఖెముండి పట్టణ శివారులోని విద్యుత్తు కార్యాలయం ప్రాంగణంలో సోమవారం తెల్లవారు జామున ట్రాక్టర్ ఢీకొని రెండు మేకలు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఆంధ్రాలోని శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం గంగువాడ గోపాలపురం గ్రామానికి చెందిన కర్రాయి ఆనంద్, జగన్నాధపురం గ్రామానికి చెందిన చిన్ని సోమేష్ మేకలు రహదారి పక్కన వెళ్తున్న సమయంలో ట్రాక్టర్ ఢీకొనడంతో ఘటనా స్థలంలో మృతి చెందాగా, మరో 7 మేకలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న యాదవ కుల సంఘం అధ్యక్షుడు అంకయోయిన కులవర్ధన్ ఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు రూ.50 వేలు నష్టపరిహారం అందజేశారు.

రెవెన్యూ సంఘ కార్యవర్గ ఎంపిక

జయపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని యాదవ భవన్‌లో సోమవారం రెవెన్యూ సంఘం ఎంపిక విజయవంతంగా జరిగాయి. ఓటింగ్‌కు బదులుగా సభ్యులు స్వయంగా ఎంపిక చేశారు. రాష్ట్ర రెవెన్యూ సంఘం ఎన్నికల పర్యవేక్షకులు శ్యామ్‌సుందర్ నాయక్, అరుణ్‌కుమార్ రథ్ నేతృత్వంలో జరిగిన కొరాపుట్ జిల్లా ఎన్నికల్లో అధ్యక్షుడిగా వై.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా జగన్నాథ దాస్, శ్రీనివాస నాయక్, వినాయక్ మహాపాత్ర్, ఎడిటర్‌గా సుజాతా మహాపాత్ర్, సుధాశ్రీ పాడి, సలహాదారుడుగా రాజేంద్ర నారాయణ పాడి, కోశాధికారిగా నాగేశ్వరరావు తదితరులను ఎంపిక చేశారు.

ప్రమాణం చేస్తున్న సభ్యులు

రౌలకు ‘ఉత్కళిక సరస్వతి సమ్మాన్’

జయపురం, న్యూస్‌టుడే: సీనియర్ కవి, సమాజ సేవకుడు ప్రమోద్‌కుమార్ రౌల ‘ఉత్కళిక సరస్వతి సమ్మాన్’ అవార్డు అందుకున్నారు. బ్రహ్మపురలో సోమవారం గంజాం కళాపరిషత్ భాషా భవన్‌లో పరిషత్ అధ్యక్షుడు శరత్‌చంద్ర పండా నేతృత్వంలో ఆయనను సత్కరించారు. కళింగ సాహిత్య పరిషత్ సలహాదారుడు డా.బనమాలి పాణిగ్రాహి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమాజ సేవకులను సన్మానించారు.

రౌలను సన్మానిస్తున్న పరిషత్ సభ్యులు

ఆ రోజులు... మళ్లీ రావు

జయపురంలో పూర్వ విద్యార్థులు

సిమిలిగుడలో..

జయపురం, సిమిలిగుడ, న్యూస్‌టుడే: పట్టణంలోని ఓసీసీ కాలనీలో బాలుర ఉన్నత పాఠశాలలో 1981 బ్యాచ్ పదోతరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎన్నో ఏళ్ల తర్వాత అందరూ ఒకేచోట కలవడంతో ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. 44 ఏళ్లుగా దూర ప్రాంతాల్లో స్థిరపడినా ప్రతి ఏడాది డిసెంబరు 15న కలుసుకుంటామని తెలిపారు. ★ సునాబెడ-1 ఉన్నతపాఠశాలలో 1982 మెట్రిక్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం జరిగింది. వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారంతా ఏళ్ల తర్వాత కలుసుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం రోజంతా ఆటపాటలతో సందడి చేశారు. పూర్వ గురువులను సత్కరించారు.

ప్రతిభ గుర్తించేందుకే ప్రదర్శనలు

రాయగడ, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం జిల్లా స్థాయి విజ్ఞాన ప్రదర్శనల ముఖ్య ఉద్దేశమని జిల్లా క్రీడాధికారి షేక్ అలెనూరు అన్నారు. ఆదివారం ప్రభుత్వ మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రదర్శనల బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో హాజరై ప్రసంగించారు. విజేతలుగా నిలిచిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పితామహల్ సెంచూరియన్ వర్సిటీ ప్లస్ టూ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ప్రదర్శన ప్రథమ స్థానం దక్కించుకొని రూ.10 వేలు చెక్కు అందుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అర్చన పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందుకుంటున్న సెంచూరియన్ వర్సిటీ విద్యార్థులు

ఇండోక్రిప్ట్-2025 సదస్సు ప్రారంభం

ప్రారంభ కార్యక్రమంలో మంత్రి హరిచందన్, ఇతర ప్రముఖులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐఐఐటీ)లో సోమవారం రాత్రి ‘ఇండోక్రిప్ట్-2025’ నాలుగు రోజుల సదస్సు ప్రజాపనులు, ఆబ్కారీ, న్యాయశాఖల మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ ప్రారంభించారు. డిజిటల్ సేవలు, ఈ-పాలన, క్రిప్టోగ్రఫీ వివరాల గోప్యనీయత తదితరాలపై సదస్సులో నిపుణులు వివరించారు. ఐఐఐటీ భువనేశ్వర్ సంచాలకుడు ఆచార్య ఆశిష్‌ఘోష్, ఇతర ప్రముఖులు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రతిభకు అభినందన: పలాస క్రీడలు: ఇటీవల నియోజకవర్గ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి జిల్లాస్థాయికి అర్హత పొందిన కాశీబుగ్గ ఎస్ఎఫ్ఎస్ స్కూలు విద్యార్థులకు పాఠశాలలో సోమవారం అభినందించారు. ఈ క్రీడాకారులు సీనియర్ బాలికల షటిల్ బ్యాడ్మింటన్ డబుల్స్‌లో విజేత, సీనియర్ బాలుర వాలీబాల్‌లో రెండో స్థానంలో నిలిచాడు. ఉపాధ్యాయులు అభినందించారు.

రహదారి పనులకు శంకుస్థాపన

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సిమిలిగుడ పట్టణాభివృద్ధికి కృషి చేస్తామని కొరాపుట్ ఎమ్మెల్యే రఘురామ్ మచ్చొ అన్నారు. జాతీయ రహదారి విభాగం ఆధ్వర్యంలో పట్టణంలో డబుల్ రోడ్డు నిర్మాణ పనుల కోసం సోమవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. పనులు ప్రారంభించి సకాలంలో పూర్తి చేస్తామన్నారు. భాజపా నేతలు సుమంత్ ప్రధాన్, జయరాం గారడా, జాతీయ రహదారి కార్యనిర్వాహక ఇంజినీర్ సౌమ్యజీని శెట్టి, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యే మచ్చొ, సుమంత్, జయరాం

మారుమూల గ్రామాల అభివృద్ధికి కృషి

గిరిజనులతో మాట్లాడుతున్న సస్మిత

సిమిలిగుడ, న్యూస్‌టుడే: జిల్లాలో మారుమూల గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా పరిషత్తు అధ్యక్షురాలు సస్మిత మెలకా అన్నారు. ఏవోబీలోని బందుగాం సమితిలో వివిధ పంచాయతీలను సోమవారం ఆమె సందర్శించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించారు. గిరిజనులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణ మలంచా ప్రాంతంలో ఉన్న తెలుగు విద్యాపీఠం ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు సైకిళ్లు అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆర్.సాయి శ్రీధర్ తెలిపారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సబూజ్‌సాథి పథకాన్ని ప్రవేశపెట్టి ఏటా 9వతరగతి విద్యార్థులకు సైకిళ్లు అందజేస్తున్నారని తెలిపారు.

ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే మద్దతుదారుల ఘర్షణ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: జాజ్‌పూర్ జిల్లా ధర్మశాల భాజపా ఎమ్మెల్యే హిమాంశు సాహు, మాజీ ఎమ్మెల్యే, బిజద నేత ప్రణవ బల్వంత్రాయ్ మద్దతుదారుల మధ్య ఆదివారం ఘర్షణ జరిగింది. పరస్పరారోపణలు చేసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే బల్వంత్రాయ్ ఉద్దేశపూర్వకంగా తమ కార్యకర్తలపై దాడులకు తెగబడ్డారని, అధికారం కోల్పోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని హిమాంశు ఆరోపించారు. ఆయన మద్దతుదారులు ఆదివారం రాత్రి ధర్మశాల పరిధిలోని జెనాపూర్ ఠాణాలో ఫిర్యాదు చేసి మాజీ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొద్దిసేపు ఠాణా ఆవరణలో ధర్నా చేశారు. ఈ నేపథ్యంలో కొందరు బిజద నేతలు, కార్యకర్తలు సోమవారం భువనేశ్వర్‌లోని డీజీపీ క్యాంప్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తూ హిమాంశుపై చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. భాజపా నేతలు విద్వేషాగ్ని రగిలిస్తున్నారని, కఠిన చర్యలు తీసుకోవాలని విపక్షనేత నవీన్‌పట్నాయక్ సామాజిక మాధ్యమం ‘ఎక్స్’లో పేర్కొన్నారు. మరోవైపు ధర్మశాల నియోజకవర్గంలో భాజపా, బిజద కార్యకర్తల మధ్య ఉద్రిక్తత కొనసాగుతోంది.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

రెండూళ్ల మధ్య ఉద్రిక్తత

గోపాలపూర్, న్యూస్‌టుడే: పూరీ జిల్లా బ్రహ్మగిరి సమితిలోని హరిదాస్‌పూర్, కుసుబబెంటి గ్రామాల ప్రజల మధ్య సోమవారం ఘర్షణలు జరిగాయి. కాలువ నిర్మాణాన్ని హరిదాస్‌పూర్ వాసులు వ్యతిరేకించారు. వర్షా కాలంలో ఇది తమ గ్రామానికి ముప్పుగా పరిణమిస్తుందన్నారు. తవ్వకాలు అడ్డుకోవడంతో కుసుబబెంటి గ్రామస్థులతో ఘర్షణ జరిగింది. బ్రహ్మగిరి పోలీసు అధికారులొచ్చి కొంత మందిని అదుపులోకి తీసుకుని పరిస్థితిని అదుపు చేశారు.

మండేయి రాజకీయ వేదికైంది

నవరంగపూర్, న్యూస్‌టుడే: మండేయి వేదిక రాజకీయ వేదికగా మారిందని పాలనాధికారి తనను ఆహ్వానించలేదని అతిథుల్లో కూడా చివరి స్థానం ఇచ్చారని బిజద నేత ఎమ్మెల్యే మనోహర్ రంధారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన జిల్లాలో సమస్యలపై సంబంధించి ప్రశ్నలు అడగటంతో భాజపా కార్యకర్తలు తీవ్ర వాదనకు దిగారు. విద్యాశాఖ మంత్రి నిత్యానంద్ గండ్ కలగజేసుకుని రంధారి ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

ప్రశ్నల వర్షం కురిపిస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రంధారి

ఒడిశా పోలీసు బ్యాడ్మింటన్ ఛాంపియన్ గంజాం

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: హింజిలికాటులోని బిజు పట్నాయక్ ఇండోర్ హాల్లో నాలుగు రోజులు నిర్వహించిన ఒడిశా పోలీసు బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఇందులో గెజిటెడ్ అఫీషియల్స్ డబుల్స్ తుదిపోరులో గంజాం ఎస్పీ సుభేందు కుమార్ పాత్ర్, ఏఎస్పీ చిన్మయి స్వయిన్‌ల జోడీ 2-0 పాయింట్లతో ఐఆర్‌బీఎన్ లయన్స్ జట్టు క్రీడాకారులను ఓడించి ఛాంపియన్‌గా నిలిచారు. వెటరన్స్ విభాగం సింగిల్స్‌లో దక్షిణ మండల రేంజ్ క్రీడాకారుడు దేబాసిష్ పరిడా 3-1 పాయింట్లతో ఓఎస్పీబీఎన్ఎస్ జట్టు క్రీడాకారుడు రోహితస్వ పటేల్‌పై గెలుపొందారు. ఓపెన్ డబుల్స్‌లో కొరాపుట్ జట్టు క్రీడాకారులు వికాస్ త్రిపాఠి, సుమన్ శేఖర్ బిశోయి జోడీ 3-1 పాయింట్లతో రవుర్కెలా జట్టు క్రీడాకారులు సిన్మయి బొలొ, అమిత్ రంజన్ పరిడాలపై గెలుపొందారు. ఓపెన్ సింగిల్స్ తుదిపోరులో గంజాం ఎస్పీ సుభేందు కుమార్ పాత్ర్ 2-0 పాయింట్లతో ఐఆర్ బీఎన్ టైగర్ జట్టు క్రీడాకారుడు సంతోష్‌కుమార్ బిశ్వాళ్‌ను ఓడించి ఛాంపియన్‌గా నిలిచారు. ముగింపు కార్యక్రమంలో అతిథులుగా హాజరైన అదనపు డీజీ (కటక్) జతీంద్ర కోయల్, దక్షిణమండల ఐజీ నితిశేఖర్, బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం విన్నర్, రన్నర్‌లకు బహుమతులు ప్రదానం చేశారు.

గంజాం ఎస్పీ సుభేందు పాత్ర్‌కు ఛాంపియన్ బహుమతి అందజేస్తున్న అదనపు డీజీ కోయల్. చిత్రంలో ఐజీ నితి శేఖర్, ఎస్పీ శరవణ వివేక్

ఇద్దరి దుర్మరణం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కలహండి జిల్లా ధర్మగడ్ బిజు హైవే కెబిడి కూడలి వద్ద సోమవారం ఒక స్కూటీని వ్యాన్ ఎదురుగా ఢీకొంది. ఈ దుర్ఘటనలో స్కూటీలో ప్రయాణిస్తున్న అన్నదమ్ములు లింగరాజ్(35), లలిత్(38) మృతిచెందారు. ప్రమాదానికి కారణమైన వ్యాన్ డ్రైవరును పోలీసులు అరెస్టు చేశారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించిన పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో మృతి

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: వసతిగృహ స్నానాల గదిలో ఉరేసుకొని ఓ ఇంజినీరింగ్ విద్యార్థి మృతిచెందిన ఘటన జాజ్‌పూర్ జిల్లాలో చోటు చేసుకుంది. కొరేయి పోలీసు స్టేషన్ పరిధి రొగడి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ ఘటన జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కేంఝర్ జిల్లా ఘాసీపూర్‌కు చెందిన శుభాంకర్(20) ఓ కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతున్నాడు. వసతి గృహంలోని స్నానాల గదిలో షవర్ పైపునకు ఉరేసుకొని ఉండడాన్ని తోటి విద్యార్థి చూసి కళాశాల అధారిటీకి సమాచారం అందించాడు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. సైంటిఫిక్ బృందం చేరుకొని ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు వెల్లడించారు.

డివైడర్‌పైకి దూసుకుపోయిన వాహనం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా ఛత్రపురం ఠాణా పరిధిలోని ఏకామ్రనగర్ సమీపాన 16వ నెంబరు జాతీయ రహదారిపై సోమవారం వేకువన ఓ ప్రయాణికుల వాహనం అదుపుతప్పి రహదారి మధ్యలో ఉన్న డివైడర్‌ను బలంగా ఢీకొని నిలిచిపోయింది. అందులో ఉన్న 13 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. నిమపడాకు చెందిన పదమూడు మంది వాహనంలో కొరాపుట్‌కు విహార యాత్రకు వెళ్లి తిరిగి వస్తుండగా జరిగింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

విదేశీ మద్యం సీసాలు స్వాధీనం

నవరంగపూర్, న్యూస్‌టుడే: ఉమ్మర్‌కోట్ సమితి యువి-1 బడకుమారి గ్రామంలో ఒక దుకాణంలో పోలీసులు దాదాపు రూ.3 లక్షల విలువైన విదేశీ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో అజయ్‌మిస్త్రి దుకాణంలో ముందస్తు సమాచారం ప్రకారం సోమవారం తనిఖీలు చేయగా, మద్యానికి సంబంధించిన పేపర్లు చూపించకపోవడంతో, సీసాలు స్వాధీనం చేసుకొని అతణ్ని అరెస్టు చేశారు. కోర్టులో హాజరుపర్చగా జామీను మంజూరు కాపోవడంతో జైలుకు తరలించారు.

15 మంది అరెస్టు

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: గత పది రోజులుగా మల్కాన్‌గిరి జిల్లా కోరుకొండ సమితి ఎం.వి.26, రఖాల్‌గుడ గ్రామం మధ్య ఓ మహిళ హత్య ఘటనపై ఘర్షణలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఇప్పటి వరకు మొత్తం 15 మందిని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. గొడవలు జరిగినప్పటి నుంచి ఎం.వి. 26 గ్రామంలో పోలీసులు, సీఆర్‌పీఎఫ్, ఆర్ఏఎఫ్ జవాన్ల బృందాలు బందోస్తు నిర్వహిస్తున్నాయి. గత మూడు రోజుల కిందట ఇతర ప్రాంతాల్లో తలదాచుకున్న స్థానికులు తిరిగి ఆదివారం గ్రామంలోకి రావడంతో ఎంపీ బలభద్ర మాఝి వారిని కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

మా సిద్ధ బంకేశ్వరి మందిరంలో చోరీ

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా దిగపొహండి సమితిలో బడొడుంబలోని మా సిద్ధ బంకేశ్వరి మందిరంలో దొంగతనం జరిగింది. ఆదివారం మందిరానికి వచ్చిన పూజారులు తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించారు. మందిరంలోని హుండీని ఖాళీ చేసిన దుండగులు గర్భగుడిలో విలువైన సామగ్రి చోరీ చేసినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు మందిరానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

మందిరం సమీపంలో పడి ఉన్న ఖాళీ హుండీ

గతుకుల దారి..

ఇచ్ఛాపురం పురపరిధి నీలకంఠేశ్వరవీధి నుంచి రంగాల వీధికి వెళ్లే దారి దుస్థితి ఇది. ఈ మార్గంలో ఆరు వీధుల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డు అధ్వానంగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ సమస్యను పరిశీలించి, నిధుల మేరకు పనులు చేయిస్తామని కమిషనర్ రమేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

శిథిలం..కూలేందుకు సిద్ధం

కంచిలి మండలం జాడుపూడిలోని రక్షిత మంచినీటి ట్యాంకు శిథిలావస్థకు చేరింది. ట్యాంకు చుట్టూ పెచ్చులూడి పడుతుండటంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఏ ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి ట్యాంకును కూల్చేయాలని కోరుతున్నారు. ఈ విషయంపై ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ మోహన్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

తీరం.. అపరిశుభ్రం

గుణుపల్లి పంచాయతీలో తీర రహదారి పక్కన చెత్త నిల్వలు పేరుకుపోయాయి. కొద్ది రోజులుగా తొలగించక పోవడంతో ఆ ప్రాంతమంతా అపరిశుభ్రంగా మారి దుర్వాసన వ్యాపిస్తోంది. తక్షణమే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. కార్యదర్శితో మాట్లాడి శుభ్రత చర్యలు తీసుకుంటామని ఉప ఎంపీడీవో తిరుమలరావు తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

వెలగని వీధి దీపాలు..!

పలాస మండలం సున్నాడలో తొమ్మిది వీధి దీపాలు రాత్రి వేళ వెలగక పోతుండటంతో గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారు. బయటకు రావడానికి భయపడుతున్నామని చెబుతున్నారు. దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయం పంచాయతీ కార్యదర్శి పద్మనాభం దృష్టికి తీసుకెళ్లగా రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

స్తంభం ఇలా.. మురుగు పారేదెలా?

పురపాలక సంఘ పరిధి బ్రాహ్మణవీధిలో కాలువ మధ్యలో విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేయడంతో మురుగు ముందుకు కదలట్లేదని స్థానికులు పేర్కొంటున్నారు. మురుగు నీరు, వాడుకనీరు రోడ్డుపైనే ప్రవహిస్తోందని, అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ సమస్యపై అధ్యయనం చేసి, పరిష్కార చర్యలకు ప్రతిపాదిస్తామని కమిషనర్ రమేష్ అన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన అభ్యర్థులు సత్తా చాటాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు ఆకాంక్షించారు. సోమవారం కవిటిలో మండలాధ్యక్షుడు నాగుల హరి బెహరా ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ అభ్యర్థుల గెలుపునకు అందరూ కృషి చేయాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు

ప్రచార రథాలు శుభారంభం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: ఖరీఫ్‌లో రైతులు పండించిన ధాన్యం, చోళ్ల ప్రభుత్వ మండీల ద్వారా సేకరణపై రైతుల్లో చైతన్యం కల్పించేందుకు సోమవారం ప్రచార వాహనాల్ని బ్రహ్మపుర సబ్‌కలెక్టరు అవినాష్ కుమార్ శుభారంభం చేశారు. గంజాం జిల్లాలోని దిగపహండిలో నియంత్రిత బజారు కమిటీ (ఆర్ఎంసీ) ఆవరణలోని పత్తి మండీ వద్ద జరిగిన కార్యక్రమంలో అవినాష్ కుమార్ పాల్గొని ప్రచార వాహనాలకు పూజలు చేసి జెండా ఊపి ప్రారంభించారు.

ప్రచార వాహనాలను జెండా ఊపి ప్రారంభించిన బ్రహ్మపుర సబ్‌కలెక్టరు అవినాష్ కుమార్. చిత్రంలో ఇతర ప్రతినిధులు

అమరజీవి ఆశయ సాధనకు కృషి చేద్దాం

ఇచ్ఛాపురం గ్రామీణం, కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రధానోపాధ్యాయులు సుహాష్‌చంద్ పిలుపునిచ్చారు. ఎం.తోటూరు పాఠశాలలో పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

★ ఆంధ్రప్రదేశ్ ఆత్మార్పణ దినాన్ని కవిటి మండలం పెద్ద ఎర్రగోవిందపుట్టుగ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు దేవదాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరణకు మూలకారకుడైన పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పొట్టి శ్రీరాములు, వల్లభాయి పటేల్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పెద్ద ఎర్రగోవిందపుట్టుగలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

నిషేధిత వస్తువులపై పోలీసుల నిఘా

సోంపేట, న్యూస్‌టుడే: సోంపేటలో పలు దుకాణాలు, రవాణా సాధనాల్లో తీసుకెళ్తున్న వస్తువులను పోలీసు జాగిలంతో తనిఖీలు నిర్వహించారు. హెచ్‌సీ సత్తిరాజు ఆధ్వర్యంలో పోలీసులు ఆర్టీసీ బస్టాండు, ఇతర ప్రాంతాల్లో నిషేధిత వస్తువుల రవాణాపై నిఘా పెట్టారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల విషయంలో చిరువ్యాపారులు, రవాణాదారులు అప్రమత్తంగా ఉండాలని, తప్పుగా అనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని అవగాహన కల్పించారు.

ఆర్టీసీ బస్టాండు వద్ద పోలీసు జాగిలంతో తనిఖీలు

దళారులను నమ్మి మోసపోవద్దు

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు ధాన్యం అమ్మకాల్లో దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అశోక్ అన్నారు. సోమవారం కవిటి పీఏసీఎస్ వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర ఇచ్చి ధాన్యం కొనుగోలు చేస్తోందని, 24 గంటల్లోనే అన్నదాతల ఖాతాల్లోకి డబ్బులు జమ చేస్తుందని వివరించారు. రైతులు వారి పంటలను అమ్ముకోవడానికి దళారులను ఆశ్రయిస్తే మోసపోతారని హెచ్చరించారు. ఏవో పి.శ్రీదేవి, పీఏసీఎస్ అధ్యక్షుడు బసుదేవ్ ప్రధాన్, తెదేపా మండలాధ్యక్షులు పొందర కృష్ణారావు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు బెందాళం రమేష్, శ్రీనివాస రౌళో, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బి.దినబంధు, ఏఎంసీ ఛైర్మన్ మణిచంద్ర ప్రకాష్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ అశోక్

న్యూస్‌టుడే, నరసన్నపేట

భారం మోయలేం.. కష్టం కోయలేం..!

రైతుల్ని ఆదుకోని యంత్రాలు

వ్యవసాయ ఖర్చులు పెరిగిపోవడంతో అన్నదాతలపై ఆర్థిక భారం అధికమవుతోంది. ఈ ఏడాది ఖరీఫ్‌లో వరి నాట్ల నుంచి పంటను ఇంటికి చేర్చే వరకు వ్యయం గణనీయంగా పెరిగింది. ఎకరా విస్తీర్ణంలో కోతలు, నూర్పిళ్లకు రూ.5 వేల వరకు అదనంగా ఖర్చు చేశారు. గత నెలలో తుపాను ప్రభావంతో కోతలు వాయిదా పడి కాస్త జాప్యం కాగా.. ఇదే అదనుగా యంత్రాల నిర్వాహకులు కోతలు, నూర్పిడి ఖర్చులు అమాంతం పెంచేశారు. తప్పని పరిస్థితుల్లో అన్నదాతలు అదనంగా వ్యయం చేశారు.

■ ఖరీఫ్‌లో 4,15,479 ఎకరాల్లో వరి సాగు చేశారు. సుమారు 70 శాతం మేర కోతలు పూర్తయ్యాయి.

■ వర్షాల కారణంగా వరి కోతలు వాయిదా పడ్డాయి. వాతావరణం అనుకూలించగానే ఒక్కసారిగా పనులకు ఉపక్రమించారు.

■ కోత, నూర్పిడి యంత్రాలకు గిరాకీ పెరగడంతో ధరలు మారిపోయాయి.

■ ఒకేసారి కోత, నూర్పిడి చేసే కంబైన్డ్ హార్వెస్టర్ల వైపు అందరూ మొగ్గు చూపడంతో డిమాండ్ పెరిగింది.

70 శాతం కోతలు పూర్తి

■ గతేడాది ఎకరా విస్తీర్ణంలో వరి కోతకు రూ.2,500 వరకు తీసుకోగా.. ప్రస్తుతం రూ.3,700 వరకు వసూలు చేస్తున్నారు.

■ వ్యవసాయ శాఖ గణాంకాల ప్రకారం జిల్లాలో 112 యంత్రాలున్నాయని అంచనా. చిన్న యంత్రాలు 600 వరకు ఉంటాయని సమాచారం.

■ సుమారు 65 శాతం మేర యంత్రాలతోనే రైతులు వరి కోతలు చేయిస్తున్నారు. దీని ప్రకారం రైతులపై రూ.26.50 కోట్ల మేర అదనపు భారం పడింది.

ఉపాధికి దూరం

◆ యంత్రాల కారణంగా వ్యవసాయ కార్మికులు ఉపాధి కోల్పోతున్నారు. వాటి సంఖ్య పెరిగిపోవడంతో జిల్లాలో సుమారు 5.7 లక్షల మంది పనులకు దూరమయ్యారు.

◆ వ్యవసాయ పనుల కారణంగా ఉపాధి హామీ పథకం వేతనదారులు ఖాళీగా ఉంటున్నారు. కోతలకు ఎక్కువగా యంత్రాలు వినియోగిస్తుండటంతో చాలా మంది ఇళ్లకే పరిమితమవుతున్నారు.

◆ చిన్న, సన్నకారు రైతుల పొలాల్లో పనులకు కొద్ది మంది కూలీలను పిలుస్తున్నారు.

రూ.వెయ్యికి పైగా అదనంగా ఖర్చు

యంత్రాలు అందుబాటులోకి వచ్చినా సాగు ఖర్చు పెరిగిపోయింది. కోత యంత్రాల నిర్వాహకులు ధరలు భారీగా పెంచేశారు. గతేడాదితో పోల్చుకుంటే ఎకరానికి రూ.వెయ్యికి పైగా వ్యయం పెరిగింది.

-ఎస్.బాలరాజు, రైతు, నరసన్నపేట

– న్యూస్‌టుడే, పోలాకి, జలుమూరు, సారవకోట, నరసన్నపేట

కరవు తీరేలా.. సిరులు పండేలా..!

సాగుకు నీరు అవసరం. పల్లపు ప్రాంతాల్లో కాలువల ఆధారంగా పంటలు పండిస్తున్నారు. మెట్ట, కొండ ప్రాంతాలకు ఈ అవకాశం లేకపోవడంతో నీటి లభ్యత తక్కువగా ఉంటోంది. భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో రైతన్నలు ఏటా అవస్థలు పడుతున్నారు. వేల అడుగుల లోతు వరకు బోర్లు తవ్వించినా నీరు పడుతుందన్న ఆశ లేదు. వైకాపా అయిదేళ్ల పాలనలో ఈ విషయాన్ని పట్టించుకోలేదు. కూటమి అధికారంలోకి వచ్చాక దీనిపై ప్రత్యేక దృష్టి సారించింది. భూగర్భంలోకి నీరు ఇంకితే సమస్యకు పరిష్కారం లభిస్తుందని భావించి నీటి కుంటలు నిర్మించాలని నిర్ణయించింది. ప్రతి మండలంలో 400 నుంచి 600 వరకు తవ్వించాలని అధికారులకు సూచించింది. మెట్ట ప్రాంతాలు అధికంగా ఉండే మండలాల్లో ఎక్కువగా, పల్లపు ప్రాంతాల్లో తక్కువగా లక్ష్యాలు నిర్దేశించింది.

పిరువాడలో తవ్విన నీటి కుంట

నరసన్నపేట నియోజకవర్గ వివరాలు

మండలం	కుంటల లక్ష్యం	పూర్తయినవి
పోలాకి	500	215
నరసన్నపేట	600	190
సారవకోట	640	605
జలుమూరు	420	235

నిర్మాణం ఇలా..

నీటి కుంటల నిర్మాణానికి ఒక్కో దానికి అక్కడ లభ్యమయ్యే స్థలాన్ని బట్టి రూ.40 వేల వరకు ఖర్చు చేస్తున్నారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా పనులు చేపడుతుండటంతో రైతులు చేతి సొమ్ము పెట్టుకోవాల్సిన పని లేదు. వర్షాలు పడిన తరువాత కుంటల్లో చేరిన నీరు భూమిలో ఇంకుతుండటంతో భూగర్భ జల మట్టాలు పెరుగుతున్నాయని కర్షకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వీటిలోని నీటిని పొలాలకు, గట్లపై మొక్కలకు వాడుతున్నారు. మొత్తం మీద ప్రభుత్వ ఆశయం కొంత మేర నెరవేరుతోంది.

నీటికి ఇబ్బంది లేదు

నాకు ఎకరా పొలం ఉంది. కొంత భాగం కొబ్బరి వేయగా మిగిలిన దానిలో కూరగాయలు సాగు చేస్తున్నాను. కుంట తవ్వడం వల్ల నీటికి ఇబ్బంది లేదు. వర్షాలు పడటంతో దీనిలో నీరు చేరి ఎంతగానో ఉపయోగపడుతోంది.

– టి.నారాయణరావు, పిరువాడ

త్వరితగతిన పూర్తి చేస్తాం

మండలాల వారీగా మాకు ఇచ్చిన లక్ష్యాల్లో కొంతవరకు ఇప్పటికే పూర్తిచేశాం. మిగిలినవి త్వరితగతిన తవ్విస్తాం. క్షేత్రస్థాయి సిబ్బందితో రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. గట్లపై కూరగాయలు సాగుచేసే కర్షకులకు కుంటకు రూ.200 చొప్పున ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ అవకాశాన్ని వారు సద్వినియోగం చేసుకోవాలి.

– రమణారావు, యుగంధర్, నారాయణరావు, శేఖర్ ఏపీవోలు, నరసన్నపేట నియోజకవర్గం

న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

కొబ్బరికి తెగుళ్ల బెడద..!

తగ్గిపోతున్న దిగుబడులు

ఉద్దానంలో ప్రజల ప్రధాన జీవనాధారం కొబ్బరి సాగు. ఏటా ప్రకృతి వైపరీత్యాలతో చాలా వరకు చెట్లు నేలకొరుగుతున్నాయి. మరికొన్ని పిడుగు పాటుకు గురై ధ్వంసమవుతున్నాయి. చీడపీడల బారిన పడి కొమ్మలు ఎండిపోయి ఎదుగుదలను నియంత్రిస్తున్నాయి. దిగుబడులు క్రమేపీ తగ్గిపోతున్నాయి. కాయలు నాణ్యత కోల్పోవడంతో గిట్టుబాటు ధర రావడం లేదు. వ్యాపారుల నిర్ణయించిన మొత్తానికే విక్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో రైతులు నష్టపోతున్నారు.

వజ్రపుకొత్తూరు మండలం కిడిసింగి-శారదాపురం సమీపంలో వైరస్ వ్యాపించిన తోట

తీవ్ర నష్టం

వజ్రపుకొత్తూరు మండలం కిడిసింగి, శారదాపురం, వజ్రపుకొత్తూరు, పీజేపురం, అమలపాడు, పీఎంపురం, యూఆర్కేపురం, మెట్టూరు, అక్కుపల్లి, బాతుపురం, చినవంక, బాపనిపేట పలాస మండలం బొడ్డపాడు, రంగోయి, మాకన్నపల్లి, గురుదాసుపురం, కొబ్బరివూరు, మందస మండలం బహడపల్లి, బిడిమి, లక్ష్మీపురం, రాంపురం, గంగువాడ, రట్టి, బేతాళపురం, దున్నూరు తదితర ప్రాంతాల్లో కొబ్బరికి తెగుళ్లు తీవ్ర స్థాయిలో ఆశించాయి. రైతుల నెలవారీ ఆదాయం పడిపోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

నల్లగా మారి..ఎండిపోయి

★ వజ్రపుకొత్తూరు, మందస, పలాస మండలాల్లో సుమారు 15 వేల ఎకరాల్లో కొబ్బరి తోటలు విస్తరించి ఉండగా.. వీటిపై ఆధారపడి 32 వేల మంది రైతులు జీవనం సాగిస్తున్నారు.

★ ఉద్దానం, తీర ప్రాంతాల్లో కొన్ని నెలలుగా కొబ్బరి తోటలకు తెగుళ్లు (సర్పిలాకార తెల్లదోమ) ఆశించడంతో కొమ్మలు నల్లగా మారి నాశనమవుతున్నాయి. కొన్ని రోజుల తర్వాత ఎండిపోయి రాలిపోతున్నాయి.

★ ఈ నేపథ్యంలో కాపు ఆలస్యంగా వస్తోంది. కాయలు తక్కువగా కాస్తున్నాయి. పరిమాణం చాలా చిన్నగా ఉంటోంది.

భరోసా కల్పించాలి: ఒకటిన్నర ఎకరాల్లో కొబ్బరి సాగు చేస్తున్నాను. కొన్ని రోజులుగా కొమ్మలు నల్లగా మారి ఎండిపోతున్నాయి. పిందె దశలో కాయలు రాలి పోతున్నాయి. మరి కొన్ని పిక్క కాయలుగా మారిపోతున్నాయి. మందులు వాడుతున్నా పూర్తిగా నివారించలేక పోతున్నాం. పెట్టుబడి ఎక్కువగా పెట్టాల్సి వస్తోంది. అధికారులు స్పందించి నివారణ చర్యలు చేపట్టి భరోసా కల్పించాలి.

- బమ్మిడి చంద్రశేఖర్, శారదాపురం

జీవ నియంత్రణ పద్ధతులు అనుసరించాలి: తెల్లదోమ ఆశించడంతో కొబ్బరి కొమ్మలు మసిగా తయారై ఎండిపోతాయి. ఆయా ప్రాంతాలను పరిశీలించి సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కల్పిస్తాం. జీవ నియంత్రణ పద్ధతులు అనుసరించాలి. గంజి పొడి, వేప నూనె పిచికారీ చేస్తే నివారించొచ్చు. మిత్ర పురుగులు, జీవశిలీంధ్రం అట్టలు ఏర్పాటు చేయాలి.

- శంకర్‌దాసు, ఉద్యాన శాఖాధికారి, పలాస

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పాఠశాలలో అన్నీ సమస్యలే

ఇచ్ఛాపురం పురపాలకసంఘం పరిధిలోని మూడు ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. రెండు చోట్ల రోటరీక్లబ్ ఆధ్వర్యంలో రక్షిత మంచినీరు అందించేందుకు శుద్ధజల యంత్రాలను ఏర్పాటు చేశారు. రత్తకన్న ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో మాత్రం విద్యార్థులు తాగునీటికి తీవ్ర అవస్థలు పడుతున్నారు.

★ ఇక్కడ మొత్తం 400 మంది విద్యార్థులు ఉన్నారు. నాడు- నేడులో భాగంగా ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటు కొద్ది కాలమే పనిచేసి మరమ్మతులకు గురైంది. దీంతో బోరు నీటినే సింథటిక్ ట్యాంకుకు అందించి, దాని నుంచి విద్యార్థులు సేకరించే ఏర్పాటుచేశారు. అది పూర్తి రక్షిత నీరు కాకపోవడంతో ఇళ్ల నుంచి తాగునీటి సీసాలను తెచ్చుకుంటున్నారు. ఇక మరుగుదొడ్లలో నీటి సౌకర్యం లేక బాలికలు తీవ్ర అగచాట్లు పడుతున్నారు.



మూలకు చేరిన ఆర్వో ప్లాంట్

★ గతంలో పాఠశాలలో వాడుకనీరు, వర్షంనీరు వెలుపలకు పంపించే ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అక్కడ స్థానికులు మట్టి పోగులు వేయడంతో వాడుకనీరు పాఠశాల ఆవరణలోనే నిల్వ ఉంటోంది. దీంతో ఆరుబయట స్టడీ అవర్స్‌లో భాగంగా చదువుకునే పదో తరగతి విద్యార్థులు దుర్వాసనతో ఇబ్బందులకు గురవుతున్నారు.

చర్యలు తీసుకుంటాం..

రత్తకన్న పాఠశాలను సందర్శించి, విద్యాశాఖ అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. గ్రామస్థులు సహకారం అందిస్తే, సత్వరగా పనులు చేయిస్తాం.

- ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం

క్రీడా దుస్తుల పంపిణీ

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: పలాస మండలం బొడ్డపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతూ క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులకు పలాస తెలుగు యువత అధ్యక్షుడు కిక్కర డిల్లీరావు సోమవారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. 40 మందికి రూ.20 వేల విలువైన దుస్తులను ప్రధానోపాధ్యాయులు వీర్రాజు ఆధ్వర్యంలో అందజేశారు. పీడీ పద్మలోచన, గర్తం తులసీరావు, దుష్యంతు పాల్గొన్నారు.

రహదారి ఆక్రమణలు తొలగించండి

పలాస, న్యూస్‌టుడే: పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో మొగిలిపాడులో రహదారుల ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. రోడ్డు ఆక్రమణకు గురవ్వడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని, అధికారులు స్పందించి వాటిని తొలగించాలని కమిషనర్ ఇ.శ్రీనివాసులకు వినతిపత్రం అందించారు.

సహ్యాద్రి సిందూర.. దిగుబడి భళిరా!

● హెక్టారుకు 55 క్వింటాళ్ల ఉత్పత్తి ● మధుమేహులకు ఎక్కువ ప్రయోజనం

పాలు పోసుకున్న వడ్ల గింజలు

శివమొగ్గ, న్యూస్‌టుడే: రైతన్నలకు ఓ కొత్త వరివంగడం లాభాల రుచిచూపించబోతోంది. కర్ణాటకలోని శివమొగ్గలో విస్తరించిన శివప్ప నాయక వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'సహ్యాద్రి సిందూర' రకం వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. సన్నగా, తేలిక పాటి ఎరుపు వర్ణంలో ఉండే ఈ బియ్యంతో వండే అన్నం మధుమేహ సమస్యలు ఎదుర్కొనే వారికి ప్రయోజనకారి. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. ప్రయోగాత్మకంగా సహ్యాద్రి సిందూరను ఎక్కువ మంది రైతులకు చేర్చే లక్ష్యంతో ఎక్కువ వంగడాలను సిద్ధం చేస్తున్నామని కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి తెలిపారు. సహ్యాద్రి సిందూర ఎర్రగా ఉన్నప్పటికీ సోనా మసూరి తరహాలో సన్నగా ఉంటుంది. ఐదేళ్లలో విడుదల చేసిన జ్యోతి, బిళియ రకం వంగడాల జన్యువులు ఉపయోగించి, పలు ప్రయోగాల అనంతరం దీన్ని రూపొందించామని విశ్వవిద్యాలయంలో వరి పరిశోధన విభాగం డైరెక్టర్ డాక్టర్ దుశ్యంత్ కుమార్ తెలిపారు. ప్రతికూల పరిస్థితులు లేకపోతే 120 రోజుల్లోనే 55 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని వివరించారు. ప్రొటీన్, ఐరన్, జింక్, విటమిన్లు, యాంటీ ఆక్సైడ్లు ఎక్కువగా ఉంటాయి.

సహ్యాద్రి సిందూర బియ్యం

* సాధారణ వరి సాగుకు అనువైన అన్ని నేలల్లోనూ సహ్యాద్రి రకం వరి పండించవచ్చని నిపుణులు చెబుతున్నారు. నాలుగు నెలల్లోనే కోతకు వచ్చే ఈ పంట.. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చు. శివమొగ్గలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతానికి విత్తన వరి అందుబాటులో ఉండగా.. భవిష్యత్తులో వాణిజ్య అవసరాలకూ సాగును ప్రోత్సహించనున్నారు.

మాతృభాష పరిరక్షణ అందరి బాధ్యత

ఘనంగా అమరజీవి వర్ధంతి వేడుకలు

టీనగర్, న్యూస్‌టుడే: తెలుగు భాష మనకు కంటి వెలుగు లాంటిదని, దానిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత తెలుగు వారందరిపై ఉందని ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకాడమీ అధ్యక్షులు ఆర్‌డీ విల్సన్ (శరత్ చంద్ర) పేర్కొన్నారు. సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు చెన్నై మైలాపూరులోని ఆయన స్మారక భవనంలో జరిగాయి. అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక భవన నిర్వాహక కమిటీ, విశాఖపట్నానికి చెందిన సమైక్య భారతి సంయుక్త ఆధ్వర్యంలో 'అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మబలిదానం' పేరిట జరిగిన కార్యక్రమానికి భవన నిర్వాహక కమిటీ అధ్యక్షులు కాకుటూరు అనిల్‌కుమార్ రెడ్డి అధ్యక్షత వహించారు.

ముఖ్య అతిథి విల్సన్‌కు జ్ఞాపిక అందజేస్తున్న సీఎంకే రెడ్డి, నిర్వాహకులు అనిల్‌కుమార్ రెడ్డి తదితరులు

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆర్‌డీ విల్సన్ (శరత్ చంద్ర) ప్రసంగిస్తూ.. తెలుగు భాష, జాతి కోసం అశువులు బాసిన పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గుర్తించుకునేలా ప్రతీ తెలుగు వారి ఇంట్లో ఆయన చిత్రపటం ఉండాలని కోరారు. అఖిల భారత తెలుగు సమాఖ్య అధ్యక్షులు ఆచార్య సీఎంకే రెడ్డి ప్రసంగిస్తూ.. ప్రస్తుత యువత తెలుగు భాష కోసం కృషి చేయాలని, భావితరాలకు స్ఫూర్తిగా వ్యవహరించాలన్నారు. సమైక్య భారతి జాతీయ సమన్వయకర్త పి.కన్నయ్య, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ సహాయ కార్యదర్శి జీన్ నాగూర్, టామ్స్ అధ్యక్షులు గొల్లపల్లి ఇజ్రాయెల్, జనని సంస్థ ప్రధాన కార్యదర్శి గుడిమెట్ల చెన్నయ్య, సంస్థ సభ్యులు జేఎం నాయుడు, ఊరా శశికళ, ఏపీ శివ కుమారి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

భాజపా రాష్ట్ర ఎన్నికల ఇన్‌ఛార్జిగా పీయూష్ గోయల్

సైదాపేట, న్యూస్‌టుడే: భాజపా తమిళనాడు ఎన్నికల ఇన్‌ఛార్జిగా కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను అధిష్ఠానం ప్రకటించింది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా మూడు నెలలే సమయం ఉన్నందున ఎదుర్కొనేందుకు అన్ని పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికలకు ఇన్‌ఛార్జి, డిప్యూటీ ఇన్‌ఛార్జిలను నియమిస్తూ భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకారం ఇన్‌ఛార్జిగా కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్, డిప్యూటీ ఇన్‌ఛార్జిలుగా కేంద్ర మంత్రులు అర్జున్‌రామ్ మేఘ్వాల్, మురళీధర్ మోహోల్‌ను నియమించారు.

రైల్వేలైనుపై రగడ!

ఆరున్నరేళ్లుగా కదలని రామేశ్వరం-ధనుష్కోడి ప్రాజెక్టు

వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం

ఆధ్యాత్మికంగా, ప్రకృతిపరంగా రామేశ్వరం, ధనుష్కోడి పర్యాటక ప్రాంతాలు ప్రత్యేకతను సంతరించాయి. ఏటా 1.5 కోట్ల మంది పర్యాటకులు ఇక్కడికి వచ్చి వెళ్తుంటారు. రామేశ్వరం వచ్చిన చాలామంది ధనుష్కోడి వెళ్లి సముద్రతీరాన్ని తప్పక చూస్తారు. అలాంటిది ఈ రెండు ప్రాంతాల్ని కలిపే రైల్వే లైను ప్రాజెక్టు ముందుకు సాగడంలేదు.

ఈనాడు-చెన్నై

మోదీ శంకుస్థాపన

2018-19 బడ్జెట్‌లో కీలక ప్రకటన వెలువడింది. రామేశ్వరం-ధనుష్కోడి మధ్య 18 కి.మీ కొత్త రైలు మార్గాన్ని వేయాలని ప్రతిపాదించారు. 2018-19 బడ్జెట్‌లోని రైల్వే పింక్‌బుక్ మేరకు 2019 మార్చి 1న ప్రధాని మోదీ ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. అప్పట్లో వ్యయం రూ.734 కోట్లుగా ప్రతిపాదించారు. అప్పటినుంచి ఈ ప్రాజెక్టుపై ప్రభుత్వాల్లో చలనం లేదనేది నిపుణుల మాట.

కేంద్రం ఆరోపణలు

ఈ ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వం వద్దే ఆగిపోయిందని కేంద్రం ఆరోపిస్తోంది. తాజాగా రాజ్యసభలో రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఓ ప్రశ్నకు సమాధానంగా లిఖిత.. తమిళనాడు ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు 18 కి.మీ మేర భూములు సేకరించే బాధ్యతను తీసుకుందని, వారి సహకార లేకపోవడంతోనే ముందుకు సాగడంలేదని ఆరోపించారు. ఇదే విషయమై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుగుతున్నా సరైన సయోధ్య కుదరడంలేదనేది తెలుస్తోంది.

కేంద్ర ప్రభుత్వం పలుమార్లు రాష్ట్రాన్ని ఈ ప్రాజెక్టు విషయమై సంప్రదిస్తున్నప్పటికీ ఫలితం రాలేదనేది రైల్వే శాఖ చెబుతున్నమాట. ఇందుకు తమిళనాడు పలు కారణాల్ని చెబుతోంది. ప్రాజెక్టు ముందుకు సాగితే ఇబ్బంది అనే రీతిలో ఇక్కడి ప్రభుత్వం అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది. ధనుష్కోడి పర్యావరణపరంగా చాలా సున్నితమైన ప్రాంతంగా ఉండగా, అక్కడ ఇలాంటి ప్రాజెక్టులు ఇబ్బందికి గురిచేస్తాయని కేంద్రానికి రాసిన లేఖలో పేర్కొన్నట్లు చెబుతున్నారు. ఈ రైల్వే ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లడం కన్నా, ఆపేయడమే మంచిదని 2023 ఏప్రిల్‌లో తమిళనాడు ప్రభుత్వం ప్రతిపాదించింది. మరోపక్క ఆ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నట్లు, ఆపేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వడంలేదు.

రైల్వేస్టేషన్ గోడలు(పాతచిత్రం)

రామేశ్వరం-ధనుష్కోడి మధ్య రైల్వేలైన్ ఆలోచన కొత్తదేమీ కాదు. 60ఏళ్ల కిందటి ప్రత్యేక లైన్ అక్కడ ఉండేది. 1964 డిసెంబరు 22న తుపాను దాటికి ఈ మార్గం కొట్టుకుపోయింది. తుపాను సమయంలో పట్టాలపై వెళ్తున్న పాంబన్-ధనుష్కోడి రైలు(నెం.653) గాలుల ధాటికి పడిపోయింది. ఈ ప్రమాదంలో సుమారు 200మంది ప్రాణాలు కోల్పోయారని అంచనా. అప్పటి ఈ మార్గం మానామదురై, ధనుష్కోడిని కలిపేది. అప్పటి ధనుష్కోడి రైల్వేస్టేషన్ 3 లైన్లతో 2 ప్లాట్‌ఫామ్‌లుండేవి. ఈ రైల్వే స్టేషన్ ఆనవాళ్లు ఇప్పటికీ అక్కడ కనిపిస్తుంటాయి.

అన్నాడీఎంకే దరఖాస్తుల విక్రయం

వచ్చే ఎన్నికల్లో పోటీకి

ప్రారంభించిన ఎడప్పాడి పళనిసామి

దరఖాస్తులు తీసుకుంటున్న ఔత్సాహికులు ▸ నిర్వాహకుల వెంట వచ్చిన ఎంజీఆర్, జయలలిత వేషధారులు

సైదాపేట: రాబోయే ఎన్నికల్లో అన్నాడీఎంకే తరపున పోటీ చేయాలనుకునే ఆశావహులకు దరఖాస్తుల విక్రయాన్ని సోమవారం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి ప్రారంభించారు. దరఖాస్తు రుసుము రూ.15 వేలు. చెన్నై రాయపేటలోని పార్టీ ప్రధాన కార్యాలయానికి నిర్వాహకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. డిసెంబరు 23 వరకు నిత్యం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తుల విక్రయిస్తారు. 23వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు పూర్తి చేసిన దరఖాస్తులు సమర్పించాలి. దరఖాస్తులు పొందేందుకు వచ్చిన కొందరు నిర్వాహకులు వారితో పాటు ఎంజీఆర్, జయలలిత వేషధారులను తీసుకొచ్చారు.

మ్యూజిక్ అకాడమీ సభలు ప్రారంభం

టీనగర్, న్యూస్‌టుడే: కర్ణాటక సంగీతానికి పుట్టినిల్లు లాంటి మ్యూజిక్ అకాడమీ(మద్రాస్) 99వ వార్షిక సభలు, కచేరీలు సోమవారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రముఖ సినీ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ముఖ్య అతిథిగా హాజరై సభలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగీతం మనలో దాగి ఉన్న కళను కనుగొనడానికి సహాయపడుతుందన్నారు. కేవలం వినడం లేదా చూడటం కాకుండా, సంగీతాన్ని శ్రద్ధగా ఆలకించడం ద్వారానే మన కళాత్మకత బయటపడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ఈ ఏడాది సంగీత కళానిధి పురస్కారానికి ఎంపికైన ప్రముఖ సంగీత కళాకారులు ఆర్కే శ్రీరామ్ కుమార్‌ను ఏఆర్ రెహమాన్ సన్మానించారు. కార్యక్రమంలో మ్యూజిక్ అకాడమీ నిర్వాహక అధ్యక్షుడు మురళి, సంగీత కళాకారులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అరుణ్ ప్రకాష్ వాయిద్య రచన, నిర్వహణలో 'నాదర్ణావ-కర్ణాటక సంగీత సమ్మేళనం' అనే ప్రత్యేక సమష్టి ప్రదర్శన జరిగింది.

ఆర్కే శ్రీరామ్ కుమార్‌కు పురస్కారం ప్రదానం చేస్తున్న ఏఆర్ రెహమాన్

గుండారు పథకానికి నిధులు కేటాయించాలి

మాట్లాడుతున్న మాజీ మంత్రి విజయభాస్కర్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: విద్యార్థినులు మద్యం తాగుతున్నట్లు సామాజిక మాధ్యమాల్లో వీడియోలు రావడం ఆవేదన కలిగించిందని మాజీమంత్రి విజయభాస్కర్ తెలిపారు. అడ్డుకునేందుకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందని ప్రశ్నించారు. పుదుకోట్టైలో సోమవారం అన్నాడీఎంకే నిర్వాహకుల సమావేశంలో పాల్గొన్న ఆయన తర్వాత విలేకరులతో మాట్లాడారు. కావేరి-వైగై-గుండారు అనుసంధాన పథకం పుదుకోట్టై తదితర ఏడు జిల్లా రైతుల కలగా ఉందన్నారు. రూ.7వేలకోట్ల విలువైన ఈ పథకానికి గత పాలనలో మొదటి బడ్జెట్‌లో రూ.700కోట్లు నిధులు కేటాయించి నాటి ముఖ్యమంత్రి ఈపీఎస్ ప్రారంభించారని చెప్పారు. తర్వాత వచ్చిన డీఎంకే ప్రభుత్వం నిధులు కేటాయించలేదన్నారు. ఈ విషయమై ఆందోళన చేయనున్నామని చెప్పారు. విద్యుత్‌శాఖలో నియంత్రకలు అధిక సంఖ్యలో మరమ్మతులకు గురవుతున్నాయన్నారు. వాటిని సకాలంలో మార్చకపోవడంతో ప్రజలు, రైతులు నష్టపోతున్నారని తెలిపారు.

పీఎంకే నుంచి వైదొలిగేందుకు సిద్ధం

మాట్లాడుతున్న జీకే మణి

సైదాపేట, న్యూస్‌టుడే: రామదాస్, అన్బుమణి ఒక్కటయ్యేందుకు పార్టీ నుంచి వైదొలిగేందుకు సిద్ధమని పీఎంకే గౌరవాధ్యక్షుడు జీకే మణి తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పీఎంకేలో తలెత్తిన సమస్యలకు అన్బుమణి మాత్రమే కారణమని ఆరోపించారు. చిన్న వయసులోనే అన్బుమణిని కేంద్రమంత్రిని చేసి రామదాస్ సంతోషించారని పేర్కొన్నారు. అన్బుమణి చర్యలతో ఆయన తండ్రి కన్నీళ్లు పెట్టుకున్నారని తెలిపారు. మనసాక్షి లేకుండా అన్బుమణి రామదాస్‌ను మానసిక రోగి అని చెప్పారన్నారు. తనను గతంలో ఎంతో గౌరవించిన అన్బుమణి ప్రస్తుతం పీఎంకే విడిపోవటానికి తాను కారణం అంటున్నారని తెలిపారు. తాను అన్బుమణిని తీసుకెళ్లి అన్ని జిల్లాల్లో పరిచయం చేశానని పేర్కొన్నారు. అన్బుమణి.. ద్రోహులు అని చెబుతున్న వారమంతా పార్టీ నుంచి వైదొలిగేందుకు సిద్ధమని చెప్పారు.

సామాజిక మాధ్యమాల్లో భాజపా విష ప్రచారం

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తమిళనాడు భవిష్యత్తు డీఎంకే అని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. డీఎంకే యువజన విభాగ ఉత్తర డివిజన్ నిర్వాహకుల మహాసభ ఆదివారం రాత్రి తిరువణ్ణామలైలో జరిగింది. ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ తాము పెంచిన యువజన విభాగాన్ని తమ్ముడు ఉదయనిధికి అప్పగించామన్నారు. ఆయన తన బాధ్యత తెలుసుకుని లక్షలాదిమంది యువకులను పార్టీలో చేర్చారని చెప్పారు. కేంద్రంలో భాజపా మూడోసారి పాలనకు వచ్చిన అహంకారంతో ప్రజల మధ్య ద్వేషం పెంచుతున్నారని, సామాజిక మాధ్యమాల్లో విష ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. పార్టీ జనరల్ కార్యదర్శి దురైమురుగన్, కోశాధికారి టీఆర్ బాలు, ప్రధాన కార్యదర్శి కేఎన్ నెహ్రూ, మంత్రి పెరియస్వామి, స్వామినాథన్, వేలు తదితరులు పాల్గొన్నారు.

సభలో అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్

కాంగ్రెస్‌కు అదనపు సీట్లు డిమాండ్ చేస్తాం

తిరునావుక్కరసర్

చెన్నై, న్యూస్‌టుడే: రానున్న శాసనసభ ఎన్నికల్లో డీఎంకే కూటమి నుంచి గతం కన్నా అదనపు సీట్లు డిమాండ్ చేస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత తిరునావుక్కరసర్ తెలిపారు. ఆయన ఓ ఆంగ్ల దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో... డీఎంకే-కాంగ్రెస్ కూటమి వరుసగా పలు ఎన్నికల్లో గెలిచిందన్నారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో 200 నియోజకవర్గాలకుపైగా గెలిచే పరిస్థితి ఉందని, అలాంటప్పుడు టీవీకేతో కూటమి ఏర్పాటు చేయాలని జాతీయ కాంగ్రెస్ కూడా భావించదని తెలిపారు. తన వైఖరి కూడా అదేనన్నారు. రాజకీయాల్లోకి వచ్చిన నటులంతా ఎంజీఆర్ కాలేరని, విజయ్ ఎన్నటికీ ఎంజీఆర్ కాలేరని తెలిపారు. సెంగోట్టైయన్ చేరికతో ఆయన సామాజికవర్గం ఓట్లు, అన్నాడీఎంకే ఓట్లు టీవీకేకు దక్కవన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో తిరుచ్చి నుంచి 4.5 లక్షల ఓట్ల ఆధిక్యతతో గెలిచిన తనకు 2024లోనూ సీటు ఇవ్వాల్సి ఉండగా డీఎంకే, కూటమిలోని కొందరి ఒత్తిళ్ల కారణంగా సీటు లభించలేదని తెలిపారు. అది నేటికీ బాధాకరమన్నారు. తనకు సన్నిహిత మిత్రుడైన వైగో ఆయన కుమారుడి కోసం తిరుచ్చి నియోజకవర్గాన్ని డిమాండ్ చేసి పొందడం బాధగా ఉందని, కూటమిలో ఇలాంటి చేదు ఘటనలు సహజమని తెలిపారు. వచ్చే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గతంలో పొందిన 25 సీట్లు కన్నా తగ్గవని, అదనపు సీట్లనూ డిమాండ్ చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం, అధికారంలో భాగస్వామ్యం అనేది వ్యావహారికంగా సాధ్యపడదన్నారు.

20న అన్నాడీఎంకే ఆందోళన

సైదాపేట, న్యూస్‌టుడే: కుంభకోణం కార్పొరేషన్ యంత్రాంగం, డీఎంకే ప్రభుత్వ తీరును ఖండిస్తూ 20న ఆందోళన చేయనున్నట్లు అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి ప్రకటించారు. సోమవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో.. కుంభకోణం కార్పొరేషన్‌లో ప్రస్తుత బస్టాండులోనే అవసరమైన స్థలం ఉందని తెలిపారు. డీఎంకే మంత్రులు, ఎమ్మెల్యేలు, నిర్వాహకులు, వారి బంధువులకు సొంతమైన స్థలాల విలువ పెరగాలనే ఉద్దేశంతో వారి స్థలాలకు దగ్గర్లోని పంట పొలాల్లో కొత్త బస్టాండ్ నిర్మాణానికి సిద్ధమవుతున్నారని ఆరోపించారు. దీనిని ఖండిస్తూ కుంభకోణం గాంధీ పార్కు వద్ద ఆందోళన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

పార్టీలో చేరినవారితో ఎడప్పాడి పళనిసామి తదితరులు

అన్నాడీఎంకేలో పలువురి చేరిక..

కృష్ణగిరి నగర డీఎంకే మాజీ కార్యదర్శి ఎస్‌కే నవాబ్, ఫరిదా నవాబ్, అమీర్ సుహైల్, లక్ష్మీభాయ్, తదితర పలువురు అన్నాడీఎంకేలో చేరారు. చెన్నై గ్రీన్‌వేస్ రోడ్డులోని ఈపీఎస్ నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది. ఆదివారం చెంగల్పట్టు ప్రాంతం డీఎంకే, కాంగ్రెస్, వీసీకే పార్టీలకు చెందిన వంద మందికి పైగా అన్నాడీఎంకేలో చేరారు.

ప్రధానికి కృతజ్ఞతలు..

చక్రవర్తి పెరుంపిడుగు ముత్తరైయర్ స్మారక తపాలా బిళ్ల విడుదల చేసినందుకు ప్రధాని మోదీకి ఎడప్పాడి పళనిసామి కృతజ్ఞతలు తెలిపారు. తపాలా బిళ్ల విడుదల కార్యక్రమం ఆదివారం ఉప రాష్ట్రపతి భవన్‌లో జరిగింది.

జనవరి 9న కడలూర్‌లో మహానాడు: ప్రేమలత

చెన్నై, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది జనవరి 9న కడలూర్ జిల్లా పాసార్ గ్రామంలో 'మక్కళ్ ఉరిమై మీట్పు' మహానాడు 2.0 జరగనుందని డీఎండీకే ప్రధానకార్యదర్శి ప్రేమలత ప్రకటనలో తెలిపారు. మహానాడును జయప్రదం చేయాలని పార్టీ నిర్వాహకులు, కార్యకర్తలను కోరారు. సచ్ఛీలురు గెలవడం నిశ్చయమని పేర్కొన్నారు.

విజయ్ ప్రచారసభ మైదానానికి అద్దె రూ.50 వేలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఈరోడ్ జిల్లా విజయమంగళం టోల్‌గేట్ సమీపంలోని విజయపురి అమ్మన్ ఆలయానికి చెందిన 31 ఎకరాల స్థలంలో టీవీకే అధ్యక్షుడు విజయ్ 18న ప్రచారసభ నిర్వహించనున్నారు. ధరావతుగా రూ.50 వేలు, అద్దె రూ.50 వేలు మొత్తం రూ.లక్ష అందజేశారు. సభ పూర్తయ్యాక ఆలయ స్థలాన్ని శుభ్రం చేయనున్నట్లు టీవీకే వర్గీయులు తెలిపారు. వేదిక సమీపాన మొదటి నాలుగు వరుసలు మహిళలకు ప్రత్యేకంగా కేటాయించినట్లు వెల్లడించారు.

సనాతనధర్మం సూత్రాలు అందరూ పాటించాలి: అన్నామలై

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: సనాతన ధర్మం ప్రాథమిక సూత్రాలను అందరూ పాటించాలని రాష్ట్ర భాజపా మాజీ అధ్యక్షుడు అన్నామలై తెలిపారు. తిరుప్పూర్ జిల్లా అవినాశి తిరుమురుగన్‌పూండిలో పూర్ణ సేవానంద మహారాజ్ మణిమండపం ప్రారంభోత్సవం సోమవారం జరిగింది. స్వామి విగ్రహానికి అన్నామలై నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ వివాహం సమయంలోనే వాళ్లు విడిపోయేటప్పుడు ఆస్తులు ఎలా విభజించాలో ఒప్పందాలు చేసుకుంటున్నారని చెప్పారు. హిందువులు అధికంగా విడాకులు తీసుకుంటున్నారని తెలిపారు. కొంగు ప్రాంతాల్లో విడాకులు ఎక్కువగా తీసుకుంటున్నారని చెప్పారు. 2055 నాటికి అత్యధికులు అనుసరించే మతంగా ముస్లిం, రెండోదిగా క్రైస్తవం, తదుపరి స్థానంలో హిందూ మతం ఉండనుందన్నారు.

27న ఎన్టీకే సర్వసభ్య సమావేశం

చెన్నై, న్యూస్‌టుడే: నామ్ తమిళర్ కట్చి సర్వసభ్య సమావేశం ఈ నెల 27న జరుగనుందని ఆ పార్టీ ప్రధాన సమన్వయకర్త సీమాన్ ప్రకటించారు. ఆయన తన ప్రకటనలో.. తన అధ్యక్షతన 27న ఉదయం 10 గంటలకు తిరువేర్కాడులోని జీపీఎన్ ప్యాలెస్‌లో రాష్ట్ర సర్వసభ్య సమావేశం జరగనుందని తెలిపారు. ఆహ్వానం అందుకున్న సర్వసభ్య సభ్యులు తమ ఆహ్వానలేఖ, సభ్యత్వ గుర్తింపు కార్డులతో తప్పకుండా సమావేశంలో పాల్గొనాలని సూచించారు.

చెన్నై సెషన్స్ కోర్టుల్లో..

5 ఏళ్లలో 5 శాతం కేసుల్లోనే దోషులకు శిక్ష

ప్యారిస్, న్యూస్‌టుడే: చెన్నై సెషన్స్ కోర్టులలో శిక్షల రేటు తగ్గుతోంది. గత ఐదేళ్లలో 5 శాతం కేసుల్లో మాత్రమే దోషులకు శిక్ష విధించారు. రాష్ట్రంలో పెరుగుతున్న నేరాలకు తగ్గట్టు పోలీస్‌స్టేషన్‌లలో నమోదయ్యే కేసుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోంది. మద్రాసు హైకోర్టులో క్రిమినల్, సివిల్ కేసులు మాత్రమే సుమారు 5.44 లక్షల కేసులు 2025 అక్టోబరు వరకు పెండింగ్‌లో ఉన్నాయి. హత్య, దోపిడీ, లైంగిక, దొంగతనం, మోసం తదితర పలు క్రిమినల్ కేసులు జిల్లా కోర్టుల్లో వేల సంఖ్యలో పెండింగ్‌లో ఉన్నాయి.

ఏడాది	నమోదైన కేసులు	శిక్షపడినవి
2020	206	12
2021	381	34
2022	432	42
2023	635	33
2024	476	3

కేసుల పెండింగ్.. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు, బాధితులు తమకు చివరి నమ్మకంగా న్యాయస్థానాలను ఆశ్రయిస్తుంటారు. ఏటా కొత్త కేసులు నమోదవుతున్నా పెండింగ్‌లో ఉన్న పాత కేసులను విచారణకు తీసుకోవడంలో జాప్యం ఏర్పడటంతో పాటు కొత్త కేసుల విచారణ కూడా చురుగ్గా సాగడంలేదు. చెన్నై జిల్లాలో ఉన్న ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టు తదితర 26 సెషన్స్ కోర్టుల్లో గత ఐదేళ్లలో నమోదైన 5 శాతం కేసుల్లో మాత్రమే శిక్షపడింది.

నేరం రుజువు చేయలేకపోతున్నారు.. శిక్షల రేటు తగ్గడంపై మద్రాసు హైకోర్టు లాయర్లు బాలాజీ, సూర్యప్రకాశం మాట్లాడుతూ.. కేసులను పోలీసులు సరిగా దర్యాప్తు చేయడం లేదని, హడావుడిగా ముగించేసేందుకు అమాయకులపై అబద్ధపు కేసులు నమోదు చేస్తున్నారన్నారు. దీంతో పోలీసులు న్యాయస్థానాల్లో నేరం రుజువు చేయలేకపోతున్నారని తెలిపారు. మరికొన్ని కేసుల్లో సాక్షులు కోర్టుకి రావడం లేదని, ఎక్కువకాలం పెండింగ్‌లో ఉన్న కేసుల్లో నిందితులు, సాక్షులు మృతిచెందడంతో విచారణ వదిలేస్తున్నారని చెప్పారు. ప్రముఖులు, రాజకీయ సమావేశాలకు భద్రత కోసం వెళ్తుండటంతో పోలీసులు సక్రమంగా దర్యాప్తు చేయలేకపోతున్నారని, చాలా కేసుల్లో నిందితులకు మద్దతుగా రాజకీయ జోక్యం ఉందన్నారు. పోలీసులు వారి విధులు సక్రమంగా నిర్వర్తిస్తే దోషులకు శిక్ష పడుతుందనడంలో సందేహం లేదని పేర్కొన్నారు.

మెరినా బీచ్‌లో నైట్ షెల్టర్ సిద్ధం

చెన్నై, న్యూస్‌టుడే: నిరాశ్రయుల కోసం చెన్నై మెరినా బీచ్‌లో చేపట్టిన నైట్ షెల్టర్ పనులు పూర్తయ్యాయి. బీచ్‌లో రాత్రిపూట పలువురు నిరాశ్రయాలు ఆశ్రయం పొందుతున్నారు. వారికి సరైన భద్రత లేదనే విషయం చెన్నై మహానగర పాలకసంస్థ(జీసీసీ) దృష్టికి వెళ్లింది. నిరాశ్రయులు రాత్రిపూట సురక్షితంగా తలదాచుకునేందుకు అనువుగా మెరినా బీచ్‌లోని అన్నా స్క్వేర్ బస్టాపు వెనుకవైపు ఉన్న ఖాళీ స్థలంలో 2,400 చదరపు అడుగుల స్థలంలో నైట్ షెల్టర్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. రూ.86.20 లక్షలతో చేపట్టిన పనులు ప్రస్తుతం పూర్తయ్యాయి. కార్పొరేషన్ అధికారులు మాట్లాడుతూ.. ఈ షెల్టర్‌లో 80 మంది వరకు ఉండొచ్చన్నారు. అవసరమైన చాపలు, దిండులు, దుప్పట్లను జీసీసీ యంత్రాంగం అందించనుందని, ఇక్కడ మరుగుదొడ్డి వసతి కూడా ఉందని పేర్కొన్నారు. షెల్టర్ నిర్వహణను ప్రైవేటు స్వచ్ఛంద సంస్థకు అప్పగించనున్నట్లు తెలిపారు. రాత్రిపూట ఇక్కడ ఉండేవారికి అమ్మ క్యాంటీన్ల ద్వారా భోజనం అందించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. నెలాఖరులోపు ప్రారంభించే అవకాశం ఉందన్నారు.

జస్టిస్ స్వామినాథన్‌ను పదవి నుంచి తొలగించకూడదు

మదురై ధర్మాసనం లాయర్లు

ప్యారిస్, న్యూస్‌టుడే: మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం న్యాయమూర్తి జస్టిస్ స్వామినాథన్‌ను పదవి నుంచి తొలగించాలన్న తీర్మానం న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యానికి ముప్పు కలిగిస్తుందని, ప్రాథమిక దశలోనే నిరాకరించాలని లోక్‌సభ స్పీకర్‌కి మదురై ధర్మాసనం లాయర్లు లేఖ పంపారు. మదురై తిరుప్పరంకుండ్రం కొండపై ఉన్న దీప స్తంభంలో కార్తిక దీపం వెలిగించాలని న్యాయమూర్తి జస్టిస్ జీఆర్ స్వామినాథన్ ఉత్తర్వులు ఇచ్చారు. అనంతరం ఆయన్ను తొలగించాలని డీఎంకే, కాంగ్రెస్ కూటమి ఎంపీలు లోక్‌సభ స్పీకర్‌కు వినతి ఇచ్చారు. ఈ నేపథ్యంలో మదురై ధర్మాసనం సీనియర్ లాయర్లు ఆనంద పద్మనాభన్, పళనివేల్‌రాజన్, కదిర్‌వేలు తదితర 154 మంది లాయర్లు లోక్‌సభ స్పీకర్‌కు లేఖ పంపారు. న్యాయమూర్తి జస్టిస్ జీఆర్ స్వామినాథన్‌పై ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవన్నారు. న్యాయమూర్తి జస్టిస్ స్వామినాథన్ 2017 నుంచి 2025 నవంబరు 30 వరకు 1.26 లక్షల కేసులను పరిష్కరించారని తెలిపారు. న్యాయం అందించడంలో పక్షపాతం లేకుండా నిజాయతీగా వ్యవహరిస్తున్నారన్నారు.

ఫిబ్రవరి 23న కూటమి ప్రకటన: టీటీవీ దినకరన్

ఆర్కేనగర్: కూటమిపై నిర్ణయాన్ని ఫిబ్రవరి 23న ప్రకటిస్తామని ఏఎంఎంకే ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకరన్ తెలిపారు. ఆయన సోమవారం తంజావూర్‌లో విలేకరులతో మాట్లాడారు. తమ పార్టీ ఉండే కూటమి రానున్న ఎన్నికల్లో కచ్చితంగా విజయం సాధిస్తుందన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితిని అంచనా వేసే ఈ విషయం చెబుతున్నానన్నారు. ఎన్డీయే కూటమి నుంచి విడిపోయిన పార్టీలు మళ్లీ వస్తాయని నయినార్ నాగేంద్రన్ అనడం ఆయన అభిప్రాయమన్నారు. కార్యకర్తలు, నిర్వాహకుల ఇష్టం ప్రకారమే తాను నడుచుకుంటానని చెప్పారు. తిరుప్పరంకుండ్రం వ్యవహారంలో తీర్పు మార్చాలని చెప్పడం సరికాదన్నారు. మతం, కులం పేరుతో ప్రజలను విడదీయకూడదన్నారు. చనిపోయినవారు, బదిలీపై వెళ్లినవారి పేర్లను తొలగించి ఓటరు జాబితాను సిద్ధం చేయాలన్నదే తమ కోరిక అన్నారు.

14 భాషల్లో.. కాలమానిని రూపొందిస్తున్న తంజావూర్ వాసి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: కొత్త సంవత్సరం రాగానే అందరూ కాలమానిని కోసం ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. తమ భాషకు చెందినవాటిని కొనుగోలు చేస్తుంటారు. తంజావూర్ జిల్లాకు చెందిన వ్యక్తి వాటిని ఏకంగా 14 భాషల్లో రూపొందిస్తున్నారు. అదంబై గ్రామానికి చెందిన రామమూర్తి తంజావూర్‌లో ప్రింటింగ్ ప్రెస్ నడుపుతున్నారు. తమిళం, ఆంగ్లం, తెలుగు, మళయాళం, కన్నడం, గుజరాతీ, ఒడిశా, బెంగాలీ, అస్సామీ, సంస్కృతం భాషలలో, దేవనాగరి, గ్రంథ లిపిలలో చదవడం, రాయడం, టైపింగ్ చేయడంలో ప్రావీణ్యం కలిగి ఉన్నారు. 15 ఏళ్లుగా శివకాశిలోని ప్రముఖ ముద్రణా సంస్థల కోసం హిందీ, మళయాళం, తెలుగు, కన్నడ తదితర 14 భాషలలో క్యాలెండర్లను రూపొందిస్తున్నారు. ఆయన మాట్లాడుతూ.. తంజావూర్‌లో 25 ఏళ్లుగా ప్రింటింగ్ పనులు నిర్వహిస్తున్నాను. ఎంఏ, పీహెచ్‌డీ పట్టాలు అందుకున్నానని, అనువాదంలో చక్కటి పట్టుందని చెప్పారు. హిందీ, సంస్కృతం, మళయాళం, తెలుగు, కన్నడ భాషలలో డిప్లొమా చదివానని చెప్పారు. పలు పుస్తకాలు కూడా అచ్చువేశానని తెలిపారు. వివిధ భాషలకు చెందిన పరిశోధనా విద్యార్థులకు సాయపడుతున్నట్లు వెల్లడించారు. మలేషియా, సింగపూర్ తదితర దేశాలకు పుస్తకాలు అచ్చువేసి ఇచ్చానన్నారు. తమిళనాడు శాసనాల్లో కనిపించే గ్రంథలిపిని నేరుగా టైప్ చేసి ప్రింట్ చేస్తున్నానన్నారు. మాతృభాష తమిళంలో ఇప్పటివరకు కాలమానిని అచ్చువేసేందుకు అవకాశం రాలేదని బాధగా ఉందన్నారు. తమిళం, ఆంగ్ల కాలమానిని ముద్రించగల గ్రాఫిక్స్ నిపుణులు పెద్దసంఖ్యలో ఉన్నారని, అందుకే తాను ఇతర భాషలవి మాత్రమే రూపొందిస్తున్నానని వివరించారు.

రామమూర్తి

(c) eenadu

రేషన్ కార్డుదారుల వేలిముద్రలు త్వరగా నమోదు చేయాలి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 98.45 లక్షల ప్రాధాన్యత రేషన్ కార్డులలో 3 కోట్ల మంది సభ్యులు, 18.64 లక్షల అంత్యోదయ కార్డులలో 62 లక్షల మంది సభ్యులున్నారు. ఈ నేపథ్యంలో రెండు కార్డులున్నవారు అధార్ పరిశీలన అనంతరం 'పాయింట్ ఆఫ్ సేల్' పరికరంలో వేలిముద్రలు నమోదు చేయాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అయితే రాష్ట్రంలో ఈ పనులు పూర్తి కాలేదు. ఇంకా 36 లక్షల మంది వేలిముద్రలు నమోదు చేయలేదు. పనులు వేగంగా పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం మళ్లీ ఉత్తర్వులు జారీ చేసింది. దీని గురించి ఆహార శాఖాధికారులు మాట్లాడుతూ.. వేలిముద్రల నమోదు పనులు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

నత్తనడకన మధ్య కైలాష్ పైవంతెన పనులు

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై మధ్య కైలాష్ ప్రాంతంలో జరుగుతున్న పైవంతెన నిర్మాణ ప్రాజెక్టులో మళ్లీ జాప్యం నెలకొంది.

పనులు జరుగుతున్న దృశ్యం

2022లో నిర్మాణం ప్రారంభం కాగా అక్టోబరుకి పనులు పూర్తవుతాయని గతంలో మంత్రి ఈవీ వేలు పేర్కొన్నారు. తాజాగా పనుల్లో జాప్యమైందని 2026 జనవరి చివరికి పూర్తి కాగలవని తెలిపారు. తుది పనుల కోసం కాంట్రాక్టరు సేకరించాల్సిన ఉక్కు వలన జాప్యం జరుగుతోంది. ఫలితంగా సర్దార్ పటేల్ రోడ్డును ఓఎమ్మార్‌తో అనుసంధానం చేసే 22 మీటర్ల పొడవు వరకు మార్గానికి కావాల్సిన పనులు హైవేస్ విభాగం ఇంకా పూర్తి చేయలేదు. మధ్య కైలాష్ కూడలిలో గంటకు 11వేల మంది ప్రయాణాలు చేస్తుంటారు. గిండి నుంచి ఓఎమ్మార్‌కు అత్యధికంగా 3,762 మంది ప్రయాణిస్తున్నారు. రద్దీ దృష్ట్యా హైవే విభాగం 'ఎల్' ఆకారంలో 650 మీటర్ల పొడవుతో కూడిన వంతెన పనులను రూ.60 కోట్లతో నిర్మిస్తోంది. నిర్మాణంపై హైవేస్ విభాగ అసిస్టెంట్ ఇంజినీర్ విఘ్నేష్ మాట్లాడుతూ.. నవంబరులో వర్షాలు కురవడంతో పనులు నెమ్మదించాయని, ప్రస్తుతం అప్రోచ్ పనులు వేగంగా జరుగుతున్నాయని, జంక్షన్‌లో సపోర్టింగ్ స్ట్రక్చర్‌ను ఏర్పాటు చేశామని, డెక్ మాత్రమే ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు.

అంగవైకల్యాన్ని జయించిన ఆత్మస్థైర్యం

అథ్లెటిక్స్‌లో సత్తా చాటుతున్న దివ్యాంగుడు

- న్యూస్‌టుడే, ఆర్కేనగర్

కాలు లేకపోయినా కుంగిపోలేదు. గత జీవితం గురించి ఆలోచించి కుంగిపోలేదు. గుండె నిండా ఆత్మస్థైర్యాన్ని నింపుకుని అథ్లెటిక్స్‌లో సత్తా చాటుతూ తనలాంటి ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు విఘ్నేష్. కన్నియాకుమరి జిల్లా నాగర్‌కోవిల్ సమీపంలోని పుదుగ్రామమ్ అనే గ్రామం పచ్చదనంతో నిండి ఉంటుంది. ఈ గ్రామంలో రాధాకృష్ణన్-ముత్తుమారి దంపతుల కుమారుడు విఘ్నేష్ ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నారు. సోదరులతో సంతోషంగా జీవితాన్ని సాగిస్తున్న సమయంలో ఆకస్మికంగా జరిగిన ప్రమాదం విఘ్నేష్ జీవితాన్ని తలకిందులు చేసింది. 2012లో 29ఏళ్ల ప్రాయంలో ఓ ప్రమాదంలో తన కాలుని పూర్తిగా కోల్పోయారు. ప్రమాదానికి రెండు నెలల ముందే నిశ్చితార్థమైంది. ప్రమాదం జరగడంతో పెళ్లి ఆగిపోయింది. దీంతో జీవితంపై విరక్తి చెంది మనోవేదనకు గురయ్యారు. ఆ సమయంలో తండ్రి మాటలు ధైర్యాన్నిచ్చాయి. కాలు లేకుంటే గుండె నిండా ఆత్మస్థైర్యం ఉంది కదా.. నీకున్న అవకాశాలను సద్వినియోగం చేసుకో అని తండ్రి ఆత్మవిశ్వాసాన్ని నింపారు. ఎన్నో అడ్డంకులను అధిగమించి అథ్లెటిక్స్‌లో రాణిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. తన క్రీడా ప్రయాణం గురించి విఘ్నేష్ మాట్లాడుతూ...

సాధించిన పతకాలతో విఘ్నేష్

● పోటీలో పరుగెడుతూ..

విజయం.. చాలామందికి ప్రేరణ

ఆ సమయంలో ఎన్నో బాధలు అనుభవించా. అయినా నొప్పిని భరించి శిక్షణ తీసుకున్నాను. అలా జిల్లా, రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని విజయాలను సొంతం చేసుకున్నాను. నా విజయాన్ని చాలామంది ప్రేరణగా తీసుకున్నారు. నన్ను చూసి ఐదుగురు కృత్రిమ కాళ్లు తీసుకొని పునర్జన్మ పొంది ఉత్సాహంగా పరుగు పందెం శిక్షణ పొందుతున్నారు. ఇప్పుడు నన్ను అర్థం చేసుకున్న ఓ యువతిని వివాహం చేసుకున్నా. మాకు ఇద్దరు పిల్లలున్నారు. ఓ వ్యక్తి దేన్నయినా కోల్పోవచ్చుగానీ, ధైర్యాన్ని కోల్పోకూడదు. దానికి నేను ఉత్తమ ఉదాహరణ.

ఆయన సాయం మరువలేనిది

కాలు లేకుండా ముందుకు కదల్లేను, సాధించలేను అని అనుకుంటున్న సమయంలో మీరాన్‌ఖాన్ సలీం అనే వ్యక్తి నాకు చేసిన సాయం మరువలేనిది. ఆయన రోటరీ క్లబ్ గవర్నర్‌గా ఉన్నారు. ఇప్పటివరకు 574 మందికి అధునాతన రోబోటిక్ కృత్రిమ కాళ్లు అమర్చడానికి సాయపడ్డారు. రోటరీ క్లబ్ ద్వారా రూ.లక్ష విలువైన తక్కువ బరువు కలిగిన అధునాతన రోబోటిక్ కాలు అమర్చడానికి సాయం చేశారు. ఆ కాలు అమర్చగానే నేను కోల్పోయిన పాత జీవితం తిరిగొచ్చినట్లయింది. స్థిరంగా పరుగెత్తడం, వేగంగా నడవడం ప్రారంభించాను. ప్రస్తుతం నాగర్‌కోవిల్‌లో సెల్‌ఫోన్ దుకాణం నడుపుతున్నాను. సన్నని కృత్రిమ కాళ్ల సాయంతో పరుగెత్తే వారిని 'బ్లేడ్ రన్నర్లు' అంటారు. ఈ క్రీడ ప్రపంచ వ్యాప్తంగా భారతదేశంలో బాగా ప్రాచుర్యం. కాళ్లు కోల్పోయిన వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి, ఇటువంటి 'బ్లేడ్ రన్నర్' పరుగు పందెం, సుదూర రేసులను నిర్వహిస్తారు. కృత్రిమ కాలుతో నేను కూడా పరుగెత్తగలనని ప్రపంచానికి చాటిచెప్పాలని కఠినంగా శిక్షణ తీసుకున్నా.

పురాతన శిలాశాసనం లభ్యం

వడపళని, న్యూస్‌టుడే: ధర్మపురి జిల్లా పప్పిరెడ్డిపల్లి తాలూకా నావలై గ్రామంలోని పొలాల్లో 9 నుంచి 10వ శతాబ్దం నాటి కన్నడ భాషలో రాసిన శిలా శాసనం లభ్యమైంది. నోలంబరాజు వీర నోలంబా పావినూరు (నవిలూరు)ను పరిపాలించే రోజుల్లో క్షత్రియ పులియన్న కుమారుడు, శత్రు సైనికులతో పోరాడుతూ ఓ స్త్రీని లైంగిక వేధింపుల నుంచి కాపాడుతూ మరణించిన వీరుడి గురించి శాసనం తెలియజేస్తుంది. పురాతన కాలంలో శత్రు సైనికులు గ్రామాల్లోకి ప్రవేశించి మహిళలను వేధించడం పరిపాటి. ధైర్యమున్న పురుషులు వారితో పోరాడేవారు. పురుషుడు మరణిస్తే ఒక స్మారక రాయిని నిర్మించేవారు. ధైర్యం కలిగిన పురుషులను క్షత్రియులని పిలిచేవారు. కన్నడ భాషలో ఉన్న ఈ శాసనం తండ్రి, కొడుకు క్షత్రియులని తెలిపిందని ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

వెలుగుచూసిన శాసనం

విద్యార్థులకు కంబ రామాయణం బోధించాలి

అరక్కోణం, న్యూస్‌టుడే: విద్యార్థులకు కంబ రామాయణంలోని మంచి విషయాలను బోధించాలని వీఐటీ వర్సిటీ వ్యవస్థాపకుడు, ఉప కులపతి విశ్వనాథన్ సూచించారు. రాణిపేట జిల్లా వాలాజాపేట వద్ద ఆదివారం సాయంత్రం కంబన్ కళగం 15వ వార్షికోత్సవం అధ్యక్షుడు రాజశేఖరన్ అధ్యక్షతన జరిగింది. ఇందులో విశ్వనాథన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన భాష తమిళం అన్నారు. మిగిలిన భాషలు చాలావరకు కాలక్రమేణా కనుమరుగయ్యాయని, కానీ తమిళం మాత్రమే ఇప్పటివరకు సజీవంగా ఉందన్నారు. తమిళం, కంబర్ భాషలు విడదీయరానివన్నారు. తమిళ దేశ సంస్కృతిని కాపాడుకోవాలని ప్రత్యేక పదాలను ఉపయోగించిన మొదటి వ్యక్తి కంబర్ అని తెలిపారు. కంబ రామాయణంలోని మంచి విషయాలను విద్యార్థులకు బోధించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో విజేతలకు బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు.

భారత స్క్వాష్ జట్టుకు సీఎం శుభాకాంక్షలు

చెన్నై, న్యూస్‌టుడే: తొలిసారి స్క్వాష్ ప్రపంచ కప్‌ను గెలిచిన భారత జట్టుకు ముఖ్యమంత్రి స్టాలిన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన తన 'ఎక్స్'లో.. స్వదేశీ ప్రేక్షకుల సమక్షంలో జోష్నా చిన్నప్ప, అభయ్ సింగ్ వేలవన్ సెంథిల్‌కుమార్, అనాహత్ సింగ్ తదితరుల ఓర్పు, ధైర్యం, ప్రామాణికమైన ఆటతో హాంకాంగ్ జట్టును ఓడించి చారిత్రాత్మక విజయాన్ని భారతజట్టు సొంతం చేసుకుందని తెలిపారు. భారత జట్టులోని నలుగురిలో ముగ్గురు తమిళనాడుకు చెందిన క్రీడాకారులు కావడం, ఇలాంటి అంతర్జాతీయ టోర్నమెంట్‌ను చెన్నైలో నిర్వహించడంతో పాటు గెలుపు అనేది తమిళనాడు క్రీడా పరిస్థితుల లోతును, విశ్వాసాన్ని, ప్రత్యేకతను మరోసారి చాటిచెందన్నారు.

వందే భారత్ రైలుపై రాళ్లు రువ్విన దుండగులు

వేళచ్చేరి, న్యూస్‌టుడే: చెన్నై నుంచి తిరునెల్వేలికి ఆదివారం సాయంత్రం వందే భారత్ రైలు బయల్దేరింది. కడలూర్ జిల్లా విరుద్ధాచలం టౌన్ రైల్వే స్టేషన్-తట్టనల్లూర్ మధ్య వెళుతుండగా కొందరు దుండగులు రైలు బోగీలపై రాళ్లు రువ్వారు. ఘటనలో సి-5, సి-6, సి-7, ఈ-2, సి-17 కోచ్‌ల అద్దాలు పగిలాయి. రాత్రి రైలు తిరుచ్చి జంక్షన్ చేరుకోగానే అధికారులు పరిశీలించారు. ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాలేదని నిర్ధారించారు. ఘటనకు పాల్పడిన వారికోసం విరుద్ధాచలం రైల్వే భద్రతా దళం పోలీసులు, రైల్వే పోలీసులు గాలిస్తున్నారు.

పగిలిన ఓ బోగీ అద్దాలు

తిరుప్పరంకుండ్రాన్ని అయోధ్యలా మార్చలేరు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: తిరుప్పరంకుండ్రాన్ని అయోధ్యలా ఎప్పటికీ మార్చలేరని సీపీఎం రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యుడు శామ్యూల్‌రాజ్ తెలిపారు. మయిలాడుతురై జిల్లా పార్టీ తరఫున 'మత చాందసత్వాన్ని అంతం చేద్దాం, ప్రజా ఐక్యతను కాపాడుకుందాం' పేరిట సోమవారం పాదయాత్ర జరిగింది. ఈ సందర్భంగా శామ్యూల్‌రాజ్ విలేకరులతో మాట్లాడుతూ.. మతసామరస్యాన్ని రెచ్చగొడుతున్న భాజపా, ఆర్‌ఎస్‌ఎస్‌లకు వ్యతిరేకంగా పాదయాత్ర కొనసాగుతోందన్నారు. దేశంలో సహజ వనరులను బడా పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలకు భాజపా కట్టబెడుతోందని ఆరోపించారు. భాజపా ప్రస్తుతం తిరుప్పరంకుండ్రం సమస్యపై దృష్టి సారించి ప్రజలను మత, కుల ప్రాతిపదికన విభజించడానికి ప్రయత్నిస్తోందన్నారు.

మాట్లాడుతున్న శామ్యూల్‌రాజ్

ఏ తప్పు చేయలేదు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: కేంద్రం ఉద్దేశపూర్వకంగా తనపై కేసు నమోదు చేస్తోందని పురపాలకశాఖ కేఎన్ నెహ్రూ ఆరోపించారు. తనను ఓడించడం ద్వారా ఈ ప్రాంతంలో డీఎంకేను దెబ్బతీయొచ్చనే ఉద్దేశంతో పనిచేస్తున్నారని విమర్శించారు. తాను ఏ తప్పు చేయలేదని, చేయబోనని హామీ ఇస్తున్నానని చెప్పారు. తిరుచ్చి పశ్చిమ శాసనసభ నియోజకవర్గంలోని ఉరైయూర్ 39వ వార్డులో 'ఎన్ వాక్కుచావడి వెట్రి వాక్కుచావడి' సమావేశం మంత్రి నేతృత్వంలో సోమవారం జరిగింది. ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి స్టాలిన్ నాలుగున్నరేళ్లలో అనేక పథకాలు అమలు చేశారని చెప్పారు.

మాట్లాడుతున్న మంత్రి కేఎన్ నెహ్రూ

కేసరి పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై టీనగర్‌లోని కేసరి మహోన్నత పాఠశాలలో 'రోడ్డు గురు సంస్థ' ప్రతినిధి డాక్టర్ సెంథిల్ కుమార్, ఆయన సతీమణి భువనేశ్వరి విద్యార్థుల తల్లిదండ్రులకు సోమవారం శిరస్త్రాణాలు ఉచితంగా అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగుల గోపాలయ్య అధ్యక్షత వహించి ముఖ్య అతిథులుగా పాల్గొన్న డాక్టర్ సెంథిల్ కుమార్ దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డాక్టర్ సెంథిల్ కుమార్‌ను సత్కరించిన హెచ్‌ఎం నాగుల గోపాలయ్య

రౌడీ హత్య కేసులో ప్రధాన నిందితుడి లొంగుబాటు

ప్యారిస్, న్యూస్‌టుడే: చెన్నై మయిలై శివకుమార్ హత్య కేసులో లొంగిపోయిన ప్రధాన నిందితుడైన రౌడీ అళగు రాజాకు కోర్టు రిమాండ్ విధించింది. మైలాపూర్‌లో రౌడీ శివకుమార్‌పై 3 హత్యలు, 10 హత్యాయత్నం తదితర 35 కేసులు ఉన్నాయి. కరోనా సమయంలో శివకుమార్‌ను పోలీసులు అరెస్టు చేయగా బెయిల్‌పై బయటికొచ్చాడు. 2021లో గుర్తు తెలియని వ్యక్తులు ఆయన్ను హత్య చేశారు. అశోక్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఐదుగురు వ్యక్తులు కళ్లకురిచ్చి కోర్టులో లొంగిపోయారు. వారిని కోర్టు అనుమతితో పుళల్ జైలుకి తరలించారు. 1997లో హత్యకు గురైన రౌడీ తోట్టం శేఖర్ హత్యకు ప్రతీకారం తీర్చుకునేందుకు ఆయన కుమారులు ఇద్దరు కుట్రపన్ని 24 ఏళ్ల తర్వాత శివకుమారును హత్య చేసినట్లు దర్యాప్తులో తెలిసింది. తోట్టం శేఖర్ కుమారుడు, ప్రధాన నిందితుడు రౌడీ అళగురాజా చెన్నై 3వ అదనపు సెషన్స్ కోర్టులో సోమవారం లొంగిపోయాడు. 15 రోజులు రిమాండ్ విధిస్తూ కోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. పోలీసు భద్రత నడుమ రాజీవ్‌గాంధీ ఆస్పత్రికి వైద్య పరీక్షల నిమిత్తం తీసుకెళ్లి అనంతరం పుళల్ జైలుకి తరలించారు.

అళగురాజాను తీసుకెళ్తున్న పోలీసులు

రైళ్ల దారి మళ్లింపు

వడపళని, న్యూస్‌టుడే: విజయవాడ-రాజమండ్రి సెక్షన్‌లో జరుగుతున్న నాన్ ఇంటర్‌లాకింగ్ పనుల కారణంగా ప్రత్యేక రైలును దారి మళ్లించినట్టు దక్షిణ రైల్వే సోమవారం ప్రకటన విడుదల చేసింది. ● **02842** చెన్నై సెంట్రల్-షాలిమార్ 17న 04.30కి బయలుదేరే రైలు విజయవాడ, గుడివాడ, నిడదవోలు మీదుగా వెళ్తుంది.

క్రిస్మస్, నూతన సంవత్సరం ప్రత్యేకం

● **07267** చర్లపల్లిలో 24న 23.30కి బయలుదేరి మూడోరోజు 06.55కి మంగళూరు జంక్షన్‌కు వస్తుంది. ● **07268** మంగళూరు జంక్షన్‌లో 26న 09.55కు బయలుదేరి మరుసటి రోజు 17.00కి చర్లపల్లి చేరుకుంటుంది. ● **07269** చర్లపల్లిలో 28న 23.30కి బయలుదేరి మంగళూరు సెంట్రల్‌కు మూడో రోజు 06.55కి వస్తుంది. ● **07270** మంగళూరు సెంట్రల్‌లో 30న 09.55కు బయలుదేరి మరుసటి రోజు 17.00కి చర్లపల్లి వెళ్తుంది. ఈ రైలు పెరంబూరు, కాట్పాడి, జోలార్‌పేట్టై మీదుగా నడుస్తుంది. రిజర్వేషన్లు అందుబాటులో ఉన్నాయి.

పురస్కార గ్రహీతలతో వైజీ మహేంద్రన్, నటి సుహాసిని తదితరులు

వేడుకగా 'భారత్ కళాచార్' మార్గళి మహోత్సవ్

వడపళని, న్యూస్‌టుడే: భారత్ కళాచార్ 37వ మార్గళి మహోత్సవ్ సంగీత కార్యక్రమాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా చిత్ర వీణ విద్వాంసుడు ఎన్.రవికిరణ్ 'జ్ఞాన కళా భారతి', ఘట విద్వాంసుడు ఎస్.కార్తీక్ 'విశ్వ కళా భారతి', భరత నాట్య కళాకారిణి గురు పద్మిని కృష్ణమూర్తి 'ఆచార్య కళా భారతి', సీనియర్ ఆర్ట్స్ కమెంటేటర్, జర్నలిస్టు ఎస్.జానకి 'విమర్శక కళా భారతి', కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రోత్సహిస్తున్న త్రివేణి అసోసియేషన్ వ్యవస్థాపక డైరెక్టర్ మెహనేదాస్ డెలామోర్డ్ 'కళా సేవా భారతి' పురస్కారాలందుకున్నారు. రచయిత, డైరెక్టర్, రంగస్థల నటుడు వి.శ్రీవత్సన్ 'నాటక కళా భారతి', కళా నైపుణ్యంతో కూడిన చిత్రాలలో నటిస్తూ ప్రతిభ చాటుతున్న నటి సుహాసిని మణిరత్నంను 'కె.బాలచందర్ ట్రోఫీ'తో సత్కరించారు. అక్షత్ పిరం (భరతనాట్యం), పీఎస్ సుదర్శనం (భగవత్ మేళ), తిరువారూరు కవిన్ ప్రకాశ్ (నాదస్వరం) 'బాల కళా భారతి' అవార్డులను అందుకున్నారు. వీరితో పాటు గాత్ర సంగీతం, వయోలిన్, మాండోలిన్, ఘటం, భరతనాట్యం తదితర రంగాల్లో రాణిస్తున్న కళాకారులను 'యువ కళా భారతి' పురస్కారాలతో సత్కరించారు. భరతనాట్యంలో రాణిస్తున్న సౌజన్య సురేష్, తమిళ నాటక రంగానికి సేవలందిస్తున్న ఎస్.కుమార్ ప్రత్యేక పురస్కారాలందుకున్నారు. సన్మార్ గ్రూపు సంస్థల ఛైర్మన్ ఎన్.కుమార్, రవికిరణ్, ఇసై కవి రమణన్, మణిరత్నం, భారత్ కళాచార్ కార్యదర్శి, సినీ నటుడు వైజీ మహేంద్ర తదితరులు ప్రసంగించారు.

రోడ్ల పక్కన మినీ పార్కుల ఏర్పాటు

మహాబలిపురం, న్యూస్‌టుడే: చెంగల్పట్టు జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన మహాబలిపురానికి నిత్యం వేలాది మంది పర్యాటకులు వస్తుంటారు. చెన్నై నగరం నుంచి మహాబలిపురానికి వచ్చే పర్యాటకులు, మహాబలిపురం నుంచి చెన్నైకు వెళ్లే పర్యాటకులు మొదటి వార్డు పరిధి అయిన దేవనేరిని దాటే వెళ్లాలి. ఈ పరిధిని దాటే ఈస్ట్ కోస్ట్ రోడ్డులో మహాబలిపురం ప్రవేశమార్గాన్ని కలిపే క్రాస్ రోడ్లు ఉన్నాయి. ఈ రోడ్ల పక్కన మినీ పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి.

ఓ ప్రాంతంలో పార్కు పనులు చేపట్టిన దృశ్యం

చెన్నై నుంచి తిరుచ్చికి 4 ఇండిగో సర్వీసులు రద్దు

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై నుంచి తిరుచ్చి మధ్య నాలుగు సర్వీసులను మంగళవారం నుంచి తగ్గిస్తున్నట్టు ఇండిగో ఎయిర్‌లైన్స్ సంస్థ సోమవారం ప్రకటించింది. మిగిలిన రెండు సర్వీసుల స్థాయి పెంచనున్నట్టు పేర్కొంది. చెన్నై నుంచి తిరుచ్చికి 7.35, 10.35, మధ్యాహ్నం 12.40, రాత్రి 10.15 గంటలకు సర్వీసులు నడుస్తున్నాయి. మంగళవారం నుంచి ఉదయం 10.35, సాయంత్రం 5.55 గంటలకు రెండు సర్వీసులు మాత్రమే నడుస్తాయి. తిరుచ్చి నుంచి చెన్నైకి వచ్చే సర్వీసులు తాత్కాలికంగా రద్దు చేసినట్టు అధికారులు పేర్కొన్నారు.

సందర్శకులతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తున్న జీసీసీ కమిషనర్ కుమరగురుభరన్ తదితరులు

మెరీనా బ్లూఫ్లాగ్ బీచ్‌లో సందడి

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై మెరీనా బీచ్‌లోని ఈత కొలను వద్ద ప్రజలకు వినోదం పంచేలా, రాష్ట్ర సాంప్రదాయ కళలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా, కళాకారులను ప్రోత్సహించేలా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రతి ఆదివారం సాయంత్రం నిర్వహిస్తున్నారు. ఈ ఆదివారం నిర్వహించిన కార్యక్రమాల్లో 75 మందికిపైగా కళాకారులు పాల్గొని వివిధ ప్రదర్శనలు ఇచ్చారు. సందర్శకులతో కలిసి చెన్నై మహానగర పాలకసంస్థ కమిషనరు కుమరగురుభరన్ తదితరులు వీక్షించారు.

'తమిళనాడులో ఈపీఎస్ పాలన రావడం ఖాయం'

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తమిళనాడులో ఎడప్పాడి పళనిసామి పాలన రావడం ఖాయమని అన్నాడీఎంకే పుదుచ్చేరి కార్యదర్శి అన్బళగన్ జోస్యం చెప్పారు. పుదుచ్చేరిలో త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల నేపథ్యంలో అన్నాడీఎంకే తరఫున పోటీ చేయాలనుకునే ఆశావహుల సమావేశం సోమవారం పార్టీ కార్యాలయంలో అన్బళగన్ నేతృత్వంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొత్తం 30 నియోజకవర్గాల్లో పోటీ చేయాలని భావించేవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. తమిళనాడులో ప్రజా వ్యతిరేక డీఎంకే పాలనను ఇంటికి సాగనంపి ఎడప్పాడి నేతృత్వంలో పాలన రావడం ఖాయమన్నారు.

కందిపప్పు, పామోలిన్ నూనె సరఫరాకు ఒప్పందం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని చౌక దుకాణాల్లో విక్రయించే చక్కెర, కందిపప్పు, పామోలిన్ నూనె సరఫరాకు పౌరసరఫరాల శాఖ చట్టప్రకారం టెండర్లు ఆహ్వానించి కొనుగోలు చేస్తోంది. ఈ క్రమంలో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఏప్రిల్, మే, జూన్ నెలలకు 6 కోట్ల పామోలిన్ నూనె ప్యాకెట్‌లు, 60 వేల టన్నుల కందిపప్పు, 60 వేల మెట్రిక్ టన్నుల చక్కెర సరఫరాకు ముందుగానే ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది.

జీవన్మృతుడి అవయవాల దానం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ధర్మపురి జిల్లా నాయక్కన్‌కొట్టాయ్, మేలాండహళ్లికి చెందిన సంపత్ కుమారుడు పరమశివన్(16) స్థానిక పాఠశాలలో ప్లస్‌వన్ చదువుతున్నాడు. ఈ నెల 5వ తేదీ రాత్రి బాలుడు తన ముగ్గురు స్నేహితులతో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మేలాండహళ్లి శ్మశానవాటిక సమీపంలో అదుపుతప్పి కిందపడ్డారు. ప్రమాదంలో పరమశివన్ తీవ్రంగా గాయపడటంతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్చారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్సకు ధర్మపురి ప్రభుత్వ వైద్య కళాశాల ఆస్పత్రికి తరలించగా జీవన్మృతి చెందినట్లు ఆదివారం వైద్యులు నిర్ధారించారు. బాలుడి అవయవాలు దానం చేయడానికి కుటుంబీకులు ముందుకొచ్చారు. ఆ మేరకు నేత్రాలు, మూత్రపిండం, కాలేయం, క్లోమం, చిన్న పేగులు తొలగించి చెన్నై, సేలం, ఈరోడ్, కోయంబత్తూర్‌లోని ఆస్పత్రులకు పంపారు.

పరమశివన్ (పాతచిత్రం)

జ్ఞానశేఖరన్‌పై గూండా చట్టం రద్దు

ప్యారిస్, న్యూస్‌టుడే: అన్నా విశ్వవిద్యాలయం ప్రాంగణంలో విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన కేసులో కొట్టూర్‌పురానికి చెందిన జ్ఞానశేఖరన్‌ని పోలీసులు అరెస్టు చేశారు. అతనిపై గూండా చట్టం కింద చర్యలు చేపట్టారు. అదేవిధంగా అతనికి ఈ కేసులో కోర్టు జీవితఖైదు విధించింది. ఈ నేపథ్యంలో జ్ఞానశేఖరన్ తల్లి గంగాదేవి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన మద్రాసు హైకోర్టు.. అతనికి జీవితఖైదు శిక్ష విధించడంతో గూండా చట్టాన్ని రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

అమరజీవికి ఘన నివాళి

వడపళని, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా 'అమరజీవి పొట్టి శ్రీరాములు స్మారక సమితి' సభ్యులు స్థానిక ఆంధ్ర బాలానంద సంఘంలో సోమవారం ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సమితి ఉపాధ్యక్షుడు డాక్టర్ దిట్టకవి అనంత పద్మనాభమూర్తి మాట్లాడుతూ.. అమరజీవి ఆత్మబలిదానం మూలంగా ఆంధ్ర రాష్ట్రం మాత్రమే ఏర్పడలేదని, అనంతరం దేశమంతా భాషా ప్రాతిపదికన అనేక రాష్ట్రాల ఆవిర్భావానికి మార్గం సుగమమైందని చెప్పారు. మాతృభాషా పరిరక్షణలో మరింత శ్రద్ధ చూపుతూ ఆ దిశగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. సమితి కార్యదర్శి దామెర్ల పద్మావతి, డాక్టర్ కల్పనా గుప్తా, శివసుబ్రహ్మణ్యం, గుర్రం బాలాజీ పాల్గొన్నారు.

డీఎంకే నిర్వాహకుడిపై సీమాన్ దాడి

వేళచ్చేరి, న్యూస్‌టుడే: డీఎంకే నిర్వాహకుడిపై సీమాన్, ఆ పార్టీకి చెందిన వారు దాడి చేయడం కలకలం సృష్టించింది. కడలూర్ జిల్లా విరుధాచలంలో ఆదివారం ప్రభుత్వ ఉద్యోగుల సంఘాల తరఫున నిర్వహించిన రాష్ట్రస్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా ఎన్టీకే చీఫ్ కో-ఆర్డినేటర్ సీమాన్ పాల్గొన్నారు. అప్పుడు 20 అంశాల డిమాండ్లు ప్రస్తావించారు. సమావేశం ముగిసిన తర్వాత సీమాన్ కారు ఎక్కుతుండగా అక్కడ ఉన్న కడలూర్ జిల్లా డీఎంకే వాణిజ్య విభాగం ఎగ్జిక్యూటివ్ రంగన్ అడ్డుకొని అనుచిత వ్యాఖ్యలు తెలిసింది. ఆగ్రహించిన సీమాన్, ఆయన మద్దతుదారులు రంగన్‌పై దాడి చేశారు. అనంతరం రంగన్‌ను అరెస్టు చేయాలని ఎన్టీకే కార్యకర్తలు రాస్తారోకో చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రంగన్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

4 సెక్షన్ల కింద కేసు నమోదు

వేళచ్చేరి: డీఎంకే నిర్వాహకుడిపై దాడి జరిపిన సీమాన్‌పై 4 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. దాడికి గురైన రంగన్ కూడా సీమాన్, ఆయన పార్టీ నిర్వాహకులపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. రంగన్‌పై రెండు సెక్షన్ల కింద కేసు నమోదైంది.

ముగిసిన ఫార్ములా-4 రేసింగ్ పోటీలు

కాంచీపురం, న్యూస్‌టుడే: కాంచీపురం జిల్లా ఇరుంగాట్టుకోట్టై ప్రాంతంలో నిర్వహించిన ఫార్ములా-4 ఇండియన్ ఛాంపియన్‌షిప్ రేసింగ్ ఫైనల్స్‌లో చెన్నై టర్బో రైడర్స్ జట్టు ఆటగాళ్లు రెండు, మూడో స్థానాల్లో నిలవగా టైటిల్‌ను కెన్యా రైడర్ షేన్‌శాంతారియా గెలుచుకున్నాడు. 14కుపైగా దేశాల నుంచి రైడర్లు పాల్గొన్నారు. చివరి రౌండ్‌లో ఫ్రెంచ్ ఆటగాడు చానెల్ రోడ్జ (కికాస్ కింగ్స్ బెంగళూరు జట్టు నుంచి) విజేతగా నిలిచి మొదటిస్థానంలో నిలిచాడు. చెన్నై టర్బో రైడర్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహించిన 15 ఏళ్ల కెన్యా ఆటగాడు షేన్ శాంతారియా రెండో స్థానంలో నిలిచాడు. చెన్నై టర్బో రైడర్స్‌కు ప్రాతినిధ్యం వహించిన భారత్ రైడర్ వీర్ షేత్ మూడో స్థానంలో నిలిచాడు. అగ్రస్థానంలో నిలిచిన ముగ్గురు ఆటగాళ్లను బహుమతులు, ట్రోఫీలతో సత్కరించారు. ఐదు రౌండ్లలో అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చిన కెన్యాకు చెందిన షేన్ శాంతారియా ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను గెలుచుకొని రికార్డు సృష్టించాడు.

ట్రోఫీలతో విజేతలు

ముల్లై పెరియార్ డ్యామ్ పరిశీలన

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ డైరెక్టర్ గిరిధర్ నేతృత్వంలోని బృందం ముల్లై పెరియార్ డ్యామ్ స్థిరత్వం, నిర్వహణను పరిశీలించింది. తేని జిల్లా ముల్లై పెరియార్ ఆనకట్ట భద్రతపై జాతీయస్థాయి నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం 2024లో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ తరఫున ఏడుగురు సభ్యుల పర్యవేక్షణ బృందాన్ని నియమించింది. ఈ బృందాలు మార్చి 22న మొదటి, గతనెల 10న రెండో తనిఖీ చేపట్టారు. సోమవారం మూడో తనిఖీ నిర్వహించారు.

పుంగనూరు ఎద్దు రూ.3 లక్షలకు కొనుగోలు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: చెన్నైలోని జాతీయ పాడి అభివృద్ధి బోర్డు(ఎన్‌డీడీబీ) తరఫున పుంగనూరు ఎద్దును రూ.3 లక్షలకు కొనుగోలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మహేశ్ అనే వ్యక్తి ఏడాది కిందట రూ.లక్షకు పుంగనూరు ఎద్దు కొనుగోలు చేసి రావణుడు అనే పేరు పెట్టుకుని పెంచాడు. ఎద్దు వీర్యం నాణ్యతగా ఉండటంతో రూ.3 లక్షలకు కొన్నట్లు అధికారులు తెలిపారు. ఆ వీర్యాన్ని ఉపయోగించి దేశవాళీ పశువుల సంఖ్యను పెంచనున్నట్లు పేర్కొన్నారు.

ఆహారం కోసం వాహనాలను అడ్డుకున్న ఏనుగు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: తింబం కొండ మార్గంలో ఆదివారం మధ్యాహ్నం అడవి నుంచి బయటకు వచ్చిన ఓ ఏనుగు వాహనాలను అడ్డుకుంది. దీంతో భయాందోళనకు గురైన చోదకులు కిటికీలు మూసి లోపలే ఉండిపోయారు. వాహనాల వద్దకు వచ్చిన ఏనుగు ఆహారం కోసం వెతుకులాడింది. ఏమీ దొరక్కపోవడంతో కాసేపు రోడ్డుపై సంచరించి అడవిలోకి వెళ్లిపోయింది.


లారీలో వెతుకుతున్న ఏనుగు

ఖైదీల తరఫున బంధువులు ఎస్ఐఆర్ ఫారాలు సమర్పించవచ్చు

ప్యారిస్, న్యూస్‌టుడే: ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(ఎస్ఐఆర్) ఫారాలను జైల్లో ఉన్న ఖైదీలు వారి బంధువుల ద్వారా సమర్పించవచ్చని ఎన్నికల కమిషన్ తెలిపింది. మదురైకి చెందిన రాజా అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎం.ఎం.శ్రీవాస్తవ, జస్టిస్ అరుళ్‌మురుగన్ ధర్మాసనంలో సోమవారం విచారణకు వచ్చింది. ఖైదీల తరఫున బంధువులు ఫారాలను పూర్తి చేసి ఇవ్వొచ్చని, లేదా ఓటరు జాబితాలో పేరు చేర్చే సమయంలో దరఖాస్తు చేసుకోవచ్చని ఎన్నికల కమిషన్ తరఫున తెలిపారు. ఈ వివరణను పిటిషన్‌గా దాఖలు చేయాలని ఉత్తర్వులు ఇచ్చిన న్యాయమూర్తులు తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేశారు.

16 స్థానాలు కోరుతాం: ఖాదర్ మొహిదీన్

ఆర్కేనగర్: ముస్లిం సమాజం కోసం 16 స్థానాలు కోరనున్నామని ఇండియా యూనియన్ ముస్లిం లీగ్ కట్చి అధ్యక్షుడు ఖాదర్ మొహిదీన్ తెలిపారు. సోమవారం తంజావూర్‌లో విలేకరులతో మాట్లాడారు. జనవరి 28న స్వామిమలై మైదానంలో మహల్లా జమాత్ సమన్వయ మహానాడు జరగనుందన్నారు. మహానాడు భాజపాకు వ్యతిరేకం కాదన్నారు. తిరుప్పరకుండ్రం సమస్యకు, ముస్లింలకు ఎలాంటి సంబంధం లేదన్నారు. తాము సోదరుల్లా కలిసిమెలిసి ఉన్నామని చెప్పారు. శాసనసభ ఎన్నికల్లో 20 స్థానాల్లో పోటీ చేయాలని నిర్వాహకులు కోరుతున్నారని, డీఎంకే చర్చలకు పిలిచినప్పుడు ఈ విషయం తెలియజేస్తామన్నారు. ముస్లింలకు 16 స్థానాలు కోరగా కరుణానిధి అంగీకరించి కేటాయించారని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా 16 సీట్లు కేటాయించాలన్నారు. 5 స్థానాలు ముస్లిం లీగ్ పార్టీకి కేటాయించాలని తెలిపారు.

పవళవణ్ణన్ సబ్‌వే పరిశీలన

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై కోడంబాక్కం జోన్‌లోని పవళవణ్ణన్ సబ్‌వేను చెన్నై మహానగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్ మహేశ్‌కుమార్ సోమవారం పరిశీలించారు. ఇటీవల నగరంలో భారీవర్షాలు కురిసిన నేపథ్యంలో 142వ డివిజన్ జోన్స్ రోడ్డులోని పవళవణ్ణన్ సబ్‌వేలో నీరు కారుతున్నట్లు చెన్నై మహానగర పాలకసంస్థ దృష్టికి వెళ్లింది. ఈ నేపథ్యంలో డిప్యూటీ మేయర్ మహేశ్‌కుమార్ సోమవారం ఆ సబ్‌వేను పరిశీలించారు. సబ్‌వే గోడల నుంచి నీరు కారడాన్ని పరిశీలించి వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వెంట జోన్ కమిటీ ఛైర్మన్ కృష్ణమూర్తి, చీఫ్ ఇంజినీరు శంకరవేలు, చెన్నై మెట్రోవాటర్ బోర్డు ఇంజినీరు విజయకుమార్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణకు యత్నం

ఆర్డీవోకు అన్నాడీఎంకే ఫిర్యాదు

తిరుత్తణి, న్యూస్‌టుడే: తిరుత్తణిలో ప్రభుత్వ భూమిని ఆక్రమించే ప్రయత్నాన్ని ఆపాలని అన్నాడీఎంకే విద్యార్థి సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శి జయశేఖర్ బాబు నేతృత్వంలో నగర మండలి మాజీ సభ్యులు కేబుల్ సురేశ్, మునుసామి, నాగూర్ పిచ్చై తదితరులు తిరుత్తణి ఆర్డీవో కనిమొళికి ఫిర్యాదు అందించారు. మున్సిపాలిటీలోని ఇంద్రానగర్‌లో సర్వే నం.286లో దాదాపు అర ఎకరం ప్రభుత్వ భూమి ఉందన్నారు. ఆ భూమిని నకిలీ పత్రాలతో కబ్జా చేసేందుకు కొందరు చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవాలని, ఇళ్లు లేని పేదలకు ఉచితంగా పట్టాలు అందించాలని కోరారు.

(c) eenadu

వేదికపై చిత్రబృందంతో ప్రేమలత విజయకాంత్ తదితరులు

షణ్ముగ పాండియన్ దక్షిణాది అమితాబ్

శరత్‌కుమార్

చెన్నై, న్యూస్‌టుడే: షణ్ముగ పాండియన్, శరత్‌కుమార్ ప్రధానపాత్రల్లో నటించిన 'కొంబుసీవి' ఆడియో ఆవిష్కరణ కార్యక్రమం చెన్నై నగరంలో ఆదివారం సాయంత్రం జరిగింది. కార్యక్రమంలో దర్శకనటుడు ఎస్.ఎ.చంద్రశేఖర్ మాట్లాడుతూ... దివంగత నటుడు విజయకాంత్ కళ్లల్లో కనిపించే ఫైర్, వేగం ఆయన కుమారుడు షణ్ముగ పాండియన్‌లోనూ ఉన్నాయన్నారు. ప్రపంచంలో మార్పు ఒక్కటే మారనిదని, సామాజికం, రాజకీయం, సినీ రంగం అంటూ అన్ని రంగాల్లోనూ అది ఉందని తెలిపారు. ఆ మార్పును ఎవరూ అడ్డుకోలేరని, మార్పునకు తగినట్లు యువత విజయాలు అందుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ప్రజలూ మార్పును కోరుకుంటున్నారని తెలిపారు. షణ్ముగ పాండియన్ మాట్లాడుతూ... 'వరుత్తపడాద వాలిబర్ సంఘం' సినిమా చూసి దర్శకుడు పొన్‌రామ్‌తో కలిసి సినిమా చేయాలని భావించానని, ప్రస్తుతం అది సాధ్యమైందని పేర్కొన్నారు. ఇది సీరియస్‌తో కూడిన కథ అని, దానిని దర్శకుడు హాస్యం కలబోతతో చెప్పారని తెలిపారు. శరత్‌కుమార్ మాట్లాడుతూ... ఈ చిత్రంలో మామ-అల్లుడిగా తాను, షణ్ముగ పాండియన్ నటించలేదని, జీవించామని తెలిపారు. షణ్ముగ పాండియన్ దక్షిణాది అమితాబ్ అని, ఆయన తన ఎత్తుకు తగిన కథలను ఎంచుకుని నటించాలని సూచించారు. కార్యక్రమంలో సినీ గేయరచయిత స్నేగన్, దర్శకులు ఎం.రాజేశ్, మిత్రన్ ఆర్.జవహర్, పొన్ రామ్, సంగీత దర్శకుడు యువన్ శంకర్‌రాజా, షణ్ముగ పాండియన్ తల్లి, డీఎండీకే ప్రధానకార్యదర్శి ప్రేమలత, సోదరుడు విజయ ప్రభాకరన్ తదితరులు పాల్గొన్నారు.

నాకు నచ్చిన నటుడు ధనుష్

అరుణ్ విజయ్

చెన్నై, న్యూస్‌టుడే: తిరుకుమరన్ దర్శకత్వంలో అరుణ్ విజయ్ నటించిన 'రెట్టతల' చిత్రం ఈ నెల 25న విడుదల కానున్న సందర్భంగా చెన్నై సాలిగ్రామంలో ప్రీరిలీజ్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో దర్శకుడు ఎ.ఆర్.మురుగదాస్ మాట్లాడుతూ... సినిమా టైటిల్ మొదట తన వద్ద ఉందని, దర్శకుడి కోరిక మేరకు దానిని ఆయనకు ఇచ్చానని తెలిపారు. తన వద్ద సహాయ దర్శకుడిగా పనిచేసిన ఆయన్ను 'మాన్ కరాతే' ద్వారా దర్శకుడిగా చిత్రసీమకు పరిచయం చేశానని గుర్తు చేసుకున్నారు. ఆయన తర్వాతి చిత్రాన్ని తన నిర్మాణ సంస్థ కోసం చేయాలని కోరారు. అరుణ్ విజయ్ మాట్లాడుతూ... చిత్రంలో రెండు పాత్రల్లో నటించానన్నారు. 'ఇడ్లీ కడై' చిత్రీకరణ సమయంలో ఈ చిత్రంలోని సన్నివేశాలను ధనుష్‌కు చూపించానని, అవి ఆయనకు బాగా నచ్చాయని తెలిపారు. తన అభ్యర్థన మేరకు ఈ చిత్రం కోసం ఆయన ఓ పాటను పాడారని వెల్లడించారు. తనకు నచ్చిన చిత్రం 'ఎన్నై అరిందాల్' అని, తనకు నచ్చిన నటుడు 'ధనుష్' అని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు బాలాజీ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వేదికపై అరుణ్ విజయ్ తదితరులు

మేల్‌మరువత్తూర్‌లో శక్తి దీక్షలు ప్రారంభం

మహాబలిపురం, న్యూస్‌టుడే: తైపూస జ్యోతిని పురస్కరించుకొని మేల్‌మరువత్తూర్ ఆదిపరాశక్తి సిద్ధర్ పీఠంలో సోమవారం ఉదయం శక్తి దీక్షలను ఆదిపరాశక్తి ఆధ్యాత్మిక ఉద్యమ ఛైర్‌పర్సన్ లక్ష్మీ బంగారు అడిగళార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదిపరాశక్తి అమ్మవారికి తెల్లవారు జామున ప్రత్యేక అభిషేకాలు, ఆరాధనలు నిర్వహించారు. జనవరి 31వ తేదీతో దీక్షలు ముగుస్తాయి. దీక్ష చేపట్టి ఆలయానికి వచ్చే భక్తుల కోసం అన్ని వసతులు కల్పిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఆదిపరాశక్తి ఆధ్యాత్మిక ఉద్యమ వైస్ ఛైర్మన్లు అన్బళగన్, సెంథిల్ కుమార్, శ్రీదేవి రమేష్, ఉమాదేవి జయగణేశ్ తదితరులు పాల్గొన్నారు.

మాలధారణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న లక్ష్మీ బంగారు అడిగళార్

వీమీశ్వరాలయంలో బాలాలయం

శ్రీపెరుంబుదూర్, న్యూస్‌టుడే: కాంచీపురం జిల్లా ఒరగడం సమీపం సెరపణంజేరిలోని పురాతన వీమీశ్వరాలయంలో పునరుద్ధరణ పనులు చేపట్టి కుంభాభిషేకం నిర్వహించాలని రెండేళ్ల క్రితం ఆలయానికి విచ్చేసిన దేవాదాయశాఖ మంత్రి శేఖర్‌బాబును గ్రామస్థులు కోరారు. ఆ మేరకు దేవాదాయ శాఖ పునరుద్ధరణకు నిధులు కేటాయించడంతో సోమవారం పనులు చేపట్టడానికి బాలాలయం పూజలు ఆదివారం సాయంత్రం నిర్వహించారు. సోమవారం రెండో కాల యాగ పూజలు ప్రారంభమయ్యాయి.

కోర్టు ధిక్కరణ కేసులో క్షమాపణలు కోరిన ఈడీ అధికారి

ప్యారిస్, న్యూస్‌టుడే: సినీ నిర్మాత ఆకాష్ భాస్కరన్ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) సహాయ సంచాలకులు వికాష్ కుమార్ మద్రాసు హైకోర్టులో హాజరై బేషరతుగా క్షమాపణలు కోరారు. టాస్మాక్ అక్రమాల వ్యవహారమై ఆకాష్ భాస్కరన్‌కు చెందిన ప్రాంతాల్లో సోదాలు చేపట్టిన ఈడీ పత్రాలు స్వాధీనం చేసుకుంది. ఈడీ చర్యలను సవాలు చేస్తూ ఆకాష్ భాస్కరన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన మద్రాసు హైకోర్టు.. పత్రాలు అప్పగించాలని, అతనిపై చర్యలు చేపట్టకూడదని ఉత్తర్వులు ఇచ్చింది. స్వాధీనం చేసుకున్న పత్రాల ఆధారంగా ఈడీ అప్పిలేట్ అధికారి నోటీసులు జారీచేసినట్లు తెలిపి ఆకాష్ భాస్కరన్‌కు ఈడీ సమన్లు పంపింది. ఈ నేపథ్యంలో ఆకాష్ భాస్కరన్ కోర్టు ధిక్కరణ కేసు దాఖలు చేశారు. ఈ కేసు న్యాయమూర్తులు జస్టిస్ ఎమ్ఎస్ రమేష్, జస్టిస్ లక్ష్మీ నారాయణన్ ధర్మాసనంలో సోమవారం మళ్లీ విచారణకు వచ్చింది. ఈడీ అసిస్టెంట్ డైరక్టర్ వికాష్ కుమార్ హాజరై బేషరతుగా క్షమాపణలు కోరారు. ఈడీ అప్పిలేట్ కమిషన్ ఛైర్మన్ ప్రదీప్‌కుమార్ ఉపాధ్యాయ, అడ్మినిస్ట్రేటివ్ రిజిస్ట్రార్ నజ్రిన్ సిద్ధిక్ గైర్హాజరవడంతో జనవరి 19న హాజరవ్వాలని ఉత్తర్వులు ఇచ్చారు.

బహుళార్థ సాధక కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై 78వ డివిజన్‌లోని నరసింగ పెరుమాళ్ ఆలయవీధిలో బహుళార్థ సాధక కేంద్రం నిర్మాణ పనులకు మంత్రి పి.కె.శేఖర్‌బాబు శంకుస్థాపన చేశారు. స్థానిక కౌన్సిలర్ డివిజన్ అభివృద్ధి నిధి కింద రూ.49.70 లక్షలతో 750 చ.అ వైశాల్యంలో నిర్మించనున్నారు. పనులకు సోమవారం మంత్రి పి.కె.శేఖర్‌బాబు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మేయర్ ప్రియ, జోన్ కమిటీ ఛైర్మన్ సరితా మహేశ్‌కుమార్, స్థాయీ సంఘం సభ్యుడు వేలు, డివిజన్ కౌన్సిలర్లు రాజేశ్వరి శ్రీధర్, సుమతి, పునితవతి ఎత్తిరాజన్ తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి పి.కె.శేఖర్‌బాబు, మేయర్ ప్రియ తదితరులు

క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందజేత

చెన్నై, న్యూస్‌టుడే: మాల్దీవుల్లో జరిగిన 7వ క్యారమ్ ప్రపంచకప్ పోటీల్లో పతకాలు గెలిచిన రాష్ట్ర క్రీడాకారులు కీర్తనకు రూ.కోటి, ఖాసిమాకు రూ.50లక్షలు, మిత్రకు రూ.40లక్షలను ప్రభుత్వం తరపున ప్రోత్సహకాలుగా అందించనున్నట్లు ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించారు. సచివాలయంలో సోమవారం కీర్తన, ఖాసిమాలకు బ్యాంకు చెక్కులు అందించి శుభాకాంక్షలు తెలిపారు. చెన్నైలో జరిగిన స్క్వాష్ ప్రపంచ కప్-2025 టోర్నీ టైటిల్‌ను భారత జట్టు కైవసం చేసుకున్న సందర్భంగా క్రీడాకారులు జోష్నా చిన్నప్ప, అభయ్ సింగ్, అనాహత్ సింగ్, వేలవన్ సెంథిల్‌కుమార్, వారి కోచ్‌లూ ముఖ్యమంత్రిని సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. దిల్లీలో ఈనెల 9న జరిగిన 3వ సీఐఐ స్పోర్ట్స్ బిజినెస్ అవార్డ్స్-2025లో తమిళనాడు స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ అథారిటీకి అందించిన 'ది బెస్ట్ స్టేట్ ప్రమోటింగ్ స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ అవార్డ్'ను ముఖ్యమంత్రికి ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ చూపించారు.

కీర్తనకు బ్యాంకు చెక్కు అందిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్

ఉపకరణాలతో క్రీడాకారులు

రాష్ట్ర వ్యాప్తంగా కలైజ్ఞర్ క్రీడా కిట్ల పంపిణీ

సైదాపేట, న్యూస్‌టుడే: చెన్నై మహానగర పాలక సంస్థలోని 200 డివిజన్లకు క్రీడా ఉపకరణాలతో 'కలైజ్ఞర్ క్రీడా కిట్'లను పంపించే కార్యక్రమం సోమవారం చెన్నై నెహ్రూ స్టేడియంలో జరిగింది. ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ పాల్గొని కిట్లు తీసుకెళ్లే వాహనాలను జెండా ఊపి సాగనంపారు. అలాగే చెన్నై, తిరువళ్లూరు, కోయంబత్తూరు, తిరుప్పూరు జిల్లాల్లోని నగరపాలక సంస్థలకు క్రీడా ఉపకరణాలు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా చెన్నై కార్పొరేషన్‌కు చెందిన మండల కమిటీ ప్రతినిధులకు కిట్లను అందజేశారు. కార్యక్రమంలో మంత్రులు కేఎన్ నెహ్రూ, మా.సుబ్రమణియన్, శేఖర్‌బాబు, మేయర్ ప్రియ, ఎమ్మెల్యే పరందామన్, పలువురు అధికారులు, అంతర్జాతీయ పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులు పాల్గొన్నారు.

'గుడ్ బ్యాడ్ అగ్లీ'లో ఇళయరాజా పాటలు ఉపయోగించం

మైత్రి మూవీ మేకర్స్

ప్యారిస్, న్యూస్‌టుడే: నటుడు అజిత్ నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమాలో సంగీత దర్శకుడు ఇళయరాజా పాటలను ఉపయోగించమని మైత్రి మూవీ మేకర్స్ మద్రాసు హైకోర్టులో హామీ ఇచ్చింది. ఏప్రిల్ 10న విడుదలైన 'గుడ్ బ్యాడ్ అగ్లీ'లో తన అనుమతి లేకుండా పాటలు వినియోగించినట్లు ఇళయరాజా తరపున దాఖలైన కేసును విచారించిన మద్రాసు హైకోర్టు మధ్యంతర స్టే విధించింది. ఈ ఉత్తర్వులను ఎత్తివేయాలని తెలిపి సినిమా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. పిటిషన్ సోమవారం న్యాయమూర్తి జస్టిస్ రామమూర్తి ఎదుట విచారణకు వచ్చింది. 'గుడ్ బ్యాడ్ అగ్లీ'లో ఇళయరాజా పాటలు ఉపయోగించమని మైత్రి మూవీ మేకర్స్ తరపున హామీ ఇచ్చారు.

పూండి చెరువు

నిండుకుండల్లా చెన్నై చెరువులు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: పూండి, పుళల్, చోళవరం, చెంబరంబాక్కం, కన్నన్‌కోట్టై చెరువుల్లో నిల్వజేసే నీటిని చెన్నై నగర తాగునీటి అవసరాలు తీరుతున్నాయి. ఈ 5 చెరువుల్లో 11.757 టీఎంసీల నీటిని నిల్వజేయవచ్చు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెరువులకు భారీగా నీరు చేరుకుంది. సోమవారం పూండి, పుళల్, చెంబరంబాక్కం చెరువులు పూర్తిగా నిండాయి. 1996 తర్వాత ఈ 3 చెరువులు పూర్తిగా నిండటం గమనార్హం. పూండి చెరువులో 3.231 టీఎంసీలు, పుళల్ చెరువులో 3.300 టీఎంసీలు, చెంబరంబాక్కం చెరువులో 3.645 టీఎంసీల నీరుంది. చోళవరం చెరువులో 532 మిలియన్ క్యూసెక్‌లు, కన్నన్‌కోట్టై చెరువులో 433 క్యూసెక్‌ల నీరుంది. మొత్తం 5 చెరువుల్లో కలిపి 11.141 టీఎంసీల నీరుంది. చెన్నై తాగునీటి అవసరాలకు ఇప్పట్లో ఇబ్బంది లేదని అధికారులు తెలుపుతున్నారు.

టాస్మాక్ విక్రయాలతో మహిళా హక్కుల మొత్తం ఇస్తున్నారు

వేళచ్చేరి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో టాస్మాక్ మద్యం దుకాణాల ద్వారా దోచుకున్న డబ్బుతో మహిళలకు నెలకు రూ.1000 డీఎంకే ప్రభుత్వం అందిస్తోందని పీఎంకే గ్రీన్ హోం ల్యాండ్ అధ్యక్షురాలు సౌమ్య అన్బుమణి విమర్శించారు. పీఎంకే తరపున తమిళనాడు మహిళ హక్కుల పునరుద్ధరణ యాత్రలో భాగంగా విళుపురం సమీపంలోని గొయ్యాతోపులో సోమవారం మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. విళుపురం జిల్లా విద్యలో వెనుకబడి ఉందని, టాస్మాక్ మద్యం విక్రయాల్లో ముందుందని ఆమె తెలిపారు. ఇక్కడ పాఠశాల విద్యార్థుల కూడా మద్యం తాగుతుండటం ఆవేదన కలిగిస్తోందన్నారు. చెన్నైలో జనగణన చేపట్టాలనే డిమాండ్‌తో నిరసన చేపట్టనున్నట్లు వివరించారు.

మాట్లాడుతున్న సౌమ్య అన్బుమణి

జిల్లా ఆరోగ్యశాఖకు కార్ల వితరణ

కాంచీపురం, న్యూస్‌టుడే: కాంచీపురం జిల్లా శ్రీపెరుంబుదూర్‌లో హ్యుందాయ్ మోటారు వాహనాల తయారీ పరిశ్రమ నడుస్తోంది. ఈ సంస్థ తరపున జిల్లా ఆరోగ్యశాఖకు అధునాతన వసతులతో కూడిన 3 ఎలక్ట్రిక్ కార్లను వితరణగా అందజేసే కార్యక్రమం సోమవారం కాంచీపురం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో జరిగింది. కలెక్టర్ కలైసెల్వికి హ్యుందాయ్ సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ హూమిన్ హూ నమూనా తాళాలను అందజేశారు.

రాయపురం నుంచే పోటీ: జయకుమార్

సైదాపేట, న్యూస్‌టుడే: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తాను రాయపురం నుంచే పోటీ చేస్తానని అన్నాడీఎంకే మాజీ మంత్రి జయకుమార్ స్పష్టం చేశారు. అన్నాడీఎంకే ప్రధాన కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ... ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశావహులకు దరఖాస్తుల పంపిణీ కార్యక్రమానికి మొదటి రోజే భారీ స్పందన కనిపించిందని అన్నారు. మైలాపూర్ నియోజకవర్గంలో తాను పోటీ చేయడం లేదని, 25ఏళ్లుగా విజయాన్ని అందించిన రాయపురం నుంచే పోటీ చేస్తానని చెప్పారు. ఊపిరున్నంత వరకు అన్నాడీఎంకేలోనే ఉంటానని స్పష్టం చేశారు.

ఆహార భద్రతా ప్రమాణాలపై అవగాహన

అరక్కోణం, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా ఆర్కాడు పట్టణంలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో పట్టణ వ్యాపారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పొన్ శరవణన్ నేతృత్వంలో ఆదివారం సాయంత్రం ఆహార భద్రతా ప్రమాణాలపై అవగాహన శిబిరం జరిగింది. ఇందులో ఆర్కాడు పట్టణం ఆల్ ట్రేడర్స్ అసోసియేషన్, హోటల్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. ఆహార భద్రతా విభాగం అధికారులు ఆహార భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించారు. నాణ్యమైన ఉత్పత్తులను విక్రయించాలని సూచించారు.

గోవుల అక్రమ రవాణా అడ్డుకోండి

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు జిల్లా వేలూరు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు చట్టవిరుద్ధంగా ఆవులను పట్టుకుని అమ్మకానికి ఇతర జిల్లాలకు తరలిస్తున్నారని హిందూ మున్నని గో సంరక్షకులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ సుబ్బులక్ష్మిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అందులో.. ఈనెల 13వ తేదీ వేలూరు కార్పొరేషన్‌లోని ఓ కాంట్రాక్టర్ 15కి పైగా ఆవులను పట్టుకుని వాటిని వాహనంలో తీసుకెళ్తుండగా ఓ ఆవు చనిపోయిందని, కావున ఆవుల అక్రమ రవాణాను అడ్డుకోవాలని కోరారు.

పుదుచ్చేరిలో కాంగ్రెస్ పాదయాత్ర

ప్రారంభించనున్న సోనియా గాంధీ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరిలో ఎన్నార్ కాంగ్రెస్- భాజపా ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పాదయాత్ర నిర్వహించనుంది. పుదుచ్చేరి శాసనసభ ఎన్నికలపై సమీక్ష సమావేశం దిల్లీలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగింది. పుదుచ్చేరి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యలింగం నేతృత్వంలో నిర్వాహకులు ఆదివారం సాయంత్ర హస్తినకు వెళ్లారు. వారికి సోనియాగాంధీ విందు ఏర్పాటు చేశారు. పొంగల్ తర్వాత పుదుచ్చేరిలో పాదయాత్ర నిర్వహించనున్నట్లు, ప్రారంభించేందుకు రావాలని సోనియా గాంధీ, ప్రియాంకాను ఆహ్వానించారు. సోనియా వచ్చేందుకు అంగీకరించినట్లు పార్టీ వర్గీయులు వెల్లడించారు.

2,930 పెంపుడు జంతువులకు లైసెన్సులు

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై నగరంలో వరుసగా మూడు రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక శిబిరాల ద్వారా 2,930 పెంపుడు జంతువుల యజమానులకు లైసెన్సులను చెన్నై మహానగర పాలకసంస్థ అందించింది. పిల్లి, కుక్క వంటి పెంపుడు జంతువుల యజమానులకు లైసెన్సులు అందించే ప్రక్రియను సులభతరం చేసేలా నగరంలో ప్రత్యేక శిబిరాలను జీసీసీ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. 12, 13, 14 తేదీల్లో మొత్తం 15 చోట్ల శిబిరాలను నిర్వహించి 2,930 పెంపుడు జంతువులకు యాంటీ రేబిస్ టీకాలు వేసి, మైక్రోచిప్‌ను అమర్చి వాటి యజమానులకు లైసెన్సులు అందజేశారు.

చౌక దుకాణాల సిబ్బంది డిమాండ్లు నెరవేర్చాలి

సైదాపేట, న్యూస్‌టుడే: చౌక దుకాణాల్లో పనిచేసే సిబ్బంది డిమాండ్లు నెరవేర్చాలని మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే కార్యకర్తల హక్కుల పరిరక్షణ కళగం సమన్వయకర్త ఒ.పన్నీర్‌సెల్వం డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... పలు శాఖల నియంత్రణలో ఉండే చౌక దుకాణాలను ఒకే శాఖ కిందకు తెస్తామని డీఎంకే ఎన్నికల హామీ ఇచ్చిందన్నారు. అయితే ఇంతవరకు ఆ హామీని నెరవేర్చేందుకు చర్యలు తీసుకోలేదని, సిబ్బంది డిమాండ్లు నెరవేర్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు.

18న మైనారిటీల హక్కుల దినోత్సవం

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు కలెక్టరేట్‌లో ఈనెల 18న మైనారిటీ ప్రజల హక్కుల దినోత్సవం నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రతాప్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మైనారిటీ వర్గాల ప్రజలు కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు.

క్రైం కార్నర్

బస్సు బోల్తాపడి ఇద్దరి దుర్మరణం

అరక్కోణం, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై జిల్లా నేంబాక్కం తాలూకా పెరుంకట్టూరు గ్రామానికి చెందిన కుమరేశన్(50) భవన నిర్మాణ కార్మికుడు. ఈయన కుమార్తె గర్భవతి కావడంతో రాణిపేట సమీపం మేచ్చేరి గ్రామానికి ఆదివారం సాయంత్రం ఓ ప్రైవేటు బస్సులో కుటుంబ సభ్యులు, బంధువులు కలిపి మొత్తం 30 మంది బయల్దేరారు. బస్సు ఆర్కాడు సమీపంలో వెళ్తుండగా అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తాపడింది. ప్రమాదంలో కుమరేశన్(50), ఆయన బావమరిది పెరుమంతంగల్ గ్రామానికి చెందిన రైతు రాజీవ్‌గాంధీ(42) అక్కడికక్కడే మృతిచెందారు. మిగిలినవారికి గాయాలయ్యాయి. వారిని స్థానికులు ఆర్కాడు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

నీటమునిగి తాత, మనవడు...

ఆర్కేనగర్: తంజావూర్ జిల్లా తంజావూర్ పట్టణం సమీపంలోని కడువెలి గ్రామానికి చెందిన సెల్వం కుమారులు గిరినాథ్(14) అచ్చనూర్ ప్రభుత్వ మహోన్నత పాఠశాలలో 9వ తరగతి, విఘ్నేష్(10) ఐదో తరగతి చదువుతున్నారు. ఇదిలా ఉండగా ఆదివారం వారి తాత బాలకృష్ణన్(65).. మనవళ్లను తీసుకుని కావేరి నది చెక్‌డ్యామ్‌లో చేపలు పట్టేందుకు వెళ్లారు. అక్కడ ప్రమాదవశాత్తు ముగ్గురు నీటిలో మునిగిపోయారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని బాలకృష్ణన్, విఘ్నేష్‌ను బయటకు తీశారు. కాసేపటికే బాలకృష్ణన్ ప్రాణాలు కోల్పోయారు. విఘ్నేష్‌ని ఆస్పత్రికి తరలించారు. ఆదివారం సాయంత్రం చెక్‌డ్యామ్‌కు 500 మీటర్ల దూరంలో గిరినాథ్ మృతదేహాన్ని గుర్తించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ట్రాక్టర్ కిందపడి యువకుడు...

అరక్కోణం: రాణిపేట జిల్లా నెమిలి సమీపం చిన్నతెర్రల్ గ్రామానికి చెందిన శరవణన్(26) ఆదివారం సాయంత్రం అసనెల్లికుప్పం వద్ద ట్రాక్టర్‌తో పొలాన్ని దున్నుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌పై నుంచి కిందపడి చక్రాల కింద చిక్కుకుని మృతిచెందాడు. నెమిలి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవరు...

గుమ్మిడిపూండి: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి సమీపం ఎళావూరులో రోడ్డు పక్కన ఆదివారం రాత్రి ఓ లారీ ఆగింది. వాహనం నుంచి దిగిన డ్రైవర్ మహ్మద్ ఇస్మాయిల్ (55) రోడ్డును దాటుతుండగా ద్విచక్ర వాహనం ఢీకొంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన్ను స్థానికులు చెన్నై స్టాన్లీ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆరంబాక్కం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో తపాలాశాఖ ఉద్యోగిని...

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: అరియలూరు జిల్లా తిరుమానూరు సమీపం సన్నవూరు మేలతెరుకి చెందిన జెనీఫర్ స్థానిక తపాలా కార్యాలయంలో పనిచేస్తోంది. ఈమె సోమవారం ఉదయం కార్యాలయానికి ద్విచక్ర వాహనంపై బయల్దేరింది. మార్గమధ్యలో సరకు వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన జెనీఫర్ అక్కడికక్కడే మృతిచెందింది. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు. ఈమెకు రెండు రోజుల్లో నిశ్చితార్థం జరుగనుండటం గమనార్హం.

జెనీఫర్ (పాతచిత్రం)

అనుమానాస్పద స్థితిలో వ్యవసాయ కూలీ...

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు సమీపం ఒత్తిక్కాడుకు చెందిన రవి వ్యవసాయ కూలీ. మద్యానికి బానిసైన అతను ఈనెల 12న అదృశ్యమయ్యాడు. పలుచోట్ల వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో కుటుంబీకులు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం పున్నపాక్కంలోని నీటి కుంటలో ఆయన మృతదేహం తేలుతుండడాన్ని మేకల కాపర్లు గుర్తించి పుల్లరంబాక్కం పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టానికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

8 కిలోల గంజాయి స్వాధీనం

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: పూందమల్లి సీఐ సుభాషిణి నేతృత్వంలో పోలీసులు స్థానిక బస్టాండ్ వద్ద సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన మహదేవ నాయక్‌ను అరెస్టు చేసి 8 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.

మత్తుమాత్రలు...

గుమ్మిడిపూండి: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి రైల్వేస్టేషన్ ప్రాంతంలో ఎస్సై రవి నేతృత్వంలో పోలీసులు సోమవారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెల్లూరు నుంచి చెన్నైకి వెళ్తున్న రైలు నుంచి దిగిన మదురైకి చెందిన సుందరపాండ్యన్, నాగరాజ్, బెంగళూరుకు చెందిన దవసి, రాణిపేటకు చెందిన కిశోర్‌కుమార్, సంతోష్ వద్ద తనిఖీ చేసి 56 మత్తుమాత్రలు, 5 గ్రాముల మత్తుపదార్థం స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను అరెస్టు చేశారు.

గంజాయి కేసు నిందితులపై గూండా చట్టం

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోయంబత్తూరు జిల్లా కినత్తుకడవు ప్రాంతంలో ఈనెల 9న గస్తీ నిర్వహించిన పోలీసులు గంజాయి విక్రయిస్తున్న కేరళకు చెందిన ఆనంద్‌కుమార్, నరేశ్‌కుమార్, జాన్‌ని అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఈ క్రమంలో వీరిపై గూండా చట్టం కింద చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కార్తికేయన్ కలెక్టర్‌కు సిఫారసు చేశారు. ఆ మేరకు జిల్లా కలెక్టర్ పవన్‌కుమార్ నిందితులపై గూండా చట్టం కింద చర్యలు చేపట్టాలని సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో నిందితులు ముగ్గురిపై గూండా చట్టం ప్రయోగించారు.

అరెస్టయిన నిందితులు

మనలి విద్యుత్తు సబ్ స్టేషన్‌లో చెలరేగిన మంటలు

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై మనలి ప్రాంతంలోని 400 కేవీ సబ్ స్టేషనులో ఆదివారం తెల్లవారు జామున అగ్నిప్రమాదం సంభవించింది. సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలను అదుపు చేశారు. తమిళనాడు విద్యుత్తు పంపిణీ సంస్థ (టీఎన్‌పీడీసీఎల్) ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జె.రాధాకృష్ణన్, టాన్‌ట్రాన్స్‌కో అధికారులు పరిశీలించారు. ప్రమాదం కారణంగా నగర వ్యాప్తంగా విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగలేదు. మరో ఇంటర్ కనెక్టింగ్ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా విద్యుత్తు లోడును అధిగమించగలిగినట్లు టాన్‌ట్రాన్స్‌కో మేనేజింగ్ డైరెక్టర్ టి.శివకుమార్ పేర్కొన్నారు.

అల్లుడిని హత్య చేసిన అత్తామామకు జీవిత ఖైదు

అరక్కోణం, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా ఆర్కాడు పంచాయతీ యూనియన్ తిమిరి సమీపం కవనూరుకు చెందిన మోహన్(72), వళర్మతి(62) భార్యాభర్తలు. వీరి కుమార్తె వెన్నిల వేలూరు సాయినాథపురానికి చెందిన జయపాల్(42)ను ప్రేమ వివాహం చేసుకుంది. ఈ దంపతులు వేలూరులో నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు కుమారులున్నారు. జయపాల్ మద్యానికి బానిసవడంతో భార్యాభర్తల మధ్య విభేదాలు తలెత్తాయి. వెన్నిల భర్త నుంచి విడిపోయి పుట్టింటికి వచ్చింది. భార్యను తన ఇంటికి తీసుకెళ్లేందుకు కవనూరు వెళ్లిన జయపాల్‌ను మామ మోహన్, అత్త వళర్మతి, భార్య ఇనుప స్తంభానికి కట్టేసి దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన జయపాల్ మృతిచెందాడు. తిమిరి పోలీసులు నిందితులు ముగ్గురిని అరెస్టు చేశారు. ఈ కేసు రాణిపేట జిల్లా సెషన్స్ కోర్టులో సోమవారం విచారణకు వచ్చింది. నేరం రుజువు కావడంతో మామ మోహన్, అత్త వళర్మతికి జీవిత ఖైదు విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

రైల్లో కళాశాల విద్యార్థుల అల్లరి

'రైల్ మదద్' యాప్‌లో తోటి ప్రయాణికుల ఫిర్యాదు

వడపళని: అరక్కోణం నుంచి చెన్నైకి సోమవారం ఉదయం 8.35 గంటల సమయంలో సబర్బన్ రైలులో గోకుల్ అనే వ్యక్తి ప్రయాణించారు. తనను కళాశాల విద్యార్థులు ఇబ్బంది పెడుతున్నట్లు గోకుల్ 'రైల్ మదద్' యాప్ ద్వారా ఆర్పీఎఫ్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే విల్లివాక్కం ఏఎస్ఐపీఎఫ్ జాన్‌సోలమన్, ఆర్పీఎఫ్ మహిళా కానిస్టేబుల్ సంతోషి ఆయన ఉన్న బోగీ వద్దకు వచ్చారు. ఏడుగురు కళాశాల విద్యార్థులు పాటలు పాడుతూ, పెద్దగా అరుస్తూ తోటి ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్నట్లు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని విల్లివాక్కం స్టేషన్‌కు తీసుకెళ్లారు.

బాలుడిని లైంగికంగా వేధించిన నలుగురు విద్యార్థుల అరెస్ట్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తంజావూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రి రోడ్డులోని మదర్ థెరిస్సా క్రీడా మైదానంలో శిక్షణ పొందుతున్న విద్యార్థుల కోసం వసతిగృహం ఉంది. ఇందులో 14ఏళ్ల విద్యార్థిపై ప్లస్‌టూ చదువుతున్న ఇద్దరు, 10వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు కలిసి గత కొన్ని నెలలుగా లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారు. సిగరెట్ తాగాలని హింసిస్తున్నారు. రోజురోజుకీ వేధింపులు అధికమవడంతో బాలుడు తల్లిదండ్రులకు చెప్పాడు. వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి పోక్సో చట్టం కింద నలుగురు విద్యార్థులను ఆదివారం అరెస్ట్ చేశారు.

పోక్సో కేసులో వ్యవసాయ కూలీ...

ఆర్కేనగర్: తంజావూర్ జిల్లా వల్లం సమీపంలోని ఓ గ్రామానికి చెందిన చిదంబరం(50) వ్యవసాయ కూలీ. ఇతను తన ఇంటికి సమీపంలో ఉంటున్న ఐదేళ్ల బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి పోక్సో చట్టం కింద చిదంబరాన్ని అరెస్ట్ చేశారు.

మత్తుపదార్థాల కేసులో నైజీరియన్...

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు సమీపం మనవాళనగర్‌లో పోలీసులు అక్టోబరులో తనిఖీ చేపట్టి నైజీరియాకు చెందిన మైఖేల్ నంబి అనే వ్యక్తిని అరెస్టు చేసి 35 గ్రాముల మత్తుపదార్థం స్వాధీనం చేసుకున్నారు. అతనిచ్చిన సమాచారం మేరకు పోలీసులు నామక్కల్‌లో దాగి ఉన్న అదే దేశానికి చెందిన ఇఫ్తాన్ మైఖేల్‌ను సోమవారం అరెస్టు చేసి 5 గ్రాముల మత్తుపదార్థాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ఎంపీ కనిమొళిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి...

ప్యారిస్: తిరుప్పరంకుండ్రంకి చెందిన భాజపా మాజీ నిర్వాహకుడు కర్మేగం ఓ యూట్యూబ్ ఛానెల్‌కి తిరుప్పరంకుండ్రం కొండ వ్యవహారమై ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా తూత్తుకుడి ఎంపీ కనిమొళి గురించి అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు డీఎంకే నేత కృష్ణపాండియన్ తిరుప్పరంకుండ్రం పోలీసులకి ఫిర్యాదు చేశారు. అనంతరం పోలీసులు దర్యాప్తు చేసి కర్మేగంపై ఐదు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, సోమవారం అరెస్టు చేశారు.

ఏటీఎం కేంద్రంలో అగ్నిప్రమాదం

కాలి బూడిదైన యంత్రంలోని నోట్లు

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు జిల్లా వేలూరు నగరం సమీపంలోని విరుపాచ్చిపురం పిళ్లయార్‌కోవిల్ వీధిలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎం కేంద్రం ఉంది. ఇందులో ఆదివారం తెల్లవారు జామున ఏటీఎం మంటలు చెలరేగాయి. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు అక్కడకు చేరుకునే లోగా యంత్రం పూర్తిగా ధ్వంసమైంది. అందులోని కరెన్సీ నోట్లు దగ్ధమయ్యాయి. ప్రమాదానికి కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదంలో ధ్వంసమైన యంత్రం

ఇనుప కడ్డీల వ్యానును ఢీకొన్న ప్రైవేటు బస్సు

తప్పిన ప్రమాదం

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: కోయంబత్తూరు నగరంలోని కౌండంపాళ్యంలో సోమవారం ప్రైవేటు సిటీ బస్సు, ఇనుప కడ్డీలతో వెళ్తున్న సరకు వ్యానును వెనుక నుంచి ఢీకొట్టింది. ప్రమాదంలో సరకు వాహనంలో ఉన్న ఇనుప కడ్డీలు బస్సు అద్దాల్లో గుండా లోపలికి చొచ్చుకెళ్లాయి. అదృష్టవశాత్తు బస్సు డ్రైవర్, ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.

బస్సులోకి చొచ్చుకెళ్లిన ఇనుప కడ్డీలు

సత్యమంగళం టైగర్ రిజర్వులో నాలుగుచోట్ల మంటలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఈరోడ్ జిల్లా సత్యమంగళం పులుల అభయారణ్యంలో నాలుగు చోట్ల మంటలు చెలరేగాయని అటవీ శాఖాధికారులు తెలిపారు. రాష్ట్రంలో జనవరి నుంచి మార్చి వరకు అటవీ ప్రాంతాల్లో మంటలు చెలరేగుతాయి. నియంత్రణకు భారత అటవీ పరిశోధన సంస్థ ఉపగ్రహాల సాయంతో పర్యవేక్షిస్తోంది. దాని ఆధారంగా సత్యమంగళం టైగర్ రిజర్వులోని టీఎన్ పాలయం ప్రాంతంలో నాలుగు చోట్ల మంటలు చెలరేగినట్టు సమాచారం రాష్ట్ర అటవీశాఖకు పంపింది. దీంతో క్షేత్రస్థాయి కార్మికులను అప్రమత్తం చేసి మంటలను అదుపు చేయడానికి చర్యలు చేపట్టినట్టు అధికారులు తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

మాట్లాడుతున్న కేంద్ర మంత్రి వర్మ, వేదికపై మంత్రి నిమ్మల, ఉపసభాపతి రఘురామ, ఎమ్మెల్యేలు

వందేభారత్ బండంత.. సందడండి

ఈనాడు డిజిటల్, భీమవరం, నరసాపురం, పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన వందేభారత్ కల సాకారమైంది. షెడ్యూల్ ప్రకారం.. విజయవాడ నుంచి సోమవారం మధ్యాహ్నం 2.20 గంటలకు నరసాపురం స్టేషన్‌కు చేరుకుంది. స్థానిక రైల్వే సిబ్బంది పూల దండలు, బెలూన్లతో సుందరంగా తీర్చిదిద్దారు. మధ్యాహ్నం 2.45కి రైల్వే, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ జెండా ఊపి ప్రారంభించారు. మంత్రి శ్రీనివాసవర్మ మాట్లాడుతూ బ్రాంచ్ లైన్‌లో నడిచే మొదటి వందేభారత్ సర్వీసుగా ఇది భారతీయ రైల్వేలో నిలుస్తుందన్నారు. నరసాపురం, భీమవరం, పాలకొల్లు, ఆకివీడు, గుడివాడ ప్రజలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారని, మరిన్ని రైళ్ల రాకపోకల అవసరాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. కార్యక్రమంలో ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు బొమ్మిడి నాయకర్, పులపర్తి రామాంజనేయులు, బొలిశెట్టి శ్రీనివాస్, వెనిగండ్ల రాము (గుడివాడ), ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, రాష్ట్ర మహిళా ఆర్థిక కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పీతల సుజాత, మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు షరీఫ్, మాజీ ఎంపీ కనుమూరు బాపిరాజు, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు, కలెక్టర్ చదలవాడ నాగరాణి, జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్యప్రకాశ్, విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ మోహిత్ సోనకియా, అధికారులు హాజరై ప్రజాప్రతినిధులను సత్కరించారు.

ఘన స్వాగతం.. విజయవాడ నుంచి నరసాపురం వచ్చిన రైలుకు జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు విద్యార్థులు, స్థానికులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో హోరెత్తించారు. అంతకు ముందు స్థానిక జనసేన కార్యాలయం నుంచి పురవీధుల్లో పెద్ద ఎత్తున నాయకులతో కలిసి కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ బైకు ర్యాలీగా స్టేషన్‌కు చేరుకున్నారు.

మీ కోసంలో 294 వినతులు

సిబ్బందితో అర్జీలు రాయించుకుంటున్న ప్రజలు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. తమ సమస్యల పరిష్కారానికి జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో అర్జీదారులు తరలివచ్చారు. కలెక్టర్ వెట్రి సెల్వి, జేసీ అభిషేక్ గౌడ, ఇతర అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా మొత్తం 294 అర్జీలు వచ్చాయి. ఆయా సమస్యల పరిష్కారానికి నిర్ణీత గడువులోపు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఎన్నేళ్లైనా రానీ.. కన్నీళ్లైనా రాలనీ!

ఏళ్లుగా నిషేధిత జాబితాలోనే భూములు

ప్రత్యేక గ్రీవెన్స్‌లో అయినా పరిష్కారం దొరికేనా..

ఈనాడు-ఏలూరు

జిల్లాలో ఫ్రీహోల్డ్, 22ఏ, చుక్కలు, అసైన్డ్‌మెంట్ భూముల యజమానులు, వాటిలో ఇళ్లు నిర్మించుకున్న వారి ఇబ్బందులు వర్ణనాతీతం. ఈ సమస్య పరిష్కరించాలని, లేకపోతే ప్రజల్లోకి వెళ్లలేకపోతున్నామని గత నెలలో జరిగిన జిల్లా సమీక్ష కమిటీ సమావేశంలో మంత్రి పార్థసారథి సహా ఏలూరు, దెందులూరు ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య, చింతమనేని ప్రభాకర్ ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన పూర్తిగా ఒక రోజు ఈ సమస్యపై గ్రీవెన్స్ తీసుకుని సాధ్యమైనంత వరకు ఆ రోజు లేదా నెలలోపు పరిష్కరించాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఆ మేరకు మంగళవారం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహిస్తున్నా బాధితులకు తెలిసేలా ప్రచారం చేయలేదు. ఎమ్మెల్యేలకు సోమవారం ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. బాధితులు లేకుండా సమస్యలను ఎలా పరిష్కరిస్తారని ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు.

☛ ఈ భవనాలు ఏలూరు శాంతినగర్ ఏడో లైనులో ఉన్నవి. ఎన్టీఆర్ హయాంలో ఇక్కడ భూములను పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించగా బ్యాంకు రుణాలు పొంది నిర్మించుకున్నారు. తీరా ఆ భూములు జల వనరుల శాఖకు చెందినవని ఐదేళ్ల క్రితం 22ఏ జాబితాలో చేర్చడంతో రిజిస్ట్రేషన్ జరగడం లేదు. ఈ ఇళ్లను కొందరు ఆడపిల్లలకు కట్న కానుకలుగా ఇచ్చారు.

ఏలూరు రామకృష్ణాపురంలో సర్వే నంబరు 6-77లో ఉన్న ఐదెకరాల భూమిని 1989లో కౌన్సిల్‌లో తీర్మానం చేసి విక్రయించగా దాన్ని కొనుగోలు చేసి చాలా మంది ఇళ్లు నిర్మించుకున్నారు. వాటికి రిజిస్ట్రేషన్ చేశారు. ఇప్పుడు వాటిని ఫ్రీహోల్డ్ జాబితాలో చేర్చి తొలగించకుండా ఇబ్బంది పెడుతున్నారని బాధితురాలు ఉండి కోమలి తెలిపారు.

☛ ఈ చిత్రంలో కనిపిస్తోంది రామసింగారం రెవెన్యూ పరిధిలోని 10 ఎకరాల భూమి. దీన్ని 30 ఏళ్ల కిందట ప్రభుత్వం సైనికుల కోటాలో ఓ సైనికుడికి కేటాయించింది. అతను దాన్ని విక్రయించగా తహసీల్దార్ ధ్రువీకరణతో వెంకట్రావు అనే వ్యక్తి కొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. అందులో 17 ఏళ్లుగా కోకో, ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారు. ఈ భూమిపై బ్యాంకు నుంచి పంట రుణాలు కూడా పొందారు. 'ఐదేళ్ల కిందట 22ఏ జాబితాలో చేర్చారు. తహసీల్దార్ నుంచి కలెక్టర్ వరకు అందరికీ అన్ని పత్రాలు అందజేశా. తీరా సైనికులకు కేటాయించినట్లు సైనిక పుస్తక రిజిస్టర్ నకలు తీసుకురావాలని ఇబ్బంది పెడుతున్నారు. వారి వద్ద ఉండే పత్రాన్ని ఎక్కడి నుంచి తేవాలని' వెంకట్రావు వాపోతున్నారు.

22ఏ కేసుల పరిష్కార వేదిక నేడు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో 22ఏ కేసుల పరిష్కారానికి మంగళవారం ప్రత్యేక వేదిక నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు.

- **ప్రభుత్వ, అటవీ పరిధిలోకి రానివి: 10 వేల ఎకరాలు**
- **జిల్లాలో ఫ్రీహోల్డ్ భూములు: 8912 ఎకరాలు**

పరిశీలన: కళ్లెదుట ప్లాంట్లు.. నీరందక పాట్లు!

నిరుపయోగంగా నీటి శుద్ధి యంత్రాలు

గుటకలు మింగుతున్న ఇంటర్ విద్యార్థులు

ఉంగుటూరు, మండవల్లి, కొయ్యలగూడెం గ్రామీణ- న్యూస్‌టుడే: జిల్లాలో 19 ప్రభుత్వ జూనియర్ కళాశాలలున్నాయి. 'నాడు-నేడు'లో ఎంపికైన కళాశాలలకు 2023లో తాగునీరు, చిన్న, పెద్ద మరమ్మతులు, మరుగుదొడ్లు, ప్రహరీలు, రంగులు, విద్యుద్దీకరణ, డీబెంచీలు, పంకాలు, కుర్చీలు తదితరాలకు ఒక్కో కళాశాలకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా రూ.7 లక్షల నుంచి రూ.80 లక్షల వరకు నిధులు కేటాయించింది. ఆర్వో ప్లాంట్లు, ఫర్నిచర్, గ్రీన్ బోర్డులు మాత్రం ప్రభుత్వం సరఫరా చేస్తుందని ప్రకటించింది. ఇందుకు ఓ గుత్తేదారు సంస్థతో ఒప్పందం చేసుకుంది. కానీ, సంస్థ నగదు చెల్లించలేదు. వారు బిగించిన ఆర్వో ప్లాంట్ల నిర్వహణను విస్మరించారు. ఫలితంగా ఆయా [illegible] కొంది. 'ఆర్వో ప్లాంట్లను త్వరలోనే గుత్తేదారు సంస్థ బిగిస్తుంది. అత్యవసరమైతే కళాశాల నిర్వహణ నిధులు వెచ్చించి మరమ్మతు చేయించుకోవచ్చు' అని డీవైఈవో శేఖర్‌బాబు తెలిపారు.

❖ ఉంగుటూరు మండలం నారాయణపురంలోని మహాత్మాగాంధీ ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి నాడు-నేడు కింద రూ.41.99 లక్షలు మంజూరయ్యాయి. ఆ మొత్తంలో రూ.5.70 లక్షలు వెచ్చించి రెండు ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేశారు. ఆర్నెళ్లుగా ఆ ప్లాంట్లు పని చేయడం లేదు. ఇక్కడ చదువుతున్న సుమారు 219 మంది విద్యార్థులు.. సమీప డిగ్రీ కళాశాల నుంచి ప్లాస్టిక్ డబ్బాల్లో తాగునీరు తెచ్చుకుంటున్నారు.

❖ పెదపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.27.46 లక్షలు మంజూరు కాగా, రూ.2.90 లక్షలు వెచ్చించి ఆర్వో ప్లాంటు కొనుగోలు చేశారు. ఆ యంత్రం పాడవడంతో.. చిన్నపాటి మరమ్మతు చేయలేక నిరుపయోగంగా వదిలేశారు. విద్యార్థులకు నీరు కరవైంది.

❖ మండవల్లి జూనియర్ కళాశాలకు నాడు-నేడు కింద 2023లో ఆర్వో ప్లాంటు కేటాయించారు. ఆ యంత్రాన్ని రెండేళ్లుగా బిగించకుండా మూలన పెట్టేశారు. కళాశాల నిధులు వెచ్చించి.. బయట నుంచి నీరు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి.

విద్యార్థుల వివరాలివీ..

కళాశాలలు	19
మొదటి సంవత్సరం	2,279
ద్వితీయ	2,026

కాస్త తప్పుకోండి.. అధికారుల్లా తప్పించుకోండి..

అధికారుల పనితీరుకు ఈ చిత్రమే చక్కటి నిదర్శనం. అయిదేళ్ల కిందట వచ్చిన వరదలకు కన్నాపురం-బిల్లిమిల్లి దారిలో పడమటి కాలువపై కల్వర్టు అప్రోచ్ కాంక్రీట్ అడుగున కుంగి దారి మధ్యలో పెద్ద గొయ్యి పడింది. అందులో మొలిచిన జిల్లేడు మొక్క ఇలా ఎదిగింది. దానిని తీసి మరమ్మతులు చేసే తీరిక కూడా యంత్రాగానికి లేదేమో. దీనిపై జల వనరుల శాఖ కొయ్యలగూడెం ఏఈ రాహుల్ భాస్కర్ మాట్లాడుతూ కల్వర్టు తాత్కాలిక మరమ్మతులకు రూ.7.80 లక్షల అంచనాతో ప్రతిపాదనలు పంపామని, అనుమతులు రాగానే పనులు చేస్తామని చెప్పారు. **- కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే**

రుచి నచ్చేలా.. నాణ్యత మెచ్చేలా!

అన్న క్యాంటీన్ల పరిశీలనకు కమిటీలు

భోజనం చేస్తున్న ప్రజలు

నరసాపురం, న్యూస్‌టుడే: పేదలు, కార్మికులు, కూలీలు, చిరు వ్యాపారుల పాలిట అక్షయ పాత్రలుగా మారిన అన్న క్యాంటీన్లలో ఆహార పదార్థాల రుచి, నాణ్యత మరింత మెరుగయ్యేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వీటిని పునరుద్ధరించి ఏడాది పూర్తయిన నేపథ్యంలో నిర్వహణను నిరంతరం పరిశీలించేలా కమిటీలను నియమించాలని ప్రభుత్వం జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

పట్టణాల వారీగా.. పట్టణాల వారీగా ఏర్పాటయ్యే పర్యవేక్షణ కమిటీ ఛైర్మన్‌గా పురపాలక అధ్యక్షులు లేదా కౌన్సిలర్, సభ్యులుగా సచివాలయ పారిశుద్ధ్య కార్యదర్శి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, మహిళా సంరక్షణ కార్యదర్శి, డ్వాక్రా సంఘం ప్రతినిధి, నోడల్ అధికారి నియమితులవుతారు. పురపాలక పాలకవర్గం లేని పక్షంలో పరిశీలనకు ప్రత్యేక అధికారులను నియమిస్తారు. ✦ ఈ కమిటీలు అన్న క్యాంటీన్లలో ఆహారం నాణ్యత, శుభ్రతను ఏరోజుకారోజు పరిశీలించాల్సి ఉంటుంది. అల్పాహారం, భోజనం చేసేందుకు వచ్చే ప్రజల నుంచి అభిప్రాయాలను, గుర్తించిన లోపాలను ఉన్నతాధికారులకు నివేదిస్తారు. ✦ ఈ నివేదికలను కలెక్టర్ పరిశీలించి ఏమైనా సమస్యలు ఉన్నట్లు గుర్తిస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తారు. అవసరమైతే సౌకర్యాలు, నాణ్యత మెరుగుకు చర్యలు చేపడతారు.

లెక్కల్లో ఇలా.. ఏలూరు జిల్లాలో ఏలూరు నగరంలో 4, జంగారెడ్డిగూడెం, నూజివీడు పట్టణాల్లో ఒక్కొటి చొప్పున అన్న క్యాంటీన్లు ఉన్నాయి. వీటిలో నిత్యం సగటున 6 వేల మంది వరకు భోజనం చేస్తున్నారు.

తాతయ్య, అమ్మమ్మ వస్తారు.. నాకు గోరుముద్ద తినిపిస్తారని మనవరాలు..

అమ్మ, నాన్న వస్తారు.. తమ బిడ్డకు తొలి ముద్ద పెడతారని కూతురు.. వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు.

కానీ వారి ఆశలను రోడ్డు ప్రమాదం చిదిమేసింది.

మనవరాలి అన్నప్రాసనకు వస్తున్న తాత, అమ్మమ్మలను అనంతలోకాలకు తీసుకెళ్లిపోయింది.

శుభకార్యం జరగాల్సిన ఆ ఇంట్లో మృత్యుఘోష వినిపించింది.

తాతయ్య, అమ్మమ్మ.. ఎప్పుడొస్తారమ్మా..

అన్నప్రాసనకు వస్తూ రోడ్డు ప్రమాదంలో దంపతుల మృతి

ప్రమాద స్థలంలో మృతదేహాలు

ఈ దుస్తుల్లో మన బంగారం మెరిసిపోతుంది కదా.. ఇలాంటి బొమ్మలంటే దానికి భలే ఇష్టం.. అదిగదిగో ఆ రంగు గాజులు దానికి ఎంత బాగుంటాయో.. మనుమరాలి అన్నప్రాసన కోసం ఆ అమ్మమ్మ, తాతయ్యల హడావుడి అంతా ఇంతా కాదు.. తమ మనుమరాలితో కబుర్లు చెబుదామని పరితపించిపోయారు. ఇంతలో రోడ్డు ప్రమాదం రూపంలో అనంతలోకాలకు వెళ్లిపోయారు.

కొయ్యలగూడెం ఎస్సై వి.చంద్రశేఖర్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం గాడాలకు చెందిన ప్రత్తి జయరాజు (50), సత్యవతి (42) దంపతులకు ఇద్దరు కుమార్తెలు. జయరాజు స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నారు. పెద్దకుమార్తె బ్యూలాను జంగారెడ్డిగూడెంలో ఉంటున్న మేనల్లుడికి ఇచ్చి వివాహం చేశారు. సోమవారం సాయంత్రం వీరి కుమార్తె అన్నప్రాసన. ఈ కార్యక్రమం కోసమే జయరాజు దంపతులు మధ్యాహ్నం 2 గంటలకు ద్విచక్రవాహనంపై బయలుదేరారు. సాయంత్రం కొయ్యలగూడెం దాటిన తర్వాత శివాలయం సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రక్కు ఆటో అతివేగంగా వచ్చి ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. భార్యాభర్తలిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. తల్లిదండ్రుల మృతదేహాల వద్ద కుమార్తె బ్యూలా విలపించిన తీరు చూపరులకు కంటతడి పెట్టించింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. **- న్యూస్‌టుడే, కొయ్యలగూడెం**

పురామస్తుశాల!

నేడు ప్రారంభించనున్న మంత్రి దుర్గేశ్

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: హేలాపురి దినదినాభివృద్ధి చెందుతోంది. జిల్లా కేంద్రంగా విరాజిల్లుతోంది. నగరంలో వేంగి చాళుక్యులు నిర్మించుకున్న కోటలు, కట్టడాలు నాటి చరిత్రకు అద్దం పడుతున్నాయి. వాటన్నింటినీ ఓచోటుకు చేర్చి భద్రపరచనున్నారు. రాష్ట్ర పురావస్తు, ప్రదర్శనశాలల శాఖ ఆధ్వర్యంలో.. స్థానిక రామకోటి ప్రాంగణం వెనుక వైపున జనార్దనస్వామి ఆలయం వద్ద మ్యూజియం ఏర్పాటు చేశారు. దీన్ని మంగళవారం మంత్రి దుర్గేశ్ ప్రారంభించనున్నారు.

కంచు లోహ ప్రతిమలు



వేంగి చాళుక్యుల మండపం

రూ.5 కోట్లతో..

ఏలూరులో జిల్లా పురావస్తు ప్రదర్శనశాల(మ్యూజియం) ఏర్పాటుకు ఎందరో కృషి చేశారు. భవన నిర్మాణానికి, వివిధ ప్రాంతాల నుంచి పురాతన వస్తువుల సేకరణకు రూ.5 కోట్లు కేటాయించారు. కేంద్రం 80 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం నిధులు సమకూర్చాయి. రెండేళ్ల క్రితమే భవనాన్ని నిర్మించి అనధికారికంగా మ్యూజియం నిర్వహిస్తున్నారు. దీన్ని అధికారికంగా ప్రారంభించేందుకు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రత్యేక చొరవ తీసుకున్నారు.

నాటి వైభవాలకు ఆనవాళ్లు

అంతర్జాతీయ ప్రమాణాలతో రెండంస్తుల భవన సముదాయంలో మ్యూజియం ఉంది. కింది అంతస్తులో చారిత్రక, మధ్య యుగాలకు చెందిన వివిధ ఉపకరణాలు, తామర శాసనాలు, రాజుల ఆయుధాలు, అరుదైన రాతి, కంచు విగ్రహాలున్నాయి. రెండో అంతస్తులో తాళపత్ర గ్రంథాలు, పురాతన నాణేలు, అప్పటి చిత్రాలు, ఆది మానవుల పరికరాలు తదితర వస్తువులు ఉంచారు. పోలవరం ప్రాజెక్టు తవ్వకాల్లో బయటపడిన బృహత్ శిలాయుగానికి చెందిన అనేక బొమ్మలు భద్రపరిచారు. క్రీ.శ. 17, 20 శతాబ్దాలకు చెందిన కోదండరాముడు, లక్ష్మీనారాయణుడు, రామానుజాచార్యులు, తిరుమంగై ఆళ్వార్, బుద్ధుడు తదితర కంచు ప్రతిమలున్నాయి. 'సందర్శకులను ఆకట్టుకునేలా మ్యూజియాన్ని తీర్చిదిద్దాం. చరిత్రకు సంబంధించిన అనేక వస్తువులు ఇంకా సేకరిస్తాం. వాటిని భద్రపరిచే క్రమంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుంది' అని జిల్లా పురావస్తు ప్రదర్శనశాలల శాఖ ఏడీ తిమ్మరాజు తెలిపారు.

అమ్మవారికి పూజలు చేస్తున్న అనిత, చిత్రంలో ఎమ్మెల్యే చంటి దంపతులు, మేయర్ నూర్జహాన్

గంగానమ్మ సేవలో హోం మంత్రి

ఏలూరు తూర్పువీధి, పడమర వీధి గంగానమ్మ జాతర సందర్భంగా.. సోమవారం ఉదయం హోం మంత్రి వంగలపూడి అనిత కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆమెకు అర్చకులు, నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తొలుత అమ్మవారికి సారె సమర్పించారు. మేడలో కొలువైన అమ్మవార్లను దర్శించి జాతర చరిత్ర తెలుసుకున్నారు. ఆమెకు ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతుల స్వాగతం పలికారు. **- న్యూస్‌టుడే, ఏలూరు ఆధ్యాత్మికం**

బాలలం.. పొదుపు తారలం!

జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా.. ఏలూరులో విద్యుత్తు శాఖ ఆధ్వర్యాన అవగాహన ప్రదర్శన చేపట్టారు. వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొని ప్లకార్డులు ప్రదర్శించారు. విద్యుత్తు పొదుపుపై నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. వారి సూక్తులు, నినాదాలు పలువురిని ఆలోచింపజేశాయి. **- న్యూస్‌టుడే, ఏలూరు అర్బన్**

కత్తిలా దూసుకెళ్తోంది

ఫెన్సింగ్‌లో భీమవరం చిచ్చర పిడుగు

మంతెన ధృతి సమీక్ష

అవలీలగా కత్తి తిప్పేస్తూ.. పతకాలు పట్టేస్తోంది భీమవరం పట్టణానికి చెందిన మంతెన ధృతి సమీక్ష. ఎనిమిదో తరగతి చదువుతున్న ఈ అమ్మాయి జిల్లా స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి అంతర్జాతీయ పోటీల్లో సత్తా చాటింది. ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14 పోటీలు నెల్లూరులోని బుచ్చిరెడ్డిపాలెంలో జరగ్గా బంగారు పతకం సాధించి మహారాష్ట్రలోని శంభాజీ నగర్‌లో ఈ నెల 22 నుంచి 25 వరకు జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది.

చిరుప్రాయంలోనే ఆటపై మక్కువ పెంచుకుని 2021 నుంచి ఫెన్సింగ్‌లో రాణిస్తోంది. గత ఏడాది నవంబరు 30 నుంచి డిసెంబరు 5 వరకు మలేసియాలో జరిగిన మినిమై ఇంటర్నేషనల్ టోర్నమెంట్-24లో కాంస్య పతకం సొంతం చేసుకుంది. జర్మనీ, ఆస్ట్రేలియా, కొరియా తదితర 12 దేశాల నుంచి 600కు పైగా క్రీడాకారులు ఆ పోటీల్లో తలపడ్డారు. ఈ ఏడాది మార్చి 27 నుంచి 30 వరకు ఒడిశాలోని కటక్‌లో జరిగిన జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో సిల్వర్ పతకం అందుకుంది. ఇప్పటి వరకు జిల్లా స్థాయిలో 5, రాష్ట్ర, జాతీయ స్థాయిలో 13, అంతర్జాతీయ స్థాయిలో ఒక పతకం తన ఖాతాలో వేసుకుంది.

✪ అమ్మ వెంకట లక్ష్మీ రేఖ, నాన్న సురేంద్ర వర్మ ప్రోత్సాహానికి తోడు శిక్షకుడు గుణ్ణం కృష్ణమోహన్ సూచనలతో భవిష్యత్తులో ఉన్నత స్థితికి చేరాలన్నది తన లక్ష్యమంది ధృతి. **- న్యూస్‌టుడే, భీమవరం పట్టణం**

17, 18 తేదీల్లో పీజీ, పీహెచ్‌డీ ప్రవేశాలకు కౌన్సెలింగ్

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: వెంకట్రామన్నగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలల్లో పీజీ, పీహెచ్‌డీ ప్రవేశాలకు ఈ నెల 17, 18 తేదీల్లో మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు తెలిపారు. మరిన్ని వివరాలకు వర్సిటీ అధికారిక వెబ్‌సైట్: http://drysrhu.ap.gov.inను సందర్శించాలని సోమవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కోళ్లు కూస్తున్నాయ్.. ఊళ్లు పిలుస్తున్నాయ్!

యలమంచిలి మండలం పెనుమర్రులో ముస్తాబైన పూర్వపు లోగిలి

పాలకొల్లు, న్యూస్‌టుడే: సంక్రాంతి అంటే ముందుగా గుర్తొచ్చేది గోదావరి జిల్లాలే. పండగ రోజుల్లో చేసే ఏర్పాట్లకు ఉమ్మడి పశ్చిమ పెట్టింది పేరు. ఏటా మాదిరిగానే వైభవంగా పల్లె పండగను జరుపుకోవడానికి ఎక్కడికక్కడ ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో నిర్వాహకులు ఓ అడుగు ముందుకేసి ఏ ఈ ఏడాది భారీ కార్యక్రమాలకు రంగం సిద్ధం చేస్తున్నారు. విదేశాలతో పాటు దేశంలో ప్రధాన నగరాలు, పట్టణాల నుంచి జిల్లాకు వచ్చే అతిథులందరూ కొత్త అనుభూతికి లోనయ్యేలా కొందరు ఈవెంట్స్ నిర్వాహకులు సైతం ఆకర్షణీయ కార్యక్రమాలతో సిద్ధమవుతున్నారు.

ఆత్మీయ ఆతిథ్యం

సంక్రాంతికి వచ్చే అతిథులంతా ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఆయా గ్రామాల్లోనే రోజంతా గడిపేలా నిర్వాహకులు ప్రణాళికలు రూపొందించారు. ఉదయం భోగిమంట నుంచి జిల్లాలో పేరుగాంచిన వంటకాలతో అల్పాహారం, భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రికి విందు పూర్తి ఉచితంగా అందించడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. పాలకొల్లు మండలం పూలపల్లిలో నిర్వాహకులు సంక్రాంతి అతిథుల కోసం దూపుడుపోతు బిర్యానీ, పండుగప్ప బిర్యానీవంటి ఐదారు రకాల వంటకాలను మూడు రోజులూ అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు. ఈ మేరకు ఇప్పటికే వంట మేస్త్రీలకు ఆర్డర్లు ఇచ్చేశారు.

ప్రత్యేక ప్యాకేజీలు

అతిథిగృహాలు, హోటళ్ల నిర్వాహకులు కొందరు సంక్రాంతి ప్యాకేజీలు ప్రకటించారు. రూ.10 వేలు చెల్లిస్తే మూడు రోజుల బస, విందు, వినోదాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. సంక్రాంతి విలేజ్ ఫెస్ట్ పేరిట భోగి రోజున గ్రామీణ ప్రాంతంలో ఫొటో షూట్, పతంగులు ఎగరేయడం, కొబ్బరి తోటల్లో స్టేజ్ షోలు ఉంటాయి. సంక్రాంతి నాడు మండువా లోగిళ్ల సందర్శన, కోడి పందేలు, గోదావరి నది అందాల సందర్శన, ట్రాక్టర్లపై గ్రామంలో సరదా రైడ్, రాత్రికి క్యాంప్ ఫైర్, కనుమ రోజున బీచ్‌తో పాటు ప్రసిద్ధ దేవాలయాల సందర్శన, నది లేదా సముద్రం ఒడ్డున ఆత్మీయ సమావేశం వంటి కార్యక్రమాలను అతిథుల కోసం రూపొందించారు. వీటికి సంబంధించిన టారిఫ్‌లన్నీ సామాజిక మాధ్యమాల్లో ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.



గోదావరి తీరాన అతిథి గృహం వద్ద ఫొటో షూట్ వేదిక

(c) eenadu

వసతి గృహాల పర్యవేక్షణకు ప్రత్యేక యాప్

హెచ్‌పీటీఎస్‌తో ట్రాకింగ్

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ప్రభుత్వ వసతి గృహాల పర్యవేక్షణ నిమిత్తం హాస్టల్ పర్మినెంట్ ట్రాకింగ్ సిస్టమ్(హెచ్‌పీటీఎస్) పేరిట ప్రత్యేక యాప్‌ను ప్రభుత్వం రూపొందించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల వార్డెన్ల చరవాణుల్లో ఆ యాప్‌ను నిక్షిప్తం చేశారు. ఈ యాప్‌ను ఏఐకు అనుసంధానించారు. వార్డెన్లకు యాప్ పని తీరుపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ప్రతి జిల్లాలో రోజూ చేపట్టే పనులు పక్కాగా అమలు అయ్యేందుకు ఏఐ ఉపయోగపడనుంది. ఏ చిన్న పొరపాటు జరిగినా వెంటనే బాధ్యులపై చర్యలు చేపట్టే వ్యవస్థ అందుబాటులోకి వచ్చింది. రోజువారీగా మెనూ వివరాలను యాప్‌లో వార్డెన్లు నమోదు చేయాల్సి ఉంది. వసతి గృహ పరిసరాలు, మరుగుదొడ్లు, గదుల పరిశుభ్రత తదితర చిత్రాలను ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేయాల్సి ఉంది. ★ ఇటీవల నూజివీడులోని ఓ కళాశాల వసతి గృహంలో మధ్యాహ్న భోజనం బాగుండటం లేదని విద్యార్థులు సబ్ కలెక్టరు దృష్టికి తీసుకుని వెళ్లారు. స్పందించిన ఆమె వెంటనే పౌరసరఫరాల శాఖ అధికారులతో పాటు మున్సిపల్ కమిషనర్‌ను అప్రమత్తం చేసి పరిశీలన నిమిత్తం పంపించారు. వారి తనిఖీలోనూ లోపాలు బయట పడటంతో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు హెచ్చరికలు జారీ చేశారు. పునరావృతమైతే తొలగిస్తామని హెచ్చరించి వదిలి పెట్టారు. ఇదే పరిస్థితి ఎస్సీ, బీసీ, ఎస్టీ వసతి గృహాల్లో అధికంగా ఉన్నట్లు ఆ శాఖ మంత్రి తనిఖీల్లో గుర్తించారు. ఈ నేపథ్యంలోనే వసతి గృహాలను సక్రమంగా నిర్వహించాలని అధికారులను ఆదేశిస్తూ ఏఐ (కృత్రిమ మేధ) నిఘా ఏర్పాటు చేశారు.

వసతి గృహాల అధికారులు విద్యార్థుల ఆహార నాణ్యత తదితరాంశాలను తెలుసుకోవడం సులువు అవుతుందని ఎస్సీ, బీసీ ఏఎస్‌డబ్ల్యూవో శ్రీనివాసరావు తెలిపారు.

జ్యోతి వెలిగిస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి

పొట్టి శ్రీరాములు జీవితం స్ఫూర్తిదాయకం

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములు జీవితం స్ఫూర్తిదాయకమని కలెక్టర్ వెట్రిసెల్వి అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం ఆయన వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అమరజీవి చిత్రపటం వద్ద కలెక్టర్ జ్యోతి వెలిగించి నివాళి అర్పించారు. ఆమె మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ అనుసరించిన సత్యం, అహింస ఆయుధాలుగా ఆంధ్ర రాష్ట్రం సాధనకు ప్రాణాలర్పించారని కొనియాడారు. ఆయన్ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. జేసీ అభిషేక్ గౌడ, డీఆర్వో విశ్వేశ్వరరావు, ఆర్డీవో అచ్యుత్ అంబరీశ్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన టెట్

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక సిద్ధార్థ క్వెస్ట్ సీబీఎస్ఈ పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) కొనసాగింది. మొత్తం 66 మంది అభ్యర్థులకు వంద శాతం హాజరయ్యారని డీఈవో వెంకట లక్ష్మమ్మ తెలిపారు.

విభిన్న ప్రతిభావంతులను ఆదరించాలి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులను అన్నివిధాలా ఆదరించాలని సమగ్ర శిక్షా ఏపీసీ పంకజ్ కుమార్ అన్నారు. స్థానిక ఏఎస్ఆర్ మైదానంలో దివ్యాంగ బాలలకు సోమవారం జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు ఏపీసీ బహుమతులు ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ.. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పారా ఒలింపిక్స్ సంఘ నాయకుడు జాకబ్, సహిత విద్య సమన్వయకర్త బి.భాస్కరరాజు తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన యాత్ర విజయవంతానికి పిలుపు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: అటల్ మోదీ సుపరిపాలన యాత్ర విజయవంతం చేయాలని భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు గారపాటి సీతారామాంజనేయ చౌదరి పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు చౌటుపల్లి విక్రమ్ కిశోర్ అధ్యక్షత వహించారు. సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ.. ఈ నెల 22న ఏలూరులో సుపరిపాలన యాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎన్డీయే కూటమిలోని భాగస్వామ్య పార్టీల నాయకులను సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని కోరారు. మాజీ ప్రధాని, భారతరత్న వాజ్‌పేయీ అమలు చేసిన సంక్షేమ పథకాలు, సుపరిపాలన విధానాలను ప్రధాని నరేంద్రమోదీ సమర్థంగా ముందుకెళ్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నాయకులు లక్ష్మీప్రసన్న, లక్ష్మీనారాయణ, నిర్మల కిశోర్, కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీతారామాంజనేయ చౌదరి

ప్రతి ఫిర్యాదుకూ పరిష్కారం చూపుతాం: ఏఎస్పీ

బాధితుల సమస్య వింటున్న సూర్యచంద్రరావు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: బాధితులు సమర్పించిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా విచారించి, సమస్యలు పరిష్కరిస్తామని ఏఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు అన్నారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి సుమారు 38 మంది తరలివచ్చి అర్జీలు అందజేశారు. వాటిలో భూ వివాదాలు, కుటుంబ తగాదాలు, మోసపూరిత లావాదేవీలపై అధికంగా ఫిర్యాదులు వచ్చాయి. అనంతరం ఏఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలు విలువైన సమయం, నగదు వృథా చేయకుండా సమీప సర్కిల్, సబ్ డివిజన్ కార్యాలయాల్లో వినతులు అందించవచ్చని చెప్పారు. ఆ ఫిర్యాదులకూ సత్వర పరిష్కారం చూపుతామని ఆయన పేర్కొన్నారు.

31 నుంచి సీఐటీయూ మహాసభలు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖపట్నం వేదికగా ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకు సీఐటీయూ అఖిల భారత మహాసభలు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డీఎన్‌వీడీ ప్రసాద్ తెలిపారు. మహాసభలను పురస్కరించుకొని నగరంలోని పలు ప్రాంతాల్లో సోమవారం సంఘ జెండాలు ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. 2019 రవాణా రంగ చట్టసవరణ బిల్లుతో జరిమానాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కార్మికుల సగటు ఆదాయం కంటే జరిమానాలకు ఎక్కువ మొత్తం చెల్లించాల్సి వస్తోందని వాపోయారు. జిల్లా అధ్యక్షుడు లింగరాజు, నాయకులు రవికిశోర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పారిజాతగిరిపై నేటి నుంచి ధనుర్మాస వ్రత పూజలు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: గోకుల తిరుమల పారిజాతగిరిలో మంగళవారం నుంచి ధనుర్మాస వ్రత పూజలు ప్రారంభించనున్నట్లు ఈవో కలగర శ్రీనివాస్, ప్రధాన అర్చకుడు రవి కుమారాచార్యులు తెలిపారు. జనవరి 14న నిర్వహించే గోదా రంగనాథుల కల్యాణోత్సవంతో ఇవి ముగుస్తాయన్నారు. ధనుర్మాసం నెల రోజులు ఆలయంలో అనేక విశేష కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వీరు తెలిపారు. ప్రధానంగా ప్రతిరోజు తెల్లవారుజామున 5.30 గంటలకు తిరుప్పావై సేవా కాలం, అనంతరం తీర్థ ప్రసాద గోష్ఠి ఉంటుంది.

30న ముక్కోటి... ఈ నెల 30న ముక్కోటి ఏకాదశి జరగనుంది. ఈ సందర్భంగా ఉత్తర ద్వారం గుండా భక్తులు శ్రీవారి దర్శనాన్ని పొందేలా ఏర్పాట్లు చేయనున్నారు. జనవరి 8న ఉదయం 6.30 గంటలకు దీపోత్సవం. 11న కూడారై మహోత్సవం. 14న గోదా రంగనాథుల కల్యాణోత్సవం నిర్వహించనున్నారు.

పెద్ద ఎత్తున ఏర్పాట్లు.. ధనుర్మాసంలో ప్రతి శనివారం భక్తులు పారిజాతగిరి కొండల చుట్టూ పరక్రమణ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. సాధారణ శనివారాల్లోనే వేలాది మంది భక్తులు గిరి ప్రదక్షిణ చేస్తున్నారు. ప్రత్యేక రోజులు కావడంతో ఈ సంఖ్య భారీగా పెరిగే అవకాశాల నేపథ్యంలో అందుకు విశేష ఏర్పాట్లు చేస్తున్నారు.

బ్యాటు.. బంతి.. బైక్‌లు

- ఈ నెల 20న టోర్నీ ప్రారంభం
- ఈఎస్ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

ఈనాడు క్రికెట్‌కు రంగం సిద్ధం

ఈనాడు – హైదరాబాద్

కళాశాలల ఆటగాళ్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ టోర్నీ రానే వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కళాశాలల జట్లు బరిలో దిగే ఈఎస్ఎల్ క్రికెట్ కప్ 15వ సీజన్‌కు ఈ నెల 20న తెరలేవనుంది. బీసీసీఐ సీనియర్ సెలెక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో ఈఎస్ఎల్ కప్‌ను ఆవిష్కరించనున్నారు. టోర్నీలో బ్యాటు, బంతితో అసాధారణ ప్రతిభ కనబరిచే క్రికెటర్లకు బైక్‌లు బహుమతులుగా దక్కనున్నాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'లుగా నిలిచే ఆటగాళ్లకు చెరో బైక్ లభించనుంది. ఈఎస్ఎల్ సీజన్-15ను ప్రకటించగానే అద్భుత స్పందన లభించింది. తెలుగు రాష్ట్రాల కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఈనాడు క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాయి. గత నెల 14న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచాయి. సోమవారం దరఖాస్తులకు తుది గడువు కాగా.. సుమారు 1000 జట్లు ఎంట్రీలు నమోదు చేసుకున్నాయి. మొదట తెలుగు రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం ప్రాంతీయ స్థాయి టోర్నీ జరుగుతుంది. ప్రాంతీయ విజేతలు అంతర్ రాష్ట్ర స్థాయి లీగ్‌లో తలపడతాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు గ్రాండ్ ఫైనల్స్‌లో పోటీపడతాయి. విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు.. ప్రతిభావంతులకు బైక్‌లతో పాటు ఆకర్షణీయమైన బహుమతులు లభించనున్నాయి.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (NECC) (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"

Beverage Partner: CMR SHOPPING MALL The joy of life — ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS

District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు

Digital Partner: ఈనాడు.నెట్, ETV BHARAT

TV Partner: ETV ఆంధ్రప్రదేశ్

Organised by: ఈనాడు క్రీడాంగణం

పాఠశాల అభివృద్ధికి రూ.65.80 లక్షల మంజూరు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు బాలికల ఉన్నత పాఠశాల అభివృద్ధికి యూనియన్ బ్యాంకు సామాజిక సేవ నిధులు (సీఎస్ఆర్) నిధులు రూ.65.80 లక్షలు నిధులు మంజూరు చేశారు. దీనికి సంబంధించిన మంజూరు పత్రాన్ని సోమవారం సాయంత్రం పాఠశాలలో బ్యాంకు ఆర్ఎం. సుబ్రహ్మణ్యం ప్రధానోపాధ్యాయిని ఆర్.ఇందిరకు అందజేశారు. ఈ నిధులు మంజూరుకు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సేవల శాఖ కార్యదర్శి మద్దిరాల నాగరాజు కృషి చేశారని ఇందిర, పూర్వవిద్యార్థులు జూపూడి సుబ్బన్న, ముత్యాల విఠల్‌నాయుడు తెలిపారు.

విద్యుత్తు ఆదా అందరి బాధ్యత

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ధర్మరాజు, జేసీ అభిషేక్ గౌడ

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: విద్యుత్తు ఆదా అందరి బాధ్యతని ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా సోమవారం విద్యుత్తు శాఖ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన ప్రదర్శన చేపట్టారు. కలెక్టరేట్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ప్రదర్శన.. అగ్నిమాపక కూడలి మీదుగా విద్యుత్తు భవన్ వరకు సాగింది. అనంతరం అగ్నిమాపక కూడలిలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రదర్శనలో పాల్గొని అగ్నిమాపక కూడలిలో ఇంధన సంరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. సంప్రదాయ ఇంధన వనరుల ఆవశ్యకతపై జేసీ అభిషేక్ గౌడ అవగాహన కల్పించారు. విద్యుత్తు ఎస్ఈ పి.సాల్మన్‌రాజు, ఆర్డీవో అచ్యుత్ అంబరీశ్, విద్యుత్తు శాఖ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న నాయకులు

కార్మికుల హక్కులు హరించొద్దు : ఇఫ్టూ

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: కార్మికుల హక్కులు హరించే లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీ రమణ డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్ ఎదుట సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేపట్టారు. రమణ మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 18 నెలలైనా, నేటికీ ఎన్నికల హామీలు అమలు చేయకపోవడం సరికాదన్నారు. సంక్షేమ బోర్డు పునర్నిర్మించినా, అందులో కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించకపోవడం తగదని ఆయన పేర్కొన్నారు. అంతకుముందు భవన నిర్మాణ కార్మికులు స్థానిక అగ్నిమాపక కూడలి నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన చేపట్టారు. ఇఫ్టూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.రామ్మోహన్, నాయకులు బి.సోమయ్య, వై.శ్రీనివాసరావు, ఎల్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమావేశం రేపు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక సెయింట్ థెరిసా జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై బుధవారం సమావేశం నిర్వహించనున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రధానాచార్యులు, అధ్యాపకులు హాజరుకానున్నారు. ఇంటర్ విద్యా మండలి నుంచి ఈఆర్‌పీడబ్ల్యూ సహాయ ఆచార్యుడు జి.నరసింహారావు సమావేశంలో పాల్గొంటున్నారని ఆర్ఐవో కె.యోహాన్ తెలిపారు. మారిన ఇంటర్ సిలబస్, పరీక్షల నిర్వహణ విధానంపై మార్గదర్శనం చేస్తారని ఆయన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ANDHRA PRADESH STATE WAREHOUSING CORPORATION
(A GOVT. OF A.P.UNDERTAKING)
REGIONAL OFFICE::RAJAHMUNDRY
H.No.86-8-10/4, Flat No. F3 & F4, First Floor, Grandhi Plaza, Tilak Road, Rajahmundry - 533103
Email ID : rmapswcrjy@gmail.com
Tender No. SWC/B4/ H&T/Vanguru-IG/2025-26 Dated: 15.12.2025.
NOTICE INVITING TENDERS ON AD-HOC BASIS
Ad-hoc tenders are invited from the interested parties for appointment of Ad-hoc Handling & Transport Contractor at State Warehouse godown at **Vanguru (IG), Eluru District.**
Sale of Tenders: APSWC, Regional Office, Rajahmundry from 16-12-25 to 18-12-25. For further details contact at the above office or by over Mobile No: 9849059571.
REGIONAL MANAGER

తణుకు పురపాలక సంఘము
డి & ఓ ట్రేడ్ ఫీజుల సవరణ ముసాయిదా నోటీసు
ఆర్.ఓ.సి.నెం. 2189/2025/F1 ది. 15-12-2025
తణుకు పురపాలక సంఘ పరిధిలో ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య చట్టములోని నిబంధనల ప్రకారము పలు వ్యాపారములకు ది. 1-4-2026 నుండి అమలులోనికి వచ్చు విధముగా డి & ఓ ట్రేడ్ లైసెన్సు ఫీజులు సవరించుచూ నూతన ఫీజులు ప్రతిపాదించగా సి.ఆర్.నెం. 348 ది. 5-12-2025 గల కౌన్సిల్ తీర్మానము నందు ముసాయిదా నోటిఫికేషన్‌ను మరియు షెడ్యూల్ రేట్లను ఆమోదించినారు. సదరు ముసాయిదా ఫీజులపై ఎవరికైనను అభ్యంతరములు వున్న యెడల ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 30 దినములలోగా ఈ క్రింది సంతకముదారునికి లిఖిత పూర్వకముగా దాఖలు చేసుకొనవలసినదిగా కోరడమైనది. ముసాయిదా నోటిఫికేషన్ కార్యాలయ నోటీసు బోర్డ్ నందు మరియు కార్యాలయ పనివేళలో ప్రజారోగ్య విభాగము నందు అందుబాటులో ఉంచడమైనది.
సం/- కమిషనరు, తణుకు పురపాలక సంఘము

విద్యతో ఉజ్వల భవిష్యత్తు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యతో బాలలకు ఉజ్వల భవిష్యత్తు ఉందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయమూర్తి కె.రత్నప్రసాద్ అన్నారు. స్థానిక జిల్లా న్యాయస్థాన ప్రాంగణంలోని న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో సోమవారం చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ ఆధ్వర్యాన బాల కార్మికుల నిరోధక కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 16 నుంచి 22 వరకు జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీతో ప్రత్యేక తనిఖీలు చేపట్టనున్నట్లు చెప్పారు. బాల కార్మికులను గుర్తించి, వారిని బడికి పంపేలా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. కార్మిక శాఖ ఉప కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఇటుక బట్టీలు, ప్రమాదకర పరిశ్రమల్లో పని చేసే బాల కార్మికుల గుర్తింపునకు టాస్క్‌ఫోర్స్ కమిటీ చర్యలు చేయాలని సూచించారు. ఐసీడీఎస్ పీడీ శారదా, బాలల సంరక్షణ సమితి ఛైర్‌పర్సన్ పుచ్చల వెంకటేశ్వరరావు, కార్మిక శాఖ సహాయ కమిషనర్ జి.నాగేశ్వరరావు, క్రాప్ జిల్లా సమన్వయకర్త వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ వస్తానని.. తిరిగిరాని లోకాలకు..

అంబులెన్సు ఢీకొని ద్విచక్ర వాహనదారుడి మృతి

శంకర్ (పాత చిత్రం)

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: మళ్లీ వస్తానని చెప్పి బయటకు వెళ్లిన భర్తను మృత్యువు కబలించిందనే వార్త భార్యను కుదిపేసింది. ఎదుగుతున్న తమను చూసి మురిసిపోయే తండ్రి ఇక లేడని తెలిసిన కుమార్తెలు తల్లడిల్లారు. రోడ్డు ప్రమాదంలో ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబంలో కాలం.. తీరని శోకం మిగిల్చింది. ఆపత్కాలంలో రోగులను గమ్యస్థానాలకు చేర్చి వారి ప్రాణాలను కాపాడే అంబులెన్సు ఢీకొని ఓ ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన ఘటన జంగారెడ్డిగూడెం మండలంలో సోమవారం జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన చింతలపాటి శంకర్(45) కూలి పనులు చేస్తూ.. జీవనం సాగిస్తుంటారు. అతడికి భార్య కరుణకుమారి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సోమవారం ఉదయం ఇంటి విద్యుత్తు బిల్లు కట్టేందుకు వెళ్తున్నానని భార్యకు చెప్పి శంకర్ బయటకు వెళ్లారు. మండలంలోని వేగవరం గ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్లిన శంకర్ తిరిగి స్వగ్రామం వస్తున్నారు. ఈ క్రమంలో విజయవాడలో చనిపోయిన వారి మృతదేహాన్ని వేలేరుపాడు గ్రామానికి తీసుకెళ్తున్న కోటరామచంద్రపురం ఐటీడీఏకు చెందిన అంబులెన్సు.. దేవరపల్లి-తల్లాడ జాతీయ రహదారిపై వేగవరం శివారులో శంకర్ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలపాలైన శంకర్ ఘటనా స్థలిలోనే మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎస్సై వీరప్రసాద్ ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని జంగారెడ్డిగూడెం ప్రాంతీయాసుపత్రికి తరలించారు. దీనిపై మృతుడి భార్య కరుణకుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

సహకార సంఘాల బలోపేతానికి కృషి

మాట్లాడుతున్న పీఎస్ఎన్ రాజు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: సహకార సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆంధ్రప్రదేశ్ కో-ఆపరేటివ్ శిక్షణ కేంద్రం డైరెక్టర్ పీఎస్ఎన్ రాజు అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో జిల్లా వ్యాప్తంగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన 258 సహకార సంఘాల అధ్యక్షులకు సోమవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. డీసీసీబీ సీఈవో పి.సింహాచలం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పీఎస్ఎన్ రాజు మాట్లాడుతూ.. సొసైటీని సజావుగా, నిర్మాణాత్మకంగా నడిపించాల్సిన బాధ్యత అధ్యక్షుడిపైనే ఉంటుందన్నారు. సంఘ వ్యాపార కార్యకలాపాల్లో పారదర్శకత తీసుకురావాలని, తద్వారా సభ్యుల మన్ననలు పొందాలని సూచించారు. సభ్యులకు సకాలంలో రుణాలు అందజేసి, సక్రమంగా వసూలు చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. అనంతరం విషయ నిపుణులు సూర్యనారాయణ, రమణరావు వివిధాంశాలపై అవగాహన కల్పించారు.

కీలక దారి.. అధ్వానంగా మారి

చిన్నఆగిరిపల్లిలో రహదారి ధ్వంసమై ఏర్పడిన గుంతలు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: నూజివీడు- గన్నవరం విమానాశ్రయానికి వెళ్లే కీలక రహదారి అధ్వానంగా ఉండటం ప్రయాణికులకు శాపంగా మారింది. ఆగిరిపల్లి మండలం చిన్నఆగిరిపల్లి, తోటపల్లి గ్రామాల వద్ద ఈ మార్గం పూర్తిగా ధ్వంసమై భారీ గుంతలు ఏర్పడ్డాయి. ఫలితంగా వాహన చోదకులు రాకపోకలకు నరకయాతన పడుతున్నారు. నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి, ఎన్టీఆర్ జిల్లా తిరువూరు, విస్సన్నపేట, తెలంగాణ సత్తుపల్లి, తదితర ప్రాంతాల నుంచి విజయవాడ విమానాశ్రయానికి ఇదే దగ్గరి దారి. నిత్యం ఇదే రోడ్డులో ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, వేలాదిమంది ప్రజలు పయనిస్తుంటారు. ఇంతటి ప్రాధాన్యం గల రహదారిని నిర్లక్ష్యం చేయడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. త్వరలో రహదారికి మరమ్మతులు నిర్వహించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని ర.భ.శాఖ డీఈ బాబూరావు తెలిపారు.

ఎంటీఎస్ విధానంలో కొలువుల భర్తీకి డిమాండ్

నినాదాలు చేస్తున్న సీఆర్ఎంటీలు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థానిక కలెక్టరేట్ ఎదుట జిల్లాలోని క్లస్టర్ రీసోర్స్ మొబైల్ టీచర్స్(సీఆర్ఎంటీలు) ఆత్మగౌరవ దీక్ష చేపట్టారు. సీఐటీయూ నాయకుడు డీఎన్‌వీడీ ప్రసాద్ మాట్లాడుతూ.. సీఆర్ఎంటీ కొలువులను ఎ, బి క్లస్టర్లుగా విభజించాలన్న ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. సీఆర్ఎంటీలకు ఎంటీఎస్ అమలు చేసి వేతనాలు పెంచాలన్నారు. ఖాళీగా ఉన్న సీఆర్ఎంటీల కొలువులను ఎంటీఎస్ విధానంలో భర్తీ చేయాలని ఆయన కోరారు.

పడవ బోల్తా.. ఆక్వా రైతు మృతి

నరేశ్ (పాత చిత్రం)

కామవరపుకోట, న్యూస్‌టుడే: చెరువులో చేపలకు మేత వేస్తుండగా.. ప్రమాదవశాత్తు పడవ తిరగబడి ఆక్వా రైతు మృతి చెందిన ఘటన కామవరపుకోట మండలంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గుంటుపల్లి పంచాయతీ కొల్లివారిగూడేనికి చెందిన కొమ్మిన నరేశ్ (50) పంచాయతీకి చెందిన చెరువును కౌలుకు తీసుకుని చేపల సాగు చేస్తున్నారు. సోమవారం ఉదయం చేపలకు మేత వేసేందుకు పడవలో మరో వ్యక్తితో కలిసి చెరువులోకి వెళ్లారు. మేత వేస్తుండగా.. ప్రమాదవశాత్తు పడవ తిరగబడి.. చెరువులో పడిపోయారు. ఈత రాకపోవడంతో నరేశ్ నీటిలో మునిగి మృతి చెందారు. సమాచారం అందుకున్న తడికలపూడి ఎస్సై చెన్నారావు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జంగారెడ్డిగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 139, 148, 159 చికెన్ విత్ స్కిన్ - 264 చికెన్ స్కిన్‌లెస్ - 274.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

కూతురిపై మారు తండ్రి లైంగిక వేధింపులు

నిందితుడిపై పోక్సో కేసు నమోదు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: వరసకు కూతురయ్యే బాలికపై మారు తండ్రి లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన ఇది. పోలీసుల కథనం ప్రకారం.. జంగారెడ్డిగూడెం మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక(10) నాలుగో తరగతి చదువుతోంది. సదరు బాలిక తల్లిదండ్రులు గొడవల నేపథ్యంలో విడిపోవడంతో ఆమె తల్లితో మండలానికి చెందిన బోడ రవి పదేళ్లుగా సహజీవనం చేస్తున్నాడు. వీరిరువురికి ఓ కుమారుడు ఉన్నాడు. వీరంతా ఓ గ్రామంలోని ఇంట్లో కలిసి ఉంటున్నారు. అయితే గత కొంతకాలంగా మారు తండ్రి అయిన రవి.. ఇంట్లో ఎవరూ లేని సమయంలో బాలికతో అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడు. ఈ విషయాన్ని బయటకు చెబితే తల్లి, తమ్ముడ్ని చంపేస్తానని బెదిరించేవాడు. ధైర్యం చేసి మేనమామతో పాటు తల్లికి జరిగిన విషయాన్ని బాలిక చెప్పడంతో వారు ఆదివారం రాత్రి లక్కవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడు రవిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై జబీర్ తెలిపారు. కేసును ఏఎస్పీ సుస్మిత దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిందితుడు రవి పరారీలో ఉన్నట్లు తెలిసింది.

బాలిక గర్భం దాల్చిన ఘటనలో ఒకరి అరెస్టు.. **బుట్టాయగూడెం:** ఓ పాఠశాల విద్యార్థిని గర్భం దాల్చిన ఘటనలో పోక్సో కేసు నిందితుడు మంగారెడ్డిని అరెస్టు చేసినట్లు ఎస్సై దుర్గామహేశ్వరరావు తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు పేర్కొన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

JOBS

WANTED 1) Chartered Accountants 2) Audit/Fax Assts. with Exp. in Audit Office to work in CA Office in BVRM. ✆ 98491 33096.

భీమవరం యమహా షోరూమ్ నందు పని చేయుటకు అనుభవం కల్గిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్ లీడర్స్ కావలెను. ✆ 83677 91999, 97010 51199.

హనుమాన్ జంక్షన్ వీరవల్లి, రామవరప్పాడులో ఫ్యాక్టరీలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్ వైజర్స్, (జీ:22,000/-), సెక్యూరిటీ గార్డ్స్ (జీ:18,000/-) కావలెను. అర్హత: 10th. వ: 50 సం||లోపు. 9100097782.

ప్రముఖ 2-వీలర్ ఫైనాన్స్ వారి జంగారెడ్డిగూడెం బ్రాంచిలో పనిచేయుటకు ★ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 12,000/- to 18,000/-. Cell: 8500644978.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. **6.75** పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈ CLASSIFIEDS

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

సేవా గుణం అలవర్చుకోండి: బడేటి

వృద్ధురాలికి దుప్పటి ఇస్తున్న ఎమ్మెల్యే చంటి

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: సమాజంలోని ప్రతి ఒక్కరూ సేవా గుణం అలవర్చుకోవాలని ఎమ్మెల్యే బడేటి చంటి సూచించారు. స్థానిక కుండీ కూడలిలోని అన్న వస్త్ర వైద్య విద్యాదాన సమాజం వార్షికోత్సవం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఏఎంసీ ఛైర్మన్ పార్థసారథి, తెదేపా నాయకులు వెంకటరత్నం, ఎ.తిరుపతి, పి.నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

మాట్లాడుతున్న న్యాయమూర్తి ప్రియదర్శిని

భీమడోలు, న్యూస్‌టుడే: సామాజిక దురాచారమైన బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని న్యాయమూర్తి ఎస్.ప్రియదర్శిని నూతక్కి అన్నారు. స్థానిక మాధురి జూనియర్ కళాశాలలో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నిరోధంపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. బాలలకు విద్యతో పాటు ఆరోగ్యం, సంరక్షణ, భద్రత తదితర కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

నిడమర్రు, న్యూస్‌టుడే: ? పెదనిండ్రకొలను పంపుల చెరువులో నీరు అడుగంటింది. తాగు, వాడుకపు నీటికి ఇబ్బంది పడుతున్నాం. చెరువుకు పూర్తి స్థాయిలో నింపాలి. **- సుబ్బారావు**

✔ మంచినీటి చెరువును పూర్తిగా నింపుతాం. నీటి ఎద్దడి తలెత్తకుండా చూస్తాం. **- వెంకట్రావు, పంచాయతీ కార్యదర్శి**

నిడమర్రు గ్రామీణం: ? నిడమర్రులో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. మురుగు ఎక్కడికక్కడ నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. దోమలతో రాత్రివేళ నిద్రించలేకపోతున్నాం. **- వాసు**

✔ డ్రెయిన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. నిధులు రాగానే కాలువలు నిర్మిస్తాం. **- విజయకుమారి, ఎంపీడీవో**

? బావాయిపాలెం సచివాలయ సమీప డ్రెయిన్ పూడికతో నిండిపోయింది. దాన్ని తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోంది. స్థానికులు ముక్కులు మూసుకొని జీవిస్తున్నారు. **- నాని**

✔ క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తాం. డ్రెయిన్‌లో పూడికతీతకు చర్యలు తీసుకుంటాం. **- స్వామి, డిప్యూటీ ఎంపీడీవో**

పెదపాడు: ? వసంతవాడ నుంచి రాజుపేటకెళ్లే దారి మలుపులోని అంగన్‌వాడీ కేంద్రానికి ప్రహరీ లేదు. పిల్లలు రోడ్డుపైకి వచ్చేస్తున్నారు. **- సుజాత, చిన్నారి తల్లి**

✔ ప్రహరీ నిర్మాణానికి ప్రతిపాదన పంపాం. నిధులు రాగానే పనులు ప్రారంభిస్తాం. **-ఫాతిమాబేగం, ఇన్‌ఛార్జి సీడీపీవో**

? సత్యవోలు ఎన్టీఆర్ కాలనీలో సీసీ రోడ్లు నిర్మించలేదు. చిన్నపాటి వర్షానికే నీరు నిలిచిపోతోంది. **- వెంకట అప్పారావు**

✔ సీసీ రోడ్ల విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతాం. నిధులు రాగానే పనులు చేపడతాం. **- ఇందిరాగాంధీ, ఎంపీడీవో**

భీమడోలు, న్యూస్‌టుడే: ? సూరప్పగూడెం మంచినీటి చెరువులో కర్రనాచు, పసరు తెట్లు పెరిగిపోయాయి. రంగుమారిన నీటిని సరఫరా చేస్తుండటంతో తాగలేక పోతున్నాం. **- వెంకట్రావు**

✔ చెరువు శుభ్రం చేసేందుకు తీర్మానం చేశాం. త్వరలోనే పనులు ప్రారంభిస్తాం. **- సుబ్రహ్మణ్యం, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ**

కావాలి పంచాయతీ.. సాధిస్తాం ప్రగతి!

శివారు గ్రామస్థుల వినతులు | సాధ్యాసాధ్యాలపై కమిటీ సర్వే

ఉంగుటూరు, న్యూస్‌టుడే

దేశానికి పల్లెలు పట్టుగొమ్మలైతే.. ఆ పల్లెల ప్రగతికి పంచాయతీలు వేళ్లు. ఈ వ్యవస్థలో కీలక మార్పులకు కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించింది. పంచాయతీ కేంద్రానికి దూరంగా ఉండి.. పాలనా సౌలభ్యం లేని గ్రామాలను కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేయడం లేదా సమీప పంచాయతీల్లో విలీనం చేయనున్నారు. తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించనున్నారు. నిధులు కేటాయింపు, పర్యవేక్షణకు ప్రాధాన్యమివ్వనున్నారు.

కొత్తగా నాలుగు.. ఉంగుటూరు మండలంలో 27 పంచాయతీలున్నాయి. కొత్తగా నాలుగు పంచాయతీల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలపై డిప్యూటీ ఎంపీడీవో, ముగ్గురు పంచాయతీ కార్యదర్శులు, ఆర్ఐతో కూడిన బృందం క్షేత్రస్థాయిలో సర్వే చేస్తోంది. 2011 లెక్కల ప్రకారం జనాభా, ప్రస్తుత ఓటర్లు, ఆదాయ వనరులపై ఆరా తీస్తున్నారు.

ఉంగుటూరు మండలం నాచుగుంట, యర్రమళ్ల, గుళ్లపాళ్ల గ్రామాలను కలిపి.. నాచుగుంట కేంద్రంగా ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని అక్కడి ప్రజలు కోరుకుంటున్నారు. ఈ మేరకు డిప్యూటీ ఎంపీడీవో రమేశ్‌బాబును కలిసి వినతిపత్రం అందజేశారు.

విజ్ఞప్తులు ఇవి..

- వెల్లమిల్లి పంచాయతీలోని చిన్న వెల్లమిల్లి, చింతాయిగూడెం, లాంబాడీగూడెం కలిపి కొత్త పంచాయతీ ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రత్యేక పంచాయతీ సాధనకు సామాజిక వర్గానికి ఇద్దరిని చొప్పున ఎంపిక చేసి కమిటీని సైతం ఏర్పాటు చేశారు.
- నల్లమాడు పంచాయతీలోని రామచంద్రపురాన్ని పంచాయతీ కేంద్రంగా ఏర్పాటు చేయాలని గ్రామస్థులు పట్టుబడుతున్నారు. చిన్న పనికీ రెండు కిలోమీటర్ల దూరంలోని నల్లమాడు రావాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు.
- గొల్లగూడెం, తిమ్మయ్యపాలెం పంచాయతీల పరిధిలో కొత్తగూడెం ఉంది. రెండు పంచాయతీల పరిధిలో ఉండటంతో కొత్తగూడెం గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. కొత్తగూడేన్ని పంచాయతీ ఏర్పాటు చేస్తే పాలన సులభమై సమస్యలు ఉండవని విజ్ఞప్తి చేస్తున్నారు.
- కైకరానికి సుమారు 7 కిలోమీటర్ల దూరంలో రామన్నగూడెం, వెంకటకృష్ణాపురం, లంకమాలపల్లి, బ్రహ్మానందపురం ఉన్నాయి. ఈ నాలుగు కైకరం పంచాయతీ పరిధిలోనివే. ఈ నాలుగింటిని కలిపి పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

కచ్చా డ్రెయిన్ తవ్వకం

ఈనాడు కథనాలకు స్పందన

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలపర్రు ప్రాథమిక పాఠశాల సమీప వీధిలో మురుగునీరు నిలవకుండా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకున్నారు. 'మురుగు కదలక.. దుర్గంధం వీడక' శీర్షికన సోమవారం 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి పంచాయతీ కార్యదర్శి నాగరాజు స్పందించారు. పారిశుద్ధ్య కార్మికులతో కచ్చా డ్రెయిన్ తవ్వించారు. దుర్వాసన రాకుండా బ్లీచింగ్ చల్లించారు.

తలుపు సరిచేశారు.. నిడమర్రు గ్రామీణం: చానమిల్లి అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలోని మరుగుదొడ్డి తలుపును ఎట్టకేలకు బాగు చేయించారు. 'ఉంటుందా.. ఊడుతుందా' శీర్షికన సోమవారం 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి ఐసీడీఎస్ పర్యవేక్షణాధికారిణి శ్రీలక్ష్మి స్పందించి, సమస్యను పరిష్కరింపజేశారు.

స.హ.చట్టంపై అవగాహన అవసరం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని జిల్లా ఖజానా అధికారి ఎన్.శ్రీనివాసులు అన్నారు. స్థానిక జిల్లా ఖజానా కార్యాలయంలో స.హ. చట్టంపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. అధికారులు, ఉద్యోగులు జవాబుదారీతనంతో పనిచేసేందుకు ఈ చట్టం దోహదపడుతుందని వివరించారు. అనంతరం నగరంలో అవగాహన ప్రదర్శన చేపట్టారు.

కార్యదర్శులు బాధ్యతల స్వీకరణ

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: బువ్వనపల్లి పంచాయతీ కార్యదర్శిగా ఎమ్.రాజ, అడవికొలను కార్యదర్శిగా శంకరప్రసాద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పంచాయతీల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని నూతన కార్యదర్శులు పేర్కొన్నారు.

పేదలకు సీఎంఆర్ఎఫ్ వరం: చింతమనేని

వృద్ధురాలికి ఎల్‌వోసీ ఇస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

పెదకడిమి(పెదవేగి), న్యూస్‌టుడే: పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరమని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదకడిమికి చెందిన ఇద్దరు అనారోగ్యంతో బాధపడుతుండగా.. వారి వైద్య సేవల నిమిత్తం ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిధులు మంజూరు చేయించారు. సోమవారం గ్రామంలో పర్యటించి లబ్ధిదారులు కూచిపూడి కనకతాయారుకు రూ.50,227, ఉండవల్లి సీతారావమ్మకు రూ.80 వేలు చొప్పున ఎల్‌వోసీ పత్రాలు, చెక్కులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదల సంక్షేమం, ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తోందని తెలిపారు.

సాంకేతిక సమస్యలు పరిష్కరించండి.. ఏలూరు కలెక్టరేట్: భూముల మ్యుటేషన్, రీ సర్వేలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలు పరిష్కరించాలని దెందులూరు ఎమ్మెల్యే ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం జేసీ అభిషేక్ గౌడ, ఆర్డీవో అచ్యుత్ అంబరీశ్‌కు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు.

పల్లెల్లో సీసీ రోడ్లు నిర్మిస్తాం: పత్సమట్ల

భూమి పూజ చేస్తున్న ధర్మరాజు, వీరాంజనేయులు

నారాయణపురం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: పల్లెల్లో నూరు శాతం సీసీ రహదారులు నిర్మిస్తామని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. నారాయణపురంలో పంచాయతీ, ఉపాధి హామీ నిధులు రూ.2 కోట్లతో నిర్మించనున్న సిమెంటు రోడ్లకు ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులుతో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. పీఆర్ డీఈ వేణుగోపాల్, ఎంపీడీవో రాజ్‌మనోజ్, సర్పంచి అలకనంద, ఉప సర్పంచి సాంబశివరావు, తెదేపా మండలాధ్యక్షుడు సుధీర్, నాయకులు పాల్గొన్నారు.

భీమడోలు: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మోండలీజ్ కోకో లైఫ్, క్యాడ్‌బరీ ఇండియా సంయుక్త ఆధ్వర్యాన సీఎస్ఆర్ నిధులు రూ.25 లక్షలతో నిర్మించిన భవన కేంద్రం ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు సోమవారం ప్రారంభించారు. భవన కేంద్రాల నిర్మాణానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు.

ప్రమాదానికి మీటరు దూరంలో!

ఏలూరు గ్రామీణ మండలం వెంకటాపురం పంచాయతీ రామానగర్ కాలనీ పాఠశాల ప్రాంగణంలో విద్యుత్తు స్తంభానికి మీటరు, ఫ్యూజులు ప్రమాదకరంగా ఉన్నాయి. వాటికి ఎలాంటి రక్షణ లేకపోవడంతో.. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని తల్లిదండ్రుల ఆందోళన చెందుతున్నారు. **- న్యూస్‌టుడే, ఏలూరు గ్రామీణ**

పిక్కలు పీకుతున్న కుక్కలు

నియోజకవర్గ కేంద్రం ఉంగుటూరులో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఏ వీధి చూసినా పదుల సంఖ్యలో కనిపిస్తున్నాయి. మహిళలు, పిల్లలు బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. ద్విచక్ర వాహనాల వెంట పడుతుండటంతో.. వారు అదుపు తప్పి చోదకులు గాయపడుతున్నారు. **- న్యూస్‌టుడే, ఉంగుటూరు**

ముందుంది గొయ్యి.. చూసుకోవాలోయ్

పెదవేగి మండలం నాగన్నగూడెం చర్చి వెనుక రోడ్డు మలుపులో మ్యాన్‌హోల్ మూత శిథిలమై ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో రాత్రివేళ రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులకు గొయ్యి కనిపించడం లేదు. కొందరు అదుపు తప్పి పడిపోయి ఆసుపత్రి పాలవుతున్నారు. **- న్యూస్‌టుడే, నాగన్నగూడెం(పెదవేగి)**

దూకితేనే కాలువ దాటుతాం!

నిడమర్రు మండలపర్రు పంచాయతీ మాదిగపేటలో అంతర్గత సీసీ రోడ్లు నిర్మించారు. వాటి మధ్య నున్న డ్రెయిన్‌పై కల్వర్టు ఏర్పాటు చేయలేదు. ఫలితంగా ఆయా వీధులకు వెళ్లేందుకు దారి లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చీకట్లో కొందరు ఆదమరిచి కాలువలో పడిపోతున్నారు.
- న్యూస్‌టుడే, మండలపర్రు(నిడమర్రు గ్రామీణం)

రైతు సేవలకు శ్లాబు దెబ్బ!

ఒకప్పుడు రైతులకు సేవలందించిన ఉంగుటూరులోని వ్యవసాయ కార్యాలయం పిచ్చిమొక్కలతో అధ్వానంగా మారింది. భవనం శ్లాబు నుంచి వర్షపు నీరు కారుతుండటంతో.. ఆఫీస్‌ను వేరే చోటికి మార్చారు. ఆ తర్వాత శ్లాబు మరమ్మతు చేయించకుండా వదిలేయడంతో శిథిలావస్థకు చేరుకుంది. **- న్యూస్‌టుడే, ఉంగుటూరు**

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	రాజు వెడ్స్ రాంబాయి
సాయి బాలాజీ	మోగ్లీ
బాలాజీ	అన్నగారు వస్తారు
సత్యనారాయణ 1	అఖండ 2
సత్యనారాయణ 2	అఖండ 2
సత్యనారాయణ 3	అఖండ 2
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	డ్రైవ్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	ఆంధ్రా కింగ్ తాలూకా
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	అఖండ 2
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	ఆంధ్రా కింగ్ తాలూకా
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	అఖండ 2
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	అఖండ 2

లారీని ఢీకొన్న కారు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏలూరు తూర్పులాకుల సమీపంలో రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని కారు ఢీకొంది. ఈ ఘటనలో రాజమహేంద్రవరానికి చెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు దంపతులకు గాయాలయ్యాయి. వారిని స్థానికులు 108 వాహనంలో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. గ్రామీణ ఎస్సై నాగబాబు ఘటనా స్థలికి చేరుకొని వివరాలు సేకరించారు.

రహదారి ప్రమాదంపై కేసు

పెదవేగి(పెదపాడు): పెదవేగి మండలం బాపిరాజుగూడేనికి చెందిన బి.వంశీ రామచంద్రపురంలోని ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్నారు. ఈ నెల 13న ద్విచక్ర వాహనంపై రామచంద్రపురం వెళ్తుండగా.. నడిపల్లి వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొంది. క్షతగాత్రుడి విజయవాడలో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి వర్గాల సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.హరిగోపాల్ తెలిపారు.

వివాహితకు వేధింపులు

పెదవేగి(పెదపాడు): పెదవేగి మండలం కూచింపూడికి చెందిన ఓ వివాహితను అదే గ్రామానికి చెందిన షేక్ కరీం కొన్నాళ్లుగా వేధిస్తున్నాడు. ఆమెకు ఫోన్ చేసి అసభ్యంగా మాట్లాడుతూ.. సంక్షిప్త సందేశాలు పంపుతున్నాడు. సోమవారం ఏకంగా బాధితురాలి ఇంటికొచ్చి బెదిరించడంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ హైదర్ సాహెబ్ తెలిపారు.

జూద స్థావరంపై దాడి

పెదపాడు: ఏపూరులో నిర్వహిస్తున్న జూద స్థావరంపై సోమవారం పోలీసులు దాడి చేశారు. అయిదుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.7,340 స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై కట్టా శారదాసతీశ్ తెలిపారు.

యువకుడి అరెస్టు

ఏలూరు గ్రామీణ: నగరంలోని ప్రైవేటు బాలికల వసతి గృహం వద్ద హల్‌చల్ చేసిన యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. అతడిని గొల్లాయిగూడేనికి చెందిన ముద్రబోయిన శ్రీచైతన్యగా గుర్తించారు. అతడిపై మూడో పట్టణ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు.

గోడు వింటారని.. తోడు ఉంటారని!

'మీ కోసం'లో బాధితుల వేడుకోలు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే

'మీ కోసం'లో అర్జీలిస్తే సమస్యలు పరిష్కారమవుతాయని భావించారు. మండల స్థాయి కార్యాలయాల చుట్టూ తిరిగి విసిగిపోయారు. తప్పనిసరి పరిస్థితుల్లో వ్యయప్రయాసలకోర్చి కలెక్టరేట్‌కొస్తున్నారు. జిల్లా అధికారులైనా తమ గోడు విని.. తోడుగా ఉండాలని వేడుకుంటున్నారు. సోమవారం ప్రజా పరిష్కార వ్యవస్థలో అర్జీలందజేసిన పలువురి దీన గాథలివి..



22 ఏళ్ల పోరాటం

ఉంగుటూరు మండలం ఎ.గోకవరానికి చెందిన ఎ.సీతారావమ్మ భర్త 2003లో మరణించారు. ఆయన పేరిట ఉన్న విద్యుత్తు బిల్లును తన పేరున మార్పించేందుకు 22 ఏళ్లుగా పోరాటం చేస్తున్నారు. అప్పట్లో పంచాయతీ కార్యాలయం, ప్రస్తుతం గ్రామ సచివాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా ఫలితం మాత్రం లేదు. వ్యయప్రయాసలకోర్చి కలెక్టరేట్‌కు వచ్చి.. విద్యుత్తు బిల్లు, ఇంటి పన్ను తన పేరిట మార్చాలని అభ్యర్థించారు.

వంద శాతం వైకల్యమున్నా..

కామవరపుకోట మండలం వెంకటాపురానికి చెందిన వి.జగన్‌మోహన్ పుట్టుకతోనే మానసిక దివ్యాంగుడు. ప్రస్తుతం ఈయన వయసు 16 ఏళ్లు. వంద శాతం వైకల్యమున్నట్లు సదరం శిబిరంలో వైద్యులు ధ్రువపత్రమిచ్చారు. అయినా, నెలకు రూ.6 వేలు మాత్రమే పింఛను వస్తోంది. నూరు శాతం వైకల్యమున్న ధ్రువపత్రాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయగా.. రూ.15 వేలు పింఛనుకు ఆమోదం లభించింది. నేటికీ ఆ మొత్తం అందజేయకపోవడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నామని జగన్‌మోహన్ తండ్రి శ్రీనివాసరావు తెలిపారు.

బతికున్నా చంపేశారు

ఉంగుటూరు మండలానికి చెందిన జి.నాగదుర్గకు దెందులూరు మండలంలో పొలముంది. ఆమెకు 'అన్నదాత సుఖీభవ' నగదు జమ కాలేదు. రైతు సేవా కేంద్రంలో ఆరా తీయగా.. మరణించినట్లు ఆన్‌లైన్‌లో నమోదై ఉందని తెలిసింది. అవాక్కైన నాగదుర్గ మండల వ్యవసాయాధికారి కార్యాలయానికి వెళ్లి ఆరా తీశారు. సాంకేతిక తప్పిదం జరిగిందని, సరిచేస్తామని సిబ్బంది బదులిచ్చారు. రోజులు గడుస్తున్నా.. సొమ్ము జమ కావడం లేదు. విషయాన్ని కలెక్టర్‌కు దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని వేడుకున్నారు.

అమరజీవి ఆశయాలు నెరవేరుద్దాం

వాడవాడలా వర్ధంతి కార్యక్రమాలు

ఏలూరు: సెల్యూట్ చేస్తున్న ఎస్పీ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలు నెరవేరుద్దామని ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపునిచ్చారు. శ్రీరాములు వర్ధంతి సందర్భంగా స్థానిక వసంతమహల్ కూడలిలోని విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఏఎంసీ ఛైర్మన్ పార్థసారథి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఏలూరు గ్రామీణ: ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకు ప్రాణాలర్పించిన మహనుభావుడు పొట్టి శ్రీరాములని ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్ అన్నారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో అమరజీవి చిత్రపటానికి ఎస్పీ పూలమాల వేసి నివాళులర్పించారు. ఏఆర్ అదనపు ఎస్పీ జి. మునిరాజా, ఆర్ఐ పవన్ కుమార్ పాల్గొన్నారు.

భీమడోలు: సూరప్పగూడెం పంచాయతీ పాతూరులోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు మండే సుధాకర్ ఆధ్వర్యాన పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళి అర్పించారు.

గణపవరం: స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. అంతకుముందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి పంచాయతీ కార్యాలయం వరకు సమైక్యతా ప్రదర్శన చేపట్టారు.

త్రోబాల్ విజేతలకు అభినందన

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: స్థానిక ఏఎస్ఆర్ మైదానంలో రెండ్రోజులపాటు నిర్వహించిన డివిజన్ స్థాయిలో త్రోబాల్ పోటీల్లో ఏలూరు మండల ఉపాధ్యాయినులు విజయం సాధించిన విషయం విదితమే. వారిని డీవైఈవో రవీంద్రభారతి, ఎంఈవోలు ఏ.రవి ప్రకాశ్, వి.అరుణ్‌కుమార్ తదితరులు సోమవారం అభినందించారు. త్వరలో నిర్వహించనున్న జిల్లా స్థాయి పోటీల్లోనూ విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు.

IN THE COURT OF THE ADDITIONAL SENIOR CIVIL JUDGE
(SENIOR DIVISION) ELURU W.G.DISTRICT.
E.P.NO.5/2024
IN
O.S.NO.113/2016

Between :
Mumalaneni Satyanarayana — D.Hr.
And
Malakalapalli Rajeswari — J.Dr.

వేలం ప్రకటన

పై నంబరు గ్రంథములో డిక్రీ బాకీ రాబట్టుకునే నిమిత్తం జడ్జిమెంట్ డెటారు ప్రతివాది సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములో గల ఈ క్రింద షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని ది. 02-01-2026వ తేదిన ఉదయం గం. 10.30 నిలకు పై కోర్టు వారి ఎదుట బహిరంగ వేలం వేయుదురు ఎవరైనను వేలం పాటలో పాల్గొని స్థిరాస్తిని వేలంపాటలో పాడుకోవచ్చును షరతులు వర్తించును. మరియు ఆధార్ కార్డు ఒక ఒరిజినల్‌తో హాజరు కావలెను.

షెడ్యూలు ఆస్తి వివరము

An extent's of 1.171/2 of dry land on the east out of Ac. 2-35 on the West out of Ac.6.95cts covered by R.S.No.19/1 of Tallagokavaram Village, Pedavegi Mandal, W.G.Dist.,Kamavarapukota Sub- Register within the following boundaries

East : 4 yards way (puntha) Provided by the ancestors
South : Land of Tammina Satyanarayana
West : Land Of Malakalapalli Subba Lakshmi
North : Land of Malakalapalli Prasad

D.Hr value : 5,00,000-00
Amina Value : 23,50,00-00

Be Pleased to consider.

Eluru
date 08-12-2025

Advocate for D.Hr.
Nekkaraganti Narasihma Rao (N.N.R).
Advocate,Eluru.
Cell No. 9848118984

క్రీస్తు బోధనలు అనుసరణీయం

కొవ్వొత్తులు ప్రదర్శిస్తున్న నవ్యశ్రీ తదితరులు

పెదపాడు, న్యూస్‌టుడే: ప్రపంచ మానవాళికి ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయమని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కుమార్తె నవ్యశ్రీ అన్నారు. స్థానిక రైతుబజార్ ఆవరణలో మండల పాస్టర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యాన సోమవారం సెమీ క్రిస్మస్ నిర్వహించారు. తొలుత ఫాదర్ బాల క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. సాల్మన్‌రాజు, బాబూరావు క్రీస్తు గీతాలు ఆలపించారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించి ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి గుత్తా అనిల్, రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ లావేటి శ్రీనివాసరావు, సుష్మ ఛారిటబుల్ ఛైర్మన్ వి.వి.కృష్ణయ్య, పలువురు విశ్వాసులు పాల్గొన్నారు.

గంగాధరాయ.. నమశ్శివాయ

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: మార్గశిర మాసం ఏకాదశి సోమవారం సందర్భంగా.. తూర్పు వీధి బాలాత్రిపుర సుందరీదేవి సమేత సోమలింగేశ్వరస్వామి, సత్రంపాడు అంబికేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం అభిషేకం, అర్చన చేసి సుందరంగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

అధ్వాన రోడ్డు.. అవస్థలు తోడు!

విద్యార్థులు, ఉద్యోగులకు తప్పని ఇక్కట్లు

వట్లూరు- దుగ్గిరాల రహదారి దుస్థితి

వట్లూరు(పెదపాడు), న్యూస్‌టుడే: పెదపాడు మండలం వట్లూరు నుంచి సీతారామపురం మీదుగా దుగ్గిరాల బైపాస్ వరకున్న జడ్పీ రహదారి అధ్వానంగా తయారైంది. సుమారు 2.5 కిలోమీటర్ల మేర అడుగుకో చందాన దర్శనమిస్తోంది. వట్లూరు నుంచి 16వ నంబరు జాతీయ రహదారికి వెళ్లేందుకు ఇది దగ్గరి మార్గం. దాంతో మండలంలోని పలు గ్రామాల నుంచి వట్లూరుకెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఈ రోడ్డుపైనే పయనిస్తుంటారు.

జడ్పీ నిధులు కేటాయించినా.. అంతటి ప్రాధాన్యమున్న రహదారి నిర్మాణాన్ని గత వైకాపా ప్రభుత్వం విస్మరించింది. సార్వత్రిక ఎన్నికలకు ముందు జడ్పీ నిధుల నుంచి కొంత నిధులు కేటాయించడంతో.. వట్లూరు నుంచి సీతారామపురం వరకు రోడ్డు నిర్మించారు. సుమారు 2.5 కిలోమీటర్లు వదిలేశారు. అప్పట్నుంచి రహదారి బాగోగులను పట్టించుకునే నాథుడే కరవయ్యారు. 'గత ప్రభుత్వ హయాంలో నిధులొచ్చినా, పనులు చేయలేదు. దాంతో ఆ నిధులు వెనక్కి వెళ్లిపోయారు. తాజాగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం' అని డీఈ సురేశ్ తెలిపారు.

పేదలకు వైద్యం దూరం చేయొద్దు

ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పేదలకు కూటమి ప్రభుత్వం వైద్యం దూరం చేస్తోందని ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, వైకాపా జిల్లా అధ్యక్షుడు దూలం నాగేశ్వరరావు విమర్శించారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ.. ఆ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ ప్రతులను తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా నగరంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ చేపట్టారు. మాజీ ఎమ్మెల్యేలు కొఠారు అబ్బయ్యచౌదరి, మేకా వెంకట ప్రతాప అప్పారావు, పుప్పాల వాసుబాబు, తెల్లం బాలరాజు, నాయకులు, కార్యకరలు తదితరులు పాల్గొన్నారు.

సంగీత ఆరాధనోత్సవాలు

గణపవరం, న్యూస్‌టుడే: సరిపల్లె కళాక్షేత్రంలో శ్రీత్యాగరాజ స్వామి సంగీత ఆరాధనోత్సవాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి. సోమవారం పంచరత్న సేవ, గాత్ర కచేరి నిర్వహించారు. సురేశ్‌కుమార్ శ్రేష్ఠి, కైతేపల్లి బాల సుబ్రహ్మణ్యం పర్యవేక్షించారు.

106వ జయంతి



16-12-1919 - 13-11-2012

పూజ్యులు, గురుతుల్యులు, విద్యాదాత, అన్నదాత, గాంధేయవాది, సర్వోదయ నాయకులు, మాజీ మంత్రివర్యులు
శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు గారి
106వ జయంతి సందర్భంగా వారి జ్ఞాపకాలు స్మరిస్తూ...

R.V.S. రాజు శ్రీమతి అన్నపూర్ణ, జిల్లా కోశాధికారి: సర్వోదయ మండలి, పూర్వపు జిల్లా అధ్యక్షులు: BJP, గణపవరం సెల్: 94917 19699	చింతలపాటి సూర్యరాజు - పార్వతి, గణపవరం, కుమారులు: Ch. చంద్రశేఖర్ వర్మ - నాగలక్ష్మి & యశ్విత, USA, Ch. రాజశేఖర వర్మ - లక్ష్మీదీప్తి & భువి, USA
పేరిచర్ల పెద్దిరాజు, హైదరాబాద్, కుమారులు: పేరిచర్ల సాయివర్మ, పేరిచర్ల విజయకుమార్, మనుమలు: కృష్ణ చైతన్య, శివరామ్	ఈపూరి సత్యనారాయణ, జిల్లా లయన్స్ మాజీ గవర్నర్, భువ్వనపల్లి
రుద్రరాజు వెంకట్రాజు, Rtd. ఎంప్లాయ్, డిగ్రీ కాలేజ్, గణపవరం, R. నరేష్‌వర్మ, రిషాంత్‌వర్మ, జశ్వంత్‌వర్మ (ఆస్ట్రేలియా), R. సీతారామరాజు LIC & Exide, అక్షయ, ఆకాష్‌శ్రీవర్మ	అల్లూరి రామలింగ రాజు - శ్రీమతి రాధ, సిద్ధు, ఆదిత్య, USA

ముదునూరి వెంకట్రాజు (వెంకన్న), పత్తేపురం	గుణ్ణం బుల్లెబ్బాయ్, ఉషోదయ హైస్కూల్, నారాయణపురం	సాగిరాజు జానకిరామరాజు, మానవత స్టేట్ సెక్రటరీ, పత్తేపురం
P. సత్యనారాయణరాజు Rtd. Sr. Asst., N. సరోజిని, ఇలపర్రు	తన్నీరు పరమయ్య, పెదనిండ్రకొలను, తన్నీరు గాంధీ B.Com., B.L., అడ్వకేట్	విరాజ్ ఎంటర్‌ప్రైజస్, పత్తేపురం, ప్రొ॥ పాతపాటి రామలింగరాజు
ఉప్పలపాటి రామచంద్రరాజు, Principal, SGVR Govt. Jr. College, భీమవరం	శ్రీ బాలాజీ మెడికల్ & జనరల్ స్టోర్స్, ప్రొ॥ పచ్చిపులుసు నాగేశ్వరరావు, వాసవీ క్లబ్ పూర్వపు అధ్యక్షులు, గణపవరం	చింతలపాటి బాసిరాజు, సూర్యనారాయణరాజు, పత్తేపురం
విష్ణుభొట్ల రాము, విష్ణుభొట్ల లక్ష్మణ్, USA	Ch. వెంకటరామరాజు(రాము), భీమవరం	పెన్మెత్స సత్తిరాజు, మాజీ సొసైటీ అధ్యక్షులు, పత్తేపురం
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్రాంచి మేనేజర్ & సిబ్బంది, చిననిండ్రకొలను శాఖ	ఇందుకూరి సూర్యనారాయణరాజు (సూరిబాబు) MA, వల్లూరు, రెడ్డి ల్యాబ్ (HYD)	లక్ష్మీనరసింహా ఏజన్సీస్, సిమెంట్, ఐరన్ & ఎలక్ట్రికల్స్, ప్రొ॥ P. సోమరాజు, గణపవరం 98484 67888
చింతలపాటి మూర్తిరాజు (పరిమెళ్ళ), S/o. సత్తిరాజు, పత్తేపురం	PMJF Ln. కాళ్ళకూరి సత్యనారాయణమూర్తి, Rtd. ప్రిన్సిపాల్, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్, గణపవరం	Ch.S.శివరామరాజు, రిటైర్డ్ ప్రిన్సిపాల్, భీమవరం
S.V. రమణరాజు, Rtd. ప్రిన్సిపాల్, Govt డిగ్రీ కాలేజ్, భీమవరం	K.C. తమ్మిరాజు, Rtd. మ్యాథ్స్ లెక్చరర్, భీమవరం	వేగేశ్న రామకృష్ణంరాజు, Rtd. ప్రిన్సిపాల్, Govt డిగ్రీ కాలేజ్, గణపవరం
డా॥ పి.నిర్మలకుమారి, ప్రిన్సిపాల్, శ్రీ చింతలపాటి వరప్రసాదమూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ స్టాఫ్, గణపవరం	బొడ్డు శ్రీనివాసరావు, మండల మానవత పూర్వపు అధ్యక్షులు, గణపవరం	ప్రిన్సిపాల్, స్టాఫ్ & స్టూడెంట్స్, SASJ Govt. డిగ్రీ కాలేజ్, నారాయణపురం

(c) eenadu

సృజనకు పదును

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: స్థానిక ప్రతిభా ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో సోమవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జిలో 7 నుంచి 10 తరగతి విద్యార్థులకు క్విజ్ పోటీలు జరిగాయి. వరసగా కె.ఐశ్వర్య, ఎ.తేజ, పి.మణికంఠ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి పాఠశాల డైరెక్టర్ సుభాష్, ప్రిన్సిపల్ కాసర లక్ష్మీసరోజారెడ్డి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయిని జ్యోతి పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి ఎంపిక

కామవరపుకోట, జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: వీరవాసరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఈ నెల 12న జరిగిన రాష్ట్ర స్థాయి అండర్-17 సాఫ్ట్ బాల్ పోటీల్లో కామవరపుకోట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని బొల్లిబోయిన శ్రావణి, జంగారెడ్డిగూడెం విద్యార్థి తెల్లం మన్విత్ శ్రీనిహార్ ప్రతిభ చాటారు. దీంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారిని పలువురు అభినందించారు.

శ్రావణి, శ్రీనిహార్‌ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఖోఖోలో ప్రతిభ

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు లక్కవరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సీనియర్స్, జూనియర్స్ ఖోఖో జట్ల ఎంపిక పాఠశాలలో ఆదివారం నిర్వహించారు. అందులో జూనియర్స్ విభాగంలో అదే పాఠశాలకు చెందిన జె.అశ్విత, వి.మహాగణపతి, ఎన్.సందీప్, వి.దుర్గాప్రసాద్ ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

గెలుపొందిన వారితో గురువులు

కామవరపుకోట విద్యార్థుల సత్తా

కామవరపుకోట, న్యూస్‌టుడే: సమగ్ర శిక్షా జిల్లా స్థాయి పారా స్పోర్ట్స్ మీట్‌లో సోమవారం కామవరపుకోట మండలం నుంచి ఆరుగురు విద్యార్థులు పాల్గొని సత్తా చాటారు. అండర్-14 విభాగంలో చిన్ని నేతాజీ పరుగు, జావెలిన్ త్రో, షాట్‌పుట్ క్రీడాంశాల్లో మొదటి స్థానంలో నిలిచారు. శ్రీమువ్వ షాట్‌పుట్, డిస్కస్‌త్రో, జావెలిన్‌త్రోలో మొదటి స్థానం సాధించారు. జి.శ్రీహర్ష పరుగు, షాట్‌పుట్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించారు. అండర్-17 విభాగంలో విద్యార్థి టి.గోపాల్ పరుగు, షాట్‌పుట్‌లో మొదటి స్థానం, జావెలిన్‌త్రోలో రెండో స్థానంలో నిలిచారు. జి.రాజేశ్ పరుగులో రెండో స్థానం సాధించారు.. ఎస్.సంధ్య షాట్‌పుట్‌లో మొదటి స్థానం, పరుగులో ద్వితీయ స్థానం సాధించినట్లు ఐఆర్‌టీలు వెంకటేశ్వరరావు, నరేశ్ తెలిపారు.

ప్రశంసాపత్రాలతో విజేతలు

నూతన కార్యవర్గం ఎన్నిక

చింతలపూడి, న్యూస్‌టుడే: నోబుల్ టీచర్స్ అసోసియేషన్ చింతలపూడి మండల నూతన కార్యవర్గాన్ని స్థానిక కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు తనగాల మురళీ తెలిపారు. మండల గౌరవ అధ్యక్షునిగా ప్రొద్దుటూరి మహేశ్, అధ్యక్షుడిగా ప్రత్తిపాటి కుమార్, ప్రధాన కార్యదర్శిగా విస్సంపల్లి మారేశ్, మహిళా అధ్యక్షురాలిగా పొలిమెర అరుణలను ఎన్నుకున్నట్లు మురళీ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు తనగాల విజయానంద్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీలకు సత్వర పరిష్కారం: ఆర్డీవో

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: మీ కోసం కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన అర్జీలకు సత్వర పరిష్కార చర్యలు తీసుకుంటామని ఆర్డీవో ఎం.వి.రమణ అన్నారు. స్థానిక ఆర్డీవో కార్యాలయంలో సోమవారం జరిగిన మీ కోసంలో ప్రజల విజ్ఞాపనలు, అర్జీలను ఆర్డీవో స్వీకరించారు. రీ సర్వే కారణంగా రికార్డుల్లో భూమి విస్తీర్ణం తక్కువగా నమోదు చేశారు.. సరిచేయాలని బుట్టాయగూడేనికి చెందిన షేక్ ఇమాంసాహెబ్, ఈసూబ్ అర్జీ ఇచ్చారు. తిరుమలాపురంలో 2.54 ఎకరాలను గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం తీసుకొని నష్టపరిహారం తక్కువ ఇచ్చారని పేరంపేటకు చెందిన నర్సిరెడ్డి ఫిర్యాదు చేశారు.

వినతిని పరిశీలిస్తున్న రమణ

జలం లేని మిషన్!

అసంపూర్తి పనులతో నెరవేరని ప్రభుత్వ లక్ష్యం

పరిశీలన

పోలవరం, వేలేరుపాడు, బుట్టాయగూడెం న్యూస్‌టుడే: జల్ జీవన్ మిషన్ పనులు పలు మండలాల్లో నత్తనడకన సాగుతున్నాయి. ఏళ్లుగా పనులు ముందుకు సాగక.. ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. ట్యాంకులు నిర్మించి పైపులైన్లు, బోర్లు వేసేందుకు నియోజకవర్గానికి సుమారు రూ.6 కోట్లు మంజూరు చేశారు. పోలవరం మండలంలో ఆరు పనులకు రూ.85 లక్షలు కేటాయించారు. అందుకు అవసరమైన పైపులు తీసుకొచ్చి సంబంధిత పంచాయతీల్లో పెట్టారు. పైపులు తీసుకువచ్చి నెలలు గడుస్తున్నా.. పనులు ఎందుకు చేయడం లేదంటే.. గుత్తేదారుడు మరో జిల్లాలో పనులు చేస్తున్నారని, అక్కడ పూర్తి చేసి ఇక్కడకు వస్తారని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చెప్పడంతో పుణ్యకాలం గడిచిపోయింది. ఈ విషయమై పోలవరం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ గంగరాజు మాట్లాడుతూ.. చేసిన పనులకు గుత్తేదారుడికి బిల్లులు రావాల్సి ఉందని, వెంటనే అన్ని పనులు పూర్తి చేయిస్తామన్నారు.

బుట్టాయగూడెం మండలం ముంజులూరులో రూ.26 లక్షలతో 30 వేల లీటర్ల సామర్థ్యంతో ట్యాంకు నిర్మించారు. రెండు చోట్ల బోర్లు వేసినా.. నీరు పడకపోవడంతో కొత్త ట్యాంకు కోసం వేసిన పైపు లైన్‌ను పాత ట్యాంకు పైపులైన్‌కు అనుసంధానం చేశారు. దీంతో నీరు పూర్తిస్థాయిలో అందక ప్రజలు అవస్థలు పడుతున్నారు.

పోలవరం పంచాయతీ పరిధి కృష్ణారావుపేట, పాతనూతనగూడెంలో పైపులైన్ వేసి దాని నుంచి ఇళ్ల ముందుకు సన్న గొట్టాల ద్వారా నీరు సరఫరా చేశారు. ఇనుప గొట్టం ఏర్పాటు చేసి కుళాయి బిగించాల్సి ఉండగా.. గుత్తేదారు గొట్టాలు తీసుకొచ్చి.. తిరిగి తీసుకెళ్లిపోయినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. నీరు వృథాగా పోకుండా ప్రజలు కర్ర ముక్కలు పైపుల్లో పెడుతున్నారు.

వేలేరుపాడు మండలం అల్లూరినగర్, విప్పలగుంపు, మల్లారం, చెరువుగొల్లగూడెం, తెల్లపల్లి గ్రామాల్లో రూ.1.39 కోట్లతో ఏడాది కిందట చేపట్టిన తాగునీటి ట్యాంకుల నిర్మాణం నత్తనడకన సాగుతున్నాయి. పెదవాగు, మేళ్లవాగు పరీవాహక గ్రామాల్లో గిరిజనులకు శుద్ధి చేసిన జలం అందించాలనే ఉద్దేశంతో ఒక్కో ట్యాంకు నిర్మాణానికి రూ.28 లక్షలు కేటాయించారు. ట్యాంకులు అందుబాటులోకి రాకపోవడంతో వాగులు, వంకలు, చేతిపంపుల్లో నీరు తాగి వ్యాధుల బారిన పడుతున్నారు.

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? చింతలపూడి పట్టణం పాత బస్టాండ్ కూరగాయల మార్కెట్ పక్క వీధికి వెళ్లే రహదారి ఇరుకుగా మారింది. వాహన రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. అత్యవసర సమయాల్లో మరింత ఇబ్బంది పడుతున్నాం. **- నారాయణరావు**

✔ రహదారి వెంబడి ఆక్రమణలు గుర్తించి వాటిని తొలగిస్తాం. **- రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్**

చింతలపూడి, న్యూస్‌టుడే: ? ఏలూరు నుంచి జంగారెడ్డిగూడెం వెళ్లే రహదారి గుంతలు పడటంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. **- లక్ష్మీనారాయణ**

✔ మరమ్మతులు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. త్వరలోనే పూర్తిస్థాయి నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. **- శ్రీకర్, ఆర్ అండ్ బీ డీఈ**

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? ఆంథోనీనగర్ మందుల దుకాణం వీధిలో సిమెంట్ రోడ్డు సగం వరకే నిర్మించారు. దీంతో ఇబ్బంది పడుతున్నాం. వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. **- నవీన్‌కుమార్**

✔ సిమెంట్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తాం. వెలగని వీధి దీపాలకు మరమ్మతులు చేసి సమస్య పరిష్కరిస్తాం. **- రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్**

మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం: ఎమ్మెల్యే

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: మన్యం గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. జీలుగుమిల్లి మండలం అంకన్నగూడెం, రాచన్నగూడెం గ్రామాల్లో సోమవారం 'పల్లె పలుకు ఎమ్మెల్యే చిర్రి అన్న' కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానికులతో సమావేశమై సమస్యలు అడిగి తెలుసుకుని వినతులు స్వీకరించారు. సంబంధిత శాఖాధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అంకన్నగూడెం పంచాయతీ అభివృద్ధికి రూ.50 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మంచినీటి ట్యాంకు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పలు గ్రామాల యువకులకు వాలీబాల్ కిట్లు అందజేశారు. కరాటం సాయి, గద్దమనుగు రవికుమార్, పసుపులేటి రాము, సరిపల్లి సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

అంకన్నగూడెం: సమస్యలు తెలుసుకుంటున్న బాలరాజు

అమరజీవికి నివాళులు

న్యూస్‌టుడే బృందం: అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని కుకునూరులో ఐటీడీఏ వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. పీవో రాములు నాయక్, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ జగన్నాథరావు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ★ కామవరపుకోట, టి.నరసాపురంలలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ★ మానవత సంస్థ ఆధ్వర్యంలో చింతలపూడి మెరక వీధిలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ★ పోలవరం, కొయ్యలగూడెం ఎంపీడీవో కార్యాలయాల్లో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ★ వేలేరుపాడు పోలీస్‌స్టేషన్‌లో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ★ కన్నాపురం ఆర్యవైశ్య, వాసవీ క్లబ్ సంఘాల ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కల్యాణ మండపం వద్ద జరిగిన కార్యక్రమంలో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న పీవో రాములు నాయక్

మహిళల భద్రతకు శక్తి యాప్

పోలవరం, న్యూస్‌టుడే: మహిళలు, విద్యార్థినుల భద్రతకు శక్తి యాప్ ఎంతో ఉపయోగపడుతుందని ఎస్సై పవన్‌కుమార్ అన్నారు. పోలవరం ఏటిగట్టు సెంటర్‌లో సోమవారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో మహిళలు, విద్యార్థినుల అవగాహన కార్యక్రమంలో ఎస్సై మాట్లాడారు. అత్యవసర సమయంలో శక్తి యాప్ వినియోగించుకోవాలని సూచించారు. సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, వాటి విషయంలో అందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

లింగపాలెం(చింతలపూడి), న్యూస్‌టుడే: అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎంపీపీ ముసునూరి వెంకటలక్ష్మి అన్నారు. లింగపాలెం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మట్టా సతీశ్ మాట్లాడుతూ.. ధర్మాజీగూడెం పరిధిలోని మెడల్ కాలనీ, తాళ్లగూడెం కాలనీల్లో అంగన్‌వాడీ కేంద్రాలు లేక చిన్నారులు ఇబ్బంది పడుతున్నారని, ఈ కాలనీల్లో కనీసం మినీ అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందన్నారు. సన్నపాలెం సర్పంచి కూరపాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యం ఎగుమతి చేయడానికి కావాల్సిన లారీల సంఖ్యను పెంచాలన్నారు. ఎంపీడీవో కె.వాణి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటలక్ష్మి

సామర్థ్యం పరిశీలనతో ప్రత్యేక బోధన

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: విద్యార్థుల సామర్థ్యం పరిశీలనతో వారికి ప్రత్యేక బోధన ఉంటుందని తరల్ కార్యక్రమం జిల్లా సమన్వయకర్త సీహెచ్ రాజు తెలిపారు. కొయ్యలగూడెంలోని ఎంపీపీ పాఠశాల(ప్రధాన)ను సోమవారం ఆయన సందర్శించారు. 3, 4, 5 తరగతుల విద్యార్థుల భాష, గణితంలో వారి స్థాయిని పరిశీలించారు. వారి రాత పుస్తకాలు, తరల్ రికార్డులను తనిఖీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు టి.అర్జున్‌రావు, రిసోర్సుపర్సన్ రాయపూడి వెంకటరమణ, డి.సత్యవతి, కృష్ణవేణి పాల్గొన్నారు.

విద్యార్థులను పరిశీలిస్తున్న రాజు

మహాసభల విజయవంతానికి పిలుపు

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ఈ నెల 31న జరగనున్న అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు దుర్గారావు కోరారు. స్థానిక అంబేడ్కర్ కూడలి వద్ద సోమవారం జెండా ఆవిష్కరించారు. ఆటో యూనియన్ అధ్యక్షుడు శ్రీను పాల్గొన్నారు.

వృద్ధులకు వితరణ

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: బోడావాణి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాత చింతలపూడిలో వృద్ధులకు సోమవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఎస్సై సతీశ్‌కుమార్ మాట్లాడుతూ.. సమాజంలో వృద్ధులకు గౌరవం ఇవ్వాలన్నారు. ట్రస్ట్ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

చట్టాలకు అనుగుణంగా భూసేకరణ చేయాలని నిరసన

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: మన్యంలో గిరిజన చట్టాలకు అనుగుణంగా నిర్వాసితులకు భూసేకరణ చేయాలని కోరుతూ బుట్టాయగూడెం తహసీల్దారు కార్యాలయం వద్ద ఆదివాసీ గిరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేశారు. ఆదివాసీ సేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మడకం వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు.

ప్రత్యేక పంచాయతీ ఏర్పాటుకు వినతి

టి.నరసాపురం, న్యూస్‌టుడే: టి.నరసాపురం పంచాయతీలోని శివారు గ్రామాలైన రుద్రకోటరాజుగూడెం, కృష్ణపురం, పెద్రేపు, ప్రకాశ్‌నగర్, రాజులగూడెం, కాపుగూడెంను కలిపి ప్రత్యేక పంచాయతీ చేయాలని తహసీల్దార్ సత్యసాయిబాబాకు, ఎంపీడీవోకు మణికుమారికి సోమవారం టి.నరసాపురంలో జరిగిన పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో అర్జా సాగర్, పోతునూరి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పారిజాతగిరి ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా అబ్బిన

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: గోకుల తిరుమల పారిజాతగిరి ఆలయ అభివృద్ధి కమిటీ నూతన అధ్యక్షుడిగా అబ్బిన దత్తాత్రేయ ఎన్నికయ్యారు. అభివృద్ధి కమిటీ సమావేశం పారిజాతగిరిలో సోమవారం ఉదయం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా దత్తాత్రేయ, శాశ్వత గౌరవాధ్యక్షుడిగా పేరిచర్ల జగపతిరాజు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా కర్పూరం నారాయణరావు, కార్యదర్శిగా దండు ధనరాజు, సంయుక్త కార్యదర్శిగా ఇళ్ల రామ్మోహనరావు, కోశాధికారిగా సాయిబాల పద్మ ఎన్నికయ్యారు. అభివృద్ధి కమిటీ శాశ్వత కార్యనిర్వహణ సభ్యులుగా కాకాని శ్రీహరిరావు, గద్దె లక్ష్మణరావు, రెడ్డి రంగప్రసాద్ నియమితులయ్యారు. వీరితో పాటు మరో ఏడుగురు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

పండగలు సంతోషంగా చేసుకోవాలి

చింతలపూడి, న్యూస్‌టుడే: రాబోయే క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలను ప్రజలంతా ఘనంగా నిర్వహించుకోవాలని ఆర్సీఎం బిషప్ పొలిమెర జయరావు అన్నారు. ముక్కంపాడులో నూతనంగా నిర్మించిన వేలంగిని మాత విగ్రహాన్ని ఆయన సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ దేవుడిపై పూర్తిస్థాయి భక్తి, విశ్వాసం ఉండాలన్నారు. ఈ సందర్భంగా వింకా ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న బిషప్ జయరావు

రక్షణ చట్టాలపై అవగాహన అవసరం

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: రక్షణ చట్టాలపై ప్రజలు మరింత అవగాహన పెంచుకోవాలని జీలుగుమిల్లి సీఐ వెంకటేశ్వరరావు అన్నారు. జీలుగుమిల్లి మండలం రాచన్నగూడెంలో ఆదివారం రాత్రి పల్లెనిద్ర చేశారు. స్థానికులతో సమావేశమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎస్సై క్రాంతికుమార్ మాట్లాడుతూ.. సైబర్ నేరాలపై అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా చూడాలన్నారు. పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకర ఆహారం

చింతలపూడి, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన ఆహారం ప్రజలకు అందుతుందని సెట్‌వెల్ సీఈవో సూర్య ప్రభాకర్ అన్నారు. చింతలపూడి మండలం ఎండపల్లికి చెందిన 'ఏపీజే అబ్దుల్ కలాం' స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 'జై జవాన్-జై కిసాన్' కార్యక్రమంలో భాగంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను ఎండపల్లిలో సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న సూర్య ప్రభాకర్ మాట్లాడుతూ.. ఈ సంస్థ ప్రకృతి వ్యవసాయాన్ని లాభసాటిగా ఎలా మలుచుకోవాలో ప్రత్యక్షంగా చేసి చూపిందన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయం, మహిళలు, సైనికులు తదితర రంగాల్లో ప్రతిభ చూపిన పలువురు ప్రముఖులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రామకృష్ణరాజు, వెంకటేశ్, మరికంటి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో సినీ నటుడు అరవింద్

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో సినీ నటుడు అరవింద్ సోమవారం సందడి చేశారు. ముందుగా ఆయన సతీ సమేతంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పండితులు ఆయనకు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అందుబాటులోకి గృహ నిర్మాణ సంస్థ కార్యాలయం

వేలేరుపాడు, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని గృహ నిర్మాణ సంస్థ భవనం ఎట్టకేలకు అందుబాటులోకి వచ్చింది. 2022లో వచ్చిన గోదావరి వరదలకు కార్యాలయ భవనం నీట మునిగి, చుట్టూ తుప్పలు పెరిగాయి. దీంతో 'మూడేళ్లుగా మూతే..!' శీర్షికన ఈ ఏడాది ఆగస్టు 1న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఎంపీడీవో ఎం.శ్రీహరి, గృహ నిర్మాణ శాఖ ఏఈ సూర్యప్రకాశ్ సిబ్బందితో తుప్పలు తొలగింపజేసి.. కార్యాలయాన్ని ప్రారంభించారు.

నేటి నుంచి ధనుర్మాస ఉత్సవాలు

పోలవరం, న్యూస్‌టుడే: గూటాల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభిస్తున్నట్లు ధర్మకర్తల మండలి అధ్యక్షుడు ఏవీవీ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా అండాళ్ అమ్మవారికి కుంకుమార్చన, ప్రత్యేక పూజలు చేస్తామన్నారు. వచ్చే నెల 14 వరకు ఉత్సవాలు జరుగుతాయన్నారు.

సాబ్జీ సేవలు మరువలేం

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్సీ దివంగత షేక్ సాబ్జీ ఉపాధ్యాయ సంఘ నాయకుడిగా చేసిన సేవలను మరువలేమని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎ.విక్టర్ అన్నారు. కొయ్యలగూడెంలోని ఉపాధ్యాయ, ఉద్యోగుల భవనం వద్ద సాబ్జీ వర్ధంతి సోమవారం నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సరంగుల రమేశ్, రాయపూడి వెంకటరమణ పాల్గొన్నారు.

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

నేడు బుట్టాయగూడెంలో జనవాణి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం ఉదయం 10 గంటలకు జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కె.జ్యోతి తెలిపారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొని ప్రజల నుంచి సమస్యలపై వినతులు స్వీకరిస్తారన్నారు.

కుల వివక్ష రూపుమాపేలా కృషి చేయండి

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కుల వివక్షను రూపుమాపే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేయాలని సీపీఐఎంఎల్ ప్రజాపోరాట సమితి నాయకుడు కలింపూడి సుందరరావు అన్నారు. వేగవరంలోని సీపీఐఎంఎల్ ప్రజాపోరాట సమితి కార్యాలయంలో సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు నాగేంద్ర, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం బస్తాల చోరీ

పోలవరం, న్యూస్‌టుడే: పూర్తిగా ఎండబెట్టి.. బస్తాలకు ఎత్తిన ధాన్యాన్ని దొంగలు ఎత్తుకుపోతున్నారని రైతులు గగ్గోలు పెడుతున్నారు. పోలవరం పంచాయతీ పరిధి బాపనమ్మ ఆలయ సమీపంలో పలువురు రైతులు ధాన్యాన్ని ఆదివారం బస్తాలకు ఎత్తి.. తెల్లవారుజామున లారీకి ఎగుమతి చేయడానికి అంతా సిద్ధం చేసుకున్నారు. సోమవారం ఉదయం వచ్చి చూసేసరికి పలువురు రైతులకు సంబంధించిన 18 బస్తాలు కనిపించలేదు. ఎవరో ఎత్తుకుపోయినట్లు గుర్తించి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతేడాది కూడా ఇలానే బస్తాల్లో నింపి.. రోడ్డు పక్కన ఉంచిన ధాన్యాన్ని ఎత్తుకుపోయారని, దీంతో నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు.

ముగ్గురి బైండోవర్

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సారా స్థావరాలపై దాడులు చేసినట్లు సీఐ అశోక్ సోమవారం తెలిపారు. దాడుల్లో టి.నరసాపురం మండలం బంధంచర్లకు చెందిన నాగేశ్వరరావును అరెస్టు చేశామన్నారు. చింతలపూడి పరిధిలోని సుప్రియన్‌పేటకు చెందిన ముగ్గురు పాత ముద్దాయిలను స్థానిక తహసీల్దార్ ఎదుట హాజరు పరిచి వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.



నూజివీడు

• నూజివీడు • కైకలూరు

శివాలయంలో రద్దీ

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం బలివే రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం భక్తుల రద్దీ పెరిగింది. అర్చకులు అమర బాబు, భాస్కరరావు స్వామిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రాజరాజేశ్వరిదేవి అమ్మవారికి కుంకుమార్చనలు చేశారు. భక్తులకు ఇబ్బందుల్లేకుండా ఈవో సీతారామయ్య, ఛైర్మన్ బొమ్మకంటి శ్యామలరావు ఏర్పాట్లు చేశారు.

వైభవంగా దాసాంజనేయుడి గ్రామోత్సవం

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు-కోరుకొల్లు రోడ్డులో సువర్చలా సహిత దాసాంజనేయస్వామి దేవస్థానం వార్షిక కల్యాణోత్సవాలు సోమవారంతో ముగిశాయి. స్వామికి పలు అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో స్వామి ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు జరిపారు.

పెద్దింట్లమ్మకు ఇరుముడుల సమర్పణ

కైకలూరు, న్యూస్‌టుడే: కొల్లేటికోటలో పెద్దింట్లమ్మ దేవస్థానానికి అమ్మవారి మాలధారులు పోటెత్తారు. 42 రోజుల దీక్ష పూర్తికావడంతో సోమవారం అమ్మవారి సన్నిధికి చేరుకుని ఇరుముడులను భక్తిశ్రద్ధలతో సమర్పించారు. ప్రధాన అర్చకుడు పవన్‌శర్మ ఆధ్వర్యంలో పెద్దింట్లమ్మకు విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించి మాలధారులకు ప్రత్యేక దర్శనం కల్పించారు. ఈవో కూచిపూడి శ్రీనివాస్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

హెచ్చరిస్తున్నా.. చొచ్చుకొస్తున్నారు

నూజివీడులో యథేచ్ఛగా ఆక్రమణలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు పురపాలక సంఘం పరిధిలో ఆక్రమణల జోరు ఊపందుకుంది. రానున్న పురపాలక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రజాప్రతినిధులు ఆక్రమణదారులకు పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలు స్థానికుల నుంచి వ్యక్తమవుతున్నాయి. కనీసం మురుగు కాలువలపై ఉన్న ఆక్రమణలను తొలగించలేని దుస్థితి పురపాలికది. షాపుల్లో కొనుగోలు నిమిత్తం వచ్చిన వినియోగదారులు తమ వాహనాలను రహదారిపై పార్కింగ్ చేస్తున్నారు.

మురుగు కాలువపై ఏర్పాటు చేసిన బడ్డీ యజమానికి సూచనలిస్తున్న మున్సిపల్ కమిషనర్

నూజివీడు పురపాలక సంఘంలో పంచాయతీ కాలం నాటి రహదార్లతోనే నేటికీ నెట్టుకొస్తున్నారు. రహదార్లను వెడల్పు చేయకుండా ప్రజాప్రతినిధులు అడ్డు పడుతుంటే అధికారులు ఆహా ఓహో అనేస్తున్నారు. 2011లో సెకండ్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయింది. 32 వార్డులున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం 58,590 మంది ఉంటే ప్రస్తుతం 70,600 మంది ఉన్నట్లు పురపాలిక లెక్కలు చెబుతున్నాయి. వాస్తవానికి ఈ సంఖ్య లక్ష పైనే ఉంటుంది. ఏలూరుకు 32 కి.మీ దూరం, విజయవాడకు 43 కి.మీ దూరంలో నూజివీడు ఉంది. ఎన్‌హెచ్ -216కు దగ్గరగా ఉన్నా అభివృద్ధికి మాత్రం నోచుకోవడం లేదు.

నలు దిక్కులా నవ్వుల పాలే

పట్టణంలోని బస్ స్టాండ్ రహదారి, హనుమాన్ జంక్షన్ రోడ్డు, మైలవరం, విసన్నపేట రహదారులు ఆక్రమణలతో కుదించుకు పోయి బెంబేలెత్తిస్తున్నాయి. హనుమాన్ జంక్షన్ రోడ్డులో మొయిన్ చెరువు కట్ట ఆక్రమణలు తొలగింపును జలవనరులు, మున్సిపల్ శాఖాధికారులు పట్టించుకోరు. ప్రభుత్వ భూమిని రూ. లక్షలకు కొనుగోలు అమ్మకం చేస్తున్నారు. తిరువూరు, మైలవరం వెళ్లే రహదారులు దీనికి ఏ మాత్రం తీసిపోని విధంగా ఉన్నాయి. పోలీసులు రెండు మూడు రోజులుగా ఫుట్ పెట్రోలింగ్ చేపట్టినా ప్రయోజనం శూన్యంగానే ఉంది. రెవెన్యూ, పోలీసులు, మున్సిపల్, జలవనరుల శాఖ అధికారులు సంయుక్తంగా ఆక్రమణల తొలగింపునకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చెత్త తొలగింపు

కలిదిండి, న్యూస్‌టుడే: కలిదిండి బస్టాండు కూడలి, సొసైటీ, మహిళా సమాఖ్య కార్యాలయాల వద్ద చెత్త, ఇతర వ్యర్థాలు ఎక్కువగా పేరుకుపోవడంపై 'ఎక్కడి చెత్త అక్కడే' శీర్షికన ఈ నెల 12న 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు సర్పంచి స్పందించారు. పారిశుద్ధ్య సిబ్బందితో సోమవారం చెత్తను తొలగింపజేసి బ్లీచింగ్ చల్లించారు. పనులను పంచాయతీ కార్యదర్శి బండి రమేశ్‌బాబు పర్యవేక్షించారు. సమస్య పరిష్కారం కావడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు :80085 74698	ఆగిరిపల్లి: 9121229090
ముసునూరు :93983 81268	చాట్రాయి: 8008574700
కైకలూరు :73060 88555	మండవల్లి: 8106099008
కలిదిండి :90594 84862	ముదినేపల్లి: 8008574693

స్పందనకు పరిష్కారం

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు 20వ వార్డులో డ్రెయినేజీ పూడిపోయి నీరు ముందుకు కదలక దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికుడు మహేష్ 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ ఈవో ప్రసాద్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన డ్రెయినేజీ వ్యవస్థను మెరుగుపరిచి సమస్యను పరిష్కరించారు.

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం చింతలవల్లి ఎస్సీ కాలనీ డ్రెయినేజీలో చెత్తాచెదారం పేరుకుపోవడంతో దుర్వాసన వస్తోందని సోమవారం 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన వార్త ప్రచురితమైంది. పంచాయతీ కార్యదర్శి నీరజ స్పందించి డ్రెయినేజీలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగింపజేసి మురుగునీరు ముందుకు పోయేందుకు చర్యలు చేపట్టారు.

వైద్య శిబిరానికి స్పందన

మండవల్లి, న్యూస్‌టుడే: కామినేని హాస్పిటల్, శంకర్ నేత్ర చికిత్సాలయం సంయుక్త ఆధ్వర్యంలో మండవల్లి శ్రీ శిర్డీ సాయిబాబా మందిరంలో సోమవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. సమీప ప్రాంతాల నుంచి పెద్దఎత్తున ప్రజలు బీపీ, షుగర్, నేత్ర పరీక్షలు చేయించుకున్నారు. ఈసీజీ, ఎకో పరీక్షలతోపాటు 110 మంది గుండె, 280 మందికి కంటివైద్య పరీక్షలు చేసి మందులు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.

శ్రీవారి సేవలో సినీ నటుడు అరవింద్

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో సినీ నటుడు అరవింద్ సోమవారం సందడి చేశారు. ముందుగా ఆయన సతీ సమేతంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం ఆలయ పండితులు ఆయనకు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నేటి నుంచి ధనుర్మాస ఉత్సవాలు

పోలవరం, న్యూస్‌టుడే: గోపాల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభిస్తున్నట్లు ధర్మకర్తల మండలి అధ్యక్షుడు ఏవీవీ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా అండాళ్ అమ్మవారికి కుంకుమార్చన, ప్రత్యేక పూజలు చేస్తామన్నారు. వచ్చే నెల 14 వరకు ఉత్సవాలు జరుగుతాయన్నారు.

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఒకే సమస్యపై ప్రజలు పదే పదే తిరగాల్సిన పని లేదని నూజివీడు సబ్‌కలెక్టరు బొల్లిపల్లి వినూత్న స్పష్టం చేశారు. సోమవారం నూజివీడు సబ్‌కలెక్టరు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యతను తీసుకోవాలన్నారు. ★ నూజివీడు మండలంలోని నర్సుపేటలో భూమిని కె.సత్యనారాయణ కుమారులు ఆక్రమించుకుని దున్నుతున్నారని, ఈ భూమికి సంబంధించిన పాసుపుస్తకాలు తదితరాల్లో మా పేరు ఉన్నప్పటికీ దౌర్జన్యానికి పాల్పడుతున్నారని పి.పవన్, పి.శ్రీకాంత్ బాబులు ఫిర్యాదు చేశారు. ★ నూజివీడులోని ఆర్ఎస్.

సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టండి

అర్జీని పరిశీలిస్తున్న సబ్‌కలెక్టరు వినూత్న

నం. 894-4లో 1.30 ఎకరాల భూమిని 2018లో 22ఏలో నమోదు చేశారని, దానిని తొలగించాలని సయ్యద్ మహ్మద్ విజ్ఞప్తి చేశారు.

బాల్య వివాహాలతో అనర్థాలు.. **నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** తల్లిదండ్రులు తమ పిల్లలకు బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని సబ్‌కలెక్టరు వినూత్న బొల్లిపల్లి తెలిపారు. సోమవారం నూజివీడు మండలంలోని ఓగిరాల తండాలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలతో జరిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టరు మాట్లాడుతూ .. విద్యతో కలిగే ప్రయోజనాలను గ్రామస్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో విజయకుమారి, తహసీల్దారు బద్రు, ఎంపీడీవో చెన్నా రాఘవేంద్రనాథ్, డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌వో ఎస్.పద్మావతి, రూరల్ ఎస్ఐ జ్యోతిబాస్ పాల్గొన్నారు.

రోడ్డు నిర్మించడం అభినందనీయం

కైకలూరు, న్యూస్‌టుడే: ప్రజల ఇబ్బందులను గుర్తించి నూతన రోడ్డు నిర్మించడం అభినందనీయమని మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు అన్నారు. మండలంలోని దొడ్డిపట్ల నుంచి కలిదిండి మండలం కొండూరు వెళ్లే ప్రధాన రోడ్డు గత తుపాను ప్రభావంతో అస్తవ్యస్తంగా తయారైంది. ఈ సమస్యను ఇటీవల బలరామరాజు, ఇతర నాయకులు ఎమ్మెల్యే కామినేని దృష్టికి తీసుకెళ్లగా రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. సోమవారం సర్పంచి గ్రామస్థులతో కలిసి రోడ్డు పనులను ప్రారంభించారు.

వందేభారత్‌కు అడ్డొచ్చిన పశువులు

నిమిషం పాటు కైకలూరులో నిలిచిన రైలు

కైకలూరు, న్యూస్‌టుడే: నరసాపురం నుంచి చెన్నై సెంట్రల్‌కు నూతనంగా ఏర్పాటు చేసిన వందే భారత్ రైలు కైకలూరు ప్రాంతంలో సోమవారం నిమిషం పాటు నిలిచింది. రైలు కైకలూరు రైల్వేస్టేషన్ దాటిన అనంతరం గోపవరం రైల్వేగేటు వద్ద ట్రాక్‌పై పశువులు అడ్డుగా రావడంతో చోదకుడు గమనించి నిలుపుదల చేశారు. దీంతో ట్రాక్‌పై ఒక నిమిషం పాటు ఆగిపోయింది. గేట్‌మేన్ వెంటనే గమనించి పశువులను పట్టాలు దాటించడంతో రైలు బయలుదేరి వెళ్లింది. అంతకు ముందు కైకలూరు రైల్వే స్టేషన్‌లో రైల్వే కన్సల్‌టేటివ్ బోర్డు సభ్యుడు సమయమంతుల బసవరాజు వందేభారత్‌కు స్వాగతం పలికారు. ఎంపీ, ఎమ్మెల్యేల సహకారంతో కైకలూరులో నిలుపుదల చేసేలా చూస్తామన్నారు.

ధనుర్మాసం.. ధార్మిక శోభ

నేటి నుంచి వైష్ణవ ఆలయాల్లో పూజలు

ముస్తాబైన ఆగిరిపల్లిలోని శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. గోదాదేవి వ్రతాలు, కల్యాణాలు, హోమాలతో ఉమ్మడి జిల్లా అంతటా ధనుర్మాస శోభ సంతరించుకోనుంది. భక్తులు ఈ నెలంతా తెల్లవారుజామున తీర్థస్నానాలు ఆచరించి దైవారాధన చేస్తారు. గోదాదేవి, శ్రీరంగనాయకస్వామిని వేకువజామున దర్శించుకోవడం గొప్ప యోగంగా భావిస్తారు. ఈనెల 30న వైకుంఠ ఏకాదశిని వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీలు ఏర్పాట్లు చేస్తున్నాయి. ఆ రోజు ఉత్తర ద్వారం గుండా విష్ణుమూర్తిని దర్శించుకుంటారు. భోగి, సంక్రాంతికి గోదాదేవి కల్యాణం, జనవరి 11న కూడార్రై ఉత్సవం వైభవంగా నిర్వహిస్తారు.

ముస్తాబు.. ఆగిరిపల్లిలోని శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంతో పాటు అన్ని వైష్ణవ ఆలయాల్లో ధనుర్మాస పూజలు చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

స.హ.చట్టంపై అవగాహన అవసరం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని జిల్లా ఖజానా అధికారి ఎన్.శ్రీనివాసులు అన్నారు. స్థానిక జిల్లా ఖజానా కార్యాలయంలో స.హ. చట్టంపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. అధికారులు, ఉద్యోగుల్లో జవాబుదారీతనం పెంచడానికి ఈ చట్టం దోహదపడుతుందని వివరించారు. అనంతరం నగరంలో అవగాహన ప్రదర్శన చేపట్టారు.

విద్యుత్తు చౌర్యం సామాజిక నేరం

ప్రదర్శనలో పాల్గొన్న విద్యుత్తు ఈఈ సత్యనారాయణ తదితరులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: విద్యుత్తు చౌర్యం సామాజిక నేరమని విద్యుత్తు నూజివీడు ఆపరేషన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎ.సత్యనారాయణ తెలిపారు. మండలంలోని మీర్జాపురంలో సెక్షన్ విద్యుత్తు విజిలెన్స్ విభాగం ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా 40 మంది అధికారులు, 50 మంది సిబ్బందితో బృందాలుగా ఏర్పడి 3109 సర్వీసులను తనిఖీ చేశారు. అదనపు లోడు వాడుతున్న 247 సర్వీసుల నుంచి రూ. 7.86 లక్షలు, వేర్వేరు కేటగిరీల్లో 4 సర్వీసుల నుంచి రూ.52 వేల అపరాధ రుసుము విధించినట్లు చెప్పారు. కార్యక్రమంలో డీఈ దుర్గారావు, ఏఈలు, డివిజన్ ఇంజినీర్లు పాల్గొన్నారు. అనంతరం ఇంధనం పొదుపు చేద్దాం.. భావితరాలకు వెలుగు నిద్దాం అంటూ ఇంధన జాతీయ పొదుపు వారోత్సవాల్లో భాగంగా మీర్జాపురంలో ప్రదర్శన నిర్వహించారు.

భోజన నాణ్యతపై ప్రత్యేక దృష్టి

ఆహార పదార్థాలు పరిశీలిస్తున్న ప్రసాదరావు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఎంఈవో-1 మందా దేవ వరప్రసాదరావు తెలిపారు. సోమవారం నూజివీడులోని బాలికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆహారాన్ని ఆయన రుచి చూశారు. ఆహార నాణ్యత మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని కొందరు విద్యార్థులు కోరారు. ఇదే సమస్యపై పాఠశాల విద్యార్థిని తల్లి నూజివీడు సబ్‌కలెక్టరుకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఎంఈవో ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలకు హాజరైన 648 మంది విద్యార్థులకు 455 మంది మాత్రమే భోజనం తిన్నారని, మిగిలినవారు క్యారేజీలు తెచ్చుకున్నట్లు గుర్తించారు. అందరూ విధిగా భోజనం తినేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు.

మంచినీటి పథకం నిరుపయోగం

చాట్రాయి, న్యూస్‌టుడే: లక్షా ఇరవై వేల లీటర్ల సామర్థ్యంతో ఉన్న రక్షిత మంచినీటి పథకం కనీస మరమ్మతులకు నోచుకోక శిథిలావస్థకు చేరింది. చనుబండలో 1988లో నిర్మించారు. 60 శాతం మందికి నీరందించే ఇది పని చేయక మూలకు చేరింది. నీరందించే బోరు పనిచేయక వదిలేశారు. గత ప్రభుత్వ హయాంలో నిధులు రాక మరమ్మతులు చేయలేదు. రెండున్నర ఏళ్లుగా పథకం పనిచేయడం లేదు. ఇటీవల గ్రామానికి మంత్రి పార్థసారథి వచ్చిన సమయంలో మరో పథకాన్ని నిర్మించేలా చూడాలని స్థానికులు కోరారు. ఇది పని చేయక నీటి కొరత ఉందని తెలిపారు. దీంతో వారంలో బోరు, మోటారు పని చేసేలా చూడాలని కార్యదర్శి నాగరాజును మంత్రి పార్థసారథి ఆదేశించారు. ఇదిలా ఉండగా పథకానికి రూ.4 లక్షల నిధులు ఇస్తే మళ్లీ పని చేసేలా చేయవచ్చని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు చెబుతున్నారు. చీపురుగూడెంలో ఇలానే రూ.6 లక్షలతో వినియోగంలో తీసుకు వచ్చారన్నారు. మరొకటి నిర్మించాలంటే రూ.40 లక్షల వ్యయమవుతుందంటున్నారు. ఇదే అంశంపై ఏఈ రఘును ప్రశ్నిస్తే మరమ్మతులతో బాగు చేయవచ్చన్నారు.

ఉన్నవాటిలోనే సర్దుకోవాలంతే..!

అసంపూర్తిగా ఉన్నత పాఠశాల భవనం

చాట్రాయి, న్యూస్‌టుడే: చనుబండ ఉన్నత పాఠశాలలో తరగతి గదుల నిర్మాణం ఏళ్ల తరబడి నిలిచిపోవడంతో విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ పాఠశాలలో ఎన్టీఆర్ జిల్లా కొర్లమండ గ్రామం సహా ఏలూరు జిల్లాలో వివిధ గ్రామాల విద్యార్థులు చదువుతున్నారు. తరగతి గదుల నిర్మాణానికి నాడు- నేడులో రూ.13 లక్షలు మంజూరైనా నేటికీ అవి పూర్తి కాలేదు. ఇసుక, సిమెంటు కొరతతో పాటు పరికరాలు కూడా రాకపోవడంతో గడిచిన మూడున్నరేళ్లుగా భవనం ఇలా అసంపూర్తిగా మిగిలింది. ఇక్కడ 184 మంది విద్యార్థులు అయిదు గదుల్లోనే చదువుతుండగా.. ఇతర అవసరాలకు గదుల్లేక ఉపాధ్యాయులు ఇక్కట్ల నడుమ విధులు సాగిస్తున్నారు. రూ.2 లక్షల నిధులు అందుబాటులో ఉన్నా పనులు చేసేందుకు ఎలాంటి ఆదేశాలు లేవు. వైకాపా పాలనలో వీటి వినియోగంపై ఉత్తర్వులు ఇవ్వలేదు. తాజాగా కూటమి పాలనలో ఎలాంటి నిర్ణయం తీసుకోక ఏడాదిన్నరగా నిధులు ఖాతాలోనే ఉన్నాయి. నిధుల వినియోగానికి సంబంధించి తమకు ఎటువంటి ఆదేశాలు రాలేదని ప్రధానోపాధ్యాయుడు రవీంద్రనాథ్ తెలిపారు.

అమ్మో! ముదినేపల్లి బస్టాండా..

ఆవరణలో దుమ్ము ఇలా..

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ముదినేపల్లి బస్టాండులో పది నిమిషాలు వేచి ఉంటే చాలు దుమ్ముతో ఉక్కిరిబిక్కిరి కావాల్సిందే. ఆవరణంతా మట్టి పేరుకుపోయింది. బస్సులు వేగంగా వస్తే చాలు విపరీతంగా దుమ్ము లేచి దుస్తులు, జుట్టు పాడైపోతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. నెలరోజుల క్రితం డీపీటీవో షబ్నాం బస్టాండును పరిశీలించి వెంటనే పారిశుద్ధ్య నిర్వహణ కాంట్రాక్టు రద్దు చేసి కొత్తవారికి అప్పజెప్పాలని ఆదేశించారు. ఆమె ఆదేశాలను సైతం కిందిస్థాయి అధికారులు పట్టించుకోలేదు. ఒకరోజు మాత్రం ఏలూరు నుంచి నలుగురు పారిశుద్ధ్య కార్మికులను తీసుకొచ్చి అరకొరగా శుభ్రం చేయించారు. ప్రయాణికులు అమ్మో.. ముదినేపల్లి బస్టాండా.. అక్కడ ఊపిరాడదంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై డీపీటీవో షబ్నాంను సంప్రదించగా మొదటి తప్పుగా గుత్తేదారుకు జరిమానా వేశామని తెలిపారు. మళ్లీ సూపర్‌వైజరును పంపించి అలాగే దుమ్ముతో ఉంటే వెంటనే కాంట్రాక్ట్ రద్దు చేస్తామని తెలిపారు. వెంటనే ప్రాంగణం శుభ్రంచేసేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.

పారదర్శకంగా సర్వే చేపట్టాలి

కైకలూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్టిఫైడ్ సర్వేను పారదర్శకంగా చేపట్టాలని ఎంపీడీవో ఆర్.రాజాబాబు అన్నారు. ఈమేరకు ఈ సర్వే విధివిధానాలపై స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాయాల సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సమగ్ర సర్వే ద్వారా ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేసి విద్య, ఉపాధి, ఆదాయం, నైపుణ్య శిక్షణ వంటి సమాచారాన్ని సేకరిస్తారని తెలిపారు. ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారికి ఈకేవైసీ చేయడం జరుగుతోందన్నారు. సర్వే పూర్తయిన అనంతరం ఫ్యామిలీ బెనిఫిట్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు. డిప్యూటీ ఎంపీడీవో శివయ్య, ఏవో శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

రొయ్యల సాగుకు అనుమతించం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: పెదగొన్నూరు మల్లేశ్వరస్వామి ఆలయానికి చెందిన 23.54 ఎకరాల పొలాన్ని చెరువులుగా తవ్వుకుని అయిదేళ్ల పాటు సాగు చేసుకోవడానికి సోమవారం ఉదయం గుడివాడ డివిజన్ దేవాదాయశాఖ తనిఖీ అధికారి సుధాకర్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం పాట నిర్వహించారు. పొలాలు మంచినీటి చెరువు సమీపంలో ఉండటంతో రొయ్యలు సాగు చేస్తే నీరంతా కలుషితమై పాడవుతాయని, తవ్వకం పేరుతో మట్టిని తరలిస్తే రహదారులన్నీ ధ్వంసమవుతాయని కొందరు గ్రామస్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిపై సుధాకర్ మాట్లాడుతూ చెరువులో కేవలం చేపలే సాగు చేయాలని, రొయ్యలు వేయడానికి అనుమతి ఇవ్వమన్నారు. మట్టిని చెరువు కట్టలకు మాత్రమే వినియోగించాలని, ఒక ట్రాక్టరు మట్టి బయటకు వెళ్లినా చర్యలు తీసుకుంటామని ఆయన గ్రామస్థులకు హామీ ఇచ్చారు. అనంతరం నిర్వహించిన వేలంలో గ్రామానికి చెందిన గుడివాడ వేణు ఎకరానికి రూ.50 వేల చొప్పున పాట పాడుకున్నారు. ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మీరు కట్టేసుకోండి.. మేం చూస్తుంటాం

కాలువ గట్టుపై భవన నిర్మాణం

ముదినేపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని శ్రీహరిపురం, సింగరాయపాలెం పరిధిలో డ్రెయినేజీ, ఆర్ అండ్‌బీ, పంచాయతీ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. ఎక్కువగా అన్నవరం డ్రెయినేజీపై ఈ అడ్డగోలు నిర్మాణాలు చేస్తున్నా అధికారులు కళ్లప్పగించి చూస్తున్నారు. మొదట చిన్నపూరిపాక, షెడ్లు వేసుకున్నవారు నేడు పక్కా భవనాలు నిర్మిస్తున్నారు. పైగా సెంటు స్థలాన్ని రూ.8 లక్షల నుంచి రూ.10 లక్షలకు కొనుగోలు చేసి మరీ నిర్మాణాలు చేసుకుంటున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. సింగరాయపాలెం- బంటుమిల్లి రహదారిలో పెట్రోలు బంక్ సమీపంలో అన్నవరం డ్రెయిన్ గట్టుపై మరో పక్కా కట్టడానికి శ్రీకారం చుట్టారు. అయినా అధికారులకు కనిపించడం లేదు. దీనిపై డ్రెయినేజీ ఏఈ భోగేంద్రప్రసాద్‌ను సంప్రదించగా కొత్త కట్టడం తన దృష్టికి రాలేదని, వెంటనే పరిశీలించి నిలుపుదల చేయిస్తామని తెలిపారు.

అమరజీవి త్యాగం చిరస్మరణీయం

కైకలూరు: నివాళులర్పిస్తున్న వీరమల్లు, కమ్మిలి తదితరులు

కైకలూరు, ముదినేపల్లి, కలిదిండి, న్యూస్‌టుడే: తన జీవితాన్ని త్యాగం చేసి తెలుగు ప్రజలకు ఖ్యాతి తెచ్చిన అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడని తెదేపా నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు అన్నారు. పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టరు పీజేఎస్ మాల్యాద్రి ఆధ్వర్యంలో సోమవారం కైకలూరు గాంధీ బొమ్మ కూడలిలోని శ్రీరాములు విగ్రహానికి కూటమి శ్రేణులతో కలిసి నివాళులర్పించారు. తెలుగు జాతిపిత శ్రీరాములు అని కొనియాడారు. ఆయన త్యాగాన్ని భావి తరాలు గుర్తించేలా అమరావతిలో స్మృతివనం ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు పి.త్రినాథరాజు, పడమట వాసు, బాబు, వెంకటస్వామి, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు. ★ స్థానిక తాలూకా కూడలిలోని ఆర్టీసీ బస్టాండు వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఎంపీపీ అడవి కృష్ణ కూటమి నేతలు అంజలి ఘటించారు. ★ సింగరాయపాలెంలో పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆర్యవైశ్య సంఘ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన విగ్రహానికి ఆ సంఘ నాయకుడు మాడుగుల పూర్ణచంద్రరావు పూలమాల వేసి నివాళులర్పించారు. వాసవీ సేవాదళ్ నాయకులు వత్తుమిల్లి ప్రసాద్, చీదెళ్ల సుబ్రహ్మణ్యం, వడ్లాని ఆంజనేయులు పాల్గొన్నారు.★ కలిదిండి జడ్పీ ఉన్నత పాఠశాలలో పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని నివాళులర్పించారు.

కలిదిండిలో నివాళులర్పిస్తున్న నాయకులు

సీఐటీయూ జెండా ఆవిష్కరణ

నెక్కలం గొల్లగూడెంలో నాయకుల ప్రదర్శన

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభల సందర్భంగా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఆగిరిపల్లి ప్రధాన కూడలి, నెక్కలం గొల్లగూడెం కుశలవ పారిశ్రామిక కేంద్రం వద్ద జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.రాజు, ఎం.నరేశ్, ఎస్.కోటేశ్వరరావు పాల్గొన్నారు.

జాతీయ మహాసభల విజయవంతానికి పిలుపు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో డిసెంబరు 31 నుంచి జనవరి 4 వరకు నిర్వహించే సీఐటీయూ అఖిలభారత 18వ మహా సభలను విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకుడు జి.రాజు కోరారు. సోమవారం నూజివీడులోని పలు ప్రదేశాల్లో ఆయన సంఘ జెండాను ఆవిష్కరించారు.

ప్రకృతి సాగు రైతుకు పురస్కారం

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలం అల్లీనగరానికి చెందిన ప్రకృతి వ్యవసాయ రైతు గౌతమ్‌కుమార్‌కు చౌదరి చరణ్‌సింగ్ ఉత్తమ రైతు సేవా పురస్కారం వరించింది. చింతలపూడి మండలం యడవల్లిలోని అబ్దుల్ కలాం యూత్ అసోసియేషన్ 9వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించినవారికి సోమవారం అవార్డులను అందించారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ డీపీఎం వెంకటేశ్ చేతుల మీదుగా ఈ అవార్డు గౌతమ్ స్వీకరించారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న గౌతమ్

జాతీయ రహదారి ఆక్రమణలు తొలగించాలని వినతి

మండవల్లి, న్యూస్‌టుడే: జాతీయరహదారి 165 వెంబడి ఉన్న ఆక్రమణలు వెంటనే తొలగించాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక నాయకులు ఇన్‌ఛార్జి తహసీల్దారు గోపాల్‌కు సోమవారం వినతిపత్రాన్ని అందించారు. మండవల్లి మండలం భైరవపట్నం నుంచి కానుకొల్లు వరకు రోడ్డు విస్తరణ పూర్తైన తర్వాత ఇరువైపులా యథేచ్ఛగా డ్రెయిన్లపై ఆక్రమించి దుకాణాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ మతాలకు సంబంధించిన శాశ్వత నిర్మాణాలు చేపట్టారని, వాటిని అడ్డుకోకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఫలితంగా నిత్యం వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. ఇందులో సభ్యులు తెంటు అప్పారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాయితీ పక్కదారి

వాణిజ్య అవసరాలకు వంట గ్యాస్ వినియోగం

దుకాణాలకు వేస్తున్న సిలిండర్లు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ఇంటి అవసరాలకు వినియోగించాల్సిన వంట గ్యాస్ పక్కదారి పడుతోంది. హోటళ్లు, టీ దుకాణాలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, రెస్టారెంట్లలో వాణిజ్య సిలిండర్లనే వినియోగించాలి. కానీ వాటి ధర ఎక్కువగా ఉండటంతో వ్యాపారులు గృహావసరాలకు వినియోగించే వాటిని వినియోగిస్తున్నారు.

బహిరంగంగా పెట్టి మరీ.. కొందరు వ్యాపారులు వాణిజ్య సిలిండర్లకు బదులుగా బహిరంగంగానే వంట గ్యాస్ వాడుతున్నా.. అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. కైకలూరు నియోజకవర్గంలో సుమారు 80 వేల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. కొన్ని కుటుంబాలు మూడు నుంచి నాలుగు నెలలకోసారి మాత్రమే గ్యాస్ బుక్ చేసుకుంటున్నారు. ఇటువంటివారి వివరాలను అక్రమార్కులు సేకరించి వారి పేరిట సిలిండర్లు బుక్ చేస్తున్నారు. నల్లబజార్‌లో ఒక సిలిండర్‌పై రూ.250 నుంచి రూ.300 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. వీరు గ్యాస్ డెలివరీ సిబ్బందికి కొంత ముట్టజెప్పుతుండటంతో వారి పని సులువవుతోంది.

ఏజెన్సీల మధ్య పోటీ.. గ్యాస్ ఏజెన్సీల మధ్య పోటీ విపరీతంగా పెరగడం వ్యాపారులకు కలిసివస్తుంది. ముదినేపల్లి మండల కేంద్రంలో దాదాపు 40 వాణిజ్య సిలిండర్ల కనెక్షన్లు ఉండగా నెలకు ఒక్కటి కూడా కొనుగోలు చేయకపోవడం గమనార్హం. మరో పక్క ఏజెన్సీలకు ప్రతి 500 సిలిండర్ల కొనుగోలుపై 28 వాణిజ్య సిలిండర్లు తప్పనిసరిగా తీసుకోవాలనే నిబంధన ఉంది. అవి కొనేవారు లేక గోదాములో దాచుకుంటున్నారు.

ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి.. 14.2 కిలోల వంట గ్యాస్ సిలిండరు ధర రూ. 882, వాణిజ్య సిలిండరు 19 కిలోల ధర రూ.1,686 ఉంది. రెండింటి మధ్య వ్యత్యాసం రూ.804 ఉండటంతో ఏజెన్సీ నిర్వాహకులు వాణిజ్య సిలిండర్లను రూ.100 తగ్గించి ఇస్తామంటున్నా వ్యాపారులు తీసుకోవడం లేదు. వారు గృహ అవసరాల సిలిండర్లను వాణిజ్యానికి వినియోగిస్తుండటంతో ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి పడుతుంది. దీనిపై పౌర సరఫరాల డీటీ ఇమిలి కుమారిని సంప్రదించగా వాణిజ్య అవసరాలకు వంట గ్యాస్‌ను వినియోగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

(c) eenadu

మెట్టుమెట్టుకు పూజ

అన్నవరం సత్యదేవుని చెంత సందడి

పూజలు చేసి ఉత్సవాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ రోహిత్, ఈవో త్రినాథరావు (అంతర చిత్రం) శ్రీవారి పాదాలు

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం సత్యనారాయణ స్వామి మెట్లోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ధనుర్మాసం ప్రారంభం సందర్భంగా స్వామి, అమ్మవార్ల పల్లకీ వెంట భక్తులు మెట్టు మెట్టుకు పూజ చేస్తూ కొండపైకి చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. ఉదయం 8 గంటలకు స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను పల్లకీలో కొండపై నుంచి దిగువకు తెచ్చారు. గ్రామోత్సవం అనంతరం ఉదయం 9 గంటలకు తొలి పావంచాల వద్ద వైదిక బృందం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. 9.30 గంటలకు ఛైర్మన్ ఐ.వి.రోహిత్, ఈవో వి.త్రినాథరావులు తొలిమెట్టు వద్ద హారతి వెలిగించి ఉత్సవాన్ని ప్రారంభించారు. భక్తులు మెట్టు మెట్టుకు పసుపు, కుంకుమ, పుష్పాలతో అలంకరించి, నైవేద్యం సమర్పించి కర్పూర హారతి వెలిగిస్తూ పూజలు చేశారు. మహిళలు స్వామి నామస్మరణతో.. వేదమంత్రోచ్ఛరణ, మంగళవాయిద్యాల నడుమ కొండపైకి చేరుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఇంధన పొదుపు నేర్పుదాం

సాంబమూర్తినగర్(కాకినాడ): ఇంధన వనరుల వినియోగం, పొదుపు అంశాలపై అన్నివర్గాల ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ షాన్‌మోహన్ అన్నారు. జిల్లా విద్యుత్తుశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు జరగనున్న ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా సోమవారం కలెక్టరేట్‌లో విద్యుత్తుశాఖ ఉద్యోగులు, విద్యార్థులతో ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. వారోత్సవాల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఎస్ఈ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

చేత చరవాణి.. వెతలకు సెలవని..

అంగన్‌వాడీ కేంద్రాలకు రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిన నూతన చరవాణిలను సోమవారం స్మార్ట్ సిటీ కార్యాలయంలో కాకినాడ నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు సిబ్బందికి అందజేశారు. గత వైకాపా ప్రభుత్వం ఇచ్చిన చరవాణిల్లో నాణ్యత లేక, సరిగా పనిచేయకపోవడం తదితర కారణాలతో ఆరు నెలల కిందట అంగన్‌వాడీ సిబ్బంది మూకుమ్మడిగా చరవాణిలను ఐసీడీఎస్ కార్యాలయాలకు తిరిగి ఇచ్చేశారు. వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం కొత్తవి కొనిచ్చింది.
– న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

ఇలాగైతే.. బాగుండెదరు..!

– న్యూస్‌టుడే, మసీదుసెంటర్(కాకినాడ)

ఆసుపత్రుల వివరాలు ఇలా..	జిల్లా కేంద్రం కాకినాడలో జీజీహెచ్	సీహెచ్‌సీలు.. 09	ఏరియా ఆసుపత్రి 01	ఇతర ఆసుపత్రులు 11

ప్రస్తుత ఉరుకులపరుగుల జీవితంలో చిన్నా పెద్దా.. తేడా లేకుండా చాలామంది గుండె సంబంధిత రుగ్మతలతో బాధపడుతున్నారు. మారుతున్న జీవనశైలి, మానసిక ఒత్తిడుల కారణంగా 20 ఏళ్లవారి నుంచి వృద్ధుల వరకు గుండెపోటుకు గురవుతున్నారు. కరోనా తరువాత ఈ సంఖ్య మరింత పెరుగుతోంది. ఆరోగ్యంగా ఉన్న వారు ఒక్కసారిగా కుప్పకూలి చనిపోతున్నారు. గుండె నొప్పి వచ్చినవారికి మొదటి గంట సమయం ఎంతో కీలకం. ఈ నేపథ్యంలో తక్షణ వైద్య సేవలు అందుబాటులో ఉండాలని ప్రభుత్వాసుపత్రుల్లో టెనెక్ట్ ప్లేస్ ఇంజెక్షన్‌ను ఉచితంగా ఇస్తారు. స్టెమీ పేరిట 2023 అక్టోబర్ నుంచి యాప్‌ను కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆరంభించారు.

గుండె పోటుకు గురైన వారిని 6 గంటల్లోపు ఆసుపత్రికి తీసుకొస్తే ఈసీజీలో మార్పులు గమనించి అవసరమైనవారికి ఇంజెక్షన్ చేస్తారు. తద్వారా గుండె నాళాల్లో రక్తం గడ్డకట్టినట్లుంటే.. వాటిని కరిగిస్తుంది. అనంతరం మరిన్ని పరీక్షలు చేసి అవసరమైనవారికి స్టంట్, మూడు వెజల్స్ బ్లాక్ అయితే ఓపెన్ హార్ట్ సర్జరీ చేస్తారు. సాధారణ రోజుల్లో కాకినాడ జీజీహెచ్‌లో వారానికి మూడు రోజులు గుండె సంబంధిత ఓపీ చూస్తుండగా.. రోజుకు 200 మంది వరకు వస్తుంటారు. నెలకు అయిదుగురికి ఈ ఇంజెక్షన్‌లు చేస్తున్నారు. చలికాలంలో 7-10 మందికి చేయాల్సిన పరిస్థితులు ఉంటున్నాయి.

టెనెక్ట్ ప్లేస్ ఇంజెక్షన్

● గొల్లప్రోలు మండలం చేబ్రోలుకు చెందిన సీహెచ్ సూర్యనారాయణ(74)కు గుండె నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు అతన్ని ఈ నెల 10న దగ్గరలోని సీహెచ్‌సీకి తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు పరీక్షించి గుండె వైద్య నిపుణులను సంప్రదించారు. వారి సూచనల మేరకు రూ.40 వేల విలువైన టెనెక్ట్ ప్లేస్ ఇంజెక్షన్‌ను ఉచితంగా చేశారు.

జిల్లాలోని సీహెచ్‌సీ ఆసుపత్రుల్లో 2023 నుంచి ఇప్పటివరకు టెనెక్ట్ ప్లేస్ ఇంజెక్షన్లు చేసుకున్నవారి సంఖ్య, ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఇంజెక్షన్ల వివరాలు (తుని ఏరియా, మిగిలినవి సీహెచ్‌సీలు) ఇలా..

ఆసుపత్రి	ఇంజెక్షన్ల వినియోగం	ప్రస్తుత నిల్వ
తుని	61	10
పెద్దాపురం	18	4
ప్రత్తిపాడు	13	2
ఏలేశ్వరం	11	2
జగ్గంపేట	8	2
పిఠాపురం	8	3
సామర్లకోట	16	2
తాళ్లరేవు	4	8
పెదపూడి	9	5
రౌతులపూడి	10	4

దగ్గరలోని ఆసుపత్రికి తీసుకువెళ్లాలి

గుండె వ్యాధి నిపుణులతో జిల్లాలో ఓ బృందాన్ని ఏర్పాటు చేశాం. వీరు 24/7 అందుబాటులో ఉంటారు. గుండె నొప్పి వచ్చిన వ్యక్తికి తొలి గంట కీలకం. నొప్పి వస్తున్నట్లు గుర్తిస్తే ఆలస్యం చేయకుండా దగ్గర్లోని ఆసుపత్రులకు వెళ్లాలి. వైద్యులు పరీక్షించి ఈసీజీ తీసి నిపుణుల బృందానికి వాట్సాప్‌లో పంపిస్తారు. వారి సూచనలతో రూ.40 వేల విలువ జేసే ఇంజెక్షన్‌ను ఉచితంగా ఇస్తారు. **- డా.మహేష్, జిల్లా ఆసుపత్రుల సమన్వయకర్త**

చిన్నారులను రక్షిద్దాం..

మసీదు సెంటర్(కాకినాడ): ప్రతిఒక్కరూ విధిగా 5 ఏళ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని డీఎంహెచ్‌వో నరసింహనాయక్ సూచించారు. సోమవారం స్మార్ట్ సిటీ హాల్‌లో మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లకు ఈ నెల 21న జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డా.జాన్‌జుబే జాషువా పీపీటీ ద్వారా పలు అంశాలు వివరించారు. డీఐవో డా.సుబ్బరాజు, డా.అరుణ, డా.ప్రభాకర్, డా.లక్ష్మి, డా.ప్రశాంతి, డా.ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 32 పేజీల బుక్‌లెట్

నూతన విధానంపై అవగాహన కల్పిస్తున్న రమేష్

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఇంటర్ పరీక్షలకు సంబంధించి ఈ విద్యాసంవత్సరం నుంచి సమూల మార్పులు చేసినట్లు ఇంటర్మీడియట్ బోర్డు పరీక్షల విభాగం ఓఎస్‌డీ రమేష్ తెలిపారు. కాకినాడలోని ఇంటర్ విద్య అధికారి కార్యాలయంలో సోమవారం జిల్లాకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్య జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఏడాది నుంచి ఎన్‌సీఈఆర్‌టీ సిలబస్‌ను అమలు చేస్తుండడంతో మార్పులు చేశారన్నారు. ప్రథమ సంవత్సరం పరీక్షలకు 32 పేజీల సమాధాన పత్రాల బుక్‌లెట్‌ను అందిస్తారన్నారు. తొలిసారి ఇంటర్‌లో ఒక మార్కు ప్రశ్నలు ప్రవేశపెట్టారని తెలిపారు. గణితంలో గతంలో 150 మార్కులకు రెండు పేపర్లుండేవి, ఈ దఫా 100 మార్కులకు ఒకే పేపరును అమలు చేస్తున్నారన్నారు. భౌతిక, రసాయన శాస్త్రాల సబ్జెక్టులకు సంబంధించి 85 మార్కులకు పరీక్ష ఉంటుందని, ఇందుకోసమే బుక్‌లెట్ పేజీలను పెంచారన్నారు. జీవశాస్త్రంలో వృక్ష శాస్త్రానికి 24 పేజీలు, జంతు శాస్త్రానికి మరో 24 పేజీల చొప్పున రెండు బుక్‌లెట్లు ఇస్తారని రమేష్ వివరించారు. విద్యార్థులకు వివరించి పరీక్షలకు సన్నద్ధం చేయాలని సూచించారు. జిల్లా ఇంటర్ విద్య అధికారిణి(డీఐఈవో) శారద మాట్లాడుతూ పరీక్షల్లో మార్పులపై విద్యార్థులు, అధ్యాపకులకు అవగాహన కల్పిస్తామన్నారు. పీఆర్ కళాశాల ప్రిన్సిపల్ డా.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆవేదన.. అర్థిస్తోంది సాంత్వన

తమ జీవితాలకు కాస్త సాయం కావాలని అధికారులను అర్థించారు కొందరు.. నీళ్లు నిండిన కళ్లతో.., తడారిన గొంతుకలతో బాధలు చెప్పుకొని.. సాంత్వన చేకూర్చాలని వేడుకున్నారు. కాకినాడ జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)కు వచ్చి అర్జీలు ఇచ్చి.. ఆవేదన వ్యక్తం చేస్తున్న తీరు చలింపజేసింది.

బతుకుబండి.. నడిపించండి..

కాకినాడ నగరం జగన్నాథపురానికి చెందిన ఇతని **పేరు కొండపల్లి శ్రీనివాస్.** భార్య జయలక్ష్మి సాయంతో పీజీఆర్ఎస్‌కు వచ్చి సాయం కోరారు. కూలి పని చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునే తాను ఏడాది క్రితం ప్రమాదంలో కుడి కాలు కోల్పోయానని, మూడు నెలల క్రితం నరాలు దెబ్బతిని ఎడమ కాలునూ వైద్యులు తొలగించారని గోడు చెప్పుకొన్నారు. తన పైనే ఆధారపడిన భార్య, ఇద్దరు కుమార్తెల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని, అనారోగ్య సమస్యలతో మందులు కొనలేని పరిస్థితి తనదని, దివ్యాంగ పింఛను మంజూరు చేసి ఆదుకోవాలని అర్థించారు.

మాకు.. గూడు కల్పించండి..

నా కుమారుడు నన్ను ఇంట్లోకి రానివ్వడం లేదు. వెళ్దామని ప్రయత్నిస్తే కోడలితో కలిసి బయటకు నెట్టేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.. తునిలోని అమ్మాజీపేట వేపచెట్టు వీధికి చెందిన **సాదు సత్యవతి.** తనకు ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు కుమారులున్నారని, తనకున్న 200 గజాల స్థలాన్ని కొడుకులిద్దరికీ రాశానని, 2023లో ఆ స్థలంలో ఇల్లు కట్టుకున్న చిన్న కుమారుడు తమను పట్టించుకోవడం లేదని వాపోయింది. ఇంట్లో ఉండనివ్వాలని ఆర్డీవో ఆదేశించినా.. వినడం లేదన్నారు. తనకు, పెద్ద కుమారుడికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

కష్టం విని.. కనికరించండి..

బుద్ధిమాంద్యంతో ఇబ్బందిపడుతున్న తన 19 ఏళ్ల కుమారుడు **కొండపల్లి బాబును** ఎత్తుకుని వచ్చిన ఈమె పేరు **నాగలక్ష్మి.** కిర్లంపూడి మండలం వీరవరం నివాసి. వ్యవసాయ కూలీగా భర్త కొండబాబు తెచ్చే అరకొర డబ్బులతోనే ఇల్లు నడుస్తోందని, కుమారుడి వైద్య ఖర్చులు భరించలేకపోతున్నామని వాపోయారీమె. ప్రస్తుతం తమ బిడ్డకు దివ్యాంగులకు ఇచ్చే రూ.6 వేల పింఛను వస్తోందని, తమ పరిస్థితిని అధికారులు అర్థం చేసుకుని మంచానికే పరిమితమైనవారికి ఇచ్చే రూ.15 వేలను అందించాలని వేడుకొంది.

– ఈనాడు, కాకినాడ, న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

ఈ పందెం కోళ్లు ఎగరవంతే..!

ఈ పందెం కోడి ఎగరదు.. అదేంటి కోడి పుంజు అంటేనే ప్రాణాలు పోతున్నా పోట్లాడేందుకు సిద్ధమంటారు కదా.. కానీ ఇవి సిమెంట్‌తో చేయించిన బొమ్మలు మాత్రమే. తుని మండలం తేటగుంట గ్రామంలోని ఓ వ్యక్తి అభిమానాన్ని చాటుకుంటూ ఇంటి బాల్కనీలో ఇలా రెండు బొమ్మలు ఏర్పాటు చేసుకున్నారు. ఆ దారిన వెళ్లేవారంతా వీటిని ఆసక్తిగా తిలకిస్తున్నారు.
– న్యూస్‌టుడే, తుని గ్రామీణం

రండి.. క్రికెట్ ప్రపంచంలోకి..

19 నుంచి రంగరాయ మైదానంలో ఎంపికలు

మసీదు సెంటర్(కాకినాడ): అండర్-12, 14, 16, 19 విభాగాల్లో ప్రతిభగల క్రికెట్ క్రీడాకారులకోసం టాలెంట్ హంట్ కార్యక్రమం జరుగుతుందని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి నక్కా వెంకటేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19 నుంచి 24వ తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమానికి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నుంచి టాలెంట్ కమిటీ మెంబర్ కె.రవిశంకర్ హాజరై పర్యవేక్షిస్తారన్నారు. ప్రావీణ్యం కలిగిన క్రీడాకారులను ఎంపిక చేసి వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు తగిన సామగ్రి, ముందస్తు వివరాలు తెలుసుకుని రావాలన్నారు. ఆయా తేదీల్లో కాకినాడలోని రంగరాయ వైద్యకళాశాల మైదానానికి ఉదయం 8 గంటలకు హాజరుకావాలన్నారు.

అనుమతులతో పనిలేదు.. పేల్చేయడమే

అక్కడ వృక్ష సంపదను నాశనం చేస్తున్నా పట్టదు. క్వారీల్లో గ్రావెల్ తవ్వకాల పేరిట యథేచ్ఛగా బ్లాస్టింగ్ చేస్తున్నా చర్యలుండవు. గోకవరం మండలంలో కనిపిస్తున్న పరిస్థితి ఇది. ఇక్కడి వీర్లంకపల్లి సమీపంలో అష్టలక్ష్మీ ఆలయం ఎదురుగా ఉన్న పెద్దకొండ, అచ్యుతాపురంలోని ధనంమెట్టలో గత ప్రభుత్వ హయాంలో గ్రావెల్ క్వారీల నిర్వహణకు అనుమతులిచ్చారు. కొండపై చెట్లను నరికి తవ్వకాలు సాగిస్తున్నారని, అనుమతులను సాకుగా చూపించి పరిధి దాటినా ఎవరికీ పట్టడం లేదన్న ఫిర్యాదులున్నాయి. ఒకే బిల్లుతో అధిక సంఖ్యలో లోడు వాహనాలు తరలిస్తున్నారని.. దీంతో అనుమతులు తీసుకున్న క్యూబిక్ మీటర్లకు మించి ఎంత గ్రావెల్ తరలించినా దస్త్రాల్లో నమోదవడంలేదన్న ఆరోపణలున్నాయి.
–ఈనాడు, రాజమహేంద్రవరం, న్యూస్‌టుడే, గోకవరం

గ్రావెల్ తవ్వకాల్లో నిబంధనలు పక్కదారి



అష్టలక్ష్మి గుడి ఎదుట కొండపై తవ్వకాలు

ప్రమాదకరంగా పేలుళ్లు..

కొండపై నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్ చేసి గ్రావెల్ తరలిస్తున్నారు. పేలుళ్ల కారణంగా వ్యవసాయ మోటార్లు, పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అచ్యుతాపురం సర్వే నంబర్ 36/2ఏలో ఉన్న ధనంమెట్టలో 3.257 హెక్టార్లలో తవ్వకాలకు అనుమతులు పొందారు. ఇక్కడ సాగుతున్న తవ్వకాలతో కొండ మొత్తం ధ్వంసమవుతుందని పలు

స్థానికులు అడ్డుకుంటున్నా...

మార్లు ఆందోళనకు దిగారు. ఆ సమయంలో కొద్ది రోజులు నిలిపి ఆ తరువాత మళ్లీ కొనసాగించడం సాధారణమైపోయింది. భారీ వాహనాల రాకపోకల కారణంగా రోడ్లు, వంతెనలు దెబ్బతింటున్నాయని వాపోయారు.

పరిశీలించి చర్యలు చేపడతాం..

గోకవరం మండల పరిధిలోని నాలుగు ప్రాంతాల్లో గ్రావెల్ తవ్వకాలకు లీజులున్నాయి. అనుమతులిచ్చిన ప్రాంతానికి మించి తవ్వితే చర్యలు తప్పవు. బ్లాస్టింగ్‌కు ఎటువంటి అనుమతులు లేవు. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం.
-ఫణిభూషణ్‌రెడ్డి, జిల్లా గనుల శాఖ అధికారి

రైతేరాజు — అన్నదాతకు అండగా నిలిచేందుకు విభిన్న కథనాల సమాహారం -6లో

మత్స్యకారులకు మంచిరోజులు..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సముద్రపు నాచు సాగుకు మత్స్యశాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే యు.కొత్తపల్లి, తొండంగి మండలాల్లో సాగుకు అనుకూలంగా రెండు ప్రాంతాలను ఎంపిక చేసి 50 మంది మత్స్యకార మహిళలకు శిక్షణ ఇచ్చారు. తాజాగా తమిళనాడులో మన మత్స్యకారులకు క్షేత్రస్థాయి అవగాహన కల్పించారు. అక్కడి నుంచి సముద్రపు నాచు వేర్లను తీసుకొచ్చి స్థానిక హేచరీలో భద్రపరిచారు. సాగుకు కావాల్సిన రాఫ్ట్‌ల తయారీకి కావాల్సిన ముడి సరకు కూడా వచ్చింది. త్వరలోనే సాగు ప్రారంభిస్తామని జిల్లా మత్స్యశాఖ అధికారి కృష్ణారావు తెలిపారు. – న్యూస్‌టుడే, కొత్తపల్లి

మంచు.. ప్రమాదపుటంచు..!

కాకినాడ నగరంలో ఇలా..

కొన్నిరోజులుగా మంచు విపరీతంగా కురుస్తోంది. దాంతో రహదారులపై వాహనదారులకు ఎదురుగా వచ్చేవారెవరూ కనిపించడం లేదు. ఇటీవల పలు ప్రమాదాలు చోటుచేసుకోవడం తీవ్రతను తెలుపుతోంది. అందుకే వీలైనంత వరకు రాత్రి పూట ప్రయాణాలు చేయకపోవటమే మంచిదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కాకినాడ మీదుగా వెళ్లే 216 జాతీయ రహదారి, నగరంలో కురుస్తున్న మంచు చిత్రాలివి. – ఈనాడు, కాకినాడ

మనవరాలికి అన్నం తినిపించకుండానే మృత్యులోకాలకు..

ద్విచక్ర వాహనాన్ని ఆటో ఢీకొన్న ప్రమాదంలో దంపతుల దుర్మరణం

కొయ్యలగూడెం, కోరుకొండ, న్యూస్‌టుడే: ఈ దుస్తుల్లో మన బంగారం మెరిసిపోతుంది కదా.. ఇలాంటి బొమ్మలంటే దానికి భలే ఇష్టం. . అదిగదిగో ఆ రంగు గాజులు దానికి ఎంత బాగుంటాయో.. మనుమరాలి అన్నప్రాశన కోసం ఆ అమ్మమ్మ, తాతయ్యల హడావుడి అంతాఇంతా కాదు.. ఉదయాన్నే లేచి రాజమహేంద్రవరానికి వచ్చి తమ ముద్దుల మనవరాలి కోసం రకరకాల వస్తువులు కొన్నారు. ఎప్పుడెప్పుడు వెళ్తామా.. తమ మనవరాలితో కబుర్లు చెబుతామా.. అని పరితపించిపోయారు. అన్నీ సర్దుకుని ఎంతో ఆనందంగా కుమార్తె ఇంటికి బయలుదేరారు. ఇంకో 15 నిమిషాల్లో గమ్యం చేరతారనగా జరిగిన ప్రమాదంలో వారిద్దరూ మృతిచెందారు. ఈ విషాద ఘటన ఏలూరు జిల్లా కొయ్యలగూడెం శివారు పులివాగు శివాలయం వద్ద సోమవారం చోటుచేసుకుంది.

కొన్న వస్తువులు ఇవ్వకుండానే..

ఎస్సై వి.చంద్రశేఖర్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కోరుకొండ మండలం గాడాలకు చెందిన ప్రత్తి జయరాజు(50), సత్య(42) దంపతులకు ఇద్దరు కుమార్తెలు. జయరాజు స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నారు. పెద్దకుమార్తె బ్యూలాను జంగారెడ్డిగూడెంలో ఉంటున్న మేనల్లుడికి ఇచ్చి వివాహం చేశారు. సోమవారం సాయంత్రం వీరి కుమార్తె అన్నప్రాసన. ఈ కార్యక్రమం కోసమే జయరాజు దంపతులు మధ్యాహ్నం 2 గంటలకు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. సాయంత్రం కొయ్యలగూడెం దాటిన తర్వాత శివాలయం సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రక్కు ఆటో అతివేగంగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. భార్యాభర్తలిద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. తల్లిదండ్రుల మృతదేహాల వద్ద కుమార్తె బ్యూలా విలపించిన తీరు చూపరులకు కంటతడి పెట్టించింది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. మనవరాలి కోసం దుస్తులు, అలంకరణ సామగ్రి లాంటివి చాలా కొన్నారు. అవన్నీ ఇవ్వకుండానే దూరమయ్యారు. ఈ ఘటనతో గాడాలలో విషాదఛాయలు అలముకున్నాయి.

ఆగండి.. రైతు బాధ కనండి..

ఈ ఏడాది సెప్టెంబర్‌లో మొంథా తుపాను నేపథ్యంలో కురిసిన భారీ వర్షాలు, ఏలేరు రిజర్వాయర్ నుంచి అదనపు నీటి విడుదలతో సంభవించిన వరదలతో పంట కాలువలకు గండ్లు పడి, కోతకుగురై భారీ నష్టం వాటిల్లింది. గండ్లు పూడ్చకపోవడంతో సార్వా సాగుకు ఇబ్బందులేర్పడతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.
– న్యూస్‌టుడే, గొల్లప్రోలు

● జిల్లాలో ఏలేరు ఆయకట్టులో 53,017, పీబీసీ పరిధిలో 32,507 ఎకరాలు సాగవుతుంది. ఇటీవల తుపాను కారణంగా సంభవించిన వరదలకు పడిన గండ్లతో తీవ్ర పంటనష్టం వాటిల్లింది. 42 గండ్లు పూడ్చేందుకు తాత్కాలిక పనులకు రూ.2.49 కోట్లు మంజూరు చేయాలని ప్రతిపాదనలు తయారు చేశారు. శాశ్వత పనులకు రూ.21.38 కోట్లు అవసరమవుతాయని జలవనరులశాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. ఇంత వరకూ నిధులు మంజూరుకాకపోవడంతో గండ్లు పూడ్చే పనులు చేపట్టక రబీ సాగుకు నీటి సరఫరా కష్టమేనని రైతులు ఆందోళనలో ఉన్నారు. గతంలో ఏలేరుకు సంభవించిన వరదలకు 280 గండ్లు పడగా సగం మాత్రమే పూడ్చారు. మిగిలిన పనులకు నిధులు కేటాయించినా భారీ వర్షాలు, వరదలతో పూర్తి కాలేదు.

వివరాలు ఇలా..

మండలం	గండ్లు
కిర్లంపూడి	27
గొల్లప్రోలు	7
పిఠాపురం	3
తొండంగి	3
యు.కొత్తపల్లి	1
పెదపూడి	1

గొల్లప్రోలు శివారు పిడిందొడ్డి కాలువకు పడిన గండి

నీరందకపోతే సాగు చేయలేం..

ఏలేరు, పీబీసీ కాలువలకు పడిన గండ్లు పూడ్చకుంటే సార్వా సాగుచేసే ఆస్కారం ఉండదు. సాగు చేసినా.. గండ్ల కారణంగా నీటి సరఫరా సరిగా జరగక, చిన్నపాటి వర్షానికే పొలాలు ముంపునకు గురవుతాయి.
- యాళ్ల నాగు, కౌలు రైతు

ప్రతిపాదనలు పంపాం

ఏలేరు కాలువలకు పడిన గండ్ల పూడ్చివేత పనులు నిర్వహణకు ప్రతిపాదనలు పంపాం. నిధులు రాగానే పనులు చేయిస్తాం. సార్వా సాగుకు నీటి సరఫరాలో ఇబ్బందిరానివ్వం.
- శేషగిరిరావు, ఈఈ, జలవనరులశాఖ



(c) eenadu

అయినవిల్లి సిద్ధివినాయకుడి సేవల్లో ఇబ్బందులా..

ఈనాడుతో 'ఫోన్ ఇన్' కార్యక్రమం

సమయం ఉదయం 10.00 నుంచి 11.00 గంటల వరకు

ఈ నెల 17 (బుధవారం)

అయినవిల్లి సిద్ధివినాయకస్వామి ఆలయంలో రోజువారీ పూజా కార్యక్రమాలు, వసతులు, ఆన్‌లైన్ సేవలు, భక్తుల ఇక్కట్లు, ఉత్సవాలలో ట్రాఫిక్ రద్దీ.. తదితర సమస్యలపై ఆలయ సహాయ కమిషనర్ ముదునూరి సత్యనారాయణరాజు దృష్టికి నేరుగా తీసుకెళ్లే అవకాశాన్ని 'ఈనాడు' కల్పిస్తోంది. పండగలు, ఉత్సవాలు, ఇతర సందర్భాల్లో ఎదురవుతున్న ఇబ్బందులను తెలియజేసి పరిష్కారం పొందొచ్చు. తగిన సూచనలు, సలహాలు ఇవ్వొచ్చు. - న్యూస్‌టుడే, అయినవిల్లి

చికిత్స చింత తెచ్చింది.. న్యాయం చేయండి

తన ఇద్దరు కుమార్తెలతో కాకినాడలోని కలెక్టరేట్‌కు వచ్చిన ఇతని పేరు పెదపూడి వెంకటరమణ. పెదపూడి మండలం కైకవోలు నివాసి. వ్యవసాయ కూలీ అయిన ఇతను ఈ ఏడాది ఏప్రిల్‌లో ద్విచక్ర వాహనం నడుపుతూ అదుపుతప్పి కిందపడటంతో కుడి చేయికి గాయమైంది. కాకినాడ జీజీహెచ్‌లో వైద్యులు ఆపరేషన్ చేసినా పూర్తిగా నయం కాలేదు. దీంతో ఏ పనీ చేయలేని స్థితికి చేరుకున్నారు. వైద్యం వికటించడం వల్లే ఇలా జరిగిందని, ఈ విషయం వేరే వైద్యుల్ని సంప్రదించగా తెలిసిందని బాధితుడు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితితో తన కుటుంబం ఇబ్బందిపడుతోందని వాపోయారు. తనకు జరిగిన నష్టం గురించి సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో అధికారులకు ఫిర్యాదు చేశారు. న్యాయం చేయాలని వేడుకున్నారు. - ఈనాడు, కాకినాడ

బ్యాటు.. బంతి.. బైక్‌లు

● ఈ నెల 20న టోర్నీ ప్రారంభం ● ఈఎస్ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

ఈనాడు క్రికెట్‌కు రంగం సిద్ధం

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల ఆటగాళ్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ టోర్నీ రానే వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కళాశాలల జట్లు బరిలో దిగే ఈఎస్ఎల్ క్రికెట్ కప్ 15వ సీజన్‌కు ఈ నెల 20న తెరలేవనుంది. బీసీసీఐ సీనియర్ సెలెక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో ఈఎస్ఎల్ కప్‌ను ఆవిష్కరించనున్నారు. టోర్నీలో బ్యాటు, బంతితో అసాధారణ ప్రతిభ కనబరిచే క్రికెటర్లకు బైక్‌లు బహుమతులుగా దక్కనున్నాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'లుగా నిలిచే ఆటగాళ్లకు చెరో బైక్ లభించనుంది. ఈఎస్ఎల్ సీజన్-15ను ప్రకటించగానే అద్భుత స్పందన లభించింది. తెలుగు రాష్ట్రాల కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఈనాడు క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాయి. గత నెల 14న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచాయి. సోమవారం దరఖాస్తులకు తుది గడువు కాగా.. సుమారు 1000 జట్లు ఎంట్రీలు నమోదు చేసుకున్నాయి. మొదట తెలుగు రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం ప్రాంతీయ స్థాయి టోర్నీ జరుగుతుంది. ప్రాంతీయ విజేతలు అంతర్ రాష్ట్ర స్థాయి లీగ్‌లో తలపడతాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు గ్రాండ్ ఫైనల్స్‌లో పోటీపడతాయి. విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు.. ప్రతిభావంతులకు బైక్‌లతో పాటు ఆకర్షణీయమైన బహుమతులు లభించనున్నాయి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ NECC (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు
Digital Partner: ETV BHARAT ఈనాడు.నెట్
FM Partner: ఈ FM Mee FM
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

రక్షణగోడను ఢీకొని.. నిలిచిన బస్సు

స్వాములకు త్రుటిలో తప్పిన ముప్పు

పెద్దదోర్నాల: యాత్రికుల బస్సు అదుపు తప్పి రక్షణ గోడను ఢీకొని..దానిపైనే నిలిచిపోవడంతో త్రుటిలో ముప్పు తప్పింది. ఈ సంఘటన ప్రకాశం జిల్లాలోని పెద్దదోర్నాల-శ్రీశైలం రహదారిలో సోమవారం చోటు చేసుకుంది. వివరాలిలా.. తునికి చెందిన 40 మంది భవానీ స్వాములు శ్రీశైలానికి బస్సులో బయలుదేరారు. సోమవారం ఉదయం శ్రీశైలం ఘాట్ రోడ్డులోని అటవీ చెక్‌పోస్టు మూలమలుపు వద్ద వారు ప్రయాణిస్తున్న బస్సు బ్రేకులు ఫెయిలయ్యాయి. దీంతో రక్షణ గోడను ఢీకొని దానిపైనే నిలిచింది. లేకుంటే దాదాపు 30 మీటర్ల లోతున ఉన్న లోయలోకి పడిపోయేదని యాత్రికులు తెలిపారు. అనంతరం వారు బస్సు దిగి ప్రాణాలు కాపాడుకున్నారు.

జనసేన పటిష్ఠతకు క్షేత్రస్థాయి కమిటీలు

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న జనసేన ప్రధాన కార్యదర్శి తాళ్లూరి శ్రీరామ్

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: జనసేన పటిష్ఠతకు, పార్టీకోసం కష్టపడిన జనసైనికులు, వీరమహిళలకు గుర్తింపునిచ్చేలా వార్డు, బూత్, గ్రామస్థాయి, మండలస్థాయి కమిటీల్లో స్థానాలు కల్పించి క్షేత్రస్థాయి నాయకత్వాన్ని బలోపేతం చేసేలా చర్యలు చేపడుతున్నట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి శ్రీరామ్ తెలిపారు. గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నివాసంలో సోమవారం గ్రామాలవారీగా కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా వార్డుస్థాయి నుంచి మండలస్థాయి కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు, పిఠాపురం నియోజకవర్గం నుంచి కార్యక్రమాన్ని మొదటగా ప్రారంభించినట్లు చెప్పారు. 5 రోజులపాటు కార్యకర్తల సమావేశాలు నిర్వహించి ప్రజాస్వామ్య విధానంలో ఇన్‌ఛార్జిల ఎన్నిక జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో 950 మంది వరకూ కమిటీల్లో నియమించి వారితో ప్రతిజ్ఞ చేయించి, బాధ్యతలు అప్పగించిన తరువాతే తాను ఇక్కడి నుంచి వెళతానన్నారు. ఈనెల 19తో కమిటీల ఏర్పాటు ప్రక్రియ పూర్తిచేసి అధ్యక్షులు పవన్‌కల్యాణ్‌కు నివేదిక అందజేస్తామని పేర్కొన్నారు. జనసేన నాయకులు ఓదూరి కిషోర్, సెంట్రల్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నూతన మెట్ల మార్గంలో రూ.40 లక్షలతో పనులు

ఛైర్మన్, ఈవోల సమావేశంలో పలు నిర్ణయాలు

అన్నవరంలో నిర్మిస్తున్న మెట్ల మార్గం

అన్నవరం: అన్నవరం సత్యదేవుని దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళిక చేశారు. ఆలయ ఛైర్మన్ ఐ.వి.రోహిత్, ఈవో వి.త్రినాథరావు వివిధ విభాగాల అధికారులతో సోమవారం సమావేశమై పలు నిర్ణయాలు తీసుకున్నారు. కొండ దిగువన టోల్‌గేటు వద్ద ఘాట్‌రోడ్డు నుంచి కొండపైకి నూతనంగా నిర్మిస్తున్న మెట్లమార్గంలో రూ. 40 లక్షల అంచనాలతో పనులు చేపట్టనున్నారు. ఈ మార్గంలో వెళ్లే భక్తులు కూర్చునే విధంగా ప్లాట్‌ఫాం, రక్షణగోడ, మార్గం ప్రారంభంలో ఆర్చిని నిర్మిస్తారు. రైల్వే స్టేషన్ నుంచి కొండపైకి భక్తులను తెచ్చేందుకు అదనంగా 41 సీట్ల సామర్థ్యం ఉన్న రెండు బస్సులు కొనుగోలు చేయనున్నారు. జనవరి 14న బోగి ఉత్సవాలు, 16న ప్రభోత్సవం ఘనంగా నిర్వహించేందుకు, జనవరి 29న భీష్మఏకాదశి సందర్భంగా స్వామి దర్శనానికి వచ్చే భక్తుల ఏర్పాట్లపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. 20 తాత్కాలిక మరుగుదొడ్లు, వేసవిలో భక్తులకు ఇబ్బందులు లేకుండా పలు ప్రదేశాల్లో చలువ పందిళ్లు ఏర్పాటు చేయనున్నారు.

డిగ్రీ విద్యార్థులు కోడింగ్‌లో నైపుణ్యం సాధించాలి

పోటీల్లో విజేతలకు బహుమతులు అందిస్తున్న ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ శేషారెడ్డి తదితరులు

గాంధీనగర్(కాకినాడ): ఇంజినీరింగ్ విద్యార్థులకు దీటుగా డిగ్రీ విద్యార్థులు ప్రస్తుత సాంకేతిక రంగంలో నిలవాలంటే కోడింగ్ తప్పనిసరిగా నేర్చుకోవాలని, మరింత నైపుణ్యం సాధించాలని ఆదిత్య యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, విద్యాసంస్థల ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి అన్నారు. కాకినాడ లక్ష్మీనారాయణనగర్‌లోని ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల ఇన్నోవేషన్ సెంటర్‌లో సోమవారం ఇగ్నైట్ కోడింగ్ కాంటెస్ట్-2025 నిర్వహించారు. రాష్ట్రంలోని ఆదిత్య డిగ్రీ కళాశాలలకు చెందిన సుమారు 250 మంది పాల్గొన్నారు. కళాశాలల కార్యదర్శి నల్లమిల్లి సుగుణారెడ్డి మాట్లాడుతూ నూతన యాప్‌లు తయారు చేయడం, సాంకేతిక సమస్యలు పరిష్కరించడం, నూతన ఆవిష్కరణలకు కోడింగ్ అవసరమన్నారు. శేషారెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలల్లో కోడింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. గౌరవ అతిథిగా స్వీడన్‌కు చెందిన ఎస్ఈబీ బ్యాంక్ క్లౌడ్ ఇంజినీర్ కారుమంచి మహేష్ మాట్లాడుతూ ఐటీ రంగంలో ఉద్యోగాల గురించి వివరించారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రతినిధులు నాయుడు, కరుణ, బ్యూలా, రాజేష్‌బాబు, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE II ADDL JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT KUKATPALLY
OS.NO: 208/2024
BETWEEN:
Bhaskar Agrochemicals Limited ....Plaintiff
AND:
M/s. Sri Venkata Lakshmi Durga Agencies and another ....Defendants
To
Def No:1: M/s. Sri Venkata Lakshmi Durga Agencies, Rep by its' Proprietor Pullarao Kaki, #2-150. Near Ramalayam, K. Gangavaram Mandal, Dangeru, East Godavari, Andhra Pradesh – 533263.
Def No:2: Mr. Pullarao Kaki, S/o. Veerraju, Proprietor of M/s. Sri Venkata Lakshmi Durga Agencies, #5-76, Dangeru, Sivaru Vaasala Revu, Pamarru, Andhra Pradesh 533263. Cell: 9154463999.
Please take notice that the plaintiff has instituted a suit against you for recovery of amount. You are hereby summoned to appear in the court in person or by a pleader duly instructed on the 30th day of December, 2025 at 10-30 o'clock in the forenoon and answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defence. Otherwise the suit will heard and determined in your absence.
Adjournment date: 30-12-2025.
(By order of the Court)
Place : Kukatpally
Date: 15-12-2025
M/s. SVS Chowdary (TS/639-A/1989), Advocates, having Chambers at #501, Bhavani Shakti Homes, Plot No.116A-118, Avenue-2, Rajiv Nagar, Hyderabad -500 045: Email: svs@svscy.net: Cell: 98 660 10103

రబీ శుభప్రదంగా సాగాలి

ఏలేరు నుంచి మెట్టకు నీటి విడుదల

ఏలేరు వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ, మాజీ ఎమ్మెల్యే వర్మ, నాయకులు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: ఏలేశ్వరం ఏలేరు నుంచి మెట్ట ప్రాంతంలోని పెద్దాపురం, పిఠాపురం, జగ్గంపేట, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో రబీ సాగుకు అవసరమైన నీటి విడుదలను సోమవారం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే వర్మ, ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ బస్వా వీరబాబుతో కలిసి ఆమె ముందుగా గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ.. ప్రస్తుతం 600 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నామన్నారు. రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది అనే నినాదంతోనే కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. తుపాను ప్రభావంతో రైతులు కొంతమేర తొలి పంట సాగులో ఇబ్బందులెదుర్కొన్నారన్నారు. కౌన్సిలర్లు అలమండ చలమయ్య, బొదిరెడ్డి గోపాలకృష్ణ, మూది నారాయణస్వామి, మండల తెదేపా అధ్యక్షుడు జ్యోతుల పెదబాబు పాల్గొన్నారు.

ఇంధన పరిరక్షణ పథకాలతో రూ.2 లక్షల కోట్లు ఆదా

ఎంపీ సానా ప్రశ్నకు మంత్రి సమాధానం

కాకినాడ నగరం: దేశవ్యాప్తంగా పలు రంగాల్లో అమలు చేస్తున్న ఇంధన పరిరక్షణ పథకాల ద్వారా రూ.2 లక్షల కోట్లు ఆదా అయినట్లు కేంద్ర విద్యుత్తు మంత్రిత్వశాఖ సహాయ మంత్రి శ్రీపాదనాయక్ వెల్లడించారని ఎంపీ సానా సతీష్ బాబు పేర్కొన్నారు. ఏపీలో ఇంధన పరిరక్షణపై తీసుకుంటున్న చర్యలు తెలపాలని రాజ్యసభలో సోమవారం తాను అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారన్నారు.

పాఠశాలల్లో నైపుణ్య విద్య అమలు

సర్పవరం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్‌లోని 1378 పాఠశాలల్లో కేంద్రప్రభుత్వం నైపుణ్య విద్యను అమలు చేస్తుందని కేంద్ర విద్యాశాఖ సహాయమంత్రి జయంత్‌చౌదరి వెల్లడించారని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ తెలిపారు. జాతీయ విద్యావిధానం 2020లో భాగంగా విద్య అమలు, నిధులు వినియోగంపై ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ పార్లమెంట్ సమావేశాల్లో సోమవారం అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారన్నారు. రాష్ట్రంలో 2022-23లో 1.01 లక్షలు, 2023-24లో 8.25 లక్షలు, 2024-25లో 1.80 లక్షలు మంది విద్యార్థులకు విద్యను అందిస్తున్నాం. ఏపీ ప్రభుత్వం గత ఏడాది రూ.97.70 లక్షలు, ఈఏడాది 81.57 లక్షలు మంజూరు చేయగా నిధులు వినియోగాన్ని ప్రబంధ్ పోర్టల్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామని కేంద్ర మంత్రి తెలిపారన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి, ✆ 73862 01191.

REAL ESTATE

LAND FOR SALE

JAGGAMPETA

రాజమండ్రికి 30-కి.మీ. దూరంలో మురారి-గండేపల్లి మధ్య నేషనల్ హైవేకి చేర్చి 100 అ॥ రోడ్ పేసింగ్‌తో 60 సెంట్లు భూమి అమ్మకం. (నోబ్రోకర్స్), ✆ 9032988265.

JOBS

Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, T/Callers: 12K- 18K. Vijayawada. ✆ 8121618919, 8978043042.

రాజమండ్రి దేవిచౌక్‌లో గల శ్రీవేంకటేశ్వర ఫైనాన్స్ నందు పనిచేయుటకు ★ డేటాఎంట్రీ ఆపరేటర్స్ M/F కావలెను. Q: డిగ్రీ ఆపైన. Cont.: 99898 76799.

రాజమండ్రి ఆఫీస్‌లో చేయుటకు Excelలో అనుభవం, కంప్యూటర్ ఆపరేటర్స్, ఎకౌంటెంట్స్, ఫీల్డ్ సూపర్‌వైజర్స్ కావలెను. జీతం అనుభవాన్నిబట్టి. ✆ 9014366484

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పని చేయుటకు 18-35 వయసు. యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 97046 37370, 99499 04532.

కాకినాడ, ఎలక్ట్రిక్ టూవీలర్ (Ather) షోరూమ్‌కు Sales Manager, Sales Executives.,Technicians, Water Wash Boys కావలెను. ✆ 8008884256.

RJY, A.V.A.Roadలో బెంగళూరు బేకరీనందు అనుభవం గల బేకరీ మాస్టర్, సేల్స్‌మెన్స్, మేనేజర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 98498 30000

SECURITY GUARDS

Required urgently Security Guard, Age: 30-50 Yrs, Good Salary with Weekly Off. Rajahmundry/ Kakinada, ✆ 91000 58959, 96185 08494.

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 6-75 పై॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	17,500
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	28,000
గటగట	25,000
కొత్తకాయ: గండేరా	27,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	15,000-16,000
కొత్త (పచ్చి) కాయ	14,000-15,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	6,000
కిలో	400

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	120-00
రిటైల్ లైవ్	147-00
డ్రెస్డ్	213-00
స్కిన్‌లెస్	243-00

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact

9000180626, 9989993175

సుబ్రహ్మణ్యాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ పద్మశ్రీ తదితరులు

మూత్రపిండం మార్పిడి విజయవంతం

● గతేడాది జీవన్మృతుడైన కుమారుడి అవయవాలు పలువురికి ఇచ్చిన దాత సుబ్రహ్మణం ● ప్రస్తుతం మరొకరి నుంచి కిడ్నీ స్వీకరణ

మసీదుసెంటర్(కాకినాడ): కాకినాడ అపోలో ఆసుపత్రిలో ఇటీవల డయాలసిస్ చేయించుకుంటున్న సుబ్రహ్మణ్యం అనే వ్యక్తికి మూత్రపిండం మార్పిడి శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. సోమవారం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అతన్ని ఎమ్మెల్సీ పద్మశ్రీ పరామర్శించారు. వివరాల ప్రకారం.. పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం సమీప తోకలపూడికి చెందిన పోలిశెట్టి సుబ్రహ్మణ్యం కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. గతేడాది సెప్టెంబరులో సుబ్రహ్మణ్యం కుమారుడు రేవంత్(19) కాకినాడ జిల్లా తుని సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై జీవన్మృతుడయ్యాడు. అంత బాధలోనూ తండ్రి తన బిడ్డ అవయవాలను దానం చేశారు. అదే సమయంలో అనుకోని పరిస్థితుల్లో సుబ్రహ్మణ్యంకు కిడ్నీ మార్పిడి జరగలేదు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ సహకారంతో జీవన్‌దాన్ కమిటీ డైరెక్టర్ డా.రాంబాబు ద్వారా శ్రీకాకుళం నుంచి వచ్చిన దాత ఇవ్వడంతో ఈ నెల 10న కాకినాడ అపోలో ఆసుపత్రిలో సుబ్రహ్మణ్యానికి కిడ్నీ అమర్చారు. వైద్యులు జీవీరావు, అనిల్‌కుమార్, కరుణాకర్‌రెడ్డి, సందీప్, సిబ్బంది మల్లేశ్వరిదీపిక, ఉపేంద్ర, సుగుణ, లక్ష్మి, నరేష్ ప్రశాంత్, అపోలో ఆసుపత్రి కాకినాడ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా.గణేష్, యూనిట్ మార్కెటింగ్ హెడ్ అంజిబాబు, కల్పన సహకారం అందించారు.

సహ్యాద్రి సిందూర.. దిగుబడి భళిరా!

● హెక్టారుకు 55 క్వింటాళ్ల ఉత్పత్తి ● మధుమేహులకు ఎక్కువ ప్రయోజనం

పాలు పోసుకున్న వడ్ల గింజలు

సహ్యాద్రి సిందూర బియ్యం

శివమొగ్గ, న్యూస్‌టుడే: రైతన్నలకు ఓ కొత్త వరివంగడం లాభాల రుచిచూపించబోతోంది. కర్ణాటకలోని శివమొగ్గలో విస్తరించిన శివప్ప నాయక వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'సహ్యాద్రి సిందూర' రకం వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. సన్నగా, తేలికపాటి ఎరుపు వర్ణంలో ఉండే ఈ బియ్యంతో వండే అన్నం మధుమేహ సమస్యలు ఎదుర్కొనే వారికి ప్రయోజనకారి. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. ప్రయోగాత్మకంగా సహ్యాద్రి సిందూరను ఎక్కువ మంది రైతులకు చేర్చే లక్ష్యంతో ఎక్కువ వంగడాలను సిద్ధం చేస్తున్నామని కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి తెలిపారు. సహ్యాద్రి సిందూర ఎర్రగా ఉన్నప్పటికీ సోనా మసూరి తరహాలో సన్నగా ఉంటుంది. ఐదేళ్లలో విడుదల చేసిన జ్యోతి, బిళియ రకం వంగడాల జన్యువులు ఉపయోగించి, పలు ప్రయోగాల అనంతరం దీన్ని రూపొందించామని విశ్వవిద్యాలయంలో వరి పరిశోధన విభాగం డైరెక్టర్ డాక్టర్ దుశ్యంత్ కుమార్ తెలిపారు. ప్రతికూల పరిస్థితులు లేకపోతే 120 రోజుల్లోనే 55 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని వివరించారు. ప్రొటీన్, ఐరన్, జింక్, విటమిన్లు, యాంటీ ఆక్సైడ్లు ఎక్కువగా ఉంటాయి.

✦ సాధారణ వరి సాగుకు అనువైన అన్ని నేలల్లోనూ సహ్యాద్రి రకం వరి పండించవచ్చని నిపుణులు చెబుతున్నారు. నాలుగు నెలల్లోనే కోతకు వచ్చే ఈ పంట.. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చు. శివమొగ్గలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతానికి విత్తన వరి అందుబాటులో ఉండగా.. భవిష్యత్తులో వాణిజ్య అవసరాలకూ సాగును ప్రోత్సహించనున్నారు.

పశు పోషణలో లాభాల బాట

న్యూస్‌టుడే, మలికిపురం

డెయిరీలో రైతు బాలాజీ

స్ఫూర్తి

పశుపోషణలో తగిన మెలకువలతో ముందుకు సాగుతున్నారు మలికిపురం మండలం గుడిమెళ్లంక టి.సావరం గ్రామానికి చెందిన కడలి బాలాజీ. మొదట్లో ఒక గేదెను కొని ప్రారంభించిన పశుపోషణ 8 పశువుల వరకు పెరిగింది. ఇంటి పక్కనే షెడ్ నిర్మించి అందులోనే డెయిరీ నిర్వహిస్తున్నారు. మలికిపురం మండల పశువైద్యాధికారి డి.శివకుమార్ సూచనలు, సలహాలతో విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

గ్రాసం కోసం రెండెకరాలు..

పశుగ్రాసం కోసం చింతలపల్లిలో సంవత్సరానికి రూ.1.20 లక్షల లీజుకు రెండెకరాల పొలం తీసుకున్నారు. ప్రస్తుతం నాణ్యమైన సూపర్ నేపియర్ రకం పెంచుతున్నారు. దీంతోపాటు గంట్లు, జొన్నలు, గోధుమ పొట్టు, కనికలు వంటి సమీకృత దాణా అందిస్తూ మంచి పాల దిగుబడులు సాధిస్తున్నారు. ప్రస్తుతం డెయిరీలో ఐదు గేదెలుండగా వాటి నుంచి రోజూ 60-70 లీటర్ల పాల ఉత్పత్తి లభిస్తోంది. పాల కేంద్రంలో లీటరుకు రూ.60 మాత్రమే వస్తుంది. సొంతంగా ఖాతాదారులకు ఇవ్వడంతో రూ.80 పైబడి ధర వస్తోంది. పశువులకు గడ్డి, దాణా, లీజు, ఇతర నిర్వహణ ఖర్చులు పోను నెలకు రూ.40-45 వేల వరకు ఆదాయం లభిస్తున్నట్లు రైతు బాలాజీ వివరించారు.

సహజ ఎరువుతో భూసారం పెంచుదాం

మొర్తలో పచ్చిరొట్ట సాగు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: గోదావరి నది పరీవాహక ప్రాంతంలో ఉద్యాన సాగుతో పాటు వరి ఎక్కువగా ఉంది. ఈ రెండు రకాలకు పచ్చిరొట్ట ఎరువు ఎంతగానో ఉపకరిస్తుందని కొవ్వూరు ఉద్యానాధికారి డి.సుధీర్ సూచించారు. ముఖ్యంగా జనుము, జీలుగు, పిల్లిపెసర తదితర రకాలను వాడుతున్నారు. ఎకరాకు 4 కిలోల విత్తనాలను వెదజల్లితే పైరు ఏపుగా పెరుగుతుంది. పూత దశకు వచ్చాక నేలలో కలియదున్నాలి. తద్వారా భూసారం వృద్ధి చెందుతుంది. ఎరువుల వినియోగం తగ్గుతుంది. ఆరోగ్యకర ఆహార ఉత్పత్తులు పొందడానికి అవకాశం ఏర్పడుతుంది. పచ్చిరొట్టతో పంటల వేళ్లు నీటిని నిల్వ ఉంచుకునే శక్తిని పొందుతాయి. పైరు దృఢంగా పెరుగుతుంది. వరిలో మూడో పంటగా సాగు చేయడానికి అవకాశం ఉంటుంది. కొబ్బరి, కోకో, కంద, అరటి తదితర రాల్లో ఏ కాలంలో అయినా వేసుకోవచ్చు. ఈ రొట్ట భూమిలో కలిపి దున్నడం వల్ల ఎకరాకు 5 బస్తాల రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుంది.

కోకోలో తెగుళ్లు నివారిద్దాం

న్యూస్‌టుడే, అంబాజీపేట

గజ్జితెగులు సోకిన చెట్టు

కోకో చెట్లకు వ్యాపించే తెగుళ్లతో రైతులు అప్రమత్తంగా ఉండాలని అంబాజీపేట ఉద్యాన పరిశోధన కేంద్రం తెగుళ్ల విభాగం శాస్త్రవేత్త బి.నీరజ సూచించారు. కర్షకులు అడిగిన పలు ప్రశ్నలకు ఆమె ఇలా సమాధానాలు ఇచ్చారు.

ప్రశ్న సమాధానం

? కోకోను గజ్జి తెగులు ఆశించి నష్టం చేకూరుస్తోంది. ఏమి చేయాలి.

- కె.వెంకటసత్యనారాయణ, వాడపాలెం గ్రామం

✔ ఈ తెగులు ప్రధానంగా కాండం, కొమ్మలపై కనిపిస్తుంది. తక్షణ నివారణ చర్యలు చేపట్టకపోతే చివరకు చెట్టు ఎండిపోతుంది. ముందుగా తోటలో మురుగునీరు పోయే సౌకర్యం కల్పించాలి. తెగులు సోకిన కాయలను కాల్చివేయాలి. తెగులు వ్యాపించిన కణజాలం, బెరడు తీసేసి ఒక శాతం బోర్డో పేస్టు పూయాలి. లేకుంటే మిత్ర శిలీంధ్రమైన ట్రైకోడెర్మా విరిడే పొడిని పేస్టులా పూయాలి. తెగులు ఉద్ధృతి అధికంగా ఉంటే కాపర్‌ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి ప్రతి చెట్టుకు వేసుకోవాలి.

? కొమ్మ కత్తిరింపు విధానం తెలపండి.

- ఎ.శ్రీనివాసరావు, కె.పెదపూడి

✔ శాస్త్రవేత్తలు, అధికారుల సూచన మేరకు కొమ్మ కత్తిరింపులు చేయాలి. కత్తిరింపులు చేసిన తోటల్లో రైతులు కాపర్‌ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి కొమ్మలు పూర్తిగా తడిచేలా పిచికారీ చేయాలి.

(c) eenadu

కాకినాడ

రైతుబజార్‌లో నిన్నటి కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్, న్యూస్‌టుడే: టమాటా- 30, వంకాయలు- 30, 40, 44, 46, బెండకాయలు- 62, పచ్చిమిర్చి- 46, 52, కాకరకాయ- 50, బీర- 70, క్యాలీఫ్లవర్- 25, 30, క్యాబేజీ- 34, క్యారెట్- 56, దొండకాయలు- 46, బంగాళాదుంపలు- 24, 27, ఉల్లి- 28, 32, దోసకాయలు- 24, చిక్కుళ్లు- 42, చేమదుంపలు- 32, బీట్‌రూట్- 38, కీరదోస- 30, బీన్స్‌కాయలు- 100, అల్లం- 74, క్యాప్సికం- 76, బొబ్బర్లు- 44, చిలకడదుంపలు- 36, ఒకటి చొప్పున ఆనపకాయ- 35, 40, పొట్లకాయ- 25, 30, అరటికాయ- 5, 6, మునగకాడ- 16, 20, మామిడికాయ- 15, 20, నిమ్మకాయలు(డజన్) - 18, 24.

తెరపై ఈనాడు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినీమాస్ 4 స్క్రీన్- అఖండ 2, డ్రైవ్, దురంధర్, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- అఖండ 2, ఆంధ్ర కింగ్ తాలూకా, డ్రైవ్, లక్ష్మి- అఖండ 2, సత్యగౌరి - డ్రైవ్, తిరుమల- అఖండ 2, సీఅండ్‌సీ 1- మోగ్లీ, సీఅండ్‌సీ 2- అఖండ 2, శ్రీప్రియ - రాజు వెడ్స్ రాంబాయి, పద్మప్రియ- అఖండ 2, సూర్య1 (వాకలపూడి) - అఖండ 2, సూర్య 2.- మోగ్లీ.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీలోకి జిల్లా సభ్యులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభలు తిరుపతిలో జరగ్గా.. అందులో రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యానని జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు తెలిపారు. రాష్ట్ర నూతన కమిటీలోకి జిల్లా నుంచి లోవరాజు, చిన్నిలను తీసుకున్నారన్నారు. వారికి అభినందనలు తెలిపారు.

జడ్పీలో 22 మందికి ఉద్యోగోన్నతులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్‌లో వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న వారికి ఉద్యోగోన్నతులు కల్పించారు. నలుగురు సీనియర్ అసిస్టెంట్లకు పాలనాధికారులు(ఏవో)గా, అయిదుగురు జూనియర్ సహాయకులు, ముగ్గురు టైపిస్టులు సీనియర్ సహాయకులు అయ్యారు. 10 మంది రికార్డు అసిస్టెంట్లు జూనియర్ సహాయకులయ్యారు. సోమవారం జడ్పీ ఛైర్మన్ వేణు, సీఈవో లక్ష్మణరావు వారికి పత్రాలు అందించారు.

సిటిజన్ కోఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్‌గా జేఎస్ ఎన్నిక

గాంధీనగర్: కేంద్ర హోంశాఖ నేతృత్వంలో నిర్వహించిన జాతీయస్థాయి సిటిజన్ కోఆపరేటివ్ సొసైటీ ఎన్నికల్లో 11 మంది డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారిలో కాకినాడకు చెందిన విశ్రాంత ఆంధ్రా బ్యాంకు అధికారి జె.సత్యనారాయణ ఉన్నారు. సోమవారం సిటిజన్ బ్యాంకు ఆవరణలో జరిగిన అభినందన సభలో బ్రాంచి మేనేజర్ నాయుడు, గిరీష్‌కుమార్, ఎన్.సత్యనారాయణ, కృష్ణమూర్తి, ఎఫ్‌సీఐ విశ్రాంత అధికారి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణను అభినందిస్తున్న విశ్రాంత అధికారులు, సభ్యులు

స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌కు ప్రగతి విద్యార్థులు

గాంధీనగర్: ప్రగతి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ఈ నెల 8, 9 తేదీల్లో ముంబయిలోని వీస్కూల్‌లో జరిగిన ప్రతిష్టాత్మక స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2025లో ఎంపికయ్యారు. కళాశాల ఛైర్మన్ పరుచూరి కృష్ణారావు విద్యార్థుల బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుతున్న బీటెక్ మూడో సంవత్సరం డేటా సైన్స్ విద్యార్థుల బృందం కె.సుచిత్ర, వి.హేమంత్‌శంకర్, వి.మధు, బి.ఆకాశ్, ఎస్.వేణుకౌశిక్, సాయిప్రసాద్‌రాయ్‌లు స్మార్ట్ ఇండియా హ్యాకథాన్‌లో పాల్గొన్నారన్నారు. వీరు 'మాగ్జిమైజింగ్ సెక్షన్ త్రూ అవుట్ యూజింగ్ ఏఐ-పవర్డ్ ప్రిసైజ్ ట్రైన్ ట్రాఫిక్ కంట్రోల్' అంశంపై సవాలుతో కూడిన సమస్యలు పరిష్కరించారన్నారు. కళాశాల ప్రిన్సిపల్ జి.నరేష్ మాట్లాడుతూ ఇంతటి ఘన విజయానికి కారణమైన విద్యార్థుల బృందానికి, వారి మెంటార్‌లు, టీమ్ ప్రగతిని అభినందించారు. డేటా సైన్స్ విభాగాధిపతి రాజేష్, డేటా సైన్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ వీరగాయత్రిల కృషి ప్రశంసించారు. ప్రతినిధులు హరనాథబాబు, సతీష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

రజకులకు దక్కిన సామాజిక భవనం

కాకినాడ నగరం: స్థానిక 44వ డివిజన్ పరిధి శారదమ్మగుడి వద్ద నగరపాలక సంస్థ నిధులతో నిర్మించిన రజక సామాజిక భవనం ఎట్టకేలకు వారికి దక్కింది. ఎమ్మెల్యే కొండబాబు సోమవారం భవనాన్ని ప్రారంభించి అధికారికంగా రజకులకు అప్పగించారు. వారు ఎమ్మెల్యేను సత్కరించారు. కమిషనర్ సత్యనారాయణ, నేతలు వీరు, నాగరాజు, వెంకటరమణ, వీరబాబు, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలు.. విజ్ఞాన నిలయాలు

– న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గత వైకాపా సర్కారు హయాంలో అంగన్‌వాడీ కేంద్రాలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. వసతుల లేమితోపాటు సకాలంలో పుస్తకాలు పంపిణీ చేయకపోవడం వంటి కారణాలతో కేంద్రాలకు వచ్చే చిన్నారుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి దశల వారీగా చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా మహిళా, శిశుసంక్షేమ శాఖ(ఐసీడీఎస్) అంగన్‌వాడీ కేంద్రాలను విజ్ఞాన నిలయాలుగా రూపుదిద్దుకునేలా కృషి చేస్తోంది. కేంద్రాలకు వచ్చే చిన్నారుల్లో మెదడుకు పదును పెంచేలా, వారిలో సామర్థ్యాలు పెంపొందించేలా బోధనా పరికరాలు ఏర్పాటు చేశారు. వారి తల్లిదండ్రుల్లోనూ పరిజ్ఞానం పెంపొందించేందుకు వాడిపడేసిన ప్లాస్టిక్ బాటిళ్లు, టీకప్పులు తదితరాలతో బోధనకు ఉపయోగపడే వస్తువులు తయారు చేసేలా శిక్షణ ఇస్తున్నారు. మేధాభివృద్ధి, భాషాభివృద్ధి, గణితాభివృద్ధి, సాంఘిక, భావోద్వేద అభివృద్ధి, శారీరక అభివృద్ధి.. వంటి అంశాలపై చార్టుల ద్వారా చిన్నారులకు అవగాహన కల్పిస్తున్నారు.

రమణయ్యపేట అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిదండ్రులు, చిన్నారులకు అవగాహన కార్యక్రమం.., బాటిళ్లు, కాగితం కప్పుల్లో అంకెలు

ఇవీ లక్ష్యాలు..

- అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులు మెరుగైన విద్యను అభ్యసించేలా ప్రోత్సహించడం.
- తరగతుల్లో ఆటల ఆధారిత అభ్యసన, పిల్లల అభ్యసనంలో తల్లిదండ్రులు, సమాజ భాగస్వామ్యం.
- ప్రీస్కూలు చిన్నారుల్లో సామర్థ్యాలు పెంపొందించేందుకు, అవసరమైన మెలకువలు అందిపుచ్చుకునేలా చర్యలు.
- శారీరక, మానసిక, సాంఘిక, భాష, గణిత, సృజనాత్మక వంటి ఆరు రకాల అంశాల అమలు.
- కేంద్రాల్లోని చిన్నారులు ఒకటో తరగతి విద్యను అందిపుచ్చుకునేలా తర్ఫీదు.

బలోపేతం చేసేలా..

ఆటపాటలతో బొమ్మలు, వస్తువుల ద్వారా లెక్కలపై ఆసక్తి పెంచుతున్నాం. దాంతో పెద్ద తరగతులకు వెళ్లాక వారికి సులువు అవ్వడంతోపాటు ఆ సబ్జెక్టు అంటే భయం పోతుంది. వారిలో మనోవికాసం పెరుగుతుంది. త్వరగా అర్థం చేసుకునే నైపుణ్యం కలుగుతుంది.

- జ్యోతి, సీడీపీవో, కాకినాడ అర్బన్

పారిశుద్ధ్య సమస్యలున్నాయా?

ఎంహెచ్‌వోతో ఫోన్ ఇన్ రేపు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: మీరు నగరపాలక సంస్థ పరిధిలో నివసిస్తున్నా.. ? పారిశుద్ధ్య విభాగ సంబంధ సమస్యలతో ఇబ్బంది పడుతున్నారా. .? ప్రధానంగా మీ నివాసాల పరిధిలో చెత్తను సకాలంలో తీయటం లేదా..? కాలువల్లో పూడిక పేరుకుందా..? దోమలతో సతమతమవుతున్నారా. .? పారిశుద్ధ్య సిబ్బంది మీ వీధికి రావటం లేదా. .? ఇలాంటి సమస్యలు ఉంటే ఆందోళన వద్దు. 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. మీరు ఎదుర్కొంటున్న సమస్యలను నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి (ఎంహెచ్‌వో)కి ఫోన్ చేసి చెప్పండి. పరిష్కార మార్గం పొందండి.

ఈ నెల 17 (బుధవారం) | సమయం: ఉదయం 9 నుంచి 10 గంటల వరకు

ప్రజల సమస్యలు సకాలంలో పరిష్కరించండి

పీజీఆర్ఎస్‌కు వెల్లువలా వినతులు

సాంబమూర్తినగర్(కాకినాడ): ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ అందించిన వినతులు, అర్జీలకు నిర్ణీత గడువులోగా పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ అపూర్వభరత్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమం కలెక్టరేట్‌లోని వివేకానంద హాలులో సోమవారం జరిగింది. ట్రైనీ కలెక్టర్ మనీషా, డీఆర్వో వెంకటరావు, జీజీహెచ్ పరిపాలనాధికారి ఎన్.శ్రీధర్, కేఆర్ఆర్సీ ఎస్డీసీ రత్నమణి, జడ్పీ సీఈవో లక్ష్మణరావు, సీపీవో త్రినాథ్ తదితర అధికారులు పాల్గొన్నారు. బియ్యం కార్డు మంజూరు, కార్డుల్లో పేర్ల మార్పుచేర్పులు, పింఛన్లు, ఉద్యోగ.. ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు, ఆన్‌లైన్లో నమోదు, రీసర్వే, ఆక్రమణల తొలగింపు, అన్నదాత సుఖీభవ పథకం వంటి అంశాలపై మొత్తం 457 అర్జీలు వచ్చాయి. ◆ మసీదుసెంటర్(కాకినాడ): పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యమివ్వాలని ఎస్పీ బిందుమాధవ్ సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఎస్పీ అధ్యక్షతన నిర్వహించారు. 23 మంది తమ సమస్యలను ఎస్పీకి తెలిపారు.

అర్జీదారుల సమస్యలు తెలుసుకుంటున్న అపూర్వభరత్, ఇతర అధికారులు

పొట్టి శ్రీరాములుకు నివాళి

మసీదుసెంటర్(కాకినాడ): కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎస్పీ బిందుమాధవ్ పూలమాల అలంకరించి నివాళి అర్పించారు. డీఎస్పీలు సత్యనారాయణ, శ్రీహరిరావు, ఏవో మూర్తి, సీఐలు దుర్గాశేఖర్‌రెడ్డి, రామచంద్రరావు, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

సాంబమూర్తినగర్: అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మ బలిదానం ఫలితంగానే ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని, ఆయన త్యాగనిరతిని తెలుగు ప్రజలు ఎప్పటికీ మరువలేరని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వభరత్ పేర్కొన్నారు. సోమవారం శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. బీసీ సంక్షేమశాఖ అధికారి ఎం.లల్లి, కలెక్టరేట్ ఏవో ఎస్.రామ్మోహన్‌రావు, సూపరింటెండెంట్ ఎం.జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటానికి సెల్యూట్ చేస్తున్న ఎస్పీ

● ఆంధ్రప్రదేశ్ అవతరణకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం ఎనలేనిదని, ఆంధ్రులు ఆయన్ను ఎప్పటికీ మరిచిపోరని కాకినాడ జగన్నాథపురంలోని అన్నవరం సత్యవతీదేవి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.వి.అనంతలక్ష్మి అన్నారు.

మెప్మాలో అవకతవకలపై విచారణ జరిపించాలి

సాంబమూర్తినగర్: మెప్మా వ్యవస్థలో జరుగుతున్న అవకతవకలపై, భారత సైనికుల సహాయనిధి పేరిట డ్వాక్రా మహిళాసంఘాల నుంచి వసూలు చేస్తున్నవాటిపై విచారణ జరిపించి నిజానిజాలు తేల్చాలని భాజపా జగన్నాథపురం ప్రాంత ఇన్‌ఛార్జి కొక్కిలిగడ్డ గంగరాజు, మేడ విజయలక్ష్మి, సంగాని సత్యం, మేడా పరమేశ్వరరావు కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌లో డీఆర్వో వెంకటరావుకు వినతిపత్రం అందజేశారు.

శిక్షణ కానిస్టేబుళ్లతో ఎస్పీ సమావేశం

మసీదు సెంటర్ (కాకినాడ): జిల్లాలో ఈ నెల 22న ప్రారంభం కానున్న కానిస్టేబుళ్ల శిక్షణ నిమిత్తం ఎంపికైన అభ్యర్థులు, వారి తల్లిదండ్రులతో జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో సోమవారం ఎస్పీ బిందుమాధవ్ అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతరం మంగళగిరిలో నిర్వహించిన ముఖ్యమంత్రి సందేశ కార్యక్రమానికి హాజరయ్యేందుకు కాకినాడ నుంచి 13 బస్సుల్లో 200 మంది అభ్యర్థులు, 276 మంది తల్లిదండ్రులను పంపించారు.

ఆభరణాల బహూకరణ

గాంధీనగర్: నగరంలోని దుగ్గిరాల వారి వీధిలో ఉన్న విఘ్నేశ్వరస్వామి ఆలయంలో ప్రతిష్ఠించిన లలితాసమేత చంద్రమౌళీశ్వరస్వామికి వెండి నాగసర్పం, బాలసుబ్రహ్మణ్యేశ్వరుడికి వెండి కిరీటాన్ని దాతలు బహూకరించారు. సోమవారం ఆలయంలో జరిగిన కార్యక్రమంలో కొమ్మిరెడ్డివారి వీధికి చెందిన సమయమంతుల శ్రీకృష్ణ, వెంకట సుబ్బ నాగమణి దంపతులు సుమారు రూ.లక్షన్నర విలువైన వెండి నాగసర్పం, కిరీటాలు అందజేశారు.

20 నుంచి కార్గో మాసోత్సవాలు

సాంబమూర్తినగర్: ఆర్టీసీ కార్గో మాసోత్సవాలను ఈ నెల 20 నుంచి జనవరి 19 వరకు నిర్వహించనున్నట్లు జిల్లా ప్రజారవాణా అధికారి ఎం.శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. అన్ని ముఖ్యకేంద్రాల్లో 10 కిలోమీటర్ల లోపు దూరానికి అతి తక్కువ ఛార్జీలతో, తక్కువ వ్యవధిలో వస్తువులను ఆర్టీసీ డోర్ డెలివరీ చేయనుందన్నారు. జిల్లాలోని కాకినాడ, తుని, అన్నవరం, జగ్గంపేట, ఏలేశ్వరం సామర్లకోట, పెద్దాపురంలలోని పార్సిల్ కౌంటర్ల నుంచి డోర్ డెలివరీ, బుకింగ్ సదుపాయం అందుబాటులో ఉందని వివరించారు.

పింఛనుకు వినతి

సాంబమూర్తినగర్: తాను 63 ఏళ్ల వయసులో రోజువారీ కూలి చేసుకుని బతుకుతున్నానని, తనకు ఎన్టీఆర్ భరోసా పింఛను వచ్చేలా చేయాలని కోరుతూ బుడంకాయ్ పేటకు చెందిన గంటిపల్లి శ్రీనివాసరావు అధికారులను అభ్యర్థించారు. మత్స్యకార కుటుంబానికి చెందిన తనకు ఫిషర్‌మెన్ సర్టిఫికెట్ ఉన్నా ఆ పింఛను కూడా మంజూరు చేయడం లేదని సోమవారం ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్ర స్థాయి పోటీల్లో మూడు పతకాలు

సాంబమూర్తినగర్(కాకినాడ): గుంటూరు జిల్లా పాలపర్రులో ఈ నెల 13, 14 తేదీల్లో జరిగిన 45వ ఏపీ మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో కాకినాడ ఆర్టీసీ డిపోకు చెందిన డ్రైవర్ మందపల్లి శ్రీనివాసరావు మూడు పతకాలు కైవసం చేసుకుని సత్తా చాటారు. హేమర్ త్రోలో మొదటిస్థానం సాధించి బంగారు పతకం, డిస్కస్ త్రో, షార్ట్‌పుట్‌లలో రజతాలు సాధించారు. అధికారులు, సహోద్యోగులు అభినందించారు.

సంప్రదాయాలకు పుట్టినిల్లు భారతదేశం

గాంధీనగర్: గొప్ప సంస్కృతీసంప్రదాయాలకు భారతదేశం పుట్టినిల్లని ఎమ్మెల్సీ పద్మశ్రీ అన్నారు. గాంధీనగర్ పార్కులోని కళావేదికపై సోమవారం గాంధీపార్కు ఫిట్‌నెస్, వాకర్స్ అసోసియేషన్, ఆనందలహరి బృందం ఆధ్వర్యంలో పిల్లి శ్రీనివాస్ అధ్యక్షతన నృత్యప్రదర్శనలు జరిగాయి. డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, భీమశేఖర్, వెంకట్, సూరిబాబు, వెంకటేశ్వరరావు, శ్రీనివాసు, ప్రవీణ్, ప్రియ, దీప్తి పాల్గొన్నారు.

రైతు కూలీ సంఘం ధర్నా

సాంబమూర్తినగర్: సీలింగ్ భూములను తమకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని జడ్.రాగంపేటకు చెందిన దళిత నిరుపేదలు ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.

హలో యువత మేలుకో..

మసీదు సెంటర్: కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో హలో యువత మేలుకో.. చెడు వ్యసనాల నుంచి నిన్ను నువ్వు కాపాడుకో.. అనే కార్యక్రమ గోడపత్రికను సోమవారం ఎస్పీ బిందుమాధవ్ ఆవిష్కరించారు. ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాబి, వీరబాబు, ప్రభుతేజ, సిద్ధు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయండి

సాంబమూర్తినగర్: 'ది జయలక్ష్మి మ్యాక్ కోఆపరేటివ్ సొసైటీ' బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ సభ్యులు కొంతమంది కలెక్టరేట్ వద్ద బ్యానర్లు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పీజీఆర్‌సీలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడేళ్లుగా పదవుల్లో ఉండి రికవరీ చేయడం మానేసి బాకీదారులతో బేరాలు పెట్టుకుని సెటిల్‌మెంట్లు చేసుకుంటున్న గంగిరెడ్డి బృందం వెంటనే రాజీనామా చేసి కొత్త బోర్డుకు అవకాశం ఇవ్వాలన్నారు.

చికిత్సపొందుతూ వృద్ధురాలి మృతి

మసీదుసెంటర్: కాకినాడ శాలిపేటకు చెందిన పి.సత్యవతి(74) ఓ ఇంట్లో అద్దెకు ఉంటోంది. ఆదివారం సాయంత్రం టీ కాస్తుండగా చీరకు నిప్పంటుకోవడంతో ఆమె ముఖం, ఛాతీ, పొట్ట, కాళ్లచేతులకు తీవ్రంగా కాలిన గాయాలయ్యాయి. చుట్టుపక్కలవారు వచ్చి మంటలార్పి ఆమెను జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ సోమవారం మృతిచెందింది. మూడో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు.

దీపాలున్నా.. అంధకారమే..!

కాకినాడ వెంకట్‌నగర్ ప్రధాన రహదారి పక్కన పలు విద్యుత్తు దీపాలు వెలుగుతున్నా రహదారిపై చీకట్లు అలముకుంటున్నాయి. వెలుగుతున్న దీపాలకు అడ్డుగా చెట్టు కొమ్మలు ఉండటంతో ఈ పరిస్థితి నెలకొందని స్థానికులు, వాహనదారులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మసీదుసెంటర్

రహదారులపై పశువులతో యాతన

కాకినాడ గొడారిగుంట ప్రధాన రహదారిపై పశువులు తిష్ట వేస్తున్నాయి. రాత్రిపూట ఈ పరిస్థితి అధికంగా ఉంటోందని వాహనదారులు వాపోతున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయంతోపాటు ప్రమాదాలకు గురవుతున్నామని అంటున్నారు. అధికారులు స్పందించి రహదారులపై పశువులు సంచరించకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మసీదుసెంటర్

నెలల తరబడి ఇంతే.. మారరంతే..

కాకినాడ కల్పన కూడలి సమీపంలోని పైవంతెన దిగువ భాగాన రోడ్డుపై కల్వర్టు రాళ్లు శిథిలమై ప్రమాదకరంగా ఉన్నాయి. రాత్రి సమయంలో వాటిని ఢీకొని ద్విచక్ర వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల ఓ వృద్ధుడు ఆస్పత్రి పాలయ్యాడు. నెలల గడుస్తున్నా ఇంతవరకు వాటిని సరిచేయలేదని, అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, భానుగుడిసెంటర్

సీఆర్ఎం టీచర్ల ఆందోళన

సాంబమూర్తినగర్(కాకినాడ): నూతన బి.క్లస్టర్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ యునైటెడ్ సీఆర్ఎంటీ ఫోరం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద క్లస్టర్ రిసోర్స్ మానిటరింగ్ టీచర్స్ సోమవారం ఆందోళన చేశారు. అనంతరం జేసీ అపూర్వభరత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు ఎలిపే రాంజీప్రసాద్, పరాల మీరాసాహెబ్, కోశాధికారులు డి.స్వర్ణసుధ, ఎం.నాగలక్ష్మి మాట్లాడుతూ 11 ఏళ్ల నుంచి అనేక సమస్యలతో సతమతమవుతూ విద్యాశాఖ సీఆర్ఎంటీలుగా పనిచేస్తున్నామని, ఆరేళ్లుగా వేతనాలు పెంచకపోతే కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. ఏళ్లుగా పని చేస్తున్న సీఆర్ఎంటీలను విద్యాశాఖలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు.

ఉత్సాహంగా ఉపాధ్యాయుల క్రీడా పోటీలు

మసీదు సెంటర్: కాకినాడ డీఎస్ఏలో డివిజన్ స్థాయి ఉపాధ్యాయ క్రీడల్లో భాగంగా పురుషుల క్రికెట్, మహిళల త్రోబాల్ పోటీలు సోమవారం జరిగాయి. ముందుగా క్రికెట్ మ్యాచ్‌ను కాకినాడ రూరల్ ఎంఈవో రంగారావు ప్రారంభించారు. మహిళల త్రోబాల్ విజేతగా కరప మండల జట్టు నిలిచింది. ఫైనల్‌లో కాకినాడ అర్బన్ జట్టుపై 2-1 తేడాతో గెలుపొందింది. పురుషుల క్రికెట్ పోటీల్లో విజేతగా అర్బన్ మండలం నిలవగా, పెదపూడి జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. అర్బన్ ఎంఈవోలు సుబ్బారావు, సీహెచ్ రవి, కరప ఎంఈవోలు సత్యనారాయణ, కృష్ణవేణి, కాజులూరు ఎంఈవో డేవిడ్, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శులు శ్రీనివాసరావు, సుధారాణి, డివిజనల్ కోఆర్డినేటర్ లంకా జార్జి, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షకార్యదర్శులు శ్రీనివాస్, మాచరరావు తదితరులు పాల్గొన్నారు.

కంటి చూపు ప్రధానం

కాకినాడ నగరం: కంటి చూపు ప్రధానమని గుడ్ విల్ మినిస్ట్రీస్ వెల్ఫేర్ సంస్థ వ్యవస్థాపకులు తణుకుల యోహాన్ అన్నారు. స్థానిక డెయిరీ ఫారం రాజీవ్ గృహకల్ప కాలనీలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఆర్థిక ఇబ్బందులున్న వారికి అధునాతన సాంకేతిక పరికరాలతో పరీక్షలు చేయించి ఉచితంగా మందులు, కళ్లజోళ్లు అందిస్తున్నట్లు యోహాన్ తెలిపారు. దిలీప్ విజన్ కేర్ వైద్యులు సేవలందించారన్నారు. నిర్వాహకులు రాజు, వీర్రాజు, కనకరాజు, ఫిలిప్, జోసెఫ్ పాల్గొన్నారు.

గ్రంథాలయానికి సొబగులు

మసీదుసెంటర్: కాకినాడ గాంధీనగర్ పార్కులోని గ్రంథాలయం రూఫ్ శిథిలావస్థకు చేరుకోవడంతో పాఠకులు, గ్రంథాలయ అధికారి చేసిన అభ్యర్థన మేరకు సానా సతీష్‌బాబు ఫౌండేషన్ ముందుకొచ్చి సుమారు రూ.లక్షతో గ్రంథాలయానికి సరికొత్త రూఫ్‌ను ఏర్పాటు చేసింది. సోమవారం పార్కులో ఆధునికీకరించిన గ్రంథాలయాన్ని ఫౌండేషన్ ఛైర్మన్ తలాటం హరీష్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్‌బాబు కార్యాలయ ఇన్‌ఛార్జి మేకా లక్ష్మణమూర్తి పరిశీలించారు. వారిని పాఠకులు అభినందించారు.

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ

సాంబమూర్తినగర్: మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించొద్దని వైకాపా చేపట్టిన కోటి సంతకాల సేకరణ పత్రాల తరలింపు కార్యక్రమంలో భాగంగా కాకినాడలో భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో ర్యాలీ భానుగుడి కూడలి వద్ద ప్రారంభమైన టూటౌన్ వంతెన, మెయిన్‌రోడ్డు, బాలాజీచెరువు కూడలి మీదుగా సాగింది. నేతలు చంద్రశేఖర్‌రెడ్డి, గీత, గిరిబాబు, దొరబాబు, నరసింహం, కన్నబాబు, ఉదయభాస్కర్, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మెయిన్‌రోడ్డులో నడుస్తున్న శ్రేణులు

కలెక్టర్‌ను కలిసిన అన్నవరం ఈవో

సాంబమూర్తినగర్(కాకినాడ): అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం నూతన ఎగ్జిక్యూటివ్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వేండ్ర త్రినాథరావు సోమవారం కాకినాడలో కలెక్టర్ షాన్‌మోహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. దేవాదాయ శాఖ జాయింట్ కమిషనర్‌గా రాజమహేంద్రవరంలో విధులు నిర్వహిస్తున్న ఈయనకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అన్నవరం దేవస్థానం ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించింది.

సమస్య వింటున్న ఎమ్మెల్యే కొండబాబు, చిత్రంలో కమిషనర్ తదితరులు

భిన్నంగా సాగిన పీజీఆర్ఎస్

కాకినాడ నగరం: నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)లో ఎమ్మెల్యే కొండబాబు పాల్గొనడంతోపాటు అన్ని శాఖల కీలక అధికారులు హాజరయ్యారు. ఎమ్మెల్యే ప్రజల సమస్యలు విన్నారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించగా, మరికొన్నింటిని త్వరితగతిన పూర్తిచేసి తనకు నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దాంతో అర్జీదారులు సంతృప్తి చెందారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఏకదాటిగా నాలుగు గంటలపాటు ఈ కార్యక్రమం జరిగింది. నగరపాలక సంస్థ కమిషనర్‌గా సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించాక తొలి పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని ఆయన స్థానిక ఎమ్మెల్యే కొండబాబు సమక్షంలో నిర్వహించారు. 200కుపైగా అర్జీలు వచ్చాయి. అదనపు, ఉప కమిషనర్లు సుధాకర్, శ్రీనివాస్, ఎస్ఈ వెంకట్రావు, డీసీపీ కృష్ణారావు, ఎంహెచ్‌వో పృథ్వీచరణ్, టీపీఆర్‌వో శైలజ, మత్స్యశాఖ ఏడీ కరుణాకరరావు, గృహనిర్మాణశాఖ డీఈ సత్యనారాయణరెడ్డి, వివిధ వార్డులకు చెందిన తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఆధార్ సేవాకేంద్రం పునఃప్రారంభం

సాంబమూర్తినగర్(కాకినాడ): కాకినాడ బాలాత్రిపురసుందరి ఆలయం ఎదుట యూఐడీఏఐ ఆధ్వర్యంలో నిర్వహించే ఆధార్ సేవా కేంద్రాన్ని నూతన సాంకేతిక హంగులతో సోమవారం ప్రాజెక్టు మేనేజర్ షేక్ జావీద్ పునఃప్రారంభించారు. మేనేజర్ శ్రీనివాస్‌వర్మ, శశిధర్‌కుమార్, సాయి, భాస్కర్ పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం సాధిద్దాం

గాంధీనగర్: జీజీహెచ్, వైద్యవిధాన పరిషత్, పీహెచ్‌సీ, సీహెచ్‌సీ, మెడికల్ కళాశాలల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సమాన పనికి సమాన వేతనం సాధిద్దామని, అందుకు పోరాడుదామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం రంగరాయ వైద్యకళాశాల ఔట్‌సోర్సింగ్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ ద్వితీయ మహాసభ సాంబమూర్తినగర్‌లోని పీఆర్‌భవన్‌లో కాటవేణి అధ్యక్షతన జరిగింది. బాలకృష్ణ, శివకుమార్, మోహన్, రామలక్ష్మి, సత్య పాల్గొన్నారు.

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీవో కె. శ్రీరమణి

పీజీఆర్ఎస్‌కు ఫిర్యాదులు

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ఆరు ఫిర్యాదులు వచ్చినట్లు ఆర్డీవో కె. శ్రీరమణి తెలిపారు. ఇందులో వితంతు పింఛను, మురుగు కాలువల ఏర్పాటు, సీనియర్ సిటిజన్ సమస్యలపై ఒక్కోటి, భూసమస్యలపై మూడు ఫిర్యాదులు రాగా వాటి పరిష్కారం కోసం ఆయా మండలాల తహసీల్దార్లకు నివేదించినట్లు ఆమె పేర్కొన్నారు.

28 నుంచి హిందూ సమ్మేళనం

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సభ్యులు

పిఠాపురం: రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో నిర్వహించే హిందూ సమ్మేళనం విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం పాదగయ క్షేత్రంలో కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 28న గోపాలబాబా ఆశ్రమంలో సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సమావేశం అధ్యక్షులు బుర్రా దివ్యరాజ్, కొండేపూడి శంకరరావు, శ్రీపాద లక్ష్మణరావు, పెమ్మరాజు సత్య రామచంద్రరావు, అల్లుబోయిన సూరిబాబు, తోట ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకత మెరుగుకు సైన్స్ ప్రయోగాలు దోహదం

విద్యార్థులు తయారు చేసిన నమూనాలు

సామర్లకోట: విద్యార్థుల్లో సృజనాత్మకత మెరుగుకు సైన్స్ ప్రయోగాలు దోహదపడతాయని మండల విద్యాశాఖాధికారి వై శివరామకృష్ణయ్య అన్నారు. సోమవారం పీఎంశ్రీ బచ్చు ఫౌండేషన్ పురపాలిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలతో సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సైన్స్ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులను ఏడు కేటగిరీలుగా ఏర్పాటు చేసి వివిధ రకాల ప్రయోగాలను ప్రదర్శించారు. ఉత్తమమైన వాటిని మండల స్థాయి ప్రదర్శనకు పంపిస్తామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయిరామకృష్ణ అన్నారు.

విద్య, వైద్యానికి ముఖ్యమంత్రి పెద్దపీట

సామర్లకోట: ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ విద్య, వైద్యానికి పెద్దపీట వేసి సేవలు అందిస్తున్నారని ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. సామర్లకోట ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి కమిటీ సమావేశం ఆసుపత్రి సూపరింటెండెంట్ కార్తీక్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని పెద్దాపురం ఆసుపత్రిని 100 పడకలు, సామర్లకోట సీహెచ్‌సీని 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఆసుపత్రిలో ఫార్మసీ, మార్చురీ భవనాలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. గైనకాలజిస్టు పోస్టు ఖాళీగా ఉందని, ఆర్థోపెడిక్ వైద్యుల కొరత తదితర సమస్యలను సభ్యులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. డీసీహెచ్ఎస్ మహేశ్వరరావుతో చరవాణిలో మాట్లాడి త్వరలో గైనకాలజిస్టును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. టిడ్కో గృహాల లబ్ధిదారులు ఎమ్మెల్యేను కలిసి రుణాలను రద్దుచేసి, మౌలిక వసతులు కల్పించాలని వినతిపత్రం అందజేశారు. సమావేశంలో పట్టణ తెదేపా అధ్యక్షుడు బదుగు శ్రీకాంత్, భీమేశ్వరాలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కంటే జగదీష్‌మోహన్, కమిటీ సభ్యులు మలిరెడ్డి ప్రసాద్, జయలక్ష్మి, చంద్రశేఖర్, దాట్ల శ్రీను, అడుగుల జ్యోతిచక్రవర్తి, గొల్లి సత్యనారాయణ, సరయ్య, వీరబాబు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చినరాజప్ప

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

పెద్దాపురం: దళిత గిరిపేదలకు సీలింగ్ భూములు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ సోమవారం పెద్దాపురం ఆర్డీవో కార్యాలయం ఎదుట ఏపీ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ గండేపల్లి మండలం జెడ్.రాగంపేటలోని పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. అనంతరం ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వల్లూరి రాజబాబు, రామలింగేశ్వరరావు, సత్తిబాబు, కుంచె అంజిబాబు, సత్యం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయం ఎదుట రైతు కూలీలు ధర్నా

పాఠశాలలకు క్రీడా పరికరాలు

● విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి

ప్రభుత్వం సమకూర్చిన క్రీడా పరికరాలతో విద్యార్థులు

పెద్దాపురం, సామర్లకోట, న్యూస్‌టుడే: పాఠశాలల్లో విద్యార్థులకు చదువుతో పాటు కాకుండా క్రీడా రంగాల్లో కూడా వారు రాణించాలనే దృఢ సంకల్పంతో కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. గతంలో కన్నా మిన్నగా విద్యార్థులు తమకు ఇష్టమైన క్రీడలు ఆడుకునేందుకు సామగ్రిని సమకూరుస్తున్నారు. విద్యార్థుల ఆసక్తి దృష్టిలో పెట్టుకుని పాఠశాలల వారీగా పరికరాల జాబితాలు సేకరించి సరఫరా చేశారు. ప్రభుత్వం క్రీడా రిజర్వేషన్లు రెండు నుంచి మూడు శాతానికి పెంచడంతో పాటు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందజేస్తోంది. పెద్దాపురం నియోజకవర్గంలో పెద్దాపురం, సామర్లకోట మండలాల్లోని అన్ని పాఠశాలలకు క్రీడా పరికరాలు వచ్చాయి.

మండలం	పాఠశాలలు	విద్యార్థులు
పెద్దాపురం	79	7,455
సామర్లకోట	75	7,334
పిఠాపురం	81	7,593
గొల్లప్రోలు	41	4,207
కాకినాడ రూరల్	77	7,745
కరప	65	4,683

ఒకే తరహా సామగ్రి పంపిణీ..

పెద్దాపురం నియోజకవర్గ పరిధిలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో అవసరమైన క్రీడా పరికరాలను సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో ఇండెంట్లు తీసుకుని సమకూర్చారు. స్థాయి మేరకు ఉన్నత పాఠశాలలకు రూ. 25 వేల నుంచి రూ. 30 వేల వరకు, ప్రాథమికోన్నత రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు, ప్రాథమిక రూ.5 వేల నుంచి రూ.10 వేల లోపు విలువ చేసే కిట్లు సరఫరా చేశారు. అథ్లెటిక్స్‌కు సంబంధించి అన్ని పాఠశాలలకు ఒకే తరహా సామగ్రి అందించారు. విద్యార్థులు ఆటల్లో రాణించేందుకు ప్రభుత్వం అందించిన పరికరాలు ఎంతగానో దోహదపడతాయని ఉప విద్యాశాఖాధికారి ఈరంకి ప్రభాకరశర్మ పేర్కొన్నారు.

బాలుడి వైద్యానికి పూర్వ విద్యార్థుల సాయం

సామర్లకోట, న్యూస్‌టుడే: కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నాలుగేళ్ల బాలుడు సాయికుమార్ వైద్యం నిమిత్తం పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం అందజేశారు. సామర్లకోట బలుసులపేటకు చెందిన బాలుడు సాయికుమార్ కిడ్నీ ఆపరేషన్‌కు సుమారు రూ. 17 లక్షలు ఖర్చవుతుందని తెలుసుకున్న బచ్చుఫౌండేషన్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న 2002 బ్యాచ్ విద్యార్థులు స్పందించారు. తమ వంతు సాయంగా రూ 20 వేలు ఆర్థిక సాయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయిరామకృష్ణ చేతుల మీదుగా బాలుడి తల్లికి అందజేశారు.

పొట్టి శ్రీరాములు సేవలు చిరస్మరణీయం

కరపలో నివాళులర్పిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో, సిబ్బంది

కరప: కరప మండల పరిషత్తు కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి సోమవారం డిప్యూటీ ఎంపీడీవో ఎస్‌వీ శ్రీనివాసరావు, ఏవో బీఎల్ నరసింహం నివాళులర్పించారు. ఏపీవో ప్రభాకర్, పెంకే సత్తిబాబు, సుబ్రహ్మణ్యం, కార్తిక్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపురం: పెద్దాపురం పట్టణంలో పొట్టిశ్రీరాములు వర్ధంతి సోమవారం ఘనంగా జరిగింది. ఆర్డీవో కె. శ్రీరమణి, ఎంపీడీవో సూర్యనారాయణ, మట్టే ఆదినారాయణ, నాగమణి ఆర్యవైశ్యసేవా సంఘం అధ్యక్షుడు మట్టే శ్రీనివాస్‌లు వారికి సంబంధించిన కార్యాలయాల్లో పొట్టి శ్రీరాములు విగ్రహం, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

సీఐటీయూ సభలు విజయవంతం చేయాలి

సర్పవరం: విశాఖలో డిసెంబర్ 31 నుంచి జనవరి 4 వరకు జరిగే సీఐటీయూ 18వ అఖిలభారత మహాసభలు విజయవంతం చేయాలని గ్రామీణ కార్యదర్శి రాజా తెలిపారు. కాకినాడ గ్రామీణం ఇంద్రపాలెంలో విశాఖ సభ విజయవంతానికి ప్రచారం నిర్వహించి పతాకావిష్కరణ చేశారు.

పెద్దాపురం: విశాఖపట్నంలో ఈ నెల 31న సీఐటీయూ నిర్వహించే మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం పెద్దాపురం పట్టణం, మండలంలోని వివిధ గ్రామాల్లో సీఐటీయూ జెండాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జి. సత్తిబాబు, సీహెచ్. సత్యనారాయణ, ఎస్. శ్రీను, ఎన్. సూరిబాబు, పద్మ, వీర్రాజు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సిబ్బంది మరింత చేరువలో ఉండాలి

మహిళలకు ఫోన్లు అందిస్తున్న మంత్రి సుభాష్

కాజులూరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ సిబ్బంది లబ్ధిదారులకు మరింత చేరువగా ఉండాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సూచించారు. తాళ్లరేవు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని కాజులూరు మండలానికి చెందిన 88 మంది అంగన్‌వాడీ టీచర్లకు అధునాతన 5జీ ఫోన్లను రామచంద్రపురంలోని పార్టీ కార్యాలయంలో మంత్రి సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ సిబ్బంది లబ్ధిదారుల పూర్తి వివరాలను సేకరించి ప్రభుత్వం సమకూర్చిన ఫోన్‌లో నిక్షిప్తం చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో వై. శ్రీదేవి, బ్లాక్ కోఆర్డినేటర్ డి. శ్రీనుబాబు, సూపర్‌వైజర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్తు సర్వీసు తొలగించండి

సాంబమూర్తినగర్: కాజులూరు మండలం ఆర్యవటం శివారు కాలువగట్టు వద్ద సర్వే నంబరు 36/1, 36/2లో కోట ప్రభాకర్, కోట ప్రకాష్, నరాల కృష్ణవేణిలకు చెందిన చెరువులకు మత్స్యశాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని, వారి చెరువులకు విద్యుత్తు సర్వీసు తొలగించాలని, ఇప్పటివరకు ఇచ్చిన రాయితీని రికవరీ చేయాలని కోరుతూ అదే గ్రామానికి చెందిన రాయుడు సూర్యనారాయణ, మేడిశెట్టి కృష్ణమూర్తి పీజీఆర్ఎస్‌లో అధికారులకు అర్జీ సమర్పించారు. నీరు కలుషితం కారణంగా తమ పొలాల్లో పంట పండించలేకపోతున్నామని, చెరువులకున్న ఉప్పునీటి బోర్లను మూయించాలని అధికారులను కోరారు.



నిరంతర సేవాతత్పరులుగా, అకుంఠిత దీక్షాదక్షతలతో, 'మా ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ' కాకినాడ జిల్లాశాఖ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్‌గా, భారత రెడ్ క్రాస్ సంస్థ, న్యూఢిల్లీ జాతీయ కార్యవర్గ సభ్యునిగా విలువైన సేవలందిస్తూ... రెడ్ క్రాస్ భవన్, తలసేమియా వ్యాధిగ్రస్తుల సేవాకేంద్రం, ఆధునిక వసతులతో వృద్ధాశ్రమం, ఐ బ్యాంక్, శిశు-స్త్రీ సంక్షేమ నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను నిర్మించి, ప్రస్తుతం రెడ్ క్రాస్ కేన్సర్ బ్లాకు మరియు రాష్ట్రశాఖ ప్రధాన కార్యాలయాల అభివృద్ధికి కృషి చేస్తూ, ఏ సంస్థ బాధ్యతలు చేపట్టినా ఆయా సంస్థలు పురోగామి పథంలో పయనించడానికి అహర్నిశలూ శ్రమించే నిత్యచైతన్యమూర్తి, నిరంతర సేవాదీప్తి, రాష్ట్రపతి స్వర్ణపతక గ్రహీత

మాన్యశ్రీ వై.డి.రామారావు గారు

70 వసంతాలు పూర్తి చేసుకొన్న శుభసందర్భంగా...
శతాధిక వసంతాలు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.

డా॥ N.సుగుణ వైస్ ఛైర్మన్	N.V.V.R.K.ప్రసాద్ బాబు కోశాధికారి
K.శివ కుమార్ కార్యదర్శి	డా॥ బాదం బాలకృష్ణ కార్యవర్గ సభ్యులు
G.శివరామకృష్ణ కార్యవర్గ సభ్యులు	P.భావన ప్రసాద్ కార్యవర్గసభ్యులు
ఆకెళ్ళ శాస్త్రి కార్యవర్గ సభ్యులు	N.భానుమతి కార్యవర్గ సభ్యులు
SVM.చంద్రశేఖర్ కార్యవర్గ సభ్యులు	M.ఐశ్వేశ్వరరావు కార్యవర్గ సభ్యులు
Ch.విజయ్‌ప్రకాష్ కార్యవర్గ సభ్యులు	డా॥ V.రామకృష్ణ తలసేమియా కేంద్ర వైద్యులు
డా॥ పి.దుర్గరాజు బ్లడ్ సెంటర్ చీఫ్ మెడికల్ ఆఫీసర్	డా॥ N.చక్రవర్తుల పరాశర బ్లడ్ సెంటర్ మెడికల్ ఆఫీసర్
డా॥ S.V.రావు ఐ బ్యాంకు గౌ॥ వైద్యులు	డా॥ D.రామమోహన్ ప్రసాద్ బ్లడ్ సెంటర్ మెడికల్ ఆఫీసర్
డా॥ పైడా శ్రీరామకృష్ణయ్య హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్	రెడ్ క్రాస్ సబ్ కమిటీ సభ్యులు మరియు వాలంటీర్ సిబ్బంది

కాలువ మూసుకుపోయి అగచాట్లు

గొల్లప్రోలు శివారునున్న సుద్దగెడ్డ(కొండకాలువ) పూడిక, చెట్లతో మూసుకుపోయి సాగునీరు సరిగా ప్రవహించక రైతులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అధిక వర్షాలు కురిసినప్పుడు నీరు కిందికి ప్రవహించక పొలాలు, శివారు ప్రాంతాలు ముంపునకు గురవుతున్నాయి. ఎద్దడి సమయంలో పొలాలకు నీరు సరఫరా కావడం లేదు. కాలువ ఆధునికీకరణ పనులు, వరద సమస్య పరిష్కారంతో పాటు పొలాలకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని అన్నదాతలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

మురుగు ముంచెత్తింది..

గొల్లప్రోలు మండలం దుర్గాడ రైల్వేస్టేషన్ సమీపంలోని వీధిలో వ్యర్థాలతో కాలువ మూసుకుపోయి మురుగునీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. దీంతో స్థానికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రోజుల తరబడి సమస్య పరిష్కరించక దుర్వాసన, దోమల వ్యాప్తి పెరుగుతోందని కాలనీ వాసులు వాపోతున్నారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని డిప్యూటీ ఎంపీడీవో కుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

రహదారులే కల్లాలు

ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు కల్లాలు లేక రైతులు ఇక్కట్లు పడుతున్నారు. రహదారులు, పాఠశాలల మైదానాలు ఇలా ఎక్కడ పడితే అక్కడ ధాన్యం ఆరబెట్టుకుంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కరప మండలం సిరిపురం నుంచి వేళంగి వెళ్లే రహదారిపై ధాన్యాన్ని ఆరబెట్టడంతో రాకపోకలు సాగించేందుకు వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఎంపీడీవో శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు కల్లాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కరప

సూర్యుడే.. విద్యుత్తు దీపమై

ఇక్కడ కనిపిస్తున్న చిత్రంలో విద్యుత్తు స్తంభానికి అమర్చిన దీపం వెలుగుతున్నట్టు ఉంది కదా..అలా అనుకుంటే పొరపాటే. సోమవారం ఉదయం 7 గంటల సమయంలో సూర్యుడు ఉదయిస్తున్నప్పుడు యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ ప్రధాన కూడలిలో కెమెరాకు చిక్కిన దృశ్యం. – న్యూస్‌టుడే, కొత్తపల్లి

రెండు అరుదైన శస్త్రచికిత్సలు

సర్పవరం: సర్పవరం జంక్షన్‌లోని మిత్ర హార్ట్ ఇనిస్టిట్యూట్ అండ్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో రెండు అరుదైన, క్లిష్టమైన గుండె శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించామని కార్డియాలజిస్ట్ డా.జి.ఓబుల్‌రెడ్డి తెలిపారు. కాకినాడకు చెందిన డి.వెంకాయమ్మ, బలభద్రపురానికి చెందిన కె.శ్రీనివాసరెడ్డిలకు గుండె ధమనులలో అవరోధం ఉన్నట్లు గుర్తించి ఆప్టికల్ కొహిరెన్స్ టోమోగ్రఫీ ఆధారిత కార్డియాక్ ఇంటర్వెన్షన్‌ను (ఓసీటీ గైడెడ్ పీసీఐ) నిర్వహించామన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

కాజులూరు: కూటమి ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని మండల నాయకులు అన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో అన్యం శ్రీరామచంద్రమూర్తి, సలాది వీరబాబు, వనుం వీరబ్రహ్మం, బొండా వెంకన్న, లకాని కృష్ణచైతన్య తదితరులు మాట్లాడారు. నియోజకవర్గంలో రూ.22 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారని, మండల ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రూ.16 కోట్లతో పనులు చేయిస్తున్న మంత్రికి ధన్యవాదాలు తెలిపారు.

అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ

తాళ్లరేవు: సీహెచ్‌సీలో బ్లడ్ బ్యాంక్ ఇన్‌ఛార్జి వెలుగుబంట్ల లక్ష్మీమాధవ శివకుమార్ జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 13, 14 తేదీల్లో గుంటూరులో నిర్వహించిన మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ తో ఫిబ్రవరి 13 నుంచి మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఆయనను సీహెచ్‌సీ వైద్యులు సునీత, శిరీష, అజయ్ అభినందించారు.

టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన

2వ పర్యాయము

కాకినాడ జిల్లా, సామర్లకోట మండలము మరియు పట్టణములో వేంచేసియున్న శ్రీ కుమారారామ భీమేశ్వర స్వామి వారి దేవస్థానమునకు చెందిన ఖాళీ స్థలము నందు కొబ్బరి కాయలు, అరటిపళ్ళు వగైరాలు తాత్కాలిక షాపు ఏర్పాటు చేసుకొని వ్యాపారం చేసుకొను లైసెన్సు హక్కుల కొరకు ఒక సంవత్సరము కాల పరిమితికి అనగా 01-02-2026 నుండి 31-01-2027 వరకు ది.24-12-2025 బుధవారం ఉదయం 11.00 గం॥లకు శ్రీ స్వామివారి దేవాలయం వద్ద టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించబడును.

షెడ్యూలు

నెం	పాట వివరం	ప్రథమ దరవత్తు రూ.	సాల్వెన్సీ సర్టిఫికేట్ రూ.
1	కొబ్బరి కాయలు, అరటిపళ్ళు వగైరా అమ్ముకొనుటకు	2,00,000/-	5,00,000/-

పాట ముఖ్య షరతులు: 1. ఈ వేలం పాట దేవదాయ ధర్మాదాయశాఖ ఉన్నతాధికారుల ఉత్తర్వులకు లోబడి టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించబడును. 2. టెండర్ షెడ్యూలు ది.19.12.2025 నుండి ది.23.12.2025 సాయంత్రం 5:00 గంటల వరకు దేవస్థానము కార్యాలయంలో విక్రయించబడును. పూర్తి చేసిన టెండర్లను ది. 24-12-2025 ఉదయం గం॥ 09.30 లోపు దేవస్థానం నందు ఏర్పాటు చేసిన టెండర్ బాక్సు నందు వేయవలెను. అదే రోజు బహిరంగ వేలం అనంతరం సీల్డ్ టెండర్లు తెరవబడును. 3. పాటలో పాల్గొను పాటదారుడు రూ.5,00,000/- లకు శ్రీ మండల తహశీల్దారు లేక పురపాలక సంఘం కమిషనర్ వారిచే సాల్వెన్సీ సర్టిఫికేట్ తీసుకొని పాట నందు సమర్పించవలెను. 4. పాట కొట్టివేసిన వెంటనే హెచ్చుపాట సొమ్ము వెంటనే చెల్లించు నిర్ణయం. అట్లు చెల్లించని యెడల ప్రథమ దరావత్తు సొమ్మును ఫర్ ఫిట్ చేసి, అపరాధ రుసుముగా దేవస్థానము ఖాతాకు జమచేసి తిరిగి బహిరంగ వేలం నిర్వహించబడును. 5. ఏ కారణం లేకుండానే పాట నిలుపుదల చేయుటకు కానీ, రద్దు చేయుటకు కానీ కార్యనిర్వహణాధికారి వారికి పూర్తి అధికారం కలదు. 6. పూర్తి వివరములు కార్యాలయం పనిచేయు సమయంలో తెలుసుకొనవచ్చును.

కంటే జగదీష్‌మోహనరావు
ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు

బళ్ల నీలకంఠం
కార్యనిర్వహణాధికారి (గ్రేడ్ - 1,
శ్రీ కుమారారామ భీమేశ్వర స్వామి వారి దేవస్థానము, సామర్లకోట

సామర్లకోట, ది.15-12-2025 సెల్: 79893 89266

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

కొత్తపల్లి: యు.కొత్తపల్లి మండలం యండపల్లి జడ్పీ పాఠశాలలో విద్యార్థుల పట్ల వివక్ష చూపిన ఘటనలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పీవీ రావు మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు పండు అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం యండపల్లికి వచ్చిన ఆయన విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

గొల్లప్రోలు: ఎ.కె.మల్లవరంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు. డ్రెయిన్లలో పూడిక, చెత్త తొలగింపు, ఇంటింటా తడి, పొడి చెత్త సేకరణ చేపట్టడంతోపాటు ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీడీవో సలాట్ రాజు, డిప్యూటీ ఎంపీడీవోలు కుమార్, వెంకటేశ్వరరావు, స్థానిక ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ సంఘం జిల్లా ప్రధాన నూతన కార్యదర్శి..

గొల్లప్రోలు: ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం యువజన విభాగం కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గొల్లప్రోలు మండలం చేబ్రోలుకు చెందిన పక్కుర్తి అప్పలరాజును నియమించారు.

సంసద్ ఖేల్ పక్కాగా నిర్వహించాలి

పెదపూడి: మండల స్థాయిలో నిర్వహించే సంసద్ ఖేల్ మహోత్సవ్‌ను ఈనెల 17న పక్కాగా నిర్వహించాలని ఎంపీడీవో కె.నరేంద్ర రెడ్డి సూచించారు. మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సోమవారం సమావేశం నిర్వహించారు. పెదపూడి గాంధీ స్మారకోన్నత ప్రభుత్వ పాఠశాల క్రీడాప్రాంగణంలో అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఎంఈవో 1, 2లు విశ్వనాథం, సి.వి.వి.సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అవీ ఇవీ అన్నీ

రబీకి పూర్తిస్థాయిలో సాగునీరు

పెదపూడి: రబీ సీజనుకు పూర్తిస్థాయిలో సాగునీరందించడానికి చర్యలు తీసుకుంటున్నామని కాకినాడ జలవనరుల శాఖ డీఈ ఆనంద్ కుమార్ అన్నారు. సోమవారం కరకుదురులో డీసీ ఛైర్మన్ సానా శ్రీనివాసరావు అధ్యక్షతన నీటి సంఘాల అధ్యక్షుల సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ శివారు గ్రామాలకు నీరందించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో కోరా రామన్న చౌదరి, ఆరుమిల్లి వాసు, ఏఈలు నాగేశ్వరరావు, భవాని పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘాలు అభివృద్ధి చెందాలి

సామర్లకోట గ్రామీణం: ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాలను సభ్యులు బలోపేతం చేయాలని డీపీఎం బాబురావు అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాల అధ్యక్షులకు సోమవారం ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

స్వదేశానికి గల్ఫ్ బాధితురాలు

అమలాపురం కలెక్టరేట్,: గల్ఫ్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళను కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ (కేసీఎం) కార్యాలయం ద్వారా సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చినట్లు డీఆర్వో కె.మాధవి తెలిపారు. పిఠాపురం మండలం ధర్మవరానికి చెందిన పళ్ల సోమలమ్మ ఈ ఏడాది ఫిబ్రవరిలో ఉపాధి నిమిత్తం మస్కట్ వెళ్లారు. పనిచేసే చోట యజమానులు ఇబ్బందులకు గురిచేయడంతో తన బాధలను కుటుంబ సభ్యులకు తెలిపారు. వారు కేసీఎం సెంటర్‌ను ఆశ్రయించారు. దీనిపై స్పందించిన అధికారులు ఆమెను సోమవారం సురక్షితంగా స్వదేశానికి తీసుకువచ్చినట్లు డీఆర్వో తెలిపారు.

అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కారం

పిఠాపురం: పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు ఇచ్చిన ప్రతీ అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలు పరిష్కరించాలని పాడా ఇన్‌ఛార్జి పీడీ శ్రీనివాసరావు సూచించారు. సోమవారం పిఠాపురం పాడా కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు 45 అర్జీలు స్వీకరించి, ఆన్‌లైన్ చేశారు. వారు సంతృప్తి చెందితేనే సమస్య పరిష్కారమయినట్లు నమోదు చేయాలన్నారు. లేకుంటే మళ్లీ మళ్లీ అర్జీదారులు ఫిర్యాదు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. తహసీల్దారు గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వివాహితపై అత్యాచారం

గొల్లప్రోలు: గొల్లప్రోలు మండలంలోని ఒక గ్రామానికి చెందిన 21 ఏళ్ల వివాహితపై తెనాలికి చెందిన సకిరెడ్డి శివకన్నారావు పలు మార్లు అత్యాచారం చేయడంతోపాటు నేరపూరిత బెదిరింపులకు పాల్పడుతున్నట్లు చేసిన ఫిర్యాదుపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. శివకన్నారావు బంధువుల ఇంటిలో యువతిని చూసి ప్రేమిస్తున్నానని వెంట పడేవాడని చెప్పారు. స్నానం చేస్తున్నప్పుడు వీడియో తీశానని చెప్పి బ్లాక్‌మెయిల్ చేసి ఫిబ్రవరి నెలలో తన ఇంటికి రమ్మని అత్యాచారం చేశాడన్నారు. తరువాత యువతికి వివాహమైనా నాలుగు నెలలపాటు స్వగ్రామంలోనే ఉండిపోగా భర్తకు చెబుతానని బ్లాక్ మెయిల్‌చేసి మళ్లీ అత్యాచారానికి పాల్పడినట్లు వివరించారు. అల్లూరి సీతారామరాజుజిల్లాలో భర్త దగ్గరికి యువతి వెళ్లిపోయినప్పటికీ మెసేజ్‌లు పంపుతూ మానసికంగా వేధిస్తున్నట్లు చెప్పారు. జరిగిన విషయాన్ని భర్తకు చెప్పి, అతని సహకారంతో ఫిర్యాదు చేశారన్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

పాఠశాలలో కుళాయిలు చోరీ

పిఠాపురం: నాడు-నేడు పనుల్లో పిఠాపురంలోని ఆర్ఆర్‌బీహెచ్ఆర్ ప్రభుత్వ పాఠశాల, కళాశాల, ఓబీఎస్ పాఠశాలల్లో కొత్త మంచినీటి పైపులైన్‌ను ఏర్పాటు చేసి స్టీలు కుళాయిలు అమర్చారు. శౌచాలాయాల్లో కూడా వీటిని పెట్టారు. కొత్తగా వేసిన 17 కుళాయిలు చోరీ చేసి తీసుకుపోయారు. ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఆదివారం పాఠశాల, కళాశాలకు సెలవు నేపథ్యంలో దుండగులు చోరీ చేసినట్లు ఉపాధ్యాయులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032
బ్రాంచి : అద్దంకి, డి.నెం.9-333, 1వ అంతస్థు, పెంట్యాల ప్లాజా, గీతామందిర్ ఎదురు, గోపాలరావు వీధి, అద్దంకి-523201. వెబ్‌సైట్ : www.shriramfinance.in

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో **'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్'** గా పిలువబడేది. ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది.09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా** తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు **అద్దంకి నందు బ్రాంచి ఆఫీస్** కలిగి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ/ఋణదాతగా సూచిస్తారు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (యస్‌యఫ్‌యల్)** యొక్క అధీకృత అధికారి సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీతలు ఈ క్రింద తెలిపిన ప్రకారం బకాయి సొమ్ము మొత్తంను చెల్లించవలసినదిగా క్రింద ఉదహరించబడిన తేదీన డిమాండు నోటీసు జారీ చేయడమైనది.**

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4) తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.12-12-2025 న లాంఛనముగా స్వాధీనం చేసుకోవడమైనదని** ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఋణగ్రహీతల యొక్క పేరు మరియు చిరునామా :

1) శ్రద్ధా గ్రానైట్స్, దీనికి ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్ : **వేముల సాయి సుమాంజలి, తండ్రి: వేముల శ్రీనివాసరావు** మరియు పార్టనర్: **వేముల పద్మావతి, భర్త: శ్రీనివాసరావు,** నివాసము: 9-126బి, పాండురంగ గుడి దగ్గర, మార్టూరు, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్: 523301.

2) **వేముల శ్రీనివాసరావు, తండ్రి: వీరాంజనేయులు,** నివాసము: 9-126బి, పాండురంగ గుడి దగ్గర, మార్టూరు, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్: 523301.

3) **తిరుమలశెట్టి శ్రీనివాసరావు, తండ్రి: నరశింహారావు,** నివాసము: 3-62, వార్డు నెం.3, పెనుమర్తి, తమ్మవరం, తూర్పు గోదావరి, పిన్‌కోడ్: 533005.

4) **వేముల పద్మావతి, భర్త: వేముల శ్రీనివాసరావు,** నివాసము: 9-126బి, పాండురంగ గుడి దగ్గర, మార్టూరు, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్: 523301.

5) **వేముల సాయి సుమాంజలి, తండ్రి: వేముల శ్రీనివాసరావు,** నివాసము: 9-126బి, పాండురంగ గుడి దగ్గర, మార్టూరు, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్: 523301.

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము : **రూ.77,38,187/-**(అక్షరాల డెబ్బై ఏడు లక్షల ముప్పై ఎనిమిది వేల నూట ఎనభై ఏడు రూపాయలు మాత్రమే)

లోన్ అకౌంట్ నెంబరు : ADDAKTF2310250008

డిమాండ్ నోటీసు తేది : 08-08-2025

స్థిరాస్తుల వివరములు

బాపట్ల జిల్లా, బాపట్ల రిజిస్ట్రేషన్ జిల్లా, మార్టూరు సబ్ రిజిస్ట్రేషన్, మార్టూరు మండలం, నాగరాజుపల్లి గ్రామ పంచాయతీ, నాగరాజుపల్లి గ్రామము సర్వే నెం. 84/ఎ1ఎ నందు ఎకరం 0.46 సెంట్లు, సర్వే నెం. 84ఎ1ఇ నందు ఎకరం1.10 సెంట్లు, మొత్తం కలుపుకొని ఎకరం1.56 సెంట్ల విస్తీర్ణములో ఎకరం 0-60 సెంట్ల విస్తీర్ణములో **ది.08-06-2023**న మార్టూరు యమ్.ఆర్.ఓ తెలిపిన ఎండార్స్‌మెంట్ ప్రకారం సర్వే నెం.84/ఎ1ఎ లోని ఎకరం 0-53 సెంట్ల విస్తీర్ణము అందులో నిర్మించిన ఎసిసి షీట్ రూఫ్ షెడ్‌కు సంబంధించిన ఆస్తి. **దీనికి హద్దులు: తూర్పు :** కుందేటి వీరాంజనేయులు గారి భూమి, **దక్షిణం :** జడా కొండయ్య గారి భూమి, **పడమర:** సాయి భాస్కర ఐరన్ ఫ్యాక్టరీ క్వార్టర్స్‌కు వెళ్ళు రోడ్, **ఉత్తరం :** నాగరాజుపల్లి నుండి మార్టూరుకు వెళ్ళు ఆర్ & బి రోడ్.

ఈ హద్దుల మధ్యగల ఎకరం 0-53 సెంట్లు లేదా 2565 చ॥గ॥లు లేదా 2144.507 చ॥మీ॥ల విస్తీర్ణముగల స్థలము అందులోని 7080 చ॥అ॥లు విస్తీర్ణములోని ఎసిసి సీట్ షెడ్ అందులోని అన్ని ఉపకరణములు మరియు సకల సౌకర్యాలు మరియు సదుపాయాలతో సహా. **పై షెడ్యూల్ ఆస్థి దస్తావేజు నెం.5299/2023** ప్రకారం శ్రద్ధా గ్రానైట్స్ తరపున **మేనేజింగ్ పార్టనర్ వేముల సాయి సుమాంజలి, తండ్రి: శ్రీనివాసరావు మరియు పార్టనర్ వేముల పద్మావతి, భర్త: వేముల శ్రీనివాసరావు పేరున కలదు.**

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా **(యస్‌యఫ్‌యల్)** అధీకృత అధికారి పైన **పేర్కొనబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి లాంఛనముగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తరువాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖాఆస్తులను దారి మళ్ళించుట గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.**

తేది : 12-12-2025, ప్రదేశం: అద్దంకి సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu

తుని

•తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

ద్విచక్ర వాహనాలు స్వాధీనం

పత్రాలు లేని బైకులు పట్టుకున్న పోలీసులు

తుని పట్టణం: రామకృష్ణాకాలనీలో సోమవారం ఉదయం చేపట్టిన ఆకస్మిక తనిఖీలు (కార్డన్ అండ్ సెర్చ్)లో 15 బైకులు స్వాధీనం చేసుకున్నామని సీఐ ఎం.గీతా రామకృష్ణ, ఎస్సై జి.చెన్నకేశవ రావు తెలిపారు. పోలీసు సిబ్బంది వీధుల్లో ఇంటింటికీ వెళ్లి అనుమానిత వ్యక్తులు, గంజాయి, సారా విక్రయాలు తదితరాలపై ఆరా తీశారు.

మంచినీటి ట్యాంకు ప్రారంభం

రౌతులపూడి, న్యూస్‌టుడే: మండలం లోని దారజగన్నాథపురంలో మంచినీటి ట్యాంకును తెదేపా నాయకుడు పల్లా సూరి బాబు, నాయకులు సోమవారం ప్రారంభించారు. శ్రీకృష్ణ కాలనీలో తాగునీటి సమస్యను ఎమ్మెల్యే సత్యప్రభ దృష్టికి స్థానిక నాయకులు తీసుకెళ్లారు. ఆమె కృషితో నీటి కష్టాలు తీరాయని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ 10 - మ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

రోడ్డు అంచుల్లో తుప్పలు తొలగించరూ..!

సమస్య: భద్రవరం నుంచి ఏలేశ్వరం వెళ్లే ర.భ.శాఖ రహదారికి ఇరు వైపులా తుప్పలు పెరిగిపోయాయి. తొలగించకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. సమస్యపై స్పందించాలి. - రాజేష్, భద్రవరం

సమాధానం: రోడ్డు అంచున పెరిగిన తుప్పలు, పిచ్చి మొక్కలను తొలగించే పనులు చేపడతాం. - సాయికృష్ణ, జేఈ, ర.భ.శాఖ, ఏలేశ్వరం

శిథిలావస్థలోని ట్యాంకు పడగొట్టరూ..!

సమస్య: కృష్ణాపురంలో రెండేళ్లుగా తాగునీటి ట్యాంకు శిథిలావస్థలో ఉంది. అధికారులు స్పందించి ట్యాంకును తొలగించాలి.
- వీరభద్రరావు, గ్రామస్థుడు

సమాధానం: పంచాయతీలో తీర్మానం పెట్టి ట్యాంకును తొలగిస్తాం. - సురేష్, పంచాయతీ కార్యదర్శి

పూడిక తీయించరూ..!

సమస్య: జి.కొత్తపల్లి గ్రామంలో కాలువలు పూడిక తీయక మురుగు కదలడం లేదు. దీంతో దుర్వాసనను భరించలేకున్నాం. - రామకృష్ణ, స్థానికుడు.

సమాధానం: సిబ్బందిని పంపించి కాలువలు పూడిక తీయించాం. - వీరబాబు, పంచాయతీ కార్యదర్శి, జి.కొత్తపల్లి

- న్యూస్‌టుడే, ఏలేశ్వరం, తొండంగి, శంఖవరం

పొదుపుతో విద్యుత్తు, నగదు ఆదా

▲ ఈనెల 20 వరకు వారోత్సవాలు

పొదుపు వారోత్సవాల్లో విద్యుత్తుశాఖ అధికారులు

గండేపల్లి, కోటనందూరు, న్యూస్‌టుడే: ప్రస్తుత అవసరాలకు వాడుతూ..భవిష్యత్తు తరాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని విద్యుత్తును పొదుపు చేయాల్సిన బాధ్యత ఉంటుందని విద్యుత్తు శాఖ అధికారులు. ఏటా డిసెంబరు 14 నుంచి 20 వరకు విద్యుత్తు పొదుపు వారోత్సవాల్లో వీటిపై అవగాహన కల్పిస్తున్నారు.

కార్యక్రమాలిలా..

16న పాఠశాలల్లో క్విజ్, పెయింటింగ్ పోటీల నిర్వహణ, 17న కళాశాలల్లో విద్యుత్తు పొదుపు అవగాహన, 18న పాఠశాలలు, కళాశాలలు, డ్వాక్రా సంఘాలకు కార్యశాలలు, 19న వ్యవసాయ, ఆక్వా రైతులకు బోర్లు వినియోగంపై అవగాహన, వీలును బట్టి కూడళ్ల వద్ద బుర్ర కథలు, 20న విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం.

పొదుపు చేస్తే విద్యుదుత్పత్తి చేసినట్లే..

స్టార్ రేటింగ్ ఉన్న రిఫ్రిజిరేటర్లు, ఏసీలను మాత్రమే వాడాలి. రైతులు డిమాండ్ సైడ్ మెట్స్ (డీఎస్ఎం) కెపాసిటర్లు, హెచ్‌డీపీఈ పైపులు, ఐఎస్ఐ రేటింగ్ ఉన్న ఫుట్‌వాల్వ్‌లు వినియోగించాలి. ఇళ్లలో అవసరం లేనప్పుడు స్విచ్‌లను ఆపాలి. - వీరభద్రరావు, ఈఈ

డివిజన్ పరిధిలో ఇలా..

మండలం	కనెక్షన్లు	ఉప కేంద్రాలు
గండేపల్లి	16,669	6
కోటనందూరు	12,799	2
రౌతులపూడి	15,650	1
జగ్గంపేట	23,404	5
కిర్లంపూడి	18,708	3
ఏలేశ్వరం	23,485	3
ప్రత్తిపాడు	21,351	2
శంఖవరం	11,126	1
తుని	20,404	3
అన్నవరం	12,799	2

విశేష అలంకరణలో అరుణాచలేశ్వరుడు

ప్రత్తిపాడు: రాచపల్లి శ్రీరమణ సేవాశ్రమంలో వేంచేసి ఉన్న శ్రీఅపీత కుచాంబ సమేత అరుణాచలేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం భక్తులు అభిషేకాలు, అర్చనల్లో పాల్గొన్నారు. విశేష అలంకరణలో అరుణాచలేశ్వరుడు దర్శనమిచ్చాడు.

నాగలింగేశ్వరునికి పూజలు

రౌతులపూడి: ఎం.చామవరం, శృంగవరం గ్రామాల్లోని నందనవనంలోని శ్రీఉమావర్ధిని నాగ లింగేశ్వరస్వామికి అభిషేకాలు నిర్వహించారు.

భగవద్గీత పోటీలు

రౌతులపూడి: భక్తప్రహ్లాద సంచార పాఠశాల తరపున దామేశ్వరి మహాలక్ష్మి విద్యార్థులకు గీతా జయంతి దృష్ట్యా భగవద్గీతపై పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, క్విజ్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు సోమవారం శ్రీహర్ష పాఠశాలలో జ్ఞాపికలు అందజేసినట్లు హెచ్‌ఎం గాలి కృష్ణ తెలిపారు.

నిత్యాన్నదానానికి విరాళం

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తురాలు రూ.లక్ష విరాళాన్ని సోమవారం అందించారు. విశాఖపట్నానికి చెందిన ఎల్.సత్య కీర్తి ఈ విరాళాన్ని తన కుటుంబసభ్యులతో కలిసి ఇచ్చారు. దాతకు నిత్యాన్నదాన పత్రాన్ని సీనియర్ అసిస్టెంట్ గణపతి అందించి సత్యదేవుని ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

తాగునీటి సరఫరాకు ఏర్పాట్లు

ఈనాడు కథనానికి స్పందన

ప్రత్తిపాడు: ధర్మవరం గ్రామంలోని ఐదో వార్డులో తాగునీటి సమస్య పరిష్కారానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపీడీవో కుమార్‌బాబు తెలిపారు. ఈ వార్డులో రెండు బోర్లు వేయడంతో పాటు. జీఎల్‌ఆర్ ద్వారా ఇంటింటికీ నీరు సరఫరా అయ్యేలా చర్యలు చేపడతామన్నారు. 'నీరు రాదు..గొంతు తడవదు' శీర్షికన ఈనాడులో సోమవారం ప్రచురితమైన కథనానికి స్పందించారు.

అమరజీవి సేవలు చిరస్మరణీయం

తుని: బెల్లపు వీధిలో ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు

ఏలేశ్వరంలో పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద..

రౌతులపూడి, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా పలువురు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. తుని పట్టణంలోని బెల్లపు వీధి, రాజా హైస్కూలు, పాతబజార్, మండల పరిషత్తు కార్యాలయాలు, మార్కెట్ సెంటర్లు, ఏలేశ్వర నగర పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అమరజీవి చిత్రపటాలు, విగ్రహాలకు నాయకులు, అధికారులు, తుని, తుని గ్రామీణం, కోటనందూరు, జగ్గంపేట గ్రామీణం, ఏలేశ్వరం, శంఖవరం, ఆర్యవైశ్య, అవోగా, వాసవీ క్లబ్ ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

ఎస్టీ కుల ధ్రువపత్రాల జారీకి చర్యలు

ప్రత్తిపాడు తహసీల్దారు కార్యాలయంలో వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ, డిప్యూటీ కలెక్టరు భారతి

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు జాప్యం లేకుండా జారీ చేయాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ స్పష్టం చేశారు. ధ్రువపత్రాల జారీలో ఎదురవుతున్న ఇబ్బందులను గతంలో కలెక్టరు దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు. ఈక్రమంలో డిప్యూటీ కలెక్టరు భారతితో కలిసి ఎమ్మెలే ప్రత్తిపాడు తహసీల్దారు కార్యాలయానికి పరిశీలనకు వచ్చారు. తహసీల్దారు సూర్యప్రభ, వీఆర్వోలను సంబంధిత విధానాలపై ఆరా తీశారు. అర్హులైన ఎస్టీలకు ధ్రువీకరణ పత్రాలు జారీ ప్రక్రియ సరళతరం చేసేలా అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.

ఆట, పాటలతో అలరించారు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: ఏలేశ్వరం శ్రీవిద్య స్కూల్ వార్షికోత్సవం సందర్భంగా ఉత్సవ్- 2025 పేరుతో సోమవారం బాలబాలికలు సందడి చేశారు. విద్యార్థులు ఆటాపాటలతో అలరించారు. కరస్పాండెంట్ టి.వీరవేణి, ఛైర్మన్ టి.వీరన్ననాయుడు, ప్రిన్సిపల్ దమయంతి, డైరెక్టర్ విజయబాబు, హెచ్‌ఎం శ్రీకాంత్, కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపాలకృష్ణ, అలమండ చలమయ్య, మూది నారాయణస్వామి మాట్లాడారు.

అవీ ఇవీ అన్నీ

17న తునిలో స్త్రీ శక్తి సదస్సు

తొండంగి, న్యూస్‌టుడే: ఈ నెల 17 న తునిలో జరిగే స్త్రీ శక్తి సదస్సుకు మహిళలు తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని ఏపీఎం సౌభాగ్యవతి తెలిపారు. సోమవారం మహిళా సమాఖ్య కార్యాలయంలో యానిమేటర్లతో ఆమె సమావేశం నిర్వహించారు.

ప్రకృతి వ్యవసాయంతో లాభం

శంఖవరం: ప్రకృతి వ్యవసాయంతో లాభాలెన్నో ఉంటాయని వ్యవసాయాధికారి గాంధీ అన్నారు. అరెంపూడి అన్నవరంలో నిర్వహించిన కషాయాలు, వివిధ ఉత్పత్తుల ప్రదర్శనలో ఆయన పాల్గొని మాట్లాడారు. సహాయకులు జగదీష్, మణికంఠ, రాజు, చిన్నారి, అప్పన్న, రమేష్ పాల్గొన్నారు.

ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ

ఏలేశ్వరం, శంఖవరం: మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాలు సేకరణ కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్‌కు వైకాపా నాయకులు ర్యాలీగా తరలివెళ్లారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముద్రగడ గిరిబాబు, నాయకులు అంగులూరి లక్ష్మీశివకుమారి, నరాల శ్రీనివాసరావు, వాసిరెడ్డి జమీల్, శిడగం వెంకటేశ్వరరావు, బదిరెడ్డి గోవిందు తదితరులు ఉన్నారు.

నిత్యావసరాలు, దుప్పట్లు అందజేత

జగ్గంపేట గ్రామీణం: జె.కొత్తూరుకు చెందిన సమ్మెట ప్రసాద్ అనారోగ్యంతో ఉండగా మణికర్ణిక బృంద సభ్యులు నెలరోజులకు సరిపడా కిరాణా సరకులు, బియ్యం బస్తా అందజేశారు.

రౌతులపూడి: రౌతులపూడిలో అనారోగ్యంతో ఎడమ కాలు కోల్పోయిన బాధితుడు వీరయ్యకు సోమవారం తెదేపా నాయకుడు ఇటంశెట్టి అశోక్ ఆర్థిక సాయం అందించాడు.

జగ్గంపేట గ్రామీణం: గుర్రంపాలెంలో ప్రజా సేవకుడు పడాల చంటిబాబు వర్ధంతిని పురస్కరించుకుని ఆయన తనయులు వృద్ధులకు దుప్పట్లు, పండ్లు, పలహారం పంపిణీ చేశారు. సుదీర్ఘకాలం రాజకీయాల్లో కొనసాగిన ఆయన జ్ఞాపకార్థం గ్రామ కూడలిలో నిలువెత్తు విగ్రహం ఏర్పాటు చేసి నివాళులర్పించారు. కుమారులు వీరభగవాన్, బాలాజీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

తెదేపాలో చేరిక

పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న యనమల

తుని గ్రామీణం: పైడికొండ గ్రామానికి చెందిన పలువురు వైకాపా నాయకులు తెదేపాలోకి చేరారు. సోమవారం మండలంలోని తేటగుంట పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు సమక్షంలో గ్రామానికి చెందిన వైకాపా నాయకులు, కార్యకర్తలు పార్టీలోకి చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. నాయకులు యనమల రాజేష్, జాగు గోవిందు, నరిశే వీరాస్వామి, పకీరు, మేడిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

శిథిలమైన గూళ్లు

మండలంలోని రాచపల్లి పీహెచ్‌సీలోని సిబ్బంది నివాస గృహాలు ఇవి. పీహెచ్‌సీ భవనాన్ని కొత్తది నిర్మించినా వీటిని మాత్రం వదిలేశారు. తుప్పలతో భీతి గొలుపుతున్నాయి. విషజంతువులకు ఆలవాలంగా మారాయి. స్థల దాత చలవ వల్ల నియోజకవర్గంలోనే మొట్టమొదటగా ఏర్పాటైన పీహెచ్‌సీ ఇది. నిరంతరాయంగా వైద్య సేవలు అందించాల్సిన ఈ పీహెచ్‌సీలో నివాసగృహాలు అవసరమే! - న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

కూడలి దాటాలంటే గండమే..!

జగ్గంపేట ఎన్‌హెచ్‌పై జేవీఆర్ జంక్షన్ నిత్యం రద్దీతో ప్రమాదాన్ని తలపిస్తుంది. ఇక్కడ కూడలి దాటాలంటే వాహనదారులకు, ప్రజలకు గండమే. సోమవారం వారపు సంత కావడంతో రద్దీ అధికంగా ఉంది. ప్రమాద కూడలిలో రక్షణ చర్యలు ఉండడంలేదని ట్రాఫిక్ నియంత్రణకు సిబ్బందిని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

నన్ను చూడు.. ఎల్లవేళలా అతివేగమొద్దు..

హైవే విస్తరించడంతో వాహనదారుల వేగానికి కళ్లెం వేసేవారు కరవయ్యారు. తుని గ్రామీణ మండలంలోని వి.కొత్తూరు సమీపంలో అతివేగంతో వచ్చిన కారు ముందు ఆగి ఉన్న వ్యానును ఢీకొనడంతో నుజ్జునుజ్జైపోయింది. గతంలో జరిగిన ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తుల ప్రాణాలు కోల్పోయారు. దీంతో ప్రమాదానికి గురైన కారును పోలీసులు ప్రమాదాలకు హెచ్చరిక అన్నట్లుగా హైవే పాదచారుల మార్గంలో ఉంచారు. ప్రస్తుతం అతివేగంతో వెళ్తున్నవారికి ఈ కారు హెచ్చరిస్తూ ఉంటోంది. - న్యూస్‌టుడే, తుని గ్రామీణం

కిట్టీ పార్టీతో సందడి

రోజూ ఉద్యోగ నిర్వహణ, ఇంటి పనులు, కుటుంబ సమస్యలతో తీరిక లేకుండా గడిపే మహిళలు సరదాగా గుమిగూడితే ఆ ఆనందమే వేరు. సరదాగా రోజంతా హాయిగా, ప్రశాంతంగా గడపాలనుకున్నారు. ఆ వేదికనే రెట్రో కిట్టి (పాత కాలపు) పార్టీ పేరిట ఏర్పాటు చేసి సంతోషంగా గడిపారు. గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట శివారు చక్రవర్తి నగర్‌కు చెందిన కాలనీమహిళలు సోమవారం రెట్రో కిట్టి పార్టీ పేరిట పాతకాలపు సంప్రదాయాన్ని అనుసరిస్తూ కట్టు,బొట్టుతో ముస్తాబయ్యారు. అనంతరం ఫ్యాషన్ వాక్, బెలూన్స్ గేమ్, క్విజ్ పోటీలు, ఆట,పాటల పోటీలతో అలరించి బహుమతులతో ఎంచక్కా ఇళ్లకెళ్లారు. - న్యూస్‌టుడే, గండేపల్లి

శివశ్రీనివాస్‌కు సత్కారం

కల్యాణం శివశ్రీనివాస్‌ను సత్కరిస్తున్న తుమ్మలపల్లి రమేష్

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఆం.ప్ర. పోలీసు గృహనిర్మాణ సంస్థ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన కల్యాణం శివశ్రీనివాస్‌ను తుమ్మలపల్లి రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళగిరిలో సోమవారం నిర్వహించిన ప్రమాణస్వీకార మహోత్సవంలో పాల్గొని పుష్పగుచ్ఛం అందజేశారు. రమేష్ మాట్లాడుతూ జనసేన ప్రోగ్రామింగ్ కమిటీ ఛైర్మన్‌గా సేవలందించిన కెకె పోలీస్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. నాయకులు తుమ్మలపల్లి సాయిచందు, మేడిబోయిన శ్రీను, మాదారపు వీరబాబు, తదితరులు ఉన్నారు.

క్రికెట్ పోటీలో విజయం సాధించిన తొండంగి మండల జట్టు

ఉపాధ్యాయ క్రికెట్‌లో తొండంగి హవా

తొండంగి, న్యూస్‌టుడే: పెద్దాపురం డివిజన్ స్థాయిలో సోమవారం కత్తిపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ క్రికెట్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో తొండంగి మండలం ఉపాధ్యాయుల జట్టు, ఏలేశ్వరం మండలం ఉపాధ్యాయుల జట్టు తలపడ్డాయి. ఏలేశ్వరం జట్టు 12 ఓవర్లలో 109 పరుగులు చేయగా తొండంగి జట్టు 11 ఓవర్లలో 112 పరుగులు చేసి విజయం సాధించింది. తొండంగి జట్టులో కెప్టెన్ చట్రాతి సత్యన్నారాయణ, వైస్ కెప్టెన్ దుర్గాప్రసాద్ ప్రతిభ చూపారు. వీరిని ఎంఈవోలు షేక్ బాబ్జి, సుబ్బిరెడ్డి అభినందించారు.

బాలికల హక్కులపై అవగాహన

సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న ట్రస్ట్ సభ్యులు

గండేపల్లి, న్యూస్‌టుడే: బాలికలు లైంగిక వేధింపులకు గురికాకుండా, వారి హక్కులు, చట్టాలపై ఊరూరా అవగాహన కల్పించాలని పడాల ట్రస్ట్ పరిపాలన సంచాలకుడు కె.శ్రీనివాస్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఉపాధి హామీ సిబ్బందికి అవగాహన కల్పించారు. స్వేచ్ఛ ఫర్ లిటిల్ బర్డ్స్ పేరుమీదుగా ప్రతీ మండలంలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎంపీడీవో సత్యహరికృష్ణరెడ్డి, ఏవో చంద్రరావు, ఈసీ రమేష్, ట్రస్ట్ సభ్యులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

అప్రమత్తతతో అగ్ని ప్రమాదాల కట్టడి

గండేపల్లి, న్యూస్‌టుడే: ప్రమాదం సంభవిస్తే సిబ్బంది అవగాహనతో మెలగాలని అగ్నిమాపక అధికారి అనిల్‌కుమార్ తెలిపారు. జడ్.రాగంపేట సీహెచ్‌సీలో అగ్నిమాపక అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిల్లో ప్రమాదం సంభవిస్తే ముందుగా మన వద్ద ఉన్న వాటితో మంటలను అదుపు చేసే ప్రయత్నం చేయాలి. అనంతరం రోగులను, వృద్ధులను, చిన్నారులను, మహిళలను సురక్షితంగా బయటకు తరలించాలి. వైద్యాధికారి ప్రణీత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

కళాశాలలో ఇంధన పరిరక్షణ దినోత్సవం

జగ్గంపేట గ్రామీణం: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డి.చెన్నారావు ఆధ్వర్యంలో జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన విద్యుత్తు శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ మాధురి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. భావితరాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి పౌరుడు విద్యుత్తును పొదుపుగా వినియోగించుకోవాలని అన్నారు. వైస్ ప్రిన్సిపల్ బాలరాజు, ఐక్యూ ఏసీ కో-ఆర్డినేటర్ డా.పి.వి.వి సత్యనారాయణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పని చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ ఎంపీడీవో మూర్తి

తొండంగి, న్యూస్‌టుడే: అధికారులు సమన్వయంతో పని చేయాలని వైస్ ఎంపీపీ రమణ అన్నారు. మండల సర్వసభ్య సమావేశం సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం జరిగింది. ఎంఈవో, ఆర్‌డబ్ల్యుఎస్, వైద్యం, పంచాయతీ, రెవెన్యూ, వ్యవసాయశాఖ, ఉపాధిహామీ, విద్య, విద్యుత్తు శాఖల అధికారులు హాజరై ఆయా శాఖల ద్వారా జరుగుతున్న పనులను వివరించారు. ఎంపీటీసీలు ఇంటి వీరభద్రరావు, ప్రకాష్, తదితరులు గ్రామాల్లో సీసీ రహదారులు, కాలువలు నిర్మించాలని, కృష్ణాపురంలో పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని, పగలే వీధి దీపాలు వెలుగుతున్నాయి విద్యుత్తు వృథాను అరికట్టాలని తదితర సమస్యలు సమావేశం దృష్టికి తెచ్చారు. వాటిని పరిష్కరిస్తామని డిప్యూటీ ఎంపీడీవో మూర్తి తెలిపారు. ఆత్మ కమిటీ ఛైర్మన్ నరహరశెట్టి సూర్యప్రకాష్, సర్పంచులు కందా శ్రీధర్, తాటిపర్తి శ్రీను, డిప్యూటి ఎంపీడీవో శశికుమార్, తహసీల్దారు కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్యశాలల్లో ఔషధాల కొరత

• ఆర్నెళ్లుగా పాడి రైతులపై భారం

న్యూస్‌టుడే, తుని గ్రామీణం

నియోజకవర్గంలోని పశుసంపద ఇలా..

మండలం	ఆవులు	గేదెలు	మేకలు	గొర్రెలు
తుని	3,148	11,333	5,121	12,774
కోటనందూరు	5,028	12,977	3,519	4,393
తొండంగి	3,370	14,156	7,292	17,949

నిర్మానుష్యంగా మారిన తేటగుంట పశువైద్యశాల

పాడి రైతులకెంత కష్టం.. శీతాకాలంలో పశువులకు వివిధ రకాల వ్యాధులు వ్యాప్తిచెందుతాయి. సకాలంలో వైద్యం చేసేందుకు పశువైద్యశాలకు వెళ్తే మందుల కొరత. దీంతో నియోజకవర్గంలోని మూడు మండలాల పరిధిలో ఉన్న పశు వైద్యశాలలు నిర్మానుష్యంగా మారాయి.

ఎందుకొచ్చిందీ ఔషధ కొరత

నియోజకవర్గంలోని పశువులకు వైద్యం అందించేందుకు తొమ్మిది పశువైద్యశాలలు ఉన్నాయి. దీంట్లో తుని మండల పరిధిలోని ఎస్.సూరవరం, తేటగుంట, తొండంగి మండల పరిధిలో తొండంగి, శృంగవృక్షం, ఏవీ నగరం, బెండపూడి, కోటనందూరు మండల పరిధిలో కోటనందూరు, కొట్టాం గ్రామాలతోపాటు తుని పట్టణ పరిధిలోని మరో పశువైద్యశాల ఉంది. అయితే వైద్యశాలలకు ప్రభుత్వం నుంచి మంజూరు చేయాల్సిన మందులు ఆర్నెళ్లుగా సరఫరా లేదు. అనారోగ్యానికి గురైన పశువులకు సకాలంలో వైద్యం అందక పాడిరైతు ఆర్థికంగా భారం మోయాల్సి వస్తోంది. మూడు నెలలకు ఒకసారి ఒక్కొక్క పశువైద్యశాలకు ఆ పరిధిలో ఉన్న పాడిపశువులు, మూగజీవాల సంఖ్య ప్రాతిపదికన సుమారు రూ.లక్ష విలువ చేసే మందులు సరఫరా చేయాలి. ప్రస్తుత పరిస్థితిని ఉన్నతాధికారులకు వివరించామని తేటగుంట పశువైద్యాధికారి గోపి తెలిపారు.

విద్యార్థిని తలకు గాయాలు

తుని, న్యూస్‌టుడే: తుని పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో చదువుతున్న విద్యార్థిని తలకు గాయాలయ్యాయి. ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతోందని ఏఎస్సై రత్నం తెలిపారు. సమితి ఆఫీసువీధికి చెందిన విజయలక్ష్మీ అనే విద్యార్థిని ఇంటికి వెళుతుండగా, మార్గం మధ్యలో వీరవరపుపేట వద్ద రాము అనే వ్యక్తి కర్ర తిప్పుతుండగా ఆమె తలకు తగిలిందన్నారు. దీంతో గాయమవ్వడంతో ఆసుపత్రికి తరలించారన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

యూటీఎఫ్‌లో నియామకాలు

షేక్ తాజుద్దీన్ బాబా

కోటనందూరు, న్యూస్‌టుడే: యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా షేక్ తాజుద్దీన్ బాబా, మండల సోషల్ మీడియా కన్వీనర్‌గా ఎం.రమణమూర్తి నియమితులయ్యారు. యూటీఎఫ్ బలోపేతం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తామన్నారు.

(c) eenadu

మేడారం జాతరలో.. ఆళ్లగడ్డ కళావైభవం

ఆళ్లగడ్డ శిల్పుల కళా నైపుణ్యం మాటలకు అబ్బురపరుస్తోంది. శిలకు జీవం పోసి.. శిలకు ప్రాణ ప్రతిష్ఠ చేస్తున్నారు. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం మహా జాతరలో వన దేవతలు కూర్చునే గద్దెల పునర్నిర్మాణ పనుల్లో ఆళ్లగడ్డ శిల్పులు నిమగ్నమయ్యారు. తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరగనుంది. రెండేళ్లకోసారి జరిగే జాతర ఏర్పాట్లపై అక్కడి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. తాత్కాలిక పనుల స్థానే శాశ్వత నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. 28న సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు, 29న సమ్మక్క తల్లి చిలకల గుట్ట (వనం) నుంచి గద్దెలపైకి చేరుకుంటారు. గద్దెలు, ఆలయ నిర్మాణానికి కావాల్సిన రాళ్ల (100 టన్నుల శాండ్ స్టోన్, తెల్ల గ్రానైట్)ను వైఎస్సార్ కడప జిల్లా రాయచోటి, జమ్మలమడుగు ప్రాంతాల నుంచి తీసుకొచ్చారు. ఒక్కోటి వంద టన్నులకుపైగా ఉంటుంది. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా చెక్కుతున్నారు. ఏకశిల శిల్పాన్ని ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటూ మేడారం తరలించే పనిలో పడ్డారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

ఈ-అంబులెన్స్

కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే రోగులను నడవలేని వారిని అత్యవసర విభాగం నుంచి ఆయా వార్డులకు చేర్చేందుకు ఉపయోగపడేలా గతంలో ఎలక్ట్రికల్ వాహనాలను (అంబులెన్స్) సమకూర్చారు. కొన్నేళ్లుగా అత్యవసర విభాగం వద్ద నిరుపయోగంగా ఉన్న వీటిని జీవిత విరమణ వినియోగంలోకి తెచ్చారు. అత్యవసర విభాగం నుంచి లేవలేని, నడవలేని రోగులను ఈ వాహనాల్లో వార్డులకు, ఎక్స్‌రే, స్కానింగ్ కేంద్రాలకు తీసుకెళ్తున్నారు. ఇంతకాలం రోగుల బంధువులే వారిని స్ట్రెచర్లపై తీసుకెళ్లాల్సి వచ్చేది. ప్రస్తుతం ఈ-అంబులెన్స్‌లు అందుబాటులోకి రావడంతో రోగులు, వారి కుటుంబ సభ్యులు కష్టాలు తప్పాయి. – ఈనాడు, కర్నూలు

పేదల దుక్కి.. పెద్దలకు దక్కి

- భూ యజమానులకు తప్పని కష్టాలు

20 ఏళ్లుగా ఎస్సైన్డ్ భూమి సాగు చేసుకుంటున్న రైతులకు యాజమాన్య హక్కులు కల్పిస్తూ.. గత వైకాపా ప్రభుత్వం ఫ్రీహోల్డ్ ఉత్తర్వులు జారీ చేసింది. వీటిని ఆసరాగా చేసుకుని ఆ పార్టీ నాయకులు పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు. పేద భూములను చౌకగా రాయించుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఎస్సైన్డ్, ఫ్రీహోల్డ్, చుక్కల భూముల రిజిస్ట్రేషన్లు ఆపేసింది. దీంతో పేద రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట సాగుకు బ్యాంకుల్లో రుణాలు ఇవ్వడంలేదు. వ్యవసాయ పథకాలు అందడం లేదు. పీఎం కిసాన్- పెట్టుబడి సాయం ఖాతాలకు జమ కావడం లేదు. అత్యవసరమైతే భూములను అమ్ముకుందామనుకున్నా వాటి రిజిస్ట్రేషన్లు జరగడం లేదు. ఈ సమస్య పరిష్కారానికి కూటమి ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసినా.. ఏడాదిన్నరగా పరిష్కారం దిశగా ఎలాంటి మార్పు లేకపోవడంతో ఉమ్మడి జిల్లాలో వేలాదిమంది ప్రభుత్వ, ప్రైవేటు భూముల పట్టాదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అడ్డగోలుగా రిజిస్ట్రేషన్లు

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 1,03,045.78 ఎకరాలను ఫ్రీహోల్డ్ చేసి రైతులకు యాజమాన్య హక్కులు కల్పించారు. ఇందులో సుమారు 30 వేల ఎకరాలకుపైగా భూముల రిజిస్ట్రేషన్లలో అక్రమాలు జరిగినట్లు గుర్తించినట్లు సమాచారం. 2,284.93 ఎకరాలను రిజిస్ట్రేషన్లు చేయగా.. ఇందులో 1,779.50 ఎకరాలు చట్టబద్ధంగా ఉండగా.. మరో 505.43 ఎకరాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లలో వ్యత్యాసాలున్నాయని తేల్చారు.

తక్కువకు కొట్టేశారు

పేదలకు కేటాయించిన ఎస్సైన్డ్ భూములను 20 ఏళ్లు నిండిన తర్వాత అమ్ముకోవచ్చంటూ 2023లో వైకాపా ప్రభుత్వం ఫ్రీహోల్డ్ ఆదేశాలిచ్చింది. ఇదే అవకాశంగా వైకాపా నాయకులు అక్రమాలకు తెరతీశారు. ఉత్తర్వులు వస్తాయని తెలిసి ముందుగానే.. రూ.లక్షలు, కోట్లు విలువైన భూముల్ని పేదల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడ్డాక కొనుగోలు చేసినట్లు చూపుతూ అక్రమాలకు పాల్పడ్డారు. కూటమి ప్రభుత్వం దీనిపై విచారణ చేపట్టగా పెద్దఎత్తున అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ అయ్యింది. దీంతో 2024 ఆగస్టు నుంచి రిజిస్ట్రేషన్లు నిలిపివేసింది. ఫలితంగా సన్న, చిన్నకారు రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

కర్నూలు భూములు (ఎకరాల్లో)

ఫ్రీహోల్డ్ చేసినవి 37,665.36	అందులో ఎస్సైన్డ్ భూములు 14,295.54
విలేజ్ సర్వీస్ ఇనామ్ 23,028.46	చుక్కల భూములు 339.36

యథేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన

కొన్నిచోట్ల ప్రైవేటు భూములను ఎస్సైన్డ్ భూములుగా మార్చేసి.. నిషేధిత జాబితాలో చేర్చారు. నిబంధనల ప్రకారం 20 ఏళ్లు పూర్తయినా కొన్ని చోట్ల వేల ఎకరాల ఎస్సైన్డ్ భూములకు కల్ల ప్రాసెసింగ్ ఇవ్వలేదు. చుక్కల భూముల జాబితా నుంచి భూములను తొలగించి.. ఫ్రీహోల్డ్ చేశారు. వాటికి రిజిస్ట్రేషన్లు, ఇతర లావాదేవీలు జరగడం లేదు. మరోవైపు భూ బదిలీ చట్టాన్ని ఉల్లంఘించి వేల ఎకరాల్ని ఫ్రీహోల్డ్‌గా మార్చేశారు. వైకాపా నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి రెవెన్యూ అధికారులు ఎసైన్‌మెంట్ రికార్డులు లేకపోయినా ఫ్రీహోల్డ్ చేసేశారు. ఆర్ఎస్ఆర్ పుస్తకాల్లో ఉండే విస్తీర్ణానికి మించి ఫ్రీహోల్డ్ కింద మార్చారు.

–న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

అమరజీవికి నీరాజనం

ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ కొనియాడారు. అమరజీవి వర్ధంతి సందర్భంగా సోమవారం నగరంలోని పూలబజార్‌లో ఆయన విగ్రహానికి మంత్రి టీజీ భరత్, కలెక్టర్ డా.ఎ.సిరి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అమరావతిలో పొట్టి శ్రీరాములు స్మారక వనం అభివృద్ధి పనులకు టీజీవీ సంస్థ ఆధ్వర్యంలో రూ.కోటి ఇస్తామన్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

అరచేతిలో గ్రామ స్వరాజ్యం

పల్లెల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా రూ.కోట్లు ఖర్చు చేస్తున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 973 పంచాయతీలున్నాయి. ఆయా గ్రామాల్లో ఏఏ పనులకు ఎంత ఖర్చు చేశారు.. ఏఏ పరికరాలు కొనుగోలు చేశారు.. తదితర వివరాలు ఇన్నాళ్లు గుట్టుగా ఉంచుతున్నారు. అధికారులను అడిగినా సమాచారం ఇవ్వరు.. ఈ నేపథ్యంలో గ్రామ సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తెస్తూ కేంద్ర ప్రభుత్వం 2020లో 'గ్రామ స్వరాజ్య' యాప్‌ను తీసుకొచ్చింది.

ఏడాది	వసూలైన పన్నులు (రూ.కోట్లు)	వచ్చిన నిధులు (రూ.కోట్లు)
2020–21	21.10	152
2021–22	22.76	148
2022–23	19.15	79
2023–24	16.95	123
2024–25	19.60	61

- చరవాణిలో ప్లేస్టోర్ ద్వారా ఈ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని రాష్ట్రం, జిల్లా, మండలం, పంచాయతీల వివరాలు తెలుసుకోవచ్చు. అప్రూవ్డ్ యాక్టివిటీస్‌పై క్లిక్ చేస్తే పంచాయతీల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, ఇతర పనులకు ఎంతెంత నిధులు వెచ్చించారో కనిపిస్తుంది.
- ఒక్కోసారి ఇందులో సమాచారం కనిపించకపోవచ్చు. మళ్లీ వెనక్కి వచ్చి ఫైనాన్షియల్ ప్రోగ్రెస్‌ను ఓపెన్ చేయాలి. ఇందులో మనకు కావాల్సిన ఆర్థిక సంవత్సరాన్ని ఎంపిక చేసుకుంటే ఆ పంచాయతీకి ఎన్ని నిధులు వచ్చాయి... ఎంత ఖర్చు చేశారు.. ఏఏ పనులకు వెచ్చించారు.. తదితర వివరాలను చిటికెలో తెలుసుకోవచ్చు.– న్యూస్‌టుడే, ఆత్మకూరు

పశువులకో వసతి గృహం

తడకనపల్లెలో గతంలో తెదేపా హయాంలో ఏర్పాటు చేసిన పశువుల వసతి గృహం

గ్రామీణ ప్రాంతాల్లో పాడి పశువుల పెంపకాన్ని ప్రోత్సహించడంతో పాటు రైతులకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా నియోజకవర్గానికి ఒక పశువుల వసతిగృహం నిర్మించి వాటి సంరక్షణకు చర్యలు చేపట్టనుంది. గతంలో తెదేపా హయంలో కల్లూరు మండలం తడకనపల్లెలో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేశారు.. ఇప్పటికీ కొనసాగుతోంది.

జిల్లా	ఆవులు, గేదెలు (లక్షల్లో..)
కర్నూలు	3.62
నంద్యాల	3.42

- ఒక్కో వసతిగృహానికి రూ.10 లక్షలు కేటాయించనున్నారు. పశు పోషణ, రక్షణకు వీటిని ఏర్పాటు చేయనున్నారు. ఒక్కోచోట 30 వరకు పశువులను పెంచేందుకు వీలుగా అందుబాటులోకి తీసుకురానున్నారు. నీరు, పశుగ్రాసంతోపాటు పాలు పితికే యంత్రాలు, గడ్డి కోసే మిషన్లు ఉంటాయి. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లిన రైతుల పశువులతో పాటు రహదారులపై తిరిగేవాటికి ఇక్కడ వసతి కల్పించనున్నారు.
- పశువుల వసతిగృహాల నిర్వహణ బాధ్యతను మహిళా రైతు సంఘాలకు అప్పగించాలని నిర్ణయించారు. పేడ నుంచి బయోగ్యాస్, పాల ఉత్పత్తి, సేంద్రియ ఎరువుల తయారీ ద్వారా ఆదాయాన్ని తీసుకురానున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు వ్యవసాయం

రూ.7 కోట్లు ఎప్పుడిస్తారో



ఉమ్మడి జిల్లాలో 2,804 మంది రైతుల నుంచి 19,713 మెట్రిక్ టన్నుల ఉల్లి కొనుగోలు చేశారు. ఇందులో 1,100 మంది రైతులు గత రెండు నెలలుగా రూ.7 కోట్ల నగదు కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు. వివిధ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం రైతులంతా కలెక్టరేట్‌కు వచ్చి విన్నవించారు. – న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

ఆదర్శ బడిదొడుకులు

- వసతి సౌకర్యం లేక అవస్థలు

పరిశీలన

గ్రామీణ ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేశారు. పరీక్ష నిర్వహించిన విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తారు. కేవలం 100 మంది బాలికలకు మాత్రమే వసతి సౌకర్యం ఉంది.. మిగిలిన వారు సొంత వాహనాల్లో రావాల్సిందే. పాఠశాలలన్నీ ఊరికి దూరంగా ఉండటం.. బస్సు సౌకర్యం అంతంతమాత్రంగానే ఉండటంతో ఆటోలు, సైకిళ్లపై కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది.

– న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

వాహనంపై తీసుకెళ్లండంటూ విద్యార్థుల అభ్యర్థన

గూడూరు మండలం జూలకల్‌లో ఆదర్శ పాఠశాలను ఏర్పాటు చేశారు. ఇక్కడ ఆరు వందల మంది కిపైగా విద్యార్థులు చదువుకొంటున్నారు. ఎమ్మిగనూరు-గూడూరు మార్గంలో వెళ్లే బస్సులు ఇక్కడ ఆపాల్సి ఉంటుంది. కానీ ఆపకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. కొందరు ఆటోల్లో వెళ్తున్నారు.. ఇంకొందరు నడుచుకుంటూ.. మరి కొందరు ఇతరుల వాహనాల్లో ఇంటికి వెళ్తున్నారు.

– ఈనాడు, కర్నూలు

మొత్తం	నంద్యాల	కర్నూలు
పాఠశాలలు	20	16
విద్యార్థులు	6,589	5,820

- ఆదర్శ పాఠశాలల్లో ఆరు నుంచి ఇంటర్మీడియట్ వరకు తరగతులు నిర్వహిస్తున్నారు. ఆరు నుంచి పది వరకు.. ఒక్కో తరగతిలో 100 మంది విద్యార్థులు ఉంటున్నారు. రెండు సెక్షన్లు ఉండగా. . ఒక్కోదాంట్లో 50 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.

వంద మందికే వసతి

- ఇంటర్మీడియట్‌లో నాలుగు కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఒక్కో కోర్సులో 40 మంది ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 12,409 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.
- ఒక్కో పాఠశాలలో కేవలం వంద మంది బాలికలే వసతి సౌకర్యం ఉంది.. దీంతో వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థినులు ఆటోల్లో ఎక్కువగా వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆటో చోదకులు పిల్లలను అందులో కుక్కేసి తీసుకొస్తున్నారు. దీంతో ఎప్పుడేం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు.

రైలు బండి.. ఆగడం లేదండి

కర్నూలు, నంద్యాల జిల్లా కేంద్రాలతోపాటు డోన్, ఆదోని తదితర స్టేషన్ల నుంచి నిత్యం వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. కొవిడ్ సమయంలో కొన్ని స్టాపింగ్ సర్వీసులు రద్దు చేశారు. తిరిగి పునరుద్ధరించకపోవడంతో ఉమ్మడి జిల్లాలోని ముఖ్యమైన పట్టణాల్లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగడం లేదు. ఫలితంగా ఆయా స్టేషన్ల నుంచి వెళ్లే ఉద్యోగులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి ఆయా స్టేషన్‌లలో రైళ్లు నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, డోన్ పట్టణం

వెల్దుర్తిలో...

- వెల్దుర్తిలో కాచిగూడ- గుంటూరు ఎక్స్‌ప్రెస్ మినహా ఇతర రైళ్లు ఆపకపోవడంతో కర్నూలు లేదా డోన్‌కు గ్రామస్థులు వెళ్తున్నారు.
- తుగ్గలి మండలం ఆర్ఎస్ పెండేకల్లు రైల్వే జంక్షన్ అయినా నర్సాపురం- హుబ్బళ్లికి వెళ్లే చిన్నఅమరావతి ఎక్స్‌ప్రెస్ మాత్రమే నిలుపుతున్నారు. మిగిలినవి ఆపకపోవడంతో గుత్తికి లేదా గుంతకల్లు వెళ్తున్నారు.

రెండో ముంబయిలో..

- జసిడి- గోవాకు వెళ్లే వాస్కోడిగామా ఎక్స్‌ప్రెస్ రైలు ఆదోని స్టేషన్‌లో నిలపడం లేదు.
- కలబురగి- బెంగళూరుకు వెళ్లే వందేభారత్, బెంగళూరు- కలబురగికి వెళ్లే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆదోని రైల్వే స్టేషన్‌లో నిలపాలని పుర వాసులు కోరుతున్నారు.

పేరుకే జంక్షన్..

- డోన్ రైల్వే జంక్షన్‌లో పలు రైళ్లు ఆపకపోవడంతో ఉద్యోగులు, వ్యాపారులు అవస్థలు పడుతున్నారు. కాచిగూడ- బెంగళూరు వందేభారత్ నిలపడం లేదు. ఇందులో ప్రయాణిస్తే త్వరగా బెంగళూరు, హైదరాబాద్ నగరాలకు వెళ్లవచ్చని స్థానికులు ఆశపడుతున్నారు.
- యశ్వంత్‌పుర్- గోరఖ్‌పుర్, గోరఖ్‌పుర్- యశ్వంత్‌పుర్ ఎక్స్ ప్రెస్ రైళ్లు డోన్ రైల్వే స్టేషన్‌లో నిలుపుతారు కానీ టికెట్లు ఇవ్వడం లేదు.
- నిజాముద్దీన్- యశ్వంత్‌పుర్, యశ్వంత్‌పుర్-నిజాముద్దీన్ వెళ్లే కర్ణాటక ఎక్స్‌ప్రెస్ కూడా డోన్ రైల్వేస్టేషన్‌లో నిలుపు తున్నా టికెట్లు ఇవ్వకపోవడంతో ఎవరూ ఎక్కలేని పరిస్థితి నెలకొంది.
- ప్యాసింజర్‌గా ఉన్న గుంటూరు- కాచి గూడ రైలును ఎక్స్‌ప్రెస్‌గా మార్చడంతో మల్కాపురం, కృష్ణమ్మకోన స్టేషన్లలో ఆపడం లేదు.

వెల్దుర్తిలో మెగా ఉద్యోగ మేళా రేపు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : వెల్దుర్తి ఎంపీడీవో కార్యాలయంలో ఈనెల 17వ తేదీన నిర్వహించే మెగా ఉద్యోగ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ డా.ఎ.సిరి పిలుపునిచ్చారు. ఆ రోజు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందన్నారు. 14 ప్రైవేటు కంపెనీల ప్రతినిధులు 500 పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. అభ్యర్థులు nypunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. సందేహాలుంటే 9603303354, 7981222035 నంబర్లను సంప్రదించాలన్నారు.

ఐదు పదుల అతివ.. ఆటలో విజయ బావుటా

గృహిణులు.. ఐదు పదుల వయస్సు దాటింది.. అయితేనేం ఆటల్లో విజయ బావుటా ఎగరేస్తున్నారు. ఈ నెల 13, 14వ తేదీల్లో బాపట్లలో నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు జరిగాయి. అందులో ఆదోని నుంచి ఆరుగురు మహిళలు పతకాలు సాధించారు.. చిన్న చిన్న అనారోగ్య సమస్యలు దరి చేరాయి.. వాటి నియంత్రణకు మైదానం బాట పట్టారు.. నిత్యం వ్యాయామం, యోగా సాధన వారిని క్రీడల వైపు నడిపించాయి. ఆరోగ్య జాగ్రత్తలు పాటించడంతో పాటు క్రీడా రంగంలో తమదైన శైలిలో ప్రతిభ చాటుతున్నారు. ఎక్కడ పోటీలు జరిగినా పాల్గొంటూ.. పతకాలు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

– న్యూస్‌టుడే, ఆదోని పాత పట్టణం

పుష్పవతి.. సాధనతో కీర్తి

పుష్పవతి.. నిత్యం నడక, యోగా సాధన అలవాటుగా మార్చుకున్నారు. అదే మాస్టర్ అథ్లెటిక్స్ క్రీడల్లో పాల్గొనేలా చేసింది. ఇప్పటి వరకు నెల్లూరు, తిరుపతిలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. స్వర్ణం మూడు, రజతం 4 పతకాలు అందుకున్నారు. ఇటీవల బాపట్లలో జరిగిన పోటీల్లో 50 ప్లస్ విభాగంలో లాంగ్‌జంప్‌లో రెండో స్థానం, 5 కి.మీ. నడకలో స్వర్ణం, షాట్‌పుట్‌లో మూడో స్థానం, మహిళల రిలేలో స్వర్ణం సాధించారు. "రోజు వారీ సాధన, క్రీడల వల్ల మధుమేహం నియంత్రణలోకి వచ్చింది. పనుల్లో నీరసించడం, శక్తి కోల్పోతున్నాననే భావన ఉండేది. ఇప్పుడా సమస్యలు లేవు. ఎంతో చలాకీగా పనులు చేసుకుంటున్నా. రోజు ఇంటి పనితో పాటు నిత్య వ్యాయామానికి సమయం కేటాయిస్తున్నట్లు" పుష్పవతి చెబుతున్నారు.

మీనాక్షి విజేతగా నిలిచి

గైక్వాడ్ మీనాక్షి.. నడకతో దినచర్య ప్రారంభిస్తారు. గంటపాటు యోగా సాధన చేస్తారు. ఇప్పటి వరకు నాలుగు సార్లు రాష్ట్ర, మూడు సార్లు జిల్లా స్థాయి పోటీల్లో మెరిశారు. ఇటీవల బాపట్లలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో 50+ విభాగంలో ఐదు కి.మీ. నడక, జావెలిన్, డిస్కస్ త్రోలో మూడు బంగారు పతకాలు సాధించారు. "నిత్యం నడక, యోగా సాధన ప్రారంభించాక బరువు తగ్గుతూ వచ్చా.. ఎలాంటి అనారోగ్య సమస్యలు దరి చేరకుండా ఆనందంగా ఉన్నా.. ఐదు స్వర్ణాలు, వెండి, కాంస్య పతకాలు అందుకున్నా" అంటున్నారు మీనాక్షి.

నిర్మలమైన గెలుపు

గృహిణి నిర్మల.. నిత్యం ఉదయపు నడకకు వెళ్లినప్పుడు అక్కడ కొందరు పరిచయమయ్యారు. క్రీడల గురించి తెలిసి ఆసక్తి పెంచుకున్నారు. బాపట్లలో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. మహిళల 55 ప్లస్ విభాగంలో 800 మీటర్ల పరుగు పందెంలో వెండి, ఐదు కి.మీ. నడకలో వెండి, లాంగ్‌జంప్‌లో రెండో స్థానం సాధించారు. "ఓ వైపు ఇంటి పనులు చేయడంతో పాటు మరోవైపు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు పాటిస్తున్నా. నిత్య నడక సాధనతోనే ఇదంతా సాధ్యమైంది. గతంలో థైరాయిడ్ సమస్యలతో ఇబ్బంది పడేదాన్ని. . ఇప్పుడు వ్యాయామం, క్రీడా పోటీల్లో పాల్గొనడంతో ఉపశమనంగా ఉందంటున్నారు" నిర్మల.

పార్వతి.. క్రీడా ఖ్యాతి

పార్వతి రెండోసారి రాష్ట్ర స్థాయి మాస్టర్స్ క్రీడల్లో పాల్గొన్నారు. రోజు గణేష్ కూడలిలోని గ్రంథాలయ కేంద్రంలో యోగా సాధనకు వెళ్తున్నారు. ఇదే స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొంటున్నారు. మహిళల 55 ప్లస్ విభాగంలో ఐదు కి.మీ. నడక, జావెలిన్, డిస్కస్ త్రోలో రెండో స్థానంలో నిలిచారు. ఇప్పటి వరకు ఒక స్వర్ణం, ఐదు కాంస్యం, రెండు రజత పతకాలు సాధించారు. "గతంలో కీళ్ల నొప్పులుండేవి. సాధనతో ఆ సమస్య దూరమైంది. నిత్య సాధనతో ఇది సాధ్యమైందని' చెబుతున్నారు పార్వతి.

వైకాపా మాజీ ఎమ్మెల్యేపై లైంగికదాడి ఆరోపణలు

- రూ.3.70 కోట్లు తీసుకుని మరో మోసం
- కలకలం సృష్టిస్తున్న బాధితురాలి ఫిర్యాదు
- విచారణకు ఆదేశించిన ఎస్సీ కమిషన్

ఈనాడు, కర్నూలు: మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ తనపై లైంగికదాడికి పాల్పడ్డారని కర్నూలు నగరానికి చెందిన ఓ దళిత మహిళ చేసిన ఆరోపణలు సంచలనం సృష్టిస్తున్నాయి. గత వైకాపా ప్రభుత్వ హయాంలో పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని... వాస్తవాలు బయటపెట్టాలని నిర్ణయించుకోవడంతో గతంలో తనను హత్య చేయడానికి కూడా ప్రయత్నించారని బాధితురాలు ఎస్సీ కమిషన్‌ను ఆశ్రయించారు. ఆమె ఇప్పటికే మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేయడంతో కర్నూలు పోలీసులు విచారణ చేస్తున్నారు. తాజాగా ఎస్సీ కమిషన్‌నూ ఆశ్రయించారు. వెంటనే విచారణ చేయాలని ఎస్సీ కమిషన్ కార్యదర్శి చిన్నరాముడు కర్నూలు ఎస్పీకి ఆదేశాలిచ్చారు. కార్పొరేటర్ టికెట్ కోసం హఫీజ్‌ఖాన్‌ను ఆశ్రయించగా రూ.5 కోట్లు డిమాండు చేశారు. . ఆ మొత్తం ఇస్తే డిప్యూటీ మేయర్ పదవీ ఇప్పిస్తామని హామీ ఇచ్చారన్నది బాధిత మహిళ ప్రధాన ఆరోపణ. అంత ఇచ్చుకోలేనని చెప్పడంతో చివరకు రూ.3.70 కోట్లకు బేరం కుదిరిందని.. టికెట్ కూడా ఇప్పించకుండా మోసం చేశారని బాధితురాలు కన్నీటి పర్యంతమవుతున్నారు. ఆమె ఆరోపణలపై స్పందించిన ఎస్సీ కమిషన్ ఆయా అంశాలపై సమగ్ర దర్యాప్తు చేసి ఐదు రోజుల్లో నివేదిక ఇవ్వాలని దీంతోపాటు ఆ ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో కూడా నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.

ఆలూరులో ఖద్దరు పవర్

- విద్యుత్తు పనుల్లో జోక్యం
- వైకాపా, తెదేపా నేతల ఒత్తిళ్లు

ఈనాడు, కర్నూలు: ఆలూరు నియోజకవర్గ పరిధిలో పవన విద్యుత్తు సంస్థల పనుల్లో 'ఖద్దరు' జోక్యంతో ఆయా సంస్థల యాజమాన్యాలు దిక్కుతోచని స్థితిలో పడ్డాయి. తెదేపాకు చెందిన కొందరు స్థానిక నేతలు జోక్యం చేసుకొని దందా చేయడం వివాదాస్పదంగా మారింది. సంస్థ చేపట్టే సివిల్ పనులు తమతోనే చేయించుకోవాలని ఓ వైపు తెదేపా నేతలు, మరోవైపు వైకాపా నేతలు తీవ్రమైన ఒత్తిళ్లు తెస్తున్నారు. ఆస్పరి, చిన్నహోతూరు గ్రామాల పరిధిలో చేస్తున్న పనులను అడ్డగించడంతో వివాదం తలెత్తింది. సోమవారం మధ్యాహ్నం మొదలైన వివాదం రాత్రి వరకు కొనసాగింది.

ఆస్పరి–చిన్నహోతూరు గ్రామాల మధ్య పవన విద్యుత్తు పనులు అడ్డగించిన నాయకులు

- పవన విద్యుత్తు సంస్థల్లో కీలకమైన నిర్మాణ పనులను వైకాపాకు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే దక్కించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ఆయన ఆ పార్టీకి చెందినవారినే పనుల్లో నియమించుకోవడం, వారికే ప్రాధాన్యం ఇస్తుండటంతో వివాదాలకు ఆజ్యం పోసినట్లైంది. ఇప్పటికే పలు ఒప్పందాలు కుదుర్చుకోవడంతో పాటు పనులు ప్రారంభించారు.
- ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా వైకాపాకు చెందిన విరూపాక్షి ఉండగా... తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా వైకుంఠం జ్యోతి ఇటీవల బాధ్యతలు చేపట్టారు. తాము స్థానిక ఎమ్మెల్యే మనుషులమని చెప్పి పలువురు వైకాపా నాయకులు సంస్థలో చేయాల్సిన పనులు ఇప్పటికే దక్కించుకున్నారు. సదరు సంస్థ అద్దె ప్రాతిపదికన తీసుకునే వాహనాలు వైకాపా వారే ఏర్పాటు చేసినట్లు సమాచారం.
- పనులన్నీ వైకాపా వారికే ఎలా కట్టబెడతారని ఆయా సంస్థల యాజమాన్యాలపై స్థానిక తెదేపా నేతలు తిరగబడటం ఉద్రిక్తంగా మారింది. ఇరుపార్టీల వారికి సమాన అవకాశాలు కల్పించాలి.. తొలి ప్రాధాన్యం తెదేపా వారికే ఇవ్వాలని పట్టుబట్టారు. ఆ మేరకు దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే పనులు చేయనివ్వమని హుకుం జారీ చేశారు.
- విషయాన్ని ఆస్పరికి చెందిన తెదేపా నేతలు సోమవారం రాత్రి ఆలూరు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి జ్యోతి దృష్టికి తీసుకెళ్లారు. వివాదం సామరస్యపూర్వకంగా పరిష్కరించుకొనేందుకు వీలుగా సంస్థ ప్రతినిధులు ఇరు పార్టీల నాయకులతోనూ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

(c) eenadu

ఎస్టీయూ రాష్ట్ర సహాధ్యక్షుడిగా గోకారి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఎస్టీయూ రాష్ట్ర సహాధ్యక్షుడిగా గోకారి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు జనార్దన్ తెలిపారు. కడపలో జరిగిన ఎస్టీయూ సమీక్ష సమావేశంలో ఆయన్ను ఎన్నుకున్నట్లు సోమవారం చెప్పారు. ఈసందర్భంగా పలువురు ఉపాధ్యాయులు, జిల్లా ఎస్టీయూ నాయకులు గోకారికి అభినందనలు తెలిపారు.

గోకారి, రాష్ట్ర సహాధ్యక్షుడు

జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవికుమార్, నవీన్ పాటి

యూటీఎఫ్ జిల్లా కమిటీ ఎన్నిక

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : యూటీఎఫ్ జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి లక్ష్మీ రాజా పేర్కొన్నారు. నగరంలోని యూటీఎఫ్ కార్యాలయంలో సోమవారం ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడిగా రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా నవీన్ పాటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు చెప్పారు. సహాధ్యక్షులుగా హేమంత్‌కుమార్, జీవిత, ఆర్థిక కార్యదర్శిగా యెహోషువ, జిల్లా కార్యదర్శిగా తిమ్మన్నను ఎన్నుకున్నారు.

తాగునీటికి తలో సీసా

కర్నూలు జిల్లా పెద్దకడబూరు మండలం కంబళదిన్నె ఎస్సీ ప్రాథమిక పాఠశాలలో తాగునీటి ఎద్దడి వేధిస్తోంది. దీంతో మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు ఇంటి నుంచి సీసాల్లో నీరు తెచ్చుకొని తాగుతున్నారు. పాఠశాలలో నీటి వసతి కల్పించినా ప్రస్తుతం పని చేయడం లేదు. బోరు మరమ్మతులకు గురైంది. పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు 116 మంది విద్యార్థులు చదువుతున్నారు. నిత్యం తాగునీటి ఎద్దడితో సతమతమవుతున్నట్లు విద్యార్థులు వాపోయారు. వంట మహిళలు నిత్యం తమ ఇళ్ల నుంచి నీటిని తెచ్చుకొని వంట చేసే దుస్థితి ఉందని వాపోయారు. తాగునీటి సౌకర్యం కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, పెద్దకడబూరు

బావుల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: జొహరాపురంలోని మూడు పురాతన బావులను అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేలా సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి టీజీ భరత్ ఆదేశించారు. జొహరాపురం సమీపంలోని తప్పెటగేరి, చెన్నకేశవ స్వామి ఆలయం సమీపంలోని బావి, నర్సప్ప బావులను సోమవారం ఆయన నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచే విధంగా ఈ బావులను అభివృద్ధి చేయాలన్నారు. బావుల్లో మట్టి, చెత్త, పిచ్చి మొక్కలు తొలగించి, నీటి నిల్వ సామర్థ్యం పెంచి, రక్షణ గోడలు, సురక్షిత ప్రవేశ మార్గాలు ఏర్పాటు చేయాలన్నారు. ఏక్యాంపు నుంచి కిమ్స్ ఆసుపత్రి వరకు ఉన్న విభాగినిని అభివృద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో నగరపాలక ఇంజినీరింగ్ విభాగ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జొహరాపురంలో పర్యటిస్తున్న మంత్రి టీజీ భరత్, అధికారులు

బాధితులకు తగిన న్యాయం చేస్తాం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : పోలీసు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బాధితులు ఇచ్చే ఫిర్యాదులపై విచారించి చట్టం పరిధిలో న్యాయం చేస్తామని ఎస్పీ విక్రాంత్‌పాటిల్ చెప్పారు. నగరంలోని కొత్తపేటలో ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం స్థానిక పీజీఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 108 మంది బాధితులు ఎస్పీకి తమ సమస్యలు వివరించి ఫిర్యాదు పత్రాలు అందజేశారు. కోర్టులో గాని మున్సిపల్ కార్యాలయంలో గాని ఒప్పంద ప్రాతిపదిక ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.50 వేలు తీసుకుని ప్రభుత్వ ఉపాధ్యాయుడు మోసగించాడంటూ కర్నూలులోని వన్‌టౌన్‌కు చెందిన యుగంధర్ ఫిర్యాదు చేశారు. తన చిన్న కుమారుడు ఇర్ఫాన్‌బాషా కనిపించడం లేదని గడ్డవీధికి చెందిన ఖమురున్నిసా కోరారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్‌నర్సు ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి భాస్కర్ అనే ఉద్యోగి రూ.1.50 లక్షలు తీసుకుని మోసగించాడని బుధవారపేటకు చెందిన రోజారాణి ఫిర్యాదు చేశారు. తన సెల్‌ఫోన్‌కు వచ్చిన పీఎం కిసాన్ లింకును క్లిక్ చేయగా తన బజాజ్ కార్డుతో మూడు సెల్‌ఫోన్లు కొన్నట్లు మెసేజ్ వచ్చి రూ.35 వేలు కట్ అయ్యాయని కర్నూలు మండలం నిడ్జూరుకు చెందిన శివశంకర్ విన్నవించారు. కుమారులు ఆస్తులు పంచుకొని తనను ఇంటి నుంచి గెంటివేశారని కృష్ణగిరి మండలం అమకతాడుకు చెందిన రామలక్ష్మమ్మ ఫిర్యాదు చేశారు.

బాధితురాలి సమస్య వింటున్న ఎస్పీ విక్రాంత్‌పాటిల్

బ్యాటు.. బంతి.. బైక్‌లు

- ఈ నెల 20న టోర్నీ ప్రారంభం
- ఈఎస్ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

ఈనాడు క్రికెట్‌కు రంగం సిద్ధం

ఈనాడు – హైదరాబాద్

కళాశాలల ఆటగాళ్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ టోర్నీ రానే వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కళాశాలల జట్లు బరిలో దిగే ఈఎస్ఎల్ క్రికెట్ కప్ 15వ సీజన్‌కు ఈ నెల 20న తెరలేవనుంది. బీసీసీఐ సీనియర్ సెలెక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో ఈఎస్ఎల్ కప్‌ను ఆవిష్కరించనున్నారు. టోర్నీలో బ్యాటు, బంతితో అసాధారణ ప్రతిభ కనబరిచే క్రికెటర్లకు బైక్‌లు బహుమతులుగా దక్కనున్నాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'లుగా నిలిచే ఆటగాళ్లకు చెరో బైక్ లభించనుంది. ఈఎస్ఎల్ సీజన్-15ను ప్రకటించగానే అద్భుత స్పందన లభించింది. తెలుగు రాష్ట్రాల కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఈనాడు క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాయి. గత నెల 14న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచాయి. సోమవారం దరఖాస్తులకు తుది గడువు కాగా.. సుమారు 1000 జట్లు ఎంట్రీలు నమోదు చేసుకున్నాయి. మొదట తెలుగు రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం ప్రాంతీయ స్థాయి టోర్నీ జరుగుతుంది. ప్రాంతీయ విజేతలు అంతర్ రాష్ట్ర స్థాయి లీగ్‌లో తలపడతాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు గ్రాండ్ ఫైనల్స్‌లో పోటీపడతాయి. విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు.. ప్రతిభావంతులకు బైక్‌లతో పాటు ఆకర్షణీయమైన బహుమతులు లభించనున్నాయి.

EENADU SPORTS LEAGUE 2025
Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY www.mits.ac.in MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

ర్యాలీని ప్రారంభిస్తున్న విద్యుత్తుశాఖ ఎస్ఈ ప్రదీప్‌కుమార్

ఇంధన పొదుపుపై అవగాహన పెంచుకోవాలి

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ఇంధన పొదుపుపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని విద్యుత్తుశాఖ ఎస్ఈ ఆర్.ప్రదీప్‌కుమార్ పిలుపునిచ్చారు. ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యుత్తు ఉద్యోగులు సోమవారం కర్నూలులోని విద్యుత్తు భవన్ నుంచి కలెక్టరేట్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎస్ఈ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్ఏవో చిన్నరాఘవులు, ఈఈ టెక్నికల్ మహేశ్వరరెడ్డి, కర్నూలు డివిజన్ ఈఈ శేషాద్రి, డీఈ కమర్షియల్ విజయభాస్కర్, డీఈఈలు సుబ్బన్న, చంద్రమోహన్, నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడకు తరలిన కానిస్టేబుల్ అభ్యర్థులు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లాలో ఏఆర్, సివిల్ కానిస్టేబుళ్లుగా ఎంపికైన 576 మంది థ్యాంక్యూ సీఎం కార్యక్రమంలో పాల్గొనేందుకు సోమవారం విజయవాడకు బయలుదేరి వెళ్లారు. కర్నూలులోని ఏపీఎస్పీ రెండో పటాలంలో వీరి కోసం ప్రత్యేకంగా 34 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశారు. ఐదు బస్సులను మహిళలకు, 29 బస్సులను పురుష అభ్యర్థులకు కేటాయించారు. కానిస్టేబుల్ అభ్యర్థి వెంట ఓ కుటుంబ సభ్యుడు వెళ్లేందుకు అనుమతించారు. అదనపు ఎస్పీ హుస్సేన్‌పీరా పర్యవేక్షణలో ఏర్పాట్లు చేశారు. అభ్యర్థులంతా మంగళవారం విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో సమావేశమై ధన్యవాదాలు తెలపనున్నారు.

విజయవాడ వెళ్లేందుకు సిద్ధం చేసిన ఆర్టీసీ బస్సులు

సహ్యాద్రి సిందూర.. దిగుబడి భళిరా

- హెక్టారుకు 55 క్వింటాళ్ల ఉత్పత్తి
- మధుమేహులకు ఎక్కువ ప్రయోజనం

పాలు పోసుకున్న వడ్ల గింజలు

సహ్యాద్రి సిందూర బియ్యం

శివమొగ్గ, న్యూస్‌టుడే: రైతన్నలకు ఓ కొత్త వరివంగడం లాభాల రుచిచూపించబోతోంది. కర్ణాటకలోని శివమొగ్గలో విస్తరించిన శివప్ప నాయక వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'సహ్యాద్రి సిందూర' రకం వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. సన్నగా, తేలికపాటి ఎరుపు వర్ణంలో ఉండే ఈ బియ్యంతో వండే అన్నం మధుమేహ సమస్యలు ఎదుర్కొనే వారికి ప్రయోజనకారి. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. ప్రయోగాత్మకంగా సహ్యాద్రి సిందూరను ఎక్కువ మంది రైతులకు చేర్చే లక్ష్యంతో ఎక్కువ వంగడాలను సిద్ధం చేస్తున్నామని కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి తెలిపారు. సహ్యాద్రి సిందూర ఎర్రగా ఉన్నప్పటికీ సోనా మసూరి తరహాలో సన్నగా ఉంటుంది. ఐదేళ్లలో విడుదల చేసిన జ్యోతి, బిళియ రకం వంగడాల జన్యువులు ఉపయోగించి, పలు ప్రయోగాల అనంతరం దీన్ని రూపొందించామని విశ్వవిద్యాలయంలో వరి పరిశోధన విభాగం డైరెక్టర్ డాక్టర్ దుశ్యంత్ కుమార్ తెలిపారు. ప్రతికూల పరిస్థితులు లేకపోతే 120 రోజుల్లోనే 55 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని వివరించారు. ప్రొటీన్, ఐరన్, జింక్, విటమిన్లు, యాంటీ ఆక్సైడ్లు ఎక్కువగా ఉంటాయి.

- సాధారణ వరి సాగుకు అనువైన అన్ని నేలల్లోనూ సహ్యాద్రి రకం వరి పండించవచ్చని నిపుణులు చెబుతున్నారు. నాలుగు నెలల్లోనే కోతకు వచ్చే ఈ పంట.. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చు.

శివమొగ్గలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతానికి విత్తన వరి అందుబాటులో ఉండగా.. భవిష్యత్తులో వాణిజ్య అవసరాలకూ సాగును ప్రోత్సహించనున్నారు.

ఎండు తెగులు.. పప్పుశనగ రైతుల్లో గుబులు

రైతేరాజు

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: రబీలో సాగు చేసిన పప్పుశనగలో ఎండు తెగులు నివారణ చర్యలు చేపట్టాలని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ రామచంద్రప్రసాద్ తెలిపారు. ఈ తెగులు సోకిన మొక్కలు ఒక్కసారిగా కాడలతో పాటు ముడుచుకుపోయి మొక్కలు చనిపోతాయి. వేరు, కాండాన్ని చీల్చి చూసినపుడు గోధుమ లేదా నలుపు రంగులో చారగా కనిపిస్తుంది. ఈ తెగులు కలిగించే శిలీంద్రం విత్తనం, మట్టి ద్వారా వ్యాపిస్తుంది.

- **నివారణ చర్యలు:** ఎండు తెగులు తట్టుకునే రకాలను సాగు చేసుకోవాలి. వేసవిలో లోతు దుక్కులు, పంట మార్పిడి వంటి ఆచారాలను పాటించాలి. జొన్న లేదా ధాన్యం పంటలతో పంట మార్పిడి చేసుకోవాలి. కిలో విత్తనానికి రెండు గ్రాముల కార్బెండజిమ్ లేదా 1.5గ్రాముల టెబ్యుకొనజోల్ లేదా విటావాక్స్‌పవర్ లేదా ట్రైకోడెర్మావిరిడి పది గ్రాముల లేదా సూడోమోనాస్ పది గ్రాములతో విత్తనశుద్ధి చేసుకోవాలి. ఎండు తెగులు నివారించుకోవచ్చు.
- **సమగ్ర పోషక నిర్వహణ:** నత్రజని ఎరువులను అధికంగా వాడరాదు. ఇది తెగులును పెంచుతుంది. భాస్వరం లోపం వల్ల ఆకులు ఎర్రగా మారుతాయి. చలికి మొక్కలు నేల నుంచి భాస్వరం సరిగా తీసుకోలేకపోవడమే ఇందుకు కారణం. ఈ లోపం నివారించేందుకు లీటరు నీటికి 20 గ్రాముల డీఏపీ లేదా 20 గ్రాముల యూరియా పిచికారీ చేయడంతో మొక్కలకు వెంటనే పోషకాలు అందుతాయి. సూక్ష్మపోషకాల పిచికారీతో మొక్కల ఆరోగ్యం మెరుగవుతుంది.
- **రసాయనిక నియంత్రణ:** కార్బెండిజమ్ రెండు గ్రాములు లేదా మాంకోజెబ్ మూడు గ్రాములు లేదా టెబుకోనజోల్ రెండు గ్రాములు లేదా అజాక్సిస్ట్రోబిన్ ఒక మి.లీ. లీటరు నీటిలో కలిపి మొక్కలు మొదలు భాగా తడిసేలా పిచికారీ చేయాలి.

సందేహాలు సమాధానాలు

డా.రమణయ్య, కేవీకే శాస్త్రవేత్త

?: జొన్న పంటలో ఆకులపై రంధ్రాలు పడుతున్నాయి. మొవ్వు చనిపోయి తెల్లకంకి ఏర్పడుతోంది. నివారణ తెలపండి?

- చిన్నవరెడ్డి, బానుముక్కల

✓: జొన్న పంటలో కాండం తొలుచు పురుగు ఆశించి ఉంటుంది. వెంటనే రైతులు క్లోరాంట్రినిలిప్రోల్ 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. లేదా విత్తిన 35 నుంచి 40 రోజుల్లోపు ఎకరాకు నాలుగు కిలోల కార్బోఫ్యూరాన్ గుళికలను కాండపు సుడుల్లో వేయాలి.

?: సెనగ పంటలో కొమ్మలపై గోధుమ రంగు మచ్చలు కనబడుతున్నాయి. నివారణ తెలపండి.

- రామమోహన్‌రెడ్డి, టంగుటూరు

✓: ఆకుమచ్చ తెగులు ఆశించి వర్షాలు రావడంతో ఎక్కువగా సోకుతుంది. నివారణకు ఎకరానికి హెక్సాకొనజోల్ 400 మిల్లీ లీటర్లు లేదా ప్రొపికొనజోల్ 200 మి.లీ. లేదా క్లోరోథలోనిల్ 400 గ్రాముల చొప్పున పిచికారీ చేయడంతో తెగులు నివారించే అవకాశం ఉంటుంది.

- న్యూస్‌టుడే, బనగానపల్లి

లిల్లీ.. లాభాల కల్పవల్లి

లిల్లీ పూల సాగుతో ఆదాయం గడిస్తున్నాడు ఓ రైతు. గోనెగండ్ల మండలంలోని ఎర్రబాడు గ్రామానికి చెందిన పూల భాస్కర్ లిల్లీ పంట సాగుతో రోజూ వారీ ఆదాయం పొందుతున్నారు. వ్యవసాయశాఖ అధికారుల ప్రోత్సాహంతో ఎకరంలో లిల్లీపూల తోట సాగు చేశారు. ఎకరానికి రూ.25 వేలు పెట్టుబడి పెట్టారు. దుక్కులకు రూ.8వేలు, పశువుల ఎరువుకు రూ.15వేలు ఖర్చు చేశారు. మూడు నెలల్లో పంట కోతదశకు వచ్చింది. రోజూ 40 కిలోల దిగుబడి వస్తోంది. కిలో రూ.80 చొప్పున కోడుమూరు చెందిన పూల వ్యాపారులకు విక్రయిస్తున్నారు. రోజూ రూ.3,200 వరకు ఆదాయం వస్తోంది. మూడేళ్ల వరకు పంట కాలం ఉంటుందని.. సుమారు రూ.6.50 లక్షల వరకు ఆదాయం వస్తుందని రైతు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. రైతు భాస్కర్ మాట్లాడుతూ.. 'గతంలో వేరుసెనగ టమాటా, ఉల్లి తదితర పంటలు సాగు చేసే.. నష్టాలు వచ్చాయి. పలు గ్రామాల్లో రైతుల నుంచి పంటల సాగు సంరక్షణ గురించి తెలుసుకున్నా. మా పెద్దల 30 సెంట్లలో మా నాన్న మల్లెపూల సాగు చేస్తున్నారు. కొత్తగా లిల్లీ సాగు చేశా. నిత్యం రూ.3వేల వరకు లాభాలు వస్తున్నాయి' అని తెలిపారు. – న్యూస్‌టుడే, గోనెగండ్ల

లిల్లీ పూల తోటలో రైతు భాస్కర్

భూముల రిజిస్ట్రేషన్‌ల పంచాయితీ

- ఆదోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ఆందోళన
- సబ్ రిజిస్ట్రార్‌తో వాగ్వాదం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని మండలం మండిగిరి పంచాయతీ, సాదాపురం పంచాయతీ పరిధిలోని భూముల క్రయవిక్రయాలకు సంబంధించి ఆదోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కావడం లేదు. పలు సాంకేతిక కారణాల వల్ల ఇలా జరుగుతుందని అధికారులు చెబుతుండటంతో క్రయవిక్రయదారులు సోమవారం ఆందోళనకు దిగారు. కార్యాలయంలో ఆదోని సబ్ రిజిస్ట్రార్‌తో వాగ్వాదానికి దిగారు. క్రయవిక్రయదారులు రాము, మారెన్న, మహదేవ, రాజా, మల్లికార్జున, బసవ తదితరులు మాట్లాడుతూ.. 15 రోజులుగా మండల మండిగిరి, సాదాపురం పంచాయతీ పరిధిలోని భూములు, ఇళ్లు, ఖాళీ జాగాల తదితరాలు రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయానికి వెళ్తే పంచాయతీ పేర్లు చూపించడంలేదని వాపోయారు. ఈ విషయాన్ని ఆదోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని వాపోయారు. తమ సమస్య ఎవరికి చెప్పాలని అధికారిని ప్రశ్నించారు. ఈ విషయాన్ని జిల్లా రిజిస్ట్రార్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని సబ్ రిజిస్ట్రార్ సునంద తెలిపారు.

ఆదోని సబ్ రిజిస్ట్రార్‌తో వాగ్వాదం చేస్తున్న క్రయవిక్రయదారులు

వైకాపా ర్యాలీలో కళాశాల విద్యార్థులు

ర్యాలీలో వైకాపా జెండాలతో పాల్గొన్న విద్యార్థులు

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కర్నూలు నగరంలో సోమవారం వైకాపా నాయకులు చేపట్టిన నిరసన ర్యాలీలో ఓ కళాశాల విద్యార్థులు పాల్గొనడం చర్చనీయాంశమైంది. వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గత రెండు నెలలుగా జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుంచి సేకరించిన సంతకాలతో కూడిన వినతిపత్రాలు కర్నూలుకు చేరాయి. వాటిని అమరావతికి తరలించే సందర్భంగా నగరంలో ర్యాలీ చేపట్టారు. వైకాపా విద్యార్థి విభాగానికి చెందిన కొందరు నాయకులు నగరంలోని ఓ జూనియర్ కళాశాల నుంచి విద్యార్థులను బస్సుల్లో స్థానిక ఎస్టీబీసీ మైదానానికి తరలించారు. అక్కడి నుంచి విద్యార్థుల చేతికి వైకాపా జెండాలిచ్చి.. వారితో నినాదాలు చేయిస్తూ ర్యాలీ నిర్వహించడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

శిక్షణ ఎస్సైలకు స్టేషన్ల కేటాయింపు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు జిల్లాలో ఐదుగురు శిక్షణ ఎస్సైలను (పీఎస్సైలు) పోలీసుస్టేషన్లు కేటాయిస్తూ కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరితో పాటు పదిమంది ఎస్సైలను బదిలీ చేశారు.

ఎల్లెల్సీ ఏం చేస్తుందో

- జనవరి 10న నీటి సరఫరా నిలిపివేత

ఎల్లెల్సీ కింద సాగైన మొక్కజొన్న పంట

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లా పశ్చిమ ప్రాంతం జీవనాడి తుంగభద్ర దిగువ కాలువ (ఎల్లెల్సీ) కింద సాగు చేసిన మొక్కజొన్న చేతికందడం కష్టంగా మారింది. ఖరీఫ్‌లో వేసిన పత్తి అధిక వర్షాలు కుళ్లిపోయింది. దాన్ని తొలగించి 20 వేల ఎకరాల్లో మొక్కజొన్న వేశారు. దుక్కులు, విత్తనం, ఎరువులకు ఎకరానికి రూ.10 వేల నుంచి రూ.15వేల పెట్టుబడి పెట్టారు. పంట వేసి రెండు నెలలు దాటింది. తుంగభద్ర జలాశయం గేట్ల మరమ్మతుల కారణంగా జనవరి 10వ తేదీ నుంచి కాలువకు నీటి సరఫరా నిలిపివేయనున్నారు. అప్పటికీ పంట కంకి దశలో ఉంటుంది. ఈ సమయంలో నీటి తడి ఎంతో అవసరం. కాలువకు నీటి సరఫరా నిలిచిపోతే గింజలు తాలు పోతాయని కల్లుకుంట, పార్లపల్లి, కె.నాగలాపురానికి చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మిరప కాయ దశలో ఉంది. ఈ దశలో నీటి తడులు అవసరం ఎక్కువ. పంట మంచి కాపు దశలో నీటి సరఫరా నిలిచి పంట చేతికందే పరిస్థితి లేదు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

JOBS

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు అకౌంటెంట్ (స్త్రీ. B.Tech/ M.Com) & మార్కెటింగ్ మేనేజర్స్ & ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర: 91604 64972.

EENADU THE e WAY CLASSIFIEDS

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ర్యాలీ చేస్తున్న ఆదోని మొబైల్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు



దీక్షలు చేపట్టిన విజేత దివ్యాంగుల సమైక్య సంఘం సభ్యులు

ఆదోని జిల్లా సాధనకు కదిలొస్తున్న సంఘాలు

- 30 రోజులకు చేరిన రిలే నిరాహారదీక్షలు

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధన కోసం ఆదోని పట్టణం వ్యాపార సంఘాలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, కుల సంఘాల మద్దతు రోజు రోజుకు పెరుగుతోందని.. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జిల్లాగా ప్రకటించాలని ఆదోని జిల్లా సాధన సమితి ఐకాస నాయకులు రఘురామయ్య, కృష్ణమూర్తి గౌడు, రఘురామయ్య, లలితమ్మ, కోదండ, కుంకునూరు వీరేశ్, దస్తగిరినాయుడు, ప్రకాశ్‌జైన్, దేవిశెట్టి ప్రకాశ్ అన్నారు. ఆదోని జిల్లా సాధన సమితి ఐకాస ఆధ్వర్యంలో స్థానిక కోట్ల కూడలి వద్ద చేపట్టిన రిలే నిరాహారదీక్షలు సోమవారం 30వ రోజుకు చేరాయి. విజేత వికలాంగుల సమైక్య సంఘం నాయకులు వీరాంజనేయులు, నందీశ్వర్, దుగ్గెప్ప, హనుమంతరెడ్డి, ఈరన్న, రామాంజనేయులు, పక్కీరప్ప తదితరులు కూర్చొని మద్దతు తెలిపారు. పట్టణ మొబైల్ అసోసియేషన్ నాయకులు, సభ్యులు మద్దతుగా నిలిచారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ర్యాలీ చేపట్టారు. దీక్షా శిబిరానికి వచ్చి తమ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఫయాజ్, కార్యదర్శి రమేశ్, వైస్ ఉపాధ్యక్షుడు సుధా, విజయరాఘవేంద్ర, తిప్పుసుల్తాన్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

విలీనం వద్దు



అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న సర్పంచులు, నాయకులు

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్తగా ఏర్పాటు చేయనున్న పెద్దహరివాణం మండలంలో 16 గ్రామాలను విలీనం చేయొద్దని ఆయా గ్రామాల నాయకులు డిమాండు చేశారు. ఆదోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట సోమవారం అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు.

ఆదోని
• ఆదోని • ఆలూరు • పత్తికొండ

జిల్లా సాధన ఉద్యమానికి వైకాపా ద్రోహం చేస్తోంది

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధన కోసం చేస్తున్న ఉద్యమానికి వైకాపా నాయకులు తీరని ద్రోహం చేస్తున్నారని భాజపా సీనియర్ నాయకులు మధుసూదన్‌శర్మ, నియోజకవర్గ కో-కన్వీనర్ నాగరాజుగౌడ్ ఆరోపించారు. స్థానిక భీమాస్ హాల్లో సోమవారం సమావేశం నిర్వహించారు. ఓ వైపు జిల్లా కోసం సాధన సమితి ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తుంటే.. ప్రజల దృష్టి మరల్చేందుకు అనవసర విషయాలపై మాట్లాడుతోందన్నారు. మీకు చిత్తశుద్ధి ఉంటే.. ప్రత్యక్షంగా ఉద్యమంలో పాల్గొని, వైకాపా ఎమ్మెల్యేల చేత రాజీనామాలు చేయించాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మహదేవా, మాబాషా, రఘు, చెన్నబసప్ప, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు అవగాహన

దేవనకొండ, న్యూస్‌టుడే: మండలంలోని ఓ గ్రామంలో జనవరిలో బాల్య వివాహం చేస్తున్నారనే సమాచారం పోలీసులకు రావడంతో శక్తి టీమ్ ఏఎస్సై పక్రుద్దీన్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శివలింగమ్మ సోమవారం ఆ గ్రామానికి వెళ్లి బాలిక తల్లిదండ్రులతో మాట్లాడారు. బాల్య వివాహంతో కలిగే నష్టాలు వివరించి, అవగాహన కల్పించారు. పోలీసు సిబ్బంది, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

చిప్పగిరి, న్యూస్‌టుడే: ?: చిప్పగిరి మండలంలోని కుందనగుర్తి బీసీ కాలనీలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. పరిసరాలు శుభ్రం చేయాలి. – లక్ష్మీదేవి, కుందనగుర్తి

✔: రెండ్రోజుల్లో గ్రామ పంచాయతీ సిబ్బందితో శుభ్రం చేయిస్తాం.– కొండా పురుషోత్తం, కుందనగుర్తి సర్పంచి

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలోని గోకర్‌జెండా నుంచి దుబ్బగణపతి ఆలయం వరకు రహదారి శిథిలమైంది. మరమ్మతు చేయించగలరు.– రామయ్య, ఆదోని పట్టణం

✔: రహదారిని పరిశీలిస్తాం. నిధులు మంజూరైన వెంటనే రహదారిని మరమ్మతులు చేయిస్తాం. – నాసిర్ హుసేన్, ఇన్‌ఛార్జి కమిషనరు, ఆదోని పురపాలక సంఘం

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ?: ఆదోని మండలం మండిగిరి పంచాయతీ పరిధిలోని భరత్ నగర్‌లో తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నాం. పబ్లిక్ కుళాయిలు ఏర్పాటు చేసి, సమస్య పరిష్కరించండి. – రామలింగ, మండిగిరి పంచాయతీ

✔: కాలనీలో పర్యటించి, ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూస్తాం. – మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శి, మండిగిరి (ఆదోని)

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: లంగరబావి వీధి, విక్టోరియాపేట, హనుమాన్‌పేట ప్రాంతాల్లో తెల్లవారుజామున మూడు గంటలకు తాగునీరు వదులుతున్నారు. సమయం మార్చాలి. – విజయ, ఆదోని

✔: నీటి విభాగం సిబ్బందితో చర్చించి సమస్యకు మార్గం చూపుతాం. – కృష్ణ, కమిషనర్, ఆదోని

తుగ్గలి, న్యూస్‌టుడే: ?: తుగ్గలి వ్యవసాయ కార్యాలయం భవనం చాలా ఏళ్లుగా అసంపూర్తిగా ఉంది. నిధులు కేటాయించి, ప్రజలకు అందుబాటులోకి తేవాలి. – శ్రీనివాసులు, తుగ్గలి

✔: ప్రతిపాదనలు పంపాం, నిధులు మంజూరుకాగానే పనులు చేయిస్తాం. – వెంకటేశ్వర్లు, ఏఈ పీఆర్ తుగ్గలి

సంక్షిప్త సమాచారం

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తి పంచాయతీ కార్మికులకు ఏడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని సీపీఐ మండల, పట్టణ కార్యదర్శులు కృష్ణ, చిన్నమాదులు అన్నారు. సర్పంచి, ఈవోల సమన్వయ లోపంతో కార్మికులకు వేతనాలు అందడంలేదని వారు ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సూదేపల్లి(వెల్దుర్తి), న్యూస్‌టుడే: మండలంలోని సూదేపల్లి గ్రామంలోని ఎంపీపీఎస్, జడ్పీ ఉన్నత పాఠశాలను ఎంఈవో ఇందిర సోమవారం తనిఖీ చేశారు. వంద రోజుల ప్రణాళికను అమలు తీరును పరిశీలించారు. వందశాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు.

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఎస్సీలకు చెందిన భూములపై ఉన్న రెడ్ మార్కును తొలగించాలని [illegible] మండలం గ్రామ దళిత రైతులు అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేశారు. రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు, కార్యదర్శి మల్లికార్జున, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి వెంకప్ప మాట్లాడారు. అనంతరం ఇన్‌ఛార్జి సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నరసన్న, జైపాల్, ఏసన్న, శివ, చిన్న, యోహోవా, శాంతమ్మ, గుంటమ్మ, సువర్ణమ్మ, క్రెరెమ్మ, రోజమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాఠం చదవాలంటే.. పాట్లు పడాల్సిందే

☛ ఆదర్శ పాఠశాలల విద్యార్థులకు ప్రయాణ కష్టాలు
☛ రాకపోకలకు ఆటోలు, సైకిళ్లే దిక్కు

ఒక్క బస్సు.. 250 మంది విద్యార్థులు

ఆస్పరి, న్యూస్‌టుడే: మండలంలోని పుటకలమర్రి గ్రామం వద్ద ఉన్న ఆదర్శ పాఠశాలకు ఆస్పరి, హలిగేర, నగరూరు గ్రామాల నుంచి బస్సుకు వెళ్తారు. పాఠశాలలో 6 నుంచి ఇంటర్ వరకు 600 మంది విద్యార్థులు ఉండగా 250 మందికిపైగా బస్సులో వస్తారు. విద్యార్థి బస్సు ఒకటే ఉంటడంతో విద్యార్థులంతా వేలాడాల్సిన పరిస్థితి నెలకొంది. రోజూ ఇలాగే వెళ్లాల్సి వస్తుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉన్నత చదువుల కోసం పల్లెల నుంచి రాకపోకలు సాగించే విద్యార్థులకు ప్రయాణ కష్టాలు తప్పడం లేదు. గ్రామం నుంచి వెళ్లాలంటే ఆర్టీసీ బస్సులు ఉండవు. ఆటోలను ఆశ్రయించాల్సిందే. లేదంటే సైకిళ్లపై వెళ్లాలి. కొందరు నడుచుకుంటూ కూడా బడికి వెళ్తున్నారు. ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల్లోని ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రయాణ కష్టాలను 'న్యూస్‌టుడే' పరిశీలించింది.

రవాణా సౌకర్యం లేదు

మద్దికెర, న్యూస్‌టుడే: మద్దికెరలోని ఆదర్శ పాఠశాలలో 537 మంది విద్యార్థులున్నారు. మండలంలోని 11 గ్రామాల నుంచి పాఠశాలకు వచ్చి వెళ్తున్నారు. సరైన రవాణా సౌకర్యం లేదు. సైకిళ్లు, కాలినడకన వచ్చి వెళ్తున్నారు. బురుజుల గ్రామానికి చెందిన విద్యార్థులకు మాత్రమే బస్సు సౌకర్యం ఉంది. మిగిలిన ఏ గ్రామాలకూ మండలంలో బస్సు సౌకర్యం లేదు.

తప్పని కాలినడక

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ప్రయాణ కష్టాలు తప్పడం లేదు. పట్టణానికి రెండు కి.మీ. దూరంలో పుచ్చకాయలమడ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి సమీపంలో పాఠశాల ఉంది. మొత్తం 600 మంది విద్యార్థులు ఉండగా.. దూర ప్రాంతాలకు చెందిన పది, ఇంటర్ విద్యార్థినులు వంద మందికి మాత్రం వసతి గృహంలో ఉండేందుకు అవకాశం ఉంది. మిగతా 500 మందిలో సుమారు 200 మందికి

పైగా మండలంలోని దూదేకొండ, పులికొండ, పెద్దహుల్తి, చిన్నహుల్తి, హంద్రి తదితర గ్రామాల నుంచి, మిగతా 300 మంది పత్తికొండ పట్టణం నుంచి పాఠశాలకు వచ్చి వెళ్తున్నారు. రెండు పూటలా వచ్చివెళ్లాలంటే రూ.600లకు పైగా ఆర్థిక భారం తప్పడం లేదు. పట్టణానికి చెందిన పలువురు విద్యార్థులు కాలినడకనే పాఠశాలకు వెళ్లొస్తున్నారు.

బస్సు సమయానికి రాక

ఆలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఆలూరులోని ఆదర్శ పాఠశాలకు మొలగవల్లి గ్రామం నుంచి నిత్యం 40 మంది వెళ్తుంటారు. విద్యార్థులు వెళ్లే సమయానికి గ్రామానికి బస్సు రావడంలేదు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా ఆటోలు మాట్లాడుకొని వారిని మొలగవల్లి గ్రామం నుంచి ఆలూరుకు పంపుతున్నారు. సుమారు 13 కి.మీ. దూరం ఉంటుంది. బస్సు గ్రామానికి ఉదయం తొమ్మిది గంటలకు వస్తుంది. ఆ సమయంలో అక్కడి నుంచి ఆలూరుకు వెళ్లేసరికి పాఠశాల సమయం దాటిపోతోంది. దీంతో ఆటోలోనే పాఠశాలకు వెళ్తున్నామని విద్యార్థులు వెల్లడించారు.

రోజూ సైకిల్‌పై వస్తున్నా - శశాంక్

ఏడో తరగతి, బొజ్జనాయునిపేట

మా గ్రామం నుంచి రోజూ ఎనిమిది మంది ఈ పాఠశాలకు వస్తున్నాం. మాకు రోజూ ఈ దారిలో రాకపోకలు సాగించేందుకు 8 కి.మీ దూరం అవుతుంది. నిత్యం సైకిల్‌పై వస్తున్నా. మార్గమధ్యలో చెడిపోవడం, పంచర్ అయితే ఇబ్బందులు పడక తప్పదు.

వన్నూరు.. ఈ దారిలో వెళ్లలేరు

హొళగుంద మండల కేంద్రం నుంచి వన్నూరు క్యాంప్ వెళ్లే రహదారి నిర్మాణానికి ప్రభుత్వం రూ.4.54 కోట్లతో పనులు చేపట్టేందుకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా గుత్తేదారు పనులు చేపట్టారు. చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో అసంపూర్తిగా నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు ఆ దారిలో ప్రయాణించలేక ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చోట్ల కంకర తేలడంతో రాత్రిపూట ప్రమాదాలకు గురవుతున్నారు. రహదారి నిర్మాణం పూర్తిచేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, హొళగుంద (హాలహర్వి)

చిన్నారులకు బంగారు భవిత అందిద్దాం

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ నెల 21న జరిగే పోలియో చుక్కల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పత్తికొండ తహసీల్దారు హుసేన్‌సాహెబ్, ఎంపీడీవో కవిత అన్నారు. తహసీల్దారు కార్యాలయంలో పుచ్చకాయలమడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాఘవనాయుడు ఆధ్వర్యంలో సోమవారం అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. జరిగిన ఈ సమావేశంలో మండల వైద్యాధికారిణి సుజాత, వైద్య ఆరోగ్య సిబ్బంది సాయిబాబా, రవికుమార్, వరలక్ష్మి, గ్రామ పంచాయతీ ఈవో నరసింహులు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

వెల్దుర్తి, న్యూస్‌టుడే: ఈ నెల 21 నుంచి 23దాక నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో సుహాసిని, రామళ్లకోట పీహెచ్‌సీ వైద్యులు భువనతేజ అన్నారు.

మద్దికెర, న్యూస్‌టుడే: పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతానికి చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైద్యాధికారిణి శ్రీలక్ష్మి, తహసీల్దారు గుండాల నాయక్, ఎంపీడీవో కొండయ్య తదితరులు పేర్కొన్నారు. మద్దికెరలో ఈ నెల 21న జరిగే పోలియో చుక్కల కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

నీటి పొదుపుతో ప్రయోజనం

పెద్దహరివాణం(ఆదోని గ్రామీణం), న్యూస్‌టుడే: నీటిని పొదుపు చేస్తే.. అందరికీ ప్రయోజనమని పలువురు అన్నారు. ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామంలో సోమవారం వాటర్ షెడ్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మొక్కలు నాటి నీరు పోశారు. అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కురుబ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ దేవేంద్రప్ప, వాటర్‌షెడ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దహరివాణంలో అవగాహన ర్యాలీ

అమరజీవి త్యాగం.. అజరామరం

అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం తెలుగు ప్రజలు ఎన్నటికీ మరువలేరని వక్తలు అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో, ఆర్యవైశ్య సంఘం, ఆవోపా ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆదోని, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల్లోని మండలాల్లో కార్యక్రమాలు నిర్వహించారు. – న్యూస్‌టుడే, బృందం

పత్తికొండ గ్రామీణం: కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న ఆర్డీవో భరత్‌నాయక్ తదితరులు

వెల్దుర్తి: పొట్టి శ్రీరాములు, గాంధీ విగ్రహాలకు నివాళి అర్పిస్తున్న ఆర్యవైశ్యులు

ఆదోనిలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన ఆర్యవైశ్య సంఘం నాయకుల నివాళి

పెద్దతుంబళం ఎస్సైగా విద్యశ్రీ

విద్యశ్రీ

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని మండలం పెద్దతుంబళం పోలీసు స్టేషన్ ఎస్సైగా విద్యశ్రీను నియమిస్తూ పోలీసు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆమె శిక్షణ ముగించుకొని తొలిసారిగా ఇక్కడ విధుల్లో చేరనున్నారు. ఇక్కడ ఉన్న ఎస్సై మల్లికార్జునను ఆదోని రెండో పట్టణ పోలీసుస్టేషన్‌కు బదిలీ చేశారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా శ్రీనివాసులు

శ్రీనివాసులు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: తిరుపతిలో జరిగిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభల్లో ఆదోని పట్టణానికి చెందిన శ్రీనివాసులను రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నుకున్నారు. శ్రీనివాసులను ఎస్ఎఫ్ఐ ఆదోని పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు శశిధర్, సంజయ్ అభినందించారు.

ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యుడిగా మహాదేవప్ప

మహాదేవప్ప

ఆదోని విద్య, న్యూస్‌టుడే: కడపలో ఈ నెల 13, 14వ తేదీలలో జరిగిన ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో ఆదోనికి చెందిన ఎస్టీయూ సీనియర్ నాయకుడు మహాదేవప్పను రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్టీయూ ఆదోని, కౌతాళం మండల కమిటీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

వివాదాస్పద స్థలం పరిశీలన

హొళగుంద, న్యూస్‌టుడే: నెరణికి గ్రామంలో వివాదాస్పదంగా మారిన స్థలాన్ని ఆదోని ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ అజయ్‌కుమార్ పరిశీలించారు. గ్రామంలోని 495 సర్వే నంబరులో రైతు భరోసా కార్యాలయం ఎదుట ఇంటి నిర్మాణం చేపట్టరాదని గతంలో గ్రామస్థులు తహసీల్దారు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే నిర్మాణం చేపడుతుండటంతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయన సోమవారం రాత్రి స్థలాన్ని పరిశీలించారు. అంతకముందు ఆయన స్థల పరిశీలనకు వెళ్తుండగా గ్రామస్థులు తహసీల్దారు డౌన్ డౌన్ అంటూ గుమికూడటంతో కొంతసేపు గందరగోళ వాతావరణం నెలకొంది. ఆయన వెంట ఇన్‌ఛార్జి తహసీల్దార్ నిజాముద్దీన్, వీఆర్వో, గ్రామస్థులు ఉన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

హొళగుంద, న్యూస్‌టుడే: హొళగుంద మండల పరిధిలోని కర్ణాటక సరిహద్దు గ్రామం మార్లమడికి అంచున వేదవతి నది నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. ఈ ట్రాక్టర్లను జిల్లా మైనింగ్ శాఖకు అప్పగించినట్లు హొళగుంద హెడ్ కానిస్టేబుల్ ఆదిశేషిరెడ్డి సోమవారం తెలిపారు.

ఆదోని జిల్లాతోనే అభివృద్ధి సాధ్యం

నినాదాలు చేస్తున్న విద్యార్థులు, సభ్యులు

ఆలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: వెనుకబడిన పశ్చిమ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లాతోనే సాధ్యమని ఆదోని జిల్లా సాధన సమితి ఐకాస సభ్యుడు కత్తి రామాంజినేయులు, భూపేష్ పేర్కొన్నారు. ఆలూరులో సోమవారం ఆదోని జిల్లాగా చేయాలంటూ ఐకాస ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగాయి. వారు మాట్లాడుతూ.. కర్ణాటక సరిహద్దులో ఉన్న ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద, హాలహర్వి, చిప్పగిరి, ఆలూరు, ఆస్పరి మండలాల నుంచి కర్నూలుకు వెళ్లాలంటే వ్యయప్రయాసలు పడుతున్నామన్నారు. కార్యక్రమంలో సాధన కమిటీ సభ్యులు చాపల గోపాల్, చంద్రకాంత్‌రెడ్డి, బంగారు రామకృష్ణ, ఎల్లప్ప, రాము, ఏపీయూడబ్ల్యూజే నాయకులు స్వరూప్ కుమార్ పాల్గొన్నారు.

హొళగుంద, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా సాధనకు త్వరలో హొళగుంద జేఏసీగా ఏర్పడి పోరాటం చేస్తామని స్థానికులు షఫీయుల్లా, ఎర్రిస్వామి, ఈరప్ప, ముద్దన్నగౌడ, చంద్రశేఖర్, క్రిష్ణయ్య, రాముడు తెలిపారు. స్థానిక వాల్మీకి కూడలిలో వారు మాట్లాడుతూ.. హొళగుంద నుంచి కర్నూలుకు వెళ్లాలంటే దాదాపుగా 135 కి.మీ. ప్రయాణించాలన్నారు. రానున్న రోజుల్లో పార్టీలు, కులమతాలకు అతీతంగా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో అశోక్, రమేష్, వెంకటేష్, వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

హొళగుంద: మాట్లాడుతున్న స్థానికులు

ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం

పాండురంగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు

ఖాసీంజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా పత్తికొండకు చెందిన పాండురంగారెడ్డి, ఎమ్మిగనూరుకు చెందిన ఖాసీంజీ ఎన్నికయ్యారు. ఆదోనిలో జిల్లా సమితి సమావేశం అనంతరం నూతన కమిటీ ఎన్నిక జరిగినట్లు నాయకులు తెలిపారు. జిల్లా గౌరవాధ్యక్షుడిగా ఆర్‌వీ భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా పి.సంజీవ్, జిల్లా కార్యవర్గ సభ్యుడిగా గణేశ్ ఎన్నికయ్యారని అధ్యక్షుడు తెలిపారు.

విద్యార్థినులతో ఉపాధ్యాయులు

కబడ్డీలో హొళగుంద విద్యార్థినుల ప్రతిభ

హొళగుంద, న్యూస్‌టుడే: హొళగుంద జిల్లా పరిషత్తు పాఠశాల విద్యార్థినులు ఆదోని డివిజన్ పరిధిలో రోటరీ క్లబ్ వారు నిర్వహించిన కబడ్డీ పోటీల్లో ప్రథమ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కబీర్ సాబ్, పీడీ తేజశ్వర్‌రెడ్డి, పీఈటీ అపర్ణ తెలిపారు. ఇటీవల గుంటూరులో జరిగిన 51వ రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీల్లో కర్నూలు బాలికల కబడ్డీ జట్టు మూడో స్థానంలో నిలిచిందన్నారు. ఈ జట్టుకు తమ పాఠశాల విద్యార్థినులు సి.భూమిక, సి.ఐశ్వర్య, పి.అనురాధ, కె.గాయత్రి ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉందన్నారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థినులకు పతకాలు, ధ్రువపత్రాలు అందించి అభినందించారు.

సీఐ నల్లప్ప, ఎస్సై రామాంజనేయులును సన్మానిస్తున్న నెట్టెకల్ గ్రామస్థులు

పల్లెల్లో ఐక్యతగా జీవనం సాగించాలి

నెట్టెకల్(ఆదోని గ్రామీణం), న్యూస్‌టుడే: గ్రామంలో అందరూ ఐక్యతగా జీవనం సాగించాలని ఆదోని తాలుకా సీఐ నల్లప్ప, ఎస్సై రామాంజనేయులు అన్నారు. ఆదోని తాలుకా పోలీసు స్టేషన్‌లో సోమవారం సీఐ నల్లప్ప, ఎస్సై రామాంజనేయులను నెట్టెకల్ గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ఈ నెల 9, 10 తేదీల్లో నెట్టెకల్ గ్రామంలో దేవర ఉత్సవాలు ప్రశాంతంగా జరగడంతో మర్యాదపూర్వకంగా గ్రామస్థులు పోలీసు అధికారులను కలిసి సత్కరించారు.

కోరం లేక పంచాయతీ సమావేశం వాయిదా

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తి మేజర్ పంచాయతీ కార్యాలయంలో సోమవారం జరగాల్సిన అత్యవసర పాలకమండలి సమావేశం వార్డు సభ్యులు రాకపోవడంతో కోరం లేక వాయిదా పడింది. దీంతో ఏడు నెలలుగా వేతనాలు అందక ఎదురుచూస్తున్న కార్మికులకు నిరాశ ఎదురైంది. గుత్తేదారు పేరు ప్రతిపాదించే విషయంలో ఏకాభిప్రాయం రాకపోవడంతో కార్మికులకు జీతాలు అందించలేని పరిస్థితి నెలకొంది. దీంతో పంచాయతీ కార్మికులు విధులు బహిష్కరించి వెల్దుర్తి పోలీసులను ఆశ్రయించారు. పాలకులు, అధికారులు పంచాయతీ కార్మికులతో పోలీసులు చర్చలు జరిపారు. గుత్తేదారు ఏర్పాటు విషయంపై అందరి సమ్మతితో పంచాయతీ కార్మికురాలు భాగ్యమ్మ పేరును ప్రతిపాదించారు. ఈమేరకు సోమవారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం చేపట్టి కార్మికులకు వేతనాలు అందించాలని పంచాయతీ ఈవోకు పోలీసులు సూచించారు. సమావేశానికి సర్పంచి ముత్యాల శైలజ, ఉప సర్పంచి నాయకంటి శ్వేత హాజరయ్యారు. వార్డు సభ్యులు హాజరు కాకపోవడంతో సమావేశం ఈ నెల 17కు వాయిదా వేసినట్లు ఈవో తెలిపారు.

సీఐటీయూ మహాసభలు జయప్రదం చేయండి

జెండా ఆవిష్కరిస్తున్న నారాయణస్వామి

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సీఐటీయూ అఖిల భారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణస్వామి పిలుపునిచ్చారు. ఆలూరులోని పౌరసరఫరా గోదాం దగ్గర విద్యుత్తు కార్మికులు, ఆటో కార్మికుల ఆటోస్టాండు దగ్గర సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణ, మహబూబ్, బాషా, శేఖర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

హొళగుంద, న్యూస్‌టుడే: విశాఖలో ఈనెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు నిర్వహించే సీఐటీయూ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి నాగరాజు, వెంకటేష్ కోరారు. కార్యక్రమంలో ఉలిగప్ప, నాగరాజు, వీరేష్, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

కాళ్లరిగేలా తిరుగుతున్నాం.. కనికరించండి

■ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో బాధితుల గోడు ■ భూ సంబంధ అర్జీలే అధికం

అర్జీలు చేతపట్టి తమ సమస్యలు పరిష్కరించాలని బాధితులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అత్యధికంగా భూ సంబంధ సమస్యలతో అర్జీలు సమర్పిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఏళ్ల తరబడి కాళ్లరిగేలా తిరిగినా అధికారులు పట్టించుకోవటంలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదోని సబ్ కలెక్టర్, పత్తికొండ ఆర్డీవో కార్యాలయాల్లో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని అర్జీలు సమర్పించారు. – న్యూస్‌టుడే, ఆదోని ఎస్కేడీ కాలనీ, పత్తికొండ గ్రామీణం

ఇంటి స్థలం కబ్జా చేశారు

ఆదోని పట్టణ శివారు మండిగిరి ప్రాంతంలో నివాసం ఉంటున్న అక్కాచెల్లెళ్లు సరస్వతి, పద్మావతికి ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాన్ని కొందరు కబ్జా చేశారని వాపోయారు. 2022 సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో ఆర్‌సీబీ 484 నెంబరు కింద ఒక్కొక్కరికి 1.5 సెంట్ల స్థలం ప్రకారం ప్లాట్ నెంబరు 86, 87 నెంబర్లు కింద ఇంటి పట్టాలు ఇచ్చారు. ఇటీవల ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని వెళ్తే ఓ ప్రధాన పార్టీకి చెందిన నాయకుడు ఒకరు మా ఇంటి స్థలాన్ని కబ్జా చేసి బండలు పాతారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

మా కుమారుడు కొడుతున్నాడు

తమ పెద్ద కుమారుడు తమను ఇష్టానుసారంగా తిట్టడంతో పాటు కొడుతున్నాడని ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన ఆనంద్, సుజాత వాపోయారు. తాము అనారోగ్యంతో ఉన్నా వైద్యం చేయించడంలేదన్నారు. తన కుమారుడు, కోడలు ఇంటి మేడపై నివాసం ఉంటున్నారని.. వారిని ఆ ఇంటి నుంచి పంపిస్తే.. కనీసం అద్దెకైనా ఇచ్చి, వచ్చిన అద్దెతో జీవనం సాగిస్తామని కన్నీటి పర్యంతమయ్యారు.

భూమి తక్కువగా చూపుతున్నారు

- పి.లీలావతి, ఎద్దులదొడ్డి (తుగ్గలి)

గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 438లో 5.76 ఎకరాలు కొనుగోలు చేశాం. ఖాతా నెంబరు 779 పాసుపుస్తకం ఉంది. రీ-సర్వే కారణంగా నాకున్న వాస్తవ భూమి విస్తీర్ణం కంటే 0.22 సెంట్లు తక్కువగా చూపుతున్నారు. వేరే వ్యక్తుల పేరుతో 0.22 సెంట్లు నమోదైంది. ఈ విషయమై సర్వేయర్లు, వీఆర్వోలను సంప్రదించాం. ఐదేళ్లుగా తహసీల్దారు, ఏడాదిగా ఆర్డీవో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నాం. అదిగో ఇదిగో అంటున్నారు. సమస్య మాత్రం పరిష్కారం కావటంలేదు.

ఆర్డీవో ఆదేశాలిచ్చినా అమలు కాలేదు

- వెంకటరాముడు, నేలతలమర్రి (దేవనకొండ)

భూ సంబంధ విషయమై మూడేళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా కనికరం రావటంలేదు. గుండ్లకొండ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 815లో సొంత పట్టా పొలం 7.50 ఎకరాలకు గానూ ఆన్‌లైన్‌లో 6.00ఎకరాలు మాత్రమే చూపుతోంది. తప్పులు సరిచేయాలని తహసీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాం. సమస్యను పరిష్కరించాలని ఆర్డీవో ఆదేశించినా అమలుకు నోచుకోవటంలేదు. సమస్య పరిష్కారానికి ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.

ఎమ్మిగనూరు
• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

మొక్కజొన్న రైతులను ఆదుకోవాలి

గోనెగండ్ల, న్యూస్‌టుడే: నకిలీ విత్తనాలు సాగు చేసి తీవ్రంగా నష్టపోయిన మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని సీపీఐ నాయకులు మద్దిలేటినాయుడు, శ్రీరాములు, మాలిక్ డిమాండ్ చేశారు. సోమవారం గోనెగండ్లలో వ్యవసాయాధికారిణి హేమలతకు వినతి పత్రం సమర్పించారు. నకిలీ విత్తనాలు విక్రయించిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. తగిన న్యాయం చేయకపోతే భారీ ఎత్తున ఆందోళన చేపడతామని వెల్లడించారు. రైతులు ఉరుకుంద, రమేష్, రంగస్వామి, నరసింహులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

నిజ బృందావన రూపంలో రాఘవేంద్రుడు

మంత్రాలయం, న్యూస్‌టుడే: సోమవారం ఏకాదశి పురస్కరించుకుని శ్రీమఠంలో నిత్య పూజలను విరామం ఇవ్వడంతో, నిజ బృందావన రూపంలో భక్తులకు రాఘవేంద్ర స్వామి దర్శనం ఇచ్చారు. బృందావనానికి నిర్మాల్యం మాత్రమే చేసి కాషాయ వస్త్రాలు, తులసీ మాలతో అలంకరించి హారతి ఇచ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఎమ్మిగనూరు 8008573824, కోడుమూరు 9885988357, కౌతాళం 8008574913

ఎమ్మిగనూరు: ?: ముగతిపేట రెండో లైన్‌లో నీరు సక్రమంగా రావడంలేదు. - రంగన్న, కాలనీవాసి

✓: సమస్యను పరిష్కరిస్తాం -నీరజ, డీఈ

?: గీతానగర్ కాలనీలో కంకర తేలి రోడ్డు అధ్వానంగా ఉంది. -బాషా, కాలనీవాసి

✓: రహదారికి ప్రతిపాదనలు పెడతాం -నీరజ, డీఈ

గోనెగండ్ల, న్యూస్‌టుడే: ?: లింగందిన్నె గ్రామ ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. రాకపోకలకు కష్టతరంగా ఉంది. రాత్రుల్లో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. - దస్తగిరి, లింగందిన్నె

✓: రహదారి మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం. -శంకర్, పంచాయతీరాజ్ ఏఈ, గోనెగండ్ల

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని పడమర వీధిలో కాల్వలు శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన వస్తోంది. -చరణ్, స్థానికుడు

✓: పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాల్వలను శుభ్రం చేయిస్తాం. - రాఘవేంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మండలంలోని కల్లుకుంట దళితవాడలో చాలా రోజుల నుంచి మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. రాత్రిపూట దోమల బెడద ఎక్కువైంది. -హనుమంతు, కల్లుకుంట గ్రామం

✓: సమస్యను గ్రామ కార్యదర్శి, సర్పంచి దృష్టికి తీసుకెళ్తాం. పంచాయతీలో నిధులను అనుసరించి చర్యలు తీసుకుంటాం. - ప్రభావతీదేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు.

గ్రామ పంచాయతీల పునర్విభజనకు ప్రతిపాదనలు

గోనెగండ్ల, న్యూస్‌టుడే: బొదెపాడు, వీరంపల్లి, పిల్లిగుండ్ల గ్రామాలను కొత్త గ్రామ పంచాయతీల ఎంపికకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు ఎంపీడీవో మణిమంజరి, డిప్యూటీ ఎంపీడీవో అనంతశయన సోమవారం తెలిపారు. మండలంలో తిప్పనూరు పంచాయతీలో బొదెపాడు, బొదెపాడు కాలనీ కలిపి బొదెపాడు పంచాయతీగా, వీరంపల్లి గ్రామాన్ని కొత్త పంచాయతీగా గుర్తించినట్లు చెప్పారు. అలాగే మండలంలో నెరుడుప్పల పంచాయతీలో పిల్లిగుండ్ల గ్రామాన్ని కూడా కొత్త గ్రామ పంచాయతీగా గుర్తించి ప్రతిపాదించినట్లు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామాలు 5కిమీ దూరం, జనాభా ప్రాతిపదికన మూడు కొత్త పంచాయతీలను గుర్తించి జాబితాలను ఉన్నతాధికారులకు పంపినట్లు వెల్లడించారు.

ఇబ్బందులు బడి

★ బస్సు సౌకర్యం లేక అవస్థలు పడుతున్న విద్యార్థులు

పెద్దకడబూరు, కోడుమూరు పట్టణం, ఎమ్మిగనూరు, గోనెగండ్ల, న్యూస్‌టుడే: బడికి వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో మారుమూల గ్రామాల విద్యార్థులు ఆటోల్లో ప్రయాణించాల్సి వస్తోంది. విద్యార్థులకు సరిపడా బస్సులు లేకపోవడంతో పుట్‌పాత్‌పై ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. ఆటో ఛార్జీలు చెల్లించలేని కొందరు విద్యార్థులు సైకిళ్లపై వెళ్లాల్సి వస్తోంది. సోమవారం 'న్యూస్‌టుడే' పరిశీలనతో వెలుగుచూసిన వాస్తవాలు..

రెండు బస్సులు సరిపోక

ఎమ్మిగనూరు ఆదర్శ పాఠశాల కడివెళ్ల గ్రామంలో ఏర్పాటు చేశారు. పాఠశాలలో 600 మంది విద్యార్థులు చదువుతున్నారు. వివిధ గ్రామాల విద్యార్థులు పట్టణానికి చేరుకొని ఇక్కడి నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. ఏడు కిలోమీటర్ల దూరంలో ఉండడంతో కడివెళ్లకు ఆర్టీసీ బస్సులను రెండింటిని తిప్పుతున్నారు. రెండు బస్సులు సరిపోకపోవడంతో ఆటోకు రూ.20 చెల్లించి పాఠశాలకు వస్తున్నారు. మూడు ఆటోల్లో 70 మంది విద్యార్థులు ఎమ్మిగనూరు పట్టణానికి, గుడేకల్లు, శ్రీరామ్‌నగర్, తిమ్మాపురం, ఇతర గ్రామాల విద్యార్థులు తిరుగుతున్నారు.

ఆటో ఖర్చులు అదనం

పెద్దకడబూరు ఆదర్శ పాఠశాలలో చదివే మారుమూల గ్రామాల విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్నారు. కొందరు ఆటోలను అద్దెకు తీసుకొని, మరి కొందరు సైకిళ్లపై వస్తున్నారు. కొందరు లిఫ్ట్ అడుగుతూ పాఠశాలకు చేరుకొనే దుస్థితి ఉంది. కల్లుకుంట, గంగులపాడు, రాగిమాన్‌దొడ్డి, చిన్నకడబూరు, మేకడోన, నౌలేకల్, రంగాపురం, జాలవాడి, కంబళదిన్నె చిన్నతుంబళం, బాపురం, తదితర గ్రామాల విద్యార్థులకు బస్సు సౌకర్యం లేదు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో సీట్లు లేక చాలా మంది ఆటోల్లో వస్తుంటారు. అద్దె ఆటోలకు నెలకు రూ.600 చెల్లిస్తున్నట్లు విద్యార్థులు వాపోతున్నారు.

పరిశీలన

ఆటోలో కిక్కిరిసి వెళ్తూ..

నెలకు రూ.300

గోనెగండ్ల గ్రామానికి 2కిమీ దూరంలో ఆదర్శ పాఠశాల ఉండటంతో సుమారు 200 మంది విద్యార్థులకు ఆటోలే ఆధారం. నెలకు రూ.300 చొప్పున ఆటో ఖర్చులు భరిస్తున్నట్లు విద్యార్థులు వాపోతున్నారు. పెద్దమర్రివీడు నుంచి పది మంది విద్యార్థులు వస్తున్నారు. పిల్లల కోసం ప్రత్యేక బడి బస్సు కేటాయించాలని కోరుతున్నారు.

గుంతల రోడ్డుతో నరకం

నా పేరు హరిచరణ్. 9వ తరగతి చదువుతున్నా. స్వగ్రామం పర్ల నుంచి ఆటోలో పాఠశాలకు వస్తాను. 8 కి.మీ దూరానికి నెలకు ఆటోకు రూ.600 చెల్లిస్తున్నాను. పాఠశాలకు వెళ్లే 2కి.మీ మార్గంలో చాలా గుంతలు ఉన్నాయి. దీంతో ఆటోల్లో వెళ్లేటప్పుడు నరకం కనిపిస్తుంది. వర్షాకాలంలో బురదతో రోడ్డు మరింత దారుణంగా మారుతుంది.

కొత్త జిల్లా పేరిట వైకాపా నాటకాలు - ఎమ్మెల్యే బీవీ

ఎమ్మెల్యే బీవీకి సమస్యలు విన్నవిస్తున్న ప్రజలు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంపై కుట్ర చేసేందుకు వైకాపా నాయకులు నాటకాలు ఆడుతున్నారని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆరోపించారు. సోమవారం బీవీ మాట్లాడుతూ.. వైకాపా హయాంలో 13 మంది కార్మికుల కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించాలని కోరినా అప్పట్లో స్పందించలేదని అన్నారు. ఆదోని జిల్లా కోసం గతంలో వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డిని అడిగారా? అని బుట్టా రేణుక, వైకాపా నాయకులను ప్రశ్నించారు. ఐదేళ్లు పట్టించుకోకుండా ఇప్పుడు జిల్లా గుర్తుకొచ్చిందా? అని నిలదీశారు. అవసరం అనుకుంటే ఎమ్మిగనూరు జిల్లా కేంద్రానికి అన్ని సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు.

● ప్రజా సమస్యలను నెల రోజులలోపు ఆయా శాఖల పరిధిలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. పట్టణంలోని కర్నూలు కల్యాణ మండపంలో సోమవారం నందవరం మండలం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు, పని చేయని తాగునీటి పథకాలు, అందని సాగునీరు, కొత్త పింఛన్లు, ప్రమాదంలో గాయపడిన ఆర్థికసాయం కావాలని యువకులు, కొత్త రేషన్‌కార్డులు, ఇతర సమస్యలపై ప్రజలు విన్నవించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ మల్లయ్య, నందవరం మండల తెదేపా కన్వీనర్ కాశీంవలి, తెదేపా నాయకులు రాముడు, గురుజాల శివారెడ్డి, నారాయణరెడ్డి, వెంకట్రామిరెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

దీక్షలో కూర్చున్న మహిళలు

ఆదోని జిల్లాతోనే ప్రాంతం అభివృద్ధి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: వెనుకబడిన పశ్చిమ ప్రాంత అభివృద్ధి కోసం ఆదోనిని జిల్లా కేంద్రంగా చేయాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళా ఐక్యవేదిక జిల్లా అధ్యక్షురాలు ఈరమ్మ అన్నారు. ఆదోని జిల్లా సాధన కోసం రిలే నిరాహార దీక్షలు సోమవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈరమ్మ మాట్లాడుతూ.. ఆదోనిని జిల్లాగా చేస్తే పశ్చిమ ప్రాంతాల అభివృద్ధికి నిధులు విడుదలయ్యే అవకాశం ఉందన్నారు. ప్రజల సంక్షేమం కోసం జిల్లాను తప్పకుండా చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్, ఖాజా, శేఖర్, కృష్ణ, ఉదయ్, రఘు, అఫ్రిది, బతకన్న, తదితరులు పాల్గొన్నారు.

మానవహారంతో నిరసన

మంత్రాలయం, న్యూస్‌టుడే: ఆదోని జిల్లా ఏర్పాటు చేయాలని భారీ ర్యాలీ నిర్వహించి, మానవహారంతో నిలబడి నినాదాలు చేశారు. నాలుగో రోజు నిరాహార దీక్షలో భాగంగా బీసీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, జేఏసీ కన్వీనర్ రామతీర్థం ఆధ్వర్యంలో వందలాది మంది ప్రజా సంఘాల నాయకులు, బుడగ జంగాల సంఘాల నాయకులు భారీ ర్యాలీగా వచ్చి, కూడలిలో మానవహారంగా నిలబడి నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీసీఎస్ రాష్ట్ర కార్యదర్శి మంచాల లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు సామేల్, రవికుమార్, పలు దళిత సంఘాల నాయకులు ఉన్నారు.

రాఘవేంద్ర కూడలిలో మానవహారం నిర్వహించిన జేఏసీ నాయకులు

మిరప పంటను పరిశీలిస్తున్న ఉద్యానవనశాఖ అధికారి రఘునాథ్

సస్యరక్షణతో నల్లి పేను నివారణ

కౌతాళం, న్యూస్‌టుడే: నల్లిపేను (నల్లతామర)నివారణకు మిరప పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఉద్యానవనశాఖ అధికారి రఘునాథ్ తెలిపారు. సోమవారం 'మిరపను నల్లిపేను వేధిస్తోంది' అనే శీర్షికతో 'ఈనాడు'లో కథనం ప్రచురితం కావడంతో ఉద్యానవనశాఖ అధికారులు స్పందించారు. కౌతాళం మండలంలో కౌతాళం, తోవి, కామవరం గ్రామాల్లో మిరప పంటను పరిశీలించి నల్లిపేను నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. విభిన్న వాతావరణం, పొగమంచు కారణంగా నల్లిపేను ఉద్ధృతమవుతోందని అన్నారు. మిర్చి పొలంలో జిగురు అట్టలు ఎకరాకు 10 చొప్పున ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతులు మౌలాలి, రంగస్వామి, రామలింగప్ప తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు వందనం

నియంత్రికకు రక్షణ గోడ

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణ శివారులోని ఆదర్శ పాఠశాల ఆవరణలో విద్యుత్తు నియంత్రిక తక్కువ ఎత్తులో ప్రమాదకరంగా ఉంది. దీనిపై గత నెల 19వ తేదీన 'ఈనాడు'లో 'పాఠశాల ఆవరణలో ప్రమాదం' అనే శీర్షికతో చిత్ర వార్త ప్రచురితమైంది. సంబంధిత అధికారులు స్పందించి నియంత్రిక చుట్టూ రక్షణ గోడను నిర్మించారు. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

యార్డులో చెత్త కుప్పల తొలగింపు

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యవసాయ మార్కెట్‌లో చెత్తాచెదారం తొలగించకపోవడంతో ఈనెల 11వ తేదీన 'ఆదాయమెంచు..నిర్వహణ పట్టకుంది' అనే కథనం 'ఈనాడు'లో ప్రచురితమవడంతో అధికారులు స్పందించారు. యార్డులో చెత్త, మట్టి కుప్పలను ట్రాక్టరుతో తరలించారు. కూరగాయల మార్కెట్ వద్ద కుళ్లిన కూరగాయల కుప్పలను తరలించకుండా వదిలేశారు. దీంతో కుళ్లి దుర్గంధం వస్తోందని మార్కెట్‌కు వచ్చే రైతులు పేర్కొన్నారు.

గుంతలతో ప్రయాణికులకు అవస్థలు

గోనెగండ్లలో ఎమ్మిగనూరు-కోడుమూరు ప్రధాన రహదారిలో అడుగులోతు గుంతలుపడ్డాయి. గోనెగండ్ల గ్రామ శివారులో విద్యుత్తు ఉపకేంద్రం, జగనన్న కాలనీ, ఎస్సీకాలనీ, తహసీల్దారు కార్యాలయం, పోలీస్‌స్టేషన్ సమీప ప్రాంతాల్లో గుంతలు ప్రమాదకరంగా మారాయి. ఈ రోడ్డులో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. రాత్రుల్లో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రోడ్డుకు మరమ్మతులు చేపడుతున్నా.. కొంత కాలానికే తిరిగి సమస్య పునరావృతమవుతోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. -న్యూస్‌టుడే, గోనెగండ్ల

మురుగు నిండి.. దుర్వాసన పెరిగి

మండలంలోని సోగనూరులో డ్రైనేజీ కాల్వల్లో పూడిక చేరి మురుగు నీరు నిలిచి దుర్వాసన వస్తోందని గ్రామస్థులు వాపోతున్నారు. కాల్వలు శుభ్రం చేయకపోవడంతో చెత్తాచెదారంతో నిండిపోయాయి. ప్రభుత్వ పాఠశాల ముందు ఉన్న డ్రైనేజీ కాల్వ పూర్తిగా పూడిపోయింది. మురుగు కాల్వల్లో పూడికను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు గ్రామీణం

నిర్మాణం ఆగి.. నీరందక ఇబ్బందులు

మండలంలోని గవిగట్టు గ్రామంలో ఓహెచ్చార్ ట్యాంకు నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. ఈ ట్యాంకు నిర్మాణాన్ని గత వైకాపా పాలనలో జల్ జీవన్ మిషన్ పథకం కింద రూ.26 లక్షలతో చేపట్టారు. నిధుల కొరతతో పైప్‌లైన్ పనులు అసంపూర్తిగా నిలిచాయి. బోరు వేశారు. నీళ్లు పడ్డాయి. కూటమి ప్రభుత్వం చొరవ చూపి ట్యాంకును ప్రారంభించాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామంలో సుమారు 3 వేల జనాభా నివసిస్తోంది. తీవ్ర తాగు నీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్నారు. - న్యూస్‌టుడే, పెద్దకడబూరు

ముళ్ల చెట్లతో పొంచి ఉన్న ముప్పు

ఆంధ్ర-తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన తుంగభద్ర నదిపై నాగలదిన్నె వంతెన సమీపంలో ముళ్ల పొదలు పెరిగిపోయాయి. ఏపుగా పెరిగిన ముళ్ల చెట్లతో మలుపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి సమయాల్లో మరింత ఇబ్బందికరంగా ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముళ్ల చెట్లను తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, నందవరం

సంక్షిప్త సమాచారం

కోసిగి, న్యూస్‌టుడే: కోసిగి మండలంలోని రైతులకు యూరియా అందుబాటులో ఉందని, సద్వినియోగం చేసుకోవాలని ఏవో వరప్రసాద్ పేర్కొన్నారు. రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: సాంకేతిక నైపుణ్యంతో ప్రతి ఒక్కరూ ప్రతిభ చాటితే అనుకున్న ఉద్యోగం సాధిస్తారని ఎర్రకోట సెయింట్‌జాన్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ పేర్కొన్నారు. వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో సమావేశాన్ని నిర్వహించారు.

కౌతాళం, న్యూస్‌టుడే: కౌతాళం మండలంలో పలు అభివృద్ధి పనులను సోమవారం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ప్రారంభించారు. మురుగు కాల్వలు, తాగునీటి కుళాయిలు, రహదారి, డ్రైనేజీ నిర్మాణం, తాగునీటి ఏర్పాట్ల పనులను ప్రారంభించారు.

ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పట్టణంలో ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ రోగులకు కంటి వైద్యుడు హేమంత్‌కుమార్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

సి.బెళగల్: ప్రతి ద్విచక్ర వాహనదారుడు శిరస్త్రాణం ధరించి వాహనాలు నడపాలని ఎస్సై వేణుగోపాల్‌రాజ్ పేర్కొన్నారు. పోలకల్ సోమవారం ప్రజలకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు.

గూడూరు, న్యూస్‌టుడే: గూడూరు, కె.నాగలాపురం ఠాణాల ఎస్‌ఐలు బదిలీ అయ్యారు. గూడూరుకు రాజ కుళాయప్ప, కె. నాగలాపురానికి అఖిల్‌కుమార్‌ను నియమిస్తూ డీఐజీ కొయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఎమ్మిగనూరు-గూడూరు రహదారిలో నిరసన తెలుపుతున్న నాయకులు

రహదారి నిర్మించాలని సీపీఐ ధర్నా

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు-గూడూరు రహదారి గుంతల మయంగా మారిందని ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోలేదని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రంగన్న ఆరోపించారు. సీపీఐ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కొండమ్మ చెరువు దగ్గర నుంచి తిమ్మాపురం గ్రామం వరకు ర్యాలీ చేపట్టారు. పదేళ్లయినా రోడ్డు నిర్మించలేదని అన్నారు. సీపీఐ రాజీవ్, విరూపాక్షి, మాధవ్, చిన్న, తారక్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల రాజ్య స్థాపనే ధ్యేయం

గూడూరు, న్యూస్‌టుడే: పెట్టుబడి దారి విధానాన్ని కూల్చి కార్మికుల రాజ్య స్థాపనే ధ్యేయమని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి జె.మోహన్ పేర్కొన్నారు. సోమవారం గూడూరు నగర పంచాయతీ, కె.నాగలాపురంలో సీఐటీయూ జెండాలను ఎగరవేశారు. ఆయన మాట్లాడుతూ విశాఖపట్నంలో నిర్వహించే అఖిల భారత 18వ మహాసభలకు కార్మికులంతా కదలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు రాజశేఖర్, వెంకటేశ్వర్లు, సుంకన్న, రాజు, మధు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతులు

సి.బెళగల్, న్యూస్‌టుడే: సి.బెళగల్ తహసీల్దారు వెంకటలక్ష్మీ, మండల పరిషత్‌లో ఎంపీడీవో రాణెమ్మ అధ్యక్షతన నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 3 వినతులు అందినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ గొనెనాయక్, ఏపీవో రామన్న తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి

సి.బెళగల్, న్యూస్‌టుడే: ఈనెల 21 నుంచి చేపట్టే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పోలకల్ వైద్యాధికారి అనీత్ పేర్కొన్నారు. సి.బెళగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి మిథున్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈవో జ్యోతి, ఉప తహసీల్దారు, పురుషోత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పల్స్ పోలియో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో రాముడులు పిలుపునిచ్చారు. తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం టాస్కుఫోర్సు బృందం సమీక్ష సమావేశం నిర్వహించారు.

సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి అనీత్

పొట్టి శ్రీరాములును స్మరించుకోవాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి రాష్ట్రాన్ని సాధించిన అమరజీవి పొట్టి శ్రీరాములను స్మరించుకోవాలని ఎస్ఎంఎల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మహబూబ్ బాషా అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని సోమవారం కళాశాలలో నిర్వహించారు.

పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీడీవో రాణెమ్మ

సి.బెళగల్, న్యూస్‌టుడే: సి.బెళగల్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాణెమ్మ శ్రీపొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను బలిదానం చేసిన మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు అని గ్రంథాలయాధికారిణి కవితబాయి అన్నారు. ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు.

హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

కోసిగి, న్యూస్‌టుడే: కార్మిక హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని కోసిగి మండల సీఐటీయూ కార్యదర్శి రాముడు ఆరోపించారు. సోమవారం కోసిగిలో సీఐటీయూ నాయకులు, కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా పార్టీ జెండాను ఎగరవేశారు. విశాఖలో నిర్వహించే అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలన్నారు. అంగన్వాడీ యూనియన్ నాయకులు పద్మ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు ప్రారంభం

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: పెద్దకడబూరులో ఉపాధి పనులను తెదేపా రైతు సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రమాకాంతరెడ్డి సోమవారం ప్రారంభించారు. వ్యవసాయ కూలీలు వలసలు వెళ్లకుండా ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నోటీసు

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయుడము ఏమనగా నా క్లయింట్ అయిన మూలింటి సంతోష్ కుమార్, మంత్రాలయం వారు వేముల వేణు గోపాల్ S/o. V.వెంకట స్వామి, మంత్రాలయం అను వారి నుంచి దస్తావేజు నం: 712/2023 ద్వారా షెడ్యూల్ ఆస్తిని కొని విక్రయము పొందినారు. సదరు విక్రయదారు V.విజయభాస్కర్ రావు S/o. V.K.జగన్నాథ రావు, రాయచూరు వారి నుంచి దస్తావేజు నం: 573/1998 ద్వారా షెడ్యూల్ ఆస్తిని కొని విక్రయము పొందినారు. నా క్లయింట్ సదరు లింక్ దస్తావేజు నం: 573/1998ను పోగొట్టుకొన్నాను అని తెలిపి దస్తావేజును అందజేయలేదు. కావున సదరు ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు కాని, హక్కులు కాని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపల క్రింది అడ్రస్‌కు తెలుపగలరు, లేని యెడల ఎవరికి, ఎటువంటి ఆక్షేపణలు, అభ్యంతరములు మరియు హక్కులు లేవని భావించబడును.

షెడ్యూల్

కర్నూలు జిల్లా, ఎమ్మిగనూరు సబ్ జిల్లా మంత్రాలయం గ్రామంలోని సర్వే నెం: 159/1 లోని ప్లాటు నెం: 6, 7, విస్తీర్ణం: 6 సెంట్లు **చెక్కుబంది: తూర్పు:** రోడ్డు, **పడమర:** ప్లాటు నంబరు: 4, 5, **ఉత్తరం:** రోడ్డు, **దక్షిణం:** రోడ్డు

ఇట్లు
M.Jagadiswara Goud, Advocate,
H.No: 18/370, Court Road, Yemmiganur
Mobile: 94403 46080, 70135 47388

పోలీసుల అదుపులో గంజాయి ముఠా

క్రైం కార్నర్

ఎమ్మిగనూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని గంజాయి ముఠా సభ్యులు నలుగురిని పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. గంజాయిని ఎమ్మిగనూరు, నందవరం, పెద్దకడబూరు మండలాల్లో సరఫరా చేస్తున్న ముఠాను అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నారు. పట్టణంతో పాటు గ్రామాల్లోనూ గంజాయి చాప కింద నీరులా విస్తరిస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. ముఠా వెనుక ఎవరున్నారు.. ఎక్కడ నుంచి తెస్తున్నారనే కోణంలో విచారణ చేస్తున్నట్లు తెలిసింది.

దాడి చేసిన వారిపై కేసు

పట్టణంలోని గోనెగండ్ల రహదారిలో గొలుసు దుకాణాలపై సమాచారమిచ్చాడని కడిమెట్లకు చెందిన దస్తగిరిపై కిరణ్, బోయ శీను, వంశీ దాడి చేసినట్లు సోమవారం పట్టణ సీఐ శ్రీనివాసులు తెలిపారు. దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

నెమ్మదిగా నడపమన్నందుకు గొడవ

పట్టణంలో ద్విచక్ర వాహనం డ్రైవింగ్ విషయంలో ఆదివారం గొడవపడిన సయ్యద్, సావుద్‌పై కేసు నమోదు చేసినట్లు సోమవారం పట్టణ సీఐ శ్రీనివాసులు తెలిపారు. ద్విచక్ర వాహన నెమ్మదిగా నడపాలని సయ్యద్, సావుద్‌లతో పవన్‌కుమార్, జగదీష్ అన్నారు. వారు దాడి చేయడంతో పవన్‌కుమార్, జగదీష్‌కు గాయాలైనట్లు చెప్పారు.

క్రీడల్లో మేటి.. పతకాలు పట్టేసి

★ జాతీయ స్థాయిలో రాణిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు

గోనెగండ్ల, న్యూస్‌టుడే: క్రీడలు ఉజ్వల భవిష్యత్తుకు ఉత్తమ మార్గమని గుర్తించారు. పట్టుదలతో వ్యాయామ ఉపాధ్యాయ ఉద్యోగం సాధించారు. క్రీడలపై ఉన్న ఆసక్తితో ఏ పోటీలకు వెళ్లినా పతకం సాధిస్తున్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపి పతకాలను కొల్లగొడుతున్నారు. ఇటీవల జమ్ముకశ్మీర్‌లో జరిగిన జాతీయస్థాయి లాక్రోస్ క్రీడా పోటీలో జట్టు విజయం కోసం కృషి చేసి కాంస్య పతకం సాధించారు. గోనెగండ్ల మండలంలోని కులుమాల ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయులు (పీడీ) శివ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

● కె.శివ స్వగ్రామం డోను మండలంలోని మల్లెంపల్లి. నిరుపేద కుటుంబం. తల్లిదండ్రులు నిరక్షరాస్యులు. ప్రాథమిక, ఉన్నత చదువులన్నీ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లోనే కొనసాగాయి. 2018 డీఎస్సీలో వ్యాయామ ఉపాధ్యాయ ఉద్యోగం సాధించారు.

ట్రోఫీతో శివ

జట్టుకు నాయకత్వం వహించి

ఈనెల 5 నుంచి 7వ తేదీ వరకు జమ్ముకశ్మీర్‌లో జరిగిన సెకండ్ ఫెడరేషన్ కప్పులో ఆంధ్ర పురుషుల జట్టు తరఫున లాక్రోస్ క్రీడలో ప్రతిభ చూపి కాంస్య పతకం సాధించారు. కెప్టెన్‌గా జట్టును పతకం సాధించేలా కృషి చేశారు. కాంస్య పతకం సాధించడంతో ఆంధ్రప్రదేశ్ లాక్రోస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, కర్నూలు అసోసియేషన్ సెక్రటరీ జట్టు సభ్యులను, కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వహించిన శివను అభినందించారు. మండలంలోని విద్యాధికారులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

సాధించిన విజయాలు..

● 2016-17లో మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ 65కేజీల కేటగిరిలో ప్రథమ స్థానం సాధించారు.

● 2019 ఆంధ్ర యూనివర్సిటీలో పరుగు పందెం, లాంగ్‌జంప్‌లో ప్రథమ స్థానం సాధించారు. అలాగే ఆల్ ఇండియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ సాధించారు.

● 2019లో ఆంధ్ర యూనివర్సిటీలో ఎంపీఈడీ చదువులో ప్రతిభ అవార్డు అందుకున్నారు.

● 2021లో ఆల్ ఇండియా సివిల్ కేటగిరి ఎంప్లాయిస్ గేమ్స్‌లో కబడ్డీ, అథ్లెటిక్స్‌లో ప్రతిభ చూపి హరియాణలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు.

ఆదోని To చెన్నై
(వయా ఎమ్మిగనూరు, కర్నూలు, తిరుపతి)
VRCR Travels Brand New
2+1 A/c Sleeper Coach
Starting from 14/12/2025 Sunday

ఆదోని అడ్రసు: DWARAKA TRAVELS 9666761177
VRCR Head Office 9393622234
చెన్నై అడ్రసు: VRCR TRAVELS Koimbeedu 9440068966, 9440368966
చెన్నైలో బస్సు పోవు మార్గం : కోయంబేడు, గిండి, షోలింగనూరు, OMR Road, సిరిసిరి, కీలంబాకం

(c) eenadu

కర్నూలు

•కర్నూలు •పాణ్యం

చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వండి

విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌తో క్రీడాకారిణులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : విద్యార్థులు చదువులో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సూచించారు. దిల్లీలో జరుగుతున్న ఎస్‌జీఎఫ్‌ఐ అండర్-17 అక్వాటిక్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొంటున్న జిల్లా క్రీడాకారులు హేమలత, శ్రుతి, సిరి చేతనరాజ్, పి.లహరి సోమవారం మంత్రి లోకేశ్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంచుకున్న రంగంలో ప్రతిభ చాటుతూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు రేపు

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : స్థానిక సి.క్యాంపు టీజీవీ కళాక్షేత్రంలో ఈనెల 17న పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. విశ్రాంత ఉద్యోగులు హాజరై అవగాహన పెంచుకుని సైబర్ నేరాల పట్ల అప్రమత్తం ఉండాలని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632,
కర్నూలు గ్రామీణం : 85010 05408
ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ : ?: నంద్యాల చెక్‌పోస్టు నుంచి జొహరాపురం వచ్చే వందడుగుల రస్తాలో విద్యుత్తు దీపాలు సరిగ్గా వెలగడం లేదు. - **వికాస్**

?: పందిపాడు, ముజఫర్‌నగర్ వీధుల్లో దోమల బెడద అధికంగా ఉంది. - **స్థానికులు**

✔: విద్యుత్తు దీపాలకు మరమ్మతులు చేపడుతాం. ఫాగింగ్ చేయిస్తాం. - **నగరపాలక అధికారులు**

క్రీస్తు బోధనలు శాంతికి మార్గాలు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఏసుక్రీస్తు బోధనలు ప్రపంచ శాంతికి మార్గాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. క్రిస్మస్ పండగను పురస్కరించుకొని కర్నూలు కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం హైటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జిల్లాలో 129 మంది పాస్టర్లకు ప్రభుత్వం గౌరవ వేతనం కింద రూ.45.15 లక్షలు ఇచ్చిందన్నారు. కలెక్టర్ సిరి, జేసీ నూరుల్ ఖమర్, డీఎండబ్ల్యూవో సబిహా పర్వీన్, క్రైస్తవ మతపెద్దలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి టీజీ భరత్

ధ్యానంతో మానసిక ప్రశాంతత

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : నిత్యం ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు. ఈనెల 21వ తేదీన ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ, రామచంద్ర మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించనున్న కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రాలను నిర్వాహకులు సతీష్‌కుమార్‌తో కలిసి స్థానిక నగర తెదేపా కార్యాలయంలో సోమవారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా సతీస్‌కుమార్ మాట్లాడుతూ.. ఈనెల 21న సి.క్యాంపు సెంటర్‌లోని రామచంద్రమిషన్‌లో ప్రపంచ ధ్యాన దినోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ రోజు రాత్రి 8 గంటలకు సామూహిక ధ్యానం చేయనున్నట్లు వెల్లడించారు.

బడి దూరం.. చదువులు భారం

◆ ఆదర్శ పాఠశాలకు చేరుకునేందుకు విద్యార్థుల అవస్థ
◆ రవాణా సౌకర్యం లేక ఆర్థిక ఇబ్బందులు

630 మందికి వెతలు

బస్సులు, ఆటోల కోసం వేచి చూస్తున్న విద్యార్థులు

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : ప్రభుత్వ ఆదర్శ పాఠశాలల్లో మెరుగైన విద్యా బోధన అందుతుండటంతో.. చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ఇక్కడ చదివించేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ పాఠశాలలో సీటు కోసం పోటీ అధికంగా ఉంది. ప్రజాప్రతినిధులతో సిఫార్సు కూడా చేయిస్తుంటారు. అయితే గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఈ బడి, కళాశాలకు చేరుకునేందుకు సరైన రవాణా సదుపాయం లేదు. దీంతో నిత్యం విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలకు రావడానికి.. సాయంత్రం ఇంటికి వెళ్లడానికి డబ్బు చెల్లించి బస్సులు, ఆటోల్లో ప్రయాణిస్తున్నారు. మరికొందరు ద్విచక్ర వాహనాలు, సైకిళ్లపై చేరుకుంటున్నారు. విద్యార్థి బస్సు ఏర్పాటు చేసి పిల్లల కష్టాలు తొలగించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

కల్లూరు మండలం పెద్దపాడు సమీపంలో ఏపీ మోడల్ స్కూల్, కళాశాల ఉంది. ఈ పాఠశాలకు కల్లూరు గ్రామీణ, పట్టణ ప్రాంతంతో పాటు కోడుమూరు, కర్నూలు మండలాలకు చెందిన విద్యార్థులు వస్తున్నారు. పాఠశాలలో 500 మంది, జూనియర్ కళాశాలలో 230 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. మొత్తం 730 మంది విద్యార్థులుండగా వీరిలో వందమంది విద్యార్థినులు వసతిగృహంలో ఉంటున్నారు. మిగతా వారంతా రోజూ ఇంటి నుంచి వచ్చి వెళ్తున్నారు. వీరిలో చాలామంది రోజూ ఆటోలు, బస్సుల్లో రాకపోకలు సాగిస్తున్నారు. ఇందుకోసం చాలాసమయం వేచి ఉండాల్సి వస్తుండటంతో.. కొందరు సైకిళ్లపై వచ్చి వెళ్తున్నారు.

ఆటోలో ఇబ్బందికరంగా కూర్చుని ఇంటికి వెళ్తూ..

నెలకు రూ.1500 వరకు ఖర్చు

● కల్లూరు పట్టణ పరిధి నుంచి పాఠశాలకు రావాలంటే రోజుకు రానుపోను కనీసం రూ.50 వరకు ఛార్జీలు అవుతున్నాయి. సగటున 200 మంది విద్యార్థులపై ఈ ఛార్జీల భారం పడుతోంది.

● కల్లూరు పట్టణంలోని వీకర్‌సెక్షన్ కాలనీ, ముజఫర్‌నగర్, చౌరస్తా, కర్నూలు నగరంలోని వివిధ కాలనీలకు చెందిన సుమారు వందమంది విద్యార్థులను కుటుంబ సభ్యులు ద్విచక్రవాహనాలపై తీసుకొస్తున్నారు. ఉదయం, సాయంత్రం వచ్చివెళ్లేందుకు ద్విచక్ర వాహనం పెట్రోలు ఖర్చు రూ.100 వరకు అవుతుందని వీరు చెబుతున్నారు.

● మరో 200 మందికిపైగా విద్యార్థులు సుమారు 30 ఆటోల్లో పాఠశాలకు రాకపోకలు సాగిస్తున్నారు. ఒక్కో ఆటోలో 8- 10 మందిని తరలిస్తున్నారు. ఒక్కో విద్యార్థికి నెలకు రూ. వెయ్యి వరకు వసూలు చేస్తున్నారు.

● కొంతమంది విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లో నిల్చుని, వేలాడుతూ ఇబ్బందికరంగా ప్రయాణం సాగిస్తున్నారు.

దేవాదాయశాఖ అధికారులకు తాఖీదులు

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : కర్నూలు దేవాదాయ శాఖ అధికారులు ప్రొటోకాల్ వివాదంలో చిక్కుకున్నారు. ఈనెల 13న నగర శివారులో జరిగిన దేవాదాయశాఖ ఉప కమిషనర్ కార్యాలయం ప్రారంభోత్సవానికి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, దిన్నెదేవరపాడు సర్పంచి మాధవస్వామిని ఆహ్వానించకుండా ప్రొటోకాల్ నిబంధనలు ఉల్లంఘించడం చర్చనీయాంశమైంది. దీనిపై 'కోడుమూరు ఎమ్మెల్యేకు అందని ఆహ్వానం' శీర్షికన 'ఈనాడు'లో ఈనెల 14న ప్రచురితమైన వార్తకు కలెక్టర్ డా. సిరి స్పందించారు. జిల్లా దేవాదాయశాఖ అధికారులు, సంబంధిత ఈవోలకు సంజాయిషీ నోటీసులు ఇవ్వాలనీ డీఆర్వోను ఆదేశించారు. తాఖీదులు అందుకున్న అధికారులు సమాధానం ఇచ్చేందుకు తర్జనభర్జనలు పడుతున్నారు. శ్రీశైల దేవస్థానం ఆధ్వర్యంలో నూతన కార్యాలయ నిర్మాణం, ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. దీంతో ప్రొటోకాల్ బాధ్యతను కూడా ఆ దేవస్థానం అధికారులు నిర్వహించాల్సి ఉంటుందని, కర్నూలు దేవాదాయశాఖ అధికారులపై నెపం మోపడం సరికాదని కొందరు ఈవోలు చెబుతున్నారు.

సభాహక్కుల కమిటీ దృష్టికి : కర్నూలులో దేవాదాయ శాఖ కార్యాలయ ప్రారంభోత్సవంలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి శాసనసభ హక్కుల కమిటీ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిసింది.

స్పందనకు వందనం

రూ.లక్షల వ్యయం.. వ్యాయామం చేయలేం

నగరంలోని వెంకటరమణ కాలనీలో ఉన్న హెడ్ వాటర్ వర్క్స్ వెనుక భాగంలోని ప్రధాన రహదారిలో రూ.లక్షలు వెచ్చించి వ్యాయామ పరికరాలు ప్రారంభంలో సమీప కాలనీ వాసులు వీటిని వినియోగించుకునే వారు. నగరపాలక అధికారులు వీటి నిర్వహణను పట్టించుకోకపోవడంతో పరికరాలు పాడయ్యాయి. వీటి మధ్య పిచ్చిమొక్కలు మొలిచాయి. దీంతో పరికరాలు నిరుపయోగంగా మారాయి. అధికారులు స్పందించి పిచ్చిమొక్కలు తొలగించి.. వ్యాయామ పరికరాలకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కర్నూలు విద్య**

రాళ్లమార్గం.. రాకపోకలకు నరకం

నగరంలోని స్థానిక బళ్లారి రోడ్డు నుంచి రాజీవ్ గృహకల్ప కాలనీకి వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. ఈ మట్టిదారి మొత్తం గుంతలమయమైంది. దీంతో గుంతల్లో మట్టి, రాళ్లు వేశారు. బండ రాళ్లు పెద్ద పరిమాణంలో ఉండటంతో రాకపోకలకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కిందపడిపోతున్నారు. ఈ మార్గంలో మురుగు కాలువలు కూడా లేకపోవడంతో చిన్న వర్షం పడినా దారి మొత్తం బురదగా మారుతోందని స్థానికులు చెబుతున్నారు. కాలనీ ఏర్పడి పదేళ్లు పూర్తయినా సరైన రహదారి కరవైందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నగరపాలక అధికారులు స్పందించి బళ్లారి రోడ్డు నుంచి కాలనీ వరకు సీసీ రోడ్డు నిర్మించాలని విన్నవిస్తున్నారు. **- న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం**

అమరజీవి త్యాగం చిరస్మరణీయం

కర్నూలు బి.క్యాంపు : కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయంలో పర్యావరణ ఇంజినీరు పి.వి.కిషోర్‌రెడ్డి తదితరుల నివాళి

కర్నూలు సచివాలయం : కలెక్టరేట్‌లో అమరజీవి చిత్రపటానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ డా.సిరి, జేసీ నూరుల్ ఖమర్

ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన అమరజీవి పొట్టిశ్రీరాములు చిరస్మరణీయుడని.. ఆయన ఆశయ సాధనకు తెలుగు ప్రజలు కృషిచేయాలని వక్తలు పిలుపునిచ్చారు. పొట్టిశ్రీరాములు వర్ధంతి సందర్భంగా కర్నూలు నగరం, కల్లూరు, ఓర్వకల్లు మండలాల్లోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థల్లో సోమవారం కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఆర్యవైశ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. **- న్యూస్‌టుడే, కర్నూలు బృందం**

కర్నూలు నగరపాలక సంస్థ : నివాళులర్పిస్తున్న నగరపాలక అధికారులు, ఉద్యోగులు

ఓర్వకల్లు : ఎంపీడీవో కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న ఎంపీడీవో నాగఅనసూయ, సిబ్బంది

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

మాట్లాడుతున్న కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : షికారి మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి సూచించారు. డాన్‌బాస్కో సంస్థ ఆధ్వర్యంలో షికారి మహిళలకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు పసుపుల గ్రామంలో ఏర్పాటు చేయనున్న డాన్‌బాస్కో షికారి ప్రాజెక్టుకు సోమవారం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ.. షికారి మహిళలు ఈ కేంద్రంలో ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి పొందాలని కాంక్షించారు. కార్యక్రమంలో డాన్‌బాస్కో సంస్థ డైరెక్టర్ సంజయ్, సిబ్బంది, పసుపుల పంచాయతీ కార్యదర్శి హేమంత్‌కుమార్, వీఆర్వో మద్దిలేటి, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

విద్యుత్తు పొదుపుపై అవగాహన కల్పించండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : జిల్లాలోని వినియోగదారుకు విద్యుత్తు పొదుపుపై అవగాహన కల్పించాలని కలెక్టర్ డా.ఎ.సిరి ఆ శాఖ అధికారులను ఆదేశించారు. కర్నూలు కలెక్టరేట్‌లో సోమవారం 'ఇంధన పరిరక్షణ, సంరక్షణ' వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14 నుంచి 20వ తేదీ వరకు ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహించాలన్నారు. అనంతరం ఇంధన పరిరక్షణ, సంరక్షణపై కలెక్టర్ జిల్లా అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. జేసీ నూరుల్ ఖమర్, ఎస్ఈ ఆర్.ప్రదీప్ కుమార్, డీఆర్వో వెంకటనారాయణమ్మ, డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

వారోత్సవాల ప్రాధాన్యంపై విద్యార్థులకు పోటీలు

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థులకు పోటీలు నిర్వహించినట్లు విద్యుత్తుశాఖ ఎస్ఈ ఆర్.ప్రదీప్‌కుమార్, ఈఈ (టెక్నికల్) మహేశ్వరరెడ్డి తెలిపారు. స్థానిక విద్యుత్తు భవన్‌లో సోమవారం 9, 10వ తరగతి విద్యార్థులకు ఇంధన పొదుపుపై వక్తృత్వ, వ్యాస రచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించారు.

నేడు నగరంలో విద్యుత్తు అంతరాయం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : కర్నూలు నగరంలో మంగళవారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్యలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు కర్నూలు డివిజన్ ఈఈ శేషాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పనుల్లో భాగంగా మహావీర్‌నగర్, సంపత్‌నగర్, చల్లావారివీధి, కొత్త బస్టాండు, సంతోష్‌నగర్ సెక్షన్ పరిధిలో, ఎస్బీఐకాలనీ తదితర ప్రాంతాల్లో సరఫరా ఉండదని వివరించారు.

మాతాశిశు సంరక్షణపై దృష్టి పెట్టండి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల ఆరోగ్య సంరక్షణపై దృష్టి సారించాలని కలెక్టర్ డా.ఎ.సిరి అంగన్‌వాడీ టీచర్లను ఆదేశించారు. అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లకు ప్రభుత్వం అందించిన స్మార్ట్‌ఫోన్లను స్థానిక కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సోమవారం ఆమె పంపిణీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పిల్లకు మెనూ ప్రకారం పోషకాహారం అందించాలన్నారు. ఐసీడీఎస్ పీడీ విజయ మాట్లాడుతూ.. జిల్లాలో 1978 మందికి ప్రభుత్వం స్మార్ట్‌ఫోన్లు అందించిందని తెలిపారు. ఈ ఫోన్లలో ఉన్న యాప్‌లపై వారికి అవగాహన కల్పించినట్లు చెప్పారు. కార్యక్రమంలో సీడీపీవోలు అనురాధ, రాజేశ్వరి, సూపర్‌వైజర్ అనూష, కోఆర్డినేటర్ బాలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు స్మార్ట్‌ఫోన్లు అందజేస్తున్న కలెక్టర్ డా.సిరి

సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ డా.ఎ.సిరి అధికారులను ఆదేశించారు. కర్నూలు కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్, జేసీ నూరుల్ ఖమర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం సమస్యల పరిష్కారంలో పురోగతిపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత కాలంలోగా పరిష్కారం చూపాలని స్పష్టం చేశారు. డీఆర్వో వెంకటనారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కొండయ్య, అనురాధ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఐటీడీపీ నూతన కార్యవర్గం ఎంపిక

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : తెలుగుదేశం పార్టీ అధికారిక సామాజిక మాధ్యమ విభాగమైన ఐటీడీపీ కర్నూలు నియోజకవర్గ నూతన కార్యవర్గ సభ్యులను రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్ సోమవారం అధికారికంగా ప్రకటించారు. కర్నూలు నియోజకవర్గ నూతన ఐటీడీపీ అధ్యక్షుడిగా వేముల కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ఆనంద్, కార్యవర్గ సభ్యులుగా రాంప్రతాప్, శేఖర్ యాదవ్, మనోజ్, వీరేష్‌లను నియమించారు. నూతనంగా ఎంపికైన ఐటీడీపీ నియోజకవర్గ సభ్యులు మంత్రి టీజీ భరత్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి గజమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఐటీడీపీ కర్నూలు పార్లమెంటు నాయకులు గట్టు తిలక్, తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్ విద్యార్థులు సేవాభావం పెంచుకోవాలి

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి, అధ్యాపకులు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : బీఎస్సీ నర్సింగ్ విద్యార్థులు సేవాభావాన్ని పెంపొందించుకున్నప్పుడే భవిష్యత్తులో నర్సులుగా రాణిస్తారని నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి సూచించారు. స్థానిక ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో సోమవారం నిర్వహించిన బీఎస్సీ నర్సింగ్ విద్యార్థుల ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో నర్సులు మంజులారాణి, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి

ఓర్వకల్లు న్యూస్‌టుడే: మండల కేంద్రమైన ఓర్వకల్లులో ఆధార్ అప్‌డేట్ కేంద్రాన్ని తక్షణమే ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి నాగన్న డిమాండు చేశారు. ఓర్వకల్లు సచివాలయాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓర్వకల్లు సచివాలయంలో ఆధార్ అప్‌డేట్ కేంద్రం నాలుగు నెలల నుంచి పని చేయకపోవటంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

పీజీఆర్ఎస్ అర్జీలపై తక్షణం స్పందించండి

ఓర్వకల్లు న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు ఇచ్చే వినతులను పరిశీలించి త్వరగా పరిష్కరించాలని కర్నూలు ఆర్డీవో సందీప్‌కుమార్ ఆదేశించారు. ఓర్వకల్లు తహసీల్దారు కార్యాలయాన్ని సోమవారం ఆయన తనిఖీ చేశారు. పలు దస్త్రాలు పరిశీలించారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారి మన్ననలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దారు విద్యాసాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న ఆర్డీవో సందీప్‌కుమార్

23 వినతిపత్రాల స్వీకరణ

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగర ప్రజలు సమస్యల పరిష్కారం కోసం ఇచ్చే వినతులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని నగరపాలక మేనేజర్ చిన్నరాముడు ఆదేశించారు. ఎస్బీఐ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన 23 వినతులను ప్రజల నుంచి స్వీకరించారు. కార్యక్రమంలో నగరపాలక కార్యదర్శి నాగరాజు, ఆర్వో జునీద్ తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు కాలనీల్లో వసతులు కల్పించండి

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : కల్లూరు పట్టణ పరిధిలోని 36, 37, 41వ వార్డులలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని, శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని, తాగునీటి పైపులైన్లు ఏర్పాటు చేయాలని సీపీఎం నాయకులు డిమాండు చేశారు. ఎస్బీఐ కాలనీలోని నగరపాలక సమావేశ భవనం ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. మేనేజర్ చిన్నరాముడుకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు టి.రాముడు, అలివేలు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

సంక్షిప్త సమాచారం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ఈనెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో నిర్వహించే సీఐటీయూ 18వ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా నాయకులు రాధాకృష్ణ, అంజిబాబు, నగర కార్యదర్శి నరసింహులు, నగేష్ పిలుపునిచ్చారు. నగరంలోని కేకేభవన్‌లో సోమవారం సీఐటీయూ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ఆర్టీసీ బస్టాండులో పని చేసే తొమ్మిదిమంది కార్మికులను కరోనా సమయంలో తొలగించారని.. వారిని విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించినట్లు సీఐటీయూ సహాయ కార్యదర్శి సాయిబాబా, నగర కార్యదర్శి రఫీ తెలిపారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : సీఐటీయూ ఆల్ ఇండియా 18వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం 14 కేంద్రాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆ సంఘం పాత నగర అధ్యక్ష, కార్యదర్శులు అబ్దుల్‌దేశాయ్, విజయరామాంజనేయులు, రాజశేఖర్ తెలిపారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : అనుమతులు లేకుండా, రెన్యువల్స్ చేయకుండా నిర్వహిస్తున్న డయాగ్నొస్టిక్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించినట్లు డీవైఎఫ్ఐ నగర కార్యదర్శి హుస్సేన్ బాషా తెలిపారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : ఆంధ్ర రాష్ట్ర సాధనకు ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు, దేశ మొదటి ఉప ప్రధాని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా స్థానిక రోజావీధిలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించినట్లు రోజా మహిళా ఐక్య సంఘం అధ్యక్షురాలు మీసాల సుమలత తెలిపారు.

ఈదేస్తాం.. పతకాలు సాధిస్తాం

◆ జాతీయస్థాయి పోటీల్లో రాణిస్తున్న విద్యార్థులు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : నగరానికి చెందిన విద్యార్థులు దేవ్‌శృత్‌సాయి, మహమ్మద్ సాకిబ్ ఈత పోటీల్లో సత్తా చాటుతున్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఈత కొలనులో దిగారు. శిక్షణ తీసుకుంటూ.. నిత్యం సాధన చేస్తూ మెలకువలు నేర్చుకున్నారు. పోటీల బాటపట్టి విజయ పథంలో దూసుకెళ్తున్నారు. రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో రాణించి పలు పతకాలు సాధించారు. వచ్చే క్రీడ సీజన్‌లో జాతీయ స్థాయిలో అత్యధిక స్వర్ణ పతకాలు సాధించాలన్న లక్ష్యంతో సాధన చేస్తున్నారు.

దేవ్‌శృత్.. తిరుగులేని ప్రతిభ

నగరంలోని బుధవారపేటకు చెందిన శ్రావణి, అజరతయ్య దంపతుల కుమారుడు వై.దేవ్‌శృత్‌సాయి. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న ఈ విద్యార్థి 2019 నుంచి కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో ఈతలో శిక్షణ తీసుకుంటున్నాడు. ◆ 2023 వరకు జరిగిన 8 రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా తరపున పోటీపడి 15 బంగారు, 25 రజత, 10 కాంస్య పతకాలు సాధించాడు. ◆ 2025 జులై 21 నుంచి 22వ తేదీ వరకు విశాఖలో జరిగిన జాతీయస్థాయి అక్వాటిక్ పోటీల్లో 100, 200 మీటర్ల ఫ్రీస్టైల్, 50 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో రజత పతకాలు అందుకున్నాడు. ◆ ఆగస్టు 1 నుంచి 6వ తేదీ వరకు అహ్మదాబాద్‌లో జరిగిన జాతీయస్థాయి అక్వాటిక్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ◆ ఈ ఏడాది నవంబరులో విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో 200 మీటర్ల వ్యక్తిగత విభాగం, 200, 100 మీటర్ల ఫ్రీస్టైల్‌లో స్వర్ణ పతకాలు గెలుపొందాడు. ◆ నవంబరు 19 నుంచి 20వ తేదీ వరకు వైజాగ్‌లోనే జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో 800 మీటర్ల ఫ్రీస్టైల్‌లో స్వర్ణం, 400 మీటర్ల ఫ్రీస్టైల్, 50, 100 మీటర్ల బ్యాక్‌స్ట్రోక్‌లో రజతాలు, 200 మీటర్ల ఫ్రీస్టైల్‌లో కాంస్య పతకం సాధించాడు. ◆ ఈనెల 1 నుంచి 5వ తేదీ వరకు దిల్లీలో జరిగిన ఎస్‌జీఎఫ్ఐ అండర్-19 జాతీయస్థాయి అక్వాటిక్ పోటీల్లో ఏపీకి ప్రాతినిధ్యం వహించాడు. ◆ ఈనెల 27 నుంచి 29వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరుగనున్న జాతీయస్థాయిలో పోటీ

సాకిబ్.. అలలతో పోటీ

నంద్యాల చెక్‌పోస్టు సమీపంలోని ధనలక్ష్మినగర్‌కు చెందిన జుబేరా, ఆసిఫ్‌పాషా దంపతుల కుమారుడు మహమ్మద్ సాకిబ్. ప్రస్తుతం పదో తరగతి చదువుతున్నాడు. ◆ 2022 నుంచి ఈతలో శిక్షణ పొందుతున్నాడు. ◆ 2024 డిసెంబరులో గుజరాత్‌లో జరిగిన జాతీయస్థాయి అక్వాటిక్ పోటీల్లో ఏపీకి ప్రాతినిధ్యం వహించాడు. ◆ 2025 నవంబరు 2, 3 తేదీల్లో నరసరావుపేటలో జరిగిన రాష్ట్రస్థాయి అక్వాటిక్ పోటీల్లో 100, 200 మీటర్ల ఫ్రీస్టైల్‌లో రజత పతకాలు సాధించాడు. ◆ ఈనెల 1, 2 తేదీల్లో దిల్లీలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రాతినిధ్యం వహించాడు. ◆ 2025 అక్టోబరు 15న విజయవాడలో జరిగిన అసోసియేషన్ రాష్ట్రస్థాయి ట్రయాథ్లాన్ పోటీల్లో షూటింగ్, పరుగు, ఈత ఈవెంట్లలో రజత పతకం అందుకున్నాడు. ◆ 2025 అక్టోబరు 29, 30 తేదీల్లో మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి ట్రయాథ్లాన్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ తరపున పోటీపడి ప్రతిభ చూపాడు.

రాష్ట్రస్థాయి గణిత పోటీల్లో ప్రతిభ

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 13, 14 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ గణిత వేదిక (ఏపీఎంఎఫ్), విజయవాడ అల్లంరాజు ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి గణిత వీడియోల పోటీల్లో కర్నూలు నగరంలోని ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థినులు అకీబా నిదా, షేక్ ఆయేషా ప్రతిభ చూపారని ప్రధానోపాధ్యాయుడు పుష్పరాజ్ తెలిపారు. ఎక్స్‌ప్లోర్ పర్బోలాస్ ఇన్ రిలీఫ్ లైఫ్ అన్న అంశంపై వీరు రూపొందించిన వీడియోకు ప్రముఖుల నుంచి అభినందనలు లభించాయన్నారు. రాష్ట్రస్థాయిలో టాప్-10లో తమ విద్యార్థులు చోటు సంపాదించారని వెల్లడించారు. పాఠశాలలో సోమవారం విద్యార్థినులను అభినందించారు. కార్యక్రమంలో ఏపీ గణిత వేదిక కర్నూలు జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ ఆరిఫ్, విద్యార్థినుల గైడ్ షేక్ షకీలా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు ధ్రువపత్రాలు అందిస్తున్న హెచ్ఎం పుష్పరాజ్, ఆరిఫ్

పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తాం

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : విద్యను అందించి తమ ఉన్నతికి కారణమైన బి.క్యాంపు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని 1984- 85 బ్యాచ్ పూర్వ విద్యార్థులు చెప్పారు. స్థానిక పాఠశాల ఆవరణలో పూర్వ విద్యార్థి, ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపల్ సురేష్‌చంద్ర అధ్యక్షత సోమవారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కృష్ణ, మోహన్, సురేష్, చంద్ర, బి.కృష్ణ, దాసరి గౌడ్, బాషా తదితరులు పాల్గొన్నారు.

సీఆర్ఎంటీలకు కనీస వేతనాలు చెల్లించండి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : సమగ్ర శిక్షా అభియాన్‌లో పనిచేస్తున్న సీఆర్ఎం టీచర్లకు కనీస వేతనాలు చెల్లించాలని సీఆర్ఎంటీల సంఘం జిల్లా నాయకుడు పుల్లన్న ప్రభుత్వాన్ని కోరారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో సీఆర్ఎంటీలు సోమవారం స్థానిక ధర్నాచౌక్ వద్ద ఆందోళన చేపట్టారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు, జేఏసీ రాష్ట్ర కోఛైర్మన్ మహమ్మద్ రఫీ, జిల్లా ఛైర్మన్ రంగన్న, జిల్లా నాయకులు దుర్గప్ప, రామాంజనేయులు, ఉరుకుందు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన కార్యక్రమంలో మాట్లాడుతున్న పుల్లన్న

(c) eenadu

ఈనాడు నంద్యాల

మంగళవారం డిసెంబరు 16, 2025

మేడారం జాతరలో.. ఆళ్లగడ్డ కళావైభవం

ఆళ్లగడ్డ శిల్పుల కళా నైపుణ్యం చూపరులను అబ్బురపరుస్తోంది. కళకు జీవం పోసి.. శిలకు ప్రాణ ప్రతిష్ఠ చేస్తున్నారు. ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరొందిన మేడారం మహా జాతరలో వన దేవతలు కూర్చునే గద్దెల పునర్నిర్మాణ పనుల్లో ఆళ్లగడ్డ శిల్పులు నిమగ్నమయ్యారు. తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో వచ్చే ఏడాది జనవరి 28 నుంచి 31 వరకు జాతర జరగనుంది. రెండేళ్లకోసారి జరిగే జాతర ఏర్పాట్లపై అక్కడి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.. తాత్కాలిక పనులకు స్వస్తి పలికి శాశ్వత నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. 28న సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు, 29న సమ్మక్క తల్లి చిలకల గుట్ట (వనం) నుంచి గద్దెలపైకి చేరుకుంటారు. గద్దెలు, ఆలయ నిర్మాణానికి కావాల్సిన రాళ్ల (100 టన్నుల శాండ్ స్టోన్, తెల్ల గ్రానైట్)ను వైఎస్సార్ కడప జిల్లా రాయచోటి, జమ్మలమడుగు ప్రాంతాల నుంచి తీసుకొచ్చారు. ఒక్కోటి వంద టన్నులకుపైగా ఉంటుంది. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా చెక్కుతున్నారు. ఏకశిల శిల్పాన్ని ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటూ మేడారం తరలించే పనిలో పడ్డారు. **- న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ**

గోడ కూలి.. గోడు మిగిలి

ఆళ్లగడ్డ- అహోబిలం రహదారిలోని బాచాపురం మెట్ట సమీపంలో నల్లవాగు వంతెన ప్రమాదకరంగా మారింది. రక్షణ గోడ కూలిపోవడంతో వాహనదారుల భద్రత ప్రశ్నార్థకమైంది. గతంలో ఇక్కడ ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ద్విచక్ర వాహనదారుడు అదుపుతప్పి వాగులో పడటంతో మృత్యువాత పడ్డారు. నిత్యం అహోబిలానికి వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అధికారులు దృష్టి సారించి వంతెనకు రక్షణ గోడ నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

పేదల దుక్కి.. పెద్దలకు దక్కి

■ ఏడాదిన్నరగా పరిష్కరించని అధికారులు ■ భూ యజమానులకు తప్పని కష్టాలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే : 20 ఏళ్లుగా ఎసైన్డు భూములను సాగుచేసుకుంటున్న రైతులకు యాజమాన్య హక్కులు కల్పిస్తూ.. గత వైకాపా ప్రభుత్వం ఫ్రీహోల్డ్ ఉత్తర్వులు జారీ చేసింది. వీటిని ఆసరాగా చేసుకుని ఆ పార్టీ నాయకులు పెద్దఎత్తున అక్రమాలకు పాల్పడ్డారు. పేదల భూములను చౌకగా రాయించుకున్నారు. అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఎసైన్డు, ఫ్రీహోల్డ్, చుక్కల భూముల రిజిస్ట్రేషన్లను 'కూటమి' ప్రభుత్వం ఆపేసింది. ఫలితంగా పేద రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంట సాగుకు బ్యాంకుల్లో రుణాలు ఇవ్వడంలేదు. వ్యవసాయ పథకాలు అందడం లేదు. పీఎం కిసాన్- పెట్టుబడి సాయం ఖాతాలకు జమ కావడం లేదు.

భూములు(ఎకరాల్లో)	కర్నూలు	నంద్యాల
ఫ్రీహోల్డ్ చేసినవి	37,665.36	65,380.42
అందులో ఎసైన్డ్ భూములు	14,295.54	32,274.26
విలేజ్ సర్వీస్ ఇనామ్	23,028.46	32,454.51
చుక్కల భూములు	339.36	651.65

అడ్డగోలుగా రిజిస్ట్రేషన్లు

ఉమ్మడి కర్నూలు జిల్లాలో 1,03,045.78 ఎకరాలు ఫ్రీహోల్డ్ చేసి రైతులకు యాజమాన్య హక్కులు కల్పించారు. ఇందులో సుమారు 30 వేల ఎకరాలకుపైగా భూముల రిజిస్ట్రేషన్లలో అక్రమాలు జరిగినట్లు గుర్తించినట్లు సమాచారం. 2,284.93 ఎకరాలను రిజిస్ట్రేషన్లు చేయగా.. ఇందులో 1,779.50 ఎకరాలు చట్టబద్ధంగా ఉండగా.. మరో 505.43 ఎకరాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్లలో వ్యత్యాసాలున్నాయని తేల్చారు.

పేదలకు కేటాయించిన ఎసైన్డు భూములను 20 ఏళ్లు నిండిన తర్వాత అమ్ముకోవచ్చంటూ 2023లో వైకాపా ప్రభుత్వం ఫ్రీహోల్డ్ ఆదేశాలిచ్చింది. ఇదే అవకాశంగా వైకాపా నాయకులు అక్రమాలకు తెరతీశారు. ఉత్తర్వులు వస్తాయని తెలిసి ముందుగానే.. రూ.లక్షలు, కోట్ల విలువైన

తక్కువకు కొట్టేశారు

భూముల్ని పేదల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడ్డాక కొనుగోలు చేసినట్లు చూపుతూ అక్రమాలకు పాల్పడ్డారు. కూటమి ప్రభుత్వం దీనిపై విచారణ చేపట్టగా పెద్ద ఎత్తున అక్రమాలు జరిగినట్లు నిర్ధారణ అయ్యింది. దీంతో 2024 ఆగస్టు నుంచి రిజిస్ట్రేషన్లు నిలిపివేసింది. ఫలితంగా సన్న, చిన్నకారు రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

యథేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన

కొన్నిచోట్ల ప్రైవేటు భూములను ఎసైన్డ్ భూములుగా మార్చేసి.. నిషేధిత జాబితాలో చేర్చారు. నిబంధనల ప్రకారం 20 ఏళ్లు పూర్తయినా కొన్ని వేల ఎకరాల ఎసైన్డ్ భూములకు కలెక్టర్లు ప్రొసీడింగ్స్ ఇవ్వలేదు. చుక్కల భూముల జాబితా నుంచి భూములను తొలగించి.. ఫ్రీహోల్డ్ చేశారు. వాటికి రిజిస్ట్రేషన్లు, ఇతర లావాదేవీలు జరగడం లేదు. మరోవైపు భూ బదిలీ చట్టాన్ని ఉల్లంఘించి వేల ఎకరాల్ని ఫ్రీహోల్డ్‌గా మార్చేశారు. వైకాపా నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి రెవెన్యూ అధికారులు ఎసైన్‌మెంట్ రికార్డులు లేకపోయినా ఫ్రీహోల్డ్ చేసేశారు. ఆర్ఎస్ఆర్ పుస్తకాల్లో ఉండే విస్తీర్ణానికి మించి ఫ్రీహోల్డ్ కింద మార్చారు.

పొట్టిశ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి ఫరూక్, కలెక్టర్ రాజకుమారి

పొట్టిశ్రీరాములు ఆశయ సాధనకు కృషి చేయాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు పొట్టిశ్రీరాములు చేసిన మహోన్నత త్యాగం ఎప్పటికీ మరువలేనిదని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని నంద్యాలలోని సంజీవనగర్ గేట్‌లో ఆయన విగ్రహానికి కలెక్టర్ రాజకుమారితో కలిసి మంత్రి ఫరూక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కమిషనర్ శేషన్న, తహసీల్దారు శ్రీవాణి, ప్రజా సంఘాల నాయకులు, ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అరచేతిలో గ్రామ స్వరాజ్యం

పల్లెల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా రూ.కోట్లు ఖర్చు చేస్తున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 973 పంచాయతీలున్నాయి. ఆయా గ్రామాల్లో ఏఏ పనులకు ఎంత ఖర్చు చేశారు.. ఏఏ పరికరాలు కొనుగోలు చేశారు.. తదితర వివరాలు ఇన్నాళ్లు గుట్టుగా ఉంచుతున్నారు. అధికారులను అడిగినా సమాచారం ఇవ్వరు. ఈ నేపథ్యంలో 'గ్రామ సమాచారాన్ని' ప్రజలకు అందుబాటులోకి తెస్తూ కేంద్ర ప్రభుత్వం 2020లో 'గ్రామ స్వరాజ్' యాప్‌ను తీసుకొచ్చింది.

ఏడాది	వసూలైన పన్నులు (రూ.కోట్లు)	వచ్చిన నిధులు (రూ.కోట్లు)
2020–21	21.10	152
2021–22	22.76	148
2022–23	19.15	79
2023–24	16.95	123
2024–25	19.60	61

● చరవాణిలో 'ప్లేస్టోర్' ద్వారా ఈ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని రాష్ట్రం, జిల్లా, మండలం, పంచాయతీల వివరాలు తెలుసుకోవచ్చు. అప్రూవ్ యాక్టివిటీస్‌పై క్లిక్ చేస్తే పంచాయతీల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, ఇతర పనులకు ఎంతెంత నిధులు వెచ్చించారో కనిపిస్తుంది.

● ఒక్కోసారి ఇందులో సమాచారం కనిపించకపోవచ్చు. మళ్లీ వెనక్కి వచ్చి ఫైనాన్షియల్ ప్రోగ్రెస్‌ను ఓపెన్ చేయాలి. ఇందులో మనకు కావాల్సిన ఆర్థిక సంవత్సరాన్ని ఎంపిక చేసుకుంటే ఆ పంచాయతీకి ఎన్ని నిధులు వచ్చాయి... ఎంత ఖర్చు చేశారు.. ఏఏ పనులకు వెచ్చించారు.. తదితర వివరాలను చిటికెలో తెలుసుకోవచ్చు. **- న్యూస్‌టుడే, ఆత్మకూరు**

పశువులకో వసతి గృహం

గ్రామీణ ప్రాంతాల్లో పాడి పశువుల పెంపకాన్ని ప్రోత్సహించడంతో పాటు రైతులకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా నియోజకవర్గానికి ఒక పశువుల వసతిగృహం నిర్మించి వాటి సంరక్షణకు చర్యలు చేపట్టనుంది. గతంలో తెదేపా హయంలో కల్లూరు మండలం తడకనపల్లెలో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేశారు.. ఇప్పటికీ కొనసాగుతోంది.

తడకనపల్లెలో తెదేపా హయాంలో ఏర్పాటు చేసిన పశువుల వసతి గృహం

జిల్లా	ఆవులు, గేదెలు (లక్షల్లో..)
కర్నూలు	3.62
నంద్యాల	3.42

● ఒక్కో వసతిగృహానికి రూ.10 లక్షలు కేటాయించనున్నారు. పశు పోషణ, రక్షణకు వీటిని ఏర్పాటు చేయనున్నారు. ఒక్కోచోట 30 వరకు పశువులను పెంచేందుకు వీలుగా అందుబాటులోకి తీసుకురానున్నారు. నీరు, పశుగ్రాసంతోపాటు పాలు పితికే యంత్రాలు, గడ్డి కోసే మిషన్లు ఉంటాయి. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లిన రైతుల పశువులతో పాటు రహదారులపై తిరిగేవాటికి ఇక్కడ వసతి కల్పించనున్నారు.

● పశువుల వసతిగృహాల నిర్వహణ బాధ్యతను మహిళా రైతు సంఘాలకు అప్పగించాలని నిర్ణయించారు. పేడ నుంచి బయోగ్యాస్, పాల ఉత్పత్తి, సేంద్రియ ఎరువుల తయారీ ద్వారా ఆదాయాన్ని తీసుకురానున్నారు.

- న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

కదలలేడు కాపాడండి

సంజామల మండలం కానాల గ్రామానికి చెందిన నడిపెన్న, దేవమ్మ దంపతుల కుమారుడు దేవకుమార్‌కు 11 ఏళ్లు. మాటలు రావు.. కనీసం నడవలేని పరిస్థితి. మంచానికే పరిమితమవడంతో తల్లిదండ్రులు నిత్యం ఓ కంట కనిపెట్టుకుని సేవలు చేస్తున్నారు. దివ్యాంగుల పింఛను రూ.15 వేలు మంజూరు చేయాలంటూ ఏడాది కిందట దరఖాస్తు చేసుకున్నారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం అతనికి రూ.6 వేల పింఛను వస్తోందని.. రూ.15 వేలు మంజూరు చేస్తే కుటుంబానికి ఆసరాగా ఉంటుందని నడిపెన్న పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం అధికారులను కలిసేందుకు వస్తే మళ్లీ రావాలంటూ వెనక్కి పంపారని చెప్పారు. గత కొన్ని నెలలుగా కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా ప్రయోజనం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా స్పందించి ఆదుకోవాలని విన్నవించారు.

కుమారుడితో దేవమ్మ, నడిపెన్న

- న్యూస్‌టుడే, నంద్యాల రైతు నగరం

ఖజానాకు కన్నం

■ రూ.కోటికి పైగా నిధుల స్వాహా

నంద్యాల, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ ఉప ఖజానా కార్యాలయం ఆర్థిక అవకతవకలకు నెలవైంది. దాదాపు రూ.కోటికి పైగా నిధులు పక్కదారి పట్టాయి. ఈ నెల మొదటి వారంలో కార్యాలయంలో ఆడిటింగ్ సందర్భంగా ఉప ఖజానాకు కేటాయించిన మొత్తం, విత్ డ్రా చేసిన మొత్తానికి తేడా రావడాన్ని తనిఖీ అధికారులు గుర్తించారు. ఆడిట్ అధికారుల నివేదిక ఆధారంగా ఆళ్లగడ్డ ఉప ఖజానాలో ఎస్టీవో సుశీల, సీనియర్ సహాయకులు వెంకట్రావు, పద్మలతలను సస్పెండ్ చేశారు. మరో ముగ్గురికి షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు సమాచారం.

ఏళ్లుగా సాగిన అక్రమాలు

వైద్యారోగ్య శాఖలో సీనియర్ సహాయకుడిగా పని చేస్తున్న ఇంతియాజ్ అలీ ఖాన్ 2019 నుంచి 2025 వరకు అహోబిలం, రుద్రవరం పీహెచ్‌సీల్లో విధులు నిర్వహించారు. నలుగురు లబ్ధిదారులకు సంబంధించిన జీతాల బిల్లులను తన సమీప బంధువు పేరుతో ఉన్న బ్యాంకు ఖాతాతో అనుసంధానం చేసి, వాటిపై డీడీవో సంతకంతో ఉప ఖజానా కార్యాలయంలో సమర్పించేవారు. నలుగురికి ఒకటే బ్యాంకు ఖాతా ఉన్నా ఉప ఖజానా అధికారులు, ఇటు పీహెచ్‌సీల డ్రాయింగ్ అధికారులు గుర్తించకపోవడం గమనార్హం. నలుగురికి చెందిన జీతం డబ్బులు నేరుగా ఇంతియాజ్ సమీప బంధువు ఖాతాకు వెళ్లడం, దాన్ని ఇంతియాజ్ డ్రా చేసుకున్నట్లు తెలుస్తోంది. ఏళ్లుగా సాగిన ఈ అక్రమాల్లో ఉప ఖజానా, వైద్య ఆరోగ్య శాఖ డీడీవోల ప్రమేయం కూడా ఉందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపితే వాస్తవాలు బయటకు వచ్చే అవకాశాలున్నాయి. ఆళ్లగడ్డ ఉప ఖజానాలో జరిగిన స్కామ్ రూ.కోటి కంటే అధికంగా ఉండవచ్చన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

డీఎస్పీకి ఫిర్యాదు

వైద్య, ఆరోగ్య శాఖ సీనియర్ సహాయకుడు తమకు తప్పుడు పత్రాలు సమర్పించి ఆర్థిక అవకతవకలు జరిగేలా చేశాడంటూ ఉప ఖజానా ఉద్యోగులు ఆళ్లగడ్డ డీఎస్పీ కె.ప్రమోద్‌కుమార్‌ను ఆశ్రయించారు. ఇందులో తమ తప్పు లేదని, సదరు ఉద్యోగే మోసం చేశాడని వారు ఫిర్యాదు చేశారు. దీనిపై డీఎస్పీ స్పందిస్తూ ఉద్యోగులు ఇచ్చిన ఫిర్యాదును పరిశీలిస్తున్నామని, విచారణ చేస్తామన్నారు.

ఆదర్శ బడిదొడుకులు

■ వసతి సౌకర్యం లేక అవస్థలు

నంద్యాల పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు 484 మంది విద్యార్థులున్నారు. నంద్యాల పట్టణంతో పాటు కానాల, చాపిరేవుల, పుసులూరు,

మిట్నాల తదితర గ్రామాల నుంచి విద్యార్థులు వస్తుంటారు. విద్యార్థులు ఆటోలు, సైకిళ్లలో వస్తున్నారు. కిలోమీటర్ల దూరం నుంచి సమయానికి చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. **- న్యూస్‌టుడే, నంద్యాల గాంధీచౌక్, బొమ్మలసత్రం, రైతునగరం**

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంత విద్యార్థుల సౌకర్యార్థం ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేశారు. పేద విద్యార్థులకు ఉత్తమ విద్య అందించేలా వీటిని అందుబాటులోకి తీసుకొచ్చారు. పరీక్ష నిర్వహించిన విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తారు. కేవలం 100 మంది బాలికలకు మాత్రమే వసతి సౌకర్యం ఉంది.. మిగిలిన వారు సొంత వాహనాల్లో రావాల్సిందే. పాఠశాలలన్నీ ఊరికి దూరంగా ఉండటం.. బస్సు సౌకర్యం అంతంతమాత్రంగానే ఉండటంతో విద్యార్థులు ఆటోలు, సైకిళ్లపై కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది.

మొత్తం	నంద్యాల	కర్నూలు
పాఠశాలలు	20	16
విద్యార్థులు	6,589	5,820

వంద మందికే వసతి

● ఆదర్శ పాఠశాలల్లో ఆరు నుంచి ఇంటర్మీడియట్ వరకు తరగతులు నిర్వహిస్తున్నారు. ఆరు నుంచి పది వరకు.. ఒక్కో తరగతిలో 100 మంది విద్యార్థులు ఉంటున్నారు. రెండు సెక్షన్లు ఉండగా.. ఒక్కోదాంట్లో 50 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.

● ఇంటర్మీడియట్‌లో నాలుగు కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఒక్కో కోర్సులో 40 మంది ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 12,409 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.

● ఒక్కో పాఠశాలలో కేవలం వంద మంది బాలికలకే వసతి సౌకర్యం ఉంది.. దీంతో వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థినులు ఆటోల్లో ఎక్కువగా వస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆటో చోదకులు పిల్లలను అందులో కుక్కేసి తీసుకొస్తున్నారు. దీంతో ఎప్పుడేం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు.

బాధితులకు అండగా నిలవాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని.. వినతులను సత్వరం పరిష్కరించి బాధితులకు అండగా నిలవాలని కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. స్థానిక పీజీఆర్ఎస్ హాలులో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జేసీ కార్తీక్‌తో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ వినతులు స్వీకరించారు. మొత్తం 267 అర్జీలు అందాయి. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి దరఖాస్తుపై ప్రత్యేక దృష్టి సారించి సమయ పాలనతో పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటివరకు 47,805 అర్జీలు రాగా.. 42,422 వరకు పరిష్కరించినట్లు తెలిపారు. డీఆర్వో రాము నాయక్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ సునీల్ షొరాణ్

పీజీఆర్ఎస్‌కు 107 ఫిర్యాదులు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : పట్టణంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు 107 ఫిర్యాదులు వచ్చాయి. బాధితుల నుంచి ఎస్పీ సునీల్ షొరాణ్ స్వయంగా వినతులు స్వీకరించి సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులతో మాట్లాడారు.

ఐదు పదుల అతివ.. ఆటలో విజయ బావుటా

గృహిణులు.. ఐదు పదుల వయస్సు దాటింది.. అయితేనేం ఆటల్లో విజయ బావుటా ఎగరేస్తున్నారు. ఈ నెల 13, 14వ తేదీల్లో బాపట్లలో నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు జరిగాయి. అందులో ఆదోని నుంచి ఆరుగురు మహిళలు పతకాలు సాధించారు.. చిన్నచిన్న అనారోగ్య సమస్యలు దరి చేరాయి.. వాటి నియంత్రణకు మైదానం బాట పట్టారు.. నిత్యం వ్యాయామం, యోగా సాధన వారిని క్రీడల వైపు నడిపించాయి. ఆరోగ్య జాగ్రత్తలు పాటించడంతో పాటు క్రీడా రంగంలో తమదైన శైలిలో ప్రతిభ చాటుతున్నారు. ఎక్కడ పోటీలు జరిగినా పాల్గొంటూ.. పతకాలు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

- న్యూస్‌టుడే, ఆదోని పాత పట్టణం

పుష్పవతి.. సాధనతో కీర్తి

పుష్పవతి.. నిత్యం నడక, యోగా సాధన అలవాటుగా మార్చుకున్నారు. ఇదే మాస్టర్ అథ్లెటిక్స్ క్రీడల్లో పాల్గొనేలా చేసింది. ఇప్పటి వరకు నెల్లూరు, తిరుపతిలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. స్వర్ణం మూడు, రజతం 4 పతకాలు అందుకున్నారు. ఇటీవల బాపట్లలో జరిగిన పోటీల్లో 50 ప్లస్ విభాగంలో లాంగ్‌జంప్‌లో రెండో స్థానం, 5 కి.మీ. నడకలో స్వర్ణం, షాట్‌పుట్‌లో మూడో స్థానం, మహిళల రిలేలో స్వర్ణం సాధించారు. "రోజు వారీ సాధన, క్రీడల వల్ల మధుమేహం నియంత్రణలోకి వచ్చింది. పనుల్లో నీరసించడం, శక్తి కోల్పోతున్నాననే భావన ఉండేది. ఇప్పుడా సమస్యలు లేవు. ఎంతో చలాకీగా పనులు చేసుకుంటున్నా. రోజూ ఇంటి పనితో పాటు నిత్యం వ్యాయామానికి సమయం కేటాయిస్తున్నట్లు" పుష్పవతి చెబుతున్నారు.

మీనాక్షి విజేతగా నిలిచి

గైక్వాడ్ మీనాక్షి.. నడకతో దినచర్య ప్రారంభిస్తారు. గంట పాటు యోగా సాధన చేస్తారు. ఇప్పటి వరకు నాలుగు సార్లు రాష్ట్ర, మూడు సార్లు జిల్లా స్థాయి పోటీల్లో మెరిశారు. ఇటీవల బాపట్లలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో 50+ విభాగంలో ఐదు కి.మీ. నడక, జావెలిన్, డిస్కస్ త్రోలో మూడు బంగారు పతకాలు సాధించారు. "నిత్యం నడక, యోగా సాధన ప్రారంభించాక బరువు తగ్గుతూ వచ్చా.. ఎలాంటి అనారోగ్య సమస్యలు దరి చేరకుండా ఆనందంగా ఉన్నా.. ఐదు స్వర్ణాలు, వెండి, కాంస్య పతకాలు అందుకున్నా" అంటున్నారు మీనాక్షి.

నిర్మలమైన గెలుపు

గృహిణి నిర్మల.. నిత్యం ఉదయం నడకకు వెళ్లినప్పుడు అక్కడ కొందరు పరిచయమయ్యారు. క్రీడల గురించి తెలిసి ఆసక్తి పెంచుకున్నారు. బాపట్లలో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. మహిళల 55 ప్లస్ విభాగంలో 800 మీటర్ల పరుగు పందెంలో వెండి, ఐదు కి.మీ. నడకలో వెండి, లాంగ్‌జంప్‌లో రెండో స్థానం సాధించారు. "ఓ వైపు ఇంటి పనులు చేయడంతో పాటు మరోవైపు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు పాటిస్తున్నా. నిత్యం నడక సాధనతోనే ఇదంతా సాధ్యమైంది. గతంలో థైరాయిడ్ సమస్యలతో ఇబ్బంది పడేదాన్ని. . ఇప్పుడు వ్యాయామం, క్రీడా పోటీల్లో పాల్గొనడంతో ఉపశమనంగా ఉందంటున్నారు" నిర్మల.

పార్వతి.. క్రీడా ఖ్యాతి

పార్వతి రెండోసారి రాష్ట్ర స్థాయి మాస్టర్స్ క్రీడల్లో పాల్గొన్నారు. రోజు గణేష్ కూడలిలోని గ్రంథాలయ కేంద్రంలో యోగా సాధనకు వెళ్తున్నారు. ఇదే స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొంటున్నారు. మహిళల 55 ప్లస్ విభాగంలో ఐదు కి.మీ. నడక, జావెలిన్, డిస్కస్ త్రోలో రెండో స్థానంలో నిలిచారు. ఇప్పటి వరకు ఒక స్వర్ణం, ఐదు కాంస్యం, రెండు రజత పతకాలు సాధించారు. "గతంలో కీళ్ల నొప్పులుండేవి. సాధనతో ఆ సమస్య దూరమైంది. నిత్య సాధనతో ఇది సాధ్యమైందని' చెబుతున్నారు పార్వతి.

నాణ్యత దారి తప్పింది

■ వివిధ పనుల్లో అక్రమాల గుర్తింపు

నంద్యాల మండలం బిల్లలాపురంలో ఉపాధి హామీ నిధులు వెచ్చించి రహదారి నిర్మించారు. పనుల్లో నాణ్యత లేనట్లు అధికారులు గుర్తించారు. రూ.20,991 రికవరీ చేయాలని ఆదేశించారు.

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : జిల్లాలో రహదారులు, భవన నిర్మాణాలకు కూటమి ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు కేటాయించింది. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో అధికారులు పనులు చేపట్టారు. చాలా ప్రాంతాల్లో నాణ్యత తేలిపోయింది. కమీషన్లకు కక్కుర్తి పడిన కొందరు గుత్తేదారులతో కుమ్మక్కయ్యారు. ప్రజాధనాన్ని పక్కదారి పట్టించారు. జిల్లాలోని వివిధ మండలాల పరిధిలో ఏడాది కాలంలో జరిగిన పనులపై నాణ్యత విభాగం అధికారులు తనిఖీలు జరపగా అక్రమాలు బయటపడ్డాయి.

నియోజకవర్గం	రోడ్లు	భవనాలు
ఆళ్లగడ్డ	119	0
శ్రీశైలం	60	6
బనగానపల్లి	101	13
నంద్యాల	31	1
డోన్	27	2
నందికొట్కూరు	109	2
పాణ్యం	16	1

పల్లె పండగలోనూ నిధుల స్వాహా

▸▸ జిల్లాలో పల్లె పండగ కింద ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని ఆరు మండలాలు, శ్రీశైలం నియోజకవర్గంలో ఐదు, బనగానపల్లి ఐదు, నంద్యాల రెండు, పాణ్యం రెండు, నందికొట్కూరు ఐదు, డోన్ నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల్లో గతేడాది డిసెంబరు నుంచి ఇప్పటి వరకు చేసిన వివిధ పనులను పరిశీలించారు.

▸▸ 28 మండలాల్లో 503 పనులకు సంబంధించి సుమారు రూ.5 కోట్ల విలువైన పనులను తనిఖీ చేశారు. అందులో 38 పనులు సరిగా జరగలేదని.. రూ.1.77 కోట్ల విలువ చేసే పనుల్లో నాణ్యత కరవైందని గుర్తించి రికవరీకి ఆదేశాలు జారీ చేశారు.

463 చోట్ల పరిశీలన

▸▸ జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో జడ్పీ, పీఐయూ విభాగం, ఎంపీ ల్యాడ్స్‌కు సంబంధించి వివిధ పనులు జరిగాయి. వివిధ మండలాల్లోని గ్రామాల్లో 463 చోట్ల నాణ్యత విభాగం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రత్యేకంగా గ్రామాల్లో నిర్మించిన 312 రహదారులను తనిఖీ చేశారు.

▸▸ రహదారులు నాసిరకంగా నిర్మించారని.. భవనాల నిర్మాణానికి సంబంధించి నాలుగుచోట్ల అంతర్గత పనులు తూతూమంత్రంగా సాగినట్లు నివేదికలో పొందుపరిచారు. 25 పనులు క్షేత్రస్థాయిలో సరిగా జరగలేదని పేర్కొన్నారు.

రికవరీ ఎక్కడెక్కడంటే..

నంద్యాలలో నూతనంగా నిర్మించిన తహసీల్దారు భవనంలో ఫ్లోరింగ్ పనులు సరిగా లేనట్లు గుర్తించారు. బనగానపల్లి నియోజకవర్గ పరిధిలోని కోవెలకుంట్ల, సంజామల మండలాల పరిధిలో రూ.3.50 లక్షల విలువ చేసే నాలుగు పనులు, ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని చాగలమర్రి, రుద్రవరం మండలాల్లో రెండు పనులు, ఆత్మకూరు మండలంలో ఒక పని సరిగా లేదని నివేదించారు.

(c) eenadu

కోటకందుకూరు.. ఈ బాట దాటలేరు

మండలంలోని కోటకందుకూరు ఆంజనేయస్వామి ఆలయ సమీపంలోని వీధిలో కల్వర్టు గుంత ప్రమాదకరంగా మారింది. పూడిక తొలగించేందుకు కల్వర్టు మధ్యలో ధ్వంసం చేశారు. ఆ తర్వాత మూసివేయకుండా అలాగే వదిలేశారు. నెలలు కావస్తున్నా ఇప్పటికీ చర్యలు చేపట్టలేదు. నిత్యం ఈ దారిలో ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రాత్రి వేళలో గుంత గమనించకుంటే అందులో పడే ప్రమాదముంది. ఇప్పటికైనా గుంత పూడ్చివేసేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కోటకందుకూరు(ఆళ్లగడ్డ గ్రామీణం)

నిధులు నీటిపాలు.. మారని పనులు

పట్టణంలో వైఎస్ఆర్ నగర్‌లోని శివారు ప్రాంతంలో జీడీపీ ప్రధాన పైపులైన్ లీకేజీకి గురవుతూ నీరు వృథాగా పోతోంది. నీటి గొట్టానికి పలుమార్లు రూ.లక్షలు వెచ్చించి మరమ్మతులు చేయించినా.. ఫలితం అంతంత మాత్రమే. నీటి వృథాను అరికట్టడంలో మున్సిపల్ అధికారులు వైఫల్యం చెందుతున్నారు. దెబ్బతిన్న పైపు స్థానంలో కొత్త పైపులైన్‌ను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, డోన్‌పట్టణం

బ్యాటు.. బంతి.. బైకులు

- ఈ నెల 20న టోర్నీ ప్రారంభం
- ఈఎస్ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

ఈనాడు క్రికెట్‌కు రంగం సిద్ధం

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల ఆటగాళ్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ టోర్నీ రానే వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కళాశాలల జట్లు బరిలో దిగే ఈఎస్ఎల్ క్రికెట్ కప్ 15వ సీజన్‌కు ఈ నెల 20న తెరలేవనుంది. బీసీసీఐ సీనియర్ సెలెక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో ఈఎస్ఎల్ కప్‌ను ఆవిష్కరించనున్నారు. టోర్నీలో బ్యాటు, బంతితో అసాధారణ ప్రతిభ కనబరిచే క్రికెటర్లకు బైకులు బహుమతులుగా దక్కనున్నాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'లుగా నిలిచే ఆటగాళ్లకు చెరో బైక్ లభించనుంది. ఈఎస్ఎల్ సీజన్-15ను ప్రకటించగానే అద్భుత స్పందన లభించింది. తెలుగు రాష్ట్రాల కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఈనాడు క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాయి. గత నెల 14న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచాయి. సోమవారం దరఖాస్తులకు తుది గడువు కాగా.. సుమారు 1000 జట్లు ఎంట్రీలు నమోదు చేసుకున్నాయి. మొదట తెలుగు రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం ప్రాంతీయ స్థాయి టోర్నీ జరుగుతుంది. ప్రాంతీయ విజేతలు అంతర్ రాష్ట్ర స్థాయి లీగ్‌లో తలపడతాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు గ్రాండ్ ఫైనల్స్‌లో పోటీపడతాయి. విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు.. ప్రతిభావంతులకు బైక్‌లతో పాటు ఆకర్షణీయమైన బహుమతులు లభించనున్నాయి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY www.mits.ac.in MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner: ETV ఆంధ్ర ప్రదేశ్
Organised by ఈనాడు

ఇంధన పొదుపు.. అందరి బాధ్యత

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : ఇంధనాన్ని పొదుపు చేసేలా ప్రతిఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ రాజకుమారి పేర్కొన్నారు. ఇంధన పొదుపు వారోత్సవాలపై సోమవారం అధికారులతో సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ పెట్రోలు, డీజిల్, గ్యాస్, విద్యుత్తు వంటి వనరులు మన నిత్య జీవితంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని చెప్పారు. ఏసీలను 24 డిగ్రీల వద్ద ఉంచితే సుమారు 6 శాతం విద్యుత్తు ఆదా అవుతుందన్నారు. విద్యుత్తు శాఖ ఎస్ఈ సుధాకర్ మాట్లాడుతూ ఇంధన పొదుపు వారోత్సవాలను పురస్కరించుకుని పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం గోడపత్రాలు ఆవిష్కరించారు. ఇంధన పొదుపుపై ప్రతిజ్ఞ చేయించారు.

పోలియో చుక్కలు తప్పనిసరి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో ఐదేళ్ల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని కలెక్టర్ రాజకుమారి సూచించారు. స్థానిక పీజీఆర్ఎస్ హాలులో పల్స్ పోలియో కార్యక్రమ సన్నాహాలపై జిల్లాస్థాయి అధికారులతో ఆమె సోమవారం సమీక్షించారు. జిల్లాలో ఐదేళ్లలోపు పిల్లలు 2,38,404 మంది ఉన్నారని.. వీరందరికి పోలియో చుక్కలు వేసేలా 1,319 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈనెల 21న వీరందరికీ పోలియో చుక్కలు వేయనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం గోడపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా.వెంకటరమణ, డా.సుదర్శన్‌బాబు, డీసీహెచ్ఎస్ డా.లలిత తదితరులు పాల్గొన్నారు.

నూతన భవనం నిర్మించాలి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: పాణ్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం 5 ఎకరాల స్థలం కేటాయించి నూతన భవనాన్ని నిర్మించాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి ప్రతాప్, ఆర్‌వీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రవీంద్రనాథ్, ఏపీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగ సురేంద్ర డిమాండు చేశారు. నంద్యాల కలెక్టరేట్ ఎదుట పాణ్యం డిగ్రీ కళాశాల విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు సోమవారం ఆందోళన చేశారు. కలెక్టర్ రాజకుమారిని కలసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ పాణ్యంలో 5వ తరగతి నుంచి పీజీ వరకు మహిళా సంక్షేమ వసతిగృహం నిర్మించాలన్నారు.

కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

శ్రీశైలం జలాశయం నీటిమట్టం 880.90 అడుగులు

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే : శ్రీశైలం జలాశయం నీటిమట్టం సోమవారం సాయంత్రం 6 గంటల సమయానికి 880.90 అడుగులు, నీటినిల్వ 192.9694 టీఎంసీలుగా నమోదైంది. సుంకేసుల బ్యారేజీ నుంచి 4,479 క్యూసెక్కుల నీరు జలాశయానికి చేరుతోంది. శ్రీశైలం ఎడమగట్టు జల విద్యుత్తు కేంద్రంలో విద్యుదుత్పత్తి చేస్తూ 35,315 క్యూసెక్కులను నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.

సహ్యాద్రి సిందూర.. దిగుబడి భళిరా!

- హెక్టారుకు 55 క్వింటాళ్ల ఉత్పత్తి
- మధుమేహులకు ఎక్కువ ప్రయోజనం

శివమొగ్గ, న్యూస్‌టుడే: రైతన్నలకు ఓ కొత్త వరివంగడం లాభాల రుచిచూపించబోతోంది. కర్ణాటకలోని శివమొగ్గలో విస్తరించిన శివప్ప నాయక వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'సహ్యాద్రి సిందూర' రకం వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. సన్నగా, తెలికపాటి ఎరుపు వర్ణంలో ఉండే ఈ బియ్యంతో వండే అన్నం మధుమేహ సమస్యలు ఎదుర్కొనే వారికి ప్రయోజనకారి. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. ప్రయోగాత్మకంగా సహ్యాద్రి సిందూరను ఎక్కువ మంది రైతులకు చేర్చే లక్ష్యంతో ఎక్కువ వంగడాలను సిద్ధం చేస్తున్నామని కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి తెలిపారు. సహ్యాద్రి సిందూర ఎర్రగా ఉన్నప్పటికీ సోనా మసూరి తరహాలో సన్నగా ఉంటుంది. ఐదేళ్లలో విడుదల చేసిన జ్యోతి, బిళియ రకం వంగడాల జన్యువులు ఉపయోగించి, పలు ప్రయోగాల అనంతరం దీన్ని రూపొందించామని విశ్వవిద్యాలయంలో వరి పరిశోధన విభాగం డైరెక్టర్ డాక్టర్ దుశ్యంత్ కుమార్ తెలిపారు. ప్రతికూల పరిస్థితులు లేకపోతే 120 రోజుల్లోనే 55 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని వివరించారు. ప్రొటీన్, ఐరన్, జింక్, విటమిన్లు, యాంటీ ఆక్సైడ్లు ఎక్కువగా ఉంటాయి.

- సాధారణ వరి సాగుకు అనువైన అన్ని నేలల్లోనూ సహ్యాద్రి రకం వరి పండించవచ్చని నిపుణులు చెబుతున్నారు. నాలుగు నెలల్లోనే కోతకు వచ్చే ఈ పంట.. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చు.

శివమొగ్గలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతానికి విత్తన వరి అందుబాటులో ఉండగా.. భవిష్యత్తులో వాణిజ్య అవసరాలకూ సాగును ప్రోత్సహించనున్నారు.

పాలు పోసుకున్న వడ్ల గింజలు

సహ్యాద్రి సిందూర బియ్యం

ఎండు తెగులు.. పప్పుశనగ రైతుల్లో గుబులు

రైతేరాజు

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: రబీలో సాగు చేసిన పప్పుశనగలో ఎండు తెగులు నివారణ చర్యలు చేపట్టాలని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ రాఘవేంద్రచౌదరి తెలిపారు. ఈ తెగులు సోకిన మొక్కలు ఒక్కసారిగా కాడలతో పాటు ముడుచుకుపోయి మొక్కలు చనిపోతాయి. వేరు, కాండాన్ని చీల్చి చూసినపుడు గోధుమ లేదా నలుపు రంగులో చార కనిపిస్తుంది. ఈ తెగులు కలిగించే శిలీంధ్రం విత్తనం, మట్టి ద్వారా వ్యాపిస్తుంది.

- **నివారణ చర్యలు:** ఎండు తెగులు తట్టుకునే రకాలను సాగు చేసుకోవడం. వేసవిలో లోతు దుక్కులు, పంట ముందు వాటి అవశేషాలను తీసివేయాలి. జొన్న లేదా ధాన్యం పంటలతో పంట మార్పిడి చేసుకోవాలి. కిలో విత్తనానికి మూడు గ్రాముల కార్బండిజమ్ లేదా 1.5గ్రాముల టెబ్యుకొనజోల్ లేదా విటావాక్స్‌పవర్ లేదా ట్రైకోడెర్మావిరిడి పది గ్రాములు లేదా సూడోమోనస్ పది గ్రాములతో విత్తనశుద్ధి చేసుకోవడంతో ఎండు తెగులు నివారించుకోవచ్చు.
- **సమగ్ర పోషక నిర్వహణ:** నత్రజని ఎరువులను అధికంగా వాడరాదు. ఇది తెగులును పెంచుతుంది. భాస్వరం లోపం వల్ల ఆకులు ఎర్రగా మారుతాయి. చలికి మొక్కలు నేల నుంచి భాస్వరం సరిగా తీసుకోకపోవడమే ఇందుకు కారణం. ఈ లోపం నివారించేందుకు లీటరు నీటికి 20 గ్రాముల డీఏపీ లేదా 20 గ్రాముల యూరియా పిచికారీ చేయడంతో మొక్కలకు వెంటనే పోషకాలు అందుతాయి. సూక్ష్మపోషకాల పిచికారీతో మొక్కల ఆరోగ్యం మెరుగవుతుంది.
- **రసాయనిక నియంత్రణ:** కార్బెండిజమ్ రెండు గ్రాములు లేదా మాంకోజెబ్ మూడు గ్రాములు లేదా థయోఫానెట్‌మిథైల్ రెండు గ్రాములు లేదా అజాక్సిస్ట్రోబిన్ ఒక మి.లీ. లీటరు నీటిలో కలిపి మొక్కల మొదలు బాగా తడిసేలా పిచికారీ చేయాలి.

సందేహాలు సమాధానాలు



డా.రమణయ్య, కేవీకే శాస్త్రవేత్త

?: జొన్న పంటలో ఆకులపై రంధ్రాలు పడుతున్నాయి. మొవ్వ చనిపోయి తెల్లకంకి ఏర్పడుతోంది. నివారణ తెలపండి?

- చిన్నపరెడ్డి, బానుముక్కల

✔: జొన్న పంటలో కాండం తొలుచు పురుగు ఆశించి ఉంటుంది. వెంటనే రైతులు క్లోరాంట్రినిలిప్రోల్ 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. లేదా విత్తిన 35 నుంచి 40 రోజుల్లోపు ఎకరాకు నాలుగు కిలోల కార్బోఫ్యూరాన్ గుళికలను కాండపు సుడుల్లో వేయాలి.

?: సెనగ పంటలో కొమ్మలపై గోధుమ రంగు మచ్చలు కనబడుతున్నాయి. నివారణ తెలపండి.

- రామమోహన్‌రెడ్డి, టంగుటూరు

✔: ఆకుమాడు తెగులు అకాల వర్షాలు రావడంతో ఎక్కువగా సోకుతుంది. నివారణకు ఎకరానికి హెక్సాకొనజోల్ 400 మిల్లీ లీటర్లు లేదా ప్రొపికొనజోల్ 200 మి.లీ. లేదా క్లోరోథలోనిల్ 400 గ్రాములు చొప్పున పిచికారీ చేయడంతో తెగులు నివారించే అవకాశం ఉంటుంది.

- న్యూస్‌టుడే, బనగానపల్లి

లిల్లీ.. లాభాల కల్పవల్లి

లిల్లీ పూల సాగుతో ఆదాయం గడిస్తున్నారు ఓ రైతు. గోనెగండ్ల మండలంలోని ఎర్రబాడు గ్రామానికి చెందిన పూల భాస్కర్ లిల్లీ పంట సాగుతో రోజు వారీ ఆదాయం పొందుతున్నారు. వ్యవసాయశాఖ అధికారుల ప్రోత్సాహంతో ఎకరంలో లిల్లీపూల తోట సాగు చేశారు. ఎకరానికి రూ.25 వేలు పెట్టుబడి పెట్టారు. కూలీలకు రూ.8వేలు పశువుల ఎరువుకు రూ.15వేలు ఖర్చు చేశారు. మూడు నెలల్లో పంట కోతదశకు వచ్చింది. రోజూ 40 కిలోలల దిగుబడి వస్తోంది. కిలో రూ.80 చొప్పున కోడుమూరు చెందిన పూల వ్యాపారులకు విక్రయిస్తున్నారు. రోజూ రూ.3,200 వరకు ఆదాయం వస్తోంది. మూడేళ్ల వరకు పంట కాలం ఉంటుందని.. సుమారు రూ.6.50 లక్షల వరకు లాభాలు వస్తాయని రైతు ఆశా భావం వ్యక్తం చేస్తున్నారు. రైతు భాస్కర్ మాట్లాడుతూ.. 'గతంలో వేరుసెనగ టమాటా, ఆముదం తదితర పంటలు సాగు చేస్తే.. నష్టాలు వచ్చాయి. పలు గ్రామాల్లో రైతుల నుంచి పంటల సాగు సంరక్షణ గురించి తెలుసుకున్నా. మా పెరట్లో 30 సెంట్లలో మా నాన్న మల్లెపూల సాగు చేస్తున్నారు. కొత్తగా లిల్లీ సాగు చేశా. నిత్యం రూ.3వేల వరకు లాభాలు వస్తున్నాయి.' అని తెలిపారు. - న్యూస్‌టుడే, గోనెగండ్ల

లిల్లీ పూల తోటలో రైతు భాస్కర్

నృత్య వైభవం

ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో.. దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కళారాధనలో భాగంగా సోమవారం జరిగిన నృత్య ప్రదర్శనలు భక్తులను అలరించాయి. సికింద్రాబాద్‌కు చెందిన ఓంశ్రీ శివ ఆర్ట్స్ అకాడమీ బృందం వారు నిర్వహించిన పలు ఆధ్యాత్మిక గీతాలకు కళాకారులు నృత్య ప్రదర్శన ఇచ్చారు. ఈ సందర్భంగా కళాకారులను అధికారులు సన్మానించి ప్రసాదాలు అందజేశారు. - న్యూస్‌టుడే, శ్రీశైలం, నంది సర్కిల్

వెండి రథంపై మల్లన్న

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైలం మహాక్షేత్రంలో శ్రీభ్రమరాంబాదేవి మల్లికార్జున స్వామి వారికి వెండి రథోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. రాత్రి 7 గంటలకు ఆలయ ప్రాంగణంలో ఉత్సవమూర్తులకు అర్చకులు సహస్ర దీపాలంకరణసేవ జరిపారు. అనంతరం వెండి రథంపై కొలువుదీర్చి శివనామస్మరణలతో ఉత్సవం నిర్వహించారు. పంచమఠాల్లోని దేవతామూర్తులకు విశేష పూజలు జరిగాయి.

వెండి రథంపై స్వామి, అమ్మవార్లు

నేత్రపర్వంగా ఉమామహేశ్వరుడి పల్లకి ఉత్సవం

యాగంటి(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాగంటి ఉమామహేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఆలయాధికారి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో పల్లకి ఉత్సవం నేత్రపర్వంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహాలు పల్లకిలో ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పల్లకితో ప్రాకారోత్సవం గావించారు. కార్యక్రమంలో యాగంటిపల్లి మౌళీశ్వరరెడ్డి, పాతపాడు సర్పంచి మహేశ్వరరెడ్డి, ఆలయసిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

పల్లకి ఉత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన సోమవారం ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావివ్వొద్దని అధికారులను ఆదేశించారు. నిర్ణీత సమయంలోగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు తెలిపారు. అంతకుముందు వినతులు స్వీకరించిన మంత్రి సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించాలని ఆదేశించారు.

18 నుంచి జాతీయ వినియోగదారుల వారోత్సవాలు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో జాతీయ వినియోగదారుల వారోత్సవాలను ఈనెల 18 నుంచి 24వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు జేసీ కార్తీక్ తెలిపారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో వారోత్సవాలపై సన్నాహక సమావేశాన్ని ఆయన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారోత్సవాల నేపథ్యంలో ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

ఆగని రైళ్లు.. అవస్థల్లో ప్రయాణికులు

- ☛ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగేదెన్నడో..?
- ☛ ఉద్యోగులకు తప్పని ఇబ్బందులు
- ☛ పలు స్టేషన్లలో ప్రయాణికుల ఇక్కట్లు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: కర్నూలు, నంద్యాల జిల్లా కేంద్రాలతోపాటు డోన్, ఆదోని తదితర స్టేషన్ల నుంచి నిత్యం వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. కొవిడ్ సమయంలో కొన్ని స్టాపింగ్ సర్వీసులు రద్దు చేశారు. తిరిగి పునరుద్ధరించకపోవడంతో ఉమ్మడి జిల్లాలోని ముఖ్యమైన పట్టణాల్లో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగడం లేదు. ఫలితంగా ఆయా స్టేషన్ల నుంచి వెళ్లే ఉద్యోగులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి ఆయా స్టేషన్‌లలో రైళ్లు నిలిపేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వెల్దుర్తిలో...

- వెల్దుర్తిలో కాచిగూడ-గుంటూరు ఎక్స్‌ప్రెస్ మినహా ఇతర రైళ్లు ఆపకపోవడంతో కర్నూలు లేదా డోన్‌కు గ్రామస్థులు వెళ్తున్నారు.
- తుగ్గలి మండలం ఆర్ఎస్ పెండేకల్లు రైల్వే జంక్షన్ అయినా నర్సాపురం- హుబ్బళ్లికి వెళ్లే చిన్నఅమరావతి ఎక్స్‌ప్రెస్ మాత్రమే నిలుపుతున్నారు. మిగిలినవి ఆపకపోవడంతో గుత్తికి లేదా గుంతకల్లుకు వెళ్తున్నారు.

పారిశ్రామిక కేంద్రంలో..

- బేతంచెర్ల ప్రాంతంలో రంగురాళ్లు, నాపరాయి, గ్రానైట్ తదితర పరిశ్రమలున్నాయి. స్థానిక పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, విద్యార్థులు వివిధ రాష్ట్రాలకు రాకపోకలు సాగిస్తుంటారు. ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు ఉపాధి నిమిత్తం వస్తుంటారు. స్థానిక స్టేషన్లలో కొవిడ్ కంటే ముందు ఎక్స్‌ప్రెస్ రైళ్లన్నీ ఆపేవారు. కొవిడ్ తర్వాత చాలా రైళ్లు ఆపడం లేదు.
- హవ్‌డా- వాస్కోడిగామా, విజయవాడ- హుబ్బళ్లి, హవ్‌డా- సత్యసాయి ప్రశాంతి నిలయం, పూరి- యశ్వంత్‌పూర్, భువనేశ్వర్- యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను బేతంచెర్ల స్టేషన్‌లో ఆపడం లేదు. కొండవీడు రైలును వారంలో మూడు రోజు మాత్రమే నిలుపుతున్నారు. దీంతో ప్రయాణికులు నంద్యాల, కర్నూలు, డోన్ తదితర స్టేషన్లకు వెళ్లాల్సి వస్తోంది.

పేరుకే జంక్షన్..

- గుంతకల్లు డివిజన్‌లో ప్రధానమైన డోన్ రైల్వే జంక్షన్‌లో పలు రైళ్లు ఆపకపోవడంతో ఉద్యోగులు, వ్యాపారులు అవస్థలు పడుతున్నారు. కాచిగూడ-బెంగళూరు వందేభారత్ వెళ్లేటప్పుడు, తిరుగు ప్రయాణంలో నిలపడం లేదు. వేగంగా వెళ్లే ఈ రైలులో ప్రయాణిస్తే తక్కువ వ్యవధిలో బెంగళూరు, హైదరాబాద్ నగరాలకు వెళ్లవచ్చని స్థానికులు ఆశపడుతున్నారు.
- యశ్వంత్‌పూర్- గోరఖ్‌పూర్, గోరఖ్‌పూర్- యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు డోన్ రైల్వే స్టేషన్‌లో నిలుపుతారు కానీ టికెట్లు ఇవ్వడం లేదు.

రెండో ముంబయిలో..

- జసిడి- గోవాకు వెళ్లే వాస్కోడిగామా ఎక్స్‌ప్రెస్ రైలు ఆదోని స్టేషన్‌లో నిలపడం లేదు.
- కలబురగి- బెంగళూరుకు వెళ్లే వందేభారత్, బెంగళూరు- కలబురగికి వెళ్లే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆదోని రైల్వే స్టేషన్‌లో నిలపాలని పురవాసులు కోరుతున్నారు.

- నిజాముద్దీన్- యశ్వంత్‌పూర్, యశ్వంత్‌పూర్- నిజాముద్దీన్ వెళ్లే కర్ణాటక ఎక్స్‌ప్రెస్ కూడా డోన్ రైల్వే స్టేషన్‌లో నిలుపుతున్నా టికెట్లు ఇవ్వకపోవడంతో ఎవరూ ఎక్కలేని పరిస్థితి నెలకొంది.
- ప్యాసింజర్‌గా ఉన్న గుంటూరు- కాచిగూడ రైలును ఎక్స్‌ప్రెస్‌గా మార్చడంతో మల్కాపురం, కృష్ణమ్మకోన స్టేషన్లలో ఆపడం లేదు.

మరిచిపోయిన నగల బ్యాగు అందజేత

డోన్ నేరవిభాగం, డోన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సులో మరిచిపోయిన నగల బ్యాగును సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించిన డోన్ డీఎస్పీ శ్రీనివాసులు సోమవారం బాధితులకు అందజేశారు. అనంతపురం జిల్లా ఆత్మకూరు గ్రామానికి చెందిన నేసే అరుణకుమారి తన తండ్రి నేసే శ్రీరాములును చూసేందుకు వెల్దుర్తి మండలం పుల్లగుమ్మి గ్రామానికి వచ్చేందుకు ఈ నెల 14న అనంతపురం నుంచి బస్సులో బయలుదేరి సాయంత్రం డోన్ కొత్త బస్టాండ్‌లో దిగారు. ఆమెతో పాటు వచ్చిన తన తాతయ్య దుర్గయ్య డోన్ కొత్తబస్టాండ్‌లో పల్లెవెలుగు బస్సు ఎక్కారు. వెల్దుర్తిలో బస్సు దిగి ఓ బ్యాగు మాత్రమే తీసుకెళ్లారు. మరో బ్యాగును బస్‌లోనే మరిచిపోయారు. పుల్లగుమ్మికి వెళ్లి తన తండ్రికి విషయం చెప్పడంతో వారు సోమవారం ఉదయం డోన్ డీఎస్పీకి ఫిర్యాదు చేశారు. కొత్తబస్టాండ్‌లోని సీసీ కెమెరాలు, డీఎస్పీ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా ఆర్టీసీ బస్సును గుర్తించి డిపో వద్దకు వెళారు. బ్యాగును గుర్తించిన సదరు బస్ డ్రైవర్, కండక్టర్ డిపో వద్ద బ్యాగ్‌ను ఉంచినట్లు అధికారులు తెలిపారు. అందులో జత బంగారం, వెండి వస్తువులు, రూ.900 నగదు ఉన్నాయని.. బాధితులకు నగల సంచి అందజేశామన్నారు.

బాధితులకు నగలను అందజేస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా శివశంకర్

చాగలమర్రి, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన పగడాల శివశంకర్ ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కడప జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ప్రాంగణంలో జరుగుతున్న రాష్ట్ర మహా సభల్లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షునిగా చాగలమర్రికి చెందిన శివశంకర్‌ను ఎన్నుకున్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తానన్నారు. సంఘం అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు.

శివశంకర్

EENADU Classifieds
BUSINESS SERVICES
BUSINESS OFFER
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.
JOBS
ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు అకౌంటెంట్ (స్త్రీ B.Tech/ M.Com) & మార్కెటింగ్ మేనేజర్స్ & ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర: 91604 64972.
అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు పురపాలక సంఘం పరిధిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకు 'ఈనాడు' ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా పురపాలక కమిషనర్ రమేష్‌బాబుతో మంగళవారం 'ఫోన్‌ఇన్' నిర్వహిస్తోంది. కాలనీలు అధ్వానంగా ఉండటం.. వీధి దీపాలు వెలగపోవడం.. కుక్కల బెడద, రహదారులు దెబ్బతినడం తదితర వాటిని స్థానికులు ఫోన్ ద్వారా కమిషనర్‌కు తెలియజేయొచ్చు. అధికారులు వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకుంటారు.

మీ ప్రాంతంలో సమస్యలు ఎదుర్కొంటున్నారా?

☛ నేడు పురపాలక కమిషనర్‌తో ఫోన్‌ఇన్

తేదీ : 16.12.2025
సమయం : ఉదయం 10-11 గంటలకు
నంబరు : 99080 45558

నంద్యాల

•నంద్యాల •నందికొట్కూరు •శ్రీశైలం •పాణ్యం

17న ఆత్మకూరులో విద్యుత్తు అదాలత్

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారుల సమస్యలు పరిష్కరించేందుకు ఈనెల 17న ఆత్మకూరులో ప్రత్యేక విద్యుత్తు అదాలత్ నిర్వహిస్తున్నట్లు శ్రీశైలం ఏపీఎస్‌పీడీసీఎల్ ఏఈ ప్రసాద్ సోమవారం తెలిపారు. విద్యుత్తు అదాలత్ ఛైర్మన్, విశ్రాంత జడ్జి వి.శ్రీనివాస ఆంజనేయమూర్తి, పలువురు సభ్యులు హాజరవుతున్నట్లు చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

?: పెద్దబండ సమీపం, బైటిపేటలో కాల్వలు శుభ్రం చేయడం లేదు. - రంగయ్య, సుబ్బన్న, స్థానికులు

?: పట్టణంలోని నీలి వీధిలో దోమల బెడద అధికంగా ఉంది. రోగాల బారిన పడుతున్నాం. - సుధాకర్

?: పట్టణంలోని శ్రీనివాసనగర్‌లో కుక్కలు గుంపులుగా తిరుగుతున్నాయి - శరత్‌చంద్రారెడ్డి, స్థానికుడు

✓: కాల్వలను శుభ్రం చేయించి దోమల మందు పిచికారీ చేయిస్తాం. కుక్కలను వెంటనే పట్టించేలా చేస్తాం. - లక్ష్మీనారాయణరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ - న్యూస్‌టుడే, నంద్యాల పురపాలకం

?: గొల్లపేటలో మినీ ట్యాంకు చుట్టూ అపరిశుభ్రత నెలకొంది. మంచినీళ్లు పట్టుకునేందుకు వెళ్లిన సమయంలో జనం ఇబ్బంది పడుతున్నారు. - మల్లికార్జున

✓: వ్యర్థాలు తొలగించి బ్లీచింగ్ పౌడరు చల్లిస్తాం. - జీవన్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: ఆర్టీసీ బస్టాండు క్యాంటీన్ నుంచి వచ్చే వ్యర్థాలతో కాలువ పూడిపోయింది. చర్యలు అవసరం. - రబ్బాని

✓: వ్యర్థాలు తొలగించుకోవాలని యజమానికి సూచనలు ఇస్తాం. - రమేష్‌బాబు, కమిషనరు - న్యూస్‌టుడే, ఆత్మకూరు పట్టణం

?: మిడుతూరులోని కేజీబీవీ, బాలుర వసతిగృహం ప్రహరీ వద్దనున్న విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మరుకు ఎలాంటి రక్షణ వలయం లేదు. - జంగీబాషా

✓: ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ వలయం లేనిమాట వాస్తవమే. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. - కల్యాణ్ సింగ్, తాత్కాలిక కార్యదర్శి - న్యూస్‌టుడే, మిడుతూరు

సీఎం సహాయ నిధి.. పేదలకు వరం

నందికొట్కూరు, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి సహాయ నిధి.. లబ్ధిదారులకు వరం లాంటిదని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పేర్కొన్నారు. పట్టణానికి చెందిన మునికృష్ణకు రూ.4 లక్షలు, కేశవకు రూ.75 వేలు, కమారికి రూ.45,046ల విలువైన చెక్కులతో పాటు పత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని చెప్పారు. మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సీఎంఆర్‌ఎఫ్.. పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పేర్కొన్నారు. బానుముక్కల గ్రామానికి చెందిన గద్దం జీవన్‌కు చెక్కు అందజేశారు.

నందికొట్కూరు గ్రామీణం : బాధితుడికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య

ఆంక్షలు విధించడం తగదు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: విద్యా సంస్థల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించకూడదంటూ జిల్లా విద్యాశాఖ అధికారి జారీ చేసిన ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని క్రిస్టియన్, ముస్లిం ఐకాస నాయకులు డిమాండు చేశారు. కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్ రాజకుమారికి వారు వినతిపత్రం అందజేశారు. నాయకులు జానయ్య, అబులైస్ మాట్లాడుతూ ఇతర పండగలకు ఎలాంటి ఆంక్షలు విధించలేదని.. క్రిస్మస్ విషయంలో ఆంక్షలు పెట్టడం దారుణమని పేర్కొన్నారు. కలాం, జకీవుల్లా, ఆయూబ్, సమీర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నేతలు

ఆదర్శం.. దూరాభారం

◆ విద్యార్థులకు తప్పని ఇబ్బందులు

పరిశీలన

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల, నందికొట్కూరు, శ్రీశైలం నియోజకవర్గాల పరిధిలో ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు చేశారు. కొన్ని ప్రాంతాల్లో గ్రామాలకు దూరంగా ఏర్పాటు చేయడంతో విద్యార్థులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. మూడు నియోజకవర్గాల్లో కలిపి 11 మండలాల్లో మాత్రమే వీటిని ఏర్పాటు చేశారు. మొత్తం 3,653 మంది చదువుతున్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో శ్రీశైలం, ఆత్మకూరు, నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలో నందికొట్కూరు, కొత్తపల్లి మండలాల్లో పాఠశాలలు ఏర్పాటు కాలేదు. నంద్యాలలోని పాఠశాల.. గత 12 ఏళ్లగా అద్దె భవనంలో కొనసాగుతుండటం గమనార్హం.

◗ బోజనం, నారాయణపురం గ్రామాలకు చెందిన విద్యార్థులు.. బండిఆత్మకూరులో ఉన్న పాఠశాలకు వచ్చేందుకు ఇబ్బందులు పడుతున్నారు.

◗ నంద్యాలలోని ఆదర్శ పాఠశాలకు గుంతనాల గ్రామ విద్యార్థులు రావాలంటే సుమారు 18 కి.మీ. మేర ప్రయాణించాల్సి ఉంది.

ద్విచక్ర వాహనంపై వెళుతున్న విద్యార్థులు

6 గంటలకు బయలుదేరాల్సిందే..

తిమ్మాపురం (మహానంది), న్యూస్‌టుడే: ఎం.తిమ్మాపురంలోని ఆదర్శ పాఠశాల.. గ్రామానికి కిలోమీటరు దూరంలో ఉంది. సుమారు 700 మంది విద్యార్థులు 6 నుంచి 12వ తరగతి వరకు చదువుకుంటున్నారు. నంద్యాల ఆర్టీసీ డిపోకు చెందిన రెండు బస్సులు విద్యార్థుల సౌకర్యార్థం నడుస్తున్నాయి. సీతారామాపురం, నందిపల్లె, గోపవరం, బోయిలకుంట్లమెట్ట తదితర గ్రామాలకు వెళ్లాలంటే రెండో ట్రిప్ బస్సును ఆశ్రయించాల్సిన పరిస్థితి.

◗ తమ్మడపల్లె, బుక్కాపురం, అబ్బీపురం, పుట్టుపల్లె గ్రామాలకు చెందిన విద్యార్థులు సైకిళ్లపై రావాల్సిన పరిస్థితి. మరికొందరు ఆటోల్లో కిక్కిరిసి వస్తున్నారు. ఈ నేపథ్యంలో బడికి చేరుకోవాలంటూ ప్రతిరోజు ఉదయం 6 గంటలకే బయలుదేరుతున్నారు. ప్రతిరోజూ రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు వారు పేర్కొంటున్నారు.

మహానంది: ఆదర్శ పాఠశాల నుంచి సైకిళ్లపై ఇంటికి వెళుతున్న పిల్లలు

రవాణా సౌకర్యం లేక..

పాణ్యం (గడివేముల), న్యూస్‌టుడే : గడివేములకు మూడు కి.మీ. దూరంలో ఆదర్శ పాఠశాల ఉంది. కె.బొల్లవరం రహదారిలో ఉన్న బడికి సరైన వాహన సౌకర్యం లేదు. పాఠశాలకు వెళ్లే విద్యార్థి బస్సుతోపాటు కె.బొల్లవరం వెళ్లే ఒక బస్సు మాత్రమే ఈ మార్గంలో తిరుగుతుంది. ఫలితంగా పాఠశాలకు వచ్చేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. చాలామంది ఆటోలు మాట్లాడుకుని ప్రతిరోజూ రాకపోకలు సాగిస్తున్నారు.

కాలినడకన చేరుకుంటూ..

చుట్టుపక్కల గ్రామాలకు చెందిన విద్యార్థులు సుమారు 3 కి.మీ. మేర కాలినడకన పాఠశాలకు చేరుకుంటుండటం గమనార్హం. కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలను నిత్యం ద్విచక్ర వాహనాల్లో తీసుకొస్తున్నారు. కొందరు విద్యార్థులు సొంతంగా వాహనాలు నడుపుకొంటూ ప్రమాదకరంగా వస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో ఏకాదశి పూజలు

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలోని చిత్తులూరివారి వీధిలో ఉన్న శ్రీకృష్ణ భజన మందిరంలో ఏకాదశిని పురస్కరించుకొని సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేణుగోపాలకృష్ణ స్వామికి తెల్లవారుజామునే పంచామృతాభిషేకాలు, అర్చనలు, పూజలు జరిపారు. భక్తులు విష్ణు సహస్ర నామ పారాయణం చేశారు.

దారి.. నాణ్యత జారి

పట్టణంలో ఆర్టీసీ బస్టాండు నుంచి సాయిబాబా దేవాలయం వరకు ఉన్న సిమెంటు రహదారి అధ్వానంగా మారింది. పగుళ్లు ఇవ్వడంతో వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. రహదారి నిర్మాణ సమయంలో గుత్తేదారుడు ఇష్టానుసారంగా పనులు చేయడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇకనైనా పురపాలక అధికారులు స్పందించి కనీసం మరమ్మతులు చేయించాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, ఆత్మకూరు పట్టణం

నీరంతా వృథా

పట్టణంలోని జిల్లా ఖాజానా కార్యాలయం ఎదుట రహదారిపై పైపులైను లీకవుతోంది. నీరు లీకై రోడ్డుకు ఇరువైపులా వృథాగా పోతోంది. ఫలితంగా వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే పైపులైనుకు మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు

పోటీలను ప్రారంభిస్తున్న తెదేపా పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్

ఆత్మకూరు, న్యూస్‌టుడే : క్రీడలతో దేహదారుఢ్యంతోపాటు శారీరక, మానసిక వికాసం కలుగుతుందని తెదేపా పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్, సింగిల్ విండో ఛైర్మన్ షాబుద్దీన్, ఎస్‌ఎంసీ ఛైర్మన్ శివకుమార్ అన్నారు. ప్రభుత్వ బాలురోన్నత పాఠశాల మైదానంలో ఉపాధ్యాయుల డివిజన్ స్థాయి క్రీడా పోటీలను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-1 మేరీ మార్గరేట్, అయూబ్, బాలాజీనాయక్, డివిజన్ కోఆర్డినేటర్ దేవానంద్, మండల కోఆర్డినేటర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉపాధ్యాయులకు సంబంధించి నంద్యాల డివిజన్ క్రికెట్ పోటీలను స్థానిక రామకృష్ణ పీజీ కళాశాల, ఎస్డీఆర్ కళాశాల మైదానాల్లో సోమవారం నిర్వహించారు. ఈ పోటీలను దొర్నిపాడు ఎంఈవో మనోహర్‌రెడ్డి, సంజామల ఎంఈవో రమణారెడ్డి ప్రారంభించారు. ఎస్డీఆర్ విద్యాసంస్థల అధినేత కొండారెడ్డి, డివిజన్ ఎస్‌జీఎఫ్ కార్యదర్శి శివకుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు విజయ భరత్‌రెడ్డి, దాసు, ఓబన్న, సంజీవ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ఛైర్మన్‌గా వెంకటరామిరెడ్డి

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: బండిఆత్మకూరులోని లక్ష్మీ జనార్దనస్వామి ఆలయ ఛైర్మన్‌గా ఇటికెల వెంకటరామిరెడ్డి నియమితులైనట్లు ఈవో నాగప్రసాద్ తెలిపారు. నూతన ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని దేవాదాయ శాఖ డివిజన్ తనిఖీ అధికారి హరిశ్చంద్రారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. కమిటీ సభ్యులుగా ఎస్.వెంకటరామిరెడ్డి, నాగపుల్లయ్య, శశికళ, సురేంద్రకుమార్, జయంతి, సురేష్, రాజేశ్వరమ్మ, లక్ష్మీదేవి, రాఘవయ్యాచారి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఇటికెల రమేష్‌రెడ్డి, సీమ అంకిరెడ్డి, నరేంద్రరెడ్డి, మద్దిలేటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న ఛైర్మన్, పాలకవర్గ సభ్యులు

విజేతలకు బహుమతుల ప్రదానం

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే : క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని ఎన్జీవో కాలనీలో గురురాజ పాఠశాలలో 3 రోజులపాటు నిర్వహించిన అంతర పాఠశాలల క్రీడా పోటీలు సోమవారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురురాఘవేంద్ర విద్యాసంస్థల అధినేత దస్తగిరిరెడ్డి, డా.రామకృష్ణారెడ్డిలు పాల్గొని పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు షేక్షావలిరెడ్డి, మౌలాలిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన క్రీడాకారులతో ముఖ్య అతిథులు

ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి సౌత్‌జోన్ ఫుట్‌బాల్ పోటీలకు శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం తెలిపారు. పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థి వెంకట దినేష్‌యాదవ్‌ను సోమవారం అభినందించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన పులివెందులలోని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన ఎంపిక పోటీల్లో ప్రతిభ చూపినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ చంద్రారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారిణికి అభినందన

అయ్యలూరు (నంద్యాల గ్రామీణం), న్యూస్‌టుడే : కేరళలో నిర్వహించే అఖిల భారత ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్‌బాల్ పోటీలకు మండల పరిధిలోని అయ్యలూరిమెట్టలో ఉన్న ఎస్వీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతున్న నాగ సంహిత ఎంపికైంది. సోమవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ హరినాథరెడ్డి, పీడీ విల్సన్‌కుమార్, అధ్యాపకులు విద్యార్థినిని అభినందించారు.

క్రీడాకారిణితో ప్రిన్సిపల్ హరినాథరెడ్డి తదితరులు

మహాసభల జయప్రదానికి పిలుపు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: విశాఖలో డిసెంబరు 31, జనవరి 1న జరిగే సీఐటీయూ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ కాంట్రాక్టు కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షుడు కేఎండీ గౌస్, జిల్లా కన్వీనర్ భాస్కరాచారి పిలుపునిచ్చారు. పట్టణంలోని శ్రీనివాస సెంటర్ పంప్ హౌస్ వద్ద పురపాలక కార్మికులు, సీఐటీయూ నాయకులు సోమవారం జెండా ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ 12వ పీఆర్సీని వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణయ్య, ఆదాం, ప్రసాదరావు, సతీష్, నాగేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు చేయాలి

నందికొట్కూరు, న్యూస్‌టుడే : గృహ నిర్మాణ పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారికి పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు చేయాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ నేత వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వివిధ గృహ నిర్మాణ పథకాల కింద సుమారు 400 మంది లబ్ధిదారులు అర్హత సాధించారని చెప్పారు. వారందరికీ పత్రం ఇస్తేనే నిధులు మంజూరవుతాయని పేర్కొన్నారు. అనంతరం తహసీల్దారు శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు.

తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

విద్యాశాఖలో విలీనం చేయండి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : క్లస్టర్ రిజర్వ్‌డ్ మొబైల్ టీచర్ (సీఆర్‌ఎం)లను విద్యా శాఖలో విలీనం చేసి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని ఏపీ సీఆర్‌ఎం టీచర్స్ యునైటెడ్ ఫోరం స్టేట్ కమిటీ సభ్యుడు వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు గుర్రప్ప డిమాండు చేశారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన చేపట్టారు. అనంతరం కలెక్టర్ రాజకుమారికి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ సీఆర్‌ఎం టీచర్లకు డీఎస్సీలో వెయిటేజీ కల్పించాలన్నారు. రాజశేఖర్, నవాజ్‌బాషా, పుల్లయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

వరికోత యంత్రం బోల్తా.. ఇద్దరికి గాయాలు

గాజులపల్లె (మహానంది), న్యూస్‌టుడే: మహానంది మండలం నల్లమల అడవిలోని ఘాట్ రోడ్డు వద్ద దిమ్మెల మలుపులో వరికోత యంత్రం, ద్విచక్రవాహనం సోమవారం ఢీకొన్నాయి. ఈ ఘటనలో వరికోత యంత్రం బోల్తా పడగా ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. గిద్దలూరు వైపు నుంచి నంద్యాల వైపు వరికోత యంత్రం వస్తుండగా.. అదే సమయంలో ద్విచక్రవాహనంపై నంద్యాల మండలం అయ్యలూరు గ్రామానికి చెందిన రామాంజనేయులు, నాగేంద్ర బయలుదేరారు. ప్రమాదంలో గాయపడిన వారిని 108 వాహనంలో నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మహానంది ఎస్సై ఎన్.రామమోహన్‌రెడ్డి ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బోల్తా పడిన యంత్రం

జీవాల అపహరణపై ఫిర్యాదు

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని భూపనపాడు గ్రామంలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. 11వ తేదీ అర్ధరాత్రి దేవసహాయానికి చెందిన 33 మేకలు, పొట్టేళ్లను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారన్నారు. అదే రోజు సుధాకర్‌కు చెందిన ఆయిల్ ఇంజిన్ ఎత్తుకెళ్లినట్లు చెప్పారు. దొంగతనం విషయమై బాధితులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పోలీసులు తగిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

సంక్షిప్త సమాచారం

మిడుతూరు, న్యూస్‌టుడే: మిడుతూరులోని నంద్యాల ప్రధాన రహదారి అవతల ఉన్న మైనార్టీ కాలనీకి గత కొన్ని రోజులుగా తాగునీరు సరఫరా కావడం లేదు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విన్నవిస్తున్నారు.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: పాణ్యంలోని ఆంజనేయస్వామి, వీర నారాయణస్వామి ఆలయాల్లో ఈనెల 17 నుంచి జనవరి 13వ తేదీన వరకు ధనుర్మాస పూజలు నిర్వహిస్తున్నట్లు ఈవో సువర్ణ తెలిపారు.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధి పథకం కింద చేసిన పనులకు సంబంధించి ఈనెల 18 నుంచి సామాజిక తనిఖీలు చేపడుతున్నట్లు ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ సోమవారం తెలిపారు.

నంద్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే: నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో పత్తిలో ఆశించే గులాబి రంగు పురుగు.. యాజమాన్య పద్ధతులు, అధిక దిగుబడులు సాధించే పద్ధతులపై మంగళవారం రైతులకు శిక్షణ నిర్వహిస్తున్నట్లు ఏడీఆర్ జాన్సన్, పత్తి కీటక శాస్త్రవేత్త శివరామకృష్ణ తెలిపారు.

నంద్యాల పాత పట్టణం, న్యూస్‌టుడే:తెలుగు ప్రజలందరికీ పొట్టిశ్రీరాములు స్ఫూర్తి ప్రదాత అని ఎస్పీ సునీల్ షెరాణ్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో చిత్రపటానికి నివాళి అర్పించారు.

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: బనగానపల్లిలోని ఎస్సీ వసతి గృహానికి సొంత భవనం నిర్మించాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్రిస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి డిమాండు చేశారు. నంద్యాలలో కలెక్టర్ రాజకుమారి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారిణి చింతామణికి సోమవారం వినతి పత్రం అందజేశారు.

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే : వెంకటేశ్వరపురంలో ఉన్న ఎస్డీఆర్ పాఠశాలకు చెందిన క్రీడాకారులను సోమవారం మంత్రి టీజీ భరత్ అభినందించారు. కర్నూలులో నిర్వహించిన బాస్కెట్‌బాల్ పోటీల్లో పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి మొదటిస్థానంలో నిలిచారు. ఈ విజయానికి కారణమైన కోచ్ నవీన్‌కుమార్‌ను ఆయన అభినందించారు.

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: ప్రముఖ చిత్రకారుడు, సినీ దర్శకుడు బాపు జయంతిని నంద్యాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పెయింటింగ్ ఆర్టిస్టు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాపు చిత్రపటానికి నివాళి అర్పించారు.

తిమ్మాపురం (మహానంది), న్యూస్‌టుడే : బుక్కాపురం గ్రామానికి మజరాగా ఉన్న పుట్టుపల్లె గ్రామాన్ని ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని గ్రామస్థులు అధికారులను కోరారు. ఎం.తిమ్మాపురంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మహబూబ్‌దౌలాతో గ్రామస్థులు చర్చించారు.

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: ధనుర్మాసాన్ని పురస్కరించుకుని పట్టణంలోని సంజీవనగర్ రామాలయంలో మంగళవారం నుంచి తిరుప్పావై ప్రవచనాలు ప్రారంభించనున్నట్లు భగవత్ సేవా సమాజ్ సభ్యులు తెలిపారు.

మహానంది, న్యూస్‌టుడే: అబ్బీపురం గ్రామానికి చెందిన విశ్రాంత హెచ్‌ఎం మరియమ్మ (79) ఆదివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. సర్పంచి శ్రీలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు సునీత, మహానంది దేవస్థానం మాజీ ఛైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు తమ సంతాపం వ్యక్తం చేశారు.

బరిలో దిగి.. విజయాలపై గురి

☛ హ్యాండ్‌బాల్‌లో రాణిస్తున్న విశ్వనాథ్

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే : నంద్యాల పట్టణంలోని ఎన్జీవో కాలనీకి చెందిన విశ్వనాథ్ ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. అతని తండ్రి సుబ్బరాయుడు అథ్లెటిక్స్‌లో శిక్షకుడిగా పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో మొదటి నుంచి క్రీడలపై దృష్టి సారించిన విశ్వనాథ్ కేవలం అథ్లెటిక్స్‌కే పరిమితంకాక.. షటిల్, హ్యాండ్‌బాల్ పోటీల్లో తనదైన శైలిలో రాణిస్తుండటం విశేషం. జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చాటుతూ పతకాలు అందుకుంటున్నాడు.

మెలకువలు నేర్చుకుని..

తన తండ్రి అథ్లెటిక్స్ శిక్షకుడు కావడంతో విశ్వనాథ్ నిత్యం ఆయన వెంట మైదానానికి వెళ్లేవాడు. ముఖ్యంగా హ్యాండ్‌బాల్‌పై దృష్టి సారించిన అతను అవసరమైన మెలకువలు నేర్చుకోవడం ప్రారంభించాడు. ఉపాధ్యాయులు, శిక్షకుల ఆధ్వర్యంలో నిరంతరం తర్ఫీదు తీసుకున్నాడు. 2023 నుంచి హ్యాండ్‌బాల్ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ప్రత్యర్థులతో తలపడి జట్టును విజయం వైపు నడిపిస్తున్నాడు.

బహుమతులు అందుకుని..

గతేడాది తెనాలిలో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొని బహుమతి అందుకున్నాడు. అదే ఏడాది గుంటూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో జట్టు తరఫున ప్రతిభ చాటి ప్రశంసా పత్రం అందుకున్నాడు. 2024 చివర్లో విశాఖపట్టణంలో జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పాల్గొని పతకం అందుకోవడం విశేషం. ఈ ఏడాది అక్టోబరులో ఒంగోలులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని సత్తా చాటి బహుమతి అందుకున్నాడు. ఈ ఏడాది డిసెంబరులో గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ప్రశంసాపత్రం అందుకున్నాడు. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ జాతీయస్థాయి పోటీల్లో రాణించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు అతను తెలిపాడు. దీని కోసం నిరంతరం సాధన చేస్తున్నట్లు చెప్పాడు.

నందికొట్కూరు : పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే, అధికారులు, నాయకులు

నందికొట్కూరు : నివాళి అర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నేతలు

అమరజీవి ఆశయాలు నెరవేరుద్దాం

రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు ఆశయాలను నెరవేరుద్దామని వక్తలు పిలుపునిచ్చారు. అమరజీవి వర్ధంతిని పురస్కరించుకుని నంద్యాల, నందికొట్కూరు, శ్రీశైలం నియోజకవర్గాల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు సోమవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ ఆయన మార్గదర్శనంలో అందరూ నడిచి రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఆయన సేవలను పలువురు కొనియాడారు. ● నందికొట్కూరు పట్టణంలోని అల్లూరు రహదారిలో ఉన్న పొట్టిశ్రీరాములు విగ్రహానికి ఎమ్మెల్యే గిత్తా జయసూర్య తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. - న్యూస్‌టుడే, నంద్యాల బృందం

నంద్యాల రైతునగరం : విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

నంద్యాల పాత పట్టణం : అంజలి ఘటిస్తున్న ఎస్పీ సునీల్ షెరాణ్

ప్రైవేటీకరణతో విద్యార్థులకు తీవ్ర నష్టం

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే : వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమని మాజీ ఎమ్మెల్యే, వైకాపా జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి విమర్శించారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజల నుంచి సేకరించిన వినతిపత్రాలకు కూడిన బాక్సులను తాడేపల్లికి పంపే వాహనానికి ఆయన సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. ప్రైవేటీకరణతో విద్యార్థులకు నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. అంతకుముందు పట్టణంలో ప్రదర్శన జరిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ పాపిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణిరెడ్డి, కాటసాని రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న నాయకులు

(c) eenadu

ఆయిల్‌పామ్ సాగుకు వందశాతం రాయితీ

సంజామల, న్యూస్‌టుడే: ఆయిల్‌పామ్ సాగు చేసే ప్రభుత్వం వందశాతం రాయితీ ఇస్తుందని ఉద్యానశాఖ అధికారి శ్రీధర్ చెప్పారు. మండలంలోని ఆల్వకొండలో సోమవారం ఆయిల్‌పామ్ తోటలపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పంటకు మార్కెట్‌లో టన్ను ధర రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు ఉంటుందన్నారు. సాగు విధానం గురించి వివరించారు. కార్యక్రమంలో రైతులు నరసింహారెడ్డి, ఈశ్వరరెడ్డి, ఉద్యానశాఖ సహాయకులు సుజీత్, ప్రసాద్, సుభాష్, పతంజలి అధికారులు సూర్య, సురేంద్ర, బద్రి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఉద్యానశాఖ అధికారి శ్రీధర్

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

దివ్యాంగులకు రూ.30 వేల ఆర్థిక సాయం

బేతంచెర్ల, న్యూస్‌టుడే: మండలంలోని యనకండ్లకు చెందిన ఆకుల చాంద్ బాషా, ఖాసింబీ దంపతుల సంతానం ముగ్గురు దివ్యాంగులు. వారి పోషణకు చాలా ఇబ్బంది పడుతున్నారు. వారి ఇబ్బందులను గుర్తించి బేతంచెర్ల ప్రజా నిధి సేవా సంస్థ రూ.30 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆళ్లగడ్డ: 8008 574916 డోన్ పట్టణం: 94408 57790 బనగానపల్లె: 80085 73763

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: మండలంలోని యర్రగుంట్ల జడ్పీ పాఠశాల ఆవరణలో రాత్రి సమయాల్లో మద్యం తాగుతున్నారు. **- సందీప్ కుమార్, స్థానికుడు**

✔: రాత్రి సమయాల్లో పోలీసుల గస్తీ పెంచుతాం. **- చిన్న పీరయ్య యాదవ్, ఎస్సై, శిరివెళ్ల**

కొలిమిగుండ్ల: ?:స్థానికంగా ఉన్న ప్రధాన రహదారి లోని దస్తగిరి స్వామి దర్గా వద్ద ఉన్న ప్రధాన కూడలిలో వీధిదీపం వెలగటం లేదు. **- నారాయణ, గ్రామస్థుడు.**

✔:వీధిదీపానికి మరమ్మతులు చేయిస్తాం. **- చంద్రమౌళీశ్వరగౌడ్, డిప్యూటి ఎంపీడీవో.**

అవుకు, న్యూస్‌టుడే: ?:అవుకులో వీధికుక్కలు బెడద ఎక్కువైంది. **- రంగడు అవుకు.**

✔:సమస్య మా దృష్టికి వచ్చింది. కుక్కల సంతానాన్ని అదుపు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. **- హరిప్రసాద్, పంచాయతీ కార్యదర్శి.**

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: ?: నల్లగట్ల గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో నీటి ట్యాంకు అపరిశుభ్రంగా మారింది. **- ఓబులేసు, నల్లగట్ల**

✔:నీటి ట్యాంకు శుభ్రం చేయిస్తాం. **- అశ్విన్, ఈవోపీఆర్డీ.**

బనగానపల్లి గ్రామీణం: ?:మండలంలోని ఫతేనగర్ గ్రామంలోని వీధులు అపరిశుభ్రంగా ఉన్నాయి. పారిశుధ్య పనులు చేయాలి. **- రామలక్ష్మి, గ్రామస్థురాలు**

✔: గ్రామంలో పారిశుధ్య పనులు చేయిస్తాం. **- నాగరాజు, ఎంపీడీవో, బనగానపల్లి**

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: హుస్సేనాపురం ప్రాథమిక పాఠశాల సమీపంలో పైపు లీకేజీ కావడంతో నీరు వృథాగా పారుతోంది. **- స్థానికులు**

✔:సమస్యను పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేయిస్తాం. **- రాజశేఖర్‌రెడ్డి, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్**

?: గూటుపల్లెలో రోడ్డు పక్కనే చెత్త దిబ్బలు వేస్తున్నారు. **- ప్రయాణికులు**

✔: సమస్యను పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి రోడ్డు పక్కన చెత్తదిబ్బలు వేయకుండా చూస్తాం. **- మల్లికార్జున, డిప్యూటీ ఎంపీడీవో**

సృజనాత్మకతను వెలికి తీసినప్పుడే సార్థకత

శ్రీసుధ విద్యాలయంలో క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థినుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసినప్పుడే అందుకు సార్థకత ఉంటుందని ప్రిన్సిపల్ బి.పద్మావతి పేర్కొన్నారు. 'ఈనాడు' ప్రతిభ పాటవ పోటీల్లో భాగంగా సోమవారం స్థానిక శ్రీసుధ విద్యాలయంలో 7 నుంచి 10 తరగతుల విద్యార్థినులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ. . విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. క్విజ్ పోటీల్లో పి.లక్ష్మీ శ్రేష్ఠ(9వ తరగతి), ఎస్.రాజ్యలక్ష్మి (9వ తరగతి), ఇ.లహరి(8వ తరగతి) వరుస స్థానాల్లో నిలిచారు. వారికి ప్రిన్సిపల్‌తో పాటు వైస్ ప్రిన్సిపల్ వసుంధర, ఉపాధ్యాయులు అంబిక, రామాంజనేయులు, కిషోర్, సువర్ణ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.

బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపల్ పద్మావతి, ఉపాధ్యాయులు

ఆదర్శ చదువులు దూరాభారం

★ రవాణా సౌకర్యం లేక విద్యార్థుల అవస్థలు

ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యమిస్తున్నామని చెబుతోంది. అయితే పలు పాఠశాలలకు రవాణా సౌకర్యం లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. మంగళవారం 'న్యూస్‌టుడే' పలు ఆదర్శ పాఠశాలలను పరిశీలించింది. కొందరు నగదు వెచ్చించి ప్రైవేటు వాహనాల ద్వారా బడికి చేరుతున్నారు. మరికొందరు కాలినడకన వెళ్తున్నారు. విద్యార్థి బస్సు ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరుతున్నారు.

పరిశీలన

తల్లిదండ్రులు పని కట్టుకుని రావాల్సిందే..

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: స్థానికంగా ఉన్న ఆదర్శ పాఠశాల గ్రామానికి దూరంగా ఉంది. పాఠశాలలో ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 525 మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నారు. పాఠశాలను 4 గంటలకు వదులుతారు. బస్సు సౌకర్యం లేక కొలిమిగుండ్లకు చెందిన విద్యార్థులు కొందరు నడుచుకుంటూ, మరికొందరు ద్విచక్రవాహనాలపై వెళుతున్నారు.

అద్దె ఆటోలే దిక్కు

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: ఈ చిత్రంలో ఆటోలో ప్రయాణిస్తున్న వారు డోన్ మండలంలోని జగదుర్తి విద్యార్థులు. వీరు గ్రామం ఆదర్శ పాఠశాలకు దాదాపు 10 కి.మీ దూరం ఉంది. సాయంత్రం 5:30 తర్వాత వీరి గ్రామానికి బస్సు సౌకర్యం లేదు. దీంతో పది, ఇంటర్ విద్యార్థులు ఆటోలు అద్దెకు మాట్లాడుకుని వెళ్తున్నారు. ఒక్కో విద్యార్థి నెలకు రూ. వెయ్యి వరకు చెల్లిస్తున్నారు.

● అలాగే తారకరామనగర్, ఆబోనగర్ వంటి పలు కాలనీలకు చెందిన విద్యార్థులది ఇదే పరిస్థితి. వీరికి ఆదర్శ పాఠశాల 5 కి.మీ దూరంలో ఉంది. దీంతో ఒక్కో విద్యార్థి రూ. 700 చొప్పున చెల్లిస్తూ పాఠశాలకు రాకపోకలు సాగిస్తున్నారు. మరికొందరు తల్లిదండ్రులు తమ పిల్లలను ద్విచక్ర వాహనాలపై తీసుకొచ్చి వదిలి వెళ్తున్నారు. పెట్రోలు ఖర్చు నెలకు ఐదారు వందల దాకా అవుతున్నట్లు చెబుతున్నారు.

నెలకు రూ.1200 ఖర్చు చేస్తున్నాం

- ఛరిష్మా, యర్రగుంట్ల

శిరివెళ్ల, న్యూస్‌టుడే: నేను శిరివెళ్ల ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నా. మా బడి ఊరికి 7 కి.మీ దూరం ఉండగా ప్రత్యేకించి విద్యార్థి బస్సు లేదు. దీంతో నాతో పాటు మరో 10 మంది కలిసి రోజూ ఆటోలో వచ్చి వెళ్తున్నాం. మావి వ్యవసాయ కుటుంబాలు. ఆటో ఖర్చులకు నెలకు రూ. 1200 చొప్పున వెచ్చిస్తున్నాం. కొందరు సైకిళ్లపై వస్తుండగా, మరికొందరిని వాళ్ల తల్లిదండ్రులు వదిలి వెళ్తున్నారు. విద్యార్థి బస్సు ఏర్పాటు చేస్తే యర్రగుంట్ల, వెంకటాపురం, గుంప్రమాన్‌దిన్నె, వనికెన్‌దిన్నె, జీనపల్లె గ్రామాల విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుంది.

అమరజీవి సేవలు చిరస్మరణీయం

ఆంధ్ర రాష్ట్ర సాధనకు అమరజీవి చేసిన ప్రాణ త్యాగం చిరస్మరణీయని అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు నివాళి అర్పించారు. ఆయన త్యాగం ముందు తరాల వారికి ఆదర్శనీయమన్నారు. – న్యూస్‌టుడే, చాగలమర్రి, ఉయ్యాలవాడ, డోన్‌పట్టణం, ఆళ్లగడ్డ, ప్యాపిలి, బనగానపల్లి గ్రామీణం

డోన్: రైల్వే గేట్ల వద్ద ఉన్న విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే కోట్ల, కూటమి నాయకులు

పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఆర్యవైశ్య నాయకులు

బనగానపల్లి గ్రామీణం : పొట్టిశ్రీరాములు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎంపీడీవో నాగరాజు తదితరులు

నేటి నుంచి ధనుర్మాస పూజలు ఆరంభం

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం): అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాస పూజలు ఆరంభం కానున్నాయి. తెల్లవారుజామున గోదాదేవి సన్నిధిలో ధనుర్మాస వ్రతం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్ తెలిపారు. స్వామి జన్మనక్షత్రం స్వాతి సందర్భంగా సుదర్శన హోమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

నేడు బంగారుపాడులో స్వాతి వేడుకలు

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కోటకందుకూరు సమీపంలోని బంగారుపాడులో యోగానంద నృసింహస్వామి ఆలయంలో స్వాతి నక్షత్రం సందర్భంగా మంగళవారం విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. స్వామికి అభిషేక, అర్చనలతో పాటు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు.

20న మండల సర్వసభ్య సమావేశం

సంజామల, న్యూస్‌టుడే: ఈ నెల 20న సంజామల మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సాల్మన్ చెప్పారు. సోమవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. ఎంపీపీ పోచా రమాదేవి ఆదేశాల మేరకు సమావేశం నిర్వహిస్తున్నామన్నారు.

మల్లికార్జున స్వామికి అభిషేకం నిర్వహిస్తున్న అయ్యప్పస్వాములు

ముచ్చట్ల మల్లికార్జునుడికి అభిషేకాలు

హెచ్‌కొట్టాల(బేతంచెర్ల), న్యూస్‌టుడే: మండల పరిధిలోని హెచ్‌కొట్టాల సమీపంలో వెలసిన ముచ్చట్ల భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో సోమవారం మార్గశిర మాసం ఏకాదశి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు చంద్రశేఖర ఆధ్వర్యంలో స్వామి అమ్మవారికి రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, కుంకుమార్చన, మహామంగళ హారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అభివృద్ధికి సహకరించకుండా అడ్డుకోవడమేంటి?

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: కళాశాల అభివృద్ధికి సహకరించాల్సిన ప్రధానాచార్యులు భారతి అడ్డుకోవడం తగదని డోన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పీడీ చంద్రశేఖర్, పలువురు విద్యార్థులు అన్నారు. సోమవారం కళాశాలలో విలేకర్లతో మాట్లాడారు. పీడీ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. కళాశాల ప్రధానాచార్యులు తమపై కక్షపూరిత ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దాతల సహకారంతో కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బెంచీల నట్లు తీయించి వృథాగా ఉంచడం ఏంటని ప్రశ్నించారు. గేటుకు తాళాలు వేయడంతో సోమవారం ఓ విద్యార్థిని గోడ ఎక్కి కళాశాల లోపలికి రావాల్సి వచ్చిందన్నారు. ప్రిన్సిపల్ వైఖరిపై ఉన్నతాధికారులతో పాటు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామన్నారు.

మాట్లాడుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల పీడీ చంద్రశేఖర్

మూడుసార్లు చెప్పినా స్పందించకుంటే నాకు ఫోన్ చేయండి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: 'ఏదైనా సమస్య ఏర్పడితే మూడు సార్లు అధికారులకు ఫోన్ చేయండి. వారు స్పందించకుంటే నాలుగోసారి నాకు ఫోన్ చేయండ'ని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. సోమవారం ఆమె పట్టణ శివారులోని డా.బీఆర్ అంబేడ్కర్ ఎస్సీ గురుకులాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల భోజనాన్ని పరిశీలించి, వంటకు వినియోగించే సరకుల నాణ్యతపై ఆరా తీశారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థినులతోనే ప్రత్యేకంగా సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. గురుకులం ఆవరణలో అపరిశుభ్రత, ముళ్లపొదలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను పురపాలక సిబ్బంది దృష్టికి సమస్య తీసుకెళ్లానని ప్రిన్సిపల్ సమాధానమివ్వగా.. ఎవరైనా సమస్యను పరిష్కరించకపోతే నేరుగా తన దృష్టికి తీసుకుని రావాలన్నారు. విద్యార్థినులకు అదనంగా మరో రెండు శుద్ధజల యంత్రాలను ఏర్పాటు చేయడంతోపాటు డైనింగ్ హాల్‌ను విస్తరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్, ప్రిన్సిపల్ ఫిర్‌దౌస్ పాల్గొన్నారు.

విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే

సచివాలయాల ఆకస్మిక తనిఖీ

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని పాతపేటలో పాత మున్సిపల్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి సందర్శించి కార్యాలయంలో ఏర్పాటు చేసిన 4, 5 సచివాలయాలను డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉద్యోగుల హాజరు, ప్రజలకు అందిస్తున్న సేవలు, వారి పనితీరుపై కమిషనర్ ప్రసాద్‌గౌడ్, ఇతర అధికారులను ఆరా తీశారు. పలు దస్త్రాలను పరిశీలించారు. పని తీరు మెరుగుపడాలని సిబ్బందికి సూచించారు. లేకుంటే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం మున్సిపల్ భవనంలోని గదులను పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ డీఈ రఘు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొత్రికె హరికిషన్, పార్టీ నాయకులు, తదితరులు ఉన్నారు.

వ్యక్తిగత శుభ్రతతో వ్యాధులు దూరం

★ 'ఈనాడు' ఆధ్వర్యంలో వైద్య శిబిరం

విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి వినోద్ కుమార్

మందులు పంపిణీ చేస్తున్న వైద్యసిబ్బంది

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత అవసరమని ఉయ్యాలవాడ ప్రాథమిక వైద్యాధికారి వినోద్ కుమార్ అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో సోమవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. జ్వరం, దగ్గు, నులిపురుగుల నివారణ, రక్తహీనతకు ఐరన్ మాత్రల వాడకం, వ్యక్తిగత పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. చలి కాలంలో ఉన్ని దుస్తులు ధరించాలన్నారు. స్నానం చేశాక కొబ్బరి నూనె రాసుకుంటే చర్మం పొడిబారదని సూచించారు. విటమిన్-సి అధికంగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా 75 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల హెచ్‌ఎం విజయకుమార్, ఆరోగ్య పర్యవేక్షణాధికారి రామచంద్రుడు, ఎస్సీ బాలుర వసతి గృహం సంక్షేమ అధికారి శంకర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభకు చాగలమర్రి నాయకులు

చాగలమర్రి, న్యూస్‌టుడే: కడపలో జరుగుతున్న ఎస్టీయూ రాష్ట్ర మహాసభ, విద్యాసదస్సుకు చాగలమర్రి మండలం నుంచి యూనియన్ నాయకులు భారీగా తరలివెళ్లారు. వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలపై ఎస్టీయూ నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ సురేషప్ప, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఉస్మాన్, జిల్లా ఉపాధ్యక్షుడు రాజశేఖర్, మండల అధ్యక్షులు గురుచంద్రుడు, కార్యదర్శి మస్తాన్, ఆర్థిక కార్యదర్శి బాబు తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రి నుంచి బయల్దేరి వెళుతున్న ఎస్టీయూ నాయకులు

తల్లిపాలు శిశువుకు అమృతం లాంటివి

శిరివెళ్ల, న్యూస్‌టుడే: పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతం వంటివని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ముఖేష్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక పీహెచ్‌సీలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. శిశువు జన్మించిన గంటలోపు తల్లిపాలు తప్పనిసరిగా పట్టించాలన్నారు. తల్లిపాల విశిష్టతపై అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పోటీతత్వాన్ని అలవరుచుకోవాలి

ఉయ్యాలవాడ, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా పోటీతత్వాన్ని అలవరుచుకోవాలని ఉయ్యాలవాడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయకుమార్ అన్నారు. ఉమ్మడి జిల్లాలోని ఖోఖో క్రీడాకారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ నెల 18వ తేదీన ఉమ్మడి ప్రకాశం జిల్లా పంగులూరులో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో జూనియర్స్ అండర్- 18 విభాగం నుంచి 30 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు. ఉయ్యాలవాడలో వారికి ఈ నెల 17వ తేదీ వరకు శిక్షణ ఇస్తున్నామని వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రతాప్ చెప్పారు.

ఖోఖో సాధన చేస్తున్న విద్యార్థులు

వార్తా కథనాలపై స్పందించండి

శిరివెళ్ల: గ్రామాల్లో వివిధ ప్రజా సమస్యలపై దినపత్రికల్లో ప్రచురితమయ్యే సమస్య కథనాలపై అధికారులు స్పందించాలని ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ. . గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు, ప్రజల సహకారంతో ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని సూచించారు. గ్రామాల్లో ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న సమస్యల గురించి తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

ఐటీఐ ప్రధాన అధికారిగా మేరీఫ్లోరెన్స్

అవుకు, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్‌గా తిరుపతికి చెందిన మేరీఫ్లోరెన్సును నియమించారు. ఈ మేరకు ఆమె సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఎంతో కాలంగా ఇన్‌ఛార్జి అధికారుల పాలనలో సాగిన ఐటీఐకి పూర్తికాలపు అధికారిని ఉన్నతాధికారులు నియమించారు.

ఘనంగా పడిపూజ

హోమం నిర్వహిస్తున్న అర్చకులు, అయ్యప్పస్వాములు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: పట్టణ సమీపంలో నంద్యాల రహదారిలోని అయ్యప్ప స్వామి ఆలయంలో పడి పూజ సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. ఉదయం నుంచి విశేష పూజలు చేసి హోమం నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటల నుంచి పడి పూజ విశేషంగా నిర్వహించారు.

ప్రతి హిందువులో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించాలి

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: హిందువులంతా ఏకమై ప్రతి హిందువులో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలని ఆచార్య అభినవ శంకరాచార్యులు అన్నారు. కోవెలకుంట్లలోని పాండురంగస్వామి ఆలయం దగ్గర హిందూ సమ్మేళన నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించగా.. ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రతి హిందువులో ఆత్మవిశ్వాసాన్ని నింపడం కోసం ఆర్‌ఎస్‌ఎస్ అనేక సంవత్సరాలుగా శ్రమిస్తోందన్నారు.

విద్యుదాఘాతంతో విద్యార్థికి గాయాలు

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: విద్యుదాఘాతానికి గురై బాలుడికి గాయాలైన ఘటన కొలిమిగుండ్లలో జరిగింది. గ్రామానికి చెందిన కుమ్మరి రామకృష్ణ, లక్ష్మీదేవి దంపతుల కుమారుడు చందు ఓ ప్రైవేటు పాఠశాలలో ఆరోతరగతి చదువుతున్నాడు. రెండు రోజులు పాఠశాలకు సెలవు రావటంతో ఆడుకొనేందుకు స్థానికంగా ఉన్న ప్రైవేటు పాఠశాలలోకి వెళ్లారు. బాల్‌తో ఆడుకుంటుండగా పాఠశాల రేకులషెడ్డు పైకప్పుపై పడింది. దాన్ని తెచ్చేందుకు వెళ్లిన చందు ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై కింద పడ్డాడు. తోటివిద్యార్థులు వెంటనే తల్లిదండ్రులకు సమాచారమివ్వడంతో చికిత్స నిమిత్తం తాడిపత్రి వైద్యశాలకు తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం కర్నూలు తరలించారు.

లైన్‌మెన్‌పై దాడి.. కేసు నమోదు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: విద్యుత్తు జూనియర్ లైన్‌మెన్‌పై అదే గ్రామానికి చెందిన యువకుడు దాడి చేసి ఘటన మండలంలోని ముద్దవరంలో సోమవారం సాయంత్రం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. విధుల్లో ఉన్న జూనియర్ లైన్‌మెన్ వల్లెల రామకోటేశ్వరరెడ్డిపై అదే గ్రామానికి చెందిన మహేంద్రారెడ్డి తన ఇంటి వద్ద విద్యుత్తు సమస్య గురించి గొడవ పెట్టుకున్నాడు. ఉదయం వచ్చి సమస్యను పరిష్కరిస్తామని చెప్పినా వినకుండా దుర్భాషలాడి చెంపపై కొట్టాడు. ఘటనపై బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై వెంకటేశ్వర్లు శెట్టి తెలిపారు.

బాల్ బ్యాడ్మింటన్ వీరుడు.. గురుతేజుడు

✦ సీనియర్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: సాధించాలన్న తపన ఉంటే వనరులన్నది సమస్యే కాదని నిరూపించాడు ఆళ్లగడ్డకు చెందిన యువ క్రీడాకారుడు. పట్టణంలోని ఓ డిగ్రీ కళాశాలలో రెండో ఏడాది చదువుతున్న **పి.గురుతేజ** సవాళ్లను అధిగమించి విజేతగా నిలిచాడు. తండ్రి రమణ సాధారణ రైతు, తల్లి గృహిణి. పేద కుటుంబం నుంచి వచ్చిన గురుతేజకు చిన్నతనం నుంచే క్రీడలంటే మక్కువ. పాఠశాల సమయంలోనే గురుతేజ ప్రతిభను గుర్తించి వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రోత్సహించడంతో బాల్ బ్యాడ్మింటన్‌లో మెలకువలు నేర్చుకుని పాఠశాల స్థాయిలోనే రెండు సార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. కోర్టులో ఏ స్థానంలోనైనా ఆడగల సామర్థ్యం గురుతేజ సొంతం. గతేడాది నగరిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అద్భుత ప్రతిభ చూపి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

సాధించిన విజయాలివీ..

- 2021లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో ప్రతిభ చూపి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు
- అదే ఏడాది నంద్యాలలో జరిగిన పోటీల్లో పాల్గొని జట్టును రెండో స్థానంలో నిలిపారు
- 2023లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నారు
- 2024లో అంతర్ కళాశాలల పోటీల్లో పాల్గొని జిల్లా జట్టులో స్థానం సంపాదించారు
- 2024లో నగరిలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని జాతీయస్థాయికి ఎంపికయ్యారు
- 2025 జనవరిలో విశాఖలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉమ్మడి కర్నూలు జట్టు తరఫున బరిలో దిగి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.
- 2025 సెప్టెంబరులో ప్రకాశం జిల్లా చేవూరులో జరిగిన సీనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో కర్నూలు జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. 18 ఏళ్ల తర్వాత జిల్లా జట్టును విజేతగా నిలిచేలా చేయడంతోపాటు జాతీయ పోటీలకు అర్హత సాధించారు.

సంక్షిప్త సమాచారం

రుద్రవరం, న్యూస్‌టుడే: రుద్రవరం మండల పరిషత్ కార్యాలయంలో అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు.

రుద్రవరం: పేరూరు రైతు సేవా కేంద్రంలో కొందరు రైతులకు యూరియా బస్తాలను ఎక్కువగా ఇస్తున్నారని పలువురు రైతులు ఆరోపించారు. ఈ విషయంపై ఏవో సుమతి మాట్లాడుతూ.. అందరికి యూరియా బస్తాలను అందేలా చూస్తామన్నారు.

డోన్: విశాఖపట్టణంలో జరిగే సీఐటీయూ 18వ మహాసభలను జయప్రదం చేయాలని యూనియన్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మాణిక్యశెట్టి, శివరాం అన్నారు. కొండపేటలోని సీఐటీయూ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు.

జలదుర్గం(ప్యాపిలి): ప్యాపిలి మండలంలో పెద్దగ్రామమైన జలదుర్గం గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలంటూ గ్రామంలో సీఐటీయూ, ఆవాజ్, కాంగ్రెస్ నాయకులు సోమవారం నిరసన చేపట్టారు.

డోన్‌పట్టణం, బేతంచెర్ల: మండలంలోని మర్రికుంట గ్రామానికి గోరుకల్లు నుంచి తాగునీటి సరఫరా, బస్సు సౌకర్యం కల్పించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. పెండేకల్ గ్రామానికి సెల్ టవర్ మంజూరు చేయించడంలో చూపిన చొరవకు గాను ఆ గ్రామ ప్రజలు సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

(c) eenadu

పుస్తకం చదువుదాం రండి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

పిల్లలూ.. పెద్దలూ.. పుస్తకం చదివి ఆహ్లాదం.. ఆనందం.. విజ్ఞానం పొందేందుకు రండంటూ పట్టణంలోని అమరావతి సేవా సమితి బాధ్యులు ఆహ్వానిస్తున్నారు. చరవాణులు, సామాజిక మాధ్యమాల ప్రభావంతో పుస్తక పఠనాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రస్తుత సమాజానికి మంచి పుస్తకాల్ని పరిచయాలనే సదుద్దేశంతో సమితి బాధ్యులు 'పబ్లిక్ ఓపెన్ రీడింగ్ సెషన్' పేరిట వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పట్టణంలోని వావిలాల పార్కులో ఆది, సోమవారాల్లో వివిధ రకాల పుస్తకాలను ప్రదర్శించారు. చదువు, కెరీర్ గైడెన్స్, నీతి కథలు, రాజ్యాంగం, చట్టాలు, హక్కులు, మహనీయుల జీవితగాథలు, ఆరోగ్యం, విజ్ఞానాన్ని అందించే పుస్తకాల్ని పార్కుకు వచ్చినవారిని పిలిచి మరీ ఇచ్చారు. తమకు ఇష్టమైన పుస్తకాన్ని చదివే అవకాశం వారికి కల్పించారు. పుస్తకం తీసుకెళ్తామంటే ఇచ్చేశారు. కొందరు కొద్దిసేపు చదివి వెనక్కు ఇచ్చేశారు. పబ్లిక్ ఓపెన్ రీడింగ్ సెషన్‌ను ప్రతి ఆదివారం వావిలాల పార్కులో నిర్వహిస్తామని.. క్రమేపీ కళాశాలలు, ఉన్నత పాఠశాలలు, రద్దీ ఉండే కూడళ్లలో ఏర్పాటు చేయబోతున్నట్లు ఆ సేవాసమితి బాధ్యులు వీరాంజనేయులు, నాగమల్లేశ్వరరావు, షారోన్‌కుమార్ తెలిపారు. ఇళ్లలో వృథాగా ఉన్న పుస్తకాల్ని తమకు అందజేస్తే వాటిని చదువరులకు అందజేసి విజ్ఞానాన్ని పంచుతామని, పుస్తకాలు ఇచ్చేందుకు చరవాణి నంబరుకు 88852 39468 కాల్ చేయాలని వారు కోరారు.

వావిలాల పార్కులో పుస్తకాల ప్రదర్శన. చదువుతున్న బాలలు

సాగర్ నీటిమట్టం 572 అడుగులు

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం సోమవారం సాయంత్రం 7 గంటలకు 572.60 అడుగులకు చేరింది. శ్రీశైలం నుంచి 50,710 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. ప్రధాన జల విద్యుత్తు కేంద్రానికి 30,156 క్యూసెక్కులు, సాగర్ కుడి కాలువకు 10000, ఎడమ కాలువకు 8454, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుకు 1800, లోలెవల్ కెనాల్‌కు 300 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నారు.

బొప్పాయి చీర కట్టింది!

ఇదేంటి బొప్పాయి చెట్లకు చీర కట్టారని అనుకుంటున్నారా! తెగుళ్ల నుంచి పంటను రక్షించేందుకు పెదకూరపాడు మండలం 75త్యాళ్లూరు గ్రామానికి చెందిన రైతు నాగెళ్ల అమరారెడ్డి వినూత్నంగా ఆలోచించారు. ఈయన ఆరెకరాల్లో బొప్పాయి సాగు చేశారు. 5400 మొక్కలు నాటారు. వరుస తుపాన్లతో పంటకు తెగుళ్లు ఆశించాయి. కాయలు రాలిపోతున్నాయి. నివారణకు కాయలకు రక్షణ కవచంలా చీరలు చుట్టించారు. ఇందుకు సుమారు రూ.30 వేలు ఖర్చు చేశారు. దీంతో చీడపీడల నివారణతోపాటు పక్షులు, కోతుల నుంచి పంటను కాపాడుకోవచ్చని రైతు చెబుతున్నారు.

- న్యూస్‌టుడే, 75త్యాళ్లూరు (పెదకూరపాడు)

అవగాహన కల్పిస్తూ.. అప్రమత్తం చేస్తూ..

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట

జిల్లాలో రహదారి ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ బి.కృష్ణారావు తెలిపారు. గత మూడేళ్లుగా డిసెంబరు నుంచి ఫిబ్రవరి మధ్యకాలంలోనే ఎక్కువ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, వాటి కట్టడికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. శీతాకాలం నేపథ్యంలో ప్రమాదాలకు ఆస్కారం ఇవ్వకుండా అటు వాహనదారులకు అవగాహన కల్పిస్తూ.. ఇటు బ్లాక్‌స్పాట్ల వద్ద రక్షణ ఏర్పాట్లు చేస్తున్నట్లు 'ఈనాడు-ఈటీవీ' ముఖాముఖిలో ఆయన వివరించారు. ఇంకా ఏమన్నారంటే..

ఎస్పీ కృష్ణారావు

ఈనాడు ముఖాముఖి

టాప్‌టెన్ ఠాణాలు గుర్తించి..

రహదారి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలను గుర్తించాం. టాప్‌టెన్ పోలీసు స్టేషన్లలో సిబ్బందిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నాం. నరసరావుపేట గ్రామీణ, వినుకొండ టౌన్, రొంపిచర్ల, యడ్లపాడు, చిలకలూరిపేట టౌన్, రూరల్, సత్తెనపల్లి రూరల్, టౌన్, దాచేపల్లి, పిడుగురాళ్ల స్టేషన్ల పరిధిలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. అందుకే ఆ ఠాణాల పరిధిలో విస్తృత వాహన తనిఖీలు చేపట్టి ట్రాఫిక్ ఉల్లంఘనలపై చలానాలు విధిస్తున్నాం. వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులు లేకుండా చూస్తున్నాం.

నిద్రమత్తు వదిలేలా..

జాతీయ రహదారులపై రాత్రిపూట భారీ వాహనాలు, లారీలు, బస్సు డ్రైవర్ల నిద్రమత్తు కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశముంది. అందుకే పోలీసు సిబ్బంది ద్వారా రాత్రి ఒంటి గంట నుంచి వేకువజామున 4 మధ్య భారీ వాహనాలను ఆపి, డ్రైవర్లతో ముఖం శుభ్రం చేయించి(స్టాప్, వాష్ అండ్ గో), కాసేపు వారికి ట్రాఫిక్ నియమాలు చెప్పి, వేగం తగ్గించి వెళ్లేలా హెచ్చరికలు జారీ చేసి పంపుతున్నాం. రాష్ట్రీయ రహదారి అద్దంకి - నార్కట్‌పల్లి, జాతీయ రహదారి చిలకలూరిపేట-గుంటూరు మధ్య ఈ కార్యక్రమం ఎక్కువగా చేపడుతున్నాం.

బ్లాక్‌స్పాట్ల వద్ద సూచికల ఏర్పాటు

బ్లాక్‌స్పాట్లను గుర్తించడమే కాకుండా నియంత్రణ చర్యలు చేపడుతున్నాం. ఆర్టీఓ, ఆర్అండ్‌బీ శాఖల సమన్వయంతో ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో సూచికలు ఏర్పాటుచేస్తున్నాం. రేడియం స్టిక్కర్లు లేకపోతే కొత్తవి పెడుతున్నాం. మూలమలుపుల వద్ద బారికేడ్లు నిలిపి వేగం తగ్గేలా చూస్తున్నాం. ప్రమాదాలు ఎక్కువ జరిగే ప్రాంతాల్లో ఉదయం వరకు పెట్రోల్ వాహనాలను నిలిపి ఉంచుతున్నాం.

నిబంధనల ఉల్లంఘనపై ఉక్కుపాదం

మైనర్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు చేపడుతున్నాం. మద్యం తాగి వాహనాలు నడపడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రమాదాలు ఎక్కువ జరిగే పది పోలీసుస్టేషన్ల పరిధిలో.. శిరస్త్రాణం లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపే వారి నుంచి రూ.71,460, ర్యాష్ డ్రైవింగ్‌పై రూ.2810, రాంగ్‌సైడ్, ఇతరత్రా ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై రూ.24,715.. మొత్తం వారం వ్యవధిలో 145 కేసులపై రూ.99,170 చలానాలు రాశాం.

అర్జీలు సత్వర పరిష్కారమే లక్ష్యం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రజల సమస్యలు సత్వరం పరిష్కరించేందుకే పీజీఆర్ఎస్ నిర్వహిస్తున్నామని, లక్ష్యానికి అనుగుణంగా అధికారులు పని చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలు సమర్పించారు. వాటిని సంబంధిత శాఖలకు పంపి సత్వరమే పరిష్కరించాలని, అర్జీల ఆడిట్ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. 112 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కలెక్టర్‌తో పాటు డీఆర్వో మురళి, ఆర్డీవో మధులత, అధికారులు అర్జీలు స్వీకరించారు.

రబీకి సరిపడా యూరియా నిల్వలు

నరసరావుపేట, వ్యవసాయం, న్యూస్‌టుడే: రబీ సీజన్‌కు సంబంధించి అన్ని పంటలకు 66,806 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీకి ప్రణాళికలు రూపొందించామని జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు సోమవారం తెలిపారు. ఈ నెలాఖరు వరకు జిల్లావ్యాప్తంగా 32,873 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా.. 46,052 మెట్రిక్ టన్నులు రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. ఈ నెలాఖరుకు మరో 3,200 మెట్రిక్ టన్నులు జిల్లాకు వస్తుందన్నారు. ఎరువుల డీలర్లు నిబంధనలు ఉల్లంఘించినా, ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, దారి మళ్లించినా, ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు అమ్మినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని డీఏవో హెచ్చరించారు.

18 నుంచి రాష్ట్రస్థాయి యువజనోత్సవాలు

గుంటూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలు, ఆంధ్ర యువ సంకల్ప్-2k25 కార్యక్రమాన్ని ఈ నెల 18, 19, 20 తేదీల్లో నిర్వహించనున్నట్లు కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో తాడేపల్లి సమీపంలోని వడ్డేశ్వరం కేఎల్ విశ్వవిద్యాలయంలో యువజనోత్సవాలు జరుగుతాయని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని, రవాణా, యువజన సేవలు, క్రీడల శాఖ మంత్రి ఎం.రాంప్రసాద్ రెడ్డి ప్రారంభిస్తారని వివరించారు.

విద్యుత్తు బిల్లులు మరింత తగ్గాయ్!

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

వినియోగదారులకు ఊరట

విద్యుత్తు బిల్లులు మరింత తగ్గాయి. వైకాపా ప్రభుత్వంలో ట్రూఅప్ పేరిట ఎడాపెడా బిల్లులు బాదేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలు వాటిని చెల్లించలేక ఎన్నో అవస్థలు ఎదుర్కొన్నాయి. బిల్లులు తగ్గించడమే కానీ పెంచడం ఉండదని సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంది. ట్రూఅప్‌ను కాస్త ట్రూడౌన్‌గా మార్చింది. వివిధ రకాల ఛార్జీల భారం తప్పించడంతో గత రెండు నెలలుగా బిల్లులు తక్కువగా వస్తున్నాయి. ఫలితంగా వినియోగదారులకు ఉపశమనం కలిగింది. ■ సెప్టెంబర్లో ట్రూఅప్ అమల్లో ఉంది. బిల్లుల భారం మోయాల్సి వచ్చింది. అక్టోబరు, నవంబరు నెలల్లో ట్రూడౌన్ అమల్లోకి రావడంతో బిల్లులు తగ్గి సామాన్యులకు ఊరట లభించింది.

జిల్లాలో వినియోగం (మిలియన్ యూనిట్లు).. బిల్లుల డిమాండ్ (రూ.కోట్లు) ఇలా..

నెల	వినియోగదారులు	వాడకం	బిల్లులు
సెప్టెంబరు	5,38,895	103.77	89.94
అక్టోబరు	5,39,861	101.34	86.27
నవంబరు	5,40,501	99.53	84.27

హాయ్ చెబితే.. ఎఫ్ఐఆర్ కాపీ

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, మల్లమ్మసెంటర్: ఫిర్యాదు చేయడమే కాని.. ఎఫ్ఐఆర్ కాపీలో ఏమేమి వివరాలున్నాయో తెలుసుకోవడం సామాన్యులకు చాలా కష్టం. ఎందుకంటే ఎఫ్ఐఆర్ కాపీని పోలీసులు బయటకు ఇవ్వరు. వైకాపా ప్రభుత్వ హయాంలో తీసుకున్న నిర్ణయంతో ఎఫ్ఐఆర్ కాపీ కేవలం పోలీసుల రికార్డుల్లోనే ఉండేది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో మనమే వాట్సాప్‌లో ఎఫ్ఐఆర్ కాపీని సులభంగా పొందొచ్చు. వాట్సాప్ గవర్నెన్స్ (మనమిత్ర) ద్వారా పోలీసు సేవల్ని సామాన్యులు కూడా పొందే అవకాశం లభించింది. ఫిర్యాదులో పేర్కొన్న వివరాలన్నీ సరిగా నమోదు చేశారా? లేదా? ఏ సెక్షన్ పెట్టారు? నిందితుల్లో ఎవరిని ఏ1గా చేర్చారు? లాంటి ముఖ్యమైన విషయాలు తెలుసుకునేందుకు వీలుంది. తాము చెప్పిన వృత్తులపై కేసులు పెట్టారా? లేక ఇతరుల్ని చేర్చారా? నేర తీవ్రత తగ్గించడానికి సెక్షన్లని తారుమారు చేశారా? అనేది విషయాలు తెలుసుకునే వీలుంటుంది.

ఎలా పొందాలంటే.. ■ ఎవరైతే ఫిర్యాదు చేశారో వారు తమ మొబైల్ నుంచి 95523 00009 నంబరుకు వాట్సాప్‌లో హాయ్ అని సందేశం పంపాలి.
■ మనమిత్ర నుంచి సమాధానం వస్తుంది. పలు సేవలు కనిపిస్తాయి. అందులో 'పోలీస్' విభాగం ఎంపికచేసుకోవాలి.
■ పోలీసు సేవలు విభాగంలోకి వెళ్లాక డౌన్‌లోడ్ ఎఫ్ఐఆర్‌ను ఎంచుకోవాలి.
■ మన పూర్తి వివరాలు పొందుపరచాలి. జిల్లా, పోలీసు స్టేషన్ (మనం ఎక్కడ ఫిర్యాదు చేశామో), ఎఫ్ఐఆర్ నంబర్(ఠాణాలో పోలీసులు చెబుతారు), సంవత్సరం వివరాలు ఇచ్చాక ఎఫ్ఐఆర్ కాపీ డౌన్‌లోడ్ అవుతుంది.

ఉప ముఖ్యమంత్రి చొరవ ఆదర్శనీయం: కలెక్టర్

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చూపిన చొరవ ఆదర్శనీయమని కలెక్టర్ కృతికా శుక్లా కొనియాడారు. చిలకలూరిపేట శారద జడ్పీ ఉన్నత పాఠశాలకు ఉప ముఖ్యమంత్రి అందజేసిన 25 కంప్యూటర్లు, ఫర్నిచర్‌తో కూడిన ల్యాబ్, 523 పుస్తకాలు, ర్యాక్, ఫర్నిచర్‌తో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావులతో కలిసి సోమవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు కంప్యూటర్ నేర్పేందుకు త్వరలోనే ఉపాధ్యాయుడిని నియమిస్తామన్నారు. ఎమ్మెల్యే పుల్లారావు మాట్లాడుతూ పది రోజుల్లోనే ఉప ముఖ్యమంత్రి తన సొంత నిధులు రూ.25 లక్షలు వెచ్చించి చెప్పినవే కాకుండా అదనంగా పాఠశాలకు అందించిన విద్యార్థుల కోరిక నెరవేర్చారన్నారు. పురపాలక సంఘం ఛైర్మన్ షేక్ రఫానీ, ఆర్డీవో మధులత, జనసేన ఇన్‌ఛార్జి తోట రాజారమేష్, యువ నాయకుడు మండలనేని చరణ్‌తేజ, ఎంఈవో సత్యనారాయణ సింగ్, హెచ్‌ఎం రత్నజ్యోతి, ఛైర్మన్ ధనలక్ష్మి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కంప్యూటర్ ల్యాబ్‌ను పరిశీలిస్తున్న కృతికా శుక్లా, ఎమ్మెల్యే ప్రత్తిపాటి, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ

జోరుగా విక్రయాలు.. యథేచ్ఛగా పాపాలు

నరసరావుపేట సమీపంలోని ఓ గ్రామానికి చెందిన ఇద్దరు పశు పోషకులు వైద్యుడిని సంప్రదించకుండానే గేదెలకు ఆక్సిటోసిన్ ఇంజెక్షన్ వేయించారు. ఆ తర్వాత గేదెలు చూలు కట్టడం మానేశాయి. చివరకు అనారోగ్యంతో మృత్యువాతపడ్డాయి.

నరసరావుపేట, న్యూస్‌టుడే

జిల్లాలో డిమాండ్‌కు తగ్గట్టుగా పాల ఉత్పత్తి లేదు. దీన్ని ఆసరాగా తీసుకొని కొందరు పాడి పశువులకు చేపు వచ్చేందుకు, అధిక పాల ఉత్పత్తికి నిషేధిత ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లు వాడుతున్నారు. చాలామంది సహజ పద్ధతుల్లో పాలు ఉత్పత్తి చేస్తుండగా.. కొందరు స్వార్థంతో ఎక్కువ సంపాదించాలని అటు మూగజీవాలు, ఇటు ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్నారు.

పశువులకు విచ్చలవిడిగా ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లు

గతంలో ప్రత్యేక పరిస్థితుల్లో పశువుల్లో హార్మోన్ల అసమతుల్యతను అరికట్టడం, పాల దిగుబడి పెంచేందుకు వైద్యుల సూచనమేరకు ఇంజెక్షన్లు చేసేవారు. అవి ప్రమాదకరమని ప్రభుత్వాలు నిషేధించాయి. పట్టణాల్లోని కొన్ని మందుల దుకాణాల వారు ఆక్సిటోసిన్ వాడకాన్ని ప్రోత్సహిస్తున్నారు.

అనర్థాలివి..

ఆక్సిటోసిన్ వినియోగంతో పశువుల్లో హార్మోన్లు అధికంగా ఉత్పత్తయి చేపు పెరుగుతుంది. ఆ తర్వాత పశువులు ఎదకొచ్చినా చూలు కట్టవు.

పశువుల్లో హార్మోన్లు దెబ్బతిని.. రోగాల బారినపడి చనిపోయే పరిస్థితి ఉంటుంది.

ఈ సూది మందు వేసిన పశువుల పాలు తాగితే గర్భిణులు అనారోగ్యానికి గురవుతారు. క్యాన్సర్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదముంది.

మాదృష్టికి వచ్చింది.. నిషేధిత ఆక్సిటోసిన్ ఇంజెక్షన్లను వైద్యుల సలహా తీసుకోకుండానే కొందరు గేదెలకు వేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. వాటితో వచ్చే అనర్థాలపై పాడి పోషకులు, రైతులను చైతన్యవంతుల్ని చేస్తున్నామని పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి రామారావు చెప్పారు. సూది మందుతో పాల ఉత్పత్తి పెరుగుతుందన్న అపోహను వీడాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడైనా వాడితే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కౌలు రైతులకు శుభవార్త

ఇక పీఏసీఎస్‌ల నుంచి పంట రుణాలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

వ్యవసాయం కలిసిరావట్లేదని సొంత భూములు కలిగిన చాలామంది రైతులు కాడి కిందకు పడేస్తుంటే.. కౌలుదారులు పంటల సాగుకు ముందుకొస్తున్నారు. ఇప్పటివరకు సహకార సంఘాల ద్వారా కౌలుదారులకు రుణాలిచ్చే పరిస్థితి లేదు. కూటమి ప్రభుత్వం వారిపై కనికరం చూపించింది. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్) ద్వారా కౌలు రైతులకు పంట పెట్టుబడి రుణాలివ్వాలని తాజాగా మార్గదర్శకాలుచేసింది. ఇప్పటివరకు కౌలుదారులకు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు (డీసీసీబీ) పైసా రుణాలు ఇవ్వలేదు. ఇక నుంచి ఇవ్వాలని ఆదేశాలు రావడంతో డీసీసీబీ సీఈవోతో సహకార శాఖాధికారులు రుణాల మంజూరుకు కసరత్తు చేస్తున్నారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు : 60
జిల్లాలో కేంద్ర సహకార బ్యాంకులు (డీసీసీబీ) : 14
సంఘాల ద్వారా ఏటా ఇచ్చే రుణాలు : రూ.620 కోట్లు
జిల్లాలో కౌలు రైతులు : సుమారు 1.60 లక్షల మంది
ఈ ఏడాది సీసీఆర్ కార్డులు పొందింది : 41,508 మంది

నిబంధనలు ఇలా.. అధికారులు జారీ చేసిన కౌలు పత్రం (సీసీఆర్సీ) కలిగి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) పరిధిలో నివాసం ఉండాలి.
✦ సహకార సంఘంలో సభ్యత్వం ఉండాలి. సొంతిల్లు ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
✦ కౌలు పత్రంలో సాగుచేసే భూమి ఎకరాకు తక్కువగా ఉండకూడదు.
✦ లక్ష రూపాయల వరకు రుణంగా ఇస్తారు. రుణం పొందిన రోజు నుంచి ఏడాదిలోపు అసలు, వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది.
✦ వ్యక్తిగతంగా లేదా కౌలు రైతులు రైతు సంఘంగా ఏర్పాటైనా రుణాలు ఇస్తారు.
✦ డీకేటీ, అసైన్డ్ భూములు సాగు చేస్తూ.. కౌలు పత్రం ఉన్నవారు అనర్హులు.

ఇప్పటివరకు డీసీసీబీల్లో భూమి, స్థలం, ఆస్తి మార్టిగేజ్‌తోనే రుణాలు పంపిణీ చేస్తున్నారు. కౌలుదారులకు రుణాలు ఎలా ఇవ్వాలనే అంశంపై మంతనాలు చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పీఏసీఎస్‌ల ద్వారా కౌలు రైతులకు పంట పెట్టుబడి రుణాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా సహకారశాఖ అధికారి నాగరాజు తెలిపారు.

రైతులకు 282 ప్లాట్ల కేటాయింపు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు సోమవారం రాయపూడి సమీపంలోని సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో ఈ-లాటరీ విధానంలో 282 రిటర్నబుల్ ప్లాట్లు కేటాయించారు. కృష్ణాయపాలెం, నవులూరు, కురగల్లు, వెలగపూడి, మందడం, నిడమర్రు, పెనుమాక, తుళ్లూరు, నెక్కల్లు, అనంతవరం, రాయపూడి, వెంకటపాలెం, దొండపాడు, ఐనవోలు, లింగాయపాలెం, ఉద్దండరాయునిపాలెం, మల్కాపురం గ్రామాల రైతులు ఇందులో ఉన్నారు. మొత్తం 177 మంది రైతులకు 167 నివాసం, 115 వాణిజ్య ప్లాట్లు కేటాయించి.. సీఆర్డీఏ అదనపు కమిషనర్ ఎ.భార్గవతేజ ప్రొవిజినల్ సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

రైతుకు ప్రొవిజినల్ సర్టిఫికెట్ అందిస్తున్న సీఆర్డీఏ అదనపు కమిషనర్ భార్గవ తేజ

ఆయన రాలేరు.. ఈయన రాయలేరు!

రెండు నెలలుగా రాని కొత్త వీసీ

ఈనాడు – అమరావతి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ కొత్త ఉపకులపతి ఇంతవరకు రాలేదు. ఇన్‌ఛార్జి హోదాలో ఉన్న వీసీకి చెల్లింపుల అధికారం లేదు. ఫలితంగా క్లిష్ట పరిస్థితులు నెలకొన్నాయి. మరోవైపు బోగస్ బిల్లులకు ఆమోద ముద్ర వేయించుకునేందుకు కొంతమంది కాచుక్కూర్చున్నారు.

ఉపకులపతి నియామకంపరంగా ఏడాదిన్నరగా ఇబ్బందులు కొనసాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం కొలువుదీరాక.. అప్పటివరకు ఉన్న వీసీపై ఆందోళనలు తలెత్తడం, ఆయన రాజీనామా అనంతరం ఇన్‌ఛార్జి వీసీగా గంగాధర్‌ను నియమించిన సంగతి తెలిసిందే. ఈయన గత అక్టోబరు మొదటి వారం వరకు ఆ బాధ్యతల్లో కొనసాగారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఉన్న బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో ఎంటమాలజీ ప్రొఫెసర్ సామంతపూడి వెంకట సత్యనారాయణ రాజును రెగ్యులర్ వీసీగా నియమిస్తూ గత అక్టోబరు 8న గవర్నర్ అబ్దుల్ నజీర్ ఉత్తర్వులు జారీ చేశారు. అప్పటివరకున్న ఇన్‌ఛార్జి వీసీ గంగాధర్‌ను బాధ్యతల నుంచి రిలీవ్ కావాలని అందులో పేర్కొన్నారు. అనూహ్యంగా ఉత్తర్వులొచ్చి రెండు నెలలు దాటినా.. కొత్త వీసీగా సత్యనారాయణరాజు బాధ్యతలు స్వీకరించలేదు. పాలనాపరమైన ఇబ్బందుల దృష్ట్యా ఆయన వచ్చే వరకు ఇన్‌ఛార్జి బాధ్యతలు చూడాలని తిరిగి గంగాధర్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఈయనకు పరిమిత అధికారాలివ్వడం, కొత్త వీసీ రాకపోవడం సమస్యగా మారింది. ఓ దశలో సత్యనారాయణరాజు రాకపోవచ్చంటూ ప్రచారం జరిగింది. ఎఫ్ఏసీ ఇస్తారంటూ ఇద్దరి పేర్లు క్యాంపస్‌లో వినిపిస్తున్నాయి.

ఇదీ పరిస్థితి..

సత్యనారాయణరాజు వారణాసిలో ఓ వర్సిటీకి వీసీస్థాయి బాధ్యతలు చూస్తున్నారు. ఏఎన్‌యూకు వీసీగా నియమితులైన సమయంలో.. ఆయనకు అక్కడ ముఖ్యమైన కార్యక్రమాలు ఉండడంతో బాధ్యతల నుంచి రిలీవ్ కాలేదు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక కాన్పూర్‌లో మరో వర్సిటీ వీసీ రాజీనామా చేయడంతో దాని ఇన్‌ఛార్జి బాధ్యతలను సత్యనారాయణరాజుకే అప్పగించారు. దీంతో ఆయన రిలీవ్ కాలేని పరిస్థితి ఏర్పడింది. ఆయన్ను పంపాలని అక్కడి ఉన్నతాధికారులను పలుమార్లు అభ్యర్థించినా ఫలితం ఉండడం లేదని తెలుస్తోంది.

అంచు కెళ్తే అపాయమే

చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల నుంచి నాదెండ్ల మండలం గణపవరం వైపు వెళ్లే రహదారి ఇటీవల తుపాను వరదకు దెబ్బతింది. ఆర్అండ్‌బీ అధికారులు ఇంతవరకు మరమ్మతులు చేపట్టలేదు. ఈ మార్గంలో ప్రయాణించేవారు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. రాత్రిపూట గమనించకపోతే ప్రమాదాలు జరిగే అవకాశముంది. సమస్యను ఆర్అండ్‌బీ ఏఈ సురేష్ దృష్టికి తీసుకెళ్లగా రెండు రోజుల్లో మరమ్మతులు చేపడతామన్నారు.

- న్యూస్‌టుడే, చిలకలూరిపేట గ్రామీణ

అవస్థలు తలెత్తకుండా అదనపు ఏర్పాట్లు

పది పరీక్ష కేంద్రాల పెంపునకు ప్రతిపాదనలు

ఈనాడు డిజిటల్, నరసరావుపేట

దూరాభారం.. వెలుతురు, బల్లలు లేని తరగతి గదులు.. వసతులు లేని పాఠశాలలు.. ఇలాంటి లోపాలు పదో తరగతి పరీక్షల్లో తలెత్తకుండా విద్యాశాఖ ఇప్పటినుంచే కసరత్తు మొదలుపెట్టింది. బఫర్ సెంటర్లు పేరిట ఈసారి అదనంగా ఆరు కేంద్రాలను సిద్ధం చేస్తున్నారు. సమీప కేంద్రాల్లో ఏమైనా సమస్యలు తలెత్తినా.. ఇబ్బందులేమైనా వచ్చినా వీటిని వినియోగించుకునేలా ఇప్పటి నుంచే అన్ని రకాల ఏర్పాట్లు చేపడుతున్నారు. జిల్లాలోని మాచర్ల, గురజాల నియోజకవర్గాల్లో పలు పరీక్ష కేంద్రాలకు సరైన రవాణా సౌకర్యం లేదు. విద్యార్థులు ఆయా కేంద్రాలకు సమయానికి చేరుకునేందుకు సమస్యలు తప్పడంలేదు. బస్సు సౌకర్యం లేనందున ఆటోల్ని ఆశ్రయించక తప్పని పరిస్థితి. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బస్సులు ఏర్పాటుచేయనున్నారు. ఒకవేళ పరిస్థితులు అనుకూలంగా లేకుంటే బఫర్ కేంద్రాలుగా సిద్ధం చేస్తున్న వాటిని వినియోగించుకోనున్నారు.

జిల్లాలో ఇలా..
పదో తరగతి పరీక్ష రాసే విద్యార్థుల సంఖ్య: 26,766
గతేడాది పరీక్ష కేంద్రాలు: 125
ఈసారి అదనంగా వస్తున్నవి: 6

ఎక్కడెక్కడంటే.. ■ నరసరావుపేట వినుకొండ రోడ్డులోని భాష్యం స్కూలు ■ దాచేపల్లి స్కాలర్ హైస్కూలు ■ పిడుగురాళ్ల మండలం జానపాడు తిరుమల ఆక్స్‌ఫర్డ్ హైస్కూలు ■ పిడుగురాళ్ల సెయింట్ జోసెఫ్ హైస్కూలు ■ సత్తెనపల్లి సరస్వతి శిశుమందిర్ ■ దాచేపల్లి మహవీర్ హైస్కూలు

పరిశీలన పూర్తి.. జిల్లాలో పదో తరగతి పరీక్షల నిర్వహణకు అనువైన కేంద్రాల్ని గుర్తించేందుకు పరిశీలన పూర్తి చేశారు. విద్యార్థులకు గతేడాది ఎలాంటి ఇబ్బందులు ఎదురయ్యాయి? ఈసారి ఏం చేయాలనే విషయమై విద్యా శాఖ ఇప్పటికే ఓ నివేదిక సిద్ధం చేసింది. అసౌకర్యం లేకుండా, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో రాసేలా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సంవత్సరం కొత్తగా ఆరు కేంద్రాల్ని గుర్తించి పరీక్షలు నిర్వహించేందుకు విద్యా శాఖ కమిషనర్‌కు ప్రతిపాదనలు పంపుతున్నామని, ఆమోదం లభించగానే తదుపరి చర్యలు తీసుకుంటామని విద్యా శాఖాధికారులు చెబుతున్నారు.

అసలే నీరసం.. ఫలితాలకు ఎడతెగని జాప్యం

రక్త పరీక్షల పత్రాల కేంద్రం వద్ద క్యూలైన్లో రోగులు

గుంటూరు జీజీహెచ్‌లో రక్త పరీక్షలు, స్కానింగ్ రిపోర్టు కౌంటర్లను పెంచకపోవడంతో రోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఫలితాలు సకాలంలో అందక నీరసించిపోతున్నారు. రక్తపరీక్షల కేంద్రంలో ఒకే కౌంటర్ ఉంది. ఇక్కడి నుంచి ఓపీ చికిత్స కేంద్రం వరకు వందలాదిమంది రోగులు గంటల తరబడి నిలబడాల్సి వస్తోంది. కనీసం వారు కూర్చోడానికి ఏర్పాట్లు చేసినా బాగుండేది. రక్తపరీక్షల రిపోర్టుల కోసమే రోజుల తరబడి తిరగాల్సి వస్తోందని బాధితులు వాపోతున్నారు. - ఈనాడు అమరావతి

(c) eenadu

ఆర్థిక మోసాలపై అధిక ఫిర్యాదులు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి ఫిర్యాదును పరిష్కరించనున్నట్లు ఎస్పీ బి.కృష్ణారావు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన బాధితుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఆర్థిక మోసాలు -28, భూ వివాదాలు-20, భార్యభర్తల తగాదాలు-11, ఆస్తి తగాదాలు-10, ఇతరులు-32 మొత్తం 101 అర్జీలు అందినట్లు తెలిపారు.

సమస్య తెలుసుకుంటున్న ఎస్పీ కృష్ణారావు

చిట్టీల పేరిట రూ.1.50 కోట్ల టోకరా

గురజాలకు చెందిన ఓ మహిళ ఆమె తల్లి అదే గ్రామంలోని తొమ్మిది మంది మహిళలకు చిట్టీలు వేస్తే అధిక వడ్డీ ఇస్తానని నమ్మబలికారు. తొమ్మిది మంది వద్ద నుంచి రూ.1.50 కోట్లు వసూలు చేశారు. నగదు అడుగుతుంటే బెదిరిస్తున్నారని బాధితులు ఎస్పీ వద్ద వాపోయారు.

చెడు వ్యసనాలకు బానిసై వేధిస్తున్నాడు

దాచేపల్లి మండలంలో ఓ గ్రామానికి చెందిన వివాహిత ఆరేళ్ల క్రితం ఓ వ్యక్తిని ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఆమె భర్త గుంటూరు హౌసింగ్ బోర్డు కాలనీలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్‌గా ఉద్యోగం చేస్తూ... పలువురు మహిళలతో సన్నిహితంగా ఉంటున్నాడు. మద్యానికి బానిసై చిత్రహింసలకు గురిచేస్తున్నాడని బాధితురాలు ఎస్పీ వద్ద ఆవేదన వ్యక్తం చేసింది.

జిల్లాలో 1,89,776 మందికి చుక్కలే లక్ష్యం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో ఐదేళ్లలోపు బాలబాలికలకు అందరికీ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం వైద్యశాఖాధికారులతో సమీక్ష నిర్వహించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ రవి కార్యాచరణ ప్రణాళికను వివరించారు కలెక్టర్ మాట్లాడుతూ 21న బస్టాండ్లు, రైల్వేస్టేషన్ల వద్ద జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలన్నారు.

జిల్లాలో లక్ష్యం: 189776
నివాసప్రాంతాల్లో చిన్నారులు: 186872
హైరిస్క్ ప్రాంతాల్లో చిన్నారులు: 2904
పోలియో కేంద్రాలు: 1136
మొబైల్ బృందాలు: 63, ట్రాన్సిట్ బృందాలు: 26
పర్యవేక్షకులు :115, వైద్యాధికారులు: 108
కోర్ గ్రూపు అధికారులు: 8

పల్స్ పోలియో విజయవంతం చేయాలి

శావల్యాపురం, న్యూస్‌టుడే: డిసెంబరు 21న నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కుష్ఠు, ఎయిడ్స్, టీబీ వైద్యాధికారిణి మాధవిలత తెలిపారు. సోమవారం శావల్యాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. చిన్నారులకు అందించే వ్యాధి నిరోధక టీకాలు సక్రమంగా నిల్వ ఉంచుతున్నారా లేదా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారిణి అజిత, సూపర్‌వైజర్ నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన గృహోపకరణాలతో విద్యుత్తు ఆదా

నరసరావుపేట అర్బన్: నాణ్యమైన గృహోపకరణాలు, ఎల్ఈడీ దీపాల వినియోగంతో విద్యుత్తు ఆదా చేయవచ్చని కలెక్టర్ కృతికా శుక్లా పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల ప్రచార సామగ్రి, గోడపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు. విద్యుత్తు వినియోగదారులు పొదుపుపై అవగాహన పెంచుకోవాలన్నారు. సౌరవిద్యుత్తు కనెక్షన్లకు ప్రభుత్వం రాయితీ ఇస్తుందని వినియోగించుకోవాలన్నారు. ఎస్ఈ విజయ్‌కుమార్, ఈఈ రాంబొట్లు, డీఈ రామసుబ్బయ్య తదితరులు ఉన్నారు.

పోలీసు ఉద్యోగం బాధ్యతాయుతమైనది: ఎస్పీ

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: కొత్తగా కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన వారికి ఎస్పీ కృష్ణారావు దిశానిర్దేశం చేశారు. కోటప్పకొండలోని సాయిబాబా కల్యాణ మండపంలో జిల్లాలో సెపెండరీ క్యాడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన 174 మందితో ఆయన సోమవారం సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీసు ఉద్యోగం బాధ్యతాయుతమైందని, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ సంతోష్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ సత్యరాజ్ తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE II ADDL JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT KUKATPALLY
OS.NO: 726/2025
BETWEEN:
Bhaskar Agrochemicals Limited ....Plaintiff
AND:
M/s. Agro Rythu Seva Kandram and another ....Defendants
To
Def No.2. Mr. Subbarao Mundru, S/o. Venkatarayudu Mundru, Partner of M/s. Agro Rythu Seva Kandram, #2-55, Savalyapuram Village, Kanumarlapudi Mandal, Guntur District, Andhra Pradesh - 522646. Cell: 9441753359.
Please take notice that the plaintiff has instituted a suit against you for recovery of amount. You are hereby summoned to appear in the court in person or by a pleader duly instructed on the 6th day of January, 2026 at 10-30 o'clock in the forenoon and answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defence. Otherwise the suit will heard and determined in your absence.
Adjournment date: 06-01-2026.
(By order of the Court)
Place : Kukatpally
Date: 15-12-2025
M/s. SVS Chowdary (TS/639-A/1989), Advocates, having Chambers at #501, Bhavani Shakti Homes, Plot No.116A-118, Avenue-2, Rajiv Nagar, Hyderabad-500 045. Email: svs@svscy.net: Cell: 98 660 10103

91.9FM Vijayawada Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

బ్యాటు.. బంతి.. బైక్‌లు

- ఈ నెల 20న టోర్నీ ప్రారంభం
- ఈఎస్ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

ఈనాడు క్రికెట్‌కు రంగం సిద్ధం

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల ఆటగాళ్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ టోర్నీ రానే వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కళాశాలల జట్లు బరిలో దిగే ఈఎస్ఎల్ క్రికెట్ కప్ 15వ సీజన్‌కు ఈ నెల 20న తెరలేవనుంది. బీసీసీఐ సీనియర్ సెలెక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో ఈఎస్ఎల్ కప్‌ను ఆవిష్కరించనున్నారు. టోర్నీలో బ్యాటు, బంతితో అసాధారణ ప్రతిభ కనబరిచే క్రికెటర్లకు బైక్‌లు బహుమతులుగా దక్కనున్నాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'లుగా నిలిచే ఆటగాళ్లకు చెరో బైక్ లభించనుంది. ఈఎస్ఎల్ సీజన్-15ను ప్రకటించగానే అద్భుత స్పందన లభించింది. తెలుగు రాష్ట్రాల కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఈనాడు క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాయి. గత నెల 14న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచాయి. సోమవారం దరఖాస్తులకు తుది గడువు కాగా.. సుమారు 1000 జట్లు ఎంట్రీలు నమోదు చేసుకున్నాయి. మొదట తెలుగు రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం ప్రాంతీయ స్థాయి టోర్నీ జరుగుతుంది. ప్రాంతీయ విజేతలు అంతర్ రాష్ట్ర స్థాయి లీగ్‌లో తలపడతాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు గ్రాండ్ ఫైనల్స్‌లో పోటీపడతాయి. విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు.. ప్రతిభావంతులకు బైక్‌లతో పాటు ఆకర్షణీయమైన బహుమతులు లభించనున్నాయి.

EENADU SPORTS LEAGUE 2025
Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life — ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్, ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

నల్లగా ఉన్నావని వేధిస్తున్న భర్త, అత్త, మామలపై కేసు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: నల్లగా ఉన్నావని భర్త.. పెళ్లైన దగ్గరి నుంచి అశుభాలు జరుగుతున్నాయని అత్త, మామల వేధింపులు.. వెరసి కోడలిని ఇంటి నుంచి గెంటివేయడంతో ఇంటి ముందు కూర్చొని న్యాయం చేయాలని నిరసన దీక్ష చేపట్టిన ఘటన వినుకొండ తిమ్మాయిపాలెం రోడ్డులోని చౌడమ్మ వీధిలో చోటుచేసుకుంది. బాధితురాలు గోపి లక్ష్మి, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వినుకొండ మండలం నడిగడ్డకు చెందిన గుంతనాల వెంకటనారాయణ, హనుమాయమ్మ దంపతుల కుమార్తె గోపి లక్ష్మికి వినుకొండ పట్టణంలోని చౌడమ్మ వీధికి చెందిన వినుకొండ వెంకటేశ్వర్లు, శేషమ్మల కుమారుడు కోటేశ్వరరావుతో జూన్ 4న వివాహం జరిపించారు. రెండు నెలలు బాగానే ఉన్నారు. మూడో నెల నుంచి నల్లగా ఉన్నావని భర్త, ఇంట్లో అడుగు పెట్టిన దగ్గరి నుంచి అశుభాలు జరుగుతున్నాయని అత్త, మామలు వేధింపులకు గురిచేస్తున్నారు. వివాహ సమయంలో తన తల్లిదండ్రులు రెండెకరాల పొలం అమ్మి రూ.12 లక్షలు నగదు, 25 సవర్ల బంగారం కట్నంగా ఇచ్చారు. అయినా పై కారణాలతో పాటు అదనపు కట్నం కావాలని వేధిస్తుండటంతో విషయాన్ని తల్లిదండ్రులకు తెలపగా పెద్ద మనుషులతో వచ్చి మాట్లాడారు. నల్లగా ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లో తమ ఇంట్లో ఉండటానికి వీల్లేదని చెప్పారు. ఈ నేపథ్యంలో న్యాయం చేయాలని ఇంటిముందు కూర్చుని నిరసన తెలుపుతుంటే ఇంటికి తాళాలు వేసి వెళ్లిపోయారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు భర్త, అత్త, మామలపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ ప్రభాకర్ తెలిపారు.

నిరసన తెలుపుతున్న గోపి లక్ష్మి

వైకాపా నాయకురాలు నిర్వహిస్తున్న వ్యభిచార గృహంపై దాడి

సత్తెనపల్లి: సత్తెనపల్లిలోని బోయ కాలనీలో నడుస్తున్న వ్యభిచార గృహంపై సోమవారం దాడి చేసి, ఇద్దరిని అరెస్టు చేసినట్లు సీఐ నాగమల్లేశ్వరరావు తెలిపారు. వైకాపా నాయకురాలు యర్రం శ్రీలక్ష్మి గృహాన్ని నిర్వహిస్తున్నట్లు ఫిర్యాదు రావడంతో దాడులు చేశామన్నారు. నిర్వాహకురాలితోపాటు విటుడు గోపిచంద్‌ను అరెస్టు చేశామని ఆయన వివరించారు.

ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శిగా అనిల్‌కుమార్

అమరావతి: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం కడపలో నిర్వహించిన సమావేశంలో ఎన్నిక జరిగింది. అమరావతి మండలం మునగోడు జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు అనిల్‌కుమార్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

మంచికల్లులో ఘర్షణ

రెంటచింతల: మండలంలోని మంచికల్లు సోమవారం రాత్రి ఘర్షణ జరిగింది. పోలీసుల వివరాల మేరకు.. గత శుక్రవారం వైకాపాకు చెందిన కొందరు నేతలు పోలీసుల అనుమతితో గ్రామంలోకి ప్రవేశించారు. సోమవారం సాయంత్రం పొలం వెళ్లి ఇంటికి వస్తున్న వైకాపాకు చెందిన పొట్లపాటి శ్రీనివాసరెడ్డి, వెన్నా శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డిలపై ప్రత్యర్థులు కర్రలతో దాడి చేశారు. దాడిలో ముగ్గురికి గాయాలయ్యాయి. వారిని నరసరావుపేట వైద్యశాలకు తరలించారు. గ్రామంలో పోలీసు పికెట్ కొనసాగుతుండగానే ఘర్షణ చోటుచేసుకోవడంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.

బాధిత కుటుంబానికి అండ

రూ.24 లక్షల సీఎం సహాయ నిధి అందజేత

నకరికల్లు, న్యూస్‌టుడే: చిన్న వయసులోనే ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న తెదేపా కార్యకర్తకు ముఖ్యమంత్రి చంద్రబాబు అండగా నిలిచారు. రూ.24 లక్షల సీఎం సహాయ నిధి మంజూరు చేశారు. నకరికల్లు మండలం కుంకలగుంట గ్రామానికి చెందిన దామా అనిల్‌కుమార్ పేగు వ్యాధితో బాధపడుతున్నారు. అతడి కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే. వైద్యానికి రూ.లక్షలు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. దీంతో తమకు సాయం చేయాలంటూ తెదేపా ప్రధాన కార్యదర్శి కనుమూరి బాజీ చౌదరిని కుటుంబ సభ్యులు కోరారు. ఆయన విషయాన్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా సీఎం సహాయ నిధి ద్వారా రూ.24 లక్షలు మంజూరు చేశారు. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, బాజీ చౌదరి సోమవారం బాధిత కుటుంబానికి చెక్కు అందజేశారు. అనిల్‌కుమార్ త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. అనంతరం దేచవరం గ్రామంలో సెమీక్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

బాధితుడి కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, నాయకుడు బాజీ

ప్రకృతి వ్యవసాయంతోనే ఆరోగ్యానికి భరోసా

నరసరావుపేటవ్యవసాయం, న్యూస్‌టుడే: కల్తీ లేని ఆహారంతో భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు అందించవచ్చని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమలకుమారి అన్నారు. రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ పథకంలో భాగంగా ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్(ఐసీఆర్‌పీలు), ఫార్మర్ మాస్టర్ ట్రైనర్స్(డీఎంఎంటీ) బృందాలకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం తొలి రోజు నరసరావుపేట, మాచర్ల, వినుకొండ ప్రాంతాల సిబ్బందికి శిక్షణ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో 9 సార్వత్రిక సూత్రాలు కీలకమన్నారు. వరి, మిరప, పత్తి, ఉద్యాన పంటల్లో ఈ సూత్రాలను పాటిస్తే ఆరోగ్యకరమైన ఉత్పత్తులతో పాటు ఖర్చులు తగ్గి ఆదాయం పెరుగుతుందన్నారు. తొలుత దేశవ్యాప్తంగా 26 జిల్లాల్లో జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో జూమ్ ద్వారా ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి సిబ్బంది తమ సొంత పొలంలో ప్రకృతి వ్యవసాయాన్ని అమలు చేసి నెలకు కనీసం రూ.25 వేల ఆదాయం సాధించాలన్నారు. ఎన్ఎఫ్ఏలు సైదయ్య, అప్పలరాజు, నందకుమార్, మేరీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీపీఎం అమలకుమారి

మనవడిని చూసేందుకు వెళ్తూ నానమ్మ దుర్మరణం

మేడికొండూరు, న్యూస్‌టుడే: మనవడిని చూసేందుకు వెళ్తూ నానమ్మ మృతి చెందిన సంఘటన ఇది. మేడికొండూరు పోలీసులు తెలిపిన వివరాల మేరకు పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం కొమెరపూడికి చెందిన యర్రా హైమావతి(65) కొన్నాళ్లుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. మనవడ్ని చూసేందుకు కుమారుడు లక్ష్మయ్యతో కలిసి ద్విచక్ర వాహనంపై గుంటూరు బయలుదేరారు. ఈ క్రమంలో కొర్రపాడు పెట్రోల్ బంకు సమీపంలో వంతెన వద్దకు రాగానే ఆమె కళ్లు తిరుగుతున్నాయని కుమారుడితో చెప్పారు. ఆయన బైక్‌ను పక్కకు ఆపేలోగా వాహనంపై నుంచి ఆమె కింద పడిపోయారు. తలకు తీవ్ర గాయం కావడంతో ఆమెను గుంటూరు సర్వజనాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే హైమావతి మృతి చెందినట్లు నిర్ధారించారు. ఆమె బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

JOBS

Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, T/Callers: 12K- 18K. Vijayawada. ✆ 8121618919, 8978043042.

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్‌ఎస్టేట్ సర్వీసెస్ సందు పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50) టెలీకాలర్స్ (10) DDOలు (10) కావలెను. 99920 82456.

చుట్టుగుంట నుండి యడ్లపాడు హైవే వరకు గల పరిసర ప్రాంతాల్లో పనిచేయుటకు సెక్యూరిటీగార్డులు మరియు సూపర్వైజర్ కావలెను. 9149986335, 9652689259.

కేర్‌టేకర్ కావలెను. గుంటూరులో ఇంట్లోనే ఉండి పెద్ద వయస్సు గల మగవారిని చూసుకోవలెను. ఏబాదరబందీ లేకుండా ఉన్న మగవారు మాత్రమే కావలెను. 10వ తరగతి చదివి ఉండవలెను. జీతము: నెలకు 12000/- రూ||లు. సంవత్సరమునకు బోనస్: 40000/- రూ||లు, మరియు భోజనం వసతి కల్పించబడును. సంప్ర: 9010299252.

సివిల్‌లో 2 to 5 yrs. అనుభవం గల B.Tech చదివిన సివిల్ ఇంజనీర్లుకావలెను. గుంటూరులో కంపెనీలో పనిచేయుటకు. ✆ 94901 57852.

వంట మనిషి కావలెను: గుంటూరు పట్టణంలో ఏ.టి.అగ్రహారం నందు గృహములో వెజ్ మరియు నాన్‌వెజ్‌లో అన్నిరకముల వంటలు చేయుటకు అనుభవము కలిగిన (ఆడ) వంట మనిషి కావలెను. ✆ 9398991579.

ఫోర్స్ మోటార్స్ LCV వెహికల్స్ రిపేరు చేయుటకు అనుభవమున్న మెకానిక్స్ కావలెను. ఆటోనగర్, గుంటూరు. 9493240543.

అజయ్ టెక్స్‌టైల్స్, కొత్తపేట గుంటూరు. పనిచేయుటకు హెల్పర్స్ (యువకులు) కావలెను. అ: 10th/ ఇంటర్ పా/ ఫె. జీతం: 10K 8555893938.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు SENIOR CONSTRUCTION SITE IN-CHARGES గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము 50000/- నుండి 60000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: CIVIL Diploma మరియు CIVIL Engineering. వయస్సు: 30 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 8978480429.

గుంటూరులో మా ఇంటి నుండి Online Job చేయుటకు ఒక మహిళా ఉద్యోగి కావలెను. శాలరీ: 10K. 6309317089.

MARKETING/ SALES

Wanted Marketing Managers. Simple & Smart Work using Mobile, Work from any where, Best salary & incentives, Special offer for Marketing Experience & Retired people. ✆ 91823 48839.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

పంచాయతీలకు ఈ-ఆటోలు పంపిణీ

నరసరావుపేట వ్యవసాయం: స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర మిషన్ కార్యక్రమంలో భాగంగా గ్రామాలు శుభ్రంగా ఉండేందుకు ఇళ్ల నుంచి చెత్త సేకరించి డంపింగ్ యార్డులకు తరలించేందుకు ప్రభుత్వం పంచాయతీలకు ఈ-ఆటోలను అందజేస్తోందని కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా సమకూర్చిన 8 ఈ-ఆటోలను ఆయా పంచాతీయలకు సోమవారం స్థానిక ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబుతో కలిసి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలను అపరిశుభ్రంగా ఉంచటానికి ప్రజలు ఆటోలు ఇళ్ల వద్దకు వచ్చినప్పుడు వ్యర్థాలను, చెత్తను వారికి అందించాలని కోరారు. డీపీవో నాగేశ్వరనాయక్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

నరసరావుపేట వ్యవసాయం: జిల్లాలో 100 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని, 35 కొనుగోలు కేంద్రాల ద్వారా 234 మంది వద్ద 1831 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు నారదముని సోమవారం తెలిపారు. ధాన్యం అమ్మిన 24 గంటల్లో నగదు చెల్లిస్తున్నామన్నారు.. జిల్లాలో మాగాణి రైతులు ధాన్యం విక్రయ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యుదాఘాతంతో మహిళకు గాయాలు

చికిత్స పొందుతూ మృతి

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: కుమార్తె పెళ్లి వేడుకలో అంతా నిమగ్నమయ్యారు. కుటుంబ సభ్యులు, బంధువులు డీజే పాటలతో ఆనందంగా గడుపుతున్నారు. ఇంతలో డీజే సౌండ్ బాక్సులకు ఏర్పాటు చేసిన తీగలను పెళ్లి కుమార్తె తల్లి తగలడంతో విద్యుదాఘాతానికి గురైంది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందడంతో ఆ ఇంట విషాదం నెలకొంది. పోలీసుల వివరాల ప్రకారం.. గుత్తికొండ గ్రామానికి చెందిన షేక్ హుస్సేన్, మస్తాన్‌బీ (48) కుమార్తె వివాహం కుదిరింది. ఈనెల 7న వివాహం జరిపించారు. ఈక్రమంలో మస్తాన్‌బీ డీజేకి పెట్టిన విద్యుత్తు తీగలను తగలడంతో షాక్‌కు గురై స్పృహ తప్పి పడిపోయింది. ఆమెను చికిత్స కోసం నరసరావుపేట ఆసుపత్రికి తీసుకెళ్లారు. అనంతరం మెరుగైన చికిత్సకు గుంటూరు ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషయంగా ఉండటంతో శనివారం ఇంటికి తీసుకొచ్చారు. ఆదివారం మృతి చెందింది. భర్త హుస్సేన్ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

కృష్ణా నదిలో మునిగి ఒకరు గల్లంతు

అమరావతి, న్యూస్‌టుడే: కృష్ణానదిలో స్నానానికి దిగి ఒకరు గల్లంతైన ఘటన పొందుగలలో చోటు చేసుకుంది. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లుకు చెందిన ఇండ్ల శివశంకర్(36) మద్యానికి బానిస కావడంతో పొందుగలలో అంత్రం వేయించడానికి కుటుంబ సభ్యులు తీసుకొచ్చారు. ఈ క్రమంలో కృష్ణానదిలో స్నానానికి వెళ్లారు. ప్రమాదవశాత్తు శివశంకర్ నీటిలోకి జారుకుని గల్లంతయ్యాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు.

నగదు రహిత సేవలందించకుంటే చర్యలు

ప్రైవేటు వైద్యశాలకు రూ.69 వేల జరిమానా

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: నగదు రహిత వైద్య సేవలందించకుండా నగదు వసూలు చేసిన ప్రైవేటు వైద్యశాలకు రూ.69వేలు జరిమానా విధిస్తూ కలెక్టర్ కృతికా శుక్లా ఆదేశాలిచ్చారు. కలెక్టరేట్‌లో సోమవారం జిల్లా క్రమశిక్షణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఇటీవల 40 ఫిర్యాదులపై విచారణ చేపట్టారు. కాగా ఫిర్యాదుదారులు హాజరు కాకపోవడంతో వాయిదా వేశారు. తాజాగా నిర్వహించిన విచారణకు కూడా రాకపోవడంతో మాచర్లకు చెందిన ఓ బాధితుడికి ఫోన్ చేసి విచారణ చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ బాధితుడి నుంచి వసూలు చేసిన నరసరావుపేటకు చెందిన ప్రైవేటు వైద్యశాలకు రూ.69వేలు జరిమానా విధించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ రవి, ఎన్టీఆర్ వైద్య సేవ అధికారి డాక్టర్ చంద్రశేఖర్, డీసీహెచ్ఎస్ డాక్టర్ ప్రసూన ఉన్నారు.

విచారణ చేస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

అమరజీవికి నివాళి

నివాళులర్పిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని పోరాడిన పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని కలెక్టర్ కృతికా శుక్లా పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. ఎమ్మెల్యే అరవిందబాబు, డీఆర్వో మురళి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట): ఆంధ్రరాష్ట్ర అవతరణకు ప్రాణాలు సైతం త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు ఆదర్శప్రాయుడని ఎస్పీ బి.కృష్ణారావు పేర్కొన్నారు. ఆయన వర్ధంతి పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 125, రిటైల్ ధర - 152, చికెన్ విత్‌స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 132, 141, 152 చికెన్ విత్ స్కిన్ - 252 చికెన్ స్కిన్‌లెస్ - 262.

'కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి లేదు'

మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట వ్యవసాయం: కూటమి ప్రభుత్వంలో దోపిడీ తప్ప అభివృద్ధి లేదని వైకాపా జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైకాపా చేపట్టిన కోటి సంతకాల సేకరణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా సేకరించిన 4,37,000 వేల మంది సంతకాల పత్రాలను సోమవారం నరసరావుపేట నుంచి ర్యాలీగా తాడేపల్లి కేంద్ర కార్యాలయానికి పంపారు. ర్యాలీలో మాజీ మంత్రి విడదల రజిని, జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గ సమన్వయకర్త గౌతమ్‌రెడ్డి, వినుకొండ, పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యేలు బొల్లా బ్రహ్మనాయుడు, నంబూరి శంకర్రావు, సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవ్‌రెడ్డి పాల్గొన్నారు.

సీసీఐ డీజీఎంగా నీరజ్‌కుమార్

గుంటూరు, న్యూస్‌టుడే: కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా నీరజ్‌కుమార్ రానున్నారు. ఆయన ప్రస్తుతం ముంబైలోని సీసీఐ ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన మంగళ, బుధవారాల్లో ఇక్కడ బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

ఎస్సైల బాధ్యతల స్వీకరణ

శావల్యాపురం, న్యూస్‌టుడే: శావల్యాపురం నూతన ఎస్సైగా మోర్ల వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఆయన అచ్చంపేట పోలీస్ స్టేషన్‌లో ట్రైనీ ఎస్సైగా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడకు వచ్చారు.

నాదెండ్ల(చిలకలూరిపేట గ్రామీణ): నాదెండ్ల నూతన ఎస్సైగా ఆర్.వెంకటేశ్వరరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. సత్తెనపల్లి గ్రామీణ పోలీస్ స్టేషన్‌లో పీఎస్సైగా పనిచేస్తూ నాదెండ్ల నియమితులయ్యారు.

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట): నరసరావుపేట రెండో పట్టణ ఎస్సైగా బి.ఆర్.యశ్వా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె సత్తెనపల్లి పట్టణంలో శిక్షణ ఎస్సైగా పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడకు వచ్చారు.

పమిడిమర్రు రైతుల సమస్యలు పరిష్కరించాలి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: నరసరావుపేట మండలం పమిడిమర్రులో ఉమ్మడిగా అనుభవిస్తున్న భూములను విభజించాలని కోరుతూ రైతులు వినతిపత్రం అందజేశారు. 2008లో 92 మందికి 82 ఎకరాల భూమిని అసైన్డ్ చేసి పట్టాలు ఇచ్చారని పేర్కొన్నారు. కాగా ఎవరి భూములను ప్రత్యేకంగా చూపలేదని అధికారుల దృష్టికి తెచ్చారు. ఇటీవల కొందరు వ్యక్తులు వాటిని ఆక్రమించాలని ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు భూములను పట్టాలకు అనుగుణంగా విభజించకపోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156

యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? చిలకలూరిపేట పట్టణంలోని సంజీవ నగర్‌లోని ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు మొలిచి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. - దాను

✓ ఖాళీ స్థలాల్లో మొక్కలు తొలగించి దోమల వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకుంటాం. - సునిత, పారిశుద్ధ్య అధికారిణి - న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

పల్స్ పోలియో విజయవంతం చేయండి

నరసరావుపేటసెంట్రల్: ఈనెల 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో టి.వి కృష్ణకుమారి కోరారు. సోమవారం మండల పరిషత్తు కార్యాలయంలో మండల టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 21న బూత్‌లో పోలియో వ్యాక్సిన్ వేస్తారని, 22న ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని చెప్పారు.

ఎన్నెస్పీ స్థలం మాస్టర్ ప్లాన్ సిద్ధం

వినుకొండ, న్యూస్‌టుడే: పురపాలక సంఘానికి బదలాయించిన 22 ఎకరాల ఎన్నెస్పీ స్థలంలో చేపట్టే అభివృద్ధి పనులకు సంబంధించిన మాస్టర్‌ప్లాన్ సిద్ధం అయిందని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. గుంటూరులోని తన నివాసంలో సోమవారం ఆంధ్రప్రదేశ్ పట్టణ మౌలికసదుపాయాల సహాయ నిర్మాణ కంపెనీ (ఏపీయూఐఏఎంఎల్) తయారు చేసిన డీపీఆర్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆ సంస్థ సిబ్బందితో పాటు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, వాణిజ్య దుకాణాలు, పార్కుతో పాటు ఇతర సామాజిక భవనాల నిర్మాణాలకు భూమి కేటాయింపుపై చర్చించారు. ఆయనతో పాటు అధికారులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

అధికారులతో చర్చిస్తున్న జీవీ ఆంజనేయులు

ఖాళీ జాగా.. వేసేయ్ పాగా

టిడ్కో గృహ సముదాయంలో ఆక్రమణలు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే

చిలకలూరిపేట ఎన్టీఆర్ నగర్‌లో టిడ్కో గృహ సముదాయంలో ఖాళీ జాగా కనబడితే చాలు ఆక్రమించేందుకు పోటీపడుతున్నారు. టిడ్కో గృహ సముదాయంలో మొదట విడతలో 4512 గృహాలను గత తెదేపా ప్రభుత్వ హయాంలో నిర్మించి లబ్ధిదారులకు అందజేశారు. ప్రస్తుతం వీటిలో 2వేల మంది నివాసముంటున్నారు. గృహ సముదాయంలో లబ్ధిదారులు వాహనాలను నిలుపుకోవడానికి, ఇళ్ల ప్రమాదాలు సంభవించిన సమయంలో సురక్షితంగా రక్షణ పొందేందుకు, అండర్ డ్రైనేజీ, మంచినీటి పైపులు పాడైతే మరమ్మతులకు అనుకూలంగా ఉండేందుకు టిడ్కో బహుళ అంతస్తుల ముందు, చుట్టుపక్కల ఖాళీ జాగా అట్టిపెట్టారు. కానీ కొంతమంది వ్యక్తులు రహదారుల వెంట అపార్ట్‌మెంట్‌లకు ఆనుకుని ఎవరుంటే ఖాళీ స్థలం లేకుండా ఆక్రమణలు చేసుకుంటూ దుకాణాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. స్థలాలను ఆక్రమించుకుంటున్నా అధికారులు చర్యలు లేపోవడంతో ఆక్రమించుకునే విషయంలో పోటీపడుతున్నారు. ఆక్రమణల విషయంలో గొడవలు కూడా జరుగుతున్నాయి. సమస్యపై పురపాలక సంఘ కమిషనర్ శ్రీహరిబాబు మాట్లాడుతూ ఆక్రమణలు గుర్తించామని, వాటిని తొలగించమని ఇప్పటికే తెలియజేశాం. మరోసారి తెలిజేస్తాం. అప్పటికీ తొలగించని పక్షంలో వారం రోజుల్లో తామే స్వయంగా ఆక్రమణలు తీసివేస్తామని తెలిపారు.

స్థలాలు ఆక్రమించుకుని దుకాణాలు ఏర్పాటు చేశారిలా..

మొదటి విడతలో మొత్తం గృహాలు	4512
430 చ.అడుగుల గృహాలు	896
365 చ.అడుగుల గృహాలు	512
300 చ.అడుగుల గృహాలు	3104
నివాసముంటున్నవారు	2000 మంది
రెండో విడతలో నిర్మాణం జరుగుతున్న గృహాలు	1008

విద్యాశాఖ భవనానికి మోక్షం

రూ.55 లక్షలతో పూర్తి చేస్తున్న నిర్మాణం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: కొత్త జిల్లా ఏర్పాటైన తర్వాత విద్యాశాఖకు నూతన భవనం నిర్మాణానికి అనుమతించారు. అప్పట్లో దాతల సహకారంతో నిర్మాణం చేపట్టాలని స్థలం అప్పగించాలని కోరారు. అప్పటి కలెక్టర్ 23 సెంట్ల భూమిని విద్యాశాఖకు కేటాయించారు. రెండంతస్తుల భవనాన్ని నిర్మాణం ప్రారంభించారు. తర్వాత నిధుల కొరత కారణంగా నిర్మాణం నిలిచిపోయింది. స్లాబ్‌లు, గోడలు పూర్తయిన నిర్మాణానికి నిధులు కేటాయించాలని వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రతిపాదనలు పంపారు. కానీ నిధులు మంజూరు కాలేదు. ఇటీవల పంచాయతీరాజ్‌శాఖ డీఈడీవో కార్యాలయం రూ.55లక్షలు కేటాయించారు. ఆ నిధులతో భవన నిర్మాణం పూర్తి చేస్తున్నారు. డీఈవో కార్యాలయంతో పాటు డీసీఈబీ కార్యాలయం ఆ భవనంలో ఏర్పాటు చేయనున్నారు. దీంతో విద్యాశాఖకు భవనం సమకూరనుంది.

తుది దశకు చేరిన నిర్మాణం

ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఎన్నిక

కోటేశ్వరరావు

గణపవరం(చిలకలూరిపేట గ్రామీణ): రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) ఆర్థిక కార్యదర్శిగా కె.కోటేశ్వరరావు ఆదివారం కడపలో జరిగిన 79వ వార్షిక కౌన్సిల్‌లో ఎన్నుకున్నారు. కోటేశ్వరరావు (కేటీఆర్) నాదెండ్ల మండలం గణపవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ సోషల్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. 2010లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కూడా అందుకున్నారు. ఈ సందర్భంగా రెండోసారి రాష్ట్ర ఆర్థిక కార్యదర్శిగా ఎన్నికైన కేఆర్‌ను మండలం, జిల్లా స్థాయిలో ఉన్న ఎస్టీయూ నాయకులు అభినందించారు.

మద్యం నిల్వల పరిశీలన

రొంపిచర్ల, న్యూస్‌టుడే: ఈపూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధి రొంపిచర్లలోని పలు వైన్స్‌లను సోమవారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సీఐ డి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిబ్బంది ఆకస్మికంగా తనిఖీ చేసి మద్యం నిల్వలను పరిశీలించారు. ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా మద్యం సీసాలను తనిఖీలు చేసి వాటి వివరాలు నమోదు చేసుకున్నారు. సీఐ మాట్లాడుతూ ఈపూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో సారా, కల్తీమద్యం, నకిలీ మద్యం, గంజాయి తదితర మాదక ద్రవ్యాలు, బెల్టుల గురించి ఎలాంటి సమాచారం ఉన్నా తమకు తెలియజేయాలని తెలిపారు.

నిల్వలు పరిశీలిస్తున్న సీఐ, సిబ్బంది

సచివాలయాల డిప్యూటీ ఎంపీడీవోగా మల్లికార్జునరావు

నూజండ్ల, న్యూస్‌టుడే: నూజండ్ల మండల గ్రామ సచివాలయాల డిప్యూటీ ఎంపీడీవోగా పోతా ప్రగడ మల్లికార్జునరావు బాధ్యతలు చేపట్టారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలో రాయపూడి గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై నూజండ్లకు వచ్చారు.

అమరజీవి త్యాగం.. అజరామరం

చిలకలూరిపేట పట్టణం, వినుకొండ, న్యూస్‌టుడే: పొట్టి శ్రీరాములు త్యాగం అజరామరం అని వక్తలు పేర్కొన్నారు. సోమవారం ఆయన వర్ధంతిని చిలకలూరిపేట, వినుకొండ, నరసరావుపేట నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. చిలకలూరిపేటలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళి అర్పించారు. అంతకుముందు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఛైర్మన్ రఫానీ ఆయన గొప్పతనాన్ని వివరించారు. చిలకలూరిపేట పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాముల వర్ధంతి కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక చౌత్రా సెంటర్‌లో పొట్టి శ్రీరాముల విగ్రహం వద్ద మాజీ మంత్రి విడదల రజని నివాళి అర్పించారు. వినుకొండలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

పొట్టి శ్రీరాముల చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

వినుకొండలో ఆర్యవైశ్య సంఘం నాయకుల ఆధ్వర్యంలో..

క్రీడల్లో వాగ్దేవి విద్యార్థుల ప్రతిభ

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14న నకరికల్లు జడ్పీ స్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో వాగ్దేవి జూనియర్ కళాశాల చెందిన ముగ్గురు విద్యార్థులు ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ నాగేశ్వరరావు సోమవారం తెలిపారు. ఈనెల 18 నుంచి 20 వరకు బాపట్ల జిల్లా జె.పంగులూరులో నిర్వహించే అంతర్ జిల్లాల బాలుర ఖోఖో పోటీల్లో ఇద్దరు 24నుంచి 26వరకు కృష్ణా జిల్లా గుడివాడలో జరిగే పోటీల్లో ఒకరు పాల్గొంటారని ఆయన వివరించారు.

అథ్లెటిక్స్ పోటీల్లో..

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ పోటీల్లో వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థులు వివిధ విభాగాల్లో ప్రతిభ చూపి 12 పతకాలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ పిల్లి రాజేంద్రప్రసాద్ సోమవారం తెలిపారు. ఇటీవల బాపట్ల కళాశాలలో నిర్వహించిన అంతర్ కళాశాల అథ్లెటిక్స్ పోటీల్లో కె.ప్రదీప్‌కుమార్ 200, 400, 4*400 మీటర్ల రిలే పరుగు పందెంలో స్వర్ణాలు, మూడు బంగారు పతకాలు సాధించారు. డి.వీరాంజనేయులు డిస్కస్‌త్రోలో గోల్డ్, షాట్‌పుట్‌లో రజత పతకం, కె.రామచంద్ర హాఫ్ మారథన్‌లో బంగారు, షేక్ అల్తాఫ్ 4, 400 మీటర్ల రిలే పరుగుల పందెంలో బంగారు, 400 మీటర్ల పరుగు పందెంలో రజతం, 400 మీటర్ల హర్డిల్స్ పరుగుపందెంలో కాంస్య పతకాలు గెలుచుకున్నాడు. వై.జస్వంత్, ఎ.శబరీష్ 1600 మీటర్ల పరుగు పందెంలో బంగారు, వై.జస్వంత్ 1500 మీటర్ల పరుగు పందెంలో రజిత పతకాలు సాధించారు.

ఖోఖో పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో ప్రిన్సిపల్, పీడీ, డైరెక్టర్

అథ్లెటిక్స్ పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులతో ప్రిన్సిపల్, పీడీ తదితరులు

రూ.50 వేలతో పాఠశాలకు సామగ్రి అందజేత

కట్టుబడివారిపాలెం (చిలకలూరిపేట గ్రామీణ): కట్టుబడివారిపాలెం గ్రామంలోని మండల పరిషత్తు మోడల్ ప్రాథమిక పాఠశాలకు గురిజేపల్లికి చెందిన సౌధామిని గ్రానైట్స్ యజమాని చెన్నెంశెట్టి ఏడుకొండలు రూ.50 వేల విలువచేసే రెండు బీరువాలు, ఫైల్ ర్యాక్‌లు, 15 కుర్చీలు, టేబుల్ తదితర వస్తువులు అందజేశారు. దాతకు పాఠశాల హెచ్ఎం కనపర్తి హనుమయ్య, గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

రైల్వే లైన్ ఏర్పాటుకు కృషి చేయాలి

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: చిలకలూరిపేట మీదుగా రైల్వే లైన్ ఏర్పాటుకు కేంద్ర మంత్రులతో మాట్లాడి కృషి చేయాలని శావల్యాపురం - బాపట్ల రైల్వే లైన్ సాధన సమితి నాయకులు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను సోమవారం కలిసి వినతిపత్రం అందజేశారు. సాధన సమితి అధ్యక్షుడు గోగినేని నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు గుడుపల్లి నాగభూషణం, ఆర్గనైజింగ్ కార్యదర్శి పోలూరి శ్యామోహన్‌రావు, కార్యదర్శి తోట బ్రహ్మస్వాములు, కోశాధికారి వెల్లంపల్లి రాము తదితరులున్నారు.

21న కంటి, గుండె వైద్య శిబిరం

చిలకలూరిపేట, పట్టణం: చిలకలూరిపేట పురుషోత్తమపట్నంలోని శ్రీ షిరిడీ సాయి మందిర ప్రాంగణంలో 21న పత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత కంటి, గుండె వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కోరారు. శంకర్ కంటి ఆసుపత్రి, రమేష్ ఆసుపత్రికి చెందిన వైద్యులు, సిబ్బంది సేవలందిస్తారన్నారు. అనంతరం వైద్య శిబిరానికి సంబంధించిన గోడపత్రికలను సోమవారం ఆవిష్కరించారు.

మోక్షజ్ఞను కలిసిన ప్రత్తిపాటి

చిలకలూరిపేట పట్టణం: హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌లో సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞను ఆదివారం రాత్రి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కలిశారు. సినీ, కుటుంబ విషయాలు చర్చించుకున్నారు.

నాలుగేళ్లుగా ఇదే తీరు..

వినుకొండ మండలం పెదకంచర్లలో గత తెదేపా హయాంలో ఏర్పాటు చేసిన శుద్ధజల పథకం పనిచేయకపోవడంతో గోకనకొండలో నిర్మించిన నీటి నిల్వ ట్యాంకు నాలుగేళ్ల నుంచి నిరుపయోగంగా ఉంది. గత వైకాపా హయాంలో దీన్ని మూలన పడేయడంతో 18 గ్రామాలకు తాగునీటి నీటి సరఫరా నిలిచిపోయింది. ప్రజలు నీటికి అవస్థలు పడుతున్నారు. సమస్యపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఆకాశ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్టు సభ్యులు వచ్చి పరిశీలించారని, త్వరలోనే వారు స్వాధీనం చేసుకుని పునరుద్ధరించే అవకాశం ఉందన్నారు. **- న్యూస్‌టుడే, వినుకొండ రూరల్**

పచ్చదనం కనుమరుగు.. ఫ్లెక్సీలు పెరుగు

నరసరావుపేటసెంట్రల్, న్యూస్‌టుడే: పట్టణంలో పచ్చదనం పెంపునకు అధికారులు రూ.లక్షలు ఖర్చు చేస్తున్నామని చెబుతున్నారు. ఆచరణలో మాత్రం మొక్కలు పెంపకానికి బదులు ఫ్లెక్సీల ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పట్టణంలోని అన్ని డివైడర్లపై మొక్కలు నాటారు. కానీ అవి కనిపించని పరిస్థితి. స్టేషన్ రోడ్డులోని డివైడర్‌పై ఒక్క మొక్క కనిపించడం లేదు. వినుకొండ రోడ్డు, పల్నాడు రోడ్డు, సత్తెనపల్లి రోడ్డు ప్రాంతాల్లోని డివైడర్లపై మొక్కల స్థానంలో ఫ్లెక్సీలు ఏర్పాటయ్యాయి. చిలకలూరిపేట రోడ్డులోని డివైడర్‌పై నిన్నమొన్నటి వరకు ఏపుగా పెరిగి ఉన్న చెట్లను సగానికి పైగా నరికేసి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని టీపీవో సాంబయ్య దృష్టికి తీసుకెళ్లగా అనుమతులు లేని ఫెక్సీలను తొలగిస్తామని తెలిపారు.

ఎండు గడ్డికి గిరాకీ

బొల్లాపల్లి, న్యూస్‌టుడే: సాగర్ ఆయకట్టు ప్రాంతంలో వరి సాగు చేసిన రైతులు యంత్రాలతో పంట కోతలు కోయించారు. కోసిన వరి గడ్డిని యంత్రాల ద్వారా కట్టలు కట్టించి రైతులు విక్రయిస్తున్నారు. మెట్ట ప్రాంతంలోని రైతులు ఒక్కొక్క కట్ట రూ. 100 వరకు కొనుగోలు చేస్తున్నారు.

రేమిడిచర్లలో ఎండు గడ్డి కట్టలు తరలిస్తున్న ట్రాక్టరు

టిడ్కో ఇళ్లు త్వరగా పూర్తి చేయాలి

వినుకొండ, న్యూస్‌టుడే: టిడ్కో గృహాల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి ఉలవలపూడి రాము డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద సోమవారం లబ్ధిదారులతో కలిసి సీపీఐ నాయకులు ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం పట్టణ ప్రణాళికా అధికారిణికి వినతి పత్రం అందజేశారు.

నేడు రైతులకు అవగాహన కార్యక్రమం

వేల్పూరు(శావల్యాపురం), న్యూస్‌టుడే: జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా మంగళవారం వేల్పూరు ఎస్‌బీఐ శాఖ ఆధ్వర్యంలో అన్నదాత ఉత్సవం పేరుతో రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక బ్యాంకు మేనేజరు పి.అశోక్‌కుమార్ సోమవారం తెలిపారు. రైతులు హాజరు కావాలని కోరారు.

లబ్ధిదారులకు అన్ని వసతులు కల్పిస్తాం

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : టిడ్కో గృహ లబ్ధిదారులకు అన్ని వసతులు కల్పిస్తామని పురపాలక సంఘ ఛైర్మన్ ఎస్కే రఫానీ తెలిపారు. మంగళవారం జరిగే టిడ్కో గృహ సముదాయం వద్ద లబ్ధిదారుల సమావేశాన్ని పురస్కరించుకుని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట రాజారమేష్, కమిషనర్ శ్రీహరిబాబుతో కలిసి సోమవారం ఏర్పాట్లను పరిశీలించారు.

సీఆర్ఎంటీల సమస్యలు పరిష్కరించాలి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: విద్యాశాఖ పరిధిలో ఎంఈవో కార్యాలయాల్లో సీఆర్ఎంటీలుగా బాధ్యతలు నిర్వహిస్తున్న వారి సమస్యలను పరిష్కరించాలని సోమవారం ధర్నా చేశారు. స్టేషన్ రోడ్డులోని గాంధీ పార్కు వద్ద ఏపీ సీఆర్పీ యునైటెడ్ ఫోరమ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. కలెక్టరేట్‌లో వినతిపత్రం అందజేశారు.

కొండపై శివాలయానికి కాలిబాట ఇవ్వండి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: నకరికల్లు మండలం చల్లగుండ్ల గ్రామ పరిధిలోని కొండపై ఉన్న శివాలయానికి కాలిబాట ఏర్పాటు చేయాలని శ్రీమహా ఆశ్రమం వ్యవస్థాపకుడు గుర్రాలకొండ రామస్వామి కోరారు. గతంలో ఉన్న కాలిబాటను మైనింగ్‌కు అనుమతించిన కారణంగా తవ్వేశారని, కాలిబాట పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు.

వసతులు కరవు.. భారంగా బడి చదువు

యడ్లపాడు, న్యూస్‌టుడే: నాడు-నేడు ద్వారా సర్కారు బడుల రూపురేఖలు మార్చి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశామని గత వైకాపా ప్రభుత్వం గొప్పలు చెప్పింది. కానీ, క్షేత్రస్థాయిలో మాత్రం చర్యలు శూన్యం. యడ్లపాడు ఎగువ ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల(ఎల్ఈ)లో 50 మంది విద్యార్థులు ఉన్నారు. పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడంతో తరగతులను గతేడాది నుంచి స్థానిక కమ్యూనిటీ భవనంలో నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో కొత్త పాఠశాల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. స్థానికుల అభ్యంతరాలతో నూతన పాఠశాల నిర్మాణ పనులు నిలిచిపోయాయి. దీంతో నిధులు వెనక్కుపోయాయి. జగ్గాపురం ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల(హెచ్.డబ్ల్యూ)లో 40 మంది విద్యార్థులు ఉన్నారు. ఇరుకుగా ఉండే ఒకే తరగతి గది, ముందు కొద్దిపాటి వరండా అక్కడి నుంచి కాలు బయటపెడితే వీధి. వంటగది, ఆటస్థలం లేదు. దీంతో విద్యార్థుల అసెంబ్లీ, ఇతర కార్యక్రమాలు వీధిలో నిర్వహించుకోవాల్సిన దుస్థితి. అక్కడ కొత్త పాఠశాలను నిర్మించటానికి సరిపడా స్థలం లేని కారణంగా అధికారులు ముందుగా స్థలం ఎంపిక చేసి నూతన పాఠశాల నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. సమస్యలపై యడ్లపాడు మండల విద్యాశాఖ అధికారి నాగరత్నంను వివరణ కోరగా.. నూతన పాఠశాలల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జగ్గాపురంలోని ప్రాథమిక పాఠశాల ముందు వీధిలో నిర్వహిస్తున్న అసెంబ్లీ

ఈ- ఆటోలు వచ్చేశాయ్.. చెత్త తరలించేస్తాయ్

శావల్యాపురం, న్యూస్‌టుడే : గ్రామాల్లో పారిశుద్ధ్యం మరింత మెరుగుదల కోసం ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా పంచాయతీలకు ఈ-ఆటో సౌకర్యం కల్పించింది. గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి తడి,పొడి చెత్తను సేకరించి నేరుగా ఘన వ్యర్థాల కేంద్రం వద్ద వేయడానికి వీలుగా ఉంటుందని పంచాయతీ అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో రిక్షాల ద్వారా చెత్త సేకరణ చేస్తున్నా ప్రజల నుంచి స్పందన లేకపోవడంతో ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో ఈ-ఆటోల నిర్వహణ భరించే పంచాయతీల జాబితా సేకరించారు. దీని ప్రకారం జిల్లాల్లో 6 మండలాల్లోని ఆరు పంచాయతీలకు ఈ-ఆటో సౌకర్యం కల్పించారు. వీటిలో అమరావతి మండలంలోని ధరణికోట, నాదెండ్ల మండలంలోని సంక్రాంతిపాడు, గురజాల మండలం చిర్లగుడిపాడు, మాచర్ల మండలంలోని రాయవరం, ముప్పాళ్ల మండలంలోని ముప్పాళ్ల, శావల్యాపురం మండల కేంద్రానికి కేటాయించారు. వీటిని సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కృతిక శుక్లా చేతుల మీదగా ఆయా పంచాయతీలకు అందచేశారు. ఆటో డ్రైవరుకు పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి నెలకు రూ.6 వేలు వేతనం అందచేయనున్నట్లు శావల్యాపురం పంచాయతీ కార్యదర్శి బొడ్డు యాకోబు సోమవారం పేర్కొన్నారు.

శావల్యాపురం పంచాయతీకి అందచేసిన ఈ-ఆటో

సర్వర్ మొరాయింపు.. వినియోగదారుల అవస్థలు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: నరసరావుపేట డివిజన్ తపాలాశాఖ కార్యాలయంలో సర్వర్ సమస్యలతో వినియోగదారులు నానా ఇక్కట్లు పడుతున్నారు. స్పీడ్‌పోస్ట్, ఖాతాల్లో నగదు జమ చేయడం, ఇతర సేవలు పొందడానికి ఖాతాదారులు సుదూర ప్రాంతాల నుండి వందల సంఖ్యలో డివిజన్ కార్యాలయానికి వస్తుంటారు. సర్వర్ పూర్తిగా లేకపోవటంతో వెనుదిరిగి వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని వాపోతున్నారు.

ఖాళీగా తపాలా కార్యాలయం

తరచూ ఇదే సమస్య: డివిజన్ కార్యాలయంలో తరచూ సర్వర్ నిలిచిపోయి ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారు. గంటల తరబడి వేచి ఉన్న ఫలితం లేకుండా పోతుంది. సిబ్బందిపై అసహనం వ్యక్తం చేస్తూ వాగ్వాదానికి దిగుతున్నారు. దీనిపై సూపరింటెండెంట్ యల్లమందయ్య మాట్లాడుతూ తపాలాశాఖ నూతన సాఫ్ట్‌వేర్ అందుబాటులోకి తీసుకొచ్చామని, దీని వల్ల కొంతమేర సర్వర్ సమస్యలు తలెత్తుతున్నాయని వెంటనే సరిచేయిస్తామని తెలిపారు.

బహుళ అంతస్తు నుంచి పడి వివాహిత మృతి

పండరీపురం(చిలకలూరిపేట పట్టణం), న్యూస్‌టుడే : పండరీపురం 9వ లైను ఓ అపార్టుమెంట్‌లో వివాహిత సోమవారం ప్రమాదవశాత్తు కాలు జారి మూడో అంతస్తు నుంచి కిందపడి దుర్మరణం చెందింది. ఆమెకు భర్త, కుమారుడు ఉన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయలేదు.

కారును ఢీకొన్న లారీ.. మహిళకు గాయాలు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: చిలకలూరిపేట బైపాస్‌పై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలయ్యాయి. తిరుపతి నుంచి నల్గొండ జిల్లా మిర్యాలగూడకు కారు వెళ్తోంది. కారును మిర్యాలగూడలోని స్ఫూర్తి కంజ్యూమర్ వెల్ఫేర్ అసోసియేషన్ డివిజన్ ప్రెసిడెంట్ పందిర్ల పద్మావతి నడుపుతున్నారు. ఆమె భర్త రామ్మూర్తి పక్కనే కూర్చొని ఉన్నారు. కారును చిలకలూరిపేట బైపాస్ రహదారిపై ఒక పక్కగా నిలపడంతో వెనుక వస్తున్న లారీ ఢీ కొట్టింది. ప్రమాదంలో పద్మావతికి గాయాలయ్యాయి. ఆమెను చిలకలూరిపేటలోని ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు కాలేదు.

అథ్లెటిక్స్‌లో పతకాల సాధన

ఈపూరు: ముప్పాళ్ల ధనలక్ష్మీ వ్యాయామ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర కళాశాలల అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ చుండు వెంకటరావు తెలిపారు. 11, 12 తేదీల్లో ఖాజీపాలెంలో జరిగిన ఏఎన్‌యూ అంతర కళాశాలల అథ్లెటిక్స్ పోటీల్లో కళాశాలకు చెందిన విద్యార్థి ఎన్.వాసు పోల్‌వార్ట్‌లో బంగారు పతకం, ఆర్.రామాంజినేయ నాయక్ హామర్ త్రోలో కాంస్య పతకం సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు.

సర్వే విజయవంతం చేయాలి

శావల్యాపురం: ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అర్హులైన లబ్ధిదారులకు మరింత చేరువ చేయాలనే ధ్యేయంతో ప్రభుత్వం నూతనంగా యునిఫైడ్ ఫ్యామిలీ సర్వే విధానాన్ని ప్రవేశపెట్టిందని, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు అందరూ బాధ్యతతో సర్వేను విజయవంతం చేయాలని ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య తెలిపారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సర్వేపై సిబ్బందికి ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

అటీ ఇటీ

ప్రత్యేక ఆధార్ శిబిరాలు

వినుకొండ, న్యూస్‌టుడే: పట్టణంలో ఈనెల 16 నుంచి 20 వరకు ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సుభాష్‌చంద్రబోస్ తెలిపారు. శ్రీచైతన్య స్కూలు, విశ్వసాయి జూనియర్ కళాశాలలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వార్డు సచివాలయ సిబ్బంది ఉంటారని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఘంటా రామలక్ష్మయ్య ఆరాధన మహోత్సవం

రొంపిచర్ల, న్యూస్‌టుడే: సుబ్బయ్యపాలెంలో సోమవారం ఘంటా రామలక్ష్మయ్య 24వ ఆరాధన మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. పల్లకీ సేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కోలాట ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది.

ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం.. బాలికపై అఘాయిత్యం

యూసుఫ్‌గూడ, న్యూస్‌టుడే: ఇన్‌స్టాగ్రామ్‌లో బాలిక(16) పరిచయమైంది. ప్రేమ పేరిట ఆమెపై అఘాయిత్యానికి పాల్పడిన యువకుడితోపాటు సహకరించిన ఇద్దరిపై మధురానగర్ ఠాణాలో పోక్సో కేసు నమోదైంది. జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు కేసును కేపీహెచ్‌బీ ఠాణాకు బదిలీ చేశారు. పోలీసుల కథనం ప్రకారం... హైదరాబాద్ కూకట్‌పల్లిలో నివసిస్తున్న బాలిక తల్లి చనిపోవడంతో అమ్మమ్మ వద్ద ఉంటూ ప్రైవేట్ పాఠశాలలో చదువుతోంది. పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం జొన్నలగడ్డకు చెందిన మహేశ్ బాబు(25) ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమెకు పరిచయమై ప్రేమిస్తున్నానంటూ తరచూ కలిసేవాడు. సెప్టెంబరులో ఓ రోజు ఆమె పాఠశాలకు వెళ్లలేదు. పాఠశాల సిబ్బంది అమ్మమ్మకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. సాయంత్రం ఇంటికి వచ్చిన ఆమెను ఎక్కడికెళ్లావని అమ్మమ్మ అడుగగా.. మహేశ్‌బాబును ప్రేమిస్తున్నట్లు తెలిపింది. ఆ తర్వాత అక్టోబరులో ఆమె అతడితో గుంటూరుకు వెళ్లింది. 43 రోజులపాటు అతడితోనే ఉంది. డిసెంబరు 7న మహేశ్ బాబు స్నేహితుడు శ్రీకాంత్, అతని సోదరి శ్రీలక్ష్మి కూకట్‌పల్లిలోని అమ్మమ్మ ఇంట్లో ఆమెను వదిలేసి వెళ్లారు. అమ్మమ్మ బాలికను ప్రశ్నించగా.. మహేశ్‌బాబు గుంటూరు తీసుకెళ్లి అత్యాచారం చేశాడని.. గర్భం దాల్చానని.. తొలగించడానికి శ్రీకాంత్, శ్రీలక్ష్మిలు మాత్రలు ఇచ్చారని, వాటిని వేసుకోవడంతో తీవ్ర రక్తస్రావమై అస్వస్థతకు గురయ్యానని, ఎవరికైనా చెబితే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించినట్లు ఆమె వివరించింది. ఆమెను చిన్నమ్మ ఇంటికి పంపించింది. ఈ నెల 13న చిన్నమ్మ ఇంట్లో క్రిమిసంహారక మందు తాగడంతో ఆమీర్‌పేట్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. బాధితురాలి అమ్మమ్మ ఫిర్యాదు మేరకు ఆదివారం పోలీసులు కేసు నమోదు చేసి కేపీహెచ్‌బీ ఠాణాకు బదిలీ చేశారు.

గౌరవనీయ డెట్స్ రికవరి ట్రిబ్యునల్ సమక్షమున
విశాఖపట్నంవద్ద O.A.1101/2025
దిగువ వారిమధ్య
స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, కళామందిర్ సెంటర్ బ్రాంచి, చిలకలూరిపేట
దీని చీఫ్ మేనేజరుచే ప్రాతినిధ్యం వహించబడుతున్నది ... దరఖాస్తుదారు
మరియు
1. మెసర్స్ సురభి ఫుడ్స్, ఒక యాజమాన్యసంస్థ
దీని ప్రొప్రయిటర్ శ్రీమతి ఆర్.పద్మచే ప్రాతినిధ్యం వహించబడుతున్నది
2. శ్రీమతి ఆర్.పద్మ ... ప్రతివాదులు
వీరికి సమన్సు:
1. మెసర్స్ సురభి ఫుడ్స్, ఒక యాజమాన్యసంస్థ, దీని ప్రొప్రయిటర్ శ్రీమతి ఆర్.పద్మచే ప్రాతినిధ్యం వహించబడుతున్నది. నివాసం: 24-20, గురుకృప నిలయం, ఆర్‌వీఎస్‌సీవీఎస్ హైస్కూల్, గాంధీపేట్, పురుషోత్తపట్నం, చిలకలూరిపేట, గుంటూరు-522 616. ఆంధ్రప్రదేశ్.
2. శ్రీమతి ఆర్.పద్మ, w/o భుజంగరావు, నివాసం: 24-20, గురుకృప నిలయం, ఆర్‌వీఎస్‌సీవీఎస్ హైస్కూల్, గాంధీపేట్, పురుషోత్తపట్నం, చిలకలూరిపేట, గుంటూరు - 522 616. ఆంధ్రప్రదేశ్ మరియు డి.నెం. 23-27/2/12, ఫ్లాట్‌నెం. 306, బార్గవ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్, జ్యోతినగర్, రామచంద్రాపురం, మెదక్, తెలంగాణ-502 032.
కోరిన అభ్యర్థనను ఎందుకు మంజూరు చేయరాదో కారణం తెలియజేసేందుకు గాను పత్రికా ప్రకటన ద్వారా సమన్సు.
1. ప్రస్తుత, భవిష్య వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా అందులో తెలిపిన మొత్తంయొక్క రికవరి కొరకు మీపై బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ చట్టం, 1993 కుగల డెట్స్ రికవరిలోని 19వ విభాగంక్రింద మీపై ఒక దావాను దాఖలు చేయడమైనది. మీరు స్వయంగా హాజరై, లిఖితపూర్వకమైన నివేదికను ఉ.గం.10.30కు ట్రిబ్యునల్ సమక్షమున లేదా ఆ తదుపరి వెంటనే క్లెయిమ్‌కు జవాబిచ్చేందుకు ట్రిబ్యునల్ అనుమతి మేరకు 29-12-2025న సమర్పించవలెను.
2. ట్రిబ్యునల్ సమక్షమున హాజరైనపుడు OA కాపీ మరియు అనుబంధాన్ని తీసుకోవల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది.
3. మీరే ఏవేని డాక్యుమెంట్లు సమర్పించదల్చి నట్లయితే, లిఖితపూర్వక నివేదికతోపాటు సదరు జాబితాను దాఖలు చేయవచ్చును.
4. విధిగా ఆదేశించబడిన ప్రకారం మీరు స్వయంగా లేదా ఒక న్యాయవాది ద్వారా ట్రిబ్యునల్ సమక్షమున మీరు ఎపుడు హాజరయ్యేది ఒక హాజరు మెమో మరియు మీ రిజిస్టర్డ్ చిరునామాను దాఖలు చేయవలెను.
5. సదరు తెలిపిన తేదీన మీరు హాజరు కావడంలో విఫలమైతే, మీ పరోక్షమున ప్రొసీడింగ్స్ విచారించి, తీర్మానించబడుతుందని మీరు గమనించవలెను.
ఈ ట్రిబ్యునల్ యొక్క ఆదేశాలతో 2025 డిసెంబరు 12వ తేదీన ఇది జారీ చేయబడినది.
సం/-రిజిస్ట్రార్, డెట్స్ రికవరి ట్రిబ్యునల్, విశాఖపట్నం.

సత్తెనపల్లి

•సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

చెంచుల అభ్యున్నతికి ప్రణాళిక

మాట్లాడుతున్న వెలుగు ఏపీడీ రాజాప్రతాప్‌కుమార్

దుర్గి, న్యూస్‌టుడే: చెంచు సమాఖ్యల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెలుగు ఏపీడీ రాజాప్రతాప్‌కుమార్ అన్నారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో చెంచు సమాఖ్యల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. చైతన్య చెంచు మండల సమాఖ్యను పునఃప్రారంభించారు. మండలంలోని చెంచుల అభ్యున్నతిపై చర్చించారు. ఏపీవో రంగారెడ్డి, సీసీలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలు

నందిగామ(సత్తెనపల్లి గ్రామీణ): సత్తెనపల్లి మండలం నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ (లీప్) ఉపాధ్యాయుల డివిజనల్ క్రికెట్ పోటీలు సోమవారం ప్రారంభమయ్యాయి. హెచ్‌ఎం కె.శ్రీనివాసరావు పోటీలను ప్రారంభించారు. తొలి రోజు పెదకూరపాడు జట్టుపై సత్తెనపల్లి జట్టు, రాజుపాలెంపై క్రోసూరు విజయం సాధించాయి. రెండోరోజు అచ్చంపేట, నకరికల్లు, అమరావతి, ముప్పాళ్ల మండలాల ఉపాధ్యాయులు పోటీలో పాల్గొంటారని మండల సమన్వయకర్తలాకు పిచ్చయ్య తెలిపారు. డివిజన్ సమన్వయకర్త బి.అనిల్‌దత్తనాయక్, నిర్వాహకులు సాంబశివరావు, పీఈటీలు చిన్నయ్య, శివరామకృష్ణ, వెంకటరాజు, కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రుచి పెరిగేలా.. శుచి ఉండేలా

సత్తెనపల్లి, పిడుగురాళ్ల, న్యూస్‌టుడే

కార్మికులు, శ్రామికులు, సామాన్యుల పాలిట వరంగా మారిన అన్న క్యాంటీన్లలో మరింత రుచి. . శుచికరంగా రూ.5కే ఆహారం అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందిస్తున్నారు. ఇప్పటివరకు మున్సిపల్ కమిషనర్ ఒక్కరే వాటిపై పర్యవేక్షణ చేస్తున్నారు. ఎప్పుడో ఒకసారి పరిశీలనకు వెళుతుండటంతో క్షేత్రస్థాయిలో సమస్యలు తెలియట్లేదు.

★ అన్న క్యాంటీన్‌తోపాటు పరిసరాల శుభ్రతపై కొన్నిసార్లు ప్రజల నుంచి ఫిర్యాదులు వెళ్తున్నాయి. ఐవీఆర్‌ఎస్‌లో కొన్ని క్యాంటీన్ల నిర్వహణ సరిగ్గా లేదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో నిరంతర పర్యవేక్షణకు నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం మార్గదర్శకాలు చేసింది.

అన్న క్యాంటీన్‌లో భోజనం చేస్తున్న జనం

★ సత్తెనపల్లి పట్టణంలోని తాలుకా సెంటర్, పిడుగురాళ్లలోని ప్రభుత్వాసుపత్రి సమీపం, మాచర్లలో ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ వద్ద అన్న క్యాంటీన్లు నడుస్తున్నాయి. రోజూ మూడు పూటలా ఆహారం తినేవారు ఒక్కో క్యాంటీన్‌లో 3 వేలు నుంచి 3,500 మంది వరకు ఉంటున్నారు. సెలవు రోజుల్లో మినహాయిస్తే మిగిలిన రోజుల్లో రద్దీ ఉంటుంది.

★ పెదకూరపాడు నియోజకవర్గంలో అన్న క్యాంటీన్ లేదు. అమరావతిలో ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వం చేస్తోంది. మండల కేంద్రాల్లోనూ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటోంది.

నిరంతర పర్యవేక్షణకు కమిటీలు

అన్న క్యాంటీన్ల నిర్వహణలో సలహాల కమిటీలు కీలక పాత్ర పోషించనున్నాయి. కమిటీ ఛైర్మన్‌గా మున్సిపల్ ఛైర్మన్ లేదా వార్డు కార్పొరేటర్ వ్యవహరిస్తారు. సభ్యులుగా సచివాలయ పారిశుద్ధ్య కార్యదర్శి, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి, ఎన్జీవో ప్రతినిధి, డ్వాక్రా మహిళ, నోడల్ అధికారి ఉంటారు. ఈ సంఘాలు ఆహార నాణ్యత, పరిశుభ్రతపై ప్రధానంగా పరిశీలించాలి. రోజూ ఆహార పరీక్ష, సీసీటీవీ ఫుటేజీ, రికార్డులు, ఎఫ్‌ఆర్‌ఎస్ పరిశీలన, లబ్ధిదారుల నుంచి అభిప్రాయాల సేకరణ, మెనూ అమలును నిశితంగా గమనించి లోపాలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సి ఉంటుంది.

కేవీ వ్యవస్థాపక దినోత్సవం

చిన్నారుల నృత్య ప్రదర్శన

రామకృష్ణాపురం (సత్తెనపల్లి గ్రామీణ): సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురంలోని కేంద్రియ విద్యాలయ వ్యవస్థాపక దినోత్సవం సోమవారం జరిగింది. విద్యార్థులు వివిధ అంశాలను ప్రతిబింబిస్తూ నమూనాలను ప్రదర్శించారు. దేశభక్తి గీతాలు ఆలపించారు. బాలబాలికల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విద్య ద్వారా జ్ఞానం మాత్రమే కాకుండా జీవన విలువలు అలవడతాయని ముఖ్యఅతిథి సాధనా గుప్తా అన్నారు. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపల్ జగదీష్‌కుమార్‌గుప్తా, తెదేపా నాయకులు దరువూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

17న పింఛనుదారులకు సత్కారం

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ పిడుగురాళ్ల శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పింఛనుదారుల దినోత్సవం బుధవారం నిర్వహించనున్నట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా 75 వసంతాలు పూర్తి చేసుకున్న పింఛనుదారులను పట్టణంలోని శ్రీవాసవి కల్యాణ మండపంలో సన్మానిస్తామని అసోసియేషన్ అధ్యక్షుడు శేషగిరిరావు వివరించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, తితిదే ట్రస్టు సభ్యుడు జంగా కృష్ణమూర్తి హాజరవుతారన్నారు.

ప్లాస్టిక్ సంచులు వాడొద్దు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా వస్త్రం, కాగితం సంచులు వినియోగించాలని మున్సిపల్ కమిషనర్ ఆనంద్‌కుమార్ వ్యాపారులకు సూచించారు. స్వర్ణాంధ్ర.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని హోటళ్లు, చికెన్ దుకాణాలు, పండ్ల బండ్లను తనిఖీ చేశారు. ప్లాస్టిక్‌తో అనర్థాలపై వ్యాపారులకు అవగాహన కల్పించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయసారథి, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

బీమాతో కుటుంబానికి భరోసా

రెంటచింతల, న్యూస్‌టుడే: బీమా ఆవశ్యకతను ప్రతి పౌరుడు గుర్తించాలని పోస్టుమాస్టర్ వీరాంజనేయులు కోరారు. సోమవారం ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకులో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తక్కువ ప్రీమియం రూ.799కే రూ.15 లక్షలు, రూ.559లకే రూ.10 లక్షలు, రూ.345కే రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు. రూ.2400లకే రూ.45 లక్షల బీమా బాండు పొందిన శివారెడ్డి, శ్రీనివాసరెడ్డి, మల్లారెడ్డిలను అభినందించారు.

పత్తి పొలంలో దొంగలు

గారపాడు(పెదకూరపాడు), న్యూస్‌టుడే: ఆరుగాలం కష్టించి సాగుచేసిన పత్తి పంటను చోరుల ముఠా గుట్టుచప్పుడు కాకుండా దోచుకుంటున్నారు. మండలంలోని గారపాడు గ్రామానికి చెందిన రైతు రామారావు రెండెకరాల్లో పత్తి పంట సాగు చేశారు. సోమవారం సాయంత్రం రైతు పొలం వద్దకు వెళ్లగా గుర్తుతెలియని ఏడుగురు మహిళలు పత్తి తొలగిస్తూ కనిపించారు. కేకలు వేస్తూ వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా ఆరుగురు పరారయ్యారు. ఓ మహిళను పట్టుకుని స్టేషన్‌లో అప్పగించారు. ఆరు క్వింటాళ్ల పత్తి దొంగలు ఎత్తుకెళ్లినట్లు రైతు ఫిర్యాదు చేశారు. పొరుగున ఉన్న రైతులు జాన్‌సైదులు, మహేంద్ర పొలాల్లోనూ పత్తి చోరీకి గురైందని పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కళాకారులకు వైద్య పరీక్షలు

దుర్గి, న్యూస్‌టుడే: మండలంలోని శిల్ప కళాకారులకు కలెక్టరు కృతికా శుక్లా ఆదేశాల మేరకు సోమవారం ఆరోగ్య ఉపకేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యుడు భానుప్రకాష్ ఆధ్వర్యంలో గురజాల, ముటుకూరు వైద్యులు సుదర్శన్, వాసు, లక్ష్మీనారాయణ, నరసింహారావు 34 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

మిర్చి పంటకు నీరివ్వాలి

రెంటచింతల, న్యూస్‌టుడే: మల్లవరం మేజరులో సాగుచేస్తున్న సుమారు 50 ఎకరాల మిర్చి పంటకు సాగునీరు అందడం లేదు. ఎగువ రైతులు అడ్డు వేస్తున్నారని సోమవారం జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. తక్షణమే స్పందించిన తహసీల్దార్ మేరి కనకం తగు చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసుస్టేషన్‌కు లేఖ రాశారు. వ్యక్తిగత విభేదాల వల్లే సాగునీరు సరఫరా కాకుండా అడ్డుకుంటున్నారని సర్పంచి బాలసైదయ్య తెలిపారు.

అమరజీవి త్యాగం.. అజరామరం

తెలుగువారంతా ఒక్కటిగా ఉండాలని అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణత్యాగం అజరామరమని వక్తలు అన్నారు. అన్ని మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీలు, ఆర్యవైశ్య సంఘాలు, వివిధ సంస్థల ఆధ్వర్యంలో సోమవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. అమరజీవి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్ బాయ్ పటేల్ వర్ధంతి నిర్వహించారు. రెంటచింతలలో ఆర్యవైశ్య నాయకుడు సైదయ్య పేదలకు దుస్తులు పంపిణీ చేశారు.
- న్యూస్‌టుడే, బృందం

సత్తెనపల్లి గాంధీచౌక్‌లో ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో నివాళి

రెంటచింతలలో పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న సైదయ్య

పిడుగురాళ్లలో..

క్రీడల్లో పిల్లలను ప్రోత్సహించాలి

విజేతలతో పట్టణ సీఐ నాగమల్లేశ్వరరావు, పాఠశాలల బాధ్యులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: చదువుతోపాటు ఇష్టమైన క్రీడల్లో పిల్లల్ని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రోత్సహించాలని పట్టణ సీఐ నాగమల్లేశ్వరరావు అన్నారు. స్థానిక శరభయ్య గుప్తా హైందవోన్నత పాఠశాల మైదానంలో సోమవారం ఏర్పాటు చేసిన ఆక్స్‌ఫర్డ్ పాఠశాలల క్రీడా సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వంతోపాటు సమాజంపై అవగాహన పెరుగుతుందన్నారు. చెడు అలవాట్లు, స్నేహాలకు దూరంగా ఉండేందుకు క్రీడలు దోహదం చేస్తాయన్నారు. అథ్లెటిక్స్‌తోపాటు వివిధ క్రీడా పోటీల్లో విజేతలకు సీఐ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఆక్స్‌ఫర్డ్ పాఠశాలల రీజనల్ ఇన్‌ఛార్జ్ వేణుగోపాలరావు, సీఈవో సన్నీ, బాధ్యులు లావణ్య లహరి, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తాం

క్రోసూరు(అచ్చంపేట), న్యూస్‌టుడే: ప్రజల సమస్యల పరిష్కారం దిశగా 'ప్రజల వద్దకు ప్రవీణ్' కార్యక్రమం కొనసాగుతోంది. సోమవారం క్రోసూరు మండలం ఆవులవారిపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామన్నారు. స్థానిక సమస్యలను పరిష్కరించాలని మండల అధికారులకు సూచించారు. బీసీలకు ఇళ్ల స్థలాలు, ఊరికి దక్షిణంగా ఉన్న అగ్రహారం భూములకు వెళ్లేందుకు రహదారి, ప్రాథమిక పాఠశాల భవనం, తాగునీటి ట్యాంకు, పైపులైన్ల మరమ్మతులు చేయించాలని గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. తెదేపా నియోజకవర్గ నేత వెన్నా సాంబశివారెడ్డి, ఎంపీడీవో రవికుమార్, తహసీల్దార్ నాగరాజు, మండల తెదేపా అధ్యక్షుడు మొగల్‌జాన్, గ్రామ తెదేపా నాయకులు సారయ్య, నర్సయ్య, సంగమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్ తదితరులు

క్రీస్తు సందేశం.. ఆచరణీయం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: నీవలె తోటివారిని ప్రేమించాలన్న క్రీస్తు సందేశం ప్రతిఒక్కరికీ ఆచరణీయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ సంయుక్త కార్యదర్శి రాజ్యలక్ష్మి అన్నారు. పట్టణంలోని బాగ్స్ మెమోరియల్ సెంటినరి బాప్టిస్టు చర్చిలో ఏర్పాటు చేసిన సెమీక్రిస్మస్ వేడుకల్లో ఆమె మాట్లాడారు. శాంతి, సమృద్ధిని క్రిస్మస్ పండగ అందరి జీవితాల్లో నింపాలన్నారు. విశ్రాంత జిల్లా జడ్జి జ్ఞాన సువర్ణరాజు, విశ్రాంత అదనపు ఎస్పీ విజయపాల్, దైవజనులు రెవ.శరత్‌కుమార్, రెవ.ఇశ్రాయేలు క్రిస్మస్ సందేశాన్నిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. సండే స్కూల్ చిన్నారులు, యువత సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సంఘ బాధ్యులు సైకిలాబ్, చంద్రకాంత్, కిశోర్‌బాబు, రవిరాజు తదితరులు పాల్గొన్నారు. ★ పట్టణంలోని వెంగల్‌రెడ్డినగర్‌లోని ఎల్ఈఎఫ్ చర్చిలో క్రిస్మస్ పాటల ఆరాధన భక్తిప్రపత్తులతో నిర్వహించారు. పెద్దలు, యువత, పిల్లలు ఆధ్యాత్మిక గీతాలు ఆలపించారు. క్రీస్తు పుట్టుకను తెలియజేసే బుర్రకథ, నాటికను చిన్నారులు ప్రదర్శించారు.

గురజాల: గురజాలలోని సీయోన్ ప్రార్థన మందిరంలో సోమవారం సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాస్టర్ రాజేష్‌కుమార్, పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి అబ్రహం ఆధ్వర్యంలో కేకు కట్ చేశారు.

మాచర్ల (కారంపూడి): మాచర్లలోని పరిమళ ప్రార్థన మందిరంలో సోమవారం సెమీక్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. రెవ.భూషణం మాట్లాడుతూ ఏసు బోధనలు ఆచరణీయమన్నారు. కమిటీ సభ్యులు మోహన్‌బాబు, లాజర్ పాల్గొన్నారు.

కేకు కోస్తున్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ సంయుక్త కార్యదర్శి రాజ్యలక్ష్మి

బాగ్స్ మెమోరియల్ చర్చిలో చిన్నారుల నృత్యం

ఫ్యామిలీ సర్వేకు సహకరించాలి

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు పట్టణ వాసులు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ వేణుబాబు తెలిపారు. సోమవారం కార్యాలయంలో సర్వే సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

గురజాల, న్యూస్‌టుడే: యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు ప్రజలు సహకారం అందజేయాలని గురజాల నగర పంచాయతీ కమిషనరు శివన్నారాయణరావు కోరారు. సర్వే చేయాల్సిన విధానాన్ని వివరించారు. ప్రభుత్వ పథకాలను మరింత సమగ్రంగా, పారదర్శకంగా అమలు చేసేందుకు సర్వే ఉపయోగపడుతుందన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

సత్తెనపల్లి: బాల్య వివాహాలతో ఎన్నో అనర్థాలు ఉంటాయని, 18 ఏళ్లు నిండిన తరువాతే ఆడబిడ్డలకు పెళ్లి చేయాలని బాలల పరిరక్షణ అధికారి జయరాజు అన్నారు. పట్టణంలోని జడ్పీ సుగాలీ ఉన్నత పాఠశాలలో సోమవారం బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పదో తరగతితో చదువు ఆపకుండా ఇష్టమైన కోర్సుల్లో ఉన్నత విద్యనభ్యసించాలని విద్యార్థినులకు సూచించారు. ప్రధానోపాధ్యాయిని లతాప్రియదర్శిని, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల పాల్గొన్నారు.

బాలకృష్ణ అభిమానుల చేయూత

మాచర్ల (కారంపూడి): అనారోగ్యంతో బాధపడుతున్న పయంబర్‌కు బాలకృష్ణ అభిమాన సంఘం సభ్యులు రూ.25 వేల ఆర్థిక సాయాన్ని సోమవారం అందించారు. సంఘం అధ్యక్షుడు చెన్నయ్య మాట్లాడుతూ గతంలో పయంబర్ సంఘానికి అధ్యక్షుడిగా వ్యవహరించారన్నారు.

పోలియో నిర్మూలనకు ప్రభుత్వాలు కృషి

క్రోసూరు (అచ్చంపేట): పోలియో నిర్మూలనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని యార్డు మాజీ ఛైర్మన్ కాండ్రు కాశయ్య, మాజీ ఎంపీపీ వెంకట్రామిరెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక పీహెచ్‌సీలో ఈ నెల 21న జరిగే పల్స్‌పోలియో కార్యక్రమం కరపత్రాలు, బ్యానర్లు ఆవిష్కరించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పోలియో చుక్కలు అయిదేళ్లలోపు చిన్నారులకు వేస్తారని ఆరోగ్యవిస్తరణాధికారి శ్యాంసన్ తెలిపారు.

కారంపూడి విద్యార్థుల సత్తా

మాచర్ల (కారంపూడి): గురజాల డివిజన్ స్థాయి క్రీడా పోటీల్లో కారంపూడి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈనెల 8, 9, 10 తేదీల్లో విజ్ఞాన్ యూనివర్సిటీ నేతృత్వంలో రెంటచింతలలో ఖోఖో బాలుర పోటీలు నిర్వహించారు. అండర్ 14, 17 విభాగాల్లో ప్రథమ స్థానం, బాలికల అండర్ 17 విభాగంలో ద్వితీయ స్థానం సాధించారు. 800 మీటర్ల బాలికల పరుగులో హర్షిత ప్రథమ స్థానం, బాలుర విభాగంలో అంకమరాజు ద్వితీయ స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు శేషిరెడ్డి, స్వర్ణరాజు, అమల, సుస్మిత, బాలూనాయక్ తదితరులు తెలిపారు.

ప్రసంగం పోటీల్లో భళా

విజేతలకు బహుమతులు అందిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: 'విద్యార్థులపై చరవాణి ప్రభావం' అనే అంశంపై 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రసంగ పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చూపారు. మాచర్ల పట్టణంలోని శ్రీసత్యసాయి విద్యావిహార్ పాఠశాలలో సోమవారం నిర్వహించిన ప్రసంగ పోటీల్లో నాగవర్షిత, కుషాల్ నాగసాయి కోటేష్, శ్రీవిద్య ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. వీరికి ప్రిన్సిపల్ శ్రీనివాసులు, సుభాషిణి, వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవి బహుమతులు అందజేశారు.

అమరేశ్వరుడి సేవలో పలమనేరు ఎమ్మెల్యే

అమరావతి: అమరావతి అమరేశ్వరున్ని పలమనేరు ఎమ్మెల్యే అమర్‌నాథ్‌రెడ్డి సోమవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభ స్వాగతం పలికారు.

సేవాలాల్ ఆలయ వార్షికోత్సవం

విజయపురిసౌత్: స్థానిక దేచవరపు క్యాంపు తండాలో శ్రీమాతా జగదాంబ, సేవాలాల్ మహరాజ్, అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు ప్రశాంత్‌శర్మ, నరసింహమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. తెదేపా రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు దారునాయక్ పూజల్లో పాల్గొన్నారు.

ఎస్సైల బాధ్యతల స్వీకరణ

పవన్‌కుమార్

మాచవరం: మాచవరం ఎస్సైగా పవన్‌కుమార్ సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. పిడుగురాళ్ల పట్టణ స్టేషన్‌లో శిక్షణ ఎస్సైగా పనిచేశారు. ఇక్కడ పనిచేసిన తిరుపతయ్య సెలవుపై వెళ్లారు.

రమేష్

మాచర్ల (కారంపూడి): మాచర్ల పట్టణ నూతన ఎస్సైగా పి.రమేష్ బాధ్యతలు స్వీకరించారు. కొంతకాలంగా శిక్షణ ఎస్సైగా ఉన్న ఆయనకు పోస్టింగ్ ఇచ్చారు.

సత్తెనపల్లి: పట్టణ నూతన ఎస్సైగా రాజశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. వినుకొండ నుంచి ఆయన బదిలీపై ఇక్కడకు వచ్చారు.

పట్టణ విద్యార్థిని ప్రతిభ

పూర్ణిక

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని వివేకానంద పాఠశాల విద్యార్థిని గణిత ప్రతిభ పరీక్షలో సత్తా చాటినట్లు ప్రిన్సిపల్ సుప్రియ తెలిపారు. అసోసియేషన్ ఫర్ ఇంప్రూమెంట్ ఆఫ్ మ్యాథ్స్ ఎడ్యుకేషన్ విజయవాడ ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించారు. విద్యార్థిని ఆత్మకూరి పూర్ణిక రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు సాధించినట్లు చెప్పారు. పాఠశాల డైరెక్టర్ ఎ.రామకృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

ఉపాధ్యాయుడికి పురస్కారం

ఫిరోజ్‌బాషా

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: తుమ్మలచెరువులోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు షేక్ ఫిరోజ్‌బాషా నాట్స్ ప్రతిభ పురస్కారానికి ఎంపికయ్యారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో కవులు, ఉపాధ్యాయులకు ప్రతిభ పురస్కారాలు ఈనెల 17న గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అందజేయనున్నారు. ఈ సందర్భంగా ఫిరోజ్‌బాషాకు పలువురు అభినందనలు తెలిపారు.

గడ్డి పరకే బంగారమాయె

తంగెడ (దాచేపల్లి), న్యూస్‌టుడే

వ్యవసాయం లాభసాటిగా లేకపోవడంతో ఖర్చులను తగ్గించుకోవాలన్న తపన రైతుల్లో పెరుగుతోంది. కోత నుంచి నూర్పిడి వరకు సంప్రదాయ పద్ధతులకు స్వస్తి పలికి, యాంత్రీకరణ దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో కొత్త సమస్యలు తలెత్తుతున్నాయి. ఖరీఫ్ సీజన్‌లో సాగైన వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. యంత్రాల ద్వారా నూర్పిడి చేయిస్తున్నారు. దీంతో గడ్డి చిందరవందరగా మారుతోంది. పశువుల మేతకు పనికిరాకుండా పోతోంది. పశుపోషణకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

★ సగటున పశువులకు ఎండు గడ్డి రోజుకు 10 కిలోలు, పచ్చిగడ్డి 11 నుంచి 16 కిలోల వరకు అవసరమని పశువైద్యాధికారులు చెబుతున్నారు. ఈ లెక్కన ఒక్కో జీవానికి నెలకు 400 కిలోల గడ్డి సేకరించాల్సి ఉంటుంది. ప్రస్తుతం యంత్రాల ద్వారా నూర్పిడి చేయడంతో గ్రాసం కొరత ఏర్పడుతోంది. కేవలం 30 శాతం మంది రైతులే సాధారణ పద్ధతుల్లో నూర్పిడి చేపడుతున్నారు. ట్రాక్టర్ గడ్డిని రూ.19 వేల వరకు కొనుగోలు చేస్తున్నారు.

★ యాంత్రీకరణతో రైతులకు ఖర్చులు తగ్గినా పశువుల మేత సమస్య సవాలుగా మారింది. వేసవిలో పశువుల పోషణపై ప్రభావం పడనుంది. రైతులు ప్రత్యామ్నాయ పశుగ్రాసాలపై దృష్టి సారిస్తేనే సమస్య నుంచి గట్టెక్కవచ్చని పశుసంవర్ధక శాఖ అధికారులు చెబుతున్నారు.

యంత్రంతో వరి నూర్పిడి

మహారాజశ్రీ సత్తెనపల్లి 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఇ.పి. నెం. 17/2021 ఇన్ ఓ.యస్.నెం. 242/2017
బిట్వీన్:
శ్రీ అర్లానంద ఫెర్టిలైజర్స్, తాళ్ళచెరువు, రిప్రెజెంట్ బై ప్రొ॥ ఏరువ అర్లారెడ్డి ...డి.హెచ్.ఆర్.
వర్సెస్
చెవూరి నాగేశ్వరరావు ...జె.డి.ఆర్.
పై నెంబరు పిటిషను బాకీ వసూలు నిమిత్తం డి.హెచ్.ఆర్. దాఖలు చేసిన అమలు పిటిషన్‌లో శ్రీ కోర్టు వారు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలం వేయుటకు ది. 02-01-2026 తేదిన నిర్ణయించియున్నారు. వాయిదా తేదీన పై తెలిపిన కోర్టులో దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలం జరుపుదురు. కావున ఎవరయినా వేలం పాటలో పాల్గొనదలచినవారు వాయిదా తేదీన పై తెలిపిన కోర్టులో ఉదయం గం. 10.30 ని॥లకు పాల్గొని పాట పాడుకోవలసినదిగా యావన్మందికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.
షెడ్యూలు: గుంటూరు జిల్లా నర్సరావుపేట రి॥ జిల్లా, క్రోసూరు సబ్ రి॥ యిలాకా, అచ్చంపేట మండలం, చామర్రు గ్రామ పంచాయితీ ఏరియాలో చామర్రు గ్రామం యస్.నెం: 608లో య. 1.69 సెంట్ల భూమికి హద్దులు. **తూర్పు:** కొండ, **దక్షిణం:** చెవూరి పిచ్చయ్య భూమి, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** కొట్టె లక్ష్మీ దేవమ్మ భూమి, యీ హద్దుల మధ్య య. 1.69 సెంట్ల భూమి.
డి.హెచ్.ఆర్. విలువ: రూ. 2,00,000.00
అమీనా విలువ: రూ. 12,00,000-00
వేలం తేది: 02-01-2026, పరదర్ హియరింగ్: 12-01-2026
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
పాటిబండ్ల రవి
డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది
సెల్ నెం. 95339 74194
ఎన్ రోల్ నెం. AP/920/2012
సత్తెనపల్లి
తేది: 15-12-2025

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన ప్రగతి ఎడ్యుకేషనల్ సొసైటీ, సత్తెనపల్లి, రి.నెం. 378/2001 తరుపున సెక్రటరీ & కరస్పాండెంట్ శ్రీమతి మక్కెన పద్మజ (భర్త-అచ్చయ్య), డోరు నం. 5-6-23/5, శ్రీశ్రీ రోడ్డు, నాగార్జున నగర్, సత్తెనపల్లి, పల్నాడు జిల్లా వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా
ప్రగతి ఎడ్యుకేషనల్ సొసైటీ, సత్తెనపల్లి అనే సంస్థను నా క్లయింటు ఆయన మక్కెన పద్మజ, వారి భర్త అచ్చయ్య మరియు కొంతమంది వ్యక్తులతో కలసి 2001 సం॥లో స్థాపించినారు. వారిరువురు నా క్లయింటు [illegible]

ఇట్లు
నీలం రామ్మోహనరావు న్యాయవాది
నగరంపాలెం, గుంటూరు. 9848406468

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
(భారత ప్రభుత్వ షెడ్యూల్ బ్యాంక్)

Lr No. 7999/RONRT/SARFAESI/2025-26/62 Date: 11-11-2025

[illegible]

ప్రదేశం: పెదకూరపాడు
తేది: 11-11-2025
సం/- [illegible] ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

ఈనాడు
పార్వతీపురం మన్యం
మంగళవారం డిసెంబరు 16, 2025

అప్పుడు తల.. ఇప్పుడు తోక

గ్రామ పంచాయతీలకు ఎట్టకేలకు ట్రాక్టర్ తొట్టెలు మంజూరయ్యాయి. ఇంతకీ ఈ తొట్టెలెందుకని అనుకుంటున్నారా.. పంచాయతీల్లో పోగైన వ్యర్థాలను డంపింగ్ యార్డులు, చెత్త సంపద కేంద్రాలకు తరలించేందుకు గత ప్రభుత్వం మన్యం జిల్లాలోని 32 పంచాయతీలకు ట్రాక్టర్లు మంజూరు చేసింది. అప్పట్లో కేవలం ఇంజిన్లు మాత్రమే ఇచ్చారు. వెనుక తొట్టె లేకపోవడంతో వినియోగించకుండా వదిలేశారు. సమస్యను గుర్తించిన కూటమి ప్రభుత్వం విడతల వారీగా తొట్టెలను అందిస్తోంది. సాలూరు మండలంలోని కురుకుట్టి, తోణాం తదితర గ్రామాలకు ఇవి చేరాయి. - న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

బాధ్యతగా గ్రామ ముస్తాబు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పరిసరాలు శుభ్రంగా ఉంటే ఆరోగ్యం బాగుంటుందని, దీనిని గుర్తించి ప్రతి ఒక్కరూ బాధ్యతగా గ్రామ ముస్తాబు కార్యక్రమాన్ని అమలు చేయాలని కలెక్టర్ ఎన్. ప్రభాకరరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో జిల్లాలోని పంచాయతీ సర్పంచులతో సోమవారం నిర్వహించిన గ్రామ ముస్తాబు అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఓ పాఠశాలలో ఎదురైన అనారోగ్య సమస్యల నుంచి పుట్టిందే ముస్తాబు కార్యక్రమం అని, దీన్ని గ్రామాల్లో పక్కాగా అమలుచేయాలన్నారు. దీనికి సర్పంచులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. బహిరంగ మల విసర్జన రహిత గ్రామాల సాధనకు నిరంతరం అవగాహన కల్పించాలన్నారు. జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు, డ్వామా పీడీ కె.రామచంద్రరావు, ఐసీడీఎస్ పీడీ కనకదుర్గ, ప్రోగ్రాం అధికారి జగన్మోహనరావు, మలేరియా విభాగం అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

సంక్షోభం నుంచి సంక్షేమం వైపు..

న్యూస్‌టుడే, సాలూరు, పార్వతీపురం

గిరిజన ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రత్యేకంగా నిధులు మంజూరు చేసింది. గత వైకాపా ప్రభుత్వం నాడు-నేడులో వసతులు కల్పిస్తామంటూ గాలికొదిలేసింది. దీంతో చాలీచాలని స్నానపు గదులు, మరుగుదొడ్లతో విద్యార్థులు నిత్యం అవస్థలు పడ్డారు. కూటమి ప్రభుత్వం మౌలిక సదుపాయాలపై దృష్టిపెట్టింది. జిల్లాలోని గిరిజన ఆశ్రమాలు, పోస్ట్‌మెట్రిక్ వసతి గృహాల్లో స్నానపు గదులు, మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయనుంది. వీటితోపాటు వసతి గృహాల్లో ఖాళీగా ఉన్న నాలుగో తరగతి ఉద్యోగుల నియామక ప్రక్రియకు పచ్చజెండా ఊపింది.

ఏర్పాటు ఎక్కడెక్కడంటే..

సీతంపేట ఐటీడీఏ పరిధిలో

గిరిజన ఆశ్రమాలు: పాలకొండ, బడ్డుమాసంగి, చిన్నబగ్గ, సీతంపేట, సమరెల్లి, లొట్టూరు, ఎం.జి.పురం, టెక్కలి, మర్రిగుడ, లబ్బలో రూ.50 లక్షలతో మరుగుదొడ్లు, స్నానపుగదులు నిర్మించనున్నారు.

వసతి గృహాలు: పాలకొండ, సీతంపేట, శ్రీకాకుళం జిల్లా పరిధిలోని పలు వసతి గృహాల్లో రూ.67 లక్షలతో నిర్మాణాలు చేపడతారు.

ఆశ్రమ, వసతి గృహాల అభివృద్ధికి నిధులు

సాలూరులోని గిరిజన బాలికల పోస్ట్‌మెట్రిక్ వసతి గృహమిది. ఇక్కడ 301 మంది విద్యార్థినులున్నారు. ఇక్కడ స్నానపు గదులు, మరుగుదొడ్లు, ఆర్వో ప్లాంట్ల కోసం రూ.18.87 లక్షలు మంజూరయ్యాయి

పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో..

ఆశ్రమ పాఠశాలలు: టిక్కబాయి, కొత్తగుడ, డొరజమ్ము, పి.ఆమిటి, భద్రగిరి, కె.డి.కాలనీ, రావాడ రామభద్రపురం, టీకే జమ్ము, పెదకేర్జల, కొమరాడ, జి.ఎల్.పురం, కురుపాం, జి.శివడ, నీలకంఠాపురం, ఉదయపురం, వేటగానివలస, పద్మాపురం, బడ్నాయికవలస, పాచిపెంట, డోకిశీల, పార్వతీపురం, కురుకుట్టి, మామిడిపల్లి విద్యాలయాలకు రూ.1.92 కోట్లు ఇచ్చారు.

వసతి గృహాలు: సాలూరు, పార్వతీపురం, జీఎల్ పురం (బాలురు, బాలికలు), కురుపాం, బొబ్బిలి, ఎస్.కోట, విజయనగరం వసతి గృహాలకు రూ.3.1 కోట్లు మంజూరు చేశారు.

నాణ్యమైన విద్యే లక్ష్యం... గిరిజన ఆశ్రమ, వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం, వసతి సౌకర్యాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయం. అందులో భాగంగానే నిధులు కేటాయించాం.
- గుమ్మిడి సంధ్యారాణి, గిరిజన శాఖ మంత్రి

రోడ్డా.. రాళ్ల గుట్టా!

సీతంపేట మండలంలోని సంకిలి రోడ్డు ఇది. పెద్ద పెద్ద రాళ్లు తేలి నడవడానికి వీలు లేనంత దారుణంగా మారింది. అత్యవసర సమయాల్లో అంబులెన్స్ కూడా గ్రామానికి రావడం లేదని గిరిజనం వాపోతున్నారు. ఎగువ సంకిలి, దిగువ సంకిలి, మంగలగూడ తదితర గ్రామాలకు చెందిన గిరిజనులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలకు దారంతా కొట్టుకుపోయింది. దీంతో రోడ్డంతా రాళ్లతో పేర్చారా అన్నట్టు ఉంది. రహదారి పునర్నిర్మాణ పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. సమస్యను పీఆర్(పీఐయూ విభాగం) ఏఈ గౌరీశంకర్ వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా చిన్నబగ్గ నుంచి ఎగువసంకిలి వరకు అవతల కురుపాం మండలానికి అనుసంధానిస్తూ పీఎం జన్‌మన్‌లో ప్రతిపాదనలు పెట్టామన్నారు. పరిపాలనా ఆమోదం రావాల్సి ఉందన్నారు.
- న్యూస్‌టుడే, సీతంపేట

కొత్త సంఘానికి కొండంత అండ

● రివాల్వింగ్ ఫండ్‌గా రూ.15 వేలు

న్యూస్‌టుడే, విజయనగరం మయూరికూడలి

స్వయం సహాయక సంఘాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. గత ప్రభుత్వ హయాంలో నిస్తేజంగా మారిన రివాల్వింగ్ ఫండ్ విధానాన్ని పునరుద్ధరించింది. కొత్తగా ఏర్పడిన బృందాలకు కొంత మొత్తంలో నగదు అందించడమే ఈ పథకం ఉద్దేశం. ఈ మేరకు గతేడాది ఆగస్టు 2 నుంచి ఈ ఏడాది నవంబరు 30 మధ్య ఏర్పడిన సంఘాలకు రూ.15 వేల చొప్పున అందించనుంది.

విభాగాల వారీగా..

విజయనగరం జిల్లాలో 81 బీసీ సంఘాలు, ఎస్సీ-07, ఎస్టీ- 05, మన్యంలో బీసీ-48, ఎస్సీ-17, ఎస్టీ కేటగిరీలో ఉన్న 33 సంఘాలకు రూ.28.65 లక్షలు విడుదలైంది. రెండు జిల్లాలకు రూ.13.95 లక్షలు, రూ.14.70 లక్షల చొప్పున రానుంది. ముందుగా సమాఖ్యల ఖాతాల్లో జమై.. అక్కడి నుంచి సభ్యులకు నగదు చేరనుంది. ఈ సొమ్ము తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు. పొదుపు చేసుకుంటూ.. నిల్వను పెంచుకోవచ్చు. తద్వారా గరిష్ఠ మొత్తం పొందేందుకు అవకాశం ఉంటుంది.

గతంలో..

గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో రూ.10 వేల చొప్పున ఇచ్చేవారు. ఇలా రెండు జిల్లాల్లో 600లకు పైగా సంఘాలకు లబ్ధి కలిగింది. వైకాపా వచ్చాక రద్దు చేసింది. తాజాగా నిధులు రావడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్ తెలిపారు. ఆర్థిక లావాదేవీలన్నీ లోకోస్ యాప్‌లో నమోదు చేస్తున్నామని, సందేహాలుంటే దాని ద్వారా నివృత్తి చేసుకోవచ్చన్నారు.

మందుల వినియోగం చెబుతా.. మాతాశిశు ఆరోగ్యం సంరక్షిస్తా..

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

వైద్యసేవల కోసం ఆసుపత్రికి వచ్చిన గర్భిణులు

వైద్య ఆరోగ్యశాఖలో సాంకేతిక పరిజ్ఞానంతో మరింత మెరుగైన సేవల కల్పనకు కూటమి ప్రభుత్వం దృష్టిసారించింది. ప్రధానంగా గర్భిణుల ఆరోగ్య పరిరక్షణ.. మాతా, శిశు మరణాల అదుపునకు ప్రత్యేకంగా జనని మిత్ర యాప్ అందుబాటులోకి తెచ్చింది. గర్భిణి ప్రసవమయ్యే వరకు ప్రతి అంశం నమోదవుతూ..తల్లీబిడ్డల సంరక్షణకు ఇది దోహదపడనుంది. రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో ఈ యాప్ ప్రయోగాత్మకంగా అమలు చేస్తుండగా. . అందులో మన్యానికి స్థానం కల్పించి కొన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఎంపిక చేశారు.

జనని మిత్ర యాప్ ప్రయోగాత్మక అమలు

● జిల్లాలో ఏటా పది వేల వరకు ప్రసవాలు జరుగుతున్నాయి. ఇందులో 30 శాతం మంది వరకు రక్తహీనతకు చికిత్స పొందుతుంటారు. మాతా, శిశు మరణాలు పదుల సంఖ్యలోనే చోటుచేసుకుంటున్నాయి. ప్రధానంగా గర్భిణులు సరైన పోషకాహారం తీసుకోక అనేక సమస్యలకు గురవుతున్నారు. ఈ పరిస్థితికి ఇక నుంచి చెక్ పడనుంది.

ఆందోళనకర లక్షణాలు గుర్తిస్తే..

● గర్భిణులు తినే ఆహారాన్ని ఫొటోలు తీసి యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. వాటిలో ఏఏ పోషకాలున్నాయి, వాటి నుంచి కేలరీల రూపంలో ఎంత వస్తుందో తెలుస్తుంది. ఆ మహిళ ఆరోగ్య పరిస్థితి, నెలలను అప్‌డేట్ చేస్తూ మందులు ఏ సమయానికి ఎలా వేసుకోవాలో సూచనలిస్తుంది. మందులు వేసుకోవాల్సిన సమయాన్ని నోటిఫికేషన్ల రూపంలో పంపిస్తుంది. వారు ఇచ్చే సమాచారం ఆధారంగా ఏదైనా ఆందోళనకర లక్షణాలు గుర్తిస్తే తదనుగుణంగా సూచనలు చేస్తుంది.

● గర్భిణుల ఆరోగ్య సమస్యలను పొందుపరిచి క్లిక్ బటన్ నొక్కితే కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు సమాచారం చేరుకుంటుంది. సమీపంలోని ఆశా కార్యకర్త, ఏఎన్ఎంకు సందేశం వెళ్తుంది. ఎస్ఓఎస్ ప్రమాద సూచిక(రిస్క్ మీటర్) అనే ఆప్షన్ ఉంటుంది. అత్యవసర పరిస్థితిలో దానిపై క్లిక్ చేస్తే క్షేత్రస్థాయి వైద్య సిబ్బందితో పాటు దగ్గరలోని అంబులెన్సుకు సమాచారం వెళ్లి సకాలంలో వైద్య సేవలు అందుతాయి.

జిల్లాలో ఎక్కడంటే...

జిల్లాలో ఈ యాప్ ట్రయల్ రన్ సీతానగరం, పెదంకలాం, గరుగుబిల్లి, రావివలస, బందలుప్పి, డోకిశిల, పెదబొండపల్లి పీహెచ్‌సీల్లో చేస్తున్నారు. ఇప్పటి వరకు 487 మంది గర్భిణుల వివరాలు నమోదు చేసినట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. ఇది ఎంతో ఉపయుక్తమైందని ఇన్‌ఛార్జి డీఎంహెచ్‌వో పద్మావతి, ప్రోగ్రాం అధికారులు వినోద్, జగన్మోహనరావు పేర్కొన్నారు.

వెళ్తున్నాం..

సూచనలిస్తున్న డీఎస్పీ థామస్‌రెడ్డి

కొలువు పత్రం అందుకోవడానికి..

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: పార్వతీపురం, పాలకొండ సబ్‌డివిజన్ పరిధిలో కొత్త కానిస్టేబుళ్లుగా నియామకం పొందిన 183 మంది అమరావతిలో జరిగే 'థాంక్యూ సీఎం గారు' కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లా పోలీసు శాఖ ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా సోమవారం డీఎస్పీ థామస్‌రెడ్డి నూతన సిబ్బందికి సూచనలు చేశారు. నియమితులైన వారితో పాటు వారి కుటుంబ సభ్యుల్లో మరో ఇద్దరు వెళ్లేలా అవకాశం కల్పించినట్లు చెప్పారు. అనంతరం వీరిని 15 ఆర్టీసీ బస్సుల్లో మంగళగిరికి తీసుకెళ్లారు. డీఎస్పీతో పాటు పట్టణ, గ్రామీణ సీఐలు మురళీధర్, రంగనాథం, ఆయా స్టేషన్ల ఎస్సైలు పాల్గొన్నారు.

ఇంధన ఆదా.. భవితకు భరోసా

కలెక్టరేట్ నుంచి ర్యాలీగా వెళ్తున్న విద్యుత్తు ఉద్యోగులు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: విద్యుత్తు ఆదా చేసి భావి తరాలకు భరోసానివ్వాలని కలెక్టర్ ప్రభాకరరెడ్డి అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా సోమవారం విద్యుత్తు ఉద్యోగులు చేపట్టిన అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యుత్తు శాఖ ఎస్ఈ మల్లికార్జునరావు మాట్లాడారు. విద్యుత్తు దీపాల వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎల్ఈడీ దీపాలు, సోలార్ పలకల ఏర్పాటుతో కరెంటు ఆదా చేయాలన్నారు. సోలార్ పరికరాలపై ప్రభుత్వం రుణాలు, ప్రోత్సాహకాలు అందేలా చర్యలు తీసుకుంటోందన్నారు. ఇంధన పరిరక్షణ చిట్కాలపై ప్లకార్డులతో ప్రదర్శన చేపట్టారు.

ఇలవేల్పు ఆలయానికి రెండు గోపురాలు



కొత్త ఆలయానికి సంబంధించిన బ్లూప్రింట్

ఉత్తరాంధ్రుల ఇలవేల్పు విజయనగరం పైడితల్లి అమ్మవారి చదురు గుడి ఆలయ నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. ప్రస్తుతం గర్భగుడికి సంబంధించిన ఎర్త్‌వర్క్స్ చేపడుతున్నారు. ఇప్పటికే ప్రభుత్వం రూ.1.80 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఇందులో రూ.1.44 కోట్లు విడుదలయ్యాయి. ఈ మొత్తంతో దేవస్థానానికి ఇరువైపులా ఉన్న గోడల నుంచి 17 అడుగుల చొప్పున వెడల్పు చేయనున్నారు. భక్తులు ఒకసారి గుడిలోకి వెళ్లాక తిరిగి తూర్పు, పడమర దిక్కుల్లో ఉన్న మార్గాల గుండా బయటకు వచ్చేందుకు వీలుగా ద్వారాలు ఏర్పాటు చేస్తున్నారు. రెండు గాలి గోపురాలు ఉండనున్నాయి.

'ఈ-శ్రమ్'తో కార్మికుడి ధీమా

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో అసంఘటిత కార్మికులను నమోదు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'ఈ-శ్రమ్' పోర్టల్‌లో ఇప్పటివరకు 57,600 మందికి పైగా నమోదయ్యారని కార్మిక శాఖ అధికారిణి సువర్ణ చెప్పారు. 'న్యూస్‌టుడే'తో ఆమె మాట్లాడుతూ. . ఈ-పోర్టల్‌లో నమోదు చేసుకునేందుకు వీలుగా అవగాహన పెంపొందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. అసంఘటిత రంగంలో ఉన్న వారంతా తమ పేర్లను నమోదు చేసుకుంటే.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి కార్మికులు సహాయ.. సౌకర్యాలు పొందే వీలుందన్నారు. ఈ పథకం కింద ఇప్పటివరకు మరణించిన ముగ్గురు కార్మికుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున రూ.6 లక్షలు బీమా అందించామని చెప్పారు. ఈ-శ్రమ్‌తో ధీమా లభిస్తుందన్నారు.

వీరు అర్హులు

● ఈ-శ్రమ్ పథకంలో చేరడానికి వ్యవసాయరంగ, వలస, దుకాణాల్లో పనిచేస్తున్న కార్మికులు, ఆశా కార్యకర్తలు, కొరియర్ సేవల్లో పనిచేస్తున్న వారు, భవన నిర్మాణ కార్మికులు, మత్స్య కార్మికులు, తోపుడుబళ్ల వర్తకులు, పాల వ్యాపారులు

● 16 నుంచి 59 ఏళ్ల మధ్య వయసు వారై ఉండాలి.

నమోదు ఇలా.. ● మీ సేవా కేంద్రాలు, పోస్టాఫీసులు, సీఎస్‌సీ కేంద్రాల్లో ఉచితంగా పేరు నమోదు చేసుకోవచ్చు.
● ఆధార్ నకలు, ఫోను నంబరు అనుసంధానించిన బ్యాంకు ఖాతా సంఖ్య, బ్యాంకు వివరాలు, ఫోను నంబరు ఉండాలి.

కొత్త సిలబస్ ప్రకారం సన్నద్ధంకండి

మాట్లాడుతున్న రిసోర్సుపర్సన్ చాణుక్యుడు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ప్రథమ ఏడాదికి మారిన సిలబస్ ప్రకారం పరీక్ష ఉంటుందని, అందుకు తగ్గట్లు విద్యార్థులను సన్నద్ధం చేయాలని రిసోర్సు పర్సన్(ఈఆర్‌టీడబ్ల్యూ, బోర్డు ఆఫ్ ఇంటర్ మీడియట్ ఎడ్యుకేషన్, తాడేపల్లి) బి.చాణుక్యుడు కోరారు. సోమవారం డీఐఈవో వై.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆడిటోరియంలో పబ్లిక్ పరీక్షలకు సంబంధించి అవగాహన సమావేశంలో మాట్లాడారు. కొత్త సిలబస్ ప్రకారం గణితంలో ఏ, బీ పేపర్లు ఒకటిగానే ఉంటుందన్నారు. వృక్ష, జంతు శాస్త్రాలను కలిపి ఒకే పేపరుగా పరీక్ష ఉంటుందన్నారు. ఏకవాక్య ప్రశ్నలను ఈ ఏడాది నుంచి ప్రవేశ పెడుతున్నట్లు చెప్పారు. జాతీయ విద్యా విధానం ప్రకారం ఎస్ఎస్‌సీ పరీక్షలు రాసిన విద్యార్థులకు ఇంటర్‌లో కూడా జాతీయ విద్యా విధానం ఉండేలా సిలబస్ మార్చామన్నారు. కళాశాల ప్రిన్సిపాళ్లు శైలజా రాణి, ప్రిన్సిపల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఓ కంట కనిపెడదాం.. నేరగాళ్ల పనిపడదాం!

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

● పార్వతీపురం పట్టణంలోని రామానంద్‌నగర్‌లో ఇటీవల ఓ ఇంట్లో చోరీ జరిగింది. సమీపంలో ఎన్నో పెద్ద భవనాలు ఉన్నా.. పోలీసులకు ఎక్కడా సీసీ కెమెరాలు కనిపించలేదు. కేసు ఛేదనకు ఎంతో శ్రమించాల్సి వచ్చింది. నేడు అదే ప్రాంతంలో 10 నుంచి 15 వరకు సీసీ కెమెరాలు కనిపిస్తున్నాయి.

● పట్టణ శివారులోని వైకేఎం కాలనీలో ఏడాది క్రితం చోరీ జరిగింది. సమీపంలోని సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను పట్టుకున్నారు.

జిల్లా కేంద్రం విస్తీర్ణం పదేళ్లలో రెండింతలు పెరిగింది. పిల్లల చదువులు, ఉద్యోగాలు, వ్యాపారాలు తదితర కారణాలతో పట్టణం వచ్చేవారి సంఖ్య ఎక్కువైంది. ఈ క్రమంలో నేరాల సంఖ్య మూడింతలైంది. తాళం వేసిన ఇళ్లలో చోరీలు పరిపాటిగా మారాయి. రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇన్నాళ్లూ పట్టణ ప్రధాన కూడళ్లకు మాత్రమే సీసీ కెమెరాలు పరిమితం కావడంతో కేసుల ఛేదనలో తీవ్ర జాప్యం జరిగేది. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు పోలీసులు పెద్ద భవనాలకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చైతన్య పరుస్తున్నారు. గతంలో జిల్లావ్యాప్తంగా కేవలం 400 కెమెరాలు ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య అయిదు వేలకు పైబడింది.

పట్టణంలోని ఓ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరా

ప్రతి ఇంటికీ ఉండేలా..

ఒక సీసీ కెమెరా పది మంది పోలీసులతో సమానం అంటారు. ఎక్కడైనా ప్రమాదాలు, చోరీలు జరిగితే నిందితులను తక్షణం గుర్తించడంలో ఇవి కీలకం. వీటి వినియోగ భారం తక్కువే. రూ.2 వేల నుంచి అందుబాటులో ఉన్నాయి. చరవాణికి అనుసంధానం చేసి బయటకు వెళ్లినా ఇళ్లు, కార్యాలయాలు, దుకాణ సముదాయాలను ఓ కంట కనిపెడుతూ ఉండొచ్చు. ఇటీవల కాలంలో పోలీసులు సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. ప్రతి ఇంటికీ ఉండేలా ప్రయత్నాలు ప్రారంభించారు. కూడళ్ల వద్ద వ్యాపారుల ద్వారా కొన్నింటిని ఏర్పాటు చేయించారు. సాలూరు, పాలకొండ వంటి పట్టణ ప్రాంతాల్లో నూతన గృహాలు, వ్యాపార దుకాణాల యజమానుల సహకారంతో 1,000కి పైగా కెమెరాలు ఏర్పాటు చేశారు.

మరింత శ్రద్ధ చూపుతాం.. ప్రస్తుత పరిస్థితుల్లో నేర నియంత్రణలో సీసీ కెమెరాల ఆవశ్యకత ఎంతో ఉంది. ఇంటిని సంరక్షించడంతోపాటు ప్రమాదాల తీరు, తెన్ను తెలుసుకునేందుకు, చోరుల ఆటకట్టించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. అందరికీ అవగాహన కల్పిస్తున్నాం. మరిన్ని ఏర్పాటయ్యేలా శ్రద్ధచూపుతున్నాం. - మాధవరెడ్డి, ఎస్పీ, పార్వతీపురం

● పాచిపెంటకు చెందిన ఎన్.రాములు, అప్పలనరసమ్మల జ్ఞాపకార్థం వారి కుమారులు కెమెరాల ఏర్పాటుకు రూ.1.20 లక్షలు వెచ్చించారు.

● సీతానగరం మండలం చినబోగిలి, హనుమాన్ జంక్షన్ వద్ద కొన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు.

● ఇంటి యజమానులు తమ రక్షణ నేపథ్యంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకొనేందుకు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

99,507 మంది పిల్లలకు చుక్కల మందు

పార్వతీపురం, న్యూస్‌టుడే: జిల్లాలో ఈ నెల 21న పిల్లలకు పోలియో చుక్కల మందు వేసే కార్యక్రమం చేపడుతున్నట్లు కలెక్టర్ ప్రభాకరరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా 99,507 మంది చిన్నారులకు చుక్కల మందు వేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు పేర్కొన్నారు. 23, 24 తేదీల్లో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి చుక్కల మందు వేస్తారన్నారు. జిల్లాలో మొత్తం 905 కేంద్రాలు, 19 రవాణా కేంద్రాలు, 42 సంచార బృందాలు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, డీఆర్వో హేమలత, వైద్యారోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

సర్పంచులు.. సమస్యల ఏకరవు

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం: తాగునీటి సౌకర్యం కల్పించాలని ఒకరు.. రహదారి నిర్మించాలని మరొకరు... కలెక్టర్ ప్రభాకరరెడ్డి వద్ద సమస్యలు ఏకరవు పెట్టారు. గ్రామ ముస్తాబు కార్యక్రమంపై అవగాహన సదస్సుకు సోమవారం పార్వతీపురం వచ్చిన పలువురు సర్పంచులు ఊరి సమస్యలు కలెక్టర్‌కు విన్నవించేందుకు పోటీపడ్డారు.

కలెక్టర్‌కు వినతులు అందిస్తున్న సర్పంచులు

● భామిని మండలం మనుకొండ గ్రామ పంచాయతీలో పంచాయతీ, మల్టీపర్పస్ భవనాల నిర్మాణానికి సరిపడా స్థలం కేటాయించండి. ● పాచిపెంట మండలం కేరంగిపల్లి పంచాయతీ పరిధిలో పూడి నుంచి పణుకువలస వరకు, పెదకంచూరు నుంచి కొండమోసూరు వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలి. ● అన్ని విలీన పాఠశాలలు వెనక్కి వచ్చినా తమ పాఠశాల 3, 4, 5 తరగతులను పక్క మండలానికి తరలించారని బెజ్జి గ్రామ సర్పంచి వినతి పత్రం అందజేశారు.

రెండు పాఠశాలల్లో క్లికర్

● పైలట్ ప్రాజెక్టుగా అమలుకు శ్రీకారం

న్యూస్‌టుడే, భామిని, పార్వతీపురం

తరగతి గదిలో పాఠం ఎంతమంది విద్యార్థులు ఏ స్థాయిలో విన్నారు.. విన్నదాన్ని ఏ మేరకు అవగాహన చేసుకున్నారు. మరోసారి బోధన ఎంతమందికి అవసరం తదితర అంశాలు, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు తెలుసుకోవడానికి విద్యాశాఖ క్లికర్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ నెల 5న భామిని మండలంలోని ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు క్లికర్ విధానం అమలును ప్రారంభించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వినియోగిస్తున్న లీప్ యాప్‌ను అనుసంధానం చేసి వారి చరవాణికి నోటిఫికేషన్లు ఇవ్వనున్నారు.

తొలుత తొమ్మిదో తరగతిలో.. రాష్ట్రవ్యాప్తంగా ఒక్కో జిల్లాకు రెండేసి పాఠశాలలు చొప్పున 52 పాఠశాలలను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. ఈ విద్యాలయాల్లో తొమ్మిదో తరగతి విద్యార్థులకు క్లికర్ సాంకేతిక పరికరాలను అందించారు. మన జిల్లాలో కొమరాడ మండలంలోని జిల్లా పరిషత్తు పాఠశాల కోటిపాములో 78 మంది, కేపీఎం పాఠశాల, కొత్తవలసలో 109 మంది విద్యార్థులున్న పాఠశాలలను ఎంపిక చేశారు. ఈ విద్యార్థులకు ఇప్పటికే క్లికర్ పరికరాలు అందజేశారు.

విజయవంతమైతే అన్నింటా అమలు... ఆయా పాఠశాలల్లో సోమవారం నుంచి శనివారం వరకు సేకరించిన క్లికర్ ఆధారిత డేటా అంతా విశ్లేషిస్తారు. విద్యార్థులు తరచూ ఏ అంశంలో ఇబ్బంది పడుతున్నారో గుర్తిస్తారు. వెనుకబడిన వారికి హోంవర్క్ ఇస్తారు. ఈ విధానం విజయవంతమైతే అన్ని ఉన్నత పాఠశాలల్లోనూ అమలు చేస్తామని సమగ్ర శిక్షా ఏపీవో, జిల్లా క్లికర్ నోడల్ అధికారి శంకరరావు తెలిపారు.

మధురమే..మధురమే..మధురమే..
ఈ క్షణములు ఇంకా మధురమే..
పదవీ విరమణ శుభాకాంక్షలు
ఈనాడు
మరిన్ని వివరాలకు :
9000866020
8008597609

(c) eenadu

బ్యాటు.. బంతి.. బైక్‌లు

● ఈ నెల 20న టోర్నీ ప్రారంభం

● ఈఎస్‌ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

ఈనాడు క్రికెట్‌కు రంగం సిద్ధం

EENADU SPORTS LEAGUE 2025

ఈనాడు – హైదరాబాద్

కళాశాలల ఆటగాళ్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్) క్రికెట్ టోర్నీ రానే వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కళాశాలల జట్లు బరిలో దిగే ఈఎస్‌ఎల్ క్రికెట్ కప్ 15వ సీజన్‌కు ఈ నెల 20న తెరలేవనుంది. బీసీసీఐ సీనియర్ సెలెక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో ఈఎస్‌ఎల్ కప్‌ను ఆవిష్కరించనున్నారు. టోర్నీలో బ్యాటు, బంతితో అసాధారణ ప్రతిభ కనబరిచే క్రికెటర్లకు బైక్‌లు బహుమతులుగా దక్కనున్నాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'లుగా నిలిచే ఆటగాళ్లకు చెరో బైక్ లభించనుంది. ఈఎస్‌ఎల్ సీజన్-15ను ప్రకటించగానే అద్భుత స్పందన లభించింది. తెలుగు రాష్ట్రాల కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఈనాడు క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాయి. గత నెల 14న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచాయి. సోమవారం దరఖాస్తులకు తుది గడువు కాగా.. సుమారు 1000 జట్లు ఎంట్రీలు నమోదు చేసుకున్నాయి. మొదట తెలుగు రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం ప్రాంతీయ స్థాయి టోర్నీ జరుగుతుంది. ప్రాంతీయ విజేతలు అంతర్ రాష్ట్ర స్థాయి లీగ్‌లో తలపడతాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు గ్రాండ్ ఫైనల్స్‌లో పోటీపడతాయి. విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు.. ప్రతిభావంతులకు బైక్‌లతో పాటు ఆకర్షణీయమైన బహుమతులు లభించనున్నాయి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions – The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAHMAHENDRAVARAM, A.P.
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV
Organised by: ఈనాడు

దాత సాయం.. విద్యాలయానికి వెలుగు

జయలక్ష్మిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు, అతిథులు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లిలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో కొత్త అగ్రహారానికి చెందిన తుమరాడ సూర్య సర్వేశ్వరరావు జ్ఞాపకార్థం ఆయన భార్య జయలక్ష్మి ఇటీవల రూ.5 లక్షలతో సైకిల్ షెడ్డు, శౌచాలయాన్ని నిర్మించారు. వాటిని సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఎంఈవోలు ఎం.బూసినాయుడు, విజయ్‌కుమార్, మేజర్ పంచాయతీ సర్పంచి మంగళగిరి సుధారాణి, ఉపసర్పంచి బెల్లాన శ్రీదేవి, బ్రహ్మకుమారీస్ సేవాకేంద్రం ఇన్‌ఛార్జి సోదరి బీకే శాంతిశ్రీ తదితరులు ఆమెను సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రెహానా బేగం, డి.ఉమామహేశ్వరి, యూటీఎఫ్, పీఆర్టీయూ సంఘాల నాయకులు, ఆర్య సమాజం, లయన్స్‌క్లబ్ తదితర స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

బాధ్యతగల పౌరులుగా మెలగాలి

సబ్ జైలులో నిత్యావసరాలు పరిశీలిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత, చిత్రంలో న్యాయమూర్తి కృష్ణప్రసాద్

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ బాధ్యతగల పౌరులుగా మెలగాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత అన్నారు. శృంగవరపుకోటలోని ఉప కారాగారాన్ని సోమవారం సాయంత్రం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖైదీలకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. వారిపై వివక్ష చూపితే చర్యలు తీసుకుంటామన్నారు. జైలును సందర్శించే న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్ల విధుల గురించి ఆరా తీశారు. వంటగది, భోజనశాలను పరిశీలించారు. ఆమె వెంట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి ఎ.కృష్ణప్రసాద్, సబ్‌జైలు సూపరింటెండెంటు ఎన్.సన్యాసినాయుడు తదితరులున్నారు.

ఇంధన పొదుపుతో ప్రగతి మార్గం

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి, చిత్రంలో ఎస్‌ఈ లక్ష్మణరావు తదితరులు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: ఇంధనాన్ని పొదుపు చేయడం ద్వారా ప్రగతికి మార్గం వేయొచ్చని కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి అన్నారు. ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఏపీఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా కేంద్రంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. సంతకాల వంతెన, ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా బాలాజీ కూడలి వరకు సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రానురానూ విద్యుత్తుకు డిమాండు పెరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఆదాపై ప్రజలు దృష్టిసారించాలని కోరారు. 5 స్టార్ పరికరాలు వినియోగించాలని, అవసరమైనప్పుడే ఉపకరణాలను వాడాలన్నారు. ఈమేరకు పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. ఏపీఈపీడీసీఎల్ ఎస్‌ఈ ఎం.లక్ష్మణరావు, ఈఈలు పి.త్రినాథరావు, జి.సురేష్‌బాబు, బి.రఘు, డీఈఈ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఈడీ విజయగీత బాధ్యతల స్వీకరణ

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ఏపీఎస్‌ఆర్టీసీ విజయనగరం జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఈడీ)గా జి.విజయగీత సోమవారం విజయనగరంలోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఒంగోలు, గుంటూరు జిల్లాల రీజనల్ ప్రబంధకురాలిగా విధులు నిర్వహించి, పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ఇంతవరకు ఈడీగా ఉన్న బ్రహ్మానందరెడ్డి ఆర్టీసీ ప్రధాన కార్యాలయానికి వెళ్లిపోయారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో బాలికల సత్తా

ట్రోఫీతో భాగ్యలక్ష్మి

ప్రవల్లిక

గరుగుబిల్లి గ్రామీణం, గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: ఉల్లిభద్ర ఉన్నత పాఠశాల విద్యార్థిని పి.భాగ్యలక్ష్మి రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో సత్తాచాటి బంగారు పతకం సాధించినట్లు పీఈటీ అప్పలనాయుడు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఇటీవల జరిగిన అండర్-17 బాలికల విభాగంలో ఉమ్మడి జిల్లా బాలికల జట్టు తరఫున పాల్గొని, సత్తా చాటింది. బాలికను హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు. ● భద్రగిరి పీటీజీ బాలికల కళాశాలకు చెందిన తోయక ప్రవల్లిక ఈనెల 13, 14వ తేదీల్లో గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో కాంస్య పతకం సాధించి, జాతీయస్థాయికి ఎంపికైంది.

చికెన్ ధరలు

రకం	బ్రాయిలర్ లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	128	226	236

మతిస్థిమితం లేక మర్మాంగాన్నే కోసుకున్నాడు

బొబ్బిలి, న్యూస్‌టుడే: మతిస్థిమితం లేక ఓ యువకుడు తన మర్మాంగాన్నే కోసుకున్న ఘటన జిల్లాలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖకు చెందిన 24 ఏళ్ల యువకుడు మతిస్థిమితం కోల్పోయి ఇల్లు విడిచి తిరుగుతున్నాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం బొబ్బిలి పైవంతెనపై నడుచుకుంటూ వెళ్తుండగా.. అతను ధరించిన ప్యాంటు నుంచి రక్తస్రావం కావడాన్ని స్థానికులు గుర్తించి 108కు సమాచారం అందించారు. సిబ్బంది చేరుకుని స్థానిక సామాజిక ఆసుపత్రికి తరలించారు. వైద్యాధికారి శశిభూషణరావు.. యువకుడి పరిస్థితి గమనించి చికిత్స అందించేందుకు ప్రయత్నించినా సహకరించలేదు. పోలీసులు వివరాలు అడిగితే చెప్పేందుకు నిరాకరించి పారిపోయేందుకు ప్రయత్నించాడు. సిబ్బంది అడ్డుకుని చికిత్స అందించారు. యువకుడు వద్ద ఉన్న కాగితాల్లో చరవాణి నంబరు ఆధారంగా కుటుంబ సభ్యులకు కాల్‌చేసి విషయం తెలియజేశారు. మెరుగైన వైద్యం కోసం విజయనగరం మహారాజా ఆసుపత్రికి తరలించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: గంట్యాడ మండలంలోని రామవరం కూడలిలో ఈనెల 12న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై సాయికృష్ణ తెలిపారు. విజయనగరం మండలం కనపాకకు చెందిన కె.పైడిరాజు(65) కనపాక నుంచి రామవరం కూడలి వరకు నడుచుకుని వచ్చి, తిరిగి వెళ్తుండగా విజయనగరం నుంచి వెళ్తున్న ద్విచక్ర వాహనదారుడు ఈయనను ఢీకొట్టాడు. తీవ్రగాయాలు కావడంతో స్థానికులు స్పందించి.. మహారాజా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో విశాఖ కేజీహెచ్‌కు తీసుకెళ్లగా.. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పైడిరాజుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇంటిపెద్ద మృతితో కన్నీరుమున్నీరవుతున్నారు.

రాజాం మండలంలో మరొకరు..

రాజాం, గరివిడి: రాజాం మండలం ఇప్పిలిపేట వద్ద ఈనెల 13న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు మృతి చెందాడు. గరివిడి మండలం కాపుశంభాంకు చెందిన టి.సుమంత్(26), అదే గ్రామానికి చెందిన వై.సూర్యనారాయణతో కలిసి ఆటోలో రాజాం నుంచి చీపురుపల్లి వెళ్లాడు. వీరితో పాటు మరో నలుగురున్నారు. ఇప్పిలిపేట వద్ద ఓ వ్యాన్ బలంగా ఢీకొంది. దీంతో అందరూ బయటకు ఎగిరిపడ్డారు. తీవ్రగాయాలు కావడంతో రాజాంలోని ఆసుపత్రికి తరలించారు. సుమంత్ పరిస్థితి విషమించడంతో శ్రీకాకుళంలోని ఆసుపత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

ఏపీ ఆర్‌సెట్ ఫలితాల విడుదల

తిరుపతి: శ్రీపద్మావతి మహిళా వర్సిటీ ఆధ్వర్యంలో గత నెలలో నిర్వహించిన ఏపీ ఆర్‌సెట్ ప్రవేశ పరీక్ష ఫలితాలను సోమవారం ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య మధుమూర్తి, వీసీ ఉమ ఆన్‌లైన్ ద్వారా విడుదల చేశారు. 5,164 మంది హాజరవగా, 2,859 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అభ్యర్థులకు కౌన్సెలింగ్ వివరాలను త్వరలో వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని ఆర్‌సెట్ కన్వీనర్ ఉష, కో-కన్వీనర్ జాన్‌సుష్మ తెలిపారు.

పాఠశాలల్లో వసతులు కల్పించాలి

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో అదనపు భవనాలు నిర్మించాలని, వసతులు కల్పించాలని రాష్ట్ర విద్యాశాఖ మౌలిక వసతుల కమిషన్ పి.రంజిత్‌బాషాను ఎమ్మెల్యే విజయచంద్ర కోరారు. సోమవారం అమరావతిలో ఆయనను కలిసి సమస్యలపై వినతి పత్రం అందజేశారు.

విజయనగరంలోని కలెక్టరేట్ వద్ద నినాదాలు చేస్తున్న ముంజేరు వాసులు, నాయకులు

నిర్వాసితులకు న్యాయం చేయాలి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రధాన కాలువ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ నాయకులు కోరారు. సోమవారం విజయనగరంలోని కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఎలైన్‌మెంట్ మార్చాలని డిమాండు చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రాంబాబు, కాలువ కమిటీ కన్వీనర్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని శిక్షించాలి..

● ముంజేరుకు చెందిన పలువురు దళితులపై ఇటీవల దాడి చేసిన వారిని శిక్షించాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో బాధితులు కలెక్టరేట్ ప్రవేశ ద్వారం వద్ద బైఠాయించారు. జనసేన ఎమ్మెల్యే లోకం నాగమాధవికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఓట్లేసిన దళితులపై కక్ష గట్టారని ప్లకార్డులు ప్రదర్శించారు. ● దళితుల కోసం సేకరించిన భూమిలో కొంత భాగాన్ని ఆక్రమించేందుకు కొందరు యత్నిస్తున్నారని బొబ్బిలి మండలం శివడవలస గ్రామానికి చెందిన దళితులు నిరసన తెలిపారు. 50 ఏళ్ల నుంచి సాగు చేస్తున్నామని చెప్పారు.

ధర్నా చేస్తున్న నిర్వాసిత కమిటీ నాయకులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

రైతేరాజు

జాగ్రత్తలు పాటిస్తే.. అపరాల్లో ఆదాయమే!

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: రైతులు ఖరీఫ్ వరి కోతల అనంతరం రబీలో వరి మాగాణుల్లో ఎక్కువగా అపరాలు సాగుచేస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పలు పురుగులు, తెగుళ్ల సోకడంతో ఆశించిన దిగుబడులు పొందలేకపోతున్నారు. సరైన సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు పొందొచ్చని విజయనగరం వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త స్వాతి, డా.టీఎస్ఎస్‌కే పాత్రో సూచించారు.

విత్తన శుద్ధితో మేలు..: కిలో విత్తనానికి 2.5గ్రా. మాంకోజెబ్ లేదా కార్బండిజమ్‌కు, 5 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ లేదా 5గ్రా. థయోమిథాక్సిమ్ కలిపి విత్తనశుద్ధి చేయడం వల్ల సుమారు 15 నుంచి 20 రోజుల వరకు తెగుళ్లు, రసం పీల్చు పురుగుల బారి నుంచి రక్షించవచ్చు.

చర్యలు ఇలా.. కాండపు ఈగ: ఈ పురుగు కాండం లోపల తొలిచి తినడంతో మొక్క ఎండిపోతుంది. ఇది తేమ ఎక్కువగా ఉండే వరి మాగాణులను ఆశిస్తుంది.

నివారణ: కిలో విత్తనానికి థయామిథాక్సిమ్ 70 డబ్ల్యూ.యస్. 5గ్రా. లేదా ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. 5 మి.లీ కలిపి విత్తనశుద్ధి చేసుకోవాలి.

★ **మారుకా మచ్చల పురుగు:** ఇది మొగ్గ, పూత, పిందె దశలో ఆశించి ఎక్కువ నష్టం కలిగిస్తుంది. పూత దశలో పూలను గూడుగా చేసి లోపలి పదార్థాలను తింటుంది. కాయలకు రంధ్రం చేసి లోపలి గింజలను తింటుంది.

తగ్గుదలకు: పంట పూత దశలో 5% వేప గింజల కషాయం లేదా 5.0 మి.లీ వేపనూనె లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే రెక్కల పురుగులు గుడ్లు పెట్టకుండా నివారించవచ్చు. మొగ్గ, పూత దశలో పిల్ల పురుగులు, గూళ్లు గమనిస్తే వెంటనే 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా లీటరు నీటికి కలిపి వేయాలి.

★ **రసంపీల్చే పురుగులు:** ఇవి తెల్లదోమ, తామర పురుగులు, పేనుబంక మొక్కల ఆకుల నుంచి రసాన్ని పీల్చుడమే గాకా వైరస్ తెగుళ్లైన పల్లాకు, ఆకుముడత, తలమాడు, మొవ్వకుళ్లు, సీతాఫలం తెగుళ్లను వ్యాప్తి చేస్తాయి.

నియంత్రణకు: పంట విత్తుకున్న 24-48 గంటల ముందుగా కిలో విత్తనానికి ఇమిడాక్లోప్రిడ్, ఎఫ్.ఎస్. 5 మి.లీ. లేదా థయోమిథాక్సిమ్ 70 డబ్ల్యూ.ఎస్ 5గ్రా.తో విత్తనశుద్ధి చేయాలి. విత్తిన 15-20 రోజులకు ఒకసారి వేపనూనె 5 మి.లీ. లీటరు నీటికి కలిపి లేదా 5% వేప గింజల కషాయాన్ని పిచికారీ చేయాలి. ★ ఎకరాకు తెల్లదోమకు 20 చొప్పున పసుపురంగు జిగురు అట్టలు, రేకులు, పళ్లాలను, తామర పురుగులకు 20 నీలిరంగు అట్టలను పొలంలో అక్కడక్కడా ఉంచడం వల్ల ఉనికిని అంచనా వేయవచ్చు. ★ తెల్లదోమ నివారణకు అంతర్వాహిక కీటకనాశినులైన ఎసిఫేట్ 1.0గ్రా. లేదా ఎసిటామిప్రిడ్ 0.2గ్రా. లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో వేసుకోవాలి.

వైరస్ తెగుళ్లు.. వైరస్ తెగుళ్ల తెల్లదోమ, తామర, పేనుబంక పురుగులు మొక్కలకు వ్యాప్తి చెందుతాయి. నిర్మూలనకు ఎలాంటి క్రిమిసంహారక మందులు లేవు. వీటి వ్యాప్తికి కారణమైన పురుగులను అరికట్టడం ద్వారా మాత్రమే నివారించవచ్చు. తెగుళ్లను తట్టుకునే రకాలను సాగుచేయడం మంచిది.

చలికాలం జీవాల సంరక్షణ అవసరం..!

కె.శైలజ, కురుపాం మండలం, పశువైద్యురాలు

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: చలికాలంలో జీవాల పెంపకంలో సరైన సంరక్షణ చర్యలు చేపట్టాలని కురుపాం పశువైద్యురాలు కె.శైలజ తెలిపారు. రైతుల ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

ప్రశ్న: జీవాల్లో నట్టల నివారణ ఎలా?
– శంకరరావు, జోగురాజుపేట

సమాధానం: జీవాల్లో సకాలంలో నట్టలు నివారించకపోతే బరువు పెరగడంతోపాటు రక్తహీనతకు గురవుతాయి. ప్రతి 3, 4 నెలలకు విధిగా పేడ పరీక్ష చేయించి వైద్యుల సలహాతో డీవార్మింగ్ ద్రావణాలు వాడాలి.

ప్రశ్న: చలి ఎక్కువగా ఉన్నప్పుడు దూడల రక్షణకు ఏం చేయాలి?
– గణపతి, బొండపల్లి

సమాధానం: పైకప్పు ఉన్న షెడ్లలో రాత్రి, తెల్లవారు జామున వెచ్చని ప్రదేశాల్లో ఉంచాలి. దుప్పట్లు లేదా గోనె సంచులతో వెచ్చదనం అందించాలి. షెడ్లలో తడి లేకుండా చూడాలి. దూడలకు నులిపురుగుల నివారణ మందు వేయాలి. 6 నెలలు పైబడితే జబ్బ, గొంతు వాపు నివారణ టీకాలు వేయించాలి.

ప్రశ్న: పుట్టిన మేక పిల్లలను ఎలా రక్షించాలి?
– వెంకటరావు, గరివిడి

సమాధానం: మేక పిల్లలు ఎక్కువ చలిని తట్టుకోలేవు. సాయంత్రం, రాత్రివేళల్లో మేక పిల్లలను నాలుగు వైపులా మూసిఉన్న పాకల్లో ఉంచాలి. వెచ్చదనం ఉండేలా చూసుకోవాలి. అప్పుడే పుట్టిన పిల్లలను దుప్పట్లు లేదా గోనె సంచుల్లో ఉంచాలి. చలికి పాలు తాగడం తగ్గిస్తే గ్లూకోజ్, విటమిన్ బీ1 లోపంతో మరణించవచ్చు. ఎక్కువ మోతాదులో పాలు పట్టించాలి.

మామిడిలో పూత బాగుండాలంటే

మామిడిలో పూత ఒకేసారి రావాలంటే డిసెంబరులో 13:0:45 (మల్టీకే) 10 గ్రాములు+బోరాన్ 1-2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఆర్కా మ్యాంగో స్పెషల్ 5 గ్రా. లీటరు నీటికి కలిపి వేయాలి. మామిడి చెట్లకు తేలికపాటి నీటితడి ఇవ్వాలి. నేలలో తేమశాతం ఎక్కువుంటే పూత ఆలస్యం అవుతుంది. ఇందుకు తేలికపాటిగా దున్నాలి. భూమిలో యూరియా వేస్తే నెమ్ము త్వరగా తగ్గుతుంది. సైకోసెల్ 1.2 మి.లీ లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు వేస్తే పూత బాగుంటుంది. పూత దశలో తేనెమంచు పురుగు, పక్షి కన్ను తెగులు ఆశించే ప్రమాదముంది. నివారణకు లీటరు నీటికి మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ కలిపి వేయాలని కురుపాం ఉద్యానాధికారిణి గిరిజ అన్నారు. – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

జొన్నలో కత్తెర పురుగు నివారణ

జిల్లాలో జొన్న పంటను రైతులు అధికంగా సాగు చేస్తున్నారు. రాత్రిపూట ఉష్ణోగ్రతలు తగ్గి పొడి వాతావరణం ఉండడంతో కత్తెర పురుగు వ్యాపిస్తుంది. మొక్క దశలోనే గుర్తిస్తే పురుగు ఉద్ధృతిని నివారించొచ్చని రస్తాకుంటుబాయి కేవీకే శాస్త్రవేత్త అనంతవిహారి తెలిపారు. మొదటి నెల రోజుల వ్యవధిలో ఎకరా పొలంలో మోనోక్రొటోఫాస్ లేదా క్వినాల్‌ఫాస్ మందును లీటరు నీటికి 2 మి.లీ. మందు, లీటరు నీటిలో 5 మి.లీ. వేప నూనెను కలిపి వేయాలి. పురుగు తగ్గుముఖం పట్టకపోతే ఇమామెక్టిన్ బెంజోయేట్ 100 గ్రా. మందును లీటరు వేప నూనెతో జోడించి 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరం పొలంలో సాయంత్రం వేళల్లో పిచికారీ చేస్తే తగ్గుముఖం పడుతుంది. – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

ఫోన్ కొట్టు.. సలహా పొందు

ఖరీఫ్ పంటల్లో కోత, నూర్పిడిలో పాటించాల్సిన పద్ధతులు, రబీ సీజన్‌లో ఆరుతడి పంటల్లో విత్తన ఎంపిక, విత్తనశుద్ధిలో సలహాల కోసం 94410 13693 నంబరును సంప్రదించాలని విజయనగరం ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా.కె.లక్ష్మణ్ తెలిపారు.

పీపీపీ విధానాన్ని విరమించుకోవాలి

ర్యాలీలో పాల్గొన్న శ్రీనివాసరావు, కోలగట్ల తదితరులు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలలకు సంబంధించి ప్రభుత్వం తీసుకొచ్చిన పీపీపీ విధానాన్ని విరమించుకోవాలని శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ డిమాండు చేశారు. ఇటీవల ఉమ్మడి జిల్లాలో సేకరించిన సంతకాలను కేంద్ర కార్యాలయానికి తరలించే కార్యక్రమాన్ని సోమవారం విజయనగరంలో చేపట్టారు. ఇందులో భాగంగా సీఎంఆర్ కూడలి నుంచి కన్యకాపరమేశ్వరి ఆలయం మీదుగా గంటస్తంభం, నగరపాలక సంస్థ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బొత్స మాట్లాడారు. తాము ప్రజల తరఫున పోరాటం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాలన గాడి తప్పిందని ఆరోపించారు. సామాన్యుడి కొనుగోలు శక్తి పడిపోయిందని, రాబడి తగ్గిందన్నారు. రూ.2.66 లక్షల కోట్ల అప్పులు చేసి, రూ.5 వేల కోట్లతో ఆసుపత్రులు నడపలేరా అని ప్రశ్నించారు. కోలగట్ల వీరభద్రస్వామి, మజ్జి శ్రీనివాసరావు, బెల్లాన చంద్రశేఖర్, బడ్డుకొండ అప్పలనాయుడు, బొత్స అప్పలనర్సయ్య, కడుబండి శ్రీనివాసరావు, శంబంగి వెంకట చిన్నప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. ● ర్యాలీ నిర్వహణతో పలుచోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో చోదకులు ఇబ్బందులు పడ్డారు. ముందురోజే అనుమతి లేదని పోలీసులు చెప్పినా నిర్వహించడం గమనార్హం.

నిధుల స్వాహాపై ఫిర్యాదు

రేగిడి, న్యూస్‌టుడే: మండలంలోని తునివాడలో 39 స్వయం సహాయక సంఘాలకు చెందిన రూ.43.43 లక్షలు గ్రామానికి చెందిన బ్యాంకు మిత్ర అల్లు శ్రీధర్ స్వాహా చేశారని సాయిలక్ష్మీ గ్రామైక్య సంఘం మహిళలు సోమవారం రేగిడి పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అతడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. బ్యాంకు మిత్రను నమ్మి చెల్లించిన రుణం, పొదుపు వాయిదాల నగదును ఖాతాలకు జమ చేయకుండా సొంతానికి వాడుకున్నారన్నారు. తమకు న్యాయం చేసి, సొమ్ము తిరిగి ఇప్పించాలని కోరారు.

EENADU Classifieds

HEALTH & CARE

RHEUMATOLOGY
విశాఖ డాక్టర్స్ ప్లాజా రుమటాలజీ క్లినిక్ డా॥ మావిడి సునీల్ కుమార్ M.D (AIIMS), D.M Rheumotologist & Immunologist
● కీళ్ళ వాతం ● దీర్ఘకాలిక జాయింట్ నొప్పి/వాపులు ● ఆస్టియో ఆర్థరైటిస్ ● సోరియాటిక్ ఆర్థరైటిస్ ● వాస్కులైటిస్ ● మయోసైటిస్ కండరాల బలహీనత ● గౌటి ఆర్థరైటిస్ ● స్క్లెరోడెర్మా ● చిన్నపిల్లల ఆర్థరైటిస్
ప్రతినెలా ఒకటో బుధవారం మరియు మూడో బుధవారం (ఉ॥10.00 నుండి మ॥ 3 గంటల వరకు)
కోట జంక్షన్, మువ్వగోపాల నర్సింగ్ హోమ్ ఎదురుగా గుమ్చి రోడ్, విజయనగరం
9246667726, 6304421420

NEURO
నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్
మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు
Dr.Nirmala Vangapandu M.D.(Gen.Med) DM (Neuro) JIPMER Specialist in Brain & Nerve Problems & General Physician
R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX మల్టీప్లెక్స్ వెనుక వైపు, VZM
FOR APPOINTMENT : 63054 71147

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

PROFESSIONAL SERVICES

ASTROLOGY
శ్రీ గాయత్రీ జోతిష్యం. 25 సం VZMలో స్థిరపడి ఉన్నారు. విద్య, ఉద్యోగం, వివాహం, సంతానం, ఆరోగ్యం, మీకు ఎటువంటి సమస్యలున్నా ✆ 9701778711.

REAL ESTATE

HOUSE FOR SALE
Independent House for Sale, 300 Sq. Yards Land and 1960 Sq. ft VZM town, beside Balaji cloth market, Arundathi nagar, 3rd lane C: 7702614545.

TO LET

COMMERCIAL
TO-LET For Commercial Purpose (Schools, Banks, Offices) 1850 SFT 1st Floor, Main Road, Beside Axis Bank Opp: SBI Main Branch VIZIANAGARAM Cont: 9866470793 ✆ 8185866065

JOBS
Technicians&Helpers Req in PVP Circle for DTR,LT-CT, 3 Phase &Single Phase meter-works. Sal:Tech:15,000, Helper:13,000C:8328235510.

విజయనగరంలో ప్రముఖ షాపింగ్ మాల్‌లో పనిచేయుటకు 18-35 వయస్సు యువతీయువకులు కావలెను. జీతం- 10,000-13,500. Ph: 9030588502, 9154296345

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయసు. యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

రిసెప్షనిస్ట్ (F) వెంకటపద్మ హాస్పిటల్, మూడు లాంతర్ల జంక్షన్, VZMలో పనిచేయుటకు కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. C: 9398203473, 9172848420.

SECURITY GUARDS
జైగణేష్ సెక్యూరిటీ సంస్థలో విశాఖ స్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్ 150 మంది 8 గం॥ డ్యూటీ. జీతం: 18815/- PF, ESI. సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11 మంది (Ex-Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం: 30000/- యూనిఫామ్-ఫ్రీ. ✆ 63091 17776.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

పార్వతీపురంలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ కన్నతల్లి, ఉపాధ్యాయుడు అశోక్

పాలకొండ సత్యసాయి పాఠశాలలో విజేతలతో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

సాలూరులో విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందిస్తున్న గురువులు

ప్రతిభ చూపారు.. ప్రశంస పొందారు

పార్వతీపురంలోని నారాయణ స్కూలులో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన 'ప్రతిభా పాటవ పోటీలు'లో భాగంగా 7, 8, 9, 10 తరగతులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. దీనిలో ప్రథమ స్థానంలో పి.శ్రీహిత (ఏడో తరగతి), ద్వితీయ స్థానంలో ఎం.దుర్గాశ్రావణి(7వ తరగతి), తృతీయ స్థానంలో ఎన్.సంజన (9వ తరగతి) నిలిచారు. విజేతలకు ప్రిన్సిపల్ సోమిరెడ్డి కన్నతల్లి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఉపాధ్యాయుడు అశోక్ పాల్గొన్నారు.

● పాలకొండ సత్యసాయి పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో ఆర్.చేతన్‌సాయి (ఎనిమిదో తరగతి), పి.మధు (ఎనిమిదో తరగతి), పి.సుమంత్ (తొమ్మిదో తరగతి) తొలి మూడుస్థానాల్లో నిలిచారు. వీరికి హెచ్‌ఎం ప్రసాద్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. ● సాలూరు పట్టణంలోని దీప్తి ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో సోమవారం ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. టి.జ్ఞానప్రకాష్(8వ తరగతి), ఎం.సుమనాగసాయి(10వ తరగతి), ఎస్.సుదర్శన్(9వ తరగతి) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందించి అభినందించారు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం, పాలకొండ, సాలూరు

సాలూరు పాఠశాలలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

బాలికల విద్యకు ప్రభుత్వ ప్రోత్సాహం

ప్రయోగశాల ప్రారంభిస్తున్న విప్ జగదీశ్వరి

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: బాలికల విద్యకు ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. స్థానిక కేజీబీవీ పాఠశాలలో రూ.1.20 కోట్లతో నిర్మిస్తున్న అదనపు భవన నిర్మాణం పనులకు భూమిపూజ, రూ.18.50 లక్షలతో నిర్మించిన కంప్యూటర్ ప్రయోగశాల భవన ప్రారంభోత్సవం ఆమె సోమవారం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైకాపా పాలనలో కేజీబీవీల్లో మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఏఎంసీ ఛైర్మన్ కళావతి, మండల కన్వీనర్ నరేష్, జీసీడీవో భారతి, ఎంఈవో చంద్రశేఖర్, ప్రిన్సిపల్ శ్రీరంజని, ప్రాజెక్టు మేనేజర్ రాజేష్, నాయకులు భూషణరావు, సుదర్శనరావు, సింహాచలం, పద్మావతి, అప్పలస్వామి, దొరబాబు ఉన్నారు.

పంటమార్పిడిపై అవగాహన

వీరఘట్టం, న్యూస్‌టుడే: వ్యవసాయ క్షేత్రాల్లో పంటలను పరిశీలించాలని రస్తాకుంటుబాయి కృషి విజ్ఞాన కేంద్ర సమన్వయకర్త ఎస్.ధృవ అన్నారు. మండలంలోని చలివేంద్రి గ్రామంలో సోమవారం మినుముల సాగు విధానం, తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలన్నారు. అపరాల పంటలతో భూమి సారవంతమవుతుందన్నారు. ఈయనతోపాటు వ్యవసాయ శాస్త్రవేత్త స్రవంతి ఉన్నారు.

స్త్రీనిధి పెంచేలా ప్రణాళికలు

సదస్సులో మాట్లాడుతున్న వెలుగు డీపీఎం శ్రీనివాస్

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో స్వయం సహాయక సంఘాల స్త్రీనిధి నిల్వలు పెరిగేలా క్షేత్ర సిబ్బంది ప్రణాళికలు వేసి, చర్యలు తీసుకోవాలని వెలుగు జిల్లా ప్రాజెక్టు మేనేజర్(డీపీఎం) ఏహెచ్ శ్రీనివాస్ ఆదేశించారు. సోమవారం మండల మహిళా సమాఖ్య భవనంలో అధ్యక్షురాలు చిలకమ్మ అధ్యక్షతన బ్యాంకు లింకేజి, స్త్రీనిధి ఉన్నతి, జీవనోపాధి అంశాలపై సీసీలు, వీవోఏలకు అవగాహన కల్పించారు. పొదుపుతోపాటు పరిశ్రమల అభివృద్ధి, గ్రామీణ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేసే అంశాలపై మాట్లాడారు. సదస్సులో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ బాల్య వివాహాలతో వచ్చే అనర్థాలను సమస్యలను వివరించారు. కార్యక్రమంలో ఏపీఎం సన్యాసిబాబు, సమాఖ్య కార్యదర్శి గౌరీశ్వరి పాల్గొన్నారు.

కుటుంబ కలహాలే అధికం

సమస్య వింటున్న ఎస్పీ మాధవరెడ్డి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఎస్పీ మాధవరెడ్డి నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కుటుంబ కలహాలకు సంబంధించిన ఫిర్యాదులే ఎక్కువగా వచ్చాయి. భార్యాభర్తల గొడవలు, అత్త, భర్త వేధింపులు, భూ ఆస్తి వివాదాలు, అధిక వడ్డీలు, ప్రేమ పేరుతో మోసాలపై ఫిర్యాదులు వచ్చాయి. జూదం ఆడుతున్నట్లు తమపై పోలీసులు తప్పుడు కేసు నమోదు చేశారని, న్యాయం చేయాలని కోరుతూ వీరఘట్టం మండలం విక్రాంపురం ఇటుక బట్టీల నిర్వాహకులు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత స్టేషన్ల ఇన్‌ఛార్జిలతో ఎస్పీ స్వయంగా మాట్లాడి దర్యాప్తు చేయాలని ఆదేశించారు. డీసీఆర్బీ ఎస్సై రమేష్ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

చింతాడ రహదారి/మూడేళ్ల ముచ్చటే!

గుంతలమయంగా మారిన రహదారి

నిర్వహణను విస్మరించిన గుత్తేదారు

న్యూస్‌టుడే-పాలకొండ, గ్రామీణం: జిల్లాలో ప్రధానమైన చింతాడ రహదారి నిర్మాణం మూణ్నాళ్ల ముచ్చటగానే మిగిలింది. నిర్మించిన మూడేళ్లకే భారీ గోతులు, రాళ్లు తేలి అధ్వానంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో పెద్దల అండదండలతో అధికార యంత్రాంగం సైతం చూసీచూడనట్లు వ్యవహరించడంతో రూ.లక్షలు బూడిదలో పోసిన పన్నీరైంది. మూడేళ్లకే రహదారి ముచ్చట తీరిపోయింది. ఈ రహదారి నిర్వహణను గుత్తేదారు పట్టించుకోలేదు. ప్రస్తుతం ఆదే రహదారి నిర్మాణానికి రూ. 2 కోట్లు మంజూరు చేశారు.

2022లో నిర్మాణం..

పాలకొండ మండలంలోని సీసీప్స రహదారి నుంచి చింతాడ గ్రామం వరకు 3.40 కి.మీ. రహదారికి 2022లో రూ.51 లక్షలతో తారురోడ్డు నిర్మించారు. ఆ పనులు 2022 మార్చిలో ప్రారంభించి అదే ఏడాది సెప్టెంబరులో పూర్తిచేసి ప్రారంభించారు. నాణ్యతా లోపం కారణంగా మూడేళ్లకే గుంతలమయంగా మారింది. పాలకొండ-వీరఘట్టం ప్రధాన రహదారిలోని తంపటాపల్లి కూడలి తర్వాత గోతులుగా మారింది. కొన్నిచోట్ల రోడ్డు కుంగిపోయింది. గత ప్రభుత్వంలో అధికారుల పర్యవేక్షణ లేక ఈ పరిస్థితి నెలకొంది. గుత్తేదారు అయిదేళ్ల పాటు నిర్వహణ చేపట్టాలని ఏర్పాటు చేసిన బోర్డులో స్పష్టంగా ఉన్నా.. కనీస మరమ్మతులు చేపట్టలేదు. గుంతల రహదారితో గ్రామీణులు రాకపోకలకు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు.

కూటమి ప్రభుత్వంపైనే ఆశలు..: రహదారి అధ్వానంగా మారడంతో కూటమి ప్రభుత్వం దీని నిర్మాణానికి రూ. 2కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. ఏపీ రూరల్ రోడ్స్ స్ట్రెంథనింగ్ ప్రాజెక్టులో భాగంగా చింతాడ గ్రామానికి నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో 3.62 కి.మీ. మేర నిర్మాణానికి అధికారులు ప్రతిపాదనలు నివేదిస్తున్నారు. గత ప్రభుత్వం నాణ్యతగా వేసుంటే.. ఈ నిధులు మరో అభివృద్ధికి వినియోగమయ్యేవి.

పరిశీలిస్తాం..

చింతాడ గ్రామ రహదారికి తాజాగా ప్రభుత్వం రూ. రెండు కోట్లు నిధులు మంజూరు చేసింది. మూడేళ్ల కిందట ఇదే గ్రామానికి రూ.51 లక్షలతో రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు, అయిదేళ్ల పాటు నిర్వహణ ఉన్నట్లు ఇప్పుడే తెలిసింది. పరిశీలించి తదుపరి చర్యలు చేపడతాం.

– జి.రవి, ఈఈ, పంచాయతీరాజ్ విభాగం

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కొమరాడ: కొట్టు విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో నియంత్రికల ఏర్పాటు కారణంగా మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈఈ వెంకటరమణ తెలిపారు.

నేత్ర వైద్యశిబిరానికి స్పందన

జియ్యమ్మవలస: జిల్లా అంధత్వ నివారణ సంస్థ, నవజీవన్ సేవాసంస్థ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ వైద్యుడు జాక్సన్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. 72 మందికి పరీక్షలు చేసి, 31 మందిని శస్త్రచికిత్సలకు గుర్తించారు.

చట్టాలు వినియోగించుకోండి

పార్వతీపురం గ్రామీణం: పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయనులు పోలీసు చట్టాలపై అవగాహన కల్పించుకుని, వినియోగించుకోవాలని శక్తి బృందం జిల్లా ప్రతినిధి శ్రీనివాసరావు కోరారు. సోమవారం నర్సిపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.

ఐక్యతే మన బలం

కలెక్టరేట్ ప్రాంగణం: ఆర్టీసీలో పనిచేస్తున్న ఒప్పంద, తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ నాయకురాలు రాధ కోరారు. పార్వతీపురంలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు నిర్వహించిన మన ఐక్యత.. మనబలం సమావేశానికి అతిథిగా హాజరై మాట్లాడారు.

తాగునీరు వృథా

బిటివాడ పంచాయతీ మెట్ట వెంకటాపురంలోని తాగునీటి ట్యాంకు నుంచి నీరు వృథాగా పోతోంది. నియంత్రికలు మరమ్మతులకు గురవడంతో మురుగు కాలువలోకి చేరుతోంది. దీంతో అంగన్‌వాడీ పరిసరాలు అపరిశుభ్రంగా మారాయని స్థానికులు వాపోతున్నారు. చర్యలు చేపడతామని కార్యదర్శి బాలకృష్ణ తెలిపారు. – న్యూస్‌టుడే, వీరఘట్టం గ్రామీణం

కాలనీలు కొత్త.. సమస్యలు పాత

పట్టణంలో కొత్తగా కాలనీలు ఏర్పాటైనా.. కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదు. సమస్యలు ఏళ్లు వేధిస్తున్నాయి. గాంధీనగర్, వెంకటరమణ కాలనీ, ఆదర్శనగర్, ఆదిత్యనగర్, సుందర్‌నగర్, సరస్వతినగర్, సాయిరామ్ కాలనీ, సాయినగర్, సీతంపేట రహదారి, వీరఘట్టం రోడ్, వడమ కాలనీ తదితర ప్రాంతాలు విస్తరించాయి. ఈ ప్రాంతాల పరిధిలో రహదారులు, పక్కా కాలువలు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రక్షితనీటి సదుపాయం లేదు. దీనిపై నగర పంచాయతీ కమిషనరు రత్నరాజ్‌ను వివరణ కోరగా కొత్తగా ఏర్పాటైన ప్రాంతాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

బస్టాండు నిర్మించండి సార్

జియ్యమ్మవలసలో బస్టాండు లేక ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణికులతో రద్దీగా ఉండే పెదమేరంగి కూడలి వద్ద నిలువ నీడ లేదు. పార్వతీపురం, వీరఘట్టం, గుమ్మలక్ష్మీపురం, కురుపాం, జియ్యమ్మవలస, గరుగుబిల్లి, పాలకొండ తదితర మండలాలకు వెళ్లాలంటే ప్రయాణికులు ఇక్కడే నిరీక్షించాలి. కనీసం చెట్లు కూడా లేకపోవడంతో ఎండ, వానకి ఇబ్బంది పడాల్సిన దుస్థితి.

– న్యూస్‌టుడే, జియ్యమ్మవలస

కొరియా గ్రామాల విలీనానికి డిమాండు

కొమరాడ, న్యూస్‌టుడే: సోమవారం కలెక్టర్ కార్యాలయం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రాంగణం అర్జీదారులతో నిండిపోయింది. సమగ్రశిక్ష అనుసంధానంగా పనిచేస్తున్న సీఆర్ఎంటీలు సమస్యలు పరిష్కారించాలని నినాదాలు చేశారు. సీఆర్ఎంటీలను విద్యాశాఖలో విలీనం చేసి సమస్యలు పరిష్కారించాలని ఆ సంఘ జిల్లా కార్యదర్శి రమేష్, లక్ష్మణరావులు కలెక్టరేట్ వద్ద ఆత్మగౌరవ దీక్ష చేపట్టారు. సాలూరు మండలం కొఠియా గ్రామాలను ఆంధ్రలోకి విలీనం చేయాలని సీపీఐ రెడ్‌స్టార్ సభ్యులు మౌనప్రదర్శనను చేపట్టారు.

ధనుర్మాస ఉత్సవాలకు ఏర్పాట్లు

బలిజిపేట, సీతానగరం : బలిజిపేటలో వేంచేసి ఉన్న శ్రీభూనీల సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం నుంచి నెలరోజులపాటు (16వ తేదీ నుంచి జనవరి 14 వరకు) ధనుర్మాస మహోత్సవం నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా స్వామిని పుష్పాలతో అలంకరించారు. సీతానగరం వేణుగోపాలస్వామి ఆలయంలో నేటి నుంచి నిర్వహించనున్నట్లు అర్చకులు శ్రీనివాసాచార్యులు తెలిపారు.

అమరజీవికి నివాళి

పార్వతీపురం, పాలకొండ, గ్రామీణం, సీతంపేట, వీరఘట్టం: భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఉద్యమించి, తన ప్రాణాలను పణంగా పెట్టిన తెలుగుతేజం పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటం వద్ద కలెక్టరు ప్రభాకరరెడ్డి, జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి నివాళులర్పించారు. దీంతో పాటుగా సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్ వర్ధంతి కూడా కావడంతో ఆయన సేవలను సంస్మరించుకున్నారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రాన్ని తీసుకురావడంలో శ్రీరాములు కృషి మరచిపోలేమన్నారు. పటేల్ దేశాన్ని అఖండభారతంగా మలిచేందుకు తన శక్తియుక్తులన్నీ ధారపోశారని కొనియాడారు. కార్యక్రమంలో జేసీ యశ్వంత్ కుమార్‌రెడ్డి, డీఆర్వో హేమలత, డీఆర్‌డీఏ పీడీ సుధారాణి, ప్రత్యేక ఉపకలెక్టరు ధర్మ చంద్రారెడ్డి, అధికారులు పాల్గొన్నారు. పాలకొండలో ఎంపీడీవో రంగారావు, డిగ్రీ కళాశాలలో ఉప ప్రధానాచార్యులు జయమణి, సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో ఏపీవో గణేష్, వీరఘట్టం మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ వెంకటరమణ నాయుడు, ఎంపీడీవో బి.వెంకటరమణ నివాళులర్పించారు.

పాలకొండలో నివాళులర్పిస్తున్న ఎంపీడీవో, సిబ్బంది

సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో...

గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నం

పార్వతీపురం పట్టణం, మక్కువ, న్యూస్‌టుడే: మూలవ్యాధి బాధ భరించలేక గడ్డిమందుతాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన మక్కువ మండలంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. మండలంలోని కొయ్యన్నపేటకు చెందిన సీతంనాయుడు కొన్నాళ్లుగా మూల వ్యాధితో బాధపడుతున్నాడు. రెండు సార్లు శస్త్రచికిత్స చేసినా తగ్గలేదు. మనస్తాపంతో గడ్డిమందు తాగాడు. కుటుంబ సభ్యులు గమనించి జిల్లా ఆసుపత్రికి తరలించారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: వ్యక్తిని ద్విచక్రవాహనం ఢీకొట్టిన ప్రమాదంలో ముగ్గురు గాయపడిన ఘటన పట్టణ శివారులో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, ట్రాఫిక్ పోలీసుల వివరాల మేరకు... జియ్యమ్మవలస మండలం పెదబుడ్డిడికి చెందిన సింహాచలం ఎస్పీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో బస్సు కోసం నిరీక్షిస్తుండగా, పట్టణం నుంచి ఖడ్గవలస వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం అతన్ని ఢీకొట్టడంతో గాయపడ్డాడు. బైక్‌పై ఉన్న ఇద్దరూ కిందపడి గాయపడ్డారు. బాధితులకు జిల్లా ఆసుపత్రిలో చికిత్స అందించారు.

ఆ లెక్కలు తేల్చండి

పీజీఆర్ఎస్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రభాకరరెడ్డి

పార్వతీపురం, న్యూస్‌టుడే: పార్వతీపురం పురపాలక సంఘంలో వాహనాలకు ఇంధనం వినియోగంలో జరుగుతున్న అవకతవకలపై దర్యాప్తు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం అధ్యక్షుడు పాకల సన్యాసిరావు పీజీఆర్ఎస్‌లో డీఆర్వో హేమలతకు ఫిర్యాదు చేశారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రభాకరరెడ్డి, జేసీ యశ్వంత్‌కుమార్ రెడ్డి, డీఆర్‌డీఏ పీడీ సుధారాణి, ఎస్‌డీసీ ధర్మ చంద్రారెడ్డి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 117 మంది సమస్యలపై అర్జీలు సమర్పించారు.

ఇంధనం బిల్లులపై విచారణ చేయండి

పురపాలక సంఘంలో ఇంధన వినియోగంపై ఈ నెల 13న 'ఈనాడు'లో 'లెక్కలు సృష్టిస్తారు.. లాభం కొట్టేస్తారు' శీర్షికన వచ్చిన కథనాన్ని తన ఫిర్యాదుతో జతచేసి డీఆర్వోకు సన్యాసిరావు అందజేశారు. అక్రమాలపై విచారణ చేపట్టాలని కోరారు. దీనిపై డీఆర్వో కమిషనరు కిశోర్‌కుమార్‌కు వివరాలు అడిగి నివేదిక కోరారు.

ఏకలవ్య ప్రిన్సిపల్‌పై ఫిర్యాదు

పాలకొండ నియోజకవర్గంలోని భామిని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలోని ప్రిన్సిపల్ గిరిజన ఉద్యోగులను చులకనగా చూస్తున్నారని ఫిర్యాదుచేశారు. విచారణ చేపట్టి చర్యలు చేపట్టాలని జేసీకి వినతిపత్రం అందజేశారు.

❖ వీరఘట్టం మండలం శృంగరాయపురానికి చెందిన సీహెచ్ నారాయణమ్మ భర్త జీసీసీలో ఎంసీడబ్ల్యూగా పనిచేసి, మృతిచెందారని, జీసీసీ నుంచి రావాల్సిన బకాయిలు చెల్లించాలని ఆమె వినతిపత్రం ఇచ్చారు.

❖ జంఝావతి ముంపు గ్రామాలైన పిల్లిగుడ్డి తదితర అయిదు గ్రామాలకు రోడ్డు లేక ఇబ్బంది పడుతున్నారని, రహదారి నిర్మించాలని ఆ గ్రామానికి చెందిన మధుసూదనరావు అధికారులను కోరారు.

డిగ్రీ విద్యార్థులకు పతకాలు

సాలూరు: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అంతర విశ్వవిద్యాలయ పోటీల్లో సత్తా చాటారు. ఇటీవల విశాఖలో జరిగిన టోర్నమెంటులో ఎం.హరీష్ 5 కి.మీ. పరుగులో స్వర్ణం, 1600 మీటర్ల రిలేలో రజతం, 1600 మీటర్ల రిలేలో సీహెచ్.రాజేష్, వి.సతీష్, జె.కిశోర్ రజతాలు, 800 మీటర్ల పరుగులో రాజేష్ రజతం పొందినట్లు ప్రిన్సిపల్ జి.శ్రీనివాసరావు, పీడీ ఎ.శివాజీ తెలిపారు.

బైకుల ఢీ: ఒకరికి గాయాలు

పాచిపెంట: మండలంలోని కొత్తవలస కు చెందిన మాదిరెడ్డి సత్యనారాయణ ఆదివారం రామభద్రపురం నుంచి బైక్‌పై వస్తుండగా మంచాడవలస వద్ద ఎదురుగా వస్తున్న బైకును ఢీకొన్నారు. గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని, కేసు నమోదు చేశామని హెచ్‌సీ కృష్ణారావు తెలిపారు.

తోటలో వైద్యశిబిరం

గుమ్మలక్ష్మీపురం: కొండపైనున్న తోటలో రాఫా ఫౌండేషన్ డైరెక్టర్ ప్రవీణ్ కంటి మహంతి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. 40 మందికి వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులు అందించారు.

సంఘటితంగానే సమస్యల సాధన

సీతానగరం: ఉద్యోగులు, కార్మికులు సంఘటితంగా పోరాడితేనే సమస్యల పరిష్కారం సాధ్యమని విద్యుత్తు ఉద్యోగుల 327 సంఘం రాష్ట్ర కార్యదర్శి రాఘవ రెడ్డి అన్నారు. జోగింపేటలో విజయనగరం, పార్వతీపురం మన్యం సంఘ సభ్యుల ఆత్మీయ కలయికకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, సాయికృష్ణ పాల్గొన్నారు.

పచ్చకామెర్లపై అప్రమత్తంగా ఉండాలి

సీతంపేట: మల్లి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో కుసిమి పీహెచ్‌సీ వైద్యాధికారులు చాందిని, అజయ్ బృందం విద్యార్థులకు పచ్చకామెర్ల నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.

నిత్యావసరాలు అందించాలని ధర్నా

కొమరాడ: గ్రామస్థులకు నిత్యావసరాలు సకాలంలో ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారంటూ నాగావళి నదికి ఆవల ఉన్న చోళపదం పంచాయతీ రెబ్బ, వనదార గిరిజన గ్రామస్థులు సోమవారం తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా చేశారు. డీటీ పకీరు డిపోలో పరిశీలించారు. ఇచ్చేలా చూస్తామనడంతో ధర్నా విరమించారు.

దుప్పట్ల పంపిణీ

గుమ్మలక్ష్మీపురం, కురుపాం గ్రామీణం: శ్రీవిజయ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో నీలకంఠాపురంలో సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఎండీ పద్మావతి మాట్లాడుతూ చలితీవ్రత నేపథ్యంలో 250 మందికి ఉచితంగా దుప్పట్లు, కేజీబీవీ, గురుకుల పాఠశాలల్లో 250 నేప్‌కిన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.

నిబంధనలు సడలించాలని డిమాండు

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న సంఘ రాష్ట్ర కార్యదర్శి మురళీ మోహనరావు

సీతంపేట, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం సీతంపేట ఐటీడీఏ వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎస్.మురళీ మోహనరావు మాట్లాడుతూ రోజూ రాత్రిబస, అన్ని వేళలా ఫొటోలు అప్‌లోడ్ చేయాలన్న ఆదేశాలు తక్షణమే విరమించుకోవాలి. హడ్డుబంగి, జయపురం ఆశ్రమ పాఠశాలల ఉపాధ్యాయులపై చర్యలు వెనక్కితీసుకోవాలని డిమాండు చేశారు. ఎస్.కృష్ణ కుమార్, ఎ.భాస్కరరావు, టి.రమేష్, కె.భాస్కరరావు, జిల్లా కార్యదర్శి కె.కృష్ణారావు ఉన్నారు.

వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలి

వీరఘట్టం, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల మహిళలను వ్యాపారవేత్తలుగా చేయాలని ఐకేపీ ఏపీఎం కె.రాము, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె.లలితకుమారి అన్నారు. స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సోమవారం ఈ సంఘాల అధ్యక్షులు, వీవోఏలతో సమావేశమయ్యారు. స్థానిక వనరులను సద్వినియోగం చేసుకుంటే తక్కువ పెట్టుబడితోనే అధిక లాభాలు సాధించవచ్చన్నారు. ఈ సమావేశంలో పలువురు సీసీలు పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యం

భామిని, న్యూస్‌టుడే: కాట్రగాడ(బి) గ్రామంలో సోమవారం బత్తిలి వైద్యాధికారి రవీంద్ర వైద్య శిబిరం నిర్వహించి, వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామస్థాయిలోని వైద్య సిబ్బంది చిన్నారుల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు సుఖప్రసవాలు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నారుల ఎత్తు, బరువులను పరిశీలించి సక్రమంగా పోషకాహార పంపిణీ చేయాలని సూచించారు. మలేరియా, డెంగీ, రక్తహీనత, క్షయ, పచ్చకామెర్లు వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు.

చిన్నారి బరువు పరిశీలిస్తున్న బత్తిలి వైద్యాధికారి రవీంధ్ర

12వ వేతన సవరణ కమిటీని వెంటనే వేయాలి

మాట్లాడుతున్న పురుషోత్తం

సీతంపేట, న్యూస్‌టుడే: 12వ వేతన సవరణ కమిటీని వెంటనే వేయాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు పాలక పురుషోత్తం డిమాండ్ చేశారు. కడపలో జరిగిన 79వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఆయన ఉపాధ్యాయ సమస్యలపై మాట్లాడారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, పదోన్నతులు కల్పించాలన్నారు. 12వ పీఆర్సీ కమిషన్ పునరుద్ధరణ, 30 శాతం ఐఆర్, ఉద్యోగ ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలు చెల్లించాలన్నారు.

ఐటీడీఏకు 19 వినతులు

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం సహాయ ప్రాజెక్టు అధికారి(ఏపీవో) ఎస్.వి.గణేష్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఐటీడీఏ పరిధిలోని గిరిజనులు పలు సమస్యలపై 19 అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో జి.రామ్మోహనరావు, డీపీఎం రమణ, మలేరియా కన్సల్టెంట్ శ్రీకాంత్, ఎంపీడీవో బి.బి.మిశ్ర, ఏవో వాహిని, ఎస్సై అమ్మనరావు తదితరులు పాల్గొన్నారు.

తెలుసుకుంటున్న సహాయ ప్రాజెక్టు అధికారి

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తున్న కమిషనరు కిశోర్‌కుమార్

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే, ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పుర కమిషనరు కె కిశోర్‌కుమార్ సూచించారు. సోమవారం మన వీధి-మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా 9, 10 వార్డుల్లో స్వచ్ఛతపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు. స్వచ్ఛ పార్వతీపురంగా గుర్తింపు తీసుకురావడానికి సహకరించాలన్నారు. కాలువల్లో, వీధుల్లో వ్యర్థాలను కార్మికులతో తీయించారు. పారిశుద్ధ్య అధికారి కె పకీరురాజు, తెదేపా కౌన్సిలర్ దివ్య, ఉద్యోగులు పాల్గొన్నారు.

గెలుపు పోరులో సీతంపేట, జియ్యమ్మవలస జట్లు

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల డివిజన్‌స్థాయి క్రీడాపోటీలు సోమవారంతో ముగిశాయి. పాలకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన క్రికెట్ తుది పోరులో జియ్యమవలసపై సీతంపేట జట్టు విజేతగా నిలిచింది. మాన్ ఆఫ్‌ది సిరీస్‌గా నవీన్‌కుమార్, మాన్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఈశ్వర్‌లు నిలిచారు. మహిళల త్రోబాల్ పోటీల్లో సీతంపేటపై జియ్యమ్మవలస జట్టు విజయం సాధించింది. విజేతలను ఉప విద్యాశాఖాధికారి పి.కృష్ణమూర్తి, ఎంఈవో కె.శోంబాబులు అభినందించారు. గత మూడు రోజులుగా జరుగుతున్న పోటీలను వ్యాయామ ఉపాధ్యాయ సంఘ జిల్లా అధ్యక్షుడు ఎం.రామకృష్ణ, ఆర్గనైజర్ నెల్లి వెంకటరమణ తదితరులు పర్యవేక్షించారు.

క్రికెట్ విజేతగా సీతంపేట జట్టు

సిటూ మహాసభ విజయవంతానికి పిలుపు

బలిజిపేట, న్యూస్‌టుడే: విశాఖలో ఈనెల 31 నుంచి జరిగే సీఐటీయూ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బలిజిపేటలో రైసుమిల్లు వర్కర్స్ యూనియన్ సీనియర్ కార్మికుడు పిట్ట రామప్పుడు సోమవారం ప్రజాసంఘాల కార్యాలయం ఎదుట సీఐటీయూ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వై.మన్మథరావు, ఉపాధ్యక్షులు రెడ్డి వేణు, మండల నాయకులు యు.లక్ష్మి మాట్లాడారు.

(c) eenadu

పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగంతోనే రాష్ట్ర అవతరణ

అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణ త్యాగంతోనే ఆంధ్ర రాష్ట్రం అవతరించిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని ఒంగోలు నగరంలోని సీవీఎన్ రీడింగ్ రూం కూడలిలో గల ఆయన విగ్రహానికి సోమవారం మంత్రి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కలెక్టర్ పి.రాజాబాబు, జేసీ గోపాలకృష్ణ, ఎస్ఎన్‌పాడు, గిద్దలూరు ఎమ్మెల్యేలు బీఎన్ విజయ్ కుమార్, ముత్తుముల అశోక్ రెడ్డి, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, ఆర్డీవో లక్ష్మీప్రసన్న, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ అధికారి లక్ష్మానాయక్ తదితరులు పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, కలెక్టరేట్

దేశాభ్యున్నతికి ప్రేరణ వాజ్‌పేయీ

దేశాభ్యున్నతికి మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయీ ప్రేరణ అని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పి.ఎన్.వి.మాధవ్ కొనియాడారు. ఒంగోలు నగరంలోని వెంగముక్కపాలెం కూడలిలో పాత జాతీయ రహదారిపై ఏర్పాటుచేసిన వాజ్‌పేయీ విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఎమ్మెల్యేలు జనార్దన్, విజయకుమార్, ఉగ్ర నరసింహారెడ్డి, రాష్ట్ర 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ దినకర్, ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, తెదేపా జిల్లా అధ్యక్షుడు బాలాజీ, మారిటైం బోర్డు ఛైర్మన్ సత్య, మాజీ ఎమ్మెల్యే సాంబయ్య, భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి యామినీశర్మ, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, ఒంగోలు

జిల్లాలో దొంగలు పడ్డారు!

- వరుస చోరీలతో ప్రజల్లో భయాందోళనలు
- పోలీసు యంత్రాంగంలో కానరాని కదలిక

సీఎస్‌పురం మండలంలో ఒకే రోజు మూడు దేవాలయాల్లో చోరీ జరిగింది. సింగరాయకొండలో తాళం వేసిన రెండిళ్లలో దొంగలు పడ్డారు. ఒంగోలు నగరంలో పక్క పక్క వీధుల్లో ఇద్దరు మహిళల మెడలో గొలుసుల అపహరణకు గురయ్యాయి. ఇలా వరుస దొంగతనాలు జిల్లా వాసులు భయాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడు దొంగలు చొరపడతారోనని భయంతో వణికిపోతున్నారు. ప్రజలకు అభయం ఇవ్వాల్సిన పోలీసుల్లో మాత్రం కదలిక ఉండడంలేదు. –ఈనాడు, ఒంగోలు

సింగరాయకొండ మండలం మూలగుంటపాడు విద్యానగర్‌లో ఆధారాలు సేకరిస్తున్న క్లూస్ టీం

కర్మాగారాలపై కన్నేసి...

మద్దిపాడు మండలంలోని గ్రోత్ సెంటరులోని కర్మాగారాల ఆవరణలో ఇనుమును ఎత్తుకెళ్లే ముఠాల ఆగడాలు పెరిగిపోవడంతో పరిశ్రమల యజమానులు బెంబేలెత్తు తున్నారు. దొంగతనాల కట్టడికి పోలీసులు చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు. పాత ఇనుము కొనుగోలుదారులను పిలిపించి పోలీసులు కౌన్సెలింగ్ ఇస్తే చోరీలకు అడ్డుకట్ట పడే అవకాశం ఉంటుంది. వారు మాత్రం ఏముందిలే అన్నట్లు వదిలేస్తున్నారు. ఇది అలుసుగా తీసుకుని పొలాల్లో మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లను ఎత్తుకెళ్తున్నారు.

అంతర్రాష్ట్ర దొంగలు వస్తే..

ఒంగోలులోని ఓ కల్యాణ మండలంలో రూ.20 లక్షల విలువైన సొత్తు కొల్లగొట్టారు. మరో పెళ్లి మండపంలో రూ.15 లక్షల విలువైన ఆభరణాలు దోచుకెళ్లారు. ఇతర రాష్ట్రాలకు చెందిన ముఠాల పనేనని పోలీసులు గుర్తించారు. వీటిపై ఇప్పటి వరకు అతీగతీ లేదు. పోలీసులు పాత నేరస్థులపై దృష్టిపెడుతున్నారు తప్ప ఇతర రాష్ట్రాల ముఠాలను పట్టుకునే దిశగా ఆలోచించడంలేదు. దొంగతనాల కేసుల్లో రికవరీ కూడా తక్కువగానే ఉంది.

వరుస గొలుసు చోరీలు

జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలో ఇటీవల చైన్ స్నాచర్లు చెలరేగిపోతున్నారు. అందరూ చూస్తుండగానే మహిళల మెడలో మంగళసూత్రాలు తెంపుకొనిపోతున్నారు. పక్షం రోజుల వ్యవధిలో ఐదారు సంఘటనలు జరిగాయంటే దోపిడీలు ఏ స్థాయిలో జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. సాయంత్రం పోలీసు నిఘా గట్టిగా ఉంటే ఇటువంటివి అరికట్టే అవకాశం ఉంది. రాత్రి పూట పెట్రోలింగ్ క్రమం తప్పకుండా నిర్వహిస్తే ఒంగోలు నగర శివారు ప్రాంతాల్లో జరుగుతున్న చోరీలు కట్టడి చేయవచ్చు.. ఆ స్థాయిలో పోలీసు అధికారుల పర్యవేక్షణ మెరుగుపడాల్సి ఉంది. ఇటీవల డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి ఒకరు ఫోన్ చేసి తన ఇంట్లో వరుసగా రెండుసార్లు దొంగలు పడి దోచుకుపోయారని, పోలీసుస్టేషన్‌కు వెళ్లినా పోలీసులు పట్టించుకోలేదని ఫిర్యాదు చేయడం గమనార్హం.

జరగకుండా చూడడమే ముఖ్యం

ఒంగోలు నగర ప్రధాన రహదారుల్లో పోలీసులు మఫ్టీలో తిరుగుతూ దొంగతనాల నియంత్రణపై కన్నేసేవారు. ఒంగోలుకు వచ్చే అన్ని మార్గాల్లో పోలీసులు కాపలా ఉండి వచ్చిపోయే వాహనాల వివరాలు నమోదు చేసేవారు. ప్రత్యేక పోలీసులు నిఘా పటిష్ఠంగా ఉండడంతో చోరీలు చేసేందుకు సాహసించేవారు కాదు. దొంగతనాలు జరగకుండా ముందస్తు నిఘా లేకపోవడంతో దొంగల ఆగడాలకు అడ్డే లేకుండాపోయింది. ఇప్పటికైనా పోలీసులు మేల్కొని దోపిడీల కట్టడికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వైకాపా నిరసన గళం..
ప్రజల ప్రాణాలు పణం!

రాష్ట్రంలో వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకంగా ఒంగోలు నగరంలో సోమవారం వైకాపా ఆధ్వర్యంలో నేతలు, కార్యకర్తలు నిరసన ర్యాలీ చేపట్టారు. కలెక్టరేట్ నుంచి మినీ స్టేడియం వరకు ర్యాలీగా వెళ్లాలని ముందుగా చర్చి సెంటర్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి ర్యాలీగా వెళ్లకుండా అరగంటకుపైగా కూడలిలోనే నేతలు ప్రసంగించారు. దీంతో ట్రంకురోడ్డు, రైల్వేస్టేషన్ రహదారుల్లో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోవడంతో నగరవాసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అందులో ఒక అంబులెన్సు చిక్కుకోవడంతో స్పందించిన నగరవాసులు అత్యవసర వాహనానికి దారి ఇచ్చారు. –ఈనాడు, ఒంగోలు

తర్లుపాడులోని ప్రభుత్వ భూములను పరిశీలిస్తున్న అధికారులు

భూఆక్రమణలకు పాల్పడితే క్రిమినల్ చర్యలు

తర్లుపాడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తహసీల్దారు కె.కె.కిశోర్‌కుమార్ హెచ్చరించారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు నేపథ్యంలో తర్లుపాడు మండలంలో జరుగుతున్న భూఆక్రమణలపై 'ఈనాడు'లో సోమవారం 'జిల్లా కేంద్రం ప్రకటన..భూ స్థలాల ఆక్రమణ' శీర్షికన ప్రచురితమైన కథనంపై స్పందించారు. ఆయన గ్రామాల్లో పర్యటించి భూ ఆక్రమణ ఆరోపణలపై క్షేత్రస్థాయి సిబ్బంది పరిశీలనకు వెళ్లారు, తర్లుపాడులోని సర్వే నంబరు 82-1లోని ఆక్రమిత భూమిని తహసీల్దారు పరిశీలించారు. మొత్తం విస్తీర్ణం 1.76 ఎకరాలు కాగా, అందులో 0.34 సెంట్లు ఆక్రమించుకున్నవారిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం విస్తీర్ణంలో 0.10 సెంట్లు శ్మశానవాటికకు కేటాయించినట్లు వివరించారు.

సాగర్ జలాల సరఫరా పెంపు

తాళ్లూరు, న్యూస్‌టుడే : జిల్లాలోని తాళ్లూరు, చీమకుర్తి, మద్దిపాడు మండలాల పరిధిలో సాగర్ జలాల సరఫరాను సోమవారం ఎన్ఎస్‌పీ అధికారులు పెంచారు. 'ఈనాడు'లో సోమవారం 'సాగుకు రాదాయె...' శీర్షికన ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. డీఈ గిరిబాబు సూచనల మేరకు ఏఈ పవన్‌కుమార్, జేఈ కిరణ్, సిబ్బంది కలిసి కరవది మేజరు కింద సాగునీటి సరఫరాను 120 నుంచి 170 క్యూసెక్కులకు పెంచారు. మరో రెండ్రోజుల్లో పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేసి రైతులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

అక్రమ లేఅవుట్లపై అధికారుల కొరడా

మార్కాపురం పట్టణ శివారులోని అల్లూరి పోలేరమ్మ దేవస్థానం వెనుక వెంచర్లను పరిశీలిస్తున్న అధికారులు

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం కేంద్రం జిల్లా ఏర్పాటు కానున్న నేపథ్యంలో మార్కాపురం పట్టణంతోపాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో అక్రమ లేఅవుట్లు వెలుస్తున్నాయి. ఇప్పటికే పట్టణ శివారులో పదుల సంఖ్యలో వెంచర్లు వేస్తున్నారు. అనుమతుల్లేని వెంచర్లల్లో ప్లాట్లు కొనుగోలు చేసి మోసపోయినట్లు వస్తున్న ఫిర్యాదులపై సోమవారం రెవెన్యూశాఖాధికారులు స్పందించారు. తహసీల్దారు కె.చిరంజీవి పర్యవేక్షణలో రెవెన్యూ, పురపాలక, పోలీసు శాఖల అధికారులు, సిబ్బంది, సర్వేయర్లు సంయుక్తంగా పట్టణ శివారులోని అల్లూరి పోలేరమ్మ దేవస్థానం వెనుక అనుమతుల్లేకుండా పదుల సంఖ్యలో వేసిన వెంచర్లను యంత్రాలతో తొలగించారు. అనంతరం తహసీల్దారు మాట్లాడుతూ ఎవరైనా అనుమతుల్లేని వెంచర్లు కొనుగోలు చేయవద్దన్నారు. అనుమతుల్లేకుండా స్థిరాస్తి వ్యాపారులు అక్రమ లేఅవుట్లు వేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కన్నీటి అడుగు...
కళ్లెదుటే మడుగు

అంత్యక్రియలకు మృతదేహాన్ని తరలించేందుకు ఇబ్బందులు పడుతున్న ఈ దృశ్యం దర్శి పురపాలక సంఘంలోనిది. స్థానిక శివరాజ్‌నగర్‌లో ఎవరు మృతిచెందినా అంత్యక్రియలకు కేజీబీవీ పక్కనున్న శ్మశానవాటికకు తీసుకెళ్లాలి. పాఠశాల నుంచి వస్తున్న మురుగునీరు మడుగులా మారి శ్మశానవాటికకు వెళ్లే మార్గంలో అడ్డుగా ఉండటంతో కష్టంగా దాటాల్సి వస్తోంది. తాజాగా సోమవారం ఓ వ్యక్తి మరణంతో శ్మశానవాటికకు తరలించేందుకు కుటుంబసభ్యులు, బంధువులు ఇలా ఇబ్బందులు పడ్డారు. –న్యూస్‌టుడే, దర్శి



అందమైనవే కాదు అరుదైనవి కూడా

జిల్లాలోని చారిత్రాత్మక కంభం చెరువు పరీవాహకంలో అరుదైన పక్షుల సందడి మొదలైంది. సోమవారం ఎల్లో వాగ్‌టైల్, సాండ్‌పైపర్ పక్షులు దర్శనమిచ్చాయి. దక్షిణ ఐరోపా, ఆఫ్రికా దేశాల నుంచి వలస వచ్చిన ఈ పక్షులు శీతాకాలం పూర్తయ్యేవరకు ఇక్కడే నివాసముంటాయని వన్య ప్రాణి నిపుణులు తెలిపారు. –న్యూస్‌టుడే, అర్ధవీడు

బోర్డు అనుమతి మేరకే పొగాకు సాగు మేలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: బోర్డు అనుమతి మేరకే పొగాకు పంట సాగు చేయాలని ఒంగోలు-2 వేలం కేంద్రం నిర్వహణాధికారిణి తులసి సూచించారు. ఈ కేంద్రం పరిధిలోని చీర్వానుప్పలపాడు గ్రామంలో సోమవారం 'పొగాకు పంట, పురుగు మందుల నియంత్రణ'పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ ఏడాది మార్కెట్ సంక్షోభం దృష్ట్యా రానున్న సీజన్‌కు పొగాకు సాగు విస్తీర్ణం తగ్గించాలని రైతులకు సూచించారు. అందుకు ప్రత్యామ్నాయంగా ఇతర పంటలు సాగు చేయాలన్నారు. నాణ్యమైన పొగాకు నారును సాగు చేయడం వల్ల పంట దిగుబడి పెరుగుతుందని వివరించారు. సల్ఫేట్ ఆఫ్ పొటాష్ ఎరువు వినియోగం వల్ల నాణ్యత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ మేనేజర్ వినోద్, జీపీఐ మేనేజర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆముక్త అదరహో!

- చదరంగంలో నగర విద్యార్థిని అద్భుత ప్రతిభ

చదరంగం పోటీల్లో తలపడుతూ...

చిన్నతనంలోనే ఆ బాలిక తన మేధస్సును ప్రదర్శించి చదరంగంలో అద్భుతాలు సొంతం చేసుకుంది. ఒంగోలు నగరంలోని పీవీఆర్ మున్సిపల్ బాలికోన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని జి.ఆముక్త చిన్నవయసులోనే అంతర్జాతీయస్థాయి చదరంగం పోటీల్లో అడుగుపెట్టి పతకాలు కైవసం చేసుకుంది. స్థానిక లాయర్‌పేటకు చెందిన జ్యోతి ఏకైక కుమార్తె ఆముక్త. బాలికను తల్లితో పాటు ప్రధానోపాధ్యాయిని రాజ్యలక్ష్మి వెన్నుతట్టి ప్రోత్సహించారు. కరోనా సమయంలో ఆన్‌లైన్‌లో చదరంగం ఆడటం ప్రారంభించింది. విశ్వనాథ్ ఆనంద్, కోనేరు హంపి తదితరుల ఆటతీరును తిలకించేది. క్రమంగా ఆసక్తి పెరగడంతో హైదరాబాద్‌కు చెందిన గ్రాండ్ మాస్టర్ రామరాజు వద్ద శిక్షణ పొందింది. అనంతరం విద్యార్థిని అండర్-13 బాలికల విభాగం ఆలిండియా స్థాయి పోటీల్లో పాల్గొని మొదటి స్థానంలో నిలిచింది. ఆ తరువాత జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీల్లో మూడో స్థానం కైవసం చేసుకుంది. గతేడాది తాడేపల్లిగూడెంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్-17 విభాగంలో ప్రథమ స్థానం సాధించింది. గ్రాండ్ మాస్టర్‌గా ఎదిగి వరల్డ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొనాలన్నది తన లక్ష్యమని ఆముక్త చెబుతోంది. –న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

మియాపూర్‌లో జరిగిన ర్యాపిడ్ టోర్నమెంట్‌లో తృతీయ స్థానం పొంది షీల్డు అందుకుంటూ...

నిమ్మదిగా ధరలు పుంజుకుంటున్నాయ్

నిన్నమొన్నటి వరకు కిలో రూ.5లు ఉన్న నిమ్మధరలు గత రెండు రోజులుగా ఊపందుకుని సోమ వారం రూ.10లకు చేరుకున్నాయి. ధరలు పెరుగుతుండడం, చెన్నై, బెంగళూరు, ముంబయి, హైదరాబాద్ మార్కెట్లకు ఎగుమతులు ప్రారంభం కావడంతో తోటల్లో ముమ్మరంగా కోతలు మొదలయ్యాయి. చలి తీవ్రతతో నిమ్మకు ఇతర రాష్ట్రాల్లో గిరాకీ లేదని, తెనాలి, గూడూరు, కృష్ణా జిల్లాల నుంచి దిగుబడులు తగ్గడంతో కనిగిరి నిమ్మకు ధర వచ్చిందని కమీషన్‌దారులు చెబుతున్నారు. మార్కెట్లలో నిమ్మకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, హనుమంతునిపాడు

దానిమ్మకు చీరామ రక్ష

మంచు ప్రభావంతో దానిమ్మ కాయలు నల్లగా మారి నాణ్యత కోల్పోతున్నాయి. దీంతో మార్కెట్‌లో ధరల్లేక రైతులు నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో దర్శి మండలం చలివేంద్ర గ్రామానికి చెందిన రైతు మల్లారెడ్డి తన దానిమ్మ చెట్లను ఇలా చీరలతో కప్పేశారు. తనకున్న 12 ఎకరాల్లో సాగు చేస్తున్న దానిమ్మ తోటకు రక్షణగా సుమారు 4 వేల చీరలు కొనుగోలు చేసి చెట్లకు రక్షణగా ఏర్పాటు చేశారు. గాలికి ఎగిరిపోకుండా తాళ్లు కట్టి కాయలపై మంచు, ఎండ పడకుండా ఏర్పాటు చేశారు. తెగుళ్ల నివారణకు వినియోగిస్తున్న కీటకనాశిని మందులతో ఎండకు నల్లమచ్చలు ఏర్పడతాయని, వాటి నుంచి రక్షణకు కూడా చీరలు ఉపయోగపడుతున్నాయని రైతు చెబుతున్నారు. –న్యూస్‌టుడే, దర్శి

మెప్మాలో అక్రమాలపై జేసీ విచారణ

విచారణ జరుపుతున్న జేసీ గోపాలకృష్ణ, అధికారులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: మెప్మా పరిధిలో స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన రుణాల మంజూరులో జరిగిన అక్రమాలపై సోమవారం జేసీ రోణంకి గోపాలకృష్ణ క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. ఇప్పటికి మూడు పర్యాయాలు తన కార్యాలయంలో అధికారులను విచారించిన జేసీ తాజాగా స్థానిక ఆర్అండ్‌బీ అతిథి గృహం వద్ద తూర్పుపాలెం, కేశవస్వామిపేట, గోపాలనగర్, ఇందిరమ్మ కాలనీ, విజయనగర్ కాలనీలకు చెందిన పొదుపు సంఘాల మహిళలను విచారించారు. కేశవస్వామిపేటలోని ఎస్టీ సంఘాలకు సంబంధించి కొంతమంది బోగస్ సంఘాలు తయారు చేసి బ్యాంకుల్లో రుణాలు పొందినట్లు గుర్తించారు. సభ్యులకు తెలియకుండా మెప్మా రిసోర్స్ పర్సన్ సహకారంతో బ్యాంకు రుణాలు పొందినట్లు ఫిర్యాదులు రావడంతో సంబంధిత బ్యాంకు అధికారులను పిలిపించి వారి వద్దనున్న రికార్డుల ప్రకారం సభ్యులను ఆరా తీశారు. మొత్తం 12 సంఘాల్లో అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఒక్కో మహిళకు రూ.2 లక్షల రుణం ఇవ్వగా; అందులో రూ.20 వేలు ఉంచుకుని, మిగిలిన రూ.1.80 లక్షలు ఆర్పీలకు ఇచ్చినట్లు తూర్పుపాలేనికి చెందిన కొందరు మహిళలు జేసీ దృష్టికి తీసుకొచ్చారు. రుణ మొత్తం చెల్లిచాలంటూ తాజాగా బ్యాంకర్లు నోటీసులివ్వడంతో తాము మోసపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణలో జడ్పీ సీఈవో చిరంజీవి, డీఆర్‌డీఏ, మెప్మా పీడీలు నారాయణ, శ్రీహరి, ఎల్‌డీఎం రమేష్, నగర మిషన్ మేనేజర్ సంతోష్ కుమార్, బ్యాంకర్లు పాల్గొన్నారు.

సేవ్ యరజర్ల... సేవ్ ఎర్త్

ఒంగోలు మండలం యరజర్లలో జరుగుతున్న ఎర్రమట్టి అక్రమ తవ్వకాలను తక్షణమే నిలుపుదల చేయాలని కోరుతూ 'సేవ్ యరజర్ల-సేవ్ ఎర్త్' పేరిట కలెక్టరేట్ ఆవరణలో సోమవారం గ్రామస్థులు ఆందోళన చేపట్టారు. గ్రామంలోని కొండ ప్రాంతంలో ఎర్రమట్టి తవ్వకాలతో చుట్టుపక్కల రైతుల భూములు ప్రమాదకరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. టిప్పర్లు, ట్రాక్టర్లు రాకపోకలతో రహదారులు దెబ్బతినడంతోపాటు పర్యావరణానికి నష్టం వాటిల్లుతోందని ఆందోళన చెందారు. అనంతరం కలెక్టర్ రాజాబాబుకు వినతిపత్రం అందజేశారు. –న్యూస్‌టుడే, కలెక్టరేట్

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

యర్రగొండపాలెం పట్టణంలోని ఎన్జీవో కాలనీలో సోమవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొని కేకు కోసి క్రిస్మస్ స్టార్‌ను ఆవిష్కరించారు. అనంతరం పాస్టర్లతోపాటు పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. వేడుకల్లో పెద్దసంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, యర్రగొండపాలెం పట్టణం

వీధిలోకెళ్తే వెంటాడేస్తాయ్

- నగర వాసులపై కుక్కల దాడులు
- జీజీహెచ్‌కు బాధితుల పరుగులు

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

జిల్లా కేంద్రమైన ఒంగోలు నగరంలో వీధి కుక్కలు బెంబేలెత్తిస్తున్నాయి. రహదారులు, వీధుల్లో గుంపులుగా తిష్ట వేసి పాదచారులు, ద్విచక్రవాహనచోదకులను వెంటపడుతున్నాయి. కొంతమంది కుక్కకాటు బారిన పడుతుండగా, మరికొందరు భయంతో వాహనాలు వేగం పెంచి ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రధానంగా రాత్రి వేళల్లో ట్యూషన్లకు వెళ్లి వచ్చే విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. కోర్టు ఆంక్షలతో కుక్కలను గతంలో మాదిరి సంహరించడంలేదని, వాటిని పట్టించి సంతాన నిరోధక శస్త్రచికిత్సలు చేసి టీకాలు వేసి అదే ప్రదేశంలో వదిలి పెడుతున్నట్లు నగరపాలక సంస్థ అధికారులు తెలిపారు.

అధికారుల లెక్కల ప్రకారం నగరంలో తొలుత 3,500 కుక్కలు ఉన్నట్లు గుర్తించగా, వారిచ్చిన తాజా లెక్కల ప్రకారం 5 వేల కుక్కలకు శస్త్రచికిత్సలు చేయించినట్లు చెబుతున్నారు. అసలు ఏ ప్రాంతంలో ఎన్ని కుక్కలు ఉన్నాయనేది వారి వద్ద స్పష్టమైన లెక్కల్లేవు. రహదారులపైనే జంతువధ జరుగుతుండడం, మాంసం విక్రయాలతో భారీ సంఖ్యలో కుక్కలు రోడ్లపై స్వైరవిహారం చేస్తున్నాయి. నగరంలోని పేర్నమిట్ట, మంగమూరు రోడ్డు, రాజీవ్‌నగర్, కొప్పోలు రోడ్డు, రామనగర్, సమతానగర్ తదితర ప్రాంతాల్లో కుక్కల బెడద మరింత ఎక్కువగా ఉంది.

నగరంలోని ఓ వీధిలో కుక్కల గుంపు

బిల్లులు చెల్లించకపోవడంతో...

కుక్కలకు సంతాన నిరోధక శస్త్రచికిత్స, టీకాల కోసం ఒప్పందం కుదుర్చుకున్న ఏజెన్సీకి ఒక్కో కుక్కకు రూ.1,500 చొప్పున చెల్లిస్తున్నారు. ఇప్పటివరకు రూ.18 లక్షల వరకు బిల్లులు ఏజెన్సీకి చెల్లించక పోవడంతో నెల రోజులపాటు కార్యక్రమం నిలిపివేశారు. ఇటీవల కొంత చెల్లించినట్లు సమాచారం. దీంతో నాలుగు రోజులుగా కుక్కలను పట్టే కార్యక్రమం చేపట్టారు. శస్త్రచికిత్స చేసిన వాటి చెవికి 'వి' ఆకారంలో కట్ చేస్తున్నట్లు చెబుతున్నారు. ఒకవైపు కార్యక్రమం కొనసాగుతున్నా పరిస్థితి అదుపులోకి రావడంలేదు. ప్రస్తుత అంచనా ప్రకారం నగరంలో 7 వేల కుక్కలు ఉన్నట్లు నగరపాలక సంస్థ సిబ్బంది చెబుతున్నారు.

ఆసుపత్రులకు బాధితులు

కుక్కకాటుకు గురై ర్యాబిస్ టీకా కోసం జీజీహెచ్‌కి వస్తున్న వారు రోజుకు సరాసరిన 70 మంది ఉంటున్నారు. వీరిలో నగరానికి చెందినవారు 30 మంది వరకు ఉంటారని అంచనా. కుక్కకాటుకు డాక్టర్ చెప్పిన షెడ్యూలు ప్రకారం ఏడు ఇంజెక్షన్లు వేయించుకోవాలి. దీనికోసం ఆసుపత్రికి రావడం బాధితులకు ఇబ్బందిగా మారింది. అక్టోబరులో జీజీహెచ్‌లో ర్యాబిస్ వ్యాక్సిన్ కోసం వచ్చిన వారి సంఖ్య 1,705 కాగా, నవంబరులో 1,151, డిసెంబరులో ఇప్పటివరకు 840 మంది బాధితుల పేర్లు నమోదయ్యాయి.

(c) eenadu

బ్యాటు.. బంతి.. బైక్‌లు

● ఈ నెల 20న టోర్నీ ప్రారంభం

● ఈఎస్ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

ఈనాడు క్రికెట్‌కు రంగం సిద్ధం

ఈనాడు – హైదరాబాద్: కళాశాలల ఆటగాళ్లు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ టోర్నీ రానే వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కళాశాలల జట్లు బరిలో దిగే ఈఎస్ఎల్ క్రికెట్ కప్ 15వ సీజన్‌కు ఈ నెల 20న తెరలేవనుంది. బీసీసీఐ సీనియర్ సెలక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో ఈఎస్ఎల్ కప్‌ను ఆవిష్కరించనున్నారు. టోర్నీలో బ్యాటు, బంతితో అసాధారణ ప్రతిభ కనబరిచే క్రికెటర్లకు బైకులు బహుమతులుగా దక్కనున్నాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'లుగా నిలిచే ఆటగాళ్లకు చెరో బైక్ లభించనుంది. ఈఎస్ఎల్ సీజన్-15ను ప్రకటించగానే అద్భుత స్పందన లభించింది. తెలుగు రాష్ట్రాల కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఈనాడు క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాయి. గత నెల 14న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచాయి. సోమవారం దరఖాస్తులకు తుది గడువు కాగా.. సుమారు 1000 జట్లు ఎంట్రీలు నమోదు చేసుకున్నాయి. మొదట తెలుగు రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం ప్రాంతీయ స్థాయి టోర్నీ జరుగుతుంది. ప్రాంతీయ విజేతలు అంతర్ రాష్ట్ర స్థాయి లీగ్‌లో తలపడతాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు గ్రాండ్ ఫైనల్లో పోటీపడతాయి. విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు.. ప్రతిభావంతులకు బైకులతో పాటు ఆకర్షణీయమైన బహుమతులు లభించనున్నాయి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"

Beverage Partner: CMR Shopping Mall — The joy of life

Gift Partner: KL University (Deemed to be University)

Regional Sponsor: Chalapathi Institute of Technology — Autonomous — Mothadaka Campus

District Sponsor: QIS Educational Institutions, Ongole

Digital Partner: ఈనాడు.నెట్, ETV Bharat

TV Partner: ETV ఆంధ్రప్రదేశ్

Organised by ఈనాడు

సహ్యాద్రి సిందూర.. దిగుబడి భళిరా!

● హెక్టారుకు 55 క్వింటాళ్ల ఉత్పత్తి

● మధుమేహులకు ఎక్కువ ప్రయోజనం

శివమొగ్గ, న్యూస్‌టుడే: రైతన్నలకు ఓ కొత్త వరివంగడం లాభాల రుచిచూపించబోతోంది. కర్ణాటకలోని శివమొగ్గలో విస్తరించిన శివప్ప నాయక వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'సహ్యాద్రి సిందూర' రకం వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. సన్నగా, తేలికపాటి ఎరుపు వర్ణంలో ఉండే ఈ బియ్యంతో వండే అన్నం మధుమేహ సమస్యలు ఎదుర్కొనే వారికి ప్రయోజనకారి. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. ప్రయోగాత్మకంగా సహ్యాద్రి సిందూరను ఎక్కువ మంది రైతులకు చేర్చే లక్ష్యంతో ఎక్కువ వంగడాలను సిద్ధం చేస్తున్నామని కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి తెలిపారు. సహ్యాద్రి సిందూర ఎర్రగా ఉన్నప్పటికీ సోనా మసూరి తరహాలో సన్నగా ఉంటుంది. ఐదేళ్లలో విడుదల చేసిన జ్యోతి, బిళియ రకం వంగడాల జన్యువులు ఉపయోగించి, పలు ప్రయోగాల అనంతరం దీన్ని రూపొందించామని విశ్వవిద్యాలయంలో వరి పరిశోధన విభాగం డైరెక్టర్ డాక్టర్ దుశ్యంత్ కుమార్ తెలిపారు. ప్రతికూల పరిస్థితులు లేకపోతే 120 రోజుల్లోనే 55 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని వివరించారు. ప్రొటీన్, ఐరన్, జింక్, విటమిన్లు, యాంటీ ఆక్సైడ్లు ఎక్కువగా ఉంటాయి.

◗ సాధారణ వరి సాగుకు అనువైన అన్ని నేలల్లోనూ సహ్యాద్రి రకం వరి పండించవచ్చని నిపుణులు చెబుతున్నారు. నాలుగు నెలల్లోనే కోతకు వచ్చే ఈ పంట.. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చు. శివమొగ్గలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతానికి విత్తన వరి అందుబాటులో ఉండగా.. భవిష్యత్తులో వాణిజ్య అవసరాలకూ సాగును ప్రోత్సహించనున్నారు.

పాలు పోసుకున్న వడ్ల గింజలు

సహ్యాద్రి సిందూర బియ్యం →

రైతేరాజు

రబీ శనగకు వేళాయె

మీ కోసం

జిల్లాలో ప్రస్తుత రబీలో దాదాపు 95 వేల హెక్టార్లలో శనగ పంట వేస్తారు. తక్కువ వర్షపాతం (600- 1000 మి.మీ) ఉన్న ప్రాంతాలకు అనువైనది కావడంతోపాటు, చల్లని వాతావరణం (24-30 డిగ్రీల సెంటీగ్రేడ్) లో పెరుగుదల అధికంగా ఉంటుంది. మన ప్రాంతాల్లో సాగు చేయటానికి అనువైన రకాలు, యాజమాన్య పద్ధతుల గురించి **దర్శి కేవీకే కోఆర్డినేటర్ డాక్టర్ రమేష్** వివరించారు. –న్యూస్‌టుడే, దర్శి

విత్తన శుద్ధి

▶ **మేలైన రకాలు...:** ఎన్‌బీఈజీ 49, 47 (ధీర), 452, జేజీ 11లు అనువైనవి.

▶ **కాబూలీలో..:** కేకేఈ 2, విహార్(ఫులేజీ 95311), నంద్యాల గ్రామ్ 119, వీటి పంట కాలం 90-110 రోజులు, దిగుబడి ఎకరానికి 8-11 క్వింటాళ్లు.

▶ **విత్తనశుద్ధి:** ప్రతి కిలో విత్తనానికి 3 గ్రాముల థైరామ్ లేదా కాప్టాన్ లేదా 2.5 గ్రా. కార్బండజిమ్ లేదా 1.5 గ్రా. టెబ్యుకోనజోల్‌తో విత్తనశుద్ధి చేయడం వల్ల విత్తనం, నేల ద్వారా వ్యాపించే రోగాల నుంచి కొంతమేర పంటను రక్షించుకోవచ్చు. 10 గ్రా. ట్రైకోడెర్మా విరిడి పొడిని కూడా వాడి విత్తన శుద్ధి చేయవచ్చు.

▶ **ఎండు తెగులు...:** ఈ తెగులు ఆశిస్తే మొక్కలు ఒక్కసారిగా కాడలతో పాటు ముడుచుకుని పోయి చనిపోతాయి. మట్టి, విత్తనం ద్వారా ఈ తెగులు వ్యాపిస్తుంది.

▶ **మొదలు కుళ్లు:** కాండం మొదలులో నొక్కు ఏర్పడి మొక్క చనిపోతుంది. తొలి దశలో తెల్లని శిలీంధ్ర బీజాలు కాండపై కనిపిస్తాయి.

▶ **వేరుకుళ్లు:** బెట్ట పరిస్థితుల్లో, అధిక ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు ఈ తెగులు సోకుతుంది. పూత, కాయ దశల్లో ఎక్కువ కనిపిస్తుంది. వేర్లు నల్లగా మారి కుళ్లిపోతాయి.

▶ **తుప్పు తెగులు...:** పక్వానికి వచ్చే దశలో ఆకులపై గుండ్రని, చిన్న గోధుమ రంగు పొక్కులు ఏర్పడతాయి. చల్లని, తడి వాతావరణంలో వచ్చి పక్వానికి రాక ముందే నష్టం వస్తుంది.

▶ **నివారణ చర్యలు...:** తెగులు తట్టుకునే రకాలను సాగు చేయడం, విత్తనశుద్ధి చేసుకుని పంట సాగు చేసుకోవడం, సకాలంలో విత్తుకోవడం, చివరి దశలో బెట్టకు, అధిక ఉష్ణోగ్రతలకు గురికాకుండా చూసుకోవాలి. తెగుళ్ల ఉధృతిని తట్టుకునే క్రమంలో వివిధ రసాయన మందులు వాడకుండా వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలి.

పూత నిలవాలి.. పిందె రావాలి!

న్యూస్‌టుడే, కంభం

కంది పంట ప్రస్తుతం పూత, పిందె దశలో ఉంది. సస్యరక్షణ చర్యలు తీసుకుంటే మేలైన దిగుబడులు సాధించవచ్చని మార్కాపురం ఏడీఏ బాలాజీ నాయక్ తెలిపారు.

◗ **మారుకా మచ్చల పురుగు..:** దీన్ని వాడుకలో పూత, గూడు, బూజు పురుగు అంటారు. పూ మొగ్గల లోపలే ఉండి తింటుంది. తర్వాత లేత ఆకులు, పూత, పిందె, కాయలను కలిపి గూడుగా చేసుకొని కాయ అడుగు భాగంలో చిన్న రంధ్రం చేసి లోపలికి వెళ్లి కాయలోని గింజలను తిని డొల్ల చేస్తుంది. దీని నివారణకు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ లేదా ఎసిఫేట్ 1 గ్రా, థయోడికార్బ్ 1 గ్రా, లేదా నొవాల్యురాన్ 1.0 మి.లీ. లేదా స్పైనోసాడ్ 0.3 మి.లీ లీటర్ నీటికి కలిపి మందులను మార్చి వారం రోజులకొకసారి పిచికారీ చేయాలి.

పూత దశలో కంది పంట

◗ **కాయ ఈగ..:** తల్లి పురుగు లేత పిందె దశలో కాయలపై గుడ్లు పెడుతుంది. పిందె దశలో 5 శాతం వేపగింజల కషాయం పిచికారీ చేస్తే గుడ్లు పెట్టకుండా నివారించుకోవచ్చు. గింజ గట్టి పడే దశలో మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా డైమిథోయేట్ 2.0 మి.లీ. లేదా ప్రొఫెనోఫాస్ 2.0 మి.లీ. డెల్టామిత్రిన్ 0.9 మి.లీ. ల్యుఫెన్యూరాన్ 1.0 మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

◗ **కాయతొలుచు పురుగు (శనగ పచ్చపురుగు)..:** ఇది పూత, పిందె దశలో కాయలకు రంధ్రాలు చేసి గింజలను తింటూ, ఒక కాయ నుంచి మరో కాయను ఆశిస్తుంది. దీని నివారణకు సమగ్ర సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి. వేసవిలో లోతు దుక్కి చేస్తే భూమిలోని పురుగు కోశస్థ దశలు బయటపడి పక్షులు ఏరుకొని తింటాయి. ఈ పురుగు తక్కువగా ఆశించే పంటలైన జొన్న, సోయాచిక్కుడు, నువ్వులు, మినుము, ఉలవ, మెట్టవరి తదితర పంటల మార్పిడి చేయాలి. పచ్చపురుగును తట్టుకునే ఐ.సి.పి.ఎల్. 332, ఎల్ఆర్‌జీ 41 రకాలను లేదా పురుగు ఆశించినప్పటికీ తిరిగి పూతకు వచ్చే ఎల్ఆర్‌జీ 38 కంది రకాలను సాగు చేసుకోవాలి. ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను ఏర్పాటు చేసి పురుగు ఉనికిని గమనించి సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి. పురుగులను తినే పక్షులను ఆకర్షించడానికి వీలుగా ఎకరాకు 20 పక్షి స్థావరాలను ఏర్పాటు చేయాలి.

◗ **వెర్రి తెగులు..:** ఇది సోకిన మొక్క లేత ఆకుపచ్చ రంగు గల చిన్న ఆకులను విపరీతంగా తొడుగుతుంది. పూత పూయదు. నివారణకు లీటర్ నీటికి 3 గ్రా. గంధకపు పొడి లేదా 4 మి.లీ. కెరాథేన్‌ను కలిపి వారానికి రెండుసార్లు పిచికారీ చేయాలి.

ప్రగతి నివేదికలు సిద్ధం చేయాలి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈ నెల 17, 18 తేదీల్లో జరగనున్న కలెక్టర్ల సమీక్షా సమావేశానికి అవసరమైన ప్రగతి నివేదికలను సిద్ధం చేయాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రకాశం భవన్‌లో సోమవారం జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్ట్ పనుల పురోగతి, పునరావాస కేంద్రాల వివరాలు సమగ్రంగా అందజేయాలన్నారు. తాగునీటి పథకాల పనుల ప్రణాళికలు ఇవ్వాలని సూచించారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజాబాబు

● ప్రకాశం భవన్‌లో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సమావేశంలో కలెక్టర్ రాజాబాబు పాల్గొన్నారు. విద్య, వైద్య ఆవశ్యకత, నాయకత్వ లక్షణాల పెంపు, మత్తు పదార్థాల నియంత్రణపై అవగాహన కల్పించాలన్నారు. ● స్థానిక ప్రకాశం భవన్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు సమస్యలపై 264 అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో కలెక్టర్ పి.రాజాబాబు, జేసీ రోణంకి గోపాలకృష్ణ, డీఆర్వో ఓబులేసు, ఎస్డీసీలు శ్రీధర్‌రెడ్డి, కుమార్, జాన్సన్, కళావతి, విజయజ్యోతి పాల్గొన్నారు.

సకాలంలో అర్జీల పరిష్కారం

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఒంగోలులోని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీ కోసం)కు 90 వినతి పత్రాలు అందాయి. దీనికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి అర్జీదారులు హాజరై తమ సమస్యలను అధికారులకు వివరించారు. ఎస్పీ హర్షవర్ధన్‌రాజు పలువురు అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆయా అంశాలపై క్షేత్రస్థాయి అధికారులతో మాట్లాడి చట్టపరిధికి లోబడి సకాలంలో పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా పీఎస్ డీఎస్పీ రమణకుమార్, ఒంగోలు తాలూకా, దర్శి, కంభం, కనిగిరి సీఐలు విజయ్‌కృష్ణ, రామారావు, మల్లికార్జున్‌రావు, శ్రీనివాసులు, పీసీఆర్ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రాలు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

ర్యాలీని ప్రారంభిస్తున్న సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ

సంప్రదాయేతర ఇంధన వినియోగం పెంపు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు పొదుపు, వినియోగంపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరముందని సంయుక్త కలెక్టర్ రోణంకి గోపాలకృష్ణ అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యుత్తు శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రామనగర్‌లోని జిల్లా కార్యాలయం నుంచి చర్చి సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జేసీ మాట్లాడుతూ, సంప్రదాయేతర ఇంధన వినియోగాన్ని పెంచడంతో పాటు; ప్రతి వినియోగదారుడు ఇంటిపై సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలు, యువతకు విద్యుత్తు పొదుపు గురించి అవగాహన కల్పించేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. దీనికి సంబంధించిన పోస్టర్లు, బ్యానర్లను జేసీ గోపాలకృష్ణ ఆవిష్కరించారు. అనంతరం చర్చి సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యుత్తుశాఖ ఎస్ఈ కట్టా వెంకటేశ్వర్లు, ఈఈ మాకినేని హరిబాబు, డీఈ పాండు రంగారావు పాల్గొన్నారు.

దర్శిని కొత్త జిల్లాలో కలపాలని వినతి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: కొత్తగా ఏర్పాటుకానున్న మార్కాపురం జిల్లాలో దర్శి నియోజకవర్గంతోపాటు, శ్రీశైలం మండలాన్ని కలపాలని కోరుతూ జిల్లా సీపీఐ ఆధ్వర్యంలో డీఆర్వో ఓబులేసుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. అయిదు నియోజకవర్గాలతో మార్కాపురం జిల్లా చేయనున్నట్లు ప్రకటించి; దర్శి నియోజకవర్గాన్ని ప్రకాశంలోనే కొనసాగించడం తగదన్నారు. మార్కాపురానికి 8 కి.మీ దూరంలోనే దొనకొండ; 35 కి.మీ దూరంలో కురిచేడు, దర్శి మండలాలు ఉంటాయని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా కేంద్రానికి దూరంగా ఉన్నా ప్రకాశంలోనే కొనసాగించడం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడనున్నట్లు విన్నవించారు. మార్కాపురానికి మాజీ ఎమ్మెల్యే పూల సుబ్బయ్య పేరు పెట్టాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.ఎల్.నారాయణ, పార్టీ నాయకులు ఆర్.వెంకటరావు, ఏ.నాసరయ్య, సయ్యద్ యాసిన్, శ్రీరామ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డీఆర్వో ఓబులేసుతో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా నాయకులు

నలుగురు బీఎల్వోలపై క్రమశిక్షణా చర్యలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కింద ఓటర్ల జాబితా పరిశీలనలో నిర్లక్ష్యం వహించిన నలుగురు బీఎల్వోలపై క్రమశిక్షణా చర్యలు తీసుకోనున్నారు. దర్శి నియోజకవర్గానికి చెందిన షేక్ నాసర్‌వలీ (చందలూరు), షేక్ మహమ్మద్‌గౌస్ (పోతకమూరు), టి.వెంకటకృష్ణ (కొత్తపల్లి), కనిగిరికి చెందిన బి.మల్లికార్జునరావు (బల్లిపల్లి) ఎస్ఐఆర్‌లో వెనుకంజలో ఉన్నారు. ఇప్పటికే వారికి సంజాయిషీ నోటీసు జారీ చేశారు. అయినా పురోగతి లేకపోవడంతో ఆయా బీఎల్వోలపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రాజాబాబు సదరు శాఖలకు చెందిన జిల్లా అధికారులను ఆదేశించారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. బ్రాంచ్ ఆఫీస్: డి.నెం: 37-1-41, మొదటి అంతస్తు, వరప్రసాద్ కాంప్లెక్స్, ట్రంక్ రోడ్డు, ఒంగోలు, ప్రకాశం (జిల్లా), పిన్ కోడ్: 523001.

లాంఛనాత్మక స్వాధీనత ప్రకటన

మేము, మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడినది, ఇది శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనం చేయబడి, ఎన్.సి.ఎల్.టి బెంచ్-II, చెన్నై వారి 09.11.2022 నాటి ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది. ఆ తర్వాత 30.11.2022 నాటి కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ లేఖ ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేరు మార్చుకోవడానికి ఆమోదం పొందినది), కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ చేయబడిన సంస్థ. అంతేకాకుండా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపారం చేయుదానికి రిజిస్టర్ చేయబడింది. రిజిస్టర్డ్ కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై – 600032 నందు కలదు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 12 డిసెంబర్ 2025న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారుల యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం:
1. పోద శ్రీనివాస రావు, తండ్రి: నాగేశ్వర రావు, R/o శ్రీ హనుమ సాయి లేడీస్ హాస్టల్, డి.నెం. 8-448, నిర్మల్ నగర్ 2వ లైను, ఒంగోలు, ప్రకాశం జిల్లా, పిన్-523001. 2. పోద కృష్ణ వేణి, భర్త: శ్రీనివాస రావు, R/o శ్రీ హనుమ సాయి లేడీస్ హాస్టల్, డి.నెం. 8-448, నిర్మల్ నగర్ 2వ లైను, ఒంగోలు, ప్రకాశం జిల్లా, పిన్-523001. 3. గుంటూరి మేరి బాబు, తండ్రి: చిన్నయ్య, R/o డి.నెం. 5-95, రాములు వీడు, పొదిలి (గ్రామం & మండలం), ప్రకాశం జిల్లా, పిన్-523240.	ఋణ ఖాతా నెం. ONGL2TF2304090004 ద్వారా రూ. 36,02,670/- (అక్షరాలా ముప్పై ఆరు లక్షల రెండు వేల ఆరు వందల డెబ్బై రూపాయలు మాత్రమే) చెల్లించాలి. డిమాండ్ నోటీసు తేదీ: 27-06-2025

ఆస్తి వివరములు

బాపట్ల జిల్లా రిజిస్ట్రేషన్, పాత ప్రకాశం జిల్లా, ఇంకొల్లు సబ్ రిజిస్ట్రేషన్, చినగంజాం మండలం, గోనసపూడి పంచాయతీ మరియు గ్రామం, సర్వే నెం. 163, దీనిని సర్వే నెం. 163/1 గా ఉప విభజన చేశారు, వార్డు నెం. 10, డోర్ నెం. 4-27-5, అసెస్మెంట్ నెం. 566 లో ఉన్న 235 చదరపు గజాలు లేదా 197.4 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 1112 చదరపు అడుగులలో నిర్మించిన ఆర్‌సిసి భవనం, దానిలోని అన్ని ఫిక్చర్లు మరియు దానిపై ఉన్న అన్ని సులభ హక్కులతో సహా. **హద్దులు: తూర్పు:** కందిమళ్ల సుబ్బాయమ్మ మరియు పోద సుబ్బారావు మధ్య ఉన్న ఉమ్మడి గల్లీ – 35.3 అడుగులు, **దక్షిణం:** పోద సుబ్బారావు గారి ఇల్లు – 60 అడుగులు, **పడమర:** రాకపోకల కోసం ఉన్న బజారు – 35.3 అడుగులు, **దక్షిణం:** శేషగిరిరావు గారికి సెటిల్ చేయబడిన ఆస్తి – 60 అడుగులు. ఈ ఆస్తి డాక్యుమెంట్ నెం. 702/2023 క్రింద పోద శ్రీనివాస రావు, తండ్రి: నాగేశ్వర రావు గారి పేరున కలదు.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ లాంఛనాత్మకంగా స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే విధంగానైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

తేదీ: 12-12-2025 ప్రదేశం: ఒంగోలు — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

మాట్లాడుతున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, వేదికపై కూటమి పార్టీల నేతలు

భారతావనికి స్ఫూర్తిప్రదాత వాజ్‌పేయీ

ఒంగోలు, న్యూస్‌టుడే: దేశాభ్యున్నతికి స్ఫూర్తి, ప్రేరణ మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయీ అని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పి.ఎన్.వి.మాధవ్ కొనియాడారు. అటల్ - మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా ఒంగోలులోని వెంగముక్కపాలెం కూడలిలో పాత జాతీయ రహదారిపై ఏర్పాటుచేసిన వాజ్‌పేయీ విగ్రహాన్ని ఆయన కూటమి నేతలతో కలిసి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో మాధవ్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని అక్రమంగా ఇతరులు స్వాధీనం చేసుకున్న సమయంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం నాటి గవర్నర్ రామ్‌లాల్‌తో పోరాటం చేశారని కొనియాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కేంద్రం సహకారంతో అద్భుతమైన పాలన సాగిస్తోందని చెప్పారు. భవిష్యత్తులోనూ ఇదే తరహాలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.. స్వర్ణ చతుర్భుజి పేరిట ఆనాడు ఆయన రహదారుల నిర్మాణానికి కృషి చేశారన్నారు. ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, విజయ్‌కుమార్, ఉగ్రనరసింహారెడ్డి, కందుల నారాయణ రెడ్డి, ఇరవై సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, ఒడా ఛైర్మన్, జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, తెదేపా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నూకసాని బాలాజీ, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, మాజీ ఎమ్మెల్యే సాంబయ్య, భాజపా నాయకులు యామినీ శర్మ, సెగ్గెం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 125, రిటైల్ లైవ్ - 152, చికెన్ విత్ స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్- 251

మద్యం మత్తులో యువకుల వీరంగం

మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: కొండారెడ్డి కాలనీలో ఓ యువకుడిపై కొందరు దాడి చేసి వీరంగం సృష్టించారు. బాధితుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని కొండారెడ్డి కాలనీకి చెందిన జలకూరి రోహిత్ సోదరితో కలిసి స్థానికంగా ఉన్న రోడ్డు పక్కన మాట్లాడుకుంటున్నారు. అదే సమయంలో పూల సుబ్బయ్య కాలనీ ప్రాంతానికి చెందిన యువకులు మద్యం మత్తులో రోహిత్‌పై కత్తితో దాడిచేశారు. ఈ ఘటనలో యువకుడి శరీరంపై పలుచోట్ల గాయాలయ్యాయి. వెంటనే బాధితుడి కుటుంబ సభ్యులు అతన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అయితే వారు వైద్యశాల వద్దకు వచ్చి మరోసారి ఘర్షణకు దిగారు. ఘటనపై పోలీసులు వివరాలు సేకరించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజుకు ఫిర్యాదు చేసినట్లు యువకుడి తండ్రి నరసింహ తెలిపారు.

రైలు నుంచి జారిపడి.. : తర్లుపాడు: తర్లుపాడు రైల్వేస్టేషన్ సమీపంలో రైలు నుంచి జారి పడి ఓ వృద్ధుడు మృతిచెందాడు. మార్కాపురం రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తర్లుపాడులో ఉంటున్న యాచకుడు బొల్లపల్లి వెంకట సుబ్బయ్య రైలు నుంచి జారి ప్రాణాలు కోల్పోయాడని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో చోదకుడి దుర్మరణం

● ఇద్దరికి తీవ్ర గాయాలు

పొదిలి, న్యూస్‌టుడే: రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో చోదకుడు మృతి చెందగా, ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు..కొమరోలు మండలం అల్లినగర్‌కు చెందిన నాగరాజు(27) ఒంగోలు నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో వస్తున్నారు. మరో వాహనంలో సల్లూరుకు చెందిన ఎం.కోటేశ్వరరావు, ఆయన భార్య రోజా పొదిలి వైపు నుంచి సొంతూరుకు వెళ్తున్నారు. వీరి వాహనాలు తలమల్ల వద్ద ఎదురెదురుగా ఢీకొనడంతో నాగరాజు అక్కడికక్కడే మృతి చెందారు. కోటేశ్వరరావు, రోజాకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 సిబ్బంది పొదిలి సీహెచ్‌సీకి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించారు. నాగరాజు పొక్లెయిన్ చోదకుడిగా పనిచేస్తున్నారు. సంఘటన స్థలాన్ని ఎస్సై సత్యనారాయణ సందర్శించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

నాగరాజు (పాతచిత్రం)

ప్రమాదానికి గురైన యాత్రికుల బస్సు

రక్షణగోడను ఢీకొన్న బస్సు

● స్వాములకు త్రుటిలో తప్పిన ముప్పు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: యాత్రికుల బస్సు అదుపు తప్పి రక్షణ గోడను ఢీకొని..దానిపైనే నిలిచిపోవడంతో త్రుటిలో ముప్పు తప్పింది. ఈ సంఘటన పెద్దదోర్నాల-శ్రీశైలం రహదారిలో అటవీశాఖ చెక్ పోస్టు సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కాకినాడ జిల్లా తునికి చెందిన 40 మంది భవానీ స్వాములు శ్రీశైలానికి బస్సులో బయలుదేరారు. సోమవారం ఉదయం శ్రీశైలం ఘాట్ రోడ్డులోని అటవీ చెక్‌పోస్టు మూలమలుపు వద్ద వారు ప్రయాణిస్తున్న బస్సు బ్రేకులు ఫెయిలయ్యాయి. దీంతో వాహనం అదుపు తప్పి రక్షణ గోడను ఢీకొని దానిపైనే నిలబడిపోయింది. లేకుంటే దాదాపు 30 మీటర్ల లోతున ఉన్న లోయలోకి పడిపోయేది. స్వాములు బస్సు దిగి ప్రాణాలు కాపాడుకున్నారు. క్రేన్ సాయంతో బస్సును రోడ్డుపైకి చేర్చడంతో యాత్రికులంతా శ్రీశైలానికి బయలుదేరారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

PLOT FOR SALE

ఒంగోలు మంగమూరురోడ్డు మిలటరీ కాలనీ ఎక్స్‌టెన్షన్‌లో ఈస్ట్ పేస్ 13 గదులు 16 వెడల్పు 61 లోతు స్థలం అమ్మబడును. సెల్.9247846496.

REAL ESTATE

FLAT FOR SALE

ఒంగోలు NH5 దగ్గర అండర్ కన్‌స్ట్రక్షన్ 2BHK అపార్ట్‌మెంట్ Rs 4500/- SFT లోన్ సౌకర్యం కలదు. సంప్ర: 9490938346.

JOBS

ఫ్యామిలీమార్ట్ సూపర్ మార్కెట్, శారీ షాపుల్లో పని చేయుటకు సేల్స్‌గర్ల్స్, డేటా ఎంట్రీ చేసే వారు కావాలి (గర్ల్స్). అడ్రస్: సాయిబాబా టెంపుల్ రోడ్ OPP: కాంగ్రెస్ పార్టీ ఆఫీసు, 4 రోడ్స్ జంక్షన్ (లాయరుపేట కొంజేడు బస్టాండ్, గద్దలగుంట, మర్రిచెట్టురోడ్స్) ఒంగోలు ప్రకాశం. 9849466026

వృద్ధాశ్రమం నందు పనిచేయుటకు సూపర్‌వైజర్స్ కావలెను. జీతం 15000+ ఉచిత భోజనం+వసతి. కనీస కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిఉండాలి & తోటపని తెలిసినవారు తోటమాలి జాబ్ కొరకు కావలెను. జీతం:15000. Cont: 62811 78484.

ACCOUNTING

Wanted Tally Accountant (Male) 3+ Years Experience. With Computer Knowledge & Accounts. Contact: 9703402722

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మ రియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మార్కాపురం

•మార్కాపురం • గిద్దలూరు • యర్రగొండపాలెం

వసతిగృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

కలెక్టర్ రాజాబాబుతో చర్చిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

ఒంగోలు కలెక్టరేట్: గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి స్థానిక ప్రకాశం భవన్‌లోని ఛాంబర్‌లో సోమవారం కలెక్టర్ పి.రాజాబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని అభివృద్ధి పనులు గురించి చర్చించారు. రాచర్ల మండలం యడవల్లి వద్ద ఎస్టీ సంక్షేమ ప్రభుత్వ వసతిగృహ నిర్మాణం నిమిత్తం డీఎంఎఫ్ నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ మేరకు పనులు వేగవంతానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

భూ సమస్యలు పరిష్కరించండి సారూ..

మార్కాపురం, న్యూస్‌టుడే: భూ సమస్యలపై కాళ్లు అరిగేలా తిరుగుతున్నామని.. సమస్యలను పరిష్కరించాలని అర్జీదారులు మార్కాపురం ఇన్‌ఛార్జి ఉప కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి ఎదుట వాపోయారు. సోమవారం స్థానిక ఉప కలెక్టర్ కార్యాలయంలో మీ కోసం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మార్కాపురం పట్టణంతో పాటు మండలం, డివిజన్‌లోని పలు మండలాల నుంచి 30 వరకు దరఖాస్తులు వచ్చినట్లు కార్యాలయం అధికారులు తెలిపారు. ఎక్కువగా భూ సమస్యలపైన 20 వరకు దరఖాస్తులు వచ్చాయి. ▶ అర్ధవీడు మండలంలోని మావుటూరును ప్రత్యేక పంచాయతీగా ప్రభుత్వం చేయాలని గ్రామస్థులు కోరారు. ▶ రైతు సంఘం జిల్లా కార్యదర్శి గాలి వెంకటరామిరెడ్డి ఉప కలెక్టర్ కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సత్వరమే పరిష్కరించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ▶ మార్కాపురం రైతు సంఘం నాయకుడు ఉడుముల కోటిరెడ్డి మార్కాపురం జిల్లాలో కురిచేడు, దొనకొండ మండలాలను కలపాలని వినతిపత్రం అందజేశారు.

అమరజీవి త్యాగం మరువలేనిది

పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధికారులు

కంభం, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని ఎంపీడీవో వీరభద్రాచారి అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో చిత్రపటానికి, పట్టణంలోని స్మార్ట్ బజార్ వద్ద ఉన్న విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో ఆ సంఘం సభ్యులు ఐతా కృష్ణ, నాదెళ్ల శ్రీనివాసులు, శివ, బాదం కిశోర్, దేవిరెడ్డి నాగేంద్రుడు, తదితరులు పాల్గొన్నారు. ▶ **కొమరోలు గ్రామీణం:** కొమరోలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు సూరె శ్రీనివాసులు ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
▶ **పెద్దదోర్నాల:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాసాచార్యులు, అధ్యాపకులు నివాళి అర్పించారు. ▶పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పబ్బతి సుబ్బారావు, నాయకులు బొగ్గరపు రమేష్, మొగిలి గుప్తా తదితరులు నివాళులర్పించారు.

పెద్దదోర్నాలలో..

ప్రతిభతో రాణింపు.. బహుమతితో గుర్తింపు

బహుమతులు అందజేస్తున్న ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ తిరుమలయ్య, తదితరులు

కంభం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జనరల్ నాలెడ్జ్‌పై పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఎస్.కె.హుమేర నజీన్ (జూనియర్ ఇంటర్), కె.తిరుపతమ్మ (సీనియర్ ఇంటర్), జి.కార్తిక్ (జూనియర్ ఇంటర్) మొదటి మూడు బహుమతులు వరుసగా సాధించారు. వారికి ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ జి.తిరుమలయ్య, అధ్యాపకులు కె.కృష్ణయ్య, తిరుపాల్, నాయబ్ రసూల్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.
▶ **మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే:** పట్టణంలోని సాయిబాలాజీ పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో సోమవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. 'జనరల్ నాలెడ్జ్'పై ఇచ్చిన ప్రశ్నలకు విద్యార్థులు అత్యధిక మంది పాల్గొని సమాధానాలు రాశారు. సయ్యద్ అయేషా(ప్రథమ) టి.మల్లి(ద్వితీయ) అను దీక్షిత, ఎస్‌డి.ఆయేషాలు(తృతీయ) బహుమతులు గెలుచుకున్నారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ ఎస్‌డి.మస్తాన్‌వలి, సిబ్బంది బహుమతులు అందజేసి అభినందించారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న సాయిబాలాజీ పాఠశాల సిబ్బంది

కూటమి పాలనలో జిల్లా కల సాకారం

పొదిలి, న్యూస్‌టుడే: కూటమి పాలనలో మార్కాపురం జిల్లా కల సాకారమైందని తెదేపా నాయకులు అన్నారు. సోమవారం అన్నవరం గ్రామ పంచాయతీలో తెదేపా ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే కె.నారాయణరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు డి.అంజిరెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ సయ్యద్ ఇమాంసాహెబ్, నాయకులు స్వర్ణ గీత, వెంకటేశ్వర్‌రెడ్డి, యల్లమంద పాల్గొన్నారు. ▶ **కొనకనమిట్ల:** పశ్చిమ ప్రాంత అభివృద్ధి ప్రత్యేక జిల్లాతోనే సాధ్యమని తెదేపా నాయకులు అన్నారు. సోమవారం నాగిరెడ్డిపల్లి గ్రామంలో తెదేపా నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే నారాయణరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు బాబురావు, బాషాపతి నాయుడు పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్.. అప్రమత్తత అవసరం

☛ 'న్యూస్‌టుడే'తో.. డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.పి.బి.మనష్షే

ముఖాముఖి

స్క్రబ్ టైఫస్ వ్యాధి గురించి ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ముందు జాగ్రత్తగా అప్రమత్తంగా ఉంటే చాలని మార్కాపురం డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ పి.బి.మనష్షే అన్నారు. పశ్చిమ ప్రకాశం పరిధిలోని యర్రగొండపాలెంలో ఓ మహిళ స్క్రబ్ టైఫస్‌తో ఇటీవలే గుంటూరు జీజీహెచ్‌లో మృతి చెందింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ప్రభుత్వ ఆసుపత్రులలో మందులున్నాయా లేవా వంటి విషయాలపై మార్కాపురం డిప్యూటీ డీఎంహెచ్‌వోతో 'న్యూస్‌టుడే' ముఖాముఖి నిర్వహించింది. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

\- న్యూస్‌టుడే, మార్కాపురం

నల్లిని పోలిన కీటకం కుట్టడమే కారణం..

స్క్రబ్ టైఫస్ అనే వ్యాధి నల్లిని పోలిన చిన్న కీటకం కుడితే శరీరంలో బ్యాక్టీరియా పెరిగి స్క్రబ్ టైఫస్‌గా మారుతుంది. చివరకు మలేరియా, టైఫాయిడ్ మాదిరి లక్షణాలు కనిపిస్తాయి. ఈ కీటకం ఎక్కువగా గడ్డి మైదానాలు, పొలాలు, అపరిశుభ్రంగా బాగా గడ్డి పెరిగిన ప్రాంతాల్లో ఉంటుంది.

ఇంటింటికీ వెళ్లి వైద్య సిబ్బంది సర్వే ..

మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు నియోజక వర్గాల పరిధిలో ఉన్న 32 ప్రాథమిక ఆరోగ్య కేంద్రా పరిధిలోని వైద్యులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు అందరూ ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్నారు. ఈ సర్వేలో ఎవరైనా జ్వరాలతో బాధపడుతుంటే నమోదు చేసుకుని చికిత్స అందిస్తారు. నూతనంగా వస్తున్న స్క్రబ్ టైఫస్ వ్యాధితో పాటు మలేరియా, ఇతర విష జ్వరాలపై అవగాహన కల్పిస్తున్నాం.

కుక్కకాటు.. పాము కాటుకూ తగినన్ని మందులు

మార్కాపురం పశ్చిమ ప్రాంతంలో ఇటీవల కాలంలో కుక్కల బెడద ఎక్కువగా ఉన్నందున యాంటీ రేబిస్ టీకాలు తగినన్ని అందుబాటులో ఉన్నాయి. వ్యవసాయ పనుల నేపథ్యంలో పాముల సంచారం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి పాము కాటు మందులు కూడా సిద్ధంగా ఉంచాం. డివిజన్‌లో మందుల కొరత ఏమీ లేదు. 170 రకాల మందులు అందుబాటులో ఉన్నాయి. ఎవరైనా కుక్క, పాము కాటుకు గురైతే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వెళ్లి చికిత్స చేయించుకోవచ్చు.

స్థలం కబ్జాకు యత్నం

ధ్వంసం చేసిన కంచె

న్యూస్‌టుడే, మార్కాపురం అర్బన్: తర్లుపాడు రోడ్డులోని అల్లూరి పోలేరమ్మ దేవస్థానం పక్కన ఉన్న మూడు వేల గజాల స్థలంలో కొద్ది రోజులుగా తీవ్ర వివాదం నడుస్తోంది. గిద్దలూరు ప్రాంతానికి చెందిన పలువురు ఆర్మీ విశ్రాంత ఉద్యోగులతో పాటు మరి కొందరు 2015లో స్థలాలు కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఈభూమికి సంబంధించి ఒంగోలు ప్రాంతానికి చెందిన గూడ రామిరెడ్డి అనే వ్యక్తితో వివాదం నడుస్తున్నట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ వ్యక్తి స్థానికంగా ఉండే అధికార పార్టీ నాయకుడిని సంప్రదించారు. దీంతో రెండు రోజుల క్రితం రాత్రికి రాత్రే వివాదాస్పద భూమిలో బోరు వేయడంతో పాటు చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న బాధితులు కంచె ధ్వంసం చేశారు. అధికార పార్టీ నాయకుల అండదండలతో తమ భూములు కబ్జా చేస్తున్నారని సోమవారం బాధితులు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు ఫిర్యాదు చేశారు.

ఉపాధ్యాయుల మానసిక వికాసానికే క్రీడలు

ఉపాధ్యాయుల క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి, తదితరులు

మార్కాపురం పట్టణం: ఉపాధ్యాయుల మానసిక వికాసాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం మొట్టమొదటిసారిగా వారికి క్రీడా పోటీలు ప్రారంభించడం అభినందనీయమని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని జడ్పీబాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ఆయన డివిజన్ స్థాయి త్రోబాల్, క్రికెట్ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఎంఈవో కె.శర్వాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.
పొదిలి: పొదిలిలో సోమవారం జరిగిన డివిజన్‌స్థాయి త్రోబాల్ పోటీల్లో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సత్తాచాటారు. మహిళల త్రోబాల్ పోటీలకు 11 మండలాల నుంచి డివిజన్ స్థాయికి ఎంపికైన జట్లలో ఆరు జట్లు బరిలోకి దిగాయి. పొదిలి, దర్శి, దొనకొండ, కురిచేడు, కొనకనమిట్ల, కనిగిరి జట్లు పోటీపడ్డాయి. తుదిపోరులో దర్శి-దొనకొండ పోటీపడగా దర్శి జట్టు విన్నర్‌గా, దొనకొండ జట్టు రన్నర్‌గా నిలిచింది. వీరికి బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరిమున్‌బీబీ, పొదిలి ఎంఈవో-1 నాగలక్ష్మి, పీడీ ఓడి.షకీలా చేతుల మీదుగా కప్పులు అందజేశారు.

క్రికెట్ విజేత కొనకనమిట్ల జట్టు..

పురుషులకు జరిగిన క్రికెట్ పోటీల్లో కొనకనమిట్ల జట్టు విజేతగా నిలిచింది. బ్యాటింగ్ చేసిన కొనకనమిట్ల జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 162 పరుగులు చేసింది. పొన్నలూరు జట్టు 62 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది.

మహిళల త్రోబాల్ పోటీల్లో పాల్గొన్న టీచర్లు

రూ.2 కోట్ల ప్రగతి పనులకు శంకుస్థాపన

భూమి పూజ చేస్తున్న ఎరిక్షన్‌బాబు

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం మౌలిక వసతులను కల్పించటంలో ముందుందని తెదేపా ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. సోమవారం రూ.2కోట్లతో నిర్మించనున్న యర్రగొండపాలెం నుంచి గంజివారిపల్లె మరమ్మతుల కింద 12 కి.మీ బీటీ రోడ్డు, వెంకటాద్రిపాలెంలో సీసీ రోడ్డులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిట్యాల వెంగళరెడ్డి, మాజీ సర్పంచి సత్యనారాయణగౌడ్, సుబ్రహ్మణ్యం, వెంకటకోటయ్య పాల్గొన్నారు.

మురుగు తొలగించేందుకు చర్యలు

బేస్తవారపేట, న్యూస్‌టుడే: మండలంలోని జే.సి అగ్రహారంలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యపై గ్రామస్థులు మీకోసం గ్రీవెన్స్‌లో అర్జీ అందజేసిన నేపథ్యంలో ఎంపీడీవో రంగనాయకులు సోమవారం ఆ గ్రామాన్ని అధికారులతో కలిసి సందర్శించారు. గ్రామంలో పక్కా కాలువలు లేని కారణంగా మురుగంతా రహదారుల వెంబడి పారుతోందని ఆ సమస్యపై తాత్కాలిక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం జే.సి అగ్రహారం, పిటికాయగుళ్ల సచివాలయాలను సందర్శించి పలు రిజిస్టర్లను తనిఖీ చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిద్దలూరు పట్టణం : 8008574135
యర్రగొండపాలెం : 8008552658

కొనకనమిట్ల, న్యూస్‌టుడే:

?: మండలంలోని పాఠశాలకు వెళ్లే రహదారి పక్కన వ్యర్థాలతో నిండి దుర్వాసనస్తోంది. దీని వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి పక్కన ఎవరూ చెత్త వేయకుండా చూడాలి. **– కాశయ్య, ఎదురాళ్లపాడు**

✓: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం. **– శ్రీదేవి, ఈవోపీఆర్డీ.**

పెద్దారవీడు, న్యూస్‌టుడే

?: గ్రామంలోని వీధుల్లో స్తంభాలకు విద్యుత్తు దీపాలు వెలగకపోవడంతో వీధుల్లో నడిచే ప్రజలకి ఇబ్బందిగా ఉంటోంది. సమస్యను పరిష్కరించగలరు. **– పి.గంగయ్య, సానికవరం**

✓: గ్రామంలో పర్యటించి రెండు రోజుల్లో కొత్త విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేస్తాం. **– శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో.**

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే:

?: మార్కాపురం నుంచి ఒంగోలు వెళ్లే రహదారిలో చెరువుకట్టపై రోడ్డు మరమ్మతులకు గురై గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ద్విచక్రవాహనదారులు, ఆటోల్లో ప్రయాణించే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గుంతలు పూడ్చివేయాలి **– రమణ, రాయవరం**

✓: త్వరలోనే చెరువుకట్టపై ఉన్న రహదారి మరమ్మతులు చేసి ఇబ్బందులు తొలగిస్తాం **– షబ్బీర్, ఆర్అండ్‌బీ ఏఈ(ఇన్‌ఛార్జి), మార్కాపురం.**

కంభం, న్యూస్‌టుడే

?: కంభం చెరువు కట్టకు వెళ్లే దారిలో అలుగు వాగు వంతెన వద్ద రహదారి కోతకు గురైంది. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోంది. రోడ్డుకు మరమ్మతులు చేయించండి. **– శ్రీనివాసులు, వాహనదారుడు**

✓: ఇటీవల వాగు ఉద్ధృతంగా ప్రవహించడంతో రోడ్డు దెబ్బతిన్నది. బాగు చేయించేందుకు చర్యలు తీసుకుంటాం. **– పాపారావు, రహదారులు, భవనాల శాఖ జేఈ, కంభం**

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: కొనకనమిట్ల మండలంలోని చిన్నారికట్ల, గొట్లగట్టు, కొనకనమిట్ల, చౌటపల్లి విద్యుత్తు ఉప కేంద్రాల పరిధిలోని గ్రామాల్లో మంగళవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఇన్‌ఛార్జ్ ఏఈ రమణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.
అర్థవీడు: మండలంలోని నాలుగు విద్యుత్తు ఉపకేంద్రాల్లో 11 కేవీ విద్యుత్తు సరఫరాకు నేడు అంతరాయం ఉంటుందని కంభం ఏడీఏ శ్రీనివాసరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

నీటి వనరులను రక్షిద్దాం

జల సురక్ష మాసాన్ని పురస్కరించుకుని కంభం మండలంలోని లింగాపురం గ్రామంలో సోమవారం అధికారులు నీటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వీరభద్రాచారి మాట్లాడుతూ నీటి వనరులను అపరిశుభ్రం చేయకుండా రక్షించాలని సూచించారు. మంచినీటి ట్యాంకులను బాగు చేయించారు. మండల పరిషత్తు పాఠశాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రవీంద్రారెడ్డి, సర్పంచి నాగార్జునరెడ్డి పాల్గొన్నారు. **– న్యూస్‌టుడే, కంభం**

గుంతలమయం.. మరమ్మతులు ముఖ్యం

కంభం మండలంలోని గోవిందాపురం వెళ్లే రహదారి గుంతలమయంగా మారింది. దేవనగరం నుంచి గ్రామం వరకూ గుంతలతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు 3 కిలో మీటర్ల మేర గుంతలు ఏర్పడినా అధికారులు స్పందించి మరమ్మతులు చేయించడం లేదని ప్రజలు వాపోతున్నారు. దారిని బాగు చేయించేందుకు ప్రతిపాదనలు పంపిస్తామని పంచాయతీ రాజ్ జేఈ సుబ్బారెడ్డి తెలిపారు. **– న్యూస్‌టుడే, కంభం**

గణితంలో రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి

మార్కాపురం పట్టణం: రాష్ట్రస్థాయి గణిత పోటీల్లో పట్టణంలోని జడ్పీబాలుర ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి భానుసాకేత్ సత్తాచాటినట్లు ప్రధానోపాధ్యాయులు ఎం.చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 13, 14వ తేదీల్లో విజయవాడలో నిర్వహించిన 'మ్యాథమెటిక్స్ ఫెయిర్'లో భానుసాకేత్ రూపొందించిన 'పైథాగర్ థియరం' అత్యధిక మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో పాటు పాఠశాల సిబ్బంది విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించి రూ.2500లను అందజేశారు. పాఠశాలకు చెందిన మరో విద్యార్థి సి.హరికిరణ్ రాష్ట్రస్థాయి కౌశల్ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు.

ప్రజా విజ్ఞప్తుల వేదికలో అర్జీల స్వీకరణ

కొమరోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రస్తుత కూటమి ప్రభుత్వం గ్రామ స్థాయిలో నెలకొన్న చిన్నపాటి సమస్యలు కూడా వదలకుండా పరిష్కరించేదిశగా కృషి చేస్తున్నట్లు తెదేపా నియోజకవర్గ నాయకులు ముత్తుముల కృష్ణ కిశోర్ రెడ్డి తెలిపారు. కొమరోలులోని కొమరోలు సహకార సంఘ అధ్యక్షుడు సంజీవ రెడ్డి గృహంలో నిర్వహించిన ప్రజా విజ్ఞప్తుల వేదికలో అర్జీలను స్వీకరించి మాట్లాడారు.

అర్జీలు స్వీకరిస్తున్న కృష్ణ కిశోర్ రెడ్డి

కార్మికుల గోడు పట్టని ప్రభుత్వాలు: సీఐటీయూ

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రఫీ

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: పాలక వర్గాలు కార్మికుల సమస్యలు పట్టించుకోవడం లేదని దీంతో సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటాలు చేయాల్సి వస్తోందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు డీకేఎం.రఫీ అన్నారు. సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభలు ఈ నెల30 నుంచి జనవరి 4 వరకు విశాఖలో జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా కార్మికులతో కలిసి వివిధ కూడళ్లలో సీఐటీయూ జెండాను ఎగరవేశారు. ప్రభుత్వ వైద్యశాల వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. లేబర్ కోడ్‌లతో ఎదురయ్యే ఇక్కట్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ, ఆశ, పంచాయతీ, వైద్యశాల వర్కర్లు పాల్గొన్నారు.
▶ **గిద్దలూరు పట్టణం:** ఈనెల 31వ తేదీ విశాఖపట్నంలో జరగనున్న సీటు మహాసభలను జయప్రదం చేయాలని సీటు మండల కన్వీనర్ బి.నరసింహులు కోరారు. ఆయన సోమవారం పురపాలక కార్యాలయం ఎదుట సీటు జెండా ఆవిష్కరించి మాట్లాడారు.

ప్రణాళిక లోపం.. స్వచ్ఛతకు దూరం

☛ గ్రామాల్లో రహదారులు, కాలువల వెంబడి పేరుకుంటున్న వ్యర్థాల గుట్టలు

న్యూస్‌టుడే, బేస్తవారపేట

డివిజన్లోని గ్రామాల్లో స్వచ్ఛత నెలకొల్పేందుకు క్షేత్రస్థాయిలో అనేక సమస్యలు వెంటాడుతున్నాయి. వీటిని సాధించేందుకు సరైన ప్రణాళికలు లేకపోవడంతో వ్యర్థాలన్నీ ఎక్కడికక్కడ గుట్టలుగా దర్శనమిస్తున్నాయి.

డంపింగ్ యార్డులకు తరలించకుండా..

మండల పరిధిలో పలు గ్రామాల్లో రహదారులే డంపింగ్ యార్డులుగా మారుతున్నాయి. ఇళ్ల నుంచి సేకరించిన చెత్తనంతా సిబ్బంది గొట్టమిండ్ల సమీపంలో పారబోస్తున్నారు.
▶ బేస్తవారపేట పంచాయతీలో ఇళ్ల నుంచి సేకరించిన వ్యర్థాలను పంచాయతీ సిబ్బంది కలగొట్ల వద్ద ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డుకు తరలించాల్సి ఉన్నా అది దూరంగా ఉందనే కారణంతో అక్కడికి తరలించకుండా ఉప్పు వాగు వంతెన కింద కుప్పలుగా వేస్తూ అక్కడే మంట పెట్టి కాలుస్తున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా డంపింగ్‌యార్డ్‌ను తలపిస్తోంది. దీంతో పాటు పలువురు వ్యాపారులు, స్థానికులు చెత్తనంతా తెచ్చి ఉప్పువాగు వంతెన, గీతా మందిరం, చీతిరాల కతువ వెంబడి పారబోస్తున్నారు. దీంతో వాటి నుంచి వచ్చే దుర్వాసనతో ఆయా ప్రాంతాల ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు.

ఫలించని స్వచ్ఛతాహీ సేవ..

గ్రామాల్లో నివాసాలు, కార్యాలయాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడో శనివారం 'స్వచ్ఛతాహీ సేవా' కార్యక్రమం పేరుతో పారిశుద్ధ్యంపై పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నా.. అవి పూర్తి స్థాయిలో ఫలితాలు ఇవ్వడం లేదు.

చీతిరాల కతువ వద్ద పేరుకున్న వ్యర్థాలు

చర్యలు తీసుకుంటాం..

రహదారులు, పంటకాలు, కతువల వెంబడి ఉన్న చెత్త కుప్పలను తొలగించాలని ఆయా పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇస్తాం. పట్టణంలో ఉప్పు వాగు వంతెన, గీతా మందిరం వద్ద, చీతిరాల కతువ తదితర ప్రాంతాల్లో మరోమారు చెత్త వేయకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటాం. హెచ్చరిక బోర్డులను సైతం ఏర్పాటు చేయిస్తాం.
– షేక్.జిలానిబాషా, ఈవోపీఆర్డీ, బేస్తవారపేట

అనుమతులుంటేనే మట్టి, ఇసుక సరఫరా

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం భూగర్భ- గనులశాఖ కార్యాలయం పరిధిలో ఎవరైనా అనుమతులు లేకుండా మట్టి, ఇసుక సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏడీ డి.రవిప్రసాద్ అన్నారు. అనుమతులు తప్పనిసరి అన్నారు. మార్కాపురం భూగర్భ-గనులశాఖ ఏడీగా ఇప్పటి వరకు ఇన్‌ఛార్జిగా కార్యాలయంలోని సీనియర్ అధికారి పోలిరెడ్డి బాధ్యతలు పర్యవేక్షిస్తున్నారు. ప్రభుత్వం సోమవారం భీమవరంలో ఏడీగా విధులు నిర్వహిస్తున్న డి.రవిప్రసాద్‌ను మార్కాపురం ఏడీగా బదిలీ చేయడంతో ఆయన విధుల్లో చేరారు.

కరాటే పోటీల్లో సంజీవని గురుకులం ప్రతిభ

గిద్దలూరు పట్టణం: హైదరాబాద్‌లో ఈనెల 14వ తేదీన జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో గిద్దలూరు సంజీవని గురుకుల ఆశ్రమ విద్యార్థులు ప్రతిభ చాటారు. బి.బ్లెసి, కీర్తి, పూజశ్రీ, పద్మశ్రీ, రంగ పూజిత, నాగమ్మ, రాజ్ ప్రకాష్, రిత్విక్‌లు కటాస్ స్పారింగ్ విభాగంలో బంగారు పథకాలు సాధించారు. వారిని ఆశ్రమ నిర్వాహకుడు రాజశేఖర్, కరాటే మాస్టర్ భూతరాజు శ్రీనివాసులు అభినందించారు.

మాట్లాడుతున్న వైద్యురాలు పర్వీన్

పల్స్‌పోలియోకు అందరూ సహకరించాలి

కంభం, న్యూస్‌టుడే: పల్స్‌పోలియో విజయవంతానికి అందరి సహకారం అవసరమని వైద్యులు షేక్.పర్వీన్, రమేష్ అన్నారు. మండలంలోని తురిమెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో సోమవారం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ఆమె మాట్లాడారు. హెల్త్ అధికారి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వంద రోజుల ప్రణాళికను సద్వినియోగం చేసుకోండి

పుల్లలచెరువు,: పదోతరగతి చదివే విద్యార్థులు 100 రోజుల ప్రణాళికను సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంఈవో ఇందిరా ప్రసాద్ సూచించారు. మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్, పి.వి.పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆమె సోమవారం తనిఖీ చేశారు. అనంతరం మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్

కంభం, న్యూస్‌టుడే : మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకొని జనవరి 4 నుంచి 18వ తేదీ వరకూ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తారు. ఈ విషయాన్ని మార్కాపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ కమిటీ నిర్వాహకులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

కంభం, న్యూస్‌టుడే: చిన్ని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో మార్కాపురం కమలా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ సహకారంతో స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు సోమవారం స్టడీ మెటీరియల్‌ను ఎంపీడీవో వెంకట్రామిరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి.ఎల్.రామానాయక్, సొసైటీ అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

మెహిందీ... ఉపాధి బాగుంది!

◆ కనిగిరి పట్టణ యువతుల వినూత్నబాట

న్యూస్‌టుడే - కనిగిరి

మారిన కాలానికి అనుగుణంగా పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాల్లో మెహిందీ అన్నది ఓ భాగంగా మారింది. దీనినే ఉపాధి అవకాశంగా మలుచుకుని రాణిస్తున్నారు... కనిగిరి పట్టణానికి చెందిన పలువురు యువతులు, మహిళలు. ఇందుకోసం ప్రత్యేకంగా శిక్షణ కేంద్రాలు సైతం వెలుస్తుండడం విశేషం.

మెహిందీలో శిక్షణ పొందుతున్న యువతులు

అభిరుచులకు అనుగుణంగా...

కాగితంపై సాధన చేస్తూ...

పట్టణంలో ప్రస్తుతం యాభై మందికి పైగా మెహిందీ డిజైనర్లు ఉండడం గమనార్హం. కనిగిరితో పాటు పరిసర మండలాల్లో ఎక్కడ శుభకార్యం జరిగినా మెహిందీ వేడుకకు వీరిని పిలుస్తున్నారు. సీజన్‌ను బట్టి వీరికి చేతి నిండా పని దొరుకుతోంది. అతివల అభిరుచులకు అనుగుణంగా అరబిక్, పంజాబీ, ఆంధ్రా, ఇండియన్ తదితర రకాల డిజైన్లు వేస్తున్నారు. డిజైన్‌ను బట్టి రూ.500 నుంచి రూ.5 వేల వరకు ఆదాయం పొందుతున్నారు. ఈ రంగంలో శిక్షణ ఇచ్చేందుకు పట్టణంలో ప్రత్యేక కేంద్రాలు సైతం ఉన్నాయి. 'ఔత్సాహిక గృహిణులు, యువతులతో పాటు విద్యార్థినులు ఎక్కువగా శిక్షణకు వస్తున్నారని... తద్వారా వారు చదువుకుంటూనే కొంత ఆదాయం పొందేందుకు వీలవుతోంద'ని వివరించారు ఓ శిక్షణ కేంద్రం నిర్వాహకురాలు బి.సుమ. పట్టణంతో పాటు పామూరు, సీఎస్‌పురం, టంగుటూరు తదితర ప్రాంతాల్లో జరిగే వేడుకలకూ ఇక్కడి నుంచి మెహిందీ డిజైనర్లు వెళ్తున్నట్లు చెప్పారు.

కనిగిరి

● కనిగిరి ● దర్శి ● కొండపి

ర్యాలీలో పాల్గొన్న ఈఈ ఉమాకాంత్, విద్యుత్తు ఉద్యోగులు

విద్యుత్తు పొదుపు అందరి బాధ్యత

కనిగిరి, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరు విద్యుత్తు పొదుపు పాటించడం ద్వారా భవిష్యత్తు తరాలకు వెలుగులు పంచవచ్చని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. జాతీయ ఇందన పొదుపు వారోత్సవాల సందర్భంగా విద్యుత్తు అధికారులు, ఉద్యోగులు కనిగిరి పట్టణంలో సోమవారం నిర్వహించిన అవగాహన ర్యాలీలో మాట్లాడారు. ఇళ్లల్లో అవసరం మేరకే ఫ్యాన్లు, ఏసీలు, విద్యుత్తు గృహోపకరణాలు వినియోగించాలన్నారు. ఈఈ ఉమాకాంత్, ఏఈలు నవీన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

స్క్రబ్ టైఫస్ కేసులతో అప్రమత్తం

న్యూస్‌టుడే - తాళ్లూరు, ముండ్లమూరు

దర్శి నియోజకవర్గంలో స్క్రబ్ టైఫస్ కేసులు వెలుగు చూస్తుండడంతో వైద్యశాఖ అప్రమత్తమైంది. ముండ్లమూరు మండలం పెద ఉల్లగల్లులో గత నెలలో ఇద్దరు, ఇటీవల మరో మహిళ ఈ వ్యాధి బారిన పడి... ఒంగోలు రిమ్స్‌లో చికిత్సతో కోలుకున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు, వైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించి వ్యాధిపై అవగాహన కల్పిస్తూ... తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేస్తున్నారు.

తూర్పుగంగవరంలో రహదారిపైనే మురుగు

పరిసరాల శుభ్రతపై దృష్టి

దర్శి సీహెచ్‌సీతో పాటు నియోజకవర్గంలోని అయిదు మండలాల్లో మరో ఏడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలున్నాయి. వీటిలో రోజువారీ ఓపీ మొత్తంగా 800కు పైగా ఉంటోంది. ఇందులో జలుబు, దగ్గు, జ్వరం కేసులు 350కి పైగా ఉంటున్నాయి. అనుమానిత లక్షణాలున్న వారిని ఒంగోలుకు రిఫర్ చేస్తున్నారు. వాతావరణ మార్పులు, పొలాల్లో ఉండే ఓ రకమైన కీటకాలు స్క్రబ్ టైఫస్‌కు కారణమని చెబుతూ ఆయా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పరిసరాల పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ సిబ్బందికి సూచిస్తున్నారు. మురుగు నిల్వ లేకుండా చూడాలని, ప్రధాన వీధులు, కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని చెబుతున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులూ ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

పీపీపీతో పేదలకు వైద్యవిద్య దూరం

కనిగిరి, న్యూస్‌టుడే: పీపీపీ విధానంలో వైద్య కళాశాలల నిర్వహణతో పేద విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షలా మారుతుందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు సయ్యద్ యాసిన్ తెలిపారు. దర్శి చెంచయ్య భవన్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మార్కాపురంతో సహా ఇతర ప్రాంతాల్లోని వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు 18న మార్కాపురంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు పోతుల ప్రభాకర్, బాలిరెడ్డి, రామారావు, సుబ్బారావు, పూర్ణచంద్రరాజు, గులాం తదితరులు పాల్గొన్నారు.

గొట్టిపాటి లక్ష్మితో సుచిత్ర భేటీ

తాళ్లూరు, న్యూస్‌టుడే: జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్ పర్సన్‌ నియమితులైన ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరి... తెదేపా దర్శి నియోజకవర్గ బాధ్యులు గొట్టిపాటి లక్ష్మిని సోమవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సుచిత్రను అభినందించి సత్కరించారు.

గోకులం పనులకు శంకుస్థాపన

పామూరు, న్యూస్‌టుడే: రఘునాధపురంలో ఏర్పాటు చేస్తున్న గోకులం షెడ్ పనులకు తెదేపా రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల విభాగం ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ సోమవారం శంకుస్థాపన చేశారు. సర్పంచి ఎర్రగొళ్ల బాల, స్థానికులు పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వల్లూరమ్మ సేవలో నేతలు

టంగుటూరు: ప్రముఖ పుణ్యక్షేత్రం వల్లూరమ్మ ఆలయంలో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి... సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వారికి పూర్ణకుంభం, మేళతాళాలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం సత్కరించారు. ఆలయ ఛైర్మన్ బొజ్జా శ్రీనివాసరావు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే: ఒంగోలు గ్రామీణం: కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కలెక్టర్ పి.రాజాబాబును సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు.

పూజలో పాల్గొన్న మంత్రి స్వామి, ఎమ్మెల్యే ఉగ్ర

ట్రోఫీ అందుకుంటున్న దర్శి ఉపాధ్యాయినుల జట్టు

క్రికెట్ పోటీలు ప్రారంభించి బ్యాటింగ్ చేస్తున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

ఉపాధ్యాయుల ఆటలు అదరహో!

కనిగిరి, న్యూస్‌టుడే: కనిగిరి డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం నిర్వహించిన డివిజన్ స్థాయి ప్రభుత్వ ఉపాధ్యాయుల క్రికెట్ పోటీలు ఉత్సాహంగా సాగాయి. ఏడు మండలాల నుంచి జట్లు పోటీ పడ్డాయి. ముందుగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. కొద్ది సేపు ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. ఉపాధ్యాయుల మధ్య స్నేహ సంబంధాలు మరింతగా పెరిగేందుకు ఈ పోటీలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. అనంతరం జరిగిన మ్యాచ్‌ల్లో ఆయా జట్లు పోటాపోటీగా తలపడ్డాయి. ఎంఈవోలు ఉడుమల నారాయణరెడ్డి, రాచగుండ్ల శ్రీనివాసరావు, దాసు ప్రసాద్, జగన్నాథం ప్రసాదరావు, దేవిరెడ్డి రామిరెడ్డి పర్యవేక్షించారు.

త్రోబాల్ విజేత దర్శి : దర్శి, న్యూస్‌టుడే: పొదిలి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం నిర్వహించిన కనిగిరి డివిజన్ స్థాయి త్రోబాల్ పోటీల్లో దర్శి మండల ఉపాధ్యాయుల జట్టు విజేతగా నిలిచింది. క్వార్టర్స్‌లో కురిచేడు, సెమీస్‌లో కొనకనమిట్ల, ఫైనల్స్‌లో దొనకొండ జట్లను ఓడించి... జయకేతనం ఎగురవేసింది. ఒంగోలులో జరిగే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొననుంది. ఎంఈవో-2 రమాదేవి జట్టు సభ్యులను అభినందించారు.

అమరజీవి త్యాగం స్ఫూర్తిదాయకం

అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం అందరికీ స్ఫూర్తిదాయకమని వక్తలు పేర్కొన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా వివిధ కార్యాలయాలు, సంస్థలు, సంఘాలు, విద్యాలయాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. దర్శి వ్యవసాయ పరిశోధనాస్థానంలో ప్రధాన శాస్త్రవేత్తలు డా.సంధ్యారాణి, డా.వరప్రసాద్ ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. ● తాళ్లూరు మండల కార్యాలయాల సముదాయంలోని విగ్రహానికి సీపీ బ్రౌన్ సేవా సమితి అధ్యక్షుడు ఐ.లక్ష్మిరెడ్డి నేతృత్వంలో ఆర్యవైశ్య ప్రముఖులు, వ్యాపారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ● కనిగిరిలోని అమరావతి మైదానంలో నిర్వహించిన పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడారు. వారి త్యాగాలను కీర్తించారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం, తెదేపా నాయకులు పాల్గొన్నారు. ● ముండ్లమూరు, మర్రిపూడి, పామూరు తదితర ప్రాంతాల్లో స్థానిక ప్రముఖులు, అధికారుల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. - న్యూస్‌టుడే బృందం

పదమటిపల్లిలో అమరజీవి విగ్రహం వద్ద అంజలి ఘటిస్తున్న అధికారులు, విద్యార్థులు

ఆపన్నులకు దుప్పట్ల పంపిణీ

పీసీపల్లి, న్యూస్‌టుడే: నేరేడుపల్లిలోని దళిత, సంచార జాతులకు చెందిన యాభై కుటుంబాలకు రూ.పాతిక వేల విలువైన దుప్పట్లను సోమవారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన రైల్వే ఉద్యోగి చంద్రయ్య సహోద్యోగులతో కలిసి వీటిని సమకూర్చారు. పిల్లలను పాఠశాలలకు పంపించాలని ఆయా కుటుంబాల వారికి... సర్పంచి మల్లికార్జున, విశ్రాంత ఉపాధ్యాయుడు మాలకొండారెడ్డి, జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్యాంప్రసాద్ కోరారు. చదువు వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఉపాధ్యాయుడు సాధు శ్రీను, పంచాయతీ కార్యదర్శి అంకిరెడ్డి, గ్రామస్థులు మాలకొండయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

దుప్పట్లు అందజేస్తున్న విశ్రాంత ఉపాధ్యాయుడు మాలకొండారెడ్డి

పామూరులో దస్త్రాలు పరిశీలిస్తున్న అధికారులు

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

పామూరు, పీసీపల్లి - న్యూస్‌టుడే: అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రత్యేక తనిఖీ బృందం అధికారి, దర్శి ఏడీఏ బాలాజీ నాయక్ హెచ్చరించారు. పామూరు, పీసీపల్లిలోని పలు ఎరువుల దుకాణాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లు, బిల్లు పుస్తకాలు పరిశీలించారు. తగిన పత్రాలు లేకపోవడంతో పీసీపల్లిలోని ఓ దుకాణంలో రూ.60,385 వేల విలువైన ఎరువుల విక్రయాలను నిలుపుదల చేశారు. ఏవోలు అబ్రహం లింకన్, ఎన్.రంగాకృష్ణ, ఏఈవో మాల్యాద్రి పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌ల రద్దుకు డిమాండు

కురిచేడు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ నాగమల్లేశ్వరి డిమాండ్ చేశారు. సోమవారం... కురిచేడు పంచాయతీ కార్యాలయం వద్ద సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, దీర్ఘకాలపు గ్రాట్యుటీతో పాటు సమ్మె చేసే హక్కు సైతం లేకుండా వాటిని తీసుకువచ్చారని విమర్శించారు. లక్ష్మయ్య, పాపయ్య, వాణి, గౌసియా, అంజలి, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

భూసర్వే, పాస్ పుస్తకాలకు వినతులు

తాళ్లూరు, న్యూస్‌టుడే: రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నాలుగు అర్జీలు వచ్చినట్లు తహసీల్దారు బీవీ రమణారావు తెలిపారు. భూముల సర్వేకు రెండు, పట్టాదారు పాస్ పుస్తకాలకు మరో రెండు వినతులు వచ్చాయన్నారు. వీలైనంత త్వరలో వాటిని పరిష్కరిస్తామని చెప్పారు. డీటీ ఫణీంద్ర, ఇతర అధికారులు, సీనియర్ వీఆర్వో పి.చంద్ర పాల్గొన్నారు.

ఇరుముళ్లు కడుతున్న గురుస్వాములు

మార్మోగిన మణికంఠుడి నామస్మరణ

తాళ్లూరు, న్యూస్‌టుడే: నాగంబొట్లపాలెంలో 120 మందిపైగా భక్తులు అయ్యప్ప దీక్షాధారులు శబరిమలకు సోమవారం పయనమయ్యారు. ఈ సందర్భంగా గురుస్వాముల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి... ఇరుముళ్లు కట్టారు. బంధుమిత్రుల రాకతో సందడి నెలకొంది. మణికంఠుడి నామస్మరణతో ఆ ప్రాంగణం మార్మోగింది.

ఇన్‌ఛార్జి తహసీల్దారుగా రమణారావు

ముండ్లమూరు: తాళ్లూరు మండల తహసీల్దారు బి.వి.రమణారావు... ముండ్లమూరు ఇన్‌ఛార్జి తహసీల్దారుగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత తహసీల్దారు ఎల్.లక్ష్మీనారాయణ దీర్ఘకాలిక సెలవుపై వెళ్లడంతో ఆయనకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. కార్యాలయ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

వసతి గృహ సమస్యలు పరిష్కరిస్తాం

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: మెనూ ప్రకారమే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దారు నాగుల్ మీరా పేర్కొన్నారు. హెచ్ఎంపాడు ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సోమవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి దుప్పట్లు సక్రమంగా అందించారా లేదా, భోజనం మెనూ అమలు తదితరాలపై ఆరా తీశారు. అద్దె భవనంలో కిటికీలు తలుపులు సరిగా లేవని, నీటి సమస్య ఉందని తెలిపారు. పరీక్షలు సమీపిస్తున్నందున ట్యూటర్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. పక్కా భవనం నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని... స్థల సేకరణ జరుగుతోందని చెప్పారు. డిప్యూటీ తహసీల్దారు రాజేష్, వార్డెన్ జి.సురేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్తు చౌర్యం.. రూ.4.64 లక్షల జరిమానా

మర్రిపూడి, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్తు అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. అధిక విద్యుత్తు వినియోగిస్తున్న 40 మందిపై కేసులు నమోదు చేసి రూ.4,46,400 జరిమానా విధించారు. విద్యుత్తు చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విజిలెన్స్ ఈఈ టి.హైమావతి హెచ్చరించారు. గృహాల్లో పెరిగిన విద్యుత్తు లోడుకు అనుగుణంగా పాత సర్వీసులను క్రమబద్ధీకరించుకోవాలని దర్శి ఈఈ పి.శ్రీనువాసులు కోరారు. ఈ నెల 31 వరకు యాభై శాతం రాయితీ అవకాశం ఉన్నందున సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏఈ సుబ్బారెడ్డి తదితరులు దాడుల్లో పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న విద్యుత్తు అధికారులు

సీఐటీయూ మహాసభల జయప్రదానికి విజ్ఞప్తి

జరుగుమల్లి, న్యూస్‌టుడే: ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకు విశాఖలో జరగనున్న సీఐటీయూ జాతీయ మహా సభలను విజయవంతం చేయాలని సంఘం మండల అధ్యక్షుడు బెజవాడ శివయ్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారం జెండా ఎగురవేశారు. కార్మిక చట్టాలు హరించేలా కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విశాఖలో జరిగే మహాసభకు కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరైన జయప్రదం చేయాలని కోరారు. నాయకులు తన్నీరు సుబ్బారావు, అంకయ్య, నారాయణరావు, సాల్మన్, ప్రసాద్, ఏసుబాబు, మాలకొండయ్య, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114, దర్శి: 9848671678, కొండపి: 96424 56296

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: **మర్రిపూడి:** వేమవరం బీసీ కాలనీలోని వీధి దీపాలు వెలగక రాత్రి వేళ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. - **వెంకటరావు**

✓: రెండు రోజుల్లో మరమ్మతులు చేయిస్తాం. - **నరసింహారావు, పంచాయతీ కార్యదర్శి**

దూబగుంటలోనే 'ట్రిపుల్ ఐటీ' నిర్మించాలి

పామూరు, న్యూస్‌టుడే: దూబగుంటలో ట్రిపుల్ ఐటీ భవన నిర్మాణాలు చేపట్టాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి లేఖ రాయడంతో పాటు పామూరులోని సుందరయ్య భవన్ కూడలిలో సోమవారం సంతకాల సేకరణ చేపట్టారు. నాయకులు సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు భూమిపూజ చేసిన దూబగుంటలోనే కళాశాల ఏర్పాటు చేసి... హామీ నెరవేర్చాలని కోరారు. విద్యార్థులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సంతకాలు చేసిన బ్యానర్ వద్ద విద్యార్థులు, సంఘాల నాయకులు

వేతన బకాయిలు చెల్లించాలని నిరసన

దొనకొండ, న్యూస్‌టుడే: గత ఆరు నెలలుగా పేరుకుపోయిన పారిశుద్ధ్య కార్మికుల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని... దొనకొండ మండల పరిషత్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు. కుటుంబ పోషణకు అప్పులు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీడీవో వసంతరావు నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. వారం రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. సీఐటీయూ నాయకులు అంజయ్య, లూకయ్య, ఏసుదాసు పాల్గొన్నారు.

విద్యాశాఖలో విలీనం చేయాలని ధర్నా

ఒంగోలు కలెక్టరేట్: సమగ్ర శిక్షా అభియాన్ కింద పని చేస్తున్న సీఆర్ఎంటీ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని కోరుతూ ఏపీ సీఆర్ఎం టీచర్స్ యునైటెడ్ ఫోరమ్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.కల్యాణి మాట్లాడుతూ.. సీఆర్ఎంటీలకు పీఆర్సీతోపాటు, ఎంటీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

రహదారి గుంతలు పూడ్చివేత

ఈనాడు కథనాలకు స్పందన

దర్శి, న్యూస్‌టుడే: దర్శి పోలీసు సర్కిల్ కార్యాలయం ఎదుట ఏర్పడిన గుంతలతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై 'ఏడాదికే మళ్లీ గుంతలు' శీర్షికన ఈ నెల 10న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. అక్కడి గుంతలతో పాటు ఇతర రహదారుల్లోనివీ తారు, కంకర మిక్స్‌తో పూడ్చారు.

ట్యాంకు శుభ్రతకు చర్యలు

తాళ్లూరు, న్యూస్‌టుడే: తాళ్లూరు పంచాయతీ కొత్తపాలెం కాలనీలోని మంచి నీటి ట్యాంకు పాచి పట్టి అధ్వానంగా తయారైంది. ఈ విషయమై 'ట్యాంకుకు పాచి... వ్యాధుల బూచి' శీర్షికన 'ఈనాడు'లో ఆదివారం ప్రచురితమైన చిత్ర కథనానికి పంచాయతీ కార్యదర్శి షెహనాజ్ బేగం స్పందించారు. సోమవారం... సిబ్బందితో ట్యాంకును శుభ్రం చేయించి పరిసరాల్లో బ్లీచింగ్ చల్లించారు.

మూలగుంటపాడులోని రెండిళ్లల్లో చోరీ

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: తాళం వేసి ఉన్న ఇళ్లనే లక్ష్యంగా చేసుకుని చోరులు చేతివాటం చూపారు. మూలగుంటపాడులోని రెండు ఇళ్లలో దొంగతనానికి పాల్పడి బంగారం, వెండి వస్తువులు దోచుకుపోయారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మూలగుంటపాడు పరిధి నక్కపాలేనికి చెందిన బొడ్డు వినయ్‌కుమార్... విజయవాడలోని బంధువుల ఇంటికి కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం వెళ్లారు. ఆదివారం రాత్రి తిరిగి వచ్చేసరికి... ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. బీరువాలో ఉంచి 16 గ్రాముల బంగారు ఆభరణాలు, కిలో వెండి వస్తువులు మాయమయ్యాయి. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై మహేంద్ర అక్కడకు చేరుకుని వివరాలు సేకరించారు. సోమవారం కేసు నమోదు చేశారు. ● విద్యానగర్ అయిదో వీధిలో ఉంటున్న తలమంచి వెంకట కృష్ణారెడ్డి... గత శుక్రవారం కుటుంబసభ్యులతో కలిసి కావలిలోని కుమార్తె ఇంటికి వెళ్లారు. సోమవారం సాయంత్రం తిరిగి వచ్చి చూడగా తలుపులు పగలగొట్టి ఉన్నాయి. బీరువాను ధ్వంసం చేసి 56 గ్రాముల బంగారు ఆభరణాలు, 600 గ్రాముల వెండి వస్తువులు కనిపించ లేదు. చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిబ్బందితో సహా ఎస్సై అక్కడకు చేరుకుని పరిశీలించారు. ఒంగోలు నుంచి వచ్చిన క్లూస్ టీం ఆధారాలు సేకరించింది. రెండేళ్ల క్రితం కూడా ఇదే రీతిలో చోరీ జరిగిందని బాధితులు వాపోయారు.

ద్విచక్ర వాహనంలోని నగదు మాయం

టంగుటూరు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంలో ఉంచిన నగదును ఆగంతుకులు మాయం చేశారు. టంగుటూరు బొమ్మల కూడలిలో సోమవారం మధ్యాహ్నం ఈ సంఘటన చోటుచేసుకుంది. ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మర్లపాడుకు చెందిన లింగంగుంట మురళీకృష్ణ... కూలీలకు నగదు చెల్లింపు నిమిత్తం కొండపి రోడ్డులోని ఎస్‌బీఐ నుంచి రూ.2.25 లక్షలు డ్రా చేశారు. ఆ మొత్తాన్ని ద్విచక్ర వాహనం ముందు సంచిలో ఉంచారు. అనంతరం బొమ్మల కూడలికి చేరుకుని మందుల కొనుగోలుకు దుకాణంలోకి వెళ్లారు. ఈ క్రమంలో ఆగంతుకులు వాహనం సంచిలో ఉన్న నగదును మాయం చేశారు. వెనక్కి వచ్చిన ఆయన విషయం గుర్తించి ఆందోళనకు గురయ్యారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. సీసీ ఫుటేజీని పరిశీలించారు.

వేపచెట్లు... మళ్లీ ఎండుతున్నాయ్!

దొనకొండ మండలంలో గత పక్షం రోజులుగా ఎక్కడికక్కడ వేపచెట్లు ఎండుముఖం పడుతున్నాయి. ముందుగా చిగుళ్లు ఎండిపోయి క్రమంగా అన్ని కొమ్మలకూ సమస్య విస్తరిస్తోంది. పదుల సంఖ్యలో చెట్లు ఇలా ఎండిపోతుండడంతో స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై మార్కాపురం ఉద్యాన అధికారి రమేష్ మాట్లాడుతూ... వాతావరణంలో వేడి పెరిగి ఆకుల్లో ఉండే తేమశాతం తగ్గడం వల్ల ఈ సమస్య తలెత్తుతుందన్నారు. గతంలోనూ ఇదే తరహా సమస్య తలెత్తిందన్నారు. తగిన మోతాదులో నీరందిస్తే చెట్లు మళ్లీ కోలుకుంటాయని తెలిపారు. - న్యూస్‌టుడే, దొనకొండ

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: ఈ ఏడాదిలో అందిన గ్రీవెన్స్ అర్జీల పరిష్కార నివేదికను అందజేయాలని తహసీల్దారు నాగుల్ మీరా పేర్కొన్నారు. వీఆర్వోలతో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఇప్పటి వరకు 130 అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఆన్‌లైన్, దారి తగాదాలు, పాస్‌బుక్‌లు, ఇంటిస్థలాల కోసం వచ్చిన అర్జీలే ఎక్కువగా ఉన్నాయన్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. * సోమవారం నిర్వహించిన 'మీకోసం'లో భూముల ఆన్‌లైన్ నమోదులో దొర్లిన తప్పిదాలను సరిచేయాలని హనుమంతాపురానికి చెందిన ముగ్గురు రైతులు అర్జీలు అందజేసినట్లు తహసీల్దారు తెలిపారు. డీటీ రాజేష్, ఆర్.కృష్ణచైతన్య పాల్గొన్నారు.

ఆలయ ఆదాయం రూ.1.08 లక్షలు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానానికి ఆదివారం వివిధ రూపాల్లో రూ.1,08,057 ఆదాయం వచ్చినట్లు ఈవో ఎస్.నరసింహబాబు తెలిపారు. దర్శన టికెట్ల విక్రయం ద్వారా రూ.38,490, లడ్డూ ప్రసాదం అమ్మకాలతో రూ.30,360, పంచామృతాభిషేకం టికెట్ల ద్వారా రూ.27,580 సమకూరినట్లు చెప్పారు. ఉచిత ప్రసాదాలకు రూ.2,500, శాశ్వత అన్నదాన పథకానికి రూ.9,127 విరాళాలు అందినట్లు పేర్కొన్నారు.

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

విజేతలతో జూపిటర్ హైస్కూలు కరస్పాండెంట్ వంశీకృష్ణ

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం శ్రీకృష్ణవర్మ

ప్రతిభ చాటి.. పోటీలో గెలిచి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: స్థానిక కర్నూలు రోడ్డులోని జూపిటర్ హైస్కూలులో 'ఈనాడు' ఆధ్వర్యంలో సోమవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. సమకాలీన అంశాలపై జరిగిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఏకేబీ నవదీప్ ప్రథమ, కె.రూబి ఇవాంజలిన్ ద్వితీయ, బి.నాగవిష్ణు తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ ఆలూరు వంశీకృష్ణ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి.భార్గవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ● ఈనాడు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు చేపట్టిన ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా సోమవారం చీమకుర్తిలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం అనే అంశంపై జరిగిన పోటీలో విద్యార్థులు ఎంతో ఆసక్తికరంగా తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఎం.కుసుమాంజలి ప్రథమ, ఎస్‌కే నజియా ద్వితీయ, పి.అభి తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం నాగినేని శ్రీకృష్ణ వర్మ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

పొట్టి శ్రీరాములు త్యాగం అజరామరం

ఒంగోలు, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములుకు పోలీసులు ఘన నివాళి అర్పించారు. ఆయన వర్ధంతిని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, పోలీసు అధికారులు, సిబ్బంది పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవ వందనం సమర్పించారు. భాషా ప్రయుక్తరాష్ట్రం కోసం అమరజీవి చేసిన త్యాగం ఆదర్శనీయమని కొనియాడారు. ● ఒంగోలు గ్రామీణం: ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణ త్యాగం మరువలేనిదని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొగ్గవరపు సుబ్బారావు కొనియాడారు. స్థానిక వైశ్య భవన్ ఆవరణలోని అమరజీవి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ యక్కల తులసీరావు, సంఘం నాయకులు పల్లపోతు వెంకటేశ్వర్లు, పెనుగొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ పి.రాజాబాబు, జేసీ రోణంకి గోపాలకృష్ణ, డీఆర్వో ఓబులేసులు అమరజీవి చిత్రపటానికి నివాళులర్పించారు. జడ్పీ సీఈవో చిరంజీవి, డీపీవో ఎం.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ● సంతనూతలపాడు: తెదేపా ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటరులోని గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు నివాళులర్పించారు. పార్టీ మండలాధ్యక్షుడు మద్దినేని హరిబాబు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పోలిశెట్టి, రాంబాబు, ఎస్.వి.సుబ్బారావు పాల్గొన్నారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద పొట్టి శ్రీరాముల విగ్రహానికి నివాళులర్పించారు. ● చీమకుర్తి: చీమకుర్తిలోని అమరజీవి విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం, వాసవీ యూత్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి మధ్యాహ్న భోజనం సమకూర్చారు. చలువాది బదరీనారాయణ, శిద్దా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జేసీ గోపాలకృష్ణ, డీఆర్వో ఓబులేసు తదితరులు

గౌరవ వందనం సమర్పిస్తున్న ఎస్పీ హర్ష వర్ధన్‌రాజు

పల్లెల్లో పారిశుద్ధ్య నిర్వహణ తప్పనిసరి

అమ్మనబ్రోలు(నాగులుప్పలపాడు): గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగు పరచాలని ఎంపీడీవో తేళ్ల రవికుమార్ సూచించారు. సోమవారం అమ్మనబ్రోలులోని ఎస్సీ వసతి గృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. వసతిగృహంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఆవరణలో పారిశుద్ధ్య లేమి ఉండడంతో వెంటనే చర్యలు చేపట్టారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకొనేలా ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేశారు.

ఎస్సీ వసతిగృహంలో పారిశుద్ధ్య పనులు చేయిస్తున్న ఎంపీడీవో రవికుమార్

విద్యాశాఖలో విలీనం చేయాలని ధర్నా

ఒంగోలు కలెక్టరేట్: సమగ్ర శిక్షా కింద పని చేస్తున్న సీఆర్‌ఎంటీ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలని కోరుతూ ఏపీ సీఆర్‌ఎం టీచర్స్ యునైటెడ్ ఫోరమ్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.కల్యాణి మాట్లాడుతూ.. సీఆర్‌ఎంటీలకు పీఆర్సీతోపాటు, ఎంటీఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. డీఎస్సీలో వెయిటేజీ ఇవ్వడంతోపాటు, ఇతర ఉద్యోగులకు వర్తించే పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఆదిబాబు, జిలానీ, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం డీఆర్వో ఓబులేసుకు వినతిపత్రం అందజేశారు.

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

నిధులు వచ్చేనా.. గుంతలు పూడ్చేనా?

☛ ఒంగోలు-కర్నూలు రహదారిలో తప్పని అవస్థలు ☛ మరమ్మతులకు రూ.2.30 కోట్లతో ప్రతిపాదనలు

న్యూస్‌టుడే, చీమకుర్తి

అది ఎంతో ప్రాధాన్యం గల రహదారి. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు, క్వారీ లారీలు, ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు తిరుగుతుంటాయి. గుంతలతో అధ్వానంగా మారడంతో వాహనాలు అదుపు తప్పి చోదకులు ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఎట్టకేలకు అధికారులు ఒంగోలు-కర్నూలు రహదారి మరమ్మతుల నిమిత్తం నిధుల కోసం ప్రతిపాదనలు పంపారు. వెంటనే మంజూరై పనులు చేపడితే తప్ప, వాహన చోదకుల ఇబ్బంది తీరదు.

చీమకుర్తి పడమర బైపాస్ కూడలిలో ఒంగోలు- కర్నూలు రహదారి దుస్థితి

తరచూ ప్రమాదాలతో ఆందోళన..

ఒంగోలు-కర్నూలు రహదారి మరమ్మతుల కోసం రోడ్లు భవనాల శాఖ అధికారులు రూ.2.30 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. ఈ రహదారి చీమకుర్తి బైపాస్, శివారు సినిమా హాలు ప్రాంతం, గ్రానైట్ క్వారీలు, మర్రిచెట్ల పాలెం మునీసనది వంతెన ప్రాంతాల్లో అధ్వానంగా మారిన విషయమై 'ఈనాడు'లో పలుసార్లు కథనాలు ప్రచురితమయ్యాయి. దీంతో అధికారులు ఇప్పటికైనా స్పందించారు. చీమకుర్తి బైపాస్ తూర్పు, పడమర కూడళ్లతోపాటు, ఆయా ప్రాంతాల్లో ఒంగోలు-కర్నూలు రహదారి దుస్థితి చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆయా ప్రాంతాల్లో ద్విచక్ర వాహన దారులు సర్కస్ ఫీట్లు చేయాల్సి వస్తోంది. వీటి మరమ్మతుల దిశగా ప్రభుత్వం వైపు నుంచి నిధులు మంజూరు కాని పరిస్థితుల్లో కొన్ని ప్రాంతాల్లో స్థానికులే స్పందించి తాత్కాలిక మరమ్మతులు చేయించుకున్నారు. రోడ్డు గోతులమయంగా మారిన ప్రాంతాల్లో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో జిల్లా పర్యటనకు వచ్చిన రోడ్లు భవనాల శాఖ సీఈ దృష్టికి అధికారులు ఈ సమస్యను తీసుకెళ్లారు. మరమ్మతులకోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆమేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని ఆయన సూచించారు. ఒంగోలు నుంచి మర్రిచెట్లపాలెం మునీసనది వరకు మరమ్మతుల కోసం రూ.2.30 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిసింది. ఈ ప్రతిపాదనలకు ఆమోద ముద్రపడి ప్రజా ప్రతినిధులు తగిన చొరవ చూపితే ఒంగోలు కర్నూలు రహదారిలో వాహన దారుల కష్టాలు కొంత మేర తొలగనున్నాయి.

మేమున్నాం.. మీకు తోడుగా

ఒంగోలు నగరం: 8008574067 (10 AM TO 1 PM)
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451 ఎస్.ఎన్.పాడు: 8008552692

?: ఒంగోలు నగరంలోని పులివెంకటరెడ్డి కాలనీ వద్ద నుంచి ఇందిరమ్మకాలనీ వరకు రహదారి పక్కన కుక్కల బెడద ఎక్కువగా ఉంది. రాత్రివేళ వెంటపడుతున్నాయి.
-అశోక్‌కుమార్, ఇందిరాకాలనీ

✓: కుక్కలను పట్టించి సంతాన నిరోధక ఆపరేషన్లు, వ్యాక్సినేషన్ చేయించాక పట్టుకున్న ప్రాంతంలోనే వదలివేస్తాం. మీ ప్రాంతంలో ఒకసారి పట్టించాము. మళ్లీ సిబ్బందిని పంపించి కొత్తవాటిని గుర్తించి పట్టిస్తాం.
- షేక్ బాబ్జి, శానిటరీ ఇన్‌ఛార్జి సూపర్‌వైజర్

?: పేర్నమిట్టలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరిసరాల్లో కుక్కల బెడద ఎక్కువైంది. పాఠశాలకు వెళ్లడానికి పిల్లలు భయపడుతున్నారు. - పోతురాజు, గ్రామస్థుడు

✓: కుక్కలు పట్టేవారిని పంపించి సమస్య పరిష్కరిస్తాం.
-షేక్ బాబ్జి, శానిటరీ సూపర్‌వైజర్

?: గద్దలగుంట సీతారాంపురం కూడలి ప్రాంతానికి చెత్త సేకరణ వాహనం సక్రమంగా రావడం లేదు. అన్ని ఇళ్లలో తీసుకెళ్లకుండా వెళ్లిపోతున్నారు. - స్థానికులు

✓: పరిశీలించి వెంటనే సమస్య పరిష్కరిస్తాం.
-ఎన్.పిచ్చయ్య, శానిటరీ సూపర్‌వైజర్

?: శివాజీనగర్ రెండోలైన్ బాష్యం స్కూలు కరూర్‌వైశ్య బ్యాంకు వెనుక పరిసరాల్లో దోమల బెడద ఎక్కువగా ఉంది. దోమల మందు పిచికారీ చేయించాలి. - ఆరేటి బ్రహ్మయ్య

✓: రెండు రోజుల్లో ఫాగింగ్ చేయిస్తాం.
-షేక్ బాబ్జి, ఇన్‌ఛార్జి సూపర్‌వైజర్

?: సుజాతానగర్ ఆర్‌లైన్‌లో ఇళ్ల ముందు వేసిన చెట్లు పెరిగి రోడ్డుపై వంగిపోవడం వల్ల ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందిగా ఉంది. - శ్యామ్, స్థానికుడు

✓: ఇళ్ల యజమానులకు చెప్పి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాం. - బాబ్జి, శానిటరీ ఇన్‌ఛార్జి సూపర్‌వైజర్

?: నాగులుప్పలపాడు మండలం నిడమానూరులోని అంకమ్మ తల్లి దేవస్థానం సమీపంలో చెత్త వేస్తున్నారు. పంచాయతీ సిబ్బంది దీనిని తొలగించడం లేదు. -వెంకట్రావు, గ్రామస్థుడు

✓: పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం-రవికుమార్, ఎంపీడీవో

?: ఒంగోలు నుంచి కొత్తపట్నం వెళ్లే ప్రధాన రహదారి కొప్పోలు వరకు గుంతలు పడి వాహనదారులకు ప్రమాదకరంగా ఉంది. గుంతలను పూడ్చాలి. -గోపి, స్థానికుడు

✓: త్వరలో మరమ్మతులు చేయిస్తాం. -నాగార్జున, ఏఈ

?: చీమకుర్తి ప్రధాన రహదారిలో స్టేట్‌బ్యాంక్-నెహ్రూనగర్‌ల మధ్య కొన్ని వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రివేళల్లో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. -జి.శ్రీనివాసరావు, స్థానికుడు

✓: వెంటనే మరమ్మతులు చేయిస్తాం.
-వై.రామకృష్ణయ్య. మున్సిపల్ కమిషనర్

-న్యూస్‌టుడే, ఒంగోలు నగరం, నాగులుప్పలపాడు, ఒంగోలు అంజయ్యరోడ్డు, చీమకుర్తి

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మరమ్మతుల దృష్ట్యా ఒంగోలు నగర పరిధిలోని కరవది బజార్ రోడ్డు, సత్యనారాయణపురం, విజేత వైద్యశాల రోడ్డు తదితర ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈ పాండు రంగారావు తెలిపారు.

పొగాకు కూలీల రక్షణ చట్టం అవసరం

చీమకుర్తి, న్యూస్‌టుడే: పొగాకు ముఠా కూలీల రక్షణకు చట్టం చేయాలని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కంకణాల ఆంజనేయులు కోరారు. చీమకుర్తి పంగులూరి క్రిష్ణయ్య భవనంలో సోమవారం పచ్చాకు ముఠా మేస్త్రీలు, కూలీలు, టోకర్లతో సమావేశం నిర్వహించారు.

సెమీ క్రిస్మస్ సందడి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగర మేయర్ గంగాడ సుజాత ఇంట సెమీ క్రిస్మస్ వేడుకలు సోమవారం సందడిగా జరిగాయి. ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, బీఎన్ విజయకుమార్, ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనాథ ఆశ్రమంలోని విద్యార్థులకు పుస్తకాలు, చదువుకోవడానికి అవసరమైన వస్తువులు పంపిణీ చేశారు. ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, జనసేన నాయకుడు కంది రవిశంకర్, మండవ మురళీకృష్ణ, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. ● మద్దిపాడు: స్థానిక విలియంకేరీ మెమోరియల్ తెలుగు బాప్టిస్టు చర్చి ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. పాస్టర్ రెవ పాల్ ఆగస్టీన్, స్థానిక చర్చి పాస్టర్ అబ్రహాం కలిసి కేక్ కోశారు. క్రీస్తు బోధనలు యావత్ ప్రపంచానికి ఆదర్శప్రాయమని వివరించారు. సంఘ పెద్దలు పాటిబండ్ల లాబాను, చిన్న కోటేశ్వరావు, నాగరాజు పాల్గొన్నారు.

కేకు కోస్తున్న ఎమ్మెల్యేలు దామచర్ల, విజయకుమార్, అశోక్‌రెడ్డి, మేయర్ సుజాత

మద్దిపాడు చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న మహిళలు

నిర్లక్ష్యం.. నిలువెత్తు పాకింది

నాగులుప్పలపాడు సమీపంలోని విద్యుత్తు స్తంభాలకు పిచ్చి మొక్కలు అల్లుకొన్నాయి. రెండు స్తంభాల పైనుంచి కరెంటు తీగల వరకు ఎగబకాయి. స్తంభాల చుట్ట కింద మొత్తం దట్టంగా పెరిగాయి. విద్యుత్తు సరఫరా సమయంలో పిచ్చి మొక్కలు తగిలి నిప్పు రవ్వలు వస్తున్నాయి. నిడమానూరు సబ్‌స్టేషన్ నుంచి విద్యుత్తు సరఫరా అయ్యే లైన్ పరిస్థితి ఇది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పిచ్చి మొక్కలను తొలగించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.
-న్యూస్‌టుడే, నాగులుప్పలపాడు

పైపులైన్ లీకులు.. తప్పని ఇక్కట్లు

సంతపేట నుంచి అన్న వరప్పాడు వెళ్లే మార్గంలో వీనస్ కళాశాల ఎదురుగా పరిస్థితి ఇదీ. పైపులైన్ లీకేజీ కారణంగా నెలరోజులుగా నీరు వృథాగా పోతుంది. రోడ్డుపైనే ఈ నీరు నిలిచి పోతుండటంతో ద్విచక్ర వాహనదారులు జారిపడి ప్రమాదాలకు గురి అవుతున్నారు. పాదచారులకు ఇబ్బందులు తలెత్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి నీరు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, ఒంగోలు అంజయ్యరోడ్డు

మైదానంలోకి మాస్టార్లు

ఒంగోలు డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలు సోమవారం ఉత్సాహంగా జరిగాయి. పురుషులకు క్రికెట్, మహిళలకు త్రోబాల్ పోటీలు నిర్వహించారు. స్థానిక డీఆర్‌ఆర్ మున్సిపల్ ఉన్నతపాఠశాల ఆవరణలో జరిగిన పోటీల్లో 12 మండలాలకు చెందిన జట్లు పాల్గొన్నాయి. ఎంఈవో టి.కిషోర్‌బాబు టాస్ వేసి క్రికెట్ పోటీని ప్రారంభిస్తున్న చిత్రమిది. -న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

సాగులో డ్రోనుడు వెలిసినే!

మైనంపాడులోని డైట్ కళాశాలలో ఒంగోలు డివిజన్ పరిధిలోని వృత్తి విద్యా ఇన్‌స్ట్రక్టర్లు, ఉపాధ్యాయులకు సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ సామా సుబ్బారావు మాట్లాడుతూ జాతీయ విద్యావిధానంలో వృత్తి విద్యకు ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. అనంతరం పలు అంశాలపై తర్ఫీదు ఇచ్చారు. వ్యవసాయంలో డ్రోన్‌ల వినియోగంపై ప్రత్యక్షంగా అవగాహన కల్పిస్తున్న చిత్రమిది. జీసీడీవో హేమలత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, మైనంపాడు(సంతనూతలపాడు)

పరుగుపందెంలో ప్రతిభ

ఏపీ స్టేట్ 45వ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో జిల్లాకు చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ కె.వి.రామిరెడ్డి సత్తా చాటారు. వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం పాలపర్రులో జరిగిన 50 కేజీల పైబడిన విభాగంలో 400 మీటర్లు, 1,500 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం, 5 కి.మీ పరుగులో ద్వితీయస్థానం సాధించారు. అత్యుత్తమ ప్రతిభ చూపిన రామిరెడ్డిని ఎక్సైజ్ అసోసియేషన్ అధ్యక్షుడు పెయ్యాల శ్రీనివాసులు, సిబ్బంది అభినందించారు. -న్యూస్‌టుడే, ఒంగోలు క్రీడావిభాగం

సీసీ రోడ్లు, కాలువ నిర్మాణానికి శ్రీకారం

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమీపంలో రూ.1.45 కోట్లతో సీసీ రహదారి, సైడు కాలువల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో రూ.5 కోట్లతో సీసీ రహదారులు, కాలువల నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఒంగోలు కర్నూల్ రోడ్డుకు నాలుగు లైన్ల రహదారికి కృషి చేస్తున్నట్లు వివరించారు. స్థానిక పశు వైద్యశాల నుంచి కొణిజేడు డొంక వరకు సీసీ రోడ్డు, సైడు కాలువలు, పోలీస్ స్టేషన్ వద్ద నుంచి బ్రహ్మంగారి దేవస్థానం వరకు సీసీ రోడ్డు, సైడు కాలువల నిర్మాణాలు మొత్తం 760 మీటర్ల మేర పనులకు శంకుస్థాపన చేశారు. ఆర్‌అండ్‌బీ ఏఈ గోపీ నాయక్, డీఈఈ షేక్ జాన్‌వలి, జేఈ మాధవరావు, ఎంపీపీ బి.విజయ, ఎంపీడీవో సురేష్‌బాబు, తహసీల్దార్ నారాయణరెడ్డి, తెదేపా మండలాధ్యక్షుడు మద్దినేని హరిబాబు తదితరులు పాల్గొన్నారు. ● నాగులుప్పలపాడు: ఉప్పుగుండూరు ఎస్సీ కాలనీలో రూ.20 లక్షలతో సిమెంట్ సైడ్ కాలువల నిర్మాణాలకు గ్రామ తెదేపా అధ్యక్షుడు కనగాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ సహకారంతో ఎస్సీ కాలనీలో కాలువలు నిర్మాణం చేపడుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాట్రగడ్డ చంద్రబాబు, సెల్వం, గోగినేని శేషగిరి, మిండాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పుగుండూరులో కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభిస్తున్న తెదేపా నాయకులు

మిర్చి చోరీ నిందితుడికి జైలు

అద్దంకి, న్యూస్‌టుడే: ఎండు మిరపకాయలు అపహరించిన కేసులో నిందితుడికి అద్దంకి అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి.అఖిల ఆరునెలలు జైలు శిక్ష విధిస్తూ సోమవారం తీర్పు చెప్పారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. అద్దంకి మండలం రాళ్లపల్లికి చెందిన డి.శ్రీనివాసరావు పది క్వింటాళ్ల ఎండు మిరపకాయలను కల్లంలో ఆరబోశారు. వీటి విలువ రూ.1.50 లక్షలు ఉంటుంది. వీటిని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్లు ఈ ఏడాది ఫిబ్రవరి 7న అద్దంకి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు విచారణ జరిపి ఒంగోలుకు చెందిన సీహెచ్.మధును నిందితుడిగా గుర్తించి, అరెస్టు చేశారు. అతని నుంచి పది క్వింటాళ్ల ఎండుమిర్చి, టాటా ఏస్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. విచారణ అనంతరం నిందితుడికి న్యాయమూర్తి శిక్ష విధించినట్లు సీఐ సుబ్బరాజు తెలిపారు.

విద్యార్థిని నృత్యం

ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

ఘనంగా కేంద్రీయ విద్యాలయ స్థాపన దినోత్సవం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని కేంద్రీయ విద్యాలయం స్థాపన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ మనీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీఏ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్.శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ 15, డిసెంబర్ 1963న దేశవ్యాప్తంగా ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయాలు నాణ్యమైన బోధన, జాతీయ ఐక్యతను ప్రోత్సహిస్తూ విద్యార్థుల సమగ్ర వికాసానికి తోడ్పడుతున్నాయన్నారు. ఈ సందర్భంగా వృత్తి విద్య ప్రయోగశాలను ప్రారంభించారు. పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నవోదయ ప్రిన్సిపల్ శివరాం, జీజీహెచ్ అసోసియేట్ ప్రొఫెసర్ ఎ.శ్రీదేవి, దంత వైద్యురాలు దేదీప్య, విశ్రాంత ప్రిన్సిపల్ సూర్యప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై మూడు అర్జీలు

నాగులుప్పలపాడు: తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి మూడు అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. భూముల సమస్యలపైనే దరఖాస్తులు అందినట్లు చెప్పారు. వాటిని పరిశీలించి సత్వరమే పరిష్కరిస్తామని తెలిపారు.

జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపిక

మద్దిపాడు, న్యూస్‌టుడే: జాతీయస్థాయి హాకీ పోటీలకు మద్దిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని మందా అను ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు మాల్యాద్రి సోమవారం తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 11, 12, 13 తేదీల్లో నెల్లూరులో అండర్-17 విభాగంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రకాశం జిల్లాకు ప్రాతినిధ్యం వహించింది. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరచిన ఆమెను జాతీయ స్థాయికి ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. త్వరలో ఝార్ఖండ్ రాష్ట్రం రాంచీలో జరిగే పోటీలకు ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున వెళ్లనుంది. ఈ సందర్భంగా విద్యార్థినితోపాటు వ్యాయామ ఉపాధ్యాయినులు వనజ, సౌజన్యలను ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

విద్యార్థినిని అభినందిస్తున్న పాఠశాల హెచ్‌ఎం, వ్యాయామ ఉపాధ్యాయినులు

సీఐటీయూ మహాసభల విజయవంతానికి వినతి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ నెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్టణంలో నిర్వహించనున్న సీఐటీయూ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని నగర కార్యదర్శి టి.మహేష్ పిలుపునిచ్చారు. స్థానిక పాపా కాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం వద్ద సోమవారం సీఐటీయూ జెండా ఆవిష్కరించారు. లేబర్ కోడ్‌లు రద్దు చేయడంతోపాటు, కార్మిక చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పని గంటల పెంపును ఉపసంహరించుకోవాలన్నారు. సంఘం నాయకులు జి.రమేష్, తంబి శ్రీనివాసులు, ఎస్డీ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు తదితరులు

పాత భవనాలే దిక్కు.. సిబ్బంది బిక్కుబిక్కు!

న్యూస్‌టుడే, మద్దిపాడు, నాగులుప్పలపాడు

నిత్యం ఎంతోమంది ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం అక్కడికి వస్తుంటారు. అధికారులను కలిసి వినతి పత్రాలు ఇస్తుంటారు. అలాంటి చోట 'బిక్కుబిక్కుమంటూ అధికారులు, సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారు. మద్దిపాడు మండల పరిషత్ కార్యాలయం, నాగులుప్పలపాడు తహసీల్దార్ కార్యాలయాలే ఇందుకు నిదర్శనం.

వానొస్తే ప్రాంగణమంతా బురదమయం..

మందిపాడు మండల పరిషత్తు కార్యాలయాన్ని 1950కు ముందే పూర్వ సమితి ఆఫీసుగా ఉపయోగించారు. దశాబ్దాల నాటి ఈ భవనానికే అవసరమైనప్పుడు తాత్కాలికంగా మరమ్మతులు చేయించి ఇప్పటికీ ఉపయోగిస్తున్నారు. మండలంలో అన్ని రకాల భవనాలకు నిధులను కేటాయించే ఈ కార్యాలయమే ప్రస్తుతం శిథిలావస్థలో ఉండడం గమనార్హం. స్లాబు పెచ్చులు ఎప్పుడు పైన పడతాయేమోనని ఉద్యోగులు ఆందోళన చెందుతూ విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు కార్యాలయంలోకి నీరు చేరి విషసర్పాలు, పురుగులు ప్రవేశించాయి. ప్రాంగణమంతా బురదమయమైంది. రెండు మూడు రోజుల పాటు రాకపోకలు నిలిచిపోయాయి. చివరకు వర్షపు నీటిని మోటార్లతో బయటకు తరలించాల్సిన పరిస్థితి నెలకొంది. కార్యాలయంలో ఉన్న దస్త్రాలను రెండు రోజుల పాటు ఆరబెట్టుకోవాల్సి వచ్చింది. ఇదే ప్రాంగణంలో ఉన్న మండల విద్యాశాఖ, వ్యవసాయ కార్యాలయాలకు కూడా అవస్థలు తప్పడం లేదు. దీనిపై ఇన్‌ఛార్జి ఎంపీడీవో ప్రసాద్‌ను వివరణ కోరగా.. పంచాయతీరాజ్ కమిషనర్ ద్వారా ఇక్కడి పరిస్థితులను ప్రభుత్వానికి నివేదించామని తెలిపారు. నిధులు మంజూరు కాగానే నూతన భవనం నిర్మిస్తామని చెప్పారు.

పెచ్చులూడి ఇనుప చువ్వలు బయట పడ్డ స్లాబు

మద్దిపాడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో చేరిన వర్షపునీరు (పాతచిత్రం)

టేబుల్‌పై పడిన పెచ్చులు..

నాగులుప్పలపాడు తహసీల్దార్ కార్యాలయ భవన సైతం పూర్తిగా దెబ్బతింది. స్లాబ్ పెచ్చులూడిపోయి లోపలి ఇనుప చువ్వలు దర్శనమిస్తున్నాయి. తేలికపాటి వర్షానికి కూడా భవనం అంతా ఉరుస్తుంది. రెవెన్యూ రికార్డులు భద్రపరిచే, వీఆర్వోలు విధులు నిర్వహించే గదులతోపాటు, కార్యాలయం మొత్తం నీటి చెమ్మలు దిగుతున్నాయి. ఇటీవల భవనం పెచ్చులూడి సిబ్బంది టేబుల్‌పై పడ్డాయి. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నూతన భవనం నిర్మించాలని ప్రజలు, సిబ్బంది కోరుతున్నారు.

(c) eenadu

ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ప్చ్.. అత్తెసరు వైద్యసేవలే!

ఆసుపత్రుల్లో పరిశుభ్రతపై పెదవి విరుపు

అడిగిన ప్రశ్నలు- సమాధానాలు(శాతాల్లో)

ప్రశ్న	అవును	లేదు
వైద్యుడు అందుబాటులో ఉన్నారా?	67.2	32.8
రాసిన మందులు ఉచితంగా ఇచ్చారా?	66.7	33.8
సేవలు పొందేందుకు ఎవరైనా డబ్బులు అడిగారా?	36.4	63.6
ప్రభుత్వ ఆసుపత్రిలో పరిశుభ్రత బాగుందా?	56.8	43.2

చేజర్లలో బెస్ట్.. తురిమెర్లలో లాస్ట్

● గండిపాళెం పీహెచ్‌సీపై 50 మందితో మాట్లాడగా.. 52.58 శాతం మంది పెదవి విరిచారు.

తురిమెర్ల పీహెచ్‌సీపై మొత్తం 43 మందితో మాట్లాడగా.. 57.90 శాతం మంది అసంతృప్తి వ్యక్తం చేశారు.

● ఏఎస్‌పేట పీహెచ్‌సీ పరిధిలోని 24 మందితో మాట్లాడగా.. 48.07 శాతం మంది మాత్రమే సంతృప్తి వ్యక్తం చేశారు.

ఇదీ పరిస్థితి | పీహెచ్‌సీ సేవల్లో నెల్లూరు స్థానం 8 | సంతృప్తి: 64.3 శాతం | అసంతృప్తి: 35.7 శాతం

షట్టర్ ఇలా.. నీరు నిలిచేదెలా

దిత్వా తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు వరద ఉద్ధృతమై వెంకటాచలం మండలం కందలపల్లి చెరువు షట్టర్ ధ్వంసమైంది. పది రోజులు గడుస్తున్నా నేటికీ మరమ్మతులను పట్టించుకోలేదు. దాంతో చెరువులోని నీరంతా వృథాగా వెళ్తోంది. మరమ్మతులు చేయించి.. నీరు వృథా కాకుండా చూడాలని రైతులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, వెంకటాచలం

ఇన్‌ఛార్జి మేయర్‌గా రూప్‌కుమార్ బాధ్యతల స్వీకరణ

సింహపురిలో రాజకీయ ఉత్కంఠకు తెర

బాధ్యతలు తీసుకుంటున్న రూప్‌కుమార్ యాదవ్

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: తెదేపా, వైకాపా ఎత్తుల పైఎత్తుల నడుమ సింహపురిలో 20 రోజులుగా కొనసాగిన రాజకీయ ఉత్కంఠకు తెరపడింది. ఎట్టకేలకు నగరపాలక సంస్థ మేయర్ పీఠాన్ని తెదేపా కైవసం చేసుకుంది. పొట్లూరి స్రవంతి మేయర్ పదవికి రాజీనామా చేయగా.. శాశ్వత మేయర్ ఎన్నికయ్యే వరకు రూప్‌కుమార్‌యాదవ్ పదవిలో ఉంటారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అదే సమయంలో రూప్‌కుమార్‌యాదవ్ తన ఛాంబర్‌లో ఇన్‌ఛార్జి కమిషనర్ శ్రీలక్ష్మి సమక్షంలో ఇన్‌ఛార్జి మేయర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ నెల 18న అత్యవసర సమావేశం నిర్వహించనున్నారు.

మంత్రులకూ ట్రాఫిక్ సెగ..

నెల్లూరు నగరంలో ట్రాఫిక్ సెగ మంత్రులు ఆనం, నారాయణలకూ తాకింది. సోమవారం వారు వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళుతుండగా.. ఆత్మకూరు బస్టాండ్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద కాన్వాయ్‌లు ఎదురుపడ్డాయి. దాంతో ఎక్కడి ట్రాఫిక్ అక్కడే ఆగిపోగా- వ్యక్తిగత భద్రతా సిబ్బంది చక్కదిద్దాల్సి వచ్చింది. –ఈనాడు, నెల్లూరు

మా గొంతుక వినరా..

కలువాయి మండలాన్ని జిల్లాలోనే కొనసాగించాలన్న డిమాండ్ పెరుగుతోంది. ఆ మేరకు సోమవారం ప్రజలు నగరానికి చేరుకుని.. ఆర్టీసీ బస్టాండు నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించారు. తిరుపతి వద్దు.. నెల్లూరు జిల్లా ముద్దు.. సేవ్ కలువాయి అంటూ నినాదాలు చేశారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసి.. కలెక్టర్ శుక్లాకు వినతిపత్రం అందించారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(కలెక్టరేట్)

అమరజీవి త్యాగం.. అసామాన్యం..

అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలు అందరికీ ఆదర్శమని మంత్రి నారాయణ కొనియాడారు. ఆ మహనీయుడి వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘన నివాళులర్పించారు. ఆత్మకూరు బస్టాండులోని విగ్రహానికి కలెక్టర్, వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అజీజ్‌తో కలిసి మంత్రి నివాళులర్పించారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

వాజ్‌పేయీ, మోదీ మైత్రితో ప్రగతి పరవళ్లు

అటల్-మోదీ సుపరిపాలన యాత్రలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్

హరనాథపురం కూడలిలో ఆవిష్కరించిన వాజ్‌పేయీ కాంస్య విగ్రహం.. చిత్రంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, మంత్రి ఆనం, ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి, ప్రశాంతిరెడ్డి తదితరులు

ఈనాడు, నెల్లూరు: పద్మావతి సెంటర్, న్యూస్‌టుడే: నాడు చంద్రబాబు, వాజ్‌పేయీ మైత్రితో ఏపీ అభివృద్ధి చెందగా- నేడు మోదీ, చంద్రబాబుల సారథ్యంలో మరింత ప్రగతి దిశగా పరుగులు పెడుతోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ అన్నారు. మాజీ ప్రధాని వాజ్‌పేయీ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం నెల్లూరులో 'అటల్-మోదీ సుపరిపాలన యాత్ర'ను నిర్వహించారు. తొలుత అయ్యప్పగుడి సెంటర్ నుంచి హరనాథపురం వరకు ర్యాలీ చేశారు. అక్కడ వాజ్‌పేయీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాధవ్ మాట్లాడుతూ.. రాజకీయాల్లోకి రావాలనుకునే వారు వాజ్‌పేయీ ప్రసంగాలు వింటే బాగుంటుందన్నారు. అణు పరీక్షలు, కార్గిల్ యుద్ధంతో దేశం సత్తా చాటిన నాయకుడు అటల్‌జీ అని కొనియాడారు. కశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేసి మోదీ ఆయన ఆశయాన్ని నెరవేర్చారన్నారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ.. వాజ్‌పేయీ చెన్నై- నెల్లూరు రహదారి శంకుస్థాపనకు మలేసియాకు చెందిన కాంట్రాక్టర్లను తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. మోదీ ఆశీస్సులతో చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్‌లు ఏపీలో సుపరిపాలన సాగిస్తున్నారన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ.. మోదీ 23 ప్రాంతాల్లో మెడికల్ సైన్స్ సెంటర్లు నెలకొల్పారన్నారు. దిల్లీ, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు వంటి ప్రాంతాల్లో మెట్రో నిర్మాణాలు చేశారన్నారు. త్వరలో విశాఖ, అమరావతిలో కూడా మెట్రోలు రానున్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కాకర్ల సురేష్, దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొని వాజ్‌పేయీ వ్యక్తిత్వాన్ని, దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

2,396 కేంద్రాల్లో పల్స్‌పోలియో

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతానికి వైద్య ఆరోగ్య శాఖ కసరత్తు చేస్తోంది. ఈ నెల 21న జరగనున్న ఈ కార్యక్రమంలో 2.94 లక్షల మందికి పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. జిల్లాలో అయిదేళ్లలోపు పిల్లలు 2,94,604 మంది ఉండగా.. 52 పీహెచ్‌సీలు, 28 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో 2,396 బూత్‌లు ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు 82 సంచార(మొబైల్) బూత్‌లు, 85 ట్రాన్సిట్ బూత్‌ల్లో 10,339 మంది వ్యాక్సినేటర్ల ద్వారా పోలియో చుక్కలు వేయనున్నారు. మొదటి రోజు మిగిలిపోయిన వారికి 22, 23 తేదీల్లో ఇంటింటికి వెళ్లి వేయనున్నారు. దీనిపై డీఎంహెచ్‌వో వి.సుజాత మాట్లాడుతూ.. వంద శాతం లక్ష్య సాధనకు ఏర్పాట్లు చేస్తున్నాం. తల్లిదండ్రులు సైతం బాధ్యతగా అయిదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు.

కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు

తోక జాడిస్తే పీడీ యాక్ట్

న్యూస్‌టుడే, నెల్లూరు(నేర విభాగం): రూ. 200 ఇవ్వలేదని డబుల్ మర్డర్.. రోడ్డుపై వెళుతున్న వారిపై బ్లేడ్లు, కత్తులతో దాడులు.. గంజాయి విక్రయాలకు అడ్డు పడుతున్నారంటూ పట్టపగలే హత్యలు.. పట్టుకోవడానికి వెళ్లిన పోలీసులపైనే గంజాయి బ్యాచ్ ఆఘాయిత్యాలు.. ఇన్నింటి నేపథ్యంలో ఇంటా, బయట తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న జిల్లా పోలీసులు ఎట్టకేలకు గట్టి చర్యలకు ఉపక్రమించారు. నేర చరిత్ర ఉన్నవారిపై పీడీ యాక్ట్ నమోదు చేయడంతో పాటు వారి ఆటకట్టించేందుకు కడప కేంద్ర కారాగారానికి తరలిస్తున్నారు.

ఈ చట్టం ప్రయోగిస్తే.. రెండేళ్ల వ్యవధిలో అయిదు కంటే ఎక్కువ నేరాల్లో పాల్గొంటే.. కలెక్టర్ ఆదేశాలతో పీడీ యాక్ట్ ప్రయోగించి కడప కారాగారానికి తరలిస్తారు. ఎవరినీ కలిసేందుకు అనుమతి ఉండదు. బెయిల్ కావాలన్నా హైకోర్టు నుంచి అనుమతి తీసుకోవాల్సిందే.. ఏడాది తర్వాత ప్రవర్తనలో మార్పు లేదని పోలీసుశాఖ నివేదిస్తే.. మరో ఏడాది నిర్బంధంలో ఉండాల్సిందే.

మరికొందరిపై... ఇప్పటికే బాలాజీనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఇద్దరు, వేదాయపాలెం స్టేషన్ పరిధిలో ఆరుగురిపై పీడీ యాక్ట్ ప్రయోగించగా.. ఇక్కడ మరో ఇద్దరిపై పెట్టేందుకు దస్త్రం సిద్ధమైంది. నవాబుపేట పోలీసు స్టేషన్ పరిధిలో 8 మంది, సంతపేట పోలీసు స్టేషన్ పరిధిలో ఏడుగురిపై పెట్టేందుకు సిద్ధమయ్యారు. చిన్నబజారు, దర్గామిట్ట స్టేషన్ల పరిధిలోనూ ఇదే రీతిలో చర్యలు చేపట్టారు.

నమోదు ఇలా..
ఏప్రిల్ 1, జులై 1, ఆగస్టు 1, సెప్టెంబరు 2, అక్టోబరు 1, నవంబరు 4, డిసెంబరు 7

దీనిపై ఎస్పీ అజిత వేజెండ్ల మాట్లాడుతూ.. 'శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు. ఇప్పటికే స్టేషన్ల వారీగా పీడీ యాక్ట్ ప్రయోగించేందుకు ఆదేశాలు జారీ చేశాం. నిత్యం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తాం.

ఉపాధి బడ్జెట్ రూ. 530 కోట్లు

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకంలో మార్పులకు శ్రీకారం చుట్టారు. పథకం పేరు మార్చడంతో పాటు పని దినాలు పెంచారు. ఇక నుంచి వీబీ-జీ రామ్‌జీ పేరుతో పనులు జరగనుండగా.. అందుకు అనుగుణంగా 2026-27 బడ్జెట్‌ను సిద్ధం చేశారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో 5 లక్షల మందికి 1.06 కోట్ల పనిదినాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గత ఏడాది 100 పని దినాలు ఉంటే.. నూతన ఆదేశాల మేరకు 120కి పెంచారు. మెటీరియల్ కాంపోనెంట్‌తో పాటు రూ. 530 కోట్లతో గ్రామాల్లో పనులు చేపట్టనున్నారు.

కార్యాచరణ ఇదే.. 722 గ్రామాల పరిధిలో సీసీ, బీటీ, గ్రావెల్ రోడ్లు, కాలువలు, చెరువులు, పూడిక పనులు, పండ్ల తోటల పెంపకం, చెక్‌డ్యామ్‌ల మరమ్మతులు, ఇతర తవ్వకాల పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మంజూరు కోసం కలెక్టర్‌తో పాటు రాష్ట్ర అధికారులకు నివేదికలు పంపించారు. డ్వామా పీడీ గంగాభవాని మాట్లాడుతూ.. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ. 530 కోట్లతో బడ్జెట్ ఖరారైంది. కొత్త నిర్ణయాలతో ముందుకు సాగుతాం అన్నారు.

అడ్డుకుంటే ఆగుతామా.. ఆక్రమించక వదులుతామా!

● రెండు నెలల కిందట మర్రిపాడు సమీపంలో ప్రభుత్వ భూములు చదును చేసి సాగుకు సిద్ధం చేశారు. ఇటీవల ఆర్డీవో, తహసీల్దారు వెళ్లి ఆ చర్యలను అడ్డుకోవడంతో పాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. కబ్జాదారులు వాటిని తొలగించి.. సుమారు 30 ఎకరాల్లో జామాయిల్, పొగాకు సాగు చేశారు.

● ఇటీవల పొంగూరులోని వివిధ సర్వే నంబర్లలో సుమారు 70 ఎకరాల ప్రభుత్వ భూమిలో జామాయిల్ మొక్కలు నాటారు. చాబోలు, సింగనపల్లి, వెంకటాపురంలోనూ 80 ఎకరాలు చదును చేసి సాగుకు సిద్ధం చేశారు.

పొంగూరు : ప్రభుత్వ భూమిలో జామాయిల్ సాగు

న్యూస్‌టుడే, మర్రిపాడు (ఆత్మకూరు గ్రామీణం)

ఆక్రమణదారుల చర్యలతో మర్రిపాడు మండలంలో ప్రభుత్వ భూములు కనుమరుగవుతున్నాయి. ఎక్కడికక్కడ యథేచ్ఛగా చదును చేయడం.. ఆపై సాగుకు సిద్ధం చేయడం రివాజుగా మారింది. మర్రిపాడుతో పాటు పొంగూరులో ఇటీవల 180 ఎకరాల వరకు ఆక్రమించి.. జామాయిల్, పొగాకు సాగుకు దిగారు. గ్రామస్థుల ఫిర్యాదుతో స్పందించిన అధికారులు.. అక్కడికి వెళ్లి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. దీన్ని తట్టుకోలేని ఆక్రమణదారులు అధికారులపైనే ఒత్తిడి తేవడంతో పాటు ఫిర్యాదు చేసిన వారిని బెదిరిస్తుండటంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. ఇటీవల కొందరిపై బైండోవర్ పెట్టినా.. ఆక్రమణలు తగ్గడం లేదు. కలెక్టర్ స్పందించి.. ప్రభుత్వ భూముల ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై మర్రిపాడు ఇన్‌ఛార్జి తహసీల్దారు అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. ఇటీవల ఆక్రమణలకు పాల్పడిన పలువురిపై కేసులు నమోదు చేశాం. ప్రభుత్వ భూముల్లో సాగు చేసే వారిని ఉపేక్షించబోమని అన్నారు.

అమ్మ బాబోయ్..

నెల్లూరు నగరంలోని ఆనంవారి వీధి ఇరుకుగా ఉంటుంది. ఇక్కడి నుంచి రాకపోకలు సాగించాలంటే అవస్థలు తప్పడం లేదు. ఈ నేపథ్యంలో వీధి వెంట ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాల్సి వచ్చింది. ప్రమాదకరమైనా.. భవనం పైన మొదటి అంతస్తులో ఒక గదిని ఏర్పాటుచేసి అక్కడ అమర్చారు. – ఈనాడు, నెల్లూరు

భవిష్యత్తు డ్రోనుడిదే!

ప్రస్తుత సాంకేతిక యుగంలో డ్రోన్ టెక్నాలజీ ప్రాధాన్యం రోజురోజుకు విస్తరిస్తోందని వీఎస్‌యూ వీసీ అల్లం శ్రీనివాసరావు అన్నారు. కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో 'డ్రోన్ టెక్నాలజీ' అన్న అంశంపై వారం రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ స్థాయి వర్క్‌షాపును సోమవారం వీసీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా.. ఇలాంటి వర్క్‌షాపుల ద్వారా ప్రయోగాత్మక జ్ఞానాన్ని పెంపొందించుకుని ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు. రిజిస్ట్రార్ సునీత, కంప్యూటర్ విభాగాధిపతి అందె ప్రసాద్, కర్నూలు ఐఐఐటీడీఎం ఆచార్యులు కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, వెంకటాచలం

స్థిర ఛార్జీ ఆధారం.. వినియోగదారుడికి ఉపశమనం

న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య): విద్యుత్తు వినియోగదారులకు ఊరట కలిగించేలా ఏపీ ఎస్‌పీడీసీఎల్ పలు సంస్కరణలు తీసుకొచ్చింది. గతంలో ఇంటి నుంచి స్తంభానికి కనీసం 30 మీటర్లు ఉంటే తక్కువ ఖర్చుతో కొత్త కనెక్షన్ ఇచ్చి మీటరు అమర్చేవారు. అంతకంటే ఎక్కువ దూరం ఉంటే.. కొత్త స్తంభం, అల్యూమినియం తీగలతో పాటు ఇతర ఖర్చులతో అంచనా వేసేవారు. తాజాగా ఈ నిబంధనలు మార్చుతూ.. ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కొత్త కనెక్షన్‌కు సంబంధించి కేటగిరీ ఆధారంగా స్థిర ఛార్జీలను ప్రవేశపెట్టి.. అదనపు భారం తొలగించింది. వెంచర్లు, ఫామ్‌హౌస్‌లు, అండర్‌గ్రౌండ్ కేబుల్ వేసుకున్న వారికి ఇవి వర్తించవు.

గృహ అవసరాలకు(ఎల్‌టీ).. కిలోవాట్‌కు రూ. 1500, 2నుంచి 2.20 కిలోవాట్ల వరకు అదనంగా ప్రతి కిలోవాట్‌కు రూ. 2వేల చొప్పున, 20 నుంచి 150 కిలోవాట్ల వరకు ప్రతి కిలోవాట్‌కు రూ.12,600 చెల్లించాల్సి ఉంటుంది.

● **హెచ్‌టీ:** 75 నుంచి 150 కిలో వాట్ల వరకు ప్రతి కిలోవాట్‌కు రూ.4,400 చొప్పున చెల్లించాలి. నూతన నియంత్రికను వినియోగదారులే డబ్బులు చెల్లించి ఏర్పాటు చేసుకోవాలి.

● **వాణిజ్యం:** కిలోవాట్‌కు రూ.1800, 2-20 కిలోవాట్ల వరకు ప్రతి కిలోవాట్‌కు అదనంగా రూ.2 వేల చొప్పున, 21-150 కిలోవాట్ల వరకు ప్రతి కిలో వాట్‌కు రూ.12,600 చొప్పున చెల్లించాలని అధికారులు తెలిపారు. కాగా.. అన్ని కేటగిరీల్లో కలిపి జిల్లాలో 12,37,429 మంది వినియోగదారులు ఉన్నారు.

పసి కళ్లలో.. మసక తుపాన్

కావలి, న్యూస్‌టుడే: చిన్నారుల కళ్లపై డిజిటల్ స్క్రీన్ తీవ్ర ప్రభావం చూపుతోంది. ఫలితంగా వారిలో దృష్టి లోపాలు పెరుగుతున్నాయి. బడిలో బోర్డుపై అక్షరాలు సరిగా కనిపించడం లేదని.. పుస్తకాల్లో అక్షరాలు చదవలేక పోతున్నామని చెబుతున్నవారు పెరిగిపోతుండగా- జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాలల్లో నిర్వహించిన నేత్ర పరీక్షల్లోనూ కలవరపరిచే గణాంకాలు వెల్లడయ్యాయి.

రెండు రకాలుగా..

మయోపియా, హైపర్ మెట్రోపియా అనే రెండు రకాలుగా దృష్టి లోపాలు పిల్లలను వేధిస్తున్నాయి. ఫోన్లు సుదీర్ఘ సమయం చూడటం, వీడియో గేమ్స్ ఆడటం తదితర కారణాలతో మయోపియా బాధితులవుతున్నారు. తల్లిదండ్రులు ఇద్దరూ మయోపియా బాధితులైతే.. వారి పిల్లల్లోనూ ఈ సమస్య వచ్చే అవకాశం ఎక్కువని వైద్యులు హెచ్చరిస్తున్నారు. హైపర్ మెట్రోపియా వారసత్వంగా వస్తుందని చెబుతున్నారు.

మూడేళ్ల కంటి పరీక్షల వివరాలు

సంవత్సరం	పాఠశాలలు	విద్యార్థులు	దృష్టి లోపం
2023–24	386	74,568	2630
2024–25	524	1,05,520	4801
2025–26	491	1,06,747	5404

జాగ్రత్తలు తప్పనిసరి

వీలైనంత వరకు పిల్లల చేతికి ఫోన్లు ఇవ్వకపోవడం ఉత్తమమని అంటున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఇచ్చినా.. 20 నిమిషాలకు ఒకసారి వారి దృష్టి మరల్చే ప్రయత్నం చేయాలి. ఖాళీ ప్రదేశంలో 20 మీటర్ల దూరంలో ఉండే వస్తువును 20 సెకన్ల పాటు చూపడం.. మరో 20 సెకన్లు రెప్పలార్పేలా చూడాలి.

దుకాణంపైకి దూసుకెళ్లిన కారు

ఒకరి మృతి.. ఇద్దరికి గాయాలు

దుకాణంలో రమణయ్యను ఢీకొట్టిన కారు

దుత్తలూరు, న్యూస్‌టుడే: ఓ కారు అదుపుతప్పి దుకాణంలోకి దూసుకెళ్లడంతో ఒకరు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ దుర్ఘటన దుత్తలూరు మండలంలోని నందిపాడులో సోమవారం చోటుచేసుకుంది. మర్రిపాడు మండలం ఉమ్మాయపల్లికి చెందిన బిల్లుపాటి నరేష్ నందిపాడు కూడలిలో రహదారి పక్కన కూరగాయల దుకాణం నిర్వహిస్తున్నారు. అందులో పెదమాచనూరుకు చెందిన ఆకుల రమణయ్య (52), అంబటి వెంకటలక్ష్మమ్మ కూరగాయలు కొనుగోలు చేస్తున్నారు. ఇదే సమయంలో కడప జిల్లా మైదుకూరుకు చెందిన గడ్డం రామసుబ్బారెడ్డి కారులో కావలి నుంచి వస్తున్నారు. నందిపాడు కూడలికి రాగానే ఆయన కారు అదుపుతప్పి కూరగాయల దుకాణంలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో ఆకుల రమణయ్య, అంబటి వెంకటలక్ష్మమ్మతో పాటు దుకాణ యజమాని నరేష్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రులను ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, చికిత్స పొందుతూ రమణయ్య చనిపోయారు. మిగతా ఇద్దరిని మెరుగైన చికిత్స నిమిత్తం నెల్లూరు, ఆత్మకూరు వైద్యశాలలకు తరలించారు.

(c) eenadu

రోడ్డెక్కారు.. పరిహారం మరిచారు

పదేళ్లుగా అధికారుల చుట్టూ వృద్ధురాలి ప్రదక్షిణ

కావలి, న్యూస్‌టుడే: రోడ్డు పేరుతో భూమిని సేకరించారు. పరిహారం ఇస్తామన్నారు. ఇవ్వకుండానే వేశారు. ఇప్పుడు పరిహారం కోసం పదేళ్లుగా అధికారుల చుట్టూ ఓ వృద్ధురాలు ప్రదక్షిణ చేస్తున్నారు. ఇది కొడవలూరు మండలం కమ్మపాలెనికి చెందిన బెల్లం అంజనమ్మ కథ. ఈమె భర్త 2021లో మరణించారు. వీరికి బొడ్డువారిపాలెం రెవెన్యూ పరిధిలో భూములు ఉన్నాయి. వీటిలో జాతీయరహదారి నిర్మాణానికి 33 సెంట్లు ప్రభుత్వం సేకరించింది. ఇందుకు రూ.10 లక్షల నగదు రావాల్సి ఉండి. రహదారి వేసి పదేళ్లు దాటినా ఇంతవరకూ ఒక్క పైసా కూడా ఇవ్వలేదు. ఇందుకోసం ప్రతి వారం ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కావలి ఆర్డీవో కార్యాలయానికి వచ్చి మొరపెట్టుకుంటున్నారు. ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ఆర్డీవో ఎం.వంశీకృష్ణ మాట్లాడుతూ పరిష్కారానికి కృషి చేస్తామని వివరించారు.

షార్ట్ టెండర్ నోటీసు

ఆర్.సి.నెం. 4658/A1/GGH-NLR/2025 తేది : 15-12-2025

ప్రభుత్వ సర్వజన వైద్యశాల, నెల్లూరు కార్యాలయమునకు అవసరమైన వాహనము బాడుగ రూ. 45,000/- కొరకు టెండర్లు పిలవబడినవి. తేది : 16-12-2025 నుండి 23-12-2025 సాయంత్రం 5.00 గంటల వరకు టెండర్ ఫారాలు పొందగలరు. మరియు తేది : 26-12-2025 నాడు సాయంత్రం 4.00 గంటలకు టెండర్లు సూపరింటెండెంట్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల, నెల్లూరు వారి సమక్షములో ఓపెన్ చేయబడును. అప్లికేషన్ ఖరీదు రూ. 1,000 (అక్షరముల వెయ్యి రూపాయలు) సూపరింటెండెంట్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల, నెల్లూరు వారి పేరు మీద డి.డి.ని తీసుకోవలెనుగా కోరడమైనది.

టెండర్లు నిలుపుదల చేయుటకు మరియు రద్దు చేయుటకు పూర్తి అధికారములు ఈ క్రింది సంతకము దారునికి కలవు. ఈ టెండరుకు సంబంధించిన నియమ నిబంధనలు సూపరింటెండెంట్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల, నెల్లూరు వారి కార్యాలయము నందు 17-12-2025 నుండి 23-12-2025 తేది వరకు పొందగలరు.

సం/- సూపరింటెండెంట్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల, నెల్లూరు.

సాగు నీటిని విడుదల చేస్తున్న మంత్రి ఆనం తదితరులు

రైతుల సంక్షేమమే ధ్యేయం: మంత్రి ఆనం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. సోమవారం సోమశిల ఉత్తర కాలువ 60వ కిలోమీటర్ ప్రాంతంలో ఉన్న 42వ ఉపకాలువకు సాగునీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 42వ ఉపకాలువతో పలు గ్రామాల రైతుల అవసరాలు తీరుతాయన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల శ్రీహరినాయుడు, ఎంపీపీ కేత వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్తును వృథా చేయొద్దు

నెల్లూరు(విద్యుత్తు), న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగంపై అవిష్కృతి ఆధార పడుతోందని, దాన్ని వృథా చేయకుండా పొదుపుగా వాడి భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉందని జేసీ ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా సోమవారం విద్యుత్తు శాఖ ఆధ్వర్యంలో నగరంలోని ఆ శాఖ ప్రధాన కార్యాలయం నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ కె.రాఘవేంద్రం మాట్లాడుతూ ప్రజలు పొదుపు పాటించి విద్యుత్తును ఆదా చేయాలని కోరారు. అనంతరం నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. కార్యక్రమంలో ఈఈ శేషాద్రి బాలచంద్ర, శ్రీధర్, డీఈఈ సునీల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల పేరిట నిరుద్యోగులకు టోకరా

కావలి, న్యూస్‌టుడే: ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులను మోసం చేసిన కేటుగాళ్ల ఉదంతమిది. కావలి రెండో పట్టణ స్టేషన్‌లో బాధితులు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. వారి కథనం ప్రకారం.. కర్నూలుకు చెందిన జడ దిలీప్ ఉద్యోగాల పేరుతో మోసం చేయాలని పథకం వేశాడు. ఇందుకు కమీషన్ ఇస్తామని చెప్పి కందుకూరుకు చెందిన జి. ప్రవీణ్ తో పాటు మరోప్రాంతానికి చెందిన మల్లెమొగ్గ వీరేశ్‌ని నియమించుకున్నారు. వీరి ద్వారా నిరుద్యోగులకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల పేరుతో వల వేశారు. నగదు ఇచ్చిన ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలు కల్పిస్తామని రూ.లక్షల్లో వసూలు చేశారు. 11 మంది నుంచి రూ.27 లక్షల వరకు దండుకున్నారు. కొండలక్ష్మి స్కిల్స్ సాఫ్ట్‌వేర్ ప్రైవేట్ లిమిటెడ్, ఈవ్ కంపెనీ, టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీల పేర్లతో ఆఫర్ లెటర్లు వచ్చాయి. వీటిలో దినేష్, హేమంత్, మహేశ్, శరవణ తదితరులు వేర్వేరు సంస్థల నుంచి పంపినట్లు ఉంది. ఆ కంపెనీ మూతపడింది. మిగిలిన వారిలో ప్రవీణ్, వాణి, దిలీప్‌కుమార్‌కు మెయిల్‌లో నకిలీ ఆఫర్ లెటర్లు వచ్చాయి. దీంతో బాధితులంతా ఇచ్చిన మొత్తాలు తిరిగి ఇచ్చేయాలని కోరడంతో వారు నిరాకరించడంతో వారు పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బ్యాటు.. బంతి.. బైక్‌లు

- ఈ నెల 20న టోర్నీ ప్రారంభం
- ఈఎస్ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

ఈనాడు క్రికెట్‌కు రంగం సిద్ధం

ఈనాడు – హైదరాబాద్

కళాశాలల ఆటగాళ్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ టోర్నీ రానే వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కళాశాలల జట్లు బరిలో దిగే ఈఎస్ఎల్ క్రికెట్ కప్ 15వ సీజన్‌కు ఈ నెల 20న తెరలేవనుంది. బీసీసీఐ సీనియర్ సెలెక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో ఈఎస్ఎల్ కప్‌ను ఆవిష్కరించనున్నారు. టోర్నీలో బ్యాటు, బంతితో అసాధారణ ప్రతిభ కనబరిచే క్రికెటర్లకు బైక్‌లు బహుమతులుగా దక్కనున్నాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'లుగా నిలిచే ఆటగాళ్లకు చెరో బైక్ లభించనుంది.

ఈఎస్ఎల్ సీజన్-15ను ప్రకటించగానే అద్భుత స్పందన లభించింది. తెలుగు రాష్ట్రాల కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఈనాడు క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాయి. గత నెల 14న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచాయి. సోమవారం దరఖాస్తులకు తుది గడువు కాగా.. సుమారు 1000 జట్లు ఎంట్రీలు నమోదు చేసుకున్నాయి. మొదట తెలుగు రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం ప్రాంతీయ స్థాయి టోర్నీ జరుగుతుంది. ప్రాంతీయ విజేతలు అంతర్ రాష్ట్ర స్థాయి లీగ్‌లో తలపడతాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు గ్రాండ్ ఫైనల్స్‌లో పోటీపడతాయి. విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు.. ప్రతిభావంతులకు బైక్‌లతో పాటు ఆకర్షణీయమైన బహుమతులు లభించనున్నాయి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions – The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (NECC) (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR Shopping Mall – The joy of life – ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Gift Partner: KL (Deemed to be University)
Regional Sponsor: City Chalapathi Institute of Technology – Autonomous – Mothadaka Campus
District Sponsor: RAO'S Educational Institutions Nellore
Digital Partner: ఈనాడు.నెట్, ETV Bharat
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by: ఈనాడు

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర: (3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	రూ. 12,743
సవర ధర:	రూ. 1,01,944
వెండి గ్రాము :	రూ. 203.30

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	143
లేయర్	122
బ్రాయిలర్స్	254
బ్రాయిలర్స్‌స్కిన్‌లెస్	280
లేయర్ మాంసం	207

మానవత్వంతో కూడిన పరిష్కారం అందించాలి

నెల్లూరు (కలెక్టరేట్), న్యూస్‌టుడే : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలకు మానవత్వంతో కూడిన పరిష్కారం చూపాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జేసీ వెంకటేశ్వర్లు, డీఆర్వో విజయ కుమార్, డీపీవో వసుమతి, జడ్పీ సీఈవో శ్రీధర్ రెడ్డితో కలిసి అర్జీలను స్వీకరించారు. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పించారు.

రైలు కింద పడి యువకుడి బలవన్మరణం

బిట్రగుంట : బిట్రగుంట రైల్వేస్టేషన్‌కు దక్షిణాన ఉన్న గేటు వద్ద ఎగువమార్గంలో వెళ్లే మెము రైలు కిందపడి బోగోలుకు చెందిన దేవరకొండ అజయ్ (25) బలవన్మరణానికి పాల్పడ్డారు. ఆదివారం రాత్రి 11.16 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది.

EENADU Classifieds

BUSINESS SERVICES | JOBS

SERVICES

తిరుమల క్రియేషన్స్
ఎగ్జిబిషన్ కమ్ సేల్
డిసెంబర్ 2025 - 16, 17 తేదీలలో
మంగళ, బుధవారాలలో
ఉ 10 గం. నుండి సా. 8 గం. వరకు
హ్యాండ్ బ్లాక్స్ ప్రింటింగ్, బ్రష్ పెయింట్ శారీస్ & డ్రెస్సెస్
కడి ప్రింట్స్‌లో, పల్లవి కాటన్, వసుంధర కాటన్, జార్జెట్, కాటన్ కోటా, మంగళగిరి ప్రింటెడ్ శారీస్ మరియు డ్రెస్ మెటీరియల్స్ లభించును.
వేదిక: నెల్లూరు టౌన్ హాల్ A/C వి.ఆర్.సి. సెంటర్, నెల్లూరు. 87900 16396

JOBS

నెల్లూరు హాల్‌మార్క్ సెంటర్‌లో B.Sc కెమిస్ట్రీ చదివిన M/F కావలెను. టైమింగ్స్: 10am to 9pm ఆసక్తి గలవారు రెజ్యూమ్ వాట్సాప్ చేయండి. 9030313333

లాజిస్టిక్ సంస్థ నందు పనిచేయుటకు కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ పరిజ్ఞానం కలిగినవారు కావలెను. ప్యాకేజీ 3,00,000/- సంవత్సరం + ప్రావిడెంట్ ఫండ్, ఆఫీస్. తడ, తిరుపతిజిల్లా. ✆ 9440013262, 9440829015.

WANTED
Senior Accountants
Need Good Experience in GST & IT Filing
Marketing Executives
Minimum 1-2Y Experience in Auto Mobile Field.
Interview Dates
16-12-2025, 17-12-2025
SREE SAI MAHADEV Motor Cycle Spares
Plot No: 38, APIIC Industrial Park, Phase-2, Opp: FCI Godowns, Venkatachalam Mandal, Nellore District.
79971 12341
99493 91919

REAL ESTATE

PLOT FOR SALE

4 ఎకరాల కమర్షియల్‌ల్యాండ్ కావలి నుండి పెదపవని రోడ్డుఫేసింగ్‌లో, రాజువారి చింతలపాలెం, గుడ్లూరు క్రాస్ రోడ్, కావలిటౌన్‌కి 12కి.మీ Contact ✆ 9246883568

కోట క్రాస్‌రోడ్డు దుగరాజపట్నం NHకు ఆనుకొని ఉన్న కమర్షియల్ & రెసిడెన్షియల్‌కు అనువైన 25 or 50 అం|| ప్లాట్స్ అమ్మబడును. Contact ✆ 7893888794

LEASE/ RENT

నెల్లూరు వేదాయపాలెం, కమర్షియల్ 1st & 3rd Floor 2500 Sft/ 1200 Sft ఆఫీసు, ఫంక్షన్ హాల్ / GYM, Rent / Lease. ✆ 9908219252

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

SHRIRAM Finance – శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాటు నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. వెబ్ సైట్ : www.shriramfinance.in
ఆఫీస్ చిరునామా : డి.నెం.3/10, 1వ అంతస్తు, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు (జిల్లా)-524002.

డిమాండ్ నోటీస్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు [illegible]

... ప్రకారం మీ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది. కావున సెక్యూరిటీకరణ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం, 2002 అమలులో మరియు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (సర్ఫేసి చట్టం 2002)లోని నియమం 3 అనుసరించి మరియు సెక్షన్ 13(2) ప్రకారం ఇవ్వబడిన అధికారాలను అమలుచేస్తూ క్రింద పేర్కొన్న సంబంధిత తేదీలలో ఋణగ్రహీతలకు / హామీదారులకు / తనఖాదారులకు నోటీసు జారీ చేయడమైనది. అట్టి నోటీసు అందుకున్న తేది నుండి 60 రోజులలోపు నోటీసులోని మొత్తాన్ని మరియు కాంట్రాక్టు రేటుపై తదుపరి వడ్డీతో పాటు యాదృచ్ఛిక ఖర్చులు ఛార్జీలు మొదలైనవి చెల్లించమని డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

కాని వారికి జారీ చేసిన నోటీసులు లభ్యమైన వారి చివరి చిరునామాకు పంపించాము. అట్టి నోటీసు బట్వాడా కాలేదు, కనుక ఈ బహిరంగ ప్రకటన ద్వారా వారికి తెలియచేయడమైనది.

సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ద్వారా ఋణగ్రహీతకు తెలియజేయడమేనమనగా సెక్యూర్డు ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

ఋణగ్రహీత(లు) / సహ-ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) పేర్లు	NPA తేది : 07-11-2022
ఋణ ఖాతా నెం.NELL4TF1711280014 1. షేక్ ఖాదర్ బాషా, తండ్రి : రసూల్, డి.నెం.: 12/357, ఈద్గామిట్ట, సంతపేట, నెల్లూరు, యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా-524001. 2. షేక్ రహ్మతునిసా, భర్త : ఖాదర్ బాషా, డి.నెం.: 12/357, ఈద్గామిట్ట, సంతపేట, నెల్లూరు, యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా-524001. 3. షేక్ నాయబ్ @ అలియాస్ నాయబ్ రసూల్, తండ్రి : ఖాదర్ బాషా, డి.నెం: 12/357, ఈద్గామిట్ట, సంతపేట, నెల్లూరు, యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా-524001. 4. షేక్ ముస్తఫా, తండ్రి : మోదిన్నిసా, డి.నెం. : 11/421, ఈద్గామిట్ట, సంతపేట, నెల్లూరు-యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా-524001.	డిమాండ్ నోటీసు తేది : 04-11-2025 ఋణ మొత్తం : రూ.13,00,000/- బకాయి మొత్తం : రూ.43,46,392/-

తనఖా చేసిన ఆస్తుల ఆస్థి చిరునామా : షేక్ రహమతున్నీసా, భర్త : ఖాదర్ బాషా గారి పేరున డాక్యుమెంట్ నెం.2003/2017, తేది.04-12-2017 ప్రకారం గల షెడ్యూలు ఆస్థి : ఆస్థి వివరములు :

షెడ్యూలు నెం.1 : (రిజిష్టర్డు అమ్మకం దస్తావేజు నెం.1240/2014 ప్రకారం): యస్.పి.యస్.ఆర్.నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఇందుకూరుపేట సబ్-జిల్లా, తోటపల్లి గూడూరు మండలం, కోడూరు గ్రామ పంచాయితీ ఏరియా, కోడూరు బిట్-1 గ్రామం, సర్వే నెం. 41/1ఎ లోని ఎ.4.26 సెంట్లు, సర్వే నెం.41/1బి2 లోని ఎ.1.28 సెంట్లు, సర్వే నెం.41/2 లోని ఎ.3.34 సెంట్లు, సర్వే నెం.42/ఎ లోని ఎ.0.34 సెంట్లు, సర్వే నెం.42/బి2 లోని ఎ.0.95 సెంట్లు, సర్వే నెం.42/డి లోని ఎ.0.41 సెంట్లు, సర్వే నెం.43/ఎ లోని ఎ.0.38 సెంట్లు, సర్వే నెం.42/బి2 లోని ఎ.0.22 సెంట్లు, సర్వే నెం.43/సి లోని ఎ.0.20 సెంట్లు, సర్వే నెం.43/డి లోని ఎ.0.01 సెంట్లు, సర్వే నెం.44 లోని ఎ.0.58 సెంట్లు, సర్వే నెం.45/ఎ లోని ఎ.0.42 సెంట్లు, సర్వే నెం.46/ఎ1 లోని ఎ.0.25 సెంట్లు, సర్వే నెం.46/ఎ2 లోని ఎ.0.37 సెంట్లు, సర్వే నెం.46/ఎ3 లోని ఎ.0.02 సెంట్లు, సర్వే నెం.46/ఎ4 లోని ఎ.0.05 సెంట్లు, సర్వే నెం.46/సి లోని ఎ.0.84 సెంట్లు, సర్వే నెం.47/ఎ [illegible]

షెడ్యూలు నెం.2 : (రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1234/2014 ప్రకారం ఆస్థి) : [illegible]

షెడ్యూలు నెం.3 : (రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1242/2014 ప్రకారం ఆస్థి) : [illegible]

షెడ్యూలు నెం.4 : (రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.243/2014 ప్రకారం ఆస్థి) : [illegible]

షెడ్యూలు నెం.5 : (రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.245/2014 ప్రకారం ఆస్థి) : [illegible]

షెడ్యూలు నెం.6 : (రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.246/2014 ప్రకారం ఆస్థి) : [illegible]

షెడ్యూలు నెం.7 : (రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.247/2014 ప్రకారం ఆస్థి) : [illegible]

[illegible]

సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

LIC HFL – ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

LIC HOUSING FINANCE LTD – with you, for your dream home

నెల్లూరు ఏరియా ఆఫీస్: డి.నెం.15-284, MSR ఎన్‌క్లేవ్, ఫస్ట్ ఫ్లోర్, బృందావనం, నెల్లూరు-524001. ఫోన్: 0861-2303753, 2349480

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ [illegible] సదరు స్థిరాస్తి ... సెక్షన్ 13(4) [illegible]

లోన్ నెం. / ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీత పేరు	స్థిరాస్తి వివరములు	రిజర్వుధర (రూ.)	ధరావత్తు (రిజర్వు ధరలో 10%)	బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన)
లోన్ నెం. 711100007264 శ్రీ నవులూరి వెంకట కార్తీక్ (ఋణగ్రహీత) నెల్లూరు ఏరియా ఆఫీస్ సంప్రదించవలసిన నెం: 9441272136 9704020357	దస్తావేజు నెం.12445/2021, తేది.29-10-2021 లోని ఆస్తి. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు సబ్ రిజిస్ట్రార్, నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్, నెల్లూరు టౌన్, పడారుపల్లి ఏరియా, భక్తవత్సలా నగర్, మునిసిపల్ వార్డు నెం.26-1, సమీప డోర్ నెం.990, ప్లాట్ నెం.4 (డోర్ నెం.26-3-999/1), అసెస్‌మెంట్ నెం.1031075473, యస్.నెం.16/1, 16/2, 16/4 నందు 108 చ॥గ॥ లేదా సమానమైన 90.30 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందులో నిర్మించిన ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ ఎసిసి రూఫింగ్ షీట్స్ రెసిడెన్షియల్ స్థిరాస్తికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు: రమేష్‌కు చెందిన ప్లాట్; దక్షిణం: ఉదయగిరి హేమలత గారి ఈ ప్లాట్‌లోని మిగతా 14 అంకణముల స్థలము; పడమర: రోడ్డు; ఉత్తరం: రోడ్డు.	రూ. 40,50,000/-	రూ. 4,05,000/- (బిడ్ పెంపుదల మొత్తం రూ.10,000/-)	Beneficiary Name: LIC Housing Finance Ltd Branch Name: HDFC BANK Account Number: LHFLVW711100007264 IFSC Code:- HDFC0000109 Property Id :- VW711100007264

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://bankauctions.in
ఆస్తి తనిఖీ కొరకు తేది & సమయం	24.12.2025 ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ల మధ్యన
టెండరు / సీల్డ్ బిడ్ సమర్పించుటకు చివరి తేది	31.12.2025 సా॥ 05.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	01.01.2026 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ వరకు

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్స్ / ఆస్తులు (SARFAESI, చట్టం 2002 నందు నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తదుపరి చెప్పిన నిబంధనలు) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఎల్.ఐ.సి. హెచ్.ఎఫ్.ఎల్ వారు ఆన్‌లైన్ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల బిడ్డర్ల నుండి ఆఫర్లను ఆహ్వానించుచున్నాము.

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువ చెప్పబడినవి

1) "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించే వీలులేని" ప్రాతిపదిక పై మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును మరియు "ఆన్‌లైన్" విధానము ద్వారా ఇ-వేలం ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ వారిచే ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ M/s.4 Closure వారిచే నిర్వహించబడును. 2) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్ https://bankauctions.in నందు నమోదు చేసుకొనవలెను మరియు వారి యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఉచితంగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తిగల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడరు M/s.4Closure, సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీ టి.జయప్రకాష్‌రెడ్డి, ఫోన్: 8142000064, ఇ-మెయిల్ ఐడి: prakash@Bankauctions.in & info@bankauctions.in నందు సంప్రదించగలరు. 3) ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ M/s.4Closure వారి https://bankauctions.in, https://online.lichousing.com/eauction/ వెబ్‌సైట్ దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలుసుకొనవచ్చును. 4) మరిన్ని వివరముల కోసం దయచేసి సంప్రదించండి: 9441272136, 9704020357.

తేది: 15-12-2025, ప్రదేశము: నెల్లూరు — సం/- అధీకృత అధికారి, ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance – శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాటు నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. వెబ్ సైట్ : www.shriramfinance.in
ఆఫీస్ చిరునామా : డి.నెం.16-537, 2వ అంతస్తు, ఇందిరాభవన్ రోడ్, నెల్లూరు (జిల్లా)-524002.

డిమాండ్ నోటీస్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు [illegible]

... ప్రకారం మీ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది. కావున సెక్యూరిటీకరణ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం, 2002 అమలులో మరియు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (సర్ఫేసి చట్టం 2002)లోని నియమం 3 అనుసరించి మరియు సెక్షన్ 13(2) ప్రకారం ఇవ్వబడిన అధికారాలను అమలుచేస్తూ క్రింద పేర్కొన్న సంబంధిత తేదీలలో ఋణగ్రహీతలకు / హామీదారులకు / తనఖాదారులకు నోటీసు జారీ చేయడమైనది. అట్టి నోటీసు అందుకున్న తేది నుండి 60 రోజులలోపు నోటీసులోని మొత్తాన్ని మరియు కాంట్రాక్టు రేటుపై తదుపరి వడ్డీతో పాటు యాదృచ్ఛిక ఖర్చులు ఛార్జీలు మొదలైనవి చెల్లించమని డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

కాని వారికి జారీ చేసిన నోటీసులు లభ్యమైన వారి చివరి చిరునామాకు పంపించాము. అట్టి నోటీసు బట్వాడా కాలేదు, కనుక ఈ బహిరంగ ప్రకటన ద్వారా వారికి తెలియచేయడమైనది.

సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ద్వారా ఋణగ్రహీతకు తెలియజేయడమేనమనగా సెక్యూర్డు ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

ఋణగ్రహీత(లు) / సహ-ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) పేర్లు	NPA తేది : 31.08.2013 & 31-10-2013
ఋణ ఖాతా నెం.NELL2TF01120001 , NELL2TF1210160002 1. వెన్నపూస మల్లికార్జున్ రెడ్డి, తండ్రి : ఈశ్వర రెడ్డి, నివాసం : డి.నెం.304, వేదాయ పాలెం, దాక్షాయణి టవర్స్, వార్డ్ నెం.26, యస్‌పియస్ఆర్ నెల్లూరు-524001. 2. వి.ఈశ్వర్ రెడ్డి, తండ్రి : బలరామి రెడ్డి, నివాసం : డి.నెం.304, వేదాయపాలెం, దాక్షాయణి టవర్స్, వార్డ్ నెం.26, యస్‌పియస్ఆర్ నెల్లూరు-524001. 3. కె.ప్రభాకర్ రెడ్డి, తండ్రి : పెంచల్ రెడ్డి, నివాసం : డి.నెం.304, టెక్కెమిట్ట, వార్డు నెం.23, యస్‌పియస్ఆర్ నెల్లూరు-524001. 4. వి.శోభ, తండ్రి : మల్లికార్జున రెడ్డి, నివాసం : డి.నెం.304, వేదాయపాలెం, దాక్షాయణి టవర్స్, వార్డ్ నెం.26, యస్‌పియస్ఆర్ నెల్లూరు-524001.	డిమాండ్ నోటీసు తేది : 14-11-2025 ఋణ మొత్తం: రూ.8,00,000/- & రూ.5,00,000/- బకాయి మొత్తం : రూ.43,74,630/-

తనఖా చేసిన అస్తుల ఆస్తి చిరునామా : వెన్నపూస మల్లికార్జున రెడ్డి, తండ్రి ఈశ్వర రెడ్డి మరియు వి. ఈశ్వర్ రెడ్డి, తండ్రి బలరామి రెడ్డి గార్ల పేరున డాక్యుమెంట్ నెం: 65/2012 తేదీ: 07.01.2012 మరియు డాక్యుమెంట్ నెం: 2856/2012 తేదీ: 06.10.2012 ప్రకారం గల షెడ్యూల్ ఆస్తి : ఆస్తి వివరాలు : 1.వెన్నపూస మల్లికార్జున రెడ్డి, 2.వి. ఈశ్వర్ రెడ్డి గార్ల పేరున డాక్యుమెంట్ నెం: 65/2012 ప్రకారం గల షెడ్యూల్ ఆస్తి :

ఐటమ్ నెం.1 : (రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.3573/2009, తేది.08-10-2009 ప్రకారం) : యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, బుజబుజ నెల్లూరు సబ్-జిల్లా, వెంకటాచలం మండలం, చెముడుగుంట గ్రామపంచాయతీ, చెముడుగుంట మజరా, బురాన్‌పూర్ గ్రామ ఖాతాలు, యస్.నెం.523/2 లోని ఎ.3.03 సెంట్లు, యస్.నెం.523/3 లోనిఎ..4.05 సెంట్లు, యస్.నెం.523/4 లోని ఎ.1.07 సెంట్లు, అమోదిత లే అవుట్ ప్లాను ప్రకారం కాపుటూరు చెముడుగుంట గ్రామపంచాయతీలోని తేది.27-06-1972, పిఆర్.నెం.2, రోజ్ ల్యాండ్ లే అవుట్, ప్లాటు నెం.51.

స్థలము కొలతలు : తూర్పు నుండి పడమర 60 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం 40 అడుగులు, మొత్తం 33 అంకణములు 24 చ.అ.లు లేదా 222.969 చ.మీ.లు.

హద్దులు : తూర్పు : 30 అడుగులు వెడల్పు లే అవుట్ రోడ్డు, పడమర : ప్లాటు నెం.60, ఉత్తరం : ప్లాటు నెం.52, దక్షిణం : ప్లాటు నెం.50.

ఐటమ్ నెం.2 : (రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.2621/2011, తేది.05-05-2011 ప్రకారం): యస్‌పియస్ఆర్ నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, బుజబుజ నెల్లూరు సబ్-జిల్లా, వెంకటాచలం మండలం, కాకటూరు గ్రామపంచాయతీ, చెముడుగుంట గ్రామ ఖాతాలు, యస్.నెం.362/1 లోని ఎ.4.76 సెంట్లు, [illegible]

[illegible]

సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu

రోడ్ల నిర్మాణాలకు నిధుల మంజూరు

ఉదయగిరి : నియోజకవర్గంలో నాలుగు రహదారులకు రూ.8.73 కోట్లు మంజూరైనట్లు పంచాయతీరాజ్ డీఈఈ సీహెచ్ మణికుమార్ సోమవారం తెలిపారు. సీతారాంపురం మండలంలోని అయ్యవారిపల్లి- దేవిశెట్టిపల్లి రోడ్డుకు రూ.1.05 కోట్లు, దుత్తలూరు మండలం నర్వాడ-కొత్తపేటకు రూ. 2.95 కోట్లు, వింజమూరు మండలం రావిపాడు అప్రోచ్ రోడ్డుకు రూ. 88 లక్షలు, కొండాపురం మండలంలోని నేకునాంపేట- ఇప్పపాలెం రోడ్డుకు రూ. 3.85 కోట్ల వంతున నిధులు మంజూరయ్యాయని వివరించారు.

విధుల్లో అలసత్వం చూపితే చర్యలు: సబ్‌కలెక్టర్

కందుకూరు పట్టణం: వసతి గృహంలో విద్యార్థుల సమస్యలపై చొరవ చూపాలని సబ్‌కలెక్టర్ డి.హిమవంశీ సూచించారు. పట్టణంలోని ఎస్సీ, బీసీ బాలుర, బాలికల వసతి గృహాలను సోమవారం తనిఖీ చేశారు. ఎస్సీ బాలికల వసతిగృహంలో కిటికీలు లేకపోవడం, పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండడాన్ని గమనించి సంక్షేమాధికారికి సూచనలు చేశారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలుంటాయని హెచ్చరించారు.

కావలి

•కావలి •ఉదయగిరి •కందుకూరు

అర్వపడియలో వీవీఆర్ నేత్ర శిబిరం

ఉదయగిరి : ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వీవీఆర్ నేత్ర బస్సు శిబిరం సోమవారం మండలంలోని అర్వపడియ గ్రామంలో నిర్వహించారు. 100 మందిని పరీక్షించి అద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

వైజాగ్ బస్సు ప్రారంభం

ఉదయగిరి : ఉదయగిరి నుంచి విశాఖపట్నం బస్సు సర్వీసును సోమవారం నుంచి తిరిగి ప్రారంభించినట్లు డిపో మేనేజర్ రమేష్‌కుమార్ తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం 4 గంటలకు బయలుదేరి దుత్తలూరు, పామూరు, కనిగిరి, ఒంగోలు, అన్నవరం మీదుగా మరుసటి రోజు ఉదయం 8 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరిగి సాయంత్రం 5.30 గంటలకు విశాఖపట్నంలో బయలుదేరి మరుసటిరోజు ఉదయం 9 గంటలకు ఉదయగిరికి వస్తోంది.

తెదేపాతోనే గ్రామాల అభివృద్ధి: ఎమ్మెల్యే

కావలి (గ్రామీణం, న్యూస్‌టుడే): తెదేపా పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మన్నంగిదిన్నెలో సోమవారం పలు పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం రూ.32 లక్షలతో పంచాయతీ కార్యాలయ భవనానికి, రూ.5 లక్షలతో వేయనున్న సీసీ రోడ్డుకు భూమి పూజ చేశారు. గీత కార్మికులకు ఐడీ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి గీత, తెదేపా మండల అధ్యక్షుడు ఆవుల రామకృష్ణ, గ్రామ నాయకులు వెంకట్రావు, పాలడుగు రంగారావు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించం: ఇంటూరి

కందుకూరు పట్టణం: రోగులకు వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ రోగులకు సహాయకులుగా వచ్చే వారికి వసతి ఏర్పాటుచేయాలని సూచించారు. డయాలసిస్ రోగులకు వైద్య సేవలు అందించడంలో ఇబ్బంది ఉండకుండా ప్రమాణాలు పాటించాలని, దీనిపై సంబంధిత ఉన్నతాధికారులు, వైద్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెళతామన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ ఇంద్రాణి, ఆసుపత్రి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మత్స్య సంపద గుట్టుక్కు

అక్రమ సంపాదనకు నాయకులు దేన్నీ వదలడం లేదు. ప్రకృతి వనరులైన ఇసుక, మట్టిని అడ్డగోలుగా తవ్వి తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇదేరీతిలో చెరువుల్లో పెరిగిన చేపలను వేటాడి విక్రయిస్తున్నారు. ఆసొమ్మును తమ జేబుల్లో వేసుకుంటున్నారు. ఈదందా కావలి పరిసరాల్లో ఇటీవల మొదలైంది.

పక్కదారిలో తరలుతున్న చెరువుల్లోని చేపలు

సిరివరం చెరువు

కావలి, న్యూస్‌టుడే

కావలి మండలంలోని సిరివరం, నారాయణపురం చెరువుల్లో మత్స్యసంపద వేటాడేందుకు గుట్టుగా వేలం నిర్వహించడం వివాదానికి దారి తీసింది. తనకు చేపలు పట్టుకునేందుకు అవకాశం ఇవ్వాలంటూ ఓ గుత్తేదారుడు చెరువుల వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తుండడంతో అలజడి రేగింది. ఈ చెరువుల మత్స్యసహకార సంఘాల పరిధిలో కూడా లేక పోవడంతో రూ.లక్షల చేపలు మాయమవుతున్నాయి. గతంలో వీటిలోని చేపల పెంపకం గ్రామాల్లోని యువతకు ఉపాధి కల్పించగా, ఇప్పుడు స్థానికేతరులకు అప్పగించడం వివాదాలకు తావిస్తోంది. భూగర్భ జలాల పెంపుతో పాటు వీటి పరిధిలో సాగుకు నీరు అందే చెరువుల్లో చేపల పెంపకం పంచాయతీలకు ఆదాయం సమకూరుతోంది. కానీ వీటిపై ఆదాయాన్ని కొందరు తమ జేబుల్లో వేసుకుంటున్నారు.

నిబంధనలు నీటిలో..

చేపల వేటలో నిబంధనలు నీటిలో కలిపేస్తున్నారు. పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు నాయకుల అవినీతిని ప్రోత్సహిస్తున్నారు. దీంతో చేపల సాగు ద్వారా రావాల్సిన ఆదాయంలో నాలుగో వంతు కూడా పంచాయతీలకు జమ కావడం లేదు. చాలా సందర్భాల్లో నీరు వృథాగా వదిలేసి చేపలు పడుతున్నారు. గతంలో కావలి మండలం కొత్తపల్లి, తాళ్లపాలెం, తదితర చెరువుల్లో ఇలాగే జరిగింది. చేపలు పట్టుకునేందుకు అవకాశం దక్కించుకుంటున్న గుత్తేదారులు చెరువుపైనే ఆజమాయిషీ చేస్తున్నారు. ఈ విషయమై మండల అభివృద్ధి అధికారి రమణ స్పందిస్తూ, పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. బహిరంగ వేలం ద్వారా మాత్రమే చేపల వేట నిర్వహించాలని వివరించారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

హెచ్‌ఎల్‌సీ కందుకూరు బ్రాంచి-64471, గవర్నమెంట్ హాస్పిటల్ రోడ్, కందుకూరు, ఎస్‌పీఎస్ఆర్ నెల్లూరు-జిల్లా

స్వాధీనత ప్రకటన

(స్థిరాస్తి కొరకు) Appendix IV (రూల్ 8(1) చూడండి) మరియు (2)

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 ప్రకారం భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకదారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(12) రూల్ 3వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరించిన తేదీ నుండి 60 రోజులలోపల నోటీసులో తెలిపిన బకాయి మొత్తం తే:03-10-2025 నాటికి రూ.29,38,538/- [illegible] తే:03-10-2025న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. [illegible]

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో రుణగ్రహీత విఫలమైనందున సదరు రూల్ 8 తో చదువుకోవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్తిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ప్రకారం ఈ దిగువ సంతకదారు తే.15-12-2025 న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. [illegible]

రుణగ్రహీత అప్పుడు రిజిస్టర్డ్ సేల్‌డీడ్ నెం.9083/2024, తేది:21.03.2024 [illegible]

648 చ.అడుగులు లేదా 9 గడ్డలు లేదా 72 చ.గజాలు లేదా 60.192 చ.మీటర్ల విస్తీర్ణం కలిగియున్నది.

తేది : 15-12-2025 అధీకృత అధికారి
ప్రదేశం: కందుకూర్ భారతీయ స్టేట్ బ్యాంక్

అపరిశుభ్రంగా బీసీ బాలుర వసతి గృహం

గ్రామంలోని బీసీ బాలుర వసతి గృహం ఆవరణలో మురుగు గుంతలో దోమలు ఉత్పత్తి చెందుతున్నాయి. వంట గది నుంచి వచ్చే వ్యర్థాలు ఈ గుంతలోకి చేరుతున్నాయి. వ్యాధులు సోకుతున్నాయి. ఈవిషయమై ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి స్పందిస్తూ పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. **-వింజమూరు, న్యూస్‌టుడే**

ప్రయాణం.. ప్రమాదం

గ్రామీణులు వాహనాల్లో పనులకు ప్రమాదకరంగా వెళుతున్నారు. మిల్లర్‌కు వినియోగించే పైపుల అంచులపై కూర్చుని సుమారు 12 మంది రాకపోకలు సాగిస్తున్నారు. వాహనానికి బ్రేక్ వేస్తే వీరు కిందపడేలా ఉన్నారు. సోమవారం పట్టణంలోని ఎన్టీఆర్ కూడలిలో ఈ దృశ్యం 'న్యూస్‌టుడే' కెమెరాకు కనిపించింది. **- కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే**

అసంపూర్తి మరుగుదొడ్లు.. విద్యార్థుల అవస్థలు

మండలంలోని ఊచగుంటపాలెం ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం అసంపూర్తిగా ఉంది. దీంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. నాడు - నేడు పథకంలో వీటి నిర్మాణాలు చేపట్టి నిధులు లేకపోవడంతో నిలిపి వేశారు. ఈ విషయమై ఎంఈవో భాస్కర్‌ను వివరణ కోరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. **- దగదర్తి, న్యూస్‌టుడే**

ఇలాగేనా పారిశుద్ధ్య చర్యలు?

దుత్తలూరు పంచాయతీలోని పలు గ్రామాల్లో రహదారుల పక్కనే మురుగునీటి నిల్వలు దర్శనమిస్తున్నా పట్టించుకుంటున్న దాఖలాల్లేవు. దోమల బెడదతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి నజీముల్లాను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. **- దుత్తలూరు, న్యూస్‌టుడే**

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698
కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: కలిగిరి- కొండాపురం రోడ్డుపై కృష్ణారెడ్డిపాలెం క్రాస్‌రోడ్డు నుంచి రాజుపాలెం వరకు అధ్వానంగా ఉంది. ఒళ్లు హూనమవుతుంది.
- మాలకొండయ్య, స్థానికుడు

సమాధానం: మరమ్మతులు చేయిస్తాం. **- అమ్మాజీబాషా, ఏఈ, ర.భ -న్యూస్‌టుడే, కలిగిరి**

? పట్టణంలోని తెప్ప బజారులో బోర్డుపై ధరల ప్రకారం కూరగాయలు అమ్మడం లేదు.
- మద్దెల వీరాంజనేయులు, కావలి

✓ ఈ విషయం మా దృష్టికి వచ్చింది. చర్యలు తీసుకుంటాం. **- మధు, ఎస్టేట్ అధికారి, కావలి - కావలి, న్యూస్‌టుడే**

? గ్రామంలోని కలుజు వాగులో ప్లాస్టిక్ వ్యర్థాలు వేస్తున్నందున నీరు కలుషితమవుతోంది.
- శ్రీనివాసులు, అల్లూరు

✓ వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకుంటాం. **- ఉమామహేశ్వరరావు, నగర పంచాయతీ కమిషనర్ - అల్లూరు, న్యూస్‌టుడే**

? మా గ్రామంలోని ఎస్టీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. **-దివ్య, పోట్లూరు**

✓ వెలిగించేందుకు చర్యలు తీసుకుంటాం. **- వెంకటేశ్వరరావు, ఎంపీడీవో -గుడ్లూరు, న్యూస్‌టుడే**

విరిసిన మేధ.. వరించిన బహుమతి

విజేతలతో శ్రీ సంస్కృతి పాఠశాల ఉపాధ్యాయులు

బహుమతులిస్తున్న నాగార్జున పాఠశాల ఉపాధ్యాయులు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని గుర్రంవారిపాలెంలో శ్రీ సంస్కృతి పాఠశాలలో సోమవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. సమకాలీన అంశాలపై నిర్వహించిన క్విజ్ పోటీలో పి.గీతశ్రీ, ఎస్.అనుశ్రీ, ఎస్.కె.అబ్దుల్‌సమీ విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల ప్రిన్సిపల్ హరి, వైస్‌ప్రిన్సిపల్ శోభారాణి, ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. ❖ ఓవీ రోడ్డులో ఉన్న నాగార్జున పబ్లిక్ పాఠశాలలో ఎ.హరిదర్, ఎస్.ధనుష్, జి.చరణ్ విజేతలుగా నిలిచారు. వీరికి పాఠశాల డైరెక్టర్ వి.షాలినీరెడ్డి, కరస్పాండెంట్ మర్రెడ్డి బహుమతులు అందజేశారు.

కావలి వీఏఎస్ పాఠశాలలో బహుమతులతో విద్యార్థులు

కావలి: పట్టణంలోని వీఏఎస్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్విజ్ పోటీలో విద్యార్థులు ప్రతిభ చూపారు. విజేతలుగా బి.రిత్విక్, ఎస్.యశ్వంత్, సయ్యద్ అబ్దుల్లా నిలిచారు. వారికి ప్రధానోపాధ్యాయురాలు యు.అంజనీదేవి బహుమతులు అందజేశారు. ❖ ఐఏఎస్ పాఠశాలలో విద్యార్థులు కె.హారిక, జె.వర్షిణి, పొట్టి కుమార్ విజేతలుగా నిలిచారు. వారికి పాఠశాల బాధ్యులు బాలయ్య బహుమతులు అందజేశారు.

ఐఏఎస్ పాఠశాలలో విజేతలతో ఉపాధ్యాయులు

జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలు

దగదర్తి, జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టినట్లు కావలి డీఎస్పీ శ్రీధర్ పేర్కొన్నారు. సోమవారం జాతీయ రహదారిపై ఉలవపాళ్ల, దామవరం కూడళ్లను పరిశీలించారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సీఐ పాపారావుతో చర్చించారు. దగదర్తి ఎస్సై జంపాని కుమార్ పాల్గొన్నారు.

మండల ఏపీటీఎఫ్ కమిటీ ఎన్నిక

సీతారామపురం : మండల ఏపీటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక సోమవారం స్థానిక కార్యాలయంలో నిర్వహించారు. ఏపీటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా తోట రామసుధాకర్, పిడతల రాజు, గౌరవాధ్యక్షుడిగా టీవీ రమణయ్య, సహాయాధ్యక్షులుగా పాండురంగరాజు, అంకబాబు, నాయబ్‌రసూల్, ఎండీ హుస్సేన్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా ఉదయకుమారి, మహిళా కార్యదర్శులుగా మాధవి, శ్రావణి, మాధురి, సహాయకార్యదర్శులుగా సుధాకర్‌రాజు, నాగయ్య, జిల్లా కౌన్సిలర్లుగా జి.సురేష్, పి.బాలకృష్ణ, జె.వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు.

పోకూరు పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

వలేటివారిపాలెం : తప్పుడు పొజిషన్ పత్రాలు జారీ చేసినందుకు పోకూరు పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు వచ్చాయని ఎంపీడీవో వై.శంకరయ్య తెలిపారు. గతంలో లింగసముద్రం మండలంలోని పెద్దపవనిలో పనిచేసిన సమయంలో తప్పుడు పత్రాలు ఇచ్చినట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఉన్నతాధికారులు విచారణ చేశారు. నిర్ధారణ కావడంతో సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు వచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్ ఆఫీస్: డి.నెం: 37-1-41, మొదటి అంతస్తు, వరప్రసాద్ కాంప్లెక్స్, ట్రంక్ రోడ్డు, ఒంగోలు, ప్రకాశం (జిల్లా). పిన్ కోడ్: 523001.

లాంఛనాత్మక స్వాధీనత ప్రకటన

మేము, మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడినది, ఇది శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనం చేయబడి, ఎన్.సి.ఎల్.టి బెంచ్-II, చెన్నై వారి 09.11.2022 నాటి ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది. ఆ తర్వాత 30.11.2022 నాటి కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ లేఖ ప్రకారం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేరు మార్చుకోవడానికి ఆమోదం పొందినది), కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ చేయబడిన సంస్థ. అంతేకాకుండా, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపారం చేయడానికి రిజిస్టర్ చేయబడింది. రిజిస్టర్డ్ కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032 నందు కలదు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **12 డిసెంబర్ 2025న** లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత మరియు హామీదారుల యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం:
1. పోడ శ్రీనివాస రావు, తండ్రి: నాగేశ్వర రావు, R/o శ్రీ హనుమ సాయి లేడీస్ హాస్టల్, డి.నెం. 8-448, నిర్మల్ నగర్ 2వ లైను, ఒంగోలు, ప్రకాశం జిల్లా, పిన్-523001. **2. పోడ కృష్ణ వేణి,** భర్త: శ్రీనివాస రావు, R/o శ్రీ హనుమ సాయి లేడీస్ హాస్టల్, డి.నెం. 8-448, నిర్మల్ నగర్ 2వ లైను, ఒంగోలు, ప్రకాశం జిల్లా, పిన్-523001. **3. గుంటూరి మేరి బాబు,** తండ్రి: చిన్నయ్య, R/o డి.నెం. 5-95, రాములు వీడు, పోదిలి (గ్రామం & మండలం), ప్రకాశం జిల్లా, పిన్-523240.	ఋణ ఖాతా నెం. **ONGL2TF2304090004** ద్వారా రూ. **36,02,670/-** (అక్షరాలా ముప్పై ఆరు లక్షల రెండు వేల ఆరు వందల డెబ్భై రూపాయలు మాత్రమే) చెల్లించాలి. డిమాండ్ నోటీసు తేది: **27-06-2025**

ఆస్తి వివరములు

బాపట్ల జిల్లా రిజిస్ట్రేషన్, పాత ప్రకాశం జిల్లా, ఇంకొల్లు సబ్ రిజిస్ట్రేషన్, చినగంజాం మండలం, గోనసపూడి పంచాయతీ మరియు గ్రామం, సర్వే నెం. 163, దీనిని సర్వే నెం. 163/1 గా ఉప విభజన చేశారు, వార్డు నెం. 10, డోర్ నెం. 4-27-5, అసెస్‌మెంట్ నెం. 566 లో ఉన్న 235 చదరపు గజాలు లేదా 197.4 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 1112 చదరపు అడుగులలో నిర్మించిన ఆర్‌సిసి భవనం, దానిలోని అన్ని ఫిక్చర్లు మరియు దానిపై ఉన్న అన్ని సులభ హక్కులతో సహా. **హద్దులు: తూర్పు:** కందిమళ్ల సుబ్బాయమ్మ మరియు పోడ సుబ్బారావు మధ్య ఉన్న ఉమ్మడి గల్లీ - 35.3 అడుగులు, **దక్షిణం:** పోడ సుబ్బారావు గారి ఇల్లు - 60 అడుగులు, **పడమర:** రాకపోకల కోసం ఉన్న బజారు - 35.3 అడుగులు, **దక్షిణం:** శేషగిరిరావు గారికి సెటిల్ చేయబడిన ఆస్తి - 60 అడుగులు. ఈ ఆస్తి డాక్యుమెంట్ నెం. 702/2023 క్రింద పోడ శ్రీనివాస రావు, తండ్రి: నాగేశ్వర రావు గారి పేరున కలదు.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ లాంఛనాత్మకంగా స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరే విధంగానైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

తేది: 12-12-2025 అధీకృత అధికారి
ప్రదేశం: ఒంగోలు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

అజరామరం.. అమరజీవి త్యాగం

బిట్రగుంట: విగ్రహానికి నివాళులర్పిస్తున్న మంత్రి నారాయణ. చిత్రంలో కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి.. కావలి: ఆర్డీవో సన్ని వంశీకృష్ణ తదితరుల నివాళి

జువ్వలదిన్నె (బిట్రగుంట), న్యూస్‌టుడే: పొట్టి శ్రీరాములు నడయాడిన జువ్వలదిన్నెను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ప్రకటించారు. సోమవారం బోగోలు మండలంలోని జువ్వలదిన్నెలో పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా స్మారక భవనంలో ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జువ్వలదిన్నెలో 2014-18 సంవత్సరాల మధ్య జరిగిన ప్రగతి.. చేపట్టాల్సిన అంశాలపై సీఎంతో చర్చిస్తామన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ హిమాన్షుశుక్లా, ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి, వక్ఫ్ బోర్డు రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, కావలి ఆర్డీవో వంశీ కృష్ణ, డీఎస్పీ శ్రీధర్, తహసీల్దారు శ్రీనివాసులురెడ్డి, ఎంపీడీవో సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

న్యూస్‌టుడే బృందం, కావలి, కందుకూరు, ఉదయగిరి: పొట్టి శ్రీరాములు వర్ధంతి కావలి, కందుకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో జరిగింది. ప్రభుత్వ, ప్రైవేటు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో ఏర్పాటుచేశారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఉదయగిరి: నివాళులర్పిస్తున్న అధ్యాపకులు.. గుడ్లూరు: విగ్రహానికి పూలమాల వేస్తున్న తహసీల్దారు బాలకిశోర్

బాధితురాలికి ఆర్థిక సాయం అందజేత

కొండాపురం : అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని సాయిపేటకు చెందిన ఇర్ల కొండమ్మకు కోడె వెంకట్రావు ఛారిటబుల్ ట్రస్టు ఆర్థిక సాయం అందజేసింది. గ్రామస్థుడు వల్లూరి వెంకటేశ్వర్లు ఈ విషయాన్ని ట్రస్టు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సోమవారం ట్రస్టు ఛైర్మన్ చెరుకూరి వెంకటాద్రి రూ.10 వేలు అందించారు. కార్యక్రమంలో సాయిపేట నీటి సంఘం అధ్యక్షుడు తాటికొండ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

18న ఏపీజీఈఏ కార్యవర్గ ఎన్నికలు

వింజమూరు : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం వింజమూరు తాలూకా యూనిట్ కార్యవర్గ ఎన్నికలు ఈ నెల 18న మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతాయని ఎన్నికల అధికారి బి. కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. వింజమూరు, కలిగిరి, కొండాపురం మండలాలకు చెందిన సభ్యులు, ప్రభుత్వోద్యోగులు ఎన్నికలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రెవెన్యూ డివిజన్ చేయాలని మంత్రికి వినతి

ఉదయగిరి : నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలను కలిపి ఉదయగిరి కేంద్రంగా రెవెన్యూ డివిజన్ చేయాలని వైద్యఆరోగ్య శాఖ మంత్రి, మంత్రివర్గ ఉప సంఘం సభ్యుడైన సత్యకుమార్‌యాదవ్‌ను యూడీఎఫ్ నాయకులు కోరారు. సోమవారం నెల్లూరులో ఆయన్ను కలిశారు.

ఉపాధి శిక్షణకు వచ్చి.. తిరిగిరాని లోకాలకు పయనం

కేపీహెచ్‌బీకాలనీ : ఇంజినీరింగ్ పూర్తిచేసి ఉద్యోగం కోసం శిక్షణ తీసుకొనేందుకు హైదరాబాద్‌కి వచ్చారు. రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు దుర్మరణం చెందగా.. మరో యువకుడు గాయాలపాలయ్యాడు. ఈ ఘటన కేపీహెచ్‌బీ ఠాణా పరిధిలో జరిగింది. ఎస్సై మౌనికరెడ్డి వివరాల ప్రకారం.. కందుకూరు చెందిన షేక్ ఉమర్ ఫరూఖ్ (23), సుల్తాన్‌తో పాటు మరో ఇద్దరు యువకులు ఇంజినీరింగ్ పూర్తిచేసి సాఫ్ట్‌వేర్ కోర్సుల శిక్షణకు కేపీహెచ్‌బీ మూడో రోడ్డులోని వసతిగృహంలో ఉంటున్నారు. షేక్ ఉమర్ ఫరూఖ్, సుల్తాన్ ఆదివారం రాత్రి మరో యువకుడి ద్విచక్ర వాహనంపై హైటెక్ సిటీకి బయలుదేరారు. జేఎన్‌టీయూ వంతెనపై బ్రేక్ డౌన్ అయిన కారుని వెనుకగా ఢీకొట్టగా.. ఇద్దరికి గాయాలయ్యాయి. స్నేహితులు ఇంకా తిరిగి రాలేదని వాహన యజమాని సుల్తాన్‌కు ఫోన్ చేయగా ఘటనాస్థలంలో ఉన్న వ్యక్తి ప్రమాదం జరిగిన విషయం చెప్పారు. వారిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. అక్కడికి వెళ్లేసరికి ఉమర్ ఫరూఖ్ మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. సుల్తాన్ వెంటిలేటర్‌పై చికిత్స పొందుతున్నాడు.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాటు నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. వెబ్ సైట్ : www.shriramfinance.in
ఆఫీస్ చిరునామా : డి.నెం.3-12-65, 66 & 67, 1వ అంతస్థు, కేశవ్ బిల్డింగ్, మెయిన్ రోడ్, కావలి, యస్‌పియస్ఆర్ నెల్లూరు (జిల్లా)

డిమాండ్ నోటీస్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు

మేము మెస్సర్స్. శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తర్వాత NCLT బెంచ్-II చెన్నై తేది.09.11.2022) వారి ఆదేశాలతో శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత (కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది.30.11.2022) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పేరు మార్పునకు ఆమోదము లభించినది. కంపెనీస్ యాక్ట్, 2013 క్రింద రిజిష్టర్ కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడినది. రిజిష్టరు ఆఫీసు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది. బ్రాంచ్ : కావలి.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి ఋణం పొందిన ఈ క్రింద పేర్కొన్న ఋణగ్రహీతలు/ సహ-ఋణగ్రహీతలు/హామీదారులకు తెలియజేయునది ఏమనగా, ఋణ సహాయం పొంది, ఆ తరువాత నెలసరి వాయిదాలను నిర్ణీత ఆఖరి తేది వరకు వడ్డీతో సహా మరియు అసలు తిరిగి చెల్లించుటలో అనేక సార్లు విఫలమైనారు. దాని పర్యావసానంగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL), అధీకృత అధికారిచే రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీచేసిన ఆదేశాలు/మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాను నిరర్ధక ఆస్తిగా వర్గీకరించబడినది. కావున సెక్యూరిటీకరణ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా వడ్డీ చట్టం, 2002 అమలులో మరియు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (సర్ఫేసి చట్టం 2002)లోని నియమం 3 అనుసరించి మరియు సెక్షన్ 13(2) ప్రకారం ఇవ్వబడిన అధికారాలను అమలుచేస్తూ క్రింద పేర్కొన్న సంబంధిత తేదీలలో ఋణగ్రహీతలకు / హామీదారులకు / తనఖాదారులకు నోటీసు జారీ చేయడమైనది. అట్టి నోటీసు అందుకున్న తేది నుండి 60 రోజులలోపు నోటీసులోని మొత్తాన్ని మరియు కాంట్రాక్టు రేటుపై తదుపరి వడ్డీతో పాటు యాదృచ్ఛిక ఖర్చులు ఛార్జీలు మొదలైనవి చెల్లించమని డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

కాని వారికి జారీ చేసిన నోటీసులు లభ్యమైన వారి చివరి చిరునామాకు పంపించాము. అట్టి నోటీసు బట్వాడా కాలేదు, కనుక ఈ బహిరంగ ప్రకటన ద్వారా వారికి తెలియచేయడమైనది.

సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ద్వారా ఋణగ్రహీతకు తెలియజేయడమేమనగా సెక్యూర్డు ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

ఋణగ్రహీత(లు) / సహ-ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) పేర్లు	NPA తేది : 31.03.2020 & 31-03-2020
ఋణ ఖాతా నెం. KVAL1TF1706290012, KVAL1TF1903140002	డిమాండ్ నోటీసు తేది : 29-11-2025
1) రేవూరి గురుబ్రహ్మం, తండ్రి : బ్రహ్మయ్య, డి.నెం. 3-175-2, 3వ వార్డు, పొట్టి శ్రీరాములు వీధి, పాముర్రు, కావలి, నెల్లూరు (జిల్లా)	ఋణ మొత్తం: రూ.10,00,000/- & రూ.6,00,000/-
2) ఆర్.బ్రహ్మయ్య, తండ్రి : నరసయ్య, డి.నెం.3-175-2, , 3వ వార్డు, పొట్టి శ్రీరాములు వీధి, పాముర్రు, కావలి, నెల్లూరు (జిల్లా) 3) బి.సురేష్, తండ్రి : బ్రహ్మయ్య, కొండాపురం, భీమవరం (పోస్టు), నెల్లూరు జిల్లా	బకాయి మొత్తం : రూ.36,99,178/-

తనఖా చేసిన ఆస్తుల ఆస్తి చిరునామా : తేది.03.07.2017 నాటి దస్తావేజు నెం.2780/2017 మరియు తేది.15.03.2019 నాటి దస్తావేజు నెం.1109/2019 ప్రకారం రేవూరి గురు బ్రహ్మం, తండ్రి : సుబ్బయ్య గారి పేరున గల షెడ్యూలు ఆస్తి : ఆస్తి వివరాలు : ప్రకాశం జిల్లా, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, కందుకూరు సబ్ జిల్లా, కందుకూరు మున్సిపాలిటీ ఏరియా, కందుకూరు గ్రామ ఖాతాలు సర్వే నెం.114/1, మొత్తం విస్తీర్ణం ఎకరా 3.60 సెంట్లు, సర్వే నెం. 114/2 ఎకరా 11.07సెంట్లు మరియు ఇందలి ఎకరా 1.50 సెంట్లు, మొత్తం ఎకరా.5.10 సెంట్లు మరియు ఇందులో ప్లాట్ నెం.17 ఖాళీ స్థలం. **హద్దులు: తూర్పు :** ప్లాట్ నెం.40, 36 అడుగులు, **పడమర:** 20 అ॥ల వెడల్పు రోడ్డు, 36 అడుగులు, **ఉత్తరం:** ప్లాట్ నెం.18, 61 అడుగులు **దక్షిణం:** ప్లాట్ నెం.16, 61 అడుగులు.
ఇందలి విస్తీర్ణం 2196 చ॥అ॥లు లేదా 30 రూములు 36 చ॥అ॥లు లేదా 244 చ॥గ॥లు లేదా 203.984 చ॥మీ॥లు లోని ఖాళీ స్థలము.

ఈ పరిస్థితులలో ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమేమనగా ఈ పత్రికా ప్రకటన వెలువడిన రోజు నుండి 60 రోజులలోపు పై పేర్కొన్న ఋణ మొత్తము భవిష్యత్ వడ్డీతో పాటు మరియు ఇతర ఖర్చులను చెల్లించవలెను. 60 రోజుల వ్యవధి దాటిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(4) ను అనుసరించి ఋణగ్రహీత, తనఖాదారుకు చెందిన సెక్యూర్డు ఆస్తులను స్వాధీనపరుచుకొనుటకు చర్యలు చేపట్టబడునని తెలియజేయడమైనది.

సదరు చట్టంలోని 13(13) ను అనుసరించి ఋణగ్రహీతకు చెందిన సెక్యూర్డు ఆస్తులపై మా సంస్థ ముందస్తు అనుమతి లేకుండా ఇతరులకు బదలాయించుట, అమ్మకము మరియు లీజుకు ఇవ్వడం ఇంకా ఏ ఇతర లావాదేవీలు చేయరాదని తెలియజేయడమైనది.

సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ద్విచక్రవాహనాలు ఢీ.. ఒకరికి గాయాలు

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై జమీన్ ఉప్పలపాడు బస్టాండు దగ్గర రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో ఒకరికి గాయాలయ్యాయి. ఓగూరుకు చెందిన మనోజ్ కందుకూరు నుంచి వలేటివారిపాలేనికి ద్విచక్రవాహనంపై వస్తున్నారు. ఆసమయంలో బస్టాండు దగ్గర మరో ద్విచక్రవాహనం జాతీయ రహదారిపైకి వస్తుండగా ఢీకొన్నాయి. గాయాలైన మనోజ్‌ను వైద్యశాలకు తరలించారు.

కంటెయినర్ కింద పడి ధ్వంసమైన బైక్

కావలి : పట్టణంలోని ఉదయగిరి వంతెన కూడలిలో కంటెయినర్ మలుపు తిరుగుతుండగా, అదే సమయంలో అటుగా వచ్చిన బైక్ దాని కింద పడి ధ్వంసమైంది. సోమవారం రాత్రి ఈ వంతెనపై నుంచి మద్దూరుపాడు వైపు తిరుగుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.

పాలకుల నిర్లక్ష్యం.. చెరువులకు గండం

అల్లూరు, న్యూస్‌టుడే

పాలకులు నిర్వహణను పట్టించుకోకపోవడంతో డెల్టాలో చెరువుల పరిస్థితి ప్రమాదకరంగా మారింది. కట్టలపై కంప చెట్లు భారీగా పెరిగాయి. వీటితో పగుళ్లు ఏర్పడుతున్నాయి. కొన్నిచోట్ల ఇప్పటికే దెబ్బతిన్నాయి. ఈపరిస్థితులతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అల్లూరు, రామన్న చెరువు, పురిణి, ఇందుపూరులో రివిట్‌మెంట్ రాళ్లు లేచిపోయాయి. అల్లూరు జలాశయం 8.3, రామన్న చెరువు 3.28, పురిణి 4.42, ఇందుపూరు 2.61 కిలోమీటర్ల చొప్పున కట్టలు ఉన్నాయి. పురిణి, ఇందుపూరు చెరువుల కట్టలపై రివిట్‌మెంట్ పూర్తిగా ధ్వంసమైంది.

అల్లూరు చెరువు కట్టపై పెరిగిన కంపచెట్లు

వీటిని తిరిగి నిర్మించాల్సి ఉంది. అల్లూరు, రామన్న చెరువుల కట్టలకు కొంత ప్రాంతంలో మరమ్మతులు చేయాల్సి ఉంది. అల్లూరు చెరువు కట్ట గ్రద్దగుంట రోడ్డు ప్రాంతంలో దెబ్బతింది. అకస్మాత్తుగా వరద వస్తే దిగువ ప్రాంతంలోని ప్రజలు ప్రమాదంలో పడే అవకాశం ఉంది. వీటి పరిధిలో సుమారు 40 వేల ఎకరాలకు పైగా సాగునీరు అందుతోంది. అల్లూరు చెరువు కట్టపై మొక్కలు పెంచి ఉద్యానవనంగా మార్చే అవకాశం ఉంది. ప్రస్తుతం అల్లూరులో పార్కులు లేకపోవడంతో ప్రజలు ఆహ్లాదంగా గడపలేకపోతున్నారు. అధికారులు, స్పందించి చర్యలు తీసుకుంటే అల్లూరు అభివృద్ధి మరింత వేగంగా జరిగే అవకాశం ఉంది. ఈ విషయమై జలవనరుల శాఖ ఏఈ సుధీర్‌ను వివరణ కోరగా ఉన్నతాధికారుల సూచనల మేరకు ప్రతిపాదనలు పంపేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు.

(c) eenadu

వ్యాయామానికి తోడు... ఇలా తిని చూడు!

బాగా వర్కవుట్స్ చేస్తున్నారా..?
మరి దానికి ముందు తీసుకొనే ఆహారం (ప్రీ వర్కవుట్ మీల్),
తర్వాత తీసుకొనే ఆహారం (పోస్ట్ వర్కవుట్ మీల్)పై శ్రద్ధ పెడుతున్నారా?
అలా చేయకుంటే సానుకూల ఫలితాలు ఆలస్యమవుతాయని చెబుతున్నారు ఫిట్‌నెస్ నిపుణులు.
మీ లక్ష్యం కండలు పెంచడమైనా, కొవ్వులు కరిగించడమైనా, బరువు పెరగడమైనా, తగ్గడమైనా..
ప్రీ, పోస్ట్ వర్కవుట్ మీల్స్ చాలా కీలకమని చెబుతున్నారు.
ఈ ఆహారాన్ని 'విండో ఆఫ్ గోల్డ్'గా పేర్కొంటున్నారు.



- ఈనాడు, అమరావతి

కొందరు తొందరగా బరువు తగ్గాలని అసలు తినకుండా వ్యాయామం చేస్తారు. మరికొందరు అతిగా తినేస్తారు. ఈ రెండూ ప్రమాదమే.
- కసరత్తులు చేయడానికి శక్తినివ్వడమే కాదు. మీ కండర కణజాలం దెబ్బతినకుండా ముందు తీసుకునే ఆహారం కాపాడుతుంది.
- అది ఎక్కువ కార్బోహైడ్రేట్లు, మధ్యస్థాయిలో ప్రొటీన్లు, తక్కువ కొవ్వు పదార్థాల సమ్మేళనంగా ఉండాలి.
- కార్బోహైడ్రేట్లు కసరత్తులు చేస్తున్నంత సేపూ శక్తినిస్తాయి. ప్రొటీన్లలోని అమైనో ఆమ్లాలు కండరాలు దెబ్బతినకుండా కాపాడతాయి. శరీరం ప్రొటీన్ తీసుకోవడాన్ని నిదానంగా జరిగేలా కొవ్వులు చేస్తాయి.

ప్రీ వర్కవుట్ మీల్‌గా ఇవి మేలు...

- **శనగల చాట్:** నల్ల, తెల్ల శనగల్లో పిండిపదార్థాలు ఎక్కువగా, ప్రొటీన్ మీడియంగా, కొవ్వులు స్వల్పంగా ఉంటాయి.
- **ఓట్స్, నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లు:** ఓట్స్ కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్. ఇందులో ఫైబర్, విటమిన్-బి ఎక్కువగా ఉంటాయి. నీటిశాతం ఎక్కువగా ఉండే పళ్లు శరీరాన్ని డీ హైడ్రేట్ కాకుండా ఉంచుతాయి.
- **షేక్‌లు, స్మూతీలు:** కఠిన వ్యాయామాలు చేసేవారు..పాలు, అరటిపండు, ఓట్స్, పీనట్ బటర్, బాదం, జీడిపప్పు ఇలా మనకు అందుబాటులో ఉన్న వాటితో షేక్‌లు, స్మూతీలు చేసుకొని తాగొచ్చు.
- **ఆలూ చాట్:** బంగాళదుంపను ఉడకబెట్టి..అందులో కొంచెం పెరుగు, మిరియాల పొడి కలుపుకొని తినొచ్చు. బంగాళదుంపకు బదులు చిలగడదుంప తీసుకోవచ్చు.
- **అరటిపండు, పీనట్ బటర్ రోటీ:** అరటిపండులో పొటాషియం ఉంటుంది. రోటీ కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్. పీనట్ బటర్‌లో ప్రొటీన్ ఉంటుంది. పీనట్ బటర్ అంటే అలర్జీ ఉన్నవారు ఆల్మండ్ బటర్‌ను తీసుకోవచ్చు.

కసరత్తులు ప్రారంభించే 15 నిమిషాల ముందు కావాలనుకుంటే గ్రీన్ టీ, బ్లాక్ కాఫీ తాగొచ్చు. సాయంత్రం కసరత్తులు చేసే వారు బ్లాక్ కాఫీ వద్దు.

వర్క్ అవుట్ తర్వాత?

- వ్యాయామం చేశాక మీ కండరాల కణజాలం దెబ్బతింటుంది. దాన్ని కాపాడటానికి, సాధారణ స్థితికి తీసుకురావడానికి ప్రొటీన్ చాలా అవసరం.
- దీంతోపాటు శక్తి కోసం కొద్ది మొత్తంలో కార్బోహైడ్రేట్లు, అలాగే చాలా తక్కువ మొత్తంలో కొవ్వులు తీసుకోవాలి. మీరు తీసుకునే పోస్ట్ వర్కవుట్ మీల్ పోస్ట్ రికవరీగా పనిచేయాలి.
- చాలామంది వే ప్రొటీన్ తీసుకుంటారు. దాన్ని నీళ్లలోనే తాగాలి. పాలతో తీసుకుంటే జీర్ణ ప్రక్రియ నిదానంగా సాగుతుంది.
- వే ప్రొటీన్‌కు బదులు పాలు, అరటి పండు, గ్రిల్డ్ చికెన్, బంగాళదుంప, మసాలా పన్నీర్ బన్నా, ఎగ్ వైట్స్ పళ్లు, ఖర్జూరాలు, పెరుగన్నం, పన్నీర్, మిల్క్ దలియా, ఓట్స్ తీసుకోవచ్చు.
- ఉదయం వ్యాయామం చేసేవాళ్లు పోస్ట్ వర్క్ అవుట్ మీల్‌గా అల్పాహారం తీసుకోవచ్చు.

ఎంత సమయం ముందు?

- ఇది మెటబాలిజంపై ఆధారపడి ఉంటుంది. కసరత్తులు చేసే గంట, రెండు గంటల ముందు ప్రీ వర్కవుట్ మీల్ తీసుకోవాలి.
- తీసుకున్న ఆహారం వ్యాయామం చేసేటప్పుడు అసౌకర్యంగా అనిపించకూడదు.
- పోస్ట్ వర్కవుట్ మీల్ వ్యాయామానికి గంట తర్వాత తీసుకోవాలి.
- కఠినమైన వ్యాయామాలు చేసే వారు కండరాలు పునరుద్ధరణకు గంట లోపు తీసుకుంటే మంచిది.

ఖాళీ కడుపుతో వ్యాయామం వద్దు...

చాలా మంది ఏమీ తినకుండా వ్యాయామం చేస్తారు. వ్యాయామం తర్వాత ఏమీ తినకుండా బ్లాక్ కాఫీ, గ్రీన్ టీతో సరిపెడతారు. ఇవి రెండూ మంచివి కాదు. దీని వల్ల ఆశించిన ఫలితాలు రావు. మనం ఏ చిన్న వ్యాయామం చేసినా శరీరం ఒత్తిడికి లోనై కార్టిసాల్ అనే హార్మోన్‌ను విడుదల చేస్తుంది. కార్టిసాల్‌ను నియంత్రించాలంటే పోస్ట్ వర్కవుట్ మీల్ చాలా అవసరం. ఇన్సులిన్ బ్యాలెన్స్ అవ్వాలన్నా... గ్లైకోజెన్ స్టోరేజ్ ఫుల్‌ఫిల్ కావాలన్నా పోస్ట్ వర్కవుట్ మీల్ కీలకం

– గోకుల్ యలంగండుల, ఫిట్‌నెస్ కోచ్

ఎవరో వదిలేసిన ఈ శునకం..
నేడు రక్తదాత



ఒకసారి కాదు రెండుసార్లు కాదు పదులసార్లు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలుస్తున్న వారెందరో ఉన్నారు. ఈ శునకం కూడా అనేకసార్లు రక్తదానం చేసి తోటి కుక్కల ప్రాణాలు కాపాడింది. ఏదైనా క్రతు అనారోగ్యంతో ఉన్న ఈ శునకాన్ని ఎవరో ఖమ్మం నగరంలోని జిల్లా పశువైద్యశాల పరిసరాల్లో వదిలేసి వెళ్లారు. గమనించిన సిబ్బంది దానికి వైద్య సేవలు అందించడంతో పూర్తిగా కోలుకుంది. తర్వాత అక్కడే ఉండిపోవడంతో ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బందికి మచ్చికైంది. దీన్ని వారు ముద్దుగా 'ఫుల్' అని పిలుస్తున్నారు. వారు పెట్టింది తింటూ అక్కడే ఉండే ఈ శునకం ఇప్పటివరకు ఏడుసార్లు రక్తదానం చేసినట్లు పశువైద్య సంచాలకులు డా.శ్రీనివాసరావు, డా.కిశోర్ తెలిపారు. గాయపడిన, అనారోగ్యానికి గురైన కుక్కలకు రక్తం ఎక్కించాల్సిన అత్యవసర పరిస్థితుల్లో దీని నుంచి రక్తం సేకరించినట్లు వెల్లడించారు.

–న్యూస్‌టుడే, ఖమ్మం అర్బన్

వీర్యమా.. విషమా!

అవసరంగా ఓ వ్యక్తి.. తన వీర్యాన్ని ఉత్సాహంగా దానమిచ్చేశాడు... ఆ దానం 200 కుటుంబాల్లో కల్లోలం రేపింది. ప్రపంచవ్యాప్తంగా స్పెర్మ్ బ్యాంకుల స్థితిగతులను ప్రశ్నార్థకం చేసింది. అసలేం జరిగిందంటే...



సహజసిద్ధంగా భర్త ద్వారా గర్భందాల్చలేనివారు, ఒంటరి మహిళలు దాతల వీర్యం ద్వారా మాతృత్వాన్ని పొందుతుంటారు. ఈ అవసరాన్ని తీర్చేందుకు స్పెర్మ్ బ్యాంకులు పుట్టుకొచ్చాయి. డెన్మార్క్‌లోని యూరోపియన్ స్పెర్మ్ బ్యాంక్‌కు ఓ వ్యక్తి తన వీర్యాన్ని దానమిచ్చాడు. దీంతో 14 దేశాల్లో దాదాపు 200 మంది చిన్నారులు జన్మించారు. విషాదమేంటంటే ఆ దాతలోని జన్యు ఉత్పరివర్తనం వల్ల.. పుట్టిన చిన్నారులు క్యాన్సర్ బారినపడే ముప్పు ఉందని నిపుణులు తేల్చారు. ఇప్పటికే వారిలో కొందరు మృత్యువాతపడ్డారు. మిగతావారి మెడపై క్యాన్సర్ కత్తి వేలాడుతోంది. ఈ నేపథ్యంలో ఒక దాత వీర్యాన్ని అంత విరివిగా ఎందుకు ఉపయోగించారు? ప్రామాణిక పరీక్షల్లో ఆ ఉత్పరివర్తనం ఎందుకు బయటపడలేదు.. అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

స్క్రీనింగ్ కీలకం...కానీ!

- ఐరోపాలో అనేక క్లినిక్‌లు తమ జన్యు స్క్రీనింగ్‌ను విస్తృతం చేశాయి. ఈ పరీక్షల్లో విస్తృతంగా లేదా 'పెద్దయ్యాక ఉత్పన్నమయ్యే రుగ్మతలతో ముడిపడ్డ వందల జన్యువులను' పరిశీలిస్తున్నారు.
- అయితే ఈ పరీక్షలను వ్యాధికారక వేరియంట్లన్నింటినీ గుర్తించలేరు. అనేక జన్యు ఉత్పరివర్తనలు ఇప్పటికీ వాటిలో గుర్తించి ఉండటం లేదా దానితో వచ్చే సమస్యలపై ఆధారాలు చాలా స్వల్పంగానే ఉండటం వంటి కారణాల వల్ల కొన్ని ముఖ్యమైన ఉత్పరివర్తనలను సాధారణ స్క్రీనింగ్‌లలో చేర్చడంలేదు. ● 200 మంది శిశువుల జననానికి కారణమైన డెన్మార్క్ దాత విషయంలోనూ అదే జరిగింది. పరీక్షల్లో ఎలాంటి అనుమానిత లక్షణాలూ వెలుగుచూడలేదు. అది చాలా అరుదైన ఉత్పరివర్తన కావడమే దీనికి కారణం. ● అందువల్ల విస్తృత స్క్రీనింగ్ కన్నా..

ఒక దాత వీర్యాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎంతమంది చిన్నారుల జననానికి వాడాలన్నదానిపై పరిమితి ఉండాలని నిపుణులు చెబుతున్నారు. ● బ్రిటన్‌లో పది మంది మహిళలకు మించి ఒక దాత వీర్యాన్ని వాడకూడదు. అయితే ఈ పరిమితి ఆ దేశ పరిధిలోనే వర్తిస్తాయి. దాత వీర్యం సరిహద్దులు దాటిన సందర్భంలో అవి వర్తించవు. ● దీన్ని కట్టడి చేసేందుకు సమగ్రమైన అంతర్జాతీయ చట్టాలు కూడా లేవు. బెల్జియంలో ఒక దాత వీర్యాన్ని ఆరుగురు మహిళలకే ఉపయోగించాలి. కానీ తాజా కేసులో 38 మంది చిన్నారుల జననానికి దీన్ని వాడినట్లు స్పష్టమవుతోంది. ● మరో ఉదంతంలో ఒక దాత వీర్యంతో పలు దేశాల్లో వెయ్యి మంది చిన్నారులు పుట్టినట్లు ఇటీవల వెల్లడైంది. ఆ దాతకు ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవు.

ఎంపిక ఇలా...

- ఐరోపాలో దాతల వీర్యానికి కొరత వల్ల స్పెర్మ్ బ్యాంకులు డిమాండ్‌ను అందుకోవడానికి... తమ వద్ద అందుబాటులో ఉన్న దాతల నుంచే ఎక్కువగా సేకరిస్తున్నట్లు పరిశీలకులు చెబుతున్నారు.
- దాతల పొడవు, జుట్టు రంగు, క్రీడాకారుడా, బహుభాషలను మాట్లాడగలడా అన్నదాని ఆధారంగా స్పెర్మ్ బ్యాంకులు దాతలను ఎంచుకుంటున్నాయి.

పనికొచ్చేది కొందరిదే..

- వీర్యదానానికి ముందుకొచ్చే ప్రతి 100 మందిలో ఐదుగురి కన్నా తక్కువ మందే అర్హులవుతారు.
- ఒక నమూనాలో నిర్దేశిత సంఖ్యలో వీర్యకణాలు ఉండి... వాటి సామర్థ్యం, కదలికలు, ఆకృతి బాగుండాలి. ఘనీభవన ప్రక్రియను తట్టుకునే సామర్థ్యమూ కీలకం.
- వీర్యదాతల్లో హెచ్ఐవీ, గనేరియా వంటి వ్యాధులు ఉండకూడదు. సిస్టిక్ ఫైబ్రోసిస్, స్పైనల్ మస్క్యులార్ అట్రోఫీ, సికిల్‌సెల్ ఎనీమియా వంటి జన్యు రుగ్మతలు కలిగించే ఉత్పరివర్తనాలుంటే అనర్హులవుతారు.
- ఇలా వివిధ కారణాలతో వీర్య దానానికి అర్హులైనవారు కొద్దిమందే ఉంటారు. బ్రిటన్‌లో ఉపయోగిస్తున్న వీర్యంలో సగం విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నదే కావడం గమనార్హం.

కచ్చితత్వం కోసం...

- వీర్యదానానికి ముందుకొచ్చిన వారిని క్షుణ్ణంగా పరిశీలిస్తారు. దాతల నుంచి సవివర ప్రశ్నావళిని సేకరిస్తారు. అందులో వారి ఆరోగ్య నేపథ్యం, కుటుంబ ఆరోగ్య చరిత్ర వంటివి ఉంటాయి.
- ఒకవేళ ఏదైనా అనువంశిక రుగ్మతల ముప్పు పొంచి ఉందనుకుంటే దాతలను మరిన్ని పరీక్షలకు పంపడం లేదా వీర్యదానాన్ని తిరస్కరించడం చేస్తారు.

- ఈనాడు ప్రత్యేక విభాగం

మిత్రమా.. మాట్లాడవూ..!

కోడె లాగుతూ రోజంతా శ్రమించే ఓ ఎద్దు.. పూజలందుకొనే నంది ప్రతిరూపాన్ని చూసి స్నేహితుడేమో అని భ్రమపడింది. పలకరించాలని ప్రయత్నిస్తూ ప్రతిమ తలపై పదేపదే ముద్దాడింది. అయినా బదులు రాకపోవడంతో నిరాశగా అలానే చూస్తూ ఉండిపోయింది. ఇంతలో యజమాని వచ్చి తీసుకెళ్లిపోవడంతో బాధగా వెనుదిరిగింది. ఈ చిత్రం కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం కట్టమూరులో కనిపించగా 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించింది.

– న్యూస్‌టుడే, పెద్దాపురం

బిగ్గరగా మాట్లాడటం సరికాదు

మీ మాటను అందరూ వినాలనే ఉద్దేశంతో బిగ్గరగా మాట్లాడటం సరికాదు. మీ మాటలు విలువైన సందేశం ఇస్తున్నట్లు ఉంటే మీరు చెప్పే విషయాన్ని అందరూ శ్రద్ధగా ఆలకిస్తారు. గట్టిగా మాట్లాడటం వల్ల కొద్ది సమయమే ఇతరుల దృష్టిని ఆకర్షించగలరు.

– ఆడం గ్రాంట్, సైకాలజిస్టు

విద్యార్థులకు పోటీలు రేపు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా 'డిజిటల్ న్యాయ పాలన ద్వారా సమర్థ, సత్వర పరిష్కారం' అనే అంశంపై ఈనెల 17న నగరంలోని దర్గామిట్ట జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఉదయం పది గంటలకు విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించనున్నట్లు డీఈవో ఆర్.బాలాజీరావు ప్రకటనలో పేర్కొన్నారు. విజేతలకు నగదు బహుమతులు ఉంటాయని, విద్యార్థులు పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 95538 84296 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. ముక్తేశ్వరరావు (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 88866 40777
ఆస్తి తనిఖీ కొరకు : 98856 03986

Appendix – IV –A
[See Proviso to Rule 6(2) R/W Rule 7(1) & Rule 8(6) R/W Rule 9(1)]
చర & స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2)కు రూల్ 7(1) & రూల్ 8(6)కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద చర & స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీత : మెసర్స్ చందు క్యాటిల్ ఫీడ్స్, ప్రొప్రయిటర్: శ్రీమతి పులి నివేదిత, భర్త: సుకుమార్, ప్లాటు నెం.32, ఇండస్ట్రియల్ పార్క్, కాకుటూరు గ్రామం, వెంకటాచలం మండలం, నెల్లూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-524320. శ్రీమతి పులి నివేదిత, భర్త: శ్రీ సుకుమార్, డోర్ నెం.25-13-383, బి.వి.నగర్, ఎన్‌జిఓస్ కాలనీ, ఎ.కె.నగర్, నెల్లూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-524003. శ్రీ పులి సుకుమార్, తండ్రి: శ్రీ సుబ్రహ్మణ్యం, డోర్ నెం.25-13-383, బి.వి.నగర్, ఎన్‌జిఓస్ కాలనీ, ఎ.కె.నగర్, నెల్లూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ -524003. శ్రీ యెకొల్లు జయరామిరెడ్డి, తండ్రి: శ్రీ రామకృష్ణా రెడ్డి, ఫ్లాట్ నెం.303, ఆదిత్య అపార్ట్‌మెంట్, రాంజీనగర్, నెల్లూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ -524003. వారు డిమాండ్ నోటీసు తేది 20-11-2021 ప్రకారం తేది.20-11-2021 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.9,01,43,957/- (అక్షరాల తొమ్మిది కోట్ల ఒక లక్ష నలభై మూడు వేల తొమ్మిది వందల యాభై ఏడు రూపాయలు మాత్రమే) + తేది.21.11.2021 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన చర & స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతిపై" తేది: 07-01-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

ఇ-వేలం తేదీ : 07-01-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది:16-12-2025 నుండి 06-01-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

షెడ్యూలు ఆస్తుల వివరములు

ఆస్తి-I: మెషినరీ వివరములు: ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు, వెంకటాచలం మండలం, కాకుటూరు గ్రామం, ఇండస్ట్రియల్ పార్కు, ఎపిఐఐసి, ప్లాటు నెం.31 & 30బిలోని 10కెఎల్‌పిడి ఇథనాల్/రెక్టిఫైడ్ స్పిరిట్ & 50 మెట్రిక్ టన్నుల క్యాటిల్ ఫీడ్ యొక్క స్థాపిత సామర్థ్యంతో ఇథనాల్/రెక్టిఫైడ్ స్పిరిట్ & క్యాటిల్ ఫీడ్ తయారీకి సంబంధించిన యంత్రాలు వున్నాయి.
మెషినరీ యూనిట్ వివరములు: 1.Feed Processing, Liquefaction and Grinding Section, 2.Cooking and Fermentation Section 3.Distillation Section 4.Drying Section, 5.Utility Section, 6.Fabrication of Molecular Seive Alcohol Dehydration and Evaporation Plant మొదలైనవి.
గమనిక: ఈ విక్రయం షెడ్ & స్థలం మినహాయించి మెషినరీ కోసం మాత్రమే.

రిజర్వు ధర : రూ.2,95,00,000/- ధరావత్తు : రూ.29,50,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-

ఆస్తి-II: ఐటమ్ నెం.1:- శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్‌హౌస్‌పేట సబ్ రిజిస్ట్రేషన్, నెల్లూరు రూరల్ మండలం, పెద్దచెరుకూరు గ్రామం & పంచాయితీ, ప్రస్తుతం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, పట్టా నెం.119, సర్వే నెం.100లోని ఎ.2.50 సెంట్లు లేదా 1.012 హెక్టార్లు లేదా 12100 చ॥గ॥ల విస్తీర్ణం గల భూమి ఆస్తి (నెల్లూరు ఆర్‌డిఓ వారి ప్రొసీడింగ్స్ తేది. 27.07.2015 నాటి నెం.D.Dis. (K) 2337/2015 ప్రకారం భూమి కన్వర్షన్ చేయబడినది) తేది. 05.01.2015 నాటి డాక్యుమెంట్ నెం.57/2015 మరియు తేది.04.08.2018 నాటి రెక్టిఫికేషన్ దస్తావేజు నెం.8436/2018 ప్రకారం శ్రీ యెకొల్లు జయరామిరెడ్డి, తండ్రి : రామకృష్ణా రెడ్డి గారికి చెందినది. హద్దులు : తూర్పు : శ్రీ అల్లూరు లింగారెడ్డి గారి భూమి, దక్షిణం : పారుదల కాలువ, పడమర: శ్రీ తంగిశెట్టి రమణయ్య గారి భూమి, ఉత్తరం : యన్ లీలమ్మ గారి భూమి.
ఐటమ్ నెం.2 :- శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్‌హౌస్‌పేట సబ్ రిజిస్ట్రేషన్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, పెద్దచెరుకూరు ఏరియా, సర్వే నెం.27, 28, 29, 30, 31, 32-సి, 34, 36-2, 37-ఎ, 37-బి, 37-సి, 37-డి, 37-ఇ, 38-ఎ, 38-బి, 39-ఎ, 39-బి, 39-ఎఫ్, 102, 103 మరియు 107లోని భూమి పెద్దచెరుకూరు గ్రామ పంచాయితీ ఆమోదించబడి ఇంటి ప్లాట్లుగా ఏర్పరచిన "సిరి గార్డెన్స్" అను పేరు గల లే అవుట్ నందు డి-బ్లాక్ లోని ప్లాట్ నెం.126తో గల 24.16 అంకణములు లేదా 193.28 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం తేది.08.08.2018 నాటి డాక్యుమెంట్ నెం.3571/2018 ప్రకారం శ్రీ యెకొల్లు జయరామిరెడ్డి, తండ్రి : రామకృష్ణారెడ్డి గారికి చెందినది. హద్దులు : తూర్పు : 33 అడుగులు వెడల్పు గల లే అవుట్ రోడ్డు, యీ దిశ కొలత 40 అడుగులు, దక్షిణం : పబ్లిక్ పర్పస్ స్థలం, యీ దిశ కొలత 46 అడుగులు, పడమర: యెకొల్లు జయరామిరెడ్డి గారి భూమి, యీ దిశ కొలత 40 అడుగులు, ఉత్తరం : డి-బ్లాక్ లోని నెం.125రు ప్లాటు స్థలం, యీ దిశ కొలత 41 అడుగులు.
ఐటమ్ నెం.1 & 2ల మొత్తం విస్తీర్ణం : 12293.28 చ॥గ॥లు

రిజర్వు ధర : రూ.4,60,00,000/- ధరావత్తు : రూ.46,00,000/- బిడ్ పెంపుదల : రూ.50,000/-

ఆస్తి-III: షెడ్యూలు -ఎ :- శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, స్టోన్‌హౌస్‌పేట సబ్ రిజిస్ట్రేషన్, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, పెద్దచెరుకూరు ఏరియా, సర్వే నెం.27, 28, 29, 30, 31, 32-సి, 34, 36-2, 37-ఎ, 37-బి, 37-సి, 37-డి, 37-ఇ, 38-ఎ, 38-బి, 39-ఎ, 39-బి, 39-ఎఫ్, 102, 103, 104-1, 104-2 మరియు 107లోని భూమి తేది.15.03.2011 నాటి పి.ఆర్.నెం.9 ప్రకారం పెద్దచెరుకూరు గ్రామ పంచాయితీ ఆమోదించబడి ఇంటి ప్లాట్లుగా ఏర్పరచిన "సిరి గార్డెన్స్" అను పేరు గల లే అవుట్ ఎ-బ్లాక్ లోని ప్లాట్ నెం.48, 49 & 70 లో ఉన్న 152.41 అంకణములు లేదా 1219.28 చ॥గ॥లలో 125 అంకణములు లేదా 1000 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం ఆస్తి తేది.06.08.2011 నాటి డాక్యుమెంట్ నెం.5000/2011 మరియు రిజిస్టర్డు సప్లిమెంట్ డీడ్ నెం.8963/2017, తేది.08.12.2017 ప్రకారం కలదు. హద్దులు : తూర్పు : 33 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు, యీ దిశ కొలత 77 అ॥లు, దక్షిణం : నెం.50, 69ర్లు ప్లాట్లు స్థలం, యీ దిశ కొలత 117 అ॥లు, పడమర : 33 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు, యీ దిశ కొలత 109 అ॥లు, ఉత్తరం : 33 అ॥ల వెడల్పు గల లే అవుట్ రోడ్డు, యీ దిశ కొలత 119 అ॥లు.
షెడ్యూలు - బి :- పైన తెలిపిన "ఎ" షెడ్యూలు స్థలంలో నిర్మించిన "శ్రీ సాయి ఎన్‌క్లేవ్" అను పేరు గల నివాస అపార్ట్‌మెంట్‌లోని మొదటి అంతస్తులోని 1050 చ॥అ॥ల (కామన్ ఏరియాలతో సహా) విస్తీర్ణం మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో, అన్నీ ఈజిమెంటరీ హక్కులతో గల ఫ్లాట్ నెం.107 యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : ఈ ఫ్లాట్‌కు మరియు ఫ్లాట్ నెం.106కు మధ్య గల ఉమ్మడి గోడ, దక్షిణం : కామన్ కారిడార్, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

రిజర్వు ధర : రూ.21,00,000/- ధరావత్తు : రూ.2,10,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) అస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే GST, స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిమిషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

తేది: 15-12-2025, ప్రదేశం: విజయవాడ | సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్త్రీనిధి రుణాల గోల్‌మాల్‌పై ఆందోళన

నినాదాలు చేస్తున్న ఆందోళనకారులు

వరికుంటపాడు, న్యూస్‌టుడే : స్త్రీనిధి రుణాల గోల్‌మాల్‌పై వరికుంటపాడు వెలుగు కార్యాలయం వద్ద సోమవారం మహిళలు ఆందోళన చేశారు. మండలంలోని తోటలచెరువుపల్లి గ్రామానికి చెందిన 42 స్వయం సహాయక సంఘాలు 2022లో తీసుకున్న రుణాలు తిరిగి చెల్లించారు. అయినా చెల్లించలేదని, అవి చెల్లిస్తేనే కొత్త రుణాలు ఇస్తామని అధికారులు తెలపగా.. నిరసనకు దిగారు. చెల్లించిన నగదుకు రసీదులు ఉన్నాయని చెబుతున్నారు. గత వైకాపా హయాంలో సుమారు రూ. 3 లక్షలు స్వాహా చేశారని ఆ మొత్తం పొదుపు మహిళలకు అందలేదన్నారు. ఈ విషయమై ఎంపీడీవో రమణారెడ్డి, తహసీల్దారు హేమంత్‌కుమార్‌ను కలిసి న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ ఆవుల అరుణ పొదుపు మహిళలతో మాట్లాడారు. ఎమ్మెల్యే సురేష్ దృష్టికి తీసుకెళతానన్నారు.

సేద్యం.. సాయం

చీడ పురుగులు ఏరేస్తాం. సేద్యంలో తోడుంటాం. మీరు పొలం దున్నితే మా పొట్ట నిండుతుందంటూ కొంగల గుంపు పొలంలో వాలింది. రైతు ఓ పక్క వరి చేనులో ట్రాక్టర్‌తో దమ్ము చేస్తుండగా.. చీడపరుగులను ఏరి భుజించ సాగాయి. సోమవారం చేజర్ల మండలం ఓబులాయపల్లిలో కనిపించిన ఈ దృశ్యాన్ని న్యూస్‌టుడే క్లిక్‌మనిపించింది. – న్యూస్‌టుడే, చేజర్ల

గంజాయి ముఠాలను ప్రతిఘటించండి

మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: మనల్ని మనం కాపాడుకోవాలంటే గంజాయి ముఠాలకు వ్యతిరేకంగా పిడికిళ్లు బిగించాలని, నేరస్థులకు సవాళ్లు విసరాలని వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు ముక్తకంఠంతో పిలుపునిచ్చారు. ఇటీవల గంజాయి గ్యాంగ్ చేతిలో మృతిచెందిన సీపీఎం నాయకుడు, ప్రజానాట్యమండలి కళాకారుడు పెంచలయ్య సంస్మరణసభ సోమవారం సీపీఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అధ్యక్షతన నెల్లూరు టౌన్ హాల్‌లో జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యురాలు వాసుకి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా గంజాయి గుప్పుమంటోందని.. దాన్ని అరికట్టడంతో పాలకులు విఫలమయ్యారని ఆరోపించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న నెల్లూరు జిల్లాలో గంజాయి ముఠాలతోపాటు రౌడీమూకలు పేట్రేగిపోతున్నాయన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మంచి నాయకుడు పెంచలయ్యను కోల్పోవడం ఆవేదనకు గురిచేసిందన్నారు. ఆయన కుటుంబానికి సీపీఎం జిల్లా కమిటీ తరపున రూ.7.20 లక్షలు సహాయం అందించారు. కాంగ్రెస్ నగర బాధ్యుడు కిరణ్‌కుమార్‌రెడ్డి పార్టీ తరపున రూ. లక్ష విరాళం ప్రకటించారు. మాజీ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, సీపీఐ జిల్లా కార్యదర్శి నాగేంద్రసాయి, వామపక్షాలకు చెందిన నాయకులు చంద్ర రాజగోపాల్, నాగేశ్వరరావు, మాదాల వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, అజయ్ కుమార్, గోపాల్, కె.శ్రీనివాసులు, నారాయణ, షహేనాబేగం, సతీష్, రాంబాబు, లక్ష్మీరెడ్డి, శివశంకర్, అబ్బూరెడ్డి కాంగ్రెస్ నుంచి అజయ్‌కుమార్, తెదేపా నుంచి భానుశ్రీ పాల్గొన్నారు.

చట్ట పరిధిలో సమస్యలు పరిష్కరిస్తాం: ఎస్పీ

ఫిర్యాదులు పరిశీలిస్తున్న ఎస్పీ

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: చట్ట పరిధిలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించి న్యాయం చేస్తామని ఎస్పీ అజిత వేజెండ్ల పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. జిల్లా నలుమూలల నుంచి 114 మంది బాధితులు సమస్యలను అర్జీల రూపంలో ఎస్పీకి అందజేశారు. వాటిని పరిశీలించిన ఆమె.. సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్‌బీ డీఎస్పీ శ్రీనివాసరావు, న్యాయ సలహాదారుడు శ్రీనివాసులు రెడ్డి, డీసీఆర్‌బీ సీఐ రామారావు, మహిళా స్టేషన్ సీఐ సుబ్బారావు, వెల్ఫేర్ ఆర్ఐ రాజారావు, ఫిర్యాదుల సిబ్బంది పాల్గొన్నారు.

ఆశ చూపి దోపిడీ

వాట్సాప్ ద్వారా పరిచయమైన వ్యక్తి.. బిట్ కాయిన్ ట్రేడింగ్‌లో పెట్టుబడులు పెడితే అధిక నగదు సంపాదించవచ్చని ఆశ చూపి రూ.11,65,771 నగదు దోచుకున్నాడని ఆత్మకూరుకు చెందిన ఓ వ్యక్తి ఫిర్యాదు చేశారు. తన ఆస్తిని ఇద్దరు కుమారులకు పంచగా.. నివాసం కోసం ఉంచుకున్న చిన్న ఇంటిని ఇవ్వాలని పెద్ద కుమారుడు, కోడలు బెదిరిస్తున్నారని ఇందుకూరుపేటకు చెందిన మహిళ ఎస్పీకి విన్నవించింది. తన భర్త, అత్తమామలు అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని, అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, తనకు జీవనాధారం కూడా కష్టంగా ఉందని వెంకటాచలం, బిట్రగుంటకు చెందిన మహిళ ఫిర్యాదు చేశారు.

పరిశ్రమల స్థాపనకు చర్యలు: ఎంపీ

శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎంపీ వేమిరెడ్డి దంపతులు

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: ఇఫ్కో కిసాన్‌సెజ్‌లో రూ.800 కోట్ల పెట్టుబడితో పరిశ్రమల స్థాపనకు ఫిబ్రవరిలో సన్నాహాలు జరుగనున్నాయని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం బుచ్చిరెడ్డిపాళెంలోని 12వ వార్డులో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితో కలిసి కైలాసభూమికి అనుసంధానంగా కర్మకాండలు నిర్వహించే భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణానికి ఎంపీ లాడ్స్ నిధులు రూ.25 లక్షలు కేటాయించామన్నారు. బుచ్చిరెడ్డిపాళెంలో రూ.8.5 కోట్లతో మెయిన్‌రోడ్డు పనులను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. అనంతరం చెన్నూరురోడ్డులోని అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు నియోజకవర్గానికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, నాయకులు కమలాకర్ రెడ్డి, శ్రీనివాసులు, మురళి తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాల పెంపే లక్ష్యం

మాట్లాడుతున్న ఏపీసీ వెంకటసుబ్బయ్య

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల్లో విద్యా నైపుణ్యాలను పెంపొందించాలని సమగ్రశిక్షా అభియాన్ ఏపీసీ డాక్టర్ వెంకటసుబ్బయ్య అన్నారు. సోమవారం నగరంలోని ఎస్ఎస్ఏ కార్యాలయంలో కెరీర్ ఫెస్ట్‌ను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో స్వీయ అవగాహన, నైపుణ్యాభివృద్ధి, భవిష్యత్తు ప్రణాళిక, సామర్థ్యాలను పెంపొందించడం ప్రోగ్రాం లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంవో సుధీర్‌బాబు, జీసీడీవో శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

బీమా రంగంలో విదేశీ పెట్టుబడులు పెంచడం సరికాదు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: బీమా రంగంలో విదేశీ పెట్టుబడులను వంద శాతానికి పెంచడం సరికాదని ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం నెల్లూరు డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్‌.కె.ఏజాన్, డి.ప్రసాద్ ప్రకటనలో తెలిపారు. ఐఆర్‌డీఏ చట్టం అమల్లోకి వచ్చాక ఇన్సూరెన్స్ రంగంలో ప్రైవేట్ కంపెనీలు విదేశీ భాగస్వామ్యంతో నడుస్తున్నాయని, వీటికి ఎప్పుడూ మూలధనం సమస్య రాలేదన్నారు. విదేశీ పెట్టుబడులకు 74శాతం వరకు అవకాశం ఉన్నా, అది ఇప్పటికీ 32శాతానికి మించలేదని తెలిపారు.

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న పోలీసు, మహిళా అధికారులు

ఆపదొస్తే ఫోన్ చేయండి

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: బాల్య వివాహాలను వ్యతిరేకిస్తూ నగరంలోని కస్తూరిదేవి బాలికల ఉన్నత పాఠశాలలో సామూహిక ప్రతిజ్ఞ చేపట్టారు. స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాలల సంరక్షణ అధికారుల నేతృత్వంలో సోమవారం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఐసీపీఎస్ పీవో సమతతోపాటు పోలీసు అధికారులు శ్రీహరి, సతీష్‌బాబు, పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు అప్రమత్తంగా ఉండాలని. ఏ ఇబ్బంది వచ్చినా 1098, 112 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

(c) eenadu

కోవూరు
• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

జలాశయానికి 7,369 క్యూసెక్కుల వరద

అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిల జలాశయంలో సోమవారానికి ఎగువ ప్రాంతాల నుంచి 7,369 క్యూసెక్కులు వరద నీరు వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయంలో 77.988కి 74.753 టీఎంసీల నీరు నిల్వ ఉండగా 328.540 అడుగుల మేర నీటిమట్టం నమోదైంది. -17, -18 రివర్ స్లూయిస్ ద్వారా 50, పవర్ టన్నెల్ ద్వారా 2,600 క్యూసెక్కులు డెల్టాకు విడుదల చేస్తున్నారు. నాన్‌డెల్టాలకు కండలేరు వరద కాలువకు 2,000, దక్షిణ కాలువకు 200, ఉత్తర కాలువకు 100 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. రోజుకు సగటున 278 క్యూసెక్కులు ఆవిరవుతున్నట్లు ప్రాజెక్టు అధికారులు వివరించారు.

నేటి నుంచి బుచ్చిలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘంలో మంగళవారం నుంచి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు జరుగుతాయని ఎస్జీఎఫ్ జిల్లా సెక్రటరీ పీతాంబర్ వెంకటరమణయ్య తెలిపారు. మూడు రోజుల పాటు సాగే పోటీలకు 13 జిల్లాల నుంచి క్రీడాకారులు వస్తారన్నారు. డీఎల్ఎన్ఆర్ ఉన్నత పాఠశాలలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు :79950 67034, సర్వేపల్లి :80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య : అనంతసాగరం మండలం లింగంగుంట గ్రామంలోని ఎస్సీ కాలనీలో పిచ్చి చెట్లు, ముళ్ల పొదలు పెరిగి పోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. – కృష్ణ, గ్రామస్థుడు
సమాధానం : పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం.– రమణారావు, పంచాయతీ కార్యదర్శి
? సంగం మండలం జెండాబట్ట-పడమర మార్గంలో ముళ్ల చెట్లతో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతోంది. – నాయబ్ రసూల్
✓ వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం – అన్వేష్‌రెడ్డి, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఏఈ
? పొదలకూరు రూరల్ పరిధిలోని పోట్లేటి వాగులో పెరిగిన ముళ్ల చెట్లు రహదారి పైకి వ్యాపించాయి. – వెంకటేష్, స్థానికుడు
✓ పరిశీలించి ముళ్ల చెట్లను తొలగించేలా చూస్తాం. – నరసింహారావు, ఎంపీడీవో
? విడవలూరులోని ఇందిరమ్మ కాలనీకి వెళ్లే దారిలో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసన భరించలేకున్నాం. – స్థానికులు
✓ పరిశీలించి చెత్త, వ్యర్థాలను తొలగిస్తాం. – జగదీష్, పంచాయతీ కార్యదర్శి
? కోవూరుపట్టణంలోని శివాజీనగర్‌లో తాగునీరు కలుషితం వస్తున్నాయి. – స్థానికులు
✓ పరిశీలించి తాగునీటి సమస్య పరిష్కరిస్తాం. – శ్రీనివాసులు, ఈవోపీఆర్డీ
? తోటపల్లిగూడూరు మండలం చెన్నపల్లిపాళెం నుంచి వెంకన్నపాలెంకి వెళ్లే రోడ్డు గతుకులమయంగా మారింది. – శ్రీకాంత్
✓ పరిశీలించి రోడ్డు మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. – రమేష్, ఏఈ పంచాయతీరాజ్
? తోటపల్లిగూడూరు మండలం ఈదూరు సమీపంలో రోడ్డు పక్కన వ్యర్థాలు పడేస్తున్నారు. – వెంకటేష్, స్థానికుడు
✓ వ్యర్థాల తొలగింపునకు కృషి చేస్తాం. – లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో

క్విజ్ పోటీలో మెరిసి.. విజేతలుగా నిలిచి

ఆత్మకూరు, మనుబోలు, పొదలకూరు, విడవలూరు: పలు పాఠశాలల్లో సోమవారం ఈనాడు ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. సమకాలీన అంశాలపై క్విజ్ పోటీలు నిర్వహించగా.. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చూపారు. -న్యూస్‌టుడే, ఆత్మకూరు, పొదలకూరు, మనుబోలు

బహుమతులు పంపిణీ చేస్తున్న కరస్పాండెంట్, డైరెక్టర్, ఉపాధ్యాయులు

ఆత్మకూరు పట్టణంలోని [illegible] ఉన్నత పాఠశాలలో పోటీలు జరగగా.. వి.వి దినేష్ కుమార్(ప్రథమ), ఎస్. వెంకటేష్(ద్వితీయ), కె. అజయ్(తృతీయ) విజేతలుగా నిలిచారు. వీరికి కరస్పాండెంట్ రామ్మోహన్‌రెడ్డి, డైరెక్టర్ అమరావతి, ఉపాధ్యాయులు కామాక్షి, రవి, మస్తాన్, శివ, పెంచలయ్యలు బహుమతులు అందజేశారు.

బహుమతులు అందజేస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

ఆత్మకూరు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీలో షేక్ హబీబా సుల్తానా(ప్రథమ), షేక్ షజీరిన్(ద్వితీయ), ఎస్. దేవీప్రియ(తృతీయ) విజేతలుగా నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు కె. కోటేశ్వరమ్మ, ఉపాధ్యాయులు చంద్రకళావతి, నిహారిక, సుమలిలు బహుమతులు అందజేశారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రధానోపాధ్యాయుడు సురేష్

పొదలకూరు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పోటీలు జరగగా.. షేక్.వహిద్ (ప్రథమ), పి. బాలాజి(ద్వితీయ), పి. సూర్యప్రకాష్(తృతీయ) విజేతలుగా నిలిచారు. వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్. సురేష్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విజేతలతో ప్రధానోపాధ్యాయుడు వెంకటరాధాకృష్ణ

మనుబోలు మండలంలోని మడమనూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో వి. బోనిక(ప్రథమ), టి. అభిలాష్(ద్వితీయ), కె. ప్రీతి ఏంజెల్(తృతీయ) విజేతలుగా నిలిచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరాధాకృష్ణ బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డిజిటల్ గ్రంథాలయాలు..!
అసంపూర్తిగా నిర్మాణాలు

న్యూస్‌టుడే, మర్రిపాడు(ఆత్మకూరు గ్రామీణం)

పాఠకులకు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారికి ఆధునిక పద్ధతుల్లో విజ్ఞానాన్ని అందించాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీలో డిజిటల్ గ్రంథాలయాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. అందుకు పక్కా భవనాల నిర్మాణానికి ఉపాధి నిధులు మంజూరు చేసింది.

పొంగూరు కండ్రికలో అసంపూర్తిగా డిజిటల్ గ్రంథాలయ భవనం

తమ వల్ల కాదంటూ..

గ్రామస్థాయిలో పరిపాలన సౌలభ్యం కోసం సచివాలయాలు, ఆర్బీకేలు(ప్రస్తుతం ఆర్ఎస్‌కే), ఆరోగ్య ఉప కేంద్రాలు, పాల శీతలీకరణ భవనాలు నిర్మించి చేతి చమురు వదిలించుకున్న గుత్తేదారులు.. డిజిటల్ గ్రంథాలయ భవనాల వద్దకు వచ్చేసరికి తమ వల్ల కాదని వెనుతిరిగేశారు. పనులు చేపట్టిన గుత్తేదారులకు సకాలంలో బిల్లులు రాకపోవడం, నిర్మాణవ్యయం పెరగడం వంటి పరిస్థితుల్లో భవన నిర్మాణాలకు అడుగు ముందుకు పడని పరిస్థితి ఏర్పడింది. ఆత్మకూరు నియోజకవర్గంలోని మర్రిపాడు, సంగం, చేజర్ల, ఆత్మకూరు మండలాల్లో 27 గ్రంథాలయాలు మంజూరయితే ఏడుచోట్ల పనులు ప్రారంభించి వదిలేశారు. ప్రస్తుతం వివిధ దశల్లో అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. మిగిలిన 20 చోట్ల పునాదులు కూడా పడలేదు.

ఒక్కో భవనానికి రూ.16 లక్షలు కేటాయించింది. నిర్మాణాలు పూర్తయిన తర్వాత గ్రంథాలయాల్లో ఫైబర్ ఇంటర్నెట్ సదుపాయంతోపాటు కంప్యూటర్లు, ప్రింటర్లు, స్కానర్లు, బల్లలు, కుర్చీలు, ఇనుప అరలు, విద్యుత్తు దీపాలు, ఫ్యాన్లు, పుస్తకాలు ఏర్పాటు చేసి పాఠకులకు ఇబ్బందులు లేకుండా సకల సౌకర్యాలు కల్పిస్తామంటూ నాడు వైకాపా నాయకులు హడావుడి చేశారు. కానీ నిధులు అందించడంలో నాటి ప్రభుత్వం జాప్యం చేయడంతో ఎక్కడా సరిగ్గా పూర్తయిన దాఖలాలు లేవు.

కనిపించని పురోగతి

గ్రంథాలయ భవనాల నిర్మాణాల్లో పురోగతి కనిపించకపోవడానికి ప్రధానంగా నిర్మాణ వ్యయం పెరగడమే కారణంగా కనిపిస్తోంది. మారుతున్న పరిస్థితుల దృష్ట్యా గ్రామీణ విద్యార్థులు రాణించాలంటే డిజిటల్ విద్య చాలా అవసరం. వీటిని ఉపయోగించుకొని గ్రామీణ విద్యార్థుల్లో పాఠకాసక్తి పెరుగుతుంది. కూటమి ప్రభుత్వం అయినా స్పందించి నిర్మాణాలకు నిధులు మంజూరు చేసి అందుబాటులోకి తీసుకురావాలని నిరుద్యోగులు, విద్యార్థులు కోరుతున్నారు.

దీనిపై పీఆర్ ఏఈ శ్రీవాసు మాట్లాడుతూ అసంపూర్తిగా నిలిచిపోయిన డిజిటల్ గ్రంథాలయ నిర్మాణాల విషయాన్ని ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. వారి ఆదేశానుసారం తదుపరి చర్యలు తీసుకుంటామని పీఆర్ ఏఈ శ్రీవాసు తెలిపారు.

ఆక్రమించి.. సాగు చేపట్టి

విడవలూరు, న్యూస్‌టుడే: హైకోర్టు ఆదేశాలను సైతం ఆక్రమణదారులు లెక్క చేయడం లేదు. యథేచ్ఛగా భూములు ఆక్రమించి పంటలు వేస్తున్నారు. బాధిత రైతుల వివరాల మేరకు.. మండలంలోని వరిణి రెవెన్యూ పరిధిలోని వీరారెడ్డిపాళెంలో ఉన్న డొంకను గతంలో కొందరు ఆక్రమించారు. దీంతో సమీప భూములు ఉన్న రైతులు రాకపోకలు చేసేందుకు ఇబ్బందులు పడుతుండడంతో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. వారు డొంక దారిని సర్వే చేసి హద్దురాళ్లు, హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. సదరు వ్యక్తులు వాటిని తొలగించి మళ్లీ ఆక్రమించారు. దీంతో రైతులు హైకోర్టును ఆశ్రయించారు. తీర్పు రైతులకు అనుకూలంగా రావడంతో రెవెన్యూ అధికారులు ఇటీవల మరోసారి సర్వే చేసి హద్దులు, హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. అవేమీ పట్టని ఆక్రమణదారులు వాటిని తొలగించి వేరుసెనగ పంట వేశారని బాధిత రైతులు వాపోతున్నారు. ఈ విషయమై తహసీల్దారు చంద్రశేఖర్ మాట్లాడుతూ పరిశీలనకు వీఆర్వోను పంపిస్తామన్నారు. డొంక ఆక్రమించి పంట వేసిన వారిపై చట్టప్రకారం కేసు నమోదు చేయిస్తామన్నారు.

సర్వేరాళ్లు తొలగించి చదును చేసి, స్ప్రింక్లర్లు ఏర్పాటు చేశారిలా

నవాబుపేటలో ఎన్ఎస్ఎస్ శిబిరం

రాపూరు, న్యూస్‌టుడే: మండలంలోని నవాబుపేటలో రాపూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సోమవారం ఎన్ఎస్ఎస్ శిబిరాన్ని నిర్వహించారు. ఈ మేరకు మొదట విద్యార్థులు,అధ్యాపకులు కలిసి ర్యాలీ నిర్వహించారు. గ్రామ ప్రాథమిక పాఠశాల వద్ద పరిసరాలను శుభ్రపరచి మొక్కలు నాటారు. సామాజిక సేవా కార్యక్రమాలపై ప్రిన్సిపల్ డాక్టర్ హనుమంతయ్య గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటం

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు నిరంతరం పోరాటం చేస్తున్నామని సీఐటీయూ నాయకులు అన్నారు. సోమవారం ఏఎస్‌పేట బస్టాండు కూడలిలో సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. ఆ సంఘం మండల కార్యదర్శి గయాజ్, సీపీఎం కార్యదర్శి నిస్సార్ అహ్మద్, నాయకులు పాల్గొన్నారు.

దువ్వూరులో సినిమా చిత్రీకరణ

సంగం,న్యూస్‌టుడే: దువ్వూరులోని ఆంజనేయ స్వామి ఆలయంలో సోమవారం లవ్ పెటల్స్ సినిమా చిత్రీకరణ జరిగింది. వంశీ శ్రీవేటి దర్శకత్వంలో పలు సన్నివేశాలను చిత్రీకరించారు.

సర్వేలతోనే సరా... చర్యలుంటాయా?

కోనేటి స్థలం పునఃపరిశీలన

వెంకటాచలం,న్యూస్‌టుడే: మండలంలోని కాకుటూరు పంచాయతీ పరిధిలో జాతీయ రహదారి పక్కన ఉన్న సర్వే నంబర్ -16లోని కోనేటి స్థలం పరిరక్షణకు చర్యలు తీసుకోవటంలో అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. స్థలం ఆక్రమణలపై 'ఈనాడు'లో సోమవారం 'కోనేటి ఆక్రమణ కనరేంటి' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన రెవెన్యూ, పంచాయతీ అధికారులు సోమవారం కోనేటి స్థలాన్ని పరిశీలించారు. నెల రోజుల కిందట 'ఈనాడు'లో కథనం ప్రచురితమైన సమయంలోనూ అధికారులు వెళ్లి సర్వే నిర్వహించి ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోలేదు. దీంతో వారి తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రైవేటు వ్యక్తుల కోసం కోనేటి స్థలంలో వేసిన విద్యుత్తు టవర్

రోడ్డు ఏర్పాటుపై ఆరా

కోనేటి స్థలం ఉత్తరం వైపున ఉన్న గ్రావెల్ రోడ్డుతోపాటు, పడమటి వైపున (రహదారి అనుకుని) సిమెంటు రోడ్డు ఏర్పాటు చేశారు. కాగా గ్రావెల్ రోడ్డును తొలగిస్తామని చెబుతున్నా అధికారులు జాతీయ రహదారిని ఆనుకుని ఏర్పాటు చేసిన రోడ్డు విషయంలో మాత్రం రికార్డులు పరిశీలిస్తామని చెబుతున్నారు. కానీ రూ.కోట్లు విలువచేసే ఈ ప్రభుత్వ స్థలానికి సంబంధించిన వివరాలు వారి వద్ద పూర్తిస్థాయిలో లేకపోవటం గమనార్హం. రహదారిని ఆనుకుని ఉన్న స్థలంలో ప్రైవేటు వ్యక్తులు రోడ్డు ఎలా ఏర్పాటు చేశారు? వారికి ఉన్న అనుమతులేమిటి? అన్న అంశాలపై ఆరా తీస్తున్నారు.

పూర్తిస్థాయిలో స్వాధీనం చేసుకోవాలి

ప్రైవేటు వ్యక్తుల అవసరాల కోసం ప్రభుత్వ స్థలంలో విద్యుత్తు టవర్ ఎలా ఏర్పాటు చేస్తారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ అవసరాల కోసం కేటాయిస్తే టవర్ కారణంగా ఇబ్బందులు తలెత్తుతాయని ఇక్కడ నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి హద్దులు ఏర్పాటు చేసి శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

శుద్ధజల కేంద్రం.. నిరుపయోగం!

మండలంలోని లింగంపల్లి తోపు ప్రధాన రహదారి వద్ద ఏర్పాటు చేసిన శుద్ధజల కేంద్రం నిరుపయోగంగా మారింది. నాటి తెదేపా ప్రభుత్వం ప్రజలకు రూ.2 తాగునీరందించాలనే ఉద్దేశంతో వీటిని ఏర్పాటు చేసింది. వైకాపా ప్రభుత్వం వచ్చాక వీటి నిర్వహణను పట్టించుకోలేదు. దీంతో ప్రజలు రూ.20 వెచ్చించి డబ్బా నీరు కొనుగోలు చేస్తున్నారు. ఇదే అదనుగా భావించి కొందరు ఆకతాయిలు ప్లాంటును ధ్వంసం చేసి అందులోని విలువైన వస్తువులను దొంగిలిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీటిని వినియోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

నిర్మించారు.. వినియోగం మరిచారు

ఏఎస్‌పేట మండల కేంద్రంలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయం 1 భవనం అలంకార ప్రాయంగా మారింది. పనులు పూర్తయి ఏడాది దాటినా వినియోగంలోకి తీసుకురాలేదు. ప్రస్తుతం దాని పక్కనే ఉన్న మరో సచివాలయం భవనంలోనే రెండు సచివాలయాల సిబ్బంది ఇబ్బందులు పడుతూ విధులు నిర్వహిస్తున్నారు. త్వరలో వినియోగంలోకి తీసుకురానున్నట్లు ఎంపీడీవో ప్రసన్నకుమారి తెలిపారు. – న్యూస్‌టుడే, అనుమసముద్రంపేట

చుట్టూ అపరిశుభ్రం..పాముల భయం

విడవలూరు తహసీల్దారు కార్యాలయం చుట్టూ పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగిపోయి అపరిశుభ్రంగా మారింది. దీంతో విషసర్పాలు సంచరిస్తున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కార్యాలయంలోకి నాగుపాము రావడంతో అధికారులు భయాందోళనకు గురయ్యారు. చుట్టూ పిచ్చి మొక్కలు తొలగించి శుభ్రం చేయించి ప్రహరీ నిర్మించాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, విడవలూరు

అదుపు తప్పి.. బోల్తాపడి

నెల్లూరు ముంబయి జాతీయ రహదారిపై పెరమన సమీపంలో ఆదివారం అర్ధరాత్రి ఏఎస్‌పేట మండలం రాజవోలు నుంచి బుచ్చిరెడ్డిపాళేనికి వెళుతున్న కారు అదుపుతప్పింది. పక్కనే ఉన్న పంట కాలువలో పడి బోల్తా కొట్టింది. అందులోని ఇద్దరు వ్యక్తులు గాయాలతో బయటపడ్డారు. 108 వాహన సిబ్బంది వారిని వైద్యచికిత్స కోసం బుచ్చిరెడ్డిపాళెం వైద్యశాలకు తరలించారు. – న్యూస్‌టుడే, సంగం

రహదారి ఇలా.. రాకపోకలెలా?

మండలంలోని కోడూరు నుంచి పాతపాళెం గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

అమరజీవి ఆశయాలు అందరికీ ఆదర్శనీయం

అనంతసాగరం: తహసీల్దార్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు

అనంతసాగరం,సంగం, చేజర్ల, ఏఎస్‌పేట, న్యూస్‌టుడే: భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని ఆయన త్యాగం మరువలేమని తహసీల్దార్ జయవర్ధన్ అన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అమరజీవి ఆశయాలు సాధిస్తామంటూ సంగంలో ఆర్యవైశ్యసంఘం నాయకులు నినాదాలు చేశారు. చేజర్లలోని మండల పరిషత్తు కార్యాలయంలో తహసీల్దారు మస్తానయ్య ఆధ్వర్యంలో, ఏఎస్‌పేటలో తహసీల్దారు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాముల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

మనుబోలు, పొదలకూరు, విడవలూరు: మనుబోలులో ఎంపీడీవో జలజాక్షి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములకు నివాళులర్పించారు. పొదలకూరు బస్టాండ్‌లో ఆర్యవైశ్య సంఘం నాయకులు నినాదాలు చేశారు. విడవలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ వి. శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.

సంగంలో నినాదాలు చేస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

పొదలకూరులో అమరజీవి విగ్రహం వద్ద..

విడవలూరు డిగ్రీ కళాశాలలో..

యాజమాన్య పద్ధతులు పాటిస్తే మేలు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని ఏడీఏ శైలజాకుమారి అన్నారు. సోమవారం ఆత్మకూరు మార్కెట్ కమిటీ ఆవరణలో రబీపంట సాగులో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధునిక వ్యవసాయ పరికరాల ప్రయోజనాలు వివరించారు. శాస్త్రవేత్తలు సురేఖదేవి, కిరణ్‌కుమార్, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. **పొదలకూరు:** రబీ సీజన్లో సాగులో ఉన్న పైర్లకు మోతాదుకు మించి యూరియా వాడకూడదని పొదలకూరు వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు శివనాయక్ అన్నారు. సోమవారం బిరదవోలు సచివాలయ పరిధిలోని రైతులతో సమావేశమయ్యారు. పొదలకూరు చిరుధాన్య పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త షేక్. హసీనా బాను, వ్యవసాయ అధికారి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల క్రీడల్లో మర్రిపాడు జట్లదే విజయం

మర్రిపాడు మండల జట్టు

సంగం, న్యూస్‌టుడే: ఆత్మకూరు డివిజన్ ఉపాధ్యాయుల క్రీడా పోటీల్లో మర్రిపాడు మండలం జట్లు విజేతలుగా నిలిచాయి. ఉపాధ్యాయినులకు త్రోబాల్ పోటీలు నిర్వహించగా, ఫైనల్స్‌లో మర్రిపాడు జట్టు సీతారామపురం జట్టును ఓడించి విజేతగా నిలిచింది. ఉపాధ్యాయులకు నిర్వహించిన క్రికెట్ పోటీల్లోనూ మర్రిపాడు జట్టు ఏఎస్‌పేట జట్టుపై విజయం సాధించింది. సంగం, మర్రిపాడు ఎంఈవోలు బి. మల్లయ్య, తిరుపతయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు మహేష్, గురవయ్య, మునికుమార్ తదితరులు హాజరయ్యారు. **విడవలూరు:** కావలి డివిజన్‌స్థాయి క్రికెట్ పోటీలలో విడవలూరు మండల ఉపాధ్యాయుల జట్టు విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా ఎంఈవో వెంకటేశ్వర్లు జట్టును అభినందించారు.

విజయకేతనం చూపుతున్న విడవలూరు మండల ఉపాధ్యాయుల జట్టు

శ్మశానంలో నిర్మాణాలు వద్దంటూ వినతి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: శ్మశానవాటికలో ఎలాంటి నిర్మాణాలు వద్దంటూ వెంకట్రావుపల్లి వాసులు సోమవారం ఆర్డీవో పావనికి వినతి పత్రం అందజేశారు. ఆత్మకూరు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఏపీ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి భాస్కరయ్య, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, విజయ్, నాగమణి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

గేదెను ఢీకొని ద్విచక్ర వాహనదారుడి దుర్మరణం

మర్రిపాడు, న్యూస్‌టుడే: రోడ్డుకు అడ్డుగా వచ్చిన గేదెను ఢీకొని ఓ ద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతిచెందిన ఘటన సోమవారం మండలంలోని నందవరం సమీపంలో ఉదయగిరి-నెల్లూరు రహదారిపై చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు దుత్తలూరు మండలం.. భైరవరానికి చెందిన ప్రభాకర్ (35) ద్విచక్రవాహనంలో నెల్లూరుకు వెళ్లి, తిరిగి ఇంటికి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఎస్సై శ్రీనివాసరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

రోడ్డు ప్రమాదాల్లో పలువురికి గాయాలు

మర్రిపాడు, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలోని డీసీపల్లి సమీపంలో నెల్లూరు-ముంబయి జాతీయ రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు రామస్వామిపల్లికి చెందిన వ్యక్తి ట్రాక్టర్‌ను యూటర్న్ తీసుకుంటుండగా ఆత్మకూరు నుంచి మర్రిపాడు వైపు ద్విచక్రవాహనం పై వెళుతున్న వ్యక్తి ట్రాక్టర్‌ను ఢీకొట్టాడు. క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం టోల్ ప్లాజా అంబులెన్స్‌లో ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. **మర్రిపాడు :** మండలంలోని అచ్చమాంబ గుడి సమీపంలో నెల్లూరు-ముంబయి జాతీయ రహదారిపై సోమవారం రాత్రి ద్విచక్రవాహనంపై వెళుతున్న వ్యక్తి.. గేదెను ఢీకొట్టి కింద పడటంతో తలకు తీవ్ర గాయమైంది. పోలీసుల వివరాలమేరకు భీమవరం గ్రామానికి చెందిన వెంకటరత్నం మర్రిపాడు నుంచి ఇంటికి వెళుతుండగా ప్రమాదం చోటు చేసుకుంది. ఆయన్ను చికిత్స నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థినులు.. విజయ దీపికలు

న్యూస్‌టుడే, అనుమసముద్రంపేట

గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థినులు క్రీడల్లో సత్తా చాటుతున్నారు. పేదకుటుంబాల నుంచి వచ్చి నిత్య సాధన,కఠోర శిక్షణతో రాష్ట్ర, జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికై ప్రతిభ చూపుతున్నారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు.. ఏఎస్‌పేట మండలకేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థినులు.

విజయం సాధిస్తాం : సయ్యద్ ఆయేషా

మాది ఏఎస్‌పేట. ప్రస్తుతం తొమ్మిదో తరగతి చదువుతున్నా. నాన్న సయ్యద్ ఖాజారహంతుల్లా, అమ్మ సుఫియా. మధ్యతరగతి కుటుంబం. చిన్నప్పటి నుంచి ఆటలంటే ఇష్టం ఉండడంతో అమ్మనాన్న, ఉపాధ్యాయులు ప్రోత్సహించారు. గతనెలలో జరిగిన ఎస్‌జీఎఫ్ మండల, నియోజకవర్గస్థాయిలో మా జట్టు గెలుపొందింది. అనంతరం జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం వచ్చింది. అక్కడ ప్రతిభ చూపడంతో జిల్లా జట్టుకు ఎంపికయ్యా. త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయిపోటీలకు సిద్ధం అవుతున్నా. విజయం సాధిస్తామనే నమ్మకం ఉంది.

మరింతగా శ్రమిస్తా : గువ్వల వైష్ణవి

మాది ఏఎస్‌పేట. నాన్న ఆంజనేయులు, అమ్మ భాగ్యలక్ష్మి. చేనేత కుటుంబం. ఒక పక్క పదో తరగతి పరీక్షలకు సిద్ధమతూనే ఖోఖోలో క్రమం తప్పకుండా సాధన చేస్తున్నా. గత నెలలో జరిగిన స్కూల్‌గేమ్స్ క్రీడాపోటీల్లో అండర్ 17 విభాగంలో మండల, జిల్లాస్థాయిలో రాణించా. ఆటల వల్ల మానసికోల్లాసం వస్తుంది. శారీరక దృఢత్వం అలవరుతుంది. భవిష్యత్తులో మరింతగా శ్రమించి పతకాలు సాధిస్తాను.

మంచి గుర్తింపు తెచ్చుకుంటా: నీలం సుప్రియ

ప్రస్తుతం పదో తరగతి చదువుతున్నా. నాన్న ఖాజారహంతుల్లా, అమ్మ భాగ్యలక్ష్మి. చిన్నతనం నుంచే క్రీడలంటే ఆసక్తి. ఇటీవల జరిగిన మండల, డివిజన్, జిల్లాస్థాయి పోటీల్లో అండర్ 17 విభాగంలో పాల్గొన్నా. మంచి ఆటతీరు కనబరిచా. ఉత్తమ క్రీడాకారిణిగా గుర్తింపు తెచ్చుకోవాలన్నదే నా లక్ష్యం.

ప్రత్యేక శిక్షణ తీసుకుంటున్నా: ఇ.సంజన

తొమ్మిదో తరగతి చదువుతున్నా.. తండ్రి మస్తానయ్య, తల్లి రమణమ్మ. అండర్ 14 విభాగంలో. . జిల్లాస్థాయిలో ఆడాను. పీఈటీ ఆనంద్ వద్ద ప్రత్యేక శిక్షణ పొందుతున్నా.. ఈసారి పోటీల్లో రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రతిభ చూపుతా.

రెవెన్యూ సమస్యలపై దరఖాస్తుల స్వీకరణ

విడవలూరు: దండిగుంటలో మంగళవారం నుంచి 'వన్ మంత్-వన్ విలేజ్-ఫోర్ విజిట్స్' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు చంద్రశేఖర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రెవెన్యూ సమస్యలపై సమీక్ష జరిపి ప్రజల వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరిస్తామన్నారు.

డాక్యుమెంట్ పోయినది

కానాల అనురాధ భర్త శ్రీనివాసరెడ్డి మరియు రాచమ్‌రెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి ప్రస్తుత నివాసం: అంబేద్కర్‌నగర్, బుచ్చిరెడ్డిపాళెం విలేజి & మండల్, SPSR నెల్లూరు జిల్లా అను మేము యావన్మందికి తెలియజేయునది ఏమనగా SPSR నెల్లూరు జిల్లా, నెల్లూరు రూరల్ మండలం కాకుపల్లి బిట్-1 గ్రామ పంచాయతిలో చేరిన 21.11 అంకణముల స్థలంలో గల RCC హౌస్‌కు సంబంధించి రిజిష్టర్డ్ సేల్ డీడ్ ద్వారా 19-1-2023వ తేదీన SRO, నెల్లూరు (Ro)లో మా పేరన రిజిష్టర్ కాబడిన ఒరిజినల్ డాక్యుమెంట్ నెం.937/2023. బుచ్చిరెడ్డిపాళెంలో 20-11-2025వ తేదీన జెరాక్స్ సెంటర్ నుండి ఇంటికి పోవునపుడు మార్గమధ్యమున పోయినది. ఎవ్వరికైనా దొరికినచో పై అడ్రెస్‌న తెలియపరచ ప్రార్థన.

ఇట్లు: కానాల అనురాధ,
రాచమ్‌రెడ్డి చంద్రమోహన్‌రెడ్డి.
Cell No: 95538 28635

నెల్లూరు
•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

అందజేసిన బెడ్‌లు

తలసేమియా కేంద్రానికి బెడ్‌లు అందజేత

నెల్లూరు(నవాబుపేట), న్యూస్‌టుడే: రెడ్‌క్రాస్ సొసైటీ తలసేమియా సెంటర్‌లోని పిల్లలకు శ్రీ భగవాన్ మహావీర్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు జేపీ జైన్, జైన అసోసియేషన్ సభ్యులు ధర్మేంద్ర జైన్, కమలేష్ జైన్‌లు 20 బెడ్లను సోమవారం ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ఛైర్మన్ వాకాటి విజయకుమార్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ చమర్తి జనార్దనరాజు, కమిటీ సభ్యులు దాసరి రాజేంద్రప్రసాద్, తలసేమియా ఎగ్జిక్యూటివ్ సభ్యులు డాక్టర్ సీత పాల్గొన్నారు.

పాత విధానంలోనే కొనసాగించాలి

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: సమగ్రశిక్ష, పాఠశాల విద్యాశాఖలో 15 ఏళ్లుగా క్లస్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్లుగా విధులు నిర్వహిస్తున్న తమను ఎ-బి అనే రెండు క్లస్టర్లుగా చేయడం దారుణమని ఆంధ్రప్రదేశ్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రంజిత్ ప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీఆర్ఎంటీలకు పాత పద్ధతిలోనే కాంప్లెక్స్‌లలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. 2019 నుంచి రూ. 23,500తో పని చేస్తున్నామని, ప్రస్తుత ధరలకు అనుగుణంగా రూ. 40వేలకు పెంచాలన్నారు.

ధర్నాలో క్లస్టర్ రిజర్వు మొబైల్ టీచర్లు

ప్రతిభతో ప్రశంసలు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నగరంలోని ఎస్‌వీఆర్ స్కూల్లో సోమవారం 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విద్యార్థులకు 'ప్రతిభ పాటవ పోటీ' జరిగాయి. అందులో భాగంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. కె.రామచరణ్ ప్రథమ, ఎం.మనియత్సంత్ ద్వితీయ, జోషిక్ విఘ్న తృతీయ బహుమతులు సాధించారు. వీరికి పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి రమేష్ బహుమతులు ప్రదానం చేశారు.

బహుమతులు అందుకుంటున్న ఎస్‌వీఆర్ స్కూల్ విద్యార్థులు

మైదానం.. వ్యాధుల భయం

- చెరువును తలపిస్తూ నీటి నిల్వలు
- పట్టించుకోని నగరపాలక అధికారులు

ఒకప్పుడు ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన కళాశాల ప్రాంగణం నేడు దోమల ఉత్పత్తికి కేంద్రంగా మారింది. వర్షం కురిస్తే నీరు నిలిచి చెరువును తలపిస్తోంది. దీనివల్ల చుట్టూ ఉన్న ప్రాంతాల్లో వ్యాధులు ప్రబలి జనం ఆస్పత్రుల పాలవుతున్నారు.
– న్యూస్‌టుడే, నెల్లూరు(నవాబుపేట)

కళాశాల మైదానంలో వర్షపు నీరు

నెల్లూరు నగరం ఎన్టీఆర్ నగర్ సమీపంలో శ్రీ వేణుగోపాల స్వామి డిగ్రీ, జూనియర్ కళాశాల(ఎయిడెడ్)లు 1992 సంవత్సరంలో ప్రారంభించారు. మొదట్లో బాగానే సాగినా.. మారిన పరిస్థితుల నేపథ్యంలో కొంత కాలంగా మూతపడింది. భవనాలు శిథిలావస్థకు చేరాయి. కళాశాల పరిసరాల్లో 15 ఎకరాల వరకు విశాలమైన మైదానం ఉంది. దీనికి మూడు వైపులా రోడ్డు ఉండగా.. ఓ వైపు నివాసాలు ఉన్నాయి. చుట్టుపక్కల ఎన్టీఆర్ నగర్, పద్మావతినగర్, బాలాజీనగర్, ఏసీ నగర్ తదితర ప్రాంతాలు ఉండగా.. 10వేలకు పైగా జనాభా నివసిస్తున్నారు.

విషజ్వరాలు

ఈ ప్రాంతంలో దోమల వ్యాప్తి ఎక్కువగా ఉండి.. విష జ్వరాల బారిన పడుతున్నామని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రివేళే కాదు.. పగటి పూట కూడా దోమల మోతతో అల్లాడుతున్నామని అక్కడి వారు వాపోయారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు స్పందించి మైదానంలో వర్షపునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అక్కడి వారు కోరుతున్నారు.

రోజుల తరబడి నిలిచి..

వర్షం కురిస్తే చాలు కళాశాల పరిసర ప్రాంతాల మైదానంలో వర్షపునీరు నిలిచిపోతోంది. రోజుల తరబడి అలాగే ఉంటోంది. కళాశాల మైదానానికి మూడు వైపులా డ్రైయిన్ నిర్మాణాలు ఉన్నాయి. మైదాన ప్రాంతంలో ఒకటిన్నర అడుగుకు పైగా నీళ్లు నిలిచిపోయి అవి డ్రైయిన్‌లోకి పోయే పరిస్థితి లేదు. కాలువల్లో పూడిక తీయడం, డ్రైయిన్‌లోకి నీరు వెళ్లిపోయే మార్గం చూడడం, మైదానంలో నిలిచిన నీటిని మోటార్ల ద్వారా తోడడం వంటివి చేయాల్సి ఉంది. ఇదీ తమ పరిధి కాదన్నట్టు పలు శాఖలు వ్యవహరిస్తున్నాయి.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: బుజబుజ నెల్లూరులో శివాజీకాలనీలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వీధుల్లో గుంపులుగా చేరి దాడులు చేస్తున్నాయి. – నాగరాజకుమారి, స్థానికురాలు

? మూలాపేట అంబార్ సెంటర్‌లోని మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం ప్రాంతంలో కుక్కలు అధికంగా ఉన్నాయి. వృద్ధులు, చిన్నారులు బయటకు రావాలంటే భయపడుతున్నారు. –బాలసుబ్రహ్మణ్యం, స్థానికుడు

? గాంధీనగర్ వి.మాలకొండారెడ్డినగర్‌లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. – బాషా, స్థానికుడు

సమాధానం: కుక్కలను పట్టించేందుకు చర్యలు చేపడతాం. – డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

✓ జడ్పీ కాలనీలో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. ఇబ్బందులు పడుతున్నాం. – స్థానికులు

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం. – డాక్టర్ కనకాద్రి, ఆరోగ్యాధికారి

–న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్, స్టోన్‌హౌస్‌పేట)

ఫలితాలు విడుదల

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ ఆధ్వర్యంలో గత నెలలో నిర్వహించిన ఏపీ ఆర్‌సెట్ ప్రవేశ పరీక్ష ఫలితాలను సోమవారం ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ఆచార్య మధుమూర్తి, వీసీ ఉమ ఆన్‌లైన్ ద్వారా విడుదల చేశారు. అభ్యర్థులకు కౌన్సెలింగ్ వివరాలను త్వరలో వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని ఆర్‌సెట్ కన్వీనర్ ఉష, కో-కన్వీనర్ జానుష్న తెలిపారు.

ప్రభుత్వ పింఛనుదారులకు సన్మానం రేపు

నెల్లూరు(విద్య): జాతీయ పింఛనర్ల దినోత్సవం సందర్భంగా ఈనెల 17న ఉదయం 9.30 గంటలకు బీవీనగర్‌లోని రాష్ట్ర ప్రభుత్వ పింఛనర్ల అసోసియేషన్ భవనంలో పింఛనుదారులను సన్మానించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్.ఎం.గౌస్ ప్రకటనలో తెలిపారు. వారి సమస్యలపై చర్చించి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామన్నారు.

ఏపీ ఎన్జీవోస్ ఎన్నికలు ఏకగ్రీవం

నెల్లూరు(కలెక్టరేట్): నగరంలోని ఎన్జీవో భవన్‌లో సోమవారం ఏపీ ఎన్జీవోస్ ఎన్నికలు నిర్వహించారు. నెల్లూరునగరశాఖ, వెంకటాచలం, నగర తాలూకా మహిళా విభాగం, వెంకటాచలం తాలూకా మహిళా విభాగం ఎన్నికలను నిర్వహించిన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అన్నింటికీ ఒక్కో నామినేషన్ రావడంతో ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులు పి.రామిరెడ్డి, ఎస్కే బషీర్ ప్రకటించారు.

కార్పొరేషన్‌లో 43 వినతులు

అర్జీలు స్వీకరిస్తున్న ఇన్‌ఛార్జి కమిషనర్ శ్రీలక్ష్మి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందుకున్న అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఇన్‌ఛార్జి కమిషనర్ ఎం.శ్రీలక్ష్మి తెలిపారు. సోమవారం నగరపాలకసంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగరవాసులను నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిర్దేశించిన సమయంలోపు అన్ని సమస్యలకు పరిష్కారం చూపాలని, పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మొత్తం 43 వినతులను స్వీకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఈలు శేషగిరిరావు, అనిల్‌కుమార్, డీసీపీ రఘునాథరావు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల నిర్వహణపై అవగాహన

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: నూతన విద్యావిధానంలో భాగంగా ఇంటర్ మొదటి సంవత్సరం ప్రాక్టికల్ పరీక్షల సంబంధించి సిబ్బందికి అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్ఐవో వరప్రసాద్‌రావు మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కొత్త విధానంలో పరీక్షలు జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో వృత్తివిద్యాశాఖాధికారి కృష్ణారెడ్డి, పరిశీలకులు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

బోధనేతర పనులతో ఉపాధ్యాయులకు ఇక్కట్లు

యూటీఎఫ్ నూతన కమిటీ సభ్యులు

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే: ఉపాధ్యాయులకు బోధనేతర పనులు ఎక్కువవుతున్నాయని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు అన్నారు. నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో సోమవారం యూటీఎఫ్ 51 జిల్లా కౌన్సిల్ సమావేశం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో విధానాలు మార్చడంవల్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతూ ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. 12వ పీఆర్‌సీని ప్రకటించాలని కోరారు. అనంతరం జిల్లా నూతన కమిటీని ఎంపిక చేశారు. గౌరవాధ్యక్షుడిగా అచ్చయ్య, అధ్యక్షుడిగా శేషులు, అసోసియేట్ అధ్యక్షుడిగా ఖాజావలి, మహిళా అధ్యక్షురాలిగా సుభాషిణి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా చలపతిశర్మ, మురళీధర్ తదితరులు ఎంపికయారు.

పొట్టి శ్రీరాములుకు నివాళి

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: నగరంలో పొట్టి శ్రీరాములు వర్ధంతిని నిర్వహించారు. ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఆయన విగ్రహానికి ఆంధ్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి శేగు షణ్ముగరావుతోపాటు కోట గురుబ్రహ్మం, కన్యకా రమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు రమేష్, సత్యనారాయణ, చిరంజీవి నివాళులర్పించారు. అవోపా మహిళా విభాగం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటాన్ని చేతపట్టుకుని నగరంలో ర్యాలీ నిర్వహించారు. జడ్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉప సీఈవో మోహనరావు, డీపీవో వసుమతి, సిబ్బంది పాల్గొన్నారు. **నెల్లూరు(నేర విభాగం):** జిల్లా పోలీసు కార్యాలయంలో అమరజీవి వర్ధంతి కార్యక్రమం జరిగింది. ● పొట్టి శ్రీరాములు చిత్రపటానికి ఎస్పీ అజితా వేజెండ్ల పూల మాలలు వేసి నివాళులర్పించారు. **నెల్లూరు(మార్కెట్ సెంటర్):** జన సైనికులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు నూనె మల్లికార్జునయాదవ్, గునుకుల కిషోర్ వేర్వేరుగా నివాళులర్పించారు.

నివాళులర్పిస్తున్న షణ్ముగరావు తదితరులు.. జడ్పీ కార్యాలయంలో ఉప సీఈవో, డీపీవో.. అవోపా మహిళా విభాగం ఆధ్వర్యంలో ర్యాలీ

కమిటీ సభ్యులు

గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక కమిటీ ఎంపిక

నెల్లూరు(మార్కెట్ సెంటర్): నెల్లూరునగరం దర్గామిట్టలో సోమవారం జిల్లా గ్రంథాలయ పునర్వికాస ఉద్యమవేదిక కమిటీ సమావేశం జరిగింది. ఆధ్యాయుల రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ గంగిశెట్టి శివకుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉద్యమ వేదిక కన్వీనర్‌గా డాక్టర్ పెరుగు రామకృష్ణ, కో కన్వీనర్‌గా శ్రీధర్‌లను ఎన్నిక అయ్యారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి వేదిక ద్వారా కృషి చేస్తామని ప్రకటించారు. రానున్నరోజుల్లో పర్యటన చేపట్టి గ్రంథాలయ సమస్యలు తెలుసుకుంటామని చెప్పారు. అరసం సభ్యులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఫౌంటెయిన్‌ను పట్టించుకుంటేగా..!

నెల్లూరు ఆర్టీసీ ప్రధాన బస్టాండ్‌లో ఫౌంటెయిన్ అధ్వానంగా దర్శనమిస్తోంది. బస్టాండ్ సుందరీకరణ, ప్రయాణికుల ఆహ్లాదం కోసం దీన్ని ఏర్పాటు చేశారు. ఇది సక్రమంగా పని చేయకపోవడం వ్యర్థ జలాలు నిల్వ ఉండి అపరిశుభ్రంగా మారింది. ఆర్టీసీ అధికారులు వినియోగంలోకి తీసుకురావాలని ప్రయాణికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(ఆర్టీసీ)

ఎక్కడ చూసినా భవన నిర్మాణ వ్యర్థాలే

నెల్లూరు నగరంలోని ఆటోనగర్‌లో ఎక్కడ చూసినా భవన నిర్మాణ వ్యర్థాలు గుట్టలుగా కనిపిస్తున్నాయి. పారిశ్రామిక వాడగా పేరొందిన ఇక్కడ వ్యర్థాలు రోడ్డు అంచున నిల్వ ఉంచుతున్నారు. వాహనదారులు రోడ్డు పక్కకొస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అధికారులు వీటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య)

ప్రధాన రహదారిపైనే నీరు

నగరంలోని మనుమసిద్ధినగర్ ప్రధాన రహదారిపై నీరు నిలిచింది. వర్షాలకు ఖాళీ స్థలాలు నిండిపోవడంతో ఆ నీరంతా రోడ్డుపై చేరుతోంది. ప్రధాన రోడ్డు కావడంతో నిత్యం వాహనాలు, పాదచారులు రాకపోకలు సాగిస్తుంటారు. కాలువలు సరిగా లేకపోవడంతో నీరంతా రోడ్డుపై చేరుతోంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

వ్యర్థాలు కుళ్లి దుర్గంధం

నగరంలోని కోటమిట్ట రఫీ డాక్టర్ వీధిలో వ్యర్థాలు కుళ్లి దుర్వాసన వస్తోంది. వాకర్స్‌రోడ్డు నుంచి మెక్లిన్స్‌రోడ్డుకు వచ్చే వీధి కావడంతో నిత్యం రద్దీగా ఉంటోంది. ప్రజలు ముక్కుమూసుకుని వెళ్లాల్సి వస్తోంది. వారం రోజులుగా వ్యర్థాలను తొలగించడం లేదని ఆరోపించారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

అఖిల భారత మహాసభలు జయప్రదం చేయండి

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం వాడవాడలా సమావేశాలు ఏర్పాటు చేసి జెండాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 31వ తేదీ నుంచి జనవరి 4వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు జరుగుతాయని కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నాయకులు కత్తి శ్రీనివాసులు, ఆర్.శ్రీనివాసులు, స్వర్ణబాబు, పి.సుధాకర్, అశోక్, మూలం ప్రసాద్, కామాక్షి, జి.కామక్షమ్మ, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

In the Court of the IIIrd Additional District Judge :: Rajampet
AS No.16/2025
Sakapuram Theertha Prakash, S/o Narasimhulu, Gundalapalli Village, Rly. Kodur Town & Mandal, Annamayya Dist. **- Appellant/ Plaintiff**
Vs
R3) Varadhi Sai Niharika, W/o Sonu
R4) Sakapuram Narahari Krishna Prasad, S/o Late Narasimha Prasad, Both r/at D.No.16-12-428/11, Revenue ward No.16-111, Gayathri Nagar, Near Gomathi School, Harinathapuram area of Nellore Town - 524004. **- Respondents**
పై Appellant మీ మీద మరియు ఇంకొందరి మీద పై కోర్టు నందు అప్పీలు దాఖలు చేసి ఉన్నారు. ఇందు విషయమై మీకెలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టు నందు తేదీ : **23.12.2025**న ఉదయం 10.30 గం॥లకు హాజరై ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ తెలుపుకొనగలరు. లేనంతట పరోక్షంగా తీర్మానించబడును.
// BY ORDER OF THE COURT //
R.C.SURESH BABU,
ADVOCATE, RLY. KODUR.

రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో రాణింపు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: ఇటీవల అనంతపురంలో జరిగిన 6వ ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్స్ యోగాసన ఛాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లా విద్యార్థులు సత్తా చాటి పతకాలు సాధించారని జిల్లా యోగా అసోసియేషన్ కార్యదర్శి విజయకుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్వర్డ్ బెండింగ్‌లో కె.సాయి సాత్విక ద్వితీయ, హ్యాండ్ బ్యాలెన్సింగ్‌లో అచ్యుత రెండో స్థానం, అంజిలీ, ధన్యా నాలుగోస్థానం, సుపైన్‌లో కీర్తన ద్వితీయ, ట్రెడిషనల్‌లో సాయి సాత్విక మూడో స్థానం, లెగ్ బ్యాలెన్స్‌లో జైనిషా నాలుగోస్థానం, బ్యాక్ బెండింగ్‌లో మహేష్ నాలుగో స్థానం టి.ప్రణయ్ సాయి ఐదో స్థానం, ఆర్టిస్టిక్ సోలోలో అన్యా జైన్ ఐదో స్థానం, రిథ్మిక్ పేర్‌లో కేశవ ప్రియ, అలకానంద ఐదో స్థానంలో నిలిచారు. వీరిని ఆ సంఘ నాయకులు పెంచలయ్య, రవీంద్ర, పద్మావతి అభినందించారు.

ప్రతిభ చూపిన క్రీడాకారులు

వైద్య కళాశాలల ప్రైవేటీకరణ తగదు

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: పేద విద్యార్థులకు వైద్య విద్య, పేద కుటుంబాలకు వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రానికి 17 వైద్య కళాశాలలను మంజూరు చేయించారని.. వాటిని ప్రైవేటీకరణ చేయాలని చంద్రబాబు నిర్ణయం తీసుకోవడం దుర్మార్గమని వైకాపా జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. వైద్య కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ ప్రజల నుంచి సేకరించిన సంతకాల పత్రాల్ని ఆ పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపుతూ జెండా ఊపారు. తొలుత నగరంలో ర్యాలీ చేపట్టారు. కాకాణి మాట్లాడుతూ.. జిల్లాలోని నియోజకవర్గాల నుంచి 7లక్షల సంతకాలను సేకరించామన్నారు. ఎమ్మెల్సీలు చంద్రశేఖర్ రెడ్డి, మేరిగ మురళీధర్, నెల్లూరుగ్రామీణ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆనం విజయకుమార్ రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, వైకాపా మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత, జడ్పీ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, పార్టీ పరిశీలకులు జంకె వెంకటరెడ్డి, మాజీ మంత్రి అనిల్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి విక్రమ్ రెడ్డి, సంజీవయ్య తదితరులు పాల్గొన్నారు.

సంతకాల పత్రాలున్న వాహనాన్ని జెండా ఊపి ప్రారంభిస్తున్న వైకాపా నాయకులు

ప్రజల హక్కులు కాపాడేందుకు ఐక్యంగా ఉద్యమాలు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ చర్యలు తీసుకోకుండా పరిశ్రమలు నెలకొల్పి ప్రజలను ఇబ్బందుల్లోకి నెట్టడం సరికాదని ప్రజా సైన్స్ వేదిక బాధ్యులు మాల్యాద్రి అన్నారు. సోమవారం నగరంలోని విజయకుమార్ మెమోరియల్ ఆసుపత్రిలో ప్రజాసైన్స్ వేదిక ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాచర్లపాడు సెజ్‌లో నిబంధనలను పక్కనపెట్టి ప్రజలకు ముప్పు కల్గించే విధంగా ప్రభుత్వాలు, ఇంధనాల్ ఫ్యాక్టరీ యజమానులు ప్రయత్నించడం సరికాదన్నారు. ప్రజల హక్కులను కాపాడేందుకు ఐక్యంగా ఉద్యమాలు చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ జాషువా, జిల్లా బాధ్యులు శ్రీనివాసులు, రైతు సంఘం నాయకులు కోటిరెడ్డి, ఏఐఎఫ్‌టీయూ నాయకులు లక్ష్మీరెడ్డి, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు చలపతి తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా ఫ్రైడ్ రైస్ ఇవ్వనందుకు దాడి

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: నెల్లూరు రవీంద్ర నగర్‌కు చెందిన గాజుల కవిత స్థానికంగా ఫ్రైడ్‌రైస్, టీ దుకాణం పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. ఆదివారం రాత్రి శివకాంత్, అనంత కుమార్, సమారా, విజయ్ సుశాంత్ వచ్చి ఉచితంగా ఫ్రైడ్ రైస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇవ్వమని చెప్పడంతో దుకాణంలో సామాన్లు చిందర వందర చేశారు. ప్రశ్నించినందుకు దాడికి పాల్పడ్డారు. బాధితురాలు సోమవారం వేదాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

జూదరుల అరెస్ట్

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: నెల్లూరు గ్రామీణం కోడూరుపాడు వద్ద గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న జూద స్థావరంపై గ్రామీణ పోలీసులు దాడి చేసి రెండు కోళ్లు, రూ. 4200 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఏడుగురు జూదరులను అరెస్టు చేసి మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

రైలు పట్టాలపై గుర్తుతెలియని యువకుడి మృతి

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: నగరంలోని విజయమహల్ గేటు సమీపంలో సోమవారం రాత్రి రైలు పట్టాల వద్ద కాళ్లు, చేతులు విరిగిపోయి ఉన్న యువకుడిని స్థానికులు గుర్తించి 108కు సమాచారం అందించారు. వారు సంఘటనా స్థలానికి చేరుకుని కొన ఊపిరితో ఉన్న క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. మృతుడు సుమారు 30 నుంచి 35 ఏళ్లలోపు వయసు కలిగి ఉండి బులుగు రంగు చొక్కా, బూడిద రంగు ప్యాంటు ధరించి ఉన్నారు. వివరాలు తెలియాల్సి ఉంది.

చికిత్స పొందుతూ..

నెల్లూరు(నేర విభాగం): నెల్లూరు కుసుమ దళితవాడలో భానుతేజ(23) కుటుంబం నివాసం ఉంటోంది. మద్యం తాగొద్దని కుమారుడ్ని తల్లిదండ్రులు మందలించారు. మనస్తాపానికి గురైన ఆయన ఈ నెల 12న ఎలుకల మందు తిని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం చెన్నైలోని ఓ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు నవాబుపేట పోలీసులు తెలిపారు.

నిందితురాలి నుంచి బంగారం స్వాధీనం

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: మూలాపేట ఈఎస్ఆర్ఎం స్కూలు సమీపంలో నిషాద్ కుటుంబం నివాసం ఉంటోంది. బీరువాలో ఉన్న 75 గ్రాముల బంగారు ఆభరణాలు మాయమైనట్లు ఈ నెల 9న చిన్నబజారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సాంకేతికత ఆధారంగా సమీపంలో నివాసం ఉంటున్న జి.పుష్ప నిందితురాలిగా గుర్తించారు. సోమవారం ఆమెను అరెస్టు చేసి. . బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ చిట్టెం కోటేశ్వరరావు తెలిపారు.

క్షేత్రస్థాయిలో నిరాశ.. ఉన్నతాధికారులపై ఆశ

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కారం కావడం లేదు. అధికారుల చుట్టూ తిరిగినా స్పందించకపోవడంతో జిల్లా కేంద్రానికి తరలివస్తున్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఉన్నతాధికారులకు విన్నవిస్తున్నారు.

వక్ఫ్‌బోర్డు స్థలం ఆక్రమణ



రాపూరులోని పాత బజారు వీధి మూడు కూడళ్ల రోడ్డు వద్ద ముస్లింలు, హిందువులు జెండామాను అరుగును ఏర్పాటు చేసుకున్నారు. ప్రజలు మత సంప్రదాయాలకు అనుగుణంగా జెండామాను చుట్టూ తిరిగి మొక్కులు తీర్చుకుంటున్నారు. వక్ఫ్‌బోర్డు స్థలాన్ని ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆక్రమించి దుకాణం కోసం గదిని నిర్మిస్తున్నాడని, గ్రామస్థులు **సయ్యూద్, ముతహర్, షరీఫ్, మైపాడు అల్లాభక్షు** ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

పంచాయతీ విలీనం తగదు



కలువాయి మండలం చింతలపాలెం పంచాయతీ మజరా గ్రామమైన వెంకటరాజుపేటలో 1150 ఓట్లు ఉన్నాయి. పంచాయతీని గ్రామస్థులకు తెలియకుండా ఓ వ్యక్తి ఫోర్జరీ సంతకాలు చేసి మరో పంచాయతీలో విలీనం చేయాలని పైరవీలు చేస్తున్నాడని గ్రామస్థులు **షేక్ సందాని, మస్తాన్‌బాబు, ముత్తు సూర్య, దండు రమేష్, గోవర్ధన్, చిన పెంచలయ్య** ఆందోళన వ్యక్తం చేశారు.

రీసర్వేలో తప్పులు



ఇందుకూరుపేట మండలం సోమరాజుపల్లికి చెందిన యేనాటి నారాయణమ్మకు సర్వే నంబరు 181-2లో 1.50 ఎకరాలు ఉంది. రీ సర్వేలో ఆమెకు హక్కు కలిగిన భూమిని పక్కనే ఉన్న మరో రైతుకు అధికంగా నమోదు చేశారని వాపోయారు. పొలం గట్లపై కూడా రానీయడం లేదని, హద్దులు కాలువలో చూపించారన్నారు. పొలం కొలిచి హద్దులు నిర్ణయించాలని కోరారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్
... విశ్వాసానికి మరో పేరు !
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
CIRCLE OFFICE SAM
డి.నెం.9-35, కాపూరి టవర్స్, 1వ అంతస్తు, కామయ్య తోపు సెంటర్, కానూరు, విజయవాడ - 520007, ఆంధ్రప్రదేశ్.
E Mail: cs8332@pnb.co.in, Land Line- 0866-2428160

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **పంజాబ్ నేషనల్ బ్యాంక్, సర్కిల్ ఆఫీస్ SAM, విజయవాడ (999000)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13 కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: 1) శ్రీ తెనాలి గంధర్వ్,** తండ్రి: టి.రవి కుమార్, ఇ.నెం. 16-4-120, కస్తూరి దేవి నగర్, పొగతోట, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524001. **2) శ్రీ తెనాలి రవి కుమార్,** తండ్రి : తెనాలి గురుమూర్తి, కేరాఫ్ : రవి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వెల్త్ హెల్త్, 16-2-131, కస్తూరిదేవి నగర్, పొగతోట, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524001. **3) శ్రీ తెనాలి రవి కుమార్,** తండ్రి : తెనాలి గురుమూర్తి, ఇ.నెం. 16-4-120, కస్తూరి దేవి నగర్, పొగతోట, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524001. **4) శ్రీమతి తెనాలి వసంత లక్ష్మీ,** భర్త : టి. రవి కుమార్, ఇ.నెం. 16-4-109, కస్తూరి దేవి నగర్, పొగతోట, నెల్లూరు - 524001. **5) శ్రీ తెనాలి గంధర్వ్,** తండ్రి : టి. రవి కుమార్, ఇ.నెం. 16-4-109, కస్తూరి దేవి నగర్, పొగతోట, నెల్లూరు - 524001 **(A/C No 994500JB00000030)** వారు **తేది.31-08-2025** నాటికి **రూ.1,17,48,378.75 పై** (అక్షరాల ఒక కోటి పదిహేడు లక్షల నలభై ఎనిమిది వేల మూడు వందల డెబ్బై ఎనిమిది రూపాయల డెబ్బై ఐదు పైసలు మాత్రమే) + **తేది.31.08.2025** నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.03-09-2025**న **డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది.10-12-2025**న దిగువ పేర్కొన్న ఆస్థిని **స్వాధీన** పరుచుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్థి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది.31-08-2025** నాటికి **రూ.1,17,48,378.75 పై** (అక్షరాల ఒక కోటి పదిహేడు లక్షల నలభై ఎనిమిది వేల మూడు వందల డెబ్బై ఎనిమిది రూపాయల డెబ్బై ఐదు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు **పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్రాంచ్ ఆఫీసు: 994500-కోవూరు** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/హామీదారులు/తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తములు తీసివేయబడును.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

సెక్యూరిటీల వివరములు

రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.5102/2004, తేది.03.04.2004 & రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.4483/2004, తేది.17.03.2004 & ఎమ్ఓడి నెం.3068/2015, తేది.26.12.2015 ప్రకారం **శ్రీ తెనాలి రవి కుమార్, తండ్రి : తెనాలి గురుమూర్తి గారి పేరున గల ఆస్తి : శ్రీ పొట్టి** శ్రీరాములు నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్, ప్రస్తుతం బుజబుజ నెల్లూరు సబ్ రిజిస్ట్రేషన్, వెంకటాచలం మండలం, కాకుటూరు గ్రామం వద్ద, H/o చెముడుగుంట లోని ప్లాట్ నెం.416, సర్వే నెం.లు 456/1,453A1,453/A2,453/A3,453B,454A,454B-A,454B, 454D, 454E, 454/B2, 456/2A, 456/B, 455/1 to 8 లో గల ఖాళీ స్థలం, దీనిలో **ఐటమ్ నెం.ఎ):** ప్లాట్ నెం.68 - 33.33 అంకణములు, ప్లాట్ నెం.69- 33.33 అంకణములు మొత్తం 66.66 అంకణములకు **హద్దులు: తూర్పు :** ప్లాట్ నెం.70, **దక్షిణం :** ప్లాట్ నెం.74 మరియు 85, **పడమర :** ప్లాట్ నెం.67, **ఉత్తరం :** రోడ్డు. **ఐటమ్ నెం.బి):** ప్లాట్ నెం.78 - 33.33 అంకణములు, ప్లాట్ నెం.79- 33.33 అంకణములు, ప్లాట్ నెం.80- 33.33 అంకణములు, మొత్తం 100.00 అంకణములకు **హద్దులు: తూర్పు :** ప్లాట్ నెం.77, **దక్షిణం :** రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం.81, **ఉత్తరం :** ప్లాట్ నెం.73, 74 & 75. **ఐటమ్ నెం.సి):** ప్లాట్ నెం.103 - 33.33 అంకణములు, ప్లాట్ నెం.1049- 33.33 అంకణములు, మొత్తం 66.66 అంకణములకు **హద్దులు: తూర్పు :** ప్లాట్ నెం.102, **దక్షిణం :** ప్లాట్ నెం.లు 104 & 105, **పడమర :** అటవీ భూమి, **ఉత్తరం :** ప్లాట్ నెం.87 & 88. **ఐటమ్ నెం.డి):** ప్లాట్ నెం.8 నుండి ప్లాట్ నెం.17 మొత్తం 10 ప్లాట్లు, ప్రతీది 33.33 అంకణములతో కలదు, మొత్తం 333.33 అంకణములకు **హద్దులు: తూర్పు :** బి. సుధాకర్ రెడ్డి మరియు చల్లా వెంకయ్య గార్లకు చెందిన ప్లాట్లు, **దక్షిణం :** 30 అ॥ల రోడ్డు, **పడమర :** 30 అ॥ల రోడ్డు, **ఉత్తరం :** 60 అ॥ల రోడ్డు.

తేది : 10.12.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : నెల్లూరు పంజాబ్ నేషనల్ బ్యాంక్

(c) eenadu

సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శకంగా విచారణ చేసి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్‌తోపాటు జేసీ మౌర్యభరద్వాజ్, డీఆర్‌ఓ సూర్యనారాయణరెడ్డి, ఆర్డీవో సువర్ణ పాల్గొని 336 ఫిర్యాదులు స్వీకరించారు. కలెక్టర్ కార్యాలయానికి చేరుకోగానే ఫిర్యాదుదారుడికి అర్జీ రాసి ఇస్తారు. దాన్ని ఆన్‌లైన్ చేసి, రసీదు ఇచ్చి కలెక్టర్ వద్దకు పంపుతున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా పరిష్కారం చూపాలని ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు భూ సమస్యల పరిష్కారం, రేషన్‌కార్డులు, ఇంటి పట్టాలు, పింఛన్ల మంజూరు తదితరాలపై వినతులు అందజేశారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

ఫిర్యాదులు పునరావృతం కానివ్వొద్దు

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని ఎస్పీ సతీష్‌కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, భూ, ఆస్తి వివాదాలు వంటి 80 ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. బాధితుల సమస్యలను తెలుసుకొని సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్లో మాట్లాడి సత్వరం పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ అంకితా సురానా, న్యాయ సలహాదారు సాయినాథ రెడ్డి, ఎస్సీ, ఎస్టీ సెల్ సీఐ ఇస్మాయిల్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బాధితుల సమస్యను వింటున్న ఎస్పీ సతీష్‌కుమార్

హమ్మయ్య.. అరటి రైతుకు ఊరట

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: ఈ ఏడాది మహారాష్ట్రలో అరటి దిగుబడులు భారీగా పెరిగి తక్కువ ధరలకు దొరకడంతో వ్యాపారులు పంటను అక్కడే కొనేందుకు మొగ్గు చూపారు. మన రాష్ట్రంలో అరటి ఎక్కువగా పండే అనంతపురం జిల్లాకు వ్యాపారులు రాకపోవడంతో కొనుగోలు చేసే నాథుడే కరవయ్యారు. తాజాగా చలి తీవ్రత పెరుగుతోంది. మహారాష్ట్రలోని అరటి గెలలు చలికి దెబ్బతినడంతో వ్యాపారులు మళ్లీ జిల్లా వైపు చూస్తున్నారు. అక్కడి వ్యాపారులు, వివిధ కంపెనీల ప్రతినిధులు జిల్లాకు వస్తున్నారు. గత వారం రోజులుగా జిల్లాలోని అరటికి డిమాండు పెరుగుతోంది. ఇక్కడి రైతుకు ఇది ఎంతో ఊరటనిస్తోంది. ఐఎన్ఐ, నోవా, ఎస్‌కే, పందన్, సింద్రియా వంటి కంపెనీల ప్రతినిధులు జిల్లాకు వచ్చారు. కాయలు నాణ్యంగా ఉంటే వివిధ కంపెనీ ప్రతినిధులు టన్ను రూ.12-14 వేలు మధ్య కొనుగోలు చేస్తున్నారు. అదే ఇతర రాష్ట్రాల వ్యాపారులైతే టన్ను రూ.7-10 వేలకు కొంటున్నారు. స్థానిక వ్యాపారులైతే టన్ను రూ.3, 4, 5 వేలు చొప్పున అరటి కొనుగోలు చేస్తున్నారు. జిల్లాలో జనవరి, ఫిబ్రవరి, మార్చి నెల వరకు రూ.17-18 వేల వరకు అరటి ధరలు పెరిగే అవకాశం ఉందని ఉద్యానశాఖ అధికారులు చెబుతున్నారు.

కండలు పీకుతున్నాయ్

■ ప్రజలపై వీధికుక్కలు, పందుల దాడులు

ధర్మవరం పట్టణం, కదిరి, హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో వీధికుక్కలు, పందుల సంతతి విపరీతంగా పెరుగుతోంది. ఏ ఊరికెళ్లినా.. ఏ వీధిలో చూసినా అవి గుంపులుగా సంచరిస్తూ హడలెత్తిస్తున్నాయి. చిన్నారులు, పెద్దలపై దాడులకు తెగబడుతూ కండలు పీకుతున్నాయి. జనం బయటకు రావాలంటేనే భయపడిపోతున్నారు. ఇటీవల కదిరిలో ఓ బాలుడిపై కుక్కలు విచక్షణ రహితంగా దాడి చేయడంతో కొంత భాగం చెవి తెగిపోయింది. ధర్మవరంలో పంది దాడిలో ఓ మహిళకు చెందిన రెండు చేతివేళ్లు తెగిపడ్డాయి. ఇలా.. గత ఆరు నెలల్లో వందల మంది క్షతగాత్రులుగా మారారు. మున్సిపాలిటీల్లో పరిస్థితి మరింత దయనీయంగా మారింది. కుక్కలు, పందుల నివారణలో ఆశాఖ అధికారులు ఉదాసీన వైఖరి అవలంబిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి.

శునకాలకు శస్త్రచికిత్సలేవీ?

- ధర్మవరం, కదిరి, హిందుపురం మున్సిపాలిటీల్లో కుక్కల కు.ని శస్త్రచికిత్సలకు ఏటా రూ.కోటి దాకా ఖర్చు చేస్తున్నారు.
- ధర్మవరంలో 2,996, కదిరి 1,790, హిందూపురం 2,000 వీధికుక్కలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆరు నెలల్లోపు, వయసుమీరిన కుక్కలను లెక్కించలేదు.
- ధర్మవరం, హిందూపురంలో ఒక్కో కుక్కకు కు.ని శస్త్రచికిత్సకు రూ.1,600 ఖర్చుపెడితే, కదిరిలో రూ.1,370 వ్యయం చేస్తున్నారు.
- కుక్కల కేంద్రం నిర్వహణకు ప్రతి మున్సిపాలిటీ నుంచి ఏటా రూ.15 లక్షలకు పైగానే నిధులను బడ్జెట్లో కేటాయించి వినియోగిస్తున్నారు. కానీ ఆ కేంద్రాల్లో దారుణ పరిస్థితులు నెలకొన్నాయి.
- రోజూ 10 నుంచి 14 కుక్కలకు శస్త్రచికిత్సలు చేయాల్సి ఉండగా కేవలం ఐదారింటితోనే సరిపెడుతున్నారు. ఫలితంగా వాటి సంతతి వేగంగా పెరుగుతుందని గణాంకాలు చెబుతున్నాయి.

చర్యలు తీసుకుంటాం

- సాయికృష్ణ, ధర్మవరం మున్సిపల్ కమిషనర్

పందులను వారం లోపు తరలించాలని వాటి యజమానులకు నోటీసులిచ్చాం. స్పందించని పక్షంలో తగిన చర్యలు చేపడతాం. కుక్కల శస్త్రచికిత్సలు వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించాం. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తాం.

మూడు రోజులపాటు తాగునీరు బంద్

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణానికి తాగునీరు సరఫరా అయ్యే తంబాపురం వాటర్ వర్క్ కేంద్రం వద్ద కొత్త మ్యాన్‌ఫోల్డ్ ఏర్పాటు చేస్తున్నామని ధర్మవరం మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్ సాయిక్రిష్ణ తెలిపారు. దీంతో ఈ నెల 20, 21, 22వ తేదీల్లో పట్టణానికి తాగునీటిని బంద్ చేస్తున్నామని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

కేంద్రీయ విశ్వవిద్యాలయానికి రూ.4.40 కోట్ల మంజూరు

ఎస్కేయూ, న్యూస్‌టుడే: కేంద్రీయ విశ్వవిద్యాలయానికి రోడ్డు నిర్మాణానికి ఉన్నత విద్యామండలి రూ.4.40 కోట్లు నిధులు మంజూరు చేసింది. అనంతపురం- తాడిపత్రి రహదారి నుంచి నుంచి కేంద్రీయ విశ్వవిద్యాలయానికి జంతులూరు వరకూ రెండు వరుసల రహదారి ఏర్పాటుకు ఈ నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి కోన శశిధర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఏకోపాధ్యాయ బడుల్లో సర్దుబాటు సమస్య

గోరంట్ల, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలల్లో డిసెంబరు మాసంలో సర్దుబాటు సమస్య తీవ్రంగా ఉన్నట్లు ఉపాధ్యాయులే అంటున్నారు. సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులు నవంబరు, డిసెంబరు నెలల్లో ఆ ఏడాదికి సంబంధించి మిగిలిన ఉన్న అన్నిరకాల సెలవులను వినియోగించుకుంటారు. ఈక్రమంలో ఆయా మండలాల్లో ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం ఎంఈవోలకు తలకు మించిన భారంగా ఉన్నట్లు తెలుస్తోంది.

- దేశంలోనే ఏకోపాధ్యాయ పాఠశాలలున్న ముందు వరుసలో ఏపీ ఉన్న విషయం తెలిసిందే. ఈక్రమంలో శ్రీసత్యసాయి జిల్లాలో 733 ఏకోపాధ్యాయ పాఠశాలలున్నాయి. అలాంటి పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు సెలవు పెడితే సీఆర్‌ఎంటీలు, ఎంటీఎస్‌లు, లేదా పక్కమండలాల ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తున్నారు. అయితే మారుమూల గ్రామాల పాఠశాలలకు వెళ్లడానికి చాలా మంది ఇష్టపడడం లేదు. కొన్నిచోట్ల బతిమాలాడాల్సిన పరిస్థితి కొనసాగుతున్నట్లు సమాచారం. ఎక్కువ పాఠశాలలున్న మండలాల్లో పరిస్థితి మరీ ఇబ్బందిగా ఉందని అంటున్నారు.
- జిల్లాలో ప్రథమ స్థానంలో గోరంట్ల: మండలంలో 85 ప్రాథమిక పాఠశాలలుండగా 45 ఏకోపాధ్యాయ బడులున్నాయి. ఇక్కడ సర్దుబాటు చేయడం తలకుమించిన భారం. త్వరలో మండలానికి అయిదు గురు అకడమిక్ ఇన్‌స్పెక్టర్లు రానున్నారు. గతంలో ఇక్కడ 11 మంది సీఆర్‌ఎంటీలు ఉండగా ఆసంఖ్య ప్రస్తుతం తగ్గినట్లు తెలుస్తోంది.

జిల్లా: శ్రీసత్యసాయి
మండలాలు: 32
ప్రాథమిక పాఠశాలలు: 1611
ఏకోపాధ్యాయులున్నవి : 733
అత్యధికంగా ఉన్న మండలాలు: గోరంట్ల, తనకల్లు, కదిరి (ఒక్కో మండలంలో 40కి పైగా)

గోరంట్ల మండలంలోని బీఎన్‌తండాలో ఏకోపాధ్యాయ పాఠశాల

పలు చోట్ల సర్దుబాటు చేస్తున్నాం

- జాన్‌రెడ్డెప్ప, డీవైఈవో, పెనుకొండ

సమస్య వాస్తవమే.. అయితే ఎక్కడా సమస్య ఎదురవకుండా సర్దుబాటు చేస్తున్నాం. నిబంధనల ప్రకారం పది లోపు విద్యార్థులున్నచోట ఒక ఉపాధ్యాయుడే ఉంటారు. మినిమం టైం స్కేల్, సీఆర్‌ఎంటీ, ఇద్దరు ఉన్నచోట్ల నుంచి సర్దుబాటు చేస్తున్నాం. త్వరలో జిల్లాకు 68 మంది అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లు రానున్నారు. అప్పుడు ఈసమస్య ఇంకా తగ్గుతుంది.

పలు రైళ్ల వేళల్లో మార్పులు

అనంతపురం(రైల్వే), న్యూస్‌టుడే: కలబురగి వెళ్లే వందేభారత్ రైలుతోపాటు కొండవీడు ఎక్స్‌ప్రెస్, ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైలు వేళల్లో మార్పులు చేస్తూ రైల్వేశాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు స్టేషన్ మేనేజర్ మాసినేని అశోక్‌కుమార్ ప్రకటనలో తెలిపారు. నూతన వేళలు జనవరి 1 నుంచి అమలులోకి వస్తాయని, మార్పును ప్రయాణికులు గమనించాలన్నారు. కలబురగి నుంచి బెంగళూరు వెళ్లే వందేభారత్ (22231) రైలు గతంలో అనంతపురానికి 9.28 గంటలకు చేరుకొని 9.30 గంటలకు బయలుదేరేది. ప్రస్తుతం ఈ రైలు వేళలను మార్పు చేశారు. అనంతపురానికి 10.04 గంటలకు చేరుకొని 10.05 గంటలకు బెంగళూరు వెళుతుంది. ఈ రైలు (22232) తిరుగు ప్రయాణంలో 5.58 గంటలకు అనంతపురానికి వచ్చి 6 గంటలకు బయలుదేరుతుంది. కానీ మారిన వేళల ప్రకారం 5.33 గంటలకు అనంతపురానికి చేరుకొని 5.35 గంటలకు బయలు దేరుతుంది. అదే విధంగా కొండవీడు ఎక్స్‌ప్రెస్ (17212) రైలు గతంలో 6.38 గంటలకు అనంతపురానికి చేరుకొని 6.40 గంటలకు బయలుదేరేది. ఇకపై ఈ రైలు 4.33 గంటలకు అనంతపురానికి వచ్చి 4.35 గంటలకు బయలు దేరుతుంది. గతంలో ఈ రైలు పుట్టపర్తిలో ఎక్కువసేపు అనగా 2 గంటలు ఆగేది. ప్రస్తుతం ఆగకుండా పరుగులు తీస్తుంది. బెంగళూరు సిటీ నుంచి భువనేశ్వర్ వెళ్లే ప్రశాంతి ఎక్స్‌ప్రెస్(18464) గతంలో అనంతపురానికి సాయంత్రం 6.13 గంటలకు చేరుకొని 6.15 గంటలకు వెళ్లేది. ఈ రైలు ఇకపై 6.28 గంటలకు అనంతపురానికి వచ్చి 6.30 గంటలకు బయలుదేరుతుంది.

నెట్టికంటి దేవస్థానానికి ప్రగతి కళ

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతుండడంతో భక్తుల సందడి పెరిగింది. ఆలయం వద్ద ఆక్రమణలను తొలగించడంతో ప్రాంగణం విశాలంగా కనిపిస్తూ నూతన కళను సంతరించుకుంది. ఇప్పటికే ఆలయం చుట్టూ ప్రహరీని నిర్మించారు. ప్రాంగణంలో భక్తులు కూర్చోడానికి సీసీ పేవర్స్ పరిచారు. నిరంతర పర్యవేక్షణలో భాగంగా ఆలయానికి ఇరువైపులా, దక్షిణ దిక్కు ఎదురుగా సెంట్రల్ లైటింగ్‌కు సీసీ కెమెరాలు బిగించారు. లడ్డూ తయారీ కేంద్రం, కౌంటర్ల నిర్మాణాలు పునాది స్థాయిలో ఉన్నాయి. వాహనాలు లోపలికి రాకుండా గేట్లనూ ఏర్పాటు చేశారు. దాతల సహకారంతో గర్భాలయాన్ని రాతితో నిర్మిస్తామని, త్వరలోనే పనులు మొదలవుతాయని ఆలయాధికారులు వెల్లడించారు.

జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు గోరంట్ల జట్టు

కప్ అందుకుంటున్న విజేత గోరంట్ల జట్టు కెప్టెన్ శ్రీనివాసరెడ్డి

కొత్తచెరువు, న్యూస్‌టుడే: పుట్టపర్తి డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల క్రికెట్ పోటీల్లో సాగిన ఉత్కంఠ భరిత పోరులో బుక్కపట్నం జట్టుపై గోరంట్ల జట్టు విజయం సాధించి జిల్లాస్థాయికి ఎంపికైంది. కొత్తచెరువు బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో డివిజన్ స్థాయి ఫైనల్ పోటీలను పీడీల ఆధ్వర్యంలో జిల్లా పరీక్షల విభాగం కార్యదర్శి గోపాల్, ఎంఈవో సోమశేఖరనాయుడు సోమవారం ప్రారంభించారు. మొదట బ్యాటింగ్ చేపట్టిన బుక్కపట్నం జట్టు 15 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 118 పరుగులు సాధించింది. తరువాత బ్యాటింగ్ చేసిన గోరంట్ల జట్టు 15 ఓవర్లలో ఆఖరి బంతి బౌండరీ కొట్టడంతో 119 పరుగులు సాధించి లక్ష్యాన్ని ఛేదించి విజయం సాధించారు. ఈ నెల 22, 23 తేదీల్లో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు జరుగుతాయని పీడీలు వెంకటేష్, రామకృష్ణ, సూర్యనారాయణమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మునగ.. తినాలి బాగా!

రాయదుర్గం, రాప్తాడులో ప్రయోగాత్మకంగా సాగుకు శ్రీకారం

రాయదుర్గం మండలం చదం గొల్లలదొడ్డిలో మునగ విత్తనాలు నాటుతూ..

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే:

ప్రణాళిక : స్వయం సహాయక, రైతు సంఘాల సభ్యులను గుర్తించి మునగ సాగు చేయడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇందులో భాగంగానే అనంత జిల్లాలో రాయదుర్గం, రాప్తాడు మండలాలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేశారు.

ఏం చేస్తారు

సాగు విస్తీర్ణం పెంచడం, రైతులకు ఆదాయ వనరుగా మారుస్తారు. సెర్ప్ అధికారులు క్షేత్ర స్థాయిలో అవగాహన పెంచుతున్నారు. రైతుల ఎంపిక, మొక్కలు నాటే బాధ్యతను డీఆర్‌డీఏ అధికారులు పర్యవేక్షించనున్నారు. విత్తడం, నీరు పెట్టడం, ఎరువులు, పర్యవేక్షణకుగాను ఉపాధి హామీ పథకం కింద (పనికి తగిన వేతనం) రెండేళ్ల వ్యవధిలో ఎకరాకు రూ.1.32 లక్షలు మంజూరు చేస్తారు. రైతులే విత్తనాలు కొనుగోలు చేసి ఎకరా విస్తీర్ణంలో 4 వేల విత్తనాలు నాటితే మూడు నెలలకే పంట చేతికి వస్తుంది.

ఏర్పాట్లు ఎలా?

డ్వాక్రా సంఘాల్లోని సభ్యుల కుటుంబాలను యూనిట్‌గా తీసుకుని ఆకును పొడిగా మార్చేందుకు అవసరమైన యంత్రాలు, ఆయా ప్రాంతాల్లో శుద్ధి ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు.

- దిగుబడి ఒకేసారి వస్తే అందుకు అవసరమైన ఏర్పాట్లు అధికారులు చేపడతారు. ఇప్పటికే తమిళనాడులో పంట సాగుపై పరిశీలించి, ఇక్కడ అమలు చేస్తున్నారు.

కార్యాచరణ ఇలా

పంట సంరక్షణ, ఆకు శుద్ధి చేయడం, మార్కెట్ సదుపాయం కల్పించడం వంటి బాధ్యతలు నిర్వహిస్తూనే.. రైతులకు అండగా నిలిచేందుకు క్షేత్ర స్థాయిలో కార్యాచరణ చేపట్టారు. ఏడాదికి 4 పంటల ద్వారా వచ్చే దిగుబడిని పొడిగా మార్చేందుకు కావాల్సిన యంత్రాలు, సామగ్రిని సైతం ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

లాభాలు ఎన్నో..

- పలు వ్యాధులకు చికిత్సల్లో మునగ పొడి వాడుతున్నారు.
- రోగ నిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది.
- ఆకులు వినియోగంతో కీళ్లనొప్పులు తగ్గిపోతాయి.
- ఐరన్ విరివిగా లభించడంతో రక్తహీనత దరిచేరదు.
- కొలెస్ట్రాల్, రక్తపోటును నియంత్రణలో ఉంచుతుంది.

- రామ్మోహన్, ఆయుర్వేద వైద్యులు, రాయదుర్గం

జిల్లాలో 200 ఎకరాల్లో సాగు

-సలీమ్‌బాషా, డ్వామా పీడీ

జిల్లాలో రెండు మండలాలకు కలిపి మొదటి విడతలో 200 ఎకరాల్లో మునగ సాగు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. డీఆర్‌డీఏ అధికారులు రైతులను ఎంపిక చేస్తున్నారు.

మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తున్నాం

-గంగాధర, డీపీఎం, జీవనోపాధుల కల్పన విభాగం, సెర్ప్

క్షేత్ర స్థాయిలో మహిళలు, రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. ఇప్పటికే 40 మంది రైతులను ఎంపిక చేయగా.. ఒక్కొక్కరు ఒక ఎకరా సాగు చేసేందుకు ముందుకు వచ్చారు. రాయదుర్గం మండలం చదం గొల్లలదొడ్డిలో నలుగురు రైతులతో విత్తనాలు నాటించాం. మూడు నెలల్లో పంట చేతికి వస్తుంది. మార్కెటింగ్ సదుపాయానికి చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే పలు సంస్థలతో చర్చలు జరిపాం.

బ్యాటు.. బంతి.. బైక్‌లు

- ఈ నెల 20న టోర్నీ ప్రారంభం
- ఈఎస్‌ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

ఈనాడు క్రికెట్‌కు రంగం సిద్ధం

ఈనాడు – హైదరాబాద్

కళాశాలల ఆటగాళ్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్) క్రికెట్ టోర్నీ రానే వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కళాశాలల జట్లు బరిలో దిగే ఈఎస్‌ఎల్ క్రికెట్ కప్ 15వ సీజన్‌కు ఈ నెల 20న తెరలేవనుంది. బీసీసీఐ సీనియర్ సెలెక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో ఈఎస్‌ఎల్ కప్‌ను ఆవిష్కరించనున్నారు. టోర్నీలో బ్యాటు, బంతితో అసాధారణ ప్రతిభ కనబరిచే క్రికెటర్లకు బైక్‌లు బహుమతులుగా దక్కనున్నాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'లుగా నిలిచే ఆటగాళ్లకు చెరో బైక్ లభించనుంది. ఈఎస్‌ఎల్ సీజన్-15ను ప్రకటించగానే అద్భుత స్పందన లభించింది. తెలుగు రాష్ట్రాల కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఈనాడు క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాయి. గత నెల 14న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచాయి. సోమవారం దరఖాస్తులకు తుది గడువు కాగా.. సుమారు 1000 జట్లు ఎంట్రీలు నమోదు చేసుకున్నాయి. మొదట తెలుగు రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం ప్రాంతీయ స్థాయి టోర్నీ జరుగుతుంది. ప్రాంతీయ విజేతలు అంతర్ రాష్ట్ర స్థాయి లీగ్‌లో తలపడతాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు గ్రాండ్ ఫైనల్స్‌లో పోటీపడతాయి. విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు.. ప్రతిభావంతులకు బైక్‌లతో పాటు ఆకర్షణీయమైన బహుమతులు లభించనున్నాయి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: NECC నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life — ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY www.mits.ac.in MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

ఏడేళ్లుగా ఎగుడుదిగుడే..

ఉరవకొండ, విడపనకల్లు, న్యూస్‌టుడే: గుత్తి నుంచి బళ్లారి వెళ్లే 67వ జాతీయ రహదారిలో విడపనకల్లు మండలం పెంచలపాడు వద్ద వంతెన నిర్మాణం ఏడేళ్లుగా ఆగిపోయింది. దీంతో ఆ ప్రాంతం ప్రమాదకరంగా మారింది. ఒకవైపు పూర్తి కాగా, రెండోవైపు శ్లాబ్ స్థాయికి పరిమితమైంది. దీంతో వాహనదారులు నిత్యం పడరాని పాట్లు పడుతున్నారు. ఆదమరిస్తే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. ఇప్పటకే పలు దుర్ఘటనలు చోటుచేసుకున్నాయి. పెంచలపాడు వైపు రహదారి అసంపూర్తిగా ఉండటంతో ఎగుడుదిగుడుగా మారింది. అక్కడ వాహనాలు ఎక్కి దిగాలన్నా కష్టంగా ఉంది. ఈ సమస్యపై ఏఈఈ కోటేశ్వరరెడ్డిని వివరణ కోరగా.. వంతెన నిర్మాణానికి సంబంధించి టెండర్లు పిలిచామని, త్వరలోనే పనులు చేపట్టి నిర్మాణం పూర్తి చేయిస్తామన్నారు.

ఆగిపోయిన వంతెన నిర్మాణం

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

పూర్తి వివరములకు: 8008709784

ఖాద్రీశుడిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి

ఆలయంలో కుటుంబసభ్యులతో న్యాయమూర్తి జస్టిస్ మహేశ్వరరావు

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామిని సోమవారం హైకోర్టు జడ్జి జస్టిస్ మహేశ్వరరావు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయమండపం వద్ద జడ్జికి అర్చకులు, అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ ప్రదక్షిణలు చేసి గర్భాలయంలో నృసింహుడికి చేసిన పూజల్లో పాల్గొన్నారు. అనంతరం అమృతవల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జడ్జికి అర్చకులు స్వామివారి చిత్రపటం, శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట కదిరి కోర్టు జడ్జి, ఆలయ అధికారులు ఉన్నారు.

పుట్టపర్తి: ప్రశాంతి నిలయంలో సత్యసాయి మహాసమాధిని సోమవారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మహేశ్వరరావు దర్శించుకున్నారు. శాంతిభవన్ అతిథి గృహం వద్ద ట్రస్టు సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.

ఆధ్యాత్మిక సమాచారం

కదిరి, న్యూస్‌టుడే: శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా మంగళవారం మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు ఉంటాయి. భక్తులు కదిరి సమీపంలో స్తోత్రాల ప్రదక్షిణ (గిరిప్రదక్షిణ) చేస్తారు. ఉదయం 7 నుంచి 9 గంటల మధ్య అభిషేకం, స్వర్ణకవచ సేవలు ఉంటాయి. ఉదయం 6నుంచి 6.45గంటల వరకు, తర్వాత తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం 1.30వరకు తిరిగి సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు స్వామివారి సర్వదర్శనం ఉంటుంది.

శబరిమలకు ప్రత్యేక రైళ్లు

అనంతపురం (మూడోరోడ్డు), న్యూస్‌టుడే: అనంతపురం మీదుగా శబరిమలకు ప్రత్యేక రైలు నడుస్తోంది. జనవరిలో అయ్యప్ప భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అనంతపురం మీదుగా ఓ రైలును రైల్వే శాఖ శబరిమలకు నడుపుతోంది. ఈ ప్రత్యేక రైలు (07127) చర్లపల్లి నుంచి కొల్లామ్‌కు జనవరి 10, 17 తేదీల్లో వెళుతుంది. చర్లపల్లిలో ఉదయం 10.30 గంటలకు బయలు దేరుతుంది. అనంతపురానికి రాత్రి 7.53 గంటలకు చేరుకొని, మరుసటి రోజు సాయంత్రం 7.20 గంటలకు చెంగనూరుకు వెళుతుంది. కొల్లామ్‌కు రాత్రి 10 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో (07128) రైలు కొల్లామ్‌లో జనవరి 12, 19 తేదీల్లో బయలుదేరి చర్లపల్లి (సికింద్రాబాద్‌)కు వెళుతుంది. ఈ రైలు శబరిమల సమీప రైల్వే స్టేషన్ చెంగనూరులో తెల్లవారుజామున 3.35కు బయలు దేరుతుంది. కొట్టాయమ్, ఈరోడ్, పాకాల మీదుగా అనంతపురానికి మరుసటి రోజు తెల్లవారు జామున 2.33 గంటలకు చేరుకొని సికింద్రాబాద్‌కు 11 గంటలకు వెళుతుంది.

ఎస్టీయూ రాష్ట్ర కార్యవర్గంలో నలుగురికి చోటు

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) రాష్ట్ర కార్యవర్గంలో జిల్లా నుంచి నలుగురికి చోటు దక్కింది. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా సూర్యుడు, ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, కార్యదర్శి ప్రసాద్, ఆడిట్ సభ్యుడిగా రాజశేఖర్ నియమితులయ్యారు. కడపలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఈ నలుగురిని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమణారెడ్డి, రామాంజనేయులు తెలిపారు.

సూర్యుడు కృష్ణమూర్తి ప్రసాద్

తెగుళ్లు సోకి పంటలు నష్టపోతున్నారా?

◆ శాస్త్రవేత్తలతో మాట్లాడి నివారణోపాయం పొందండి

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లాలో చలి తీవ్రత పెరిగింది. పంటలకు తెగుళ్ల తీవ్రత అధికమైంది. ప్రధానంగా మిరప, దానిమ్మ, అరటి, మామిడి, టమాటా వంటి పంటలతో పాటు పప్పుసెనగ, వేరుసెనగ, వరి పంటలకు తెగుళ్లు ఆశించాయి. పూత, కాయ ఆలస్యంగా కావడంతోపాటు పురుగులు, తెగుళ్లు ఆశించి తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. మందులు పిచికారీ చేసినా తెగుళ్లు అదుపులోకి రాకపోవడంతో అన్నదాతల్లో ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో 'ఈనాడు' ఆధ్వర్యంలో 'ఈనాడు మీ తోడు' ఇన్ కార్యక్రమం నిర్వహించనున్నారు. రేకులకుంట ఉద్యాన పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ రమణ, డాక్టర్ శారద, కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ ప్రశాంత్ మాధవి, ఇతర అధికారులతో నేరుగా మాట్లాడే అవకాశం కల్పించనున్నారు. ఇందుకు ఆలస్యం ఒక్క ఫోన్ చేయండి. అమూల్యమైన సలహాలు, సూచనలు పొందండి.

ఫోన్ చేయాల్సిన తేదీ	: 16-12-2025 (నేడే)
సమయం	: ఉదయం 9 నుంచి 10.30 గంటల మధ్య
ఫోన్ చేయాల్సిన నంబర్లు	: 94906 95704, 94413 23352, 98487 11064

జనవరి 8, 9, 10న మిల్లెట్ మేళా

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఎస్సీ ఓల్ పోరం అనంత సుస్థిర వ్యవసాయ వేదిక ఆధ్వర్యంలో జనవరి 8, 9, 10వ తేదీల్లో అనంతపురంలో మిల్లెట్ మేళా నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ప్రచార కరపత్రాలను సోమవారం తన కార్యాలయంలో కలెక్టర్ ఆనంద్ ఆవిష్కరించారు. మిల్లెట్లు, తృణధాన్యాలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడానికి ఈ ప్రయత్నం ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని కలెక్టర్ అన్నారు. దీనికి తమ శాఖలు కూడా తగిన తోడ్పాటు అందిస్తాయని చెప్పారు. ఏఎఫ్ కేంద్రం డైరెక్టర్ మల్లారెడ్డి, టింబక్టు ప్రతినిధి శ్రీకాంత్, రెడ్స్ భానుజా, జేడీఏ ఉమామహేశ్వరమ్మ పాల్గొన్నారు.

కొమ్మ కొమ్మనా దానిమ్మ సిరులు

■ తెగుళ్లు నివారిస్తే.. ఏటా దిగుబడి

విరగ్గాసిన దానిమ్మ

ముదిగుబ్బ, న్యూస్‌టుడే : పంటలో సస్యరక్షణ చర్యలు, జాగ్రత్తలు పాటిస్తూ తెగుళ్లను నివారించి ఏటా లాభాలు ఆర్జిస్తున్నారు ముదిగుబ్బ మండలంలోని ఎస్.బ్రాహ్మణపల్లికి చెందిన నారాయణప్ప. తనకున్న రెండు ఎకరాల్లో నాలుగేళ్ల కిందట దానిమ్మ సాగు చేశారు.

పశువుల పేడతో సేద్యం

ఎనిమిది ట్రాక్టర్ల పశువుల పేడ ఎరువు చల్లించి భూమిని బాగా దుక్కి చేశారు. 20 రోజులపాటు ముగ్గిన తర్వాత బెడ్ ఏర్పాటు చేశారు. అనంతపురం నుంచి భగవాన్ రకానికి చెందిన మొక్కను రూ.30తో 800 మొక్కలు కొనుగోలు చేశారు. ఎకరానికి 400 మొక్కల చొప్పున 12×8 దూరంతో నాటించి డ్రిప్పు పద్ధతిలో సాగు చేశారు. మొక్కల ఎదుగుదలకు మందులను డ్రిప్పు ద్వారా వదిలారు.

ఏడాదికే దిగుబడి..

ఎరువులు, మందులు బాగా వినియోగించడంతో కాయల పరిమాణం బాగా పెరిగాయి. ఏడాదికే పంట కోతకురాగా అందులోనే పెట్టుబడి వచ్చింది. మొదటి కోతలో 1.25 టన్నుల దిగుబడిరాగా టన్ను రూ.95 వేలతో విక్రయించారు. రెండో కోతలో 8 టన్నుల దిగుబడి వచ్చింది. టన్ను రూ.80 వేలతో విక్రయించగా రూ.6 లక్షలు వచ్చింది. పెట్టుబడి రూ.2 లక్షలు పోయి రూ.4 లక్షలు లాభం మిగిలింది. మూడో కోతలో 4 టన్నులు రాగా టన్ను రూ.1.30 లక్షలతో విక్రయించగా రూ.5.20 లక్షలు వచ్చింది. పెట్టుబడి రూ.2 లక్షలు పోయి రూ.3 లక్షలు లాభం మిగిలింది. పదిహేను రోజుల కిందట నాలుగో కోతలో కాయ నాణ్యత, పరిమాణం బాగా పెరగడంతో 11.50 టన్నుల దిగుబడి వచ్చింది. టన్ను రూ.1.20 లక్షలతో విక్రయించగా రూ.13.50లక్షలు వచ్చింది. అందులో పెట్టుబడి రూ.3.50 లక్షలు పోయి రూ.10 లక్షలు లాభం మిగిలింది. మూడేళ్లలో మొత్తం రూ.17 లక్షలు లాభం మిగిలిందని, అన్ని దిగుబడులు తోటలోనే వ్యాపారులకు విక్రయించినట్లు రైతు చెబుతున్నారు.

తెగుళ్ల భరతం పట్టారిలా!

నారాయణప్ప

మొక్క పూత, పిందె దశలో తెగుళ్లు వ్యాపించడంతో అనంతపురం నుంచి మందులు కొనుగోలుచేసి పిచికారీ చేశారు. దశలవారీగా మందులు వేయడం వల్ల నల్లమచ్చ, బ్లైట్ తెగుళ్లను నివారించారు. దీనికితోడు తెగుళ్లు వ్యాపించిన కాయలను పిందె దశలోనే తొలగించడంతో మిగిలిన కాయలకు తెగుళ్లు సోకలేదు.

రైతేరాజు

పత్తికాయలను ఆశించిన గులాబీ పురుగు

ఇలా చేస్తే.. పత్తిలో అధిక దిగుబడులు సాధ్యం

నార్పల, న్యూస్‌టుడే : పత్తి పంటలో గులాబీ పురుగులను నివారిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని రెడ్డిపల్లి కేవీకే ప్రధాన శాస్త్రవేత్త మల్లీశ్వరి తెలిపారు. జిల్లాలో తక్కువ ఉష్ణోగ్రతలు ఉండటంతో ఈ పురుగులు పత్తిపంటపై విజృంభించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ పురుగులు పత్తి కాయల్లో చేరి గుజ్జు తినేసి తీవ్ర నష్టం కలిగిస్తాయన్నారు. వీటి నివారణకు రైతులు సైపర్ మెత్రిన్ ఒక మి.లీ, లామ్డాసహలోత్రిన్ ఒక మి.లీ చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకుంటే పురుగులు నశిస్తాయని శాస్త్రవేత్త తెలిపారు.

సమస్య -సమాధానం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : జిల్లాలో వివిధ రకాల పంటలు సాగు చేసిన రైతులు పంటల సాగులో ఎలాంటి సందేహాలున్నా రేకులకుంట వ్యవసాయ శాస్త్రవేత్త **నారాయణస్వామి** చరవాణి నంబరు: 62812 84235 కు ఫోన్‌చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు.

సమస్య : మామిడి తోటల్లో పూత సక్రమంగా రావడం లేదు. చెట్లకు పూత బాగా రావాలంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలి.
- రాము, నార్పల

సమాధానం: మామిడి తోటల్లో పూత బాగా రావాలంటే రైతులు డిసెంబరులో నీటి తడులు ఇవ్వాలి. లీటరు నీటికి పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు, యూరియా 6 గ్రాముల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకుంటే పూత బాగా వచ్చే అవకాశం ఉంటుంది.

సమస్య : జామ తోటకు తెల్లసుడిదోమలు ఆశించాయి. దీంతో ఆకులు ముడుచుకుని పోవడంతో పాటు, కాయల నాణ్యత దెబ్బతింటోంది. ఈ తెగులు ఎలా నివారించాలి.
- లక్ష్మీదేవి, జంతులూరు

సమాధానం: జామ తోటల్లో తెల్లసుడిదోమలు కనిపించిన వెంటనే రైతులు తెగులు సోకిన కొమ్మలను కత్తిరించి దూరంగా పడేయాలి. వేపనూనె 5 మి.లీ, లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. ఎకరాకు జిగురు రాసిన పసుపు రంగు అట్టలను పొలంలో ఏర్పాటు చేసుకుంటే దోమలు నశిస్తాయి.

గొర్రెలకు నీలి నాలుక వ్యాధి వస్తే?

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా గొర్రెల్లో ఎక్కువగా నీలినాలుక వ్యాధి సోకే ప్రభావం ఉంటుంది. నీరు, తడి ప్రాంతాల్లో జీవాలు ఉంటే జబ్బు సోకే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పశువైద్యశాఖ సహాయ సంచాలకులు నాగలింగేశ్వరరెడ్డి అన్నారు.

వ్యాధి లక్షణాలు : నీలినాలుక వ్యాధి కులికాయిడ్స్ అనే చిన్న రక్తం పీలిక ఈగ, వైరస్ కీటకాల ద్వారా సోకుతుంది. ఈ వ్యాధి గొర్రెల్లో ఎక్కువగాను, మేకలు, గేదెల్లో తక్కువగా ఉంటుంది. వర్షాకాలం, తడి వాతావరణ ప్రాంతంలో ఉన్న జీవాలకు ఎక్కువగా వ్యాపిస్తాయి. వ్యాధి బారిన పడిన జీవాలు అధిక జ్వరం, నోటిలో పుండ్లు, నోటి లోపలి పొరలు ఎర్రగా కనిపిస్తాయి. నాలుక నీలి రంగులో మారి వాపు వస్తుంది. ముక్కు నుంచి నీరు, లాలాజం ఎక్కువగా కారుతుంది. ముఖం, పెదవులు, కాళ్లగిట్టలపై వాపు రావడం, ఊపిరితిత్తుల సమస్యలు, గర్భస్రావం, వంధ్యత్వం ఎక్కువగా కనిపిస్తాయి. ఈ వ్యాధి బారిన పడిన గొర్రెలు 5-30 శాతం వరకు మరణించే అవకాశాలు ఉంటాయి.

నియంత్రణ - చికిత్స : జీవాలు ఉన్న చోట్ల నీరు నిల్వలు, తడి ఉండకుండా చూడాలి. సాయంత్రం, రాత్రివేళల్లో ఈగలు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

జీవాలకు వాపులు తగ్గాలంటే యాంటీహిస్టమిస్టు, యాంటీ బయోటిక్స్, ద్రవాలు, ఎలక్ట్రోలైట్ వేయిస్తే సరిపోతుంది. వ్యాధి తీరును బట్టి ఇనాక్టివేటెడ్, మల్టివాలెంట, అటెన్యువేటెడ్, సిరోటైప్ టీకాలు వేయించాలి. ప్రధానంగా నీలినాలుక సోకకుండా ముందుగానే ఆగస్టు, సెప్టెంబరు మాసాల్లో నివారణ టీకాలు వేయించాల్సి ఉంటుంది.

అనంత మెడికోలకు రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: అనంతపురం వైద్య కళాశాలకు చెందిన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో బహుమతి లభించింది. ఈనెల 9 నుంచి 11 వరకు రాజమండ్రిలోని జీఎస్ఎల్ మెడికల్ కళాశాల క్రీడా మైదానంలో డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం 27వ అంతర కళాశాలల రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. అనంతపురం ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులు టేబుల్ టెన్నిస్‌లో ప్రథమ బహుమతి సాధించడంపై ప్రధానాచార్యులు విజయశ్రీ, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ మల్లేశ్వరి విద్యార్థులు ఆగ్నేయ, ఆరుషే, సుమిత్,దీపక్, తేజలను అభినందించారు.

ట్రోఫీ అందజేస్తున్న ప్రధానాచార్యులు విజయశ్రీ, సూపరింటెండెంట్ మల్లేశ్వరి

అంతర్ విశ్వవిద్యాలయాల ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్య ప్రతినిధులు

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తిలోని గేట్స్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు అఖిలభారత అంతర్ విశ్వవిద్యాలయాల ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈసీఈ మొదటి ఏడాది విద్యార్థులు ఫయాజ్, సాయిశ్రీనివాస్ ఇటీవల కుప్పంలోని ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన రాష్ట్రస్థాయి ఎంపిక పోటీల్లో సత్తాచాటారు. అనంతపురం జేఎన్‌టీయూ జట్టు తరపున వచ్చే నెలలో జరిగే పోటీల్లో తలపడతారని పీడీ జోయల్ విజయానంద్ తెలిపారు. సోమవారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఇద్దరు విద్యార్థులను కాలేజీ ఎండీ రఘునాథరెడ్డి, డైరెక్టర్ శ్రీవాణి, కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, ప్రిన్సిపల్ సుధాకర్ తదితరులు అభినందించారు.

జాతీయ అథ్లెటిక్ ఛాంపియన్ పోటీలకు అర్హత

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలకు హిందూపురం వాసులు ఇద్దరు అర్హత సాధించారు. జాతీయ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ బాపట్ల ఆర్ట్స్ కళాశాల క్రీడామైదానంలో ఈనెల 13, 14న నిర్వహించిన 7వ ఏపీ మాస్టర్స్ అథ్లెటిక్ ఛాంపియన్ పోటీలో విశ్రాంత డీఎస్పీ వి.వి.గిరధర్ అండర్ -60 విభాగంలో షాట్‌పుట్, డిస్కస్‌త్రో పోటీల్లో ప్రతిభ చూపి రెండు బంగారు పతకాలను, హ్యామర్ త్రో పోటీల్లో వెండి పతకం సాధించారు. అలాగే అండర్-55 విభాగంలో డిస్కస్‌త్రో, షార్ట్‌పుట్, జావిలిన్ త్రో పోటీల్లో మలుగూరు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఎన్.రమేశ్ రాణించి రజత పతకాలు అందుకున్నారు. వీరిద్దరు 2026 జనవరి 30 నుంచి ఫిబ్రవరి 1 వరకు రాజస్థాన్ రాష్ట్రంలోని అజ్మీర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు.

ఎంపికైన విశ్రాంత డీఎస్పీ గిరిధర్, ఫిజికల్ డైరెక్టర్ రమేశ్

తెదేపా, వైకాపా నాయకుల మధ్య ఘర్షణ

కనగానపల్లి, న్యూస్‌టుడే: పొలంలోని హద్దుల విషయంలో తెదేపా, వైకాపా నాయకుల మధ్య మాటామాటా పెరిగి అది కాస్త ఘర్షణకు దారితీసింది. ఘర్షణ చోటుచేసుకున్న ఘటన కనగానపల్లి మండలంలోని వేపకుంటలో సోమవారం చోటు చేసుకున్నట్లు ఏఎస్సై నూర్ మహమ్మద్ తెలిపారు. వేపకుంటకు చెందిన తెదేపా మాజీ సర్పంచి చెంద్రాయుడి పొలంలో గాలిమరలను ఏర్పాటు చేయడానికి సుజలాన్ సంస్థ అంగీకారం చేసుకొని పనులు మొదలు పెట్టారు. చెంద్రాయుడు పొలానికి ఆనుకొని వైకాపా నాయకుడు రమణ పొలం ఉంది. గాలిమర్లు ఏర్పాటు చేస్తున్న ప్రాంతం వరకు తనకు వస్తుందని రమణ, చెంద్రాయుడితో వాగ్వాదానికి దిగాడు. సర్వేయర్‌తో కొలతలు చేపట్టిన తర్వాతనే పనులు చేపట్టామని ఇప్పుడు ఉద్దేశంగా గొడవపెట్టుకోవడానికి ఎందుకు వస్తున్నావని చెంద్రాయుడు అనడంతో ఇద్దరి మధ్య మాట మాట పెరిగి ఒకరినొకరు కొట్టుకున్నట్లు తెలిపారు. ఇరువర్గాలు పోలీసుస్టేషనులో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఏఎస్సై తెలిపారు.

జేఎన్‌టీయూ ఆచార్యులకు పదోన్నతులు

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూలో పలువురు ఆచార్యులకు పదోన్నతులు కల్పించారు. 28 ఆచార్యులకు సీనియర్ ఆచార్యులుగా, ఆరుగురు సహ ఆచార్యులకు ఆచార్యులుగా, 11 సహాయాచార్యులకు సహ ఆచార్యులుగా పదోన్నతులు పొందారు. ఇటీవల సీఏఎస్ ఇంటర్వ్యూలు జరిగాయి. సీనియర్ ఆచార్యులుగా పదోన్నతి పొందిన వారిలో సుదర్శనరావు, భానుమూర్తి, కృష్ణయ్య, శశిధర్, వైశాలి ఘోర్పడే, విజయ్‌కుమార్, సుజాత, విశాలి, కిరణ్మయి, హేమచంద్రారెడ్డి, రంగజనార్దన్, వేణుగోపాల్ రెడ్డి, ప్రశాంతి, దేవకుమార్, దుర్గాప్రసాద్, రమణారెడ్డి, సుమలత, ఆనందరావు, ఈశ్వరరెడ్డి, చెన్నారెడ్డి, వసుంధర, సత్యనారాయణ, కేశవరెడ్డి, శంకర్‌శేఖర్‌రాజు, చంద్రశేఖర్, దేవన్న, సుబ్బారెడ్డి, పద్మసువర్ణ ఉన్నారు. అజిత, దామోదర్‌రెడ్డి, తాజ్‌మహబూబ్, అరుణమస్తాని, భారతి, శారద అసోసియేట్ ప్రొఫసర్ల నుంచి ప్రొఫసర్లుగా పదోన్నతి పొందారు. శ్రీధర్, రామశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులు, అంకారావు, ఓంప్రకాష్, శ్రీనివాసన్, రామేశ్వర్‌రెడ్డి, లలితకుమారి, మురళి, జసిక సరిత, జరీన అసిస్టెంట్ ప్రొఫసర్ల నుంచి అసోసియేట్ ప్రొఫసర్లుగా పదోన్నతి పొందారు.

అన్యోన్య దాంపత్యం..
ఒకే రోజు ముగిసిన జీవితం

తిప్పన్న తిప్పమ్మ

వారు ఒక్కటయ్యారు.. 70ఏళ్లకు పైగా కష్టసుఖాలు పంచుకున్నారు.. అన్యోన్యంగా కలిసిమెలిసి ముందుకు సాగారు. ఈక్రమంలో గంటల వ్యవధిలోనే ఇద్దరి ఊపిరి ఆగింది. దంపతుల జీవితం ముగిసింది. రాయదుర్గం మండలం పల్లేపల్లి గ్రామానికి చెందిన తిప్పన్న (75), తిప్పమ్మ (70) భార్యాభర్తలు. వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవారు. కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నారు. సోమవారం ఉదయం 8 గంటలకు భర్త తిప్పన్న మృతి చెందగా.. భార్య శోకసంద్రంలో మునిగిపోయి మధ్యాహ్నం 2 గంటలకు కన్నుమూశారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. దంపతులు ఒకే రోజు మృతిచెందటంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. **-న్యూస్‌టుడే, రాయదుర్గం గ్రామీణం**

పంటలకు గిట్టుబాటు ధర కల్పనలో వైఫల్యం

సీపీఐ, రైతు సంఘం నాయకుల ధ్వజం

ధర్నాలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, సహాయ కార్యదర్శి మల్లికార్జున, తదితరులు

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: అరటి, పత్తి, మొక్కజొన్న, దానిమ్మ, మామిడి.. ఇలా ఏ పంటకు కనీస గిట్టుబాటు ధర కల్పించలేదు. కూటమి ప్రభుత్వం మాటలకే పరిమితం అవుతోంది. రైతులను ఆదుకోవడంలో ఘోరంగా వైఫల్యం చెందారని సీపీఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సీపీఐ, ఏపీ రైతు సంఘం సంయుక్త సారథ్యంలో కలెక్టర్ కార్యాలయం ప్రధాన గేటు ముందు ధర్నా చేపట్టారు. అంతకుముందు అనంత నగరంలో ర్యాలీ చేపట్టారు. ఈ ధర్నాను ఉద్దేశించి నారాయణస్వామి, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ.. అన్నదాతలు అన్ని విధాల నష్టపోతున్నా ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం చొరవ చూపలేదని ఆరోపించారు. ఉద్యాన హబ్‌గా మారుస్తామంటూ ఉత్తుత్తి మాటలకే పరిమితం అయ్యారని విమర్శించారు. ఏ పంటకు మార్కెట్ సౌకర్యం లేదు.. కనీస మద్దతు ధర లేదని వాపోయారు. కొందరు వ్యాపారులు సిండికేట్‌గా మారి రైతులను నిలువునా దోపిడీ చేస్తున్నా ప్రభుత్వం చోద్యం చూస్తోందన్నారు. ఈ నిరసనలో రైతు సంఘం నాయకులు రామకృష్ణ, టి.నారాయణస్వామి, ఉపాధ్యక్షుడు బండి రామకృష్ణ, దుర్గాప్రసాద్, రాము, ఆనందరాజు, రెడ్డప్ప, సూర్యనారాయణ, అక్కులప్ప, కుళ్లాయప్ప, వెంకట్రాముడు, నరసింహారెడ్డి, సుంకన్న పాల్గొన్నారు. ఆ తర్వాత డిమాండ్లతో కూడిన వినతి కలెక్టర్‌కు అందించారు.

వైకాపా ర్యాలీలో భగ్గుమన్న వర్గపోరు

కొట్టుకున్న అనుచరులు.., కాసేపు ఉద్రిక్తత

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: అనంత వైకాపాలో వర్గపోరు రచ్చకెక్కింది. కోటి సంతకాల పేరుతో వైకాపా ఆధ్వర్యంలో చేపట్టిన జిల్లా స్థాయి కార్యక్రమంలో ఆ పార్టీ నేతల్లో విభేదాలు బహిర్గతం అయ్యాయి. సోమవారం ఆ పార్టీ జిల్లా కార్యాలయం నుంచి ప్రారంభమైన ద్విచక్ర వాహన ర్యాలీ గడియారస్తంభం ఉపరితల వంతెన మీదుగా సాగింది. ఉపరితల వంతెన మీద ద్విచక్ర వాహనాల్లో ముందు మేమే వెళ్లాలి అంటూ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి సోదరుడు అనంత చంద్రారెడ్డి, ఉపమేయరు కొగటం విజయభాస్కర్‌రెడ్డి మధ్య వివాదం రేగింది. ముందు నుంచి ఇరువురి మధ్య వర్గపోరు నడుస్తోంది. సోమవారం ర్యాలీ మరింత ఆజ్యం పోసినట్లు అయ్యింది. ఇరువురు నువ్వెంత? అంటే నువ్వెంత? అంటూ ఒకరినొకరు వాహనం దిగకుండానే తిట్టుకున్నారు. ఇరువురు అనుచరుల మధ్య తోపులాట, వాగ్వాదం జరిగింది. ఈ ఘర్షణలో యువకుడు ఆనంద్ తలకు దెబ్బ తగలడంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. ర్యాలీ కారణంగా ఇరుకు రోడ్లపై వాహనదారులు కదలలేని పరిస్థితి ఏర్పడింది. ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్లు తొలగించి పెద్దపెద్ద శబ్దాలతో హంగామా చేశారు. నడిమివంక నుంచి ఉపరితల వంతెన, గడియార స్తంభం, సప్తగిరి కూడలి, పాతూరు మార్కెట్ ఈ ప్రాంతాలన్నీ రద్దీ ప్రదేశాలు కావడంతో వాహనదారులు గంటసేపు ఇబ్బంది పడ్డారు. ర్యాలీలో వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, మంగమ్మ, జడ్పీ ఛైర్‌పర్సన్ గిరిజమ్మ, మేయర్ వసీం, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ పాల్గొన్నారు.

గాయపడిన వైకాపా కార్యకర్త ఆనంద్

ఒకరినొకరు తోసుకుంటున్న వైకాపా శ్రేణులు

యువ రైతు విషాదాంతం

దేవేంద్ర

గార్లదిన్నె, న్యూస్‌టుడే: మండలంలోని మర్తాడుకు చెందిన యువ రైతు దేవేంద్ర(24) సోమవారం విద్యుదాఘాతంతో మృతి చెందారు. ఎస్సై గౌస్‌బాషా, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. తెల్లవారుజామున 6 గంటలకు రైతు తన వ్యవసాయ తోటలో మోటారు ఆడించడానికి వెళ్లారు. దానికి విద్యుత్తు సరఫరా కాకపోవడంతో సమీపంలోని విద్యుత్తు లైన్ కట్‌పాయింట్ వద్దకు వెళ్లి పరిశీలిస్తుండగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మరణించారు. స్థానికులు ఈ విషయాన్ని మృతుడి తల్లిదండ్రులకు తెలిపారు. వారు పరుగున ఘటనా స్థలికి చేరుకొని విగతజీవిగా మారిన కొడుకును చూసి గుండెలు బాదుకుంటూ రోదించారు. ఎస్సై, పోలీసు సిబ్బంది మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. లైన్‌మెన్ల కొరతతో ఏవైనా మరమ్మతులు అవసరమైతే తామే చేసుకోవాల్సి వస్తోందని గ్రామ రైతులు వాపోతున్నారు. మర్తాడు పెద్ద ఫీడర్ కావడంతో ఇద్దరు లైన్‌మెన్లు కావాలని కోరుతున్నారు. దీనిపై విద్యుత్తు ఏఈ విజయ్‌కుమార్‌ను ప్రశ్నించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని చెప్పారు.

అసభ్యకర పోస్టులు పెట్టిన వ్యక్తిపై కేసు

గాండ్లపెంట, న్యూస్‌టుడే: జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై సామాజిక మాధ్యమంలో అసభ్యకర పోస్టులు పెట్టిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ గంగాధర్ తెలిపారు. మండలంలోని చామాలగొందికి చెందిన హరినాయుడు పవన్‌కల్యాణ్‌ను అగౌరవ పరుస్తూ సామాజిక మాధ్యమంలో పోస్టు చేసినట్లు తెలిపారు. జనసేన కదిరి ప్రధాన కార్యదర్శి మహేష్, మండల ఉపాధ్యక్షుడు గోవింద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. కదిరి గ్రామీణ సీఐ నాగేంద్ర కేసు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

మొండిబకాయిల వసూలుకు చర్యలు

వైకాపా నాయకులకు తాఖీదులు

ఉరవకొండ: ఉరవకొండలోని గవిమఠం స్థలంలో దుకాణాలను ఏర్పాటు చేసుకుని.. అద్దె చెల్లించని వారిపై దేవదాయశాఖ అధికారులు కఠిన చర్యలు చేపడుతున్నారు. మఠం ప్రహరీ నుంచి ప్రధాన రహదారి వైపు 30 దుకాణాలు ఉన్నాయి. వాటికి సంబంధించి రూ.15 లక్షల వరకు అద్దె బకాయిలు ఉన్నాయి. సోమవారం అధికారులు పోలీసులను వెంట పెట్టుకుని వెళ్లి వైకాపా నాయకుడు ఓబన్నకు నోటీసులు అందించారు. బకాయిదారుల్లో పలువురు వైకాపా నాయకులు ఉన్నారు. ఇన్నాళ్లూ వారు అద్దె చెల్లించకుండానే మఠం స్థలాన్ని అనుభవిస్తున్నారా? అన్న చర్చ స్థానికంగా నడుస్తోంది.

పెళ్లికి నిరాకరించారని యువకుడి ఆత్మహత్య

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: అనంతపురం గ్రామీణం పరిధిలోని పురుషోత్తం కాలనీలో ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. పిల్లిగుండ్ల కాలనీకి చెందిన మంజునాథ్ (18) నగరానికి చెందిన అమ్మాయిని ప్రేమించాడు. పెళ్లి చేసుకోవాలనుకున్నాడు. ఈ విషయం పెద్దలకు చెప్పడంతో.. పెళ్లి వయసు రాలేదని, మూడేళ్లు ఆగితే పెళ్లి చేస్తామని చెప్పారు. యువకుడు తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో ఆదివారం నగర శివారులోని బీజేపీ కాలనీకి సమీపంలోని పురుషోత్తం కాలనీలో నివాసముంటున్న పెద్దమ్మ ఇంటికి వెళ్లాడు. రాత్రి ఇంట్లో వాళ్లు నిద్రించిన తర్వాత ఉరి బిగించుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన బంధువులు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుని తల్లి పెద్దక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డ్ ట్రేడింగ్ కం. ✆ 7382114647.

REAL ESTATE

WANTED
హిందూపురంలో లేఔట్‌కు అనువైన 10 -15 ఎకరాలు కావలెను. ✆ 9663614614

JOBS
Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, T/Callers: 12K- 18K. Vijayawada. ✆ 8121618919, 6978043042.

స్కూల్ నందు అనుభవం గల Vice Principal మరియు A.O కావలెను. Cell: 9440045441.

FACULTY/ TEACHERS
URGENTLY WANTED TEACHER For ENGLISH in 6th to 9th EM Classes. Trained (or) Un-Trained (Graduate / Post Graduate) Also Preferable. But 2 years Teaching Experience Must. For Staying Gent Teachers Providing Free Food & Accommodation. Daily Travelling 30 KM (TA) Extra Paying. Contact: VIGNAN EM HIGH SCHOOL, SOMANDEPALLI, NEAR PENUKONDA, SRI SATHYA SAI (Dist), A.P. ✆ : 8309913221, 9347986668.

గమనిక
[illegible]

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే
[illegible]
8008709784

(c) eenadu

హిందూపురం
• హిందూపురం • పెనుకొండ • మడకశిర

ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే కఠిన చర్యలు

పెనుకొండలోని బేకరీలో ప్లాస్టిక్ కవర్లు సీజ్‌చేస్తున్న నగరపంచాయతీ సిబ్బంది

పెనుకొండ,న్యూస్‌టుడే: ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తూ పట్టుబడిన దుకాణాదారులు భవిష్యత్తులో పునరావృతం చేస్తే దుకాణాల ట్రేడ్ లైసెన్సులు రద్దు చేస్తామని కమిషనర్ సతీశ్‌కుమార్ హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని పలు వాణిజ్య దుకాణాలు, హోటళ్లు, బేకరీల్లో నగరపంచాయతీ సిబ్బంది దాడులు నిర్వహించారు. 90కిలోల ప్లాస్టిక్‌కవర్లు సీజ్ చేసి, రూ.1500 అపరాధరుసుం విధించారు.

అయ్యప్ప ఆలయానికి ఎన్ఆర్ఐ విరాళం

ఆలయ నిర్వాహకులకు నగదు అందజేస్తున్న ఓబుళమ్మ

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్లలోని సరస్వతీ విద్యామందిర్ సమీపంలో వెలసిన అయ్యప్ప ఆలయంలో ప్రస్తుతం జరుగుతున్న నిత్యాన్నదానం, మండలపూజ కార్యక్రమాలకు తనవంతుగా బూడిదగడ్డపల్లికి చెందిన ఎన్ఆర్ఐ శేషాద్రి రెడ్డి రూ.1,05,001 విరాళం ఇచ్చారు. ఈమొత్తాన్ని ఆయన తల్లి, ప్రస్తుతం పంచాయతీ సర్పంచి ఓబుళమ్మ సోమవారం ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈయన ప్రతిఏటా ఈ కార్యక్రమాలకు విరాళం అందజేస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: గుడిబండలో వీధి దీపాలు లేక అంధకారం నెలకొంది. -భరత్
సమాధానం: పరిశీలించి వెంటనే ఏర్పాటు చేస్తాం. -నాగరాజునాయక్, ఉప ఎంపీడీవో
సమస్య: ఎన్ఆర్‌రొప్పం ఎస్సీ కాలనీలో మురుగు నీరు ప్రవహిస్తోంది. -నాగరాజు
సమాధానం: రెండు రోజుల్లో తొలగిస్తాం. -లక్ష్మీనారాయణ, సర్పంచి, రాళ్లపల్లి
సమస్య: కిరికెర గ్రామ కూడలిలో ఉన్న శుద్ధజలకేంద్రం పనిచేయడం లేదు. - అశ్వత్థనారాయణరెడ్డి
సమాధానం: ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి మరమ్మతులు చేయిస్తాం. -దామోదరమ్మ, ఎంపీడీవో
సమస్య: చిన్నగుడ్డంపల్లిలోని శివారు కాలనీలో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. -గోపాలప్ప
సమాధానం: వెంటనే కొత్తవి ఏర్పాటు చేయిస్తాం. -శ్రీనివాసరెడ్డి, సర్పంచి
-న్యూస్‌టుడే, గుడిబండ, హిందూపురం గ్రామీణం
సమస్య: తిలక్‌నగర్‌లో పలు వీధులకు రహదారులు లేవు. -మణికంఠ
సమాధానం: ప్రతిపాదనలు పంపాం. -అశ్వత్థనారాయణ, సర్పంచి, పులమతి
సమస్య: బైరాపురంలో రహదారిపై మురుగు పారుతోంది. -అంజన్న
సమాధానం: వెంటనే సిబ్బందిని పంపి రాకుండా చర్యలు చేపడతాం. -వసుంధర, సర్పంచి, కల్లూరు. -న్యూస్‌టుడే, లేపాక్షి
సమస్య: పట్టణంలోని బూపాల కాంప్లెక్స్ వద్ద కాలువలు శుభ్రం చేయడం లేదు. -హరిప్రసాద్
సమాధానం: పారిశుద్ధ్య కార్మికులను పంపి శుభ్రం చేయిస్తాం. -శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ -న్యూస్‌టుడే, హిందూపురం సాంస్కృతికం

ఆరేళ్లు.. అసంపూర్తిగానే..

☛ గురుకులంలో నిలిచిన డార్మెటరీ, ట్రైనింగ్ సెంటర్ పనులు

అసంపూర్తిగా డార్మెటరీ భవన సముదాయం

కొడిగెనహళ్లి(పరిగి), న్యూస్‌టుడే: కొడిగెనహళ్లి గురుకుల పాఠశాలలో రూ.5.50 కోట్ల వ్యయంతో చేపట్టిన విద్యార్థుల డార్మెటరీ, ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల భవన నిర్మాణం పనులు అసంపూర్తిగా ఆగిపోయాయి. 2018లో అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో విద్యార్థుల వసతి కోసం రూ.3.కోట్ల వ్యయంతో డార్మెటరీ భవనాలు, అలాగే రాష్ట్రస్థాయిలో ఉపాధ్యాయులకు శిక్షణ నిర్వహించేందుకు రూ.2.50కోట్ల వ్యయంతో పాఠశాల ప్రాంగణంలో భవన సముదాయాల నిర్మాణానికి ప్రభుత్వం ఏపీఆర్‌ఈఐ సొసైటీ ద్వారా అవసరమైన నిధులను మంజూరు చేసింది. పనులు దక్కించుకున్న గుత్తేదారు డార్మెటరీ పనులను మొదటి అంతస్తు వరకు చేపట్టి పనులను నిలిపివేశారు. మరో వైపు ఉపాధ్యాయుల శిక్షణ కోసం నిర్మించ తలపెట్టిన నిర్మాణ పనులు పునాదులు, పిల్లర్లకే పరిమితమయ్యాయి. గత వైకాపా ప్రభుత్వం గడిచిన ఐదేళ్లలో తగిన చొరవ తీసుకోకపోవడంతో నేటికీ ఎటువంటి పురోగతి లేదు.

కూటమి ప్రభుత్వం చొరవ తీసుకోవాలి

ఏడేళ్లుగా పాఠశాలలో అసంపూర్తిగా ఆగిన విద్యార్థుల డార్మెటరీ, ఉపాధ్యాయుల శిక్షణ కోసం నిర్మించ తలపెట్టిన భవన సముదాయాలను సత్వరమే పూర్తి చేసేందుకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం చొరవ తీసుకోవాలి. పనులు దక్కించుకున్న గుత్తేదారును తప్పించి మరొకరికి అప్పగించేందుకు ఏపీఆర్‌ఈఐ సొసైటీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలి. **-అశ్వర్థ, పాఠశాల పూర్వ విద్యార్థి**

ఏపీఆర్‌ఈఐ సొసైటీ అధికారుల దృష్టికి తీసుకెళతా

గురుకుల పాఠశాలలో చేపట్టిన భవన సముదాయాల నిర్మాణ పనులు ఆగిన విషయం నాకు తెలియదు. నేను ఇటీవలే కొత్తగా విధుల్లో చేరాను. అసంపూర్తిగా ఆగిన భవన నిర్మాణ పనుల విషయమై తమ శాఖ అధికారులకు దృష్టికి తీసుకెళతా. నిర్మాణ పనులపై స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. **-నరేంద్ర, ప్రిన్సిపల్**

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

పెనుకొండ,న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా బకాయిపడిన ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.6400 కోట్లు వెంటనే విడదల చేయాలని, పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో77నే రద్దు చేయాలని ఏఐ ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరసింహమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి విద్యార్థి సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆర్డీవో ఆనంద్‌కుమార్‌కు వినతి ప్రతం అందజేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అరవింద్, దినేశ్, యశ్వంత్, వంశీ, అజయ్, అరుణ్‌సాయి తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారం.. విద్యార్థులకు అల్పాహారం

మావటూరులో పదోతరగతి విద్యార్థులకు అల్పాహారం వడ్డిస్తున్న హెచ్‌ఎం నాగేంద్రప్రసాద్, తదితరులు

పెనుకొండ,న్యూస్‌టుడే: పదోతరగతి విద్యార్థులు వందరోజుల ప్రణాళిక కోసం ఉదయం 8గంటలకే పాఠశాలలో తరగతులు హాజరవుతుడడంతో తెలుగు ఉపాధ్యాయుడు అమరచంద్రబాబు దాతల సహకారంతో అల్పాహారం ఏర్పాటు చేశారు. మండలంలోని మావటూరు జడ్పీఉన్నత పాఠశాలలో 40మంది పదోతరగతి విద్యార్థులకు 100రోజులపాటు అల్పాహారం అందించేందుకు దాతలు ముందుకొచ్చారు. సోమవారం పాఠశాల హెచ్‌ఎం నాగేంద్రప్రసాద్ విద్యార్థులకు అల్పాహారం పంపిణీ ప్రారంభించారు. గ్రామంలోని ఓహోటల్ నుంచి ఒక్కొరికి రూ.30కి ప్రతిరోజు అల్పాహారం అందించేలా ఒప్పందం చేసుకున్నారు. ప్రతిరోజు 40మందికి రూ. 1200 వెచ్చించనున్నారు. ఉపాధ్యాయుడు అమరచంద్రబాబు బంధుమిత్రులు, గ్రామానికి చెందిన పలువురు దాతల సహకారంతో గ్రామీణ విద్యార్థుల ఆకలి తీర్చుతున్నారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని మంచి ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పలువురు దాతలు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు కస్తూర్బా విద్యార్థినులు

ఎంపికైన విద్యార్థినులతో కలెక్టర్ శ్యాంప్రసాద్, తదితరులు

పరిగి, న్యూస్‌టుడే: ఇటీవల కర్నూలు, పల్నాడులో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ, హ్యాండ్‌బాల్, రగ్బీ పోటీల్లో పరిగి కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినులు సత్తా చాటారు. పాఠశాలకు చెందిన కబడ్డీ విభాగంలో విద్యార్థిని మానస, లాస్యప్రియ రగ్బీలో, హర్షిణి, పవిత్రలు హ్యాండ్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సోమవారం పుట్టపర్తిలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ శ్యాంప్రసాద్ విద్యార్థినులను అభినందించారు. కార్యక్రమంలో సర్వశిక్షా అభియాన్ జిల్లా అధికారి దేవరాజ్, పాఠశాల ఎస్‌వో రమాదేవి, పీఈటీ అశ్విని, విద్యార్థినులు పాల్గొన్నారు.

భవిష్యత్తు లక్ష్యాలపై విద్యార్థులకు అవగాహన

పెనుకొండ,న్యూస్‌టుడే: విద్యార్థులకు భవిష్యత్తు కెరీర్ లో భాగంగా మిమ్మల్ని మీరు తెలుసుకోండి అనే థీమ్‌తో ఎస్ఎస్ఏ జిల్లా కౌన్సిలర్ ఎస్.గంగాధర్ దిశానిర్దేశం చేశారు. సోమవారం స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 8, 9, 10, ఇంటర్ విద్యార్థులకు కెరీర్‌ఫెస్ట్‌లో విద్యార్థుల సొంత నైపుణ్యాలు, ఆసక్తి, బలం, విలువలు తెలుసుకునేందుకు మూడురోజుల శిక్షణా తరగతులను ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీలత, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి పాఠశాలల్లో ఆధార్ కేంద్రాలు

సోమందేపల్లి, న్యూస్‌టుడే: సోమందేపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, కస్తూర్బా బాలికల విద్యాలయం తదితర చోట్ల మంగళవారం నుంచి ఉచిత ఆధార్ కార్డుల నవీకరణ కేంద్రాలు ప్రారంభించనున్నట్లు ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ తెలిపారు. ప్రభుత్వం రెండు ఆధార్ కేంద్రాలను ఐదు రోజుల పాటు ఆయా పాఠశాలల్లో ఏర్పాటు చేయనున్నట్లు ఆమె తెలియజేశారు.

సీఐటీయూ మహాసభలు జయప్రదం చేయండి

పెనుకొండ నగర పంచాయతీ కార్యాలయం వద్ద..

పెనుకొండ, న్యూస్‌టుడే: ఈ నెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్టణంలో నిర్వహించే సీఐటీయూ ఆల్‌ఇండియా మహాసభలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పౌరసరఫరాల గిడ్డంగి, సీఐటీయూ, నగర పంచాయతీకార్యాలయాల వద్ద జెండా ఆవిష్కరించారు. దేశవ్యాప్తంగా కార్మికుల సమస్యలపై మహాసభలో చర్చించి, దిశానిర్దేశం చేస్తారని, ప్రధానంగా పెంచిన పనిగంటలు, కనీసవేతనాల అమలు, వెట్టిచాకిరి, పని ప్రదేశంలో మహిళలపై దాడులు తదితర సమస్యలు చర్చిస్తారు. కార్యక్రమంలో ఏపీరైతు సంఘం జిల్లాఅధ్యక్షుడు హరి,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, వివిధ సంఘాల కార్మికులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం గ్రామీణం : హిందూపురంలోని స్థానిక సివిల్ సప్లై గోదాము, మున్సిపల్ కార్యాలయం, టాటా ఏపీ గూడ్స్ స్టాండ్, పెనుకొండ రోడ్డు, కల్లూరు ఆటో స్టాండు, రైల్వేరోడ్డు, నూతన మార్కెట్ తదితర చోట్ల జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జడ్.పి.శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి వి.ఆర్.రాము తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు ఆర్టీసీ బస్సు సదుపాయం

హిందూపురం, న్యూస్‌టుడే: శబరిమల వెళ్లే భక్తులకు హిందూపురం నుంచి ఏపీఎస్ ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు సదుపాయం ఏర్పాటు చేసినట్లు డిపో బాధ్యులు శ్రీకాంత్ తెలిపారు. ఒక్కో బస్సులో 35 మంది భక్తులు ప్రయాణించేందుకు అవకాశం ఉంటుందని వ్యక్తిగతంగా లేదా బృందంగా ఏర్పాటై వస్తే తగిన బస్సు ఏర్పాటు చేస్తామన్నారు. వెళ్లాలనుకునేవారు 9440834715 నంబరుకు సంప్రదించాలన్నారు.

ఇసుక తరలింపును ఆపాలంటూ నిరసన

రొద్దం, న్యూస్‌టుడే : మండలంలోని చిన్న మంతూరు గ్రామం వద్ద పెన్నానది నుంచి ట్రాక్టర్లతో అధికంగా ఇసుక తరలించడంతో సమీప వ్యవసాయ బోరుబావుల్లో నీరు ఇంకిపోతోందని వైకాపా నాయకులతో పాటు గ్రామస్థులు నిరసన చేపట్టారు. సోమవారం రొద్దం తహసీల్దారు కార్యాలయం వద్దకు వైకాపా నాయకులు రామచంద్రారెడ్డితో పాటు, పలువురు రైతులు నిరసన తెలిపి ఉపతహసీల్దార్ చంద్రశేఖర్‌కి వినతి పత్రం అందజేశారు.

ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రామాంజులు యాదవ్

గోరంట్ల, న్యూస్‌టుడే: ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గోరంట్ల మండలం పాలసముద్రం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రామాంజులు యాదవ్‌ను నియమించారు. కడపలో జరిగిన 79వ వార్షిక కౌన్సిల్ సమావేశంలో అవకాశం కల్పించారని, ఉపాధ్యాయ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానని ఆయన పేర్కొన్నారు.

ఆదర్శమూర్తి అమరజీవి పొట్టిశ్రీరాములు

మాట్లాడుతున్న చరిత్ర అధ్యాపకుడు ప్రతాప్

అమరజీవి పొట్టిశ్రీరాములు అందరికీ ఆదర్శనీయుడని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీకళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ యశోధరాణి అన్నారు. సోమవారం పొట్టిశ్రీరాములు ఆత్మార్పణ(వర్ధంతి) సందర్భంగా పెనుకొండ, సోమందేపల్లి, హిందూపురం, చిలమత్తూరు, అమరాపురం, అగళి తదితర మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. **-న్యూస్‌టుడే బృందం**

గోరంట్లలో చోరీ

గోరంట్ల: స్థానిక మండల కాంప్లెక్స్ సమీపంలో నివాసముంటున్న గంగాద్రి ఇంటిలో చోరీ జరిగినట్లు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు.. కుమారైకు నవోదయ ప్రవేశ పరీక్ష రాయించడానికి శుక్రవారం అనంతపురం వెళ్లాడు. ఆదివారం రాత్రి ఇంటికి వచ్చి చూడగా బీరువాలో ఉన్న తొమ్మిది గ్రాముల బంగారు కమ్మలు, రూ.40 వేల నగదు, రూ.2వేలు విలువ చేసే వెండి వస్తువులు చోరీ చేశారన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

భవన నిర్మాణ క్రమబద్ధీకరణపై అవగాహన ర్యాలీ

అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్, అధికారులు

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణ ప్రజలకు భవన నిర్మాణ క్రమబద్ధీకరణ పథకం(బీపీఎస్), లేఅవుట్ రెగ్యులరైజేషన్ (ఎల్ఆర్ఎస్) అవగాహన కల్పించడానికి సోమవారం ఎన్టీఆర్ సర్కిల్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ బీపీఎస్, ఎల్ఆర్ఎస్‌లకు సంబంధించి ఫిర్యాదులు, సందేహాలు, దరఖాస్తులు ఇతర సేవల కోసం మున్సిపల్ కార్యాలయంలో పాత మీసేవ భవనంలో ప్రత్యేక సహాయక కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు.

నేతన్న నేస్తం అమలు చేయాలని వినతి

సోమందేపల్లి, న్యూస్‌టుడే: పట్టు ముడిసరుకు ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని.. నేతన్న నేస్తం అమలు చేయాలని సీపీఎం, చేనేత కార్మిక సంఘం నాయకులు సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్దకు పలువురు కార్మికులతో కలిసి నాయకులు చేరుకొని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఉప తహసీల్దార్ రెడ్డిశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు.

మహిళలు శక్తి యాప్‌ను ఉపయోగించుకోండి

అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ నరసింగప్ప, పక్కన శిక్షణ ఎస్సై గోపాలకృష్ణ

సోమందేపల్లి, న్యూస్‌టుడే: శక్తి యాప్‌ను మహిళలు ఉపయోగించుకొని పోలీస్ రక్షణ పొందాలని డీఎస్పీ నరసింగప్ప తెలిపారు. సోమవారం రాత్రి మండలంలోని ఈదులబళాపురంలో గ్రామస్థులు, మహిళలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు ముఖ్యంగా మహిళలు, యువతులు, విద్యార్థినులు తమ చరవాణుల్లో శక్తి యాప్ డౌన్‌లోడ్ చేసుకొని, అల్లరి మూకలు, మానవ మృగాల నుంచి వేధింపులు వంటి ఘటనలు చోటుచేసుకొన్న సమయంలో యాప్ ఉపయోగించుకొని క్షేమంగా బయటపడాలని డీఎస్పీ చెప్పారు. గ్రామాల్లో ఆవేశంతో ఘర్షణలు, గొడవలు పడి అనవసరంగా కేసుల్లోకి ఇరుక్కోవద్దని వివరించారు. శిక్షణ ఎస్సై గోపాలకృష్ణ, ఏఎస్సై దేవానంద్, సిబ్బంది, తెదేపా నాయకులు అనసూయమ్మ, నరసింహమూర్తి, కిష్టప్ప పాల్గొన్నారు.

వణికిస్తున్న చలి

మంచు కురుస్తుండడంతో లైటు వేసుకుని వస్తున్న చోదకుడు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: మడకశిర ప్రాంతంలో చలి తీవ్రత రోజురోజుకు అధికమవుతోంది. పగలంతా ఎండలతో హడలిపోతున్న ప్రజలు సాయంత్రం 6 గంటల నుంచి చలితీవ్రతను ఎదుర్కొంటున్నారు. ఉదయాన్నే ఉష్ణోగ్రత 11 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతోంది. వృద్ధులు, చిన్న పిల్లలు 8 గంటలైనా ఇళ్ల నుంచి బయటకు రాలేకపోతున్నారు. కొందరు ఉదయాన్నే చలి మంటలు వేసుకుని ఉపశమనం పొందుతున్నారు. దట్టమైన మంచు కురుస్తూ రహదారులను కమ్మేస్తున్నాయి. ద్విచక్రవాహన చోదకులు లైట్లు వేసుకుని ప్రయాణిస్తున్నారు.

వెలగని దీపాలు.. తొలగని చీకట్లు

చాకార్లపల్లి రైల్వే స్టేషన్ దారిలో విద్యుత్తు స్తంభానికి ఉన్న వీధి దీపాలు కొన్ని నెలలుగా వెలగక చీకట్లు అలముకున్నాయి. ఇక్కడి స్టేషన్‌లో రాత్రిళ్లు రైళ్లు దిగిన, ఎక్కడానికి వెళ్లే ప్రయాణికులు చీకట్లో దారి కనిపించక భయాందోళనకు గురవుతున్నారు. ఈ విషయంపై ఉప ఎంపీడీవో ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ వెంటనే పరిశీలించి, చర్యలు చేపడతామన్నారు. **-న్యూస్‌టుడే, సోమందేపల్లి**

ఇళ్లపైన తీగలు.. ప్రమాద ఘంటికలు

గోరాజుపల్లి ప్రాథమికోన్నత పాఠశాల ఎదుట ఉన్న బీసీ కాలనీలో ఇళ్లపై 11 కేవీ విద్యుత్తు తీగలు చేతి కందే ఎత్తులో ప్రమాదకరంగా ఉన్నాయి. కొన్నేళ్ల నుంచి కాలనీలో దాదాపు పది ఇళ్లపై ఈ తీగలు ఉండటంతో ప్రమాదం పొంచి ఉందని, తొలగించాలని కోరుతున్నారు. ఈ విషయంపై ఏఈ శ్రీనివాసమూర్తిని వివరణ కోరగా తీగల కింద ఇళ్లు కట్టుకున్నారని, పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్చిస్తామన్నారు. **-న్యూస్‌టుడే, రొద్దం**

పదో తరగతిలో మంచి ఉత్తీర్ణత సాధించండి

సోమఘట్ట(చిలమత్తూరు), న్యూస్‌టుడే: సోమఘట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సోమవారం దాత గోరంట్ల ఆర్‌కే ల్యాబ్ రామకృష్ణారెడ్డి కుమార్తె రమ్యారెడ్డి మోడల్ పేపర్ల పుస్తకాలను పంపిణీ చేశారు. పదో తరగతి విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయుడు శంకరరెడ్డి, యూటీఎఫ్ నాయకుడు మురళి, లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్ర విజేతలు కావాలి

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాస్థాయి ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయుల క్రీడల పోటీల్లో హిందూపురం నుంచి గెలుపొంది రాష్ట్ర పోటీలకు వెళుతున్న క్రీడాకారులు విజేతలు కావాలని ఎంఈవోలు గంగప్ప, ప్రసన్నలక్ష్మి పేర్కొన్నారు. స్థానిక ఎంజీఎం మైదానంలో సోమవారం క్రికెట్టు, త్రోబాల్ రాష్ట్ర పోటీలకు వెళ్లే ఉపాధ్యాయులకు దుస్తులు అందజేశారు.

‘పురం’లో అభివృద్ధి పనులకు శ్రీకారం

భూమి పూజ చేస్తున్న మున్సిపల్ ఛైర్మన్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలోని పెనుకొండరోడ్డు నుంచి మూడో వార్డు హీరో హోండా షోరూం పక్కన ఉన్న రహదారి నిర్మాణానికి సోమవారం మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు వీరయ్య, శ్రీనివాసులు, బాలాజీలు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా ఏళ్లుగా రహదారిలో గుంతలు పడి పాదచారులకు, ద్విచక్రవాహనదారుల రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని, ఇకపై ఎలాంటి ఇబ్బంది లేకుండా ఎమ్మెల్యే బాలకృష్ణ సహకారంతో నూతన రహదారులు, కాలువల పనులు చేపట్టి ‘పురం’ను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడం మేమనగా నా కక్షిదారుడు అయిన H.N. ప్రభాకర్ S/o నాగప్పరెడ్డి, # 71, హందేనహళ్లి, బెంగళూరు. కర్ణాటక (రాష్ట్రం), సోమందేపల్లి మండలం, ముద్దుపుకుంట గ్రామానికి చెందిన 1. కురుబ నాగరాజు S/o అంజినప్ప 2. కురుబ వెంకటరామప్ప S/o రామన్న 3. కురుబ అంజినప్ప S/o హనుమంతు 4. కురుబ శ్రీరాములు S/o రంగప్ప 5. కురుబ తిమ్మయ్య S/o వెంకటరామప్ప 6. కురుబ రామన్న S/o Late వెంకటరామప్ప మరియు 7. కురుబ శ్రీరాములు S/o బాలప్ప 8. కురుబ నాగశేషప్ప S/o కురుబ రామన్న వారి హక్కు అనుభవం మరియు Revenue Record మేరకు వారికి చెందిన షెడ్యూలు దాఖలా ఆస్థిని విక్రయం పొందడానికి అంగీకరించివున్నారు. సదరి ఆస్థిపై కనబరచిన వ్యక్తులతో విక్రయం పట్ల ఎవరికైనా ఎలాంటి ఆక్షేపణలు వున్న 07 రోజుల లోపల క్రింద కనబరచిన చిరునామాకు తెలుపుకొనవచ్చును. లేనిచో ఎవరికి ఎలాంటి ఆక్షేపణలు లేవని భావించి నా కక్షిదారుడు రిజిష్టర్ విక్రయం పొందును అని తెలియజేయడమైనది.

షెడ్యూల్

శ్రీ సత్యసాయి జిల్లా ఆర్.డి., పుట్టపర్తి యస్ ఆర్.డి., పెనుకొండ పొలం నాగలూరు గ్రామము S.No. 606 A.C. 10.49. Cents Full.

MD.ASIF, Advocate, Penukonda, Sri Sathyasai Dist. 9440248016

ఆధ్యాత్మిక భావం.. సేవే మార్గం

☛ సార్థకం చేసుకుంటున్న అయ్యప్ప మాలధారులు

హిందూపురం సాంస్కృతికం, గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి ఏడాది నవంబరు నుంచి 48 రోజుల పాటు పట్టణంలోని పలు ప్రాంతాలు అయ్యప్ప నామస్మరణలతో మారుమోగుతున్నాయి. మడి ఆచారాలతో ఆహారం తీసుకోవాలంటే ఇళ్ల వద్ద అసౌకర్యం ఉండటం దృష్ట్యా దాతల సహాయ, సహకారాలతో స్వామి ఆలయాలు ఉన్న చోట్ల ఉచితంగా భిక్షను ఏర్పాటు చేశారు. వేలాది మంది భక్తులు అక్కడికి వెళుతూ నిష్టతో దీక్షను పాటించడానికి అనుకూలంగా ఉంది.

భిక్ష చేస్తున్న భక్తులు

భక్తులకు సౌకర్యాలున్న ఆలయాలు

- బెంగళూరు రోడ్డులోని అయప్ప ఆలయం. ఆలయ, అన్నదాన కమిటీ నిర్వాహకులు 2010 నుంచి ఇక్కడ అన్నదానం చేస్తున్నారు. భక్తులు ఉండటానికి గదులు, నీరు తదితర వసతులన్నీ కల్పిస్తున్నారు. ప్రతి నిత్యం 750మంది భక్తులకు భోజన వసతి కల్పిస్తున్నారు.
- నంది కూడలి, సూరప్పకట్ట కింద, పాండురంగనగర్, ముద్దిరెడ్డిపల్లిలో ఉన్న అయ్యప్ప ఆలయాల్లో ఐదేళ్ల నుంచి భిక్షను 2వేల మంది మాలధారులు సద్వినియోగం చేసుకుంటున్నారు.
- గ్రామీణంలోని కిరికెర వినాయకనగర్, లేపాక్షిలో ఆంజనేయ ఆలయం వద్ద ఉన్న మణికంఠ ఆలయాల్లో రోజూ 520 మంది స్వామి భక్తులకు భోజన వసతి కల్పిస్తున్నారు.
- చిలమత్తూరులో ఆలయం లేకపోయినా మాలధారులు స్వామి చిత్రపటం పెట్టుకొని 150 మంది దీక్ష చేపడుతూ దాతల సహకారంతో అన్నదానం చేసే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

భక్తులకు భరోసా

సేవల విషయంలో మరిన్ని సౌకర్యాలను కల్పించి భక్తులకు భవిష్యత్తులో భరోసా ఇవ్వాలన్నదే లక్ష్యంగా ఉన్నాం. 15ఏళ్లుగా అన్నదాన వసతికి దాతల సహకారం ఎంతో గొప్పది. పెద్దలే కాదు ఆడుకునే వయసులో ఉన్న పిల్లలూ అయ్యప్ప మాల వేసుకొని భావి భక్తులుగా మారుతున్నారు. **-డి.ఈ.రమేశ్‌కుమార్, అన్నదాన కమిటీ అధ్యక్షుడు, మున్సిపల్ ఛైర్మన్, హిందూపురం**

మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్సీ పరామర్శ

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: తెదేపా నాయకులు గుండుమల వెంకటాచలయ్య, భక్తరపల్లి గిరెగౌడులు ఆదివారం రాత్రి గుండె పోటుతో మృతి చెందారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వారి ఇళ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

బాధ్యతగా పనిచేయండి

చిలమత్తూరు : ప్రజా సమస్యలపై పంచాయతీ కార్యదర్శులు బాధ్యతగా పనిచేయాలని ఎంపీడీవో హరికృష్ణ బాలాజీ ఆదేశించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించలన్నారు.

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం • కదిరి •రాప్తాడు

ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా రామాంజులుయాదవ్

నూతన సభ్యులను సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘ నాయకులు

గాండ్లపెంట, న్యూస్‌టుడే: గాండ్లపెంట మండలం రెడ్డి[illegible]కు చెందిన రామాంజులుయాదవ్ ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఎస్టీయూ 79వ వార్షిక కౌన్సిల్ సమావేశం కడపలో నిర్వహించి నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. తనకల్లు మండలం బొంతలపల్లిలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న వెంకటేశ్వర్లు రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. వీరిని జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, సభ్యులు జవహర్, రవీంద్రనాథ్, సుధాకర్, లక్ష్మీప్రసాద్, ఆంజనేయులు సన్మానించారు.

నేటి నుంచి మొబైల్ ఆధార్ నవీకరణ శిబిరాలు

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల వ్యాప్తంగా నేటి నుంచి ఈ నెల 24 వరకు మొబైల్ ఆధార్ నవీకరణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో పోలప్ప ఒక ప్రకటనలో తెలిపారు. 16న ఎగువపల్లి, కుమ్మరవాండ్లపల్లి, 17న బూరుగపల్లి, ముత్యాలచెరువు, 18న పట్నం, కొండమనాయునిపాళ్యం, 19న యర్రదొడ్డి, కుమ్మరవాండ్లపల్లి, 20న మొటుకుపల్లి, కదిరి కుంట్లపల్లి, 22న పట్నం, ముత్యాలచెరువు, 23న యర్రదొడ్డి, కుమ్మరవాండ్లపల్లి 24న కాళసముద్రం, కదిరి బ్రాహ్మణపల్లి గ్రామాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిబిరాల్లో నూతన ఆధార్ కార్డు నమోదు, ఐదేళ్లు దాటిన చిన్నారులకు బయోమెట్రిక్ అప్‌డేట్, ఆధార్ కార్డు పొంది పదేళ్లు దాటిన వారికి బయోమెట్రిక్ అప్‌డేట్ సేవలు పొందవచ్చని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: చెన్నేకొత్తపల్లి మండలం వెంకటాంపల్లి గ్రామ సమీపం నుంచి ఆమిదాలకుంట గ్రామం వరకు రహదారి పూర్తిగా శిథిలం కావడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. - **రామ్మోహన్‌రెడ్డి, వెంకటాంపల్లి**

సమాధానం: దారి పరిస్థితిపై ఉన్నతాధికారులకు నివేదించాం. నిధులు మంజూరైన వెంటనే నిర్మాణ పనులు చేపడతాం. - **అబ్దుల్ ఖాదర్, మండల ఇన్‌ఛార్జి పీఆర్ ఏఈ**

సమస్య: చెన్నేకొత్తపల్లి మండలం మేడాపురంలోని పలు వీధుల్లో కాలువలను శుభ్రం చేయపోవడంతో కాలనీ వాసులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. - **మల్లికార్జున, స్థానికుడు**

సమాధానం: చర్యలు చేపట్టేలా గ్రామ సచివాలయ సిబ్బందికి సూచిస్తాం. - **అశోక్‌నాయక్, ఈఓపీఆర్డీ**

- న్యూస్‌టుడే, చెన్నేకొత్తపల్లి

పేదల గూడు... సర్కారు తోడు

లబ్ధిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరణ

మండలం	దరఖాస్తులు
కదిరి	2,036
గాండ్లపెంట	1,003
నల్లచెరువు	1,245
ఎన్పీకుంట	1,547
తలుపుల	1,364
తనకల్లు	2,057
కదిరి అర్బన్	530

కదిరి పట్టణం కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా కదిరి నియోజకవర్గ వ్యాప్తంగా 9,782 మంది లబ్ధిదారుల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. స్థలం కలిగి ఉండి ఇళ్లు లేని వారికి పీఎంఏవై 2.0 ద్వారా పక్కా గృహాలు మంజూరు చేస్తున్నారు. ఇందులో భాగంగా కదిరి మున్సిపాలిటీ పరిధిలో దాదాపు 380 ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లబ్ధిదారులకు సహకారం అందించనున్నాయి.

ఇవి అర్హతలు : ఇంటి స్థలానికి సంబంధించిన పట్టా, రిజిస్ట్రేషన్ దస్తావేజు లేదా పొజిషన్ పత్రం, తెల్లరేషన్ కార్డు, ఆదాయ, కుల ధ్రువపత్రాలు. దంపతులిద్దరి ఆధార్ కార్డు జిరాక్స్‌లను గ్రామ, వార్డు సచివాలయాల్లో అందజేయాలి.

కదిరి డివిజన్‌లోని ఆరు మండలాలు, మున్సిపాలిటీలో ప్రత్యేక యాప్ ద్వారా సర్వే చేసి, ఆసక్తి ఉన్న లబ్ధిదారుల వివరాలను నమోదు చేశారు.

కదిరిబ్రాహ్మణపల్లిలో సర్వే చేస్తున్న సచివాలయ సిబ్బంది

● దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల్లో 4,787 మందిని అర్హులుగా గుర్తించారు. మిగతా 4965 మంది వివరాలను మరోసారి సర్వే చేయనున్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షలు మంజూరు చేస్తారు. ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటాగా రూ.1.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష చొప్పున లబ్ధిదారులకు అందజేస్తారు.

పొట్టిశ్రీరాములు భావితరాలకు మార్గదర్శకులు

పొట్టిశ్రీరాములు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

పుట్టపర్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర అవతరణ కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టిశ్రీరాములు ఆశయాలు ప్రతి ఒక్కరికి మార్గదర్శకమని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో పొట్టి శ్రీరాములు వర్ధంతి పురస్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులు పొట్టిశ్రీరాములు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని నిబద్ధత, నిజాయతీ, బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. జేసీ మౌర్యభరద్వాజ్ పాల్గొన్నారు.

ధర్మవరం, న్యూస్‌టుడే: ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని ధర్మవరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జూటూరు రమణయ్య అన్నారు. పోలీసుస్టేషన్ కూడలి వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తహసీల్దారు కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి తహసీల్దారు సురేష్‌బాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నంబులపూలకుంటలో డిప్యూటీ ఎంపీడీఓ మాధవరెడ్డి, ఉపాధి ఏపీఓ శ్రీధర్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది నివాళి అర్పించారు.

గాండ్లపెంటలో తహసీల్దార్ బాబురావు, ఎంపీడీవో రామకృష్ణ, **బుక్కపట్నంలో** తహసీల్దార్ నరసింహులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

ధర్మవరంలో...

అయ్యప్పస్వామి గ్రామోత్సవం

బుక్కపట్నం, న్యూస్‌టుడే: బుక్కపట్నంలో సోమవారం అయ్యప్పస్వామి గ్రామోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో జరిపారు. స్వామి విగ్రహాన్ని ప్రత్యేక రథంపై కొలువుదీర్చి ఊరేగించారు. గ్రామప్రజలు స్వామికి పూజలు చేశారు.

యూటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

ఓబులదేవరచెరువు, న్యూస్‌టుడే: యూటీఎఫ్ ఓడీసీ మండల నూతన కమిటీని జిల్లా కార్యదర్శి చెన్నూరు తాహెర్‌వలి అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా తసీమ్‌భాను, అధ్యక్షుడిగా బాలాజీనాయక్, ఉపాధ్యక్షులుగా ఓబులేశు, తేజశ్వని, ప్రధాన కార్యదర్శిగా మనోహర్, కోశాధికారిగా రియాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా సుధాకర్, షరీఫ్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా రవినాయక్, కార్యదర్శులుగా నూలుబాబు, మురళి, శివనాయక్, రమేష్‌నాయక్ ఎన్నికయ్యారు. వీరికి జిల్లా నాయకులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలి

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: ఈనెల 21న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారి పిలుపునిచ్చారు. మండలంలో 4,389 మంది చిన్నారులకు పల్స్‌పోలియో చుక్కలు వేయనున్నట్లు వైద్యాధికారి అనంద్‌వర్ధన్ తెలిపారు.

కుట్టుమిషన్లు అందివ్వాలని నిరసన

పుట్టపర్తి, న్యూస్‌టుడే: జిల్లాలో కుట్టులో శిక్షణ పొందిన మహిళలకు తక్షణమే కుట్టుమిషన్లు, రాయితీ రుణాలు అందించాలని జిల్లా కార్యదర్శి కదిరప్ప డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి శిక్షణ పొందిన మహిళలు నిరసన తెలిపారు. తర్వాత జేసీ మౌర్యభరద్వాజ్‌కు వినతిపత్రం అందజేశారు.

స్థలం స్వాధీనం చేసుకోండి

ధర్మవరం న్యూస్‌టుడే: పట్టణంలోని మారుతీనగర్‌లో సర్వేనంబర్ 506లో కమ్యూనిటీ భవనం కోసం ప్రభుత్వం కేటాయించిన స్థలం లక్ష్మీపతి అనే వ్యక్తి స్వాధీనంలో ఉందని ఆ స్థలాన్ని తిరిగి భవనానికి కేటాయించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. దీనిపై విచారణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పరమేష్, వెంకటేష్ తదితరులు ఆర్డీవో మహేష్‌కు వినతిపత్రం అందజేశారు.

జాతీయ రహదారిపై బ్లాక్‌స్పాట్ల గుర్తింపు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బలోని 42వ జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు జాతీయ రహదారుల విభాగం విశ్రాంత ఈఈ చంద్రశేఖర్, డీఈ రాధిక, ముదిగుబ్బ టౌన్ సీఐ శివరాముడు కలిసి సోమవారం బ్లాక్‌స్పాట్లను పరిశీలించారు. కాకతీయ జంక్షన్, క్రిష్టాపురంక్రాస్, సంకేపల్లిక్రాస్, జొన్నలకొత్తపల్లిక్రాస్‌లలో ఎక్కువగా ప్రమాదాలు జరగడంతో బ్లాక్‌స్పాట్లుగా గుర్తించారు. వేగనియంత్రణ హెచ్చరిక బోర్డులు, రోడ్డుమార్కింగ్ రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

బాల్యవివాహాల నిర్మూలనలో తల్లిదండ్రుల భాగస్వామ్యంపై హర్షం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: బాల్య వివాహాల నిర్మూలనకు తల్లిదండ్రులు భాగస్వాములవుతూ "మేము సైతం" అంటూ ముందుకు రావడం హర్షణీయమని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహనతో తమ కుమార్తెలకు బాల్య వివాహం చేయబోమని, వారి కలలు, ఆశయాలు, భవిష్యత్తు నిర్మాణంలో తల్లిదండ్రులుగా భాగస్వాములమవుతామని బాండ్ (అగ్రిమెంట్) రూపంలో కలెక్టర్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను కలెక్టర్ అభినందించారు. బాల్య వివాహరహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జేసీ మౌర్యభరద్వాజ్, డీఆర్ఓ సూర్యనారాయణరెడ్డి, ఆర్డీవో సువర్ణ, ఐసీడీఎస్ పీడీ ప్రమీలా, డీపీవో సమత పాల్గొన్నారు.

ఆశా కార్యకర్తల డిమాండ్లు పరిష్కరించండి

మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఆశా కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాఖలో పని చేస్తున్న అధికారులే కారణమని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం జిల్లా వైద్య కార్యాలయం ఎదుట తమ సమస్యలు పరిష్కరించాలని ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆశా కార్యకర్తల సంఖ్య పెంచాలన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీఎంహెచ్‌వో ఫైరోజా బేగంకు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గంగాధర్, ఆటోబాబా, నాగరాజు, ముత్యాలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్డీవోకు సమస్యలపై వినతులు

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పలు సమస్యలపై ఆర్డీవో మహేష్‌కు వినతులు అందజేశారు. ధర్మవరం మండలం తుంపర్తి కాలనీలో వారం రోజులుగా నీటి సరఫరా బంద్ చేశారని, బోరుబావి పనులు చేపట్టిన గుత్తేదారుకు బిల్లులు ఇవ్వలేదని తాళం వేశారని కాలనీ వాసులు ఆర్డీవోకు విన్నవించారు. పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురం వద్ద సర్వే నంబర్ 650-2లో విలువైన ప్రభుత్వ స్థలాలను ఆక్రమణదారులు ఆక్రమించారని, అధికారులు చెబుతున్నా ఆ ప్రాంతంలో నిర్మాణాలు చేపట్టి అద్దెలకు ఇస్తున్నారని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, పట్టణ కార్యదర్శి రవికుమార్ ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. అర్హులైన ప్లంబర్లు, ఎలక్ట్రీషియన్లకు స్థలాలు కేటాయించాలని ప్లంబర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు గోవిందరాజులు, తాజుద్దీన్, లక్ష్మీనారాయణ విన్నవించారు. ధర్మవరం రెవెన్యూ డివిజన్‌లో రైతులు పొలాలకు వెళ్లే రహదారులు లేక ఇబ్బందులు పడుతున్నారని, సమస్య పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా అధ్యక్షుడు హరి ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు.

పట్టువస్త్రాలు తితిదే కొనుగోలు చేయాలని విజ్ఞప్తి

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరంలో చేనేత మగ్గాలపై తయారవుతున్న పట్టు వస్త్రాలను తిరుమల తిరుపతి దేవస్థానం కొనుగోలు చేయాలని సోమవారం మడకశిర ఎమ్మెల్యే, తితిదే బోర్డు సభ్యుడు ఎం.ఎస్.రాజుకు స్థానిక తెదేపా నాయకులు, చేనేతలు వినతిపత్రం అందజేశారు. అనంతపురం నుంచి తిరుమలకు వెళుతున్న ఎం.ఎస్.రాజును బత్తలపల్లిలో ధర్మవరం తెదేపా పట్టణాధ్యక్షుడు పరిశే సుధాకర్, మార్కెట్ బాషా కార్పొరేషన్ డైరెక్టర్ రాళ్లపల్లి షరీఫ్, నాయకులు భీమనేని ప్రసాద్‌నాయుడు, చేనేత నాయకులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆర్డీటీ మైదానంలో వస్త్ర వ్యాపార సంఘం ఆధ్వర్యంలో క్రికెట్ జట్టు సభ్యులకు సోమవారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వస్త్ర వ్యాపార సంఘం గౌరవాధ్యక్షుడు శేషాద్రిరెడ్డి, అధ్యక్షుడు దమయంత్తి నరసింహులు, మురళి, ప్రసాద్, కోచ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

17న విశ్రాంత ఉద్యోగులకు సన్మానం

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని పెన్షనర్ల భవన్‌లో ఈనెల 17న విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం పురస్కరించుకొని పది మంది సీనియర్ విశ్రాంత ఉద్యోగులను సన్మానించనున్నట్లు ఆ సంఘం ధర్మవరం డివిజన్ అధ్యక్షుడు చలపతి ఒక ప్రకటనలో తెలిపారు. విశ్రాంత ఉద్యోగులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఖాళీ స్థలాల్లో కాలం చెల్లిన మాత్రలు

ముదిగుబ్బ శివారు ప్రాంతాలు, ప్రధాన రహదారికిరువైపులా ఎక్కడపడితే అక్కడ కొందరు కాలం చెల్లిన మందులను గుట్టలుగా పారబోస్తూ నిప్పు పెడుతున్నారు. అలా చేయడం వల్ల పర్యావరణ సమస్యలు తలెత్తుతాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. పారబోసిన ఔషధాల్లో కొన్నింటికి కాలపరిమితి ముగిసి ఉండగా, మరికొన్ని మరో ఏడాది గడువున్నవి ఉన్నాయి. మందులను పడేసే వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, ముదిగుబ్బ**

నృత్య పోటీల్లో కదిరి విద్యార్థి సత్తా

విద్యార్థిని అభినందిస్తున్న ఛైర్మన్, ఉపాధ్యాయులు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి బ్లూమూన్ విద్యాసంస్థలలో తొమ్మిదోతరగతి చదువుతున్న రోషన్ రాష్ట్రస్థాయి నృత్య పోటీల్లో సత్తా చాటాడు. ఆర్డీటీ ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్రస్థాయి డ్యాన్స్ స్పోర్ట్స్ ఛాంపియన్‌షిప్ జూనియర్స్ కేటగిరీలో పాల్గొన్న రోషన్ డ్యూయెట్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం అందుకున్నాడు. ఈ విద్యార్థిని విద్యాసంస్థల ఛైర్మన్ శివశంకర్‌తోపాటు ఉపాధ్యాయులు సురేంద్రరెడ్డి, మాధవరెడ్డి, డ్యాన్స్‌మాస్టర్ మనోహర్ అభినందనలు తెలిపారు.

వృథా ఆహార పదార్థాలతో ఇబ్బందులు

చెన్నేకొత్తపల్లి మండలం న్యామద్దల గ్రామం సమీపంలో ఉన్న ఓ ప్రైవేట్ కంపెనీ ముఖద్వారం పక్కన పడేసిన ఆహార పదార్థాలతో ఇబ్బందులు కలుగుతున్నాయని గొర్రెలు, పశు పోషకులు వాపోతున్నారు. కంపెనీలో విధులు నిర్వహిస్తున్నవారు భోజనం, ఇతర ఆహార పదార్థాలు తిన్న తరువాత మిగిలిన వాటిని కంపెనీ పక్కన పడేస్తున్నారన్నారు. వృథా ఆహార పదార్థాలు తింటే తమ పశువులు, గొర్రెలకు ఇబ్బంది కలుగుతుందని పలుమార్లు కంపెనీ సెక్యూరిటీ చెప్పినా ఫలితం లేదన్నారు.

- న్యూస్‌టుడే, న్యామద్దల (చెన్నేకొత్తపల్లి)

కళాశాలలో సరస్వతీదేవి విగ్రహ ప్రతిష్ఠాపన

కదిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో సోమవారం సరస్వతీదేవి విగ్రహ ప్రతిష్ఠ జరిపారు. జంతుశాస్త్ర అధ్యాపకుడు ఎం.ఎస్.ప్రశాంత్ సరస్వతీదేవి విగ్రహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ చంద్రమౌళి, స్థల దాత సద్దపల్లి ఖాసీం సాహెబ్ మనువడు సనావుల్లా, వేదపండితులు శంకర్‌స్వామి, సునీల్ స్వామి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాయతీ విభజనపై నేడు గ్రామసభ

తలుపుల, న్యూస్‌టుడే: వేపమానిపేట పంచాయతీ పరిధిలోని గంజివారిపల్లి కేంద్రంగా నూతన పంచాయతీ ఏర్పాటుకు గంజివారిపల్లిలోని ఆర్డీటీ కమ్యూనిటీ భవనంలో మంగళవారం ఉదయం 10గంటలకు గ్రామసభ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నసీమా తెలిపారు. గ్రామ ప్రజలతోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆమె కోరారు.

ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌గా వెంకటరమణయ్య

ధర్మవరం పట్టణం: ధర్మవరం మున్సిపల్ కమిషనర్‌గా వెంకటరమణయ్య నియమితులయ్యారు. సోమవారం ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేసారు. వెంకటరమణయ్య కర్నూలు జిల్లా డ్వామా పీడీగా విధులు నిర్వర్తిస్తున్నారు. అక్కడి నుంచి బదిలీపై పట్టణానికి వస్తున్నారు. రెండు, మూడు రోజుల్లో ఈయన బాధ్యతలు తీసుకునే అవకాశం ఉందని పురపాలక శాఖాధికారులు తెలిపారు. గత మూడు నెలలుగా ఇన్‌ఛార్జి కమిషనర్‌గా సాయిక్రిష్ణ కొనసాగుతున్నారు.

ఇంధన పొదుపే అభివృద్ధికి మూలాధారం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: భావితరాలకు సుస్థిరమైన జీవన విధానం అందించాలంటే ప్రతి ఒక్కరూ ఇంధన పొదుపును జీవితంలో భాగంగా చేసుకోవాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం పుట్టపర్తిలోని హనుమాన్ కూడలిలో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల ర్యాలీని కలెక్టర్ ఎస్ఈ సంపత్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. 'ఇంధనం పొదుపు చేద్దాం.. భావితరాలకు వెలుగునిద్దాం' నినాదంతో కూడలి నుంచి ఆర్టీసీ బస్టాండ్, కలెక్టర్ కార్యాలయం, గోకులం మీదుగా గణేష్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. కమిషనర్ క్రాంతికుమార్, విద్యుత్తుశాఖ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

రబీ వేరుసెనగకు నమోదు చేసుకోండి

గాండ్లపెంట, న్యూస్‌టుడే: రబీ 2025-26 ఎడాదికి వేరుసెనగ కావాల్సిన రైతులు ఆర్ఎస్‌కేల్లో పేర్లు నమోదు చేసుకోవాలని ఏఓ షాదాబ్ తెలిపారు. వేరుసెనగ కావాల్సిన రైతులు పాసుపుస్తకం, ఆధార్, బోరు మోటారు కరెంట్ బిల్లు, ఫోన్ నంబరుతో రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

బుక్కపట్నం, న్యూస్‌టుడే: మండలంలోని సిద్దరాంపురానికి చెందిన నేలకోటప్ప (69) రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ఎస్ఐ క్రిష్ణమూర్తి తెలిపిన మేరకు వివరాలు.. మండలంలోని లింగప్పగారిపల్లికి చెందిన రమణయ్య, సిద్దరాంపురానికి చెందిన నేలకోటప్పలు ద్విచక్రవాహనంపై బుక్కపట్నం వస్తుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇద్దరూ గాయపడ్డారు. వీరిని పుట్టపర్తి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తీసుకెళ్లగా నేలకోటప్ప పరిస్థితి విషమంగా మారింది. వైద్యుల సూచనతో అనంతపురం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. ఆయన కుమారుడు చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేలకోటప్ప

బాలుడి అపహరణయత్నం కలకలం

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరిపట్టణం నల్లగుట్టబజారులో బాలుడి అపహరణకు యత్నం కలకలం రేగింది. ఆదివారం రాత్రి సుమారు 10.30 గంటల సమయంలో మాటలు సరిగారాని తొమ్మిదేళ్ల వయసున్న మహమ్మద్‌ను తాళ్లతో కాళ్లు, చేతులు కట్టేసి ఉండటాన్ని గుర్తించిన అతడి సోదరి వాటిని తొలగించి ఇంట్లోకి తీసుకెళ్లి పోలీసులకు సమాచారం ఇచ్చింది. సీఐ నారాయణరెడ్డి అక్కడికి చేరుకుని స్థానికుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలుడిని కట్టేసింది ఆగంతుకులా.. ఆకతాయిలా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బాలుడి చేతులు కట్టేసిన వారి వివరాలు తెలుసుకునేందుకు పరిసరాల్లో సీసీ పుటేజీలను పరిశీలిస్తున్నట్లు సీఐ చెప్పారు.

విద్యుదాఘాతంతో ఆస్తి నష్టం

ధర్మవరం న్యూస్‌టుడే: పట్టణంలోని పీఆర్టీ కాలనీలో సోమవారం రాత్రి అంజలి అనే మహిళ ఇంట్లో విద్యుదాఘాతంతో మంటలు చెలరేగి సామగ్రి కాలిపోయింది. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. రూ.లక్షకుపైగా ఆస్తి నష్టం సంభవించిందని బాధిత మహిళ వాపోయారు.

యువకుడిపై కత్తితో దాడి

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: చికెన్ దుకాణం నిర్వహించే ఖాజామైను, ముక్తియార్ మధ్య చోటుచేసుకున్న వివాదం కత్తిపోటుకు దారితీసింది. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన మేరకు వివరాలు.. ఖాజామైను, ముక్తియార్ చికెన్ దుకాణం ద్వారా జీవనం సాగిస్తున్నారు. సోమవారం సాయంత్రం ఇద్దరు గొడవపడ్డారు. ఆగ్రహంతో ఊగిపోయిన ఖాజామైను ముక్తియార్‌పై కత్తితో దాడిచేసి గాయపరిచాడు. స్థానికులు గాయపడిన వ్యక్తిని చికిత్స కోసం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేస్తామని పట్టణ పోలీసులు తెలిపారు.

క్రైం కార్నర్

చిన్నారిపై అత్యాచారయత్నం

కొత్తచెరువు: మండల పరిధిలోని ఓ గ్రామంలో ఐదేళ్ల చిన్నారిపై ఎదురింటికి చెందిన బాలుడు అత్యాచార యత్నానికి పాల్పడ్డాడన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు యూపీఎస్ సీఐ మారుతి శంకర్ తెలిపారు. ఇంటి పరిసరాల్లో చలాకీగా తిరిగే చిన్నారి అస్వస్థతగా ఉన్నట్లు గుర్తించిన తల్లిదండ్రులు ఏమైందని ప్రశ్నించారు. బాలుడు తినుబండారాలు ఆశచూపి ఇంట్లోకి పిలిచి అత్యాచార యత్నానికి పాల్పడినట్లు చిన్నారి చెప్పింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు బాలుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

మతవిద్వేషాలు రెచ్చగొడుతున్న యువకుడిపై కేసు

నల్లచెరువు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని దేవరెడ్డిపల్లి గ్రామానికి చెందిన ధనుంజయ అలియాస్ షేక్ మహమ్మద్ ఆసిఫ్‌పై కేసు నమోదు చేసినట్లు ఇన్‌ఛార్జి ఎస్సై గోపి పేర్కొన్నారు. ఇతడు మత విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేసినట్లు ఫిర్యాదులు అందగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని ఎస్సై తెలిపారు.

ఉపాధ్యాయ క్రికెట్ పోటీ విజేత ఎన్పీకుంట

కప్పు అందుకుంటున్న ఎన్పీకుంట జట్టు

కదిరి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ క్రికెట్ పోటీల్లో ఎన్పీకుంట జట్టు విజేతగా నిలిచింది. కదిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మూడు రోజులపాటు పోటీలు నిర్వహించారు. డివిజన్ పరిధి ఏడు మండలాల నుంచి ఉపాధ్యాయ జట్లు హాజరయ్యాయి. ఎన్పీకుంట, తనకల్లు జట్ల మధ్య సోమవారం ఫైనల్ మ్యాచ్ జరిపారు. తొలిబ్యాటింగ్ చేసిన ఎన్పీకుంట జట్టు నిర్ణీత 15 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది. ఇందులో మహమ్మద్ రఫీ 86 పరుగులు చేశారు. తర్వాత బ్యాటింగ్ చేసిన తనకల్లు జట్టు 82 పరుగులకే ఆలౌట్ కావటంతో ఎన్పీకుంట విజేతగా నిలిచింది. మ్యాన్‌ఆఫ్ ద మ్యాచ్‌గా మహమ్మద్ రఫీ, మ్యాన్‌ఆఫ్ ద సిరీస్‌గా సందీప్ నిలిచారు.

● కదిరి బాలికల ఉన్నత పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్ పోటీలు నిర్వహించారు. ఇందులో ఫైనల్ పోటీ సోమవారం కదిరి, ఎన్పీకుంట జట్ల మధ్య జరిగింది. ఎన్పీకుంట జట్టు విజేతగా నిలిచి జిల్లాస్థాయి పోటీలకు స్థానం దక్కించుకుంది. ఎంఈఓలు చెన్నకృష్ణ, గోపాల్‌నాయక్, లలితమ్మ విజేతలకు జ్ఞాపికలను అందజేశారు. హెచ్‌ఎం వెంకటాచలం, పీడీ, ఉపాధ్యాయ సంఘ నాయకులు నరసింహాచారి, లస్కర్‌నాయక్, బాబ్జాన్, శ్రీనివాసులు, గంగాధర్ రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, పీడీలు రెడ్డెప్ప, హరి పాల్గొన్నారు.



జ్ఞాపిక అందుకుంటున్న మహిళా జట్టు

ధర్మవరం జట్టు గెలుపు

ధర్మవరం పట్టణం: క్రీడలతో మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని ఎంఈవోలు గోపాల్‌నాయక్, రాజేశ్వరి తెలిపారు. వారం రోజులుగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు వివిధ విభాగాల్లో క్రీడా పోటీలు జరుగుతున్నాయి. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన జట్లకు పట్టణంలోని ఆర్డీటీ క్రీడా మైదానంలో డివిజన్ పోటీలను విద్యాశాఖాధికారులు నిర్వహించారు. సోమవారం జరిగిన ఫైనల్ క్రికెట్ పోటీలో ధర్మవరం మండలం, తాడిమర్రి ఉపాధ్యాయుల జట్లు పోటీపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన తాడిమర్రి జట్టు కేవలం 15 ఓవర్లలో 60 పరుగులు చేయగా, ధర్మవరం జట్టు 6 ఓవర్లలోనే 61 పరుగులు చేసి విజేతగా నిలిచింది. ఇదే మైదానంలో మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్ పోటీలు జరిగాయి. విజేతలకు బహుమతులను అందజేసి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికచేశామని విద్యాశాఖాధికారులు తెలిపారు. పోటీలకు ఇన్నర్‌వీల్ క్లబ్ ప్రతినిధులు వసతులు ఏర్పాటు చేశారు.

ధర్మవరం పట్టణం: ఉపాధ్యాయులకు ట్రోఫీ అందజేస్తున్న ఎంఈవో గోపాల్‌నాయక్

బేస్‌బాల్ క్రీడాకారిణికి అభినందనలు

స్వాతిని అభినందిస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

తాడిమర్రి, న్యూస్‌టుడే: తాడిమర్రిలోని కేజీబీవీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న స్వాతి జాతీయస్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైంది. త్వరలో దిల్లీలో జరిగే పోటీలకు దేశం తరపున ప్రాతినిధ్యం వహించనుంది. సోమవారం స్వాతిని జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తన క్యాంపు కార్యాలయంలో అభినందించారు. కార్యక్రమంలో ఏసీపీ దేవరాజ్, పాఠశాల ఎస్‌వో వాణిశ్రీ పాల్గొన్నారు.

జాతీయస్థాయి యోగా పోటీలకు ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న ఎంఈవోలు, ఉపాధ్యాయ బృందం

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బలోని శాంతిఆనంద ఎడ్యుకేషన్ సొసైటీ పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు జాతీయస్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం రాజశేఖర్ తెలిపారు. ఇటీవల ధర్మవరంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో అండర్-14 బాలుర విభాగంలో ఏడోతరగతి చదువుతున్న మహీధర్, లక్ష్మీనారాయణ, అహ్మద్‌అఖిల్, కార్తికేయ ప్రతిభ చూపి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. డిసెంబరు 12 నుంచి 14వ తేదీ వరకు అనంతపురంలోని పీవీకేకే కళాశాలలో యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిథమిక్ యోగాసన ఫెయిర్ సబ్‌జూనియర్స్ రాష్ట్రస్థాయి పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో మహీధర్, లక్ష్మీనారాయణ ఇద్దరూ మొదటిస్థానం సాధించి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈనెల 29వ తేదీ మహారాష్ట్రలోని సంభమేయర్‌లో జరిగే జాతీయస్థాయి యోగా పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఎంఈవోలు వెంకటచలపతి, రమణప్ప, పాఠశాల ప్రెసిడెంట్ చంద్రమోహన్, వ్యాయామ ఉపాధ్యాయురాలు ప్రభావతి, ఉపాధ్యాయబృందం విద్యార్థులను అభినందించారు.

రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్...

ఎంపికైన విద్యార్థినులతో పీడీ రమాదేవి

నల్లమాడ, న్యూస్‌టుడే: మండల పరిధిలోని రామాపురంలోని బాలికల అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న త్రినయని, కుందన, అలేఖ్య, ప్రేరణ, జ్ఞానదీపిక, తేజశ్వని, జస్మిత, వెన్నెల రాష్ట్రస్థాయి షూటింగ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సుధారాణి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం విద్యార్థినులను సన్మానించి, వారిని ప్రోత్సహించిన పీడీ రమాదేవి, పీఈటీ ఉమాదేవిని అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ అరుణబాయి, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు శ్రీకాకుళం

మంగళవారం డిసెంబరు 16, 2025

సిక్కోలు గజగజ..!

● పడిపోయిన ఉష్ణోగ్రతలు

మెళియాపుట్టిలో ఉదయం 8.30 గంటల సమయంలో కురుస్తున్న మంచు

వారం రోజులుగా ఉష్ణోగ్రతల వివరాలు ఇలా..

తేదీ	కనిష్ఠ	గరిష్ఠ
09	17	27
10	17	27
11	17	27
12	16	26
13	17	26
14	16	27
15	17	27

– న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

ఎన్నడూ లేనంతగా సిక్కోలును చలిపులి వణికిస్తోంది. ఉదయం, రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు గత రెండు వారాలుగా పడిపోయాయి. 16 డిగ్రీల కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఉదయం జనం బయటకు రావాలంటేనే జంకుతున్నారు. వృద్ధులు ఇళ్లకే పరిమితమవుతున్నారు. చలికి తోడు చల్లని గాలులు, పొగమంచు తోడవుతున్నాయి. ఉదయం తొమ్మిది గంటల వరకు దట్టమైన పొగమంచు కురవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. జనజీవనానికి ఇబ్బంది కలుగుతోంది. ముఖ్యంగా ఏజెన్సీలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది.

వృద్ధులు, చిన్నారులకు ఇబ్బందులు..

చలి తీవ్రత ఎక్కువగా ఉండటంతో వృద్ధులు, చిన్నారులు బయటకు రాలేని పరిస్థితి. చలి కారణంగా అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. అవసరమైతే తప్ప బయటకు రావొద్దని వైద్యులు సూచిస్తున్నారు. చలి ప్రభావం తగ్గించుకోవడానికి జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. పొగమంచు కారణంగా జలుబు, దగ్గు, శ్వాసకోస సమస్యలు, కీళ్లనొప్పులు పెరుగుతున్నట్లు రిమ్స్ వైద్య నిపుణులు సనపల నరసింగరావు పేర్కొన్నారు.

డ్రగ్స్ వద్దు.. భవిష్యత్తే ముద్దు

డ్రగ్స్ నిర్మూలనే లక్ష్యంగా అనకాపల్లి జిల్లా పాయకరావు పేట నుంచి ప్రారంభమైన 'అభ్యుదయ సైకిల్ యాత్ర'కు రణస్థలంలో అధికారులు సోమవారం ఘనస్వాగతం పలికారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి, సంయుక్త కలెక్టరు ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ ఇతర అధికారులు ఇందులో పాల్గొన్నారు. డ్రగ్స్ వద్దు.. భవితే ముద్దు.. నినాదంతో ర్యాలీగా సాగారు. ఈ సందర్భంగా తప్పెటగుళ్లు, చిన్నారుల లఘునాటికలు, యువత నృత్యాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. – న్యూస్‌టుడే, రణస్థలం

ఇంటర్ పరీక్షల్లో సంస్కరణల అమలు

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో సంస్కరణలు అమలు చేస్తున్నట్లు ఇంటర్ బోర్డు అధికారి ఎస్.మోహన్‌కుమార్ తెలిపారు. శ్రీకాకుళం గ్రామీణ మండలం మునసబుపేట వద్ద గాయత్రి కళాశాలలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త సిలబస్ ప్రకారం మొదటి సంవత్సరం, పాత విధానంలో ద్వితీయ ఏడాది విద్యార్థులకు పరీక్షలు జరుగుతాయన్నారు. సమాధానాలు రాయడానికి మొదటి సంవత్సరంలో కొన్ని సబ్జెక్టులకు 32 పేజీలు, ద్వితీయ సంవత్సరంలో 24 పేజీలతో కూడిన బుక్‌లెట్ ఇస్తామని తెలిపారు. పరీక్షల నిర్వహణలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పలువురు ప్రిన్సిపల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

రైతేరాజు 6లో

అమరజీవి సేవలు చిరస్మరణీయం

ఆంధ్ర రాష్ట్ర సాధనలో పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమని రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా సోమవారం నిమ్మాడలో చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అమరజీవి సేవలను కొనియాడారు. శ్రీకాకుళం నగరం పాతబస్టాండ్ కూడలిలో ఉన్న విగ్రహం వద్ద కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, పొట్టి శ్రీరాములు కూడలి వద్ద విగ్రహానికి శ్రీకాకుళం ఎమ్మెల్యే శంకర్, కాంగ్రెస్, తెదేపా నాయకులు వేర్వేరుగా నివాళులర్పించారు.

– న్యూస్‌టుడే, కోటబొమ్మాళి, పాతబస్టాండ్

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

ఆమదాలవలస పారిశ్రామిక వాడలో పరిశ్రమలు, ఉత్పత్తులు, కార్మికుల సందడి ఉంటుందని అనుకుంటే పొరబడినట్లే. అక్కడ అడుగుపెడితే సౌకర్యాల లేమి, నిర్వాసితుల అవస్థలు, కాలుష్యం ఆహ్వానం పలుకుతాయి.

పారిశ్రామిక వాడలో.. పరిశ్రమ జాడ కనిపించదు..!

★ అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా జలగం వెంగళరావు ఉన్న సమయంలో ఎంపీ బొడ్డేపల్లి రాజగోపాలరావు చొరవతో 20 సెంట్ల విస్తీర్ణంలో ఆమదాలవలసలో పారిశ్రామిక వాడ ఏర్పాటు చేశారు. 36 ప్లాట్లుగా విభజించి పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు ఆసక్తి ఉన్న వారికి అందించారు. విద్యుత్తు, నీరు, రహదారులు అన్ని సౌకర్యాలు కల్పించడంతో తొలినాళ్లలో దేదీప్యమానంగా వెలిగింది.

పారిశ్రామిక వాడలో నిర్వహిస్తున్న ప్లాస్టిక్ వ్యర్థాలు, సీసాల సేకరణ దుకాణం

★ మేకులు, సినిమా కార్బన్స్, అల్యూమినియం, స్టీలు, నోవా టేప్, శీతలపానీయాలు, చాక్లెట్లు, సిమెంట్ గొట్టాలు, పీవీసీ పైపులు, టెలికం, పశువుల దాణా పరిశ్రమలు నెలకొల్పడంతో చుట్టుపక్కల మండలాలు, గ్రామాల ప్రజలకు నిత్యం ఉపాధి దొరికేది. కొంతమంది ప్రజాప్రతినిధులు, పెద్దల అనాలోచిత నిర్ణయాలు, నిరసనలతో యాజమానులపై ఒత్తిడి పెరిగింది. వీటిని భరించలేక అక్కడ నుంచి పరిశ్రమలను తరలించేశారు. దీంతో కళకళలాడిన పారిశ్రామికవాడలో చీకట్లు కమ్ముకున్నాయి.

★ ప్లాట్లు చేజిక్కించుకున్న ప్రజాప్రతినిధులు బినామీల పేరిట ఆ స్థలాల్లో దుకాణాలు నిర్మించి అద్దెలకు ఇవ్వడం, పలువురు ఇళ్లు కట్టుకోవడంతో లక్ష్యం నీరుగారింది. పరిశ్రమలు మినహా ఇక్కడ ఎలాంటివి ఏర్పాటు చేయకూడదన్న నిబంధనలు తుంగలో తొక్కారు. ఇప్పుడు విద్యుత్తు దీపాలు లేక అంధకారం అలుముకుంది.

★ 2014-2019లో ఎమ్మెల్యే కూన రవికుమార్ వసతుల కల్పనకు రూ.2 కోట్ల నిధులు మంజూరు చేయించారు. తర్వాత వైకాపా రాకతో నిధులు నిరుపయోగంగా మారాయి

'సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాను. పారిశ్రామిక వాడను ఏ లక్ష్యంతో నెలకొల్పారో దానిని సాకారం చేసేందుకు కృషి చేస్తున్నాను. పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటాను.' అని ఎమ్మెల్యే కూన రవికుమార్ తెలిపారు.

తుప్పపడుతున్నా.. తప్పు కనరే..!

కొవిడ్ సమయంలో రోగులను తరలించేందుకు ఆరోగ్యశాఖ కేటాయించిన వాహనం ఇది.. అప్పట్లో జిల్లాలో ఈ వాహనాల సేవలు ఉపయోగపడినా తర్వాత వీటిని ఓ మూలన పడేశారు. దీంతో రూ.లక్షల విలువైన వాహనాలు ఎక్కడికక్కడే తుప్పుపట్టి ఇలా నిరుపయోగంగా మారుతున్నాయి. వాటిని నేటి అవసరాలకు అనుగుణంగా రోగులకు ఉపయోగపడేలా మార్చాల్సినా అటు రెవెన్యూ, ఇటు ఆరోగ్య శాఖలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. కవిటి తహసీల్దారు కార్యాలయం వద్ద వాహన దుస్థితిని చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

వైద్య కళాశాలలపై జగన్ చర్చకు రావాలి: అచ్చెన్న

టెక్కలి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వైద్య కళాశాలలకు సంబంధించి పీపీపీ విధానంపై జగన్‌మోహన్‌రెడ్డి చర్చకు రావాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు డిమాండు చేశారు. టెక్కలిలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'వైకాపా నాయకులు చేపట్టిన కోటి సంతకాల సేకరణ జగన్ కళ్లలో ఆనందం చూడటం కోసమే. వారి పాలనలో ప్రజలకు తీరని అన్యాయం చేశారు. రూ.కోట్లు దారి మళ్లించారు. బూటకపు మాటలతో తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. గతంలో వైద్యకళాశాలలు ఏర్పాటు చేస్తూ సెల్ఫ్ ఫైనాన్స్ పద్ధతిని తీసుకొచ్చి కేంద్రం నుంచి వచ్చిన రూ.1,550 కోట్లు దేనికి ఖర్చు చేశారో ప్రజలకు లెక్కలు చెప్పాలి' అని అచ్చెన్న డిమాండ్ చేశారు.

దేవుడన్నా భయం లేదు.. అక్రమాలకు అంతులేదు..!

● ఆదిత్యుని భక్తులను దోపిడీ చేస్తున్న సిబ్బంది

– ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అరసవల్లిలోని సూర్యనారాయణ స్వామి ఆలయంలో అక్రమాలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఎన్ని చర్యలు తీసుకున్నా కొందరు సిబ్బంది, అధికారులు యథేచ్ఛగా అవినీతికి పాల్పడుతున్నారు. ఇప్పటికే వచ్చిన ఆరోపణలపై విజిలెన్స్ విచారణ సాగుతోందని తెలిసినా భయం లేకుండా దోపిడీకి పాల్పడుతున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే సామాన్య భక్తుల నుంచి సొమ్ము వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు అందుతున్నా పట్టించుకునే వారు కరవయ్యారు.

ఇదీ పరిస్థితి..

★ ఆలయ ముఖద్వారం ద్వారా కారు లోపలకు రావాలంటే అక్కడున్న సిబ్బందికి రూ.50 చెల్లించాలి.

★ అంతరాలయ దర్శనానికి వెళ్లాలంటే టికెట్ తీసుకోవాలి. ఇక్కడి సెక్యూరిటీ, ఇతర సిబ్బంది రూ.100 నుంచి రూ.500 వరకు తీసుకుని అనధికారికంగా పంపుతున్నారు.

★ కొబ్బరికాయ కొట్టాలంటే కాయకి రూ.10 ఇవ్వాల్సిందే.

★ ఆలయ పరిధిలో ఉచిత మరుగుదొడ్ల వద్ద కొందరు కుర్చీలు వేసుకుని వసూళ్లకు పాల్పడుతున్నారు.

★ కేశఖండన శాల వద్ద తలనీలాలు సమర్పించడానికి ఒక టికెట్ ధర రూ.40 అయితే రూ.50 తీసుకుని రూ.10 చిల్లర లేదంటూ ఇవ్వడం లేదు.

★ తలనీలాలు సమర్పించిన తర్వాత ఒక్కో భక్తుడి నుంచి రూ.50 తీసుకుంటున్నారు.

ఆదివారం వస్తే పండగే

● ఆదివారం వచ్చిందంటే అక్రమార్కులకు పండగే. ఆ రోజు వేల సంఖ్యలో భక్తులు వస్తారు. దీన్ని ఆసరాగా చేసుకుని కొందరు సిబ్బంది వసూలు చేస్తున్నారు.

● చిరు వ్యాపారులు ఆలయ పరిసరాల్లోకి వచ్చి విక్రయించుకోవాలంటే రూ.వందలు సమర్పించాలని నిబంధన పెట్టేశారు.

● ఎక్కడికక్కడ డబ్బులు వసూలు చేయకూడదని హెచ్చరిక బోర్డులు పెట్టినప్పటికీ వసూళ్ల తంతు కొనసాగుతోంది.

భక్తుడి దగ్గర నుంచి డబ్బులు తీసుకుంటున్న ఆలయ ఉద్యోగి

వసూళ్ల తీరిదీ?

● గతేడాది పని చేసిన ఓ అధికారి పాలనలో నకిలీ బిల్లులు, ఉద్యోగుల పేరిట డబ్బులు తీయించడం, ఫర్నీచర్, కండువాలు, ఫొటోలు, దుస్తులు, వంటి ఇతర సామగ్రి కొనుగోళ్లకు తప్పుడు బిల్లులు పెట్టి సుమారు రూ.50 లక్షలకు పైగా పక్కాదారి పట్టించారు.

● డిజిటల్ రూపంలో సొమ్ము వసూలు చేసి అంతరాలయ దర్శనాలకు పంపుతున్నారు.

● ఆయా అంశాలపై విజిలెన్స్ విచారణ కొనసాగుతోంది. ఎలాంటి భయం లేకుండా వసూళ్ల పరంపర కొనసాగిస్తున్నారు.

పల్లె రోడ్డు.. నిబంధనలే అడ్డు

అధ్వానంగా మారిన ఎకువూరు-ఎర్రముక్కాం రహదారి

– న్యూస్‌టుడే, సోంపేట

● ఉపాధి పథక మెటీరియల్ నిధులపై ఆంక్షలు

ఉపాధి హామీ పథకంలో రూ.50 లక్షలకు పైబడిన పనులకు అనుమతులు లేవంటూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంతో జిల్లాలో రహదారుల అభివృద్ధికి ఆటంకాలు ఏర్పడనున్నాయి. 2024-25, 26 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి పూర్తయిన, ప్రారంభించిన పనుల విషయంలో ఈ నిబంధనలు అమలవుతాయని పేర్కొనడంతో గుత్తేదారులు అయోమయంలో పడ్డారు. ఇప్పటికే పలు దారుల పనులు పూర్తి కాగా మరికొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి.

నిర్ణయం మేరకే బిల్లుల చెల్లింపు

మెటీరియల్ నిధులతో జరిగే పనులు రూ.50 లక్షల లోపు ఉంటేనే అనుమతులు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయం మేరకు బిల్లులు చెల్లించే అవకాశం ఉంటుంది. ప్రారంభించని పనుల పరంగా కొత్త నిబంధనల మేరకే అనుమతులిస్తాం. – లవరాజు, డ్వామా పీడీ, శ్రీకాకుళం

80 శాతానికి పైగా పనులు రహదారులవే..

● పల్లెపండగ పేరిట జిల్లాలో వివిధ శాఖల ద్వారా 9,457 పనులకు రూ.1,454.7 కోట్ల ఉపాధి నిధులు మంజూరయ్యాయి.

● ఇందులో రూ.297.58 కోట్ల విలువైన 3,238 పనులు పూర్తికాగా రూ.486.41 కోట్ల వ్యయంతో 2,234 పనులు నిర్మాణ దశలో ఉన్నాయి.

● మరో రూ.670.70 కోట్ల వ్యయంతో 3,985 పనులు ప్రారంభించాల్సి ఉంది.

● గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో రోడ్లు అధ్వానంగా మారాయి. కూటమి ప్రభుత్వం ఎక్కువగా రహదారుల పనులే నిర్వహించేలా చర్యలు చేపట్టింది.

● వంశధార (బీఆర్ఆర్‌వీ), జలవనరులు, సమగ్రశిక్షామినహాయిస్తే ఉపాధి పథకంలో 80శాతానికి పైగా పనులు రహదారులకు సంబంధించినవే కావడం గమనార్హం.

సమస్యలు పరిష్కరించాల్సిందే

రాష్ట్ర ప్రభుత్వం సీఆర్‌ఎం టీచర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శ్రీకాకుళం నగరంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు సోమవారం నిరసన ర్యాలీ చేశారు. అనంతరం కలెక్టరేట్ ద్వారం వద్ద ఆందోళన తెలిపారు. సీఆర్‌ఎంటీల అర్హతల ప్రకారం వేతనాలు పెంచాలని, ఎంటీఎస్ అమలు చేయాలన్నారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు, సీఆర్‌ఎం టీచర్ల సంఘ జిల్లా అధ్యక్షుడు పి.తవిటినాయుడు, ప్రధాన కార్యదర్శి బి.గిరిధర్, కోశాధికారి డిల్లీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.
– న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

కష్టపడి పని చేసే వారికి గుర్తింపు

లావేరు, న్యూస్‌టుడే: జనసేన పార్టీలో కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కె.నాగబాబు అన్నారు. లావేరు మండల కేంద్రం సమీపంలో ఉన్న పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారం ఎచ్చెర్ల నియోజకవర్గంలోని గ్రామస్థాయి నుంచి మండల స్థాయి నాయకులతో విస్తృతస్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గ్రామస్థాయి నుంచే పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే ఈశ్వరరావుతో కలిసి నియోజకవర్గం అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నాగబాబు

100 కాదు.. 125

ఉపాధి వేతనదారుల పని దినాలు పెంచిన కేంద్రం

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

గ్రామీణ ప్రాంతాల్లోని జాతీయ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న వేతనదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రస్తుతం అమల్లో ఉన్న కుటుంబానికి ఏడాదికి 100 పని దినాలను 125కి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇది కార్మికులకు వరం కానుంది. ఇంటి పట్టునే ఉపాధి, వలసల నివారణకు ఉద్దేశించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా) పూజ్య బాపూ గ్రామీణ రోజ్‌గార్ యోజనగా మారింది.

సంవత్సరం	వంద రోజుల పని పూర్తి చేసుకున్నవారు
2022– 23	49,883
2023– 24	95,718
2024– 25	57,408

నిరుపేదలకు అండగా..

★ పని దినాల పెంపుతో జిల్లాలోని వేలాది కుటుంబాలు లబ్ధి పొందనున్నాయి. వ్యవసాయం, ఉద్యాన పంటలకు పథకాన్ని అనుసంధానం చేయడంతో రైతులు, కూలీలకు ఎంతో మేలు జరగనుంది.

★ జిల్లాలో ఈ పథకం కింద జల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, పాడి పోషకులకు అండగా గోకులాల నిర్మాణం, మ్యాజిక్ డ్రైయిన్లు, పండ్ల తోటల పెంపకం, ఉద్యాన పంటల సాగు, ప్రభుత్వ భవనాలు, డ్రైయిన్లు, సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నారు.

★ రోజుకు వేతనదారులు గరిష్ఠ వేతనం రూ.307 కాగా, జిల్లాలో సగటున రూ.282 వరకు పొందుతున్నారు. 'పని దినాలను పెంచడంతో ఉపాధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. వారి కుటుంబాలకు ఉపాధి పెరగడంతోపాటు గరిష్ఠ ఆదాయంతో ఉపాధి పొందే అవకాశం ఉంది' అని పలాస క్లస్టర్ ఏపీడీ సీహెచ్.శ్రీనివాస్ అన్నారు.

జిల్లా వివరాలు | మండలాలు : 30 | మొత్తం జాబుకార్డులు : 3.84 లక్షలు | వేతనదారులు : 6.18 లక్షలు



(c) eenadu

బ్యాటు.. బంతి.. బైక్‌లు

● ఈ నెల 20న టోర్నీ ప్రారంభం

● ఈఎస్ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

ఈనాడు క్రికెట్‌కు రంగం సిద్ధం

EENADU SPORTS LEAGUE 2025

ఈనాడు – హైదరాబాద్

కళాశాలల ఆటగాళ్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ టోర్నీ రానే వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కళాశాలల జట్లు బరిలో దిగే ఈఎస్ఎల్ క్రికెట్ కప్ 15వ సీజన్‌కు ఈ నెల 20న తెరలేవనుంది. బీసీసీఐ సీనియర్ సెలెక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో ఈఎస్ఎల్ కప్‌ను ఆవిష్కరించనున్నారు. టోర్నీలో బ్యాటు, బంతితో అసాధారణ ప్రతిభ కనబరిచే క్రికెటర్లకు బైక్‌లు బహుమతులుగా దక్కనున్నాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'లుగా నిలిచే ఆటగాళ్లకు చెరో బైక్ లభించనుంది.

ఈఎస్ఎల్ సీజన్-15ను ప్రకటించగానే అద్భుత స్పందన లభించింది. తెలుగు రాష్ట్రాల కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఈనాడు క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాయి. గత నెల 14న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచాయి. సోమవారం దరఖాస్తులకు తుది గడువు కాగా.. సుమారు 1000 జట్లు ఎంట్రీలు నమోదు చేసుకున్నాయి. మొదట తెలుగు రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం ప్రాంతీయ స్థాయి టోర్నీ జరుగుతుంది. ప్రాంతీయ విజేతలు అంతర్ రాష్ట్ర స్థాయి లీగ్‌లో తలపడతాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు గ్రాండ్ ఫైనల్స్‌లో పోటీపడతాయి. విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు.. ప్రతిభావంతులకు బైక్‌లతో పాటు ఆకర్షణీయమైన బహుమతులు లభించనున్నాయి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ NECC (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్
TV Partner: ETV BHARAT, ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

8 బడులు.. స్వచ్ఛ విద్యాలయాలు..!

● రాష్ట్ర స్థాయికి ఎంపిక

న్యూస్‌టుడే, సరుబుజ్జిలి, పొందూరు

జిల్లా పరిధిలో 8 ప్రభుత్వ పాఠశాలలు స్వచ్ఛ ఏవమ్ హరిత విద్యాలయ పోటీల్లో రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాయి. ఆయా బడుల్లో చదువు, స్వచ్ఛతకు అవకాశం కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని అమలులోకి తీసుకొచ్చింది. ఇందులో భాగంగా పాఠశాలలు, కళాశాలల్లో స్వచ్ఛత, హరిత శోభ సంతరించుకోవాలనే లక్ష్యంతో కార్యాచరణ చేపట్టింది. క్షేత్రస్థాయిలో స్థితిగతులను పరిశీలించి ప్రోత్సాహక నిధులు, పురస్కారాలు అందజేయడానికి సిద్ధమవుతోంది. ఇప్పటికే జిల్లాలో పాఠశాలలు, కళాశాలల వారీగా రేటింగ్ (స్టార్స్) ప్రకటించారు. 2,612 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలను సందర్శించిన ప్రత్యేక బృందాలు ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న 8 బడులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేశాయి.

ఎంపికైన పాఠశాలలు	కేటగిరీ
ఎంపీపీఎస్, జలుమూరు	1
కేజీబీవీ, హిరమండలం	2
మున్సిపల్ హైస్కూల్, ఆమదాలవలస	1
ఎంపీపీఎస్, కోమర్తి	1
ఎంపీయూపీఎస్, సంచాం	1
ఏపీ మోడల్ స్కూల్, కరవంజ	2
ఏపీఎస్‌ఎంహెచ్ఎస్, గుజరాతీపేట	2
జడ్పీ హెచ్ఎస్, సింగుపురం	2

హిరమండలం కేజీబీవీలో చేతులు శుభ్రం చేసుకుంటున్న విద్యార్థినులు

త్వరలో ప్రశంసా పత్రాలు

● రాష్ట్ర స్థాయికి ఎంపికైన పాఠశాలల హెచ్ఎంలకు త్వరలో కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలు అందజేయడానికి సమగ్ర శిక్షా అధికారులు సమాయత్తమవుతున్నారు. జాతీయ స్థాయికి ఎంపికైన పాఠశాలకు రూ.లక్ష నగదు ప్రోత్సాహకం, ప్రధాని చేతుల మీదుగా పురస్కారం దక్కుతుంది.

వివరాలు నమోదు చేయాలని సూచించాం.. రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసిన పాఠశాలలకు సంబంధించిన చిత్రాలు, వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించాం. జాతీయ స్థాయికి ప్రతిపాదిస్తే ప్రత్యేక బృందం పరిశీలించాక మార్కులు కేటాయిస్తారు. మొదటి 30 స్థానాల్లో నిలిచిన వాటికి రూ.లక్ష పురస్కారం లభిస్తుంది. – పప్పల వేణుగోపాలరావు, ఏపీసీ, సమగ్ర శిక్ష, శ్రీకాకుళం

పరిశీలించిన అంశాలు

● పాఠశాలల్లో పచ్చదనంతో కూడిన ఆహ్లాదకర వాతావరణం, పారిశుద్ధ్య నిర్వహణ, మూత్రశాలలు, నీటి వసతి, శుభ్రత వంటి అంశాలను ప్రాతిపదికగా తీసుకున్నారు.

● పాఠశాలలు, కళాశాలల నుంచి ఆన్‌లైన్‌లో చిత్రాలతో కూడిన వివరాల నమోదుకు స్వచ్ఛ ఏవమ్ హరిత విద్యాలయ కార్యక్రమం కింద దరఖాస్తులు ఆహ్వానించారు.

● అన్ని అంశాలు పరిశీలించాక నిబంధనల ప్రకారం కేటగిరీ-1కు సంబంధించి ఒకటి నుంచి 8వ తరగతి వరకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు, పట్టణ పరిధిలో ఒక బడి ఎంపిక చేశారు. కేటగిరీ-2 కింద 9 నుంచి 12వ తరగతి వరకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు, పట్టణ పరిధిలో ఒకటి ఎంపిక చేశారు.

నదిలో ట్రాక్టర్ బోల్తా

చోదకుడి దుర్మరణం

వెంకటరమణ (పాత చిత్రం)

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం గ్రామీణం మండలం భైరి వద్ద వంశధార నదిలో ట్రాక్టర్ బోల్తా పడటంతో చోదకుడు మెండ వెంకటరమణ (25) దుర్మరణం చెందారు. ఎస్సై కె.రాము తెలిపిన వివరాల మేరకు ఈ నెల 14న అర్ధరాత్రి అతను ఇసుక కోసం నదిలోకి వెళ్లడంతో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడింది. ఇంజిన్ కింద చిక్కుకుపోవడంతో అక్కడున్న వారు గమనించి పొక్లెయిన్ సాయంతో తప్పించారు. అప్పటికే వెంకటరమణ మృతి చెందినట్లు గుర్తించారు. సోమవారం ఉదయం విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని శ్రీకాకుళంలోని సర్వజనాసుపత్రికి తరలించారు. చేతికి అందొచ్చిన కుమారుడు ప్రమాదంలో చనిపోవడంతో తల్లిదండ్రులు బోరున రోదిస్తున్నారు. యువకుడి తండ్రి సీతయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు. ఇసుక అక్రమ తవ్వకాలతో నదిలో ఏర్పడిన గోతులే ప్రమాదానికి ప్రధాన కారణమని స్థానికంగా చర్చ జరుగుతోంది.

టానిక్ అనుకొని రసాయనం తాగి వివాహిత మృతి

గార (గోరువానిపేట), న్యూస్‌టుడే: గార మండలం శ్రీకూర్మం పంచాయతీ పరిధి గోరువానిపేటకు చెందిన గోరు రాములమ్మ (49) తలకు రాసుకునే రసాయనం తాగి మృతి చెందారు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆమె 8 నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. చూపు మందగించడంతో మందులు వాడుతున్నారు. ఈక్రమంలో ఈ నెల 13న టానిక్ అనుకొని తలకు రాసుకొనే రసాయనం తాగడంతో కుటుంబ సభ్యులు శ్రీకాకుళంలోని ఓ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి కన్నుమూశారు. రాములమ్మ భర్త అప్పారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు గార ఏఎస్సై చంద్రమోహన్ తెలిపారు.

భార్య హత్య కేసులో జీవిత ఖైదు

సోంపేట, న్యూస్‌టుడే: సోంపేట మండలం జింకిభద్రకు చెందిన సాహుకారి డిల్లేశ్వరరావు భార్య రత్నాలు ప్రవర్తనపై అనుమానం పెంచుకుని గొడ్డలితో దాడి చేసి హతమార్చాడని పోలీసుల దర్యాప్తులో రుజువు కావడంతో నిందితుడికి జీవిత ఖైదు విధించినట్లు స్థానిక కోర్టు ఆరో అదనపు జిల్లా న్యాయమూర్తి కిశోర్ బాబు తీర్పు ఇచ్చారని సోమవారం ఎస్పీ మహేశ్వరరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు ఈ ఏడాది ఫిబ్రవరి 10న రాత్రి రత్నాలు ఇంట్లో నిద్రిస్తుండగా భర్త ఆమెపై గొడ్డలితో దాడి చేసి హతమార్చాడు. అదే ఇంట్లో నివసిస్తున్న చిన్న కుమారుడు సాహుకారి దివాకర్, కోడలు రోజాకు విషయం చెప్పి అక్కడి నుంచి పరారయ్యాడు. చిన్న కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ మంగరాజు సాక్ష్యాధారాలతో అభియోగపత్రం దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో జీవిత ఖైదు, రూ.వెయ్యి జరిమానా విధించారు. జరిమానా కట్టకపోతే అదనంగా మరో మూడు నెలలు సాధారణ జైలు శిక్ష అనుభవించాలని జడ్జి తీర్పు వెల్లడించారని ఎస్పీ పేర్కొన్నారు.

నేడు, రేపు నగరంలో తాగునీటి సరఫరా బంద్

కలెక్టరేట్(శ్రీకాకుళం): శ్రీకాకుళ నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహణ పనుల కారణంగా మంగళ, బుధవారాల్లో తాగునీటి సరఫరా జరగదని కమిషనర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

ఓవరాల్ ఛాంపియన్ బాపట్ల

ట్రోఫీ అందుకుంటున్న బాపట్ల వ్యవసాయ కళాశాల క్రీడాకారులు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఎచ్చెర్ల మండలం సంతసీతారాంపురం పంచాయతీలోని కింజరాపు ఎర్రన్నాయుడు వ్యవసాయ కళాశాలలో నాలుగు రోజుల నుంచి జరుగుతున్న ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల క్రీడా పోటీలు సోమవారం ముగిశాయి. వివిధ జిల్లాల్లోని 18 కళాశాలల నుంచి 530 మంది క్రీడాకారులు హాజరయ్యారు.

● క్రికెట్ పోటీల్లో బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రథమ స్థానం సాధించగా ద్వితీయ స్థానంలో నైరా వ్యవసాయ కళాశాల నిలిచింది. ● ఫుట్‌బాల్ విభాగంలో తిరుపతి వ్యవసాయ కళాశాల ప్రథమ స్థానం, ద్వితీయ స్థానం బాపట్ల వ్యవసాయ కళాశాలలు కైవసం చేసుకున్నాయి. ● గేమ్స్ విభాగంలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ బాపట్ల వ్యవసాయ కళాశాల సాధించగా, అథ్లెటిక్స్ విభాగంలో వ్యక్తిగత ఛాంపియన్‌షిప్ తిరుపతి వ్యవసాయ కళాశాలకు చెందిన అక్షయ జయన్ సాధించాడు.

ANDHRA PRADESH EDUCATIONAL WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION SRIKAKULAM.
'e-procurement Short Tender Notice
NIT No.33-39/EE/DB/SKLM/2025-26, Dt:15.12.2025
Tender invited for the Works i.e., "Providing Additional Development, Installation of Lab Furniture, Restoration of Old Water System and Repairs to Dr. Ambedkar Gurukulam at various places in Srikakulam District"
Further details can be obtained from the O/o the Executive Engineer, APEWIDC, Srikakulam and viewed at https://tender.apeprocurement.gov.in or Phone No. 9490346222.
Sd/- B.Ramakrishna
Executive Engineer, A.P.E.W.I.D.C., Srikakulam.

నగదు సంచి కొట్టేసింది థార్ ముఠానే..!

నలుగురు నిందితుల గుర్తింపు

ఈనాడు, విజయనగరం: ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో మాయమైన రూ.67.90 లక్షల నగదు సంచి కేసు కొలిక్కి వస్తోంది. ఈ నెల 10న రాత్రి శ్రీకాకుళం నుంచి విజయవాడకు బస్సులో ప్రయాణిస్తున్న వ్యాపారులు జామి చంద్రశేఖర్, వి.వినోద్‌బాబుకు చెందిన నగదు సంచిని మధ్యప్రదేశ్‌లోని థార్ ప్రాంతానికి చెందిన నలుగురు వ్యక్తుల ముఠా కొట్టేసిందని ప్రాథమిక ఆధారాలతో పోలీసులు గుర్తించారు. దోపిడీ తర్వాత ముఠా సభ్యులు విజయవాడ చేరుకున్నారు. అక్కడి నుంచి స్వస్థలానికి వెళ్లినట్లు నగదు సంచిలోని ఎలక్ట్రానిక్ ఉపకరణాల సాంకేతిక పరిజ్ఞానం సాయంతో వారి లొకేషన్‌ను గుర్తించారు. ఈ నేపథ్యంలో పోలీసు బృందం సోమవారం సాయంత్రం థార్ చేరుకుంది. ఆ ముఠాలోని నలుగురి కదలికలపై కన్నేసిన మరో బృందం ఇతర ప్రాంతాల్లో జల్లెడ పడుతోంది. వారు చిక్కిన అనంతరం పథకం ప్రకారం ఇక్కడకు తీసుకొచ్చేలా పోలీసు అధికారులు అడుగులు వేస్తున్నారు.

దయ చూపండి.. ఇబ్బందులు తీర్చండి

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు అర్జీల వెల్లువ

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు సమస్య వివరిస్తున్న ఐటీడీఏ సీఆర్టీలు

టెక్కలి, న్యూస్‌టుడే: టెక్కలి సబ్‌కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నిర్ణీత గడువులోగా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు కార్యక్రమానికి రావాలని ఆదేశించినప్పటికీ పలు శాఖల సిబ్బంది హాజరు కాకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, డీఆర్‌డీఏ పీడీ కిరణ్ పాల్గొన్నారు. ★ సీతంపేట ఐటీడీఏ పరిధిలో అక్రమాలు జరిగాయని సీఆర్టీలుగా పని చేసిన కొందరు ఫిర్యాదు చేశారు. దీనిపై ఐటీడీఏ డీడీ అన్నందొరను కలెక్టర్ ప్రశ్నించగా ఆయన నీళ్లు నమిలారు. రెండు రోజుల్లో సమగ్ర నివేదిక అందజేసి సమస్య పరిష్కరించాలని.. పీవో తనను కలవాలని ఆదేశించారు. ★ టెక్కలి మండలంలో రైస్ మిల్లర్లు ధాన్యం కొనుగోలుకు కొర్రీలు వేస్తున్నారని, 8 కిలోల వరకు అదనంగా అడుగుతున్నారని మోదుగువలస, బన్నువాడకు చెందిన రైతులు వాపోయారు. ★ మూలపేట పోర్టు రహదారి నిర్మాణంలో అండర్ పాసేజీలు, బాక్స్ కల్వర్టుల నిర్మాణంలో సరైన జాగ్రత్తలు తీసుకోవాలని నంబాళ్లపేట, పిఠాపురం గ్రామస్థులు అర్జీ అందించారు. మారిటైం బోర్డు అధికారులకు సూచనలు చేయాలని ఆర్డీవోకు కలెక్టర్ ఆదేశించారు.

జిల్లా కేంద్రంలో 175 వినతులు..

కలెక్టరేట్(శ్రీకాకుళం), శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని జడ్పీ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో 175 వినతులు అందాయి. ఎస్‌డీసీ పద్మావతి, ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు తదితరులు అర్జీలు తీసుకుని సంబంధిత శాఖల అధికారులకు పంపారు. అత్యధికంగా రెవెన్యూ శాఖకు 53, డీఆర్‌డీఏకు 30 వినతులు వచ్చాయి. ● జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 46 అర్జీలు అందాయని ఆ శాఖ అధికారులు తెలిపారు. పలువురితో ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మత్తుతో భవిష్యత్తు చిత్తు

తప్పెటగుళ్లతో అవగాహన కల్పిస్తున్న కళాకారులు

రణస్థలం, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాల బారిన పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు, జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి, సంయుక్త కలెక్టరు ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ అన్నారు. డ్రగ్స్ నిర్మూలనకు నిర్వహిస్తున్న అభ్యుదయ సైకిల్ యాత్రలో భాగంగా రణస్థలంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో భారీ సభ నిర్వహించారు. పల్సర్ బైక్ పాట గాయకుడు రమణ, తప్పెటగుళ్ల కళాకారులు, లఘునాటికలు, యువకుల నృత్యాలతో మాదక ద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులకు జ్ఞాపికలు అందించారు.

సహ్యాద్రి సిందూర.. దిగుబడి భళిరా!

● హెక్టారుకు 55 క్వింటాళ్ల ఉత్పత్తి

● మధుమేహులకు ఎక్కువ ప్రయోజనం

పాలు పోసుకున్న వడ్ల గింజలు

సహ్యాద్రి సిందూర బియ్యం

శివమొగ్గ, న్యూస్‌టుడే: రైతన్నలకు ఓ కొత్త వరివంగడం లాభాల రుచిచూపించబోతోంది. కర్ణాటకలోని శివమొగ్గలో విస్తరించిన శివప్ప నాయక వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'సహ్యాద్రి సిందూర' రకం వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. సన్నగా, తేలికపాటి ఎరుపు వర్ణంలో ఉండే ఈ బియ్యంతో వండే అన్నం మధుమేహ సమస్యలు ఎదుర్కొనే వారికి ప్రయోజనకారి. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. ప్రయోగాత్మకంగా సహ్యాద్రి సిందూరను ఎక్కువ మంది రైతులకు చేర్చే లక్ష్యంతో ఎక్కువ వంగడాలను సిద్ధం చేస్తున్నామని కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి తెలిపారు. సహ్యాద్రి సిందూర ఎర్రగా ఉన్నప్పటికీ సోనా మసూరి తరహాలో సన్నగా ఉంటుంది. ఐదేళ్లలో విడుదల చేసిన జ్యోతి, బిళియ రకం వంగడాల జన్యువులు ఉపయోగించి, పలు ప్రయోగాల అనంతరం దీన్ని రూపొందించామని విశ్వవిద్యాలయంలో వరి పరిశోధన విభాగం డైరెక్టర్ డాక్టర్ దుశ్యంత్ కుమార్ తెలిపారు. ప్రతికూల పరిస్థితులు లేకపోతే 120 రోజుల్లోనే 55 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని వివరించారు. ప్రొటీన్, ఐరన్, జింక్, విటమిన్లు, యాంటీ ఆక్సైడ్లు ఎక్కువగా ఉంటాయి. ★ సాధారణ వరి సాగుకు అనువైన అన్ని నేలల్లోనూ సహ్యాద్రి రకం వరి పండించవచ్చని నిపుణులు చెబుతున్నారు. నాలుగు నెలల్లోనే కోతకు వచ్చే ఈ పంట.. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చు. శివమొగ్గలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతానికి విత్తన వరి అందుబాటులో ఉండగా.. భవిష్యత్తులో వాణిజ్య అవసరాలకూ సాగును ప్రోత్సహించనున్నారు.

బంతి సాగు చేయండి.. రాయితీ పొందండి

బంతి పంటపై రైతుకు అవగాహన కల్పిస్తున్న ఉద్యానశాఖ అధికారి కె.సునీత

జలుమూరు, న్యూస్‌టుడే: బంతి పంట అన్ని నేలల్లో ఎల్లప్పుడూ సాగు చేయవచ్చని ఉద్యానశాఖ అధికారి కత్తిరి సునీత తెలిపారు. మార్కెట్లో మంచి గిరాకీ ఉందని, ఆకర్షణీయమైన రంగుల్లో ఎక్కువ కాలం నిల్వ ఉండే రకాలు ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఆఫ్రికన్ బంతి రకాలకు డిమాండ్ ఉందని పసుపు, నారింజ రంగులో ముద్దగా ఉంటాయన్నారు. నారు పెంచేందుకు 15 సెంటీమీటర్లు ఎత్తు, ఒక మీటరు వెడల్పు మడులను ఏర్పాటు చేయాలి. ఎకరాకు పది టన్నుల పశువుల వ్యర్థాలు వేసి కలియదున్నాలి. ఎకరాకు 40 కిలోల నత్రజని, 80 కిలోల భాస్వరం, 80 కిలోల పొటాష్ ఎరువు వేసుకోవాలి. మొక్క నాటిన పది రోజుల తరువాత చివర్లు తుంచేయాలి. బంతి సాగు చేసే రైతుకు ఒక హెక్టారుకు రూ.20 వేల రాయితీ ప్రభుత్వం అందిస్తోందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉద్యానశాఖ అధికారి పేర్కొన్నారు.

120 రోజుల్లో కోతకు వచ్చే వరి విత్తనాలు ఇవే..!

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: అనువైన విత్తనాల ఎంపిక, కలుపు, తెగుళ్ల నివారణ, యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించడంపై ఆమదాలవలస కేవీకే సస్యపోషణ శాస్త్రవేత్త ఎస్.కిరణ్‌కుమార్ పలు సూచనలు చేశారు. రైతులు చరవాణిలో అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

? ప్రశ్న: మొక్కజొన్న రెండాకుల దశలో ఉంది. ఆకుల మీద బెజ్జాలు పడి కత్తిరించినట్లు కనిపిస్తున్నాయి. నివారణకు చర్యలు తెలపండి. -కె.ఆంజనేయులు, పొందూరు

☛ సమాధానం: కత్తెర పురుగు ఆశించింది. నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ అనే మందు 80 గ్రాములతో పాటు వేప నూనె ఒక లీటరు కలిపి మొక్క మొవ్వులో పడినట్లుగా పిచికారీ చేసుకోవాలి లేదా కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు ఎకరాకు 5 కిలోలు మొక్క మొవ్వులో పడినట్లుగా వేస్తే పీక పురుగు, కత్తెర పురుగు సమస్య ఉండదు.

? : వేరుశనగ వేసి 25 రోజులు దాటింది. ఆకులు జల్లెడాకుల్లాగా మారుతున్నాయి. నివారణకు చర్యలు చెప్పండి. -ఎస్.భాస్కరరావు, టెక్కలిపాడు

☛ : వేరుశనగలో పొగాకు లద్దెపురుగు ఆశించినప్పుడు మొక్కలోని ఆకుల ఈనెలను వదిలేసి మిగిలిన పత్రహరితం తినేస్తుంది. దీంతో ఆకులు జల్లెడ మాదిరిగా తయారవుతాయి. నివారణకు క్వినాల్‌ఫాస్ 500 మిల్లీ లీటర్లు లేదా క్లోరాంట్రినిలిప్రోల్ 60 మిల్లీ లీటర్లు ఒక ఎకరాకు సాయంత్రం వేళలో పిచికారీ చేసుకోవాలి.

? : రెండో పంటగా వరి సాగు చేయాలనుకుంటున్నాం. అధిక దిగుబడులు ఇచ్చే రకాలను తెలపండి. -ఎల్.నీలంనాయుడు, కొండవలస

☛ : రబీలో వరి పంట సాగు చేయాలనుకున్నప్పుడు 120 రోజుల్లో పంట కోతకు వచ్చే రకాలను ఎంపిక చేసుకోవాలి. ప్రధానంగా ఆర్ఎన్ఆర్ 15048, కేఎన్ఎం 1638, ఎంటీయూ 1153, 1156, బీపీటీ 3082 రకాల వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయి.

ఫోన్ కొట్టు.. సలహా పొందు

వచ్చే వారం సాగులో చీడపీడల నివారణ, కొత్త వంగడాలు, ఇతర సమస్యలపై ఆమదాలవలస వ్యవసాయ పరిశోధనా స్థానం సేద్య విభాగం శాస్త్రవేత్త డాక్టర్ బి.జ్యోతిబసు 7382110225 చరవాణి నంబరును సంప్రదించగలరు.

రైతేరాజు

కొబ్బరికి చేటు.. కొమ్ము పురుగు

కొమ్ము పురుగు ప్రభావంతో వింత ఆకారంలోకి మారిన కొబ్బరి చెట్టు మొవ్వు

లావేరు, న్యూస్‌టుడే: కొబ్బరి పంట పాలిట కొమ్ము పురుగు శాపంగా మారింది. ఒక్కసారి కొబ్బరి పంట మొవ్వులో చెరితే చెట్టు చనిపోయే వరకు వదలదు. దీని వల్ల చెట్టుపై భాగంలోని మొవ్వు వింత ఆకారంలోకి మారుతుంది. అలా వస్తే వృక్షం తొలగించాల్సిందే. ఏళ్ల తరబడి కష్టపడి పెంచిన చేతులతో నరికేయాలంటే అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. మొవ్వ పురుగు కనిపిస్తే తడి ఇసుకలో 4జీ గుళికలు కలిపి ఒక గుడ్డలో ఉంచి మొవ్వు భాగంలో కట్టాలి. గుళికలు వాసనకు పురుగు బయటకు వచ్చేస్తుందని రణస్థలం ఉద్యానవనశాఖ అధికారిణి టి.అమరేశ్వరి తెలిపారు. తల్లి పురుగును అరికట్టేందుకు తోటలో ఎర్రబుట్టలు ఏర్పాటు చేయాలని, పశువుల ఎరువులను తోటలో ఎక్కువ నిల్వ ఉంచొద్దన్నారు. ఉద్ధృతి ఎక్కువగా ఉంటే ఇమిడాక్లోప్రిడ్ 2 మి.లీ మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేస్తే పురుగు చనిపోతుందన్నారు.

పీపీపీ ముసుగులో ప్రైవేటీకరిస్తారా?

ప్రసంగిస్తున్న మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, చిత్రంలో తమ్మినేని సీతారాం, వైకాపా నేతలు

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం చేయడానికి కూటమి ప్రభుత్వం పీపీపీ విధానాన్ని తీసుకొచ్చిందని.. వైద్య కళాశాలలను ప్రైవేటీకరిస్తే పేదల హక్కులను కాలరాసినట్లేనని మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు విమర్శించారు. వైద్య కళాశాలలను ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ వైకాపా చేపట్టిన కోటి సంతకాల ప్రతులను ఆ పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపడంలో భాగంగా శ్రీకాకుళం నగరంలో సోమవారం ద్విచక్ర వాహనాలతో ప్రదర్శన నిర్వహించారు. దీనికి అనుమతి లేకపోవడంతో జీటీ రోడ్డులో పోలీసులు నాయకులను అడ్డుకోగా వాగ్వాదానికి దిగారు. అనంతరం టౌన్ హాల్లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ధర్మాన ప్రసంగించారు. పీపీపీ ముసుగులో వైద్య కళాశాలలను ప్రైవేటీకరించడం తగదన్నారు. ఆ పార్టీ సమన్వయకర్త కుంభా రవిబాబు, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, మాజీ సభాపతి తమ్మినేని సీతారాం తదితరులు పాల్గొన్నారు.

పోలీసులతో అప్పలరాజు వాగ్వాదం

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: వజ్రపుకొత్తూరు మండలం బెండిగేటు పైవంతెన సమీపంలో పోలీసులకు మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుకు సోమవారం వాగ్వాదం నెలకొంది. పీపీపీ విధానంలో వైద్య కళాశాలల నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణలో భాగంగా వైకాపా శ్రీకాకుళంలో సభ నిర్వహించింది. ఆ సభకు మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో వైకాపా శ్రేణులు ర్యాలీగా వెళ్లేందుకు ప్రయత్నించాయి. ర్యాలీకి అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు. 'పలాస మండలానికి ఐదు వాహనాలకు అనుమతిచ్చాం. బెండిగేటు పైవంతెన దగ్గర మందస, వజ్రపుకొత్తూరు మండలాలకు చెందిన మరో పది వాహనాలు పెట్టుకున్నారు. కుదరదని చెప్పాం. దానికి వాళ్లు రాద్ధాంతం చేశార'ని పోలీసులు తెలిపారు. అనంతరం పోలీసులు ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా వాహనాలు పంపించేశారు.

చికెన్ ధరలు

రకం	బ్యాగ్/లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	150	255	275

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

EENADU Classifieds

JOBS

సోంపేట TVS షోరూంలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్ మరియు టెక్నీషియన్స్ కావలెను. సంప్రదించండి Mob:8277151090, 9491994420.

శ్రీకాకుళం, నరసన్నపేట షాపింగ్ మాల్‌లో పనిచేయుటకు 18-35 వయస్సు యువతీయువకులు కావలెను. జీతం- 10,500-12,000. Ph: 9154296345, 9030588502

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయసు. యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

SECURITY GUARDS

వైగణేష్ సెక్యూరిటీ సంస్థలో విశాఖ స్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్ 150 మంది 8 గం|| డ్యూటీ. జీతం: 18815/- PF, ESI. సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11 మంది (Ex-Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం: 30000/- యూనిఫామ్-ఫ్రీ. ✆ 63091 17776.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

(c) eenadu

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

దళారులను నమ్మి మోసపోవద్దు

కవిటి పీఏసీఎస్ వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ అశోక్

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు ధాన్యం అమ్మకాల్లో దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అశోక్ అన్నారు. సోమవారం కవిటి పీఏసీఎస్ వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర ఇచ్చి ధాన్యం కొనుగోలు చేసి, 24 గంటల్లోనే వారి ఖాతాల్లోకి డబ్బులు జమ చేస్తుందని వివరించారు. రైతులు వారి పంటలను అమ్ముకోవడానికి దళారులను ఆశ్రయిస్తే మోసపోతారని హెచ్చరించారు. ఏవో పి.శ్రీదేవి, పీఏసీఎస్ అధ్యక్షుడు బాసుదేవు ప్రధాన్, తెదేపా మండలాధ్యక్షుడు పొందల కృష్ణారావు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు బెందాళం రమేష్, శ్రీనివాస రౌళో, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బి.చిన బాబు, ఏఎంసీ ఛైర్మన్ మణిచంద్ర ప్రకాష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకరించాలి

మందసలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గౌతు శిరీష

మందస, న్యూస్‌టుడే: పంచాయతీల్లో అభివృద్ధి పనులకు స్థానిక సంస్థల ప్రతినిధులు సహకరించాలని ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు. మందసలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ సెల్‌లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. 33 వినతులు స్వీకరించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులకు సర్పంచులు వ్యవహరిస్తున్న తీరుపై అసహనం వ్యక్తం చేశారు. గ్రామాల్లో పారిశుద్ధ్యానికి ప్రాధాన్యమివ్వాలని కార్యదర్శులకు సూచించారు. అంతకుముందు హరిపురం ఉన్నత పాఠశాల (+2లో) రూ.23 లక్షలతో నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించారు. ఎంపీడీవో వెంకటరమణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రగతిపథంలో నడిపిస్తాం

పలాస/గ్రామీణం, న్యూస్‌టుడే: పలాస-కాశీబుగ్గ జంటపట్టణాలు, పలాస మండలంలోని గ్రామాలను ప్రగతి పథంలో నడిపిస్తామని ఎమ్మెల్యే శిరీష అన్నారు. పలాస 20వ వార్డు శివాజీనగర్‌లో రూ.5. లక్షలతో సీసీ రోడ్డు, పలాస మండలం బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్లస్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ ప్రయోగశాలల నిర్మాణ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. అంతకుముందు పాఠశాల ఆవరణలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పురాధ్యక్షుడు బళ్ల గిరిబాబు, కమిషనర్ ఇ.శ్రీనివాసులు, విఠల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎం.శ్రీనివాసరావు, తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.కామేశ్వరరావు, కౌన్సిలర్ జి.సూర్యనారాయణ, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి జి.కృష్ణారావు పాల్గొన్నారు.

విద్యుత్తును పొదుపుగా వినియోగించండి

ప్రతి ఒక్కరూ విద్యుత్తును పొదుపుగా వినియోగించుకోవాలని పలాస డివిజన్ విద్యుత్తు శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.యజ్ఞేశ్వరరావు అన్నారు. ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం పలాస విద్యుత్తు ఉపకేంద్రం నుంచి కాశీబుగ్గ మూడు రోడ్ల కూడలి వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏడీఈ కృష్ణమూర్తి, పలాస, కాశీబుగ్గ, మందస జేఈలు వివేకానంద, నాగభూషణరావు, దినకర్, వజ్రపుకొత్తూరు ఏఈలు జి.వి.రమణ, గౌరీనాయుడు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పలాస

ఆ నలుగురి ఆవేదన

అంతిమయాత్రకు అంతులేని కష్టాలు

– న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

మనిషి మరణించిన తర్వాత ఆ దేహానికి ఆఖరి ఘట్టం శ్మశానంలోనే పూర్తి చేస్తారు. ఉబికి వస్తున్న దుఃఖాన్ని దిగమింగుకుని అంత్యక్రియలు నిర్వహించేందుకు వైకుంఠధామానికి వెళ్తున్న కుటుంబ సభ్యులకు దారంతా అసౌకర్యాలు వెక్కిరిస్తున్నాయి. ఆఖరి మజిలీలోనూ కష్టాలు తప్పడం లేదు. పలాస నియోజకవర్గంలో శ్మశానాలకు సరైన దారి లేని గ్రామాల ప్రజల అవస్థలపై కథనం...

పలాస మండలం బ్రాహ్మణతర్లా ఎస్సీ వీధి ప్రజలు శ్మశానానికి వెళ్లాలంటే పొలాల గట్లే దిక్కు. గట్లు మీద నుంచే అర కిలోమీటరు పైగా దూరం వెళ్లాల్సి ఉంటుంది. పంటలు పండించే కాలంలో శ్మశానానికి వెళ్లాలంటే వాళ్లు పడే బాధ ఆ దేవుడికే ఎరుక. వర్షాకాలంలో మృతదేహాన్ని గట్లు మీద నుంచి తీసుకెళ్లలేక, పొలంలో దిగలేక నానా అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే కనీస సదుపాయం కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ఇదీ పరిస్థితి..

● పలాస మండలంలోని బంటుకొత్తూరు, తర్లాకోట, దానగొర, కొరాంగి తాళభద్ర, తొసరాడ, లొత్తూరు, బ్రాహ్మణతర్లా ఎస్సీ వీధి వాళ్లకు శ్మశానానికి వెళ్లేందుకు తోవ లేదు. ● వజ్రపుకొత్తూరు మండలంలో గుణుపల్లి, డోకులపాడులోని మైనార్టీలకు, సీతాపురం, పెద్దబొడ్డపాడు, పూండి, మందస మండలంలోని కుసుమాల, లోహరిబంద, గొల్లలపాడు తదితర గ్రామాల్లో శ్మశానాలకు సరైన సౌకర్యాలు లేవు. ఈ గ్రామాల్లో మృతదేహాలను పొలాలు, గట్లు, తుప్పల్లోంచి శ్మశానాలకు తీసుకెళ్లాల్సిన దుస్థితి.

సమస్యలు పరిష్కరిస్తాం

ఏ ఏ గ్రామాల్లో శ్మశానాలకు సరైన సౌకర్యాలు లేవో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తాం. ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్లు వేస్తాం. ఏవైనా గ్రామాలకు భూ సమస్యలు ఉంటే రెవెన్యూ అధికారులతో మాట్లాడి ఆ సమస్యలనూ పరిష్కరిస్తాం. – శైలజ, డీడీవో, పలాస

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 8008574279 9063144707

సమస్య: ఇచ్ఛాపురం పుర పరిధి బెల్లుపడ చిన్నకొండవీధి కూడలిలో కల్వర్టుపై రంధ్రం ఏర్పడి, ప్రమాదకరంగా మారింది. - బి.రమణమూర్తిరెడ్డి, ఇచ్ఛాపురం

సమాధానం: పరిశీలించి, సమస్యను పరిష్కరించేందుకు కృషిచేస్తాం. - ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కవిటి, సోంపేట, న్యూస్‌టుడే: కవిటి మండలం రాజపురం ఉపకేంద్రం పరిధిలో భైరిపురం ఫీడర్ నందు మరమ్మతు పనుల నిమిత్తం వింధ్యగిరి, భైరిపురం గ్రామాలకు బుధవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని పలాస విద్యుత్తు శాఖ ఈఈ యజ్ఞేశ్వరరావు ఓ ప్రకటనలో తెలిపారు. ● హరిపురం విద్యుత్తు ఉపకేంద్ర పరిధిలో 11 కేవీ అంబుగాం ఫీడర్ పనులు నిర్వహిస్తున్నందున ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సోంపేట మండలం రాణిగాం, తాళ్లభద్ర తదితర గ్రామాలకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

విషకీటకాల సంచారం.. ప్రజల్లో భయం

ఎన్టీఆర్ కాలనీ నివాసాల వద్ద పనికిరాని మొక్కలు పెరిగాయి. కొండ దిగువున కాలనీ ఉండటంతో వన్యప్రాణులు, విషకీటకాలు సంచరిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. మొక్కలు తొలగించి, రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలని కోరుతున్నారు. కాలనీలో మౌలిక సౌకర్యాలు కల్పించే విషయమై కలెక్టరుకు నివేదిస్తామని పురాధ్యక్షురాలు రాజలక్ష్మి తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

మరమ్మతుల పేరిట ఇబ్బందులు

గ్రామీణ నీటిసరఫరాకు సంబంధించి పైపులు నిరంతరం మరమ్మతులకు గురవుతుండటంతో సూర్యవాసవీధి మూడురోడ్ల కూడలి నుంచి రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఏడాదికి నాలుగైదు సార్లు ఇక్కడ మరమ్మతుల పేరిట ఆటంకం కలిగిస్తున్నారు. పది అడుగుల వెడల్పు కూడా లేని రోడ్డుపై నాలుగడుగుల వరకు గోతులు తీసి నెలల తరబడి వదిలేస్తుండటంతో అవస్థలు తప్పడం లేదు. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఇబ్బందులు తొలగిస్తామని పంచాయతీ ఈవో ఎం.శాంతి కుమారి తెలిపారు. – న్యూస్‌టుడే, సోంపేట

పొదలు.. ఆపదలు

ఇచ్ఛాపురం పుర పరిధి మూడో వార్డు ఏఎస్‌పేట శివారులో పాత జాతీయ రహదారిపైకి ముళ్లపొదలు, పనికిరాని మొక్కలు పెరగడంతో పలువురు ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనదారులు రాత్రివేళ వీటిని గుర్తించలేక ఎదుట వాహనాన్ని తప్పించే క్రమంలో పొదల్లోకి వెళ్లి గాయపాలవుతున్నారు. ఈ పరిస్థితి మరో ఆరు చోట్ల ఉంది. పొదలు తొలగించేందుకు ప్రతిపాదించామని, అనుమతులు రాగానే పనులు చేస్తామని ర.భ.శాఖ ఏఈ విక్రమ్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

అడ్డుపెడుతున్నారు.. అడ్డగించండి

ఇచ్ఛాపురం సామాజిక ఆసుపత్రి ముఖద్వారం వద్ద కార్లు, ఇతర వాహనాలు నిలిపి ఉంచడంతో అక్కడికి వచ్చే రోగులు ఇబ్బంది పడుతున్నారు. ఆసుపత్రికి ఉన్న రెండు ద్వారాల్లో ఒకటి వాహనాలతో సహా రాకపోకలకు కేటాయించారు. రెండో దానిని నడిచివెళ్లే వారి కోసం వినియోగిస్తున్నారు. రెండో మార్గంలోనూ వాహనాలు నిలుపుతున్నారని రోగులు, బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ సమస్యను పరిశీలించి, చర్యలు తీసుకుంటామని సూపరింటెండెంట్ దేవేంద్రరెడ్డి అన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కీలక మార్గం.. అవస్థలమయం

ఇచ్ఛాపురం పుర పరిధి రత్తన్న నుంచి పాతాళేశ్వరాలయం, ఎన్టీఆర్ కాలనీలను కలిపే ముఖ్య రహదారి ఇది. బాహుదానదికి చేరాలన్నా ఇదే దారి. అలాంటి మార్గం కంకర రోడ్డుగా మిగిలిపోయింది. ఈ మార్గానికి ఇరువైపులా ఉన్న స్థలాలు ఎత్తుగా ఉండటంతో వాడుక, కొండనీరు రోడ్డుపైనే నిలిచిపోతోంది. సమస్యపై కమిషనర్ నల్లి రమేష్ స్పందిస్తూ, ఈ రోడ్డు కోసం గతంలోనే రూ.15 లక్షలు కేటాయించామని, సకాలంలో పనులు పూర్తిచేయక సగంలోనే రోడ్డు ఆగిందని, పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

అమరజీవి ఆశయసాధనకు కృషి చేద్దాం

పెద్ద ఎర్రగొండపుట్టుగలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

ఇచ్ఛాపురం గ్రామీణం, కవిటి గ్రామీణం, కంచిలి గ్రామీణం, వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రధానోపాధ్యాయుడు సుహాస్‌చంద్ పిలుపునిచ్చారు. ఎం.తోటూరు పాఠశాలలో పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభ్‌బాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కవిటి మండలం పెద్ద ఎర్రగొండపుట్టుగ, కంచిలి మండలం అర్జునాపురం ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు దేవదాస్, కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేశారు. ● ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బిలాయినగర్ క్యాంప్-1 రహదారి కూడలిలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ప్రవాసాంధ్రుల నివాళులర్పించారు.

ఎం.తోటూరులో పొట్టి శ్రీరాములు, సర్దార్ వల్లభాయ్‌పటేల్ చిత్రపటాలకు విద్యార్థుల నివాళి

సొమ్ములు ఇచ్చే వరకు ఆందోళన ఆగదు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ధర్నా చేసినప్పుడల్లా ఎవరో ఒకరు వచ్చి హామీ ఇచ్చి వెళ్లిపోతున్నారు తప్ప, తమ గోడు ఎవరూ పట్టించుకోవడం లేదని ఇచ్ఛాపురం తపాలా కార్యాలయంలో పొదుపు ఖాతాల్లో డబ్బులు కోల్పోయిన బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్ఛాపురం తపాలా కార్యాలయ ప్రధాన ద్వారం ముందు సోమవారం బాధితులు శిబిరాన్ని నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లోని బాధితులు పాల్గొని తపాలా అధికారుల తీరును దుయ్యబట్టారు. తమ సొమ్ములు ఇచ్చే వరకు ధర్నాలు చేస్తుంటామన్నారు. ఉద్యోగులు లోపలకు వెళ్లలేక, శిబిరంలో కుర్చీలకే పరిమితమయ్యారు.

తపాలా కార్యాలయం ముందు బాధితుల నిరసన

సాయంత్రం వరకు ఈ ధర్నా కొనసాగినా, అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. దీంతో మంగళవారం కూడా తపాలా విధులు అడ్డుకుంటామని బాధితులు స్పష్టం చేశారు.

అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలి

కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: గిరిజనుల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆరేంమ్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు భువనపురంలో పర్యటించి స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామానికి చెందిన దివ్యాంగురాలు ఖుషి నయనోకు అన్ని అర్హతలున్నా పింఛను రాకపోవడం దారుణమన్నారు. గిరిజనుల మహిళలకు పోషకాహారం అందించాలని కోరారు.

కార్పొరేషన్ అధ్యక్షుడిగా బాధ్యతల స్వీకరణ

బాధ్యతలు స్వీకరిస్తున్న శంకర్‌రెడ్డి

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్డిక సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ అధ్యక్ష బాధ్యతలను కొండ శంకర్‌రెడ్డి సోమవారం స్వీకరించారు. విజయవాడలోని కార్పొరేషన్ కార్యాలయంలో కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ జి.ఉషాదేవి సమక్షంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏపీ గౌడ కార్పొరేషన్ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి, కళింగ వైశ్య కార్పొరేషన్ అధ్యక్షుడు బోయిన గోవిందరాజులు, కోటేశ్వరరావులతోపాటు ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి రెడ్డిక ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు సన్మానం చేశారు.

వంటశాల ఏర్పాటుకు వితరణ.. హరిపురం (మందస), న్యూస్‌టుడే: తెలగగంగువాడ ప్రాథమిక పాఠశాలకు వంటశాల లేక నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిపై రాంపురం సర్పంచి పి.ధర్మారావు స్పందించారు. తాత్కాలికంగా రేకుల షెడ్డు ఏర్పాటుకు సోమవారం రూ.10 వేలు వితరణ చేశారు. ఆ నగదును ప్రధానోపాధ్యాయుడు బి.ఉపేంద్రకు గ్రామ పెద్దల సమక్షంలో సోమవారం అందజేశారు. గున్నయ్య పాల్గొన్నారు.

ఘనంగా చర్చి వార్షికోత్సవం

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఈదుపురం ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవ.డి.ఎలియా ఆధ్వర్యంలో సోమవారం మిని క్రిస్మస్ జరిపారు. ముఖ్య ప్రసంగికులుగా పాల్గొన్న ఏపీ రాష్ట్ర పాస్టర్స్ ఫెలోషిప్ కార్యదర్శి డా.డానియేలు పాల్ క్రిస్మస్ వర్తమానాన్ని అందించారు. సోంపేట చర్చి సంఘ కాపరి కొత్తపల్లి అబ్రహం, ఏపీ రాష్ట్ర వైకాపా క్రిస్టియన్ మైనారిటీ ప్రధాన కార్యదర్శి డా.ప్రతి అన్వేష్ పాల్గొని క్రీస్తు సందేశాన్ని వినిపించారు. పాస్టర్లు బీమ్ బెహరా, మురళి, ఆనంద్, సుధాకర్ పాల్గొన్నారు.

రింగుతిరుగుతోంది.. ఆటంకాల్లోనూ

– న్యూస్‌టుడే, పలాస క్రీడలు

టెన్నికాయిట్ క్రీడాంశంలో సిక్కోలు 'రింగు'మంటోంది.. ఓ వైపు అన్ని స్థాయిల పోటీల్లో విజేతలుగా నిలుస్తూనే.. మరోవైపు రాష్ట్ర, జాతీయ పోటీలకు ఆతిథ్యమిస్తూ ప్రత్యేకత చాటుకుంటోంది. ఈ విషయంలో పలాస మరింత ప్రాధాన్యత చూపడం విశేషం. వీటికి ఆటంకాలూ తోడుగా నిలుస్తున్నాయి. పల్లెల్లో, పాఠశాలల్లో రింగుమంటున్నా.. పాఠశాల క్రీడల సమాఖ్య (ఎస్‌జీఎఫ్) నుంచి ఈ క్రీడాంశాన్ని తొలగించడం ఆటగాళ్లలో ఆవేదన నింపింది. దీనిని అధిగమించాల్సిన అవసరముంది.

పలాస మైదానంలో ఫ్లడ్‌లైట్ల వెలుగులో సాధన చేస్తున్న క్రీడాకారులు

ప్రాభవమిలా

● మందస మండలం గోవిందపురానికి చెందిన సీహెచ్.అఖిల కటక్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో మిక్స్‌డ్ డబుల్స్‌లో రజతాన్ని సాధించి 'ప్రతిభ' పురస్కారం అందుకుంది. తర్వాత గుజరాత్ నేషనల్స్‌లో టీం ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం, మిక్స్‌డ్ డబుల్స్‌లో రజతం సాధించింది. ● పలాసకు చెందిన నివాస్‌పాత్ర్ కోల్‌కతా సబ్ జూనియర్ నేషనల్స్‌లో వ్యక్తిగత డబుల్స్‌లో, టీం ఛాంపియన్‌షిప్‌లో రజత పతకాలు కైవసం చేసుకుంది. ● పుదుచ్చేరి నేషనల్స్‌లో పలాసకు చెందిన తర్లాన లోకేశ్ టీం ఛాంపియన్‌షిప్‌లో పసిడి, వ్యక్తిగత డబుల్స్‌లో రజత పతకాలు సొంతం చేసుకున్నాడు. ● పుదుచ్చేరి నేషనల్స్‌లో పొందర జగదీష్‌పాత్ర్, అనకాపల్లి నేషనల్స్‌లో బొమ్మాళి సిద్ధార్థ రజతాలు సాధించారు. ఇంకా.. రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో పతకాలు సాధించిన క్రీడాకారులు చాలా మందే ఉన్నారు.

ఆతిథ్యం.. 2024లో జాతీయపోటీలకు పలాస తొలిసారిగా ఆతిథ్యమిచ్చింది. ఇదే ఏడాది పలాసతోపాటు వజ్రపుకొత్తూరు, పాతపట్నంలో రాష్ట్రపోటీలు జరిగాయి. 2010, 2019, 2022లో రాష్ట్రపోటీలకు పలాస, 2014లో సోంపేట వేదికలయ్యాయి. ఈ ఏడాది నవంబరులో మందస మండలం సొండిపూడిలో రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలు జరిగాయి.

కేరళ నేషనల్స్ కోసం.. ఈనెల 22 నుంచి కేరళలో జరగనున్న నేషనల్స్ జట్టు కోసం ఈనెల 13 నుంచి పలాసలో ఆంధ్రప్రదేశ్ బాలబాలికల జట్లకు శిక్షణ శిబిరం నడుస్తోంది. ఇందుకోసం వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులు మెలకువలు నేర్చుకుంటున్నారు.

ఎస్‌జీఎఫ్ నుంచి తొలగించడం బాధాకరం

టెన్నికాయిట్ క్రీడాంశాన్ని ఎస్‌జీఎఫ్ నుంచి తొలగించడం బాధాకరం. గతేడాది జాతీయపోటీల నుంచి తొలగించడంతో కేవలం రాష్ట్రపోటీలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈ ఏడాది రాష్ట్రపోటీల నుంచి కూడా తొలగించడంతో ఎంతో మంది క్రీడాకారులు ఆవేదన చెందుతున్నారు. – పి.తవిటయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ టెన్నికాయిట్ సంఘం

రైల్వే స్టేషన్ ప్రగతికి డీఆర్ఎంకు వినతి

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్‌లో పశ్చిమదిశలో అదనపు ముఖద్వారం ఏర్పాటు అవసరాన్ని వివరిస్తూ, ఖుర్దా రైల్వే డివిజన్ మేనేజర్‌కు వినతిని పంపించినట్లు డీఆర్‌యూసీసీ సభ్యుడు కట్టా సూర్యప్రకాశరావు తెలిపారు. ఆదివారం 'అమృత్ నిధులతో రయ్ రయ్' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనాన్ని జతపరుస్తూ వినతిని పంపించానన్నారు. డీఆర్ఎం స్పందిస్తూ, వినతిని సీనియర్ డివిజనల్ ఇంజినీరుకు పంపించి చర్యలు తీసుకోవాలని సూచించినట్లు సమాధానం పంపించారని సూర్యప్రకాశరావు పేర్కొన్నారు.

మహాసభల విజయవంతానికి పిలుపు

ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకు జరిగే సీఐటీయూ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా రైతు సంఘం కార్యదర్శి కె.మోహనరావు కోరారు. ఈ విషయమై సోమవారం మందసలో ప్రచారం చేపట్టారు. సీఐటీయూ మండల నాయకులు దేవేంద్ర, కేశవరావు, దిలీప్‌కుమార్ పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, మందస

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

సమావేశంలో మాట్లాడుతున్న జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన అభ్యర్థులు సత్తా చాటాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు ఆకాంక్షించారు. సోమవారం కవిటిలో మండలాధ్యక్షుడు నాగుల హరి బెహరా ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ అభ్యర్థుల గెలుపునకు అందరూ కృషి చేయాలని కోరారు.

మీ పిల్లలు ఎలా చదువుతున్నారు..?

తల్లిదండ్రులకు సూచనలు చేస్తున్న హెచ్ఎం

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్ష రాయబోతున్న విద్యార్థులు ఇళ్ల వద్ద ఎలా చదువుతున్నారో గమనించేందుకు ఉపాధ్యాయులు ఇంటింటి సందర్శన కార్యక్రమం చేపట్టారు. బెల్లుపడ, దానంపేట తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల ఇళ్లకు ప్రధానోపాధ్యాయుడు సూర్యారావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సోమవారం రాత్రి వెళ్లారు. ఈ నాలుగు నెలలు విద్యార్థికి ఏ పని అప్పగించొద్దని, చదువుకునేందుకు ప్రశాంత వాతావరణాన్ని కల్పించాలని, ఆహారం, నీరు విషయంలో శ్రద్ధ తీసుకోవాలని తల్లిదండ్రులకు పలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులు కామరాజు, సూర్యం, రాము, దీపక్‌కుమార్, పాపారావు పాల్గొన్నారు.

నిషేధిత వస్తువులపై పోలీసు నిఘా

సోంపేట, న్యూస్‌టుడే: సోంపేటలో పలు దుకాణాలు, రవాణా సామగ్రి తీసుకెళ్తున్న వాహనాలను పోలీసు జాగిలంతో తనిఖీలు నిర్వహించారు. హెచ్‌సీ సత్తిరాజు ఆధ్వర్యంలో పోలీసులు ఆర్టీసీ బస్టాండు, ఇతర ప్రాంతాల్లో నిషేధిత వస్తువుల రవాణాపై నిఘా పెట్టారు. గంజాయి, ఇతర మాదకద్రవ్యాల విషయంలో చిరువ్యాపారులు, రవాణాదారులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని అవగాహన కల్పించారు.

ప్రతిభకు అభినందన

ఇటీవల నియోజకవర్గ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి జిల్లాస్థాయికి అర్హత పొందిన కాశీబుగ్గ ఎస్ఎఫ్ఎస్ విద్యార్థులకు పాఠశాలలో సోమవారం అభినందించారు. ఈ క్రీడాకారులు సీనియర్ బాలికల షటిల్ బ్యాడ్మింటన్ డబుల్స్‌లో విజేతలుగా, సీనియర్ బాలుర వాలీబాల్‌లో రెండో స్థానంలో నిలిచారు. ఈ మేరకు ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు రాజ్‌కుమార్, పీఈటీలు ఎస్.వి.జోగారావు, వంశీ, ఉపాధ్యాయులు అభినందించారు. – న్యూస్‌టుడే, పలాస క్రీడలు

మాజీ ఎమ్మెల్సీకి నివాళి

ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం నిరంతర పోరాటం కొనసాగించిన మాజీ ఎమ్మెల్సీ షేక్ షాబ్జీ అడుగుజాడల్లో అందరూ నడవాలని యూటీఎఫ్ కంచిలి మండల నాయకులు పిలుపునిచ్చారు. షేక్ షాబ్జీ వర్ధంతి సందర్భంగా కంచిలిలో మండల శాఖ అధ్యక్షుడు మురళీ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధాన కార్యదర్శి పి.లక్ష్మణరావు, సీపీఎస్ జిల్లా కమిటీ సమన్వయకర్త నల్లాన రవి, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి

క్రీడా దుస్తుల పంపిణీ

పలాస మండలం బొడ్డపాడు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతూ క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులకు పలాస తెలుగు యువత అధ్యక్షుడు కిక్కర ఢిల్లీరావు సోమవారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. 40 మందికి రూ.20 వేల విలువైన దుస్తులను ప్రధానోపాధ్యాయుడు వీర్రాజు ఆధ్వర్యంలో అందజేశారు. పీడీ పద్మలోచన, గర్తం తులసీరావు, దుష్యంతు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

రహదారి ఆక్రమణలు తొలగించండి

పలాస, న్యూస్‌టుడే: పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో మొగిలిపాడులో రహదారుల ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేలా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం ప్రజాసమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. రోడ్డు ఆక్రమణకు గురవ్వడంతో రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని, అధికారులు స్పందించి వాటిని తొలగించాలని కమిషనర్ ఇ.శ్రీనివాసులకు వినతిపత్రం అందించారు.



పుర కమిషనర్ శ్రీనివాసులకు వినతిపత్రం అందిస్తున్న మొగిలిపాడు నివాసితులు

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852
మీ ప్రాంతంలో ఏ ప్రజాసమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యులదృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: నందిగాం మండలం నర్సిపురం గ్రామంలోని రక్షిత నీటి పథకం ట్యాంకు వద్ద మురుగునీరు నిలిచి పోయింది. దీంతో తాగునీరు పట్టుకునేందుకు వీలు లేకుండా పోయింది. సంబంధిత అధికారులు స్పందించాలి. - చిరంజీవి, స్థానికుడు

★ క్షేత్రస్థాయిలో పరిశీలించి, సిబ్బందికి తెలియజేస్తాం. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - కృష్ణారావు, పంచాయతీ కార్యదర్శి, నర్సిపురం
- న్యూస్‌టుడే, నందిగాం

టెక్కలి

• టెక్కలి • నరసన్నపేట • పాతపట్నం

ఘనంగా గ్రామోత్సవం

జలుమూరు, న్యూస్‌టుడే: శ్రీముఖలింగేశ్వరస్వామి గ్రామోత్సవం సోమవారం రాత్రి ఘనంగా జరిగింది. తెల్లవారుజామున సుప్రభాతసేవతో స్వామిని మేల్కొలిపి ఆలయ ధర్మకర్త పేరున అర్చకులు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ మూర్తులను ఊరేగించారు. దేవాదాయశాఖ సిబ్బంది, అర్చక సంఘం అధ్యక్షుడు శేషాద్రి వెంకటాచలం, భక్తులు పాల్గొన్నారు.

తిరువీధిలో పాల్గొన్న అర్చకులు, భక్తులు

పోటీతత్వం అలవర్చుకోవాలి

సంతబొమ్మాళిలోని కేజీబీవీలో 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో సోమవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. సమకాలీన అంశాలపై జరిగిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీతత్వం అలవర్చుకుంటేనే విజయాలు సాధించగలరని పాఠశాల ప్రిన్సిపల్ యు.లక్ష్మి అన్నారు. ఆర్.శ్రావణి (8వ తరగతి), వై.నిరోషా (9వ తరగతి), ఎస్.కావేరి (8వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకున్నారు. విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. - న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

ఆఖరి మజిలీలోనూ అవస్థలే..!

న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

టెక్కలిలోని ఇందిరా కూడలిలో సర్వే నంబరు 472/2లో 35 సెంట్ల విస్తీర్ణంలో శ్మశానవాటిక ఉంది. ఇది పట్టణ నడిబొడ్డున ఉండటంతో ఆక్రమణలకు గురైంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రక్షణ గోడతో పాటు మృతదేహాలను దహనం చేసేందుకు రెండు ప్లాట్‌ఫాంలతో కూడిన షెడ్డును నిర్మించారు. ఎత్తు తక్కువ ఉండటం, పొగ బయటకు వెళ్లేందుకు సదుపాయం లేకపోవడంతో మృతదేహాలను ప్రస్తుతం పక్కనున్న ఖాళీ స్థలంలోనే దహనం చేస్తున్నారు. మిగిలిన ప్రాంతాన్ని ఆటోల పార్కింగుకు వినియోగిస్తుండటంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

● చేరివీధి శివారున సర్వే నంబరు 170/1లో 1.35 ఎకరాల్లో స్వర్గధామం ఉంది. ఇది పాతజాతీయ రహదారికి రెండువైపులా విస్తరించి ఉంది. దీనిని సమీప ప్రాంతాల్లో భూములు కొనుగోలు చేసినవారు ఆక్రమించేస్తున్నారు. పశు కళేబరాలను అక్కడే పడేస్తుండటంతో దుర్వాసన వస్తోంది.

పట్టించుకునే వారే కరవు

డివిజన్ కేంద్రం టెక్కలిలోని మరుభూముల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. కుటుంబ సభ్యులనో, ఆప్తుల్నో కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్నవారికి ఆఖరి మజిలీలోనూ అవస్థలు తప్పడం లేదు. అరకొర సౌకర్యాలు, ముళ్లపొదలు, చెత్త పేరుకుపోయిన వాటికల్లోనే దహన సంస్కారాలు నిర్వహించాల్సి వస్తోంది. ఏళ్లుగా సమస్య వేధిస్తున్నా పట్టించుకునే నాథుడే కరవవుతున్నాడని పట్టణ వాసులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

❖ పట్టణం పేరు: టెక్కలి ❖ వీధులు: 150కి పైగా
❖ జనాభా: సుమారు 45 వేలు
❖ అధికారికంగా ఉన్న శ్మశానవాటికలు : 2
❖ ప్రజలు ఇతర చోట్ల వినియోగిస్తున్నవి : 5

అన్నిచోట్లా ఇబ్బందులే..

టెక్కలిలో చేరివీధి, ఇందిరా కూడలి, సైనికనగర్, అయ్యప్పనగర్, పెద్దబ్రాహ్మణ వీధి, జాతీయ రహదారిలో ఆదిఆంధ్రవీధి సబ్‌స్టేషన్ పక్కన ఖాళీ స్థలాలను కొన్ని దశాబ్దాలుగా శ్మశానవాటికలుగా వినియోగిస్తున్నారు. పట్టణ పరిధి పెరగడంతో నివాసగృహాలు వెలుస్తున్నాయి. ఆక్రమణల జోరూ అధికమవుతోంది. పొగ, ఇతర ఇబ్బందులతో స్థానికులు అభ్యంతరాలు తెలుపుతున్నారు. ఆయా స్వర్గధామాల్లో దాతల సహకారంతో బోర్లు తవ్వించి, షెడ్లు నిర్మించుకున్నారు. ప్రభుత్వం స్పందించి పట్టణ శివారు ప్రాంతాల్లో వీటికి ప్రత్యేక స్థలాలను కేటాయించి మౌలిక వసతులు కల్పించి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదిస్తాం

శ్మశాన వాటికల్లో ఆక్రమణల్ని ఉపేక్షించం. తక్షణమే సర్వేయర్లను పంపించి కొలతలు వేసి హద్దులు నిర్ణయిస్తాం. సమస్యను ఉన్నతాధికారులకు నివేదించి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - సత్యం, తహసీల్దార్, టెక్కలి

కలెక్టర్‌కు ఇత్తడి, కంచు వస్తువుల అందజేత

సారవకోట మండలంలోని బుడితి గ్రామానికి చెందిన కంచు, ఇత్తడి కార్మికులు, మాస్టర్ శిక్షకులు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌ను సోమవారం జిల్లా కేంద్రంలో కలిశారు. ఈ సందర్భంగా పలు వస్తువులను ఆయనకు అందించారు. అద్దాల రామకృష్ణ, కింతాడ బుజ్జి, కార్మికులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, సారవకోట

సర్వే సమగ్రంగా చేపట్టాలి

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: కుటుంబ, ఆర్థిక, సామాజిక, విద్య, ఉపాధి సమాచార సేకరణ సర్వే సమగ్రంగా చేపట్టాలని ఎంపీడీవో నర్సింహ ప్రసాద్ పండా కార్యదర్శులకు సూచించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో సిబ్బందికి ఒకరోజు అందించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

ప్రతిభ చూపారు.. ప్రశంసలు పొందారు

టెక్కలిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో సోమవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. సమకాలీన అంశాలపై జరిగిన క్విజ్ పోటీల్లో పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు ప్రతిభకు మెరుగులు దిద్దుకుంటేనే ఉన్నతస్థాయికి చేరుకోగలరని ప్రధానోపాధ్యాయుడు డి.దాశరథి అన్నారు. ఎం.హరిశ్చంద్రరావు (9వ తరగతి), ఆర్.హర్షవర్ధన్ (8వ తరగతి), జె.భరత్ (10వ తరగతి) తొలి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ఉపాధ్యాయులు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. - న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

ముట్టుకుంటే ముప్పే..!

కొత్తూరు మండల కేంద్రంలోని నేతాజీనగర్ కాలనీకి వెళ్లే మార్గంలో విద్యుత్తు తీగలు ఇళ్లను తాకుతున్నాయి. నిత్యం రద్దీగా ఉండే రహదారిలో పరిస్థితి ఇలా ఉండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని పలువురు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాలు జరగక ముందే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ట్రాన్స్‌కో ఏఈ లక్ష్మణరావు వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి, సమస్యను పరిష్కరిస్తామన్నారు. - న్యూస్‌టుడే, కొత్తూరు

గ్రిగ్స్ పోటీల్లో ప్రతిభ

ఛాంపియన్ షిప్ సాధించిన మడపాం విద్యార్థులు

నరసన్నపేట, న్యూస్‌టుడే: నియోజక వర్గ స్థాయి గ్రిగ్స్ పోటీల్లో మడపాం జి.ప.ఉన్నత పాఠశాల విద్యార్థులు వ్యక్తిగత ఛాంపియన్ షిప్ సాధించారు. ఇటీవల మబగాంలో ఈ పోటీలు నిర్వహించారు. సోమవారం పాఠశాలలో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యాయురాలు భారతి, పీడీ లక్ష్మణరావు పాల్గొన్నారు.

సాంకేతికతపై అవగాహన అవసరం

సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన అవసరమని పాతపట్నం పరిధి ప్రహరాజపాలెంలోని డా.బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ భార్గవి అన్నారు. విద్యాలయంలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో సోమవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 'విద్యార్థుల జీవితాలపై సెల్‌ఫోన్ ప్రభావం' అనే అంశంపై పిల్లలు ప్రసంగించారు. కె.నిఖిత (8వ తరగతి), బి.హాసిని (7వ తరగతి), బి.హరిత (7వ తరగతి) విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వారికి ప్రిన్సిపల్‌తో పాటు ఉపాధ్యాయులు ప్రమీల, నాగమణి, కల్పన, సంతోష్ బహుమతులు అందించారు. - న్యూస్‌టుడే, పాతపట్నం

అరుదైన శస్త్రచికిత్స

నరసన్నపేట, న్యూస్‌టుడే: స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో దంత వైద్యాధికారి రమేష్‌నాయుడు అరుదైన శస్త్రచికిత్స చేశారు. సోమవారం నరసన్నపేటకి చెందిన 75 ఏళ్ల వృద్ధురాలు నరసమ్మకు దవడలో కణితిని శస్త్రచికిత్స చేసి తొలగించారు. పేద ప్రజలు ప్రభుత్వాసుపత్రుల్లో సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు.

పొట్టి శ్రీరాములు ఆదర్శనీయుడు

పాతపట్నంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు, కూటమి నాయకులు

నరసన్నపేట, పోలాకి, నందిగాం, టెక్కలి పట్టణం, మెళియాపుట్టి, పాతపట్నం, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములు ఆదర్శనీయుడని వక్తలు పేర్కొన్నారు. సోమవారం ఆయన వర్ధంతి సందర్భంగా టెక్కలి, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల వ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు.

గురువాయూర్‌లో నృత్య ప్రదర్శన

టెక్కలి, న్యూస్‌టుడే: కేరళ రాష్ట్రం గురువాయూర్‌లోని ప్రఖ్యాత శ్రీకృష్ణ మందిరంలో టెక్కలికి చెందిన లలిత నాట్యాలయ బృందం సోమవారం ప్రదర్శన ఇచ్చింది. వీరి కూచిపూడి నృత్యం పలువురిని ఆకట్టుకుంది. లీక్లాస్ డిజిటల్ వరల్డ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాట్యాలయ గురువు శ్రీరాములు, శిష్యులు మనీషా, రాజేశ్వరి, మాధురి, జాహ్నవి, మాధవి, ప్రియాంక, సాయికుమార్ పాల్గొన్నారు.

అంతర్జాల కార్యశాల ప్రారంభం

టెక్కలి, న్యూస్‌టుడే: టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఆరు రోజుల పాటు నిర్వహించే అంతర్జాతీయ స్థాయి అధ్యాపక అభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం కళాశాల డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనలపై అధ్యాపకులను సన్నద్ధం చేసేందుకు శిక్షణ అందిస్తున్నామన్నారు. విదేశాలకు చెందిన ప్రముఖ సాంకేతిక నిపుణులు ఈ సదస్సులో వర్చువల్‌గా పాల్గొంటారని తెలిపారు. ప్రిన్సిపల్ ఏఎస్ శ్రీనివాసరావు, అశోక్‌కుమార్, జయమన్మథరావు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల పరిశీలన

నందిగాం, న్యూస్‌టుడే: ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద మంజూరైన ఇళ్ల స్థలాలను గృహ నిర్మాణ సంస్థ డివిజనల్ ఈఈ శంకరరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు పరిశీలించారు. సోమవారం మండలంలోని పెద్దబాణాపురం, ఆనందపురం, బోరుభద్ర, బడగాం పంచాయతీల్లో వారు పర్యటించారు. భాజపా నాయకుడు కొండాల జగన్నాథం ఉన్నారు.

పంచాయతీ ఏర్పాటుకు వినతి

జలుమూరు, న్యూస్‌టుడే: అంధవరం పరిధిలో ఉన్న జోగులపేట, గంగన్నపేట, రామదాసుపేట గ్రామాలను కలిపి కొత్త పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఆయా గ్రామస్థులు ఎంపీడీవో బి.చిన్నమ్మడును కోరారు. ఈమేరకు సోమవారం వినతిపత్రం అందించారు. ● ఆధార్ ప్రత్యేక డ్రైవ్ ఈనెల 16 నుంచి 20 వరకు, 22 నుంచి 24 వరకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

స్పెల్‌బీ పోటీలకు స్పందన

నరసన్నపేట, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం మండలస్థాయి స్పెల్‌బీ పోటీలు నిర్వహించారు. ఆరు నుంచి పదో తరగతి వరకు విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లాస్థాయి పోటీలకు పుష్ప, ప్రశాంతి, సమీర, జ్యోతి ప్రకాశ్, పూజిత ఎంపికయ్యారు.

ముందస్తు క్రిస్మస్ వేడుకలు

పాతపట్నం, న్యూస్‌టుడే: అంతరాబలో సోమవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మామిడి గోవిందరావును బోధకులు సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. క్రీస్తు బోధనలను ఆచరణలో పెట్టాలని సూచించారు. చర్చి అభివృద్ధికి రూ.20 వేలు ఆర్థిక సాయం అందించారు.

ధనుర్మాస ఉత్సవాలకు ఏర్పాట్లు

సారవకోట, న్యూస్‌టుడే: చీడిపూడి గ్రామ కొండపై కొలువైన కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ అర్చకుడు రామానుజాచార్యులు సోమవారం తెలిపారు. ఈ నెల 16 నుంచి వచ్చేనెల 14 వరకు ఉత్సవాలు జరుగుతాయని ఆయన చెప్పారు.

హెక్టారుకు రూ.20 వేల రాయితీ

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: ప్రభుత్వం బంతి సాగుపై హెక్టారుకు రూ.20 వేల వరకు రాయితీ అందిస్తోందని కేవీకే శాస్త్రవేత్త హరికుమార్, ఉద్యానశాఖ అధికారిణి సునీత పేర్కొన్నారు. సోమవారం చీపుర్లపాడు, లక్ష్మీపురం గ్రామాల్లో బంతి సాగును వారు పరిశీలించారు. రాయితీ వివరాల కోసం రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించాలని సూచించారు. వ్యవసాయ సహాయకురాలు సుప్రియ ఉన్నారు.

గేటుపేటలో గ్రామసభ

కొత్తూరు పంచాయతీ పరిధిలో ఉన్న గేటుపేట గిరిజన గ్రామాన్ని వెంకటాపురం పంచాయతీలో చేర్చాలంటూ గ్రామస్థులు విన్నవించారు. తమ గ్రామం నుంచి కొత్తూరు పంచాయతీకి సుమారు 17 కి.మీ. దూరంలో ఉండడంతో ఇక్కట్లు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. – న్యూస్‌టుడే, మెళియాపుట్టి

అంగన్‌వాడీ సిబ్బందే తొలి గురువులు

అంగన్‌వాడీ కార్యకర్తకు చరవాణి అందిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తి

పోలాకి, న్యూస్‌టుడే: చిన్నారులకు అంగన్‌వాడీ సిబ్బందే తొలి గురువులని ఎమ్మెల్యే బగ్గురమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం కత్తిరివానిపేట క్యాంపు కార్యాలయంలో పోలాకి, నరసన్నపేట పరిధిలోని కార్యకర్తలకు ప్రభుత్వం ఇచ్చిన చరవాణులను ఆయన పంపిణీ చేశారు. సమస్యలుంటే తెలియజేయాలన్నారు. ప్రాజెక్టు సీడీపీవో శోభారాణి పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థిని ప్రతిభ

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: స్థానిక కేజీబీవీ విద్యార్థిని అవంతిక జిల్లా స్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ చూపింది. దీంతో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చిన్నారికి అభినందనలు తెలిపారు. ప్రిన్సిపల్ రమ్య ఉన్నారు.

విద్యార్థులకు అభినందన

నరసన్నపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పోలాకి మండలం మబగాం ఉన్నత పాఠశాలలో ఈనెల 11 నుంచి 14 వరకు జరిగిన నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో బాడాం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. బాల బాలికల విభాగాల్లో బ్యాడ్మింటన్, టెన్నీకాయిట్, వాలీబాల్ పోటీల్లో సత్తా చాటడంతో హెచ్‌ఎం ఎం.జగదీశ్వరరావు, సర్పంచి డోల గోవింద సోమవారం వారిని అభినందించారు. పీఈటీ అరుణ కుమారి, సీఆర్పీ సాయి పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ.. వ్యక్తికి గాయాలు

పాతపట్నం: ప్రహరాజపాలెం వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఓ వ్యక్తి గాయాలపాలయ్యారు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పాతపట్నంకు చెందిన లోకేశ్వరరావు కోదూరు వెళ్తుండగా ఎదురుగా వస్తున్న కె.అఖిల్‌కుమార్ వాహనాన్ని ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. దీంతో లోకేశ్వరరావు తలకు గాయాలయ్యాయి.

పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతం చేయండి

జలుమూరు, న్యూస్‌టుడే: పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జలుమూరు, అచ్యుతాపురం, సైరిగాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఎం.సంధ్యారాణి, పూజారి సుజాత, పి.గురునాథరావు అన్నారు. పీహెచ్‌ల్లోని సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలతో సోమవారం వారు సమావేశం నిర్వహించారు. సీహెచ్‌వో పద్మావతి, హెచ్‌వో యు.చిన్నరాజులు పాల్గొన్నారు.

సామర్థ్యాలు పెంపొందించాలి

హిరమండలం: ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థుల్లో సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో కె.రాంబాబు అన్నారు. పాతహిరమండలం ప్రాథమిక పాఠశాలను సోమవారం ఆయన సందర్శించారు. ప్రధానోపాధ్యాయుడు ఎ.రమేష్ పాల్గొన్నారు.

కోటబొమ్మాళి చిన్నారుల ప్రతిభ

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ఆదివారం రాత్రి జరిగిన అంతర్రాష్ట్ర కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో కోటబొమ్మాళి చిన్నారులు సత్తాచాటారు. తేజేశ్వర్ రజతం, కాంస్యం, యోగేశ్వర్ రజతం, సిద్ధార్థ్ వెంకటేశ్, హేమస్వరూప్, మనోజ్ కాంస్యాలు సాధించారు. విజిలెన్స్ ఎన్‌ఫోర్సుమెంట్ అధికారి ప్రభాకరరావు విజేతలకు బహుమతులు అందజేశారు. శిక్షకుడు దుర్గారావు, నిర్వాహకులు పాల్గొన్నారు.

విజేతలకు జ్ఞాపికలు అందిస్తున్న విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ప్రభాకరరావు, నిర్వాహకులు

పచ్చదనం పరిరక్షణకు ముందడుగు

న్యూస్‌టుడే, పాతపట్నం

పాతపట్నం మండలం తెంబూరు గ్రామ యువత చేయి చేయి కలిపి పచ్చదనం పరిరక్షణకు ముందుకొచ్చారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టేందుకు సంఘటితంగా ఏర్పడ్డారు. మొక్కలు నాటడంతో పాటు వాటి చుట్టూ కంచెలు ఏర్పాటు చేస్తూ పెరుగుదలకు కృషి చేస్తున్నారు.

రెండేళ్లుగా కార్యక్రమాలు

గ్రామానికి చెందిన గణేష్ యూత్ ఆధ్వర్యంలో రెండేళ్ల కిందట శివాలయం రహదారిలో మొక్కలు నాటారు. ప్రస్తుతం అవి పెరిగి పెద్దయ్యాయి. మూడు నెలల క్రితం అసర్లసాగరం గట్టుకు ఇరువైపులా బాదాం, మద్ది, నేరేడు తదితర 200 మొక్కలు నాటారు. దాతల ఆర్థిక సాయంతో మొక్కలు చుట్టూ కంచెలు ఏర్పాటు చేశారు. సమీపంలో ఉండే గ్రానైట్ క్వారీ వాటర్ ట్యాంకు సాయంతో రోజూ మొక్కలకు నీరు పోస్తున్నారు. దీంతో పాటు రహదారికి ఇరువైపులా విద్యుద్దీపాలను ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా యువకులు పేర్కొన్నారు.

అసర్లసాగరం గట్టుపై తెంబూరు గ్రామ యువత నాటిన మొక్కలు

కరాటే పోటీల్లో సత్తా

హిరమండలం, న్యూస్‌టుడే: సుభలయ కాలనీ పాఠశాల విద్యార్థులు కరాటే పోటీల్లో ప్రతిభ చూపారు. ఈనెల 14న శ్రీకాకుళంలో జరిగిన జిల్లా స్థాయి 2వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఛాంపియన్‌షిప్‌లో సత్తాచాటారు. తనిష్క, యామిని, మానస, ఢిల్లేశ్వరి, చరిష్మా, లిఖిత, శ్రీలక్ష్మి, శరణ్య, కల్యాణి విజేతలుగా నిలిచారు. ప్రధానోపాధ్యాయురాలు ఎం.జయలక్ష్మి, శిక్షకుడు టి.సింహాచలం సోమవారం వారిని అభినందించారు.

గ్రామాల విభజనకు అవకాశం

హిరమండలం, న్యూస్‌టుడే: పంచాయతీల నుంచి గ్రామాల విభజనకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఎంపీడీవో ఆర్.కాళీప్రసాదరావు తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. దీనిపై పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించి, తీర్మాన ప్రతులను మండల పరిషత్తు కార్యాలయంలో అందించాలని ఈమేరకు పేర్కొన్నారు.

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

సత్తా చాటారు.. బహుమతులు సాధించారు



పాత శ్రీకాకుళంలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో సోమవారం ఈనాడు ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భాను శ్రీదాస్ (10వ తరగతి), జి.దేవాన్ష్ (8వ తరగతి), ఎం.రామ్‌చరణ్ (9వ తరగతి) వరుస స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. – న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

ప్రతిభ చూపారు.. పోటీల్లో రాణించారు

ఆమదాలవలస పట్టణంలోని శ్రీ వాణి విద్యానికేతన్ పాఠశాలలో సోమవారం ఈనాడు ఆధ్వర్యంలో 7, 8, 9, 10వ తరగతి విద్యార్థులకు ప్రతిభ పాటవ పోటీల్లో భాగంగా ఏర్పాటు చేసిన క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎస్. సౌజన్య (10వ తరగతి), పి. డేనిష్ వర్షన్ (9వ తరగతి), పి.వెంకటసాయి (9వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల యాజమాన్యం బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేసింది. – న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

తెరపై ఈనాడు

• మారుతి: రాజు వెడ్స్ రాంబాయి • కిన్నెర: అమరకావ్యం • శ్రీదేవి: అఖండ 2 • శ్రీరామ: డైవ్ • సన్ మూవీస్: మోగ్లీ • ఎన్‌వీపీ (రామలక్ష్మణ): అఖండ 2 • సూర్యమహల్: అఖండ 2 • సరస్వతి: ఆంధ్ర కింగ్ తాలూకా – న్యూస్‌టుడే, పాతబస్టాండ్

దొంగ అరెస్టు.. పొందూరు, పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు పట్టణం గాంధీ నగర్ కాలనీలో ఇటీవల బంగారం, వెండి దొంగతనం చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం జరజాపుపేట గ్రామానికి చెందిన అనపర్తి అప్పలస్వామి.. గాంధీనగర్‌లోని ఓ ఇంట్లో చోరీ చేశాడు. ఆదివారం రాత్రి అనుమానాస్పదంగా తిరుగుతుండటంతో పట్టుకుని విచారించగా నిజం అంగీకరించాడు. ఆరు తులాల బంగారం, 17 తులాల వెండి స్వాధీనం చేసుకుని, కారాగారానికి పంపించారు.

అమ్మో ఆ రోడ్డా..!

● అధ్వానంగా మారిన అలికాం- బత్తిలి రహదారి
● వరుస ప్రమాదాలతో వాహనదారుల్లో ఆందోళన

– న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం, సరుబుజ్జిలి

శ్రీహరిపురం వద్ద ఛిద్రమైన రహదారి

వైకాపా హయాంలో పాలకులు రోడ్లపై దృష్టి పెట్టకపోవడంతో రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. అలికాం-బత్తిలి మార్గంలో ఆమదాలవలస నుంచి సరుబుజ్జిలి, హిరమండలం వెళ్లే దారంతా పెద్ద పెద్ద గోతులు ఏర్పడి అధ్వానంగా మారడంతో ప్రయాణికులు ప్రయాణానికి భయపడుతున్నారు. ● పార్వతీశంపేట కూడలి వద్ద అక్టోబరు 20న రొట్టవలస గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంతో గోతుల్లో పడి వాహనం నియంత్రణ కోల్పోయి పడిపోవడంతో గాయాలయ్యాయి. ● నవంబరు 15న సరుబుజ్జిలికి చెందిన ఆటో శ్రీకాకుళం వెళుతుండగా ద్విచక్రవాహనాన్ని తప్పించబోయి గుంతలో పడటంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ● ఆమదాలవలస, సరుబుజ్జిలి రహదారి అధ్వానంగా మారడానికి ఇసుక లారీలే కారణం. అధిక లోడుతో రాత్రి పగలు తేడాలేకుండా పదుల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుండటంతో రోడ్డు ఛిద్రమైంది. ఒడిశా రాష్ట్రానికి వెళ్లేందుకు కూడా ఇదే మార్గమని, వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతాయని, కొత్తగా రోడ్డు వేయాలని లేదంటే మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

ఆమదాలవలస నుంచి సరుబుజ్జిలి వెళ్లే దారిలో గాజుల కొల్లివలస కూడలి, జొన్నవలస, మునగవలస, కృష్ణాపురం, సరుబుజ్జిలి మండలం రొట్టవలస, ఆదవరాబాద్, ముకళపేట, పురం కూడలి, షళంత్రి, కొత్తకోట, నక్కలపేట, అమ్మతలింగాన్నగరంతో పాటు పలు ప్రాంతాల్లోని రహదారి దారుణంగా తయారైంది.

'సరుబుజ్జిలి గ్యాస్ గోదాం నుంచి పెట్రోలు బంకు వరకు రహదారి నిర్మాణానికి ప్రభుత్వం రూ.12 కోట్లు మంజూరు చేసింది. ఆ ప్రాంతంలో 4 వరుసల రోడ్డు నిర్మిస్తాం. గోతులు పూడ్చేందుకు చర్యలు చేపడతాం.' అని ఆర్అండ్‌బీ డీఈ, గణపతిరావు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: శ్రీకాకుళం పాలకొండ ప్రధాన రహదారి తిమ్మాపురం, పార్వతీశంపేట కూడలి వద్ద తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి. – వరప్రసాద్, స్థానికుడు. సమాధానం: హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తాం. – ఎస్.బాలరాజు, ఎస్సై.

ఆమదాలవలస ? నాదాన పురం, నందగిరిపేట్లో రహదారి పైకి మెట్లు కడుతున్నారు. – రమణ, స్థానికుడు. ● పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – జాస్సన్, మున్సిపల్ ఏఈ, ఆమదాలవలస

నిర్మాణానికి నిధుల మంజూరు

స్పందనకు వందనం

రణస్థలం, న్యూస్‌టుడే: పిసినిలో వెల్‌నెస్ కేంద్రం నిర్మాణం అసంపూర్తిగా వదిలేశారు. 'ఈనాడు'లో అక్టోబరు 21న 'పిల్లర్లే మిగిలాయి' వార్తకు స్పందించి ప్రభుత్వం రూ.25 లక్షలు నిధులు మంజూరు చేసిందని ఏఈ అప్పన్న తెలిపారు.

వేణుగోపాలస్వామి సేవలో ఎమ్మెల్యే

గార మండలం శాలిహుండం కొండపై కాళీయమర్దన వేణుగోపాలస్వామిని ఎమ్మెల్యే గొండు శంకర్ దంపతులు సోమవారం దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు అనంతరం అర్చకులు వేదాశీర్వచనం పలికారు. శాలిహుండం సర్పంచి కొంక్యాణ ఆదినారాయణ, గుండ భాస్కరరావు, వెలమల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి, జనవరిలో నిర్వహించనున్న ఉత్సవ ఏర్పాట్లపై ధర్మకర్తతో చర్చించారు. – న్యూస్‌టుడే, గార (శాలిహుండం)

మధ్యలో ఆపేశారు



పొందూరు మండలం నందివాడ గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రం భవన నిర్మాణం మధ్యలో ఆగిపోయింది. వైద్యసేవలు అందక ఇబ్బందులు పడుతున్నామని గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా సమస్యను ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. – న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

కుక్కలు బాబోయ్

జీఆర్‌పురంలో కుక్కలు హల్‌చల్ చేస్తున్నాయి. కేకే కాంప్లెక్సు నుంచి ప్రశాంతనగర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీకి వెళ్లే ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నాయి. కుక్కల బెడద తగ్గించాలని వారంతా కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, రణస్థలం

అధ్వానం.. అవస్థలమయం

పొందూరు మండలం ఇల్లయ్యగారిపేట గ్రామంలో మురుగు కాలువ పూడికలతో నిండిపోయి అధ్వానంగా తయారైంది. పనికిరాని మొక్కలు పెరిగి మురుగు పోయే దారి లేకుండా మారింది. ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా కార్యదర్శితో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, పొందూరు

తాగునీరు అందించండి

ఆమదాలవలస మండలం కొత్తవలస గ్రామానికి తాగునీరు అందించాలని గ్రామస్థులు కోరారు. 10 ఏళ్లగా తాగునీటి పథకం మరమ్మతులకు గురి కావడంతో నీటికి ఇబ్బందులు పడుతున్నామన్నారు. తాగునీటి ట్యాంకు మరమ్మతులకు గురైందని పైపులైన్లు ఏర్పాటు చేసి ఇంటింటికీ కుళాయిలు వేసి త్వరలో తాగునీరు అందిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ పూర్ణమ్మ తెలిపారు. – న్యూస్‌టుడే,ఆమదాలవలస గ్రామీణం

మురుగు నిల్వ.. మోక్షం లేదా..!

సరుబుజ్జిలి మండలం షళంత్రి గ్రామంలో బ్రాహ్మణ వీధిలో రహదారిపై మురుగునీరు నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. నీరు వల్ల దోమల బెడద ఎక్కువగా ఉందన్నారు. వాడుకు నీరు సైతం అందులో కలుస్తోందన్నారు. పంచాయతీ విస్తరణాధికారి రామారావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

17న తూలుగులో విద్యుత్తు సమస్యలపై పరిష్కార వేదిక

గార, న్యూస్‌టుడే: ఈ నెల 17న గార మండలం తూలుగు ఉపకేంద్రం ఆవరణలో విద్యుత్తు వినియోగదారుల సమస్యలపై పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఏఈ కమల్‌హాసన్ తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వినతులు స్వీకరిస్తారని పేర్కొన్నారు.

క్రీడా పరికరాల పంపిణీ

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: యువత క్రీడల్లో మరింత రాణించాలని ఎమ్మెల్యే గొండు శంకర్ ఆకాంక్షించారు. మేరా యువభారత్ కార్యక్రమంలో భాగంగా తెదేపా కార్యాలయంలో సోమవారం 4 యువజన సంఘాలకు క్రీడా పరికరాలు అందజేశారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

నవోదయ నమూనా పరీక్షల్లో సత్తా

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: నవోదయ నమూనా పరీక్షలో ఆమదాలవలస మండలం పాత నిమ్మతొర్లువాడకు చెందిన బి. యోజిత్ రాష్ట్రంలో రెండో ర్యాంకు సాధించారు. నవంబర్ 30న హెచ్.వి.ఎన్ అకాడమీ అనకాపల్లి వారు నిర్వహించిన పరీక్షలు ప్రతిభ చాటాడు.

వేతనాలు పెంచండి

బూర్జ, న్యూస్‌టుడే: బూర్జ మండల కేంద్రంలో సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సిబ్బంది ప్రదర్శన చేపట్టారు. సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, వేతనాలు పెంచాలని అన్నారు.

పింఛనుదారుల దినోత్సవాన్ని విజయవంతం చేయండి

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఉపఖజానా కార్యాలయం ఆవరణలో 17న జరిగే జాతీయ పింఛనుదారుల దినోత్సవం పురస్కరించుకుని ఏర్పాటు చేయనున్న సమావేశాన్ని విజయవంతం చేయాలని విశ్రాంతి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి బొడ్డేపల్లి జనార్దనరావు అన్నారు.

మొక్కలు నాటిన ట్రిపుల్ ఐటీ విద్యార్థులు

ఎచ్చెర్ల: ఎచ్చెర్ల, షేర్‌మహ్మద్‌పురంలో సోమవారం ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం ప్రారంభించారు. తొలి రోజు సోమవారం స్థానిక సచివాలయ ప్రాంగణాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆర్జీయూకేటీ శ్రీకాకుళం క్యాంపస్ డైరెక్టర్ డా. కె.వి.జి.డి.బాలాజీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి సామాజిక బాధ్యత ఉండాలన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

బూర్జ: బూర్జ మండలంలోని కే.కే.రాజపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు జాతీయస్థాయి మోడ్రన్ పెంటాథాన్ పోటీలకు ఎంపికయ్యారు. కోడి రామ్మూర్తి క్రీడా ప్రాంగణంలో ఆదివారం జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో కలివరపు వాసుదేవరావు ప్రథమస్థానం, అండర్ 17 విభాగంలో కొరగంజి మహేష్ ద్వితీయ స్థానం, అండర్ 19 విభాగంలో బూరాడ ఉదయ్‌కుమార్ ద్వితీయ, గొట్టి కావ్య తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు.

కలిసి అభివృద్ధి చేద్దాం..

లావేరు, రణస్థలం, ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే

లావేరు మండలం జనసేన ప్రధాన కార్యాలయంలో పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కె. నాగబాబును సోమవారం ఎచ్చెర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గం అభివృద్ధికి పరస్పర అవగాహనతో కలిసి పని చేద్దామని పేర్కొన్నారు. ● ఆంధ్రరాష్ట్ర అవతరణకు నిరాహార దీక్ష చేపట్టిన పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కె.నాగబాబు అన్నారు. సోమవారం లావేరు జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే ఎన్. ఈశ్వరరావుతో కలిసి నివాళులర్పించారు. ● ఆమదాలవలస ఆర్యవైశ్య సంఘ నాయకులు డాక్టర్ పి.తాతయ్యలు, రామకృష్ణ, ఆత్మాకూరు రామకృష్ణలు ఆమదాలవలస కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పించారు.

విద్యుత్తు పొదుపుతో భావి తరాలకు మేలు

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: ప్రత్యామ్నాయ వనరులను వినియోగించుకుని విద్యుత్తు పొదుపు చేయాలని ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్.పద్మావతి సూచించారు. ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా సోమవారం జిల్లా పరిషత్తు కార్యాలయం నుంచి నగరపాలక సంస్థ కార్యాలయం వరకు చేపట్టిన ప్రదర్శనను ఈపీడీసీఎల్ ఎస్ఈ ఎన్.కృష్ణమూర్తితో కలిసి ఆమె ప్రారంభించారు. తొలుత పీఎం సూర్యఘర్ స్టాళ్లను సందర్శించారు. ఈఈ (టెక్నికల్) జి. సురేశ్, ఈఈ యోగీశ్వరరావు, డీఈఈ వెంకటేశ్వరరావు, ఏఈఈ సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

వైభవంగా ఆదిత్యుని కల్యాణం



మార్గశిర బహుళ ఏకాదశి సందర్భంగా అరసవల్లిలో సోమవారం సూర్యనారాయణస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆదిత్యాలయ ప్రధానార్చకుడు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో కనులపండువగా క్రతువు జరిగింది. ఈవో కేఎన్‌వీడీవీ ప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

నేడు నగరంలో అభ్యుదయం సైకిల్ యాత్ర

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలను ప్రజలకు దూరం చేయాలన్న లక్ష్యంతో నిర్వహిస్తున్న అభ్యుదయం సైకిల్ యాత్రను విజయవంతం చేయాలని డీఎస్పీ సీహెచ్ వివేకానంద కోరారు. శ్రీకాకుళం నగరంలోని డీఎస్పీ కార్యాలయంలో సోమవారం వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళవారం సింహద్వారం వద్ద నగరంలోకి ప్రవేశించనున్న యాత్ర డే అండ్ నైట్, రామలక్ష్మణ, సూర్యమహల్, జీటీ రోడ్డు, ఏడు రోడ్ల కూడళ్ల వరకు సాగుతుందని తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ నగరపాలకోన్నత మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభలో పెద్దఎత్తున పాల్గొనాలని ఆకాంక్షించారు.

అభివృద్ధి పనుల పరిశీలన

బూర్జ, న్యూస్‌టుడే: బూర్జ మండలంలోని పలు పంచాయతీల్లో జాతీయ ఉపాధి హామీ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను సోమవారం పంచాయతీరాజ్ ఏఈ చింతాడ మణికుమార్ పరిశీలించారు. అల్లెన, ఉప్పినివలస, కొరగాం, పెద్దపేట పంచాయతీల పరిధిలో రహదారి పనులతో పాటు తమ్మినాయుడుపేటలో పంచాయతీ భవన నిర్మాణ పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.

గంగాభగీరథపురంలో పనులను పరిశీలిస్తున్న మణికుమార్

ధర్మాన వ్యాఖ్యలు హాస్యాస్పదం

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: 'రాష్ట్రంలో భూదందాలు చేసిందెవరో ప్రజలకు తెలుసు. వైకాపా పాలనలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఆయా సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ మంత్రి ధర్మాన అనుచిత వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉంది' అని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ వ్యాఖ్యానించారు. తెదేపా జిల్లా కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ధర్మాన విమర్శలను తిప్పికొట్టారు.

ఆసుపత్రి ప్రాంగణంలో అన్యమత వేడుకలా?

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో అనుమతి లేకుండా అన్యమత వేడుకలు, ప్రార్థనలు ఎలా నిర్వహిస్తారని బజరంగ్ దళ్ జిల్లా సంయోజక్ కొయ్యాన కిరణ్‌కుమార్ ధ్వజమెత్తారు. సర్వజనాసుపత్రి ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన వేడుకలను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులు, విద్యా సంస్థలు, కార్యాలయాల్లో మత ప్రచారం, కార్యక్రమాలు నిర్వహించకూడదని ఉత్తర్వులు ఉన్నప్పటికీ నిబంధనలు ఉల్లంఘిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నిర్వాహకులకు, బజరంగ్ దళ్ ప్రతినిధులకు మధ్య వాగ్వాదం చోటుచేసుంది. రెండో పట్టణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కార్యక్రమాన్ని నిలిపివేయడంతో వివాదం సద్దుమణిగింది.

నేటి నుంచి దేవాలయాల్లో ధనుర్మాసోత్సవాలు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని పలు దేవాలయాల్లో మంగళవారం ధనుర్మాసోత్సవాలు ప్రారంభం కానున్నాయి. పాలకొండ రోడ్డులోని కోదండ రామాలయంలో నెల రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నారు. పీఎన్ కాలనీలోని నారాయణ తిరుమల, డీసీసీబీ కాలనీ, చిన్నబజారులోని వేంకటేశ్వర స్వామి ఆలయాలు, బ్యాంకర్స్ కాలనీలో శివబాలాజీ ఆలయం, అరసవల్లి రహదారిలో రమ్యతిరుమల, మొండేటి వీధిలో వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో ఉత్సవాలు నిర్వహించనున్నారు. కొన్నా వీధిలో, బలగలో ధనుర్మాస మేలుకొలుపులు, భజనలు జరుగుతాయి.

భాషా పరిరక్షణకు ఏఐ

భాషా బోధకుడు అప్పలనాయుడుకు ప్రశంసా పత్రం అందజేస్తున్న కళాశాల సిబ్బంది

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: భాషా పరిరక్షణకు కృత్రిమ మేధ (ఏఐ) అద్భుతంగా ఉపయోగపడుతుందని మునసబుపేట గాయత్రి కళాశాల ప్రిన్సిపల్ కేవీవీ సత్యన్నారాయణ అన్నారు. సోమవారం కళాశాల తెలుగు విభాగం నిర్వహించిన ఇంటర్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. భాషా బోధనలో కృత్రిమ మేధ వినియోగంతో విద్యార్థుల్లో జ్ఞానాత్మక సృజన అలవడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వక్త, భాషా బోధకుడు అప్పలనాయుడిని సత్కరించి ప్రశంసాపత్రం అందజేశారు. తెలుగు విభాగాధిపతి భమిడిపాటి గౌరీశంకర్, కార్యక్రమ సమన్వయకర్త మధు తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్ ప్రారంభం

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: వినియోగదారులకు ఉపయోగపడేలా కూరగాయల మార్కెట్‌ను ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సోమవారం పట్టణంలో రూ. 39.65 లక్షలతో నూతన కూరగాయల మార్కెట్‌ను ప్రారంభించారు. పట్టణం మధ్యలో, రైల్వేస్టేషన్, బస్‌స్టేషన్‌కు సమీపంలో ఉన్న ఈ మార్కెట్ ప్రజలకు, వినియోగదారులకు ఉపయుక్తంగా ఉంటుదన్నారు.

● పోషక విలువలతో కూడిన ఆహారం తినడం ముఖ్యమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సోమవారం మున్సిపల్ హైస్కూల్ లక్ష్మీనగర్ పాఠశాలలో అక్షయపాత్ర ఆధ్వర్యంలో పోషకాహారం పంపిణీ చేశారు.

షాబ్జీ ఆశయాలు కొనసాగిద్దాం

షాబ్జీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న యూటీఎఫ్ నాయకులు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: యూటీఎఫ్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు షేక్ షాబ్జీ ఆశయాలను కొనసాగిద్దామని సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి ఎస్.కిశోర్‌కుమార్ అన్నారు. షేక్ షాబ్జీ వర్ధంతి సందర్భంగా యూటీఎఫ్ కార్యాలయంలో సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసే దిశగా యూటీఎఫ్ కార్యకర్తలు పిల్లలకు నాణ్యమైన విద్య అందించడమే నిజమైన నివాళి అన్నారు. సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బి.శ్రీరామ్మూర్తి, కోశాధికారి సూర్యప్రకాశరావు, గొంటి గిరిధర్, అన్నాజీరావు, రవికుమార్, ఉమా భాస్కర్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డుకు సత్కారం

ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసు విభాగంలో హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న పి.సన్యాసిరావును సోమవారం ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి సత్కరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేసి ఆయన సేవలను కొనియాడారు. పోలీసు కార్యాలయం పరిపాలనాధికారి గోపీనాథ్, రిజర్వ్ ఇన్‌స్పెక్టరు కేవీ రమణ పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తా విభాగం

రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో సత్తా

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: ఈ నెల 13, 14 తేదీల్లో విజయవాడలో నిర్వహించిన 9వ ఎలైట్ సీనియర్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. 10 మంది బాక్సర్లు పాల్గొనగా స్వర్ణం, మూడు రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. ఓవరాల్‌గా రన్నర్స్‌గా జిల్లా క్రీడా బృందం నిలిచింది. బంగారు పతకం సాధించిన పి.విశ్వేశ్వరరావు ఈ నెల 31 నుంచి ఉత్తరాఖండ్‌లో నిర్వహించనున్న జాతీయ పోటీల్లో పాల్గొననున్నాడు. శ్రీకాకుళం నగరం శాంతినగర్ కాలనీలోని జిల్లా క్రీడాభివృద్ధి కార్యాలయంలో సోమవారం క్రీడాకారులను కోచ్ ఉమామహేశ్వరరావు, టీం ఆర్గనైజర్ రాజీవ్‌లను డీఎస్‌డీవో మహేశ్‌బాబు అభినందించారు.

విజేతలను అభినందిస్తున్న ప్రిన్సిపల్ అప్పలనాయుడు

జీజీహెచ్ విద్యార్థుల ప్రతిభ

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: అంతర్ వైద్య కళాశాలల కబడ్డీ పోటీల్లో శ్రీకాకుళం నగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాల (జీజీహెచ్) విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. డా.ఎన్టీఆర్ వైద్య కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన 27వ అంతర్ కళాశాల క్రీడా పోటీల్లో జీజీహెచ్ పురుషుల కబడ్డీ జట్టు ద్వితీయ స్థానం సాధించింది. విజేతలను ప్రిన్సిపల్ డా.ఎస్.అప్పలనాయుడు, పీడీ డా.బి.గౌరినాయుడు, క్రీడా మండలి సభ్యులు డా.ఎల్ ప్రసన్నకుమార్, డా.ఎస్.నరసింహామూర్తి, వైస్ ప్రిన్సిపల్ డా.నాగేంద్రనాయుడు అభినందించారు.

అక్కడ జాగ్రత్త.. ఆదమరిస్తే అంతే..!

–న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం, సరుబుజ్జిలి, బూర్జ

ఆమదాలవలస మండలం అక్కులపేట- ఉప్పినివలస వద్ద మలుపు

ఆమదాలవలస మండలం నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే రహదారుల్లో భారీ మలుపులు ప్రమాదానికి కారణమవుతున్నాయి. అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తుతోందని వాపోతున్నారు. ● ఆమదాలవలస నుంచి పాలకొండ వెళ్లే దారిలో బొబ్బిలిపేట, లక్ష్ముడుపేట, తిమ్మాపురం, అక్కులపేట, మండాది, ఈసర్లపేట ప్రాంతాల్లో మలుపుల్లో ప్రమాదాలు సంభవించిన ఘటనలు ఉన్నాయి. ● ఆమదాలవలస నుంచి హిరమండలం మార్గం పరిశీలిస్తే కృష్ణాపురం, పార్వతీశంపేట, జొన్నవలస, దన్నానపేట, పాలిటెక్నిక్ కళాశాల మునగవలస, రాధాకృష్ణాపురం, గాజులకొల్లివలసలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ● వేగ నిరోధకాలు, హెచ్చరిక బోర్డులు లాంటివి అధికారులు ఏర్పాటు చేయకపోవడంతో ఆదమరిచి వాహనాలు నడుపుతున్నారు. అధికారులు ఇప్పటికైనా సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

● మొక్కలు, పొదలు పెరిగిపోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు దగ్గరకు వచ్చేంత వరకు కనిపించడం లేదు. దీంతో వాహనాలు ఎదురెదురుగా దగ్గర వచ్చేసరికి సమన్వయం కోల్పోయి ఢీకొట్టే పరిస్థితి నెలకొంటోంది.

'రహదారుల్లో మలుపులు వద్ద పెరిగిన మొక్కలు తొలగిస్తున్నాం. హెచ్చరిక బోర్డులు అన్ని చోట్ల త్వరలో ఏర్పాటు చేస్తాం.' ఆర్అండ్‌బీ డీఈ తెలిపారు.

21న రాజమహేంద్రవరంలో గోదావరి కవితా తరంగాలు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: వందేమాతరం గేయం 150 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా విశ్వసాహితీ కళావేదిక నిర్వహిస్తున్న కవి సమ్మేళనం కరపత్రాన్ని సోమవారం ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారని విశ్వసాహితి ప్రతినిధులు మండల గణస్వామి, ఆదినారాయణ, జె. శరత్ బాబు ఓ ప్రకటనలో తెలిపారు. తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చే పలువురు కవులతో గోదావరి కవితా తరంగాలు పేరిట కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

CHANGE OF SURNAME

I, PUJARI USHARANI @ USHA RANI Ponnada, W/o Pujari Anantha Rao, Hindu, Aged about 49 Yrs, R/o: D. No. 1-725, B.C. Colony, Ragolu Village, Srikakulam Mandal & Dist, A.P. hereby confirm that previous to my marriage my Name was "USHA RANI PONNADA", D/o Jagannadham and after marriage with Pujari Anantha Rao my surname was changed as "PUJARI USHARANI" as per Hindu Marriage customs. Both the names PUJARI USHARANI and USHA RANI PONNADA one and the same and belongs to me. By P. USHA RANI

(c) eenadu

ఈనాడు తిరుపతి

మంగళవారం డిసెంబరు 16, 2025 5

కన్నీటి మేట

ఈ ఏడాది సాగు.. గగనమే

చిత్రంలోని రైతు పేరు శ్రీనివాసులనాయుడు. కేవీబీపురం మండలం కళత్తూరు రెవెన్యూ పరిధిలో 14 ఎకరాల పొలంలో వరద సృష్టించిన బీభత్సానికి ఇసుక మేట వేసింది. ఎకరాకు రూ.లక్ష వెచ్చించి పొలాలు యథాస్థితికి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. పొలం చుట్టూ రూ.4 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన రాళ్ల కంచె, మూడు మోటార్లు, విద్యుత్తు నియంత్రికలు ఎక్కడ ఉన్నాయో ఇప్పటికీ జాడలేదు. ఇలాంటి కష్టాల కన్నీటిగాథలు కళత్తూరు, పాతపాళ్లెం, ఎస్ఎల్‌పురం, ఒళ్లూరు గ్రామాల్లో వందలసంఖ్యలో ఉన్నాయంటే అతిశయోక్తికాదు.

కేవీబీపురం, న్యూస్‌టుడే: రాయలచెరువు గండి రైతుల కంట కన్నీటి ఇసుక మేటలు నింపింది. చెరువు కింద ఆయకట్టు 1200 ఎకరాలే అయినప్పటికీ అనధికారికంగా మరో 200 ఎకరాలు సాగు చేస్తున్నారు. గండిపడి 38 రోజులు పూర్తవుతున్నా సాధారణ స్థితికి చేరుకోక సుమారు 874 మంది రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. పంటపొలాల్లో నిండిన ఇసుక, బండరాళ్లు, వ్యర్థాలను తొలగించేందుకు కొంతమంది ఉపక్రమించే ప్రయత్నం చేస్తున్నప్పటికీ ప్రయోజనం కనిపించడం లేదు. రెండు నుంచి నాలుగు అడుగుల మేర పేరుకుపోవడంతో జీవనం దుర్భరంగా మారనుంది. బతుకుదెరువుకు వలసలు తప్పవని కన్నీటి పర్యంతమవుతున్నారు. ప్రభుత్వమే ఇసుక, రాళ్లు, వ్యర్థాలను తొలిగిస్తే తమకు బాసటగా నిలిచినట్లు ఉంటుందని కర్షకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

త్వరలో చేయూత? రైతులకు నెలరోజుల్లో ప్రభుత్వం చేయూతనిస్తుందని ఇటీవల కలెక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఇప్పటి వరకు పశువులు, ఇళ్ల మరమ్మతులకు ప్రభుత్వం అందించిన సాయాన్ని పంపిణీ చేశామన్నారు. పంటనష్టంపై సర్వేలు పూర్తయిన వెంటనే బాధితులను సాయం అందుతుందన్నారు.

కాలనీలా.. కారడవులా?

తిరుపతి నుంచి చిత్తూరుకు వెళ్లే మార్గంలో చంద్రగిరి మండలం ముంగిళిపట్టు కొత్తపల్లి వద్ద పదివేల మందికి పైగా లబ్ధిదారులకు గత ప్రభుత్వం ఇళ్లస్థలాలు కేటాయించింది.. కొండ పక్కనే నిర్మాణాలు చేపట్టగా వాటిలో చాలా ఇళ్లు పునాదులు దాటలేదు.. నాసిరకం నిర్మాణాలతో శిథిలావస్థను తలపిస్తున్నాయి.. ప్రస్తుతం ఇవి గడ్డి, చెట్లతో చిట్టడవిని తలపిస్తున్నాయి. మనుషులు నివసించని చోట ఇస్తే ఇళ్లు ఎలా కట్టుకోవాలని స్థానికులు వాపోతున్నారు. - **ఈనాడు, తిరుపతి**

ఎరువులున్నా ఎదురీత

■ మితిమీరిన రాజకీయ జోక్యంతో కొందరి వద్దే నిల్వలు

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: యూరియా పంపిణీపై ఖరీఫ్‌లో ఎదురైన ఉదంతాలతో ఈసారైనా అధికారులు మేలుకుంటారని భావించినా కళ్లు తెరవలేదు. ఫలితంగానే ఇప్పుడు పొలాల చుట్టూ తిరగాల్సిన కర్షకులు దుకాణాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా రైతులకు ఫోన్లు చేసి వారి అభిప్రాయాలు తెలుసుకోగా ఎరువుల లభ్యతలో తిరుపతి 18వ, చిత్తూరు 26వ స్థానంలో నిలిచింది.

తిరుపతి జిల్లాలో అక్టోబరు- డిసెంబరు వరకు అవసరం (టన్నుల్లో) : **37,976**

అందుబాటులో ఉన్నది : **36,630**

అక్టోబరు నుంచి డిసెంబరు 15 వరకు విక్రయించింది : **29,024**

కృత్రిమ కొరత సృష్టిస్తూ

● జిల్లాలోని హోల్‌సేల్ ఎరువుల వ్యాపారుల వద్ద సరిపడా నిల్వలున్నా వారు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారు. మరోసారి వస్తుందో రాదో అని చెబుతూ రిటైల్‌గా కొద్ది మొత్తంలోనే అమ్ముతున్నారు. దాంతో వారు రైతులకు ఇదే విషయం చెబుతున్నారు.

సర్వే

మీ అవసరాలకు తగిన ఎరువులు ఉన్నాయా?		
జిల్లా	ఉన్నాయి	లేదు
తిరుపతి	46.4	53.6
చిత్తూరు	30.6	69.4

నాణ్యంగా ఉన్నాయా?		
జిల్లా	నాణ్యమే	లేదు
తిరుపతి	68.1	31.9
చిత్తూరు	49.4%	50.6%

● ఈ నేపథ్యంలోనే అన్నదాతలు ఆలస్యం చేస్తే మళ్లీ దొరుకుతుందో లేదోనని భావించి మూడు-నాలుగు బస్తాలు ఇంట్లో ఉంచుకుంటున్నారు.

● చిత్తూరు జిల్లాలో జనవరి నుంచి రబీ ఊపందుకుంటుంది. ఇప్పుడు పెద్దగా డిమాండ్ లేకపోయినా ముందు జాగ్రత్తగా కొందరు నిల్వ చేసుకుంటున్నారు. అదేబాటలో మిగతా రైతులూ వెళ్తున్నారు. ఫలితంగా ఎరువుల లభ్యతలో చిత్తూరు చిట్టచివరి స్థానంలో ఉంది. తిరుపతిలోనూ ఇదే పరిస్థితి.

ఆర్ఎస్‌కేలలో ఇవ్వకుండా

☛ ఏ మండలానికి ఎంత యూరియా అవసరమో ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చి ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాల్సిన అధికారులు ఈ విషయాన్ని పట్టించుకోవడంలేదు. ☛ క్షేత్రస్థాయిలోని ఆర్ఎస్‌కేల్లో పంపిణీ సక్రమంగా లేదు. కొందరు సిబ్బంది నిల్వలున్నా లేవని తిప్పిస్తున్నారు. జిల్లా, నియోజకవర్గ కేంద్రాలకు సమీపంలో ఇలాంటి దుస్థితి నెలకొంది. ☛ ఉదాహరణకు యాదమరి మండలంలోని అన్నదాతలను ఆర్ఎస్‌కేల సిబ్బంది చిత్తూరుకు పంపిస్తున్నారు. ఏర్పేడులోని రైతులను శ్రీకాళహస్తికి వెళ్లాలని సూచిస్తున్నారు.

మావాడొస్తాడు.. నాలుగు బస్తాలివ్వండి

వీటికితోడు రాజకీయ జోక్యం అధికంగా కనిపిస్తోంది. తిరుపతి జిల్లాలో ఎకరా వరి సాగుకు మూడు బస్తాలు ఇస్తామని అధికారులు చెప్పారు. స్థానిక ప్రజాప్రతినిధులను రైతులు ఆశ్రయిస్తుండటంతో మావాడొస్తాడు.. నాలుగు బస్తాలు ఇవ్వండని సులభంగా చెప్పేస్తున్నారు. ఖరీఫ్‌లో కుప్పం, పుంగనూరులో ఈ పరిస్థితి తలెత్తగా ఇప్పుడు శ్రీకాళహస్తి, గూడూరు, వెంకటగిరిలో నెలకొంది.

హెల్మెట్ ఉంటేనే ఇంధనం

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: శిరస్త్రాణ ధారణ ద్విచక్ర వాహనదారుల బాధ్యతని కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు పేర్కొన్నారు. నో హెల్మెట్.. నో పెట్రోల్ అమలులో భాగంగా సోమవారం 700 ద్విచక్ర వాహనాలతో ర్యాలీ చేపట్టారు. 18- 35 ఏళ్ల మధ్య వయసున్న వారు హెల్మెట్ ధరించకుండా రోడ్డు ప్రమాదాల్లో అధికంగా మృతి చెందుతున్నారని గుర్తుచేశారు.



“**సీఎం అభినందనలు:** పోలీసుశాఖ చేపట్టిన చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేసినట్లు సీఎంఓ కార్యాలయం ఎక్స్ వేదికగా ప్రకటించింది. నో హెల్మెట్.. నోపెట్రోల్ నిబంధనను మంచి ఆలోచనగా అభివర్ణించారు. సూచనలు పాటించాలని ప్రజలను కోరారు.”

అగడ్త ఆక్రమణకు అడుగులు

☛ పాత పట్టాలతో కొందరి దూకుడు

☛ రూ.10 కోట్ల భూములపై కన్ను

ఖాళీ ఉన్న భూమి

నాగలాపురం, న్యూస్‌టుడే: ‘అగడ్త’ భూముల చుట్టూ నెలకొన్న వివాదాలు వీడటం లేదు. నాగలాపురంలోని రూ.10 కోట్ల విలువైన ఈ భూముల్లో గతంలో కొంత వరకు విక్రయాలు జరగ్గా.. ప్రస్తుతం మిగిలిన వాటికోసం పావులు కదుపుతున్నారు. గ్రామ పంచాయతీ, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో ఆలయాభివృద్ధికి ఉపయోగపడాల్సిన భూములు కాస్తా అన్యాక్రాంతమవుతున్నాయి.

● గ్రామంలోని సుప్రసిద్ధ వేదనారాయణస్వామి ఆలయం 1967లో తితిదేలో విలీనంకాగా.. ఆలయం విస్తరించిన 4.17 ఎకరాలతో పాటు 3.09 ఎకరాల్లోని సన్నిధివీధి, పుష్కరిణిల దస్తావేజులను రెవెన్యూ అధికారులు తితిదేకు అప్పగించారు. ఆలయ చరిత్రతో ముడిపడిన మొసళ్లకుంటగా పిలిచే అగడ్తకు సంబంధించిన రెండెకరాలకు పైగా భూములను నాడు అధికారులు విస్మరించారు.

● ఆలయం చుట్టూ నివాసాలున్న 23 కుటుంబాలు ఖాళీ చేయించాలన్న ఉద్దేశంతో అప్పటి ఈవో పీవీఆర్‌కే ప్రసాద్ చొరవతో రెవెన్యూ అధికారులు అగడ్త భూముల్లో పట్టాలు ఇచ్చారు. సదరు భూమి మురుగునీటిలో ఉండటంతో నిర్వాసితులు నగదు పరిహారం సైతం కోరారు. 1982లో ఈవో బదిలీ కావటంతో కథ కంచికి చేరింది.

● ఇటీవల భూముల ధరలు విపరీతంగా పెరగటంతో ప్లాట్లు వేయడానికి ముమ్మర ఏర్పాట్లు జరుగుతున్నాయి. కొందరు తరతరాలుగా వస్తోందని విన్నవిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ, తితిదే అధికారులు స్పందించాల్సి ఉంది.

హక్కులు పంచాయతీవే.. అవి పూర్తిగా గ్రామకంఠం భూములే. గతంలో కొందరు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఖాళీగా ఉన్న భూములపై పంచాయతీకి తప్ప మరెవరికీ హక్కులు లేవు. వాటికి అనుభవ పట్టాలు ఇవ్వలేం. - **హనుమాన్‌నాయక్, తహసీల్దారు**

పల్లె క్రీడలపై ఆసక్తి.. ఆరోగ్యం జాస్తి

బాలందుకోరా బుజ్జి..
వాడి వీపు పగల గొడదాం..
చిన్నగా గిల్లు ముక్కు నొప్పెట్టేస్తోంది..
ఈ దెబ్బతో నువ్వికఔటే..
వీరీవీరీ గుమ్మడిపండు వీరిపేరేంటి..

ఏంటి వీటిని ఎక్కడో విన్నట్టుంది కదూ.. చిన్నప్పుడు ఆడుకున్న వామన గుంటలు, అష్టాచమ్మా, గిల్లీదండా, గోలీలాట, బొంగరాలాట, ఉయ్యాలజంపాల, తొక్కుడుబిళ్ల, లగోరీ, ఉప్పాట.. వంటివి నేటి పిల్లలకు పరిచయం తక్కువే. - **న్యూస్‌టుడే, తిరుపతి (మహిళా వర్సిటీ)**

డికోరి ఆడుతున్న విద్యార్థినులు

వీరలాకాదు.. బీటెక్ విద్యనభ్యసిస్తూనే బాల్యంలో ఆడుకున్న ఆటలు మళ్లీ గుర్తుకు తెచ్చుకుంటున్నారు వీరు. తరగతులు పూర్తికాగానే వర్సిటీ ప్రాంగణంలోకి వచ్చి.. ప్రకృతిని ఆస్వాదిస్తూ రోజుకో గ్రామీణ క్రీడను ఆడుకుంటున్నారు.. శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ బీటెక్ విద్యార్థినులు. ఈ దిశగా మరింత మందిని ప్రోత్సహిస్తున్నారు.

అందుకే ఈ నిర్ణయం

మాది ప్రకాశం జిల్లా ఒంగోలు దగ్గర ఉప్పలపాడు. తరగతులు అవ్వగానే అందరూ సెల్‌ఫోన్‌లో మునిగిపోతున్నారు. దీంతో చిన్నప్పుడు ఆడుకున్న ఆటలు ఆడుకుందామని నిర్ణయించుకున్నాం. మమ్మల్ని చూసి మరికొందరు మాతో చేరుతున్నారు. - **ప్రియదర్శిని, సీఎస్ఈ**

బంధం బలపడుతుంది

చిన్నప్పుడు ఆడుకున్న ఆటలతో ఆరోగ్యంతో పాటు ఆనందంగా ఉండొచ్చు. ఆ ఆటలు ఆడుతుంటే మనకు తెలియకుండానే ఎంతో వ్యాయామం చేసినట్లు అవుతుంది. ప్రతిరోజూ ఆడుకోవడంతో స్నేహితులతో బంధం బలపడుతుంది. - **జ్ఞానసువర్ణ, బీటెక్ ఈఈఈ**

విజ్ఞాన.. వెలుగులు

ఇంటర్ ఐఐటీ 58వ స్పోర్ట్స్ మీట్ పురస్కరించుకుని ఏర్పేడు సమీపంలోని తిరుపతి ఐఐటీ విద్యుద్దీపకాంతులతో ఆహ్లాదకరంగా దర్శనమిస్తోంది. ఏర్పేడు-వెంకటగిరి రహదారిలోని ఐఐటీ ప్రధాన ద్వారం నుంచి ప్రాంగణంలోని అంతర్గత రోడ్లు, భవన సముదాయాలు, క్రీడా మైదానాలను అందంగా తీర్చిదిద్దారు. బయట నుంచి వచ్చిన విద్యార్థులు, అతిథులకు స్వాగతం పలుకుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ఆకట్టుకుంటున్నాయి. - **న్యూస్‌టుడే, ఏర్పేడు**

నేడు తితిదే ధర్మకర్తల మండలి సమావేశం

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే ధర్మకర్తల మండలి సమావేశం మంగళవారం జరగనుంది. స్థానిక అన్నమయ్య భవనంలో ఉదయం ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన బోర్డు సభ్యులు హాజరై దాదాపు 60 అజెండా అంశాలపై చర్చించి తీర్మానాలు చేయనున్నారు. ప్రధానంగా ఈనెల 30 నుంచి జనవరి 8వ తేదీ వరకు జరగనున్న వైకుంఠ ద్వార దర్శనాలను ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో కల్పించేందుకు చేపట్టిన ఏర్పాట్లపై చర్చించనున్నారు. అదేవిధంగా 100 ఎకరాల్లో దివ్యవృక్షాల ప్రాజెక్టుకు బోర్డు ఆమోదం తెలుపనుంది. వసతి గృహాల నిర్మాణ పథకంలో దాతలకు అందిస్తున్న ప్రివిలేజెస్‌పై నూతన పాలసీని తీసుకురానున్నారు. రాష్ట్రంలో ఐదువేల ఆలయాలను శ్రీవాణి ట్రస్టుద్వారా నిర్మించడానికి సంబంధించి సమగ్రమైన విధివిధానాలు రూపొందించడంతోపాటు నిధులు మంజూరు చేసే అవకాశం ఉంది.

నిండేరు లెక్క తెలుసా?

సువర్ణముఖి నదిలో ప్రమాదస్థాయికి చేరిన నీటినిల్వలు

సన్నిధివీధిలోని జలవినాయక స్వామిని చేరిన నదీ జలాలు

సువర్ణముఖి నదికి నిండుగా నీటినిల్వలు వచ్చాయంటే నదీ జలాలు సన్నిధివీధిలోని జలవినాయకుని పాదాలను స్పృశిస్తాయి. అలా తాకినప్పుడు నదికి నిండేరు వచ్చిందన్న లెక్క. వర్షాకాలంలో నదికి నీటినిల్వలు పుష్కలంగా వచ్చి చేరుతుంటాయి. పురాతన కాలం నుంచి ఈ సంప్రదాయం కొలమానంగా వస్తుండటం విశేషం. నది ప్రమాదభరిత స్థాయికి తగ్గట్టుగా జలవినాయక ఆలయం కొలువై ఉంది. జలాలు ఇక్కడున్న వినాయకస్వామి పాదాలను తాకిన సమయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ముక్కంటి ఆలయం నుంచి మేళతాళాలతో సారెను తీసుకువచ్చి గంగమ్మకు సమర్పించడం ఆనవాయితీ. ఇక్కడి ఆలయాన్ని శ్రీకృష్ణదేవరాయలు హయాంలో అభివృద్ధి చేసినట్లు చారిత్రాత్మక ఆధారాల ద్వారా విశదమవుతోంది. - **న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

శస్త్రచికిత్సలకు 1,748 మంది ఎంపిక

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: స్విమ్స్- తితిదే ప్రాణదాన పథకం కింద 1,748 మంది పేద రోగులను ఉచిత శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారు. సోమవారం స్విమ్స్ హాల్‌లో సంచాలకుడు డాక్టర్ ఆర్వీ కుమార్ అధ్యక్షతన ప్రాణదానం కమిటీ సమావేశం జరిగింది. కార్డియాలజీ - 45, కార్డియోథొరాసిక్- 142, ఈఎన్‌టీ- 09, ఎండోక్రైనాలజీ- 1, జనరల్ సర్జరీ- 180, మెడికల్ అంకాలజీ- 13, న్యూక్లియర్ మెడిసిన్- 6, నెఫ్రాలజీ- 516, న్యూరాలజీ- 165, న్యూరో సర్జరీ- 240, గైనకాలజీ- 40, ఆప్తల్మాలజీ- 1, సైకియాట్రీ- 2, రేడియేషన్ అంకాలజీ- 22, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ- 245, సర్జికల్ అంకాలజీ- 26, యూరాలజీకి నలుగురిని ఎంపిక చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు రవిప్రసాద్, శ్రీనాథ్‌రెడ్డి, రామ్ పాల్గొన్నారు.

సర్వదర్శనానికి 12 గంటలు



తిరుమల, తిరుపతి (తితిదే) : శ్రీవారిని ఆదివారం 81,348 మంది భక్తులు దర్శించుకున్నారు. సర్వదర్శనానికి 12 గంటలు, రూ.300 టికెట్లు కలిగిన వారికి మూడు గంటల్లో దర్శనం లభించనుంది. ఆదివారం రూ.4 కోట్ల హుండీ కానుకలు లభించాయి. తిరుపతిలో 13 వేల సర్వదర్శన టోకెన్లు, మెట్టుమార్గం భక్తులకు మరో రెండువేల టోకెన్లు జారీ చేశారు.

ఏపీఆర్‌సెట్ ఫలితాల విడుదల

తిరుపతి(మహిళా వర్సిటీ) : మహిళా వర్సిటీ ఆధ్వర్యంలో గతనెలలో నిర్వహించిన ఏపీ ఆర్‌సెట్ ఫలితాలను సోమవారం ఉన్నత విద్యామండలి ఛైర్మన్ డా.మధుమూర్తి, వీసీ ఉమ ఆన్‌లైన్ ద్వారా విడుదల చేశారు. 5,164 మంది హాజరవగా 2,859 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. కన్వీనర్ ఉష, కో-కన్వీనర్ జాన్‌సుష్మ పాల్గొన్నారు.

రండి.. సంక్రాంతి కానుక అందుకోండి

☛ కార్డుదారులకు మరిన్ని సరకులు

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: బియ్యం కార్డుదారులకు రానున్న నూతన సంవత్సరం, సంక్రాంతి కానుకగా మరిన్ని నిత్యావసరాలు అందజేయాలని కూటమి ప్రభుత్వం సంకల్పించింది.. తాజాగా గోధుమపిండి, జొన్నలు, రాగులు అందజేయనుంది.. నూతన సంవత్సరం తొలిరోజుల్లోనే వీటి పంపిణీ పూర్తిచేసి కార్డుదారుల్లో ఆనందాన్ని నింపేందుకు పౌరసరఫరాలశాఖ శరవేగంగా ఏర్పాట్లు చేస్తోంది.. జనవరిలో బియ్యం, చక్కెర పాటు గోధుమపిండి, జొన్నలు, రాగులు ఇవ్వనున్నారు. ఈ మేరకు తాజాగా జిల్లాకు జొన్నలు 250 టన్నులు, రాగులు 350 టన్నులు కేటాయించారు. గోధుమపిండి తొలుతగా చిత్తూరు నగరంలో పంపిణీ చేయాలని తలచారు. 37 టన్నుల పిండి కేటాయించారు. మార్కెట్‌లో గోధుమ పిండి కిలో రూ.60 నుంచి రూ65 వరకు ఉంది. దీన్ని కార్డుదారులకు కిలో రూ.16కే అందించనుంది. నగరంలో ఒక్కో కార్డుదారుకు కిలో ప్యాకెట్ల రూపంలో అందజేయనుంది. ఫలితంగా ప్రభుత్వం అందజేయనున్న రాయితీ సరకులతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం మరింత తగ్గనుంది.

ఆధార్ నమోదు, సవరణకు అవకాశం

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: విద్యార్థుల ఆధార్ కార్డుల్లో సవరణలు, నమోదు చేసుకునేలా మంగళవారం నుంచి ఈ నెల 20 వరకు, 22 నుంచి 24 వరకు ప్రత్యేక కేంద్రాలు పాఠశాలల్లోనే ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల హెచ్ఎంలకు విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. పదేళ్ల క్రితం తీసుకున్న ఆధార్ కార్డుల నవీకరణ చేపట్టనున్నారు. పుట్టిన తేదీలు, తల్లిదండ్రుల పేర్లలో సవరణల చేయనున్నారు. గతంలో పలుమార్లు శిబిరాలు ఏర్పాటు చేసినప్పటికీ జిల్లాలోని 136 పాఠశాలల్లో 48,749 విద్యార్థుల బయోమెట్రిక్‌లో నవీకరణ చేపట్టాల్సి ఉందని అధికారులు ధ్రువీకరించారు. అపార్‌లో నమోదు చేయాల్సి ఉన్నట్లు గుర్తించారు.

టెట్‌కు 152మంది హాజరు

చిత్తూరు విద్య : టెట్‌కు సోమవారం 152మంది హాజరయ్యారని డీఈవో రాజేంద్రప్రసాద్ తెలిపారు.

రైతేరాజు 6లో

104FM Tirupati ఈ FM 104 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact

8008555167, 9154991499

రైతుకు నిమ్మళం కరవు

వెంకటగిరి గ్రామీణం, బాలాయపల్లి, న్యూస్‌టుడే: కనీస గిట్టుబాటు లేకపోవడంతో నిమ్మ రైతులు విలపిస్తున్నారు. కోత, మార్కెట్ రవాణా ఖర్చులు సైతం దక్కకపోవడంతో లబోదిబోమంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో గూడూరు నిమ్మ మార్కెట్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఇక్కడ నుంచి వ్యాపారులు ఇతర రాష్ట్రాలకూ ఎగుమతి చేస్తుంటారు.

దిగజారిన ధరలు..

గూడూరు మార్కెట్‌లో కిలో నిమ్మ రూ.7 నుంచి 12 మధ్య ఉంది. మూడు వారాలుగా ఇవే ధరలు. కోత, రవాణా ఖర్చులను కలిపి 50కిలోల కాయలను మార్కెట్‌కు చేర్చాలంటే రూ.320 నుంచి 400 వరకు అవుతోంది. కిలో రూ.10 చొప్పున అమ్మినా 500 వస్తోంది. దానిలో 10శాతం కమీషన్ ఇవ్వాలి. చివరకు రైతుకు ఏమీ మిగలడం లేదు. కాయలు తెంచకుంటే తోటలు దెబ్బతినే అవకాశాలు ఉన్నాయి. ఇలా చేస్తే తిరిగి పూత రావడానికి ఎక్కువ కాలం పడుతుంది. నవంబరు, డిసెంబరులో పూతవస్తే మార్చి, ఏప్రిల్‌లో కోతకు వస్తాయి. అప్పుడు మంచి ధర ఉంటుంది. ఆ కారణంగా ఇప్పుడు ధర లేకున్నా కాయలు తెంచుతున్నామంటున్నారు రైతన్నలు.

గల్లీ నుంచి.. ఢిల్లీ దాకా..

ఇక్కడ నుంచి.. పొరుగు రాష్ట్రాలతో పాటు ఢిల్లీ, జైపుర్, ఆగ్రా, గ్వాలియర్, పట్నా, కోల్‌కతా వంటి నగరాలకూ పంపిస్తుంటారు. రోజూ 600 నుంచి 700 టన్నుల సరకు రవాణా చేస్తారు. అక్కడా ధర లేకపోవడంతో పరిస్థితి దారుణంగా ఉంది. ప్రభుత్వం స్పందించి గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతున్నారు.

తోడేళ్లు.. తెగబడుతున్నాయి

☛ వడమాలపేటలో భూమి చదును పేరుతో కొండకు తూట్లు

పుత్తూరు, వడమాలపేట, న్యూస్‌టుడే: మట్టి దందా ఎంతకూ ఆగడంలేదు. రాత్రికిరాత్రి కొండలు, గుట్టలు తవ్వి అమ్మేస్తున్నారు. నిన్న పుత్తూరు మండలంలో దందా సాగగా.. నేడు ఈ అక్రమాలకు తిరుపతి-చెన్నై హైవేలోని వడమాలపేట మండలం అంజేరమ్మ కనుమ తూర్పు ప్రాంతం వేదికైంది.

ఎస్వీపురం పరిధిలో తిరుపతికి చెందిన ఓ రియల్టర్ (వైకాపా నేత) కొంత భూమి కొనుగోలు చేశాడు. అందులో ప్లాట్లు వేసేందుకు సమీప కొండను దర్జాగా తవ్వేసి మట్టి తరలిస్తున్నాడు. గత ప్రభుత్వ హయాంలో రూ.లక్షలు ఆర్జించిన వైకాపా నేత.. ఇప్పటికీ అక్రమాలు సాగిస్తున్నా అధికారులు ‘మౌనం’ దాల్చడం గమనార్హం. మరో కూటమి నేత రాత్రికిరాత్రి టిప్పర్లలో తరలిస్తున్నారు.

నిద్రపోతున్న అటవీశాఖ..

వాస్తవానికి ఇక్కడ అటవీశాఖ సరిహద్దు ఉంది. రెవెన్యూ, అటవీశాఖ అధికారులు సంయుక్త సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించాలి. అయితే రెవెన్యూ అధికారులు మాత్రం.. అవన్నీ అటవీ అధికారులు చూసుకోవాలని, తమకేమీ సంబంధం లేదని బుకాయిస్తున్నారు.

సర్వే చేయించాం..

ఎస్వీపురం రెవెన్యూ లెక్క దాఖలాలోని భూమిని సర్వే చేయించాం. పట్టా ఉంది. రాత్రివేళ గ్రావెల్ తరలిపోతున్న విషయం తెలియదు. అటవీ అధికారులు హద్దులు నిర్ణయించుకోవాలి. - **జరీనా, తహసీల్దార్**

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

లీగల్ ప్రకటనలు

ఈనాడు క్లాసిఫైడ్స్

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక

జన్మదిన శుభాకాంక్షలు

ఈనాడు

ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

బ్యాటు.. బంతి.. బైక్‌లు

- ఈ నెల 20న టోర్నీ ప్రారంభం
- ఈఎస్ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

ఈనాడు క్రికెట్‌కు రంగం సిద్ధం

EENADU SPORTS LEAGUE 2025

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల ఆటగాళ్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ టోర్నీ రానే వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కళాశాలల జట్లు బరిలో దిగే ఈఎస్ఎల్ క్రికెట్ కప్ 15వ సీజన్‌కు ఈ నెల 20న తెరలేవనుంది. బీసీసీఐ సీనియర్ సెలక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో ఈఎస్ఎల్ కప్‌ను ఆవిష్కరించనున్నారు. టోర్నీలో బ్యాటు, బంతితో అసాధారణ ప్రతిభ కనబరిచే క్రికెటర్లకు బైక్‌లు బహుమతులుగా దక్కనున్నాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'లుగా నిలిచే ఆటగాళ్లకు చెరో బైక్ లభించనుంది. ఈఎస్ఎల్ సీజన్-15ను ప్రకటించగానే అద్భుత స్పందన లభించింది. రెండు రాష్ట్రాల కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఈనాడు క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాయి. గత నెల 14న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచాయి. సోమవారం దరఖాస్తులకు తుది గడువు కాగా.. సుమారు 1000 జట్లు ఎంట్రీలు నమోదు చేసుకున్నాయి. మొదట తెలుగు రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం ప్రాంతీయ స్థాయి టోర్నీ జరుగుతుంది. ప్రాంతీయ విజేతలు అంతర్ రాష్ట్ర స్థాయి లీగ్‌లో తలపడతాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు గ్రాండ్ ఫైనల్స్‌లో పోటీపడతాయి. విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు.. ప్రతిభావంతులకు బైక్‌తో పాటు ఆకర్షణీయమైన బహుమతులు లభించనున్నాయి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions – The Lloyd Group Initiative

Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"

Beverage Partner: CMR SHOPPING MALL The joy of life

Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY – MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE

Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)

Digital Partner: ఈనాడు.నెట్ | FM Partner | TV Partner: ETV

Organised by ఈనాడు

అమరజీవికి నివాళి

అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

తిరుపతి (భవానీనగర్): అర్జీదారుల సమస్యలపై వెంటనే పరిష్కారాలు చూపాలని కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశించారు. పీజీఆర్‌ఎస్ అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి 363 అర్జీలు అందజేశారు. వీటిలో రెవెన్యూ శాఖ- 225, పంచాయతీరాజ్- 19, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్- 13, సర్వే- 12, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్- 10, పోలీస్ శాఖ- 16 తదితరాలు ఉన్నాయి. కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డీఆర్వో నరసింహులు, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్‌రెడ్డి, సుధారాణి, రోజ్‌మాండ్ పాల్గొన్నారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు భాషా ప్రయుక్త రాష్ట్రాలకు ఆద్యుని, భావితరాలకు ఆదర్శనీయులని కలెక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. అమరజీవి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

తిరుపతిలో తక్కువ..

జాతీయ రోడ్లపై కేసులు

పెట్రోల్ బంకుల వద్ద పోలీసులు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధారణ తప్పనిసరి చేసినా స్పందన తక్కువగానే కనిపించింది. నో హెల్మెట్.. నో పెట్రోల్ విధానాన్ని పోలీసుశాఖ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. 20 రోజులుగా అవగాహన కల్పిస్తున్నా.. వాహనదారుల్లో అనుకున్న మేరకు చైతన్యం రాలేదు. మొదటిరోజు తిరుపతిలో 80 శాతం వరకు వాహనదారులు హెల్మెట్ లేకుండానే తిరిగారు. నగరంలో కొన్నిచోట్ల మాత్రమే ఇచ్చి హెల్మెట్ పట్టారు. రేపటి నుంచి హెల్మెట్ వస్తేనే పెట్రోల్ నింపుతామని ప్రకటించారు. మంగళవారం నుంచి ప్రతి పెట్రోల్ బంకులో ఓ కానిస్టేబుల్ హెల్మెట్‌తో రానివారిని గమనించనున్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో పోలీసుల నిఘా పెరిగింది.

నెల రోజులుగా అవగాహన కల్పించడంతో.. జాతీయ రహదారులకు అనుసంధానంగా ఉన్న చంద్రగిరి, శ్రీకాళహస్తి, నాయుడుపేట, గూడూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో మొదటి రోజు ఎక్కువ మంది హెల్మెట్ ధరించారు. ఆయా ప్రాంతాల్లో దాదాపు నెల రోజులుగా అవగాహన కల్పించడంతో ప్రజల్లో మార్పు వచ్చింది. పెట్రోల్ బంకుల వద్ద పోలీసులు విధుల్లో ఉండగా జాతీయ రహదారుల్లో వెళ్లే వాహనదారులు హెల్మెట్ ధరిస్తున్నారు. మొదటిరోజు పలు కేసులు నమోదు చేశారు.

అంధురాలిని.. ఆదుకోండి..

నాకు ఏడో తరగతి వరకు కళ్లు బాగానే కనిపించేవి. నరాల బలహీనతతో కుడి కంటి రెటీనా దెబ్బతింది. తర్వాత ఎడమ కన్ను కూడా కనిపించడం ఆగిపోయింది. దీనికి తోడు మూర్ఛతో బాధ పడుతున్నాను. వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్నాను. సదరం ధ్రువపత్రంలో 100 శాతంగా అంధత్వం ఉందని వైద్యాధికారులు ధ్రువీకరించారు. దివ్యాంగ పింఛను మంజూరు చేసి ఆదుకోండి. **- శ్రీలత, తుమ్మలగుంట, తిరుపతి గ్రామీణం**

మార్కెట్లోకి స్మైల్ ఎకో ఉత్పత్తులు

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: శ్రీసిటీలోని స్మైల్ ఎకో ఇండస్ట్రీస్ ప్రై. కంపెనీ తమ ఉత్పత్తులను సోమవారం మార్కెట్‌లోకి విడుదల చేసింది. కంపెనీ ఎండీ పరుచూరి మల్లికార్జున్ చౌదరి ఆహ్వానం మేరకు శ్రీసిటీ డైరెక్టర్లు (సీఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి చేతుల మీదుగా ఉత్పత్తుల వాహనాన్ని లాంఛనంగా ప్రారంభించి విజయవాడ తరలించారు. నాలుగు నెలల కిందట శ్రీసిటీలో తొలి స్థానిక కంపెనీగా ప్రారంభించిన శానిటరీ నాప్‌కిన్స్ కంపెనీ శరవేగంగా పనులు మొదలుపెట్టింది. శ్రీసిటీ ఎండీ డా.రవీంద్ర సన్నారెడ్డి పాల్గొన్నారు.

మార్కెట్లోకి ఉత్పత్తులను లాంఛనంగా ప్రారంభిస్తున్న నిరీష సన్నారెడ్డి

విద్యార్థితో చదరంగం ఆడుతున్న ఐఐటీ డైరెక్టర్ కె.ఎన్.సత్యనారాయణ

ఐఐటీలో క్రీడా సమరం

ఏర్పేడు, న్యూస్‌టుడే: ఇంటర్ ఐఐటీ స్పోర్ట్స్ మీట్‌లో తిరుపతి ఐఐటీ ప్రాంగణంలో విద్యార్థుల క్రీడా సమరం జోరందుకుంది. రెండో రోజు సోమవారం వెయిట్ లిఫ్టింగ్, చెస్, టెన్నిస్ పోటీలు జరిగాయి. వెయిట్ లిఫ్టింగ్ ఏ1 విభాగంలో మువ్వాన్ నౌక్, ఉజ్జల్‌దాస్, సుమిత్ మిశ్రా, బి (60కిలోలు) విభాగంలో పియూష్ టైలర్, హరిచంద్రప్రసాద్, డేవిడ్ పత్రాం, 65కిలోల విభాగంలో నితీష్‌సింగ్ బిష్ట్, ఆకాష్, శ్రీమాన్ గోవింద వరుసగా మూడు స్థానాల్లో నిలిచారు. చదరంగం పోటీల్లో నాలుగు పాయింట్లతో ఐఐటీ కాన్పూర్ మొదటిదిగాలో ఉండగా మద్రాస్, ఖరగ్‌పూర్, గువాహటి 3.5 పాయింట్లతో తలపడుతున్నాయి. ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్ సత్యనారాయణతో పాటు ఆచార్యుల బృందం క్రీడా పోటీలను వీక్షించి విజేతలను అభినందించారు.

సాంకేతికత ఉట్టిపడేలా..

విజ్ఞాన సమ్మేళనం

వేడుకలకు రానున్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఆర్ఎస్ఎస్ అధినేత

సభ నిర్వహణకు ఏర్పాట్లు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: తిరుపతిలో ఈ నెల 26 నుంచి 29 వరకు జరగనున్న ఏడో భారతీయ విజ్ఞాన సమ్మేళనానికి సంస్కృత వర్సిటీలో ఏర్పాట్లు చేస్తున్నారు. 26న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమం ప్రారంభిస్తారు. విశిష్ట అతిథిగా ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్ చాలక్ మోహన్ భాగవత్ పాల్గొంటారు. కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్రసింగ్, సీఎస్ఐఆర్ పూర్వ డైరెక్టర్ జనరల్ డాక్టర్ శేఖర్‌మండే, కేంద్ర సాంకేతిక సలహా మండలి ఛైర్మన్ సతీశ్‌రెడ్డి, ఎన్ఐఎస్ డైరెక్టర్ అరవింద్ రణడే, అమెరికాలోని పర్డ్యూ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ అలోక్ చతుర్వేది, దేశంలోని పలు ఐఐటీలు, కేంద్ర పరిశోధన, సాంకేతిక సంస్థల డైరెక్టర్లు, విశ్వవిద్యాలయాల ఉపకులపతులు పాల్గొని అనేక అంశాలపై ప్రసంగించనున్నారు.

■ 29న ముగింపు కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యురాలు డాక్టర్ శ్యామిక రవి, కేంద్ర శాస్త్ర సాంకేతిక మండలి కార్యదర్శి అభయ్ కరండికర్ పాల్గొంటారు. ■ సమ్మేళనంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో నూతన ఆవిష్కరణల ప్రదర్శనలో భాగంగా 125-150 స్టాళ్లు ఏర్పాటు చేస్తారు. వీటి గోడపత్రాలను సోమవారం సంస్కృత విశ్వవిద్యాలయం వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి, విజ్ఞాన భారతి జాతీయ సహ సంఘటన కార్యదర్శి ప్రవీణ్ రామదాస్, జాతీయ కార్యదర్శి, సమ్మేళనం కన్వీనర్ కె.సుబ్బారావుశాస్త్రి, విజ్ఞాన భారతి రాష్ట్ర కార్యదర్శి ఆచార్య సుబ్రహ్మణ్యం, రాష్ట్ర ప్రచార ప్రముఖ్ డాక్టర్ ప్రసన్నకుమార్, సహకార్యదర్శి డాక్టర్ అనిల్, నోడల్ అధికారి డాక్టర్ ఓజీపీ కల్యాణ్ శాస్త్రి ఆవిష్కరించారు.

రాష్ట్రపతి, గవర్నర్ పర్యటనకు పటిష్ఠ బందోబస్తు

రేణిగుంట, తిరుపతి (నగరం): రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ అబ్దుల్ నజీర్ జిల్లా పర్యటనను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ డా.వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం రేణిగుంట విమానాశ్రయంలో ఆయన ఎస్పీ సుబ్బరాయుడుతో కలిసి ముందస్తు భద్రత శ్రేణి (ఏఎస్ఎల్) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 17న తమిళనాడు నుంచి వేలూరు స్వర్ణదేవాలయ సందర్శనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భారత వాయుసేన విమానంలో చేరుకుని.. అక్కడ హెలికాప్టర్లో వేలూరు వెళ్లి తిరిగి విమానాశ్రయానికి చేరుకుంటారని వివరించారు. అదే విమానంలో హైదరాబాద్ తిరుగు ప్రయాణం కానున్నారని పేర్కొన్నారు.

నేడు గవర్నర్ రాక.. గవర్నర్ అబ్దుల్ నజీర్ మంగళవారం ఉదయం 11.25కి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుంటారు. రాత్రి తాజ్ హోటల్‌లో బస చేస్తారు. బుధవారం ఉదయం విమానాశ్రయంలో రాష్ట్రపతికి స్వాగతం పలుకుతారు. మధ్యాహ్నం ఒంటి గంటకు విమానాశ్రయంలో రాష్ట్రపతిని కలుస్తారు. సాయంత్రం 6.10కి విజయవాడకు బయలుదేరుతారు.

ప్రశ్న జవాబు

ప్రశ్న: ఈ మధ్య వరి నారులో ఎక్కువగా కలుపు రావడానికి కారణాలు ఏమిటి?

- రమణయ్య, రైతు, గాజులమండ్యం

జవాబు: రెండు, మూడేళ్ల నుంచి కొంత మంది రైతులు వరి బస్తాను తీసుకుని నేరుగా నారు మడిలో చల్లేస్తున్నారు. దీంతో కలుపు ఎక్కువగా వస్తోంది. వడ్లు నారు మడిలో చల్లే 48 గంటల ముందు బస్తాలోని వడ్లను ఒక డ్రమ్ములో పోసి కర్రతో తిప్పుతుంటే తాలు, గడ్డి గింజలు నీటిపై తేలుతాయి. వాటిని వేరు చేసి మంచి నాణ్యమైన వడ్ల గింజలను మాత్రమే నారు మడిలో చల్లుకోవడంతో కలుపు చాలా వరకు తగ్గుతుంది.

- సునీల్‌కుమార్, మండల వ్యవసాయాధికారి, రేణిగుంట

ఆరోగ్యకర నారు

పెంచడానికి సూచనలు

నారాయణవనం, న్యూస్‌టుడే: ఆరోగ్యవంతమైన నారు మడులతోనే అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయాధికారి కౌశాలి తెలిపారు. ఇందుకు రైతులు కనీస జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

■ నారుమడికి 10-12 రోజుల వ్యవధిలో మూడుసార్లు దమ్ముచేసి చదును చేయాలి. నీరు పెట్టడానికి, తీయడానికి వీలుగా కాలువలు ఏర్పాటు చేయాలి.

■ ఐదు సెంట్ల నారుమడికి రెండు కిలోల యూరియా(కిలో విత్తనం చల్లే ముందు మరో కిలో 12-14రోజులకు), మూడు కిలోల ఎస్ఎస్‌పీ(సింగిల్ సూపర్ ఫాస్ఫేట్), ఒక కిలో పొటాష్ ఎరువులను దుక్కిలో వేసుకోవాలి. ■ చలి ఎక్కువగా ఉంటే జింక్ లోపం లక్షణాలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. జింకు లోపాన్ని గమనిస్తే లీటరు నీటికి రెండు గ్రాముల జింక్ సల్ఫేట్ ద్రావణాన్ని పిచికారీ చేయాలి. ■ నారు తీయడానికి ఏడు రోజుల ముందు ఐదు సెంట్ల నారు మడికి కిలో కార్బో ఫ్యూరాన్ గుళికలు వేసుకోవాలి. దీనివల్ల వరి నాటిన 40 రోజుల వరకు ఆకు ముడత, కాండం తొలుచు పురుగు, ఉల్లికోడు రాకుండా నివారించవచ్చు. నారు మడిలోనే యాజమాన్య పద్ధతులు అవలంబించడం వల్ల ఖర్చు తగ్గుతుంది.

గమనిక: కార్బో ఫ్యూరాన్ గుళికలు వేసేటప్పుడు నారుమడి బురద పదునుమీద ఉండేటట్లు చూసుకోవాలి. ఆలాగే గుళికలు వేసిన 48 గంటలు నీరు పెట్టకూడదు.

పాలు పోసుకున్న వడ్ల గింజలు

సహ్యాద్రి సిందూర..

దిగుబడి భళీరా!

- హెక్టారుకు 55 క్వింటాళ్ల ఉత్పత్తి
- మధుమేహులకు ఎక్కువ ప్రయోజనం

రైతేరాజు

శివమొగ్గ, న్యూస్‌టుడే: రైతన్నలకు ఓ కొత్త వరివంగడం లాభాల రుచిచూపించబోతోంది. కర్ణాటకలోని శివమొగ్గలో విస్తరించిన శివప్ప నాయక వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'సహ్యాద్రి సిందూర' రకం వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. సన్నగా, తెలిక పాటి ఎరుపు వర్ణంలో ఉండే ఈ బియ్యంతో వండే అన్నం మధుమేహ సమస్యలు ఎదుర్కొనే వారికి ప్రయోజనకరం. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. ప్రయోగాత్మకంగా సహ్యాద్రి సిందూరను ఎక్కువ మంది రైతులకు చేర్చే లక్ష్యంతో ఎక్కువ వంగడాలను సిద్ధం చేస్తున్నామని కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి తెలిపారు. సహ్యాద్రి సిందూర ఎర్రగా ఉన్నప్పటికీ సోనా మసూరి తరహాలో సన్నగా ఉంటుంది. ఏడేళ్లలో విడుదల చేసిన జ్యోతి, బిళియ రకం వంగడాల జన్యువులు ఉపయోగించి, పలు ప్రయోగాల అనంతరం దీన్ని రూపొందించామని విశ్వవిద్యాలయంలో వరి పరిశోధన విభాగం డైరెక్టర్ డాక్టర్ దుశ్యంత్ కుమార్ తెలిపారు. ప్రతికూల పరిస్థితులు లేకపోతే 120 రోజుల్లో 55 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని వివరించారు. ప్రొటీన్, ఐరన్, జింక్, విటమిన్లు, యాంటి ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి.

సహ్యాద్రి సిందూర బియ్యం

■ సాధారణ వరి సాగుకు అనువైన అన్ని నేలల్లోనూ సహ్యాద్రి రకం వరి పండించవచ్చని నిపుణులు చెబుతున్నారు. నాలుగు నెలల్లోనే కోతకు వచ్చే ఈ పంట.. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చు. శివమొగ్గలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతానికి విత్తన వరి అందుబాటులో ఉందిగా.. భవిష్యత్తులో వాణిజ్య అవసరాలకూ సాగును ప్రోత్సహించనున్నారు.

శీతాకాలంలో పశుసంరక్షణ చర్యలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: రానున్న మూడు నెలలూ మంచు, చలిగాలులు ఎక్కువగా ఉండే అవకాశముంది. వర్షాలు పడటం, పచ్చగడ్డి పుష్కలంగా లభించడంతో పాటు పొదుగుబండి పెరిగి సకాలంలో ఎదకు వచ్చి పునరుత్పత్తి సామర్థ్యం పెరగవచ్చని పశు పోషకులను మంది కాలమని పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు భాస్కర్ తెలిపారు. ఈ సీజన్‌లో ఈ కింది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

- పశువుల కొట్టం చుట్టూ తెరలు, గోనె సంచులు, దుప్పట్లు కప్పి ఉంచాలి. అలాగని పూర్తిగా మూతవేయడంవల్ల అమ్మోనియా వాయువు పెరిగి శ్వాసకోశ సమస్యలు తలెత్తే అవకాశముంది.
- కొట్టంలో పరిగడ్డిని నేలపై పరుపులా వేయాలి. తడి లేకుండా జాగ్రత్తలు వహించాలి.
- ఆరుబయట చెట్ల కింద పశువులను కట్టే పశుపోషకులు ఎండ తగిలేటట్లు కొమ్ములు కట్టిరించుకోవాలి.
- ఉదయం మంచు తగ్గిన తరవాత మేతకు వదలాలి. ● రోజువారీ ఇచ్చే దాణాకంటే 20 శాతం ఎక్కువగా పెట్టాలి. దాణాని రాత్రి వేళ పెట్టుకూడదు.
- పచ్చగడ్డి మాత్రమే కాకుండా ఎండుగడ్డిని అందుబాటులో ఉంచడంవల్ల పశువులకు అవసరమైన పీచు పదార్థం అందుబాటులో ఉంటుంది. తద్వారా పశువులు వాటి శరీర ఉష్ణోగ్రతలు కాపాడుకుంటాయి.
- పాలల్లో వెన్నశాతం పెరుగుతుంది. ఖనిజ లవణ మిశ్రమం ఇవ్వాలి.
- గోరువెచ్చని నీరు తాగడానికి అందుబాటులో ఉంచాలి. ● పేడ పరీక్షలు చేయించడం, నట్టల నివారణ మందులు వేయించాలి.

ఇసుక గుంత.. ప్రమాదాల చెంత

పట్టణంలోని స్వర్ణముఖి నది శివాలయం సమీపంలో ఇసుక మాఫియా తవ్వకాలు జరిపి గుంతలమయం చేసింది. ఇందులోకి నీరు చేరుతుండటంతో స్థానికులు, చిన్నపిల్లలు ఈత కోసం నదిలో దిగుతున్నారు. దీంతో పట్టణవాసుల్లో ఆందోళన మొదలైంది. పురపాలిక అధికారులు, పోలీసులు ఇక్కడ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, నాయుడుపేట**

పలమనేరులో దివ్య వృక్షాల పెంపునకు అవకాశం

తిరుమల, న్యూస్‌టుడే: పలమనేరులోని తితిదే గోశాల ప్రాంతంలో వంద ఎకరాల్లో దివ్య వృక్షాలను పెంచాలని భావిస్తున్నట్లు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు. ఆలయ ధ్వజ స్తంభాల కోసం చెట్లు పెంచేలా మంగళవారం జరగనున్న పాలకమండలి సమావేశంలో చర్చించి నిర్ణయం ప్రకటిస్తామన్నారు. సోమవారం స్థానిక యాత్రికుల వసతి సముదాయం (పీఏసీ-2)లో తితిదే బోర్డు సమావేశం నిర్వహించారు. కేంద్రంలోని లాకర్లు, కల్యాణకట్ట, భోజనశాలను పరిశీలించి భక్తుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని వైకుంఠ ద్వార దర్శనాలకు విస్తృత ఏర్పాట్లు చేశామన్నారు. తొలి మూడు రోజులు లక్కీడిప్‌లో టోకెన్లు పొందిన వారికి, తర్వాత ఏడు రోజులు సామాన్య భక్తులకు టోకెన్లు లేకుండా దర్శనం కల్పిస్తామన్నారు. ఎస్‌బీఐ దాత మంతెన రామలింగరాజు సహకారంతో యాత్రికుల వసతి సముదాయాన్ని రూ.9 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. మంగళవారం తితిదే బోర్డు సమావేశంలో 50 అంశాలపై చర్చిస్తామన్నారు. బోర్డు సభ్యులు నరేష్‌కుమార్, శాంతారామ్, డిప్యూటీ ఈవో భాస్కర్, ఈఈ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ ద్వార దర్శనానికి పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు

తిరుమలలో ఈనెల 30 నుంచి జనవరి 8 వరకు నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శనాలకు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి ఆదేశించారు. శ్రీ పద్మావతి అతిథి గృహంలో సోమవారం జేఈవో వీరబ్రహ్మం, ఎస్పీ సుబ్బరాయుడు, సీవీఎస్వో మురళీకృష్ణతో సమీక్షించారు.

EENADU e Classifieds

EDUCATION

LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/ Lateral Entry. ✆ 9381287629.

HEALTH & CARE

PAEDIATRIC

శ్రీనివాస చిల్డ్రన్స్ హాస్పిటల్: డా. ఆర్.శ్రీనివాస్ (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పుట్టిన బిడ్డలు & పిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో. మహాలక్ష్మి హాస్పిటల్ ప్రక్కన, కేర్ & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I G. RUTHU W/o G Rathnaiah Residing at D.No.23-9-12/1, Amaravathi Nagar, M.R. Palli, Tirupati Urban Tirupati Dist. A.P. Hence here by my name Changed as D. RENUKA (New Name).

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

కోట క్రాస్‌రోడ్డు దుగరాజపట్నం NH కు ఆనుకొని 45 అడుగుల మున్సిపల్ & రెసిడెన్షియల్ కు అనువైన 25 or 50 అంకణాల ప్లాట్స్ అమ్మబడును. ✆ 7893888794

TO LET

COMMERCIAL

9 single bedroom flats for Rent / Lease for PG hostel or Stay home in Gali street Tirupati. Contact: 9677254950, 9790197201.

JOBS

రాధాకృష్ణ స్టీల్స్, తిరుపతి అనుభవము కలిగిన లైసెన్సు గల డ్రైవర్లు కావలెను. ✆ 98663 01764.

Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, T/Callers: 12K- 18K. Vijayawada. ✆ 8121618919, 8978043042.

WANTED Primary & Pre Primary Teachers all subjects & for అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం శ్రీ మాతృశ్రీ స్కూల్, బైరాగిపట్టెడ తిరుపతి. 9440729853.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు పాఠకులు తగిన రీతిలో పూర్తిగా విచారించుకోవలసిందిగా కోరడమైనది. ప్రకటనలలో పేర్కొన్న వస్తువులు, సేవల నాణ్యతకు ఈనాడు బాధ్యత వహించదు. ప్రకటనకర్తలు చేసే ప్రకటనలపై ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు తగిన జాగ్రత్త తీసుకుని స్వంత నిర్ణయంతో లావాదేవీలు జరుపుకోవలసిందిగా కోరడమైనది.

THE EENADU WAY B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు వివరాలకు: 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి B/W: రూ. 600 Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

జేఈఈ పరీక్ష కేంద్రం పరిశీలన

కోట: విద్యానగర్‌లోని ఎన్బీకేఆర్ ఐఎస్టీలో వచ్చే నెలలో జరిగే జేఈఈ మెయిన్ పరీక్ష కేంద్రాన్ని కన్వీనర్ శంకరయ్య, ఇన్విజిలేషన్ టీమ్ లీజ్ జిల్లా అధికారి సురేష్ పరిశీలించారు. వసతులను ఎన్బీకేఆర్ డైరెక్టర్ విజయభాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీనివాసులుతో మాట్లాడారు.

బీటెక్ రీవాల్యుయేషన్ ఫలితాల విడుదల

తిరుపతి (ఎస్వీయూ): శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలోని బీటెక్ మూడు, ఏడో సెమిస్టర్ పునః మూల్యాంకన ఫలితాలను ఎస్వీయూ పరీక్షల నిర్వహణాధికారులు సోమవారం విడుదల చేశారు. కొన్ని సాంకేతిక కారణాలతో ఫలితాల ప్రకటన ఆలస్యమైనా విడుదల చేసినట్లు ప్రకటించారు. సంబంధిత రీవాల్యుయేషన్ ఫలితాలను వర్సిటీ వెబ్‌సైట్లో చూడవచ్చని వారు తెలిపారు.

క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

ఈనాడు స్పందన

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరు మున్సిపాలిటీ చెత్తపల్లి రెవెన్యూ పరిధిలో 'గుట్టలనూ వదలడం', 'బరితెగించారు..' శీర్షికతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనాలకు తహసీల్దార్ వెంకటేశ్వర్లు స్పందించారు. సిబ్బందితో ఆయా ప్రాంతాలను పరిశీలించారు. చదును చేసిన భూమిలోకి ఎవరు ప్రవేశించినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ● సీసీ రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ కమిషనర్ ద్వారా అనుమతి కోరి కుంట పోరంబోకులో నిర్మించిన గ్రావెల్ రోడ్డు తొలగించాలని ఆదేశించామన్నారు.

వండర్ బుక్ఆఫ్ రికార్డ్స్ ఏపీ కోఆర్డినేటర్‌గా రామకృష్ణారెడ్డి

తిరుపతి విద్య, న్యూస్‌టుడే: ఆర్కే విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డిని వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆంధ్రప్రదేశ్ కోఆర్డినేటర్‌గా నియమిస్తూ ఆ సంస్థ భారతదేశ చీఫ్ కోఆర్డినేటర్ డా.బింగి నరేంద్ర గౌడ్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే ఆయన ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ విద్యాసంస్థల రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్, మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడుగా పనిచేస్తున్నారు. ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడుకు విరాళం డీడీలు ఇస్తున్న అనంత ఈశ్వర్ కుటుంబం, లక్ష్మీ చరిష్మా తదితరులు

అన్నప్రసాదం ట్రస్టుకు రూ.20 లక్షల విరాళం

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే నిర్వహిస్తున్న ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు దాతలు రూ.20 లక్షలు విరాళం అందించారు. హైదరాబాద్‌కు చెందిన అనంత ఈశ్వర్ రూ.10 లక్షలు, పాలకొల్లుకు చెందిన కొప్పుల లక్ష్మీ చరిష్మా రూ.10 లక్షల డీడీలను ఛైర్మన్ బీఆర్ నాయుడుకు సోమవారం అందజేశారు.

సప్తగిరుల ప్రదక్షిణకు అవకాశం కల్పించాలి

తిరుపతి (భవానీనగర్), న్యూస్‌టుడే: శ్రీ వేంకటేశ్వరస్వామి వెలసిన తిరుమల సప్తగిరుల ప్రదక్షిణ చేసేందుకు భక్తులకు అవకాశం కల్పించేలా తితిదే చర్యలు చేపట్టాలని శ్రీవారి సేవకుల సంఘం కార్యదర్శి దిందుకుర్తి నరసింహులు విజ్ఞప్తి చేశారు. సోమవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో తితిదే బోర్డు మాజీ సభ్యుడు ఎ.రాములుతో కలిసి మాట్లాడారు. తిరుమలకు వచ్చే భక్తులకు సప్తగిరుల ప్రదక్షిణ చేసే అవకాశం కల్పిస్తే బాగుంటుందన్నారు. గిరుల చుట్టూ అనేక చారిత్రక ఆలయాలు ఉన్నట్లు చెప్పారు. అలిపిరి నుంచి బాకారాపేట, దేవర కొండ, చిన్నగొట్టిగల్లు, బీడీ గూడెం, బాహుదానది, రాజంపేట మీదుగా తిరుపతి చేరేందుకు 300 కిలోమీటర్ల దూరం ఉంటుందన్నారు. సంఘం ప్రతినిధులు ప్రకాశ్, ఆర్.మహేష్ ఉన్నారు.

తిరుపతి
• తిరుపతి • చంద్రగిరి

తొండవాడలో విశేష పూజలు

చంద్రగిరి, న్యూస్‌టుడే: తొండవాడ సమీపంలోని అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో సోమవారం విశేష పూజలు నిర్వహించారు. స్వామితో పాటు సపరివార దేవతలకు అభిషేకం చేపట్టి అలంకరించారు. భక్తులు నాగులపుట్ట, ఉసిరి చెట్టు ప్రాంతాల్లో దీపారాధనలు చేశారు. దేవాలయాల అధ్యక్షులు ఎం.రఘురామిరెడ్డి, ఎం.వెంకటరమణారెడ్డి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో 104 పతకాలు

రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్‌లో ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన అథ్లెట్లు సత్తాచాటారు. నెల్లూరు వేదికగా ఈనెల 10, 11వ తేదీల్లో పరుగు, లాంగ్‌జంప్, హర్డిల్స్, డిస్కస్‌త్రో, హేమర్, జావెలిన్‌త్రో పోటీలు నిర్వహించారు. వీటిలో జిల్లా క్రీడాకారులు స్వర్ణ, రజత, కాంస్య పతకాలు మొత్తం 104 కైవసం చేసుకున్నారు. **- న్యూస్‌టుడే, తిరుపతి (క్రీడలు)**

వేదాల సారమే తిరుప్పావై

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తిరుప్పావై ప్రవచనామృతంతో భగవంతుని కటాక్షానికి పాత్రులు కావొచ్చని తితిదే పెద్ద జీయర్‌స్వామి అన్నారు. తితిదే ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఆధ్వర్యంలో తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో సోమవారం ప్రవచనాలు చేశారు. శ్రీవారి వైభవాన్ని పాశురాల ద్వారా వ్యాప్తి చేసిన 12 మంది ఆళ్వార్లలో గోదాదేవి ఒకరిని పెద్ద జీయర్‌స్వామి చెప్పారు. వేదాల సారమే తిరుప్పావై అని చిన్నజీయర్ స్వామి అనుగ్రహ భాషణం చేశారు. డిసెంబరు 16 నుంచి జనవరి 14 వరకు అన్నమాచార్య కళామందిరంలో ఉదయం 7 నుంచి 8 వరకు చక్రవర్తి రంగనాథన్‌తో ప్రవచనాలు, ద్వారం లక్ష్మి పాశురాలను గానం చేయనున్నట్లు చెప్పారు.

ప్రవచనాలు చేస్తున్న పెద్ద జీయర్ స్వామి, చిన్న జీయర్ స్వామి

ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్-9 యూనిట్ సి.గొల్లపల్లిలో వారం రోజులపాటు నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరాన్ని సోమవారం కో-ఆర్డినేటర్ లలితకుమారి ప్రారంభించారు. ప్రోగ్రాం అధికారిణి జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

ఆదరించండి.. ఆదుకోండి..

కలెక్టరేట్‌లో అర్జీదారుల వేడుకోలు

తిరుపతిలో కలెక్టర్ వెంకటేశ్వర్, అధికారులు నిర్వహించిన ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమానికి పలు ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చారు. తమ సమస్యలను వినతుల రూపంలో అధికారులకు అందజేసి గోడు విలపించారు. తమకు న్యాయం చేయాలని కోరారు. **- న్యూస్‌టుడే, తిరుపతి (భవానీనగర్)**

దౌర్జన్యంగా భూమి ఆక్రమించారు..

నా తల్లిదండ్రుల నుంచి నాకు సంక్రమించిన ఆస్తిని కొందరు దౌర్జన్యంగా ఆక్రమించి గుడిసెలు వేశారు. ప్రభుత్వం ఇచ్చే రూ.4 వేల పింఛనుతో కాలం గడుపుతున్నాను. సత్యవేడు నియోజకవర్గం చెన్నేటివాకంలో 2.29 ఎకరాల్లో మామిడి తోట, ఇతర పంటలు సాగు చేస్తున్నా. నాతల్లి మరణం తర్వాత ఆ స్థలాన్ని కొందరు ఆక్రమించారు. వారిపై చర్యలు తీసుకోవాలి. **- మాధవరాణి**

12 ఏళ్లుగా ఇబ్బందులు..

దివ్యాంగత్వంతో 12 ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నాను. ఎక్కడికైనా పనులపై వెళ్లి రావాలంటే ఇతరులపై ఆధార పడాల్సిన పరిస్థితి. గతంలో అధికారుల వద్దకు వెళ్లి మూడు చక్రాల వాహనం కోసం అర్జీలు అందజేశాను. అయినప్పటికీ ఎవరూ స్పందించలేదు. ఇప్పటికైనా వాహనం ఇవ్వాలి.

- దొరస్వామి, దామిరెడ్డిగారి ఇండ్లు, పాకాల మండలం

పింఛను లేక పస్తులు..

తిరుపతి జిల్లా దామినేడుకు చెందిన హేమ నరాలు, ఎముకల సంబంధిత సమస్యలతో బాధపడుతోంది. ప్రస్తుతం రూ.6 వేల పింఛను వస్తోంది. వైద్యం కోసం అప్పులు చేస్తున్నానని తెలిపింది. రూ.15 వేలు వచ్చేలా చూడాలని కోరింది. ✦శ్రీకాళహస్తికి చెందిన మునిరత్నం కుడికాలు తొలగించారు. వయసు 76 ఏళ్లు. కుటుంబ పోషణ ఇబ్బందిగా ఉందని, పింఛను ఇవ్వాలని కోరారు. ✦తిరుపతి నగరంలోని పెద్దకాపు లేఅవుట్‌కు చెందిన జాకీర్‌ఖాన్ కాళ్లు, చేతులు పనిచేయడం లేదు. 8 ఏళ్లుగా మంచానికే పరిమితం అయ్యాడు. పింఛను కోరుతున్నాడు.

▸హేమ ▸మునిరత్నం ▸జాకీర్ ఖాన్

శ్రీవారి ఆలయంలో ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని పలువురు ప్రముఖులు సోమవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో శ్రీవారి మూలమూర్తిని సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్, నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ జ్యుడీషియల్ సభ్యురాలు జస్టిస్ పుష్పా సత్యనారాయణ కుటుంబం, భాజపా నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి, గాయకుడు రాహుల్ సిప్లిగంజ్, తెదేపా ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి, తెదేపా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి దర్శించుకున్నారు. వారికి అధికారులు స్వాగతం పలికి శ్రీవారి మూలమూర్తి దర్శనం చేయించారు. తీర్థప్రసాదాలు అందించారు.

సమస్యల పరిష్కారమే ధ్యేయం

తిరుపతి (విద్య): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ పని చేస్తుందని ఆ సంఘ నూతన జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.సుధాకర్ యాదవ్ (తొట్టంబేడు), బి.మునికృష్ణనాయుడు (తిరుపతి అర్బన్), ఆర్థిక కార్యదర్శి జి.దేవేంద్ర యాదవ్ (నాగలాపురం) పేర్కొన్నారు. తిరుపతి జిల్లాలో సంఘ బలోపేతం, నిర్మాణం, సభ్యత్వ నమోదుపై దృష్టి పెడతామన్నారు.

వీధి వ్యాపారుల హక్కుల పరిరక్షణపై దృష్టి

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: వీధి వ్యాపారుల హక్కుల పరిరక్షణపై అధికారులు దృష్టి సారించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు రావులపల్లి రవీంద్రనాథ్ పేర్కొన్నారు. నగరంలో వీధి విక్రయదారుల కార్మిక సంఘం తిరుపతి జిల్లా సమితి ఆధ్వర్యంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. వీధి వ్యాపారుల సర్వే చేపట్టి, అయిదేళ్లకు ఒకసారి ధ్రువపత్రాలు పునరుద్ధరించాలన్నారు. మెప్మా అధికారులు ప్రమీల, కృష్ణవేణి, ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి రవి, సంఘం జిల్లా అధ్యక్షుడు జనార్దన్, నగర అధ్యక్ష, కార్యదర్శులు బాలాజీ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రవీంద్రనాథ్

కానిస్టేబుళ్లు.. పోలీసు శాఖకు వెన్నెముక

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: కానిస్టేబుళ్లు లేకుండా పోలీసు శాఖను ఊహించలేమని, వారు వ్యవస్థకు వెన్నెముక లాంటి వారని ఎస్పీ సుబ్బరాయుడు పేర్కొన్నారు. జిల్లాలో ఎస్సీటీ పీసీల శిక్షణకు ఎంపికైన 138 మంది అభ్యర్థులకు పోలీసు కవాతు మైదానంలో దిశానిర్దేశం చేశారు. విజయవాడలోని 6వ బెటాలియన్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, హోం మంత్రి అనిత వద్ద నియామక పత్రాలు అందుకునేందుకు వెళ్లే అభ్యర్థులకు సూచనలు చేశారు.

కానిస్టేబుళ్లకు దిశానిర్దేశం చేస్తున్న ఎస్పీ సుబ్బరాయుడు

భావితరాలకు ఇంధనం అందిద్దాం

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: ఇంధన పరిరక్షణకు అందరూ కృషి చేయాలని ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ ఫైనాన్స్ కె.రామమోహన్ పేర్కొన్నారు. పరిరక్షణ వారోత్సవాల సందర్భంగా సోమవారం నగరంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. భావితరాల కోసం ఇంధనం ఆదా చేయాలన్నారు. సీజీఎంలు రమణాదేవి, ఆదిశేషయ్య, ఉమాపతి, మురళికుమార్, జీఎంలు రామచంద్రరావు, సురేంద్రరావు, వెంకటరాజు, భాస్కర్‌రెడ్డి, సుబ్బారావు, శ్రీనివాసులు, ఎస్ఈ చంద్రశేఖర్‌రావు, ఈఈ గంగాధర్‌రెడ్డి, బాలాజీ, లోకేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీ ప్రారంభిస్తున్న అధికారులు

జాతీయ స్కేటింగ్ పోటీలో ప్రతిభ

తిరుపతి(క్రీడలు), న్యూస్‌టుడే: జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో తిరుపతికి చెందిన కొమందల ధార్మిక్ నాగేశ్వర్ ప్రతిభ కనబరిచాడు. విశాఖపట్నంలోని వుడా పార్క్ స్కేటింగ్ రింక్ వేదికగా ఈ నెల 5 నుంచి 15 వరకు 63వ జాతీయ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్- 2025 జరిగింది. స్పీడ్ క్వాడ్ వన్ ల్యాప్ రేస్‌లో మూడో స్థానంలో నిలిచి కాంస్యం సాధించాడు. * **తిరుపతి (విద్య), న్యూస్‌టుడే:** రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న మండల స్థాయి త్రోబాల్ పోటీల్లో తిరుపతి అర్బన్ మండలం విజేతగా నిలిచింది. ఫైనల్‌లో ఎర్రవారి పాలెం జట్టును ఉపాధ్యాయినులు ఓడించారు. జట్టును ఎంఈవోలు కె.బాలాజీ, బి.భాస్కర్ నాయక్, సతీష్, లింగయ్య, భాస్కర్, హెచ్‌ఎంలు అభినందించారు. వీరు నియోజకవర్గ పోటీలలో పాల్గొననున్నారు.

'అభివృద్ధి చూసి ఓర్వలేక దుష్ప్రచారం'

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైకాపా నాయకులు దుష్ప్రచారానికి దిగుతున్నారని నారావారిపల్లి ప్రజలు మండిపడ్డారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా 500 మంది గ్రామస్థులు సంతకాలు చేశారని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదమన్నారు. సోమవారం నారావారిపల్లిలో సమావేశమయ్యారు. ఇప్పటివరకు తాము మోహిత్ రెడ్డినే చూడలేదన్నారు. మాజీ జడ్పీటీసీ సభ్యుడు రమేష్ రెడ్డి, ఏఎంసీ అధ్యక్షుడు గౌస్ బాషా, కందురువారిపల్లి సర్పంచి లక్ష్మీగిరి నాయుడు పాల్గొన్నారు.

డీఎస్సీలో వెయిటేజీ ఇవ్వాలి

తిరుపతి (భవానీనగర్) న్యూస్‌టుడే: సీఆర్ఎంటీ డీఎస్సీలో వెయిటేజ్ ఇచ్చి వేతనాలు పెంచాలని ఏపీ సీఆర్ఎం టీచర్స్ ఫోరం రాష్ట్ర కమిటీ నేతలు సోమవారం కలెక్టర్ వెంకటేశ్వర్‌కు అర్జీ ఇచ్చారు. స్కూల్ కాంప్లెక్సులను ఏ, బి క్లస్టర్ ప్రతిపాదిత విధానాన్ని విరమించాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వాలన్నారు. సీఆర్పీ, సీఆర్పీడబ్ల్యూఏ, సీఆర్పీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నారాయణమూర్తి, రామ్‌జీ ప్రసాద్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

భాజపాతో మైనార్టీలకు సమన్యాయం

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: భాజపా ప్రభుత్వంలోనే మైనారిటీలు అభివృద్ధి చెందుతున్నారని ఆ పార్టీ మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ బాషా పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలను మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాయకులు గోపినాథ్ రెడ్డి, మస్తాన్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

వండర్ బుక్‌ఆఫ్ రికార్డ్స్ ఏపీ కోఆర్డినేటర్‌గా రామకృష్ణారెడ్డి

తిరుపతి విద్య, న్యూస్‌టుడే: ఆర్కే విద్యాసంస్థల అధినేత రామకృష్ణారెడ్డిని వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆంధ్రప్రదేశ్ కోఆర్డినేటర్‌గా నియమిస్తూ ఆ సంస్థ భారతదేశ చీఫ్ కోఆర్డినేటర్ డా.బింగి నరేంద్ర గౌడ్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే ఆయన ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విద్యాసంస్థల రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్‌గా, మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడుగా పనిచేస్తున్నారు. ఆయనకు పలువురు అభినందనలు తెలిపారు.

పొట్టి శ్రీరాములుకు నివాళులు

పాకాల, న్యూస్‌టుడే: తెలుగు జాతి కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణాలర్పించారని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్వీ రమేష్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఎన్ఎస్ఎస్, తెలుగు విభాగాల ఆధ్వర్యంలో ఆయన వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.

▸విజేతలతో స్ప్రింగ్‌డేల్ పాఠశాల ప్రిన్సిపల్ కేఆర్.అనురాధ తదితరులు

▸బహుమతులు అందజేస్తున్న అకడమిక్ హైట్స్ స్కూల్ డైరెక్టర్ హిమసాగర్, ఉపాధ్యాయినులు

క్విజ్‌లో రాణించి.. బహుమతులు సాధించి

విద్యార్థులు ప్రగతికి పోటీ పరీక్షలు తోడ్పాటు అందిస్తాయని కొమండూర్ విద్యాసంస్థల అధినేత కేవీఎస్.వాసు, అకడమిక్ హైట్స్ డైరెక్టర్ హిమసాగర్ పేర్కొన్నారు. సోమవారం కరకంబాడి సమీపంలోని స్ప్రింగ్ డేల్ పబ్లిక్ పాఠశాల, పేరూరు సమీపంలోని అకడమిక్ హైట్స్ స్కూల్లో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభ పాటవ పోటీలు జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు క్విజ్‌లో రాణించారు. స్ప్రింగ్ డేల్‌లో డి.సహస్రిత, ఎన్.మనస్విరెడ్డి, బి.భువన్, అకడమిక్ హైట్స్‌లో కె.వెంకట బద్రీనాథ్ రెడ్డి, పి.అశేన రెడ్డి, ప్రణతి విజేతలుగా నిలిచారు. వీరికి ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. **- న్యూస్‌టుడే, తిరుపతి (విద్య)**

డిప్యుటేషన్‌పై మరో డిప్యూటీ ఈవో

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లాలోని పీఆర్‌ఆర్డీ విభాగంలో డివిజనల్ అభివృద్ధి అధికారిగా ఉన్న టి.వెంకటరత్నంను తితిదేలో డిప్యూటీ ఈవోగా నియమిస్తూ సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏడాది పాటు డిప్యుటేషన్‌పై ఈ బాధ్యతలు నిర్వహించనున్నారు. ఇప్పటికే తితిదేలో డిప్యుటేషన్‌పై ఆరుగురు అధికారులు ఉన్నారు. శివప్రసాద్ (డిప్యూటీ జనరల్), ప్రశాంతి (డిప్యూటీ ఈవో, బోర్డ్ సెల్) పదవీ కాలం ఈ ఏడాది అక్టోబరుతో ముగిసినా యథావిధిగా మూడో ఏట కొనసాగుతున్నారు. తిరుమలలో వెంకటేశ్వర్లు(పంచాయతీ రెవెన్యూ శాఖ అధికారి), సోమన్ నారాయణ (ఆరోగ్యశాఖ డిపో ఈవో), వెంకట సునీల్ (డీఈవో), సువర్ణమ్మ (తిరుపతి రెవెన్యూ, ఎస్టేట్ విభాగం) నూతనంగా నియమితులయ్యారు. వీరిలో ఇద్దరి పనితీరు సరిగా లేదని విమర్శలు వస్తున్నాయి. ● రెండు నెలల వ్యవధిలో ధర్మ ప్రచార పరిషత్తు నుంచి రాజగోపాల్, మ్యాన్ స్క్రిప్ట్ విభాగం నుంచి విజయలక్ష్మి బదిలీపై సొంత శాఖలకు వెళ్లారు. ● తితిదేలో రెండు నెలల క్రితం జరిగిన డిప్యూటీ ఈవోల బదిలీల ప్రక్రియ నిలిపేసినా, వెంకటరత్నం రాకతో ఆ స్థానంలో ఉన్నవారిని ఏ విభాగానికి కేటాయిస్తారో తెలియాల్సి ఉంది. ప్రస్తుతం విధుల్లో ఉన్న 16 మంది డిప్యూటీ ఈవోలను పలు విభాగాలకు స్థానచలనం చేయాలని పాలకమండలి, ఉన్నత అధికార యంత్రాంగం ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

మహిళలు రాణించాలి

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: మహిళలు వ్యాపార రంగంలో నైపుణ్యాలు పెంచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ వీసీ ఆచార్య వి.ఉమ పేర్కొన్నారు. వర్సిటీ మహిళా అధ్యయన కేంద్రం, గృహ విజ్ఞానశాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో టైలరింగ్/అప్పరల్ డిజైనింగ్ శిక్షణ, బేకరీ యూనిట్లను సోమవారం ప్రారంభించారు. శిక్షణలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని రిజిస్ట్రార్ రజని సూచించారు. కార్యక్రమంలో డీన్లు వాణి, సుధ, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

రాయల్‌'నగర్'గా లేదే?

తిరుపతి(గ్రామీణం), న్యూస్‌టుడే: విద్యావంతులు, వ్యాపారులు, ఉన్నత వర్గాల వారు నివాసం ఉండే ప్రాంతం. కానీ మురుగు రోడ్లు దర్శనమిస్తున్నాయి. ఇది నగరపాలిక కమిషనర్ నివాసముంటున్న రాయల్‌నగర్‌లో దుస్థితి.

రూ.కోట్లలో ఆదాయం..

ముత్యాలరెడ్డిపల్లి పంచాయతీగా ఉన్నప్పుడు తుడా ఆధ్వర్యంలో 1991లో రాయల్‌నగర్ ఏర్పాటైంది. ఇక్కడ సుమారు 330 కుటుంబాలున్నాయి. ఈ ప్రాంతంలో పది సిమెంట్ రోడ్లు అధ్వానంగా మారాయి. ప్రజలు రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు పడుతున్నారు. నగరపాలికకు పన్నుల రూపేణా రూ.కోట్లలో ఆదాయం వస్తోంది. అయినా మౌలిక వసతులు కల్పించడం లేదు. పలుమార్లు అధికారులకు వినతులు సమర్పించినా ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు.

వర్షం వస్తే నరకమే..

మంచినీటి పైపుల ఏర్పాటు, ఇతర పనులకు రోడ్లు తవ్వడం.. ఆ గుంతలను మట్టితో పూడ్చి అతుకులు వేయకుండా వదిలేస్తున్నారు. వాహనాలు తిరగడంతో మట్టి రోడ్లపైకి చేరుతోంది. చిన్న వర్షం కురిసినా బురదగా మారడంతో ప్రజలు రాకపోకలు సాగించడానికి ఇబ్బంది పడుతున్నారు. మురుగు కాలువలూ దెబ్బతిన్నాయి. సాయంత్రం దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు వాపోతున్నారు. నగరపాలిక కమిషనర్ స్పందించి రాయల్‌నగర్‌లో మురుగు కాలువలు, రోడ్లు మరమ్మతు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

కాలువలో పారని మురుగు

డయల్ యువర్ సీఎండీకి 54 వినతులు

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: ఏపీఎస్పీడీసీఎల్ కార్యాలయంలో సోమవారం జరిగిన డయల్ యువర్ సీఎండీ కార్యక్రమానికి 54 వినతులు అందాయి. ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ పి.అయూబ్‌ఖాన్ మాట్లాడుతూ.. టోల్‌ఫ్రీ నంబరు 1912, వాట్సప్ నంబరు 91333 31912 ద్వారా సమస్యలు చెప్పాలని సూచించారు. సంస్థ డైరెక్టర్ కె.గురవయ్య, అధికారులు పాల్గొన్నారు. ● **నగరపాలిక కమిషనర్‌కు 27.. తిరుపతి (నగరపాలిక):** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం కమిషనర్ ఎన్.మౌర్య ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. 27 మంది సమస్యలపై వినతులు ఇచ్చారు.

ఉన్నత ప్రమాణాలతో.. ఉత్తమ ఫలితాలు

తిరుపతి (ఎస్వీయూ): విద్యార్థుల ఉన్నతికి ప్రయోగశాలలు ప్రధాన నిలయాలని, పరికరాల నిర్వహణపై పరిశోధకులు అవగాహన పెంచాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎస్.విజయభాస్కర్ రావు సూచించారు. ఎస్వీ యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఐదు రోజుల ల్యాబ్ మెటీరియల్‌పై సోమవారం శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ప్రొఫెసర్ విజయభాస్కరరావు మాట్లాడుతూ.. ప్రయోగశాలలను ఉన్నత ప్రమాణాలతో తీర్చిదిద్దితే మంచి పరిశోధనలు నిర్వహించే అవకాశం ఉందన్నారు. ముంబయిలోని వెస్టర్న్ రీజినల్ ఇన్‌స్ట్రుమెంటేషన్ కేంద్రం సీనియర్ టెక్నికల్ అధికారి డాక్టర్ నాగేశ్వరరావు, ఎస్వీయూ రెక్టార్ సీహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, కోఆర్డినేటర్ ప్రొఫెసర్ దేవ ప్రసాదరాజు, ప్రొఫెసర్ హేమ, ప్రిన్సిపల్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

పాత కక్షలతో ద్విచక్ర వాహనాలకు నిప్పు

చంద్రగిరి, న్యూస్‌టుడే: మండలంలోని తొండవాడలో ఇంటి ఆవరణలో ఉంచిన రెండు ద్విచక్ర వాహనాలను ఓ యువకుడు దగ్ధం చేశాడు. పోలీసుల వివరాల మేరకు.. మహేంద్రరెడ్డి, సంధ్య దంపతులు కిరాణా దుకాణం నిర్వహిస్తూ జీవిస్తున్నారు. ఆదివారం సాయంత్రం పిచ్చినాయుడుపల్లికి చెందిన గౌతమ్‌కుమార్ మద్యం మత్తులో వారిపై కత్తితో దాడికి దిగాడు. సంధ్య ఫిర్యాదు మేరకు పోలీసులు గౌతమ్‌కుమార్‌ను మందలించి పంపించారు. కక్ష కట్టిన యువకుడు సోమవారం వేకువజామున మహేంద్రరెడ్డి ఇంటి ఆవరణలో ఉంచిన రెండు ద్విచక్ర వాహనాలపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఈ సమయంలో ఇంటిలోని విద్యుత్తు తీగలు కాలిపోవడంతో భార్యాభర్తలు ప్రాణభయంతో బయటకు వచ్చేశారు. పోలీసులకు మరోసారి ఫిర్యాదు చేశారు.

మాజీ ఎమ్మెల్యే వెంకటరమణ వర్ధంతి

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే వెంకటరమణ 11 వర్ధంతిని నగరంలో నిర్వహించారు. సోమవారం ఆయన సమాధి వద్ద ఏపీజీబీసీ ఛైర్మన్, ఆయన సతీమణి సుగుణమ్మ, కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు అంజలి ఘటించారు. రుయా ఆసుపత్రి వద్ద అన్నదానం చేశారు.

ఉద్యోగాల కల్పనే లక్ష్యం

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: కరకంబాడి రోడ్డులోని 'కో వర్క్ స్పేస్' సంస్థ ఏడో వార్షికోత్సవం సోమవారం నిర్వహించారు. తిరుపతిలో ఉన్నత విద్య అభ్యసించే వారికి వివిధ సంస్థల్లో ఉద్యోగాలు కల్పించేందుకు సంస్థను స్థాపించినట్లు వ్యవస్థాపకుడు రామిరాయ్ రెడ్డి తెలియజేశారు. కో ఫౌండర్ నరేంద్ర కుమార్, డైరెక్టర్లు స్వరూప, దివ్య తేజ ఉన్నారు.

ఆలయానికి హారం కానుక

తిరుచానూరు, న్యూస్‌టుడే: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి అనుబంధంగా ఉండే శ్రీనివాస ఆలయానికి ఓ భక్తురాలు వెండి కాసుల హారం కానుకగా అందజేశారు. సోమవారం తిరుపతికి చెందిన నిత్యశ్రీ కుటుంబ సభ్యులు 402 గ్రాముల వెండితో తయారు చేసిన కాసుల హారాన్ని ఏఈవో దేవరాజులుకు అందించారు.

'మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ తగదు'

తిరుపతి (మంగళం): రాష్ట్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ప్రజలు ఖండిస్తున్నారని మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆర్.కె.రోజా, వైకాపా జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. తిరుపతి నగరంలో సోమవారం సంతకాల సేకరణ పత్రాలతో ర్యాలీ చేపట్టారు. దురుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆరోపించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 7 లక్షల మంది నుంచి సంతకాలు సేకరించినట్లు భూమన పేర్కొన్నారు. మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఎమ్మెల్సీలు డాక్టర్ సుబ్రహ్మణ్యం, భరత్, ఉమ్మడి చిత్తూరు జిల్లా నియోజకవర్గ సమన్వయ కర్తలు భూమన అభినయ్ రెడ్డి, బియ్యపు మధుసూదన్ రెడ్డి, సునీల్, విజయానంద రెడ్డి, వెంకటే గౌడ, కృపారాణి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులు రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

కొత్త ఆలోచనలు అవసరం

కార్యక్రమం ప్రారంభిస్తున్న శారదాజయలక్ష్మిదేవి

తిరుపతి (వ్యవసాయం), న్యూస్‌టుడే: వ్యవసాయాన్ని కొత్త పుంతలు తొక్కించేందుకు నూతన ఆలోచనలు అమల్లోకి తీసుకొచ్చేలా ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ వర్సిటీ కృషి చేస్తుందని వీసీ డా.శారదా జయలక్ష్మి దేవి అన్నారు. తిరుపతిలో పరిశోధన స్థానం ఏడీఆర్ డా.వి.సుమతి అధ్యక్షతన 8వ బ్యాచ్‌కు శిక్షణ ప్రారంభించారు. పరిశోధన స్థానం సంచాలకుడు డా.పి.వి.సత్యనారాయణ, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.ఎం.రెడ్డి శేఖర్ హాజరయ్యారు. అనంతరం 9వ బ్యాచ్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తూ కరపత్రాలు ఆవిష్కరించారు.

పింఛనర్ల దినోత్సవం విజయవంతానికి పిలుపు

తిరుపతి (భవానీనగర్) న్యూస్‌టుడే: ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17న బుధవారం పద్మావతి మహిళా ప్రార్థన మందిరంలో నిర్వహించనున్న జాతీయ పింఛనర్ల దినోత్సవం విజయవంతం చేయాలని సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ జె.రామలింగారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. సంఘ ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, కోశాధికారి ఎల్.సుశీల, ఎ.రాజశేఖర్, ఆర్.శ్రీనివాసులురెడ్డి, సీఎస్.మణి, దామోదర్ రెడ్డి, టి.సుబ్రహ్మణ్యంరెడ్డి, వెంకటరావు, నారాయణరెడ్డి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రామలింగారెడ్డి, చిత్రంలో ప్రతినిధులు

100 మందికి ఆరోగ్య పరీక్షలు

కేకు కోస్తున్న డాక్టర్ షేక్ గులాం దస్తగిరి

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: మంగళం ఆర్టీవో కార్యాలయం కూడలిలో ఉన్న ఇంటర్నేషనల్ స్పెషాలిటీ మెడికేర్ సెంటర్ హాస్పిటల్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనట్లు ఆస్పత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ షేక్ గులాం దస్తగిరి తెలిపారు. ఆస్పత్రి తృతీయ వార్షికోత్సవం సందర్భంగా 100 మందికి రక్త పరీక్షలతో పాటు ఈసీజీ, టూడీ ఎకో పరీక్షలు ఉచితంగా నిర్వహించామన్నారు. అవసరమైన వారికి మందులు అందజేసినట్లు చెప్పారు. ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

సురక్షిత వైద్య విధానాలకు ప్రోత్సాహం

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: రోగుల సంరక్షణకు సురక్షిత వైద్య విధానాలు అవసరమని ఎస్వీఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ రవిప్రభు, ఎంఎస్ డాక్టర్ రాధ పేర్కొన్నారు. సోమవారం రుయా ఆస్పత్రిలో శ్వాసకోశ వైద్య విభాగాధిపతి డాక్టర్ సుబ్బారావు ఆధ్వర్యంలో రోగులు వేచి ఉండే గది, కఫం సేకరణ కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం 'ఎయిర్ బోర్న్ ఇన్ఫెక్షన్ కంట్రోల్'పై వర్క్‌షాప్ నిర్వహించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ బాలకృష్ణ నాయక్, డాక్టర్ శైలజ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వైద్యులు

క్రీడల్లో విద్యార్థినుల సత్తా

ప్రిన్సిపల్, అధ్యాపకులతో విద్యార్థినులు

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: విద్యార్థినులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ నారాయణమ్మ తెలిపారు. ఈ నెల 13, 14 తేదీల్లో జరిగిన బీచ్‌గ్రాప్లింగ్ పోటీలలో విద్యార్థినులు శైలజ, అశ్విని బంగారు, సంజన, రిజ్వానా వెండి పతకాలు సాధించారు. సోమవారం వారిని అభినందించారు. ➡ ఈ నెల 12న ఒంగోలులోని కొత్తపట్నం బీచ్‌లో జరిగిన గ్రాప్లింగ్, రెజ్లింగ్ రాష్ట్రస్థాయి పోటీల్లో పద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినులు ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా సోమవారం ప్రిన్సిపల్ భువనేశ్వరిదేవి విద్యార్థినులను అభినందించారు.

(c) eenadu

శ్రీకాళహస్తి
•శ్రీకాళహస్తి • సత్యవేడు

పాలేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు

నారాయణవనం: పాలమంగళం ఉత్తరంలో వెలసిన శ్రీకమలవల్లీ సమేత పాలేశ్వరస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. తమిళ కార్తిక సోమవారం ఉదయం ఆలయంలో మూలవర్లకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, లలిత సహస్ర నామ పూజలు చేశారు. సాయంత్రం స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి ఊయలసేవ నిర్వహించారు. రాత్రి అఖండ దీపారాధన అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.

దళారులకు కౌన్సెలింగ్

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఉంటూ భక్తులను మోసాలకు గురి చేస్తున్న దళారులను పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన దళారులను సోమవారం పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లి కౌన్సెలింగ్ ఇచ్చి పంపారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో కన్పిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

నారాయణవనం, న్యూస్‌టుడే: సమస్య: చిత్తూరు కండ్రిగలో కాలువలను శుభ్రం చేయక పోవడంతో మురుగు ఇళ్ల వద్ద నిలిచి దోమలకు నెలవుగా మారింది. ప్రజలు రోగాలతో ఇబ్బంది పడుతున్నారు. - రవి

సమాధానం: కాలువలను శుభ్రం చేయించి మెరుగైన పారిశుద్ధ్య చర్యలు తీసుకుంటాం. - మురళి, సర్పంచి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సమస్య: మురుగునీటి కాల్వలు సక్రమంగా శుభ్రం చేయడం లేదు. దీంతో దుర్గంధం వస్తున్నది. - షాహిద్, జీఎల్‌గ్రహారం

సమాధానం: సమస్య తమ దృష్టికి రాలేదు. తక్షణం పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. - దాము, పారిశుద్ధ్య విభాగం అధికారి, పురపాలక సంఘం

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: మండలంలోని బిలిమత్తూరులో జీవీఎల్ వర్షాలకు విద్యుత్తు స్తంభం విరిగడంతో గృహాలకు విద్యుత్తు సరఫరా అందక, కరెంట్ సాయంతో తీగలను పునరుద్ధరించుకున్నారు. - కిషోర్, చిలమత్తూరు

సమాధానం: కొత్త విద్యుత్తు స్తంభం ఏర్పాటు చేసి తీగల పునరుద్ధరణ చేపట్టాలని సిబ్బందిని ఆదేశించాం. రెండు రోజుల్లో పూర్తి చేస్తాం. - విజయరాజశేఖర్, ఏఈ, విద్యుత్తుశాఖ

రహదారిపై గుంతలు పూడ్చారు

శ్రీకాళహస్తి(గ్రామీణం(ఏర్పేడు): శ్రీకాళహస్తి-పంగూరు రహదారిపై ప్రమాదకర గుంతలను పూడ్చి అధికారులు సమస్యను పరిష్కరించారు. రహదారిపై అడుగడుగునా బావులు తలపించే గుంతలు ఏర్పడటంతో వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారని ఈనాడులో 'మేమున్నాం-మీకు తోడుగా' శీర్షికతో ఇటీవల కథనం ప్రచురితమైంది. అధికారులు స్పందించి గుంతలను పూడ్చారు.

అంగన్‌వాడీ కేంద్రాలే పిల్లల పురోగతికి పునాదులు

ట్యాబ్‌లు అందుకున్న అంగన్‌వాడీ కార్యకర్తలతో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలే పిల్లల పురోగతికి పునాదులుగా నిలుస్తాయని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. స్థానిక ఐసీడీఎస్ కేంద్ర ఆవరణలో నూతనంగా నియమితులైన అంగన్‌వాడీ కార్యకర్తలకు నియామక పత్రాలతో పాటు నాలుగు మండలాల్లోని అంగన్‌వాడీ కార్యకర్తలకు ట్యాబ్‌లను అందించారు. పిల్లల ఆరోగ్యంతో పాటు భవిష్యత్తును నిర్దేశించే బాధ్యత అంగన్‌వాడీ సిబ్బందిపైనే ఉందన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో సౌభాగ్యమ్మ, ఎంపీడీవో మహమ్మద్‌రఫీ, తహసీల్దారు సుబ్రహ్మణ్యం, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఇళంగోవన్‌రెడ్డి, అరణియార్ ఛైర్మన్ రవి రెడ్డి, సూపర్‌వైజర్లు శ్రీదేవి, సుమతి తదితరులు పాల్గొన్నారు.

తెదేపాలో చేరిన వైకాపా నేతలు

వైకాపా నేతలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న శంకర్‌రెడ్డి

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: మండలంలోని 50 మంది వైకాపా నేతలు తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త శంకర్ రెడ్డి సమక్షంలో తెదేపాలో చేరారు. పిచ్చాటూరులో సోమవారం నిర్వహించిన తెదేపా సమావేశంలో వైకాపా మండల నేతలు త్యాగరాజు, మురళి, కుప్పయ్య, హరి, మల్లీశ్వరి, మంజుల, రోజారమణిలతో పాటు వైకాపా నేతలకు శంకర్‌రెడ్డి తెదేపా కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పల్లికొండేశ్వరాలయ ఛైర్మన్ పద్మనాభరాజు, జిల్లా ఉపాధ్యక్షులు సతీష్‌నాయుడు, సింగిల్‌విండో ఛైర్మన్ జయచంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి మత్తు.. యువత చిత్తు

మత్తు పదార్థాలు అరికట్టాలని సీఐకు వినతి పత్రాన్ని అందిస్తున్న గ్రామస్థులు

నిద్రావస్థలో నిఘా .. పల్లెల్లో వివాదాల చిచ్చు

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: గత వైకాపా పాలనలో సరిహద్దు కేంద్రంగా విచ్చలవిడిగా గంజాయి పల్లెపల్లెకు పాకింది. ప్రభుత్వం మారినా నేటికీ గుట్టుచప్పుడు కాకుండా విస్తరిస్తూనే ఉంది. దీంతో యువత జీవితాలు చిత్తవుతున్నాయి. నాటి పాలనలో వైకాపాకు చెందిన వారే వ్యాపారం చేస్తుండటంతో అప్పట్లో పోలీసులు దీనిపై చర్యలు తీసుకోలేక మౌనందాల్చారు. అయితే ప్రభుత్వం మారడంతో గంజాయికి అడ్డుకట్ట పడుతుందని భావించిన ప్రజలకు ఆశాభంగమే ఎదురవుతోంది. నాటి గంజాయి వ్యాపారులే నేడు చాపకింద నీరులా పల్లెపల్లెకు సరఫరా చేస్తున్నారు.

దారుణాలు మచ్చుకు

● 2022 సెప్టెంబరులో సరిహద్దులోని తడలో గంజాయి వ్యాపారం సాగిస్తున్న రెండు ముఠాల మధ్య వివాదం ఏర్పడటంతో మండలంలోని రాచకండ్రిగ వద్ద గంజాయి వ్యాపారం చేస్తున్న ఇద్దరు యువకులను మరో వర్గం దారుణంగా హత్య చేశారు. ● 2023 అక్టోబరులో మండలంలోని బత్తులవల్లంలో గంజాయికి బానిసైన కాటయ్య తాను ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్య పావనిని గొంతు కోసి హత్య చేశాడు. ● రెండేళ్ల కిందట శ్రీసిటీలోని పలు కంపెనీలలో పనిచేసే ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు గంజాయికి అలవాటు పడి.. సరిహద్దు సెజ్ గ్రామాల్లో అద్దె ఇళ్లలో నివాసం ఉంటూ విద్యార్థులు, యువతను అలవాటు చేసి పచ్చని పల్లె వాతావరణాన్ని కలుషితం చేశారు. దీంతో పలు వివాదాలకు కారణమైంది. ● వారం రోజుల కిందట మండలంలోని మిట్ట ఎస్సీకాలనీకి చెందిన పోలూరు హరి(33) దారుణ హత్యకు పాల్పడిన నిందితులు గంజాయికి అలవాటు పడిన వారే కావడం గమనార్హం.

కొరవడిన తనిఖీలు

ఇప్పుడు ఎక్కడ చూసినా యువత గంజాయి మత్తులో జీవితాలను చిత్తు చేసుకుంటోంది. ప్రతి పల్లెలో యువత గంజాయికి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఆయా పోలీస్ స్టేషన్లకు వచ్చే దాడులు, ఘర్షణలు, గొడవల ఫిర్యాదులకు కారణం వెనుక అధిక శాతం గంజాయి కారణమవుతున్నా పోలీసులు దాడుల సంపటనపై కేసులు నమోదు చేయడమో లేదా ఇరువర్గాల మధ్య రాజీ చేయడమో చేస్తున్నారే తప్ప ప్రధాన కారణమైన గంజాయిపై ఆరా తీసి అరికట్టడానికి సరైన చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. సూళ్లూరుపేట కేంద్రంగా తడ, శ్రీసిటీ మీదుగా గంజాయి జోరుగా సరఫరా అవుతోంది. పోలీసులు ఇప్పటికైనా దీనిపై నిఘా వేసి అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు వేడుకుంటున్నారు.

శివరాత్రి ఉత్సవాలకు టెండర్లు ఖరారు

నాగలాపురం, న్యూస్‌టుడే: సురుటుపల్లి పల్లికొండేశ్వరాలయంలో రానున్న మహాశివరాత్రి ఉత్సవాలకు సంబంధించి వివిధ సేవలకు టెండర్లను ఆలయ ఛైర్మన్ పద్మనాభరాజు ఆధ్వర్యంలో సోమవారం ఆలయ ఆవరణలో తెరిచారు. ఆలయానికి రంగుల వేయటం, విద్యుద్దీ పాలంకరణలు, మోతగాళ్లు, వస్తువుల సరఫరాకు సంబంధించి తక్కువ నగదుతో టెండర్లు దాఖలు చేసిన వ్యక్తులకు బాధ్యతలు అప్పగించారు. ఉత్సవాల్లో నిత్యాలంకరణలు, నిత్యాన్నదాన తయారీకి నిర్దేశించిన పనులకు బ్రాహ్మణుల నుంచి టెండర్లు దాఖలు కాలేదన్నారు. కార్యక్రమంలో ఈవోలు హేమచంద్ర, లత, సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు నీరే ముఖ్యం

రేణిగుంట: రైతులకు రాయితీల కంటే నీరు ముఖ్యమని నీటి గ్రూప్ ఛైర్మన్ హరిశరత్ దేవ్‌గన్ తెలిపారు. రేణిగుంట విమానాశ్రయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం రూ.10 వేలు విడుదల చేస్తే రైతుకు రూ.రెండు వేలు మాత్రమే చేరుతుందని ఆరోపించారు. గిద్దలూరు పట్టణ భాజపా అధ్యక్షుడు అప్పిరెడ్డి ఉదయ్‌శంకర్ నరసింహ, విశ్రాంత ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఆర్యవైశ్య ప్రతినిధులు

అమరజీవికి ఘన నివాళి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఆంధ్ర రాష్ట్ర సాధనకు ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని ఆయనకు నివాళులు అర్పించారు. పట్టణంలోని సన్నిధివీధి నిత్యాన్నదాన సత్రం ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో పొట్టిశ్రీరాములు త్యాగనిరతిని కొనియడారు. కార్యక్రమంలో శశిధర్, మురళీకృష్ణ, నిరుపమ, కార్తిక్, స్వరూప్, మునిరాజా, మహేష్‌బాబు, సుమంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గట్టుతో.. తప్పని ఇక్కట్లు

ముక్కంటి ఆలయానికి అనుబంధంగా ఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయ ప్రవేశ మార్గం వద్ద మురుగు నీటి కాల్వ గట్టు దెబ్బతింది. అటు వైపుగా వెళ్లే వాహన చోదకులు ఇక్కడి గట్టు తెలియక అవస్థలు పడాల్సి వస్తోంది. గట్టును అభివృద్ధి పరచి ఇబ్బందులు తప్పించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని నివాస గృహస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

అలా వదిలేశారు

శ్రీకాళహస్తి మండలంలోని కొత్తూరులో తాగునీటి అవసరాలకు ఐదేళ్ల కిందట రూ.10లక్షలతో ప్రభుత్వం నిర్మించిన మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంకు నేటికి నిరుపయోగంగా మారింది. ట్యాంకుకు నీటి సరఫరా చేయకుండా వదిలేయడంతో పిచ్చి మొక్కల మధ్య శిథిలావస్థకు చేరుకుంది. మోటారు అమర్చక పోవడంతో ట్యాంకుతో పాటు బోరు ఉపయోగంలోకి రాకపోవడంతో లక్షల నిధులు వృథాగా మారాయి. - న్యూస్‌టుడే, ఏర్పేడు

సూచిక.. మలుపు చూపక

రహదారిపై ప్రయాణం చేసే సమయంలో బోర్డులపై సూచికలు కనిపించక వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. మండలంలోని శివనాధపాలెం, నెల్లిమానుకండ్రిగకు వెళ్లే రహదారిలో మలుపును సూచిస్తూ ఆర్ అండ్‌బీ అధికారులు సూచికను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆ సూచికను కంపచెట్లు కమ్మేశాయి. దీంతో మలుపును గుర్తించలేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. - న్యూస్‌టుడే, తొట్టంబేడు

అనుసంధానం కాక అలా వదిలేశారు

జీవాల ప్రభుత్వం పశువులకు దాహార్తి తీర్చేందుకు ప్రతి పంచాయతీలో పశువుల నీటి తొట్టెలు నిర్మించారు. ఈ క్రమంలో పీపీపురం హైస్కూల్ వద్ద పశువుల నీటి తొట్టె నిర్మించారు. నీటి తొట్టెకు పైపులైను అనుసంధానం చేయక పోవడంతో చెత్త చెదారాలు పోస్తున్నారు. నీటి తొట్టెకు పైపులైన్ అనుసంధానం చేసి పశువుల దాహార్తి తీర్చడానికి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సత్యవేడు

క్విజ్ విజేతలతో పాఠశాల కరస్పాండెంట్ జితేంద్ర

ఉత్తమ ప్రతిభకు పట్టం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీవివేకానంద ఉన్నత పాఠశాల ఆవరణలో 'ఈనాడు-ఈటీవీ' సంయుక్త ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సోమవారం పాఠశాలకు చెందిన విజయకుమార్, ప్రసన్న, గుణలు తమదైన ప్రతిభను కనబరిచి వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలుగా నిలిచారు. పాఠశాల కరస్పాండెంట్ జితేంద్ర వీరికి బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఖాతాదారులకు ఉచిత వైద్య శిబిరం

తొట్టంబేడు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు శ్రీకాళహస్తి పానగల్లు శాఖ ఆధ్వర్యంలో ఖాతాదారులకు ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. తిరుపతికి చెందిన కంటి ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆశాఖ మేనేజర్ బి.నరేష్ ప్రారంభించారు. సిబ్బంది సోము, మల్లికార్జున్, చిట్టిబాబు, ప్రసాద్ పాల్గొన్నారు.

రోడ్డు బాగుచేయాలని వినతి

వరదయ్యపాళెం: గోవర్ధనపురం వద్ద సంతవేలూరు మార్గంలో మడుగులా మారిన రహదారితో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్థానిక భాజపా నాయకుడు కల్లూరు మల్లికార్జున్ ఆధ్వర్యంలో సచివాలయ పర్యవేక్షణాధికారి బసిరెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. పారిశుద్ధ్యం అధ్వానంగా మారి దోమలు వృద్ధి చెందుతూ ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. కాలువ పూడికతీత చేపడతామని బసిరెడ్డి తెలిపారు.

వేంబాకం తెదేపా అధ్యక్షుడిగా ఎత్తిరాజులురెడ్డి

నాగలాపురం: వేంబాకం తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఎత్తిరాజులురెడ్డి, కార్యదర్శిగా ధనపాల్‌తెన్నరసు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కమిటీ ఎన్నికలను పార్టీ పరిశీలకులు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఎంపికైన నేతలను మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ నమశ్శివాయం, నేతలు కృష్ణయ్యయాదవ్, అశోక్‌యాదవ్, సుబ్రహ్మణ్యం, రమేష్, శివనేశన్‌లు సన్మానించారు.

'స్థలాలు ఇప్పించండి'

సత్యవేడు : గతంలో తమకు ఇచ్చిన స్థలాలను తమ గ్రామానికి చెందిన కొందరు ఆక్రమించుకుని గుడిసెలు వేసుకున్నారని మండలంలోని సీతారాంపేట హరిజనవాడకు చెందిన పలువురు సర్పంచి భర్త కనకరాజు ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ కళావతికి వినతి పత్రం అందజేశారు. నాగరాజు, విమల, లక్ష్మి, బాలరాణి, సుధాకర్, నారాయణ, లత పాల్గొన్నారు.

టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్థులు

సత్యవేడు: నాగలాపురం మండలం వజ్జావారికండ్రిగ నుంచి తమిళనాడుకు తరలివెళ్తున్న గ్రావెల్ టిప్పర్లను తమ గ్రామాల గుండా వెళ్లకూడదని పలుగ్రామాల ప్రజలు అడ్డుకున్నారు. సోమవారం జడేరి సర్పంచి భర్త బాబుయాదవ్, అల్లప్పగుంట, కన్నావరం గ్రామస్థులు జడేరి-కన్నావరం జంక్షన్ వద్ద టిప్పర్లను అడ్డుకున్నారు.

'అటవీ భూముల స్వాధీనంలో ఉదాసీనమెందుకు'

వరదయ్యపాళెం : ఉబ్బలమడుగు సమీపంలో కల్కిట్రస్టు అధీనంలోని రిజర్వుఫారెస్టు భూములను స్వాధీనం చేసుకోవడంలో అటు ప్రభుత్వం, ఇటు అధికార యంత్రాంగం ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని జాతీయ హేతువాద సంఘం అధ్యక్షుడు నార్నె వెంకటసుబ్బయ్య ప్రశ్నించారు. మంగళగిరిలోని జనసేనపార్టీ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు.

విద్యార్థులకు రాతపుస్తకాల వితరణ

ఏర్పేడు: సేవ్ ఆక్సిజన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని రావిళ్లవారికండ్రిగ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు సోమవారం రాతపుస్తకాలు వితరణగా అందజేశారు. పేద పిల్లలను దృష్టిలో ఉంచుకుని రూ. ఐదు వేలు విలువైన విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఆ సంస్థ వ్యవస్థాపకుడు కేశవులు మాట్లాడుతూ విద్యతోనే పేదరికాన్ని జయించవచ్చన్నారు. ఉపాధ్యాయులు నాగరాజు, హరిబాబు, గిరీష్, రాజయ్యనాయుడు, నాగరాణి, గీత పాల్గొన్నారు.

కళాశాలకు ఉపకరణాలు ..

తొట్టంబేడు: పట్టణంలోని ఎస్పీవీఏ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలకు శ్రీకాళహస్తి టపాకాయల విక్రయదారుల సంఘం ఆధ్వర్యంలో పలు ఉపకరణాలను వితరణగా అందజేశారు. ఆ సంఘం ప్రతినిధులు సోమవారం కళాశాలకు అవసరమైన పోడియం, దీప స్తంభం, 27 కుర్చీలను ప్రిన్సిపల్ సుధాకర్‌రెడ్డికి అందించారు. సభ్యులు బాలాజీ, కృష్ణయ్య, ముత్తుస్వామి, పార్థసారథి, నవీన్, హేమ, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

ఉపకరణాలతో కళాశాల అధ్యాపకులు, సంఘం ప్రతినిధులు

సమాజ సేవకులుగా స్కౌట్స్

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సమాజ సేవకులుగా స్కౌట్ విద్యార్థులు తమకంటూ ప్రత్యేక గుర్తింపును పొందుతున్నారని ఎంఈవో బాలయ్య అన్నారు. పట్టణంలోని ఆర్‌పీబీఎస్ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం జిల్లా స్థాయిలో స్కౌట్స్ బేసిక్ క్యాంపును నిర్వహించారు. తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జి కార్యదర్శి విజయకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య, వెంకటేశ్వర్లు, అజారుద్దీన్, సత్యనారాయణ, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ మహాసభలు జయప్రదం చేయండి

రేణిగుంట, న్యూస్‌టుడే: ఈ నెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో నిర్వహించే సీఐటీయూ అఖిలభారత 18వ మహా సభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు కొండ్రెడ్డి హరినాథ్ కోరారు. సోమవారం స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయం వద్ద చలో విశాఖ గోడపత్రికలను ఆవిష్కరించారు.

విజేతలుగా నిలిచిన పిచ్చాటూరు మండల ఉపాధ్యాయులు

పోటాపోటీగా ఉపాధ్యాయ క్రీడలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: జిల్లా స్కూల్ గేమ్స్ నేతృత్వంలో నిర్వహించిన డివిజనల్ స్థాయి ఉపాధ్యాయుల క్రీడా పోటీలు పోటాపోటీగా సాగుతున్నాయి. క్రీడల్లో భాగంగా సోమవారం 11 మండలాలకు చెందిన ఉపాధ్యాయుల మధ్య త్రోబాల్ పోటీలు జరిగాయి. మహిళా ఉపాధ్యాయులు ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనడం విశేషం. ఈ పోటీల్లో పిచ్చాటూరు మండల ఉపాధ్యాయులు విజేతలుగా నిలిచినట్లు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి కిషోర్ తెలిపారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి, కేవీబీపురం, బీఎన్‌కండ్రిగ, సత్యవేడు, వరదయ్యపాళెం విద్యాశాఖ అధికారులు, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

జాతీయ స్థాయి క్రీడా పోటీలకు అర్హత సాధించిన విద్యార్థినులు

ఏర్పేడు, న్యూస్‌టుడే: పాపానాయుడుపేట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు జాతీయ స్థాయి బీచ్ గ్రాప్లింగ్ పోటీలకు అర్హత సాధించారు. ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు ఒంగోలు సమీపంలోని కొత్తపట్నం బీచ్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి బీచ్‌గ్రాప్లింగ్ పోటీల్లో పాఠశాలకు చెదిన దీపిక 53కేజీల విభాగంలో బంగారు పతకం సాధించగా భార్గవి 26కేజీల విభాగంలో వెండి పతకం, గౌరీ 40కేజీల విభాగంలో కాంస్య పతకాలను సాధించారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు పుష్పవాణిని, విద్యార్థినులను ప్రధానోపాధ్యాయులు మారయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ

పతకాలు సాధించిన విద్యార్థినులు

రేణిగుంట: రాష్ట్ర స్థాయి బీచ్ గ్రాబ్లింగ్ పోటీల్లో తమ పాఠశాల ఓవరాల్ విజేతగా నిలిచిందని రేణిగుంట జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్యామల తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ ఈ నెల 13, 14 తేదీల్లో ఒంగోలు కొత్తపట్నం బీచ్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బీచ్ గ్రాబ్లింగ్ పోటీల ఎంపికల్లో తమ పాఠశాలకు చెందిన 13 మంది విద్యార్థినులు బంగారు, నలుగురు సిల్వర్, ఒకరు బ్రాంజ్ పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. పీడీ పద్మ తదితరులు పాల్గొన్నారు.

శిరస్త్రాణాలు తప్పనిసరిగా ధరించాలి

రేణిగుంట : ప్రతి ఒక్క ద్విచక్ర వాహన చోదకుడు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని డీఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. శిరస్త్రాణాల వినియోగంపై సోమవారం ద్విచక్ర వాహన ప్రదర్శన నిర్వహించారు. పట్టణ సీఐ జయచంద్ర, గ్రామీణ సీఐ మణికంఠ, ఎస్సైలు ధర్మారెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

శ్రీసిటీ(వరదయ్యపాళెం): డీఎస్పీ బీవీ శ్రీనివాసులు, సీఐ శ్రీనివాస్, ఎస్సై సుధీర్‌కుమార్‌రెడ్డి, సెక్యూరిటీ అధికారి రమేష్ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: డీఎస్పీ నరసింహమూర్తి, సీఐలు ప్రకాష్‌కుమార్, నాగార్జునరెడ్డి, తిమ్మయ్య, ఎస్సైలు, ఏఎస్సైలు, కానిస్టేబుళ్లు ర్యాలీ నిర్వహించారు.

కారును ఢీకొన్న బస్సు.. ధ్వంసమైన ద్విచక్ర వాహనాలు

రేణిగుంట: ఆర్టీసీ మెట్రో బస్సు కారును ఢీ కొనడంతో కారు, ద్విచక్ర వాహనాలు దెబ్బతిన్నాయి. సోమవారం ఉదయం తిరుపతి నుంచి రేణిగుంటకు వస్తున్న కారు వంతెన దిగిన వెంటనే కుడి వైపు టర్న్ చేసుకుంటున్న సమయంలో వెనుక నుంచి వచ్చిన ఆర్టీసీ బస్సు కారును ఢీ కొంది. ఈ ప్రమాదంలో కారు నాలుగు ద్విచక్ర వాహనాలను ఢీ కొనడంతో దెబ్బతిన్నాయి.

రైళ్లలో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

రేణిగుంట: రైళ్లో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు స్థానిక జీఆర్పీ పోలీసులు తెలిపారు. సోమవారం స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎస్సై మధుసూదన్ మాట్లాడుతూ... చెన్నైకు చెందిన నీలా లోకేష్ కుమార్ రైళ్లల్లో చోరీలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. పుత్తూరు రైల్వే స్టేషన్ సమీపంలో అరెస్టు చేసినట్లు తెలిపారు. అతని వద్ద నుంచి 91 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పోలీసులను జీఆర్‌పీడీఎస్‌పీ హర్షిత ప్రత్యేకంగా అభినందించారు.

బాలికకు పాముకాటు

తొట్టంబేడు, న్యూస్‌టుడే: దిగువకొణతనేరి గ్రామానికి చెందిన బాలిక లాస్య(9) పాముకాటుకు గురైంది. ఈ ఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం కుమార్తె లాస్య నాలుగో తరగతి చదువుతోంది. సోమవారం రాత్రి ఇంటి బయట ఉన్న బాలికను పాము కాటేసింది. గుర్తించిన తల్లిదండ్రులు బాలికను వైద్య నిమిత్తం తిరుపతి రుయాకు తరలించారు. ఐసీయూలో చికిత్స అందిస్తున్నట్లు స్థానికులు తెలిపారు.

యువ శాస్త్రవేత్తల క్రీడా సంబరం

● ఈ నెల 23 నుంచి 29వ తేదీ వరకు క్రీడా పోటీలు ● శిక్షణలో తిరుపతి ఐసర్ విద్యార్థులు

శిక్షణ పొందుతున్న విద్యార్థులు

శ్రీకాళహస్తి(గ్రామీణం(ఏర్పేడు), న్యూస్‌టుడే: నిత్యం పుస్తకాలతో కుస్తీపడుతూ నూతన శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలపై దృష్టి సారించే భారతీయ విజ్ఞాన శిక్షణ, పరిశోధన సంస్థ విద్యార్థులు క్రీడా సంబరాలకు సిద్ధమయ్యారు. ఇంట్రా ఐసర్ పేరుతో ఈనెల 23 నుంచి 29వ తేదీ వరకు భువనేశ్వర్‌లోని నేషనల్ విజ్ఞాన శిక్షణ, పరిశోధన సంస్థ(నైసర్) వేదికగా తలపడనున్నారు. స్వర్ణ పతకాలతో ఛాంపియన్ జట్లుగా నిలిచేందుకు తిరుపతి ఐసర్ విద్యార్థులు ప్రణాళికలు సిద్ధం చేశారు. దీనికి సంబంధించి క్రీడా నిపుణుల ఆధ్వర్యంలో నిత్యం ప్రత్యేక శిక్షణ పొందుతుండటం గమనార్హం.

అత్యాధునిక సదుపాయాలు

తిరుపతి ఐసర్ విద్యార్థులు గత కొన్నేళ్లుగా జాతీయ స్థాయిలో జరిగే వివిధ క్రీడా పోటీల్లో పాల్గొని తనదైన రీతిలో సత్తా చాటుతున్నారు. ఈ నేపథ్యంలో మరింతగా ప్రోత్సహించేందుకు ఐసర్‌లోని క్రీడా విభాగం శ్రీకారం చుట్టింది. అత్యాధునిక సదుపాయాలతో క్రీడా ప్రాంగణాలు అందుబాటులోకి తీసుకొచ్చింది. ఉదయం సాయంత్రం శిక్షణ పొందేందుకు మహిళలు, పురుషులకు వేర్వేరుగా ఇండోర్ స్టేడియాలు అందుబాటులో ఉన్నాయి. అతిపెద్ద అథ్లెటిక్, క్రికెట్ స్టేడియాలను అందుబాటులోకి తీసుకురావడంతో విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై మరింతగా ఆసక్తి చూపుతున్నారు.

టేబుల్ టెన్నిస్ కోర్టు

నిర్వహించనున్న క్రీడలు

క్రికెట్, చదరంగం, కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ వంటి పది రకాల క్రీడా పోటీలను నిర్వహించనున్నారు. దీనికి సంబంధించి తిరుపతి ఐసర్ నుంచి 149 విద్యార్థులు, ఆరుగురు ఆచార్యులతో కూడిన క్రీడా బృందం భువనేశ్వర్‌లోని నైసర్‌కు చేరుకోనున్నది. వారం రోజుల పాటు జరిగే పది క్రీడా పోటీల్లోనూ పాల్గొని విజేతలుగా నిలుస్తామని క్రీడా కారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

(c) eenadu

గూడూరు

•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో ఉపాధ్యాయులు

పోటాపోటీగా క్విజ్‌లో తలపడి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని లిటిల్ ఏంజెల్స్ ఇంగ్లిష్ పాఠశాలలో ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు సోమవారం జరిగాయి. 'కరెంట్ అఫైర్స్ - జనరల్ నాలెడ్జ్' అనే అంశంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను వి.భువనేశ్, పి.సుజయ్‌కుమార్, సి.హెచ్. హర్షవర్ధన్ గెలుపొందారు. గెలుపొందిన వారికి ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. కరస్పాండెంట్ బి.శ్రీకాంత్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సురేష్, ఉపాధ్యాయులు సుధాకర్, శివరంజని, గీత, లావణ్య పాల్గొన్నారు.

సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

తడ, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో సీఎస్ఆర్ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. పూడికుప్పంలో సెయింట్ గోబెయిన్ పరిశ్రమ యాజమాన్యం సీఎస్ఆర్ నిధులు రూ.40 లక్షలతో అంగన్‌వాడీ భవనం ఏర్పాటుకు సోమవారం నిర్వహించిన భూమి పూజలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం కారూరులో రూ.34 లక్షలతో నిర్మాణం పూర్తయిన అంగన్‌వాడీ కేంద్రాన్ని, రూ.51 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన కాలువలను ఆమె ప్రారంభించారు. బెస్త కార్పొరేషన్ ఛైర్మన్ బొమ్మన శ్రీధర్, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ కె.సెల్వం, జడ్పీటీసీ ఐయమతి, ఏఎంసీ వైస్ ఛైర్మన్ రవీంద్రరెడ్డి పాల్గొన్నారు. **సూళ్లూరుపేట, న్యూస్‌టుడే:** పట్టణంలోని సోనియా గాంధీ నగర్, వాకాటి నారాయణ నగర్ ప్రాంతాల్లో ఎమ్మెల్యే విజయశ్రీ పర్యటించారు. అనంతరం వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు. సీఐ మురళీకృష్ణ, ఏఎంసీ ఛైర్మన్ ఆకుతోట రమేష్, తిరుమూరు సుధాకర్ రెడ్డి, ఏజే కిషోర్, పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై రైతులకు అవగాహన

సూళ్లూరుపేట: అబాక, కోటపోలూరు గ్రామాల్లో సోమవారం జిల్లా వనరుల కేంద్రం, తిరుపతి జిల్లా వారి ఆధ్వర్యంలో భూసార పరీక్షా ఫలితాలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం ద్వారా రైతులకు సాగు ఖర్చు తగ్గడంతో పాటు ఆహార, ఆరోగ్య భద్రతను కలిగిస్తాయని ఏవో కాంచన తెలియజేశారు. **దొరవారిసత్రం:** రైతులు భూసార పరీక్షలు చేయించుకొని, దానికి అనుగుణంగా సేంద్రియ రసాయనిక, సూక్ష్మపోషకాలు వాడితే అధిక దిగుబడులు పొందవచ్చని జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం ఏవోలు శ్రీనివాస్, వేణుగోపాల్‌లు తెలిపారు.

పరామర్శ

వెంకటగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని పలువురు నేతలను యువరాజా సర్వజ్ఞ కుమార యాచేంద్ర పరామర్శించారు. సోమవారం జాతీయ చేనేత అవార్డు గ్రహీత సుబ్రహ్మణ్యాన్ని కలిశారు. వెలంపాళెంకు చెందిన హరినాయుడును ఆయన పరామర్శించారు. దిల్లీబాబు, నారాయణ, నేతలు ఆవుల వెంకటేశ్వర్లు, రమేష్ పాల్గొన్నారు.

నెల్లూరు జిల్లాలో కలపాలని వినతి

భాజపా రాష్ట్ర అధ్యక్షుడికి వినతిపత్రం అందిస్తున్న నేతలు

చిల్లకూరు: వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోని రాపూరు, కలువాయి, సైదాపురం మండలాలను నెల్లూరు జిల్లాలో కలపాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌కు నియోజకవర్గ నేతలు సోమవారం వినతిపత్రం సమర్పించారు. బూదనం సమీపాన ఉన్న ఓ హోటల్‌లో ఆయనను ప్రధాన కార్యదర్శి దయాకర్‌రెడ్డితో కలిసి విన్నవించారు. ఎస్ఎస్ఆర్ నాయుడు, దయాకర్, మురళి పాల్గొన్నారు. **కోట:** తిన్నెలపూడి పంచాయతీలోని వీధులను బాగు చేయాలంటూ సోమవారం పలువురు మహిళలు తెదేపా జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సుష్మారెడ్డికి వినతి పత్రం అందజేశారు. సుష్మారెడ్డి సొంత నిధులు రూ.2 లక్షలతో వీధుల్లోని రోడ్లకు గ్రావెల్ తోలి బాగు చేయిస్తున్నారు. సోమవారం ఆమె పనులను పరిశీలించడానికి రావడంతో స్థానికులు ఆమెకు పలు సమస్యలపై వినతులు చేశారు.

చిరు వ్యాపారమే ఊతం

స్వశక్తితో ఎదుగుతున్న అతివలు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: స్వశక్తితో ఎదగాలన్న తలంపు వారిది. అందుకు చిరు వ్యాపారాలను ఊతంగా ఎంచుకున్నారు. స్వయం సంఘాల ద్వారా అందుకు బ్యాంకుల్లో లింకేజీ రుణాలు తీసుకొని ఆర్థికంగా ఎదుగుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. గూడూరు పట్టణానికి చెందిన పలువురు మహిళలు మెప్మా ద్వారా రుణాలు పొంది చిరు వ్యాపారాలు చేస్తూ కుటుంబానికి అండగా ఉంటున్నారు.

సౌందర్యశాలలో కళ

పొదుపు సంఘానికి బ్యాంకు ద్వారా వచ్చిన రూ.2 లక్షలతో బ్యూటీషియన్ సెంటర్‌ను ఏర్పాటు చేసుకున్నా. ప్రస్తుతం నాతోపాటు మరికొంత మందికి ఉపాధి కల్పిస్తున్నా. మగువలను అందంగా అలంకరించేందుకు పెళ్లి సీజన్లో బ్యూటీషియన్‌కు డిమాండ్ పెరిగింది. నెలకు రూ.10 వేలకు పైగా ఆదాయం వస్తోంది. **- శశికళ, గూడూరు**

రుణం చెల్లించి తిరిగి పెట్టుబడి

గత పది సంవత్సరాల నుంచి సంఘంలో చేరి పొదుపు చేస్తూ వచ్చా. బ్యాంకు నుంచి రూ.2 లక్షల రుణం తీసుకొని వస్త్ర దుకాణం ఏర్పాటు చేశా. నెలకు అన్ని ఖర్చులు పోనూ రూ.15 వేలు మిగులుతోంది. దీంతో ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి అవకాశం ఏర్పడింది. వచ్చిన ఆదాయంలో కొంత రుణం చెల్లిస్తూ వ్యాపారంలో తిరిగి పెట్టుబడి పెడుతున్నా. **- ప్రమీల, దూర్జటినగర్**

కుటుంబానికి చేదోడువాదోడుగా

2010లో సంఘంలో సభ్యురాలిగా చేరా. పొదుపు రుణం రూ.1.50 లక్షలతో గేదెలను కొని పాల వ్యాపారం ప్రారంభించా. ఖర్చులన్నీ పోనూ నెలకు రూ.12 వేలు మిగులుతోంది. వచ్చిన లాభాలతో మరికొన్ని గేదెలను కొని వ్యాపారాన్ని మరింత విస్తరిస్తున్నా. నెలనెలా వాయిదాలు చెల్లిస్తూ సొంతంగా ఎదుగుతున్నా. కుటుంబానికి చేదోడువాదోడుగా ఉంటున్నా. **- సామ్రాజ్యం, పురిటిపాలెం**

గూడూరులో నిమ్మ ధరలు

మొదటి రకం: కేజీ రూ.16 నుంచి రూ.20 వరకు

రెండో రకం: కిలో రూ.10 నుంచి రూ.15 వరకు

కోళ్ల ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్ (రైతు ధర)	143
లేయర్	122
బ్రాయిలర్	254
బ్రాయిలర్ స్కిన్‌లెస్	280
లేయర్ మాంసం	207

విద్యార్థులు దేశానికి వెన్నెముక

వెంకటగిరి, న్యూస్‌టుడే: విద్యార్థులు దేశానికి వెన్నెముక లాంటి వారని తహసీల్దార్ నరసింహారావు అన్నారు. సోమవారం కేంద్రీయ విద్యాలయంలో ఇన్నోవేషన్ స్కిల్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

గూడూరు: 85002 02046
నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 88979 08890
వెంకటగిరి: 80085 73966
సమయం: 10 AM TO 1 PM

తడ, న్యూస్‌టుడే: **సమస్య:** తడ పంచాయతీ ఆదిత్య నగర్‌లో మురుగు రోడ్డుపై ప్రవహిస్తోంది. - కిషోర్, స్థానికుడు

సమాధానం: కాలువలో పేరుకున్న చెత్తను తొలగించి మురుగు పొంగకుండా చర్యలు తీసుకుంటాం. - కె.అర్జునం, సర్పంచి

చిట్టమూరు, న్యూస్‌టుడే: **సమస్య:** కొత్తగుంట- నాయుడుపేట మార్గంలోని ఆర్ అండ్ బీ రోడ్డు ఇరుకుగా ఉండటంతో పలుచోట్ల గుంతలమయమైంది. - జీవన్, వేదవరం

సమాధానం: పరిశీలించి మరమ్మతులకు ప్రతిపాదనలు పంపుతాం. - చిరంజీవులు, ఇన్‌ఛార్జి ఏఈ

బాలాయపల్లి, న్యూస్‌టుడే: **సమస్య:** బాలాయపల్లిలో కొళాయిల్లో కలుషిత నీరు వస్తోంది. దీంతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. - ధనుంజయ, గ్రామస్థుడు

సమాధానం: సమస్యను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. - నారాయణ, ఎంపీడీవో

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

దేవాలయాల అభివృద్ధికి కృషి చేయాలి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు దేవాలయాల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ కమిటీ నూతన ఛైర్మన్, పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారాన్ని సోమవారం రాత్రి నిర్వహించారు. ఎమ్మెల్యే సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో కమిటీ ఛైర్మన్ ఆరికట్ల బాలకృష్ణంనాయుడు, సభ్యులుగా అరుణ్‌కుమార్, దిలీప్‌కుమార్, గురునాథం, భాగ్యలక్ష్మి, మమత, విజయ, జయలక్ష్మి ప్రమాణం స్వీకారం చేశారు. శీలం కిరణ్‌కుమార్, మట్టం శ్రావణి, దయాకర్, గుమ్మడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రత్యేక ఆధార్ శిబిరాలు

వెంకటగిరి, న్యూస్‌టుడే: ప్రభుత్వ సూచనల మేరకు విద్యార్థుల కోసం ప్రత్యేక ఆధార్ శిబిరం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో గుణశేఖర్‌రెడ్డి తెలిపారు. 16 నుంచి 24 వరకు అమరావతి జూనియర్ కళాశాల, ఏపీ మోడల్ పాఠశాల, ప్రభుత్వ, ఎస్‌బీఎన్ జూనియర్ కళాశాల, శ్రీచైతన్య, నారాయణ, మదర్ అకాడమీ, జడ్పీ బాలికోన్నత పాఠశాలలో కేంద్రాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

విద్యార్థినుల మానవహారం

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరును జిల్లా చేయాలి లేకుంటే నెల్లూరు జిల్లాలో విలీనం చేయాలని పట్టణంలోని గడియార స్తంభం కూడలి వద్ద ఐకాస ఆధ్వర్యంలో సోమవారం మానవహారం ఏర్పాటు చేశారు. పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. 9వ రోజు చేపట్టిన రిలే దీక్షల్లో విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు. అలాగే గూడూరును జిల్లా కేంద్రం చేయాలని రాష్ట్ర కాపునాడు కార్యదర్శి పెంచలనాయుడు డిమాండ్ చేశారు. కోట, న్యూస్‌టుడే: గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలని కోరుతూ భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరరావు, జిల్లా కోర్ కమిటీ సభ్యులు గిరిధర్‌రెడ్డి సోమవారం నెల్లూరులో జరిగిన గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేశారు. గోపాల్‌రెడ్డి ఎం.రమేష్, పామంజి కృష్ణయ్య పాల్గొన్నారు.

ఎన్‌బీకేఆర్ ఐఎస్టీ అధ్యాపకురాలికి డాక్టరేట్

అధ్యాపకురాలు మమతతో కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి

కోట, న్యూస్‌టుడే: విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఐఎస్టీలో అధ్యాపకురాలిగా పని చేస్తున్న మమతకు శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రదానం చేసిందని కళాశాల డైరెక్టర్ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. ఆమె ప్రొఫెసర్ సుధా పర్యవేక్షణలో పరిశోధనలు చేశారు.

జానపద కళాకారునికి..

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరుకు చెందిన జానపద కళాకారుడు టీవీ కృష్ణదాస్‌కు చెన్నైలోని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ డాక్టరేట్ అందించినట్లు ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతరించిపోతున్న జానపద కళలను గ్రామీణ ప్రాంతాల్లోకి తీసుకెళ్లి పండరిభజన, కోలాటాలు మహిళలకు, గ్రామీణ ప్రజలకు చేరువ చేయడంలో చేసిన సేవలు గుర్తించి యూనివర్సిటీ డాక్టరేట్ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

డాక్టరేట్ అందుకుంటున్న కళాకారుడు కృష్ణదాస్

విజయసంకేతం చూపుతున్న ఉపాధ్యాయినులు

విజేతగా బాలాయపల్లి జట్టు

బాలాయపల్లి, న్యూస్‌టుడే: గూడూరులో సోమవారం డివిజన్‌స్థాయి ఉపాధ్యాయ క్రీడా పోటీల్లో బాలాయపల్లి ఉపాధ్యాయినుల జట్టు విజయం సాధించింది. చిట్టమూరు, వెంకటగిరి మండలాలపై గెలిచిన జట్టులో మౌనిక, హరిత, హరిత, సుభాషిణి, పవిత్ర, సాయితేజ, సునీత, సునంద, ఉదయ కుమారి ఉన్నట్లు ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

విని'యోగం'లో లేక 25 ఏళ్లు

పట్టణంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో మార్కెట్ కార్యకలాపాల కోసం నిర్మించిన యార్డు సముదాయం 25 ఏళ్లుగా నిరుపయోగంగా ఉంది. ఇక్కడ వ్యవసాయ ఉత్పత్తుల క్రయవిక్రయాల కోసం గతంలో ఇండోర్ యార్డు సముదాయం నిర్మించారు. కమిటీ ఇందుకు సంబంధించిన కార్యకలాపాలు నిర్వహించకపోవడంతో దుస్థితికి చేరింది. **- న్యూస్‌టుడే, నాయుడుపేట**

యంత్రం.. బెరడు తొలగించే తంత్రం

నాయుడుపేట, చిట్టమూరు మండలాల్లో ఏపీఎఫ్‌డీసీ, సామాజిక వనాల్లో పెరిగిన కలపను ఇటీవల అటవీశాఖ అధికారులు వేలం ద్వారా విక్రయించారు. కలపకు ఉన్న బెరడును తొలగించి, ముక్కలుగా చేసి పరిశ్రమలకు విక్రయిస్తున్నారు. ప్రత్యేక హార్వెస్టు యంత్రాల సహాయంతో సులభ పద్ధతిలో బెరడును తొలగిస్తున్నారు. తక్కువ ఖర్చుతో కలపను శుద్ధి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, నాయుడుపేట**

మట్టిదిబ్బ.. తొలగించరేమబ్బా!

గూడూరు పురపాలిక పరిధిలోని చెన్నూరు వద్ద గూడూరు-రాజంపేట ప్రధాన రహదారిపై ఓ ప్రైవేటు గ్యాస్ ఏజెన్సీ గుంతలు తీసి రోడ్డు పక్కన వేశారు. దీంతో ఆ మార్గంలో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రోడ్డుపై మట్టికుప్పలు ఉండటంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. రహదారిపై మట్టికుప్పలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గూడూరు పట్టణం**

కూలేందుకు సిద్ధం

తడలో బిగ్‌స్టే సమీపంలో జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా వర్షపునీరు వెళ్లేందుకు తూము ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రక్షణ గోడ కూలేందుకు సిద్ధంగా ఉంది. ఇటీవలి వర్షాలకు కోతకు గురై రక్షణ గోడ పక్కకు ఒరిగింది. ఇది కూలిపోతే తూములోకి మట్టి చేరి వర్షపునీరు వెళ్లేందుకు మార్గం ఉండదు. ఎన్‌హెచ్ఏఐ దృష్టి సారించాల్సి ఉంది. **- న్యూస్‌టుడే, తడ**

నూతన కార్యవర్గం ఎంపిక

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట విశ్రాంత ఉద్యోగుల సంఘం కొత్త కమిటీ ఎంపిక సోమవారం జరిగింది. అధ్యక్షుడిగా ఎ.నాగూరయ్య, గౌరవాధ్యక్షుడిగా పి.వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా సీహెచ్.శశిధర్, కోశాధికారిగా సుబ్రహ్మణ్యం, అసోసియేట్ అధ్యక్షుడిగా కాలేష, సభ్యులుగా ప్రమీలాదేవి, ఉపాధ్యక్షుడు విజయమ్మ, సుధాకర్, గోపి, సుబ్రహ్మణ్యం, కార్యదర్శులుగా కాలేష, నాగరాజు, శ్రీనివాసులు, వెంకటరామరాజులు ఎన్నికయ్యారు.

ఆర్థిక సాయం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో సోమవారం విద్యుదాఘాతంతో మృతి చెందిన ఒంటెద్దు ఉమాదేవి (40) కుటుంబ సభ్యులకు రూ.50 వేల నగదు అందించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ప్రళయ కావేరి ఉదయ శంకర్, కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు నాగూరయ్య, పి.వెంకటేశ్వర్లు, సభ్యులు పాల్గొన్నారు.

సీఐటీయూ మహాసభలు విజయవంతం చేయండి

గోడప్రతులను విడుదల చేస్తున్న సీఐటీయూ నాయకులు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: కార్మికుల హక్కుల సాధన కోసం పోరాడుతున్న సీఐటీయూ మహాసభలను విజయవంతం చేయాలని కార్యదర్శి బీవీ రమణయ్య తెలిపారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో సోమవారం గోడప్రతులను ఆయన విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ జనవరి 4న విశాఖపట్టణంలో నిర్వహించే సభకు కార్మికులు తరలిరావాలని పిలుపునిచ్చారు. మణి, జోగి శివకుమార్, కోటేశ్వరరావు, ప్రసాద్, మురళీ, మణి పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యలు పరిష్కరిస్తాం

కోట, న్యూస్‌టుడే: కోట, విద్యానగర్‌లోని పలు కూడలి ప్రాంతాల్లో నెలకొన్న ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తామని డీఎస్పీ గీతా కుమారి పేర్కొన్నారు. కోట పోలీస్‌స్టేషన్‌ను సోమవారం ఆమె తనిఖీ చేశారు. కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులకు సంబంధించిన వివరాలను ఎస్సై పవన్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు.

ఇసుక ట్రాక్టర్‌ను ఢీకొన్న లారీ

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: తుమ్మూరు సమీపంలోని జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున ఇసుక ట్రాక్టరును లారీ వెనుక నుంచి ఢీకొనడంతో కలిపేడు గ్రామానికి చెందిన వ్యక్తి గాయపడ్డాడు. ఇసుక లోడుతో నాయుడుపేట వైపు వస్తున్న ట్రాక్టర్‌ను లారీ ఢీకొట్టడంతో ట్రాక్టర్ బోల్తాపడింది. డ్రైవర్ దూకేయడంతో కాలు విరిగి రక్త గాయాలయ్యాయి. డ్రైవర్‌ను మెరుగైన చికిత్స నిమిత్తం నెల్లూరుకు తరలించారు.

కుస్తీలో మెరిసి.. పతకాలు సాధించి

• జాతీయస్థాయిలో పోటీపడిన గురుకుల విద్యార్థులు

గూడూరు గ్రామీణం- వాకాడు, న్యూస్‌టుడే: వారంతా నిరుపేదలు. క్రీడల్లో రాణించి ఉన్నత జీవితానికి బాటలు వేసుకోవాలనుకున్నారు. ఎంచుకున్న రెజ్లింగ్(కుస్తీ)లో తమదైన శైలిలో రాణిస్తూ జాతీయస్థాయికి ఎంపికయ్యారు. అత్యుత్తమ ప్రదర్శనతో పతకాలు సాధించి అందరి మన్ననలు అందుకుంటున్నారు వాకాడులోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల విద్యార్థులు. వారి వివరాలిలా..

అనుకున్నదే తడవుగా

మనోజ్, సురేంద్ర వర్మ

ఎం.మనోజ్(ఇంటర్ ద్వితీయ సంవత్సరం)కు చిన్నతనం నుంచే కుస్తీ పోటీలంటే ఇష్టం. తను కూడా కుస్తీలో రాణించాలనుకున్నాడు. అనుకున్నదే తడవుగా కసరత్తు ప్రారంభించాడు. గత నెల 30వ తేది నుంచి ఈ నెల 4 వరకు ఉత్తరప్రదేశ్‌లోని ఘరక్‌పూర్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నాడు. 80 కేజీల విభాగంలో రాణిస్తూ రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం సాధించాడు. ఎస్సై కావాలన్నదే ధ్యేయంగా సాగుతున్నాడు. ఇప్పటి వరకు 7 పతకాలు సాధించాడు. అలాగే ఎ.సురేంద్రవర్మ(ఇంటర్ ప్రథమ సంవత్సరం) పదో తరగతి నుంచే కుస్తీ పోటీల్లో పాల్గొంటున్నాడు. 65 కేజీల రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని బంగారు పతకం అందుకున్నాడు. యూపీలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో త్రుటిలో పతకం చేజార్చుకున్నాడు. ఆర్మీలో పనిచేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాడు. ఇప్పటి వరకు నాలుగు పతకాలు కైవసం చేసుకున్నాడు.

వివిధ విభాగాల్లో రాణించి

శివశంకర్ (ఇంటర్ ద్వితీయ సంవత్సరం) 92 కేజీల విభాగం, వరుణ్ శంకర్ (ఇంటర్ ప్రథమ సంవత్సరం) 60 కేజీల విభాగంలో పోటీపడి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందారు. వీరు డివిజన్, జిల్లాస్థాయిలో విజయం సాధించి రాష్ట్రస్థాయి పోటీల్లో తలపడుతున్నారు. వివిధ విభాగాల్లో వీరు పలు పతకాలు అందుకోవడం విశేషం.

శివశంకర్, వరుణ్‌శంకర్

ఎన్ఎస్ఎస్ శిబిరం

సూళ్లూరుపేట: అటకానితిప్ప గ్రామంలో సోమవారం వైస్ ప్రిన్సిపల్ పి.విక్టోరియా రాణి, ఎన్ఎస్ఎస్ అధికారి పి.ఏడుకొండలు ఆధ్వర్యంలో వీఎస్ఎస్‌సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ నిర్వహించారు. కార్యక్రమం 15- 21 వరకు కొనసాగుతుందని వారు తెలిపారు.

అమరజీవి సేవలు చిరస్మరణీయం

నాయుడుపేట, నాయుడుపేట పట్టణం: అమరజీవి శ్రీపొట్టిశ్రీరాములు 73 వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. మేమున్నాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాయుడుపేట బస్టాండ్‌కు సమీపంలో జరిగిన రక్తదాన శిబిరానికి స్పందన లభించింది.

నదిలోకి దూకిన యువకుడు

వాకాడు: వాకాడులోని ముస్లిం వీధిలో సోమవారం సాయంత్రం స్నేహితుల మధ్య వివాదం చెలరేగింది. ఈ క్రమంలో ఓ యువకుడు పక్కనే ఉన్న స్వర్ణముఖి నదిలోకి దూకేశాడు. వెంటనే గుర్తించిన కొందరు యువకులు నదిలోకి దూకి యువకుడిని సురక్షితంగా ఒడ్డుకు తీసుకొని వచ్చారు. స్థానిక ఆరోగ్య కేంద్రానికి తరలించి, అక్కడి నుంచి నెల్లూరుకు తీసుకెళ్లారు. దీనిపై విచారణ చేపట్టినట్లు ఎస్సై అఖిల్‌బాబు తెలిపారు.

సూళ్లూరుపేట: ర్యాలీగా వస్తున్న సీఐ మురళీకృష్ణ

శిరస్త్రాణం ధరిస్తేనే బండికి పెట్రోలు

సూళ్లూరుపేట, బాలాయపల్లి, దొరవారిసత్రం, వెంకటగిరి, నాయుడుపేట పట్టణం తదితర ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ద్విచక్రవాహనాలపై వెళ్లే వారు హెల్మెట్లను తప్పనిసరిగా వినియోగించాలని సోమవారం పోలీసులు అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా వస్తే పెట్రోల్ బంకులో ఇంధనం నింపకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు. శిరస్త్రాణం లేకుండా వాహనాలు నడిపే వారికి జరిమానా విధించారు. **- న్యూస్‌టుడే బృందం**

ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని జాతీయ రహదారి సమీపంలోని పక్కనే ఉన్న చెట్టుకు ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం చోటు చేసుకుంది. సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న గ్రామీణ పోలీసులు మృతుని వివరాలు ఆరా తీశారు. గ్రామీణ ఎస్సై తిరుపతయ్య వివరాల మేరకు కోట మండలం నెల్లూరుపల్లికి చెందిన సుబ్బయ్య(48) అనే వ్యక్తి గూడూరుకు చేరుకొని చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందాడు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని మరణానంతర పరీక్షల నిమిత్తం ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గోదాము, దుకాణాల సముదాయం ఏర్పాటు

ప్రభుత్వ స్థలాన్ని పరిశీలిస్తున్న ఏఎంసీ ఛైర్మన్ ప్రమీల

వాకాడు, న్యూస్‌టుడే: అశోకస్తంభం కూడలి వద్ద ఉన్న ప్రభుత్వ స్థలంలో గోదాము నిర్మాణంతో పాటుగా దుకాణాల సముదాయాన్ని ఏర్పాటు చేసేందుకు కమిటీ తీర్మానించినట్లు ఏఎంసీ ఛైర్మన్ మర్రి ప్రమీల పేర్కొన్నారు. సోమవారం కమిటీ సర్వసభ్య సమావేశం ఛైర్మన్ ప్రమీల అధ్యక్షతన జరిగింది. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో నూతనంగా గోదాము, దుకాణాల సముదాయం నిర్మించేలా ప్రతిపాదనలు తయారు చేశామని, త్వరలో ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ద్వారా రాష్ట్ర కమిషనర్‌కు అందిస్తున్నట్లు ఆమె చెప్పారు. వైస్ ఛైర్మన్ దువ్వూరు మధురెడ్డి, ఎంపీటీసీ దారా సురేష్, కమిటీ డైరెక్టర్లు కార్యదర్శి వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

బస్సు, ద్విచక్ర వాహనం ఢీ: ఇద్దరికి గాయాలు

తడ, న్యూస్‌టుడే: రామాపురం వద్ద జాతీయ రహదారిపై సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసుల కథనం మేరకు నెల్లూరు నుంచి చెన్నై వెళ్లే ప్రైవేటు బస్సు (భారతి) రామాపురం వద్ద ప్రయాణికులను ఎక్కించుకునేందుకు వేగంగా వచ్చి ఆగింది. వెనుకనే వస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి బస్సును ఢీకొంది. అదే సమయంలో ఎదురుగా వస్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు(వీకేవీ) కింద పడ్డ ఇద్దరిని ద్విచక్ర వాహనంతో సహా కొంత దూరం ఈడ్చుకెళ్లింది. ప్రమాదంలో ద్విచక్ర వాహనం నడుపుతున్న తమిళనాడులోని ఆవడికి చెందిన రాజ్‌కుమార్(32) కాలు విరిగిపోగా, వెనుక కూర్చున్న వ్యక్తి పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను మెరుగైన చికిత్స కోసం చెన్నైకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తడ ఎస్సై కొండప నాయుడు తెలిపారు.

(c) eenadu

బ్యాటు.. బంతి.. బైక్‌లు

- ఈ నెల 20న టోర్నీ ప్రారంభం
- ఈఎస్ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

ఈనాడు క్రికెట్‌కు రంగం సిద్ధం

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల ఆటగాళ్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ టోర్నీ రానే వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కళాశాలల జట్లు బరిలో దిగే ఈఎస్ఎల్ క్రికెట్ కప్ 15వ సీజన్‌కు ఈ నెల 20న తెరలేవనుంది. బీసీసీఐ సీనియర్ సెలక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో ఈఎస్ఎల్ కప్‌ను ఆవిష్కరించనున్నారు. టోర్నీలో బ్యాటు, బంతితో అసాధారణ ప్రతిభ కనబరిచే క్రికెటర్లకు బైక్‌లు బహుమతులుగా దక్కనున్నాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'లుగా నిలిచే ఆటగాళ్లకు చెరో బైక్ లభించనుంది. ఈఎస్ఎల్ సీజన్-15ను ప్రకటించగానే అద్భుత స్పందన లభించింది. తెలుగు రాష్ట్రాల కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఈనాడు క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాయి. గత నెల 14న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచాయి. సోమవారం దరఖాస్తులకు తుది గడువు కాగా.. సుమారు 1000 జట్లు ఎంట్రీలు నమోదు చేసుకున్నాయి. మొదట తెలుగు రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం ప్రాంతీయ స్థాయి టోర్నీ జరుగుతుంది. ప్రాంతీయ విజేతలు అంతర్ రాష్ట్ర స్థాయి లీగ్‌లో తలపడతాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు గ్రాండ్ ఫైనల్స్‌లో పోటీపడతాయి. విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు.. ప్రతిభావంతులకు బైక్‌లతో పాటు ఆకర్షణీయమైన బహుమతులు లభించనున్నాయి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR Shopping Mall — The joy of life
Regional Sponsor: MITS Deemed to be University — Madanapalle Institute of Technology & Science
Gift Partner: KL Deemed to be University
Digital Partner · FM Partner · TV Partner
Organised by ఈనాడు

అమరజీవికి నివాళి

అమరజీవి పొట్టి శ్రీరాములు భాషా ప్రయుక్త రాష్ట్రాలకు ఆద్యులని, భావితరాలకు ఆదర్శనీయులని కలెక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. అమరజీవి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

తిరుపతి (భవానీనగర్): అర్జీదారుల సమస్యలపై వెంటనే పరిష్కారాలు చూపాలని కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశించారు. పీజీఆర్ఎస్ అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి 363 అర్జీలు అందజేశారు. వీటిలో రెవెన్యూ శాఖ- 225, పంచాయతీరాజ్- 19, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్- 13, సెర్ప్- 12, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్- 10, పోలీస్ శాఖ- 16 తదితరాలు ఉన్నాయి. ప్రజలు సంతృప్తి చెందేలా సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డీఆర్వో నరసింహులు, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్‌రెడ్డి, సుధారాణి, రోజ్‌మాండ్ పాల్గొన్నారు.

అంధురాలిని.. ఆదుకోండి..

నాకు ఏడో తరగతి వరకు కళ్లు బాగానే కనిపించేవి. నరాల బలహీనతతో కుడి కంటి రెటీనా దెబ్బతింది. తర్వాత ఎడమ కన్ను కూడా కనిపించడం ఆగిపోయింది. దీనికి తోడు మూర్ఛతో బాధ పడుతున్నాను. వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్నాను. సదరం ధ్రువపత్రంలో 100 శాతంగా అంధత్వం ఉందని వైద్యాధికారులు ధ్రువీకరించారు. దివ్యాంగ పింఛను మంజూరు చేసి ఆదుకోండి. **- శ్రీలత, తుమ్మలగుంట, తిరుపతి గ్రామీణం**

తిరుపతిలో తక్కువ.. జాతీయ రోడ్లపై కేసులు

పెట్రోల్ బంకుల వద్ద పోలీసులు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధారణ తప్పనిసరి చేసినా స్పందన తక్కువగానే కనిపించింది. నో హెల్మెట్.. నో పెట్రోల్ విధానాన్ని పోలీసుశాఖ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. 20 రోజులుగా అవగాహన కల్పిస్తున్నా.. వాహనదారుల్లో అనుకున్న మేరకు చైతన్యం రాలేదు. మొదటిరోజు తిరుపతిలో 80 శాతం వరకు వాహనదారులు హెల్మెట్ లేకుండానే తిరిగారు. నగరంలో కౌన్సెలింగ్ మాత్రమే ఇచ్చి పెట్రోల్ పట్టారు. రేపటి నుంచి హెల్మెట్‌తో వస్తేనే పెట్రోల్ నింపుతామని ప్రకటించారు. మంగళవారం నుంచి ప్రతి పెట్రోల్ బంకులో ఓ కానిస్టేబుల్ హెల్మెట్‌తో రానివారిని గమనించనున్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో పోలీసుల నిఘా పెరిగింది.

నెల రోజులుగా అవగాహన కల్పించడంతో.. జాతీయ రహదారులకు అనుసంధానంగా ఉన్న చంద్రగిరి, శ్రీకాళహస్తి, నాయుడుపేట, గూడూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో మొదటి రోజు ఎక్కువ మంది హెల్మెట్ ధరించారు. ఆయా ప్రాంతాల్లో దాదాపు నెల రోజులుగా అవగాహన కల్పించడంతో ప్రజల్లో మార్పు వచ్చింది. పెట్రోల్ బంకుల వద్ద పోలీసులు విధుల్లో ఉండగా జాతీయ రహదారుల్లో వెళ్లే వాహనదారులు హెల్మెట్ ధరిస్తున్నారు. మొదటిరోజు పలు కేసులు నమోదు చేశారు.

మార్కెట్లోకి స్మైల్ ఎకో ఉత్పత్తులు

మార్కెట్లోకి ఉత్పత్తులను లాంఛనంగా ప్రారంభిస్తున్న నిరీషా సన్నారెడ్డి

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: శ్రీసిటీలోని స్మైల్ ఎకో ఇండస్ట్రీస్ ప్రై.లి. కంపెనీ తమ ఉత్పత్తులను సోమవారం మార్కెట్‌లోకి విడుదల చేసింది. కంపెనీ ఎండీ పరుచూరి మల్లికార్జున్ చౌదరి ఆహ్వానం మేరకు శ్రీసిటీ డైరెక్టరు (సీఎస్ఆర్) నిరీషా సన్నారెడ్డి చేతుల మీదుగా ఉత్పత్తుల వాహనాన్ని లాంఛనంగా ప్రారంభించి విజయవాడ తరలించారు. నాలుగు నెలల కిందట శ్రీసిటీలో తొలి స్థానిక కంపెనీగా ప్రారంభించిన శానిటరీ నాప్‌కిన్స్ కంపెనీ శరవేగంగా పనులు మొదలుపెట్టింది. శ్రీసిటీ ఎండీ డా.రవీంద్ర సన్నారెడ్డి పాల్గొన్నారు.

ఐఐటీలో క్రీడా సమరం

విద్యార్థితో చదరంగం ఆడుతున్న ఐఐటీ డైరెక్టర్ కె.ఎన్.సత్యనారాయణ

ఏర్పేడు, న్యూస్‌టుడే: ఇంటర్ ఐఐటీ స్పోర్ట్ మీట్‌తో తిరుపతి ఐఐటీ ప్రాంగణంలో విద్యార్థుల క్రీడా సమరం జోరందుకుంది. రెండో రోజు సోమవారం వెయిట్ లిఫ్టింగ్, చెస్, టెన్నిస్ పోటీలు జరిగాయి. వెయిట్ లిఫ్టింగ్ ఏ1 విభాగంలో మువాన్సయన్ నౌలక్, ఉజ్జల్‌దాస్, సుమిత్ షిర్వా, బీ1 (60కిలోలు) విభాగంలో పియూష్ టైలర్, హరిచంద్రప్రసాద్, డేవిడ్ పత్రాం, 65కిలోల విభాగంలో నిఖిలేష్‌సింగ్ బిష్త్, ఆకాష్, శ్రీమాన్ గోవింద వరుసగా మూడు స్థానాల్లో నిలిచారు. చదరంగం పోటీల్లో నాలుగు పాయింట్లతో ఐఐటీ కాన్పూర్ మొదటిదశలో ఉండగా మద్రాస్, ఖరగ్‌పూర్, గువాహటి 3.5 పాయింట్లతో తలపడుతున్నాయి. ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్ సత్యనారాయణతో పాటు ఆచార్యుల బృందం క్రీడా పోటీలను వీక్షించి విజేతలను అభినందించారు.

సాంకేతికత ఉట్టిపడేలా..

విజ్ఞాన సమ్మేళనం

సభ నిర్వహణకు ఏర్పాట్లు

వేడుకలకు రానున్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఆర్ఎస్ఎస్ అధినేత

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: తిరుపతిలో ఈ నెల 26 నుంచి 29 వరకు జరగనున్న ఏడో భారతీయ విజ్ఞాన సమ్మేళనానికి సంస్కృత వర్సిటీలో ఏర్పాట్లు సాగుతున్నాయి. 26న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కార్యక్రమం ప్రారంభిస్తారు. విశిష్ట అతిథిగా ఆర్ఎస్ఎస్ సంఘ్ చాలక్ మోహన్ భగవత్ పాల్గొంటారు. కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి జితేంద్ర సింగ్, సీఎస్ఐఆర్ పూర్వ డైరెక్టర్ జనరల్ డాక్టర్ శేఖర్‌మండే, కేంద్ర సాంకేతిక సలహా మండలి ఛైర్మన్ సతీష్‌రెడ్డి, ఎన్ఐఎఫ్ డైరెక్టర్ అరవింద్ రణడే, అమెరికాకు చెందిన ప్రొఫెసర్ అలోక్ చతుర్వేది, దేశంలోని పలు ఐఐటీలు, కేంద్ర పరిశోధన, సాంకేతిక సంస్థల డైరెక్టర్లు, విశ్వవిద్యాలయాల ఉపకులపతులు పాల్గొని అనేక అంశాలపై ప్రసంగించనున్నారు.

■ 29న ముగింపు కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి సభ్యురాలు డాక్టర్ శ్రామిక, కేంద్ర శాస్త్ర సాంకేతిక మండలి కార్యదర్శి అభయ్ పాల్గొంటారు. ■ సమ్మేళనంలో శాస్త్ర సాంకేతిక రంగాల్లో నూతన ఆవిష్కరణల ప్రదర్శనలో భాగంగా 125-150 స్టాళ్లు ఏర్పాటు చేస్తారు. ఆ గోడప్రతులను సోమవారం సంస్కృత విశ్వవిద్యాలయం వీసీ కృష్ణమూర్తి, విజ్ఞాన భారతి జాతీయ సహ సంఘటన కార్యదర్శి ప్రవీణ్, సమ్మేళనం కన్వీనర్ కె.సుబ్బరాయశాస్త్రి, విజ్ఞాన భారతి రాష్ట్ర కార్యదర్శి ఆచార్య సుబ్రహ్మణ్యం, రాష్ట్ర ప్రచార ప్రముఖ్ ప్రసన్నకుమార్ ఆవిష్కరించారు.

రాష్ట్రపతి, గవర్నర్ పర్యటనకు పటిష్ఠ బందోబస్తు

రేణిగుంట, తిరుపతి (నగరం): రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, గవర్నర్ అబ్దుల్ నజీర్ జిల్లా పర్యటనను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ డా. వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం రేణిగుంట విమానాశ్రయంలో ఆయన ఎస్పీ సుబ్బరాయుడుతో కలిసి ముందస్తు భద్రత శ్రేణి లైజన్ సమావేశం నిర్వహించారు. ఈ నెల 17న తమిళనాడు రాష్ట్రం వేలూరు స్వర్ణదేవాలయ సందర్శనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భారత వాయుసేన విమానంలో చేరుకుని.. ఆపై హెలికాప్టర్‌లో వేలూరు వెళ్లి తిరిగి విమానాశ్రయానికి వస్తారని వివరించారు. అదే విమానంలో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అవుతారన్నారు.

నేడు గవర్నర్ రాక.. గవర్నర్ అబ్దుల్ నజీర్ మంగళవారం ఉదయం 11.25కి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుంటారు. రాత్రి తాజ్ హోటల్‌లో బస చేస్తారు. బుధవారం ఉదయం విమానాశ్రయంలో రాష్ట్రపతికి స్వాగతం పలుకుతారు. మధ్యాహ్నం ఒంటి గంటకు విమానాశ్రయంలోనే రాష్ట్రపతిని కలుస్తారు.

దివ్య వృక్షాల పెంపునకు అవకాశం

తిరుమల, న్యూస్‌టుడే: పలమనేరులోని తితిదే గోశాల ప్రాంతంలో వంద ఎకరాల్లో దివ్య వృక్షాలను పెంచాలని భావిస్తున్నట్లు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు. ఆలయ ధ్వజ స్తంభాల కోసం చెట్లు పెంచేలా మంగళవారం జరగనున్న పాలకమండలి సమావేశంలో చర్చించి నిర్ణయం ప్రకటిస్తామన్నారు. సోమవారం స్థానిక యాత్రికుల వసతి సముదాయం (పీఏసీ-2)లో తనిఖీలు నిర్వహించారు. కేంద్రంలోని లాకర్లు, కల్యాణకట్ట, భోజనశాలను పరిశీలించి భక్తుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వైకుంఠ ద్వార దర్శనాలకు విస్తృత ఏర్పాట్లు చేశామన్నారు. తొలి మూడు రోజులు లక్కీడిప్‌లో టోకెన్లు పొందిన వారికి, తర్వాత ఏడు రోజులు సామాన్య భక్తులకు టోకెన్లు లేకుండా దర్శనం కల్పిస్తామన్నారు. ఎన్ఆర్ఐ దాత మంతెన రామలింగరాజు సహకారంతో యాత్రికుల వసతి సముదాయాలను రూ.9 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. మంగళవారం తితిదే బోర్డు సమావేశంలో 50 అంశాలపై చర్చిస్తామన్నారు. బోర్డు సభ్యులు నరేష్‌కుమార్, శాంతారామ్, డిప్యూటీ ఈవో భాస్కర్, ఈఈ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠ ద్వార దర్శనానికి భద్రతా ఏర్పాట్లు

తిరుమలలో ఈనెల 30 నుంచి జనవరి 8 వరకు నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శనాలకు పటిష్ఠ భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులను తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి ఆదేశించారు. శ్రీ పద్మావతి అతిథి గృహంలో సోమవారం జేఈవో వీరబ్రహ్మం, ఎస్పీ సుబ్బరాయుడు, సీవీఎస్వో మురళీకృష్ణతో సమీక్షించారు.

అలిపిరి నడక మార్గంలో తనిఖీలు

తనిఖీలు చేస్తున్న భద్రతా సిబ్బంది

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలు జరగనున్న నేపథ్యంలో పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అలిపిరి నుంచి తిరుమల నడక మార్గంలో టూటౌన్ సీఐ శ్రీరాముడు, ఏవీఎస్వో కృష్ణయ్య ఆధ్వర్యంలో పలు శాఖల సిబ్బంది పరిశీలించారు. లైసెన్సు లేకుండా వ్యాపారం చేస్తున్న 27 మందిని గుర్తించారు. అయిదుగురు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. సీసీ కెమెరాలు లేని దుకాణాలకు నోటీసులు అందించారు. యాచకులను తిరుపతికి తరలించారు.

బీటెక్ రీవాల్యుయేషన్ ఫలితాల విడుదల

తిరుపతి (ఎస్వీయూ): శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలోని బీటెక్ మూడు, ఐదో సెమిస్టర్ పునః మూల్యాంకనం ఫలితాలను ఎస్వీయూ పరీక్షల నిర్వహణాధికారులు సోమవారం విడుదల చేశారు. కొన్ని సాంకేతిక కారణాలతో ఫలితాల ప్రకటన ఆలస్యమైనా విడుదల చేసినట్లు ప్రకటించారు. సంబంధిత రీవాల్యుయేషన్ ఫలితాలను వర్సిటీ వెబ్‌సైట్లో చూడవచ్చని వారు తెలిపారు.

EENADU Classifieds

EDUCATION
LAST CHANCE: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, B.Tech, MA, M.Com, M.Sc, MBA, MCA. Regular/ Lateral Entry. ✆ 9381287629.

HEALTH & CARE
PAEDIATRIC
శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ క.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పుట్టిన బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

PERSONAL CLASSIFIEDS
CHANGE OF NAME
I, CHINTHAPATLA SNETHA (OLD NAME). D/o C. Muragaiah, D.No:1-6/4, Rajulapalem, Yerpedu, Chittoor, Andhra Pradesh. 517619. I Changed my Name to CHINTAPATLA SNETHA. Henceforth, I will be Known as CHINTAPATLA SNETHA.

I G. RUTHU W/o G Rathnaiah Residing at D.No.23-9-12/1, Amaravathi Nagar, M.R. Palli, Tirupati Urban Tirupati Dist. A.P. Hence here by my name Changed as D. RENUKA (New Name).

REAL ESTATE
PLOT FOR SALE
GENERAL
CHITTOOR, Ramnagar Colony, Main Road, Near RTC 1 Depot, 75x200 Total 15000sft East Face Vacant Site for SALE. 8500511987.
పుత్తూరు - నగరి మునిసిపాలిటీలో తక్షణమే ఇల్లు కట్టుకోవడానికి తక్కువ ధరకే రెసిడెన్షియల్/ కమర్షియల్ ప్లాట్స్ అమ్మబడును. మధ్యవర్తులు లేరు. ✆ 99515 17335.
తిరుపతి మోగాసిటీలో తక్కువ బడ్జెట్‌కే తూర్పుముఖం గల తుడా అప్రూవల్ ప్లాట్ తక్కువ ధరకు అందుబాటులో కలవు. ✆ 82470 75857, 94943 92069.
కోట క్రాస్‌రోడ్డు దుగరాజపట్నం NHకు ఆనుకొని ఉన్న కమర్షియల్ & రెసిడెన్షియల్‌కు అనువైన 25 or 50 అం॥ ప్లాట్స్ అమ్మబడును. ✆ 7893888794

TO LET
COMMERCIAL
9 single bedroom flats for Rent / Lease for PG hostel or Stay home in Gali street Tirupati. Contact: 9677254950, 9790197201.

JOBS
రాధాకృష్ణ ట్రావెల్స్. తిరుపతి అనుభవము కలిగిన లైసెన్సు గల డ్రైవర్లు కావలెను. ✆ 98663 01764.
SALES ENGINEER (Male - 1No) Exp: 0-3y. Qua: Any Degree, Telugu Must Sal: 15-20K/ Month + Incentive. Location: Chittoor. 7382936829, 8978407249.

WANTED: TEACHER for Lower/ Higher Section Hindi Subject. Experience 5 yrs. Cont: 99660 52499/ 88012 77691.

WANTED VISHNU CARS (AUTHORIZED MARUTHI SUZUKI DEALER) మారుతి సుజుకి డీలర్ విష్ణు కార్స్ డ్రైవింగ్ స్కూల్ కొరకు నెల్లూరు, తిరుపతిలో పనిచేయుటకు డ్రైవర్లు, ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్‌లు కావలెను. 91543 33072

నైల్ లిమిటెడ్ రీసైక్లింగ్ ప్లాంట్ గాజుల మండ్యం నందు పనిచేయుటకు షిఫ్ట్ సూపర్‌వైజర్, మెయింటెనెన్స్/ ఎలక్ట్రికల్ ఇంజనీర్ కావలెను. Q:B.Sc./B.Tech/ Diploma in Mechanical/ Electrical. 91776 89818. Email ID: karthik@nilelimited.com.
HYD యూనిటీ హోంకేర్‌లో ఏజెంట్లకు అవకాశం. మీరు వర్కర్స్‌ని పంపితే ప్రతినెల 5వేల కమీషన్. వర్కర్ జీ 20k. ఫ్రీ వసతి, ఫుడ్. ✆ 81215 41212.
Req. of DRA & Non DRA Banking Collections, Field Exec: 16K- 22K, T/Callers: 12K- 18K. Vijayawada. ✆ 8121618919, 8978043042.
WANTED Primary & Pre Primary Teachers all subjects & ఆయాలు వెంటనే కావలెను శ్రీమాతృశ్రీ హైస్కూల్ రైల్వేకాలనీ తిరుపతి. 9440729853.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు THE CLASSIFIEDS WAY — B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు. వివరాలకు... 80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి B/W: రూ. 600 Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

ప్రశ్న జవాబు

ప్రశ్న: ఈ మధ్య వరి నారులో ఎక్కువగా కలుపు రావడానికి కారణాలు ఏమిటి?

- రమణయ్య, రైతు, గాజులమండ్యం

జవాబు: రెండు, మూడేళ్ల నుంచి కొంత మంది రైతులు వరి బస్తాను తీసుకుని నేరుగా నారు మడిలో చల్లేస్తున్నారు. దీంతో కలుపు ఎక్కువగా వస్తోంది. వడ్లు నారు మడిలో చల్లే 48 గంటల ముందు బస్తాలోని వడ్లను ఒక డ్రమ్ములో పోసి కర్రతో తిప్పడంతో తాలు, గడ్డి గింజలు నీటిపై తేలుతాయి. వాటిని వేరు చేసి మంచి నాణ్యమైన వడ్ల గింజలను మాత్రమే నారు మడిలో విత్తుకోవడంతో కలుపు చాలా వరకు తగ్గుతుంది.

- సునీల్‌కుమార్, మండల వ్యవసాయాధికారి, రేణిగుంట

ఆరోగ్యకర నారు పెంచడానికి సూచనలు

నారాయణవనం, న్యూస్‌టుడే: ఆరోగ్యవంతమైన నారు మడులతోనే అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయాధికారి శోభారాణి తెలిపారు. ఇందుకు రైతులు కనీస జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

■ నారుమడిని 10-12 రోజుల వ్యవధిలో మూడుసార్లు దమ్ముచేసి చదును చేయాలి. నీరు పెట్టడానికి, తీయడానికి వీలుగా కాలువలు ఏర్పాటు చేయాలి.

■ ఐదు సెంట్ల నారుమడికి రెండు కిలోల యూరియా(కిలో విత్తనం చల్లే ముందు మరో కిలో 12-14రోజులకు), మూడు కిలోల ఎస్ఎస్‌పీ(సింగిల్ సూపర్ ఫాస్ఫేట్), ఒక కిలో పొటాష్ ఎరువులను దుక్కిలో వేసుకోవాలి. ■ చలి ఎక్కువగా ఉంటే జింక్ లోపం లక్షణాలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. జింకు లోపాన్ని గమనిస్తే లీటరు నీటికి రెండు గ్రాముల జింక్ సల్ఫేట్ ద్రావణాన్ని పిచికారీ చేయాలి. ■ నారు తీయడానికి ఏడు రోజుల ముందు ఐదు సెంట్ల నారు మడికి కిలో కార్బో ప్యూరాన్ గుళికలు వేసుకోవాలి. దీనివల్ల వరి నాటిన 40 రోజుల వరకు ఆకు ముడత, కాండం తొలుచు పురుగు, ఉల్లికోడు రాకుండా నివారించవచ్చు. నారు మడిలోనే యాజమాన్య పద్ధతులు అవలంబించడం వల్ల ఖర్చు తగ్గుతుంది.

గమనిక: కార్బో, ప్యూరాన్ గుళికలు వేసేటప్పుడు నారుమడి బురద పదును మీద ఉండేటట్లు చూసుకోవాలి. అలాగే గుళికలు వేసిన 48 గంటలు నీరు పెట్టకూడదు.

సహ్యాద్రి సిందూర.. దిగుబడి భళిరా!

పాలు పోసుకున్న వడ్ల గింజలు

- హెక్టారుకు 55 క్వింటాళ్ల ఉత్పత్తి
- మధుమేహులకు ఎక్కువ ప్రయోజనం

రైతేరాజు

శివమొగ్గ, న్యూస్‌టుడే: రైతన్నలకు ఓ కొత్త వరివంగడం లాభాల రుచిచూపించబోతోంది. కర్ణాటకలోని శివమొగ్గలో విస్తరించిన శివప్ప నాయక వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయంలో 'సహ్యాద్రి సిందూర' రకం వంగడాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. సన్నగా, తెలికపాటి ఎరుపు వర్ణంలో ఉండే ఈ బియ్యంతో వండే అన్నం మధుమేహ సమస్యలు ఎదుర్కొనే వారికి ప్రయోజనకారి. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి ఇస్తుంది. ప్రయోగాత్మకంగా సహ్యాద్రి సిందూరను ఎక్కువ మంది రైతులకు చేర్చే లక్ష్యంతో ఎక్కువ వంగడాలను సిద్ధం చేస్తున్నామని కర్ణాటక వ్యవసాయ శాఖ మంత్రి చెలువరాయస్వామి తెలిపారు. సహ్యాద్రి సిందూర ఎర్రగా ఉన్నప్పటికీ సోనా మసూరి తరహాలో సన్నగా ఉంటుంది. ఐదేళ్లలో విడుదల చేసిన జ్యోతి, బిళియ రకం వంగడాల జన్యువులు ఉపయోగించి, పలు ప్రయోగాల అనంతరం దీన్ని రూపొందించామని విశ్వవిద్యాలయంలో వరి పరిశోధన విభాగం డైరెక్టర్ డాక్టర్ దుశ్యంత్ కుమార్ తెలిపారు. ప్రతికూల పరిస్థితులు లేకపోతే 120 రోజుల్లోనే 55 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని వివరించారు. ప్రొటీన్, ఐరన్, జింక్, విటమిన్లు, యాంటీ ఆక్సైడ్లు ఎక్కువగా ఉంటాయి.

సహ్యాద్రి సిందూర బియ్యం

■ సాధారణ వరి సాగుకు అనువైన అన్ని నేలల్లోనూ సహ్యాద్రి రకం వరి పండించవచ్చని నిపుణులు చెబుతున్నారు. నాలుగు నెలల్లోనే కోతకు వచ్చే ఈ పంట.. హెక్టారుకు 55 క్వింటాళ్ల దిగుబడి సాధించవచ్చు. శివమొగ్గలోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ప్రస్తుతానికి విత్తన వరి అందుబాటులో ఉండగా.. భవిష్యత్తులో వాణిజ్య అవసరాలకూ సాగును ప్రోత్సహించనున్నారు.

శీతాకాలంలో పశుసంరక్షణ చర్యలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: రానున్న మూడు నెలలూ మంచు, చలిగాలులు ఎక్కువగా ఉండే అవకాశముంది. వర్షాలు పడటం, పచ్చగడ్డి పుష్కలంగా లభించడంతో పాటు పొదుగుబడి పెరిగి సకాలంలో ఎదకు వచ్చి పునరుత్పత్తి సామర్థ్యం పెరగడంవల్ల పాడి పశువులకు మంచి కాలమని పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు భాస్కర్ తెలిపారు. ఈ సీజన్‌లో ఈ కింది జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

- పశువుల కొట్టం చుట్టూ తెరలు, గోనె సంచులు, దుప్పట్లు కప్పి ఉంచాలి. అలాగని పూర్తిగా మూతవేయడంవల్ల అమ్మోనియా గాఢత పెరిగి శ్వాసకోశ సమస్యలు తలెత్తే అవకాశముంది.
- కొట్టంలో వరిగడ్డిని నేలపై పరుపులా వేయాలి. తడి లేకుండా జాగ్రత్తలు వహించాలి.
- ఆరుబయట చెట్ల కింద పశువులను కట్టే పశుపోషకులు ఎండ తగిలేటట్లు కొమ్మలు కత్తిరించుకోవాలి.
- ఉదయం మంచు తగ్గిన తరవాత మేతకు వదలాలి.
- రోజువారీ ఇచ్చే దాణాకంటే 20 శాతం ఎక్కువగా పెట్టాలి. దాణాని రాత్రి వేళ పెట్టకూడదు.
- పచ్చిగడ్డి మాత్రమే కాకుండా ఎండుగడ్డిని అందుబాటులో ఉంచడంవల్ల పశువులకు అవసరమైన పీచు పదార్థం అందుబాటులో ఉంటుంది. తద్వారా పశువులు వాటి శరీర ఉష్ణోగ్రతలు కాపాడుకుంటుంది.
- పాలల్లో వెన్నశాతం పెరుగుతుంది. ఖనిజ లవణ మిశ్రమం ఇవ్వాలి.
- గోరువెచ్చని నీరు తాగడానికి అందుబాటులో ఉంచాలి.
- పేడ పరీక్షలు చేయించడం, నట్టల నివారణ మందులు వేయించాలి.

క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

ఈనాడు కథనాలకు స్పందన

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరు మున్సిపాలిటీ చెర్లోపల్లి రెవెన్యూ పరిధిలో 'గుట్టలనూ వదల్లేదు', 'బరితెగించారు.. చిన్నా' శీర్షికలతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనాలకు తహసీల్దార్ వెంకటేశ్వర్లు స్పందించారు. సిబ్బందితో ఆయా ప్రాంతాలను పరిశీలించారు. చదును చేసిన భూమిలోకి ఎవరు ప్రవేశించినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ● సీసీ రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ కమిషనర్ ద్వారా అనుమతి కోరి కుంట పోరంబోకులో నిర్మించిన గ్రావెల్ రోడ్డు తొలగించాలని ఆదేశించామన్నారు.

తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడుకు విరాళం డీడీలు ఇస్తున్న అనంత ఈశ్వర్ కుటుంబం, లక్ష్మీ చరిష్మా తదితరులు

అన్నప్రసాదం ట్రస్టుకు రూ.20 లక్షల విరాళం

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే నిర్వహిస్తున్న ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు దాతలు రూ.20 లక్షలు విరాళంగా అందించారు. హైదరాబాద్‌కు చెందిన అనంత ఈశ్వర్ రూ.10 లక్షలు, పాలకొల్లుకు చెందిన కొప్పుల లక్ష్మీ చరిష్మా రూ.10 లక్షల డీడీలను ఛైర్మన్ బీఆర్ నాయుడుకు సోమవారం అందజేశారు.

సప్తగిరుల ప్రదక్షిణకు అవకాశం కల్పించాలి

తిరుపతి (భవానీనగర్), న్యూస్‌టుడే: శ్రీ వేంకటేశ్వరస్వామి వెలసిన తిరుమల సప్తగిరుల ప్రదక్షిణ చేసేందుకు భక్తులకు అవకాశం కల్పించేలా తితిదే చర్యలు చేపట్టాలని శ్రీవారి సేవకుల సంఘం కార్యదర్శి దిండుకుర్తి నరసింహులు విజ్ఞప్తి చేశారు. సోమవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో తితిదే బోర్డు మాజీ సభ్యుడు ఎం.రాములుతో కలిసి మాట్లాడారు. తిరుమలకు వచ్చే భక్తులకు సప్తగిరుల ప్రదక్షిణ చేసే అవకాశం కల్పిస్తే బాగుంటుందన్నారు. గిరుల చుట్టూ అనేక చారిత్రక ఆలయాలు ఉన్నట్లు చెప్పారు. అలిపిరి నుంచి భాకరాపేట, దేవరకొండ, చిన్నగొట్టిగల్లు, బిడిగి గ్రామం, బహుదా నది, రాజంపేట మీదుగా తిరుపతి చేరేందుకు 300 కిలోమీటర్ల దూరం ఉందన్నారు. సంఘ ప్రతినిధులు ప్రకాశ్, ఆర్.మహేష్ ఉన్నారు.

స్వల్పంగా పెరిగిన ఉష్ణోగ్రతలు

చింతపల్లి, న్యూస్‌టుడే: మన్యం వ్యాప్తంగా కొద్ది రోజులుగా అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా.. సోమవారం స్వల్పమార్పులు చోటుచేసుకున్నాయి. ముంచంగిపుట్టులో సోమవారం 7.3 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ అప్పలస్వామి తెలిపారు. అరకులోయలో 8.9, జి.మాడుగులలో 9.2, పెదబయలులో 9.6, హుకుంపేటలో 9.9, చింతపల్లిలో 10, డుంబ్రిగుడలో 10.3, పాడేరులో 10.8 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని చెప్పారు.

అందం.. ఆరోగ్యం..ఆహ్లాదం

విశాఖ, ఇతర ప్రాంతాల నుంచి మన్యం సందర్శనకు వచ్చే పర్యాటకులకు పచ్చని గిరులు ఆహ్లాదం పంచుతున్నాయి. ఏటా సీజనులో లంబసింగి, తాజంగి, చెరువులవేనం తదితర ప్రాంతాలకు పర్యాటకులు అధికంగా వస్తున్నారు. వీరిని ఆకట్టుకునేందుకు స్థానికంగా స్ట్రాబెరీ, డ్రాగన్‌ఫ్రూట్, అవకాడో వంటి ఆరోగ్యాన్నిచ్చే పండ్ల తోటలతోపాటు ఆహ్లాదాన్ని పంచే బంతి, చామంతి, చైనాఆస్టర్ వంటి పూలతోటలు స్వాగతం పలుకుతున్నాయి. పర్యాటకులు ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ ఆరోగ్యాన్నిచ్చే ఫలాలను కొనుగోలు చేస్తున్నారు. వివిధ రంగుల్లో ఆకట్టుకునే పూలతోటల్లో ఫొటోలు దిగుతూ జ్ఞాపకాలను పదిలం చేసుకుంటున్నారు.
– న్యూస్‌టుడే, చింతపల్లి

మహానటి... అందంలో మేటి!

నగరానికి సోమవారం వచ్చిన సినీ నటి కీర్తిసురేశ్ సందడి చేశారు. 'హాయ్' అంటూ అభిమానులను ఉత్సాహపరిచారు. –న్యూస్‌టుడే, పెదవాల్తేరు

కీలక మార్గాలు.. ఎన్నో అడ్డంకులు!

ఏడు రోడ్లకు టీడీఆర్ గండం!

ఈనాడు, విశాఖపట్నం

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి నగరం, సమీప ప్రాంతాల నుంచి సులభంగా చేరుకోవటానికి విశాఖ మహాప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) ప్రతిపాదించిన ఏడు రోడ్ల పనుల్లో అనుకున్నంత వేగం కనిపించడం లేదు. అడుగు ముందుకు.. రెండడుగులు వెనక్కి అన్నట్లుంది. కొన్ని సమస్యలను పరిష్కరించడంలో అధికారులు వేగంగా స్పందించటం లేదు. ముఖ్యంగా టీడీఆర్‌ల మంజూరులో జాప్యమే అవరోధంగా ఉంది.

నేరెళ్లవలస వద్ద జరుగుతున్న రోడ్డు పనులు

ఆటంకాలు తొలగితే.. ● అడవివరం-గండిగుండం రోడ్డును మాస్టర్‌ప్లాన్‌లో 200 అడుగులుగా ప్రతిపాదిస్తే ప్రస్తుతం వంద అడుగుల్లో నిర్మిస్తున్నారు. ఈ మార్గంలో అటవీశాఖ భూములున్నాయి. ఆ శాఖ నుంచి అభ్యంతరాలొస్తున్నాయి. దీనిపై వీఎంఆర్‌డీఏ కమిషనర్ ఇటీవల కలెక్టర్‌తోనూ సమావేశమయ్యారు. సుమారు 400 విద్యుత్తు స్తంభాలను మార్చాల్సి ఉంది. ● బోయపాలెం-మంగమారిపేట రోడ్డులో 39 ఆస్తులకు టీడీఆర్లు మంజూరు చేయాల్సి ఉంది. ● పరదేశిపాలెం- గంభీరం మార్గానికి 600 మీటర్లలోని స్థలాలకు టీడీఆర్లు మంజూరు చేయాలి. ● నేరెళ్లవలస- తాళ్లవలస రోడ్డులో 40 ప్రయివేటు ఆస్తులతో పాటు ఒక ఎంపీపీ స్కూల్ ఉంది. దాన్ని అక్కడి నుంచి తరలించడం క్లిష్టంగా ఉంది. ● చిప్పాడ- పోలుపల్లి రోడ్డుకు ఇంకా ఆర్‌డీపీ, ఎలైన్‌మెంట్ తయారు చేయాలి. ● శివశక్తినగర్-హరితా ప్రాజెక్టు మార్గంలో ప్రైవేటు స్థలాలు ఇవ్వటానికి కొందరు ముందుకు రాలేదు. ● 'ప్రతి వారం పనుల ప్రగతిపై నివేదిక తెప్పించుకొని పరిశీలిస్తున్నాం. సమస్యలున్న చోట క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తయ్యేలా చూస్తున్నాం' అని వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్ పేర్కొన్నారు.

రోడ్డు	కి.మీ.
1) శివశక్తినగర్-హరితా ప్రాజెక్టు	1.70
2) బోయపాలెం-మంగమారిపేట	3.00
3) పరదేశిపాలెం-గంభీరం	1.40
4) గంభీరం-జాతీయ రహదారి	2.50
5) అడవివరం-గండిగుండం	8.00
6) నేరెళ్లవలస-తాళ్లవలస	4.00
7) చిప్పాడ-పోలుపల్లి	6.32

మొత్తం రోడ్లు: 7 | వ్యయం (అంచనా): రూ.174.64 కోట్లు

ఇలా శిక్షణ.. అలా కొలువు..

కంచరపాలెం, న్యూస్‌టుడే

సేఫ్టీ కోర్సుల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు తక్షణ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ రాష్ట్ర టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో కంచరపాలెంలోని ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ కళాశాలలో ఏడాది పాటు ఇండస్ట్రియల్, ఆరు నెలల పాటు ఫైర్, మూడు నెలలు కెమికల్ సేఫ్టీ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. 2025-26 ఏడాదికి ఇటీవల నోటిఫికేషన్ విడుదల చేయగా ప్రస్తుతం ప్రవేశాలు కల్పిస్తున్నారు. శిక్షణ పూర్తి చేసిన వెంటనే రాష్ట్ర టెక్నికల్ ఎడ్యుకేషన్ ధ్రువపత్రాలు అందించడంతో పాటు వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు.

ఫైర్‌సేఫ్టీలో శిక్షణ పొందుతున్న అభ్యర్థులు

100 శాతం ఉపాధి.. ఇక్కడ సేఫ్టీ కోర్సుల్లో శిక్షణ అభ్యర్థులు వివిధ పరిశ్రమలు, సంస్థల్లో వంద శాతం ఉద్యోగాలు సాధిస్తున్నారు. దీంతో ఈ కోర్సులను మరింత విజయవంతంగా నిర్వహిస్తున్నాం. భవిష్యత్తులో మరిన్ని కోర్సులు తెచ్చేందుకు కృషి చేస్తున్నాం. కరిక్యులమ్ కోఆర్డినేటర్ ఎస్.వి.ఆర్.వరలు, అసిస్టెంట్ సేఫ్టీ కోర్సు కోఆర్డినేటర్ వి.శ్రీకాంత్ పక్కగా శిక్షణ ఇస్తున్నారు. - డాక్టర్ కె.వి.రమణ, ప్రిన్సిపల్

పరిశ్రమల్లో ఉద్యోగాలు

ఇక్కడ శిక్షణ తీసుకున్న యువకులు వివిధ పరిశ్రమల్లో ఉద్యోగాలు సాధిస్తున్నారు. చిన్న వయసులోనే కొలువు వస్తుండటంతో ఈ కోర్సుల్లో ప్రవేశాలకు యువత ముందుకొస్తున్నారు. ఏటా నోటిఫికేషన్ ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నారు. బీటెక్, డిప్లొమా, బీఎస్సీ కెమిస్ట్రీ, అప్పుడే రిలీవైన ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు సేఫ్టీ కోర్సులకు అర్హులు. రసాయన, వస్తు తయారీ పరిశ్రమల్లో సేఫ్టీ, ఫైర్, పర్యావరణ ఆఫీసర్లుగా ఉద్యోగాలు సాధిస్తున్నారు. ప్రమాదకర పరిస్థితులను గుర్తించడం, వాటిపై విశ్లేషణ, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటివాటిపై ఇక్కడ శిక్షణ ఇస్తున్నారు. కొలువులు సాధించేందుకు వారధిగా మారింది.

తండ్రి స్ఫూర్తి... సెయిలింగ్‌లో కీర్తి

పీఎంపాలెం, న్యూస్‌టుడే: మనసులో భయాన్ని తరిమికొడితే ఎలాంటి క్రీడలోనైనా విజయం సాధించొచ్చని పీఎంపాలెంకు చెందిన 13 ఏళ్ల తిమిటి రష్మిత నిరూపించింది. 'థాయిలాండ్'లోని పటాయ నగరంలో ఇటీవల జరిగిన అంతర్జాతీయ విండ్ సెయిలింగ్ 'ఏసియన్ ఛాంపియన్‌షిప్' పోటీలో అండర్-15 విభాగంలో భారత్ తరపున పాల్గొని కాంస్య పతకం కైవసం చేసుకుంది. ముంబయిలోని నేవీనగర్‌లో వీరి కుటుంబం ఉంటోంది. రష్మిత అక్కడే ఓ ప్రైవేటు విద్యాలయంలో 8వ తరగతి చదువుతోంది. ఈ ఏడాది అక్టోబర్‌లో మైసూర్‌లో జరిగిన అంతర్జాతీయ 'విండ్ సర్ఫింగ్' పోటీల్లో ప్రతిభ చాటి బంగారు పతకం సాధించింది. అలాగే సింగపూర్‌లో నిర్వహించిన పోటీల్లో సైతం అత్యుత్తమ ప్రతిభతో ఆరో స్థానంలో నిలిచింది. అడ్వెంచర్ క్రీడలో ప్రతిభను చాటి పలు పతకాలు దక్కించుకుంది. అలాగే యాటింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగే పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తోంది. పీఎంపాలెం వీరి స్వస్థలమైనా తండ్రి తిమిటి శ్రీకాంత్‌చతుర్వేది భారత సైన్యంలో 223 ఫీల్డ్ రెజిమెంట్‌లో సుబేదార్‌గా ఉన్నారు. ఆయన 100కు పైగా సెయిలింగ్ సంబంధిత పోటీలకు రేస్ అధికారిగా వ్యవహరించారు. తండ్రి స్ఫూర్తితో అత్యంత సాహసోపేతమైన జలక్రీడను ఎంచుకుని దేశం గర్వించే విధంగా యువ క్రీడాకారిణిగా రాణిస్తూ విజయాలను సొంతం చేసుకుంటోంది.

పోటీలో పాల్గొన్న రష్మిత

అర్ధాకలితో పది విద్యార్థులు!!

మాధవధార, న్యూస్‌టుడే:

పదో తరగతిలో మెరుగైన ఫలితాలే లక్ష్యంగా ప్రభుత్వం పాఠశాలల్లో వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నారు. ఇందులో భాగంగా డిసెంబరు ఒకటి నుంచే ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. సెలవు రోజుల్లో తరగతులను నిర్వహించినా మధ్యాహ్న భోజనం అందించ నున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇంతవరకు బాగానే ఉన్నా.. సాయంత్రం అల్పాహారం లేక విద్యార్థులు ఖాళీ కడుపుతో ప్రత్యేక తరగతుల్లో ఉంటున్నారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు పిల్లలను చదివిస్తున్నారు. ఉదయం ఇంటి దగ్గర ఆహారం తీసుకుని, మధ్యాహ్నం పాఠశాలలో భోజనం చేస్తున్నారు. సాయంత్రం పాఠశాల విడిచిన తరువాత పది నిమిషాలు విరామం ఇచ్చి మళ్లీ వారికి రాత్రి 7 వరకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఈ సమయంలో ఆకలిగా ఉండటంతో తరగతుల పట్ల ఏకాగ్రత చూపలేకపోతున్నారు. అల్పాహారం అందిస్తే ఉత్సాహంగా హాజరవుతారని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు.

ప్రత్యేక తరగతుల్లో పది విద్యార్థినులు

మూడేళ్లుగా లేదు..: గతంలో జీవీఎంసీలో ఉన్నత పాఠశాలల్లో చదివే విద్యార్థులకు... మధ్యాహ్న భోజనం సరఫరా చేసే అక్షయపాత్రకే నిధులు కేటాయించి, సాయంత్రం పూట ప్రత్యేక తరగతుల విద్యార్థులకు అల్పాహారం అందించేవారు. మూడేళ్ల క్రితం వైకాపా ప్రభుత్వం జీవీఎంసీ పరిధిలోని పాఠశాలలన్నీ జిల్లా విద్యాశాఖ పరిధిలోకి తీసుకురావడంతో అప్పటి నుంచి జీవీఎంసీ నిధులు కేటాయింపు నిలిపివేసింది. దీంతో విద్యార్థులకు అల్పాహారం అందడం లేదు. జీవీఎంసీలోని 21 ఉన్నత పాఠశాలలకు మేయర్, కమిషనర్, కార్పొరేటర్లు స్పందించి అల్పాహారం అందించేలా తగు చర్యలు తీసుకోవాలని పలువురు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

దాతలు స్పందిస్తే ప్రయోజనం

చాలా మంది పరిస్థితింతే..: ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న విద్యార్థులు చాలా మంది ఏమీ తినకుండా వస్తున్నారని, కొన్ని చోట్ల ఉపాధ్యాయులు బిస్కెట్లు, అరటి పండ్లు వంటివి ఇస్తున్నారు. గతంలో స్వచ్ఛంద సంస్థలు, దాతలు, నాయకులు, సహకరించి అల్పాహారం అందించేవారు. దాతలు, పాలకులు ఈ అంశంపై దృష్టిసారించాల్సి ఉంది.

21 పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థులు: 2,283 మంది
- బాలురు: 1,144
- బాలికలు 1,139

ఇంధనమే కాదు.. ఇంకా ఉండాలి!!

పెట్రోల్ బంకుల్లో ఈ సేవలు అందుతున్నాయా..!

మధురవాడ, న్యూస్‌టుడే: నిత్యం వాహనదారులు పెట్రోల్, డీజిల్ కోసం పెట్రో బంకులకు వెళుతుంటారు. అత్యవసరమైతే మరుగుదొడ్డి, నీరు తదితర సౌకర్యాలు అక్కడ అందుబాటులో ఉండాలి. కొందరు నిర్వాహకులు ఆయా సౌకర్యాలను ఏర్పాటు చేయడం లేదు. దీనిపై పలువురు వినియోగదారులు ప్రశ్నించినా పట్టించుకోవడం లేదు. దీంతో ఎక్కడ ఫిర్యాదు చేయాలో తెలియని పరిస్థితి.

ఫిర్యాదు చేద్దాం ఇలా.. జిల్లా వ్యాప్తంగా దాదాపు 194 బంకులున్నాయి. వీటిలో పలు పెట్రోలు బంకుల్లో నిబంధనలు అమలు చేయడం లేదు. ఆయా సమస్యలపై అధికారిక వెబ్‌సైట్, పెట్రోల్‌బంక్ ఏజెన్సీ, స్థానిక తహసీల్దారు, పౌరసరఫరాల విభాగ అధికారులకు, అదే విధంగా సంబంధిత సంస్థలకు చెందిన టోల్‌ఫ్రీ నెంబర్లకు ఫిర్యాదు చేయవచ్చు.

ఏయే సౌకర్యాలు ఉండాలంటే..
- ప్రథమ చికిత్స పెట్టె, అత్యవసర మందులు.
- ఫోన్ సదుపాయం.
- బంకులు తెరచి ఉన్నంత వరకు తాగునీరు.
- పరిశుభ్రతతో కూడిన మరుగుదొడ్లు, వాడుక నీటి సదుపాయం.
- వాహనాలకు ఉచితంగా గాలి నింపే యంత్రాలు.
- మంటలను నియంత్రించే అగ్నిమాపక పరికరాలు.
- ఫిర్యాదు పుస్తకం.
- ఇంధన నాణ్యతను తెలుసుకునే పరికరాలు.
- ఇంధన కంపెనీకి చెందిన విక్రయ అధికారి చరవాణి నెంబర్.

ఇండియన్ ఆయిల్(ఐఓసీఎల్): 18002333555
భారత్ పెట్రోలియం (బీపీసీఎల్): 1800224344
హిందుస్థాన్ పెట్రోలియం (హెచ్‌పీసీఎల్): 18002333555
రిలయన్స్: 18008919023
నయారా: 18001200330
షెల్: 04430991103, 04443442650

నల్ల పాము.. సముద్రజీవి..!

సాగర్‌నగర్ బీచ్‌లో మత్స్యకారుల వలకు రెండు పెద్ద పొడవాటి నల్ల పాములు చిక్కాయి. ఆహార అన్వేషణలో భాగంగా చిన్నచేపల్ని వేటాడే క్రమంలో ఇలా వలకు చిక్కుతాయని జాలర్లు తెలిపారు. ఈ జాతి సాగర పాములు ప్రమాదమని, కాటేస్తే సకాలంలో చికిత్స చేయించుకోవాలని విశాఖ మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి.శ్రీనివాసరావు తెలిపారు.
– సాగర్‌నగర్, న్యూస్‌టుడే

అభినయం... సమ్మోహనం

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో సోమవారం సాయంత్రం స్వయం సహాయక సంఘాల తయారీ ఉత్పత్తులతో 'సరస్' ఆధ్వర్యంలో డ్వాక్రా బజార్ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో వేదికపై ప్రదర్శించిన నృత్య ప్రదర్శన అలరించింది.
–న్యూస్‌టుడే, ఏయూ ప్రాంగణం

భారత్ - శ్రీలంక క్రికెట్ మ్యాచ్‌కు టికెట్ల విక్రయాలు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: నగరంలోని ఏసీఏ వీడీసీఏ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఈనెల 21, 23 తేదీల్లో భారత్ - శ్రీలంక మహిళల టీ20 మ్యాచ్‌లకు సంబంధించిన టికెట్ల విక్రయాలు సోమవారం రాత్రి ప్రారంభమయ్యాయి. అభిమానులు టికెట్లను డిస్ట్రిక్ట్ జొమాటో యాప్ ద్వారా కొనుగోలు చేసుకోవచ్చు. టికెట్ ధరలు రూ.200, 300, 350, 400లుగా నిర్ణయించారు.

అన్నప్రసాద విరాళం.. అప్పన్న అనుగ్రహం

సింహాచలం, న్యూస్‌టుడే

అప్పన్న స్వామి భక్తులకు అన్నదానం చేయడమంటే స్వయంగా స్వామి అనుగ్రహాన్ని పొందినట్లుగా భావిస్తుంటారు దాతలు. పూర్వం సింహగిరిని 'అన్నగిరి' అని సంబోధించేవారు. సింహాద్రినాథుడికి స్వయంగా కొర్రలు నివేదించిన ఘటన దుగ్గన బోయడి చరిత్ర చెబుతోంది. ఇంతటి మహిమాన్వితమైన క్షేత్రాన్ని సందర్శించే భక్తులకు అన్నప్రసాదం కల్పించే భాగ్యాన్ని దేవస్థానం కల్పిస్తోంది. విరాళాల రూపంలో ఈ మహాయజ్ఞంలో ఎవరైనా భాగస్వాములు కావచ్చు.

నాలుగు రకాల దాతలు
- మహారాజ పోషకులు: రూ.లక్ష పైన
- రాజ పోషకులు: రూ.50వేలు-రూ.లక్షలోపు
- పోషకులు: రూ.10వేలు-రూ.50వేలలోపు..
- దాతలు: రూ.1,116 నుంచి రూ.10 వేలలోపు

కల్పించే ప్రత్యేక సదుపాయాలు ఇలా..

✦ రూ.లక్ష పైబడి విరాళం అందించిన దాతలకు దేవస్థానం తరపున ధ్రువపత్రం, ఫొటో గుర్తింపు కార్డు అందిస్తారు. అదే రోజు కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకోవచ్చు. స్వామివారి శేషమాలతో సత్కరిస్తారు. పండితులు వేదాశీర్వచనం ఇస్తారు. అధికారులు 400 గ్రాముల కల్యాణం లడ్డూ ఒకటి, నాలుగు 80 గ్రాముల లడ్డూలు, ఆరు పులిహోర పొట్లాలు ప్రసాదంగా అందిస్తారు. అలాగే ఏడాదికోసారి కుటుంబసమేతంగా స్వామివారిని దర్శించుకోవచ్చు. దాత కోరిన తేదీన ఏడాదిలో ఒకరోజు వారి గోత్రనామాలతో అన్నదానం చేసి దాత వివరాలను ప్రదర్శిస్తారు. ✦ రూ.5 లక్షల పైబడి విరాళమిచ్చిన దాతలకు పైసదుపాయాలతో పాటు చందనోత్సవం రోజున రూ.వెయ్యి విలువైన రెండు దర్శనం టికెట్లు అందిస్తారు.

✦ రూ.10వేల నుంచి రూ.లక్షలోపు విరాళాలిచ్చిన దాతలకు ఏడాదిలో ఒకరోజు.. వారు కోరిన తేదీన దాతల పేరిట అన్నప్రసాదం వితరణ చేశారు. విరాళం సమర్పించిన రోజున స్వామి వారి దర్శనం కల్పిస్తారని అన్నప్రసాద విభాగ పర్యవేక్షకుడు పాలూరి నరసింగరావు తెలిపారు.

ప్రతిరోజు సాయంత్రం: వంద మందికి కదంబ ప్రసాదం వితరణ చేస్తారు. శనివారం సుమారు 700 మంది స్వీకరిస్తుంటారు.

అన్నదాన వివరాలిలా..

నవంబరు నెలాఖరుకు డిపాజిట్లు: రూ.39.16 కోట్లు	సాధారణ రోజుల్లో అన్నదానం: 2,500 మందికి	శనివారం: 5 వేలు ఆదివారం: 4 వేలు	ప్రతి ప్లేటు భోజనానికి చేస్తున్న ఖర్చు: రూ.35	డిపాజిట్లపై వచ్చే వడ్డీ: ఏడాదికి రూ.2 కోట్లకు పైగా..

హరిత భవనం ఈ గ్రంథాలయం

నగరానికి మణిహారంగా చెప్పుకొనే వాటిల్లో విశాఖ పౌర గ్రంథాలయం ఒకటి. రోజూ కొన్ని వందల మంది ఇక్కడికి వస్తారు. దీనికి ఆధునిక హంగులతో పాటు హరిత గ్రంథాలయం దిశగా మార్చారు. ఇప్పటికే గ్రంథాలయంలోని అన్ని విభాగాలు, మెట్లపైన విభిన్న రకాల మొక్కలను కుండీల్లో పెంచుతున్నారు. తాజాగా గోడలకు వాల్‌ప్లాంట్ అమర్చారు. దీంతో గ్రంథాలయం చూడటానికి హరితహారంలా కనిపిస్తోంది.
– న్యూస్‌టుడే, సీతంపేట

కేసుల్లో.. 'పీఎంపాలెం' నెంబర్ 1

పీఎంపాలెం, న్యూస్‌టుడే: నగర పోలీసు కమిషనరేట్ పరిధిలో 22 పోలీసుస్టేషన్లు ఉన్నాయి. వాటిలో ఈ ఏడాది అత్యధిక కేసులు పీఎంపాలెం స్టేషన్‌లోనే నమోదయ్యాయి. ప్రమాదాలు, ఆత్మహత్యలు, చోరీలు, అదృశ్యం, హత్యాయత్నం, దాడులు తదితరాలకు సంబంధించి ఇప్పటి వరకు 714 కేసులు నమోదయ్యాయి. తర్వాత స్థానాల్లో పెందుర్తి, గాజువాక స్టేషన్లు ఉన్నాయి. గతేడాది సైతం 769 కేసులు నమోదైనట్లు పోలీసు రికార్డులు చెబుతున్నాయి. ఐదేళ్ల కిందటి వరకు ఏడాదికి సుమారు 550 కేసులు దాటని జాబితాలో పీఎంపాలెం స్టేషన్ ఉండేది. ప్రస్తుతం నివాస సముదాయాలు, జనాభా సంఖ్య అధికంగా పెరగడంతో నేరాల సంఖ్య అదే స్థాయిలో పెరుగుతూ వస్తోందని సీఐ జి.బాలకృష్ణ తెలిపారు.

సచివాలయ సిబ్బంది హాజరు తప్పనిసరి..!

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది పనితీరును మెరుగుపరిచేందుకు ప్రభుత్వం నూతన హాజరు విధానం అమలులోకి తెచ్చింది. నిర్ణీత సమయంలో ముఖ గుర్తింపు హాజరు తప్పనిసరిగా వేసేలా చర్యలు చేపట్టింది.

✦ గత ప్రభుత్వ హయాంలో ఉండే మధ్యాహ్నం హాజరు విధానాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం రద్దు చేసి కేవలం ఉదయం, సాయంత్రం విధానం అమలు చేసింది. కొందరు సిబ్బంది ఆన్‌డ్యూటీ పేరిట ఎక్కడ్నుంచైనా హాజరు వేసుకునే వెసులుబాటు కల్పించింది. ఈ అవకాశంతో చాలా మంది కార్యాలయాలకు రాకుండానే హాజరువేయడం, ఓ పూట వేసి మరో పూట వేయడం లేదు. దీన్ని అరికట్టేందుకు ప్రస్తుతం నూతన విధానం అమలులోకి తీసుకొచ్చారు.

కొత్త విధానంలో..: ఉదయం 09.30 నుంచి 10.30 గంటల మధ్య.. అలాగే సాయంత్రం 5 గంటల తర్వాత రెండు పూటలా తప్పనిసరిగా ముఖ గుర్తింపు హాజరు వేయాలి. పారిశుద్ధ్య కార్యదర్శులు ఉదయం 5 నుంచి 7 గంటల మధ్యలో హాజరువేయాలి. ఇంటికి వెళ్లే సమయం అందరికీ ఒకేలా నిర్ణయించారు.

మినహాయింపులు లేవు..: 'కొత్త విధానాన్ని పకడ్బందీగా అమలు చేయనున్నాం. రెండు పూటలా నిర్ణీత వేళలో హాజరు వేయాల్సిందే. నిబంధనలు తప్పకుండా పాటించాలి. హాజరు విషయంలో ఎవరికీ మినహాయింపులు లేవ'ని భీమిలి డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారిణి నిర్మలాదేవి తెలిపారు.

జిల్లాలో ఇలా..
★ మొత్తం సచివాలయాలు: 607
★ పనిచేస్తున్న సిబ్బంది: 4626

పోర్టు స్టేడియం వీపీఏ స్వాధీనం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: సాలిగ్రామపురంలోని నెహ్రూ క్రీడా, సాంస్కృతిక సముదాయంలోని క్రీడా సముదాయం, కళావాణి ఆడిటోరియంపై ఉన్న లీజు ఒప్పందాలను రద్దు చేసిన నేపథ్యంలో విశాఖ పోర్టు అథారిటీ (వీపీఏ) సోమవారం వాటిని తిరిగి స్వాధీనం చేసుకుంది. క్రీడా సముదాయాన్ని విశ్వనాథ్ స్పోర్ట్స్ అండ్ కన్వెన్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు, కళావాణి ఆడిటోరియాన్ని విశ్వనాథ్ అవెన్యూస్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సంస్థకు గతంలో లీజ్‌కు ఇచ్చారు. సంబంధిత లీజు ఒప్పందాల్లో పేర్కొన్న నిబంధనలు, షరతులు సదరు సంస్థలు పాటించకపోవడంతో ఒప్పంద నిబంధనల ప్రకారం సెప్టెంబరు 11న నోటీసులు జారీ చేశామని వీపీఏ ఒక ప్రకటనలో తెలిపింది. లీజు రద్దు నోటీసుల జారీ అనంతరం అవసరమైన ప్రక్రియ పూర్తయిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ అధికారుల సమక్షంలో సోమవారం ఆయా ఆస్తులను పోర్టు స్వాధీనం చేసుకుందని ప్రకటనలో వీపీఏ పేర్కొంది. ప్రస్తుతం పోర్టు స్టేడియమంతా వీపీఏ ఆధీనంలోకి వచ్చిందని ప్రకటనలో తెలిపింది.

'సింహాచలం' భూమిలో హెచ్‌టీ టవర్లు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం దేవస్థానానికి చెందిన భూమిలో ఏపీ ట్రాన్స్‌కో విద్యుత్తు హైటెన్షన్ టవర్లు ఏర్పాటుకు ఆమోదం తెలుపుతూ రాష్ట్ర దేవాదాయశాఖ కార్యదర్శి డాక్టర్ ఎం.హరి జవహర్‌లాల్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. సింహాచలం కొండవాలులో గోపాలపట్నం దరి ఆర్టీసీ డిపో నుంచి ఎన్‌ఏడీ దరి ఎన్‌ఎస్‌టీఎల్ వరకు 27 హైటెన్షన్ విద్యుత్తు టవర్ల ఏర్పాటుకు స్థలం కేటాయించాలని దేవస్థానాన్ని ఏపీ ట్రాన్స్‌కో కోరింది. ఆ ప్రతిపాదనలకు ఆమోదం తెలపాలని కోరుతూ రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్ ఆ శాఖ కార్యదర్శికి లేఖ రాశారు. ఆ మేరకు టవర్ల ఏర్పాటుకు కార్యదర్శి ఆమోదం తెలుపుతూ జీవో విడుదల చేశారు. దేవస్థానం భూమిని వినియోగించుకున్నందుకు ఏపీ ట్రాన్స్‌కో రూ.14,92,31,268 పరిహారంగా చెల్లించాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. టవర్ల ఏర్పాటుకు అనుమతించాలని దేవస్థానానికి సూచించారు.

పీఆర్ ఉద్యోగుల సంఘం ఎన్నిక ఏకగ్రీవం

ప్రమాణ స్వీకారం చేస్తున్న పీఆర్ కమిటీ సభ్యులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం జెడ్పీ యూనిట్ ఎన్నిక ఏకగ్రీవమైందని ఎన్నికల అధికారిగా వ్యవహరించిన డి.సీతారామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. జెడ్పీ ఆవరణలోని సంఘం భవనంలో సోమవారం ఎన్నిక నిర్వహించగా ఒక్కో పదవికి ఒక్కొక్కరు మాత్రమే నామపత్రాలు దాఖలు చేయడంతో ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఆయన ప్రకటించారు. అధ్యక్షుడిగా పి.పి.వి.వి.ఎన్.మూర్తి, సహ అధ్యక్షులుగా ఎన్.రాజేశ్వరి, కార్యదర్శిగా ఆర్.వి.నాగరాజు, కోశాధికారిగా లోవతల్లి, ఉపాధ్యక్షుడిగా వై.పరదేశినాయుడు, నిర్వాహక కార్యదర్శిగా బొడ్డు అర్చన, సంయుక్త కార్యదర్శిగా పి.రామకృష్ణ ఎన్నికయ్యారు. అనంతరం వీరు ప్రమాణస్వీకారం చేశారు.

‘న్యూక్లియర్ రియాక్టర్లకు నానో కాంక్రీట్‌తో రక్షణ’

మాట్లాడుతున్న ఇన్స్వారెబ్ అధినేతలు భానుమతి, కాళిదాసు

ఈనాడు-విశాఖపట్నం: ‘న్యూక్లియర్ రియాక్టర్ల నిర్మాణాలకు నానో కాంక్రీట్‌తో రక్షణ ఉంటుందని ఇన్స్వారెబ్ (ఇన్‌స్టిట్యూట్ ఫర్ సాలిడ్ వేస్ట్ రీసెర్చ్ అండ్ ఎకోలాజికల్ బ్యాలెన్స్) ప్రయోగాల్లో వెల్లడైంది. దేశ, విదేశాల్లో నానో కాంక్రీట్‌తో నిర్మాణాలను అమలు చేసేందుకు అడుగులు పడుతున్నాయి’ అని ఇన్స్వారెబ్ అధినేతలు భానుమతి, కాళిదాసు తెలిపారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...‘భారత ప్రభుత్వం ఈ సంవత్సరం న్యూక్లియర్ చట్టానికి సవరణలు చేసింది. తద్వారా ప్రైవేటు సంస్థల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో న్యూక్లియర్ యూనిట్లు రాబోయే దశాబ్దకాలంలో నెలకొల్పనున్నారు. న్యూక్లియర్ కట్టడాలకు పగుళ్లు ఏర్పడుతున్న విషయాన్ని చాలా కాలం కిందటే పరిశోధకులు గుర్తించారు. రియాక్టర్ల ప్లాంట్ల నిర్మాణాలలో పిక్క, ఇసుకతో కూడిన సిమెంట్ కాంక్రీట్‌ను వినియోగిస్తున్నారు. 2024లో యూనివర్సిటీ ఆఫ్ టోక్యో చేసిన పరిశోధనలలో న్యూక్లియర్ రియాక్టర్ నుంచి వెలువడుతున్న రేడియేషన్ వల్ల రియాక్టర్ వద్ద వినియోగించిన కాంక్రీట్‌లో క్రిస్టలైన్ పదార్థం ఎమార్ఫస్ పదార్థంగా రూపాంతరం చెంది కాంక్రీట్‌లోని ఖనిజ కణాల పరిమాణం పెరిగి ఈ పగుళ్లు ఏర్పడతాయని గుర్తించారు. దీనికి సంబంధించి కొన్ని పేపర్లను టోక్యో వర్సిటీ ప్రచురించింది. ఈ నేపథ్యంలో ఎమార్ఫస్ ప్రక్రియను కాంక్రీట్‌కు పనికొచ్చే విధంగా మలుచుకోవచ్చని ఇన్స్వారెబ్ నిర్ధారించుకుని కొన్ని పరిశోధనలు చేసింది. ఎమార్ఫస్ పదార్థంతో కూడిన ఫ్లైయాష్‌ను సిమెంట్‌తో కలిపినప్పుడు కాంక్రీట్ బలం, మన్నిక మరింత పెరుగుతాయి’ అని ధ్రువీకరించినట్లు తెలిపారు. దేశంలో న్యూక్లియర్ రియాక్టర్ల కాంక్రీట్‌లో ఈ విధానం వినియోగిస్తే మరింత ప్రయోజనం ఉంటుందని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా, ఈ పరిశోధనలకు వాస్తవికరూపం తీసుకురావాలని భాభా అణుశక్తి పరిశోధనాసంస్థ (బార్క్)కు అప్పగించినట్లు భానుమతి, కాళిదాసు తెలిపారు. ‘నానో కాంక్రీట్‌లోని 70శాతం ఫ్లైయాష్‌లో సుమారు 20-30శాతం ముల్లైట్ అనే పదార్థం ఉంటుంది. ఇది రేడియేషన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొంటుంది. నానో కాంక్రీట్ టెక్నాలజీతో రియాక్టర్లకు రక్షణ కల్పించే విధంగా ప్రతిపాదించిన పరిశోధనలు దేశ, విదేశాల్లో వినియోగించేందుకు అడుగులు పడుతున్నాయి’ అని తెలిపారు.

పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్, ఇన్‌ఛార్జి డీఆర్వో సత్తిబాబు తదితరులు

పొట్టి శ్రీరాములు జీవితం స్ఫూర్తిదాయకం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పొట్టి శ్రీరాములు జీవితం, ఆయన చేసిన ప్రాణత్యాగం భావితరాలకు స్ఫూర్తిదాయకమని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినాన్ని స్మరించుకుంటూ ఆయన వర్ధంతిని కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తెలుగుజాతికి ఆయన అందించిన సేవలను కలెక్టర్ కొనియాడారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డీఆర్వో సత్తిబాబు, ఎస్డీసీ శేషశైలజ, కలెక్టరేట్ ఏఓ బి.వి.రాణి పాల్గొన్నారు.

18న అమ్మవారికి సహస్రఘటాభిషేకం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతనగరం బురుజుపేటలో కొలువైన కనకమహాలక్ష్మి అమ్మవారికి ఈనెల 18న గురువారం సహస్రఘటాభిషేకం నిర్వహించనున్నారు. ఆరోజు సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు సహస్రఘటాభిషేకం, అనంతరం విశేష పంచామృతాభిషేకం జరపనున్నామని, భక్తులు సహకరించాలని ఆలయ ఈఓ కె.శోభారాణి కోరారు. మార్గశిర మాసోత్సవాల నేపథ్యంలో సోమవారం అమ్మవారికి ప్రత్యేకపూజలు జరిపారు. త్రికాల సమయంలో పంచామృతాలతో అభిషేకాలు, లక్ష్మీహోమం, శ్రీచక్రనవర్ణార్చన పూజలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పి.వెంకటరమణ, ఎం.రామకృష్ణ ఆధ్వర్యంలో కూచిపూడి నృత్యం ప్రదర్శించారు.

రాష్ట్ర స్థాయి సదస్సు రద్దు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: నగరంలో ఈనెల 24న జరగాల్సిన జాతీయ వినియోగదారుల దినోత్సవ రాష్ట్ర స్థాయి సదస్సులు రద్దయ్యాయి. విశాఖకు బదులు వేడుకలను విజయవాడలో నిర్వహిస్తారని డీసీఎస్‌వో వి.భాస్కర్‌రావు తెలిపారు. పరిపాలన పరమైన కారణాల వల్ల ఇక్కడ నిర్వహించడం లేదన్నారు.

బ్యాటు.. బంతి.. బైక్‌లు

- ఈ నెల 20న టోర్నీ ప్రారంభం
- ఈఎస్ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

ఈనాడు క్రికెట్‌కు రంగం సిద్ధం

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల ఆటగాళ్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ టోర్నీ రానే వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కళాశాలల జట్లు బరిలో దిగే ఈఎస్ఎల్ క్రికెట్ కప్ 15వ సీజన్‌కు ఈ నెల 20న తెరలేవనుంది. బీసీసీఐ సీనియర్ సెలెక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో ఈఎస్ఎల్ కప్‌ను ఆవిష్కరించనున్నారు. టోర్నీలో బ్యాటు, బంతితో అసాధారణ ప్రతిభ కనబరిచే క్రికెటర్లకు బైక్‌లు బహుమతులుగా దక్కనున్నాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో ‘మ్యాన్ ఆఫ్ ద సిరీస్’లుగా నిలిచే ఆటగాళ్లకు చెరో బైక్ లభించనుంది. ఈఎస్ఎల్ సీజన్-15ను ప్రకటించగానే అద్భుత స్పందన లభించింది. తెలుగు రాష్ట్రాల కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఈనాడు క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాయి. గత నెల 14న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచాయి. సోమవారం దరఖాస్తులకు తుది గడువు కాగా.. సుమారు 1000 జట్లు ఎంట్రీలు నమోదు చేసుకున్నాయి. మొదట తెలుగు రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం ప్రాంతీయ స్థాయి టోర్నీ జరుగుతుంది. ప్రాంతీయ విజేతలు అంతర్ రాష్ట్ర స్థాయి లీగ్‌లో తలపడతాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు గ్రాండ్ ఫైనల్స్‌లో పోటీపడతాయి. విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు.. ప్రతిభావంతులకు బైక్‌లతో పాటు ఆకర్షణీయమైన బహుమతులు లభించనున్నాయి.

EENADU SPORTS LEAGUE 2025

Title Sponsor: Dhanik Bharat Educational Institutions – The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) “Sunday ho yah Monday roz khao ande”
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life
Gift Partner: KL UNIVERSITY
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు
Digital Partner: ఈనాడు.నెట్, ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by: ఈనాడు

రికార్డు స్థాయిలో హాట్ మెటల్ ఉత్పత్తి

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే: ఉక్కు కర్మాగారంలోని మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లలో కలిపి ఆదివారం ఒక్కరోజే 21,012 టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి చేసి రికార్డు సృష్టించారు. గత నెల 30న నమోదైన 20,440 టన్నుల రికార్డు ఉత్పత్తిని దీనివల్ల అధిగమించారు. విశాఖ ఉక్కు కర్మాగారం ఉద్యోగుల శ్రమ, అకుంఠిత దీక్షకు ఇది ఉదాహరణ అని కార్మిక సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆ విభాగం ఉద్యోగులను అభినందించారు.

CAUTION

Under the instructions of my client Sri. **Kaki Adinarayana Murthy** this publication is made.Some of the miscreants are canvassing to sell the properties of house sites situate in Mamidilova village, Anandapuram Mandal, Visakhapatnam district, in **Survey Nos. 21/1, 2, 3 in extent of 5,747.6 Sq. yards.** Writ petitions and Appeal suits, vide, **W.P. 4655/2022 & AS 462/2025** are pending on the file of the Honorable High Court of A.P., Amaravathi. The persons contemplating to negotiate with the above properties will be liable for consequences. Therefore, it is advised not to involve yourselves in the litigation.

P. APPANNA, ADVOCATE
Mob No. 9989334755

పీజీఆర్ఎస్‌లో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీ, మేయరు పీలా శ్రీనివాసరావు

వినతుల పరిష్కారంలో ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు

జిల్లా అధికారులకు కలెక్టర్ ఆదేశం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పీజీఆర్ఎస్(ప్రజా సమస్యల పరిష్కార వేదిక)లో అందించే వినతులను పరిష్కరించే క్రమంలో ప్రజలను ఎట్టి పరిస్థితిలో ఇబ్బంది పెట్టవద్దని, తూతూమంత్రపు చర్యలతో సరిపెట్టవద్దని కలెక్టర్ హరేంధిరప్రసాద్ అధికారులను హెచ్చరించారు. కార్యాలయాల చుట్టూ ప్రజలను తిప్పించుకోవడం, అమర్యాదగా ప్రవర్తించడం, గంటల తరబడి వేచి ఉండేలా చేస్తే కఠిన చర్యలు తప్పబోవని హెచ్చరించారు. రెవెన్యూ, పురపాలక శాఖ అధికారులు తమ పని తీరు మార్చుకోవాలన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం ఇన్‌ఛార్జి డీఆర్వో సత్తిబాబు, ఆర్డీఓ సుధాసాగర్, ఇతర జిల్లా స్థాయి అధికారులతో కలిసి వినతులు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి 299 మంది అర్జీలు అందజేశారు. రెవెన్యూ-132, జీవీఎంసీ-76, పోలీసు-24, ఇతర విభాగాలకు-67 వచ్చాయి.

జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో..

కార్పొరేషన్, న్యూస్‌టుడే: జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు 92 ఫిర్యాదులు వచ్చాయి. ఏడీసీ ఎస్.ఎస్.వర్మతో మేయర్ పీలా శ్రీనివాసరావు ఫిర్యాదులు స్వీకరించారు. మొత్తం 12 ఫిర్యాదులు వచ్చాయి. వాటిలో పరిపాలనకు 12, రెవెన్యూకు 9, ప్రజారోగ్యానికి 7, ప్రణాళికకు 40, ఇంజినీరింగ్‌కు 19, ఉద్యానవన విభాగానికి 3, యూసీడీకి 2 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని సకాలంలో పరిష్కరించాలని మేయర్ అధికారులను ఆదేశించారు.

సీపీ కార్యాలయంలో...

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: నగర పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు 110 ఫిర్యాదులు అందాయి. సీపీ శంఖబ్రత బాగ్చీ బాధితుల సమస్యలు విన్నారు. అనంతరం సంబంధిత పోలీస్‌స్టేషన్ల అధికారులతో మాట్లాడి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. ఆస్తి తగాదాలు, వేధింపులు, మోసాలు, కుటుంబ కలహాలు తదితర ఫిర్యాదులు వచ్చినట్లు సీపీ తెలిపారు.

‘సౌత్ ఇండియా షాపింగ్‌మాల్’ ప్రారంభం

షోరూంను ప్రారంభిస్తున్న కథానాయిక కీర్తి సురేష్

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విశాఖ వీఐపీరోడ్డు-రామాటాకీస్ మార్గంలో పాత స్పెన్సర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ 38వ షోరూంను సోమవారం ప్రముఖ కథానాయిక కీర్తి సురేష్ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ వైవిధ్య భరితమైన దుస్తులతో పండగ వాతావరణాన్ని ముందుగానే తీసుకొచ్చారన్నారు. సౌత్ ఇండియా షాపింగ్‌మాల్ డైరెక్టర్లు పొట్టి వెంకటేశ్వర్లు, సీర్ల రాజమౌళి, తిరువీధుల ప్రసాదరావు మాట్లాడుతూ క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి పర్వదినాల సందర్భంగా వినూత్న ఫ్యాషన్ ప్రపంచాన్ని ఆవిష్కరిస్తూ, సరికొత్త షాపింగ్ అనుభూతి కలిగించేలా ఈ షోరూం ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా కీర్తిసురేష్‌ను చూడటానికి అభిమానులు తరలివచ్చారు. విశాఖ పశ్చిమం, దక్షిణం ఎమ్మెల్యేలు గణబాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, మేయర్ పీలా శ్రీనివాసరావు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో భగవద్గీత పారాయణం

భగవద్గీత పారాయణం చేస్తున్న భక్తులు

మురళీనగర్, న్యూస్‌టుడే: ఏకాదశి పర్వదినం సందర్భంగా మురళీనగర్ సీతారామాలయం సోమవారం భగవద్గీత పారాయణంతో ఆధ్యాత్మికత సంతరించుకుంది. శ్రీ వెంకటేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారంశెట్టి మల్లీశ్వరి బృందం, దత్త పీఠం భక్త బృందం కలిసి భగవద్గీతలోని 18 అధ్యాయాలను పఠనం చేశారు. కప్పరాడ వైభవుడి దివ్యక్షేత్రం ప్రధాన అర్చకులు శేషాచార్యులు మాట్లాడుతూ మహాభారతం, భగవద్గీత గ్రంథాలు ప్రపంచానికి ఎంతో విజ్ఞానాన్ని అందించాయన్నారు. ఈ గ్రంథాలను పారాయణం చేయడం, వినడం వల్ల పాపాలు తొలగుతాయన్నారు. ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు టి.ఎన్.రెడ్డి, ఎస్.వి.ప్రసాద్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FINANCIAL SERVICES

ఆంధ్రప్రదేశ్‌లో Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు సులభవాయిదా లేదా నెలవారీ వడ్డీ పద్ధతిలో పర్సనల్ లోన్స్ ఇవ్వబడును. అయోధ్య కో-ఆపరేటివ్ సొసైటి, ✆ 73862 01191.

PEOPLE CARE

OLD AGE HOME

హైవే ప్రక్కనే ఓల్డ్‌ఏజ్ హోంలో వృద్ధులకు, తిరిగే వారికి డార్మిటరీ 8,000/- షేరింగ్ 24 గం|| డాక్టర్, నర్స్ మీ ఇంటి వద్దకే సేవలు. ✆ 8500519737.

REAL ESTATE

FLAT FOR SALE

MADHURAWADA

2BHK, 1090 sq.ft, West facing New Flat for Sale, Ready to Occupy @ Bakkannapalem, Madhurawada. Cont: 90106 57204.

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

121 Sqyds North East Corner (Cellar+ G+1) House for Sale 2700 Sqft at Just 3300 Per Sft Brand New ✆ 9885824528.

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ మం. గోవిందపురంరోడ్డు, హైవేకి 1/2km తా.రోడ్డు ఫేసింగ్, 9ఎకరాలు కొబ్బరితోట &13ఎకరాలు 100' రోడ్డు ఉన్న స్థలం సేల్. ✆ 9440255187

TO LET

COMMERCIAL

SIRIPURAM

Commrl 2 flrs 1550 sft each 3BHK lift car AC Furnishd kitchn cellar VIP Rd CBM Compound. ✆ 9848194142, 9290876448.

JOBS

Marketing Executives 10K to 30K, Telecallers (F) 10K to 15K, DTP & Digital (F&M) 15 to 25K. Ph: 0891-2563215, 9381756318.

Wanted Computer Operator (F) with Tally & MS Office, Salary 18K - 25K, Job @ Dabagardens, Vizag. Walk-in 17-12-25 (Wednesday) ✆ 9848222131, 8125222131.

Wanted Multitasking Female Executive with Hindi and English Speaking Skills, Salary : 12+ Bonus Cont : 8498008989.

Wanted Waiters, Room Service Boys (Male), Maid (Women) for Hotel Inudstry, Vizag. Contact : 9110753936.

Technicians & Helpers Req in VSP for DTR, LT-CT, 3 Phase & Single Phase meter works. Sal:Tech 15,000/- Helper:13,000 C:8328235510.

Wanted Kotak Advisors we are Looking for Housewives and Retired Employees for VIP Role. Ph: 9959377366.

వైజాగ్‌లోని తొట్లకొండ, రామాద్రిలో త్వరలో ప్రారంభం కానున్నహోటల్ కొరకు సూపర్‌వైజర్స్ కంప్యూటర్ నాలెడ్జి & సర్వీస్ బాయ్స్ (రూమ్స్ ఓన్లీ) కావలెను. మంచి జీతం. ✆ 7670827134, 7989089557.

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయసు. యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

ప్రతిభావంతులకు ప్రముఖ సంస్థ వైజాగ్‌లో గల మా నూతన బ్రాంచ్ నందు పదవీ విరమణ చేయువారు. ప్రభుత్వ సంస్థలో ఉన్నవారు (స్త్రీ/పు)లకు కేటాయించబడినది. మీ స్థాయి మరియు ఆదాయం ఇంటర్వ్యూ సమయంలో నిర్ణయించబడును. ఆఫీసు వర్క్ మాత్రమే. సంప్ర: 8247343864.

చెఫ్ కావలెను: అన్నిరకముల వెజిటేరియన్ టిఫిన్స్ తయారు చేయుటకు అనుభవంగల చెఫ్ కావలెను. మంచిజీతం ఇవ్వబడును. 9000323878, 9963532805.

FACULTY/ TEACHERS

Required Retire Teachers/ Engineers / Volunatry Employees for Teaching Maths Chemistry, Physics ✆ 9397955328.

SECRETARIAT- OFFICE STAFF

Wanted: female receptionist, typist & feild staff in reputed valuer office dwarakanagar. Phone No: 9666004733

SECURITY GUARDS

జైగణేష్ సెక్యూరిటీ సంస్థలో విశాఖ స్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్ 150 మంది 8 గం|| డ్యూటీ. జీతం: 18815/- PF, ESI. సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11 మంది (Ex-Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం: 30000/- యూనిఫామ్-ఫ్రీ. ✆ 63091 17776.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: డ్వాక్రా మహిళల ఆర్థికాభివృద్ధికి ఏయూ ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ‘సరస్’ (సేల్స్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ) ఏర్పాటు చేశామని, దీన్ని నగర ప్రజలు ఆదరించాలని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్‌శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం సాయంత్రం తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్‌తో కలిసి సరస్‌ను మంత్రి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ‘సరస్’ను గత కొన్నేళ్లుగా విశాఖలో నిర్వహించలేదన్నారు. డ్వాక్రా మహిళల కోరిక మేరకు ఈఏడాది ప్రారంభించామన్నారు. త్వరలో గుంటూరులో కూడా నిర్వహిస్తామన్నారు. డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామన్నారు. చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. రూ.5కోట్లతో ప్రతి జిల్లాకు ఒక క్లస్టర్ ఏర్పాటు చేస్తామని, రూ.10కోట్లతో కామన్ ఫెసిలిటీ కేంద్రం కూడా పెడతామని చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ 250 స్టాళ్లు ఏర్పాటు చేశామన్నారు. బ్యాంకర్లు మద్దతుగా నిలవడంతోపాటు నాబార్డు కూడా ప్రోత్సాహం అందించిందన్నారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన కూచిపూడి, తదితర సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విజయనగరం డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున, డీఆర్డీఏ పీడీ లక్ష్మీపతి, యూసీడీ పీడీ సత్యవేణి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బోనె మానస తదితరులు పాల్గొన్నారు.

రిబ్బన్ కత్తిరించి ప్రదర్శనను ప్రారంభిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

నేటి నుంచి ‘డిజిటల్ మేకోవర్ ఇన్ ఇంజినీరింగ్’పై సదస్సు

కంచరపాలెం, న్యూస్‌టుడే: డిజిటల్ మేకోవర్ ఇన్ ఇంజినీరింగ్ అప్లికేషన్స్‌పై కంచరపాలెంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సదస్సు మంగళవారం నుంచి నిర్వహించనున్నారు. ఇందులో అకడమిక్ నాణ్యత, పరిశోధనా దృష్టి, నవీన ఆలోచనలు, ప్రజెంటేషన్లు వంటి వాటిపై చర్చించనున్నారు. ఈ సందర్భంగా సదస్సుకు సంబంధించిన గోడపత్రికలను సోమవారం వివిధ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపల్స్ రత్నకుమార్, కె.వి.రమణ, నారాయణరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్స్ రత్నకుమార్, కె.వి.రమణ, నారాయణరావు తదితరులు

‘గుర్రం పాపిరెడ్డి సినిమా అలరిస్తుంది’

నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: గుర్రం పాపిరెడ్డి సినిమా అలరిస్తుందని హీరోహీరోయిన్లు నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా అన్నారు. సినిమా ప్రచార కార్యక్రమంలో భాగంగా చిత్రయూనిట్ సోమవారం బీచ్‌రోడ్డు అంబికా సీ గ్రీన్ హోటల్లో సందడి చేసింది. ఒక శవాన్ని దొంగలించడానికి శ్రీశైలం అడవుల్లో నలుగురు స్నేహితులు చేసిన ప్రయత్నం ప్రధానాంశంగా సినిమా తీశామని యూనిట్ సభ్యులు తెలిపారు. ఈనెల 19న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుందన్నారు. ప్రముఖ హాస్యనటుడు బ్రహ్మానందం న్యాయమూర్తి పాత్రలో, తమిళ నటుడు యోగిబాబు కీలకపాత్రలో నటించడం ఆకర్షణగా ఉంటుందన్నారు. దర్శకుడిగా మురళీమనోహర్, నిర్మాతలుగా వేణు సద్ది, అమర్‌బురా, జయకాంతలు వ్యవహరించారు.

టెట్‌కు 94.15శాతం హాజరు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: విశాఖ జిల్లాలో సోమవారం రెండు కేంద్రాలలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహించారు. 171 మంది అభ్యర్థులకు గాను 161 మంది (94.15శాతం) హాజరయ్యారని డీఈఓ ప్రేమకుమార్ తెలిపారు. తాను ఒక కేంద్రాన్ని, ఫ్లయింగ్ స్క్వాడ్ ఒక కేంద్రాన్ని సందర్శించామని, పరీక్ష ప్రశాంతంగా జరిగిందని పేర్కొన్నారు.

ముగిసిన జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలు

పోటీల్లో పాల్గొన్న స్కేటర్లు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: గత పది రోజులుగా నగరంలోని వుడా, శివాజీ పార్కు స్కేటింగ్ రింక్‌ల వద్ద జరుగుతున్న జాతీయ స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలు సోమవారంతో ముగిశాయి. చివరి రోజు మారథాన్ పరుగు నిర్వహించగా వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు తలపడ్డారు. బాలుర విభాగంలో తమిళనాడుకు చెందిన ఆనందకుమార్(ప్రథమ), జీవన్‌రాజ్ (ద్వితీయ), పుదుచ్చేరికి చెందిన విష్ణుప్రశాంత్(తృతీయ) స్థానాల్లో నిలిచారు. బాలికల విభాగంలో తమన్న సైనీ(జమ్మూకశ్మీర్), వర్షిణి అపర్ణ(కర్ణాటక), అనుష్క మోహత(గుజరాత్) తొలి మూడు స్థానాలను కైవసం చేసుకున్నారు. అనంతరం నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవంలో ఏపీ రోలర్ స్కేటింగ్ సంఘం అధ్యక్షుడు జె.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ పోటీల విజయవంతమయ్యేందుకు సహకరించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని మెగా టోర్నీలు నిర్వహించేందుకు ఏపీ సిద్ధంగా ఉందన్నారు. సంఘ కార్యదర్శి పి.థామస్, భారత రోలర్ స్కేటింగ్ సమాఖ్య కార్యదర్శి భగీరథ్, టోర్నీ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు శీలం లక్ష్మణ్, యార్లగడ్డ రవి తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు పతకాలు అందజేసిన రోలర్ స్కేటింగ్ సంఘం ప్రతినిధులు సుధాకర్‌రెడ్డి, భగీరథ్, థామస్ తదితరులు

చికెన్ ధరలు (కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	111	106
లైవ్	138	126
డ్రెస్డ్	200	222
స్కిన్‌లెస్	228	232

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్
స్క్రీన్-1: **అఖండ-2**
స్క్రీన్-2: **మోగ్లీ**

17న అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి మౌఖిక పరీక్షలు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని పెందుర్తి మండలంలో ఎనిమిది అంగన్‌వాడీ కేంద్రాల్లో సహాయకుల పోస్టుల భర్తీకి ఇరవై మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నట్లు సీడీపీవో నీలవేణి తెలిపారు. దరఖాస్తుల పరిశీలన అనంతరం అర్హులైన దరఖాస్తుదారులకు సోమవారం కాల్‌లెటర్లు అందజేశారు. సంబంధిత అభ్యర్థులు ఈనెల 17వ తేదీన నగరంలోని ఆర్డీవో కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు గీత, మానస తదితరులు పాల్గొన్నారు.

స్టార్టప్‌లకు ప్రభుత్వ ప్రోత్సాహం

పెందుర్తి, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువు పూర్తయిన తర్వాత స్టార్టప్‌లు నెలకొల్పాలని భావిస్తే కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని హైదరాబాద్‌కు చెందిన సీఐటీడీ శిక్షకుడు ఎస్.వంశీకృష్ణ తెలిపారు. స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో నెల రోజుల పాటు జరిగిన స్టార్టప్‌ల ఏర్పాటు, ఏఐ ఇన్నోవేషన్, డీప్ లెర్నింగ్ శిక్షణ శిబిరం ముగింపు నేపథ్యంలో సోమవారం ప్రత్యేక శిబిరం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రోత్సాహకాలు, సంస్థల ఏర్పాటుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి థియోఫిలస్, ఉప ప్రిన్సిపల్ రాజ్‌కుమార్, పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం కోమటి వీధిలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. -డి.ఎస్.నర్సింగరావు, సబ్బవరం. ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి సిబ్బందితో వ్యర్థాలు తొలగిస్తాం. -పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

?: దేవీపురం వెళ్లే రహదారి పూర్తిగా శిథిలమై రాకపోకలకు నిత్యం అవస్థలకు గురవుతున్నాం. -వి.గణేశ్, సబ్బవరం. ✓: ఈ విషయాన్ని మండల సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. -ఎంపీపీ బోకం సూర్యకుమారి

వేపగుంట, న్యూస్‌టుడే : ?: ప్రహ్లాదపురం ప్రధాన మార్గంలోని వీధి దీపాల్లో కొన్ని వెలగడం లేదు. -రాజేశ్వరరావు, ప్రహ్లాదపురం ✓: ప్రతీ వీధిదీపాన్ని పరిశీలించి వెలిగించేలా చర్యలు తీసుకుంటాం. -హరిబహదూర్, ఏఈ, జోన్-8

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ ప్రాంతంలో వీధికుక్కల బెడద ఎక్కువగా ఉంది. -నాగేశ్వరరావు, పరవాడ. ✓: శునకాల నియంత్రణకు త్వరలో చర్యలు తీసుకుంటాం. -మల్లికార్జునరావు, డిప్యూటీ ఎంపీడీవో, పరవాడ.

పతకాలపై 'గురి' పెట్టారు

రైఫిల్ షూటింగ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

దేశపాత్రునిపాలెం(పరవాడ), న్యూస్‌టుడే:

పరవాడ మండలం పి.భోనంగి సంస్కృతి గ్లోబల్‌స్కూల్ విద్యార్థులు రైఫిల్ షూటింగ్ క్రీడ పట్ల ఆసక్తి పెంచుకుని సత్తా చాటుతున్నారు. ఈ క్రీడలో రాణించాలంటే ఏకాగ్రత, పట్టుదల, ఓర్పు, సహనం, పోటీతత్వం ఎంతో ముఖ్యం. అయితేనేం బోధన సిబ్బంది, కోచ్‌లు అందిస్తున్న ప్రోత్సాహంతో చదువులో రాణిస్తూనే రైఫిల్ షూటింగ్ పోటీల్లో సత్తా చాటి పతకాలు కైవశం చేసుకుంటున్నారు. గత నెలలో హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్రస్థాయి, కేరళలో జరిగిన సౌత్‌జోన్ పోటీల్లో పతకాలు కైవశం చేసుకుని ఈనెల 18 నుంచి దిల్లీలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విజేతల మనోగతం వారి మాటల్లోనే..

సాధన చేస్తున్న విద్యార్థులు

■ రైఫిల్ షూటింగ్ అంటే ఇష్టం. నా ఆసక్తిని అమ్మానాన్నలు గుర్తించి ప్రోత్సహిస్తున్నారు. నాలుగేళ్లుగా ప్రతిరోజు గంట సాధన చేసి పట్టు సాధించా. ఈ క్రీడ వల్ల ఏకాగ్రత పెరిగింది. గత నెలలో జరిగిన రాష్ట్ర, సౌత్‌జోన్ పోటీల్లో కాంస్య పతకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యా. గతంలో జిల్లాస్థాయిలో 2 కాంస్య, 2 రజత పతకాలు కైవసం చేసుకున్నా. -అళ్ల తుశాంత్, పదో తరగతి

■ సోదరి చేస్తున్న రైఫిల్ షూటింగ్ చూసి ఆసక్తి కలిగింది. కోచ్ పర్యవేక్షణలో రెండేళ్లుగా క్రమం తప్పకుండా తర్ఫీదు పొందుతున్నా. గత నెలలో జరిగిన రాష్ట్రస్థాయి 10 మీటర్ల పిస్టల్ విభాగంలో, సౌత్‌జోన్ పోటీలో కాంస్య పతకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యా. గతంలో విశాఖలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో రజత పతకం సాధించా. ఈ క్రీడ వల్ల పోటీతత్వం అలవడి చదువుపై మరింత ఆసక్తి పెరిగింది. -నిత్యశ్రీ నాయకర్, పదో తరగతి

■ తల్లిదండ్రులు, స్నేహితుల ప్రోత్సాహంతో మూడేళ్లుగా సాధన చేస్తున్నా. స్వగ్రామం పరవాడ. గత నెలలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో రజత పతకం, సౌత్‌జోన్ పోటీలో కాంస్య పతకం సాధించి జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించా. గతంలో రెండేళ్ల పాటు వరుసగా జరిగిన ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో రజత, కాంస్య పతకాలు, జిల్లా స్థాయిలో రెండు రజత పతకాలు సాధించా. -పి.అక్షయ్‌వర్మ, 11వ తరగతి

■ చదువుతో పాటు రైఫిల్ షూటింగ్ క్రీడకు ప్రాధాన్యమిస్తున్నా. అంతర్జాతీయ స్థాయిలో రాణించాలనే లక్ష్యంతో మూడేళ్లుగా సాధన చేస్తున్నా. గత నెలలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో రజత, సౌత్‌జోన్ పోటీల్లో కాంస్య పతకాలు సాధించి దిల్లీలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యా. మూడేళ్లుగా ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీల్లో 2 కాంస్య, ఒక రజత పతకాలు సాధించి మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నా. -ఎస్.కె.జహీర్‌అలీ, 11వ తరగతి

లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి అందజేత

లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందిస్తున్న గండి బాబ్జీ, నాయకులు

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి నియోజకవర్గంలో అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రయివేటు ఆసుపత్రుల్లో వైద్యం పొందిన బాధితులకు సోమవారం సీఎం సహాయ నిధి మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం జరిగింది. రాంపురంలోని తెదేపా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ చేతుల మీదుగా 11మంది బాధితులకు రూ.6,62,908 విలువైన మంజూరు పత్రాలు, చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు కునిగంటి కనకరాజు, నాయకులు అవగడ్డ అప్పలనాయుడు, ముదునూరు కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం ఇవ్వాలని ధర్నా

చినముషిడివాడ కూడలిలో నిరసన తెలుపుతున్న నాయకులు

పెందుర్తి, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ అనుబంధ సంస్థ ఏపీ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం చినముషిడివాడ కూడలిలో ధర్నా కార్యక్రమం జరిగింది. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు బి.గీత, ఏపీ ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి బి.గోవిందరావు, రాష్ట్ర కమిటీ సభ్యుడు సీహెచ్.వెంకటరావు, పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు వెంకటలక్ష్మీ, కార్యదర్శి ఇందిర, అరుణోదయ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రామకృష్ణ, సభ్యులు ఈ ధర్నాలో పాల్గొన్నారు.

వినతుల స్వీకరణ

వేపగుంట, న్యూస్‌టుడే : వేపగుంట జోనల్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం సోమవారం జరిగింది. ఇన్‌ఛార్జి జెడ్సీ శంకర్రావు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి తగుచర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పెందుర్తి సింహగిరినగర్‌లో కాలువలు నిర్మించాలని, ఎంవీవీ కాలనీ వద్ద వీధిదీపాలు వెలగడంలేదని, లక్ష్మీనగర్‌లో ఆక్రమణ నిర్మాణాన్ని తొలగించాలని, కృష్ణరాయపురంలో పార్కు అభివృద్ధి చేయాలని, గంగిరెడ్డికాలనీలో నీటిసరఫరా సమస్య పరిష్కరించాలని తదితర వినతులు వచ్చాయి. కార్యక్రమంలో పలువిభాగాల అధికారులు పాల్గొన్నారు.

అర్జీదారు సమస్య తెలుసుకుంటున్న ఇన్‌ఛార్జి జెడ్సీ శంకర్రావు

ఆధార్‌లో మార్పులు, చేర్పులకు అవకాశం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలో ఈనెల 16 నుంచి 25వ తేదీ వరకు ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో పి.పద్మజ తెలిపారు. ఆధార్‌లో చేర్పులు, మార్పులు చిరునామాలో మార్పులు తదితర వాటిని ఈ శిబిరాల్లో సరి చేయించుకోవచ్చునని ఆమె సూచించారు. ఈనెల 16 నుంచి 20 వరకు ఆరిపాక, సబ్బవరం ప్రతిభా విద్యాలయం, గుల్లేపల్లి అక్షర పబ్లిక్ స్కూల్, సబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ క్యాంపులు జరుగుతాయన్నారు. ఈనెల 22 నుంచి 24వ తేదీ వరకు సబ్బవరం, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మల్లునాయుడుపాలెం జెడ్పీ హైస్కూల్, సబ్బవరం గురుకులంలో ఈ శిబిరాలు జరుగుతాయని ఆమె వివరించారు.

పెందుర్తి కూడలిలో దుర్గంధం బెడద

దర్పణం

మురుగు మధ్యలో నుంచి వెళ్తున్న పాదచారులు

పెందుర్తి, న్యూస్ టుడే: పెందుర్తి కూడలిలో దుర్గంధంతో పాదచారులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కొన్ని రోజులుగా బీఆర్టీఎస్ దక్షిణ నుంచి మురుగు నీరు రోడ్డుపైకి ప్రవహిస్తోంది. మురుగుతో రోడ్డు పక్కన నరకకూపం వద్ద నిలిచిపోయింది. దీంతో దుకాణాలకు వెళ్లే వారు, పాదచారులు మురుగు మధ్య నుంచి రాకపోకలు సాగించాల్సి వస్తోంది. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి మురుగు సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

చిన్నయ సూరికి నివాళి

పరవస్తు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

పురుషోత్తపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: ప్రముఖ తెలుగు భాషా పండితుడు పరవస్తు చిన్నయ సూరి జయంతిని పురస్కరించుకుని పురుషోత్తపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తెలుగు వీర సంస్థానం ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పద్య పఠన పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ప్రధానోపాధ్యాయుడు చిరికి శ్రీనివాసరావు, ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అనాథలకు దుప్పట్ల వితరణ

కృష్ణానగర్(వేపగుంట), న్యూస్‌టుడే : కృష్ణానగర్‌లో గల ఇండో హ్యూమన్ రైట్స్ కేర్ సంస్థ ఆధ్వర్యంలో రహదారి పక్కన ఫుట్‌పాత్‌లపై చలిలో బాధపడుతున్న అనాథలకు, బిచ్చగాళ్లకు దుప్పట్లు పంపిణీ చేశారు. వేపగుంట నుంచి నగరంలోని గోపాలపట్నం, ఎన్ఏడీ, మద్దిలపాలెం, దొండపర్తి పరిసర ప్రాంతాల వరకు సిబ్బంది వెళ్లి రాత్రి వేళ బస్‌స్టాపుల్లో నిద్రిస్తున్న వారికి 300 దుప్పట్లు పంపిణీ చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్ రాజాన ప్రసాదరావు, సభ్యులు పీఐఎస్ రాజు, ఆర్.ఇషిత తదితరులు పాల్గొన్నారు.

వెంటాడుతున్న కాలుష్యం

ఫోకస్

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ ప్రాంత ప్రజలు, వాహనదారులను దుమ్ముధూళితో కూడిన కాలుష్యం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. పరవాడ పరిసర రహదారుల వెంబడి వందలాది బొగ్గు, బూడిద లారీలు నిత్యం రాకపోకలు సాగిస్తున్నాయి. వీటి నుంచి బూడిద, బొగ్గు రాలి కింద పడడంతో పాటు రహదారుల వెంబడి మేటలు వేస్తోంది. దీంతో వాహనాల రాకపోకలు సాగించే సమయంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా పరవాడ మండల పరిశ్రమలవాడ, కళాశాల కూడలి, ఊటగెడ్డకూడలి, ఈ.బోనంగి తిరుపతి ఫ్యుయల్స్ కంపెనీ సమీపంలో ఈ పరిస్థితి మరింత ఎక్కువగా ఉందని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రహదారిపై వాహనాలు వెళ్లినపుడు ఇలా..

యోగా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

పతకాలు సాధించిన బాలికలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం తానాం బీసీ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన 7గురు విద్యార్థినులు ఈనెల 12 నుంచి 14వ తేదీ వరకు అనంతపురంలో యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో సత్తా చాటి నాలుగు పసిడి, మూడు రజత, ఒక కాంస్య పతకం కైవశం చేసుకున్నారు. వీరిలో బంగారు పతకాలు సాధించిన బి.వైష్ణవి, ఎస్.ఝాన్సీలక్ష్మి, జె.శరణ్య, టి.కుసుమ ఈనెల 29వ తేదీ నుంచి జనవరి 2వ తేదీ వరకు మహారాష్ట్రలో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు పాఠశాల యోగా కోచ్ ఆంజనేయులు తెలిపారు. ఈ మేరకు సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో బాలికలు, కోచ్‌ను ప్రిన్సిపల్ రమామోహిని అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు. అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఫిన్ స్విమ్మింగ్ పోటీల్లో...

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం పి.భోనంగి సంస్కృతి గ్లోబల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు జయదీప్, నిఖిల్, హిమప్రభాస్, యువరాజ్, శరత్, తేజస్వరూప్, కార్తికేయ యశ్వంత్, విక్రమ్, సాహిల్ గోవింద్ ఇటీవల విశాఖ ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ఫిన్ స్విమ్మింగ్ పోటీల్లో పతకాలు సాధించి ఈనెల 19 నుంచి 22వ తేదీ వరకు మంగుళూరులో జరగనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల స్పోర్ట్స్ డైరెక్టర్ మధుబాబు తెలిపారు. ఈ మేరకు సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులతో పాటు కోచ్ హరినాథరెడ్డిని ప్రిన్సిపల్ సీతాలక్ష్మి, సీఈవో నిశాంత్ అభినందించారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపల్ సీతాలక్ష్మి, సీఈవో నిశాంత్

రేపు పింఛనుదారుల దినోత్సవం

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి ప్రభుత్వ పింఛనుదారుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం అఖిల భారత పింఛనుదారుల దినోత్సవం నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్ష కార్యదర్శులు అల్లం కృష్ణారావు, వై.కామరాజు తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి శారదాపీఠం రోడ్డులోని సత్యసాయి మందిరం ఎదురుగా ఉన్న ప్రాంతంలో ఈ వేడుకలు జరగనున్నాయన్నారు. ఇందులో భాగంగా ఏడుగురు సీనియర్ పింఛనర్లను సత్కరించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆరోజు మధ్యాహ్నం విందు కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. సంఘం సభ్యులంతా పాల్గొనాలని కోరారు.

వేపగుంట, న్యూస్‌టుడే: విశ్రాంత రైల్వే ఉద్యోగుల ఎంప్లాయిస్ యూనియన్ సర్వ సభ్య సమావేశం, పింఛనుదారుల దినోత్సవం ఈనెల 17న బుధవారం పాతగోశాల సమీప వాసుదేవ ఫంక్షన్‌హాలులో జరుగుతాయని యూనియన్ అధ్యక్షుడు ఎస్.వి.శేషాద్రి సంఘం సభ్యులు పేర్కొన్నారు.

వైభోగం.. నరహరి నిత్య కల్యాణం

స్వామి, అమ్మవార్లు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహ లక్ష్మీ నృసింహ స్వామి నిత్య కల్యాణోత్సవం సోమవారం సింహగిరిపై వైభవోపేతంగా జరిగింది. అర్చకులు దేవేరుల సమేతుడైన గోవిందరాజ స్వామిని చూడముచ్చటగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ పరిణయ వేడుకను జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని సేవించారు.

సింహగిరిపై నేడు నెలగంట

ధనుర్మాస ఉత్సవాలకు శ్రీకారం

సింహాచలం, న్యూస్‌టుడే: ధనుస్సు రాశిలో సూర్యుడు ప్రవేశాన్ని పురస్కరించుకుని సింహగిరి శ్రీవరాహ లక్ష్మీ నృసింహస్వామి దేవాలయంలో మంగళవారం నుంచి ధనుర్మాసోత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. ధనుర్మాస ప్రారంభాన్ని నెలగంట పెట్టడంగా గ్రామీణ భక్తులు పిలుస్తారు. దీనికి సూచికగా అప్పన్న ఆలయ రాజగోపురంపై గంటానాథం చేస్తామని ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ తెలిపారు.

★ **తొలిపాశుర విన్నపం:** ధనుర్మాస ఉత్సవాల ప్రారంభాన్ని పురస్కరించుకుని ఆలయ శుద్ధి నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం సమయంలో శ్రీదేవి, భూదేవి, ఆళ్వారాచార్యుల సమేతుడైన గోవిందరాజ స్వామిని ఆస్థాన మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేస్తారు. తిరుప్పావై సేవాకాలంలో భాగంగా తొలి పాశురం విన్నపం చేస్తారు. అనంతరం మధ్యాహ్నం 1.01 గంటలకు సూర్యుడు ధనుస్సు రాశిలో ప్రవేశాన్ని పురస్కరించుకుని ఆలయ రాజగోపురంపై గంటానాథం చేసి నెలగంట మోగిస్తారు.

★ **దర్శన వేళల్లో మార్పు:** ధనుర్మాస ప్రారంభాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం 11.30గంటల నుంచి మధ్యాహ్నం 2.30గంటల వరకు భక్తులకు స్వామివారి దర్శనాలు లభించవని ఈవో ఎన్.సుజాత తెలిపారు. వైదిక కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం 2.30గంటల నుంచి దర్శనాలు లభిస్తాయన్నారు. జనవరి 20వ తేదీ వరకు సుప్రభాత సేవ, ఉదయం ఆరాధన టికెట్లు రద్దు చేసినట్లు పేర్కొన్నారు.

★ **నేడు శ్రీనృసింహ హోమం:** స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం 7గంటల నుంచి శ్రీనృసింహ హోమం సంప్రదాయబద్ధంగా జరుగుతుందని ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా సహస్రనామార్చన, గరుడ సేవ రద్దు చేసినట్లు వివరించారు.

గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు

పెందుర్తి, న్యూస్‌టుడే: గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తిని సోమవారం అరెస్టు చేసినట్లు సీఐ కె.వి.సతీశ్‌కుమార్ తెలిపారు. ఆ వివరాలిలా.. గంజాయి రవాణాపై విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఐ దేముడు నాయుడు, సిబ్బంది పెందుర్తి రైల్వే స్టేషన్ సమీపంలో తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో పాఠశాల బ్యాగుతో స్టేషన్ నుంచి అనుమానాస్పదంగా వెళ్తున్న ఒక వ్యక్తి సంచిని తనిఖీ చేయగా గంజాయి ఉన్నట్లు గుర్తించారు. ఒడిశా రాష్ట్రానికి చెందిన సంబంధిత నిందితుడు సురేశ్ హరిజన్ (32)ను అరెస్టు చేశారు. అతడి నుంచి 5కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు.

ఆటో బ్యాటరీల చోరీ

గాజువాక, న్యూస్‌టుడే: ఆటోల బ్యాటరీలు, స్కూటీలను తస్కరిస్తూ తప్పించుకు తిరుగుతున్న ప్రధాన నిందితుడు, రౌడీషీటర్ కె.సతీశ్(25)ను గాజువాక క్రైం పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. సీఐ కె.శ్రీనివాసరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఈనెల 11న గాజువాకలో ఒక ఆటోరిక్షా నుంచి బ్యాటరీ చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. విచారణ జరిపిన క్రైం సిబ్బంది పెదగంట్యాడ దయాల్‌నగర్‌కు చెందిన రౌడీషీటర్ కె.సతీశ్ ఈ చోరీకి పాల్పడ్డట్లు గుర్తించారు. నిందితుడు కొత్తగాజువాక, మర్రిపాలెంలో ఆటోల బ్యాటరీలు, గోపాలపట్నంలో ఒక స్కూటీని కూడా దొంగతనం చేసినట్లు తేల్చారు. అతని నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. క్రైం సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్ఐ మన్మథరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కారు దొంగిలించిన నిందితుల గుట్టురట్టు

పరవాడ, న్యూస్‌టుడే: ఓ కారు దొంగిలించిన ఇద్దరిని సోమవారం అరెస్టు చేసినట్లు పరవాడ సీఐ మల్లికార్జునరావు తెలిపారు. ఆ వివరాలిలా.. అనకాపల్లి మండలం కొండకొప్పాకకు చెందిన నందీశ్వరరావుకు సొంత కారు ఉంది. ఈయన కొత్తూరులో కారు మెకానిక్ దుకాణం నిర్వహిస్తున్నాడు. ఇతడి కారును దొంగిలించాలని రోలుగుంట మండలం రత్నంపేట గ్రామానికి చెందిన ఊడి జనార్దన్(21), అనకాపల్లి మండలం కొత్తూరుకు చెందిన ఊడి యశ్వంత్(23) ప్రణాళిక వేశారు. లంకెలపాలెంలో ఉన్న తన కారుకు మరమ్మతులు చేయాలని ఊడి జనార్దన్ ఈనెల 12వ తేదీన నందీశ్వరరావును కోరగా. . ఆయన తన కారులో జనార్దన్‌ను తీసుకొని లంకెలపాలెం వచ్చాడు. ఈ క్రమంలో జనార్దన్.. తనది లంకెలపాలెం అని, ఆధార్ కార్డు తెచ్చుకోవడానికి ఇంటికెళ్లి వస్తానంటూ నందీశ్వరరావుకు చెందిన కారు తీసుకెళ్లి తిరిగి రాలేదు. తాను మోసపోయినట్లు మెకానిక్ గుర్తించి పోలీసులను ఆశ్రయించగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో సోమవారం దేశపాత్రునిపాలెం వద్ద తనిఖీలు చేస్తుండగా దొంగిలించిన కారులోనే జనార్దన్, యశ్వంత్ పోలీసులకు చిక్కారు. వారిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించినట్లు సీఐ పేర్కొన్నారు. నిందితుల నుంచి కారు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. కాగా జనార్దన్‌పై గతంలో రెండు గంజాయి కేసులు, యశ్వంత్‌పై హత్య కేసు, దొంగతనం కేసు నమోదై ఉన్నట్లు సీఐ వెల్లడించారు.

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

దాతలకు విరాళం ధ్రువపత్రం అందిస్తున్న పర్యవేక్షకుడు నరసింగరావు

సింహాచలం, న్యూస్‌టుడే: అప్పన్నస్వామి నిత్య అన్నప్రసాద పథకానికి ఎన్ఏడీ కూడలి దరి బుచ్చిరాజుపాలెం ప్రాంతానికి చెందిన సూరెడ్డి గోపాలకృష్ణమూర్తి రూ.లక్ష విరాళంగా సమర్పించారు. విరాళాన్ని నగదు రూపంలో సోమవారం అన్నప్రసాద విభాగ పర్యవేక్షకుడు పాలూరి నరసింగరావుకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

ఐఐఎంవీకి పీఆర్ఎస్ఐ పురస్కారాలు

ఆనందపురం, న్యూస్‌టుడే: పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఆర్ఎస్ఐ) 2025 ఏడాదికి గాను ప్రకటించిన అవార్డుల్లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం(ఐఐఎంవీ) మూడు జాతీయ పురస్కారాలు సాధించినట్లు ఐఐఎంవీ డైరెక్టర్ డా.చంద్రశేఖర్ వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం డెహ్రాడూన్‌లో సంబంధిత సంస్థ నిర్వహించిన జాతీయ అవార్డుల ప్రదానోత్సవంలో ఉత్తరాఖండ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ రీతు ఖండూరి భూషణ్, రాజ్యసభ సభ్యుడు రమేష్ పోఖ్రియాల్ చేతుల మీదుగా సంబంధిత పురస్కారాలు అందుకున్నట్లు పేర్కొన్నారు. ఐఐఎంవీ తరఫున ఎం.ఎస్.సుబ్రహ్మణ్యంకు ఉత్తమ నైపుణ్యాభివృద్ధి విభాగంలో మొదటి బహుమతి, ఈ-న్యూస్ లెటర్ విభాగంలో రెండో బహుమతి, డిజిటల్ కమ్యూనికేషన్, సోషల్ మీడియా వినియోగంలో మూడో బహుమతి సాధించి సంబంధిత పురస్కారాలు అందుకున్నట్లు డా.చంద్రశేఖర్ పేర్కొన్నారు.

ఓవరాల్ ఛాంపియన్‌గా విశాఖ

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3)న్యూస్‌టుడే: విజయవాడలో ఈనెల 12 నుంచి 14 వరకూ జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 9వ ఎలైట్ ఛాంపియన్ షిప్ పోటీల్లో విశాఖపట్నం ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్నట్టు రాష్ట్ర సంఘ కోశాధికారి, విశాఖ ఉక్కు క్రీడా విభాగం బాక్సింగ్ కోచ్ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాసరావును విజయవాడ సిటీ డీసీపీ దామోదర్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

బస్సు యాత్ర జయప్రదం చేయాలి

సబ్బవరం, న్యూస్‌టుడే: ఈ నెల 11వ తేదీన ప్రారంభమైన మోదీ సుపరిపాలన బస్సు యాత్ర ఈనెల 25వ తేదీన అమరావతిలో ముగుస్తుందని భాజపా నేత చొక్కాకుల వెంకట్రావు అన్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లాలో చేపట్టనున్న యాత్రను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం సబ్బవరం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పెందుర్తి నియోజకవర్గ భాజపా ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు పట్టాభి ప్రసాద్, గొర్లె రామునాయుడు, శరగడం శంకరరావు, గొట్టివాడ సామ్రాట్ కుమార్, రెడ్డి రామునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న భాజపా నేత చొక్కాకుల వెంకట్రావు

ఘనంగా జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవం

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారంలో జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవాన్ని ఉక్కు లెర్నింగ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆడిటోరియంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉక్కు ఇన్‌ఛార్జి సీఎండీ ఎ.కె.సక్సేనా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అన్ని విభాగాల్లో ఇంధన వినియోగాన్ని తగ్గించడం ద్వారా ఖర్చులు నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఏడాదికి సీఐఐ ఎనర్జీ ఎఫిషియెంట్ యూనిట్ పురస్కారం గెలుచుకున్నందుకు విశాఖ ఉక్కు కుటుంబాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఇంధన సంరక్షణలో ఉత్తమ ప్రతిభకనబరిచిన విభాగాలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ఇంధన పొదుపుపై ప్రదర్శించిన నాటకం ఆహూతులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో డైరెక్టర్లు జి.వి.ఎన్.ప్రసాద్, డాక్టర్ సలీం జి.పురుషోత్తమన్, వినయ్ కుమార్, సీజీయం(వర్క్స్)ఇన్‌ఛార్జి ఆర్.మోహంతి, తదితరులు పాల్గొన్నారు.

ఇంధన సంరక్షణ విభాగ ప్రతినిధులకు బహుమతి అందజేస్తున్న అధికారులు

ఉక్కు ఉద్యోగుల వేతనాలు తక్షణం చెల్లించాలి

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు ఉద్యోగుల వేతనాలు తక్షణమే చెల్లించాలని సిటూ గౌరవ అధ్యక్షులు ఎం.జగ్గునాయుడు ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సిటూ ఆధ్వర్యంలో సోమవారం ఉక్కు ప్రధాన పరిపాలన భవనం కూడలిలో జరిగిన ధర్నా కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. ఉత్పత్తి ఆధారంగా జీతాలు చెల్లించాలన్న ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలన్నారు. ఉక్కు ఇన్‌ఛార్జి సీఎండీపై సీబీఐ విచారణ చేయాలని, ఉత్పత్తికి అవసరమైన ముడిసరకును సక్రమంగా అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు జె.అయోధ్యరామ్, యు.రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొన్న కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న జె.అయోధ్యరామ్

CHANGE OF NAME
I, GORUPUTI CHANDRASEKHARA RAO S/o Goruputi Demudu, D.No. 4-44 Thanam (Village), Parawada (Mandal), Anakapalli District, 531021. Now Changing my name GORUPOOTI CHANDRASEKHA RAO (Old name) to GORUPUTI CHANDRASEKHARA RAO (New name) shall hence forth be known as GORUPUTI CHANDRASEKHARA RAO for all purposes.

(c) eenadu

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్- అఖండ-2

రామలమ్మ- అఖండ-2

తాతా- మోగ్లీ

సప్తగిరి- ఆంధ్రా కింగ్ తాలూకా

మద్దిలో వైద్య శిబిరం

పద్మనాభం, న్యూస్‌టుడే : 'ఛైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్' ఆధ్వర్యంలో మద్ది గ్రామంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ కె.లీలాప్రసాద్ వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 125 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఛైల్డ్ ఫండ్ ఇండియా జిల్లా రిసోర్స్ పర్సన్ గోవిందరావు వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

జోన్-2 కార్యాలయానికి 15 వినతులు

అర్జీదారుల సమస్యలు వింటున్న జెడ్సీ అయ్యప్పనాయుడు

కొమ్మాది, న్యూస్‌టుడే: జీవీఎంసీ జోన్-2 కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జెడ్సీ అయ్యప్పనాయుడు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మొత్తం 15 వినతులు వచ్చాయని తెలిపారు. 5వ వార్డు స్వతంత్రనగర్‌లో అనధికార భవనం నిర్మిస్తున్నారని, పార్కులో అక్రమంగా కాలువ నిర్మిస్తున్నామని, రేవళ్లపాలెంలో రహదారిని ఆక్రమించి నిర్మాణం చేస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయి. డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని, శునకాల బెడద ఎక్కువగా ఉందని, వీధి దీపాలు వెలగడం లేదని పలువురు అర్జీలు అందజేశారు.

★ భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి జోనల్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్య పరిష్కార వేదిక కార్యక్రమానికి రెండు అర్జీలు వచ్చాయి. కార్యాలయ పర్యవేక్షక అధికారి ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: మధురవాడ నుంచి న్యాయకళాశాల వరకు రోడ్డంతా గోతులు పడి ప్రమాదకరంగా మారింది. – కృష్ణారావు ✓: సమస్యను పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – కనకమహాలక్ష్మి, జెడ్సీ

?: సాగర్‌నగర్‌లో పందుల సంచారంతో ఇబ్బందులు పడుతున్నాం. పిల్లలు భయాందోళన చెందుతున్నారు. – రవికాంత్ ✓: పందుల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం. – రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి

?: సిల్వర్‌ఓక్స్(రుషికొండ)దారిలో విద్యుత్ దీపాలు వెలగక విషసర్పాలు, వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. – స్థానికులు ✓: పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం. – సాయిరాం, విద్యుత్ ఏఈ

?: ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా వ్యాపారాలు సాగించడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. – స్థానికులు ✓: క్షేత్రస్థాయిలో దృష్టి సారించి చర్యలు తీసుకుంటాం. – ఆనందపురం ట్రాఫిక్ పోలీసులు

?: కొమ్మాది(మధురవాడ)కు వెళ్లే దారిలోని మద్యం దుకాణం పరిసరాల్లో మందుబాబుల బెడద ఎక్కువగా ఉంది. ఇబ్బందులు పడుతున్నాం. – స్థానికులు ✓: మందుబాబులపై చర్యలు తీసుకుంటాం. – పీఎంపాలెం, సీఐ పోలీసులు

?: తిమ్మాపురం గ్రామానికి వెళ్లే దారిలో మందుబాబుల బెడద ఉండటంతో ఇబ్బందులు పడుతున్నాం. – స్థానికులు ✓: గస్తీ ఏర్పాటు చేసి కేసులు నమోదు చేస్తాం. – భీమిలి, గస్తీ పోలీసులు

ఆహారం మరింత రుచిగా..!

అన్నక్యాంటీన్లకు సలహా కమిటీల నియామకం

కొమ్మాది, న్యూస్‌టుడే

కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లు పేదల ఆకలి తీరుస్తున్నాయి. అక్షయపాత్ర సంస్థ ద్వారా ప్రతిరోజు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందిస్తోంది. ఆ ఆహారాన్ని మరింత రుచిగా, నాణ్యతగా అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ మేరకు సలహా కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

★ భీమిలి నియోజకవర్గంలో భీమిలి మేదర వీధి, తగరపువలస, మారికవలస రాజీవ్ గృహకల్ప కాలనీ, వాంబే కాలనీల్లో నాలుగుచోట్ల అన్న క్యాంటీన్లు ఏర్పాటుచేశారు. ఆయా క్యాంటీన్లలో రూ.5కే ఆహారం అందిస్తున్నారు. రోజూ ఉదయం 400, మధ్యాహ్నం 450, రాత్రి 250 మంది కిపైగా ప్రజలు వినియోగించుకుంటున్నారు. నిత్యం కూలీ పనులు చేసేవారు, ప్రైవేటు ఉద్యోగులు, విద్యార్థులు ఇక్కడ భోజనం చేస్తున్నారు.

★ క్యాంటీన్లలో ఆహార నాణ్యతను పరిశీలించేందుకు ఏర్పాటు చేసే సలహా కమిటీలో ఛైర్మన్‌గా వార్డు కార్పొరేటర్ వ్యవహరిస్తారు. సభ్యులుగా సచివాలయ పారిశుద్ధ్య కార్యదర్శి, ఎన్‌జీవో ప్రతినిధి, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శి, డ్వాక్రా మహిళా ప్రతినిధి, నోడల్ అధికారి ఉంటారు. కమిటీ సభ్యులు ప్రతిరోజు ఆహార నాణ్యత, శుభ్రతను పర్యవేక్షిస్తారు. ఆహార పరీక్ష, రికార్డుల పరిశీలన, ఎఫ్‌ఆర్‌ఎస్, భోజనాలు చేస్తున్న ప్రజల అభిప్రాయాలు, మెనూ అమలును నిశితంగా పరిశీలన చేసి లోటుపాట్లు ఉంటే వెంటనే మెరుగయ్యేలా చర్యలు తీసుకుంటారు.

కమిటీలను ఏర్పాటు చేస్తున్నాం: అన్నక్యాంటీన్లు ఉన్న వార్డుల్లో సలహా కమిటీలు ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే ఆయా క్యాంటీన్ల వద్ద ఎక్కువ సంఖ్యలో ప్రజలు భోజనాలు చేస్తున్నారు. మరింత మందికి ఆహారం అందించేలా అక్షయపాత్ర నిర్వాహకులతో మాట్లాడి పేదల ఆకలి తీర్చడానికి కృషిచేస్తాం. – వై.శ్రీరామ్, యూసీడీ ఏపీడీ, జోన్–2

కనీస వేతనం ఇవ్వాలని ధర్నా

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి సామాజిక ఆరోగ్య కేంద్రం(సీహెచ్‌సీ)లో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరుతూ సోమవారం ధర్నా నిర్వహించారు. ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సీహెచ్‌సీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.లక్ష్మణ తదితరులు మాట్లాడారు. అనంతరం సీహెచ్‌సీ పర్యవేక్షక అధికారి డా.ఎం.ఫణికుమార్‌కు వినతిపత్రాన్ని అందించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

కొమ్మాది, న్యూస్‌టుడే: గిరిజన సహకార సంస్థ ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక కొమ్మాది జీసీసీ లే-అవుట్‌లో సోమవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా ఎం.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా కె.రాజేశ్వరరావు, కార్యదర్శిగా డి.రామారావు, కోశాధికారిగా కె.అప్పలసూరి, డైరెక్టర్లుగా ఎన్.నాగేంద్రప్రసాద్, సీహెచ్.సత్యనారాయణ, ఎం.వి.ఆర్.పాత్రుడు, వై.వి.అచ్యుతరావు, ఆర్.వి.రమణమూర్తి ఎన్నికయ్యారు. ఐదేళ్లపాటు అంకితభావంతో పనిచేస్తామంటూ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

సాంకేతిక వేదిక..విద్యార్థుల సృజన

నమూనాలు తిలకిస్తున్న రాజేంద్ర

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ఆళ్వార్‌దాస్ విద్యాసంస్థల్లో భాగమైన సాంకేతిక పాలిటెక్నిక్ కళాశాల(ఎస్‌పీపీ) వార్షికోత్సవాలను పురస్కరించుకుని సోమవారం రాష్ట్రస్థాయి 'టెక్నికల్ ప్రాజెక్ట్ ఎక్స్‌పో' నిర్వహించారు. జిల్లాలోని వివిధ పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు 100కి పైగా ప్రాజెక్టులు ప్రదర్శించారని కళాశాల ప్రిన్సిపల్ ఎ.రామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఆళ్వార్‌దాస్ టోర్నమెంట్‌ను కళాశాల గ్రూప్ కార్యదర్శి కరస్పాండెంట్ డాక్టర్ ఎ.వి.హెచ్.రాజేంద్ర, డైరెక్టర్ సుంకరి రాహుల్ ఆళ్వార్‌దాస్ ప్రారంభించారు. వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, త్రోబాల్ తదితర పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తామని కళాశాల వ్యాయామ విభాగ సంచాలకులు తెలిపారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ అధికారిణి(ఐబీపీఎం) వినిత రాహుల్ ఆళ్వార్‌దాస్, టెక్నికల్ క్యాంపస్ అధికారిణి మదుఖిర్, అకడమిక్ డైరెక్టర్ వి.శివరాంప్రసాద్ పాల్గొన్నారు.

రక్తదానం సామాజిక బాధ్యత

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం డీమ్డ్ వర్సిటీలో సోమవారం గీతం రోటరాక్ట్ క్లబ్, జిమ్‌సర్ ఆసుపత్రి, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ అంజు చౌదరి శిబిరాన్ని ప్రారంభించారు. రక్తనిధి కేంద్రాల నిపుణుల పర్యవేక్షణలో విద్యార్థుల నుంచి రక్తాన్ని సేకరించారు. సామాజిక బాధ్యతగా యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు.

విద్యార్థుల నుంచి రక్తాన్ని సేకరిస్తున్న వైద్యులు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

దాకమర్రి(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: తగరపువలస-విజయనగరం రోడ్డులో సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఎం.కృష్ణ (32) మృతి చెందినట్లు భీమిలి పోలీసులు తెలిపారు. నగరంలోని చినవాల్తేరు ప్రాంతానికి చెందిన ఈయన భార్యతో ద్విచక్రవాహనంపై విజయనగరం వెళ్తున్నారు. దాకమర్రి రఘు కళాశాల సమీపంలో ఎదురుగా వచ్చిన వ్యాన్ వీరి ద్విచక్రవాహనాన్ని బలంగా ఢీకొంది. ఈ ఘటనలో కృష్ణ తలకు, ముఖానికి తీవ్రగాయాలు కావడంతో విజయనగరంలోని మహారాజా ఆస్పత్రికి అంబులెన్స్‌లో హుటాహుటిన తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. భార్య స్వల్ప గాయాలతో బయటపడ్డారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

బాస్కెట్‌బాల్ విజేతలు సాగర్‌నగర్ జట్లు

విజేతలకు ట్రోఫీ అందజేస్తున్న నేతలు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాగర్‌నగర్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ (ఎస్‌ఎన్‌బీఏ) ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు జరిగిన జిల్లాస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు సోమవారం ముగిశాయి. పోటీల్లో 25 జట్లు తలపడ్డాయి. ఫైనల్స్‌లో సాగర్‌నగర్ బాలురు, బాలికల(అండర్-14, 16)జట్లు విజేతలుగా నిలిచాయి. బాలుర అండర్-23 విభాగంలో గీతం వర్సిటీ, సాగర్‌నగర్ జట్లు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించాయి. వీడీబీఏ, ఎస్‌ఎన్‌బీఏ కార్యదర్శులు, కోచ్‌లు జి.భూషణ్‌రావు, ఆర్.సునీల్‌రెడ్డి విజేతలకు ట్రోఫీలు, బహుమతులు అందజేశారు. కార్పొరేటర్ ఎల్.అప్పారావు, 8వవార్డు తెదేపా అధ్యక్షుడు సీహెచ్.సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

సింహగిరిపై నేడు నెలగంట

ధనుర్మాస ఉత్సవాలకు శ్రీకారం

సింహాచలం, న్యూస్‌టుడే: ధనుస్సు రాశిలో సూర్యుడు ప్రవేశాన్ని పురస్కరించుకుని సింహగిరి శ్రీవరాహ లక్ష్మీ నృసింహస్వామి దేవాలయంలో మంగళవారం నుంచి ధనుర్మాసోత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. ధనుర్మాస ప్రారంభాన్ని నెలగంట పెట్టడంగా గ్రామీణ భక్తులు పిలుస్తారు. దీనికి సూచికగా అర్చకులు ఆలయ రాజగోపురంపై గంటానాదం చేస్తామని ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ తెలిపారు.

★ **తొలిపాశురం విన్నపం:** ధనుర్మాస ఉత్సవాల ప్రారంభాన్ని పురస్కరించుకుని ఆలయ శుద్ధి నిర్వహించి అనంతరం మధ్యాహ్నం సమయంలో శ్రీదేవి, భూదేవి, ఆళ్వార్ల సమేతుడైన గోవిందరాజ స్వామిని ఆస్థాన మండపంలోని ఉత్సవ వేదికపై ఆసీనులను చేస్తారు. తిరుప్పావై కాలంలో భాగంగా తొలి పాశురం విన్నపం చేస్తారు. అనంతరం మధ్యాహ్నం 1.01గంటలకు సూర్యుడు ధనుస్సు రాశిలో ప్రవేశాన్ని పురస్కరించుకుని ఆలయ రాజగోపురంపై గంటానాదం చేసి నెలగంట మోగిస్తారు.

★ **దర్శన వేళల్లో మార్పు:** ధనుర్మాస ప్రారంభాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం 11.30గంటల నుంచి మధ్యాహ్నం 2.30గంటల వరకు భక్తులకు స్వామివారి దర్శనాలు లభించవని ఈవో ఎన్.సుజాత తెలిపారు. వైదిక కార్యక్రమాల అనంతరం మధ్యాహ్నం 2.30గంటల నుంచి దర్శనాలు లభిస్తాయన్నారు. జనవరి 20వ తేదీ వరకు సుప్రభాత సేవ, ఉదయం ఆరాధన టికెట్లు రద్దు చేసినట్లు పేర్కొన్నారు.

★ **నేడు శ్రీనృసింహ హోమం:** స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం 7గంటల నుంచి శ్రీనృసింహ హోమం సంప్రదాయబద్ధంగా జరుగుతుందని ఆలయ స్థానాచార్యులు టి.పి.రాజగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా సహస్రనామార్చన, గరుడ సేవ రద్దు చేసినట్లు వివరించారు.

వైభోగం.. నరహరి నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహ లక్ష్మీ నృసింహస్వామి నిత్య కల్యాణోత్సవం సోమవారం సింహగిరిపై వైభవోపేతంగా జరిగింది. అర్చకులు దేవేరుల సమేతుడైన గోవిందరాజ స్వామిని సుందరమైన పుష్పాలతో అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆసీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ పరిణయ వేడుకను జరిపించారు.

ఇంధన పొదుపుతోనే భవిత

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఇంధనం పొదుపు చేయడం ద్వారా భావితరాలకు సంపదగా మారుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అన్నారు. జాతీయ ఇంధన వారోత్సవాలు పురస్కరించుకొని సోమవారం ఉదయం ఆర్.కె. బీచ్ కాళీమాత ఆలయం ఆవరణలో ఏపీఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా 'ఇంధనం పొదుపు చేద్దాం.. భావితరాలకు వెలుగునిద్దాం' అని కలెక్టర్ అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు.

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

దాతలకు విరాళం ధ్రువపత్రం అందిస్తున్న పర్యవేక్షకుడు నరసింగరావు

సింహాచలం, న్యూస్‌టుడే: అప్పన్నస్వామి నిత్య అన్నప్రసాద పథకానికి ఎన్‌ఏడీ కూడలి దరి బుచ్చిరాజు పాలెం ప్రాంతానికి చెందిన సూరెడ్డి గోపాలకృష్ణమూర్తి రూ.లక్ష విరాళంగా సమర్పించారు. విరాళాన్ని నగదు రూపంలో సోమవారం అన్నప్రసాద విభాగ పర్యవేక్షకుడు పాలూరి నరసింగరావుకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

జనవరిలో సాధు పరిషత్ మహాసభలు

పద్మనాభం, న్యూస్‌టుడే: జనవరి 23 నుంచి 25వ తేదీ వరకు మద్ది గ్రామంలో అఖిలాంధ్ర సాధు పరిషత్ మహాసభలు నిర్వహించనున్నట్లు అఖిలాంధ్ర సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీ రామానందగిరి స్వామి పేర్కొన్నారు. స్థానిక కుంతీమాధవ స్వామి ఆలయ మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రముఖులతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ మహా సభలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ పీఠాధిపతులు హాజరవుతారన్నారు.

బాలలకు భగవద్గీత శ్లోకాల పోటీలు

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: విశ్వహిందూ పరిషత్తు ఆధ్వర్యంలో తగరపువలస గీతామందిరంలో సోమవారం భగవద్గీత శ్లోకాల పోటీలు నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన దాదాపు 150 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు వీహెచ్‌పీ జిల్లా కార్యదర్శి నారాయణ, సత్యసాయి సేవా సమితి కన్వీనరు సత్యనారాయణ బహుమతులు అందించారు.

సోలార్ రూఫ్‌టాప్‌పై అవగాహన

కొమ్మాది, న్యూస్‌టుడే: సోలార్ రూఫ్‌టాప్‌ల ఏర్పాటు కోసం జీవీఎంసీ జోన్-2 పరిధిలోని 5, 6, 7, 8 వార్డులకు చెందిన సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని జెడ్సీ అయ్యప్పనాయుడు సూచించారు. విద్యుత్తుశాఖ అధికారులు కిరణ్, శైలజ జెడ్సీని సోమవారం కలిశారు. బుధవారం మధ్యాహ్నం పీఎంపాలెం కల్యాణ మండపంలో సదస్సు ఏర్పాటు చేయాలని ఏపీడీ శ్రీరామ్‌కు ఆదేశాలు జారీ చేశారు.

జిల్లా ఫొటో, వీడియోగ్రఫీ సంఘం ఎన్నిక

మధురవాడ, న్యూస్‌టుడే: జిల్లా ఫొటో, వీడియోగ్రఫీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక సోమవారం నిర్వహించారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మట్టా లోకేష్ కుమార్, చల్లా నూకరాజు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా టి.వి.ఆర్.ఎం.రాజు, బాబారెడ్డి, కె.కె.ప్రసాద్ తదితరులు వ్యవహరించారు. అనంతరం ఎంపికైన కార్యవర్గ ప్రతినిధులను సభ్యులు సత్కరించారు.

బీఎన్‌ఆర్ బ్యానర్‌పై చిత్ర నిర్మాణం

తగరపువలస, న్యూస్‌టుడే : పోలీసుల ధైర్యసాహసాలు ఇతివృత్తంగా 40 రోజుల్లో ఓ చిత్రాన్ని నిర్మించనున్నట్లు సినీ నటుడు ప్రసన్నకుమార్ తెలిపారు. భీమిలి వాసి బుగత నర్సింగరావు స్థాపించిన బీఎన్‌ఆర్ సినిమాస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మించనున్నట్లు సోమవారం తగరపువలసలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన వెల్లడించారు. ఈ చిత్ర కథ పోలీసుల ప్రతిష్ఠను పెంచే విధంగా ఉంటుందన్నారు.

విజ్ఞాన్ అంకురన్-2కే25

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: తిమ్మాపురం విజ్ఞాన్ వరల్డ్ వన్ పాఠశాల వార్షికోత్సవం అంకురన్-2కే25ను ఈనెల 20వ తేదీన నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ పద్మావతి తెలిపారు. పాఠశాల మైదానంలో ఆరోజు సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభమయ్యే ఈ వేడుకలకు బుల్లితెర నటుడు యాంకర్ ప్రదీప్, ఐఆర్‌ఎస్ అధికారి ఎం.రవితేజ అతిథులుగా హాజరు కానున్నారన్నారు.

ఐఐఎంవీకి మూడు పీఆర్‌ఎస్‌ఐ పురస్కారాలు

అతిథుల నుంచి అవార్డు అందుకుంటున్న ఎం.ఎస్.సుబ్రహ్మణ్యం

ఆనందపురం: పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఆర్‌ఎస్‌ఐ) 2025 ఏడాదికి గాను ప్రకటించిన అవార్డుల్లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం(ఐఐఎంవీ) మూడు జాతీయ పురస్కారాలు సాధించినట్లు ఐఐఎంవీ డైరెక్టర్ డా.చంద్రశేఖర్ వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం డెహ్రాడూన్‌లో సంబంధిత సంస్థ నిర్వహించిన జాతీయ అవార్డుల ప్రదానోత్సవంలో ఉత్తరాఖండ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ రీతు ఖండూరి భూషణ్, రాజ్యసభ సభ్యుడు రమేష్ పోఖ్రియాల్ చేతుల మీదుగా సంబంధిత పురస్కారాలు అందుకున్నట్లు పేర్కొన్నారు. ఐఐఎంవీ తరఫున ఎం.ఎస్.సుబ్రహ్మణ్యంకు ఉత్తమ నైపుణ్యాభివృద్ధి విభాగంలో మొదటి బహుమతి, ఈ-న్యూస్‌లెటర్ విభాగంలో రెండో బహుమతి, డిజిటల్ కమ్యూనికేషన్, సోషల్ మీడియా వినియోగంలో మూడో బహుమతి సాధించి సంబంధిత పురస్కారాలు అందుకున్నట్లు డా.చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఒకే ఏడాదిలో ఐఐఎంవీకి మూడు పీఆర్‌ఎస్‌ఐ పురస్కారాలు రావడం సంస్థకు గర్వకారణమన్నారు.

అయ్యో.. కూర్మాలు..!

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ తీరం పరిసరాలకు సోమవారం నాలుగు పెద్ద తాబేళ్లు విగతజీవులుగా చేరాయి. మర పడవల ఇంజిన్ల చక్రాలు తగిలి లేదా వలల్లో చిక్కుకున్న సందర్భాల్లో ఇలా కూర్మాలు మృత్యువాత పడే అవకాశాలు ఉంటాయని జాలర్లు తెలిపారు. తాబేళ్ల సంరక్షణ విషయంలో మత్స్యకారులకు అధికారులు అవగాహన కల్పించాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

విగతజీవిగా తాబేలు

అథ్లెటిక్స్ పోటీల్లో భార్యాభర్తల ప్రతిభ

పతకాలు సాధించిన భీమారావు, అరుణకుమారి

భీమునిపట్నం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయిలో ఈ నెల 13, 14 తేదీల్లో బాపట్లలో జరిగిన మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2025 పోటీల్లో భార్యాభర్తలు టి.భీమారావు, కె.అరుణకుమారి పలు పతకాలు కొల్లగొట్టారు. భీమిలికి చెందిన వీరిరువురు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందారు. చిన్నప్పటి నుంచి క్రీడల్లో రాణిస్తున్న వీరు బాపట్ల ఆర్ట్స్,సైన్స్ కళాశాల క్రీడామైదానంలో జరిగిన పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో 70 ఏళ్లు పైబడిన విభాగంలో టి.భీమారావు 800 మీటర్ల పరుగులో బంగారు, ట్రిపుల్ జంప్‌లో రజత, షాట్‌పుట్‌లో కాంస్య పతకాలు సాధించారు. ఈయన భార్య కె.అరుణకుమారి 60 ఏళ్లు పైబడిన విభాగంలో 5వేల మీటర్ల నడక, 200 మీటర్ల పరుగులో బంగారు పతకాలు, 800 మీటర్ల పరుగులో రజత పతకం సాధించారు. గతంలో సైతం వీరిరువురు వివిధ పోటీల్లో పలు పతకాలు సొంతం చేసుకున్నారు.

మతిస్థిమితం లేక మర్మాంగాన్నే కోసుకున్నాడు

బొబ్బిలి, న్యూస్‌టుడే: మతిస్థిమితం లేక ఓ యువకుడు తన మర్మాంగాన్నే కోసుకున్న ఘటన విజయనగరం జిల్లాలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖకు చెందిన 24 ఏళ్ల యువకుడు మతిస్థిమితం కోల్పోయి ఇల్లు విడిచి తిరుగుతున్నాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం బొబ్బిలి పైవంతెనపై నడుచుకుంటూ వెళ్తుండగా.. అతను ధరించిన ప్యాంటు నుంచి రక్తస్రావం కావడాన్ని స్థానికులు గుర్తించి 108కు సమాచారం అందించారు. సిబ్బంది చేరుకుని ఆయనను స్థానిక సామాజిక ఆసుపత్రికి తరలించారు. వైద్యాధికారి శశిభూషణరావు.. యువకుడి పరిస్థితి గమనించి చికిత్స అందించేందుకు ప్రయత్నించినా సహకరించలేదు. పోలీసులు వివరాలు అడిగితే చెప్పేందుకు నిరాకరించి పారిపోయేందుకు ప్రయత్నించాడు. సిబ్బంది అడ్డుకుని చికిత్స అందించారు. యువకుడి వద్ద ఉన్న కాగితాల్లో చరవాణి నంబరు ఆధారంగా కుటుంబ సభ్యులకు కాల్‌చేసి విషయం తెలియజేశారు. మెరుగైన వైద్యం కోసం విజయనగరం తరలించారు.

అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళి

పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని సోమవారం భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సి.హెచ్.విష్ణుమూర్తి మాట్లాడుతూ తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు ఆమరణ దీక్ష ద్వారా ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు ఆంధ్రుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారన్నారు. యువతరం ఆయన పట్టుదల, త్యాగనిరతిని ఆదర్శంగా తీసుకుని సమాజాభ్యున్నతికి కృషి చేయాలని కోరారు. అనంతరం ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు.

మురుగుతో సహవాసం

70, 71 సచివాలయాల ముందు ఖాళీస్థలంలో నిలిచిపోయిన మురుగునీరు

కొమ్మాది, న్యూస్‌టుడే: ఇళ్ల మధ్య అపరిశుభ్రత ఖాళీ స్థలాలతో అవస్థలు తప్పడం లేదు. ప్రతి వార్డులోనూ ఈ సమస్య తీవ్రంగా ఉంది. గృహాల మధ్య అపరిశుభ్ర పరిస్థితులతో చుట్టుపక్కల వారు ఇబ్బందులు పడుతున్నారు. పక్కనున్న నివాసాల్లోకి విష పురుగులు, దోమలు, పాములు వస్తున్నాయని వాపోతున్నారు. ప్రతి వారం జీవీఎంసీకి ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి. ఇటీవల స్క్రబ్ టైఫస్ జ్వరాలు పెరుగుతున్న నేపథ్యంలో ఇళ్ల చుట్టూ అపరిశుభ్రంగా పిచ్చిమొక్కలు, మురుగునీటితో ఉన్న ఖాళీ స్థలాలను బాగు చేయించాలని స్థానికులంతా డిమాండ్ చేస్తున్నారు. ఈ సమస్య పరిష్కారానికి గతంలో పలు ప్రతిపాదనలు చేసినా ఏ ఒక్కటి అమలుకు నోచుకున్న దాఖలాలు లేవు.

★ ప్రధానంగా జీవీఎంసీ 5, 6 వార్డుల పరిధిలో పలు ప్రాంతాల్లో ఖాళీస్థలాలు ఎక్కువగా ఉన్నాయి. అయోధ్యనగర్, శివశక్తినగర్ బ్లూసిటీ రోడ్, కొమ్మాది ప్రశాంతినగర్, వైభవ్‌నగర్, మారికవలస మెట్రో వెనుక లే-అవుట్, టీచర్స్ లే-అవుట్ తదితర ప్రాంతాల్లో అపరిశుభ్ర ఖాళీ స్థలాల సమస్య తీవ్రంగా ఉంది. అవి లోతట్టుగా ఉండటంతో మురుగునీరు నిలిచిపోతోంది. వ్యర్థాలు చేరుతూ డంపింగ్‌యార్డును తలపిస్తున్నాయి. ఆయా ప్రాంతాల్లో ఉన్న స్థలాల యజమానులు వాటిని అలాగే విడిచి పెట్టడంతో అపరిశుభ్రంగా మారుతున్నాయి. సచివాలయాల సిబ్బంది కేవలం ఆ స్థలాల యాజమానులకు నోటీసులిచ్చి బాగు చేయించాలని కోరి వదిలేస్తున్నారు. అలా కాకుండా హెచ్చరిక బోర్డులు పెట్టి అపరాధ రుసుము వసూలు చేస్తే ఖాళీ స్థలాలన్నీ శుభ్రంగా ఉంటాయని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఘనంగా ఉపాధ్యాయుల క్రీడా పోటీలు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: జీవీఎంసీ స్టేడియంలో భీమిలి రెవెన్యూ డివిజన్ స్థాయిలో ఉపాధ్యాయులకు విద్యాశాఖ చేపట్టిన క్రీడాపోటీలు సోమవారం ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఇందులో మహిళలకు నిర్వహించిన త్రోబాల్ పోటీల్లో భీమిలి మండల జట్టుపై ఆనందపురం జట్టు గెలుపొంది త్వరలో జరగనున్న జిల్లాస్థాయి పోటీలకు అర్హత సాధించింది. పురుషులకు ఆనందపురం-పద్మనాభం మండలాల జట్ల మధ్య, విశాఖ అర్బన్-విశాఖ రూరల్ మండలాల జట్ల మధ్య వేర్వేరుగా క్రికెట్ పోటీలు నిర్వహించారు. రెండో రోజు మంగళవారం నిర్వహించే పురుషుల ఫైనల్స్‌లో గెలుపొందిన జట్టు జిల్లాస్థాయి పోటీలకు ఎంపికవుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన ఆనందపురం మహిళల జట్టుతో నిర్వాహకులు

ఊర్లోకి బస్సులు రాకుంటే ఉద్యమిస్తాం

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: శ్రీకాకుళం, విజయనగరం, తదితర ప్రాంతాలకు గతంలో మాదిరిగా బస్సులు తగరపువలస ఊర్లో నుంచి రాకపోకలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే ఆందోళనకు దిగుతామని సీపీఐ ఏరియా కార్యదర్శి కానూరి రాంబాబు అన్నారు. ఈ మేరకు వివిధ సంఘాల ఆధ్వర్యంలో తగరపువలసలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

వైకుంఠ ఏకాదశికి పకడ్బందీ ఏర్పాట్లు

సమావేశంలో మాట్లాడుతున్న ఈవో సుజాత చిత్రంలో డిప్యూటీ ఈవో రాధ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం దేవస్థానంలో ఈనెల 30న నిర్వహించనున్న వైకుంఠ ఏకాదశి ఉత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని ఈవో ఎన్.సుజాత తెలిపారు. సోమవారం సాయంత్రం ఆలయ కల్యాణ మండపంలో ఉత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ తెల్లవారుజామున 5.30గంటల నుంచి 11గంటల వరకు ఉత్తర గోపురంలో భక్తులకు స్వామివారి దర్శనం కల్పిస్తామన్నారు. 11గంటల తర్వాత మాడవీధుల్లో తిరువీధి మహోత్సవం జరుగుతుందన్నారు. మహా నివేదన, పవళింపు సేవ సందర్భంగా మధ్యాహ్నం 12.30గంటల నుంచి 3గంటల వరకు దర్శనాలు నిలిపివేస్తామని వివరించారు. డిసెంబరు 29న రాత్రి 7గంటల తర్వాత కొండపైకి బస్సులు నిలిపివేసి, 30వ తేదీ వేకువజామున 4గంటల నుంచి నడుపుతామన్నారు. సమావేశంలో డిప్యూటీ ఈవో సింగం రాధ, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు, ఈఈ సీహెచ్‌వీ రమణ, డీఈ హరిరాజు, ఏఈవోలు తిరుమలేశ్వరరావు, రమణమూర్తి, గోపాలపట్నం సీఐ ఎల్.సన్యాసినాయుడు, ట్రాఫిక్ సీఐ సురేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: భీమిలి మండలం మజ్జివలస జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల తొమ్మిదో తరగతి విద్యార్థిని గిన్ని ప్రవల్లిక ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చూపి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికైంది. ఈ సందర్భంగా సర్పంచి తుపాకుల ఆదిలక్ష్మి, పలువురు నాయకులు సోమవారం ఆమెను అభినందించారు.

హెచ్చరిక నోటీసు

నా క్లయింట్స్ అయిన 1. శ్రీ వాసపల్లి సురేష్ కుమార్ రెడ్డి తండ్రి హరిశ్చంద్రారెడ్డి, శ్రీహరినగర్, పుచ్చకాయల సుబ్బారెడ్డి లేఅవుట్, నెల్లూరు-3 మరియు 2. నాగేశ్వరరెడ్డి బొమ్మవరం తండ్రి మునీశ్వరరెడ్డి, రాజంపేట, కడపజిల్లా అనువారలు ఇచ్చిన వివరముల మేరకు యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా: నా క్లయింట్స్ ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని Somi Estates (&) Housing Pvt. Limited., Rep. by its Managing Director Sri Somi Venkata Ramana S/o Rama Rao, Sampada Galaxy, Balayya Sastry Layout, Visakapatnam అనువారి వద్ద నుండి తే 02–10–2023దిన స్థిరాస్తి విక్రయ అగ్రిమెంటు పొందియున్నారు. అదే సమయములో సదరు Somi Estates (&) Housing Pvt. Ltd., వారు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని నా క్లయింట్స్‌కి స్వాధీనపరిచివున్నారు. మరియు సదరు Somi Estates (&) Housing Pvt. Ltd., వారు నా క్లయింట్స్ పేరిట GPA చేసివున్నారు. కావున ఎవ్వరైనా క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని సదరు Somi Estates (&) Housing Pvt. Ltd., వారి వద్ద నుండి కొనుగోలు చేసినచో వారికి ఎలాంటి హక్కులు సంక్రమించవు. నా క్లయింట్స్ మీద బద్ధగించవు. అట్లు ఎవ్వరైనా కొనుగోలు చేసినచో నా క్లయింట్స్ అట్టి వారి మీద సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొనబడునని యిందుమూలముగా హెచ్చరించడమైనది.

ఆస్తి షెడ్యూలు

విశాఖపట్నం జిల్లా మరియు భీమునిపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్, ఆనందపురం మండలం, పెద్దిపాలెం గ్రామంలోని సర్వే నెం. 101/1రు (LPM 1554) విస్తీర్ణం య.1–54 సెంట్లు భూమికి హద్దులు: తూర్పు: శరగడ రామానాయుడుకు చెందిన భూమి, దక్షిణం: కూరాకుల తాతయ్యలు మరియు పగైరాలకు చెందిన భూమి, పడమర: ఇతరుల భూమి, ఉత్తరం: సిరుగుడి నారాయణ రావుకు చెందిన భూమి. యీ హద్దులలోని య.1–54 సెంట్లు లేక 0.616 హెక్టార్ల భూమి అన్ని సౌలభ్య హక్కులతో సహా.

జి.ఎస్.ఆర్. రవితేజరెడ్డి, B.Com., L.L.B., L.L.M.,
అడ్వకేట్, పిరమిడ్ దగ్గర, లెక్చరర్స్ కాలనీ, మాగుంట లేఅవుట్ ఉత్తరం,
నెల్లూరు–3. సెల్: 70134 55477

(c) eenadu

విశాఖ తూర్పు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

దాకమర్రి(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఎం.కృష్ణ (32) అనే వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు భీమిలి పోలీసులు తెలిపారు. చినవాల్తేరు ప్రాంతానికి చెందిన ఈయన భార్యతో స్కూటీపై విజయనగరం వెళ్తున్నారు. ఈ క్రమంలో భీమిలి మండలం దాకమర్రి రఘు కళాశాల సమీపంలో ఎదురుగా వచ్చిన వ్యాన్ వీరు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. కృష్ణ తలకు, ముఖానికి తీవ్రగాయాలు కావడంతో విజయనగరంలోని మహారాజా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. భార్య స్వల్పగాయాలతో బయటపడ్డారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: 22వ వార్డు న్యూరేసపువానిపాలెంలో పది రోజులుగా వీధి దీపాలు వెలగడంలేదు. – నాగరాజు, న్యూరేసపువానిపాలెం ✓: తక్షణమే సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరిస్తాం. – ఆశ, వర్కు ఇన్‌స్పెక్టర్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: లాసన్స్‌బేకాలనీలో చెత్త పేరుకుపోయింది. పరిసరాలు దుర్వాసనతో నిండిపోయాయి. – పి.దుర్గారెడ్డి, మాజీ సైనికులు ✓: తక్షణమే సిబ్బందిని పంపించి చెత్తను తొలగిస్తాం. –శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ?: విశాలాక్షినగర్ కాలనీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బజారులో అమ్మకందారులు స్టాళ్లలో ఉండడంలేదు. రహదారికి ఇరువైపులా పెట్టి అమ్ముతున్నారు. ధరలు విపరీతంగా పెంచుతున్నారు. – సుధాకర్, విశాలాక్షినగర్ ✓: మార్కెటింగ్ శాఖ, జీవీఎంసీ పట్టణప్రణాళిక అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేస్తాం. – వెంకటరావు, డీఈ

ఇందిరానగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: ?: పదోవార్డు రాజీవ్‌నగర్, ఇందిరానగర్ ప్రధాన గెడ్డలో వ్యర్థాలు పేరుకుపోయి మురుగునీరు పారడం లేదు. దుర్వాసనతోపాటు దోమలు వృద్ధి చెందాయి. – సూర్యకళ, స్థానికులు ✓: సిబ్బందితో ఫాగింగ్ చేయిస్తాం. – శివస్వామినాయుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 12వ వార్డు పెదగదిలి కొండవాలు శివారు వీధుల్లో పది రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. – ఐవీ ఆర్ శర్మ, పెదగదిలి ✓: పరిశీలించి వెలగని వీధి దీపాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తాం. –ఎం.రామకృష్ణ, వీధి దీపాల పర్యవేక్షకులు.

స్పందనకు వందనం

వీధి దీపాలకు వెలుగులు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : పదోవార్డు పాతడెయిరీఫారం కూడలి నుంచి రవీంద్రనగర్ వరకు వీధిదీపాలు వెలగడం లేదని స్థానికులు 'ఈనాడు మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై సోమవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వీధిదీపాల పర్యవేక్షకుడు రామ్‌శంకర్ స్పందించారు. వెంటనే సిబ్బందితో దీపాలకు మరమ్మతులు చేయించి వెలిగేలా చేశారు.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 20వ వార్డు శివాజీపాలెం రామరాజునగర్ పార్కు ప్రాంతంలో వ్యర్థాలను తరలించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోందని సోమవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్ స్పందించారు. సిబ్బంది చేత వ్యర్థాలను తీయించి పరిసరాలను శుభ్రం చేయించారు.

వేంకటేశ్వరస్వామికి తులసీ దళార్చన

అలంకరణలో స్వామివారు

ఆరిలోవ, న్యూస్‌టుడే: మార్గశిర శుద్ధ ఏకాదశి సందర్భంగా చినగదిలి రాధాకృష్ణనగర్‌లోని శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం తులసీదళార్చన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం మేలుకొలుపు సేవ, నిత్య పూజలు, సర్వదర్శనం అనంతరం స్వామి వారిని తులసీ దళాలతో భక్తులు స్వయంగా పూజించారని ఆలయ ధర్మాచార్యులు పి.వి.నరసింహాచార్యులు తెలిపారు. ధనుర్మాసం సందర్భంగా బుధవారం ఉదయం 5 గంటలకు తొలి పూజ జరుగుతుందని పేర్కొన్నారు.

అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: సీఐటీయూ అఖిల భారత మహాసభలు ఈనెల 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు జరగనున్నాయని, వాటిని విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, 78వ వార్డు కార్పొరేటర్ బి.గంగారావు కోరారు. సోమవారం పిఠాపురం కాలనీలోని సీపీఎం జిల్లా కార్యాలయం వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. గంగారావు మాట్లాడుతూ భాజపా ప్రభుత్వం కార్మికులను చిన్నచూపు చూస్తోందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా బ్యాంకింగ్, ఇన్సూరెన్సు రంగాలను ప్రయివేట్ వ్యక్తులకు అప్పగిస్తోందన్నారు. జనవరి 4న భారీ ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు వి.కృష్ణారావు, పి.అప్పారావు, జీవీఎన్ చలపతి, కె.కుమార్, జె.ఆర్.నాయుడు, అనపర్తి అప్పారావు, త్రినాథ్, నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గంగారావు

'స్మార్ట్‌ఫోన్' కోర్సు.. ఉపాధి భేష్

◆ దయాల్బాగ్ కేంద్రంలో శిక్షణ
◆ వచ్చే నెల కొత్త బ్యాచ్ ప్రారంభం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి దయాల్బాగ్ విద్యాకేంద్రం ఆధ్వర్యంలో వివిధ వృత్తివిద్యా కోర్సులు నిర్వహిస్తున్నారు. వాటిల్లో స్మార్ట్‌ఫోన్ మరమ్మతులు, నిర్వహణ కోర్సు ఒకటి. ప్రస్తుతం ఒక బ్యాచ్‌కు శిక్షణ ఇస్తున్నారు. జనవరి నెల నుంచి నూతన బ్యాచ్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ప్రస్తుతం స్మార్ట్‌ఫోన్ జీవితంలో ఒక అంతర్భాగమైపోయింది. దీంతో ఈ కోర్సుకు డిమాండ్ పెరుగుతోంది.

సెల్‌ఫోన్ మరమ్మతులో శిక్షణ పొందుతున్న యువత

శిక్షణలో నేర్పించే అంశాలు

స్మార్ట్ ఫోన్ భాగాలు.. వాటి పనితీరు, మదర్‌బోర్డు, స్పీకర్, బ్యాటరీ, ఛార్జింగ్ పోర్టు తదితర భాగాల పనితీరుపై అవగాహన. సాఫ్ట్‌వేర్ నిర్వహణ, ఫార్మాట్, ఆపరేటింగ్ సిస్టం సమస్యలు పరిష్కరించడం. ఫోన్ పనిచేయకపోతే ట్రబుల్ షూటింగ్, వోల్టేజ్ పరీక్షించడం తదితర అంశాలను నేర్పిస్తున్నారు.

★ కోర్సు కాల వ్యవధి : 3 నెలలు
★ విద్యార్హత : కనీసం పదోతరగతి
★ వయోబేధం, లింగ బేధం లేదు
★ ఫీజు : రూ. 700
★ ఒక బ్యాచ్‌కు విద్యార్థులు : 40 మంది
★ శిక్షణ ప్రారంభించిన సంవత్సరం: 2023
★ ఇంతవరకు శిక్షణ పొందిన వారు : 240 మంది
★ ఉపాధి పొందినవారు : 100 శాతం

అర్థమయ్యేలా చెబుతున్నారు: స్మార్ట్ ఫోన్‌లు చేతిలో నుంచి జారిపోవడం, వాహనాల పైనుంచి పడిపోవటంతో స్క్రీన్ పగిలిపోతుంది. అటువంటి ఫోన్ల స్క్రీన్, డిస్‌ప్లేలను చాకచక్యంగా విడదీసి మళ్లీ ఏర్పాటు చేసే ప్రక్రియను సులువుగా నేర్పిస్తున్నారు. కొత్త ఫీచర్లు ఏమిటి.. వాటిని ఏవిధంగా నేర్చుకోవాలి, ఫోన్ నిర్వహణ, పాత సాఫ్ట్‌వేర్‌లను అప్‌డేట్ చేసుకోవడాన్ని అర్థమయ్యే రీతిలో వివరిస్తున్నారు. - పొట్టి పైడిరాజు, జాలారిపేట.

డిమాండ్ ఉన్న కోర్సు ఇది: సెల్‌ఫోన్ల మరమ్మతుల రంగంలో యువతను నిష్ణాతులుగా తయారుచేయాలని మూడేళ్ల క్రితం దయాల్బాగ్ డీమ్డ్ విశ్వవిద్యాలయం పైలట్ ప్రాజెక్ట్‌గా కొన్ని కేంద్రాల్లో ఈ కోర్సును ప్రారంభించింది. అందులో విశాఖపట్నం సెంటర్ ఒకటి. ఇక్కడ విజయవంతంగా ఈ కోర్సు నిర్వహిస్తున్నాం. దేశంలోని అన్ని కేంద్రాలలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఈ కోర్సుకు డిమాండ్ అధికంగా ఉండటంతో వీలైనంత ఎక్కువ మంది యువతకు తర్ఫీదు ఇవ్వాలని నిర్ణయించాం. – శరణ్‌కుమార్, ఇన్‌స్ట్రక్టర్

వైకుంఠ ఏకాదశికి పకడ్బందీ ఏర్పాట్లు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం దేవస్థానంలో ఈనెల 30న నిర్వహించనున్న వైకుంఠ ఏకాదశి ఉత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని ఈవో ఎన్.సుజాత తెలిపారు. సోమవారం సాయంత్రం ఆలయ కల్యాణ మండపంలో ఉత్సవ ఏర్పాట్లపై అధికారులతో సమావేశమయ్యారు. ఆమె మాట్లాడుతూ తెల్లవారుజామున 5.30 గంటల నుంచి 11గంటల వరకు ఉత్తర గోపురంలో భక్తులకు స్వామి వారి దర్శనం కల్పిస్తామన్నారు. 11గంటల తర్వాత మాడవీధుల్లో తిరువీధి మహోత్సవం జరుగుతుందన్నారు. మహా నివేదన, పవళింపు సేవ సందర్భంగా మధ్యాహ్నం 12.30గంటల నుంచి 3గంటల వరకు దర్శనాలు నిలిపివేస్తామని వివరించారు. డిసెంబరు 29న రాత్రి 7గంటల తర్వాత కొండపైకి బస్సులు నిలిపివేసి, 30వ తేదీ వేకువజామున 4గంటల నుంచి నడుపుతామన్నారు. సమావేశంలో డిప్యూటీ ఈవో సింగం రాధ, ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, కరి సీతారామాచార్యులు, ఈఈ సీహెచ్‌వీ రమణ, డీఈ హరిరాజు, ఏఈవోలు తిరుమలేశ్వరరావు, రమణమూర్తి, గోపాలపట్నం సీఐ ఎల్.సన్యాసినాయుడు, ట్రాఫిక్ సీఐ సురేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంధన పొదుపుతోనే భవిత

అధికారులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఇంధనం పొదుపు చేయడం ద్వారా భావితరాలకు సంపదగా మారుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అన్నారు. జాతీయ ఇంధన వారోత్సవాలు పురస్కరించుకొని సోమవారం ఉదయం ఆర్.కె.బీచ్ కాళీమాత ఆలయం ఆవరణలో ఏపీఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కలెక్టర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అధిక ఇంధనం వినియోగం కారణంగా కాలుష్యం పెరిగి వాతావరణలో పెనుమార్పులు వస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా 'ఇంధనం పొదుపు చేద్దాం.. భావితరాలకు వెలుగునిద్దాం' అని కలెక్టర్ అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఆర్.కె.బీచ్ నుంచి వై.ఎం.సి.ఎ. వరకు ర్యాలీ కొనసాగింది. ఏపీఈపీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ ఎల్.దైవప్రసాద్, సర్కిల్ ఎస్ఈ జి.శ్యాంబాబు, ఈఈలు పోలాకి శ్రీనివాస్, బి.కె.నాయుడు, బి.సింహాచలం నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

తవ్వారు.. అవస్థలు పెంచారు..!

దర్పణం

పదోవార్డు నేతాజీనగర్ ప్రాథమిక పాఠశాల వెనుకభాగం నుంచి ఇందిరానగర్ రామాలయానికి వెళ్లే దారిలో భూగర్భ కేబుల్ పనులకోసం పదిరోజుల క్రితం రహదారి తవ్వారు. ఇంత వరకు పూడ్చకపోవడంతో వాహనచోదకులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. దీంతో పాతడెయిరీఫారం కూడలి మీదుగా 2కి.మీ. దూరం వెళ్లాల్సి వస్తోందని వస్తోందని వాపోతున్నారు. తక్షణం పనులు వేగవంతం చేసి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ఇందిరానగర్(విశాలాక్షినగర్)

అంగన్‌వాడీ కార్యకర్తలకు 5జీ సెల్‌ఫోన్లు అందజేత

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తల కోసం 5జీ సెల్‌ఫోన్లను అందుబాటులోకి తెచ్చింది. సోమవారం ఎంవీపీకాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో 86 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ఆయా ఫోన్లను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడానికి ప్రభుత్వం వీటిని సమకూర్చిందన్నారు. ఐసీడీఎస్ సీడీపీఓ నీలిమ, సీపీఐ నాయకులు పడాల రమణ తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే వెలగపూడి

డాక్టర్ శాస్త్రి సేవలు మరువలేనివి

డాక్టర్ శాస్త్రి కుటుంబసభ్యులకు నగదు, దుస్తులు అందజేస్తున్న డాక్టర్ సునీల్‌కుమార్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఛాతి ఆసుపత్రిలో సి.ఎస్.ఆర్.ఎం.ఒ.గా విధులు నిర్వహిస్తూ ఇటీవల మృతిచెందిన డాక్టర్ కె.ఎస్.ఎల్.జి.శాస్త్రి సంతాప సభను సోమవారం ఆసుపత్రిలో ఏర్పాటు చేశారు. సెమినార్ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్‌కుమార్ పాల్గొని డాక్టర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఆయన రోగులకు అందించిన చేసిన సేవలను కొనియాడారు. శాస్త్రి సతీమణితోపాటు కుటుంబ సభ్యులకు ఆయన వైద్య దుస్తులు, అంత్యక్రియలకు సంబంధించిన నగదు అందజేశారు.

జీసీసీ ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: జీసీసీ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. ఐదేళ్లపాటు ఈ కార్యవర్గం కొనసాగుతుంది. నూతన అధ్యక్షుడిగా ఎం.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా కె.రాజేశ్వరరావు, కార్యదర్శిగా దండా రామారావు, కోశాధికారిగా అప్పలసూరి, డైరెక్టర్లుగా నాగేంద్రప్రసాద్, సత్యనారాయణ, పాత్రుడు, రమణమూర్తి, అచ్యుతరావు ఎన్నికయ్యారు. సంఘం సర్వసభ్య సమావేశం జనవరి 10న నిర్వహించనున్నట్లు తెలిపారు.

వెంకటేశ్వరరావుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న రామారావు

ఐఐఎంవీకి మూడు పీఆర్ఎస్ఐ పురస్కారాలు

ఆనందపురం, న్యూస్‌టుడే: పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఆర్ఎస్ఐ) 2025 ఏడాదికి గాను ప్రకటించిన అవార్డుల్లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం(ఐఐఎంవీ) మూడు జాతీయ పురస్కారాలు సాధించినట్లు ఐఐఎంవీ డైరెక్టర్ డా.చంద్రశేఖర్ వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం డెహ్రాడూన్‌లో సంబంధిత సంస్థ నిర్వహించిన జాతీయ అవార్డుల ప్రదానోత్సవంలో ఉత్తరాఖండ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ రీతు ఖండూరి భూషణ్, రాజ్యసభ సభ్యుడు రమేష్ పోఖ్రియాల్ చేతుల మీదుగా సంబంధిత పురస్కారాలు అందుకున్నట్లు పేర్కొన్నారు. ఐఐఎంవీ తరపున ఎం.ఎస్.సుబ్రహ్మణ్యంకు ఉత్తమ నైపుణ్యాభివృద్ధి విభాగంలో మొదటి బహుమతి, ఈ-న్యూస్‌లెటర్ విభాగంలో రెండో బహుమతి, డిజిటల్ కమ్యూనికేషన్, సోషల్ మీడియా వినియోగంలో మూడో బహుమతి సాధించి సంబంధిత పురస్కారాలు అందుకున్నట్లు డా.చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఒకే ఏడాదిలో ఐఐఎంవీకి మూడు పీఆర్ఎస్ఐ పురస్కారాలు రావడం సంస్థకు గర్వకారణమన్నారు.

అతిథుల నుంచి అవార్డు అందుకుంటున్న ఎం.ఎస్.సుబ్రహ్మణ్యం

రహదారికి అడ్డుగా గోడ కట్టారని ఆందోళన

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: రహదారికి అడ్డుగా గోడ కట్టారని సోమవారం ఇసుకతోట జాతీయరహదారిపై 20 కుటుంబాలు ఆందోళనకు దిగాయి. స్థానిక మాయ హోటల్ వెనుకభాగంలో గతంలో ఏడు అడుగుల వెడల్పుతో రహదారి ఉండేది. ఓ వ్యక్తి 1999లో స్థలం కొనుగోలు చేశారు. ఇటీవల అతను కేవలం అడుగున్నర మాత్రమే విడిచిపెట్టి రహదారికి అడ్డుగా గోడకట్టారు. ఈ మేరకు స్థానిక 20 కుటుంబాలు జాతీయ రహదారిపై ఆందోళనకు దిగాయి. జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగ అధికారిణి ప్రమీల ఘటనా స్థలానికి వచ్చారు. ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడి జీవీఎంసీకి రావాలని సూచించారు. దీంతో తమకు న్యాయం చేయాలని బాధితులు జాతీయ రహదారిపై నిరసన చేపట్టారు. కొంత సమయంపాటు ట్రాఫిక్ నిలిచిపోయింది. అనంతరం జీవీఎంసీ మేయర్‌కి ఫిర్యాదు చేసినట్టు కాలనీవాసులు తెలిపారు.

ఇసుకతోట వద్ద నిరసన చేపడుతున్న స్థానికులు

98 అనధికార దుకాణాల తొలగింపు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జోన్-3 పరిధిలో రహదారులు, నడకమార్గాలు ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాలు, బడ్డీలను మూడోరోజు సోమవారం జీవీఎంసీ పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బంది, అధికారులు, పోలీసుల సహకారంతో తొలగించారు. రామాటాకీస్ ప్రాంతం, గురుద్వారా ప్రాంతం జాతీయ రహదారి, దొండపర్తి, డైమండ్‌పార్కు, ఆర్టీసీ కాంప్లెక్సు ప్రాంతాల్లోని సుమారు 98 అనధికార దుకాణాలను తొలగించామని జోన్-3 ఏసీపీ మధుసూదనరావు తెలిపారు. కార్యక్రమంలో టీపీవో ప్రమీల, టీపీఎస్‌లు సాయిరాం, సూరిబాబు, సచివాలయ ప్రణాళిక కార్యదర్శులు, నాలుగో పట్టణ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలను తొలగిస్తున్న పట్టణ ప్రణాళిక సిబ్బంది

27 నుంచి 'శ్రామిక ఉత్సవ్' మేళా

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: సీఐటీయూ అఖిల భారత మహాసభలను పురస్కరించుకొని ఈనెల 27 నుంచి జనవరి 2వ తేదీ వరకు బీచ్ రోడ్డులో 'శ్రామిక ఉత్సవ్' మేళా నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం జగదాంబ కూడలి వద్దగల సీఐటీయూ కార్యాలయంలో మేళాకు సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మేళాలో బుక్ ఫెస్టివల్, ఎగ్జిబిషన్, ఆర్ట్ ఎగ్జిబిషన్, కార్టూన్ ప్రదర్శన, సాహితీ వేదిక, షార్ట్‌ఫిల్మ్ ప్రదర్శనలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఉత్సవాలకు సినీ ప్రముఖులు ప్రకాశ్‌రాజ్, గోరేటి వెంకన్న, సుద్దాల అశోక్, మాదాల రవి, రోహిణి, రాజేంద్రప్రసాద్, రాజమురుగన్ హాజరవుతారని తెలిపారు. సమావేశంలో నాయకులు మంగరాజు, అనిల్‌కుమార్, ఆర్‌కేఎస్‌వీ కుమార్ పాల్గొన్నారు.

గోడపత్రికలు విడుదల చేస్తున్న అజశర్మ, తదితరులు

విశ్రాంత లోకో పైలట్లకు సత్కారం

మురళీనగర్, న్యూస్‌టుడే: విశాఖ రిటైర్డ్ లోకో రన్నింగ్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశ్రాంత లోకో పైలట్లను, ఉద్యోగులను మర్రిపాలెం రైల్వే ఇనిస్టిట్యూట్‌లో సోమవారం ఘనంగా సన్మానించారు. 73 నుంచి 75 ఏళ్ల గల ఉద్యోగులకు సన్మానం చేసినట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.రమణారావు, బి.వి.రమణ తెలిపారు. మలివయసులో తలెత్తే పలు సమస్యలకు చేయూతనందించే దిశగా తమవంతు సహాయం చేస్తామని అన్నారు. 2023లో ప్రారంభించిన ఈ సంఘంలో ప్రస్తుతం 167 మంది సభ్యులున్నట్లు వివరించారు. కోశాధికారి కె.వి.రావు, సంఘం ప్రతినిధులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కుటుంబాలతో సహా హాజరైన వారందరికీ అసోసియేషన్ ఆతిథ్యం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. మాజీ కార్పొరేటర్ కె.శంకర్ పాల్గొన్నారు.

సత్కారం అందుకున్న విశ్రాంత లోకో పైలట్లు

జోన్-3 కార్యాలయానికి 16 అర్జీలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: జోన్-3 జోనల్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 16 అర్జీలు వచ్చాయన్నారు. వాటిలో రెవెన్యూ 2, ప్రజారోగ్యం 3, పట్టణప్రణాళిక విభాగం 7, ఇంజినీరింగ్ విభాగం 3, యూసీడీకి 1 చొప్పున వచ్చాయని తెలిపారు. ఆయా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఇష్టానుసారంగా రహదారుల ఆక్రమణ

ఆరిలోవ, న్యూస్‌టుడే: 13వ వార్డు ఆరిలోవ హెల్త్‌సిటీలోని క్రీడా మైదానం చుట్టూ రోడ్డుపై పిక్క, ఇసుక, ఇటుక తదితర భవన నిర్మాణ సామగ్రి ఉంచి విక్రయిస్తున్నారు. జీవీఎంసీ అధికారుల అండదండలతో కొంత మంది వ్యాపారులు రహదారులు ఆక్రమించుకుని భవన నిర్మాణ సామగ్రిని ఉంచుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. భారీ వాహనాలు, లారీలు, మినీ వ్యానులు ఆరోగ్యనగరంలో రాకపోకలు సాగిస్తుండటంతో దుమ్ము రేగి కాలుష్యం పెరుగుతోందని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పాలిథిన్ సంచుల వినియోగంపై జరిమానా

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ సంచులు ఉపయోగించే చిరువ్యాపారులపై జీవీఎంసీ ప్రజారోగ్య విభాగ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు సోమవారం 23వ వార్డు చైతన్యనగర్, కేఆర్ఎంకాలనీ, మద్దిలపాలెం జాతీయరహదారిపై ఉన్న పలు దుకాణాలను వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తనిఖీ చేశారు. రెండుకేజీల ప్లాస్టిక్ స్వాధీనం చేసుకుని రూ.2,500 అపరాధ రుసుం విధించారు.

పలు రైళ్ల గమ్యాల కుదింపు.. మరికొన్ని దారి మళ్లింపు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: తూ.కో రైల్వే వాల్తేర్ డివిజన్‌లో భద్రతాపరమైన ఆధునికీకరణ పనులు చేపడుతున్న నేపథ్యంలో పలు రైళ్ల గమ్యాలను కుదించడంతో పాటు మరికొన్ని రైళ్లను దారి మళ్లించామని వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ★ ఈనెల 16, 17, 18, 19, 20, 21, 26, 27 తేదీల్లో విశాఖ-కిరండూల్ రైలు దంతెవాడ వరకు, ఈనెల 17, 18, 19, 20, 21, 22, 26, 27, 28 తేదీల్లో కిరండూల్-విశాఖ రైలు దంతెవాడ నుంచి రాకపోకలు సాగించనున్నట్లు తెలిపారు.★ విజయవాడ - రాజమహేంద్రవరం సెక్షన్‌లో నాన్ ఇంటర్ లాకింగ్ పనులు చేపట్టనున్నందున ఈ నెల 17న ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ - షాలిమార్(02842), ఈనెల 16న ఎస్ఎంవీటీ బెంగళూర్-నరంజి(06559), ఎర్నాకుళం-పట్నా(22643), డిసెంబర్ 22న ముజాఫర్‌పూర్-ఎస్ఎంవీటీ బెంగళూర్(15228), గువాహటి-ఎస్ఎంవీటీ బెంగళూర్(12510), ఈ నెల 23న ఎస్ఎంవీటీ బెంగళూర్-హటియా(12836) రైళ్లు ఆయా తేదీల్లో విజయవాడ-గుడివాడ-నిడదవోలు మీదుగా దారి మళ్లించి నడపనున్నట్లు తెలిపారు.

సత్యదేవుని నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

అన్నవరం: కాకినాడ జిల్లా అన్నవరం దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తురాలు రూ.లక్ష విరాళాన్ని సోమవారం అందించారు. విశాఖపట్నం చెందిన ఎల్.సత్య కీర్తి ఈ విరాళాన్ని తన కుటుంబసభ్యులతో కలిసి ఇచ్చారు. దాతకు నిత్యాన్నదాన పత్రాన్ని సీనియర్ అసిస్టెంట్ గణపతి అందించి సత్యదేవుని ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

బ్యాడ్మింటన్ పోటీల విజేత.. ఏవీఎన్ కళాశాల

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం అంతర కళాశాలల బ్యాడ్మింటన్ పోటీల విజేతగా మిసెస్ ఏవీఎన్ కళాశాల నిలిచింది. పోటీలు సోమవారం ఏయూ టెన్నిస్ మైదానంలో నిర్వహించారు. ద్వితీయ స్థానంలో జీవీపీ గాయత్రీ కళాశాల, తృతీయ స్థానంలో ఆళ్వార్‌దాస్ డిగ్రీ కళాశాల జట్లు నిలిచాయి. ఏయూ ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో వర్సిటీ వ్యాయామ విద్య, క్రీడల సంచాలకులు ఆచార్య ఎన్.విజయమోహన్, విభాగాధిపతి ఆచార్య ఎ.పల్లవి, వివిధ కళాశాలల వ్యాయామ విద్య సంచాలకులు గోపీకృష్ణ, కిశోర్, రాజేష్, వెంకటేశ్వర్లు, చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు జ్ఞాపిక అందిస్తున్న ఆచార్య ఎ.నరసింహారావు తదితరులు

ఏయూ సమాచారం

విద్యార్థినికి అస్వస్థత... ఆసుపత్రికి తరలింపు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఎంటెక్ చదువుతున్న విద్యార్థినికి సోమవారం రాత్రి 7గంటల సమయంలో భరించలేని కడుపునొప్పి రావడంతో హుటాహుటీన అంబులెన్స్‌లో ఏయూ ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మద్దిలపాలెం-పెదవాల్తేరు రహదారిలోని మహిళా వసతిగృహంలో ఆ విద్యార్థిని కడుపు నొప్పితో బాధపడుతుండగా సహచర విద్యార్థినులు ఏయూ ఆరోగ్య కేంద్రం అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. అంబులెన్స్ రాగా వారే విద్యార్థిని ఎత్తుకొని అంబులెన్స్ ఎక్కించి ఆసుపత్రికి తీసుకెళ్లారు.

విద్యార్థినిని అంబులెన్స్‌లో ఎక్కించిన సహచర విద్యార్థినులు

కిశోర బాలికలకు అవగాహన

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగు మాధ్యమ పాఠశాలలో సోమవారం 'కిశోరి వికాసం'పై 11 నుంచి 18ఏళ్ల కౌమార బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. లైంగిక వేధింపులు, పోక్సో చట్టం కల్పిస్తున్న రక్షణ, బాల్య వివాహాలతో అనర్థాలు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. సమన్వయకర్త సంతోషి, సీడీపీఓ నీలిమ, ఎంఈవో 1 పైడపునాయుడు, ఎంఈవో-2 పుష్పరాగం, ప్రధానోపాధ్యాయులు కె.సలోమి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న సీడీపీఓ నీలిమ

NOTICE CALLING FOR OBJECTIONS

The public is hereby informed that my client **Sri Bhadri Nagendra Rao,** S/o. Latchayya, R/o. Plot No.57A, Flat No.104, Kirlampudi Layout, Visakhapatnam, intends to purchase the below mentioned schedule property from **Sri Ramendra Prasad,** S/o. H.N. Prasad, R/o. Qtr.No. 501/a, Sector-7, Ukkunagaram, Visakhapatnam. Anyone having any claim, right, title or interest over the below mentioned property or any objection to the aforesaid transaction may lodge their claims in writing with supporting proofs to the undersigned within **Seven (7) days** from the date of publication of this notice, failing which it shall be deemed that there are no valid claim(s)/tenable objection(s), whatsoever and our client shall go ahead with the aforesaid transaction.

SCHEDULE

All that piece and parcel of an extent of 60 Sq.yds being undivided and unspecified share out of the total extent of 1608 Sq.yds together with Residential Flat No.303 in the Second Floor with a plinth area of 1500 Sft (inclusive of common areas and balconies) and car parking measuring 100sft in the stilt floor, bearing D.No.6-1-1/1/58, SF-303, in **M.V.V. ESTEEM,** Chinawaltair, Block No.31, Survey No.961 of Waltair Ward, within the limits of GVMC and bounded as follows: **East:** Property of Rani Rao, **South:** Muncipal Road, **West:** MVV Estate Apartments, **North:** House of Neelapu Jajulu. **Boundaries of Flat No.303 in Second Floor: East:** Setback Space, **South:** Open Space and Flat Nos. 301 and 302, **West:** Entrance and corridor, **North:** Open space and Flat No.304

P. SUBBA REDDY, Advocate
D.No.4-43-17, Flat No.504, Venkatagiri Villa, Gandhi Centre, Peda Waltair
Visakhapatnam-17, Cell: 7386239666

‘అనర్హులకు టీడీఆర్‌ల మంజూరు’

కార్పొరేషన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం టీడీఆర్‌లు జారీ చేయడానికి అనుమతిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిందని, వాటిని అడ్డుపెట్టుకుని అనర్హులకు టీడీఆర్‌లు కట్టబెట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు 22వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ ఆరోపించారు. హోటల్ మేఘాలయలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సింహాచలం తొలిపావంచ నుంచి అడవివరం వరకు ఇటీవల జారీ చేసిన టీడీఆర్ లబ్ధిదారుల్లో అక్రమార్కులున్నారని, ఎటువంటి ఆధారాల్లేకపోయినా బాండ్లు విడుదల చేయడం సరికాదని ఆరోపించారు. వీటిపై సీఎం, మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి, డైరెక్టర్ టౌన్ అండ్ కంట్రీప్లానింగ్, విజిలెన్స్, జీవీఎంసీ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తానన్నారు.

విశాఖ ఉత్తరం

• విశాఖ ఉత్తరం • విశాఖ దక్షిణం

వి్రశాంత లోకో పైలట్లకు సత్కారం

మురళీనగర్, న్యూస్‌టుడే: విశాఖ రిటైర్డ్ లోకో రన్నింగ్ స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వి్రశాంత లోకో పైలట్లను, ఉద్యోగులను మ్రరిపాలెం రైల్వే ఇనిస్టిట్యూట్‌లో సోమవారం ఘనంగా సన్మానించారు. 73 నుంచి 75 ఏళ్ల గల ఉద్యోగులకు సన్మానం చేసినట్లు సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎన్.రమణారావు, బి.వి.రమణ తెలిపారు. మలివయసులో తలెత్తే పలు సమస్యలకు చేయూతనందించే దిశగా తమవంతు సహాయం చేస్తామని అన్నారు. 2023లో ప్రారంభించిన ఈ సంఘంలో ప్రస్తుతం 167 మంది సభ్యులున్నట్లు వివరించారు. కోశాధికారి కె.వి.రావు, సంఘం ప్రతినిధులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కుటుంబాలతో సహా హాజరైన వారందరికీ అసోసియేషన్ ఆతిథ్యం కల్పించడం సంతోషంగా ఉందన్నారు. మాజీ కార్పొరేటర్ కె.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సత్కారం అందుకున్న వి్రశాంత లోకో పైలట్లు, చిత్రంలో సంఘం ప్రతినిధులు

రాష్ట్ర పోటీల్లో వావ్ అథ్లెట్ల ప్రతిభ

మురళీనగర్, న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లా పెదనందిపాడులో ఈనెల 13, 14 తేదీల్లో నిర్వహించిన 45వ ఏపీ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025లో వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆఫ్ విశాఖ(వావ్) అథ్లెట్లు పాల్గొని ప్రతిభ చూపారు. ఈ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు 180 పతకాలతో పాటు 440 పాయింట్లు గెల్చుకుని అజేయంగా నిలిచారు. మెన్ ఛాంపియన్‌షిప్, బెస్ట్ మార్చ్‌ఫాస్ట్ టీంతో పాటు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ రన్నర్స్‌గా నిలిచారని వావ్ అధ్యక్షుడు డాక్టర్ మంగ వరప్రసాద్ పేర్కొన్నారు. ఫిబ్రవరి 13 నుంచి 15 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం జబల్‌పూర్‌లో జరగనున్న పోటీల్లో వీరంతా పాల్గొంటారన్నారు. క్రీడాకారుల సహాయార్థం ప్రత్యేక క్రీడానిధి ఏర్పాటు చేస్తూ అన్ని విధాలా ప్రోత్సహిస్తున్న వావ్ ఛైర్మన్ డాక్టర్ కమల్‌బైద్‌కు కోఆర్డినేటర్ సి.హెచ్.శ్రీనివాస రాజు, సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

పతకాలు సాధించిన క్రీడాకారులు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
విశాఖ ఉత్తరం: 8008574796
విశాఖ దక్షిణం: 8008574977

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 24వ వార్డు రేసపువానిపాలెంలో పలుచోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. – రమేశ్
✓: సిబ్బందితో మరమ్మతులు చేయిస్తాం. – వార్డు సచివాలయం కార్యదర్శి

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 50వ వార్డు మురళీనగర్ సెక్టార్-11లోని వీధి కాలువల్లో పూడికలు తొలగించడం లేదు. తీవ్ర దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్నాం. – ఎస్.వి.కుమార్
✓: సిబ్బందిని పంపించి పూడికలను తొలగించేలా చూస్తాం. – బి.సుధాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

మురళీనగర్, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 49వ వార్డు ఎన్‌జీజీఓస్‌కాలనీలోని 204/ఏ/3కు ఉన్న వీధి దీపం వెలగక చీకట్లు అలముకుంటున్నాయి. – నవీన్
✓: సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. – అర్చన, వీధి దీపాల ఏఈ

కౌశలంలో గెలువు.. ఇంటి వద్దే కొలువు..

మాధవధార, న్యూస్‌టుడే

ఉన్నత విద్య అభ్యసించినా చాలా మంది యువత కుటుంబ పరిస్థితుల దృష్ట్యా ఇతర ప్రాంతాలకు వెళ్ల లేక నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. అలాంటి వారికి కూటమి ప్రభుత్వం ఇంటి వద్దే ఉంటూ ఉద్యోగం చేసే సదవకాశం కల్పిస్తోంది. దీనికోసం కౌశలం కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నిరుద్యోగుల నుంచి దరఖాస్తులను స్వీకరించింది. పెద్ద సంఖ్యలో అభ్యర్థులు ఇంటి నుంచే ఉద్యోగం చేసేందుకు తాము సిద్ధమంటూ దరఖాస్తు చేసుకున్నారు. వారి విద్యార్హతల నిర్ధారణ కోసం సచివాలయ ఉద్యోగులు సర్వే చేపట్టి, కౌశలం యాప్‌లో అప్‌లోడ్ చేశారు. వారందరికీ ఈ నెల 2 తేదీ నుంచి సచివాలయాల్లో పరీక్ష నిర్వహిస్తున్నారు. ఇందులో ఉత్తీర్ణులైన వారికి వర్క్ ఫ్రం హోం అవకాశం కల్పించనున్నారు.

ఉత్తరం నియోజకవర్గంలో ఇలా..

ఉత్తరం నియోజకవర్గంలో 89 సచివాలయాలు ఉన్నాయి. వీటి పరిధిలో 12354 మంది వర్క్ ఫ్రం హోంకు దరఖాస్తు చేసుకున్నారు. సచివాలయ సిబ్బంది చేపట్టిన సర్వేలో 9,354 మంది నిరుద్యోగులు వర్క్ ఫ్రం హోం చేసేందుకు అంగీకారం తెలుపుతూ విద్యార్హతల ధ్రువపత్రాలను కౌశలం యాప్‌లో అప్‌లోడ్ చేశారు. ధ్రువపత్రాలు సమర్పించిన నిరుద్యోగులకు ప్రస్తుతం పరీక్షలు నిర్వహిస్తున్నారు.

గాంధీనగర్ సచివాలయంలో కౌశలం ఆన్‌లైన్ పరీక్షకు హాజరైన అభ్యర్థిని

■ **పరీక్ష రాసేందుకు మరో అవకాశం..:** అర్హత గల అభ్యర్థులకు ప్రస్తుతం సచివాలయంలో ఆన్‌లైన్‌లో పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం 11 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తున్నారు. సచివాలయాల్లో ఉన్న క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి ఆన్‌లైన్ విధానంలో పరీక్షలు నిర్వహిస్తున్నారు. కొందరు అభ్యర్థులు స్థానికంగా లేకపోవడం, ఆన్‌లైన్‌లో సమస్యలు రావడంతో గైర్హాజరవుతున్నారు. ఇలాంటి వారు వారికిచ్చిన లింక్ ఆధారంగా ఆధార్ నంబరు ద్వారా పరీక్ష తేదీ రీషెడ్యూల్ చేసుకునే అవకాశం కల్పించారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పరీక్ష రాసి కొలువు సాధించాలని అధికారులు సూచిస్తున్నారు.

రహదారిపై స్టాపర్ల తొలగింపు

మాధవధార, న్యూస్‌టుడే: జాతీయ రహదారి ఆర్‌అండ్‌బీ సిగ్నల్ పాయింట్ వద్ద గత కొన్ని రోజులుగా గొయ్యిని తవ్వేసి అడ్డంగా ఉంచిన స్టాపర్లను ఎట్టకేలకు అధికారులు తొలగించారు. స్టాపర్లు ఉంచడం వల్ల రహదారి ఇరుకుగా మారి ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులపై ఈనెల 15న ‘పైపులైన్ పనులు.. నత్తతో పోటీ’ శీర్షికతో ప్రచురించిన కథనానికి నీటి విభాగం అధికారులు స్పందించారు. గొయ్యిని పూడ్చి స్టాపర్లను తొలగించారు. రాకపోకలకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకున్నారు.

స్టాపర్లను తొలగించిన తర్వాత విశాలంగా మారిన రహదారి

అంగన్‌వాడీ కార్యకర్తలకు చరవాణుల అందజేత

వన్‌టౌన్, న్యూస్‌టుడే: దక్షిణం నియోజకవర్గం పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు 5జీ చరవాణులను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సోమవారం తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. 90 మందికి వీటిని అందజేశామని ఒక్కో చరవాణి ఖరీదు రూ.12,500ల విలువ చేస్తుందన్నారు. గర్భిణులు, పిల్లలు, బాలింతలకు మెరుగైన సేవలందించేందుకు ప్రభుత్వం వీటిని అందజేసిందని, అంగన్‌వాడీ కార్యకర్తలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీడీపీవో నీలిమ, పర్యవేక్షకులు వెన్నెస్సా, కుమారి తదితరులు పాల్గొన్నారు.

చరవాణులు అందజేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

అల్లిపురం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 41వ వార్డులో రూ.2.63 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. జ్ఞానాపురం దరి జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం కాలనీలో రూ.24 లక్షలతో నిర్మించిన కమ్యూనిటీ భవనం ప్రారంభించడంతో పాటు, పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, మేయర్ పీలా శ్రీనివాస్ సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని దేవాదాయ శాఖ భూ సమస్యలను పరిష్కరిస్తానన్నారు. జనతా బజార్, నెహ్రూబజార్, పూర్ణమార్కెట్, ఎస్.ఎల్.కెనాల్ నిర్మాణ పనులపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు చెప్పారు. వార్డులో రూ.1.85 కోట్లతో హిందూ శ్మశానవాటికలో రక్షణ గోడ, సీసీ కాలువలు, మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. జెడ్సీ బి.రాము, కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, కూటమి నాయకులు ఐతి మధుబాబు, ఆంథోని శేఖర్, వి.సంజీవి తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది

పొట్టి శ్రీరాములు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న రవాణా శాఖ అధికారులు

మాధవధార, న్యూస్‌టుడే: ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని మరచిపోలేమని ఆయన చూపిన మార్గాన్ని ప్రతిఒక్కరూ అనుసరించాలని రవాణా శాఖ అధికారులు పేర్కొన్నారు. జిల్లా రవాణా కార్యాలయంలో సోమవారం పొట్టి శ్రీరాములు వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆర్టీఓ దేవి, వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆంధ్ర వైద్య కళాశాల్లో ఉప ప్రిన్సిపల్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, ప్రొఫెసర్లు పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు. జెడ్పీలో సీఈఓ నారాయణమూర్తి, అధికారులు పొట్టి శ్రీరాములు సేవలను కొనియాడారు.

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: నగర పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ శంఖబ్రత బాగ్చీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం నిరాహార దీక్ష చేసి తుది శ్వాస విడిచిన మహా పురుషుడు పొట్టి శ్రీరాములు అని కొనియాడారు.

విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఆర్.మంజుల, వైజాగ్ చేపలరేవు దరి బాలవికాస ఫౌండేషన్‌లో వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రకాశరావు పొట్టి శ్రీరాములు చిత్రపటాల వద్ద నివాళి అర్పించారు.

కార్పొరేషన్, న్యూస్‌టుడే: ప్రత్యేక తెలుగు రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసిన పొట్టి శ్రీరాములు తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. డీసీఆర్ శ్రీనివాసరావు, ప్రధాన వైద్యాధికారి ఈఎన్‌వీ నరేశ్‌కుమార్, డీడీహెచ్ ఎం.దామోదరరావు, వ్యయ పరిశీలకుడు వాసుదేవరెడ్డి, కార్యదర్శి బి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

అంజలి ఘటిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

ఆంధ్ర వైద్య కళాశాలలో..

జడ్పీ కార్యాలయంలో..

నివాళి అర్పిస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు, అధికారులు, సిబ్బంది

నేడు గోవా గవర్నర్ రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాడిసన్ బ్లూ హోటల్‌లో నేడు నిర్వహించనున్న విమానయాన విద్యానగరి(ఏవియేషన్ ఏరోస్పేస్ డిఫెన్స్ ఎడ్యుసిటీ) సమావేశంలో పాల్గొనేందుకు గోవా గవర్నర్ పి.అశోక్‌గజపతిరాజు మంగళవారం విశాఖ రానున్నారు. విజయనగరం నుంచి ఉదయం 10 గంటలకు రాడిసన్ బ్లూ హోటల్‌కు చేరుకుంటారు. ఇదే కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ఐటీశాఖ మంత్రి లోకేశ్ సోమవారం రాత్రే నగరానికి చేరుకున్నారు. కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుతో కలిసి మంత్రి లోకేశ్ పాల్గొననున్నారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

గురుద్వారా, న్యూస్‌టుడే: జీవీఎంసీ 24వ వార్డు గాంధీనగర్‌లోని డాక్టర్ రహంతుల్లా క్లినిక్‌లో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ రహంతుల్లా ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 6.30 నుంచి 8.30 గంటల వరకు థైరాయిడ్, మధుమేహం, యూరిక్ యాసిడ్, బీఎండీ, ఈసీజీ పరీక్షలు ఉచితంగా జరుపుతారని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ధనుర్మాస ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

మురళీనగర్, న్యూస్‌టుడే: ఎన్‌జీజీఓస్‌కాలనీ కప్పరాడలోని వైభవుడి దివ్యక్షేత్రంలో మంగళవారం నుంచి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సాయంత్రం 5 గంటలకు విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, అనంతరం ప్రత్యేక అర్చన, తిరుప్పావై సేవాకాలంలో భాగంగా పాశురవిన్నపం ఉంటుందని ఆలయ కార్యనిర్వహణాధికారి బండారు ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు.

యాత కులాన్ని ఎస్టీలో చేర్చాలి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: యాత కులాన్ని ఎస్టీలో చేర్చి రిజర్వేషన్ కల్పించాలని ఉత్తరాంధ్ర యాత సంక్షేమ అభివృద్ధి సేవా సంఘం అధ్యక్షుడు రాజుగౌడ్ డిమాండ్ చేశారు. జిల్లా కోర్టు కూడలిలోని గౌతు లచ్చన్న విగ్రహం వద్ద సోమవారం నిరసన తెలిపారు. యాత కులానికి అట్రాసిటీ యాక్ట్ అమలు చేయాలని, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇవ్వాలన్నారు. సంఘం ప్రతినిధులు గెద్దాడ రమేశ్, ఒడిసల సూరిబాబు పాల్గొన్నారు.

సీఐటీయూ మహాసభల విజయవంతానికి పిలుపు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: సీఐటీయూ 18వ అఖిల భారత మహాసభలకు ప్రజలు తరలిరావాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వీ కుమార్ పిలుపునిచ్చారు. సీఐటీయూ చేసిన పోరాటాలు, సాధించిన విజయాలతో కూడిన బ్యానర్లను సోమవారం జగదాంబకూడలి బస్‌స్టాప్ వద్ద ప్రదర్శనగా ఉంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 31 నుంచి జనవరి 4 తేదీ వరకు విశాఖలో మొట్టమొదటిసారిగా ఈ మహాసభలు జరుగుతున్నాయని ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్.జోగేశ్వరరావు, ఎం.సుబ్బారావు, వై.రాజు తదితరులు పాల్గొన్నారు.

జగదాంబ బస్‌స్టాప్ వద్ద ఉంచిన ఫ్లెక్సీలు

27 నుంచి ‘శ్రామిక ఉత్సవ్’ మేళా

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: సీఐటీయూ అఖిల భారత మహాసభలను పురస్కరించుకొని ఈనెల 27 నుంచి జనవరి 2వ తేదీ వరకు బీచ్‌రోడ్డులో ‘శ్రామిక ఉత్సవ్’ మేళా నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం జగదాంబ కూడలి వద్దగల సీఐటీయూ కార్యాలయంలో మేళాకు సంబంధించిన గోడపత్రికను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మేళాలో బుక్ ఫెస్టివల్, ఎగ్జిబిషన్, ఆర్ట్ ఎగ్జిబిషన్, కార్టూన్ ప్రదర్శన, సాహితీ వేదిక, షార్ట్‌ఫిల్మ్ ప్రదర్శనలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఉత్సవాలకు సినీ ప్రముఖులు ప్రకాశ్‌రాజ్, గోరేటి వెంకన్న, సుద్దాల అశోక్, మాదాల రవి, రోహిణి, రాజేంద్ర ప్రసాద్, రాజమురుగన్ హాజరవుతారని తెలిపారు. సమావేశంలో నాయకులు మంగరాజు, అనిల్‌కుమార్, ఆర్‌కేఎస్‌వీ కుమార్ పాల్గొన్నారు.

గోడపత్రికలను విడుదల చేస్తున్న ఎ.అజశర్మ, సీఐటీయూ ప్రతినిధులు

‘చిరస్మరణీయులు మారెడ్ల సత్యనారాయణ’

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ప్రేమ సమాజాన్ని స్థాపించిన మారెడ్ల సత్యనారాయణని చిరస్మరణీయులుగా మిగిలారని ప్రేమసమాజం ఉపాధ్యక్షుడు కె.నరసింహమూర్తి కొనియాడారు. డాబాగార్డెన్స్‌లోని ప్రేమ సమాజంలో మారెడ్ల సత్యనారాయణ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ ఉపాధ్యక్షులు కె.నరసింహమూర్తి, కార్యదర్శి మోహన్‌రావు, మారెడ్ల సత్యనారాయణ కుటుంబ సభ్యులు సత్యలీల తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలనే మానవత్వంతో ప్రేమ సమాజాన్ని స్థాపించారన్నారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు మట్టపల్లి హనుమంతరావు, ఎస్.నాగేశ్వరరావు, శ్రీరంగం దివాకర్, పి.వెంకట రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సత్యదేవుని నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం

దాతకు నిత్యాన్నదాన పత్రాన్ని అందిస్తున్న ఆలయ అధికారి

అన్నవరం, న్యూస్‌టుడే : కాకినాడ జిల్లా అన్నవరం దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తురాలు రూ.లక్ష విరాళాన్ని సోమవారం అందించారు. విశాఖపట్నం చెందిన ఎల్.సత్య కీర్తి ఈ విరాళాన్ని తన కుటుంబసభ్యులతో కలిసి ఇచ్చారు. దాతకు నిత్యాన్నదాన పత్రాన్ని సీనియర్ అసిస్టెంట్ గణపతి అందించి సత్యదేవుని ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు.

ఐఐఎంవీకి మూడు పీఆర్‌ఎస్‌ఐ పురస్కారాలు

ఆనందపురం, న్యూస్‌టుడే: పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఆర్‌ఎస్‌ఐ) 2025 ఏడాదికి గాను ప్రకటించిన అవార్డుల్లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం(ఐఐఎంవీ) మూడు జాతీయ పురస్కారాలు సాధించినట్లు ఐఐఎంవీ డైరెక్టర్ డా.చంద్రశేఖర్ వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం డెహ్రాడూన్‌లో సంబంధిత సంస్థ నిర్వహించిన జాతీయ అవార్డుల ప్రదానోత్సవంలో ఉత్తరాఖండ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ రీతు ఖండూరి భూషణ్, రాజ్యసభ సభ్యుడు రమేష్ పోఖ్రియాల్ చేతుల మీదుగా సంబంధిత పురస్కారాలు అందుకున్నట్లు పేర్కొన్నారు. ఐఐఎంవీ తరపున ఎం.ఎస్.సుబ్రహ్మణ్యంకు ఉత్తమ నైపుణ్యాభివృద్ధి విభాగంలో మొదటి బహుమతి, ఈ-న్యూస్‌లెటర్ విభాగంలో రెండో బహుమతి, డిజిటల్ కమ్యూనికేషన్, సోషల్ మీడియా వినియోగంలో మూడో బహుమతి సాధించి సంబంధిత పురస్కారాలు అందుకున్నట్లు డా.చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఒకే ఏడాదిలో ఐఐఎంవీకి మూడు పీఆర్‌ఎస్‌ఐ పురస్కారాలు రావడం సంస్థకు గర్వకారణమన్నారు.

అతిథుల నుంచి అవార్డు అందుకుంటున్న ఎం.ఎస్.సుబ్రహ్మణ్యం

పలు రైళ్ల గమ్యాల కుదింపు.. మరికొన్ని దారి మళ్లింపు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: తూ.కో రైల్వే వాల్తేర్ డివిజన్‌లో భద్రతా పరమైన ఆధునికీకరణ పనుల చేపడుతున్న నేపథ్యంలో పలు రైళ్ల గమ్యాలను కుదించడంతో పాటు మరికొన్ని రైళ్లను దారి మళ్లించామని వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ★ ఈనెల 16, 17, 18, 19, 20, 21, 26, 27 తేదీల్లో విశాఖ-కిరండూల్ రైలు దంతెవాడ వరకు, ఈనెల 17, 18, 19, 20, 21, 22, 26, 27, 28 తేదీల్లో కిరండూల్-విశాఖ రైలు దంతెవాడ నుంచి రాకపోకలు సాగించనున్నట్లు తెలిపారు. ★ విజయవాడ - రాజమహేంద్రవరం సెక్షన్‌లో నాన్ ఇంటర్‌లాకింగ్ పనులు చేపట్టనున్నందున ఈ నెల 17న ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ - షాలిమార్(02842), ఈనెల 16న ఎస్ఎంవీటీ బెంగళూర్-నరంజి(06559), ఎర్నాకుళం-పట్నా(22643), డిసెంబర్ 22న ముజాఫర్‌పూర్-ఎస్ఎంవీటీ బెంగళూర్(15228), గువాహటి-ఎస్ఎంవీటీ బెంగళూర్(12510), ఈ నెల 23న ఎస్ఎంవీటీ బెంగళూర్-హటియా(12836) రైళ్లు ఆయా తేదీల్లో విజయవాడ-గుడివాడ-నిడదవోలు మీదుగా దారి మళ్లించి నడపనున్నట్లు తెలిపారు.

కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు

డాబాగార్డెన్స్‌లో ఆక్రమణలు తొలగిస్తున్న కార్మికులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగరంలో నడక మార్గాలు, రహదారులను ఆక్రమించి నిర్మించిన దుకాణాల తొలగింపును జీవీఎంసీ పట్టణ ప్రణాళికాధికారులు సోమవారం కొనసాగించారు. జీవీఎంసీ పరిధిలో మొత్తం 402 దుకాణాలను తొలగించినట్లు ప్రధాన పట్టణ ప్రణాళికాధికారి ఎ.ప్రభాకర్ తెలిపారు. తిమ్మాపురం నుంచి భీమిలి వరకు 12, కారు షెడ్డు కూడలి నుంచి పీఎంపాలెం వరకు 43, ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి గురుద్వారా వరకు, శంకరమఠం, డైమండ్ పార్కు, అక్కయ్యపాలెం, దొండపర్తి పరిసరాల్లో 98, జోన్-4లో 52, జోన్-5లో 40, జోన్-6 పరిధిలో 128 దుకాణాలు తొలగించామన్నారు.

విజేత క్రీడాకారులకు అభినందన

సీతంపేట, న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఇటీవల నిర్వహించిన అంతర్ కళాశాల క్రీడా పోటీల్లో బాస్కెట్‌బాల్‌లో మూడో స్థానంలో నిలిచిన క్రీడాకారిణులకు, పురుషుల బ్యాడ్మింటన్ పోటీల్లో రెండో స్థానంలో నిలిచిన లంకపల్లి బుల్లయ్య కళాశాల విద్యార్థులను కరస్పాండెంట్ డా.జి.మధుకుమార్ సోమవారం అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జి.ఎస్.కె.చక్రవర్తి, వ్యాయామ విద్య సంచాలకులు వై.శ్రీనివాసరావు, బి.ఆర్.ఎస్.లక్ష్మణ రెడ్డి అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

కళాశాల కార్యదర్శి జి.మధుకుమార్‌తో క్రీడాకారులు

ఆటో టైర్లు చోరీ.. దొంగకు రిమాండ్

మాధవధార, న్యూస్‌టుడే: గత కొన్ని రోజులుగా కంచరపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో రాత్రి సమయాల్లో పార్కింగ్ చేసిన ఆటో చక్రాలు, బ్యాటరీలు దొంగలిస్తున్న వ్యక్తిని కంచరపాలెం క్రైం పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మల్కాపురంలో నివాసముంటున్న కె.అప్పలనాయుడు ఆటో డ్రైవర్. ఇతను రాత్రి సమయాల్లో రహదారులు వీధుల్లో పార్కింగ్ చేసిన ఆటోల చక్రాలను, బ్యాటరీలను దొంగలిస్తూ విక్రయిస్తుంటాడు. కంచరపాలెం స్టేషన్ పరిధిలో గత కొంత కాలంగా బాధితుల నుంచి ఫిర్యాదులు రావడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. నిఘా పెట్టి నిందితుడిని పట్టుకొని రిమాండ్‌కు తరలించారు. అతని నుంచి రూ.లక్ష విలువ చేసే 20 ఆటో టైర్లు, 4 బ్యాటరీలు స్వాధీనం చేసుకున్నారు.

నిందితుడు నుంచి స్వాధీనం చేసుకున్న టైర్లు, బ్యాటరీలతో కంచరపాలెం క్రైం పోలీసులు

ఐజాక్ సేవలు చిరస్మరణీయం

మురళీనగర్, న్యూస్‌టుడే: వాకర్స్ ఇంటర్నేషనల్ సెక్రటరీ జనరల్‌గా వాకర్స్‌కు మహోన్నత సేవలందించిన శీలం ఐజాక్ అకాల మృతి తమనెంతో కలచివేసిందని ఆయన లేని లోటు ఎవరూ తీర్చలేనిదని వనితా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు పి.ప్రభావతి పేర్కొన్నారు. క్లబ్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సంతాప సభలో సభ్యులు ప్రమీలారావు, జి.మంగాదేవి, శిరీషలత, చదువుల పద్మావతి, సి.హెచ్.జ్యోతి, ఎం.జయ, భానుమతి, బేబీ తదితరులు పాల్గొన్నారు.

ఐజాక్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న వనితా వాకర్స్ క్లబ్ సభ్యులు

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అమలాపురం బ్రాంచ్, అమలాపురం, తూర్పు గోదావరి జిల్లా
అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన
SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.
టు, ఋణగ్రహీత'ల చిరునామా: మెస్సర్స్ ఇఆర్‌ఆర్ కన్‌స్ట్రక్షన్స్, డి.నెం.3-1-57/1, మెట్ల రామ్‌జీ కాంప్లెక్స్, సినిమా రోడ్డు, అమలాపురం, తూర్పుగోదావరి జిల్లా. మేనేజింగ్ పార్ట్నర్స్: 1. శ్రీ గణేశుల రాజారావు, తండ్రి : సత్యం, డి.నెం. 1-23/2, నడిపూడి, అమలాపురం మండలం, తూర్పుగోదావరి జిల్లా. 2. శ్రీమతి చేపూరి రాగ సుధ, భర్త: శ్రీనివాసరావు, డి.నెం. [illegible]
తేది: 12-11-2025
ప్రదేశం: అమలాపురం
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్రమంత్రి లోకేశ్ సోమవారం రాత్రి విశాఖకు చేరుకోగా ఎమ్మెల్యేలు పల్లా, గణబాబు, తదితరులు స్వాగతం పలికారు. – న్యూస్‌టుడే, గోపాలపట్నం

రోలర్ స్కేటింగ్‌లో కాంస్య పతకం

గాజువాక, న్యూస్‌టుడే: నగరంలో ఈనెల 5 నుంచి 15వ తేదీ వరకు జరిగిన రోలర్ స్కేటింగ్ పోటీల్లో గాజువాక గొంతెనవానిపాలేనికి చెందిన **కె.భానుప్రకాశ్** (7వ తరగతి) కాంస్య పతకం సాధించాడు. ఈ సందర్భంగా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కరణంరెడ్డి నర్సింగరావు అభినందించారు.

గాజువాక

• గాజువాక • విశాఖ పశ్చిమం

గ్రంథాలయ నిర్మాణానికి భూమి పూజ

మల్కాపురం, న్యూస్‌టుడే : మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాల పీఎంశ్రీ పథకానికి ఎంపికైంది. ఈ పథకంలో భాగంగా మంజూరైన రూ. 25 లక్షలతో నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం. అరుణకుమారి, పాఠశాల కమిటీ ఛైర్మన్ మాధురి, తెదేపా రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టరు మజ్జి సోమేష్, తెదేపా 61వ వార్డు అధ్యక్షురాలు సర్వసిద్ధి శ్రీలక్ష్మీ, చంద్రమౌళి, పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

భూమిపూజలో పాల్గొన్న కూటమి నాయకులు, స్కూల్ కమిటీ సభ్యులు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 65వ వార్డు భానోజీతోట, సంజీవకాలనీ, 70వ వార్డు ఎల్‌వీనగర్, చుట్టుపక్క కాలనీల్లో కుళాయినీరు వేళకు రావడం లేదు. ఒక సమయం లేకుండా నీళ్లు వదులుతున్నారు. – శంకరరావు, ప్రతాపరావు, బీసీరోడ్డు, – సురేష్, 70వ వార్డు ✔: పంపు ఆపరేటర్లకు తగిన ఆదేశాలిచ్చాం. –కేదార్‌నాథ్, ఏఈ

గోపాలపట్నం, న్యూస్‌టుడే : ?: జీవీఎంసీ 52వ వార్డు పాతకరాసలో కాల్వలో పూడికలు తీయడం లేదు. – నాయుడు, పాతకరాస ✔: ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపడతాం.– మూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

?: జీవీఎంసీ 90వ వార్డు కాకానినగర్-విమాన్‌నగర్ రోడ్డును నిర్మించకుండా అసంపూర్తిగా వదిలేశారు. – శేఖర్, విమాన్‌నగర్ ✔: రోడ్ల మరమ్మతులు చేపడతాం. – వెంకటలక్ష్మి, పనుల విభాగం డీఈ.

మ్యాపింగ్ అంతంతమాత్రమే.. ఇప్పటికి 20 శాతమే పూర్తి

గోపాలపట్నం, న్యూస్‌టుడే:

'గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు, నగరాలకు వలసలు వెళ్లిన వారు.. పెళ్లయిన యువతులు, రెండు, మూడు నియోజకవర్గాల్లో ఓటుహక్కు కలిగి ఉన్నవారు.. మృతులు' ఇలాంటి వివరాలన్నీ సేకరించి ఒకరికి.. ఒక చోటే ఓటు హక్కు ఉండేలా చూసేందుకు ఎన్నికల సంఘం మ్యాపింగ్ ప్రక్రియను చేపట్టింది. దీనికోసం బీఎల్వోలు క్షేత్రస్థాయిలో పోలింగ్ కేంద్రాల వారీగా ఇంటింటికీ వెళ్లి జాబితాల్లోని ఓటర్ల వివరాలు మ్యాపింగ్ చేయాల్సి ఉంటుంది. 2026 జనవరి పూర్తిస్థాయిలో ఈ ప్రక్రియ పూర్తి చేయాలన్నది ఎన్నికల సంఘం ఆదేశం. కానీ పశ్చిమ నియోజకవర్గంలో ఈ మ్యాపింగ్ ఇప్పటికి 20 శాతం మాత్రమే పూర్తయింది.

తప్పులకు ఆస్కారం లేకుండా.. బోగస్ ఓట్లు, మృతుల పేర్లను తొలగించేందుకు బీఎల్వోలు క్షేత్రస్థాయికి వెళ్తేనే వాస్తవాలు తెలుస్తాయి. కానీ చాలామంది 2002, 2025కు సంబంధించి ఓటరు జాబితాలను ముందుపెట్టుకుని వాటిలో పేర్లు సరిగా ఉంటే మ్యాపింగ్ చేస్తున్నారని, అలాగే ఇంటి పేర్లు ఆధారంగా ఇష్టానుసారంగా మ్యాపింగ్ చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. దీనివల్ల జాబితాలో కొత్త తప్పులు చోటుచేసుకునే ఆస్కారం ఉంది.

ప్రక్రియ వేగవంతం చేయాలంటూ బీఎల్వోలతో సమావేశమైన అధికారులు

✦ గతంలో ఓ ప్రాంతంలో ఓటర్లుగా నమోదైన వారు. ప్రస్తుతం ఆ చిరునామాలో ఉన్నారో లేదో క్షేత్రస్థాయికి వెళ్తేనే తెలుస్తుంది. ఇంటికి వెళ్లకుంటే స్థానికేతరులకు ఓటుహక్కు కల్పించినట్లవుతుంది.

✦ ఈఆర్వోలు, ఏఈఆర్వోలు ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని.. ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారే తప్ప నిజంగా బీఎల్వోలు ఇంటింటికీ తిరిగి ఓటరు జాబితాను ప్రక్షాళన చేస్తున్నారా లేదా అని క్షేత్రస్థాయిలో పరిశీలించడం లేదని సమాచారం.

ఇంటింటికీ వెళ్లకుండానే.. పశ్చిమ నియోజకవర్గంలో 72 మందికిపైగా బీఎల్వోలు ఉన్నారు. వీరంతా ఇంటింటికి తిరుగుతున్నారా లేదా అని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ ఉండటం లేదు. దీంతో ఓటర్ల జాబితా ప్రక్షాళన సజావుగా ముందుకు సాగడం లేదు. బీఎల్వోలు ఓటరు ప్రక్షాళనపై నిర్లక్ష్యం వహిస్తే షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని ఈఆర్వోలు, ఏఈఆర్వోలు ఆదేశాలు జారీచేస్తున్నా అనుకున్న స్పందన లేదు.

త్వరితగతిన పూర్తి ఓటరు జాబితా ప్రక్షాళన మ్యాపింగ్ త్వరితగతిన పూర్తయ్యేలా బీఎల్వోలకు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నాం. ఇప్పటివరకు 20 శాతం పూర్తిచేస్తాం. సెలవు రోజుల్లో కూడా మ్యాపింగ్ ప్రక్రియ చేపట్టాలని సూచించాం.

– సీహెచ్.వి.రమేశ్, గోపాలపట్నం మండల తహసీల్దార్

పశ్చిమ నియోజకవర్గంలో ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ ఇలా..	మహిళా ఓటర్లు	పురుష ఓటర్లు	ఇతరులు	మొత్తం	మ్యాపింగ్ పూర్తయింది
	1,08,661	1,05,387	11	2,14,059	45,392

ఘనంగా జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవం

ఇంధన సంరక్షణ విభాగానికి బహుమతి అందజేస్తున్న అధికారులు

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారంలో జాతీయ ఇంధన సంరక్షణ దినోత్సవాన్ని ఉక్కు లెర్నింగ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆడిటోరియంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉక్కు ఇన్‌ఛార్జి సీఎండీ ఎ.కె.సక్సేనా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అన్ని విభాగాల్లో ఇంధన వినియోగాన్ని తగ్గించడం ద్వారా ఖర్చులు నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఏడాదికి సీఐఐ ఎనర్జీ ఎఫిషియెంట్ యూనిట్ పురస్కారం గెలుచుకున్నందుకు విశాఖ ఉక్కు కుటుంబాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఇంధన సంరక్షణలో ఉత్తమ ప్రతిభకనబరిచిన విభాగాలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ఇంధన పొదుపుపై ప్రదర్శించిన నాటకం ఆహూతులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో డైరెక్టర్లు జి.వి.ఎన్.ప్రసాద్, డాక్టర్ సలీం జి.పురుషోత్తమన్, వినయ్ కుమార్, సీజీయం(వర్క్స్)ఇన్‌ఛార్జి ఆర్.మెహంతి, తదితరులు పాల్గొన్నారు.

బంగారు పతకం కైవసం

మల్కాపురం, న్యూస్‌టుడే : బాపట్లలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో ఈనెల 13, 14 తేదీల్లో నిర్వహించిన మాస్టర్ అథ్లెటిక్స్ పరుగు పోటీల్లో కనకరాజు(73) 100, 200, 400 మీటర్ల విభాగాల్లో బంగారు పతకాలను సాధించారు. కనకరాజు క్రీడా స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సర్వేశ్వరరావు అన్నారు.

నిర్వాహకుల చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకుంటున్న కనకరాజు

అంగన్‌వాడీ సహాయకులకు కాల్‌లెటర్లు పంపిణీ

గాజువాక, న్యూస్‌టుడే: పెదగంట్యాడ ప్రాంత అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న సహాయకుల పోస్టుల భర్తీకి ఐసీడీఎస్ అధికారులు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా కొంగపాలెం, యాతపాలెం, గొడ్డువానిపాలెం, దల్లివానిపాలెం, వియ్యపువానిపాలెం, అంబేడ్కర్ కాలనీలో సహాయకుల పోస్టులకు సోమవారం కాల్‌లెటర్లను అధికారులు పెదగంట్యాడలో అందజేశారు. ఈనెల 17న జిల్లా అర్బన్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు హాజరుకావల్సి ఉంటుందన్నారు.

నేటి నుంచి ధనుర్మాసోత్సవాలు

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి పరిధి శాంతినగర్ కాలనీలోని శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం నుంచి ధనుర్మాసోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా నెల రోజుల పాటు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

కరపత్రాల ఆవిష్కరణ

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ఈనెల 16 నుంచి నెలరోజులపాటు వాడకొండ గరుడాద్రి వైభవ వెంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించనున్న ధనుర్మాసోత్సవాల కరపత్రాలను సోమవారం ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, చైర్మన్ దొడ్డి రమణ, ప్రధానార్చకులు ఎం.బాస్కరాచార్యులు ఆవిష్కరించారు. సుదర్శన నర్సింహ హోమంతో వేడుకలు ప్రారంభమవుతాయన్నారు.

ఉక్కు విశ్రాంత ఉద్యోగులకు సత్కారం

అగనంపూడి, న్యూస్‌టుడే : ఉక్కులో పని చేసి జీవిత పదవీ విరమణ చేసిన ఉద్యోగులను స్థానిక శ్రీ భావనారుషి మార్కండేయ సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సత్కరించారు. అగనంపూడికి చెందిన విశ్రాంత ఉక్కు ఉద్యోగులు పి.శ్రీనివాసరావు, పి.రామకృష్ణ, గుదె సుశీలగజేంద్రరావు దంపతులను సన్మానించారు. సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

పాడె మోసి.. తండ్రి రుణం తీర్చి..

యల్లపు విష్ణుమూర్తి (పాతచిత్రం)

తండ్రి పాడెను మోస్తున్న కుమార్తెలు

విశాఖపట్నం (కరాస), న్యూస్‌టుడే : తమను ఎంతో అల్లారు ముద్దుగా పెంచి పెద్దచేసిన తండ్రి కన్నుమూయడంతో తండ్రి పై ఉన్న ప్రేమతో ఆ కూతుళ్లే కొడుకులై అతని అంత్యక్రియలు నిర్వహించారు. స్వయంగా పాడె మోసి కొడుకులు లేని లోటును భర్తీచేశారు. విశాఖ నగరంలోని 56వ వార్డు, దుర్గానగర్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. విశాఖ పోర్టు ట్రస్ట్ విశ్రాంత ఉద్యోగి యల్లపు విష్ణుమూర్తి(82) అనారోగ్యంతో మృతిచెందారు. ఆయనకు కొడుకులు లేకపోవడంతో ఐదుగురు కుమార్తెలు లక్ష్మీకాంతం, వెంకటరత్నం, నాగవేణి, నూకరత్నం, భానుమతిలు స్వయంగా పాడెను మోసి కొడుకు లేని లోటును తీర్చారు. పెద్ద మనవడు చందు తల కొరివిపెట్టారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

నృత్యం చేస్తున్న కేవీ చిన్నారులు

కరాస, న్యూస్‌టుడే : జీవీఎంసీ 104 ఏరియా, శ్రీవిజయనగర్, కేంద్రీయ విద్యాలయ నెం-2లో 63వ స్థాపక దినోత్సవాన్ని పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు సోమవారం జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఆట, పాటలతో అలరించారు. కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ పెంటకోట అజయ్‌బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్కాపురం, న్యూస్‌టుడే : మల్కాపురం పరిధి నౌసేనాబాగ్ పీఎంశ్రీ కేంద్రీయ విద్యాలయం-1లో ప్రిన్సిపల్ సుధీర్‌కుమార్ ఆధ్వర్యంలో కేవీ 62వ వార్షికోత్సవాన్ని సందడిగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

నౌసేనాబాగ్ పీఎంశ్రీ కేవీ-1లో ఆకట్టుకున్న విద్యార్థిని నృత్య ప్రదర్శన

కలెక్టర్ చర్యలపై హర్షం

కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలుపుతున్న నిర్వాసితులు

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి ప్రాంతంలో ఉక్కు యాజమాన్యానికి చెందిన భూముల పరిరక్షణ చర్యలు తీసుకున్న విశాఖ జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్‌ను స్థానిక నిర్వాసితులు నగరంలో కలిసి అభినందించారు. కొండయ్యవలస కాలనీలో ఒక వ్యక్తి ఉక్కు యాజమాన్యానికి చెందిన భూములను ఆక్రమించగా స్థానికులు ఫిర్యాదు చేయడంలో జిల్లా కలెక్టరు స్పందించారు. తక్షణ చర్యలకు ఆదేశాలు జారీచేసి సంబంధిత భూమిలో హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయించారు. స్థానిక సహ కార్యకర్త పట్టా రామఅప్పారావు, పి.వసంత్, ఎన్.రమేష్‌లు పాల్గొన్నారు.

కిశోర బాలికలకు అవగాహన

గాజువాక, న్యూస్‌టుడే: కిశోర బాలికల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తగిన కృషి చేయాలని పలువురు వక్తలు సూచించారు. వుడాకాలనీ ఆదర్శ పాఠశాలలో సోమవారం కిశోర బాలికల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పెదగంట్యాడ ఎంఈఓ శ్రీనివాసరావు, ఐసీడీఎస్ పీఓ నీలవేణి మాట్లాడుతూ.. 11 నుంచి 18 ఏళ్ల బాలికల్లో మంచి ప్రవర్తనకు ఉపాధ్యాయులు తగిన కృషిచేయాలని సూచించారు. కార్యక్రమం బోచర్లను ఆవిష్కరించారు. పాఠశాల సూపరింటెండెంట్ ప్రభ తదితరులు పాల్గొన్నారు.

బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు

బాక్సింగ్ ఓవరాల్ ఛాంపియన్‌గా విశాఖ

కోచ్ కె.శ్రీనివాసరావును సత్కరిస్తున్న సిటీ డీసీపీ దామోదర్

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3)న్యూస్‌టుడే: విజయవాడలో ఈనెల 12 నుంచి 14 వరకూ జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 9వ ఎలైట్ ఛాంపియన్ షిప్ పోటీల్లో విశాఖపట్నం ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్నట్టు రాష్ట్ర సంఘ కోశాధికారి, విశాఖ ఉక్కు క్రీడా విభాగం బాక్సింగ్ కోచ్ కె.శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాసరావును విజయవాడ సిటీ డీసీపీ దామోదర్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు, కార్యదర్శి పి.మధుసూదనరావు, కోగంటి సత్యనారాయణ, పాల్గొన్నారు.

ఉక్కు ఉద్యోగుల వేతనాలు తక్షణం చెల్లించాలి

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3), న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు ఉద్యోగుల వేతనాలు తక్షణమే చెల్లించాలని సిటూ గౌరవ అధ్యక్షులు ఎం.జగ్గునాయుడు ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సిటూ ఆధ్వర్యంలో సోమవారం ఉక్కు ప్రధాన పరిపాలన భవనం కూడలిలో జరిగిన ధర్నా కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ.. ఉత్పత్తి ఆధారంగా జీతాలు చెల్లించాలన్న ఉత్తర్వులను తక్షణమే రద్దు చేయాలన్నారు. ఉక్కు ఇన్‌ఛార్జి సీఎండీపై సీబీఐ విచారణ చేయాలని, ఉత్పత్తికి అవసరమైన ముడిసరకును సక్రమంగా అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు జె.అయోధ్యరామ్, యు.రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న జె.అయోధ్యరామ్

వైకాపా నాయకుల బైక్ ర్యాలీ

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జీవీఎంసీ 68వ వార్డు వైకాపా నాయకులు సోమవారం బైక ర్యాలీ నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు వైకాపా నాయకులు గుడివాడ లతీశ్, సంగ్రాన నూకరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆటో బ్యాటరీల చోరీ.. రౌడీషీటర్ అరెస్టు

గాజువాక, న్యూస్‌టుడే: ఆటోల బ్యాటరీలు, స్కూటీలను తస్కరిస్తూ తప్పించుకు తిరుగుతున్న ప్రధాన నిందితుడు, రౌడీషీటర్ కె.సతీశ్(25)ను గాజువాక క్రైం పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. సీఐ కె.శ్రీనివాసరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఈనెల 11న గాజువాకలో ఒక ఆటోరిక్షా నుంచి బ్యాటరీ చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. విచారణ జరిపిన క్రైం సిబ్బంది పెదగంట్యాడ దయాల్‌నగర్‌కు చెందిన రౌడీషీటర్ కె.సతీశ్ ఈ చోరీకి పాల్పడ్డట్లు గుర్తించారు. నిందితుడు కొత్తగాజువాక, మర్రిపాలెంలో ఆటోల బ్యాటరీలు, గోపాలపట్నంలో ఒక స్కూటీని కూడా దొంగతనం చేసినట్లు తేల్చారు. అతని నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు. క్రైం సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్ఐ మన్మథరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పారిశ్రామిక ప్రాంతంలో యువతి ఆత్మహత్య

సింధియా, న్యూస్‌టుడే : పారిశ్రామిక ప్రాంతం 59వ వార్డు హిమాచల్‌నగర్‌లో ఓ యువతి ఆత్మహత్యకు పాల్పడింది. దీనికి సంబంధించి గాజువాక పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హిమాచల్‌నగర్‌కు చెందిన యువతి స్థానికంగానే ఓ షాపులో పని చేస్తోంది. ఆమెకు ఇటీవలే పెళ్లి కుదిరింది. అయితే ఈనెల 14వ తేదీ రాత్రి ఇంట్లోనే ఆత్మహత్యకు పాల్పడింది. ఈ కేసుని సీఐ పార్థసారథి పర్యవేక్షణలో సిబ్బంది దర్యాప్తు చేస్తున్నారు.

వాహనచోదకులు జాగ్రత్తలు పాటించాలి

గోపాలపట్నం, న్యూస్‌టుడే: రోడ్డు భద్రత ప్రమాణాలు తప్పనిసరిగా చోదకులు పాటించాలని గోపాలపట్నం ట్రాఫిక్ సీఐ సురేశ్, ఎస్సై ఆర్.సూరిబాబు అన్నారు. సోమవారం స్టేషన్ పరిధిలోని గోపాలపట్నం, అడివివరం, సింహాచలం, గోశాల పరిసర ప్రాంతాల్లో చోదకులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు.

హ్యాకథాన్‌లో విజ్ఞాన్ విద్యార్థుల ప్రతిభ

కూర్మన్నపాలెం(దువ్వాడ), న్యూస్‌టుడే : స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2025 గ్రాండ్ ఫినాలే (హార్డ్‌వేర్ ఎడిషన్)లో దువ్వాడ విజ్ఞాన్ ఫార్మసీ టెక్నాలజీ కళాశాల విద్యార్థుల జట్టు మరో జట్టుతో కలిసి ప్రథమ బహుమతి సాధించింది. ఈనెల 8 నుంచి 12 వరకు ఏఐసీటీఈ, విద్యా మంత్రిత్వశాఖ ఇన్నోవేషన్ సెల్ సంయుక్తంగా చెన్నైలోని చెన్నై ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నోడల్ సెంటర్‌లో 'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2025 గ్రాండ్ ఫినాలే పోటీలు నిర్వహించాయి. నిర్వాహకులు ప్రకటించిన రూ.1.5 లక్షల నగదు బహుమతి విజేత జట్టు సంయుక్తంగా పంచుకున్నాయి. సోమవారం కళాశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో జట్టు సభ్యులను కళాశాల ప్రిన్సిపల్ వై.శ్రీనివాసరావు అభినందించారు. డీన్ కె.శ్రీదేవిరంజిత, విభాగాధిపతి ఎం.నాగభారతి తదితరులు పాల్గొన్నారు.

ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులకు చెక్కు అందజేస్తున్న నిర్వాహకులు

అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి : ఎమ్మెల్యే

గాజువాక, న్యూస్‌టుడే : అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి కూటమి ప్రభుత్వం కట్టుబడిఉందని, ప్రతి కేంద్రానికి సొంతభవనం సమకూర్చడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం గాజువాక క్యాంపు కార్యాలయంలో అంగన్‌వాడీలకు మొబైల్ ఫోన్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గాజువాకలో 113 అంగన్‌వాడీల్లో సుమారు రూ. 12,500 విలువ చేసే ఫోన్లను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఐసీడీఎస్ పీడీ నీలవేణి, తెదేపా సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, తెలుగు మహిళ అధ్యక్షురాలు గొల్లవిల్లి కనకభవానీ, మార్కెటింగ్ డైరెక్టర్ సూర్ణంపూడి రాంబాయి, బీసీసెల్ అధ్యక్షుడు తమిరె శివప్రసాద్, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తలకు ఫోన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

ఐఐఎంవీకి మూడు పీఆర్ఎస్ఐ పురస్కారాలు

ఆనందపురం, న్యూస్‌టుడే: పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీఆర్ఎస్ఐ) 2025 ఏడాదికి గాను ప్రకటించిన అవార్డుల్లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విశాఖపట్నం(ఐఐఎంవీ) మూడు జాతీయ పురస్కారాలు సాధించినట్లు ఐఐఎంవీ డైరెక్టర్ డా. చంద్రశేఖర్ వెల్లడించారు. ఈ మేరకు ఆదివారం దెహ్రాదూన్‌లో సంబంధిత సంస్థ నిర్వహించిన జాతీయ అవార్డుల ప్రదానోత్సవంలో ఉత్తరాఖండ్ రాష్ట్ర శాసన సభ స్పీకర్ రీతు ఖండూరి భూషణ్, రాజ్యసభ సభ్యుడు రమేష్ పోఖ్రియాల్ చేతుల మీదుగా సంబంధిత పురస్కారాలు అందుకున్నట్లు పేర్కొన్నారు. ఐఐఎంవీ తరపున ఎం.ఎస్.సుబ్రహ్మణ్యంకు ఉత్తమ నైపుణ్యాభివృద్ధి విభాగంలో మొదటి బహుమతి, ఈ-న్యూస్‌లెటర్ విభాగంలో రెండో బహుమతి, డిజిటల్ కమ్యూనికేషన్, సోషల్ మీడియా వినియోగంలో మూడో బహుమతి సాధించి సంబంధిత పురస్కారాలు అందుకున్నట్లు డా.చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఒకే ఏడాదిలో ఐఐఎంవీకి మూడు పీఆర్ఎస్ఐ పురస్కారాలు రావడం సంస్థకు గర్వకారణమన్నారు.

కూటమి ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ఉచిత విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు అన్నారు. గోపాలపట్నం జిల్లా పరిషత్ బాలుర, బాలికోన్నత పాఠశాలలో సుమారు రూ.44 లక్షల సమగ్రశిక్ష నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను ఆయన సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు స్వర్ణలత, వేణుగోపాల్, వార్డు ఇన్‌ఛార్జి దాడి రమేశ్‌నాయుడు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పాఠశాల అదనపు తరగతి గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

కోటి సంతకాల సేకరణ ఓ డ్రామా: ఎమ్మెల్యే గణబాబు.. ప్రభుత్వ మెడికల్ సీట్లను ప్రైవేటీకరించింది జగన్ పాలనలోనే అని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు ధ్వజమెత్తారు. ప్రైవేట్, ప్రభుత్వ భాగస్వామ్యంతో (పీపీపీ) వైద్యకళాశాలలు నిర్మించి, పేద విద్యార్థులకు వైద్యవిద్యలో అవకాశాలు పెంచే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చర్యలు చేపడుతున్నారన్నారు. పీపీపీ విధానంలో అదనంగా సీట్లు పెరుగుతాయన్నారు. కోటి సంతకాల సేకరణ అంతా జగన్ ముఠా హైడ్రామా అన్నారు. కార్పొరేటర్ బొమ్మిడి రమణ, కొత్తపాలెం పీఏసీఎస్ ఛైర్మన్ బొడ్డేటి విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

రద్దీ నివారణకు చర్యలేవి? ఫోకస్

గాజువాక, న్యూస్‌టుడే : సరైన సిగ్నలింగ్ వ్యవస్థలేక తరచూ ట్రాఫిక్ చిక్కుల మధ్య గాజువాకలోని పలు కూడళ్లు కునారిల్లుతున్నాయి. రోజూ ఉదయం, సాయంత్రం వాహనదారులు రాకపోకలు సాగించడానికి ఇబ్బందిపడుతున్నారు. ముఖ్యంగా కొత్తగాజువాక బీసీరోడ్డు కూడలి, సినిమాహాలు సెంటరు, పాతగాజువాక వుడారోడ్డు రద్దీకి చిరునామాగా నిలిచాయి. బీసీరోడ్డు కూడలిలో ఎట్నుంచి ఏ వాహనం వస్తుందో అర్థంగాని పరిస్థితి ఉంటే, సినిమాహాలు సెంటర్, వుడా సెంటర్లోనూ ట్రాఫిక్ చక్రబంధం నుంచి బయటపడటానికి ఆపసోపాలు పడుతున్నారు. బీటు కానిస్టేబుళ్లు ఎంతలా ట్రాఫిక్‌ను కంట్రోల్ చేస్తున్నా పరిస్థితిలో మార్పు రావడంలేదు. పెరుగుతున్న రద్దీ దృష్ట్యా సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తేవాల్సిన అవసరాన్ని పలువురు గుర్తు చేస్తున్నారు.

వుడారోడ్డు కూడలి

భెల్ గేటు వద్ద పతాకావిష్కరణ చేస్తున్న సిటూ నాయకులు, కార్మికులు

'సిటూ మహాసభలను జయప్రదం చేయండి'

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: సిటూ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని భెల్ సిటూ కార్యదర్శి జీటీపీ ప్రకాశ్ కోరారు. సోమవారం భెల్ గేటు వద్ద పార్టీ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు ఎస్.జగన్నాధరావు, సీహెచ్ నారాయణ, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు. ఆటోనగర్‌లోని వోక్స్‌వ్యాగన్ వర్క్‌షాప్ వద్ద సిటూ నాయకులు, సంఘ గౌరవ అధ్యక్షులు ఎం.రాంబాబు పతాకావిష్కరణ చేశారు.

గాజువాక, న్యూస్‌టుడే : జీవీఎంసీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో పాతగాజువాక కూడలిలో సోమవారం సిటూ, సీపీఎం పతాకాల ఆవిష్కరణలు నిర్వహించారు. ఈనెల 31 నుంచి వచ్చేనెల 4 వరకూ నగరంలో నిర్వహించనున్న సిటూ ఆలిండియా మహాసభల సందర్భంగా మూడుచోట్ల ఎర్రజెండాలు రెపరెపలాడాయి. నాయకులు రాంబాబు, అప్పారావు, బంగారు నాయుడు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సింధియా(జవహర్‌నగర్), న్యూస్‌టుడే : పరిశ్రమలు, అనుబంధ సంస్థల్లో పనిచేస్తున్న అసంఘటితరంగ కార్మికులకు చట్టపరమైన భరోసా కల్పించాలని మల్కాపురం జోన్ సిటూ కార్యదర్శి ఆర్.లక్ష్మణమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక నెహ్రూనగర్, ములగాడ కాలనీ, శ్రీహరిపురంలో చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈనెలాఖరున జరగనున్న జాతీయ 18వ సిటూ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. సత్యనారాయణ, రమణ, రాంబాబు, రామారావు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిటూ జోన్ కార్యదర్శి లక్ష్మణమూర్తి

పోగొట్టుకున్న చరవాణి అందజేత

సింధియా, న్యూస్‌టుడే: నేవీ ఉద్యోగి శివకుమార్ ఇటీవల నౌసేనాబాగ్ నుంచి కోస్టుగార్డుకు వస్తుండగా దారిలో చరవాణీని పోగొట్టుకున్నారు. మల్కాపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ట్రాకింగ్‌లో పెట్టి ఫోన్ సబ్బవరంలో ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. సోమవారం శివకుమార్‌కు మల్కాపురం క్రైం పోలీసులు చరవాణీని అందజేశారు. కేసుని ఎస్సై ఎంపీ రమణ దర్యాప్తు చేశారు.

డాక్యుమెంటు పోయినది

పైలా పైడంనాయుడు S/o చిన్న అప్పన్న తెలియజేయునది ఏమనగా నేను తానాం నుంచి కూర్మన్నపాలెం వెళుతుండగా నాయొక్క ఒరిజినల్ టైటిల్ డీడ్ డాక్యుమెంట్స్ (Document No's: 3257/2015 & 3258/2015) కూర్మన్నపాలెం వద్ద బస్సు దిగుతున్న సమయంలో డాక్యుమెంట్స్ బ్యాగ్ జారిపడి పోయినవి. ఎవరికైనా దొరికినయెడల ఈ క్రింది నెంబర్‌కు తెలియజేయగలరు.

పైలా పైడంనాయుడు, Contact No: 8790699057

(c) eenadu

ఈనాడు విజయనగరం

ఇలవేల్పు ఆలయానికి రెండు గోపురాలు


కొత్త ఆలయానికి సంబంధించిన బ్లూప్రింట్

ఉత్తరాంధ్రుల ఇలవేల్పు విజయనగరం పైడితల్లి అమ్మవారి చదురుగుడి ఆలయ నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. ప్రస్తుతం గర్భగుడికి సంబంధించిన ఎర్త్‌వర్క్స్ చేపడుతున్నారు. ఇప్పటికే ప్రభుత్వం రూ.1.80 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఇందులో రూ.1.44 కోట్లు విడుదలయ్యాయి. ఈ మొత్తంతో దేవస్థానానికి ఇరువైపులా 17 అడుగుల చొప్పున వెడల్పు చేయనున్నారు. భక్తులు ఒకసారి గుడిలోకి వెళ్లక తిరిగి తూర్పు, పడమర దిక్కుల్లో ఉన్న మార్గాల గుండా బయటకు వచ్చేందుకు వీలుగా ద్వారాలు ఏర్పాటు చేస్తున్నారు. రెండు గాలి గోపురాలు ఉండనున్నాయి. ఇందులో ఒకటి గతంలో ఉన్నది కాగా.. కొత్తగా మరొకటి నిర్మిస్తున్నట్లు ఈవో శిరీష తెలిపారు. ఈ ఏడాది జూన్ నాటికి పనులన్నీ పూర్తి చేసేందుకు ప్రణాళిక వేశామని చెప్పారు. తాజాగా సంబంధిత బ్లూప్రింట్‌ను విడుదల చేశామన్నారు.

– న్యూస్‌టుడే, విజయనగరం కంటోన్మెంట్

20 నుంచి డోర్ డెలివరీ మాసోత్సవాలు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ఆర్టీసీ కార్గో సేవలను మరింత విస్తృతం చేసేందుకు ఈ నెల 20 నుంచి వచ్చేనెల 19 వరకు డోర్ డెలివరీ మాసోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా ప్రజా రవాణాధికారిణి జి.వరలక్ష్మి తెలిపారు. సోమవారం నగరంలోని తన కార్యాలయంలో వివరాలను వెల్లడించారు. వినియోగదారులు పది కిలోమీటర్ల పరిధిలో 50 కిలోల వరకు పార్శిళ్లను పంపించుకోవచ్చన్నారు. అతి తక్కువ ఛార్జీతో సులువుగా, అత్యంత వేగంగా సరకులను అందిస్తామని చెప్పారు.

మూడు దారులు.. ప్రగతి పరుగులు!

న్యూస్‌టుడే, శృంగవరపుకోట

ఎస్.కోట, జిల్లాలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నియోజకవర్గమిది. అటు విశాఖ, ఇటు విజయనగరానికి చేరువలో ఉండటంతో పారిశ్రామిక, ఇతర రంగాల ప్రగతికి అడుగులు పడుతున్నాయి. దీనికితోడు ఈ ప్రాంతంలో మూడు జాతీయ రహదారులు నిర్మిస్తుండడంతో రూపురేఖలు మారనున్నాయి. ఇప్పటికే ఒకటి పూర్తికాగా, మరొకటి చివరిదశలో, మూడోది శంకుస్థాపనకు సిద్ధమైంది.

ఎన్‌హెచ్‌ల నిర్మాణం పూర్తయితే మారనున్న రూపురేఖలు

జాతీయ హరిత రహదారి

- విశాఖ పోర్టు నుంచి రాయపూర్ వరకు.
- **నిర్మాణ వ్యయం:** రూ.800 కోట్లు.
- **పరిస్థితి:** 90 శాతం పనులు పూర్తయ్యాయి.
- **ప్రయోజనం:** జిల్లాలో కొత్తవలస-కొర్లాం వరకు 25 కి.మీ విస్తరించింది. బలిఘట్టం ఎంఎస్ఎంఈ పార్కు, ఈ ప్రాంతంలోని పరిశ్రమల నుంచి సరకు తరలింపు సులువవుతుంది.

రహదారి: 516బి

- పెందుర్తి-బొడ్డవర మధ్య 42 కి.మీ
- రూ.782.91
- టెండర్లు పూర్తయ్యాయి. భూ సేకరణ తుది దశలో ఉంది. జనవరిలో పనులు ప్రారంభం కానున్నాయి.
- విశాఖ-అరకు మార్గంలో పలు పర్యాటక ప్రాజెక్టులకు ఇది కీలకం కానుంది. ఈ ప్రాంతంలోని పరిశ్రమల సరకు రవాణా, ప్రయాణికులకు వ్యయం, సమయం తగ్గనున్నాయి.

బొడ్డవర నుంచి విజయనగరం బైపాస్ రోడ్డు వరకు 516ఈ జాతీయ రహదారి

రహదారి: 516ఈ

- రాజమహేంద్రవరం-విజయనగరం రోడ్డు (వయా చింతపల్లి, సీలేరు)
- రూ.86 కోట్లు
- ఈ ఏడాది మొదట్లో ప్రారంభించారు.
- జిల్లాలో వెంకయ్యపాలెం-విజయనగరం వరకు 26.9 కి.మీ విస్తరించి ఉంది. బొడ్డవరలోని జేఎస్‌డబ్ల్యూ పారిశ్రామిక పార్కు నుంచి 14 కి.మీ దూరంలో ఉన్న హరిత రహదారికి 20 నిమిషాల్లో చేరుకోవచ్చు. ఇటు విశాఖ పోర్టు, అటు ఒడిశా మీదుగా రాయపూర్ వెళ్లడానికి అనుకూలమైన ఆరు వరుసల రహదారిని చేరుకునేందుకు వ్యయం, సమయం ఆదా అవుతాయి.

పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందాలు

రవాణా వ్యవస్థ మెరుగుపడడంతో ఎస్.కోట ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకొస్తున్నారు. ఇప్పటికే బొడ్డవరలో జిందాల్ స్టీల్ వర్క్స్(జేఎస్‌డబ్ల్యూ) రూ.531.36 కోట్లతో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు సిద్ధమైంది. తద్వారా 45 వేల మందికి ఉపాధి కల్పించనున్నారు. మరికొన్ని యూనిట్ల నుంచి పొరుగు రాష్ట్రాలైన ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌కు శీతల పానీయాలు, కుండలు, సీసాలను రవాణా చేయాలని చూస్తున్నారు. శృంగవరపుకోట సమీపంలో వీరాంజనేయ గ్రీన్ ఎనర్జీ సంస్థ రూ.33 కోట్లతో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంటు ఏర్పాటుకు ముందుకొచ్చింది. శారదా పరిశ్రమ 100 ఎకరాల్లో కంపెనీ విస్తరణకు చకచకా అడుగులు వేస్తోంది. చినరావుపల్లి వద్ద 172.84 ఎకరాల్లో రూ.370 కోట్లతో పతంజలి ఫుడ్ అండ్ హెర్బల్ పార్కు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది.

కొత్త సంఘానికి కొండంత అండ

రివాల్వింగ్ ఫండ్‌గా రూ.15 వేలు

– న్యూస్‌టుడే, విజయనగరం మయూరికూడలి

స్వయం సహాయక సంఘాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. గత ప్రభుత్వ హయాంలో నిస్తేజంగా మారిన రివాల్వింగ్ ఫండ్ విధానాన్ని పునరుద్ధరించింది. కొత్తగా ఏర్పడిన బృందాలకు కొంత మొత్తంలో నగదు అందించడమే ఈ పథకం ఉద్దేశం. ఈ మేరకు గతేడాది ఆగస్టు 2 నుంచి ఈ ఏడాది నవంబరు 30 మధ్య ఏర్పడిన సంఘాలకు రూ.15 వేల చొప్పున అందించనుంది.

గతంలో..

గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో రూ.10 వేల చొప్పున ఇచ్చేవారు. ఇలా రెండు జిల్లాల్లో 600లకు పైగా సంఘాలకు లబ్ధి కలిగింది. వైకాపా వచ్చాక రద్దు చేసింది. తాజాగా నిధులు రావడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని డీఆర్డీఏ పీడీ శ్రీనివాస్ తెలిపారు. ఆర్థిక లావాదేవీలన్నీ లోకోస్ యాప్‌లో నమోదు చేస్తున్నామని, సందేహాలుంటే దాని ద్వారా నివృత్తి చేసుకోవచ్చన్నారు.

విభాగాల వారీగా..

విజయనగరం జిల్లాలో 81 బీసీ సంఘాలు, ఎస్సీ-07, ఎస్టీ-05, మన్యంలో బీసీ- 48, ఎస్సీ-17, ఎస్టీ కేటగిరీలో ఉన్న 33 సంఘాలకు రూ.28.65 లక్షలు విడుదలైంది. రెండు జిల్లాలకు రూ.13.95 లక్షలు, రూ.14.70 లక్షల చొప్పున రానుంది. ముందుగా సమాఖ్యల ఖాతాల్లో జమై.. అక్కడి నుంచి సభ్యులకు నగదు చేరనుంది. ఈ సొమ్ము తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు. పొదుపు చేసుకుంటూ.. నిల్వను పెంచుకోవచ్చు. తద్వారా గరిష్ఠ మొత్తంలో రుణాలు పొందేందుకు అవకాశం ఉంటుంది.

మీరు నిద్రపోండి.. మేం నదిని తోడేస్తాం..!

న్యూస్‌టుడే, బొబ్బిలి

ఉచిత ఇసుక విధానంతో అక్రమార్కుల పంట పండుతోంది. చీకటి పడితే చాలు నదుల చెంత ట్రాక్టర్లు బారులు తీరుతున్నాయి. ఇష్టానుసారం తవ్వేసి వందలాది వాహనాలతో అక్రమంగా తరలించేస్తున్నారు. దీంతో వేగావతి, ఏడొంపులగెడ్డ, సువర్ణముఖి నదులు గుల్లవుతున్నాయి. పోలీసులు, రెవెన్యూ సిబ్బంది కళ్లుగప్పేలా దందా రాత్రిళ్లే సాగిస్తున్నారు.

రాత్రయితే యథేచ్ఛగా అక్రమ రవాణా

అలజంగి నుంచి రాత్రిపూట ట్రాక్టర్లతో పట్టణానికి వస్తున్న ఇసుక

షోకాజ్‌లిచ్చినా చర్యలేవీ?

వేగావతి, ఏడొంపులగెడ్డ, పలు వాగుల వద్ద పగలు కూలీలతో తవ్వించి పోగులు వేయిస్తున్నారు. రాత్రిళ్లు.. ట్రాక్టర్లు, ఇతర వాహనాలతో తరలించేస్తున్నారు. రామభద్రపురం మండలం కొట్టక్కి, రొంపల్లి, పాతరేగలో ఏడొంపుల గెడ్డ, బొబ్బిలి మండలం పెంట, పారాది, అలజంగి, బాడంగి మండలం పాల్తేరు, గొల్లాది నుంచి అధికంగా రవాణా చేస్తున్నారు. తెర్లాంలోని అధికారిక రీచ్ కుసుమూరులో ఉన్నా పలు కారణాలతో ఆగిపోగా, వంతరాం ప్రాంతాల్లో తవ్వకాలు మొదలెట్టారు. గత పది రోజులుగా దందా పెచ్చుమీరిపోయింది. ఇటీవల కలెక్టర్ రాంసుందర్ రెడ్డి, ఆర్డీవో రామ్మోహనరావు పర్యటన సమయంలో అక్రమాలు వారి కంటపడడంతో పలువురు అధికారులకు షోకాజ్‌లు ఇచ్చినా రవాణాకు అడ్డుకట్ట పడడం లేదు.

చర్యలు తీసుకుంటాం : ఆకస్మిక దాడులు చేసి, అక్రమంగా రవాణా చేసే వారిపై చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే సంబంధిత వీఆర్వోలకు తగు ఆదేశాలు ఇచ్చాం. రేవుల్లో అనధికారికంగా తవ్వకాలు చేస్తే సహించం. ఇటీవల కొన్ని ట్రాక్టర్లు సీజ్ చేశాం.

– ఎం.శ్రీను, తహసీల్దారు

చెప్పిందే ధర..

ఇసుకకు రోజుకో ధర ఉంటోంది. గతంలో ట్రాక్టరు రూ.1,400 నుంచి రూ.1,700 వరకు ఉండేది. ఇప్పుడు రూ.2,400లకు విక్రయిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో రూ.3వేలు కూడా వసూలు చేస్తున్నారు. బొబ్బిలి పట్టణం, రామభద్రపురం, తెర్లాం, సీతానగరం ప్రాంతాలకు పెద్ద ఎత్తున తరలుతోంది. అక్కడ బహుళ అంతస్తులు, ఇతర నిర్మాణాలు జరుగుతుండడంతో దళారులు సిండికేట్‌గా మారి నిర్మాణ దారులతో ఒప్పందం కుదుర్చుకుని సరఫరా చేస్తున్నారు. డిమాండు మేరకు ఇష్టానుసారంగా ధరలు పెంచేస్తున్నారు. బొబ్బిలి పారిశ్రామికవాడలో ప్రభుత్వం ఇసుక విక్రయ కేంద్రాన్ని ఏర్పాటు చేసినా అక్కడ ఎవరూ కొనుగోలు చేయడం లేదు. ఇటీవల వర్షాలు తగ్గడంతో నదుల్లో తవ్వకాలకు అనుకూలంగా మారింది. దీంతో దందాకు తెరలేపారు. ఇంత జరుగుతున్నా అధికారులు మిన్నకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అదనపు ధాన్యమైనా ఇవ్వు.. నగదైనా చెల్లించు

మిల్లరు దోపిడీపై పీజీఆర్ఎస్‌లో రైతు ఫిర్యాదు

పీజీఆర్ఎస్ రసీదు చూపిస్తున్న రైతు అప్పారావు

ఈనాడు, విజయనగరం: జిల్లాలో మిల్లర్ల దోపిడీ ఆగడం లేదు. ధాన్యం అదనంగా ఇవ్వండి.. లేకుంటే నగదైనా చెల్లించండి.. అని రైతుల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నారు. ఇలాంటి ఆరోపణలే గంట్యాడ మండలంలోని శ్రీరాధాకృష్ణ ఆగ్రో రైస్ మిల్లు యాజమాన్యంపై వచ్చాయి. వసాది గ్రామానికి చెందిన రైతు భూమిరెడ్డి అప్పారావు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ‘ఈనెల 2న 5,035 కిలోల ధాన్యం తీసుకెళ్లగా ట్రక్‌షీట్ తీసి 40 కిలోల బస్తాలు 122 ఉన్నట్లు లెక్కగట్టారు. అదనంగా 155 కిలోలు ఉన్నా తక్కువ తూకం చూపించారు. 12న స్థానిక ఆర్ఎస్‌కే కాటాలో 6,804 కిలోల ధాన్యానికి తూకం వేసి 40 కిలోల బస్తాలు 168 ఉన్నాయని లెక్కగట్టారు. వీటిని అదే రైస్ మిల్లుకు మళ్లీ తీసుకెళ్లాం. కాటా వేసి 6,645 కిలోలు వచ్చాయన్నారు. అక్కడికక్కడే భారీ వ్యత్యాసం చూపించారు. అంతేకాకుండా 240 కిలోలకు నగదు చెల్లిస్తే గానీ రెండో ట్రక్ షీట్ ఇవ్వబోమని మిల్లు గుమస్తా చెప్పారు. దీనిపై 6న సీఎస్‌డీటీకి ఫోన్ చేసినా స్పందించలేదు. పౌర సరఫరాల సంస్థ టెక్నికల్ మేనేజరు దృష్టికి తీసుకెళ్లినా న్యాయం జరగలేదు. తొమ్మిది రోజులు గడిచినా పంట తీసుకోకుండా జాప్యం చేస్తున్నారు..’ అని అధికారుల వద్ద రైతు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఇదో సాంకేతిక సమస్యగా పీజీఆర్ఎస్ అధికారులు తనకు ఇచ్చిన రసీదులో పేర్కొన్నారని విలేకర్లకు చూపించారు. విచారించి చర్యలు తీసుకోవాలని పౌరసరఫరాల సంస్థ డీఎంను కలెక్టర్ ఆదేశించారు.

తప్పు చేసింది మీరు.. తిరుగుతున్నాం మేము..!

న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్

ఒకరికి పుట్టుకతోనే వైకల్యం. ఇంకొకరిది కొలువు కోసం యాతన. ఇరువురూ దివ్యాంగులే. తమకు న్యాయం చేయాలని అధికారులను వేడుకునేందుకు సోమవారం కలెక్టరేట్‌కు వచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)లో వినతిపత్రాలు అందించారు.

రామభద్రపురం మండలం కొట్టక్కి గ్రామానికి చెందిన ఈ బాలుడి పేరు **మాదేన ఉదయ్(16).** పుట్టుకతోనే దివ్యాంగుడు. సెరిబ్రల్ పాల్సీ వ్యాధితో బాధపడుతున్నాడు. 2014లో పింఛనుకు దరఖాస్తు చేయగా.. అప్పట్లో తప్పుడు నమోదు కారణంగా నెలకు రూ.6 వేలు మాత్రమే అందుతోంది. రూ.15 వేల పింఛనుకు అర్హుడైనా పీహెచ్‌సీలో దరఖాస్తు చేసుకుంటే తిరస్కరిస్తున్నారని తల్లి తులసి వాపోయారు. న్యాయం చేయాలని కోరారు.

ఇతని పేరు **జి.రామారావు,** పార్వతీపురం. 2023 బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీలో భాగంగా రావాల్సిన ఆఫీసు సబార్డినేట్ ఉద్యోగాన్ని తనకన్నా తక్కువ వైకల్యమున్న వేరొకరికి ఇచ్చారని చెబుతున్నారు. ఈ విషయమై అధికారులకు ఫిర్యాదు చేసేందుకు కలెక్టరేట్‌కు వచ్చారు. గతంలో విచారణకు ఆదేశించినా చర్యల్లేవన్నారు. పరిశీలించి, ఉద్యోగం ఇవ్వాలని కోరారు.

ఇళ్ల స్థలాల దరఖాస్తులా.. మాకెందుకు!

సిబ్బంది పత్రాలు తీసుకోలేదని అధికారులకు ఫిర్యాదులు

న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్

జిల్లాలో కొన్ని మండలాల్లో ఇళ్ల స్థలాల కోసం లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. రెవెన్యూ అధికారులు సక్రమంగా స్పందించకపోవడంతో ఈ పరిస్థితి కనిపిస్తోంది. సుమారు పది మండలాల్లో ఈ దుస్థితి నెలకొంది. పత్రాలు అందించేందుకు ఆదివారంతోనే గడువు ముగిసింది. అయినా కొందరు సిబ్బంది ముందుకొచ్చిన వారిని పట్టించుకోకపోవడంతో నష్టపోయారు. ఈ సమస్యపై సోమవారం పలువురు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. 60 మంది వరకు వినతిపత్రాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈమేరకు కలెక్టర్ సంబంధిత ఆర్డీవోలకు పంపించారు.

దరఖాస్తులు తీసుకోలేదని అధికారులకు ఫిర్యాదు చేసేందుకు వచ్చిన చింతలవలస గ్రామస్థులు

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (2.0) కింద స్థలం, ఇల్లు కావాల్సినవారు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. తొలుత గత నెల 30 వరకు అవకాశం ఇచ్చింది. తర్వాత ఈనెల 14 వరకు గడువు పొడిగించింది. స్థలం కోసం వీఆర్వోలు తమ లాగిన్‌లో నమోదు చేయాలి. వీరు అందుబాటులో లేకపోవడం, కొందరు బాహాటంగానే నిరాకరించిన పరిస్థితి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై రామభద్రపురం మండలం చింతలవలస గ్రామానికి చెందిన మహిళలు టి.తిరుపతమ్మ, ఎస్.సత్యవతి, లెంక మాధవి తదితరులు అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ నెల తొమ్మిదో తేదీన సచివాలయానికి వెళితే తమ దరఖాస్తులు తీసుకోలేదని పేర్కొన్నారు. స్థలాలు మంజూరు చేస్తున్న విషయమే తమకు తెలియదని వాపోయారు.

నగదు సంచి కొట్టేసింది ధార్ ముఠానే!!

ఈనాడు, విజయనగరం

ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో మాయమైన రూ.67.90 లక్షల నగదు సంచి కేసు కొలిక్కి వస్తోంది. శ్రీకాకుళం నుంచి విజయవాడకు బస్సులో ప్రయాణిస్తున్న వ్యాపారులు జామి చంద్రశేఖర్, వి.వినోద్‌బాబుకు చెందిన నగదు సంచిని నలుగురు వ్యక్తుల ముఠా కొట్టేసిందని ప్రాథమిక ఆధారాలతో పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు వేగవంతం చేశారు. ఇలాంటి ఘటనలు తరచూ జరుగుతున్నట్లు గుర్తించారు.

నలుగురు నిందితుల గుర్తింపు

మధ్యప్రదేశ్ వెళ్లిన పోలీసు దర్యాప్తు బృందం

ప్రయాణికుల్లా..

ఆగిఉన్న బస్సులోకి అపరిచితులు ఎవరైనా ఎక్కారా.. దిగారా.. అని పోలీసులు ఆరా తీశారు. ఒక వ్యక్తి బస్సెక్కి సంచితో దిగినట్లు, ఆ వ్యక్తి ప్రయాణికుడే అయి ఉంటాడని భావించినట్లు ఒకరిద్దరు ప్రయాణికులు చెప్పారు. దీంతో ఆ ప్రాంతంలోని సీసీ కెమెరాలు, టోల్ గేట్ వద్ద సీసీ పుటేజీలు సేకరించారు. జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న పోలీసు స్టేషన్లలో నమోదైన పాత కేసులు, ఇతర ప్రాంతాల్లో నగదు చోరీ కేసుల వివరాలపై విశ్లేషించారు. ఈ క్రమంలో మధ్యప్రదేశ్ రాష్ట్రం ధార్ ప్రాంతానికి చెందిన ముఠాను అనుమానించారు. నలుగురు సభ్యులు పలు ప్రాంతాల్లో పాల్పడిన చోరీల సమాచారం తీసుకున్నారు. ప్రాథమిక ఆధారాలతో ఇది వారి పనే అని బలంగా నమ్ముతున్నారు. ప్రైవేటు బస్సులను ఇతర వాహనాల్లో వెంబడించి.. అల్పాహారానికి, భోజనానికి ఆగిన సమయంలో ఇలాంటి చోరీలకు పాల్పడుతుంటారని గ్రహించారు. గతంలో కర్ణాటక రాష్ట్రం ఉడిపిలోనూ ఇలాంటి దోపిడీలకు పాల్పడినట్లు సమాచారం.

చోరీ తర్వాత విజయవాడకు..

ముఠా సభ్యులు చోరీ తరువాత విజయవాడ చేరుకున్నారు. అక్కడి నుంచి స్వస్థలానికి వెళ్లినట్లు నగదు సంచిలోని ఐపాడ్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాల సాంకేతికత సాయంతో వారి లొకేషన్‌ను గుర్తించారు. దీంతో పోలీసు దర్యాప్తు బృందం బయలుదేరి సోమవారం సాయంత్రానికి ధార్ చేరుకుంది. ఆ ముఠాలోని నలుగురి కదలికలపై కన్నేసిన మరో బృందం ఇతర ప్రాంతాల్లో జల్లెడ పడుతోంది. చిక్కిన తర్వాత ఇక్కడకు తీసుకొచ్చేలా పథకం ప్రకారం పోలీసు అధికారులు అడుగులు వేస్తున్నారు.

యువత.. మీ శ్రమకు సెల్యూట్

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

కొత్త కానిస్టేబుళ్లకు నేడు నియామక పత్రాలు

విజయనగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో సోమవారం సందడి నెలకొంది. ఇటీవల కొత్తగా ఎంపికైన కానిస్టేబుళ్లు తరలివచ్చారు. 500 మంది వరకు తమ కుటుంబ సభ్యులు, బంధువులతో చేరుకోగా ప్రాంగణమంతా కిక్కిరిసింది. వీరిని 43 బస్సుల్లో అమరావతి పంపించినట్లు ఏఎస్పీ సౌమ్యలత తెలిపారు. మంగళవారం సీఎం చంద్రబాబునాయుడు నియామక పత్రాలు అందిస్తారన్నారు. ఈ సందర్భంగా పలువురు అభ్యర్థులు తమ ఆనందాన్ని ‘న్యూస్‌టుడే’తో పంచుకున్నారు.

నగరంలోని పోలీస్ పరేడ్ మైదానంలో కొత్త కానిస్టేబుళ్ల సందడి

మూడేళ్ల నుంచి సాధన..

పోలీసుశాఖలో చేరాలని మూడేళ్ల నుంచి సాధన చేశా. కుటుంబ ఆర్థిక పరిస్థితి నేపథ్యంలో డిగ్రీ వరకు కష్టపడి చదివా. అనంతరం శిక్షణ తీసుకున్నా. నియామకపత్రం అందుకునే క్షణం రావడం ఆనందంగా ఉంది. అందుకే మా అమ్మానాన్నలతో కలిసి వెళ్తున్నా.

– బూర్లి భారతి, బూర్లివానిపేట, డెంకాడ మండలం

నాన్న కల నెరవేరింది..

అమ్మానాన్న వ్యవసాయం చేసుకుంటూ నన్ను చదివించారు. అయిదేళ్ల నుంచి పోటీ పరీక్షల కోసం విజయనగరంలో సాధన చేశా. గతంలో ఉద్యోగాల భర్తీకి ప్రకటన వచ్చినా పరీక్షలు నిర్వహించలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సకాలంలో చేపట్టింది. మా నాన్న నన్ను పోలీస్ అవ్వాలని కోరారు. ఎట్టకేలకు ఆయన కోరిక నెరవేరింది.

– పి.అప్పలనాయుడు, తలగాం, వంగర మండలం

‘గూడు’ కోసం 39,649 దరఖాస్తులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా ఇల్లు, స్థలాల కోసం 39,649 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 31,582 మందికి సొంత స్థలాలు ఉండగా, 8,067 మంది కొత్తగా కావాలని ముందుకొచ్చారు. అత్యధికంగా రాజాం నియోజకవర్గం నుంచి రాగా, తక్కువగా విజయనగరం నియోజకవర్గం నుంచి అందాయి.

నియోజకవర్గాల వారీగా..

నియోజకవర్గం	ఇళ్లు	స్థలాలు
బొబ్బిలి	5,832	761
చీపురుపల్లి	4,814	676
గజపతినగరం	4,768	1,554
సాలూరు	1,359	197
నెల్లిమర్ల	4,214	2,615
రాజాం	7,321	1,468
ఎస్.కోట	2,894	124
విజయనగరం	380	672

కొత్త సిలబస్ ప్రకారం సన్నద్ధంకండి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ప్రథమ ఏడాదికి మారిన సిలబస్ ప్రకారం పరీక్ష ఉంటుందని, అందుకు తగ్గట్లు విద్యార్థులను సన్నద్ధం చేయాలని రిసోర్సు పర్సన్(ఈఆర్‌టీడబ్ల్యూ, బోర్డు ఆఫ్ ఇంటర్ మీడియట్ ఎడ్యుకేషన్, తాడేపల్లి) బి.చాణుక్యుడు కోరారు. సోమవారం డీఐఈవో వై.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆడిటోరియంలో పబ్లిక్ పరీక్షలకు సంబంధించి అవగాహన సమావేశంలో మాట్లాడారు. కొత్త సిలబస్ ప్రకారం గణితంలో ఏ, బీ పేపర్లు ఒకటిగానే ఉంటుందన్నారు. వృక్ష, జంతు శాస్త్రాలను కలిపి ఒకే పేపరుగా పరీక్ష ఉంటుందన్నారు. ఏకవాక్య ప్రశ్నలను ఈ ఏడాది నుంచి ప్రవేశ పెడుతున్నట్లు చెప్పారు. జాతీయ విద్యా విధానం ప్రకారం ఎస్ఎస్‌సీ పరీక్షలు రాసిన విద్యార్థులకు ఇంటర్‌లో కూడా జాతీయ విద్యా విధానం ఉండేలా సిలబస్ మార్చామన్నారు.

‘పీపీపీ’పై చర్చకు సిద్ధం: మంత్రి కొండపల్లి

మాట్లాడుతున్న మంత్రి కొండపల్లి, చిత్రంలో కిమిడి నాగార్జున

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల పీపీపీ విధానంపై వైకాపా దుష్ప్రచారం చేస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మండిపడ్డారు. అవగాహన లేనందునే ప్రజలకు తప్పుడు సంకేతాలిస్తున్నారన్నారు. నగరంలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. చాలా రాష్ట్రాల్లో ఈ విధానంలోనే పనులు జరుగుతున్నట్లు చెప్పారు. దీనివల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని, ప్రభుత్వాసుపత్రుల్లో ఉన్న సౌకర్యాలే అక్కడా ఉంటాయని చెప్పారు. వాస్తవాలు చెప్పకుండా విజయనగరంలో ఎలా సంతకాలు సేకరించారని ప్రశ్నించారు. దీనిపై చర్చకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. గత ప్రభుత్వం సకాలంలో వైద్య కళాశాలలను పూర్తి చేయలేకపోయిందని విమర్శించారు. సకాలంలో సీట్లు భర్తీ చేసేందుకే తమ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు.

★ ఉనికి కోసమే వైకాపా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెదేపా విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు.

పీజీఆర్ఎస్‌పై ఆడిట్ అధికారులకు శిక్షణ

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: పీజీఆర్ఎస్‌కు వచ్చే వినతుల పరిష్కారంపై ఆడిట్ అధికారులకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫిర్యాదులపై సమీక్షించారు. అంతకుముందు అర్జీలు స్వీకరించారు. మండల ప్రత్యేకాధికారులు ప్రత్యేకంగా దృష్టిసారించాలని కోరారు.

★ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 185 అర్జీలు అందాయి. రెవెన్యూ శాఖకు అత్యధికంగా 60 వచ్చాయి.

21న పల్స్‌పోలియో..: జిల్లావ్యాప్తంగా ఈనెల 21న జరిగే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అయిదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా చుక్కల మందు వేయించాలని సూచించారు. 1,99,386 పిల్లల కోసం 1,171 కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలన్నారు.

రైతేరాజు 6లో

(c) eenadu

బ్యాటు.. బంతి.. బైక్‌లు

● ఈ నెల 20న టోర్నీ ప్రారంభం

● ఈఎస్‌ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

ఈనాడు క్రికెట్‌కు రంగం సిద్ధం

EENADU SPORTS LEAGUE 2025

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల ఆటగాళ్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్‌ఎల్) క్రికెట్ టోర్నీ రానే వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కళాశాలల జట్లు బరిలో దిగే ఈఎస్‌ఎల్ క్రికెట్ కప్ 15వ సీజన్‌కు ఈ నెల 20న తెరలేవనుంది. బీసీసీఐ సీనియర్ సెలెక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో ఈఎస్‌ఎల్ కప్‌ను ఆవిష్కరించనున్నారు. టోర్నీలో బ్యాటు, బంతితో అసాధారణ ప్రతిభ కనబరిచే క్రికెటర్లకు బైక్‌లు బహుమతులుగా దక్కనున్నాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో 'మ్యాన్ ఆఫ ద సిరీస్'లుగా నిలిచే ఆటగాళ్లకు చెరో బైక్ లభించనుంది. ఈఎస్‌ఎల్ సీజన్-15ను ప్రకటించగానే అద్భుత స్పందన లభించింది. తెలుగు రాష్ట్రాల కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఈనాడు క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాయి. గత నెల 14న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచాయి. సోమవారం దరఖాస్తులకు తుది గడువు కాగా.. సుమారు 1000 జట్లు ఎంట్రీలు నమోదు చేసుకున్నాయి. మొదట తెలుగు రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం ప్రాంతీయ స్థాయి టోర్నీ జరుగుతుంది. ప్రాంతీయ విజేతలు అంతర్ రాష్ట్ర స్థాయి లీగ్‌లో తలపడతాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు గ్రాండ్ ఫైనల్స్‌లో పోటీపడతాయి. విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు.. ప్రతిభావంతులకు బైక్‌లతో పాటు ఆకర్షణీయమైన బహుమతులు లభించనున్నాయి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ NECC (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Regional Sponsor: GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

దాత సాయం.. విద్యాలయానికి వెలుగు

జయలక్ష్మిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు, అతిథులు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లిలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో కొత్త అగ్రహారానికి చెందిన తుమరాడ సూర్య సర్వేశ్వరరావు జ్ఞాపకార్థం ఆయన భార్య జయలక్ష్మి ఇటీవల రూ.5 లక్షలతో సైకిల్ షెడ్డు, శౌచాలయాన్ని నిర్మించారు. వాటిని సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఎంఈవోలు ఎం.బూసినాయుడు, విజయ్‌కుమార్, మేజర్ పంచాయతీ సర్పంచి మంగళగిరి సుధారాణి, ఉపసర్పంచి బెల్లాన శ్రీదేవి, బ్రహ్మకుమారీస్ సేవాకేంద్రం ఇన్‌ఛార్జి సోదరి బీకే శాంతిశ్రీ తదితరులు ఆమెను సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రెహానా బేగం, డి.ఉమామహేశ్వరి, యూటీఎఫ్, పీఆర్టీయూ సంఘాల నాయకులు, ఆర్య సమాజం, లయన్స్‌క్లబ్ తదితర స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

బాధ్యతగల పౌరులుగా మెలగాలి

సబ్ జైలులో నిత్యావసరాలు పరిశీలిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత, చిత్రంలో న్యాయమూర్తి కృష్ణప్రసాద్

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ బాధ్యతగల పౌరులుగా మెలగాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబిత అన్నారు. శృంగవరపుకోటలోని ఉప కారాగారాన్ని సోమవారం సాయంత్రం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖైదీలకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. వారిపై వివక్ష చూపితే చర్యలు తీసుకుంటామన్నారు. జైలును సందర్శించే న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్ల విధుల గురించి ఆరా తీశారు. వంటగది, భోజనశాలను పరిశీలించారు. ఆమె వెంట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి ఎ.కృష్ణప్రసాద్, సబ్‌జైలు సూపరింటెండెంటు ఎన్.సన్యాసినాయుడు తదితరులున్నారు.

ఇంధన పొదుపుతో ప్రగతి మార్గం

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి, చిత్రంలో ఎస్ఈ లక్ష్మణరావు తదితరులు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: ఇంధనాన్ని పొదుపు చేయడం ద్వారా ప్రగతికి మార్గం వేయొచ్చని కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి అన్నారు. ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఏపీఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో విజయనగరం జిల్లా కేంద్రంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. సంతకాల వంతెన, ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా బాలాజీ కూడలి వరకు సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రానురానూ విద్యుత్తుకు డిమాండు పెరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఆదాపై ప్రజలు దృష్టిసారించాలని కోరారు. 5 స్టార్ పరికరాలు వినియోగించాలని, అవసరమైనప్పుడే ఉపకరణాలను వాడాలన్నారు. ఈమేరకు పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ ఎం.లక్ష్మణరావు, ఈఈలు పి.త్రినాథరావు, జి.సురేష్‌బాబు, బి.రఘు, డీఈఈ కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఈడీ విజయగీత బాధ్యతల స్వీకరణ

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ఏపీ ఎస్ఆర్టీసీ విజయనగరం జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(ఈడీ)గా జి.విజయగీత సోమవారం విజయనగరంలోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఒంగోలు, గుంటూరు జిల్లాల రీజనల్ ప్రబంధకురాలిగా విధులు నిర్వహించి, పదోన్నతిపై ఇక్కడికి వచ్చారు. ఇంతవరకు ఈడీగా ఉన్న బ్రహ్మానందరెడ్డి ఆర్టీసీ ప్రధాన కార్యాలయానికి వెళ్లిపోయారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	128	226	236

రాష్ట్రస్థాయి పోటీల్లో బాలికల సత్తా

ట్రోఫీతో భాగ్యలక్ష్మి

ప్రవళ్లిక

గరుగుబిల్లి గ్రామీణం, గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: ఉల్లిభద్ర ఉన్నత పాఠశాల విద్యార్థిని పి.భాగ్యలక్ష్మి రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో సత్తాచాటి బంగారు పతకం సాధించినట్లు పీఈటీ అప్పలనాయుడు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఇటీవల జరిగిన అండర్-17 బాలికల విభాగంలో ఉమ్మడి జిల్లా బాలికల జట్టు తరఫున పాల్గొని, సత్తా చాటింది. బాలికను హెచ్ఎం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు అభినందించారు. ● భద్రగిరి పీటీజీ బాలికల కళాశాలకు చెందిన తోయక ప్రవళ్లిక ఈనెల 13, 14వ తేదీల్లో గుంటూరులో జరిగిన రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో కాంస్య పతకం సాధించి, జాతీయస్థాయికి ఎంపికైంది.

మతిస్థిమితం లేక మర్మాంగాన్నే కోసుకున్నాడు

బొబ్బిలి, న్యూస్‌టుడే: మతిస్థిమితం లేక ఓ యువకుడు తన మర్మాంగాన్నే కోసుకున్న ఘటన జిల్లాలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖకు చెందిన 24 ఏళ్ల యువకుడు మతిస్థిమితం కోల్పోయి ఇల్లు విడిచి తిరుగుతున్నాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం బొబ్బిలి పైవంతెనపై నడుచుకుంటూ వెళ్తుండగా.. అతను ధరించిన ప్యాంటు నుంచి రక్తస్రావం కావడాన్ని స్థానికులు గుర్తించి 108కు సమాచారం అందించారు. సిబ్బంది చేరుకుని స్థానిక సామాజిక ఆసుపత్రికి తరలించారు. వైద్యాధికారి శశిభూషణరావు.. యువకుడి పరిస్థితి గమనించి చికిత్స అందించేందుకు ప్రయత్నించినా సహకరించలేదు. పోలీసులు వివరాలు అడిగితే చెప్పేందుకు నిరాకరించి పారిపోయేందుకు ప్రయత్నించాడు. సిబ్బంది అడ్డుకుని చికిత్స అందించారు. యువకుడు వద్ద ఉన్న కాగితాల్లో చరవాణి నంబరు ఆధారంగా కుటుంబ సభ్యులకు కాల్‌చేసి విషయం తెలియజేశారు. మెరుగైన వైద్యం కోసం విజయనగరం మహారాజా ఆసుపత్రికి తరలించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: గంట్యాడ మండలంలోని రామవరం కూడలిలో ఈనెల 12న జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై సాయికృష్ణ తెలిపారు. విజయనగరం మండలం కనపాకకు చెందిన కె.పైడిరాజు(65) కనపాక నుంచి రామవరం కూడలి వరకు నడుచుకుని వచ్చి, తిరిగి వెళ్తుండగా విజయనగరం నుంచి వెళ్తున్న ద్విచక్ర వాహన దారుడు ఈయనను ఢీకొట్టాడు. తీవ్రగాయాలు కావడంతో స్థానికులు స్పందించి.. మహారాజా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో విశాఖ కేజీహెచ్‌కు తీసుకెళ్లగా.. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. పైడిరాజుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఇంటిపెద్ద మృతితో కన్నీరుమున్నీరవుతున్నారు.

రాజాం మండలంలో మరొకరు..

రాజాం, గరివిడి: రాజాం మండలం ఇప్పిలిపేట వద్ద ఈనెల 13న జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు మృతి చెందాడు. గరివిడి మండలం కాపుశంభాంకు చెందిన టి.సుమంత్(26), అదే గ్రామానికి చెందిన వై.సూర్యనారాయణతో కలిసి ఆటోలో రాజాం నుంచి చీపురుపల్లి వెళ్లాడు. వీరితో పాటు మరో నలుగురున్నారు. ఇప్పిలిపేట వద్ద ఓ వ్యాన్ బలంగా ఢీకొంది. దీంతో అందరూ బయటకు ఎగిరిపడ్డారు. తీవ్రగాయాలు కావడంతో రాజాంలోని ఆసుపత్రికి తరలించారు. సుమంత్ పరిస్థితి విషమించడంతో శ్రీకాకుళంలోని ఆసుపత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

ఏపీ ఆర్‌సెట్ ఫలితాల విడుదల

తిరుపతి: శ్రీపద్మావతి మహిళా వర్సిటీ ఆధ్వర్యంలో గత నెలలో నిర్వహించిన ఏపీ ఆర్‌సెట్ ప్రవేశ పరీక్ష ఫలితాలను సోమవారం ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య మధుమూర్తి, వీసీ ఉమ ఆన్‌లైన్ ద్వారా విడుదల చేశారు. 5,164 మంది హాజరవగా, 2,859 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అభ్యర్థులకు కౌన్సెలింగ్ వివరాలను త్వరలో వెబ్‌సైట్‌లో పొందుపరుస్తామని ఆర్‌సెట్ కన్వీనర్ ఉష, కో-కన్వీనర్ జాన్‌సుష్మ తెలిపారు.

పాఠశాలల్లో వసతులు కల్పించాలి

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో అదనపు భవనాలు నిర్మించాలని, వసతులు కల్పించాలని రాష్ట్ర విద్యాశాఖ మౌలిక వసతుల కమిషన్ పి.రంజిత్‌భాషాను ఎమ్మెల్యే విజయచంద్ర కోరారు. సోమవారం అమరావతిలో ఆయనను కలిసి సమస్యలపై వినతి పత్రం అందజేశారు.

రైతేరాజు

జాగ్రత్తలు పాటిస్తే.. అపరాల్లో ఆదాయమే!

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: రైతులు ఖరీఫ్ వరి కోతల అనంతరం రబీలో వరి మాగాణుల్లో ఎక్కువగా అపరాలు సాగుచేస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పలు పురుగులు, తెగుళ్లు సోకడంతో ఆశించిన దిగుబడులు పొందలేకపోతున్నారు. సరైన సస్యరక్షణ చర్యలు చేపడితే మంచి దిగుబడులు పొందొచ్చని విజయనగరం వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త స్వాతి, డా.టీఎస్ఎస్‌కే పాత్రో సూచించారు.

విత్తన శుద్ధితో మేలు..: కిలో విత్తనానికి 2.5గ్రా. మాంకోజబ్ లేదా కార్బండిజమ్‌కు, 5 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ లేదా 5గ్రా. థయోమిథాక్సిమ్ కలిపి విత్తనశుద్ధి చేయడం వల్ల సుమారు 15 నుంచి 20 రోజుల వరకు తెగుళ్లు, రసం పీల్చు పురుగుల బారి నుంచి రక్షించవచ్చు.

చర్యలు ఇలా.. కాండపు ఈగ: ఈ పురుగు కాండం లోపల తొలిచి తినడంతో మొక్క ఎండిపోతుంది. ఇది తేమ ఎక్కువగా ఉండే వరి మాగాణులను ఆశిస్తుంది.

నివారణ: కిలో విత్తనానికి థయామిథాక్సిమ్ 70 డబ్ల్యూ.యస్. 5గ్రా. లేదా ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. 5 మి.లీ కలిపి విత్తనశుద్ధి చేసుకోవాలి.

★ **మారుకా మచ్చల పురుగు:** ఇది మొగ్గ, పూత, పిందె దశలో ఆశించి ఎక్కువ నష్టం కలిగిస్తుంది. పూత దశలో పూలను గూడుగా చేసి లోపలి పదార్థాలను తింటుంది. కాయలకు రంధ్రం చేసి లోపలి గింజలను తింటుంది.

తగ్గుదలకు: పంట పూత దశలో 5% వేప గింజల కషాయం లేదా 5.0 మి.లీ వేపనూనె లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే రెక్కల పురుగులు గుడ్లు పెట్టకుండా నివారించవచ్చు. మొగ్గ, పూత దశలో పిల్ల పురుగులు, గూళ్లు గమనిస్తే వెంటనే 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా లీటరు నీటికి కలిపి వేయాలి.

★ **రసంపీల్చే పురుగులు:** ఇవి తెల్లదోమ, తామర పురుగులు, పేనుబంక మొక్కల ఆకుల నుంచి రసాన్ని పీల్చుడమే గాకా వైరస్ తెగుళ్లైన పల్లాకు, ఆకుముడత, తలమాడు, మొవ్వకుళ్లు, సీతాఫలం తెగుళ్లను వ్యాప్తి చేస్తాయి.

నియంత్రణకు: పంట విత్తుకున్న 24-48 గంటల ముందుగా కిలో విత్తనానికి ఇమిడాక్లోప్రిడ్, ఎఫ్.ఎస్. 5 మి.లీ. లేదా థయోమిథాక్సిమ్ 70 డబ్ల్యూ.ఎస్ 5గ్రా.తో విత్తనశుద్ధి చేయాలి. విత్తిన 15-20 రోజులకు ఒకసారి వేపనూనె 5 మి.లీ. లీటరు నీటికి కలిపి లేదా 5% వేప గింజల కషాయాన్ని పిచికారీ చేయాలి. ★ ఎకరాకు తెల్లదోమకు 20 చొప్పున పసుపురంగు జిగురు అట్టలు, రేకులు, పళ్లాలను, తామర పురుగులకు 20 నీలిరంగు అట్టలను పొలంలో అక్కడక్కడా ఉంచడం వల్ల ఉనికిని అంచనా వేయవచ్చు. ★ తెల్లదోమ నివారణకు అంతర్వాహిక కీటకనాశినులైన ఎసిఫేట్ 1.0గ్రా. లేదా ఎసిటామిప్రిడ్ 0.2గ్రా. లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో వేసుకోవాలి.

వైరస్ తెగుళ్లు.. వైరస్ తెగుళ్లు తెల్లదోమ, తామర, పేనుబంక పురుగులు మొక్కలకు వ్యాప్తి చెందుతాయి. నిర్మూలనకు ఎలాంటి క్రిమిసంహారక మందులు లేవు. వీటి వ్యాప్తికి కారణమైన పురుగులను అరికట్టడం ద్వారా మాత్రమే నివారించవచ్చు. తెగుళ్లను తట్టుకునే రకాలను సాగుచేయడం మంచిది.

చలికాలం జీవాల సంరక్షణ అవసరం..!

కె.శైలజ, కురుపాం మండలం, పశువైద్యురాలు

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: చలికాలంలో జీవాల పెంపకంలో సరైన సంరక్షణ చర్యలు చేపట్టాలని కురుపాం పశువైద్యురాలు కె.శైలజ తెలిపారు. రైతుల ప్రశ్నలకు సమాధానమిచ్చారు.

ప్రశ్న: జీవాల్లో నట్టల నివారణ ఎలా?
- శంకరరావు, జోగురాజుపేట

సమాధానం: జీవాల్లో సకాలంలో నట్టలు నివారించకపోతే బరువు పెరగడంతోపాటు రక్తహీనతకు గురవుతాయి. ప్రతి 3, 4 నెలలకు విధిగా పేడ పరీక్ష చేయించి వైద్యుల సలహాతో డీవార్మింగ్ ద్రావణాలు వాడాలి.

ప్రశ్న: చలి ఎక్కువగా ఉన్నప్పుడు దూడల రక్షణకు ఏం చేయాలి?
- గణపతి, బొండపల్లి

సమాధానం: పైకప్పు ఉన్న షెడ్లలో రాత్రి, తెల్లవారు జామున వెచ్చని ప్రదేశాల్లో ఉంచాలి. దుప్పట్లు లేదా గోనె సంచులతో వెచ్చదనం అందించాలి. షెడ్లలో తడి లేకుండా చూడాలి. దూడలకు నులిపురుగుల నివారణ మందు వేయాలి. 6 నెలలు పైబడితే జబ్బ, గొంతు వాపు నివారణ టీకాలు వేయించాలి.

ప్రశ్న: పుట్టిన మేక పిల్లలను ఎలా రక్షించాలి? - వెంకటరావు, గరివిడి

సమాధానం: మేక పిల్లలు ఎక్కువ చలిని తట్టుకోలేవు. సాయంత్రం, రాత్రివేళల్లో మేక పిల్లలను నాలుగు వైపులా మూసిఉన్న పాకల్లో ఉంచాలి. వెచ్చదనం ఉండేలా చూసుకోవాలి. అప్పుడే పుట్టిన పిల్లలను దుప్పట్లు లేదా గోనె సంచుల్లో ఉంచాలి. చలికి పాలు తాగడం తగ్గిస్తే గ్లూకోజ్, విటమిన్ బీ1 లోపంతో మరణించవచ్చు. ఎక్కువ మోతాదులో పాలు పట్టించాలి.

ఫోన్ కొట్టు.. సలహా పొందు

ఖరీఫ్ పంటల్లో కోత, నూర్పిడిలో పాటించాల్సిన పద్ధతులు, రబీ సీజన్‌లో ఆరుతడి పంటల్లో విత్తన ఎంపిక, విత్తనశుద్ధిలో సలహాల కోసం 94410 13693 నంబరును సంప్రదించాలని విజయనగరం ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా.కె.లక్ష్మణ్ తెలిపారు.

మామిడిలో పూత బాగుండాలంటే

మామిడిలో పూత ఒకేసారి రావాలంటే డిసెంబరులో 13:0:45 (మల్టీకే) 10 గ్రాములు+బోరాన్ 1-2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఆర్కా మ్యాంగో స్పెషల్ 5 గ్రా. లీటరు నీటికి కలిపి వేయాలి. మామిడి చెట్లకు తేలికపాటి నీటితడి ఇవ్వాలి. నేలలో తేమశాతం ఎక్కువుంటే పూత ఆలస్యం అవుతుంది. ఇందుకు తేలికపాటిగా దున్నాలి. భూమిలో యూరియా వేస్తే నెమ్ము త్వరగా తగ్గుతుంది. సైకోసెల్ 1.2 మి.లీ లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు వేస్తే పూత బాగుంటుంది. పూత దశలో తేనెమంచు పురుగు, పక్షి కన్ను తెగులు ఆశించే ప్రమాదముంది. నివారణకు లీటరు నీటికి మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ కలిపి వేయాలని కురుపాం ఉద్యానాధికారిణి గిరిజ అన్నారు. - న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

జొన్నలో కత్తెర పురుగు నివారణ



జిల్లాలో జొన్న పంటను రైతులు అధికంగా సాగు చేస్తున్నారు. రాత్రిపూట ఉష్ణోగ్రతలు తగ్గి పొడి వాతావరణం ఉండడంతో కత్తెర పురుగు వ్యాపిస్తుంది. మొక్క దశలోనే గుర్తిస్తే పురుగు ఉధృతిని నివారించొచ్చని రస్తాకుంటుబాయి కేవీకే శాస్త్రవేత్త అనంతవిహారి తెలిపారు. మొదటి నెల రోజుల వ్యవధిలో ఎకరా పొలంలో మోనోక్రొటోఫాస్ లేదా క్వినాల్‌ఫాస్ మందును లీటరు నీటికి 2 మి.లీ. మందు, లీటరు నీటిలో 5 మి.లీ. వేప నూనెను కలిపి వేయాలి. పురుగు తగ్గుముఖం పట్టకపోతే ఇమామేక్టిన్ బెంజోయేట్ 100 గ్రా. మందును లీటరు వేప నూనెతో జోడించి 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరం పొలంలో సాయంత్రం వేళల్లో పిచికారీ చేస్తే తగ్గుముఖం పడుతుంది.
- న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

EENADU Classifieds

HEALTH & CARE

RHEUMATOLOGY
విశాఖ డాక్టర్స్ ప్లాజా రుమటాలజీ క్లినిక్ డా॥ మావిడి సునీల్ కుమార్ M.D (AIIMS), D.M Rheumatologist & Immunologist
● కీళ్ల వాతం ● దీర్ఘకాలిక జాయింట్ నొప్పి/వాపులు ● ఆస్టియో ఆర్థరైటిస్ ● సోరియాటిక్ ఆర్థరైటిస్ ● వాస్కులైటిస్ ● మయోసైటిస్ కండరాల బలహీనత ● గౌట్ ఆర్థరైటిస్ ● స్క్లెరోడెర్మా ● చిన్నపిల్లల ఆర్థరైటిస్
ప్రతినెలా ఒకటో బుధవారం మరియు మూడో బుధవారం (ఉ॥10.00 నుండి మ॥ 3 గంటల వరకు)
కోట జంక్షన్, మువ్వగోపాల నర్సింగ్ హోమ్ ఎదురుగా గుమ్చి రోడ్, విజయనగరం
9246667726, 6304421420

NEURO
నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్
Dr.Nirmala Vangapandu M.D.(Gen.Med) DM (Neuro) JIPMER Specialist in Brain & Nerve Problems & General Physician
మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు
R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX మల్టీప్లెక్స్ వెనుక వైపు, VZM
FOR APPOINTMENT : 63054 71147

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

PROFESSIONAL SERVICES

ASTROLOGY
శ్రీ గాయత్రీ జ్యోతిష్యం. 25 సం VZMలో స్థిరపడి ఉన్నారు. విద్య, ఉద్యోగం, వివాహం, సంతానం, ఆరోగ్యం, మీకు ఎటువంటి సమస్యలున్నా ✆ 9701778711.

REAL ESTATE

HOUSE FOR SALE
Independent House for Sale, 300 Sq. Yards Land and 1960 Sq. ft VZM town, beside Balaji cloth market, Arundathi nagar, 3rd lane C: 7702614545.

TO LET

COMMERCIAL
TO-LET For Commercial Purpose (Schools, Banks, Offices) 1850 SFT 1st Floor, Main Road, Beside Axis Bank Opp: SBI Main Branch VIZIANAGARAM Cont: 9866470793 ✆ 8185866065

JOBS
Technicians&Helpers Req in PVP Circle for DTR,LT-CT, 3 Phase &Single Phase meter-works. Sal:Tech:15,000, Helper:13,000C:8328235510.

విజయనగరంలో ప్రముఖ షాపింగ్ మాల్‌లో పనిచేయుటకు 18-35 వయస్సు యువతీయువకులు కావలెను. జీతం- 10,000-13,500. Ph: 9030588502, 9154296345

వైజాగ్ షాపింగ్ మాల్స్‌లో పనిచేయుటకు 18-35 వయసు. యువతి, యువకులు కావలెను. జీతం: 10,000-13,500 ఫుడ్, రూము 9704637370, 9949904532.

రిసెప్షనిస్ట్ (F) వెంకటపద్మ హాస్పిటల్, మూడు లాంతర్ల జంక్షన్, VZMలో పనిచేయుటకు కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. C: 9398203473, 9172848420.

SECURITY GUARDS
జైగణేష్ సెక్యూరిటీ సంస్థలో విశాఖ స్టీల్‌ప్లాంటు ఏరియాలో సెక్యూరిటీ గార్డ్స్ 150 మంది 8 గం॥ డ్యూటీ. జీతం: 18815/- PF, ESI. సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ 11 మంది (Ex-Service) జీతం: 22690/- సెక్యూరిటీ ఆఫీసర్ (Ex or Rtd పోలీస్ ఆఫీసర్) జీతం: 30000/- యూనిఫామ్-ఫ్రీ. ✆ 63091 17776.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

విజయనగరంలోని కలెక్టరేట్ వద్ద నినాదాలు చేస్తున్న ముంజేరు వాసులు, నాయకులు

నిర్వాసితులకు న్యాయం చేయాలి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రధాన కాలువ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ నాయకులు కోరారు. సోమవారం విజయనగరంలోని కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఎలైన్‌మెంట్ మార్చాలని డిమాండు చేశారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బి.రాంబాబు, కాలువ కమిటీ కన్వీనర్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

దాడి చేసిన వారిని శిక్షించాలి..

● ముంజేరుకు చెందిన పలువురు దళితులపై ఇటీవల దాడి చేసిన వారిని శిక్షించాలని దళిత సంఘాల ఆధ్వర్యంలో బాధితులు కలెక్టరేట్ ప్రవేశ ద్వారం వద్ద బైఠాయించారు. జనసేన ఎమ్మెల్యే లోకం నాగమాధవికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఓట్లేసిన దళితులపై కక్ష గట్టారని ప్లకార్డులు ప్రదర్శించారు. ● దళితుల కోసం సేకరించిన భూమిలో కొంత భాగాన్ని ఆక్రమించేందుకు కొందరు యత్నిస్తున్నారని బొబ్బిలి మండలం శివడవలస గ్రామానికి చెందిన దళితులు నిరసన తెలిపారు. 50 ఏళ్ల నుంచి సాగు చేస్తున్నామని చెప్పారు.



ధర్నా చేస్తున్న నిర్వాసిత కమిటీ నాయకులు

ఈనాడు దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్‌టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

పీపీపీ విధానాన్ని విరమించుకోవాలి

ర్యాలీలో పాల్గొన్న శ్రీనివాసరావు, కోలగట్ల తదితరులు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలలకు సంబంధించి ప్రభుత్వం తీసుకొచ్చిన పీపీపీ విధానాన్ని విరమించుకోవాలని శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ డిమాండు చేశారు. ఇటీవల ఉమ్మడి జిల్లాలో సేకరించిన సంతకాలను కేంద్ర కార్యాలయానికి తరలించే కార్యక్రమాన్ని సోమవారం విజయనగరంలో చేపట్టారు. ఇందులో భాగంగా సీఎంఆర్ కూడలి నుంచి కన్యకాపరమేశ్వరి ఆలయం మీదుగా గంటస్తంభం, నగరపాలక సంస్థ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బొత్స మాట్లాడారు. తాము ప్రజల తరఫున పోరాటం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాలన గాడి తప్పిందని ఆరోపించారు. సామాన్యుడి కొనుగోలు శక్తి పడిపోయిందని, రాబడి తగ్గిందన్నారు. రూ.2.66 లక్షల కోట్ల అప్పులు చేసి, రూ.5 వేల కోట్లతో ఆసుపత్రులు నడపలేరా అని ప్రశ్నించారు. కోలగట్ల వీరభద్రస్వామి, మజ్జి శ్రీనివాసరావు, బెల్లాన చంద్రశేఖర్, బడ్డుకొండ అప్పలనాయుడు, బొత్స అప్పలనర్సయ్య, కడుబండి శ్రీనివాసరావు, శంబంగి వెంకట చిన్నప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. ● ర్యాలీ నిర్వహణతో పలుచోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. దీంతో చోదకులు ఇబ్బందులు పడ్డారు. ముందురోజే అనుమతి లేదని పోలీసులు చెప్పినా నిర్వహించడం గమనార్హం.

నిధుల స్వాహాపై ఫిర్యాదు

రేగిడి, న్యూస్‌టుడే: మండలంలోని తునివాడలో 39 స్వయం సహాయక సంఘాలకు చెందిన రూ.43.43 లక్షలు గ్రామానికి చెందిన బ్యాంకు మిత్ర అల్లు శ్రీధర్ స్వాహా చేశారని సాయిలక్ష్మీ గ్రామైక్య సంఘం మహిళలు సోమవారం రేగిడి పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అతడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. బ్యాంకు మిత్రను నమ్మి చెల్లించిన రుణం, పొదుపు వాయిదాల నగదును ఖాతాలకు జమ చేయకుండా సొంతానికి వాడుకున్నారన్నారు. తమకు న్యాయం చేసి, సొమ్ము తిరిగి ఇప్పించాలని కోరారు.

(c) eenadu

బొబ్బిలి

●బొబ్బిలి ●రాజాం ●గజపతినగరం ●చీపురుపల్లి

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

మంత్రికి సమస్య వివరిస్తున్న తాటిపూడి ఆయకట్టు రైతులు

గంట్యాడ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యమిస్తున్నారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం గంట్యాడలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి 152 అర్జీలు స్వీకరించారు. అనంతరం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెదేపా మండలాధ్యక్షుడు కొండపల్లి భాస్కరరావు, రాష్ట్ర కాపులవెలమ సాధికారిక కన్వీనర్ విజయ్‌కుమార్, మీపీటీసీ అధ్యక్షుడు బి.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. ★ సాగునీటి కాలువల్లో పూడిక తీయాలని, తాటిపూడి ఆయకట్టు రైతులు వినతిపత్రం అందజేశారు. నరవ జగనన్న కాలనీలో 52 మంది అనర్హులకు వైకాపా ప్రభుత్వం ఇళ్ల పట్టాలు మంజూరు చేసిందని, రద్దు చేయాలని గ్రామస్థుడు సన్యాసిరావు కోరారు. గ్రామీణ నీటి పారుదల శాఖలో పని చేస్తున్న సిబ్బందికి గతంలోలా జీతం ఇవ్వాలని నెల్లిమర్ల ప్రాజెక్టు సిబ్బంది విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశించారు.

హిందూ ధర్మాన్ని పరిరక్షించాలి

మాట్లాడుతున్న శ్రీనివాసానంద సరస్వతి

మెంటాడ, న్యూస్‌టుడే: దేశానికి హిందూ ధర్మం ఆత్మలాంటిదని, పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఏపీ సాధు పరిషత్ అధ్యక్షుడు స్వామి శ్రీనివాసానంద సరస్వతి అన్నారు. మెంటాడ మండలం జయతి గ్రామంలో సోమవారం జరిగిన హిందూ సమ్మేళనంలో మాట్లాడారు. సమాజ ప్రగతిలో కీలకంగా ఉండాలని, విలువలు, కుటుంబ వ్యవస్థను కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్ఎస్ఎస్ విజయనగరం విభాగ్ సంఘచాలకులు టీవీవీ కృష్ణంరాజు, ఎ.తిరుపతినాయుడు, సీహెచ్.అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు అంతరాయం..

బొండపల్లి, న్యూస్‌టుడే: గొట్లాం సబ్‌స్టేషన్ పరిధిలో నిర్వహణ పనుల నిమిత్తం మండలంలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ శంకరరావు తెలిపారు. గొట్లాం, జియ్యన్నవలస, దేవపేట, రెడ్డిపేట, అంబటివలస, రోళ్లవాక, అయ్యన్న అగ్రహారం, గరుడబిల్లి, వేండ్రం, ఒంపల్లి, నెలివాడ, కొటాం, కొండకిండాం తదితర గ్రామాలకు సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించాలన్నారు.

వాహన తనిఖీలు ముమ్మరం

బొబ్బిలి, న్యూస్‌టుడే: పట్టణంలో డీఎస్పీ భవ్యారెడ్డి ఆధ్వర్యంలో 25 పోలీసు బృందాలు సోమవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాయి. 1792 వాహనాలు తనిఖీ చేసి, సరైన పత్రాలు లేకపోవడంతో 108 మందిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. రూ.42,832 అపరాధ రుసుము వసూలు చేశారు. బకాయి ఉన్న 326 చలానాలకు సంబంధించిన రూ.1,18,835 కట్టించారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి - 80085 74348

? చినవడిపల్లి -అలకనారాయణపురం దారిలో మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు లేవు. - వాహనదారులు ★ పరిశీలించి చర్యలు తీసుకుంటాం - కె.మురళీబాబు, జేఈఈ - న్యూస్‌టుడే, చీపురుపల్లి గ్రామీణం

? ఎస్.బూర్జవలసలో వీధి కాలువల్లో పూడికతో మురుగు పారడం లేదు. - యువకులు ★ శుభ్రం చేసి, మురుగు పారేలా చూస్తాం. - ఆర్.నీలిమ, ఉప ఎంపీడీవో - న్యూస్‌టుడే, తెర్లాం

? రామభద్రపురంలోని ఎస్సీ కాలనీలో మురుగు పేరుకుపోయింది. - స్థానికులు ★ చర్యలు తీసుకుంటాం. - సూరిబాబు, ఈవో - న్యూస్‌టుడే, రామభద్రపురం

? రామవరంలోని ప్రధానవీధిలో మురుగు కాలువలు లేక ఇబ్బంది పడుతున్నాం. - స్థానికులు ★ కాలువల నిర్మాణాలకు చర్యలు చేపడతాం. - కృష్ణమూర్తి, పీఆర్ ఏఈ, - న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

? రాజాం పట్టణం పరిధిలో ఎస్సీ కాలనీ చివర రోడ్డు పక్కన చెత్త వేయడంతో దుర్వాసన భరించలేకపోతున్నాం. అనారోగ్యాల బారిన పడుతున్నాం. - స్థానికులు ★ చెత్తను తొలగిస్తాం. - ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ - రాజాం పట్టణం, న్యూస్‌టుడే

చితికిపోతున్న చిక్కుడు రైతు

● 15 రోజుల్లో సగానికి తగ్గిన ధర

న్యూస్‌టుడే, రామభద్రపురం, బాడంగి

ఈ ఏడాది కాటాబంజ చిక్కుడు సాగుచేసిన రైతులు నష్టాల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నారు. బొబ్బిలి నియోజకవర్గంలో రామభద్రపురం, బాడంగి, తెర్లాం, బొబ్బిలి మండలాల్లో ఈ ఏడాది 300 ఎకరాల్లో కాటాబంజ చిక్కుడు సాగు చేశారు. నవంబరులో తుపాను రావడంతోపాటు ఈ నెలలో మంచు విపరీతంగా కురుస్తుండడంతో పంట ఎదుగుదల మందగించింది. తెగుళ్లు సోకి పంట పాడైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట బాగా పండితే ఎకరాకు 40-60 క్వింటాళ్లు వస్తుంది. కానీ ఈసారి 25 క్వింటాళ్లు కూడా రాలేదని రైతులు గగ్గోలు పెడుతున్నారు. అప్పులు చేసి సాగు చేశామని, పెట్టుబడులు సైతం రాని పరిస్థితి ఏర్పడిందని, కన్నీరు పెడుతున్నారు. దీనికితోడు వ్యాపారులు సిండికేట్‌గా మారడంతో తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. రామభద్రపురం కూరగాయల మార్కెట్లో ఈనెల మొదటి వారంలో కాటాబంజ చిక్కుడు కిలో రూ.100 కొన్నారు. ఇప్పుడు కిలో రూ.50లే పలుకుతోంది. 15 రోజుల్లో సగానికి తగ్గిపోవడంతో రైతులు ఆందోళనలో పడ్డారు.

మచ్చలు తేలిన చిక్కుడు కాయలు

సస్య రక్షణ చర్యలు పాటించాలి

కాటాబంజ చిక్కుడు సాగులో సస్య రక్షణ చర్యలు పాటిస్తే అధిక దిగుబడులు వస్తాయి. ఆకుమచ్చ తెగులు నివారణకు కార్బెండజిమ్ 1 గ్రాము లేదా మాంకోజెబ్ 2.5 గ్రాముల లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. బూడిద తెగులు నివారణకు కారాథేన్ 1 మిల్లీలీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే తగ్గుతాయి. - పి.మోహన్‌కృష్ణ, ఉద్యానవనశాఖ అధికారి

పెట్టుబడులు దక్కలేదు..

ఈ ఏడాది రెండు ఎకరాల్లో కాటాబంజి చిక్కుడు సాగు చేశాను. రూ.లక్ష పెట్టుబడి పెడితే రూ.50వేలు కూడా రాలేదు. మంచు వల్ల తెగుళ్లు సోకి దిగుబడి బాగా తగ్గిపోయింది. ఎకరాకు 20 క్వింటాళ్లు కూడా రాలేదు. మార్కెట్లో ధర లేక నష్టం వచ్చింది. - సీహెచ్.చిన్నారావు

అపారం.. విషయ పరిజ్ఞానం

రాజాంలో పాల్గొన్న విద్యార్థులు

సెయింట్స్ ఆన్స్ పాఠశాలలో బహుమతులు ఇస్తున్న ప్రధానాచారిణి సిస్టర్ జూలియట్, ఉపాధ్యాయులు

గొల్లపల్లి ఉన్నత పాఠశాలలో విజేతలకు బహుమతులు అందజేత

‘ఈనాడు-ఈటీవీ’ ఆధ్వర్యంలో రాజాం పట్టణంలో సెయింట్ ఆన్స్ పాఠశాలలో సోమవారం ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు క్విజ్ పోటీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. సెయింట్ పాఠశాలలో ఎం.నిషిగ్రేషీ (8వ తరగతి), వీవీఎస్ మణికంఠ (9వ తరగతి), బి.స్వాతి(8వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ప్రధానాచారిణి సిస్టర్ జూలియట్, ఉపాధ్యాయులు ఎన్ఎన్వీ రాజేశ్వరి, సూర్యకళ, ధనలక్ష్మి, వై.సురేష్, అశోక్, ఎస్.సురేష్, లక్ష్మణ్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ★ బొబ్బిలి పట్టణంలోని గొల్లపల్లి పురపాలక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో ఓం ప్రకాష్ (10వ తరగతి), ఐ. జశ్వంత్ (9వ తరగతి), వి.దిలీప్ కుమార్(9వ తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. హెచ్ఎం వి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఎల్. శంకరరావు, బి.శిరీష, కె.ఉమామహేశ్వరి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. - న్యూస్‌టుడే, రాజాం, బొబ్బిలి

ప్రతిభ చూపారు.. ప్రశంస పొందారు

గజపతినగరం శ్రీ ప్రతిభ జూనియర్ కళాశాలలో సోమవారం ‘ఈనాడు-ఈటీవీ’ ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. క్విజ్ పోటీల్లో ఇంటర్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాలకు చెందిన కె.సంజయ్ (ప్రథమ, ఎంపీసీ), ఆర్.రామచంద్ర (ప్రథమ, బైపీసీ), డి.మౌనిక (ప్రథమ, బైపీసీ) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాసరావు, అధ్యాపకులు విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.
- న్యూస్‌టుడే, గజపతినగరం

ఎమ్మెల్యే ఆర్థిక సాయం

బాధితురాలికి నగదు అందిస్తున్న ఎమ్మెల్యే బేబినాయన

బాడంగి, న్యూస్‌టుడే: మండలంలోని బొత్సవాని వలస పంచాయతీ గడబవలసలో శనివారం జరిగిన అగ్ని ప్రమాదంలో రెండెకరాల వరి పంట దగ్ధమైన ఘటనలో బాధితురాలు లక్ష్మిని ఎమ్మెల్యే బేబినాయన సోమవారం పరామర్శించారు. రూ.15 వేలు ఆర్థిక సాయం చేశారు. అనంతరం మండల వ్యవసాయాధికారి సూర్యప్రకాష్, సిబ్బంది ఘటనా స్థలాన్ని పరిశీలించి నివేదికను ఉన్నతాధికారులకు పంపించారు. బుడా ఛైర్మన్ తెంటు లక్ష్మునాయుడు, మండల జనరల్ సెక్రటరీ ఆదినారాయణ, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

అమరజీవికి నివాళి

విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంఘం నేతలు

గరివిడి, న్యూస్‌టుడే: తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రాన్ని తేవడంలో పొట్టిశ్రీరాములు త్యాగం, కృషిని మరువలేమని ఆర్యవైశ్య సంఘం నేతలు అన్నారు. సోమవారం ఆయన వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘ నేతలు వీవీఎస్ఎస్ఎన్ గుప్తా, వెంకటరాజు, నానాజీ తదితరులు పాల్గొన్నారు.

తెదేపాలో పలువురి చేరిక

గంట్యాడ గ్రామీణం: పెంటశ్రీరాంపురం గ్రామానికి చెందిన పలు కుటుంబాలు సోమవారం వైకాపాను వీడి తెదేపాలోని చేరాయి. వారికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మండలాధ్యక్షుడు కె.భాస్కరరావు, విజయ్‌కుమార్, దేముడమ్మ పాల్గొన్నారు.

పక్కాగా స్వామిత్వ సర్వే

బొబ్బిలి గ్రామీణం: గ్రామాల్లో చేపడుతున్న స్వామిత్వ సర్వే పక్కాగా నిర్వహించాలని డీడీవో కిరణ్‌కుమార్ సూచించారు. బొబ్బిలిలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ సహాయకులు, వీర్వోలకు కార్యశాల నిర్వహించారు. ఎంపీడీవో రవికుమార్, డిప్యూటీ ఎంపీడీవో భాస్కరరావు పాల్గొన్నారు.

నూతన భవనంలో సేవలు అందించాలి

గజపతినగరం: ఆంగ్ల సంవత్సరాదికి ప్రాంతీయ ఆసుపత్రి సేవలు కొత్త భవనంలో జరిగేలా చూడాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఇంజినీరింగు అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో మాట్లాడారు. పనులు చివరికి చేరుకున్నాయని ఈఈ భారతి వివరించారు. పర్యవేక్షకుడు జగదీష్, డీఈ కుమార్ తదితరులు ఉన్నారు.

తల్లిదండ్రులను చైతన్యం చేయాలి

రాజాం: ఈనెల 21న జరగనున్న పల్స్‌పోలియో కార్యక్రమం వంద శాతం లక్ష్యం పూర్తయ్యేలా కార్యాచరణ చేపట్టాలని కమిషనర్ ఎ.రామచంద్రరావు పేర్కొన్నారు. వైద్య సిబ్బందితో సమావేశంలో మాట్లాడారు. అయిదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయాలని, తల్లిదండ్రులను చైతన్యం చేయాలన్నారు.

అదనంగా కొలిస్తే చర్యలు

తెర్లాం: రైతుల నుంచి అదనంగా ధాన్యం వసూలు చేస్తే చర్యలు తప్పవని తహసీల్దారు జి.హేమంత్‌కుమార్ హెచ్చరించారు. డి.గదబవలస దగ్గర ఉన్న రైస్ మిల్లును తనిఖీ చేశారు. దస్త్రాల నిర్వహణ, తేమశాతం కొలిచే యంత్రాలను పరిశీలించారు.

ప్రత్యేక పంచాయతీల ఏర్పాటుకు వినతి

రామభద్రపురం: ప్రత్యేక పంచాయతీలు ఏర్పాటు చేయాలంటూ మాజీ సర్పంచి టి.శ్రీనివాసరావు, సామాజిక కార్యకర్త బి. నాగరాజు తహసీల్దారు రఫీజాన్, ఎంపీడీవో రత్నానికి వినతిపత్రం అందించారు. కోటశిర్లాం పంచాయతీ మధుర గ్రామం పాడివానివలస, రావివలస పంచాయతీ మధుర గ్రామమైన ఎనుబొరువు గ్రామాలను ప్రత్యేక పంచాయతీలుగా ప్రభుత్వం గుర్తించాలని రెండు గ్రామాల ప్రజలు డిమాండ్ చేశారు.

19 నుంచి ఏబీవీపీ రాష్ట్ర మహాసభలు

చీపురుపల్లి: ఒంగోలులో ఈనెల 19 నుంచి 21 వరకు జరగనున్న ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభల గోడప్రతులను ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు తన క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. భాజపా జిల్లా అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేష్‌వర్మ, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ ఎం.సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

మలుపు.. ప్రమాదాలకు నెలవు

తెర్లాం మండలంలోని పలు గ్రామాల ప్రధాన రహదారి కూడళ్లలో మలుపుల్లో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పనికిరాని మొక్కలు ఏపుగా పెరిగిపోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. దీంతో పలుమార్లు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. పణుకువలస కూడలి -వంతరాం మార్గంలో, తెర్లాం అడ్డరోడ్డు కూడలి, నందిగాం వద్ద ప్రమాదకర మలుపులు ఉన్నాయి. సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఆర్అండ్‌బీ ఏఈ అప్పలరాజు మాట్లాడుతూ మలుపుల వద్ద పెరిగిన మొక్కలు తొలగించి, రహదారి కనిపించేలా చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, తెర్లాం

‘సంకల్ప్’ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విద్యార్థులకు సూచనలు చేస్తున్న డీఐఈవో తవిటినాయుడు

రాజాం, న్యూస్‌టుడే: ఇంటర్ విద్యార్థులకు నిర్వహిస్తున్న ‘సంకల్ప్’ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శివ్వాల తవిటినాయుడు పేర్కొన్నారు. మండలంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలను సోమవారం సందర్శించారు. అపార్‌ఐడీపై విద్యార్థులకు అవగాహన కల్పించి, వారి అనుమానాలను నివృత్తి చేశారు. అనంతరం ప్రీఫైనల్-1 పరీక్షల నిర్వహణను పరిశీలించి, కళాశాల దస్త్రాలను తనిఖీ చేశారు. ప్రయోగశాలలు పరిశీలించి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రిన్సిపల్ కుమరాపు జనార్దనరావుకు సూచించారు.

రాష్ట్రస్థాయి క్రీడల్లో విద్యార్థుల సత్తా

రాజాం గ్రామీణం, రేగిడి, న్యూస్‌టుడే: కంచరాం ఉన్నత పాఠశాల విద్యార్థిని జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈనెల 14న శ్రీకాకుళంలో జరిగిన ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి అండర్-17 పెంటాథ్లాన్ పోటీల్లో ఎ.సంతోషిని ప్రథమ స్థానంలో నిలిచినట్లు వ్యాయామ ఉపాధ్యాయులు దుర్గారావు, నాగభూషణ నాయుడు సోమవారం తెలిపారు. బాలికను హెచ్ఎం వసంతకుమార్, ఏపీటీఎఫ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మదన్‌మోహన్ అభినందించారు. * లింగాలవలస జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్.శ్రావణి, జి.జ్యోతిక అండర్-19 విభాగంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో, అండర్-17లోకె.దేవి, జి.రమేష్ తృతీయ స్థానంలో నిలిచారు. హెచ్ఎం కృష్ణారావు, పీడీ సన్నిబాబు, ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

ఉపాధ్యాయులతో ప్రతిభ చాటిన విద్యార్థులు

హ్యాకథాన్‌లో ప్రతిభ

రాజాం, న్యూస్‌టుడే: విజయనగరంలోని జేఎన్‌టీయూ జీవీలో 13 నుంచి రెండు రోజుల పాటు జరిగిన ‘జెనరేటివ్ ఏఐ హ్యాకథాన్’లో జీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. 250 బృందాలు పాల్గొనగా బి.ప్రవల్లిక, బి.సింధు, పవన్, భరత్‌కుమార్ ప్రథమ స్థానంలో నిలిచారు. రూ.25వేల నగదు పురస్కారం, ప్రశంసా పత్రాలు అందజేశారు. సీఎస్ఈ విభాగాధిపతి వెంకటరమణ, ప్రిన్సిపల్ డా. ప్రసాద్, జె.గిరీష్ అభినందించారు.

కరాటేలో గరివిడికి పతకాలు..

గరివిడి, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో ఈ నెల 14న జరిగిన రాష్ట్రస్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్-2025 పోటీల్లో గరివిడికి చెందిన ఎస్.కావ్య, టి.నేహ, యు.మానస, బి.హర్షవర్ధన్ స్వర్ణాలు, ఎన్.భానుప్రకాష్ వెండి పతకం సాధించినట్లు శిక్షకుడు బి.సిద్ధు తెలిపారు. వీరంతా జపాన్ యూనివర్సిల్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో శిక్షణ పొందుతున్నారు.

పతకాలతో బాలలు

ఉపాధ్యాయులకు డివిజన్ స్థాయి క్రీడా పోటీలు

పోటీల్లో పాల్గొన్న ఉపాధ్యాయినులు

బొబ్బిలి, గరివిడి, న్యూస్‌టుడే: డివిజన్ స్థాయి ఉపాధ్యాయుల త్రోబాల్, క్రికెట్ క్రీడా పోటీలు సోమవారం ఉత్సాహంగా జరిగాయి. బొబ్బిలిలో ఏడు మండలాల నుంచి 20 జట్లు పాల్గొన్నాయి. క్రికెట్‌లో దత్తిరాజేరు, రామభద్రపురం విజయం సాధించాయి. మహిళా విభాగంలో తెర్లాం గెలిచింది. పీడీ వెంకటనాయుడు ఉన్నారు. ✦ గరివిడిలో గుర్ల, రేగిడి ఆముదాలవలసకు సెమీ ఫైనల్ మ్యాచ్ జరగ్గా, గుర్ల విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది. 42 పరుగులు చేసి రెండు వికెట్లు తీసి కీలక పాత్ర పోషించిన గుజ్జింగవలస జడ్పీ ఉన్నత పాఠశాల పీడీ పి.రమేష్‌ను ఎంఈవో భానుప్రకాష్, ఉపాధ్యాయులు అభినందించారు. ✦ గరివిడిలో జరిగిన మహిళా ఉపాధ్యాయుల త్రో బాల్ సెమీఫైనల్‌లో స్వల్ప వివాదం చోటు చేసుకుంది. మ్యాచ్ సోమవారం కొనసాగిస్తామని చెప్పి గుర్ల జట్టును విజేతగా ప్రకటించారని రేగిడి జట్టు ఉపాధ్యాయులు ఆరోపిస్తూ డిప్యూటీ డీఈవోకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

మహాసభ విజయవంతానికి పిలుపు

బొబ్బిలి, రేగిడి, న్యూస్‌టుడే: సిటూ అఖిల భారత మహాసభలు విజయవంతం చేయాలని సంఘ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు సురేష్, శంకరరావు కోరారు. బొబ్బిలిలో సోమవారం పట్టణ అధ్యక్షుడు జి.గౌరీ జెండాను ఆవిష్కరించారు. ఈనెల 31 నుంచి జనవరి 4 వరకు విశాఖలో జరుగుతాయన్నారు. కార్యక్రమంలో నాయకులు యుగంధర్, ఏడుకొండలు, ఎం.ప్రసాదులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న సిటు నాయకులు

చెరువంతా వ్యర్థాలు.. ప్రజలకు ఇక్కట్లు

రాజం పట్టణంలోని సారధి వార్డు పరిధిలోని రాజాం-పొగిరి రహదారి పక్కనున్న చెరువు వ్యర్థాలతో నిండిపోయింది. ఈ దారి గుండా గుయ్యానవలస, రామానుజలపేట, పొగిరి గ్రామస్థులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. దుర్వాసన భరించలేకున్నామని చోదకులు వాపోయారు. దోమల విజృంభిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. విషయాన్ని కమిషనర్ రామచంద్రరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.
- న్యూస్‌టుడే, రాజాం పట్టణం

బిందెడు నీటికి కుస్తీలే..!

గొల్లపల్లిలో తాగునీరు పట్టుకునేందుకు మహిళలు కుస్తీలు చేయాల్సిన పరిస్థితి. ఇక్కడ కుళాయిలు గోతుల్లో ఉండడంతో వాటికి పురపాలక పిట్‌లు ఏర్పాటు చేసింది. దీంతో మహిళలు నీరు పట్టుకోవాలంటే అందులో దిగాల్సిందే. సరిచేస్తామని గతంలో చెప్పినా ఇంతవరకు పట్టింపు లేదు. రెండు బిందెలకు మించి పట్టుకోలేకపోతున్నామని వాపోతున్నారు. కొత్తవి ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తామని కమిషనర్ రామలక్ష్మి తెలిపారు.
- న్యూస్‌టుడే, బొబ్బిలి

రోడ్డుపై మురుగు పరుగు

బొబ్బిలి పట్టణంలోని గొల్లపల్లి శివారులో పక్కా కాలువల లేక మురుగు పారడం లేదు. రహదారి పైకి వస్తోంది. గతంలో పురపాలిక కొంతవరకే డ్రైన్లు నిర్మించి వదిలేసింది. ఆపై కచ్చాకాలువ కావడంతో మురుగు, వాడుక నీరు నిలుస్తోంది. వర్షాకాలంలో సమస్య తీవ్రమవుతోంది. కాలువలు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. పరిశీలించి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని పురపాలక కమిషనర్ రామలక్ష్మి తెలిపారు. - న్యూస్‌టుడే, బొబ్బిలి

కల్వర్టులు లేక.. అవస్థలు వీడక

దత్తిరాజేరు మండలంలోని కన్నాం గ్రామానికి వెళ్లే రహదారిలో మూడు చోట్ల కల్వర్టులు నిర్మించక పోవడంతో స్థానికులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. భారీ వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. ఎనిమిదేళ్ల కిందట ఈ గ్రామానికి తారు రోడ్డు నిర్మించి కల్వర్టులు వేయలేదు. అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. దీనిపై పీఆర్ జేఈ రమా వద్ద ప్రస్తావించగా ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు.
- న్యూస్‌టుడే, దత్తిరాజేరు

ఏళ్లుగా అసంపూర్తిగా..!

మండలంలోని వండానపేటలో నిర్మాణ పనులు నిలిచిపోవడంతో అంగన్‌వాడీ భవనం వినియోగంలోకి రావడంలేదు. రెండేళ్లుగా ఇలానే ఉంది. శ్లాబు వరకు పనులు పూర్తి చేశారు. బిల్లులు విడుదల కాకపోవడంతో గుత్తేదారులు పనులను మధ్యలోనే ఆపేశారు. ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రాన్ని గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్నారు. కొత్త భవనం నిర్మాణం పూర్తిచేసి వాడుకలోకి తేవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఎంపీడీవో శ్యామలాకుమారి మాట్లాడుతూ ప్రభుత్వానికి నివేదించామని, చర్యలు తీసుకుంటామన్నారు.
- న్యూస్‌టుడే, రేగిడి

(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
విజయనగరం పట్టణం- 80089 02900
విజయనగరం గ్రామీణం-80085 74317
ఎస్.కోట -8008574326
భోగాపురం -70959 54646

?: పాతబస్టాండ్, తెలకల వీధి, చిన్నిపల్లి వీధిలో కుక్కల సంచారం ఎక్కువగా ఉంది. **- స్థానికులు** ❖ అక్కడి కుక్కలకు సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు చేయిస్తాం.
- పి.నల్లనయ్య, కమిషనర్, నగరపాలిక
– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

?: పడాలపేట శివారు ప్రాంతాల్లో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. **- స్థానికులు** ❖ పరిశీలించి, బాగు చేయిస్తాం. **- శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ** – న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

డంపింగ్ యార్డులో చెత్త తరలింపు

స్పందనకు వందనం

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: పట్టణంలోని వేచలపు కల్లాలు సమీపంలో డంపింగ్ యార్డుకు వెళ్లే రోడ్డుకిరువైపులా పోగులు పడిన చెత్తను సోమవారం జేసీబీతో లోపలకి తరలించారు. ఈవో చంద్రశేఖర్, శానిటరీ మేస్త్రీ కృష్ణ పనులు పరిశీలించారు. రోడ్డు పక్కనున్న చెత్తకు నిప్పు పెట్టడంతో వేచలపు కల్లాల వాసులు ఇబ్బంది పడ్డారు. దీనిపై 'ఈనాడు'లో సోమవారం వార్త ప్రచురితమైంది. స్పందించిన ఈవో చంద్రశేఖర్ చర్యలు చేపట్టారు.

కేవీలో సందడి

బాబామెట్ట, న్యూస్‌టుడే: విజయనగరంలోని కేంద్రీయ విద్యాలయంలో సంఘటన్ స్థాపన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఒకేషనల్ ల్యాబ్‌ను ప్రారంభించారు. వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రిన్సిపల్ దిలీప్‌మోదీ, ఆచార్యుడు వినోద్‌కుమార్ లాల్వాన్, శాస్త్రవేత్త బాలసుబ్రహ్మణ్యం బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు.

తెరపై ఈనాడు

• ఎస్వీఎస్: మోగ్లీ • శ్రీకృష్ణ: అఖండ 2 • ఆదిత్య: డ్రైవ్ • లీలామహల్: అఖండ 2 • రంజనీ స్క్రీన్- 1: అఖండ 2 • శివరంజనీ స్క్రీన్-2: మోగ్లీ • హిమగిరి: ఆంధ్రా కింగ్ తాలూకా • సప్తగిరి: అఖండ 2
– న్యూస్‌టుడే, కంటోన్మెంట్

పోటీల్లో మెరిసి.. బహుమతులతో మురిసి

విజయనగరంలోని రింగురోడ్డు నారాయణ పాఠశాలలో సోమవారం 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. 7, 8, 9, 10 తరగతుల విద్యార్థులు క్విజ్ పోటీల్లో పాల్గొని, సత్తా చాటారు. ఎస్.ఎం.శ్రీగోపిక(ఏడో తరగతి), ఎ.కార్తికేయ(ఏడో తరగతి), సి.హెచ్.మేఘ హర్షిత్(ఏడో తరగతి) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. ప్రధానాచారిణి ఎం.ప్రభావతిదేవి, ప్రాంతీయ ఇన్‌ఛార్జి కె.రవికిషోర్, పరిపాలనాధికారి ఎండీ.యూసఫ్, ఉపాధ్యాయులు విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు. – న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

అసంపూర్తి పనులు.. అవస్థల్లో ప్రజలు

– న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

విజయనగరం మండలంలో అతిపెద్ద పంచాయతీగా గుర్తింపు పొందిన జొన్నవలసలో సమస్యలు రాజ్యమేలుతున్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో మౌలిక సదుపాయాల కల్పన పనులు కానరాలేదు. నేటికీ అదే పరిస్థితి. ఇక్కడ కొన్నేళ్లుగా నీటి సమస్య వేధిస్తోంది. ఎస్సీ కాలనీ, దేవాంగులవీధి, ఉన్నత పాఠశాల ప్రాంతం, బీసీ కాలనీలో ఈ పరిస్థితి కనిపిస్తోంది. రెండేళ్ల కిందట జల్‌జీవన్ మిషన్ పనులు ప్రారంభించినా పూర్తిస్థాయిలో జరగలేదు. పైపులైన్లు వేసినా కొన్ని వీధుల్లో కనెక్షన్లు ఇవ్వలేదు. రీసర్వేదీ అదే తీరు. పూర్తిస్థాయిలో జరగలేదని, వివరాల్లో తప్పులున్నాయని రైతులు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికే పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేశారు.

జొన్నవలసలో శిథిలమైన రోడ్డు, కల్వర్టు

అధ్వానంగా..

రోడ్లు, కాలువలు అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. చాలావరకు శిథిలస్థితికి చేరాయి. ప్రధానరోడ్డు గుంతలమయం అయ్యింది. కల్వర్టు పలకలు దెబ్బతిన్నాయి. దుప్పాడ కాలనీ దాటిన తరువాత వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో చీకట్లు అలుముకుంటున్నాయి. రైతు భరోసా కేంద్రం నిర్మాణాన్ని ప్రారంభించినా.. పునాదుల స్థాయి దాట్లేదు. సకాలంలో పూర్తి చేయాలని అన్నదాతలు కోరుతున్నారు. దశల వారీగా సమస్యలు పరిష్కరిస్తామని, రోడ్లు, కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని **ఎంపీడీవో జి.వెంకటరావు** తెలిపారు.

పంచాయతీ: జొన్నవలస జనాభా: 3233 గృహాలు: 904

కాలనీలు.. సమస్యలకు చిరునామాలు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలోని అరుంధతీ నగర్, కాంబోవీధి, పట్నాయక్ ఆసుపత్రి ప్రాంతాల్లో సమస్యలు తిష్ఠ వేశాయి. ★ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. కాంబోయి వీధిలో కాలువలపై పలకలు లేవు. మురుగు, వ్యర్థాల్లో నుంచే తాగునీటి పైపులైన్లు వెళ్తున్నాయి ★ అరుంధతీ నగర్ కాలనీలో రోడ్లు, కాలువలు శిథిలస్థితికి చేరాయి. ★ అన్ని ప్రాంతాల్లో దోమల బెడద ఎక్కువగా ఉంది ★ శ్రీబాలాజీ మార్కెట్ దక్షిణ గేటు వైపు అపరిశుభ్రత నెలకొంది ★ ఎక్కడికక్కడే వ్యర్థాలు పేరుకుపోయాయి ★ కాలువలను శుభ్రం చేయడం లేదని ఆయా ప్రాంతాల వారు గగ్గోలు పెడుతున్నారు ★ ఇక్కడి ఖాళీస్థలాలు మినీ డంపింగ్ యార్డుల్లా మారాయి ★ పైపులైను కోసం తవ్విన చోట్ల రోడ్లు నిర్మించడం లేదు ★ అరుంధతీకాలనీ వైపు నుంచి కలెక్టరేట్, గంట్యాడ, పెద్దాసుపత్రి తదితర ప్రాంతాలకు వెళ్లే రోడ్డును అభివృద్ధి చేయాల్సి ఉంది. పరిశీలించి, చర్యలు తీసుకుంటామని **కమిషనరు పి.నల్లనయ్య** తెలిపారు.

బాలాజీ మార్కెట్ దక్షిణ గేటు ప్రాంతంలో కాలువ దుస్థితి

నేటినుంచి ధనుర్మాస ఉత్సవాలు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: పట్టణ శివారు పుణ్యగిరిలో పద్మావతి గోదా సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం నుంచి జనవరి 15 వరకు ధనుర్మాస ఉత్సవాలు జరగనున్నాయి. ఉదయం 5.30 గంటలకు సుప్రభాత సేవతో ప్రారంభమవుతాయని ఆలయ అర్చకుడు బి.పురుషోత్తమ్ తెలిపారు. నెల రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. పట్టణంలో వేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం తెల్లవారుజాము నుంచి ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభం కానున్నాయని అర్చకుడు మనోజ్ ఆచార్యులు తెలిపారు.

పుణ్యగిరి ఆలయంలో వేంకటేశ్వరస్వామి

జాతీయస్థాయి టోర్నమెంటుకు ఎంపిక

బాబామెట్ట: అఖిలభారత లాన్‌టెన్నిస్ పోటీలకు జిల్లా నుంచి ఇద్దరు క్రీడాకారులు(ఉపాధ్యాయులు) ఎంపికైనట్లు డీఈవో మాణిక్యం నాయుడు తెలిపారు. ఇటీవల విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో టి.రామారావు(అయ్యన్నపేట, ఎంపీపీ పాఠశాల), బి.మహేష్(అలుగోలు జడ్పీహెచ్ఎస్) సత్తా చాటి, జాతీయస్థాయి టోర్నమెంటుకు ఎంపికయ్యారన్నారు.

సీఐటీయూ జెండా ఆవిష్కరణ

శృంగవరపుకోట, కొత్తవలస, వేపాడ, ఎల్.కోట, నెల్లిమర్ల, న్యూస్‌టుడే: సీఐటీయూ ఆలిండియా కమిటీ పిలుపు మేరకు సోమవారం శృంగవరపుకోట మండలంలో పలు చోట్ల సీఐటీయూ జెండాలు ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి రమణ మాట్లాడుతూ కార్మికవర్గం అఖిలభారత 18వ మహాసభలు ఈనెల 31 నుంచి జనవరి 4 వరకు విశాఖలో జరగనున్నాయని, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేంద్రంలో భాజపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కార్మికులు, రైతులు, ఆదివాసీలు, కష్టజీవుల హక్కులపై, రాజ్యాంగంపై దాడి చేస్తోందన్నారు. కార్యక్రమంలో క్వారీ కార్మికులు, ప్రాంతీయాసుపత్రి కార్మికులు పాల్గొన్నారు. ❖ కొత్తవలసలోని విజయనగరం ఆటో స్టాండ్ వద్ద సీఐటీయూ జెండాను మండల కన్వీనర్, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు ఎగురవేశారు. జిల్లా కమిటీ సభ్యుడు గాడి అప్పారావు ఉన్నారు. ❖ నెల్లిమర్ల ఐఎంఎల్ డిపో వద్ద జిల్లా ఉపాధ్యక్షుడు రెడ్డి శంకర్రావు జెండా ఎగుర వేశారు.

కొత్తవలస: జెండా ఆవిష్కరిస్తున్న సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు అప్పారావు

పీజీఆర్ఎస్‌కు 25 వినతులు

విజయనగరం అయ్యన్నపేట, ఉడా కాలనీ, న్యూస్‌టుడే: విజయనగరంలోని పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 25 వినతులు వచ్చాయి. భూతగాదాలపై 8, కుటుంబ కలహాలపై 4, మోసాలపై 3, ఇతర సమస్యలపై 10 ఫిర్యాదులు అందినట్లు ఏఎస్పీ సౌమ్యలత తెలిపారు. అర్జీలను పరిశీలించి, సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆమె ఆదేశించారు. ❖ నగరపాలిక కార్యాలయంలో జరిగిన కార్యాలయంలో కమిషనర్ నల్లనయ్య అర్జీలు స్వీకరించారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న ఏఎస్పీ సౌమ్యలత

పారిశ్రామికీకరణకు ప్రభుత్వాల కృషి

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: ఎంఎస్ఎంఈ జడ్ఈడీ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పక్కా ప్రణాళికతో పారిశ్రామికీకరణకు కృషి చేస్తున్నాయని ఎంఎస్ఎంఈ జడ్ఈడీ జిల్లా సమన్వయకర్త ఎన్.మోహన్ తెలిపారు. సోమవారం ఎల్.కోటలో మహిళలతో సమావేశమయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారాన్ని వినియోగించుకోవాలన్నారు. పారిశ్రామికీకరణ అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ఎటువంటి రుసుం లేకుండా జడ్ ధ్రువీకరణ పత్రం అందిస్తున్నట్లు తెలిపారు. దీంతో కుటీర పరిశ్రమలకు గుర్తింపుతో పాటు రూ.3 లక్షల వరకు రుణ సదుపాయం కల్పిస్తాయన్నారు. కార్యక్రమంలో ఏపీఎం సింహాచలం, మహిళలు పాల్గొన్నారు.

మహిళలతో మాట్లాడుతున్న జిల్లా సమన్వయకర్త మోహన్

ప్రకృతి సాగుపై అవగాహన

కొత్తవలస, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంపై వెలుగు రైతు సంఘాల సభ్యులకు ఏపీసీఎన్ఎఫ్ డీపీఎం ఆనందరావు సోమవారం అవగాహన కల్పించారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు చింతా లక్ష్మీ ప్రసన్న అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వెలుగు గ్రామ సంఘాల పనితీరుపై ఏపీడీ డా.డి.రత్నాకర్ సమీక్షించారు. ఏడీ భానులత పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపీసీఎన్ఎఫ్ డీపీఎం ఆనందరావు

ప్రాణత్యాగ ఫలితమే ఆంధ్రరాష్ట్రం

విజయనగరంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జేసీ సేధు మాధవన్, డీఆర్వో మురళి, ఎస్‌డీసీలు తదితరులు

విజయనగరం అర్బన్, అయ్యన్నపేట, ఉడాకాలనీ, కంటోన్మెంట్, న్యూస్‌టుడే: అమరజీవి పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగ ఫలితమే ఆంధ్రరాష్ట్రమని సంయుక్త కలెక్టర్ సేధు మాధవన్ అన్నారు. శ్రీరాములు వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీఆర్వో మురళి, ఎస్‌డీసీలు రాజేశ్వరి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ❖ పోలీసు కార్యాలయంలో ఏఎస్పీ సౌమ్యలత, [illegible] ఆర్ఐ ఎ.వి.గోపాలనాయుడు, సీఐలు సత్యనారాయణరెడ్డి, చంద్రశేఖర్, బి.లలిత, కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్షుడు గురుప్రసాద్, నగరపాలిక కార్యాలయంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, కమిషనర్ నల్లనయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు..

నెల్లిమర్ల, ఎస్.కోట, న్యూస్‌టుడే: ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు ప్రాణాలను త్యాగం చేసిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోయారని ఎంపీడీవో కె. రామకృష్ణరాజు అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా సోమవారం నెల్లిమర్లలోని కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నివాళి అర్పించారు. నెల్లిమర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ❖ ఎస్.కోట శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి డి. శ్రీధర్ శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఎస్.కోటలోని శాఖా గ్రంథాలయంలో నమస్కరిస్తున్న శ్రీధర్ తదితరులు

ట్రక్కు షీట్ల కోసం రైతన్నల పడిగాపులు

శృంగవరపుకోట, జామి, న్యూస్‌టుడే: గత నాలుగు రోజులుగా ట్రక్కు షీట్లు జారీ కాక ఎస్.కోట, జామి మండలాల రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద నిరీక్షిస్తున్నారు. ఇరు మండలాల్లో సుమారు 17 కొనుగోలు కేంద్రాల పరిధిలో ఇప్పటివరకు 5,180 టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. ఈ నెల 12, 13, 14, 15వ తేదీల్లో ట్రక్కు షీట్లు మంజూరు కాని కారణంగా రైతులు ట్రాక్టర్లలో లోడు చేసిన 600 టన్నుల నిల్వలు వారి వద్దే ఉండిపోయాయి.

జామిలో నిల్వ ఉంచిన లోడు

బ్యాంకు గ్యారెంటీ లేక

ట్యాగ్ అయిన మిల్లర్లు బ్యాంకు గ్యారెంటీ ఇవ్వకపోవడంతో ట్రక్కు షీట్లు జారీ కాలేదు. ఒకటి రెండు రోజుల్లో సమస్య పరిష్కరించి షీట్లు జారీచేసేలా చూస్తామని ఎస్.కోట, జామి మండలాల వ్యవసాయాధికారులు **పూర్ణిమ, రవీంద్ర** తెలిపారు.

నాలుగు రోజులుగా చూస్తున్నా..

నాలుగు రోజుల కిందట ధాన్యం లోడు చేసి ట్రక్కు షీటు కోసం రైతుసేవా కేంద్రానికి వెళ్తే ఇప్పటికే పది పెండింగులో ఉన్నాయని, సమయం పడుతుందని సిబ్బంది చెప్పారు. [illegible] మిల్లర్లు బ్యాంకు గ్యారెంటీలు ఇవ్వకపోవడమే కారణమని అధికారులు చెప్తున్నారు.
– త్రినాథ్, రైతు, సంతగవిరమ్మపేట

సంతగవిరమ్మపేటలో కల్లంలో ధాన్యం

రోడ్డు ప్రమాదం

భోగాపురం: విజయనగరం వైపు వెళ్తున్న కారును జాతీయ రహదారిపై సుందరపేట వద్ద శ్రీకాకుళం వెళ్తున్న ఓ లారీ వెనుక నుంచి ఢీకొంది. ఈ ఘటనలో కారు వెనుకభాగం దెబ్బతింది. ప్రయాణికులు సురక్షితంగా బయటపడడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

వేపాడ, న్యూస్‌టుడే: వేపాడ మండలం రామస్వామిపేటలో ఈనెల 11న చోరీకి పాల్పడిన నిందితుడిని వల్లంపూడి పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి ఏడు తులాల బంగారు ఆభరణాలు రికవరీ చేశారు. ఎస్.కోట రూరల్ సీఐ అప్పలనాయుడు సోమవారం వల్లంపూడి స్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలానికి చెందిన పి.నూకరాజు వేపాడ మండలంలోని కుంపల్లి కూడలిలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా అదుపులోకి తీసుకున్నారు. రెండు చోరీ కేసుల్లో నిందితుడిగా గుర్తించి, ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. రామస్వామిపేటలో చోరీకి గురైన అయిదున్నర తులాలతో పాటు వావిలపాడులో ఎత్తుకెళ్లిన ఒకటిన్నర తులాల బంగారం ఉంది. నిందితుడిని కొత్తవలస కోర్టుకు తరలించినట్లు చెప్పారు.

మత్తు పదార్థాల క్రయవిక్రయాలపై చర్యలు

నెల్లిమర్ల: మత్తు పదార్థాల క్రయ, విక్రయాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని ఇన్‌ఛార్జి డీఎస్పీ ఆర్.గోవిందరావు హెచ్చరించారు. సోమవారం నెల్లిమర్ల పోలీసుస్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ కేసులకు సంబంధించిన దస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టిసారించాలని సిబ్బందికి సూచించారు. ఎస్సై బి.గణేష్, సిబ్బంది పాల్గొన్నారు.

పట్టుబడిన వాహనాలను పరిశీలిస్తున్న డీఎస్పీ గోవిందరావు తదితరులు

ఎంఈవో పాఠశాల సందర్శన

వేపాడ, న్యూస్‌టుడే: మండలంలోని అరిగిపాలెం ప్రాథమిక పాఠశాలను ఎంఈవో పి.బాలభాస్కరరావు సోమవారం సందర్శించారు. పరిసరాలు, దస్త్రాలు పరిశీలించారు.

సర్వసభ్య సమావేశం నేడు

వేపాడ, న్యూస్‌టుడే: వేపాడలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సూర్యనారాయణ తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

మహిళలకు రుణాల మంజూరు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: స్త్రీనిధి పొదుపు సంఘాల మహిళలకు వారి అవసరాల నిమిత్తం ఒక్కో సభ్యురాలికి రూ.లక్ష వరకు సామాజిక పెట్టుబడి నిధి రుణ రూపంలో అందజేస్తున్నట్లు ఏజీఎం చిట్టిబాబు తెలిపారు. స్త్రీనిధి రుణాలు జిల్లాలో రూ.283 కోట్లు వరకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు రూ.192 కోట్లు ఇచ్చినట్లు చెప్పారు. సభ్యులు వినియోగించుకోవాలని కోరారు.

నేటి నుంచి మేలుకొలుపులు

కొత్తవలస, న్యూస్‌టుడే: సమరసతా సేవా ఫౌండేషన్(ఎస్ఎస్ఎఫ్)ఆధ్వర్యంలో మంగళవారం నుంచి జనవరి 13వ తేదీ వరకు మేలుకొలుపులు నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ సీహెచ్.నరసింగరావు తెలిపారు. ప్రజల్లో భక్తి భావం పెంచేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

వేపాడ, న్యూస్‌టుడే: బాల్య వివాహాల నిర్మూలనపై వేపాడలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం అంగన్‌వాడీలకు అవగాహన కల్పించారు. తహసీల్దారు రాములమ్మ మాట్లాడుతూ మహిళలకు 21 ఏళ్లు, పురుషులకు 25 ఏళ్లు దాటాకే వివాహాలు చేయాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు చేస్తే టోల్‌ఫ్రీ నంబరు 181కు సమాచారమివ్వాలని తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో ఉమాదేవి, ఈవోపీఆర్డీ రవికుమార్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

అవీ..ఇవీ..అన్నీ

విజయవంతం చేయాలి

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: విశాఖలో ఈనెల 31 నుంచి జనవరి 4 వరకు జరిగే సిటూ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని కోట వద్ద గోడ ప్రతులను ఆవిష్కరించారు.

జిందాల్ నిర్వాసితులకు న్యాయం చేయండి

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: భూములిచ్చిన రైతులను రోడ్డు మీదకు నెట్టేయడం అన్యాయమని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు చల్ల జగన్ అన్నారు. చెప్పినవి చేయకుండా మోసానికి పాల్పడుతున్న జిందాల్ యాజమాన్యంతో ముఖ్యమంత్రి ఫొటోలు దిగడంతో భూములిచ్చిన రైతులు ఆందోళనకు గురవుతున్నారన్నారు.

నగదు సంచి అందజేత

అయ్యన్నపేట, న్యూస్‌టుడే: నగరానికి చెందిన ఓ వ్యక్తి మానవత్వాన్ని చాటుకున్నారు. మహిళా పోలీస్ బి.ఆదిలక్ష్మి సోమవారం కోరుకొండ నుంచి కేఎల్‌పురం వెళ్తుండగా.. మార్గమధ్యలో నగదు, చరవాణి, ఏటీఎం కార్డులున్న బ్యాగు పడిపోయింది. గమనించిన మెడికల్ రిప్రజెంటేటివ్ సుధీర్.. పోలీసులకు అందించారు. సీఐ నరసింహమూర్తి ఆదిలక్ష్మిని పిలిపించి, అందించారు. సుధీర్‌ను అభినందించారు.

అవయవదానానికి ముందుకు రావాలి

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: మూఢ నమ్మకాలను విడనాడి అవయవదానానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నగరంలోని తిరుమల మెడికవర్ ఆసుపత్రిలో సోమవారం జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. అపోహలు అవసరం లేదని, మరణించినా మరొకరికి సాయం చేసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, విమ్స్ డైరెక్టర్ కె.రాంబాబు, మెడికవర్ ఆసుపత్రి ఎండీ తిరుమల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలు పరిష్కరించండి

జామి, న్యూస్‌టుడే: జామి గ్రామంలో నెలకొన్న తాగునీరు, రోడ్లు, కాలువల పూడికతీత, భూసమస్యలు పరిష్కరించాలని సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆ గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ సర్పంచి వెంకట త్రివేణి, ఎంపీటీసీ సభ్యురాలు వరలక్ష్మి తదితరులున్నారు.

ఆర్థికసాయం అందజేత

వేపాడ, న్యూస్‌టుడే: మండలంలోని గుడివాడకు చెందిన మురళీకు వేపాడ జైభీమ్ హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు రూ.10 వేల ఆర్థిక సాయాన్ని సోమవారం అందించారు. మురళీ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న సంఘ సభ్యులు వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు.

సర్వే వివరాలు పక్కాగా ఉండాలి

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: ప్రజల స్థితిగతులను తెలుసుకునేందుకు నిర్వహిస్తున్న సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య కోరారు. సోమవారం నగరంలోని మెప్మా కార్యాలయంలో సచివాలయ కార్యదర్శులతో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే చేపడుతోందని చెప్పారు. కార్యదర్శులు ఇంటింటికీ వెళ్లి, పూర్తిస్థాయిలో వివరాలు సేకరించాలన్నారు. జనవరి 12వ తేదీ వరకు ప్రక్రియ జరుగుతుందని, విద్య, ఉపాధి, జీవన ప్రమాణాలను తెలుసుకోవాలన్నారు. ఏవో సీతారామమూర్తి పాల్గొన్నారు.

డంపింగ్‌యార్డును తలపిస్తున్న అలమండ వీధులు

జామి మండలంలో అలమండ గ్రామ పంచాయతీలోని పలు వీధిల్లో చెత్త కుప్పలు పేరుకున్నాయి. హుద్‌హుద్ కాలనీ ప్రాంతం డంపింగ్ యార్డును తలపిస్తోంది. పాత పంచాయతీ కార్యాలయం, జడ్పీ ఉన్నత పాఠశాల వద్ద అదే పరిస్థితి. పంచాయతీ అధికారులు స్పందించి పారిశుద్ధ్య పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. సమస్యపై పంచాయతీ కార్యదర్శి ఎర్నమ్మ వద్ద వివరణ కోరగా చెత్త తరలింపునకు చర్యలు తీసుకుంటామన్నారు. **– న్యూస్‌టుడే, జామి**

ప్రమాదాల నివారణకు చర్యలు

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం విజయనగరం గ్రామీణ పోలీసు స్టేషన్ పరిధిలోని అంబటివలస ప్రధాన మార్గంలో స్టాపర్లను ఏర్పాటు చేసినట్లు సీఐ బి.లక్ష్మణరావు తెలిపారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి ఈ చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని సూచించారు. **– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట**

పీహెచ్‌సీ సిబ్బందికి శిక్షణ

వేపాడ, న్యూస్‌టుడే: వేపాడలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో పల్స్‌పోలియో వ్యాక్సినేటర్లకు పీహెచ్‌సీ వైద్యాధికారి ఎం.వేణు సోమవారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21, 22, 23 తేదీల్లో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పీహెచ్‌సీ పరిధిలో అయిదేళ్లలోపు 3,635 మంది చిన్నారులకు టీకాలు వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సూర్యనారాయణ, ఈవోపీఆర్డీ రవికుమార్, శైలజ, ఉప తహసీల్దారు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న వైద్య సిబ్బంది

రోడ్ల నిర్మాణానికి పరిశీలన



పరిశీలిస్తున్న ఇంజినీరింగ్ అధికారులు

వేపాడ, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల లింకురోడ్లను పంచాయతీరాజ్ డీఈఈ అప్పారావు, జేఈ మానస సోమవారం పరిశీలించారు. బానాది- ఆతవ, జగ్గయ్యపేట- కొత్తసింగరాయి గ్రామాల మధ్య మెటల్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదించారు. తెదేపా మండలాధ్యక్షుడు వెంకటరావు ఉన్నారు.

(c) eenadu

ఈనాడు పశ్చిమగోదావరి

మంగళవారం డిసెంబరు 16, 2025

మాట్లాడుతున్న శ్రీనివాసవర్మ. వేదికపై ఉపసభాపతి రఘురామ, మంత్రి నిమ్మల, ఎమ్మెల్యేలు

వందేభారత్ బండి.. సందడే సందడండి

కొత్త రైలుకు జెండా ఊపి ప్రారంభించిన కేంద్ర సహాయమంత్రి

ఈనాడు డిజిటల్, భీమవరం, నరసాపురం, పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన వందేభారత్ కల సాకారమైంది. షెడ్యూల్ ప్రకారం.. విజయవాడ నుంచి సోమవారం మధ్యాహ్నం 2.20 గంటలకు నరసాపురం స్టేషన్‌కు చేరుకుంది. స్థానిక రైల్వే సిబ్బంది పూల దండలు, బెలూన్లతో సుందరంగా తీర్చిదిద్దారు. మధ్యాహ్నం 2.45కి రైల్వే, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ జెండా ఊపి ప్రారంభించారు. మంత్రి శ్రీనివాసవర్మ మాట్లాడుతూ బ్రాంచ్ లైన్‌లో నడిచే మొదటి వందేభారత్ సర్వీసుగా ఇది భారతీయ రైల్వేలో నిలుస్తుందన్నారు. నరసాపురం, భీమవరం, పాలకొల్లు, ఆకివీడు, గుడివాడ ప్రజలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారని, మరిన్ని రైళ్ల రాకపోకల అవసరాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉప సభాపతి కనుమూరు రఘురామ కృష్ణరాజు, జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యేలు బొమ్మిడి నాయకర్, పులపర్తి రామాంజనేయులు, బొలిశెట్టి శ్రీనివాస్, వెనిగండ్ల రాము (గుడివాడ), ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, రాష్ట్ర మహిళా ఆర్థిక కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పీతల సుజాత, మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు షరీఫ్, మాజీ ఎంపీ కనుమూరు బాపిరాజు, మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు, కలెక్టర్ చదలవాడ నాగరాణి, జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్యప్రకాశ్, విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ మోహిత్ సోనకియా, అధికారులు హాజరై ప్రజాప్రతినిధులను సత్కరించారు.

ఘన స్వాగతం.. విజయవాడ నుంచి నరసాపురం వచ్చిన రైలుకు జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు విద్యార్థులు, స్థానికులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో హోరెత్తించారు. అంతకు ముందు స్థానిక జనసేన కార్యాలయం నుంచి పురవీధుల్లో పెద్ద ఎత్తున నాయకులతో కలిసి కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ బైక్ ర్యాలీగా స్టేషన్‌కు చేరుకున్నారు.

రైలు వద్ద జనసందోహం

17, 18 తేదీల్లో పీజీ, పీహెచ్‌డీ ప్రవేశాలకు కౌన్సెలింగ్

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: వెంకట్రామన్నగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలల్లో పీజీ, పీహెచ్‌డీ ప్రవేశాలకు ఈ నెల 17, 18 తేదీల్లో మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ బి. శ్రీనివాసులు తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు స్థానిక ఉద్యాన కళాశాలలో జరిగే మాన్యువల్ కౌన్సెలింగ్‌కు ప్రవేశ పత్రాలతో నేరుగా హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు వర్సిటీ అధికారిక వెబ్‌సైట్: http://drysrhu.ap.gov.in ను సందర్శించాలని సోమవారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆసామి కాని భూస్వామి

ఈనాడు డిజిటల్, భీమవరం, నరసాపురం, న్యూస్‌టుడే: కష్టపడే ఇనామ్ భూములు.. కానీ అవసరాలకు అమ్ముకోలేక.. సాగుకు రుణాలు అందక ఎన్నో ఇబ్బందులు పడ్డారు అన్నదాతలు. అయినా గత ప్రభుత్వానికి వారి బాధలు పట్టలేదు. కూటమి ప్రభుత్వం ఆ భూములున్న రైతుల సమస్యల పరిష్కారానికి ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తోంది.

నలుగురు సంతానం. పాతపాడులో రెండున్నర ఎకరాల భూములు ఉన్నాయి. వాటిని విక్రయించి పిల్లలకు వివాహాలు చేద్దామంటే కొనేవారు లేరు. గ్రామంలో పనులు కూడా లేవు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. - **కొప్పాడ పుల్లయ్య, పాతపాడు**

అమ్మాయి పెళ్లి చేసేందుకు ఉన్న ఎకరం భూమిని అమ్మేందుకు ప్రయత్నించగా నిషిద్ధ జాబితాలో ఉండటంతో తక్కువకు అడిగారు. బ్యాంకు రుణం కోసం ప్రయత్నించినా ఫలితం లేదు. అధిక వడ్డీకి అప్పు తెచ్చి వివాహం చేశా. - **శ్రీనివాస్, ఉమామహేశ్వరం**

జిల్లాలోని పెంటపాడు, ఉమామహేశ్వరం, కాళీపట్నం గ్రామాల్లో సుమారు 8500 ఎకరాల ఇనామ్ భూములు ఉన్నాయి. వాటికి రిజిస్ట్రేషన్లు నిలిపివేయడంతో ... కుటుంబ అవసరాల కోసం మార్కెట్ ధర కంటే తక్కువకే విక్రయిస్తున్నారు. మొగల్తూరు, పెదపాలెం తదితర ప్రాంతాల్లో ఎకరం రూ.50 లక్షల నుంచి రూ.కోటి ధర పలుకుతుండగా పక్కనే ఉన్న ముత్యాలపల్లి, కాళీపట్నంలో ఇనామ్ భూములను ఎకరం రూ.30 నుంచి 35 లక్షలకు విక్రయించాల్సి వస్తోంది. అవసరాన్ని సాకుగా చూపించి ఒక్కోసారి అనుకున్న ధర కూడా చెల్లించడం లేదని, ఆడపిల్లలకు పసుపు కుంకుమలుగా ఇచ్చిన భూములకు రిజిస్ట్రేషన్లు జరగకపోవడంతో భార్యాభర్తల మధ్య తగాదాలు వస్తున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతులు సాగు చేసుకుంటున్న ఇనామ్ భూములు

మొగల్తూరు మండలం కాళీపట్నంలో సాగు చేసుకుంటున్న భూములకు పట్టాదారు పాస్‌బుక్, టైటిల్ డీడ్ లేక ఇబ్బందులు పడుతున్నాం. పిల్లల చదువులు, కుటుంబ అవసరాలకు అప్పులు చేయాల్సి వస్తోంది. - **సుమారు 3500 మంది రైతుల ఆవేదన**

గతంలో చేసిన చట్టంలో తప్పు దొర్లడంతో 1956 నుంచి 2013 వరకు జారీ చేసిన రైత్వారీ పట్టా భూములు నిషిద్ధ జాబితాలోకి చేరాయి. 2019లో అప్పటి తెదేపా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఇనామ్స్ చట్టం తీసుకురాగా.. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం ఆదేశాలతో జిల్లాలో సమస్య ఉన్న ప్రాంతాల్లో 11 బృందాలు రైతుల వివరాలు సేకరిస్తున్నాయని డీఆర్వో శివన్నారాయణరెడ్డి తెలిపారు.

రుచి నచ్చేలా.. నాణ్యత మెచ్చేలా!

అన్న క్యాంటీన్ల పరిశీలనకు కమిటీలు

నరసాపురం, న్యూస్‌టుడే: పేదలు, కార్మికులు, కూలీలు, చిరు వ్యాపారుల పాలిట అక్షయ పాత్రలుగా మారిన అన్న క్యాంటీన్లలో ఆహార పదార్థాల రుచి, నాణ్యత మరింత మెరుగయ్యేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వీటిని పునరుద్ధరించి ఏడాది పూర్తయిన నేపథ్యంలో నిర్వహణను నిరంతరం పరిశీలించేలా కమిటీలను నియమించాలని ప్రభుత్వం జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.



నరసాపురం: భోజనం చేస్తున్న ప్రజలు

పట్టణాల వారీగా..

➤ పట్టణాల వారీగా ఏర్పాటయ్యే పర్యవేక్షణ కమిటీ ఛైర్మన్‌గా పురపాలక అధ్యక్షులు లేదా కౌన్సిలర్, సభ్యులుగా సచివాలయ పారిశుద్ధ్య కార్యదర్శి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, మహిళా సంరక్షణ కార్యదర్శి, డ్వాక్రా సంఘం ప్రతినిధి, నోడల్ అధికారి నియమితులవుతారు. పురపాలక పాలకవర్గం లేని పక్షంలో పరిశీలనకు ప్రత్యేక అధికారులను నియమిస్తారు.

➤ ఈ కమిటీలు అన్న క్యాంటీన్లలో ఆహారం నాణ్యత, శుభ్రతను ఏరోజుకారోజు పరిశీలించాల్సి ఉంటుంది. అల్పాహారం, భోజనం చేసేందుకు వచ్చే ప్రజల నుంచి అభిప్రాయాలను, గుర్తించిన లోపాలను ఉన్నతాధికారులకు నివేదిస్తారు.

➤ ఈ నివేదికలను కలెక్టర్ పరిశీలించి ఏమైనా సమస్యలు ఉన్నట్లు గుర్తిస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తారు. అవసరమైతే సౌకర్యాలు, నాణ్యత మెరుగుకు చర్యలు చేపడతారు.

లెక్కల్లో ఇలా..

పశ్చిమగోదావరి జిల్లాలో తాడేపల్లిగూడెం, భీమవరంలలో మూడేసి, నరసాపురం, పాలకొల్లు, తణుకు పట్టణాల్లో ఒక్కోటి చొప్పున అన్న క్యాంటీన్లు ఉన్నాయి. వీటి ద్వారా నిత్యం సగటున తొమ్మిది వేల మందికి భోజనం, పది వేల మందికి అల్పాహారం అందిస్తున్నారు.

కత్తిలా దూసుకెళ్తోంది

ఫెన్సింగ్‌లో భీమవరం చిచ్చర పిడుగు

అవలీలగా కత్తి తిప్పేస్తూ.. పతకాలు పట్టేస్తోంది భీమవరం పట్టణానికి చెందిన మంతెన ధృతి సమీక్ష. ఎనిమిదో తరగతి చదువుతున్న ఈ అమ్మాయి జిల్లా స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగి అంతర్జాతీయ పోటీల్లో సత్తా చాటింది. ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-14 పోటీలు నెల్లూరులోని బుచ్చిరెడ్డిపాలెంలో జరగ్గా బంగారు పతకం సాధించి మహారాష్ట్రలోని శంభాజీ నగర్‌లో ఈ నెల 22 నుంచి 25 వరకు జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైంది.

చిరుప్రాయంలోనే ఆటపై మక్కువ పెంచుకుని 2021 నుంచి ఫెన్సింగ్‌లో రాణిస్తోంది. గత ఏడాది నవంబరు 30 నుంచి డిసెంబరు 5 వరకు మలేసియాలో జరిగిన మినిమై ఇంటర్నేషనల్ టోర్నమెంట్-24లో కాంస్య పతకం సొంతం చేసుకుంది. జర్మనీ, ఆస్ట్రేలియా, కొరియా తదితర 12 దేశాల నుంచి 600కు పైగా క్రీడాకారులు ఆ పోటీల్లో తలపడ్డారు. ఈ ఏడాది మార్చి 27 నుంచి 30 వరకు ఒడిశాలోని కటక్‌లో జరిగిన జాతీయస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో సిల్వర్ పతకం అందుకుంది. ఇప్పటి వరకు జిల్లా స్థాయిలో 5, రాష్ట్ర, జాతీయ స్థాయిలో 13, అంతర్జాతీయ స్థాయిలో ఒక పతకం తన ఖాతాలో వేసుకుంది.

అమ్మ వెంకట లక్ష్మీరేఖ, నాన్న సురేంద్ర వర్మ ప్రోత్సాహానికి తోడు శిక్షకుడు గుణ్ణం కృష్ణమోహన్ సూచనలతో భవిష్యత్తులో ఉన్నత స్థితికి చేరాలన్నది తన లక్ష్యమంది ధృతి.

- న్యూస్‌టుడే, భీమవరం పట్టణం

త్వరలో రేషన్ దుకాణాల్లో.. గోధుమ పిండి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: రేషన్‌కార్డుదారులకు ప్రస్తుతం బియ్యం, పంచదార మాత్రమే ఇస్తున్నారు. త్వరలో గోధుమపిండి, రాగులు తదితర సరకులు అందించేలా కూటమి ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. కొత్త సంవత్సరంలో ఇచ్చేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి.

మొదట జిల్లా కేంద్రంలోనే.. గోధుమపిండిని జనవరి నెలలో జిల్లా కేంద్రం భీమవరంలోనే అందించనున్నారు. ఇక్కడ మొత్తం కార్డులు 33,568 ఉన్నాయి. తర్వాత నుంచి జిల్లాలోని మిగిలిన ప్రాంతాల్లో ఇస్తారని ఆ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ఆర్డర్ పెట్టిన సరకు డిసెంబరు చివరి నాటికి వస్తుందని దాన్ని జనవరిలో ఎప్పుడు ఇవ్వాలనేది ప్రభుత్వం నిర్ణయిస్తుందని పౌరసరఫరాల సంస్థ డీఎం ఇబ్రహీం తెలిపారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో కిలో గోధుమ పిండి రూ.60 నుంచి రూ.70 వరకు విక్రయిస్తున్నారు. రేషన్ దుకాణాల్లో రూ.13కే అందించనున్నారు.

తాతయ్య, అమ్మమ్మ.. ఎప్పుడొస్తారమ్మా..

తాతయ్య, అమ్మమ్మ వస్తారు.. నాకు గోరుముద్ద తినిపిస్తారని మనవరాలు..

అమ్మ, నాన్న వస్తారు.. తమ బిడ్డకు తొలి ముద్ద పెడతారని కూతురు.. వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు.

కానీ వారి ఆశలను రోడ్డు ప్రమాదం చిదిమేసింది.

మనవరాలి అన్నప్రాసనకు వస్తున్న తాత, అమ్మమ్మలను అనంతలోకాలకు తీసుకెళ్లిపోయింది.

శుభకార్యం జరగాల్సిన ఆ ఇంట్లో మృత్యుఘోష వినిపించింది.

అన్నప్రాసనకు వస్తూ రోడ్డు ప్రమాదంలో దంపతుల మృతి

ప్రమాద స్థలంలో మృతదేహాలు

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: ఈ దుస్తుల్లో మన బంగారం మెరిసిపోతుంది కదా.. ఇలాంటి బొమ్మలంటే దానికి భలే ఇష్టం.. అదిగదిగో ఆ రంగు గాజులు దానికి ఎంత బాగుంటాయో.. మనుమరాలి అన్నప్రాసన కోసం ఆ అమ్మమ్మ, తాతయ్యల హడావుడి అంతా ఇంతా కాదు.. తమ మనుమరాలితో కబుర్లు చెబుదామని పరితపించిపోయారు. ఇంతలో రోడ్డు ప్రమాదం రూపంలో అనంతలోకాలకు వెళ్లిపోయారు. కొయ్యలగూడెం ఎస్సై వి.చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం గాడాలకు చెందిన ప్రత్తి జయరాజు (50), సత్యవతి (42) దంపతులకు ఇద్దరు కుమార్తెలు. జయరాజు స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నారు. పెద్దకుమార్తె బ్యూలాను జంగారెడ్డిగూడెంలో ఉంటున్న మేనల్లుడికి ఇచ్చి వివాహం చేశారు. సోమవారం సాయంత్రం వీరి కుమార్తె అన్నప్రాసన. ఈ కార్యక్రమం కోసమే జయరాజు దంపతులు మధ్యాహ్నం 2 గంటలకు ద్విచక్రవాహనంపై బయలుదేరారు. సాయంత్రం కొయ్యలగూడెం దాటిన తర్వాత శివాలయం సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రక్కు ఆటో అతివేగంగా వచ్చి ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. భార్యాభర్తలిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. తల్లిదండ్రుల మృతదేహాల వద్ద కుమార్తె విలపించిన తీరు చూపరులకు కంటతడి పెట్టించింది.

కోళ్లు కూస్తున్నాయ్.. ఊళ్లు పిలుస్తున్నాయ్!

యలమంచిలి: పెనుమర్రులో ముస్తాబైన పూర్వపు లోగిలి

పాలకొల్లు, న్యూస్‌టుడే: సంక్రాంతి అంటే ముందుగా గుర్తొచ్చేది గోదావరి జిల్లాలే. పండగ రోజుల్లో చేసే ఏర్పాట్లకు ఉమ్మడి పశ్చిమ పెట్టింది పేరు. ఏటా మాదిరిగానే వైభవంగా పల్లె పండగను జరుపుకోవడానికి ఎక్కడికక్కడ ఏర్పాట్లు ప్రారంభమయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో నిర్వాహకులు ఓ అడుగు ముందుకేసి ఏ ఈ ఏడాది భారీ కార్యక్రమాలకు రంగం సిద్ధం చేస్తున్నారు. విదేశాలతో పాటు దేశంలో ప్రధాన నగరాలు, పట్టణాల నుంచి జిల్లాకు వచ్చే అతిథులందరూ కొత్త అనుభూతికి లోనయ్యేలా కొందరు ఈవెంట్స్ నిర్వాహకులు సైతం ఆకర్షణీయ కార్యక్రమాలతో సిద్ధమవుతున్నారు.

ఆత్మీయ ఆతిథ్యం

సంక్రాంతికి వచ్చే అతిథులంతా ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఆయా గ్రామాల్లోనే రోజంతా గడిపేలా నిర్వాహకులు ప్రణాళికలు రూపొందించారు. ఉదయం భోగిమంట నుంచి జిల్లాలో పేరుగాంచిన వంటకాలతో అల్పాహారం, భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రికి విందు పూర్తి ఉచితంగా అందించడానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. పాలకొల్లు మండలం పూలపల్లిలో నిర్వాహకులు సంక్రాంతి అతిథుల కోసం దూపుడుపోతు బిర్యానీ, పందుగప్ప బిర్యానీవంటి ఐదారు రకాల వంటకాలను మూడురోజులూ అందుబాటులో ఉంచాలని నిర్ణయించారు. ఈ మేరకు ఇప్పటికే వంట మేస్త్రీలకు ఆర్డర్లు ఇచ్చేశారు.

ప్రత్యేక ప్యాకేజీలు

అతిథిగృహాలు, హోటళ్ల నిర్వాహకులు కొందరు సంక్రాంతి ప్యాకేజీలు ప్రకటించారు. రూ.10 వేలు చెల్లిస్తే మూడు రోజుల బస, విందు, వినోదాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. సంక్రాంతి విలేజ్ ఫెస్ట్ పేరిట భోగి రోజున గ్రామీణ ప్రాంతంలో ఫొటో షూట్, పతంగులు ఎగరేయడం, కొబ్బరి తోటల్లో స్టేజ్ షోలు ఉంటాయి. సంక్రాంతి నాడు మండువా లోగిళ్ల సందర్శన, కోడి పందేలు, గోదావరి నది అందాల సందర్శన, ట్రాక్టర్లపై గ్రామంలో సరదా రైడ్, రాత్రికి క్యాంప్ ఫైర్, కనుమ రోజున బీచ్‌తో పాటు ప్రసిద్ధ దేవాలయాల సందర్శన, నది లేదా సముద్రం ఒడ్డున ఆత్మీయ సమావేశం వంటి కార్యక్రమాలను అతిథుల కోసం రూపొందించారు. వీటికి సంబంధించిన టారిఫ్‌లన్నీ సామాజిక మాధ్యమాల్లో ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

గోదావరి తీరాన అతిథి గృహం వద్ద ఫొటో షూట్ వేదిక

గోదారిలో.. మంచు తెర!

గోదావరి సోయగాలకు పొగ మంచు తెర అదనపు వన్నెలు అద్దిన వేళ ఆవిష్కృతమైన దృశ్యమిది. సోమవారం ఉదయం గోదావరి జలాల్లో నరసాపురం- సఖినేటిపల్లి మధ్య ప్రజా రవాణా పంట్లు ఇలా మంచు పరదాలను చీల్చుకుంటూ ముందుకు సాగాయి. డిసెంబరు నెల ఆరంభం నుంచి జిల్లాలో చలి తీవ్రత పెరుగుతూ వస్తోంది. ఉదయం 9 గంటల దాటినా పొగ మంచు ప్రభావం కనిపిస్తోంది. **- ఈనాడు, నరసాపురం**

బ్యాటు.. బంతి.. బైక్‌లు
- ఈ నెల 20న టోర్నీ ప్రారంభం
- ఈఎస్ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

6లో కూతురిపై మారు తండ్రి లైంగిక వేధింపులు

పురామస్తుశాల!

నేడు ప్రారంభించనున్న మంత్రి దుర్గేశ్

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: హేలాపురి దినదినాభివృద్ధి చెందుతోంది. జిల్లా కేంద్రంగా విరాజిల్లుతోంది. నగరంలో వేంగి చాళుక్యులు నిర్మించుకున్న కోటలు, కట్టడాలు నాటి చరిత్రకు అద్దం పడుతున్నాయి. వాటన్నింటినీ ఓచోటుకు చేర్చి భద్రపరచనున్నారు. రాష్ట్ర పురావస్తు, ప్రదర్శనశాలల శాఖ ఆధ్వర్యంలో.. స్థానిక రామకోటి ప్రాంగణం వెనుక వైపున జనార్దనస్వామి ఆలయం వద్ద మ్యూజియం ఏర్పాటు చేశారు. దీన్ని మంగళవారం మంత్రి దుర్గేశ్ ప్రారంభించనున్నారు.

కంచు ప్రతిమలు

వేంగి చాళుక్యుల మండపం

రూ.5 కోట్లతో..

ఏలూరులో జిల్లా పురావస్తు ప్రదర్శనశాల(మ్యూజియం) ఏర్పాటుకు ఎందరో కృషి చేశారు. భవన నిర్మాణానికి, వివిధ ప్రాంతాల నుంచి పురాతన వస్తువుల సేకరణకు రూ.5 కోట్లు కేటాయించారు. కేంద్రం 80 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం నిధులు సమకూర్చాయి. రెండేళ్ల క్రితమే భవనాన్ని నిర్మించి అనధికారికంగా మ్యూజియం నిర్వహిస్తున్నారు. దీన్ని అధికారికంగా ప్రారంభించేందుకు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రత్యేక చొరవ తీసుకున్నారు.

నాటి వైభవాలకు ఆనవాళ్లు

అంతర్జాతీయ ప్రమాణాలతో రెండంతస్తుల భవన సముదాయంలో మ్యూజియం ఉంది. కింది అంతస్తులో చారిత్రక, మధ్య యుగాలకు చెందిన వివిధ ఉపకరణాలు, తామర శాసనాలు, రాజుల ఆయుధాలు, అరుదైన రాతి, కంచు విగ్రహాలున్నాయి. రెండో అంతస్తులో తాళపత్ర గ్రంథాలు, పురాతన నాణేలు, అప్పటి చిత్రాలు, ఆది మానవుల పరికరాలు తదితర వస్తువులు ఉంచారు. పోలవరం ప్రాజెక్టు తవ్వకాల్లో బయటపడిన బృహత్ శిలాయుగానికి చెందిన అనేక బొమ్మలు భద్రపరిచారు.

క్రీ.శ. 17, 20 శతాబ్దాలకు చెందిన కోదండరాముడు, లక్ష్మీనారాయణుడు, రామానుజాచార్యులు, తిరుమంగై ఆళ్వార్, బుద్ధుడు తదితర కంచు ప్రతిమలున్నాయి. 'సందర్శకులను ఆకట్టుకునేలా మ్యూజియాన్ని తీర్చిదిద్దాం. చరిత్రకు సంబంధించిన అనేక వస్తువులు ఇంకా సేకరిస్తాం.' అని జిల్లా పురావస్తు ప్రదర్శనశాలల శాఖ ఏడీ తిమ్మరాజు తెలిపారు.

అతని దానమే.. ప్రాణం పోసింది

దాతృత్వం..
ఎన్నో ప్రాణాలు కాపాడుతోంది..
ఎందరో జీవితాల్లో వెలుగులు నింపుతోంది..
అందుకు ఇతనే నిదర్శనం..

లోపలున్న బాధ భరిస్తూనే..
బతుకుతున్న అతనిపై..
విధి మరోసారి కాటేసింది..
గతేడాది రోడ్డు ప్రమాదంలో..
జీవన్మృతుడైన కొడుకు అవయవాలు దానం చేశారు..
ఇప్పుడు ఆ సాయమే.. అతని ప్రాణాలు నిలిపింది.

సుబ్రహ్మణ్యంను పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ పద్మశ్రీ

మసీదుసెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: వీరవాసరం మండలం తోకలపూడికి చెందిన పోలిశెట్టి సుబ్రహ్మణ్యం కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. గతేడాది సెప్టెంబరులో అతని కుమారుడు రేవంత్(19) కాకినాడ జిల్లా తుని సమీపంలో రోడ్డు ప్రమాదానికి గురై జీవన్మృతుడయ్యాడు. అంత బాధలోనూ తన బిడ్డ అవయవాలను దానం చేశారు. ఆ సమయంలో అనుకోని పరిస్థితుల్లో కిడ్నీ మార్పిడి జరగలేదు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ సహకారంతో జీవన్‌దాన్ కమిటీ డైరెక్టర్ డా.రాంబాబు ద్వారా శ్రీకాకుళం నుంచి వచ్చిన దాత కిడ్నీ ఇవ్వడంతో ఈ నెల 10న కాకినాడ అపోలో ఆసుపత్రిలో సుబ్రహ్మణ్యానికి అమర్చారు. సర్జన్ డా.జీవీరావు, నెఫ్రాలజిస్ట్ డా.అనిల్‌కుమార్, యూరాలజిస్ట్ డా.కరుణాకర్‌రెడ్డి, అనస్తీషియన్ డా.సందీప్, సిబ్బంది మల్లేశ్వరిదీపిక, ఉపేంద్ర, సుగుణ, లక్ష్మి, నరేష్, ప్రశాంత్, అపోలో ఆసుపత్రి కాకినాడ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా.గణేష్, యూనిట్ మార్కెటింగ్ హెడ్ అంజిబాబు, కల్పన తదితరులు సహకారం అందించారు.

గుర్తుంచుకుని.. గుర్తుండిపోయేలా..

పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సాయం

ఆకివీడు, న్యూస్‌టుడే: వారిని ఆ పాఠశాల అక్కున చేర్చుకుని విద్య అనే ఒడిలో ఓలలాడించింది. ఆ విద్యాలయం పుణ్యమా అని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకున్నారు. ఎంత ఎదిగినా మూలాలను మర్చిపోకుండా చదివిన పాఠశాలకు కొత్త సొబగులు అద్దుతున్నారు. బ్యాంకుల సామాజిక సేవ నిధులను (సీఎస్ఆర్) ఆకివీడులో బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలకు సమకూరేలా చేసి వాటి రూపురేఖలు మారుస్తున్నారు పూర్వ విద్యార్థులైన కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సేవల శాఖ కార్యదర్శి మద్దిరాల నాగరాజు, కెనరా బ్యాంకు సీఈవో, ఎండీ కలిదిండి సత్యనారాయణ రాజు. వారి కృషి ఫలితంగానే అభివృద్ధి సాధ్యమైందని ప్రధానోపాధ్యాయులు పి.నాయుడు, ఆర్.ఇందిర తెలిపారు.

బాలుర ఉన్నత పాఠశాలలో నిర్మించిన ఓపెన్ ఆడిటోరియం

స్ఫూర్తి

నిధులు.. వసతుల వివరాలు.. బాలుర ఉన్నత పాఠశాలకు స్టేట్ బ్యాంకు ద్వారా రూ.60 లక్షలు మంజూరయ్యాయి. వీటిలో రూ.30 లక్షలతో ఓపెన్ ఆడిటోరియం నిర్మించారు. రూ.20 లక్షలతో 8 అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు పూర్తి చేశారు. రూ.5 లక్షలతో తాగునీటి పైప్‌లైన్, రూ.5 లక్షలతో సమీకృత ప్రయోగశాలలను నవీకరించారు.

- బాలికల ఉన్నత పాఠశాలకు 2022-23లో మంజూరు చేసిన రూ.15 లక్షలతో డైనింగ్ హాల్ నిర్మించారు. రూ.5 లక్షలతో సైకిల్ స్టాండ్ ఏర్పాటు చేశారు.
- కెనరా బ్యాంకు ద్వారా రూ.30 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులతో రూ.8 లక్షలతో బాలికలకు సైకిల్ స్టాండ్, రూ.12 లక్షలతో వంటశాల, మిగిలిన నిధులతో 8 శౌచాలయాలతో పాటు ఇతర పనులు చేపడతారు.
- బాలికల ఉన్నత పాఠశాలలో నాబార్డు నిధులతో చేపట్టిన 3 అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. వీటితో పాటు మరో అదనపు తరగతి, వంట గది, పాత తరగతి గదులు శ్లాబ్ మరమ్మతులు పూర్తిచేయడానికి యూనియన్ బ్యాంకు సుమారు రూ.65 లక్షల వరకు మంజూరు చేసింది.

గంగానమ్మ సేవలో హోం మంత్రి

ఏలూరు తూర్పువీధి, పడమర వీధి గంగానమ్మ జాతర సందర్భంగా.. సోమవారం ఉదయం హోం మంత్రి వంగలపూడి అనిత కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఆమెకు అర్చకులు, నిర్వాహకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తొలుత అమ్మవారికి సారె సమర్పించారు. మేడలో కొలువైన అమ్మవార్లను దర్శించి జాతర చరిత్ర తెలుసుకున్నారు. ఆమెకు ఎమ్మెల్యే బడేటి చంటి, మీనా దంపతుల స్వాగతం పలికారు. **- న్యూస్‌టుడే, ఏలూరు ఆధ్యాత్మికం**

(c) eenadu

భవిష్యత్తు తరాల కోసం

కరెంటును ఆదా చేయాలి: కలెక్టర్

ఇంధన పొదుపు ర్యాలీని జెండా ఊపి ప్రారంభిస్తున్న నాగరాణి

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: భవిష్యత్తు తరాల కోసం విద్యుత్తు ఆదా చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి సోమవారం పిలుపునిచ్చారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యుత్తుశాఖ ఆధ్వర్యంలో ఉద్యోగులు నిర్వహించిన భారీ ర్యాలీని ప్రకలెక్టరేట్ కూడలిలో జెండా ఊపి ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఈ నెల 14 నుంచి 20 వరకు విద్యుత్తు వారోత్సవాలు జిల్లా విద్యుత్తుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. సోలార్ రూఫ్ టాప్‌ను ఏర్పాటు చేసుకునేందుకు ప్రజలు ముందుకు రావాలని ఆమె కోరారు. పీఎం సూర్యఘర్ స్కీమ్ ద్వారా సౌర విద్యుత్తుపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అనంతరం ప్రధాన రహదారుల మీదుగా పారిశ్రామికవాడలో ఉన్న విద్యుత్తు కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. జిల్లా విద్యుత్తుశాఖ అధికారి పి.ఉషారాణి, ఈఈ ఎన్.వెంకటేశ్వరరావు, డీఈలు మధుకుమార్, నరసింహమూర్తి, ఏఈలు, వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్‌లో 197 అర్జీలు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: పీజీఆర్ఎస్‌లో వస్తున్న అర్జీలను సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ నాగరాణి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజల నుంచి ఆమె అర్జీలు స్వీకరించారు. అనంతరం అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి వాటిని పరిష్కరించాలన్నారు. మొత్తం 197 అర్జీలు వచ్చినట్లు వెల్లడించారు. జేసీ రాహుల్‌కుమార్ రెడ్డి, డీఆర్వో శివన్నారాయణరెడ్డి, డ్వామా పీడీ కేసీహెచ్ అప్పారావు, సర్వే ఏడీ జాషువా తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనకు మద్దతు ఇచ్చిన ఎమ్మెల్సీ గోపీమూర్తి

ఉద్యోగ భద్రత కల్పించండి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: తమ అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలంటూ సమగ్ర శిక్షా ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగులు సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గోపీమూర్తి వారికి మద్దతు ప్రకటించి మాట్లాడారు. ఎస్ఎస్ఏలో పని చేస్తున్న వారి సమస్యల్ని ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. హామీలు ఇచ్చి అమలు చేయకపోవడం ప్రభుత్వాలకు అలవాటుగా మారిందని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలని ఉద్యోగులు నినాదాలు చేశారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము
కార్యనిర్వాహక ఇంజనీరు (ర.భ) డివిజన్ భీమవరం
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు ప్రకటన
షా.ట్రీ ట్.నెం.17/టి.ఓ/2025-26/ భీమవరం తేది.15.12.2025
పశ్చిమగోదావరిజిల్లాలో (ర.భ) భీమవరం డివిజన్‌లో జిల్లా ప్రధానరహదారులు మరమ్మత్తులు 1 పనికి ఇప్రొక్యూర్మెంట్ ప్లాట్ ఫారంపై ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. అంచనా వ్యయం రూ.35.00 లక్షలలో టెండరు షెడ్యూల్సు తేది.17.12.2025 మధ్యాహ్నం గం.2.00ల నుండి 23.12.2025 మధ్యహ్నం గం.2.00ల వరకు డౌన్లోడు చేసుకొనవచ్చును. టెండర్లు స్వీకరణకు చివరితేది.23.12.2025 మధ్యహ్నం గం.2.30ల వరకు. మరియు టెండర్లు తెరచుతేది.23.12.2025 మధ్యహ్నం గం 3.00ల వరకు వివరాలను . www.apeprocurement.gov.in నందు చూడవచ్చును.
కార్యనిర్వాహక ఇంజనీరు (ర.భ) - డివిజన్ :: భీమవరం

తణుకు పురపాలక సంఘము
డి & ఓ ట్రేడ్ ఫీజుల సవరణ ముసాయిదా నోటీసు
ఆర్.ఓ.సి.నెం. 2189/2025/F1 ది. 15-12-2025
తణుకు పురపాలక సంఘ పరిధిలో ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘ చట్టము మరియు ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య చట్టములోని నిబంధనల ప్రకారము పలు వ్యాపారములకు ది. 1-4-2026 నుండి అమలులోనికి వచ్చు విధముగా డి & ఓ ట్రేడ్ లైసెన్సు ఫీజులు సవరించుచూ నూతన ఫీజులు ప్రతిపాదించగా సి.ఆర్.నెం. 348 ది. 5-12-2025 గల కౌన్సిల్ తీర్మానము నందు ముసాయిదా నోటిఫికేషన్‌ను మరియు షెడ్యూల్ రేట్లను ఆమోదించినారు. సదరు ముసాయిదా ఫీజులపై ఎవరికైనను అభ్యంతరములు వున్న యెడల ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 30 దినములలోగా ఈ క్రింది సంతకముదారునికి లిఖిత పూర్వకముగా దాఖలు చేసుకొనవలసినదిగా కోరడమైనది. ముసాయిదా నోటిఫికేషన్ కార్యాలయ నోటీసు బోర్డ్ నందు మరియు కార్యాలయ పనివేళలో ప్రజారోగ్య విభాగము నందు అందుబాటులో ఉంచడమైనది.
సం/- కమిషనరు, తణుకు పురపాలక సంఘము

భగవద్గీత పోటీల విజేతలకు బహుమతులు

సాహితికి ప్రశంసాపత్రం అందజేస్తున్న విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: మన సంస్కృతి సంప్రదాయాలకు, జీవన మార్గానికి భగవద్గీత ప్రతీక అని విశ్వహిందూ పరిషత్ ప్రాంతాధ్యక్షుడు వి.శ్రీవెంకటేశ్వర్లు సోమవారం అన్నారు. పట్టణంలో విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భగవద్గీత 12వ అధ్యాయంపై జిల్లాస్థాయిలో జరిగిన పోటీ విజేతలకు ఆయన బహుమతులు అందించి మాట్లాడారు. భారత సంస్కృత పరిషత్ ప్రతినిధి చెట్లపల్లి జగన్మోహన్ పర్యవేక్షణలో జరిగిన ఈ పోటీలో జిల్లాలో వివిధ ప్రాంతాలకు చెందిన వారు పాల్గొన్నారు. ఆరు విభాగాల్లో జరిగిన పోటీల్లో విజేతలకు బహుమతులు, నగదు, ప్రశంసా పత్రాలు అందించారు. ప్రథమ శ్రేణి బహుమతులు అందుకున్న వారిలో తోట సాహితి(విస్సాకోడేరు), కరిమెరక కున్నిత(భీమవరం), అప్పన మాన్యశ్రీ(నరసాపురం), పీఎంఎస్ ధనలక్ష్మి(పాలకొల్లు), బేపాల శ్రీనివాసరావు(నరసాపురం), చక్రావూరి శ్రీగీత (నరసాపురం) ఉన్నారు. పాల్గొన్న వారిందరికీ ప్రోత్సాహక బహుమతులు అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.

సాగర తీరంలో వేడుకలు అభినందనీయం

పెదఅమిరం(భీమవరం గునుపూడి), న్యూస్‌టుడే: సాగర తీరంలో 'న్యూ ఇయర్' వేడుకలు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఉప సభాపతి రఘురామకృష్ణరాజు సోమవారం అన్నారు. పెదఅమిరం ఆయన కార్యాలయంలో పేరుపాలెం బీచ్‌లో ఈ నెల 31న నిర్వహించనున్న 'న్యూ ఇయర్' వేడుకల కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. పేరుపాలెం బీచ్‌ను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు.

పాఠశాల అభివృద్ధికి రూ.65.80 లక్షల మంజూరు

హెచ్ఎం ఇందిరకు మంజూరు పత్రం ఇస్తున్న ఆర్ఎం సుబ్రహ్మణ్యం

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు బాలికల ఉన్నత పాఠశాల అభివృద్ధికి యూనియన్ బ్యాంకు సామాజిక సేవ (సీఎస్ఆర్) నిధులు రూ. 65.80 లక్షలు మంజూరు చేశారు. దీనికి సంబంధించిన మంజూరు పత్రాన్ని సోమవారం సాయంత్రం పాఠశాలలో బ్యాంకు ఆర్ఎం. సుబ్రహ్మణ్యం ప్రధానోపాధ్యాయిని ఆర్.ఇందిరకు అందజేశారు. ఈ నిధులు మంజూరుకు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సేవల శాఖ కార్యదర్శి మద్దిరాల నాగరాజు కృషి చేశారని ఇందిర, పూర్వవిద్యార్థులు జూపూడి సుబ్బన్న, ముత్యాల విఠల్‌నాయుడు తెలిపారు.

బ్యాటు.. బంతి.. బైకులు

- ఈ నెల 20న టోర్నీ ప్రారంభం
- ఈఎస్ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

ఈనాడు క్రికెట్‌కు రంగం సిద్ధం

EENADU SPORTS LEAGUE 2025

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల ఆటగాళ్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ టోర్నీ రానే వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కళాశాలల జట్లు బరిలో దిగే ఈఎస్ఎల్ క్రికెట్ కప్ 15వ సీజన్‌కు ఈ నెల 20న తెరలేవనుంది. బీసీసీఐ సీనియర్ సెలెక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో ఈఎస్ఎల్ కప్‌ను ఆవిష్కరించనున్నారు. టోర్నీలో బ్యాటు, బంతితో అసాధారణ ప్రతిభ కనబరిచే క్రికెటర్లకు బైకులు బహుమతులుగా దక్కనున్నాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'లుగా నిలిచే ఆటగాళ్లకు చెరో బైక్ లభించనుంది. ఈఎస్ఎల్ సీజన్-15ను ప్రకటించగానే అద్భుత స్పందన లభించింది. తెలుగు రాష్ట్రాల కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఈనాడు క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాయి. గత నెల 14న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచాయి. సోమవారం దరఖాస్తులకు తుది గడువు కాగా.. సుమారు 1000 జట్లు ఎంట్రీలు నమోదు చేసుకున్నాయి. మొదట తెలుగు రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం ప్రాంతీయ స్థాయి టోర్నీ జరుగుతుంది. ప్రాంతీయ విజేతలు అంతర్ రాష్ట్ర స్థాయి లీగ్‌లో తలపడతాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు గ్రాండ్ ఫైనల్స్‌లో పోటీపడతాయి. విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు.. ప్రతిభావంతులకు బైకులతో పాటు ఆకర్షణీయమైన బహుమతులు లభించనున్నాయి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust) "Sunday ho yah Monday roz khao ande"
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life — ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Regional Sponsor: City Chalapathi Institute of Technology AUTONOMOUS MOTHADAKA CAMPUS
District Sponsor: TIRUMALA విద్యాసంస్థలు
Digital Partner: ఈనాడు.నెట్, ETV BHARAT
TV Partner: ETV ఆంధ్ర ప్రదేశ్
Organised by ఈనాడు

ప్రియుడితోనే పెళ్లి చేయించండి

రామచంద్రపురంలో యువతి నిరసన దీక్ష

మహదేవపట్నం (ఉండి), న్యూస్‌టుడే: ప్రియుడితోనే తన పెళ్లి జరిపించాలని డిమాండ్ చేస్తూ మహదేవపట్నంలోని రామచంద్రపురానికి చెందిన ఓ యువతి డిమాండ్ చేశారు. గ్రామంలోని ప్రియుడి ఇంటి ముందు సోమవారం సాయంత్రం నిరసన చేపట్టారు. ఆమెకు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు మద్దతు తెలిపారు. బాధితురాలి తల్లిదండ్రుల కథనం మేరకు.. 'మా కుమార్తెకు కొన్ని నెలల కిందట పెళ్లి సంబంధం కుదిరింది. వరుడికి కొంత మొత్తం పసుపు, కుంకుమ కింద ఇచ్చాం. ఈ క్రమంలో మా గ్రామానికే చెందిన కరణం భానుప్రకాశ్ మా దగ్గరకొచ్చాడు. నేను, మీ కుమార్తె ప్రేమించుకుంటున్నాం. పెళ్లి చేసుకుంటామన్నాడు. భానుప్రకాశ్ కుటుంబ సభ్యుల అంగీకారంతో.. ముందు కుదిర్చిన వివాహ సంబంధాన్ని రద్దు చేసుకున్నాం. భానుప్రకాశ్‌తో ఆర్నెళ్లలో పెళ్లి జరిపించేలా ఒప్పందం రాయించుకున్నాం. ఇరువురితో దండలు మార్పించాం. తమ పెద్ద కుమారుడికి ఈ లోపు పెళ్లి చేస్తామని కుటుంబ సభ్యులు పెద్దల ఎదుట ఒప్పుకొన్నారు. ఇది జరిగి ఎనిమిది నెలలైనా.. వారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఇందేమిటని అడిగిన పెద్దల మాట లెక్కచేయకుండా.. మీకు దిక్కున్నచోట్ల చెప్పుకోమనే సమాధానం ఇస్తున్నారు' అని వాపోయారు. భానుప్రకాశ్, అతని కుటుంబ సభ్యులు పరారీలో ఉన్నట్లు సమాచారం. తమకు న్యాయం చేయాలంటూ బాధితురాలి ఫిర్యాదు మేరకు ఉండి పోలీసులు సోమవారం రాత్రి విచారణ చేపట్టారు.

इंडियन बैंक Indian Bank ALLAHABAD
ఇండియన్ బ్యాంక్ | కవిటం బ్రాంచ్ పోడూరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఫోన్: 08814-257169
అపెండిక్స్-IV-A (నిబంధన 8(6) అంశాలు చూడండి)
స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
[illegible]
స్థిరాస్తి వివరములు
[illegible]
ముందస్తు అప్పులు : లేవు
రిజర్వు ధర : రూ.22,46,000/- ధరావత్తు సొమ్ము : రూ.2,24,600/-
కనీస బిడ్ పెంపుదల : రూ.10,000/- ఆస్తి ఐడి నెం.: IDIB006536003883
ఇ-వేలం తేది మరియు సమయం : తేది.31-12-2025, ఉదయం గం.10.00 నుండి సా॥ 6.00 గం॥లకు.
క్యూఆర్ కోడ్: బ్యాంక్ వెబ్‌సైట్ www.indianbank.in | ఇ-వేలం వెబ్‌సైట్ | డాక్యుమెంట్ | ఆస్తి గల ప్రదేశం | ఆస్తి వీడియో | ఆస్తి ఫోటోలు
వేలం బిడ్ దారు మరియు నియమ నిబంధనల కొరకు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance Pvt. Ltd., వారి వెబ్‌సైట్ (https://www.baanknet.com) ... 82912 20220 ... support.ebkray@psballiance.com ... https://www.baanknet.com ...
సంప్రదించవలసిన వ్యక్తులు: 1. అధీకృత అధికారి, శివరామకృష్ణ, మొబైల్ నెం.73051 64625, 2. బ్రాంచ్ మేనేజర్, రాజేష్ ప్రభావతి, మొబైల్ నెం.94906 94517
తేది: 05-12-2025, ప్రదేశం : కవిటం సం/-అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

రూ.కోటి పైనే స్వాహా చేశారు

కొలిక్కి వస్తున్న డ్వాక్రా సంఘాల్లో అవకతవకల విచారణ

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులో డ్వాక్రా సంఘాల సభ్యులను ఇద్దరు యానిమేటర్లు బురిడీ కొట్టించి రూ.లక్షల్లో స్వాహా చేసిన ఘటన ఈ నెల 8న వెలుగు చూసిన విషయం తెలిసిందే. దీనిపై ఇటు బ్యాంకు అధికారులు, మెప్మా అధికారులు విచారణ కొనసాగిస్తున్నారు. ఆ రోజు నుంచి పలు డ్వాక్రా మహిళలు ఆకివీడులోని రుణాలు పొందిన బ్యాంకులకు వెళ్లి తీసుకున్న రుణాలు, జమ చేసిన నగదు తదితర వివరాలతో స్టేట్‌మెంట్ తీసుకుని పరిశీలించుకుంటున్నారు. మరోపక్క బాధితులు అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. ఇది ఇలా ఉంటే బ్యాంకు విజిలెన్స్ అధికారులు ఖాతాలను నిశితంగా తనిఖీ చేస్తున్నారు. విచారణ చివరిదశకు చేరుకుంది. సుమారు రూ.కోటి రూపాయలకు పైగానే అవకతవకలు జరిగినట్లు లెక్క తేల్చినట్లు సమాచారం. మరోపక్క ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు యానిమేటర్లతో బ్యాంకు అధికారులు చర్చిస్తున్నట్లు తెలిసింది. ఒకటిరెండు రోజుల్లో పూర్తి వివరాలు వెల్లడించేందుకు అధికారులు సమాయత్తమవుతున్నారు. సోమవారం ఎస్సై నాగరాజు బ్యాంకు, మెప్మా అధికారులతో విచారణ వివరాలపై చర్చించారు. విచారణ చివరి దశకు వచ్చిందని యూనియన్ బ్యాంకు మేనేజర్ నాగరమేశ్, మెప్మా జిల్లా అధికారి నానిబాబు తెలిపారు.

నినాదాలు చేస్తున్న మహిళలు

న్యాయం చేయాలని డ్వాక్రా సభ్యుల ఆందోళన

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఆకివీడులో డ్వాక్రా యానిమేటర్లు రూ.2 కోట్ల మేర చేసిన అవినీతిపై విచారణ చేయాలని విజ్ఞప్తి చేసినా మెప్మా అధికారులు స్పందించలేదని డ్వాక్రా మహిళలు ఆరోపించారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. విచారణ చేయించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు పెద్దగా చదువు లేకపోవడాన్ని ఆసరాగా చేసుకుని వారు పొదుపు చేసుకున్న సొమ్మును మళ్లించారని పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు కళ్యాణి, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ వస్తానని.. తిరిగిరాని లోకాలకు..

అంబులెన్సు ఢీకొని ద్విచక్ర వాహనదారుడి మృతి

శంకర్ (పాత చిత్రం)

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: మళ్లీ వస్తానని చెప్పి బయటకు వెళ్లిన భర్తను మృత్యువు కబలించిందనే వార్త భార్యను కుదిపేసింది. ఎదుగుతున్న తమను చూసి మురిసిపోయే తండ్రి ఇక లేడని తెలిసిన కుమార్తెలు తల్లడిల్లారు. రోడ్డు ప్రమాదంలో ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన ఆ కుటుంబంలో కాలం.. తీరని శోకం మిగిల్చింది. ఆపత్కాలంలో రోగులను గమ్యస్థానాలకు చేర్చి వారి ప్రాణాలను కాపాడే అంబులెన్సు ఢీకొని ఓ ద్విచక్ర వాహనదారుడు మృతి చెందిన ఘటన జంగారెడ్డిగూడెం మండలంలో సోమవారం జరిగింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన చింతలపాటి శంకర్(45) కూలి పనులు చేస్తూ.. జీవనం సాగిస్తుంటారు. అతడికి భార్య కరుణకుమారి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సోమవారం ఉదయం ఇంటి విద్యుత్తు బిల్లు కట్టేందుకు వెళ్తున్నానని భార్యకు చెప్పి శంకర్ బయటకు వెళ్లారు. మండలంలోని వేగవరం గ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్లిన శంకర్ తిరిగి స్వగ్రామం వస్తున్నారు. ఈ క్రమంలో విజయవాడలో చనిపోయిన వారి మృతదేహాన్ని వేలేరుపాడు గ్రామానికి తీసుకెళ్తున్న కోటరామచంద్రపురం ఐటీడీఏకు చెందిన అంబులెన్సు.. దేవరపల్లి-తల్లాడ జాతీయ రహదారిపై వేగవరం శివారులో శంకర్ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలపాలైన శంకర్ ఘటనా స్థలిలోనే మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎస్సై వీరప్రసాద్ ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని జంగారెడ్డిగూడెం ప్రాంతీయాసుపత్రికి తరలించారు. దీనిపై మృతుడి భార్య కరుణకుమారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

తితిదే అన్నప్రసాదం ట్రస్టుకు విరాళం

తిరుమల, న్యూస్‌టుడే: తితిదే నిర్వహిస్తున్న ఎస్వీ అన్నప్రసాదం ట్రస్టుకు పాలకొల్లుకు చెందిన కొప్పుల లక్ష్మీ చరిష్మా రూ.10 లక్షల డీడీను ఛైర్మన్ బీఆర్ నాయుడుకు సోమవారం అందజేశారు.

इंडियन बैंक Indian Bank ALLAHABAD
ఇండియన్ బ్యాంక్ | కవిటం బ్రాంచ్ పోడూరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఫోన్: 08814-257169
అపెండిక్స్-IV-A (నిబంధన 8(6) అంశాలు చూడండి)
స్థిరాస్తులు విక్రయమునకు అమ్మకం ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన
[illegible]
స్థిరాస్తి వివరములు
[illegible]
ముందస్తు అప్పులు : లేవు
రిజర్వు ధర : రూ.23,81,000/- ధరావత్తు సొమ్ము : రూ.2,38,100/-
కనీస బిడ్ పెంపుదల : రూ.10,000/- ఆస్తి ఐడి నెం.: IDIB006530817129
ఇ-వేలం తేది మరియు సమయం : తేది.31-12-2025, ఉదయం గం.10.00 నుండి సా॥ 6.00 గం॥లకు.
క్యూఆర్ కోడ్: బ్యాంక్ వెబ్‌సైట్ www.indianbank.in | ఇ-వేలం వెబ్‌సైట్ | డాక్యుమెంట్ | ఆస్తి గల ప్రదేశం | ఆస్తి వీడియో | ఆస్తి ఫోటోలు
వేలం బిడ్ దారు మరియు నియమ నిబంధనల కొరకు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ PSB Alliance Pvt. Ltd., వారి వెబ్‌సైట్ (https://www.baanknet.com) ... 82912 20220 ... support.ebkray@psballiance.com ... https://www.baanknet.com ...
సంప్రదించవలసిన వ్యక్తులు: 1. అధీకృత అధికారి, శివరామకృష్ణ, మొబైల్ నెం.73051 64625, 2. బ్రాంచ్ మేనేజర్, రాజేష్ ప్రభావతి, మొబైల్ నెం.94906 94517
తేది: 05-12-2025, ప్రదేశం : కవిటం సం/-అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్

క్రీడాకారుల ఎంపిక

వీరవాసరం, న్యూస్‌టుడే: జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్‌కు ఆడే జట్టును ఎంపిక చేశారు. 32 మంది క్రీడాకారులతో జట్టును ఎంపిక చేశామని స్కూల్ గేమ్స్ జిల్లా కార్యదర్శులు పి.మల్లేశ్వరరావు, దాసరి సునీత తెలిపారు. బాలికలు, బాలురు జట్టులకు 16 మంది చొప్పున క్రీడాకారుల జట్లను ప్రకటించారు.

కూతురిపై మారు తండ్రి లైంగిక వేధింపులు

నిందితుడిపై పోక్సో కేసు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: వరసకు కూతురయ్యే బాలికపై మారు తండ్రి లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన ఇది. పోలీసుల కథనం ప్రకారం.. జంగారెడ్డిగూడెం మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక(10) నాలుగో తరగతి చదువుతోంది. సదరు బాలిక తల్లిదండ్రులు గొడవల నేపథ్యంలో విడిపోవడంతో ఆమె తల్లితో మండలానికి చెందిన బోడా రవి పదేళ్లుగా సహజీవనం చేస్తున్నాడు. వీరిరువురికి ఓ కుమారుడు ఉన్నాడు. వీరంతా ఓ గ్రామంలోని ఇంట్లో కలిసి ఉంటున్నారు. అయితే గత కొంతకాలంగా మారు తండ్రి అయిన రవి.. ఇంట్లో ఎవరూ లేని సమయంలో బాలికతో అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడు. ఈ విషయాన్ని బయటకు చెబితే తల్లి, తమ్ముడ్ని చంపేస్తానని బెదిరించేవాడు. ధైర్యం చేసి మేనమామతో పాటు తల్లికి జరిగిన విషయాన్ని బాలిక చెప్పడంతో వారు ఆదివారం రాత్రి లక్కవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితుడు రవిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్సై జబీర్ తెలిపారు. కేసును ఏఎస్పీ సుస్మిత దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిందితుడు రవి పరారీలో ఉన్నట్లు తెలిసింది.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 139, 148, 159 చికెన్ విత్ స్కిన్ - 264 చికెన్ స్కిన్‌లెస్ - 274.

కోటి సంతకాల సేకరణకు స్పందన : ముదునూరి

కాళ్ల(భీమవరం గునుపూడి), న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయటానికి వ్యతిరేకంగా తమ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణకు మంచి స్పందన లభించిందని వైకాపా జిల్లా అధ్యక్షుడు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. పెదఅమిరంలో పార్టీ జిల్లా కార్యాలయంలో సోమవారం కోటి సంతకాల సేకరణ ప్రతులను కేంద్ర కార్యాలయానికి తరలింపు కార్యక్రమం సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 5 లక్షల సంతకాలను సేకరించాలని ప్రణాళికకు 4.5 లక్షలు సేకరించామన్నారు. సభలో మాజీ మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, చెరుకువాడ శ్రీరంగనాథరాజు, కొట్టు సత్యనారాయణ, ఉండి, భీమవరం, పాలకొల్లు పార్టీ ఇన్‌ఛార్జులు పీవీఎల్ నరసింహరాజు, చినమిల్లి వెంకట్రాయుడు, గుడాల గోపి పలువురు పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి సంతకాల ప్రతులతో ప్రదర్శనగా గుంటూరు బయలు దేరి వెళ్లారు.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds
BUSINESS SERVICES
బంగారం బ్యాంకులో/ఏ ఇతర ఫైనాన్స్ సంస్థలో తాకట్టులో ఉన్నది విడిపించి మంచి మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.
JOBS
WANTED 1) Chartered Accountants 2) Audit/Fax Assts. with Exp. in Audit Office to work in CA Office in BVRM. ✆ 98491 33096.
భీమవరం యమహా షోరూమ్ నందు పని చేయుటకు అనుభవం కల్గిన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ టీమ్ లీడర్స్ కావలెను. ✆ 83677 91999, 97010 51199.
హనుమాన్ జంక్షన్ వీరవల్లి రామవరప్పాడులో ఫ్యాక్టరీలో పనిచేయుటకు సెక్యూరిటీ సూపర్ వైజర్స్ (జీ:22,000/-), సెక్యూరిటీ గార్డ్స్ (జీ:18,000/-) కావలెను. అర్హత: 10th. వ: 50 సం॥లలో. 9100097782.
ప్రముఖ 2-వీలర్ ఫైనాన్స్ వారి భీమవరం బ్రాంచ్‌లో పనిచేయుటకు ★ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం: 10,000/- to 18,000/-. Cell: 8500644978.
గమనిక
[illegible]
నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the information of Trade & Industry ★ గోదావరి జోన్ ... ధర: 6.75 ... 08819-224254
ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

భీమవరం
•భీమవరం •ఉండి

క్విజ్‌లో సత్తా
'ఈనాడు' ఆధ్వర్యంలో పోటీలు

బహుమతులు అందజేస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో ప్రతిభ పాటవ పోటీలను భీమవరంలోని శ్రీ ఉమాసోమేశ్వర మున్సిపల్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించారు. క్విజ్‌లో 25 ప్రశ్నలను 30 నిమిషాల వ్యవధిలో పూర్తి చేశారు. డి.రమ్యశ్రీ(9వ తరగతి), ఎస్.శ్యామ్ కిశోర్(7వ తరగతి), సీహెచ్. రేవంత్(9వ తరగతి) వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించగా ప్రధానోపాధ్యాయుడు పి.మురళీకృష్ణ, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

ఏళ్ల నాటి సమస్యకు మోక్షం

పాలకోడేరు, న్యూస్‌టుడే: గొరగనమూడిలో ఏళ్ల నాటి నుంచి కొరకరాని కొయ్యగా మారిన ఆశ్రమం రోడ్డు సమస్యకు ఎట్టకేలకు మోక్షం కలిగింది. సుమారు దశాబ్దకాలంగా అస్తవ్యస్తంగా రహదారి మారడంతో శివారుపాలెం వాసులతో పాటు ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం సుమారు 1.60 కిలోమీటర్ల మేర రహదారి అభివృద్ధికి నాబార్డు నిధులు రూ.83 లక్షలు మంజూరయ్యాయి. దీంతో సోమవారం రహదారి నిర్మాణ పనులను చేపట్టారు. సగం మేర సిమెంట్, మరో సగం బీటీ రహదారి నిర్మించనున్నట్లు సర్పంచి శివాజీరాజు తెలిపారు.

హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేద్దాం

నర్సింహాపురం(భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: ఈనెల 17న కొవ్వాడలో నిర్వహించబోయే హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. నర్సింహాపురం గ్రామ పరిధిలో సోమవారం ఈ కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. సమ్మేళనానికి పీఠాధిపతులు, ఆర్‌ఎస్‌ఎస్ ప్రముఖులు హాజరు కానున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ నాయకుడు ఉద్దరాజు వేణుగోపాలరాజు, భాజపా నాయకుడు అల్లూరి సాయిదుర్గరాజు, సాయికృష్ణ, వేగేశ్న మంగపతి తదితరులు పాల్గొన్నారు.

గరగపర్రు బాధితులకు న్యాయం చేయరా?

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: గరగపర్రులో అంబేడ్కర్ విగ్రహం విషయంలో జరిగిన వివాదంలో దళితులకు పూర్తి న్యాయం జరగలేదని బాధితుల తరఫున ప్రతినిధి గొలమూడి రాజసుందరబాబు ఆరోపించారు. పలువురితో కలిసి సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. 2022లో కలెక్టర్, ఎస్పీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నినాదాలు చేశారు. అనంతరం జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కె.ఏసు, ఎ.రాజేశ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సదస్సు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో కాగ్నిటివ్ కంప్యూటింగ్ అండ్ సైబర్ ఫిజికల్ సిస్టమ్స్-2025పై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నారు. సోమవారం జరిగిన ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వి.టి.టి టెక్నికల్ రీసెర్చ్ సెంటర్ ఆఫ్ ఫిన్లాండ్ లిమిటెడ్ సీనియర్ సైంటిస్ట్ విష్ణు గుప్తా పాల్గొని సదస్సు విశేషాలను వెల్లడించారు. కాగ్నిటివ్ కంప్యూటింగ్ సమర్థమైన వ్యాపార ప్రక్రియలకు తెలివైన ఆర్థిక నిర్ణయాలకు, ఖర్చు ఆదాకు దోహదపడుతుందని ప్రిన్సిపల్ మంగం వేణు అన్నారు.

కత్తి పట్టి.. పతకాలు కొల్లగొట్టి
ఫెన్సింగ్‌లో ప్రతిభ చాటుతున్న బాలికలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: చదువుతో పాటు ఫెన్సింగ్(కత్తియుద్ధం)లో సత్తాచాటుతున్నారు ఈ బాలికలు. పోటీ ఏ స్థాయి ఏదైనా, ప్రత్యర్థి ఎలాంటి వారైనా వాకచక్యంగా విజయాలు సొంతం చేసుకుంటున్నారు. మహారాష్ట్రలోని శంభాజీ నగర్‌లో ఈ నెల 26 నుంచి 29 వరకు జరిగే జాతీయస్థాయి ఎస్.జీ.ఎఫ్ పోటీలకు ఎంపికయ్యారు.

జాతీయస్థాయి లక్ష్యంగా..

వెస్టబెర్రీ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నా. రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించాను. అండర్-17 ఎస్.జీ.ఎఫ్ రాష్ట్ర స్థాయిలో రజతం అందుకున్నా. జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించాలనే పట్టుదలతో ఉన్నా. శిక్షకులు చెప్పిన మాటలను ఆచరిస్తూ ఉన్నత స్థానాలకు వెళ్లడమే నా లక్ష్యం. **- ఎ.అమల శ్రీజ**

ఇష్టమైన ఆటలో రాణిస్తా..

తిరుమల పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నా. రాష్ట్రస్థాయిలో మూడు పతకాలు అందుకున్నా. మెలకువలకు సమయం కేటాయించి సాధన చేస్తున్నా. అండర్-14 ఎస్.జి.ఎఫ్ పోటీల్లో రజతం సాధించా. జాతీయస్థాయిలో పతకం సాధించాలనే పట్టుదలతో ఉన్నా. **- పి.మాన్విత**

వైద్యురాలిని అవుతా..

భీమవరం ఏఎస్ఆర్ నగర్ పురపాలకోన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నా. ఫెన్సింగ్‌లో ఇప్పటి వరకు 3 పతకాలు సాధించా. అండర్-17 ఎస్.జి.ఎఫ్ పోటీల్లో వ్యక్తిగత, జట్టు విభాగాల్లో బంగారు పతకాలు సాధించి మహారాష్ట్రలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యా. క్రీడల్లో ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్ సీటు సాధించి వైద్యురాలిగా స్థిరపడాలనుకుంటున్నా. **- ఎ.జయకీర్తి**

అఖిలభారత మహాసభలకు తరలిరండి

మహాదేవపట్నం(ఉండి), న్యూస్‌టుడే: ఈ నెల 31 నుంచి జనవరి నాలుగు వరకు నిర్వహించనున్న సీఐటీయూ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘ జిల్లా నాయకుడు ధనికొండ శ్రీనివాస్ కోరారు. మహాదేవపట్నం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ బేవరేజెస్ హమాలీ వర్కర్స్ యూనియన్, ఉండి కాపులపేటలో సోమవారం అంగన్‌వాడీ కేంద్రాల వద్ద సీఐటీయూ పతాకావిష్కరణ చేశారు.

కాళ్ల (భీమవరం గునుపూడి) : సీఐటీయు అఖిల భారత మహాసభలు విజయవంతం చేయాలని జిల్లా నాయకుడు గొర్ల రామకృష్ణ కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం: 80085 74471	10 AM to 1 PM
భీమవరం మండలం: 80085 74533	వీరవాసరం: 80085 74475
పాలకోడేరు: 80085 74467	ఉండి: 80085 74526
ఆకివీడు: 80085 74525	కాళ్ల: 94401 04042

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:
? నర్సయ్య అగ్రహారం ఆంజనేయస్వామి ఆలయం ఉత్తర వైపు రోడ్డులో చెత్త వేస్తున్నారు. దుర్వాసన భరించలేకపోతున్నాం.
- సాధిక్, విశ్రాంత ఉపాధ్యాయుడు
? హౌసింగ్‌బోర్డు కూడళ్లలో వేస్తున్న చెత్త గుట్టలు తొలగించడం లేదు. అవి చెల్లాచెదురై రోడ్డంతా వ్యాపిస్తున్నాయి. **- రజనీకుమార్, వ్యాపారి**
✔ చెత్తను వెంటనే తొలగించాలని పారిశుద్ధ్య కార్మికులను ఆదేశిస్తాం. కూడళ్లలో డబ్బాలు ఏర్పాటు చేశాం.
- ఎ.రాంబాబు, సహాయ కమిషనర్
పాలకోడేరు, న్యూస్‌టుడే: ? విస్సాకోడేరు పైపుల చెరువు వద్ద పేదల కాలనీకి వెళ్లే రహదారి గోతులతో అధ్వానంగా తయారైంది. గుంతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.
- ఎం.నారాయణరావు, విస్సాకోడేరు.
✔ రహదారి నిర్మాణానికి రూ.20 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు చేశాం.
- నరసింహారావు, ఏఈ, గృహనిర్మాణశాఖ, పాలకోడేరు

రైతుల సంక్షేమానికి పాటుపడాలి: ఎమ్మెల్యే

సభ్యులతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న రామాంజనేయులు

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు సూచించారు. లోసరిగూట్లపాడు సహకార సంఘం నూతన కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమం సోమవారం అట్టహాసంగా సాగింది. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలు రైతులకు సకాలంలో అందించడంలో కీలకపాత్ర పోషించాలన్నారు. సంఘం ఛైర్మన్‌గా బొమ్మిడి మధుసూదనరావు, డైరెక్టర్లుగా బొడ్డు గోవిందరాజు, పాపోలు ఆంజనేయులుతో ప్రమాణస్వీకారం చేయించారు. కార్యక్రమంలో తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు, జనసేన జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు, ఏఎంసీ ఛైర్మన్ కలిదిండి సుజాతరామచంద్రరాజు, తెదేపా మండల కమిటీ అధ్యక్షుడు కొయ్యలగడ్డ గణపతి, ప్రధాన కార్యదర్శి కోళ్ల సీతారాం, మండల, గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బాపు ఘాట్ అభివృద్ధికి కృషి

విగ్రహానికి పూలమాల వేసిన రఘురామ

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: తెలుగుదనాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు బాపు అని ఉప సభాపతి రఘురామకృష్ణరాజు అన్నారు. ప్రముఖ దర్శకుడు బాపు జయంతి సందర్భంగా నరసాపురంలో వసిష్ఠ గోదావరి తీరాన ఉన్న బాపు ఘాట్‌ను ఆయన సోమవారం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడుతో కలిసి సందర్శించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రఘురామ మాట్లాడుతూ బాపు ఘాట్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి చిటికెల రామ్మోహనరావు, రెడ్డప్ప ధవేజీ, ఆత్మారి నర్సయ్య, సమయమంతుల సర్వేశ్వరరావు, చాగంటి బ్రదర్స్, రేవు ప్రభుదాసు, శివగౌరి తదితరులు పాల్గొన్నారు.

పార్కులో మట్టి సరిచేశారు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: హౌసింగ్‌బోర్డు కాలనీలోని ట్రాఫిక్ పార్కులో మట్టి గుట్టలను సరిచేశారు. పార్కులో వేసిన గుట్టలతో ఇబ్బంది పడుతున్నట్లు స్థానికులు తెలపడంతో 'లెక్కల్లో ఘనం.. వినియోగంలో హీనం' శీర్షికన కథనం 'ఈనాడు'లో సోమవారం ప్రచురితమైంది. కమిషనర్ కె.రామచంద్రారెడ్డి పరిశీలించి మట్టిగుట్టలను సరిచేయించారు.

ఇక చక్కటి ప్రయాణం.. ఎంతో ఆనందం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు భీమవరంలో ఘనస్వాగతం పలికారు. భీమవరం టౌన్ రైల్వే స్టేషన్‌కు వచ్చే రైలును చూసేందుకు, ప్రజాప్రతినిధులకు స్వాగతం పలికేందుకు కూటమి నాయకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. నరసాపురం నుంచి చెన్నైకు వెళ్లేందుకు చక్కటి ప్రయాణం అందుబాటులోకి వచ్చిందంటూ ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేశారు. వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తూ స్వీయచిత్రాల్లో రైలును బంధించారు.

భీమవరంలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను చరవాణుల్లో బంధిస్తున్న ప్రయాణికులు

గమ్యం చేరువైంది

చెన్నై వెళ్లడానికి చాలా ఇబ్బంది పడేవాళ్లం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా సౌకర్యాల విషయంలో చొరవ చూపుతున్నాయనడానికి ఇదే నిదర్శనం. విద్యార్థులు, వ్యాపారులు, వివిధ పనుల నిమిత్తం తమిళనాడు వెళ్లే వారికి ప్రయాణం చేరువైంది. గుడివాడ, విజయవాడతో పాటు పలు స్టేషన్లకు వెళ్లేందుకు ప్రయాణ వ్యయ, భారాలు తగ్గాయి. **- పెరుమాళ్ల శ్రీనివాసు, వ్యాపారి**

అభివృద్ధికి సూచిక

డబుల్ ఇంజిన్ సర్కారు పాలనలో అభివృద్ధి దూసుకెళ్తోంది. ఇచ్చిన హామీలు వెంటనే అమలవుతున్నాయి. చెన్నైకు వెళ్లడం గతంలో చాలా కష్టమైన ప్రయాణం. ఇప్పుడు పశ్చిమగోదావరి నుంచి అన్ని వర్గాలకు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రవాణా ఎంతో ఉపయోగంలోకి వచ్చింది. **- భోగిరెడ్డి ఆదిలక్ష్మి, భాజపా రాష్ట్ర కార్యదర్శి**

ఫులే, అంబేడ్కర్ ఆశయాల సాధనకు కృషి

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: జ్యోతిరావు ఫులే, అంబేడ్కర్ ఆశయ సాధనకు అనుగుణంగా అనునిత్యం సేవా కార్యక్రమాలు చేపట్టాలని డాక్టర్ అంబేడ్కర్ ఆశయ సాధన కమిటీ వ్యవస్థాపకుడు కోనా జోసెఫ్ సోమవారం అన్నారు. బీవీరాజు పార్కు సమీపాన ఉన్న భీమవరం అంబేడ్కర్ ఆశయ సాధన కమిటీ కార్యాలయంలో ఫులే, అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రం చారిటబుల్ ట్రస్టు రూపొందించిన 'సావనీరు' ఆవిష్కరించి ఆయన మాట్లాడారు.

లయన్స్ క్లబ్‌కు మూడు పురస్కారాలు

ఉండి, న్యూస్‌టుడే: ఉండి లయన్స్ క్లబ్‌కు మూడు ఉత్తమ అవార్డులు లభించాయని అధ్యక్షుడు రంగరాజు తెలిపారు. భువనపల్లిలో జరిగిన జోన్ సామాజిక సమావేశంలో ఉత్తమ అధ్యక్షునిగా తనకు, కార్యదర్శి రంగ ప్రసాదరాజు, కోశాధికారి వెంకట జగన్నాథరాజులకు అవార్డులొచ్చాయని ఆయన ఒక ప్రకటనలో వివరించారు.

చీరలు, కొబ్బరి చెక్కల వేలం పాటలు ఖరారు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: మావుళ్లమ్మ ఆలయంలో అమ్మవారికి భక్తులు సమర్పించే చీర, జాకెట్ ముక్కలు, కొబ్బరి చెక్కలకు బహిరంగ వేలం పాట సోమవారం నిర్వహించారు. రెండు సంవత్సరాల కాలపరిమితికి నిర్వహించిన వేలం పాటల్లో చీరలు, ముక్కల పాట రూ.1,49,80,000లు పలికింది. గతం కంటే రూ.28,52,500లు అదనంగా వచ్చింది. అలాగే కొబ్బరి చెక్కల నిమిత్తం రూ.50,61,000లు పలకగా గతం కంటే రూ.22,16,000లు అదనంగా ఆదాయం చేకూరినట్లు ఆలయాధికారి బీఎన్.నగేశ్ తెలిపారు. డివిజన్ ఆలయాల తనిఖీదారుడు వి.వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో నిర్వహించిన పాటలో పలువురు పాటదారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

చేపల చెరువు లైసెన్సు కొరకు
టెండర్- కమ్- బహిరంగ వేలంపాట ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా, భీమవరం మండలం, యనమదుర్రు గ్రామంలో గల శ్రీ శక్తీశ్వరస్వామి వారి దేవస్థానమునకు ఎదురుగా ఉన్న శక్తిగుండం చెరువులోని చేపలు ఒక్కరోజు పట్టుకొని తీసుకొని పోవు లైసెన్స్ హక్కునకు ది.23.12.2025 మంగళవారం ఉదయం గం.10.00లకు యనమదుర్రు గ్రామంలో సదరు దేవాలయం ఆవరణలో శ్రీ దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షమున సదరు దేవస్థానం కార్య నిర్వహణాధికారి వారిచే బహిరంగ వేలంపాట నిర్వహించ బడును. గావున పాటదారులు పాల్గొనవలసినదిగా కోరడమైనది.

వ నెం	భూమి ఉన్న గ్రామం పేరు	రీ సర్వే నెం.	పరిమితి యూనిట్లు	చెల్లించవలసిన ధరావత్తు రూ.
1).	యమనదుర్రు చెరువు	191	4-02	10,000/-

పాటషరతులు దేవస్థానం కార్యాలయము పనిచేయు వేళలలో దేవస్థానం వద్ద అడిగి తెలుసుకొనవలెను.
యమనదుర్రు
ది.13.12.2025
ఇట్లు
కార్యనిర్వహణాధికారి
శ్రీ శక్తీశ్వరస్వామి వారి దేవస్థానం

వృథా ఆగలేదు.. గాయాలు తగ్గలేదు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని జాతీయరహదారి పక్కన అన్నపూర్ణ థియేటర్ ఎదురుగా పైపులైనుకు మరమ్మతుల నిమిత్తం గత నెల 25న తవ్వారు. అప్పట్నుంచి పనులు పూర్తి చేయలేదు. తాగునీటి వృథా అరికట్టలేదు. తవ్వినచోటకు ఏదైనా వాహనాలు వెళ్తుంటే దిగబడిపోతున్నాయి. ప్రమాదం ఉందని తెలిపేందుకు ఎర్రటి వస్త్రం కట్టిన కర్రలు వాహన చోదకులు తగిలి గాయపడుతున్నారు. ప్రధాన రహదారి పక్కన ఉన్న పనుల తీరును అధికారులు పరిశీలించి మరమ్మతులు పూర్తి చేశాక పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

డ్రెయిన్లు శుభ్రం చేయండి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం హౌసింగ్‌బోర్డు కాలనీలో డ్రెయిన్లను శుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు. డ్రెయిన్లలో చెత్త, సిల్టు తీయకపోవడంతో మురుగు కదలడంలేదు. దుర్వాసనతో పాటు దోమల ఉద్ధృతి ఎక్కువైందని చెబుతున్నారు. ప్రధాన, అంతర్గత డ్రెయిన్లలో కొన్నింటిని శుభ్రం చేయడంలేదని, పారిశుద్ధ్య కార్మికులను అడిగితే సిబ్బంది తక్కువగా ఉన్నామంటూ వెళ్లిపోతున్నారని వాపోతున్నారు. ఈ విషయాన్ని కమిషనర్ కె.రామచంద్రారెడ్డి దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా కాలనీని పరిశీలించి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటానన్నారు.

ఊపిరి సలపలేం

యనమదుర్రు గట్టున ఇలా..

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం పట్టణంలోని పలు ప్రాంతాల్లో తరచూ చెత్తకు నిప్పు అంటిస్తుండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దుర్గాపురం, యనమదుర్రుగట్టున, చిన్న వంతెనకు సమీపంలో వేసిన చెత్తకు నిప్పు అంటించడంతో వస్తున్న పొగతో ప్రయాణికులు, స్థానికులకు అవస్థలు తప్పడంలేదు. చెత్తకు నిప్పు పెట్టవద్దని అధికారులు చెబుతున్నా గుట్టలుగా వేసి నిప్పు పెడుతున్నారు. ప్రైవేటు వ్యక్తులు అంటిస్తున్నట్లు గతంలో గుర్తించామని సహాయ కమిషనర్ ఎ.రాంబాబు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో చెత్త వేయకుండా నియంత్రించడానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తున్నామన్నారు.

since 1879
బొంబేడయింగ్
స్టాకిస్టు శ్రీనివాస్ భీమవరం 20వ వార్షికోత్సవ సేల్
15% సంపూర్ణ వస్త్రశ్రేణిపై డిస్కౌంట్ స్పెషల్ ఆఫర్
16 డిసెంబర్ 25 నేడే ఆఖరి రోజు
కింగ్‌సైజ్ డబుల్‌కాట్ బెడ్‌షీట్‌సెట్ MRP. 2999 లేదా క్వీన్‌సైజ్ డబుల్‌కాట్ బెడ్‌షీట్‌సెట్ MRP. 2699
1 కొనండి 2 ఉచితం
మీడియం డబుల్‌కాట్ బెడ్‌షీట్‌సెట్ 2కొనండి 60% డిస్కౌంట్ పొందండి.
రు.799ల సింగిల్ బెడ్‌షీట్స్ 3కొనండి కేవలం రు.1000లు మాత్రమే
ప్యాంట్ బిట్స్ 3 కొనండి కేవలం రు.1000లు మాత్రమే
పిల్లో 1కొనండి 1ఉచితం
ఫ్లోర్‌మాట్స్ 1కొనండి 1ఉచితం
రు.799ల టర్కీష్‌టవల్ రు.299లు మాత్రమే
రు.399ల పిల్లో కవర్సు పెయిర్ 1కొనండి 1ఉచితం
సుందరం / శ్రీమాన్ లుంగీ 1కొనండి 1ఉచితం
గమనిక: ప్రత్యేక స్కీములున్న వాటికి 15% డిస్కౌంట్ వర్తించదు.
శ్రీనివాస్ బొండవారి వీధి, శ్రీశ్రీశ్రీ మావుళ్లమ్మ గుడి వీధి, భీమవరం. సెల్: 8977525575

బీరు సీసాతో దాడి

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం మండలం నందమూరుగరువులోని పకోడి దుకాణం దగ్గర ఉండగా పి.కరుణకుమార్ అనే వ్యక్తి బీరు సీసాతో దాడి చేసినట్లు పి.దుర్గాప్రసాద్ ఫిర్యాదు చేశారని ఎస్సై ఎం.రాజ్‌కుమార్ తెలిపారు. ఇరువురూ స్నేహితులే అన్నారు. కోడి పకోడి దుకాణాన్ని వారిరువురు ఏర్పాటు చేసుకున్నారని, దాడికి గల కారణాలు తెలుసుకుంటున్నామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

జూద శిబిరంపై..

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు మండలం అయిభీమవరం గ్రామ పరిధిలో నిర్వహిస్తున్న జూద శిబిరంపై సోమవారం పోలీసులు దాడిచేశారు. ఈ దాడిలో నలుగుర్ని అదుపులోకి తీసుకుని వారివద్ద నుంచి రూ.3,600 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

భర్తపై భార్య ఫిర్యాదు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు మండలం చెరుకుమిల్లి గ్రామానికి చెందిన బత్తిన నాగ వెంకటలక్ష్మి తన భర్త రామాంజనేయులు అతని కుటుంబ సభ్యులు అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

దేవుని సందేశం ఇస్తున్న జాన్సన్, సంఘ పెద్దలు

కలవపూడిలో క్రిస్మస్ వేడుకలు

కాళ్ల(భీమవరం గునుపూడి), న్యూస్‌టుడే: సీబీసీఎన్సీ కాళ్లకూరు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కలవపూడి సంఘం చర్చిలో పెద్దల క్రిస్మస్ వేడుకలు సోమవారం నిర్వహించారు. ప్రసంగీకుడు మేడిది జాన్సన్ ముఖ్యఅతిథిగా పాల్గొని దేవుని సందేశం ఇచ్చినట్లు పాస్టర్ బి.బెంజిమెన్ తెలిపారు. సంఘస్థుల సమక్షంలో క్రిస్మస్ కేకు కోసి అందరికీ శుభాకాంక్షలు తెలిపినట్లు సంఘం అధ్యక్షుడు ఎస్.ఆశీర్వాదం, కార్యదర్శి జి.జార్జిబెన్‌హార్, సంఘ సభ్యులు తెలిపారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

క్రీస్తుమార్గం అనుసరణీయం.. **భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే:** ఏసుక్రీస్తు చూపిన మార్గం అనుసరణీయమని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు సోమవారం అన్నారు. పట్టణంలో బీవీరాజు కూడలి సమీపాన ఉన్న ఏసుక్రీస్తు ప్రేమాలయం ప్రార్థన మందిరంలో 3 రోజులు పాటు నిర్వహించే క్రిస్మస్ వేడుకలో ఆయన అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రేమ, త్యాగం, సాటివారికి సాయం చేయడం మన జీవితాలకు మార్గదర్శకం అన్నారు. ప్రవచకుడు మేడిది జాన్సన్, పాస్టర్ ఆర్.ప్రభాకర్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పూడిపోయిన ఇన్‌లెట్ బోదె

మహాదేవపట్నం (ఉండి), న్యూస్‌టుడే : మహాదేవపట్నం గ్రామంలో రక్షిత మంచినీటి సరఫరా పథకానికి నీరందించే ఇన్‌లెట్ బోదె వివిధ రకాల వ్యర్థాలతో పూడిపోయింది. ఉండి ప్రధాన పంట కాలువ నుంచి నీరందించే ఈబోదె వ్యవసాయ పొలాల మధ్యలోంచి వస్తోంది. ఇది మట్టితో పూడిపోవడం, తూడు, గుర్రపుడెక్క, ఇతర వ్యర్థాలు మేటవేయడంతో సకాలంలో నీరందని పరిస్థితులు నెలకొన్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ అంశంపై గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి జేవీటీ నాయుడు స్పందిస్తూ చెరువు అభివృద్ధి పనులతో పాటు ఇన్‌లెట్, అవుట్‌లెట్‌ల ప్రక్షాళన చేసేందుకు పనులు చేపడతామని తెలిపారు.

చేయి చేయి కలిపి.. కాలువ బాగుచేసి

పెదపుల్లేరులో పూడిక తీసిన మురుగుకాలువ

పెదపుల్లేరు (ఉండి), న్యూస్‌టుడే: ఆక్రమణ చెరలో చిక్కి మురుగునీటి పారుదల వ్యవస్థకు తీవ్ర అవరోధాలు ఎదురవుతున్న పెదపుల్లేరు గ్రామంలో ప్రధాన డ్రెయినేజీ ప్రక్షాళన పనులు తుదిదశకు చేరాయి. ఒకే మాట.. ఒకే బాటగా ఆ గ్రామ రైతులంతా ముందుకెళ్లారు. ఒక మాదిరి వర్షానికే పల్లపు ప్రాంతాల్లోని వ్యవసాయ పంట భూములను ముంపునకు గురిచేస్తున్న మురుగు కాలువలో పూడికతీత పనులు చేపట్టి ప్రధాన సమస్యకు పరిష్కారం చూపారు.

ఉపసభాపతి భరోసాతో..!.. వాంద్రం నుంచి పెదపుల్లేరు గ్రామానికి వెళ్లే మార్గంలోని వ్యవసాయ భూములు ఖరీఫ్ సీజన్‌లో అధికవర్షాలకు ముంపునకు గురై పంట దెబ్బతింటోంది. కొన్నేళ్ల నుంచి వరుసగా ఎదురవుతున్న ఆర్థిక నష్టాలతో అక్కడ కౌలుకి పంట పండించేందుకు సాగుదారులెవ్వరూ ముందుకురాని పరిస్థితులు నెలకొన్నాయి. ఈ దశలో డ్రెయినేజీ ప్రక్షాళన పనులకు సహకరించాలని ఇటీవల ఆ గ్రామాన్ని పరిశీలించిన రాష్ట్ర ఉపసభాపతి, ఎమ్మెల్యే కనుమూరు రఘురామకృష్ణరాజును అక్కడి రైతులు, నాయకులు కోరారు. కర్షకులంతా కలిసి ఐక్యంగా ప్రక్షాళన పనులు చేపట్టాలని రఘురామ ఇచ్చిన భరోసాతో ముందుకెళ్లామని సీసలి నీటి వినియోగదారుల సంఘం ఉపాధ్యక్షుడు కలిదిండి కృష్ణంరాజు, తెదేపా నాయకుడు నడింపల్లి సత్యనారాయణరాజు (సత్తిబాబు) తెలిపారు. మూడు కిలోమీటర్ల పరిధిలో డ్రెయినేజీ వెంబడి ఆక్రమణల తొలగింపు, మట్టిపూడికతీత పనులు పూర్తిచేశామన్నారు. రూ.4 లక్షల వరకూ ఖర్చయిందని చెప్పారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సిద్ధాపురం బ్రాంచ్-07056, ఆకివీడు, పశ్చిమ గోదావరి జిల్లా-534235
[రూల్ 8(1)] స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
ఋణగ్రహీత : శ్రీ పెన్మెత్స రవికుమార్ తండ్రి : కృష్ణం రాజు
EB-TL-Home Loan Account No:40689517211
ఇందుమూలముగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సిద్ధాపురం బ్రాంచ్ (07056), ఆకివీడు, పశ్చిమ గోదావరి జిల్లా యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ [illegible]
తేది : 10.12.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : భీమవరం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అవి ఇవి అన్నీ

11 అర్జీల స్వీకరణ.. **భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన మీకోసం కార్యక్రమానికి 11 అర్జీలు వచ్చాయి. ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా చట్టపరిధిలో పరిష్కరించి, ఆ వివరాలను అర్జీదారులకు తెలియజేయాలని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులను ఆదేశించారు.

ఆంబోతు హల్‌చల్.. **భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** భీమవరం పట్టణంలోని చిన్నవంతెనపై ఆంబోతు హల్‌చల్ చేసింది. సోమవారం సాయంత్రం వంతెనకు అడ్డంగా ఉండటంతో కార్యాలయాలు, విద్యాసంస్థల నుంచి ఇళ్లకు వెళ్లే వారంతా ఇబ్బంది పడ్డారు. వంతెనకు ఇరువైపులా ట్రాఫిక్ నిలిచిపోయింది.

12 అడుగుల కొండచిలువ.. **భీమవరం పట్టణం, న్యూస్‌టుడే:** భీమవరం యనమదుర్రు గట్టున భారీ కొండచిలువ స్థానికులను భయభ్రాంతులకు గురిచేసింది. కొన్నిరోజులుగా ఇదే ప్రాంతంలో కనిపిస్తుందన్నారు. ఇంజిన్‌తో నీరు తోడుతుంటే నీటి కుండీలో ఉండటాన్ని సోమవారం చూశారు. అటవీ సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు వచ్చి బంధించారు. 12 అడుగులు పొడవున ఉన్న ఈ కొండచిలువ ఏదో మింగినట్లు భావిస్తున్నారు.

విద్యుత్తును ఆదా చేద్దాం.. **దుంపగడప (ఆకివీడు), న్యూస్‌టుడే:** జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం దుంపగడప వీవీ గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అధ్యాపకులు విద్యుత్తు ఆదా చిట్కాలను తెలియజేశారు. ఒక యూనిట్ విద్యుత్తును ఆదా చేస్తే పది యూనిట్ల ఉత్పత్తితో సమానమని వివరించారు.

అన్న సమారాధన.. **వీరవాసరం, న్యూస్‌టుడే:** వీరవాసరం మండలంలోని నందమూరు ఆంజనేయస్వామి ఆలయం వద్ద అన్న సమారాధన సోమవారం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించారు.

వెంకట్రాజుకు పురస్కారం

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: హౌసింగ్‌బోర్డు కాలనీ వేంకటేశ్వరస్వామి ఆలయ అధ్యక్షుడు, ఆధ్యాత్మికవేత్త కంతేటి వెంకట్రాజుకు ఏపీ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య సనాతన ధర్మ సారథి పురస్కారం అందించింది. హైందవ సమాజ అభ్యున్నతికి, సనాతన ధర్మం కాపాడేందుకు వెంకట్రాజు చేస్తున్న సేవలను గుర్తించి ఈనెల 14న కొవ్వూరులో జరిగిన పురోహిత స్మార్త విద్వత్ మహాసభలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ టి.డి.జనార్దన్ ఈ పురస్కారం అందించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

చిరస్మరణీయుడు పొట్టి శ్రీరాములు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడని కలెక్టర్ నాగరాణి, జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం ఆయన వర్ధంతిని నిర్వహించారు. శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

(c) eenadu

నరసాపురం

రైల్వేస్టేషన్‌లో వసతులు కల్పిస్తాం

గూడ్స్ షెడ్డు ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న రైల్వే ఉన్నతాధికారులు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు రైల్వే స్టేషన్‌లో మరిన్ని వసతులు కల్పిస్తామని సౌత్ సెంట్రల్ రైల్వే సీనియర్ డీజీఎం ప్రశాంత్‌కుమార్ వెల్లడించారు. నరసాపురంలో 'వందే భారత్' రైలు ప్రారంభోత్సవానికి సోమవారం వచ్చిన ఆయన పాలకొల్లు రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. రైల్వే ట్రాక్, గూడ్స్ షెడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన వెంట రైల్వే అధికారులు సత్యప్రకాశ్, మెహిత్ సోనిక్య, కె.శ్రీనివాస్ ఉన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

నరసాపురం, న్యూస్‌టుడే: ఉప కేంద్రంలో నిర్వహణ పనుల నిమిత్తం నరసాపురం పట్టణంలో పలు ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ కె.మధుకుమార్ తెలిపారు. మొగల్తూరు రోడ్డు, ట్యాక్సీ స్టాండు, బస్టాండు, జె.సి.కాలనీ పాఠశాల, సబ్ కలెక్టర్ బంగ్లా, మున్సిపల్ కార్యాలయం, మూడు బొమ్మలు, క్రిస్టియన్ పేట, మండవారి గరువు, ఆయుండటిపేట, స్టేషన్‌పేట, గోగన్నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని తెలిపారు.

గ్రామాల్లో ఆధార్ శిబిరాలు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: గ్రామాల్లో మంగళవారం నుంచి ప్రత్యేక ఆధార్ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కృష్ణమూర్తి తెలిపారు. ఈ నెల 23వ తేదీ వరకు గ్రామ వారీగా శిబిరాలు నిర్వహిస్తామని, చిన్నారుల ఆధార్ నవీకరణ చేసుకునేందుకు వారు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మల్లేశ్వరస్వామికి అభిషేకాలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలో కొలువైన మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం క్షీరాభిషేకాలు, సహస్ర నామార్చనలు చేశారు. పార్వతీ బసవేశ్వర, ఏకాంబరేశ్వర, అమరేశ్వర, విశ్వేశ్వర స్వామి ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించి పంచ హారతులు ఇచ్చారు.

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాలలో పార్వతీ సమేత శివదేవస్వామి ఆలయంలో సోమవారం ఉదయం అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

క్షీరారామలింగేశ్వర ఆలయంలో..

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లులోని క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం పంచామృతాలతో అభిషేకాలు, బిల్వార్చనలు చేశారు. పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు ఆలయ మాడవీధుల్లో సప్త సోమవార ప్రదక్షిణలు చేశారు.

ఉపాధి పనులపై గ్రామ సభ

పోడూరు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం ద్వారా గోటేటి చేపట్టిన పనుల్లో ఏమైనా లోటుపాట్లు ఉంటే తెలియజేయాలని ఏపీవో కోట బాబూరావు సూచించారు. గుమ్మలూరు సచివాలయం వద్ద సోమవారం ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభ సర్పంచి సోనియాగాంధీ అధ్యక్షతన సోమవారం జరిగింది. 39 పనులకు రూ.31,34,387 ఖర్చు చేసినట్లు చెప్పారు.

వందేభారత్ రైళ్లు నడపాలని వినతి

నరసాపురం, పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం నుంచి విశాఖపట్నం, హైదరాబాద్ నగరాలకు వందే భారత్ రైళ్లు నడపాలని కోరుతూ కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రైల్వేశాఖ అధికారులకు పలు సంఘాల ప్రతినిధులు సోమవారం వినతిపత్రాలు అందించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

మొగల్తూరు, న్యూస్‌టుడే: వాహన చోదకులు నిబంధనలు పాటించకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై వై.నాగలక్ష్మి హెచ్చరించారు. మొగల్తూరులో ఆమె సోమవారం వాహన తనిఖీలు చేశారు. సరైన పత్రాలు లేని, శిరస్త్రాణం ధరించని 15 మంది వాహన చోదకులకు రూ.7 వేల అపరాధ రుసుము విధించారు.

క్రిస్మస్ కాంతులు

బొమ్మలతో క్రీస్తు జనన వృత్తాంతం

మొగల్తూరు, న్యూస్‌టుడే: పల్లెల్లో క్రిస్మస్ సందడి మొదలైంది. నరసాపురం, మొగల్తూరు మండలాల్లోని పలు గ్రామాల్లో చర్చిలు వేడుకలకు ముస్తాబయ్యాయి. మొగల్తూరులో పాలపర్తివారి పేటలో ఉన్న రెండు లూథరన్ చర్చిలు విద్యుద్దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు. వాటి ఆవరణల్లో పశువుల పాక, బొమ్మలతో ఏసుక్రీస్తు జనన ఇతివృత్తాల సెట్టింగులు ఏర్పాటు చేశారు. నరసాపురం మండలంలో పలు గ్రామాల్లో చర్చిల ప్రాంగణాలు భారీ నక్షత్రాలు, విద్యుద్దీప కాంతులతో క్రిస్మస్ శోభ సంతరించుకున్నాయి.

విద్యుద్దీప కాంతుల్లో పాలపర్తివారిపేట చర్చి

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	80085 74504	ఆచంట	90631 44737
పాలకొల్లు	80085 74510	పెనుగొండ	80085 74469
పోడూరు	90631 44741	పెనుమంట్ర	91212 29087

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: ? శంభునిపేటలో అంబేడ్కర్ భవనం వద్ద పైపులైను పగిలిపోయింది. రెండు నెలలుగా తాగునీరు వృథాగా పోతోంది. **- గోపాలరావు, పాలకొల్లు**

✔ పరిశీలించి మరమ్మతులు చేస్తాం. **- కృష్ణమూర్తి, వాటర్ వర్క్స్ ఏఈ**

పెనుగొండ, న్యూస్‌టుడే: ? వాసవీమాత ఆలయ వీధిలో చెత్త పేరుకుపోయి దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం- **రాజా, పెనుగొండ**

✔ పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. **-సూర్యనారాయణమూర్తి, ఎంపీడీవో**

పెనుమంట్ర, న్యూస్‌టుడే: ? పెనుగొండ నుంచి సిద్ధాంతం, నిడదవోలు వెళ్లే రహదారులు గోతులతో అధ్వానంగా ఉన్నాయి. రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం.- **వెంకటేశ్వరరావు, మార్టేరు**

✔ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపడతాం. **- ప్రసాద్, ఆర్‌అండ్‌బీ ఏఈ**

? పొలమూరు- మాముడూరు రోడ్డులో మురుగు కాలువపై వంతెన వద్ద చెత్త పేరుకుపోయింది. **- శ్రీను, స్థానికుడు**

✔ చర్యలు తీసుకుంటాం. **- సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి**

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? రాయపేట వద్ద పుంతలో ముసలమ్మ ఆలయం వెనుక ప్రాంతంలో వీధి దీపాలు వెలగటం లేదు. **-ఎ. నాగబాబు, నరసాపురం**

✔ మరమ్మతులు చేయిస్తాం. **- అంజయ్య, పురపాలక కమిషనర్**

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ? పాలకొల్లు మండలం లంకలకోడేరు పరిధి పెదపేటలో డ్రెయిన్ పూడిపోయి మురుగు నిలిచిపోతోంది. **- ప్రసాద్, స్థానికుడు**

✔ పరిశీలించి పూడిక తొలగిస్తాం. **-కె.రాజేశ్, పంచాయతీ కార్యదర్శి**

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? గ్రామంలో కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్న నీరు బురదగా ఉంటోంది. **- రాంబాబు, ముత్యాలపల్లి.**

✔ చర్యలు తీసుకుంటాం. **- మోహనరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ**

తేలని లెక్కలు.. పల్లెల్లో చిక్కులు!

పంచాయతీల్లో అక్రమాలపై ఫిర్యాదులు

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట నియోజకవర్గంలోని కొన్ని పంచాయతీల్లో నిధుల వ్యయానికి సంబంధించి భారీగా అవకతవకలు జరిగాయంటూ ఐదేళ్లుగా అధికారులకు ఫిర్యాదులు అందాయి. తాజాగా కొడమంచిలిలో జిల్లా అధికారులు ప్రాథమిక విచారణ జరిపి సర్పంచి, కార్యదర్శులకు నోటీసులు జారీ చేశారు. మరి కొన్ని గ్రామాల్లో ఫిర్యాదులపై విచారణ జరుగుతోంది. పోడూరు మండలంలో పండితవిల్లూరు, పెనుగొండ మండలం మునమర్రు, వడలి పంచాయతీల్లోనూ ఫిర్యాదుల రగడ నడుస్తోంది.

వ్యయాలపై అభ్యంతరాలు

పంచాయతీ నిధులు స్వాహా చేశారంటూ కొడమంచిలికి చెందిన కొందరు నాయకులు ఐదేళ్ల పాటు ఫిర్యాదు చేయడంతో విచారణ జరిపి కీలక దస్త్రాలు స్వాధీనం చేసుకున్నారు. సుమారు రూ.8 లక్షల వ్యయంపై అభ్యంతరాలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ అంశంపై సర్పంచి సుందర సీతారామాంజనేయులు మాట్లాడుతూ స్థానిక నాయకుల ఇసుక దందాపై ఫిర్యాదు చేసినందుకు తనపై కక్ష సాధిస్తున్నారని, దీనిపై ఏపీ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేశానని తెలిపారు. మరోవైపు పలు పంచాయతీల్లో అక్రమాలపై వరుస ఫిర్యాదుల నేపథ్యంలో అధికారులు హడలెత్తిపోతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి

ఆచంట మండలంలోని పంచాయతీల్లో ఫిర్యాదులపై డీఎల్‌పీవో ఐ.జ్యోతిర్మయిని సంప్రదించగా.. వాటిపై జిల్లా పంచాయతీ అధికారి ఆదేశం మేరకు ప్రాథమిక విచారణ జరిపి నివేదికలు అందజేశామన్నారు. వ్యయాలపై స్థానిక నాయకుల అభ్యంతరాలు, ఫిర్యాదులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

రోడ్డేసి.. గుంతలు వదిలేసి!

నరసాపురం రైల్వేస్టేషన్ రోడ్డులో వంతెనకు ఇరువైపులా జాళీలు ఏర్పడటంతో ఇలాంటి గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవల ఈ ప్రాంతంలో మరమ్మతులు చేపట్టి తాత్కాలికంగా తారురోడ్డు వేశారు. గుంతలను మాత్రం పూడ్చకుండా వదిలేశారు. వీటి వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. **- ఈనాడు, నరసాపురం**

బాపు ఘాట్ అభివృద్ధికి కృషి

విగ్రహానికి పూలమాల వేసిన రఘురామ, మాధవనాయుడు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: తెలుగుదనాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మహనీయుడు బాపు అని ఉప సభాపతి రఘురామకృష్ణరాజు అన్నారు. ప్రముఖ దర్శకుడు బాపు జయంతి సందర్భంగా నరసాపురంలో వశిష్ఠ గోదావరి తీరాన ఉన్న బాపు ఘాట్‌ను ఆయన సోమవారం మాజీ ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడుతో కలిసి సందర్శించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రఘురామ మాట్లాడుతూ బాపు ఘాట్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి చిటికెల రామ్మోహనరావు, రెడ్డప్ప ధవేజీ, ఆత్మూరి సర్వయ్య, సమయమంతుల సర్వేశ్వరరావు, చాగంటి ప్రిన్స్, రేవు ప్రభుదాసు, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: పాలకొల్లులో మొయిబర్తు ఆర్టిస్టుల సంఘం ఆధ్వర్యంలో బాపు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ భవనంలో బాపు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఇంధన పొదుపు సామాజిక బాధ్యత

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: విద్యుత్తు, ఇంధన పొదుపును ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. తన కార్యాలయ ఆవరణలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఇంధన పొదుపు వారోత్సవాల గోడ పత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. సౌర శక్తి వినియోగం, విద్యుత్తు పొదుపుపై విద్యాలయాలు, పరిశ్రమల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. విద్యుత్తు శాఖ ఈఈ కె.మధుకుమార్, డీఈఈ సీహెచ్ రామకృష్ణ, ఏఈలు బాబ్జి, శ్రీనివాస్, చండీ కిరణ్ పాల్గొన్నారు.

గోడ పత్రం ఆవిష్కరిస్తున్న మంత్రి నిమ్మల

రూ.250 కోట్లతో విద్యుత్తు ఉప కేంద్రం.. పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లు నియోజకవర్గంలో విద్యుత్తు సమస్యలు పరిష్కరించేలా 220/33 కేవీ ఉప కేంద్రం నిర్మాణానికి రూ.250 కోట్లు మంజూరయ్యాయని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. పాలకొల్లులోని తన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు. దీని కోసం లంకలకోడేరులో 12.84 ఎకరాల భూ సేకరణ చేసినట్లు చెప్పారు.

ఓటు పత్రాల స్వీకరణ గడువు పెంచాలి

తణుకు, న్యూస్‌టుడే: ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలకు సంబంధించిన బ్యాలెట్ పేపర్లు అందలేదని, ఓటు పత్రాల స్వీకరణ గడువు తేదీ పెంచాలని యునైటెడ్ రిజిస్టర్డ్ ఫార్మసిస్ట్స్ ప్యానెల్ (యూఆర్‌పీపీ) సభ్యుడు ఇమంది నాగేశ్వరరావు కోరారు. సోమవారం తణుకులో యూఆర్‌పీపీ ప్యానెల్ సభ్యులు విలేకరులతో మాట్లాడుతూ నోటిఫికేషన్ ప్రకారం ఫార్మసిస్టులకు ఈ నెల 4 నుంచి 8వతేదీ లోపు ఓటింగ్ పత్రాలు స్పీడు పోస్టు ద్వారా బట్వాడా చేయగా 15వ తేదీ దాటినా అనేక మందికి అందలేదన్నారు. అందినవారిలో కొంత మందికి ఫారం డి పత్రం లేదన్నారు. ఇలా అయితే ఎవరూ ఓటు హక్కు వినియోగించుకోలేరని.. తక్షణమే గడువు పెంచి పక్కాగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని కోరారు.

రామరాజు జన్మదిన వేడుక

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: నరసాపురం నియోజకవర్గంలో పలు గ్రామాల్లో తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు జన్మదిన వేడుకను సోమవారం తెదేపా శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏఎంసీ ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ తదితరుల ఆధ్వర్యంలో కేకుకోసి ప్రజలకు పంపిణీ చేశారు. మొగల్తూరు, పేరుపాలెంలలో తెదేపా మండల అధ్యక్షుడు గుబ్బల నాగరాజు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. తెదేపా యువత నియోజకవర్గ అధ్యక్షుడు నాగిడి రాంబాబు పాతపాడు పంచాయతీ పరిధికంతలోని శ్రీదేవి ఆశ్రమంలో వృద్ధులకు భోజనాలు, పండ్లు అందించారు. ముత్యాలపల్లిలో దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ

పతకాలు అందుకున్న క్రీడాకారిణులతో ప్రిన్సిపల్ అప్పారావు, శిక్షకులు

పెనుగొండ, న్యూస్‌టుడే: భీమవరం కేజీఆర్‌ఎల్ కళాశాల ప్రాంగణంలో ఈ నెల 12న నిర్వహించిన 'మేరా యువభారత్' జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో తమ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు అందుకున్నారని పెనుగొండలోని ఎస్‌వీకేపీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వైవీవీ అప్పారావు తెలిపారు. సోమవారం ఆయన ఈ వివరాలు వెల్లడించారు. మహిళల విభాగం 100 మీటర్ల పరుగులో ఎంఎస్ఎస్ కుంతలేశ్వరి ప్రథమ స్థానంలో, షాట్ పుట్‌లో కె.కావ్య, ఎం.లక్ష్మి ప్రథమ, తృతీయ స్థానాల్లో నిలిచారని తెలిపారు. కబడ్డీలో కె.కావ్య, ఎం.లక్ష్మి, కుంతలేశ్వరి, ఎం.విజయకుమారి, పి.సంతోషిణి, ఎన్.రాణి, బి.శ్రియాల్, టి. హాస్యిక, పి.నాగలక్ష్మి, జి.రాధా మహేశ్వరిల బృందం ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. ✦ పురుషుల విభాగం 100 మీటర్ల పరుగులో ఎం.విజయ్‌రాజు ప్రథమ స్థానం, ఎం.చిరంజీవి ద్వితీయ స్థానం, షాట్‌పుట్‌లో పి.భీమకార్తీక్ ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. వాలీబాల్‌లో యు.శ్రీకుమార్, పి.భీమకార్తీక్, పూర్ణసాయి, ఎం.చిరంజీవి, ఎం.విజయ్‌రాజు, స్టాలిన్, ఎం.సుధీర్‌ల బృందం ప్రథమ స్థానం సాధించిందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల అధ్యక్షుడు టి.నాగిరెడ్డి, సెక్రటరీ, కరస్పాండెంట్ కలిదిండి రామచంద్రరాజు, కోశాధికారి ఉద్దగిరి లవకుమార్, పీడీ బి.బాపిరెడ్డి తదితరులు అభినందించారు.

రాజకీయ రిజర్వేషన్లతో బీసీలకు న్యాయం

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: రాజకీయ రిజర్వేషన్ల అమలుతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని.. ఈ దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముద్దాడ గణేశ్ భవాని కోరారు. పాలకొల్లులోని లయన్స్ సామాజిక భవనంలో ఆ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన గణనతో పాటు కుల గణనను పారదర్శకంగా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. బీసీల్లో 139 కులాల వారు ఇప్పటికీ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడే ఉన్నారన్నారు. అనంతరం సంఘం రాష్ట్ర, జిల్లా కమిటీల ప్రతినిధులను ఎంపిక చేసి ప్రమాణ స్వీకారం చేయించారు. దాసరి చిన్నం నాయుడు, కోడె యుగంధర్, టి.రమేశ్‌బాబు గంటా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సంఘం రాష్ట్ర, జిల్లా కమిటీల ప్రతినిధులతో నాయకులు

అసత్య ఆరోపణలతో వైకాపా విష ప్రచారం: తెదేపా

విలేకరుల సమావేశంలో నాయకులు

యలమంచిలి, న్యూస్‌టుడే: పాలకొల్లు నియోజకవర్గంలో తొలి నుంచి తెదేపాకు మద్దతుగా నిలుస్తోన్న బీసీ వర్గీయులను దెబ్బతీయడానికి వైకాపా నాయకులు అసత్య ఆరోపణలతో విష ప్రచారం చేస్తున్నారని తెదేపా బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడలి గోపాలరావు అన్నారు. యలమంచిలిలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మేడపాడులో ఒక సచివాలయ ఉద్యోగి, వివాహితకు మధ్య తలెత్తిన వివాదాన్ని రాజీ చేయమన్నందుకు.. ఆ ఘటనకు తామే కారణమంటూ సామాజిక మాధ్యమాల్లో, ఆ పార్టీ పత్రికలో అసత్య ప్రచారం చేస్తున్నారని చెప్పారు. సొసైటీ అధ్యక్షుడు బొప్పన హరికిశోర్ మాట్లాడుతూ అధికారం కోల్పోయి ఖాళీగా ఉన్న వైకాపా నాయకులు ఉనికి కాపాడుకొనేందుకు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. స్థానిక నాయకుడు చల్లా నరేంద్ర మాట్లాడుతూ మేడపాడులో సచివాలయ ఉద్యోగి, వివాహిత మధ్య వివాదాన్ని తానే రాజీ చేశారని స్పష్టం చేశారు. ఈ వ్యవహారాన్ని బీసీ నాయకులకు ఆపాదించడం సరికాదన్నారు.

ఏడాదిన్నర నుంచి ఎదురుచూపులే!

పోడూరు, న్యూస్‌టుడే: పెనుమదం శివారు ఎస్ఆర్ఆర్ పేటలో రూ.16 లక్షలతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణం పూర్తయి 18 నెలలు గడిచినా ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. దీంతో అంగన్‌వాడీ కేంద్రాన్ని నెలకు రూ.2 వేలు చెల్లించి అద్దె భవనంలో కొనసాగిస్తున్నారు. ఈ కేంద్రం రహదారి పక్కనే ఉండడంతో చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. పోడూరు మండలంలో గత ప్రభుత్వ హయాంలో 'నాడు- నేడు' పథకంలో 9 అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. వీటిలో ఆరు భవనాలు పూర్తి కావడంతో వాటిని ప్రారంభించారు. పెనుమదం శివారు అప్పిచెరువు, జిన్నూరు శివారు భూపయ్య చెరువు ప్రాంతాల్లో పనులు తుది దశకు చేరుకున్నాయి. రంగులు వేసి తలుపులు, కిటికీలు అమర్చాల్సి ఉంది. పాలకులు, అధికారులు దృష్టి సారించకపోవడంతో ఈ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. ఈ అంశంపై సీడీపీవో ఎం.ఉమ స్పందిస్తూ సమస్యను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే భవనాలను వినియోగంలోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.

ప్రారంభానికి నోచుకోని అంగన్‌వాడీ భవనం

పునాదులు దాటని పనులు!

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన సచివాలయాల నిర్మాణాలు నిధుల లేమితో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. కొన్ని చోట్ల పునాదుల దశలోనే పనులు నిలిచిపోగా.. మరికొన్ని చోట్ల మొండి గోడలతో భవనాలు దర్శనమిస్తున్నాయి. పెనుగొండ మండలంలో 18 సచివాలయాల నిర్మాణాలు చేపట్టగా 12 పూర్తయ్యాయి. మిగిలినవి వివిధ దశల్లో నిలిచిపోయాయి. అప్పట్లో ఒక్కో భవనానికి రూ.45 లక్షలు మంజూరు చేయగా బిల్లులు సకాలంలో విడుదల కాకపోవడంతో గుత్తేదారులు పనులు నిలిపేశారు. నడిపూడి, ఇలపర్రు, దేవ తదితర గ్రామాల్లో నిర్మాణాలు పూర్తికాలేదు. దీంతో ఆయా కార్యాలయాలను ఇతర శాఖలకు చెందిన భవనాల్లోని ఇరుకు గదుల్లో నిర్వహిస్తున్నారు. ఈ అంశంపై పంచాయతీరాజ్ ఇన్‌ఛార్జి ఏఈ నవీన్‌ను వివరణ కోరగా దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. నిధులు మంజూరు కాగానే పనులు చేపడతామని పేర్కొన్నారు.

పారదర్శకంగా ఏకీకృత కుటుంబ సర్వే

మార్గదర్శకాలపై అవగాహన కల్పిస్తున్న ఆనందబాబు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ఏకీకృత కుటుంబ (యూనిఫైడ్ ఫ్యామిలీ) సర్వేను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శంగా నిర్వహించాలని గ్రామ సచివాలయాల పర్యవేక్షణాధికారి బి.ఆనందబాబు సూచించారు. ఈ సర్వే విధివిధానాలపై గ్రామ కార్యదర్శులు, ఇంజినీరింగ్, సర్వే, సంక్షేమ సహాయకులకు నరసాపురం మండల పరిషత్తు సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం నుంచి ఈ సర్వే ప్రారంభమవుతుందన్నారు. ఎంపీడీవో ఎం.నాసరురెడ్డి మాట్లాడుతూ ఈ సర్వే ద్వారా అర్హులను గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తారని పేర్కొన్నారు.

ఆచంట (పెనుగొండ గ్రామీణ), న్యూస్‌టుడే: ఆచంట ఎంపీడీవో కార్యక్రమంలో నిర్వహించిన సదస్సుల్లో అధికారులు పలు అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. కుటుంబ ఆర్థిక స్థితి, విద్య, నివాస గృహం, ఉపాధి తదితర అంశాలను యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఎంపీడీవో బి.కృష్ణ మోహన్, ఏవో పూర్ణబేబి, ఎంజీవో కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయం

విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సంఘ సభ్యులు

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: పొట్టి శ్రీరాములు జయంతిని పాలకొల్లులో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. రామగుండం చెరువు వద్ద ఉన్న ఆయన విగ్రహానికి సంఘ సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం చిరస్మరణీయమన్నారు. రేపాక ప్రవీణ్‌భాను, మాటూరి నరసింహమూర్తి, బి.నాగభూషణం, కె.సోంపండు తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురంలో బాపు ఘాట్ వద్ద ఉప సభాపతి రఘురామకృష్ణ రాజు అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ధర్నా చేస్తున్న రైతులు

కాలువల ప్రక్షాళన కోరుతూ ఆందోళన

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: సరిపల్లి, లిఖితపూడి, రుస్తుంబాద గ్రామాల్లోని మురుగు కాలువలను ప్రక్షాళన చేయాలని కోరుతూ ఏపీ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో సరిపల్లి వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు మాట్లాడుతూ రుస్తుంబాద- నత్తలావ మురుగు కాలువతో పాటు పలు డ్రెయిన్లలో ఏళ్ల తరబడి పూడిక తీయలేదన్నారు. దీంతో ఏటా వేలాది ఎకరాల్లో పంటలు సాగు చేయలేని పరిస్థితి నెలకొందన్నారు.

మహాసభల విజయవంతానికి పిలుపు

పెనుగొండ, పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో డిసెంబరు 31 నుంచి జనవరి 4వ తేదీ వరకు నిర్వహించనున్న సీఐటీయూ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. పెనుగొండ, వడలి, దేవ తదితర గ్రామాల్లో సోమవారం నిర్వహించిన సమావేశాల్లో ఆయన పాల్గొని మహాసభల గోడపత్రాలు ఆవిష్కరించారు. నాయకులు పులిదిండి రామారావు, షేక్ పాదుషా, కానూరి తులసీ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: యలమంచిలి మండలం అడవిపాలెం గ్రామానికి చెందిన వివాహిత (25) కనిపించడం లేదంటూ ఆమె సోదరుడు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమె స్థానిక బిస్కెట్ల తయారీ సంస్థలో పనిచేస్తోంది. ఈ నెల 9న పనికి వెళ్లిన ఆమె తిరిగి రాలేదు. ఈ ఘటనపై ఎస్సై కె.గురవయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాహనం ఢీకొని వృద్ధురాలికి గాయాలు

నరసాపురం, పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో సూర్య దేవాలయం సమీపాన ఓ వృద్ధురాలిని సోమవారం గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఆమెకు గాయాలయ్యాయి. స్థానిక యువకులు ఆమెకు సపర్యలు చేశారు. నాయకుల వాహనాలు బాపు ఘాట్ వద్దకు వచ్చిన సమయంలో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు.

దాడికి పాల్పడిన నలుగురిపై కేసు

పోడూరు, న్యూస్‌టుడే: గుమ్మలూరు శివారు కొత్తపేట కాలనీకి చెందిన వృద్ధురాలు ఏలూరు సువర్ణరత్నం, ఆమె కుమార్తెపై ఈ నెల 11న అదే ప్రాంతానికి చెందిన ఏలూరు సురేశ్‌తో పాటు మరో ముగ్గురు దాడి చేసినట్లు అందిన ఫిర్యాదు మేరకు నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేంద్రరెడ్డి సోమవారం తెలిపారు.

అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

నరసాపురం, న్యూస్‌టుడే: ప్రజల నుంచి అందే అర్జీలను ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా పరిష్కరించాలని ఆర్డీవో దాసి రాజు సూచించారు. పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజా వినతుల పరిష్కార వేదిక'లో ఆయన పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వాటి పరిష్కారానికి సంబంధింత శాఖల సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. మొత్తం 44 మంది అర్జీలు అందినట్లు కార్యాలయ సిబ్బంది తెలిపారు. మొగల్తూరు ఆదర్శకాలనీలో డ్రెయిన్ల సౌకర్యం కల్పించాలని కోరుతూ స్థానికులు అర్జీ ఇచ్చారు. పలువురు సంక్షేమ పింఛన్లు మంజూరు చేయాలంటూ వినతులు అందజేశారు.

దివ్యాంగుడి సమస్య తెలుసుకుంటున్న ఆర్డీవో రాజు

రుస్తుంబాద (నరసాపురం), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారంలో క్షేత్రస్థాయి అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో వ్యయ, ప్రయాసలకోర్చి జిల్లా, డివిజనల్ కార్యాలయాలకు వచ్చి అర్జీలు ఇస్తున్నామని చెబుతున్నారు. రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజా వినతుల పరిష్కార వేదిక'లో అర్జీలు ఇచ్చేందుకు వచ్చిన పలువురు తమ సమస్యలను ఇలా వివరించారు.

మొర వినండి.. కష్టం తీర్చండి!

షేరు ధనం మినహాయించొద్దు.. రైతులు సహకార సంఘాల్లో రుణాలు పొందే సమయంలో షేరుధనం మినహాయించే విధానాన్ని రద్దు చేయాలి. ఈ విధానంతో రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉండటంలేదు. ప్రభుత్వం రైతుల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకుని ఈ విధానాన్ని రద్దు చేయాలి. **- కూనపరెడ్డి రంగారావు, రైతు సంఘం నాయకుడు**



ము రుగుతో అవస్థలు.. నరసాపురం 21వ వార్డులో కొద్ది నెలలుగా మురుగు సమస్య వేధిస్తుంది. దీనిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా స్థానిక అధికారులు పట్టించుకోవడంలేదు. మురుగుతో పారిశుద్ధ్యం క్షీణించి దోమల బెడదతో నిత్యం నరకం అనుభవిస్తున్నాం. **- నోముల కొండ, నరసాపురం**



నా భూమి ఇతరుల పేరుపై.. నాకు 54 సెంట్ల మెరక భూమి ఉంది. అది ఆన్‌లైన్లో నలుగురి రైతుల పేరిట నమోదై ఉంది. సమస్య పరిష్కరించాలంటూ కొన్నేళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదు. **- సత్తినేని శ్రీనివాస్, పేరుపాలెంసౌత్**

శ్రీ బలుసులమ్మ & ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం - అరట్లకట్ట

చేపల చెరువు చేపల పెంపకం చేసుకొను లైసెన్స్ హక్కు నకు టెండరు-కం-బహిరంగ వేలం ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు మండలం అరట్లకట్ట గ్రామములో వేంచేసియున్న శ్రీ బలుసులమ్మ & ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం హక్కు భుక్తములలో ఉండియున్న ఈ దిగువ ఉదహరించిన రి.స.నెంబరులో గల పల్లపు భూమిని 01-02-2026 సం.రం. నుండి 31-1-2029 సంవత్సరము వరకు అగు 3 సం.లకు కౌలు హక్కునకు ది. 25-12-2025 గురువారం ఉ॥గం. 10-00 లకు సదరు శ్రీ సీతారామ స్వామి వారి దేవస్థానం ఆలయ ఆవరణలో శ్రీ ఇన్‌స్పెక్టర్ దేవాదాయ శాఖ భీమవరం వారి సమక్షమున సదరు దేవస్థానం ఛైర్మన్ వారిచే బహిరంగ వేలం వేయబడును. కావున పాటదారులు యావన్మంది పాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనది.

వ. నెం.	భూమియున్న గ్రామం	సర్వే నెంబరు	విస్తీర్ణము య.సెం.	ధరావతు రూపాయలు	కాలపరిమితి
1	అరట్లకట్ట	2/3	1-75	20,000/-	1-2-2026 నుండి 31-1-2029 వరకు

నోట్: మిగిలిన పాట షరతులు పాట కాలమందు చదివి వినిపించబడును. మిగతా విషయములు ఆఫీసు వద్ద అడిగి తెలుసుకొనవలెను.

గ్రామం: అరట్లకట్ట, తేది: 10-12-2025 సం/- ఛైర్మన్

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పెంటపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెంటపాడులోని విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో వార్షిక మరమ్మతుల్లో భాగంగా మంగళవారం ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందని తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఈపీడీసీఎల్) తాడేపల్లిగూడెం కార్యనిర్వాహక ఇంజినీర్ కె.నరసింహమూర్తి సోమవారం తెలిపారు. ఇందులో భాగంగా పెంటపాడు ప్రధాన ఫీడరు పరిధిలోని పెంటపాడు, ముదునూరు, ఆకుతీగపాడు కె.పెంటపాడు, యానాలపల్లి, పరిమళ్ల, పడమర విప్పర్రు గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలుపుదల ఉంటుందన్నారు.

రైతులకు అందుబాటులో ఎరువులు

కోరుమిల్లి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెంటపాడు మండలం కోరుమిల్లి సొసైటీలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని కార్యదర్శి నిమ్మల జస్వంత్ కుమార్ సోమవారం విలేకర్ల సమావేశంలో తెలిపారు. సొసైటీ ద్వారా రబీ సీజన్‌కు ఎరువులు అందిస్తున్నామని వివరించారు. సొసైటీకి తొలి విడతగా 35 టన్నులు దిగుమతి అయ్యాయని తెలిపారు. సొసైటీ పరిధిలోని కోరుమిల్లి, బి.కొండేపాడు, మీనవల్లూరు గ్రామాల రైతులకు ఎరువులు ఇవ్వనున్నామన్నారు. రెండు రోజుల్లో మరో 25 టన్నులు రానున్నాయి. ఆయా గ్రామాలకు సుమారు 80టన్నులు కావాల్సి ఉండగా కాంప్లెక్స్, పొటాష్ వచ్చాయన్నారు. ఎకరాకు నాలుగు బస్తాలు ఇస్తామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	: 99488 53114
తణుకు	: 85558 50851
తణుకు గ్రామీణం	: 63005 79402
అత్తిలి	: 91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? వీకర్స్‌కాలనీ నుంచి గాంధీబొమ్మకు వెళ్లే రహదారిలో పురపాలక కుళాయి మరమ్మతులకు తవ్విన గుంత పూడ్చక ప్రమాదకరంగా మారింది. **- మణికంఠ**
✔ చర్యలు చేపడతాం. **- వెంకటేశ్వరరావు, ట్యాప్ ఇన్‌స్పెక్టర్**
? చిన ఆంజనేయస్వామి ఆలయం వెనుక రోడ్డులోని మురుగుబోదెలో వ్యర్థాలు పేరుకుని ఉండటంతో దుర్వాసన వస్తోంది. **- దినేశ్**
✔ వ్యర్థాలు తొలగించి నీరు సాఫీగా ముందుకు సాగేలా అవసరమైన చర్యలు చేపడతాం. **- సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**
? యాగర్లపల్లిలోని ఖాళీ స్థలంలో మురుగు చేరి- దోమలు స్థానికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. **- మణీంద్ర**
✔ ఖాళీ స్థలాల్లో నీరు పోయేలా చేసి దోమల నివారణ మందులు పిచికారీ చేస్తాం. **- ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్**
? బ్రహ్మానందరెడ్డి మార్కెట్ ప్రాంతంలో పందుల సంచారంతో పరిసరాలు కాలుష్యమవుతున్నాయి. **- శ్రీకాంత్**
✔ పందుల సంచారం అరికడతం. **- సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

పుస్తకాలు లేక.. విజ్ఞానం పంచక

★ వెలవెలబోతున్న గ్రంథాలయాలు
★ పాత పుస్తకాలతో సరిపెట్టుకుంటున్న నిరుద్యోగులు

తణుకు, న్యూస్‌టుడే

పోటీ ప్రపంచంలో కూడా గ్రంథాలయాల్లో పాత పుస్తకాలతోనే నిర్వాహకులు సరిపెడుతున్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనువైన పుస్తకాలు అందుబాటులో లేక నిరుద్యోగులు, విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించలేకపోతున్నారు. దీంతో విజ్ఞాన కేంద్రాలు నేడు వెలవెలబోతున్నాయి. నిరుపేద నిరుద్యోగ యువత కోచింగ్ కేంద్రాలకు ప్రత్యామ్నాయంగా గ్రంథాలయాలను వినియోగించుకుంటున్నారు. గతంలో అనేక మంది గ్రంథాలయాల్లో చదువుకొని ఉన్నత కొలువులు సాధించారు. ప్రస్తుతం పాత పుస్తకాలకే పరిమితం కావడంతో యువత ఇక్కడికి వచ్చేందుకు ఆసక్తి చూపడంలేదు. వేలాదిగా పుస్తకాలు ఉన్నప్పటికీ వాటిలో నవలలు, చిన్న పిల్లల కథలు, గ్రామర్, ఆంగ్లం, నిఘంటువులు తదితర పుస్తకాలే ఎక్కువగా ఉన్నాయి. గత వైకాపా ప్రభుత్వం గ్రంథాలయాలను నిర్లక్ష్యం చేయడంతో పాఠకులు ఆసక్తి చూపడంలేదు. ప్రస్తుతం టెట్, బ్యాంకుల ఉద్యోగాలతోపాటు వివిధ పోటీ పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో పాత పుస్తకాలతో కొలువులు సాధించలేమని ఆందోళన చెందుతున్నారు. పోటీ పరీక్షలకు సంబంధించినవి మాత్రం కొన్నే ఉన్నాయని.. అవి కూడా పాతవేనని పాఠకులు, నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వమైనా కొత్త పుస్తకాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని యువత కోరుతున్నారు.

చదువుకుంటున్న పాఠకులు

పాఠకులు తగ్గుముఖం తణుకులో ప్రథమ శ్రేణి, మహిళా శాఖా గ్రంథాలయాలు ఉండగా, తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల్లో వేల్పూరు, రేలంగి, అత్తిలిలో శాఖా గ్రంథాలయాలున్నాయి. పట్టణంలోని ప్రథమ శ్రేణి గ్రంథాలయానికి రోజూ సుమారు 100 మందికిపైగా పాఠకులు వస్తుంటారు. మిగిలిన వాటికి సుమారు 50 మంది వరకు వస్తుంటారు. వారిలో అధికంగా యువతే ఉంటారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో వారి సంఖ్య తగ్గిపోవడంతో గ్రంథాలయాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని పాఠకులు వాపోతున్నారు. వచ్చిన వారిలో ఎక్కువగా వార్తాపత్రికలు చదివేందుకు మాత్రమే వస్తుండడం గమనార్హం.

అంగన్‌వాడీ కార్యకర్తలకు చరవాణుల పంపిణీ

గణేష్‌నగర్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో 214 మంది అంగన్‌వాడీ కార్యకర్తలకు పనిభారం తగ్గించేలా ప్రభుత్వం నుంచి వచ్చిన 5జీ శ్యామ్‌సంగ్ చరవాణులను ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తన విడిది కార్యాలయంలో సోమవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారా ఎక్కువగా పనులు చేసుకోవచ్చన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భవానీ మాట్లాడుతూ సమయం ఆదా కావడంతోపాటు శ్రమ తక్కువగా ఉంటుందన్నారు.

మూత ఏర్పాటు చేసి.. ప్రమాదం నివారించి

తణుకు, న్యూస్‌టుడే: 'ఆదమరిస్తే అంతే..' శీర్షికన ఆదివారం 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి అర్జునుడిపాలెం సర్పంచి పోతుల గంగాధర్ స్పందించారు. ఇరగవరం మండలం అర్జునుడిపాలెం గ్రామ సచివాలయం సమీపంలో డ్రెయినేజీ కల్వర్టుపై రక్షణ మూత శిథిలమవడంతో స్థానికులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని వచ్చిన చిత్ర కథనానికి సర్పంచి స్పందించి మూత ఏర్పాటు చేశారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

31 నుంచి సీఐటీయూ మహాసభలు

తణుకు, న్యూస్‌టుడే: కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసమే సీఐటీయూ అఖిల భారత మహాసభలు నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి పీవీ ప్రతాప్ అన్నారు. సోమవారం పట్టణంలోని వివిధ సంఘాల కార్యాలయాల వద్ద జెండా ఆవిష్కరణ చేసి ఆయన మాట్లాడారు. అధ్యక్షుడు అజయకుమార్, రంగరావు, అంబటి రామకృష్ణ, ఆదినారాయణ బాబు, కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు. ● సీఐటీయూ మహాసభలు పురస్కరించుకుని వేల్పూరులో సోమవారం వేల్పూరు భవన నిర్మాణ కార్మికుల సంఘం అధ్యక్షుడు నాగేశ్వరరావు జెండా ఆవిష్కరించారు. సంఘం గౌరవాధ్యక్షుడు వీరభద్రరావు, ఉపాధ్యక్షుడు రామకృష్ణ పాల్గొన్నారు.
బ్రహ్మానందరెడ్డి మార్కెట్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ఈ నెల 31 నుంచి జనవరి 4 వరకు విశాఖపట్నంలో నిర్వహించే సీఐటీయూ అఖిల భారత మహాసభలను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సిరపరపు రంగారావు, బంకురు నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. బ్రహ్మానందరెడ్డి మార్కెట్‌లోని ఉల్లిపాయల మార్కెట్ యూనియన్ కార్యాలయం వద్ద సీఐటీయూ పతాకాన్ని సోమవారం ఉల్లిపాయల మార్కెట్ అధ్యక్షుడు చల్లా చంద్రరావు ఆవిష్కరించారు. అల్లు సుబ్బారావు, కరక వెంకట్రావు, సిరపరపు గణేష్, బర్ల బాలాజీ, దొర్ల సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

పోరాట యోధుడు పొట్టి శ్రీరాములు

తణుకు, న్యూస్‌టుడే: ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు ఆశయాలకనుగుణంగా అందరూ నడుచుకోవాలని ఆర్యవైశ్య సేవా సంఘం నాయకుడు గమిని రామచంద్రరావు అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా సోమవారం కూటమి పార్టీల ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు విడిచిన మహనీయుడని అన్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు. ● ఎస్కేఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ సీహెచ్.ఏడుకొండలు అధ్యక్షతన పొట్టి శ్రీరాములు చిత్రపటానికి అధ్యాపకులు, విద్యార్థులు పూలమాల వేసి నివాళి అర్పించారు.
తాడేపల్లిగూడెం వన్‌టౌన్: ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ప్రాణాలు అర్పించిన పొట్టి శ్రీరాములు త్యాగం చిరస్మరణీయమని ఏపీ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జి అన్నారు. ముందుగా ఆర్యవైశ్య నాయకుల ఆధ్వర్యంలో ఏలూరు రోడ్డులోని కన్యకా పరమేశ్వరి సత్రం వద్ద అమరజీవి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. నాయకులు ఆకాశపు స్వామి, పట్నాల రాంబాబు, కిలపర్తి వెంకట్రావు, గొర్రెల శ్రీధర్, పద్యనాభం మురళి పాల్గొన్నారు.

విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కూటమి నాయకులు

తాడేపల్లిగూడెంలో..

వైటీ రాజాకు నివాళి

తణుకు, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే దివంగత వైటీ రాజా జయంతిని సోమవారం తణుకులో నిర్వహించారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆదేశాల మేరకు కూటమి నాయకులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత తెదేపా కార్యాలయంలో వైటీ రాజా చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అన్న క్యాంటీన్లో, సంధ్యాజ్యోతి, మానేపల్లి నారాయణమూర్తి వృద్ధాశ్రమాల్లో ఆహారం అందజేశారు.
ఇరగవరం, న్యూస్‌టుడే: ప్రముఖ పారిశ్రామిక వేత్త, తెదేపా మాజీ ఎమ్మెల్యే వైటీ రాజా చిత్రపటానికి మండల తెదేపా శ్రేణులు పూలమాల వేసి నివాళులర్పించారు. తణుకు నియోజకవర్గ అభివృద్ధికి, పార్టీకి ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. పార్టీ నాయకులు పోతిరెడ్డి శ్రీనివాసరావు, గోపిశెట్టి రామకృష్ణ, వేండ్ర నాగ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు

పరీక్షలు అయ్యేంత వరకు టీవీ, చరవాణి వద్దు

ఇరగవరం, న్యూస్‌టుడే: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులంతా ఉత్తీర్ణులయ్యేలా కార్యాచరణ చేయాలని మండల విద్యాశాఖాధికారి ఎస్.శ్రీనివాసరావు సూచించారు. పదో తరగతి విద్యార్థుల కోసం పాఠశాలల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను ఆయన సోమవారం తూర్పు విప్పర్రు, ఏలేటిపాడు, కె.ఇల్లిందలపర్రు ఉన్నత పాఠశాలల్లో పరిశీలించారు. పరీక్షలు పూర్తయ్యేంత వరకు చరవాణి, టీవీ చూడబోమని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు రోజూ తరగతులకు హాజరయ్యేలా చూడాలన్నారు. విద్యార్థి తరగతులకు గైర్హాజరైతే తల్లిదండ్రులకు సమాచారమిచ్చి కారణం తెలుసుకోవాలని సూచించారు.

ప్రతిభ చాటి.. విజేతలుగా నిలిచి

తణుకు, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో సోమవారం స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాలలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన అంశాలు, జనరల్ నాలెడ్జ్, క్విజ్ పోటీల్లో 7 నుంచి 10 తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ కనబరచిన పరిమళ, సూర్యతేజ, చైతన్య వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని టి.వరలక్ష్మి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు ఎం.హేమమాలిని, పి.అలివేణి పాల్గొన్నారు.

● దువ్వ జడ్పీ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో షాడిక్, లక్ష్మి, వరుణ్ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయుడు బి.ఆంజనేయులు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు పి.జయరాజు, వి.నిర్మల పాల్గొన్నారు.

హౌసింగ్‌బోర్డు కాలనీ(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో సుబ్బారావుపేటలోని ఆంగ్లో ఇండియన్ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. వర్తమాన అంశాలు, జనరల్ నాలెడ్జ్, క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన పి.జాహ్నవి శ్రీ, కె.బాలాజీ యశ్వంత్, పి.సాయిశ్రీలకు పాఠశాల ప్రిన్సిపల్ కె.రాకేశ్, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

● తాడేపల్లిగూడెం సుబ్బారావుపేటలోని సత్యసాయి ఆంగ్లమాధ్యమ ఉన్నత పాఠశాలలో 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన వర్తమాన అంశాలు, జనరల్ నాలెడ్జ్, క్విజ్ పోటీల్లో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వారిలో వరుస మూడు స్థానాల్లో నిలిచిన ఆర్.యామిని, పి.చందు, బి.నాగేంద్రకు పాఠశాల ప్రిన్సిపల్ ఎ.లవకుమారి, ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు.

అట్టల లోడు వాహనం బోల్తా

తణుకు, న్యూస్‌టుడే: తణుకు జాతీయ రహదారిపై తాడేపల్లిగూడెం నుంచి రావులపాలెం వైపు వెళ్తున్న అట్టల లోడు వాహనం బోల్తా కొట్టింది. ఉండ్రాజవరం కూడలి వద్ద పైవంతెన నిర్మాణం నేపథ్యంలో రెండు రోజుల క్రితం సర్వీసు రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ క్రమంలో ఒకవైపు దారి మూసివేసి ట్రాఫిక్ మళ్లింపు ఏర్పాటు చేశారు. దీన్ని గమనించకుండా ఒక్కసారిగా వాహనం మలుపు తిప్పడంతో అదుపు తప్పి బోల్తాపడింది. ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

కారు, బస్సు ఢీ: స్తంభించిన ట్రాఫిక్

తణుకు, న్యూస్‌టుడే: పట్టణంలోని పైవంతెన వద్ద సోమవారం ఆర్టీసీ బస్సు, కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారు ముందు భాగం నుజ్జు అయ్యింది. తాడేపల్లిగూడెంకు చెందిన బస్సు రావులపాలెం నుంచి ఏలూరు వెళ్తున్న క్రమంలో పైవంతెన వద్ద ఎదురుగా వేగంగా వచ్చిన కారు అదుపు తప్పి ఢీకొట్టింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ సమయంలో వంతెనపై పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోవడంతో పోలీసులు క్రమబద్ధీకరించారు. దీనికి సంబంధించి ఫిర్యాదులు అందలేదని పోలీసులు తెలిపారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు

తణుకు, న్యూస్‌టుడే: వెంకటరాయపురం ప్రాంతానికి చెందిన వ్యక్తి అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తణుకు గ్రామీణ ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. ఆంధ్రాసుగర్స్ పరిశ్రమలో మెషిన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న సబ్బరపు రామకృష్ణ ఈ నెల 13న ఉదయం డ్యూటీకి వెళ్తున్నానని చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించినప్పటికీ ఆచూకీ లేకపోవడంతో భార్య హేమలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

సంకల్పం గొప్పగా.. ఆచరణ చెత్తగా

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే

హంగు ఆర్భాటాలతో మొదలెట్టిన 'స్వచ్ఛాంధ్ర' ఊరు గొప్ప పేరు దిబ్బ అన్న చందంగా మారింది. పారిశుద్ధ్య సమస్యలతో పురప్రజలు నిత్యం సతమతమవుతున్నారు. సిబ్బంది కొరతతో శివారు రహదారుల్లో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. పాలిథిన్ కవర్లు ప్రధాన మురుగుబోదెల్లో పేరుకోవడంతో ఖాళీ స్థలాల్లో మురుగు చేరుకుని సమస్యగా మారుతోంది.

నెరవేరని స్వచ్ఛాంధ్ర లక్ష్యం!

హౌసింగ్‌బోర్డు శివారులో ఖాళీ స్థలంలో చేరిన మురుగు

దోమల బెడద.. అపరిశుభ్ర పరిస్థితుల నేపథ్యంలో పట్టణంలో దోమల బెడద అధికంగా ఉంటోంది. చీకటి పడితే ఆరుబయట క్షణం ఉండలేని పరిస్థితి. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు ఖాళీ స్థలాలు అధికంగా ఉండటంతో దోమలకు ఆవాసాలుగా మారాయి. వీటి నివారణలో పురపాలక యంత్రాంగం తీసుకుంటున్న చర్యలు శూన్యమే.

రహదారులే డంపింగ్ యార్డులు.. అధికారుల పర్యవేక్షణ లోపించడంతో రహదారుల్లో చెత్త పేరుకుంటోంది. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సిబ్బంది లేకపోవడంతో రోజూ ఉత్పత్తి అవుతున్న సుమారు 80 టన్నుల వ్యర్థాలు సక్రమంగా తొలగించలేకపోతున్నారు. కొన్ని ప్రాంతాల్లో రెండు రోజులకోసారి మాత్రమే చెత్త సేకరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. దీనికి తోడు ప్రధాన రహదారి కూడళ్లలో చిరు వ్యాపారులు, హోటళ్ల వ్యర్థాలు దుకాణాల ముందే పడేస్తున్నారు. వీటిని పారిశుద్ధ్య సిబ్బంది తొలగించే లోపే గాలికి ఎగిరి రోడ్లు, మురుగు బోదెల్లో దర్శనమిస్తున్నాయి.

శుభ్రం చేయక.. శివారు ప్రాంతాల్లో మురుగు బోదెలు ఎప్పటికప్పుడు పూడిక తీయించాల్సిన అధికారులు ఏం పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. వార్డుల్లో వారానికోసారి బోదెలు శుభ్రం చేయాల్సి ఉండగా నెలలు అవుతున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. చాలా ప్రాంతాల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన డ్రెయిన్‌లు కావడంతో చాలా వరకు దెబ్బతిన్నాయి. కచ్చా మురుగుబోదెలు మట్టి, వ్యర్థాలతో పూడిపోయిన పరిస్థితులు ఉన్నాయి.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: పట్టణంలో మురుగుబోదెలు నిర్వహణ, పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరిస్తాం. పురప్రజలు సమస్యలు పరిష్కరించేలా చర్యలు చేపడతాం.
- ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్

నా చిన్నకొడుకు ఉదయభానుప్రకాష్ పుట్టుకతోనే దివ్యాంగుడు. గత ప్రభుత్వ హయాంలో నా భార్యను ఏఎన్ఎంగా నియమించారు. అప్పటి నుంచి నా కొడుక్కి పింఛను నిలిపేశారు. నా భార్య మూడేళ్లుగా మా కుటుంబానికి దూరంగా ఒంటరిగా జీవిస్తున్నారు. నా కొడుక్కి పింఛను ఇప్పించి ఆదుకోవాలి. **-పి.శ్రీరామూర్తి, మంచిలి(అత్తిలి)**

కూలి పని చేసుకుని జీవించే నాకు చెవుడు ఉంది. మాటలు వినిపించవు. పిల్లలు లేరు. భార్యతో కలిసి జీవిస్తున్నా. ఇక్కడకి వేరొకరి సాయంతో వచ్చా. పింఛను ఇప్పించాలని మా ఊరి సచివాలయం చుట్టూ నాలుగు సార్లు తిరిగినా ఎవరూ పట్టించుకోలేదు. ఇక్కడ న్యాయం జరుగుతుందనే ఆశతో వచ్చా.
-జి.త్రిమూర్తులు, వరిఘేడు, అత్తిలి మండలం



మీరైనా వినండి... పరిష్కారం చూపండి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థానికంగా ఎవరూ పట్టించుకోవడం లేదు. అందుకే దూర ప్రాంతాల నుంచి ఇక్కడి వరకు వచ్చాం. మీరైనా మా సమస్య విని పరిష్కారం చూపండి. ఇదీ జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి కలెక్టరేట్ వరకు వస్తున్న పలువురి వ్యథ. కలెక్టర్ అయినా న్యాయం చేస్తారేమో అనే ఆశతో ఎంతో వ్యయప్రయాసలకోర్చి ఇక్కడి వరకు వచ్చామని చెబుతున్నారు. అర్జీల రూపంలో ఉన్నతాధికారులకు మొరపెట్టుకుంటున్నారు.

ఓటు పత్రాల స్వీకరణ గడువు పెంచాలి

తణుకు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 15 ఏళ్ల తర్వాత ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికలకు కూటమి ప్రభుత్వం చొరవ చూపడం శుభపరిణామమని, జిల్లాలో నేటికీ బ్యాలెట్ పేపర్లు అందలేదని, ఓటు పత్రాల స్వీకరణ గడువు తేదీ పెంచాలని యునైటెడ్ రిజిస్టర్డ్ ఫార్మసిస్టుల ప్యానల్ (యూఆర్‌పీపీ) సభ్యుడు ఇమంది నాగకృష్ణంరాజు కోరారు. సోమవారం తణుకులో యూఆర్‌పీపీ ప్యానెల్ సభ్యులు విలేకరులతో మాట్లాడుతూ నోటిఫికేషన్ ప్రకారం ఫార్మసిస్టులకు ఈ నెల 4 నుంచి 8లోపు ఓటింగ్ పత్రాలు స్పీడు పోస్టు ద్వారా బట్వాడా చేశామని, 24న సాయంత్రం 5గంటల లోపు వాటిని స్వీకరిస్తామన్నారు. 15వ తేదీ దాటినా ఇంతవరకూ అనేక మందికి ఓటింగ్ పత్రాలు అందలేదని, అందినవారిలో కొంత మందికి ఫారం డి పత్రం లేదన్నారు. ఇలా అయితే ఎవరూ ఓటు హక్కు వినియోగించుకోలేరని.. తక్షణమే గడువు పెంచి పక్కాగా ఎన్నికల ప్రక్రియ నిర్వహించాలని కోరారు. సంఘం జిల్లా కార్యదర్శి జీవీ.సోమశేఖర్, ఫార్మసిస్టులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయం బలంగా ఉంది

తణుకు, న్యూస్‌టుడే: ప్రభుత్వ వైద్య కళాశాలల్ని ప్రభుత్వమే నడపాలనే ప్రజాభిప్రాయం బలంగా ఉందని మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. కోటి సంతకాల సేకరణలో భాగంగా తణుకు నియోజకవర్గంలో 80,235 సంతకాలు సేకరణ పూర్తిచేశామని స్పష్టం చేశారు. వైకాపా కార్యాలయం నుంచి సోమవారం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ర్యాలీగా తరలివెళ్లారు. ఆయన మాట్లాడుతూ సంతకాల ప్రతులు భీమవరం నుంచి తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయానికి వెళ్లే క్రమంలో భీమవరం వెళ్తున్నట్లు చెప్పారు. వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'నిబంధనలకు వ్యతిరేకంగా బదిలీ చేశారు'

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: వెంకట్రామన్నగూడెంలోని ఉద్యాన విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి వీసీగా బాధ్యతలు చేపట్టిన కట్టుపల్లి ధనుంజయరావుని ఆయన కార్యాలయంలో వర్సిటీ బోధనేతర ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు షేక్ అహ్మద్ బాషా, యాళ్ల నాగేశ్వరరావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బోధనేతర ఉద్యోగులు, పొరుగు సేవల (ఆప్కాస్) సిబ్బందిని నిబంధనలకు వ్యతిరేకంగా బదిలీ చేశారని వీసీ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముంతాజ్ బేగం, షేక్ మహ్మద్ రఫీ, నారాయణ స్వామి, కరీముల్లా, ఖాదర్ బాషా తదితరులు వీసీని కలిశారు. ★ ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు త్యాగనిరతి ఎనలేనిదని ఉద్యాన విశ్వవిద్యాలయం ఉప కులపతి కె.ధనుంజయరావు పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వర్సిటీ పరిపాలనా భవనంలో ఆయన చిత్ర పటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రిజిస్ట్రార్ బి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

వీసీ ధనుంజయరావుని సత్కరిస్తున్న బోధనేతర ఉద్యోగుల సంఘ నాయకులు

విద్యా సామగ్రి అందజేత

సవిత్రుపేట, కడకట్ల(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణం సవిత్రుపేటలోని అంగన్‌వాడీ కేంద్రం, కడకట్ల మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు తాడేపల్లిగూడెం మానవత ఆధ్వర్యంలో సోమవారం విద్యా సామగ్రి అందించారు. మానవత ఛైర్‌పర్సన్లు గట్టిం సింధు, నవీన్ మాట్లాడారు. అధ్యక్షుడు జనపనేని రాజేంద్ర, పాఠశాల ప్రధానోపాధ్యాయిని రాటాలమ్మ పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్లలో వసతులు కల్పిస్తాం

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు రైల్వే స్టేషన్లో మరిన్ని వసతులు కల్పిస్తామని సౌత్ సెంట్రల్ రైల్వే సీనియర్ డీజీఎం ప్రశాంత్‌కుమార్ వెల్లడించారు. నరసాపురంలో 'వందే భారత్' రైలు ప్రారంభోత్సవానికి సోమవారం వచ్చిన ఆయన పాలకొల్లు రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. రైల్వే ట్రాక్‌ను, గూడ్స్ షెడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన వెంట రైల్వే అధికారులు సత్యప్రకాశ్, మోహిత్ సోనిక్య, కె.శ్రీనివాస్ ఉన్నారు.

పరిశీలిస్తున్న రైల్వే ఉన్నతాధికారులు

భూమి పూజ చేస్తున్న ధర్మరాజు, వీరాంజనేయులు

పల్లెల్లో సీసీ రోడ్లు నిర్మిస్తాం: పత్సమట్ల

ఉంగుటూరు, న్యూస్‌టుడే: పల్లెల్లో నూరు శాతం సీసీ రహదారులు నిర్మిస్తామని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. నారాయణపురంలో పంచాయతీ, ఉపాధిహామీ నిధులు రూ.2 కోట్లతో నిర్మించనున్న సిమెంటు రోడ్లకు ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులుతో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. పీఆర్ డీఈ వేణుగోపాల్, ఎంపీడీవో రాజ్‌మనోజ్, సర్పంచి అలకనంద, ఉప సర్పంచి సాంబశివరావు, తెదేపా మండలాధ్యక్షుడు సుధీర్, నాయకులు పాల్గొన్నారు.
భీమడోలు: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మోండలీజ్ కోకో లైఫ్, క్యాడ్‌బరి ఇండియా సంయుక్త ఆధ్వర్యాన సీఎస్ఆర్ నిధులు రూ.25 లక్షలతో నిర్మించిన భవిత కేంద్రం భవనాన్ని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు సోమవారం ప్రారంభించారు. భవిత కేంద్రాల నిర్మాణానికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు.

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
డెబిటార్ I.P. No.46/2025
బిట్వీన్ :
రామిశెట్టి బోసుబాబు, S/o. పల్లయ్య, పురుషుడు, వయస్సు 51 సం॥లు, వ్యాపారం, రామాలయం వీధి, కడకట్ల, తాడేపల్లిగూడెం టౌన్, ప॥గో॥జిల్లా -534101, TPGSCJ, సెల్‌నెం.9949236822, ఇ-మెయిల్: తెలియదు.
... పిటీషనరు
మరియు
1. అడబాల సూర్య, S/o వెంకన్న, పురుషుడు, వయస్సు 50 సం॥లు, చిట్‌ఫండ్ వ్యాపారం, అడ్రస్ డోర్ నెం.3-27-10/1, పాతూరు, కోడే వెంకట రావు వీధి, తాడేపల్లిగూడెం టౌన్, ప॥గో॥జిల్లా-534101, TPGSCJ, సెల్ నెం. 9581152333, ఇ-మెయిల్: తెలియదు.
మరియు 45 మంది ఇతరులు - రెస్పాండెంట్లు
ఈనాడు ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో శ్రీ రామిశెట్టి బోసుబాబు గారు దాఖలు చేసిన డెబిటార్ ఇన్‌సాల్వెన్సీ పిటిషన్ (I.P. No. 46/2025) కేసులో ది.23-12-2025 సం॥ తేదీన ఉ॥ 10:30 గంటలకు స్వయముగా గాని లేదా తమ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరు అయ్యి సమాధానం ఇవ్వవలసినదిగా తెలియజేయడమైనది. అట్లు హాజరు కాని యెడల ఆయన గైరుహాజరులో విచారింపబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
తాడేపల్లిగూడెం సం॥ యన్. సోమేశ్వర రావు
తేది : 13-12-2025 పిటిషనర్ తరపు న్యాయవాది

నివాసాల మధ్య వ్యర్థాల గుట్టలు

రేలంగిలో పశువుల ఆసుపత్రి ప్రాంతం నుంచి ఇందిరానగర్‌కు వెళ్లే మార్గంలో సామూహిక మరుగుదొడ్ల వద్ద రహదారి పక్కనే చెత్త గుట్టలుగా వేస్తున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా దుర్గంధం వ్యాపించి స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెత్తను సంపద సృష్టి కేంద్రానికి తరలించి ఆ ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఇరగవరం**

దోమల బెడద.. అధికారులకు పట్టదా?

ఇరగవరం, న్యూస్‌టుడే: రేలంగిలో పారిశుద్ధ్య సమస్య వేధిస్తోంది. దీంతో పగలు రాత్రి తేడా లేకుండా దోమలు విజృంభిస్తున్నాయి. డ్రెయిన్ల శుభ్రత కొరవడటంతో కొన్ని చోట్ల అవి పొంగి పొర్లుతున్నాయి. దోమకాటు కారణంగా జ్వరాలు బారిన పడుతున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రెయిన్లలో దోమల నివారణకు ఎటువంటి చర్యలు చేపట్టం లేదని, ఫాగింగ్ చేయడం లేదని వాపోయారు. అంతేగాక దోమల కారణంగా పాల దిగుబడి సైతం తగ్గిపోతోందని పశుపోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వీరేశ్వరస్వామికి విశేష అలంకరణ

కొండ్రుప్రోలు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: కొండ్రుప్రోలు గ్రామంలోని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామికి సోమవారం విశేష అలంకరణ చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ క్రతువులో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

వెంకటేశ్వరస్వామి కల్యాణం

కొమ్ముగూడెం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: కొమ్ముగూడెం గ్రామ తెదేపా నాయకుడు అబ్బిన గోపాలకృష్ణ నివాసం వద్ద సోమవారం వెంకటేశ్వరస్వామి కల్యాణం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ క్రతువులో ఏపీ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జి ముఖ్య అతిథిగా పాల్గొని పూజలు చేశారు.

(c) eenadu

గాలిలో తేలినట్టుందే! రాయిని చీల్చినట్టుందే!!



బండ రాయిని చీల్చుకుని పగుళ్ల మధ్య పెరుగుతున్న ఈ చెట్టు రాయచోటి మండలం యండపల్లె - గొర్లముదివీడు దారిలో ఓ గుట్ట వద్ద కనిపిస్తుంది. చుట్టూ బండరాయే ఉన్నప్పటికీ.. ఈ చెట్టు పెరిగిన వైనం చూపరులను ఆకట్టుకుంటోంది. కింద నుంచి చూస్తే గాలిలో వేలాడుతున్నట్లు కనిపించి ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పట్టుదల ఉంటే ఎలాంటి కఠినమైన పరిస్థితుల్లోనైనా ఎదగవచ్చనేందుకు ఇదో నిదర్శనంగానూ నిలుస్తోందని చెట్టును చూసిన పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. **- న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ**

ఆ మార్గం... ధాన్యాగారం

వర్షాలు సమృద్ధిగా కురవడం.. సకాలంలో సాగుకు నీరందడంతో వేంపల్లె, చక్రాయపేట మండలాల్లోని పాపఘ్ని పరీవాహక గ్రామాల రైతులు ఈ ఏడాది వరి పంటను ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేశారు. పంట నూర్పిళ్లు చేయగా వచ్చిన దిగుబడిని కమ్మరంపల్లె, ఇడుపులపాయ నుంచి ట్రిపుల్ ఐటీకి వెళ్లే మార్గంలో ఆరబోశారు. దీంతో ఆ దారంతా ధాన్యంతో కనిపిస్తోంది. తేమ శాతం తగ్గిన తర్వాత రైతులు విక్రయించనున్నారు.

- ఈనాడు కడప- న్యూస్‌టుడే, వేంపల్లె

ముందు చూపు లేకుండా.. మమ అనిపిస్తున్నారు

◆ ఎస్పీడీసీఎల్ ఆర్డీఎస్ఎస్ పనుల్లో ఇష్టారాజ్యం

◆ రహదారుల విస్తరణ సమయంలో తప్పదు మూల్యం

ఈనాడు, కడప: పునర్ వ్యవస్థీకరణ పథకం(ఆర్డీఎస్ఎస్) కింద విద్యుత్తు పంపిణీ సంస్థ ఎస్పీడీసీఎల్ చేపట్టిన పనులు ముందు చూపు లేకుండా ఇష్టారాజ్యంగా సాగుతున్నాయి. తద్వారా భవిష్యత్తులో ప్రజా ధనం వెచ్చించాల్సిన పరిస్థితి తలెత్తనుంది. అధికారులు పట్టించుకోకపోవడం, గుత్తేదారు మమ అనిపించాలనే ప్రయత్నం ఇందుకు కారణమనే విమర్శలు వినిపిస్తున్నాయి.

ఖాజీపేట నుంచి జీవీ సత్రం మార్గంలో రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసిన విద్యుత్తు స్తంభాలు

ఇప్పటికీ యాభై శాతమే పూర్తి

ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లాలో రూ. 858.68 కోట్లు, వైఎస్సార్ కడపలో 912.89 కోట్లతో ఆర్డీఎస్ఎస్ పనులను 2023లో చేపట్టారు. అన్నమయ్యలో 50 శాతం లోపు, కడపలో 55 శాతం పనులు పూర్తిచేశారు. వ్యవసాయ సర్వీసుల నుంచి ఫీడర్లు వేరు చేసి గ్రామాలకు 24 గంటల విద్యుత్తు సరఫరా చేపట్టాలనేది ఈ పనుల ఉద్దేశం. వాస్తవానికి ఈ ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాల్సి ఉంది. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే మరో రెండేళ్లకుగాని పూర్తయ్యేలా లేవు.

కడప- పీలేరు మార్గంలో కలకడ వద్ద ఆర్డీఎస్ఎస్ కింద స్తంభాల ఏర్పాటు

మళ్లీ తప్పదా మార్పిడి

వైకాపా హయాంలో పనులు దక్కించుకున్న గుత్తేదారులు నాణ్యత, నిబంధనల మేరకు పనులు చేయడం లేదు. కడప- పీలేరు, రాయచోటి- మదనపల్లె, ఖాజీపేట- జీవీసత్రం తదితర కీలక ప్రాంతాలతో పాటు దాదాపు అన్ని చోట్ల తారు రోడ్డు అంచునే స్తంభాలు ఏర్పాటు చేస్తున్నారు. రహదారికి భూసేకరణ చేపట్టిన స్థలం చివరన ఏర్పాటు చేస్తే విస్తరణ సమయంలో ఆర్థిక భారం లేకుండా ఉంటుంది. కడప- రాణిపేట(తమిళనాడు) వరకు ఇప్పుడున్న రెండు వరుసల రహదారిని నాలుగు వరుసలకు విస్తరణకు అంచనాలు తయారు చేసి ప్రతిపాదించారు. త్వరలోనే ఆ పనులు చేపట్టనుండటంతో లైన్లు మార్చాల్సి ఉంటుంది. ముందు చూపులేకుండా గుత్తేదారులు ఇప్పుడు చేపడుతున్న పనులతో భవిష్యత్తులో లైన్లను మళ్లీ మార్చాల్సిన పరిస్థితి తలెత్తుతుంది. అందుకు లైన్ల మార్పిడి కింద ఇప్పుడు వెచ్చిస్తున్న మొత్తంలో దాదాపు 50 శాతం నిధులు వ్యయం చేయాల్సి ఉంటుంది.

సైబర్ వలలో సీనియర్ న్యాయవాది

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలుకు చెందిన ఓ సీనియర్ న్యాయవాదిని సైబర్ నేరగాళ్లు బెదిరించి దోచుకున్నారు. భయపెట్టి ఏకంగా రూ. 72 లక్షలు ఖాతాలో జమ చేయించుకున్నారు. పట్టణ సీఐ లింగప్ప తెలిపిన వివరాల మేరకు.. న్యాయవాదికి సైబర్ నేరగాళ్లు సెప్టెంబరులో ఫోన్ చేశారు. మానవ అక్రమ రవాణాకు పాల్పడ్డావని.. అందుకుగాను లక్షల రూపాయల లావాదేవీలు సాగాయని, డిజిటల్ అరెస్టు చేస్తామంటూ బెదిరించారు. అప్పటి నుంచి నవంబరు 8వ తేదీ వరకు ఆయన్ను ఫోన్ ద్వారా వేధించారు. ఈ కేసు నుంచి బయట పడాలంటే రూ. 72 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పరువు పోతుందేమోనని భయపడిన సదరు న్యాయవాది వారు చెప్పిన ఖాతాలకు ఏడు విడతలుగా నగదు జమ చేశారు. ఇటీవల జిల్లాకు చెందిన ఓ శాసన సభ్యుడు, ఇద్దరు విశ్రాంత ఉద్యోగులు ఈ తరహాలోనే సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి డబ్బు పోగొట్టుకున్న ఉదంతాలు వెలుగులోకి రావడంతో తానూ మోసపోయానని భావించి పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు.

చెల్లింపుల్లో పొరపాటా.. ఫిర్యాదిలా!

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ప్రస్తుతం ప్రతి ఒక్కరూ యూపీఐ చెల్లింపుల పైనే ఎక్కువగా ఆధార పడుతున్నారు. కిరాణా సరకులు మొదలు ప్రతి కొనుగోలుకూ చాలా వరకు డిజిటల్ చెల్లింపులే చేస్తున్నారు. ఈ క్రమంలో ఒక్కోసారి పొరపాటున వేరొకరి ఖాతాకు నగదు బదిలీ అవుతుంటుంది. మరికొన్నిసార్లు పెండింగ్ పడి పోతుంటుంది. అలాంటి సమయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. తిరిగి రాబట్టుకునే అవకాశం ఉంది. అందుకుగాను లావాదేవీకి సంబంధించిన స్క్రీన్‌షాట్ తీసుకుని ఈ నంబర్లకు సంప్రదిస్తే సరిపోతుంది. ఎన్‌పీసీఐ వెబ్‌సైట్‌లోనూ ఫిర్యాదు చేసేందుకూ అవకాశం ఉంది.

గూగుల్‌పే: 18004190157
ఫోన్‌పే: 080 68727374
పేటీఎం: 01204456456
బీహెచ్ఐఎం: 18001201740

ఆడజన్మకు ఎన్ని శోకాలో!

మైదుకూరు, న్యూస్‌టుడే: ఆడపిల్ల పుట్టిందంటూ అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేసిన విషయమై మైదుకూరులో సోమవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ప్రొద్దుటూరు పట్టణంలోని సాయినాథపురానికి చెందిన కె.యశస్విని అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండలం బండారువారి ఈడిగపల్లె గ్రామానికి చెందిన గండికోట పవన్ కుమార్‌తో 2023లో వివాహమైంది. ఆ తర్వాత ఉద్యోగరీత్యా కెనడా దేశానికి భార్యను తీసుకెళ్లాడు. యశస్విని గర్భం దాల్చడంతో లింగ నిర్ధారణ పరీక్ష చేయించారు. ఆడపిల్ల పుట్టబోతోందని తెలుసుకుని గర్భ విచ్ఛిత్తికి ఒత్తిడి తెచ్చారు. యశస్విని అంగీకరించకపోవడంతో విషయం తెలుసుకున్న అత్త వసుంధరమ్మ కెనడా వెళ్లి ఆమెను వేధింపులకు గురి చేశారు. ఆడపిల్లకు జన్మనిచ్చిన తర్వాత ఇంటి నుంచి గెంటివేయడంతో ఇతరుల నుంచి డబ్బులు తీసుకుని తాను స్వదేశం వచ్చినట్లు యశస్విని పోలీసులకు తెలిపారు. మామ చంద్రాచారికి విషయం తెలపగా తన కుమారునికి విడాకులు ఇచ్చి వెళ్లిపోవాలని చెప్పాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు అత్తమామలు వసుంధరమ్మ, చంద్రాచారి, బావ ఆంజనేయులు, తోడికోడలు రమణమ్మలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

తొలి గడపలో దేవదేవుని కల్యాణం

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి కల్యాణం కడప మున్సిపల్ మైదానంలో సోమవారం కనులపండువగా సాగింది. ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవతో క్రతువు మొదలైంది. 9 గంటలకు వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య కల్యాణ ఘట్టాన్ని నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తిలకించారు. మైదానం మొత్తం గోవింద నామ స్మరణతో మార్మోగింది. అనంతరం గోవింద మాల భక్త బృంద సేవా సమితి ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలను అందించారు. సాయంత్రం 5 గంటలకు నగరంలో స్వామి వారి గ్రామోత్సవం(గరుడ సేవ) నిర్వహించారు. మున్సిపల్ మైదానం నుంచి ప్రారంభమై శంకరాపురం, చిన్నచౌకు, అప్సర కూడలి, ఎన్జీవో కాలనీ, వై.కూడలి, ఆర్టీసీ బస్టాండ్, కో-ఆపరేటివ్ కాలనీ, అన్నమయ్య కూడలి మీదుగా అత్యంత వైభవంగా సాగింది. వీధుల్లో స్వామి వారికి మహిళా భక్తులు హారతులు పట్టారు.

ప్చ్.. మిగిలిపోయాయి

◆ వెనక్కి 47,998 స్మార్ట్ కార్డులు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలను అరికట్టేందుకు కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డులను అందుబాటులోకి తెచ్చింది. ఆగస్టు 15వ తేదీ నుంచి రేషన్ దుకాణాల వద్ద వీటి పంపిణీకి శ్రీకారం చుట్టగా.. ఈ నెల 15కు గడువు ముగిసింది. పలుమార్లు గడువు పెంచినా స్మార్ట్ కార్డులను తీసుకోవడంలో లబ్ధిదారులు ఆసక్తి చూపలేదు. మృతులు, గ్రామాలను వదిలి వెళ్లినవారు, ఇళ్లు మారిన వారి కార్డులు, రేషన్ దుకాణాలు, సచివాలయాల్లో ఉండిపోయాయి. మరికొందరు ఆధార్ కార్డు ఉంటే సరిపోతుందని పట్టించుకోవడం లేదు. ఇత్యాది కారణాలతో జిల్లా వ్యాప్తంగా 47,998 స్మార్ట్ కార్డులు పంపిణీకి నోచక మిగిలిపోయాయి. వీటిని అమరావతికి పంపుతున్నట్లు రెవెన్యూ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ విషయమై జమ్మలమడుగు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ గోవిందరావు మాట్లాడుతూ.. స్మార్ట్ కార్డులు కావాలంటే లబ్ధిదారులు వారి పరిధిలోని సచివాలయానికి వెళ్లి రూ. 200 రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకుంటే నేరుగా ఇంటికే పంపుతారని తెలిపారు.



మిగిలిపోయినవి: 47,998 పంపిణీ చేసిన శాతం 91.63

రహదారులతోనే పారిశ్రామికాభివృద్ధి

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రం పారిశ్రామికంగా, పర్యాటకంగా అభివృద్ధి చెందాలంటే రహదారులు బాగుండాలని.. ఆ దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. మదనపల్లెలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2026 జనవరి నెలాఖరులోగా గుంతలు లేని రోడ్ల ఏర్పాటే లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు తెలిపారు.

సాధనతో ఉపయోగాలెన్నో

◆ అంతటా పెరుగుతున్న ఆదరణ

◆ ఉచిత శిక్షణ ఇస్తున్న నిపుణులు

కడప నగరపాలక, న్యూస్‌టుడే: సూర్య నమస్కారాలు, ప్రాణాయామం, వివిధ రకాల క్రియలు, ఆసనాల సమాహారమే యోగా. ఆరోగ్య సంరక్షణకు, మెరుగైన జీవనానికి యోగా ఎంతగానో తోడ్పడుతుందని దేశం ఇచ్చిన పిలుపునకు ప్రపంచం స్పందించింది. 2014 నుంచి ఏటా యోగా దినోత్సవంగా నిర్వహించుకుంటోంది. ఈ క్రమంలోనే గ్రామీణ స్థాయి నుంచి పట్టణాలు, నగరాల వరకు సాధనపై ఆసక్తి పెరిగింది.



వీరభద్రాసనంలో మహిళలు

చిన్నారుల నుంచి వృద్ధుల వరకు

జిల్లాలోని పలు స్వచ్ఛంద సంస్థలు ఉచితంగా, నామమాత్రపు రుసుములతో యోగా శిక్షణా కేంద్రాలు నిర్వహిస్తున్నాయి. జిల్లా కేంద్రంలో దాదాపు 15 సంస్థలు ఉచితంగా శిక్షణ ఇస్తున్నాయి. ప్రొద్దుటూరు, మైదుకూరు ఇతర పట్టణాల్లో మరో 30 వరకు ఉన్నాయి. యోగాపై దృక్పథం మారడంతో పెద్దలే దగ్గరుండి తమ పిల్లలను కేంద్రాల్లో చేర్పిస్తున్నారు. మహిళల్లో పెరుగుతున్న ఆదరణను దృష్టిలో ఉంచుకుని పలు సంస్థలు వారి కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నాయి. మధ్య వయస్కులు, వృద్ధులు కూడా అభ్యసనలో భాగస్వాములవున్నారు.

387 వెల్‌నెస్ కేంద్రాలు

యోగాతో కలిగే ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని 387 వెల్‌నెస్ కేంద్రాల్లో సాధనకు ఎంపిక చేసింది. వీటిలో సాధారణ ప్రజలు, గర్భిణులు, వృద్ధులకు ప్రత్యేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థులకు నిపుణులతో యోగా పాఠాలు చెబుతున్నారు. ప్రముఖ యోగా నిపుణుడు డాక్టర్ రంగనాథరెడ్డి మాట్లాడుతూ.. చిన్నారుల్లో ఏకాగ్రత పెంపు, ఊబకాయం, ఇతర జీవనశైలి వ్యాధుల నియంత్రణ, మహిళల్లో థైరాయిడ్, గర్భకోశ సమస్యలు, ప్రత్యేకించి పురుషుల్లో మధుమేహం, అధిక రక్తపోటు వంటి అనారోగ్య సమస్యలను యోగా సాధనతో నియంత్రణలో ఉంచవచ్చన్నారు. సమగ్ర ఆరోగ్య పరిరక్షణకు యోగా దోహదం చేస్తుందని డీఎంహెచ్‌వో నాగరాజు తెలిపారు.

సౌర ఉషస్సు.. పవన తేజస్సు

కొండాపురం, న్యూస్‌టుడే: జిల్లా సరిహద్దు ప్రాంతమైన కొండాపురం మండలం విద్యుత్తు ఉత్పత్తికి నిలయంగా మారనుంది. ఇక్కడి నేలలు ఎండకు మండి నెర్రెలిచ్చాయి. అవే ఎండలు ఇప్పుడు ఇక్కడి నేలల్లో విద్యుత్తును ఉత్పత్తి చేయనున్నాయి. గండికోట వెనుక జలాలపై పడి మెరిసే సూర్య కిరణాలు.. రాత్రిళ్లు వెలుగులు పంచే కాంతి కిరణాలుగా మారనున్నాయి.

- కొండాపురం మండలం టి.కోడూరు రెవెన్యూ పొలాల్లో సుమారు 1,600 ఎకరాల్లో సౌర పార్కు ఏర్పాటు పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇక్కడ 300 మెగావాట్ల ఉత్పత్తి దిశగా అడుగులు పడనున్నాయి.
- గండికోట వెనుక జలాలతో మండల పరిధిలోని కె.బొమ్మేపల్లె రెవెన్యూ పొలాల్లో సుమారు 470 ఎకరాల్లో 1,800 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ప్లాంట్ పనులను అదానీ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ చేపట్టింది.
- రాగికుంట, దొబ్బుడుపల్లెలో సుమారు 250 ఎకరాల్లో 63 పవన విద్యుత్తు ప్లాంట్లు ఇప్పటికే ఉన్నాయి. ఇవి 94.5 మెగావాట్లు ఉత్పత్తి చేస్తున్నాయి.
- ఇటీవల సాగిన క్యాబినెట్ సమావేశంలో కొండాపురం మండలం కొప్పోలు, చామలూరు, టి.కోడూరులోని 45 ఎకరాల్లో 27 మెగావాట్ల పవన విద్యుత్తు ఏర్పాటుకు ఆమోద ముద్ర పడింది.

- సౌర, పవన విద్యుత్తు ఉత్పత్తితో రానున్న రోజుల్లో కొండాపురం మండలం ఎందరో నిరుద్యోగులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించనుంది.

పోషకాహార పంటల ఉత్పత్తికి ప్రత్యేక చర్యలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: పోషకాహారం- వ్యవసాయ కన్వర్జెన్స్ సర్వే సాగుతున్న నేపథ్యంలో సంబంధిత అధికారులు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శ్రీధర్ ఆదేశించారు. ఈఎన్ఏసీటీఎస్, సర్వేపై సంబంధిత అధికారులతో కడప కలెక్టరేట్‌లో సోమవారం సమీక్షించారు. బిల్, మెలిండా గేట్స్ ఫౌండేషన్ సమకూర్చే నిధులతో జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ అమలవుతోందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం, గర్భిణులు, బాలింతలకు అవసరమైన పోషక విలువలతో కూడిన ఆహార పంటల ఉత్పత్తి పెంపునకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో రైతులు, డ్వాక్రా సంఘాలు, అంగన్‌వాడీ కార్యకర్తలను భాగస్వామ్యం చేయాలన్నారు. సమీక్షలో వ్యవసాయశాఖ జేడీ చంద్రానాయక్, ఐసీడీఎస్ పీడీ రమాదేవి, డీఆర్‌డీఏ పీడీ రాజ్యలక్ష్మి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఉమామహేశ్వర్‌కుమార్, సీఎన్ఎఫ్ డీపీఎం ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ శ్రీధర్

- జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల ప్రచార గోడపత్రాలను కలెక్టర్ శ్రీధర్ ఆవిష్కరించారు. 20వ తేదీ వరకు నిర్వహించే వారోత్సవాలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జేసీ అదితి సింగ్, విద్యుత్తు ఎస్ఈ రమణ, ఇన్‌ఛార్జి డీఆర్వో వెంకటేశ్, ఎస్డీసీ శిరీషా, డీఆర్‌డీఏ పీడీ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అరటి ధరహాసం

◆ వారం రోజుల్లో మారిన పరిస్థితులు

◆ పొలాల వద్దకే వస్తున్న వ్యాపారులు

మార్కెట్‌కు తరలుతున్న అరటి

ఈనాడు, కడప, లింగాల, న్యూస్‌టుడే: అరటికి గిట్టుబాటు ధరలు లభిస్తుండడంతో పుడమి పుత్రుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. వారం రోజుల క్రితం వరకు మొదటి, రెండో గెల దిగుబడులను కొనుగోలు చేయడానికి వ్యాపారులు వెనుకంజవేశారు. ప్రస్తుతం వారే పొలాల వద్దకే వస్తున్నారు. నిన్నటి వరకు టన్ను రూ. 5 వేలతో కొనుగోలు చేయడానికి వెనుకంజ వేసిన వారు.. నేడు రూ. 16 వేలతో కొనుగోలు చేస్తున్నారు. రెండో కోత దిగుబడులను రూ. 9-10 వేలు, మూడో కోతవి రూ. 5-8 వేలతో కొంటున్నారు. త్వరలో క్రిస్మస్, వైకుంఠ ఏకాదశి, నూతన సంవత్సరం, సంక్రాంతి పండగలుండటంతో ధరలు నిలకడగా ఉంటాయని ఉద్యాన అధికారులు, వ్యాపారులు చెబుతున్నారు.

గల్ఫ్ దేశాలకు ఎగుమతులు

జిల్లాలో గ్రాండ్‌నైన్-9 అరటి 45 వేల హెక్టార్లలో సాగులో ఉంది. పులివెందుల, సింహాద్రిపురం, వేముల, వేంపల్లెలోని అరటిని దిల్లీ వ్యాపారులు కొనుగోలు చేసి కంటెయినర్ల ద్వారా ముంబయి ఓడరేవుకు తీసుకెళ్తున్నారు. అక్కడి నుంచి ఇరాన్, ఇరాక్, దుబాయ్‌కు ఎగుమతి చేస్తున్నారు. సుదూర మార్కెట్లకు రవాణా చేసినా దెబ్బతినకపోవడం ఇక్కడి అరటి ప్రత్యేకత. గల్ఫ్ దేశాలతో పాటు దిల్లీ, శ్రీనగర్, పంజాబ్, ఖాట్మాండు, ఒడిశా, హరియాణా, చెన్నై మార్కెట్లకూ తరలిస్తున్నారు.

విచారించి విక్రయించాలి

ఇతర రాష్ట్రాలతో పోలిస్తే నాణ్యత, రంగులో మన అరటి మెండు. అందుకే కాస్త ఆలస్యమైనా వ్యాపారులు ఇక్కడి అరటి కొనుగోలుకు ముందుకొస్తారు. ప్రస్తుతం ధరలు పెరుగుతున్నాయి. రైతులు రోజువారీ విచారించి విక్రయించుకుంటే మంచిది. **- గువ్వా రాఘవేంద్రారెడ్డి, ఉద్యాన అధికారి, పులివెందుల**

అడవిలో ముగిసిన గణన

సిద్దవటం, న్యూస్‌టుడే: నాలుగేళ్లకోసారి చేపట్టే జంతు గణన ప్రక్రియ జిల్లాలో పూర్తయింది. లంకమల, పాలకొండలు, పెనుశిల, నలమల్ల ప్రాంతాల్లో విస్తరించి ఉన్న మొత్తం 2,98,065 హెక్టార్లలో అడవుల్లో ఈ ప్రక్రియ చేపట్టారు. మొదటగా మాంసాహార, తర్వాత శాకాహార జంతువులు, చివరిగా వృక్ష జాతులకు సంబంధించిన లెక్కింపు చేపట్టారు.

లంకమలలో గణన ప్రక్రియను పరిశీలిస్తున్న డీఎఫ్‌వో వినీత్ కుమార్

● **రోజుకు 5 కి.మీ :** ఫేజ్-1 కింద డిసెంబరు మూడో తేదీ నుంచి మాంసాహార జంతువుల లెక్కింపు చేపట్టారు. మూడు రోజుల పాటు ఆయా బీటుల్లోని అటవీ ప్రాంతాల్లో సంబంధిత సిబ్బంది రోజుకు అయిదు కి.మీ చొప్పున మొత్తం పదిహేను కి.మీ దూరం గాలించారు. ఆ ప్రాంతంలోని బండి జాడ, కాలిబాటల్లో వెళ్తూ ప్రత్యక్షంగా కనిపించిన చిరుతలు, ఎలుగుబంట్లు, రేసు కుక్కలు, హైనాలు, నక్కలు, మరికొన్నింటిని నమోదు చేశారు. పరోక్షంగా జంతువుల పెంట, పాదముద్రలు, చెట్లపై గాట్లు, బురదలో దొర్లిన ముద్రలు, మరికొన్ని ఆనవాళ్లు సేకరించారు. వీటిని మొబైల్‌లోని ప్రత్యేక యాప్‌లో పొందుపరిచారు. ఫేజ్-2 కింద ఈ నెల 8, 9, 10 తేదీల్లో శాకాహార జంతువులను లెక్కించారు. రోజుకు రెండు కి.మీ చొప్పున నడిచి ప్రత్యక్షంగా కనిపించిన వాటి వివరాలు నమోదు చేశారు. వీటిలో కణుజులు, పొడదుప్పి, కొండగొర్రెలు, గడ్డి జింకలు, మరికొన్ని వన్య ప్రాణులున్నాయి. చివరి రోజున చెట్లు, గడ్డిజాతులు, పొదలు, ఔషధ మొక్కలు, పునరుత్పత్తి ఆవాసాలు, పాడైన వృక్ష సంపద, మరికొన్ని రకాల వృక్ష జాతులకు చెందిన వివరాలు, వాటి సాంద్రతను నమోదు చేశారు.

శ్రీశైలం బయోల్యాబ్‌కు డేటా

ఎనిమిది రోజుల పాటు సాగిన మాంసాహార, శాఖాహార జంతువుల గణన వివరాలు, డేటాలో నిక్షిప్తమైన చిత్రాలను విశ్లేషించడానికి త్వరలోనే శ్రీశైలం బయోల్యాబ్‌కు పంపుతాం. వారు పరిశీలించిన తర్వాత కేంద్ర బృందం విశ్లేషించడానికి ఉత్తరాఖండ్‌లోని వైల్డ్‌లైఫ్ ఇనిస్టిట్యూట్‌కు పంపుతారు. అనంతరం వారు సూచించిన లోకేషన్ల ఆధారంగా ఆ ప్రాంతాల్లో పులుల గణన చేపడుతాం. **- వినీత్ కుమార్, డీఎఫ్‌వో, వైఎస్సార్ కడప**



(c) eenadu

సమస్యలివీ.. కనికరించండి

గ్రీవెన్స్‌లో బాధితుల వేడుకోలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: నగరంలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వివిధ సమస్యలపై అర్జీలు సమర్పించేందుకు జిల్లా వ్యాప్తంగా తరలి వస్తున్నారు. కనీసం 250 మందికి తక్కువ కాకుండా అర్జీలు వస్తున్నాయంటే క్షేత్రస్థాయిలో అధికారుల పనితీరు ఎలా ఉందో అవగతమవుతోంది. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ శ్రీధర్

మూడేళ్లుగా అందని పింఛన్

మూడేళ్ల కిందట పింఛన్ పోయింది. అప్పటి నుంచి పింఛన్ రావడం లేదు. ఆసుపత్రిలో ఉండి మూడు నెలలు పింఛన్ తీసుకోలేదు. దీంతో నా పేరు తొలగించారు. ఇక్కడికి రెండు సార్లు పింఛను కోసం దరఖాస్తు చేసుకున్నా ఇప్పటి వరకు మంజూరు కాలేదు. **- సుజాత, మాధవరం-I, సిద్దవటం మండలం**

ఏడాదిన్నరగా పింఛను కోసం

సుమారు రెండేళ్ల కిందట ప్రమాదంలో కాళ్లు పోగొట్టుకున్నా. ఏడాదిన్నర నుంచి పింఛను కావాలని కోరుకుంటున్నా ఎవరూ పట్టించుకోవడంలేదు. స్థానికంగా ఉన్న సచివాలయం వద్దకు వెళ్తే ఇంకా వెబ్‌సైట్ ఓపెన్ కాలేదంటున్నారు. అటు పింఛన్ రాక ఇటు త్రిచక్ర మోటార్ వాహనం అందక ఇబ్బందులు పడుతున్నా. అధికారులు స్పందించి బ్యాటరీ మోటారు సైకిల్‌తో పాటు పింఛను మంజూరు చేస్తే ఎంతో మేలు జరుగుతుంది. **- క్రాంతి, రామరాజుపల్లె, కడప**

విచారించి న్యాయం చేయండి

మా తండ్రి నుంచి వచ్చిన ఆస్తికి సంబంధించి ఇంటి పన్ను మార్పు చేయాలని ఆరు నెలలుగా తిరుగుతున్నా పట్టించుకోవడంలేదు. డబ్బులు చెల్లించినా ఇంత వరకు మార్చలేదు. ఇదేమని ప్రశ్నిస్తే సమాధానం లేదు. ఉన్నతాధికారులు విచారించి న్యాయం చేసి ఇంటి పన్నుకు సంబంధించి పేరు మార్చాలని కోరుతున్నాం. **- కిషోర్‌కుమార్, కోనేటికాల్వవీధి, ప్రొద్దుటూరు**

బ్యాటు.. బంతి.. బైక్‌లు

● ఈ నెల 20న టోర్నీ ప్రారంభం

● ఈఎస్ఎల్ కప్ ఆవిష్కరణ నేడు

ఈనాడు క్రికెట్‌కు రంగం సిద్ధం

ఈనాడు - హైదరాబాద్

కళాశాలల ఆటగాళ్లు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఈనాడు స్పోర్ట్స్ లీగ్ (ఈఎస్ఎల్) క్రికెట్ టోర్నీ రానే వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కళాశాలల జట్లు బరిలో దిగే ఈఎస్ఎల్ క్రికెట్ కప్ 15వ సీజన్‌కు ఈ నెల 20న తెరలేవనుంది. బీసీసీఐ సీనియర్ సెలెక్షన్ కమిటీ మాజీ ఛైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ మంగళవారం హైదరాబాద్‌లో ఈఎస్ఎల్ కప్‌ను ఆవిష్కరించనున్నారు. టోర్నీలో బ్యాటు, బంతితో అసాధారణ ప్రతిభ కనబరిచే క్రికెటర్లకు బైక్‌లు బహుమతులుగా దక్కనున్నాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'లుగా నిలిచే ఆటగాళ్లకు చెరో బైక్ లభించనుంది. ఈఎస్ఎల్ సీజన్-15ను ప్రకటించగానే అద్భుత స్పందన లభించింది. తెలుగు రాష్ట్రాల కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఈనాడు క్రికెట్ టోర్నీలో పాల్గొననున్నాయి. గత నెల 14న దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి జూనియర్, డిగ్రీ, ఇంజినీరింగ్, పీజీ కళాశాలల జట్లు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచాయి. సోమవారం దరఖాస్తులకు తుది గడువు కాగా.. సుమారు 1000 జట్లు ఎంట్రీలు నమోదు చేసుకున్నాయి. మొదట తెలుగు రాష్ట్రాల్లో జిల్లా స్థాయిలో మ్యాచ్‌లు నిర్వహిస్తారు. అనంతరం ప్రాంతీయ స్థాయి టోర్నీ జరుగుతుంది. ప్రాంతీయ విజేతలు అంతర్ రాష్ట్ర స్థాయి లీగ్‌లో తలపడతాయి. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు గ్రాండ్ ఫైనల్స్‌లో పోటీపడతాయి. విజేతలు, రన్నరప్‌లకు ట్రోఫీలు.. ప్రతిభావంతులకు బైక్‌లతో పాటు ఆకర్షణీయమైన బహుమతులు లభించనున్నాయి.

Title Sponsor: Dhanik Bharat Educational Institutions — The Lloyd Group Initiative —
Protein Partner: నేషనల్ ఎగ్ కో-ఆర్డినేషన్ కమిటీ (Non-Govt. Public Charitable Trust)
Beverage Partner: CMR SHOPPING MALL The joy of life ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | ఒడిశా | కర్ణాటక
Regional Sponsor: MITS DEEMED TO BE UNIVERSITY www.mits.ac.in MADANAPALLE INSTITUTE OF TECHNOLOGY & SCIENCE
Gift Partner: KL (DEEMED TO BE UNIVERSITY)
Digital Partner: ఈనాడు.నెట్ ETV BHARAT
TV Partner: ETV ఆంధ్రప్రదేశ్
Organised by ఈనాడు

ఈఎన్‌టీ వైద్యుడిపై చర్యలకు ఆదేశం

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలో ఈఎన్‌టీ వైద్యుడిగా పనిచేస్తున్న బి. ఈశ్వర్‌సురేంద్రపై రాష్ట్ర ప్రభుత్వం శాఖా పరమైన చర్యలకు ఆదేశించింది. 2019 ఫిబ్రవరి 7 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు మదనపల్లి ఆసుపత్రిలో ఆరు నెలలపాటు విధులకు హాజరుకాకపోవడంతో విచారణ చేపట్టి ఆయనపై 'సెన్సర్' అనే జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

Roc.No.260/A1/2025 Dated: 15.12.2025

KADAPA MUNICIPAL CORPORATION

SEALED COVERS - CUM - OPEN AUCTION NOTICE

An open auction will be conducted for leasing Room No. 33, located in Balaji Complex, belonging to the Kadapa Municipal Corporation, for a period of one year. The schedule for the auction process is as follows:

- Issue of Schedule Document From : 16.12.2025 at 10:00 AM
- Receiving/Receipt of Sealed Covers From : 16.12.2025 at 10:00 AM
- Closing Time for Issue of Schedule Document : 29.12.2025 at 05:00 PM
- Closing Time for Receipt of Sealed Covers : 29.12.2025 at 05:00 PM
- Auction Deposit Amount : Rs.10,000/- for both open auction and sealed-cover bidders, to be submitted by 29.12.2025 at 05:00 PM
- Conduct of Open Auction : 30.12.2025 at 04:00 PM
- Opening of Sealed Covers : 30.12.2025 at 04:00 PM

The Commissioner or an authorized officer, will conduct of the open auction and the minimum bid value for the open auction shall be a monthly rent of Rs. 8,109/- or the highest amount among the sealed-cover bids received for the open auction, whichever is higher.

The deposit amount of Rs.10,000/- shall be remitted by way of Demand Draft (D.D.) or Banker's Cheque only, drawn in favour of the Commissioner, Municipal Corporation, Kadapa, and must be enclosed with the auction schedule. The cost of the auction schedule, Rs.10,000/-, shall be remitted either by D.D. or by Challan payable to the Municipal Corporation, Kadapa. The cost of the auction schedule is non-refundable.

The Commissioner of the Municipal Corporation, Kadapa reserves the right to cancel or accept the open auction without assigning any reason.

For further more details or information, please contact Revenue Officer II, Revenue Section, Kadapa Municipal Corporation (9849907477) during office hours.

Sd/- **N.Manoj Reddy,**
Commissioner,
Kadapa Municipal Corporation.

ఫిర్యాదులపై తక్షణమే స్పందించండి: ఎస్పీ

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: ఠాణాలకు వచ్చే బాధితుల ఫిర్యాదులపై పోలీసులు స్పందించాలని ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించమన్నారు. నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం 'ప్రజాఫిర్యాదుల-పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి 148 మంది బాధితులు తమ ఫిర్యాదులను ఎస్పీకి అందజేశారు. ఆయన వాటిని పరిశీలించి విచారణ నిమిత్తం సంబంధిత ఠాణాలకు బదలాయించారు. బాధితులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ మాట్లాడుతూ.. నిర్ణీత సమయంలో కేసులు పరిష్కరించాలన్నారు. చట్టపరిధిలోని సమస్యలను మాత్రమే పరిష్కరించాలన్నారు. రౌడీషీటర్లు, గొడవలు సృష్టించే వారిపై కఠినంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్బీ డీఎస్పీ సుధాకర్, డీసీఆర్‌బీ సీఐ ఈశ్వర్‌రెడ్డి, సైబర్ ఠాణా సీఐ మధుమల్లేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

బాధితురాలి సమస్య వింటున్న ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

పీఎస్టీయూ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

పీవీ సుబ్బారెడ్డి

నారాయణరెడ్డి

కడప విద్య, న్యూస్‌టుడే: రాయచోటిలోని విజ్ఞాన్ పాఠశాలలో ఆదివారం ఎన్నికల పరిశీలకులు లెక్కల జమాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (పీఎస్టీయూ) జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికైంది. జిల్లా అధ్యక్షుడిగా పీవీ సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నారాయణరెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా హరినారాయణ, గౌరవాధ్యక్షులుగా రామలక్ష్మణరెడ్డి, బోర్డు వెంకటసుబ్బయ్య, చెన్నయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడుగా బాలిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులుగా లెక్కల శ్రీనివాసరెడ్డి, దిలీప్‌కుమార్‌రెడ్డి, చెన్నకృష్ణయ్య, సీపీఎస్ జిల్లా కన్వీనర్‌గా రామ్మోహన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులుగా రసూల్, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, జిల్లా మైనారిటీ కన్వీనర్‌గా మహబూబ్ షరీఫ్, జిల్లా మహిళా కార్యదర్శులుగా అరుణ, సుజాతమ్మ, రాష్ట్ర కౌన్సిలర్లుగా లెక్కల జమాల్‌రెడ్డి, రామాంజనేయరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, శ్రీదేవి, నారాయణస్వామి ఎన్నికయ్యారు.

గ్రామీణ మహిళలకు ఉచిత శిక్షణ

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: కడప నగర శివారులోని కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో ఈ నెల 26 నుంచి జ్యూట్‌బ్యాగుల (13 రోజులు) తయారీలో.. జనవరి 2వ తేదీ నుంచి టైలరింగ్ (31 రోజులు), బ్యూటీపార్లర్ (35 రోజులు)లలో గ్రామీణ ప్రాంత నిరుద్యోగ మహిళలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ ఆరిఫ్ తెలిపారు. 18 నుంచి 50 ఏళ్ల లోపు వయసు గలవారు శిక్షణకు అర్హులన్నారు. వివరాలకు 94409 05478, 99856 06866 నంబర్లను సంప్రదించాలన్నారు.

రాష్ట్ర స్థాయి కర్రసాము పోటీల్లో సత్తా

కడప క్రీడలు, న్యూస్‌టుడే : స్కూల్ గేమ్స్‌లో భాగంగా గుంటూరులోని వెనిగండ్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఈ నెల 13, 14 తేదీల్లో నిర్వహించిన రాష్ట్రస్థాయి కర్రసాము పోటీల్లో జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులు సత్తా చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఎస్జీఎఫ్ సెక్రటరీలు చంద్రావతి, శ్రీరామ్‌రెడ్డి, చంద్రమోహన్‌రాజులు తెలిపారు. మొత్తం జిల్లా నుంచి 28 మంది స్టేట్‌మీట్‌కు వెళ్లారు.. అందులో పది మంది పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని చెప్పారు. ఈ క్రీడాంశంలోని పలు విభాగాల్లో అండర్-17 బాలబాలికల విభాగానికి సంబంధించి రోహిత, వెంకటదివ్య, హేమవర్ధిని, సుజన్‌కుమార్, లతీష్, అండర్-19 విభాగంలో సుమంత, రూపశ్రీ, గంగిరెడ్డి, శివశంకర్, దీపక్‌లు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వారు తెలిపారు. వారి కోచ్ జయచంద్ర, మేనేజరు దీక్షితలను వారు అభినందించారు. ఎంపికైన వారు ఢిల్లీలో జనవరి 21 నుంచి 24 వరకు జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొనాల్సి ఉంటుందన్నారు.

పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపిక

కడప క్రీడలు, న్యూస్‌టుడే: కడప నగరానికి చెందిన తమన్, సాయిమోహన్, హన్సిక జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు కడప డీఎస్ఏ హాకీ కోచ్ కల్యాణ్‌కుమార్ తెలిపారు. ఎస్జీఎఫ్ అండర్-17 హాకీ పోటీలు ఈ నెల 9 నుంచి 11వ వరకు పులివెందులలోని వైఎస్సార్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగాయన్నారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో కడప శంకరాపురానికి చెందిన తమన్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అనకాపల్లిలోని నక్కపల్లెలో జరిగిన అండర్-19 రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో మాసాపేటకు చెందిన సాయిమోహన్, ఎర్రముక్కపల్లెకు చెందిన హన్సిక జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు.

ఎంపికైన క్రీడాకారులతో డీఎస్ఏ హాకీ కోచ్ కల్యాణ్‌కుమార్

పవన విద్యుత్తు ప్రాజెక్ట్‌కు అనుమతి

కొండాపురం, న్యూస్‌టుడే: కొండాపురం మండలంలో 27 మెగావాట్ల పవన విద్యుత్తు ప్రాజెక్ట్ ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కొప్పోలు(5 ఎకరాలు), చామలూరు(10 ఎకరాలు), టి.కోడూరు(30 ఎకరాలు).. మొత్తం 45 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఈ ప్రాజెక్ట్ ఏర్పాటుకు హైదరాబాద్‌కు చెందిన ఎస్ఆర్ఈపీసీ 'హెటిరో విండ్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్'కు 33 సంవత్సరాలకు భూమిని లీజుకు ఇచ్చేందుకు అనుమతి ఇచ్చారు. ఎకరాకు ఏడాదికి రూ. 3 లక్షలు చొప్పున.. 33 ఏళ్ల లీజుకు ఇచ్చేందుకు జిల్లా కలెక్టర్ నిర్వహించిన సమావేశంలో ఆమోదం తెలిపారు. అయిదేళ్లకు ఒకసారి అదనంగా 10 శాతం లీజు పెంచేలా, పలు సాధారణ షరతులతో లీజు ప్రాతిపదికన కేటాయించారు. ఈ మేరకు ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

దూసుకొచ్చిన మృత్యువు

● ఒకరి మృతి.. ఇద్దరికి గాయాలు

దుత్తలూరు, న్యూస్‌టుడే : మృత్యువు కారు రూపంలో దూసుకొచ్చింది. అదుపుతప్పి దుకాణంలోకి దూసుకెళ్లడంతో ఒకరు మృతి చెందగా.. మరో ఇద్దరికి గాయాలైన ఉదంతమిది. మండలంలోని నందిపాడులో సోమవారం జరిగింది. పోలీసుల వివరాల మేరకు.. నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం ఉమ్మాయపల్లికి చెందిన బిల్లుపాటి నరేష్ దుత్తలూరు మండలం నందిపాడు కూడలిలో 565వ జాతీయ రహదారి పక్కన కూరగాయల దుకాణం నిర్వహిస్తున్నారు. మర్రిపాడు మండలంలోని పెదమాచనూరుకు చెందిన ఆకుల రమణయ్య (52), అంబటి వెంకటలక్ష్మమ్మ కూరగాయలు కొనుగోలు చేస్తున్నారు. ఈ సమయంలో మైదుకూరుకు చెందిన గడ్డం రామసుబ్బారెడ్డి కారులో కావలి నుంచి వస్తున్నారు. నందిపాడు కూడలికి రాగానే అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న కూరగాయల దుకాణంలోకి దూసుకెళ్లింది. దీంతో ఆకుల రమణయ్య, అంబటి వెంకటలక్ష్మమ్మతోపాటు దుకాణ యజమాని నరేష్‌కు గాయాలయ్యాయి. 108 వాహన సిబ్బంది క్షతగాత్రులను ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ రమణయ్య మృతి చెందగా మిగిలిన ఇద్దరిని మెరుగైన చికిత్స నిమిత్తం నెల్లూరు, ఆత్మకూరు వైద్యశాలలకు తరలించారు.

దుకాణంలోకి దూసుకెళ్లి రమణయ్యను ఢీకొట్టిన కారు

అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య

పులివెందుల, న్యూస్‌టుడే: అప్పుల బాధ తాళలేక పట్టణానికి చెందిన ఏసుగు జగన్‌మోహన్‌రెడ్డి (61) అనే వ్యక్తి విషద్రావణం తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. జెండామానుదిబ్బకు చెందిన ఏసుగు జగన్‌మోహన్‌రెడ్డి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. అవసరాల నిమిత్తం వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేశారు. రుణదాతలు తిరిగి చెల్లించాలని ఒత్తిడి చేయడంతో మనస్తాపానికి గురై సోమవారం సాయంత్రం విషద్రావణం తాగి ఆత్మహత్య చేసుకున్నారు.

చంద్రబాబు, పవన్, లోకేశ్‌లపై అనుచిత పోస్టులు

వైకాపా సోషల్ మీడియా కార్యకర్త అరెస్ట్

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: సార్వత్రిక ఎన్నికల సమయంలో నారా చంద్రబాబునాయుడు, లోకేశ్, పవన్ కల్యాణ్‌లతో పాటు వారి కుటుంబ సభ్యులపై సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టులు చేసిన వైకాపా సోషల్ మీడియా కార్యకర్త బత్తల శ్రీనివాసులరెడ్డిని కడప పోలీసులు సోమవారం శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిపై రాష్ట్ర వ్యాప్తంగా 20 కేసులు నమోదయ్యాయి. కడప జిల్లా బద్వేలుకు చెందిన అతను సార్వత్రిక ఎన్నికల సమయంలో వైకాపా సోషల్ మీడియా కార్యకర్తగా పని చేశారు. ఎన్నికల అనంతరం ఎన్డీఏ అధికారంలోకి రావడంతో అతను గల్ఫ్ దేశానికి వెళ్లిపోయాడు. అప్పటి నుంచి అతని కోసం పోలీసులు నిఘా ఉంచారు. ఈ మేరకు సోమవారం గల్ఫ్ దేశం నుంచి తిరిగి వస్తుండగా సమాచారం రావడంతో అదుపులోకి తీసుకున్నారు. శ్రీనివాసులరెడ్డి ఎవరి సహకారంతో పోస్టులు పెట్టారు. ఎవరు డబ్బులు చెల్లించారు అనే అంశాలపై పోలీసులు ఆరా తీస్తున్నట్లు సమాచారం. పోస్టింగ్ పెడితే ఎంత డబ్బులు ఇచ్చారు. ఎన్ని పోస్టులు పెట్టారనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. మంగళవారం కడప న్యాయస్థానంలో హాజరు పరచనున్నారు.

మైసూర్-రేణిగుంట వారాంతపు రైలును కడప వరకు పొడిగించాలి

జమ్మలమడుగు, కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: మైసూర్-రేణిగుంట మధ్య నడుస్తున్న వారాంతపు రైలును కడప వరకు పొడిగించాలని ఎంపీ అవినాష్‌రెడ్డి కోరారు. ఈ మేరకు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను ఆయన ఛాంబర్‌లో సోమవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ వారాంతపు రైలు రేణిగుంట జంక్షన్‌కు ఉదయం 7.30 గంటలకు చేరుకుని సాయంత్రం 5 గంటల వరకు అక్కడే ఉంటుందన్నారు. 9.30 గంటల పాటు రేణిగుంటలోనే ఈ రైలు పట్టాలపై ఖాళీగా ఉంటుందన్నారు. అదే ఈ రైలును కడప వరకు పొడిగించడం వల్ల కడప, రాజంపేట, రైల్వేకోడూరు ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అదేవిధంగా మచిలీపట్నం-ధర్మవరం ఎక్స్‌ప్రెస్‌ను ముద్దనూరులో స్టాపింగ్ కల్పించాలని కోరారు. ఈ రైలు కొండాపురం, ఎర్రగుంట్ల, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు మీదుగా వెళ్తుందని ఇక్కడ స్టాపింగ్ లేక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.

అశ్వినీవైష్ణవ్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎంపీ అవినాష్‌రెడ్డి

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ SHRIRAM Finance

పరిపాలనా కార్యాలయం: లెవెల్-3, వాక్‌హార్ట్ టవర్స్, ఈస్ట్ వింగ్, సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బాంద్రా ఈస్ట్), ముంబయి - 400051. ఫోన్: 022-4241 0400, 022-4060-3100 వెబ్‌సైట్: www.shriramfinance.in/auction. రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ : డి.నెం.42/107-1, ఓబుల్‌రెడ్డి కాంప్లెక్స్, అప్సర సర్కిల్, జయనగర్‌కాలనీ, కడప - 5160032 & శాఖ కార్యాలయం: కడప-2

కడప ఎస్.ఆర్.ఓ (ఆర్.ఓ) ప్రకారం డాక్యుమెంట్ నెం. 10288/2021 మహమ్మద్ ఫరూర్ ఖాన్ శర్వాణికి చెందినది.

స్థిరాస్తులు అమ్మకము కొరకు ఈ-వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్‌అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క రూల్ 9(1)తో చదువబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2022 ప్రకారం **తేది: 17.01.2025**న జారీ చేసిన **ఉద్దేశిత అమ్మకం** ప్రకటన జారీ చేసిన గడువు ముగిసిన అనంతరం జారీ చేస్తున్న స్థిరాస్తుల అమ్మకం ఈవేలం నోటీసు. దిగువ తెలిపిన వారందరూ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 - చట్టంలోని 54/2002 క్రింద 8(6)తో చదువబడే సెక్షన్ 13(8) క్రింద ఉద్దేశించిన మీ యొక్క విమోచన హక్కును వినియోగించుకోవడంలో విఫలమైమనందున ఈ ఈ-వేలం అమ్మకం నోటీసు జారీ చేయబడినది. ఈ నోటీసు రుణగ్రహీతలకు/ గ్యారంటార్లకు / తనఖాదారులకు / సహ-రుణగ్రహీతలకు/ కో-అప్లికెంట్లకు తెలియజేయడమైనది. ఇందుమూలముగా **1) మొహమ్మద్ ఫరూఖ్ ఖాన్ శర్వాణి,** తండ్రి మొహమ్మద్ ఇబ్రహీం ఖాన్ శర్వాణి, డి.నెం.8/1032-3, 2వ అంతస్తు, సాయిపేట, కడప, కడప జిల్లా **2) రియాజుద్దీన్ షేక్,** తండ్రి ఆకుల షేక్ పీరాన్ సాహెబ్, డి.నెం.15/468-1 హబీబుల్లా వీధి, కడప, కడప జిల్లా **3) షఫియా ఖనం శర్వాణి,** భర్త మొహమ్మద్‌ఫరూఖ్ ఖాన్ శర్వాణి డి.నెం.8/1032-3, 2వ అంతస్తు, సాయిపేట, కడప, కడప జిల్లా

1) మేము మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడే ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-2, చెన్నై, తేది: 09.11.2022, సిపి 69-76 ఆఫ్ 2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్ విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్‌లిమిటెడ్ గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022వ తేదిన కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం 2013 క్రింద రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌గా రిజిస్టర్ కంపెనీ అయి వున్నామని మీకు తెలియజేయడమైనది. **జోనల్ కార్యాలయం/బ్రాంచ్ కార్యాలయం: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.42/107-1, ఓబుల్‌రెడ్డి కాంప్లెక్స్ అప్సర సర్కిల్, జయనగర్ కాలనీ, కడప - 516002 మరియు శాఖ కార్యాలయం : కడప-2(ఇకపై కంపెనీ / లెండర్ గా వ్యవహరించబడతారు)** కలిగి వున్న మేము ఈ నోటీసు జారీ చేస్తున్నాము.

2) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (ఇకపై సర్ఫేసి చట్టంగా వ్యవహరించబడతుంది) లోని సెక్షన్ 13(2) క్రింద మేము **08.06.2023** జారీ చేసిన డిమాండ్ నోటీసు సూచిస్తూ మీ యొక్క రుణఖాతా నెం.**CUDP4TF2112310001**లోని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారిచే సౌకర్యం కింద మంజూరు చేయబడిన మొత్తమును అనగా బకాయి మొత్తం **రూ.32,79,494/- (ముప్పై రెండు లక్షల డెబ్బై తొమ్మిది వేల నాలుగు వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర వ్యయాలను మొత్తమును ఈ నోటీసు ప్రచురించిన 60 రోజులలోపు చెల్లించాలని మిమ్మలను కోరియున్నాము. అప్పటి నుండి మీరు డిమాండ్ చేసిన మొత్తమును చెల్లించడంలో నిర్లక్ష్యం వహించి విఫలమైనారు.

3) తదనుగుణంగా సెక్యూర్డ్ క్రెడిటార్ **తేది: 19.03.2024** వ తేదీన సెక్షన్ 13(4) క్రింద నోటీసు జారీ చేసినారు. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న అధీకృత అధికారి వారు నోటీసులో వివరించిన ఆస్తులను అడ్వకేట్ కమీషనర్ వారి సహకారంతో **తేది: 09.12.2024**న ఇప్పటికే స్వాధీనం చేసుకున్నారని మరియు ఇక్కడ మీకు తెలియజేస్తూ సర్ఫేసి చట్టం మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నిబంధనల ప్రకారం అన్ని అభ్యర్థనలను పాటించామని మరియు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఇక్కడ వివరించిన విధంగా చట్టం మరియు నియమ నిబంధల ప్రకారం బహిరంగ వేలం మరియు/లేదా మరేఇతర పద్ధతిద్వారా స్థిరాస్తున్న విక్రయించాలని ప్రతిపాదించింది. ఈ నోటీసు ప్రచురించిన 30 రోజుల అనంతరం చట్టంలోని నియమ నిబంధనల ప్రకారం **తేది: 08.06.2023** న జారీ చేసిన డిమాండ్ నోటీసులో నోటిఫై చేయబడిన మొత్తము అనగా **రూ.32,79,494/- (ముప్పై రెండు లక్షల డెబ్బై తొమ్మిది వేల నాలుగు వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర వ్యయాలను మొత్తమును రాబట్టుకునేందుకు "ఎక్కడ ఎలా వున్నది అక్కడే & అక్కడ ఏమి ఉన్నది అదే" అను పద్ధతిలో పబ్లిక్ ఈవేలం ద్వారా ఆన్‌లైన్‌లో విక్రయించబడుతుంది.

రుణగ్రహీత / సహరుణగ్రహీత/ గ్యారంటీదారులు/ తనఖాదారులపేర్లు	13(2) డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం	శ్రీమతి మహమ్మద్ ఫరూక్ ఖాన్ శర్వాణి యొక్కస్థిరాస్తి వివరములు	ధరావత్తు సమర్పణకు బ్యాంకు ఖాతా వివరాలు	ఈవేలం తేది & సమయం	సంప్రదించాల్సిన వ్యక్తి & ఆస్తి తనిఖీ తేది
1) మొహమ్మద్ ఫరూఖ్ ఖాన్ శర్వాణి, తండ్రి మొహమ్మద్ ఇబ్రహీం ఖాన్ శర్వాణి, డి.నెం.8/1032-3, 2వ అంతస్తు, సాయిపేట, కడప, కడప జిల్లా **2) రియాజుద్దీన్ షేక్,** తండ్రి ఆకుల షేక్ పీరాన్ సాహెబ్, డి.నెం.15/468-1 హబీబుల్లా వీధి, కడప, కడప జిల్లా **3) షఫియా ఖనం శర్వాణి,** భర్త మొహమ్మద్‌ఫరూఖ్ ఖాన్ శర్వాణి డి.నెం.8/1032-3, 2వ అంతస్తు, సాయిపేట, కడప, కడప జిల్లా	చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.32,79,494/- (ముప్పై రెండు లక్షల డెబ్బై తొమ్మిది వేల నాలుగు వందల తొంభై నాలుగు రూపాయలు మాత్రమే)** + తదుపరి వడ్డీ + ఛార్జీలు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క రుణ ఖాతా నెం.**CUDP4TF 2112310001** క్రింద గల బకాయి డిమాండ్ నోటీసు తేది: **08.06.2023**	వై.యస్.ఆర్. కడప జిల్లా, కడప రిజిస్ట్రేషన్ జిల్లా, కడప అర్బన్ సబ్ జిల్లా, కడప మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, అక్కాయపల్లి, నబికోట ఇంటీరియర్ ఏరియా, సర్కారు మెట్ట సర్వేనెం.3/1ఏ1 లో ఏ.0.02 సెంట్లు లేదా 0.008 హెక్టార్ల స్థలం, ఇందున నిర్మించిన డి.నెం.3/54, కొత్త డి.నెం.5/137, మున్సిపల్ కార్పొరేషన్ డోర్ నెం.60/138 అసెస్మెంట్ నెం.1013055535 గల మద్రాస్ టెర్రెస్ బిల్డింగ్ మరియు స్థలం. హద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు, ఉత్తరం: ముర్తుజా, దక్షిణం: అక్బర్ అలీ ఇల్లు. ఈ హద్దుల మధ్య తూర్పు నుండి పడమర: 29 1/2 అ. లేదా 8.99మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 14అ. లేదా 4.27 మీ. వెరశి 45.88 చ.గ. లేదా 948 చ.లింకుల స్థలం మరియు ఇందుకు పడమర వైపునున్న స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 31అ. లేదా 9.45 మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 20అ. లేదా 6.10మీ. వెరశి మొత్తం 68.88 చ.గ. లేదా ఏ.0.01 సెంట్లు మరియు 423 చ.లింకులు మరియు ఇందున నిర్మించిన మద్రాస్ టెర్రెస్ బిల్డింగ్‌కు కొలతలు: తూర్పు నుండి పడమర: 31అ. లేదా 9.45 మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం:20అ. లేదా 6.10మీ. వెరశి మొత్తం 620 చ.అ. అన్ని ఫిక్చర్లు మరియు అనుబంధ స్థలంతో సహా. రెండు అయిటంల యొక్క పూర్తి విస్తీర్ణం ఎ.0.02 సెంట్లు మరియు 371 చ.లింకులలో 114.76 చ.గ. దారి మరియు ఈజ్‌మెంటరీ హక్కులతో సహా గల స్థలం **రిజర్వు ధర : రూ.29,50,000/- (ఇరవై తొమ్మిది లక్షల యాభై వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు : రూ.2,95,000/- (రెండు లక్షల తొంభై ఐదు వేల రూపాయలు మాత్రమే), బిడ్ ఇంక్రిమెంటు: రూ.25,000/- మరియు వాటి గుణకాలలో. ధరావత్తు సమర్పణకు ఆఖరు తేది: 23.01.2026, సమయం: ఉ.10గం॥ల నుండి సా.5.00గం॥ల వరకు**	"శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్" బ్యాంక్ పేరు: యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, శాఖ: బాంద్రా కుర్లా కాంప్లెక్స్, ముంబయి - 400710, ఖాతా నెం. 2300102 00005265, IFSC Code : UTIB0000230	**24.01.2026** ఉ.11గం॥ల నుండి మ.1.00 గం॥ల వరకు	సంప్రదించాల్సిన వ్యక్తి పేరు & సెల్ : అధీకృత అధికారి, శ్రీ ఎం.గంగాధర, సెల్:9959463246, ఎం.రాజారెడ్డి, నెం.9885464464 --------- కస్టమర్‌కేర్ నెంబరు : 022-40081572 --------- ఆస్తుల పరిశీలన తేది : 22.01.2026 ఉ.11గం॥ల నుండి సా.5.00 గం॥ల మధ్య

రుణగ్రహీతలు/ తనఖాదారులు/ గ్యారంటీదారులకు ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేనది పైన తెలిపిన బకాయి మొత్తమును వడ్డీతోపాటు ఖర్చులతో కలిపి ఇ-వేలము తేదికి ముందు అనగా **24.01.2026** లోపు చెల్లించవలెను. లేనిచో ఆస్తిని వేలు ద్వారా విక్రయించి బకాయిని వడ్డీ మరియు ఖర్చులతో రాబట్టుకొనబడును. ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ ఏర్పాటు చేయడంలో, బిడ్ సమర్పణలో, ఈ బిడ్డింగ్ ప్రక్రియలో సహాయం కొరకు **మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, అసద్‌ఖాన్, సెల్: 7128695102, వివేక్ అరోరా: సెల్: 9988001555, వివేక్ అరోరా** ఈమెయిల్ **<vivek.arora@samil.in>** మరియు ఆస్తి సంబంధిత వివరాలకై **అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, శ్రీ.ఎం.గంగాధర, సెల్: +91 9959463246** సంప్రదించగలరు. అధీకృత అధికారి ఏ బిడ్డు అయినా లేకి అన్ని బిడ్లను ఏ కారణము తెలుపకనే తిరస్కరించుటకు అధికారము కలిగి వున్నారు. ఆన్‌లైన్ వేలము టెండరు సమర్పణ/ బిడ్ ఫారం కొరకు/ టెండరు ఓపెన్ రియు వేలము కొరకు వెబ్‌సైట్ **https://eauctions.Samil.in/home** ను చూడగలరు. పూర్తి నియమ నిబంధనల కొరకు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో తెలుపబడిన లింకు **https://www.shriramfinance.in/auction** ను చూడగలరు.

ప్రదేశము: కడప, **తేది: 15.12.2025** సం// అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, డైమండ్స్/ బ్యాంక్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నచో మా వద్దకు వచ్చిన ఎక్కువ ధర... సెల్: 7382114647.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ. 350/- మాత్రమే Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకొని పరిశీలించుకోవాల్సిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనలపై చెలామణి అయ్యే ఏ విషయానికి ఈనాడు బాధ్యత వహించదు.

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

అంబేడ్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ

విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేస్తున్న ఆర్డీవో చంద్రమోహన్

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: పోరుమామిళ్లలో అంబేడ్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు సోమవారం అంబేడ్కర్ ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలో జరిగిన భూమి పూజ కార్యక్రమంలో బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్ పాల్గొన్నారు. 13 అడుగుల ఎత్తున్న విగ్రహాన్ని పాత విగ్రహ స్థానంలో ప్రతిష్ఠించేందుకు చర్యలు చేపట్టారు. కమిటీ కన్వీనర్ ముత్యాల ప్రసాదు, బండి ఓబులేష్, మల్లికార్జున, తిరువీధి జయరాములు, కేశవ, అజయ్, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

తాగునీరు వృథా.. పట్టదా వ్యథ

మంచినీటి సరఫరా విభాగ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం ఈ చిత్రం. జమ్మలమడుగు పట్టణంలోని టీచర్స్ కాలనీలో రక్షిత మంచి నీరు వృథాగా పోతోంది. తాగునీటి కుళాయికి గొట్టాలు సక్రమంగా లేకపోవడంతో నిత్యం గంటల తరబడి నీరు వృథాగా పోతోంది. ఈ సమస్యను అధికారులకు చెబుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయమై మున్సిపల్ డీఈ సురేంద్రను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా వెంటనే పరిశీలించి నీటి వృథాకు అడ్డుకట్ట వేస్తామని చెప్పారు. **-న్యూస్‌టుడే, జమ్మలమడుగు గ్రామీణ**

రాష్ట్రస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో ప్రతిభ

పతకం సాధించిన విద్యార్థినితో హెచ్ఎం, పీడీ

చాపాడు, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా వెనిగండ్లలో జరిగిన కలరియపట్టు మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో చాపాడు మండలం నరహరిపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని పి. జ్యోత్స్నరెడ్డి సిల్వర్ మెడల్ సాధించినట్లు హెచ్ఎం లక్ష్మీనరసింహశాస్త్రి తెలిపారు. ఏడో తరగతి చదువుతున్న జ్యోత్స్న అండర్-17 విభాగంలో రాణించినట్లు పీడీ ప్రశాంతి చెప్పారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలందించండి

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు రాజంపేట ఆర్ఎం సుశాంత్‌కుమార్ స్వారో పేర్కొన్నారు. సోమవారం బద్వేలులో నియోజక వర్గంలోని 18 శాఖల బ్రాంచి మేనేజర్లతో క్లస్టర్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బ్యాంకు పరిధిలో ఉన్న సేవలపై ఖాతాదారులకు అవగాహన కల్పించాలన్నారు. బ్యాంకు ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు.

మహాసభల జయప్రదానికి వినతి

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: సీఐటీయూ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షుడు భైరవప్రసాదు పిలుపునిచ్చారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయం వద్ద సోమవారం జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

అందినకాడికి వసూళ్లు.. అక్రమ కట్టడాల జోరు

• ఎమ్మెల్యే జోక్యంతో సమగ్ర విచారణ
• ప్రొద్దుటూరు పట్టణంలో దుస్థితి

-న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ

ప్రొద్దుటూరు అమృతానగర్‌లోని ఇందిరమ్మ కాలనీ-1, 2లో లబ్ధిదారులకు కేటాయించిన నివేశన స్థలాల ప్రాంతంలో జోరుగా అక్రమ కట్టడాలు వెలిశాయి. ఈ వ్యవహారంలో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలోని ఇంటి దొంగలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, దళారులు భారీగా అక్రమార్జనకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇళ్ల స్థలాల కబ్జా, పునాదులపై అక్రమంగా నిర్మించిన కట్టడాలు తొలగించి న్యాయం చేయాలని బాధితుల నుంచి వెల్లువగా వచ్చిన ఫిర్యాదులపై సమగ్రంగా విచారించి నివేదిక ఇవ్వాలని ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి తహసీల్దారు గంగయ్యకు చెప్పారు. 1,201 మంది లబ్ధిదారుల పరిధిలో అక్రమ నిర్మాణాలు చేపట్టారు.

159 గృహాలకు జారీ చేసిన నివేశన పట్టాలు మాయమయ్యాయి. ఖాళీ ప్లాట్లు 2,203 దాకా ఉన్నాయి. 1,854 కట్టడాలకు పునాదులు, అసంపూర్తిగా వదిలిపెట్టిన 549 కట్టడాలు, 487 డోర్‌లాక్, విభజన కాని 163 ప్లాట్లు, సామాజిక స్థలాల్లో 45 ప్లాట్లు గుర్తించారు. మరో వైపు 1,282 ప్లాట్లకు సంబంధించి డీకేటీ పట్టాలను లబ్ధిదారులు నిబంధనలకు విరుద్ధంగా అమ్మేశారు. ఈ మేరకు గత మే నెలలో కలెక్టరుకు తహసీల్దారు నివేదిక పంపారు. ఖాళీ ప్లాట్లు, పునాదులకే పరిమితమైన కట్టడాలు ఉన్నాయంటే నకిలీ పత్రాలతో ఈ స్థలం తమదేనంటూ బెదిరింపులు, దౌర్జన్యాలు చేస్తున్న కొందరు పెద్ద ఎత్తున అక్రమార్జనకు పాల్పడుతున్నారు. సామాజిక, ఖాళీ స్థలాల్లో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదు రాగానే కూటమి ప్రభుత్వంలో వీఆర్వోలు వాటిని అడ్డుకుంటున్నారు. ఇటీవల అమృతానగర్‌లో ఇళ్ల కట్టడాలకు భారీగా వసూళ్లకు పాల్పడుతున్న కొందరిపై పోలీసులు కేసు నమోదు చేయాలని పలువురు డిమాండ్ చేశారు. ఈ విషయమై తహసీల్దారు గంగయ్యను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా అమృతానగర్‌పై ఇచ్చిన నివేదిక ఆధారంగా కలెక్టరు జారీ చేసే ఆదేశాలు మేరకు కార్యాచరణ ఉంటుందన్నారు.

ఇళ్ల స్థలాల్లో ఏర్పాటైన వాణిజ్య గదులు

మూడు వేలకుపైగా కుటుంబాల నివాసం

అమృతానగర్‌లోని కొత్తపల్లె-4, 5 గ్రామ సచివాలయాల పరిధిలో 3,880 కుటుంబాలు ఉన్నట్లు సిబ్బంది గుర్తించారు. స్వర్ణ పంచాయతీ పోర్టల్లో ఆస్తి, తాగునీటి పన్నుల విధించేందుకు వీలులేని విధంగా నమోదు చేసి ఉండడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో గత 15 ఏళ్ల నుంచి ఇక్కడి పక్కా గృహాలకు ఆస్తి పన్ను విధించకుండా వదిలేశారు. దీనిపై కొత్తపల్లె పంచాయతీ కార్యదర్శి నరసింహులును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా రెవెన్యూ అధికారులు పొజిషన్ పత్రాలు ఇస్తే వారి పేరుమీదుగా ఇంటి పన్నులు విధింపునకు అవకాశం ఉందన్నారు. ఈ మేరకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
ప్రొద్దుటూరు : 9966349431
జమ్మలమడుగు : 9494294241
మైదుకూరు : 8008573447
బద్వేలు గ్రామీణ : 8008573493

?: ప్రొద్దుటూరులోని బొల్లవరం రహదారి నుంచి చౌటపల్లె కూడలి వరకు డివైడర్ మధ్యలో పలుచోట్ల పెరిగిన కంప చెట్ల కొమ్మలు రాసుకోవడంతో చోదకులు, పాదచారులకు అసౌకర్యంగా ఉంది. అప్రమత్తం లేకపోతే రోడ్డు ప్రమాదాలకు దారితీసే పరిస్థితులున్నాయి. **-గోపాల్, కొత్తపేట.**

✓: డివైడర్ మధ్యలోని ముళ్ల చెట్లు తొలగిస్తాం. **-లక్ష్మీనరసింహులు, డీఈ, రోడ్లు, భవనాలశాఖ, ప్రొద్దుటూరు**

?: మదూరు రోడ్డులోని అమృతానగర్ కూడలి వద్ద కల్వర్టు సమీపంలో కుంగిన బీటీ రోడ్డుపై గుంతలుపడ్డాయి. వీటిని త్వరగా పూడ్చేయాలి. **-రవిశంకర్, అమృతానగం**

✓: కంకరతో గుంతలు చదును చేయడంతోపాటు తారుమిశ్రమంతో గుంతలు పూడ్చివేత పనులు చేపడతాం. **-లక్ష్మీనరసింహులు, డీఈ, ర.భ. ప్రొద్దుటూరు**

?: మండలంలోని కాకిరేనిపల్లెలో రోడ్ల పక్కన కాలువలు లేక ఇళ్ల నుంచి వదిలిపెడుతున్న వ్యర్థ జలాలతో పాచిపట్టిన మడుగులు, చిత్తడి సమస్యలతో ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతోంది. స్వచ్ఛత, పరిశుభ్రతకు కాంక్రీటు కాలువలను నిర్మించాలి. **-బోరెడ్డి సుధాకర్‌రెడ్డి, కాకిరేనిపల్లె**

✓: కాకిరేనిపల్లెలోని వీధుల్లో మురుగుపారుదలకు మార్గాలు లేక సమస్య జటిలమవుతోంది. ఆర్థిక సంఘం నిధులతోపాటు ప్రత్యేక గ్రాంటు లభ్యత ఆధారంగా కాలువలను ఏర్పాటు చేస్తాం. **-నాగభరత్‌రెడ్డి, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్, ప్రొద్దుటూరు**

?: స్థానిక కొత్తపల్లె పంచాయతీలోని ఎంపీపీ పాఠశాలకు సమీప వీధుల్లో పూడికతీత లేక కాలువల్లో మురుగుపారుదల లేదు. దుర్వాసన, దోమలు, విష జ్వరాలకు భయపడుతున్నాం. **-తాటి సుధాకర్ యాదవ్, వివేకానందనగర్**

✓: ఆయా వీధుల్లోని కాలువల్లో వ్యర్థాలను తొలగించి జవాబుదారీతనంతో స్వచ్ఛత పనులను పర్యవేక్షిస్తాం. **-నరసింహులు, కార్యదర్శి, కొత్తపల్లె పంచాయతీ, ప్రొద్దుటూరు,**

-న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ

విద్యార్థులకు క్రమశిక్షణ, సంస్కారం, నైతిక విలువలు అవసరం

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్సై సూర్యనారాయణరెడ్డి. పక్కన ఉపాధ్యాయులు

బి.కోడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సగిలేరు గురుకుల పాఠశాలలో విద్యార్థులకు క్రమశిక్షణపై ఎస్సై సూర్యనారాయణరెడ్డి అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయాలంటే విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం, నైతిక విలువలు అవసరమన్నారు. పట్టుదలతో నిరంతర కృషితో చదువుకుని తమ లక్ష్యాలను సాధించాలని, సమాజానికి విద్యార్థులు చదువులు ఉపయోగపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బొల్లు రామ్మోహన్, సుబ్బయ్య, చిన్నయ్య, శ్రీకాంత్, బాలయ్య, కృష్ణ యాదవ్, వెంకటయ్య, రాహుల్, గంగాధర్ పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

విజేతలతో మైదుకూరులోని వేదవ్యాస హైస్కూల్ కరస్పాండెంట్ బి.రామిరెడ్డి

విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఖాజీపేట శ్రీ సాయితేజ హైస్కూల్ హెచ్ఎం రాజేశ్వరి, పక్కన ఉపాధ్యాయుడు శంకర్ రెడ్డి

మైదుకూరు, ఖాజీపేట, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో సోమవారం పలు పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 'ఈనాడు' దినపత్రికలో అక్టోబరు, నవంబరు నెలల్లో ప్రచురితమైన అంతర్జాతీయ, జాతీయ సంఘటనలతోపాటు వివిధ అంశాలపై విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మైదుకూరు పట్టణంలోని వేదవ్యాస హైస్కూల్ ఎస్.రహిళసాదిక, ఎస్.మాయిన్, ఎం.ప్రణీత్‌లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో గెలుపొందారు. వీరికి ఆ పాఠశాల కరస్పాండెంట్ బి.రామిరెడ్డి చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. కోఆర్డినేటర్ సుబ్బరాయుడు సహకరించారు. ● ఖాజీపేట మండలంలోని శ్రీ సాయి తేజ హైస్కూల్ విద్యార్థులు ఇ.వెంకటసుహాని (9వ తరగతి), ఆర్.కె.సులోచన (10వ తరగతి), కె.వి. నిఖిలా రెడ్డి (9వ తరగతి) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. విజేతలకు ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, ఉపాధ్యాయుడు శంకర్‌రెడ్డి సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు.

యథావిధిగా రాకపోకలు

పెన్నానదిపై ప్రారంభమైన రాకపోకలు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జమ్మలమడుగు నుంచి వేపరాల మీదుగా మైలవరం వెళ్లేందుకు రాకపోకలు ప్రారంభమయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలకు గండికోట, మైలవరం జలాశయాలు నిండాయి. ఆ నీటి ఉద్ధృతికి మైలవరం మండలం వేపరాల, జమ్మలమడుగు శివారులోని ధనలక్ష్మి హాలు వద్ద రెండు చోట్ల తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వంతెన కొట్టుకుపోవడం తెలిసిందే.

సత్తాచాటిన మైలవరం ఉపాధ్యాయులు

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కళాశాల ఛైర్మన్ జయచంద్రారెడ్డి

చాపాడు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల క్రీడా పోటీల్లో జమ్మలమడుగు డివిజన్ నుంచి మహిళా, పురుష విభాగాల త్రోబాల్, క్రికెట్ పోటీల్లో మైలవరం మండల జట్లు విజయం సాధించాయి. స్థానిక సీబీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో నాలుగు రోజులుగా ఉపాధ్యాయులకు క్రీడలు జరిగాయి. సోమవారం దువ్వూరు-మైలవరం జట్లు క్రికెట్, త్రోబాల్‌లో తలపడగా మైలవరం జట్టు విజయం సాధించింది. త్రోబాల్‌లో చాపాడు జట్టు రన్నర్‌గా నిలిచింది. వీరికి కళాశాల ఛైర్మన్ జయచంద్రారెడ్డి ప్రశంసాపత్రాలు, మెమెంటోలు అందించారు. కోఆర్డినేటర్ బత్తిని చిట్టిబాబు, ఎంఈవోలు రవిశంకర్, వంశీకృష్ణ పాల్గొన్నారు.

21న పల్స్ పోలియో విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న కామనూరు పీహెచ్‌సీ వైద్యుడు శ్రీనివాసు. చిత్రంలో వైద్య సిబ్బంది

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఈ నెల 21న తలపెట్టిన పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని సమష్టిగా లక్ష్యాన్ని అధిగమించాలని కామనూరు పీహెచ్‌సీ వైద్యుడు శ్రీనివాసు తెలిపారు. సోమవారం స్థానిక ఎంఎండీవో సభాభవనంలో ఆశా, ఆరోగ్య, అంగన్‌వాడీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అదే రోజు అనివార్య కారణాలతో రాకపోతే మరో రెండు రోజులపాటు ఇళ్ల వద్దకు వెళ్లి మిగిలిన పిల్లలకు వ్యాక్సిన్లు ఇచ్చేవిధంగా వైద్య సిబ్బంది పర్యవేక్షించాలని కోరారు. కార్యక్రమంలో సీహెచ్‌వో కృష్ణవేణి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు పట్టణం: ప్రతి చిన్నారికి పల్స్‌పోలియో చుక్కలను వేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని పుర కమిషనర్ రవిచంద్రారెడ్డి, అర్బన్ వైద్యాధికారి నజీర్‌బాషా అన్నారు. సోమవారం పుర కార్యాలయంలో పల్స్ పోలియో అర్బన్ టాస్క్‌ఫోర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్, వైద్యాధికారి మాట్లాడుతూ ఈనెల 21న ఆదివారం పల్స్‌పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. యూహెచ్‌సీ వైద్యులు మౌనిక, హిమబిందు, మోహన్‌కాంత్, మురళీకృష్ణారెడ్డి, మధుకుమార్, సీడీపీవో భాగ్యలక్ష్మి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, శోభారాణి పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థుల విహారయాత్ర

విహార యాత్రకు వెళ్తున్న గురుకుల విద్యార్థులు, ఉపాధ్యాయులు

కొండాపురం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో విద్యార్థులకు తరగతి గదుల్లో చదువే కాకుండా విహార యాత్రల ద్వారా విజ్ఞానం, వినోదం కలుగుతాయని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల విద్యాలయం ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మాధవి సోమవారం అన్నారు. పీఎంశ్రీ పథకంలో భాగంగా ఎంపికైన గురుకుల విద్యాలయం విద్యార్థులను గ్రాండ్ కేనియన్ ఆఫ్ ఇండియాగా పిలుచుకునే గండికోట పర్యాటక కేంద్రానికి తీసుకువెళ్లినట్లు తెలిపారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ నరేష్‌బాబు హెచ్చరించారు. సోమవారం మండల పరిధిలోని మోరగుడి గ్రామంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రౌడీషీటర్లు నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు ఉంటాయని, ప్రతి ఒక్కరూ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా నడుచుకోవాలని సూచించారు. గ్రామంలోని ఇరువర్గాల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. గ్రామంలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రామకృష్ణ, హైమావతి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అబాకస్‌లో విద్యార్థుల ప్రతిభ

ప్రశంసాపత్రాలు అందుకున్న కొండాపురం విద్యార్థులు

కొండాపురం, న్యూస్‌టుడే: జిల్లా స్థాయి అబాకస్ పోటీల్లో కొండాపురానికి చెందిన వివేకానంద పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ లింగేశ్వరరెడ్డి సోమవారం తెలిపారు. ఒకటి నుంచి అయిదో తరగతి వరకు . మైదుకూరులో నిర్వహించిన జిల్లాల జోనల్‌స్థాయి పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు అలేఖ్యరెడ్డి, హన్విజ్‌రెడ్డి ప్రథమస్థానం సాధించగా, జ్ఞానదీప్తి ద్వితీయ స్థానం సాధించారు. అలాగే ఆరుగురు విద్యార్థులు తృతీయస్థానం సాధించి షీల్డ్, ప్రశంసాపత్రాలు అందుకున్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించింది.

క్షయపై అపోహలు వీడాలి

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారులు

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: క్షయపై అపోహలు వీడాలని ఎర్రగుంట్ల పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని టి.సుంకేశుల గ్రామంలో క్షయపై ఉచిత వైద్య శిబిరం, అవగాహన నిర్వహించారు. వ్యాధి సోకిన వ్యక్తి తుమ్మినా, దగ్గినా గాలి నుంచి బ్యాక్టీరియా పక్కనున్న వారికి సోకుతుందని హెచ్చరించారు.

కార్మికులకు జీవనోపాధి కల్పించాలని డిమాండ్

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: రిక్షా, చర్మకారులు, హమాలీలు, వలస కార్మికులకు జీవనోపాధి కల్పించాలని మహాజన రాష్ట్ర సమితి రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరసన చేపట్టారు. ఏళ్ల తరబడి రోడ్లపైనే పనులు చేసుకుంటూ జీవిస్తున్న చర్మకార్మికులకు మున్సిపల్ అధికారులు పట్టణాల్లో ప్రత్యేక గదులు నిర్మించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.

పురపాలక ఉద్యోగిపై సస్పెన్షన్ వేటు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలక సంఘం కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న పి.ఓబులేసును కమిషనర్ రవిచంద్రారెడ్డి సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కొవిడ్ కార్మికుల వేతనం పెంపు ఆమోదం విషయంపై కమిషనర్ సంతకం లేకుండా కౌన్సిల్‌కు తీసుకురావడం, కమిషనర్ సూచించిన అంశాలను కౌన్సిల్ అజెండాలోకి చేర్చడంలో ఛైర్‌పర్సన్ క్యాంప్ క్లర్క్‌గా విధులు నిర్వహిస్తున్న ఓబులేసు నిర్లక్ష్యంగా వహించిన కారణంగా సస్పెన్షన్ ఉత్తర్వులను జారీ చేశారు.

ప్రవచనకర్తలకు ఘన సత్కారం

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరులోని అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో 15 రోజులుగా జరిగిన మహా భాగవత పురాణ ప్రవచనాల కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా సోమవారం ఆలయ ఛైర్మన్ వంగల నారాయణరెడ్డి ప్రవచనకర్తలను ఘనంగా సత్కరించారు. పురోహితులు, ధర్మకర్తలు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో ఆర్యవైశ్యసభ ఆధ్వర్యంలో అమ్మవారిశాలలో సోమవారం సాయంత్రం ఆర్యవైశ్య విద్యార్థులకు ఉపకార వేతనాలను అందజేశారు. ఆర్యవైశ్యసభ సామాజిక సేవలో భాగంగా వాసవీ విద్యాసంక్షేమ నిధి కింద 150 మంది విద్యార్థులకు రూ.2 లక్షల ఉపకార వేతనాలను అందజేసినట్లు సభ కార్యదర్శి నాగేశ్వరరావు తెలిపారు. దాతల సహకారంతో ఇంటర్ నుంచి బీటెక్ విద్యార్థులకు ఉపకార వేతనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లెంకొండు ప్రతాప్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వృద్ధుడి అనుమానాస్పద మృతి

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని గూడెంచెరువు గ్రామానికి చెందిన కుంటుమల్ల మునిస్వామి (52) అనుమానాస్పదస్థితిలో మృతిచెందారు. సోమవారం తాడిపత్రి బస్టాప్‌లోని అన్న క్యాంటీన్ ఎదురుగా డివైడర్‌పై చనిపోయి ఉన్నట్లు ఆయన బంధువులు గుర్తించారు. ఇతను కొన్నేళ్లుగా జమ్మలమడుగులోని ఓ హోటల్‌లో సప్లయిర్‌గా పనిచేసేవాడని పోలీసులు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

యాప్‌ల పేరుతో అదనపు భారం తగదు

బద్వేలు గ్రామీణ, గోపవరం: యాప్‌ల పేరుతో ఉపాధ్యాయులపై అదనపు భారం వేయవద్దని ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పీవీ.కృష్ణారెడ్డి అన్నారు. ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా సోమవారం గోపవరంలో ఉపాధ్యాయులు ఆయన్ను ఘనంగా సన్మానించారు. కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నా ఉపాధ్యాయుల స్థితిగతుల్లో మాత్రం ఎలాంటి మార్పు లేదన్నారు. నాయకులు పాల్గొన్నారు.

ఎరువులు అందుబాటులో ఉంచాలని డిమాండ్

మాట్లాడుతున్న జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు సుబ్బారెడ్డి

పోరుమామిళ్ల: రైతులకు ఎరువులను అందుబాటులో ఉంచాలని జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవలే వచ్చిన తుపానులకు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రస్తుతం రైతులు రబీ సాగుకు సన్నద్ధం అవుతున్నారని చెప్పారు. వివిధ పంటల సాగుకు అవసరమైన ఎరువులను అందించాలని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే విక్రయాలు చేయాలని తెలిపారు. నాయకులు పిడుగు పీరయ్య, విష్ణు, శ్రీనివాసులు, బాషా పాల్గొన్నారు.

వాణిజ్య పన్నులశాఖలో ముగ్గురికి ఉద్యోగోన్నతి

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పట్టణం వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో ముగ్గురు సీనియర్ అసిస్టెంట్‌లకు ఉద్యోగోన్నతి లభించింది. మాయలూరు మధుసూదన్‌రెడ్డి, గంగాధర్, నాగరాజులకు సహాయక వాణిజ్య పన్నుల అధికారిగా ఉద్యోగోన్నతి లభించింది. మధుసూదన్‌రెడ్డికి ప్రొద్దుటూరు ఒకటో సర్కిల్, గంగాధర్‌కు ప్రొద్దుటూరు రెండో సర్కిల్, నాగరాజును కడపకు బదిలీ చేశారు. వీరిని స్థానిక ఉద్యోగులు అభినందించారు.

కారు ప్రమాదంలో పాత్రికేయుడికి తీవ్రగాయాలు

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు - నెల్లూరు జాతీయరహదారిలోని సుదర్శనం ఆశ్రమం వద్ద ఆదివారం రాత్రి జరిగిన కారు ప్రమాదంలో ఓ పత్రిక పాత్రికేయుడు రఘురామిరెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. మడకలవారిపల్లెకు చెందిన ఇతను బద్వేలుకు చెందిన భాజపా నాయకులు సతీష్‌రెడ్డితో కలిసి కారులో నెల్లూరుకు బయలుదేరారు. మార్గమధ్యలో రహదారిపై రెండు బర్రెలు మృతి చెంది ఉండడంతో వీటిని తప్పించే క్రమంలో కారు అదుపుతప్పి ప్రమాదానికి గురైంది. రఘురామిరెడ్డి తలకు తీవ్రగాయాలయ్యాయి. కారు నడుపుతున్న సతీష్‌రెడ్డికి కారులో బెలూన్లు ఓపెన్ కావడంతో ప్రమాదం తప్పింది. పాత్రికేయుడిని తొలుత బద్వేలు, కడపలోని రిమ్స్‌లో చేర్పించి అక్కడి నుంచి బెంగళూరుకు తరలించారు.

క్రికెట్‌లో బద్వేలు, త్రోబాల్లో బి.కోడూరు విజేత

షీల్డ్, ధ్రువీకరణపత్రం అందుకుంటున్న బద్వేలు మండల జట్టు

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: బద్వేలు డివిజన్ స్థాయిలో ఉపాధ్యాయులకు ఈ నెల 11 తేదీ నుంచి 15 వరకు క్రీడా పోటీలు జరిగాయి. పురుషులకు క్రికెట్, మహిళలలకు త్రోబాల్ పోటీలు నిర్వహించారు. క్రికెట్‌లో బద్వేలు మండల జట్టు, త్రోబాల్ పోటీలో బి.కోడూరు మండల జట్టు గెలుపొందాయి. క్రికెట్‌లో బి.కోడూరు, త్రోబాల్లో మైదుకూరు జట్టు ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. విజేతలకు డివిజనల్ కన్వీనర్ సునీల్‌కుమార్, ఎస్‌బీవీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటసుబ్బారెడ్డి, బి.కోడూరు ఎంఈవో రాజశేఖర్‌రెడ్డి బహుమతులు ప్రదానం చేశారు.

విజయకేతనం చూపుతున్న బి.కోడూరు మండల జట్టు

సమస్యలు పరిష్కరిస్తాం

పోరుమామిళ్ల: తమ దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరిస్తామని ఆర్డీవో చంద్రమోహన్ తెలిపారు. వివిధ సమస్యలపై వచ్చిన 22 అర్జీలను స్వీకరించారు. ఇందులో 17 రెవెన్యూ అంశాలని తెలిపారు. సమస్యలు పరిష్కరించేందుకు అధికారులకు పంపామన్నారు. తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

మట్కా బీటర్ల అరెస్ట్

మైదుకూరు, న్యూస్‌టుడే : మైదుకూరు పట్టణంలో ముగ్గురు మట్కా బీటర్లను సోమవారం అరెస్ట్ చేసి వారి నుంచి రూ.6630 స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో షేక్షావలి, షబీనా, షబ్బీర్ ఉన్నట్లు తెలిపారు. వీరి నుంచి 3 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

అమరజీవికి నివాళులు

చాపాడు గ్రంథాలయంలో..

తెలుగు ప్రజల ఆత్మగౌరవ పోరాటం, ఆంధ్రరాష్ట్ర ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహాలు, చిత్రపటాల ఎదుట సోమవారం ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ అసోసియేషన్ల నాయకులు, విద్యార్థులు ఘనంగా నివాళులు అర్పించారు. పొట్టిశ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని పలు కార్యక్రమాలు నిర్వహించారు. **-న్యూస్‌టుడే, చాపాడు, ప్రొద్దుటూరుపట్టణం, పోరుమామిళ్ల, బద్వేలు, మైదుకూరు, ఖాజీపేట**

ప్రొద్దుటూరులో పాల్గొన్న ఆర్యవైశ్యసభ నాయకులు

మైదుకూరులో అమరజీవి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు బల్లాని చెన్నకేశవ ప్రసాద్, ప్రతినిధులు

బద్వేలు పురపాలక కార్యాలయంలో నివాళులర్పిస్తున్న కమిషనర్ నరసింహారెడ్డి, ఉద్యోగులు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు పయనం

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో తలపడేందుకు బయలుదేరిన జిల్లా బాలబాలికల జట్టు

కడప క్రీడలు, న్యూస్‌టుడే: శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెంలో ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు జరగనున్న ఎస్జీఎఫ్ అండర్-14 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు వైఎస్సార్ కడప జిల్లా బాల బాలికల జట్లు సోమవారం సాయంత్రం బయలుదేరి వెళ్లాయి. వ్యాయామ ఉపాధ్యాయులు సుస్మిత, సాయి, వెంకట ప్రభావతి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన బాలబాలికలతో కలిసి నెల్లూరు వెళ్లారు. ఎస్జీఎఫ్ సెక్రటరీలు చంద్రావతి, శ్రీకాంత్‌రెడ్డిలు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కమలాపురం, న్యూస్‌టుడే: ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని కడప ఆర్డీవో జాన్ ఇర్విన్ అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

సమస్యలను వింటున్న ఆర్డీవో జాన్ ఇర్విన్

మిస్ ఆంధ్ర హేమలతకు సత్కారం

హేమలతను సత్కరిస్తున్న తెదేపా నేతలు

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: మిస్ ఆంధ్ర పోటీల్లో పాల్గొని జిల్లా సత్తా చాటిన డాక్టర్ హేమలతకు ఎన్ఆర్ఐ తెదేపా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కడపలోని ఎన్ఆర్ఐ తెదేపా కార్యాలయంలో సోమవారం ఆమెను పలువురు నేతలు సత్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మిస్ ఆంధ్ర పోటీల్లో కడప నుంచి పాల్గొన్న హేమలత బ్యూటిఫుల్ ఎవర్ విభాగంలో విజేతగా నిలవడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ, నాయకులు పాల్గొన్నారు.

ఇళ్లకు తాళాలు.. రాజకీయ ప్రేరేపితం

వేంపల్లె, న్యూస్‌టుడే: పులివెందుల నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపా ఓటమి ధ్యేయంగా పనిచేస్తామని తెదేపా పరిశీలకుడు అబ్బుగుట్ల రఘునాథరెడ్డి అన్నారు. అమ్మగారిపల్లెలో తెదేపాలో చేరిక సందర్భంగా కొందరు వైకాపా సానుభూతిపరులు ఇళ్లకు తాళాలు వేసుకొని వెళ్లడం రాజకీయ ప్రేరేపితమైందన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో సోమవారం పార్టీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. మండల తెదేపా కన్వీనర్ రామమునిరెడ్డి, నేతలు షబ్బీర్, వీరభద్ర తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పనుల పరిశీలన

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్టలో నిర్మిస్తున్న తితిదే నిత్యాన్నదాన సత్రం పనులను అధికారులు సోమవారం పరిశీలించారు. ఉద్యానవనంలో సివిల్ విభాగం సాంకేతిక నిపుణుల ఆధ్వర్యంలో జర్మనీ షెడ్లు వేశారు. ఆ తర్వాత చేపట్టిన పనులను తెదేపా మండల శాఖ మాజీ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం అడ్డుకున్నారు. తమ స్థలానికి పరిహారం ఇవ్వాలని పదేళ్లుగా అడుగుతున్నా అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేదని పనులు ఆపేశారు. పైగా సిమెంటు కంచెను ఏర్పాటు చేయాలని సిమెంటు స్తంభాలను సోమవారం నాటారు. సమాచారం అందుకున్న అధికారులు అక్కడికి వెళ్లి పరిశీలించారు. తహసీల్దారు దామోదర్‌రెడ్డి, సీఐ నరసింహ రాజుల దృష్టికి తీసుకెళ్లారు. రెవెన్యూ అధికారులతో మాట్లాడి భూ రికార్డులను పరిశీలించాలని నిర్ణయించారు.

నిల్చోలేరు.. కూర్చోలేరు

నిరుపయోగంగా షెల్టర్లు

దెబ్బతిన్న షెల్టర్‌లోని టైల్స్

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: నగరంలో బస్సులు నిలిపే చోట ప్రయాణికుల కోసం ఉపయోగపడాలని బస్‌షెల్టర్లు నిర్మించారు. అయితే.. వీటిల్లో చాలా వరకు నిరుపయోగంగానే దర్శనమిస్తున్నాయి. పలు చోట్ల దెబ్బతిని శిథిలావస్థకు చేరుకున్నాయి. వివిధ ప్రాంతాల్లోని షెల్టర్ల వద్ద వివిధ రకాల వ్యాపారులు తమ వాహనాలను అక్కడే అడ్డంగా ఉంచుతున్నారు. ● ప్రధానంగా కడప ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వద్ద కొంత కాలం కిందట బస్‌షెల్టర్ నిర్మించారు. ఇతర ప్రాంతాల నుంచి విద్యార్థినులు ఇక్కడికి నిత్యం వస్తున్నారు. కళాశాల వేళలు ముగిసిన వెంటనే అక్కడికి వచ్చే కనీసం కూర్చునేందుకు కుర్చీలు కూడా లేవు. షెల్టర్ కింద ఉన్న టైల్స్ పూర్తిగా దెబ్బతిన్నాయి. షెల్టర్‌కు అడ్డంగా వివిధ రకాల దుకాణాలు వెలిశాయి. దీంతో షెల్టర్‌లోకి వెళ్లేందుకు దారే లేదు. ● కోటిరెడ్డి కూడలి వద్ద ఉన్న బస్ షెల్టర్‌లో ప్రయాణికులు కూర్చుండేందుకు కుర్చీలు లేవు. దీంతో ప్రయాణికులు నిల్చునే ఉంటున్నారు. సంధ్యా కూడలి వద్ద రెండు బస్‌షెల్టర్లు ఉన్నాయి. వాటిల్లో కూడా కుర్చీలు లేవు. చెన్నూరు బస్టాండ్ వద్ద ఉన్న బస్‌షెల్టర్‌కు అడ్డంగా ఆటోలు, వివిధ రకాల వాహనాలను పార్కింగ్ చేసి ఉంచుతున్నారు. వినాయకనగర్ వద్ద ప్రొద్దుటూరు వైపు వెళ్లే ప్రయాణికులకు షెల్టర్ లేదు. కోటిరెడ్డి కూడలి కూడా ఏర్పాటు లేదు. నగరపాలక అధికారులు నగరంలోని షెల్టర్లపై ప్రత్యేక దృష్టి సారించి ఉపయోగంలోకి తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వద్ద బస్‌షెల్టర్ ఎదుట అడ్డంగా ఉంచిన వాహనాలు

చికిత్స పొందుతూ ఒకరి మృతి

కడప నేరవార్తలు: కడప ట్రాఫిక్ ఠాణా పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కడపకు చెందిన గంగరాజు (65) తన కొడుకుతో సహా ద్విచక్ర వాహనంలో ఈ నెల 12వ తేదీ రాజంపేట వైపునకు వెళ్తుండగా మేడా కల్యాణ మండపం వద్ద మరో వ్యక్తి ద్విచక్ర వాహనంలో అతివేగంగా వచ్చి వీరి వాహనాన్ని ఢీకొట్టడంతో వాహనంలో ఉన్న గంగరాజుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

దారి విషయంలో ఘర్షణ..

తొండూరు: పొలాల వద్ద ఉన్న కల్లాలకు వెళ్లేందుకు దారి విషయమై నాగయ్య, నాగేంద్ర అనే వ్యక్తులు హరినాథ అనే వ్యక్తిపై దాడి చేశారు. మల్లేలలో సోమవారం ఈ ఘటన చోటు చేసుకుంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

వేంపల్లె, న్యూస్‌టుడే: బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలని ఐసీడీఎస్ సైకాలజిస్ట్ సునీత అన్నారు. బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా స్థానిక జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. బాలికలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు.

ఫిర్యాదులకు సత్వర న్యాయం

చక్రాయపేట, న్యూస్‌టుడే: వివిధ సమస్యలపై ప్రజలు ఇస్తున్న ఫిర్యాదులకు న్యాయం చేస్తామని పులివెందుల ఆర్డీవో చిన్నయ్య తెలిపారు. చక్రాయపేట తహసీల్దారు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్)ను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాధితులకు సత్వరం న్యాయం చేస్తామన్నారు. రెవెన్యూ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ప్రతిభ చాటారు.. బహుమతులు సాధించారు

విజేతలతో గౌరి మెమోరియల్ ఇంగ్లిష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ హరీంద్రనాథ్, ప్రిన్సిపల్ గోపీకృష్ణ, ఉపాధ్యాయులు

కడప విద్య, న్యూస్‌టుడే: కడప నగరం పెద్దబెస్తవీధిలోని గౌరి మెమోరియల్ ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాలలో సోమవారం ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై క్విజ్ నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో సి. రాజేష్‌కుమార్ (9వ తరగతి), ఎస్.ఎం. ఫాతిమా (8వ తరగతి), పి. కల్యాణకీర్తి (8వ తరగతి)లు నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ హరీంద్రనాథ్, ప్రిన్సిపల్ గోపీకృష్ణ, ఉపాధ్యాయులు శివశంకర్, ముక్తియార్ అహ్మద్‌లు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

కడప విద్య: కడప నగరం రవీంద్రనగర్‌లోని శ్రీవేంకటేశ్వర ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాలలో సోమవారం ఈనాడు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. కరెంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జ్ అంశాలపై క్విజ్ నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో జి. నిఖిత (8వ తరగతి), ఎస్. ఫాతిమా (8వ తరగతి), పి. సూర్యతేజ (8వ తరగతి) నిలిచారు. విజేతలకు కరస్పాండెంట్ భాగ్యమ్మ, ప్రిన్సిపల్ జ్యోతిర్మయి బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

బహుమతులు, ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో శ్రీవేంకటేశ్వర ఇంగ్లిష్ మీడియం ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతిర్మయి

అమరజీవి త్యాగం మరువలేనిది

అమరజీవి చిత్రపటానికి అంజలి ఘటిస్తున్న ఇన్‌ఛార్జి డీఆర్వో వెంకటేష్, ఎస్‌డీసీలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ఏపీ అవతరణకు మూలపురుషుడైన పొట్టి శ్రీరాములు సేవలు వెలకట్టలేనివని.. నేటికీ ఆయన తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ఇన్‌ఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేష్ అన్నారు. కడప కలెక్టరేట్‌లో అమరజీవి వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం ఆయన చిత్రపటానికి పలువురు ఎస్‌డీసీలతో కలిసి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ.. అమరజీవి త్యాగం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. కార్యక్రమంలో ఎస్‌డీసీలు కిరణ్‌కుమార్, శిరీష, జడ్పీ సీఈవో ఓబులమ్మ, నోడల్ అధికారి శివయ్య, డీసీవో వెంకటసుబ్బయ్య, ఎంప్లాయిమెంట్ అధికారి సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

వేంపల్లె: పొట్టి శ్రీరాములు, వల్లభ్ భాయ్ పటేల్ ఆదర్శప్రాయులు అని మాజీ ఎంపీ తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు, వల్లభ్ భాయ్ పటేల్ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు.

పులివెందుల: పట్టుదలకు శ్రీపొట్టి శ్రీరాములు ఆదర్శమని ఉద్యాన కళాశాల డీన్ నాగరాజు అన్నారు. పులివెందులలో ఐజీకార్ల్‌లో ఉన్న డా. వైఎస్సార్ ఉద్యాన కళాశాలలో పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఆరోగ్య సూత్రాలు పాటించాలి

వేంపల్లె, న్యూస్‌టుడే: ట్రిపుల్ ఐటీ విద్యార్థులు ఆరోగ్యసూత్రాలు పాటించాలని డైరెక్టర్ కుమారస్వామిగుప్తా అన్నారు. సోమవారం ట్రిపుల్ ఐటీలో కడప సర్వజన ఆసుపత్రి, ట్రిపుల్ ఐటీ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత దంత వైద్య శిబిరాన్ని డైరెక్టర్ ప్రారంభించారు. సాంకేతిక విద్య కోసం తెలుగు రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చే విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపైనా దృష్టి సారించాలన్నారు.

విభజన సమస్యపై రాష్ట్ర మంత్రికి వినతి



మంత్రి నాదెండ్ల మనోహర్‌తో జనసేన పార్టీ నేత అతికారి కృష్ణ

సిద్దవటం, న్యూస్‌టుడే: కడప జిల్లాలోని సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలను అన్నమయ్య జిల్లాలో విలీనం ప్రక్రియను నిలువరించేలా కృషి చేయాలని మంత్రి నాదెండ్ల మనోహర్‌ను సిద్దవటానికి చెందిన జనసేన పార్టీ రాజంపేట నియోజకవర్గ సమన్వయకర్త అతికారి కృష్ణ కోరారు. విజయవాడలోని జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం మంత్రిని కలిసి వినతి పత్రం అందజేసినట్లు ఆయన వివరించారు. రాజంపేటను జిల్లా కేంద్రం చేయాలని లేదంటే సిద్దవటం, ఒంటిమిట్ట మండలాలను కడప జిల్లాలోనే కొనసాగించేలా చూడాలని కోరినట్లు చెప్పారు.

బోధనా రుసుం బకాయిల విడుదలకు డిమాండ్

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ. 7,400 కోట్ల బోధనా రుసుం బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని ఆర్ఎస్‌యూ జాతీయ అధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక భగత్‌సింగ్ నగర్‌లో సోమవారం ఆర్ఎస్‌యూ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆర్ఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘురామిరెడ్డి, సహాయ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎస్టీయూ రాష్ట్ర కార్యవర్గంలో జిల్లా వాసులకు చోటు

కడప విద్య, న్యూస్‌టుడే : రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నికైంది. కడప నగరంలోని జిల్లాపరిషత్ కార్యాలయ ఆవరణలోని సమావేశహాలులో ఎన్నిక చేశారు. సంయుక్త అధ్యక్షులుగా ఎస్ఎండీ ఇలియాస్‌బాషా (కడప), జి. ఆదినారాయణరెడ్డి (అన్నమయ్య), కడియాల మురళి (అన్నమయ్య), డి. వేణుగోపాల్‌రెడ్డి (కడప), జి. జగన్ మోహన్‌రెడ్డి (అన్నమయ్య), పి.వి. కృష్ణారెడ్డి (కడప)లను ఎన్నుకున్నారు. కార్యదర్శులుగా ఎస్. దాదాపీర్ (కడప), అశోక్‌కుమార్ (అన్నమయ్య)లున్నారు. ఆర్థిక కమిటీ సభ్యులుగా కె. బాస్కర్ (కడప), బి. మహదేవప్ప (కర్నూలు), ఏ. వేణుగోపాల్‌రెడ్డి (అన్నమయ్య)లు ఎన్నికయ్యారు.

వైకాపా కార్యాలయానికి కోటి సంతకాలు

కడప నగరపాలక, న్యూస్‌టుడే: వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైకాపా జిల్లాలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం పూర్తయిందని ఆ పార్టీ నాయకులు చెప్పారు. ఈ సందర్భంగా వారు నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయం నుంచి ప్రధాన తపాలా కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆ ప్రతులను అమరావతిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథరెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే సుధా, ఎమ్మెల్సీలు గోవిందరెడ్డి, రామచంద్రారెడ్డి, రామసుబ్బారెడ్డి, మేయర్ పాకా సురేష్, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, నేతలు అంజాద్ బాషా, మల్లికార్జునరెడ్డి, పులి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీలో వైకాపా నాయకులు, శ్రేణులు

సమస్యలపై సభ్యుల ధ్వజం

చెన్నూరు, న్యూస్‌టుడే: మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను ప్రజాప్రతినిధులు సభా దృష్టికి తీసుకొచ్చారు. కడప- కర్నూలు జాతీయ రహదారిలో కొన్ని రోజులుగా తొలగిస్తున్న ఆక్రమణలు కేవలం నీటి గొట్టాల ఏర్పాటుకేనా, బస్సు షెల్టర్లు కూడా నిర్మిస్తారా అని ఎన్‌హెచ్‌ఏఐ అధికారులను ప్రజాప్రతినిధులు ప్రశ్నించారు. దీనికి ఎన్‌హెచ్‌ఏఐ అధికారి సాయి స్పందిస్తూ అభివృద్ధి పనులకు నివేదికలు పంపామని, నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో సహకార కమిటీ ఛైర్మన్ ముండ్లపల్లె శ్రీనువాసులరెడ్డి, ఎంపీడీవో కిరణ్ మోహన్, ఏఈ తిరుపాల్ నాయక్, ఏవో శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఏఐ అధికారులను ప్రశ్నిస్తున్న ఎంపీపీ సురేష్ బాబు

విద్యుత్తు పొదుపుతో భావితరాలకు మేలు

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యుత్తును మనం పొదుపు చేస్తే భావితరాలకు మేలు చేసినవారమవుతామని విద్యుత్తు సంస్థ విశ్రాంత ఎస్ఈ చంద్రశేఖరరెడ్డి అన్నారు. జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ది ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇంజినీర్స్ భవన్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్‌లోని ఎస్వీ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. విద్యుత్తు పొదుపుపై పలు అంశాలు వివరించారు. ఇంజినీర్స్ భవన్ కార్యదర్శి వెంకటేశు, మాజీ అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

పశు వైద్య శిబిరానికి స్పందన

కమలాపురం, న్యూస్‌టుడే: మండలంలోని కంచన్నగారిపల్లెలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరానికి స్పందన లభించింది. సోమవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ పథకంలో భాగంగా కడప ఏపీఎల్‌డీఏ ఈడీ డాక్టర్ తిమ్మారెడ్డి, ప్రొద్దుటూరు పశువైద్యశాల గైనకాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ పృథ్వీధర్ రెడ్డిల ఆధ్వర్యంలో గర్భకోశవ్యాధుల వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

విద్యుత్తు ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎంపిక

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత్తు సరఫరా సంస్థ పరిధిలో పనిచేసే ఓ అండ్ ఎం (ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్) ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎంపికైంది. సోమవారం సంస్థ కడప పరిధి ఈఈ కార్యాలయ ఆవరణలో ఉన్న విశ్రాంత ఉద్యోగుల సమావేశ మందిరంలో నూతన కార్యవర్గం ఎంపిక జరిగింది. కార్యక్రమానికి సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పాలరాజు, ప్రధాన కార్యదర్శి రమేష్, కార్యనిర్వాహక కార్యదర్శి చిరంజీవిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా దొరబాబు, డిస్కం అధ్యక్షుడిగా మురళీమోహన్‌లను ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ప్రేమ్‌చంద్, కార్యదర్శిగా చంద్రఓబుల్‌రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా దస్తగిరి, కోశాధికారిగా శ్రీరామచంద్రారెడ్డి, డివిజన్ అధ్యక్షుడిగా భరత్, డివిజన్ కార్యదర్శిగా శ్రీహరిప్రసాద్, డివిజన్ కార్యనిర్వాహక అధ్యక్షుడిగా గురుప్రసాద్‌లను ఎన్నుకున్నారు.

ఎంపికైన నూతన కార్యవర్గం

క్రీడాకారులకు అభినందనలు

కడప విద్య, న్యూస్‌టుడే: శ్రమించేతత్వం, క్రమశిక్షణ, పట్టుదల ఉంటే క్రీడల్లో రాణించవచ్చని కళాశాల విద్య ఆర్జేడీ డాక్టర్ రవీంద్రనాథ్ అన్నారు. యోగివేమన విశ్వవిద్యాలయంలో ఇటీవల నిర్వహించిన వెయిట్‌లిఫ్టింగ్, పవర్‌లిఫ్టింగ్, బాడీ బిల్డింగ్ పోటీల్లో పతకాలు సాధించిన ఆర్ట్స్ కళాశాల విద్యార్థులను సోమవారం ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ఆర్జేడీ మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు మరింతగా రాణించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. కోటిరెడ్డి మహిళా కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సలీం బాషా తదతరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

కడప విద్య, న్యూస్‌టుడే: కడప నగరంలోని ప్రభుత్వ పురుషుల కళాశాల (ఆర్ట్స్) లో సోమవారం పొట్టిశ్రీరాములు వర్ధంతి (ఆత్మార్పణం రోజు) సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ రవీంద్రనాథ్ అభినందించారు. కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యాపకులు సుందరేశ్వరరావు, హజరతయ్య, నాగరాజు, రాజీవ్‌బాబు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలు నెరవేర్చాలి

రిలే నిరాహారదీక్షలు చేస్తున్న ఐకాస నాయకులు

ఒంటిమిట్ట: ఒంటిమిట్ట, సిద్దవటం మండలాలను కడప జిల్లాలో కొనసాగించాలని ఈ ప్రాంత ప్రజలు మనసారా ఆకాంక్షిస్తున్నారని.. కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుని తమ కలను నెరవేర్చాలని ఐకాస నాయకులు అన్నారు. ఒంటిమిట్టలో పదో రోజు సోమవారం తెదేపా నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం కొనసాగాయి. జడ్పీటీసీ సభ్యుడు అద్దలూరు ముద్దు కృష్ణారెడ్డి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఒంటిమిట్ట: ఒంటిమిట్ట మండలాన్ని వైఎస్సార్ కడప జిల్లాలోనే కొనసాగించాలని తహసీల్దారు డి. దామోదర్‌రెడ్డికి రాష్ట్రోపాధ్యాయ సంఘం నాయకులు సోమవారం అర్జీని సమర్పించారు. ఎస్టీయూ మండల శాఖ అధ్యక్షుడు ఎం. మస్తాన్‌బాబు, రాష్ట్ర కౌన్సిలర్ ఉప్పలపాటి పెంచలయ్య మాట్లాడుతూ పూర్వం నుంచి కడపతో ఈ మండలానికి ప్రత్యేక అనుబంధం ఉందని తెలిపారు.

సిద్దవటం: సిద్దవటం మండలాన్ని అన్నమయ్య జిల్లాలో విలీనం చేయకుండా కడప జిల్లాలోనే కొనసాగించాలని మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ నూర్ కోరారు. మూడు వేల మంది నుంచి సేకరించిన సంతకాలతో సోమవారం కలెక్టర్ శ్రీధర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

చెరువు మునక రైతులను ఆదుకోవాలి

కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న రైతులతో రైతు సంఘం నేతలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: పోరుమామిళ్ల చెరువు మునక ప్రాంత రైతులను ఆదుకోవాలని రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. కడప కలెక్టరేట్ ఎదుట రైతులు సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రైతుసంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా కార్యదర్శులు దస్తగిరిరెడ్డి, అన్వేష్‌లు ఉన్నతాధికారులకు వినతి పత్రం అందించారు. నిరసనలో రాజారెడ్డి, భైరవప్రసాద్, కొండారెడ్డి తదితర రైతులు పాల్గొన్నారు.

సీఆర్ఎం ఉపాధ్యాయుల ఆందోళన

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: సీఆర్ఎం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లాలోని పలువురు సీఆర్ఎం ఉపాధ్యాయులు సోమవారం కడప కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీఆర్ఎంటీ ప్రతినిధులు పగిడి మధు, ఆదిమూలం శంకర్‌లు మాట్లాడుతూ.. మినిమం టైం స్కేల్ అమలు చేయకుండా.. ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయకుండా డీఎస్సీలో వెయిటేజ్ కల్పించకుండా ఇబ్బందులు గురిచేస్తున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఆర్థికపరమైన ఇబ్బందులను తొలగించి క్లస్టర్ విధానానికి స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థులకు పతకాల పంట

కమలాపురం, న్యూస్‌టుడే: యోగివేమన విశ్వవిద్యాలయంలో ఈ నెల 13న జరిగిన అంతర్ కళాశాలల టోర్నమెంట్‌లో స్థానిక సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ కళాశాలల విద్యార్థులు వివిధ క్రీడా పోటీల్లో ప్రతిభ చూపి పతకాలు సాధించారు. సంతోష్ కుమార్, చందు, ప్రీతి, మేరిపవిత్ర, మహమ్మద్ జాఫర్, మహమ్మద్ అశ్వక్, షేక్ జమీర్, వివిధ క్రీడల్లో బంగారు, కాంస్య, వెండి పతకాలు సాధించారు.

ఆర్ఎం మొండి వైఖరి విడనాడాలి

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని 28 రోజుల నుంచి ఆర్ఎం కార్యాలయం ఎదుట ఎన్ఎంయూ ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు చేస్తున్నప్పటికీ ఆర్ఎం పట్టించుకోకపోవడం అన్యాయమని.. ఆర్ఎం తన మొండి వైఖరి విడనాడాలని ఆర్టీసీ ఎన్ఎంయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ డిమాండు చేశారు. ఆర్ఎం కార్యాలయం ఎదుట ఎన్ఎంయూ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారం కొనసాగాయి.

నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

పులివెందుల, న్యూస్‌టుడే: వాహనదారులంతా నిబంధనలు పాటించాలని పట్టణ సీఐ సీతారామిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఎస్ఐ తిమోతి, సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేశారు. ధ్రువపత్రాలు లేకుండా నడుపుతున్న వాహనాలకు జరిమానాలు విధించారు.

వ్యవసాయానికి కూటమి ప్రభుత్వం చేయూత

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: వ్యవసాయానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెదేపా రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలతో ఒంటిమిట్ట చెరువు నిండింది. అలుగు వద్ద సోమవారం గంగమ్మతల్లికి జలహారతి పూజలు నిర్వహించారు. అనంతరం చమర్తి మాట్లాడుతూ.. వరుణుడి కరుణతో కూటమి ప్రభుత్వంలో తాగు, సాగునీటి సమస్య తప్పినట్లు చెప్పారు. నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. తహసీల్దారు దామోదర్‌రెడ్డి, డీఈ జగదీష్‌రెడ్డి, ఏఈ సాయికిశోర్, సీఐ నరసింహరాజు, జడ్పీటీసీ సభ్యుడు ముద్దు కృష్ణారెడ్డి, తెదేపా నేతలు గజ్జల నరసింహారెడ్డి, గంగిరెడ్డి, ఎస్వీ రమణ, బొబ్బిలిరాయుడు, ఈశ్వరయ్య, రోశయ్య, కట్టా యానాదయ్య పాల్గొన్నారు.

చెరువు అలుగు వద్ద జల హారతి ఇస్తున్న జగన్‌మోహన్‌రాజు

PASSPORT LOST

OBULA REDDY VENKATESWARA REDDY, S/o **OBULA REDDY THIRUPALA REDDY** that I have Passport bearing No. T3263500, I lost my Passport at my resident address at 305, Viswanath Enclave Apartment, Prakash Nagar, Yerramukkapalli, Y.S.R. Kadapa.

మహారాజశ్రీ లక్కిరెడ్డిపల్లె జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No.32/2025

సదిపిరాళ్ల బసిరెడ్డి, తండ్రి లేట్ నారాయణరెడ్డి, హిందూ, వయస్సు 68 సం॥, వ్యవసాయం, సాకిన్ వడ్డెపల్లె H/o హసనాపురం గ్రామం, రామాపురం (మం). ...వాది

Vs

వేల్పుల మల్లికార్జున, తండ్రి రమణయ్య, హిందూ, వయస్సు 35 సం॥లు, సాకిన్ బ్రాహ్మణపల్లె గ్రామం, గోపవరం (మం), వై.ఎస్.ఆర్. కడప జిల్లా, Now Working at G.No.620, Head Constable, XI[th] BN, A.P.S.P. Camp, చాకరాపేట, వై.ఎస్.ఆర్. కడప జిల్లా. ...ప్రతివాది

నోటీసు ప్రకటన

పై నెంబరు దావాలో వాది, ప్రతివాది అయిన మీపైన ప్రోనోటు బాకీ రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో మీరు **31.12.2025** తేదీన ఉదయం 10.30 గం॥లకు ఖుద్దున గాని, వకీలు గారి ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెల్పుకోవలయును. లేనంతట పరోక్షంగా తీర్మానించబడును.

ఇట్లు: **శ్రీ వై. మోహన్‌రెడ్డి,** M.A., LL.B., వాది పరం అడ్వకేట్, రాయచోటి.

(c) eenadu